Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 259
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
2-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

సర్ స్టాఫర్డ్ జోస్యం

బ్రిస్టల్, నవంబర్ 1—

"బ్రిటిష్ సామ్రాజ్యానికి స్వస్తిజరగడం సోషలిజం స్థాపనకు అత్యవసరమని 1935 లో నేను చెప్పాను. నాటి అభిప్రాయాన్ని నేటికికూడా నేను మార్చుకొనలేను. స్పైగా ఇండియా, బర్మా, పాకిస్థాన్, సింహళాల విషయంలో మేము ఇదే చేశాము." అని ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ బ్రిటిష్ కోశాంగ శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ చెప్పాడు.

"ప్రపంచం యూరప్, అమెరికా ఖండాలే కాదు"

ఆసియా ప్రాధాన్యాన్ని పాశ్చాత్య రాజకీయవేత్తలు గుర్తించడంలేదని నెహ్రూ విమర్శ

మిత్రరాజ్యసమితి ఉత్తమ కృషి

సర్. బి. యన్. రావు వివరణ

పారిస్, అక్టోబర్ 31—

"ఉక్కువలయం ఎక్కడవున్నా అది యెవ్వరికి ఇష్టం. దేశాలు పరిణతి చెందుతున్న కొద్దీ విమర్శలను, ప్రతిపక్షాన్ని ఎదుర్కొనడానికి తగు శక్తి సామర్థ్యాలను పెంపొందించవలసి వున్నది." అని మిత్రరాజ్యసమితి సమావేశం నుంచి ఇండియాకు మరలిస్తున్న సర్ బెనిగల్ నరసింగరావు రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ అన్నాడు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి సమావేశానికి ఇండియా ప్రతినిధిగా హాజరైనప్పుడు సర్ బి. యన్. రావు శాంతిదూతగా తన సామర్థ్యంతో వ్యవహరించాడు.

శాస్త్ర కాగితంముక్క అచ్చువేయ్యాలంటే బ్రిటన్‌లో ముందుగా లైసెన్సు కావలసివచ్చిన రోజులున్నవి. 17 వ శతాబ్దం ఆఖరుదశలో బ్రిటన్ ఆ నిషేధాలను తొలగించింది. ఇప్పుడు బ్రిటన్ బలశాలి. అందుకు కారణం ఎక్కడనుండివచ్చిన ప్రతిపక్షాన్నిచూచి భయపడకపోవడమే.

నేటి పరిస్థితులలో బ్రిటన్ చాలా పాతపడిపోయినదేశం. కాని, దాని పునాదులు సుస్థిరమైనవి. దేశ విదేశాలలో ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొవలసివచ్చింది. వీటన్నింటిని ఎదుర్కొవడంచేత, ప్రతిపక్షాన్ని సహించడమేకాకుండా, ప్రతిపక్షానికి స్వాగతం ఇవ్వవలసివున్నదని కూడా బ్రిటిష్ ప్రజలు గ్రహించారు. నిజానికి ఇంగ్లండులో ప్రతిపక్షనాయకునికి ప్రభుత్వం ప్రత్యేకంగా జీతం ఇస్తుందికూడా. ఎందుకంటే సుపరిపాలనసాగాలంటే ప్రతిపక్షం వుండడం ఎంత అవసరమో వారు గ్రహించడంచేతనే. అలాగే నిన్న, మొన్న కళ్లుతెరచిన దేశాలుకూడ సత్వరాభివృద్ధి సాధించగలవంటే మనకు సందేహం అక్కరలేదు.

ఈలోగా మిత్రరాజ్యసమితి మనకు ఒక రక్షక ద్వారంగా వ్యవహరించగలదు. మిత్రరాజ్యసమితి ఉపయోగం ఏమిటని, అనేకమంది ప్రశ్నిస్తున్నారు. అది ఒక్క సమస్యనైనా పరిష్కరించలేకపోయిందని, నిరుపయోగకరంగా వున్నదని అనేకమంది విమర్శిస్తున్నారు. ఇది అంతా చూస్తూ వుంటే, కొత్తగా కనిపెటిన ఎలెక్ట్రిసిటీ ఉపయోగమేమిటని ఎవరో ప్రశ్నించగా ఫారడే చెప్పిన జవాబు జ్ఞాపకం వస్తున్నది.

"కొత్తగాపుట్టిన పాప ఉపయోగమేమిటమ్మా!" అని ఫారడే ఆనాడు జవాబిచ్చాడు.

మిత్రరాజ్య సమితి. సరిగా పనిచెయ్యకపోతే అది తప్పు మిత్రరాజ్య సమితిదికాదు, కొంతవరకు మనదే. వ్యక్తిగతంగా మనతో వున్న లోపాలే. ప్రతిదేశమూ తయారైతే తప్ప వసుధైక ప్రభుత్వ స్థాపనను గురించి ఆలోచించడం లాభంలేదు."

నిజాం నవాబు భవిష్యత్తు

గద్దెనుంచి దించివేసే ఉద్దేశ్యం ఇండియా ప్రభుత్వానికి లేదట

మిలిటరీ ప్రభుత్వం మరి ఎనిమిది నెలలపాటు సాగవచ్చునని స్వామీ రామానంద వివరణ

బొంబాయి, అక్టోబర్ 31—

నిజాం నవాబును గద్దెనుంచి దించివేయాలని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నదన్న వదంతులు నిరాధారమైనవని నిన్నటివరకు సర్దార్ పటేల్ అధ్యక్షతన జరుగుతున్న సమాలోచనలలో పాల్గొని నేడు ఢిల్లీ వెళ్లబోతూ స్టేట్స్‌శాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ అన్నారు.

నేడే హైదరాబాద్‌నుంచి ఇక్కడికి వచ్చిన నిజాం నవాబు పెద్ద కుమారుడు బేరార్ యువరాజు, నిన్న ఇక్కడికి వచ్చిన నిజాం స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ కూడా విడివిడిగా నేడు సర్దార్ పటేల్‌ను కలుసుకొని సంభాషించారు.

సర్దార్ పటేల్‌తో మాట్లాడివచ్చిన పిమ్మట అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తిరిగి సంపూర్ణంగా భద్రతలు నెలకొనేవరకు— అనగా దాదాపు ఏడెనిమిది నెలలవరకు మిలిటరీ ప్రభుత్వమే ప్రభుత్వాధికారాన్ని నిర్వహించవచ్చునని స్వామీజీ అన్నారు.

బొంబాయిలో జరుగుతున్న సమాలోచనల గురించి ఇండియా ప్రభుత్వం స్టేట్స్ శాఖ ఒక ప్రకటనచేస్తూ, హైదరాబాద్ పరిస్థితులను గురించి, విశేషించి పాకిస్థాన్ వారికి సహకరించిన లాయిక్ మంత్రివర్గ సభ్యులపై తీసుకోవలసిన చర్యలను గురించి చర్చలు జరిగినట్లుగా వివరించింది.

నేటిఉదయం ఇక్కడికి వచ్చిన బేరార్ యువరాజు సర్దార్ వల్లభాయ్‌పటేల్ బసచేస్తున్న మెరీన్ డ్రైవ్‌కు వెళ్లి ఆయనతో పది నిమిషాల సేపు సంభాషించారు.

సర్దార్ పటేల్‌ను సందర్శించడానికి వెళ్ళే ముందు బొంబాయిలో వున్న తన "మలబార్ హిల్ హౌస్" నుంచి ఒక పెండెంట్టునిండా బేరారు యువరాజు పూలుతీసుకొనివెళ్ళి ఆయనకు సమర్పించారు.

సర్దార్‌తో మాట్లాడి, బయటికి రాగానే పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, నేను సర్దార్ పటేల్ జన్మదినోత్సవం కావడంచేత మర్యాదకోసం ఆయనను చూడడానికి తాము వచ్చానని బేరారు యువరాజు అన్నారు.

హైదరాబాద్ పరిస్థితిని గురించి ప్రశ్నించగా, "సంస్థాన పరిస్థితులు అతివేగంగా కుదటపడుతున్నవి" అనికూడా బేరారు యువరాజు అన్నారు.

నవాబు భవిష్యత్తు

ఇండియా ప్రభుత్వం స్టేట్స్‌శాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి. పి. మీనన్ నేడు విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ప్రయాణమై వెళ్ళబోయేముందు నిజాం నవాబును గద్దెనుంచి దింపాలని, ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్న వార్త పూర్తిగా నిరాధారమైనది శ్రీ మీనన్ అన్నారు.

"నిజాం నవాబును గద్దెనుంచి దింపివేసి, బేరారు యువరాజును గద్దె నెక్కించవలసిందిగా నిజాం స్టేట్ కాంగ్రెసు తీర్మానించినమాట వాస్తవమేనని చెప్పినప్పటికి ఇండియా ప్రభుత్వం స్టేట్స్ శాఖ ఇట్టి సూచనను ఆలోచించనే లేదని కూడా శ్రీ మీనన్ అన్నారు.

ఇక్కడికి సంస్థానాల, సంస్థానాధిపతుల ప్రతినిధులు విడ్డయించేందుకుగాను త్వరలోనే తాను సంస్థానాలన్నింటిలోను పర్యటన చేయనున్నట్లు కూడా శ్రీ మీనన్ వెల్లడించారు.

మీనన్‌తోపాటు స్టేట్స్‌శాఖ కార్యదర్శి యం. కె. వెల్లోడి కూడా ఢిల్లీ వెళ్ళారు.

హైదరాబాద్ సంస్థానం అడిషనల్ సివిల్ పరిపాలనాధికారి డి. ఆర్. ప్రధాన్ నిన్న ఉదయం విమానంలో ఇక్కడినుంచి హైదరాబాద్ వెళ్ళారు.

ఆయన సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో హైదరాబాద్ పరిపాలనకు సంబంధించిన అన్ని విషయాలను గురించి చర్చించినట్లు ప్రధాన్ తెలిపారు.

నిన్న హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చిన స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సందర్శించి, ఆయనతో నిజాంసంస్థాన భావి పరిపాలనా స్వరూపాన్ని గురించి, రాజ్యాంగ నిర్మాణసభ సంస్థాపనను గురించి ముచ్చటించారు.

సర్దార్‌తో మాట్లాడి బయటికి రాగానే పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానంలో పరిస్థితులు తిరిగి యథాపూర్వస్థితికి వచ్చేవరకు—అనగా దాదాపు ఏడెనిమిది మాసాలవరకు మిలిటరీ ప్రభుత్వం అధికారాన్ని నిర్వహించవలసి వుంటుందని అన్నారు.

అన్ని జిల్లాలలోను కొంతవరకు పరిస్థితి అంతా ప్రశాంతంగా వున్నప్పటికి, యథాపూర్వపు స్థితికి రావడానికి, పూర్తిగా ప్రభుత్వపు కంట్రోలు కిందకురావడానికి కనీసం ఇంకా మూడునెలలైనా పట్టవచ్చునని అన్నారు.

కొన్ని జిల్లాలలో గూండాలకు ప్రాబల్యంగల కొన్ని కేంద్రాలు కలవని, సంస్థానమంతటా పూర్తిగా ప్రశాంతపరిస్థితులు ఏర్పడితేనేగాని సివిల్ ప్రభుత్వం అధికారాన్ని స్వీకరించే ప్రసక్తి రాదనికూడా స్వామీజీ అన్నారు.

హైదరాబాద్ ప్రభుత్వం భావి స్వరూపాన్ని వివరిస్తూ ఇటి సమస్యలను నిర్ణయించగల అధికారం రాజ్యాంగ నిర్మాణ సభకుమాత్రమే కలదని అన్నారు.

నిజాం నవాబు భవిష్యత్తు సమస్యపై పలువురు పలురకాల అభిప్రాయాలను ప్రకటిస్తున్నారని, అలాంటి ముఖ్య సమస్య లన్నింటిని పరిష్కరించగల అధికారం రాజ్యాంగ నిర్మాణ సభకు మాత్రమే కలదని కూడా స్వామీజీ అన్నారు.

కమ్యూనిస్టులు రజాకార్లతోచేరి దౌర్జన్యాలను కొనసాగిస్తున్నారా అని ప్రశ్నించగా స్వామీజీ ఇలా సమాధాన మిచ్చారు.

"రజాకార్లతో కమ్యూనిస్టులు చేయికలిపారో లేదో నేను చెప్పజాలను. ఒక్కటి మాత్రం సత్యం. వారు స్టేట్‌కాంగ్రెసుకు వ్యతిరేకంగా తెలంగాణా జిల్లాలో నానాభీభత్సం చేశారు. అయితే ఇప్పుడు వారి ప్రాబల్యం తగ్గిపోతున్నది.

నేడు సర్దార్ పటేల్‌తో తాను జరిపిన సమాలోచనలను గురించి ప్రశ్నించగా, ఈ చర్చలలో అంతిమ నిర్ణయాలేవీ జరగలేదని, నవంబరు రెండవవారంలో—అనగా పండిట్ నెహ్రూ ఢిల్లీ చేరిన పిమ్మట ఈ సమస్యలను గురించి చర్చించడానికై తాను ఢిల్లీ వెళ్ళగలనని, ఈ సమస్యను అంతర్జాతీయ సమస్యల దృష్ట్యా పరిష్కరించవలసివుండడమే దానికి కారణమని అన్నారు.

స్వామీజీ రేపు హైదరాబాద్ వెళుతున్నారు. స్వామీజీ వెంట జక్కిర్ [illegible] కూడా బొంబాయి వచ్చారు.

బొంబాయి చర్చలలో తుది ఘట్టం

బొంబాయి, అక్టోబర్ 30—

స్టేట్స్‌శాఖ రాజకీయ సలహాదారు శ్రీ వి పి మీనన్ బసచేస్తున్న బికనీర్ హౌస్‌లో హైదరాబాద్ సమస్యపై బొంబాయిలో గత రెండు రోజులుగా సాగుతున్న చర్చలలో తుది ఘట్టం ముగిసింది.

నేటిఉదయం బికనీర్ హౌస్‌లో జరిగిన సమాలోచనలలో స్టేట్స్‌శాఖ కార్యదర్శి యం. కె. వెల్లోడి, హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి, హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారి బాక్లే, అడిషనల్ అడ్మినిస్ట్రేటర్ ప్రధాన్ పాల్గొన్నారు.

దాదాపు అయిదుగంటలసేపు అతి రహస్యంగా

(మిగతా 6 వ పేజీలో)

"వాస్తవిక పరిస్థితిని గుర్తించండి"

"రెండు మహాయుద్ధాలు జరిగినప్పటికీ ప్రపంచ రాజకీయ నాయకులకు వివేకోదయం కాలేదు"

పారిస్, అక్టోబర్ 31—

సక్రమ దృక్పథాన్ని, సమగ్ర దృక్పథాన్ని వాస్తవ పరిస్థితులకు అనుగుణమైన దృక్పథాన్ని అలవరచుకోవలసిన ఆవశ్యకత కలదని తాను అమెరికా, యూరప్‌లలోని రాజనీతిజ్ఞులను హెచ్చరించదల్చుకొన్నానని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ స్పష్టం చేశారు.

తన గౌరవార్థం ఫ్రాన్సు భారతీయ సంఘంవారు ఏర్పాటుచేసిన సన్మాన సమావేశంలో ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"రాజకీయవేత్తలు ఎప్పుడు మాట్లాడినా ఒక్క యూరప్ అమెరికాలకుమాత్రమే ప్రత్యేక ప్రాముఖ్యాన్నిచ్చి మాట్లాడడం నేడు మనం చూస్తున్నాము.

"యూరప్‌ఖండం ప్రపంచంలోని కెంతటికి అత్యంత ప్రధానమైన దనడానికెట్టి సందేహంలేదు. అయితే, ప్రపంచం అంటే యూరప్ ఒక్కటే కాదనే విషయాన్ని మనం తరచు విస్మరిస్తూ వుంటాము.

"ఇప్పుడే కాదు, గత 200 సంవత్సరాలుగా ఈ పరమసత్యాన్ని విస్మరిస్తూ వచ్చారు. తక్కిన ప్రపంచ భాగాలన్నిటిపైన ఒకవిధంగా యూరప్ ఆధిపత్యాన్ని నెరపుతూ వుండడమే దీనికి ప్రధాన కారణం కాని, ఈ ఆధిపత్యం ఇప్పుడు అంతరించి పోయినట్లే. ఒకవేళ ఇంకా ఏమూలనైనా ఈ యూరోపియన్ ఆధిపత్యం మిణుకు మిణుకు మంటూ వున్నప్పటికి అది కూడా త్వరలోనే పూర్తిగా నశించి పోగలదు.

"ఇట్టి పరిస్థితి పర్యవసానం ఏవిధంగా పరిణమించగలదో యూరప్, అమెరికాలలోని ప్రజలు ఇంకా అవగాహన చేసుకున్నట్లు తోచదు.'

"ప్రపంచంలో ఇతరత్రా జరుగుతున్న సంఘటనల ప్రాముఖ్యాన్ని వారు గుర్తించినట్లులేదు. అందుచేతనే వారి దృక్పథం కొంతవరకు లోపభూయిష్టమై వారు ప్రపంచ సమస్యల తీవ్రతను సమగ్రంగా అర్థం చేసుకో లేకుండా వున్నారు.

"యూరప్‌లో జరిగే సంఘటనల ప్రభావం ఆసియా వ్యవహారాలపైన, ఆసియాలో వచ్చే సంఘటనల ప్రభావం యూరప్ వ్యవహారాలపైన వుండక తప్పదు.

"ఆసియాలో పరిస్థితులు విశేషంగా మార్పు చెందాయి. ఇండియా ప్రస్తుతం అనేక విధములైన క్లిష్టతర సమస్యలను ఎదుర్కొంటున్నది అయితే, ఇండియా అతిప్రాచీనమైన దేశమైనప్పటికి దాని ప్రజల రక్తనాళాలలో యువక రక్తం ఉరకలు వేస్తున్నది. వారు అత్యంతధైర్యోత్సాహ బలసంపన్నులు.

"ఇండియా ఇదివరలో అనేకవిధములైన పెద్ద పోరాటాలను చేయబోలేదు అనేక సందర్భాలలో దాని ప్రయత్నాలు నిష్ఫలం కాకపోలేదు. ఏమైతే నేమి, అవిరళంగా పడుతూ, లేస్తూ వున్నప్పటికి ఇండియా నిస్పృహ అనేది ఎరుగదు అభ్యుదయ మార్గాలలో పురోగమించడానికి దానికి అపారమైనశక్తి సంపదవున్నది.

"గత ఇరవై, ముప్పై సంవత్సరాలుగా ఇండియా పోరాటాలు జరిగినప్పటికి గాంధి మహాత్ముని నాయకత్వంకింద వాటి వెంటనే నవరించుకొని పురోగమించడానికి అవసరమైన అపూర్వశక్తిని సంపాదించుకొన్నది.

"గత ముప్పై సంవత్సరాల నాటి భారతదేశ చరిత్రను పరిశీలించినట్లయితే, బ్రిటిష్‌వారితో సంఘర్షణ వచ్చిన ప్రతి సందర్భంలో నూ కూడా అప్పటి జాతీయోద్యమం పూర్తిగా నశించిపోయే పరిస్థితి ఏర్పడిందా అనే సందేహం తోచేవరకు వచ్చినప్పటికి, ఆ వెనువెంటనే ఆ ఉద్యమం పునరుజ్జీవితమై మరింత పరిపుష్టంగా కొనసాగినట్లు స్పష్టంకాగలదు.

"దీనికి అనేక కారణాలు వున్నప్పటికి ప్రతిఘటనోద్యమాన్ని అయ్యప్రతంగా నడిపేనిమిత్తం గాంధిమహాత్ముడు కనిపెట్టి, ఉపదేశించిన అమోఘమైన విధానం వీటిలో అత్యంత ముఖ్యమైనది ఈవిధానంవల్ల విజయం చేకూరవచ్చు, చేకూరకపోవచ్చు, కాని ఇది ఓటమి నెన్నడు ఎరుగదు అందుచేతనే ఏనాటికైనా అంతిమవిజయ సాధనకు ఇదే మూలాధారంకాక తప్పదు

"క్రిందటితరంలో ప్రపంచంలో రెండు మహాభయంకర యుద్ధాలు వచ్చి పోయాయి అయితేనేమి, వీటి ఫలితంగా ప్రపంచం ఏ గుణపాఠాన్ని నేర్చుకొని వుండలేదు దీనినిబట్టి బుద్ధి వికాసం విషయంలో మానవుడు, ముఖ్యంగా ప్రపంచ ప్రజల భవితవ్యాన్ని తీర్చి దిద్దవలసిన రాజనీతిజ్ఞులు ఎంతగా వెనుక పడివున్నారో మనకు విశదం కాగలదు.

"ప్రస్తుతం ప్రపంచ రాజకీయరంగంలో తప్పులు చేయడంలో నేమి, అక్రమకార్యాలను ఆచరించడంలో నేమి పెద్ద పోటీజరుగుతున్నట్లు మనకు తోచక మానదు.

"మనం ఆచరించే ప్రతికార్యానికి ఒక ఫలితం వుంటుంది. ఆచరించే కార్యం అక్రమమైనదైతే దాని ఫలితంకూడా అక్రమమైనదే అయి వుంటుంది.

"కొన్ని కొన్ని సందర్భాలలో ఈ మార్గం మంచిది, ఇది చెడ్డది అని నిర్ణయించుకోగలగడం చాలా కష్టం. ఒక్కొక్కప్పుడు ఒక సమస్యకు రెండే రెండు పరిష్కార మార్గాలుంటేవి, అవి రెండూకూడా కీడుతెచ్చేవే అయివున్నప్పుడు వాటిలో కొంత తక్కువ అరిష్టాన్ని తెచ్చిపెట్టగల మార్గాన్ని ఎంచుకోవలసివుంటుంది.

"ఇట్టి సందర్భాలలో దౌర్జన్య విద్వేషాలకు ఒడిగట్టడంవల్లగాని, పాపకార్యాలకు పూనడం వల్లగాని అణుమాత్రంకూడా సత్ప్రయోజనం కలుగబోదని మనం ముఖ్యంగా గుర్తుంచుకోవలసివున్నది.

(మిగతా 3 వ పేజీలో)

గ్రీస్ మంత్రివర్గం పునర్నిర్మాణ సమస్య

విషమస్థితి యేర్పడగల సూచన

ఏథెన్సు, అక్టోబర్ 31—

గ్రీస్‌లో రాజకీయ విషమస్థితి యేర్పడగల ప్రమాదాన్ని తాత్కాలికంగానైనా తప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రస్తుతంగల లిబరల్, పాప్యులర్‌పార్టీల మిశ్రమ ప్రభుత్వంస్థానే అన్నిపక్షాలతోకూడిన మిశ్రమ ప్రభుత్వ స్థాపనావశ్యకత కలదని మాజీ ఉపప్రధాని సొఫోలిస్ వెనిజులాస్ పాల్‌రాజును గట్టిగా కోరగా, విషమపరిస్థితి యేర్పడగలదని భయపడ్డారు.

పాల్‌రాజు సలహా ననుసరించి రాజకీయ తగాదాలలో సంధిజరిగినట్లు ప్రకటించబడగలదని విశ్వసించారు. కాని, మిత్రరాజ్య సమితి సమావేశాలనుంచి ఉపప్రధాని కాన్‌స్టాంటిన్ సాల్డారిస్ ఈ వారంలో తిరిగిరాగానే రాజకీయసమస్య తిరిగి ఉత్పన్నం కాగలదని భావిస్తున్నారు.

గెరిల్లాల ముట్టడి

గెరిల్లావర్గాలు ఆథోస్ కొండలలోని ఒక గ్రామంపై ముట్టడి జరిపారు. కంచరగాడిదలను, ఆహారపదార్థాలను ఎత్తుకుపోయారు. సివిల్ గవర్నరును ఎత్తుకుపోడానికి కూడా ప్రయత్నాలు చేశారు కాని ఫలించలేదు.

గెరిల్లాలతో ఇతర ప్రాంతాలలో పోరాటం జరిగిందని ఒక ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

ఆంధ్రదేశానికి తుపాను ప్రమాదం

విపరీతంగా వర్షంకురిసే సూచన

మద్రాసు, నవంబర్ 1—

విశాఖపట్టణానికి 200 మైళ్ళదూరంలో ఆగ్నేయంగా బంగాళాఖాతంలో తుపాను ప్రారంభమైంది. కనక వాయవ్యంగా ఆంధ్రకోస్తాలో కాకినాడ - కళింగపట్నం మీదుగా అది వీచే సూచనలు వున్నవని వాతావరణ శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. వచ్చే 36 గంటలలో ఆంధ్రదేశంలో గాలితో తుపాను రాగల ప్రమాదం వున్నదని,విపరీతంగా వర్షం కురుస్తుందని కూడా ప్రకటించారు.

ఇండియానుంచి పంచదారను దిగుమతిచేయకూడదని పాకిస్థాన్ నిర్ణయించిందన్న వార్త అసత్యమని కరాచీ విలేఖరి వ్రాస్తున్నారు.

వింధ్యప్రదేశ్ రాజప్రముఖ్‌గా వున్న రీవా మహారాజా రెండులక్షల రూపాయలు గాంధీజీ జాతీయనిధికి, కాంగ్రెసు సంస్థకు రు. 51,111లు విరాళం ఇచ్చాడని అలహాబాదువార్త.

సమైక్య పటిష్ఠ భారతదేశ నిర్మాణం తన జీవితలక్ష్యమని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్ఘాటన

ప్రపంచం తలక్రిందులైనా, ఇండియా వ్యవహారాలలో పాకిస్థాన్ జోక్యాన్ని సహించబోమని హెచ్చరిక

బొంబాయి, అక్టోబర్ 30—

"ఇండియాను మనం ఏకరాజ్యం చేశాము. ఇక దాన్ని మనం బలపరచి, సమైక్యం ఘటించవలసి వున్నది. సుస్థిరమైన, బలవత్తరమైన, భాగ్యవంతమైన దేశంగా ఇండియాను అభివృద్ధిపరచి, ఎల్విధమైన ప్రమాదం వాటిల్లకుండా దానికి రక్షణ కల్పించాలని హృదయపూర్వకమైన నా ఆ కాంక్ష. ఈ లక్ష్యసిద్ధికే నా జీవిత శేషాన్ని అంకితం చేస్తున్నాను" అని తన 74 వ జన్మదినోత్సవ సందర్భంలో బొంబాయి రాష్ట్రకాంగ్రెస్ సంఘంవారు చేసిన సన్మానానికి బదులుచెబుతూ ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వుద్ఘాటించాడు.

ఇండియా ఆంతరంగిక వ్యవహారాలలో పాకిస్థాన్ పెక్కుమారులు జోక్యం కలిగించుకొన్న విషయమై ప్రస్తావిస్తూ, ఇట్టి చర్యలను ఇండియా ఇక సహించజాలదనీ, ఈ సందర్భంలో ఇండియా కాని, పాకిస్థాన్ కాని ఆ మాటకొస్తే, ప్రపంచమంతా నిర్మూలమై పోయినాసరే తాము లెక్క చెయ్యబోమనీ సర్దార్ పటేల్ తీవ్రంగా హెచ్చరించాడు. "ఇది ఇండియా పాల్పడిన దుష్కృత్యం" అని వేలు మడచి చూపించవలసిందని పాకిస్థాన్‌ను ఆయన సవాల్ చేశాడు.

నిజాం సమస్యనుగురించి ఇండియా తాత్కాలిక ప్రధాని ప్రస్తావిస్తూ, తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే బాధ్యత నిజాం ప్రజలపైనే కలదనీ,నిజాం నవాబ్‌ను గద్దెదించాలనే కనుక ప్రజలు నిర్ణయించే పక్షంలో బయటివా రెవరూ కూడా ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చజాలరనీ పక్కాణించాడు.

ఇండియాపై చర్చిల్ నిప్పులు కక్కుతున్న విషయమై ప్రసంగిస్తూ, ఇండియా నేడు స్వతంత్రమయిందనే విషయాన్ని బ్రిటిష్ మాజీప్రధాని విస్మరిస్తున్నాడనీ, ఇండియా రక్షణగురించి ప్రస్తావించేముందు ఇంగ్లండ్ రక్షణకు ఆయన పూనుకోవడం మంచిదనీ సర్దార్ పటేల్ అన్నాడు.

నానాటికీ హెచ్చిపోతున్న ఇన్‌ప్లేషన్ను అరికట్టవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ ఇండియా తాత్కాలిక ప్రధాని ఇలా అన్నాడు.

"కార్మిక ప్రయోజనాలకు భంగకరంగా పెట్టుబడిదారులను బలపరచడం నా అభిమతంకాదు. వర్తమాన కార్మికపరిస్థితులు అతి విషమంగావున్నవి, పెట్టుబడిదారులను తుదముట్టించే ప్రవృత్తిగనీ కార్మికులను అణచివేసే ప్రవృత్తిగానీ లేశమేను పెట్టుబడిదారులు, కార్మికులు పరస్పరాశ్రితులు. తమ సామర్థ్యసంపత్తిని, ప్రజ్ఞావిశేషాన్ని దేశావసరాల నిమిత్తం వినియోగించాలని పెట్టుబడిదారులకు నా విజ్ఞప్తి. లేనిపక్షంలో దేశమే కనుక నశించిపోతే తమ భోగభాగ్యాలన్నీ కలిసి ఒక్క నిముషమైనా వారిని కాచి, రక్షించలేవు.

అనంతరం బొంబాయి భవిష్యత్తును గురించి ప్రస్తావిస్తూ, దానినొక "బెరిన్ సమస్య"గా పరిణమింప జెయ్యవద్దని బొంబాయి ప్రజలకు సర్దార్ పటేల్ విజ్ఞప్తిచేశాడు.

"దాస్యం అనుభవించినన్నాళ్ళు మనం కలిసిమెలసి వున్నాము. స్వతంత్రత సిద్ధించిన పిమ్మట మనలో మనకు ఈ తగవులెందుకు?" అని ఆయన ప్రశ్నించాడు.

సర్దార్ ప్రసంగం

చౌపాటీలో జరిగిన ఈబహిరంగసభకు అయిదులక్షలమందికిపైగా ప్రజలు హాజరయ్యారు ఇటీవల బొంబాయిలో ఇంత పెద్దసభ ఎన్నడూ జరగలేదు.

తన 74 వ జన్మదినోత్సవ సందర్భంలో ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ పటేల్ అఖ్యుత్సాహంగా ప్రసంగిస్తూ ఇండియాను నేడు యెదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించి దానికి శాయశక్తులా కృషిచెయ్యవలసిందని బొంబాయిప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

ఇండియా సమస్యలన్నింటికీ బొంబాయి కీలకం. బొంబాయి మార్గదర్శకమైతే, ఇండియాలోని తక్కిన ప్రాంతాలు దానిని అనుసరించవచ్చు. నా పట్ల ప్రదర్శించిన ప్రేమాభిమానములకు బొంబాయి ప్రజలందరికీ నా కృతజ్ఞతను తెల్పుతున్నాను. మీ ఆదరానికి, ప్రేమాభిమానములకు నేను అర్హుడనే విషయం నిరూపించుకొంటాను. నేనిక కార్యరంగంనుంచి విశ్రమించి, విశ్రాంతి గైకోవలసిన వయస్సులో వున్నాను. కాని, జీవిత శేషాన్ని కూడా దేశసేవకే అంకితం చెయ్యాలని నా హృదయం ఉవ్విళ్ళూరుతున్నది. సుస్థిరమైన, బలవత్తరమైన భాగ్యవంతమైన దేశంగా ఇండియాను అభివృద్ధిపరచి, ఎల్విధమైన ప్రమాదం వాటిల్లకుండా దానికి రక్షణ కల్పించాలని హృదయపూర్వకమైన నా ఆ కాంక్ష. ఈ పవిత్ర కార్యసాధనకే నాజీవితశేషాన్ని అంకితమిస్తాను.

"గత సంవత్సరం ఇండియా ఎట్టి పరిస్థితులను యెదుర్కోవలసి వచ్చిందో మీకు తెలుసు పెక్కు క్లిష్ట సమస్యలను మనం యెదుర్కోవలసి వచ్చింది. కొన్ని కొన్ని సమయాలలో రేయింబవళ్ళు మనం అత్యంతతో భయసందేహాలతో కృషి చెయ్యవలసి వచ్చింది. ఎక్కడ కాలుజారి తప్పటడుగు వేస్తామో, అందువల్ల దేశానికి ఏమీ కీడుమూడుతుందో నని భీతితో బహు జాగరూకతతో మన మిన్నాళ్ళు కృషిచేస్తూ వచ్చాము. ఈ గండాలన్నీ గడచి మనం బయటపడలేమని తలపోసినవారు, విశ్వసించినవారుకూడా పెక్కుమంది వున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే, దేశవిభజనను నేను చాలా అయిష్టంగా అంగీకరించాను. దుఃఖభారంతో నా హృదయం క్రుంగిపోయింది. అంతరాంతరములయందలి నా మనఃప్రవృత్తులకు అది విరుద్ధం. మన జీవిత లక్ష్యానికి, మన ఆదర్శాలకు అది పూర్తిగా విరుద్ధం. కాని, మరొకవిధంగాచూస్తే, ఇష్టంగానే మనం దేశవిభజనను అంగీకరించాను. దాని పరిణామాలు ఎట్లుండగలవనే విషయాన్ని పూర్తిగా తరచిచూచిన పిమ్మటనే అంగీకరించాము. కలిసిమెలసి గతపరేశ బోయినప్పుడు విడిపోవడం మంచిదని మనం నిర్ణయించుకొన్నాము. ఇతర విధాల మనకు స్వాతంత్ర్యం లభించేదికాదు. దేశవిభజనను మనం ఆమోదించి వుండకపోతే, పరిస్థితులు యిప్పటికన్నా అధ్వాన్నమయ్యేవి. ఇక్కడ ఇక విభేదించే అరోజులలో మనం పరస్పరం తగవులాడుకొంటూ కాలం గడుపుతున్నాము. మన విభేదాలు పరిస్థితిని అవకాశంగా తీసుకొని మూడవ పక్షంవారు తమ పబ్బంగడుపుకోవటం మొదలుపెట్టారు. అందువల్ల స్వాతంత్ర్యసిద్ధికి మనం మూల్యాన్ని చెల్లించవలసివచ్చింది. సాధ్యమైనంత త్వరలో విదేశీయులు వైదొలగేటట్లయితే దానికి మూల్యంగా దేశవిభజనకు అంగీకరించవచ్చునని అప్పుడు మేము విశ్వసించాము. దేశవిభజనవల్ల మనం చాలా బాధలకు లోనయ్యాము. శరీరంలో ఒక అంగాన్ని ఖండించి వేసినట్లుంది. అందువల్ల చాలా రక్తం కారిపోయింది. కాని దేశవిభజనకు ఆమోదించి వుండకపోతే యేర్పడివుండే పరిస్థితులతో పోల్చిచూస్తే చాలా నయమని చెపాలి.

"అందువల్ల దేశ విభజనను అంగీకరించినందుకు నేనేమీ చింతించడంలేదు. దేశవిభజనకు పూర్వమున్న విధంగానే వ్యవహరిస్తూ, దేశవిభజనను అంగీకరించివుండకపోతే, మన మింకా పెక్కుదురవస్థలపాలై వుండేవాళ్ళమని ప్రభుత్వ నిర్వహణలో నేను పొందిన అనుభవాన్నిబట్టి ఇప్పుడిప్పుడు నేను విశ్వసించుకొంటున్నాను.

ఇండియా వ్యవహారాలలో పాకిస్థాన్ జోక్యం

పాకిస్థాన్ నాయకుల వైఖరిని గురించి ప్రస్తావిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నాడు:

'విరిగిన పాదంవలె పాకిస్థాన్ తమకు సిద్ధించిందని చెబుతూ, పాకిస్థాన్ నాయకులు కావటముతోనే దేశ విభజనకు అంగీకరించారు. వారు దురుద్దేశంతో వున్నారనీ, మనపట్ల అవిశ్వాసంతో వ్యవహరిస్తారనీ మాకు తెలుసు. అదే విజమైతే అదనుచిక్కినపుడు ఇండియాపై దండెత్తాలని వారు తలపోస్తున్నట్లయితే, అట్టి పరిస్థితిని యెదుర్కోవడానికి మనం సర్వసన్నద్ధంగా వుండాలని మేము గ్రహించాము. పాకిస్థాన్ సాధన యత్నంలోనే జయటివారితో వారు వున్నారు. పాకిస్థాన్ సిద్ధించిన పిమ్మట కూడా వారి దుష్కృత్యాలకు ఆ తోడ్పాటువుండి తీరుతుందని మనకు తెలుసు. అందువల్ల, మనదేశాన్ని సమైక్యపరచి సునంఘటితం చెయ్యడం అత్యావశ్యకమయింది.

(మిగతా 2 వ పేజీలో)

అతి త్వరలో పెట్టుబడి పోబోతున్నది
లలితకళా ప్రొడక్షన్స్ లిమిటెడ్ వారు నిర్మించు మహత్తర తెలుగు చిత్రము
పతివ్రత
నిర్మాణ సంధాతలు: శ్రీ మన్నవ రాధాకృష్ణశర్మ, శ్రీ అనుముల సుబ్రహ్మణ్యము (బళ్లారి) బి. ఎ. బి. ఎల్.
కవి: మన్నవ
నిర్వహణ: జి. యస్. రావు
దర్శకుడు: జగన్నాథ్
నిర్మాణశాఖ: శ్రీ యస్. వి. యస్. యస్. రామశాస్త్రి B. A. M. B. Sc. (U.S.A.) (Regd.)
వివరాలకు:—
లలితకళా ప్రొడక్షన్స్ లిమిటెడ్ అప్పునట్రోటు
మద్రాసు. — — బెజవాడ. — — బళ్లారి.

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే

అదనంగా వున్న మొక్క జొన్న, మొక్క జొన్న పిండి నరకుల పరిష్కారానికి టెండర్లు

మద్రాసు సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ ఆదేశానుసారం ఈ క్రింద సూచించిన చోట్లగల మొక్క జొన్నలను మొక్క జొన్న పిండిని పరిష్కారం చేయడానికి బహిరంగంగా టెండర్లను రాబట్టుచున్నాము.

రైల్వే స్టాక్ డిపో	పరిష్కారానికై ఉన్న సరకు పరిమాణం దాదాపుగా (ఇంపీరియల్ మణుగులలో)
స్టాక్ డిపో	119 (మొక్క జొన్నలు)
రాయపురం	67 (మొక్క జొన్నపిండి)
స్టాక్ డిపో, బెజవాడ	817 (మొక్క జొన్నలు)
స్టాక్ డిపో, బళ్లారి	4243 (మొక్క జొన్నలు)

ఈ సరకులను కొనదలచినవారు కార్యాలయాలు పనిచేసే రోజులలో ఏ రోజునైనా పగలు 10 గంటలకు సాయంకాలం 4.30 గంటలకు మధ్య ఎప్పుడైనా ఆయా డిపోలవద్దకు వెళ్ళి సరకులను పరిశీలించవచ్చును.

టెండర్లు పెట్టుకునేవారు ఈ సరకులకు చెల్లించు ధరలను వేర్వేరుగా తెలియజేయాలి. వారు టెండర్లను వేర్వేరుగా సీల్డ్ కవర్లలో వుంచి, వాటిపై డిఎస్/ఓఆర్/541/డి/2 అని వ్రాసి, దాని ప్రక్కన "కొటేషన్ ఫర్ మెయిజ్" అనో, లేక "కొటేషన్ ఫర్ మెయిజ్ ఫ్లోర్" అనో వ్రాయాలి. ఈ టెండర్లు 15-11-48 వ గాని, అంతకు ముదుగాగాని, యీ క్రింది సంతకము దారుకు చేరాలి.

టెండరర్లు ఇంపీరియల్ మణుగు (82.28 పౌనులు) ఒకటికి ఎంతరేటు చెల్లిస్తారో సూచించాలి. ఈ రేటులో గోనెసంచి ఖరీదు కూడా చేరి వుండాలి. ఈ ఆఫీసుకు చేరిన టెండర్ల విషయంలో [illegible] బిడ్లను సరకును పరిశీలించి మీదనే ఖాయం చేయబడుతుంది. టెండర్లు ఆమోదింపబడినయెడల సరకు మేలిమి, నాసిరకాల విషయమై ఎవ్వరూ తిరస్కరించ జాలి విలులేదు. వారు ఏ డిపోనుండి సరకు తీసుకుంటారో, ఆ విషయాన్ని కూడా స్పష్టంగా సూచించాలి.

టెండర్ ఆమోదింపబడిన వ్యక్తి, మేము ఉత్తరువు జారీ చేసిన తేదీ లగాయతు వారంరోజుల లోపున చెల్లించవలసిన సొమ్మును చెల్లించి, సరకులను తీసుకుపోవడానికి స్వంత ఏర్పాటు చేసుకోవాలి. డిపో ప్రస్తుతం అమలులో వున్న ఛార్జీల ప్రకారం ఛార్జీలు విధింపబడుతాయి.

మద్రాసు. డిప్యూటీ జనరల్ మేనేజర్
29-10-48. (శ. ఎస్)

రైల్వే ఆఫీసుగుండా రికార్డు నుంచి

"(ప్రయాణీకుల) సర్వీసులు [illegible] 17-10-48 తేదీ రాత్రి వార్తలు-మద్రాసు [illegible] పొరపాటున విడుదలైనది. అందు [illegible] యితర [illegible] లేవు. దొరికినవారు వెంటనే [illegible] తెలియపర్చ ప్రార్థన—సెక్రటరీ."

సినిమా ఆపరేటర్ల పరీక్షకు గవర్నమెంటు బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్

19, వుడ్సురోడ్, మద్రాసు 2

సినిమా ఆపరేటర్ల పరీక్ష వచ్చే డిసెంబర్ 1948 [illegible] 24 వ తేదీ సోమవారంనాడు, ఆ తరువాత రోజులలోను మద్రాసులో జరుగుతుంది. దరఖాస్తులు చేరడానికి ఆఖరుతేదీ 15 డిసెంబర్ 1948.

అభ్యర్థులు లైసెన్సుగల ఒక సినిమా థియేటర్లో పూర్తిగా రెండు సంవత్సరాలు అప్రెంటిస్‌షిప్, లేక ఉద్యోగం చేసినవారైవుండాలి. వారు 1948 జనవరి 21 వ తేదీకి పూర్వమే బోర్డు నిబంధనల ప్రకారం ఆ రీతిగా రిజిస్టర్ కాబడి వుండాలి. అట్టి అభ్యర్థులును, ఇదివరకు పరీక్షలకు హాజరుకావడానికి అనుమతి పొందిన అభ్యర్థులును అప్లికేషన్ ఫారములకై వ్రాసుకోవచ్చును.

నిర్ణీతమైన అప్లికేషన్ ఫారములను, వాటికి సంబంధించిన వివరాలను, ఈ పరీక్షలకు హాజరు కావడానికి అర్హతగల అభ్యర్థులు "సెక్రటరీ, గవర్నమెంట్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ఫర్ సినిమా ఆపరేటర్స్, 19 వుడ్సురోడ్, మౌంట్ రోడ్, మద్రాసు. 2." విలాసానికి వ్రాసి పొందవచ్చును. వారు లిఖితరూపంగా అప్లికేషన్ ఫారములకై దరఖాస్తులు పంపడంతో, వారి ఉద్యోగం పేరును సూచించాలి దానితోపాటు వారి విలాసం వ్రాసి, తపాలాబిళ్ల అతికించిన కవర్ కూడా పంపాలి.

మద్రాసు.
1 నవంబర్ 1948. సెక్రటరీ.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

మద్రాసు కార్పొరేషన్‌కు చెందిన మెటర్నిటీ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ సెంటర్లలో కాంపౌండర్లుగా పనిచేయడానికి యోగ్యతగల స్త్రీలు దరఖాస్తులను పంపవచ్చును దరఖాస్తులలో వారు తమవయస్సు, విద్యాయోగ్యత, పూర్వానుభవం వగైరా సూచిస్తూ 15-11-1948 లోపున కమిషనరుకు చేరునట్లు వాటిని పంపాలి.

యోగ్యతాపత్రాలు, డిప్లోమా కాపీలను మాత్రం పంపించేద్దాలు. ఎంపికవున్న వారికి ప్రారంభంలో వేతనం రు. 35, వారిస్కేల్ రు 35-1-50 ప్లస్ రు. 18 డియర్‌నెస్ అలవెన్సు మరియు, నెలకు రు. 5/- ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వబడుతుంది.

రిపన్ బిల్డింగ్స్, సి. నరసింహమ్,
30 అక్టోబర్ 1948 కమిషనర్.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1948 నవంబర్ 2, మంగళవారం

నవ ప్రపంచం

"ప్రపంచం యూరప్, అమెరికా ఖండాలే కాదు" అని పాశ్చాత్య రాజకీయవేత్తలకు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పారిస్‌నుంచి చేసిన హెచ్చరిక సముచితమైనది మాత్రమేకాక, సమయోచితమైనది కూడా.

క్రీస్తుశకం పదహారవ శతాబ్దం నుంచి, ఇంచుమించుగా ఇరవయ్యో శతాబ్ది ప్రారంభం వరకు ప్రపంచ ప్రాబల్యం యూరప్ ఖండానిదే.

పదహారవ శతాబ్ద ప్రారంభంలో ఒక కొత్త ఆశ యూరప్‌లో చిగురించింది; ఒక కొత్త శక్తి దాన్ని ఆవహించింది; ఒక కొత్త గొంతు దాన్ని చీరింది; ఒక కొత్త గమ్యం దాన్ని కదిలించింది.

నాటినుంచి, నిన్న మొన్నటివరకు అది వెనుదిరిగి చూడలేదు. ముందుకు, మున్ముందుకు, అది సాగిపోయింది. కొండలు, అడవులు దాన్ని అడ్డలేదు. నదులు, సముద్రాలు దాన్ని అడ్డలేదు. భూమండలం అవధులతోనైనా అది ఆగలేదు. గగనమండలంలోకి కూడా విస్తరించింది; సముద్ర గర్వాన్ని కూడా సంశోధించి చూచింది.

ఈ మూడు శతాబ్దాలలో ఆర్థిక, సాంఘిక, వాణిజ్య, పారిశ్రామిక, రాజకీయ, వైజ్ఞానిక, సాంస్కృతికాదిరంగాలలో ప్రపంచ నాయకత్వం నిస్సందేహంగా దానిదే. ఆ నాయకత్వాన్ని అది స్వార్థసిద్ధికై క్రూరంగా వినియోగించి వుండవచ్చు; జాత్యహంకారంతో రాక్షసంగా ప్రయోగించి వుండవచ్చు. అయినా, ఈ సమయంలో దాని ప్రపంచ నాయకత్వాన్ని కాదనలేము.

స్వార్థం, క్రౌర్యం, జాత్యహంకారం, రాక్షసత్వం మొదలైనవి యుద్ధానికి, రక్తపాతానికి దారి తియ్యడం సహజం. అందువల్లనే యూరోపియన్ దేశాలమధ్య అనేక యుద్ధాలు తప్పలేదు; అశేష రక్తపాతం తప్పలేదు. అయినప్పటికీ, ఇటీవలివరకు యూరప్ పలుకే ప్రపంచానికి శాసనం.

కాగా, ఇరవయ్యో శతాబ్దంలో యూరప్ తన స్వార్థ కపటాలవల్ల, క్రౌర్య నైచ్యాలవల్ల అనివార్యం చేసుకున్న రెండు ప్రపంచ యుద్ధాలవల్ల ప్రపంచ ప్రాబల్యం అమెరికా ఖండానికి దక్కింది.

అయితే, ఈ పరిణామం ఇటీవలిదైనందున, ఇది నేటికీ పరిణతి నందనందున, ప్రపంచ నాయకత్వంలో యూరప్‌కు ఈనాడుకూడా కొంత భాగం లేకపోలేదు.

ప్రపంచంలో నేడు తమ మాటకు తిరుగులేనందునే యూరప్, అమెరికాలు తామే ప్రపంచమన్న దుర్భ్రమలో పడుతున్నవి.

యూరప్, అమెరికాలు పోగా మిగిలిన ప్రపంచం విస్తీర్ణమే అధికమైనది కావచ్చు. యూరోపియనులను, అమెరికనులను తీసివేయగా మిగిలిన మానవాళి సంఖ్యే అధికమైనది కావచ్చు. అయినా, యూరోపియన్, అమెరికన్ రాజకీయవేత్తలు తమ ఖండాలే ప్రపంచమైనట్టు, వాటి సమస్యలే ప్రపంచ సమస్యలైనట్టు భావిస్తున్నారు; తదనుగుణంగానే వర్తిస్తున్నారు.

ఈ ఖండాలకు చెందిన చరిత్రకారులు రచించిన ప్రపంచ చరిత్రలను చూడబోయినా, తమ రెండు ఖండాల కివ్వబడిన ప్రాధాన్యంలో శతాంశమైనా మిగిలిన ప్రపంచానికి కానరాదు. తుదకు హెచ్. జి. వెల్స్‌ను పోలిన విజ్ఞుడు సయితం ఈ ప్రమాదానికి అతీతుడు కాలేకపోయాడు.

ఇంతవరకు ఏమిజరిగినా, ఇక ముందు తామే ప్రపంచమైనట్లు యూరప్, అమెరికాలు సంచరిస్తే, వాటికి అధోగతి తప్పదు.

ఈ హెచ్చరిక మేము చేస్తున్నట్టిదికాదు; ప్రపంచ చరిత్రలోనే ఇది గర్భితమై వున్నది.

బాబిలోనియన్, ఈజిప్షియన్, గ్రీక్, రోమన్ మొదలైన నాగరికతలు నశించిపోవడానికేమి, చైనీస్, ఇండియన్ సభ్యతలు, కళలు తగ్గడానికేమి, తామే ప్రపంచమన్న దుర్బుద్ధిమే —లేదా, దురహంకారమే— కారణం కాదా?

పైగా, పదహారవ శతాబ్దిలో యూరప్ ఖండంలో ద్యోతకమైన అనిర్వచనీయ శక్తులే నేడు ఆసియాలో తలయెత్తుతున్నవి. ఈ కారణాన కూడా యూరప్, అమెరికాలు తామే ప్రపంచమైనట్టు సంచరించడం మానకపోతే, ముప్పును కొనితెచ్చుకోగలవు.

వియెన్నాలో అమెరికన్ అధికారి హత్య

ఒక యువతిని చితకగొట్టాతని రష్యన్ సైనికులపై ఆరోపణ

వియెన్నా, అక్టోబర్ 31— వియెన్నా వెలుపల రష్యన్ మండలంలో యూరప్ ఆర్థికోద్ధరణ శాఖకు చెందిన అమెరికన్ వుద్యోగి ఇర్వింగ్‌రాస్ తన మోటారులో దారుణంగా హత్య చేయబడ్డారు.

ఇతడు ఒక యువతి తనమోటారులో పోతుండగా నలుగురు రష్యన్ సైనికులు ఇతడురష్యన్ మండలంలోనికి కారును పట్టించేటట్లు చేశారని అనధికారవార్తలు తెల్పుతున్నాయి.

రష్యనులు ఈ యువతిని స్పృహతప్పేటట్లు కొట్టి కారునుంచి బయటపడవేశారనీ, నేటి మధ్యాహ్నంవరకు ఈమె తెలివిరాలేదనీ తెలుస్తున్నది.

మోటారుకారు [illegible] చేరాడు. రష్యనులు ఈ ప్రాంతానికి ఎవరినీ రానియ్యడంలేదు.

హైదరాబాదులో మిలిటరీ పరిపాలన

లండన్ "టైమ్స్" ప్రశంస

లండన్, నవంబర్ 1— హైదరాబాదులో ఇండియన్ మిలిటరీ పరిపాలకులు "విజ్ఞత" తో ప్రవర్తిస్తున్నారనీ, అక్కడి ముస్లిం మైనారిటీ వర్గంవారు హిందువులతోకలిసి అధికార నిర్వహణకు "సమాధాన" పడ్డారనీ లండన్ "టైమ్స్" నేడు ప్రకటించింది.

హైదరాబాదు పరిస్థితులు ఆశాపూరితంగా వున్నాయని వ్రాసి, ఇప్పటికీ చిక్కుగావున్న కొన్ని ప్రాంతాలు మినహా మిగతా సంస్థానం చక్కబడుతున్నదని ప్రకటించింది.

మద్రాసు, అక్టోబర్ 31— హోంగార్డ్సు మిత్ర సమితికి రాజాజీ హాల్‌లో శనివారం ఉదయం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ ప్రారంభోత్సవం చేశారు.

నగరా ప్రజలు సమిష్టిగా గాంధీజీ స్మారక నిధికి రూ. 11,000 వసూలుచేసి, జబ్బల్‌పూర్ నుంచి విమానంలో అక్కడకు వచ్చిన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు సమర్పణ చేశారు.

[illegible] నిర్బంధ ప్రాథమిక విద్యాబోధన ఫిబ్రవరినెలనుంచి ప్రారంభించడానికి ఏర్పాట్లు జరిగినట్లు షిల్లాంగ్ వార్త.

1 వ పేజీ తరువాయి

సర్దార్ పటేల్ వజ్రసంకల్పం

"స్వాతంత్ర్యసిద్ధి పిమ్మట సార్వభౌమాధికారం అంతరించిపోతుందనీ, క్రొత్త డొమినియన్‌లలో చేరడానికిగానీ, లేక స్వతంత్రంగా నిలిచిపోవడానికిగానీ సంస్థానాలకు స్వేచ్ఛవుంటుందనీ, దేశవిభజన ప్రణాళికలో ఒక షరతువున్నది కాని, చిన్నచిన్న సంస్థానాధిపతులందరికీ వున్నట్టుండి ఒక్క పెట్టున సార్వభౌమాధికారం సంక్రమిస్తుందని తలపోసిన అమాయకు లెవరూ వుండరు. నిజంగా అట్టి పరిస్థితి అత్యంత ప్రమాదభరితమైనది. దానికి మనం ఎన్నడు అంగీకరించేవాళ్ళంకాదు. ఈ తరుణంలోనే పెక్కుమంది సంస్థానాధిపతులు దేశభక్తి ప్రేరితులై మనతో కలిసిపోవడానికి నిశ్చయించుకొన్నారు.

"విడిగా వుండిపోదామని భావించినవారు కూడా మనతోనే కలవక తప్పిందికాదు. చివరకు మూడు సంస్థానాలు మాత్రం మిగిలిపోయాయి. — జూనాగడ్, హైదరాబాద్, కాశ్మీర్. — ఈ మూడు సంస్థానాల విషయంలో జోక్యం చేసుకోడానికి పాకిస్తాన్‌కు అవకాశం కలిగింది. దొంగలబారి నుండి మన అంతరంగిక వ్యవహారాలలో కల్పించుకోవలదని వారిని మనం హెచ్చరించాము. కాని, మన హెచ్చరికలను వారు పెడచెవిని పెట్టారు.

"జూనాగడ్ సంస్థానం పాకిస్థాన్‌లో చేరేటట్లు, జూనాగడ్ నవాబ్‌చే ప్రవేశ నియమావళిపై సంతకం చేయించారు. ఆ నవాబ్‌కు వారు ఆశ్రయ మిచ్చి, రక్షణ కల్పించవలసి వచ్చింది కూడా. కాని, పాకిస్థాన్‌లో అనుభవించే స్వాతంత్ర్యం కంటె ఇండియాలో కారాగారవాసం నయమని ఆయన తలపోస్తూ వుండగలడని నా విశ్వాసం.

"ఇదే తరుణంలో వారు కాశ్మీర్‌తో కూడా జోక్యం చేసుకొన్నారు. ఆ పోరాటం ఇంకా సాగుతూనేవున్నది. కొండజాతుల ప్రాంతాలలో పాకిస్థాన్‌కు విషమపరిస్థితులు యేర్పడినాయి. పొగ త్రాగవల్లనేమి, లంచాలవల్లనేమి, ఉత్తేజితవల్లనేమి ఆ సమస్యలను పరిష్కరింపజాలని పాకిస్థాన్ నాయకులు చివరకు వీరిని కాశ్మీర్‌పై పుసికొల్పారు. ముస్లిములు అత్యధిక సంఖ్యాకులుగల కాశ్మీర్ సంస్థానం విడిగా కాశ్మీర్‌లోకి చేరిపోవాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. అసలు మనం కాశ్మీర్‌లో ఎందుకువున్నామూ, అని వారు ఆశ్చర్యపడుతున్నారు. దీనికి సమాధానం చెప్పడం అతిసులభం. కాశ్మీర్ ప్రజలు మనతోర్పాటును కోరుతున్నారు. కనుకనే మనం అక్కడకు వెళ్లాము.

"కాశ్మీర్ ప్రజలకు ఇష్టంలేనిపక్షంలో మనం అక్కడ ఒక్క క్షణం కూడా వుండబోము. కాశ్మీర్ యుద్ధం ఇంకా సాగుతూనే వున్నది. ఆ యుద్ధంలో తనకేమీ జోక్యంలేదని పాకిస్థాన్ ప్రభుత్వం మొదట బుకాయించింది. తన సైనికులు అక్కడ పోరు సల్పుతున్నమాట వాస్తవమేనని యిప్పుడు అది అంగీకరిస్తున్నది.

"కాశ్మీర్‌లో దాని ప్రవర్తనకు పాకిస్థాన్ పరువు ప్రతిష్ఠలు మంట కలిసాయని చెప్పవచ్చు. కాని, హైదరాబాద్ సమస్యను అవకాశంగా తీసికొని తన పబ్బం గడుపు కొందామని అది చేసిన ప్రయత్నాలకంటె దాని పేరుప్రతిష్ఠలను భంగించేది మరొక టిలేదు.

"హైదరాబాద్‌తో పాకిస్థాన్‌కు స్వప్రయోజనాలేవీ లేనప్పటికీ ఆ రోజులలో హైదరాబాద్ ప్రధానిగా పనిచేసిన మీర్ లాయక్ అలీ నిజానికి పాకిస్థాన్ ప్రతినిధి. ఇతర సంస్థానాలకంటె హైదరాబాద్‌పట్ల మనం చాలా వుదారంగా ప్రవర్తించాము. హైదరాబాద్‌కు పెక్కువిధాల అనుకూలమైన యథాతథ ఒడంబడికకు మనం సమ్మతించాము. కాని, ఇదే తరుణంలో పాకిస్థాన్‌కు 20 కోట్ల రూపాయలను ఋణమివ్వడానికి హైదరాబాద్ ప్రభుత్వం రాయబారం చేసింది.

మౌంట్‌బాటెన్ విఫలయత్నం

"అయినప్పటికీ తన అభీష్టానుసారం నిజాం సమస్యను పరిష్కరించడానికి లార్డ్ మౌంట్‌బాటెన్‌కు అవకాశమిచ్చాము. చివరవరకు ఆయన ఆశతోనేవున్నారు. హైదరాబాద్‌కు స్వయంగావెళ్ళి. ఒడంబడికపై నిజాం చేత సంతకం చేయించాలనికూడా ఆయన తలపోశారు. కాని, ఆయన ఆశలు ఫలించలేదు. విఫలమనోరథుడై, విచారంతో ఆయన వెళ్ళిపోయారు.

"లార్డ్ మౌంట్‌బాటెన్ నిష్క్రమణ పిమ్మట మనకు తోచిన విధంగా మనం నిజాం సమస్యను పరిష్కరించుకోవలసి వచ్చింది. హైదరాబాద్‌కు పాకిస్థాన్ పెక్కు విధాల తోడ్పడుతున్నదని మనకు తెలుసు. ఇంగ్లండ్‌లోకూడా కొందరు మనపట్ల శత్రుభావం వహించి అవలంబించి, ఈ వివాదాన్ని గురించి మిత్రరాజ్య సమితికి ఫిర్యాదు చెయ్యాలని రహస్యంగా మంత్రాంగం చేశారు. గోవాను అమ్మే విషయమై రాయబారాలుకూడా జరిగినాయి. హైదరాబాద్‌కు దొంగతనంగా ఆయుధాల సరఫరా జరిగింది.

నిస్సహాయుడు నిజాం

"దివిసంతకు ఎవరు బాధ్యులనే విషయాన్ని ఇప్పుడప్పుడే తేల్చి చెప్పలేము. ఆతడుల చేతులలో తాను బందీఅయిపోయానని నవాబ్ చెబుతున్నాడు. మిత్రరాజ్యసమితిలో ఈ వివాదాన్ని కొనసాగించడం తనకు యిష్టంలేదనీ, ఫిర్యాదును వుపసంహరించుకొంటూ మిత్రరాజ్యసమితికి తానొక లేఖ వ్రాశానని నేడు ఆయన చెబుతున్నారు. నవాబ్ పేరటగల స్టర్లింగ్ నిల్వలన్నిటినీ ఆయన ప్రతినిధులు పాకిస్థాన్‌కు తరలించి వేశారు. తమ కుటుంబాలను వారు పాకిస్థాన్‌కు తరలించి వేశారు. ఇన్ని జరిగిన తర్వాత కూడా సహృద్భావమనీ, ఇరుగుపొరుగుతనమనీ, ప్రేమాభిమానాలనీ పాకిస్థాన్ ధర్మపన్నాలు చెబుతున్నది. అదంతా అర్థంలేని ప్రసంగం.

"ఇండియా మంచిబుద్ధితో చేసిన ఒక్క కృత్యాన్ని అయినా వేలుపెట్టి చూపించవలసిందని పాకిస్థాన్‌ను సవాల్ చేస్తున్నాను. వారలా చూపిస్తే, దానికి తగ్గ సమాధానం మనం యివ్వవచ్చు, కాని, అంతరంగిక వ్యవహారాలలో వారి జోక్యాన్ని మనమిక సహించజాలము. ఈ సందర్భంలో ఇండియాకాని, పాకిస్థాన్‌కాని ఆ మాట గ్రాస్తే. ప్రపంచమంతా నిర్మూలమైపోయినాసరే, మనం తక్క చెయ్యము. పాకిస్థాన్ తన గోతిని తానే త్రవ్వుకోదలచుకొంటే, అందుకు దానికి పూర్తిగా స్వేచ్ఛవున్నది.

హైదరాబాద్ భావి

హైదరాబాద్ సమస్యా పరిష్కారం గురించి ప్రస్తావిస్తూ, సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"హైదరాబాద్ సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి సరిహద్దుగా వున్న రాష్ట్రాలలో కలిపివెయ్యాలని కొందరు సూచిస్తున్నారు. నిజాం నవాబ్‌ను గద్దెదించాలని కొందరు, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని నెలకొల్పితే చాలని కొందరు సూచిస్తున్నారు.

"ప్రస్తుతానికి మనకు ప్రతివారు చెప్పేదే విని, సమయం వచ్చినప్పుడు ఆయా సూచనలను పరిశీలించవలసి వున్నది. కాని, ఒకటిమాత్రం స్పష్టం. హైదరాబాద్ ప్రజల ప్రయోజనాలకు ఏది క్షేమకరమో, హైదరాబాద్ ప్రజలు దేనిని వాంఛిస్తారో దానికే మనం తోడ్పడతాము. ఈ మధ్యవర్తిత్వ విషయమై నిర్ణయించుకోవలసిన బాధ్యత నిజాం ప్రజలపైనే వున్నది. నవాబ్‌ను గద్దెదించాలనే కనుక ప్రజలు నిర్ణయించే పక్షంలో బయటివా రెవరూ ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చజాలరు. ఇది గృహకృత్య విషయం. దీంట్లో బ్రిటిష్ జోక్యం చేసుకొనే అతని తలదన్ని నవాబ్లు కల్పించుకొన్నా సహించేది లేదు.

"కాశ్మీర్‌కు మనం ఎందుకు వెళ్ళామని కొందరు ప్రశ్నిస్తున్నారు. దీనికి సమాధానం విస్పష్టంగా కనిపిస్తూనే వున్నది. కాశ్మీర్ ముస్లిములు మనలను వెళ్ళిపొమ్మంటే మనం అలాగా వచ్చేస్తాము. అంతే నేకాని కాశ్మీరీలను పూరకే శత్రువులచేతికి విడిచిపెట్టి అక్కడనుంచి వైదొలగబోము. టోరీలు కానీ, లిబరల్సుకానీ, బయటి వారు మరెవరైనా కానీ ఈ విషయంలో జోక్యం చేసుకోజాలరు. కాశ్మీర్ ప్రజాప్రయోజనాలకు విరుద్ధంగా వారు చెప్పే సలహాలను వినిపించుకోబోము. ఇప్పటికి కూడా, ప్రతివిషయంలోను కల్పించుకోవాలని వారు ప్రయత్నిస్తున్నారు. ఇండియా నేడు స్వతంత్రమయిందని వారు గ్రహిస్తున్నట్లులేదు. అది వారు గ్రహించినంతకాలం వారితోకలసి మెలసి గడపడం మనకు సాధ్యం కాదు."

"పరస్పరం ప్రేమాభిమానాలు కలిగివుంటూ, ఒకరిపై ఒకరు దూలాలువిసురుకోవడం అసాధ్యమైన విషయం. కామన్‌వెల్తులోనే మనం వుండిపోవాలని వారి ఆకాంక్ష. ఇండియా శ్రేయస్సు దృష్ట్యా ఆ విషయాన్ని మనం నిర్ణయించుకొంటాము.

చర్చిల్ దుర్బుద్ధి

ఇండియాక్రమం తనవల్లనే సాధ్యమవుతుందని చర్చిల్ భావించేటట్లయితే, ఆయనను ఆ దుర్బుద్ధిలోనే వుండనివ్వండి. ముందు ఆయన ఇంగ్లండును రక్షించుకోవడం మంచిది. సత్యం, ప్రేమ, న్యాయం — ఈ మూడు సూత్రాలేనేడు ప్రపంచాన్ని రక్షింప గలిగినవి. ఇక ప్రపంచం తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని భరించజాలదు. చర్చిల్ దివాణాత్మక పద్ధతి. నేటి కల్లోల ప్రపంచానికి గాంధీ విధానమే శాంతి సామరస్యాలను చేకూర్చగలదు.

సమైక్య, పటిష్ఠభారత నిర్మాణ మహత్కార్యసాధన

ప్రస్తుతం ప్రభుత్వాన్ని యెదుర్కొంటున్న క్లిష్టసమస్యలను గురించి ప్రస్తావిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు,

"దేశ విభజన జరిగిన వెంటనే ఇండియాను ఎన్నో క్లిష్టపరిస్థితులు ఎదుర్కొన్నాయి. ఇండియా ప్రతిష్ఠకు కళంకం కలిగింది. కాశ్మీర్ సమస్యకంటె హైదరాబాదు సమస్య చాలా విషమంగా పరిణమించింది. దాని మూలాన, దేశంలోని వాతావరణమంతా మారిపోవడమే దీనికి కారణం. విద్వేషాలు ప్రబలిపోయాయి. గాంధీజీ హత్యజరిగింది. ఈ విషాద సంఘటన మూలంగా మనకు కలిగినహాని ఇంతా అంతా కాదు. ఆయన సలహాలు, మార్గదర్శకత్వం, అన్నిటి కంటె మించి ఆయన ఆశీర్వబలం మనకు అత్యవసరమయిన తరుణంలో మన మధ్య నుంచి ఆయన తిరోహితుడయ్యారు. కాని, ఆయన దృష్ట్యా, ప్రపంచ దృష్ట్యా చూస్తే ఆయన నిర్యాణం ఒక విధంగా లాభదాయకమేనని చెప్పాలి. నామటుకు నేను అట్టి మరణాన్నే కోరుకొంటున్నాను. అయినప్పటికీ ఆ దుష్కృత్యానికి పాల్పడ్డవారు మాత్రం పశ్చాత్తాపం చెందకతప్పదు. ఈ ప్రమాదాలన్నీ మనం గడచి బయటపడ్డాము. ఈ ప్రమాదాలను వీలైనంతవరకు స్వప్రయోజనానుగుణంగా మనం వినియోగించుకొన్నాము. ఇండియాకు శాంతి సామరస్యాలను చేకూర్చాము. గాంధీజీ నిర్యాణానంతరం దేశంలో కలిగిన పరిణామం వల్లనే హైదరాబాద్‌పై పోలీసుచర్య సందర్భంలో శాంతిభద్రతలకు రక్షణకలిగింది. నేడు ప్రజలలో పరస్పర విశ్వాసం కానవస్తున్నది. పాకిస్థాన్ ఇకముందు మన విషయంలో జోక్యం చేసుకోకూడదనే మనం వాంఛిస్తున్నాము వారు జోక్యం చేసుకోవడం మానుకొంటే ముస్లిములలో ఆత్మత, భయసందేహాలు కలుగవన్నమాట. శాంతి సంస్థాపనకే ఇక కృషిచెయ్యాలని మనం ప్రయత్నిస్తున్నాము. ఇండియాను మనం ఏకరాజ్యం చేశాము. ఇక దానిని సమైక్యం, పటిష్ఠం చెయ్యవలసివున్నది. శాంతి భద్రతలను, సుపరిపాలనను మనం నెలకొల్పాలి.

"మనం సక్రమంగా వ్యవహరించకపోతే చిక్కులు తప్పవు. గాంధీజీ నిర్యాణానంతరం కొల్హాపూర్‌లో ఏమి జరిగిందో చూడండి. ఈ సందర్భంలో నియమించబడిన విచారణ సంఘం దర్యాప్తుచేసి. మంత్రివర్గ పెద్దలాహినాలు చేసిందని నిర్ణయించింది. ఇతర ప్రాంతాలలోకూడా ఇలాగే జరిగితే స్వరాజ్యంకంటె బ్రిటిష్ ప్రభుత్వమే నయమని ప్రజలు భావించుకొంటారు.

"స్వాతంత్ర్యం సిద్ధించిన ప్రథమ సంవత్సరంలో యెదుర్కొన్న ప్రమాదాలను ఇండియా గడచి బయటపడింది.

"అయితే ఇక ప్రారంభం కావలసివున్నది. విదేశీ పాలకులనుంచి మనం ప్రభుత్వాన్ని స్వాధీనంచేసుకొన్నాము. కాని, దానిని నిర్వహించే విషయమై మనం ఆలోచించుకొని, దానికి తగు ఏర్పాట్లు చెయ్యవలసి వున్నది. మహాత్ముని కార్యాన్ని మనం నిర్వర్తించవలసివున్నది. ఈపని పరశడానికి కూడా మనకిప్పుడు తీరికలేదు. లేబరు జనులు పనిచేసేనే మనకృషి తృప్తికరంగా సాగుతుంది. మన సరిహద్దులలో ఏమిజరుగుతున్నదో చూడండి. బర్మా, మలయా, ఇండోనీసియా, చైనాలలో నేడు శాంతిలేదు. మన పొరుగురాజ్యం మనపై కన్ను వేసివున్నది. చిత్తశుద్ధి, పవిత్రాంతఃకరణలేని దేశమది.

"ఈ పరిస్థితులలో, ఈ సమస్యను పరిష్కరించడానికి నా సూచన ఏమిటో బొంబాయి పౌరులకు తెలియపరచ దలచుకున్నాను. ఇకముంది సంకుచితమైన రాష్ట్రీయవాదానికి స్వస్తిచెప్పండి. ఒకవేళ మీరు రాష్ట్రీయ వాదాన్ని అవలంబిస్తున్నా కొంచెం నిగ్రహంతో మాట్లాడడం ఎంతో అవసరం. బొంబాయి సమస్య కేవలం సమస్యవలె పరిణమింపగలదనడం బుద్ధిహీనత వివేకం. మనం అందరం చిత్తం వచ్చినట్టు మాట్లాడుతూ వాతావరణాన్ని విషకలుషితం చేసి వేసే టట్లయితే, ఇండియా సర్వనాశనమైపోతుంది "సిరిగా మోకాలద్దుపెట్టి" నట్టవుతుంది.

పూర్వకాలంగా వున్నప్పుడు మనకు పరస్పరం గౌరవం, ఆప్యాయత వుండేది. పరాధీన పరిస్థితులలో మనం పరస్పరం కలిసే వున్నాము. ఇప్పుడు స్వతంత్రులమైనాక, మనం ఎందుకు కలహించుకోవాలి?

మన గత చరిత్రను ఒక్కసారి సంస్మరించుకొనండి. కేవలం పరస్పర విభేదాలలో, భాతృహత్యలకు, పితృహత్యలకు పూనుకోవడంచేతనే మన సామ్రాజ్యాలు పోయినవి. స్వతంత్రం వచ్చిన తరువాత మనం కలహించుకొని, దీన్ని కాస్త వమ్ముచేస్తే, భవిష్యత్సంతతులవారు మనలను తిట్టుకుంటారు. కేవలం మనలను మనమే పొగడుకుంటూ కూర్చోవలేము. మనకు వున్న సహజ సంపదలపై ఆధిపత్యం సంపాదించుకోవాలి. లేకపోతే మన మొఖానికి దారిద్ర్యమే గతి కాగలదు.

ఇంతకీ మనం అందరం నేడు ఎదుర్కొనవలసిన క్లిష్ట సమస్య ఏమిటి? ఇండియాలో శాంతిభద్రతల సంరక్షణకాదా? కొంచెం శాంతిని నిలవడానికి మనకు అవకాశం కలిగింది. ఇప్పుడు మన పునాదులను మనం గట్టిపరచుకోవాలి. పరస్పర ప్రేమ, విశ్వాసాలవల్ల మాత్రమే ఇండియా అఖండమై, సుదృఢంగా వర్ధిల్లగలదు.

ఆతరువాత మనం ఎదుర్కొవలసిన మరొక మహాక్లిష్ట సమస్య ఇన్‌ఫ్లేషన్. మనకు చాలినంతగా మనం పెరిపి మనదేశంలో ఉత్పత్తి చెయ్యడంలేదు, అందుకోసం కోటానుకోట్ల సొమ్ము పోసివిదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసివున్నది. మనం వాటి రవాణాకోసమే అనేకకోట్ల రూపాయలను పొయ్యవలసి వస్తున్నది. మనం క్రొత్త వివేకంతో కొత్తనౌకలను నిర్మించినా లేక ఖరీదు చేసినా ఈ డబ్బు అంతా ఆదా అయ్యేదికదా. మనకు చాలినంత గుడ్డను మనం ఉత్పత్తి చెయ్యడంలేదు. మనకు తినడానికింది కట్టడానికి బట్ట కావలసినంతవుంటే శాంతిగా బ్రతుకవచ్చు. ఇతర విషయాలను ఆవేశనే బైనాతేలికగా భరించవచ్చు. ఒకవేళ మనం చాలినంత ఉత్పత్తిని కొనసాగించినా, దాన్ని అందరికి పంచడంలో ఎన్నో చిక్కులు ఏర్పడుతున్నవి. మనం కంట్రోల్సును అమలుజరిపితే మనకు ప్రతిపక్షం ఎక్కువ అవుతుంది. ఆలాగని మనం కంట్రోల్సును ఎత్తివేస్తే ధరలు పెరిగిపోవడమే కాకుండా. అక్రమవ్యాపారులు ఇది అదనుగాచూచి రాసులు, రాసులు లాభాలు గుంజడానికి ప్రయత్నిస్తున్నారు, దేశంలో శాంతిభద్రతలను సంరక్షించి, సౌభాగ్యవంతం చెయ్యడానికి శైశవావస్థలో వున్న ప్రభుత్వం ఏమి చెయ్యగలదో, చెయ్యవలసి వున్నదో మీరు ఈపాటికి గుర్తించే వుంటారను కుంటాను. ఇంతవరకు ఇండియా ప్రభుత్వం ఆధారపడివున్న "ఉక్కు-చట్రం" ఇప్పుడుతగ్గిపోయింది. దాని పని కావలసినంతవరకు అది బాగానే పనిచేసింది. మేము ప్రభుత్వాన్ని చేపట్టే సరికే ఈ చట్రం బ్రద్దలైంది, ఇందులో నూటికి 55 వంతుల ఉద్యోగాలను నిర్వహించే విదేశీయులు స్వదేశాలకు తిరిగిపోయారు. దేశవిభజనవల్ల ఈ వ్యవస్థ మరింత బలహీనమైపోయింది, మిగిలిన వారిలో అనేకమంది మన రాయబారులుగా విదేశాలకు వెళ్ళవలసి వచ్చింది. ఫలితంగా అతిస్వల్ప సంఖ్యాకులు మాత్రమే మనకు మిగిలారు. చాలమంది వారు పాతపద్ధతులలోనే వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. కాని పరిపాలనానుభవమున్నవారికే వారు ఏ పరిస్థితులలో పని చేస్తున్నదీ అర్థం కాగలదు. బయటివారికి వారిపని అర్థంకాదు. వారిలో అనేకమంది విశ్వాసపాత్రులు, దేశభక్తులు వున్నారు. వారందరు మాతో కలిసి అహోరాత్రులు పాటుపడుతున్నారు. వారు మనస్ఫూర్తిగా సహకరించడంవల్లనే, కాశ్మీర్‌లో సంస్థానాల రంగంలో ఇతరత్రా సాధించిన ఘన విజయాలు సుసాధ్యమైనవి. ఇవి అన్నీ మేము ఎదుర్కొంటున్న కష్టాలు. ఇందువల్ల మా మనోవ్యధకు మేరలేకుండా పోతున్నది. ఈ లోపాలను సవరించుకోడానికి మేము గట్టి ప్రయత్నం చేస్తున్నాం కాని ఇందుకు కొంతకాలం పట్టగలదు.

ప్రతిపక్షానికి తరుణంకాదు

మేము కంట్రోల్సును రద్దుచేసిన అందువల్ల ఏర్పడిన పరిస్థితులను పరిశీలించాము. దొంగలాభాలు పోసుకోదలచినవారు తమకు కావలసినంతా సంపాదించారు. వీరిలో కొందరు ఆదాయం పన్నుకూడా చెల్లించలేదు. ఆదాయం పన్ను చెల్లించవలసి వస్తుందనే భయంతో వారు తాము దాచిపెట్టుకున్న సంపదను బయటపెట్టడానికి సాహసించడంలేదు.

ఈలోగా ధరలు పెరిగిపోతూనాయి. కార్మికులు ఎక్కువ జీతాలు అడుగుతున్నారు, ప్రభుత్వోద్యోగులూ ఇదే పాట పాడుతున్నారు.

ఈ సంగతులు అన్నింటిని ఆలోచించి, ఇంకా సినిమాలో, చైనాలో, మలయాలో, బర్మాలో ఏమి జరుగుతున్నదో దానితో పోల్చిచూడండి ఈదేశాలకు గతి మన దేశానికి కూడా పట్టేటట్లయితే మనం సాధించిన స్వరాజ్యం నిష్ఫలం కాగలదు.

ఈ సమస్యలన్నింటికి మనం ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనవలసి వున్నది.

మన శక్తి సామర్థ్యాలను, సంపదను సమీకరించి దేశాన్ని ఈ కష్టాలనుండి గట్టెక్కించడం ఎలాగో ఆలోచించాలి. కార్మికులు, కర్షకులు, పేదలు, ధనికులు అందరూ ఇప్పటివలెనే పరిస్థితులు ఇలాగే వుండేటట్టయితే ఇండియా సర్వనాశనం కాక తప్పదనే సంగతిని గుర్తించవలసివున్నది. ఇండియా ఇప్పుడు శత్రువులను ఎదుర్కొంటున్నది.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు సేనల సంఖ్యను తగ్గించి వెయ్యవచ్చు నని భావించాము కాని, నిజానికి ఆ సంఖ్యను పెంచవలసి వున్నది బలమైన కేంద్రప్రభుత్వం, బలమైన సైన్యం ఇండియాకు ఎంతో అవసరం. హైదరాబాదులో ఆ సంస్థానాల ప్రధాని, మరొక విప్లవకారుడని చెప్పుకునే వ్యక్తి కలిసి ప్రారంభించిన అలజడులను మనం అణచివేశాము. అయితే, ఇందుకు ఏది కారణమో మనం దానిని గ్రహించవలసి వున్నది.

మనకు ప్రతిపక్షం వుండాలని ప్రజలు అంటున్నారు. యింతే ప్రతిపక్షం ఉండడానికి ఇది తరుణంకాదని సహకారం అత్యవసరమని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రస్తుతం ఇండియా సుస్థిరమై ఆసియా దేశాలకు సహజంగా నాయకత్వం వహించవలసివున్నది. అలాటి స్థితి ఏర్పడిన తరువాతనే మనం పరస్పరం వివాదపడడానికి అవకాశంవున్నది. మీరు నా సలహాను వినకపోతే, ఇండియా సర్వనాశనం కాక తప్పనట్లు కనబడుతున్నది.

"లాభాలు పోసుకోడానికి తరుణంకాదు"

ఈ సమస్యలను పరిష్కరించడంలో బొంబాయి నగరం ఎట్లాతోడ్పడగలదో వివరిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు.

"ఇండియాలో కీలకమైనప్రదేశంలో బొంబాయి నగరం వున్నది. మన ఆర్థిక వ్యవస్థ అంతా ఇప్పుడు అల్లకల్లోల పరిస్థితిలో వున్నది. ఈ పరిస్థితి మనం చక్కచేయక పోయినట్లయితే మన సైనిక వ్యవస్థకూడా శిథిలంకాక తప్పదు. మనకు డబ్బు కావాలి. మనకు సాధన సంపత్తి కావాలి. దేశంకోసం మనం సర్వస్వం త్యాగం చెయ్యవలసి వున్నది. లాభాలు పోసుకోడానికి ఇది తరుణం కాదు. ప్రతి కార్మికుడు, మిల్లు యజమాని, వ్యాపారి దానిని గుర్తించవలసి వున్నది. శ్రీ రామకృష్ణుని, స్వార్థరహిత సేవకు ఇది అదను."

మిల్లు యజమానులకు విజ్ఞప్తి

"పెట్టుబడిదారీ వ్యవస్థను [illegible] రనే తప్పుడు కబుర్లు విని [illegible] మిల్లు యజమానులకు విజ్ఞప్తిచేస్తున్నాను. మరొకరకం సంపద ఎక్కువైతే, ఆ సంపదను మరొకవిధంగా వినియోగం చెయ్యవచ్చు, అలాకాకపోతే దేశం సర్వనాశనం అయిపోతుంది.

అక్రమంగా లాభాలు తీస్తున్నారనే నిందలు మీరు ఒకప్పుడు [illegible] తప్పదు. మీరు స్వయంస్ఫూర్తిగా ఇచ్చిందులనే ఎదుర్కోవలసి వస్తున్నది. మీరు తిరిగి కంట్రోల్సు విధించడంవల్ల [illegible] వరకుల, వాటి గుమాస్తాలు కూడా [illegible] పోయారు.

మీ దమ్మిడీల ఎవరికి మేలు కలుగుతుంది? ఆలోచించండి మీ డబ్బు విదేశాలు [illegible] చేరడంలేదు. కేవలం మనదేశీయులే [illegible] తున్నది. మీరు బహిరంగంగా సంపాదించే పక్షంలో, ప్రభుత్వం [illegible] సంపాదించినా పరవాలేదు. ధరలు తగ్గించడానికి మీరు యథాశక్తి తోడ్పడవలసి వున్నది. ఇందుమీరే ఒక ఉత్తమాదర్శాన్ని ప్రారంభించవచ్చును. ప్రభుత్వం మీకు శత్రువుకాదు. మీ శ్రేయస్సుకు ఆటంకంగా వుండని [illegible] పెట్టుబడిదారీతనాన్ని వెంటనే మట్టుపెట్టవలసిందని నేనే ముందుగా ప్రభుత్వాన్ని అర్థించగలను. పరిశ్రమలను మీరు స్వయంగా నడపగలిగి నట్లయితేనే జాతీయం చెయ్యకపోవడం మంచిది. మన ప్రభుత్వాన్ని నిర్వహించడానికే తగుసిబ్బంది, చాలినంతధనం లేకున్నది. మన ఉద్యోగులను సంస్థానాలకుకూడా పంపవలసివున్నది. అయినా ఆ సంస్థాన ప్రభుత్వాలు సమర్థవంతంగా నిర్వహింపబడడంలేదు.

అందుచేత మనకోర్వున్న అవినీతి స్ఫూర్తిని నిర్మూలించుదాము. ఈ పనిచేసి సత్యము, ప్రేమ, న్యాయము ప్రబోధించిన గాంధీజీ ఆత్మకు శాంతి చేకూర్చుదాము. ధాన్యవివిధ సమృద్ధి సాధించగలిగిననాడు మన దేశంలో శాంతిభద్రతలను నెలకొల్పగలుగుతాము, ధరలు తగ్గిపోతే, ఇంకా ఎక్కువ సౌకర్యాలు కావాలని కోరడం సమంజసం కాదని కార్మికులే గుర్తిస్తారు. అంతేకాదు సమ్మెలు చెయ్యడంద్వారా వచ్చే నాయకత్వం అట్టే నిలబడబోదని వారు గుర్తించగలరు. కూడా కార్మికులకు హాని చెయ్యాలని కాని, యజమానులకు లాభం చెయ్యాలని కాని కాక మేము కేవలం దేశ శ్రేయస్సుదృష్ట్యా ప్రభుత్వ భారాన్ని వహించడానికి అంగీకరించాము.

యూరోపును పునరుద్ధరించడానికి ఇంగ్లండు, అమెరికాలు ఎంత గట్టి ప్రయత్నం చేస్తున్నవో ఒక్కసారి ఆలోచించండి. ముప్పై, నలభై లక్షల పౌనుల ఋణాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ప్రారంభించనున్నదనే సంగతిని మనం రెండు, మూడు రోజులక్రితం విన్నాము. నేను మేము ఋణం చెయ్యదలచుకుంటే, ఒక్కరూ ముందుకురారు. అందుకు కారణం ఆదాయం పన్ను ఎగవేసినందుకు ఎక్కడ సంజాయిషీ అడుగుతారో అనే భయమే.

దేశానికి మీ ఋణం తీర్చుకోండి

ఆదాయం పన్ను ఎగవేసేవారిని వెదకి పట్టుకొని శిక్షించడానికి తగు సిబ్బందిని నియమించాము. వారు ఒక ప్రశ్నావళిని జారీచేశారు. వీరు తమ దబ్బుసంతను కూడబెట్టుకోడానికి రెండు సంవత్సరాలు పట్టవచ్చును.

ఇందువల్ల ఎవ్వరికి కలిగే ప్రయోజనమేమీ లేదు. అందుచేత దేశానికి మీరు ఋణపడి వున్నదంతా తిరిగి ఇచ్చివెయ్యండి. ఈ సందర్భంలో మాకు తోడ్పడవలసినదని అనుభవజ్ఞులు అందరికి విజ్ఞప్తిచేస్తున్నాను యజమానులకు అనుభవమూ, సంపదా, తెలివీ కావలసినంతగా వున్నవి. వారు శక్తి సామర్థ్యాలను, సంపదను దేశంకోసం అర్పించవలసి వున్నది. అలాకాకపోతే, దేశం

[మిగతా 8 వ కాలంలో]

(7 వ కాలం తరువాయి)

సర్వనాశనమై పోయినప్పుడు వారి సంపద అంతా దమ్మిడీకి కొరగాదు."

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ, సర్దార్ పటేల్ శాంతి సామరస్యాలను నెలకొల్పవలసిందని బొంబాయి పౌరులకు విజ్ఞప్తిచేశారు. తరతరాలుగా శాంతి, సద్భావాలతో నివసిస్తున్నప్పుడు, గుజరాతీలు మహారాష్ట్రులు ఇప్పుడు మాత్రం శాంతి సామరస్యాలతో ఎందుకు నివసించలేరు.

మన అంతఃకలహాలను మనమే పరస్పర సౌహార్దాలతో పరిష్కరించుకుందాము. ఈసంకుచిత రాష్ట్రీయ తత్వానికి స్వస్తిచెప్పండి. విద్వేష ప్రచారానికి పూనుకొనకండి మనం ఇండియాను సుదృఢంగా నిర్మించవలసివున్నది. ప్రపంచంలో కొలది దేశాలు మాత్రమే ఇండియా అంతటి బలసంపత్తికలవి. ఇండియా శ్రేయస్సుకోసమే మనం తృప్తిని ఇతోధికం చెయ్యవలసివున్నది. మనం పరస్పరం సంప్రదించుకొని వ్యవహరించవలసి వున్నది. అప్పుడే మనం దేశానికి శక్తివంచన లేకుండా సేవ చేసినట్లు కాగలదు అప్పుడే మనం గాంధీజీ ఆశయాలను అనుసరించడానికి అర్హులం కాగలము.

మెడగాస్కర్‌లో ఫ్రెంచివారి ఘోర దమన నీతి

పారిస్, అక్టోబర్ 31—

క్రిందటి సంవత్సరం మెడగాస్కర్‌లో జాతీయ విప్లవం చేసిన సందర్భంగా విచ్ఛిన్నరాత్రి అంటనానారివో కోర్టువారు 26 మందికి 18 నెలలనుంచి పది సంవత్సరాలవరకు జెయిలుశిక్ష విధించారు.

ఇంకా పెక్కుమందిమీద నేరాలు ఋజువు కానందున వారిని విడిచిపెట్టారు.

ఈ 44 మందిపై విచారణ అక్టోబర్ 16 వ తేదీన ప్రారంభమైంది. గతసంవత్సరం విప్లవం సందర్భంగా విచారణ జరపబడ్డవారిలో వీరు రెండవ జట్టు.

మొదటిజట్టు వారిపై అక్టోబర్ 4 వ తేదీన విచారణ ముగిసింది. విప్లవ నాయకులనే ఆరోపణకుబట్టి ఆరుగురికి ఉరిశిక్షలను, మిగిలిన నలుగురికి యావజ్జీవం జెయిలుశిక్షను విధించారు.

అమెరికాలో ఎన్నికల సంరంభం

ప్రెసిడెంట్ ట్రూమన్ విశ్వయత్నాలు

వాషింగ్టన్, అక్టోబర్ 30—

మంగళవారంనాడు అమెరికన్ అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలలో తనకే వోట్లు యివ్వవలసిందని అమెరికన్ వోటర్లను అభ్యర్థించడానికై ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న రాత్రినుంచి విస్తృతమైన ప్రచారం ప్రారంభించారు.

ఎన్నికలలో విజయం పొందడానికి అనుకూలంగా ... ప్రెసిడెంట్ ట్రూమన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఇంతకుముందు ప్రయివేటుగా జరిగిన ఎన్నికల ... ట్రూమన్ ... నెగ్గగలరని సూచన అందింది.

బర్మా కల్లోలం:

కమ్యూనిస్టులతో కరెన్‌ల సంఘర్షణ

గబీన్‌లో స్వల్పంగా కొట్లాటలు

రంగూన్, అక్టోబర్ 31—

రంగూన్‌కు ఉత్తరాన 80 మైళ్లదూరంలో పెగు జిల్లాలో కమ్యూనిస్టులకు, సాయుధులైన కరెన్ జాతివారికి సంఘర్షణ జరిగిందని నేటి ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

రంగూన్ దక్షిణ ప్రాంతానికి ... స్వల్పంగా సంఘర్షణలు జరిగాయని. గబీన్ ప్రాంతంలో ... వున్న రెండు వర్గాల కమ్యూనిస్టులనుంచి సైనికులు ... అని కూడా ఈ ప్రకటన తెల్పుతున్నది.

ప్రధాని థాకిన్ నూ రంగూన్ ఆగమనం

బర్మా ప్రధానమంత్రి థాకిన్ నూ పదిరోజుల హైదరాబాదు పర్యటన ... నేడు రంగూనుకు తిరిగి వచ్చారు.

హైదరాబాదు వర్గం స్వాతంత్ర్యమైన కరెన్ రాష్ట్రం ... చేసిన విచారణసంఘం ... బర్మా అధ్యక్షుడు సావో ష్వేతైక్ ... జరుపుతున్నారు.

అబిసీనియాలో ఇండియన్ ప్రతినిధి

నియమించడం అవసరమని శ్రీమతి స్వామినాథన్ అభిభాషణ

మద్రాసు, అక్టోబర్ 31—

ఇటీవల అబిసీనియాకు వెళ్ళిన ఇండియన్ సుహృద్భావ సంఘం సభ్యురాలు శ్రీమతి అమ్ము స్వామినాథన్ గారిని ఇంటర్వ్యూ చెయ్యగా ఆమె ఇలా అన్నారు:

"అబిసీనియా, ఇండియాల మధ్య ఇతోధిక సాన్నిహిత్యాన్ని పోషించడానికై అబిసీనియాలో సాధ్యమైనంత త్వరలో ఇండియా ప్రతినిధిని నియమించాలని అక్కడి అధికారులు, తదితరులుకూడా తలపోస్తున్నారు."

ఇండియన్ సుహృద్భావ సంఘం కృషి విజయవంతమైనదని కూడా ఆమె చెప్పింది.

శ్రీమతి అమ్ము స్వామినాథన్‌గారు విమానంలో ఇక్కడికి నిన్న వచ్చారు. ఈ సంఘంలోని మిగిలిన యితర సభ్యులు, సర్దార్ కాంతిసింగ్, మిస్టర్ ఖాసీలు నిన్న ఉదయం ... చేరారు.

ప్రజాస్వామ్యంపై టర్కీ భక్తివిశ్వాసాలు

ప్రెసిడెంటు ట్రూమన్ సందేశం

వాషింగ్టన్, అక్టోబర్ 29—

ప్రపంచంలో నానావోట్ల ప్రజాస్వామికాలు నిర్దాక్షిణ్యంగా నేలపాలు చెయ్యబడుతూ వుండగా, వాటిని కాపాడాలనే టర్కీ దృఢ నిశ్చయాన్ని నేడు ప్రెసిడెంటు ట్రూమన్ ప్రశంసించారు.

టర్కిష్ రిపబ్లిక్ 25 వ స్థాపనదినోత్సవ సందర్భంగా అమెరికా సందేశాన్ని బ్రాడ్‌కాస్టుచేస్తూ ట్రూమన్ పైవిధంగా అన్నారు.

టర్కీకి అమెరికా సహాయంచేసే ప్రణాళిక సందర్భంగా ట్రూమన్ యిలా అన్నారు:

"ఈ ప్రణాళిక సందర్భంలో ఉభయదేశాల ... పరస్పరం సన్నిహిత సహకారాన్ని నెరపుకొంటూ వుండడం ఉభయదేశాలమధ్య మైత్రి ఇతోధిక మవుతున్నదనడానికి నిదర్శనం."

పాలస్తీనా: అన్ని రంగాలలోను సంగ్రామ విరమణ

ఇజ్రాయల్ సైనిక ప్రతినిధి ప్రకటన

పశ్చిమ గెలిలీ పూర్తిగా అరబ్ విముక్తమైందట

టెల్ అవీవ్, అక్టోబర్ 31—

పాలస్తీనాలోని అన్ని యుద్ధరంగాలలోను ఇప్పుడు ప్రశాంతంగా వున్నదని పాలస్తీనా మధ్యవర్తి పెట్టిన గడువుకు నేటి ఉదయం 11 గంటలకు ముందే ఉత్తర పాలస్తీనాలోకూడా యుద్ధం నిలిచిపోయిందని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి నేడు అన్నారు.

యుద్ధవిరమణ గడువు పూర్తి కావడానికి ఇంకా 15 నిమిషాలు వ్యవధివుండగా టైబీరియా సరస్సుకు వాయవ్యంగా వున్న ప్రాంతంలో యూదుబలాలు ముట్టడులు జరుపుతూనే వున్నవని నేటి సాయంకాలం హైఫాలో మిత్రరాజ్యసమితి పరిశీలకుడు అన్నారు.

యూదుబలాలు అప్పుడు లెబనాన్ భూభాగంలోని మీదున్ ఎన్‌రాబ్‌ను పట్టుకొని, లింట్‌లిర్ పైపుగా పురోగమిస్తున్నవని కూడా పరిశీలకుడు అన్నారు.

గెలిలీప్రాంతంనుంచి అరబ్‌లను పూర్తిగా తరిమివేసి, ఉత్తర పాలస్తీనాలో తమ ఆధిపత్యాన్ని ఏర్పాటుచేసుకొన్నామని యూదీయులు అన్నారు.

గెలిలీ రంగంలోని 6,000 మంది అరబ్ సైనిక ప్రతిఘటనను పూర్తిగా చెదరగొట్టామని కూడా ఇతడు అన్నారు.

శుక్రవారంనాడు ఉదయం మిత్రరాజ్య సమితి ఉత్తరువు ప్రకారం ఫౌజీఎల్ కావుక్‌జీ సేనలు ఉపసంహరించుకొనడానికి తిరస్కరించడంతో, వాటిపైన ఇజ్రాయల్ బలాలు సైనిక చర్యలు తీసుకొన్నవని ... ఇస్లాం దగ్గర యూదు, అరబ్ సైనికులమధ్య తీవ్ర సంఘర్షణలు జరిగినవని, అరబ్ సైనికులు అతి త్వరితంగా లెబనీస్ సరిహద్దుమీదుగా పైరొలగినారనీ ఇతడు అన్నారు.

ఆరబ్ లీగ్ కౌన్సిల్ సమావేశం

కెయిరో, అక్టోబర్ 31—

అరబ్ లీగ్ కౌన్సిల్ కమిటీ సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమయింది.

అరబ్ లీగ్‌లోని ఏడురాజ్యాల ప్రతినిధులు, గాజాలో ఏర్పడ్డ కొత్త పాలస్తీనా ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రధాని అహమ్మద్ హిల్మిపాషా, విదేశాంగమంత్రి జమాల్ హుస్సేనీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశానికి ఎమెన్ ప్రతినిధి అధ్యక్షత వహించి, ఎజెండాను ఆమోదించి, కొన్ని ఉపసంఘాలను నియమించారు.

"ఇజ్రాయల్ కు అన్యాయం"

మోర్గెంథా ప్రకటన

పారిస్, అక్టోబర్ 31—

ఇదివరకు అమెరికా కోశాంగశాఖమంత్రిగా వున్న మిస్టర్ హెన్రీ మోర్గెంథా పదిరోజులపాటు పాలస్తీనాలో పర్యటనచేసి, నేడు ఇక్కడకువచ్చిన పిదప ఒక ప్రకటనచేస్తూ, పాలస్తీనాలోగాని, మధ్యప్రాచ్యంలోగాని రష్యాకు ఏవిధమైన ... మిత్రరాజ్యసమితే వారితరఫునకూడా ... హరిస్తున్నదని అన్నారు.

తగిన అవకాశాలిచ్చే పక్షంలో ఇజ్రాయల్ ప్రభుత్వమే కమ్యూనిజం మధ్యప్రాచ్యానికి వ్యాపించకుండా జాగ్రత్తపడగలదన్నారు.

ఇజ్రాయల్‌పై అరబ్‌లు అనేక రంగాలలో ముట్టడులు జరుపుతున్నారనీ, ఇజ్రాయల్ సైన్యంలోని అనేకమంది సైనికులు ఇంకమించుగా ఆయుధాలు లేకుండానే పోరాడుతున్నారనీ ఆయన అన్నారు.

యూదీయుల విమానబలమంటూ ఏదీలేదని, పాతవి కొన్ని ఫ్రెంచి పిరంగులు, పాత ఓడలు కొన్ని కలవనీ, అరబ్‌లకు బ్రిటన్ ఆధునాతన ఆయుధసామగ్రిని సప్లయి చేస్తున్నదనీ అతడు అన్నారు.

బ్రిటన్ ఆయుధ సరఫరాలు నిలిపివేస్తే అరబ్ రాజ్యాలు ఒక్కక్షణమైనా నిలబడలే వన్నారు.

యూదు శరణార్థులకు వసతి సౌకర్యాలు కల్పించడానికి నెగెవ్ ఇజ్రాయల్‌కు వుండి తీరాలన్నారు.

నెగెవ్ రంగంలోని తమ స్థానాలనుంచి యూదు సైనికులు ఉపసంహరించుకొననిపక్షంలో ఆంక్షలు విధించాలన్న బ్రిటిష్ ప్రతిపాదనను బలపరచవలదని ప్రెసిడెంట్ ట్రూమన్ భద్రతాసంఘంలోని అమెరికన్ ప్రతినిధి వర్గాన్ని ఆదేశించడం అతి సమంజసమైన కార్యమనికూడా ఆయన అన్నారు.

ఆంక్షలు విధిస్తే ఇజ్రాయల్ పెట్రోల్‌ను రుమేనియానుంచి తెప్పించుకొంటుందని కూడా మిస్టర్ మోర్గెంథా సూచించారు.

ఆంక్షల విధింపు

అయిదు రాజ్యాల ఉపసంఘ తీర్మానం

పారిస్, అక్టోబర్ 30—

నెగెవ్ రంగంలో శాశ్వత శాంతిస్థాపనకు దోహదమివ్వదగు తీర్మానం తుది ముసాయిదాపై భద్రతాసంఘం నియమించిన అయిదు రాజ్యాల ఉపసంఘం నాలుగువోట్ల మెజారిటీతో అంగీకారానికి వచ్చినదని తెలుస్తున్నది.

అక్టోబర్ 14 వ తేదీనాటి స్థానాలకు ఉభయపక్షాల సేనలు ఉపసంహరించబడి, యుద్ధ విరమణ పర్యవేక్షణకు తగుఏర్పాట్లు జరగాలని ఈ తీర్మానం సూచిస్తున్నది.

ఈ తీర్మానం సూచనలను ... వుందని, ఒక భాగంగా ఉపసంహరణకు ఏపక్షమైనా నిరాకరిస్తే మిత్రరాజ్య ప్రణాళిక 41 వ సూత్రం ప్రకారం విధించదగు ఆంక్షలను భద్రతాసంఘం యోచించాలని తెలిపిందట.

ఇండొనీసియా సంభాషణలకు హటా అంగీకారం

బటేవియా, నవంబరు 1—

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్‌తో ఇండొనీసియన్ ప్రతిష్టంభనా పరిష్కారానికై సంభాషణలు జరపడానికి రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హటా అంగీకరించాడని రిపబ్లికన్ వార్తాసంస్థ అంటారా తెల్పుతున్నది.

కొలంబోచేరిన "డిల్లీ నౌక" రాయల్ ఇండియా నౌకాదళం వారిగౌరవార్థం జరిగినవిందులో లంకలో ఇండియా హైకమీషనర్ శ్రీ వి. వి. గిరి మొదలగు ప్రముఖులు పాల్గొన్నారని కొలంబో వార్త.

ఇండొనీసియా భవిష్యత్తు

రిపబ్లిక్ సమాధానంపట్ల డచ్‌ప్రభుత్వం అసంతృప్తి

యుద్ధమో, సమాధానమో తేలిపోగల చర్చలకు రమ్మని హటాకు డచ్ విదేశాంగమంత్రి ఆహ్వానం

బటేవియా, అక్టోబర్ 31—

ఇండొనీసియాలో రాజకీయ పరిష్కారాన్ని సాధించడంకోసం సంభాషణలను పునఃప్రారంభించడానికై జరిగిన ప్రతిపాదనలకు రిపబ్లిక్ పంపిన సమాధానం సంతృప్తికరంగా లేనట్లు డచ్ ప్రభుత్వం భావిస్తున్నదని తెలుస్తున్నది.

ఈ విషయాన్ని త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెర్లె కొక్రానే సంఘ కార్యదర్శి టి. జి. నారాయణన్‌తో రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాకు నిన్న విమానంలో వెళ్ళినపుడు తెలియజేశారట.

"యుద్ధమో, శాంతో" తేల్చివెయ్యదగు సంభాషణలు జరపడంకోసం డచ్ విదేశాంగమంత్రి స్టిక్కర్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హటాను బటేవియాకు రావలసినదిగా ఆహ్వానించాడని. ఈ ఆహ్వానాన్ని గురించి హటా యోచిస్తున్నాడని బటేవియాలోని రిపబ్లికన్‌వర్గాలవారు అన్నారు.

డచ్ ఇండొనీసియన్ సంభాషణల పునఃప్రారంభం విషయమై అమెరికన్ ప్రతినిధి మిస్టర్ మెర్లెకొక్రానే యత్నించాడని డచ్‌వారు ప్రతిపాదించిన సవరణలను రిపబ్లిక్‌కు, రిపబ్లిక్ సమాధానాన్ని డచ్‌వారికి తెలియజేశారు.

డచ్చి వర్గాలు తెలుపుతున్న దానినిబట్టి పశ్చిమ జావాలో యుద్ధవిరమణ సంధి షరతులపాలన చాలా అసంబద్ధంగావుంది, పరిస్థితులు విషమిస్తున్నట్లుగా తలపోస్తున్నారనీ వ్యక్తమౌతున్నది.

రాజకీయ పరిష్కారానికి సంప్రతింపులు పునఃప్రారంభించే విషయంలో తాను సిద్ధంగా వున్నట్లు డాక్టర్ స్టిక్కర్ హటాకు సూచించడమేగాక, యుద్ధవిరమణ సంధి షరతులను ... తప్పకుండా పాలించవలసినదిగా ఒత్తిడితెస్తున్నట్లు కొందరు అంటున్నారు.

ఈ షరతులను పాలించడం రిపబ్లిక్ శక్తికి మించిన విషయమనే గనక డాక్టర్ స్టిక్కర్ విశ్వసిస్తే డచ్‌సైన్యాలు బహుశా రిపబ్లిక్ రాజధానీ నగరంపై ముట్టడికి పూనుకోవచ్చునని ఒక ప్రముఖ రిపబ్లికన్ నాయకుడు అన్నాడు.

ఇప్పటికే రిపబ్లిక్ భూభాగంలో 15,000 మంది డచ్‌వారు ఖైదీలుగా వున్నారనే ఆరోపణను రిపబ్లిక్ సమాచారశాఖామంత్రివర్గం నేడు ఖండించింది.

డచ్‌వారిపై విప్లవానికి జపాన్ సైనికుని నియోగం

పశ్చిమ జావాలో డచ్‌వారికి వ్యతిరేకంగా 1948 జనవరిలో పెద్దపెట్టున విప్లవం జరపడానికి ఒక జాపనీస్ సైనికుడు నియమించబడినాడని నెదర్లెండ్సు సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

ఈ జాపనీస్ సైనికునిపేరు అవోకి అనీ, ఇతడు తన పేరును అబూబకర్‌గా మార్చుకొన్నాడనీ, ఇతనిని ఇటీవల సుకబోమీ దగ్గర డచ్ సైనికులు ఖైదీగా పట్టుకొన్నారనీ ఇతనికి జోగ్జకార్తానుంచే ఆదేశాలు వచ్చినవనీ కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఫ్రాన్సులో సమ్మెలు: మరింత తీవ్రరూపం ధరించగలసూచన

పారిస్, నవంబరు 1—

బొగ్గుగనుల కార్మికులు, రేవు కార్మికుల సమ్మెలతో కొట్టుమిట్టాడుతున్న ఫ్రెంచి ప్రభుత్వం మరొక సమ్మె ప్రమాదాన్ని ఎదుర్కొనవలసివుంటుంది.

జీతాలను హెచ్చించవలసిందని ఉక్కు, ఇనుము పరిశ్రమల కార్మికులు యిచ్చిన అల్టిమేటమును ప్రభుత్వం నిరాకరించడంచేత వచ్చేనెల మొదటి పైగా ఈ కార్మికులు సమ్మె చెయ్యడం జరగవచ్చు.

బొగ్గుగనుల కార్మికుల సమ్మెను బలపరుస్తూ ఇనుము, ఉక్కు పరిశ్రమల కార్మికులు సమ్మె చెయ్యాలని జనరల్ లేబర్ కాన్ఫెడరేషన్‌వారు ఆదేశించగలరని అనుకుంటున్నారు.

సెప్టెంబరులో కార్మికులకు నూటికి 15 వంతులు వేతనాలను ప్రభుత్వం హెచ్చించింది. అంతకంటె హెచ్చించరాదని ప్రభుత్వం నిశ్చయించుకొని, ఆ విషయమై పట్టుదలగావుంది.

కార్మికనాయకుల బర్తరఫ్

పారిస్, అక్టోబర్ 31—

ఫ్రెంచి సైనికులు గనులను స్వాధీనపరచుకొని, నౌకలనుంచి బొగ్గును దింపుతూవున్నారు. ఇది యిలావుండగా, సమ్మెలు జరగడానికి దోహదమిచ్చిన అధికారులను ప్రభుత్వం బర్తరఫ్ చెయ్యడాన్ని సాగిస్తూవుంది.

కమ్యూనిస్టుల ప్రాబల్యంలోగల బొగ్గుగని కార్మికుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి విక్టోరిన్ డుగ్వెట్, కార్యదర్శి లెపెస్టిన్ బ్లాస్‌లను బొగ్గు వుత్పత్తి సంఘంలో వారికిగల పదవులనుంచి ప్రభుత్వం బర్తరఫ్ చేసింది.

కమ్యూనిస్టుల ప్రాబల్యంలోగల రైల్వే కార్మికుల ఫెడరేషన్ కార్యదర్శి రేమండ్ టోర్నిమేన్‌ను కూడా నేషనల్ కోల్ బోర్డునుంచి ప్రభుత్వం బర్తరఫ్ చేసింది.

ఫ్రాన్సుకు దిగుమతి అవుతున్న బొగ్గును రైళ్ళలో తీసుకువెళ్ళవద్దని రైల్వే యూనియన్ వారు ప్రకటించిన పిమ్మట ఇతడు ఇదివరకే ఫ్రెంచి రైల్వేశాఖ డైరెక్టర్ పదవినుంచి బర్తరఫ్ చెయ్యబడ్డాడు.

మధ్యఫ్రాన్సులో ఇంకా సమ్మెదారుల వశంలోనే వున్న రెండు బొగ్గుగనులను నేటి వుదయం సైనికులు వశపరచుకున్నారు.

మార్సెయిల్స్‌లో నావికులసమ్మె ఎట్టి సంఘటనలులేక జరుగుతూనేవుంది.

మార్సెయిల్స్‌లో చిక్కుబడ్డ ప్రయాణీకులను ఉత్తరాఫ్రికా, కోర్సికాలకు విమానాలలో పంపుతున్నామని రవాణాశాఖ మంత్రివర్గం ప్రకటన తెల్పుతున్నది.

పశ్చిమ బెంగాలులో విదిన్ జపూర్‌లో మారుమూలన వున్న నాయిర్‌గట్ నుంచి కలకత్తాతో నరాసరి టెలిఫోన్ ఏర్పాట్లు జరిగినవని కలకత్తా విలేఖరి వ్రాస్తున్నాడు.

తూర్పు జర్మనీలో పోలీస్ దళం

బ్రిటన్, అమెరికాల ఆరోపణ అబద్ధమని రష్యా ప్రకటన

మాస్కో, అక్టోబర్ 31—

ఇటీవల రష్యనులు తూర్పు జర్మనీలో రెండు లక్షలమంది జర్మనులతో పెద్ద పోలీస్‌దళాన్ని ఏర్పాటు చేస్తున్నారంటూ బ్రిటన్, అమెరికాలు చేసిన ఆరోపణ పూర్తిగా అసంబద్ధమైనదని సోవియెట్ న్యూస్‌ఏజన్సీ "టాస్" ప్రకటించింది.

బ్లాక్‌మార్కెట్ వ్యాపారస్థులపైన స్పెక్యులేటర్లపైన చర్య తీసుకోడానికి, తమ మండలంలో ఆర్థిక వ్యవస్థను కాపాడుకోడానికి 10,000 మంది వరకు మాత్రమే పోలీస్‌దళం హెచ్చించబడిందని కూడా బెర్లిన్‌లోని సోవియట్ సమాచారశాఖను పేర్కొంటూ "టాస్" తెలియజేసింది.

బ్లాకేడ్‌ను బలివిని భగ్నం చెయ్యవలసింది

జర్మన్‌నాయకుని సూచన

బెర్లిన్, అక్టోబర్ 31—

బెర్లిన్‌లోని లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీ నాయకుడు హెర్‌కారల్ హ్యూబర్ట్ షెంక్ నేడు బ్రిటిష్ మండలంలో జరిగిన ఒక ఎన్నికల సమావేశంలో ప్రసంగిస్తూ, పశ్చిమయూరోపియన్ రాజ్యాలు హెల్మ్‌స్టాట్ రైల్వేస్టేషన్‌దగ్గర సాయుధబల సన్నద్ధమైన రైళ్ళతో రష్యన్ బ్లాకేడ్‌ను భగ్నం చేసివుంటే, విమానాలద్వారా సరఫరాలకు అవసరంలేకపోయేదని అన్నాడు.

పశ్చిమబెర్లిన్‌లోని వారికి రైళ్ళలో వచ్చే వస్తుసామగ్రిని తూర్పు బెర్లిన్ రైలుస్టేషనుల అధికారులు వశపరుచుకొంటారని, సరుకులంపిన వారికి, కోరినవారికి తెలియజేయబడదని బెర్లిన్ రైల్వే అధికారి నేడు అన్నాడు.

జర్మనీనుంచి ఆక్రమణ సేనల ఉపసంహరణ

బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ప్రకటన

లండన్, అక్టోబర్ 29—

జర్మనీలో ప్రతిష్టంభనకు ఏకైక మార్గం అక్కడి ఆక్రమణ సేనలన్నిటినీ ఉపసంహరించుకోవడమేనని బ్రిటిష్ మిలిటరీ గవర్నర్ జనరల్ సర్ బ్రియాన్ రాబర్ట్‌సన్ అన్నది ఆయన స్వీయాభిప్రాయమేనని నేడు ఒక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ఆక్రమణ సేనల ఉపసంహరణ విషయమై బెర్లిన్‌లో బ్లాకేడ్ వున్నంతకాలం కొత్త ఒడంబడికపై సంప్రతింపులు జరిగే అవకాశంలేదని కూడా ఇతడు అన్నాడు.

ముక్డెన్ కమ్యూనిస్టుల వశం

పూర్తి మంచూరియా వారి చేజిక్కినట్టే

అమెరికా సహాయంతో ఉత్తర చైనాలో గెలుపో, ఓటమో తేలదగు యుద్ధానికి చాంగ్ యత్నం

లండన్, నవంబర్ 1—

మంచూరియాలో చైనీస్ ప్రభుత్వ సేనలక్రింద మిగిలివున్న ముక్డెన్ నగరాన్ని కమ్యూనిస్టుబలాలు నేడు ఆక్రమించుకొంటున్నవి.

అంతర్యుద్ధంలో గెలుపో, ఓటమో తేల్చివేయదగు యుద్ధాలను సాగించడానికి జనరలిజిమో చాంగ్-కై-షేక్ తనసేనలను ఉత్తర చైనాలో కేంద్రీకరించు కొంటున్నాడని తెలుస్తున్నది.

20 సంవత్సరాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధంలో ఇంతకుముందెప్పుడు జరగనంతమహా భయంకరయుద్ధం ముక్డెన్ దగ్గర చెలరేగిందని, ప్రభుత్వ, కమ్యూనిస్టు బలాలు రెండూ అధికంగా నష్టపడినవనీ విదితమౌతున్నది.

ప్రభుత్వ సైనికులు ముక్డెన్‌ను ఖాళీచేసి విమానాలలోను, ఇంగ్‌కౌ రేవు పట్టణానికి రైలు ద్వారాను వెళ్ళిపోతున్నారు.

ముక్డెన్ పతనాన్ని గురించి ఇంతవరకు నాన్‌కింగ్‌లో అధికార ప్రకటన వెలువడలేదు. అయితే ముక్డెన్‌కు పీపింగ్‌నుంచి ప్రభుత్వ విమానాల ప్రయాణాలు నిన్నటినుంచే నిలిచిపోయినవట.

ఇటుపైన అంతర్యుద్ధ పర్యవసానం త్వరలో తేలిపోగల యుద్ధాలు ఉత్తరచైనాలో రేగినపుడు అమెరికా ఆయుధ సహాయం, తైవాన్ దీవిలో అమెరికనులనుంచి శిక్షణ పొందుతున్న చైనీస్ సైన్యాలు ప్రభుత్వపక్షానికి విజయం లభించడంలో ప్రముఖపాత్రను నిర్వహించ గలవనుకొంటున్నారు.

ముక్డెన్‌లోని బ్రిటిష్, అమెరికన్ కాన్సల్స్ అక్కడనే వుండిపోవడానికి నిర్ణయించుకొన్నారనీ, తమ కార్యాలయంలోని చైనీస్ ఉద్యోగులకు ఇష్టమైతే వెళ్ళిపోవచ్చునని సూచించారని ఉత్తరచైనానుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ముక్డెన్‌పై మూడుదిక్కులుగా కమ్యూనిస్టులు ముట్టడులు జరిపి, జెహోల్ రాష్ట్రంగుండా ఉపసంహరణకు ప్రభుత్వ సేనలకు అవకాశం లేకుండా చేశారని వ్యక్తమౌతున్నది.

గత సోమవారంనాడు ఆక్రమించుకొన్న ఇంగ్‌కౌ రేవుపట్టణం ఒక్కటే ప్రభుత్వసేన ఉపసంహరణకు మిగిలింది.

ఉత్తరచైనాలో జనరల్ పుటియోయి సేనలకు చైనా ప్రభుత్వం అమెరికన్ నౌకలద్వారానే ఆయుధ సామగ్రిని, సైనిక సహాయాన్ని అందజేస్తుందనీ, ఈ సందర్భంలో టిసింగ్‌టావోలోని అమెరికన్ పశ్చిమ పసిఫిక్ నౌకాదళాధిపతి అడ్మిరల్ ఆస్కార్ బాడ్జర్‌తో ఒక ఒడంబడిక జరిగిందనీ అంటున్నారు.

అమెరికాకు రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డ్యూయీ కొత్త అధ్యక్షుడైతే తమకు అధిక సహాయం లభించగలదనీ, అదే సంపూర్ణ పరాజయంనుంచి తమ్ము తప్పించగలదనీ చైనీస్ ప్రభుత్వం ఆశపెట్టుకొన్నదట.

ఇటీవల ప్రభుత్వ సేనలకు వరుసగా సంభవించిన పరాజయాలదృష్ట్యా అమెరికా, చైనాకు సహాయంచేసే విధానాన్ని పునర్విచారణచేస్తున్నదనీ, ప్రభుత్వానికి ఇతోధికసహాయం చెయ్యదగు అవకాశాలను అమెరికన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, అయితే ఇంతవరకు ఎట్టిఅవకాశాలు కనిపించడంలేదనీ తెలుస్తున్నది.

మంచూరియాలో ఇటీవల వరుసగా సంభవించిన పరాజయాలకు ప్రభుత్వ సైనికులలో యుద్ధవిముఖత్వమే కారణమని, వారిలో ఉత్సాహం ప్రదీప్తం చెయ్యడానికే జనరలిజిమో చాంగ్-కై-షేక్ తరచుగా యుద్ధరంగాలకు వెళ్ళడం, సేనానులను మార్చడం జరుగుతున్నదని పరిశీలకులు అంటున్నారు.

ముక్డెన్‌లో 860 మంది నిరాశ్రయులైన రష్యన్ శరణార్థులు అర్జెంటీనాకు వెళ్ళిపోవడానికి అనుమతి పత్రాలకోసం నిరీక్షిస్తున్నారట.

ముక్డెన్‌కు పశ్చిమంగా వున్న సిన్మిటన్, సిమ్మింగ్‌లను కూడా కమ్యూనిస్టు బలాలు ఆక్రమించుకొన్నవి.

మంచూరియాలోని ప్రభుత్వ సేనలు పూర్తిగా ఉపసంహరించడానికి అవకాశాలు బాగా తక్కువ అని పరిశీలకులు తలపోస్తున్నారు.

త్వరలోనే కమ్యూనిస్టు బలాలతో పెద్దపెట్టున యుద్ధాలకు అవసరమైన సన్నాహాలు చెయ్యడంకోసం జనరలిజిమో చాంగ్-కై-షేక్ పీపింగ్‌లోనే వున్నాడు.

కమ్యూనిస్టులతో ప్రభుత్వ సైనికుల రాయబారాలు

షాంఘై, నవంబరు 1—

ముక్డెన్‌లో పరాజయంపొందిన చైనీస్‌ప్రభుత్వ సేనలు విజయంపొందిన కమ్యూనిస్టు బలాలతో తమ లొంగుబాటు షరతులను గురించి మాట్లాడుతున్నారని ఇక్కడకు ప్రభుత్వ వర్గాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ముక్డెన్‌లో యుద్ధం అక్టోబర్ 30 వ తేదీన నిలిచిపోయిందనీ, నగరంలోని 20 లక్షల మంది ప్రజలు శాంతంగా వున్నారనీ తెలుస్తున్నది.

పారిస్, అక్టోబర్ 29—

అరబ్ శరణార్థులైన స్త్రీలు, పిల్లల సహాయార్థం అంతర్జాతీయ బాలబాలికల సహాయ నిధి నుంచి 60 లక్షల డాలర్లను వినియోగించడానికి బ్రిటన్, అమెరికాలు, ఇంకా అనేక దేశాలు సమ్మతించాయి.

ఈ నిధి కార్యవర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనను 12 మంది బలపరచగా, తొమ్మండుగురు ప్రతికూలంగా వోటు చేశాయి.

1వ పేజీ తరువాయి

నెహ్రూ ఉద్బోధ

"ఇట్టి చర్యలు ప్రతీకారేచ్ఛకు దారితీయక తప్పదు. ఇంతకాలం మనంకూడ బెదుతూవచ్చిన దౌర్జన్య విద్వేషాల పాప ఫలితమే నేడు ప్రపంచాన్ని కట్టి కుదుపుతున్నదనడానికి ఎట్టి సందేహం లేదు."

పిమ్మట మాస్కోలో ఇండియా రాయబారిగా వుంటున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కూడా ఉపన్యసించింది.

ఈ సన్మానసభకు లండన్‌లో ఇండియా హైకమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా హాజరైనాడు. శ్రీ కృష్ణమీనన్ పండిట్ నెహ్రూ ఇండియాకు తిరిగివెళ్ళేముందు మరొకసారి ఆయనతో సంప్రతించే నిమిత్తం లండన్‌నుంచి విమానంలో పారిస్ వచ్చాడు.

పారిస్‌లో ఇండియా, పాకిస్థాన్ ప్రధానుల కార్యక్రమాలు

పారిస్, అక్టోబర్ 31—

ప్రపంచ రాజకీయ నాయకులందరను కలుసుకొని అనేక విధములైన సమస్యలను గురించి చర్చిస్తూ, తమ గౌరవార్థం జరిగిన విందులకు హాజరౌతూ, గత వారమంతా తీరిక సంపని కార్యక్రమాలలో పాల్గొంటూ గడిపిన ఇండియా, పాకిస్థాన్ ప్రధానులకు నేటికి కొంత విశ్రాంతి చేకూరింది.

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఫ్రెంచి సోషలిస్టు నాయకుడు మున్సూర్ లియాన్‌బ్లూంను నేడు కలుసుకొంటున్నారు. పాకిస్థాన్‌ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ భద్రతాసంఘం తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ బ్రముగ్లియాను నేడు తన హోటల్‌లోనే కలుసుకుంటాడని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ నేటిరాత్రి దీపావళి పండుగ సందర్భంలో తన గౌరవార్థం ఫ్రాన్సులోని భారతీయ సంఘంవారు చేస్తున్న సన్మానానికి హాజరవుతున్నారు.

పాకిస్థాన్ ప్రధాని, ఆయనభార్య నేటి మధ్యాహ్నం పారిస్ ఏరోడ్రోంలో జరిగిన ప్రదర్శనానికి హాజరైనారు. వీరు ఉభయులు రేపు ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి కెయిరో వెడుతున్నారు. కెయిరోలో కొద్దిరోజులు గడిపిన పిమ్మట అక్కడనుంచి కరాచీకి తిరిగివెడతారు.

పారిస్‌లోని ఇండియా ఛార్జి డి ఎఫైర్స్, ఆర్థిక శాఖ కమిషనర్ జనరల్ కలిసి పండిట్ నెహ్రూ గౌరవార్థం రేపు రాత్రికి మిత్రరాజ్య సమితి ఇండియా ప్రతినిధి వర్గంవారి ప్రధాన కార్యాలయంలో విందు ఏర్పాటుచేశారు. ఇండియా ప్రధాని ఇక్కడనుంచి కెయిరో బయలుదేరడానికి ముందు ఆయన గౌరవార్థం చేస్తున్న విందులలో ఇది ఒకటి.

మిస్టర్ లియాకత్‌అలీఖాన్ వలెనే పండిట్ నెహ్రూ కూడా స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి ముందు కెయిరోలో కొద్ది రోజులు గడపవచ్చునన్నారు.

రైళ్ళ రాకలపోకల వేళల మార్పు

మద్రాసు, నవంబర్ 1—

రైళ్ళ రాకపోకల వేళలు నేటినుంచి క్రింది విధంగా పునర్నిర్ణయించబడినవి:

చెన్నపురినుంచి బయలుదేరు కాలం		
కలకత్తా మెయిల్	రాత్రి	7-25
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	రాత్రి	10-50
ఖుర్దారోడ్ ప్యాసింజర్	రాత్రి	7-40
విశాఖపట్టణం ప్యాసింజర్	ఉదయం	8-20
బొంబాయి మెయిల్	రాత్రి	8-35
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉదయం	7-10
బెంగుళూరు మెయిల్	రాత్రి	9-00
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మధ్యాహ్నం	12-40
బెంగుళూరు ప్యాసింజర్	ఉదయం	6-50
బెంగుళూరు ప్యాసింజర్	రాత్రి	9-25
రాయచూర్ ప్యాసింజర్	ఉదయం	8-50
రేణిగుంట ప్యాసింజర్	సాయంకాలం	5-30
చిట్రగుంట ప్యాసింజరు	మధ్యాహ్నం	12-20
జాలార్‌పేట ప్యాసింజర్	మధ్యాహ్నం	12-45

చెన్నపురి చేరు కాలం		
కలకత్తా మెయిల్	ఉదయం	8-05
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉదయం	5-00
ఖుర్దారోడ్ ప్యాసింజర్	మధ్యాహ్నం	11-50
విశాఖపట్టణం ప్యాసింజర్	రాత్రి	9-10
బొంబాయి మెయిల్	ఉదయం	7-55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రాత్రి	8-10
బెంగుళూరు మెయిల్	ఉదయం	6-10
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	సాయంత్రం	3-50
బెంగుళూరు ప్యాసింజర్	రాత్రి	8-25
"	ఉదయం	5-35
రాయచూర్ ప్యాసింజర్	సాయంకాలం	5-50
రేణిగుంట ప్యాసింజర్	ఉదయం	9-48
చిట్రగుంట ప్యాసింజర్	సాయంత్రం	3-05
జాలార్‌పేట ప్యాసింజర్	మధ్యాహ్నం	1-40

వార్తావాహిని

విమాన తపాలా "ఛార్జీ"లు తగ్గించాలని "జెర్సీ"లో జరిగిన అంతర్జాతీయ తపాలా సంఘం సమావేశంలో నిర్ణయించబడిందని ఇండియా ప్రభుత్వం తంతి-తపాలా శాఖ అసిస్టెంటు డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ బొంబాయిలో మాట్లాడుతూ చెప్పారు.

• • •

రాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాలకు కావలసిన ఆఫీసరు ఉద్యోగులకు విరివిగా తర్ఫీదు ఇవ్వడానికి డెహ్రాడూన్ పాఠశాలకై ప్రయత్నిస్తున్నదని న్యూఢిల్లీ వార్త.

• • •

మైసూరు ఆర్థిక శాఖామంత్రి శ్రీ ఎచ్. సి. దాసప్ప బ్రిటన్, అమెరికాలతో వాణిజ్య రాయబారాలకు వెడుతూ ఆదివారంరాత్రి లండన్ చేరారు.

• • •

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు డాక్టర్ రఘువీర్, శ్రీ గ్యానీ గురుముఖ్‌సింగ్ కాశ్మీర్ యుద్ధరంగంలో పర్యటన చేశారని, ఇండియా సైనికుల కష్టసుఖాలను తెలిసికొని, కాశ్మీర్ యుద్ధరంగపు యథార్థ పరిస్థితులను స్వయంగా పరిశీలించారని శ్రీనగర్ వార్త.

వెలువడింది! వెలువడింది!!

చలన చిత్రకళ

రచయిత: యు. వి. ప్రసాదరావు

ఆంధ్ర చలనచిత్ర పరిశ్రమ సమగ్ర చరిత్ర, తెలుగుతారల, జీవిత విశేషాలు, ఇంకా ఎన్నో! ఎన్నో!!

60 ఛాయాచిత్రాలు. 12 ఆర్ట్ ప్లేట్లు తక్కువ గ్లేజు కాగితంమీద ముద్రించబడింది. వెల రు. 2/-

ప్రతులకు:— ది మోడరన్ న్యూస్ ఏజన్సీ, గవర్నరుపేట-బెజవాడ.

అద్భుతం! ఆశ్చర్యకరం!

అద్భుత నిదర్శన జ్యోతిషం

మీ జీవితముయొక్క సంపూర్ణ ఫలితము తెలియగోరువారు మీ జాతక చక్రము, ఇంగ్లీషు తేదీ పంపినచో భృగునాడిలిఖిత ప్రకారం రు. 5-8-0 వి. పి. గా పంపెదము. జాతకం లేనివారు వారి పేరు ... వ్రాసిన రు. 5-8-0 వి. పి. గా పంపెదము. భృగు జ్యోతిష నిలయం, ధవళేశ్వరం, తూర్పు గోదావరిజిల్లా.

శ్రీ రాజరాజేశ్వరీ జ్యోతిర్విద్యాలయం

మీ భవిష్యత్తును తెలుసుకొనగోరిన ... మీ నామనక్షత్రము ... 1-8-0 తో మీ చిరునామా పంపించవలెను; పంపిన వెంటనే ... మీ భవిష్యత్తును మీకు అందజేయుదుము.

జాల్లి సోమరాజా సిద్ధాంతి శిరోమణి, వెంకన్‌రోడ్డు, తుని.

మూర్ఛ, అపస్మారకం

... మూలిక అత్యద్భుత నివారణశక్తి

మూర్ఛ వచ్చినప్పుడు ఈ మందును రోగి నాసికా పుటాలలో పోస్తే, రోగి తుమ్మినప్పుడు ఒక నల్లటి క్రిమి వచ్చి, బైటపడుతుంది. అట్టి వ్యాధి శాశ్వత నివారణ కాగలదు.

SWAMI DARSHANA NANDA
AYURVEDA SHRAM,
P.O. CHITRAKOT, U.P.

అమ్మకమునకు

ఆయిల్ ఇంజను 7 × H. R. ... హోమ్ ప్యాకింగురకమ్, ఆయిల్ ఇంజను 6 H.P. మరియు, 15½ H.P. ... క్రొత్త హారిజాంటల్ ... 6.7 H.P. మరియు. 7.8 H.P. సరిక్రొత్త మార్షల్ డీసెల్ ఇంజను. ... 600 R. P. M. ... ఉన్నవి. సరిక్రొత్త హోమ్‌ప్యాకింగు ... 8 × 8 మరియు 10 × 10. 8 అంగుళాల ... × 18 గేజ్ మందము. ధాన్యపు ... ఇంగ్లాండులో తయారు చేయబడిన మిక్కిలి శ్రేష్ఠమైన రకము. మోటారులు ... క్రిందివారికి వ్రాయుడు.

జనరల్ మెషినరీసప్లయి, 21 ..., మద్రాసు.

ఇత్తడి సామానులు

ఇత్తడి షీట్లు, గరిటెలు, ... అన్ని రకములలోను. ... అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. వివరములకు కాళ వెంకట సూర్యప్రకాశరావు. బి. ఏ., మేనేజింగ్ డైరెక్టరు.

ది బెజవాడ మెటల్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సూర్యారావుపేట-బెజవాడ.

నేను కమ్యూనిస్టు పార్టీయందు గల సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చుచున్నాను. నాకు సదరు పార్టీ సిద్ధాంతములు యింతమాత్రము నచ్చలేదు. నేను సదరు పార్టీనిగాని, సదరుపార్టీసిద్ధాంతములు గాని పూర్తిగా వ్యతిరేకించుచున్నానని ప్రజలకు తెలుపగోరుచున్నాను. చిప్పాడ యేశ్వరరావు

చర్చిల్ కాకిగోల

కన్సర్వేటివ్ పార్టీకే అసహ్యంగా వున్నదట

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

ఇండియాపట్ల కార్పణ్యంతో మిస్టర్ చర్చిల్ వెదజల్లుతున్న ఆక్రోశానికి కన్సర్వేటివ్ పార్టీకి చెందిన బుద్ధిమంతులెవరూ బాధ్యులు కారాదని ఆయన ప్రకటించిన కుత్సితాభిప్రాయాలతో వారు ఏకీభవించబోరని కన్సర్వేటివ్ పార్టీ వైఖరిని గురించి లండన్‌నుంచి వచ్చిన విశ్వసనీయమైన వార్తలు స్పష్టం చేస్తున్నవి.

మిస్టర్ ఆంథొనీ ఈడెన్ లండన్‌లో గత సోమవారంనాడు పండిట్ జవాహర్‌లాల్‌ను కలుసుకున్నప్పుడు ఇండియాపట్ల కార్పణ్యంతో మిస్టర్ చర్చిల్ చేస్తున్న ప్రకటనలకు ఎట్టి ప్రాముఖ్యం ఇవ్వవలసిన ఆగత్యంలేదని, ఆయన అభిప్రాయాలతో తమ కన్సర్వేటివ్ పార్టీ ఏకీభవించబోవడంలేదని అన్నాడని తెలుస్తున్నది. నవీనయుగ ప్రతిపత్తి, మిత్రత్వాల ప్రాతిపదికపై ఇండియా, బ్రిటన్‌ల మధ్య సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఇతోధికంగా పెంపొందాలని తమ కన్సర్వేటివ్ పార్టీ పూర్తిగా వాంఛిస్తున్నదనికూడా మిస్టర్ ఈడెన్ ఇండియా ప్రధానికి విశదంచేశాడు.

కన్సర్వేటివ్ పక్షపత్రికలు మాత్రం ఇండియా యథాప్రకారం బ్రిటిష్‌రాజు ఆధిపత్యాన్ని శిరసావహిస్తూ వర్తించాలని ఎదేవదే ఉద్ఘాటిస్తున్న మాట నిజమే. ఈ పత్రికలు సంతతం "సామ్రాజ్యం" "సామ్రాజ్యం" అని వల్లవేస్తూవుంటాయి. కాని, బ్రిటిష్ రాజకీయవేత్తలలో అత్యధిక సంఖ్యాకులు ఇండియా ఇంకా బ్రిటిష్‌రాజు ఆధిపత్యాన్ని శిరసావహించాలనుకోవడం సమంజసంకాదని, సర్వస్వతంత్రమైన రిపబ్లిక్ ప్రతిపత్తితోనే ఇండియా కామన్‌వెల్తులో తన సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కొనసాగించడానికి వేరే ఏదైనా సూత్రం లభిస్తుందేమో పరిశీలించడం అత్యవసరమని భావిస్తున్నారు. ఇందునిమిత్తం ఎట్టి సమ్మతమైన ఒక సూత్రాన్ని రూపొందించిన సమ్మతి దానిని ఇండియా పరిశీలనకై పంపవలసి వున్నది. అయితే, ఇంగ్లండ్ సమస్య తేలకపూర్వం ఈ విషయమై ఇండియా ఎట్టి నిర్ణయం చేయకపోవచ్చునని కూడా కొందరు పొలిస్తున్నారు.

మిస్టర్ చర్చిల్ అసందర్భ ప్రలాపాలు

"అబ్జర్వర్" విమర్శ

లండన్, అక్టోబర్ 31—

కామన్‌వెల్త్‌రాజ్యాల ప్రధానమంత్రుల సమావేశంవారు అద్భుతంగా సాధించిన విజయాన్ని కన్సర్వేటివ్ ప్రతినాయకుడు విన్‌స్టన్ చర్చిల్ వెనుకగొట్ట చూస్తున్నాడని ప్రముఖ ఆదివారపత్రిక "అబ్జర్వర్" ఆరోపించింది.

చర్చిల్‌ను విమర్శిస్తూ ఇంకా ఈ క్రిందివిధంగా వ్రాసింది:

"బ్రిటిష్ రాజుతో ఇండియా తన సంబంధాన్ని నిలబెట్టుకోటే దానిని విదేశంగా పరిగణించాలని చర్చిల్ చేసిన ప్రకటన రాజ్యాంగ చట్ట సంబంధమైన ప్రశ్నను లేవదీస్తుంది. ఈ ప్రశ్న కేవలం కామన్‌వెల్తు ఆధారపడవచ్చునుకూడా.

"కామన్‌వెల్త్‌రాజ్యాల సమాఖ్య అనకుండా బ్రిటిష్ సామ్రాజ్యం అనేపేరును తిరిగిపెట్టుకోవాలని చర్చిల్ పట్టుపట్టడం రాజనీతిజ్ఞతకాదు.

"కార్యశూన్యతకాని ఏమైనాసరే నిలబెట్టుకోవాలని చర్చిల్ నిజంగా వాంఛిస్తున్నాడా? అందుకై త్రతు యూనియన్‌లో ముఖ్యమైనరాజ్యం బ్రిటన్‌కు, ఆసియాలో ముఖ్యమైన రాజ్యం ఇండియాకు సన్నిహితత్వం ఉండరాదా అవకాశాన్ని నిజంగా త్రోసిపుచ్చదలచారా?

"అట్టి నదిరైన మార్గాన్ని అనుసరిస్తున్నాడని, చర్చిల్ పొరబడుతున్నాడని ఈనాడు ఎవరికైనా తెలియగలదు. చర్చిల్ తన పొరపాటును గ్రహించుకొని, మానసిక పరివర్తన పొందగలిగుండాలి."

రిపబ్లిక్‌లకుకూడా కామన్‌వెల్త్‌లో సభ్యత్వం

కెనడా ప్రధాని వివరణ

అట్టావా, అక్టోబర్ 29—

రిపబ్లిక్‌లుగా వుండదల్చుకొన్న డొమినియన్లు కూడా తమ అధ్యక్షులు బ్రిటిష్ రాజుకు ప్రతినిధులనే ప్రాతిపదికపై వ్యవహరించే పక్షంలో కామన్‌వెల్త్‌లో యథాప్రకారం సభ్యత్వాన్ని కలిగివుండడానికి వీలుపడవచ్చునని కెనడా తాత్కాలిక ప్రధాని మిస్టర్ లూయీ సెయింట్ లారెంట్ నేడు తెలియజేశాడు.

ఇలా చెప్పినందువల్ల ఈ సూత్రాన్ని తాను సమర్థిస్తున్నానని అర్థంచేసుకోకూడదని. ఈ సమస్యనుగురించి లండన్‌లోని రాజ్యాంగ నిపుణులు చర్చిస్తున్నారనికూడా ఆయన విశదంచేశాడు.

కామన్‌వెల్త్ పేరునుంచి "బ్రిటిష్" అనే పదాన్ని తొలగించినంతమాత్రాన పెద్ద ప్రమాదమేమీలేదని, ఇండియా కామన్‌వెల్త్‌లో తన సభ్యత్వాన్ని కొనసాగించడానికే నిశ్చయించుకోగలదని తాను విశ్వసిస్తున్నానని కూడా మిస్టర్ సెయింట్ లారెంట్ తెలియజేశాడు.

"బ్రిటిష్" అనేపదంపట్ల పాకిస్తాన్ వ్యామోహం

సిడ్నీ, అక్టోబర్ 26—

ఆస్ట్రేలియాలో పాకిస్తాన్ ట్రేడ్‌కమీషనర్‌గా వుంటున్న మిస్టర్ జె. హెచ్. రహ్మాన్ నేడు ఆస్ట్రేలియన్ పత్రిక ప్రముఖులతో సంభాషిస్తూ, "కూడదని మాప్రభుత్వం నాకు స్పష్టంగా ఉత్తరువులను పంపితే ఏమోగాని, అంతవరకు కామన్‌వెల్తును గురించి ప్రస్తావించవలసివచ్చినప్పుడల్లా నేను "బ్రిటిష్ కామన్‌వెల్తు" అనే పేరునే వ్యవహరించ దల్చుకున్నా" నని తెలియజేశాడు.

నూతన రాజ్యాంగంలో సంస్థానాల ఆర్థిక సమస్యలు

ఇండియా రాజ్యాంగపరిషత్తు సారథ్య సంఘసభ్యుని వివరణ

మద్రాసు, అక్టోబరు 28—

చిన్న సంస్థానాలన్నీ ప్రాంతీయంగా వున్న రాష్ట్రాలతోగాని, పెద్దసంస్థానాలతోగాని లీనం కావలసిన ఆవశ్యకతనుగురించి కొచ్చిన్ ఆర్థికశాఖామంత్రి శ్రీ సి. గోవిందమీనన్ నేడు పత్రికా విలేఖరులకు వివరించారు. రాజ్యాంగపరిషత్తు సారథ్యసంఘం సమావేశాలలో పాల్గొని, కొంతమంది హైకమాండు పెద్దలతో సంప్రతింపులు జరిపి, నేడు శ్రీ మీనన్ ఢిల్లీనుంచి మద్రాసు వచ్చారు.

కొచ్చిన్, తిరువాన్కూరు మొదలగు సంస్థానాలు స్వతంత్రంగా వుంటే ముందుముందు పురోభివృద్ధికరమైన పరిపాలనావ్యవస్థ నిర్మాణంకావడం సాధ్యం కాకపోవచ్చునని అంటూ కేరళ రాష్ట్ర నిర్మాణావశ్యకతను వివరించారు.

నూతన రాజ్యాంగం ప్రకారం సంస్థానాల ఆర్థిక పరిస్థితులను పేర్కొంటూ, ఆర్థిక సమస్యలలో కేంద్రానికి, రాష్ట్రాలకు వుండే సంబంధాలు సంస్థానాలకు, కేంద్రానికికూడా వుండాలని, అలాంటి పరిస్థితులలో ఆదాయం పన్ను, కస్టమ్సుసుంకాలు మొదలైనవి కేంద్ర ప్రభుత్వమే సంస్థానాలలో వసూలు చేస్తుందని, అంటూ అప్పుడు సంస్థానాల ఆదాయం చాలావరకు తగ్గిపోవడానికి అవకాశంవుంది. స్వతంత్రంగా వ్యవహరించగల శాఖలు లేకపోవడం జరుగుతుందన్నారు.

ఇలాంటి సమస్యలను పరిశీలించడానికి జయపూర్ దివాన్ సర్ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షత క్రింద నియమించబడిన ఉపసంఘం పరిశీలనలు చేస్తున్నవి.

నూతన రాజ్యాంగం ప్రకారం తిరువాన్కూరు సంస్థానానికి, ఇండియా ప్రభుత్వానికి మధ్య వుండవలసిన ఆర్థిక సంబంధాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం సంస్థానాలశాఖ వారికి అందజేయడానికి తిరువాన్కూరు ప్రభుత్వం ఒక నివేదికను తయారుచేస్తున్నదని. అంతేగాకుండా ఇండియా రాజ్యాంగపరిషత్తులోని సంస్థానాల సభ్యులు నూతన రాజ్యాంగంలోని ఆర్థిక విషయాలకు సంబంధించిన క్లాజులకు కొన్ని సవరణలు ప్రతిపాదించవలసినట్టుగాకూడా నోటీసులు ఇచ్చారు. తెలియజేశారు.

పారిశ్రామికాభివృద్ధికై ఇండియా కృషి

సర్ బి. రామారావు వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 29—

ఇండియా ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికై సాధ్యమైన యావత్తు సహాయం అందజేస్తూ, అందునిమిత్తం విదేశీయులవద్దనుంచి కొత్తగా పెట్టుబడులను సంపాదించడానికి కూడా విశేషంగా కృషిచేస్తున్నదని నిన్న అమెరికాలో ఇండియా రాయబారి సర్ బెనెగల్ రామారావుగారు ఇక్కడి ఇండియా కార్యాలయంలో జరిగిన అమెరికాలోని ఆసియా సంఘం 16వ వార్షిక సమావేశంలో విశదం చేశారు.

ఆయన ఇలా అన్నారు.

"ఇండియాలో పరిశ్రమలను అభివృద్ధిపరచే నిమిత్తం ప్రభుత్వం అనేక ముఖ్యమైన పద్ధతులను కలుగజేస్తున్నది. ఆదాయపు పన్ను చెల్లింపుకు సంబంధించి యంత్రాల అరుగుదల మున్నగు వాటివిషయంలో ప్రస్తుతం చూపుతున్న సౌకర్యాలను ఇతోధికం గావించడానికి ప్రయత్నం జరుగుతున్నది. కొత్తగా ప్రారంభించే పరిశ్రమలపై కొంత నిర్ణీతకాలంవరకు ఆదాయపు పన్ను వుండదు. ఇండియాకు దిగుమతిఅయే ముడిపదార్థాలు, యంత్రసామగ్రుల విషయంలో కస్టమ్సు సుంకాల భారాన్ని కొంతవరకు తగ్గిస్తున్నారు."

అంతర్జాతీయ ఆహారసమితి

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

మిత్రరాజ్యసమితి తాలూకు అంతర్జాతీయ ఆహారసమితి ప్రాంతీయ కార్యక్రమ నిర్వహణకు, సమాచార సేకరణకుగాను ఆసియాలోని, ఆగ్నేయ ఆసియాలోని కార్యాలయాల స్థాపనకు నిర్ణయం జరిగింది. ప్రథమంగా న్యూఢిల్లీలో ఈ కార్యాలయ స్థాపన శ్రీ సి. వి. ఆచార్య ఆధ్వర్యం క్రింద స్థాపించబడుతున్నది.

శ్రీ ఆచార్య లండన్ బి. బి. సి. లో ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖలో ఏడు సంవత్సరాలు పనిచేశారు. తరువాత దూరప్రాచ్య దేశాలలోను, అమెరికాలోను పర్యటనచేసి ఈ మధ్యనే ఇండియాకు తిరిగివచ్చారు. కొన్ని నెలలు వాషింగ్టన్‌లో వుండి అంతర్జాతీయ ఆహారసమితి సమస్యలను కూడా పరిశీలించారు.

బీహారులో ఆహారపదార్థాల కొరత

ఆర్రా, అక్టోబర్ 27—

బీహారు ప్రభుత్వం డెవలప్‌మెంటుశాఖా మంత్రి డాక్టర్ సయ్యద్ మహ్మద్ ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ బీహారులో ఈ ఏడాది 3,70,000 టన్నుల ఆహార ధాన్యాల కొరత వస్తున్నది. చాలామంది గ్రామీణులు తమ కుటుంబాలతోసహా సంస్థానంలోని ఇతర ప్రాంతాలకు తరలివెళుతున్నారని అన్నారు. 50 మంది గ్రామీణులు అవసానదశలో వున్నవృద్ధులను, వారిని ఆ గ్రామాలలోనే వదలివేసి, వారి కుటుంబాలవారంతా వెళ్ళిపోతున్నారట.

ఈ ప్రాంతాలలో బరోడా దివాన్ డాక్టర్ జీవరాజ్ మెహతా త్వరలో పర్యటన చేస్తారట.

ఆస్ట్రేలియా యంత్రసామగ్రి సప్లయి చేయదల్చుకున్న పక్షంలో తనకు డాలర్లు వున్నప్పటికీ పాకిస్తాన్ అమెరికానుంచి యంత్రాలను తెప్పించుకో బోదని కూడా మిస్టర్ రహ్మాన్ స్పష్టం చేశాడు.

ఇండియా ఆర్థిక సమస్యలు

ఇన్‌ఫ్లేషన్ హెచ్చుగల ప్రమాదంలేకుండా జమీందారీల రద్దు మొదలైన ప్రణాళికలను సాగించవచ్చునని ఢిల్లీ సభలో నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

రాష్ట్రీయ ఆర్థికశాఖామంత్రుల మహాసభ డాక్టర్ జాన్ మత్తయ్ (ఇండియాప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి) అధ్యక్షతను నిన్న ఇక్కడ ప్రారంభమై నేటికి సమాప్తిచెందినది.

రిజర్వు బ్యాంకు గవర్నర్, కేంద్రప్రభుత్వ ఆహార, రవాణా, కార్మిక, పారిశ్రామిక, సరఫరాశాఖల మంత్రులుకూడ ఈ సభకు హాజరైనారు.

మొదటిరోజున డాక్టర్ మత్తయ్ అధ్యక్షోపన్యాసం చేసినమీదట సభవారు భూస్వామ్యశాసనంలోని ఆర్థికసంబంధమైన సమస్యలను గురించి చర్చించారు.

జమీందార్లకు నష్టపరిహారం

జమీందారీలను రద్దుచేయదలచిన రాష్ట్రాలు ప్రస్తుతం ఆ కార్యక్రమాన్ని పరిత్యజించ నవసరం లేదనే సభవారు అభిప్రాయపడ్డారు. అయినా, ఇన్‌ఫ్లేషన్ మరింత హెచ్చేరీతిగాగాని, ఇన్‌ఫ్లేషన్ నివారణకు కేంద్రప్రభుత్వం సాగిస్తున్న యత్నాలకు విఘాతం కలిగేరీతిగాగాని రాష్ట్రీయ ప్రభుత్వాలు ఎట్టి చర్య తీసుకోకుండా జాగ్రత్తపడాలని సభవారు అభిప్రాయపడ్డారు.

నష్టపరిహారం చెల్లించడానికి ఒక సంవత్సరం పట్టవచ్చు. అయినప్పటికీ రొక్కంరూపంగాగాని, లేక కావలసినప్పుడు సొమ్ము చేసుకోడానికి వీలుపడే (నెగోషియబుల్) బాండ్లరూపంగా గాని సొమ్ము చెల్లించడం వల్ల ఇన్‌ఫ్లేషన్ హెచ్చుతుంది గనుక, జమీందార్లకు నష్టపరిహారాన్ని కొంత గడువు అనంతరం సొమ్ము చేసుకోడానికి వీలుపడే (నాన్‌నెగోషియబుల్) బాండ్లరూపంలోనే చెల్లించాలని సభవారు భావిస్తున్నారు.

జమీందారుకు సరసమైన కిస్తులభించే హక్కును పోగొట్టకుండా జమీందార్ల భూముల యాజమాన్యాన్ని ప్రభుత్వం తీసుకుంటే ఈ సమస్య ఒకవిధంగా పరిష్కారం కాగలదని ఒక రాష్ట్రీయ ప్రభుత్వ ప్రతినిధులు సూచించారు.

రాష్ట్రీయ ప్రభుత్వాలు వాటి రాబడిని పొదుపుచేసుకుని, ఉత్పత్తి కార్యక్రమాల నిమిత్తమే ఉపయోగించడానికి సభాప్రతినిధులు సమ్మతించారు.

అమ్మకాల పన్ను

తరవాత సభవారు అమ్మకాలపన్నును గురించి చర్చించారు. అమ్మకాలపన్ను విధించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడానికి మొత్తంమీద రాష్ట్రీయ ఆర్థికశాఖామంత్రులు సమ్మతిస్తున్నట్లు కనిపించలేదు. అయినా, ఈ పన్ను విధింపు సందర్భంలో సర్వత్ర ఒకే విధమైన పద్ధతి అవలంబనకు అవకాశం కలగదని సభవారు అభిప్రాయపడ్డారు.

ఏయే సరకుల విషయంలో అన్ని రాష్ట్రాలలోను ఒకే విధంగా అమ్మకాల పన్ను విధించాలో ఒక పట్టికను తయారుచేయడానికై కొంతమంది ఉద్యోగులతో ఒక సంఘాన్ని సభవారు నియమించారు.

ఆదాయపు పన్నులో రాష్ట్రాలకు వాటా

1949-50 లో వసూలయే ఆదాయపు పన్నును రాష్ట్రాలకు పంపిణీ విషయమై చిన్న తుట్టతుదకు సభవారు చర్చించారు. భారతదేశ విభజనానంతరం ఆదాయపు పన్ను పంపిణీ సందర్భంలో ఇండియా ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను నూతన రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చేవరకు మార్పుచేయరాదని కొన్ని రాష్ట్రాలు సూచించినవి. మరికొన్ని రాష్ట్రాలు ఈ సందర్భంలో వెంటనే మార్పుజరగాలని సూచించినవి.

రెండవరోజు సమావేశం

నేటి సమావేశంలో సభవారు ఈక్రింది అంశాలను గురించి చర్చించారు:—రాష్ట్రీయ, కేంద్ర ప్రభుత్వాల ఆర్థికవిధానాల సమన్వయం, యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమాలకు పెట్టుబడి; కేంద్ర రాష్ట్రీయ ఋణవిధానాల సమన్వయం, రాష్ట్రీయ ఎక్సైజ్ విధానాల సందర్భంలో దేశం మొత్తంమీద సర్వసమాన పద్ధతులను అవలంబించవలసిన ఆవశ్యకత, స్మాల్ సేవింగ్స్ స్కీము, సంఖ్యావివరాల సేకరణ ఏర్పాట్లు.

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమాలకు పెట్టుబడి

యుద్ధానంతర ప్రణాళికలకు పెట్టుబడి విషయంలో రాష్ట్రీయ ఆర్థికమంత్రులు వారివారి ప్రభుత్వాలకు గల చిక్కులను విశదపరిచారు. యుద్ధానంతరం పునర్నిర్మాణ కార్యక్రమాలను కొనసాగించడంలో ఇన్‌ఫ్లేషన్‌ను మరింత పెరగనివ్వకూడదన్న విషయాన్ని సభవారు గుర్తించుకున్నారు. కేంద్రప్రభుత్వం ఎంత సొమ్ము ఇస్తే, మరొకంత సొమ్మును రాష్ట్రీయప్రభుత్వాలు కూడా వేసి ఈ ప్రణాళికలను కొనసాగించాలన్న షరతును అవి ప్రస్తుత పరిస్థితిలో సఫలం చేయలేవని సూచించినవి. అభివృద్ధికార్యక్రమాల సందర్భంలో ఇచ్చేగ్రాంట్లలో అధికాహారోత్పత్తిని గురించిన గ్రాంటు చేరివుండకూడదని మంత్రులు సూచించారు.

అభివృద్ధి ప్రణాళికల సందర్భంలో కేంద్ర ప్రభుత్వం గ్రాంటుచేసినంత సొమ్మును, రాష్ట్రాలుకూడా స్వంత ఆదాయంనుంచి వ్యయపరచాలన్న షరతు కలదు. గనుక, ఈ సందర్భంలో రాష్ట్రీయప్రభుత్వాలు వాటిఆర్థిక నిల్వలను వినియోగించడంపై నిర్బంధాలువుండకూడదని, అందువలన అనేకచిక్కులు సంభవిస్తాయని సూచించినవి.

నిన్నటి సమావేశంలో అమ్మకాలపన్ను సందర్భంలో సరకుల పట్టికను తయారుచేయడానికి నియమించబడిన సంఘసభ్యులు వారి నివేదికను సమర్పించుకున్నారు. ఈ నివేదికను గురించికూడా నేడు రాష్ట్రీయ ఆర్థికశాఖామంత్రులు చర్చించారు.

ఆ నివేదికలోని అంశాలివి:- (1) ఒక రాష్ట్రంనుంచి మరొక రాష్ట్రానికి ధాన్యాదులు, పప్పుదినుసులు, అట్టి మరికొన్ని వస్తువుల ఎగుమతి సందర్భంలో అమ్మకాల పన్ను విధించరాదు: (2) పరిశ్రమలకు కావలసిన ముడివస్తువులను ఒకరాష్ట్రంనుంచి మరొకరాష్ట్రానికి ఎగుమతి చేసేటప్పుడు రూపాయకు మూడు దమ్మిడీలుచొప్పున అమ్మకాల పన్ను విధించాలి. బొగ్గు సిమెంటు, ఉక్కు, ప్రత్తి, నూలు, చర్మాలు, నూనెగింజలు. రబ్బరు, జనుము, ఖనిజవస్తువులు పరిశ్రమలకు సంబంధించిన ముడివస్తువులలో చేరుతాయి; (3) వస్త్రాలు, యంత్రాలు, డుంపనెయ్యి, వంటదార ఎగుమతి సందర్భంలో రూపాయకు మూడు దమ్మిడీలు చొప్పున అమ్మకాల పన్ను గరిష్ట పరిమితిని నిర్ణయించాలి. స్థానికంగా ఈ సరకుల వాడుక విషయంలో రాష్ట్రాలు అదనంగా పన్ను విధించవచ్చు. (4) రిఫ్రిజిరేటర్లు, నగలు, రేడియోలు, గ్రామఫోనులు, మోటార్లు మున్నగు విలాసవస్తువుల ఎగుమతి సందర్భంలో రూపాయకు అణా చొప్పున పన్ను విధించాలి; (5) ఒకరాష్ట్ర స్థానిక ప్రయోజనాలకు వినియోగించే సరకుపై అమ్మకాల పన్నును విధించని సందర్భంలో, ఆదేసరకును ఎగుమతి చేసేటప్పుడు దానిపై పన్ను విధించకూడదు. (6) చేతితో ఉపయోగించే పనిముట్లపై అమ్మకాల పన్ను విధించకూడదు.

ఈ నివేదికలోని అంశాలను సభవారు ఆమోదించినట్లే తెలుస్తున్నది.

స్మాల్ సేవింగ్స్ ఉద్యమాన్ని ప్రోత్సహించడం సందర్భంలో రాష్ట్రాలలో రాష్ట్రీయ సేవింగ్స్ సంస్థలకు బాధ్యతను అప్పగించాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. దీనికై కమిషనర్ వద్దతిని పనిచేసే సంస్థను నియమించాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంలో వెనుకటి విధానంలోని దోషాల తొలగింపు విషయమైకూడా సభవారు చర్చించారు.

స్పిరిట్ చేరిన ఔషధాల విషయంలోను, విలాసవస్తువుల విషయంలోను సర్వత్ర ఒకే విధంగా ఎక్సైజు సుంకం విధించవలసిన ఆవశ్యకతను సభవారు గుర్తించారు. ఈ ఆశయసిద్ధి నిమిత్తం ఒక ప్రణాళికను తయారు చేయడానికై త్వరలో రాష్ట్రీయ ఎక్సైజ్ ఉద్యోగులను సమావేశపరచబోతున్నారు.

సంఖ్యావివరాల సేకరణ సందర్భంలో రాష్ట్రాలలో ప్రస్తుతం అనేక సంఘాలు ఇదివరకే ఏర్పడి పనిచేస్తున్నవి. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నియమించే ఏసంస్థకైనా ఈ రాష్ట్రీయ సంఘాలు సహకారం చేస్తాయని సభవారు సూచించారు.

కేంద్రరాష్ట్రీయ ప్రభుత్వాల ఋణవిధానాలను గురించి తుదకు సభవారు నేడు చర్చించారు. ఋణాలు చేయడంలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితినిబట్టి రాష్ట్రీయ ప్రభుత్వాలు ఎంత సొమ్మును ఋణంచేయగలుగుతాయనే విషయాన్ని కొన్ని నెలలు ముందుగా జోస్యం చెప్పడం కష్టమని రాష్ట్రాలు సూచించినవి. రాష్ట్రాలు వాటికి కావలసిన ఋణాలను గురించి కేంద్రానికి, ఇండియా రిజర్వు బ్యాంకుకు వివరాలు తెలియజేయవలసిన తేదీలుకూడా నిర్ణయించబడినవి.

డాక్టర్ జాన్‌మత్తయ్ నేటి సమావేశం సమాప్తి సందర్భంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "ఏయే కార్యక్రమాలను ముందు అమలుజరపాలనే విషయంలో రాష్ట్రాలు ఏకాభిప్రాయం కలిగివున్నట్లు గుర్తించాను. ఈ సమస్యను గురించి ఆలోచించేటప్పుడు ఏది అధికోత్పత్తికి తోడ్పడుతుందనే విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

"కొన్నిరాష్ట్రాలు ఆదాయపు పన్నులో హెచ్చు వాటాను కోరినవి. ఈ సమస్యను గురించి ప్రభుత్వంవారు పునఃపరిశీలన చేస్తారు. రాష్ట్రాలు తలపెట్టిన ప్రణాళికలను కేంద్రప్రభుత్వంవారు పరిశీలించడంలో ఆ ప్రణాళికలు అనువైనవో కావో చక్కగా పరిశోధించి. వాటి నిర్వహణకు తగినరీతిగా సొమ్ము ఏర్పాటుచేస్తారు.

ఫ్రెంచి-ఇండియా

త్రైపాక్షిక సమావేశాలలో భవితవ్య నిర్ణయమా?

మునిసిపల్ ఎన్నికల తతంగాన్ని గురించి డాక్టర్ రాజకుమార్ వివరణ

మద్రాసు, అక్టోబర్ 31—

"ఫ్రెంచి" ఇండియా మునిసిపల్ ఎన్నికల సందర్భంలో పుదుచ్చేరి ఎన్నికల వ్యవహారాలు పరిశీలించడానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ చే పంపించబడిన ఆలిండియా కాంగ్రెసు కార్యాలయం విదేశాంగ వ్యవహారాలశాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. వి. రాజకుమార్ పుదుచ్చేరినుంచి నేడు ఇచ్చటికి వచ్చారు. ఫ్రెంచి—ఇండియా ఎన్నికలను గురించి ఈయన ఇదివరకే తన అభిప్రాయాలను పారిస్‌లోని ప్రధాని నెహ్రూకు తెలియజేశారు. త్వరలోనే తన నివేదికను రాష్ట్రపతికి, ఇండియాప్రభుత్వంవారికి పంపిస్తానని, ప్రస్తుత పరిస్థితులలో ఫ్రెంచి-ఇండియాభవితవ్య నిర్ణయ సూచనలను వివరంగా ఆ నివేదికలో తెలియజేయబోతున్నానని ఆయన నేడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేశారు.

ఫ్రెంచి-ఇండియా ఎన్నికలలో దిగ్విజయం పొందిన సోషలిస్టునాయకులలో ముఖ్యులు డాక్టర్ గొబర్డు, పుదుచ్చేరి-మేయరు శ్రీ ముత్తుపిళ్ళేలను డాక్టర్ రాజకుమార్ పుదుచ్చేరిలో కలుసుకొని సంప్రతింపులు జరిపానని కూడా తెలియజేశారు. ఫ్రెంచి-ఇండియా భవితవ్యాన్ని గురించి వారి అభిప్రాయాలను వివరిస్తూ ఇలా అన్నారు.

"ఫ్రెంచి-ఇండియా ప్రతినిధులు, ఇండియా ప్రభుత్వం ప్రతినిధులు, ఫ్రెంచి-ఇండియా ప్రజాప్రతినిధులు (సోషలిస్టు పార్టీ)తో త్రైపాక్షిక సమావేశంద్వారా ఫ్రెంచి-ఇండియా భవితవ్య నిర్ణయం చేయాలని వారు ఉద్దేశిస్తున్నారు. అంతేగాని రిఫరెండం తీసుకోడానికి ఇష్టపడటం లేదు. త్రైపాక్షిక సమావేశానికి ఇండియా ప్రభుత్వంతో ప్రాథమిక సంభాషణలుకూడా ప్రారంభిస్తారట."

24వ తేదీన జరిగిన మునిసిపల్ ఎన్నికల ఫలితాలను బట్టి ఫ్రెంచి-ఇండియా ప్రజలు ఇండియాలో లీనంకావడానికి వ్యతిరేకిస్తున్నారని తలచడం పొరపాటని కూడా అన్నారు.

"మాహె"ను రెండు దఫాలు ఫ్రెంచి సైనికులు ఫ్రాయిలెండ్లో తిరిగి వశపరుచుకోడాన్ని నిశితంగా విమర్శిస్తూ ఈ సంఘటన "ఇండియా—ఫ్రాన్సుల స్నేహసౌహార్దాలకు భంగం కలిగించి, సంఘర్షణకు దారితీయగల అవకాశాలు ఏర్పడడానికి వీలుకలిగింగబడదని" అన్నారు. ఇండోచీనా, వియత్‌నామ్‌లలో జాతీయ స్వాతంత్ర్య పోరాటాలను అణచివేస్తున్న ఇండియా ప్రజలు తమ సోదర ఫ్రెంచి ప్రజానీకంపట్ల అశ్రద్ధ వహించరనికూడా అంటూ బ్రిటిష్‌వారు ఇండియానుంచి పూర్తిగా "క్విట్" చేసినతరువాత ఫ్రెంచివారు, పోర్చుగీసువారు

(మిగతా 4 వ కాలంలో)

మైసూరు మహారాజా ఆధిపత్యంకింద కర్నాటకరాష్ట్ర నిర్మాణం

సంస్థాన కాంగ్రెసు కార్యవర్గం వివరణ

బెంగుళూరు, అక్టోబర్ 31—

కర్నాటక ఏకీకరణోద్యమంపట్ల మైసూరు మంత్రివర్గం అభిప్రాయాలను గురించి ఈమధ్యను అనేక విమర్శనలు జరిగినవి. దానిపై మైసూరు సంస్థాన కాంగ్రెసు కార్యవర్గంవారు సమావేశమై మహాకర్నాటకరాష్ట్ర నిర్మాణంపట్ల తమ దృక్పథాన్ని వివరిస్తూ ఒక తీర్మానాన్ని చేశారు.

కన్నడ ప్రాంతాల ఏకీకరణావశ్యకతను వివరిస్తూ, రాజ్యాంగరీత్యా మైసూరు మహారాజా ఆధిపత్యం కింద సంయుక్త కర్నాటకరాష్ట్ర నిర్మాణం జరగాలని పేర్కొన్నారు.

చాలాకాలంనుంచి మైసూరు ప్రత్యేక కాంగ్రెసు రాష్ట్రంవలె వ్యవహరిస్తున్నదిగనక, మైసూరు కాంగ్రెసు పార్లమెంటరీ వ్యవహారాలు కర్నాటక రాష్ట్రకాంగ్రెసు అడ్‌హాక్ కమిటీద్వారా నడపడం కాని, కమిటీ అధికారం కింద నడపడంకాని సాధ్యంకాని విషయమని తమ అభిప్రాయం తెలియజేశారు.

కాగా కర్నాటక రాష్ట్ర నిర్మాణ సందర్భంలో ఇండియా ప్రభుత్వంతోనూ, మైసూరు ప్రజానాయకులతోను, కర్నాటక కేరళోద్యమ ప్రతినిధులతోను మైసూరు మహారాజాతోను సంప్రతింపులు జరపడానికి ఒక ఉపసంఘాన్నికూడా నియామకం చేశారు. ఈ కమిటీలో శ్రీ టి. సుబ్రహ్మణ్యం, శ్రీ సిద్ధలింగయ్య (చైర్మన్), శ్రీ చన్నయ్య, శ్రీ పందేగౌడ (కార్యదర్శి), శ్రీ వడియార్ సభ్యులుగా నియమించబడ్డారు.

భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం వాయిదా వేయాలట

శ్రీ మున్షీ విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబర్ 30—

కతియవార్ ప్రజామండల్ ఆధ్వర్యంక్రింద జునాగఢ్ హోంశాఖామంత్రి శ్రీ శ్యామలదాస్ గాంధీ గౌరవార్థం ఏర్పాటుచేయబడిన సమావేశంలో శ్రీ కె. ఎమ్. మున్షీ మాట్లాడుతూ "కష్టపడి సంపాదించిన స్వరాజ్యం, సురాజ్యంగా మారేవరకు భాషారాష్ట్రాల సమస్యను వాయిదా వేయా"లని విజ్ఞప్తి చేశారు.

ఇండియా రాజ్యాంగ పరిషత్తుచే నియమించబడిన భాషారాష్ట్ర విచారణ సంఘంలో శ్రీ మున్షీకూడా సభ్యుడుగా నియమింపబడిన సంగతి పాఠకులకు విదితమే. ఈ సందర్భంలోనే బొంబాయి నగర భవితవ్యాన్ని గురించి ముచ్చటిస్తూ మహారాష్ట్రంలో బొంబాయిని చేర్చడం సాధ్యం కాదనే అభిప్రాయాన్ని కూడా ప్రకటించారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

కాశ్మీర్ యూనివర్శిటీ ప్రథమ సమావేశంలో పాల్గొనడానికిగాను కేంద్రప్రభుత్వం విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నవంబర్ రెండవ తేదీన శ్రీనగర్ వెడతారు.

శ్రీ ఉదయశంకర్ రష్యా ప్రయాణం

మాస్కో ఆహ్వానం

కలకత్తా, అక్టోబర్ 31—

ప్రఖ్యాతభారత నాట్యాచార్యుడు శ్రీ ఉదయశంకర్ సోవియట్ ప్రభుత్వం ఆహ్వానంమీద మాస్కోకు వెళ్లడానికి ఇక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

మాస్కో ఆర్టుథియేటర్ 50వ వార్షికోత్సవాలు అక్టోబరు 25 నుంచి నవంబరు ఒకటవతేదీవరకు జరుగుతవి. ఈ ఉత్సవాలలో పాల్గొనవలసిందని శ్రీ ఉదయశంకర్‌ను సోవియట్ రష్యా మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ద్వారాను, లండన్‌లోని ఇండియా హైకమీషనర్ శ్రీ కృష్ణమీనన్‌ద్వారాను ఆహ్వానించిందట.

ఉదయశంకర్ దంపతులు నవంబరు మొదటివారంలో యూరపునుంచి బయలుదేరి అమెరికాకూడా వెళుతారట.

పూనాలో ధార్ కమిటీ సభ్యులు

పూనా, అక్టోబర్ 30—

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విచారణ సంఘంవారు హంపీనుంచి పూనా వచ్చారు. ఇక్కడ రెండు రోజులువుండి భాషారాష్ట్ర సమస్యలను గురించి మహారాష్ట్ర కర్నాటక నాయకుల అభిప్రాయాలు తెలిసికొంటారు.

ఢిల్లీలో సర్ ఆర్చిబాల్డు నై

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

ఇండియాలో బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమింపబడిన లెఫ్టినెంట్ జనరల్ సర్ ఆర్చిబాల్డు నై నేటి సాయంకాలం న్యూఢిల్లీ వచ్చారు: కేంద్ర ప్రభుత్వం విదేశాంగశాఖ, కామన్వెల్తు వ్యవహారాలశాఖ, రక్షణశాఖ, గవర్నర్-జనరల్ మిలిటరీ కార్యదర్శి, ఢిల్లీలోని విదేశ రాయబార కార్యాలయాల ప్రతినిధులు సర్ ఆర్చిబాల్డుకు వెల్లింగ్డన్ విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

సర్ సి. పి.

మద్రాసు, అక్టోబర్ 31—

సర్ సి. పి. రామస్వామి అయ్యర్ న్యూజిలాండ్ చేరుకొన్నాడని, మూడు రోజులపాటు గవర్నర్ జనరల్ అతిథిగా వుండగలడని యిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అనంతరం ఆయన న్యూజిలాండ్‌లో పర్యటన ప్రారంభిస్తాడట.

డాక్టర్ అష్రాఫ్ విడుదల

కరాచీ, అక్టోబర్ 31—

సింధు ప్రజారక్షణ శాసనంప్రకారం అరెస్టు చేయబడి డిటెన్షన్‌లో వుంచబడిన కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ కె.ఎమ్. అష్రాఫ్ నేడు విడుదల చేయబడ్డారు.

(4 వ కాలం తరువాయి)

ఇంకా తమ ప్రాంతాలంటూ అధికారం విలపెట్టుకోవడానికి ప్రాకులాడటాన్ని విమర్శించారు.

ఈ సందర్భంలోనే పుదుచ్చేరి వ్యవహారాలను గురించి మాట్లాడుతూ "ఆశ్రమం గ్రూపుకు చెందిన మిస్టర్ లాంబర్టు. అతని అనుచరులు, ఫ్రెంచి-ఇండియా, ఇండియన్ యూనియన్‌లో లీనంకారాదని "స్వతంత్రంగా" వుండాలని అభిప్రాయపడుతున్నారు. ఇది చాలా చికాకు కలిగించే విషయమని చెప్పక తప్పదు." అన్నారు.

సోషలిస్టు నాయకుని ప్రకటన

పుదుచ్చేరి, అక్టోబర్ 31—

స్థానిక సోషలిస్టుపార్టీ నాయకుడు మిస్టర్ గొబర్డు నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "ఇండియాతోనూ, ఫ్రెంచి ప్రభుత్వంతోనూ, ఫ్రెంచి-ఇండియా సమాధానపడవలసివున్నది. దక్షిణాదిన వున్న ఫ్రెంచి-ఇండియా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా రాయబారాలు జరగవలసివున్నది. అటు ఇండియాతో సన్నిహితసంబంధం కలిగి, ఇటు ఫ్రాన్సుతో తనకుగల సాంస్కృతి. రాజకీయసంబంధాలను ఫ్రెంచి-ఇండియా ప్రజలు దృఢతరం చేసుకోవలసివున్నది" అన్నాడు.

ఫ్రెంచి-ఇండియా భవితవ్య నిర్ణయానికి ప్లెబిసైట్ తీసుకోవలసిన అవసరంకూడా లేదని వివరించాడు.

మాహె ప్రజల దుర్గతి

ఫ్రెంచి-ఇండియా అసెంబ్లీకి మాహె ప్రతినిధి, మాహె-మంత్రి శ్రీ పద్మనాభ కానేమ మాహె ప్రజల దుర్గతిని గురించి వివరిస్తూ 1,800 మంది ప్రజలను అణచివేయడానికి ట్రూపులను, సైనికులను పంపించిన గవర్నర్ బారన్‌ను నిశితంగా విమర్శించారు. మాహె వాసులలో దాదాపు సగం మంది భీతితో యూనియన్ ప్రాంతాలకు పారిపోయారని అన్నాడు: ఫ్రెంచి ప్రభుత్వం మీద మాహె ప్రజానీకానికి ఏమాత్రం భక్తిలేదని ఇండియాతీరంలో విదేశీయాధికారాలు ఇంకా వుండటం సాధ్యంకాదని కూడా ఉద్ఘాటించాడు.

మలేరియా నివారణకు

అమూల్య సాధనం

"పాలుడ్రిన్"

మలేరియానుంచి మీ కుటుంబ రక్షణ అతిప్రధానమైనది. జ్వరం తగ్గేవరకు రోజు మూడు టేబ్లెట్లుచొప్పున సేవిస్తే మలేరియా మరి సోకదు. దీని మహిమ అందరికీ తెలిసిందే. అయినా, మీ కుటుంబరక్షణకై ప్రతిఒక్కరు మూడు రోజులకొక టేబ్లెట్, లేక వారానికి మూడు టేబ్లెట్లు సేవించడం సముచితం.

పాలుడ్రిన్ సేవిస్తే, తరవాత వికటించదు. చర్మం పాలిపోదు.

100 టేబ్లెట్ల వెల రు. 3/- (స్థానికపన్నులు అదనం) గవర్నమెంటు డిపార్టుమెంట్లు, అనుమతులు పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేకపు ధరలు.

ఈ దేశంలో మలేరియా వలన ఏటేటా 1,000,000 మరణిస్తున్నారు. 100,000,000 మంది ఈ వ్యాధికి గురి ఔతున్నారు. ఈ సంఖ్యలను తగ్గించడానికి "పాలుడ్రిన్" తోడ్పడుతుంది. మీ ఆరోగ్యరక్షణకు "పాలుడ్రిన్" సేవించి దేశసౌభాగ్యానికి తోడ్పడండి!

మలేరియానుంచి రక్షణకు "పాలుడ్రిన్" ఒక్కటే శరణ్యం!

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

కలకత్తా, బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, కాన్పూర్, కొచ్చిన్

లేఖలు

జనపవిత్తనాల కొరత

అయ్యా!

జనపవిత్తనాలు చల్లు కాలము సమీపించుచున్నప్పటికీ, వ్యవసాయశాఖవారు, తమ వద్ద నున్న జనపవిత్తులను రైతులకు యివ్వకుండా తెలికవనంత వరకిచెయువారికి యివ్వెదమని చెప్పుచున్నారు. ఇది చాల అన్యాయం. సదరు జనపవిత్తనములు కొల్లేరులో జల్లిన ఏమాత్రము పండదు. ఎరువు నిమిత్తం మొదటి పంటలోనే జల్లుకొని రైతు రెండవ సంవత్సరమునకు వినియోగించుకొనుచుండుట అలవాటు. కావున వెంటనే వ్యవసాయ శాఖవారివద్దనున్న జనుములను రైతులకు యివ్వవలసినదిగాను, యింకను గుంటూరుజిల్లాలోను రాయలసీమలోను వున్నట్టి జనుములను పశ్చిమ గోదావరి జిల్లాకు పంపించు ఏర్పాటు చేయవలసినదిగాను కోరుచున్నాను.

ఏలూరు, 30-10-48 } ఇట్లు, కొమ్మారెడ్డి సత్యనారాయణ.

కృష్ణకాలువకు తూము

అయ్యా!

చినగంజాం చుట్టు ఇప్పుడున్న గ్రామములందరికీ మిక్కిలి పేదవారు. పాటకజనము ...ముగా వుండుటచేత సంవత్సరంతో రెండు మూడు నెలలు మాత్రమే కూలిపనులు దొరుకును. తక్కిన కాలమంతయు తగిన జీవనోపాధులు లేక జీవయాత్రకొఱకు మిక్కిలి బాధపడుచుందురు. దీనికి తోడుగా దేశమంతయు వానలు కురిసినను ఈ పూరిలో చినుకు కూడా పడదు. ఈ సంవత్సరం ఇంతవరకు వర్షములు లేకుండుటచే రైతులు, పాటకజనము మిక్కిలి దిగులు చెంది యున్నారు.

ఈ గ్రామమ్ము చుట్టు వ్యవసాయమునకు పనికివచ్చు భూమి పదివేల యకరములున్నది. జనసమృద్ధి లేకుండుటచే ఈటు కాలవ మూలమున 2,000 యకరములు మాత్రమే సాగుబడిలోనికి వచ్చి తక్కిన భూమి అంతయు బంజరుగా ఉంటున్నది. సాగుబడిలోనున్న ఈ కొంచెం భూమి అయినను సకాలమున వర్షములు సక్కగా కురిసిన ఈటకాలువల(కోనట) బాగుగా పారిననే పండును గాని, లేకున్నయెడల, విత్తనములు, వ్యవసాయపు ఖర్చుల దండుగతో రైతులు కన్నీరు విడువవలసి వచ్చుచున్నది.

ఈ పూరికి క్రోసెడు దూరములో కృష్ణకాలువ పారుచున్నది. అందుమూలమున ఈ పూరికి దక్షిణముగ క్రోసెడు దూరమునున్న పెదగంజాం, ఉత్తరమున కడవకుదురు భూములకు కృష్ణకాలువ మూలమున చక్కగా పంటలు పండుచున్నవి. ఈ రెండు గ్రామాలకు మధ్య ఉన్న చినగంజాముకు కృష్ణకాలువ భూమిపైరు అందింపక పోవుటచే ఇచటి జనుల కష్టములు గట్టెక్కకున్నవి. ప్రజా ప్రభుత్వమేర్పడి ప్రజానాయకులే మంత్రులుగా ఉన్న ఈ కాలమునగూడ ఎట్టి ప్రయత్నములు కలుగకున్నది. దేశమున ఆహారపదార్థముల కొరత ఏర్పడి, క్షామదేవత నృత్యము జేయుచున్నపుడు, కొంచెం ద్రవ్యము పెట్టుబడితో విశేషలాభము గలిగించు యట్టి పనులయందు మిక్కిలి శ్రద్ధ జూపుట ప్రభుత్వ ధర్మమై వున్నది.

కావున, త్వరలో ఇచటికి సమీపమున నున్న కృష్ణకాలువకు తూము నేర్పాటు చేసినయెడల 2,000 యకరములు సాగుబడియై ఈ సంవత్సరము మూడు గల కొఱతీరి తగ్గుటయేగాక క్రమముగా 8000 వేల యకరములు సాగుబడిలోనికి వచ్చి ఇచటి పాటకజనమునకు శాశ్వత జీవనోపాధికి కూడా ఉపకారము జరుగును.

చినగంజాం, 30-10-1948 } ఇట్లు, నల్లప్రోలు కోటయ్య ప్రా.

తాడిపత్రి చెయిర్మన్‌పై విశ్వాసరాహిత్యం

నవంబరు 6 వ తేదీని వోటింగు ఏర్పాటు

తాడిపత్రి, అక్టోబర్ 27—

తాడిపత్రి మునిసిపల్ చెయిర్మన్‌గారిపై పదమూడుమంది మునిసిపల్ కౌన్సిలర్లు సంతకం చేసిన విశ్వాసరాహిత్య తీర్మానము గుత్తి డిప్యూటీ కలెక్టరుగారివద్ద దాఖలుచేసిరి. విశ్వాసరాహిత్య తీర్మానమును గురించి నవంబరు 6 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు మునిసిపల్ భవనములో డిప్యూటీ కలెక్టరుగారి అధ్యక్షత క్రింద ఓటింగు జరుగులాగున మునిసిపల్ కౌన్సిలర్లు 17 మందికి డిప్టీ కలెక్టరు వద్దనుండి నోటీసులు వచ్చినట్లు తెలియుచున్నది.

చెన్నపురి పశువైద్య కళాశాల ఆంధ్ర సంఘం

మద్రాసు, అక్టోబర్ 29—

చెన్నపురి పశువైద్యకళాశాల ఆంధ్ర సంఘం ఆధ్వర్యమున నిన్న సాయంత్రము స్వరాజ్య మందిరములో సభ జరుపబడినది. శ్రీ చెలసాని వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావుగారు నివేదికను ప్రార్థనానంతరము చదివిరి. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు ఆధునిక సాహిత్యం ఆవశ్యకతనుగురించి ఉపన్యసించారు. సహాయ కార్యదర్శి ఎం. కేశవరెడ్డిగారి అభివందనములతో సభముగిసినది.

ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్

వాల్తేరు, అక్టోబర్ 28—

ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ సమావేశం డిశంబరు 10 వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటలకు వాల్తేరులో జరుగుతుందని నేడు ప్రకటించబడింది.

ఆంధ్రా యూనివర్సిటీ అకెడమిక్ కౌన్సిల్ సమావేశం డిశంబరు 10వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు వాల్తేరులో జరుగుతుందని కూడా ప్రకటించబడింది.

పశ్చిమ గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం

జిల్లాకౌన్సిలు సమావేశం వివరాలు

తణుకు, అక్టోబర్ 30—

పశ్చిమగోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయసంఘ జిల్లా కౌన్సిలు సమావేశం అక్టోబర్ 24 వ తేదీన తణుకు బోర్డు బాలుర ప్రాథమిక పాఠశాలలో ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ సి హెచ్. లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఈ సభలో గత సంవత్సరపు జమాఖర్చులు ఆమోదింపబడిన పిమ్మట క్రింది నూతన కార్యనిర్వాహక వర్గము ఎన్నుకొనబడినది. అధ్యక్షులు శ్రీ సి హెచ్. శంకరనారాయణబ్రహ్మంగారు, ఉపాధ్యక్షులు: కె.వెంకట్రావుగారు, కార్యదర్శి: యం. రాములు, సహాయకార్యదర్శి: వి. లింగరాజుగారు, సభ్యులు:— వి వెంకటరామయ్య, పి. సత్యనారాయణరాజుగారు, వి. సి. లక్ష్మణాచార్యులు జె. రామారావు, ఆర్. పెంటయ్య కె. సుబ్బారావు, యన్. ప్రసాదం.

ఆ సభలో క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి:—(1) వివిధ మేనేజిమెంట్లను రద్దుచేసి ప్రభుత్వమే విద్యాశాలలను నడపాలి. (2) వేతనవిధాయకసంఘం సిఫారసులను అనుసరించి జీతాలు, కరువుభత్యము యివ్వాలి. (3) వయోజన పాఠశాలలు నడుపుటకు ఉపాధ్యాయులకు అనుమతి యివ్వాలి. (4) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మేనేజర్లు యివ్వవలసిన రెండు రూపాయలనుండి అయిదు రూపాయలకు 47 జనవరి 1వ తేదీనుండి ప్రభుత్వమే యివ్వాలి. (5) ప్రావిడెంటుఫండు రూల్సును వివిధ మేనేజిమెంట్లలో వీటన్నిటకు ఒకే మాదిరిగా అమలుపర్చాలి. (6) వివిధ మేనేజిమెంట్లలోని ఉపాధ్యాయులకు ఒకేవిధమైన సెలవు నియమావళి అమలుజరపాలి. (7) మెట్రిక్యులేటు ఉపాధ్యాయుడు స్కూలుఫైనలు ప్యాసు అయినా లేక ప్రవేశముగా సెకండరీగ్రేడ్ పబ్లిక్ పరీక్ష ప్యాసు అయినా సెకండరీగ్రేడు ఉపాధ్యాయునిగా పరిగణించాలి. (8) జిల్లాబోర్డులోని ప్రొబేషనరీ కంప్లీటు అయిన ఉపాధ్యాయులకు వెంటనే ఖాయంచేయాలి. ఖాయపు కాలిలో పనిచేయు ప్రతి ఆక్టింగు ఉపాధ్యాయునికి ప్రావిడెంటుఫండు సౌకర్యము కలిగించాలి. (9) ఎయిడెడ్ స్కూళ్ళలోని హెడ్మాష్టర్లకు డ్యూటీ ఎలవెన్సు యివ్వాలి. (10) జిల్లా, రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ సంఘాలను గుర్తించాలి. (11) ఉపాధ్యాయులపై వారి చేసిన నిర్బంధ వుత్తరువులను ప్రభుత్వం ఉపసంహరించాలి.

ఈనాం రైతుల కడగండ్లు

రెవిన్యూ మంత్రివద్దకు కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని రాయబారం

మద్రాసు, అక్టోబర్ 28—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు నేటి ఉదయం రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని కలుసుకొని ఈనాందారులు, రైతుల సంఘర్షణలు, రాజకీయ బాధితులకిచ్చే భూముల తగాదాలు, ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాల భవిష్యత్తు, కాళీపట్నం తగాదా, శిస్తు తగ్గింపు చట్టం, అధికాహారోత్పత్తి స్కీములను గురించి మాట్లాడారు. ఈ విషయాలను గురించి రెవిన్యూ మంత్రి దిగువ సమాధానమిచ్చారట:

ఈనాందారుల రద్దుబిల్లు త్వరలోనే అమలు జరుపనున్నామని, ప్రస్తుతం కోర్టులో వున్న వివాదాలన్నీ తేలిపోవలసినవేనని, స్టే అర్డరు యివ్వడానికి వీలులేదని అన్నారు.

రాజకీయ బాధితులకు గ్రామ వ్యవసాయక, సాముదాయిక భూముల నివ్వడానికి వీలులేదని, యిదివరలో అధికాహారోత్పత్తి ప్రణాళిక విషయంలో ప్రభుత్వం యిచ్చిన గడువు 5 సంవత్సరాలు పూర్తికాగానే ప్రభుత్వం సదరు భూములను తమ యిష్టవచ్చిన ప్రకారం చేయగలదని, ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాల భవిష్యత్తు కార్యక్రమం నవంబరు 2 వ తేదీని ఆలోచింపబడునని, కాళీపట్నం తగాదాను, న్యాయశాఖ పరిశీలనకు పంపించామని, శిస్తు తగ్గింపు చట్టంప్రకారం ప్రస్తుతం అమలులోవున్న హెచ్చు శిస్తులు మాత్రమే తగ్గింపబడగలవని, తక్కువ శిస్తులు మాత్రం హెచ్చింపబడవని. జమీందారీ రద్దుబిల్లు త్వరలోనే అమలు జరుపబడునని అన్నారు.

రెవిన్యూ మంత్రి అభిప్రాయాన్ని అనుసరించి ఈనాందారులకు, రైతులకు సంఘర్షణలు, కోర్టు వివాదాల విషయంలో ప్రభుత్వం జోక్యం పుచ్చుకొనే దట్టు కనపడదు. కాగా, నవంబరు నెలలో జరుగబోవు రాష్ట్ర ఈనాం రైతు మహాసభలో రైతాంగం తమ కర్తవ్యాన్ని నిర్ణయించుకోవలసి వున్నదని మనవి చేస్తూ శ్రీ వెంకట సుబ్బయ్యగారు నేడు ఒక ప్రకటన చేశారు.

కడపలో 144 సెక్షన్

కడప, అక్టోబర్ 30—

కడపలోని తొమ్మిది హిందూదేవాలయాల ట్రస్టీలు, మానేజిమెంటువారు, హిందూప్రతినిధి సంస్థల సభ్యులు నవంబర్ రెండవతేదీనుంచి 12 వ తేదీవరకు వాయిద్యాలతో ఊరేగింపులు గాని, మేళాలుగాని చేయరాదని స్టేషనరీ మేజిస్ట్రేటు శ్రీ వి. దేవదానం. 144 సెక్షన్ జారీ చేశారు. కడప శాంతిభద్రతలకు తాము తీవ్రంగా కృషిచేయగలమని జిల్లా మెజిస్ట్రేటు శ్రీ వి మాధవరావునాయుడుగారు పత్రికా విలేఖరులకు చెప్పారు.

మద్రాసు, నవంబరు 1—

స్టేట్ బస్సులకు అడ కండక్టర్లను నియమించే సందర్భంలో సెలక్షన్ కమిటీవారు శనివారంనాడు 25 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. నవంబర్ నాలుగవ తేదీని మరికొందరిని ఇంటర్వ్యూచేసి అభ్యర్థులను తుదిసారిగా ఎన్నుకోగలరని తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

జగ్గయ్యపేట

అక్టోబర్ 21 వ తేదీ సాయంత్రం టౌను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీయుత దోనేపల్లి లక్ష్మీపతిగారి అధ్యక్షతను జగ్గయ్యపేట ఫిర్కా వ్యవసాయకూలీ కాంగ్రెసు సభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ అప్పికట్ల జోసెఫ్, వ్యవసాయకూలీ కాంగ్రెస్ నిర్మాణాన్నిగురించి, కూలీల దుస్థితి గురించి ఉపన్యసించి, వ్యవసాయ కూలీలందరు కాంగ్రెసులోచేరి కాంగ్రెసును బలపరచవలసినదిగా విజ్ఞప్తిచేశారు. వీరు పెనగ కాయ కట్టకి పదిలాలు పీకుడుకూలి, ఎకరమునకు పది రూపాయలు) యివ్వవలసినదిగాను, (2) ధాన్యం యిచ్చేటప్పుడు కనీసం 10 శేర్లు కూలీ పంటున యిచ్చునట్లు శాసనం చేయవలెనందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ, పట్టాదారుకు 50 ఎకరములు పంచున ప్రత్యేకించి మిగత భూమిని వ్యవసాయకూలీలకు సహకార సంఘాలద్వారా ఇప్పించవలసిందని ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

శ్రీకాకుళం

శ్రీకాకుళం పౌరసంఘం ఆధ్వర్యాన 27 వ తేదీన పెద్ద వూరేగింపు జరిగినది. రాష్ట్రపతి పట్టాభి, మహాత్మా గాంధి ఫోటోలు అలంకరించబడిన రథము బ్యాండుమేళములతో బయలుదేరి సాయంకాలం 7 గంటలకు వూరేగింపు హైస్కూలు మైదానమునకు చేరుకున్నది. శ్రీ పుప్పాల కామేశ్వరరావు నాయుడుగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది. శ్రీ పి సీతారామయ్య, బి. నాగేశ్వరశాస్త్రి, గేదెల చంద్రయ్య నాయుడు, శివరావు, వి. సూర్యారావు, యింకా అనేకమంది పురప్రముఖులు పట్టాభిగారు భారతదేశానికి, సంస్థానప్రజలకు గావించిన సేవ, వారి విశిష్టగుణములు, వారికి గాంధీ సిద్ధాంతముల యందుండెడి ప్రీతి, ఆదరణ మొదలగువాటిని గురించి మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసులో 36 గురు ప్రతినిధులు, వ్యతిరేకముగా ఓటు చేయుటను తీవ్రంగా నిరశించిరి.

ఉప్పుగుండూరు

ఉప్పుగుండూరు పంచాయితీబోర్డుకు జరిగిన ప్రైవేటుఎలెక్షనులో శ్రీ తూ గిలెట్టి సుబ్బారావు, కొమ్ము ముత్తయ్యగారలు పోటీలేకుండా ఎన్నుకొనబడ్డారు. వీరు ఉప్పుగుండూరు గ్రామ కాంగ్రెస్‌సభ్యులు.

ఆవకూరు

ఆవకూరుగ్రామ పంచాయితీ బోర్డులో ఇద్దరు సభ్యుల మరణంమూలంగా ఏర్పడిన ఖాళీలలో శ్రీ సరకారిశెట్టి వెంకటపతి, సరకారిశెట్టి బుల్లి వెంకయ్యగార్లు ఎన్నుకోబడ్డారు.

ఒంగోలు

జిల్లా కలెక్టర్ శ్రీ టి. భాస్కరరావు నాయుడుగారు, 26 వ తేదీని ఫిర్కా డెవలప్‌మెంటు కమిటీ సమావేశంలో పాల్గొని తరువాత అల్లూరు, కొత్తపట్నం గ్రామాలను చూచారు. కొత్తపట్నంలో చేనేతవారు తమ కష్టసుఖములను కలెక్టరుగారికి తెలియపరచుకున్నారు. మర్నాడు ఫిర్కా డెవలప్‌మెంట్ ప్రణాళికలో చేరిన మరికొన్ని గ్రామాలు వల్లూరు, కండులూరు, మన్నసాడు గ్రామాలను చూచి, మల్లవరప్పాడు గ్రామ రైతుల కష్టసుఖాలను విచారించారు.

• •

స్పెషల్ సబ్ మేజిస్ట్రేటు జనాబ్ యం. ఎ. వహాబ్ సాహెబుగారికి, మద్రాసు ప్రొహిబిషన్ చట్టము క్రింద ఏలూరివారిపాలెం వాస్తవ్యులు (1) బక్కా పెదకేసు, (2) ఆదిగాడు, (3) చినకేసు అను వారలకు రెండునెలలు కఠినశిక్ష విధించారు.

చందర్లపాడు

అక్టోబర్ 19 వ తేదీ సాయంకాలం శ్రీ కస్తూరి భూషణంగారి అధ్యక్షతను నందిగామ ఫిర్కా వ్యవసాయకూలీ మహాసభ ప్రారంభించబడింది. ఈ సభ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు వ్యవసాయకూలీ కాంగ్రెసు నిర్మాణాన్ని గురించి, కూలీల దుస్థితి గురించి, పేదరైతువ్యవస్థను గురించి ఉపన్యసించి వ్యవసాయ కూలీలందరు కాంగ్రెసులో చేరి బలపరచవలసిందని విజ్ఞప్తి చేశారు. అనంతరం శ్రీ పి. యస్. చంద్రరావుగారు మాటాడుతూ హరిజనులు, రైతులు, ఇతర వ్యవసాయకూలీ కాంగ్రెసులో చేరవలెనని అభ్యర్థించారు.

కొర్రగుంటపాలెం

రైతులకు తాలూకా కొర్రగుంటపాలెం గ్రామ అగ్రహారందారు ఆ గ్రామానికిచెందిన పోరంబోకులు, చెరువులు వగైరా సాముదాయక భూముల నాక్రమించుకొనుటచేత గ్రామస్తుల అనేక యిబ్బందులకు లోనగుచున్నారని వచ్చిన దరఖాస్తులలోగల విషయాలను గురించి విచారించుటకు నిర్ణయించబడిన జిల్లాకాంగ్రెసు సబ్‌కమిటీ సభ్యులు కొర్రగుంట గ్రామమువచ్చి తగాదాల విషయాలను గురించి అక్టోబరునెల 22, 23 తేదీలలో విచారణ జరిపారు. ఈ సందర్భంలో యీ గ్రామంలో గొప్ప బహిరంగసభ జరిగింది. ఈ సభకు జిల్లా రైతుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు అధ్యక్షతవహించి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగురించి వుపన్యసించారు. అనంతరం శ్రీ దోనవల్లి మధుసూదనరావుగారుకూడా మాట్లాడారు.

చావలిప్రాంతానికి హైస్కూలు

నిర్మాణానికి ప్రభుత్వం సహాయం చేయగలదని మంత్రి చంద్రమౌళిగారి హామీ

చావలి, అక్టోబరు 27—

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు (స్థానిక సంస్థలశాఖామంత్రి) తెనాలి తాలూకా చావలి గ్రామంలో మొన్న ఉపన్యసిస్తూ వేమూరునుంచి చావలికి (మూడుమైళ్ళు) రోడ్డు వేయించాలంటే రు. 1,40,000 ఖర్చు పెట్టవలసి వుంటుందని, అందుకు చావలి ప్రజలు అర్థికంగా ప్రభుత్వానికి తోడ్పడాలని, చావలి, పెరవలి, పెరవలిపాలెం గ్రామాదులకు వుపకరించేవిధంగా ఒక హైస్కూలు పెట్టడానికికూడా ఆ గ్రామాదుల ప్రజలు ధనరూపంగా సహాయం చెయ్యాలని తెలియజేశారు. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ గాజుల రామకృష్ణయ్యనాయుడుగారు చావలికిరోడ్డుఅత్యవసరమని తెలుపుతూ, గ్రామంలోని ధాన్యమును మిల్లులకు తీసుకొనిరావడానికి బాధా యిప్పుడి కలుగుతున్నందున రోడ్డు నిర్మాణానికిగాను తాము రు. 20,000 ఇచ్చెదమని వాగ్దానంచేశారు. పెరవలిపాలెం శ్రీ చవాకుల రంగనాయకులునాయుడుగారు హైస్కూలుకు 5 ఎకరముల మాగాణీ, 10,000 రూపాయలు రొక్కముమ్నూ ఇచ్చెదమని వాగ్దానంచేశారు. ప్రజల ఉత్సాహంచూచి ఈ గ్రామాలకు రోడ్డువేయించడం విషయంలోను, హైస్కూలు స్థాపన విషయంలోను ప్రభుత్వంకూడా తగు సహాయంచేస్తుందని మంత్రిగారు హామీనిచ్చారు. గుంటూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు, స్థానికసంస్థలశాఖామంత్రిగార్ల గౌరవార్థం శ్రీ గాజుల రామకృష్ణయ్య నాయుడుగారు విందు చేశారు.

మత్స్య పారిశ్రామిక మహాసభ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 28—

ఉత్తర విశాఖజిల్లా జాతీయ కార్మిక కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. యం. రెడ్డిగారి అధ్యక్షతను యీ నెల 26 వ తేదీ ఉదయం ఇచ్ఛాపురంలో మత్స్య పారిశ్రామికుల మహాసభ జరిగింది.

అప్పుడు సభాధ్యక్షులు ఇలా అన్నారు:

"మనదేశంలో మత్స్యపారిశ్రామిక కులాలు వెనుకబడినవారిలో ఒకరు. అవిద్య, అవివేకం, అజ్ఞానం వీరిలో ఎక్కువ. నేడు మన ప్రజాప్రభుత్వం మనకు వయోజన ఓటింగు హక్కు ప్రసాదించింది. పంచాయితీ రాజ్యంలో మనకు మనమే పాలించుకోవాలి. మన అభివృద్ధికొరకు మనమే కృషిచేయాలి. కాని, బాధ్యతలేని అధికార, అరాచక, అశాంతులకు ప్రోత్సహించువారిని మనలో పెద్దవారందరును విసర్జించి, నిమయంలో విద్య నేర్చుకోవాలి. రాత్రి పాఠశాలలు చాల అవసరం."

ఈ సభలో శ్రీ ఉప్పాడ రంగబాబు, కాశీ కింకరశర్మగార్లు కూడ పాల్గొన్నారు.

ఆ సభలో లైసెన్సువున్న సభ్యులద్వారా కాక, సీసనూలను, మత్స్యపారిశ్రామిక సంఘములద్వారా సప్లయిచేయించవలెనని, వయోజన విద్యాకేంద్రాలు మత్స్యపారిశ్రామిక ప్రాంతాలలో నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

మద్యనిషేధ చట్టంకింద కేసులు

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం, అక్టోబర్ 28—

28-10-48 తేది సాయంకాలం శ్రీకాకుళం డిస్ట్రిక్టు ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ జగన్నాథంగారు, అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్ మిస్టర్ ఎమ్ ఎ. రషీద్ వారిబృందితోసహా ఒరిస్సాలోని పర్లాకిమిడి పట్టణమునుండి శ్రీకాకుళం వచ్చే బస్సును తనిఖీచేసి, ఒక బస్సులో 3 బ్రాండీ సీసాలు, కొన్ని తులాల నల్లమందు తీసికొనివస్తున్న ముగ్గురిని అరెస్టుచేసి వారిపై కేసులు దాఖలుచేశారు.

కొండపల్లిలో

భద్రాచలంతాలూకా కొండపల్లిగ్రామ కాపురస్తుడు నకిరకంటి వెంకటప్పయ్య జనవల్లి అను కోయగ్రామమునకువెళ్ళి సారాయి తప్పగాగి ఒక బుర్రలో సుమారు 3 డ్రాముల సారాయిని తెస్తూవుండగా, గవిరిదేవిపేట గ్రామ కాపురస్తులు ములిశెట్టి వెంకటనారాయణ, అల్లాడ రాములు అతనిని పట్టుకొని బుర్రలోనిది ఏమిటనగా వీళ్లు అని క్రిందపారబో యుండగా వానన గుర్తించి ఆ బుర్రను, నకిరకంటి వెంకటప్పయ్యను గవిరిదేవిపేట గ్రామాధికారి శ్రీ గంగుల నర్సయ్యగారికి అప్పగించినారు.

ధాన్యసేకరణలో హెచ్చుదల

మద్రాసు, అక్టోబర్ 29—

చెన్నరాష్ట్రంలో, అక్టోబర్ 23 వ తేదీతో అంతమయినవారంలో అక్రిందటి వారంలో కన్నా 710 టన్నుల బియ్యం ఎక్కువగా సేకరించబడింది. గడచినవారంలో 24,720 టన్నులు, అ క్రిందటి వారంలో 24,010 టన్నులు సేకరించబడినవి.

రాష్ట్రం నిల్వలలో కూడా పెరుగుదల కానవచ్చింది. గడచిన వారంలో 1 89,584 టన్నులు, అ క్రిందటివారంలో 1,95,192 టన్నులు నిల్వవున్నవి.

విశాఖజిల్లాలో గడచినవారంలో 4,480టన్నులు, అ క్రిందటి వారంలో 3867 టన్నులు నిల్వవున్నవి.

అమెరికా గోధుమల దిగుమతి

5000 టన్నుల గోధుమలతో అమెరికానుంచి ఒక ఓడ నిన్న మద్రాస్ హార్బర్ చేరింది. దీనిలో యిక్కడ 3000 టన్నులు మాత్రమే దిగుమతిచేయబడుతవి. మిగిలిన కోటా కలకత్తాకు పంపబడుతుంది.

చెన్నపురిలో దిగుమతి చేయబడే 3000 టన్నుల గోధుమలలో వేయిటన్నులు మైసూరుకు పంపబడుతవి.

చెన్నపురిలో బియ్యం నిల్వ

అక్టోబర్ 28 వ తేదీ చెన్నపురిలో 7,787 టన్నుల బియ్యం నిల్వవున్నది. ఈ కోటా 25 రోజులకు సరిపోతుంది.

ఉరవకొండ, అక్టోబర్ 27—

నిన్న ఇక్కడ దేవదానమ్మ అనే ఆమె కడుపునొప్పి భరించలేక బావిలో పడి ఆత్మహత్య చేసుకొన్నది.

చెన్నపురి

"సౌందర్యవిలసిత నగరం కావాలి"

కార్పొరేషన్ సంస్థాపన దినోత్సవ సందర్భంలో ప్రసంగాలు

మద్రాసు, అక్టోబర్ 29—

"గడచిన 20 సంవత్సరాలలో చెన్నపురి అన్ని విధాల అభివృద్ధిచెందింది. ఇది భూభాగంలో ప్రపంచంలోని ఏ మహానగరంతోనయినా దీనిని పోల్చవచ్చు. అయితే, ఇంతతో మనం మిన్నకుండక సౌందర్య విలసితమైన మహానగరంగా దీనిని రూపొందించాలి. అందుకు ఆదాయం ముఖ్యావసరం," అని మేయర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు నిన్న సాయంత్రం రిప్పన్ బిల్డింగ్స్‌లో జరిగిన మద్రాస్ కార్పొరేషన్ సంస్థాపన దినోత్సవాల సందర్భంలో ఉద్ఘాటించారు.

కార్పొరేషన్ 1688 వ సంవత్సరంలో సెప్టెంబర్ 29 వ తేదీ శనివారంనాడు స్థాపించబడింది. 1944 నుంచి ప్రతియేటా సెప్టెంబర్ 29 వ తేదీని సంస్థాపన దినోత్సవం జరుపబడుతున్నది. అయితే, ఈ యేడాది సిటీ కౌన్సిల్ ఎన్నికల మూలంగా సంస్థాపన దినోత్సవం అక్టోబరుకు వాయిదావేయబడింది.

కౌన్సిలర్లు, మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు, పురప్రముఖులు పెక్కుమంది ఈ దినోత్సవాలకు హాజరైనారు.

కార్పొరేషన్ చరిత్ర

మేయర్ డాక్టర్ కృష్ణారావుగారు తమ ప్రసంగంలో చెన్నపురి పుట్టుపూర్వోత్తరాలనుగురించి ప్రస్తావించారు.

ఇప్పుడు ఇండియాలో మూడవ మహానగరమని ప్రఖ్యాతిగాంచిన చెన్నపురి మొట్టమొదట కూవమ్‌నదీ ముఖద్వారంవద్ద పల్లెకారి చిన్నపల్లెగా వుండేదని, ఇంగ్లీషువారు మొట్టమొదట ఇక్కడే నివాసం ఏర్పరచుకొన్నారని, 1639 లో వారు నిర్మించిన ఫోర్ట్ కేంద్రముగా పల్లె నగరంగా అభివృద్ధి చెందిందని అన్నారు. శాన్‌థోమ్‌నుంచి ఫోర్ట్ సెంట్‌జార్జివరకు రెండుమైళ్ళు పొడవున వున్న మెరీనారోడ్డు ప్రపంచంలోని అతి సుందరమైన రోడ్లలో వొకటని అన్నారు.

సిటీకౌన్సిల్ పుట్టు పూర్వోత్తరాల ప్రశక్తితెచ్చి రెండవ జేమ్సు పరిపాలనాకాలంలో చెన్నపురికి కార్పొరేషన్ నెలకొల్పాలనే ప్రతిపాదనగా సూచనచేయబడిందని అన్నారు. 1688 వ సంవత్సరం సెప్టెంబర్ 29 వ తేదీ (శనివారంనాడు) మధ్యాహ్నం మూడు గంటలకు కార్పొరేషన్ స్థాపింపబడిందని, మొట్టమొదటి కార్పొరేషన్‌లో 12 మంది ఆల్డర్‌మెన్, 60 మంది బర్గెసెస్. ఒక మేయర్ వుండేవారని, మిస్టర్ హగ్గిన్సన్ మద్రాసుకు మొదటి మేయర్ అని అన్నారు.

1926 లో చెన్నపురి జనాభా 5,33,128 అని, ఇప్పటి జనాభా 14 లక్షలని అన్నారు. 1926 నుంచి 1946 లోగా వైద్యశాలల సంఖ్య రెట్టింపు. కార్పొరేషన్ స్కూల్సుసంఖ్య 94 నుంచి 174 కు. విద్యార్థుల సంఖ్య 18, 183 నుంచి 54,879 కు పెరిగిందని తెలియజేశారు. కార్పొరేషన్ ఖర్చు రూ 57,52,000ల నుంచి181 లక్షలకు, ఆదాయం రూ. 66,39,000 ల నుంచి రూ 156 లక్షలకు పెరిగిందని వెల్లడించారు.

చెన్నపురిని సౌందర్యవిలసితమైన మహానగరంగా అభివృద్ధిపరచాలని నొక్కి వక్కాణించారు.

చెన్నరాష్ట్ర దంతవైద్యుల మహాసభ

శ్రీ ఎ. బి. షెట్టిగారి ప్రారంభోపన్యాసం

మద్రాస్, అక్టోబర్ 30—

శ్రీ ఎ. బి షెట్టిగారు (ప్రజారోగ్య శాఖామంత్రి) నేడు "సెయింట్ మేరీస్‌హాల్" లో జరిగిన చెన్నరాష్ట్ర దంతవైద్యుల మహాసభలో ప్రారంభోత్సవంచేస్తూ, ఇండియా పార్లమెంటులో ఈ సంవత్సర ప్రారంభంలో ఆమోదింపబడిన దంతవైద్యులచట్టం మూలంగా ఈ దేశంలో దంతవైద్యులకు అధిక ప్రాముఖ్యం, ఆదరణ లభింపగలదని సూచించారు.

ఈ సందర్భంలో మంత్రి ఇంకా ఇలా అన్నారు: "దంత వైద్యశాలల స్థాపన సందర్భంలో రాష్ట్రీయ ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం తోడ్పడుతుంది.

"దంతాలను ఆరోగ్యవంతంగా వుంచుకోడం ఆత్యవసరం. ముఖదుర్గంధం బహు అసహ్యకరమైనది. దంతాలను శుభ్రపరచడం ఎలాగో తెలుసుకోకపోవడమే దంతవ్యాధులకు ముఖ్యకారణం. దంతాల విషయంలో శ్రద్ధచేయడంగురించి విద్యార్థులకు పాఠశాలలలోను, కళాశాలలలోను బోధించడం అతిముఖ్యం.

"శరీరారోగ్యాన్ని ఉపేక్షించి పిప్పిపండ్లను లాగివేయించుకోవాలి. దంతవ్యాధులు ప్రపంచం అంతటా వ్యాపించివున్నవి. విదేశాలలో దంతవైద్యులు వేలసంఖ్యలలో వున్నారు. మన రాజధానిలో 800 మంది దంతవైద్యులలో యోగ్యతగలవారు 50 మంది మాత్రమే.

దంత వైద్యసంబంధమైన పరికరాలను మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవాలి."

ఈ సమావేశానికి డాక్టర్ జె. బి. వినాయ్ అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో పలుప్రాంతాలనుంచి దాదాపు వంద మంది దంతవైద్యులు ఈ సమావేశానికి హాజరైనారు.

చెన్నపురిలో వోటర్లుగా చేరే సందర్భంలో కలెక్టరుకు శుక్రవారం వరకు దాదాపు 70 వేల దరఖాస్తులు చేసినట్లు తెలుస్తున్నది. నవంబర్ ఏడవతేదీవరకు ఇట్టి దరఖాస్తులు స్వీకరించబడునవి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమ సంసిద్ధత

విజయవాడ సభలో ప్రముఖుల ప్రసంగాలు

విజయవాడ, అక్టోబర్ 26—

నేటి సాయంత్రం 6 గంటలకు అఖిల భారత భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్ర శాఖ యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో రాయలసీమ ప్రముఖులు శ్రీ టి. జి తిమ్మయ్యశెట్టి, హెచ్. వెంకటేశ్వరరావు, ఎస్. నరసింహారెడ్డి, కె. యల్. యన్. సోమయాజులుగారు మాట్లాడుతూ భాషా రాష్ట్ర నిర్మాణం విషయమై సర్కారు జిల్లాల ఆంధ్రులకును, రాయలసీమ జిల్లాలోని ప్రజానీకానికి ఎట్టి విభేదాలు లేవని, రాయలసీమ ప్రజలు సర్కారు ఆంధ్రసోదరులతో ఏకీభవించి రాష్ట్ర నిర్మాణం కోసం కృషిచెయ్యడానికి కృతనిశ్చయులై వున్నారనీ తెలియజేశారు.

అతిత్వరలో భాషాప్రయుక్త ఆంధ్రరాష్ట్ర మహాజనసభను బళ్లారిజిల్లా ఆదవానిలో జరపడానికి పూనుకుంటామనికూడా చెప్పారు. శ్రీ నాగభూషణంగారు ఆనాడు ప్రాతిపదికలు వేసిన డాక్టర్ పట్టాభిగారు నేటికి రాష్ట్రపతిగా ఎన్నుకున్న వివిధ రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని శ్రీ పొనుగుపాటి వెంకట నాగభూషణంగారు ప్రతిపాదించారు. శ్రీ దెందులూరు శేషగిరిరావుగారు దానిని బలపరిచారు. అది ఏకగ్రీవంగా సభవారిచే ఆమోదింపబడింది. స్థానిక న్యాయవాద ప్రముఖులు శ్రీ సి. రాజగోపాలాచారిగారు సభాధ్యక్షత వహించారు.

ఇండియా-పాకిస్థానల జనపనార వ్యాపారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న జనరల్ లైసెన్సు విధానాన్ని ఇండియాలోని జనపనార వ్యాపారస్తులు తక్కగా వినియోగించుకోవలసిన ఆవశ్యకతను గురించి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ సి. సి. దేశాయ్ కలకత్తాలో జరిగిన జనపనార సలహా సంఘ సమావేశంలో వివరించారు.

పాకిస్తాన్ ప్రభుత్వం అవలంబించబడిన జనరల్ లైసెన్సువిధానంప్రకారం 1948 డిశంబరు వరకు పాకిస్తాన్‌కు జనపనార ఎగుమతి చేయడానికి పర్మిట్లు పొందవలసిన అవసరంలేదు. అయితే రవాణాసౌకర్యాలు తగినంతగాలేవని జనపనార వ్యాపారస్తులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.

విపణి-వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 1—

	అమ్మకం పన్ను రు. అ. పై.
నవరసం విల్లరతర	76- 4-0
పొట్లా బంగారం	114- 0-0
మూపా బంగారం	112-0-0
వెండి పలచటరూపాలు	175- 0-0
వెండి తులం	1-12-6

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వరకు క్యాండి బజారు ధర	148 -10-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	308 -0-0

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస శుద్ధ పాడ్యమి మంగళవారం నవంబర్ 2-వ తేదీ

పాడ్యమి ఉదయం 8-37 గంటలవరకు

విశాఖ నక్షత్రం సాయంత్రం 5-7 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 8-58 నుంచి 10-30 గంటలవరకు

మద్రాసు రేడియో

బుధవారం, నవంబర్ 3

211 మీటర్లలో: ఉదయం 7.0 స్వాగతం, 7.10 రికార్డులు; 7.30 ఎస్. పార్వతి (వీణ); 8.15 టాకీగీతాలు (రికార్డులు), 8.30 అంబుజం పట్టాభిరామన్ (గాత్రం), మధ్యాహ్నం 1.10 రికార్డులు, 2.5 గోటువాద్యం, (విలయ విద్యార్థులు), 2.15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు), 2.45 రికార్డులు; 3.0 సమాప్తి. సాయంకాలం 5.30 లక్ష్మీబాయి భావే (గాత్రం), 6.20 మాయవరం వి. సరస్వతి (గాత్రం), రాత్రి 7.0 లక్ష్మీసుందరం (వీణ), 8.0 "యావరేజి" (వర్తమానకమైన తెలుగు నాటకం), రచన వి. రామశర్మ, 9.30 మధుర టి. వెంకటేశన్ (గాత్రం).

66.96 మీటర్లలో సాయంకాలం 6.30 గ్రామీణుల కార్యక్రమం 7.30 ఎ. ఆర్. అభిరామ (సారంగి).

ఇంద్రియపుష్టి తగ్గినదని ఖేదపడవలెను!!
పంచబాణరసాయనము
వెంటనే సేవింపుము
20 రోజులకు 40 మాత్రలు రు 10/- మాత్రమే
ఆయుర్వేదౌషధములన్నియు దొరకును.
ఆయుర్వేదాచార్య, శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి.
ఆంధ్రరత్న ఆయుర్వేద నిలయము,
బ్రాడీపేట గుంటూరు.

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లుతెలిపిరి. మేము అమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మీ బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచున్నాము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారినితెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్‌చంద్ శోభాచంద్,
కెమిస్ట్సు అండ్ డ్రగ్గిస్ట్సు
95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 8.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.

శాంపిలు ప్యాకెట్టు	0-2-6	డజను పెట్టె	1-8-0
8 తులములడబ్బా 1కి	1-4-0	ప్రతి షాపులో దొరకును.	

మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

ది భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్

(షెడ్యూల్డు బ్యాంకు: స్థాపితం: 1929)

హెడ్డాఫీసు: మచిలీపట్టణం: సెంట్రల్ ఆఫీసు: మద్రాసు.

శ్రీ రాజా భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారిచే స్థాపింపబడి శ్రీ బొబ్బిలిరాజావారి అధ్యక్షతను దిన దిన ప్రవర్ధమానమగుచున్న ఆంధ్రుల అభిమాన బ్యాంకింగు వ్యాపార సంస్థ.

ఆకర్షణీయమయిన వడ్డీరేట్లతో ఫిక్సెడు డిపాజిట్లు, తదితర డిపాజిట్లు అంగీకరించబడుచున్నవి. అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును. వివరములకు మా యీ క్రింది కార్యాలయములకు వ్రాయుడు.

బెజవాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గూడూరు, గవర్నరుపేట (బెజవాడ), చావలి, మచిలీపట్టణం, నర్సాపురం, నూజివీడు, రాజోలు, రామారావుపేట(కాకినాడ), మద్రాసు.

విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు మొదలగు పట్టణములలో బ్రాంచీలు పెట్టుటకు యేర్పాట్లు చేయబడుచున్నవి.

మద్రాసు, 28-10-48 } భో॥ వేంకటరత్నం, మేనేజింగు డైరెక్టరు.

దయానందుని సార్థక్యం

ఆర్యసమాజం, బ్రహ్మసమాజం, సిక్కు గురువుల సంస్కరణలను సమన్వయపరచి, ఏక హిందూ మతాన్ని రూపొందించిననాడేనని రాజాజీ ఉద్బోధ

ఢిల్లీ, అక్టోబర్ 31— ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేటి ఉదయం ఢిల్లీలో రామలీలా మైదానంలో స్వామి దయానంద సరస్వతి 65వ వర్ధంత్యుత్సవ సభలో ప్రసంగిస్తూ, దయానందస్వామి బోధలు ప్రజాసామాన్యంలోకి జాలువారకు వ్యాపించినవని, ఆర్యసమాజంవారు ప్రత్యేక కూటముగా కాక, హిందూమతంలో ఒక అంతర్భాగంలో కలిసి జీవించవలసిన తరుణం వచ్చిందని హితబోధచేశారు.

ఈ సందర్భంలో రాజాజీ ఇంకా ఇలా అన్నారు:

"ఇంతకీ స్వామీజీ వాంఛించినదల్లా ఆధునిక కాలంలో అభ్యుదయాన్ని వాంఛించేవారందరూ కూడా దీనినే అనుసరించేటట్లు చెయ్యడానికి వీలుగా హిందూమతంలో తగు సంస్కరణలను చొప్పించడమే. హిందూమత సంస్కృతి, సాంప్రదాయాలు, మతధర్మాలు వీటన్నింటిని పరిరక్షిస్తూ, ఆ మతం ఎన్నడు ఆధర్మంతో రాజీపడక పోయినా మానవజాతి అభ్యుదయాన్ని ఎన్నడు కుంటుపరచలేదు.

ఈ భూమిమీద పుట్టిన వారిలో కొందరు మహోదాహరణాత్ములు మన మతాన్ని ప్రకటించి ఎప్పటికప్పుడు పురోగమ దృక్పథాలను ప్రవేశపెట్టారు. కేవలం సత్యాన్వేషణయే ప్రధాన లక్ష్యంగా వారు జీవించారు. అలాంటి మహాపురుషులను వారసులుగా పొందడం మన భాగ్యవిశేషం.

సత్యము నిత్యమైనది. కాని మానవునిమీద పరిమితమైనది కావడంలో పరిపూర్ణ సత్యాన్ని ఎన్నడూ కనుగొనలేక పోయాము. విభిన్న జిజ్ఞాసువులు విభిన్న సమయాలలో కనుగొన్న వాటన్నింటిని ఒకచోట చేర్చవలసివున్నది. మన మతంలో ఎప్పటికప్పుడు తగు మార్పులు చేసుకుంటూ వుండకపోతే దానికి వినాశం వుండదు.

ప్రాచీనులు కనుగొన్న సత్యానికి, ఆధునిక శాస్త్రజ్ఞులు ఆవిష్కరించిన మహా ద్విశయాలకు ఒక సమన్వయాన్ని సాధించడమే మన జీవితము సార్థకం కావడానికి రాజమార్గం. ప్రాచీనులవిజ్ఞాన సంపద ఆధునికులు కనుగొన్న సత్యంకన్న భిన్నమైనదిగా భావించకూడదు. మన తాతతండ్రులు సంపాదించి పెట్టిన ధనం ఏ విధంగా సంక్రమించినదో అదేవిధంగానే వారు సాధించిన నైతిక సంపద కూడ, ఆధునిక సత్యాలతో సమన్వయించవలసి వున్నది. నిజం చెప్పాలంటే ప్రాచీన అత్యాశీతసులు ఇంకా అధికారామైనవి.

హిందూ మతం ఆధునిక కాలాలకు సరిపోదనే వాదంలో అర్థంలేదు. మన శాస్త్రాలు, తంత్రాలు అన్నికాలాలకు సరిపోగల నిత్యసత్యమైన సిద్ధాంతాలను ప్రతిపాదించడాలు.

మన సంస్కృతి నిరంతరాయంగా, అవిచ్ఛిన్నంగా వుండడంకోసం వారు కొంచెం వివేకంతో ఇతరులతో కలిసి మెలిసి వుండకుండా వున్నారు కాని, ఆధునిక విజ్ఞానానికి అనుగుణంగా మన మతాన్ని సంస్కరించడాన్ని వారు ఎన్నడూ నిషేధించలేదు. ఇలాగ సమయానుకూలంగా సంస్కరించుకోలేకపోతే ఆ వ్యవస్థ శిథిలంకాక తప్పదు. అలాగ సంస్కరించుకోలేకపోవడం, వారి మాటలకు అపార్థంచెప్పుకోవడం మన తప్పే కాని; మనపూర్వుల తప్పుకాదు.

మహర్షి దయానంద సరస్వతి నూరుసంవత్సరాలక్రితం మనదేశంలో పుట్టిపెరిగారు. ఆ సమయంలో మన మతం ఒకవంక ఆధునికవిజ్ఞానం, వేరొకవంక క్రైస్తవతత్వం, మరొకవంక, ఇస్లాం మతాల ఒత్తిడికి గురి అయింది. ఆ సమయంలో దయానంద మహర్షి అవతరించి, ఋజువైన రోగనిదానంచేసి శస్త్రచికిత్సకు పూనుకున్నారు. అయితే, రామకృష్ణ పరమహంసవంటి ఇతర మహాత్ములు అనుసరించినదానికన్నా ఈయన పద్ధతి భిన్నమైనది.

ఆధునిక కాలానికి హిందూమతం సరితూగదన్న భావంపై దయానంద మహర్షి హృదయం విరగబడింది. అందుకు పరిహారంగా ఆయన ప్రాచీనమైన వేదార్థాన్ని ఆధునికులకు వాసయోగ్యం చెయ్యడానికి, ఆయన అడ్డువచ్చిన ప్రతిదానిని నిర్దాక్షిణ్యంగా నరికివెయ్యడానికి పూనుకున్నారు. అయితే ఆయన కృషి ఫలితంగా మరొక ప్రత్యేకవర్గం ఏర్పడకూడదు. అందువల్ల ఆయన కృషిని సవ్యంగా అర్థం చేసుకొని ఆ విధంగా వ్యవహరించడం మంచిది. హిందూ మతాన్ని ఆధునిక కాలానికి నైతం సరిపోయేటట్లు సంస్కరించడమే ఆయన అభిమతం నిజానికి ఈ ప్రపంచంలో సత్యాన్వేషణకు శాస్త్రీయపద్ధతులలో కృషిచేసిన మతం ఏదైనా వున్నదంటే అది ఉపనిషత్తులు బోధించిన మతమే. మీ మతానికి ఇతర ప్రపంచంతో జోక్యంలేకుండాచేసి దానిని రక్షిస్తామని ఎవ్వరైనా అనాటి ఋషులకు చెబితే వారు ఎంతో విభ్రాంతిని పొందుతారు. అలాంటి ప్రయత్నాలను వారు తీవ్రంగా నిరసిస్తారు. సత్యాన్వేషణకు అది ప్రథమాటంకంగా వారు పరిగణించి, ఆ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తారు. ప్రస్తుతంలో హిందూమతం కర్తవ్యం సంస్కరణవాదులందరిని తనలో ఇముడ్చుకొని, కొన్ని వర్గాలు తనంతతాను తద్భూకావడానికి తోడ్పడమే గర్వపూరితమైన సత్యానికి. మానవజాతికి, శ్రేయస్సుకు విరుద్ధం. దయానందుని తత్వాలు, సిక్కు గురువుల సంస్కరణలు, బ్రహ్మసమాజ వాదుల సమాజిక జీవన విధులు వీటన్నింటిని సమన్వయపరచి ఏక హిందూమతముగా రూపొందించిన నాడే దయానందుని కృషి సార్థకం కాగలదు. సత్యము స్వయంప్రకాశమైనది. ఏ సంస్కరణవాది ఈ ప్రకాశానికి అడ్డుగానిలిస్తే అది నశించక తప్పదు. ఏకాకిగావున్న సంస్కరణ ప్రియునికన్నా అందరితో కలిసివుంటే సంస్కరణ ఏపిహూనులే ఎక్కువగా అభివృద్ధి చెందడానికి అవకాశమున్నది. అందువల్ల ఆర్యసమాజం వారంతా తమతమ ప్రాధాన్యాన్ని వదలుకొని హిందూమతంలో కలిసిపోవాలి. అదే వారి కర్తవ్యం.

మద్రాసులో

మద్రాసు, నవంబర్ 1— ప్రపంచంలో జాతి మత విభేదాలు లేకుండా ఏకమతాన్ని, ఏకజాతిని సృష్టించదగు బీజాలు ఆర్యసమాజ ఉద్యమంలో వున్నవని నిన్న సాయంత్రం రాయపేట కాంగ్రెసు మైదానంలో మద్రాసు ఆర్యసమాజంవారి ఆధ్వర్యాన జరిగిన దయానంద వర్ధంత్యుత్సవ సభలో పండిట్ టి. కన్నయ్యగారు ఉపన్యసించారు.

తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌నాడారు అనివార్యమైన కారణాలచేత రాజాలకపోవడంయూ ఆ కంగా కార్పొరేషన్ కౌన్సిలర్ శ్రీ నవనీతంగారు అధ్యక్షతవహించారు.

శ్రీ యన్. యస్. రాజగోపాల్ ప్రసంగిస్తూ "సత్యార్థప్రకాశిక" పవిత్ర గ్రంథాలలోకెల్లా పవిత్రమైన గ్రంథమని, దానిని అందరూ చదవాలని విజ్ఞప్తిచేశారు.

హైదరాబాదునుంచి వచ్చిన శ్రీ మునుస్వామిగారు తెలుగులో ప్రసంగిస్తూ "ఆర్యసమాజం" సేవలను ప్రశంసించారు.

సౌరాష్ట్రంలో జునాగఢ్ లీనం

బొంబాయిలో పటేల్ సమాలోచనలు

బొంబాయి, అక్టోబర్ 30— నేటి వుదయం తన బసలో సౌరాష్ట్ర యూనియన్ మంత్రులతోను, జునాగఢ్ మంత్రులతోను సౌరాష్ట్ర యూనియన్‌లో జునాగఢ్ విలీన సమస్యను గురించి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చర్చించారు.

ఈ చర్చలలో స్టేట్సుశాఖ రాజకీయ సలహాదారు వి. పి. మీనన్, కథియవార్ ప్రాంతీయ కమీషనర్ యన్. యమ్. బచ్ కూడా పాల్గొన్నారు.

కథియవార్ సంస్థానాల భవిష్యత్ సమస్యపైన కూడా చర్చ జరిగినట్లు తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

కలకత్తాలో దీపావళి

పోలీసుల బాష్పవాయు ప్రయోగం

కలకత్తా, నవంబర్ 1— దీపావళిపండుగ ఉత్సాహంలో దురుసుగా వ్యవహరిస్తున్న జనసమూహాన్ని వర్దడానికి ప్రయత్నించిన రెండుపోలీసుదళాలపై ప్రజలు తిరగబడగా, పోలీసులు బాష్ప వాయుప్రయోగం చేయవలసివచ్చింది. అనేకమంది ప్రజలు, 25 మంది పోలీసులు ఈ సందర్భంలో గాయపడ్డారు.

కలకత్తాలోని కోయతిలా ప్రాంతంలో గత ఏడాది దీపావళి సందర్భంలో జరిగిన సంఘటన ననుబట్టి ఈ ఏడాది అక్కడ మతాబులు, టపాకాయలు వగైరాలు కాల్చకూడదని పోలీసు అధికారులు ప్రకటించారు. కాని ఈ ఉత్తరువులను ధిక్కరించి ప్రజలు విరివిగా టపాకాయలు వగైరాలు కాల్చిన సందర్భంలో ఈ సంఘర్షణ జరిగింది ఇలాగే చేట్పూల్ ప్రాంతంలో కూడా జరిగింది

కలకత్తా మొత్తంమీద దీపావళి పండుగనాడు మందుగుండు ప్రమాదాలవలన 24 మంది గాయపడ్డారు. రాత్రి పదిగంటలకు 70 మంది ఆసుపత్రిలో చేర్చబడ్డారు. వీరిలో పన్నెండుమందికి ప్రమాదంగా వున్నది.

డాక్టర్ పట్టాభి విజయానికి జమయత్-ఉల్-ఉలేమా సంతోషం

మద్రాస్, అక్టోబర్ 31— జయపూర్ కాంగ్రెసు అధ్యక్షుడుగా డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకోబడినందుకు తమ అభినందనాలు తెలియజేస్తూ జమయత్-ఉల్-ఉలేమా మద్రాసుశాఖ కార్యవర్గంవారు ఒక తీర్మానంచేశారు.

శరణార్థుల ఆర్థికసహాయసంస్థ

న్యూఢిల్లీ, అక్టోబర్ 31— శరణార్థుల సముద్ధరణకుగాను ఈ ఏడాది ప్రారంభంలో ఇండియా పార్లమెంటు చేసిన చట్టం ప్రకారం పదికోట్ల రూపాయలతో స్థాపించదలచిన శరణార్థుల ఆర్థిక సహాయ సంస్థ స్థాపనకవలసిన ప్రయత్నాలన్నీ సమాప్తమైనందున వచ్చే వారంనుంచి కార్యక్రమం ప్రారంభింపబడుతుందని వార్తలు వచ్చినవి.

ఈ సంస్థద్వారా శరణార్థులకు ఆర్థికసహాయం, "అప్పుల" రూపంలో చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో వుంటుంది. సిమ్లా, బొంబాయి, కలకత్తాల ప్రాంతీయ కార్యాలయాలు స్థాపించబడతవి. ఇంతవరకు ఈ సంస్థద్వారా రు. 9,88,500 శరణార్థులకు అప్పుగా ఇచ్చారని తెలుస్తున్నది.

కలకత్తాలో టెలిఫోన్ ఏర్పాట్లు

కలకత్తా, అక్టోబర్ 29— కలకత్తా టెలిఫోన్ సలహాసంఘ సమావేశం కేంద్ర ప్రభుత్వం వార్తాసంబంధాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఖుర్షీద్‌లాల్ అధ్యక్షతకింద జరిగింది.

ఈ మధ్యను కలకత్తా టెలిఫోన్ భవనంలో జరిగిన అగ్నిప్రమాదం వలన నష్టాన్ని గురించి, సత్వరంగా చేయవలసిన ఏర్పాట్లను గురించి ఈ సమావేశంలో చర్చజరిగింది.



విజయవాడలోని సైనికుల వినోదసంఘం బ్రిగేడియర్ మాధవసింహజీకి, ఆయన దళ సైనికులకు రజితపతాకాన్ని బహూకరించినప్పటి చిత్రం

1 వ పేజీ తరువాయి

నిజాం సమస్యపై పటేల్ చర్చ

ఈ సమాలోచనలు జరిగినవి

నేటివరకు చర్చలలో జరిగిన తాత్కాలిక నిర్ణయాలు ఈ సమావేశంలో అంతిమరూపం పొందినవని, ఇక ఈ నిర్ణయాలు ఇండియా ప్రభుత్వానికి నివేదించబడగలవని తెలుస్తున్నది.

స్టేట్సుశాఖ ప్రకటన

బొంబాయి, అక్టోబర్ 30— బొంబాయిలో సర్దార్ పటేల్ అధ్యక్షతన జరిగిన చర్చలను వివరిస్తు స్టేట్సుశాఖ నేడొక ప్రకటనచేసింది.

"హైదరాబాద్ సంస్థానంలో కొన్ని జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో తప్ప మిగతా అంతటా ప్రశాంత పరిస్థితులు ఏర్పడినవి. శాంతిభద్రతల రక్షణకై నియోగించబడిన ఇండియన్ సేనల సంఖ్య తగ్గించబడుతున్నది.

"రజాకార్ల దౌష్ట్యాలు పూర్తిగా కంట్రోలు చేయబడినట్లే ఇక కమ్యూనిస్టుల చర్యలను స్థానిక అధికారులు అతిజాగ్రత్తగా కనిపెట్టి వుంటున్నారు."

"శరణార్థుల సమస్య కూడా చాలావరకు పరిష్కరించబడినట్టే: ఇతరరాష్ట్రాలలో తలదాచుకొన్న నిజాం సంస్థానవాసులు క్రమేపీ ఇండ్లకు తిరిగివస్తున్నారు. నిత్యజీవితావసర వస్తువులు కూడా వేగంగా సరఫరా చేయబడుతున్నవి. నిజాం సంస్థానంలోని రైలుమార్గాలన్నింటిలోను తిరిగి యథాపూర్వకంగా రైళ్ళు నడపబడగలవు. బస్సులు కూడా యథాపూర్వకంగా నవంబరు ఒకటవతేదీనుంచి నడపబడగలవు.

లాయిక్ ఆలీ మంత్రివర్గంపై చర్చ

"రజాకార్లు జరిపిన దుర్మార్గాలను గురించి, లాయిక్ అలీ మంత్రివర్గం చేసిన దుర్వ్యయాన్ని గురించి కూడా పరిశీలన సాగుతున్నవి. సంస్థానంలోను, సంస్థానం వెలుపల లాయిక్ అలీ మంత్రివర్గం చేసిన దుర్వ్యయం అమితంగా వున్నది.

"ఇండియా కరెన్సీపై నిషేధం తొలగించబడింది. బంగారం, వెండి, నగలు, రత్నాలు మొదలగువాటి ఎగుమతులపై నిషేధం రద్దుచేయబడింది.

"ఇతర సంస్థానాలలో ఇన్‌స్యూరెన్స్ కంపెనీల విషయమై ఇండియా ప్రభుత్వం చేసుకొన్న ఒడంబడికల ప్రకారం హైదరాబాద్‌లో కూడా ఇన్సూరెన్స్ కంపెనీలు పనిచేయడానికి తగు చర్యలు తీసుకొనబడుతున్నవి.

"కర్నూలులోను, కర్లోంలలోను భాగస్వాములైన ప్రభుత్వోద్యోగులు కొందరు సస్పెండ్ చేయబడినారు."

హైదరాబాద్ సంస్థానంలో సాధించబడిన మహత్తర కృషి దృష్ట్యా సివిల్, మిలిటరీ ప్రభుత్వాలు అనుసరించవలసిన విధానాలను గురించి బొంబాయి సమాలోచనలలో చర్చలు జరిగినవి.

"లాయిక్ అలీ మంత్రివర్గం చేసిన అకృత్యాల దృష్ట్యా ఆ మంత్రివర్గ సభ్యులపై తీసుకొనదగు చర్యలనుగురించి, హైదరాబాద్ రాజ్యాంగ నిర్మాణసభ సంస్థాపనమునుగురించి, విదేశాలలోని హైదరాబాద్ ప్రతినిధుల పదవులను రద్దుచేయడాన్నిగురించి కూడా చర్చలు జరిగినవి."

బొంబాయికి స్వామీ రామానంద్ ప్రయాణం

హైదరాబాద్, అక్టోబర్ 29— హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద్ తీర్థ, సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకోడానికి రేపు బొంబాయికి బయలుదేరుతున్నారు. ఈయన బొంబాయిలో సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణును కూడా కలుసుకోగలడని తెలుస్తున్నది.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసులో సోషలిస్టులు చేరివుండడంవల్ల ఒక విచిత్రమైనపరిస్థితి ఏర్పడింది. ఇండియాలో సోషలిస్టులు కాంగ్రెసుతో తెగతెంపులు చేసుకోగా, హైదరాబాదులో వారి అనుయాయులు స్టేట్ కాంగ్రెసులో ఒక అంతర్భాగంగా వుంటున్నారు. సంస్థానంలో ప్రముఖ సోషలిస్టు నాయకుడు మిస్టర్ మహదేవసింగ్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గంలో సభ్యుడు.

స్వామీ రామానందతీర్థ జయప్రకాశ నారాయణతో సంస్థానంలోని సోషలిస్టుల భవితవ్యాన్ని గురించి చర్చించనున్నాడని తెలుస్తున్నది.

లాల్‌గుడాలో రజాకార్ల అరెస్టు

సికిందరాబాద్, అక్టోబర్ 29— లాల్‌గుడా, మెట్టుగుడా, రైల్వే కర్మాగారాలలో పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను రజాకార్లనే అనుమానంమీద పోలీసులు అరెస్టు చేశారు.

ఈ కర్మాగారాలలో పనిచేస్తున్న అనేకమంది రజాకార్లు పరారీలో వున్నారని తెలుస్తున్నది.

షోయెబుల్లాఖాన్ స్మారకనిధి

తల్లికి, భార్యకు ధర్మకర్తల సంఘం విరాళం

సికిందరాబాద్, అక్టోబర్ 29— షోయెబుల్లాఖాన్ స్మారకనిధి ధర్మకర్తల సంఘంవారు వచ్చే ఆరుమాసాల వరకు ఆయన భార్యకు నెలకు 120 రూపాయలు, ఆయన వృద్ధమాతకు నెలకు 30 రూపాయలు విరాళమివ్వడానికి నిశ్చయించారు.

ఈ ధర్మకర్తల సంఘంవారు షోయెబుల్లాఖాన్‌కు వున్న వేయి రూపాయల అప్పునుకూడా తీర్చివేశారు. షోయెబుల్లా ఖాన్‌పై దుండగీండ్రు దాడిచేసినప్పుడు ఆయనను రక్షించే ప్రయత్నంలో చేయి పోగొట్టుకున్న ఆయన బావమరిదికి కృత్రిమంగా మరొకచేయిని అమర్చారు. ఈస్మారకనిధికి ఇంతవరకు నాలుగువేల రూపాయలు వసూలు అయినవి.

"హైదరాబాదు హౌస్"నుంచి సి. పి. ప్రభుత్వం స్వాధీనపరుచుకున్న ఆస్తులు

రాష్ట్రీయ ప్రభుత్వాధికారులతో నిజాం మాజీ ఏజెంటు చర్చ

నాగపూర్, అక్టోబర్ 29— నవాబ్ మెహ్దీ నవాజ్ జంగ్ (నాగపూర్‌లో పూర్వం నిజాం ఏజెంటు) నేడు హైదరాబాదునుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. నాగపూర్‌లో "హైదరాబాద్ హౌస్"నుంచి మూడువారాల కిందట స్వాధీనపరుచుకొనబడిన ఆస్తిని గురించి ఆయన ప్రభుత్వాధికారులతో చర్చించనున్నారు.

ఈ సంప్రదింపులు తమ పనికి అనుకూలంగానే వుండగలవని ఆయన అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి సూచించారు. ఆయన రెండురోజులలో హైదరాబాదుకు మరలి వెడుతున్నట్లు సూచించారు.

1947 ఆగస్టు 15వ తేదీ అనంతరం నవాబ్ మెహ్దీ నవాజ్‌జంగ్ ఇప్పటికి రెండుసార్లు నాగపూరుకు వచ్చారు.

గత జనవరి మూడవవారంలో మౌంట్‌బాటెన్ దంపతులు ఇక్కడికి వచ్చినప్పుడు, నవాబ్ మెహ్దీ నవాజ్‌జంగ్ ప్రథమ పర్యాయం ఇక్కడికి వచ్చారు.

నిజాంలో ప్రభుత్వ రికార్డుల విధ్వంసం

పరిపాలనా నిర్వహణకు ప్రతిబంధకం

సికిందరాబాద్, అక్టోబర్ 31— హైదరాబాద్ సంస్థానంపై ఇండియాప్రభుత్వం పోలీసు చర్యతీసుకొన్న సమయంలో అప్పుడు అధికారంలోవున్న అధికారులు భూదర్గ విధానాన్ని అమలు జరపడంచేత సంస్థానంలోని అనేక జిల్లాలలో ప్రభుత్వపు రికార్డులన్నీ ధ్వంసం చేయబడినవని ఒక ఉన్నతాధికారి ద్వారా తెలుస్తున్నది.

ముఖ్యమైన పత్రాలన్నీ తగలబడిపోయి వున్నందున, పైగా అధికార పత్రాలన్నీ పర్షియన్ భాష మిళితమైన ఉర్దూలో వుండడంచేత ఇండియన్ యూనియన్‌నుంచి సంస్థానానికి వచ్చిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు, కలెక్టర్లకు వారి విధుల నిర్వహణ చాలా కష్టంగా వున్నదట.

స్టేట్సు బ్యాంకి మేనేజింగ్ డైరెక్టర్ అరెస్టు

మిలిటరీ ప్రభుత్వం ఉత్తరువులపై హైదరాబాద్ స్టేట్ బ్యాంకి మేనేజింగ్ డైరెక్టర్ ఖాన్ బహదూర్ తారాపూర్‌వాలా నేడు అరెస్టు చేయబడినాడు. బ్యాంకి వ్యవహారాలను ఆయన దుష్టమార్గాన నడిపినాడని ఆరోపణ చేయబడింది.

రజాకార్ నాయకులు

హైదరాబాద్‌నుంచి బొంబాయి వెళ్లినారట

సికిందరాబాద్, అక్టోబరు 30— హైదరాబాద్ సంస్థానంలోని రజాకార్ నాయకులు అనేకమంది పాకిస్తాన్‌కు పారిపోవాలన్న తలంపుతో సంస్థానంనుంచి బొంబాయికి పారిపోయినట్లు తెలుస్తున్నది.

ఇటీవల ఇలా సంస్థానంనుంచి బొంబాయి పారిపోతున్నవారు కొందరు ఔరంగాబాద్‌వద్ద అరెస్టు గావించబడినారు.

"లాతూరుగాడాపురి"అని పేరుపొందిన ముస్తాఫా అన్న రజాకార్ ఇప్పటికీ కనబడకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు.

సికిందరాబాద్‌కు మూడు మైళ్ళ దూరంలో వున్న హైదరాబాద్ వెజిటబుల్ ప్రాడెక్టు కంపెనీని అకస్మాత్తుగా సోదాచేయగా, 300 చేతిబాంబులు, మందుగుండు సామగ్రి మొదలగునవి దొరికినవి.

ఈ ఫ్యాక్టరీలో ముస్లింశరణార్థులు చాలామంది పనిచేస్తున్నారు. ఈ కంపెనీకి లాయిక్ అలీ మంత్రివర్గం వెనుక విశేషంగా ధన సహాయం చేస్తూవుండేదని వదంతి.

"రహబర్-ఇ-దకన్" అనే ఉర్దూపత్రికను ప్రచురణ నిలుపవలసిందిగా పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ ఉత్తరువు జారీచేశారు.

రజాకార్ సంస్థకు విరాళాలు ప్రోగుచేశాడన్న అనుమానంపై మహమ్మద్ ఖాన్ నేడు అరెస్టు గావించబడినాడు.

వివిధ జిల్లాలనుంచి నేడు దాదాపు తొంబైమంది అరబ్బులు స్పెషల్ ట్రెయిన్‌లో సికిందరాబాద్‌కు గొనిరాబడినారు. వీరు సంస్థానవాసులు కానందున వారి స్వగ్రామాలకు రేపు పంపబడగలరు.

సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలు

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు ఆహ్వానం

సికిందరాబాద్, అక్టోబర్ 31— ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అవకాశం చిక్కినపుడు హైదరాబాద్‌కు రావలసిందిగా కోరుతూ స్టేట్ కాంగ్రెసు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తున్నది. ఇదేవిధంగా ఇండియా గవర్నర్-జనరల్ రాజాజీనికూడా స్టేట్ కాంగ్రెసు ఆహ్వానించదలచింది.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం

హైదరాబాద్ శ్రద్ధ

హైదరాబాద్, అక్టోబర్ 31— హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వం పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి నవాబ్ జయిన్ యార్ జంగ్ బహదూర్ తుంగభద్ర ప్రాజెక్టు విషయమై చర్చ జరిపేందుకు ఇండియాప్రభుత్వం ఏర్పాటుచేసిన సభలో పాల్గొనడానికి ఢిల్లీ వెడుతున్నారు.

లక్షలాది ప్రజానీకానికి లాభసాటి కాగల ప్రాజెక్టుల నిర్మాణంవిషయమై తాను ప్రత్యేకంగా శ్రద్ధవహిస్తున్నానని అన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ధనాన్ని హైదరాబాద్‌ప్రభుత్వం కేటాయించగలదనికూడా అన్నారు.

"కమ్యూనిస్టుల వలలో పడవద్దు"

ప్రజానీకానికి స్వామీజీ ఉద్బోధ

సికిందరాబాద్, అక్టోబర్ 30— కమ్యూనిస్టుల వలలోపడి, విధ్వంసకర చర్యలలో పాల్గొనవలదని సంస్థాన ప్రజానీకానికి వినతి చేస్తూ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడొక ప్రకటన చేశారు.

హైదరాబాద్‌లోని కమ్యూనిస్టులు ఇప్పటికీ దేశద్రోహకర విధానాలనే అనుసరిస్తున్నారని, ఇప్పటికీ వారు హింసాకృత్యాలకు ఒడిగట్టుతున్నారని ఈ ప్రకటనలో స్వామీజీ వివరించారు

ఫ్యూడల్ విధానాలైన: జాగీర్‌దారీ, జమీందారీ విధానాలను పూర్తిగా రద్దు చేయవలసివున్నదని, సేద్యంచేసే రైతుకే భూమిపై హక్కు నివ్వవలసి వున్నదని. ఈ విధానాన్ని అమలు జరపడానికి కమ్యూనిస్టుల విధ్వంసకర చర్యలు ప్రతిబంధకంగానున్నవని, హైదరాబాద్ ప్రజాప్రభుత్వమే వీటిని సాధించగలదని కూడా స్వామీజీ అన్నారు.

దీపావళి

హైదరాబాద్, అక్టోబర్ 31— నేడు సంస్థానమంతటా హిందువులు అత్యధిక ఆనందంతో దీపావళిపండుగ చేసుకున్నారు. ముస్లిములు, పార్శీలుకూడా తమ గృహాలను అలంకరించుకొని దీపాలు వెలిగించారు.

జయిన్ యార్‌జంగ్ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 31— ఇండియాలో మతంతో సంబంధంలేని ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించగలమని పండిట్ నెహ్రూ విస్పష్టంగా చేసిన ప్రకటనను హైదరాబాద్‌లోని అన్నివర్గాలవారు హర్షిస్తున్నారు.

ఢిల్లీలో హైదరాబాద్ మాజీ ఏజెంట్ జనరల్‌గా పనిచేసి ఇప్పుడు మిలిటరీ ప్రభుత్వ సభ్యుడుగా ఉద్యోగం చేస్తున్న నవాబ్ జయిన్‌యార్ జంగ్ బహదూర్ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ, "ఇండియా ప్రజాస్వామిక రాజ్యంగా వర్ధిల్లితే మేము దాని లక్ష్యసాధనకై దానితో సంపూర్ణంగా సహకరిస్తాము" అన్నారు.

హైదరాబాద్ సంస్థానం ఇస్లాం రాజ్యమనడంలో తన కెప్పుడూ విశ్వాసంలేదని, లాయిక్ అలీ మంత్రివర్గం ఒక్కటే ఈ సూత్రాన్ని ఎంత ప్రచారం చేసినప్పటికీ ముస్లింరాజ్యాలు ఏవీ దీన్ని హర్షించనేలేదని అన్నారు.

"న్యూయార్క్ టైమ్స్"లో లేఖ

న్యూయార్క్, అక్టోబర్ 31— వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయం సమాచార శాఖోద్యోగి శివకుమారశాస్త్రి నేడు "న్యూయార్క్ టైమ్స్" పత్రికలో ఇండియా, హైదరాబాద్ సంబంధ బాంధవ్యాలను వివరిస్తూ ఒక లేఖ వ్రాశారు.

బర్మా ప్రభుత్వం లాటరీటిక్కెట్లు ఇండియా, పాకిస్తాన్‌లలో అమ్మడం ఆపివేయబడినట్లు కలకత్తా వార్త.

తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానాల సహకారం

తిరువేంద్రం, అక్టోబర్ 31— తిరువాన్కూరు మహారాజా 36వ జన్మదినోత్సవం సందర్భంలో నేటి ఉదయం కోట ప్రాంతంలో పెద్ద ఊరేగింపు జరిగింది. అనేకవేలమంది ప్రజలు ఈ ఉత్సవాన్ని గమనించారు. ఈ సందర్భంలో మహారాజా బంగారు పాలకీ ఎక్కి పరిసరాలలో వున్న దేవాలయాలన్నింటికి వెళ్లి దేవుళ్ళకు అభిషేకంచేశారు. ఈ సందర్భంలో సెక్రటేరియట్‌లో జరిగిన దర్బారుకు తిరువాన్కూరు ప్రజామంత్రులు, కొచ్చిన్ ప్రధాని ప్రభృతులు ప్రముఖులుఅనేకమంది హాజరయ్యారు. ఈసందర్భంలో తిరువాన్కూరు సైనికదళాలు, ఏనుగులు ప్రదర్శనములు చేసినవి.

తిరువాన్కూరు ప్రధాని శ్రీ టి. కె. నారాయణపిళ్లై ప్రసంగిస్తూ, తిరువాన్కూరు ప్రజలు ప్రభువు పట్ల ఎల్లవేళలా విశ్వాసపాత్రులుగా వున్నారని తిరువాన్కూరు సంస్థానాన్ని ఇంగ్లండు దేశంవలె ఆదర్శప్రజాస్వామిక రాజ్యంగా చేయడానికి పాటుపడగలమని అన్నారు. ఈ సభలో కొచ్చిన్ ప్రధాని శ్రీ ఇక్కండ వారియర్ ప్రసంగిస్తూ, పరిపాలన సౌకర్యంకోసం, కొచ్చిన్, తిరువాన్కూరు సంస్థానాలు విడివిడిగావున్నా, నిజానికి ఒకటే అని, కాంగ్రెసు ఆధ్వర్యాన దేశం మొత్తం మీద ఒకే కార్యక్రమం అనుసరించబడుతున్నదని అన్నారు.

కొచ్చిన్ ప్రధానికి స్వాగతమిస్తూ, తిరువాన్కూరు, కొచ్చిన్, మైసూరు వంటి సంస్థానాలు ఒకచోట సమావేశమై తమ సమస్యలను గురించి చర్చించి, పరస్పర సహకారంతో వ్యవహరించవలసివున్నదని తిరువాన్కూరు ప్రధాని శ్రీ నారాయణపిళ్లై సూచించారు.

భోపాల్ నవాబు

కైరో, అక్టోబర్ 31— నేటి రాత్రి అరబ్‌లీగ్‌వారు భోపాల్ నవాబ్‌కు మహమ్మదాలీ క్లబ్‌లో విందు చేశారు. అరబ్ కౌన్సిల్ ప్రతినిధివర్గ నాయకులు, ఈజిప్షియన్, అరబ్ ప్రముఖులు విందుకు హాజరయ్యారు.

భోపాల్ నవాబు నేడు అజంపాషా మున్నగు అరబ్ నాయకులతో సంభాషణలు జరిపారు.

ఇండియా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ రాయబారులను కూడా కలుసుకున్నారు.

నవాబు రేపు సహపరివారంగా కరాచీకి బయలుదేరుతున్నారు.

వసుధైక ప్రభుత్వ స్థాపన కృషి

పశ్చిమ యూరోపియన్ యూనియన్ ప్రథమ సోపానమని డాల్మియా అభిభాషణ

ఆంస్టర్‌డాం, అక్టోబర్ 31— ఆదర్శప్రాయమైన వసుధైక ప్రభుత్వస్థాపన కృషికి పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ ప్రథమసోపానం కాగలదని సేఠ్ రామకృష్ణ డాల్మియా నిన్నరాత్రి లండన్‌నుంచి ఇక్కడకురాగానే తెలియజేశారు.

సేఠ్ రామకృష్ణ డాల్మియా ఇండియాకు తిరిగి వెడుతూ ఇక్కడ దిగారు. పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ మానవ నాగరకత సర్వనాశనం పొందకుండా కాపాడగలిగేది వసుధైక ప్రభుత్వం ఒక్కటే అని ఈయన ఉద్ఘాటించారు.

ఈయన ఇక్కడనుంచి బయలుదేరి నేడు రోమ్ వెడుతున్నారు.

చీరాల సమీపంలో గూడ్సురైలు ప్రమాదం

(మన విలేఖరి)

చీరాల, నవంబరు— మొన్న ఉదయం సుమారు అయిదు గంటలకు చీరాల వేటపాలెం మధ్య డౌన్‌గూడ్సు వెళ్ళుచుండగా ఒక వాగెను పట్టాలనుండి తొలగి సుమారు 2 మైళ్లు పట్టాల స్లీపర్ మీద లాగబడెను. ఈ సంగతి డ్రైవరుకుతెలిసి ఆ వాగన్‌ను వదిలివేసి తక్కిన్వాటిని చీరాలకు తీసుకొనివచ్చెను. కాని వాగన్ తొలగడంతో స్లీపర్లుతెగి రైలు దారి నష్టపడింది. చీరాల స్టేషను మాస్టరు బెజవాడలో రైల్వే అధికారుల ద్వారా క్రేను తదితర పరికరములతో స్పెషల్ రైలులోవచ్చి లైను బాగుచేయించెను. రైలు సాయంకాలము మూడు గంటలకు బాగుచేయబడెను. ఉదయం 5 గంటల నుండి, సాయంకాలము 3 గంటలవరకు మెయిలు, ప్యాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు చీరాల సమీపములో నిలిపివేయబడినవి. పై సంఘటన సందర్భంలో ప్రాణనష్టము జరుగలేదు. అన్ని రైళ్లు యధాప్రకారం నడుస్తున్నవి.

కర్నూలు నగర కాంగ్రెసు సంఘం శ్రీ కె. శ్రీ గిరిరావుగారి అధ్యక్షతను అక్టోబర్ 24వ తేదీన సమావేశమై, కమిటీ సభ్యులైన శ్రీ హెచ్. వెంకన్నగారిపైన సెప్టెంబర్ 15వ తేదీన రైలుస్టేషనులో బ్యారు సర్కిల్ ఇన్‌స్పెక్టరు రంగారెడ్డి జరిపిన దౌర్జన్యాన్ని తీవ్రముగా నిరసిస్తూ తీర్మానించారు.

ప్రకటన

నైజాం స్టేటు కమ్యూనిస్టుపార్టీతో నాకు అభిప్రాయభేదంవచ్చి యేకీభవించనందున నన్ను సంవత్సరంక్రిందట కమ్యూనిస్టుపార్టీనుంచి తొలగించినట్లు పార్టీ నాకు తెలియజేసినది. ఇప్పటినుంచి నేను కమ్యూనిస్టుపార్టీతోగాని దాని కార్యక్రమంతోగాని సంబంధము వదలుకొని సంవత్సరంనుంచి నేను తెనాలిలో స్వతంత్రముగా చూచుకొనుచున్నానని యిందుమూలముగా తెలియచేయడమైనది.

ఇట్లు,
29-10-48 (సం) పీరుకొండ అప్పారావు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ సరియైన చర్య గురించిన్నీ మీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గ్రమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విదినిషేధములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడుచేయదగును వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగటా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఏ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P M) KARTARPUR. (E P)

మొహరంకు ప్రత్యేక బహుమతి

రు. 25,000 గెలుచుకోండి

గెలుచుకోడం సులభం — పోటీ నం. E

ఆల్ కరెక్ట్ ఆన్సర్లకు మొదటి బహుమతి రు. 16,000. మొదటి 3 అంకెలు సరియైనవారికి 2వ బహుమతి రు. 8,000. హెచ్చు కూపన్లు పంపువారికి రు. 1,000.

ముగింపు తేదీ **13-11-48** ఫలితం ప్రకటన **23-11-48**

ప్రవేశ రుసుము — ఒక కూపన్‌కు రు. 0-8-0. మూడు కూపన్లకు రు. 1-0-0

దీనిలో అయిదు చదరపు గళ్లు కలవు. వాటిలో 6 మొదలు 10 వరకుగల సంఖ్యలను మార్చి మార్చి వేసి వాటిని అన్నిటిని కూడితే మొత్తం 40 వచ్చేలాగ చూడండి. ఒకొక్క అంకెను ఒక్కసారి మాత్రమే వేయాలి. కరెక్ట్ సొల్యూషన్ పుదుక్కోట యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపాజిట్ చేయబడివున్నది.

40

పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి ఫీజుతో సహా ఎన్ని కూపన్లనైనా పంపవచ్చును. ప్రవేశ రుసుమును మనియార్డర్ ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా పంపాలి. మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదును కూడా కూపన్లతోసహా పంపాలి. ఈ మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం బహుమతుల నివ్వడంలో మేనేజర్ నిర్ణయమే ఖాయం. పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. సమానమైన మొత్తాన్నిబట్టి బహుమతి మొత్తం పంచబడుతుంది. కరెక్ట్ ఆన్సరు, బహుమతుల పట్టిక కోరువారు కూపన్లతోకూడా 0-1-6 తపాలా బిళ్ళ పంపాలి. ఇతర నిబంధనలు మామూలే. కూపన్‌లో మీ విలాసాన్ని ఇంగ్లీషులోనే వ్రాయాలి.

SAIBABA CONCERNS (A.M.)
SANTHANAPURAM, PUDUKKOTTAI, S. I.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి సంచిక
11 260
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
3-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806599

"నేటి భారతదేశం"

రష్యన్ భాషలోకి అనువాదం

మాస్కో, అక్టోబర్ 31—

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ చైర్-చైర్మన్ శ్రీ పామీదత్తుచే రచించబడిన "ఇండియాటు-డే" అనే గ్రంథాన్ని రష్యన్ భాషలోకి అనువాదం చేయించి, సోవియట్ ప్రభుత్వ విదేశ భాషా గ్రంథాల ప్రచురణశాఖ ప్రచురించింది.

చైనా ప్రధాని రాజీనామా

ఆర్థిక మంత్రిచేకూడా పదవీ పరిత్యాగం

నాన్‌కింగ్, నవంబర్ 1—

చైనీస్ ప్రధాన మంత్రి వోంగ్ వెన్ హావ్, ఆర్థికశాఖామంత్రి వాంగ్ యున్ వు తమ పదవులకు రాజీనామా యిచ్చారు. ప్రభుత్వం రెండు నెలలక్రిందట ప్రకటించిన ఆర్థిక సంస్కరణలు విఫలమైన కారణంచేత, పైగా ఆర్థికపరిస్థితి ఇంకా విషమించడంచేత వీరు రాజీనామా యివ్వాలని నిశ్చయించుకున్నారు.

యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ ఎన్నిక ప్రారంభం

ట్రూమన్, డ్యూయీ, వాలెస్ సమేతంగా తొమ్మిదిమంది అభ్యర్థులు

రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డ్యూయీకి విజయం సిద్ధించనున్న సూచనలు

న్యూయార్క్, నవంబర్ 2—

నేడు 34 వ అమెరికన్ ప్రెసిడెంట్‌ను ఎన్నుకోడానికి—లేదా 33 వ ప్రెసిడెంట్ ట్రూమన్‌నే తిరిగి ఎన్నుకోడానికి—అమెరికన్‌లు వోట్లు వేస్తున్నారు. రిపబ్లికన్ అభ్యర్థి గవర్నర్ థామస్ డ్యూయీ గెలుపొందగలడని సూచనలు కనుపిస్తున్నాయి.

వోట్లు వెయ్యడం ఉదయం 11 గంటలకు (ఇండియన్ టైము సాయంత్రం 4-30 నిమిషాలు) ప్రారంభమౌతుంది. సాయంత్రం 7 గంటలకో (ఇండియన్ టైము రాత్రి 12-30 నిమిషాలు) వోట్లు వెయ్యడం ముగియగలదు.

సుమారు ఆయిదుకోట్లమంది వోట్లు వెయ్యగలరని భావిస్తున్నారు.

ఈ ఎన్నికలలో విజయం పొందగలవారు 1949 జనవరినుంచి 1953 జనవరి వరకు అమెరికన్ అధ్యక్షపదవిలో వుంటారు.

అమెరికన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులకు, సెనేటు సభ్యత్వాలకు, కాంగ్రెస్ ప్రతినిధులకు ఇవే ఎన్నికలు.

అమెరికన్ సెనేటు సభ్యులు 32 మంది. కాంగ్రెస్ ప్రతినిధులు 435 మంది. ఈ ప్రతినిధులలో ముగ్గురు రిపబ్లికన్ అభ్యర్థులు సెప్టెంబరులో జరిగిన ఎన్నికలలో గెలిచారు గనుక, ఈ ఎన్నికలలో ఇంక 432 ప్రతినిధుల ఎన్నిక జరుగుతుంది.

ప్రెసిడెంట్ పదవికి పోటీచేస్తున్నవారు వీరు: డెమోక్రాటిక్ పార్టీ—ట్రూమన్; రిపబ్లికన్ పార్టీ—థామస్ డ్యూయీ; ప్రోగ్రెసివ్ పార్టీ—హెన్రీ వాలెస్; స్టేట్స్ రైట్స్ డెమోక్రాట్—థర్మోండ్; సోషలిస్టుపార్టీ—నార్మన్ థామస్; క్రిస్టియన్ నేషనలిస్టు—గెరాల్డ్ స్మిత్; ప్రొహిబిషన్ పార్టీ—క్లాడ్ వాట్సన్; గ్రీన్‌బక్ పార్టీ—జాన్ స్కాట్, వెజిటేరియన్ పార్టీ—డాక్టర్ జాన్ మాక్స్‌వెల్.

ట్రూమన్, డ్యూయీలు వోటర్లబలాన్ని సంపాదించుకోడానికై గత ఎనిమిది వారాలు అహోరాత్రాలు ఉపన్యాసాలిచ్చి తమతమ విధానాలను ప్రచారం చేశారు.

ప్రెసిడెంట్ ట్రూమన్

ప్రెసిడెంటు ట్రూమన్‌ను ఏవిధంగా వర్ణించవచ్చుటే, "మధ్య" అనేపదాన్ని అతడి విషయంలో పదేపదే ఉపయోగించవలసి వుంటుంది. ఆకారం, అతడి శీలవిశేషంలో అదే కీలకం కూడా.

ట్రూమన్ "మధ్య" తరగతివాడు. మిడిల్ వెస్ట్ రాష్ట్రం మధ్యప్రాంతంవాడు.

రాజకీయాలలో ట్రూమన్ పైకి రావడానికి సాధారణ సమస్యలలో మధ్యమార్గాన్ని అనుసరించడం కారణం.

అయితే, దీనివిబట్టి రాజకీయాలలో మధ్యమార్గం క్షేమమైనదని దానినే అనుసరిస్తాడని అర్థం కాదు.

ప్రెసిడెంటు ట్రూమన్ రాజకీయాలలో విచిత్రంగా ఉన్నతస్థానానికివచ్చాడు.

మిస్సూరి పరగణా రాజకీయాలలో ట్రూమన్‌కు మిక్కిలి పలుకుబడివుండేది. టామ్ పెండెర్‌గాస్ట్ అనే మిత్రుడి సహాయంతో 1934 లో సెనేటులో సభ్యత్వం సంపాదించాడు. యుద్ధం ప్రారంభం వరకూ సెనేటులో అనామకుడుగానేవున్నాడు.

ద్వితీయ ప్రపంచయుద్ధం ప్రారంభంకాగానే ట్రూమన్ యుద్ధవస్తు నిర్మాణోత్పత్తి ప్రణాళిక పరిశీలకసంఘం అధ్యక్షుడుగా నియమించబడ్డ తరువాత అమెరికాలో ప్రముఖ వ్యక్తులలో ఒకడయాడు.

ట్రూమన్ చిత్తశుద్ధి గలవాడని, సహనశక్తిగలవాడని ప్రతీతి.

అధికార వాంఛలేనివాడనని ట్రూమన్ తరుచు చెబుతూ వుంటాడు. అతడి మిత్రులు ఆవిషయాన్ని విశ్వసిస్తారు.

1944 ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీ తరఫున ఉపాధ్యక్షపదవికి రూజ్వెల్టుస్వయంగా ట్రూమన్‌ను ఎన్నడం జరిగింది.

పిమ్మట 1945 లో ప్రెసిడెంటు రూజ్వెల్టు అకస్మాత్తుగా మరణించడంతో ట్రూమన్ ప్రెసిడెంటు అయాడు దానితో డెమోక్రాటిక్‌పార్టీలోని వామపక్షంవారు, కుడిపక్షంవారు ఇతడినుంచి చీలిపోయి, రాబోయే ఎన్నికలలో ట్రూమన్ విజయం పొందగల అవకాశాలు లేకుండాచేశారు.

ప్రెసిడెంటు ట్రూమన్ ఎదుర్కోవలసి వచ్చిన్ని చిక్కులను ఇంతకుముందు ప్రెసిడెంటులలో ఎవ్వరూ ఎదుర్కోవలసిరాలేదు.

ప్రెసిడెంటు ట్రూమన్ వయస్సు 64 సంవత్సరాలు.

మిస్టర్ థామస్ డ్యూయీ

అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్‌పార్టీ తరఫున పోటీచేస్తున్న అభ్యర్థి న్యూయార్క్ గవర్నర్ మిస్టర్ థామస్ డ్యూయీ మిచిగన్‌లో 1902 లో జన్మించారు. ఈయన తండ్రి పోస్ట్ మాస్టర్ పనిచేశారు. మిస్టర్ డ్యూయీ అసమాన ప్రజ్ఞావంతుడని ప్రతీతి. కాలనియమాన్ని పాటించడంలో ఈయన గట్టివాడట. అనుకొన్న టైముకి ఆపని పూర్తి కావలసిందే. ఈయన మరపురానిపని చేస్తాడట. ఇన్ని సుగుణాలుగల మిస్టర్ డ్యూయీ అమెరికాకు ప్రెసిడెంట్ అయితే, ప్రస్తుతం పాతపద్ధతులపై నడుస్తున్న అసమర్థమైన ట్రూమన్ ప్రభుత్వానికి స్వస్తిచెప్పి దేశం క్రొత్తపని పడగలదని ఈయనను బలపరుస్తున్నవారు ఆశిస్తున్నారు.

1935-40 సంవత్సరాల మధ్య స్పెషల్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసి, న్యూయార్క్ నగరానికి భద్రత లేకుండా చేసి, బాధించిన బందిపోటు ముఠాల పీడ వదిలించడంతో ఈయన పేరు తొలిసారిగా ప్రపంచ మంతట తెలిసింది.

ఆ పిమ్మట ఈయన డిస్ట్రిక్టు అటార్నీ అయి, 1942 లో న్యూయార్క్‌కు గవర్నర్ అయినారు.

1944 లో మిస్టర్ డ్యూయీ మిస్టర్ రూజ్‌వెల్టుకు వ్యతిరేకంగా అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేశారు. కాని, వోడిపోయారు.

గత వేసవికాలంలో ఫిలడెల్ఫియాలో జరిగిన రిపబ్లికన్ పార్టీ మహాసభలో మిస్టర్ డ్యూయీని అధ్యక్షపదవికి పోటీచేసే నిమిత్తం తమ అభ్యర్థిగా ఎన్నుకొన్నారు.

మిస్టర్ డ్యూయీ తన ఎన్నికల ప్రచారాన్ని కడునమ్రతతో నిర్వహించారు. ఈయన తనను అమెరికా అప్పుడే అధ్యక్షుడుగా ఎన్నుకొన్నట్లే భావిస్తూ ఉపన్యాసాలను చేశారు కూడా.

యూరప్ పునరుద్ధరణ సందర్భంలో మార్షల్ ఆర్థిక సహాయ ప్రణాళికను, పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌ను బలపరుస్తూ, బ్రిటన్, అమెరికాల మధ్య సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఇతోధికం కావాలన్నదే ఈయన అవలంబించే విధానాలలో ముఖ్యమైనది.

మిస్టర్ హెన్రీ వాలెస్

మిస్టర్ హెన్రీ వాలెస్ అమెరికాలోని ప్రబలమైన రాజకీయ పక్షాలలో మూడవదైన క్రొత్త ప్రోగ్రెసివ్ పార్టీ తరఫున ఈ సంవత్సరం అమెరికా అధ్యక్షపదవికి పోటీ చేస్తున్నారు. ఈయన వయస్సు 60 సంవత్సరాలు. ఈయన ఇటీవల కొంతకాలం అమెరికా మంత్రివర్గ సభ్యుడుగాను, రూజ్‌వెల్ట్ అధ్యక్షుడుగా వున్నకాలంలో ఉపాధ్యక్షుడుగాను పనిచేశారు.

ఈయేడు అమెరికా అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలలో తాను గెలుస్తానని గట్టిగా చెప్పలేనని ఈయన ముందుగానే ఒప్పుకొన్నారు.

అయితే, ఇటీవల ఈయన చేస్తున్న ఉపన్యాసాల ధోరణిని బట్టిచూడగా, ఈయేటి ఎన్నికలలో ఏ అభివృద్ధి నిరోధక పక్షానికి విజయం వచ్చినప్పటికి ఇంతటినుంచి మూడు సంవత్సరాల వరకు అపకం చేయగల పొరపాటు సన్నిటిని ఎత్తిచూపడంద్వారా 1952 లో జరిగే అధ్యక్ష

(మిగతా 3 వ పేజీలో)



ట్రూమేన్, డ్యూ యీ

నెహ్రూకు విషిన్‌స్కీ విందు

దక్షిణ అమెరికా విదేశాంగమంత్రులతో ఇండియా ప్రధాని సంభాషణలు: నేటి సాయంత్రం పారిస్‌నుంచి కెయిరోకు పయనం

పారిస్, నవంబర్ 1—

రేపు సాయంత్రం విమానంలో కెయిరోకు బయలు దేరనున్న ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు సోవియట్ ఉప విదేశాంగమంత్రి మిష్యూర్ విషిన్‌స్కీ సోవియట్ రాయబారి కార్యాలయంలో విందు చేశారు.

పండిట్ నెహ్రూ వెంట ఇండియా విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ కూడా వున్నారు.

మాస్కోలో ఇండియా రాయబారిగా వున్న విజయలక్ష్మీ పండిట్, పండిట్ నెహ్రూ ఇండియాకు వెళ్ళిన తరువాత, త్వరలోనే మాస్కోకు బయలుదేరి వెళ్ళగలదని తెలుస్తున్నది. మిత్రరాజ్యసమితి జనరల్ సమావేశం జరుగుతూ వుండగానే శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాస్కోకు వెళ్ళగలదని విజ్ఞులు భావిస్తున్నారు. మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గానికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వం వహిస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

పండిట్ నెహ్రూ, నేటి ఉదయం ఇండియా ప్రతినిధివర్గం సభ్యులందరిని కలుసుకొని, మిత్రరాజ్యసమితి పరిష్కరించవలసివున్న కొరియా, దక్షిణ ఆఫ్రికా, ఇండియా ఎంతో అనురక్తిని ప్రదర్శిస్తున్న అణుశక్తి వినియోగం వంటి సమస్యలను గురించి వారితో సంభాషించినట్లు తెలుస్తున్నది.

ఆసియారాజ్యాల విదేశాంగ మంత్రులతో, త్వరలో జరుగనున్న ఆసియారాజ్యాల మహాసభను గురించి, తాను జరిపిన సంప్రతింపుల వివరాలను పండిట్ నెహ్రూ వారికి కొంతవరకు సూచించినట్టు తెలుస్తున్నది. ఈ సంప్రతింపులు కొంతవరకు సఫలం కావచ్చుననే పండిట్ నెహ్రూ అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

ఆసియారాజ్యాల మహాసభను గురించి పండిట్ నెహ్రూ అంతర్జాతీయ కార్మిక సంస్థ సెక్రెటరీ జనరల్ మిస్టర్ డేవిడ్ మోర్స్‌తో కొంతవరకు చర్చించినట్లు తెలుస్తున్నది. మిస్టర్ మోర్స్ ఈ సందర్భంలో ఆసియా మహాసభను గురించి అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రచురించిన ఒక కరపత్రాన్ని పండిట్ నెహ్రూకు చూపినట్లు తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ నేడు దక్షిణ అమెరికా రాజ్యాల విదేశాంగ మంత్రులు కొందరిని కలుసుకున్నారు. భద్రతాసంఘం మాజీ అధ్యక్షుడు మిస్టర్ బ్రాముగ్లియాతో, యుగోస్లావియా ప్రతినిధి మిస్టర్ ఎలిస్ బేబ్లర్‌తో సంభాషించారు.

పండిట్ నెహ్రూ పారిస్ నుంచి వెళ్ళిపోయిన తరువాతకూడా, ఇండియా విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ ఫ్రెంచి రాజధానికి మరికొన్ని రోజులపాటు వుండగలడని తెలుస్తున్నది.

పారిస్‌లో ఇండియా ప్రతినిధి. ఇండియా హైకమీషనర్ నేటి సాయంత్రం తన గౌరవార్థం, మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గం ఏర్పాటుచేసిన రాయల్ మంసెయూ హోటల్‌లో చేయనున్న విందుకు పండిట్ నెహ్రూ హాజరు కానున్నారు.

పండిట్ నెహ్రూ ఎప్పుడు ఇక్కడనుంచి బయలుదేరేదీ ఆ వివరాలు స్పష్టంగా తెలియక పోయినా ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి ఆయన పారిస్‌లోని వర్లీ విమానాశ్రయంనుంచి రేపు రాత్రి ఏడుగంటలకు బయలుదేరగలడని తెలుస్తున్నది.

"కామన్వెల్తునుంచి ఇండియా వైదొలగాలి"

పండిట్ శీలభద్రయాజీ హెచ్చరిక

మాంఘీర్, అక్టోబర్ 31—

అఖిలభారత ఫార్వర్డు బ్లాక్ ప్రధాన కార్యదర్శి, అఖిలభారతవామ పక్షాల సమ్మేళనం ప్రధాన కార్యదర్శి పండిట్ శీలభద్రయాజీ ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్తునుంచి వైదొలగవలసి వున్నదని, ఇందుకోసం దేశమంతటా ఆందోళన ప్రారంభించవలసిందని విద్యార్థులందరికి విజ్ఞప్తిచేస్తూ మాంఘీర్ జిల్లా విద్యార్థి కాంగ్రెసు వార్షికోత్సవ సభలో ప్రారంభోపన్యాస మిచ్చాడు.

ఈసభకు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ సైనిక కార్యదర్శి కర్నల్ మహబూబ్ అహ్మద్ అధ్యక్షత వహించాడు.

ఒకవేళ ప్రపంచ యుద్ధమేవస్తే ఇండియా తటస్థంగా వుండాలనికూడా నిన్న సాయంత్రం జరిగిన ఈ సభలో పండిట్ శీలభద్రయాజీ అన్నాడు.

కెయిరోలో లియాకత్ ఆలీఖాన్

అరబ్‌లీగ్ అతిథిగా 3 రోజులు మకాం

కెయిరో, నవంబర్ 2—

పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్, ఆయన భార్యకలిసి నేడు విమానంలో పారిస్‌నుంచి ఇక్కడికి వచ్చారు.

వీరు ఇక్కడ మూడురోజులపాటు అరబ్ లీగ్‌కు అతిథులుగావుంటారు.

విమానాశ్రయంవద్ద ఈజిప్షియన్ నాయకులు, అరబ్ నాయకులు, పాకిస్థాన్ పౌరులు లియాకత్ ఆలీ దంపతులకు స్వాగతమిచ్చారు.

ఇండియా రిపబ్లిక్ కాగోరితే, దాని అధ్యక్షుడే రాజప్రతినిధి కావచ్చునని బ్రిటన్ సూచన

లండన్, నవంబర్ 1—

కామన్వెల్తుతో ఇండియా భావిసంబంధాలను నిర్ణయించడానికి వీలుగా ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తన వెంట ఒక ప్రణాళికను తీసుకువెడుతున్నాడట. ఆ ప్రణాళికకు ఇక్కడి పత్రికలు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ, దానికి సంబంధించిన వార్తలను ప్రకటించినవి.

ఈ ప్రణాళికలో డొమినియన్‌లతోపాటు రిపబ్లిక్‌లుకూడా కామన్వెల్తులో చేరడానికి అవకాశం వుండగలదని, బ్రిటిష్ రాజుమాత్రం నామకః కామన్వెల్తుకు అధిపతిగా వుండగలదని, ఒకవేళ ఇండియా రిపబ్లిక్ అయితే, దాని అధ్యక్షుడే రాజప్రతినిధి కావచ్చునని సూచింపబడ్డట్టు తెలుస్తున్నది.

ఈ ప్రణాళికను అనుసరించి ఇండియా పౌరులకు ద్వివిధ పౌరసత్వాలు సంక్రమించగలవు. వారు ఇండియా రిపబ్లిక్ పౌరులుగాను, కామన్వెల్తు పౌరులుగాను కూడా పరిగణింపబడగలరు.

లండన్‌లో గతమాసంలో జరిగిన కామన్వెల్తు ప్రధానులసభ సందర్భంలో రహస్యంగా జరిగిన చర్చలలో చేయబడిన అనేక సూచనలలో ఇది ముఖ్యమైనదని విజ్ఞులు సూచిస్తున్నారు.

కామన్వెల్తు భావిస్వరూప నిర్ణయానికి సంబంధించినంతవరకు చేయబడిన అనేక సూచనలలో ఇదే ఎక్కువ ఆశాజనకమైనదని బ్రిటిష్‌ప్రభుత్వ వర్గాలవారు భావిస్తున్నారు.

కెనడా తాత్కాలిక ప్రధాని మిస్టర్ సెయింట్ లారెంట్ ఈ సూచనను గురించి ప్రసంగిస్తూ కొంత ఆశాభావాన్ని ప్రకటించినా, ఈ ప్రణాళిక కెనడా ఇండియాకు సంతృప్తికరంగా వుంటుందో, వుండదో అనే అనుమానాన్ని వెలిబుచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

విదేశ సంబంధాల శాఖాన్ని రద్దుచేసుకోవడం ద్వారా, ఐర్లెండు, బ్రిటిష్ రాజరికంతో అన్ని సంబంధాలను రద్దుచేసుకొనదలచుకున్నది గనుక, ఈ ప్రణాళిక ఆ దేశానికి వర్తించదని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

బీహారులో దొంగనోట్ల అచ్చు

భగల్పూరు, నవంబరు 1—

విదేశాల కరెన్సీ నోట్లు తయారుచేయడానికి ఉపయోగించే పనిముట్లు, పరికరాలను పోలీసులు నేడు పట్టుకున్నారు. ఈ సందర్భంలో గయా వాస్తవ్యులు ముగ్గురు అరెస్టుచేయబడ్డారు.

చైనాకు అమెరికన్ యుద్ధనౌకలు వెళ్ళినవా?

వాషింగ్టన్, నవంబరు 1—

ఉత్తర చైనా రేవు టిసింగ్‌టావ్‌కు అమెరికన్ యుద్ధనౌకాదళం వెళ్ళినదేమో అమెరికన్ నౌకాశాఖవారు నిన్నరాత్రి ధ్రువపరచలేమన్నారు.

అమెరికన్ నౌకాశ్రయంకూడా ఈ రేవు నగరంలోవుంది. ప్రస్తుతం కమ్యూనిస్టులు పురోగమనం జరుపుతున్న మార్గంలోనే ఇదివుంది.

అమెరికన్ యుద్ధనౌకాదళానికి చెందిన టారా, పిన్స్‌టాన్ అనే రెండు నౌకలు కాలిఫోర్నియాలోని శాన్‌డీగో నౌకాశ్రయాన్నుంచి నెల్లాళ్ల క్రిందట వెళ్ళినవని మాత్రం నౌకా కార్యాలయంవారు తెల్పారు.

ఈ రెండు నౌకలలో ఒక్కొక్కదాని బరువు 2,70,100 టన్నులు. 12 అంగుళాల పిరంగులు వీటిలో ఒక్కొక్కదానిపై వున్నాయి. 82 విమానాలకు, 2,800 మంది సైనికులకు వీటిలో ఒక్కొక్క దానిపై చోటువుంది.

లాహోర్‌లో ఇండియన్ డిప్యూటీ హైకమీషనర్ పదవీ విరమణ

లాహోర్, నవంబర్ 1—

పాకిస్థాన్‌లోని ఇండియన్ డిప్యూటీ హైకమీషనర్ సర్దార్ సంపూరన్‌సింగ్ నవంబర్ 8 వ తేదీన పదవీ విరమణ చేస్తాడని తెలుస్తున్నది. ప్రస్తుతం డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీ పై. కె. పూరే ఆ పదవిని స్వీకరిస్తాడట.

క్రిందటినెల లాహోర్‌కు రాకపూర్వం, శ్రీ పూరే శరణార్థుల తరలింపు కార్యక్రమ నిర్వహణ శాఖ డైరెక్టర్ జనరల్‌గా పని చేసేవారు.

చాంగ్ కై-షేక్ గిజగిజ

ప్రభుత్వం నిలవడం అమెరికా సహాయం వెంటనే లభిస్తేనే

మంచూరియా పరాజయ ఫలితాలు

నాన్‌కింగ్, నవంబర్ 1—

మంచూరియాకోసం మూడు సంవత్సరాలనుంచి కమ్యూనిస్టు సైన్యాలతో జరుగుతున్న యుద్ధంలో తన బలాలు పరాజయం పొందినవని నేడు జనరలిజిమో ఛాంగ్‌కై-షేక్ అంగీకరించాడు.

మంచూరియాలో ప్రభుత్వసైన్యాల తుది దుర్గమస్థావరం, రాజధానీ నగరం, పారిశ్రామిక కేంద్రం ముక్డెన్‌లో ప్రభుత్వదళాలు చెదురుగా జరిపిన ప్రతిఘటననుకూడా కమ్యూనిస్టుదళాలు అణచివేసి, నేటి మధ్యాహ్నంతో ఆ నగరాన్ని పూర్తిగా ఆక్రమించుకున్నాయి.

జనరలిజిమో ఛాంగ్ కై-షేక్ ఉత్తర చైనా యుద్ధ నిర్ణయాన్ని అటో యిటో తేల్చి వెయ్యడానికి తన సైన్యాన్ని కేంద్రీకరిస్తున్నట్టు తెలిసింది. దీనితో చాలాకాలంగా, అంతులేకుండా సాగుతున్న అంతర్యుద్ధ ఫలితం తేలిపోగలదనికూడా భావిస్తున్నారు.

ఛాంగ్ కై-షేక్ అధికారానికి వచ్చిన ఇరవై సంవత్సరాలలో అతడెన్నడు ఇంతటి విషమ పరిస్థితిని ఎదుర్కోలేదు. కూమింగ్‌టాంగ్ కేంద్ర రాజకీయ సంఘంలో మాట్లాడుతూ "పరాజయం వల్ల కలిగిన గుణపాఠాన్ని మనం అంగీకరించక తప్పదు" అని ఛాంగ్ కై-షేక్ అన్నాడు.

"ఉత్తర చైనాకుమాత్రం కమ్యూనిస్టుల ప్రమాదం కలిగించగల పరిస్థితిలో లేదు" అనికూడా అతడన్నాడు.

వాషింగ్టన్ వర్గాలవారిలా అన్నారు:

"జనరలిజిమోకు ఈమధ్య తీవ్ర పరాజయాలు సంభవించడంచేత, చైనాకు అమెరికా చేసే సహాయం గురించిన విధానాన్ని పూర్తిగా పరిశీలించడం జరిగింది. చైనా అంతర్యుద్ధ నిర్ణయాన్ని తేల్చగలది అమెరికా సహాయమే."

చైనా ప్రభుత్వానికి వెంటనే ఫలప్రదమైన సహాయం చెయ్యగల మార్గాల్నిగురించి వాషింగ్టన్‌లో అధికారులు పరిశీలిస్తున్నారు.

అయితే, అట్టి మార్గాల్ని అన్వేషించగలగడం సందేహాస్పదమైన విషయం అనికూడా వీరన్నారు.

అమెరికన్ అధికార వర్గాలవారింకా యిలా అన్నారు:

"ఇకముందు అమెరికానుంచి వంచే సైనిక సహాయాన్నంతను అమెరికన్ నౌకలలోనే సూటిగా ఉత్తరచైనాకు పంపడానికై అమెరికన్ ప్రభుత్వం అంగీకరించింది. ఉత్తరచైనాలో చైనీస్ సైన్యాలకు నాయకత్వం వహిస్తున్నవాడు ఫు టిసోయీ. కమ్యూనిస్టులతో పోరాడుతున్న చైనీస్ ప్రభుత్వ సైన్యాధ్యక్షులందరిలో ఇతడు వాకచక్యం గలవాడు.

"అమెరికన్ నౌకలలోనే సూటిగా ఉత్తర చైనాకు అమెరికన్ సహాయాన్ని పంపడానికై జరిగిన ఒడంబడిక, థామస్ డ్యూయీ అమెరికన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడితే చైనాకు ఇతోధిక సహాయం జరగగలదనే ఆశ, ఈ రెండే చైనీస్ ప్రభుత్వ సైన్యాలు పూర్తిగా పరాజయం కాకుండా తప్పించగల విషయాలు."

ముక్డెన్‌లో విదేశాల ప్రతినిధులు

చైనీస్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు జనరల్ మావో టిసెటుంగ్ బ్రాడ్‌కాస్టు చేస్తూ, ముక్డెన్ నుంచి తాము కదలరాదని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి కాన్సల్‌లు చేసుకున్న నిర్ణయాన్ని ఆమోదించాడు.

మంచూరియన్ రాజధానీ నగరంలో సుమారు 20 మంది బ్రిటిష్‌వారు, పన్నెండుగురు అమెరికన్‌లు, 30 మంది ఫ్రెంచివారు వున్నారు.

ఇంతకుముందు ఇంతటి విషమస్థితి ఎన్నడు సంభవించలేదని, జనరలిజిమో ప్రభుత్వం పతనమగు కాగల పరిస్థితిలో వున్నదని నాన్‌కింగ్ పరిశీలకులు తలపోస్తున్నారు.

అయితే, మంచూరియాలో విజయం సాధించిన కమ్యూనిస్టుబలాలు వెంటనే ఉత్తరచైనా మీదికి ముట్టడులు జరపడంపై ఛాంగ్ కై-షేక్ ప్రభుత్వం ఉండడమో, ఊడడమో ఆధారపడి వుండగలదు.

కమ్యూనిస్టులు వెంటనే ముట్టడులు జరిపినట్లయితే, వారితో సంధి చేసుకొనడమో లేదా జనరలిజిమో నిర్ణయం తేలగల ప్రతిఘటన చెయ్యడమో జరగగలదని అంటున్నారు.

జనరలిజిమో అధికారంనుంచి తప్పుకొని, మితవాద ప్రభుత్వ స్థాపనకు అవకాశంయిచ్చిన నాడే కమ్యూనిస్టులతో సంధికి దారి యేర్పడగలదనికూడా నమ్ముతున్నారు.

తగినంత అమెరికన్ సహాయం రాగలదని జనరలిజిమో ఆశపెట్టుకున్నాడని, ఫ్రాన్సులో మాజీ అమెరికన్ రాయబారి విలియం బుల్లిట్ వాషింగ్టన్‌నుంచి ఎప్పుడు వస్తాడా అని నాన్‌కింగ్ వర్గాలవారు ఎదురుచూస్తున్నారని తెలుస్తున్నది.

ముక్డెన్‌నుంచి పారిపోయిన ప్రభుత్వ సైన్యాధ్యక్షుణ్ణి జనరలిజిమో ఉత్తరువులపై నిర్బంధంలో పెట్టారని, అతడిపై డిసిప్లినరీ చర్య తీసుకుంటారని పీపింగ్‌నుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

(మిగతా 3 వ పేజీలో)

రామాయణ మహాకావ్యంలోని చిరస్మరణీయ కథా ఘట్టం
అద్భుత సన్నివేశాలు, వీనుల విందైన సంగీతం,
హృదయానందకరమైన శకునా నృత్యాలు.
ఎం. అండ్. కె. ప్రొడక్షన్సువారు తయారుచేసిన
పౌరాణిక చిత్రరాజము
సతీ విజయ
లేక
సతీ సులోచన
నటీనటులు:
రత్నమాల - కిషోర్‌కుమార్ - కాంతకుమారి
ఎస్. చటర్జీ మున్నగువారు
మైసూరు, బళ్ళారి, కాకినాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి
కేంద్రములలో 12-11-48 వ తేదీన ఒకేసారి విడుదల
త్వరలోనే బెంగుళూరు, మద్రాసు, హైదరాబాద్‌లలో
విడుదల చేయబడుతుంది
బుకింగ్‌కు:
నేషనల్ పిక్చర్ సర్క్యూట్
31, గాంధీనగర్, బెంగుళూరు సిటీ

మా అనుభూతములగు
ఆరోగ్యసుధ:- సమస్త మేహ వ్యాధులకు
ఆనందసుధ:- రక్తవృద్ధికి, రక్తశుద్ధికి
స్త్రీసుధ:- స్త్రీల సమస్త వ్యాధులకు
బాలసుధ:- బాలుర సమస్త వ్యాధులకు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్సు
రాజమండ్రి. (M.S.M.RY)

శివాయుతమ్

శ్రీ సాంబసదా శివాయుత నామావళి యను పరమేశ్వరుని పటిమేల నామములు నాగర లిపి నుండి తెలుగు లిపికి పరివర్తన చేయబడినది. నిత్య పూజలకు, లక్ష బిల్వార్చనలకు, కార్తీక సోమవార వ్రతములకు మిక్కిలి ఉపయోగము. 350 పేజీలు. ఒక్కొక్క పేజీ అందు కాగితం. కవరులు. అర్ధనారీశ్వర వ్రతం. మూర్ఖం చేయు వ్రతం. నమశ్శివాయకం వగైరాలు కూడా కలవు. కలయువారు పోస్టేజి సహా రు. 2-8-0 మనియార్డరు చేయకోరెదను.

తెనాలి, మాచవీడు, కృష్ణా. — కోటేశ్వర శ్రీరాములు. 28-10-48.

3 హిల్యాకన్ నెం. M - మొత్తం 51

27	5	19
9	17	25
15	29	7

ది లియో ట్రేడింగ్ కంపెనీ

3, సింగన్న నాయకన్ స్ట్రీట్, మద్రాసు 1

బాయిలర్లు

6, 8 హార్సు పవరు బాయిలర్లు, 6, 8 హా. ప. శ్లాంటు డీజెలు ఇంజన్లు, క్లీ. 1½, 3, 4, 5, 6, 7½, 8 హార్సు పవరు మోటార్లు, పంపుసెట్లు, 2"×2", 3×2½" పంపులు, 12" డిజెంటి గ్రేలర్లు, 36", 48", 56" లారత్ పాములు మా వద్ద సరసమైన ధరలకు దొరకును. వివరములకు:—

రామప్రసాద్ లిమిటెడ్,

గాంధీనగరం-విజయవాడ.
షోరూము-కాన్వెంటు స్ట్రీటు.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్‌ఆక్టు (1945)లోని 51 (3) సెక్షన్ ప్రకారం

నోటీసు

పిల్వాన్ లాడ్జి ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్

క్రింద వివరించబడినట్లుగా పై స్కీముకు 1948 అక్టోబర్ 6 వ తేదీన ట్రస్టీబోర్డు ఆమోదించి, 51 (1) సెక్షన్ ప్రకారం ప్రభుత్వానికి నివేదించబడిన ఎల్లరూ గమనించాలి.

పెద్దూలు

ఉత్తరాన: పురశవాకం హైరోడ్డు.

తూర్పున: ఈ స్కీముకోపాటు ఉన్న చిత్రంలో ఎర్రటి గుర్తుచేయబడిన పురశవాకము మునకు చెందిన ఆర్. యస్. నెం. 3101/2 మరియు 3101/1 స్థలాలు, మరియు పురశవాకమ్‌లోని ఆర్. ఎస్. నెం. 3110/2, 3110/8 లో కొంత భాగం, 3110/7, 3111 నెంబర్లు.

దక్షిణాన: అరన్సు రోడ్డు.

పశ్చిమాన: పురశవాకానికి చెందిన ఆర్ యస్. నెం. 3132, 3133/5, 3103/1, 3105 నెంబర్లు.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీబోర్డు తరఫున 1948 అక్టోబర్ 27 వ తేదీన ప్రచురించబడినది.

(సం) కె. కె. నంబియార్,
ట్రస్టీబోర్డు యాక్టింగ్ చెయిర్మన్

ఇండియన్ తపాలా, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

"టెండర్ ఫర్ అన్‌సర్వీసబుల్ స్టోర్స్" అని తెల్పుతూ రిజిస్టర్డు కవర్లలో సీల్డు టెండర్లు 22-11-48 తేదీ మధ్యాహ్నం 11 గంటలవరకు తీసుకోబడును. 800 కర్ర స్తంభాలు, బోల్టులు, నట్లు కలిపి 160, 700 పౌనుల ఇనుప తీగె (మైలు పొడవుకి 600 పౌనులు). 4000 పెంట్ రూఫ్‌లు కొనదలచినవారు ఈ టెండర్లు పంపాలి. ఇనుముతీగె పెండు రి. కొత్తవలస, భీమసింగిల మీదుగా గోపాలపట్నంనుంచి విజయనగరంవరకు వెయ్యబడినట్టిది. ఇవి విశాఖపట్నం టెలిగ్రాఫ్ శాఖ సబ్ డివిజనల్ ఆఫీసరు కార్యాలయం ఆవరణలో వున్నాయి. టెండర్లు పంపదలచిన వారు వచ్చి వీటిని పరిశీలించుకోవచ్చు. వీటిని కొనిన టెండరుదారుడే స్వంత ఖర్చుపై తీసుకుపోవాలి. 200 రూపాయల ధరావతుతో పంపని టెండర్లు నిరాకరించబడతాయి. టెలిగ్రాఫ్సుశాఖ డివిజనల్ ఇంజనీరు ఆఫీసులో టెండర్లు 22-11-48వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. ఏ కారణాలు తెల్పకనే ఏ టెండర్లుగాని, లేదా అన్ని టెండర్లుగాని నిరాకరింపబడవచ్చు.

డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్స్,
విశాఖపట్టణము డివిజన్.

కలకత్తాలో కాళీపూజ ఊరేగింపు

వందమందికి గాయాలు

కలకత్తా, నవంబరు 2.— కలకత్తాలో గత రెండు రోజులుగా జరిగిన దీపావళి ఉత్సవాల సందర్భంలో దాదాపు వంద మందికి గాయాలు తగిలి ఆసుపత్రులలో చేరారు. కాళీపూజ సందర్భంలో ఊరేగింపు జరిగినప్పుడు బాణాలు మెంట మందుగుండు కాల్చడంవలన ఎక్కువమందికి గాయాలు తగిలినవి.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 3, బుధవారం

భాషాభివృద్ధి

"ఇంతవరకు హిందీ—హిందీ మాత్రమే కాదు, ప్రతి దేశీయ భాష—మతం, కవిత్వం, చరిత్ర మొదలైన వాటిని గురించి మన భావాలను ప్రకటించడానికి తగు సాధనంగా వినియోగిస్తున్నది. అయితే, రాజకీయ కారణాలవల్ల, విదేశీయ ప్రభుత్వానికి దాస్యంవల్ల, వైజ్ఞానిక శాస్త్రాలు, న్యాయ సూత్రాలు (లా), రాజ్యాంగ విధానాలు సంబంధించినంతవరకు హిందీ తగు సాధనం కాకుండా పోయింది"—ఇవి నూతన భారత రాజ్యాంగం చిత్తుప్రతిని హిందీభాషలోకి అనువదించే నిమిత్తం నియమించబడిన ఉపసంఘానికి అధ్యక్షుడైన శ్రీ జి. యస్. గుప్తా తన అనువాదాన్ని రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు సమర్పిస్తూ పీఠికగా వ్రాసిన లేఖలోని వాక్యాలు.

నిజమే. మన దేశీయ భాషలు కాలానుగుణంగా వృద్ధి చెందినట్టివి కావు. ప్రపంచం ముందుకు సాగిపోతుంటే, మన భాషలు యథాస్థానంలో నిలిచిపోయాయి.

ముఖ్యంగా గడిచిన మూడు, నాలుగు శతాబ్దాలలో ప్రపంచం విశేషంగా ముందుకు సాగిపోయింది. క్రీస్తుశకానికి పూర్వీకులైన పరాశరుడు కాని, సోక్రటీస్ కాని, కన్ఫ్యూషియస్ కాని మూడు, నాలుగు శతాబ్దాలనాడు ప్రపంచ పర్యటనకై వచ్చివుంటే, అది వారికి అపరిచితమైనదిగా తోచివుండేది కాదు. కాని, ఈనాడైతే "ఇది మనం జీవించి వెళ్లిన ప్రపంచమేనా?" అని వారు ఆశ్చర్యచకితులు కావడం తథ్యం.

గడిచిన మూడు, నాలుగు శతాబ్దాలలో ప్రపంచం ఇంతగా మారిపోయినా, మన భాషలు యథాప్రకారం మిగిలినందునే, నూతన రాజ్యాంగ విధానాన్ని అనువదించుకొనవలెననే సరికి "నేషన్", "సావెరెనిటీ", "స్టేటన్‌కో", "హేబియస్ కార్పస్" మొదలైన అశేష పదజాలంతో గర్భితమైవున్న భావాలను మన భాషలలో ఏ విధంగా వ్యక్తీకరించాలని మధనపడవలసి వస్తున్నది.

ఈ చిక్కు తొలగడానికి—మేము ఇదివరలోనే పెక్కు సంపాదకీయాలలో వివరించినట్లు—ఒక్కటే మార్గం కలదు. అది,—ఇంగ్లీషుభాష అనుసరించిన ఉత్తమ పద్ధతినే అనుసరించి, మనకులేని, మనకు ముఖ్యావసరమైన, ప్రతి ముఖ్యమైన అన్యభాషా పదాన్ని మనదాన్నిగా చేసికొనడమే.

ఈ పద్ధతిని అనుసరించకపోతే, మన భాషలు ఎదుగు బొదుగులు లేనివి కాక తప్పవు.

ఆధునిక భావాలకు అనుగుణంగా మన దేశీయ భాషలు వృద్ధిపొందకపోవడానికి కారణం,—ఆ భావాలతో ప్రజాబాహుళ్యానికి సంబంధం లేకపోవడమే.

అట్టి సంబంధం కొరవడని సందర్భాలలో ప్రజాబాహుళ్యమే తగు పదజాలాన్ని నిర్ణయించుకొన్నది.

"థర్మామీటర్" ఇదివరలో మనకు లేదు; ఇటీవల అది ఉపయోగంలోకి వచ్చింది. అందువల్ల, శ్రీ జి. యస్. గుప్తాగారు తమ పీఠికలో పేర్కొన్నట్టు, "థర్మామీటర్" అన్యభాషా పదమైనా, అది ప్రతి గ్రామీణునికి సుపరిచితమైనదైపోయింది. అయినప్పుడు, దాన్ని దేశీయభాషా పదంగానె పరిగణించుకోవాలి గాని, "శీతోష్ణ పరిమాణ నిర్ణాయకోపకరణం" వంటి విపరీతపు అనువాదానికి ప్రయత్నించడం తగునా?

అయినా, "థర్మామీటర్"ను పోలిన ఒక అన్యభాషా పదాన్ని మన భాషలలోకి యథాతథంగా చొరబడనిస్తే, ఇట్టి అనేక వేల పదాలకు ప్రవేశమివ్వవలసి వస్తుందని ప్రతి ఆంగ్లేయ పారిభాషిక పదాన్ని అనువదించడానికే శ్రీ గుప్తా అధ్యక్షతను నియమింపబడిన ఉపసంఘం వారు ప్రయత్నించారు. ఈ ప్రయత్నం కొన్ని కొన్ని సందర్భాలలో విపరీత పర్యవసానాలకు దారితీసింది.

ఉదాహరణకు, "ట్రామ్ వే" అనే మాటను "రథ్యాయాన్" అని వీరు అనువదించారు. ఇది తమకే అసమర్థంగా తోచినందువల్ల కాబోలు "ట్రామ్" అని కూడా ఆ వెను వెంటనే పేర్కొన్నారు. అయినప్పుడు, అసలు అనువాదానికి ప్రయత్నం దేనికి?

పైగా, "ట్రామ్" అనే మాట ప్రభుత్వం ఒక "ఆర్డినెన్స్" చేసినప్పటికీ, వాడుకనుంచి పోగలదా? అయినప్పుడు వాడుకలోని మాటను ఎందుకు విడిచిపెట్టుకోవాలి? కొత్త దాన్ని—నోరు తిరగనిదాన్ని—కల్పించుకోడానికి ఎందుకు ప్రయత్నించాలి?

అయితే, ప్రజల వాడుకభాష, గ్రంధస్థభాష కానవసరం లేదని శ్రీ గుప్తా వాదిస్తున్నారు. ఈ విధంగా వాదించడం ప్రజాభ్యుదయానికి స్వస్తిచెప్పడమే. ప్రజోపయోగానికి కాకపోతే, భాష దేనికి? పైగా, ప్రజాస్వామ్యరాజ్యాంగ విధానం ప్రజలకు కొరుకుడుపడని భాషలో రచించబడితే, అది ప్రజాస్వామ్య సిద్ధాంతాన్నే అపహసించడం కాదా?

మరొక విషయం. ఈ ఉపసంఘంవారు "తాలూకా", "తహసిల్" మొదలైన మాటలను అనువదించడానికి యత్నించలేదు. ఈ మాటలు ముస్లిం పరిపాలన కాలంలో ఏర్పడినట్టివి. వీటిని యథాతథంగా మనం స్వీకరిస్తున్నప్పుడు "ఇండియన్ యూనియన్" అనే దాన్ని "భారతీయ సంఘం"అని అనువదించవలసిన ఆవశ్యక మేమిటి?

అన్ని ఇంగ్లీషు మాటలను మన భాషలలోకి ఎక్కించి వేసుకోవాలని మేము అనడంలేదు. ఉదాహరణకు, "ప్రిజన్" అనేమాటకు "కారాగారం" అనేది మనకు ఆదినుంచీ కలదు గనక, దాన్ని మనం ఎరువు తెచ్చుకోవలసిన పనిలేదు. కాని, "రైల్వేను" "అయోమార్గం" అనడం కంటె అపసవ్యంలేదు.

రాజ్యాంగ విధానం చిత్తుప్రతిని అనువదించడంతో తాము సృష్టిస్తున్న పదజాలం అన్ని భాషాప్రాంతాలకు సమానంగా ఉపయుక్తం కావాలనే తలంపుతో వీరిలో నంతవరకు సంస్కృత భాషను తాము ఆధారం చేసుకున్నామని గుప్తా పేర్కొన్నారు గాని, ఈ యత్నంలోనైనా వీరు కృతకృత్యులైనారని చెప్పలేము. ఉదాహరణకు "ప్రామిస్" అనే దాన్ని "ప్రతిజ్ఞ" అని వీరు అనువదించారు. హిందీలో "ప్రామిస్"ను "ప్రతిజ్ఞ" అంటారేమో గాని, తెలుగులో ఇది "వాగ్దానం."

చివరికి మేము చెప్పగోరేమాట ఒక్కటే:—విజాతీయ పదమని దేన్నీ వర్జించవద్దు. ఎన్నో ఉపనదులు చేరనిదే మహానది కానట్టు, ఎన్నో కొత్త పదాలు చేరనిదే ఉత్తమభాష కాజాలదు.

పురాతన హిందూ ధర్మ శాస్త్రాలను, వేదాలను హిందీలోకి అనువాదం చేయించి, రాష్ట్రంలోని గ్రంథాలయాలకు సరఫరాచేయాలని బీహారు ప్రభుత్వాన్ని కోరుతూ ముజఫర్‌పూర్ గ్రంథాలయ కమిటీ తీర్మానించేసింది.

గత శుక్రవారంనాడు ఢిల్లీ విమానాశ్రయంలో దిగగానే నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి ఘనస్వాగత మివ్వబడింది

ఆంధ్రదేశంలో తుపాను

బందరునుంచి కాకినాడవైపు గమనం

త్వరలో ఉధృతం తగ్గవచ్చుగాని కుంభవర్షం సంభవం

మద్రాసు, నవంబర్ 2.—బంగాళాఖాతంలో ఉద్భవించిన తుపాను నేటి ఉదయాన బందరువద్ద దిగి, అక్కడినుంచి వాయువ్యదిశగా కాకినాడవైపు పోతున్నది.

అయితే, దాని ఉధృతం తగ్గిపోగల సూచనలు కానవస్తున్నవి.

నేడు ఆంధ్రదేశమంతటా విపరీతంగా వర్షం కురిసింది.

ఇంకా కొంతకాలంపాటు ఇలా వర్షాలు కురుస్తవి. రాయలసీమతో సహా ఆంధ్రదేశానికి పెద్ద గాలితో వర్షం కురిసే సూచనలు కనుపిస్తున్నవి.

మదనపల్లిలో వర్షాభావం

మదనపల్లి, నవంబర్ 1.—ఈ ప్రాంతంలో వర్షాభావంవల్ల పంటలకు చాలా దెబ్బ తగిలింది. ఇక వర్షంవచ్చే సూచనలు కనిపించడంలేదు. చలి, అధికమవుతున్నది.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చీలికలు

శ్రీ హరిహరనాథశాస్త్రి విమర్శ

కాన్‌పూర్, నవంబర్ 1.—"ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చీలికలు వుండకూడదనే నేను భావిస్తున్నాను. అయితే ఉద్యమ నిర్వాహకులకు ఏక దృక్పథం, ఏకకార్య ప్రణాళిక లేనప్పుడు వారందరు ఒకేసంస్థలో వుండడంవల్ల కార్మికోద్యమానికి మేలుకన్నా కీడే ఎక్కువ సంభవించగలదు" అని భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హరిహరనాథశాస్త్రి అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌నుంచి కొందరు నాయకులు వైదొలగడంపై తమ సంస్థ అభిప్రాయాలను తెల్పిన సందర్భంలో అన్నాడు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్య విధానాలలో విశ్వాసం వున్న వారందరికీ ఆ సంస్థలో ప్రవేశం వుండగలదని సూచించారు.

చెన్నరాష్ట్రంలో వస్త్రాల ధరలు

మద్రాసు, నవంబరు 2.—మిగులు ప్రాంతాలతో సేకరింపబడిన మిల్లు బట్టల ధర, మిల్లు బయట ధరపై నూటికి 20 వంతులు అదనంగాను, స్థానికంగావున్న మిల్లులలో ఉత్పత్తి జరిగిన బట్టలకు నూటికి 16½ వంతులు అదనంగా చేర్చి మద్రాసుప్రభుత్వం వస్త్రాల చిల్లర ధరలను నిర్ణయించింది. టోకు ధరలు నూటికి పదివంతులు, 6½ వంతులు మాత్రమే అదనంగాచేస్తూ నిర్ణయించింది.

వస్త్రాల సేకరణ, రవాణా, పంపిణీలకుగాను చిల్లర, టోకు ధరలకు 3½ వంతుల భేదం వుండబడిందట.

యు. పి. లో దొంగల బెడద

అక్నో, అక్టోబరు 31.—యు. పి. లోని ఉత్తర ప్రాంతపు కొన్ని పల్లెలతో కొన్ని నెలలనుంచి 16 దొంగ ముఠాలు అనేక దోపిడీలు, హత్యలు చేస్తున్నవని. ఆ దొంగలందరిని యు పి. పోలీసులు చిందరవందర చేశారని ప్రకటింపబడింది. గత ఆరు నెలలలో 30 మంది దొంగలు అరెస్టు చేయబడ్డారు. వారిని అరెస్టు చేయడం సందర్భంలో దొంగల ముఠాకు పోలీసులకు మధ్య తుపాకి కాల్పులుకూడా కొన్ని చోట్ల జరిగినవట. దొంగల స్థావరాలమీద పోలీసులు దాడిచేసి, అనేక ఆయుధాలు, మందుగుండ్లు కూడా పట్టుకున్నారు.

హరిపుర కేసులో ముద్దాయిలకు కఠిన శిక్ష

సాంగ్లీ, అక్టోబరు 31.—హరిపుర దౌర్జన్యాల కేసులో ముద్దాయిలుగా వున్న 28 మందిలోను 13 మందికి 18 నెలలు కారాగారవాస శిక్ష విధింపబడింది.

గాంధీజీ హత్య జరిగినప్పుడు ఫిబ్రవరి రెండవతేదీన మీరా సంస్థానంలోని హరిపురలో అనేక దౌర్జన్యాలు, దోపిడీలు జరిగిన సందర్భంతో ఈ కేసు పెట్టబడింది.

రాష్ట్రీ రైతుకాంగ్రెసు ఆదేశానుసారం ఆంధ్రరాష్ట్రి రైతు ఉత్పత్తిదార్ల మహాసభ అనకాపల్లిలో నవంబరు 11 వ తేదీని శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరుగుతుందని ప్రారంభకులుగా శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు, ఉపన్యాసకులుగా శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు రావడానికి అంగీకరించారని ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ తిక్కిరెడ్డి అప్పారావుగారు వ్రాస్తున్నారు.

"బీళ్లుదున్నాలి"

అధికాహారోత్పత్తికి మద్రాసు ప్రభుత్వం బిల్లు

వాణిజ్య పంటల అధికోత్పత్తికి ప్రభుత్వ విముఖత్వం

మద్రాసు, నవంబర్ 2.—మద్రాసు ప్రభుత్వం త్వరలోనే వ్యవసాయపు బిల్లును తయారుచేస్తుందని మంత్రి మాధవ మీనన్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఆహార ధాన్యాలు గాకుండా వాణిజ్య పంటలు అధికంగా పండించి లాభం గడించాలని కొందరు వ్యవసాయదారులు చేస్తున్న ప్రయత్నాలు కొంతవరకు అరికట్టడానికి ప్రభుత్వం ఈ బిల్లు ద్వారా తగిన అధికారం పొందుతుందట.

పచ్చిక బీడులు, పశువుల మేతకు వ్యవసాయదారులు ప్రత్యేకిస్తున్న భూములకు కూడా సాగు చేయడానికి, అలా సాగుచేయని పక్షంలో ప్రభుత్వం ఆ భూములను స్వాధీనం చేసుకోడానికి కూడా బిల్లు ఉద్దేశింపబడిందట.

ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూములను "వ్యవసాయాభివృద్ధి బోర్డు" మేనేజిమెంటు ద్వారా సాగుచేయడానికి ప్రయత్నాలు జరుగుతవి. ఈ బిల్లులోనే బోర్డు స్థాపనకు అవకాశాలు వివరింపబడినవి. దీనికి తగిన సొమ్ముకూడా కేటాయిస్తారు.

అధికోత్పత్తికి వ్యవసాయదారులు ప్రభుత్వంతో సహకరించని యెడల, వారి భూములను ప్రభుత్వం అజమాయిషీలో తగిన విధానాల ద్వారా సాగుచేయించి, ఎక్కువవంటలు పండించడానికి కూడా బిల్లుద్వారా ప్రభుత్వానికి హక్కు వుంటుందట.

దీనికి సంబంధించిన వివరాలతో మద్రాసు ప్రభుత్వం ప్రస్తుతం ఒక బిల్లును తయారుచేస్తున్నది. అయితే, బిల్లు యొక్క పైలక్ష్యాలకు మంత్రివర్గం ఇదివరకే ఆమోదించిందని తెలుస్తున్నది.

వ్యవసాయ పరికరాలకు రైతుల యిక్కట్లు

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి ప్రకటన

చిలకలూరిపేట, అక్టోబర్ 31.—ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారిలా వ్రాస్తున్నారు:

"మద్రాసు ప్రభుత్వ వ్యవసాయశాఖ డైరెక్టరు గారిని అక్టోబర్ 28 వ తేదీని కలుసుకొని ప్రస్తుతం రైతులు తమకు అవసరమైన వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు వగైరాలు దొరకక పడుచున్న అవస్థలు, బ్లాకుమార్కెట్, ఆఫీసర్ల అవినీతి, చెరకు పండించే రైతులు, ఫ్యాక్టరీవార్ల మధ్య వివాదాలు, బెల్లం తయారుచేయుటకు చెరకు పెనములు లేక పడుచున్న బాధలు, కష్టనష్టాలు వివరంగా మనవిచేశాను.

"ఇనుప వ్యవసాయ పరికరాలు, ఉత్పత్తిచేసే యినుప కర్మాగారాలను ప్రభుత్వం కంట్రోలు కిందికి తీసుకోవలసి సరిగా పంపిణీ చేయవలెనని, ఇనుప విత్తనాలను ప్రభుత్వం, పశువుల మేత నిమిత్తం పత్తిలు చేయవలెనని, ఎవరంతట వారే ఆక్రమించుకోకుండా ఆపుచేయవలెనని, ఎరువుల పంపిణీబాధ్యత వ్యవసాయశాఖ వదలుకొని సహకారసంఘాలకు అప్పగించినదని, చెరకు ఉత్పత్తిదారులకు కావలసిన పెనములు వగైరా సరఫరా చేయడానికి ప్రయత్నించగలమని, పంచదార చెరకు రైతులరక్షణకై త్వరలోనే చట్టం రానున్నదనీ, ఫ్యాక్టరీవారికి, రైతులకు వీలుగా వుండే విధంగా చట్టం వుంటుందనీ, సిల్వర్ ఉన్న కర్మాగారాలలోని యినుమును, వ్యవసాయ పరికరములుగా మార్చడానికి ప్రయత్నించగలమని ఆయన అన్నారు.

దీనినిబట్టి ఆలోచిస్తే రైతులకు అవసరమైన వాటికి ప్రభుత్వం ఎట్టిచర్యలు తీసుకోకపోవడం అర్థమవుతున్నది. ఈ స్థితిలో కంట్రోలుపైపుకు దృష్టి మరల్చి ధాన్యాదులు వగైరా కొన్నిటికి మాత్రమే కంట్రోలు పెట్టటమనడం సహేతుకంకాదు. చేస్తే సరియైన పంథాలో అన్ని వస్తువులకు కంట్రోలు అమలుజరపాలి. నగరం కట్టుబోతులు పనికిరాదు."

పరామర్శించబోతే, ప్రాణాలకు ముప్పు

నేపిల్స్, నవంబర్ 1.—ఇక్కడికి సమీపంలో పాసిలిపోలో వున్న స్నేహితునిభార్య మరణించగా సానుభూతిచూపడానికి చేరిన 25 మంది ఆ ఇల్లు భూకంపం వచ్చి 350 అడుగుల కుట్టిరాళ్లక్రింద కూరుకుపోవడంచేత మరణించారు.

యుద్ధమే వస్తే....

కామన్వెల్తు దానిని ఎదుర్కోడానికి సిద్ధంగావుండాలని సర్ టిజోర్డ్ అభిభాషణ

కొలంబో, నవంబర్ 1.—"మరొక ప్రపంచ యుద్ధాన్ని ఎవరైనా ప్రారంభించదలచుకుంటే, వారిపై ఒక్కుమ్మడిగ విరుచుకుపడడానికి బ్రిటిష్ కామన్వెల్తు సమాయత్తమవుతున్నది" అని బ్రిటిష్ ప్రభుత్వం దేశరక్షణ పరిశోధక సంఘాధ్యక్షుడు సర్ హెన్రీ టిజోర్డ్ నేడు ఒకపత్రికా విలేఖరుల సమావేశంలో ఉద్ఘాటించారు.

అయితే కామన్వెల్త్ ఎవరిపైన దురాక్రమణ సాగించడానికి సిద్ధపడకపోయినా, ఒకవేళ యుద్ధం వస్తే దానిని ఎదుర్కోడానికి మాత్రం అన్నివిధాల సంసిద్ధమవుతున్నదని సర్ హెన్రీ అన్నారు.

సర్ హెన్రీ టిజోర్డ్ ఆస్ట్రేలియాకు వెళుతూ ఇక్కడకు వచ్చారు.

పాలస్తీనాకు వెళ్లవలసిన సరకులు

ఈజిప్షియన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదట

న్యూఢిల్లీ, నవంబర్ 2.—పాలస్తీనాకు వెళ్లవలసివున్న పెక్కు ఓడలను ఈజిప్షియన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని ఇండియా ప్రభుత్వానికి తెలియవచ్చిందని, వాణిజ్య మంత్రివర్గ శాఖ నేడొక ప్రకటన చేసింది.

ఆ ఓడల విషయమై ప్రస్తుత పరిస్థితిని ఈ ప్రకటనలో వివరించబడింది. పాలస్తీనాకు సరకులను ఎగుమతిచేసేవారు ఈ విషయాలను గ్రహించాలని ఈ ప్రకటనలో కోరబడిందికూడా.

పనులకు తిరిగిరాగల ఫ్రెంచి కార్మికులు

సైనికులచే ప్రత్యేక రక్షణ

పారిస్, నవంబర్ 1.—ఫ్రాన్సు నైరుతిభాగంలో మారుమూల నమ్మే దారులు ఒక బొగ్గుగనివద్దకు వచ్చి అక్కడ సైనికులు కావలా వుండడంచూచి వెళ్ళిపోయారని, సంఘర్షణలేమీ జరగలేదని నేటిరాత్రి వెలువడిన ఒక ప్రకటన తెల్పుతున్నది.

మరొక బొగ్గుగనివద్ద సంఘర్షణ జరిగిందనీ, సైనికులు అదనంగా రావడంతో అది సద్దుమణిగిందనీ ఈ ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

తిరిగి పనులలోకి రాదలచిన కార్మికులకు నేడు సైనికాధికారులు ప్రత్యేక రక్షణ యేర్పాటు చేస్తున్నారు.

జోధ్‌పూర్ రైల్వే

ఇండియా-పాకిస్థాన్ తగాదా పరిష్కార సూచన

కరాచీ, నవంబర్ 1.—జోధ్‌పూర్ రైల్వే రోలింగ్ స్టాక్ విషయమై ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య ఉద్భవించిన తగాదా నవంబరు చివరివారంలో సమావేశము కానున్న ఇరు ప్రభుత్వాల కార్యదర్శుల సభలో పరిష్కారం కాగలదని తెలుస్తున్నది.

పాకిస్థాన్ వాటాకు రావలసిన వాటిని అప్పుడే పాకిస్థాన్ ప్రతినిధివర్గం అప్పగింపు కుంటున్నది. ఈ ప్రతినిధివర్గం కరాచీ చేరిన పిమ్మట ఈ విషయమై ఇండియా ప్రభుత్వంతో పాకిస్థాన్ రాయబారాలు ప్రారంభిస్తుంది.

బరోడా రాజ్యాంగ పరిషత్తు

బొంబాయి, నవంబరు 1.—బరోడా రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు జనవరిలో జరుగుతవని, ఫిబ్రవరినుంచి రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమం ప్రారంభించబడుతుందని బరోడా మంత్రి శ్రీ సుతరియా నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు. వయోజన ఓటింగ్ పద్ధతిలో ఎన్నిక జరుగుతుందని, బరోడా సంస్థానం మహాగుజరాత్‌లో చేరాలా అన్న సమస్యకూడా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయంమీద ఆధారపడి వుంటుందని కూడా అన్నారు.

భారతీయ విజ్ఞానపరిషత్తు సమావేశం

అలహాబాదు, నవంబర్ 1.—భారతీయ వైజ్ఞానిక పరిషత్తు 36 వ సమావేశం జనవరి రెండవ తేదీన డాక్టర్ కె. ఎస్. కృష్ణ అధ్యక్షత కింద అలహాబాదులో జరుగుతుంది. బర్మా, సింహళం, ఆఫ్గనిస్థాన్‌ల నుంచి దాదాపు 1,800 మంది సైంటిస్టులు ఈ సమావేశానికి వస్తారట.

నవంబరు 7 వ తేదీ ఆదివారంనాడు రాయలసీమ మహాజనసభ అనంతపురం మునిసిపల్ హైస్కూలులో శ్రీ ఎం. కే. వి. రెడ్డిగారి అధ్యక్షతకింద జరుగుతుంది.

కొత్త మేయర్ ఎన్నిక

నవంబర్ 16 వ తేదీని

మద్రాస్, నవంబర్ 2.—మద్రాస్ మేయర్ ఎన్నిక సందర్భంలో తమ తమ సభ్యులను నామినేట్ చేయడానికి సిటీ కౌన్సిల్‌కు ఇటీవల ఎన్నుకోబడిన బ్రాహ్మణేతర కౌన్సిలర్లు నవంబర్ 10 వ తేదీని ఇక్కడ మేయర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు సమావేశపరుస్తున్నారని తెలుస్తున్నది. కొత్తగా ఏర్పరచబడిన సిటీకౌన్సిల్‌లో 47 మంది బ్రాహ్మణేతర సభ్యులు వున్నారట.

మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు డాక్టర్ కృష్ణారావుగారు ప్రస్తుతానికి నవంబర్ 16 వ తేదీ నిర్ణయించారు.

ప్రస్తుతపు ఏర్పాటు ప్రకారం కొత్త కౌన్సిల్ ప్రప్రథమంగా నవంబర్ 16 వ తేదీని సమావేశమౌతుంది. సభ్యులు ప్రమాణ స్వీకారంచేసిన పిమ్మట మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరుగుతుంది.

ఇండియా సమైక్యత

చెన్నపురిలో సేవాసమితి స్థాపనకు సన్నాహం

మద్రాస్, నవంబర్ 1.—వివిధ మతవర్గాల మధ్య, వివిధరాష్ట్రాలమధ్య విభేదాలను తొలగించి ఇండియా సమైక్యతకు కృషిసాగించే నిమిత్తం పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్ పూనికపై నెలకొల్పబడిన సేవాసమితికి మద్రాసులో ఒక శాఖను నెలకొల్పాలని మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ పి. జె. జాన్ గృహంలో నిన్నసాయంకాలం జరిగిన ఒక సమావేశంలో నిర్ణయించబడింది. ఇందుకు డాక్టర్ జాన్ అధ్యక్షతన ఒక సంఘం కూడా ఏర్పరచబడింది.

నిరుద్యోగ సమస్య

కంపెనీ యజమానులకు విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 1.—పెద్దపెద్ద కంపెనీల యజమానులు తమ కంపెనీలలో ఉద్యోగులనుకాని, పనివారలనుకాని నియమించడానికి, ముందు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజివారితో సంప్రదించి అక్కడ రిజిష్టరయిన అభ్యర్థులను ఎన్నుకోవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ మద్రాసు ప్రభుత్వం అభివృద్ధిశాఖ సంయుక్తకార్యదర్శి శ్రీ కె. జి. మీనన్ శనివారం రాత్రి ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రం నుంచి ప్రసంగించారు.

మద్రాసు మంత్రులు

మద్రాసు, నవంబరు 2.—మంత్రి శ్రీ కూర్మయ్యగారు విజయవాడనుంచి నేటి ఉదయం మద్రాసు వచ్చారు.

మంత్రి డాక్టర్ గురుపాదం ఆరోణినుంచి నేటి ఉదయం మద్రాసువచ్చారు.

ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

వోటర్ల నమోదు

మద్రాసు, నవంబర్ 1.—అక్టోబర్ 8, 9 తేదీలలో వివిధ జిల్లాలలో వోటర్లుగా చేరిన వయోజనుల వివరాలను ఎలక్షన్ కమీషనర్ ప్రకటించారు.

కర్నూలు 5,73,425 (నూటికి 46వంతులు), నెల్లూరు 10,00,837 (44 వంతులు) విశాఖపట్టణం ఏజన్సీ తాలూకాలు మినహా 19,81,985 (48 వంతులు) మిగతా జిల్లాల నుంచి ఇంకా సమాచారం అందలేదు.

హిందీ గ్రంథాలయం

మద్రాస్, నవంబర్ 1.—హిందూస్థానీ తెలిసినవారు తమ భాషాజ్ఞానాన్ని వృద్ధిచేసుకోడానికిగాను మైలాపూర్‌లోని (చెన్నపురి) వై. ఎం. బి. ఏ వారి భవనంలో హిందీ పుస్తక భాండాగారం, ధర్మ సమితి నెలకొల్పబడినవని హిందూస్థానీ ప్రచారసభ ఆర్గనైజర్ వ్రాస్తున్నారు.

మద్రాసు, నవంబర్ 1.—చెన్నపురిలోకాని, చెన్నపురి పరిసర ప్రాంతాలలోకాని నేడు గ్రహణం కానరాలేదు. మనిషిపూసిన అద్దాలతో ఆకాశం కేసిచూచిన పెక్కుమందికి గ్రహణం కనపడలేదు. కాని మబ్బులు కొంగుతున్నప్పుడు వాటిమరుగున బానుడు వున్నట్లుగా వే గోచరమయింది.

గ్రహణం పట్టినా వట్టకపోయినా సముద్రంలో మటుకు చాలామంది స్నానాలుచేశారు. ఒక మధ్య వయస్కుడు సముద్రంలో మునిగిపోయి మరణించడంకూడా సంభవించింది.

పశ్చిమగోదావరిజిల్లా జాతీయ విద్యార్థిసంఘ ప్రథమ మహాసభలు నరసాపురంలో నవంబరు రెండవవారంలో జరుగనున్నవి. "ఆంధ్ర పత్రిక" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు, విద్యార్థి నాయకులు శ్రీ యస్. వి యస్ ప్రసాద్ గారు ఈ సభలకు ఆహ్వానింపబడనున్నారని తెలుస్తున్నది.

ఇండొనీసియా సమస్య

సంభాషణల పునఃప్రారంభానికి "రెన్‌విల్" ఒడంబడికను పూర్తిగా పాటించగలమని రిపబ్లికన్‌లు హామీయివ్వాలని డచ్‌వారి షరతు

బటేవియా, నవంబర్ 1—

గత జనవరిలో "రెన్‌విల్" నౌకపై చేసుకొన్న యుద్ధ విరమణ ఒడంబడికను రిపబ్లికన్‌లు అక్షరాల అమలుజరిపే పక్షంలో, ఇండొనీసియా సమస్యా పరిష్కారం నిమిత్తం డచ్ అధికారులు రిపబ్లికన్ అధికారులతో తిరిగి సంభాషణలను కొనసాగించగలరని నిన్న ఇక్కడికి వచ్చిన డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ డి. యు. స్టిక్కర్ ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటాకు తెలియజేయదలచుకొన్నట్టు తెలుస్తున్నది.

సంభాషణలను తిరిగి కొనసాగించడానికి అనువుగా అనుకూలవాతావరణాన్ని కల్పించే నిమిత్తం డాక్టర్ హాటా డాక్టర్ స్టిక్కర్‌ను కలుసుకొని సంభాషించడానికి అంగీకరించాడని రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" నేడు ప్రకటించింది. అయితే, ఇదే సమయంలో సంభాషణలను తిరిగి కొనసాగించడానికి సంబంధించి పంపిన సూచనలకు రిపబ్లికన్‌లు పంపిన సమాధానంపట్ల డచ్‌వారు అసంతృప్తిని ప్రకటించారని నేడు బటేవియాలో ఒక రిపబ్లికన్ ప్రతినిధి తెలియజేశాడు.

సంభాషణలను పునఃప్రారంభించడానికి మిత్రరాజ్యసమితి త్రైరాజ్య సంఘంలో అమెరికన్ సభ్యుడు మిస్టర్ కోక్రన్ చేసిన సూచనలను ప్రాతిపదికగా చేసుకోవడానికి రిపబ్లికన్ ప్రభుత్వం ఆమోదించిందిగాని, రిపబ్లికన్‌లు యుద్ధవిరమణ ఒడంబడికను అమలుజరపడంలేదని డచ్‌వారు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నదనికూడా ఈ ప్రతినిధి తెలియజేశాడు.

పశ్చిమ జావాలోనికి రహస్యంగా విప్లవకారుల ఆటలను సంపడానికి రిపబ్లికన్ సైన్యం ఏర్పాట్లను చేస్తున్నదనే వార్తలు కేవలం నిరాధారములైనవని ఖండిస్తూ ఈ ప్రతినిధి సైన్యంనుంచి తొలగించి, విరామయుతంగా చేయబడిన రిపబ్లికన్‌లు పశ్చిమ జావాకు తిరిగి వెడుతున్న సంగతి అందరకు తెలిసినదే అని, విప్లవకారుల వద్ద పట్టబడుతున్న ఆయుధాలన్నీ ఆధునిక వర్గములపై తయారైనవై వుంటున్నవని, అట్టి నరికొత్తరకాల ఆయుధాలు అసలు రిపబ్లికన్ సైన్యానికి లేనేలేవనికూడా ఇతడు విశదంచేశాడు.

"శాంతిదూతగా వచ్చాను"

డాక్టర స్టిక్కర్ విశదీకరణ

బటేవియా, నవంబర్ 1—

డాక్టర్ స్టిక్కర్ ఇండొనీసియాలో పదిరోజులపాటువుండి అక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకోదల్చుకున్నాడు.

ఇండొనీసియాకు యుద్ధం కొనసాగించడానికి వచ్చానో, శాంతిచేసుకోడానికి వచ్చానో తెలపవలని ఆయనను విలేఖరులు కోరగా "శాంతిస్థాపన సంకల్పంతోనే ఇక్కడకు వచ్చాను" అని తెలియజేశాడు.

డచ్ వారికి, రిపబ్లికన్‌లకు మధ్య ఇండొనీసియా భవిష్యత్తుపై జరిగిన రాజకీయ సంప్రతింపులలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించి సామరస్య పూర్వకంగా సంభాషణలను తిరిగి కొనసాగించే వుద్దేశంతో డాక్టర్ స్టిక్కర్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హాటాను కలుసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నాడు.

అయితే ఈ సంభాషణల ఫలితంగా అంతిమ నిర్ణయాలేమీ జరగబోవని, అంతిమ నిశ్చయాలను డచ్ మంత్రివర్గం చేయవలసినవని అని కూడా డాక్టర్ స్టిక్కర్ విశదంచేశాడు.

ఇండొనీసియా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి ఇంకా అవకాశం లేకపోలేదని, సంభాషణలను తిరిగి కొనసాగించడానికి డాక్టర్ హాటా అంగీకరించాడు గనక ఆయన ఇందునిమిత్తం బహుశా గురువారం నాడు విమానంలో బటేవియాకు రావచ్చునని ఇక్కడి విశ్వసనీయ వర్గాలలో భావిస్తున్నారు.

విప్లవకారుల అక్రమచర్యల ఫలితంగా పశ్చిమ జావాలోని మురిరెండు రబ్బరు ఎస్టేట్లను మూసివేశారని ఒక డచ్ పత్రిక ప్రకటించింది.

వియెన్నాలో అమెరికన్ అధికారి హత్య

వివరాలకోసం అమెరికన్ విదేశ కార్యాలయం ఎదురుచూస్తున్నదట

వాషింగ్టన్, నవంబరు 1—

వియెన్నాలో నిన్న అమెరికన్ అధికారి హత్య జరగడంపై అక్కడి అధికారులవద్దనుంచి సమాచారాలు వచ్చేవరకు ఎట్టిచర్యను తీసుకొనడం లేదని నేడు అమెరికన్ విదేశాంగశాఖవారన్నారు.

ఈ కేసును వియెన్నాలోని అమెరికన్, బ్రిటిష్ అధికారులు జాయింటుగా దర్యాప్తుచేస్తున్నారు.

మలయాలో బియ్యం రేషన్

వచ్చే సంవత్సరం కూడా పెంచే అవకాశం లేదట

లండన్, నవంబర్ 1—

మలయాలో బియ్యం రేషన్ వచ్చే సంవత్సరంలోకూడా హెచ్చించబడే అవకాశంలేదని నేడు పార్లమెంట్ సభ్యుని సమాధానమిస్తూ వలసరాజ్యాలమంత్రి వివరించాడు.

శ్రీ ఇ.బి. అగ్నేయఆసియాలోని కొన్ని దేశాలనుంచి బియ్యం దిగుమతులు తెప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని కూడా అన్నాడు.

బర్మానుంచి బాగా దిగుమతులుంటేకాని మలయాలో రేషన్ ప్రమాణం నిర్ణయించబడుతున్నది గదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా, ఈ సంవత్సరం బర్మాలో కల్లోలం చెలరేగడంవల్ల అక్కడినుంచి బాగా దిగుమతులు జాలావరకు తగ్గిపోగలవని అన్నాడు.

అరబ్ రాజ్యాలకు ట్రాన్స్‌జోర్డాన్ అండ

కెయిరో, నవంబర్ 1—

కెయిరో నేడు అరబ్‌లీగ్ కౌన్సిల్ సమావేశం పూర్తికాగానే ట్రాన్స్‌జోర్డాన్ ప్రతినిధి బహార్ ఎల్డిన్‌తుకాన్, "ట్రాన్స్‌జోర్డాన్ యోధులకు వ్యతిరేకంగా తక్కిన అరబ్ రాజ్యాలతో చేతులు కలిపి పనిచేయడానికే కృతనిశ్చయంతోవున్నది" అని విశదంచేశాడు.

అతడు ఇంకా యిలాఅన్నాడు:

"ట్రాన్స్‌జోర్డాన్ పాలస్తీనామధ్య రంగంలో యూదులతో ఎడతెగకుండా పోరాడుతూ, వారి దాడులను ప్రతిఘటించి పోద్రోలుతున్నారు.

ట్రాన్స్‌జోర్డాన్ తన సైన్యాన్ని ఇరాక్ సైన్యంతో ఏకంచేసి దానిని ఇరాక్ సర్వసేనాని ఆధిపత్యంక్రింద నడిపించడానికి సమ్మతించింది. ఇప్పుడు మా రెండు సైన్యాలుకలిసే పనిచేస్తున్నవి. ఇరాక్ సైన్య కార్యాలయం తయారుచేసిన యుద్ధ వ్యూహాలకు మేము ఆమోదించాముకూడా.

"ట్రాన్స్ జోర్డాన్ సైన్యం ప్రస్తుతం ఒక వైమానిక దళాన్ని కూడా సమాయత్తపరచుకొంటున్నది."

ట్రాన్స్‌జోర్డాన్ ప్రతినిధి పాలస్తీనా భవిష్యత్తుకు సంబంధించి కౌంట్ బెర్నాడోట్ సమర్పించిన ప్రణాళికను నిరసించాడు.

అరబ్‌లీగ్ కౌన్సిల్ తిరిగి బుధవారంనాడు సమావేశమౌతున్నది.

అరబ్‌రాజ్యాలపై ఈజిప్షియన్ పత్రిక విమర్శ

కెయిరో, నవంబర్ 1—

పాలస్తీనాలో యుద్ధాన్ని నిర్వహించేభారంలో అధిక భాగాన్ని ఈజిప్టు సైన్యంపైనే వుంచినందుకు "అల్‌అహ్రాం" అనే ఈజిప్షియన్ స్వతంత్రపక్ష పత్రిక తక్కిన అరబ్‌రాజ్యాలను నిశితంగా విమర్శిస్తూ ఒక వ్యాసాన్ని ప్రకటించింది. ఈ వ్యాసాన్ని కెయిరో రేడియో ప్రసారం చేసిందికూడా.

అరబ్‌రాజ్యాలన్నీ ఇతోధిక సమైక్యభావంతో యుద్ధనిర్వహణభారాన్ని సమంగా పంచుకొని శత్రువును ప్రతిఘటించకపోయినట్లయితే అని ప్రవంచదృష్టిలో నేమి, భద్రతాసంఘంలో నేమి అగౌరవాన్ని పొందజాలవనికూడా ఈ పత్రిక హెచ్చరించింది.

ఆంగ్లో-ఈజిప్షియన్ సంధి

బ్రిటన్ రద్దుగావించబోదట

లండన్, నవంబర్ 1—

బ్రిటన్, ఈజిప్టుల శ్రేయస్సుదృష్ట్యా 1936 వ సంవత్సరపు ఆంగ్లో-ఈజిప్షియన్ సంధిని రద్దుగావించడానికి సంసిద్ధంగావున్నదని కెయిరో పత్రికలలో వెలువడిన ప్రకటన కేవలం నిరాధారమైనదని నేడొక బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఖండించాడు.

యురేనియం ఇతర ఉపయోగాలు

బ్రిటిష్ వైజ్ఞానికుల పరిశోధన

లండన్, నవంబర్ 1—

యుద్ధ ప్రయోజనాలకే కాకుండా, యురేనియంను ఇతరత్రాకూడా వినియోగించడానికిగల సాధనలను అన్వేషించడానికి బ్రిటిష్ పారిశ్రామిక, వ్యవసాయిక, వైద్య పరిశోధక విద్యార్థులు పూనుకున్నారని నేడు ప్రకటించబడింది.

ఇందుకోసం బ్రిటిష్ ప్రభుత్వం సర్ జాన్ కాక్‌క్రాఫ్ట్ అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఆ విద్యార్థులందరికి రేడియో ధార్మికశక్తి వున్న పదార్థాలను, పరిశోధన నిమిత్తం పంచిపెట్టగలరని తెలుస్తున్నది.

ఈ ఉపయోగం అతా పరిశోధనల అవశ్యకతనుబట్టి, పరిశోధనకు అత్యవసరమైన సౌకర్యాలను బట్టి ఈ పదార్థాలను త్వరత్వరగా సరఫరాచెయ్య గలరని తెలుస్తున్నది.

సేఠ్ రామకృష్ణ డాల్మియా

కరాచీ, నవంబరు 1—

ప్రముఖ భారత పారిశ్రామికవేత్త సేఠ్ రామకృష్ణ డాల్మియా నేటిరాత్రి కెయిరోనుంచి ఇక్కడికి వచ్చారు.

ఏక ప్రపంచ సిద్ధాంతాన్ని ప్రచారం చేసేందుకై యూరప్, అమెరికాలలో డాల్మియా పర్యటనచేసిన సంగతి "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే.

ఈయన రేపు మధ్యాహ్నం బయలుదేరి ఢిల్లీ వెడతారు.

రణరంగంలో ముసో మరణం

ఇండొనీసియన్ కమ్యూనిస్టు నాయకుడు

బటేవియా, నవంబర్ 1—

ఇండొనీసియన్ కమ్యూనిస్టు నాయకుడు ముసో నిన్న తూర్పు జావాలో ప్రభుత్వ సైనిక దళాలతో జరిగిన సంఘర్షణలో మరణించాడని రిపబ్లికన్ వార్తా సంస్థ "అంటారా" నేటి రాత్రి పకటించింది.

ముసో గత ఆగస్టు మాసంలో మాస్కోనుంచి జావాకు తిరిగి వచ్చాడు. ఇండొనీసియన్ రిపబ్లిక్‌లో ఇటీవల విజృంభించిన కమ్యూనిస్టు విప్లవానికి ఇతడే నాయకత్వం వహించాడు.

మాదియన్‌కు దక్షిణంగావున్న పొనొరోగో రాష్ట్రంలోని సుమాండింగ్ అనే గ్రామంవద్ద నిన్న రిపబ్లికన్ సైనికదళాలకు, విప్లవకారుల ఆటలకు మధ్య జరిగిన సంఘర్షణలో ముసో దెబ్బతిని మరణించాడని "అంటారా" వివరించింది. ఈ మాదియన్ నగరంలోనే గత సెప్టెంబర్ 18 వ తేదీని ముసో కమ్యూనిస్టు రిపబ్లిక్‌ను స్థాపించి దానికి తానే అధ్యక్షుడని ప్రకటించుకొన్నాడు.

ముసో వయస్సు 50 సంవత్సరాలు. ఇతడు జావాలో కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించాలనే సంకల్పంతో 23 సంవత్సరాల క్రిందట మాస్కో వెళ్ళాడు. గత ఆగస్టు 12 వ తేదీని జావాకు తిరిగివచ్చి, ఒక్కనెలరోజులలో మాజీ సోషలిస్టు ప్రధాని షరీఫుద్దీన్ నాయకత్వంక్రింద పనిచేస్తున్న పీపుల్స్ డెమోక్రాటిక్‌ఫ్రంట్ (ప్రజాపక్షం)తో సహా ఇండొనీసియాలోని వామపక్ష రిపబ్లికన్ పార్టీల నన్నిటిని అవలీలగా తనవైపుకు త్రిప్పి వేసుకొన్నాడు.

ముసో జీవితచరిత్రకు సంబంధించిన వివరాలు ఎవరికి సరిగా తెలియవు. ఇప్పటి వార్తాపత్రికా కార్యాలయాలలో ఇతని ఫోటోకూడా దొరకలేదు.

ఇండొనీసియాలో కమ్యూనిస్టు విప్లవం ఇంచుమించుగా అణగిపోయినట్టే అని ఆ మధ్య ప్రకటించారు గాని, గతవారం విప్లవకారులు మూడు పట్టణాలను స్వాధీనం చేసుకోవడంతో ఈ విప్లవం తిరిగి విజృంభించింది.

జలాంతర్గాములకు పరమాణుశక్తి ఇంజన్ల నిర్మాణానికి అమెరికాలో కృషి

న్యూయార్క్, అక్టోబర్ 31—

రష్యా బ్రహ్మాండమైన జలాంతర్గాముల దళాన్ని నిర్మించుకొంటున్నందుకు ప్రతిక్రియగా పరమాణుశక్తి సహాయంతో నడిచే జలాంతర్గాముల నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నవని నే దిక్కడ తెలియవచ్చింది.

నౌకలకు, ముఖ్యంగా జలాంతర్గాములకు పరమాణుశక్తి సహాయంతో పనిచేసే ఇంజన్లను నిర్మింపజేయడానికి విశేషంగా కృషి జరుగుతున్నదని అమెరికా నౌకాదళాధికారులు తెల్పుతున్నారు.

1 వ పేజీ తరువాయి

షాంగ్ కై-షేక్ గిజగిజ

అమెరికన్ సహాయం

వాషింగ్టన్, నవంబర్ 1—

చైనీస్‌ప్రభుత్వం ఇంకా 60 లక్షల డాలర్ల విలువగల అమెరికన్ ఆయుధాల్ని కొనడానికై అమెరికన్ ప్రభుత్వం ఆమోదించిందని అధికార వర్గాలవా రన్నారు.

అమెరికన్ ఆయుధాల్ని చైనా కొనడానికి ఇంతవరకు కేటాయించిన 1,050 లక్షల డాలర్లకు ఇప్పుడిది అదనంగా ఆమోదించబడింది.

త్వరలో అమెరికా పశ్చిమతీరంనుంచి కొన్ని నౌకలు చైనాకు బయలుదేర గలవని కూడా అధికార వర్గాలవా రన్నారు.

మంచూరియాలో శాంతిస్థాపనకు కమ్యూనిస్టుల యత్నాలు

నాన్‌కింగ్, నవంబర్ 2—

ముక్డెన్‌ను ఆక్రమించుకొన్న కమ్యూనిస్టులు, మంచూరియాలో ఇంకా మిగిలివున్న ప్రభుత్వ సైన్యాలతో సంధి చేసుకుంటామని కబురుచేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ప్రభుత్వ సైన్యాలతో సంభాషణలు జరపడానికి కమ్యూనిస్టులు ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారనీ, ముక్డెన్ పౌరులు, అక్కడి విదేశీయులు యథావిధిగా తమ పనిపాటులు చేసుకోవచ్చునని ప్రకటించారనీ వీరు అంటున్నారు.

పశ్చిమ రాజ్యాల యుద్ధ సన్నాహం

యూరప్ రక్షణకు సేనానుల సమాలోచనలు

యుద్ధ నిర్వహణలో బాధ్యతల పంపకంపై చర్చ

లండన్, నవంబర్ 1—

పశ్చిమరాజ్యాల యూనియన్ యుద్ధ తంత్ర కార్యాలయ సేనానులు ఈ సారి సమావేశమైనపుడు అతి ముఖ్య నిర్ణయాలు జరగ గలవని సీగ్‌ఫ్రీడ్ రక్షణ శ్రేణిలో సైనికులను నియోగించే బాధ్యత పూర్తిగా ఫ్రెంచి పదాతి దళాలకే వదలివేయాలని ఫీల్డ్ మార్షల్ మాంట్ గోమరీ ప్రతిపాదించ గలడని తెలుస్తున్నది.

ముఖ్య స్థావరాలపై బాంబులు వేసే బాధ్యత రాయల్ వైమానిక దళానికే అప్పగించాలని, ఫ్రాన్సు, ఇతరదేశాల వైమానికదళాలు అత్యవసర రక్షణ కార్యక్రమాలకే వినియోగించబడాలనికూడా మాంట్ గోమరీ ప్రతిపాదించగలడట.

నౌకాదళం విషయంలో రక్షణ బాధ్యతను పూర్తిగా బ్రిటన్ స్వీకరించి, తన నౌకాదళాన్ని వృద్ధి చేసుకొనేందుకు ఫ్రాన్సుకు అవకాశం కల్పించాలని సూచించ బడగలదట.

రక్షణమే యుద్ధం ప్రారంభమైన పక్షంలో అమెరికా రక్షణం ఎంతవరకు సహాయం చేయగలదో ఆ వివరాలు, కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో రక్షణ సమస్యలనుగురించి జరిగిన చర్చల వివరాలుకూడా యుద్ధతంత్రకార్యాలయ సేనానులకు అందజేయబడగలవని తెలుస్తున్నది.

ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఉద్భవించినా, వాటిని ఎదుర్కొనడానికి, రక్షణ కార్యక్రమంలో అన్ని దేశాలు పాల్గొనడానికి అవకాశం వుండే విధంగా ప్రణాళికలను తయారుచేయడం అత్యవసరమని మాంట్ గోమరీ నచ్చచెప్పగలడట.

అన్ని దేశాలు కొద్దిగా సైనికదళాలను సమీకరించి, రక్షణం వాటిని ఎప్పుడుబడితే అప్పుడు పంపడానికి సంసిద్ధంగా వుండాలనికూడా మాంట్ గోమరీ హెచ్చరించగలడట.

వివరాలన్నీ అందిన పిమ్మట రక్షణ ప్రణాళికలను తయారుచేయడానికి, సమిష్టిగా సైనికదళాలు ఆయుధాలను ఉపయోగించుకొనడానికి వీలుగాను, అన్ని దేశాల సైనికోద్యోగులకు ఒకే రకమైన సైనికశిక్షణ యివ్వడానికి వీలుగాను ప్రణాళికలను తయారు చేయడానికి యుద్ధతంత్ర కార్యాలయ సేనానులు కృషిచేయగలరని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

అమెరికా నీతి

బ్రిటిష్ కమ్యూనిస్టుల అసమ్మతి ప్రదర్శనం

లండన్, నవంబర్ 1—

నేటిరాత్రి అమెరికన్ రాయబారి కార్యాలయం బయట 500 మంది కమ్యూనిస్టులు అసమ్మతి ప్రదర్శన జరిపారు.

"బ్రిటన్‌నుంచి అమెరికన్ బాంబర్లను తీసుకుపొండి" అనీ, "యుద్ధంవేవకండి" అనీ కమ్యూనిస్టు ప్రదర్శకులు నినాదాలు చేశారు.

నలుగురు కమ్యూనిస్టులు అమెరికన్ రాయబారి కార్యాలయంలోకి వెళ్ళి, ఎన్నెండుగురు అమెరికన్ కమ్యూనిస్టు నాయకులపై విచారణ జరుపుతూ వుండడంవల్ల అసమ్మతి తెల్పారు.

బ్రిటిష్ ప్రభుత్వోద్యోగుల అవినీతి

విచారణసంఘం సమావేశం

లండన్, నవంబర్ 1—

మంత్రులలోను, ప్రభుత్వోద్యోగులలోను నెలకొనివున్న అవినీతి, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి నిర్దాక్షిణ్యంగా జరిగే విచారణకు తాను సర్వవిధాలా తోడ్పడగలనని, బ్రిటిష్ అటార్నీ జనరల్ సర్ హార్ట్‌లీ కాక్రాఫ్ట్ ప్రత్యేక విచారణ సంఘం మొదటి సమావేశంలో తెలియజేశాడు.

ముందు అనుసరించవలసిన కార్యక్రమాన్ని గురించి, ట్రిబ్యునల్ నేడు 35 నిముషాలసేపు చర్చించి, అతరువాత నవంబర్ 15 వ తేదీని తిరిగి సమావేశమై సాక్ష్యాన్ని వినవలెనని తీర్మానించింది. నేటి సమావేశం లా కోర్టు భవనంలోని ఒక చిన్న గదిలో జరిగింది.

30 మంది ఫోటోగ్రాఫర్లు, కొందరు పత్రికా విలేఖరులు వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా కోర్టు సింహద్వారంలో వీరికోసం వేచివున్నారు.

పబ్లిక్ గాలరీలో వున్న 32 స్థానాలను ఆక్రమించుకోడానికి అనేకమంది క్యూలో నిలబడ్డారు.

బ్రిటన్‌లో రేషన్ల హెచ్చింపు

బ్రిటిష్ గృహిణుల హర్షం

లండన్, నవంబర్ 1—

బ్రిటిష్ ప్రభుత్వం, త్వరలో మిఠాయిలు, పంచదార, నూనె పదార్థాలు, వీటి రేషన్‌ను హెచ్చించ నున్నదని, జామ్, మార్మలేడ్‌వంటి పదార్థాలపై రేషనింగ్‌ను పూర్తిగా రద్దుచేయనున్నదని ఆహారశాఖ మంత్రి జాన్ స్ట్రాచీ ప్రకటించడంవల్ల బ్రిటన్‌లో గృహిణులకు, పిల్లలకు ఎంతో ఆనందం కలిగింది.

బ్రిటన్‌లో మిఠాయిల రేషన్‌ను పన్నెండు ఔన్సులనుంచి ఒక పౌనుకు, పంచదారను వారానికి ఎనిమిది ఔన్సులనుంచి పది ఔన్సులకు హెచ్చించారు.

పన్నెండు వారాలనంతరం చెన్నపురిలో హిందీ ప్రతికూల ఉద్యమం తిరిగి ప్రారంభమయింది. మంగళవారం ఉదయం జార్జిటౌన్‌లోని ఒక స్కూలు ముందు ఐదుగురు పికెటింగ్ జరిపారు. అరెస్టు లేమీ జరగలేదు.

జర్మనీ: పశ్చిమ రాజ్యాల సేనల ఉపసంహరణ జరగబోదట

కామన్స్‌లో విదేశాంగశాఖ ఉపమంత్రి ప్రకటన

లండన్, నవంబర్ 1—

జర్మనీనుంచి మిత్రరాజ్య సేనల ఉపసంహరణ జరగబోదని, ఆ ఉద్దేశ్యమే లేదని నేడు కామన్స్ సభలో కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా బ్రిటిష్ విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ క్రిస్టాఫర్ మేహ్యూ అన్నాడు.

జర్మనీనుంచి మిత్రరాజ్యాల (పశ్చిమ రాజ్యాల) సేనలనుపసంహరించడం సముచితమని సూచిస్తూ అక్టోబర్ 27 వ తేదీన జర్మనీలోని బ్రిటిష మిలిటరీ గవర్నర్-జనరల్ రాబర్ట్‌సన్ ప్రకటన చేశాడు కదా, అది బ్రిటిష్ ప్రభుత్వ విధానమేనా అని లేబర్‌పార్టీ సభ్యుడు బ్లాక్‌బర్న్ ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని మిస్టర్ మేహ్యూ అన్నాడు. మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ ముందు అలా జరిగితే ఏమిచేయనున్నారని ఒకరు ప్రశ్నించగా దానికి ఆ విధంగా మిలిటరీ గవర్నర్ సమాధాన మిచ్చాడని అన్నాడు.

మిలిటరీ గవర్నర్ అలా ప్రకటించడం తప్పిదమని తన అభిప్రాయమని, జర్మనీనుంచి ఉపసంహరణ జరగాలన్న ఉద్దేశ్యమే అసలాది యూరోపియన్‌లకు లోగడ యివ్వబడిన హామీలకు పూర్తిగా విరుద్ధమైనదికాగలదని బ్లాక్‌బర్న్ (లేబర్) అన్నాడు.

అంతట వెనిలక్ (లేబర్)లేచి తగు రక్షణలతో జర్మనీనుంచి సేనలను ఉపసంహరించడమే సముచితమైన విధానమని అన్నాడు.

తిరిగి వెంటనే బ్లాక్‌బర్న్ అందుకొని "మనం జర్మనీనుంచి తప్పుకొంటే కమ్యూనిస్టుల దయాధర్మాలకు జర్మనీని వదలివేసినట్లేకాదా?" అన్నాడు.

అంతట విదేశాంగశాఖ ఉపమంత్రి మేహ్యూ సమాధానమిస్తూ, "జర్మనీనుంచి మిత్రరాజ్యాల సేనల ఉపసంహరణ ప్రసక్తేలేదుగా" అన్నాడు.

బెర్లిన్ సమస్యపై తీర్మాన పాఠమే రష్యా వీటోకు కారణం

మాస్కో, అక్టోబర్ 31—

భద్రతా సంఘానికి బెర్లిన్ సమస్యపై తటస్థ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని రష్యాప్రతినిధి వీటోచేయడానికి ఆ తీర్మానపాఠంలోని మాటలపై పొడసూపిన విభేదాలే కారణమని సోవియెట్ అధికారవార్తసంస్థ "టాస్" నిన్న ప్రకటించింది.

పాలస్తీనా: యుద్ధ విరమణ సంధి అతిక్రమణ ఆరోపణ

కెయిరోనుంచి ఈజిప్షియన్ ప్రభుత్వ ప్రకటన

లండన్, నవంబర్ 2—

పాలస్తీనా అరబ్ తాత్కాలిక ప్రభుత్వ రాజధానీ నగరం గాజాపైకి,కొన్ని యూదుగస్తీ విమానాలు ఎగిరిరాగా, అప్పటి ఈజిప్షియన్ విమాన విధ్వంసక ఫిరంగిదళం వాటిని పారద్రోలిందని నిన్నరాత్రి ప్రొద్దుపోయాక కెయిరోలో ఒక ఈజిప్షియన్ యుద్ధకార్యాలయ ప్రతినిధి తెలియజేశాడు.

పాలస్తీనా దక్షిణరంగంలో మజ్దల్‌వద్దగల ఈజిప్షియన్ సైనిక స్థావరాలపై నాలుగు యూదు నౌకలు ఫిరంగి గుండ్లను ప్రయోగించాయని, బెథెల్‌హాంవద్దగల ఈజిప్షియన్ స్థావరాలపైకూడా యూదులు దాడిజరిపారుగాని, అక్కడ ఎట్టి నష్టం సంభవించలేదని కూడా ఆ ప్రతినిధి ఆరోపించాడు.

అయితే, టెల్‌అవీవ్‌లోని ఒక ఇజ్రాయల్ ప్రభుత్వ ప్రతినిధిమాత్రం మజ్దల్, యాబారంగాలలో "కొద్దిగా ఫిరంగిగుండ్ల ప్రయోగంవినా" పాలస్తీనాలోని యుద్ధరంగాలన్నీకూడా ప్రశాంతంగానే వున్నవని ప్రకటించాడు.

లెబనాన్ సరిహద్దులలోతలవున్న యూదు సైనిక దళాలను అక్కడనుంచి వెడలగొట్టామని యుద్ధవిరమణ పరిశీలకులు కోరగా యూదులు నిరాకరించారని హైఫాలో ఒక మిత్రరాజ్యసమితి ప్రతినిధి తెలియజేశాడు. లెబనీస్ రక్షణ శాఖా మంత్రి కార్యాలయంవారు లెబనాన్ సరిహద్దులు సురక్షితంగానే వున్నవని ప్రకటిస్తూ, అనవసర భయాలను కల్పించే నిమిత్తం ప్రచారమయే వదంతులను నమ్మవలదని తన పౌరులను హెచ్చరించింది.

ఇజ్రాయల్‌కు వలస వెళ్ళడానికి ప్రయత్నించే టర్కిష్ యూదులకు టర్కీ పాస్‌పోర్టులను జారీ చేయడం తాత్కాలికంగా రద్దుగావించిందని ఒక ఇస్తాంబూల్ ప్రకటన తెలుపుతున్నది.

"అరబ్‌రాజ్యాలలో విభేదాలమాట అబద్ధం"

ట్రాన్స్‌జోర్డాన్‌రాజు వివరణ

అమ్మాన్, నవంబర్ 1—

నేడు ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ అబ్దుల్లా రాజు, అరబ్ రాజ్యాల మధ్య విభేదాలేర్పడినవని ప్రచారంలోకి వస్తున్న వదంతులు కేవలం నిరాధారమైనవని స్పష్టం చేశాడు.

గాజాలో పాలస్తీనా అరబ్ తాత్కాలిక ప్రభుత్వ స్థాపనకు తాను అసమ్మతి తెలపడానికిగల కారణాలను వివరిస్తూ అబ్దుల్లారాజు పాలస్తీనా అరబ్‌లు తమ ప్రతినిధులను ఎన్నుకొనడం ద్వారా తమ సొంత ప్రభుత్వాన్ని స్థాపించుకోవడం సముచితమన్నదే ఆదినుంచి తన విశ్వాసని ప్రాయమైవున్నదని, అయితే ప్రస్తుత పరిస్థితులలో పాలస్తీనా అరబ్‌లందరకు ఎన్నికలలో పాల్గొనే అవకాశం లభించనందున పాలస్తీనా ప్రభుత్వాన్ని స్థాపించడం సవ్యంగాలేదని విశదం చేశాడు. (యు. పి. ఐ.)

అరబ్ సైన్యానికి వైమానికదళం

అబ్దుల్లారాజు ప్రకటన

అమ్మాన్, నవంబర్ 1—

అబ్దుల్లారాజు నేడు ట్రాన్స్‌జోర్డాన్ పార్లమెంటు ద్వితీయ సమావేశంలో ఉపన్యసిస్తూ అరబ్ సైన్యానికి ఒక "కొత్త రాయల్ వైమానికదళం" కలదని తొలిసారిగా బయటపెట్టాడు.

అరబ్ సైన్యం దినదినాభివృద్ధి నందుతున్నందుకు ప్రశంసిస్తూ ఆయనదాని విషయం పేర్కొన్నాడు.

పాటియాలా, నవంబర్ 1—

ఇండియాలోని అన్ని మతవర్గాలవారు హిందువులు, సిక్కులు, ముస్లిములు, తదితరులు సమైక్యతతో వ్యవహరించాలని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో పాటియాలా ప్రధాని సర్దార్ జ్ఞానిసింగ్ రరేవాలా ఉద్బోధించాడు.

1 వ పేజీ తరువాయి

అమెరికాలో ఎన్నిక సంరంభం

పదవి ఎన్నికలలోనైనా తాను తప్పక గెలుపొందగలనని విశ్వసిస్తున్నట్లు స్పష్టం కాగలదు.

మిస్టర్ వాలెస్ అయోవారాష్ట్రంలోని రిపబ్లికన్ పార్టీకి చెందిన వ్యవసాయక ఉత్పత్తుల వ్యాపారస్థుల సంపన్నవంశంలో జన్మించాడు. ఈయన తనకు సంక్రమించిన వ్యాపారాన్ని విశేషంగా అభివృద్ధిపరచాడు. అమెరికాలో చాలా ప్రాముఖ్యాన్ని సంపాదించిన "వాలెసెస్ ఫార్మర్" అనే పత్రికను ఈయన స్థాపించి, నడిపిస్తున్నాడు.

ఈయన వ్యవసాయశాస్త్రంలో నిపుణుడు.

మిస్టర్ వాలెస్ 1940 వరకు రిపబ్లికన్‌పార్టీలో సభ్యుడుగా పనిచేశాడు. 1940 లో మిస్టర్ రూజ్‌వెల్ట్ మూడవతడవ అమెరికాకు ప్రెసిడెంట్ అయిన సందర్భంలో మిస్టర్ వాలెస్‌ను కోరి ఉపాధ్యక్షుడుగా వేయించాడు.

అయితే, 1944 లో మిస్టర్ రూజ్‌వెల్ట్ మిస్టర్ ట్రూమన్‌కు అమెరికా ఉపాధ్యక్షపదవిని యివ్వడంతో మిస్టర్ వాలెస్ తిరిగి మంత్రివర్గ సభ్యుడుగా పనిచేయవలసి వచ్చింది. అమెరికా అవలంబిస్తున్న విదేశాంగ విధానం విషయంలో, ముఖ్యంగా అమెరికా రష్యాపట్ల అవలంబిస్తున్న వైఖరి విషయంలో ఈయనకు, మిస్టర్ ట్రూమన్, అప్పటి విదేశాంగమంత్రి మిస్టర్ బర్న్స్‌లతో తీవ్రవివాదాలు ఏర్పడిన ఫలితంగా ఈయన తన పదవికి రాజీనామా ఈయవలసి వచ్చింది. నేడు తానే మిస్టర్ రూజ్‌వెల్ట్ తరవాత అధ్యక్ష పదవిని పొందడానికి అర్హుడనని వాదిస్తున్నాడు. ప్రస్తుతం ఈయనను కమ్యూనిస్టు పక్షపాతి అని అమెరికా అంతటా విమర్శిస్తున్నారు. అయితే, తనపార్టీ అవలంబిస్తున్న కార్యక్రమాలకు, విధానాలకు కమ్యూనిస్టుల ఆదేశాలతో ఎంతమాత్రం ప్రమేయం లేదనిమాత్రం ఈయన స్పష్టం చేస్తూనే వున్నాడు.

ఆల్బెన్ బార్క్లీ

సెనేటర్ ఆల్బెన్ బార్క్లీ అమెరికన్ సెనేటులో డెమోక్రాటిక్‌పార్టీ నాయకుడు. 1948 ఉపాధ్యక్షపదవికి ఎన్నికలలో డెమోక్రాటిక్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.

ఎర్ల్ వారెన్

ఎర్ల్ వారెన్ కాలిఫోర్నియా గవర్నరు. అమెరికన్ ఉపాధ్యక్షపదవికి ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్నాడు.

స్ట్రామ్ థర్మోండ్

దక్షిణ కెరోలినా గవర్నరు జె. స్ట్రామ్ థర్మోండ్ దక్షిణరాష్ట్రాల కుడిపక్షం డెమోక్రాటుల తరపున అమెరికన్ అధ్యక్షపదవికి పోటీ చేస్తున్నాడు. ఇతని వయస్సు 46 సంవత్సరాలు.

జూలై నెలలో డెమోక్రాటిక్‌పార్టీ సమావేశంలో ట్రూమన్ నీగ్రోలకు హక్కు లివ్వాలనే తన విధానాన్ని ప్రకటించగా పార్టీలో చీలికవచ్చింది. అప్పుడు దక్షిణరాష్ట్రాల సభ్యులు ట్రూమన్‌ను బలపరచలేదు. అందుపై ట్రూమన్‌కు పోటీగా అధ్యక్షపదవికి థర్మోండ్‌ను నిలబెట్టారు. ఇది జరిగేటంతవరకు ఇతడి పేరు చాలామందికి తెలియదు.

ఇతడు అధ్యక్షుడుగా ఎన్నుకోబడగల అవకాశమే లేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

రాష్ట్ర ఆర్థికమంత్రుల సమావేశం

జయప్రద మైనట్టేనని అభిజ్ఞుల వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్ర ఆర్థిక మంత్రుల సమావేశం, ఎటుచూచినా అద్భుతంగా జయప్రదమైనదని చెప్పవచ్చునని, ఈ సమావేశం వల్ల, కేంద్రప్రభుత్వం ఎలాంటి క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసివస్తున్నదో, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రాలు, ఎలాంటి గడ్డుసమస్యలను పరిష్కరించవలసివస్తున్నదో కేంద్రప్రభుత్వంవారు బాగా అర్థం చేసుకోగలిగారని తెలుస్తున్నది. జమీందారీల రద్దుకు సంబంధించినంతవరకు, దానిని కొంతకాలంపాటు వాయిదా వెయ్యడం మంచిదని ఇదివరలో కేంద్రప్రభుత్వం భావించింది. కాని, ఇప్పుడు ఇందుకు సంబంధించిన మూడు ముఖ్యసమస్యలపై అంగీకారం కుదిరింది.

అందులో మొదటిది జమీందారీల రద్దును వాయిదా వెయ్యడానికి వీలులేదు కాని, అంతెలాగైనా ప్రవేశ ప్రవేశ పెట్టాలని, కనీసం ఒక సంవత్సరం వరకైనా పరిహారం మొత్తాన్ని చెల్లించకూడదని. ఈ పరిహారం అంత మార్చుకోడానికి వీలులేని బాండుల రూపంలో ఇవ్వాలని ఈ సమావేశంలో అంగీకరించబడింది.

అమ్మకాల పన్ను దేశమంతటా సరిసమానంగా వుండాలన్న విషయంకూడా ఈ సభలోనే అంగీకరించబడింది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కార్యకలాపాలన్నింటిని ఆర్థికశాఖ ఉద్యోగులు పూర్తిచేశారు.

రాష్ట్రాల మంత్రులు అందరూ ఇందుకు సంబంధించిన వివరాలను అంగీకరించారు.

ఆదాయం పన్నులో ఏ రాష్ట్రానికి ఎంత వాటా ఇవ్వవలెనో, అభివృద్ధి ప్రణాళికలకు ఎంత మొత్తాన్ని మంజూరు చెయ్యవలెనో వీటినిగురించి అధికభాగం చర్చ జరిగింది.

ఆదాయం పన్నుకు సంబంధించినంతవరకు అధిక సంఖ్యాకులు ప్రస్తుతపు ఏర్పాట్లనే యథాతథంగా వుండడానికి సుముఖులుగా వున్నారు. తూర్పు పంజాబు, అస్సాం, బెంగాల్ మంత్రులు మాత్రం తమరాష్ట్రాలపట్ల ప్రత్యేక ఆదరణచూపాలని అభ్యర్థించారు. ఈ మూడు రాష్ట్రాలకు కొంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రణాళికలు తయారు చేయబడ వచ్చునని తెలుస్తున్నది.

అంతర్జాతీయ ఆహార సమావేశానికి ఇండియా ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, నవంబర్ 1—

నవంబరు 15 వ తేదీనుండి వాషింగ్టన్‌లో జరగనున్న అంతర్జాతీయ ఆహారసమితి సమావేశంలో పాల్గొను ఇండియా ప్రతినిధుల పేర్లు నేడు ప్రకటించబడినవి.

శ్రీ దినకరరావు దేశాయ్ (బొంబాయి మంత్రి), ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బి. ఆర్. సేన్, శ్రీ దీప్ నారాయణ సింగ్ (బీహారు), డాక్టర్ జె. ఆర్. దేశముఖ్, సర్ దతార్‌సింగ్, శ్రీ వల్లూరి. ఆర్. నరా, శ్రీ ఎన్. సుందరేశన్, శ్రీ ఎన్. జి. అయ్యంగార్ ఈ ఎనిమిదిమందిలోను ముగ్గురు సభ్యులు ఇదివరకే వాషింగ్టన్ వెళ్లారు. మిగిలిన వారు వచ్చేవారం బయలుదేరుతారు.

తిరువాన్కూరు కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం

కోట్టాయం, నవంబర్ 1—

తిరువాన్కూరు సంస్థాన కాంగ్రెసు పార్లమెంటరీ వ్యవహారాలను కంట్రోలుచేయడానికిగాను ఒక కార్యనిర్వాహకవర్గం నియామకానికి కేరళరాష్ట్ర కాంగ్రెసు కమిటీ సభ్యులుగా వున్న తిరువాన్కూరు ప్రతినిధులందరూ నేడు ఇక్కడ సమావేశమయ్యారు.

శ్రీ కె. ఎ. దామోదరమీనన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. మాజీ ప్రధాని శ్రీ పట్టం థానుపిళ్లై, ఇతర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మిస్టర్ వర్గీస్ అధ్యక్షుడుగా ఏడుగురు సభ్యులతో కార్యనిర్వాహకవర్గం నియమించ బడింది. సభ్యుల ఎన్నికలో వివాదంరాగా థానుపిళ్లై వర్గం వారు 19మంది "వాకౌట్" చేశారు.

అస్సాం వ్యవసాయ కళాశాల ప్రారంభోత్సవం

గౌహతి, నవంబర్ 1—

గౌహతికి సమీపంలో బార్‌పేట దగ్గర ప్రారంభింపబడిన అస్సాం ప్రభుత్వం వ్యవసాయ కళాశాలకు గవర్నర్ సర్ అక్బర్ హైదరీ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి, బొంబాయి, తూర్పు పంజాబు గవర్నర్లు ఈ ప్రారంభోత్సవం దిగ్విజయంగా జరగాలని సందేశాలు పంపినారు.

బెర్లిన్‌తో ఇండియా టెలిఫోన్ సంబంధాలు

బెర్లిన్, నవంబర్ 1—

యుద్ధకాలంలో ఇండియా, లంక, దక్షిణాఫ్రికా మున్నగు దేశాలతో బెర్లిన్‌కు గల టెలిఫోన్ సంబంధాలు తెగిపోయిన పిమ్మట నేటినుంచి తిరిగి ఏర్పాటు చెయ్యబడ్డాయి.

విజ్ఞానాన్ని సేకరించుకోడానికి పత్రికలు చదువు
వినోదాన్నిస్తూ విజ్ఞానాన్నికూడా యివ్వగల పత్రిక........

"తెలుగు టాకీ" (సమగ్ర చలనచిత్ర కళావాణి)

ఈనాటివరకూ ఏజంట్ల ఆర్డర్లు నాలుగువేల కాపీలను మించినవి. పత్రిక విశేష ప్రచారం కలది కావాలి కనుక నియామకం జరుగని ఏజన్సీలకు దరఖాస్తులు పంపుకోవచ్చు. 12 కాపీలకు తక్కువ ఆర్డరుచేసేవారు దరఖాస్తుపంపినా ప్రయోజనంలేదు.
పోషకచందా రూ. 5. (ప్రత్యేక సంచికలతోసహా) విడిప్రతి అణాలు 6.

తెలుగు టాకీ కార్యాలయం,
42, టి. పి. మొదలి వీధి - - - - మద్రాసు 4.

జయపూర్ కాంగ్రెసు మహాసభ

ప్రేక్షకులకు హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 1—

జయపూరు కాంగ్రెసుకు ప్రేక్షకులుగా వచ్చే వారు తమకు కావలసిన వసతి సౌకర్యాలను గురించి ముందుగా ఆహ్వానసంఘం వారికి తెలియజేసి, తగిన రుసుము చెల్లించవలసి వుంటుందని జయపూర్ కాంగ్రెసు ఆహ్వానసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ భరత్ దాదా నేడొక ప్రకటన చేశారు.

"ప్రతినిధులకు, అతిథులకు భోజనం, వసతి సౌకర్యాలను ఆహ్వాన సంఘంవారు చేస్తున్నారు. కుటుంబాలతో వచ్చేవారి సౌకర్యార్థం కొన్ని గుడారాలుకూడా ఏర్పాటుచేయబడుతున్నవి. అయితే కొద్దిమందికి మాత్రమే కుటుంబీకుల సంఖ్యనుబట్టి ఇవి ఇవ్వబడతవి. తగిన ప్రేక్షకులుగా రాదలిచినవారు ఆహ్వానసంఘం వారిద్వారా తగిన వసతులు ముందుగా చేసుకోవలసి వుంటుంది. కాగా అవసరమైన రుసుమునుకూడా వెంటనే జతపరచి కమిటీ కార్యక్రమం త్వరితంగా జరగడానికి సహాయపడాలని కోరుతున్నాను. డిసెంబరు ఒకటవ తేదీనాటికి ఈ కార్యక్రమం ముగింపు కావాలని నిర్ణయించుకున్నాం గనక ఆ తరువాత కమిటీవారు ఏవిధమైన సహాయం చేయుటానికి సాధ్యపడకపోవచ్చు."

"ప్రేక్షకులకు టిక్కట్లు, వసతి, సౌకర్యాలు, భోజనం ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని రాష్ట్రకాంగ్రెస్ కార్యాలయాలకు పంపించబడినవి" అని కూడా ఆ ప్రకటనలో తెలియజేయబడింది.

తూర్పు పాకిస్థాన్ హిందువుల అగచాట్లు

పాకిస్థాన్ జనసమితి వివరణ

ఢాకా, అక్టోబరు 27—

తూర్పు పాకిస్థాన్‌నుంచి విపరీతంగా హిందువులు పశ్చిమ బెంగాల్‌కు, యూనియన్ ప్రాంతాలకు వలసరావడానికి గల కారణాలను వివరిస్తూ పాకిస్థాన్ జనసమితి కార్యాలు రాష్ట్రీయ సంఘం వారు తమ నివేదికలో పేర్కొన్నారు. వారు పేర్కొన్న కారణాలలో ఈ క్రింది విషయాలు ముఖ్యమైనవి:—

"పాకిస్థాన్ ముస్లిం ప్రభుత్వం. ఇస్లాం షరియత్ ప్రకారం, పరిపాలన జరుగుతుందని ముస్లిం నాయకుల ప్రకటనలు: పరిపాలనలో హిందువులకు ప్రాతినిధ్యం లేకపోవడం, హిందువులను నిరాయుధులను చేయడం. ప్రజారక్షణ చట్టంకింద విపరీతంగా అరెస్టుచేయడం ప్రాణానికి విఘ్నమిస్తున్న అపారపరిస్థితి."

ఇలాంటి పరిస్థితులలో పాకిస్థాన్ ప్రభుత్వం తన విధానాలను వివరిస్తూ ప్రకటన చేయవలసి వుంటుందనికూడా కమిటీవారు సూచించారు.

పాకిస్థాన్‌లో కాంగ్రెస్ సంస్థను రద్దుచేయాలని నిర్ణయం జరగడంతో తూర్పు బెంగాలులోని కాంగ్రెస్ వాదులలో ఒక వర్గంవారు పాకిస్థాన్ జనసమితిగా ఒక కమిటీని ఏర్పాటుచేసుకొన్నారు. మరొక వర్గంవారు తూర్పు పాకిస్థాన్ జాతీయ కాంగ్రెసు కమిటీగా ఏర్పడ్డారు. ఈ రెండు సంస్థలు రాజకీయ సంస్థలైనా రెంటికి ఏమాత్రం సంబంధంలేదు.

తూర్పు పాకిస్థాన్ హిందువులకు ధైర్యం చిక్కడానికి వీలుగా, వారిదగ్గర నుంచి జప్తుచేసిన తుపాకులు వగైరాలను తిరిగి ఇచ్చివేయాలని అనవసరంగా అరెస్టుచేయబడినవారిని వెంటనే విడుదలచేయాలని, [illegible] నిష్పాక్షికంగా విచారించాలని, పోలీసులు మతవైషమ్యంలేకుండా వ్యవహరించాలని, ఈ విషయాలను అమలుపరచాలని కూడా పాకిస్థాన్ జనసమితి సూచించింది.

అక్టోబర్ 28వ తేదీన తూర్పు పాకిస్థాన్ కాంగ్రెసు నాయకులు ప్రధాని మినిస్టర్ నూరుల్ అమీన్ దగ్గరకు రాయబారం వెళ్లారు.

బలాత్ ప్రాతిపదికమీద వివిధ మతాలవారికి ఆయుధాల లైసెన్సు ప్రభుత్వం ఇస్తుందని, [illegible] లైసెన్సులను ప్రభుత్వం ఇవ్వదని ఈ రాయబారవర్గంవారికి ప్రధాని వివరించారట. దానిపై వారు తమ నిరసనను తెలియజేశారట. అధికారుల దుర్నడతను గురించి తాను విచారించగలనని వారు హామీ ఇచ్చారట.

తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వంమీద హిందూ నాయకులు అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని, అధికారులు నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నారని తూర్పుబెంగాల్ ఆరోగ్య శాఖామంత్రి హబీబుల్లాబహార్ చౌదరి నేడొక ప్రకటనచేశారు.

ఫజ్లుల్ హక్ విజ్ఞప్తి

బారిసాల్, అక్టోబర్ 31—

తూర్పు బెంగాలులోని హిందువులు, ముస్లింలు పూర్వంలాగానే అన్యోన్యంగా శాంతిగా జీవించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ బెంగాల్ మాజీ ప్రధాని ఫజ్లుల్ హక్ నేడొక ప్రకటన చేశారు. ఫజ్లుల్ హక్ ఈ మధ్యనే [illegible] వచ్చారు.

తూర్పు పాకిస్థాన్ శరణార్థులకు వసతులు

కలకత్తా, నవంబరు 1—

తూర్పు పాకిస్థాన్ శరణార్థులకు ప్రతిరోజూ భోజన వసతిసాయాలు చేయడంకంటె, శరణార్థుల శిబిరాలను ఏర్పాటుచేసి, శక్తివంతులైన శరణార్థులందరికి ఏదో ఒకపని కల్పించడం, అందులో నిరుద్యోగులైనవారు తమను తాము పోషించుకోగల శక్తిని చేకూర్చుకోడానికి వీలుగా ఏర్పాట్లుచేయడం సముచితమని ఇక్కడ జరిగిన బెంగాల్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో తీర్మానం జరిగింది. ఈసమావేశానికి కేంద్ర ప్రభుత్వం శరణార్థుల సముద్ధరణ శాఖా మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా అధ్యక్షత వహించారు. బెంగాల్ ప్రభుత్వం మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఢిల్లీలో గత ఆదివారంనాడు ఇండియా ఆర్థికమంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ అధ్యక్షతను జరిగిన రాష్ట్రాల ఆర్థికమంత్రుల సభ

నైతిక బలం కొదవలేని రాజకీయవేత్త: సర్దార్ పటేల్‌కు రాష్ట్రపతి జోహార్లు

గాంధీజీకి కుడిభుజమై ప్రతి పోరాటంలో అగ్రగామిగా పోరుసల్పిన ధీరుడని ప్రశంస

బొంబాయి, నవంబర్ 1—

సర్దార్ వల్లభాయ్‌పటేల్ 74వ జన్మదినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కిందివిధంగా ఒక ప్రకటన చేశారు:

"గడచిన 30 సంవత్సరాలలోను — రాజకీయంగా గాంధీజీ దేశానికి నాయకత్వం వహించిన నప్పటినుంచి ఇండియా దృక్పథం మారిపోయింది. స్వర్ణస్వప్నంగా మనం భావించే ఆదర్శం నేడు సిద్ధించింది. ఈ ఫలితం కలగడానికి పెక్కుమంది కష్టించి పనిచేశారు; అనేక బాధలను సహించారు; ఎన్నో త్యాగాలు చేశారు. వారిలో సర్దార్ పటేల్ ప్రముఖుడూ అగ్రగామీకూడా. ఇండియా మంత్రివర్గంలో చేరినప్పటినుంచి పెక్కు ప్రతికూల పరిస్థితులలో ఆయన పనిచెయ్యవలసి వచ్చింది అయినా, తన కృషిలో ఆయన విజయాలు సాధిస్తూనే వున్నారు. 500కు పైగా గల సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చడం అతివిచిత్రమైన చరిత్రాత్మక సంఘటన. అందులో శాంతియుత మార్గాలద్వారా, అహింసా విధానాలద్వారా, సౌలభ్యం, పాలితుల ఆమోదంతో శీఘ్రగతిని ఈ విజయం సాధించడం ఇంకా చెప్పుకోదగ్గ విషయం.

"సర్దార్ పటేల్ విశ్వాసపాత్రుడైన మిత్రుడు, యథార్థ హృదయుడైన సహచరుడు, పరిణతమైన భావం, దూరదృష్టి, దృఢనిశ్చయం గల రాజనీతిజ్ఞుడు. గాంధీజీకి కుడిభుజంగా పనిచెయ్యడమంటే గులాబీపూల పాన్పుకాదు. దీనికి ఎంతో ధర్మబలం అవసరం. కాని, సర్దార్ పటేల్‌కు ధర్మబలం కొదవలేదు. గాంధీజీతో సాహచర్యం ప్రారంభమైనది మొదలుకొని, ఆయనకు విశ్వాసపాత్రుడైన అనుచరుడైపోయారు. ప్రతి పోరాటంలోను ఆయన అగ్రగామి. ఈ వృద్ధాప్యంలో, రుగ్మతతో ఇప్పుడున్న బాధ్యతలను నెత్తిన వేసికొని ఉండడం మరొకరికైతే సాధ్యమయ్యేది కాదు. ఇంకా పెక్కు సంవత్సరాలు దేశానికి నాయకత్వం వహించడానికి ఆయన చిరాయువు కావాలని దైవాన్ని ప్రార్థిస్తాం."

దేశానికి మీసేవ అవసరం: వజ్రశరీరులై చిరకాలం వర్ధిల్లండి

సర్దార్ పటేల్‌కు రాజాజీ సందేశం

బొంబాయి, నవంబర్ 1—

ఇండియా తాత్కాలిక ప్రధాని వల్లభాయ్ పటేల్‌కు ఆయన 74వ జన్మదినోత్సవ సందర్భంలో అభినందిస్తూ ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు కింది విధంగా ఒక లేఖ వ్రాశారు:

"మీరూ, నేనూ జన్మదినాలను ప్రాముఖ్యమిచ్చేము. అన్నిరోజులను మనం ఒకేవిధంగా పరిగణిస్తాము. అయినప్పటికీ ఈ రోజున — మీ జన్మదినోత్సవంనాడు అందరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నాకూకూడా శుభాకాంక్షలు పెల్లుబుకుతున్నది.

"మనం కలిసి [illegible] ప్రదర్శించాము; దానినిప్పుడు కృషిచేశాము. అన్నయ మనం వెనుదిరిగి చూచుకొంటే, అందులో విచారపడవలసిందేదీ కనుపించదు. మీ శుభంను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

"అత్యుత్తమ, గౌరవపాత్రులు అయిన పెక్కుమంది సహచరులు మనలను విడనాడి పోయారు. [illegible] మన ప్రియతమ నాయకుడు కూడా మన మధ్యనుంచి తిరోహితుడయ్యారు. అతి క్రూరమైన ఈ సంఘటనతో మనదేశం [illegible] అయిపోయింది. మీ మీద పడిన భారాన్ని ధైర్యంతో, శక్తిసామర్థ్యంతో నిర్వహించారు. దైవకృపవల్ల అతిముఖ్య విజయాలనుకూడా సాధించారు. 74వ యేటకూడా శక్తివంతులైవుంటూ, ఈ క్లిష్టతరుణంలో దేశ సేవ చెయ్యాలని ఉవ్విళ్లూరుతున్న మిమ్ములను చూస్తే నాకెంతో సంతోషంగా వున్నది. మీ సేవ ఇండియాకు చాలా అవసరం. ఇంకా పెక్కు సంవత్సరాలు మీరు ఇలాగే శక్తివంతులై దేశ సేవ చేసెదరుగాక!

"స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, ఇండియా పట్ల ప్రపంచమంతా ఆశక్తి చూపుతున్నది. బ్రిటిష్‌వారు స్వేచ్ఛానుసారం తమ విధానాలతో ఇండియాను పాలించినప్పుడు, ఇక్కడ ఏవిధరిగినా ఎవరూ పట్టించుకొనే వారుకారు. కాని, ప్రపంచ రాజనీతిజ్ఞులు, పత్రికా రచయితలు నేడు మన చేతలను విమర్శాత్మక దృష్టితో పరిశీలిస్తున్నారు. మనకెంతో సాధన సంపత్తి కలదని, మన దేశం త్వరలోనే అత్యంత శక్తివంతం కాగలదని వారికి విశ్వాసం కలిగింది. బలీయమైన దేశాలపట్ల కలిగిన వైఖరి, శాస్త్ర బలహీనంగావున్నదని తలచనదే దేశాలపట్ల ఔదార్యం ప్రదర్శించడము లోకస్వభావం. కనుక, నేటి ప్రపంచ పరిస్థితులలో ఇండియాను కొన్ని క్లిష్టసమస్యలు యెదుర్కొంటున్నాయి.

"మన అభిప్రాయానుసారం నవభారత నిర్మాణానికి పూనుకోవడంలో కూడా పెక్కు అంతరంగిక సమస్యలు మనలను యెదుర్కొంటున్నాయి. ఈ కృషిలో కూడా మనపట్ల శత్రుత్వమైనవైఖరిని అవలంబించే వారు ప్రపంచంలో లేకపోలేదు. అటువారినికూడా మనం యెదుర్కోవలసివున్నది. మనం నిజంగా బలవంతులమేనని రుజువు చేసుకోడానికి బహుశా మనమీ మూల్యాన్ని చెల్లవలసి వుంటుంది. బ్రిటిష్‌వారిని ప్రతిఘటిస్తూ, ఆందోళనచేస్తూ మనం దీర్ఘకాలం గడిపినందువల్ల, మృదువుగా ప్రవర్తించే నేర్పును మనం కోల్పోయాము. ఇతరులైతే ఔచిత్యం పేరుతో తమ పొరపాట్లను, తమ పూర్వ గాథలను మరుగుపరచుకోగలరు.

"బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ, బ్రిటిష్ పత్రికలు మనలను ఇంకా మన్నించలేదు. ఇండియా వ్యవహారాలనుగురించి అవి ప్రపంచ ప్రజలకు వివరిస్తూ, వారి అభిప్రాయాలను రూపొందించ గలుగుతున్నవి. ఈ విషయంలో మీరు, మన ప్రధాని ఎన్నో క్లిష్టపరిస్థితులను అధిగమించవలసి వున్నది.

"మన ప్రధానిని మనదేశంలో ఎంతగా ప్రేమిస్తున్నారో, విదేశాలలో అంతగా గౌరవిస్తున్నారు కూడా. చిత్తశుద్ధితో వ్యవహరించే మన నాయకుని అర్థంచేసుకొనేదెవరు? ఆయన వుంచే కొండంత అండ మనకు. ఇంకా, ఆయనా మనమూ యెదుర్కొంటున్న క్లిష్టసమస్యలన్నిటినీ మీ దృఢయుతులు పరిష్కరిస్తారుకూడా. ఇండియా బలిష్టమై, శాంతి సంస్థాపనకు తోడ్పడగల అజేయశక్తిగా మారేంతవరకు మీ పుణ్యయుగాన్నైన కృపాకటాక్షం వెదజల్లుగాక!"

శ్రీ ఎస్. కె. పాటిల్

బొంబాయి, అక్టోబర్ 30—

అశోక మహాస్తంభ ప్రతికృతి, 731 తులాల బంగారంతో తయారు చెయ్యబడిన చిన్న స్తంభాన్ని బొంబాయి ప్రజలు నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఆయన జన్మదినోత్సవ సందర్భంగా బహూకరించారు. దీని పొడవు సుమారు 12 అంగుళాలు. దానిని వెండి దిమ్మపై అమర్చి, 20 అడుగుల ఎత్తుగావున్న వేదికపై ప్రజలముందు దానిపై పెట్టారు.

చౌపాటిలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. కె. పాటిల్ దానిని సర్దార్ పటేల్‌కు బహూకరిస్తూ ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ రాజనీతి దక్షతను కొనియాడారు.

"సర్దార్‌పటేల్ ఉక్కుమనిషి అని ప్రతీతి. కాని, ఆయన హృదయం సుకుమార కుసుమం కంటెకూడా సున్నితమైనదని నిక్కచ్చిగా తెల్పగలను" అనికూడా పాటిల్ అన్నారు.

డాక్టర్ గోపీచంద్ భార్గవ

సిమ్లా, అక్టోబర్ 31—

ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ 74వ జన్మదినోత్సవ సందర్భంలో తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ ఆయనకు కిందివిధంగా ఒక సందేశం పంపించారు:

"మీ జన్మదినోత్సవ సందర్భంలో నా పక్షాన, మా తరఫున, తూర్పు పంజాబ్ ప్రజల తరఫున మీకు అభినందనలు తెల్పుతున్నాను. ఇండియాను భాగ్యవంతం చెయ్యడానికి, దానికి కీర్తిప్రతిష్ఠలను కూర్చడానికి మీరు చిరకాలం వర్ధిల్లెదరుగాక!"

ఆచార్య రంగా

నిడుబ్రోలు, అక్టోబర్ 30—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం అధ్యక్షుడు ఆచార్య రంగా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు కింది సందేశాన్ని పంపించారు:

"ఆంధ్రదేశమంతా మీ జన్మదినోత్సవాన్ని సముత్సాహంతో జరుపుకొంటున్నది. ఆంధ్ర ప్రజల తరఫున, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ తరఫున నా అభినందనలను స్వీకరించవలెను."

సర్దార్ పటేల్‌కు డాక్టర్ల సలహా

"పూర్తి విశ్రాంతి అవసరం"

బొంబాయి, నవంబర్ 1—

ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు పూర్తిగా విశ్రాంతి తీసికోవలసిందని ఆయన డాక్టర్లు సలహాఇచ్చారు. అందువల్ల, ఆయన గౌరవార్థం ఇండియా వాణిజ్యమండలి వారు నేడు యేర్పాటు చెయ్యదలచుకొన్న సమ్మానసభ రద్దు చెయ్యబడింది.

73 వేల రూపాయల బహూకరణ

అహమ్మదాబాద్, అక్టోబర్ 31—

ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ పటేల్‌కు ఆయన 74వ జన్మదినోత్సవ సందర్భంలో అహ్మదాబాద్ మిల్లు యజమానుల సంఘంవారు 73,001 రూపాయలను బహూకరించారు.

బొంబాయి ప్రధాని విందు

బొంబాయి, అక్టోబర్ 31—

సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్, ఆయన సతీమణి నేటి సాయంత్రం కౌన్సిల్‌హాల్ తోటలో విందుచేశారు.

మిస్టర్ అబ్దుల్ కయ్యూం అన్సారీ

పాట్నా, అక్టోబర్ 31—

అఖిలిండియా మోమిన్ మహాసభ అధ్యక్షుడు మిస్టర్ అబ్దుల్ కయ్యూం అన్సారీ సర్దార్ పటేల్‌కు కింది సందేశం పంపించారు:

"మీ 74వ జన్మదినోత్సవ సందర్భంలో అఖిలాండ మోమిన్‌ల తరఫున నా తరఫునకూడా నా అభినందనాలను తెల్పుతున్నాను. మీ నాయకత్వంపట్ల మోమిన్ అందరికి పరిపూర్ణ విశ్వాసమున్నది. ఇండియాను బలీయం చెయ్యడానికి మీకు చిరాయుష్షు కలుగుగాక!"

పండిట్ రవిశంకర శుక్లా

నాగపూర్, అక్టోబర్ 31—

సి. పి. ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్లా, సి. పి. ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రజల తరఫున సర్దార్ పటేల్‌కు కింది సందేశం పంపించారు:

"ఒకప్పుడు [illegible] — మీరు నేడు ఇండియాకే సర్దారయ్యారు. శతాబ్దాల తరబడి విచ్ఛిన్నమైవున్న భారత వర్షం నేటికి తిరిగి సమైక్యమై సుసంఘటితమవుతున్నది. గత సంవత్సరం మీరు పొందిన విజయాలను సాధించడానికి, మరొకరికైతే పుష్కరాలు పట్టేది. ఇందుకు భావి సంతతులవారు మీపట్ల కృతజ్ఞత ప్రదర్శించగలరు."

మద్రాస్ గవర్నర్

మద్రాసు, అక్టోబర్ 31—

"తామూకూడా స్వతంత్రభారత పౌరులమేనని, సంస్థానాధిపతులు గ్రహించారు. కాని, వారి హితం గ్రహించడానికి, రాజ్యాంగ పద్ధతులద్వారా శాంతియుతంగా తూర్పు తీసికొని రావడానికి సాధ్యమయ్యే పరిపాలన విషయంలో ఇండియాలోని తక్కిన ప్రాంతాల సరసకు సంస్థానాలను తీసికొని రావడానికి సర్దార్ పటేల్ కృషిచెయ్యవలసి వచ్చింది. ఆ కార్య సాధనలో ఆయనకు విజయమే కలిగింది." అని, సర్దార్ పటేల్ 74వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయన చిత్రపటాన్ని [illegible] మద్రాసు గవర్నర్ ఉద్ఘాటించారు.

ఈ ఆవిష్కరణ మహోత్సవానికి మాజీ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య అధ్యక్షతవహించారు. వారు కిందివిధంగా ఒక సందేశం పంపించారు.

డాక్టర్ పట్టాభి

"సూక్ష్మమైన వివేక పరిశీలన, తీవ్ర నిర్ణయం చెయ్యగల నేర్పు, నిశ్చలమైన కార్యదీక్ష — ఈ త్రిగుణ సమ్మేళనమే నాయకత్వ లక్షణం. [illegible] సర్దార్ పటేల్‌తో మూర్తీభవించాయి. కేంద్ర ప్రభుత్వంలో మంత్రిపదవిని నిర్వహించిన స్వల్ప కాలంలోనే, వెనుకటి రోజులలోనేమి, ఆయన చేతలతో ఈ లక్షణాలన్నీ ప్రస్ఫుటంగా కనబడుతూ వుండేవి.

"సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్చడానికి 1947 డిసెంబర్ 15వ తేదీనుంచి 1948 జూలై 15వ తేదీ వరకు ఆయన చేసిన కృషి అత్యద్భుతం. ఇక హైదరాబాద్ లొంగిపోవడంతో మానవ సాధ్యంకాని విజయం సాధించారు. అతివిచిత్రమైన విషయమిది. ఇట్టి మహానాయకుని చిత్రపటాన్ని ఒక సంస్థానాధిపతి — మద్రాసు గవర్నర్ నేడు ఆవిష్కరిస్తున్నారు."

డాక్టర్ సుబ్బరాయన్ కూడా ఒక సందేశం పంపించారు.

కొల్హాపూర్ ప్రధాని బర్తరఫ్

సర్దార్ పటేల్‌తో కాంగ్రెసు నాయకుని చర్చ

కొల్హాపూర్, నవంబర్ 1—

గత రెండుమాసాలుగా కొల్హాపూర్ మహారాజాకు రాజ్యాంగ సలహాదారుగాను, సంస్థాన ప్రధాన మంత్రిగాను పనిచేస్తున్న ఎ. బి. లాటిని ఆ పదవినుంచి కొల్హాపూర్ ప్రభుత్వం తొలగించినట్లు అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

సంస్థాన కాంగ్రెసు నాయకుడు నానాసాహెబ్ ధర్మాధికారితో నేడు బొంబాయిలో కొల్హాపూర్ సంస్థానం భవిష్యత్తును గురించి సర్దార్ పటేల్ చర్చించారు. ఈ సందర్భంలో బొంబాయి రాష్ట్రంలో కొల్హాపూర్ లీనం సమస్యను గురించి స్టేట్ కాంగ్రెసు అభిప్రాయాన్ని సర్దార్ పటేల్‌కు నానా సాహెబ్ విశదీకరించారు.

కొల్హాపూర్ దర్బార్ మాజీ వైద్యుడు, మహారాష్ట్ర పరిషత్ మాజీ అధ్యక్షుడు అయిన డాక్టర్ ధనవాడే నేడు శాంతిరక్షణ చట్టంకింద అరెస్టు గావించబడినారు. సమ్మెలు సాగింప వలసిందిగా కార్మికులను, శిస్తులను ఎగవేయవలసిందిగా రైతులను ఈయన ప్రోత్సహిస్తున్నాడట.

కాన్సే కుటుంబానికి చెందిన బాబా సాహెబ్ [illegible] నేడొక ప్రకటన చేస్తూ ఇప్పుడు కొల్హాపూర్ గద్దె నెక్కిన మహారాజు ఆ స్థానాన్ని అధిష్ఠించడానికి అధికారం లేదని నేడు ప్రకటన చేశారు.

ఓక్లహామాదగ్గర విమానప్రమాదం

ఓక్లహామా, నవంబర్ 1—

అమెరికా వైమానికదళానికి చెందిన విమానం ఒకటి ఓక్లహామా సమీపంలో [illegible] దగ్గర నేల కూలినందున 12 మంది మరణించారు.

ఇండియా తూర్పు సరిహద్దు రక్షణ

"పర్వాచల్ ప్రదేశ్" నిర్మాణావశ్యకత వివరణ

కలకత్తా, నవంబరు 1—

ఇండియన్ యూనియన్ తూర్పు సరిహద్దుల భద్రత, రక్షణ దృష్ట్యా కచార్, త్రిపుర, లూషాయ్, గారో, గోండ ప్రాంతాలు, మణిపూర్ సంస్థానాలతో "పర్వాచల్ ప్రదేశ్" నూతన రాష్ట్రంగా నిర్మాణం చేయవలసిన అవసరాన్ని వివరిస్తూ పై ప్రాంతాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై తీర్మానం చేశారు.

కచార్ నాయకుడు శ్రీ క్షితీంద్రనాథగుప్త ఈ సమావేశంలో మాట్లాడుతూ పై ప్రాంతాలవారు అస్సాంవారుకారని, వారికి తగినహక్కులు, రక్షణలు అస్సాం ప్రభుత్వం నిరాకరిస్తున్నప్పుడు ఈ ప్రాంతాలను అస్సాంలో లీనం చేయడంలో అర్థం లేదని అన్నారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ అతుల్యఘోష్ మాట్లాడుతూ 1947 ఆగస్టు వరకు సిల్హట్, కచార్‌జిల్లాలు బెంగాల్ కాంగ్రెసు కమిటీలో భాగాలుగావుండేవని, కనక వీటిమీద పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు కమిటీకి అధికారం వున్నదని అన్నారు. అయితే ఏ విధమైన చిక్కులు రాకుండా వుండటానికిగాను ఈ ప్రాంతాలను ప్రత్యేక కాంగ్రెసు రాష్ట్రంగా నిర్మాణం చేయాలని నిర్ణయం జరిగిందని అంటూ, ఈ ప్రాంతీయుల యెడల అస్సాం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. బెంగాల్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ నరేంద్ర నాథ సేన్ మాట్లాడుతూ పర్వాచల ప్రదేశ్‌ను అస్సాంలో చేర్చడానికి అస్సాం కాంగ్రెసు చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించారు.

ప్రపంచ శాంతివాదుల మహాసభ వాయిదా

డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 1—

శాంతినికేతన్‌లో వచ్చే డిసెంబరునెలలో జరుగనున్న ప్రపంచ శాంతివాదుల మహాసభ వాయిదా పడిందని, మళ్లీ ఎప్పుడు జరిగేదీ తరువాత ప్రకటించబడగలదని డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటన చేశారు.

రాజేన్‌బాబు ఇంకా ఇలా ప్రకటించారు:

"ప్రపంచశాంతి వాదుల మహాసభ శాంతినికేతన్‌లో 1949 జనవరిలో జరపడానికి ఏర్పాట్లు చేయబడుతున్న సంగతి పాఠకులకు విదితమే. దురదృష్టవశాత్తు, విదేశాలనుంచి ఆహూతులైనవారు రావడానికి నౌకలలో ప్రయాణ సౌకర్యాలు లభ్యంకాలేదు. అంతేకాకుండా నిధిసేకరణకు తగిన ప్రాథమిక ఏర్పాట్లు చెయ్యడానికి ఇంకా కొంతకాలం పట్టేటట్లు కనబడింది. అందుచేత ఈ సమావేశాన్ని మరికొంతకాలం వాయిదా వెయ్యడానికి నిర్ణయించబడింది. ఈ సమావేశం మళ్లీ ఎప్పుడు జరిగేదీ తరువాత ప్రకటించబడగలదు."

మాహే పునరాక్రమణ

ఫ్రెంచిప్రభుత్వం దౌర్జన్యాలు

(మన విలేఖరి)

తెలిచ్చేరి, నవంబరు 1—

శనివారంనాడు ఫ్రెంచి - ఇండియా గవర్నర్ బారన్ పుదుచ్చేరినుంచివచ్చిన క్రూయిజర్ నేటి ఉదయం మాహేనుంచి వెళ్లిపోయింది. ఈ క్రూయిజర్‌లోనే వచ్చిన ఫ్రెంచి-ఇండియా సిపాయిలు, తెల్లసైనికులు మాత్రం మాహేలోనే వున్నారు. వీరిదగ్గర విపరీతంగా ఆయుధాలు, మందుగుండు కూడా వున్నవి. మాహే అంతా నిర్మానుష్యంగావుంది. ప్రజలంతా సమీప యూనియన్ ప్రాంతాలలో తలదాచుకున్నారు. మాహే పోలీసులూ అధికసంఖ్యలో పుదుచ్చేరినుంచి వచ్చిన కాపెన్ నేతృత్వాన మాహేలోనే వున్నారు. పోలీసు స్టేషన్‌దగ్గర, మునిసిపల్ ఆఫీసుదగ్గర కందకాలు త్రవ్వబడి, మెషిన్‌గన్‌లు ఏర్పాటుచేయబడినవి. ఫ్రెంచి ప్రభుత్వం అనుయాయులు గవర్నర్ బారన్ వుండగానే సమావేశమయ్యారు. పూర్వపు రైతులు, కమ్యూనిస్టులు, కతిపయులు వాలంటీర్ దళాలుగా ఏర్పడి మాహే ప్రజలకు అవరోధాలు కలిగించడానికి ఆలోచనలు చేస్తున్నారు. అప్పుడు దౌర్జన్యాలు ప్రారంభమైన వార్తలు కూడా వస్తున్నవి.

"మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయండి"

మాహే పురజనులకు శ్రీ జయప్రకాశ్ సూచన

(మన విలేఖరి)

బొంబాయి, అక్టోబర్ 31—

మాహే ప్రజా ప్రభుత్వం, వెంటనే మిత్రరాజ్య సమితి సహాయాన్ని అర్థిస్తూ ఒక విజ్ఞప్తిని పంపించాలని, పారిస్‌లోవున్న ఇండియా ప్రతినిధివర్గం మాహే సమస్యను భద్రతాసంఘంలోను, మిత్రరాజ్య సమితి అసెంబ్లీలోను ప్రతిపాదించాలని సూచిస్తూ ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ శ్రీ ఎమ్. రాఘవన్‌కు ఒక సందేశం పంపించారు. శ్రీ రాఘవన్ మాహే ప్రజాప్రభుత్వంలో సోషలిస్టు నాయకులుగా వుంటున్నారు.

శ్రీ జయప్రకాశ్‌నుండి చెప్పినట్టు మాహే ప్రజలు విపరీతంగా యూనియన్ గ్రామాలకు తరలి వస్తున్నారు. మాహే మునిసిపల్ ఆఫీసు మీద మేయరు ప్రతిష్ఠించిన జాతీయ పతాకాన్ని ఫ్రెంచి—ఇండియా సైన్యాలు దించివేసినవి.

ఫ్రెంచి-ఇండియా గవర్నర్ మిస్టర్ బారన్, కొందరు సిపాయిలు, విపరీతమైన మందుగుండు, ఆయుధాలతో ఫ్రెంచి-క్రూయిజర్‌లో మాహే వచ్చారు.

చంద్రనగరం భవితవ్య నిర్ణయం

చంద్రనగరం, నవంబర్ 1—

చంద్రనగరం మునిసిపల్ అసెంబ్లీ సమావేశం నవంబర్ ఆరవతేదీన జరుగుతుందని తెలుస్తున్నది. చంద్రనగరం భవితవ్యాన్నిగురించి ఈ సమావేశంలో నిర్ణయం జరుగుతుందట.

దేశసంపద నెం.1. ఈజిప్టు

అనేకశతాబ్దాల క్రిందట ఈజిప్టు భాగ్యవంతమైన ఒక గొప్పదేశము. దానిరాజులైన ఫెరోల కాలంలో అపార భాగ్యము ఉండేది. ఆ దేశము పాడిపంటలతో తులతూగుతూ ఉండేది. శాస్త్రములలోను కళలలోను ఈజిప్టు [illegible] ఉండి చిత్రలేఖనము, శిల్పము, రసాయనశాస్త్రము, భూగోళశాస్త్రము, వాస్తుశాస్త్రము, ఇంజనీరింగు ఎక్కువగా కృషిచేసి ఉన్నతస్థితి చేరుకొనియున్నారు. [illegible]

[illegible] గవర్నమెంటు [illegible] వడ్డీకి వేసుకొనుటవల్ల [illegible]

ఇందువలన జాతీయ పునర్నిర్మాణ ప్రణాళికలన్నిటికి అవసరమైన జాతీయ భాగ్యము పెరుగుతుంది. ఆయా దేశముల సంపద వాటి వాటి ప్రజల వివేకముతో వడ్డీకి వేసుకొనే నిలువ పైకముల మీద ఆధారపడి ఉంటుందనే సంగతి జ్ఞాపకముంచుకొండి. మీరు నిలువచేసే సొమ్ము మీకు కూడా అక్కరకు వస్తుంది. గవర్నమెంటు సెక్యూరిటీలలో సొమ్ము వడ్డీకి వేసుకొనడము చాలా భద్రమైనది. దానివలన మంచి ప్రతిఫలము కూడా వస్తుంది. ఇంతే కాక, మీరు మీ వృద్ధాప్యదశలో సుఖముగా జీవించేందుకున్ను, భావికాలమున మీ కుటుంబము ఐశ్వర్యవంతముగా నుండుటకున్ను యిందువలన నమ్మకము కల్గుతుంది.

లాభకరమైన పెట్టుబడుల రూపముగా మీ నిలువ పైకములను భద్రపరచుకొండి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్ల పైన మీ సొమ్మును వినియోగించుకొండి.

ఈ సర్టిఫికెట్లను 5, 7, 12 సంవత్సరాల తరవాతలలో మీరు తీసుకుంటే, అవి పరిపక్వమైన పిమ్మట వరుసగా వాటిమీద 3%, 3½%, 4-1/6% వడ్డీ మీకు వస్తుంది.

మీ సొమ్మును యితర గవర్నమెంట్ సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీసు అందు సేవింగ్సు బ్యాంకు అక్కౌంట్లలోను, భీమాకంపెనీలలోను, సహకార సంఘములలోను కూడా వడ్డీకి వేసుకోండి.

రేపటికోసము నేడే సొమ్ము నిల్వ చేసుకొండి

మీరు నిల్వచేసిన సొమ్ము అంతా భద్రముగా వడ్డీకి వేసుకొండి

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

AS-613-76

లేఖలు

కొల్లేరు: ఉప్పుటేరు

అయ్యా!

పశ్చిమ గోదావరిజిల్లాకు, కృష్ణాజిల్లాకు మధ్యగా ప్రవహించుచున్న కొల్లేటికి, కొల్లేటినుండి ఉప్పుటేరుగా సముద్రములో పడేనదికి సుమారు కోటి రూపాయలు ఖర్చుచేసి, సరైన గట్లు ఏర్పాటు చేసేయడల సుమారు లక్షఎకరాలు సాగులోకి రాగలదు. 20 వేల రైతు కుటుంబములు బ్రతక గలవు. లక్షటన్నుల ధాన్యం అధికోత్పత్తి జరుగుతుంది.

భీమవరం 1-11-48 } ఇట్లు, దోసా విష్ణుస్వామినాయణమూర్తి, భీమవరంతాలూకా రైతుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి.

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రథమ మహాసభ

ఏలూరు, అక్టోబరు 30—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రథమ మహాసభను ఏలూరులో డిసెంబరు 4,5 తేదీలలో జరుపుటకు 25 వ తేదీన రాష్ట్ర శ్రంఘంవారు నిర్ణయించారు.

ఏలూరులో ఏటవ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌వారు 29 వ తేదీన సమావేశమై అధ్యక్షులుగ శ్రీ కొప్పెల సత్యనారాయణగారిని, కన్వీనరుగ శ్రీ అల్లు కృష్ణమ్మగారిని, కోశాధికారిగ శ్రీ అమరుల అప్పలస్వామిగారిని, మరి కొందరు సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటుచేశారు.

దొంగనాణెముల జప్తు

కాళహస్తి, అక్టోబర్ 30—

కాళహస్తి తాలూకా నూరమూలగ్రామం జాతక్కుల వాదన సుబ్రహ్మణ్యంగారి దొంగ నాణెములు (అర్ధరూపాయలు) తయారు చేస్తున్నారనే ఆరోపణపై కాంటన్స్ అండ్ గవర్నమెంటు శాఖల అధ్వర్యంలో కాళహస్తి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ ఆర్. యస్. వి. సింగుగారు మొన్న ఆతనిని అరెస్టుచేసి, అతనివద్దనున్న 14 అర్ధరూపాయలను స్వాధీనపరచుకొన్నారు. పోలీసు సిబ్బంది కోటి, నూరమూలగ్రామంలోను, అతని యింట్లో సోదాచేయగా కొన్ని అచ్చులు, చెడిపోయిన నాణెములుకూడా దొరికినవి.

దొంగ కరెన్సీనోట్లు జప్తు

విజయం, అక్టోబర్ 31—

విజయం పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ మొహిద్దీన్ తాళికి రెండు దొంగ పదిరూపాయల నోట్లు పట్టుబడిన సందర్భంలో ఆయన ఇంకా శోధించి, హైదరాబాదు సంస్థానానికి చెందిన కోశాకు బంగారు గజులు, బెంగుళూరులో రు. 75,000 విలువగల దొంగ కరెన్సీనోట్లను పట్టుకొన్నారు. కేసు ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

అగ్నిప్రమాదం

తణుకు, అక్టోబర్ 28—

తణుకు పట్టణానికి రెండుమైళ్ళ దూరంలో వున్న ఉండ్రాజవరం గ్రామంలో నిన్న అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 100 ఇండ్లు కాలిపోయినవి. 20,000 రూపాయలవరకు ఆస్తి నష్టమైనట్లు తెలుస్తున్నది. ఎక్కువగా హరిజనుల ఇండ్లు దగ్ధమయినవి.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

విజయవాడ, అక్టోబర్ 31—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గం ఈ నెల 25 వ తేదీన విజయవాడలో ఆంధ్రరత్న భవనమునందు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై "జనగణమన" గీతంలో అవసరమైనమార్పులుచేసి జాతీయ గీతంగా నిర్ణయించాలని తీర్మానించింది.

బాపూజీ అభీష్టానుసారం రాష్ట్రమంతటా మద్యపాన నిషేధాన్ని అమలుపరచినందుకు మద్రాసు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని జయప్రదముగా అమలుపరచడంలో ప్రజలు ముఖ్యంగా యువకులు సహకరించాలని మరొక తీర్మానం చెయ్యబడింది.

అఖిలభారత యువజన సంఘానికి ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసుకు అనుబంధ సంస్థలుగా మార్చడానికి కృషి చెయ్యాలనికూడా తీర్మానం చెయ్యబడింది.

విశాలాంధ్రరాష్ట్రాన్ని నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకోవాలని, నిజాంనవాబును గద్దెదించి హైదరాబాద్ సంస్థానంలోని భాషా ప్రాంతాలను సరసనున్న ఆయా రాష్ట్రాలలో చేర్చి వెయ్యాలనికూడా తీర్మానించ బడింది.

మద్యపాన నిషేధకార్యక్రమ ప్రచార సందర్భంలో కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకా వెలిగోడుగ్రామ యువజన కాంగ్రెసు సభ్యులను అక్రమముగా కమ్యూనిస్టుల పేరిట నిర్బంధించిన పోలీసుల నిరంకుశచర్యలను గర్హిస్తూ, ఈ విషయమై వెంటనే తగు విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చెయ్యబడింది.

ఆంధ్ర యువజనోద్యమానికి జీవంపోసిన ఆచార్యరంగా జన్మదినోత్సవాన్ని వసుధకోత్సాహంతో జరుపవలసిందని ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యవర్గం అక్టోబరు 16 వ తేదీని తీర్మానించింది.

1942 ఆగస్టు ఉద్యమసందర్భంలో జాతీయ యువజనసంఘాలు నిర్వహించిన విప్లవకార్యక్రమాలను సహృదయంతో పరిశీలించి ఆంధ్ర యువజన కాంగ్రెసు ఉజ్వలచరిత్రకు, మార్గదర్శకుడుగా, గురువుగా, రక్షకుడుగా ఆంధ్ర యువజనుల శక్తిసామర్థ్యాలను చూరగొనుచున్న ఆచార్య రంగాగారి జన్మదినోత్సవం జరపడం ఆంధ్ర యువకుల కర్తవ్యమనీ, ఈ సందర్భంలో ఆచార్య రంగాగారికి సమర్పించే నిమిత్తం యువకులు విరివిగా విరాళాలు సమకూర్చేవి ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు విధికి పంపవలసిందనీ ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

భోగంమేళం చేసిన నేరానికి జరిమానాలు

తణుకు, అక్టోబర్ 30—

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా కుక్కునూరు గ్రామంలో ఒక వివాహానికి భోగంమేళం చేసిన రేలంగి, భోగంమేళం జట్టుపై, తణుకు తాలూకా కోశాంత సంస్కరణ సంఘ కార్యదర్శి శ్రీ మద్దుల సత్యనారాయణగారు భోగంమేళం నిషేధపు చట్టం క్రింద, 1948, జూలై 21 వ తేదీని తణుకు వస్తుశాఖ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేసిన కేసుపై మేజిస్ట్రేట్ విచారణ జరిపి అక్టోబర్ 28 వ తేదీని తీర్పుచెబుతూ, పై చట్టం ప్రకారం నేరం చేసిన 14 గురికీ ఒక్కొక్కరికి రు. 25 ల జరిమానా విధించారు.

1. ఒక పత్రికా సంపాదకుడు రిపోర్టరు కోసం వచ్చినరిలో ఇంటర్వ్యూ చేశాడు. రాజగోపాల్ అను సుస్వరమూపిని, మరి అద్దకిని గురించి అంత్యనిర్ణయం చేయ వలసివచ్చింది.

2. ఆ ముగ్గురి యోగ్యతను గురించి సంపాదకుడు చర్చించాడు. రాజగోపాల్ ముఖవర్చస్సు తనను విశేషంగా ఆకర్షించిందని సంపాదకుడు అన్నాడు.

3. రాజగోపాల్ అంత చక్కగా ఎలా క్షౌరం చేసుకోగలుగుతున్నాడో అతనిని మరునాడు అడగాలని సంపాదకుడు అనుకున్నాడు.

4. రాజగోపాల్ తను "సెవన్ ఓ'క్లాక్" బ్లేడ్లు వాడుతున్నట్లు సంపాదకునికి తెలిపినాడు. "ఆ సుస్వరమూపాన్ని చూచే నీకు ఉద్యోగం ఇస్తున్నా" నన్నాడు సంపాదకుడు.

• రాజగోపాల్ విజయానికి సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లే కారణం. మీరుకూడా నిత్యం సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లతో క్షౌరంచేసుకుని సుస్వరూపులుకావచ్చు. అవి మూడు పొర్లు నూరబడినవి—ఇంత శ్రేష్ఠమైనవి ఈ దరకు మరేవీ మీకు లభించవు.

నిత్యం క్షౌరం చేసుకోవాలి.

7 o'clock

SLOTTED BLADES



సెవెన్ ఓ'క్లాక్ బ్లేడులు

ఈ బ్లేడ్లు లభించక పోతే, ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు

10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

ఆంధ్రరాష్ట్రవార్తలు

విశాఖపట్టణం

సింధియా - విస్యార్డ్ లేబర్ యూనియన్ జనరల్ కౌన్సిల్, మేనేజింగ్ కౌన్సిల్ సభ్యులు శనివారం మధ్యాహ్నం గం. 3-30 లకు సింధియా విస్యార్డ్ లేబరు యూనియన్ ఉపాధ్యక్షులైన శ్రీ ఎర్రబోలు క్రిష్ణారావుగారు ఉన్నతవిద్యాభ్యాసమునకై విదేశ ప్రయాణ సందర్భంలో తేనీటి విందుఇచ్చి 70 రూపాయల విలువగలిగిన పెట్టె బహూకరించారు. రాత్రి సర్దార్ అప్పన్నగారి అధ్యక్షతను కాంగ్రెస్ ఆఫీసులో వర్కర్ల సమావేశం జరిగింది యూనియన్ ఉపాధ్యక్షులుగా శ్రీ కృష్ణారావుగారిస్థానంలో శ్రీ శీరెడ్డి అప్పారావుగారిని, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎం. ఎస్ పాత్రుడుగారిని యెన్నుకున్నారు.

చిలకలూరిపేట

మాజీ గోపాలస్వామినాయుడు (రాష్ట్ర సంఘ కోశాధికారి) గారు అధ్యక్షతను అక్టోబర్ 27 వ తేదీ సాయంత్రము 6 గంటలకు తెలగ మహాజనసభ చిలకలూరిపేట శ్రీ మైలవరపు గుండయ్యగారితోటలో దిగ్విజయంగా జరిగింది. సభకు 200 మంది ప్రతినిధులు హాజరైనారు. మహాసభలో శ్రీ తిమ్మన బసవిరెడ్డిరావునాయుడు (రిటైర్డు డిప్యూటీ డైరెక్టరు—ఎగ్రికల్చరల్, రాష్ట్రసంఘ కార్యదర్శి)గారు తదితర ప్రముఖులు ఉపన్యసించారు. ఆ సభలో కార్యనిర్వాహకవర్గం ఎన్నుకొనబడింది. అధ్యక్షులు—శ్రీ తిరుపతిశెట్టి శేషయ్యనాయుడుగారు, ఉపాధ్యక్షులు-శ్రీ సార్వెం సుబ్బరామయ్యనాయుడుగారు, కార్యదర్శి-చెన్నంశెట్టి దానయ్యనాయుడుగారు, సహాయ కార్యదర్శి-తిమ్మిశెట్టి రామవయ్యనాయుడుగారు, కోశాధిపతి-బోల వెంకటేశ్వర్లునాయుడుగారు, మరి 10 మంది కార్యనిర్వాహకసభ్యులు.

బారువ

జాతీయ కూలీ కాంగ్రెస్ యాజమాన్యాన సంతాన ప్రచారకసభలు అక్టోబర్ 22, 24, 28 తేదీలలో, కొత్తూరు, సరుమూరు, గొల్లగండి గ్రామములందు. వారివ పంచాయతీబోర్డు అధ్యక్షులగు శ్రీ జంగందాసయ్య శ్రీ బట్టి జాతీయ్యగారు (గొల్లగండి గ్రామము) అధ్యక్షత క్రింద సభలు జరిగినవి. జాతీయకూలీ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులగు శ్రీ కె. పున్నయ్యగారి అధ్యక్షతను కార్యనిర్వాహకవర్గం సమావేశమై డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతిగా ఎన్నుకొనబడినందుకు తమ అభినందనములు తెలియజేస్తూ, నవంబర్ 7 వ తేదీని శ్రీ రంగాగారి జన్మదినము జరుపుటకును, ఉత్తర విశాఖజిల్లా మత్స్య పారిశ్రామికుల సహకార సంఘముల అభివృద్ధికై స్థాపింపబడిన సహకార సంఘముద్వారా నూలు సరఫరా చేయవలయునని ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు.

ఒంగోలు

శ్రీ జయరాం హాలులో శ్రీ దేవరు శ్రీరంగనాథంగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో గోసంరక్షణను గురించి పలువురుపన్యసించిరి. తరువాత శ్రీ యింగ్లా సుబ్బయ్యగారిని అధ్యక్షులుగను, శ్రీ చేట్లోలు వెంకు నారాయణగారిని ఉపాధ్యక్షులుగను, శ్రీయుతులు బొగ్గవరపు శ్రీరాములు, గండికోట శేషయ్యగార్లను కార్యదర్శులుగను, శ్రీ రఘుపుత్ర సితారాంసింగుగారిని కోశాధికారిగను, మరి 15 మంది కార్యవర్గ సభ్యులుగా నేకగ్రీవముగా నెన్నుకొనబడిరి. ప్రస్తుతము పశువధ జరుగుటకు వైసెన్సు పొందియున్న ఒంగోలు మునిసిపాలిటీవారు అట్టి లైసెన్సును వెంటనే రద్దుచేసి, పశువధను ఆపించి, తద్వారా పశుసంరక్షణకు దోహద మిస్సించవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

రేలంగి

అక్టోబర్ 28 వ తేదీ సాయంత్రం 4 గంటలకు రేలంగి పట్టణ జాతీయ విద్యార్థి సంఘ సర్వసభ్యత్వ సమావేశం శ్రీ యస్. వి. వెంకట్రావుగారి అధ్యక్షతను జరిగినది. ప్రార్థనానంతరం విద్యార్థి నాయకుడు శ్రీ పి. వి. రత్నంగారు మాట్లాడుతూ, ఈ జాతీయ విద్యార్థి సంఘానికి, రాజకీయాలతో సంబంధంలేదని జాతి మత, కుల వర్గ విభేదాలు విస్మరించాలని, విద్యార్థుల హక్కుల రక్షణకై విద్యార్థులంతా ఐకమత్యంతో పోరాడాలని సంఘ పురోభివృద్ధికి పాటుపడవలసిందిగా అభ్యర్థించారు. నూతన సంవత్సరానికి, అధ్యక్షులుగా శ్రీ ఐ. యస్. రాజుగారు, శ్రీ పి వి. రత్నంగారు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

దుమ్ముగూడెం

దుమ్ముగూడెం రైతు కాంగ్రెసు పరాకమంత సంపద్ద శ్రీ మీసాలరామన్నగారి అధ్యక్షతను రైతు కాంగ్రెసు కార్యవర్గ సమావేశమై "మద్యపాన నిషేధాన్ని రాష్ట్రమంతటా అమలు జరిపినందు ప్రభుత్వంవారిని అభినందిస్తూ, ఏజన్సీ ప్రాంతములలో అమలు జరిపించ నందులకు విచారం సూచిస్తూ, ఏజన్సీ ప్రాంతములో కూడా వెంటనే అమలు జరుపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశానికి కోయవారు హరిజనులు విరివిగా వచ్చినారు.

బసినికొండ

సహకార సంఘంద్వారా మిల్లుగుడ్డ అమ్మకం అక్టోబర్ 28న బసినికొండగ్రామంలో ప్రారంభించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు గ్రామ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొండ సిద్ధప్పగారు అధ్యక్షతవహించారు. తాలూకాంగ్రెస్ సంఘ సభ్యులు శ్రీ కె. వెంకట నరసప్పగారు ఈసందర్భంలో ఉపన్యసిస్తూ గుడ్డ పంపిణీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రశంసించి, ప్రజాదరణ పొందడానికి సహకారసంస్థలు ఎట్టి విమర్శలకు తావీయరాదని హెచ్చరిక చేశారు.

కోడూరు

దివి తాలూకా కోడూరు గ్రామంలో యీ నెల 13 నుంచి రిజర్వు పోలీసు క్యాంపు ఏర్పాటుచేసి ప్రతినిత్యము రహస్య కమ్యూనిస్టు నాయకుల కోసం వెదుకుతున్నారని, ఇంతవరకు వేణుగోపాలపురం, నాలెంపాలెం, కోడూరు, యిస్మాయిలపేట, స్వతంత్రపురం, హరిపురం మొదలగు గ్రామాలలో అనేక యిండ్లు సోదాలుచేసి, 18 మందిని అరెస్టుచేసి సబ్‌జైలులో వుంచారని దాసపురెడ్డి గోపాలకృష్ణయ్యగారు వ్రాస్తున్నారు.

బరంపురం

రామలింగంగారి అధ్యక్షతను నిన్నటిదినం ఆంధ్రరాజకీయోద్యమాలంలో జరిగిన బహిరంగ సభలో జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా శ్రీ పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకోబడ్డందుకు తమ సంతోషాన్ని తెలియపరుస్తూ తీర్మానించారు. శ్రీయుతుల అయ్యగారినుద్వారాపు వామనమూర్తిగారు డాక్టర్ పట్టాభిగారు అధ్యక్షస్థానానికి ఎన్నుకోబడడంలో గల అంతర్యాన్ని విపులీకరిస్తూ ప్రసంగించారు.

తాడేపల్లిగూడెం

గాంధీ సేవాసంఘంవారు 29 వ తేదీని సమావేశమై నవంబరు 7వ తేదీన ఆచార్య రంగా జన్మదినోత్సవం జరుపుటకు, ఆ సందర్భంలో అధ్యక్షత వహించుటకు దుగ్గిరాల బలరామకృష్ణయ్యను ఆహ్వానించుటకు, రంగాగారి చిత్రాన్ని ఆవిష్కరించడానికి తీర్మానించారు. నవంబరు 24 తేదీన డాక్టరు పట్టాభిగారి జన్మదినోత్సవం జరుపడానికి, ఆ సందర్భంలో డాక్టరు గారి చిత్రపటం ఆవిష్కరించడానికి, ఆ సభకుఆచార్య రంగాగారిని ఆహ్వానించడానికి తీర్మానించారు.

రేపల్లె

శ్రీ బాపూజీ కో-ఆపరేటివ్ బిల్డింగు సొసైటీ (రేపల్లె) సర్వసభ్య సమావేశం శ్రీ పుట్టగుంట బుచ్చయ్యగారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువవారిని డైరెక్టర్లుగా ఎన్నుకొన్నారు:—

శ్రీ గుత్తికొండ రాజానయ్యగారు అధ్యక్షులు, శ్రీ కాండూరి సీతారామయ్యగారు కార్యదర్శి, శ్రీ సుబ్బారావు వెంకటరామయ్యగారు సహాయ కార్యదర్శి, శ్రీ కోడె కోటయ్యగారు, శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణయ్యగారు సభ్యులు.

కాశ్మీర్ రణరంగాలలో ఆంధ్రనాయకుల పర్యటన

గురెజ్‌లో ప్రకాశంపంతులు

శ్రీనగర్‌లో మంత్రి గోపాలరెడ్డి

శ్రీనగర్, నవంబర్ 1—

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యులు శ్రీ టంగుటూరి ప్రకాశం, డాక్టర్ దేశముఖ్‌గారలు రెండు రోజుల క్రితం కాశ్మీర్ రణరంగాలయిన బారాముల్లా, రాంపూర్, ఉరీ రంగాలలో పర్యటన చేశారు. తదనంతరం శ్రీ ప్రకాశంగారు గురెజ్‌లోని ఇండియన్ సైనికదళాలను సందర్శించారు.

మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కాశ్మీర్ రణరంగంలో పోరాడుతున్న మద్రాసు సేనల స్థితిగతులను పరిశీలించేందుకై నేడు శ్రీనగర్ వచ్చారు. మద్రాసు సేనలు పోరాడుతున్న అన్ని రంగాలను శ్రీ గోపాలరెడ్డిగారు సందర్శిస్తారు.

మూడు రోజులక్రితం రాజ్యాంగ పరిషత్తు సభ్యులు డాక్టర్ రఘువీర్, జ్ఞాని గురుముఖ్‌సింగ్‌లు కలసి కాశ్మీర్ రణరంగాలలో పర్యటనచేసి, ఇండియన్ సైనికుల స్థితిగతులను పరిశీలించారు.

వీరవనేనిగూడెంలో 18 మంది కమ్యూనిస్టుల అరెస్టు

30-10-48 వ తేదీన గన్నవరంతాలూకా వీరవనేని గూడెం గ్రామంపై పోలీసులు దాడిచేసి 8 మంది వ్యవసాయకూలీలను, 10 మంది రెడ్లను అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

ఆచార్య రంగా: జన్మదినోత్సవ సన్నాహ సంఘం విజ్ఞాపన

విజయవాడ, అక్టోబర్ 28—

ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను ఏర్పడిన జన్మదినోత్సవ సంఘం ఇలా ఒక ప్రకటన చేసింది:—

"ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవం నవంబరు 7 వ తేదీన జరుప నిశ్చయించాము. ఇక అత్యుత్సాహంతో యీ జన్మదినోత్సవాన్ని విజయవంతం, శోభాయమానం చేయడం ఆంధ్ర ప్రజానీకం వంతు. యావద్భారత దేశపు లక్షలాది శ్రమజీవులకు ముఖ్యంగా ఆంధ్రదేశపు గ్రామిక లోకానికి ఆయన చేసిన అనన్యసేవ రైతాంగానికి వృద్ధికై ఆయన గావించిన అద్వితీయకృషి, పతిత ప్రజాకోటిపట్ల ఆయనకుగల అపారప్రీతి మొదలుగాగల విషయముల మనస్సునందుంచుకొని, అన్నివిభేదాలు విస్మరించి, యీ ఉత్సవాన్ని జయప్రదం చేయాలి. ఈ కార్యసాధనకై కాంగ్రెసులో విభిన్నవర్గాలు ఏకం కాగలవని మేము ఆశిస్తున్నాము.

"గత సంవత్సరం అనివార్య కారణాలవల్ల జన్మదినోత్సవం తక్కువ వ్యవధితో చేయబడినందువల్ల అనుకున్నంత వైభవంగా జరుపలేకపోయాము. ఈ సంవత్సరం జన్మదినోత్సవాన్ని తప్పక వైభవోపేతంగా జేయగలమనే నమ్ముతున్నాము.

"ఆచార్య రంగాగారు సుప్రసిద్ధ రాజకీయవాదియే గాక ఉన్నత శ్రేణికి చెందిన విజ్ఞుడు; రచయిత. ఆయన పీడిత ప్రజాకోటి ఉద్ధరణకై సూచించిన "కిసాన్ మజ్దూర్ ప్రజా రాజ్య సిద్ధాంతం" ఒక వినూత్న సందేశం. ఉజ్వల రాజకీయ సూత్రం. ఏకపార్టీ నియంతృత్వ రాజ్యాన్ని ప్రతిపాదించు మార్క్సియన్ విధానానికి ప్రతిభావంతమైన ప్రత్యామ్నాయంగా, ప్రపంచానికంతటికీ ఆచరణయోగ్యమైన నూతన విధానంగా యీ సిద్ధాంతం నేడు విస్తరణ చెందినది. శ్రీ రంగాగారు లక్షలాది పతితరైతు జనావళి పురోభివృద్ధి కారంభించి అఖిలభారత కిసాన్ కాంగ్రెస్ సంస్థను స్థాపించి, భారత రైతాంగ ఆదరాభిమానాల్ని చూరగొన్నారు. అంతేకాక, అంతర్జాతీయ కిసానోద్యమ వ్యవస్థాపకులలో రంగాగారొకరు. వేసవి రాజకీయ పాఠశాల ప్రప్రథమంగా అమలులోనికి తెచ్చి, పెక్కుమంది స్వార్థరహిత, అకుంఠిత ప్రజాసేవకులను తయారుచేశారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగా ఆంధ్రదేశంలోని యువజన, వ్యవసాయకూలీ, మహిళ, చేనేత పారిశ్రామిక, విద్యార్థి కాంగ్రెసులను తన సలహాలతో జాతీయ పథాన నడిపిస్తున్నారు.

"గాంధేయ జీవిత విధానానికి విప్లవపూరిత రూపం యిచ్చిన రంగాగారి రాజకీయ సిద్ధాంతాల ప్రత్యేక ప్రాముఖ్యతను, విప్లవవాదిగా, వెనుకచూపులేని రాజకీయవేత్తగా, కేంద్ర శాసన సభ్యులుగా, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా ఆయన ఆశేష ప్రజానీకానికి చేసిన అవిరామ, నిస్వార్థ సేవలదృష్ట్యా ప్రజల కెరుకపరచడానికి జన్మదినోత్సవం అత్యుత్తమ అవకాశం అందరినీ ఏకంచేసే ఆయన నిర్మలం, నిష్కళంక అర్ధ్రహృదయమే ప్రసంగ ప్రవక్త, జాతిపిత అయిన గాంధీజీ చివరిదినములలో ఆయన వాత్సల్యాన్ని, సాన్నిహిత్యాన్ని ఆర్జించినది.

"కాంగ్రెసు వాదులందరు, యావదాంధ్ర ప్రజలు తమ ప్రియనాయకుని 49 వ జన్మ దినోత్సవాన్ని విజయవంతంగా జరుపగలరని ఆశిస్తున్నాము."

రైతు కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, అక్టోబర్ 30—

తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు అయిన శ్రీ ఆచార్యరంగాగారు మయిలుబట్టి రైతుగా పెరిగారు. ఉన్నతవిద్యలు అభ్యసించికూడా విజ్ఞాన తృష్ణతీరక విదేశాలకుపోయి ఆర్థిక శాస్త్రవేత్తగా కూడ పేరొందినారు. నెలకు కొన్ని వందల సంపాదనా వకులైనా స్వార్థాన్ని అవతలపెట్టి, విద్య సంపాదనకొరకు కాదని, ప్రజాసేవయే పరమావధియని, గ్రహించి పీడితరైతు, కూలీ ప్రజానీకాన్ని కాపాడ కంకణ దీక్షవహించి రైతు, కూలీ, చేనేతసంఘాల కొరకు నిరంతరం కృషి చేస్తున్న కార్యశూరుడు. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాన్ని తర్వాత అఖిలభారత రైతు సంఘాన్ని స్థాపించి దానికి అధినాయకుడుగా వుండుటయేగాక అంతర్జాతీయ రైతుసంఘ సంస్థాపకులలో నొకరుగా ప్రసిద్ధికెక్కియున్నారు. బాపూజీ గాంధీ మహాత్ముని మన్ననలుపొంది వారి ఆశీర్వచనము లకు పాత్రులై రైతు, కూలీ, ప్రజారాజ్యకయ సిద్ధియే మన స్వాతంత్ర్య గమ్యస్థానమని, రామరాజ్యమునకు కావ్యము చెప్పగలిగిన కావ్యశూరుడు మన ఆచార్యరంగాగారు.

"ఇట్టి అగ్రశ్రేణికి చెందిన ఆచార్యరంగాగారి 49 వ జన్మదినోత్సవం రైతు సోదరులెల్లరు నవంబరు 7 వ తేదీన జిల్లా అంతటా ప్రతిపట్టణ, గ్రామములలో బ్రహ్మాండంగా జరుపవలసిందిగా కోరుతున్నాను. రైతు కాంగ్రెసు కార్యకర్తలు ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను"

ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు విన్నపం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మొసలి శ్రీనివాసరెడ్డి ఇలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రదేశంలో నవంబరు 7 వ తేదీన గ్రామ ప్రజానీకమునం దొక నూతనోత్సాహము గోచరిస్తుంది. ఆ దినం ఆచార్య రంగాజీ జన్మ దినోత్సవం. ప్రతి సంవత్సరం యీ మహా నాయకుని జన్మ దినోత్సవం జరుపుకొనుట ఆంధ్రుల కొక వీరపూజ అయినది.

ప్రపంచ జీవనోపాధికి వెన్నెముకయయ్యి యుతరతరాల పీడింపుచే నానాటికి కృశించి మట్టిబొమ్మలుగా తయారైన రైతులుమని చెప్పుకొనుటకే సిగ్గుపడుచుండిన రైతాంగపు నిజశక్తిని వారికి తెలియజేసిన నాయకునిగురించి వేరుగా చెప్ప నవసరంలేదు.

"రంగాజీ యువజన విద్యార్థికాంగ్రెస్ సంస్థల నిర్మాత. విద్యార్థులు తమ విద్యార్థి దశలోనే పూర్తిగా రాజకీయములు తెలుసుకోవాలంటారు. నాయకులు పెద్దతోవన పోవునప్పుడు వారిని విర్మార్గమాటముగ యెదిరించు సూక్ష్మగ్రాహులు విద్యార్థులకన్న మించినవారు లేరంటారు. ఇటువంటి దృక్పథముతో గాంధీజీ ఆశయమగు రైతు కూలీ ప్రజారాజ్య సాధనకు రాబోవు దినములలో ముందుకు నడుచుటకు కావలసిన రాజకీయ జ్ఞానమును విద్యార్థులు తమ విద్యార్థి దశలోనే తెలుసుకొని భావికాంగ్రెస్ సుస్థిరతకు పూనుకోవాలంటారు. వీరికి విద్యార్థులను జూచిన అమిత ప్రేమ. ప్రతి సంవత్సరము వేసవి పాఠశాలలు పెట్టి, కొన్ని వందలమంది విద్యార్థులను రాజకీయములలో తర్ఫీదుచేస్తూ యున్నారు. యీ మహా నాయకుని ఆశయమగు రైతు కూలీ ప్రజారాజ్యమును సాధించుట కువయోగపడగలరని ఆశించుటకు సందేహములేదు. ఈ నాయకుని నాయకత్వమున నేటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకృషి ప్రశంసనీయము. ఇట్టి ప్రపంచ నాయకుడు ఆంధ్రరాష్ట్రములో జన్మించడంవల్ల ఆంధ్రావని నోము ఫలించినది. ఆంధ్రుల భవిష్యత్తు ఈ నాయకుని నాయకత్వమున సన్మార్గముల నడుచునని ఆశించుచున్నాను.

"ఇట్టి మహాపురుషుని జన్మదినోత్సవమున ఆంధ్ర విద్యార్థులందరు ఆయన ప్రపంచ పీడిత ప్రజలసేవకై చాలాకాలము జీవించునట్లు భగవంతుని ప్రార్థింపగోరుతాను. విద్యార్థి కాంగ్రెసు సంస్థలు రంగాజీపేరిట ఎక్కువగా సభలు జరుపుచేయ గోరుతున్నాను."

అఖిలభారత కాంగ్రెసుసంఘం ఆదేశానుసారం ఏలూరు తాలూకాలో శాశ్వతయిన జిల్లా కాంగ్రెసు సంస్థానాలకు సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం ఏలూరుతాలూకా కాంగ్రెసు సాధారణసభ్యుల సమావేశం నవంబరు 10 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పోతునూరు గ్రామంలో శ్రీ వాణీ పఠనమందిర భవనమందు జరుగుతుందని కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావు (అధ్యక్షులు) గారు వ్రాస్తున్నారు.

మార్కెట్ వీథి

నవరను రేటు

మద్రాసు, నవంబర్ 1—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం బిల్లరధర	76. 4.0
పొల్లా బంగారం	114 8.0
మూసా బంగారం	112 0.0
వెండి వందతులాలు	178. 0.0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 సౌనుల) మెసిన్ నరకు కొత్తది బజారు ధర	148. 8.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	808 .0.0

ఆముదం

500 కొన్సు) జారువ	840. 0.0

పంచదార

(2అంచరు) "కాన్‌పూర్"	107-8.0 108. 8.0

కొబ్బరినూనె

(38 కొన్సు) గల డప్పి 1 కి	80-12.0 81.8.0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, అక్టోబర్ 30—

నేటి ఓపెనింగు	31.04
నేటి క్లోజింగు	31.02

1948 సర్వధారినామ సంవత్సర

కార్తికమాస శుద్ధ విదియ

బుధవారం నవంబర్ 3-వ తేదీ

విదియ ఉదయం 6.50 గంటలవరకు

తదియ తెల్లవారి 5.44 గంటలవరకు

అనూరాధ నక్షత్రం సాయ 4.15 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 9.47 నుండి 11.32 గంటలవరకు

మద్రాసు రేడియో

గురువారం, నవంబర్ 4

211 మీటర్లలో: ఉదయం 7.0 స్వాగతం; 7.10 రికార్డులు, 7.30 హెడ్. వర్మజాలన్ (గాత్రం). 8.15 టాకీ గీతాలు (రికార్డులు). 8.30 హెచ్. టి. వెంకట్రామన్ (వీణ). మధ్యాహ్నం 1.0 మహిళా మండలి. 1.40 టాకీ గీతాలు, (రికార్డులు). 2-5 దిలూబా (విలయవిద్యాంసుడు). 2.15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం (తెలుగు). 2-45 రికార్డులు. 3-0 సమాప్తి. సాయంకాలం 5.30 జగన్నాథం (నాగస్వరం). 6-20 వి. గౌరి (గాత్రం), రాత్రి 7-0 ఆంధ్ర సమ్మేళనం. 7.15 రికార్డులు. 7-45 భారతీయ స్వతంత్ర స్వరూపము అనే శీర్షిక క్రింద స్వాతంత్ర్య స్థాపన అనే విషయంపై డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి ప్రసంగం.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు. మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో, సాయంకాలం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, రాత్రి 7.15 తెలుగులో వార్తలు. 7-30 రికార్డులు. 9.30 పంకజ్ మల్లిక్ రికార్డులు. 10.0 టాకీ గీతాలు.

ప్రొద్దుటూరులో ప్రొహిబిషన్ కమిషనర్

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, అక్టోబర్ 28—

రెవిన్యూబోర్డుసభ్యులు ప్రొహిబిషన్ కమీషనరు అయిన వి. యస్. కుద్వా, కడపజిల్లా కలెక్టరు జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు, స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరు నేడు కడపనుండి ప్రొద్దుటూరు ఫిర్కాలోని నరసింహాపురం గ్రామానికి వచ్చారు. స్థానిక ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ బి. రామాశాస్త్రి, జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ రాజయ్యర్, ప్రొద్దుటూరు తాలూకా తహశీల్దారు యస్. జేమ్స్, శ్రీ గజ్జల కృష్ణమూర్తి, గ్రామప్రజలు, విద్యార్థులు ఘనస్వాగతమిచ్చారు.

ఈ సందర్భంలో జరిగినసభలో శ్రీ కుద్వా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వాడుకలో నున్నట్టి త్రాగుడును వదలి, మద్యనిషేధ కార్యక్రమమును జయప్రదముగ నిర్వహించడానికి ప్రభుత్వోద్యోగులతో సహకరించినందులకు గ్రామస్థులకు తమ అభినందనములు తెలియజేసినారు. తమ విరామకాలమును ఉపయోగకరముగ చేసుకొను విషయమును గురించి విశదీకరించారు. గ్రామస్థుల పుద్యమంపట్ల శక్తివంచనలేకుండ సహకరించుటట్లు వాగ్దానము గావించినారు. పిమ్మట విలాస భవనానికి శంకుస్థాపన చేశారు.

గోసవీడులో శ్రీ బులుసు సాంబమూర్తిగారు

గోసవీడు, అక్టోబరు 29—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు విశాలోద్యమ పర్యటనచేసి నేటి ఉదయం యూనియన్ గ్రామమైన గోసవీడుకు విచ్చేశారు గ్రామ ప్రజలు, గ్రామ మహిళామండలివారు శ్రీ సాంబమూర్తిగారికి ఘనమైన స్వాగతం యిచ్చారు.

ఉదయం 9 గంటలకు శన్నారి ఆశ్రమంవద్ద హిందీ మహా విద్యాలయానికి శంకుస్థాపనోత్సవం జరిగింది

సాయంత్రం శ్రీమతి మాడపాటి సత్యవతిదేవిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ ఊటుకూరి వెంకటరంగారావు, శ్రీ బసవరాజు మధుసూదనరావు, శ్రీ తిరుమలరావు, శ్రీ మంగపతిరత్నంగారలు ఉపన్యసించారు.

శ్రీమతి సత్యవతిదేవిగారు స్త్రీల ఉద్యమాన్ని గురించి, శ్రీ సాంబమూర్తిగారు జాతీయభాషా ప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు. సభకు కొన్ని వేలమంది ప్రజలు వచ్చారు.

తా 30-10-48 న ఉదయం శ్రీ సాంబమూర్తిగారు శ్రీ ఊటుకూరి నరసింహారావుగారితో తమ కార్యక్రమాన్ని అనుసరించి తుమికిపాడు వెళ్ళారు.



ప్యారీ వారి మిఠాయిలలో అన్ని రకముల తియ్యటి కుక్కలు తయారు చేయడంలో అనేక సంవత్సరాల అనుభవం ఉన్నది.

అధిక తీపిగలవి

లాలీపాప్స్, టాఫీస్, పిప్పరమెంట్లు, బటర్ స్కాచ్, చాకొలేట్ స్వీట్లు మొదలగునవి

శ్రేష్ఠమైన పంచదారతో, శుభ్రంగా, కర్మాగారములో తయారు

Parry's

ప్యారీస్

ప్యారీ & కంపెనీ లిమిటెడ్ మద్రాసు,

మిఠాయిలు తయారు చేయువారు.

కుష్ఠు ★ బొల్లి

నగరా సేవాశ్రమము, వెల, సకాలం జాగ్రత్తగా, గ్యారంటీ చికిత్స; వ్యాధులు గురించి ఉచితం. డా. బి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (శివస్థ) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

7 నిమిషాలలో

తీట క్రిముల సంహారం

మీ చర్మములో దాదాపు 6 కోట్ల అతిసూక్ష్మమైన దండ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములు దాగియుండి వివరీతమైన తీట, దద్దురు, చర్మం వాపు, పుండ్లు, పొరలు వూడిపోవడం, గోకుడుపుండ్లు, తామర, సొరియాసిస్, నల్లమచ్చలు, మొటిమలు మొదలైన కురుపులు మున్నగునవి కలుగుటకు కారణమౌతాయి. సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారం రోజులలో చర్మం యథారీతిగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీఇలా అక్కరపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. నాణీలనిక్సోడర్మ్ (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

Nixoderm చర్మవ్యాధులకు

నిక్సోడెర్మ్

(BD 24/1)

సహజ సౌందర్యం



నేటి కాలపు స్త్రీలు ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందించుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చల్లదనిస్తుంది, బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

రిజిస్టర్డ్

ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా సాంపు పంపండి

ఆటో దిల్ బహార్

రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాలసాంపు పంపండి.

అంతటా పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.

సోల్ ఏజంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2

వర్గ విభేదాలు

పరిశీలించవలసిందిగా విశ్వవిద్యాలయాలకు ఇండియా ప్రభుత్వం సూచన

(మన విలేఖరి)

అలహాబాద్, అక్టోబర్ 31—

ఇండియాలోని అన్ని ప్రాంతాలలోను వర్గ విభేదాలనుగురించిన వివరాలను సేకరించడంలో సహకారాన్ని అర్థిస్తూ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులకు ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ ఒక సర్క్యులర్ ను పంపినట్లు తెలుస్తున్నది.

ఆ సర్క్యులర్ లో ఇలా వున్నది:—

"వర్గవిభేదాలను, అవి మతానికి సంబంధించినవైనా, రాష్ట్రీయాభిమానానికి సంబంధించినవైనా, భాషాభిమానానికి సంబంధించినవైనా, లేదా జాతి విరసాలకు సంబంధించినవైనా అయా ప్రాంతాలలోని విభేదాలను గ్రహించి, వాటిని నిర్మూలించడానికి తగు సూచనలు చేయండి.

"వేదాంతుల, మనస్తత్వ వేత్తల, ఆర్థిక వేత్తల, చరిత్రకారుల, రాజకీయ నాయకుల సహాయంతో ఈ సమస్యలను చర్చించడానికి విశ్వవిద్యాలయాలు తగు ఏర్పాటులు చేసినట్టయితే చాలావరకు ఈ విభేదాలు సమసిపోవచ్చు.

"ఒక ప్రాంతంలో వున్న సమస్యకు, మరొక ప్రాంతంలో వున్న సమస్యకు ఎలాంటి పొంతనా వుండకపోవచ్చు. కనుక ఏ ప్రాంతంలో వున్న సమస్యలను ఆ ప్రాంతంలోని విశ్వవిద్యాలయం పరిశీలించి, తన ప్రాంతంలోని సమస్యలు మరొక ప్రాంతంలోని సమస్యలు ఒకటే అయినప్పుడు ఆ ప్రాంతంలోని విశ్వవిద్యాలయంతో సహకరించి కృషిచేయడం అవసరం. ఈ సమస్యలను గురించి పరిశోధన దృక్పథంలో పరిశీలనలు జరపడం అత్యవసరం."

విదేశాలలో వైద్య పరిశోధన

భారతీయ విద్యార్థులకు విద్యార్థి వేతనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 1—

మిత్రరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ శిశు సంరక్షణ నిధి పరిపాలకవర్గం, వైద్యశక్తి సంబంధించిన కొన్ని విద్యార్థి వేతనాలు ఇవ్వగలమని ఇండియా ప్రభుత్వానికి తెలియపరచింది. వాటి ఇచ్చేదానికి తోడుగా ప్రపంచ ఆరోగ్య సంస్థకూడా మరికొన్ని విద్యార్థి వేతనాలు ఇవ్వనున్నదని ప్రకటించబడింది.

మలేరియా, పారిశ్రామిక సంస్థలలో ఆరోగ్య సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు, అనువంశిక నిర్వహణ, వైద్యవిద్య, మానసికమైన ఆరోగ్యం, ఓడరేవులలో ఆరోగ్య పరిపాలన, రొమ్ము వ్యాధులు, క్షయవ్యాధి, మాతా శిశు సంరక్షణ, శిశువ్యాధులు, సుఖవ్యాధులు, ఆహారం—వీటన్నింటికి సంబంధించి ప్రత్యేకంగా కృషిచేసేవారికి వీరు విద్యార్థి వేతనాలను ఇస్తారు:

విద్యార్థులు ఆరుమాసాల లగాయతు, సంవత్సరం వరకు విదేశాలలో వుండవలసివుంటుందని అప్పుడు వీరి ఖర్చు అన్నింటిని ఆ సంస్థలు భరించగలవని తెలుస్తున్నది.

వీటికోసం దరఖాస్తు చేసే విద్యార్థులు ఇండియా పౌరులుగా వుండాలి, వైద్య పట్టభద్రులై వుండాలి, అయాప్రత్యేక విషయాలలో కనీసం రెండు సంవత్సరాలనుంచి అయినా కృషిచేస్తూ వుండాలి (ప్రకటించబడింది). తగిన అర్హత సంపాదించిన నర్సులు కూడా వ్యాధిగ్రస్తులైన శిశువులకు చికిత్స చేసే సందర్భంలో కృషి చెయ్యడానికి ఇచ్చే విద్యార్థి వేతనాలకు దరఖాస్తు చెయ్యవచ్చునని ప్రకటించబడింది. దరఖాస్తు ఫారాలు ఇండియా ప్రభుత్వ ఆరోగ్యశాఖ అండర్ సెక్రటరీ దగ్గర లభ్యం కాగలవని. దరఖాస్తులను ఆయనకు నవంబర్ 20 వ తేదీకి మించకుండా చేరేలాగున పంపవలెనని ప్రకటించబడింది.

ఉత్తరాదివారి దుకాణాలముందు పికెటింగ్

ద్రావిడ కజగం సన్నాహాలు

మద్రాసు, నవంబర్ 1—

మద్రాసు జిల్లా ద్రావిడ ఫెడరేషన్ ఆధ్వర్యాన నిన్న సాయంకాలం యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ సి. ఎన్. అణ్ణాదురై ప్రసంగిస్తూ నవంబర్ రెండవ తేదీనుంచి హిందీ ప్రతికూల ఉద్యమం తిరిగి ప్రారంభించబడగలదని అన్నారు.

ద్రావిడస్థాన్ సాధనకు హిందీ వ్యతిరేక ఉద్యమం ఒక సమగ్ర కార్యక్రమమని వివరిస్తూ శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ ఉపన్యసించాడు. ఉత్తర దేశస్థుల దుకాణాలముందు పికెటింగ్ ప్రారంభించడం తరువాత కార్యక్రమం కాగలదని వివరించేశాడు.

సి. పి. లో జర్నలిజం కాలేజీ

నాగపూర్, నవంబర్ 1—

మహారాష్ట్ర నాయకుడు, ప్రముఖ జర్నలిస్టు శ్రీ ఎన్. సి. కేల్కార్ స్మారకచిహ్నంగా నాగపూర్ లో ప్రారంభించబడిన జర్నలిజం కాలేజీకి సి. పి. ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్లా ప్రారంభోత్సవంచేస్తూ, ఈ కాలేజీకి ప్రభుత్వం శక్తి కొలది తప్పక సహాయం చేస్తుందని అన్నారు. నాగపూర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ పండిట్ కుంజీలాల్ దూబే కూడా మాట్లాడుతూ ఈ కాలేజీకి యూనివర్సిటీవారు తప్పక తగిన సహాయం చేస్తారని హామీ ఇచ్చారు.

పాకిస్థాన్ ప్రధాని కరాచీ పయనం

ఆంస్టర్ డమ్, నవంబర్ 2—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేటి వుదయమే స్కిపాల్ విమానాశ్రయంనుంచి కరాచీకి పయనమయ్యారు. ఆయన కైరో మీదుగా పాకిస్థాన్ కు చేరుకుంటారు.

"భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సమస్య విషయమై త్వరలో నిర్ణయం జరగడం క్షేమం"

—బొంబాయి ప్రధాని హెచ్చరిక

బొంబాయి, నవంబరు 1—

సాధ్యమైతే సమాధానమార్గంలోను లేక ఇండియా రాజ్యాంగ పరిషత్తు తీర్మానంతోగాని లేదా కేంద్రప్రభుత్వం నిర్ణయంద్వారాగాని, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సమస్యను ఎంత త్వరగా పరిష్కారంచేస్తే దేశంయొక్క శాంతి భద్రతలకు అంతమంచిదని బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్. భాషారాష్ట్ర విచారణ సంఘంవారికి ఒక లేఖ వ్రాశారు.

భాషా రాష్ట్ర నిర్మాణాన్నిగురించి దేశంలో విపరీతమైన వైమనస్యాలు ఏర్పడినట్టు గుర్తించినందువల్లనే ఈ సూచనను తాను చేస్తున్నానని కూడా తెలియజేశారు.

బొంబాయిలోని ప్రజానాయకుల, సంస్థల అభిప్రాయాలు తీసుకోవడానికిగాను థార్ కమిటీ వారు నేడు ఇక్కడకు వచ్చారు. 30,31 తేదీలలో పూనాలో మకాంవేసి, మహారాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

అసోసియేటెడ్ సభ్యులతో సహా భాషా రాష్ట్ర విచారణ సంఘంవారు కౌన్సిల్ హాలులో సమావేశమై బొంబాయి కార్యక్రమాన్నిగురించి చర్చించుకొన్నారు: నవంబరు తొమ్మిదవ తేదీ వరకు థార్ కమిటీవారు బొంబాయిలోనే వుంటారని తెలుస్తున్నది.

హుబ్లీ మకాంలో సాక్ష్యం తీసుకొనడానికి అవకాశం లేని కర్నాటక ప్రతినిధుల అభిప్రాయాన్నికూడా బొంబాయిలోనే తెలుసుకుంటారు.

బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్. మూడవతేదీన రాజ్యాంగపరిషత్తు సమావేశంలో పాల్గొనడానికి గాను ఢిల్లీవెడుతూ థార్ కమిటీవారికి వ్రాసిన లేఖలో పైన వివరించిన తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ లేఖతోపాటు బొంబాయి అసెంబ్లీలోని 69 మంది మహారాష్ట్ర సభ్యులు, సంయుక్త మహారాష్ట్ర నిర్మాణావశ్యకతను వివరిస్తూ తనకు పంపించిన తీర్మానాన్ని కూడా తన లేఖతోపాటు థార్ కమిటీవారికి అందజేశారు. ఈ తీర్మానాన్ని బొంబాయి అసెంబ్లీలో ప్రతిపాదించడానికి ఇదివరలో నోటీసు ఇవ్వబడింది.

థార్ కమిటీవారు తొమ్మిదవ తేదీన బొంబాయి నుంచి బయలుదేరి ఢిల్లీ వెడతారు.

మైసూరు ఆంధ్రులు

ఆంధ్రా కాంగ్రెసు కమిటీలో ప్రతినిధులుగా చేరడానికి ఆలోచనలు

రాష్ట్రపతికి విజ్ఞప్తి

బెంగుళూరు, అక్టోబర్ 31—

మైసూరు సంస్థానంలో నివసిస్తున్న 15 లక్షల ఆంధ్రుల ప్రతినిధులు ఒక అర్జీని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కు, మైసూరు సంస్థానకాంగ్రెసు అధ్యక్షునికి పంపిస్తూ, సంస్థాన కాంగ్రెసులోని తెలుగు ప్రతినిధులను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీలో చేర్చవలసిందని సూచించారు: మహాకర్నాటక రాష్ట్ర నిర్మాణ సందర్భంలో మైసూరు అభిప్రాయాలను వివరిస్తూ సంస్థాన కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గంవారు ఒకఉపసంఘాన్ని నియమించిన సంగతి పాఠకులకు విదితమే:

మైసూరు కాంగ్రెసు నాయకత్వంపై విమర్శ

హుబ్లీ, అక్టోబర్ 28—

మైసూరునుంచి థార్ కమిటీవారిముందు సాక్ష్యం చెప్పడానికి వచ్చిన రాయబారవర్గంవారు, ప్రతినిధులు, నేటిరాత్రి కామర్స్ కాలేజీ హాలులో సమావేశమై మైసూరుతో కలిపి మహాకర్నాటకరాష్ట్ర నిర్మాణావశ్యకతను వివరిస్తూ ఒక తీర్మానంచేశారు.

మైసూరు ప్రత్యేక కాంగ్రెసురాష్ట్రం కావాలని సంస్థాన కాంగ్రెసు నాయకులు చేస్తున్న ఆందోళనను విమర్శిస్తూ ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

వైజ్ఞానికాభివృద్ధి

ఆంధ్ర సేవక సంఘ నిర్మాణం తగునని సూచన

సర్ కొంత రామమూర్తిగారిచే ఆంధ్ర వైజ్ఞానిక సమితికి ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబర్ 31—

ఆంధ్ర వైజ్ఞానిక సమితికి సర్ ఎస్. వి. రామమూర్తిగారు నిన్న సాయంకాలం విక్టోరియా పబ్లిక్ హాలులో (చెన్నపురి) ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంలో ఆయన ప్రసంగిస్తూ సమితి పెట్టుకోదగు ఆదర్శాలు, నిర్వహించదగు కార్యక్రమాలు సూచించారు.

ఇండియాలో, ముఖ్యంగా ఆంధ్ర దేశంలో వైజ్ఞానిక పద్ధతులలో ఆర్థికాభివృద్ధి సాధించడానికి సమితి కృషి చెయాలని సూచించారు. పరిశ్రమ దారులు సమధికోత్సాహంతో పనిచెయడానికి శాస్త్రజ్ఞులు, సాంకేతిక పరిజ్ఞానం కలవారు ప్రభుత్వంతో సహకరించాలని వక్కాణించారు.

సమితి జయప్రదంగా కృషి సాగించడానికి పెక్కు సూచనలు చేసి "ఆర్థిక లక్ష్యాలతో పనిచేయడానికి ఆంధ్ర సేవకసంఘం అనేపేరుతో ఒక సంఘాన్ని ఎందుకు ఏర్పాటు చేయకూడదు: సంఘసేవకులు ఆర్థికంగా యిబ్బంది పడకుండా తమ విధులను నిర్వర్తించే నిమిత్తం వైజ్ఞానిక సమితి కొంత వేతనం కూడా యివ్వవచ్చు కదా?" అని అన్నారు.

వైజ్ఞానిక సమితి అధ్యక్షుడు శ్రీ వి. అప్పారావుగారు, కొంత రామమూర్తిగారిని సమితికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా కోరిన సందర్భంలో ప్రసంగిస్తూ విజ్ఞానశాస్త్రంలో పెద్ద చదువులకు ఇంగ్లండుకు పంపబడిన ఆంధ్రవిద్యార్థులకు ఈసమితిని నెలకొల్పాలనే ఉద్దేశం మొట్టమొదట కలిగిందని, వారు లండన్ లో ఒకసంఘం ఏర్పరచుకొని దానికి మాతృసంస్థను చెన్నపురిలో నెలకొల్పవలసిందిగా తమను అభ్యర్థించినారని తెలియజేశారు.

సమితి లక్ష్యాలు:— వైజ్ఞానిక, వ్యాపసాయిక, పారిశ్రామికాభివృద్ధికి ఆంధ్రదేశంలోని అన్ని సాధన సంపత్తులను వినియోగించడం; వైజ్ఞానిక, సాంకేతిక విషయాల ప్రచారానికి ఒక సంస్థను నెలకొల్పడం; పైచెప్పబడిన విషయాలలోను, ఆరోగ్యరక్షణకు సంబంధించిన విషయాలలోను ప్రజలను ఉత్తేజపరచడం; ఆంధ్రదేశాభివృద్ధికి ఐక్యంగా కృషి సాగించడానికి తగిన సదుపాయం కలుగచేయడం.

సర్ కొంత రామమూర్తిగారు తమ ప్రసంగక్రమంలో పారిశ్రామికాభివృద్ధి ప్రసక్తి తెచ్చి పార్థసారథి కమిటీ వారు ఈ విషయంలో తక్కువ సూచనలు చేసినారని అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి ప్రస్తుతం వున్న అవరోధాలను వివరించి వాటిని తొలగించడానికి మంచి సూచనలు చేసినారని పేర్కొన్నారు. పరిశ్రమదారులు సమధికోత్సాహంతో పనిచేయడానికి శాస్త్రవేత్తలు, సాంకేతిక పరిజ్ఞానం కలవారు ప్రభుత్వంతో సహకరించి కృషిచేయడం అవసరమని అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"నేడు రాజకీయంగా స్వాతంత్ర్యం ప్రాప్తించడంతో ఆర్థికంగా స్వాతంత్ర్యం సిద్ధించడానికి కూడా అవకాశం ఏర్పడింది. మన రాష్ట్రంలోనే మరికొన్ని ఇంజనీరింగ్ కాలేజీలను నెలకొల్పారు. రెండేండ్లలో ఏడాదికి 300 మంది వంతున ఇంజనీర్లు తయారవుతారు. కాగా, పాలిటెక్నిక్స్ లో వందలకొలది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఇక హైడ్రో ఎలెక్ట్రిక్ పవర్ అభివృద్ధికి ఇప్పుడు శ్రద్ధగా పరిశీలనలు జరుగుతున్నవి. దక్షిణాదిలో పెక్కు ఫ్యాక్టరీల స్థాపనకు నదవకాశమిచ్చిన పైకారా, మెట్టూరు, పాపనాశం పవర్ ప్రాజెక్టు లున్నవి. అయితే ఆంధ్రదేశంలో మచ్చుకయినా యిట్టి ప్రాజెక్టులేదు. ఈ కొరత త్వరలో తీరగలదు.

కృష్ణా, పెన్నారు, మాచ్ ఖండ్, తుంగభద్ర, రామపాదసాగర ప్రాజెక్టుల నిర్మాణంవల్ల ఆంధ్రదేశంలో యిప్పటివలె ఒకటి లేక రెండుయూనిట్లు కాక ప్రతివ్యక్తి వినియోగానికి నూరు మొదలు రెండువందల యూనిట్లవరకు విద్యుచ్ఛక్తి లభ్యం కాగలదు.

విద్యుచ్ఛక్తితో కుటీరపరిశ్రమలను నిర్వహించడంగురించి జపాన్, నార్వే, స్విట్జర్లాండ్ లవంటి చిన్న దేశాలనుంచి మనం నేర్చుకొనవలసిందెంతయినా కలదు."

పల్లెలలో విద్యుచ్ఛక్తి వినియోగానికి మార్గాలు చూపేనిమిత్తం ఒక నిపుణుల సంఘాన్ని నియమించడంవల్ల కలిగే ప్రయోజనాలను సర్ కొంత రామమూర్తిగారు వివరించారు.

ఆంధ్రదేశంలో ఖనిజ సంపత్తి విశేషంగా వున్నదని, విద్యుచ్ఛక్తి వినియోగించి, అకుంఠిత కార్యదీక్షతో కృషి సాగించినచో, ఆంధ్రదేశం భాగ్యైశ్వర్యాలు ఇనుమడింపగలవని, తద్వారా ఆంధ్రుల జీవన ప్రమాణం కూడా హెచ్చుకాగలదని అన్నారు.

వైజ్ఞానిక, ఆర్థిక ప్రణాళికలను పరిశీలించి, పరిశ్రమదారులకు సిఫారసుచేసేనిమిత్తం సమితి నిపుణులతో కొన్ని వర్గాలను ఏర్పరచాలని, పరిశ్రమల నెదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను పరిష్కరించడానికి టెక్నీషియన్ లనుకూడా నియమించాలని సూచించారు.

సమితి జయప్రదంగా కృషిని సాగించగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు, డాక్టర్ వి. వి. నారాయణస్వామి నాయుడు, శ్రీ జి. డి. నాయుడు ప్రభృతులు పంపిన సందేశాలను డాక్టర్ పి. శేషగిరిరావుగారు చదివి వినిపించారు.

శ్రీమతి బంగుటూరి సూర్యకుమారి "జనగణమన" గేయగానంతో సభ సమాప్తమయింది.

ఇండియా వైమానిక దళాదిపతి

మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 1—

మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో రాయల్ ఇండియన్ వైమానికదళాల నిర్మాణాన్ని పరిశీలించడానికిగాను, ఇండియాప్రభుత్వం రాయల్ ఇండియన్ వైమానిక దళాధిపతి మార్షల్ సర్ థామస్ ఎల్మ్ హెర్స్టు నవంబరు మూడవ తేదీన ఢిల్లీనుంచి బెంగుళూరుకు బయలుదేరుతున్నారు. బెంగుళూరునుంచి నవంబర్ ఐదవతేదీ ఉదయం విమానంలో తాంబరం రాగలరు.

చెన్నపురిలో ఆయన రెండురోజులు మకాం చేయగలరు.

ఈ పర్యటన సందర్భంలోనే బెంగుళూరు, నీలగిరి, కోయంబత్తూరు, పూనా, బొంబాయిలలో పర్యటన చేసిన నవంబర్ 18 వ తేదీకి తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

నిజాం ముస్లిములపై దౌష్ట్యాలు

తగుచర్య తీసుకోవాలని మిలిటరీ గవర్నర్ కు ముస్లిం నాయకుల వినతి

సికిందరాబాద్. నవంబర్ 1—

హైదరాబాద్ లోని అన్నివర్గాలకు ప్రాతినిధ్యం వహించగల ముస్లిం నాయకుల రాయబారవర్గం ఒకటి నేడు డాక్టర్ సయ్యద్ అబ్దుల్ లతీఫ్ నాయకత్వాన నేడు హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. యన్. చౌధురిని కలుసుకొని తమను ఎదుర్కొంటున్న కొన్ని కష్టాలను పేర్కొంటూ, వాటిని తక్షణం తీర్చవలసిందిగా కోరుతూ ఒక మెమొరాండమును సమర్పించింది.

కొన్ని జిల్లాలలో, ముఖ్యముగా బీర్, ఉస్మానాబాద్ జిల్లాలలో విద్రోహులు కొందరు ముస్లిముల ఇండ్లను తగులబెట్టి, హత్యగావించి, కొన్ని ప్రాంతాలలో ఒక్క ముస్లిం పురుగైనా లేకుండా చేసిన సంగతి వివరించి, ఇట్టి మారుకకృత్యాల నుంచి ముస్లిములను రక్షించవలసిందిగా ఈ రాయబారవర్గం మిలిటరీ గవర్నర్ ను అర్థించింది.

విచక్షణా రహితంగా ముస్లిములను అరెస్టు చేస్తూ వుండడంవల్ల, దృఢకాయులైన ముస్లిములందరు అనుమానించ బడుతున్నారని, తుదకు వారు రైళ్ళలో ప్రయాణం చేయడంకూడా చాలా కష్టంగా వున్నదని ఈ మెమొరాండంలో వివరించబడింది.

ఇట్టి కల్లోల పరిస్థితుల కారణంగా, రాజకీయంగా, ఆర్థికంగా తమ భావి కార్యక్రమాన్ని నిర్ణయించుకొనడానికి ముస్లిములకు అవకాశం లేకుండా వున్నదని, ముస్లిముల పట సానుభూతితో ప్రభుత్వం వ్యవహరించాలనికూడా ఈ మెమొరాండంలో పేర్కొనబడింది.

కల్లోలానికి గురియైన ముస్లిములకు సహాయం చేసేందుకై ఒక ఆర్తరక్షణ సంఘాన్ని నియమించాలని, నిర్దోషులని తేలిన ముస్లిం ఖైదీలను విడుదల చేయాలని కూడా అర్థించబడింది.

(యు. పి. ఐ)

నిజాం ఆర్థికస్థితి

ఆర్థిక సలహాదారు వివరణ

హైదరాబాద్, నవంబర్ 1—

"హైదరాబాద్ ఆర్థికస్థితి దృఢంవున్నదనడానికి సందేహంలేదు. సంస్థానంలోగల సాధనసంపత్తిని సద్వినియోగంచేసుకొని, సాధ్యమైనంత ప్రతిఫలాన్ని అనుభవించడానికి హైదరాబాద్ ఆర్థిక సంపత్తిని సక్రమపద్ధతులలో వినియోగించడం ఒకటే అవసరం." అని హైదరాబాద్ ప్రభుత్వ ఆర్థిక సలహాదారు ప్రొఫెసర్ యస్. కె. అయ్యంగార్ నేడు పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నారు.

గ్రామీణులకు, రైతులకు అత్యధికలాభాన్ని చేకూర్చగలవిధంగా ఆర్థిక సంపత్తిని వినియోగించడం చాలా ముఖ్యమైన విషయమని, బడ్జెట్ తరుగు, మిగులును సరిపుచ్చడం అంతముఖ్యమైన విషయంకాదని కూడా అయ్యంగార్ అన్నారు.

లాయిక్ ఆలీ దుబారా

ప్రతిఫలం లవలేశమైనా రావడానికి అవకాశం లేని కొన్ని ప్రణాళికలకు — అనగా ప్రచారం, అదనపు పోలీసుదళాలు, సైనిక దళాల అభివృద్ధికి రాజకీయ కార్యక్రమాలకు చాలా డబ్బును లాయిక్ ఆలీ మంత్రివర్గం ఖర్చుచేసిందని ఈవిధంగా ప్రజలకు తిండి సమకూర్చడానికిగాక యుద్ధ నిర్వహణకే అది ప్రాధాన్యమిచ్చి వ్యవహరించడంచేత, ఇప్పుడు అనవసరమైన ఖర్చులను తగ్గించినంత మాత్రాన ఈ సమస్య తీరబోదని వివరిస్తూ అయ్యంగార్ ఇంకా ఇలా అన్నారు:

"సంస్థాన ప్రజల పురోభివృద్ధికి, జీవన వ్యయాభివృద్ధికి దోహదమివ్వగల ప్రణాళికల కోసం ఇక ప్రభుత్వం ధారాళంగా ఖర్చు చేయవలసి వుంటుంది."

"ఫ్యాక్టరీ కార్మికులు సమీకరించబడలేదు. ఇది అసలు ప్రధాన సమస్యగా లేనేలేదు. అయితే, సంస్థానంలో దాదాపు మూడువంతుల వ్యవసాయంమీదనే బ్రతుకుతున్నవి కనుక వ్యవసాయ కార్మికుల సమస్య ఇక్కడ అత్యంత ప్రధానమైనది. సహకార సంఘాలద్వారా బ్యాంకులద్వారా వారి స్థితిగతులను చక్కబరచడానికి అవసరమైన కార్యక్రమాన్ని అమలు జరపడం ముఖ్యం. ఇవి దీర్ఘ కాలిక ప్రణాళికలే అయినప్పటికీ, వాటిని అమలు జరుపడం అత్యవసరం."

(యు. పి. ఐ.)

లియాకత్ ఆరోపణలకు "టైమ్స్" జవాబు

లండన్, నవంబర్ 1—

హైదరాబాద్ ప్రస్తుత పరిస్థితులపై పాకిస్థాన్ ప్రధాని బ్రాడ్ కాస్టులో చేసిన ఆరోపణలకు తక్షణం సమాధాన మివ్వడం అవసరమని వివరిస్తూ లోరీ పత్రిక "టైమ్స్" నేడు సంపాదకీయం వ్రాసింది.

హైదరాబాద్ సంస్థానంలో హత్యలు, లూటీలు అంతులేకుండా సాగుతున్నవని, సంస్థాన వార్తపై "ఉక్కుతెర" విధించబడిందని లియాకత్ ఆలీఖాన్ చేసిన ఆరోపణలకు టైమ్స్ పత్రిక సమాధాన మిచ్చింది.

హైదరాబాద్ లో మిలిటరీ ప్రభుత్వ పరిపాలనను హర్షిస్తూ కమ్యూనిస్టులు కల్లోలాన్ని రేకెత్తిస్తున్న కొన్ని ప్రాంతాలలో తప్ప మిగతా సంస్థానమంతటా పూర్తిగా శాంతిభద్రతలు నెలకొల్పబడినవని వ్రాసింది.

(కిందటివారం టైమ్స్ పత్రిక విలేఖరిపంపిన వార్తలో కూడా మత, వర్గ, వర్ణ విభేదాలకు తావు యివ్వకుండా నిష్పక్షపాతంగా మిలిటరీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్లు వివరించబడింది. (యు పి.ఐ)

స్వామీజీ అస్వస్థత

బొంబాయి, నవంబర్ 1—

స్వామి రా... ఉత్సవాలలో పాల్గొనడానికై నేపా లక్నో వెళ్లదలచిన స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ సుస్తీగా వుండడంచేత విమానంలో హైదరాబాద్ కు తిరిగి వెళ్లారు.

(యు. పి. ఐ.)

శ్రీ కె. యం. మున్షి

ఏజెంట్ జనరల్ పదవినుంచి తొలగించమని విజ్ఞప్తి

సర్దార్ పటేల్ తో సమాలోచన

బొంబాయి, నవంబర్ 1—

హైదరాబాద్ లోని ఇండియా ఏజెంట్ జనరల్ శ్రీ కె. యం. మున్షి నేడు ఇండియా తాత్కాలిక ప్రధాని, స్టేట్సుశాఖా మంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను కలుసుకొని, తన ఉద్యోగానికి రాజీనామా చేయడానికి సమ్మతించవలసిందని కోరినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చిన అగాయదు శ్రీ మున్షీ సుస్తీగా వుంటున్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

సెప్టెంబర్ 18 వ తేదీన హైదరాబాద్ పై ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యను తీసుకొన్నప్పటినుంచి సంస్థానంలో సంభవించిన పరిస్థితులను గురించి నేడు సర్దార్ పటేల్ కు శ్రీ మున్షీ ఒక నివేదిక సమర్పించినట్టుగా తెలుస్తున్నది.

ఏ లక్ష్యసాధనకై తన నియామకం జరిగిందో, ఆలక్ష్యం పూర్తిగా సిద్ధించినందున తిరిగి బొంబాయి హైకోర్టులో ప్లీడర్ వృత్తిని కొనసాగించుకొనడం తనకు వాంఛనీయమని, అందుచేత తనను ఆ పదవి నుంచి తొలగించవలసిందని సర్దార్ పటేల్ ను శ్రీ మున్షీ కోరినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ లో ఇండియా ఏజెంట్ జనరల్ కార్యాలయం, ఆ పదవి ఇప్పటికీ యధాపూర్వం వలెనే వున్నప్పటికీ, తన కింద పనిచేస్తున్న ఉద్యోగులు చాలామంది ఇతర ప్రాంతాలకు బదిలీ చేయబడినారనీకూడా ఈ సందర్భంలో శ్రీ మున్షీ వివరించినాడట.

లాయిక్ ఆలీ మంత్రివర్గం రికార్డులు

నూతిలో దొరికిన వైనం

సికిందరాబాద్, నవంబర్ 1—

సికిందరాబాద్ కు సమీపంలోవున్న బన్సిలాల్ పేటలోని ఒక నూతిలో పోలీసులకు దొరికిన (అంతకుపెరిలో) లాయిక్ ఆలీ మంత్రివర్గ చర్యలకు సంబంధించిన రికార్డులు వున్నట్లు తెలుస్తున్నది.

ఈ నూతిలోని నీళ్ళంతని తోడి పారబోయగా, పోలీసులకు ఎనిమిది కత్తులు, ఆరు బల్లెములు, 4 బాకులు, 10 శిరస్త్రాణాలు, రజాకార్ల యూనిఫారాలు ఎనిమిది దొరికినవి. (యు. పి. ఐ)

ప్రచారకశాఖ రద్దు

హైదరాబాద్, నవంబర్ 1—

నిజాం ప్రభుత్వం ధనసహాయంతో జిల్లాలలో ప్రభుత్వంతరఫున ఇంతవరకు ప్రచారంచేస్తున్న హైదరాబాద్ ప్రచారకసంఘాన్ని రద్దు చేస్తూ మిలిటరీ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీ చేసింది. ఈ సంఘంలో చాలావరకు అనధికారులు వున్నారు. సంస్థానమంతటా ఈ సంఘానికి 76 ఉపశాఖలున్నవి, కేంద్రసంఘానికి ఏడాదికి అయిదువేలు, జిల్లాసంఘాలకు ఒక్కొక్కదానికి నెలకు 125 రూపాయలు, తాలూకా సంఘాలు ఒక్కొక్కదానికి నెలకు 50 రూపాయలు విరాళంగా ఇంతవరకు నిజాం ప్రభుత్వం యిస్తున్నది. ఈ సంఘంలో 12 మంది మహమ్మదీయేతరులు, ఆరుగురు ముస్లిములు, ఆరుగురు కార్యకర్తలు వున్నారు. (యు. పి. ఐ)

ఖజానా కాపలాదార్లు

అరబ్బుల తొలగింపు

హైదరాబాద్ లోని ఖజానా కాపలాదారులుగా ఇంతవరకు పనిచేస్తున్న అరబ్బులను తొలగించి వారి స్థానాలలో ఇండియన్ సైనికులు నియోగించబడినారు. ఇదేవిధంగా హైదరాబాద్ స్టేట్ బ్యాంకి కావలాదారులుకూడా తొలగించబడి వారిస్థానాలలో ఇండియన్ సైనికులు ఆ పదవులకు నియోగించబడినారు.

సంస్థానంలోని తదితర ప్రాంతాలలో కూడా ఇదే విధంగా అరబ్బులు ఆప్తసులు కూడా ఇట్టి పదవులనుంచి తొలగించబడగలరని తెలుస్తున్నది.

యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి కుమార్తె శ్రీమతి పద్మజానాయుడు, హైదరాబాద్ నగరంలోని మరొక నలుగురు పెద్దలు కలిసి హైదరాబాద్ కల్లోలంలో నష్టం పొందిన వారికి సహాయం చేయడానికిగాను విరాళాలు పంపవలసిందిగా వినతిచేస్తూ నేడొక ప్రకటన చేశారు.

మరికొన్ని జిల్లాలలో మిలిటరీ గవర్నర్ పర్యటన

సికిందరాబాద్, నవంబర్ 2—

హైదరాబాద్ సంస్థానంలోని అన్ని జిల్లాలలోను పర్యటనచేసి పరిస్థితులన్నింటిని స్వయంగా తెలుసుకోవాలన్న తలంపుతో ఇంకా మిగిలివున్న గుల్బర్గా, రాయచూర్, మహబూబ్ నగర్ జిల్లాలలో నవంబరు 4, 5 తేదీలలో మిలిటరీ గవర్నర్ చౌధురీ పర్యటన చేయనున్నారు.

ఇంతకు పూర్వం నల్లగొండ, ఔరంగాబాద్, వరంగల్ జిల్లాలలో మిలిటరీ గవర్నర్ పర్యటన చేశారు.

బేరారు యువరాజు

బేరారు యువరాజు నిన్న బొంబాయిలో సర్దార్ పటేల్ తో సంభాషించి నేడు హైదరాబాద్ వచ్చారు.

బొంబాయి చర్చలు

స్వామీజీ సంతృప్తి

సికిందరాబాద్, నవంబర్ 2—

సుస్తీగా వుండడంచేత లక్నో వెళ్ళకుండా స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ సరాసరి ఇక్కడికి వచ్చాడు.

బొంబాయిలో సర్దార్ పటేల్ తో తాను జరిపిన సమాలోచనలు సంతృప్తికరంగావున్నట్టు ఆయన భావిస్తున్నారని ఆయనకు సన్నిహితులైనవారు అంటున్నారు.

బొంబాయిలో ప్రముఖ సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ తో స్వామీజీ సంభాషించారు. ఈ సమయంలో హైదరాబాద్ సోషలిస్టు నాయకుడు మాధవసింగ్ కూడా వున్నారు.

తాత్కాలిక ప్రభుత్వం ప్రసక్తే రాలేదట

హైదరాబాద్ లో తాత్కాలిక ప్రభుత్వం నిర్మాణ ప్రసక్తి బొంబాయి చర్చలలో రాలేదని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం అక్టోబర్ 29 తేదీన చేసిన రాజకీయ తీర్మానం హర్షించబడిందని కూడా తెలుస్తున్నది.

ఆంధ్రవిద్యార్థి కాంగ్రెస్ మహాసభలు

విజయవాడలో నవంబరు రెండవవారంలో

విజయవాడ, నవంబర్ 1—

"చతుర్థ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు విజయవాడలో నవంబర్ 14, 15, 16 తేదీలలో జరుగును. మహాసభలకు ఇండియన్ యూనియన్ విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్, తమిళరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజనాడార్, మద్రాస్ రెవిన్యూమంత్రి కళా వెంకటరావు, ప్రకాశం పంతులు, కల్లూరి సుబ్బారావు, అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షులు రవీంద్రవర్మగార్లు ఆహ్వానించబడిరి. గనుక స్థానిక సంఘములు తమ సభ్యత్వపుచీట్లను (రుసుముతోసహా) నవంబర్ 8 వ తేదీలోపుగా రాష్ట్ర కార్యాలయమునకు పంపవలయునని కార్యదర్శి శ్రీ కాన్ను కృష్ణ వ్రాస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం విజయవాడ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్రఅధ్యక్షులు యన్. వి. యన్. ప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగింది. ప్రధాన కార్యదర్శి కాన్ను కృష్ణగారు ప్రవేశపెట్టిన జమాఖర్చులు అంగీకరించిన మీదట అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకొనబడినందుకు సంతోషిస్తూ తీర్మానం చేయబడింది.

చతుర్థ ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెస్ మహాసభలు విజయవాడలో నవంబర్ మాసములో జరుపుటకు తీర్మానిస్తూ, అందులకు వలయు ప్రయత్నము లన్నియు చేయుటకు ప్రధాన కార్యదర్శి కాన్ను కృష్ణగారికి అధికార మివ్వడానికి నిర్ణయించారు:

జాతీయ విద్యార్థిసంఘం

రేలంగి, నవంబర్ 1—

"అఖిలభారత విద్యార్థికాంగ్రెసు మహాసభలు బెంగుళూరులో జరిగినవి. అందు "విద్యార్థి కాంగ్రెసు" అనుపేరు మార్చివేసి "జాతీయ విద్యార్థిసంఘము" యనునామముతో వ్యవహరించుటకు తీర్మానించియున్నారు. రాజకీయములతో ఈ సంఘమునకు సంబంధములేదు. విద్యార్థుల కందరికి పార్టీతో సంబంధము లేనటువంటి ఈ సంఘం నిర్మించబడినది. ప్రతిపార్టీ విద్యార్థి ఇందులో సభ్యులుగా చేరవచ్చు నని రేలంగి విద్యార్థి సంఘకార్యదర్శి వ్రాస్తున్నారు.

కరాచీ రేడియో స్టేషన్ కు ప్రారంభోత్సవం

కరాచీ, నవంబర్ 1—

కరాచీ రేడియో స్టేషన్ లో పది కిలోవాట్ల మీడియమ్ ట్రాన్స్ మిటర్ ను నెలకొల్పిన సందర్భంలో పాకిస్థాన్ ప్రభుత్వ బ్రాడ్ కాస్టింగ్ శాఖామంత్రి ఖ్వాజా షహాబుద్దీన్ ప్రారంభోత్సవం జరిపారు. ఇంతవరకు కరాచీ రేడియో స్టేషన్ లో తక్కువ పవర్ గల ట్రాన్స్ మిటర్ మాత్రమే పనిచేస్తున్నది. త్వరలోనే పాకిస్థాన్ లోని వివిధ ప్రాంతాలలో రేడియో స్టేషన్లను నెలకొల్పడానికి ఇది నాందివాచకమని ఖ్వాజా షహాబుద్దీన్ పేర్కొన్నారు.

సర్దార్ పటేల్ తో బరోడా రాయబారవర్గం చర్చ

బొంబాయి, నవంబర్ 1—

బరోడా కాంగ్రెసు అధ్యక్షుడు సి. సి. సుతారియా నాయకత్వాన బరోడా కాంగ్రెసు నేతల రాయబారవర్గం నేటి సాయంత్రం సర్దార్ పటేల్ ను కలుసుకొని, బరోడా రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలను గురించి చర్చించింది.

జనవరిలో బరోడా రాజ్యాంగపరిషత్తు సమావేశం ప్రారంభం కాగలదని, ఫిబ్రవరి నెలనుంచి దాని కార్యక్రమం ప్రారంభంకాగలదని, బరోడా స్వతంత్రంగా వుండవలెనో లేక మహాగుజరాత్ రాష్ట్రంలో చేరవలెనో రాజ్యాంగ పరిషత్తునిర్ణయించగలదని సర్దార్ పటేల్ తో మాట్లాడి వచ్చిన పిమ్మట శ్రీ సుతారియా అన్నారు.

ఇండోర్ మహారాజా

న్యూయార్క్, నవంబర్ 1—

ఇండోర్ మహారాజా తన సతీమణితోను (అమెరికన్ వనిత), యిద్దరు పిల్లలతోను కలిసి ఇక్కడనుంచి లండన్ కు విమానంలో వెళ్ళారు. లండన్ నుంచి ఆయన ఇండియా వెళ్తారట. వెళ్లేముందు ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఆరోగ్య కారణాలవల్ల విశ్రాంతి తీసుకొనే నిమిత్తం తాను అయిదునెలలపాటు అమెరికాలో గడిపానని ఆయన చెప్పారు.

తిరిగి రజాకార్ల దాడి

ఇరువురి హత్య

సికిందరాబాద్, నవంబర్ 2—

ఇక్కడికి 15 మైళ్ల దూరంలోవున్న బిలాపూర్ లోని హిందువుల గృహాలపై కొందరు దాడి చేసిన సందర్భంలో జరిగిన పోరాటంలో ఇద్దరు మరణించారు. నలుగురికి గాయాలు తగిలినవి. దాదాపు 10 వేల రూపాయల ఆస్తి దోచుకొనబడింది.

దాడిచేసినవారు రజాకార్లని భావించబడుతున్నది.

ఈ సంగతి తెలియగానే స్టేట్ కాంగ్రెసు నాయకుడు డాక్టర్ మేల్కోటే బయలుదేరి అక్కడికి వెళ్లారు.

మద్రాసు సిటీ ఇంప్రూవ్ మెంట్ ట్రస్ట్ ఆక్టు, 1945 లో 47 వ సెక్షన్ కింద

నోటీసు

వాల్టేర్ రోడ్ ప్రాంతం ఇంప్రూవ్ మెంట్ స్కీము

ఈ క్రింది షెడ్యూల్ లో వర్ణించిన సరిహద్దులలోపునగల ప్రాంతం అభివృద్ధి విషయంలో మద్రాసు సిటీ ఇంప్రూవ్ మెంట్ ట్రస్టీల బోర్డువారు ఒక ఇంప్రూవ్ మెంట్ స్కీమును ఏర్పరచినట్లు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

2. ఈ స్కీమునుగురించి అన్ని వివరాలను ఈ క్రింది డాక్యుమెంట్లతోసహా నం. 180, మౌంట్ రోడ్ (ఫస్ట్ ఫ్లోర్) మద్రాసు-2 విలాసంతో వున్న బోర్డు కార్యాలయంలో కార్యాలయం పని చేసే రోజులలో ఏరోజునైనా కార్యాలయం పని చేయువేళలలో (ఉదయం 11 గంటలకు, సాయంకాలం 5 గంటలకు మధ్యన) తప్ప ఉచితంగా పరిశీలించవచ్చును.

(ఎ) ఈ స్కీము డ్రాఫ్టు ప్లానులు.

(బి) ఈ స్కీమునుగురించిన ప్రాంతం తాలూకు మ్యాప్.

(సి) ఈ సందర్భంలో తీసుకోదలచిన భూమినిగురించిన ఒక స్టేట్ మెంటు.

(డి) ఇలా తీసుకునే భూమి విషయంలో బెటర్ మెంట్ ఫీజు విధింపునుగురించి ఒక స్టేట్ మెంటు.

3. పైనున్న 2 వ పేరాలో (ఎ) మొదలు (డి) వరకు తెలిపిన డాక్యుమెంట్ల కాపీలను బోర్డ్ చెయిర్మన్ కు రెండు రూపాయలమాత్రం చెల్లించి పొందవచ్చును. ఈ స్కీములో ఒక భాగమైన నం. 2 ప్లాను తాలూకు ఒక కాపీనికూడా మూడు రూపాయలమాత్రం చెల్లించి పొందవచ్చును.

4. ఈ స్కీములోగల ప్రతిపాదనల విషయంలో ఎవరికైనా అభ్యంతరాలున్నచో, వాటిని వారు లిఖితరూపంగా 1949 జనవరి 5 వ తేదీని గాని, అంతకు ముందుగాగాని పంపితే వాటిని బోర్డు చెయిర్మన్ స్వీకరిస్తారు.

షెడ్యూలు

ఈ ప్రాంతం సరిహద్దులు:

ఉత్తరాన, ఆర్. ఎస్. నెంబర్లు. 1594/14, 12, 2, 41, 17, 29, 30, 31, 36, 39 అఫ్ మైలాపూర్.

తూర్పున సుల్లివాన్స్ రోడ్,

దక్షిణాన ఆలివర్స్ రోడ్,

పశ్చిమాన వాల్టేర్ రోడ్

1948 అక్టోబర్ 18 వ తేదీని మద్రాసు సిటీ ఇంప్రూవ్ మెంట్ బోర్డ్ అఫ్ ట్రస్టీల తరఫున నా సంతకంతో జారీచేయబడినది.

కె. కె. [illegible]

ఛార్జ్ ఆఫీసర్

గనోక్విన్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

స్థానిక కార్యాలయాలు:

ఎస్ప్లనేడ్, ఎగ్మూరు, తిరువల్లిక్కేణి, మౌంట్ రోడ్, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పురశవాకం, రాయపురం.

చెన్నరాజధానిలోను, అన్ని ముఖ్యకేంద్రాలలోను, బొంబాయిలోను, బ్రాంచిలు, పేఆఫీసులు కలవు.

జారీచేయబడిన, చందావేయబడిన మూలధనం	రు. 78 60,000
కాల్డ్ అప్ మూలధనం	రు. 58,00,000
రిజర్వ్ ఫండ్	రు. 62,00,000

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించబడును.

ఎస్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

తిలక్ మిస్కి

ఇంగువ

గడియారం మార్కు

కర్పూరం - మెంతాలి

వామపువ్వు

పచ్చ కర్పూరం

సరసమైన ధరలకు హోల్ సేల్ గాను

రిటెయిలుగాను

సప్లయి చేయబడును

గోపాల్ జీ చాంపక్షీ అండ్ కంపెనీ,
80, గోవిందప్ప నాయక్ వీధి,
జి. టి. మద్రాసు.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express." Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 261
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: గురువారం
4-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అభినవ ధర్మరాజు

పాట్నా, నవంబర్ 2—
దీపావళినాటి రాత్రి జూదంలో తన వద్దనున్న పైకం పూర్తిగా పోగా, తుదకు తన భార్యను ఒడ్డి, ఆమెనుకూడా ఒక ముస్లిం జూదరి ఓడిపోయినాడని పాట్నాకు శివారుగ్రామమైన పహారీనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

తాజా వార్తలు

పారిస్, నవంబర్ 3—
ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటి మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సమావేశంలో ఉపన్యసిస్తారని అధికారరీత్యా ప్రకటించబడింది.

నిన్నరాత్రి పారిస్‌నుంచి కైరోకి విమానంలో బయలుదేరి వెళ్ళవలసిన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, వాతావరణం సరిగా లేకపోవడంవలన నేటిమధ్యాహ్నంవరకు పారిస్‌నుంచి బయలుదేర లేదు.

మిస్టర్ ట్రూమన్ తిరిగి అమెరికా ప్రెసిడెంట్ కానున్న సూచనలు

ఇదివరలో చెప్పబడిన రాజకీయ జోస్యాల వైఫల్యం

ఎరల్ వారెన్, థామస్ డ్యూయి

న్యూయార్కు, నవంబర్ 3—
అమెరికన్ అధ్యక్షపదవికి నిన్న జరిగిన ఎన్నికలలో నేటి పుదయం 9-15 గంటలవరకు (ఇండియా టైము 2-45 నిమిషాలు) తేలిన లెఖ్ఖల ప్రకారం ట్రూమన్ గెలుపొందుతున్నాడు. డ్యూయీ నెగ్గగలడని జోస్యం చెప్పినవారందరికీ విస్మయం కలుగుతున్నది.

ఎలక్టరల్ వోట్ల లెక్కింపులో ట్రూమన్‌కు 28 రాష్ట్రాలలో 292 ఎలక్టరల్ వోట్లు, డ్యూయీకి 16 రాష్ట్రాలలో 201 ఎలక్టరల్ వోట్లు వచ్చాయి.

ఇంతవరకు జరిగిన లెక్కింపులో ట్రూమన్‌కు 1,05,10,000 పాప్యులర్ వోట్లు (మామూలు వోట్లు). డ్యూయీకి 1,52,50,000 వోట్లు వాలెస్‌కు 5,67,800 వోట్లు వచ్చాయి.

అధ్యక్షుని ఎన్నిక ఎలక్టరల్ వోట్లను బట్టి నిర్ణయమౌతుంది. అమెరికాలోని 48 రాష్ట్రాలలో మొత్తం ఎలక్టరల్ వోట్లు 532. వీటిలో అధ్యక్షుడయేవాడికి 266వోట్లకు తక్కువ రాకూడదు.

ప్రెసిడెంటు ట్రూమన్‌కు వ్యతిరేకంగా డెమోక్రాటిక్ పార్టీ కుడిపక్షం వారితరపున పోటీ చేస్తున్న థర్మోండ్‌కు అలబామా, దక్షిణ కెరోలినా మొదలైన దక్షిణ రాష్ట్రాలలో 18 ఎలక్టరల్‌వోట్లు వచ్చాయి.

న్యూయార్కు రాష్ట్రంలో పోటీ అతి తీవ్రంగా జరుగుతున్నదని న్యూయార్కు "టైమ్సు" పత్రిక ప్రకటించింది. సుమారు 2,580 వోట్ల తేడాతో ఇక్కడ నిర్ణయం కాగలదనికూడా ప్రకటించింది.

న్యూయార్కు రాష్ట్రంలో నేటి పుదయం లెక్కల ప్రకారం ట్రూమన్‌కు 13,82,547 వోట్లు, డ్యూయీకి 13,65,255 వోట్లు, వాలెస్‌కు 3,105 వోట్లు వచ్చాయి.

ఇరవై సంవత్సరాలలో అధ్యక్షపదవికి ఎన్నికలలో ఇంత సంరంభం ఎన్నడూ జరగలేదనీ, అయితే ఇంత ప్రశాంతంగాకూడా ఎన్నడూ జరగలేదనీ న్యూయార్కు పోలీసువారన్నారు.

రిపబ్లికన్ పార్టీ తరపున ఉపాధ్యక్షుడుగా పోటీ చేస్తున్న ఎర్ల్ వారెన్ రాష్ట్రం కాలిఫోర్నియాలో డ్యూయీకి ఎక్కువ వోట్లుపడుతున్నాయి.

పెన్సిల్వేనియాలో 35 ఎలక్టరల్ వోట్లు గవర్నరు డ్యూయీకే వచ్చినట్లు కనిపిస్తుంది.

డ్యూయీకి విజయం కలిగితే ఈ వేళ ఉత్సవం జరుపుకోవాలని ఆశించినవారు దానిని ఒక రోజు వాయిదా వేసుకున్నారు.

పొద్దుపోయేసరికి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన నేరానికి ఒకడు మాత్రమే అరెస్టు చెయ్యబడడం జరిగి, వోట్లు వెయ్యడం ప్రశాంతంగా జరిగినట్లు తెల్లమవుతున్నది.

డెమోక్రాట్, రిపబ్లికన్‌పార్టీల ప్రధాన కార్యాలయాలలో అమిత కోలాహలంగా వుంది. నిన్నటివరకు అత్యుత్సాహంగావున్న రిపబ్లికన్ పార్టీ కార్యాలయంలో దిగులు ప్రవేశించింది.

ఏమైనా, వోట్ల లెక్కింపు పూర్తి అయేవరకు ఏమి చెప్పడానికి వీలుకాదని పరిశీలకులు అంటున్నారు.

ఉదయం 11 గంటలకు పోలింగ్‌స్టేషన్లు తెరువబడిన రెండు గంటలలో, న్యూయార్కులో వున్న 3,323,520 ఓటర్లలో నూటికి 15 వంతుల మంది పోలింగ్‌స్టేషన్‌కు వెళ్ళి తమ ఓటనువేసి వచ్చారు. మరి రెండుగంటలయ్యేసరికి మాన్

(మిగతా 2 వ పేజీలో)

ప్రెసిడెంట్ ట్రూమన్

'కురువృద్ధుడు'

రోచెస్టర్ (న్యూయార్కు), నవంబర్ 2—
అమెరికన్‌లలో వయోవృద్ధుడైన (107 సంవత్సరాలు) జేమ్సు హారమ్ నేడు 32 వ సారి ప్రెసిడెంట్ ఎన్నికలలో ఓటు చేశాడు. ఇతడు అమెరికా అంతర్యుద్ధంలో పాల్గొన్నవాడట. ఈ మధ్యనే పెద్ద జబ్బు చేసినా నక్కనోట గడ్డకొట్టి డ్యూయీకి తన ఓటు వేశాడు.

సెనేట్ ఎన్నికలలో డెమోక్రాట్లదే పైచేయి?

న్యూయార్కు, నవంబర్ 3—
అమెరికా అధ్యక్ష ఎన్నికలతోబాటు జరుగుతున్న సెనేట్ ఎన్నికలలో, పది ప్రముఖ పరగణాలలో డెమోక్రాటిక్‌పార్టీ అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు వస్తున్నట్లు తెలుస్తున్నది.

డెమోక్రాటిక్‌పార్టీ అభ్యర్థులు ఈసారి ఎలాగైనా, సెనేట్‌లో రిపబ్లికన్లకన్న ఎక్కువ మెజారిటీని సంపాదించాలని గట్టిప్రయత్నం చేస్తున్నారు.

టెన్నెసీలో పోటీచేసిన రిపబ్లికన్ అభ్యర్థి మిస్టర్ బి. కారాల్ రీస్ ఓడిపోయాడు.

కాంగ్రెసు కోసం జరుగుతున్న ఎన్నికలలో సెనేట్‌లో 36 స్థానాలు, ప్రతినిధులసభలో 435 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నవి. ఇందులో వున్న పది ప్రముఖ స్థానాలలోను ఆరుస్థానాల రిపబ్లికనుల చేతుల్లో వున్నవి.

ఓక్లహామాలో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి గవర్నర్ రాబర్టు నెగ్గాడు. ఈ స్థానం ఇదివరకు రిపబ్లికనుల చేతిలో వుండేది.

తీవ్రమైన పోటీ

తొలి వార్తలు

న్యూయార్కు, నవంబర్ 2—
అమెరికా అధ్యక్షపదవికి జరిగిన ఎన్నికలలో పెద్ద నగరాలలో అనేకమంది వోటర్లు పాల్గొన్నట్టు వార్తలు వస్తున్నవి. ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీ తరపున ప్రెసిడెంట్ ట్రూమన్, రిపబ్లిక్ పార్టీ తరపున థామస్‌డ్యూయీ ఇద్దరూ తీవ్రంగా పోటీ చేస్తున్నసంగతి పాఠకులకు విదితమే. ఈ సందర్భంలో 5 కోట్లమంది అమెరికన్ ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు వెళ్ళినట్టు తెలుస్తున్నది.

ఓటింగ్ ప్రారంభమైన తరువాత కొంతసేపటి వరకు ఉభయపక్షాలవారు కూడా సంతోషంగా వున్నట్టు కనబడ్డారు.

'దేశానికి గొప్ప ముప్పు'

ఇన్‌ఫ్లేషన్ ప్రమాదంపై పటేల్ సందేశం

పారిశ్రామిక రంగంలో సహకారానికి విజ్ఞప్తి

బొంబాయి, నవంబర్ 2—
"మన జాతిచరిత్రలో ఇది మహా విషమసమయం. జాతి మనుగడకే ముప్పు దాపురించిన సమయంలో ప్రదర్శితమయ్యే సమైక్యత, శక్తి, సామర్థ్యం, జాగరూకత మాత్రమే ఈ ఆపదను తప్పించి, మనలను ఒడ్డెక్కించగలవు." అని సర్దార్ వల్లభాయి పటేల్ తాను ఢిల్లీ వెళ్లడానికి నాగపూర్‌కు బయలుదేరే సందర్భంలో బొంబాయి పౌరులకు ఒక సందేశాన్ని పంపించారు.

ఇతోధికంగా ఉత్పత్తిని కొనసాగించడానికి, ధరలను తగ్గించడానికి సంయుక్తంగా పాటుపడుతూ సకల భారతదేశానికి ఆదర్శప్రాయంగా వ్యవహరించవలసిందని బొంబాయి పారిశ్రామికులకు, కార్మికులకు సర్దార్ పటేల్ విజ్ఞప్తిచేశారు.

సర్దార్ ఇంకా ఇలా అన్నారు:

"బొంబాయినగరాన్ని వదలివెళ్లే ముందు బొంబాయి పౌరులు నది మాసాల తరువాత ఆరోగ్యంతో తిరిగివచ్చినప్పుడు ప్రదర్శించిన ప్రేమానురాగాలకు నా కృతజ్ఞతను తెలియ పరుస్తున్నాను. జన్మదినోత్సవం సందర్భంలో వారు చూపిన భక్తి, శ్రద్ధలు, గౌరవ ప్రపత్తులు నాకెంతో ఆనందాన్ని చేకూర్చినవి. ఇది చిరస్మరణీయమైన సంఘటన ఇక్కడ ఇంత స్వల్పకాలం మాత్రమే వుండవలసివచ్చినందుకు అస్వస్థత కారణంగా, చూడదలచుకున్నవారందరిని చూడలేకపోయినందుకు, స్వాగతానదలచిన అన్ని సందర్భాలకు హాజరుకాలేనందుకు మాత్రమే నేను విచారిస్తున్నాను. భారతీయ వాణిజ్యమండలివారు ఏర్పాటుచేసిన సన్మాన సభకు హాజరుకాలేకపోయినందుకు, దానిని రద్దుచేయవలసివచ్చినందుకు, అందువల్ల ఆ సంస్థ ఉద్యోగులను, అక్కడకు ఆహ్వానించబడిన ప్రముఖులనూ కలుసుకోజాలనందుకు నేను ఎంతో చింతిస్తున్నాను.

ప్రస్తుతంలో మనదేశం ఎదుర్కొంటున్న క్లిష్టపరిస్థితిలో నేను చెప్పదలచుకున్నది ఏమిటో ప్రజలకు అందరికీ తెలును.

సకల భారతదేశానికి ఆదర్శప్రాయంగా వ్యవహరించవలసిందని బొంబాయి పౌరులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దేశస్వాతంత్ర్య పోరాటంలో బొంబాయినగరం ఎప్పుడూ అగ్రగామిగా నిలిచింది.

ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి జరుగుతున్న పోరాటంలోకూడా బొంబాయినగరం పూర్వగౌరవాన్ని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. ప్రస్తుతం మనజాతి చరిత్రలో మహావిషమ సమయం. ఒక జాతిమనుగడకే ముప్పునంభవించిన సమయంలో ప్రదర్శితమయ్యే, సమైక్యత, శక్తిసామర్థ్యాలు జాగరూకత మాత్రమే ఈ ఆపదను తప్పించి, మనలను ఒడ్డెక్కించగలవు ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి, ధరలను తగ్గించడానికి సంయుక్తంగా పాటుపడవలసిందని బొంబాయిలోని కార్మికులకు, యజమానులకు విజ్ఞప్తిచేస్తున్నాను.

తుది అవరోధం

"ఇంతవరకు మనం ఎన్నో ఆటంకాలను అతిగమించాము. ఇంకా ఒక్కటి మిగిలివున్నది. అది దేశం ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించి ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడం. ఈ గండంగడిచి దేశంలో ఆర్థికవ్యవస్థ సుస్థిరం కావడంకోసం, ప్రజలందరు [illegible]త్వంతో సహకరించవలసివున్నది." అని సర్దార్ వల్లభాయి పటేల్ నేటి మధ్యాహ్నం తన జన్మదినోత్సవం సందర్భంలో రేడియోలో ఉపన్యసించారు.

స్వతంత్ర భారతదేశం నేడు ఆసియాదేశాలన్నింటిలోకి ఒక ప్రముఖస్థానాన్ని ధరించింది. ఈ సమయంలో ఇండియా ప్రజలందరు ఈ పరిస్థితి నిలబెట్టుకోడానికి ప్రయత్నించాలి. తక్కువ ధరకు ఎక్కువ సరకును ఉత్పత్తిచేసి జాతీయ సంపదను పెంపొందించాలి.

దేశంలో సుస్థిరప్రభుత్వం ఏర్పడాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరం. బలమైన కేంద్ర ప్రభుత్వం, సాయుధ సంపన్నమైన సైన్యం, ఆర్థిక సుస్థిరత్వం, దేశపరిపాలన సౌష్ఠవంగా జరగడానికి ఎంతో అవసరం. ఈ పరిస్థితులు ఏర్పరచడంలో ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా తోడ్పడవలసిందని ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

త్యాగాలు చెయ్యడంవల్ల మనం కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యం సార్థకం కాజాలదు స్వాతంత్ర్య పోరాట సమయంలో మనం ఎలాంటి పట్టుదలతో ధైర్య సాహసాలతో వ్యవహరించామో, ఇప్పుడూ అలాంటి పట్టుదలతోనే వర్తించి పాటుపడవలసి వున్నది. వైవిధ్యంలో ఏకత్వాన్ని చూడడం మన చిరంతన సంప్రదాయాలలో ఒకటి. ఆ సంప్రదాయం నేటికే అవిచ్ఛిన్నంగా పాటింప బడుతున్నదని భారతీయులందరు సకల ప్రపంచానికీ ఋజువు చేయవలసివున్నది. మనం సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవలసివున్నది. ఈ సమయంలో, రాష్ట్రీయ తత్వాలకు, కుల, మత, వర్గ సంకుచిత భావాలకు తావులేదు. అందరూ కలిసి దేశ పునర్నిర్మాణ కార్యకలాపాలకు పూర్తిచెయ్యడానికి సంయుక్తంగా పాటుపడవలసి వున్నది.

ఈ కార్యక్రమంలో మనస్ఫూర్తిగా సహకరించవలసిందని ప్రభుత్వోద్యోగులకు, కార్మికులకు, యజమానులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

నేటికో సర్దార్ పటేల్ బొంబాయికి వచ్చి అయిదు రోజులయింది. ఈ అయిదు రోజులలోను 74 వ జన్మదినోత్సవ సభలకు హాజరవడమే కాకుండా, ఇండియన్ యూనియన్‌ను సమైక్యపరచే సందర్భంలో ముఖ్యంగా హైదరాబాద్, జునాగడ్ సమస్యలకు సంబంధించిన ముఖ్య సమస్యల పరిష్కారానికి కృషిచేశారు.

సర్దార్ పటేల్ చాలా ఉత్సాహసంతంగా వున్నారు. బొంబాయి మంత్రివర్గ సభ్యులు, కాంగ్రెసు నాయకులు, ప్రముఖ పౌరులు, ఆయన నేటి మధ్యాహ్నం, 4-15 నిముషాలకు ప్రత్యేక రైలులో విక్టోరియా టెర్మినస్ నుంచి బయలుదేరి వెళ్ళినప్పుడు వీడ్కోలివ్వడానికి వచ్చారు.

(మిగతా 2 వ పేజీలో)

మధ్య, ఉత్తర చైనాలపై ముట్టడికి కమ్యూనిస్టుల సన్నాహం

మార్షల్ చాంగ్ కై-షేక్ రాజధానికే ప్రమాదం

ప్రతిఘటనకు జనరలిజ్మో తీవ్రప్రయత్నం

నాన్‌కింగ్, నవంబర్ 3—
మధ్యచైనాలో అయిదులక్షలమందికి పైగా కమ్యూనిస్టు సైనికులు నేడు ప్రభుత్వ సైన్యాలకు కీలకస్థావరం షుచౌమీద ముట్టడి జరపడానికి ఉద్యుక్తులౌతున్నారు. ఇదేసమయంలో ఉత్తర చైనాపై దండయాత్ర ప్రారంభించడానికి మంచూరియాలో అఖండవిజయాన్ని సాధించిన కమ్యూనిస్ట్ సైన్యాల పునర్నిర్మాణం సాగుతున్నది.

మంచూరియాలో ఘోరపరాజయం పొందిన ప్రభుత్వం ఉత్తరచైనా మార్గంలో లియోనింగ్ పుంత దక్షిణాన 4,00,000 మంది సైనికులను కేంద్రీకరించింది.

నాన్‌కింగ్‌కు బహిద్వారంగావున్న షుచౌవద్ద ప్రభుత్వం ఇంకా 6,00,000 మంది సైనికులను కేంద్రీకరించినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు కొత్త ముట్టడిలో షుచౌను విడదొక్కి, టీన్‌ట్సిన్ — నాన్‌కింగ్ రైలు మార్గంలోని పెంగ్పు నగరంపై విజృంభిస్తే, నాన్‌కింగ్ నగరంపై ముటడిజరపడానికి వీలుకాగలిగినంత సమీపానికి పోవాలని చూస్తారని ఇక్కడ భావిస్తున్నారు.

చాంగ్-కై-షేక్ వైదొలగడం ప్రస్తుతం అసంభవమంట

మంత్రివర్గం పూర్తిగా రాజీనామా ఇచ్చినప్పటికీ, ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్ ప్రస్తుతం చైనీస్ ప్రభుత్వ నాయకత్వంనుంచి వైదొలగడం అసంభవమని షాంఘైలో అభిజ్ఞులైన అధికారవర్గాల సన్నిహితులంటున్నారు. షుచౌ పతనమైతే చైనీస్ ప్రభుత్వం దక్షిణ చైనాకు వెళ్ళినప్పటికి ఇది జరగదట.

కమ్యూనిస్టులు ఉత్తరచైనామీదికి ముట్టడి జరపడం, మధ్యచైనాలో ముట్టడి జరపడం త్వరలో నే జరగగలవని మొత్తంమీద భావిస్తున్నారు.

మంచూరియాలోని 4,00 000 మంది సైనికులను ఏయేవిధంగా ముటడులకు వినియోగించాలో కమ్యూనిస్టులు నిర్ణయించుకున్నపిమ్మట ఇది జరగగలదట.

మంచూరియాలోని కమ్యూనిస్టుబలాలు ఎడతెగకుండా పోరాటం జరిపినప్పటికీ, అవి ఏ ప్రభుత్వ సైన్యంకంటెకూడా ధైర్యసైర్యాలు కలిగివున్నాయని భావిస్తున్నారు. అయితే, మంచూరియన్ సైన్యాల సాధన సామగ్రి కమ్యూనిస్టు బలాలలో సరిసమానమైనవి కావట.

పరాజయ కారణాలు

ప్రభుత్వ సైన్యాల సామర్థ్యాన్ని లెఖ్ఖకట్టే సైనికుల సాధన సామగ్రి, ప్రభుత్వ సైన్యాధ్యక్షుల యుద్ధతంత్రం ఉత్తమమైన వంటూ పక్కెంచడం పొరపాటని పరిశీలకులు అంటున్నారు.

సాధారణంగాయుద్ధంలో సైనికుల నైతికధైర్యం వల్లనే విజయం సమకూరగలదనీ. ప్రముఖ దుర్గమ స్థావరాలు టిసినాన్, ఛిన్‌చౌ, ఛాంగ్‌చున్ మొదలైనవాటిని కోల్పోడానికి ప్రభుత్వసైన్యాలకు నైతిక ధైర్యం నశించడమే ముఖ్య కారణమని అంటున్నారు.

నిన్న చైనీస్ ప్రధానమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి రాజీనామాయివ్వగా యేర్పడ్డ విషమ సమస్య ఇంకా పరిష్కారం కాలేదు.

"మంచూరియాలో ప్రభుత్వసైన్యం డిప్యూటీ కమాండరు కమ్యూనిస్టులకు పట్టుబడ్డాడని వార్తలు వస్తున్నప్పటికీ అతడు మరణించి వుంటాడని నమ్ముతున్నాను" అని జనరలిజ్మో చాంగ్-కై-షేక్ నిన్న కూమింగ్‌టాంగ్ కేంద్ర రాజకీయ సంఘంలో అన్నాడు.

ముక్డెన్‌పై విమానదాడి

కమ్యూనిస్టు సైన్యాలు నిన్న మధ్యాహ్నం ముక్డెన్‌ను ఆక్రమించుకోగానే ప్రభుత్వ విమానాలు దానిపై బాంబులువేశాయి.

షాన్సీలో ముట్టడులు

షాన్సీ రాష్ట్రం రాజధానీ నగరం తైయువాన్ నుంచి వస్తున్న వార్తలు, అక్కడ చుట్టు ముట్టబడిన ప్రభుత్వదళాలు అంతకంతకు ఎక్కువవుతున్న కమ్యూనిస్టు వొత్తిడిని ప్రతిఘటిస్తున్నట్లు తెల్పుతున్నాయి.

తైయువాన్‌కు అదనంగా ప్రభుత్వ సైన్యాలు వెళ్లుతున్నవని తెలుస్తున్నది.

భారీ ఫిరంగులతో మూడు కమ్యూనిస్టు దళాలు తైయువాన్ నగరం తూర్పు దిశలో ఆదివారంనాడు తీవ్రంగా ముట్టడులు జరిపాయి. అయితే, ప్రభుత్వదళాలు కమ్యూనిస్టులను తరిమివేశాయి. కమ్యూనిస్టులకు విశేషంగా నష్టాలు జరిగినవని కూడా తెలుస్తున్నది.

చైనాలో చాంగ్ సేనల పరాజయం

మాస్కో రేడియో వ్యాఖ్య

మాస్కో, నవంబర్ 3—
మార్షల్ చాంగ్-కై-షేక్ ప్రభుత్వం ఛిన్నాభిన్నమై పోతున్నదని వచ్చిన వార్తలను పేర్కొంటూ, చైనాలో సైనిక నిపుణులెవ్వరు ఈ దుస్థితిని నివారించలేక పోతున్నారని, వారి దగ్గర అందుకు తగిన సాధనాలు లేకపోతున్నవని మాస్కో రేడియోలో వ్యాఖ్యానించబడింది.

"అయినా అమెరికాలోని ఆయుధ నిర్మాతలు, వ్యాపారులు మాత్రం, అభివృద్ధి నిరోధకులైన కూమింగ్‌టాంగ్ ముఠాను మాత్రం, ఏమీ లాభంలేకపోయినా ప్రజాస్వామిక శక్తులకు వ్యతిరేకంగా పోరాడమని ప్రోత్సహిస్తూనే వుంటారు. అని కూడా మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

ఇందువల్ల చైనా అభివృద్ధి నిరోధకులకు పెద్ద ప్రయోజనం ఏమీ లేకపోయినా అమెరికన్ ప్రజలుమాత్రం ఎక్కువ పన్నులు భరించవలసి వస్తుందని మాస్కో రేడియో ప్రకటించింది.



పండిట్ నెహ్రూ

ప్రపంచ నాయకుల ప్రేమాభిమానాల మధురస్మృతులతో తిరిగుప్రయాణం

పారిస్, నవంబర్ 3—
నేటిరాత్రి పండిట్ నెహ్రూ పారిస్‌నుంచి బయలుదేరి వెళుతున్నారు. ఇండియాపట్ల, తనపట్ల పారిస్‌లో వివిధదేశాల నాయకులు ప్రదర్శించిన వాత్సల్యానికి, ప్రేమకు సంబంధించిన మధుర స్మృతులతో ఆయన తిరిగి వెళుతున్నారు.

మిత్రరాజ్యసమితి సమావేశాలకు హాజరవుతున్న ఒక అమెరికన్ ప్రతినిధి పండిట్ నెహ్రూ తిరుగు ప్రయాణాన్ని గురించి ముచ్చటిస్తూ అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలపట్ల మిత్రరాజ్యసమితి సభ్యులు, ప్రత్యేకంగా అమెరికన్ ప్రతినిధులు చాలా శ్రద్ధాసక్తులతో వున్నప్పటికీ ప్రపంచ సమస్యలపట్ల ఇండియా వైఖరినిగురించి పండిట్ నెహ్రూ అభిప్రాయాన్ని తెలుసుకోడానికి ప్రపంచ నాయకులందరు అమిత శ్రద్ధను కనబరచినారని, పండిట్ నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పటికీ ఆ అవకాశాన్ని మిత్రరాజ్యసమితి వినియోగించుకోనజాలక పోయినందుకు చింతిస్తున్నానని అన్నాడు.

ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు సేఠ్ గోవిందదాస్ అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళన సమావేశపు (మీట్) అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడని అలహాబాదు వార్త.

గోడ్సే వాఙ్మూలం

శుక్రవారంనాడు ఇయ్యగలడని ప్రకటన

ఈలోగా మరిముగ్గురు సాక్షుల విచారణ

న్యూఢిల్లీ, నవంబర్ 3—
హరి ముగ్గురు సాక్షులచేత సాక్ష్యం చెప్పించదలచినట్లు ప్రాసిక్యూటర్‌దఫ్తరే నేడు కోర్టువారికి ఆర్జీదాఖలు చేయడంతో గాంధీజీ హత్యాభియోగ విచారణలో శుక్రవారంవరకు ఆ సాక్షుల సాక్ష్యాన్ని కోర్టువారు రికార్డు చేయవలసివచ్చింది.

ఇదివరకటి ఏర్పాటుప్రకారం నేటి గాంధీజీ హత్యాభియోగ విచారణలో గోడ్సే వాఙ్మూలం కోర్టువారు రికార్డుచేయవలసివుంది. కానీ, శుక్రవారంనాటికి గోడ్సే వాఙ్మూలం తీసుకోవడం వాయిదా వేయబడినట్లు స్పెషల్‌జడ్జి ఆత్మచరణ్ నేడు ప్రకటించారు.

మద్రాసు, నవంబర్ 3—
మొన్న రాత్రి మచిలీపట్టణం దగ్గర బంగాళాఖాతంలో ప్రారంభమై దక్షిణదిక్కుకొస్తూ మీదుగా బయలుదేరిన తుఫానుజోరు తగ్గిపోయింది. కాని రాయలసీమలోను, ఆంధ్రదేశంలో విపరీతంగా వర్షం కురిసింది.

వచ్చే రెండు రోజులలోనూ వర్షాలకగ్గే సూచనలు వున్నవని ప్రకటింపబడింది.

మద్రాసు రాష్ట్రీయ తుమ్మల సీతారామబ్రహ్మము మెమోరియల్

చెడుగుడు పోటీ పందెములు

పై చెడుగుడు పోటీపందెములు గాలివాన [ఉప్పెన] మూలముగ వాయిదా వేయబడినవి. ఎప్పుడు జరిగేది తరువాత ప్రకటించబడును.

చెరుకూరి రాధాకృష్ణమూర్తి,
కార్యదర్శి.

ఆయిలుమిల్లు అద్దె వేలం

నా తాలూకు నూజివీడులోని వర్కింగు ఆర్డరులో వున్నటువంటి ఏలూరు గ్రౌండు నట్ డెకార్టికేటర్ అండు ఆయిలుమిల్లును ది 21-11-48 తేదీ లగాయతు 3 సంవత్సరములవరకు ఫరుకా చేసుకొనుటకు అద్దె కంట్రాక్టు యిచ్చుటకు ది 12-11-48 తారీఖున సదరు మిల్లువద్ద బహిరంగముగా పాటపాడబడును. పాట షరతులు పాట కాలమందు తెలుపబడును. మిల్లు చూడదలచిన వారు నూజివీడు వెళ్లి చూడవచ్చు.

ఏలూరు, ఇట్లు,
24-10-48. బోలిశెట్టి నారాయణరావు.

మూర్ఛ, అపస్మారకం

దశప్రశాంతంకలిగే చిత్రకోట మూలిక అత్యద్భుత నివారణ!

మూర్ఛ వచ్చినప్పుడు ఈ మందును రోగి నాసికా పుటాలలో పోస్తే, రోగి తుమ్మినట్లుతు ఒక నల్లటి క్రిమి వచ్చి, చైతన్యం కలుగుతుంది. అంతటితో వ్యాధి శాశ్వత నివారణ కాగలదు.

SWAMI DARSHANA NANDA
AYURVEDA SHRAM,
P.O. CHITRAKOT. U.P.

నోటీసు

చెంగల్పట్టు డిస్ట్రిక్టు కోర్టు
O. S. No. 5 of 1944
హైకోర్టు A. S. No. 237-48

వాది: తిరుమలై కాండూరి భాష్యకారాచార్యులవారి భార్య జానకి అనే రంగనాయకమ్మ.
ప్రతివాది: పై భాష్యకారాచార్యులవారి సాక్షోద్దేదులూ అనంతరవారు.

యీ విల్ కేసు హైకోర్టులో పెండింగులో వున్నందున వాదికి స్థిరాస్తిని యీ కేసు అనుకూలముగానివర్కు విక్రయించుటకు హక్కులేదని యిందుమూలముగ తెలుపవడమయినది. ఇట్లు,

ఆ. తి. కాం. వెంకట రాఘవాచార్యులు, ప్రతివాది.

EMBROIDERY MACHINE

కొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పువ్వులు, సీనరీలు అతి సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు స్పూలులతో సహా మిషన్ ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.
Deen Brothers, Aligarh—17.

కావలెను

ఒక టెక్స్టైల్ మ్యూజియం నిమిత్తం దక్షిణ ఇండియాలోని అతి ప్రాచీనమైన చేతితో తయారైన అసలైన అద్దకం వస్త్రాలు, చేనేత వస్త్రాలు, దుప్పటు కావలెను.

క్రింది విలాసానికి వ్రాయండి:—

సరభాయ్,
శేర్ స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్,
14 స్ట్రింగర్స్ స్ట్రీట్, మద్రాస్.
టెలిఫోన్, 2277.

నోటీసు

ఈ క్రింది పనుల నిర్వహణ నిమిత్తం అనుభవజ్ఞులైన కంట్రాక్టర్లు సీల్డ్ టెండర్లను పంపవచ్చును:

(i) అప్పర్ గోదావరి డివిజన్ కు చెందిన వీర రామచంద్రపురం రేంజిలోని మూడు వెదురు కూపీలు:

(ii) లోయర్ గోదావరి డివిజన్ లోని బీరంపల్లి కూపే నం. III.

అంతేకాక, వెదుళ్ళను పడగొట్టి, వాటిని రాజమండ్రిలో ఆంధ్రా పేపర్ మిల్స్ ఆవరణవద్ద అందజేయాలి. ఇతర వివరాలకు, టెండర్ షరతులు వగైరాలకు స్పెషల్ ఆఫీసర్, ఆంధ్రాపేపర్ మిల్స్, రాజమండ్రికి వ్రాసి తెలుసుకోవచ్చును.

25-11-48 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల అనంతరం చేరే టెండర్లనుగురించి ఆలోచించబడదు.

పి. గోవిందమీనన్,
జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్.

ప్రకటన

మహమద్ అబ్దుల్ రజాక్ గారిని బోర్నకల్లో (ఎస్. ఎస్. రైల్వే) మా దినపత్రికల విక్రయానికి ఏజెంటుగా నియమించినాము.

మేనేజర్,
"ఆంధ్రప్రభ."

దాదులకు ధనసహాయం

విధి సేకరణకు సంఘనిర్మాణం

మద్రాసు, నవంబర్ 3—

పిల్లలకు, నవమాసాలు నిండిన గర్భిణులకు, దాదులకు సహాయంచేసే నిమిత్తం నిధులు సేకరించడానికి మద్రాస్ గవర్నర్ అధ్యక్షతను చెన్నరాష్ట్రానికంతటికీ కలిపి ఒక సంఘం ఏర్పరచబడింది. మిత్రరాజ్య సమితికి చెందిన భారత జాతీయ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ విజ్ఞప్తి ననుసరించి ఈ సంఘం ఏర్పరచ బడింది.

హిందీ ప్రవేశిక ఉద్యమం సందర్భంలో జార్జిటౌన్ లోని ముత్తియాల్ పేట వెంకటగిరి స్కూలు ముందు బుధవారంనాడుకూడా పికెటింగ్ జరిగింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 4, గురువారం

చైనా పరిస్థితి

"ప్రస్తుతం చిక్కు ఏమంటే మనం (మిత్రరాజ్యాలు) పైకి సమైక్యతను కనబరుస్తున్నా, ఏక దిశాభిముఖంగా నడవడంలేదు. ఉదాహరణకు చాంగ్ కై-షేక్ నే చూడు. ఆయనకు అనేక చిక్కులున్న మాట నిజమే కావచ్చుగాని, అంతమాత్రం చేత జపానువారితో ఆయన సైన్యాలు పోరాడకపోవడం తగునా?"—ఇవి 1942 లో యునైటెడ్ స్టేట్సు ప్రెసిడెంట్ ఫ్రాన్క్లిన్ డి. రూజ్వెల్ట్ కెయిరోలోనే తన కుమారుడు ఇలియెట్ రూజ్వెల్ట్ తో జరిపిన ఒక సంభాషణలోని వాక్యాలు.

ఆ తర్వాత కొన్ని రోజులకు కెయిరోలో ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ తన కుమారునితో "జపానువారిపై చైనీస్ కమ్యూనిస్టులు యుద్ధమే చెయ్యడం లేదని చాంగ్ కై-షేక్ మనలను నమ్మమంటాడు. అయితే, ఇది నిజం కాదని మనకు తెలును" అని అన్నాడు.

కెయిరోనుంచి టెహరాన్ కు వెళ్లి, స్టాలిన్ తోను, చర్చిల్ తోను చర్చ జరిపి ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ తిరిగి కెయిరో చేరుకున్నప్పుడు, చైనా రంగంలోని నాటి అమెరికన్ సేనాని జనరల్ స్టిల్ వెల్, "యుద్ధం ముగిసినంతనే చైనీస్ కమ్యూనిస్టుల పని పట్టడానికి చాంగ్ కై-షేక్ తన శక్తి నంతటినీ పదిలపరచుకొంటున్నాడు" అని ఆయనకు నివేదించాడు.

ఇక్కడ ఈ పాత విషయాలన్నింటినీ మేము పేర్కొనడం జపానువారిని పారద్రోలడంకంటె చైనీస్ కమ్యూనిస్టులను అణచివేయడానికే మార్షల్ చాంగ్ కై-షేక్ అధిక ప్రాధాన్యమిచ్చాడని చెప్పడానికే; ఇందు నిమిత్తం చాలాకాలంగా ఆయన తన శక్తి సంపదలను సమీకరిస్తున్నాడని నిరూపించడానికే.

ఇంతకాలంనుంచి, ఇంతగా సన్నద్ధపడినా, ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ స్వర్గస్థుడైన పిదప అమెరికన్ విదేశాంగ విధానాన్ని కొత్త మార్గాల పట్టించిన వారిద్వారా అశేష సహాయ సహకారాలు లభించినా, చాంగ్ కై-షేక్ సైన్యాలకు మంచూరియాలో ఘోర పరాజయం తప్పలేదు. ఇంతే కాదు. ఆయన ఆధిపత్యానికే ముప్పు సంఘటిల్లనున్నట్టు తోస్తున్నది.

ఈ పరిస్థితిలో "కమ్యూనిస్టు వెల్లువచే చైనా ముంపు" అనే నినాదం పాశ్చాత్య రాజ్యాలనుంచి—ముఖ్యంగా అమెరికానుంచి — వినరావడం సహజమే. కాని, కమ్యూనిజంపై విద్వేషంవల్ల విజ్ఞతను కోల్పోనివారు నేడు వేసుకోవలసిన కొన్ని ప్రశ్నలు కలవని చెప్పక తప్పదు.

మార్షల్ చాంగ్ కై-షేక్ కు సైన్యాల కొరత లేదు; ఆయుధాల కొరత లేదు. ధనాభావం సయితం లేదు. యునైటెడ్ స్టేట్స్ కోశాగారం తలుపులు ఆయన కోసం తెరవబడివున్నవి, అమెరికన్ సేనాధిపతుల సహాయ, సహకారాలు ఆయనకు లభిస్తున్నప్పుడు ఏ కొరత ఏర్పడవలసిన పని ఎంత మాత్రం లేదుగదా? అయినా, ఆయనకు పరాజయం తర్వాత పరాజయం తప్పక పోవడానికి కారణ మేమిటి? పతనం తప్పక పోవచ్చునన్న స్థితి ఏర్పడ్డానికి కారణ మేమిటి? చైనా ప్రజానీకం ఆయన వెన్ను కాస్తుంటే —లేదా, ఆయన కొనసాగిస్తున్నది నిరంకుశ పరిపాలన కాకపోతే— ఇన్ని పరాజయాలను పొందవలసి వచ్చేదా?

ఔను! నిస్సందేహంగా చాంగ్ కై-షేక్ ప్రభుత్వం నిరంకుశమైనదే; ప్రజాకంటక మైనదే.

"ఇది కమ్యూనిస్టు చెప్పదగు మాట" అనే వారు విన్సెంట్ షీన్ పేరు వినలేదన్న మాట; యాగ్నస్ స్మెడ్లీ గ్రంథాలను చూడలేదన్నమాట; ఎడ్గార్ స్నో రచనలతో వీరికి పరిచయం లేదన్నమాట. ఈ ముగ్గురు కమ్యూనిస్టులు కారు. అయినా, వీరి నిశ్చితాభిప్రాయం మార్షల్ చాంగ్ కై-షేక్ ప్రభుత్వం నిరంకుశమైనదనే; ప్రజాకంటకమైనదనే.

ఇంతే కాదు. వీరి అభిప్రాయమే ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ అభిప్రాయం కూడా.

అందువల్లనే ఆయన చాంగ్ కై-షేక్ ప్రభుత్వస్వరూపాన్ని మార్పించడానికి శక్తివంచనలేని కృషి చేశాడు. 1942 లో చాంగ్ కై-షేక్ తనను కెయిరోలో కలుసుకున్నప్పుడు ఆయనతో ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ ఒక వాగ్దానం చేయించుకున్నాడు. ఆ వాగ్దాన మిది:—

జపానుతో యుద్ధం ముగిసినంతనే చైనాలో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన నిమిత్తం ఎన్నికలు జరగాలి. ఈ ఎన్నికలకు పూర్వమే—జపానుతో యుద్ధం సాగుతుండగానే—కమ్యూనిస్టులకు సయితం ప్రాతినిధ్య మివ్వగల జాతీయ ప్రభుత్వ నిర్మాణం జరగాలి.

ఈ వాగ్దాన మివ్వడానికి ముందు మార్షల్ చాంగ్ కై-షేక్ కొన్ని షరతులను పెట్టాడు. ఆ షరతు లివి:—

(1) మంచూరియాలో అడుగు పెట్టనని, చైనా సరిహద్దులకు భంగం కలిగించనని సోవియెట్ రష్యా వాగ్దాన మివ్వాలి.

(2) హాంకాంగ్, షాంఘై, కాంటన్ మొదలైన చోట్ల బ్రిటన్, ఫ్రాన్సు, జపాను మొదలైనవాటికి గల ప్రత్యేకాధికారాలను ("ఎక్స్ట్రా టెరిటోరియల్ రైట్స్ను") అవి వదులుకోవాలి. ఈ విషయంలో చైనా చేయగల కృషికి అమెరికా ప్రోద్బలం పూర్తిగా లభించాలి. ఈ ప్రోద్బలం లభించడానికి వీలుగా జపాన్ తో యుద్ధం ముగిసినంతనే చైనీస్ రేవులలో అమెరికన్ నౌకలు ప్రవేశించి, బ్రిటిష్ నౌకల రాకను నిషేధించాలి.

ఈ షరతులకు ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ సంతోషంగా సమ్మతించాడు. ఇంతేకాదు, ఈ షరతుల పరిపాలనతో రష్యా ప్రమేయానికి సంబంధించినంతవరకు మార్షల్ స్టాలిన్ వాగ్దానాన్ని సాధించగలిగాడు కూడా.

రష్యా తన వాగ్దానాన్ని పూర్తిగా చెల్లించుకున్నది. కాగా, బ్రిటన్ అమెరికాలే కెయిరో ఏర్పాటుకు భిన్నంగా సంచరించాయి. జపాన్ తో యుద్ధం ముగిసేసరికి ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ పరమపదించాడు. చైనా ఓడ రేవులలో ముందుగా అమెరికన్ నౌకలు ప్రవేశించాలనే ఉత్తరువును అమెరికన్ విదేశాంగ కార్యాలయంలో ఎవరో త్రొక్కిపెట్టారు. అంతట బ్రిటిష్ నౌకలే చైనా రేవులలో ముందుగా ప్రత్యక్షమైనాయి. దీన్ని చూచి, తన కెయిరో వాగ్దానాన్ని మార్షల్ చాంగ్ కై-షేక్ తృణీకరించివేశాడు.

కారణం ఏదైనప్పటికీ, జపానుతో యుద్ధం ముగిసినపిదప చాంగ్ కై-షేక్ ప్రభుత్వ స్వరూపం మారలేదు; చైనాలో ప్రజాస్వామ్యం నెలకొనలేదు. ఆదే నేటి పరిస్థితికి మూలకారణం.

ఈ కారణాన్ని కాదనీ, రష్యాకు ప్రస్తుత పరిస్థితితో సంబంధం కలదనీ వాదించేవారికి చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోమని సన్ యెట్ సెన్ తో లెనిన్ ఒడంబడిక చేసుకొన్నాడని, అట్టి ఒడంబడికనే చాంగ్ కై-షేక్ తో స్టాలిన్ చేసుకున్నాడని, ఈ ఒడంబడికలకు విరుద్ధంగా రష్యా ప్రవర్తించినట్టు ఇంతవరకు విస్పష్టంగా నిరూపణ కాలేదని మేము చెప్పగోరుతున్నాము.

మరొక్కమాటతో ఈ సంపాదకీయాన్ని ముగించివేస్తాము:—

ఇప్పటికైనా, ఏ క్షణంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకు మార్షల్ చాంగ్ కై-షేక్ సమ్మతిస్తే, ఆ క్షణంలోనే చైనా అంతర్యుద్ధం సమసిపోగలదు.

ఫ్రాన్సులో బొగ్గుగనుల కార్మికుల సమ్మె

ఉత్తర ఫ్రాన్సులోని గనులన్నీ ప్రభుత్వ సైనికదళాల కైవసం

పారిస్, నవంబర్ 3—

బొగ్గుగనుల పనివారు సమ్మెచేస్తున్న ఉత్తర ఫ్రాన్సులోగల దాదాపు అన్ని బొగ్గుగనులను కూడా నేడు ఫ్రెంచి ప్రభుత్వ సైనికదళాలు, పోలీసుదళాలు ఆక్రమించుకొని రక్షణనిస్తున్నవి.

పాస్ డి కెలే లోను, నార్డ్ డిపార్ట్ మెంటు ప్రాంతంలోను గల దాదాపు అన్ని బొగ్గుగనుల నుంచి కూడా సైనికదళాలు సమ్మెదార్లను తరిమివేశాయని నిన్నరాత్రి ఫ్రెంచి ప్రభుత్వ దేశీయశాఖ కార్యాలయం ప్రకటించింది

నిన్న ఉత్తరఫ్రాన్సులోని హెరిన్ సమీపంలో ఒకటి, మార్సేల్స్ వద్ద ఒకటి, మొత్తం రెండు క్రెయిన్లు పట్టాలు తొలగించబడ్డాయని, కాని ఎవరూ గాయపడలేదని ఫ్రెంచి వార్తాసంస్థ ప్రకటించింది.

కమ్యూనిస్టుల అధ్వర్యంక్రింద పనిచేస్తున్న ఫ్రెంచి లేబర్ యూనియన్ల సమాఖ్య ప్రస్తుతం మొత్తం ఫ్రాన్సు అంతటా నాలుగు వారాలకు పైబడి జరుగుతున్న ఈ నేలబొగ్గు గనుల కార్మికుల సమ్మెను ఎప్పుడు విరమించేదీ ఇంకా సూచననైనా చేయడంలేదు.

ప్రభుత్వ రక్షకదళాలు ఉత్తర పాస్ డి కెలే ప్రాంతంలోను, మధ్యఫ్రాన్సులోని సెట్రాంటీ వద్దగల మరికొన్ని బొగ్గుగనులను స్వాధీనం చేసుకొన్నవి.

సైనికులతో సమ్మెదార్ల సాయుధ సంఘర్షణ

కార్మికులచే చేతిబాంబుల ప్రయోగం

పారిస్, నవంబర్ 2—

నేడు ఉత్తర ఫ్రాన్సులోని లీవిన్ లో సమ్మె చేస్తున్న బొగ్గుగనుల పనివారితో జరిగిన సంఘర్షణలో ఫ్రెంచిసైనికదళాలు రైఫిల్స్ను, బాష్పవాయువును ప్రయోగించవలసి వచ్చింది.

సమ్మెదార్లు చేతిబాంబులను (గ్రేనేడ్స్) ప్రయోగించిన ఫలితంగా మొత్తం ఏడుగురు రక్షకభటులు గాయపడ్డారు.

ఇచ్చటి బొగ్గుగని వద్ద కూడివున్న సమ్మెదార్లను సైనికదళాలవచ్చి బయటికి పంపించి వేయడానికి ప్రయత్నించగా వారికి, సమ్మెదార్లకు మధ్య పోరాటం ప్రారంభమైందని ఫ్రెంచి ప్రభుత్వ దేశీయశాఖ కార్యాలయం ప్రకటించింది.

బొగ్గుగనికి సమీపంలో వున్న ఒక వంతెనపై నుంచి సమ్మెదార్లు క్రిందవున్న సైనికదళాలపై పెట్రోల్ డబ్బాలను దిమ్మరించి, వారిపై చేతిబాంబులనుకూడా విసిరారు.

సమ్మెదార్లు సైనికదళాలకు చెందిన బ్రెన్ తుపాకుల శకటాన్ని చుట్టుముట్టడానికి యత్నించగా సైనికులు ముందు హెచ్చరిక చేసి, ఆ పిమ్మట సమ్మెదార్లను చెదరగొట్టేనిమిత్తం బాష్పవాయువును ప్రయోగించి, రైఫిల్స్ను కాల్చారు.

కడకు ప్రభుత్వ సైనికదళాలు సమ్మెదార్లను తరిమివేసి, గనిని ఆక్రమించుకున్నారని ఫ్రెంచి వార్తాసంస్థ ప్రకటించింది.

మిత్రరాజ్యసమితిలో స్పెయిన్ కు స్థానం

అర్జంటైనా సన్నాహం

పారిస్, నవంబరు 3—

జనరల్ ఫ్రాంకో పరిపాలిస్తు స్పెయిన్ దేశం కూడా ఒక పరిమితమైన పద్ధతిలో మిత్రరాజ్య సమితిలో చేరడానికి అవకాశం ఇవ్వబడగలదని, ఈసంగతి న్యాయసమితివారి ఎదుట చర్చకు వచ్చినప్పుడు, స్పెయిన్ ను 1928 ఒడంబడిక వర్తించే దేశంలో ఒకటిగా పరిగణించవచ్చునని ఓటుచేసిన అధికసంఖ్యాకులలో బ్రిటన్ కూడా వున్నదని తెలుస్తున్నది.

నానాజాతిసమితి నిర్వహించవలసిన విధులన్నింటిని మిత్రరాజ్య సమితికి బదిలీచేయడానికి ఈ కమిటీ ఆలోచిస్తూ వుండగా. ఈ ఒడంబడిక వర్తించకుండా చేసిన పేరాను తొలగించవలసిందని అర్జంటైనా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఈ తీర్మానం రాజకీయ సంఘం జనరల్ అసెంబ్లీ నిర్ణయానికి వ్యతిరేకంగా వున్నదనే మిషతో ఫ్రెంచి ప్రతినిధి దీనిని ప్రతిఘటించాడు. 1946 లో స్పెయిన్ పాల్గొనకుండా నిషేధించిన జనరల్ అసెంబ్లీ నిర్ణయానికి ఇది విరుద్ధంగానే వున్నదని రష్యన్ ప్రతినిధికూడా అభిప్రాయపడ్డాడు. రష్యన్ ప్రతినిధి ఓటింగ్ లో పాల్గొనలేదు.

మధుర జిల్లాలోని మధుర తాలూకాలోని కూరువ మధుర, ఉత్తర మధుర, మక్కను మధుర అనే గ్రామాలపేర్లను. మధురతాలూకాను. జిల్లాను కూడా "మదురై"గా పేరుమార్పుచేస్తూ ప్రభుత్వం ప్రకటించింది.

హిందీ పరీక్షల ఫలితాలు

ఆంధ్రరాష్ట్రం

మద్రాసు నవంబర్ 2—

హిందూస్థానీ ప్రచార సభవారు గడచిన ఆగష్టు 28, 29, 30 తేదీలలో జరిపిన పరీక్షలలో క్రింది నెంబర్లుకల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రాథమిక

FIRST CLASS (Passed with Urdu):
6086 87.
6117 31 33 46.
6253 to 55 91.
6319 25 27 34 68.
6410 11 27 29 35 37.
6661 62.
6724 44 91.
6929 39 40 45 53 64 68.
7026 58 60 62.
7112 15 22 82.
7265.
7462.
7565 66 71 73 74 76 77.
7651 71 74.
7729 34 50.
7806 to 08.
8010 83 98.
8162.

FIRST CLASS (Passed without Urdu):
6091 96 97.
6103 05 36 38 52 53 56 60 68 76 80 90 99.
6204 06 07 13 14 16 21 33 39 40 45 46 51 57 80.
6300 01 03 23 32 50 52 72 75 81 99.
6400 09 15 17 30 36 70 82 88 91 94 to 96.
6506 10 15 18 21 22 38 39 41 47 71 to 73 97.
6624 25 52 55 59 60 69 75 79 86 91.
6707 15 47 48 66.
6821 41 50 52 53 69.
6909 16 36 47 82.
7006 32 59 61 63 64 85 86 90 91 96.
7111 17 18 36 to 39 42 54.
7200 05 27 77 80 81 99.
7330 32 75 84 88.
7400 24 39 50 64 95.
7517 21 to 24 28 36 42 58 to 66 68 78 85 87 88 91 94 to 97.
7608 to 11 53 54 56 59.
7705 11 to 13 21 64 68
7820 41 64 88.
7907 12 13 25 33 36 37 54 60 73 78 79 99.
8022 24 30 40 44 47 49 52 55 76 79.
8137 39 40 43 to 45 47 50 53 to 56 59 60 68.
8203 05 08 09 13 14 17 64 and 94.

SECOND CLASS (Passed with Urdu):
6101 11 21 23 29 30 45 48 72.
6236 68 85.
6307 20 38 62 63.
6432 33.
6610 15 19 32 35 70 71 72.
6742 43 59 70 73 92 to 94.
6819 48 63 66 77 79 88 90 93.
6935 44 57 58 61 63 66 77 83 85 to 88 91 93.
7007.
7108 09 13 16 19 20 34 76 79 81.
7239 59 to 63 93.
7304 44 45.
7414 57.
7541 67 70 73 75 80 to 82.
7604 05 39 40 46 to 49 78 to 80 82 to 84 96.
7728 45.
7844 45.
7951 84.
8025 96.
8101 19 20 22.
8344 45 52 55 and 60.

SECOND CLASS (Passed without Urdu):
6083 84 90 92 to 95 98.
6104 08 10 to 12 14 to 16 18 20 24 27 28 34 37 42 to 44 47 51 54 58 59 62 64 69 to 71 74 77 82 to 84 87 93.
6200 05 09 11 12 17 18 23 25 to 28 30 to 32 35 42 43 47 49 50 60 to 64 67 70 72 to 74 76 77 79 81 84 86 92 96 99.
6302 04 05 11 to 14 16 17 22 24 26 28 29 36 37 40 45 47 48 51 53 55 56 58 to 61 69 80 82 84 89 92 93.
6401 02 04 05 14 16 41 73 74 76 77 81 83 86 87 89 90.
6501 03 08 09 11 12 14 17 19 20 23 24 29 31 37 45 48 49 52 54 55 57 60 to 62 70 75 to 80 82 to 84 86 to 88 90 to 94 96.
6600 to 05 12 22 26 34 37 42 44 to 46 48 to 50 53 54 56 58 64 66 73 74 76 78 to 80 84 87 90 92 to 95 97.
6701 06 08 09 16 to 18 20 22 23 26 27 30 32 33 35 to 37 49 50 52 to 54 56 57 60 to 65 67 68 76 84 85 90 97.
6805 07 11 12 14 22 to 24 27 29 to 31 38 40 42 to 44 46 57 70 78 82 84 87 92 94.
6908 10 to 12 14 17 to 19 23 27 31 34 38 46 48 51 52 54 to 56 60 69 70 72 74 76 79 81 89 94 to 96.
7003 05 13 14 16 18 to 22 28 30 31 33 34 36 42 44 to 46 51 53 to 56 71 75 77 to 79 81 82 84 89 92 to 94 96 99
7100 to 04 06 10 14 21 25 26 31 32 40 41 45 to 49 51 52 55 to 57 59 to 62 64 65 67 72 73 75 80 86 87 89 to 92 94 to 98.
7201 to 04 07 09 to 12 14 15 18 19 21 22 24 26 38 44 to 46 48 to 50 54 58 64 67 68 72 74 75 78 82 83 87 89 to 92 94 95.
7302 06 09 10 15 to 21 25 27 28 31 33 36 37 45 48 to 50 54 58 60 63 to 66 69 70 72 to 74 82 83 85 87 92 93 99.
7402 08 09 12 15 20 to 23 25 to 27 30 to 34 36 to 38 44 to 47 52 54 63 65 67 74 to 76 to 81 83 85 to 88 90 92 96.
7500 01 03 10 14 15 19 20 25 33 34 38 to 40 43 45 55 57 63 64 69 84 89 93 99.
7613 16 19 21 26 31 43 57 58 60 61 63 64 66 to 70 72 75 to 77 87 88 92 93 95 98.
7700 01 03 07 14 19 20 22 to 24 26 33 35 37 39 40 54 56 61 62 65 to 67 69 72 79 81 90 92 94 to 97.
7805 12 to 14 16 17 19 21 22 31 33 to 36 38 39 42 43 46 47 50 to 53 55 to 60 62 63 67 to 71 78 79 81 82 84 86 93 95 96 98 99.
7900 01 04 06 09 to 11 14 15 17 to 19 21 to 24 30 to 32 34 35 38 39 42 44 to 46 49 52 55 57 61 68 71 72 74 76 80 82 85 to 91 94 96 97.
8001 03 09 11 to 17 19 23 27 29 32 to 36 38 39 43 45 48 50 51 53 56 58 61 71 73 75 78 84 85 88 90 92 to 95 97 99.
8102 05 09 to 11 15 18 21 23 to 31 34 36 41 42 46 51 52 57 58 61 63 64 66 69 70 74 to 81 83 84 87 89 92 to 96.
8200 02 04 12 19 22 26 36 38 39 42 50 56 58 59 61 62 63 65 to 67 70 71 75 77 79 82 to 86 88 90 91 93 97 98 99.
8305 and 06.

మధ్యమ

FIRST CLASS (Passed with Urdu): 4992.
5030 68.
5116 28 30 37 38 52 67.
5231 42.
5378.
5403 53 31 36 38 46 95.
5735 84.
5897.
5908 12 13 44 54.
6064 65 68 85 to 88.
6453.
6523 93.
6617.
6726 64.
6802 43 52.
7033.

FIRST CLASS (Passed without Urdu):
5031 36 43 82.
5106 62 95.
5233 64.
5342 44 96.
5418 44 46 54 56.
5525.
5603 67.
5781.
5807 62 74.
5923.
6029 to 34 59 62 63 83 84 87 94 98.
6127 62 64 77 83 95.
6206 53 56 57 65 79 90 93.
6309 17 23.
6405 64 73 76.
6542 44 52 63 64 81 82 84 96.
6605 08 12 14 43 44 92 93.
6727 33.
6809 16 22 24 29 32 45 50 79.
6902 03 06 07 14 60 61.
7001 to 03 09 12 23 28 and 66.

SECOND CLASS (Passed with Urdu):
4976 77 90 97 99.
5001 16 17 33 40 47 53 56 59 60 73 93 94 96 97.
5129 36 46 58 61 64 71 97.
5207 25 to 28 55 94 98 99.
5300 05 to 15 77 79 to 81 87.
5401 11 33 34 40 60 64 88 98.
5500 02 06 29 30 32 34 35 37 39 41 43 44 47 48 50 54 62 64 to 66 80 92.
5600 to 02 05 08 12 23 28 34 44 52 54 79 to 83 85 86 89 92 93 97 99.
5701 to 03 09 10 12 17 to 20 22 24 25 29 37 66 70 71 85 88 to 91 94 to 97 99.
5800 02 04 to 06 28 39 50 54 83 92 94 96.
5900 04 05 06 09 to 11 14 17 21 22 24 26 28 29 32 to 38 40 42 45 to 47 50 53 55 57 76 85 90 92 to 94 99.
6004 08 12 13 17 18 35 60 61 67 81.
6107 12 to 14 16 18 19 31 43 56 74 81 82 86 89.
6200 47 48 71.
6346 71 76 77.
6435 36 39 to 41 48 54 to 56 58 to 61 95.
6521 22 24 25 29 79.
6610 16 23 29 30 39 40 76 80 83 98
6700 03 69 to 72 74 76 to 79 82 83 85 91.
6803 07 41 44 63 68 69 71 73 76
6911 to 13 23 28 29 31 32 89 91 92 94 to 96 7027 31 39 54 64 98 & 99.

SECOND CLASS (Passed without Urdu):
4978 80 81 83 86 88 91 94 5000 03 04 06 09 11 12 14 15 19 20 23 27 28 29 32 34 35 39 44 45 50 51 55 58 62 72 77 to 79 81 83 to 85 89 92 98 5101 to 04 08 to 10 13 to 15 19 20 22 27 28 32 to 35 39 to 43 45 48 to 50 54 57 69 70 72 to 74 77 78 81 83 87 91 93 94 98 99 5200 02 to 04 14 16 to 20 22 to 24 29 30 32 34 to 36 38 39 43 44 46 47 49 to 54 56 to 58 61 62 69 to 74 77 to 83 85 87 to 89 91 to 93 95 97 5303 04 16 to 21 26 to 29 31 32 34 35 37 to 40 45 46 49 59 to 66 75 76 84 to 86 88 to 90 92 95 98 99 5400 06 09 12 14 19 21 26 27 29 31 32 36 39 41 to 43 45 47 to 51 57 61 to 63 65 to 73 75 77 80 85 to 87 89 to 91 95 99 5503 05 07 11 12 14 15 18 to 22 24 26 27 36 40 45 57 61 67 69 72 73 77 78 83 94 5609 10 15 18 19 35 to 37 42 46 to 48 58 to 61 66 68 to 70 72 74 to 78 84 87 5704 05 07 08 11 21 27 31 34 40 41 46 47 50 52 54 55 58 65 77 82 87 5808 13 to 15 17 18 21 22 25 29 31 33 to 35 38 40 42 to 44 46 48 49 51 to 53 55 to 61 65 72 77 81 85 86 98 5918 41 73 to 75 77 to 79 82 to 84 86 to 89 95 98 6006 20 to 26 36 41 46 47 49 to 54 56 57 66 82 89 90 95 97 99 6101 to 03 08 to 10 15 17 21 25 28 32 36 37 39 40 42 44 45 50 53 59 63 65 66 69 70 72 73 76 84 91 92 94 98 6203 04 10 to 13 20 25 to 28 30 32 37 38 42 46 49 51 52 59 to 64 68 73 74 76 to 78 80 81 83 to 85 87 89 91 95 6301 06 11 12 15 22 25 27 28 32 33 39 to 42 53 to 55 59 66 70 89 to 92 95 99 6400 03 06 08 15 16 18 19 22 23 to 25 30 32 38 62 63 65 68 to 72 74 77 to 79 83 87 96 to 99 6500 to 02 04 05 to 10 12 13 16 to 19 32 35 36 38 39 46 to 51 53 to 56 59 60 65 to 69 71 72 74 77 78 80 86 89 91 96 97 6600 03 04 07 09 11 13 15 19 22 26 28 34 36 37 45 49 53 55 to 60 62 64 65 70 73 78 81 82 85 to 89 91 6709 to 12 14 20 25 31 34 37 39 40 44 49 to 52 58 61 65 67 87 89 90 92 94 99 6801 08 10 to 15 17 to 19 23 28 36 37 39 49 51 54 57 61 62 64 66 67 77 78 80 89 92 to 94 97 to 99 6904 05 08 10 17 18 20 to 22 42 57 to 59 63 to 70 72 to 74 76 77 86 90 98 99 7004 to 07 10 11 13 to 15 21 24 26 30 35 37 44 50 52 53 56 60 65 68 69 71 73 79 81 83 84 86 to 91 94 to 96 7544 48 53 55 59 & 60.

రాష్ట్రభాష

FIRST CLASS (Passed with Urdu):
2116 2247 2298 2396 2440 2441 2448 2476 2507 2655.

FIRST CLASS (Passed without Urdu):
2418 2429 2493 2497 2500 2659 2759 2867 2869 & 2961.

SECOND CLASS (Passed with Urdu):
2074 to 78 83 88 90 2106 10 12 18 21 23 25 27 28 33 37 41 43 65 67 68 69 2223 24 41 43 44 48 51 55 57 58 70 73 74 76 78 79 81 92 93 95 to 97 99 2302 03 06 08 11 15 18 21 to 23 25 26 29 33 42 44 47 49 50 53 54 59 64 66 70 72 82 to 88 91 to 93 95 98 99 2400 01 10 11 14 to 16 24 to 26 30 32 33 37 42 to 45 47 49 57 to 59 63 to 65 67 75 to 77 79 to 81 90 to 92 94 95 96 2503 08 09 11 12 15 18 19 24 40 69 70 2618 50 53 54 56 57 63 65 66 67 69 80 82 86 89 98 2705 to 10 23 26 to 31 33 to 40 43 to 45 49 58 60 76 77 80 98 99 2800 14 16 17 22 23 28 29 33 53 75 77 90 92 to 94.
2906 14 23 to 26 43 44 45 51 to 53 59 60.
3105.

SECOND CLASS (Passed without Urdu):
2082 85 86 89 92 94 97.
2100 05 08 17 19 26 29 40 70 74 76 to 84 86 to 90 92 to 99.
2200 to 12 14 to 22 25 30 32 to 36 39 40 42 46 49 54 56 60 to 64 66 69 72 75 87 89 90.
2319 20 27 34 35 39 46 56 57 60 68 71 76 77 80 82 89 90 94.
2402 to 05 07 17 20 21 23 35 36 38 39 52 53 78 82 84 98 99.
2501 02 04 to 06 10 14 20 21 25 26 29 to 31 33 to 35 37 to 39 55 to 60 62 63 66 67 71 72 74 76 78 to 81 83 89 90 95 to 97.
2600 to 04 06 to 08 10 11 13 16 17 19 23 to 26 29 30 32 34 41 47 51 52 58 60 61 62 72 75 76 78 79 81 83 to 85 87 88 90 93 to 95 97 99.
2703 11 to 20 22 32 41 42 48 50 51 54 55 61 62 64 66 to 68 75 78 79 84 87 to 93 95 96.
2811 18 to 20 26 42 to 45 49 to 52 57 to 59 62 64 68 70 74 76 80 82 to 89 91 95 97 98
2906 09 11 to 13 15 to 18 20 21 27 to 29 31 to 33 35 36 38 39 42 49 50 54 56 57 63 64.
3096 99.
3102 and 06.

చైనా మంత్రివర్గం రాజీనామా?

నాన్ కింగ్, నవంబర్ 2—

చైనా ప్రధానమంత్రి వోంగ్ నేడు చైనా పార్లమెంటులో ఉపన్యసించారు. అధికారరీత్యా అతడు ఉపన్యసించడానికి బహుశా ఇదే ఆఖరిసారి కావచ్చు.

ఇతర మంత్రులందరూకూడా అతడి ననుసరిస్తూ రాజీనామా ఇవ్వవచ్చునని నాన్ కింగ్ లో తలపోస్తున్నారు.

తను నిశ్చయంగా రాజీనామా ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు వోంగ్ పార్లమెంట్ లో చెప్పి, తనస్థానే మరొక ప్రధానమంత్రిని ఎన్నుకొనడం గురించి ప్రభుత్వాధికారులు సమాలోచిస్తున్నారని కూడా బహిరంగపరిచారు.

చైనా ఆర్థిక దుస్థితిగురించి యిలా అన్నారు:

"చైనాప్రభుత్వ సైన్యాలకై అధికవ్యయం జరుగుతూ వుండడంచేత ఆర్థికవ్యవస్థ చేకూర్చడానికై నేను చేసిన ప్రయత్నాలు విఫలమయాయి. ఒక్క ఆగస్టునెలలో మంచూరియాలోని ప్రభుత్వ సైన్యాలకై 10,00,00,000 యువాన్లు ఖర్చయాయి. అంటే, ప్రభుత్వం బడ్జెట్ లో ఇంచుమించు మూడవవంతు ఇందుకై ఖర్చయింది.

"చైనాలో బంగారాన్ని కమ్యూనిస్టులు ఎక్కువ ధర యిచ్చి కొంటూవుండడంచేతకూడా నా ప్రయత్నాలు ఫలించలేదు. అందుచేత, ఆర్థిక సంస్కరణలలో ప్రజలకు విశ్వాసం లేకపోయింది."

ప్రభుత్వ నిర్వహణలోని పరిశ్రమలుమున్నగువాటికి విపరీతంగా సబ్సిడీలు ఇవ్వబడుతున్నాయనీ, కరెన్సీ మార్పిడిమూలంగా డబ్బు వృథాగా పడివున్నదనీ. ఇవన్నీకూడా ఆర్థిక దుస్థితికి కారణాలని అన్నారు.

నేటి పార్లమెంటు సమావేశానికి ఆర్థికశాఖ మంత్రి వాంగ్ యున్ హాజరుకాక అస్వస్థతగా వున్నాడని తెలియజేశారు.

అతడు హాజరుకాని కారణంగా సభ్యులకు ఆగ్రహంవచ్చింది. అందుపై, అతడు తనబాధ్యతను తప్పించుకోడానికి చూస్తున్నాడనికూడా ఆరోపణలు చేశారు.

యువాన్ విలువ తగ్గింపు

చైనా బంగారునాణెం యువాన్ విలువ, తైవాన్ (ఫార్మోసా) డాలర్ విలువసందర్భంగా తగ్గించబడింది. ఇంతకుముందు ఒక యువాన్ విలువ 1835 తైవాన్ డాలర్లు. ఇప్పుడు 1000 డాలర్లు మాత్రం.

చైనాలో వస్తువుల ధరలు నేటి వుదయం బ్లాక్ మార్కెట్ ధరను మించి ఊగిసలాడుతున్నాయి. ముఖ్యమైన పదార్థాలు నూటికి 150 వంతులు పెరిగిపోయాయి.

"టైమ్సు" పత్రిక వ్యాఖ్య

లండన్, నవంబర్ 2—

మంచూరియా ప్రధాన నగరం "ముక్డెన్" పతనంపై లండన్ "టైమ్సు" పత్రిక వ్యాఖ్యానిస్తూ చైనా కేంద్రప్రభుత్వం నాయకత్వలోపాన్ని గురించి విమర్శించింది. చాంగ్ కై-షేక్ అమెరికా సహాయాన్ని అర్థిస్తున్నా, థామస్ డ్యూయీ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడి తన వాగ్దానాన్ని నిలబెట్టుకోడానికి ప్రయత్నించినా అమెరికన్ ప్రజలు మాత్రం తాముచేసిన సహాయాన్ని నాన్ కింగ్ ప్రభుత్వం సవ్యంగా వినియోగించుకొనలేకపోయిందని కూడా పేర్కొన్నది.

అంకారా, నవంబర్ 3—

టర్కీనుంచి పాలస్తీనాకు యూదులవలస లోగడ కొంతకాలంనుంచి సాగుతున్నది. దానిని టర్కిష్ ప్రభుత్వం ఇప్పుడు నిషేధించింది. ఇకముందు ప్రత్యేక పరిస్థితులలో ప్రత్యేక పర్మిట్లు ఇవ్వబడగలవని నేడుఇక్కడ ప్రకటించబడింది.

బ్రిటన్ లో విమానాల కర్మాగారాలు

రాత్రింబగళ్లు ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు

లండన్, నవంబర్ 2—

బెర్లిన్ కు విమానాలను నిరంతరాయంగా నడపడం చెయ్యడానికి వీలుగా మిడ్లండ్సులో వున్న విమానాల కర్మాగారాలలో యుద్ధంలోవలె రాత్రింబగళ్లు పని ప్రారంభమైంది.

బెర్లిన్ కు సరుకులు చేరవేస్తున్న విమానాలకు ఒత్తిడి చాలా ఎక్కువ కావడంతో వాటిని రిపేర్లకోసం ఇక్కడకు పంపుతున్నారు.

అమెరికా ఎన్నికలు

(1 వ పేజీ తరువాయి)

హోటల్, ఫ్రాంక్ఫోర్ లో ఓటర్లలో నూటికి 30 వంతులమంది తమ ఓట్లువేశారని వార్తలు వచ్చినవి.

వాతావరణం చక్కగా వుండడంచేత అధికసంఖ్యాకులైన ఓటర్లు ఈ ఎన్నికలలో పాల్గొనగలరని భావించబడుతున్నది. 5 కోట్లమంది పాల్గొన్నారంటే అది అమెరికా చరిత్రలో అపూర్వం. 1940 లో జరిగిన ఎన్నికలలో 49,820,312 మంది ఓటు చేశారు.

పెన్సిల్వేనియా, ఓహియో, ఇల్లినాస్ స్టేట్స్లో కూడా ఎక్కువగా ఓటింగ్ జరుగుతున్నట్లు తెలుస్తున్నది. నేడు ఓటింగ్ లో పాల్గొనడానికి వీలుగా పెన్సిల్వేనియాలో వున్న 178000 గని కార్మికులు, గని పనివారల సంఘాధ్యక్షుడు జాన్ లూయీ ఆదేశానుసారం సెలవు తీసుకొన్నారు.

న్యూయార్క్ లో ఓటింగ్ యంత్రాలు సరిగా పనిచెయ్యడం లేదని ఫిర్యాదులు వస్తున్నవి. ఎన్నికల సంఘం తనకు ఓట్లు సరిగా పడకుండా చెయ్యడంకోసం ఈజిల్లాకు చెడిపోయిన యంత్రాలను పంపించినదని మర్కంటానియో ప్రతినిధి ఫిర్యాదు చేశారు.

అమెరికాలో అనేక పరగణాలలో ఓటింగ్ మరింత రహస్యంగా జరగడంకోసం ఓటింగ్ యంత్రాలను ఉపయోగిస్తూ వుంటారు. ఓటర్లు ఏ అభ్యర్థికి తాను ఓటు చెయ్యదలచుకున్నాడో, ఆ అభ్యర్థి పేరుకు ఎదురుగావున్న యంత్రం లివర్ను నొక్కితే ఆయన ఓటు ఆ అభ్యర్థికి వేసినట్లు రికార్డు అవుతుంది.

ఆ ఓటరు తనకు కావాలంటే ఒకపార్టీ అభ్యర్థులకే అన్ని ఓట్లు వేసేటట్టుకూడా ఏర్పాట్లు చేయబడినవి.

డ్యూయీ ప్రచారక గాలి మేనేజర్ నేడు ప్రొద్దుపోయిన తరువాత ఒక ప్రకటనచేస్తూ, డ్యూయీ, ఆయన పక్షమే ఎక్కువగా ఎన్నుకో బడగలరని అన్నారు. ప్రస్తుతంలో వున్నట్లుగానే, రిపబ్లికన్ పార్టీ సెనెట్ లో మెజారిటీ సంపాదించగలదని రిపబ్లికనులు భావిస్తున్నారు.

నేను గెలవడం తప్ప ఇంకేమీ లేదు — ట్రూమన్

"నేను గెలవడం తప్ప ఇంకేమీ లేదు." అని ప్రెసిడెంట్ ట్రూమన్, సతి, సుత, సమేతంగా తన ఓటును డెమోక్రాటిక్ టికెట్ మీద వెయ్యడానికి, ఇండిపెండెన్స్లోని ఒక పోలింగ్ కేంద్రానికి వచ్చినప్పుడు అన్నాడు. తన ఓటును వేసే సమయంలో ఆయన ఉత్సాహంగావున్నాడు.

"మీరు ఏమనుకుంటున్నారు?" అని ఒక విలేఖరి ప్రశ్నించగా, "నేను గెలవడం తప్ప మరేదీ జరగబోదు," అని ట్రూమన్ జవాబిచ్చాడు. మీ రేమనుకుంటున్నారు అనగా, దేశంలో అంతటా ఓటర్లను ఏమి చెయ్యమని నేను కోరానో, నేనూ అదేమాదిరిగా పార్టీ టిక్కెట్టుమీద ఓటుచేశాను.

డ్యూయీ ఓటు

న్యూయార్క్ లోని మాన్హాటన్ పాఠశాలలో నేటి మధ్యాహ్నం మిస్టర్ డ్యూయీ, సతీ సమేతంగా ఓటువెయ్యడానికి వచ్చినప్పుడు; అనేకమంది ప్రజలు "గుడ్ లక్" అని తమ శుభాకాంక్షలను తెలియపరచారు.

"ఏమైనా ఈ రెండు ఓట్లూ మాకే తప్పవు." అని గవర్నర్ డ్యూయీ వ్యాఖ్యానించారు.

గవర్నర్ జె. స్ట్రామ్ థర్మాండ్, ఆయన భార్య, తల్లి దక్షిణ కరోలినాలోని ఎడ్జి ఫీల్డులో ఈ గవర్నర్ పార్టీకి ఓటుచేశారు.

సర్దార్ పటేల్

(1 వ పేజీ తరువాయి)

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి ప్రొఫెసర్ బిడేకర్ కులకర్ణి తన్ను చూడడానికి వచ్చినప్పుడు సర్దార్ పటేల్ రైల్వే కార్మికులకు సౌకర్యాలను గురించి చర్చించాడు.

బొంబాయి రేవులో పనిచేస్తున్న నావికుల సౌకర్యంకోసం ప్రొఫెసర్ కులకర్ణి కొన్ని సూచనలు సర్దార్ పటేల్ కు అందజేసినట్టు తెలుస్తున్నది.

వీటిని గురించి, ఇంకా చర్చించడం కోసం ఢిల్లీలో తన్ను కలుసుకోవలసిందని సర్దార్ పటేల్ కోరినట్టు తెలుస్తున్నది.

సేవాగ్రాంలో సర్దార్ పటేల్

నాగపూర్, నవంబర్ 3—

ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి ఉదయం కలకత్తా మెయిలులో ఇక్కడికి రావడంతో సేవాగ్రాంలో నూతన చైతన్యం కానవచ్చింది. ఇక్కడికి రాగానే, గాంధీజీ స్థాపించిన, వివిధనిర్మాణ కార్యక్రమ సంస్థలలో పనిచేస్తున్న నిర్మాణ కార్యక్రమ సేవకులు శ్రీ జె. సి. కుమారప్ప, కృష్ణదాస్ జాజూ, ఆర్యనాయకం, కమలనయన బజాజ్ ప్రభృతులు సర్దార్ పటేల్ కు స్వాగతమిచ్చారు.

నాగపూరుకు వెళుతూ సర్దార్ పటేల్ సేవాగ్రాంలో కొంతసేపు వున్నారు. నాగపూర్ విశ్వవిద్యాలయం వారు నేడు ప్రత్యేకంగా జరిపే స్నాతకోత్సవంలో సర్దార్ పటేల్ కు గౌరవ డాక్టర్ బిరుదాన్ని ఇవ్వనున్నారు. ఆ డిగ్రీ పుచ్చుకోవడానికి సర్దార్ పటేల్ నాగపూర్ వెళుతున్నారు.

"యుద్ధరంగంలో కూడా కీర్తిని నిలబెట్టాలి"

మద్రాసు సైనికులకు శ్రీ గోపాలరెడ్డిగారి హెచ్చరిక

శ్రీనగర్, నవంబర్ 2—

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు (మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి) కాశ్మీర్ యుద్ధరంగంలో మద్రాసు సైనికుల స్థితిగతులను పరిశీలించడానికై శ్రీనగర్‌కు వచ్చివున్నారు. ఆయన నేడు ఇక్కడ మద్రాసు సైనికుల సమావేశంలో తెలుగులో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"మద్రాసు సైనికులు స్వదేశంవిడిచి, ప్రజలు, వాతావరణం, ఆచార వ్యవహారాలు అన్నీ భిన్నమైన ఈ దూరదేశానికివచ్చి, యుద్ధరంగంలో అత్యంత ధైర్యసాహసాలతో పోరాడుతుండడం మిక్కిలి ప్రశంసనీయం. చెన్నరాజధాని పౌరులు రాజకీయరంగంలో ఎంతనో సేవచేసివున్నారు. కాని, అంతటితో సరిపోదు.

మీరు యుద్ధరంగంలో కూడా జయప్రదంగా కృషిచేసి మీ అధికారుల ప్రశంసలకు పాత్రులౌతూ మీ కీర్తిని నిలబెట్టుకోవాలి."

"కాశ్మీరీలను ఎల్లకాలం అణిచి వుంచలేరు"

దురాక్రమణదారులకు షేక్ అబ్దుల్లా హెచ్చరిక

శ్రీనగర్, నవంబర్ 2—

షేక్ మహమద్ అబ్దుల్లా (కాశ్మీర్ ప్రధాని) నేడు జమ్మూ, కాశ్మీర్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంచేస్తూ ఇలా అన్నారు:

"కాశ్మీర్ సంస్థానంలోని మా సోదరులు, సోదరీమణులు ఇండియా ప్రజలతోపాటు జైత్ర యాత్ర ప్రారంభించారు. స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న ఒక ప్రజాస్వామికరాజ్యం చిరస్థాయిగా వుండాలంటే, అందులో మానవ సంస్కృతి విస్తరణ, విజ్ఞానశాస్త్రాభివృద్ధి అత్యవసరంగా జరిగితీరాలి.

నేడు రాజకీయార్థిక రంగాలలో జాతీయవ్యక్తిత్వం మూలంగానే ప్రజలలో అనేక పీడకలు బయలు దేరి వున్నవి. ఇట్టి స్థితి తొలగిపోయి ప్రజలందరు స్వేచ్ఛా వాతావరణంలో సమానంగా స్వాతంత్ర్యాధికారాలు కలిగి వుండడమే ప్రజాస్వామిక విధానం, సంస్కృతుల మనుగడకు ముఖ్యావసరం. మన కాశ్మీర ప్రజ్ఞాశాలుర సిద్ధికి మన మందరం దీక్షగైకొన్నాము. సంస్కృతి, విజ్ఞానాలు ప్రజలలో ఒక ప్రత్యేక వర్గానికి మాత్రం చెందిన సొత్తుగా మేము భావించలేము.

"కాశ్మీరీల సంస్కృతి సంస్కృత, పారసీక సంస్కృతులనుంచి ప్రభవించినది. మన సంస్కృతి విషయంలో సంకుచిత వర్గభావాలకు స్థానంలేదు. మనలో ముస్లిములు సంస్కృతం అభ్యసించి వున్నారు; హిందువులు పారసీక భాషాకోవిదులై వున్నారు. ప్రస్తుతం కాశ్మీరీయులు విజ్ఞాన సాధనకు ఉపక్రమించడం మిక్కిలి ప్రశంసనీయం.

"ప్రాచీనకాలంలోను ఇండియాలో మొగల్ సామ్రాజ్య పతనా నంతరం విజ్ఞానశాస్త్ర లలిత కళారంగాలలో కాశ్మీరీలు సాధించిన విజయాలను గురించి ప్రసంగిస్తూ షేక్‌మహమ్మద్ అబ్దుల్లా ఇలా అన్నారు: "పరదేశప్రజలను ఎల్లకాలం అణగద్రొక్కి వుంచడం సాధ్యంకాదు.

స్వాతంత్ర్యాన్ని కాంక్షిస్తున్న కాశ్మీరీలు ప్రతిపక్షుల ఎదురుదెబ్బలను సహించుకొని, తమ ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకుంటున్నారు.

కాశ్మీర్ యుద్ధరంగం

ఛాంబ్ దక్షిణభాగంలో మన స్థావరాలపై ముట్టడికి శత్రువుల విఫలప్రయత్నం

న్యూఢిల్లీ, నవంబర్ 2—

కాశ్మీర్ యుద్ధరంగంలో ఛాంబ్ వద్దగల ఇండియన్ యూనియన్ సైనిక రక్షణ స్థానాలపై అక్టోబర్ 29 వ తేదీ రాత్రి దాదాపు 300 మంది శత్రువులు ముట్టడి జరిపినారు. వారివద్ద మరతుపాకులు మున్నగు ఆయుధాలు కలవు. ఇలా ముట్టడి జరుపుతున్న శత్రువులకు తోడ్పాటు నిమిత్తం మరికొందరు శత్రువులు పాకిస్థాన్ ప్రదేశంలో నుంచి శతఘ్నులను ప్రయోగించి అగ్నివర్షం కురిపించారు. అంతట ఇండియన్ యూనియన్ సైనికులుకూడా ఫిరంగులను పేల్చి, మూడు గంటలసేపు యుద్ధంచేసి శత్రువుల ముట్టడిని విఫల మొనర్చినట్లు ఇండియా ప్రభుత్వం రక్షణ శాఖామంత్రి వర్గంవారు ప్రకటించారు.

అక్టోబర్ 29 వ తేదీ పేరునిజామున రిపోర్టుకి వాయువ్యదిశను రెండు కొండ స్థావరాలవద్ద అతి తీవ్రసమరం సాగింది. ఆ స్థావరాలను దాదాపు 800 మంది శత్రువులు ఆక్రమించుకుని వున్నారు. యూనియన్ సైనికులు అక్కడ 50 మంది శత్రువులను చంపి, 38 మందిని గాయపరచి, ఇతరులు ఆ స్థావరాలను వదలిపెట్టుకున్నారు.

ఉరీ-కాకోటి ప్రాంతంలో అక్టోబర్ 28 వ తేదీ రాత్రి ఇస్లామాబాదు కొండచరియపై శత్రువులు 14 ఫిరంగిగుండ్లు పేల్చారు. ఉరీ ప్రాంతంలో మా యూనియన్ సైనికుల అగ్రస్థానాలపై శత్రువులు 42 ఫిరంగిగుండ్లను పేల్చారు. ఆ రోజునే ఇండియన్ యూనియన్ వైమానికులు శత్రువుల ఫిరంగులుగల స్థానాలపై బాంబులు వేసినారు.

ఈ రంగంలోనే దాదాపు వందమంది శత్రువులు శీతకాలానికి అనువైన వున్నిదుస్తులు, స్టీల్ హెల్మెట్లు ధరించినవారు కనిపించారు. అంతట యూనియన్ గస్తీదళాలు వారిపై మరతుపాకులు ప్రయోగించి, వారిని చెదరగొట్టారు.

అక్టోబర్ 28 వ తేదీన జోజిలా ప్రాంతంలో ద్రాసుమధ్యాయం ఇండియన్ యూనియన్ వైమానికులపై శత్రువులు పెద్ద ఫిరంగులను పేల్చారు

తంబాప్రాంతంలో దుండగీండ్రు ఒకగ్రామంలో ప్రవేశించారు. గ్రామస్థులు వారిని ఎదుర్కొని వారిని పాకిస్థాన్ ప్రాంతంలోకి తరిమివేశారు.

కాకోటి, జోజిలా మున్నగు ప్రాంతాలలో శత్రువుల ఫిరంగులు గల స్థానాలపై రాయల్ ఇండియన్ యుద్ధవిమానాలు బాంబులు వేసినవి.

ఇండొనీసియా: సంభాషణలు ఫలించవా?

సంప్రతింపులు ప్రారంభం కాకుండానే ఉభయవర్గాలలో ఉద్రేకం

బటేవియా, నవంబర్ 2—

డచ్‌వారికి, ఇండొనీసియన్ రిపబ్లికన్‌లకు మధ్య మూడు సంవత్సరాలుగా తెగకుండా కొనసాగుతున్న వివాదానికి సంబంధించి, ముఖ్యంగా ప్రస్తుత యుద్ధ విరమణకు సంబంధించి డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్, రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హట్టాలమధ్య ఈ వారంలో అత్యంతప్రధానమైన సంప్రతింపులు ప్రారంభం కాగలవని ఒకవైపున ప్రకటించబడినా, మరొకవైపున దేశంలో పరిస్థితి క్రమంగా ఉద్రిక్తరూపం ధరిస్తున్నది.

యుద్ధ విరమణ అతులు జరుగుతున్న ప్రాంతాలలో, ముఖ్యంగా పశ్చిమ జావాలో పరిస్థితి శీఘ్రగతిని విషమరూపం ధరిస్తున్నదని డచ్ వారు తెలుపుతున్నారు.

అక్టోబర్ 30 వ తేదీన పశ్చిమ జావాలోని కూనిన్గాన్‌కు సమీపంలో 200 మంది సాయుధులైన ఇండొనీసియన్ రిపబ్లికన్లు ఒక డచ్ గస్తీదళంపై అకస్మాత్తుగా దాడి జరిపిన ఫలితంగా ఇద్దరు డచ్ సైనికులు మరణించారని, ఒక పోలీసు గాయపడ్డాడని డచ్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

రాజకీయ సంప్రతింపులను తిరిగి ప్రారంభించడం తగునా, తగదా అనే విషయంపై డచ్ ప్రభుత్వానికి తన నివేదికను పంపడానికి ముందు డాక్టర్ స్టిక్కర్ రిపబ్లిక్ యుద్ధ విరమణ ఒడంబడికను అక్షరాల పాటించగలదనే నమ్మకం కుదరడానికి తగు నిదర్శనాలను చూపించవలసిందని డాక్టర్ హట్టాను కోరవచ్చునని ఇక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

తన సైనికులు రహస్యంగా డచ్‌వారి ఆక్రమిత ప్రాంతాలలో చొరుచుకు ప్రవేశించకుండా రిపబ్లికన్‌ప్రభుత్వం పటుత్వంగా నిరోధించగలదని డాక్టర్ స్టిక్కర్‌కు నమ్మకం కుదరని నాడు ఈ సంవత్సరాంతంలోగా రిపబ్లికన్ రాజధానీనగరం జోగ్యకార్తాను ముట్టడించే నిమిత్తం డచ్ ప్రభుత్వం తన సైన్యాలను పంపగలదని కొన్ని రిపబ్లికన్ వర్గాలలో విశ్వసిస్తున్నారు.

డచ్ ఆక్రమితప్రాంతాలలో రహస్యంగా ప్రవేశిస్తున్న రిపబ్లికన్ సాయుధ సైనికుల సంఖ్యలు నానాటికి పెరిగిపోతున్నందున అచ్చటి పరిస్థితి "విపరీతంగా విషమిస్తున్న"దని ఇండొనీసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వపు ఆర్థికశాఖామంత్రి మిస్టర్ వాన్ హూగ్‌స్ట్రెటెన్ నేడు వర్ణించారు.

విప్లవకారుల తద్యాలఫలితంగా దేశపు ఆర్థిక వ్యవస్థకు ఇంతవరకు అట్టినష్టం జరగలేదని, అయితే పరిస్థితి ఎప్పుడు ఎట్టి విపత్కర పరిణామాన్ని పొందగలదో ఎవరూ చెప్పజాలరనికూడా తెలియజేస్తూ, మిస్టర్ హూగ్‌స్ట్రెటెన్ రబ్బరు ఎస్టేట్లలో ఉత్పత్తి ప్రస్తుత ప్రమాణానికి తగ్గకుండా వుండడానికి అవసరమయే యావత్తు చర్యలు ప్రభుత్వం తీసుకోగలదని వివరించారు.

రిపబ్లికన్ సైనికులు రహస్యంగా చొరబడి దాడులు జరుపుతూ నష్టంకలిగిస్తున్నందున పశ్చిమ జావాలోని మూడురబ్బరుతోటల యజమానులు తమ ఫ్యాక్టరీలను మూసివేయడానికి నిశ్చయించుకున్నారని నేడు బటేవియా చేరిన వార్తలు తెలుపుతున్నవి.

స్టిక్కర్ - హట్టా సంభాషణలు

గురువారంనాడు ప్రారంభంకాగలవట

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్, రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హట్టా సంప్రతింపులు జరిపే తాఖీదు గురించి ఎవరికీ తెలియనియ్యకుండా రహస్యంగా వుంచుతారని నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

డచ్-ఇండొనీసియన్ రాజకీయ సంప్రతింపులలో అయిదు మాసాలుగా ఏర్పడివున్న ప్రతిష్టంభనను తొలగించడానికి కృషిచేస్తున్న త్రైరాజ్య సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ కోక్రన్ మరొకసారి డాక్టర్ హట్టాను కలుసుకొనే నిమిత్తం నేడు విమానంలో జోగ్యకార్తాకు బయలుదేరి వెళ్ళారు. డాక్టర్ స్టిక్కర్, డాక్టర్ హట్టాల మధ్య జరగనున్న అత్యంత ప్రధానమైన ఈ సమావేశానికి తగు ఏర్పాట్లనన్నిటిని మిస్టర్ కోక్రన్ పూర్తిగావించారు. ఇంతకు ముందు వెలువడిన వార్తలను బట్టి ఈ సమావేశం బహుశా గురువారంనాడు ప్రారంభం కాగలదు.

పదవినుంచి విరమిస్తున్న ఇండొనీసియా లెఫ్టినెంట్ గవర్నర్-జనరల్ డాక్టర్ వాన్‌మూక్ నేటిరాత్రి రేడియో ద్వారా పంపిన తన వీడ్కోలు సందేశంలో "ఇండొనీసియన్ రిపబ్లిక్ తన చుట్టూ తానే నిర్మించుకొన్న గోడనుండి ఇంతవరకు బయటపడలేకున్నందుకు" మిక్కిలి చింతిస్తున్నానని తెలియజేశారు.

"రిపబ్లిక్‌కు తనను ప్రకటించుకొన్న బాధ్యతారహితమైన, క్రమశిక్షణ నెరుగని శక్తులను అణచివేయగల సామర్థ్యమే వుంది, సంతకం సహకార విధానాన్ని ప్రతిఘటిస్తూ పదే పదే అక్రమచర్యలకు దిగుతూనే వర్గాలతో సామరస్యాన్ని పొసగించుకోవలసిన ఆగత్యమే దానికి లేక పోయినట్లయితే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండొనీసియా ఏనాడో వాస్తవరూపం పొందివుండేది" అని కూడా డాక్టర్ వాన్‌మూక్ వివరించారు.

పాకిస్థాన్ నాయకుని ప్రకటనకు ముస్లిం పార్టీ ఆక్షేపణ

ఇండొనీసియన్ రిపబ్లికన్ మస్జూమీ (ముస్లిం పార్టీ) ప్రస్తుతం ఇండొనీసియాలో పర్యటనం చేస్తున్న పాకిస్థాన్ సద్భావ సంఘనాయకుడు మిస్టర్ హలీమ్ ఎ. అలీ "ఇండొనీసియాలో ఫెడరల్ ప్రభుత్వస్థాపన ప్రజాస్వామిక సిద్ధాంతానికి ఒక పట్టుకొమ్మకాగలద"ని ఇటీవల చేసిన ప్రకటనను నేడు ఒక ప్రకటనద్వారా తన ఆక్షేపణను వెలిబుచ్చిందని 'అనీతా' వార్తాసంస్థ ప్రకటించింది.

డచ్‌వారిని ఎదిరించడానికి జపాను సేనాని నియామకం

పశ్చిమ జావాలో డచ్‌వారి ప్రతిఘటనను ఎదుర్కొంటున్న సైనికదళాలకు ఇండొనీసియన్ రిపబ్లిక్ అసోకి అనే జపాన్ సేనాని నాయకుడుగా నియమించిందని, ఇటీవలనే సుకబూమీ సమీపంలో ఈ జపనీస్ సేనాని డచ్ సైనిక దళాలకు పట్టుబడ్డాడని ఆరోపిస్తూ డచ్ సైనిక కార్యాలయం ఒక ప్రకటన చేసింది. ఈ జపనీస్ సేనాని తన పేరును మార్చుకొని అబూబేకర్ అనే ఇండొనీసియన్ పేరు పెట్టుకొన్నాడని, 1949 జనవరిలో పశ్చిమ జావాలో డచ్‌వారికి వ్యతిరేకంగా ప్రజావిప్లవాన్ని ప్రారంభించడానికి తీసుకోవలసిన ప్రాథమిక చర్యలను గురించి జోగ్యకార్తాలో ఇతనికి ముందు బోధించి పంపించారని కూడా ఆ ప్రకటన తెలుపుతున్నది.

కౌంట్ బెర్నాడోట్ హత్య

"ఆంగ్లో-అమెరికన్ ఇంపీరియలిస్టులే బాధ్యులు"

"న్యూటైమ్స్" పత్రిక వివరణ

లండన్, నవంబర్ 2—

"కౌంట్ బెర్నాడోట్ తాను అంతగా అభిమానించి, సేవించిన ఆంగ్లో - అమెరికన్ ఇంపీరియలిస్టు విధానానికే బలి అయినాడా?"

గత వారాంతంలో మాస్కో వారపత్రిక "న్యూటైమ్స్" ఒక వ్యాసాన్ని ప్రకటిస్తూ పై ప్రశ్నను లేవదీసింది.

కౌంట్ బెర్నాడోట్ గత యుద్ధంలో నిర్వహించిన పాత్రను వర్ణించి, పాలస్తీనా వ్యవహారంలో ఆయనను మధ్యవర్తిగా నియమించవలసి వచ్చిన పరిస్థితులను వర్ణించిన పిమ్మట ఈవ్యాసం ఆయన హత్యకు యావత్తు బాధ్యతను బ్రిటన్, అమెరికాలపై మోపుతూ బెర్నాడోట్ హత్య ఫలితంగా లాభంపొందగల దేశాలేవైనా వుంటే అవి బ్రిటన్, అమెరికాలే అని నిరూపించింది.

"న్యూటైమ్స్" పత్రిక ప్రకటించిన వ్యాసంలో ఇంకా యిలా వున్నది:

"సెప్టెంబర్ 18 వ తేదీని ఇజ్రాయల్ ప్రభుత్వం చేసిన ప్రకటనలో కౌంట్ బెర్నాడోట్ హత్యకారణంగా ఇజ్రాయల్ సైన్యానికి తీరని నష్టం కలిగిందని, మిత్రరాజ్య సమితినుంచి ఇజ్రాయల్‌ను దూరంచేసే వుద్దేశంతోనే ఈ హత్యకు కుట్ర జరిగివుండాలని స్పష్టం చేసింది.

"కౌంట్ బెర్నాడోట్ హత్య గావింపబడ్డాడు గనుక, ఈసారి పాలస్తీనా విషయంలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చేసిన నిశ్చయాన్ని మార్పుకోవడానికి అవకాశం ఏర్పడిందని ఇప్పుడు బ్రిటిష్ పత్రికలు బాహాటంగా ప్రకటిస్తున్నవి;

"కౌంట్ బెర్నాడోట్‌హత్యతో బ్రిటన్‌కు సంబంధం కలదని పుంటానవత్తంగా చెప్పడానికి ఇంతకంటె ప్రబలనిదర్శన మేమి కావాలి? ఇంతే కాదు, బ్రిటన్, అమెరికాలు చేసిన కుట్రఫలితంగానే కౌంట్‌బెర్నాడోట్ హత్య గావించబడ్డాడని నిరూపించడానికి ఇంకా అనేక బలవత్తమైన దృష్టాంతాలు గలవు.

"కౌంట్‌బెర్నాడోట్ హత్యా సందర్భంలో జెరూసలెంలో నేరస్థులుగా అనుమానించి అరెస్టు చేయబడిన వారిలో అనేకమంది బ్రిటిష్ అపరాధపరిశోధక శాఖకుచెందిన ఉద్యోగులుకలరని ఒక టెల్ అవీవ్ విలేఖరి తెలుపుతున్నారు కూడా.

"కనుక, బెర్నాడోట్ హత్యకు బాధ్యులు ఆంగ్లో - అమెరికన్‌లేగాని, కమ్యూనిస్టులు ఎంతమాత్రం కాదని నిరూపించడానికి పై విషయాలు చాలు" (యు. పి. ఐ.)

ఎక్కువ వేతనాలకై బ్రిటిష్ కార్మికుల ఆందోళన

న్యాయంలేనిదని ట్రేడ్ యూనియన్ నాయకుల అభిప్రాయం

లండన్, నవంబర్ 2—

కమ్యూనిస్టులపై తీవ్రచర్యలు తీసుకోవాలని ప్రకటించిన బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిలు వారు కార్మికులు తమ వేతనాలను హెచ్చించాలనే కోరికను వారు పునరాలోచించు కోవాలని కోరగలరు.

వేతనాలను హెచ్చించాలని కార్మికులు కోరడానికి కమ్యూనిస్టుల ప్రచారం ముఖ్యంగా కారణమని, కార్మికుల కోరికలో న్యాయమైన కారణాలు లేవని చాలామంది ట్రేడ్ యూనియన్ నాయకులు తలపోస్తున్నట్లు కానవస్తుంది.

ప్రభుత్వాన్ని చికాకుపరచాలని మాత్రమే కమ్యూనిస్టులు కార్మికులను రెచ్చగొడుతున్నారని కూడా వీరు భావిస్తున్నారు.

కొందరు ప్రముఖ సభ్యులకోరికపై ఈ విషయాన్ని గురించి చర్చించడానికి ఈ నెలలో జనరల్ కౌన్సిలు సమావేశం జరగగలదు.

డాక్టరు ఖాన్‌సాహెబ్

పెషావర్, నవంబర్ 2—

సరిహద్దు రాష్ట్రం మాజీ ప్రధాని డాక్టర్ ఖాన్ సాహెబ్ ఇంతవరకు బందావీ జైలులో డిటెయిన్ చేయబడ్డారు. అక్కడనుంచి నేడు హజారా జిల్లాలోని ఖన్పూరు జైలుకు మార్చబడ్డారు.

ధర్మకర్తృత్వదేశాల పరిపాలన

జనరల్ అసెంబ్లీ పరిశీలన వుండాలని ఇండియా ప్రతిపాదన

బ్రిటన్, అమెరికాల అసమ్మతి

పారిస్, నవంబరు 3—

జనరల్ అసెంబ్లీకి ధర్మకర్తృత్వ ప్రాంతాలపై గల పరిశీలనాధికారాన్ని ధర్మకర్తృత్వ సంఘం ద్వారా అది అమలు జరపాలనీ, ఇలా చెయ్యడం జనరల్ అసెంబ్లీ తన అధికారాన్ని స్వల్పంగా మాత్రమే వినియోగించుకోవడం కాగలదని నిన్న రాత్రి ఇండియన్ ప్రతినిధి సి. ఎస్. ఝా. మిత్రరాజ్యాలను కోరారు.

ఇండియన్ ప్రతినిధి ధర్మకర్తృత్వ సంఘంపై ప్రతిపాదన చేస్తూ, ధర్మకర్తృత్వ ప్రాంతాలలో పరిపాలనా సమన్వయను ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించారు.

ఈ ప్రతిపాదనపై గురువారంనాడు వోటింగు జరగగలదు.

కొన్ని ప్రాంతాలను పరిసరదేశాలతో లీనం చేసే సూత్రాలను నిర్ణయించడానికేమి, పరిస్థితులు, రక్షణలను ఏర్పాటుచెయ్యడానికేమి ఈ పరిశీలన జరగగలన్నారు.

ధర్మకర్తృత్వ ప్రాంతాలను కాలనీలుగా చెయ్యకుండా వాటిని రక్షించడానికై ధర్మకర్తృత్వ సంఘం, జనరల్ అసెంబ్లీ జాగ్రత్తగా వుండాలని హెచ్చరించారు.

ఈ ప్రతిపాదనను చెయ్యడంలో ఇండియాతో క్యూబా, ఫిలిప్పీన్స్, వెనిజులా, ఇరాక్‌లు కలిశాయి.

అమెరికన్ ప్రతినిధి ఈ తీర్మానంపట్ల సానుభూతి చూపుతూ, ఈ సమస్యపై సంపూర్ణంగా దర్యాప్తు జరిగేవరకు ఇదమిద్ధమైన అభిప్రాయాలను వెలిబుచ్చరాదని తీర్మానానికి సవరణ ప్రతిపాదించారు.

ఈ సవరణను అంగీకరించజాలమని తీర్మానాన్ని ప్రతిపాదించిన వారన్నారు.

అమెరికన్ సవరణను బలపరచగలమని బ్రిటిష్ ప్రతినిధి గ్రాంట్లీ ఆడమ్స్ అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి టాంగన్యీకా మున్నగు బ్రిటిష్ ధర్మకర్తృత్వ ప్రాంతాల ప్రసక్తితెచ్చి, వాటి రాజ్యాంగ ప్రవృత్తి భంగం కలగబోతున్నదనే ఏ సూచనను బ్రిటన్ అంగీకరించదన్నారు.

పాలస్తీనాలో విపరీత విషమ పరిస్థితి

భద్రతా సంఘంలో చర్చ జరిపించడానికి బ్రిటన్ యత్నం

పారిస్, నవంబర్ 2—

పాలస్తీనాలో పరిస్థితి "విపరీతంగా విషమించి వుందను" దాని విచారణకై వెంటనే తగు చర్యను తీసుకొనే నిమిత్తం రేపు భద్రతాసంఘసమావేశాన్ని జరిపించడానికి నేడిక్కడ బ్రిటిష్ ప్రతినిధి వర్గం ప్రయత్నం చేస్తున్నది.

రేపటి సమావేశంలో పాలస్తీనాలో యుద్ధ విరమణ ఒడంబడికను భగ్నంగావిస్తున్న వారిపై సైనిక సంబంధంకాని ఆంక్షలను విధించాలని బ్రిటన్, చైనాలు సమిష్టిగా ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరగవలసివున్నది. (యు. పి. ఐ.)

జర్మనీలోని ఆజాద్ హింద్ ప్రభుత్వ సభ్యులు

త్వరలో ఇండియాకు ప్రయాణం

లండన్, నవంబర్ 2—

ద్వితీయ ప్రపంచ సంగ్రామం సమయంలో యూరప్‌లో స్థాపించబడిన ఆజాద్‌హింద్ ప్రభుత్వపు నాయకులలో ఒకడైన డాక్టర్ గిరిజా ముఖర్జీ నేడొక ప్రకటనచేస్తూ, తనకు, తన కుటుంబాన్ని ఇండియాకు పంపవలసిందిగా ఇండియా మిలటరీ ప్రతినిధివర్గానికి ఇండియా ప్రభుత్వం ఉత్తరువు జారీచేసినట్లు వివరించారు.

ఇండియా వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యాలకోసం నిరీక్షిస్తూ ఆయన ఇప్పుడు భార్యాసమేతంగా ఫ్రాంక్‌ఫర్ట్‌లో వున్నారు.

ఆజాద్‌హింద్ ప్రభుత్వసభ్యులైన ఇతర భారతీయులుకూడా త్వరలోనే జర్మనీనుంచి ఇండియాకు పంపబడగలరు.

యూరప్ టాగూర్ సొసైటీ (బ్రిటన్‌శాఖవారు) డిసెంబర్‌లో డాక్టర్ ముఖర్జీ లండన్ వచ్చినపుడు ఆయనకు సన్మానం ఏర్పాటుచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. యూరప్ టాగూర్ సొసైటీ స్థాపకులలో డాక్టర్ ముఖర్జీ ఒకరు.

సినిమాతార రీటాహేవర్త్

మెక్సికోసిటీ, నవంబర్ 2—

ప్రఖ్యాతహాలీవుడ్ సినిమాతార రీటాహేవర్త్‌కు, ఆగాఖాన్ కుమారుడు ప్రిన్స్ అలీఖాన్‌కు ఇక్కడ వివాహం జరగబోదని తనకు స్పష్టంగా తెలుసునని మిస్ హేవర్త్ ముఖ్యస్నేహితుడు నేడు తెలియజేశారు.

వీరు పది రోజులపాటు గడిపే వుద్దేశంతో నిన్న లాస్ ఏంజలిస్‌నుంచి ఇక్కడకు వచ్చారు. మిస్ హేవర్త్ మిత్రుడు ఇంకా యిలా అన్నారు:

"మిస్ హేవర్త్ తన భర్తయైన సినిమానటుడు ఆర్సన్‌వెల్స్‌పై విడాకులకు దావా వేసింది. తీర్పు ఈ నెల మధ్యలోగాని తేలదు. ప్రిన్స్ అలీఖాన్ కూడా వివాహితుడే."

మెక్సికోలో జరుగనున్న అంతర్జాతీయ రేడియో సమావేశంలో శ్రీ సి. సి. చౌదరి, శ్రీ బి. వి. బాలిగా ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తారని బొంబాయి వార్త.

పశ్చిమ చైనా విమానాశ్రయాలు: అమెరికాకు రష్యాపై దాడులకు చాలా చక్కగా ఉపకరించగలవట!!!

షాంఘై, నవంబరు 2—

యుద్ధం వచ్చేపక్షంలో రష్యాలోని ప్రధాన పారిశ్రామిక కేంద్రాలపై అమెరికన్ విమానాలు దాడులు జరుపడానికి వీలైన విమానాశ్రయాలు పశ్చిమ చైనాలో కలవని ఉన్నత వర్గానికి చెందిన ఒక అమెరికన్ విషయజ్ఞుడు నేడన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"పశ్చిమ చైనాలోని విమానాశ్రయాలు యూరప్‌లోని విమానాశ్రయాలకంటెకూడా రష్యాకు సమీపంగావున్నాయి.

"అందుచేత దూరప్రాచ్యంలో రష్యా ప్రాబల్య విస్తరణ నిరోధానికి అమెరికా ఏదోవొక నిర్ణీత చర్య తీసుకోవలసిన సమయం వచ్చింది.

"చైనా ప్రభుత్వం సంపూర్ణసైనిక పరాజయం పొందకుండా తప్పించాలంటే, యుద్ధం ప్రకటించడం మినహా అమెరికా దానికి వెంటనే సైనిక, ఆర్థిక సహాయం చెయ్యడం తప్ప మరొక మార్గం లేదు.

"ఆసియాలో కమ్యూనిజాన్ని ఫలప్రదంగా నిరోధించడానికి ఇప్పటికి ఛాంగ్-కై-షేక్ ప్రభుత్వమే ఉపయోగించగలది. అందుచేత, ఏదిఏమైనా సరే, నిస్సంకోచంగా అతనికి సమస్త సహాయం చెయ్యాలి."

చైనా పతనమైన పిమ్మట ఆసియాలో కమ్యూనిజానికి పట్టపగ్గాలుండవనికూడా అన్నారు.

యుద్ధనిరోధ మార్గం

నేడు షాంఘైకు తిరిగి రాకపూర్వం చైనా పారిశ్రామికాభివృద్ధికి సహాయపడే అమెరికన్ కార్యాలయాధ్యక్షుడు లావమ్ శాన్‌ఫ్రాన్సిస్కోలో ఇలా అన్నారు:

"ఛాంగ్‌కై షేక్‌కు మనం సహాయపడడానికై చొరవచెయ్యాలి. చైనా కమ్యూనిస్టుల హస్తగతం కాకుండా చెయ్యడం అమెరికా ప్రయోజనానికే. యుద్ధం రాకుండా తప్పించడానికి ఇప్పుడే మనం విశేషంగా ధనాన్ని ఖర్చుచెయ్యాలి."

ముస్లిం ప్రపంచం సమైక్యత

ముస్లిముల మనుగడ ప్రస్తుతం ముఖ్యావసరమని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీ ఉద్బోధ

కెయిరో, నవంబర్ 2—

"ముస్లింరాజ్యాలన్నీ ఒక్కత్రాటిమీద నడవడం ప్రస్తుతం ముఖ్యావసరం. ప్రత్యేకంగా అరబ్ రాజ్యాలమధ్య ఈ సమైక్యత మరింత అవసరం. సమైక్యంతో ప్రవర్తిస్తేనే మనకు మనుగడ. ఎవరిదారిని వారుగాపోతే, మనం మనలేము," అంటూ ముస్లిం నూతన సంవత్సర సందర్భంగా నేడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్ ఒక సందేశ మిచ్చారు.

ఆ సందేశం పాఠమిది:—

"ప్రపంచమంతటావున్న ముస్లిములకు నూతన సంవత్సరం ఆనందదాయకం కావాలని, ముస్లిం ప్రపంచాన్ని, ప్రత్యేకంగా పాలస్తీనాలోని అరబ్బులను ఎదుర్కొన్న సమస్యలు ఈ సంవత్సరంలో పరిష్కారం కావాలని అల్లాను ప్రార్థిస్తున్నాను.

"ముస్లిం రాజ్యాల సమైక్యత—ప్రత్యేకంగా అరబ్ రాజ్యాల సమైక్యత ప్రస్తుతం అత్యవసరం. సమైక్యంగావుంటేనే మనకు మనుగడ. విభేదాలతో ఎవరిదారిన వారుగా మనం వ్యవహరిస్తే మనకు దుర్గతి తథ్యం. పరమ పవిత్రమైన ఈ రోజున అల్లా ముస్లిములందరిని ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నాను."

పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ గౌరవార్థమై రాత్రికి మహమ్మదలీ క్లబ్‌లో ఈజిప్టు ప్రధాని నక్రాషీపాషా విందుచేస్తున్నారు. ఈ విందుకు అరబ్ నాయకులు, ముస్లిం నాయకులు కూడా హాజరవుతారు.

నేడు షెపర్డ్స్ హోటల్‌లో పాకిస్థాన్ రాయబారి హాజీ అబ్దుస్‌సత్తార్ సేట్ ఏర్పాటుచేసిన సన్మాన సభకు లియాకత్ అలీఖాన్ హాజరైనారు. ఈ సభకు పాలస్తీనా అరబ్ నాయకుడు హాజ్ అమీన్ ఎల్‌హుస్సేనీ హాజరైనారు.

లియాకత్ ఆలీతో అర్జెంటీనా ప్రతినిధి గోష్ఠి

పారిస్, నవంబరు 1—

మిత్రరాజ్యసమితి సమావేశాలలో పాల్గొంటున్న అర్జెంటీనా ప్రతినిధి జాన్ బ్రాముగ్లా నేడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌తో సంభాషించినట్లు విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి వ్రాస్తున్నారు.

రెండుదేశాల ఆర్థిక, రాజకీయ సమస్యలపై వీరి సంభాషణలు నడిచినట్లు, అర్జెంటీనాకు పాకిస్థాన్‌నుంచి జనపనార ఎగుమతుల విషయంకూడా చర్చించబడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం భద్రతాసంఘంలో చర్చింపబడుతున్న పాలస్తీనా సమస్యపై అర్జెంటీనా తటస్థవైఖరిని విడనాడవలెనని పాకిస్థాన్ ప్రధాని కోరి వుండవచ్చుననికూడా వదంతులు వ్యాపించినవి.

మిత్రరాజ్యసమితి సమావేశాలు ప్రారంభమైన రోజులలోనే ఇండియా ప్రతినిధి వర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను కలుసుకొని ఆమెతో అర్జెంటీనా ప్రతినిధి సంభాషించారు.

టోజో కేసు తీర్పు

నవంబరు 4 వ తేదీన

టోకియో, నవంబర్ 2—

ద్వితీయ ప్రపంచ సంగ్రామపు రోజులలో జపాన్ ప్రధాని పదవిని నిర్వహించిన టోజో కేసులో తీర్పు చెప్పడానికై నవంబరు 4 వ తేదీన టోకియోలో దూరప్రాచ్య మిలిటరీ విచారణ సంఘం సమావేశం కాగలదని నేడు అధికార ప్రకటన వెలువడింది.

1948 మే 3 వ తేదీనుంచి యుద్ధనేరస్థునిగా టోజో విచారణ జరుగుతున్నది.

ఆసియా కార్మిక సమావేశం

న్యూఢిల్లి నవంబర్ 2—

ఆసియా - దూరప్రాచ్యదేశాల కార్మికుల క్షేమ పరిశీలకసంఘాల సమావేశం నవంబరు 15 నుంచి 20 వ తేదీవరకు అంతర్జాతీయ కార్మికసమితి ఆధ్వర్యంలో సిలోన్ (సింహళం)లో జరుగుతుంది. ఈ సమావేశనిర్ణయాలు చైనాలో 1949 ఆఖరులో జరుగు ఆసియాప్రాంతీయ కార్మికసమితి సమావేశానికి అందజేయబడతవి.

పారిస్‌నుంచి నెహ్రూ ప్రయాణంలో విలంబన

వాతావరణ పరిస్థితి అననుకూల్య ఫలితం

పారిస్, నవంబరు 2—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిన్ననే పారిస్‌నుంచి బయలుదేరి కెయిరో వెళ్ళవలసి వున్నప్పటికీ, నిన్న వాతావరణం సరిగా లేనందున ఆయన ప్రయాణం చేయదలచిన విమానం ఇక్కడికి రానేలేదు. అందుచేత గతరాత్రికూడా పండిట్ నెహ్రూ పారిస్‌లోనే వున్నారు.

ఇవ్వాళ్ళ అయినా ఆయన కెయిరో వెళ్ళేదీ లేనిదీ ఉదయం 7 గంటలకు గాని తేలదు. అప్పటికి గాని నిన్న ఇక్కడికి రావలసిన విమానం షానన్‌నుంచి లిస్బన్ వెళ్ళి, అక్కడినుంచి తిరిగి షానన్ వెళ్ళి గాలిప్రమాదం తగ్గినవెనుక పారిస్ చేరుకోజాలదు.

మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో ఉపన్యసించవలసిందిగా పట్టు

పారిస్, నవంబర్ 2—

రేపు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుండడంచేత, రేపటికి ప్రయాణం మానుకోవలసిందని పండిట్ నెహ్రూను మిత్రరాజ్యసమితి అధికారులు కోరుతున్నారు.

రేపు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కాగానే, తమ విభేదాలను పరిష్కరించుకోవలసిందిగా అగ్రరాజ్యాలను కోరుతూ, మెక్సికో ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరగగలదు. అందుచేత, ఈ తీర్మానంపై చర్చ జరిగే సందర్భంలో అసెంబ్లీలో ఉపన్యసించడానికి పండిట్ నెహ్రూకు అవకాశం చిక్కగలదన్న అభిప్రాయంతోనే రేపటికి ప్రయాణం మానుకోవలసిందని పండిట్ నెహ్రూను మిత్రరాజ్య సమితి అధికారులు కోరుతున్నారు.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పండిట్ నెహ్రూ ఉపన్యసించాలని అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ ఎంతగానో వాంఛిస్తున్నాడని తెలుస్తున్నది.

గత వారంలో లండన్ నుంచి పండిట్ నెహ్రూ పారిస్ వచ్చిన వెంటనే డాక్టర్ ఇవాట్ పారిస్ నుంచి లండన్ వెళ్ళవలసి వచ్చింది. లండన్‌లో ఆయనకు ఇన్‌ఫ్లుయెంజా జ్వరం తగిలింది, అందుచేత గతరాత్రియే ఆయన తిరిగి ఇక్కడికి వచ్చారు. నేడు పండిట్ నెహ్రూను కలుసుకొని కెయిరో ప్రయాణం వాయిదా వేయవలసిందని కోరారు.

గత శుక్రవారంనాడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటుచేసి, అందులో ఉపన్యసించేందుకు పండిట్ నెహ్రూకు అవకాశం కల్పించాలని గతవారంలో జరిగిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. అందుచేత, మంగళవారంనాటికి పండిట్ నెహ్రూ ప్రయాణం నిర్ణయించబడింది. కాగా, ఇక తన ప్రయాణాన్ని వాయిదా వేసుకోడానికి వీలులేదని, కెయిరోలో తనకు కార్యక్రమం నిర్ణయించబడిందని, అదీగాక సాధ్యమైనంత తొందరగా తాను ఢిల్లీచేరడం అవసరమని పండిట్ నెహ్రూ చెప్పినట్లు తెలుస్తున్నది.

నేడంతా పండిట్ నెహ్రూ ప్రయాణం సన్నాహంలోనే వున్నారు. అయినప్పటికీ తనతో మాట్లాడడానికి వచ్చినవారికి దర్శనమిచ్చారు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ పారిస్ నుంచి బయలుదేరి వెళ్ళినపిమ్మటకూడా ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖా కార్యదర్శి సర్ గిరిజాశంకర్‌బాజ్‌పాయ్ కొంతకాలంవరకు పారిస్‌లో వుండగలడని తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్

శ్రీప్రకాశ్ పదవీకాలం పొడిగింపు

కరాచీ, నవంబరు 2—

"పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్ పదవిని నేనే మరికొంతకాలం నిర్వహించవలసిందని ఇండియన్ యూనియన్ ప్రధాని కోరగా, దానికి నేను అంగీకరించాను" అని శ్రీప్రకాశ్ నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

శ్రీప్రకాశ్ కరాచీనుంచి ఇండియాకు బయలుదేరి వెళ్ళినప్పుడు, ఆయన ఇక పాకిస్థాన్‌లో ఇండియా హైకమీషనర్‌గా తిరిగిరాడని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను ఖండిస్తూ ఆయన ఇలా అన్నారు:—

"పాకిస్థాన్‌లో హైకమీషనర్‌గా ఒక్క ఏడాది వరకుమాత్రమే నన్ను ప్రథమంగా నియమించారు. కాని ఇంకా కొంతకాలం ఆ పదవిని నిర్వహించాలని ఇండియా ప్రధాని కోరారు" అంటూ "పాకిస్థాన్-ఇండియాల మధ్య సుహృద్భావం నెలకొల్పడానికి తాను సహాయకారి కాగలననే ఆశతో తిరిగి వస్తున్నా"నని కూడా వివరించారు. శ్రీప్రకాశ్ మొన్ననే ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

తూర్పు పాకిస్థాన్‌నుంచి హిందువులు వలస రావడాన్ని అరికట్టాలని మైనారిటీవర్గాలకు న్యాయం కలగజేయాలని తూర్పు బెంగాల్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మైనారిటీవర్గాలపట్ల ఆదరణగా వ్యవహరించవలసిందని ప్రభుత్వాధికారులకు ఉత్తరువులు జారీచేయబడినవనికూడా అన్నారు.

ఇండియా-పాకిస్థాన్‌లలోని మైనారిటీల సమస్యలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఇండియాలో ముస్లిములకు బాధలేదనే పాకిస్థాన్ ముస్లింల అభిప్రాయాలను, పాకిస్థాన్‌లో హిందువులకు బాధలేదనే ఇండియన్ యూనియన్ ప్రజాభిప్రాయాన్ని మార్పు చేయడానికిగాను ఇండియా-పాకిస్థాన్‌లలోని మైనారిటీలకు రక్షణలు కలగజేయాలని ఈ రెండు ప్రభుత్వాలు చేస్తున్న కృషిని రెండు అధినివేశాలలోని ప్రజలు బలపరచగలరని నేను ఆశిస్తున్నాను."

శ్రీ ఎస్. కె. వసు

తూర్పు పాకిస్థాన్‌లో డిప్యూటీ హైకమిషనర్‌గా నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 2—

తూర్పు పాకిస్థాన్‌లో ఇండియా డిప్యూటీ హైకమిషనర్‌గా శ్రీ సంతోష కుమార్ వసు నియమింపబడినట్లు ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మాహే ప్రాంతీయ గ్రామాల రక్షణ

ఢిల్లీకి సోషలిస్టు నాయకుడు డాక్టర్ మీనన్ హెచ్చరిక

కాలికట్, నవంబరు 2—

ఫ్రెంచి పరిపాలనపై విరక్తిచెందిన ఫ్రెంచి ఇండియా ప్రజలమీద సర్వాధికారాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తున్న ఫ్రెంచి అధికారులకు ఇండియా ప్రభుత్వం ఏవిధమైన సహాయంచేయరాదని, ఫ్రెంచి స్థావరాలచుట్టుపట్ల వున్న ప్రాంతాలలోని ప్రజలు ఆందోళనపడకుండా వుండడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఢిల్లీకి విజ్ఞప్తి చేస్తూ ఇండియా సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కె. బి. మీనన్ "మాహే" పరిస్థితులను గురించి వివరిస్తూ నేడొక ప్రకటన చేశారు.

మాహేలోని సాయుధులైన 800 మంది సాయుధ యూరపియన్ సైనికులు నానాభీభత్సం చేస్తున్నారని, పట్టణ ప్రజలలో నూటికి 80 మంది ప్రాణభీతిచే ఇతర ప్రాంతాలకు పారిపోయారని, వీరంతా శరణార్థులుగా యూనియన్ ప్రాంతాలలోని నివసిస్తున్నారని, మాహే కోస్తాలో రెండు యుద్ధ నౌకలు, విదేశీయ సైనికులు వున్నందున మాహే ప్రాంతీయ గ్రామాల ప్రజలంతా భీతి చెందుతున్నారని డాక్టర్ మీనన్ తన ప్రకటనలో తెలియజేశారు.

మాహేనుంచి పుదుచ్చేరి పారిపోయిన కమ్యూనిస్టులను అధికారులు తిరిగి మాహే తీసుకొని వచ్చారని, కమ్యూనిస్టులు, కొందరు గూండాలు కలిసి యూనియన్ ప్రాంతంలోని చిల్లర దుకాణాన్ని తగులబెట్టారని కూడా ఆయన తెలియజేశారు.

ఫ్రెంచి అధికారులు సాయుధులై యూనియన్ ప్రాంతాల మీదుగా వెళ్ళి మాహేకు చెందిన ప్రాంతీయ గ్రామాలలో నానా దౌర్జన్యాలు చేస్తున్నారని అంటూ ఇండియన్ యూనియన్ ప్రాంతంలో సాయుధదళాల కావలా అత్యవసరమని హెచ్చరిక చేశారు.

శ్రీ కేలప్పన్ విమర్శ

ఫ్రెంచి-ఇండియా గవర్నర్ మిస్టర్ బారన్ కుతంత్రాలను విమర్శిస్తూ కేరళరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేలప్పన్ నేడొక ప్రకటనచేశారు. ఫ్రెంచి-ఇండియాను ఫ్రాన్సుతో చేర్చివుంచాలని గవర్నర్ ఎన్ని కుతంత్రాలు పన్నినా ఫ్రెంచి-ఇండియా ప్రజలుమాత్రం దీనికి సుముఖులుకారని అన్నారు.

ఫ్రెంచి-ఇండియా మునిసిపల్ ఎన్నికలు "ఫార్సు"గా జరిగినవని విమర్శించారు. ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలనుంచి పరాసులు ఎంత త్వరగా "క్విట్" చేస్తే అంత మంచిదని అన్నారు.

బెంగుళూరులో దక్షిణ భారతసేనాని

బెంగుళూరు, నవంబర్ 2—

దక్షిణ భారతసేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహ్‌జీ నేడు ఇక్కడకు వచ్చారు. హైదరాబాదు సాయుధదళాలుగా పనిచేయడానికి నూతనంగా రిక్రూట్ చేయబడిన దళాలను పరిశీలిస్తూ, ఆయిదవ తేదీవరకు ఇక్కడనే వుంటారు. మద్రాసు ప్రాంతీయ సైన్యాధిపతి మేజర్ జనరల్ థ్రా కూడా నేడే ఇక్కడకు వచ్చారు.

“ అబిసీనియాకు సహాయం కావాలి ”

అయితే దానికి యూరప్, అమెరికాలపై నమ్మకంలేదని సర్దార్ కాంతసింగ్ వివరణ

న్యూఢిల్లీ- నవంబరు 2—

అబిసీనియాకు ఇటీవల ఇండియానుంచి వెళ్లిన సుహృద్భావసంఘానికి నాయకత్వం వహించిన సర్దార్ కాంతసింగ్ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఇండియా, అబిసీనియాల మధ్యవున్న స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలను దృఢతరం చేయడంలో ప్రతినిధివర్గం విజయం పొందిందని అన్నారు.

తమపట్ల అబిసీనియా పౌరులు, అధికారులు చూపిన వాత్సల్యాన్ని వివరిస్తూ సర్దార్ కాంతసింగ్ ఇంకా ఇలా అన్నారు:—

"తమదేశాన్ని దోచుకోవాలనిగాని, ఆర్థికంగాను, రాజకీయంగాను, వ్యాపార దృష్టితోను కొన్ని సౌకర్యాలను ఇండియా అర్థించ దలచుకోలేదని అబిసీనియా పౌరులకు, అధికారులకు విశ్వాసం కలిగించడంలో మేము విజయం పొందాము

"అబిసీనియా ప్రభుత్వమేమి, ప్రజలేమి సుహృద్భావంతో, వాత్సల్యంతో మిమ్ము ఆదరించారు. దాదాపు 50 నిమిషాలసేపు అబిసీనియా చక్రవర్తితో మేము సంభాషించాము. అదికాక ప్రతినిధివర్గ నాయకులకు రెండుసార్లు ఇంటర్వ్యూ ఇచ్చారు.

"అబిసీనియా చక్రవర్తి పురోగామి దృక్పథం గలవారు. తన దేశాన్ని ఆధునాతన పద్ధతులపై అభివృద్ధిచేయాలన్నదే ఆయన లక్ష్యం, ఇందు విషయమై ఇంతవరకు యూరోపియనులు, అమెరికనుల సహాయంకొరకు ఆయన ఎదురుచూస్తున్నారు.

"అబిసీనియాకు ప్రకృతిదత్తమైన అని- … వస్తు. అయితే, దాని ఖనిజ సంపత్తిని సక్రమ వినియోగం చేసుకోడానికి తగు ఆర్థిక సంపత్తిగాని, అందుకు కావలసిన సాంకేతిక నిపుణులుగాని లేరు. ఇందుకోసం అది ఇతర దేశాలమీద ఆధారపడవలసివచ్చింది.

"ఇటీవల ఇటాలియన్లవల్ల అనుభవించిన కష్టాలు వారికి ఇంకా కళ్ళకు కట్టినట్టు జ్ఞాపకం వున్నాయి. అందుచేత యూరోపియనులవల్లగాని, అమెరికనులవల్లగాని అబిసీనియా వారు అంతగా విశ్వాసంలేనట్లు మాకు తోచింది."

బర్మాలో భారతీయుల భూముల సమస్య

ఇండియా ప్రభుత్వం యోచన

బొంబాయి, నవంబర్ 2—

భూములను జాతీయంచేస్తూ బర్మా ప్రభుత్వం చేసిన నిర్ణయం మూలంగా వారం ఢిల్లీలో ప్రముఖ భారతీయ వాణిజ్యవేత్తలు బర్మాలో భూములుగల భారతీయుల తరపున పరిశీలించగలరు.

ఇండియా విదేశ వ్యవహారాల శాఖ యొక్క ఆధ్వర్యమున ఈ వాణిజ్యవేత్తలు నవంబర్ 8 వ తేదీ సోమవారంనాడు ఢిల్లీలో సమావేశం జరుపుగలరు. ఇండియన్ వాణిజ్య, పారిశ్రామిక వేత్తల ఫెడరేషన్ ప్రతినిధులు, బొంబాయి ఇండియన్ వర్తకమండలి ప్రతినిధులు, నాటుకోటయి చెట్టియార్ల సంఘం ప్రతినిధులు, దక్షిణభారత వాణిజ్య మండలిప్రతినిధులు దానిలో పాల్గొనగలరు.

యుద్ధానికి పూర్వపు ధరలప్రకారం బర్మాలో ఇండియనులకు 90 కోట్ల రూపాయల పరిహారం రావలసివుంది. కాని, బర్మా ప్రభుత్వం మాటికి ఒకవంతు పరిహారం యివ్వదలచింది.

ఈ విషయమై బర్మా ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం నివేదించింది. బర్మానుంచి అందుపై సమాధానం రావలసివుంది.

తుదిగా ఇండియన్ ప్రభుత్వం, బర్మాలో భూములు గలవారి అభిమతాన్ని తెలుసుకోదలచింది.

రైల్వే ధాన్యం దుకాణాల నిర్వహణ

ఇండియా ప్రభుత్వపు నూతన విధానంపై శ్రీ గురుస్వామి విమర్శ

మద్రాసు, అక్టోబర్ 31—

రైల్వేల ధాన్యం దుకాణాలు సరఫరాచేసే ఆహారధాన్యాల విషయంలో ఇండియా ప్రభుత్వం నూతన విధానాన్ని అనుసరించడం రైల్వే పనివారలకు, ప్రభుత్వానికి మధ్య ఘర్షణకు దారితీయగల స్థితిని… నుంచి నిన్న నెల్లూరువచ్చిన శ్రీ ఎస్. గురుస్వామి (అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి) "ఆంధ్ర పత్రిక" విలేఖరితో ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

కొత్త విధానం ప్రకారం ధాన్యం దుకాణాలలో దొరకగాయచ్చే వస్తువుల సంఖ్య బాగా తగ్గించబడిన కారణంగా రైల్వే పనివారల జీతంలో నెలకు 10 రూపాయలు తగ్గించబడినవన్నమాట అని వివరించారు.

పనివారలకు ప్రస్తుతం యిస్తున్న కరువుభత్యం జీవన ప్రమాణ సూచిక 260 పాయింట్లు వున్నప్పుడు నిర్ణయించబడిందని, ఇప్పుడీ సూచిక 360 పాయింట్లను పెరిగిన కారణంగా కరువుభత్యం ఇంకా… రూపాయలు అదనంగా మంజూరుచేయడం న్యాయమని అన్నారు. కరువుభత్యం హెచ్చించే బదులు తగ్గించడం జరుగుతున్నదని విమర్శించారు.

రైల్వే కార్మికులకు

శ్రీ కండూభాయి దేశాయి విజ్ఞప్తి

అహ్మదాబాద్, అక్టోబర్ 31—

రైల్వే కార్మికులకు కరువుభత్యం, లేదా చౌక ధరలకు ధాన్యాదులను యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం రైల్వేలకు చేసిన సూచనలకు అంగీకరించవలసిందని కోరుతూ శ్రీ కండూభాయి దేశాయి నేడొక ప్రకటన చేశారు.

లండన్‌లోని నిజాం స్టేట్ రైల్వే కార్యాలయం మూసివేత

లండన్, నవంబర్ 3—

తమవద్ద వున్న వాటిని, ఆఫీసురికార్డులను ఇండియాహౌస్‌కు (ఇండియా ఏజెంట్ జనరల్‌కు) అప్పగించవలసిందిగా లండన్‌లోని నిజాంస్టేట్ రైల్వేఆఫీసుకు నేడు హైదరాబాద్‌నుంచి ఉత్తరువులు వచ్చినవి.

ఈ ఉత్తరువులప్రకారం అన్నిపనులు జరుగుతున్న… లోనే ఈ ఆఫీసు మూసివేయబడుతుంది.

నిజాం ఏజెంట్ జనరల్ కార్యాలయం

అయితే, ఇప్పటికీ లండన్‌లో నిజాం ఏజెంట్ జనరల్ కార్యాలయం వున్నది. దానికి ఇంకా ఎలాంటి ఉత్తరువులు అందలేదు. కాని, ఇటీవలనే ఈ ఆఫీసులోని ఉద్యోగులలో చాలాభాగం తగ్గించబడినారు. హైదరాబాద్‌నుంచి ఇక్కడికి వచ్చిన ఉద్యోగులు కొద్దిమంది మాత్రమే ఇప్పుడు పనిచేస్తున్నారు.

హైదరాబాద్ ప్రభుత్వం స్కాలర్‌షిప్పులతో ఇక్కడ విద్యనభ్యసిస్తున్నవారు 260 మంది వున్నారు. వీరి విషయం కూడా ఇంకా ఏమీ తేలలేదు. తమకు సరిగా స్కాలర్‌షిప్పులు అందడంలేదని వీరు అంటున్నారు.

కిందటి వారమే వీరు ఇండియన్ హైకమీషనర్‌ను కలుసుకొని తమ గోడు చెప్పుకున్నారు. వారికి తగిన సహాయం చేయగలనని ఇండియన్ హైకమీషనర్ హామీనిచ్చారు. (యు. పి. ఐ.)

శ్రీ కన్నియలాల్ శ్రీవాత్సవ రాజీనామా

ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్‌నుంచి

లక్నో, నవంబర్ 3—

శ్రీ కన్నియలాల్ శ్రీవాత్సవ (యు. పి. ట్రేడ్ యూనియన్ కాంగ్రెస అధ్యక్షుడు) ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌జనరల్ కౌన్సిల్‌నుంచి, యోగ్యతల నిర్ణయ సంఘానికి చెందిన వర్కింగ్‌కమిటీ నుంచి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. కమ్యూనిస్టులు కానట్టి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు కలకత్తాలో సమావేశమై చేసుకున్న నిర్ణయాన్ని అనుసరించి శ్రీ కన్నియలాల్ రాజీనామా చేయవలసి వచ్చిందట.

ఈ సందర్భంలో ఆయన ఈ క్రింది ప్రకటన చేశారు:

ఆలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో కమ్యూనిస్టుల ప్రపత్తి మూలంగా దేశంలోని కార్మిక వర్గాలలో చీలికలు ఏర్పడినవి. అందువలన నాగపూర్‌లో డిసెంబర్ 28 వ తేదీని జరగనున్న కమ్యూనిస్టులు కాని ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నా… సమావేశంలో పత్రవారు భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, భారత కార్మిక సమాఖ్య, సోషలిస్టులు స్థాపించిన మజ్దూర్ పంచాయత్ సంస్థల నన్నిటిని సమ్మిళితం చేసి, దేశంలో దృఢతరమైన కార్మికోద్యమ స్థాపనకు … విజ్ఞప్తి చేస్తున్నాను."

చెరుకువాడవారి సన్మాన నిధి

మద్రాసు, నవంబర్ 3—

చెరుకువాడవారి సన్మాననిధి కమిటీ కోశాధికారి శ్రీ పర్వతనేని బ్రహ్మయ్యగారు (ఆంధ్ర ఇన్సూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టి స్ట్రీటు మద్రాసు) ఈ కింది ప్రకటన చేస్తున్నారు:—

"2.11.48 నాటికి ఈ కింది ప్రముఖులు కూడా చెరుకువాడ వారి సన్మాన నిధికి తమ విరాళాలు పంపించారు:

	రూ.అ.పై.
శ్రీ తుర్లపాటి లక్ష్మీనారాయణగారు, బెజవాడ	216-0-0
,, పర్వతనేని బ్రహ్మయ్యగారు, మదరాసు	116-0-0
,, అడుసుమిల్లి వెంకట సుబ్బారావుగారు, గుడ్లవల్లేరు	100-0-0
,, అడుసుమిల్లి అశ్వద్ధనారాయణమూర్తిగారు, గుడ్లవల్లేరు	100-0-0
,, సరస్వతి టాకీసు లిమిటెడ్, బెజవాడ	25-0-0
,, మెళ్ళ సత్యనారాయణగారు, రేలంగి	25-0-0
,, గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు, ఘంటసాల	20-0-0
,, మ॥ వెంకట కృష్ణగారు, రాజమహేంద్రవరం	15-0-0
,, తుమ్మలూరి వెంకట పున్నయ్యగారు, గుంటూరు	11-0-0
,, చిన్నమనేని వీరయ్యగారు, ఓ.తుమ్మలపాలెం	10-0-0
,, చెలసాని నాగభూషణంగారు, అంగలూరు	10-0-0
,, మూర్తి రామయ్యగారు, కొండపల్లి	10-0-0
,, ప్రజాభిమాని, మదరాసు	5-0-0
	668-0-0
లోగడ ప్రకటించిన మొత్తం	2,592-0-0
మొత్తం రు.	3,255-0-0

సేఠ్ రామకృష్ణ దాల్మియా

న్యూ ఢిల్లీ, నవంబరు 2—

అమెరికా, యూరప్‌లలో రెండు నెలలపాటు పర్యటనచేసిన సేఠ్ రామకృష్ణ దాల్మియా నేడు న్యూ ఢిల్లీ తిరిగివచ్చారు.

చెన్నపురిలో కలరావ్యాప్తి పూర్తిగా నిరోధింపబడిందని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. ఐ. డి. మానిలాలుణి బుధవారంనాడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. అక్కడక్కడ మాత్రం కొందరు ఈ వ్యాధికి యింకా గురవుతున్నారట.

వర్ధాలో సర్దార్ పటేల్

సేవాగ్రామ్‌లో గాంధీజీ కుటీరం సందర్శన

నాగపూర్, నవంబర్ 3—

నేటి ఉదయం 8 గంటలకు కలకత్తా మెయిలులో బొంబాయినుంచి ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ వర్ధా వచ్చారు.

స్టేషన్‌వద్ద వేలాది ప్రజలుచేరి సర్దార్‌కు ఘనస్వాగతమిచ్చారు.

స్టేషన్‌నుంచి సేవాగ్రామ్‌కు వెళ్ళే రోడ్డు పొడుగునా ప్రజలుచేరి, ఇండియా ఉపప్రధాని సేవాగ్రామ్ వెళ్తుండగా హర్ష నినాదాలు చేశారు.

సేవాగ్రామ్‌లో రెండుగంటలసేపు వుండి, గాంధీజీ, కస్తూరిబాల కుటీరాలను సందర్శించి, అక్కడినుంచి కారులో బయలుదేరి మధ్యాహ్నానికి నాగపూర్ చేరుకారు.

సర్దార్ పటేల్‌కు వార్ధా స్టేషన్‌లో స్వాగతమివ్వడానికై సి. పి. గవర్నర్ మంగళదాస్ పక్వాసా, ప్రధాని రవిశంకర శుక్లా గత రాత్రి ఇక్కడనుంచి వార్ధా వెళ్లారు.

నాగపూర్‌లో సర్దార్ పటేల్

నాగపూర్, నవంబర్ 3—

సర్దార్ వల్లభాయ్ పటేల్ తన కుమారుడు దయాభాయ్ పటేల్, … మణిబెన్ పటేల్‌తో కలసి ఇక్కడకు వచ్చారు. నాగపూర్ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు సర్దార్‌కి ఘనమైన స్వాగతం ఇచ్చారు.

నాగపూర్ విశ్వవిద్యాలయంవారు సర్దార్ పటేల్‌కు డాక్టర్-ఆఫ్-లా. బిరుదు ప్రదానం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సి. పి. గవర్నర్ శ్రీ పక్వాసాతో కలిసి రైలుస్టేషన్‌నుంచి కారులో సర్దార్ పటేల్ ప్రభుత్వభవనానికి వెళ్లుతుండగా వేలకొలది ప్రజలు జయజయధ్వానాలు చేశారు.

అమరజీవి గాంధీజీ

సర్ లక్ష్మణస్వామి మొదలియార్ జోహార్లు

ప్రెసిడెన్సీ కాలేజీలో బాపూజీ చిత్రపటావిష్కరణ

మద్రాసు, నవంబర్ 3—

"గాంధీజీ ఇదివరకన్నా యిప్పుడే సజీవులై సహస్రాధికంగా వెలుగొందుతున్నారు. ఆయన కీర్తి అజరామరమైనది. భారతీయులకేకాక సకల మానవజాతికి ఆయన తన అమరసందేశాన్ని అందజేశారు. "ఆయన మనకికలేడు"నే చింతను వదలి … … ఉద్భవించలేదు." అని మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు సర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నిన్న సాయంకాలం ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంగ్లీష్ హాలులో గాంధీమహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఉద్ఘాటించారు. ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి మేయర్ డాక్టర్ యు. కృష్ణారావు గారు అధ్యక్షత వహించారు.

తనకు ప్రియతమమైన అహింస ఆదర్శాలు లోకంలో వ్యాపించకుండా విదేశప్రభుత్వం అణచివేస్తున్న కారణంచేత గాంధీజీ రాజకీయాలలో కాలిడి విరంతుకశత్రువుపై, విద్వేషశత్రువుపై జైత్రయాత్రసాగించి విజయపతాకం ఎగురవేసినారని సర్ లక్ష్మణస్వామి తమ ప్రసంగక్రమంలో అన్నారు. స్వాతంత్ర్య సమరంలోనేమి, శాంతస్థాపనలోనేమి ఆయన సాధించిన ఘన విజయాలను పేర్కొని ఆయనను సమకాలికులమై, ఆయన మహోత్తమ లక్ష్యాలను, ఆశయ ఆశయాదర్శాలను గ్రహించి ఆయనను ఆరాధించడం మన మహాభాగ్యమని ఉద్ఘాటించారు.

చెన్నరాష్ట్ర జిల్లాకలెక్టర్ల సమావేశం

ఆహారపరిస్థితిపై చర్చ

మద్రాసు, నవంబర్ 3—

ధాన్యసేకరణ విరివిగా జరగని మిగులు జిల్లాల కలెక్టర్లు సెక్రటేరియట్‌లోని కౌన్సిల్ హాలులో నేడు సమావేశమై ఆహార పదార్థాలపై కంట్రోల్ను విధింపునుగురించి సంప్రతింపులు జరుపుకున్నారు.

ఆహార శాఖామంత్రి డాక్టర్ రాజన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. తంజావూరు, తిరుచునాపల్లి, సౌత్ ఆర్కాట్, మలబార్, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లు, ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ సివిల్‌సప్లయిలశాఖ కార్యదర్శి మిస్టర్ హెజ్‌మడీ, ఆహారశాఖ కార్యదర్శి శ్రీ కుత్తాళలింగంపిళ్లై ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వివిధజిల్లాలలో ధాన్యసేకరణ, ఆహారపదార్థాల పంపిణీని గురించి ముఖ్యంగా చర్చలు జరిగినవట.

తరువాత జిల్లా కలెక్టర్ల సమావేశం నవంబరు అయిదవ తేదీన జరుగుతుంది.

బీహారు ప్రధాని

పాట్నా, నవంబర్ 2—

బీహార్ ప్రధాని శ్రీ కృష్ణసిన్హా కొంతకాలం నుంచి సుస్తీగా వుండడంచేత ముసోరీలో విశ్రాంతి తీసుకొని, పరిపూర్ణ ఆరోగ్యంతో నేడు తిరిగి ఇక్కడికి వచ్చారు.

ఇండియాలో సయాం రాయబారి

న్యూఢిల్లీ, నవంబరు 2—

డాక్టర్ తనకోమన్ ఇండియాలో సయాం రాయబారి పదవిని అక్టోబరు 22 వ తేదీనుంచి స్వీకరించినట్టు అధికారరీత్యా నేడు ప్రకటించబడింది.

షిమోగా జైలునుంచి పరారీఅయి తిరిగి పట్టుపడిన బేటా దేవరాజ్ ఉర్సు అనే కమ్యూనిస్టుకు రెండునెలలు కఠినంగా శిక్ష విధించబడినట్టు షిమోగా వార్త.



ఆంధ్రదేశ భీమా పట్టాదార్ల మహాసభ అక్టోబర్ 24 వ తేదీని బెజవాడలో జరిగినప్పుడు తీసిన ఛాయాచిత్రం. సభా ప్రారంభకులు ఆచార్య ఎన్. జి. రంగా, సభాధ్యక్షులు శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ వటంలో వున్నారు.

కాంగ్రెస్ నూతనాధ్యక్షునికి అభినందన పరంపర

విజయవాడ, అక్టోబర్ 29—

రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారిని అభినందిస్తూ, రాష్ట్రకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు క్రింది ప్రకటన చేశారు.

"రాష్ట్రపతిగా ఎన్నుకోబడినందుకు డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రాష్ట్రకాంగ్రెసు సంఘంలో, అత్యధిక సంఖ్యాకులకు డాక్టర్ పట్టాభిగారితో అభిప్రాయభేదాలువున్నా, డాక్టర్ పట్టాభిగారు ప్రతినిధి వర్గానికి నాయకుడైనా మేము ఆయనను మనస్ఫూర్తిగా బలపరచాము. ఇందుకు కారణం ఆయన ఆంధ్రుడనికాదు. ఆయనకు, మాకు ఇదివరకు వున్న స్నేహాన్ని బట్టికూడాకాదు. కాంగ్రెసు సంస్థలో పేరుకు పోతున్న చీలికలవల్ల కాంగ్రెసు సంస్థ విచ్ఛిన్నం కాకుండా అన్ని వర్గాలమధ్య సమైక్యతకు దారితీయ్యగలదనే ఉద్దేశంతోనే ఆయనను బలపరిచాము. నేడు కాంగ్రెసులో కావలసినంత అవిధేయత పెచ్చు పెరిగిపోయిన సంగతి మాకు అందరికీ తెలుసు.

ఇందువల్ల కాంగ్రెసు వాదులలో నానాటికి ఎక్కువవుతున్న గందరగోళాన్ని, అసంతృప్తిని అరికట్టడంకోసమే, చీరాలలో ఎన్నికలు జరగడానికిముందు రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం ఎంతో పాటుపడింది" అప్పుడు జరిగిన కృషి అంతా ఎట్లు భగ్నమైందో వివరిస్తూ శ్రీ ఓబులరెడ్డిగారు ఇలా అన్నారు.

"అసాధు జయాపజయాలను మనస్సులో పెట్టుకొనకుండానే రాజీకోసం కృషిచేశాం, ఇప్పుడూ అదే దృక్పథంతో మేము రాష్ట్రపతి ఎన్నికలలో పట్టాభిగారికి ఓటుచేశాము. ఇందువల్ల పరస్పర విభేదాలు సమసిపోయి, సమైక్యత ఏర్పడగలదనే ఆశాభావంతో మేము ఇలా వ్యవహరించాము.

దేశంలో అనేక క్లిష్టపరిస్థితులు ఏర్పడివున్న తరుణంలో డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతి అయ్యారు. ప్రస్తుత పరిస్థితులలో కాంగ్రెస్ సంఘాలకు, కాంగ్రెసు ప్రభుత్వాలకు మధ్య అంత సామరస్యం కానరావడంలేదు.

ఈ సమయంలో రాష్ట్రపతి పదవీనిర్వహణ సులభసాధ్యంకాదు. ఈ సమయంలో అసాధారణ ధైర్యం, సామర్థ్యం కావలసివున్నది.

భారతీయులందరు మనసారవాంఛించు ఉత్తమ గౌరవాలలో రాష్ట్రపతి పదవి ఒకటి అది ఇప్పుడు పట్టాభిగారికి లభ్యమైనది. ఆయన ఇప్పుడు కేవలం తాను మహాపురుషుడనని మాత్రమే అని భావించకుండా, తాను ఉత్తమ పురుషుడనని కూడా ఋజువుచేసుకోవలసివున్నది. ఇప్పుడు ఆయన కేవలం డాక్టర్ పట్టాభి మాత్రమే కాదు. ఆయన అఖిలభారత కాంగ్రెసు సంస్థకు అధ్యక్షులు. ఈ సమయంలో, తన కర్తవ్య నిర్వహణలో కాంగ్రెసు ఆశయసిద్ధికి ఆయనచేయు కృషిలో మేము మనస్ఫూర్తిగా తోడ్పడగలమని ఆయనకు హామీఇస్తున్నాను."

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి అభివందనాలు

బందరు, అక్టోబర్ 30—

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ యేలేశ్వరపు కృష్ణమూర్తిగారు ఇలా వ్రాస్తున్నారు:

"ఇండియా ప్రధాని పదవి పండిట్ నెహ్రూ, గవర్నర్-జనరల్ పదవి శ్రీ రాజాజీ, రాజ్యాంగ నిర్ణయసంఘాధ్యక్షత శ్రీ రాజేంద్ర ప్రసాద్, భారత సంస్థానాలశాఖామంత్రి పదవి సర్దార్ పటేల్ అలంకరించిన యీ సమయములో భారత కాంగ్రెసు అధ్యక్షపదవికి వారితో సమానమైన గౌరవ ప్రతిష్ఠలు గల్గి, గాంధీజీకి భాష్యకారుడుగా ప్రసిద్ధిగాంచిన మేధావి డాక్టర్ పట్టాభిగారు ఎన్నికైనందుకు వారిని అభినందిస్తున్నాను. వారిని గెలిపించిన సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. డాక్టర్ పట్టాభిగారు నేటివరకు సంస్థానాల శాఖలో హెచ్చు పని చేయుచున్నారు. వారి ప్రతిభ … సంస్థానాలు … నుంచి తుడిచివేయబడినవి. సంస్థానాలు తొలగిపోయిన తరువాత వారు భారత యూనియన్‌కు సేవచేయవలయునని తలంచుట మన భాగ్యం.

ఒక విధముగా కాంగ్రెసు సంఘాలు నిర్జీవములైపోయినవి. దీనికి కారణం ప్రభుత్వాలకు, కాంగ్రెసు సంస్థలకు మధ్య ఐకమత్యము లేకపోవుటయే. పైగా కాంగ్రెసులో స్వార్థపరులు హెచ్చయినారు. కాన యిట్టి క్లిష్టసమయములో మన పట్టాభిగారు కాంగ్రెసు సంఘములను చక్కబరచి ప్రభుత్వములతో అన్యోన్యసహకారం, మైత్రిని పెంపొందించగలరని ఆశించవచ్చు. మన భవిష్యత్తు అతి పదిలముగ ఒడుదుడుకులు లేకుండ నడపగల సమర్థులు ఒక్క పట్టాభిగారేనని వేరే చెప్పనవసరం లేదు.

మన పట్టాభిగారి విజయమునకు తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు వాదులందరు గర్విస్తున్నారు. వారు యీ జిల్లా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శిగా పనిచేయుటయేగాక నాటినుంచి నేటివరకు యీ జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యులుగా వున్నారు.

జయపూరు కాంగ్రెసు మహాసభకు ముందుగ వారు యీ జిల్లాకు ఒకసారి దయచేసి, ప్రథమమున తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము వారి అతిథిగవుండి వారు చేయు సన్మానములను స్వీకరించవలసినదిగ యీ జిల్లా కాంగ్రెసు సంఘము తరఫున వారిని హృదయపూర్వకముగ ప్రార్థించుచున్నాను. ఈ జిల్లా కాంగ్రెసువారి ప్రార్థనను వారు అంగీకరించియే తీరుదురని విశ్వసించుచున్నాను."

కల్యాణి ఆంధ్రుల సంతసం

కల్యాణి, అక్టోబర్ 28—

కల్యాణి ఆంధ్రుల సంఘాధ్యక్షుడు శ్రీ నాయుడుగారి వేగుల వెంకటసుబ్బారావుగారు ఇలా వ్రాస్తున్నారు:—

డాక్టరు పట్టాభిసీతారామయ్య పంతులుగారు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన వార్త మాకు తెలియగానే మాకు చాల ఆనందము కలుగజేసినది. వెంటనే మా సంఘసభ్యులు తమ కార్యాలయమున సమావేశమై డాక్టరు పట్టాభిగారిని అభినందించుచు డాక్టరుగారికి తంతి పంపారు. ప్రస్తుత సమయంలో పట్టాభివంటి దేశభక్తులు మన దేశమునకు చాల అవసరము. శ్రీ డాక్టరుగారు ఎప్పుడో కాంగ్రెసు సారథ్యమును వహించవలసివున్నది. కానీ, యీ నాటికైనను స్వతంత్ర భారతదేశములోని కాంగ్రెసు సంస్థ వారి సారథ్యముక్రింద నిర్విఘ్నముగాను, జయప్రదముగాను కొనసాగుగాక యని మేము కోరెదము.

బెంగుళూరులో సభ

బెంగుళూరు, అక్టోబరు 28—

బెంగుళూరు సివిల్ స్టేషనుకు చేరిన కె. ఏ. ఎ. యమ్. యమ్. ఉన్నత పాఠశాల ఆంధ్ర సారస్వత సంఘం తరఫున రాష్ట్రపతిగా ఎన్నుకొనబడిన శ్రీపట్టాభిగారి నభినందించుటకొక సభ జరిగింది. ఆ సభలో ఆంధ్రోపన్యాసకులగు విద్వాన్ కె. బి. శ్రీకంఠశాస్త్రిగారు పట్టాభిని గురించి ఉపన్యసించారు.

పట్టాభిగారి విజయము కేవలం ఆంధ్రులకు మాత్రమే సంతోష కారణముకాదని భారతావనికంతటికిని అది సంతోషకారణమని అన్నారు.

గూడూరులో 144 వ సెక్షన్

(మన విలేఖరి)

కర్నూలు, నవంబర్ 3—

మొహరం పండగ రావడంచేత నవంబరు 8 వ తేదీనుంచి 18 వ తేదీవరకు కర్నూల్ జిల్లాలోని గూడూరులో 144 వ సెక్షన్‌ను అమలుజరుపుతూ కర్నూలు స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేట్ నేడు ఉత్తరువుల జారీచేశారు.

ఈ ఉత్తరువు అమలులో వున్నంతకాలం ముందుగా అనుమతిపొందనిదే హిందువులు ఊరేగింపులను బయలుదేర తీయరాదని. ముస్లిమేతరుల పండుగల విషయంలో ముస్లిములు జోక్యం కలిగించుకొనరాదని కూడా ఈ ఉత్తరువులో వివరించబడింది.

విజయవాడలో ధన్వంతరి జయంతి

విజయవాడ, అక్టోబర్ 31—

శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో ధన్వంతరిజయంతి 30 వ తేదీని అతివైభవంగా జరుపబడింది. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ డి. పి. జోన్‌గారు అధ్యక్షత వహించారు. డాక్టర్ ఆచంట లక్ష్మీపతిగారు, శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, పండిత నోరి రామశాస్త్రిగారు, శ్రీ విష్ణుభొట్ల రామకృష్ణశాస్త్రిగారు, ఆయుర్వేదాచార్య ముక్కామల వెంకటశాస్త్రిగార, శ్రీ రాజేంద్రప్రసాదరయకులుగారు ఆయుర్వేద శాస్త్రాన్నిగురించి, నేటి ఆయుర్వేద సమస్యలను గురించి ఉపన్యసించారు. గత సంవత్సరం ఆయుర్వేద పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి రెవెన్యూ డిప్యూటీ కలెక్టరు శ్రీ దాగంటి సాంబయ్యపంతులుగారు పట్ట ప్రదానోత్సవం చేశారు. వందనసమర్పణతో సభ ముగిసింది.

మద్యనిషేధ చట్టం సవరణ

మద్రాసు, నవంబరు 3—

మద్యనిషేధం అమలు పరచడంలో వస్తున్న ఆటంకాలను తొలగించడానికి వీలుగా మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధ చట్టాన్ని తిరిగి సవరించాలని నిర్ణయించింది.

రహస్యంగా తాగుతున్నవారికికూడా ఈచట్టాన్ని వర్తింపచేయడానికివీలుగాను, దొంగసారాయి కాచేవారిని, వ్యాపారం చేసేవారిని డిటెన్షన్‌లో వుంచడానికి వీలుగాను సవరణ బిల్లులో పేర్కొనడం జరుగుతుందట. మద్యనిషేధ చట్టాన్ని ధిక్కరించే ప్రాంతాలమీద సాముదాయకంగా తగిన చర్యలు తీసుకోడానికి కూడా ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం అధికారాలు పొందుతుందట.

ఇండియాలో వ్యవసాయాభివృద్ధికి యంత్రాల ఉపయోగం

ఆచార్య రంగా వివరణ

(మన విలేఖరి)

బాపట్ల, నవంబరు 1—

ఆచార్య రంగా నిన్న సాయంకాలము బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల సభలో—వ్యవసాయ పరిశ్రమ—యంత్రసహాయము అను విషయాన్ని గురించి ఉపన్యసించారు. శ్రీ మాధవపెద్ది కాశీనాథునంతులుగారు అధ్యక్షత వహించారు.

భారతదేశములో వ్యవసాయ పరిశ్రమకు యంత్రముల నుపయోగించుపద్ధతికి తాము వ్యతిరేకులమని వ్యవసాయమే ముఖ్యజీవనము గలిగి వ్యవసాయకూలీలవల్ల జీవనము చేయువారు కోట్లకొలదిగల ఇండియాలో యంత్రములతో వ్యవసాయము సాగించినచో వృత్తి పోవును. ఇండియా పరిశ్రమలతో అభివృద్ధిపొంది కూలీజనులకు వృత్తులు ఏర్పడిన తర్వాత కొంత యంత్రసహాయము ఏర్పాటు చేయనగుననియు చెప్పారు. ఆయంత్రములు కూడా ఈ దేశములోనే తయారుచేయబడవలెననియు, వాటిపై స్టేటు అధికారముండవలెననియు తెల్పిరి కానీ మన్యపు ప్రదేశములలోని భూములను సాగుచేయుటకు "ట్రాక్టర్లు" మొదలగు యంత్రముల నుపయోగించవచ్చుననియు స్త్రీలు పనిచేయు, నాట్లు, కోతలు మొదలగు వ్యవసాయపు పనులలో వారికి శరీరకష్టము తొలగునట్లు కొన్ని క్రొత్తరకపు పనిముట్లను కనిపెట్టి, వారికి సహాయముచేయుట అవసరమని అన్నారు.

రైతాంగం అవసరాలు: ప్రభుత్వం అశ్రద్ధ

ఇచ్ఛాపురం తాలూకా కిసాన్ కాంగ్రెస్ సభలో విమర్శ

కవిటి, అక్టోబర్ 28—

నిన్న ఇచ్ఛాపురం తహశీలుదారుగారి ఇచ్ఛాపురం తాలూకా రైతుకాంగ్రెస్ సమావేశం శ్రీ సి. సింహాద్రిరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. రైతాంగ సమస్యలపై చర్చలు జరిగినవి. తాలూకా అన్ని ప్రాంతములనుంచి సుమారు 200 మంది రైతుసేవకులు, రైతులు సమావేశానికి హాజరయ్యారు. జిల్లా రైతునాయకులు శ్రీ బి. యమ్. రెడ్డిగారు రైతాంగసమస్యలను గురించి మాట్లాడారు, రైతుకాంగ్రెస్ నిర్మాణాన్ని గురించి రైతాంగ సమస్యలనుగురించి తీర్మానములు ఆమోదించారు.

సాగుబడి అంతవాలు వేయుటలో స్థానికరైతు కాంగ్రెస్ సలహాల్ని పాటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం ధరలు రైతు కొనుగోలు వస్తువుల ధరలు సమస్యయపరచాలనీ కోరి, వ్యవసాయపరికరాలు బందిపట్టాలు మున్నగునవి, ఎరువులు, విత్తనాలు, పీటీపంపులు, జింకుషీట్లు వగైరాలు, … నందున ప్రభుత్వంవల్ల తీవ్ర అసమ్మతి తెలుపుతూ, తీర్మానం చేశారు.

ఈ వకలీతో పంటలుపోయిన ప్రాంతాలకు గోజామరిగొర్ర మంజూరుచేవల్లను, పురుగులబాధవల్లను, పంటలు పోయిన సముద్రతీర ప్రాంత భూములకు శిస్తురెమిషన్ యివ్వాలనికూడా ప్రభుత్వాన్ని కోరారు.

పలగర ఫిర్కా రైతుసభ

టెక్కలి, అక్టోబర్ 31—

"రైతు, కాంగ్రెసు సంఘాల కృషి ఫలితంగా జమీందారీ … రాక్షస విధానంనుండి ముక్తిని పొందాము. అంతమాత్రాన మన యిక్కట్లు తరతీరలేదు. గాంధీజీ కాంక్షించిన రామరాజ్యం, రంగాగారు ఆశించిన రైతుకూలీ ప్రజారాజ్యం స్థాపించడానికి మనమందరం అనవరతం ద్విగుణీకృతోత్సాహంతో పనిచేసి సాధించవాడే నిజమగు స్వాతంత్ర్యాన్ని అనుభవించగలం. కాంగ్రెసు పెట్టుబడిదార్ల … అబద్ధాలు చెప్పు మాటలు సత్యదూరాలు. కాంగ్రెసు విప్లవ ప్రపూర్ణమగు సంస్థ అని ఆగస్టు తీర్మానమే ఋజువు చేసినది. జమీందారీలు రద్దుచేయుటలో కాంగ్రెసు కృషకజీవుల సంస్థయని నేడు నిరూపితమవుతున్నది—అంటూ ఉత్తర విశాఖ జిల్లా రైతు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరికృష్ణగారు యీ నెల 28 వ తేదీని బొబ్బిలి తాలూకా పలగరలో జరిగిన ఫిర్కా రైతుసభలో ఉపన్యసించారు.

పిదప గొర్లె సూర్యనారాయణగారు ప్రస్తుత భారత రాజకీయాలు, రైతాంగ సమస్యలు, జమీందారీ రద్దుబిల్లు, శిస్తు తగ్గింపు చట్టం, ఈనాంరైతుల కర్తవ్యం మున్నగు విషయాలను గురించి ఉపన్యసించారు.

పండిత నరసింహాచార్యులు మహాత్ముని ఆశయాలను గురించి గీతాశ్లోకాలను ఉదాహరిస్తూ ఉపన్యసించారు.

రేపల్లె తాలూకా రాజకీయ బాధితుల సభ

రేపల్లె, అక్టోబరు 30—

రేపల్లె తాలూకా రాజకీయ బాధితుల మహాసభ శ్రీ రావు వెంకటరాయలుంగారి అధ్యక్షతను నిన్న శ్రీ తటవర్తి రామమోహనరావుగారి ఆధ్వర్యాలలో జరిగింది.

ఈ సభకు అన్ని ప్రాంతాలనుంచి చాలామంది బాధితులు వచ్చినారు. శ్రీ యార్లగడ్డ శేషయ్యగారు ఈ సభ ఆవశ్యకతను వివరించారు.

రాజకీయ బాధితులకు భూములు ప్రభుత్వము వారు యిచ్చు సందర్భంలో జరుగుతున్న అన్యాయమునకు వగచుచూ ఇందుకు తగిన కృషి చేయుటకు ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ, దానికి కన్వీనరుగా శ్రీ వల్లమూడి కామేశ్వరరావుగారిని నిర్ణయించినారు.

1945-46 సంవత్సరాలలో సైనికవాహనాల రాకపోకలు విశేషంగా జరిగిన కారణంగా విధ్వంసమైన రోడ్లను మరమ్మతు చేయడానికి, అభివృద్ధిపరచడానికి అయినఖర్చు రు. 4,44 259 లను మద్రాస్ కార్పొరేషన్‌కు గ్రాంటుగా యివ్వడానికి మద్రాసు ప్రభుత్వం నిరాకరించింది.

టీ

ఎల్లప్పుడూ సేదదీర్చును

మీ కనువగు రుచి విశేషము గల రకము

మీ దుకాణదారుని వద్ద కలదు

గ్రీన్ స్పాట్ … డస్ట్
ఎల్లో స్పాట్ గోల్డ్ డస్ట్
రెడ్ స్పాట్ స్పెషల్ హోటల్ డస్ట్

ISPAHANIS
BLENDERS OF FINE TEA

ACI

ఉబ్బసపు కఫం
మొదటిరోజే కరిగిపోతుంది

జలుబు, గురక, ఊపిరిసొప్పితో కూడి వున్నట్టి ఉబ్బసం, శ్వాసకోశ మీ శరీరానికి తీవ్ర ప్రాయమై, ఆరోగ్యాన్ని దెబ్బగొట్టి, గుండెకు నష్టంకలుగుచేస్తుంది. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 8 నిముషాలలో రక్తంతో ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణిచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణిచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుళ్ళు హాయిగా నిద్రపట్టుతుంది. పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. ఖచ్చితమైనది, రుచి రహితమైనది, మనోహరమైనది మెండాకో (MENDACO) బిళ్లలు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకోశతో బాధపడుతున్నప్పటికి, త్వరలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు కలుగజేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని చూపే. గుణం కనిపించనిచో, ఖాళీసీసా తిరిగిఇచ్చినచో, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు … ఉబ్బసాన్ని … నయము చేయును.

Mendaco
మెండాకో

Ad. No. B. D. 10/1

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంతమైయుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 5-8-0. పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మొదటను కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

GUPTHA LABORATORIES (F)
4, Commercial Bldgs.
Netaji Subhas Road, Calcutta.

లోకోక్తి కము

24 చిత్రపటములతో 180 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0. పోస్టేజి … రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. … హిందూ బుక్ డిపో. అరుణాచలం మొదలివీధి, 28 పీటు, మద్రాసు.

మధుమేహంతో బాధపడుతున్న వారికి ప్రాణరక్షణ

"సోమ మహౌషధ్" ఒక్కటే శరణ్యం! అన్ని రకాల మధుమేహ వ్యాధుల నివారణకు ఇది దివ్యౌషధం. ఇది మూత్రంలోని చక్కెరను తగ్గించి, రోగికి బలాన్ని ఒసగుతుంది. ప్లీహం, యకృత్ సంబంధమైన దోషాలను సరిదిద్దుతుంది. ఇంజక్షన్, ఉపవాసాలు అవసరంలేకుండా శాశ్వతనివృత్తికి "సోమ మహౌషధ్" అమోఘమైనది. ఇదివరలో ఎంతో సేవించి వారికి ఈ ఔషధాన్ని మేము సిఫారసు చేస్తున్నాము. వెల రు. 5/8. వి. పి. అదనం 13/-. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

KAVIRAJ- M. BHATTACHARYYA (A.M.)
120/1/1, Upper Circular Road, Calcutta 9

లేఖలు

ఏజన్సీ ప్రాంతానికి కిరసనాయిలు సరఫరా

అయ్యా:

ఇండియాప్రభుత్వం సెప్టెంబర్ 30వ తేది "ఆంధ్రపత్రిక"లో ప్రకటించిన ప్రకారం 1949 ఆర్థిక సంవత్సరపాదంలో మరింతగా కిరసనాయిలు దిగుమతికి ఏర్పాట్లు జరిగినందున గృహోపయోగానికి ప్రస్తుతం యిస్తున్న కిరసనాయిలు రేషన్ నూటికి 10 వంతులు చొప్పున అక్టోబర్ 1వ తేదీనుంచి పెంచడానికి నిర్ణయించడమైనదని ప్రకటించడమైనది. కాని మా ఏజన్సీ ప్రాంతములో మునుపటి కిరసనాయిలు పర్మిట్ల పరిమితికంటె నూటికి 8 వంతులు చొప్పున తగ్గింపుచేసి నూతనముగా పర్మిట్లు గ్రామాధికారులు జారీచేస్తున్నందున యీ ప్రాంతం ప్రజలు కిరసనాయిలు లేక చాలా ఇక్కట్లకు లోనవుతున్నట్లు మా సంఘమునకు రిపోర్టులు వస్తున్నవి గాన యీ సమస్యను ప్రభుత్వంవారు గుర్తించాలని కోరుతున్నాను.

బుట్టాయిగూడెం 1-11-48 — ఇట్లు, కోరాడ నారాయణస్వామి, రైతు కాంగ్రెస్ ప్రెసిడెంట్.

హిందూపురంలో ఆధార విద్యాకేంద్రం

మంత్రి సీతారామరెడ్డిగారిచే ప్రారంభోత్సవం

హిందూపురం, అక్టోబరు 30—

మద్రాసు ప్రభుత్వంవారిచే హిందూపురంలో కొత్తగా ఉత్తర పినాకినీ తీరాన, సేవామందిర సమీపంలో ఆధార విద్యాభవన విద్యాలయానికి మద్రాసురాష్ట్ర పారిశ్రామికమంత్రి శ్రీ కోటా సీతారామరెడ్డిగారు 28వ తేదీన శంకుస్థాపన చేశారు.

పినాకినీతీర మైదానంలో 28వ తేదీ సాయంకాలం బహిరంగసభ జరిగింది. సేవామందిరం విద్యార్థులు ప్రార్థన చేశారు. తరువాత శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ప్రభుత్వం ఈ పాఠశాలను నిర్మించటంలో ముఖ్యోద్దేశాలను వివరించారు. భారతదేశం స్వతంత్రం కావటంతో దేశంలో ఏర్పడిన మార్పులవల్ల విద్యయందు గలిగిన మార్పు ముఖ్యమైనది. దేశములో అన్నివిధాల తక్కువ గతిలోవున్న విద్యావిధానమునకు మారుగా ఆధార విద్యను ప్రభుత్వంవారు అంగీకరించారు. మన రాష్ట్రంలో పది ఆధారవిద్యా శిక్షణ పాఠశాలలు స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. అందులో ఒకటి ఇక్కడ రాయలసీమకంతటికి ఏర్పరచినారు. ఈ భవనానికి శంకుస్థాపనచేయ్యడానికి శ్రీ సీతారామరెడ్డిగారు రావడం మన మహాభాగ్యమని ఆయన అన్నారు.

తరువాత శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ప్రముఖులు పంపిన సందేశాలను చదివి వినిపించారు.

"భారతజాతికి మహాత్మాగాంధీగారిచే ప్రసాదింపబడిన ఈ ఆధార విద్య, ఈ ఆధార విద్యాకేంద్రము దేశసౌభాగ్యానికి, రాయలసీమలో ఈ కుటీర సంపదగల విద్యావిధులను తయారు చేయుగాక" అని విద్యాశాఖ మంత్రి శ్రీ అవినాశలింగంగారు సందేశం పంపించారు.

"శంకుస్థాపన మహోత్సవము చక్కగా జరుగవలయుననీ, శిక్షణకేంద్రం అన్నివిధాల అభివృద్ధికెక్కాలని" కోరుతూ శ్రీ భక్తవత్సలంగారు సందేశం పంపించారు.

అనేక అభినందనసందేశములు వచ్చినవి. ఈ పాఠశాల నిర్మాణానికి 13½ ఎకరముల భూమిని సేవామందిరంవారు, స్థానిక ప్రముఖ వర్తకులు శ్రీ భూపాలము వెంకటసుబ్బయ్యగారు 5 ఎకరముల భూమిని విరాళంగా ఇచ్చారు.

పారిశ్రామిక మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు ఆధార విద్యా భవనమునకు శంకుస్థాపనచేశారు. తరువాత శ్రీ రెడ్డిగారు ఉపన్యసిస్తూ విద్యాశాఖమంత్రి కోరిక ననుసరించి రాయలసీమయందు స్థాపించబడుతున్న ఈ పాఠశాలకు శంకుస్థాపన చెయ్యడానికి వచ్చానని తెలుపుతూ, భరత భాగ్య విధాత మహాత్మా గాంధీ అనేక సంవత్సరాలు పరిశీలించి మనకు ప్రసాదించినదే ఈ విద్య అని, ఈ విద్య నవీనవిద్య అని చెప్పవచ్చునని అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "కార్యము, కర్మ కేంద్రీకరింతగా ఏర్పడునది ఈ విద్య. ఈ విద్యా విధానంలో ప్రపంచ చరిత్ర, భూగోళంఅన్న శాస్త్రములు ఒకదానికొకటి తోడుగా నేర్పబడుతాయి. ఆధారవిద్య నేర్చుకునే విద్యార్థులకు శిక్షణ నివ్వడం నొక మహాకార్యము."

వచ్చే పదిసంవత్సరాలలో రాష్ట్రమంతటా అన్ని ప్రాథమికోన్నత పాఠశాలలు ఆధార విద్యా కేంద్రములుగా మార్చబడగలవని మంత్రిగారు అన్నారు. ఈ పాఠశాల ఏర్పడుటలో దాని గ్రంథాలయానికి పాఠ్య పుస్తకాలకు, క్రొత్త పుస్తకాలు వ్రాయవలసి వుంటుందని అన్నారు. ఈ నూతన విద్యావిధానాన్ని విద్యానిపుణులైన సార్జెంటు కూడా అంగీకరించినాడని అన్నారు. "దేశంలో పూర్వంనుండియు పెద్ద పనులన్నియు-దేవాలయములు, శిల్పములు, వ్రతములు, విద్యాలయములు మొదలైనవి - ప్రజలు చేతనే నిర్మించబడినవి కావున, పురప్రజలు ఈ విద్యాలయానికి ఎక్కువ సహాయం చేయవలెనని కోరుతూ, సేవామందిరము వారిని శ్రీ వెంకటసుబ్బయ్యగారిని ప్రశంసించారు.

విద్యాశాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టరుగారు, జిల్లా విద్యాశాఖాధికారి మున్నగువారు విద్యాభవనం విషయంలో, ఆధార విద్యనుగురించి ప్రశంసించారు.

శ్రీ కల్లూరి సుబ్బారావుగారి వందనముతో సభ ముగిసింది.

మాచర్ల, నవంబరు 2—

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ చతుర్థ సమావేశం ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి. కేశవరెడ్డిగారు మాచర్లలో ఈ నెల ఆరు, ఏడు తేదీలలో జరగడానికి ఏర్పాటుచేయబడిన పై సమావేశం అనివార్యమైన కారణాలవల్ల ఈ నెల తేదీలకు వాయిదావేయబడిందని ప్రకటిస్తున్నారు.

తిరుపతికి మంత్రి భక్తవత్సలంగారి రాక

పురపాలకసంఘం సన్మానం

(మన విలేఖరి)

తిరుపతి, అక్టోబర్ 31—

మొన్నటిదినం తిరుపతికి మదరాసు ప్రభుత్వ పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు వచ్చారు. ఆయనను తిరుపతిపట్టణ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ సి. యన్. గురవారెడ్డిగారు ఆహ్వానించి పుష్పహారాలు వేశారు. సాయంత్రం తిరుపతి పురపాలక సంఘంవారు ఒక సన్మాన పత్రాన్ని మంత్రిగారికి సమర్పించారు.

ఆ సన్మానపత్రంలో తిరుపతి నీటి సరఫరా అభివృద్ధి స్కీమును వెంటనే అమలుజరపాలని, యాత్రికపన్నును హెచ్చించడానికి కేంద్ర ప్రభుత్వంవారికి సిఫారసు చేయవలసిందని, తిరుమల రోడ్డును "హైవేస్" డిపార్టుమెంటువారు నిర్వహించునట్లు ఏర్పాటు చేయవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

మంత్రి శ్రీ భక్తవత్సలంగారు జవాబుచెబుతూ, తిరుపతి నీటిసరఫరా అభివృద్ధిస్కీము త్వరలోనే ప్రారంభించబడుతుందని, ఆస్కీము ప్రభుత్వస్కీములలో రెండవస్థానం పొందియున్నట్లు వివరించారు.

యాత్రిక పన్నును ఎక్కువచేసే సంగతిని గురించి ప్రస్తావించి దీనిని కేంద్ర ప్రభుత్వం హెచ్చించవలసి వున్నదని అన్నారు. నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిన వెంటనే ఈ సంగతి నిర్ణయించబడగలదని కూడా ఆయన వివరించారు.

సన్మాన పత్రంలో ప్రస్తావించబడిన ఇతర విషయాలు గురించి తగుచర్య తీసుకోగలమని హామీ ఇచ్చారు.

శ్రీ వి. రంగస్వామి అయ్యంగారు వందన సమర్పణ చేశారు.

పురపాలకసంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి. జానకిరామిరెడ్డిగారు మంత్రి గౌరవార్థం అల్పాహార విందుచేశారు.

మంత్రిగారు అనంతరం తిరుమలకువెళ్ళి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించారు.

తిరుపతి శ్రీ వేంకటేశ్వర కళాశాల విజ్ఞాన సంఘం

మంత్రి భక్తవత్సలం ప్రారంభోత్సవం

తిరుపతి, అక్టోబర్ 31—

మొన్నటిదినం తిరుపతి శ్రీ వెంకటేశ్వర కళాశాల విజ్ఞాన సంఘానికి మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు ప్రారంభోత్సవం చేశారు. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

సంఘాధ్యక్షులు శ్రీ యం. యస్. రామస్వామి మంత్రి భక్తవత్సలంగారిని, ఆహ్వానిస్తూ, విద్యార్థులు తాము సంపాదించిన విజ్ఞానాన్ని దేశసేవకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ భక్తవత్సలంగారు మాట్లాడుతూ, తిరుమలతిరుపతి దేవస్థానంవారు విద్యకోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెచ్చుకోక తప్పదని అన్నారు.

గడచినకాలంలో దేవాలయాలు కళాక్షేత్రాలుగానే కాకుండా, విజ్ఞానకేంద్రాలుగాకూడా వుండేవని, తిరిగి దేవాలయాలు అలాంటి స్థానాన్ని పొందవలసివున్నదని నొక్కి వక్కాణించారు.

"విద్యార్థులు కేవలం ఉద్యోగాలు సంపాదించడం కోసమే విద్య నభ్యసింపరాదని, అట్లు చేసిన యెడల విద్యకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి అంతా వ్యర్థంకాగలదని హెచ్చరించారు. విద్యార్థులు కేవలం దేశ క్షేమంకోసమే విద్యను అభ్యసించి అభివృద్ధిమార్గానికి ఆదర్శంగా నుండవలసివున్నదని అన్నారు. సంఘ కార్యదర్శి శ్రీ యస్. సత్యమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది.

చిత్తూరుజిల్లాలో వ్యవసాయానికి నీటి సరఫరా ప్రణాళికలు

మంత్రి భక్తవత్సలం వివరణ

తిరుపతి, అక్టోబర్ 31—

నిన్నటిదినం తిరుమలలో మంత్రి భక్తవత్సలం "ఆంధ్రపత్రిక" విలేఖరితో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో వ్యవసాయం అభివృద్ధికోసం ప్రభుత్వం పరిశీలించుచూవున్న కొన్ని ప్రణాళికలను వివరించారు.

చంద్రగిరి సమీపంలోవున్న నాగపట్ల అను చోట 3,000 అడుగుల పొడవుకు ఒక ఆనకట్ట కట్టితే, సుమారు 2,000 యెకరాలభూమి సేద్యం కావడానికి తగు నీరు సరఫరా కాగలదని ఇందుకు సంబంధించిన ఒక ప్రణాళికను ప్రభుత్వం పరిశీలించుచూ వున్నదని తెలియజేశారు. కళింగ ఆనకట్ట ప్రణాళిక, వెలిగొండ స్కీమును కూడ ప్రభుత్వం పరిశీలించుచూవున్నదని వివరించారు.

"దేవుడు, కళ, వాఙ్మయం అన్నీ ఒక్కటే"

విద్యార్థులకు మంత్రి భక్తవత్సలంగారి హితవు

తిరుపతి, అక్టోబర్ 31—

నిన్నటిదినం తిరుపతి ప్రాచ్యకళాపరిషత్ తమిళ విద్యార్థుల సభలో ఉపన్యసించుచూ మంత్రి శ్రీ భక్తవత్సలంగారు దేవుడు (దేవాలయము) కళ, వాఙ్మయం ఇవి మూడున్ను ఎప్పుడూ ఒక్కటిగానే వుండగలవని, ఏ ఒక్కదానిని నశింపచేసినా మిగతా రెండున్నుకూడ నశించగలవని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఏ భాషలో నేర్చుకున్నజ్ఞానమంతా ఒక్కటే. అందుచేత అన్ని భాషలను చక్కగా అభ్యసించిన యెడల మాతృభాష గొప్పతనం తెలియగలదు."

విద్యార్థులు జాతిమతభేదాలను పాటించక పురాతన వాఙ్మయాన్ని చక్కగా చదవవలసి వున్నది."

చెయ్యూరు మాజీ యం. యల్. ఏ. శ్రీ డి. రామలింగారెడ్డిగారు మాట్లాడుతూ పురాతన గ్రంథాలు తాటాకులలో తిరుపతి ప్రాచ్య కళాశాలలోను, తంజావూరి భాండాగారములోను అనేకం వున్నవని, అందుచేత సంవత్సరానికి 2 లక్షలరూపాయలు వంతున ఖర్చుపెట్టి 10 సంవత్సరాలలో తాటాకులలోని వాటిని అచ్చువేయించవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పరవస్తు రామానుజస్వామిగారి అభివందనాలతో సభ ముగిసింది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

తాడేపల్లిగూడెం

శుక్రవారంనాడు జరిగిన పంచాయితీ బోర్డు సమావేశంలో, 1949 ఏప్రిలులోగా తాడేపల్లిగూడెంలో మునిసిపాలిటీ ఏర్పాటు చేయాలని, కడకట్ల, ముదునూరుపాడు, జగన్నాథపాలెం, కుంచనపల్లి గ్రామాలు ఈ మునిసిపాలిటీలో చేర్చివేయాలని ఒక తీర్మానం చేయబడింది. శుక్రవారం సాయంకాలం స్థానిక పత్రికా విలేఖరుల సంఘంవారు క్రొత్త డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్గా వున్నత స్థానానికి వచ్చిన శ్రీ డి. రామచంద్రరావుగారికి తేనీటి విందుచేశారు.

పెద్దాపురం

అక్టోబర్ 28వ తేదీరాత్రి యువజన కాంగ్రెస్ సంఘ కార్యాలయములో, శ్రీ గోకిన చంద్రరావుగారి అధ్యక్షతను సభ్యులు సమావేశమైనారు. ఈ సంఘమును జిల్లా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సంఘాలతో అనుబంధకర్తగా చేరుట. జిల్లాకమిటీతో సహకరించుటకు తీర్మానించారు.

మంగళగిరి

ఈ గ్రామ సమీపమున వున్న ఎర్రబాలెం రేవు నుండి అక్టోబరు 28వ తేదీన 24 బస్తాల బియ్యం గుంటూరుకు మంగళగిరి మీదుగా వెళ్ళుతుండగా పోలీసులు పట్టుకున్నారు.

పెదపులివర్రు

పెదపులివర్రులోని బాలగంగాధర తిలక్ పుస్తక భాండాగారమునకు నూతన సంవత్సర కార్యకర్తలుగా ఈ దిగువవారు యెన్నుకొనబడిరి: శ్రీ కొనకాల కృష్ణారావుగారు అధ్యక్షులు, శ్రీ [illegible]గారు ఉపాధ్యక్షులు; శ్రీ దావులూరి హనుమంతరావుగారు కార్యదర్శి, శ్రీ గుంటూరు నాగభూషణంగారు సహాయకార్యదర్శి.

మోపర్రు

అక్టోబర్ 28వ తేదీ సాయంకాలం డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకొనబడినందులకు తమ సంతోషమును వెలిబుచ్చుటకు గ్రామవాస్తవ్యులు పట్టాభిగారి పటమును, బ్యాండు మేళముతో ఊరేగించారు. చివరకు రేడియో దగ్గర గొప్పసభ జరిగింది. గ్రామ పంచాయతీ సభ్యులు, కాంగ్రెస్ యువకులు శ్రీ కానూరి సీతారామయ్యగారు ఈ ఊరేగింపును, సభను ఏర్పాటుచేసిరి. ఈ సభలో అనేకులు పెద్దలు ఉపన్యసించారు.

వేటపాలెం

స్థానిక హైస్కూలు సంస్థాపకులు [illegible] వర్ధంతి సభ శ్రీ గాదెకర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన జరిగింది. సభలో ప్రముఖులు వారి సేవలనుగురించి ప్రశంసించారు.

కనగాల

సోషలిష్టుపార్టీ బహిరంగసభ కనగాలలో శ్రీ అద్దంకి సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో సోషలిష్టుపార్టీ కార్యక్రమాన్ని విపులంగా వివరించారు. [illegible] శ్రీ కొల్లూరు రామకృష్ణగారు (యం. ఎ.) సోషలిష్టు ఆర్థిక ప్రణాళికను వివరించినమీదట జయజయధ్వానాలతో సభ విరమించబడినది.

రాజమండ్రి

ఆంధ్రరాష్ట్ర యువజన ఫెడరేషన్ ఆదేశానుసారం అక్టోబరు 27వ తేదీని మంగళవారపుపేట యువజనసంఘం ఆధ్వర్యాన తెలంగాణా సానుభూతిదినం జరుపబడింది.

సర్దార్ పటేల్: ఆంధ్రదేశంలో జన్మదినోత్సవం

భారత రాజకీయ భీష్మాచార్యుడని ఆచార్య రంగా ప్రశంస

దొప్పలపూడి, నవంబర్ 1—

"చారిత్రాత్మక బార్డోలీ సత్యాగ్రహ సమరంలో రైతాంగమునకు నాయకత్వం వహించి, నాటి బ్రిటిష్ సామ్రాజ్యమునకు సింహస్వప్నంగావున్న రైతుబిడ్డ; స్వతంత్ర భారతావనిలో ప్రజాముఖంగా యున్న 500 సంస్థానములను సత్యాగ్రహ ధోరణిలో, అహింసాయుతంగా అనతికాలంలో చక్కచేయకల్గిన రాజకీయవేత్త, కేముషీ దురంధరుడు, జాతీయ సర్దార్, మన వల్లభాయ్ పటేల్" అని భారత ఉపప్రధాని 74వ జన్మదినోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ఆచార్య రంగా ఉద్ఘాటించారు

సర్దార్ పటేల్ 74వ జన్మదినోత్సవ సందర్భంలో నేటి పుదయం దొప్పలపూడి, వడ్డెంతాడిపర్రు, మునిపల్లెగ్రామాలలో జరిగిన బహిరంగ సభలలో ఆచార్య రంగా పాల్గొన్నారు. రంగాగారి వెంట స్థానిక కాంగ్రెసు నాయకులు, శ్రీ కొనరాజ అమ్మయ్యగారు, శ్రీ గోగినేని వెంకటప్పయ్యగారు, రైతు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కల్లూరి వీరయ్యగారు వున్నారు.

దొప్పలపూడిలో జరిగిన బహిరంగసభకు శ్రీ మందవ రామకృష్ణయ్యగారు అధ్యక్షత వహించారు. సభకు దాదాపు రెండువేలమంది రైతులు, కూలీలు హాజరయ్యారు.

సర్దార్ పటేల్ ప్రజ్ఞావిశేషాలనుగూర్చి ముచ్చటిస్తూ ఆచార్య రంగా యిలా అన్నారు: "చారిత్రాత్మక బార్డోలీ రైతు యాత్ర సమయాన నాయకత్వం ఎవరు వహించవలెనా యని మహాత్ముడు ఆలోచించుచుండగా వల్లభాయి పటేల్ దొరికారు. తన బారిష్టర్ వృత్తికి స్వస్తిచెప్పి రైతుల రక్షణకొరకు ఆనాడు రంగంలో దూకారు. తన అసమాన ధైర్య సహసాలవల్ల, రైతులను విప్లవోన్ముఖులనుచేసి వారికి విజయం చేకూర్చారు. బార్డోలీ రైతులు ఆయనయందు తమకు గల ప్రేమను వెల్లడించుచు, ఆయనకు సర్దార్ అను బిరుదు నిచ్చారు. ఆనాటి రైతుల సర్దార్ నేడు రైతులకేగాక, యావద్భారత ప్రజానీకానికి సర్దారుయై యున్నాడు. మహాత్ముని తర్వాత మన భారతజాతికి రెండు నేత్రములవలె పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్లు వున్నారు.

"సర్దార్ పటేల్ భారత రాజకీయ భీష్మాచార్యుడు. సర్దారుని పలుకంటే భారతజాతి శత్రువులకందరకు, ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాది చర్చిల్‌కు విపరీత భయం" అని కూడా అన్నారు.

పచ్చలతాడిపర్రులో

దొప్పలపూడినుంచి ఆచార్య రంగా పచ్చలతాడిపర్రు వచ్చారు గ్రామ కాంగ్రెసు సంఘ ఆధ్వర్యమున బహిరంగసభ జరిగింది. సభ ప్రారంభమునకు ముందు సర్దార్ పటేల్‌గారి చిత్రపటాన్ని రైతులు గ్రామంలో వూరేగించి సభా వేదికపై వుంచారు.

ఉపప్రధానికి. ఆయన 74 జన్మదిన సందర్భంలో అభినందనలను, రైతాంగపు ప్రేమాభిమానాలను తెల్పుతూ శాంతిప్రియులగు రైతాంగమునకు కంటకులుగా పరిణమించిన కమ్యూనిస్టుల గూర్చి విమర్శిస్తూ ప్రతి యువకుడు, ప్రతిరైతుబిడ్డ కాంగ్రెస్ సేవాదళములలోచేరి సుశిక్షితులై గ్రామ ప్రజలరక్షణకు, తద్వారా గ్రామాల శాంతి సౌభాగ్యాలకు తోడ్పడవలె నన్నారు.

రైతులందరు రైతు కాంగ్రెసులో చేరి తమ సంఘశక్తిని బలపరచుకోవాలని విజ్ఞప్తి చేస్తూ "రైతంటే పొలమున్నా లేకపోయినా పొలముపై పనిచేసి తన జీవనోపాధిని సంపాదించుకొనువాడే. కేవలం పొలంసాగుకు సంబంధంలేకుండా ఏ ఆస్తిలోనో నివసించుచున్నవారు రైతులు కారు" అన్నారు.

వ్యవసాయకూలీలందరు వ్యవసాయకూలీ కాంగ్రెసులో చేరవలెననికూడా అన్నారు.

మునిపల్లెలో

స్థానిక వ్యవసాయకూలీ కాంగ్రెస్‌వారు ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఆచార్య రంగాగారు యిలా అన్నారు:

"ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో జాతీయ సంపదలో గ్రామస్తులకు ముట్టవలసిన భాగం ముట్టుటలేదు. వాళ్ళ పంటకు రావలసిన ధర వచ్చుటలేదు. తత్ఫలితంగా రైతులు, వ్యవసాయకూలీలు నష్టపడుచున్నారు. వారి జీవితం దుర్భరంగా వున్నది. వీరిద్దరి ఆర్థిక స్థితి బాగుపడవలెనంటే యిద్దరు కలిసి ధాన్యమునకు హెచ్చు ధర తెచ్చుకొనవలెను. ఆవిధంగా అదనపు ధర తెచ్చుకున్నప్పుడు వ్యవసాయకూలీలకు హెచ్చు కూలివచ్చి వారిస్థితికూడా బాగుపడును. వ్యవసాయకూలీలు వ్యవసాయకూలీ కాంగ్రెస్‌ను బలపరచుకొని, రైతులను తోడుచేసుకొని ఆందోళన సాగించినపుడే, వారికోర్కెలు ప్రభుత్వపు చెవుల బడును; అపుడే గ్రామాలస్థితి బాగుపడుతుంది."

పొన్నూరులో

రామమందిరములో శ్రీ సుంకర సూరయ్యగారి అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినోత్సవ సందర్భాన సర్దార్ చిత్రపట ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సమావేశంలో ఆచార్య రంగా మాట్లాడుతూ, అతి క్లిష్టమైన సంస్థాన సమస్యను, ముఖ్యముగా హైదరాబాదు పరిస్థితిని అద్భుతముగాను, అతిశ్రమముగాను పరిష్కరించినందున సర్దార్ పటేల్‌ను అభినందిస్తూ ఆయన నిజంగా జాతికే సర్దార్ అని అన్నారు. ప్రత్యేక కిసాన్ కాంగ్రెస్ ఆవశ్యకతను గురించి తనకు, సర్దార్ పటేల్‌కు జరిగిన 15 సంవత్సరముల వివాదమును, మహాత్మాజీ సలహాను సారంముగా దాని ఆవశ్యకతను పటేల్ యెట్లుగుర్తించినది సందర్భవశాత్తు ఆచార్యరంగా వెల్లడించారు. పండిత నెహ్రూ, సర్దార్ పటేల్ మన జాతికి రెండు జ్ఞాననేత్రములని వివరించారు.

బాపట్లలో

బాపట్ల, నవంబర్ 1—

నిన్న సాయంకాలము బాపట్ల పంచాయతీబోర్డు పార్కులో బాపట్లతాలూకా, పట్టణకాంగ్రెసు యాజమాన్యమున ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాచే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవము జరుపబడెను. బహిరంగసభకు పూర్వము సర్దార్ పటేల్ ఫోటో ఊరేగింపు పురవీధులలో బ్యాండువాద్యముతో జరిగింది.

ఈ సభలో ఆచార్యరంగాగారు మాట్లాడుతూ బ్రిటిష్‌వారు ఇండియాను వదలిపెట్టినపుడు సుమారు ఆరువందల స్వదేశసంస్థానములను స్వతంత్రరాజ్యములుగా వదలిపెట్టి, ఆ రాజ్యములన్నియు స్థిరస్థాయిగా ఇండియా ప్రభుత్వమునకు ప్రతికక్షులుగా వుండగలవని ఆశించిరి. కాని, దీర్ఘదృష్టిజ్ఞానముగల సర్దార్ పటేల్ ఆసంస్థానములన్నింటిని ఇండియన్ యూనియన్‌లో లీనంచేసి సమయము కొరకు వేచియున్న ఇంగ్లాండు, రష్యాలకు ఆశాభంగమును కలిగించారని. హైదరాబాద్‌నుకూడా మంచి తరుణంలో మూడు రోజులలో దాని అహంకారమును అణచి ఇండియాయొక్క ప్రతిభను చాటగలిగిన రాజకీయతంత్రజ్ఞత సర్దార్ పటేల్‌కే సరిపోయినదని అన్నారు.

సర్దార్ పటేల్ సామాన్య రైతుకుటుంబము నుంచి వచ్చిరనియు, ఆయన రైతు పక్షపాతి యనియు చెప్పిరి. నెహ్రూ, పటేల్ల మధ్య భేదాభిప్రాయములు గలవని చెప్పబడు మాటలో సత్యములేదని, వారు "నరనారాయణుల"ట్లు విడదీయుటకు వీలుకానివారనియు తెల్పిరి. గాంధి సిద్ధాంతమును నెహ్రూ ప్రపంచమునకు చాటుచున్నపుడు, పటేల్ వాటిని ఆచరణలోపెట్టి చూపిరని వివరించారు.

కమ్యూనిస్టులు రష్యాలోమాదిరి కార్మిక నియంతృత్వమును మనపై పెట్టాలని చూచుచున్నారనియు, అట్టి కుతంత్రములకు పాల్పడవద్దనియు, సోషలిస్టులు అధికారమునకు రావలెనని ప్రాకులాడుచున్నారనియు, అట్టి ప్రచారమునకు లొంగకూడదనియు. సర్దార్ పటేల్ చిరకాలము జీవించి ఇండియాను సుమార్గమున నడిపించుటకు భగవంతుడు ఆయురారోగ్యముల నియ్యవలసినదిగా కోరిరి.

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 1—

సర్దార్ పటేల్ 74వ జన్మదినోత్సవాన్ని జరిపే నిమిత్తం పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం, ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘం సంయుక్తంగా జరిపిన బహిరంగసభలో పెక్కుమంది ప్రముఖులు ప్రసంగిస్తూ, ఇండియా తాత్కాలిక ప్రధానికి జోహార్లు అర్పించారు. మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సర్దార్ పటేల్ జీవిత చరిత్రను సమీక్షించి, ఆయన విజ్ఞతవల్లనే, ఆయన ధైర్య సాహసాలవల్లనే, ఆయన వివేకంవల్లనే సంస్థానాల సమస్యాపరిష్కారం సుసాధ్యమయిందని వక్కాణించారు. ఆయన చిరాయువు కావాలని శ్రీ కాళేశ్వరరావుగారు తమ శుభాకాంక్షలను కూడా తెలియజేశారు.

శ్రీకాకుళంలో

సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవ కార్యక్రమం ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కమిటీవారిచే ఏర్పాటుచేయబడి జయప్రదంగా జరిగింది సాయంకాలము శ్రీ గరిమెళ్ళ కుమారస్వామిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పటేల్ యొక్క దీక్ష, శక్తి, రాజకీయ విజ్ఞత కారణంగా దేశానికి కలిగిన ప్రయోజనములను ప్రశంసించి తీర్మానాలు చేయబడినవి.

తెలుగుకోస్తాకు గాలివాన దెబ్బ

వరిపంటకు ప్రమాదస్థితి

ఈనివున్న పొలాలకు దెబ్బతగలవచ్చునని ఆందోళన

(మన విలేఖరి)

తెనాలి, నవంబర్ 2—

మూడురోజులుగా ఇక్కడ ఈదురుగాలితో విశేషంగా వర్షం కురుస్తున్నది. సరిగా ఇక్కడ వరి ఈని వుండడంచేత పంటకు నష్టం వాటిల్లగలదని రైతులు చాలా భయపడుతున్నారు.

కృష్ణాజిల్లాలో

(మన విలేఖరి)

బందరు, నవంబర్ 2—

ఇక్కడ నిన్న ఉదయంనుంచి విపరీతమైన గాలితో వర్షం ప్రారంభించింది. నేటి ఉదయం గాలి మరీ ఎక్కువైంది. అందువల్ల పుష్కలంగా పండవలసిన వరి ఈ ఏడు దెబ్బతిన్నదని చెప్పవచ్చు.

రాయలసీమ మహాజనసభ

ప్రజానీకానికి అధ్యక్షుని వినతి

మద్రాసు, నవంబరు 3—

రాయలసీమ మహాజనసభ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. వి. రెడ్డిగారు ఇలా ప్రకటన చేశారు:

"రాయలసీమ మహాజనసభ యీ నెల 7వ తేదీని అనంతపురంలో జరుగుతున్నది. స్వతంత్ర భారతంలో ఇదే రాయలసీమప్రజల ప్రథమ రాజకీయమహాసభ. అటు ఢిల్లీలో రాజ్యాంగపరిషత్తు సమావేశమై ఎన్నో మహత్తర సమస్యలను, భాషాప్రయుక్త, నూతనరాష్ట్ర నిర్మాణసూత్రాన్ని నిర్ణయించబోతున్నది.

"ఈ సమయంలోనే మనము చేయవలసిన కృషి ఎంతో కలదు. వేళకాలినపిమ్మట అరుపులు పెట్టుకున్నా ప్రయోజనంవుండదు. మన కర్తవ్యాన్ని నిర్ణయించుకొని నిర్వహించుకొనడం ప్రస్తుతం అత్యవసరం. రాయలసీమకు కావలసిన ప్రత్యేక ఆర్థిక పురోభివృద్ధి ప్రణాళికం విషయంలో కూడా నిరంతరం కృషిచేయాలి.

రాజకీయ సంస్థగా "రాయలసీమ మహాజనసభ"ను నెలకొల్పాలి. ఇట్టి విశాలమయిన ఆశయంతో ప్రజాస్వామికదృష్టితో జరుపబడుతున్న ఈ మహాసభపై అపోహలతో దుష్ప్రచారాన్ని సాగించక అన్నివర్గాలవారువచ్చి, విశాలహృదయంతో పాల్గొని, మహాసభను జయప్రదంచేయాలని వినమ్రముడనై వినతిచేస్తున్నాను."

విశాఖజిల్లా నిర్మాణ కార్యక్రమ ప్రచారకుల సభ

మంత్రి గురుపాదంగారు ఉపన్యసిస్తారట

విజయనగరం, నవంబర్ 2—

ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్టణం కలెక్టర్ కచేరీలో జరుగనున్న నిర్మాణ కార్యక్రమ ప్రచారకుల సభలో గృహపరిశ్రమలశాఖ మంత్రి డాక్టర్ గురుపాదంగారు ఉపన్యసిస్తారని, ఆ సభకు దక్షిణవిశాఖ నిర్మాణ కార్యక్రమ ప్రచారకులందరు హాజరుకావాలని విశాఖపట్టణంజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వీరభద్రస్వామి (ఎమ్. ఎల్. సి) గారు ప్రకటిస్తున్నారు.

రాయలసీమ మహాజనసభ ఆధ్వర్యమున అనంతపురంలో నవంబరు 7వ తేది సాయంత్రం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి (మద్రాసు శాసనసభ మాజీ స్పీకరు) గారి అధ్యక్షతన రాయలసీమ ధాన్యము ఉత్పత్తిదార్ల మహాసభ జరుగుతుంది.

తుంగభద్ర ప్రాజెక్టు సత్వర నిర్మాణం

ఢిల్లీలో మద్రాసు, హైదరాబాదు ప్రతినిధుల సంప్రతింపులు

న్యూఢిల్లీ, నవంబరు 2—

హైదరాబాదు-మద్రాసు ప్రభుత్వాలు సమిష్టిగా నిర్మించవలసిన తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం "ఒకే ఏజన్సీ"ద్వారా జరిపించడాన్ని గురించి ఇండియా ప్రభుత్వం, మద్రాసు, హైదరాబాదు ప్రతినిధులు నేడు ఉదయం న్యూఢిల్లీలో సమావేశమై సంప్రతింపులు జరిపారు.

కేంద్రప్రభుత్వం పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు, హైదరాబాదు పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి నవాబ్ జైన్‌యార్ జంగ్‌బహదూర్, మద్రాసు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలం, కేంద్ర ప్రభుత్వోద్యోగులు శ్రీ వి. పి. గోఖ్లే, రాజాబహదూర్ కోసల, శ్రీ ఎమ్. వి. వెల్లోడి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు సత్వరం నిర్మాణం కావడం దృష్ట్యా ఒకే ఏజన్సీ నిర్మాణావశ్యకతను శ్రీ గాడ్గిల్ తన ప్రారంభోపన్యాసంలో వివరించారు. తరువాత ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన టెక్నికల్ విషయాలు గురించికూడా వీరు చర్చించుకున్నారు.

ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో కంట్రోలు, సూపర్‌విజన్లకు సంబంధించిన సమస్యలమీద చర్చ జరిగింది.

పై చర్చల ఫలితాన్ని బట్టిచూస్తే తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం త్వరగా ప్రారంభించబడి నిర్ణీతకాలంలో పూర్తికాగలదనే నమ్మకం కలుగుతున్నది.

తెనాలితాలూకా కాంగ్రెస్ సంఘం

అధ్యక్షులుగా శ్రీ శాస్త్రి బసవపున్నయ్యగారి ఎన్నిక

తెనాలి, నవంబర్ 2—

తెనాలితాలూకా కాంగ్రెస్ సంఘం ఎన్నికలు నవంబర్ 1వ తేదీని స్వరాజ్యటాకీస్‌లో జరిగాయి. 66 మంది సభ్యులు సభకు హాజరైనారు. కార్యదర్శి నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించబడిన పిమ్మట జరిగిన ఎన్నికలలో శ్రీ శాస్త్రి బసవపున్నయ్యగారు అధ్యక్షులుగాను, శ్రీ తమ్మా శేషారెడ్డిగారు కార్యదర్శిగాను, శ్రీ కంఠేటి చిదంబరరావుగారు సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు. కార్య నిర్వాహక వర్గానికి ఏడుగురు సభ్యులనుకూడా యేకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అవనిగడ్డ-హైస్కూలులో ప్రథమ దివితాలూకా మహిళా మహాసభ నవంబర్ 6వ తేదీన జరుపబడును. ఆ సభకు శ్రీమతి బాలా త్రిపురసుందరమ్మగారు అధ్యక్షత వహిస్తారు. ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ ప్రధానకార్యదర్శిని శ్రీమతి ఈడుపుగంటి రత్నమాంబగారు సభాప్రారంభోత్సవం జరుపుతారు.

వ్యాపార వీధి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 3—

	అమ్మకం ధర	రు. అ. పై.
సవరం డెలివరీ		76 8.0
పొట్టు బంగారం		114-4.0
మూసా బంగారం		112 8.0
వెండి కడ్డీలు		177-0.0
వెండి తులం		1.13.0

వేరుశెనగ గింజలు

(881 పౌనుల) మెసిస్ కరకు క్యాండీ ధర	148.0.0	149.0.0
వేరుశెనగనూనె క్యాండీ ధర (గ్యారంటీ)		866.0.0

ఆముదం

500 పౌన్లు) క్యాండీ	840.0.0

పంచదార

(2 బంతులు) "[illegible]"	107.0.0	108.0.0
(25 పౌనులు) తెల్ల చక్కెర		18.0.0

కొబ్బరినూనె

(30 పౌన్లు) గం డబ్బా 1 8	30.12.0	31.0.0

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ చవితి గురువారం నవంబర్ 4-వ తేదీ

తిథి తెల్లవారి 5.33 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం సాయంత్రం 4.1 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 12.14 నుండి 1.52 గంటలవరకు

మద్రాసు రేడియో

శుక్రవారం, నవంబర్ 5

211 మీటర్లలో: ఉదయం 7.0 స్వాగతం. 7-10 కన్నబడి వెంకటరామయ్యర్ (రికార్డులు). 7.30 వి. సుబ్బలక్ష్మి (గాత్రం). 8.15 [illegible] 8.30 [illegible] 1.40 [illegible] (రికార్డులు). 2.0 పిడేలు, (విజయవిద్యార్థులు). 2.15 హైస్కూలు కార్యక్రమం (ఇంగ్లీషు). 2.45 రికార్డులు. సాయంకాలం 4.0 ఎలిమెంటరీ స్కూలు పిల్లలకు కార్యక్రమం (తెలుగు). 5.30 కళ్యాణి వర్దనాథన్ (గాత్రం) 6.20 యం. వి. వెంకటకృష్ణయ్యర్ (గాత్రం) రాత్రి 7.15 ఫిలింపాటలు (రికార్డులు). 7.45 [illegible] (రికార్డులు) 8.30 బంటవిల్లి జనార్దనాచార్యులు (వీణ). 10.0 వెంకిపాటలు (వి. మల్లికార్జునరావు, ఎ. పి. కోమల).

60.98 మీటర్లలో: సాయంకాలం 6.30 గ్రామస్థుల కార్యక్రమం (తెలుగు). 7.30 వార్తాసారములు, కార్యక్రమము: తెలుగులో ప్రసంగం, భావరాజు వెంకటకృష్ణరావుగారు.

ఆంధ్రజాతీయ కళాపరిషత్తు కార్యవర్గ సమావేశం 14-11-48 ఆదివారం సాయంకాలం 3-30 గంటలకు ఏలూరు శ్రీ రాణి పాపయ్యమ్మారావు బహద్దరువారి ధర్మశాలలో జరుగుతుంది.



తల్లి తనకు, తన బిడ్డకు క్యూటికూరా టాల్కమ్ పౌడర్ వాడుతుంది. అది అతిసున్నితమైనా, అత్యంత పరిమళభరితంగా, ఆహ్లాదకరంగా వుంటుంది.

క్యూటికూరా టాల్కం పౌడర్

CUTICURA TALCUM POWDER

బిడ్డల శరీరానికి క్యూటికూరా టాల్కమ్ పౌడర్ నే వాడండి. ఇది వేసవికాలంలో ఎంతో మేలుచేస్తుంది. చర్మం కందదు, దద్దుర్లు బయలుదేరవు

559

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.

శాంపిలు ప్యాకెట్టు 0-2-6 — డజను పెట్టె 1-8-0

8 డబ్బీలడబ్బా 13 1-4-0 — ప్రతిచోటా దొరుకును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లుతెలిపింతినారు. మేముఅమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మీ బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచున్నాము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారినితెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్ చంద్ శోభాచంద్,

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్

95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 1.

రజ్వీ మాయమాటలకు మోసపోయి నిజాం సంస్థానం చేరిన వేలాది ముస్లిముల తిరుగు ప్రయాణం

హైదరాబాద్, నవంబర్ 2—
హైదరాబాద్ నుంచి బయలుదేరి వివిధ ప్రాంతాలకు వెళుతున్న రైళ్లు, సంస్థానవాసులు కానట్టి వేలాది ముస్లిములను వారి స్వస్థలాలకు చేరుస్తున్నవి.

హైదరాబాద్ పై ఇండియా ప్రభుత్వం పోలీసు చర్య తీసుకోడానికి పూర్వం ఇతర ప్రాంతాలనుంచి సంస్థానానికి వచ్చిన ముస్లిములు కనీసం ఆరు లక్షల మంది వుంటారని అధికారుల అంచనా.

వీరిలో చాలామంది సి. పి., యు. పి. లనుంచి వచ్చినవారే.

ఉద్యోగాలు యిస్తామని, భుక్తికి తగుమార్గం చూపిస్తామని ఆశపెట్టి ఇతర ప్రాంతాలనుంచి ముస్లిములను వేలాదిగా లాయిక్ అలీ మంత్రివర్గం హైదరాబాద్ సంస్థానానికి తీసుకొని వచ్చినదన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

సంస్థానంలో ముస్లింజనాభా ఎక్కువగా వున్నట్టు చూపించి, అది కేవలం ఇస్లాం సంస్థానమని ప్రచారంచేసే తలంపుతోనే ఈ విధంగా ఇతరప్రాంతాలనుంచి ముస్లిములను సంస్థానానికి లాయిక్ అలీ మంత్రివర్గం తీసుకొనివచ్చింది.

సాధ్యమైనంత త్వరలో నాన్ ముల్కీలను (సంస్థానవాసులు కానివారిని) సంస్థానంనుంచి పంపడానికి ప్రయత్నించగలమని మిలిటరీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

చెన్నపురికి మిలిటరీ గవర్నర్ ప్రయాణం

బీదర్, మహబూబ్ నగర్, గుల్బర్గా, రాయచూర్ జిల్లాలలో పర్యటన చేసినపిమ్మట మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరి మద్రాసువెళ్ళి అక్కడ జరగనున్న అగ్ర మిలిటరీ అధికారుల సమావేశంలో పాల్గొంటారు.

ఉన్నతోద్యోగుల సస్పెన్షన్

మిలిటరీ గవర్నర్ ఉత్తరువులపై నిజాం ప్రభుత్వ విదేశాంగశాఖ అడిషనల్ కార్యదర్శి క్వాజానిజాముద్దీన్ హస్సాన్ సస్పెండు చేయబడినారు.

లాయిక్ అలీ మంత్రివర్గం హయాములో నిజాముద్దీన్ చర్యలు, ఇప్పుడు సస్పెన్షన్ లోవున్న మరి 20 మంది ఉన్నతోద్యోగుల చర్యలు, హైదరాబాద్ సివిల్ సర్వీసుకు చెందిన కర్నల్ రహమాన్ చే పరిశీలించబడుతున్నవి.

ప్రస్తుతం ప్రభుత్వశాఖాధికారులద్వారా (డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ) విచారణ జరగగలదని, కర్నల్ రహమాన్ తీర్పునుబట్టి అవసరమైతే, తుదకు వీరిపై న్యాయశాస్త్ర దృష్ట్యా చర్యలు (కోర్టులో విచారణ) తీసికొనబడగలవని తెలుస్తున్నది.

హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వానికి న్యాయశాస్త్ర సలహాదారుగా ఇండియా ప్రభుత్వోద్యోగి అయిన మిస్టర్ ఎ. యల్. షా (ఐ. సి. యస్.) నియమించబడినట్టుగా తెలుస్తున్నది.

ప్రభుత్వోద్యోగుల తగ్గింపు

రిటైర్డు ఇండియా ప్రభుత్వోద్యోగి ఖాన్ సాహెబ్ జోషి నేడు హైదరాబాద్ సివిల్ ప్రభుత్వశాఖకు స్పెషల్ అధికారిగా నియమించబడినట్లు అధికార ప్రకటన వెలువడింది. ప్రభుత్వం అంతరంగిక విషయాలను ఈయన చూస్తారు. ప్రభుత్వోద్యోగుల తగ్గింపు, ప్రభుత్వపు ఖర్చు తగ్గింపు, పునర్నిర్మించబడిన హైదరాబాదు సెక్రటేరియెట్ ఇతోధిక శక్తిసామర్థ్యాలతో కృషిచేయడానికి అవసరమైన విధానాలు మొదలగువాటిని గురించి మిలిటరీ గవర్నర్ కు ఈయన సలహాలిస్తూ వుంటారు.

హైదరాబాద్ సెక్రటేరియెట్ పునర్నిర్మాణం అప్పుడే ప్రారంభమైంది. కొత్తగా హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన మిస్టర్ యల్. సి. జయిన్ నిన్న సాయంత్రం సెక్రటేరియెట్ పునర్నిర్మాణ సమస్యను గురించి ప్రభుత్వశాఖల కార్యదర్శుల సమావేశంలో ఉపన్యసించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశం ఫలితంగా ఇదివరకువలెనే ఇకముందుకూడా ప్యాన్ పోరులివ్వడం మొదలగు విషయాలను పొలిటికల్ డిపార్టుమెంట్ చూడాలని నిర్ణయించబడినటు తెలుస్తున్నది. 25 సంవత్సరాలుగాని, అంతకుమించిగాని ఉద్యోగంచేసిన ప్రతి ఒక్కరూ తప్పక రిటైర్డు కావాలని కూడా నిర్ణయించబడిందట.

చెన్నరాష్ట్రంలో రేషన్ హెచ్చింపు

ఎనిమిది ఔన్సుల బియ్యంకాక రెండు ఔన్సుల గోధుమలు

మద్రాసు, నవంబరు 2—
శాసనరీత్యా రేషనింగ్ అమలులో వున్న ప్రాంతాలలో బియ్యం రేషన్ శాశ్వతికంగా ఎనిమిది ఔన్సులనుంచి పది ఔన్సులకు హెచ్చింపబడింది. ఎనిమిది ఔన్సుల బియ్యంతో పాటు రెండు ఔన్సుల గోధుమలు లేదా, రెండు ఔన్సుల సామోలీనా (రవ్వ) ఇస్తారు. ఈ ఉత్తరువులు నవంబరు 15వ తేదీనుంచి అమలులోకి వస్తవి.

చాకిరిపోలద్వారా ఇస్తున్న రేషన్ కూడా రెండు ఔన్సులు పెంచబడింది.

చెన్నరాష్ట్రానికి 75 వేల టన్నుల ఆహారధాన్యాల ప్రత్యేకింపు

మద్రాసు, నవంబర్ 2—
వచ్చే జనవరిలోపల దాదాపు 75,000 టన్నుల విదేశ గోధుమలు, ఎర్ర జొన్నలు, ఈ నెలలోగా 13,000 టన్నుల బియ్యం చెన్నరాష్ట్రంలో దిగుమతి కావచ్చునని సివిల్ సప్లయిస్ శాఖకు చెందిన ఒక ఉద్యోగి నేటి వుదయం పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

విదేశాలనుంచి వచ్చే కోటాలను దిగుమతి చేసుకోడానికి తగిన ఏర్పాట్లు చేసే విషయమై ఇటీవల ఢిల్లీలో సంప్రతింపులు జరిగినవని, కాలహరణం లేకుండా ఏ రాష్ట్రాలకు ప్రత్యేకించిన కోటా ఆ రాష్ట్రాలకు సరాసరి పంపడానికి ఏర్పాట్లు చేయబడుతవని అన్నారు. ధాన్య సేకరణ ఇతోధికంగా జరిగేటప్పుడు ధాన్యం ఎగుమతులకు చాలా రైల్వే వాగన్లు అవసరమై వుంటవని, సాధ్యమైనంతవరకు రైల్వే వేగన్లను తక్కువగా ఉపయోగించడమే ప్రభుత్వం ఆశయమని విదితం చేశారు. ప్రస్తుతం ధాన్య సేకరణ అంతగా లేకపోవడంచేత, విదేశాలనుంచి వచ్చే దిగుమతులుకూడా తక్కువ కావడంచేత వేగన్ల కొరత లేదని అన్నారు.

విశాఖ జిల్లాలో రవాణా యిబ్బందులను గురించి ప్రశ్నించగా కోస్తా ప్రాంతాలన్నీ ఇసుక ప్రదేశాలవడంచేత కొన్ని యిబ్బందులున్నవని అన్నారు.

రాష్ట్రంలో పంటలు

మద్రాసు, నవంబర్ 2—
అక్టోబరు నెల మొదటి పక్షంరోజులలో చెన్నరాష్ట్రంలోని ఆహారపరిస్థితిని సమీక్షిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటనలో క్రిందివివరాలు తెల్పబడినవి:

పంటలు: చిత్తూరుజిల్లాలో వ్యవసాయపనులలో విలంబన జరిగింది. అనంతపురం, కడప జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో విత్తులుచల్లడం, చిత్తూరు జిల్లా అంతటా, కడప, నెల్లూరు జిల్లాలలోనికొన్ని ప్రాంతాలలోను నీటికొరత మూలంగా నాట్లు వేయడం ఆపివేయబడినవి. విశాఖ, పశ్చిమ గోదావరి జిల్లాలలోను, బళ్ళారి, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలోను నాట్లు వేయడం సాగుతున్నది.

పశ్చిమ గోదావరి, బళ్ళారి జిల్లాలలో మెరక పంటలకు విత్తులు చల్లడం కొనసాగుతున్నది. అనంతపురం, నెల్లూరు, చెంగల్పట్టు, చిత్తూరు జిల్లాలలోను, గుంటూరు, బళ్ళారి, కడప, జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలోను నీటిసరవరా తగినంతగా లేదు.

అన్ని జిల్లాలలోను యిప్పుడు పంటలు సరిగానే వున్నవి. కడపజిల్లాలో బద్వేల్, రాజంపేట తాలూకాలలోని చెరువుకింద వరిపంటలు, చిత్తూరు జిల్లాలోని కొన్నిప్రాంతాలలో మెరకపంటలు వర్షాభావంవల్ల వాడిపోతున్నవి. గుంటూరుజిల్లాలోని నరసారావుపేటతాలూకాలో జొన్న పంటలు తెగుళ్ళకు గురయినవి. అక్టోబర్ 18 వ తేదీనుంచి కురిసిన వర్షాలవల్ల పంట బాగుపడగలదని ఆశింపబడుతున్నది.

పంటకోతలు: తూర్పుగోదావరి, అనంతపురం చెంగల్పట్టు జిల్లాలలో వరిపంటలకోతలు, అనంతపురం జిల్లాలో జొన్నపంటలకోతలు జరుగుతున్నవి.

ఒరిస్సా, తూర్పు సంస్థానాలనుంచి, విదేశాలనుంచి 7,981 టన్నుల బియ్యం, అనుకొన్నదానికంటె అదనంగా 1,782 టన్నుల గోధుమరవ్వ చెన్నరాష్ట్రంలో దిగుమతి చేయబడినవి.

మైసూర్ సంస్థానంలో అతి క్లిష్టపరిస్థితి

(మన విలేఖరి)

బెంగుళూరు, నవంబర్ 1—
మైసూర్ సంస్థానంలో బియ్యపునిల్వల పరిస్థితి ఎంతో ఆందోళన కలిగిస్తున్నదని ప్రభుత్వం ప్రకటించింది. ఆవడి నిల్వలనుంచి 3,000 టన్నులు పంపడానికి ఉత్తరువు చేయబడింది. వీటి దిగుమతికోసం ఆతృతపడుతున్నారని తెలుస్తున్నది.

ఈ కోటా ఎంతమాత్రం చాలదని, నవంబర్ 15 వ తేదీలోగా 8,000 టన్నుల బియ్యం పంపవలసిందని ఇండియాప్రభుత్వాన్ని సంస్థాన ప్రభుత్వం అర్థించింది. ఈ కోటాలు చేరనిపక్షంలో రేషనింగ్ తగ్గించగలదని తెలుస్తున్నది.

కొల్హాపూర్ ప్రధాని బర్తరఫ్

కొల్హాపూర్, నవంబరు 2—
కొల్హాపూరు సంస్థాన ప్రధాని, కొల్హాపూర్ మహారాజా రాజ్యాంగ సలహాదారు ఎ బి లాతే, ఆ పదవులనుంచి బర్తరఫ్ చేయబడ్డారని. నేటి నుంచి ఈ ఉత్తరువు అమలులోకి వస్తుందని ప్రకటన చేయబడింది. కొల్హాపూర్ హుజూర్ చిట్నీస్ ఆర్ వై. నావన్ సస్పెండు చేయబడి, ఈయనమీదవున్న కేసువిచారణకు ఉత్తరువులు జారీచేయబడినవని కూడా ప్రకటించబడింది.

బెజవాడ, అక్టోబర్ 28—
ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం, 25 వ తేదీని విజయవాడలో సమావేశమై, ఉత్తర విశాఖపట్నం కాంగ్రెసు కార్యదర్శిగా ఎన్నుకోబడిన శ్రీ తెన్నేటి రామచంద్రరావుగారి స్థానే శ్రీ కాకరాల కామేశ్వరరావుగారిని ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించిందని అధ్యక్షులు సర్దార్ గౌతు లచ్చన్నగారు వ్రాస్తున్నారు.

బనగానపల్లిలో శిస్తులు

రెవిన్యూమంత్రిపద్దకు రాయబారం

మద్రాస్, అక్టోబర్ 30—
శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య (ఎమ్. ఎల్. ఎ.) శ్రీ పి. వెంకట సుబ్బయ్య (బనగానపల్లి స్టేట్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) శ్రీ తోట యాగంటిరెడ్డిగారలు నిన్న మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారిపద్దకు రాయబారం వెళ్ళి స్టేట్ కాంగ్రెస్, సేవాసమితి లోగడ అధిక శిస్తుభారంగురించి సమర్పించుకున్న నివేదికను ప్రభుత్వం పరిశీలించి వెంటనే భూమిశిస్తులను యూనియన్ ప్రాంతభూముల రేట్లకు సమానంగా తగ్గించాలని అర్థించారు. పరిశీలనలు జరిపి పన్నులు తగ్గించడానికి కొంత ఆలస్యం జరుగుతుంది కాబట్టి వెంటనే కనీసం నూటికి ముప్పైమూడు వంతులు పన్నును ముదరాయిస్తూ వుత్తరువులు జారీచేయాలని మంత్రిని కోరారు. మంత్రి వారికి సమాధానమిస్తూ, లోగడ సమర్పించబడిన నివేదిక పరిశీలనార్థం రెవిన్యూబోర్డుకు పంపించబడింది, ఈ సంవత్సరం పన్నులో గణనీయంగా ముదరాయిచ్చే విషయాన్ని సానుభూతితో పరిశీలించగలమని అన్నారు.

తెలంగాణాలో శ్రీ సాంబమూర్తిగారి పర్యటన

ఎఱ్ఱుపాలెం, అక్టోబర్ 31—
శ్రీ బులుసు సాంబమూర్తిగారు నిజాం సంస్థానంలో పర్యటన ప్రారంభించి ప్రథమంగా అక్టోబర్ 25 వ తేదీన ఎఱ్ఱుపాలెం వచ్చారు. వారితోపాటు లోగడ ఆచార్య బిన్నూరితోపాటు నిజాంలో పర్యటించిన శ్రీయుత వుటుకూరి నరసింహారావుగారు, శ్రీ నేతి చలపతిరావుగారు (గుంటూరు) కూడా వున్నారు.

స్టేట్ కాంగ్రెస్ తరఫున వీరికి ఘనమైన స్వాగతమివ్వబడింది. గ్రామమంతా పచ్చ తోరణాలతో అలంకరించబడింది.

శ్రీ సాంబమూర్తిగారు వారి అనుచరబృందంతో స్టేట్ కాంగ్రెసు కార్యకర్తలు వెంటరాగా ఎఱ్ఱుపాలెముకు 3 మైళ్ల దూరంలోగల రేమిడిచర్ల వెళ్లారు.

రేమిడిచెర్ల వెళ్ళడానికి పూర్వం శ్రీ సాంబమూర్తిగారు ఎఱ్ఱుపాలెంలో రజాకార్లచే సర్వనాశనం కావింపబడిన దేవాలయాలను, దగ్ధమై శిథిలమైపోయిన ఇండ్లను చూచారు.

రేమిడిచర్ల పూర్తిగా దగ్ధమైపోయింది. గ్రామములో వున్న 500 ఇండ్లలో 8 ఇండ్లు మాత్రం మిగిలినవి. మిగతావన్నీ రజాకార్లు తగులబెట్టారు. శివాలయంపాడు చేయబడింది. శివలింగాన్ని పెల్లగించి, లింగంక్రింద ప్రతిష్ఠ సమయంలో సహజంగా వుంచే బంగారు రేకులను ఎత్తుకొనిపోయినారు. ఇతర విగ్రహాలన్నీ ముక్కలు ముక్కలు చేయబడినవి. గ్రామీణుల తరపున శ్రీ సాంబమూర్తిగారికి స్వాగతపత్రం యివ్వబడింది. శ్రీ సాంబమూర్తిగారు గ్రామప్రజలనుద్దేశించి ఉపన్యసించారు.

రాత్రి ఎఱ్ఱుపాలెంలో స్టేట్ కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ వెంకటప్పయ్యగారి అధ్యక్షత క్రింద బహిరంగసభ జరిగింది.

శ్రీ సాంబమూర్తిగారికి స్థానిక ఫిర్కా కాంగ్రెసు సంఘం స్వాగతపత్రం సమర్పించింది. శ్రీయుతులు నేతి చలపతిగారు, శ్రీ వుటుకూరి నరసింహారావుగారు కమ్యూనిస్టుల అరాజక చర్యలనుగురించి ఉపన్యసించారు.

గ్రామస్తులంతా ఏకమై కమ్యూనిస్టుల అరాచక చర్యలను అరికట్టవలసిన ఆవశ్యకతను వివరించారు.

శ్రీ సాంబమూర్తిగారు తమ ఉపన్యాసంలో యూనియన్ ప్రభుత్వపు సైనిక చర్యతో నిజాం నవాబు పతనమైనాడని, ప్రస్తుతం అములో వున్న మిలిటరీ ప్రభుత్వంలో నవాబు ఒక దిష్టి బొమ్మలాంటి వాడేనని, ఈ దిష్టిబొమ్మ తొలగించబడటమా, లేక వుంచటమా అనేది ప్రజాభిప్రాయంమీద ఆధారపడి ఉన్నదని అన్నారు.

నూలు అమ్మకంపై లాభాలు

మద్రాసు ప్రభుత్వం నిర్ణయాల వివరణ

మద్రాసు, నవంబర్ 1—
చిల్లరగా అమ్మే నూలుకు మిలువద్ద ధరలపై రూపాయికి ఒక అణా మూడుపైసలు, టోకుగా అమ్మే నూలుకు రూపాయికి అర్ధణాలాభం తీసుకోవచ్చునని ప్రభుత్వం నిర్ణయించిందని చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ శ్రీ ఎమ్. ఎస్. శివరామన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

పుగాకు బారన్లకు బొగ్గు

దరఖాస్తులకు గడువు పొడిగింపు

గుంటూరు, నవంబర్ 1—
అఖిల భారత పుగాకు ఉత్పత్తిదారుల సంఘం (గుంటూరు) కార్యదర్శి శ్రీ బాచిన సుబ్బారావుగారు యిలా వ్రాస్తున్నారు:

"విజయవాడలో డిప్యూటీ కోల్ కంట్రోలర్ తో సంప్రతించిన ఫలితంగా పుగాకు బారన్లకు బొగ్గుకోసం దరఖాస్తులు పంపుకోడానికి నవంబర్ 15 తేదీవరకు గడువు పొడగించబడింది. కోల్ ఫెడరేషన్ ద్వారా రైతులు తమ దరఖాస్తులను పంపుకోవాలి."

శ్రీ కామరాజనాడార్

మద్రాసు, నవంబర్ 3—
ఇండియా రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరయ్యే నిమిత్తం తమిళనాడు కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ నవంబర్ ఐదవ తేదీని న్యూఢిల్లీకి వెళ్ళగలరు.

నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో ఆయన ప్రసంగిస్తూ తాను ముఖ్యంగా పాల్గొనవలసిన ఇతర కార్యక్రమాలు చాలా వుండడంచేత కాశ్మీర్ వెళ్ళడం పడదని తెలియజేశారు. నవంబర్ రెండవవారంలో ఆయన చెన్నపురి తిరిగి వస్తారు.

రాజాజీతో సర్ ఆర్చిబాల్డ్ గోష్ఠి

న్యూఢిల్లీ, నవంబర్ 2—
ఇండియాలోని కొత్త బ్రిటిష్ హైకమీషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై (మద్రాసు మాజీగవర్నర్) నేడు ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిని సందర్శించి ఆయనతో సంభాషించారు.

అక్టోబర్ 31 వ తేదీన సర్ ఆర్చిబాల్డ్ ఢిల్లీ వచ్చిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

రాష్ట్ర కాంగ్రెసు అధికారాలు

రాష్ట్రపతి వివరణ

(మన విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 31—
శ్రీ మాగంటి బాపినీడు ప్రశ్నలపై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారు తీసికొన్న క్రమశిక్షణ చర్యను రద్దుపరుస్తూ, కాంగ్రెస్ అధ్యక్షులు బాబూ రాజేంద్రప్రసాద్ చేసిన ఉత్తర్వు విషయమై అపోహలు బయలుదేరినట్లు, వారికి తెలియజేయగా అట్టి అపోహలు తొలగించు నిమిత్తం తమ ఉత్తరువులో అవసరమగు మార్పులు చేయడానికి రాజేంద్రప్రసాద్ గారు అంగీకరించినట్లు తెలియుచున్నది.

క్రమశిక్షణ చర్యను రద్దుపరచడంతో కాంగ్రెసువారలు రాష్ట్ర కాంగ్రెస్ అధికారాన్ని ధిక్కరిస్తూ రాష్ట్ర కాంగ్రెసుకు పోటీగా వ్యవహరించినప్పటికీ, అది సహించబడగలదని ఎవ్వరు తలంచరాదనియు, ముఖ్యంగా అఖిలభారత కాంగ్రెసు సంఘం పేరుతో అట్లు వ్యవహరించుట సహింపరాదనియు రాజేంద్రప్రసాద్ గారు స్పష్టపరుస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారికి ఒక లేఖ వ్రాసినట్లుతెలుస్తున్నది.

జేబు దొంగతనం కారణంగా కొట్లాట

24 మందికి గాయాలు

కలకత్తాలో జరిగిన సంఘటన

కలకత్తా, నవంబర్ 2—
కలకత్తాకు తొమ్మిదిమైళ్ల దూరంలోవున్న కొన్నాగర్ వద్ద శనివారంనాడు ఉదయాన ఇరువర్గాలమధ్య జరిగిన పోరాటంలో 24 మందికి గాయాలు తగిలినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం ఒక ప్రకటన చేసింది.

ఈస్ట్ ఇండియన్ రైల్వే లైన్ లోని ఒకరైలులో కొన్నాగర్ స్టేషన్ వద్ద జేబు దొంగతనానికి పాల్పడిన ఇద్దరు కార్మికులను పట్టుకొని ప్రయాణీకులు చితక గొట్టారని, అందుమూలంగా ఇరువర్గాల మధ్య సంఘర్షణ జరిగిందని, ఇందుమూలంగా 24 మందికి గాయాలు తగిలినవని ఈ ప్రకటనలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వివరించింది.

ఈ సంఘర్షణమూలంగా నాలుగుగంటలసేపుగా మూడురైళ్లు నిలిపి వేయబడినవని, ఈ సందర్భంలో 14 మంది అరెస్టు గావించబడినారనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

"కర్ణాటకరాష్ట్ర నిర్మాణం తక్షణం జరగాలి"

కర్ణాటక ఏకీకరణ మహాసమితి అధ్యక్షుని ఉద్ఘాటన

బొంబాయి, నవంబర్ 3—
కర్ణాటక జిల్లాలన్నింటినీ కలిపి ఏకరాష్ట్రంగా నిర్మించవలసిన ఆవశ్యకతనుగురించి నేడు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ విచారణ సంఘసభ్యులకు పెక్కుమంది కన్నడప్రముఖులు నొక్కిచెప్పారు. అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. ధార్, శ్రీ జగత్ నారాయణ్ లాల్, డాక్టర్ పన్నాలాల్ (సభ్యులు), అసోసియేట్ సభ్యుడు శ్రీ హెచ్. వి. పటాస్కర్ లు నేటి సమావేశానికి హాజరైనారు.

కర్ణాటక ఏకీకరణ మహాసమితి అధ్యక్షుడు శ్రీ కె. బి. భద్రపూర్ మాట్లాడుతూ, చిన్నాభిన్నమై వివిధ రాష్ట్రాలలో చేర్చబడి వుండడంవల్ల కర్ణాటక ప్రాంతం చాలా నష్టపోయిందనీ, ఆర్థికంగా కానీ, రాజకీయంగా కానీ అభివృద్ధి పొందాలంటే కర్ణాటక ప్రాంతాలనీ, ఏకరాష్ట్రంగా యేర్పరచాలని చెప్పారు. ఇండియన్ యూనియన్ లోని ఇతర కర్ణాటక ప్రాంతాలకంటె మైసూర్ వెనుకబడ్డ ప్రాంతమనీ, కాని ఏక ప్రభుత్వపాలనకింద వుండడంవల్ల అది చాలా అభివృద్ధిపొందిందనీ, కర్ణాటకజిల్లాలు బొంబాయి రాష్ట్రంలో ఒక మూలగా వుండడంవల్ల వాటి విషయమై బొంబాయి ప్రభుత్వం అంతగా పట్టించుకోదనీ, అందువల్ల కర్ణాటక ప్రాంతాలన్నిటినీ కలిపి ఏక రాష్ట్రంగా పునర్నిర్మించాలనీ, ఈ సమస్యను వాయిదావేస్తే, కన్నడులలో అసంతృప్తి ప్రబలగలదనీ కూడా శ్రీ భద్రపూర్ చెప్పారు. ఈయన అభిప్రాయంతో ఏకీభవిస్తూ శ్రీ హెచ్. ఎస్. పాటిల్, వరదరాజ (సంయుక్త కర్ణాటక సంఘం) ప్రసంగించారు.

శ్రీ కె. సి. నియోగి

చెన్నపురి ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 2—
ఎగుమతుల సలహాసంఘ సమావేశం చెన్నపురిలో నవంబర్ 20 వ తేదీని జరుగనున్నది. ఇండియా ప్రభుత్వం వాణిజ్య శాఖామంత్రి శ్రీ కె. సి. నియోగి సమావేశానికి అధ్యక్షత వహించగలరు.

ఎచ్చి తోళ్ళ ఎగుమతికి సంబంధించిన విషయాలగురించి చర్చలుజరిపే నిమిత్తం తోళ్ళ వర్తకుల ప్రతినిధులు, ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు నవంబర్ 19 వ తేదీని సమావేశమౌతున్నారు. ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ సి. సి. దేశాయి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

నిడుబ్రోలు, నవంబర్ 1—
ఆంధ్రరాష్ట్ర ఆహారధాన్యాల ఉత్పత్తిదారుల మహాసభ సమ్మానసంఘం కార్యదర్శి యిలా వ్రాస్తున్నారు:

సర్కారు జిల్లాలో అకాల వర్షాలమూలంగా నవంబరు రెండవతేదీని జరుగవలసిన ఆంధ్రరాష్ట్ర ఆహారధాన్యాల ఉత్పత్తిదారుల మహాసభ నవంబర్ 15 వ తేదీకి వాయిదా వేయబడింది.

ఆనాడు శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను మాచవరంలో మహాసభ జరుగుతుంది.

మద్రాసు వార్తలు

మద్రాస్ గవర్నర్ భావనగర్ మహారాజా సోమవారంనాడు కార్పొరేషన్ ఆరోగ్యకేంద్రమయిన "అశోకవిహార్"ను సందర్శించారు.

• • •

కల్తీసరుకు అమ్మిన నేరానికి ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ గడచినవారంలో 33 మందికి మొత్తం రు. 1,270 లు జరిమానా విధించారు.

• • •

బ్యాంకి చెక్కును ఫోర్జరీచేసి ఇంపీరియల్ బ్యాంకినుంచి రు. 500 లు తీసుకోడానికి ప్రయత్నించాడనే నేరానికి మిస్టర్ ఏలుమలైకు హైకోర్టు రెండేండ్ల కఠినశిక్ష విధించింది.

• • •

జేబు దొంగతనంచేసిన నేరానికి మునుస్వామి అనే ఆరుముగంకు నాలుగేండ్ల కఠినశిక్ష విధించబడింది.

• • •

పదిన్నర ఔన్సుల సారాయి పొందివున్న నేరానికి రాఘవన్ అనే చింతాద్రిపేట నివాసికి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మద్యనిషేధ చట్టంకింద రు. 25 లు జరిమానా లేక ఒకనెల కఠినశిక్ష విధించారు.

• • •

చెన్నపురి యువజన సంఘంవారు గడచిన ఆదివారంనాడు శ్రీ వి. ఎస్. శ్రీనివాసరావుగారి అధ్యక్షతను సమావేశమై సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని వైభవంగా జరిపారు.

స్థానికసంస్థల ఎన్నికలకు వయోజన ఓటింగ్ పద్ధతి

శ్రీ కె. ఎస్. వెంకటరమణి సూచన

నూఢిల్లి, నవంబర్ 1—
"ఒక విషయాన్నిగురించి పెలిసైట్ తీసుకోవలసివచ్చినప్పుడు. స్థానిక సంస్థల నిర్మాణానికి వయోజన ఓటింగ్ పద్ధతి అత్యవసరం. కాని రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణానికి, కేంద్ర శాసనసభల ఎన్నికలలో వయోజనుని ఓటువల్లనే లాభంలేదు. కాగా, వయోజన ఓటింగ్ పద్ధతిలో కొందరు ప్రతినిధులు ఎన్నుకొనబడి, వారంతాకలిసి (దీనినే ఎలక్టోరల్ కాలేజీ అంటారు.) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్మాణానికి వీలుగా ఏర్పాటు చేయడం సముచితం" అని శ్రీ కె ఎస్. వెంకటరమణి నేడు ఒక ప్రకటన చేశారు.

పదిహేనువేలు, లేక ఇరవైవేల జనాభా కలిగిన గ్రామీణ ప్రాంతాలలో పంచాయితీ పాలన, వెయ్యిమందికి ఒక ప్రతినిధి ఎన్నికతో ఏర్పాటు జరగాలి. ప్రతి జిల్లాలోని పంచాయితీ సభ్యులు ఇతర స్థానిక సభ్యులు "ఎలక్టొరల్ కాలేజీ"గా ఏర్పడి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్మాణబాధ్యత వహించడం సముచితంగా వుంటుందనికూడా అన్నారు."

పౌరస్వత్వాల రక్షణ

ఆచార్య వెంకటరంగయ్యగారి అధ్యక్షతను 'అడ్-హాక్ కమిటీ' నిర్మాణం

మద్రాసు, నవంబర్ 2—
గడచిన ఆదివారంనాడు రాయపేటలో జరిగిన ఒక సమావేశంలో పౌరస్వత్వాల రక్షణకు కృషి సాగించే నిమిత్తం "జనధికారసమితి" అనే పేరుతో కొత్తగా ఒక సమితి ఏర్పరచబడింది. ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్యగారి అధ్యక్షతను "అడ్-హాక్" కమిటీకూడా నిర్మించబడింది.

వ్యవసాయసంస్కరణలసంఘం

మద్రాస్, నవంబర్ 2—
నవంబర్ ఆరవతేదీని చెన్నపురి సందర్శించదలచిన వ్యవసాయ సంస్కరణల సంఘంవారు ఆతేదీని రావడంలేదని, మరొక తేదీన వారిక్కడకు రాగలరని తెలుస్తున్నది.

నవంబర్ 22 వ తేదీనుంచి సమావేశాలు జరపడం అన్నివిధాల సౌకర్యంగా వుండగలదని మద్రాస్‌ప్రభుత్వం పై సంఘంవారికి సూచించినట్లు తెలుస్తున్నది. ఈ సూచనను ఆమోదించినదీ, లేనిదీ త్వరలో తెలియగలదు.

మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖ

మద్రాస్, నవంబర్ 1—
మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖ, ఆరోగ్యశాఖ డిప్యూటీ సెక్రటరీగా శ్రీ టి. గోవిందమీనన్, అసిస్టెంట్ సెక్రటరీగా శ్రీ కె. సోమసుందరం చెట్టియార్ నియమింపబడ్డారు. విద్యా. ఆరోగ్యశాఖల జాయింట్ కార్యదర్శి పదవిని ప్రభుత్వం రద్దుచేసింది. ఈ పదవిని నిర్వహించిన మిస్టర్ సి. డి. కోరే (ఐ. సి. ఎస్.)కు 15 నెలలు సెలవు మంజూరు చేయబడింది. ఆ తరువాత ఆయన రిటైర్ కావడానికి, పెన్షన్ ఇవ్వడానికి గవర్నర్-జనరల్ అంగీకరించారు.

గిండీ ఇంజనీరింగ్ కాలేజి ఆంధ్ర సాహితీసమితి

మద్రాస్, అక్టోబర్ 31—
నిన్న వుదయం 9 గంటలకు గిండీ ఇంజనీరింగ్ కాలేజీ ఆంధ్రసాహితీసమితి ఆధ్వర్యాన ఒక సమావేశం జరిగింది. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షను శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు సమావేశానికి హాజరయినారు. శ్రీ ఎం. రామారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రామకృష్ణరాజుగారు దేశభాషల ప్రాముఖ్యం గురించి, ఆంధ్రుల ఔన్నత్యం గురించి ఉపన్యసించారు. ఆంధ్రవిద్యార్థులు చేయదలచిన భాషాసేవను ప్రశంసించి, వారానికి ఒక పర్యాయం పెద్దలను ఆహ్వానించి భాషను వృద్ధి పొందించుకొనవలసిందని ఉద్బోధించారు.

రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ ఒక తీర్మానం చేయబడింది.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సంగతో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు ఏ సరియైన దర్శ గురించియు మీకు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరునూ, మీ వ్రాయ తేదీ పేర వివరమునూ మీ సరియైన చిరునామాయునూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణిత మూలముగా మేము గుణించి, మీకు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గ్రహణము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధినిషేధములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారిగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేనైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము వ్రాసిన భోగటా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్ పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR, (E.P)

అన్నివిధములయిన దగ్గులకు

'ZEPHROL'

TRADE MARK

'జెఫ్రాల్' దగ్గు సిరప్

యం అండ్ బి వారిచే తయారు చేయబడినది

పిల్లలకు ముఖ్యముగా ఇష్టమయినది

MAY & M-B BAKER

మే అండ్ బేకర్ - బొంబాయి · మద్రాసు · కలకత్తా · లక్నో

రు. 22/8 విలువగల రిస్ట్ వాచీ ఉచితం

దసరా కన్ సెషన్—15 రోజులు మాత్రమే

ఈ గడియారాలకు 10 సంవత్సరాల క్రిందటి ధరలకు ఇప్పుడు ప్రకటనార్థం అమ్ముతున్నాము. అన్ని వాచీలు శ్రేష్ఠమైనవి. కడు నైపుణ్యంతో స్విట్జర్లాండ్ లో తయారైనవి. ఫ్లెక్సిబుల్ బ్యాండ్, వెల్వెట్ కేసుకూడా. ప్రతిది 3 సంవత్సరాలు గ్యారంటి.



నెం. 122 రెక్టాంగ్యులర్ షేప్
5 జ్యూవెల్స్ క్రోమ్ 32/- రోల్డ్ గోల్డ్ 38/-
7 " సుపీరియర్ 44/- రోల్డ్ గోల్డ్ 55/-
15 " " 58/- రోల్డ్ గోల్డ్ 72/-



నెం. 121 (టోనూ షేప్)
5 జ్యూవెల్స్ క్రోమ్ 37/- రోల్డ్ గోల్డ్
" క్రోమ్ సుపీరియర్ 46/- రోల్డ్ గోల్డ్
15 " " 60/- రోల్డ్ గోల్డ్ 76/-



నెం. 123 ఫ్లాట్ షేప్ 4 జ్యూవెల్స్ 28/-
7 జ్యూవెల్స్ క్రోమ్ 35/- రోల్డ్ గోల్డ్ 48/-
15 " " 37/- రోల్డ్ గోల్డ్ 60/-



నెం. 124 (13 లైన్)
క్రోమ్ కేస్ 18/8 రేడియం 20/-
సెంటర్ సెకండ్ 22/8 " 24/-

అలారం టైంపీసు 16/- సుపీరియర్ 20/- శ్రేష్ఠమైనది 25/-

పోస్టేజి, ప్యాకింగుకు -12/- అదనం. ఒక్కసారి ఏ మూడురకాలు వాచీలైనా కొంటే రు. 22/8 విలువగల ఒక వాచీ ఉచితం.

H. DAVID CO., Post Box No. 11484, Calcutta.

సర్వ జనామోదమును పొందిన రాసాయినిక పదార్థముల పరిశుభ్రత ప్రమాణములు ఒక రాత్రిలో సాధ్యమయ్యేవి కావు.

కొనుగోలుదారులను కాపాడు కొరకునకని, కొనుగోలుదారులు అవిచ్ఛిన్నంగా విశ్వాసం కలిగియుండేటందుకును, సర్వజనామోదాన్ని పొంది, స్థిరపడిన పరిశుభ్రత ప్రమాణములను మేము అనుసరిస్తాము.

నూటయిరువది యేండ్లుగా ఔషధములను, వైద్య వస్తువులను తయారుచేయడములో స్మిత్, స్టానిస్ట్రీట్ అండ్ కో లిమిటెడ్ వారు అత్యధిక శ్రద్ధవహించి ప్రత్యేకంగా పరిశ్రమచేస్తూ వున్నారు. ఇందువల్ల, స్టానిస్ట్రీట్ పరిశుభ్రత ప్రమాణములు లభించడమునకు అవసరములైన అనుభవజ్ఞానములూ, మనుష్య బృందములూ, పద్ధతులూ వారికి సమకూరినాయి. ప్రతి స్టానిస్ట్రీట్ వస్తువూ శాస్త్రజ్ఞానమునకును, అతిసమర్థులైన పనివారల అనుభవానికిన్నీ ఎంతవరకు సాధ్యమో అంత పరిశుద్ధంగాను, ఒకేమాదిరిగాను, స్థిరత్వం కలదిగాను ఉండితీరాలి.

కొత్త స్టానిస్ట్రీట్ ధరలపట్టీ ఇప్పుడు పోస్టుద్వారా పంపేటందుకు సిద్ధంగాఉంది. మీ ప్రతిమీకు ఇంకను అందియుండకపోతే, మాకే వ్రాయండి.

స్మిత్, స్టానిస్ట్రీట్ అండ్ కో లిమిటెడ్.,

1821 నుండి ఇండియాలో

మేలైన కెమికల్సును, ఔషధాలను, ముస్తాబు వస్తువులను తయారు చేస్తున్నవారు.

కలకత్తా బొంబె కాన్పూర్ మదరాస్.

SSX-73-5

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 109, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 262
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శుక్రవారం 5-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు [illegible]

కెయిరోలో పండిట్ నెహ్రూ

కెయిరో, నవంబర్ 4—
ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చాడు. పారిస్‌నుంచి పండిట్‌జీ నిన్న రాత్రి తొమ్మిదిగంటలకు విమానంలో బయలుదేరాడు. కెయిరోనుంచి శుక్రవారం ఉదయం బయలుదేరి, నాటి రాత్రికే ఆయన బొంబాయి చేరనున్నాడు. మర్నాటి ఉదయమే విమానంలో ఢిల్లీకి ప్రయాణం.

మేజర్ జనరల్ చౌధురి

త్వరలో పదవీ విరమణ చేస్తాడని పుకార్లు

హైదరాబాదు, నవంబర్ 3—
హైదరాబాదు సంస్థానంలో శాంతిభద్రతలు నెలకొల్పబడినవి గనక మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి ఈ నెలాఖరుకి సంస్థానం నుంచి వెళ్ళిపోవచ్చునని హైదరాబాదులో పుకారుగా వున్నదట. మేజర్ జనరల్ చౌధురికి మరొక ముఖ్యమైన పనిని అప్పగించ పెట్టాలని ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నదట.

"ప్రస్తుత భయసందేహాలను వర్జిస్తేనే ప్రపంచశాంతి" —పండిట్ నెహ్రూ ఉద్బోధ

"నా గురుదేవుడు గాంధిజీ ఉపదేశించినట్లు విశిష్ట లక్ష్యసాధన విశిష్ట సాధనాల ద్వారానే"

"మహాపురుషుడు"

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రధాని గంభీరోపన్యాసం

"ఎక్కడైనా, ఎప్పుడైనా దుష్టశక్తుల ప్రతిఘటనకు కంకణబద్ధులు కావాలిగాని, క్రోధారుణనేత్రాలతోను, విద్వేషపూరిత హృదయాలతోను కాదు"

పారిస్, నవంబరు 3—
ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఉపన్యసిస్తూ భయసందేహాలే ప్రపంచంలో నేడు కానవస్తున్న ఉద్రిక్తపరిస్థితులకు ప్రధాన కారణాలని వివరించి; మరొక మహాసంగ్రామం అద్యతనభావిలో అసంభవమని గుర్తించిననాడు ఈ భయసందేహాలు తొలగిపోగలవని హెచ్చరిస్తూ, నేడు ప్రపంచాన్ని ఎదుర్కొన్న క్లిష్టసమస్యలను పరిష్కరించడానికి ఇండియా తన స్వాతంత్ర్యాన్ని సముపార్జనకు వినియోగించిన మహత్తర సాధనమే సముచితమైనదని 48 రాజ్యాల ప్రతినిధులను ఉద్బోధించాడు.

విశిష్ట లక్ష్యాల సాధనకు విశిష్ట సాధనాలను వినియోగించి తీరాలని వక్కాణిస్తూ, తనకు, తన మాతృదేశానికి, సకల ప్రపంచానికి తన గురుదేవుడు గాంధీజీ బోధించిన పవిత్రసందేశ మిదేనని వివరిస్తూ, క్రోధారుణ నేత్రాలతో, విద్వేషపూరిత హృదయాలతో ఏ ఉత్తమ లక్ష్యాన్ని సాధించలేమని గ్రహించవలసిందిగా హెచ్చరించాడు.

హింస ప్రతిహింస, ద్వేష ప్రతిద్వేష పరంపరలతో ప్రపంచానికి వినాశం తప్పదని గత ప్రపంచ మహాసంగ్రామద్వయం గుణపాఠం నేర్పిన సంగతి విస్మరించవలదని ఉద్బోధిస్తూ, అది ఎంతటి మహోపద్రవమైనప్పటికీ, దాని విషఫలితం ఎంతటి భయానకమైనదైనప్పటికీ దుష్టశక్తులకు లొంగరాదని, ఇదే ఇండియా నిర్ణయమని పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

నేటి ప్రపంచంలో నవ ఆసియాకు అత్యధిక ప్రాధాన్యం కలదని, రేపటి ప్రపంచంలో దాని ప్రాధాన్యత ఇనుమడించగలదని గ్రహించవలసిందిగా యూరోపియన్ నాయకులను హెచ్చరిస్తూ ఆసియాఖండంలో తమ వలసరాజ్యాలను దోచుకొని తినడానికి తరుణం వ్యక్తిచెప్పక తప్పదని, తన ఇరుగుపొరుగు రాజ్యాలలో స్వాతంత్ర్య సముపార్జనకై ప్రజానీకం సాగిస్తున్న పోరాటాలవల్ల ఇండియా సానుభూతితో ప్రవర్తించగలదని వారి స్వాతంత్ర్యానికి అవరోధంగా పరిచేదేశాలు ప్రపంచ శాంతి సుస్థిరతకు ప్రతిబంధంకాకతప్పదని గ్రహించవలసిందిగా యూరోపియన్ రాజ్యాలను హెచ్చరించాడు.

అగ్రరాజ్యాలు తమ విభేదాలను పరిష్కరించుకోవలసిందిగా మెక్సికో ప్రతిపాదనపై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీచే ఆమోదించబడిన తీర్మానాన్ని హర్షిస్తూ, ఈమార్గాన్నే ఇకముందుకూడా మిత్రరాజ్యసమితి అనుసరించగలిగినపక్షంలో తాను పరిష్కరించవలసిన సమస్య లన్నింటిని పరిష్కరించడమేగాక ప్రపంచ సుస్థిరశాంతికి అదిదోహద మివ్వగలదని పండిట్ నెహ్రూ విశదీకరించాడు.

వాతావరణం అననుకూల్యంవల్ల పారిస్‌నుంచి పండిట్ నెహ్రూ ప్రయాణం వాయిదా పడినట్లు తెలియగానే మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఉపన్యసించవలసిందిగా పండిట్‌జీని అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ అర్థించాడు. ఈ ఆహ్వానాన్ని పండిట్ నెహ్రూ ఆమోదించినట్లుగా విన్న నే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

తమ విభేదాలను పరిష్కరించుకోవలసిందిగా అగ్రరాజ్యాలను అర్థిస్తూ మెక్సికో ప్రతిపాదించిన తీర్మానం నేడు మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో వాద ప్రతివాదాలు లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించబడింది. మిత్రరాజ్యసమితి చరిత్రలో ఇదే అపూర్వ సంఘటన అయితే, నేటి అసెంబ్లీ సమావేశంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉపన్యసించడం మరింత అపూర్వమైన సంఘటన.

బంగారు, గులాబీరంగులతో ధగధగాయమానమై ప్రకాశిస్తున్న పాలైడిషాలిమొట్ భవనంలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షునిపీఠానికి కిందుగా 15 అడుగులలోవున్న స్వర్ణఖచిత సింహాసనంపై కూర్చున్న పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఒక్కడిపైనే ఆ భవనంలోని విద్యుద్దీప కాంతులు ప్రసరించబడుతుండగా, మెక్సికో తీర్మానం ఆమోదించబడగానే నిశ్శబ్దంగావున్న సభలో అధ్యక్షుడు ఇవాట్ లేచి ఇలా పండిట్ నెహ్రూను సభవారికి పరిచయం చేశాడు:—

"మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఉపన్యసించవలసిందిగా అత్యంత సంతోషంతో ఇండియా ప్రధానిని అర్థిస్తున్నాను."

అంతట సభలో హర్షధ్వనులు మిన్నుముట్టినవి. అవి సద్దు మణిగినపిమ్మట నెమ్మదిగా ఠీవితో తనముందువున్న బల్లవద్దకు వెళ్ళి, తాపీగా, శాంతగంభీర స్వరాలతో పండిట్ నెహ్రూ ఉపన్యాసం ప్రారంభించాడు.

పండిట్ నెహ్రూ ఉపన్యాసాన్ని ముందుగా ముద్రించి సభ్యులకు పంచిపెట్టడానికి తగినవ్యవధి లేకపోయినందున సభ్యులందరు అతి జాగ్రత్తగా పండిట్ నెహ్రూ తూచి, తూచి అంటున్న ప్రతి మాటను అత్యంత శ్రద్ధాళువులై ఆలకించారు.

అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికల ఫలితాల కోసం మిత్రరాజ్యసమితి సభలో పాల్గొంటున్న ప్రతినిధులలో ఆందోళనతో ఎదురు చూస్తున్నప్పటికీ, ప్రతినిధులందరిలోనికి పెద్దవారుగా ఎంచబడుతున్న అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్, సోవియట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ముష్యూర్ విషన్‌స్కీతో సహా ప్రతినిధులందరు పండిట్ నెహ్రూ ఉపన్యాసాన్ని వినడానికి వచ్చారు.

పండిట్ నెహ్రూ ఉపన్యాస పాఠం

మహత్తరమైన ఈ సభలో ఉపన్యసించడానికి తనకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పిస్తూ పండిట్ నెహ్రూ ఇలా ఉపన్యాసం ప్రారంభించాడు:—

"సమస్త ప్రపంచ ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించగల ఈ సంస్థలో ఉపన్యసించడం నాకు అదోలా వున్నది. ఊపిరి సలపడంలేదుకూడా. ఇక్కడ వున్నవారం పెద్దవారమైనా, చిన్నవారమైనా స్త్రీపురుషులందరం విశ్వజనీన లక్ష్యసాధనకు కృషిచేస్తున్నాము ఆ లక్ష్యం అంతటి మహిమాన్వితమైనది కావడంచేత, తాత్కాలికంగా మనకు ఆ ఉత్కృష్టత కొంతవరకు అబ్బుతుంది.

"అనేక చిక్కులతోకూడిన, అతి క్లిష్ట సమస్యలను మనం ఎదుర్కొంటున్నాము ఈ సమస్యలను గురించి ప్రస్తుతం నేనేమీ చెప్పబోవడం లేదు.

"ప్రపంచభారాన్ని, దుఃఖాన్ని మీరు బొదల దాల్చారు. కాని, ఈ సమస్యలను పరిష్కరించడానికై సాధారణంగా అవలంబించబడుతున్న మార్గాలు ధర్మమైనవా, లేవా అని నేను తరుచుగా ఆలోచిస్తూ వుంటాను.

"మీ లక్ష్యం విస్పష్టంగా వున్నది. కాని ఆ లక్ష్యాన్ని స్పష్టంగా చూస్తూకూడా, అతి స్వల్ప విషయాలలో ఆత్మపరిజ్ఞానాన్ని కోలుపోతూ, తుదకు లక్ష్యాన్నే విస్మరిస్తూ వుంటారు ఒక్కొక్కసారి లక్ష్యమే ఛాయామాత్రమైపోతూ, స్వల్పలక్ష్యాలసాధనకే కృషిచేస్తూ వుంటారు

లక్ష్యాలు; సాధనాలు

"అది ప్రశాంతమైనప్పటికీ, సుదీర్ఘకాలం స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించి, తుదకు స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్నది నా మాతృదేశం. సంవత్సరాల తరబడి మా స్వాతంత్ర్య సమరం సాగినప్పటికీ, లక్ష్యాలనేగాక, వాటిసిద్ధికై అవసరమైన సాధనాలసంగతికూడా ఉదాత్తమైనా విస్మరించకుండా వుండడం మా నాయకునివద్ద నేర్చుకున్నాము. లక్ష్యం విశిష్టమైనంత మాత్రాన ప్రయోజనంలేదని, తత్ సాధనకూడా ఉత్కృష్టమైనదిగా వుండాలని ఆయన మాకు బోధించాడు

"క్రోధారుణ నేత్రాలతో, విద్వేషపూరిత హృదయాలతో విశిష్ట లక్ష్యాలను సాధించడం అసంభవమని గ్రహించడం అత్యవసరం.

"గత మహాసంగ్రామద్వయానంతరం వాటి ఫలితంగా ఈ అసెంబ్లీ ఏర్పడింది. ఆ సంగ్రామాలు మనకు నేర్పిన గుణపాఠం ఏమిటి హింస ప్రతిహింసలతో, ద్వేష ప్రతిద్వేషాలతో శాంతి స్థాపించడం కల్ల అనేదే ఆ పాఠం కాదా?

"చరిత్ర మనకు నేర్పిన గుణపాఠం, అందులోనూ మానవజాతి వినాశానికే దారితీసిన రెండు మహాసంగ్రామాలు మనకు నేర్పిన గుణపాఠం హింస, ద్వేషాలవల్ల ప్రతిహింసా, ప్రతిద్వేషం పెచ్చు పెరగగలవని మాత్రమే"

"హింస ప్రతిహింసా పిపాసతో అంధులమైపోవడంచేత ఎంతటి ఉత్కృష్టమైన దృశ్యఅయినా మనలను ఈ దుష్టశక్తులనుంచి తప్పించజాలవు ఇతర సాధనాలను అనుసరించనిదే మనకు మోక్షంలేదు.

(మిగతా 6 వ పేజీలో)

పండిట్ నెహ్రూకు డాక్టర్ ఇవాట్ జోహార్లు

పారిస్, నవంబర్ 3—
మిత్రరాజ్యసమితి అసెంబ్లీలో పండిట్ నెహ్రూ ఉపన్యసించడానికి ప్రధాన కారకుడైన అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ పండిట్ నెహ్రూ ఉపన్యాసం పూర్తికాగానే రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు:—

"ఒక్క ఆసియా ఖండానికేగాక సమస్త మానవాళికి ప్రాతినిధ్యంవహించగల ఇంతటి శాంతిగామి, ఇంతటి మహాపురుషుని ఉపన్యాసం వినే అవకాశం మిత్రరాజ్యసమితికి లభించడం దాని మహద్భాగ్యం."

మిత్రరాజ్యసమితి సభ్యులందరికి పండిట్ నెహ్రూ ఉపన్యాసం అచంచల విశ్వాసాన్ని కలిగించదనికూడా డాక్టర్ ఇవాట్ అన్నాడు.

బ్రిటిష్ ప్రతినిధి ప్రశంస

బ్రిటిష్ ప్రతినిధి మెక్నీల్ ఇలా అన్నాడు:—
"అది మహోపన్యాసం. ప్రపంచ సమస్యలను ఆసియా దృక్పథంతో పరిశీలించవలసిన బాధ్యత మిత్రరాజ్యసమితికి నచ్చచెప్పడంచేత అది అమూల్యమైనది.

"నిత్యము పురోభివృద్ధి గాంచుతున్న ప్రపంచ సంస్కృతిలో ఇండియా స్థానాన్నికూడా అసెంబ్లీకి పండిట్ నెహ్రూ ఉపన్యాసంగుర్తు తెచ్చింది.

అరబ్ ప్రతినిధి స్తుతి

లండన్‌లోని సాదీ అరేబియా రాయబారి షేక్ హాఫిజ్‌వహబ్ వ్యాఖ్యానంచేస్తూ ఇలా అన్నాడు:
"ప్రత్యేకంగా అతి విశిష్టమైన ఉపన్యాసం. యూరప్ ఒక్కటే ప్రపంచంకాదని ఆసియాకూడా వున్నదని ఆయన వివరించడమే ఈ ఉపన్యాసానికి విశిష్టత చేకూర్చింది."

అమెరికా విదేశాంగమంత్రి జార్జి మార్షల్ మాత్రం పండిట్ నెహ్రూ ఉపన్యాసాన్ని అత్యంత శ్రద్ధగా విన్నప్పటికీ ప్రతినిధివర్గాల సాంప్రదాయాన్నిబట్టి వ్యక్తిగతాభిప్రాయాన్ని వెల్లడించలేదు.

పశ్చిమ పంజాబ్‌లో మంత్రివర్గం రాజీనామా

కొత్త ప్రభుత్వ స్థాపనకు పాత ప్రధానికే ఆహ్వానం

లాహోరు, నవంబర్ 3—
పశ్చిమ పంజాబ్‌ప్రధాని ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్‌ఖాన్ (మాందోత్ నవాబు) నేడు తన మంత్రివర్గంతరఫున రాజీనామా పత్రాలను గవర్నరుకు అందజేశాడు. అంతట ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్‌ను మరొక కొత్తమంత్రివర్గాన్ని స్థాపించవలసిందని కోరాడు. నూతన మంత్రివర్గం ఏర్పడేవరకు పాతమంత్రివర్గమే ప్రభుత్వ వ్యవహారాలు సాగిస్తుంటుందని పశ్చిమ పంజాబ్‌ప్రభుత్వం నేటి సాయంకాలం ప్రకటించింది.

కరాచీ నుంచి విమానంలో నేటి వుదయం ఇక్కడకువచ్చిన ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్ ఖాన్‌ను పత్రికా ప్రతినిధులు కలుసుకొనగా మంత్రివర్గం రాజీనామాపై ఎట్టి విమర్శ చేయడానికి ఆయన నిరాకరించాడు. "రేపటికి పరిస్థితి చక్కబెట్టగలను" అని మాత్రం అన్నాడు.

మంత్రివర్గం విస్తరణ గురించి చాలాకాలం నుంచివున్న వివాదం ఫలితంగా మంత్రివర్గం రాజీనామా యివ్వడం జరిగిందని అభిజ్ఞ వర్గాల తెలుస్తున్నది.

ఇండియాకు తిరిగి వెడుతున్న సందర్భంలో భోపాల్‌నవాబ్ బుధవారంనాడు బాగ్‌దాద్ చేరుకున్నాడు. మసీదులను సందర్శించడానికిగాను ఆయన కొద్దిరోజులపాటు ఇరాక్‌లో వుంటాడు.

మిత్రరాజ్యసమితి చరిత్రలో అపూర్వ సంఘటన

పారిస్, నవంబర్ 3—
మిత్రరాజ్యసమితి ప్రతినిధివర్గాలకు చెందని సభ్యుడు అసెంబ్లీలో ఉపన్యసించడం ఇంతవరకు జరగలేదు. పైగా ఎజెండాలో లేని విషయాన్ని గురించి ఉపన్యసించడంకూడా ఇంతవరకు జరగనేలేదు. అయినా, నేటి సభలో ఉపన్యసించడానికి పండిట్ నెహ్రూకు అవకాశమివ్వడమే మిత్రరాజ్యసమితి చరిత్రలో అపూర్వం. పండిట్ నెహ్రూ ఉపన్యాసం విన్నవారందరు ఆయన కివ్వబడిన ప్రత్యేకావకాశం సార్థకమైనదనే భావిస్తున్నారు.

యునైటెడ్ స్టేట్స్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడిన సెనెటర్ ఆల్బెన్ డబ్లియు. బార్క్లీ

హారీ యస్. ట్రూమన్‌కు తిరిగి ప్రెసిడెంట్‌గిరి

ఆశ వదులుకున్న డెమోక్రాటిక్ పార్టీకే అఖండ విజయం

న్యూయార్క్, నవంబర్ 4—
అమెరికన్ చరిత్రలోనే అపూర్వంగా—అనేక అత్యంతాశ్చర్యకర సంఘటనల సమేతంగా—జరిగిన ఎన్నికలలో హారీ ఎస్. ట్రూమన్‌ను నిన్న తిరిగి నాలుగు సంవత్సరాలపాటు యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. కాంగ్రెస్‌లోని ఉభయ సభలలో కూడా ట్రూమన్‌కు చెందిన డెమోక్రాటిక్ పార్టీకి విజయం సిద్ధించింది.

"నీవా, నేనా" అన్నట్లు జరిగిన ఈ పోటీలో ట్రూమన్, డ్యూయీలలో ఎవరు గెలుస్తారోనని ప్రపంచం పన్నెండుగంటలు ఆతురతతో ఎదురుచూచిన పిమ్మట నిన్న సాయంత్రం 4-45 నిమిషాలకు (ఇండియన్ టైము 9-45 నిమిషాలు) ట్రూమన్ గెల్చినట్లు తేలిపోయింది.

డెమోక్రాట్ అభ్యర్థి ట్రూమన్ ఎన్నికలలో విజయం పొందగల అవకాశంలేదని రాజకీయ త్రికాలజ్ఞులందరు అంచనా వేసినప్పటికీ, ట్రూమన్ మాత్రం విజయం తనకే లభ్యమని విశ్వాసంతో వున్నాడు.

ఎన్నికలలో అయిదుకోట్ల మందికిపైగా వోట్లు వేశారు. ఇంత మంది ఎన్నడు వోట్లు వెయ్యలేదు. 1940లో 4, 98, 20, 312 మందివోట్లు వేశారు.

డ్యూయీ అమెరికన్ అధ్యక్షపదవికి పోటీచేసిన ఈ రెండవ పర్యాయం కూడా తనకు అధ్యక్ష పదవి లభించే అవకాశం పోయిందని నిన్నరాత్రి తెలుసుకున్న తరువాత, ట్రూమన్ విజయం పొందినందుకు ఈ క్రింది అభినందన సందేశం పంపించాడు:

"మీరు ప్రెసిడెంటుగా గెలుపొందినందుకు నా హృదయ పూర్వకాభివందనాలు. అమెరికన్ పరిపాలనా నిర్వహణ విజయవంతంగా సాగించగలరని కోరుతున్నాను. అమెరికన్ జాతిని శక్తిమంతంగాచేసి, ప్రపంచశాంతిసాధనకై మిమ్మల్ని అమెరికనులందరు బలపరచాలని వక్కాణిస్తున్నాను."

వోట్ల లెక్కింపు పన్నెండు గంటలసేపు జరిగింది. ఇది పూర్తి అయేటప్పటికి ట్రూమన్‌కు 28 రాష్ట్రాలలో 304 ఎలక్టరల్ వోట్లు వచ్చాయి డ్యూయీకి 16 రాష్ట్రాలలో 189 ఎలక్టరల్ వోట్లు వచ్చాయి ప్రెసిడెంటు కావడానికి 266 వోట్లు వస్తేచాలు.

రిపబ్లికన్ అభ్యర్థి గెలుపొందలేదని గవర్నరు డ్యూయీ కార్యదర్శి ప్రకటించడానికి నాలుగు నిమిషాలు ముందే తను గెలుపొందినట్లు ట్రూమన్ ప్రకటించాడు.

డెమోక్రాటిక్ పార్టీ గెలుపొందడానికి కార్మికుల వోట్లు చాలా పని చేశాయని వారిని అభినందిస్తూ సెనెటర్ మెక్‌గార్త్ ప్రకటించాడు.

వోట్లలెక్కింపు ప్రారంభమైన కొంతసేపటివరకు డ్యూయీ గెలుపొందగలడని రిపబ్లికన్ పార్టీవారు ఆశిస్తూనేవున్నారు. కాని, కాలిఫోర్నియా రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు తెలియగానే వారికి నిరాశ జనించినట్లుంది. కాలిఫోర్నియా ఫలితాలు రావడంతో ట్రూమన్‌కుపై చెయ్యి అయింది.

తను ఓడిపోయినట్లుగా విలేఖరులకు డ్యూయీ తెల్పకపోవడంచేత వారు ఆశ్చర్యపడ్డారు. విలేఖరులను కలుసుకోకుండా తన పత్రికా కార్యదర్శిద్వారా విలేఖరులకు తన ప్రకటన పంపించాడు

డ్యూయీకి పెద్ద దెబ్బ

రూజ్వెల్టుతో 1944 లో పోటీచేసి ఓడిపోయిన డ్యూయీ ఈసారికూడా విజయంపొందలేకపోవడంచేత అతడికి పెద్ద దెబ్బ తగిలినట్లు విలేఖరులకు అనిపించింది.

రూజ్వెల్టుతో పోటీచేసి ఓడిపోయినప్పటికీ తను ఏనాటికైనా ప్రెసిడెంటు కావడం విధివిహితమంటూ కొన్ని సంవత్సరాలు తలపోస్తున్నాడు

మొదటిసారి ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తినే రిపబ్లికన్ పార్టీవారు రెండవసారి కూడా నామినేట్ చెయ్యడం డ్యూయీ మే ప్రథమం. ఎన్నికలలో తనదే విజయమని డ్యూయీ గట్టిగ నమ్మాడు.

కన్సాస్ సిటీలో హారీ ట్రూమన్ అపరిమిత సంతోషాతిశయం పొంది విలేఖరులతో కరచాలనం చేస్తూ, తన మిత్రులతో ఆనందంగా వున్నట్లు తెలుస్తున్నది

అధ్యక్ష పదవికి ఎన్నికలలో ఇంత తీవ్రతరంగా పోటీ ఎన్నడూ జరిగివుండలేదు ట్రూమన్ నెగ్గగల సూచనలు ఇంతకు ముందు కనిపించనప్పటికీ, పత్రికలు ఎంత అపహేళన చేసినప్పటికీ, అతడు మాత్రం 31,000 మైళ్ళు పర్యటన జరిపి, అనేక రాష్ట్రాలలో నిర్విరామ ప్రచారం సాగించాడు. పెద్ద చిన్న సమావేశాలలో మొత్తం 350 ఉపన్యాసాలు చేశాడు.

మిస్సూరి వాసి ట్రూమన్ నిరాశలో వర్ధతన పార్టీని ఉత్తేజపరచి విజయం సాధించాడు. ట్రూమన్ గెలుపొందడం అటు సూర్యుడు ఇటు ఉదయించడమే నని డెమోక్రాట్ నాయకులు సయితం నిరాశ చేసుకున్నవారే.

పోతే, డ్యూయీ అతడి వర్గంవారు పదిసంవత్సరాలనుంచి కంటున్న కలవటాపంచలయింది డ్యూయీని ఓడగొట్టడం ద్వారా అతడికింక అధ్యక్ష పదవి ఎన్నడూ లభించకుండా, రాజకీయాలలో ప్రాధాన్యం లేకుండా ట్రూమన్ చేసినట్లయింది.

కాంగ్రెస్‌లో ట్రూమన్‌కు స్వేచ్ఛ

ఇప్పుడు కాంగ్రెస్‌లో ట్రూమన్ ఏది చేసినప్పటికీ బలపరచగల మెజారిటీ లభించింది. 80వ అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్‌పార్టీవారు మెజారిటీ పొందడం చేత ట్రూమన్ తన

(మిగతా 3 వ పేజీలో)

"ప్రపంచ శాంతిసాధనకు నా జీవిత పునరంకితం"

—ప్రెసిడెంట్ ట్రూమన్

కాన్సాస్‌సిటీ, నవంబర్ 3—
"ప్రపంచ శాంతిని, అమెరికా సౌభాగ్యాన్ని సాధించడానికి నా జీవితం అంకితం చేస్తున్నాను" అని ప్రెసిడెంటు ట్రూమన్ నేడు ప్రకటించాడు.

ప్రెసిడెంటు ట్రూమన్ ఇంకా యిలా అన్నాడు: "ఎన్నికల ఫలితంగా నాపైబడిన గురుతర బాధ్యతను సంపూర్ణంగా గుర్తించగలను.

"నాశక్తికొలది అమెరికన్ ప్రజలకు సేవ చేస్తూ వుంటాను.

"ప్రపంచ శాంతిస్థాపనకు, అమెరికన్ ప్రజల సౌభాగ్యానికి, క్షేమానికి నేను సర్వవిధాల ప్రయత్నిస్తాను."

మిస్టర్ డ్యూయీకి ప్రెసిడెంటు ట్రూమన్ ఈక్రిందివిధంగా టెలిగ్రామ్ పంపించాడు:

"మీరు అభినందన సందేశాన్ని పంపినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞుణ్ణి. మీధోరణి తనాన్ని ఎంతో మెచ్చుకుంటున్నాను. మన స్వతంత్ర రాజ్యాంగసంస్థలు ఎంతప్రధానమైనవో మరొకసారి ప్రపంచానికి చాటిన అమెరికన్ ప్రజలకు మనమిద్దరంకూడా అభినందనలు తెల్పవలసివుంది."

గవర్నరు డ్యూయీ తను పరాజయం పొందినట్లు ప్రకటించగానే అతడి కార్యాలయంలోని స్త్రీలు కంటతడిపెట్టుకున్నారు.

ఏ పార్టీకి వోటు చెయ్యాలనేది ఆఖరు క్షణంవరకు నిర్ణయించుకోని వోటర్లే కత్తిరేసిన ప్రెసిడెంటు రూజ్వెల్టుకే మెజారిటీ రావడానికి కారకులవుతూ వుండేవారు. కాని, వీరు ట్రూమన్‌కే వోటు వెయ్యగలరని నిపుణులు ఊహించలేదు. బహుశా, హారీ ట్రూమన్ నిర్విరామంగా, నిరుత్సాహ ఎరుకుండా సాగించిన ప్రచారం వీరి నాకర్షించి వుంటాది.

న్యూయార్క్ "టైమ్స్" పత్రిక కార్యాలయంపై ఎన్నికల ఫలితం ప్రకటించబడినప్పుడు అక్కడ చేరినవారు 200 మంది మాత్రమే.

థామస్ డ్యూయీ

గవర్నర్ పదవికి రాజీనామా యివ్వడా?

న్యూయార్క్, నవంబర్ 3—
ప్రెసిడెంటు ఎన్నికలలో ట్రూమన్ గెలుపొందాడని డ్యూయీ ప్రకటించినపిదప పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ యిలా అన్నాడు:

"ఎన్నికలకు పోటీలో మా ఆశయాలను విస్పష్టంగా ప్రచారంచేశాము అందుచేత మేము చింతించవలసిం దేదీలేదు

"ఇంక మేము చెయ్యవలసినపని, అమెరికాను బలీయం చెయ్యడానికై ప్రభుత్వంతో సహకరించడం మాత్రమే."

ఉభయపక్షాల సంయుక్త విదేశీవిధానం ఇంకా కొనసాగాలని మీ అభిప్రాయమా అని ఒకరు ప్రశ్నించగా డ్యూయీ ఈ క్రింది విధంగా ఉద్ఘాటించాడు:

"ముమ్మాటికి అదే. గత వారం గ్రీక్‌లో పరిస్థితి విషమించింది. చైనా ఎనామనలో పడింది. గత వారం మహాదారుణ స్వరూపం దాల్చడంచేత ఇది అవసరం."

మీరు న్యూయార్కు గవర్నరు పదవికి రాజీనామా యివ్వబోతున్నారని నేడు ఒక పత్రిక ప్రకటించిందికదా అని ఒక విలేఖరి అడగగా "అనంతా కట్టుకథ" అన్నాడు.

తిరిగి ప్రెసిడెంటు పదవికి పోటీ చేస్తానని అనుకోలేదని కూడా డ్యూయీ అన్నాడు

"మీ అందరికీ ఆశ్చర్యం కలిగినట్లే నాకూ కలిగింది." అని డ్యూయీ అన్నాడు.

ఇత్తడి సామానులు

ఇత్తడి పోతగ్లాసులు, గరిటెలు, దంచాలు, అన్ని రకములలోను. సైజులలోను అమ్మకము నకు సిద్ధముగాఉన్నవి. వివరములకు:
శ్రీ వెంకట సూర్యప్రకాశరావు. బి. ఏ., మేనేజింగ్ డైరెక్టరు
ది బెజవాడ మెటల్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సూర్యారావుపేట-బెజవాడ.

వెంటనే - - డెలివరి

ఐస్ కాండీ ప్లాంట్స్
వాటర్ కూలర్స్
ఐస్ ప్లాంట్స్
ఐస్ క్రీమ్ ఫ్రీజర్స్

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
ADDISON & CO., LTD.
Mount Road, MADRAS 2.

మద్రాను కార్పొరేషన్ నోటీసు

1-12-1948 అగాయతు 31-3-1949 వరకు అనగా ఈ నాలుగు నెలలకు కాన్వెన్సెంట్ క్యాటిల్ డిపోలకు మంచి నియ్యపు చిట్టు (బ్రాన్) దాదాపు 2,00,000 పౌనులు సరఫరాకు పంపే సీల్డ్ టెండర్లను మద్రాను కార్పొరేషన్ కమిషనర్ రిపన్ బిల్డింగ్స్‌లో తమ కార్యాలయంలో 13-11-1948 న మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

వివరాలు, షరతులు గల టెండర్ ఫారములకు ఫారము ఒకటికి రు. 2/- చొప్పున మద్రాను కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరుకు చెల్లించి పొంద వచ్చును. టెండర్‌ఫారములో సూచించిన సొమ్మును డిపాజిట్‌గా కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించవల్లు ఒక రసీదునుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపవలెను. టెండర్లు చేరే సమయంలో రొక్కాన్నిగాని, చెక్కులనుగాని స్వీకరించము. మరెట్టి సదుపాయాలు చేయబడవు. టెండర్ ఆమోదించబడిన వ్యక్తి కాంట్రాక్టుమొత్తం విలువలో దాదాపు 1/10 వ వంతును కార్పొరేషన్ వద్ద డిపాజిట్ చేయాలి. అంతేకాక ఈ కాంట్రాక్టును సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఒక అగ్రిమెంటును వ్రాసివ్వాలి. ఇంకా ఇతర వివరాలను మద్రాను కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌నుండి తెలుసుకోవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, మద్రాను, 30-10-1948.
సి. నరసింహమ్, కమిషనర్.

భారత్ ఫానులు రేటు తగ్గింపు

మావద్ద "ఇండియా ఎలెక్ట్రిక్ కంపెనీ"వారివి అన్ని సైజుల భారత్, రంజిత్ ఫానులు ఎల్లప్పుడు దొరకును. శీతాకాలమునకు ధరలు తగ్గింపు చేసితిమి. ఇవిగాక 16" మెట్రోపోలు, 10" లిమిట్ టేబిల్ ఫ్యానులు, 18" జి. ఇ. సి. ఎక్జాస్టు ఫ్యానులు ప్రస్తుత మున్నవి. వివరములకు:

రామప్రసాద్ లిమిటెడ్,
గాంధీనగరం, విజయవాడ,
షోరూము: కాన్వెంటుస్ట్రీటు.

ప్రకటన

మహమద్ అబ్దుల్ రజాక్‌గారిని డోర్నకల్‌లో (ఎన్. ఎస్. రైల్వే) మా దినపత్రికల విక్రయానికి ఏజెంటుగా నియమించినాము
మేనేజర్,
"ఆంధ్రప్రభ."

అనకాపల్లి షాప్ ఎంప్లాయీస్ యూనియన్ వార్షికోత్సవం

అనకాపల్లి, అక్టోబర్ 31—

ఇక్కడి షాప్ ఎంప్లాయీస్ యూనియన్ పంచమవార్షికోత్సవం "వాణిజ్య" పత్రికాసంపాదకులు శ్రీ ఆలపాటి సాంబశివరావుగారి అధ్యక్షతన ఇటీవల ఇక్కడ అయ్యప్రదంగా జరిగింది. స్థానిక గాంధీ ఆశ్రమంలోజరిగిన ఈసభలో యూనియన్ కార్యదర్శి శ్రీ చీతిరాల గుర్నాథంగారు గత వార్షిక నివేదికను సమర్పించారు.

తదుపరి రాష్ట్ర యువజనకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర షాప్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కొప్పురావూరి సత్యనారాయణ, తదితర సోదర గుమాస్తా సంఘములనుండి వచ్చిన సందేశములను సభలో తెలియజేశారు.

విశాఖజిల్లా ప్రముఖ పోషలిస్టు కార్మిక నాయకులు శ్రీ బి. ఎస్. మల్లిఖార్జున రావుగారు, విదుర్లోలు వాస్తవ్యులు శ్రీ గార్లపాటి కోటేశ్వరరావుగారు, శ్రీ కె. యెస్. తిలకుగారు (విజయనగరం) ఉపన్యసించారు.

సభలో ఈ క్రింది ముఖ్యతీర్మానం ఆమోదింపబడింది:

"ప్రస్తుత మిల్లు మూలబట్టల కంట్రోలు విధానము, గుత్తవ్యాపారము నేర్పరచి మామూలు వ్యాపారస్తులకును, తద్వారా గుమాస్తాలకును నష్టము కలుగజేయుచున్నదిగాన, లైసెన్సింగ్ విధానం వల్ల ఈ సభవారు తమ అసమ్మతిని తెలియజేస్తున్నారు."

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 5, శుక్రవారం

ట్రూమన్ గెలుపు

"గెలుపు నాదే" అని మొన్న మిస్టర్ హారీ యస్. ట్రూమన్ చేసిన ప్రకటన చూచిన వారందరి పెదవులపై చిరునవ్వు చిందులాడింది.

"ఎంతటి అడియాశ!"—ఇదే ఆ చిరునవ్వు చాటున దాగిన భావం.

ఇతరుల మాట దేనికి? చివరికి డెమోక్రాటిక్‌పార్టీవారికే తమ అభ్యర్థి గెలుస్తాడనే ఆశ లేకపోయింది.

అయిదారునెలలనాడు ప్రెసిడెంట్ గిరికి అభ్యర్థిని నిర్ణయించుకొనడానికి డెమోక్రాటిక్‌పార్టీ సమావేశమైనప్పుడే ఏ పార్టీ సభ్యుని ముఖాన కళాకాంతులు లేవు.

"మన మహర్దశ అంతరించింది" అనే నిరుత్సాహం— నిరుత్సాహమే కాదు, నిస్పృహ—ఆ సమావేశంలో ద్యోతకమైంది. పరాజయం తథ్యమైనా, రాజకీయంగా సన్యాసం పుచ్చుకొనగోరితే తప్ప, ఒక అభ్యర్థిని ఎన్నుకొనక తప్పదు గనకనే, మిస్టర్ ట్రూమన్ పేరును పేర్కొనడం సంభవించింది.

ఇందుకు తోడు, మిస్టర్ ట్రూమన్ నీగ్రో జాతికి జరుగుతున్న ఘోరాన్యాయాలను తొలగించడం విషయమై చూపిన పట్టుదల కారణంగా, డెమోక్రాటిక్‌పార్టీకి చెందిన దక్షిణాదివారు చీలిపోయి, విడిగా మరొక అభ్యర్థిని నిర్ణయించడం సయితం జరిగింది.

ఈ పరిస్థితుల దృష్ట్యా మిస్టర్ ట్రూమన్‌కు పరాజయం తథ్యమని లోకం తీర్మానించుకొనడం సహజమే కాదా?

రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి మిస్టర్ థామస్ ఇ. డ్యూయీ వైట్‌హౌస్‌లో "పాగా వెయ్యడం" శిలాక్షరాలలో వ్రాయబడినట్టు సంభవించబడి నందుననే, "ఆంధ్రప్రభ" మొన్నను "రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డ్యూయికే విజయం సిద్ధించనున్న సూచనలు" అని శీర్షికను ప్రకటించడమైనా; "షికాగో ట్రిబ్యూన్" నిన్న "డ్యూయి చేతిలో ట్రూమన్ పరాజయం" అని పొరపాటు చేయడమైనా.

అందరి అంచనాలను ఇంతగా తలక్రిందులు చేసి, ప్రెసిడెంట్ పదవిని నిలుపుకోగలిగినందున మిస్టర్ ట్రూమన్ మరింత అభినందన పాత్రుడౌతున్నాడు.

అనన్య ప్రతిభా విశేషాలు లేకపోయినా, చేజిక్కిన సదవకాశాలను పూర్తిగా వినియోగించుకొనడంలో మిస్టర్ ట్రూమన్ ప్రజ్ఞాధురీణత్వాన్ని ప్రదర్శిస్తున్నాడు. అదృష్ట దేవత ప్రసాదించిన ప్రెసిడెంట్ పదవిని ఆయన నిలుపుకొనగలిగింది ఈ ప్రజ్ఞాధురీణత్వ కారణంగానే.

కాని, పదవులను నిలుపుకొనడం ముఖ్యం కాదు; వాటి [illegible] జీవితాన్ని సార్థక్యం చేసుకొనడమే ముఖ్యం.

నీగ్రోజాతికి జరుగుతున్న ఘోరాన్యాయాల విషయమై ప్రదర్శిస్తున్నట్టి ధర్మజిజ్ఞాసనే ప్రపంచ సమస్యలన్నింటి సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రదర్శించగలిగితే అమెరికన్ ప్రెసిడెంటులలో జార్జి వాషింగ్టన్, అబ్రహాం లింకన్, ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ పేర్లతో ఆయన పేరుకూడా జత కాగలదు. లేకపోతే, ఆయన కోరుతున్న ప్రపంచ శాంతితో పాటు, అమెరికన్ ప్రజానీకం శాంతిసౌభాగ్యాలు సయితం ఎండమావులే కాగలవు.

ఇదివరలో ప్రెసిడెంట్‌గా మిస్టర్ ట్రూమన్ సాధించగలిగింది స్వల్పమైనా, కాంగ్రెస్‌లో ప్రతిపక్షానికే మెజారిటీ కలదనడం అందుకు ఒక సాకుగా కానవచ్చేది. ఈ సాకు సయితం ప్రస్తుతం లేదు. అగ్రరాజ్యాలలో అగ్రగణ్యమైన అమెరికా అధిపతి ప్రపంచ సమస్యల పరిష్కారంలో ఎంతవరకు తాను నాయకత్వం వహించగలడో మిస్టర్ ట్రూమన్ ఇక నిరూపితం చేయవలసివున్నది.

కృష్ణాజిల్లాలో పంటలనష్టం

బుడమేరు వరద ప్రమాదం

(మన విలేఖరి)

విజయవాడ, నవంబర్ 4—

కృష్ణాజిల్లాలో నేడు విపరీతంగా వర్షంకురిసింది. తెల్లవారు ఝామున మూడు గంటల నుంచి ప్రారంభించి ఎనిమిది గంటలవరకు విజయవాడలో దాదాపు ఎనిమిది ముక్కాలు వర్షం కురిసింది.

ఇంతవరకు యెన్నడు ఇంతకుంభవృష్టి కురవలేదు. విజయవాడలోని పల్లపు ప్రాంతం జలమయమైంది. తాలూకా ఆఫీసు, టెలిగ్రాఫు ఆఫీసుల చుట్టు రెండు అడుగులనీరువుంది.

బుడమేరు విపరీతంగా పొంగుతున్నది. ఏలూరు విజయవాడ ట్రంక్ రోడ్డుమీద రాకపోకలన్నీ బందు అయినవి.

జిల్లాలోని వరిపంట, వేరుశెనగపంట విపరీతంగా నష్టపడిందనికూడా వార్తలు వస్తున్నవి.

వర్షంకంటె, తుపానుగాలివలన పంటలకు అధికనష్టం కలిగిందని కూడా వార్తలు వస్తున్నవి.

ఆంధ్రదేశంలో వర్షం తగ్గే సూచనలు

మద్రాను, నవంబరు 4—

వచ్చే రెండు రోజులలోనూ ఆంధ్రదేశంలో వర్షం తగ్గవచ్చునని, తుపాను గాలి మాత్రం వుండదని వాతావరణ శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

చెన్నపురి సమీపంలో వర్షాధిక్యత

రైళ్ళ రాకపోకలకు కొద్దిపాటి అవరోధం

మద్రాను, నవంబర్ 4—

బుధవారం రాత్రి కుంభ పోతగా వర్షం కురిసిన కారణంగా ఎమ్. ఎస్. ఎమ్. రైల్వేకు చెందిన కొన్ని సెక్షన్‌లలో రైళ్ళ రాకపోకలకు అవరోధాలు ఏర్పాడినవి. అంబత్తూరు స్టేషన్‌వద్ద గండ్లు పడిన కారణంగా ఆర్కోణం వైపునుంచి చెన్నపురి వచ్చే అన్ని రైళ్ళు దాదాపు మూడు గంటలు ఆలస్యంగా గమ్యం చేరుకొన్నవి.

కలకత్తాన్ ఏ విధంగాను దెబ్బతినలేదు. గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ కలకత్తా మెయిల్ మామూలు వేళకే సెంట్రల్ స్టేషన్ చేరినది.

వచ్చే ఏడాదిలో సెలవులు

ప్రభుత్వ ప్రకటన

మద్రాను, నవంబర్ 3—

1949 వ సంవత్సరంలో క్రింద తెల్పబడిన తేదీలలో మద్రాసుప్రభుత్వం సెలవు ప్రకటించింది:

వైకుంఠ ఏకాదశి — జనవరి 10; మీలాదినబి — జనవరి 12; భోగి — జనవరి 13; సంక్రాంతి — జనవరి 14; కనుంపండుగ — జనవరి 15; మహాశివరాత్రి — ఫిబ్రవరి 25; తెలుగు సంవత్సరాది — మార్చి 30; చంద్రగ్రహణం — ఏప్రిల్ 13; జార్జిరాజు జన్మదినోత్సవం — జూన్ 10; బ్యాంకు సెలవు — జులై 1; రంజాన్ — జులై 28; అవని అవిట్టం— ఆగస్టు 9; స్వాతంత్ర్య దినోత్సవం— ఆగస్టు 15; శ్రీ జయంతి — ఆగస్టు 18; వినాయక చతుర్థి — ఆగస్టు 27; మహాలయ అమావాస్య — సెప్టెంబర్ 22; ఆయుధపూజ — సెప్టెంబర్ 29,30 అక్టోబర్ 1; బక్రీద్ — అక్టోబర్ 4; సూర్యగ్రహణం — అక్టోబర్ 7; [illegible] — అక్టోబర్ [illegible]; మొహరం — నవంబర్ 2; క్రిస్మస్ — డిసెంబర్ 25; వైకుంఠ ఏకాదశి — డిసెంబర్ 30; బ్యాంకి సెలవు — డిసెంబర్ 31.

నెలలో మూడవ శనివారం, కొత్త సంవత్సరం మొదటితేదీ, గుడ్‌ఫ్రైడే కూడా సెలవుదినాలుగా పరిగణించబడుతవి.

శ్రీ డి. ఎస్. సేనానాయకే

లండను, నవంబర్ 4—

శ్రీ డి. ఎస్. సేనానాయకే (లంకప్రధాని) లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్‌రాజ్యాల ప్రధాన మంత్రుల సమావేశంలో పాల్గొనినమీదట బొంబాయికి మరలివచ్చారు. ఆయన కాంట్రాక్ట్ విమానాశ్రయంవద్ద కొన్ని గంటలుండి తరవాత మద్రాసుకు బయలు దేరారు.

ఆయన మద్రాసుకో [illegible] రోజులుండి నవంబర్ 8 వ తేదీకి లంక చేరుకుంటాడని కొలంబో వార్త.

యుగోస్లావియా, పాకిస్థాన్ దేశాలమధ్య వాణిజ్య సంబంధాలను నెలకొల్పడంగురించి యుగోస్లేవియా వాణిజ్య రాయబారివస్తున్నారు. పాకిస్థాన్‌ప్రభుత్వం వాణిజ్యశాఖ ఆఫీసర్లు బుధవారంనాడు గంటన్నర సేపు చర్చలు సాగించినట్లు కరాచీ వార్త.

గాంధీజీ తలపెట్టిన స్వరాజ్యసౌధనిర్మాణం

ఇంకా అసంపూర్తిగానే వున్నదని సర్దార్ పటేల్ ఉద్ఘాటన

నాగపూర్, నవంబర్ 4—

"గాంధీ మహాత్ముడు తాను నిర్మించ దలచుకున్న నిర్మాణ కార్యక్రమ సాధానికి పునాదులుగా పెట్టుకున్న అస్పృశ్యత నివారణ, ఖద్దరు స్వయం సమృద్ధి, హిందూ ముస్లిం సమైక్యత, జాతీయ విద్య అనేనాలుగు గోడలను పూర్తి చేయవలసిన ఆవశ్యకతను గురించి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ వార్ధాలో మహాదేవభవన్‌ను నిన్న సందర్శించిన సందర్భంలో ఉపన్యసించారు.

సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:

"మనకు సిద్ధించిన స్వరాజ్యం ఎలాంటిదైనా, అది బాపూజీ విధానాలను అనుసరించడంవల్లనే సిద్ధించింది. ఆయన రామరాజ్యం కావాలని కోరుకున్నారు. ఆ కలను సఫలం చెయ్యవలసిన బాధ్యతను మనకు విడిచి ఆయన వెళ్ళిపోయారు. మన ప్రజలలో అనేకకోట్లమంది నేడు గ్రామసీమలలో నివసిస్తున్నారు. వారందరికి స్వరాజ్యం రావడంవల్ల కలుగగల సత్ఫలితాలు వారికి ఎలా అందుబాటులోకి రాగలవు? పట్టణాలలో నివసిస్తున్న ప్రజలకు సైతం స్వాతంత్ర్యానుభూతి ఇంకా కలగనేలేదు. ఇప్పటికీ వారిస్థితి అలాగే వున్నది."

ప్రపంచ పరిస్థితులను సమీక్షిస్తూ తాత్కాలిక ప్రధాని సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ప్రపంచం నానాటికి సంకుచితమై పోతున్నది. నేడు ఒక దేశం, మరొక దేశాన్ని వైజ్ఞాని కాయుధాలతోడ్పాటుతో బెదరిస్తున్నది. ఈ విధంగా ప్రపంచం సర్వనాశనం కావడానికి సంసిద్ధపడుతున్నది? ప్రపంచ ప్రళయం నానాటికి సమీపిస్తున్నదా? మనము గాంధీజీ చూపిన త్రోవను అనుసరించాలని అనేకమంది వాంఛిస్తున్నారు. ఈ ప్రపంచం సర్వనాశనం కాకుండా సంరక్షింపబడాలంటే ఇది ఒక్కటే మనకు గత్యంతరం.

బ్రిటిష్ పరిశ్రమలు

జాతీయంచెయ్యరాదనే ప్రతిపక్షం ప్రతిపాదన వీగిపోయింది

లండన్, నవంబర్ 3—

నేటి రాత్రి బ్రిటిష్ ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించడంతో సమానమైన ప్రతిపక్ష ప్రతిపాదన కామన్సుసభలో వీగిపోయింది.

ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 359 మంది, అనుకూలంగా 295 మంది వోటుచేశారు.

ఇనుము, ఉక్కు పరిశ్రమలను జాతీయం చెయ్యాలని జార్జిరాజు చేసిన ప్రకటనకు సవరణ రూపంగా ఇది ప్రతిపాదింపబడింది.

హెర్బర్ట్ మోరిసన్ ఇలా అన్నారు:

"ఈ బిల్లును ప్రభుత్వం ఆమోదించుతుంది. ఇందుకు గర్వపడుతుందికూడా."

ప్రత్యర్థసభ్యుల విమర్శలకు సమాధానమిస్తూ మోరిసన్ యిలా అన్నారు:

"అన్ని పరిశ్రమలను సంఘపరం చెయ్యాలని బ్రిటిష్ ప్రజలు తలపోస్తే సమస్తంకూడా జాతీయ చెయ్యబడగలవు.

ముఖ్యంగా ఇనుము, ఉక్కు పరిశ్రమలను జాతీయంచేస్తే బ్రిటన్‌కు ఉపద్రవం వాటిల్లగలదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

జనవరిలో జార్జిమార్షల్ రాజీనామా?

న్యూయార్క్, నవంబరు 3—

పారిస్ నుంచి వచ్చిన న్యూయార్క్ రేడియో వార్తలు, విదేశాంగ మంత్రి జార్జి మార్షల్ జనవరి 26 వ తేదీన రాజీనామా యివ్వగలడని, ఎన్నికలలో ఎవరు గెలిచినా దానితో అతడికి నిమిత్తం లేదనీ తెల్పుతున్నాయి.

జనవరి 20 వ తేదీన మార్షల్ రాజీనామా యివ్వగలడని వెలువడ్డ వార్తలపై అతడిలా అన్నాడు:

"నేనింతవరకు ఈ విషయమై ఎటి ప్రకటన చెయ్యలేదు రాజకీయాలనుండి విరమించడం నా అభిమతమని అనేక సందర్భాలలో ఎక్కుడించాను."

14 వేలమంది జాపనీస్ ఖైదీలు

ఈ నెలాఖరులోగా రష్యా విడుదల చేయగలదట

టోకియో, నవంబర్ 3—

ఈనెల 15 వ తేదీమొదలు నెలాఖరులోగా తాము మొత్తం 14,000 మంది జాపనీస్ ఖైదీలను విడుదల చేయగలమని సోవియెట్ అధికారులు జనరల్ మెకార్థర్‌కు ఒక లేఖద్వారా తెలియజేశారు. సోవియెట్ అధికారులు నెలకు 50,000 మంది జాపనీస్ ఖైదీల చొప్పున విడుదల చేయవలసివున్నది.

శ్రీకాకుళం, నవంబర్ 3—

ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతుల మహాసభ టెక్కలిలో (ఉత్తర విశాఖజిల్లా) నవంబర్ 14 వ తేదీని, శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరుగగలదని శ్రీ కొర్ల హరిశ్చంద్రుడుగారు (ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి) ప్రకటిస్తున్నారు.

శ్రీ కిర్లపూడి రామనాథంగారు సభకు ప్రారంభోత్సవం జరుపగలరని, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ గౌరిపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ బాలిరెడ్డి, శ్రీ అన్నె అంజయ్య, శ్రీ సర్దార్ గౌతు లచ్చన్నగారులు సభలో ఉపన్యసించగలరని తెలియజేస్తున్నారు.

కాశీహిందూ విశ్వవిద్యాలయంవారి అక్కౌంట్స్‌లో ఆడిటర్లు చూపిన లోపాలగురించి తగు విధంగా సంజాయిషీ చెప్పుకొనేవరకు విశ్వవిద్యాలయానికి ఏ పేటా యిచ్చే గ్రాంటును కేంద్రప్రభుత్వం నిలిపివేసినట్లు తెలుస్తున్నది.

అమెరికా ప్రెసిడెంట్ ఎన్నిక పద్ధతి

యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ ఎన్నికల సందర్భంలో "ఎలక్టరల్ వోటు", "ఎలక్టరల్ కాలేజి" మొదలైన పారిభాషికపదాలు పాఠకులను కొంత తికమక పెట్టివుండవచ్చు. ఈ కారణాన ప్రెసిడెంట్ ఎన్నికల పద్ధతిని గురించిన వివరణను ఇక్కడ ప్రచురిస్తున్నాము.

అమెరికాలో మొత్తం 48 రాష్ట్రాలు వున్నవి. రాష్ట్ర శాసనసభ నిర్ణయించిన పద్ధతి ప్రకారం ప్రతిరాష్ట్రంనుంచి "ఎలక్టర్స్" అనే కొందరు ప్రతినిధులను ఎన్నుకొంటారు. వీరందరినీ కలిపి "ఎలక్టొరల్ కాలేజ్" అంటారు. వీరు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకొంటారు.

అమెరికా రాజ్యాంగం 1787 లో తయారు చేయబడినప్పుడు నాటి పరిస్థితులకు అనుగుణంగా ఈ పద్ధతిని ఆనాటి అమెరికా రాజ్యాంగ నిపుణులు ఏర్పాటుచేశారు

అమెరికా ప్రెసిడెంటు ఎన్నిక పరోక్షంగా జరుగుతుంది. అంటే, ప్రతిరాష్ట్రంలోని ప్రజలు ముందు తమ ఎలక్టరల్ ప్రతినిధులను ఎన్నుకోవాలి. అమెరికా మొత్తంమీద ఇలాంటి ఎలక్టరల్ ప్రతినిధులు 532 మంది. వీరిలో కనీసం 266 ఓట్లు ప్రెసిడెంటుగా ఎన్నిక కావలసిన వ్యక్తికి వచ్చితీరాలి.

ఎలక్టర్లు అందరూ డిసెంబరునెలలో ఒకరోజున సమావేశమై, ప్రెసిడెంటు పదవికి పోటీ చేస్తున్నవారికి తమ ఓట్లను వేస్తారు. ఈ ఓట్లు స్పెషలు అమెరికా సెనేట్ అధ్యక్షునికి పంపిస్తారు. అక్కడ ఓట్ల లెక్కింపుజరిగి అధ్యక్షుని పేరు ప్రకటింపబడుతుంది.

ఈ ఓట్ల లెక్కింపులో కూడా మరొక కిటుకు వుంది. రాష్ట్రంలోని మెజారిటీ 'ఎలక్టర్స్' ప్రెసిడెంటు పదవికి పోటీచేస్తున్న ఒకవ్యక్తిని ఎన్నుకుంటే, ఆ రాష్ట్రంలోని ఎలక్టరల్ ఓట్లన్నీ ఆ వ్యక్తికే వచ్చినట్లుగా లెక్కింపబడతవి. ఉదాహరణకు న్యూయార్కు రాష్ట్రంలో 47 ఎలక్టరల్ ఓట్లు వున్నవి. వీనిలో 25 ట్రూమన్‌కు వచ్చివున్నవనుకోండి. కనక న్యూయార్కులో మెజారిటీ ఎలక్టరల్స్ ట్రూమన్‌కు అనుకూలంగా వున్నారన్నమాట కనక న్యూయార్కులోని 47 ఓట్లు ట్రూమన్‌కే వచ్చినట్లు లెక్కింపబడుతుంది.

కనక ఒక రాష్ట్రంలోని ప్రజలు ఫలానావ్యక్తి ప్రెసిడెంటు కారాదని అనుకున్నా, "ఎలక్టరల్" ఓటర్లు ఆ వ్యక్తిని ఎన్నుకొన్నప్పుడు, ఆ రాష్ట్రం అంతాకూడా ప్రజలుకోరని వ్యక్తిని బలపరచినట్లు పరిగణింపబడుతుందన్నమాట.

మరొక చిత్రమైనవిషయంవుంది. మెజారిటీ రాష్ట్రాలు ఒక వ్యక్తి ప్రెసిడెంటు కావాలనుకున్నా, వాటికి కేటాయింపబడిన ఎలక్టరల్ ఓట్లు తక్కువగా వుండటంవలన వారు కోరేవ్యక్తి ప్రెసిడెంటుగా రాలేకపోవచ్చు. అలాగే మైనారిటీ రాష్ట్రాలు ఫలానా వ్యక్తి ప్రెసిడెంటు కావాలనుకుంటే, వాటికి వున్న అధిక సంఖ్యాక ఎలక్టరల్ ప్రతినిధులనుబట్టి ఆ వ్యక్తి ప్రెసిడెంటుగా ఎన్నుకొనబడటానికి అవకాశం కూడా వుంది.

1940 ఎన్నికలలో ఇదే జరిగింది అప్పుడు రాష్ట్రప్రజలలో నూటికి 55 వంతులు మాత్రమే రూజ్వెల్టుకు ఓటువేస్తే, ఎలక్టరల్ ప్రతినిధులలో నూటికి 84 మంది ఆయనకు ఓటువేయడం జరిగింది.

ప్రెసిడెంట్ పదవికి పోటీచేస్తున్న వారిలో కనీసంగా రావలసిన ఓట్లు రానిసందర్భంలో అమెరికా ప్రతినిధుల సభవారు సమావేశమై, ఎన్నికలో పోటీచేసినవారిలో తమకు ఇష్టంవున్నవారిని ఎన్నుకోవడం జరుగుతుంది.

ఒక్కొక్క రాష్ట్రంలోను ఎన్ని ఎలక్టరల్ ఓట్లు వుంటవో అంతరే ప్రతినిధులు అమెరికన్ సెనేట్‌లోను, ప్రతినిధుల సభలోను సభ్యులుగా వుంటారు.

అయితే రాజకీయపార్టీలు ముందుగా అధ్యక్ష-ఉపాధ్యక్షులను నిర్ణయించుకొని, ప్రతి రాష్ట్రంలోను ఎలక్టరల్ ఓటర్లుగా తమ సభ్యులను నియమించుకోవడం జరుగుతుంది. కనక తాము ఓటు చేయబోతున్న ఎలక్టరల్ ప్రతినిధినిబట్టి, అమెరికా ప్రజలు తమ అధ్యక్షుని నిర్ణయించుకొంటారు. కనకనే ఎలక్టరల్ ప్రతినిధుల ఎన్నిక జరగడంతో ఎవరు ప్రెసిడెంటు కాగలరో తేలిపోతుంది.

ప్రెసిడెంటుగా వచ్చిన పార్టీకి చెందిన వ్యక్తి వైస్-ప్రెసిడెంటు కాగలగడం నిస్సందేహం.

ప్రెసిడెంట్-వైస్ ప్రెసిడెంట్‌గా వచ్చిన పార్టీ వారికే అమెరికన్ సెనెట్‌లోను, ప్రతినిధుల సభలోను మెజారిటీ రావడంలో ఆశ్చర్యం లేదు.

భారత రాజ్యాంగ పరిషత్తు తుది సమావేశ ప్రారంభం

నూతన రాజ్యాంగ విధానం చిత్తు ప్రతి సమర్పణ

శాంతికాలంలోను, యుద్ధకాలంలోను దేశాన్ని సమైక్యంగా నడిపించడానికి కొత్త రాజ్యాంగానికి తగు శక్తి కలదని అంబేడ్కర్ వివరణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 4—

"శాంతికాలంలోను, యుద్ధసమయంలోనుకూడా దేశాన్ని సమైక్యంగా వుంచడానికి నూతన రాజ్యాంగం తగు శక్తివంతమైనదే. నూతన రాజ్యాంగం అమలు జరుగుతున్నపుడు పరిస్థితులు ఎప్పుడైనా వక్రించడమే సంభవిస్తే, అది రాజ్యాంగంలో లోపంవల్లకాదని, మానవ ప్రకృతిలో దౌష్ట్యం కూడా నిబిడీకృతమై వుండడమే దీనికి కారణమని మనం అనుకోవలసివుంటుంది" అంటూ, నేడిచ్చట సమావేశమైన ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభలో నవభారత రాజ్యాంగ ముసాయిదాను చర్చకు ప్రతిపాదిస్తూ డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్ ఉద్ఘాటించాడు.

భారత జనకుడు గాంధీజీ మృతికి సంతాపసూచకంగా సభ్యులందరు లేచి నిలబడినపిమ్మట, పాకిస్తాన్ గవర్నర్-జనరల్ మృతికి, రాజ్యాంగ పరిషత్తు సభ్యులు మరి ఇద్దరి మృతికి సభవారు సంతాపం తెలిపారు.

తదనంతరం సంస్థానాలనుంచి కొత్తగా వచ్చిన సభ్యులచేత అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ప్రమాణలను చేయించాడు.

రాజ్యాంగ పరిషత్తులో సంస్థానాల ప్రాతినిధ్యాన్ని గురించి నియమావళిని సవరిస్తూ శ్రీమతి గుమ్మడిదల దుర్గాబాయమ్మగారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదింపబడింది. పిమ్మట నూతన రాజ్యాంగ ముసాయిదాను డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదించారు.

1947 ఆగస్టు నెలలో రాజ్యాంగపరిషత్తు చేసిన ఒక తీర్మానం ప్రకారం రాజ్యాంగ ముసాయిదా రచనా సంఘం నియమింపబడింది. రాజ్యాంగ పరిషత్తు ప్రకటించిన లక్ష్యాల దృష్ట్యా రాజ్యాంగ చట్టాన్ని రూపొందించే అధికారం ఈ సంఘానికి అప్పగింపబడింది.

ఈ సంఘం అనేక ఉపసంఘాలను నియమించి, అనగా యూనియన్ రాజ్యాంగ పరిశీలన సంఘం, రాష్ట్రీయ రాజ్యాంగ పరిశీలనసంఘం మైనారిటీల సలహాసంఘం మొదలగువాటిని నియమించి, వాటి నివేదికలను ఆధారం చేసుకొని నవరాజ్యాంగ ముసాయిదాను తయారుచేసింది.

రాజ్యాంగ ముసాయిదాలో 315 క్లాజులు, ఎనిమిది షెడ్యూల్స్ వున్నవి.

దాదాపు 8 మాసాల కిందటనే ఇవి ప్రకటింపబడ్డంచేత, అన్ని క్లాజులమీద తమ అభిప్రాయాన్ని వివరించేందుకు అన్నివర్గాలవారికి తగు వ్యవధిలభించింది.

యూనియన్ అధ్యక్షుడు

రాజ్యాంగ ముసాయిదాలో ముఖ్యాంశాలను వివరిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఈ కింది విషయాలు ముచ్చటించాడు:—

"యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్‌కు, ఇండియన్ యూనియన్ అధ్యక్షునికి ఎక్కడా పొంతన వుండదు.

"పార్లమెంటరీ ప్రభుత్వమే రాజ్యాంగ ముసాయిదా లక్ష్యం అయితే, బ్రిటన్‌లోవలెను, తదితర ఫెడరల్ రాజ్యాంలోవలెను గాక, 91 విషయాలలో ఇండియన్ పార్లమెంటుకే సంపూర్ణాధికారాలు వుండగలవు.

"ఇండియా ఒక ఫెడరేషన్. అయితే దేశ సమైక్యతకు సంబంధించినంతవరకు ప్రాథమిక విషయాలలో అన్నిరాష్ట్రాలలో ఏకత్వం కానవస్తుంది. ఇందుకు రాజ్యాంగము సాముదాయు సూచించబడినవి ఇవి."

"ఒకే న్యాయాధికారం (సింగిల్ జుడిషియరీ). ప్రాథమిక న్యాయసూత్రాలలోను, సివిల్, క్రిమినల్ న్యాయశాస్త్రాలలోను అన్నిరాష్ట్రాలలోను ఏకత్వం, ముఖ్యపదవులను నిర్వహించేందుకై ఇండియా సర్వీసుకు చెందిన ఉద్యోగులు.

"కేంద్రప్రభుత్వం పటిష్ఠంగా వుంటుంది పార్లమెంటరీ ప్రజాస్వామికవిధానమే దీనికి ప్రాతిపదిక.

సంస్థానాల విషయం ముచ్చటిస్తూ ఇప్పటికింకా రాష్ట్రాలతో సరిసమానస్థితికి రాని సంస్థానాలు వెంటనే అందుకు అవసరమైన మార్పులు చేసుకొనవలసిందని, రాష్ట్రాలతోపాటు సంస్థానాలుకూడా ఇండియన్ యూనియన్ సమానప్రతిపత్తి ననుభవించడానికి ఇది అవసరమని వివరిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు:

"ఈ విధంగా సంస్థానాలుకూడా తగు మార్పులు చేసుకొన్ననాడు, యూనియన్‌కు అవసరమైన శక్తిసామర్థ్యాలను అవి ఒనగూర్చగలవు అంతేగాక స్వయంగా రాజ్యాంగ పరిషత్తును స్థాపించుకొని తమ రాజ్యాంగ విధానాలను తయారుచేసుకునే బెడదకూడా సంస్థానాలకు తొలగిపోతుంది. పైగా ఇందుమూలంగా స్వస్థానాలకు పోటీ ఏమీ వుండదు."

రాజ్యాంగ ముసాయిదాపై రాజ్యాంగ పరిషత్తు చర్చలు ముగియకపూర్వమే రాష్ట్రాలకు, సంస్థానాలకు మధ్యన ఇప్పుడున్న ఏభేదాన్ని కూడా తొలగించగలమని ఆశిస్తున్నట్టు కూడా డాక్టర్ అంబేడ్కర్ పేర్కొన్నాడు.

తొలివార్తలు

న్యూ ఢిల్లీ, నవంబర్ 3—

ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తు తుది సమావేశాలు రేపు ప్రారంభించనున్నవి. అప్పుడు సభ్యులు నవభారత నూతన రాజ్యాంగ విధానం ముసాయిదాను గురించి చర్చించి, దానిని స్థిరపరచనున్నారు

ఈ నూతన రాజ్యాంగ విధానం ముసాయిదా ఎనిమిదినెలల కిందటే ప్రకటింపబడినది. అప్పటి నుంచి దానిని గురించి రాష్ట్రీయ శాసనసభలు చర్చించివున్నవి.

ఈ ముసాయిదాలో అన్ని క్లాజులను ఆమోదించిన మీదటగాని, కామన్‌వెల్త్‌లో ఇండియా స్థితిని గురించిన సమస్య ఉత్పన్నంకాదట రాజ్యాంగ విధానం ఉపోద్ఘాతంలో "సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్" అనే పదప్రయోగం కలదు. శాసనసభా సాంప్రదాయాలను అనుసరించి సమావేశాలు సమాప్తిచెందే సమయంలో సభవారు ఈ సమస్యను గురించి చర్చిస్తారు.

రాజ్యాంగ విధానం ముసాయిదాను గురించి సమాలోచించవలసిందని మొదట డాక్టర్ అంబేడ్కర్ (ఇండియా ప్రభుత్వం న్యాయశాఖా మంత్రి) ప్రతిపాదిస్తాడు. ఈ ప్రతిపాదనను గురించి సభవారు రెండు రోజులు చర్చిస్తారు.

200 సవరణలు

ఈ సమావేశంలో సమాలోచనకై అనేక సవరణలు ప్రతిపాదింపబడినవి. రాజ్యాంగ విధాన రచనాసంఘంవారు ఆ సవరణలను అన్నిటినీ పరిశీలించి, వాటిలో దాదాపు 200 సవరణలను ఎంచుకున్నారు. వీటిలో కొన్ని సవరణలలోవారు కొన్నిమార్పులు చేసివున్నారు అనగా సభవారు రాజ్యాంగ విధానాన్నిగురించి చర్చించాలన్న ప్రతిపాదన ఆమోదింప బడిన మీదటగాని సభ్యులు సవరణలను ప్రతిపాదించడానికి వీలులేదు. అందువలన ఇదివరకు సవరణలను తెలియజేసినవారు. వాటి ప్రతిపాదనవిషయమై తిరిగి నోటీసు ఇవ్వవలసి వుంటుంది. రాజ్యాంగ విధానం రచనా సంఘంవారి సవరణలు ఇదివరకే ముద్రించబడినవి. డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదనను గురించి సభలో సాగే చర్చలో దొరకబుచ్చుకొని సభ్యులు బహుశా వారి సవరణలను ప్రవేశపెట్టరనే భావించవచ్చును.

డాక్టర్ అంబేడ్కర్ ప్రతిపాదనపై చర్చ నవంబర్ 5 వ తేదీకి సమాప్తి చెందుతుంది. తదనంతరం సభ్యులు కొత్త సవరణలు ప్రతిపాదించడానికి వ్యవధి కల్పించడానికై రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు రెండురోజులు వాయిదా వేయబడుతాయి.

డాక్టర్ అంబేడ్కర్ అధ్యక్షతను ఏర్పడివున్న రాజ్యాంగ విధాన రచనాసంఘంవారు కొన్ని సవరణలను సూచిస్తున్నట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావారు తెలుపుతున్నారు: రాజ్యాంగ విధానం ముసాయిదాలో "సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్" అనే పదప్రయోగం కలదు. దానిలో "రిపబ్లిక్" అనే పదాన్ని తీసివేసి, "స్టేట్" అనే పదాన్ని వాడాలని ఈ సంఘంవారు సిఫారసు చేశారు. నూతన రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చిన మూడుసంవత్సరాలలోపున ప్రభుత్వంలోని పబ్లిక్ సర్వీసులలో న్యాయ, కార్యనిర్వాహక వర్గ శాఖల విభజన జరగాలని ఈ సంఘంవారు మరొక సవరణను తెలియజేసివున్నారు. గవర్నర్లకు ఇచ్చే అలవెన్సులు నెలకు రు. 4,500 గా నిర్ణయించాలని వారు మరొక సవరణను సూచించారు.

రాజ్యాంగవిధానాన్ని డిసెంబర్ మాసాంతానికే ఆమోదిస్తారా?

డిసెంబర్ మాసాంతంలోపున నూతన రాజ్యాంగవిధానాన్ని రాజ్యాంగపరిషత్తు ఆమోదిస్తుందని రాజ్యాంగపరిషత్తు సెక్రెటేరియట్ ఉద్యోగులు సూచిస్తున్నారు. అంత త్వరలో రాజ్యాంగవిధానాన్ని ఆమోదించడం సాధ్యపడదని ఈవిషయంలో అంత త్వరపడడం తగదని కొందరు సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

తూర్పు బెంగాల్ శరణార్థుల తరలింపు నివారణ సమస్య

ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధుల సభలో చర్చనీయాంశం

న్యూ ఢిల్లీ, నవంబర్ 3—

ఇప్పటికి తూర్పు బెంగాల్‌నుంచి పశ్చిమ బెంగాల్‌కు దాదాపు 20 లక్షలమంది హిందువులు తరలి వెళ్లినారు. ఇప్పటికీ వారు రోజుకు 2,000 మంది చొప్పున పశ్చిమ బెంగాల్‌కు తరలి వెళ్లినారు. ఈ తూర్పు బెంగాల్ హిందువుల తరలింపు నిలుపుదల విషయమై ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు త్వరలో చర్చించనున్నారు.

తూర్పు బెంగాల్‌లో ధరలు విపరీతంగా పెరిగి వున్నందున హిందూ శరణార్థులు పశ్చిమ బెంగాల్ చేరుతున్నారన్న వార్తను ఇండియా ప్రభుత్వం వారు విశ్వసించడంలేదు. తూర్పు బెంగాల్‌లో జీవించడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడ్డందువల్లనే వారు ఆ రాష్ట్రాన్ని వదలివెళ్లుతున్నారని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నారు. తూర్పు బెంగాల్ హిందువులు దాదాపు 2,50,000 మంది అస్సాం చేరుతున్నారు.

ఒరిస్సాలో శరణార్థులకు సౌకర్యాలు

ఇటీవల కలకత్తాలోను, ఢిల్లీలోను ఇండియా ప్రభుత్వ ప్రతినిధులు సంప్రతింపులు సాగించినప్పుడు, శరణార్థులకు ఒరిస్సాలో నివాస సౌకర్యాలు చేయవలసివస్తే పశ్చిమ బెంగాల్, ఒరిస్సా ప్రభుత్వాలుచేరి ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించబడినది.

తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల తరలింపు నిలుపుదల తరలివచ్చినవారిని వెనుకకు పంపివేయడం మున్నగు సమస్యలనుగురించి ఇండియా-పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో చర్చింపబడుతుంది.

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో గ్రీస్ సమస్యపై చర్చ

అసభ్యంగా మాట్లాడినందుకు విషిన్‌స్కీకి అధ్యక్షుని మందలింపు

పారిస్, నవంబరు 2—

బెల్జియం విదేశాంగమంత్రి ముష్యూర్ పాల్ హెన్రీ స్పాక్ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో "అవమానకరమైన ఉపన్యాసం చేసినందుకు" నేడు సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు ముష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీని మందలించారు. రాజకీయ సంఘానికి ముష్యూర్ స్పాక్ అధ్యక్షుడు.

రాజకీయ సంఘంలో ప్రస్తుతం గ్రీస్ సమస్యపై చర్చ జరుగుతున్నది. ఇంతకుముందు బల్గేరియా తన సరిహద్దు సమస్యలకు సంబంధించి గ్రీస్‌తో సంప్రతింపులు జరపడానికి తన సంసిద్ధతను తెలియజేసింది. అయితే, ఈ సందర్భంలో బ్రిటన్, అమెరికా ఫ్రాన్సు మున్నగు పాశ్చాత్యరాజ్యాలు. చైనా కలిసి ప్రతిపాదించిన తీర్మానానికి బల్గేరియా తన తీవ్రమైన అసమ్మతిని తెలియజేసింది కూడా.

ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కార్లొస్ రోములో చేసిన ఉపన్యాసాన్ని విమర్శిస్తూ ముష్యూర్ విషిన్‌స్కీ, "పిట్ట కొంచెం. కూత ఘనం అన్నట్టుగా, జనరల్ రోములో చూడడానికి అంత అర్భకుడుగా కనబడుతున్నప్పటికీ ఊరికే వాగి వాగి విపరీతంగా గొడవచెయ్యడంలో అందెవేసిన చెయ్యి" అని అపహసించారు.

అంతట అధ్యక్షుడు ముష్యూర్ స్పాక్ బల్లగుద్ది సంఘంలో ఒక సభ్యుడు మరొకసభ్యునిగురించి ఇట్టి మాటలను అనడానికి తాను అనుమతించజాలనని స్పష్టంచేశారు.

ముష్యూర్ విషిన్‌స్కీ, "జనరల్ రోములోకు మాట్లాడానికి అనుమతి నిచ్చేవకుంలో మీరుఎంతగా బల్లగుద్దినా నన్నుమాత్రం మాట్లాడకుండా నోటికి తాళంవేయలేరు"ని సమాధాన మిచ్చారు.

పాశ్చాత్యరాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానం గ్రీస్‌లో అంతఃకలహాలు చెలరేగడానికి బాధ్యత యావత్తు దాని ఉత్తర సరిహద్దులలోవున్న ఇరుగు పొరుగు రాజ్యాలదే అని ఆరోపిస్తూ, బాల్కన్ రాజ్యాలలో మిత్రరాజ్యసమితి ఇంకా కొంత కాలంవరకు తన ప్రత్యేకవిచారణ సంఘాన్ని పనిచేయించవలసి వున్నదని శిఫార్సు చేస్తున్నది.

గ్రీస్ సమస్యపై తూర్పు, పశ్చిమ రాజ్యాల ప్రతినిధుల మధ్య చాలా సేపు తీవ్ర వాదోప వాదాలు జరిగిన పిమ్మట చర్చ ముగియకుండానే సమావేశం గురువారంనాటికి వాయిదా వేశారు.

పదివేలమంది రష్యన్ సైనికులు

రెడ్ ఆర్మీని విడిచి పశ్చిమ జర్మనీలోకి వచ్చేశారట

బెర్లిన్, నవంబర్ 2—

గతకొంతకాలంలో పదివేలమంది సైనికులు రెడ్ ఆర్మీలో ఉద్యోగాల్ని వదలుకొని, జర్మనీలోని పశ్చిమ ప్రాంతంలోకి వలసవచ్చారని బ్రిటిష్ ప్రాంతంలోని సోషల్ డెమొక్రాటిక్ పార్టీ ప్రధాన కార్యాలయంనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇలాగ ఉద్యోగాల్ని వదలివచ్చినవారిలో 24 మంది జనరల్స్ కూడా వున్నారట. ఆ వార్త వల్ల అయితే, ఇదివరలో వీరిలో బెర్లిన్‌లోని సోవియెట్ సైనిక ప్రధాన కార్యాలయంలో టెక్నికల్ ఏవియేషన్ కమిటీ ప్రధానాధికారి జనరల్ టోకియాఫ్ పేరు తప్ప మిగతావారి పేర్లు ఏమీ ప్రచురించబడలేదు.

బెర్లిన్‌లోని బ్రిటిష్ గూఢచారిశాఖ ఉద్యోగులు ఈ వార్తపై ఎట్టివ్యాఖ్య చెయ్యడానికి నిరాకరించారు. కాని స్టాలిన్‌గ్రాడ్‌లో చుట్టుముట్టబడిన జనరల్ పాలస్ సేనలో ప్రధాన సైన్యాధికారిగా పనిచేసిన జనరల్ స్క్రైబర్ ఫ్రాంక్‌ఫర్ట్‌కు తప్పించుకు వెళ్లాడన్న వార్తను ధ్రువపరిచారు.

నోబెల్ శాంతి బహుమానం

స్టాలిన్ పేరుతోపాటు గాంధీజీ పేరుకూడా సూచించబడినదట

ఆస్లో, నవంబర్ 3—

ఈ ఏడాది నోబెల్‌శాంతి బహుమానానికి సూచించబడిన ఏడు పేర్లలో గాంధీజీ పేరుకూడా వున్నది.

మార్షల్ స్టాలిన్, పోప్, ప్రెసిడెంట్ ట్రూమన్, ఆస్ట్రియా అధ్యక్షుడు కారల్ రెన్నర్, చెక్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బెనిష్ ముష్యూర్ మోలటాఫ్‌ల పేర్లు గాంధీజీ పేరుతో బాటుగా సూచించబడినవి.

అయితే నార్వేజియన్ నోబెల్ సంఘం ఇంకా ఎట్టి నిర్ణయం చెయ్యలేదు.

ఇంగ్లండులో ఎన్నికలు

అనుకున్నదానికంటె ముందే జరగవచ్చునట

లండన్, నవంబర్ 2—

అనేక కారణాలచేత ఇంగ్లండులో జనరల్ ఎన్నికలు 1950 వేసవినాటికంటె చాలాముందుగానే జరగవచ్చునని, బహుశా 1949 సంవత్సరం ముగియకముందే ఈ ఎన్నికలు జరగవచ్చునని అనేకమంది భావిస్తున్నారు.

(4 వ కాలం తరువాయి)

వివరించింది.

సరిహద్దులను దాటి రిపబ్లికన్ భూభాగంలోనికి రహస్యంగా చొరబడిన ప్రవేశించడంద్వారా డచ్ సైనికులే యుద్ధవిరమణ ఒడంబడికను భగ్నం గావించారని నిరూపించడానికి తనవద్ద లిఖితపూర్వకమైన సాక్ష్యం కలదని డాక్టర్ హటా ఈ సందర్భంలో ప్రకటించారు.

చైనా అంతర్యుద్ధం:

పశ్చిమ హోపై రాష్ట్రంపై, ఇన్నర్ మంగోలియాపై కమ్యూనిస్టుల ముట్టడి

నాన్‌కింగ్, నవంబర్ 3—

మంచూరియాలో చైనా ప్రభుత్వసైన్యాలు పూర్తిగా పరాజయం పొందడంతో కమ్యూనిస్టు సైన్యాలు పశ్చిమ హోపై రాష్ట్రంలోను, ఇన్నర్ మంగోలియాలోని సూయువాన్ రాష్ట్రంలోను నేడు దండయాత్రలను ప్రారంభించినవని తెలుస్తున్నది.

ఉత్తర చైనాలో అంతర్యుద్ధ ఫలితాన్ని ఆటో, ఇటో తేల్చివేసే సంకల్పంలో ప్రభుత్వం తలపెటిన మహోద్ధృత యుద్ధం ప్రారంభంకాకముందే ఒకపార్శ్వాన్ని చేరివున్నే ప్రభుత్వసైన్యవాహినిలో గండికొట్టే ఉద్దేశంలోనే కమ్యూనిస్టులు ఈ దండయాత్రలను మొదలు పెట్టారని నేడు ప్రభుత్వపక్ష వర్గాలనుంచి వచ్చిన వార్తలు సూచిస్తున్నవి.

పీపింగ్‌కు నైరుతిదిశగా 270 మైళ్ళలో గల షాన్సీరాష్ట్ర ముఖ్యపట్టణం తైయువాన్‌పై కమ్యూనిస్టులు ముట్టడిని తీవ్రతరం చేయడానికి సిద్ధంగా వున్నందున అచ్చట పరిస్థితి క్లిష్టరూపం ధరించిందని తెలుస్తున్నది.

కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకోవాలని యత్నిస్తున్న హోపై రాష్ట్ర ముఖ్య పట్టణం పావోటింగ్ రక్షణకై ప్రభుత్వం ఇంతకుముందు పంపించివేసిన నాలుగు సైన్యాలను తిరిగి రప్పించవలసివచ్చింది.

ఇన్నర్ మంగోలియాలోని సూయువాన్ రాష్ట్ర రాజధానీనగరం క్వేయిసూయీనగర పరిసర ప్రాంతాలలో సంకుల సమరం జరుగుతున్నదని, ఇక్కడ కమ్యూనిస్టు సేనలు తూర్పు, పశ్చిమ దిశలనుంచి అడక తైరవ్యూహంలో పురోగమించి అప్పుడే నగరపు శివార్లను చేరినవని తెలుస్తున్నది.

అయితే, ప్రభుత్వం క్వేయిసూయీ నగర రక్షణ ఏర్పాట్లను ప్రబలతరం గావించిందని అర్ధాధికార వర్గాలద్వారా వస్తున్న వార్తలు తెలుపుతున్నవి.

కమ్యూనిస్టుల లక్ష్యం

ఉత్తర చైనాలోని కమ్యూనిస్టుసేనాని జనరల్ లిన్‌పియావో చైనా మహాప్రాకారం (గ్రేట్‌వాల్)లో గల షాన్ హైక్వాన్ కనుమపై మెరపు దాడిని జరిపి హోపై రాష్ట్రంపై దండయాత్ర సాగించడానికి ఉద్దేశిస్తున్నాడని పీపింగ్‌లోని సైనిక కార్యాలయ వర్గాలవారు జోస్యం చెబుతున్నారు.

ఈ విధంగా పీపింగ్-టీన్‌ట్సిన్ ప్రాంతానికి ప్రమాదాన్ని కల్పించి కమ్యూనిస్టు సేనాని ఉత్తర చైనాలోని ప్రభుత్వ సేనలకు సప్లయిలు వచ్చేమార్గాన్ని ఛేదించడానికి పూనుకొన్నాడు.

తూర్పు హోపై రాష్ట్రంలో కమ్యూనిస్టు గెరిల్లా దళాల సంచలనం అత్యాధికంగా వున్నదని వార్తలు వస్తున్నవి.

యుద్ధ వ్యూహరచనాచతురుడైన కమ్యూనిస్టుల సర్వసేనాని జనరల్ చూటే ఆధిపత్యంక్రింద పనిచేస్తున్న అనుభవజ్ఞులైన కొద్దిమంది సేనానులే పెద్ద ఎత్తున జరుగుతున్న ఈ కమ్యూనిస్టు దండయాత్రలన్నింటిని కడు లాఘవంతో నడిపిస్తున్నారు.

మంచూరియాలో ఇంకా మిగిలివున్న ప్రభుత్వసేనలు తమ కట్టకడపటి కీలక స్థావరములైన యిన్‌కౌ, హులూటావ్‌లను నేడు ఖాళీచేసి సైదొలగిపోతున్నవని షాంఘైనుంచి ఇంతకుముందుగా వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ప్రభుత్వ సేనలు ముక్డెన్‌నుంచి యిన్‌కౌకు పారిపోవడానికి గల మార్గాన్ని ప్రబలమైన కమ్యూనిస్టు దళాలు ఛేదించినవనికూడా ఈ వార్తలు విశదం చేస్తున్నవి.

"చైనా పతనంతో ఆసియాపై కమ్యూనిస్టు ఆధిపత్యం తథ్యం"

జపాన్ పత్రిక ఆందోళన

టోకియో, నవంబర్ 3—

చైనా ప్రభుత్వ సైన్యాల పూర్తి పరాజయంతో మొత్తం ఆసియా ఖండం అంతటిపైన కమ్యూనిస్టు ఆధిపత్యం తథ్యమని జపాన్ ప్రభుత్వ పక్ష పత్రిక "నిప్పాన్" నేడు ప్రకటించింది.

ఇట్టి పరిస్థితి సంభవమేగనక ఆసియాలో శాంతి భద్రతలు సుస్థిరంగా వుండాలని కోరే ప్రజాస్వామిక రాజ్యాల ప్రజలందరు ఈ సమస్యను సమగ్రంగా ఎదుర్కోవలసి వున్నదని కూడా ఈ పత్రిక హెచ్చరించింది.

"నిప్పాన్" పత్రిక ఇంకా ఇలా వివరించింది: "మంచూరియా కొరియా ద్వీపకల్పంలో ప్రవేశించడానికి ముఖద్వారం వంటిది. ఇనుక ఈ పరిస్థితి జపాన్‌కు విశేషంగా భయంకరమౌతున్నది. మంచూరియా జపాను వక్షస్థలంపైకి గురిపెట్టబడిన బాకువంటిదని కొందరు వర్ణిస్తూ వచ్చారుకూడా.

"జపాన్ ఉత్తరద్వీపం హొక్కైడో, దక్షిణ ద్వీపం క్యూషూలు రెండింటిలో కూడా కమ్యూనిస్టు సంచలనం కానవస్తున్నందున జపాన్ ప్రజలు ఆందోళన చెందుతున్నారు."

మంచూరియాకు అమెరికా తపాలాసర్వీసు రద్దు

వాషింగ్టన్, నవంబర్ 2—

మంచూరియాలో ప్రస్తుతం పరిస్థితి అల్లకల్లోలంగా వున్నదనే కారణంగా అమెరికా తపాలా శాఖ నేటినుంచి అమెరికా నుంచి మంచూరియాకు ఉత్తరాలు, ఇతర తపాలా వస్తువుల రవాణాను తాత్కాలికంగా రద్దుగావించింది. అమెరికానుంచి వస్తున్న ఉత్తరాలను కల్లోలిత ప్రాంతాలకు పంపడానికి సాధ్యంకావడం లేదని షాంఘైలోని అధికారులు అమెరికా ప్రభుత్వానికి తెలియజేశారు.

మార్షల్ చాంగ్‌కై-షేక్ పూర్తి మంత్రివర్గం రాజీనామా

నాన్‌కింగ్, నవంబర్ 3—

చైనా ప్రధాని వాంగ్‌వెన్-హావో సమేతంగా చైనీస్ మంత్రివర్గం నేడు రాజీనామా చేసింది.

నేడు జరిగిన కేంద్ర ప్రభుత్వ కార్యవర్గం (ఎక్జిక్యూటివ్ యూవాన్) సమావేశంలో మంత్రివర్గ సభ్యులు యావన్మంది తమ పదవులకు సమష్టిగా రాజీనామా నివ్వాలని నిశ్చయం జరిగింది.

వ్యక్తిగతంగా తాను ఎట్టివర్యను తీసుకొనదానికి నిశ్చయించుకొన్నా దానితో నిమిత్తం లేకుండా తక్కిన మంత్రు లందరు మాత్రం తమ తమ పదవులను యథాప్రకారం నిర్వహించడమే మంచిదని ప్రధాని విజ్ఞప్తి చేసినప్పటికి కడకు వారందరుకూడా ప్రధానితో పాటు రాజీనామా చేయడానికే నిశ్చయించారు.

ఈ రాజీనామా లేఖను తయారుచేసే పనిని మంత్రి వర్గకార్యాలయంపై పెట్టారు. ఆ లేఖపై మంత్రు లందరు సంతకాలు పెట్టిన పిమ్మట దానిని అధ్యక్షుడు చాంగ్-కై-షేక్‌కు సమర్పిస్తారు.

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్థిక విధానం, కరెన్సీ సంస్కరణలు విఫలమైన కారణంగా తాము రాజీనామా నివ్వదల్చుకొన్నామని ప్రధాని మిస్టర్ వాంగ్. ఆర్థిక మంత్రి మిస్టర్ వాంగ్ యున్-వూ సోమవారంనాడే ప్రకటించారు.

మిస్టర్ వాంగ్ గత మే మాసంలో చైనా అంతటా రాజ్యాంగ పద్ధతీత్యా ఎన్నికలు జరిగిన పిమ్మట తన మంత్రి వర్గాన్ని స్థాపించారు.

ప్రధాని వివరణ

సైన్యపోషణకు అయ్యే వ్యయం నానాటికి విపరీతంగా పెరిగిపోతున్నందున చైనా ఆర్థిక వ్యవస్థ పతనమైపోకుండా నిలవడానికి తనకు సాధ్యంకాలేదని చైనా ప్రధాని నిన్న పార్లమెంటులో విశదం చేశారు. ఒక్క ఆగస్టు మాసంలోనే మంచూరియాలోని తన సైన్యాల నిమిత్తం ప్రభుత్వం 10 కోట్ల యూవాన్‌లను (చైనాలో బంగారు నాణెములు) వ్యయపరచవలసి వచ్చిందని ఈ మొత్తం ప్రభుత్వం తొలి అర్ధ సంవత్సరానికి తయారుచేసిన బడ్జెట్‌లోని వ్యయంలో దాదాపు మూడవవంతు వున్నదనికూడా వివరిస్తూ చైనా ప్రధాని ఇంకా యిలా అన్నాడు;

"కమ్యూనిస్టులు దొరికిన బంగారు, వెండి బులియన్ నంతను అత్యధికమైన ధరలను ఇచ్చి కొనివేస్తూవుండడంకూడా నా కృషికి పెద్ద ప్రతిబంధకంగా పరిణమించింది. దీనివల్ల దేశంలో ముఖ్యంగా అవసర వస్తువుల కొరత యేర్పడి ప్రజలకు కొత్త కరెన్సీలో విశ్వాసం నశించడానికి కారణమైంది.

"ప్రభుత్వం స్వయంగా నడిపిస్తున్న సంస్థలకు పరిశ్రమలకు పెద్దపెద్ద మొత్తాలను సబ్సిడీలుగా యివ్వవలసి రావడం, ధనం మార్కెట్‌లో చలామణికి రాకుండా వ్యక్తులవద్ద విశేషంగా కూడబెట్టబడి వుండడం మున్నగు కారణాలవల్ల ప్రభుత్వం అమలు జరిపిన అత్యవసర ఆర్థికచర్యలు విఫలమైపోక తప్పిందికాదు."

అస్వస్థత కారణంగా చైనా ఆర్థిక మంత్రి మిస్టర్ వాంగ్ యూన్ పార్లమెంటు సమావేశానికి హాజరు కాలేదు. సభకు హాజరు కానందున ఆర్థిక మంత్రి సభ్యుల ఆగ్రహానికి గురిఅయినారు. తన ఆర్థిక విధానాలు విఫలమైనందుననే ఆర్థిక మంత్రి తన బాధ్యతను తప్పించుకోడానికి ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపించారు కూడా.

చైనాలో కమ్యూనిస్టు విజయాలు

పారిస్ వర్గాల ఆసక్తి

పారిస్, నవంబర్ 3—

మంచూరియాలో కమ్యూనిస్టు విజయాలపట్ల ఇక్కడివారు ఎంతో ఆసక్తిని కనపరుస్తున్నారు.

ఈ విషయాలవల్ల ఇండియా రాజకీయాలలో ఎలాంటి మార్పులు వచ్చినా, మార్షల్ చాంగ్, ఒకవేళ చైనాను వదలిపెట్టి రావలసివస్తే, ఆతడు అమెరికాకు వెళ్ళడంకంటే ఇండియాకు వెళ్ళడమే మంచిదని ఇక్కడివారు సూచిస్తున్నారు.

పరిస్థితి పత్రికలలో ప్రచురించబడినంత విషమంగా లేదని ఇక్కడి చైనా అధికార వర్గాలవారు సూచిస్తున్నారు. మార్షల్ చాంగ్‌కై-షేక్ చైనా వదలిపోగలడనే వార్త నిరాధారమనికూడా వీరు అంటున్నారు.

పశ్చిమ బెంగాల్ పరిసర రాష్ట్రాలు తూర్పు బెంగాల్ శరణార్థులలో ఎంతిమందికి ఆశ్రయమివ్వవలసి వుంటుందీ కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించి, త్వరలో తగు విధంగా ఉత్తరువులు జారీ చేయగలదని కాశీనుంచి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నాడు.

ఆటంబాంబు ప్రతీతే...

స్విస్ సైనికులకు ఆత్మరక్షణలో తర్ఫీదు

..., నవంబరు 3—

ఆటంబాంబులవల్ల ఏర్పడగల రేడియో ధార్మిక ... "మృత్యు మేఘాల" దాడిని ఎదుర్కొనడం కోసం స్విస్ సైనికదళాలకు ప్రత్యేక ... శిక్షణ ఇవ్వాలని స్విస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కోసం రెండు ... వెంటిలేటర్లతో ... నిర్మిస్తారట.

ఉత్రెక్ట్ యూనివర్సిటీలో పదార్థ విజ్ఞాన శాస్త్ర ధ్యాపక పీఠం స్థాపనకు మయోర్ భండ్ మహారాజా ఇది వరకు ఇచ్చిన ఎనిమిది లక్షల రూపాయలుకాక, మరి రు. 50 000 ఇస్తున్నట్లు ప్రకటించారని కటక్ వార్త.

ఇండొనీసియా:

డచ్‌వారికి, రిపబ్లికన్లకు త్రైరాజ్య సంఘం విజ్ఞప్తి

యుద్ధవిరమణ ఒడంబడికకు భంగం కలిగించవలదని

బటేవియా, నవంబర్ 3—

ఇండొనీసియా సమస్యపై డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్, రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హటాల మధ్య రేపు అత్యంత ప్రధానమైన సంభాషణలు ప్రారంభంకానున్న సందర్భంలో నేడు త్రైరాజ్య సంఘం యుద్ధ విరమణ ఒడంబడికను అతిరాల పాటించవలసిందని తాను ఉభయపక్షాలకు మరొకసారి విజ్ఞప్తిచేసినట్టు ప్రకటించింది.

యుద్ధ విరమణ ఒడంబడికలో పేర్కొన్న హద్దులను అతిక్రమించి సాయుధ సైనికదళాలు దాటివస్తున్నందుకు. అనవసరమైన అపోహలకు తావిస్తూ ఉభయవర్గాలలోను ఉద్రేకం పెంపొందే విధంగా రేడియోలలో ప్రకటనలు జరుగుతున్నందుకు త్రైరాజ్యసంఘం ముఖ్యంగా ఆందోళన చెందుతున్నదని కూడా ఆ ప్రకటన విశదం చేస్తున్నది.

నేటిరాత్రి పదవినుంచి విరమిస్తున్న డచ్ లెఫ్టినెంట్ గవర్నర్—జనరల్ డాక్టర్ వాన్ మూక్ తన అధికారాలను మాజీ డచ్‌ప్రధాని డాక్టర్ బీల్‌కు అప్పగించారు. గత 350 సంవత్సరాలుగా ఇండొనీసియాపై డచ్‌వారు ఆధిపత్యాన్ని నెరపుతున్నారు. డాక్టర్ వాన్‌మూక్ ఇండొనీసియాలో డచ్ లెఫ్టినెంట్ గవర్నర్-జనరల్ పదవిని నిర్వహించిన వారిలో కడపటివాడు.

ప్రథమ కర్తవ్యం

డాక్టర్ బీల్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చాడు. ఇంతటి నుంచి ఇతడు ఇండొనీసియాలో డచ్ హైకమీషనర్‌గా పనిచేస్తాడు.

ఇతడు ఒక కొత్త ఇండొనీసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధబాంధవ్యాలుకలిగి ఇండొనీసియా అంతటిపైన కంట్రోల్ వహించగల ముగ్గురు సభ్యులుగల సంఘంతోకలిసి పనిచేస్తాడు.

ఈ ప్రభుత్వాన్ని స్థాపించడం డాక్టర్ బీల్ నిర్వర్తించవలసిన ప్రథమ కర్తవ్యాలలో ఒకటి.

డాక్టర్ బీల్ ఇక్కడకురాగానే ఆయనను ఇంటర్వ్యూ చేయడానికి ప్రయత్నించిన విలేఖరులకు డచ్ మిలిటరీ అధికారులు అనుమతిని నిరాకరించినందుకు ఒక డచ్ ప్రభుత్వ ప్రతినిధి నేడు విలేఖరులకు క్షమార్పణ చెప్పాడు.

"ఉద్రిక్త పరిస్థితి ప్రమాదకరంగా పరిణమిస్తున్నది"

డాక్టర్ హటా ప్రకటన

బటేవియా, నవంబర్ 3—

ఇండొనీసియన్ రిపబ్లికన్‌లకు, డచ్‌వారికి మధ్య విభేదాలు మరింత విషమరూపం ధరించాయని రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హటా నేడు ప్రకటించారు.

ప్రస్తుతం పరిస్థితి 1947, జూలై 20 వ తేదీన డచ్‌వారు రిపబ్లిక్‌పైకి తమ సైన్యాలను నడిపించినప్పటి పరిస్థితిని జ్ఞప్తికి తెలుస్తున్నదని డాక్టర్ హటా రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" ప్రతినిధి ఇంటర్వ్యూ చేయగా తెలియజేశారు.

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్‌తో తాను రేపు జరపనున్న సంభాషణల ఫలితంగా ఇంతవరకు క్రమంగా ఉపద్రవకరంగా పరిణమిస్తున్న ఉద్రిక్త పరిస్థితి కొంతవరకు తక్కువ వచ్చునని ఆశిస్తున్నాననికూడా డాక్టర్ హటా తెలియజేశారు.

సెప్టెంబర్ 29, అక్టోబర్ 26 తేదీల మధ్య "డచ్ ప్రాంతంలో శత్రువులతో" 631 సాయుధ సంఘర్షణలు జరిగాయని నేడు డచ్ సైనికకార్యాలయం ప్రకటించింది. వీటిలో రెండు సంఘర్షణలు యుద్ధవిరమణ ఒడంబడికలో పేర్కొన్న సరిహద్దుపట్ల రిపబ్లికన్‌ల వైపునుంచి జరిగిన కాల్పులఫలితంగా సంభవించాయని ఆ ప్రకటన

(మిగతా 1 వ కాలంలో)

అమెరికాయెన్నికలు:

ట్రూమన్ గెలుపు

... అమెరికన్ కాంగ్రెస్ ... వచ్చింది. "ఈ కాంగ్రెస్ ...వది" అని, "అమెరికన్ చరిత్రలో ... రెండవది" అనీ ట్రూమన్ విమర్శిస్తూ వుండేవారు.

ట్రూమన్ ... చెయ్యదలచిన ప్రోగ్రాము, ధరలను కంట్రోలు చెయ్యడానికి తనకు అధికారం, ఇళ్లను నిర్మించడం, నీగ్రోలకు పౌరస్వత్వాలు, మొదలైనవి వున్నాయి.

దక్షిణాదిలో, బస్సులలో జాతివిభేదాన్ని పాటించడంటా ఏర్పాటు తీసుకొనడం, ఫెడరల్ ఎన్నికలలో వోటింగు అధికారాన్ని పొందడానికిముందే పోల్‌టాక్సు విధించడాన్ని రద్దుచెయ్యడం, నీగ్రోలను హింసించడాన్ని ఫెడరల్‌కోర్టువారు విచారణ చేసేనేరంగా పరిగణించడం, ఉద్యోగాలు యివ్వడంలో యజమానులు జాతిమతవిభేదాల్ని పాటించడాన్ని నేరంగా చెయ్యడం మొదలైనవి ట్రూమన్ చట్టాలుగా చెయ్యదలచిన అంశాలు.

అమెరికన్ ప్రెసిడెంటుగిరికి, కాంగ్రెసుసభ్యత్వాలకు జరిగిన ఎన్నికలలో మాత్రమేకాక, రాష్ట్ర ఎన్నికలలో, స్థానికసంఘాల ఎన్నికలలోకూడా డెమొక్రాట్లు విజయంపొందారు.

రిపబ్లికన్‌లను ఓడగొట్టి ఓహియో, మిచిగన్, ఇల్లినోయిస్, కనెక్టికట్, డెలవేర్, ఇండియానా, మోంటానాలలో గవర్నరు పదవులనుకూడా సంపాదించారు.

ఈ ఎన్నికలకు పూర్వం 24 రాష్ట్రాలలో డెమొక్రాట్లు, 24 రాష్ట్రాలలో రిపబ్లికన్‌లు అధికారంలో వున్నారు. ఇప్పుడు 30 రాష్ట్రాలలో డెమొక్రాట్లు అధికారానికి రాగలరు.

ట్రూమన్‌కు కార్మికుల వోట్లు

రిపబ్లికన్ పార్టీవారు 1946 - 1948 మధ్య కాంగ్రెస్‌ను తమ మెజారిటీతో కంట్రోలుచేస్తూ, ధరలు పెరగకుండా అరికట్టడానికేమి, ఇళ్ళ కొరత తీర్చడానికేమి ట్రూమన్ చేసిన ప్రయత్నాలను ప్రతిఘటించడం చేత, ఏ పార్టీకి చెందని వోటర్లుకూడా ట్రూమన్‌కే వోటు చేశారు.

కార్మికుల ప్రయోజనాలకు భంగం కేగల టాఫ్ట్—హార్లీ చట్టాన్ని గవర్నర్ డ్యూయి. రిపబ్లికన్ సభ్యులు బలపరిచారు. ఈ చట్టాన్ని ట్రూమన్, డెమొక్రాట్లు ప్రతిఘటించారు. అందుచేత, అమెరికన్ ట్రేడ్‌యూనియన్ నాయకులందరు ట్రూమన్ విజయం పొందాలని వాంఛించి, విశేషంగా కృషిచేశారు.

హారీ ట్రూమన్ ఇంచుమించు ఒంటిచేతితో రిపబ్లికన్‌లతో పోరాడి గెలిచాడని చెప్పవచ్చు ఆతడు గెలిచాడనడంలో అభినందన సందేశాల వర్షం కురిసింది.

"తను ఓడిపోయినట్లు డ్యూయి ప్రకటించగానే ట్రూమన్ పెద్దనవ్వు నవ్వారు." అని ఆతడి కార్యదర్శి, సహపాఠి అయిన ఛార్లెస్ రాస్ అన్నాడు.

వాలెస్ పట్ల ప్రజానీకానికి అవిశ్వాసం

హెన్రీ వాలెస్‌కు ఇంత తక్కువగా వోట్లు వస్తాయని ఎవరు అనుకోలేదు. దీనినిబట్టి, రష్యాతో అమెరికా సాన్నిహిత్యాన్ని పొసగించుకోవాలనే వాలెస్ ప్రతిపాదనలను అమెరికన్ ప్రజానీకం నిరసిస్తున్నట్లు తేలిందని మొత్తంమీద భావిస్తున్నారు.

పాలస్తీనా సమస్యపై ట్రూమన్ విధానం గురించి న్యూయార్క్‌నగరం వోటర్లు ఏమి భావించి వున్నప్పటికీ, యూదీయులైన అమెరికన్‌లు అందరూ ఆతడికి వ్యతిరేకంగా వోటు చెయ్యలేదని తేలింది. ఎందుకంటే, యూదులందరు ట్రూమన్‌కు వ్యతిరేకంగా వోటుచేసి వుంటే ఆతడికి న్యూయార్కు రాష్ట్రంలో అన్ని వోట్లు వచ్చివుండవు.

వోట్ల వివరాలు

న్యూయార్క్, నవంబర్ 4—

అమెరికన్ ప్రెసిడెంటు ఎన్నికలలో నేటి వుదయం వరకు తేలిన లెక్కలు ఈ క్రింది విధంగా తెల్పుతున్నాయి:

ట్రూమన్	2,15,9.356	వోట్లు
డ్యూయి	1,98,77,162	,,
వాలెస్	9,98,847	,,
థర్మోండ్	8,26,846	,,
మొత్తం	4,32 96.211	,,

ట్రూమన్ గెల్చిన రాష్ట్రాలు ఇవి:

అరిజోనా, అర్కాన్సాస్, కాలిఫోర్నియా, కొలరాడో, ఫ్లారిడా, జార్జియా, ఇడాహో, ఇల్లినోయిస్, ఇయోవా, కెంటకీ, మస్సాచుసెట్స్, మిన్నెసోటా, మిస్సూరి, మోన్టానా, నెవాడా, న్యూమెక్సికో, నార్త్ కెరోలినా, ఓహియో, ఓక్లహామా, రోడ్ ఐలెండ్, టెన్నెసీ, టెక్సాస్, యుటా, వర్జీనియా, వాషింగ్టన్, వెస్ట్‌వర్జీనియా, విస్కాన్సిన్, వ్యోమింగ్.

డ్యూయి గెల్చినరాష్ట్రాలు యివి:

కనెక్టికట్, డెలవేర్, ఇండియానా, కాన్సాస్, మెయిన్, మేరీల్యాండ్, మిచిగన్, నెబ్రాస్కా, న్యూహాంప్‌షైర్, న్యూజెర్సీ, న్యూయార్క్, నార్త్‌డకోటా, ఓరిగన్, పెన్సిల్వేనియా, సౌత్‌డకోటా, వెర్మోంట్.

థర్మోండ్ గెలిచినరాష్ట్రాలు ఇవి:

అలబామా, సౌత్ కెరోలినా, మిసిసిపి, లూసియానా.

ట్రూమన్ గెలవడానికి కారణాలు

గవర్నరు డ్యూయి ఎన్నికలలో విజయం పొందగలడని జోస్యంచెప్పిన గాలప్‌పోల్ అధికారులు నిన్న ట్రూమన్ గెలవడానికి రెండు కారణాలను ప్రకటించారు.

ఒకటి—ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థి వాలెస్‌కు వోట్లు వెయ్యదలచిన కొందరిని ట్రూమన్ తన పక్షంగా త్రిప్పుకోగలిగాడు.

రెండు—ఎవరికి వోటు వెయ్యడమో తుది క్షణంవరకు నిర్ణయించుకోని వారి వోట్లను ట్రూమన్ పొందగలిగాడు.

ఎన్నికలు ప్రారంభమయేవరకు ఎవరికి వోటు వెయ్యడమో నిశ్చయించుకోనివారు 30 లక్షల మంది వున్నారట.

ఇటాలియన్ నౌకా కార్యాలయ ప్రధాని రాజీనామా

రోమ్, నవంబర్ 3—

ఇటాలియన్ నౌకాదళ కార్యాలయ ప్రధాని అడ్మిరల్ ఫ్రాంకో మగ్నేరీ నేటి రాత్రి రాజీనామా యిచ్చారు.

ఇతడు ఒక పుస్తకాన్ని రచించాడనీ, అది అమెరికాలో ప్రచురిత మయిందనీ, దానిలో మగ్నేరీ తన సహచరులను కించ పరుస్తూ చేసిన ఒక ప్రయోగమే ఇతడి రాజీనామాకు కారణమనీ నేడు వెలువడిన మంత్రివర్గ ప్రకటన తెల్పుతున్నది.

పాలస్తీనా యుద్ధం:

అరబ్ స్థావరాలపై యూదుల ముట్టడులు

గాజాపై యూదు విమానం

కెయిరో, నవంబర్ 3—

గాజామీదకు వచ్చిన ఒక యూదీయపక్షాలో కనవిమానాన్ని అరబ్ శతఘ్నులు తరిమివేశాయని ఈజిప్షియన్ యుద్ధ మంత్రివర్గ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

యుద్ధ విరమణ నిబంధనలను యూదులు ఉల్లంఘిస్తున్నారని ఆరోపణచేస్తూ. విలేఖరుల సమావేశంలో ఇతడింకా యిలా అన్నాడు:

"ఎల్ ఫలూజా రంగంలో కొన్ని ఈజిప్షియన్ స్థావరాలపై ముట్టడులు జరిపిన యూదులను తరిమి వేశాము."

నిజాం సంస్థానం ఖాతా

రిజర్వు బ్యాంకి నిబంధనల తొలగింపు

హైదరాబాదు, నవంబరు 2—

గత జులై నెలలో రిజర్వు బ్యాంకి ఆర్డినెన్సు ప్రకారం, స్తంభింపచేయబడిన రిజర్వు బ్యాంకిలోని హైదరాబాదుఖాతాకు రిజర్వులపై గల నిబంధనలు నేడు తొలగింపబడినవని నమ్మకంగా తెలుస్తున్నవి.

హైదరాబాదు బ్యాంకిలలోనూ, ఇండియన్ యూనియన్‌లోని దాని ఏజెన్సీలలోనూ సంస్థానానికి చెందిన మూడుకోట్ల రూపాయలు వున్నవట. ఈ మొత్తాన్నే ఇదివరలో స్తంభింపజేయడం జరిగింది.

వోట్లలో నూటికి 49.5 వంతులు డ్యూయికి రాగలవనీ, నూటికి 44.5 వంతులు ట్రూమన్‌కు రాగలవనీ గాలప్‌పోల్‌వారు తమ తుది జోస్యంగా సోమవారంనాడు ప్రకటించారు.

వివిధ దేశాలలో అభిప్రాయాలు

అమెరికన్ విదేశ విధాన ఆచరణ విలంబనకాదని ఆశ

లండన్, నవంబర్ 3—

ట్రూమన్ విజయం పొందినట్లు తెలిసిన వెంటనే, అమెరికన్ విదేశ విధానాన్ని ఎన్నికల పిమ్మట ఆచరణలో పెట్టడంలో ఎంతమాత్రం విలంబనజరగదని రాజకీయవర్గాలవారు ఆశించారు.

అమెరికన్ విదేశ విధానాన్ని డెమొక్రాట్, రిపబ్లికన్ పార్టీలు రెండూకలిసి నిర్ణయించినదైనప్పటికీ, కొత్త ప్రభుత్వం రాగానే విదేశాలలోని ముఖ్యంగా యూరప్‌లోని అనేకమంది అమెరికన్ ప్రతినిధులస్థానే కొత్తవారు రాగల అవకాశం వున్నదనీ, అందుచేత ప్రస్తుత పరిస్థితులలో ఇందువల్ల అనర్థం కలగగలదనీ వీరు ఆతురత చెందారు.

యూరప్‌కు అమెరికా సహాయం ఇంతకు ముందుకంటె ఎక్కువ సహాయం జరగగలదని యూరపియనులు కూడా ఆశిస్తున్నారు.

విషిన్‌స్కీ వ్యాఖ్యానం

పారిస్, నవంబర్ 4—

జనరల్ అసెంబ్లీలో రష్యన్ ప్రతినిధివర్గ నాయకుడు ఆండ్రీ విషిన్‌స్కీ, ట్రూమన్ గెలుపొందిన వార్త వినగానే చాలా సంతోషించినట్టుగా కనిపించారు.

ట్రూమన్ విజయంపై యిలా అన్నారు:

"ట్రూమన్ గెలుపొందడం ఆశ్చర్యం. ప్రజలు తమకు కావలసిన వానిని ఎన్నుకున్నారు. అమెరికన్ అంతరంగిక వ్యవహారాలపై నేను వ్యాఖ్యానించడం దగదు."

ట్రూమన్‌కు విజయలక్ష్మి పండిట్ అభినందన

హారీట్రూమన్ అమోఘంగా విజయం పొందినందుకు అభినందిస్తున్నానని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

ఇంకా యిలా అన్నది:

"ట్రూమన్ గెలుపొందడంవలన మిత్రరాజ్యసమితి కార్యకలాపాలు ఇక కుంటుపడకుండా జరగగలవు."

ప్రపంచ శాంతిస్థాపనకు ట్రూమన్ విశేషంగా తోడ్పడగలడని ఆశిస్తున్నాననికూడా ఆమె చెప్పింది.

వాల్‌స్ట్రీట్‌లో ధరలతగ్గుదల

రిపబ్లికనులకు విజయం కలగదని అనుకున్న వాల్‌స్ట్రీట్‌లో ఎన్నికల ఫలితం తెలవగానే స్టాక్‌మార్కెట్ ధరలు పడిపోయాయి. ముఖ్యంగా ప్రజాసామాన్యం ఉపయోగించే వస్తువుల ధరలు పడిపోయాయి.

బహుశా, వ్యాపారం సందర్భంగా డెమొక్రాటిక్‌పార్టీవారు కొత్త చట్టాలు వేటినైనా చెయ్యవచ్చునని ధరలు పడిపోయివుంటాయి.

లండన్ మార్కెట్లు

అమెరికన్ ఎన్నికలలో డ్యూయి నెగ్గడం తథ్యమనే గట్టి నమ్మకంతో అమెరికన్ మార్కెట్ల ధరలు మామూలుగానే ప్రారంభమయాయి. కాని, ఉదయం 11 అయేసరికి అనూహ్యమైన ఫలితాలు వస్తుండగా మార్కెట్ ధరలలో స్తంభన యేర్పడింది.

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ సమస్య

ఇవాట్ ప్రతిపాదన

మంత్రివర్గానికి పండిట్ నెహ్రూ నివేదికను సమర్పిస్తాడట

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 3—

కామన్‌వెల్తుతో ఇండియా భావిసంబంధ బాంధవ్యాలను గురించి ఇండియా రాజ్యాంగ పరిషత్తు, బహుశా డిసెంబర్‌లో నిర్ణయించడానికి ముందుగా లండన్‌లో జరిగిన కామన్‌వెల్తు ప్రధానుల సమావేశ వివరాలను గురించి ప్రధాని పండిట్ నెహ్రూ ఇండియామంత్రివర్గానికి ఒక సమగ్రమైన నివేదికను సమర్పిస్తున్నాడు.

కామన్‌వెల్త్ రాజ్యాంగ వ్యవహారాల నిపుణులు చేసిన సూచనలకు సంబంధించి రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణయానికి రావడానికి ముందు నెహ్రూనివేదికపై రాజ్యాంగ పరిషత్తులో ప్రముఖ సభ్యులుకూడా ఇష్టాగోష్ఠిగా చర్చజరుపుతారు. లండన్‌లో రాజ్యాంగ నిపుణులు ఇండియా రిపబ్లిక్‌గా వుండదల్చుకున్నప్పటికీ అది కామన్‌వెల్తులో సభ్యత్వంగాని, సన్నిహిత సంబంధ బాంధవ్యాలుగాని కలిగివుండడానికి ఎట్టి ఆటంకం వుండబోదని విశదంచేశారు.

రాజ్యాంగ వ్యవహారాలలో ఆరితేరిన అనుభవజ్ఞుడని పేరుపొందిన ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇవాట్ ఇండియా రిపబ్లిక్‌గా వుండడానికే నిశ్చయించుకున్నప్పటికీ తన రిపబ్లిక్ ప్రతిపత్తికి భంగంలేకుండా అది కామన్‌వెల్త్‌తో సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కలిగివుండడానికి అనువైన ఒక సూత్రాన్ని రూపొందించాడని తెలుస్తున్నది.

రాజ్యాంగ విధాన రచనా సంఘాధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ రేపు రాజ్యాంగ పరిషత్తులో ఉపన్యసించే టప్పుడు ఈ క్లిష్టసమస్య ప్రసక్తి తేబోడని ఇక్కడ భావిస్తున్నారు.

ఈలోగా ఐర్లెండు తనపై బ్రిటిష్ రాజుకుగల అధిపత్యానికి స్వస్తి చెప్పేనిమిత్తం తన విదేశాంగ వ్యవహారాల చట్టాన్ని రద్దుగావించుకొనడం విషయమై ఒక నిశ్చయానికి రాగలదు. అప్పుడు ఐర్లెండ్ చర్యపై బ్రిటన్‌లోను, ఇతరత్రా ప్రదర్శితమయే వైఖరిని ఆధారంగా చేసుకుని ఇండియా తాను కూడా అటువంటి నిశ్చయాన్నే చేసుకున్నట్లయితే వచ్చే సాధక బాధకాలను గురించి చర్చించుకోవడానికి వీలుకలుగుతుంది. ఏమైనా ఇంత ప్రాధాన్యంగల సమస్యను గురించి కూలంకషంగా సమాలోచించిన పిమ్మటగాని తొందరపడి ఎట్టి నిశ్చయాన్ని చేయకూడదని రాజ్యాంగ పరిషత్తు సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

బెర్లిన్

దిగ్బంధన లేనేలేదని రష్యా సమాచారశాఖ ప్రకటన

బెర్లిన్, నవంబర్ 2—

"బెర్లిన్ దిగ్బంధన లేనేలేదు" అన్న శీర్షిక క్రింద 18 పేజీల మెమొరాండమును సోవియెట్ సమాచారశాఖ తయారుచేసి ప్రకటించింది.

ఒక ఆహారపదార్థాలేగాక, తదితర నిత్యజీవితావసర వస్తువులనుకూడా సోవియెట్ ఆధిపత్యం క్రిందవున్న ప్రాంతం సరఫరాచేస్తున్నట్టు ఇందులో పేర్కొనబడింది.

బెర్లిన్ పశ్చిమ రంగంలోని ప్రాంతాలవారు దొంగతనంలో ఆలయటిస్తూ వుండడంచేత రోజుకు కనీసం 800 టన్నుల ఆహారపదార్థాలైనా రష్యా ఆక్రమణపట్ల నున్న ప్రాంతాలనుంచి దొంగతనంగా ఆ ప్రాంతాలలోనికి చేరవేయబడుతున్నవనికూడా ఈ కరపత్రంలో వివరించబడింది.

విదేశ పత్రికావిలేఖరులకు సహాయం వుండగలదన్న భావంతో ఈ కరపత్రం ముద్రించబడినట్టు వివరిస్తూ బెర్లిన్ నగరానికంతటికీ నిత్యజీవితావసర వస్తువులను సరఫరాచేయడానికి రష్యా అనేకసార్లు ఆమోదించినట్లు రుజువుచేయడానికి నిదర్శనాలు కలవని ఇందులో పేర్కొనబడినవి.

ఈ మెమొరాండంలో సూచించబడిన లెక్కల ప్రకారం ఒక్క ఆహారపదార్థాలను మాత్రమే వస్త్రాలను, బొగ్గును, యంత్రసామగ్రిని, గృహనిర్మాణ సంపత్తినికూడా సోవియెట్ ఆక్రమిత ప్రాంతం సరఫరా చేస్తున్నట్టు తెలుస్తున్నది.

విభజించి పాలించే తమ విధానాలప్రకారం పాశ్చాత్య మిలటరీ ప్రభుత్వాలు బెర్లిన్‌లో వుండడానికి తమకుగల అధికారాన్ని కోలుపోయినవని కూడా ఈ మెమొరాండం పేర్కొన్నది.

బెర్లిన్‌లోని 25 లక్షల ప్రజలకు అనవసరమైన బాధలు కల్పించిన పశ్చిమ రాజ్యాలు బెర్లిన్ నగర పాలనకు తగుశక్తి తమకులేదని నిరూపించుకొన్నవని కూడా ఇందులో విశదీకరించబడింది.

మిల్లుగుడ్డ అమ్మకంపై లాభాలు

మద్రాసు, నవంబర్ 4—

నూలు, మిల్లు గుడ్డ అమ్మకంలో సహకార సంఘాలు, వర్తకులు తీసుకొనదగు లాభాలు గురించి ప్రభుత్వంచేసిన నిర్ణయాలు (ఇవి ఇటీవలనే పత్రికలలో ప్రకటించబడినవి) నవంబర్ 15 వ తేదీనుంచి అమలులోకి రాగలవని చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ తెల్పుతున్నారు.

చెన్నరాష్ట్రానికి ఇనుం కోటా

మద్రాసు, నవంబర్ 4—

ఇండియా ప్రభుత్వం ఐరన్ అండ్ స్టీల్ కంట్రోలర్ 1949 జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు చెన్నరాష్ట్రానికి 400 టన్నుల నుంచి ఇనుం కేటాయించాడు. ఇదివరలో 200 టన్నుల తుక్కు ఇనుం కేటాయించబడింది.

మద్రాస్, నవంబర్ 4—

మద్రాస్ ప్రభుత్వం రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు విశాఖనగరంనుంచి తిరిగివస్తూ నేటిపుదయం చెంగల్పట్టులో దిగి, ఆక్కడనుంచి మీనంబాకం వెళ్ళారు.

మీనంబాకంనుంచి విమానంలో ఢిల్లీకి బయలు దేరి వెళ్ళారు.

దేశ స్వాతంత్ర్య రక్షణలో విద్యార్థులకు సముచిత శిక్షణ

న్యూఢిల్లీలో భారతీయ లలితకళా వస్తుప్రదర్శనం

విద్యాశాఖ మంత్రి కార్యాలయంవారిచే ప్రథమ పర్యాయం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 1—

భారతీయ లలితకళా ప్రదర్శనం న్యూఢిల్లీ గవర్నమెంట్ హౌస్‌లో స్టేట్ రూమ్స్‌లో 1948 నవంబర్ 7 వ తేదీనుంచి డిసెంబర్ 31 వ తేదీ వరకు జరుగుతుంది. విద్యాశాఖ మంత్రి కార్యాలయం, పురాతత్వశాఖల యాజమాన్యాన ఈ ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతున్నది.

ఇండియాలో అమూల్యమైన లలితకళా వస్తువులను ఒకచోట సేకరించి ప్రదర్శించడానికి ఇదే ప్రథమ పర్యాయము.

1947-48 లో లండన్‌తో భారత లలితకళా ప్రదర్శనకు 239 ప్యాకేజీలలో పంపిన వస్తువులు ఢిల్లీకి మళ్లీ వచ్చినవి. ఆ కళావస్తువులను వాటి యజమానులకు వాపస్ చేసే లోపున వాటిని న్యూఢిల్లీలో ప్రదర్శించాలని ఇండియా ప్రభుత్వం వారు అభిలషించారు. తత్ఫలితంగా నేటి అపూర్వ లలితకళా ప్రదర్శనం న్యూఢిల్లీలో ఏర్పాటు చేయబడినది.

ఈ ప్రదర్శనం ప్రీ వ్యూ నేడు ఏర్పాటు చేయబడినది. ఈ ప్రదర్శనంలో శిల్పం, కంచుప్రతిమలు, చిత్రకళ, వస్త్రాలు, ఇతర వర్తకమలు అను అయిదుశాఖలు కలవు. చిత్రకళాశాఖలో 300 చిత్రాలు కలవు.

ఆదివాసుల అభ్యున్నతి

ఢిల్లీ సభ నిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31—

కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన భారతదేశంలోని ఆదివాస సేవకుల సమావేశం ఢిల్లీలో హరిజనకాలనీ గాంధీ ఆశ్రమంలో అక్టోబర్ 24, 25 తేదీలలో జరిగింది. మద్రాసు, బొంబాయి, ఒరిస్సా, అస్సాం, సి. పి యు. పి. బీహారు రాష్ట్రాలనుంచి సుమారు 30 మంది సేవకులు సమావేశానికి హాజరయ్యారు. ఆంధ్ర రాష్ట్ర ఎఱుకల మహాసంఘం తరఫున రామేశ్వరం నాగయ్య, కార్యదర్శి, రాష్ట్ర ఎఱుకల మహాసంఘం, పొన్నా కోటేశ్వరరావు, రాష్ట్ర ఎఱుకల మహాసంఘ కార్యవర్గసభ్యులు ప్రతినిధులుగా సమావేశానికి హాజరైనారు. ఆదివాసులకు చెందిన వారితోబాటు మరిఇద్దరు ముండాజాతి నాయకులుకూడా ఈ సమావేశానికి హాజరు అయ్యారు 24, 25 తేదీలలో మొత్తం మూడు సమావేశాలు జరిగాయి. రెండోనాటి సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదించ బడినవి:

యావద్భారతదేశంలోని ఆదివాసుల సర్వతోముఖాభివృద్ధికై సంస్థాపించబడిన ఈ సంస్థకు "భారతీయ ఆదిజాతి సేవక్ సంఘం" అని పిలవాలని, భారతీయులు ఆదివాసులకు నాగరికపౌరులుగా తోటి ప్రజలలో తలయెత్తుకొని తిరిగేలా చేసి వారిని అన్నివిధాలా అభివృద్ధికి తీసుకురావాలని, ఆదివాసులు యెక్కువగావున్న ప్రాంతాలలో శిక్షణ కేంద్రాలయాలను స్థాపించి, తద్వారా వర్కర్లకు శిక్షణ యిచ్చి ప్రచారాన్ని యినుమడింపజేయాలని, అనుబంధసంఘాలను యొక్కువగా చేర్చుకొని, కేంద్రసంఘం, అనుబంధ సంఘాలు పరస్పర సహాయ, సహకారాలతో పని చేయవలసి వున్నదని, ఆదివాసులకు సంబంధించిన సాహిత్యాన్ని మానుషశాస్త్ర పరిశోధనల ద్వారాను, యితర విధాలా సేకరించి ప్రచురణ చేయాలని, ఆదివాసుల అభివృద్ధికై తగు సలహా, సహాయాలను పొందడాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వాలను అర్థించాలని ఈ సభలో తీర్మానించారు.

ఈ సంస్థకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షులుగను, శ్రీ ఎ. వి. ఠక్కర్‌బాపా, గుహా (ప్రఖ్యాత మానుషశాస్త్ర పరిశోధకులు) గార్లను ఉపాధ్యక్షులుగను, శ్రీ యల్. యమ్. శ్రీకాంత్, వెన్నెలకంటి రాఘవయ్య (మూడవవారిని అధ్యక్షులు నామినేట్ చేయడానికి నిర్ణయించబడింది) గార్లను కార్యదర్శులుగను, డాక్టర్ మోహన్ సింగ్ మెహతాగారిని కోశాధికారిగను, మరి తొమ్మండుగురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవ మోదంతో ఎన్నుకొన్నారు. ఆదివాసులకు సంబంధించిన వారికై కార్యవర్గంలో ఒక స్థానం ప్రత్యేకించబడినట్లుగా కూడా తెలుస్తున్నది.

శ్రీ ఎ. వి. ఠక్కరుబాపా మొదటి సమావేశంలో ప్రతినిధులకు స్వాగతమిస్తూ, సమావేశానికి హాజరైన సేవకులంతా తమతమ స్వస్థలాలను చేరుకొన్నపిదప యినుమడించిన ఉత్సాహం రెట్టింపు పట్టుదలలతో పనిచేయవలసి వున్నదని హెచ్చరించారు.

సమావేశానికి హాజరైన సేవకులు చాలామంది ఆయా ఆదిజాతులలో తాము చేస్తున్న కృషిని గూర్చిన నివేదికలను చదివి వినిపించారు. అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ ఆ నివేదిక లన్నింటిని సావధానంగా విన్నపిదప ఆదివాసుల అభివృద్ధికై జరుగుతున్న కృషిని ప్రశంసిస్తూ, ఈ జాతుల సత్వరాభివృద్ధికి డబ్బు విషయంలో లోటు లేదని, తట్టుదల, చిత్తశుద్ధితో పనిచేయగల ఎక్కువమంది సేవకులు కావలసి వున్నదని, గాంధీజీ స్మారకనిధినుంచి ఈ సంస్థకు ధనసహాయం లభించేటట్లు ప్రయత్నిస్తానని, హిందూ సమాజం అనాదినుంచి ఆదివాసులపైనే ఆధారపడివున్నదని, పై వర్గాలవారు ఈ ప్రజల్ని మొదటినుంచి నిర్లక్ష్యంగా చూస్తూండటంవల్లనే వారు యిట్టిస్థితికి వచ్చారని, సేవకులంతా చిత్తశుద్ధితో కృషిచేసినట్లయితే త్వరలోనే యీ జాతులన్నీ అభివృద్ధికిపస్తాయనిచెప్పి రెండు రోజుల సమావేశాల కృషిని సమీక్షించి కర్తవ్యాన్ని గురించి ప్రబోధించారు. సాయంత్రం 6 గంటలకు సమావేశం జయప్రదంగా ముగిసింది.

1948 నవంబర్ 1 వ తేదీ లగాయతు డెన్మార్క్, ఐస్లాండ్, నార్వే, స్వీడన్, ఫిన్‌లెండ్, చెకోస్లోవాకియాలలో పాకిస్థాన్‌కు టెలిఫోన్ సౌకర్యాలు ఏర్పడినట్లు తిరాపి వార్త.

విశ్వవిద్యాలయాల కర్తవ్యంపై సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్బోధ

అన్ని సంఘాల, అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్ధి ఇండియన్ యూనియన్ లక్ష్యమని వివరణ

నాగపూర్, నవంబర్ 3—

"దీర్ఘ సమరానంతరం మనం సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసే కృషిలో ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించుకొని ప్రభుత్వానికి తోడ్పడేవిధంగా విద్యార్థులకు సముచిత శిక్షణ నివ్వడం ప్రస్తుత సమయంలో భారతీయ విశ్వవిద్యాలయాల పవిత్ర ధర్మం" అంటూ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ నాగపూర్ విశ్వవిద్యాలయంవారు తనకు డాక్టరేట్ బిరుదాన్ని ప్రసాదించిన సందర్భంలో వారికి తన కృతజ్ఞతను తెలియపరుస్తూ ప్రసంగించారు.

సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:

"మనలో ప్రతివ్యక్తి, ప్రస్తుత క్లిష్టసమయంలో తన కర్తవ్యం ఏమిటని ఒక్కక్షణం ఆలోచించాలి సుదీర్ఘమైన సమరానంతరం మనం నిస్సందేహంగా సాధించిన స్వాతంత్ర్యానికి ఎంతవరకు అర్హులము? అని ఆత్మోచించుకోవాలి.

ఇండియా స్వాతంత్ర్యాన్ని సంరక్షించడానికి, జాతిని బలిష్ఠంచెయ్యడానికి ఇండియా ప్రజలు ఇతోధికంగా త్యాగం చెయ్యడానికి సంసిద్ధంగా వుండాలి. విపత్పరంపరలతో కూడిన ఒక ఏడాది గడిచిన తరువాత కాలూనుకొని నిలవగలిగాము. ఇప్పుడు మనం నూతన అవసరాలను సంపాదించుకోవలసివున్నది. ఇప్పుడు మనందరి ప్రధాన కర్తవ్యం ఇదే.

సకల భారతజాతిని బలిష్ఠం చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం చేస్తున్న కృషిలో మనమ్పూర్తిగా తోడ్పడవలసిందని సర్దార్ పటేల్ ఇండియా పౌరులందరికి విజ్ఞప్తిచేశారు.

సుదీర్ఘ సమరానంతరం సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చెయ్యకపోతే భావి సంతతి ప్రజలు మనలను గురించి ఏవిధంగా భావించగలరో మనలో ప్రతివాడు జాగ్రత్తగా ఆలోచించుకోవలసిన తరుణం వచ్చింది.

ఇండియా విశ్వవిద్యాలయాలు శేతలంకమ్యూనిజం, సోషలిజం వగైరా ఆర్థిక సిద్ధాంతాలనుగురించి, శాస్త్రచర్చ చెయ్యడంతో సరిపెట్టకుండా, విశ్వవిద్యాలయంనుంచి ఉత్తీర్ణుడైన ప్రతి విద్యార్థి దేశస్వాతంత్ర్య సంరక్షణ కలాపంలో తన కర్తవ్యాన్ని గురించి తగు విధంగా త్యాగం చెయ్యడానికి సంసిద్ధుడుగా వుండేటట్లు తగు శిక్షణ ప్రణాళికలను పూర్తిగా సంస్కరించుకోవలసివున్నది."

హిందువులు, శిక్కులు, పార్శీలు, ఒక్కరేమిటి ఇండియాలో నివసిస్తున్న వివిధ వర్గాలవారు కలసి సర్దార్ పటేల్‌కు స్వాగతమిచ్చారు. 1947 డిశెంబరులో సర్దార్ పటేల్ ఇదివరకు ఒకసారి నాగపూర్‌కు వచ్చారు. అప్పుడు సి. పి. లో చేరిపోవలసిందిగా 14 మంది చతీస్ గర్ సంస్థానాధిపతులను ప్రోత్సహించడానికై ఆయన నాగపూర్ వచ్చారు.

సి. పి. గవర్నర్ మంగళదాస్ పక్వాసా అతిథ్యాన్ని మన్నించి సర్దార్ పటేల్‌తో ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్లా, మరి ఎనిమిదిమంది మంత్రులు ప్రభుత్వ భవనంలో విందారగించారు.

కార్యశూరుడు

నాగపూర్ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సెలర్ పండిట్ కుంజీలాల్ దూబే నేడు జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవసభలో సర్దార్ పటేల్ శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ ఇలా అన్నారు:

"కార్యశూరుడైన ఈ మహనీయుడు తన శాశ్వతత్వంవల్ల, స్వాతంత్ర్య పోరాటంలో తాను ఎంతటి ప్రజావ్యుద్యమ నిర్మాతయో, పరిపాలన నిర్వహణలోకూడా అంతటి సామర్థ్యంగలవాడని నిరూపించుకున్నాడు."

సర్దార్ పటేల్‌కు గౌరవ డాక్టరేట్ బిరుదాన్ని స్వీకరించవలసిందని అభ్యర్థిస్తూ, వైస్‌ఛాన్సెలర్ ఇలా అన్నారు: "భారత స్వాతంత్ర్య సంపాదనా యత్నంలో, గాంధీజీకి సర్దార్ పటేల్ ఎల్లప్పుడూ కుడిభుజంలా పనిచేశారు. భారతీయ సంస్కృతికి ప్రాచీన చిహ్నమైన అశోక సార్వభౌముని లోహస్తంభంవలె సర్దార్ శీలం సరళమైనది. వన్నెతరుగనిది; నిశ్చలమైనది; అవినీతికి అస్కారంలేనిది. ఉత్తమ పురుషులకు బిరుద ప్రదానం, వైయ్యాకరిగిన అదృష్టం ఏ విశ్వ విద్యాలయానికైనా అతి అరుదుగా లభిస్తూ వుంటుంది."

సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు ఆయన 74 వ జన్మదినోత్సవ సందర్భంలో బిరుదప్రదానం చెయ్యడానికి నాగపూర్ విశ్వవిద్యాలయం ఎంతో గర్విస్తున్నది.

విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ మంగళదాస్ పక్వాసా ఇండియా పౌరులలో ఉత్తముడైన వ్యక్తికి బిరుదప్రదానం చెయ్యడం తనకు ఎంతో ఆనందం కలిగిస్తున్నదని అన్నారు.

నాగపూర్ ప్రజలకు సర్దార్ పటేల్ కొత్త కాదంటూ, 25 సంవత్సరాల క్రితం జండా సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి నిర్ణయించబడిన నాగపూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు సమావేశంలో సర్దార్ పటేల్ కృషిని గురించి మంగళదాస్ పక్వాసా ప్రస్తావించారు. ఆ సత్యాగ్రహోద్యమంలో నేటి జమ్నాలాల్ బజాజ్ కూడా ప్రముఖపాత్ర వహించారని అందువల్ల నాగపూర్‌తో సర్దార్ పటేల్‌కు గల పరిచయం ఈనాటిదికాదని శ్రీ పక్వాసా అన్నారు.

సర్దార్ పటేల్ వంటి శక్తి సంపన్నుడు ప్రభుత్వ సారథిగా వున్నప్పుడు దేశం భవిష్యత్తు మహోజ్వలంగా వుండగలదని శ్రీ పక్వాసా అన్నారు. ఇండియా తాత్కాలిక ప్రధాని ఈ బిరుదాన్ని స్వీకరించినప్పుడు సభాసదులందరు దీర్ఘంగా హర్షధ్వానాలు చేశారు.

సి. పి. గవర్నర్ సర్దార్ పటేల్‌కు గౌరవ బిరుదు ప్రదానంచేస్తూ మీరు యావజ్జీవితమూ మీ ప్రసంగాలలోను, ఇతరత్రా దీనికి అర్హులుగా వుండేటట్లు ప్రవర్తించవలసిన బాధ్యతను మీ మీద పెడుతున్నాను" అన్నారు.

నాగపూర్ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యా శాఖకు చెందిన డీన్, డాక్టర్ ఆఫ్ లాస్ బిరుదాన్ని పొందడానికి సర్దార్ పటేల్ అర్హుడని నాగపూర్ విశ్వవిద్యాలయాధికారులు భావించారని ప్రకటించిన తరువాతనే గవర్నర్ ఈ మాటలు అన్నారు.

సర్దార్ పటేల్ జవాబుచెబుతూ, తాము ఉచితంగా ఇచ్చే బహుమతిని దేనినీ ఇంతవరకు అంగీకరించలేదని, ఈ బిరుదానికి అర్హుడనుగా ప్రవర్తించవలసిందని తన్ను అభ్యర్థించడంలో సి. పి. రాష్ట్రప్రజలు తనపై చూపిన ప్రేమానురాగాలు కారణంగా ఇప్పుడు దీనికి అంగీకరించానని, ఈ బిరుదప్రదానంద్వారా నాగపూర్ విశ్వవిద్యాలయాధికారులు తన తలపై పెద్ద బరువు పెట్టారని అన్నారు. ఈ సందర్భంలో విశ్వవిద్యాలయాధికారులు, ఒక నిర్ణయానికి వచ్చే ముందు ఇది పాత్రోచితంగా వున్నదా అని జాగ్రత్తగా ఆలోచించుకోవలసి వున్నదనికూడా ఆయన అన్నారు. దేవుని దయవల్ల మీఅందరి ఆశీర్వచనంతో నాపైవుంచిన బాధ్యతను నిర్వర్తించగలననే ఆశిస్తున్నాను.

సర్దార్ ప్రసంగం

సర్దార్ పటేల్ 45 నిమిషాలసేపు ప్రసంగించారు. ఆ ప్రసంగంలో ఇండియా సమస్యలను, యుద్ధానంతర ప్రపంచ పరిస్థితులను సింహావలోకనం చేశారు.

సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానాన్ని నాగపూర్ కాంగ్రెసే తొలిసారి ఆమోదించిందని, అక్కడే జండా సత్యాగ్రహం ప్రారంభించడానికి చారిత్రాత్మక తీర్మానం ఆమోదించబడిందని పేర్కొంటూ సర్దార్ పటేల్ ఇలా ప్రసంగించారు:

"నాగపూర్‌కు రాగానే దేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో అనేక ఉజ్జ్వల ఘట్టాలు నాస్మృతిపథంలోకి ఒక్కసారిగా వచ్చినవి, చిరంతన పోరాటం, అగణితత్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించినప్పుడు, ఆ సంపాదించిన స్వాతంత్ర్యానికి మనం ఎంతవరకు అర్హులము అనే ప్రశ్న వేసుకోవడం సహజమే. ఇప్పుడు నాకు ప్రసాదింపబడిన బిరుదానికి అర్హుడనుగా వ్యవహరించవలసిన బాధ్యత నాపై ఎలా వున్నదో, అలాగే మనం సంపాదించుకున్న స్వాతంత్ర్యానికి అర్హులుగా ప్రవర్తించవలసిన బాధ్యత ప్రతిభారతీయుని మీద వున్నది. సంపాదించిన దేశ స్వాతంత్ర్యాన్ని సంరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వ వ్యవహారాలను నిర్వహిస్తున్నవారిదిమాత్రమే అని భావించి మిగతావారు సోమరులుగా చేతులుముడుచుకు కూర్చొనకూడదు. స్వాతంత్ర్యంకోసం మనందరం త్యాగాలుచేశాము. మన త్యాగాలకు ఫలితంగా స్వాతంత్ర్యం లభ్యమైంది. కాని స్వాతంత్ర్యఫలంమాత్రం ఇంకా లభ్యంకావలసివున్నది," సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:

"గత ప్రపంచ మహాయుద్ధం ఫలితంగా ప్రపంచమంతటా నైతిక పతనంకలిగింది, ప్రతిచోట ప్రజలందరూ కొద్దిగానో, గొప్పగానో లాభలకోసమే పాటుపడుతున్నారు.

ఆత్మత్యాగం, స్వార్థత్యాగం, సత్యం, అహింస అనే నాలుగు ఆయుధాలతోటే పోరాడి మనం మన స్వాతంత్ర్య పోరాటంలో గెలిచాము. ప్రపంచ యుద్ధంలో మారణాయుధాలు ఉపయోగింపబడినవి.

సముద్ర మథనానంతరం, విద్వేషహాలాహలం ఈర్ష్య, తలసూపింది. ఈ హాలాహలాన్ని మ్రింగగల మహాత్ముడెవ్వరూ ఇంతవరకు ముందుకు రాలేదు. స్వతంత్ర జాతులుగావున్న వారే దానిని మ్రింగవలసివున్నది. చిరదాస్యంలో మ్రగ్గిపోయిన జాతులు కూడా దాని నుంచి తప్పించుకోజాలవు.

ఏడాది వయస్సువున్న స్వాతంత్ర్య శిశువు దిన దిన ప్రవర్ధమానంగా బలిష్ఠంకావాలంటే, స్వాతంత్ర్య పోరాటంలోకన్న ఇప్పుడే ఇంకా ఎక్కువ త్యాగాలు చెయ్యవలసివున్నవి.

దేశ స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చెయ్యడంలో భవిష్యత్తుకు రూపురేఖలు దిద్దే విశ్వవిద్యాలయాలు. భవిష్యత్తులో బాధ్యతలను నిర్వహించవలసిన విద్యార్థులు ప్రత్యేక పాత్రను నిర్వహించవలసి వున్నది. చిన్నాభిన్నమైన నేటి ప్రపంచంలో మనం సోషలిజం, కమ్యూనిజంవంటి వివాదాస్పదమైన సమస్యలలో చిక్కుకోరాదు. అన్నిటికన్నా ముందుగా, ప్రపంచం పోకడలను పరిశీలిస్తూ, స్థితిగతులను అవగాహన చేసుకుంటూ, మనకోసం ఒక మహావ్యక్తి సాధించిపెట్టిన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకొనకుండా ముందు జాగ్రత్తతో తగు కృషిచెయ్యడమే వీరి కర్తవ్యం. ఈ లక్ష్యాన్ని విస్మరించి, సవికీమాలిన సమస్యలతో తలబ్రద్దలు చేసుకుంటే, ఒక మహా తపస్వి, తపోఫలితంగా సాధించిన తమకోసం సాధించిపెట్టిన స్వాతంత్ర్యాన్ని నిలుపుకోలేని అసమర్థులని భావిచరిత్ర మనలను నిందించవచ్చును. అందువల్ల చిత్తశుద్ధితో స్వాతంత్ర్యంవల్ల మనకు సిద్ధించిన బాధ్యత లేమిటో గుర్తించి తదను గుణ్యంగా వ్యవహరించడమే మనందరి ప్రధాన కర్తవ్యం.

ఈ విశ్వవిద్యాలయమూ, ఆ తరువాత జీవితమనే మహా విశ్వవిద్యాలయం ఇవి రెండూ; స్వాతంత్ర్యసిద్ధివల్ల సంక్రమించిన బాధ్యతలకు అనుగుణంగా వ్యవహరించడానికి నేటి విద్యార్థులకు తగు శిక్షణను ఇవ్వవలసివున్నది. అందువల్ల ఉపాధ్యాయులు, ఆచార్యులు విద్యార్థులు, వీరందరు స్వాతంత్ర్య సంరక్షణకు అర్హమైన శీలాన్ని పెంపొందించుకోడానికి కృషి చెయ్యాలి.

ఒకసారి శిక్షక మనం పూర్తిగా బలపడుకో గలిగితే ఇండియా స్వేచ్ఛగా సంగంలోకిరావచ్చు. ఇండియా స్థానాన్ని మరే దేశమూ ఆక్రమించుకోలేదు. ఆసియా నాయకత్వం ఇప్పుడు ఖాళీగా వున్నది. మనం సుదృఢంగా నిలబడితే, ఇండియా ఇప్పుడు సకల ఆసియా ఖండానికి నాయకత్వం వహించగలదు. ఇందుకు కారణం దేశ విభజన జరిగినా, నైసర్గికంగానేమి, సహజ సంపదతోనేమి ఇండియా ఇప్పటికి గొప్పదేశం కావడమే.

ఇండియా ప్రజలు తమ బాధ్యతలనుగుర్తించి, ఏకాగ్ర చిత్తంతో కర్తవ్య నిర్వహణకు పూనుకుంటే, జాతి జనకుడు ఏర్పరచిన సాంప్రదాయాల ఫలితంగా సహజంగానే ఆసియా ఖండానికి నాయకత్వం వహించగలదు. ఇండియాలో ప్రజలందరూ మన స్వాతంత్ర్యాన్ని ఎలాగ బలపరుచుకోవాలనే ఏకచింతతో, ఏకదీక్షతో అహోరాత్రాలు పాటుపడిన నాడు మనం కలలుకన్న దివ్యభారత దేశాన్ని నిర్మించుకోవడం అచిరకాలంలో నే సుసాధ్యం కాగలదు"

ఒక హెచ్చరిక

అధికార వ్యామోహానికి ఎరకావద్దని సర్దార్ పటేల్ విద్యార్థులందరిని హెచ్చరించారు. వివాదాస్పదమైన విషయాలలో ఇరుకుకొనిపోతే,ఇప్పుడు మన అరచేతిలో వున్న స్వాతంత్ర్యం నేలపాలు కాగలదని కూడా సర్దార్ పటేల్ హెచ్చరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అధికారం కోసం కలహించడానికి ఇది తరుణంకాదు. ఒకవేళ ప్రభుత్వ కార్యకలాపాలలో ఏదె నాలోపంవుంటే, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, ప్రభుత్వంతో జాగరూకతతో వ్యవహరించేటట్లు చెయ్యాలి. అంతేకాని అధికారాన్ని చేజిక్కించుకోడానికి ప్రయత్నించకూడదు. అలాగే విద్వేషభావంతో వ్యవహరించడానికి పూనుకోరాదు.

వారందరూ గాంధీమహాత్ముడు చూపిన త్రోవనే అనుసరించాలి. ఆయన చూపిన సత్యం, ప్రేమ, సహనములబాట వెంటనే అందరూ పయనించాలి ఇండియా ప్రభుత్వం హిందూ సంస్కృతికి విరుద్ధంగా ముస్లిములంటే, ఎక్కువ అభిమానాన్ని ప్రదర్శిస్తున్నదని కొందరు విద్యార్థులకు బోధించారు. పాకిస్థాన్ ఏర్పడినతరువాత, ఏవర్గంవారి సంస్కృతికైనా ప్రమాదకరంగా వుండేటట్లు ఇండియా ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదనడంలో అర్థంలేదు, ఇండియాలో నివసిస్తున్న అన్నివర్గాలవారికి న్యాయాన్ని సమకూర్చడమే ఇండియాప్రభుత్వం అభిమతం. పరస్పర విశ్వాసం పెంపొందేటట్లు ప్రవర్తించవలసిన బాధ్యత ప్రజలదే రహస్యంగా ప్రచారంచెయ్యవలసిన అవసరం ఎవ్వరికీ లేదు. కేవలం పిరికిసందలు మాత్రమే రహస్యంగా ప్రచారానికి పూనుకుంటారు.

దేశాన్ని విదేశీయులు పరిపాలిస్తున్నప్పుడు రహస్యకృషిని సాగిస్తున్నారంటే దానికి కొంత అర్థమున్నది. రాజులు, మహారాజులు సైతం, ఇండియా బలిష్ఠంగావుంటేనే తాముకూడా సురక్షితంగా వుండగలమని గ్రహించారు. దేశం స్వాతంత్ర్యాన్ని సంరక్షించడం ఒక్కటే వారిముందున్న ప్రధానసమస్య. మరే ఇబ్బందిలేకుండా, ప్రజలకు చికాకులేకుండా ఆ పరిధుల్ని సంరక్షించగలది ఇండియా ప్రభుత్వమని గుర్తించి, అందుకోసం వారు ఇండియా ప్రభుత్వంపై ఆధారపడ్డారు. ప్రమాదకరమైన ఇలాంటి దుష్ప్రచారాన్ని మనం ఇక అరికట్టాలి. ఇండియా ప్రభుత్వం ప్రస్తుతంలో అనుసరిస్తున్న విధానం నచ్చనివారు ఈ దేశాన్ని వదలిపెట్టి, స్వేచ్ఛగా ఇతరదేశాలకు వెళ్ళిపోవచ్చును ఇక్కడ నివసించదలచుకున్న వారుమాత్రం ఒకే కుటుంబంలో సభ్యులుగా నివసించడానికి అంగీకరించాలి. తాము మహారాష్ట్రులమని,బెంగాలీలమని,పంజాబీలమని వారు విడివిడిగా భావించరాదు."

భాషా ప్రయుక్త రాష్ట్రాలు

భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్యను ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"మిగత ఇండియాలో అందరికన్న తమది ఒక ప్రత్యేక వర్గంగా భావించుకునే వారందరు భారత జాతీయతను హత్యచేసిన వారన్నమాట. ప్రస్తుత రాష్ట్రాలనుంచి విడిపోదలచుకున్న ప్రజలు తాము విడిపోదలచుకున్నవారితో పరస్పరం సంప్రతించి, శాంతియుతంగా ఒక సమాధాన మార్గాన్ని కుదుర్చుకోవాలి ఈ వ్యవహారాన్నంతా, భ్రాతృభావంతో శాంతియుతంగా, మర్యాదగా పరిష్కరించుకోవాలి.

అలా కాకుండా విద్వేష విషకలుషితమైన వాతావరణాన్ని సృష్టించడానికి పూనుకోవడం అవివేకం. కొందరు బేరార్‌ను, మహావిదర్భగా మార్చాలంటారు.

మహావిదర్భకన్న ఎంతో క్లిష్టమైన హైదరాబాదు సమస్యను పరిష్కరించిన ప్రభుత్వం ఈ సమస్యను కూడా సకాలంలో పరిష్కరించగలదు. ఏప్రశ్నమైన పూర్తిగా మానిపోవాలంటే అంతకు పూర్వం చాలాసార్లు కదిగి కట్లుకట్టవలసివుంటుంది. ఇండియా శిరస్సుపైలేచిన అనేక వ్రణాలను మేము ఎలాగ కుదిర్చామో భవిష్యత్తులో చరిత్రకారుడే నిర్ణయించగలడు.

పరస్పరం సంప్రతించుకోవడం ద్వారా శాంతియుతంగా సమాధానం కుదుర్చుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పుతూ సర్దార్ పటేల్ 12 గంటల నేపటిలో తాను చేసిన సంస్థానాధీశులను ఎలాగ ఒప్పించ గలిగినదీ వివరిస్తూ ఇలా అన్నారు.

"మీకు కావాలంటే, తాము పతకం పెట్టిన ఒకానొకిక పథకాన్ని గురించి ఏమైనా అనుమానాలు వున్నవేమో ఈ సంస్థానాధీశులను అడగవచ్చు, బొంబాయి సమస్య బర్లిన్ సమస్యగా పరిణమింప చేయగలమని ప్రసంగించబడం సిరిపు బుద్ధిని చాటుతుంది. మహా విదర్భరాష్ట్రం ఏర్పడవచ్చు. కాని దేశంలో సంగులు మార్పడంవల్ల కలిగే ప్రయోజనం ఏమీలేదు. ప్రజల జీవిత విధానంలో మార్పులు రాకపోతే స్వాతంత్ర్యానికి అర్థం లేదు. అలాగే ప్రజలకు లాభదాయకంగా కాకపోతే సరిహద్దులు మార్పడంకూడా అంతేకాగలదు. ఇండియా బలిష్ఠమైననాడే ప్రజల జీవితవిధానంలో మార్పు వస్తుంది.

అప్పుడే ప్రతిపక్షం ఏర్పడడానికి అవకాశం వుంటుంది. అంతవరకు మనం పౌరులుగా మన బాధ్యతలను తప్ప వేరే సంగతులను గురించి పట్టించుకోకూడదు."

అనంతరం వైస్‌ఛాన్సెలర్ యూనివర్సిటీ హాలులో చేసినవిందుకు 500 మంది అతిథులు హాజరయ్యారు.

సైనిక వందనం

నాగపూర్ విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ మంగళదాస్ పక్వాసాతోసహా సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయం భవనాలకు వచ్చినప్పుడు నేషనల్ కేడెట్ కోర్ సీనియరుదళం ఆయనకు సైనికవందన సమర్పించింది. 2500 మంది అహూతులు, రెండువేలమంది విద్యార్థులు ఎక్జిక్యూటివ్ కౌన్సిల్, ఎకడమిక కౌన్సిలు సభ్యులు ఈ స్నాతకోత్సవ సభకు హాజరయ్యారు.

ధాన్య సేకరణ

రైతుకు మిగిల్చే ధాన్యం పరిమాణం నాల్గోవంతు హెచ్చింపు

మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు

మద్రాసు, నవంబర్ 4—

ధాన్యసేకరణ సందర్భంలో వ్యవసాయదారులకువిత్తనాలనిమిత్తం, వ్యవసాయపు ఖర్చుల నిమిత్తం వారికి మిగిల్చియిచ్చే ధాన్యం పరిమాణాన్ని నూటికి 25 వంతులు పెంచవలసినదిగా మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేశారు.

ఇదివరలో ధాన్యసేకరణ సందర్భంలో సేకరణ శాఖోద్యోగులు విత్తనాల విషయంలోను వ్యవసాయపు ఖర్చుల విషయంలోను రైతుల అవసరాలను సరిగా గుర్తించలేదని, అందుకు కావలసిన ధాన్యాన్ని రైతులకు మిగల్చలేదనీ పలువురు ఫిర్యాదు చేసినందున ప్రభుత్వంవారు పైవిధంగా ఉత్తరువులు జారీచేశారు. ఇకమీద విత్తనాలకుగానీ, వ్యవసాయపు ఖర్చులకుగానీ రైతులకు కావలసిన ధాన్యాన్ని వారికి మిగిలేలాగ చూడవలసిందని ప్రభుత్వం వారు జిల్లా కలెక్టర్లకు నొక్కి చెప్పారు.

ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాల ద్వారా జరిపించే విషయమై చర్చ

చెన్నరాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలద్వారా ధాన్య సేకరణ జరిపించే విషయమై మద్రాసు ప్రభుత్వం ఆహార శాఖోద్యోగుల ఇటీవల సెక్రటేరియట్‌లో సమావేశమై చర్చలు సాగించారు. సహకార సంఘాల రిజిష్ట్రార్ నిర్ణయానికే ఈ విషయం వదలిపెట్టాలని తుదకు నిశ్చయించబడినట్లు తెలుస్తున్నది.

ముందుగా రామచంద్రపురం కాకినాడ తాలూకాలలో

తూర్పు గోదావరిజిల్లాలో మిగులు ప్రాంతాలైన రామచంద్రపురం, కాకినాడ తాలూకాలలో పరిశోధనార్థం ఇకమీద ధాన్య సేకరణ విధులను ఉత్పత్తి కొనుగోలుదారుల సంఘాలకు అప్పగించవలసిందని సహకార సంఘాల రిజిష్ట్రార్‌కు మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తరువులు జారీచేశారు. ఈ విషయమై ఆహారశాఖోద్యోగుల సమావేశంలో ఇటీవల చర్చించబడినది.

జొన్నల దిగుమతి

వేయిటన్నుల ఆస్ట్రేలియా జొన్నలతో ఒక ఓడ అక్టోబర్ 29 వ తేదీని తూత్తుకుడి చేరింది. ఈ కోటాఅంతా చెన్నరాష్ట్రానికే కేటాయించబడింది.

ఆంధ్రదేశ వయోజన విద్యాబోధక సంఘం స్థాపన

వేటపాలెం, నవంబర్ 1—

ఆంధ్రదేశ వయోజన విద్యాబోధక సంఘం కన్వీనరు శ్రీ బండి నాగేశ్వరరావుగారు యిలా వ్రాస్తున్నారు:

ఆంధ్రదేశంలో వయోజన విద్యావ్యాప్తి గావించు నిమిత్తం మదరాసు ప్రభుత్వంవారిచే తయారుచేయబడిన ప్రణాళిక ప్రకారం ఇప్పటికి గుంటూరు జిల్లా వేటపాలెంలోను, కర్నూలు జిల్లా మహానందిలోను 98 మందికి శిక్షణ యివ్వబడింది. మున్ముందు యీ బోధకులు వయోజన విద్యా కేంద్రాలు నడపు సందర్భంలో కలుగు సమస్యలను పరిష్కరించడానికి వయోజన విద్యాప్రచారం విరివిగా సాగించడానికి ఒక సంఘంగా ఏర్పడడం వుచితమని తలచి, ప్రస్తుతం గుంటూరు జిల్లా వేటపాలెంలో పొందుతున్న వయోజన విద్యాబోధకులు అక్టోబర్ 31 వ తేదీ ఆంధ్రదేశ వయోజన విద్యాగౌరవ డైరెక్టరు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతను సమావేశమై పై సంఘాన్ని స్థాపించుకున్నారు. ఈ సంఘ కార్యనిర్వహణకు ప్రస్తుతం క్రిందివారిని తాత్కాలిక పాలకవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ నర్రావుల వెంకట సుబ్బారావుగారు (ప్రధానోపాధ్యాయులు, గవర్నమెంటు వయోజన విద్యా శిక్షణ కేంద్రము, వేటపాలెం,) కన్వీనరు శ్రీ బండి నాగేశ్వరరావుగారు, సభ్యులు శ్రీ గేరా ప్రేమయ్యగారు, శ్రీ మండవ శ్రీ గౌతము గారు, శ్రీ వేమూరి శ్రీరామమూర్తిగారు, శ్రీ తుపాకుల సుబ్బారావుగారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

అధికార ప్రకటన

వాల్తేరు, నవంబర్ 3—

గడచిన అక్టోబర్‌లో జరిగిన బి. ఎస్. సి. (అగ్రికల్చర్) డిగ్రీపరీక్షలలో (ఆంధ్ర విశ్వవిద్యాలయం) క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

FIRST EXAMINATION

Passed in Agriculture: 1 and 6.
Passed in Botany: 6 7 11 and 15.
Passed in Zoology: 2 4 5 6 8 15 16 and 17.
Passed in Agricultural Engineering (Civil): 2 to 5 9 to 15.

SECOND EXAMINATION

Passed in Agriculture—Plant Husbandry: 18 20 22 27 29 31 32 and 35.
Passed in Agricultural Botany (Crop Botany and Plant Breeding): 18 19 27 33 and 35.
Passed in Agricultural Chemistry (Organic Chemistry and Plant Chemistry): 18 21 24 to 28 30 32 34 to 37 39 and 39-A.
Passed in Agricultural Entomology: 18 22 35 and 37.
Passed in Agricultural Engineering (Mechanical): 18 and 23.

FINAL EXAMINATION

Second class: 40 only.
Passed in Agriculture—Horticulture: 45 and 53.
Passed in Agriculture—Economic and Farm Management: 50 and 54.
Passed in Agriculture—Animal Husbandry and Dairying: 45 53 54 and 57.
Passed in Botany (Plant Pathology): 43 44 46 47 49 52 53 and 54.
Passed in Agricultural Chemistry: 45 46 and 54.
Passed in Animal Hygiene: 42 43 46 51 52 54 55 and 56.

48 నెంబరుగల విద్యార్థిని పరీక్షఫలితం అనంతరం ప్రకటించబడుతుంది.

లా కాలేజి

ఏప్రిల్‌లో వాల్తేరుకుమార్పు

వాల్తేరు, నవంబర్ 3—

ప్రస్తుతం బందరులోవున్న లా కాలేజి వచ్చే యేడాది ఏప్రిల్ నెలలో వాల్తేరుకు మార్చబడుతుందని రిజిష్ట్రార్ ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర కార్మిక మహాసభ

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఏర్పాట్లు

విజయవాడ, నవంబర్ 2—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం విజయవాడలో సర్దార్ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతన అక్టోబర్ 29 వ తేదీన జరిగింది. శ్రీ టి. చిన్నయ్య ప్రధాన కార్యదర్శి, యం. ఎస్. యం. రైల్వేరన్నింగు స్టాఫ్ అసోసియేషన్, శ్రీ ఎస్. పాండురంగారావు, శ్రీ బి. ఎల్. నరసింహారావు అధ్యక్ష కార్యదర్శులు, యం. ఎస్. యం. రైల్వే మెన్సు అసోసియేషన్, శ్రీ కోటగిరి సీతారామస్వామి అధ్యక్షులు, బొబ్బిలి పంచదార మిల్లు కార్మికసంఘం, శ్రీ ప్రగడ కోటయ్య, అధ్యక్షులు చీరాల పొగాకు కంపెనీ కార్మికుల సంఘం, శ్రీ కదలి జానీరాజు కార్యదర్శి ఏలూరు జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్, శ్రీ ఎస్. వి. నాయుడు, శ్రీ శివమూర్తి, శ్రీ ముస్తి సీతారామయ్య మొదలైన ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రథమ మహాసభ ఏర్పాట్లు అనుబంధ సంఘాల కర్తవ్యాలు వ్యవస్థాపనా కార్యక్రమాలగూర్చి సుదీర్ఘ చర్చలు జరిపారు. తర్వాత అనంతరం దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

జయపూర్ కాంగ్రెసు మహాసభాధ్యక్ష పదవికి ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

శ్రీ త్రిపురాన రామదాసుగారు ఉత్తరవిశాఖ జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శిగా ఎన్నుకోబడినందున, ఆర్గనైజింగు కార్యదర్శి పదవికి వారు రాజీనామా యిచ్చినందున, వారి స్థానే శ్రీ కాకరాల కామేశ్వరరావును, కార్యవర్గములోనికి కో-ఆప్టు చేసుకొని ఆర్గనైజింగు కార్యదర్శిగా నియమించారు.

ఆంధ్రరాష్ట్ర కార్మిక మహాసభ డిశంబర్ నెల 4, 5 తేదీలలో ఏలూరులో జరుపుటకున్ను, ఆచార్య రంగాగారిని మహాసభ ప్రారంభకులుగా ఆహ్వానించుటకు నిర్ణయించారు, మహాసభాధ్యక్ష పదవికి ఎన్నికలు జరుపుటకు కార్యక్రమము నిర్ణయించారు.

బర్మాలోని భారతీయులు పడుతున్న యిబ్బందులు వివరిస్తూ, భారతప్రభుత్వం వారు ఒక విచారణ సంఘాన్ని వెంటనే బర్మాపంపి అచ్చటి భారతీయులకు స్థితిగతులను పరిశీలించవలసిందిగా తీర్మానించారు. స్వదేశానికి తిరిగి వస్తున్న బర్మా భారతీయులనుండి కస్టమ్సు డ్యూటీ వసూలు చేయాకూడదని, అట్లు వసూలు చేయుటలో ప్రస్తుతం జరుగుతున్న అధికార్ల దౌర్జన్యాన్ని అరికట్టాలని కూడా ప్రభుత్వమును హెచ్చరించారు.

రాష్ట్ర నియమావళి నచేయుటకు శ్రీ శివమూర్తి, శ్రీ అర్తోటి రత్నం, శ్రీ అముదాల అప్పలస్వామి, శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. కామేశ్వరరావుగార్లతో ఒక ఉపసంఘం నియమించబడింది.

దివితాలూకాలో కమ్యూనిస్టుల రాజీనామాలు

బందరు, నవంబరు 3—

ఈ దిగువ ఉదహరించినవారు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వమునకు రాజీనామాయిచ్చి కాంగ్రెసులో చేరినట్లు తూర్పుకృష్ణా కాంగ్రెసు కార్యదర్శి వ్రాస్తున్నారు.

పర్వతనేని ఉమామహేశ్వరరావు, లింగమనేని గంగయ్య, గజ్జల వెంకట సుబ్బారావు, అకిగోపుల శేషయ్య, మునగాల కోదండ రామయ్య, తేల్ప్రోలు వెంకటస్వామి, నందం సూర్యనారాయణ, కాగితాల వెంకట సుబ్బయ్య, పూతబోయిన సుబ్బారావు, పూతబోయిన రామచంద్రరావు, మాతంగి కోటయ్య, నాదెళ్ల వెంకటరామ కోటయ్య, పరుచూరు వెంకట సుబ్బయ్య, చిన్నం రత్తయ్యగార్లు.

తూర్పు కృష్ణాజిల్లా రైతుకాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశం 6-11-48 వ తేదీ మధ్యాహ్నం బందరుతాలూకా పెదన గ్రామంలో జరుగుతుంది.

BABULINE builds healthy babies

Prescribed by Doctors for over 20 years

SOLD EVERYWHERE

—: స్టాకిస్టులు :—

స్టాండర్డ్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, 130-31, నైనియప్పనాయక వీధి, వి. టి. మద్రాసు.

సివిక్సు

"ఆంధ్ర మెట్రిక్" పరీక్షకు కొత్త శిలబసుననుసరించి తెలుగులో వ్రాయబడినది. వెల రు. 3-0-0. పోస్టేజి వేరు. కాపీలకు త్వరపడుడు.

దొరకుచోటు:

Principal,
Kalodaya Tutorial College,
Brodiepet, Guntur.

సమధికానంద ఆరోగ్యోత్సాహాలు

వైద్యుల ప్రబల సాక్ష్యాధారం

బైల్ బీన్స్‌ను సేవించినవారికి అది సమధికానంద ఆరోగ్యోత్సాహాలు చేకూర్చుతుందని ఇటీవల వైద్యులు సాగించిన ముఖ్యమైన పరిశోధనల ఫలితంగా తేలింది.

బైల్ బీన్స్‌లోని వృక్ష సంబంధమైన పది ఔషధాలు శరీరంలోనుంచి హానికరమైన వస్తువులను పారదోలి, రక్తశుద్ధిచేసి, జీర్ణకోశాన్ని, లివర్‌ను చురుకుపరచి సక్రమస్థితిలో వుంచుతుందని వైద్యులు కనిపెట్టారు. మలబద్ధం, అజీర్ణబాధలు, తలనొప్పి, శక్తిహీనం మున్నగువాటిని బైల్‌బీన్స్ పారదోలుతుంది. ప్రకృతిసిద్ధంగా మీకు ఆరోగ్యం, శరీర పటుత్వం చేకూరడానికి ఇది తోడ్పడుతుంది. నేటినుంచే బైల్ బీన్స్ వాడుక ప్రారంభించండి.



అన్ని మందుల షాపులలోను లభిస్తుంది.

"అమృత్"

చెరుకు గానుగలు

(సతతమన్నవి)

గ్రామ పరిశ్రామికాభివృద్ధియే గ్రామ పునరోద్ధారణ

బెల్జియం స్పాంగులమీద పోతపోసిన మూడు సాలిడ్ స్పెషల్ సెమీ-స్టీలు రోలర్లతో అమర్చబడి, అభివృద్ధి చేయబడిన హారిజాంటల్ రైపు, వసతితో నడుపబడు చెరుకు గానుగలు అమ్మకమునకు తయారగుచున్నవి.

మేము యింకను "అమృత్" చెరుకు గానుగలు 7½ హెచ్. పి. "రస్టన్" 7/8 హెచ్. పి. "కవెంట్రీ విక్టర్" ఆయిలు యింజనులకు జతచేసి సప్లయి చేయగలవారము.

పైన తెలిపిన మిషనులు అన్నిరకములు రెండు మూడు వారముల లోపులో యివ్వగలవారము.

రైతునకు, కొద్ది పారిశ్రామికులకు కావలసినది. కావలసినవారు దిగువ అడ్రసుకు వ్రాయండి:

ఇంటర్ నేషనల్ ట్రేడింగ్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్,

23. ఎర్రబాలుచెట్టివీధి - - మద్రాసు.
తంతివిలాసము Tel.: INTRECOLD.

ఇండియన్ తపాలా, టెలిగ్రాఫ్ డిపార్టుమెంటు

టెండరు నోటీసు

"టెండర్ ఫర్ అన్‌సర్వీసబుల్ స్టోర్సు" అని తెల్పుతూ రిజిష్టరు కవర్లలో సీల్డు టెండర్లు 22-11-48 తేదీ మధ్యాహ్నం 11 గంటలవరకు తీసుకోబడును. 800 తర్రస్తంభాలు, బోల్టులు, నట్లు కలిపి 160. 700 పౌనుల ఇనుప తీగ (మైలు పొడవుకి 600 పౌనులు). 4000 పెంట్ హుక్‌లు కొనవలచినవారు ఈ టెండర్లు పంపాలి. ఇనుపతీగె పెందుర్తి, కొత్తవలస, భీమసింగి మీదుగా గోపాలపట్నంనుంచి విజయనగరంవరకు వెయ్యబడినట్టిది. ఇవి విశాఖపట్నం టెలిగ్రాఫ్ శాఖ సబ్ డివిజనల్ ఆఫీసరు కార్యాలయం ఆవరణలో వున్నాయి. టెండర్లు పంపదలచినవారు వచ్చి వీటిని పరిశీలించుకోవచ్చు. వీటిని కొనిన టెండరుదారుడే స్వంత ఖర్చుపై తీసుకుపోవాలి. 200 రూపాయల ధరావతుతో పంపని టెండర్లు నిరాకరించబడుతాయి. టెలిగ్రాఫ్సుశాఖ డివిజనల్ ఇంజనీరు ఆఫీసులో టెండర్లు 22-11-48వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తెరువబడును. ఏ కారణాలు తెల్పకనే ఏ టెండర్లుగాని, లేదా అన్ని టెండర్లుగాని నిరాకరించబడవచ్చు.

డివిజనల్ ఇంజనీరు టెలిగ్రాఫ్సు,
విశాఖపట్నము డివిజన్.

లేఖలు

అద్దకాలకు విలువ గుడ్డ: టోకు లైసెన్సుల ఆవశ్యకత

అయ్యా,

పామిడి గ్రామము (అనంతపురంజిల్లా) చరిత్రాత్మకముగా గుడ్డల అద్దకమునకు, ప్రింటింగువేయుటకు ప్రసిద్ధి కెక్కినది. రంగరాజులు అనేవారు ఈ వృత్తిమీదనే ఆధారపడివున్నారు. ఈ వృత్తి వీరికి ఎన్నో శతాబ్దములనాటిది.

1944 వ సంవత్సరపు బట్టలకంట్రోల్ ఉత్తరువులో చెన్నరాష్ట్ర టెక్స్‌టైల్ కమీషనర్ వీరికి ప్రత్యేకంగా బట్టల టోకు లైసెన్సులను యిచ్చి ప్రతినెలకు కోటాప్రకారం ఖాదీ, సైను జిల్లా టెక్స్‌టైల్ కంట్రోల్ ఆఫీసర్ ద్వారా సరఫరా అయ్యేలాగున ఏర్పరిచివుండిరి. అయితే బట్టలమీద కంట్రోలు తొలగించినపుడు వీరిస్థితి చాలా దుర్భరమయ్యెను. ప్రస్తుతం ప్రభుత్వంవారు తిరిగి కంట్రోలు విధించినారు వీరి కార్ఖానాలకు కోటా ప్రకారం గుడ్డ సరఫరా అయ్యేలాగున క్రొత్త టెక్స్‌టైల్ విధానంలో నిబంధన చేయడం అవసరమై వున్నది. వీరికి తగుఏర్పాటు చేయకపోతే జీవితం కూరదు.

ప్రభుత్వం వీరి దుస్థితిని పురస్కరించుకొని టోకు లైసెన్సుద్వారా ప్రతినెలా వీరికి మిల్లు సరఫరా అయ్యేలాగున చూడవలసిందిగా కోరుచున్నాను.

పామిడి 1-11-48 ఇట్లు టి. జి. రమణరావు

ఆంధ్ర విశ్వవిద్యాలయ నిర్ణయ విమర్శ

అయ్యా,

ప్రభుత్వమునకు సంబంధించిన ఏ డిపార్టుమెంటులోనైనా మూడు సంవత్సరముల సర్వీసు చేయనిదే బి. ఏ., యం. ఏ. లాంటి డిగ్రీ పరీక్షలకు ప్రయివేటుగా హాజరయ్యే అవకాశంలేదని ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఇటీవల చేసిన నిర్ణయం అంత సమంజసంగా లేదు ఎందువలననగా యస్. ఏ. పరీక్ష ప్యాసయిన విద్యార్థులు ఆర్థిక దుస్థితికి గురిఅగుచున్నవారెందరో వున్నారు. వారు కాలేజీలలో చదువవలెనన్న, కాలేజీలలో చెల్లించవలసిన జీతములకు, కాలేజీలు స్థాపించబడివున్న పట్టణములలో విద్యాభ్యాసముకొరకై నివసించవలెనన్న ఎంతో ధనవ్యయమును భరించవలసియుంటుంది. అసలే తమ సంసారపు ఆర్థిక చిక్కుల నెదుర్కొనలేకున్న బీద విద్యార్థులు పట్టణములలో కాలేజీలలో చదువవలెనన్న అది వారి శాహాత్తుకు పూర్తిగా మించినపని.

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు స్వాతంత్ర్యానంతరం, ప్రయివేటుగా డిగ్రీ పరీక్షలకు హాజరయ్యే అవకాశాన్ని గుర్తించారు. కాని వారు దానికి, ప్రభుత్వమునకు సంబంధించిన ఏ శాఖలలోనైనా మూడు సంవత్సరముల సర్వీసు పూర్తి చేయవలెనన్న నిబంధనను విధించుటచే, ప్రశంసనీయమైన పైసూత్రము కొంతవరకు కళంకపూరితముగాక తప్పినదికాదు. కావున ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఈవిషయాన్ని వెనువెంటనే గుర్తించి, ఉన్నత విద్యాభ్యాసం చేయవలెనని కాంక్షిస్తున్న వేనకువేలు బీదవిద్యార్థులకు నిదవకాశాన్ని కల్పించగలరని నమ్ముచున్నాను.

గుంటూరు, 26-10-1948. ఇట్లు, మన్నవ బాలకృష్ణరావు.

డాక్టరు పట్టాభి జన్మదినోత్సవం

నవంబర్ 24 వ తేదీని

బందరు, నవంబరు 2—

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ సంఘం బందరు ప్రధాన కార్యదర్శి శ్రీ ఏలేశ్వరం కృష్ణమూర్తి గారు ఇలా వ్రాస్తున్నారు.

స్వతంత్ర భారతదేశంలో ప్రథమ అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన మన నాయకులు డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం నవంబర్ 24 వ తేదీన జరుగవలసి వున్నది. సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా, సంస్థాన ప్రజాసీకానికి నాయకత్వం వహించి, వారి విముక్తికి తోడ్పడినవారిలో ప్రముఖులు మన పట్టాభిగారు. వారిసేవ, కార్యదక్షత, పట్టుదల, మేధస్సు, వారిని కాంగ్రెస్ అధ్యక్షపదవి లభించునట్లు చేసినవి. అటి మన నాయకుని జన్మదినోత్సవము పల్లెపల్లెల జరిపించవలసినదిగ కోరుచున్నాను.

ముఖ్య సవరణ

జమీందారీ బిల్లును అసెంబ్లీ ఆమోదించిన సందర్భంలో "జమీందారీల రద్దులో చెన్నరాష్ట్రం ముందు అడుగు" అనే శీర్షికకింద అక్టోబర్ 29 వ తేదీ "ఆంధ్రప్రభ"లో శ్రీ పైడా వెంకటనారాయణగారు నష్టపరిహార సమస్యను గురించి మాట్లాడుతూ "జమీందారులకు నష్టపరిహారంచాలదు" అన్నారని పొరపాటుగా ప్రచురించినందుకు మిక్కిలి చింతిస్తున్నాము. జమీందారులకు ప్రభుత్వం చాలా ఎక్కువ నష్టపరిహారమిస్తున్నదని, అసలు పరిహారమివ్వవలసిన అవసరం నయితంలేదని అసెంబ్లీలో వాదించినవారిలో శ్రీ వెంకటనారాయణగారు ముఖ్యులు. ఈ సవరణను పాఠకులు గమనించకోరుచున్నాము. —సం.

డిటెన్యూల విడుదల

మద్రాసు, నవంబర్ 3—

మద్రాసు ప్రజా శాంతిరక్షణ చట్టం కింద నిర్బంధించబడిన ఎనిమిది మంది డిటెన్యూలను (గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన నలుగురు) విడుదల చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

సమగ్ర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంయుక్త కృషి

"రాయలసీమ నిర్నిబంధంగా విశాలాంధ్రలో చేరిపోవాలి"

రాయలసీమ మహాజన సభకు డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారి తీర్మానం

అనంతపురం, నవంబర్ 2—

మహా మహోపాధ్యాయ, కళాప్రపూర్ణ డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఈ నెల 7వ తేదీ ఆదివారంనాడు అనంతపురంలో జరగబోయే రాయలసీమ మహాజనసభలో చర్చకై ఈ క్రింది తీర్మానాలను పంపినాను. సభకు వచ్చేవారికి అవి ముందుగా తెలిసివుంటే మంచిదని పత్రికలలో ప్రకటిస్తున్నాను. వాటిని ఆమోదించేవారు సభకువచ్చి తమ సమ్మతిని తెలియజేయ గోరుతున్నాను.

తీర్మానములు

1. రాయలసీమ ఆర్థికాభివృద్ధికి కావలసిన సూచనలను చేస్తూ రెండు నెలలలో ఒక నివేదికను పంపుటకు ఒక ఉపసంఘమును ఏర్పాటు చేయడమైనది. (సభ్యుల పేర్లు సభలో నిర్ణయింపబడును)

2. (అ) ధాన్యము ఉత్పత్తిదారులంటే భూభామందు లొక్కరుమాత్రము కారని అభిప్రాయపడుతూ, ప్రజలకందరికీ అందుబాటులో ఉండే ధరలకు ఆహారపదార్థాలు దొరకకుండా భూభామందులున్ను, రైతులున్ను దాచిపెట్టుతూ ఉన్నంతవరకున్ను నిర్బంధ ధాన్యసేకరణ విధానము మానకూడదనిన్నీ, అది ఉన్నంతకాలము బ్లాక్ మార్కెటింగు చేసేవారిని, అట్టివారిని ప్రోత్సహించే అధికారి అధికారేతరులకున్ను ఇప్పటికంటే కఠినశిక్షలు విధించే చట్టమును అమలులో పెట్టవలెననిన్నీ ఈ సభవారు ప్రభుత్వంవారికి సిఫారసు చేస్తున్నారు.

(ఆ) బ్లాక్‌మార్కెటింగు నరికట్టడానికి రాయలసీమ ప్రతిగ్రామంలోను, పట్టణంలోను సంఘాలేర్పడి బ్లాక్‌మార్కెటీర్లను గురించి ప్రభుత్వానికి తెలుపుతూ, అట్టి ఫిర్యాదుల నకళ్లను జిల్లా కలెక్టర్లకు పంపుతూ వుండవలసినదని ఈ సభవారు ప్రజల నుద్బోధిస్తున్నారు.

3. (అ) ఇంతకుముందే దేశమంతటిచేతను అంగీకరింపబడిన భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సూత్రమును ననుసరించి వెంటనే ఆయా భాషాప్రయుక్త రాష్ట్రములను ఏర్పరుపవలసినదని ఇండియా కేంద్ర ప్రభుత్వంవారిని సభవారు కోరుతున్నారు.

(ఆ) ఆంధ్రరాష్ట్రము నేర్పాటు చేసేటప్పుడు సంకుచిత రాష్ట్రముగాక భాషా సూత్రమును సంపూర్ణముగా అన్వయించి విశాలాంధ్ర రాష్ట్రమునే ఏర్పాటు చేయవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

(ఇ) (1) ఏ యితర భాషారాష్ట్రములోని అంతర్భాగములున్ను తమకు ప్రత్యేక హామీలను రక్షణలను ఇచ్చినమీదటనే భాషారాష్ట్రమును నిర్మించవలెనని కోరలేదు కాబట్టి, (2) అట్లు చేసినయెడల ఆ అంతర్భాగములలోని అంతర్భాగములున్ను అటువంటి హామీలను రక్షణను కోరవచ్చును కాబట్టి, (3) అట్టి హామీలను రక్షణలను కోరడము ఆత్మగౌరవమును భంగమును ఆత్మసామర్థ్య విశ్వాసరాహిత్య సూచకమును అవుతుంది గనుకను, రాయలసీమ అటి హామీలను రక్షణలను లేకయే ఆంధ్రరాష్ట్రములో తెలంగాణము మొదలయిన యితరాంధ్ర ప్రాంతములతోటు ఆంధ్రరాష్ట్రములో చేరవలెనని ఈ సభవారు తీర్మానిస్తున్నారు.

నూతన రాష్ట్రపతికి అభినందన పరంపర

బందరులో సభ

బందరు, నవంబర్ 2—

మొన్న సాయంత్రం జాతీయ సేనాసంఘ యాజమాన్యం క్రింద టవునుహాలులో శ్రీ కె. పి. రమణయ్య నాయుడు అధ్యక్షతను డాక్టరు పట్టాభి సీతారామయ్య పంతులుగారు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన సందర్భంలో పెద్ద బహిరంగసభ జరిగింది.

శ్రీ పెనుమత్స లక్ష్మీపతిశాస్త్రిగారు డాక్టర్ గారికి సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించవలెనని భగవానుని ప్రార్థిస్తూ, పట్టాభిగారికి ఓట్లు యిచ్చినవారికి ధన్యవాదాలు సమర్పిస్తూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా అది ఆమోదించబడింది.

ఈ తీర్మానాలను బలపరుస్తూ శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడుగారు ఉపన్యసించారు.

శ్రీయుతులు వాగ్గేయకారరత్న హరినాగభూషణం, హుమాయూన్ సాహెబ్, చిట్టా బాలకృష్ణశాస్త్రి, భాగవతుల రామారావు, కొండరి ఆంజనేయులు, డాక్టర్ కె. వి. ఆర్. శర్మ, గుడిసేవ సుబ్బయ్య మున్నగువారు డాక్టరుగారు భారతదేశమునకు, కాంగ్రెసుకు, సంస్థానప్రజలకు గావించిన అపారసేవనుగురించి ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

శ్రీయుత కోసూరి చంద్రశేఖరరావుగారి వందనాలతో సభ ముగిసింది.

రెవరెండ్ భూషణం మృతి

మదనపల్లి, నవంబర్ 1—

మదనపల్లి, పుంగనూరులలో అమెరికన్ ఆర్కాట్ మిషన్ మతగురువుగా వుండి రిటైర్డు అయిన రెవరెండ్ కె. ఏ. భూషణం నిన్న యిక్కడ హఠాత్తుగా జబ్బుపడి 70 వ యేట పరమపదించారు వీరికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడూ వున్నారు.

నిన్న యిక్కడ క్రైస్తవ దేవాలయంలో జరిగిన సంతాప సభలో రెవరెండ్. ఆర్. జె. కోర్నలింగ్, రెవరెండ్ జె. యం. దేవసహాయం ఆయన సేవను కొనియాడుతూ వుపన్యసించారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

నిడుబ్రోలు

బబ్బు కోటయ్య (ముప్పాళ్ళ వాస్తవ్యుడు) పేటనుంచి దొంగతనంగా గంజాయి తెస్తున్నాడని తెలియగా, ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఉపద్రష్ట జోగారావుగారు ఆ వ్యక్తి దానిని పట్టి, నిడుబ్రోలు స్టేషన్ సమీపంలో బండిలో నుంచి దిగిన కోటయ్య వద్ద వున్న 20 తులాల గంజాయిని పట్టుకొన్నారు. కోటయ్యను అరెస్టుచేసి సబ్ మేజిస్ట్రేటువద్ద హాజరుపెట్టగా, మద్రాసు మద్యపాన నిషేధ చట్టం ప్రకారం అతనికి ఆరువారాలు శిక్షనిచ్చి విధించబడింది.

తాడేరు

గ్రామ రైతు సమావేశం శ్రీ దండు వెంకటరాజుగారి అధ్యక్షతను అక్టోబరు 24 న జరిగినది. నూతన సంవత్సరమునకు అధ్యక్షులుగా శ్రీ చివ్వి వెంకటరెడ్డిగారిని, కార్యదర్శిగా శ్రీ తిరుమల సూరయ్యగారిని, మరి ముగ్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. కుముదవల్లి, నరసింహాపురం, అన్నవరం, కొవ్వాడలలో కూడా శ్రీ వెంకటరాజుగారి అధ్యక్షతకింద రైతుసభలు జరిగాయి. ఆ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శుల, సభ్యుల ఎన్నికలు జరిగాయి.

కమ్మవారిపాలెం

నవంబర్ 1వ తేదీ రాత్రి 8గంటలకు నందిగామ తాలూకా ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టరు శ్రీ అన్నె మృత్యుంజయరావుగారు, తమ సిబ్బందితో కమ్మవారిపాలెంవెళ్ళి, ఆ గ్రామంలోని కిలారు సుబ్బమ్మగారింట్లో సుమారు అయిదు డ్రాముల సారాను పట్టుకొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని నందిగామ తాలూకా కాంగ్రెసు సంఘం కార్యదర్శి దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు వ్రాస్తున్నారు.

పోతవరం

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంతాలూకా పోతవరం గ్రామంలో అక్టోబర్ నెలలో యువజన కాంగ్రెస్ సంఘమును నెలకొల్పి, సదరు సంఘమునకు తోట వెంకట్రావుగారిని అధ్యక్షులుగను, తంగెళ్ళ రామారావుగారిని ఉపాధ్యక్షులుగను, వాగంటి చిదానందమూర్తిగారిని కార్యదర్శిగను, గాజుల అచ్యుతముగారిని సహాయ కార్యదర్శిగను, కొత్త రామసుబ్బారావుగారిని కోశాధికారిగను ఎన్నుకొనడమైనది.

శృంగవృక్షం

అక్టోబర్ 28 వ తేదీరాత్రి 7½ గంటలకు నల్లవ రాజు వెంకటపతిరాజుగారి అధ్యక్షతను గ్రామ రైతుల పౌరుల సమావేశం జరిగింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, శ్రీ గొట్టిముక్కల రామచంద్రరాజు యీ గ్రామ కాంగ్రెసు, యువజన కాంగ్రెసు కార్యాలయాలకు ప్రారంభోత్సవం జరిపారు. రైతుల సాధకబాధకములను గురించి జిల్లారైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కోడూరి రామనాయవర్మగారు ఉపన్యసించారు.

హిందూపురం

హిందూపురంలో 30 వ తేది శనివారం సాయంకాలం ఒక బాలుడు గుర్రపుబండి కింద పడ్డాడు. వెంటనే వానికి స్పృహతప్పింది. స్థానిక ఆసుపత్రిలో చేర్చిన కొన్ని గంటలలోనే ఆ బాలుడు మరణించాడు. బండివానిని పోలీసులు అరెస్టుచేశారు.

చింతలదివి

మద్రాసు మంత్రులు శ్రీ మాధవమీనన్, శ్రీ సీతారామరెడ్డిగారలు ఇటీవల కావలితాలూకా చింతలదీవిలోని క్రిమినల్ సెటిల్‌మెంటును తణిఖీచేసినారు. ఆ సందర్భంలో పౌరులు, కాంగ్రెసునాయకులు మంత్రుల గౌరవార్థం గొప్ప విందు ఏర్పాటుచేశారు.

బేతపూడి

అక్టోబరు 24 న శ్రీ దండు వెంకట్రాజుగారి అధ్యక్షతను గ్రామరైతుల సమావేశం జరుపబడినది. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ నాదెళ్ల అచ్యయ్యగారిని, కార్యదర్శిగా శ్రీ కొట్టి చినసీతారామయ్యగారిని, మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

తాడేపల్లిగూడెం

నిన్న సాయంకాలం తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో తాలూకా హరిజన సేవాసంఘం వారు శ్రీ వెలగల దాలిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై యీ పట్టణంలో హరిజన విద్యార్థులకు ఒక హాస్టలును స్వంతవసతి గృహంతో ఏర్పరచడానికి, దానికి పెంటపాడుతో కూడా ఒక శాఖను నెలకొల్పడానికి తీర్మానించారు. శ్రీ దామోజీపురపు మాధవరావుగారి అధ్యక్షతను పట్టణ హరిజన సంఘం ఏర్పరచబడింది.

పురుషోత్తపురం

ఇచ్ఛాపురం తాలూకా పురుషోత్తపురంలో అక్టోబర్ 24 వ తేదీని ఫిర్కారైతుల సమావేశమై రైతు కాంగ్రెసు సంఘం నెలకొల్పుకొన్నారు. శ్రీ వప్పల తరిణయ్యగారు అధ్యక్షుడుగాను, అశితుంబాదంగారు కార్యదర్శిగను ఎన్నుకోబడ్డారు.

పత్తికొండ

స్థానిక న్యాయవాది శ్రీ యం. రామసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ దోమ వెంకటస్వామి గుప్తగారు అక్టోబరు 31 వ తేదీన అష్టావధానం చేశారు. శ్రీ గుప్తగారికి శ్రీ గుండ్లకొండ హనుమంతరెడ్డిగారు రు. 116 లు యిచ్చి సత్కరించారు.

దొమ్మేరు

క్రిందటినెల 30 వ తేదీన కొవ్వూరుకు నాలుగుమైళ్ళ దూరంలోవున్న దొమ్మేరు గ్రామం వద్ద ఒక చిన్నకారు సిరుకొండ వెంకట్రాపు అనే నాలుగు సంవత్సరాల బాలుని పైనుంచి పోయింది. ఆ బాలుడు మరుసటిరోజున చనిపోయాడు. కారు డ్రైవరు యింతవరకు పట్టుబడలేదు. కొవ్వూరు పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ తరుణంలో రైతులకు ఆర్థిక సహాయం చేయడానికి మద్రాసు ప్రభుత్వం బిల్లు

మద్రాసు, నవంబరు 3—

వ్యవసాయ తరుణంలో డబ్బు కక్కుర్తి కొద్దీ, తన పంటలను రైతు తెగనమ్ముకోవలసిన అగత్యం తీర్చడానికిగాను మద్రాసు ప్రభుత్వంవారు చేయవలసిన ఏర్పాట్ల వివరాలతో నేడు "మద్రాసు గిడ్డంగుల బిల్లు" ప్రకటించబడింది.

వ్యవసాయపు పంటలను నిల్వచేయడానికిగాను రాష్ట్రం అంతటా ప్రత్యేకంగా గిడ్డంగుల ఏర్పాటు చేయబడతవి.

ఈ గిడ్డంగులు ప్రతిప్రాంతంలోను ఏర్పాటు చేయడానికి వీలుగా ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇవ్వాలని, ఆ గిడ్డంగులను శ్రద్ధగా ప్రభుత్వాధికారులు ఎప్పటికప్పుడు పరీక్షించడానికి అవకాశం కలిగించాలని బిల్లు ఉక్తాలలో వివరించబడింది.

రైతులు తమ పంటలను గిడ్డంగులలో నిల్వచేసినప్పుడు ఆ గిడ్డంగి అధికారి ఇచ్చే రసీదును, ఇతరులకు "ట్రాన్స్‌ఫర్" చేయడానికి, తన అవసరాలకు కావలసిన అప్పులను అందుకోవడానికి రైతుకు అవకాశాలు కలిగించబడుతవి. ఈ విధంగా రాష్ట్ర సహకార బ్యాంకులు, ఇతర కో-ఆపరేటివ్ బ్యాంకులు రైతుకు వ్యవసాయ తరుణంలో కావలసిన అప్పులు ఇవ్వడానికి వీలుగా రిజర్వు బ్యాంకివారు ఎక్కువ వడ్డీ లేకుండ కొంత మూలధనం ఇస్తారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా పేర్కొనబడింది.

రైతు తన పంటను గిడ్డంగికి చేర్చాలి. ఇది డిపాజిట్‌గా పరిగణించబడి, ఆ గిడ్డంగి అధికారి నుండి ఒక రసీదు పొందాలి. ఈ రసీదు ప్రకారం గిడ్డంగిలోని పంటను సెక్యూరిటీగా భావించి రైతుకు కావలసిన పెట్టుబడి పెట్టవలసిందని గిడ్డంగిదారు బ్యాంకి అధికారులకు, లేక సహకార సంఘంవారికి ఆ రసీదుమీద "ఎండార్సు" పెట్టవలసి వుంటుంది. ఈ విధంగా రైతుకు కావలసిన ఆర్థిక సహాయం సకాలంలో లభ్యంకాగలదని ప్రభుత్వం భావిస్తున్నది. అంతేగాకుండా రైతు పండిన ఉత్తమమైన ధర రావడానికి కూడా అవకాశంవుంది. ఎందుచేతనంటే అవసరాన్నిబట్టి రైతు తన పంటను ఎక్కువ ధరకు అమ్ముకోవలసిన అవసరంవుండదు గనుక.

రిజర్వు బ్యాంకివారు చేసిన సూచనలప్రకారం మద్రాసు ప్రభుత్వం ఈ బిల్లును తయారుచేసింది. ఇలాంటి బిల్లులు బొంబాయి, సి. పి. లలో చేయబడినవి.

గిడ్డంగులలో భద్రపరచడానికి వీలైన పంటలను వివరిస్తూ బిల్లులో ఒక షెడ్యూలు చేయబడింది దీన్నిబట్టి ఆహారధాన్యాలు, నూనెగింజలు, నార, బెల్లం, పంచదార, బంగాళాదుంపలు వగైరాలు గిడ్డంగిలో రైతు భద్రపరచుకోవచ్చు. ఈ షెడ్యూలును సమయాన్నిబట్టి మార్పుచేయడానికి, ప్రభుత్వానికి అధికారం వుంది.

లైసెన్సులు

ప్రతి గిడ్డంగిదారు లైసెన్సు పొందవలసిన అవసరం వుంది. అయితే వస్తువులను నిల్వచేయడానికి బ్యాంకిగాని, బ్యాంకరుగాని ప్రత్యేక గిడ్డంగులను కలిగివుంటే, అలాంటి వానికి లైసెన్సులు అవసరంలేదు: బ్యాంకుల వాణిజ్య వ్యవహారాలకు భంగం కలగకుండా వుండటానికి ఈ మినహాయింపు చేయబడింది.

లైసెన్సు పొందటానికి ముందు గిడ్డంగిదారు కొన్ని షరతులకు అంగీకరించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గిడ్డంగి ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. నిర్ణీత కాలానికి మాత్రమే లైసెన్సు ఇవ్వబడుతుంది.

గిడ్డంగిలో నిల్వచేయబడిన పంటలకు ఎలాంటి నష్టం కలగకుండా గిడ్డంగిదారు తగిన జాగ్రత్తలు తీసుకోవలసివుంటుంది. ఏ రైతు పంటను ఆ రైతుకు ప్రత్యేకంగా భద్రపరచాలి. సరుకు చెడిపోతున్న సందర్భంలో రైతుకు గిడ్డంగిదారు రిజిస్టర్ నోటీసు ఇవ్వాలి. సకాలానికి ఆ రైతు తన సరుకుని విడుదల చేయనప్పుడు బహిరంగంగా వేలం వేయవచ్చును.

గిడ్డంగిలో నిల్వచేయబడిన పంటలలో కొన్నిరకాలను గిడ్డంగిదారు ఇన్సూర్ చేయవలసి వుంటుందికూడా. గిడ్డంగిదారుమాత్రం డబ్బు అప్పు ఇవ్వడం వగైరా చేయడానికి వీలులేదు. కాని సహకార సంఘాలకు ఈ అవకాశం ఇవ్వబడింది.

గిడ్డంగులవద్దగల కొలతలు, తూనికలు, సరుకు నాణ్యం చూసేవారికి కూడా లైసెన్సులు ఇవ్వబడతవి. గిడ్డంగులను ప్రభుత్వాధికారులు పరీక్షించడానికి అధికారం కలగచేయబడింది.

ఈ బిల్లుకు సంబంధించిన వివాదాలను పరిశీలించి తీర్పులు చెప్పడానికి కొందరు డైరెక్టర్లతో ఒక బోర్డును ప్రభుత్వం నియమిస్తుంది.

బిల్లు నిబంధనలు ధిక్కరించినవారికి ఒక సంవత్సరం శిక్ష, జరిమానా, విధించడానికికూడా ఏలు కలిగించబడింది.

బిల్లును అమలుపరచడంలో అవసరాన్నిబట్టి రూల్సు తయారుచేయడానికికూడా ప్రభుత్వానికి అధికారం వుంటుంది.

మద్రాస్ కార్పొరేషన్‌కు ఋణాలు

ప్రభుత్వం ఉదారంగా మంజూరు చేయాలని కమిషనర్ నివేదిక

మద్రాస్, నవంబర్ 3—

"అనేక ప్రజాశిక్షలు అమలులోకి రాకపోవడం ధనాభావమే ప్రధాన కారణం. తన ఆదాయాన్నే నమ్ముకొని కార్పొరేషన్ పెద్ద కార్యక్రమాలను పూనుకోలేదు. కార్పొరేషన్ ఋణభారం తీర్చుకొనగల స్థితికి వచ్చేవరకు దాని అవసరాలను గమనించి ప్రభుత్వం ఉదారంగా ఋణప్రదానం చేయాలి. లేని పక్షంలో కార్పొరేషన్ ఎటి అభివృద్ధిని సాధించలేదు." అని మద్రాస్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి. నరసింహంగారు 1947—1948 సంవత్సరాలకు పౌరపరిపాలన గురించి తయారుచేసిన నివేదికలో పేర్కొన్నారు.

కార్పొరేషన్ ఆదాయం, వ్యయం కూడా పెరిగిపోయిందని నివేదికలో తెల్పబడింది.

1946-47 సంవత్సరాలలో కార్పొరేషన్ ఆదాయం రు. 1,35,02,000 లు. 47-48 సంవత్సరాలలో రు. 1,55,07,000 లు.

వ్యయం 1946-47 సంవత్సరాలలో రు. 1,41,37,000, 47-48 సంవత్సరాలలో రు. 1,60,84,000 లు.

1947-48 సంవత్సరాలలో ప్రాథమిక విద్యావ్యాప్తి విశేషంగా జరిగిందని స్కూలు పిల్లల సంఖ్య నానాటికీ హెచ్చిపోతున్నదని నివేదికలో పేర్కొనబడింది. డబ్బు, యోగ్యతలుకల ఉపాధ్యాయులు, భవనాలు కొరవడినప్పటికీ దాదాపు 50,000 మంది పిల్లలు కార్పొరేషన్ స్కూల్సులో విద్య నభ్యసిస్తున్నారని వివరించబడింది. కార్పొరేషన్ స్కూల్సులో వ్యాయామ శిక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపబడుతున్నదట. ప్రస్తుతం 10 వయోజన విద్యాకేంద్రాలను కార్పొరేషన్ నిర్వహిస్తున్నది.

నీటి సరఫరా ఎక్కువచేయడానికేమి, రోడ్లను అభివృద్ధిపరచడంలోనేమి, విద్యుచ్ఛక్తి సౌకర్యాలను వృద్ధి చేయడంలోనేమి, కార్మికుల, మధ్యతరగతి ప్రజల ఉపయోగార్థం వసతి గృహాలు, నిర్మించడంలోనేమి కార్పొరేషన్ జరిపిన అవిరళకృషిని వివరించి చెన్నపురి జనాభా విశేషంగా పెరిగిపోవడంతో, శివార్లను కూడా చెన్నపురిలో కలిపివేయడంతో కార్పొరేషన్ బాధ్యతలు గురుతరమైనవని, ఆరోగ్యరక్షణకుఅందరికి అన్ని సౌకర్యాలు కలుగచేయడానికి కార్పొరేషన్‌కు తగినంతగా మూలధనం అవసరమై వున్నదని నివేదికలో వివరించబడింది.

ఆరోగ్యశాఖ నివేదిక

మద్రాసు, నవంబర్ 3—

చెన్నపురిలో 1947 లో 29,979 మంది మరణించగా 40,753 మంది జన్మించినారని కార్పొరేషన్ ఆరోగ్యశాఖ వార్షిక నివేదికలో తెల్పబడింది.

నగరంలోని శుభ్రతలను వృద్ధిచేయడానికి ఆరోగ్యశాఖ శాయశక్తులా కృషి చేసిందనికూడా పేర్కొనబడింది.

గడచిన సంవత్సరంలో కొత్తగా మూడు శిశుసంరక్షణ కేంద్రాలు నెలకొల్పబడినవని, కార్మికులైన స్త్రీలకు సహాయంగా బ్రాడ్వేలో ఒక "క్రెచ్" ఏర్పాటుచేయబడిందని నివేదికవల్ల తెలుస్తున్నది.

లక్నోలో ప్రఖ్యాత ఆంధ్ర పండితుడు

శ్రీ మాణిక్యశాస్త్రిగారి ఉపన్యాసాలు

లక్నో, నవంబర్ 3—

ఆంధ్రదేశపు ప్రఖ్యాత సంస్కృత పండితులు న్యాయ వేదాంతాచార్య పండిత మాణిక్యశాస్త్రిగారు ఇటీవల దర్భాంగలో జరిగిన ప్రాచ్య విజ్ఞానవేత్తల మహాసభకు హాజరై అక్కడనుంచి లక్నో వచ్చారు. ఇక్కడ వీరు యు. పి. విద్యాశాఖ మంత్రి శ్రీ సంపూర్ణానంద్‌ను కలుసుకొని ఆయనతో ప్రాచీన భారతావనిలో సంస్కృత విద్యావిధాన సంప్రదాయాలను గురించి, నాటి సంప్రదాయాలలో ముఖ్యమైనవాటిని నేటి సంస్కృత విద్యావిధానంలో ప్రవేశపెట్టడంవల్ల చేకూరగల లాభాలను గురించి ఇష్టాగోష్ఠిగా చర్చించారు. పాట్నా సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ రామ్ అగ్రవాండే కూడా ఈ చర్చలో పాల్గొన్నారు.

ఇంతకు ముందురోజున శ్రీ శాస్త్రిగారు భారతీయ తత్వశాస్త్రభాగాలైన దర్శనాలను గురించి సంస్కృతంలో ఉపన్యసించారు. ఈ సభకు పండిట్ సుఖ్‌దేవ్ బేహారీ మిశ్ర, పండిట్ వెంకటేశనారాయణ్ తివారీ ఎమ్. ఎల్. ఎ., డాక్టర్ వి. ఎస్. రామ్, శ్రీ ఎమ్. చలపతిరావు, ప్రిన్సిపాల్ కాంచనలత సబేర్వాల్, అశోకాజీ ప్రభృతులు హాజరైనారు. ఆ మరునాటిసాయంకాలం శ్రీ శాస్త్రిగారు లక్నో విశ్వవిద్యాలయం సంస్కృత ప్రధానాధ్యాపకుడు ప్రొఫెసర్ కె. ఎన్. అయ్యర్ ఆహ్వానంపై విశ్వవిద్యాలయపు సంస్కృత జ్ఞానవర్ధనీ సభాసమావేశంలో వివిధ మతాలకు సంబంధించిన ఆస్తిక, నాస్తిక సిద్ధాంతాల విశిష్టతలను గురించి సంస్కృతంలో విపులంగా ఉపన్యసించారు.

పండిత మాణిక్యశాస్త్రిగారు అయోధ్య, ప్రయాగల మీదుగా ఇక్కడనుంచి దక్షిణాపథానికి బయలుదేరి వెళ్లారు.

ఏలూరుతాలూకా రైతుకాంగ్రెస్

ఏలూరు, నవంబర్ 2—

ఈనెల 6 వ తేదీని జరగడానికి ఏర్పాటుచేయబడిన ఏలూరుతాలూకా రైతు కాంగ్రెస్ సమావేశం తుఫాను కారణంగా వాయిదా వేయబడిందని, సమావేశం తిరిగి ఎప్పుడు జరిగేది మునుముందు ప్రకటించబడగలదని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొమ్మిరెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు వ్రాస్తున్నారు.

"ఢిల్లీ" యుద్ధనౌక

చెన్నపురి ఆగమనం సందర్భంలో సన్మానాలు

మద్రాసు, నవంబర్ 3—

హెచ్. ఎమ్. ఐ. యస్. "ఢిల్లీ" (యుద్ధనౌక) నవంబర్ 5 వ తేదీ ఉదయం 10 గంటలకు మద్రాస్ హార్బర్ చేరనున్నది. ఈ నౌకతో వస్తున్న రాయల్ భారత నౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్, నౌకాదళానికి చెందిన ఆఫీసర్సు, రేటింగ్స్‌కు ఘనమైన స్వాగతం యిచ్చే సందర్భంలో యిక్కడ విపుల సన్మానాలు జరుగుతున్నవి. యుద్ధనౌక మద్రాస్ హార్బర్‌లో ఆరు రోజులు వున్న పిమ్మట నవంబర్ 10 వ తేదీని విశాఖపట్నానికి వెళ్ళగలదు. ఈ నౌకలో హెచ్. ఎమ్. ఐ. యస్. "కృష్ణ" హెచ్. ఎమ్. ఐ. యస్. "నర్బదా" అనే రెండు చిన్న నౌకలుకూడా కలవు.

చెన్నపురిచేరగానే రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్, మద్రాసు గవర్నర్‌ను, ప్రధాని, మేయర్‌ను కలుసుకొనగలడని, ఆ పిమ్మట అదేరోజున వారు ముగ్గురు రియర్ అడ్మిరల్‌ను నౌకమీద కలుసుకొనగలరని తెలుస్తున్నది.

రేటింగ్స్‌కు, ఆఫీసర్సుకు సన్మానం చేయడానికి పెక్కు సంఘాలు మేయర్, రక్షణదళాలు సన్మానాలు చేసినవి, నృత్యగాన ప్రదర్శనాలకు కూడా ఏర్పాట్లు చేయబడినవి.

నవంబర్ ఆరవ తేదీని ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు, తిరిగి మధ్యాహ్నం 2-30 నుంచి సాయంకాలం 4-30 గంటలవరకు నౌకలను ప్రజలు చూడవచ్చు. నవంబర్ ఏడవ తేదీని ఆహ్వానాలుచేరిన స్త్రీలుమాత్రం చూడవచ్చు ఆ మరుసటిరోజు స్కూలు పిల్లలు సందర్శించడానికి ఏర్పాట్లు చేయబడుతవి.

హెచ్. ఎమ్. ఐ. యస్. ఢిల్లీకి కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ హెచ్. ఎమ్. ఎస్. బ్రౌన్, సెకండ్ ఆఫీసర్ కమాండర్ కఠారి (మద్రాస్).

మూడు నౌకలలోను మొత్తం 84 మంది ఆఫీసర్సు, 1150 మంది రేటింగ్స్ వస్తున్నారు.

రాయలసీమ ఉత్పత్తిదారుల సమావేశం

అనంతపురంలో నవంబరు రెండవవారంలో

న్యూఢిల్లీ, అక్టోబర్ 30—

ఆంధ్రరైతు కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారి క్రిందిప్రకటన చేశారు:—

"కంట్రోలుతిరిగి ప్రవేశపెట్టటచే, వ్యవసాయకుల నెదుర్కొనుచున్న సమస్యలను చర్చించి, రైతురక్షణకు కావలసిన మార్పులను సూచించుటకు, అధికాహారోత్పత్తికి తగువసతులను కోరుటకు ఆహారధాన్యాలకు న్యాయమైన ధరల వివ్యాసానికి తగిన ఆందోళన చేయుటకు వ్యవసాయ పనిముట్లు కంట్రోలురేట్లకు లభింపచేయుటకు, పంపిణీలో జరుగవలసిన మార్పులను సూచించుటకు, రాయలసీమ ఉత్పత్తిదారుల మహాసభ నవంబర్ 2 వ వారంలో, అనంతపురంలో జరుగును. శ్రీ కందుల ఓబులరెడ్డిగారు అధ్యక్షత వహింతురు. శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభిస్తారు."

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ గుంటూరు జిల్లా మాచవరం గ్రామంలో నవంబరు 14 వ తేదీన జరుగుతుంది.

[illegible]

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 4—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం చిల్లరధర	78 10-6
పాట్లా బంగారం	114 8-0
మూడా బంగారం	112 4-0
వెండి వందతులాలు	177-0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు కొత్తది బజారు ధర	148-0-0	149-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)		307-8-0

ఆముదం

500 పౌన్లు) బారువ	337-0-0	340-0-0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	107-0-9	108-8-9
(25 పౌనులు) తెల్ల చక్కెర		13-0-0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల డబ్బి 1కి	30-12-9	31-4-9
(2 అందరు) "పుయ్యూరు"		112 0-0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 3—

నేటి ఓపెనింగు	31.25
నేటి ముగింపు	31.11

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస శుద్ధ పంచమి శుక్రవారం నవంబర్ 5-వ తేదీ

పంచమి తెల్లవారి 5-54 గంటలవరకు
మూల నక్షత్రం సాయంత్రం 4-37 గంటలవరకు
వర్జ్యం: పగలు 2-59 నుంచి 4-37 గంటలవరకు
తిరిగి రాత్రి 2-50 నుంచి 4-32 గంటలవరకు

మద్రాసు రేడియో

శనివారం, నవంబర్ 6

211 మీటర్లలో: ఉదయం 7-0 స్వాగతం, 7-10 రికార్డులు, 7-30 ఆల్. వి. ధనం (గాత్రం). 8-15 టాకీగీతాలు (రికార్డులు). 8-30 బాలానందం" (పిల్లలకు తెలుగులో కార్యక్రమం). మధ్యాహ్నం 1-0 మహిళామండలి. 1-40 ఫిలిం పాటలు (రికార్డులు). 2-5 మురళి (నిలయ విద్వాంసుడు.) సాయంకాలం 5-0 శిష్టు శ్రీరామశాస్త్రి (గాత్రం). 6-20 ఎస్. జయలక్ష్మి (గాత్రం). రాత్రి 7-0 ఎన్. ఎల్. గానసరస్వతి (వీణ). 7-15 రికార్డులు.

60.98 మీటర్లలో: సాయంకాలం 6-30 గ్రామస్థుల కార్యక్రమం (తెలుగు). 7-30 నూతన భారత రాజ్యాంగ విధానము: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల పరస్పర సహకార సంబంధం: శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు (మద్రాసు ఆర్థికశాఖామంత్రి.)

ఆంధ్రరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల మహాసభ దక్షిణ విశాఖజిల్లా అనకాపల్లిలో నవంబరు 12 వ తేదీన జరుగుతుంది.

ప్రతినిధులు కావలెను

జీవిత, అగ్ని, మోటార్, తదితరమైన సకల భీమా వ్యవహారములలోనూ, మా కంపెనీకి బళ్లారి, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రాతినిధ్యం వహించగలవారు దరఖాస్తులు పంపవచ్చును. సరియైన వ్యక్తులకు అభివృద్ధికి సదవకాశము.

హెడ్ ఆఫీసు ఆఫీసర్లు ఆయా ప్రదేశములలో దరఖాస్తు దాతులను ఇంటర్వ్యూ చేయుటకై 1948 నవంబర్ మూడవ వారములో పర్యటన చేసెదరు.

ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
బ్రాంచి మేనేజర్:
ది పృథ్వీ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హనుమంత విలాస్, కృష్ణమాచారి రోడ్, బళ్లారి

ఏజెంట్లు: మెసర్సు సీతారాము జనరల్ స్టోర్సు ఏజెన్సీస్, బెజవాడ. శ్రీ గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ. మెసర్సు రాజన్ డ్రగ్ స్టోర్సు, మద్రాసు.

నిజాం సంస్థానంతో జరిగిన యథారీతి ఒడంబడిక పొడిగింపు సంభవము

హైదరాబాదు, నవంబర్ 3—

ఇండియా-హైదరాబాదులమధ్య ఇదివరలో జరిగిన యథారీతి ఒడంబడిక నవంబరు 30 వ తేదీతో రద్దు అవుతుంది: అయితే, హైదరాబాదు రాజ్యాంగపరిషత్తు సమావేశమై, ఇండియన్ యూనియన్‌తో తనకు వుండవలసిన సంబంధాలను నిర్ణయించుకొనేవరకు, అవసరమైన కొద్దిపాటి సవరణలతో ఈ ఒడంబడిక కాలపరిమితి పొడిగింపబడవచ్చునని తెలుస్తున్నది.

ఈ మధ్యను హైదరాబాదులో జరిగిన ఒక సమావేశంలో ప్రభుత్వాధికారులు ఈ విషయాన్ని గురించి ముఖ్యంగా సంప్రతింపులు జరుపుతున్నారట. యథారీతి ఒడంబడిక రద్దుకాగానే హైదరాబాదు- ఇండియాల మధ్య వుండవలసిన సంబంధాలను సంబంధించిన ఒక తాత్కాలిక ఒడంబడిక ముసాయిదాను గురించి వీరు చర్చించుకొన్నారట. అయితే అంతిమ నిర్ణయం ఏదీ జరగలేదు. ఈసమావేశంలో అనేక సూచనలు జరిగినవని, అందులో ఒకటి, ఇదివరలో జరిగిన యథారీతి ఒడంబడికను కాలపరిమితిని పొడిగించడానికి సంబంధించినదని తెలుస్తున్నది.

హైదరాబాద్ రక్షణ, వార్తా సౌకర్యాలు ఇప్పటికే ఇండియా ప్రభుత్వం అధీనంలో వున్నవి. నిజాం విదేశాంగ కార్యాలయాన్ని మూసివేస్తారు. ఇతర సంస్థానాలవలెనే, హైదరాబాదుకు సంబంధించిన విదేశ సమస్యలను గురించి ఇండియా హైకమిషనర్‌లు, రాయబారులు మామూలుగా తగిన శ్రద్ధతీసుకుంటారు.

కరాచీ, లండన్‌లలోని నిజాం ట్రేడ్ కమీషనర్ ఆఫీసులలో పనిచేస్తున్న ఉద్యోగులు తిరిగి హైదరాబాదుకు రావడానికి సుముఖులుగావున్నారు. కాని వారికి కొన్ని చిక్కులున్నవి. నిజాం కోరిక మీద ఈ విషయాన్ని గురించి ఇండియాప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో రాయబారాలు జరుపవచ్చునని తెలుస్తున్నది.

నెలరోజులలో సివిల్‌పరిపాలన

ప్రస్తుతంవున్న మిలిటరీ పరిపాలనకు బదులు ఒక నెలరోజులలోనే తాత్కాలికంగా సివిల్ పరిపాలన నెలకొల్పబడగల అవకాశాలువున్నవని విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

సంస్థానంలో శాంతిభద్రతలు నెలకొల్పబడుతున్నవి గనక, రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం జరిగేలోగా తాత్కాలిక ప్రభుత్వం స్థాపనకావాలని సంస్థాన ప్రజలలో చాలామంది కోరుతున్నారు కూడా.

హైదరాబాదు భవిష్యత్తుకు సంబంధించిన ఈ సమస్యలన్నింటిని గురించి ఈ నెల రెండవ వారంలో న్యూఢిల్లీలో చర్చలు ప్రారంభంకావచ్చునని. ఈ చర్చలలో స్వామి రామానందతీర్థ కూడా పాల్గొంటాడని తెలుస్తున్నది.

త్వరలో హైదరాబాదు అసెంబ్లీ రద్దు

సికిందరాబాదు, నవంబర్ 3—

హైదరాబాదు లెజిస్లేటివ్ అసెంబ్లీ కొద్దిరోజులలోనే రద్దుచేయబడుతుందని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

అసెంబ్లీకి సంబంధించిన సెక్రటేరియట్‌ను ఎలక్షన్‌శాఖగా మార్చివేసి హైదరాబాదురాజ్యాంగ పరిషత్తు నిర్మాణానికి సంబంధించిన సన్నాహాలు చేయబడుతున్న సంగతి పాఠకులకు విదితమే.

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

హైదరాబాదు, నవంబర్ 3—

ఇంతవరకు హైదరాబాదు సంస్థానంలో స్థానిక సంస్థలు, మునిసిపాలిటీలు నామినేటెడ్ సభ్యులతో వ్యవహరించడం జరిగేది. కాని నూతన ప్రణాళిక ప్రకారం వాటికి ఎన్నికలు జరుగుతవనికూడా యునైటెడ్‌ప్రెస్ విలేఖరి తెలియ జేస్తున్నాడు. కేంద్రాధికారాలను తగ్గించి, నామమాత్రంగా వున్న దానిక స్వపరిపాలనను మరింత విస్తృతం చేయ స్థావికి ఆలోచనలు జరుగుతున్నవి. రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు పూర్తికాగానే హైదరాబాదు కార్పొరేషన్ ఎన్నికలు ఇతర మునిసిపాలిటీల ఎన్నికలు జరుగుతవట. హైదరాబాదు సంస్థానంలో జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు కలిసి మొత్తం 200 వున్నవి.

నల్లగొండ జిల్లాలో స్వామీజీ పర్యటన

సికిందరాబాదు, నవంబర్ 3—

స్వామి రామానందతీర్థ నవంబర్ ఎనిమిదవ తేదీనుంచి మూడు రోజులపాటు నల్లగొండ జిల్లాలో పర్యటన చేస్తాడని తెలుస్తున్నది. హైదరాబాదు ఆంధ్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ జమలాపురం కేశవరావుగారుకూడా స్వామీజీ వెంట పర్యటన చేస్తారు.

సంస్థాన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

సికిందరాబాదు, నవంబరు 3—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నవంబరు 15 వ తేదీన జరుగుతుందని నేడు ప్రకటింపబడింది.

లాయికాలీ మంత్రివర్గం బర్తరఫ్‌చేసిన ఉద్యోగులు

తిరిగి ఉద్యోగాలు ఇవ్వడానికి ఆలోచనలు

హైదరాబాదు, నవంబర్ 4—

జాతీయ అభిప్రాయాలు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులను ఇదివరలో లాయికాలీ మంత్రివర్గం బర్తరఫ్ చేయడమో, రాజీనామా పెట్టించడమో చేసింది. ఇలాంటి ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు ఇవ్వడానికిగాను మిలిటరీ గవర్నర్ ఒక కమిటీ నియమించాడు.

ఈ కమిటీలో ముగ్గురు సీనియర్ ఆఫీసర్లు వుంటారు. హైదరాబాదు ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ అధ్యక్షుడు. బర్తరఫ్ చేయబడిన రాజీనామాలు పెట్టించబడిన ఉద్యోగులను పరిశీలించి కమిటీ వారు నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తారు.

ఉన్నత పదవులలోవున్న కన్సర్వేటివ్ ఉద్యోగులను కింది తరగతి ఉద్యోగులుగా మార్చినప్పటికీ, ఇదివరలో వారు ప్రొమోట్ కావలసిన పదవికి ప్రమోషన్‌లు జరగగలవు.

రజాకార్ అనుచరుల విడుదల

సికిందరాబాదు, నవంబర్ 3—

రజాకార్ల అనుచరులుగా వున్నందుకు అరెస్టు చేయబడిన వారిని ప్రతిరోజు హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం విడుదల చేస్తున్నది.

ముఖ్య నాయకులు, దౌర్జన్యాలు, క్రూర కృత్యాలు చేసినవారు మాత్రం డిటెన్షన్‌లో వుంచబడుతారు.

ఈ విషయాన్ని మేజర్ జనరల్ చౌధురి నేడు యునైటెడ్‌ప్రెస్ విలేఖరికి తెలియజేశాడు.

బేగంపేట విమానాశ్రయం

సికిందరాబాద్, నవంబర్ 3—

సికిందరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయాన్ని వస్తుక్కాను విమానాశ్రయంగా మార్చడానికి ఏర్పాట్లు పూర్తి అయినవట.

రాయల్ వైమానికదళం వారికికూడా ఇక్కడ వసతులు వుంటవని తెలుస్తున్నది.

మాంక్టన్ "పుకారు"

మేజర్ జనరల్ చౌధురి ఖండన

సికిందరాబాదు, నవంబర్ 3—

లండన్‌లోని నిజాం ఏజెంట్ జనరల్

షోయబుల్లా హత్యకు రజ్వీ ఉత్తరువు

కేసు విచారణలో అప్రూవర్ సాక్ష్యం

(మన విలేఖరి)

హైదరాబాదు, నవంబర్ 3—

షోయబుల్లా హత్య కేసులో ముద్దాయిగావున్న క్వదీర్ మొహియుద్దీన్ అసీర్ అప్రూవర్‌గామారి సిటీ మేజిస్ట్రేటు ముందు నేడు సాక్ష్యం చెబుతూ, ముస్లింలు వ్యతిరేకంగాను, రజ్వీని హేళన చేస్తూ షోయబుల్లా తన "ఇమ్రోజ్" పత్రికలో వ్యాసాలు, కార్టూనులు ప్రచురిస్తున్నాడు. గనక అతనిని "సఫా" చేయాలని కాశిం రజ్వీ ఉత్తరువులు జారీచేశాడని ప్రకటించాడు.

రజాకార్‌నియంత కాశిం రజ్వీని విచారణ జరపడానికి కావలసిన సాక్ష్యం, సేకరింపబడుతున్నదని, కేసులు తయారుచేయబడుతున్నవని తెలుస్తున్నది. కేసు విచారణకు స్పెషల్ జడ్జి నియామకం కూడా జరగవచ్చునట.

హైదరాబాదు సంస్థానం కాలూకు కాతానుంచి ఆరుకోట్ల రూపాయలను ట్రాన్స్‌ఫర్ చేసుకున్నందుకు, అతనిమీద తగిన చర్యలు తీసుకొన్నాన్ని గురించి హైదరాబాదు మిలిటరీ గవర్నరు సర్ వాల్టర్ మాంక్టన్, నిజాం మాజీ - రాజ్యాంగ సలహాదారు, సలహాలు తీసుకోడానికి ప్రయత్నించాడన్నవార్త అసత్యమని మేజర్ జనరల్ చౌధురి నేడు యునైటెడ్‌ప్రెస్ విలేఖరులతో చెప్పాడు.

బీదర్, మహబూబ్ నగర్ జిల్లాలలో పర్యటన

మిస్టర్ చౌధురి గుల్బర్గా, రాయచూర్, బీదర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో పర్యటన చేయడానికి గాను రేపు బయలుదేరుతున్నాడు.

సర్ జఫ్రుల్లా అభాండాలు: హైదరాబాదు వర్గాల ఖండన

సికిందరాబాదు, నవంబరు 3—

హైదరాబాదులో సెన్సార్ నిబంధనలు విపరీతంగా వున్నవని ఈ మధ్యను పారిస్‌లో పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాచేసిన అసందర్భపు ప్రకటనను ఇక్కడి అధికారవర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నవి. విదేశపత్రికా విలేఖరులు, ఏజన్సీలు పంపించేవార్తలమీద అసలు ఏ విధమైన సెన్సారు అమలుజరపబడటంలేదు.

నిజాం స్థానంలో హైదరాబాదు నవాబుగా బేరార్ యువరాజును గద్దె నెక్కించాలని స్టేట్ కాంగ్రెసు ఎన్నడూ తీర్మానం చేయలేదని, కాగా నిజాంను గద్దెనుండి దించాలనిమాత్రమే తీర్మానం చేయబడిందని యునైటెడ్‌ప్రెస్ విలేఖరి సంస్థాన కాంగ్రెసు కార్యాలయంలో దర్యాప్తు చేయగా తెలియవచ్చింది.

"రైల్వే సర్వీసులకు విఘాతం సహించము": శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 3—

"రైల్వే ఉద్యోగుల నబబైన ఇబ్బందులను తొలగించడానికి మేము నిరంతరం కృషిచేస్తామని పూచీపడుతున్నాను. అయినా, ఇండియాలో సుస్థిర ఆర్థిక వ్యవస్థా నిర్మాణానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి అంతరాయాలు కల్పించేవారి చర్యలను ప్రభుత్వం ఎంతమాత్రం సహించజాల"దని శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ (ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖామంత్రి) నేటి రాత్రి ఢిల్లీ ఆలిండియారేడియో కేంద్రంనుంచి చేసిన రేడియో ప్రసంగంలో రైల్వే ఉద్యోగులను హెచ్చరించాడు.

శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ తమ రేడియో ప్రసంగంలో ఇంకా ఇలా అన్నాడు: "రైల్వే ఉద్యోగులలో అన్ని వర్గాలకు చెందిన వారితోను సుహృద్భావపూర్వకమైన సంబంధ బాంధవ్యాలను ఏర్పరుచుకొని, సబబైన వారి ఇబ్బందులను అన్నిటినీ తీర్చాలని, వారికి అన్ని విధాలా సంక్షేమం ఒనగూర్చాలని అభిలాష పడుతున్నాను. పరాయివారి యాజమాన్యంకింద సాగుతున్న ఒక పరిశ్రమలో కేవలం పొట్టకూటికోసం పనిచేస్తున్నామనే భావంకాక, ఈ పరిశ్రమ తమదే నని, తాము చేస్తున్నది ప్రజాసేవయే అనే భావం రైల్వే ఉద్యోగులకు కలిగజేయ దలచినాను. ఈ ప్రయత్నము సందర్భంలో నాకు రైల్వే ఉద్యోగులు సహకారం చేస్తారనే నా దృఢ విశ్వాసం.

"అన్నిరకాల రవాణా సౌకర్యాలలోను రైల్వేలు అతి ప్రధానమైనవి. దేశంలో సరకుల రవాణాకు, ప్రయాణీకుల సదుపాయానికి ముప్పాతిక భాగం రైళ్ళే ఉపయోగించబడుతున్నవి.

"ఇండియా మొదటి రైలుమార్గం వంద సంవత్సరాల కిందట నిర్మించబడినది. నేడు రైల్వేలు ఇండియాలో బ్రహ్మాండమైన జాతీయ పరిశ్రమగా పరిణమిల్లినవి.

రైల్వే పరిశ్రమ స్వయంపోషకమై వుండడమే కాక, మంచి లాభాలకు దారితీస్తున్నది. అనేక మంది కార్మికులకు పనులు కల్పిస్తూ, ఈ పరిశ్రమ దేశప్రజల ముఖ్యావసరాలు తీర్చుతున్నది. కనుక ఈ పరిశ్రమ ఇండియాకు వెన్నెముకవంటిది.

"రైల్వే విధానంలో సవరించవలసిన అనేక గొప్పలోపాలున్నాయి. వాటి నివారణకు మున్ముందు ఎంతో కృషిచేయవలసి వుంటుంది.

"దేశ ప్రజావసరాలకు అనుగుణంగా రైల్వేలు పనిచేయాలంటే ఇందుకు ఎన్నో అభివృద్ధులు జరగవలసివుంటాయి. ఇట్టి బ్రహ్మాండమైన సమస్యలను గురించి ఉదాహరించడానికి నేటి రాత్రి నాకు అవకాశంలేదు.

రైల్వేల బాధ్యత

"దేశంలో ఒకచోట ధాన్యాదుల లోటు కనిపిస్తుంది. మరొకచోట సరకుల ధరలు విపరీతంగా పెరిగిపోతాయి. మరొకప్రాంతంలో క్షామప్రమాదం ఏర్పడుతుంది. దీనికంతా రైల్వేలనే నిందిస్తారు. కాని, సరకులు ఎక్కించడంలోను, చేరిన సరకులను వెనువెంటనే దించకపోడంలోను విలంబనద్వారా ఇట్టి పరిస్థితికి కారణభూతులైన వర్తకులది కూడా నేరమే అయినా, వారి నెవరూ నిందించరు. సాధారణపరిస్థితిలో రైల్వేలపై ఏ విధంగా నిందమోపినా, ప్రస్తుత పరిస్థితిలో రైల్వేలు సాధించినవి ఏమిటో, అవి సాధించవలసినవి ఏమిటో, వాటి సామర్థ్యం ఎంతో ఎల్లరు గుర్తించుకోడం అత్యవసరం. అలా జరిగినప్పుడే ప్రయాణీకులు, వర్తకులు, ఉత్పత్తిదారులు రైల్వేలకు సహకారం చేయగలుగుతారు.

"ప్రయాణీకుల కందరికీ సౌకర్యం చేయగల శక్తి ఇండియాలో రైల్వేలకు లేదన్న విషయాన్ని నేను ఒప్పుకుంటాను. ఈ సందర్భంలో రైల్వేలకు గల చిక్కులు అందరికీ తెలిసినవే. కొత్త బండ్లను నిర్మించేవరకు రైళ్ళలో ఇరుకు మూలంగా ప్రయాణీకులకు ఇబ్బంది తప్పదు. ఈ బాధను కొంతవరకు తగ్గించడంకోసమే రైళ్ళలో ఇదివరకుగల నాలుగు తరగతులను తీసివేసి, మూడు తరగతులు మాత్రమే ప్రవేశపెట్టనున్నాము.

సరకుల రవాణా సందర్భంలో రైళ్ళను మొదట ప్రజలకు అత్యవసరమైన ధాన్యాదుల, పరిశ్రమలకు ముఖ్యావసరమైన బొగ్గురవాణాకు ఉపయోగించాలి. అటుపైన ఇతరసరకుల విషయంలోకూడా వేటిని ముందుగా రైళ్ళలో రవాణా చేయాలో నిర్ణయించక తప్పదు.

ఈ కంట్రోల్స్ మనపై విదేశప్రభుత్వాధికారులెవరూ ప్రవేశపెట్టినవికావు. ప్రజాస్వామిక ప్రభుత్వ విధానంకింద ప్రజలు స్వేచ్ఛగా ఇట్టి కంట్రోల్స్‌కు లోబడినప్పుడు, ఈ కంట్రోల్స్ వారికి అంతగా బాధ అనిపించవు. పరిస్థితి అనుకూలించిన వెంటనే ఈ కంట్రోల్స్‌ను తొలగిస్తాము. అంతవరకు ప్రజలు ఓర్పు వహించి వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

"రైల్వేల రిప్రెషన్, గుడ్సుషెడ్లలోను, ఇతర శాఖలలో ఉద్యోగులు లంచాలు తీసుకోడం ఎంతోకాలంగా పరిపాటి అయిపోయింది రైల్వే ఉద్యోగులలో అవినీతిని, లంచగొండితనాన్ని నివారించడానికి అధికారులు తీవ్రంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించి, దోషులను తీవ్రంగా శిక్షించదలచుకున్నారు."

1 వ పేజీ తరువాయి

పండిట్ నెహ్రూ శాంతిసందేశం

"ఈ పిశాచపు దాసులరయితే, ప్రపంచానికి మహావిపత్తు సంభవించడమేగాక, ఏ ఒక రాజ్యం గాని, ఏ ఒక రాజ్యాల కూటమిగాని తన లక్ష్యాన్ని సాధించలేదు.

"కాగా, మనం అనుసరించవలసిన మార్గం ఏమిటి? ఈ విద్వేషాన్ని, ఈ మాత్సర్యాన్ని, ఈ భయసందేహాలను విడనాడడం కష్టమే కావచ్చు. అయినప్పటికీ వాటిని విడనాడనిదే మనం విజయం పొందడం అసంభవం."

నవ ఆసియా శక్తి, సంపత్తులు

యూరోపియన్ సంస్కృతి ఎంతటి శ్లాఘనీయమైనప్పటికీ, యూరోపియన్ సమస్యలపట్ల ఎంత ఆసక్తి వున్నప్పటికీ ప్రపంచం ఒక్క యూరప్ ఖండం మాత్రమేకాదని గ్రహించవలసిందిగా ఉద్బోధిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:—

"ప్రపంచ సమస్యలంటే, అవి కేవలం ఒక్క యూరప్ సమస్యలన్న భావంతోనే వ్యవహరించినట్టయితే మీరు ఒక్క సమస్యనుకూడా పరిష్కరించలేరు. ప్రపంచ రాజకీయాలలో ఇంతవరకు అంతగా ప్రాధాన్యాన్ని వహించని ప్రాంతం ఆసియాలో చాలా వుండవచ్చు. కాని, ఆసియా ఇప్పుడు జాగరితమైంది. ఆసియా ప్రజానీకం శరవేగంతో పురోగమిస్తున్నది. తమను ఇతరులు నిర్లక్ష్యం చేయడాన్ని వారు ఇంక ఎంత మాత్రం సహించలేరు.

"నేటి ప్రపంచ వ్యవహారాలలో ఆసియా ప్రాధాన్యం వహిస్తున్నది. రేపటి ప్రపంచంలో అది మరింత ప్రాధాన్యం వహిస్తుంది.

"ఆసియాలో కొంత భాగం ఇంకా స్వాతంత్ర్యం పొందలేదు. నేడు జరుగుతున్న చరిత్రను కళ్లారా చూస్తూ ఇప్పటికీ ఇంకా కొన్ని దేశాలు తమ వలసరాజ్యవిధానాన్ని కొనసాగించడానికే ప్రయత్నిస్తూ వుండడం ఆశ్చర్యకరం.

"అది ఏరూపంలో నున్నప్పటికీ వలసరాజ్య విధానాన్ని ఆసియా తన సర్వశక్తులతో ప్రతిఘటించడం వాస్తవం.

"వలసరాజ్య విధానంవల్ల, సామ్రాజ్యతత్వంవల్ల మేము (ఇండియా) అనేక కష్టాలు అనుభవించాము. దాని ఫలితంగా ప్రపంచంలోని ప్రతి దేశస్వాతంత్ర్యాన్ని మేము సమర్థించక తప్పదు. మాకు ఇరుగు, పొరుగులలో సాగుతున్న స్వాతంత్ర్య సమరాలపట్ల సానుభూతితో మేము వ్యవహరిస్తాము. అది ఎంతటి అగ్రరాజ్యమైనప్పటికీ, చిన్న రాజ్యమైనప్పటికీ స్వాతంత్ర్యానికి అవరోధంగా వలసరాజ్యం ప్రపంచశాంతి విచ్ఛిత్తికి కారకులు కాగలదు."

జాత్యహంకారం

వర్ణ విభేద సమస్యనుగురించి ముచ్చటిస్తూ మిత్రరాజ్యసమితి లక్ష్యాలలో కొన్ని ఇప్పటికీ నిర్లక్ష్యం చేయబడుతున్నందుకు ఆశ్చర్యాన్ని వెల్లడిస్తూ పండిట్ నెహ్రూ యిలా అన్నాడు:—

"ప్రపంచంలోని ఏ దేశమైనా వర్ణ విభేదాన్ని సహించలేదు ఎక్కడైనా తమకంటే బలసంపత్తులు కలిగివున్న జాతి ఆ విభేదాన్ని పాటిస్తూవుంటే కొంతకాలంవరకు అణిగి వుండగలదేమో కాని, దాన్ని ఇక సహించడంమాత్రం అసంభవం.

"వర్ణ విభేదానికి, జాతి విచక్షణకు తక్షణం స్వస్తి చెప్పకపోతే, సంఘర్షణలను కోరి తెచ్చుకొనడమే కాగలదు.

"యూరప్‌కంటే ఆసియా, ఆఫ్రికా ఖండాలు ఈ వర్ణ విభేదంవల్ల, ఈ జాత్యహంకారంవల్ల కష్టాలకు గురికావలసి వస్తున్నది. యూరప్‌లోని అగ్ర రాజకీయవేత్తలు ఈ సంగతిని స్పష్టంగా, విపులంగా గుర్తించకపోతే, తుదకు స్వీయసమస్యలనే వారు పరిష్కరించుకొనలేరు."

రాజకీయాలు: క్షుధార్తి

"తినడానికి తిండిలేక, క్షుధార్తితో ప్రపంచ ప్రజానీకం అలమటిస్తూవుండగా రాజకీయ సమస్యలను మాత్రమే మనం చర్చిస్తూ వుండడం అతి విచిత్రం. ఏనాటికైనా ఈ అసెంబ్లీ రాజకీయ సమస్యలను విడనాడి అవసరమైన ప్రాంతాలకు ఆహారపదార్థాలను సత్వరం సరఫరా చేయవలసిన అగత్యాన్ని గుర్తించి, ఆర్థిక సమస్యలను చర్చించగలదా అని నేను తరుచు తలపోస్తూ వుంటాను.

భయ, సందేహాలు

"నేడు ప్రపంచం భయ, సందేహాలతో సతమతమవుతున్నది. ఇందులో కొన్ని పూర్తిగా నిరాధారమైనవనడానికి సందేహంలేదు. అగ్రరాజ్యాలన్నీ ఈ భయసందేహాలకు దాసులైనవి.

"అది ఏ రూపంలో నయినప్పటికీ, దురాక్రమణను అరికట్టవలసిందే. దురాక్రమణ ప్రమాదం కానవచ్చినపుడు ఆత్మరక్షణకు తగు సన్నాహాలు చేసుకోవలసిందే. కాని, అప్పుడు కూడా మనం నిర్మల హృదయాలతో ప్రవర్తించాలి.

"ప్రజలను విమర్శించడం చాలా తేలిక నిజంగా ఒక విధంగా మన మందరం యూరప్‌వాసులమైనా, ఆసియావాసులమైనా, అమెరికావాసులమైనా మన మందరం దోషులమే. ఈ దృష్టితో మనం వ్యవహరించినపుడు మన భయసందేహాలు తొలగిపోవడం చాలా తేలిక.

"అద్యతన భావిలో మరొక మహా సంగ్రామం ప్రారంభంకావడం అసంభవమని నామటుకు నాకు విశ్వాసం వున్నది. మనమందరం ఇదేవిధంగా విశ్వసించినపుడు భయ, సందేహాలు ఎలా జనించగలవు?

"అవివేకవంతమైన దేశంగాని, జాతిగాని వక్ర మార్గాన సంచరించకుండా వుండేందుకుగాను దురాక్రమణను అరికట్టడానికి మనం సన్నాహాలు చేసుకోవచ్చు. ఇందుకే మిత్రరాజ్యసమితి స్థాపించబడింది. కాని, వారుగాని వీరుగాని దురాక్రమణకు ఒడిగట్టకుండా మనం ప్రతిఘటించి వ్యవహరించాలి.

"చర్చలలో మనలో కొద్దిమంది మాత్రమే ఈ విధంగా వ్యవహరిస్తారు. వాక్చాతుర్యంతో, మాటల గారడితో ఒకరిని మించి, ఒకరు తమ వాదనను నెగ్గించుకోవాలని ప్రయత్నిస్తారు. కాని, ఇది విషమ ఫలితాలకు దగ్గరి త్రోవ.

"ఈ అసెంబ్లీ మన సమస్యలను పరిష్కరించగలరనడంలో నాకు రవంతయైనా సందేహం లేదు.

"భవిష్యత్తునుగురించి నాకు లవలేశంగానైనా భయంలేదు. యుద్ధతంత్ర దృష్ట్యా ఇండియా అంతటి శక్తివంతమైనది కాకపోయినా ఎంతటి నౌకాబలం, ఇంకెంతటి వైమానికబలం, మరెంతటి యాటంబాంబులువున్న అగ్రరాజ్యాలను చూచియైనా నేను ఎంతమాత్రం భయపడను. సైనిక సంపత్తికంటె శక్తివంతమైన మరొక సంపత్తి (నైతిక శక్తి) వున్నది. ఇదే నా గురుదేవుడు నాకు బోధించిన సూత్రం. సర్వశక్తి సమన్వితమైన మహాసామ్రాజ్యాన్ని నిరాయుధులమై మేము ప్రతిఘటించాము. అహింసా సాధ్యంతోనే మేము స్వాతంత్ర్యాన్ని సంపాయించుకొన్నాము. వీటి ఫలితాలు ఎంతటి భయానకమైనప్పటికీ, అది ఎంతటి కష్టనష్టాలకు దారితీసినప్పటికీ, తుదకు ఏమిజరిగినప్పటికీ దుష్టశక్తులకు లొంగిపోరాదన్న స్థిరసంకల్పంతో మేము వ్యవహరించడంవల్లనే స్వాతంత్ర్యాన్ని పొందగలిగాము.

నేటి ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఈ విధానాన్నే అనుసరించడం యుక్తమో కాదో నేను చెప్పలేనుగాని, ఇందులో నిబిడీకృతమైవున్న సూత్రాన్ని మాత్రం తప్పక అనుసరించవచ్చు.

33 కోట్ల మంది ప్రజలకు తాను ప్రతినిధినని వివరిస్తూ ఇండియా స్వాతంత్ర్యాన్ని పొందిఇప్పటికి ఏడాది మాత్రమే అయినప్పటికీ, విశ్వశ్రేయస్సుదృష్ట్యా ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేయడానికి కంకణం ధరించి పురోగమిస్తున్నదని వక్కాణిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు.

"ఎవరు అందుకు ఒడిగట్టినప్పటికీ, దురాక్రమణను సకలవిధాలా ప్రతిఘటించడానికి మేము కృతనిశ్చయంతో వున్నాము. ప్రపంచ సమస్యలుగాని, ఇండియా సమస్యలుగాని దురాక్రమణవల్ల, హింసవల్లగాని పరిష్కారం కాబోవని మేము విశ్వసిస్తున్నాము."

అప్పుడే మిత్రరాజ్యసమితి అసెంబ్లీచే ఏకగ్రీవంగా ఆమోదించబడిన మెక్సికో తీర్మానంపట్ల హర్షం వెలిబుచ్చుతూ అదేవిధంగా ఇక ముందు కూడా మిత్రరాజ్యసమితి వ్యవహరించగలదని, తద్ద్వారా అది శాంతి స్థాపనకు దోహదమివ్వగలదని పండిట్‌జీ ఉపన్యాసాన్ని ముగించాడు.

వ్యవసాయ పరిశోధక కేంద్రాలు

నిపుణుల సంఘం నియామకానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాస్, నవంబర్ 3—

వ్యవసాయశాఖకు చెందిన పరిశోధక కేంద్రాలయాలు ఎంతవరకు ప్రయోజనకరమౌతున్నవో పరిశీలించడానికి ఒక నిపుణుల సంఘాన్ని నియమించే విషయమై మద్రాస్‌ప్రభుత్వం యోచిస్తున్నదని తెలుస్తున్నది.

మూడేండ్లకొకవరయ్యం పరిశోధక కేంద్రాలను సందర్శించి వాటికార్యక్రమాలను సమీక్షించి, వాటి ఉపయోగంగురించి ప్రభుత్వానికి ఒక నివేదికను పై సంఘంవారు అందజేయగలరని తెలుస్తున్నది. ప్రస్తుతం వ్యవసాయశాఖ యాజమాన్యంకింద బాపట్లలోను, కోయంబత్తూర్‌లోను రెండు పరిశోధక కేంద్రాలున్నవి.

నిపుణులసంఘం సభ్యులపేర్లను సూచించవలసిందిగా వ్యవసాయశాఖవారు కోరబడినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభ

నవంబర్ 15 వ తేదీకి వాయిదా

(మన విలేఖరి)

నిడుబ్రోలు, నవంబర్ 2—

ఈ రోజున ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల 2 వ మహాసభ మాదవరంలో జరగవలసియుండగా తుపాను వర్షంవలన నవంబరు 15 వ తేదీకి వాయిదా వేయబడింది.

ఆచార్య రంగా ఢిల్లీకి పయనం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు ఆచార్య రంగాగారు రాజ్యాంగ పరిషత్తు సభలకు హాజరు కాగలందులకుగాను యీ రోజు గ్రాండుట్రంకు యక్సుప్రెస్‌లో యిచ్చటినుంచి న్యూఢిల్లీకి పయనమై వెళ్ళినారు.

ఏజెన్సీ ప్రాంతంలో దొంగసారాయి జప్తు

భద్రాచలం, అక్టోబర్ 31—

భద్రాచలం ఎక్సైజ్ సబ్‌యినస్పెక్టరు భద్రాచలంనకు రెండుమైళ్ళదూరంలోవున్న యిబసాక గ్రామంలో నలజాల బుచ్చయ్య యింటిని సోదాచేసి 75½ డ్రాములు దొంగసారాయిని పట్టుకొన్నారు. ఆ ఆసామిని అరెస్టుచేశారు. ఇక్కడకూడా మద్యనిషేధం అమలుజరుగుతున్నందున ఈ నెలరోజులనుంచి ఏజెన్సీ ప్రజలు మిక్కిలి ఉత్సాహపూరితులుగా కనిపిస్తున్నారు. అధికారరీత్యా మద్యనిషేధం అమలుకి రాకపోయినా, దుకాణములు యావత్తు అక్టోబర్ 1 వ తేదీనుంచి కట్టివేయబడినవి.

వేమురెడ్డిపాలెం వాసులకు శిక్షలు

నూజివీడు, అక్టోబర్ 31—

తిరువూరు తాలూకా వేమురెడ్డిపల్లి గ్రామంలో గద్దె నాగయ్య, చిననాగయ్య, బాలనాగయ్య, సుబ్బయ్య అనువారలు దొంగతనముగా సారాయి కాయుచున్నారనే సంగతి తెలిసికొని విస్సన్నపేట పోలీసువారు స్థానిక కాంగ్రెసువారి సహాయముతో నాలుగేర్ల సారాయిని, సారాయికాచే సామానులను పట్టుకొని తిరువూరు సబ్-మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టగా శ్రీ పి. లక్ష్మణరావుగారు (తిరువూరు సబ్-మేజిస్ట్రేటు) అక్టోబర్ 2వ తేదీన విచారించి ఒక్కొక్కరికి మూడు మాసాల చొప్పున కఠినశిక్ష విధించారు.

ఎం. వి. జి. రావుగారు
3561, కింగ్స్ వే.
పోస్టుబాక్సు నం. 46
సికిందరాబాదు (దక్కన్)
మా జె. జె. డిస్ టెంపర్‌కు హెచ్. ఇ. హెచ్. నిజాం సంస్థానంలో సోల్ డిస్ట్రిబ్యూటర్‌గా నియమించబడినట్లు అత్యానందంగా ప్రకటిస్తున్నాము.
వివరాలు తెలుసుకోదలచినవారుగాని, ఆర్డర్లు ఇవ్వదలచినవారుగాని ఆయనకు వ్రాయవచ్చును
పి. వోరోన్‌జాఫ్ లిమిటెడ్
బొంబాయి - 2
స్టాకిస్టులు కావలెను

లిప్టన్ అభిమానులు:



గ్రామ హెడ్‌మన్

ప్రశాంతమైన యీ గ్రామంలో జీవనము పైకి శాంతియుతంగానూ, సాఫీగానూ సాగుతున్నట్లు కనబడవచ్చును. కాని, మాకుకూడా మా సమస్యలు, భేదాభిప్రాయాలు ఉంటూనే ఉన్నాయి. ప్రతిరోజూ, క్లిష్టమైన సమస్యలను తీర్చడమో, కోపధారి అధికారిని శాంతిపరచడమో, మా స్వల్ప ప్రజాభిప్రాయాన్ని బాధించే సంఘటనలనేవైనా పరిష్కరించడమో—యిటువంటి పనులను నేను చేయవలసి ఉంటుంది. నా ఉద్యోగము ఎంతమాత్రము తేలికైనదికాదు. కాని, అప్పుడు ఒక కప్పు మంచి టీ నాకు ఎల్లప్పుడు సహకరిస్తుంది. నాకు మంచి టీ అంటే లిప్టన్సు హిమాలయన్ బ్లెండ్ అన్నమాటే.



లిప్టన్స్
హిమాలయన్ బ్లెండ్
ఏరి కోరిన డార్జిలింగ్ టీ

జమ్మివారి
లివర్ క్యూర్
ఇది వాడిన పసిపిల్లలకు లివర్ వాపుల భీతి ఉండదు.

తరుణము మించిన తర్వాత, జమ్మివారి లివర్ క్యూరే పసిపిల్లల లివర్ వ్యాధులకు ఆపే అనివార్యము. ఇన్ని సంవత్సరాలలోనూ వేలావేల పిల్లలు ఆయుర్వరముగ నిమిషించ బడుటయే ఇందుకు నిదర్శనము.
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు మైలాపూర్, మద్రాసు.
(ఫోన్ నం. 8139)
శాఖలు: విజయనగరం, కలకత్తా, బొంబాయి, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి.
J. 235 Telugu

స్థాపన 1906
National Indian Life Insurance Co. Ltd.
నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్
శ్రీ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.వి.వి.ఓ., గారిచే స్థాపించినది.
హెడ్ ఆఫీసు: 9 లాల్‌బజారు. మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.
బెజవాడ ఆఫీసు: విసెంట్ రోడ్, బెజవాడ. మద్రాసు ఆఫీసు: 34, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
టుటికొరిన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్ రోడ్, టుటికొరిన్.
హైదరాబాద్ ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)
మధుర ఆఫీసు: వెస్ట్ టవర్ వీధి, మధుర.

షేర్లకు దరఖాస్తుల
శ్రీ కన్యకాపరమేశ్వరి ఫిల్మ్సు లిమిటెడ్, నర్సరావుపేట
బ్రాంచి: 2/144 తొజుంటుస్త్రెట్టు, మద్రాసు
రాబోవు సంవత్సరాది పండుగకు విడుదలకానున్న అత్యుత్తమ పౌరాణిక తెలుగు చిత్రము
పరమేశ్వరి కవి: కవితా కళానిధి బలిజేపల్లి
పెట్టుబడి స్వల్పము. లాభ మధికము. షేరు 1 కి రు. 10/-లు మాత్రం.
ఇతర విషయములు మా ప్రమోటర్సువల్ల తెలుసుకొనవచ్చును
మేనేజింగు డైరెక్టరు: కూనిశెట్టి చిన ఆంజనేయులు.
ప్రెసిడెన్సీ బ్రోకర్సు: చింతకుర్తి పాలయ్య, ఏటిరాల రంగనాయకులు, నర్సరావుపేట.
అసిస్టెంటు మేనేజింగు డైరెక్టరు: జుజ్జూరి భాస్కరరావు

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 263
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
6-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806602

బ్రిటన్, ఇండియాలు

భావి సంబంధంపై నెహ్రూ సూచన

కెయిరో, నవంబర్ 4—

ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యం కావాలని ఇండియా రాజ్యాంగ విధానంలో నిర్దేశితమైనా, ఇండియా బ్రిటన్‌తోగాని, కామన్‌వెల్త్‌తోగాని సహకరించరాదనే నిషేధంలేదని నేడు పండిట్ నెహ్రూ పత్రికా విలేఖరుల గోష్ఠిలో విశదంచేశాడు.

ఇండియాకు తొలి జెట్ విమానం

బొంబాయి, నవంబర్ 4—

ఇండియన్ వైమానికదళం నిమిత్తమై కొనబడిన జెట్ విమానం నేటి సాయంత్రం లండన్‌నుంచి జోధ్‌పూర్ విమానాశ్రయానికి వచ్చినది. రేపు ఉదయాన ఈ విమానం ఢిల్లీ వెడుతుంది. జెట్ విమానాలు ఇండియాలో తిరగడం ఇదే మొదలు.

"హిందువులను గెంటివేస్తే, ఖబడ్దార్' - తూర్పు పాకిస్థాన్‌కు పటేల్ హెచ్చరిక

"మీ పట్టుదల వీడకపోతే, సరిహద్దుల సవరణ కోరక తప్పదు

"నిజాం సమస్య పద్ధతిపైనే, కాశ్మీర్ సమస్య పరిష్కారం కాగలదు"

నాగపూర్, నవంబర్ 4—

తూర్పు బెంగాల్‌నుంచి హిందువులను పూర్తిగా పారద్రోలడానికే పాకిస్థాన్ కృతనిశ్చయంతో వున్నట్టయితే వారికి ఆశ్రయం కల్పించడానికి తగినంత భూభాగాన్ని మనకు యివ్వడానికికూడా అది అంగీకరించవలసి వుంటుంది" అని ఇండియా తాత్కాలికప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ హెచ్చరించాడు. ఈ సమస్యకు సంబంధించిన సాధక బాధకాల నన్నిటిని ఎదుర్కోడానికి సంసిద్ధంగా వున్నామనికూడా ఆయన స్పష్టం చేశాడు.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సమస్య ప్రసక్తితెచ్చి, "భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం ముఖ్యమా? అంతకంటె అత్యవసరమైన తూర్పు పాకిస్థాన్ హిందువుల సమస్యను, కాశ్మీర్ సమస్యను పరిష్కరించడం ముఖ్యమా?" అని సర్దార్ పటేల్ సూటిగా ప్రశ్నించాడు.

నేటిసాయంకాలం జరిగిన ఈ బహిరంగసభకు 30,000 మందికిపైగా పౌరులు హాజరైనారు.

"హైదరాబాద్ సమస్యను పరిష్కరించినట్లుగానే కాశ్మీర్ సమస్యనుకూడా మనం త్వరలోనే పరిష్కరించబోతున్నాము" అని సర్దార్ పటేల్ ప్రకటించినప్పుడు ప్రేక్షకుల హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

తూర్పు బెంగాల్‌నుగురించి ముచ్చటిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నాడు:

"తూర్పుబెంగాల్‌లో పశ్చిమబెంగాల్‌కు వలస రావడానికి ఎదురుచూస్తున్న హిందువులు ఒక కోటి 25 లక్షల మందికిపైగా వున్నారు. ఈ సమస్య ఎంత గురుతరమైనదో, ఎంత క్లిష్టమైనదో ప్రజలు ఎప్పుడైనా ఆలోచించారా? ఈ సమస్యను పరిష్కరించడం మాని మనం యూనియన్‌లో భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణకు పూనుకొన్నట్టయితే తూర్పు బెంగాల్‌లోని ఇంతమంది హిందువుల కడగండ్లను ఉపేక్షించినట్లే కాగలదు. దానితో వారి పరిస్థితి మరింత విషమించగలదు కూడా. పాకిస్థాన్ సహకరించే మాట వుంటే తలపెట్టదలచిన ఇంత పెద్ద హిందూజనాభా సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించగలుగుతాము. లేనిచో ఈ సమస్య ఇండియా, పాకిస్థాన్ డొమినియన్ల మధ్య వివాదకారణంగా పరిణమిస్తుంది.

ప్రమాద సూచన

"భాషలు వేరనే కారణంతో ఒకరినుంచి ఒకరు వేరుపడిపోవాలని చూడడం మిక్కిలి ప్రమాదకరం. ఇట్టి అనర్థకమైన కోరికలవల్ల మనం అనేక కష్టనష్టాలను భరించి, అనేక విధములైన త్యాగాలను చేసి సముపార్జించుకొన్న స్వాతంత్ర్యాన్ని కోల్పోవలసి రావచ్చు కూడా. అందుచేత జాతీయ సమైక్యతకు పూర్తిగా విరుద్ధమైన ఈ భాషాప్రయుక్త రాష్ట్రవిభజన వాంఛను నేను ప్రబలంగా నిరసిస్తున్నాను. ఎవరికి వారే అని సమైక్యతకు భంగకరంగా పరిణమించే చీలికలకు దారితీయగల ఇట్టి అభిప్రాయాలను ప్రస్తుతం అసలే తలయెత్తనీయకూడదు."

నేటి కాంగ్రెస్ పరిస్థితిని గురించి వివరిస్తూ సర్దార్ పటేల్ కాంగ్రెస్‌సంస్థ ఇండియా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొవడానికి పూర్వం వున్నంత ప్రబలంగా నేడు లేదని విశదంచేసి, చిన్నచిన్న విషయాలపై తెచ్చుకుంటున్న తమ విభేదాలన్నిటికి స్వస్తిచెప్పి దేశానికి ప్రస్తుతం ముఖ్యావసరమైన ఆహారోత్పత్తి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడవలసిందని కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తిచేశాడు.

సర్దార్ పటేల్ ఉపన్యాసం పూర్తి పాఠం

సర్దార్ పటేల్ ఉపన్యాసం పూర్తి పాఠం ఇది:—

"శరీరంలో స్వస్థతగాలేనందున నాపై ప్రేమాభిమానాలను ప్రదర్శించే నిమిత్తం మీరు ఏర్పాటు చేసిన అనేక కార్యక్రమాలలో నేను పాల్గొనజాలనందుకు చింతిస్తున్నాను. అట్టేసేపు ఉపన్యసించ వలదని నాకు వైద్యులు సలహాయిచ్చారు కూడా. ఇంతకు, అన్నితాలూకాలవారు సమర్పించే పుష్పమాలికలను స్వీకరిస్తూ, ప్రజలు యిచ్చేస్వాగతాలతో కాలక్షేపం చేయడం తగదు. అంతకంటె, మనం చెయ్యవలసినపనిఏమిటి? ఇండియాలో ఏర్పడివున్న ప్రస్తుత పరిస్థితులలో మన కర్తవ్యం ఏమిటి? మున్నగు విషయాలనుగురించి మీతో చర్చించి, పరిస్థితుల కనుగుణంగా మన ప్రవర్తనతీర్చి దిద్దుకోవడానికిగల అవకాశాలను గురించి యోచించడం మంచిది.

"ఇలాటి వట్టి వినోదాలతో కాలక్షేపం చేయవలసిన రోజులుకావు. మనదేశంనుంచి విదేశీయుల ఆధిపత్యానికి స్వస్తిచెప్పవలసి వచ్చినసమయంలో ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించేనిమిత్తం మనకు వినోదాలు అవసరమైనాయి. మనం ఇప్పుడు మన దేశాన్ని ప్రబలతరం చేసుకోవడం ఎలాగ అనే సమస్యపై మనదృష్టిని కేంద్రీకరించవలసి వున్నది. ఇందుకు మనం పూనుకొననాడు మనం కష్టించి సంపాదించుకొన్న స్వాతంత్ర్యం మాధుర్యాన్ని గ్రహించజాలము. మనం బానిసలమో, స్వతంత్రమానవులమో తెలుసుకోలేని పరిస్థితిలో వుంటాము. గ్రుడ్డివాడు తన చేతిలోపెట్టిన అమూల్యమణి విలువను గ్రహించలేని విధంగా కోతిచేతికి ఒక నగను యిచ్చినప్పుడు దానివిలువ తెలియక అది ముక్కలుచేసినట్లు, లభించిన స్వాతంత్ర్యం విలువనుకూడా మనం గ్రహించలేము. లేదా, మనం విశేషత్యాగాలనుచేసి సముపార్జించుకొన్న ఈ స్వాతంత్ర్యాన్ని చేతులార పోగొట్టుకోవలసి వస్తుంది.

"లక్ష్యానికి దూరమౌతున్నాము"

"నేడు ప్రపంచం కల్లోలభూయిష్టమై వున్నది. గతించిన ప్రపంచ మహాయుద్ధం ఫలితంగా ప్రతిదేశంలోనూకూడా స్థైర్యం సన్నగిల్లి వాతావరణం కల్లోలపూరితమై పోయింది. మన నైతికశక్తికూడా క్షీణించింది. మనస్వాతంత్ర్య లక్ష్యసిద్ధికై పోరాడిన సమయంలో సత్యం, సమైక్యత, సహనం, న్యాయం, త్యాగం, ప్రేమ మున్నగు సుగుణగణవిలసితమైన మార్గాన్ని అవలంబించాము. కాంగ్రెస్ పూర్వం వున్నస్థితి వేరు; ఇప్పటి స్థితివేరు. నేను చెప్పే సలహాను మీరు ఆమోదించి తదనుగుణంగా నడుచుకొన్నట్టయితే దేశం బాగుపడుతుంది. లేకపోయినటయితే, గాంధీజీ సలహాను మనం పెడచెవిని పెట్టినందున కలిగిన ఫలితమే ఇప్పుడు కూడా వస్తుంది. గాంధీజీ చేసిన త్యాగాల ఫలితంగానే ఆయన ప్రదర్శించిన అమోఘదీక్షా విజ్ఞతల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. కడకు అంతటి మహాత్ముని మనం కోల్పోవలసి వచ్చింది. ఇందుకు నేడు మనం విశేషంగా పశ్చాత్తాపపడుతున్నాము. తెల్లదొరలకు బదులుగా వారిస్థానే నల్లవారిని నియమించుకొన్నంతమాత్రాన మనం సంతృప్తిచెందకూడదు. నిజమైన స్వరాజ్యాన్ని మనం చవిచూడాలి. ప్రతికాంగ్రెస్ సేవకుడుకూడా ఈసత్యాన్ని గుర్తించాలి. ఇంతవరకు కాంగ్రెస్ సేవకులు త్యాగాలు చెయ్యడానికి, కష్టనష్టాలను అనుభవించడానికి వెనుదియ్యకుండా ఒకరికిఒకరుపోటీపడి ముందుకు వచ్చేవారు. ఇప్పుడో మనం అధికార వ్యామోహంలో పడి పదవులకొరకు ప్రాకులాడుతున్నాము. మనలనిప్పుడు స్వరాష్ట్రాభిమానం పట్టుకు పీడిస్తున్నది. మనం ఇప్పుడు ఏభాషమాట్లాడేవారు ఏరాష్ట్రంలో వున్నారో వెతకడానికి ప్రారంభించాము.

నేటి మనస్థితి

విదేశీయ పరిపాలననుంచి విముక్తి చెందడానికిగాను మనమంతా భారతీయులమే అనుకున్నాం. కాని ఈనాడు ఆ భావంలేదు. దేశాన్ని సమైక్య పరచడానికి బదులు విభజనచేయాలని ప్రయత్నిస్తున్నాం. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు చేస్తూ వుంటే, మనకువున్నశక్తి అంతా వృథా అయిపోతుంది.

గాంధీజీ నాయకత్వం వహించకపూర్వం బానిసతనానికి మనం అలవాటుపడివున్నాం. బానిసత్వవిముక్తికి గాంధీజీ మనకు త్రోవచూపించాడు. కాని, ఇంకా మన బానిసభావాలు తొలగిపోలేదు. పంజరంలోని పక్షికి పంజరంలోనే వుండే అలవాటు ఎలాంటిదో మనకూ అటువంటిఅలవాటు అబ్బింది. స్వాతంత్ర్యం సిద్ధించినా ఇంకా వెనకటి బానిసభావాలు వదలలేదు స్వాతంత్ర్య భావాలు మనకు ఇంకా జీర్ణం కాలేదు. అధికారం వుంటే ప్రపంచంలో ఎలాంటి ఘనకార్యమైనా సాధించవచ్చును గనుక, అధికారం పొందాలనే

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయిలోని స్వగృహంమధ్య స్వకుటుంబంతో సర్దార్ పటేల్: 74 వ జన్మదినోత్సవ సందర్భంలో సర్దార్‌కు బహూకరించబడిన స్వర్ణరాజదండం, గాంధీజీ రజత ప్రతిమకూడా చిత్రంలో కలవు

పోతూ, పోతూ సంస్థానాలలో బ్రిటిష్‌వారు చేసిన కుట్రలు

బస్తర్‌ను నిజాంకు కట్టబెట్టడానికి కుయత్నం

"పొలిటికల్ డిపార్ట్‌మెంట్ దుశ్చర్యలను చూచినపిదపనే తొందరపడకపోతే ముప్పు తప్పదని దేశవిభజనకు అంగీకరించా"నని పటేల్ ప్రకటన

నాగపూర్, నవంబర్ 4—

తాను తాత్కాలిక ప్రభుత్వంలో హోంశాఖ మంత్రిగా నున్నప్పుడు పొలిటికల్ శాఖ ఉద్యోగులు, బస్తర్ సంస్థానంలోని నైసర్గిక సంపదను దీర్ఘకాలపు కవులుమీద హైదరాబాదు సంస్థానానికి కట్టబెట్టడానికి ఎలా కుట్ర పన్నిందీ వివరిస్తూ, ఇందువల్లనే తుదకు దేశవిభజనకు సయితం సమ్మతించి విదేశీయులను పారదోలవలసిందేనన్న నిర్ణయానికి రాక తప్పిందికాదని సంస్థానాల సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన అంతరంగిక విషయాలను సర్దార్ వల్లభాయ్‌పటేల్ నేడిక్కడ సి. పి. సంస్థానాల సలహా సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ వెల్లడించాడు.

మిగతా ఇండియాను అంతటినీ సమైక్యపరచడం ఒక్కటే దేశాన్ని బలిష్ఠం చెయ్యడానికి అనుసరించదగు ఏకైకమార్గమని ఆ సమయంలో తాను భావించినట్టు కూడా సర్దార్ పటేల్ వివరించాడు.

సర్దార్ పటేల్ సి. పి. సంస్థానాల సలహా సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ, ఒరిస్సా, ఛత్తీస్‌గర్ సంస్థానాధీశులు, తొలుదొల్త ఇండియన్ యూనియన్‌లోచేరి ఆదర్శప్రాయంగా వ్యవహరించినందుకువారిని అభినందించాడు. స్వతంత్ర భారతదేశంలో తమ కర్తవ్యాన్ని గుర్తించిన 500 మంది ఇతర సంస్థానాధీశులు ఉజ్వల దేశభక్తితో వారి ఆదర్శాన్నే అనుసరించి, స్వేచ్ఛగా తమంతట తామే ఇండియన్ యూనియన్‌లో చేరినారని సర్దార్ పటేల్ అన్నాడు.

ఈ సందర్భంలో సంస్థానాధీశులు ప్రదర్శించిన వైఖరిని ప్రశంసిస్తూ, సంస్థానాధీశుల రాజరికాన్నే సమూలంగా తుడిచిపెట్టవలసిందని ఆందోళన చేయవద్దని సంస్థాన ప్రజలందరికి విజ్ఞప్తి చేశాడు.

ఇప్పుడు సి. పి. రాష్ట్రంలో అంతర్భాగంగా చేరిపోయిన 14 ఛత్తీస్‌గర్ సంస్థానాల సంబంధించిన వ్యవహారాలలో రాష్ట్రప్రభుత్వానికి తగు సలహా ఇవ్వడంకోసం, సి. పి. ప్రభుత్వం నియమించిన ఈ సలహా సంఘంలో 16 మంది ప్రజాప్రతినిధులున్నారు. దీనికి ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్లా అధ్యక్షుడు ఈ సలహాసంఘంలో సంస్థానాధీశులు నియమించిన ప్రతినిధులు ఆరుగురువున్నారు. ఈ సంస్థ, ఈ సంస్థానాల విషయంలో అనుసరించదగువిధానాన్ని గురించి, పెద్దపెద్ద మొత్తాలను ఖర్చుపెట్టి అమలు జరుపవలసిన అభివృద్ధి ప్రణాళికలను గురించి, ఛత్తీస్‌గర్ డివిజన్‌లోని 14 సంస్థానాల బడ్జెట్‌నుగురించి, ప్రభుత్వానికి సలహా ఇస్తూవుండగలదని. ఇది ఏడాదిలో రెండుసార్లు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఈ సంఘసభ్యులుగా ఎన్నుకోబడిన వారి తరపున జానపదసభల అధ్యక్షుల తరపునసర్దార్ పటేల్‌కు సన్మానపత్రం సమర్పించబడింది. బస్తర్ సంస్థానం జానపదసభ అధ్యక్షుడు శ్రీ సుందరలాల్ ఈ సంస్థానంలో చేరిన హోషంగాబాద్ జిల్లాలోని మక్రై సంస్థానం, 14 ఛత్తీస్‌గర్ సంస్థానాలతరపున సర్దార్ పటేల్‌కు అందమైన రజతపీఠికను బహూకరించాడు.

సర్దార్ ప్రసంగం

ఈ సలహా సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నాడు.

"సంస్థానాలను గురించి ఒకటి రెండు మాటలు చెప్పడానికిగల అవకాశంకోసం నేను ఎన్నడు చూస్తున్నాను. కాని ఇలాంటి అవకాశాలు [illegible] సంస్థానాల [illegible] ఈ మార్పు, ఇం[illegible] త్వరితంగా ఎలా

(మిగతా 5 వ పేజీలో)

పాలస్తీనా: ఉభయపక్షాలకు భద్రతాసంఘం హెచ్చరిక

'నెగెవ్ రంగంలో వెంటనే యుద్ధం విరమించండి'

పారిస్, నవంబర్ 5—

పాలస్తీనా నెగెవ్ రంగంలో అరబ్‌లు, యూదులు యుద్ధవిరమణ సంధిని పాటించాలని హెచ్చరిస్తూ నిన్న రాత్రి భద్రతా సంఘంవారు తీర్మానం చేశారు.

ఉభయులుగాని, ఏ వొకరుగాని దీనిని పాటించి, తమసైన్యాల్ని తొలిస్థానాలకు తరలించకపోతే భద్రతాసంఘంవారు చర్యలు తీసుకోగలరని కూడా ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

తీర్మానాన్ని తొమ్మండుగురు సభ్యులు బలపరచగా, ఒక సభ్యుడు ప్రతిఘటించాడు. ఈ తీర్మానాన్ని ఎంతమాత్రం అంగీకరించమని రష్యన్ ప్రతినిధి ఇంతకుముందు తెల్పినప్పటికీ, ఓటింగులో పాల్గొనలేదు. వీటో చెయ్యలేదు కూడా. యూక్రేనియన్ ప్రతినిధి మాత్రమే వ్యతిరేకంగా వోటుచేశాడు.

ఈ తీర్మానాన్ని బ్రిటన్, చైనాలు ప్రతిపాదించాయి. ప్రస్తుతం జరుగుతున్న పోరాటానికి పూర్వం ఉభయ పక్షాల సైన్యాలు ఎక్కడెక్కడ వున్నాయో ఆ ప్రాంతాలకు నిర్గమించాలనీ, ఉభయులు ప్రత్యక్షంగాగాని, మిత్రరాజ్యసమితి మధ్యవర్తుల ద్వారాగాని సంభాషణలు జరుపుకొని తటస్థ ప్రాంతాలను, యుద్ధవిరమణకు తమతమ సైనికులను నిర్ణయించుకోవాలనీ తీర్మానంలో తెల్పబడింది.

ఉభయులుగాని, ఏ వొకరుగాని ఈ తీర్మానాన్ని పాటించకపోతే [illegible] ప్రకారం [illegible] భద్రతా సంఘానికి [illegible] ఈ తీర్మానంలో [illegible].

రెండు దేశాలమధ్య వివాదాలను భద్రతాసంఘంవారు సంభాషణల ద్వారానో, అంకుశంద్వారానో, బలప్రయోగం ద్వారానో పరిష్కరించాలని ఈ ఏడవ సూత్రంలోకలదు.

అరబ్‌లపై, యూదులపై ఆంక్షలను ప్రయోగించాలని బ్రిటన్, చైనాలు మొదట చేసిన ప్రతిపాదన. అయితే, అమెరికా దీనికి సవరణ ప్రతిపాదించి, తీవ్రతోరణిని తగ్గించివేసి, ప్రపంచ ప్రణాళికలోని 7 వ సూత్రాన్ని అనుసరించాలన్నది.

ఈ తీర్మానాన్ని పాలస్తీనాలోని గలిలీజిల్లాకు కూడా వర్తించేటట్లు చెయ్యాలని బ్రిటన్ చేసిన ప్రతిపాదనపై వోటింగు జరగకుండానే భద్రతాసంఘం వాయిదాపడింది.

గాజా దిశగా ఈజిప్షియన్ దళాల నిర్గమనం

ఒక ఈజిప్షియన్ యుద్ధ కార్యాలయ ప్రకటన ఈ క్రింది విధంగా తెల్పుతున్నది:

"రెండు యూదు విమానాలు పాలస్తీనా-ఈజిప్షియన్ సరిహద్దులోని ఎల్ఆరిష్ విమానాశ్రయంపై దాడిజరిపాయి. వీటిపై ఈజిప్షియన్ సైనికులు శతఘ్నులతో కాల్పులు చేశారు."

ఎల్ మజ్దల్‌నుంచి గాజా దిశగా ఈజిప్షియనులు తరలిపోతున్నట్లు సాధారణంగా నమ్మదగిన టెల్అవీవ్‌వర్గాల ద్వారా తెలుస్తున్నది.

"ఇండొనీసియాపై దౌర్జన్యం సహించబోము": డచ్ ప్రభుత్వానికి నెహ్రూ హెచ్చరిక

అక్కడ వెంటనే ఇంపీరియలిజంకు స్వస్తి జరగకపోతే, విషమఫలితాలు తప్పవని విస్పష్టంగా ప్రకటన

కెయిరో, నవంబర్ 4—

"ఇండొనీసియాను దోచుకు తింటున్న డచ్‌వారు దానిపై ఇతోధికంగా దమననీతిని ప్రయోగించడానికి ఒడిగట్టే పక్షంలో, దాని విషఫలితాలు ఇండియాలోను, ఇతరత్రాకూడా భయంకరరూపం దాల్చడం తథ్య" మని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన విలేఖరుల గోష్ఠిలో ఒక తీవ్రమైన హెచ్చరిక చేశాడు.

ఇంతలో మరొక ప్రపంచ యుద్ధం సంభవించే ప్రమాదంలేదని తాను విశ్వసిస్తున్నాననికూడా ఆయన విశదం చేశాడు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:

"ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో ముందు కలోనియలిజంకు, ఇంపీరియలిజంకు పూర్తిగా స్వస్తి జరగవలసి వున్నది

"ప్రాచ్యదేశాల ప్రజలు, వారి నాయకులు తమ దేశాలలో ఒకరి నొకరు కలుసుకుంటూ ఒకరి అభిప్రాయాల నొకరికి విశదం చేసుకుంటూ వుండడం నేడు అత్యంత అవసరం.

"మనపై వున్న గురుతర కార్యభారాన్ని సంతృప్తికరంగా నిర్వహించగలగడానికి అనువుగా మధ్యప్రాచ్య రాజ్యాలకు, ఆగ్నేయ ఆసియా రాజ్యాలకుమధ్య సుహృద్భావపూర్వక సంబంధబాంధవ్యాలు ఇతోధికంగా పెంపొందగలవని ఆశిస్తున్నాను."

నేటి ప్రపంచ రాజకీయ పరిస్థితిని సమీక్షిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"నేడు ప్రపంచం ఒకవైపున, సాధారణ పరిస్థితులలో అయితే తప్పక యుద్ధానికి దారితీయగల విపరీత రాజకీయ విషమస్థితికి లోనై వున్నప్పటికీ మరొకవైపున సర్వత్రా ప్రబలతరమైన శాంతిసాధక శక్తులు దీక్షగా కృషి చేస్తున్నవికూడా.

"ప్రపంచంలోని అగ్రరాజ్యకూటాలు రెండూ కూడా నేడు యుద్ధానికి సంసిద్ధంగాలేవు. ఇంకా ప్రజలు సురక్షితంగా మనగలుగుతున్నారంటే ఇదేకారణం. ఈలోగా ప్రపంచశాంతికి ఉపద్రవకరంగా పరిణమించగలవని మనం భావించే క్లిష్ట సమస్యల నన్నిటిని మిత్రరాజ్యసమితి తప్పక పరిష్కారం చేయగలదు.

"మరొక ముఖ్యవిషయం: ప్రపంచంలో నేడు ఆసియా నిర్వహిస్తున్న ప్రముఖపాత్రను ముందు స్పష్టంగా గుర్తిస్తేతప్ప ప్రపంచ సమస్యలు పరిష్కారం కావడానికి ఎంతమాత్రం అవకాశంలేదు"

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు పారిస్ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చాడు. లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొని ఇండియాకు తిరిగి వెడుతూ దారిలో ఇక్కడ ఆగాడు. ఇక్కడ వుండే రెండురోజులు ఈయన అరబ్‌లీగ్‌కు అతిథిగ వుంటాడు. కెయిరోలో పండిట్ నెహ్రూ ప్రస్తుతం అస్వస్థులై వున్న అరబ్‌లీగ్ సెక్రటరీ జనరల్ అజ్జాంపాషా మున్నగు అనేకమంది మిత్రులను కలుసుకోదల్చుకున్నాడు. ఈజిప్షియన్ సెనేట్ అధ్యక్షుడు హైకెల్‌పాషా, మాక్రం ఎబీద్‌పాషా, ఇక్కడ వున్న మిత్రరాజ్యసమితి ప్రతినిధి పాల్లో అట్కారేట్ ప్రభృతులు వీరిలో ముఖ్యులు.

పండిట్ నెహ్రూ ఆబ్దిన్ రాయల్ పాలెస్‌ను సందర్శించి, అక్కడనుంచి తనకు బస ఏర్పాటు చేయబడిన సెమిరామిస్ హోటల్‌కు వెళ్లాడు. ఈ హోటల్‌లోనే అరబ్‌లీగ్‌కు అతిథిగా వచ్చిన పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు కూడా బస ఏర్పాటుచేశారు.

అరబ్‌లీగ్ ఇండియా-పాకిస్థాన్ ప్రధానుల ఉభయుల గౌరవార్థం నేటిరాత్రి ఇక్కడ సన్మానం ఏర్పాటు చేసింది. ఇద్దరు ప్రధానులుకూడా రేపు ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి ఇండియాకు తిరిగి వెడుతున్నారు.

ఫరూక్ రాజుతో పండిట్ నెహ్రూ సమావేశం

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ఈజిప్టురాజు ఫరూక్‌ను సందర్శించాడు. అపిమ్మట అరబ్ లీగ్ సెక్రటరీ-జనరల్ అబ్దుల్ రహ్మాన్ అజ్జాంపాషాను కూడా కలుసుకొని ఆయనతో ఒక గంటసేపు సంభాషించాడు.

పండిట్ నెహ్రూ శనివారం (నవంబర్ 6 వ తేదీ) నాటికి ఢిల్లీ చేరగలడని తెలుస్తున్నది.

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ కూడా నేడు ఫరూక్‌రాజును సందర్శించి, పిమ్మట మిస్టర్ అజ్జాంపాషానుకూడా కలుసుకొన్నాడు.

నోబెల్ బహుమాన గ్రహీతలు

సారస్వతంలో బ్రిటిష్ కవి టి. ఎస్. ఎలియట్‌కు గౌరవం

స్టాక్‌హోం, నవంబర్ 4—

సారస్వతంలో ఈమేరు నోబెల్ బహుమానాన్ని బ్రిటిష్ కవిపుంగవుడు టి. యస్. ఎలియట్‌కు యిచ్చారు. నేటి మధ్యాహ్నం స్వీడిష్ సాహిత్యవేత్తల సంఘంవారు సమావేశమై దానిని ప్రకటించారు.

థామస్ స్టీర్న్స్ ఎలియట్ వయస్సు 60 సంవత్సరాలు. అమెరికాలో జన్మించి, బ్రిటిష్ పౌరసత్వం పొందాడు.

ప్రఖ్యాత అమెరికన్ రచయిత సోమర్సెట్ మాఘం ఈ కవిని ప్రస్తుతిస్తూ యిలా అన్నాడు.

"ఈనాడు హృదయంగమంగా రచించగల అనన్య సామాన్య ఉపజ్ఞగల కవివరేణ్యుడు."

బ్రిటిష్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి. ఎమ్. ఎస్. బ్లాకెట్‌కు ఫిజిక్సులో నోబెల్ బహుమానం యిచ్చారు.

రసాయన శాస్త్రంలో స్వీడిష్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఆర్నీ టిసీలియస్‌కు యిచ్చారు.

రాయల్ అకాడమీ ఆఫ్ సైన్సు వారు సమావేశమై ఈ నిర్ణయాలను ప్రకటించారు.

ప్రొఫెసర్ బ్లాకెట్‌కు ఈ నెలతో 51 సంవత్సరాలు నిండుతాయి. యాటం ఫిజిక్సులో ప్రపంచఖ్యాతి నార్జించాడు.

ప్రొఫెసర్ ఆర్నీ టిసీలియస్ స్వీడన్‌లోని ఉప్సలా విశ్వవిద్యాలయం అధ్యాపకుడు. అల్బ్యుమిన్‌లో మోలిక్యూల్స్‌ను కొలవగల పద్ధతి కనిపెట్టినందుకు ఆయనకు నోబెల్ బహుమానం యిచ్చారు.

మద్రాసు, నవంబర్ 6—

ఇండియా దక్షిణరంగ సేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహ్‌జీ బెంగుళూరునుంచి నేటి ఉదయం విమానంలో చెన్నపురి వచ్చారు.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

బిల్డింగ్ సైట్లు లే ఔట్స్ మరియు అమ్మకం

టౌన్ ప్లానింగ్ సందర్భంలో ప్రకటించబడిన ప్రదేశాల విషయంలో జాగాలున్న స్థలాల యజమానులు మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంకింద, టౌన్ ప్లానింగ్ చట్టంకింద ఆ స్థలాలను బిల్డింగ్ సైట్లుగా మార్చదలచినా, లేక ఉపవిభాగం చేయదలచినా, లేక కౌలుకు ఇవ్వదలచినా, అమ్మదలచినా, లేక మరేవిధంగానైనా పరిష్కారం చేయదలచినా, ఆ సైట్లను, లేక ప్లాట్లను ఆవిధంగా పరిష్కారం చేయడానికి పూర్వం, వారు మద్రాసు సిటీ మునిసిపల్ చట్టంలో సెక్షన్ 215, సెక్షన్ 216 ప్రకారం, టౌన్ ప్లానింగ్ చట్టంలో సెక్షన్ 17 ప్రకారం అందుకు తగిన లే ఔట్ ప్లానులను తయారుచేసి, అట్టి లే ఔట్లను కార్పొరేషన్ చే సక్రమంగా శాంక్షన్ చేయించుకోవాలి. ఒకప్పుడు భూముల యజమానులు ఇలా సక్రమంగా శాంక్షన్ చేయబడిన లే ఔట్ లేకుండానే వారి సైట్లను పరిష్కరించడం జరుగుతున్నది. ఈ సందర్భంలో ఆ విధంగా ప్లాట్లను పరిష్కరించే వారిపై కార్పొరేషన్ తీసుకోబోయే చర్యతో నిమిత్తం లేకుండగా అట్టి సైట్లను కొనదలచిన వారు వాటిలో భవననిర్మాణం ప్రారంభించడానికి వీలుపడదని హెచ్చరిస్తున్నాము. దానికి సంబంధించిన లే ఔట్ తదనంతరం తయారై, శాంక్షన్ చేయబడేటప్పుడు, ఆ ప్రదేశంలోని రోడ్ల అభివృద్ధివిషయమై, అదనపు వ్యయాన్ని వారు భరించుకోవలసి వస్తుంది. అందువలన కాలవిలంబన, నష్టం మున్నగునవి కలగకుండడానికై ప్లాట్లను కొనదలచినవారు ముందుగానే లే ఔట్ శాంక్షన్ అయిన విషయాన్నిగురించి, దానిలో సౌకర్యాలు వగైరాలు అయే ఖర్చులుగురించి మద్రాసు, పార్కుటౌన్ లో రిపన్ బిల్డింగ్స్ లోని ఇంజనీరు కార్యాలయంలో ముందుగా విచారించి తెలుసుకోడం సముచితం.

రిపన్ బిల్డింగ్స్, 2-11-1948. — సి. నరసింహమ్, కమిషనర్.

మచిలీపట్టణం మునిసిపాలిటీ

కావలెను

మచిలీపట్టణం మునిసిపాలిటీలో లైసెన్స్ డ్ సర్వేయర్లుగా పనిచేయ దలచినవారు పంపే దరఖాస్తులు 15-11-1948 వరకు స్వీకరించబడును. రిటైర్ అయిన ఉద్యోగులుకూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రాఫ్ట్స్ మన్, సర్వేయర్, ప్లేనర్ లేక ఎస్టిమేటర్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన యోగ్యతలు గలవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. వారు ఇంగ్లీషు, తెలుగు భాషలు బాగా తెలిసినవారై వుండాలి. దరఖాస్తు దారులు 1948-49 సంవత్సరానికి రు. 10 లైసెన్సు ఫీజును, రు. 50 సెక్యూరిటీ డిపాజిట్టును దరఖాస్తుతో చేర్చి పంపాలి.

ఆర్. లక్ష్మీపతి, కమిషనర్.

కావలెను

లైసెన్స్ డ్ సర్వేయర్లుగా పనిచేయడానికి జి. ఓ. నెం. 418, పి. హెచ్. తేది 18-2-48 తో సూచితమైన యోగ్యతలుగలవారు ఈ క్రింద సంతకం చేసినవారికి 20-11-48 వరకు దరఖాస్తులు పంపవచ్చును. ఈ సంవత్సరానికి లైసెన్సు ఫీజుగా రు. 10/-, సెక్యూరిటీ డిపాజిట్ గా రు. 50/- కూడా దరఖాస్తుతో చేర్చి పంపాలి.

ఎస్. ఎస్. పి. ఏ. కబీరాజ్, కమిషనర్, విజయవాడ మునిసిపాలిటీ.

ప్రకటన

మహబూబ్ అబ్దుల్ రజాక్ గారిని దోర్నకల్ లో (ఎన్. ఎస్. రైల్వే) మా దినపత్రికల విక్రయానికి ఏజెంటుగా నియమించినాము.

శ్రీ దొడ్డపనేని ఆంజయ్యగారు క్లాత్ మర్చెంట్, వుయ్యూరు, (కృష్ణాజిల్లా) వుయ్యూరు, పామర్రు, మంటాడలలో మా దినపత్రికల విక్రయానికి 2-11-1948 లగాయతు ఏజెంటుగా నియమించబడినారు.

మేనేజర్, "ఆంధ్రప్రభ."

పశ్చిమ పంజాబ్ లో కొత్తమంత్రివర్గ నిర్మాణం

సోమవారం జరగవచ్చునట

లాహోర్, నవంబర్ 4—

ఏడుగురు సభ్యులతో పశ్చిమ పంజాబ్ కొత్త మంత్రివర్గం సోమవారంనాడు ఏర్పడవచ్చునని పశ్చిమ పంజాబ్ ప్రధాని ఖాన్ ఇఫ్తికార్ హుస్సేన్ ఖాన్ నేటి సాయంకాలం ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

కొత్త మంత్రివర్గ నిర్మాణానికి అనుసరించదగు విధానంగురించి పాతమంత్రులతో చర్చలు జరిపినానని, రేపు (శుక్రవారం) గవర్నరుతోకూడా వివరాలు చర్చించగలనని తెలియచేశాడు.

మద్రాస్, నవంబర్ 5—

నవంబర్ 7వ తేదీ ఆదివారం సాయంకాలం ఆరుగంటలకు గోఖలేహాలులో జేబి మోహన స్మృత్యర్థ ప్రదర్శనాలు జరుపుతుంది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 6, శనివారం

నెహ్రూ హెచ్చరిక

"సమాధానానికిరావడం సాధ్యమేనా? లేక, తిరిగి యుద్ధానికి సన్నద్ధపడవలసిందేనా?"— ఈ విషయాన్ని తేల్చివేయగల చర్చలు నిన్న ఇండొనీసియాలో ప్రారంభమైనాయి.

ఇండొనీసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హటా, డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్ ఈ చర్చలను బటేవియాలో ప్రారంభించిన సమయంలోనే కైరో నుంచి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ ఇండొనీసియాపై డచ్ వారు తిరిగి దౌర్జన్యానికి దిగితే విషమ ఫలితాలు తప్పవని హెచ్చరించడం జరిగింది.

ఈ హెచ్చరిక ఎంత సముచితమైనదో, అంత రాజనీతిజ్ఞతాపూర్వకమైనది కూడా.

ఇండొనీసియా ఏమైపోతే తనకేమని ఇండియా భావిస్తే, ఇండియా స్వాతంత్ర్యం ఎంతో కాలం నిలవదు.

"బ్రిటన్ కు రైన్ నది సరిహద్దు" అని ఒకప్పుడు బాల్డ్విన్ అన్నట్టుగా జ్ఞాపకం.

బ్రిటన్ కు సరిహద్దు రైన్ నదితో ఆగక, ప్రస్తుతం పోలెండ్ అంచుల వరకు ("కర్జన్ లైన్" వరకు) విస్తరించినట్టు చర్చిల్ సూచిస్తున్నాడు.

ఏ దేశం శాంతి, భద్రతలైనా దాని పరిసర ప్రపంచం పరిస్థితులపై చాలావరకు ఆధారపడక తప్పదు.

అందువల్ల ఇండియా సరిహద్దు ఇండొనీసియాలో కలదనడం ముమ్మాటికీ నిజం.

ఆగ్నేయ ఆసియాలో ఎక్కడ, ఏ రూపంలో "కలోనియలిజం" మిగిలినా, మనకు ముప్పు తప్పదు.

ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకునే పండిట్ నెహ్రూ హెచ్చరిక రాజకీయవిజ్ఞతోపేతమైనదని మేమనడం.

ఇండొనీసియా సాటి ప్రాచ్య దేశమనే సౌహార్ద్ర దృష్టితోనే కాకుండా, స్వార్థదృష్టినుంచి కూడా దాని స్వాతంత్ర్య సిద్ధికి మనం దోహద మిచ్చితీరాలి.

పరమాణుశక్తి వినియోగం

అంతర్జాతీయంగా కంట్రోలు చెయ్యడానికై మిత్రరాజ్యసమితి సభ్యుల ఆమోదం

పారిస్, నవంబర్ 4—

రష్యన్ అభ్యంతరాలను లక్ష్యపెట్టకుండా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీవారు నేటి రాత్రి పరమాణుశక్తిని అంతర్జాతీయంగా కంట్రోలు చెయ్యాలనే పాశ్చాత్యరాజ్యాల ప్రతిపాదనను ఆమోదించారు. పరమాణుశక్తి వినియోగంపై సర్వప్రాబల్యాన్ని పొందడానికై అమెరికా చేసిన తంత్రమే ఈ ప్రతిపాదన అని రష్యా ఆరోపించింది.

యురేనియమ్ గనులపై, యురేనియం ఉత్పత్తిపై, యాటంబాంబుల నిర్మాణంపై ఒక అంతర్జాతీయ సంస్థకు సంపూర్ణంగా కంట్రోలు వుండాలనే ఈ ప్రతిపాదనను నలభై రాజ్యాలు బలపరిచాయి.

నాలుగురాజ్యాలు వోటింగులో పాల్గొనలేదు. రష్యన్ కూటమిలోనిరాజ్యాలు వ్యతిరేకంగా వోటు చేశాయి.

అయితే, రష్యా, దానికూటమిలోనిరాజ్యాలు తమ మనస్సు మార్చుకొని మిగిలిన మిత్రరాజ్యాలతో సహకరించడానికి అవకాశం విడిచిపెట్టారు.

గత 30 నెలలుగా ప్రతిష్టంభన ఏర్పడివున్న పరమాణుశక్తి వినియోగసంఘం తనకు ఆదరణ యుక్తమని తోచినరీతిగా తిరిగి పనిని సాగించాలనీ, ఆది పరమాణుశక్తి వినియోగాన్ని అంతర్జాతీయంగా కంట్రోలు చెయ్యాలనీ, ఆరుగురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని ఇందుకై నియమించాలనీ తీర్మానంలో పేర్కొనబడింది.

యాటంబాంబుల నిర్మాణాన్ని నిషేధించి, ఇప్పుడుగల యాటంబాంబులను విధ్వంసంచెయ్యాలనీ, పరమాణుశక్తిని ఫలప్రదంగా, అంతర్జాతీయంగా కంట్రోలు చెయ్యాలనీ రష్యా చేసిన ప్రతిపాదన వీగిపోయింది.

పరమాణుశక్తిని కంట్రోలు చెయ్యాలనే పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనలోని ఆశయాన్ని మాత్రం ఆమోదించి, పరమాణుశక్తి వినియోగ సంఘం వెంటనే పనిప్రారంభించడానికి అనుమతించాలని ఇండియా చేసిన ప్రతిపాదనను కూడా జనరల్ అసెంబ్లీవారు నిరాకరించారు.

పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనపై వోటింగులో పాల్గొనని నాలుగు రాజ్యాలలో ఇండియా వొకటి.

ఇండియన్ ప్రతినిధి వర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇండియన్ ప్రతిపాదన చేస్తూ యిలా అన్నది:

"ఈ చర్చలన్నింటిలో విభిన్నాభిప్రాయాల మధ్య రాజీ పొసగించడానికే ఇండియా ప్రయత్నిస్తున్నది."

"ప్రపంచానికి భయసందేహాలు జనింపకుండా పరమాణుశక్తి సక్రమంగా వినియోగింపబడడానికై సామరస్యం పొసగించాలని మా ఆతురత."

యురేనియం గనులపై అంతర్జాతీయంగా కంట్రోలు పెట్టడం ఇండియాకు సమ్మతంకాదని కూడా ఆమె ఉద్ఘాటించింది.

కియాంగ్సు, అన్వీరాష్ట్రాలలోని అమెరికనులు

ఖాళీ చెయ్యవలసిందిగా అధికారుల సూచన

షాంగై, నవంబర్ 5—

కియాంగ్సు, అన్వీ రాష్ట్రాలలోని అమెరికన్లను ఏవో తప్పనిసరి కారణాలుంటేతప్ప, ఇతరత్రా ఖాళీచెయ్యవలసిందని ఇక్కడ, నాన్ కింగ్ లోను వున్న అమెరికన్ అధికారులు సలహా యిచ్చారు. నానకింగ్ కియాంగ్సు రాష్ట్రంలోనే వుంది.

నూతన రాజ్యాంగపరిషత్తు

సోషలిస్టు నాయకుని ప్రతిపాదన

రెండవరోజు చర్చల వివరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 5—

నేడు ఇండియా రాజ్యాంగపరిషత్తు తిరిగి సమావేశమై రాజ్యాంగం ముసాయిదాపై చర్చను ప్రారంభించింది.

నేటి సమావేశం ప్రారంభంకాగానే ప్రస్తుత రాజ్యాంగపరిషత్తుకు వయోజనులందరు ఓటింగ్ అధికారంపై ఎన్నుకొనబడలేదు కనుక, ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు కేవలం పార్లమెంటుగ మాత్రమే వ్యవహరించాలని, నూతన రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించేందుకై వయోజనులకు ఓటింగ్ అధికారంపై కొత్త పరిషత్తు ఎన్నుకొనబడాలని సోషలిస్టు నాయకుడు సేఠ్ దామోదర స్వరూప్ ఒక సవరణ ప్రతిపాదించాడు.

ఈ సవరణను ప్రతిపాదిస్తూ సమస్తదేశానికి కొత్త రాజ్యాంగాన్ని తయారుచేస్తున్న పరిషత్తు సమస్తదేశానికి ప్రాతినిధ్యం వహించగల సంస్థగా వుండడం అత్యవసరమని దామోదర స్వరూప్ అన్నాడు.

ఈ సవరణను ప్రతిఘటిస్తూ పండిత బాలకృష్ణ శర్మ ప్రసంగించాడు. నూతన రాజ్యాంగాన్ని తయారుచేయడానికే ఈ పరిషత్తు ఏర్పాటు చేయబడిందని, ఇప్పుడు దానికి తగు అధికారం లేదనడం సమంజసంకాదని ఆయన అన్నాడు.

సవరణలను ప్రతిఘటిస్తూ శ్రీ శిబన్ లాల్ సక్సేనా, శ్రీ యస్. నాగప్పగారలుకూడా ప్రసంగించిన పిమ్మట, రాజ్యాంగం ముసాయిదాపై చర్చను వాయిదా వేయవలసిందిగా నిన్న మౌలానా హజరత్ మోహానీ, నేడు దామోదర స్వరూప్ ప్రతిపాదించిన ప్రతిపాదనలపై చర్చను ముగించి ఓట్లు తీసుకోవాలని శ్యామానందసాహా ప్రతిపాదించగా, ఓటింగ్ లో ఈ ప్రతిపాదనలు రెండూ ఓడిపోయినవి.

తదనంతరం ముసాయిదాపై చర్చ ప్రారంభమైంది.

రష్యాతో యుద్ధానికి జపాన్ నిర్ణయం

1936 లోనే జరిగిందా?

టోకియో, నవంబర్ 5—

రష్యాపై దండయాత్రకు జపాన్ 1936 లోనే నిర్ణయించు కొన్నదని ఇక్కడి యుద్ధనేరాల విచారణ సంఘం నేడు వెల్లడించింది.

అప్పట్లో స్వీడన్ లోని జపాన్ రాయబారి హిరొటాకి తూర్పు ఆసియాలోని రష్యన్ భూభాగముపై ముందుకి వెంటనే [illegible] సలహా యిచ్చారని, అప్పటి ప్రధానసేనాని ఇటగాకి జపాన్ సైనిక వ్యవస్థలో మంగోలియాను చేర్చడానికి యత్నించాడని విచారణ సంఘాధ్యక్షుడు వెబ్ అన్నాడు.

ఈ ఉద్దేశంతోనే 1939 లో జపాన్ [illegible] సరిహద్దుపై దండయాత్ర [illegible], ఈ ముట్టడిని నిర్ణయించినది ఇటగాకి, డొహిహరాలని మిస్టర్ వెబ్ అన్నారు.

1వ పేజి తరువాయి

సర్దార్ పటేల్ శంఖారావం

[illegible] కాని, ప్రజాస్వామిక ప్రభుత్వంలో ప్రజలు అప్రమత్తతతో వుండాలి. కనకనే స్వరాజ్య ప్రజాశక్తిలో తనవంతు ఎంతవరకో, తన బాధ్యతలు ఏమిటో ప్రతి పౌరుడు గ్రహించుకోవడం అత్యవసరం."

"మన దేశంలో కావలసినంత జనాభా వుంది. అనేక ఖనిజాలు వున్నవి. కాని మన ప్రజలకు కావలసిన ఆహార పదార్థాలుమాత్రం తగినన్ని లేవు. విదేశాలనుంచి ఆహారపదార్థాలను దిగుమతి చేసుకొని విపరీతమైన ధరలు చెల్లించవలసి వస్తున్నది. ఈ విధంగా విదేశాలు మననుంచి లాభం పొందుతున్నవి. మన ప్రజలకు కావలసిన తిండి లేనప్పుడు మనకుస్వరాజ్యం సిద్ధించినా లాభం ఏమిటి? మనం అధికంగా ఉత్పత్తి చేసుకోవాలి. లేదా మనం విదేశాల దిగుమతులకు వెచ్చిస్తున్న సొమ్మును తిరిగి రాబట్టాలి. ఆహారపదార్థాల రవాణాకే కొన్ని కోట్లు ఖర్చు అవుతున్నది. దీనికోసం మీ దగ్గర పైసలతో పన్నులు వసూలు చేయవలసి వస్తున్నది. ఇదివరలో బర్మా అధికంగా ధాన్యోత్పత్తిచేసి మనకు పంపించేది. కాని ఈనాడు అలా జరగడంలేదు యుద్ధంవలన, అంతరంగిక వివాదాలవలన ఆదేశపు ఆర్థిక పరిస్థితి తిరిగి చక్కబడలేదు."

"అంతరంగికంగా బర్మాలో సంఘర్షణలు జరుగుతున్నవి. అలాగే యూరప్ కూడా కష్టదశలో వుంది. మనస్థితి మొత్తంమీద అలాగేవుంది. కనక ప్రతి పౌరుడు, ఎంతో కొంతవరకు అధికాహారోత్పత్తికి కృషిచేయాలి. అలా జరిగిననాడు ఆహారపదార్థాలకు విదేశాలమీద మనం ఆధారపడవలసిన అవసరం వుండదు. ఎవరు అధికంగా ఉత్పత్తిచేస్తారో వారే ఈనాడు నిజంగా దేశసేవకులు. కాంగ్రెసులో ఒక పదవిని అలంకరించినందున దేశానికిగాని ప్రజలకుగాని ఏ మాత్రం లాభంలేదు. మంత్రివర్గం కూడా ఆహారోత్పత్తి చేయలేదు. కాగా కష్టపడి పనిచేసే మీరు అధికోత్పత్తికి పూనుకోవాలి."

"మీది మిగులు రాష్ట్రం; కనక మీరు అదృష్టవంతులు. అయితే మీ బాధ్యతలను మీరు గుర్తించడంలేదు. ఆ బాధ్యత ఏమిటో మీ మంత్రివర్గం వివరిస్తుంది. మీ ఇరుగుపొరుగువారు ఆకలితో చనిపోతుంటే వారికి పట్టెడు అన్నం పెట్టడం మీ ధర్మం; మీ పంటకు ఎక్కువ ధర వచ్చేవరకు అమ్మవద్దని కొందరు కాంగ్రెసు వాదులు మీకు చెప్పవచ్చు. దీని ఫలితమే జాతీయ విచ్ఛిత్తి అని మీరు గుర్తించుకోవాలి."

"మీ సోదర రాష్ట్రవాసులు విదేశీయులుకాదు కదా; ఆకలితో మలమల మాడుతున్నది మీ సోదర సోదరీమణులే. దేశంలో పరిస్థితులు బాగున్నప్పుడు మీరు కావలసినంతమేరకు అధిక లాభాలు పొందడానికి అవకాశాలు వస్తవి. ఈ మధ్యను మీ రాష్ట్రంలోని సంస్థానాలన్నీ మీలో చేరినవి."

"మీ రాష్ట్రంలో లీనమైన సంస్థానాలలో పుష్కలమైన ఖనిజ సంపత్తి వుంది. ఇనుము, బొగ్గు, నూనెలను విదేశాలనుండి దిగుమతి చేయడానికి మనం పెద్ద పెద్ద మొత్తాలను వెచ్చిస్తున్నాం. కనుక, ఆ సంస్థానాలలోని సంపదలను మీకోసం, మీ రాష్ట్రం కోసమేగాకుండా, దేశం యొక్క సమిష్టి క్షేమంకోసం వినియోగించుకొందాం. మనదేశంలో అధికోత్పత్తి జరగడానికి, ఆహార పదార్థాల సరఫరా విరివిగా జరగడానికి ప్రయత్నాలు చేస్తున్న సందర్భంలో మనకు వున్న సంపదలను సక్రమంగా వినియోగ పరచుకొని, జాతీయ పురోభివృద్ధికి తోడ్పడకుండా వుండటం భావ్యమా?"

"అదనపు లాభాలు, అధిక వేతనాలు కావాలంటే సరుకుల ఉత్పత్తి వ్యయంకూడా పెరగడానికి అవకాశం వుందని, సరుకుల ఉత్పత్తి వ్యయం పెరగడంతో జీవన ప్రమాణం హెచ్చుతుందని, అందువలన తిరిగి వేతనాలు పెంచాలని అలజడి ప్రారంభమౌతుంది. అంతులేని ఈ విషచక్రాన్ని ఎక్కడో ఒకచోట భగ్నంచేయాలి. అధికవేతనాలు కార్మికులు కోరడంతో, మాకు కావాలని ప్రభుత్వోద్యోగులు, మా కెందుకు ఇవ్వరని తంతీతపాలా రైల్వే కార్మికులు కోరుతున్నారు. ఈ డబ్బంతా మేము ఎక్కడ తెస్తాం? మనం ఉత్పత్తిచేస్తున్న ఆహారధాన్యాలు, వస్త్రాలు మనకు చాలడంలేదు. అందువలన ధరలు పెరిగిపోతున్నవి. కార్మికనాయకులేమో అదనపు వేతనాలు కోరమని, లేదా సమ్మె చేయమని సలహాలు చెబుతూ ప్రచారం చేస్తున్నారు. కార్మికులకు కొన్ని సౌకర్యాలు చేయడంతో ఉత్పత్తిఖర్చు పెరగడం, వెంటనే ధరలు హెచ్చడం జరుగుతున్నది. అప్పుడు సరుకులు ఇంకా కావాలని నినాదాలు చేయబడుతున్నవి."

"మనకున్న సంపద చాలాకొద్ది. అందులో నుంచి ఎవరికి వారు అధికభాగం గుంజుకోవాలని ప్రయత్నిస్తే, మనం దివాళాకోరులుగా తయారుకావడం తథ్యం."

"మనదేశంకంటె పెద్దదైన చైనాలో ఈనాడు ఏమిజరుగుతున్నదో చూడండి. అక్కడ చెప్పులు కొనాలంటే వేలకొలది డైనా కరెన్సీ చెల్లించాలి. అందువలన చెప్పులులేకుండా ప్రజలు తిరగవలసిన స్థితి ఏర్పడింది."

"కనుకనే, మనం మన సంపదలో పీసం ఎత్తుకూడా వృధాపోకుండా చూడాలి. మనకు వున్న సంపదను స్వశక్తితో అభివృద్ధి చేసుకోవాలి. విపరీతంగా ఆహారపదార్థాలు కొని, వృథాగా చిందరవందరగా పారవేసేవారిని అనేకమందిని నేను ఎరుగుదున్నాను. కనీసం పీనవారైనా, తమదగ్గర వున్న ఆహార పదార్థాల విలువను తెలుసుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే వస్త్రాల విషయంలోకూడా. ఒక్కొక్క గజం గుడ్డ అయినా వృథాకాకుండా చూస్తూ అధిక వస్త్రోత్పత్తి చేయాలని మన అభిప్రాయం."

"మీకు కావలసిన మేరకు జీతాలు ఇస్తాం. కాని, అధికోత్పత్తికి కృషిచెయ్యండి" అని మేము కార్మికులకు చెప్పగలిగాం. అయితే, ఈనాడు జరుగుతున్నది దీనికి వ్యతిరేకం. అధికవేతనాలు కావాలని కోరడం, అధికోత్పత్తిని అడ్డటం, ఇలాంటి ప్రచారంలో వున్న ప్రమాదాన్ని మీరు గుర్తించనిదో [illegible]"

కాంగ్రెసు వాదులకు హెచ్చరిక

"ప్రతిపౌరుడు తన విధ్యుక్త ధర్మాలను, బాధ్యతలను గుర్తించాలి. ఇలా జరగనినాడు స్వరాజ్యం నామమాత్రంగానే వుంటుంది. మనకు ఏడాదికింద ఆనే స్వాతంత్ర్యం సిద్ధించింది. మన స్వాతంత్ర్య సౌధపు పునాదులు ఇంకా గట్టిపడలేదు మనం ఇంకా [illegible] సంపాదించుకోవాలి. తనకు వున్న అవకాశాలను ఎలా వినియోగించుకోవాలో ఇండియా తెలిసికొనగలిగిననాడు ప్రపంచ జాతులలో దానికి అగ్రస్థానం లభించే పరిస్థితులు నేడు వున్నవి. కనకనే, కాంగ్రెసువాదులు తమలో తమకు గల వివాదాలకు స్వస్తి చెప్పాలని, అనాలోచితంగా పదవులకోసం ప్రాకులాడటం మానివేయాలని హెచ్చరిస్తున్నాను. మన మాతృభూమి సర్వశక్తిసమన్వితమై, అంతర్జాతీయంగా గౌరవించబడుతున్నప్పుడు, ఇక్కడ చిన్నచిన్న వివాదాలు పెట్టుకొని తగవులాడటం మీకు తగదు."

"విదర్భను (బేరార్) మహావిదర్భగా మార్చాలని కొందరు కోరుతున్నారు అలా చేయడంవలన ఎలాంటి ఫలితాలు కలుగగలవో ఆలోచించవండి. బేరార్ మంత్రులు సి. పి. మంత్రివర్గంలో వుండకుండా, వేరుపడి, ఒకే ప్రభుత్వంలో ప్రత్యేకంగా వ్యవహరించాలని మీరు కోరుతున్నారు. దీనివలన లాభం ఏమిటి? మనం ఇంత చప్పగా వ్యవహరిస్తూవుంటే ఇతరులెవరైనా మనకు సహాయంచేస్తారా? మీకు ఈ హెచ్చరిక చాలా అవసరం లేకపోతే ఆ తరువాత మీరు విచారపడవలసివుంటుంది. ఇదివరలో మనకు ఒకరు హెచ్చరికచేశారు హెచ్చరికను మనం పాటించలేదని అప్పుడు మీరు గుర్తిస్తారు."

"జాతీయ దృక్పథం సన్నగిల్లిపోతున్న పరిస్థితులు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నవి. బెంగాల్ వెళ్ళండి. బీహార్-బెంగాల్ తగాదాలు. బెంగాల్ అస్సాం వివాదాలు. ఒక సిక్కు డ్రైవరు టాక్సీ తోలుకుంటూవుంటే ఆతనిస్థానంలో బెంగాలీని పెట్టడానికి ఆలోచన. ఇలాంటి వివాదాలవలన ముందుముందు ఎలాంటి ప్రమాదాలు రానున్నవో ఆలోచించండి?"

"బెంగాలు, పంజాబు విభజనను అంగీకరించాం: రెండు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపడినవి. అందులో పంజాబు ప్రత్యేకంగా మహాప్రమాద భరితమైనది. అనవసరంగా ఇదివరకే మానవహత్యలు విపరీతంగా జరిగినవి. ఇక ముందుముందు అలాంటివి జరగడానికి వీలులేదని హెచ్చరికచేస్తున్నాను. ప్రస్తుతానికి అంతా కలిసి కట్టుగావున్నందున వచ్చే నష్టం ఏమాత్రం లేదని నాగపూర్, బేరార్, మహాకోసల కాంగ్రెసు నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. శుక్లాజీ లేక మిశ్రాజీల మంత్రివర్గంవుంటే బేరార్ నిర్జీవం అవుతుందా? లేక బియానీజీ అధికారంలోకివస్తే సజీవం కాగలదా? ఇలాంటి వాదనలన్నీ కేవలం ఊసుపోని కబుర్లు మాత్రమే స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాతకూడా ఇంకా ఇలాంటి ఆలోచనలవలన ఫలితం శూన్యం."

"స్వరాష్ట్రాభిమానానికి ఇది సమయంకాదు సమష్టి దృక్పథం. సోదరభావం పెంపొందచేసుకోవాలని గాంధీజీ మనకు బోధించాడుగాని మీరు నేడు అనుసరిస్తున్న పద్ధతికి ఆయన ఎన్నడూ అనుకూలుడుకాదు. అధికారానికి ఆశిస్తూ మీరు ప్రతిపని చేస్తున్నారు. సమైక్యతకు దారితీయు పంథాలో వ్యవహరించడానికి బదులు ఐక్యతా విచ్ఛిత్తికి తోడ్పడేటట్టు ప్రచారం చేస్తున్నారు."

"మన భద్రతకు, రక్షణకు ఏ విధంగాను ప్రమాదంలేదు. మనమీద ఎవరైనా దురాక్రమణ చేస్తే తట్టుకొనగలసాధనసంపత్తి మనకు వుంది. హైదరాబాదులో ఏమిజరిగిందో మీరు చూశారు. సమయంవచ్చినప్పుడు నిముషాలమీద వ్యవహారాలన్నీ తేల్చివేస్తాం. ఇదివరలో బేరార్ వాస్తవ్యులు ఎంతో ఆందోళన చెందారు. మరి ఈనాడు: అసలు హైదరాబాదుసమస్యను మనం పరిష్కరించివేయగా, ఆ సమస్యను గురించి ఇంకా అక్కడ (మిత్రరాజ్యసమితి) చర్చ జరుగుతున్నది."

"ఇంత చేసినతరువాతకూడా మనం కష్టపడి సాధించుకొన్న స్వాతంత్ర్యం మనకు దక్కకుండా పోతుందని మీరు అనుకుంటున్నారా? కర్నాటక, మైసూరు ఒకటని అంటారు. వారు ఆసమస్యను సుహృద్భావంగా పరిష్కరించుకొన్నపుడు మీరుకూడా మీ సమస్యను సులభంగా పరిష్కరించుకొనవచ్చునుగదా. అయితే దేశానికి ఏ విధమైన ప్రమాదంనష్టం సంభవించడానికిమాత్రం ఎన్నడూ సహించడానికి వీలులేదు."

"మేము సాధించిన స్వాతంత్ర్యం మాకళ్ళ ముందరే ఈ విధంగా నిరుపయోగం కావడాన్ని చూడ్డానికి మేము మా సర్వస్వాలను త్యాగం చేయలేదు. మా జీవితాలను ధారబోయలేదు. స్వాతంత్ర్యం కోసం వేలకొలదిమంది త్యాగాలు చేశారు. దేశంకోసం గాంధీజీ, జవహర్లాల్ జీ, అభ్యంకర్ జీ మొదలగువారు సర్వత్యాగం చేశారు. అయితే ఈనాడు మనం సిద్ధింపచేసుకొన్న స్వాతంత్ర్యాన్ని పొందడానికి వీరు ఆ త్యాగాలు చేశారు కాని, మీరు చేస్తున్న "కలతల"కోసం వీరు త్యాగంచేయలేదు:"

"మహారాష్ట్రులైనా, బెంగాలీలైనా, గుజరాతీలైనా, తమిళులైనా మనకు అందరూ ఒకటే. ఈ ధోరణిలో ఇండియా పునర్నిర్మాణానికి పూనుకొనకపోతే మనకు సర్వనాశనం తప్పదు."

"అనేక రకాలుగా వివిధపద్ధతులలో మనం దుస్తులు ధరిస్తాం. కాని గాంధీజీ మనకు ఖద్దరు టోపీ ఇచ్చాడు. తలకట్టునుబట్టివచ్చిన భేదాలన్నీ దానిలో తొలగిపోయినవి. అంతేకాదు తలకట్టును బట్టి మనం భేదాలను గుర్తించలేముకూడా. ఆవిధంగా కుల, వర్గ, రాష్ట్ర దృక్పథం పోయి మనకు ఒకవిధమైన జాతీయ ఏకత్వం ఏర్పడింది మనం మన స్వార్థాల సాధనకోసమే పరితపించకూడదు. మన స్వార్థంకోసం మన మాతృదేశానికి కీడును తెచ్చామంటే, భగవంతుడుకూడా మనను మెచ్చడు."

తూర్పు బెంగాల్ నుంచి వలస

"మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఒక ఏడాదిలో మనం ఇంతచేసినా, ఇంకా సాధించవలసింది ఎంతో వున్నది. ఏ ఒక్క సమస్య తీసుకున్నా, అది మాకు ఎంతో ఆందోళనను కలిగిస్తూ వుంటుంది. అనేక లక్షలమంది ప్రజలు తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ బెంగాల్ కు వలస వస్తున్నారు. దీనికి పరిహారంగా మేము ఏమి చెయ్యాలి? పంజాబు విభజన జరిగినప్పుడు, హిందువులు సిక్కులు అసంఖ్యాకులుగా ఇక్కడికి వచ్చారు. బలవంతాన మామీదపడిన ఈ బరువును నేటివరకు మోస్తూనే వున్నాము. వారు సింధీలను సింధురాష్ట్రంనుంచి తరిమివేశారు.

సరిహద్దురాష్ట్రంనుంచి హిందువులను, సిక్కులను తరిమివేశారు. సరిహద్దు రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దుర్భరంగావున్నవంటే, దేశస్వాతంత్ర్యంకోసం అనేక త్యాగాలుచేసిన ఉత్తమ దేశభక్తులు ఇప్పుడు జైళ్ళలో మ్రగ్గిపోతున్నారు. ఖాన్ సోదరులవంటి ఉజ్జ్వల దేశభక్తులు కారాగారంలో వున్నారు. వారి తరఫున ఒక్కమాట అయినా పలకడానికి వీలులేకున్నది. మనకు ఇంకా ఇతర పెద్ద సమస్యలు వున్నవి. తూర్పుబెంగాల్ లో 125 లక్షలమంది హిందువులు వున్నారు.

పంజాబులో, ఈ ముస్లిములు వదలివెళ్ళిన ప్రాంతంలో హిందువులను, సిక్కులను వుంచవచ్చును కాని తూర్పు బెంగాల్ నుంచి వచ్చే హిందువుల సంగతి ఏమి చేయగలరు? ఈ ప్రశ్నవల్ల మనకు ఎంతటి క్లిష్టపరిస్థితి ఏర్పడినదో మీరు గుర్తించండి. ఈ సమస్య నానాటికి విషమిస్తూ వుండగా సంకుచితమైన రాష్ట్రీయ సమస్యలను గురించి ఆలోచించడానికి మనకు సమయం ఎక్కడ? ఈ సమస్యను మనం ఎలాగ పరిష్కరించడం? ఈ సమస్యను పరస్పర సహకారంతోనైనా పరిష్కరించాలి. లేదా ఇది ఉభయులకూ కూడా ఆందోళన కారణం కాగలదని మనం పాకిస్థాన్ తో విస్పష్టంగా చెప్పవలసివున్నది ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కొనడానికి మనం సంసిద్ధులంగానే వున్నాము మీరు (పాకిస్థాన్ అధికారులు) హిందువులను తరిమివెయ్యదలచుకుంటే, వారికి బ్రతుకు తెరువు చూపించడానికి మీరు కొంతభూమిని వదలుకోడానికి సంసిద్ధులుగా వుండాలి. ఇప్పటి పరిస్థితులలో యథాతథంగాచూస్తూ వూరుకోజాలము.

మరొకచోట కాశ్మీర్ యుద్ధ ఒక ఏడాదిగ జరుగుతున్నది. మన సైనికులు అక్కడ నేల కొరుగుతున్నారు. ఎప్పుడూ హిమాలయాలను చూడని మద్రాసు సైనికులు అక్కడ మంచుకొండలలో పోరాడుతున్నారు. వారు అక్కడ చావుబ్రతుకుల మధ్య పోరాడుతూవుంటే, ఏమీ లాభంలేని ఈ రాష్ట్ర రాజకీయాలతో, సంకుచిత రాష్ట్ర తత్వంతో ఇలాగ వ్యవహరిస్తూ వుండవలసిందనా? మేము పెద్దవాళ్ళమైపోయాము. అయినా, మేము ఇండియాకు సంరక్షకులము. మాబొందిలో ప్రాణం వున్నంతవరకు మనజాతి మనుగడకే ప్రమాదం వచ్చే ఇలాంటి వాటిని ఎంతమాత్రం సహించబోము.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ వివాదం ఇప్పుడు మిత్రరాజ్యసమితిలో వున్నది. మిత్రరాజ్యసమితి సూచించిన పరిష్కారమార్గం పాకిస్థాన్ కు అంగీకారయోగ్యంగా లేకపోతే, వారు దానిని నిరాకరించవచ్చును. అందుకు మాకు ఏమీ అభ్యంతరం లేదు. కాని, పాకిస్థాన్ నిరాకరించినవారు, హైదరాబాదు మాదిరిగానే ఆ సమస్యకూ పరిష్కారించవలసి వస్తుంది. ఈ విధంగా పాకిస్థాన్ తో పోరాడవలసివస్తే అదీ మన దురదృష్టం అనుకుంటాము కాని అందుకు మాత్రం భయపడం. సామరస్యంతో, సద్భావంతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవడం కోసం, పునర్నిర్మాణ కార్యక్రమాలను సాగించడం కోసం దేశవిభజనకు సమ్మతించి వేరుపడ్డప్పుడు పోరాడవలసిన పరిస్థితి ఏర్పడిందంటే, మనం చింతించకతప్పదు. అందువల్లె తూర్పు బెంగాల్ లో కాని, కాశ్మీర్ లో కాని పరిస్థితులు విషమించాయంటే తిరిగి మన జాతికి ప్రమాదం దాపురించగలదు. మనం ఈ సమస్యను ఎదుర్కొని పరిష్కరించడానికి సంసిద్ధంగా వుండాలి.

ఇప్పుడు బర్మాలో, మలయాలో ఇండొనీసియాలో, చైనాలో ఏమి జరుగుతున్నదో చూడండి. పద్ధకలహాలలో ఆయా దేశాలు ఛిన్నాభిన్నమైపోయాయి. కలకత్తాలో ఏమి జరిగిందో చూడండి. ఒక పెద్ద పెట్రోలు సంస్థ కార్యాలయానికి నిప్పంటించబడింది. ఈ అగ్నిప్రమాదానికి కారణం ఏమిటో దర్యాప్తు జరుగుతున్నది. కాని ఇది విధ్వంసకుల ఘాతుకచర్య అని కొందరు అనుమానిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో మనం ఏమి చెయ్యాలి. మనకు శాంతిని, సౌభాగ్యాన్ని ప్రసాదించగల ఏకైక సాధనం ప్రభుత్వంతో మనం మనస్ఫూర్తిగా సహకరించాలి. అధికారంలోవున్న ప్రభుత్వాన్ని మీరు బలపరచండి. ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడానికి, ధరలుతగ్గించడానికి, వస్త్రాలను ఎక్కువగా ఉత్పత్తిచెయ్యడానికి మీరు ప్రభుత్వంతో సహకరించవలసివున్నది. ప్రతి అంగుళం నేలను సాగుచెయ్యవలసిందని, అదనంగా మిగిలిన ప్రతిగింజనీ, తరుగు రాష్ట్రాలలో ప్రజలకు అందచెయ్యడంకోసం కేంద్ర ప్రభుత్వానికి అమ్మవలసిందని మీరు రైతులకు నచ్చచెప్పండి.

మీరు శక్తివంతులవండి, మనస్ఫూర్తిగా మీ ప్రభుత్వాన్ని బలపరుస్తూ, దానితో సహకరించాలి.

అఖిల భారతదేశంతోను మనం ఎన్నో అభివృద్ధి ప్రణాళికలను అమలుజరుపవలసివున్నది. వీటివల్ల దేశంలో ఉత్పత్తి పెంపొందుతుంది. కాని ఇవి అన్నీ అమలుజరపడానికి కొంతకాలం పడుతుంది. హైడ్రో ఎలెక్ట్రిసిటీ, కాలువలు, నూతులు వీటన్నింటివల్ల కలిగే సదుపాయాలు ఏలైతే ప్రజలందరికి ఇతోధికంగా అందుబాటులో వుండేటట్టుచెయ్యాలనేనని మేము ఆశిస్తున్నాము.

మనం నిన్నమొన్నటివరకు బానిసత్వంలో వున్నా, మనకు కావలసినంత సహజసంపద వున్నదన్నమాట. మనం సమ్మర్ద దృక్పథంతో పాటుపడేటట్టయితే, కాలక్రమేణ మన సహజసంపదవలని సత్ఫలితాలు మనందరికి పూర్తిగా అందుబాటులోకి రాగలవనే నా నమ్మకం. అక్కడక్కడ కొన్ని సందర్భాలలో మేము విఫలులమయ్యామని మమ్ములను విమర్శించే వారందరికి, మేము అధికారాన్ని అప్పగించడానికి సంసిద్ధులుగా వున్నాము. వారినే పరిపాలించి, మా కన్న ఎంత బాగా వ్యవహరించగలరో ఋజువుచెయ్యమనండి.

ఈ బాధ్యతను స్వీకరించడానికి వారు అంగీకరించకపోతే, నిర్మాణాత్మకమైన కృషిలో వారు మాతో సహకరించడం వారి విధ్యుక్తధర్మం. అంతేకాని విధ్వంసకచర్యలకు పూనుకోకూడదు. ఇక మరే మార్గమైనా అవలంబిస్తే మనం పెన్నిధిగా భావించుకునే ప్రతిదానిని కోల్పోవలసి వస్తుంది.

నేను చెప్పినదానినంతా సావధానంగా విని శ్రద్ధగా ఆలోచించవలసిందని, ఇంకా తరుణం మించిపోకుండానే నా సలహాను అంగీకరించి తదనుగుణ్యంగా వ్యవహరించవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు నా శుభాకాంక్షలు."

ట్రూమన్ ధీరోదాత్తత

డ్యూయీని అవహేళన చెయ్యడానికై విందు యేర్పాటుచెయ్యగా నిరాకరణ

న్యూయార్క్, నవంబర్ 5—

హారీ ట్రూమన్ తిరిగి ప్రెసిడెంటుగా ఎన్నుకోబడినందుకు సుమారు అయిదు లక్షల మంది నేడు వాషింగ్టన్ లో సంతోషాతిశయాల్ని ప్రదర్శిస్తూ ఊరేగింపులు జరపగలరు.

నిన్నరాత్రి ట్రూమన్ స్పెషల్ రైలులో కాన్సాస్ సిటీనుంచి వస్తుండగా ప్రతి స్టేషన్ లోను ప్రజలు ఉత్సాహంతో రైలును చుట్టుపేశారు.

ఎవరిపట్లను కార్పణ్యం పెట్టుకోననీ, ప్రపంచశాంతి సౌభాగ్యాలకై కృషి చేస్తాననీ ట్రూమన్ పునరుద్ఘాటిస్తూ ప్రజలతో మందహాసవదనుడై ముచ్చటించాడు.

"డ్యూయీకే విజయం", అని పెద్ద శీర్షికతో క్రిందటిరోజున ప్రకటించిన పత్రికలను పట్టుకొని చేతిలో ఆడించాడు.

డ్యూయీ పరాజయం పొందినందుకు సంతోషంతో "వాషింగ్టన్ పోస్టు" పత్రికాధిపతులు ఏర్పాటుచేసిన విందును ట్రూమన్ నిరాకరిస్తూ, "పరాజయం పొందినవారు బాధపడుతూనే వుంటారు. గోరుచుట్టుమీద రోకలిపోటు తగదు" అన్నాడు.

మద్రాస్ హార్బర్ లో "ఢిల్లీ" యుద్ధనౌక

మద్రాస్, నవంబర్ 5—

7,500 టన్నుల ఇండియా యుద్ధనౌక హెచ్. ఎమ్. ఐ. ఎస్. "ఢిల్లీ" నేటి వుదయం 8-30 గంటలకు మద్రాస్ హార్బర్ చేరింది. చెన్నపురిలో ఈ నౌక ఆరురోజులు వుండగలదు.

ఈ నౌకతోపాటు రాయల్ భారతనౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్, నౌకాదళానికి చెందిన మొత్తం 85 మంది ఆఫీసర్లు, 1,150 మంది రేటింగ్స్ వచ్చారు. ఈ యుద్ధనౌకకు చెందిన రెండు చిన్న నౌకలు హెచ్. ఎమ్. ఐ. ఎస్. "కృష్ణ", హెచ్. ఎమ్. ఐ. ఎస్. "నర్మద" మద్రాస్ హార్బర్ లో వుంచబడినవి. పెద్ద నౌకకు హార్బర్ లో పోర్టు ట్రస్ట్ కార్యాలయముందు లంగరు వేసినారు.

"ఢిల్లీ" యుద్ధనౌకకు 72,000 హార్స్ పవర్ ఇంజన్ కలదు. ఇది గంటకు 32.25 మైళ్ళ వేగంతో పోగలదు.

ఉదయం 10 గంటలకు ఇక్కడి రాయల్ భారత నౌకాదళోద్యోగి లెఫ్టినెంట్ ఎన్. ఎ. ఎస్. నాయర్, గవర్నర్ సైనిక కార్యదర్శి మేజర్ సి. ఎస్. రెడ్డిగారు, పోర్టు ట్రస్ట్ అధ్యక్షుడు రియర్ అడ్మిరల్ జె. టి. యస్. హాల్ ను నౌకమీద కలుసుకొన్నారు. 10-50 గంటలకు రియర్ అడ్మిరల్ నౌకనుండి దిగినప్పుడు సందర్భంలో తిరువాన్కూర్ కాల్బలంవారు సైనిక వందనం సమర్పించారు.

మధ్యాహ్నం రియర్ అడ్మిరల్ గవర్నర్ ను, సతీమణిని కలిశారు.

రియర్ అడ్మిరల్ హాల్ మద్రాస్ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ ను కలుసుకున్నారు.

రియర్ అడ్మిరల్ నేటి మధ్యాహ్నం రిప్పన్ బిల్డింగ్స్ లో మద్రాస్ మేయర్ డాక్టర్ యు. కృష్ణారావు, కార్పొరేషన్ కమీషనర్ శ్రీ సి. నరసింహం గారలను కలుసుకొన్నారు. [illegible] అభివృద్ధి చెందింపజేసి ప్రశంసించారు.

మేజర్ జనరల్ జె. యన్. చౌధురీ

త్వరలో హైదరాబాద్ నుంచి వెళ్లగలడనేవార్త నిరాధారమైనదట

హైదరాబాద్, నవంబర్ 5—

మరొకచోట ఇంతకంటే ముఖ్యమైన పదవిని నిర్వహించడానికై హైదరాబాద్ నుంచి మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి వెళ్ళనున్నాడని నిన్న పత్రికలలో ప్రచురింపబడిన వార్త నిరాధారమైనదని నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో చౌధురి అన్నాడు.

నిజాం నవాబు ప్రత్యేకంగా ఉపయోగించే తెల్లటి రైలుపెట్టెలలోనే సంస్థానంలో మిలిటరీ గవర్నర్ పర్యటన చేయగలడన్న వార్తకూడా నిరాధారమైనది. ఆయన మామూలు రైలుపెట్టెలోనే ఇప్పుడుకూడా పర్యటన చేస్తున్నాడు. (యు. పి. ఐ.)

విదేశవస్త్రాల అమ్మకం

కంట్రోల్ వుండబోదట

మద్రాసు, నవంబర్ 5—

విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే గుడ్డ, నూలు ధరలపై కంట్రోల్ వుంచరాదని, 1949 జనవరి ఒకటవ తేదీనుంచి లైసెన్సులేనిదే చిల్లర వ్యాపారం సాగించడానికి వీలులేదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

డాక్టర్ దాదూను పారిస్ రప్పించడానికి ఇండియా కృషి

పారిస్, నవంబర్ 4—

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దాదూ పారిస్ రాగలగడానికి ఫ్రెంచి ప్రభుత్వంనుంచి అనుమతిపత్రం సంపాదించడానికి మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధివర్గం ప్రబల ప్రయత్నం చేస్తున్నదని, ఆ వర్గానికి చెందినవారు నేటి రాత్రి రాయిటర్ విలేఖరితో అన్నారు.

ఫ్రెంచి గనుల కార్మికుల సమ్మె

ఇంచుమించుగా ముగిసినట్లేనట

ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి ప్రకటన

పారిస్, నవంబర్ 4—

"నెలరోజులుగా కొనసాగుతున్న బొగ్గుగనుల కార్మికుల సమ్మె ఇంచుమించుగా ముగిసినట్లే. వచ్చేవారారంభంనుంచి గనులలో ఉత్పత్తిపూర్తిగా ప్రారంభం కాగలదు" అని ఫ్రెంచి ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి మొస్యూర్ లాకోస్ట్ నేడు రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేసిన సందర్భాన అన్నారు.

సమ్మె పరిసమాప్తి కానుండడం కార్మిక నాయకుల ఆక్కసును మరింతగా రెచ్చగొట్టడం వల్ల విధ్వంసక, ప్రతీకారచర్యలు ముమ్మరముగా సాగుతున్నవన్నారు.

అయిదుగనులలోని యంత్రాలను కార్మికులు పూర్తిగా చెడగొట్టారని, కొన్ని గనులలో పని చెయ్య నిచ్చగించిన కార్మికులపై దుమ్ము ను, చెత్తను కిటికీలద్వారా గ్రుమ్మరించడంకోసం వాటిని లాకీలలో గొనివస్తున్నారని, గనుల ఇంజనీర్లను కమ్యూనిస్టులతో సంబంధంలేని ఇతర ట్రేడ్‌యూనియన్ నాయకులకు చెందిన కార్లను తగులబెడుతున్నారని మొస్యూర్ లాకోస్ట్ అన్నారు.

గనులన్నిటిలోను తగటిపూట పనిచేస్తున్న వారిలో మూడింట ఒకవంతు కార్మికులు హాజరౌతున్నారనికూడా అతడు అన్నారు.

రైలు కార్మికుల సమ్మె ప్రమాదం

24 గంటలపాటు ప్రభుత్వానికి హెచ్చరికగా సమ్మెచెయ్యడానికి కమ్యూనిస్టు రైల్వేకార్మికులు యోచిస్తున్నందున, తిరిగి దేశమంతటా రైలు ప్రయాణాలు విచ్ఛిన్నంగల ప్రమాదం సన్నిహితమౌతున్నది.

ఫ్రెంచి కార్మిక నాయకుని అరెస్టు

అన్ని బొగ్గుగనులు ప్రభుత్వ సైనికుల కైవసం

పారిస్, నవంబర్ 4—

సమ్మెలు జరుగుతున్న ఫ్రెంచి బొగ్గుగనులు అన్నింటిలోనుంచి కార్మికులను తొలగించి సైనికులు వాటిని వశపరచుకున్నారని దేశీయశాఖామంత్రి విన్సెంట్రాత్రి బ్రాడ్‌కాస్టు చేశారు.

విన్సెంట్రాత్రి లోహపు పరిశ్రమల యూనియన్ కార్యదర్శి రేమండ్‌ను అరెస్టు చేశారు. కార్మికుల సమ్మె చెయ్యవలసిందంటూ ఆదేశించిన పత్రాలు ఇతడు కొనిపోతుండగా పట్టుబడ్డారు.

ఇతడి యూనియన్ కమ్యూనిస్టుల కంట్రోలులో గల ఫెడరేషన్‌లో వుంది.

పరిశ్రమల విధ్వంసకనగాని, సమ్మెలకుగాని ప్రోత్సాహమిచ్చే ట్రేడ్‌యూనియన్ నాయకులను అరెస్టు చెయ్యాలని మంత్రివర్గం నిర్ణయించిన పిదప ఇతడి అరెస్టు జరిగింది.

బర్మా అంతర్యుద్ధం:

పాంగ్డేలో కమ్యూనిస్టు విప్లవకారుల ప్రవేశం

తారావాడి జిల్లాలోని పట్టణం

రంగూన్, నవంబర్ 4—

కరీన్ విప్లవకారులు నేడు ఇక్కడకు ఉత్తరంగా 130 మైళ్ళదూరంలోని తారావాడి జిల్లాలోని పాంగ్డేలో ప్రవేశించినారని నేటి ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

పట్టణ మధ్యభాగంలోని బజారు ప్రాంతంలో విప్లవకారులు స్థానాలు ఏర్పాటు చేసుకున్నారనీ, ఈ ప్రాంతాన్ని ప్రభుత్వ సైనికదళాలు ఇప్పటికీ కాపాడుకొంటున్నవనీ ఈ ప్రకటన సూచిస్తున్నది.

పరిసరపట్టణాలలో టెలిఫోన్ సౌకర్యాలు విచ్ఛేదించబడిన పాంగ్డేకు బర్మా ప్రభుత్వ సైన్యాధికారులు అదనపు కవచశకటదళాలను పంపిస్తున్నారు.

మాండలేకు పశ్చిమంగా స్వెబో ప్రాంతంలో కమ్యూనిస్టులలో రెండుతెగల్లు సంఘర్షణలు జరిగినవని, 14 గురు విప్లవకారులు మరణించారని కూడా నేటి ప్రభుత్వ ప్రకటన తెలియజేస్తున్నది.

చైనా, ఆస్ట్రేలియాలకు అమెరికా సహాయం

కార్యక్రమం 1948 జులై నాటికే ముగిసిందట

వాషింగ్టన్, నవంబర్ 4—

చైనా, ఆస్ట్రేలియా, గ్రీస్, ఇటలీలకు అమెరికా తలపెట్టిన 35 కోట్ల డాలర్ల అత్యవసర సహాయ కార్యక్రమం 1948 వ సంవత్సరం జులైనే చాలమటుకు పూర్తియైందని ఆర్థిక సహకార వ్యవహారసంఘం నేడు తన నివేదికలో సూచించింది.

చైనా కోస్తాలోని అనేకనగరాలలో అమెరికా వాలంటీర్ల ఏర్పాటుచేసిన రేషనింగు అంతర్యుద్ధం కారణంగా అంతగా ఉపకరించలేదనీ ఒక్క నాన్‌కింగ్‌లో తప్ప, ఇతర ప్రాంత రేషనింగ్‌పట్ల ప్రజలలో సుముఖత్వం వ్యాపించిందనీ ఈ సంఘం తెలియజేసింది.

ఇండొనేసియా: శాంతినో, యుద్ధానో తేల్చగల చర్చలు

హట్టాతో స్టిక్కర్ చర్చల ప్రారంభం

బటేవియా, నవంబర్ 4—

ఇండొనేసియా భావిపై డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్, రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటాలమధ్య అతిముఖ్యమైన సంభాషణలు రిపబ్లిక్ రాజధానీ నగరం జోగ్జకార్తాకు చేరువసున్న కలియురాంగ్‌లో నేడు ప్రారంభమైనవని తెలుస్తున్నది.

ఈ సంభాషణల పర్యవసానంపైనే ఇండొనేసియాలో శాంతిస్థాపనగాని, యుద్ధ ప్రజ్వలనగాని ఆధారపడి వుండవచ్చునని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

మిత్రరాజ్యసమితి ప్రోద్బలాన జరిగి, ఇప్పుడు విపత్కర పరిస్థితిలో పడిన "రెన్విల్లి" ఒడంబడిక షరతులను తు. చ. తప్పకుండా పాలించవగల సమర్థత తమకున్నట్లు నిరూపించవలసినదిగా డాక్టర్ స్టిక్కర్ డాక్టర్ హాటాను నిష్కర్షగా అడుగుతాడని అనుకొంటున్నారు.

డచ్‌వారి వైఖరిలో మార్పు?

డాక్టర్ స్టిక్కర్ ఇండొనేసియన్ నాయకులతో సంప్రతించడంకోసం నేటి ఉదయమే ఒక అమెరికన్ విమానంలో జోగ్జకార్తాకు వెళ్లారు.

మర్యాదకోసం డాక్టర్ హాటా ఇంటికి వెళ్లి కలుసుకొన్నారు.

డచ్ ఇండొనేసియన్ సమాలోచనల పునః ప్రారంభానికి ఇదివరలో సూచించిన షరతులపట్ల డచ్‌వారు తమ వైఖరిని మార్చుకొన్నారని తోస్తున్నది.

యుద్ధవిరమణ సంధి ఉల్లంఘనాల విరమణకు వాణిజ్య సంబంధాల పునరారంభానికి ఇదివరకు పెట్టినషరతులను పాలించవలసినదిగా ఇప్పుడు వీరు పట్టుపట్టంలేదు. ఈ వైఖరిలో మార్పుకు త్రైరాజ్య సంఘసభ్యులు డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్‌తో బటేవియాలో జరిపిన సమాలోచనలే కారణమనీ తెలుస్తున్నది.

జావాలో విషమ పరిస్థితి

హేగ్, నవంబర్ 4—

జావాలోని కొన్ని ప్రాంతాలలో పరిస్థితి ఆరోజు కారోజు మరీ ఎక్కువగా క్షీణిస్తున్నదని, డచ్ పార్లమెంటుకు ప్రభుత్వం నేడు అందజేసిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

రిపబ్లికన్ భూభాగంలోని కమ్యూనిస్టులు సరిహద్దును పదేపదేగా దాటి నెదర్‌లెండ్స్ అధీనంలోని ప్రాంతంలో చొరబడి అక్కడి ప్రజలలో భీతావహం వ్యాపింపజేస్తున్నారని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

క్రిందటి నెలలో 200 సంఘర్షణలు సంభవించినవని, ఇండొనేసియన్ ప్రభుత్వోద్యోగుల హత్యలుకూడా మితిమీరుతున్నవనీ, రిపబ్లిక్ ప్రాంతంలో పరిస్థితి మరీ అక్రమంగావుందనీ డచ్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.

తాను కమ్యూనిజాన్ని విరతింపజేసని రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటా ప్రకటించడం మరీ విపరీతం అని కూడా డచ్ ప్రభుత్వం తెలుపుతున్నది.

కమ్యూనిస్టు నాయకునకు మరణదండన

ఇండొనేసియన్ కమ్యూనిస్టు నాయకుడు అలిమున్, ఈనెల రెండవతేదీని ఉరితీయబడ్డాడని రిపబ్లిక్ న్యూస్ ఏజన్సీ "అంటారా" ప్రకటించింది.

మూసో నాయకత్వంలో కమ్యూనిస్టులు క్రిందటినెలలో మాదియన్‌ను వశపరుచుకొన్న పిదప, మధ్య జావాలోని సురకార్తా దగ్గర ఒక రైలులో అలిమున్ అరెస్టు చెయ్యబడ్డాడు.

అలిమున్ ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో మాస్కోలోను, అనంతరం మలయాలోను వున్నాడు.

1945 లో ఇండొనేసియాకు తిరిగివచ్చి కమ్యూనిస్టు పార్టీకి అనధికారపూర్వకంగా నాయకుడైనాడు.

ఆగస్టు 12 వ తేదీని మాస్కోనుంచి కమ్యూనిస్టు నాయకుడు మూసో వచ్చేవరకు అలిమనే కమ్యూనిస్టుపార్టీని నడిపాడు.

ప్రభుత్వ, కమ్యూనిస్టు బలాలమధ్య ఘటిల్లిన సంఘర్షణలోనే మూసో విహతుడైనాడని వార్తలు వచ్చినవి.

"ఫెడరేషన్ అనివార్యం"

ఫాన్‌మూక్ ప్రకటన

సింగపూర్, నవంబర్ 4—

డచ్ ఈస్టిండీస్‌కు ఇదివరలో లెఫ్టినెంట్ గవర్నర్-జనరల్‌గా వున్న డాక్టర్ ఫాన్‌మూక్ హాలెండ్‌కు బయలుదేరివెడుతూ, నేడు ఇక్కడికి వచ్చిన సందర్భాన ఇండొనేసియాలో అనుభవజ్ఞులైనవారు ఐక్యం కలిగించుకొంటున్నారని అన్నారు.

సంపూర్ణ స్వపరిపాలనాధికార స్వీకరణకు సిద్ధం కావడానికి వీలుగా రిపబ్లిక్‌కు డచ్‌వారి మార్గదర్శకత్వం అవసరమని డాక్టర్ మూక్ అన్నారు.

రిపబ్లిక్ రాష్ట్రాలుగా చీలిపోయి ఇతర రాష్ట్రాలతోపాటు ఫెడరేషన్‌గా ఏర్పడటం అనివార్యమన్నాడు.

నిజానికి రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటాకూడా ఫెడరేషన్‌పట్ల సుముఖుడే అని అతడు అన్నాడు.

డచ్ ప్రభుత్వ విధానం తప్పుదారిని నడుస్తున్నట్లు కారుమాదిరిగా వుందనీ, తన అభిప్రాయాలను వివరిస్తూ తిరిగి వ్యాసరచనకు పూనుకోవాలనే అభిలాషతో వున్నాననీ కూడా డాక్టర్ ఫాన్‌మూక్ అన్నాడు.

ఒరిస్సాలో వ్యవసాయాభివృద్ధి

కటక్, నవంబరు 3—

వ్యవసాయానికి ఉపయోగించే ఆధునాతన యంత్రాలను రైతులకు సరఫరాచేసే రాష్ట్రంలో పెద్దయెత్తున వ్యవసాయం అభివృద్ధిపరచడానికి ఒరిస్సా ప్రభుత్వం పెద్ద కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలుస్తున్నది. ఇందునిమిత్తం ప్రభుత్వం అప్పుడే 10 ట్రాక్టర్లను తెప్పించింది.

కడితే ఇల్లు

సిడ్నీ, నవంబర్ 2—

ఎక్కడికి పడితే అక్కడకు తీసుకువెళ్ళగల ఇండ్లను నిర్మించడానికి ఒక సిడ్నీ సంస్థ తగు ప్రణాళికలను తయారు చేసినందుకు ఆస్ట్రేలియాలో ఇండ్ల కొరత కొంతవరకు తీరగలదని, పలన వచ్చేవారికి తాత్కాలికంగా వసతి చూపడానికి వీలవుతుందని తెలుస్తున్నది.

ఈ ఇంటిని నాలుగు చక్రాల ట్రెయిలర్‌మీద ఎక్కించి ఎక్కడకు పడితే అక్కడకు స్వల్ప వ్యవధిలో తీసుకుపోవడానికి వీలవుతుందట. ఈ ఇంటి ఖరీదు 3675 రూపాయలని ఇందులో ఒక భార్య, భర్త ఇద్దరు పిల్లలు వుండడానికి వసతి వుండగలదని తెలుస్తున్నది.

రష్యాకు, తూర్పు యూరపుకు ఎగుమతుల నిలుపుదల

సోవియెట్ దురాక్రమణ చర్యలను అరికట్టడానికి యునైటెడ్‌స్టేట్స్ తలపెట్టిన కొత్త చర్య

పారిస్, నవంబర్ 4—

తమ దురాక్రమణ చర్యలచే ఇతర రాజ్యాల భద్రతకు ముప్పు తెచ్చిపెడుతున్నంతకాలం అమెరికానుంచి ఏవిధమైన ఎగుమతులను ఆశించ నగత్యం లేదని యునైటెడ్ స్టేట్స్ నేడు రష్యాను, ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలను హెచ్చరించింది.

తన ఎగుమతుల విధానంలో అమెరికా విచక్షణ చూపుతున్నదనే పోలిష్ ఆరోపణలను ఖండిస్తూ, అమెరికన్ ప్రతినిధి విల్లార్డ్ ఎల్. థార్ప్ ఒక ప్రకటన చేసిన సందర్భంలోనే ఈ విధంగా అన్నాడు.

మిస్టర్ థార్ప్ ఇంకా ఇలా అన్నాడు.

"అసలు అమెరికా ఇతర రాజ్యాలకు ఏవస్తుసామగ్రినైనా ఎగుమతులు చేసే అవకాశాలే తక్కువైన పరిస్థితిలో శాంతిని కోరే అమెరికాఏమి ఇతర రాజ్యాలేమి పెట్టుకొన్న లక్ష్యాలకు, కార్యక్రమానికి, తృతీయ ప్రపంచ మహా సంగ్రామ ఫలితంగా కలిగిన దెబ్బనుంచి తేరుకొనడానికి చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా, బాహాటంగా దురాక్రమణ చర్యలకు పూనుకొన్నపుడు, యుద్ధ కృషికి దోహదమిచ్చే యంత్రసాధనాలను రష్యాకుగాని, ఇతర తూర్పు యూరోపియన్ రాజ్యాలకుగాని యునైటెడ్ స్టేట్స్ ఎగుమతి చెయ్యజాలదు.

"తమ దురాక్రమణ చర్యలద్వారానే ఇవి, ఇతర రాజ్యాలు తమ భద్రతకోసం చర్యతీసుకోక తీరని పరిస్థితిని కల్పించినవి."

తూర్పు, పశ్చిమ యూరోపియన్ రాజ్యాల మధ్య ఇతోధిక ఆర్థిక సహకారం పొసగించాలని విజ్ఞప్తిచేస్తూ, రాజకీయ వివాదాలు ఆర్థిక సహకారానికి అవరోధం కాగూడదనికూడా మొస్యూర్ క్లైమెంటిస్ అన్నాడు.

చెక్ విదేశాంగమంత్రి వాదం

అమెరికానుంచి చెకొస్లోవేకియా ఎగుమతులు చాలవంతగాలేవని, మార్షల్ పథకం మూలంగా పశ్చిమ యూరప్‌కు ఎగుమతులు చేసుకొనే అవకాశాలు మృగ్యమైనవనీ, చెక్ విదేశాంగ మంత్రి వ్లాడిమర్ క్లైమెంటిస్ అన్నాడు.

వియన్నాలో బ్రిటిష్ కమిషనర్‌పై రష్యన్ సైనికుల అత్యాచారం

వియన్నా, నవంబర్ 4—

వియన్నాలోని తాత్కాలిక బ్రిటిష్ హైకమిషనర్ మేజర్ జనరల్ టి. జె. డబ్ల్యు. వింటర్టన్‌ను ఒక రష్యనుల గుంపునుండు ఇద్దరు సోవియెట్ సైనికులు అత్యాచారం జరిపి అవమానించారని తెలుస్తున్నది.

యూనిఫారంలోవున్న జనరల్ వింటర్టన్ ఒకస్టాండర్డ్‌వాన్‌గార్డు కారుల ఏజంటును కలుసుకొనడానికి రష్యన్ మండలంలోని గారేజికి వెళ్ళగా, జర్మన్‌భాష తెలియని ఇద్దరు రష్యన్ సైనికులు ఆయనను తెబ్బ దొంకపుచ్చుకుని అటకాయించడమే గాక, తిరిగి తన కారు ఎక్కునపుడు గేలి చేశారు.

జనరల్ వింటర్టన్ తాత్కాలిక డిప్యూటీ రష్యన్ హైకమిషనర్‌కు ఈ సందర్భంలో తీవ్రమైన ఆక్షేపణ నందజేశారు.

గ్రాజియానీపై కేసు విచారణ

గలభా జరిగినందున వాయిదా

రోమ్, నవంబర్ 2—

ముసోలినీ హయాంలో ఇటలీ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడుగా పనిచేసిన మాజీ మార్షల్ రుడాల్ఫ్ గ్రాజియానీపై నేడు కేసు విచారణ తిరిగి ప్రారంభమైన సందర్భంలో ముద్దాయి తరపున న్యాయవాది, ప్రభుత్వపక్ష న్యాయవాది, సాక్షి, ముద్దాయి అందరు ఒక్కసారిగా లేచి బిగ్గరగా మాట్లాడడానికి ప్రయత్నించగా గలభా జరిగినందున అధ్యక్షుడు విచారణను వాయిదా వేశారు.

గ్రాజియానీపై జర్మనులతో కలిసి కుట్రచేశాడనే నేరం ఆరోపింపబడింది.

మిస్టర్ యూసఫ్ ఇస్మాయిల్

కరాచీ, నవంబర్ 3—

ఈసారి బ్రిటన్‌లో జరగనున్న ప్రపంచ వ్యవహార విషయక మహాసభలో మిస్టర్ యూసఫ్ ఇస్మాయిల్ (ప్రపంచ వ్యవహారాల పాకిస్థాన్ ఇస్లాం సంఘ అధ్యక్షుడు) పాకిస్థాన్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఆయన నవంబర్ మధ్యలో లండనుకు బయలుదేరనున్నారు. కైరోలో జరిగే అంతర్జాతీయ ఇస్లాం సంఘ సభలోకూడా ఆయన పాల్గొంటారు.

మార్షల్ చాంగ్‌కై-షేక్‌ను చిత్తు చేసివేయడానికి కమ్యూనిస్టుల ముట్టడి

నాన్‌కింగ్, నవంబర్ 4—

ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్ సేనలపై బ్రహ్మాండమైన అడక త్తెరముట్టడి జరిపి సంపూర్ణ పరాజయం సంఘటించే సంకల్పంతో చైనీస్ కమ్యూనిస్టు బలాలు, నేడు షాంటుంగ్ సరిహద్దులనుంచి దక్షిణ దిశగా పురోగమిస్తున్నవని తెలుస్తున్నది. ఉత్తర చైనాలో జరుగుతున్న ముట్టడులకంటె ముందుగా ఈ కొత్త ముట్టడులవల్ల చైనా రాజధానీ నగరం నాన్‌కింగ్‌కే ఉపద్రవం కలుగగల మహాసమరం వచ్చే రెండు వారాలలోను సంభవించనున్నదట కూడా.

ఈ సందర్భంలో ఉభయపక్షాల సేనల మధ్య అప్పుడే సంఘర్షణలు ప్రారంభమైనవి.

నాన్‌కింగ్ రక్షణకు అభేద్య దుర్గమ స్థానమనదగిన పెంగ్‌పుయే కమ్యూనిస్టు బలాల తక్షణ లక్ష్యంగా కనిపిస్తున్నది.

ఉత్తరకియాంగ్సు రాష్ట్రంలోని ప్రభుత్వ స్థావరం హూసుచౌను విడద్రొక్కుకుని తూర్పు, పశ్చిమ దిశలనుంచి నాన్‌కింగ్‌పై విరుచుకపడడానికే కమ్యూనిస్టుబలాలు యత్నిస్తున్నవి.

తూర్పు దిశన హైయార్, చువాంగ్‌నుంచి దౌచ్చుకవస్తున్న కమ్యూనిస్టు బలాలు నాలుగు సైన్యాలు వుండవచ్చునని, పశ్చిమ దిశను హసుచౌకు ఎదమ ప్రక్క లూంగ్‌హాయ్ రైలుమార్గంమీదుగా కొన్ని దళాలు చొరబడుతున్నవనీ ప్రభుత్వ సైనికశాఖ గూఢచారులు అంచనాలు వేస్తున్నారు.

హుసుచౌనుంచి ప్రభుత్వ సేనల నిర్గమనం?

మరొక కమ్యూనిస్టుదళం పీపింగ్-హాంకో రైలుమార్గంమీదుగా అయుమూలవాటంగా పురోగమిస్తూ, పెంగ్‌పుపైపుగా పశ్చిమదిశనుంచి ముందుకువస్తున్న సైన్యంతో మిలాఖత్ కావడమే ఈ దళం లక్ష్యమనీ తెలియవస్తున్నది.

కమ్యూనిస్టులు ప్రస్తుతం సాగిస్తున్న పురోగమనాలదృష్ట్యా, ప్రభుత్వ బలాలు నాన్‌కింగ్‌కు ఎగువనున్న ప్రాంతాన్ని రక్షించుకొనే ఉద్దేశంతో తమ కార్యక్రమాన్ని మార్చుకొన్నవనీ కమ్యూనిస్టుల అడకత్తెర ముట్టడి ప్రమాదాన్ని ఎదుర్కొనగలగడంకోసం హుసుకేసు వదిలివేయడానికే నిర్ణయించినవనీ తెలియ వస్తున్నది.

ఈ ప్రాంతంలో పరాజయం సంభవిస్తే, అది ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ ప్రభుత్వానికి మహా నర్థకరంగా పరిణమించడం తథ్యంకనక, ప్రభుత్వ సైన్యాధికారులు తమ యుద్ధవ్యూహ నిర్ణాయక కార్యాలయాన్ని పెంగ్‌పులోనే ఏర్పాటు చేస్తున్నారు.

మంచూరియా పుంతతో ప్రభుత్వ బలాలు చింగ్‌చౌకు దక్షిణ దిశనున్న హింగ్‌చెంగ్ పట్టణాన్ని తిరిగి వశపరుచుకొన్నవి.

ఇది హులుటావోకు నైరృతిదిశకు 20 మైళ్ళ దూరంలో వుంది.

ఇంగ్‌కౌ కమ్యూనిస్టు బలాల కైవసం

లండన్, నవంబర్ 4—

మంచూరియాలో ఓడిపోయిన ప్రభుత్వ సేనలకు తప్పించుకు పోవడానికి మిగిలివున్న రెండు రేవుపట్టణాలలోను ఒకటైన ఇంగ్‌కౌను స్వాధీన పరుచుకున్నట్లు చైనీస్ కమ్యూనిస్టులచే పెపింగ్ రేడియో ప్రకటన శాన్‌ఫ్రాన్సిస్కోలో వినిపించింది. ఇక ప్రభుత్వబలాలకు హులుటావో ఒక్కటే మిగిలివుంది.

గత-మంగళవారంనాడు కమ్యూనిస్టు కతిపయ దళాలు ఇంగ్‌కౌ రేవుపై ముట్టడి జరిపినపుడు అక్కడి సైనిక ప్రధానకార్యాలయంలోని 3,000 మంది సైనికులు, రెండు దళాలు విహతమైనవని శాన్‌ఫ్రాన్సిస్కోలో వినిపించిన కమ్యూనిస్టు రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

టిన్‌స్టిన్‌కు టెలిగ్రాములు

బొంబాయి, నవంబర్ 4—

టిన్‌స్టిన్‌లో జరుగుతున్న సమ్మె ఫలితంగా అక్కడకు ఒక్క ప్రభుత్వ టెలిగ్రాములు, పత్రికల టెలిగ్రాములు తప్ప ఇతర టెలిగ్రాములు అంగీకరించబడవని నాన్‌కింగ్ నుంచి చైనీస్ ప్రభుత్వాధికారులు ఒక ప్రకటన చేశారు.

మధ్య చైనాలో కమ్యూనిస్టు సేనలు

చాంగ్ బలాలపై ముట్టడికి సన్నద్ధత

షాంగై, నవంబర్ 5—

మధ్య చైనాలో ప్రెసిడెంట్ చాంగ్ కై-షేక్ సేనలకు సంపూర్ణ పరాజయ సంఘటనకోసం పదకొండు కమ్యూనిస్టు సైన్యాలు సిద్ధంగా వున్నవని ఇక్కడకు చేరుతున్న వార్తలు తెలుపుతున్నవి.

ఇంగ్‌కౌ రేవులో కమ్యూనిస్టుల వశంకావడంతో మంచూరియాలో ముక్డెన్‌దగ్గర దెబ్బతిన్న ప్రభుత్వ బలాలు పలాయనమార్గం లేక తికమక పడుతున్నవట.

ఇంగ్‌కౌ మీదుగా తప్పించుకొని పారిపోజూచిన ప్రభుత్వ సైన్యాలను పూర్తిగా విశ్లేషం చేశామనే కమ్యూనిస్టులు ప్రకటించారు.

న్యూఢిల్లీ, నవంబర్ 4—

రాష్ట్రీయ స్వయం సేవకసంఘ సార్‌సంఘ చాలక్ శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌ను న్యూఢిల్లీ మునిసిపాలిటీ హద్దులుదాటి ఎక్కడికి వెళ్ళకూడదని ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీ చేశాడు.

ట్రూమన్ విజయ ఫలితం

అట్లాంటిక్ రాజ్యాల పరస్పర సైనిక సహాయసంధి త్వరలోనే సంభవం

జనవరిలో కొత్త అమెరికన్ మంత్రివర్గం

న్యూయార్క్, నవంబర్ 4—

హారీ ఎస్. ట్రూమన్ తిరిగి ప్రెసిడెంటుగా, ఎన్నుకోబడడంవల్ల అమెరికా, కెనడా, పశ్చిమ యూరపియన్ యూనియన్‌ల మధ్య ఉత్తర అట్లాంటిక్ రక్షణ సందర్భంలో పరస్పర సైనికసహాయ సంధికై సంభాషణలు త్వరలో ప్రారంభం కాగలవని తలపోస్తున్నారు. ప్రెసిడెంటుగిరి ఎన్నికల మూలంగా వాటికి అంతరాయం కలిగింది.

కాంగ్రెస్‌లో డెమోక్రాట్లు మెజారిటీ సంపాదించడంవలన ఈ మిత్రత్వ సంధిని సెనేటువారు త్వరగా ఆమోదించేటట్లుకూడా ట్రూమన్ చెయ్యగలుగుతాడు.

అట్లాంటిక్‌రాజ్యాల సైనిక మిత్రత్వసంధికై ప్రతిపాదనలను అమెరికన్ విదేశాంగ కార్యాలయం వారు 1949 ప్రారంభంలో కాంగ్రెస్ సమావేశంలో యోచించడానికి తయారు చేసివుంచారని తెలుస్తున్నది.

అట్లాంటిక్‌రాజ్యాల సైనిక మిత్రత్వసంధికేమి, మార్షల్ ప్రణాళికకేమి ధనాన్ని ఆమోదించడానికి కూడా ట్రూమన్‌కు అనుకూలంగావుంది.

అమెరికన్ కాంగ్రెస్‌లో కేటాయింపుల సంఘాధ్యక్షుడు, రిపబ్లికన్‌పార్టీ సభ్యుడు అయిన జాన్ టేబర్ ఈ సంవత్సరం ప్రారంభంలో మార్షల్ ప్రణాళికకు ధనాన్ని కేటాయించడంలో అవరోధాలు కలిగించాడు. అతడు తిరిగి రిపబ్లికన్ ప్రతినిధిగా ఎన్నికలలో గెలుపొందాడు గాని, ఈసారి కేటాయింపుల సంఘాధ్యక్షుడు కాలేడు.

గవర్నర్ డ్యూయీ పదేపదే ఉద్ఘాటిస్తూవచ్చిన యూరపియన్ రాజ్యాల యునైటెడ్‌స్టేట్సు స్థాపనను గురించి ఇప్పుడు అంతగా పట్టింపు వుండదేమో నని భావిస్తున్నారు.

పరాజితుడైన గవర్నర్ డ్యూయీ ఇటీవలి ప్రకటనలలో చైనాకు ఎక్కువగా సహాయపడాలని నొక్కి చెప్పినంతగా ప్రెసిడెంట్ ట్రూమన్ గాని మార్షల్‌లు చెప్పినట్లు కనపడదు. కాని చైనాలో కమ్యూనిస్టులు విజయాలు సాధించడం చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం దుర్బలమై పోతుండడం అధికార వర్గాలవారిని ఆందోళన పరుస్తున్నట్లు కానవస్తుంది.

కమ్యూనిజం విస్తరణను నిరోధించడానికి ట్రూమన్ ఇదమిత్థంగా చేసిన ప్రతిపాదనలు ఏవీ లేకపోవచ్చుగాని, కమ్యూనిస్టు దురాక్రమణ ప్రమాదానికి గురికాగలవనుకున్న రాజ్యాలకు అమెరికా సహాయపడుతూ వుండడంబట్టే ట్రూమన్ విధానం తేటతెల్లమవుతూవుంది.

ట్రూమన్ 1952 లో తిరిగి ప్రెసిడెంటుగిరి ఎన్నికలలో పోటీచెయ్యడని తలపోస్తున్నారు.

జనవరిలో మంత్రివర్గం పునర్నిర్మాణం

న్యూయార్క్, నవంబర్ 4—

ప్రెసిడెంటు ట్రూమన్ తన మంత్రివర్గాన్ని పునర్నిర్మాణం చెయ్యగలడని అభిజ్ఞవర్గాలవారు తలపోస్తున్నారు.

విదేశాంగమంత్రి జార్జి మార్షల్, రక్షణశాఖ మంత్రి జేమ్స్ ఫారెస్టార్, దేశీయశాఖామంత్రి జూలియస్ క్రుగర్, వాణిజ్యశాఖమంత్రి చార్లెస్ సాయర్‌లు మంత్రివర్గంనుంచి వెళ్ళిపోవడం అత్యంత సంభవం కావచ్చు.

అమెరికా సాంప్రదాయం ప్రకారం కొత్త ప్రెసిడెంటు రాగానే మంత్రులు తమ రాజీనామాలను యివ్వాలి. ఇది 1949 జనవరి 20 వ తేదీన జరగగలదు.

ప్రస్తుతం ఉపవిదేశాంగమంత్రిగా వున్న రాబర్ట్ లోవెట్ మార్షల్ స్థానే విదేశాంగమంత్రి కావచ్చు.

జనవరిలో కాంగ్రెస్ సమావేశం జరిగినప్పుడు ప్రెసిడెంటు ట్రూమన్ తాను వోటర్లకు యిచ్చిన వాగ్దానాల్ని చెల్లించడానికి ప్రోగ్రాము ప్రవేశపెడతాడని భావిస్తున్నారు.

ఇన్‌ఫ్లేషన్ నిరోధానికి చర్యలు తీసుకోవడం, ఇళ్ళకొరత తీర్చడం, కార్మికుల సందర్భంగా జరిగిన "టాఫ్ట్-హార్ట్లీ చట్టాన్ని రద్దుచెయ్యడం మొదలైనవి ట్రూమన్ చెయ్యదలచిన చటాలు.

అయితే, కార్మికచట్టాన్ని విధిగా రద్దుచేస్తారనే నమ్మకంలేదు. ఎందుకంటే, ఈ చట్టం విషయంలో దక్షిణాదిరాష్ట్రాల డెమోక్రాట్లు రిపబ్లికన్లతో చేరవచ్చు. ఏమైనా, ట్రూమన్ గెలుపొందడానికి కార్మికులు ప్రధానపాత్ర వహించారనేది ముఖ్యంగా గమనించదగిన విషయం.

డెమోక్రాట్ అభ్యర్థులలో 69 మంది, నలుగురు డెమోక్రాట్ సెనేటర్లు గెలుపొందడానికి కార్మికులు సహాయపడ్డారు. టాఫ్ట్-హార్ట్లీ చట్టాన్ని వీటోచేసిన ట్రూమన్‌ను వీరందరు బలపరచిన వారే.

కార్మిక చట్టాల్ని గురించి వ్యవహరించే నాలుగు ఉపసంఘాలను ఇప్పుడు డెమోక్రాట్ పార్టీ వారే కంట్రోలు చేస్తారని కార్మికుల యూనియన్ ఆశిస్తున్న ప్రధాన విషయం.

నేటిపుదయం మాస్కో పత్రికలు ఎట్టి వ్యాఖ్యానం లేకుండా ట్రూమన్ గెలుపొందడం, డెమోక్రాటిక్ పార్టీవారు మెజారిటీ పొందడం గురించిన వార్తలు క్లుప్తంగా ప్రకటించాయి. (యు. పి. ఐ.)

బెర్నార్డ్‌షా వ్యాఖ్యానం

లండన్, నవంబర్ 4—

అమెరికన్ అంతరంగిక వ్యవహారాల విషయంలో తటస్థంగా వుండాలని బ్రిటిష్ ప్రభుత్వ నాయకులు జాగ్రత్తగా వుంటున్నారు. అమెరికన్ ఎన్నికలపై ఎట్టి వ్యాఖ్యానం చెయ్యడంలేదు.

ప్రఖ్యాత నాటకరచయిత జార్జి బెర్నార్డ్‌షా విస్పష్టంగా యిలా అన్నాడు:

"ప్రెసిడెంటు ఎవరైనా అయ్యేదీ లేదు, పోయేదీలేదు."

జర్మనీవిషయంలో అమెరికా ఇంతకుముందు వలెనే సహాయపడుతూ వుండడానికి అవకాశం కలిగిందనీ, డ్యూయీకి ప్రెసిడెంటుగిరి లభించివుంటే మిలిటరీ గవర్నరు జనరల్ క్లే జర్మనీనుంచి పంపివెయ్యబడేవాడనీ జర్మనులు భావిస్తున్నారు.

ట్రూమన్ గెలుపొందినందుకు ఇటాలియనులు ఇంచుమించు అందరు సంతసిస్తున్నారు.

ట్రూమన్‌వరిపాలనకంటె డ్యూయీ పరిపాలన ఎక్కువ అభివృద్ధినిరోధకంగా వుండేదనీ, ఇప్పుడది తప్పిందనీ ప్రాగ్ పత్రికలు వ్యాఖ్యానించాయి.



ప్రెసిడెంటు: లాలా లక్ష్మీపత్ సింఘానియా
నేషనల్ యిన్సూరెన్స్ కం., లిమిటెడ్
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా
జె. కె. ఇండస్ట్రీస్ గ్రూప్
బ్రాంచి ఆఫీసు: నేషనల్ ఇన్సురెన్స్ బిల్డింగ్స్, నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

24 గంటలలో శక్త్యుత్సాహాలొసగే దివ్యౌషధ సృష్టి

శక్తిహీనత, నరదౌర్బల్యం, శరీర దౌర్బల్యం, అజీర్ణరక్తం, బుద్ధి మాంద్యంమూలంగా బాధపడుతూ కృశించినవారు ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన నూతన గ్రంధి సంబంధమైన ఔషధం గురించిన వార్తను విని మిక్కిలి ఆనందిస్తారు.

ఈ నూతన సృష్టిమూలంగా మీ శరీరానికి, అందలి గ్రంధులకు అతి సులభంగా నూతనశక్తి చేకూర్చడానికి, శుభ్రమైన రక్తం పట్టడానికి, మెదడుకు బలం కలగడానికి, జ్ఞానశక్తి హెచ్చడానికి వీలుపడుతుంది. 8 రోజులలోనే మీ శరీరతత్వం పూర్తిగా మారిపోయి, మీరు నూతన జీవితానందాన్ని అనుభవించగలుగుతారు. ప్రతి ఇంట్లో వుండవలసిన ఈ నూతనౌషధం దుష్కరమైన సులభంగా సేవించదగిన టేబ్లెట్ల రూపంలో వున్నది. ఇక గ్రంధుల ఆపరేషన్ అవసరం లేకుండానే, ఇవి 24 గంటలలోపున నూతన శక్త్యుత్సాహాలను ప్రభవింపజేస్తాయి. ఇది నిరపాయమైన ప్రకృతి సిద్ధపద్ధతులతో పనిచేస్తుంది.

ఈ వైటాబ్స్ (VI-TABS) అనే నూతనౌషధం అమెరికాలో అత్యంత జయప్రదంగా అద్భుతఫలితాలను కనపరచివున్నది గనుక అది ప్రస్తుతం ఈ దేశంలో సంపూర్ణంగా సంతృప్తి కలిగించవలెనని మూల్యం వాపస్ చేయబడేపద్ధతిని అందరు తెలుసుకునే అమ్మబడుతున్నది. మరొక విధంగా చెప్పాలంటే ఈ వైటాబ్స్ (VI-TABS) మూలంగా మీకు తప్పక సంపూర్ణంగా నూతన శక్త్యుత్సాహాలు చేకూరాలి. అసలు వయసుకన్న ఎన్నో సంవత్సరాలు తక్కువ వయసులో వున్నామనే భావం మీకు కలగాలి. లేనిచో మీరు ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపండి. అప్పుడు దానికి మీరు చెల్లించిన మూల్యం వాపస్ చేయబడుతుంది. మీకు ద్విగుణీకృత బలంకలిగించే స్పెషల్ సీసా 48 వైటాబ్స్ (VI-TABS) గల దానివెల కొంచెంఅధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగగలదు. నూతన శక్త్యుత్సాహాలు కలిగిస్తుంది.

Vi-Tabs
వైటాబ్స్

30|1

'ZEPHROL' TRADE MARK
'జెఫ్రాల్' దగ్గు సిరప్
గుణమునిచ్చును...
ఇష్టమైన వాసనగలది
డాక్టర్లు సిఫార్సుచేస్తున్నారు
ఇది యం అండ్ బి వారిచే తయారు చేయబడినది


MAY & M&B BAKER
మే అండ్ బేకర్ - బొంబాయి - మద్రాసు - కలకత్తా - లక్నో

ప్రపంచానికి శాంతిభద్రతలు

గాంధీజీమార్గాన్ని అనుసరించినప్పుడే చేకూరగలవని సర్దార్ పటేల్ హెచ్చరిక

నాగపూర్, నవంబర్ 4—

[వార్ధాలో "మహదేవభవన్"ను సందర్శించినప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గాంధీజీ కృషిని గురించి, ఆయన తలపెట్టిన స్వరాజ్యసౌధ నిర్మాణాన్ని గురించి చేసిన ప్రసంగాన్ని "ఆంధ్రప్రభ" సంగ్రహంగా నిన్ననే ప్రకటించింది. పూర్తి పాఠాన్ని ఇప్పుడు ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

పూర్తిపాఠం

"నేను, చాలాకాలమైన తరువాత ఇక్కడికి వచ్చాను. హృదయభారం ఎక్కువగా వున్నది. ఏమి చెప్పగలను? బాపు గతించినతరువాత నేను ఇక్కడికి రావడం ఇదే మొదటిసారి. గతసారి అందరూ వచ్చారు. అప్పుడు నేను జబ్బుగా వున్నాను. అప్పుడు ఎంత జబ్బుగా వున్నానంటే బాపూజీకి నేను చేసిన వాగ్దానాన్ని నెరవేర్చుకోగలననే నేను అప్పుడు భావించాను. బాపూజీతో కలిసే అమరలోకానికి వెళ్లాలని నేను నిశ్చయించుకున్నాను కాని, బాపూ స్వయంగా నేను వెళ్ళకుండా ఆపుచేశాడనుకుంటాను. అప్పుడు సుశీల నాతో వున్నది. అప్పుడు ఆవిడ ఎంతో శ్రమపడింది. కనుకనే ఇప్పుడు నేను బ్రతికి బట్టకట్టగలిగాను. ఇప్పటికి కూడా ఎక్కువ శ్రమపడవద్దని డాక్టర్లు నాకు సలహా ఇచ్చారు. కాని నాగపూర్ వచ్చితీరాలని మంగళదాస్ ఎంతో పట్టుబట్టాడు. నాగపూర్‌కు రావడమంటే సేవాగ్రామ్‌కు వెళ్ళడం తప్పదుకదా? ఆశాదేవి మొదిరికానే. నా బుర్రలోకూడా ఎన్నో ఆలోచనలువున్నవి. కాని అంతా మన ఇష్టంప్రకారం జరుగదు కదా? మీ పనిని నేను చూడలేదు కాని, మీకున్నమాత్రం భక్తిశ్రద్ధలతో మీ పనిని సాగించుకుపోతున్నారని ఆశాదేవి చెప్పినది. బాపు ఇండియాకు వచ్చినప్పుడు ఇక్కడ పని అంతా సబర్మతీలో జరుగుతూ వుండేది. విశాలమైన భారతదేశం అంటే గ్రామసీమలేనని బాపూ చెప్పాడు. అనేక కోట్లమంది ప్రజలు పల్లెటూళ్లలో నివసిస్తున్నారు. ఇప్పుడు వారి యోగక్షేమాలే మన ప్రధాన లక్ష్యంగా వుండాలి. స్వాతంత్ర్యపోరాటం తీవ్రతరమైన కొద్దీ, మనం పట్టణాలను చూడకపోతే అవి పల్లెటూళ్ళను ధ్వంసం చెయ్యగలవని మేము భావించాము.

గాంధీజీ తన పోరాటాన్ని నాలుగు అంశాల ప్రాతిపదికగా నిర్మించారు. అందులో మొదటిది అస్పృశ్యతా నివారణ. అస్పృశ్యతా పాపాన్ని మనం పూర్తిగా తొలగించి మోసనర్చవలసివున్నది. అది హిందూమతంలో ఒక అంతర్భాగంకాదు. అది అన్యపదార్థము. ఈ కృషిలో మనం కొంతవరకు కృతకృత్యులమయ్యాము. కాని ఈ విషం ఎంతగా వ్యాపించినదంటే, మేము యరవాడ జైలులోవుండగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా గాంధీజీ తన ఆయుధాలలోకల్లా అమోఘమైన ఆయుధాన్ని ప్రయోగించవలసి వచ్చింది. హిందూ సమాజాన్ని ఛిన్నాభిన్నం చేసివేసే ప్రయత్నంలో వారు మనకు స్వపరిపాలన ప్రసాదించడానికి ఎత్తులు వేశారు. ఈ ప్రపంచంలో ఆయుధబలంతో పోరాటం సాగుతున్నది కాని బాపూమాత్రం తన "ఉపవాసం" అనే ఆయుధంతో హిందూసమాజాన్ని సంరక్షించాడు. కాని మనం మాత్రం ఈ అస్పృశ్యతాభావాన్ని మన హృదయాలనుంచి పారద్రోలలేకపోయాము. అందుచేత ఆ పని సగం పూర్తి అయింది.

ఇక రెండవది వస్త్ర స్వయంసమృద్ధి. మనకు కావలసిన బట్టలను మనమే ఉత్పత్తి చేసుకోవాలి. బ్రిటిష్‌వారు రాక పూర్వం మనదేశంలో ఈ పరిస్థితి నెలకొనివుండేది. ఇంటింటా చరఖా తిరుగుతూవుండేది. బాపూ మరణపర్యంతం ప్రతిరోజు చరఖామీద వడికేవాడు. ఆవిధంగానే మనకూడా నూలు వడకాలి. నూలుదారంనుంచి స్వరాజ్యసంప్రాప్తి నిస్తామని మనం పాటలు పాడేవాళ్ళము మన్న సంగతి మీకు జ్ఞాపకం వుండవచ్చును. ఆపాట కేవలం పాటగానే విలిచిపోయింది. లేకపోతే దేశంలో బట్టకు ఇంత ఇబ్బంది వచ్చేదికాదు. ఆవిధంగా ఆ రెండవది కూడా అసంపూర్తిగానే విలిచిపోయింది.

ఇక మూడవది, హిందూ మహమ్మదీయ సమైక్యత: దానిని గురించి నేను ఏమి చెప్పను?

దీనికోసం పాటుపడుతూనే బాపూ తన ప్రాణత్యాగం చేశాడు. మనమందరం, ఆయన మృతికి బాధ్యులమే.

నాలుగవది, జాతీయ విద్య. ఇక్కడకూడా మనం గాంధీజీని అనుసరించలేదు. ఆయన ఆశించిన స్వరాజ్యం రామరాజ్యాన్ని సాధించడంలో మనం ఆయనకు తోడ్పడలేదు. మన లోపాలేమిటో బాపూకు తెలుసు. కాని ఏదో ఒక రోజున తాను నాటిన విత్తనం పెరిగి పెద్దదై సత్ఫలితాలను ఇచ్చే రోజు రాకపోదని ఆయన ఆశించేవాడు. తన జీవితకాలంలో స్వరాజ్యం రాదనే ఆయన భావించేవాడు. ఇండియాలో ద్వివిధములయిన శక్తులు పనిచేస్తున్నవి.

ఇండియా పాశ్చాత్యుల సంస్కృతి, నాగరికతా ప్రభావానికి లోబడింది. పెద్ద పెద్ద పట్టణాలలోను ప్యాక్టరీలలోను కార్మికులు ఆకలిక్రొక్కి ఉంటున్నారు. ఇది ఒక పెద్ద పద్ధతి. పట్టణాలలో వున్న పెద్ద పెద్ద పరిశ్రమలవారు గ్రామాలలో చేతివృత్తులను నాశనం చేశారు. మనం విదేశాలలో పెద్ద వ్యాపారస్థులను అనుకరించడం ప్రారంభించాము. బాపూజీ ఇండియాకు వచ్చిన తరువాత ప్రాచీన భారతీయ పద్ధతులను పునరుద్ధరించాడు. అయినా ఈరెండు పద్ధతుల మధ్యగల వివాదం అలాగే వుండిపోయింది.

మనకు సిద్ధించిన స్వాతంత్ర్యం పేలాంటిదైనా అది బాపూజీ పద్ధతులవల్లనే వచ్చింది. ఆయన రామరాజ్యం కావాలన్నాడు, కాని ఆకలను సఫలం చెయ్యవలసిన బాధ్యత మనకు వదలిపెట్టి ఆయన వెళ్ళిపోయాడు.

కోటానుకోట్ల ప్రజలు పల్లెటూళ్ళలో నివసిస్తున్నారు, వారందరికి స్వాతంత్ర్యానుభూతి ఎలాగ కలుగుతుంది? పట్టణాలలో సైతం ప్రజలకు స్వరాజ్యం ఫలం ఇంకా అనుభూతికాలేదు వారు ఇంకా అదేస్థితిలో వున్నారు. స్వరాజ్యం వచ్చిన తరువాత పట్టణాలలో పరిస్థితులు మరింత విషమించాయి.

నేడు ప్రపంచం సంకుచితమైపోతున్నది. ఒక దేశం, మరొక దేశాన్ని, వైజ్ఞానికాయుధాలతో కూడి బెదరిస్తున్నది. వైజ్ఞానికరంగంలో ఆధిపత్యాన్ని సాధించడం కోసం పెద్దరాజ్యాలు పోటీ పడుతున్నవి. ఇదంతా చూస్తే ప్రపంచం అంతమై పోయేటట్టు కనపడుతున్నది. ప్రపంచం అంతమైపోయే ముహూర్తాన్ని మనం సమీపిస్తున్నామనిపిస్తున్నది. మనం గాంధీజీ చూపిన బాటను అనుసరించాలని అనేకమంది ప్రజలు భావిస్తున్నారు. నేటి ప్రపంచాన్ని రక్షించడానికి అది ఒక్కటే మార్గము.

నేటి ప్రపంచం అంతా ఒక పెద్ద సమస్యగా తయారైంది. అయినా ప్రతివారు స్వప్రయోజనం కోసమే పాటుపడుతున్నారు. ప్రతి వ్యక్తి తన అధికారాన్ని పెంపొందించుకోవడానికే ప్రయత్నిస్తున్నారు. ఇండియాకూడా ఇందులోనే చిక్కుకొనిపోయింది. దేశ విభజనకు బాపూ ఎంతమాత్రం అంగీకరించలేదు. కాని పరిస్థితులు చేయిదాటి పోయినప్పుడు ఏది మంచిదనితోస్తే ఆ పద్ధతే అవలంబించమని బాపూ మనకు చెప్పాడు.

ఏది మంచిదని మనం భావించామో అదే సమయంలో ఆచరించాము. ఇండియా విభజన ఆతరువాతనే అద్భుతమైన సమైక్యతను సాధించగలిగాము. కాని, ఈ సమైక్యతను ఇంకా సుస్థిరం చెయ్యవలసివున్నది.

అయితే, ఈ సమైక్యతవల్ల మనం ఎందుకు బలపడలేదో ఆ కారణాలన్నీ ఇప్పుడు ఇక్కడ నేను చర్చించదలచుకోలేదు. అందుకు ఇది సమయం కూడా కాదు, నేటి పరిస్థితులలో సేనలు లేకుండా చెయ్యడం ఇండియాలో సాధ్యంకాదు. ప్రపంచంలో పరిస్థితులు పూర్తిగా మారేవరకు మనం సేనలను పెంపొందించుకోవలసినదే. కాని, సేనల ప్రమేయం లేకుండా వ్యవహరించగలమనే అంశాన్ని మాత్రం విస్మరించరాదు. అనేకకోట్లమంది ప్రజలు సంతృప్త జీవనం సాగించడానికి వీలుగా ఉత్పత్తిని సాగించగలరని బాపూ ఆశించాడు. మీరు ఏమి చేస్తున్నా, అందులో స్వరాజ్యఫలం ఇమిడివున్నది. మనం సోమరులుగా వుండకూడదని, రోజల్లా పనిచెయ్యాలని బాపూ ఎప్పుడూ చెబుతూవుండేవాడు. అయితే, ఆ కృషి నిర్మాణాత్మకంగా వుండాలి. ఆత్మశక్తిచింతనకు విశ్వాసం, భక్తిశ్రద్ధలు వుండాలి. వాటిపట్ల బాపూ మీలో భక్తిశ్రద్ధలను, విశ్వాసాన్ని రేకెత్తించగలడు. అవసానఘడియలలో కూడా బాపూజీ హే! రామా! అన్నాడు. కాలిమి సంపూర్ణం, చరఖాసంఘం, గోశాల వగైరా మీరు చేస్తున్న కృషి అంతా ఆయన మార్గాన్ని సూచిస్తూ వుంటాయి. ఆ విధానాన్ని అనుసరించడం వల్లనే ఇండియా శాంతి సౌఖ్యాలతో నివసించగలదు. ఇండియాకు బాపూ ఆశీస్సులు లభించినవి. మీరు మా ఆశయాలపట్ల అచంచల విశ్వాసంతో వ్యవహరించండి అప్పుడు ఇండియాలో సైన్యం అవసరం లేకుండా వుండేరోజు ఏదో ఒకనాడు రావడం సాధ్యమే

మీరు విశేషమైన భక్తిశ్రద్ధలతో పనిచేస్తున్నారని తెలుసుకునేందుకు ఎంతోసంతోషం. ఇప్పుడు ఇది ఒక మొలకమాత్రమే. భగవంతుని దయా కటాక్షంవల్ల ఇది పెరిగి పెద్దదికావాలని, బాపూ కలలుకన్న స్వరాజ్యాన్ని మనం సాధించగలగాలని నేను భగవానుని ప్రార్థిస్తున్నాను. మన భవిష్యత్తును ఉజ్జ్వలంగా నిర్మించుకొన్నా లేక నాశనం చేసుకొన్నా అందుకుబాధ్యులం మనమే బాపూ మనకు తగిన సాధనసంపత్తిని సమకూర్చి పెట్టిపోయాడు. ఆయన చూపిన బాటను అనుసరించిననాడే ప్రపంచం సుసంక్షితంగా, శాంతితో వర్ధిల్లగలదు ఆ బాటను అనుసరించగల శక్తి సామర్థ్యాలను మనకు ప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

జనవరినాటికి నూతనభారత రాజ్యాంగం అవతరణ

చర్చలను పెంచవలదని రాజెన్‌బాబు విజ్ఞాపన

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, నవంబర్ 4—

డిసెంబరు 9 వ తేదీ నాటికి—ఇండియా రాజ్యాంగపరిషత్తు ద్వితీయ వార్షికోత్సవం నాటికి—రాజ్యాంగవిధానం ముసాయిదాపై చర్చను పూర్తిచేస్తే, ఆ తరువాత పది, పదిహేనురోజులకు తిరిగి సమావేశమై రాజ్యాంగాన్ని ఆమోదించడానికి వీలుంటుందని నేడు పరిషత్తు సమావేశం ప్రారంభమైనప్పుడు అధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటించాడు.

సుదీర్ఘచర్చల పిమ్మట ఆమోదించబడిన సూత్రాలకు సంబంధించిన క్లాజులపై తిరిగి చర్చను ప్రారంభించి అనవసరంగా కాలాన్ని వ్యర్థం చేయకుండా వుండవలసిందని, ఇలా వ్యవహరించినట్టయితే త్వరలో ముసాయిదాపై చర్చ పూర్తి కాగలదనికూడా రాజెన్‌బాబు సూచించాడు.

జాతీయభాషా సమస్యను ముందు పరిష్కరించాలన్న సూచనను గురించి ముచ్చటిస్తూ, జాతీయభాషావివాద సమస్యపై వాదోపవాదాలు పెచ్చుపెరిగి, ఉద్రిక్తవాతావరణం ఏర్పడకముందే ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగసూత్రాలపై చర్చను సాగించడం మంచిదని అధ్యక్షుడు అన్నాడు.

ఇండియా రాజ్యాంగపరిషత్తు తుది సమావేశం విశిష్టమైన సంఘటనలు లేకుండానే నేడు ప్రారంభమైంది. అయితే, నేటి సమావేశంలో సభ్యులు చేసిన ప్రసంగాలు, ఆ సందర్భంలో సూచించబడిన "పాయింట్ ఆఫ్ ఆర్డర్స్" పరిశీలించినట్టయితే రాజ్యాంగ ముసాయిదాపై ఎంతటి తీవ్రంగా చర్చ జరుగగలదో స్పష్టపడింది.

అత్యంత దాకదక్యంతో రాజ్యాంగ ముసాయిదాపై విమర్శలకు సంగ్రహంగా సమాధానమిస్తూ డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూవుంటే సభ్యులందరు అత్యంత శ్రద్ధగా ఆలకించారు. అయితే, రాజ్యాంగ ముసాయిదాకు ఇంకా చాలా సవరణలు ప్రతిపాదించబడగలవని, అందువల్ల రాజ్యాంగ ముసాయిదాపై చర్చకు నిర్ణయించబడిన కార్యక్రమం బహుశా తలక్రిందులు కావచ్చునని అనుకోడానికి తగు సూచనలు నేడు కానవచ్చినవి.

నేటి సమావేశానికి దాదాపు సభ్యులందరు హాజరైనారు. సంస్థానాల ప్రతినిధులు చాలామంది కూడా వచ్చారు. గాంధీజీ సహచరులలో ఒకరైనా శ్రీ ఎ. వి. ఠక్కర్ బాపా సౌరాష్ట్ర యూనియన్ ప్రతినిధిగా నేడు రాజ్యాంగపరిషత్తు సమావేశంలో పాల్గొన్నాడు.

రాజ్యాంగ పరిషత్తు సమావేశప్రారంభానికి కొంచెముందుగా సభకువచ్చిన నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిని ఆయన స్నేహితులు అనేకమంది అభినందించారు.

కేవలం వ్యవహార ఫాయాలో నేటి సమావేశం ప్రారంభమైంది.

తొలినాటి చర్చల వివరాలు

సభ ప్రారంభంకాగానే బాబు గాంధీజీవిగ్రహ ప్రసక్తి తెచ్చి "ఏజెండాపై చర్చను ప్రారంభించడానికి పూర్వం అంధకార బంధురంలో చిక్కి నిస్పృహాశోకవిరాళితస్థలమై వున్న మనకు చేయూతనిచ్చి, స్వాతంత్ర్య జ్యోతి వైపు నడిపించిన భారతజాతిజనకునికి జోహారు సమర్పిద్దాము. ఆయన ఆత్మ మనకు మార్గదర్శి అవుగాక. తన లక్ష్యాన్ని చేరడంలో మన మాతృదేశానికి గాంధీజీ అడుగుజాడలే చక్కని బాట, అని రాజెన్‌బాబు అన్నాడు.

అంత సభ్యులందరు లేచి నిలబడి గాంధీజీ దివ్య సంస్మరణార్థమై ఒక నిమిషం సేపు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

తదనంతరం పాకిస్తాన్ మాజీ గవర్నర్ జనరల్ కాయిదే ఆజం జిన్నా అస్తమయ ప్రసక్తి తెచ్చి, ఆయన తన అచంచల నిర్ణయంతో, నిర్విరామ కృషితో పాకిస్తాన్‌ను సృష్టించగలిగినాడని, ఆయన మృతివల్ల అందరికి తీరనినష్టం వాటిల్లిందని వివరించి పాకిస్తాన్‌వాసులకు సానుభూతి తెలియజేశారు.

తిరిగి అప్పుడు మళ్ళీ సభవారందరు లేచి ఒక నిమిషంసేపు నిశ్శబ్దంగా నిలబడ్డారు.

పిమ్మట ఇటీవల మరణించిన రాజ్యాంగ పరిషత్తు సభ్యులు శ్రీ డి. పి. ఖైతాన్, గురుంగల కుటుంబాలకు రాజెన్‌బాబు సానుభూతి తెలిపాడు.

సంస్థాన ప్రతినిధుల ఎన్నికకు కొత్త నియమావళి

సంస్థానాల ప్రతినిధులలో ఎవరైనా మరణించడంవల్లగాని, లేదా రాజీనామా యివ్వడంవల్లగాని ఖాళీ అయిన స్థానాలకు కొత్త సభ్యులను ఎన్నుకొనే విషయమై రాజ్యాంగ పరిషత్తు నియమావళిలో కొత్త విధానాన్ని సూచిస్తూ, శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది.

నరేంద్రమండలి ప్రతినిధులతో రాజ్యాంగ పరిషత్తు ప్రతినిధులు జరిపిన చర్చల ఫలితంగా లోగడ ఈ నియమావళి నిర్ణయించబడిందని, అప్పటినుంచి అనేకమార్పులు జరిగినవని, కుడకు కొన్ని సంస్థానాలు యూనియన్‌లో లీనంకావడం కూడా సంభవించిందని, అందుచేత అసలు నియమావళిని మార్చడం అవసరమని ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీమతి దుర్గాబాయమ్మగారు వివరించారు.

శ్రీమతి దుర్గాబాయమ్మగారి తీర్మానంలో కొన్ని మాటలను సవరిస్తూ శ్రీ హెచ్. వి కామత్ ప్రతిపాదించిన సవరణతో అసలు తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

ఈ సందర్భంలో జరిగిన చర్చలో శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగిస్తూ హైదరాబాద్, కాశ్మీర్, భోపాల్, పాటియాలా, తూర్పుపంజాబు సంస్థానాల యూనియన్ ప్రతినిధులు అతిముఖ్యమైన రాజ్యాంగపరిషత్తు తుది సమావేశంలోకూడా పాల్గొనకపోవడాన్ని గురించి ముచ్చటించాడు.

కాశ్మీర్ ప్రతినిధులు రాజ్యాంగపరిషత్తు సమావేశానికి హాజరుకాకపోవడానికి తగు కారణమున్నప్పటికీ, హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన పరిణామాల దృష్ట్యా దాని ప్రతినిధులు రాజ్యాంగపరిషత్తుకు హాజరు కాకపోవడానికి తగు కారణం కనిపించడం లేదని, సాధ్యమైనంత త్వరలో హైదరాబాద్ ప్రతినిధులను నామినేట్ చేయవలసిందనిగాని లేదా ఎన్నిక జరిపించవలసిందనిగాని నిజాముకు తెలియజేయాలని కామత్ అన్నాడు.

భోపాల్ ప్రతినిధులు రాజ్యాంగపరిషత్తు సభకు రాకపోవడానికిగల అర్థంతరాలేమిటని ప్రశ్నిస్తూ, తక్షణమే తన ప్రతినిధులను పంపవలసిందిగా భోపాల్ అధికారులకు ఉత్తరువు చేయాలని అన్నాడు.

పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్ విషయం స్పష్టంగా అంగీకారంకావడంలేదని, అక్కడి ప్రభుత్వాలపైన సంస్థానాధిపతులపైన అనేక ఆరోపణలు చెయ్యబడుతున్నవని, పరిస్థితులు ఏమైనప్పటికీ తక్షణం తమ ప్రతినిధులను పంపవలసిందిగా వారిని హెచ్చరించాలని అన్నాడు.

సంస్థాన ప్రతినిధులను నామినేట్ చేసే అధికారం సంస్థానాధిపతులకు వుండరాదని మిస్ సిద్వా ప్రతిపాదించిన సవరణను ఓటింగుకు పెట్టలేదు. ఇటి సవరణ నరేంద్రమండలి ప్రతినిధులతో రాజ్యాంగపరిషత్తు చేసుకొన్న ఒడంబడికకు విరుద్ధమని తెలియడంచేతనే సిద్వా పట్టుపట్టలేదు.

మయూర్‌భంజ్ సంస్థానానికి ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని రద్దుచెయ్యాలని శ్రీ విశ్వనాథదాస్ ఒక సవరణ ప్రతిపాదించాడు. మయూర్‌భంజ్, మరొక 23 సంస్థానాలు కలిసి ఒరిస్సారాష్ట్రంలో లీనం కావాలని నిర్ణయం జరిగిందని, కాగా ఇటి సమయంలో మయూర్‌భంజ్‌కు ప్రత్యేక ప్రాతినిధ్యమివ్వబడినట్టయితే, అది విభేదాలకు దోహదమివ్వగలదని అన్నాడు.

మయూర్‌భంజ్ సంస్థానం ఒరిస్సాలో లీనం కావడానికి నిర్ణయం జరిగిందన్న విషయాన్ని అధికారపూర్వకంగా స్టేట్సుశాఖ ఇంతవరకు రాజ్యాంగపరిషత్తుకు తెలియజేయలేదని, ఈ సంగతిని స్టేట్సుశాఖ తెలియజేసినప్పుడు అందుకు అవసరమైన సవరణను సభవారు ఆమోదించగలరని అధ్యక్షుడు సమాధానమివ్వగా, తన సవరణపై ఓటింగ్ జరగాలని శ్రీ విశ్వనాథదాస్ పట్టుపట్టలేదు.

సంస్థాన ప్రతినిధులను రాజ్యాంగపరిషత్తుకు పంపవలసిందిగా సంస్థానాధిపతులను కోరే సభానికి స్వస్తికరగాలని, 1947 అగస్టు 15 వ తేదీతో సంస్థానాధిపతులకు గల అధికారాలన్నీ రద్దు అయినవనీ, అందుచేత సంస్థానాల అసెంబ్లీ స్పీకర్లతోగాని, ప్రధానులతోగాని ఇక ముందు ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సముచితమని శ్రీ యస్. నాగప్ప అన్నాడు.

సంస్థాన ప్రతినిధులను ఎన్నుకొనే అధికారం అసెంబ్లీలదేనని, ఆ సెంబ్లీలచేత ప్రతినిధుల ఎన్నికను జరిపించవలసిందిగా నామకః సంస్థానాధిపతులకు ఉత్తరాలు వ్రాయడమవుతున్నదని అధ్యక్షుడు జవాబు యివ్వగా, ప్రతినిధులను ఎన్నుకొనే అధికారంలేని సంస్థానాధిపతులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం దేనికని తిరిగి శ్రీ నాగప్ప ప్రశ్నించాడు.

అందుకు అధ్యక్షుడు సమాధానమిస్తూ ఇండియా ప్రభుత్వమే ప్రతి పని చేస్తున్నప్పటికీ గవర్నర్-జనరల్ పేరుతోనే ఆ పనులన్నీ జరుగుతూ వుంటవని అన్నాడు.

అంతట శ్రీ కామత్ సవరణతో తీర్మానం ఆమోదించబడింది.

గవర్నర్-జనరల్ నవోదు అధికారం రద్దు

రాజ్యాంగపరిషత్తు నియమావళిలోని 38 ఎ క్లాజులో వివరించబడిన బిల్లులను అసెంబ్లీ ఆమోదించినపుడు దానిపై అధ్యక్షుడు సంతకం పెట్టినపిదప, దానిని ఇండియాప్రభుత్వం గెజెట్‌లో ప్రచురించడంతో అది చట్టం కాగలదని శ్రీమతి దుర్గాబాయమ్మగారు మరొక తీర్మానాన్ని ప్రతిపాదించగా అదికూడా ఆమోదించబడింది.

ఈ బిల్లును వివరిస్తూ గత జనవరిలో రాజ్యాంగపరిషత్తు ఆమోదించిన బిల్లు చట్టం కావడానికి సంబంధించిన నియమావళిపై తర్జనభర్జన జరగగా, ఆ విషయాన్ని తిరిగి పరిశీలించేందుకు ముసాయిదా రచనా సంఘానికి పంపబడిందని, ఆ సంఘ నిర్ణయాన్నే ఈ తీర్మాన రూపంలో తాను ప్రతిపాదిస్తున్నానని శ్రీమతి దుర్గాబాయమ్మ అన్నది.

ఈ తీర్మానం ఆమోదించబడినట్టయితే రాజ్యాంగపరిషత్తు ఆమోదించిన బిల్లులకు గవర్నర్-జనరల్ సమ్మతిని పొందవలసిన అవసరం లేదని, అధ్యక్షుడు దానిపై సంతకం పెట్టడంతో అది చట్టం కాగలదనికూడా ఆమె వివరించింది.

ఆ పిమ్మట ఈ తీర్మానంకూడా ఆమోదించబడింది.

రాజ్యాంగం ముసాయిదాపై చర్చజరిగే విధానం

తదనంతరం నూతనరాజ్యాంగం ముసాయిదాపై చర్చ జరగవలసిన విధానాన్ని అధ్యక్షుడు రాజెన్‌బాబు వివరించాడు. దాదాపు ఎనిమిదినెలల క్రిందటే ముసాయిదా సభ్యులకు పంపబడిందని, తమ సవరణలు పంపవలసిందిగా అప్పుడే వారికి తెలియజేయబడిందని, ఇందువల్ల ఒక్క రాజ్యాంగపరిషత్తు సభ్యులనుంచి మాత్రమేగాక, అనేక ప్రజాసంస్థలనుంచికూడా చాలా సవరణలు ప్రతిపాదించబడినవని, ఈ సవరణలను పరిశీలించి, ముసాయిదా రచనాసంఘం కొన్ని సవరణలు చేసిందని, అదిగో పంపబడిన ముసాయిదా మాత్రమేగాక ఇంతవరకు అందిన సవరణల దృష్ట్యా సవరించబడిన ముసాయిదాకూడా సభ్యులకు అందజేయబడిందని, అందుచేత కొత్త సవరణలను తీసుకోడానికి నవంబర్ 7 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తుది గడువును నిర్ణయించడం సముచితమని అన్నాడు.

కొత్త పరిషత్తు ఏర్పడేవరకు వాయిదా అసంభవం

వయోజనులకు ఓటింగ్ అధికారంతో, మతంతో సంబంధంలేని సమష్టి నియోజకవర్గం ద్వారా ఎన్నుకొన్నబడగల కొత్త పరిషత్తు ఏర్పడేవరకు రాజ్యాంగ ముసాయిదా చర్చను వాయిదా వేయవలసిందిగా ఒక సవరణ ప్రతిపాదించబడినట్టు వివరించి, రెండు సంవత్సరాలుగా తాను చేసినకృషిని వ్యర్థం చేయడానికి రాజ్యాంగ పరిషత్తు ఆమోదించగలదేమో తనకు తెలియదని, అందులోను ఈనూతనరాజ్యాంగచట్టం అమలులోకి వచ్చిన కొత్తరోజులలో ఏ భాగాన్నయినా సవరించడానికి అవకాశంగూడా చట్టంలో చేర్చబడుతున్నపుడు ముసాయిదాపై చర్చను వాయిదా వేయవలసిన అవసరంలేదని తాను భావిస్తున్నానని అధ్యక్షుడు అన్నాడు.

వయోజనులకు ఓటింగ్ అధికారంపై కొత్త పరిషత్తు ఎన్నికలు జరగడానికి గల అటంకాలను వివరిస్తూ, వయోజనులకు ఓటింగ్ అధికారంతో నియోజకవర్గాలను ఏర్పాటుచేయడానికి ఇప్పుడు రాజ్యాంగచట్టం ప్రకారం పరిషత్తుకు అధికారం లేదని, ఇప్పుడు తయారుచేసిన ముసాయిదా అమలుతో ఆ పద్ధతి అమలుపడే నప్పుడే ఆ అధికారం సంక్రమించగలదని అన్నాడు.

"వృథాకాలయాపన వలదు"

ముసాయిదాపై చర్చలలో ప్రతిజ్ఞలను పూర్తిగా చర్చించడానికి తగు వ్యవధి తీసుకోడానికి సభ్యులకు సంపూర్ణాధికారం వున్నప్పటికీ అవసరమైనదానికంటే చెప్పినదే చెబుతూ ఎక్కువ కాలాన్ని వ్యర్థంచేయడం అసమంజసమని అన్నాడు.

అందుచేత, లోగడ పరిషత్తు చేసిన నిర్ణయాలనుగురించి తిరిగి చర్చలు జరగకుండా చూడాలని, సుదీర్ఘచర్చల పిమ్మట ఆమోదించబడిన సూత్రాలను తిరిగి చర్చించడానికి ప్రయత్నించవలదని అన్నాడు.

కొన్ని సందర్భాలలో తిరిగి చర్చ జరపవలసిన అగత్యం రాకపోదని, అయితే ఈ సూత్రంపై ముసాయిదా చర్చను ప్రారంభించడం సముచితమని అన్నాడు.

అనేక సమస్యలను గురించిన సూత్రాల విషయమై వెనుకనే నిర్ణయాలు జరిగినవి కనుక సవరణలలో చాలాభాగం క్లాజులలో ఉపయోగించబడిన భాషకు సంబంధించినవే కాగలవని, ఇంతవరకు పరిషత్తు నిర్ణయించని సూత్రాలపై చర్చ జరగడం అవసరమని అన్నాడు.

ఈ ప్రాతిపదికపై చర్చ కొనసాగించబడినట్టయితే, రాజ్యాంగపరిషత్తు కృషి ప్రారంభించిన సంవత్సరానికి, అనగా డిసెంబరు 9 వ తేదీకి ముసాయిదాపై చర్చ పూర్తికావచ్చునని, ఆ పిమ్మట రాజ్యాంగచట్టం రచనకు ఉపసంఘానికి పది, పదిహేనురోజులు వ్యవధి యిచ్చి, తిరిగి పరిషత్తు సమావేశమై రాజ్యాంగాన్ని అంతిమంగా ఆమోదించవచ్చునని కూడా రాజెన్‌బాబు అన్నాడు.

జాతీయభాషా సమస్య

ఈ సమయంలో జాతీయభాషాసమస్యపై రాజ్యాంగ పరిషత్తు ఇంతవరకు అంతిమనిర్ణయం చేయలేదు, కనుక ఆ సమస్యను చర్చించాలని కొందరు సభ్యులు సూచించారు.

హిందీలోనే రాజ్యాంగం ముసాయిదాను రాజ్యాంగ పరిషత్తు ఆమోదించేటట్టు చూస్తానని లోగడ అధ్యక్షుడు హామీనిచ్చాడని ముసాయిదాపై క్లాజువారీ చర్చ ప్రారంభం కావడానికి పూర్వం జాతీయభాషా సమస్యను నిర్ణయించడం అవసరమని, ఇలా జరిగినపుడు హిందీలోనే రాజ్యాంగం ముసాయిదాను రాజ్యాంగ పరిషత్తు ఆమోదించడానికి అవకాశం వుండగలదని అన్నారు.

ఇంతలో అధ్యక్షుడు కల్పించుకొని రాజ్యాంగాన్ని హిందీలో తర్జుమా చేయడానికి ఒక ఉపసంఘాన్ని నియమించాలని ఒక ప్రతిపాదనకు నోటీసు యివ్వబడిందని, ఆ సంఘంచేసే తర్జుమాను యధాతథంగా ఆమోదించవచ్చునని అన్నాడు.

ఇప్పటికీ, హిందీ, ఉర్దూ, హిందూస్థానీభాషలలోనికి రాజ్యాంగం ముసాయిదా తర్జుమా చేయబడిందని, జాతీయభాషా సమస్యపై అంతిమనిర్ణయం జరుగగానే ఆ భాషలోనికి అనువదించబడిన ముసాయిదాను పరిశీలించేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించగలనని, ఈ విషయమై ఏయే భాషాలు ఎలా వున్నప్పటికీ రాజ్యాంగ రచనా నిపుణులు తమ భావాన్ని ఇంగ్లీషులోనే స్పష్టంగా ప్రకటించగలరనేది నిర్వివాదాంశమని అన్నాడు.

రాజ్యాంగంలో చేర్చబడిన అనేక మాటల వెనుక ఎంతో చరిత్ర గర్భితమై వున్నదని, ఆ మాటలను యధాతథంగా ఇంగ్లీషులో వున్న ఇతర దేశాల రాజ్యాంగాలనుంచి రచనాసంఘం పరిగ్రహించిందని ఇందువల్ల నష్టమేమీ సంభవించలేదని, తదనంతరం జాతీయభాషగా పరిషత్తు నిర్ణయించగల భాషలోనికి రాజ్యాంగం సరిగా అనువదించబడేట్టు చూడ్డం బాధ్యతని అన్నాడు.

జాతీయ భాషా సమస్యను ముందు నిర్ణయించడం అవసరమన్న ప్రసక్తితెచ్చి ప్రశాంత వాతావరణంలో ముందు రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలను చర్చించడం మంచిదని అన్నారు.

అంతట ముజుందార్ లేచి జాతీయ భాష ఏదికానున్నప్పటికీ రాజ్యాంగాన్ని ప్రతిపౌరుడు అర్థంచేసుకోడానికి వీలుగా వుండాలని, ఇప్పటికి అనువదించబడిన భాషలలోనేకాక మరికొన్ని ప్రధాన భాషలలోకూడా రాజ్యాంగాన్ని అనువదించడం మంచిదని అన్నాడు.

తదనంతరం చర్చ ఏ విధంగా జరగాలన్న విషయమై పండిట్ హృదయనాథ్ కుంజ్రూ, మరి కొందరు ప్రసంగించిన పిమ్మట రాజ్యాంగ రచనా సంఘాధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ ముసాయిదాను ప్రతిపాదించాడు. (ఈ సందర్భంలో డాక్టర్ అంబేద్కర్ ఉపన్యాసంలోని ముఖ్య విషయాలను నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.)

తదనంతరం మౌలానా హజరత్ మోహానీ లేచి నూతనరాజ్యాంగాన్ని ఆమోదించేందుకు తగిన అధికారం ఈ పరిషత్తుకు లేనందున వయోజనులకు ఓటింగ్ అధికారంతో జరిగే ఎన్నికల ద్వారా కొత్తపరిషత్తు ఏర్పడేవరకు ముసాయిదాపై చర్చను వాయిదా వేయాలన్న సవరణను ప్రతిపాదించాడు.

ప్రస్తుత రాజ్యాంగ పరిషత్తు మతవర్గాల ప్రాతిపదికపై ఏర్పడిందని అందులోనూ ఆదిలో ఒక్క కాంగ్రెసుపార్టీయే లేక జాతీయపక్షమే దీనిలో పాల్గొన్నదని, అందుచేత ఈ పరిషత్తు రాజ్యాంగాన్ని ఆమోదించడం సంభవిస్తే ఒకపార్టీ బలవంతంగా తన అభిప్రాయాలను ప్రజలపై విధించడమే కాగలదని, ఇది అత్యంత విషమ పరిస్థితులకు దారితీయగలదని అన్నాడు.

అంతటితో నేటికి పరిషత్తు సమావేశం పూర్తి అయింది. రేపు పదిగంటలకు తిరిగి పరిషత్తు సమావేశం ప్రారంభమవుతుంది.

జోధ్‌పూర్ రైల్వే సమస్య

ప్రతిష్టంభన ఇంకను తొలగలేదట

జోధ్‌పూర్, నవంబర్ 5—

జోధ్‌పూర్ స్టేట్ రైల్వేకు చెందిన సింధు సెక్షన్‌ను స్వాధీనంచేసుకొనే సందర్భంలో జోధ్‌పూర్, పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులకు తుది పరిష్కారం కుదరలేదని సంస్థాన ప్రభుత్వం ప్రకటించింది.

రైలు వేగన్లను స్వాధీనం చేసుకొనే ముందు జోధ్‌పూర్‌కి ఇంపీరియల్ బ్యాంకిని పాకిస్తాన్ ప్రభుత్వం 40 లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలనే షరతులకు పాకిస్తాన్ ప్రతినిధులు అంగీకరించక కరాచీకి మరలి వెళ్ళినారు, సంభాషణలు తిరిగి ఎప్పుడు ప్రారంభమయ్యేదీ తెలియదు.

సింహళ భారతీయుల పౌరసత్వాలు

ప్రధాని సేనానాయకే హామీ

మద్రాసు, నవంబర్ 5—

సింహళంలోని భారతీయుల పౌరసత్వాలను గురించి లంక ప్రభుత్వం, ఇండియా ప్రభుత్వం ఆమోదించగల ఒక బిల్లును సింహళం శాసనసభలో ఈ యేడాదిలోగా ప్రవేశపెట్టనున్నామని మిస్టర్ డి. ఎస్. సేనానాయకే (సింహళం ప్రధాని) నిన్న రాత్రి యిక్కడ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశాడు.

లంక భారతీయుల పౌరసత్వాల విషయమై లంక ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరివల్ల ఆందోళన తెలుపుతూ మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇటీవల చేసిన తీర్మానంగురించి, ఈ విషయంలో ఇండియాలోని పత్రికలు ప్రకటిస్తున్న అభిప్రాయాలు గురించి ప్రశ్నించగా "ఈ ఏడాదిలోగా కొత్తగా ఒక బిల్లును ప్రవేశపెట్టదలచాము. పౌరసత్వాల సమస్య సంతృప్తికరంగా పరిష్కరించబడగలదనే ఆశిస్తున్నాము" అని జవాబు చెప్పారు.

ఇండియా ప్రభుత్వంతో సింహళ ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నదని, ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలు తమకు పూర్తిగా తెలుసునని విదితం చేశాడు.

లండన్ చర్చలు

ఇటీవల లండన్‌లో జరిగిన చర్చలు ప్రసక్తి తెచ్చి తమకు భద్రత వున్నంతవరకు, తమ హక్కులకు భంగం కలుగనంతవరకు సింహళం కామన్‌వెల్తులోనే వుండగలదని వెల్లడించాడు. ఆసియాలోని మూడు డొమినియన్‌లు కామన్‌వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనడం భవిష్యదభివృద్ధికి సూచన యని వ్యాఖ్యానించాడు. ఆ సమావేశం జయప్రదంగా జరిగిందని అన్నాడు. ఒకే కుటుంబానికి చెందినవారు జరిపిన సమావేశంవలె వున్నదని వర్ణించాడు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పండిట్ నెహ్రూ చేసిన గంభీరోపన్యాసం గురించి ప్రస్తావిస్తూ ప్రపంచశాంతి సంస్థాపనకు ఆయన కృతనిశ్చయం సూచితమయిందని అన్నాడు.

రబ్బరు ధరలు

"రష్యాకు రబ్బరు విక్రయించడానికి సింహళ ప్రభుత్వం అంగీకరించిందా?" అని ప్రశ్నించగా యిలా సమాధానం చెప్పారు:

"సింహళంలో రబ్బరు కొనుగోలు చేయడానికి రష్యాకుకాని, మరేదేశాన్ని కాని అడ్డగించేదేదీ లేదు. నేను లండన్ వెళ్ళినప్పుడు రబ్బరు ఎగుమతులకు లంక ప్రభుత్వం ఏర్పాటేమయినా చేసిందేమో తెలియదు. అమెరికన్‌లుకూడా రబ్బరు కొనబోతున్నారు. అందుచేత ధరలు పెరగవచ్చునని భావిస్తున్నాను."

చెన్నపురి ఆగమనం

మిస్టర్ సేనానాయకే లండన్‌నుంచి విమానంలో కొలంబోకు తిరిగి వెళుతూ నిన్న సాయంకాలం చెన్నపురిలో ప్రయాణం ఆపుచేశాడు. చెన్నపురిలో మూడు రోజులపాటు వుండి సోమవారంనాడు విమానంలో బయలుదేరి కొలంబోకు వెడతాడు.

సయాంలోని సింగోరాలో ఇండియన్ కాన్సులేట్ స్థాపన

బ్యాంగ్‌కాక్, నవంబర్ 3—

ఇండియాప్రభుత్వం త్వరలో దక్షిణ సయాంలోని సింగోరా పట్టణంలో కాన్సలేట్‌ను స్థాపించబోతున్నదని నేడిక్కడ అధికారికంగా తెలియవచ్చింది.

ప్రస్తుతం బ్యాంగ్‌కాక్‌లోని ఇండియా ప్రతినిధి వర్గ కార్యాలయంలో రెండవ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ ఎస్. ఆర్. అయ్యర్‌ను సింగోరాలో మొదటి ఇండియా కాన్సల్‌గా నియమించారు. ఈయన వెనక పర్షియన్ సింధుశాఖ ప్రాంతంలోని బ్రిటిష్ రెసిడెన్సీలో కూడా కొంతకాలం పనిచేశారు.

సయాం - మలయా సరిహద్దులో కీలకస్థానం ఆక్రమిస్తున్న ఈ సింగోరాలో బ్రిటన్, చైనాలు ఇదివరకే తమ కాన్సలేట్‌లను స్థాపించుకొన్నవి.

ఆంధ్రరాష్ట్ర రాడికల్ డెమొక్రాటిక్‌పార్టీ రాజకీయసమితి సమావేశం నవంబరు 7 వ తేదీ ఆదివారంనాడు గుంటూరులో జరుగుతుంది. కావున సమితి సభ్యులెల్లరు హాజరు కావలెనని శ్రీ మల్లాది రామమూర్తిగారు (బ్రాడీపేట, గుంటూరు) తెలుపుతున్నారు.

చంటిపిల్లల తల్లులు,
ఇలాంటి ఓ టానిక్

ప్రసవానంతరం కలిగే బలహీనత పోగొట్టేనిమిత్తం గుణమిచ్చి, శరీరానికి పుష్టినిచ్చే టానిక్ అవసరం. దేహానికి పుష్టి, శక్తి నిచ్చేటందుకు అవసరమయిన ఆహారమంతా రక్తోజ్‌లో వుంది. రక్తోజ్, పిల్లలకు శిశువుకి, ఆరోగ్యమైన దేహమూ, చలాకీతనమూ ప్రసాదిస్తుంది.

రక్తోజ్

దక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్ హైదరాబాదు, దక్కన్.

ADARTS DAY

మూర్ఛ, అపస్మారకం
వరప్రసాదంవంటి చిత్రకోట మూలిక అత్యద్భుత నివారణశక్తి
మూర్ఛ వచ్చినప్పుడు ఈ మందును రోగి నాశికా పుటాలలో పోస్తే, రోగి తుమ్మినప్పుడు ఒక నల్లటి క్రిమి వచ్చి, బైటపడుతుంది. అంతటితో వ్యాధి శాశ్వత నివారణ కాగలదు.
SWAMI DARSHANA NANDA AYURVEDA SHRAM, P.O. CHITRAKOT. U.P.

డాక్టరు సొంత మందే తీసుకొనను
ఇటీవల సామాన్య జలుబును గురించి ఆరోగ్య ప్రచారకుల మీటింగులో ఉపన్యసించుటకు ఒక డాక్టరుగారు ఆహ్వానించబడ్డారు. దురదృష్టవశాత్తు ఆ రోజుకు ఆయనకు దగ్గు జలుబు గొంతునొప్పి పట్టుటచే ఉపన్యాసమివ్వలేకపోతారేమో ననిపించింది. ఆయన డాక్టరుగారు కదా? ఇతరులకు సలహాయిచ్చే మాదిరిగానే ఆయన కూడా శాంతి పేస్టిల్సును చప్పరించారు. ముక్కు బిగింపు గొంతునొప్పి తగ్గిపోయేను, తరువాత ఆయన జయప్రదంగా ఉపన్యసించారని వేరే చెప్ప నక్కరలేదు. మీ కెప్పుడైనా గొంతునొప్పి కలిగితే శాంతి పేస్టిల్సును జ్ఞప్తియుంచుకోండి. ఈ మందు బిక్ఫుల్ కాన్ట్రీ అండ్ కంపెనీ లిమిటెడ్, యార్క్, ఇంగ్లండు వారిచే తయారుచేయబడినవి. గొంతునొప్పి, ప్రపంచకలోని జలుబు, దగ్గులను నివారించుటలో ఇవి ప్రపంచ ప్రఖ్యాతినందినవి. అన్ని మందుల దుకాణాలలో దొరుకును.
టిన్ను 1 కి రు. 1/-



రాయంగానే ఉపశమనము నిచ్చును. ఋషీశ్వరులు మనతో నివసించిన కాలంలో వారి ఆశీర్వాదమే మన శరీర బాధలను, తూత పీడలను చాలావరకు తగ్గించేది. యీ రోజుల్లో బాధలను, నొప్పులను నివారించుకొనుటకు కేవలము ఔషధములమీదనే ఆధారపడవలసి యున్నది. గుణమునిచ్చి ఉపశమనము కలిగించుటకు యీ దిగువ ఔషధమునకు సాటియైనది లేదు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్
LITTLE'S ORIENTAL BALM
ఏ కుటుంబమైనను ప్రఖ్యాతిగాంచిన ఎరుపు డబ్బా లేకుండ ఉండగూడదు.
లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి, కలకత్తా

సుకుమార రసాయనం.
మలబద్ధమునురూపుమాపి సుఖవిరేచనమును చేయును. మరేదియు, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.
శాంపిలు ప్యాకెట్టు 0-2-6 డబ్బా పెట్టె 1-8-0
8 తులముల డబ్బా 1కి 1-4-0 ప్రతి షాపులో దొరకును.
మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ-రాజమండ్రి.

తిరుమల | మీ ఆరోగ్యమునకు కావల్సినది
ప్రాడెక్ట్సు వారి హేరాయిల్స్
సువాసన తైలములు, పొమేడ్
పల్లుపొడి, షేవింగ్ పౌడర్
వక్కపొడి, బీడామసాలా
ఉపయోగించుడు.
T.P.M.CO, TIRUMALAI P.O.
ఏజెంట్లు కావలెను

ధరించండి
SAMSONS DRESSES

వేలము ప్రకటన

అయిదు ఇంజన్లు-పది హార్సుపవర్, అయిదు హార్సుపవర్-లిస్టరు ఇంజనులు, 12 హార్సుపవర్ రస్టన్ ఇంజనులు, 28 హార్సుపవరు క్రాస్లీ ఇంజనులు, ఇంకా ఇతర చిన్న హార్సుపవర్సుగల ఇంజనులు. 8 హార్సుపవర్ బాయిలరు ఇంజనుతో సహా 6", 4" డయామీటర్ పైపులు వగైరా ఇతర ఇనుపసామగ్రులు 15-11-48 తేదీ మూడు గంటలకు వల్లపల్లి ఎస్టేటు ఆఫీసులో వేలం వేయబడును. నూరు రూపాయల ధరావతు చెల్లించి పాటదార్లు పాటలో పాల్గొనవచ్చును. పాటదారు పూర్తి మొత్తం చెల్లించిన తరువాతనే వస్తువులు స్వాధీనము చేయబడును. పాటషరతులు పాట కాలమందు తెలియజేయబడును.

టి. వి. గోపాలరావు,
(For) వల్లపల్లి జమీందారు,
కృష్ణాజిల్లా.

టెండర్ నోటీసు

కృష్ణాజిల్లా పునాదిపాడు గ్రామములో బోర్డు హైస్కూలు భవనము కట్టుటకుగాను సీల్డు టెండర్లు బందరు డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసులో 30-11-48 తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసికొనబడును.

టెండరు ఫారముదసగైరా రు. 5-0-0 కట్టిన యెడల 15-11-48 తేదీ దనుకా ఆఫీసులో యివ్వబడును.

టెండరు పెట్టువారు రు. 3,600 లు ధరావతు కట్టి, చలానును టెండరుతో పంపవలెను.

డివిజనల్ ఇంజనీయరు ఆఫీసు, హ. రా.
(హైవేస్) కృష్ణాజిల్లా, రామేశరావు.
మచిలీపట్నం, 3-11-48. డివిజనల్ ఇంజనీయరు (H) కృష్ణా.

కావలెను

ఒక టెక్స్టైల్ మ్యూజియం నిమిత్తం దక్షిణ ఇండియాలోని అతి ప్రాచీనమైన చేతితో తయారైన అసలైన అద్దకం వస్త్రాలు, చేనేత వస్త్రాలు, దుస్తులు కావలెను.

క్రింది విలాసానికి వ్రాయండి:—

సరభాయ్,
కేర్ స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్,
14 స్ట్రింగర్స్ స్ట్రీట్, మద్రాస్.
టెలిఫోన్, 2277.

జగత్ప్రసిద్ధిచెందిన "హిస్ మాస్టర్స్ వాయిస్" రేడియోలు అమ్ముటకు ఒంగోలు, వరసరావు పేటలలో మాకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వివరములకు:
విజయ అండ్ కో - గుంటూరు.

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే

స్వచ్ఛమైన వెన్నకాచిన నెయ్యి, బెల్లము సరఫరాకు

టెండర్లు

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే గ్రెయిన్ షాపులకు స్వచ్ఛమైన వెన్నకాచిన నెయ్యి, బెల్లం సరఫరా చేయడానికి ఈ క్రింద సూచించిన రీతిగా సూపర్‌స్క్రైబ్ చేసి సీల్డ్ కవర్లలో వేర్వేరుగా పంపే టెండర్లను 15-11-48 ని మధ్యాహ్నం 3 గంటలవరకు డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్) స్వీకరిస్తారు.

సరకు పేరు టెండర్‌పై సూపర్ స్క్రైబ్ చేయువిధం

స్వచ్ఛమైన వెన్న కాచిన నెయ్యి	జి. ఎస్/ఓ. ఆర్/181/48/ XV-టెండర్ నెంబరు.
బెల్లము	జి. ఎస్/ఓ. ఆర్/82/ XVII-టెండర్ బెల్లము కొరకు.

ఒక్కొక్క సరకును ప్రత్యేకంగాగల టెండర్ ఫారములను వేర్వేరుగా ఉపయోగించి టెండర్లు పంపవలెను. టెండర్ ఫారము ఒకటికి ఖరీదు రు. 1 (ఈ సొమ్ము వాపస్ చేయబడదు.) ఈ సొమ్మును మద్రాసు, పార్క్‌టౌన్‌లోని ఈ రైల్వే పేమాస్టర్ అండ్ కాషియర్‌కు మనియార్డర్ ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా అందజేయాలి.

ఈ సొమ్ము చేరగానే టెండర్ ఫారమును సరకు సరఫరా షరతులు, పద్ధతులతో సహా పేమాస్టర్ అండ్ కాషియర్ పంపుతారు.

మద్రాసు. డిప్యూటీ జనరల్ మేనేజర్,
3-11-1948 (గ్రెయిన్ షాప్స్.)

శాఖలు

జగ్గయ్యపేటలో స్కూల్ ఫైనల్ పరీక్షా కేంద్రం

ఆర్యా,

జగ్గయ్యపేట హైస్కూలులో 1943 నుండి స్కూల్ ఫైనల్ సెంటరు ఉన్నది. ప్రతి సంవత్సరము 40, 50 మంది విద్యార్థులు పరీక్షలకు కూర్చునేవారు. 47-48 లో నలుగురు విద్యార్థులు కాపీలు చేశారనే కారణముతో ఈసంవత్సరము ఇచ్చటనుండి సెంటరు నందిగామకు మార్చినారు. ఈ సంవత్సరము పరీక్షకు కూర్చునే సుమారు 40 మంది విద్యార్థులను ఆర్థిక బాధకు గురి చేయుట భావ్యం కాదు. నందిగామలో విద్యార్థులు చదువుకొనుటకును, లాడ్జింగ్ బోర్డింగ్‌లకును తగిన సౌకర్యములు లేనందున చాలమంది తప్పుటకు కారణభూతమగును. కావున ప్రభుత్వం జగ్గయ్యపేటకు సెంటరు యిప్పించవలసినదిగా కోరుచున్నాను.

జగ్గయ్యపేట యం. భద్రాద్రి,
2-11-48. పట్టణ విద్యార్థిసంఘ కార్యదర్శి.

మద్యనిషేధం: పేదగౌడల మొర

ఆర్యా:

నేటికి మద్యనిషేధం అమలుజరిపి నెలదినములు గడిచినా నేటివరకు, ఆ వ్యాపారం చేయు పేదగౌడకులస్థులకు మద్రాసుప్రభుత్వం అన్యవృత్తి కల్పించలేదు. ఈ వ్యాపారం చేసేవారు అక్షరజ్ఞానం లేనివారు. తినతిండి, కట్టబట్టకు దారిలేని పేదలు. వీరికి అన్యవృత్తులు కల్పించగలమని మద్రాసు గవర్నమెంటు అనేక ప్రకటనలు చేసికూడా నేటివరకు వీరి విషయం విచారించుటకు ఎట్టి కమిటీని నియమించలేదు.

బందరు, 2-11-48. ఇట్లు, వి. జగన్నాధరావు.

సర్దార్ పటేల్ జన్మదినోత్సవం

వినయాశ్రమంలో

శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవ సందర్భంగా నిన్న వినయాశ్రమవాసులు, అఖిమానులు వినయాశ్రమంలోని నవీన విద్యాశిక్షణ నిలయంలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సుమారు 50 మంది సూత్రయజ్ఞం మధ్యాహ్నం 2 గంటలు మొదలు 5 గంటలవరకు జరిపిరి. ఆ సందర్భంలో 74 అరిటిపలనూలు వడుకబడెను. దానితో ఇచటనే బట్టనేయించి సర్దార్ వల్లభాయిగారికి పంపబడును. ఆయన జీవిత చరిత్ర సంగ్రహంగా స్మరింపబడింది. శతాయువు కలుగునట్లు ఆశీర్వదించిన పిమ్మట ప్రసాదం పంచిపెట్టబడెను.

విజయవాడలో

మహాత్మాజీ కల్చరల్ క్లబ్ ఆవరణలో విజయవాడ నగరవిద్యార్థి కాంగ్రెస్ ఆధ్వర్యాన ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ జన్మదినోత్సవసందర్భంలో ఆగస్టు 31 వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీయుత కాన్నా కృష్ణ (ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీయం. శ్రీశైలం, శ్రీ మాగంటి వెంకట్రావు ప్రభృతులు ఉపన్యసించారు. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో స్వాతంత్ర్యసంగ్రామములో సర్దార్ పటేల్‌గారి అఖండసేవను కొనియాడుతూ, భారతసంస్థానాల విషయంలో ఆయన చేసిన అవిరళకృషిని ప్రశంసించారు.

మునిపల్లెలో

అక్టోబర్ 31 వ తేదీన ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ 74 వ జన్మదినోత్సవ సందర్భంలో శ్రీ తంతిల వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన గ్రామదేవతమందిరంలో గొప్ప బహిరంగసభ ఉదయం 10 గంటలకు జరిగినది. శ్రీ మొవ్వా చంద్రమోహన్, తలశిల నారాయణరావుగార్ల ఉపన్యాసాలు తదుపరి అచార్య రంగాగారు పటేల్ జీవితాన్ని గురించి, వారి అపారదేశసేవను గురించి గంభీరోపన్యాసము నొసంగిరి. తదుపరి పటేల్‌కు సంపూర్ణాయురారోగ్యములు చేకూర్చవలెనని భగవానుని ప్రార్థిస్తు తీర్మానం చెయ్యబడింది.

బాపట్లలో

బాపట్ల, నవంబరు 1—

సర్దార్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంలో పట్టణ కాంగ్రెస్‌వారి యాజమాన్యాన సరస్వతి మెమోరియల్ గరల్సు హైస్కూలులో తేనీటి విందు చెయబడింది. "నేషనల్ హెరాల్డ్" మాజీ సంపాదకులు కోటంరాజు రామారావుగారు సర్దార్ పటేల్ జీవితంలోని కొన్ని ముఖ్యఘట్టాలను గురించి ముచ్చటిస్తు, సర్దార్ పటేల్ ఎట్టి ధీశక్తిగలవారైనది విపరించి, సర్దార్ పటేల్ దీర్ఘాయువు కలిగి మన దేశవ్యవహారాలకు చిరకాలం సారథ్యం వహించవలెనని కోరారు.

తాడేపల్లిగూడెంలో దొంగనోట్లు జపు: ఇద్దరి అరెస్టు

తాడేపల్లిగూడెం, నవంబర్ 3—

దొంగనోట్లతో పోలీసువారినే మోసగించడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను కొడుమూరు (కర్నూలు) పోలీసు ఇన్‌స్పెక్టర్ అరెస్టుచేసి రిమాండులో వుంచారు. వీరి ఆచూకు చెందినవారు ఇంకావున్నట్టు పోలీసువారి దర్యాప్తువల్ల తెలుస్తున్నది.

చీరాల, నవంబర్ 1—

గత రాత్రి 8 గంటల ప్రాంతంలో బండ్లికింద ఒక యువకుడు కావాలని పడి చనిపోయాడు. ఒంగోలు రైల్వే పోలీసువారు వచ్చి పంచాయతీచేసి, యువకుడు ఆత్మహత్య చేసుకొన్నాడని తీర్మానించారు.

1 వ పేజీ తరువాయి

బ్రిటిష్ వారి కుట్రలు

సాధ్యమైనదో, ఇందువల్ల కలిగిన లాభనష్టాలను గురించి సింహావలోకనం చెయ్యడం "ఎంతవరకు సముచితమో ఇండియాలో కొలదిమంది మాత్రమే గుర్తించగలరు.

అన్నింటికంటె ముందుగా, మీరు నాకు సన్మానపత్రం సమర్పించినందుకు, అందులో నేను సాధించిన విజయాలను గురించి మీరు చెప్పిన ప్రశంసా వాక్యాలకు నేను నా కృతజ్ఞతను తెలియపరుస్తున్నాను.

అసలు సంస్థానాలను సమ్మేళనం చెయ్యడం ద్వారా ఇండియా సమైక్యతను సాధించాలనే అభిప్రాయం నాకు ఎలా వచ్చిందీ నేను కొంచెం ఈ సందర్భంలో వివరించదల్చుకొన్నాను.

తాత్కాలిక ప్రభుత్వంలో "హోంశాఖ" మంత్రిత్వాన్ని అంగీకరించగానే సంస్థానాల శాఖనుకూడా నేనే నిర్వహించవలసి వస్తుందనుకొని, ముందు ముందు ఇలా జరుగగలదని కాని నాకు ఏమీ అభిప్రాయం లేదు.

బస్తర్ వ్యవహారం

నేను పదవిని చేపిన కొంతకాలానికి, ఇప్పుడు సి. పి. లో చేరిన బస్తర్ సంస్థానాన్ని గురించి నాకు ఒక ఫిర్యాదు వచ్చింది. ఈ సంస్థానం నిండా నైసర్గికమైన సంపద కావలసినంత వున్నదని, ఈ సహజ సంపదను దేశశ్రేయస్సుకోసం పూర్తిగా వినియోగించడానికి కొంతకాలం పట్టగలదని నాకు అప్పుడు తెలిసింది. ఆ సమయంలో ఈ సహజ సంపద అంతా ఇండియాకు విరుద్ధంగా ఉపయోగించబడే ప్రమాదంవున్నదని, దానిని దీర్ఘకాలపు కౌలుమీద హైదరాబాదు సంస్థానానికి ముట్టచెప్పడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని నన్ను హెచ్చరించారు. ఈ సంస్థానం రాజా మైనరు అనీ, బలహీనుడనీ, ప్రధానమంత్రి విదేశీయుడని కూడా నాకు సమాచారం చేరింది. అంతట ఈ సంస్థానాన్నిగురించి వివరాలు తెలుపవలసిందని పొలిటికల్ శాఖ ద్వారా నేను విచారణ చేయగా, మొదట్లో వారు ఈ సమాచారాన్ని నాకు చెప్పకుండా వుండడానికి ప్రయత్నించారు. కాని చివరకు ఎలాగో నా చేతికి ఇందుకు సంబంధించిన కాగితాలన్నీ చేరినవి. వాటిని పరిశీలించగానే, ఈ వ్యవహారం అప్పుడే ఎంతవరకు వచ్చిందో దాన్ని సత్వరమే పూర్తిచేసి వెయ్యడానికి వారు ఎంతఆతురపడుతున్నారో నేను గుర్తించాను. అంతట, ఈ విధంగా మీరు సంస్థాన ప్రజలశ్రేయస్సును ఇదుపపెట్టజాలరని, వారిని హెచ్చరించాను. అప్పుడు, తాము మైనర్ రాజాకు గార్డియన్‌లుగా వున్నామని, మైనర్ రాజా తరఫున ఆయన శ్రేయస్సుకోసం ఈ కంట్రాక్టును పూర్తి చేయవచ్చునని పొలిటికల్ శాఖవారు నాకు చెప్పారు. అంతట ఇప్పుడు మీరు ఎలాగా వెళ్ళిపోతున్నారు కనుక వీటన్నింటినిగురించి అంతబాధపడనక్కరలేదని నేను అన్నాను. ఇప్పటివరకు మీరు చలాయిస్తున్న "సంరక్షణ బాధ్యత" అంతా మాకు సంక్రమిస్తుందని, మా అనుమతిలేకుండా ప్రజల శ్రేయస్సుకు భంగకరంగా వారు ఏమీ చెయ్యరాదని నేను వారితో ఖండితంగా చెప్పివేశాను. ఈ దేశాన్నివదలి వెళ్ళిపోవడానికి ముందు వారు రాజాకు సంపూర్ణాధికారాలు ఇచ్చి మరి వెళ్ళారు. అంతట ఆయన దగ్గర చుట్టం, మయూర్‌భంజ్ మహారాజాతోసహా, ఈ బస్తర్ రాజాను ఢిల్లీకి పిలిపించాను. ఈ మయూర్‌భంజ్ మహారాజా చాలా తెలివైనవారు. అయితేనేమి, ఈయనకు ఈ రాజాపై బొత్తిగా పలుకుబడి ఏమీలేదని నేను గ్రహించాను.

ఈ రాజాను చూడగానే తిన్నగా కళ్లుతెరవని ఈ పిల్లవాని చేత ఇలాంటి ఒడంబడికపై సంతకం పెట్టించడం పాపమని నాకు అనిపించింది. అప్పుడే, ఈ పొలిటికల్‌శాఖ ఉద్యోగుల కుట్రలవల్ల మన హక్కులకు అన్నివిధాలా ఎంత భంగం కలుగుతున్నదో నేను పూర్తిగా గుర్తించగలిగాను. అందువల్ల వీరిని ఎంతత్వరగా వదల్చుకుంటె అంత మంచిదనే నిర్ణయానికి వచ్చాను. వారి వుద్దేశం ఎంతసేపూ, తమ స్వప్రయోజనంకోసం ఇతోధికంగా పాటుపడడం ఇండియా హక్కులకు భంగంకలిగేటట్టు, తమకు చేతనైనంతవరకు భంగం కలిగించడం మాత్రంగానే వుండేది. తుదకు దేశవిభజనకు అంగీకరించి అయినా, ఈ విదేశస్థులందరినీ తరిమివెయ్యడమే ఉత్తమ మార్గమని నిర్ణయించుకున్నాను. ఆ తరువాత, మిగిలిన భారతదేశాన్ని అంతటినీ సమైక్యంగా సంఘటితపరచడమే దేశభద్రతకు, దేశాన్ని బలిష్ఠం చెయ్యడానికి అనుసరించతగు మార్గమని నాకు తట్టింది. అయితే ఈ సందర్భంలో నేను చేయబోయే కృషికి సంస్థానాధీశులు సంతృప్తికరంగా ఎంతవరకు సహకరిస్తారు అనే విషయాన్ని గురించి నాకు ఏమీ నమ్మకం లేకపోయింది.

నాకు కొంచెం తెరపి దొరకగానే ఒరిస్సాకు వెళ్ళి, ఒకటిగా వ్యవహరించవలసిందని చాలా సంస్థానాధీశ్వరులకు సలహా ఇచ్చాను. ఈ సందర్భంలో నా అభిప్రాయం ఏమిటో, నేను తలపెటిన పనిఏమిటో ఈ సమస్యా పరిష్కారానికి నా సూచన ఏమిటో ఆ సూచనను అనుసరించి ఒరిస్సారాష్ట్రంలో చేరిపోవడంవల్ల తమకూ, తమ ప్రజలకూ ఎలాంటి శ్రేయస్సు ఒనగూడనున్నదో అంతా వివరంగా చాలాసేపు నచ్చచెప్పాను. ఈ విధానం సరియైనదని నచ్చిన తరువాతనే వారు ఈ ఒడంబడికపై సంతకం పెట్టవలసివుంటుందని, బలవంతం ఏమీ లేదని కూడా నేను వారికి స్పష్టంచేశాను. ఈ దస్తావేజు స్వరూపస్వభావాలను పూర్తిగా అర్థంచేసుకున్న తరువాతనే వారు దీనిపై సంతకంపెట్టాలని కూడా నేను చెప్పాను. అందులో కొందరు చిన్న సంస్థానాధీశులు ఒకటి రెండుగంటల సేపు వాదించిన తరువాత సంతకం పెటడానికి అంగీకరించారు. కాని పెద్దవారు మాత్రం చివరవరకు తటపటాయిస్తూనే వున్నారు. నేను కటక్‌వదలిపెట్టి, విమానాశ్రయానికి వెళ్ళడం కోసం రైలు ఎక్కబోతుండగా, నా ప్రయాణాన్ని మరికొంతసేపు వాయిదా వెయ్యాలని వారి దగ్గరినుంచి కబురు వచ్చింది.

"అనిశ్చితంగా వాయిదా వెయ్యడానికి వీలు లేదు కాని కావాలంటే మరొకగంట సేపు ఆగలను" అని తిరిగిజవాబు పంపించాను. గంటసేపటిలోగా వారు, ఆ ఒడంబడికపై సంతకాలు పెడతారు. ఇందుకు వారిని నేను నిర్బంధించానని కొందరు అంటూవుంటారు. ఇది అంతా అర్థంలేని కబురు. వారు అలా వ్యవహరించడానికి కారణం పరిస్థితుల ఒత్తిడేకాని మరిఒకటి కాదు. ఏ పని చేసినా త్వరితంగా చేసివెయ్యాలని, విలంబన జరిగితే, ముందు ముందు వారి సంస్థానాలలో ఏమైనా జరిగినట్టయితే వారిని రక్షించడం దుర్ఘటమై పోగలదని నేను వారికి వివరించాను.

ఒరిస్సానుంచి నాగపూర్‌కు వచ్చాను. ఇక్కడ ఏవిధమైన నిర్బంధం లేకుండానే చతీస్‌గర్ సంస్థానాధీశులందరూ 24 గంటలలో ఆ ఒడంబడికపై సంతకం పెటారు. ఇక్కడకూడా నా ప్రతిపాదనల అంతర్యమేమిటో ఇందువల్ల ప్రజలకు, వారికి కలుగనున్న లాభమేమిటో నేను వారికి వివరించాను. ఏమైనా ఒత్తిడికి లొంగిపోయి సంతకాలు పెటారేమో ఆ సంస్థానాధీశులను మీరేవెళ్లి అడగవచ్చును.

ఈ విధంగా, దేశంలో ఆతరువాత జరిగిన అనేక సమ్మేళన కార్యక్రమాలకు ఇది నాంది అయింది. ఇంత స్వల్ప విషయాలనుకూడా ఇండియాలోను, ఇతర ప్రాంతాలలోనువున్న ప్రజలు ఒక గారడీగా భావించారు. ఆ తరువాత ఏమి జరిగినా దానికంతా కారణం సంస్థానాధీశుల దీక్ష దేశభక్తి మాత్రమే. వారికి అప్పుడప్పుడు అందజేస్తున్న ప్రజాశికల ప్రాముఖ్యాన్ని మాత్రం నేను వారికి నచ్చచెప్పాను. అప్పుడు సౌరాష్ట్ర యూనియన్ ఏర్పడింది.

ఇండియాలోవున్న మొత్తం సంస్థానాలలో నగంపైగా సౌరాష్ట్రంలోనే వున్నాయి వివిధరకాల పద్ధతులకు, తావలమైన ఇంత పెద్ద ప్రదేశాన్ని ఒకటిగా సంఘటితపరచడం నిజంగా ఒక ఘనవిజయమే ఈ కృషిలో, ప్రజలు ఎన్నడూ ఎట్టి సహాయాన్ని ఆశించజాలని సంస్థానాధీశుల దగ్గిరనుంచికూడా నాకు సంపూర్ణమైన సహకారం లభ్యమైంది.

ఆ తరువాత దక్కన్ సంస్థానాల సమ్మేళనం తమ ప్రజలకు బాధ్యతాయుత ప్రభుత్వం ప్రాతిపదికగా వారు ఇదివరకే తమలో తాము ఒక ఏర్పాటుచేసుకున్నారు.

అయితే నాగపూర్, కటక్‌లలో జరిగిన విధ్యాల ప్రధానానికి వారు లొంగరు. వారిలో వయస్సులో చిన్నవారైన కొందరు సంస్థానాధీశులు నా వద్దకువచ్చి తాము కలిసిపోదలచుకున్నామని స్పష్టంచేశారు.

తమకు పొరుగురాష్ట్రమైన బొంబాయితో కలిసిపోవాలన్న వారి కోరిక నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది కాని, స్థానిక ప్రజామండలులతో కుదుర్చుకున్న ఒడంబడికల ననుసరించి, ఇతర సంస్థానాధీశులు అంగీకరిస్తారో, అంగీకరించరో అని వారు సందేహించారు. ఇది అంత పెద్ద చిక్కుకాదని నేను వారికి చెప్పాను. ఇంత చిన్న చిన్న సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలను స్థాపించడం అసాధ్యం. ఒక వేళ వారికి, ప్రజలకూ ఏమైనా కలహం వచ్చినా ప్రజలకు ఏయిబ్బంది కలిగినా, అలాంటి విపరీత, విపత్కర పరిస్థితులలో కేంద్రప్రభుత్వం జోక్యం కలిగించుకోవలసి వుంటుంది. అప్పుడైనా కేంద్ర ప్రభుత్వంతో వారు ఒక ఒడంబడిక చేసుకుంటేనే కాని, అందుకు వీలులేదు. ఈ సంస్థానాధీశుల రాయబారవర్గం ఒకటి నన్ను బొంబాయిలో కలుసుకున్నప్పుడు వారికి ఈ సంగతి వివరించాను. ప్రజలుకూడా ఇందుకు అంగీకరించారు. అందువల్ల ఈ దక్కన్ సంస్థానాలన్నింటిని బొంబాయి రాష్ట్రంలో కలిపివెయ్యడంసాధ్యమైంది. ఆ తరువాత గుజరాత్ సంస్థానాధీశ్వరులు ఇందుకు సమ్మతించారు.

మయూర్‌భంజ్ మహారాజా పశ్చాత్తాపం

ఇది అంతా ఎలాంటి నిర్బంధం లేకుండా శాంతియుతంగా మేము ఎలా సాధించామో వివరించడానికి మరొక చిన్న ఉదాహరణ ఇవ్వదలచుకున్నాను. నేను ఒరిస్సాకు వెళ్ళినప్పుడు మయూర్‌భంజ్ మహారాజా తాను, తన ప్రజలకు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వాన్ని మంజూరు చేశానని, వారి సమ్మతిలేకుండా ఏ దస్తావేజుమీద సంతకంపెట్టలేనని నాతో అన్నారు.

ఈ పరిస్థితిని నేను పూర్తిగా అర్థంచేసుకున్నాను, ఈ ప్రణాళికలో చేరవలసిందని ఆయనను కాని, ప్రజలనుకాని నేను బలవంతపెట్టబోవడం లేదని, జవాబిచ్చాను. కాని, ఈ ప్రణాళికలో చేరకుండా వైదొలగివుండడంవల్ల ఏదోఒక రోజు విచారించవలసివస్తుందనిమాత్రం హెచ్చరించాను. ఏమైనా, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని మంజూరు చేసినప్పటినుంచి ఆయన తన సంస్థానంలో కాలుపెట్టడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అక్కడి వ్యవహారాల తీరుచూస్తే నాకు చికాకు కలుగుతోంది. నేను ముందే హెచ్చరించినట్టుగా, ఈ ప్రణాళికలో చేరనందుకు ఆతురాలా ఆయన విచారపడ్డాడు. ఇప్పుడు ఆయనేకాదు, ఆయనతో సంస్థానప్రధాని, ప్రజలుకూడా తాము ఈ ప్రణాళికలో చేరడం అవసరమని తలపోస్తున్నారు.

తమ వ్యవహారాలను పొరపొచ్చాలు లేకుండా సంతృప్తికరంగా నిర్వహించుకుంటున్నందుకు సి. పి. ప్రభుత్వాన్ని, ఈ సంస్థానాధీశ్వరులను అభినందిస్తున్నాను. వీ రుభయుల దగ్గరనుంచి ఇంతవరకు ఒక్క ఫిర్యాదుకూడా నాకు చేరలేదు ఇతర సంస్థానాలకు సంబంధించిన సమస్యలను, చివరకు హైదరాబాద్ సమస్యను ఎలాగ పరిష్కరించామో మీరు చూచేవున్నారు. ఇప్పటివరకు జరిగింది చిన్నపాటి మార్పులు చెయ్యడంమాత్రమే ఇందువల్ల ఎలాంటి ఫలితాలు చేకూరాయో సింహావలోకనం చెయ్యడగినతరుణం ఇంకా రాలేదు. సంస్థానాధీశులందరికి, వారిగౌరవప్రపత్తులకు ఏ మీ భంగం రానివ్వబోనని నేను వాగ్దానంచేశాను. ప్రజలలో నిజమైన హృదయపరివర్తనజరిగేటట్టుమనం చూడవలసివున్నది. ఇందువల్లఒక మంచిపని చేశామని మనం చెప్పుకోబోయే ముందు, ఈ మార్పువలన కలిగిన మేళ్లు ప్రజలకు అనుభూతికావాలి. ఐనలనుమనం అభినందించుకోబోయే ముందు, ఈ ఫలంలో మాధుర్యాన్ని ప్రజలు ఆనుభవించాలి. ప్రజలు, సంస్థానాధిపతులు పరస్పరం సహకరించుకుంటే, ఈ నూతన అనుభవాన్ని పొందగలరు. ఆనాడే సన్మానపత్రాలు, అభినందనలు అందుకోడానికి తగిన తరుణం వచ్చిందన్నమాట.

మీరు మీ వ్యవహారాలను ఇంతవరకూ నిర్వహించుకోవడంవల్ల మరొకవిధంగా నాకు ఎంతో ఉపకారమైంది. ఎక్కడికి వెళ్ళినా, పరస్పరం సంఘర్షణలేకుండా, నాయకులంతో ఎలాగ వ్యవహరించవచ్చునో, ఏక పరస్పరసహకారంతో కొత్తసంబంధాలను ఎలాగ నెలకొల్పుకొనవచ్చునో, నేను మీ సంగతినే ఉదాహరణను పేర్కొంటూ నచ్చచెప్తూ వుంటాను. ఇక్కడ అన్ని వ్యవహారాలు ఇంత చక్కగా జరుగుతూ వుండడం చూచినతరువాతనే ఇతర సంస్థానాధీశులు సైతం చారుగు రాష్ట్రాలలో కలిసిపోవడానికి తమ సమ్మతిని తెలియపరచారు మీరు మీ కృషిలో విజయం పొందడానికి కారణం ఈ కొత్తసంబంధాలకు అనువుగా వుండేటట్టు మీరు వ్యవహరించడమే.

ముందంజ

నేడు నేను ప్రారంభించుచున్న సలహాసంఘ నిర్మాణం మరొక ముందంజ. మొదట్లో మీ ప్రధానికి, ఆ తరువాత అందరు ప్రధానులకూ నేను ఒక్కటే సలహా చెప్పాను. ప్రజలను విశ్వసించి వ్యవహరించడానికి మనం ప్రయత్నించాలనేదే ఆ సలహా.

కేవలం వినాదాలవల్లనే ఏ ప్రజాస్వామిక ప్రభుత్వమూ వ్యవహరించజాలదు. ప్రజాస్వామికాన్ని క్రమంగా ఎంతో కృషిచేసి సాధించవలసి వున్నది. నిజానికి ఏకవ్యక్తి పరిపాలన చాలా సులువు; లాభదాయకంకూడా. అప్పుడైనా ప్రజలను విశ్వసించి వ్యవహరించకపోతే ప్రభుత్వం ప్రధానాశయమే వమ్మైపోతుంది. ప్రభుత్వం కార్యకలాపాలవల్ల ప్రజలకు పూర్తిలాభం చేకూరేటట్టు చూడడమే మన ప్రధాన కర్తవ్యం. మీ రాష్ట్రంలో వెనుకబడిన ప్రజలు అనేకమంది వున్నారు. ఆధునికయుగ సౌకర్యాలేమిటో వారికి తెలియనే తెలియవు. వారిమధ్య ఎందరో విదేశస్థులు కొంత కృషి చేస్తున్నారు. వారి కృషి కొంత స్వార్థపూరితము, మరికొంత స్వార్థరహితమైనది. కాని మనం ఏదీ చెయ్యడం లేదు. అందువల్ల మీ రాష్ట్రంలో నిరుపేదలైన వారికి సైతం ఆధునిక సౌకర్యాలు కలిగించి, సురక్షితంగా వున్నామనే భావం వారిలో కలిగించడం అవసరం. అందుకు తగినకృషి జరుగగలదనే ఆశిస్తున్నాను. మీరు సంస్థానాధీశుల గౌరవ ప్రతిపత్తులను నిలబెట్టడానికి కూడా ప్రయత్నించాలి. వారిలో శక్తిసామర్థ్యాలున్నవారికి, అనుభవపరులకు మేమే ఉద్యోగాలు ఇస్తాము.

మనకు కావలసిన కార్మికశక్తి ఇంకా లభ్యం కాలేదు. ప్రజలు ఇప్పుడు చిన్న విషయాలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

కాంగ్రెసు సంస్థలో కార్యదర్శి వగైరా ఉద్యోగాలు ఆందోళన ఫలితంగా సిద్ధించేవి. ఈ చిన్న విషయాలకోసం పట్టింపులు పెంచుకుని, ప్రజలకు సేవచెయ్యడానికి మన ఎదుటనే విశాలమైన రంగాలను విస్మరిస్తూ వుంటాము.

మన పరిపాలనకు చాలినంతమంది ఉద్యోగులు నేడు దొరకడంలేదు. మీరు కేవలం మీ శక్తిసామర్థ్యాలను ఋజువు చేసుకుంటె దేశ పరిపాలనలో పూర్తిగా మీరుపాల్గొనవచ్చును. అప్పుడు అధికారంకోసం ప్రాకులాడటానికి అవసరం ఏమిటి? ఈ అవకాశాలన్నింటిని సవ్యంగా పూర్తిగా ఉపయోగించుకోడానికి మనకు శీలము, వివేకము చొరవా కావాలి. కాని దమ్మిడీ లాభం లేకుండా, పైగా హానికరంగా వుండే ఈ అధికారస్థానాలకోసం, పోరాడుతూ మన ప్రయత్నాలను, శక్తిసామర్థ్యాలను వృధాచేసికోకూడదు. అనంతరం అఖిలఆసియాకు సేవచెయ్యడానికి మనకు తగు అవకాశం లభిస్తుంది.

పనికిరాని ఆ ప్రాముఖ్యమైన విషయాలపై మన దృష్టిని కేంద్రీకరించి మనకు ప్రజాసేవ చెయ్యడానికి లభ్యంకాగల అవకాశాలను వేటినీ వృధాచెయ్యకూడదు. ప్రజాశ్రేయస్సుకోసం మీరు చేస్తున్న కృషిఅంతా సఫలం కావాలని నేను ప్రార్థిస్తున్నాను.

కాశ్మీర్ కమిషన్: త్వరలో తిరిగి ఇండియాకు రాక

భద్రతా సంఘానికి సమర్పించవలసిన తాత్కాలిక నివేదిక దాదాపు పూర్తి అయిందట

జెనీవా, నవంబరు 4—

కాశ్మీర్ కమిషన్ సాధ్యమైనంత త్వరలో ఇండియాకు తిరిగి వెళ్ళి మిగిలి వున్న తన కార్యక్రమాన్ని కొనసాగించగలదని కమిషన్‌లో వున్న మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వెలీ ప్రతినిధి అయిన మిస్టర్ ఎరిక్ కోల్బన్ అన్నాడు.

ఇండో-పాకిస్థాన్ వివాదాన్ని గురించి భద్రతాసంఘానికి కమిషన్ సమర్పించవలసిన తాత్కాలిక నివేదిక పూర్తి అయినట్టేనని కూడా ఈ సందర్భంలో మిస్టర్ కోల్బన్ అన్నాడు.

సాంకేతిక విషయాలు కొన్ని ఇంకా నిర్ణయించబడవలసివున్నవని, ఈ పని పూర్తికాగానే కమిషన్ తిరిగిసమావేశమై నివేదిక తుదిపాఠాన్ని ఆమోదించి, భద్రతాసంఘానికి పంపగలదని కూడా అన్నాడు.

కాశ్మీర్ భవితవ్యాన్నిగురించి భద్రతాసంఘానికి ఈ నివేదికలో కమిషన్ ఎలాంటి సలహా లివ్వనేలేదని, ఇంతవరకు చేసినకృషిని మాత్రమే ఈ నివేదికలో అది వివరించిందని ఇక్కడి అభిజ్ఞులు భావిస్తున్న విషయాన్నిగురించి ముచ్చటిస్తూ నివేదికలోని విషయాలనుగురించి తానేమీ చెప్పజాలనని మిస్టర్ కోల్బన్ అన్నాడు.

అయితే ఇండియా, పాకిస్థాన్, కాశ్మీర్‌లతో సెప్టెంబర్ 22 వ తేదీవరకు కమిషన్ చేసిన కార్యక్రమమంతా ఆ నివేదికలో వివరించబడగలదని ఆయన సూచించాడు.

ఆ తేదీ నుంచి నివేదికలో చేర్చవలసిన విషయాలేమైనావుంటే, అది మరొక నివేదిక రూపంలోగాని అనుబంధ నివేదిక రూపంలోగాని భద్రతా సంఘానికి పంపబడగలదనికూడా అన్నాడు.

భద్రతా సంఘంలో ని తమ దేశాల ప్రతినిధులతో సమాలోచనలు జరిపేందుకై కమిషన్ సభ్యులు అయిదుగురు త్వరలోనే పారిస్ వెళ్ళనున్నారని, వారు తిరిగి వచ్చిన పిమ్మటనేముందు కార్యక్రమం నిర్ణయించబడగలదని వివరిస్తూ మిస్టర్ కోల్బన్ ఇంకా ఇలా అన్నాడు:—

"సాధ్యమైనంత త్వరలో ఇండియాకు మేము తిరిగి వెళ్ళాలని నా అభిప్రాయం. నిజంగా మేము చేయవలసిన కృషి అక్కడే. మాకృషి దిగ్విజయం కావలసిందికూడా అక్కడే.

"నిష్పృహకు, నిరాశకు ఎంతమాత్రం అవకాశంలేదు. ఇది అత్యంత విషమ సమస్యే అయితే, పరిష్కారమార్గం కనుపించకపోదని నా విశ్వాసం. కావలసిందల్లా అన్నిపక్షాలవారు ఓరిమతో, సుహృద్భావంతో వ్యవహరించడం మాత్రమే."

జమ్మూ, కాశ్మీర్‌లతోసహా ఇండియా ఉపఖండమంతటా ప్రస్తుతం పరిస్థితులు తనకు చాలా నచ్చినవని వివరిస్తూ మిస్టర్ కోల్బన్ ఇలా అన్నాడు:

"తమకు స్వాతంత్ర్యం సిద్ధించిన కొద్దికాలంలోనే ఇండియా పాకిస్థాన్ డొమినియన్‌లు చెప్పజాలనంతటి ఘనమైన కృషి నిర్వహించినవని నా విశ్వాసం."

"రెండు డొమినియనులకు చెందిన అనేకమంది నాయకులను నేను కలుసుకొని సంభాషించాను. తమ డొమినియనులు రాజకీయంగా, ఆర్థికంగా సుస్థిరం కావడానికి వారు కృషి చేయగలరనడంలో అవలేశమైనా నాకు సందేహంలేదు."

"ఈ రెండు డొమినియనులకుగల ప్రాధాన్యాన్ని యూరప్ సంపూర్ణంగా గ్రహించలేదు. ఇది నిజం."

"బ్రిటిష్‌వారు వైదొలగగానే అంతరంగిక కల్లోలంతో ఈ రెండు డొమినియనులు ఎంతో నష్టం పొందగలవని అంతనా వేయబడితే, కొద్దిరోజులమాత్రం కల్లోలం సంభవించిన పిమ్మట ఇప్పుడు అవి రెండూ దృఢంగా నిలబడడం మనం కళ్లారా చూస్తున్నదే.

"ఇండియా, పాకిస్థాన్‌ల రెండింటిలోనువున్న జనసంపత్తి అపారం. శాంతి సుస్థిరమైతే, ఇండియా ద్వీపకల్పంలోని 40 కోట్ల ప్రజానీకం అత్యంతసుఖంగా వుంటారు.

"ఇండియా, పాకిస్థాన్‌లు పురోభివృద్ధి యూరప్‌కాముఖ్యమైన మనం సాధించాలి.

"ఈ రెండు కొత్త డొమినియన్‌లతో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఏర్పరుచుకొని, వాటిని సుస్థిరం చేసుకోవడం యూరప్‌కు అత్యవసరం."

త్వరలో భూస్వామ్య సంస్కరణలు

అంతకు పూర్వం ప్రధాని రవిశంకర్‌శుక్లా, ఈ సంస్థకు ప్రారంభోత్సవం చెయ్యవలసిందని సర్దార్ పటేల్‌ను కోరుతూ ఆ సంస్థ నిబంధనావళిని, దాని ప్రయోజనాలను వివరించారు. ఆయా సంస్థానాలలో రైతుల స్థితిగతులను అభివృద్ధి చెయ్యడంకోసం భూస్వామ్య సంస్కరణలను అమలుజరపడంకోసం ప్రభుత్వం కొత్త శాసనాలను చేయనున్నదని అన్నారు.

దూసి, నవంబర్ 4—

ఆముదాలవలస ఫిర్కాహరిజనసభ శ్రీ కూర్మనాయుడుగారి అధ్యక్షతను దూసిలో ఇటీవల జరిగినది.

హరిజన నాయకులు, జిల్లా హరిజన వెల్ఫేర్ కమిటీ మెంబరు శ్రీ గుత్తావెల్లి నారాయణగారు సభను ప్రారంభించారు.

శ్రీ కొప్పుల చక్రపాణి, ఎం. లక్ష్మీనారాయణ, వి. అప్పలస్వామి, సి ముసలయ్యగార్లు హరిజనుల అభివృద్ధిమార్గముల గురించి ఉపన్యసించారు.

పోలవరంతాలూకానుంచి భూలయుత జిల్లా కాంగ్రెస్ సభ్యత్వస్థానాలను భర్తీచేయడానికి నవంబర్ 10 వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటలకు దిప్పకాయలపాడు గ్రామ కాంగ్రెస్ కార్యాలయంలో తాలూకా కాంగ్రెస్ సభ్యత్వనిమిత్తం సమావేశంలో ఎన్నికలు జరుగగలవని సభ్యులందరు రావాలని తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు పేరాజారావుగారు వ్రాస్తున్నారు.

మద్రాసు వార్తలు

ధాన్యం బస్తాల లారీలో టార్పాలిన్ కింద పడుకొన్న ముగ్గురు కోలీగ్యాస్ మూలంగా ఊపిరాడక మరణించారు. ఆ లారీ కోలీగ్యాస్ తో నడపబడేదట. ఈ విషాద సంఘటన ఆదివారం రాత్రి సైంట్ థామస్ మౌంట్ లో జరిగింది.

మంగళవారం రాత్రి ఎన్నియప్పన్ అనే సైంట్ థామస్ నివాసికి మత్తు మందు ఇచ్చి కాళ్ళు చేతులూ కట్టి పల్లావరంవద్ద రైలు మార్గానికి అడ్డంగా ఎవరో పడవేశారు. ఎలక్ట్రిక్ ట్రెయిన్ డ్రైవర్ రైలును ఆపి కన్నియప్పన్ను రైలు మార్గంనుంచి తొలగించారు. అనంతరం అతడు ఆసుపత్రిలో చేర్చబడినాడు.

గురువారం ఉదయం పెపెన్ పెర్ల్స్ లో ఒక దూలాపైవేసిన పెద్ద పందిరికి నిప్పు అంటుకొన్నది. అగ్నిమాపక దళంవారు చప్పునే మంటలు ఆర్పివేశారు.

బుధవారం రాత్రి కురిసిన వర్షంమూలంగా రెడ్ హిల్స్ చెరువులో నీటిమట్టం అరడుగుపైకి పెరిగింది. ఈ వర్షంవల్ల వచ్చిననీరు చెన్నపురి పౌరులకు 10 రోజులకు సరిపోతుంది.

ఎక్స్ ప్రెస్ స్టేట్ బస్సులలో పనిచేయడానికి పదిమంది ఆడ కండక్టర్లు నియమించబడినారు. ఈ నెలలోగా వీరు డ్యూటీలో చేరుతారు.

మద్రాసు-విజయవాడ రైల్వే లైను

అభివృద్ధిపరచడానికి నిర్ణయం

మద్రాసు, నవంబర్ 4—

ఇన్ ఫ్లేషన్ ప్రమాద నివారణకు ఇండియా ప్రభుత్వం తీసుకొనబోతున్న చర్యల ననుసరించి ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే అభివృద్ధికి తలపెట్టబడిన ప్రణాళికలలో అంతగా అవసరంకాని ప్రణాళికలపై ఖర్చును చాలావరకు తగ్గించగలమని శ్రీ బి. వి. వర్మ (ఎమ్ ఎస్. ఎమ్. రైల్వే జనరల్ మేనేజర్) నేడు పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు. వివిధ రైల్వేల జనరల్ మేనేజర్స్ రైల్వేబోర్డుతో ఇటీవల ఢిల్లీలో జరిపిన సమావేశానికి ఆయన హాజరయినాడు.

మద్రాసు-బెజవాడ లైనులో ట్రెయిన్ క్రాసింగ్స్ కు, కొన్ని స్టేషన్ లలో రెండవ ప్లాట్ ఫారం నిర్మించడానికి రైలు ప్రయాణానికి మరి కొన్ని సౌకర్యాలు కలిగించడానికి పెక్కు చర్యలు తీసుకొనబడుతున్నవని ఆయన అన్నాడు. ఈ లైనులో రద్దీ ఎక్కువ సౌకర్యాలు తక్కువ అని ఒప్పుకున్నాడు. అవసరమయ్యే పక్షంలో ఈ లైనులో 26 మైళ్ళ పొడవున రెండు రైలు మార్గాలు వేసే విషయం గురించి శ్రద్ధగా పరిశీలించగలమని అన్నాడు.

బెంగుళూరు, చెన్నపురిమధ్య పూర్వపు ప్రకారమే పార్సెల్స్ ను రైళ్ళద్వారా తిరిగి పంపడానికి నిర్ణయం చేయబడింది. ఇప్పుడు ఈ సెక్షన్ లో ఎమ్. ఎస్. ఎమ్. రైల్వేకు చెందిన లారీలలో ఇవి చేరవేయబడుతున్నవి. పెట్రోలు కొరత మూలంగా ఈ విధానం మార్చబడుతున్నది.

టెక్స్ టైల్ వ్యాపారానికి లైసెన్సులు

దరావతు కట్టే విషయంగురించి వివరణ

మద్రాస్, నవంబర్ 4—

మద్రాస్ ప్రభుత్వం వస్త్ర విధానం ప్రకారం లైసెన్సులు తీసుకొనే సందర్భంలో దరావతుల మొత్తాలను కలెక్టర్ పేర నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్స్ రూపంలో చెల్లించడానికి ప్రభుత్వం అనుమతించింది.

ఈ సర్టిఫికేట్లను 12 ఏళ్ళలోగా రొక్కంలోకి మార్చుకోడానికి వీలుండదని కొందరు అపోహపడుతున్నారని, వాస్తవానికి సర్టిఫికేట్లు కొన్న 18 నెలలలోగా వాటిని కోరితే రొక్కంలోకి మార్చుకొనవచ్చునని, ఈ లోగా ఏ కారణం చేతనయినా లైసెన్సు రద్దుచేయబడే పక్షంలో సర్టిఫికేట్లు వర్తకుని పేర తిరిగి మార్చబడుతవని, అప్పటికే ఆయన 18 నెలలలోగా వాటి రొక్కంలోకి మార్చుకొనవచ్చునని చెన్న రాష్ట్రీయ నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ ప్రకటించాడు.

శ్రీ చెరుకువాడవారి సన్మాన నిధి

కానుకల సేకరణకు పత్రికారచయితల నిర్ణయం

సత్తెనపల్లి, నవంబర్ 2—

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం పంతులుగారిని సన్మానించడానికి రాష్ట్రీ ప్రముఖులందరు ఒక సంఘంగా ఏర్పడినందుకు సంతసిస్తూ ఈ ప్రాంతంలో కానుకలను సేకరించి రాష్ట్రసంఘానికి పంపుటకు నేడిచ్చట సమావేశమైన స్థానిక పత్రికారచయితల సంఘంవారు తీర్మానించి, దీనికి ఆర్గనైజర్ గా శ్రీ కె. వీరయ్యగారిని నియమించారు.

ప్రొద్దుటూరులో అగ్నిప్రమాదం

ప్రొద్దుటూరు, నవంబర్ 3—

నిన్న ఉదయం సుమారు 9.30 నిమిషాలకు అకస్మాత్తుగా పట్టణ మధ్యభాగమున గౌరమ్మ కట్టలోని ఒక భవనమునందు అగ్ని ప్రమాదము సంభవించినందున దాదాపు 1,000 రూపాయల నష్టము కలిగినట్లు అంచనా వేయబడినది. అగ్నిమాపకదళమువారు రెండు ఇంజన్లతోటి మంటలను ఆర్పివేశారు.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

కాశ్మీర్ లోని మన సైనికులకు సౌకర్యాలు

శ్రీమతి అమ్ముస్వామినాథన్ విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 4—

కాశ్మీర్ లోని మన సైనికుల వినియోగార్థం విరివిగా విరాళాలివ్వవలసిందని భారత సహాయ (కేంద్ర) సమితి అధ్యక్షురాలు శ్రీమతి అమ్ము స్వామినాథన్ నేడొక విజ్ఞప్తి చేసింది. ఉన్ని దుస్తులు మొదలుకొని ఊరగాయలవరకు యివ్వవచ్చునని గ్రామఫోన్ రికార్డులు, సిగిరెట్ టిన్నులు, పత్రికలు కూడా పంపవచ్చునని తెలియజేసింది.

మాహే శరణార్థులు

శ్రీ కామరాజనాడార్ విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 4—

ఫ్రెంచివారి నిరంకుశచర్యల మూలంగా మాహేనుండి మలబారుకు తరలివెళ్ళిన 10 వేలమంది శరణార్థులకు తగువిధంగా సహాయం చేయవలసిందని చెన్నరాష్ట్రీ ప్రజలకు శ్రీ కె కామరాజ నాడార్ (తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు) నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

విరాళాలు కేరళ రాష్ట్రీ కాంగ్రెస్ సంఘానికి పంపవచ్చునని ఆయన తెలియజేశారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

మద్రాసు, నవంబర్ 4—

1949 మార్చినెలలో జరిగే ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు హాజరు కాదలచిన ప్రయివేటు అభ్యర్థులు (ఉపాధ్యాయులు మున్నగువారు) నవంబర్ 13 వ తేదీవరకు పరీక్ష రుసుం కట్టవచ్చునని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు కార్యదర్శి ప్రకటిస్తున్నాడు.

భాషాప్రయుక్త రాష్ట్రాలలో నిజాం సంస్థానం విలీనానికి స్టేట్ కాంగ్రెస్ అనుకూల్యం

బెంగుళూరు నవంబరు 3—

"నిజాము నామమాత్రంగానైనా నవాబుగా వుంచడానికి వీలులేదని హైదరాబాదు ప్రజలు అభిప్రాయపడుతున్నారు" అని నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం సభ్యుడు మిసర్ షరాఫ్ మాట్లాడుతూ చెప్పారు.

మైసూరు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. సిద్దలింగయ్య, కార్యదర్శులు శ్రీ ఎ. జి. రామచంద్రరావు, శ్రీ కె ఆర్. మాధవరావుగార్లు కూడా ఈ సందర్భంలో అక్కడ వున్నారు

కొన్ని ప్రాంతాలలో రజాకార్లు ఇంకా అలజడి కలిగిస్తున్నారని, సంస్థానంలో అన్ని ప్రాంతాలలోనూ చాలావరకు శాంతి నెలకొల్పబడిందని, రజాకార్ నాయకులలో ముఖ్యులైనవారంతా హైదరాబాదు నగరంలో తలదాచుకున్నారని, వారిని అప్పుడే పట్టుకోవడం సాధ్యంకాదని అంటూ, రజాకార్లపై పగ తీర్చుకోవాలని హిందువులు క్రోధంతోవున్నా, ప్రస్తుతం వారు శాంతంగానే వున్నారనికూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు.

స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు పల్లెలలో పర్యటనచేసిన సందర్భంలో గ్రామీణ ప్రాంతాలు ఏవిధంగా సర్వనాశనం చేయబడినవో స్వయంగా తెలుసుకో గలిగారని వివరిస్తూ, వీరికి కావలసిన సహాయం చేయడానికి తగిన ప్రయత్నాలు జరుగుతున్నవని అన్నారు.

హైదరాబాదులో స్టేట్ కాంగ్రెస్ నేడు అధికప్రాబల్యాన్ని కలిగివున్నదని ఎన్నికలలో స్టేట్ కాంగ్రెస్ కు అఖండవిజయం కలుగుతుందని, రాజ్యాంగ పరిషత్తులో కూడా మెజారిటీ రాగలదని అంటూ ప్రజాభిప్రాయం ప్రకారం స్టేట్ కాంగ్రెసు ప్రతి విషయాన్ని నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ప్రమాదం

కమ్యూనిస్టు ప్రమాదాన్ని గురించి వివరిస్తూ హైదరాబాదులోని 18 జిల్లాలలోను రెండు జిల్లాలలో మాత్రమే నల్లకొండ, వరంగల్లు కమ్యూనిస్టుల ఆందోళన సాగుతున్నవని, అదికూడా నానాటికి క్షీణదశ అవుతున్నవని అంటూ కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో కొందరు మితిమీరి వ్యవహరిస్తున్నారని అన్నాడు.

హైదరాబాదు, నిజాం భవితవ్యాన్ని గురించి మాట్లాడుతూ ఇలా అన్నాడు.

"నిజాం భవితవ్యాన్నిగురించి, హైదరాబాదు రాజకీయ పరిస్థితి, ఇండియన్ యూనియన్ లో లీనం కావడాన్నిగురించి రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించాలని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. దాన్నిబట్టి చూస్తే అద్యతనభావిని గురించి ఊహించడం సులభం కదా?

"భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణాన్ని బట్టి హైదరాబాదు విభజన జరగలి దీనికి స్టేట్ కాంగ్రెస్ వ్యతిరేకించదని నాకు నమ్మకం వుంది"

ప్రజలకు శ్రీ బిందూ విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 3—

హైదరాబాదు నవయువ మండలి 14 వ సమావేశానికి శ్రీ దిగంబరరావు బిందూ, హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు నాయకుడు ప్రారంభోత్సవం చేస్తూ, హైదరాబాదు భవితవ్య నిర్ణయంలో ప్రజలు తమ బాధ్యతలను గుర్తించవలసి వుందని ఉద్బోధించారు. పూర్వపు పరిపాలనా వ్యవస్థ, ప్రభుత్వ స్వరూపము నేడు మారిపోతున్నవని, హైదరాబాదులో ప్రభుత్వ నిర్మాణ బాధ్యత ప్రజలదేననికూడా వివరించాడు. నిజాం ప్రజానీకం రాజకీయ చైతన్యం పొందవలసిన ఆవశ్యకతను, విశాలదృక్పథాన్ని అలవర్చుకోవలసిన కర్తవ్యాన్ని కూడా తెలియజేశారు.

ప్రజా ద్రవ్యాపహరణ నేరానికి త్వరలోనే లాయిక్ ఆలీ మంత్రివర్గ సభ్యుల విచారణ ప్రారంభం

(మన విలేఖరి) సికిందరాబాద్, నవంబర్ 4—

సంస్థానం సొమ్ము అపహరణ, హత్యలు, లూటీలు, దౌర్జన్యాలకు ప్రోత్సాహం ఆరోపణలపై లాయిక్ ఆలీ మంత్రివర్గ సభ్యుల విచారణ త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తున్నది.

సయ్యద్ కాశిం రజ్వీపై కేసుకు తగు సాక్ష్యాధారాల సేకరణ ఇంకను సాగుతున్నది.

లాయిక్ ఆలీ, ఆతని పదిమంది అనుచరులు వారి ఇండ్లలోనే ఇప్పటికీ నిర్బంధించబడి వున్నారన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

లాయిక్ ఆలీ మంత్రివర్గ సభ్యుల వ్యవహారాలను గురించి ప్రాథమిక పరిశీలన, సాక్ష్యాధారసేకరణ ఇదివరకే పూర్తి అయింది. ఇంక వారిమీద న్యాయశాస్త్రరీత్యా తీసుకోవలసిన చర్యలనుగురించి ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఉత్తరువులు జారీ చేస్తుందట.

కాని ఈ "దోషులను" విచారించడానికి అనువైన సెక్షన్లు ఇండియన్ పీనల్ కోడ్లులోనే లేవని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

నిజాం నియమావళి ప్రకారం, నిజాం అంగీకారం లేకుండా ప్రధానమంత్రి రు 25,000 మాత్రమే ఖర్చు చేయవచ్చు. కాని రికార్డులను పరిశీలించగా లాయిక్ ఆలీ మంత్రివర్గం నిజాం అనుమతి లేకుండా కొన్ని లక్షలరూపాయలను యుద్ధసన్నాహాలవంటి కార్యక్రమాలకు వ్యయం చేసిందని తెలుస్తున్నది.

హైదరాబాదు పోలీసు ఇన్స్ పెక్టర్ జనరల్ శ్రీ హ్యాతో ముందుగా తగు సాక్ష్యాధారాలను సేకరిస్తున్నారు. ఈ సమాచారాన్నిబట్టి తరువాత చార్జి షీటు తయారుచేయబడుతుంది.

అంతేగాకుండా నిజాం స్వయంగా స్పెషల్ ట్రిబ్యునల్ను ఏర్పాటుచేసి (ఇండియన్ యూనియన్ ఫెడరల్ జడ్జితో) తన మాజీమంత్రివర్గ అధికార దుర్వినియోగాలను గురించి విచారణ జరిపిస్తాడని కూడా ఇక్కడ అధికారవర్గాలు భావిస్తున్నవి.

రజాకార్ నియంత కాశిం రజ్వీ విచారణకు కావలసిన సాక్ష్యం సేకరణ, కేసుల పరిశీలన ఇంకా పూర్తికాలేదని తెలుస్తున్నది. రజ్వీ విచారణ ప్రారంభం కావడానికి ఇంకా కొన్ని రోజులు ఆలస్యం కావచ్చు.

అసలు రజ్వీ విచారణ హైదరాబాదులోనే జరగాలా లేక ఇండియన్ యూనియన్ ప్రాంతంలో జరగాలా అన్న విషయం ఇంకా నిర్ధారణ చేయబడలేదు. కాని రజ్వీ విచారణకు స్పెషల్ జడ్జి నియామకం జరుగుతుందని మాత్రం అంతా అనుకుంటున్నారు.

రజాకార్ల అరెస్టు

సికిందరాబాదు, నవంబర్ 4—

బషీర్ అహ్మద్ అనే రజాకార్ నేడు అరెస్టు చేయబడ్డాడు. ఇదివరకు ఇతడు రెండు ఖూనీలు చేశాడు. అనేకమందిని హింసించాడటకూడా.

ప్లానింగ్ శాఖ కార్యదర్శుల బర్తరఫ్

రెండులక్షల రూపాయలు దుర్వినియోగం చేసినందుకు

హైదరాబాదు, నవంబరు 3—

నిజాం ప్రభుత్వ ప్లానింగ్, డెవలప్ మెంటు శాఖల తాలూకు సొమ్ములో రెండు లక్షల రూపాయలకు లెక్క చెప్పలేక పోయినారని ఆ శాఖ కార్యదర్శి మహ్మద్ యూనస్, డిప్యూటీ కార్యదర్శి చౌదరి హుసేన్ లను మిలిటరీ గవర్నర్ బర్తరఫ్ చేశారు.

ఇంజనీరింగ్ శాఖకు చెందిన ఒక ఉద్యోగి లాయిక్ ఆలీమంత్రివర్గంనుంచి వ్రాతమూలకమైన అనుమతి లేకుండానే ఆయుధాల ఉత్పత్తికిగాను నలభై లక్షల రూపాయలకు పైగా వ్యయం చేశాడని, ఈ విషయాన్ని గురించి ఇంకా దర్యాప్తు జరుగుతున్నదని తెలుస్తున్నది.

గుల్బర్గా-రాయచూర్ జిల్లాలలో మిలిటరీ గవర్నర్ పర్యటన

హైదరాబాద్, నవంబర్ 4—

గుల్బర్గా, రాయచూర్, బీదర్, మహబూబ్ నగర్ జిల్లాలలో పర్యటన చేయడానికిగాను మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ చౌదురీ నేడు కొంతమంది పత్రికా విలేఖరులతో కలిసి ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. శనివారంలోగా 1,000 మైళ్లు పర్యటనచేసి తిరిగి హైదరాబాదు వస్తారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ మహాసభ

నవంబరు 30 వ తేదీన

సికిందరాబాదు, నవంబరు 4—

స్వతంత్ర హైదరాబాదులో నిజాం స్టేట్ కాంగ్రెస్ ప్రథమ వార్షిక సమావేశం నవంబరు 30 వ తేదీన జరుగుతుంది ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుందట.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు సభ్యులుగాను, ప్రతినిధులుగాను వుండి, సత్యాగ్రహోద్యమంలో పాల్గొనని వారిని గురించి ప్రత్యేకంగా నియమించబడిన కమిటీవారు పరిశీలనలు చేస్తున్నారు. ఈ కమిటీలో డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ దిగంబరరావు బిందూ మొదలగు ప్రముఖులు వున్నారు.

"నిజాం సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడం" అన్న పద నిర్వచనం స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశపు తీర్మానంలో వివరింపబడింది దీని ప్రకారం జైలుకు వెళ్ళినా, లేక కమిటీ నిర్ణయించిన కార్యక్రమంలో పాల్గొన్నా, లేక కాంగ్రెసు వాలంటీరుగా పనిచేసిన వారందరూ నిజాం ప్రజాసమరంలో పాల్గొన్నవారుగా పరిగణింపబడతారు. దాన్నిబట్టిచూస్తే స్టేట్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులుగావున్న 1,334 మందిలోను దాదాపు 500 లేక 600 మంది నిజాం ప్రజాసమరంలో పాల్గొననివారుగా తేలారట.

హైదరాబాదులో ప్లేగు బెడద

హైదరాబాదు, నవంబరు 4—

శీతాకాలం రావడంతోనే హైదరాబాదులో ప్లేగు వ్యాధి విపరీతంగా వ్యాపిస్తున్నది నగరంలని 24 ప్రాంతాలలోను, నగరసమీప ప్రాంతాలలోను ప్లేగు వ్యాపించినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి వచ్చిన వార్తలనుబట్టి చూస్తే సెప్టెంబరు 7వ తేదీ తరువాత 269 మందికి వ్యాధి సోకిందని. వీరిలో 62 మంది చనిపోయారని తెలుస్తున్నది. నేడు ఆరుగురు చనిపోయారని, ఏడుగురికి వ్యాధి సోకినట్లు కూడా తెలుస్తున్నది హైదరాబాదు ఆరోగ్యశాఖవారు తగిన వైద్య సౌకర్యాలు విరివిగా చేస్తున్నారు ప్రజలకు ఇంజెక్షనులు ఇవ్వడానికిగాను ప్రత్యేక కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు.

అతివృష్టివల్ల కైకలూరు తాలూకాలో పైరుల నష్టం

శ్రీ వి. లక్ష్మణరావుగారి వివరణ

కైకలూరు, నవంబర్ 3—

కైకలూరు తాలూకా వణుదుల పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ వాడవల్లి లక్ష్మణరావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"కైకలూరు తాలూకాలోని పులపర్రు, చింతపాడు మున్నగు గ్రామాల భూములకు కొల్లేటి ముంపువల్ల, కొండంగి, మట్టగుంట మున్నగు మరికొన్ని గ్రామాల భూములకు నీరు సకాలంలో రాకపోవడంచేత ఈ తాలూకా రైతులు ఏటా పంట నష్టానికి గురి అవుతున్నారు. ఈ ముంపు నివారణకు తగిన నీటి వసతి ప్రణాళికలను డి. పి. డబ్ల్యు శాఖవారు తయారు చేస్తున్నట్లు కొంతకాలంనుంచి వింటున్నాము, అవి కార్యరూపం దాల్చే దెప్పటికో తెలియడంలేదు.

"ఇది యిలావుండగా ఈ సంవత్సరం వర్షాలు సకాలంలో లేని కారణంచేత నాట్లు అదనులో పడలేదు. దీనికితోడు ఈ సంవత్సరం పెక్కు ప్రాంతాలలో ఎలుకలవల్ల, మిడతలవల్ల పైరులు కొంతవరకు నాశనమైనవి.

"పులిమీద పుట్ర అన్నట్లు గత మూడు రోజుల నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలవల్ల కోతకు సిద్ధంగావున్న బసంగిపైరు పాలుపోసుకుంటున్న సమయంలో పొట్టలువిచ్చి అక్కడక్కడ కల్లీ వగైరా పైర్లు పూర్తిగా దెబ్బతిన్నవి. ఈ విషయాన్ని ప్రభుత్వం పూర్తి దర్యాప్తు జరిపించి సరిఅయిన అంచనాలపై నష్టపడ్డ బీద రైతాంగానికి తగిన పరిహారం మిస్పించవలసిందని కోరుతున్నాము. కేంద్రప్రభుత్వంకూడా "పంటల బీమా" ప్రణాళికను అమలుజరపడం విషయమై త్వరలో ఒక నిర్ణయానికి రాగలదని నమ్ముతున్నాను."

గుడ్లవల్లేరు ఫిర్కాలో

గుడ్లవల్లేరు, నవంబర్ 4—

మిడుతలవల్ల యిదివరకే కొంత నష్టం కలిగిన యిక్కడి పంటలకు మొన్నటి గాలివానవల్ల మరింత నష్టం సంభవించినది ఈ రోజు ఉదయం కూడా వర్షం కురుస్తునే ఉన్నది వరిపంట నీటిపై తేలుతున్నది రైతులు మిక్కిలి దిగులు పడుతున్నారు గాలివానవల్ల కలిగిన నష్టం మెరక భూములకంటె పల్లపు భూములకే ఎక్కువ అని యిక్కడి వారనుకుంటున్నారు.

రేపల్లె తాలూకాలో

రేపల్లె, నవంబర్ 4—

ఇక్కడ గాలివాన అనుకున్నంత ప్రబలంగా లేకపోయినా పంటలకు నష్టం కలిగించకపోలేదు ఈ రోజునకూడా వర్షం కురుస్తూనే వున్నది. ఇంకా పీడనూపలు కనబడుతునేవున్నవి. వరి పైరు కొంత నాశనమైనందుకు రైతులు నిరుత్సాహంగా ఉన్నారు.

రాయలసీమ మహాజనసభ వాయిదా

అనంతపురం, నవంబర్ 4—

నవంబర్ 7 వ తేదీన అనంతపురంలో జరుగుతుందని యిదివరలో ప్రకటించబడ్డ రాయలసీమ మహాజనసభ కారణాంతరాలవల్ల వాయిదా వెయ్యబడింది. ఈ సభ ఎప్పుడెక్కడ జరిగేదీ తరువాత తెలియజెయ్యబడుతుందని ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ డి. రామన్నగారు తెలియజేస్తున్నారు.

వాణిజ్య వీధి

సవరను రేటు

మద్రాసు నవంబర్ 5—

అమ్మకం ఎన్ను	రు అ. పై.	
సవరం చిల్లరధర	76 10-0	
పాళ్లా బంగారం	114 8-0	
మూపా బంగారం	112 8-0	
వెండి వందతులాలు	177- 0-0	
వెండి తులం	1-13-0	
వేరుశెనగ గింజలు		
(531 పౌనులు) సెసిన్ పరకు కొత్తది బజారు ధర	149-0-0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	306-8-0	307- 8-0
ఆముదం		
500 కొళ్లు) బజారు	337- 0-0	340- 0-0
పంచదార		
(2అందరు) "కాన్ పూర్"	107-0-9	108- 0-9
(25 పౌనులు) తెల్ల చక్కెర	13-0-0	
కొబ్బరినూనె		
(38 కొళ్లు) గలడబ్బి 1 కి	31-2-9	31-8-9
(2 అందరు) "పుఠ్యూరు"	112 0-0	

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 4—

నేటి ఓపెనింగు	31.14
నేటి క్లోజింగు	31.37

1948 సర్వధారినామ సంవత్సర
కార్తికమాస శుద్ధ షష్ఠి
శనివారం నవంబర్ 6-వ తేదీ
షష్ఠి పూర్తిగా
పూర్వాషాఢ నక్షత్రం రాత్రి 6-8 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 2-48 నుంచి 4-32 గంటలవరకు

మద్రాసు రేడియో

ఆదివారం, నవంబర్ 7

211 మీటర్లలో: ఉదయం 7-10 ఎస్. సి వసంతకోకిలం (రికార్డులు). మధ్యాహ్నం 1-0 గంటకు ఆర్కెస్ట్రా (నిలయ విద్వాంసులచే). 1-40 శ్రోతలుకోరిన రికార్డులు. 2-5 వీణ (నిలయ విద్వాంసులచే). 2-15 ఆట విడుపు. 3 గంటలకు డి. కె. జయరామన్ (గాత్రపాట). 4 గంటలకు సినిమా రికార్డులు. 5-30 నేదునూరి కృష్ణమూర్తి (గాత్రపాట). 6-20 కమల అనంతకృష్ణ (గాత్రపాట). 6-45 ఎస్. నటరాజన్ (గాత్రపాట). 7-45 టి. ఎస్. విజయలక్ష్మి (గాత్రపాట). 8-30 వి. కేశవమూర్తి (ఫిడేలు).

41.32 మీటర్లలో: ఉదయం 7-10 తెలుగులో వార్తలు, 7-20 చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్లై (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 వావని, 8-40 ఆరకేరి నారాయణరావు (గాత్రపాట).

గాజుల్లంక తగాదాలు

ముగ్గురికి గాయం

(మన విలేఖరి)

బందరు, నవంబరు 3—

కొద్దిమాసాలక్రితం తమపేర బందరు సబ్ కోర్టు వేలంలో కొట్టివేయబడిన భూములలో తమ పశువులను మేపుకొంటున్న దివితాలూకా గాజుల్లంక గ్రామకాపురస్థులు వరసా బలరామయ్య, గాలిబు సాహెబు, గానెక్కరామయ్య, గాబెల్ల పోతరాజు అనువారలను కొందరు కొట్టి బలంగా గాయపరచినట్లు తెలుస్తున్నది.

గాయాలు తగిలిన నలుగురిలో మొదటి ఇద్దరిని బందరు గవర్నమెంటు ఆసుపత్రిలోనూ మిగతావారిని కొల్లూరు ఆస్పత్రిలోనూ చేర్చారు.

పై భూములను కావలాకాస్తున్న శ్రీ సనకా అంకినీడుగారు కూడ ఇదేవిధంగా కొట్టబడినారట. ఆయన బందరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

దివితాలూకాలో అరెస్టులు

బందర్, అక్టోబర్ 3—

దివి తాలూకాలో అమలులోవున్న 144 సెక్షనును ధిక్కరిస్తూ సభలూ, సమావేశాలు జరిపినందుకు కమ్యూనిస్టులుగా నమ్మబడుతున్న వ్యక్తులు అరెస్టు చేయబడ్డారు.

పెదము తేవి సివారు కొండూరములో 30 వ తేదీన చల్లపల్లి సబ్ ఇన్ స్పెక్టరు 22 మందిని అరెస్టు చేశారు పోతార్లంకలో 28 వ తేదీన పామర్రు సబ్ ఇన్ స్పెక్టర్ 18 మందిని అరెస్టుచేశారు. కోడూరుగ్రామ ప్రాంతపు స్వతంత్ర పురంలో 18 మందిని 28 వ తేదీన అవనిగడ్డ సబ్ ఇన్ స్పెక్టర్ కోడూరులోవున్న రిజర్వుపార్టీ సాయంతో అరెస్టుచేశారు.

తిరుపతి కళాశాలకు కొత్తభవనాలు

విద్యామంత్రి వద్దకు రాయబారం

తిరుపతి, నవంబర్ 3—

తిరుమల దేవస్థానం కమిటీవారు ఈ నెల 17 వ తేదీ మద్రాసు విద్యాశాఖ మంత్రి వద్దకు రాయబారం వెళ్ళి, తిరుపతి శ్రీ వెంకటేశ్వర కళాశాలకు కొత్తభవనాల నిర్మాణం సందర్భంలో ప్రభుత్వంవారు సగం గ్రాంటును ఇవ్వాలని కోరనున్నారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాది అధ్యక్షతన నేటి ఉదయం రాజ్యాంగపరిషత్తు సమావేశం ప్రారంభం కాగానే కాయిదే ఆజాం జిన్నా స్మృతికి సానుభూతి తెలుపుతూ అధ్యక్షుడు ఉపన్యసించాడు.

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లుతెలిపించినారు. మేముఅమ్ముచున్నయు మాదిరి (ఇమిటేషన్) "లక్ష్మీ బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు లేబుల్ తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిరిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచున్నాము. వీరిని కనిపెట్టి మాకు తెలియచేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయుడు. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్ చంద్ శోభాచంద్,
కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్
95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 3.

తత్వరం ఉన్న ఉద్యోగం —
రాజన్ ఆఫీసర్ గ్రేడ్ లోకి వచ్చిన వైనం



• విజయానికి స్ఫురద్రూపం ముఖ్యం. సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లు వాడితే, మీరు కూడా రాజన్ వలె స్ఫురద్రూపులై శుభ్రంగా వుండవచ్చు. అవి శ్రేష్ఠమైన ఉక్కుతో తయారై మూడుసార్లు నూరబడినవి. ఈ ఖరీదుకు మరేవీ మీకు దొరకవు.

నిత్యం క్షౌరం చేసుకోవడానికి

7 o'clock
SLOTTED BLADES



సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు
ఈ బ్లేడ్లు బాగా కస్తాయి. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు
10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

జేమ్స్ కార్లటన్ లిమిటెడ్, లండన్

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 43
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
7-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

106603

ఉత్తర చైనాకు చాంగ్ కై-షేక్ నీళ్లు వదులుకొనునున్నాడా?

నాన్‌కింగ్, నవంబర్ 6—

దాదాపు పూర్తి మంచూరియా చేయిజారిపోయినా, కమ్యూనిస్టులతో సంధిచేసుకొన నొల్లక, చాంగ్ కై-షేక్ ప్రభుత్వం ఉత్తర చైనానుంచి తన సాయుధబలాలను ఉపసంహరించి, చావో, బ్రతుకో తేల్చుకోడానికి కమ్యూనిస్టులతో యాంగ్‌ట్సీ నదీతీరాన తలపడనున్నదని ఇక్కడి పరిశీలకులు తలపోస్తున్నారు.

మన మొదటి యుద్ధనౌక

తండోపతండాలుగా చెన్నపురిపౌరుల సందర్శన

మద్రాసు, నవంబర్ 6—

చెన్నపురి పౌరులు వేలాదిగా హార్బరుకు వెళ్ళి "ఢిల్లీ" యుద్ధనౌకను నేడు సందర్శించారు. మధ్యాహ్నంలోపుగా 10 వేలమంది నౌకను చూచి వచ్చారు. ఇంకా "బీచ్ స్టేషన్" వరకు ప్రజలు "క్యూ"లో నిలబడి వున్నారు.

మంగళవారంకూడా ప్రజలు నౌకను చూడవచ్చు

ఢిల్లీకి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఆగమనం

విమానాశ్రయంవద్ద రాజాజీ, పటేల్, పట్టాభి ప్రభృతుల ఘన స్వాగతం

దేశరక్షణలో పౌర సైనికుల బాధ్యతలు: సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్బోధ

లక్నో, నవంబర్ 6—

ఇండియా తాత్కాలిక ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు ఇక్కడ ప్రభుత్వ భవనం మైదానంలో వేయిమంది రక్షణదళ వాలంటీర్లు జరిపిన ప్రదర్శనంలో ప్రసంగిస్తూ, ప్రజలను కష్టాలబారినుంచి తప్పించడానికి తమ జీవితాలను అంకితం చేసుకోవలసిందని, వారు ధరించిన "యూనిఫారమ్"కు అపఖ్యాతి తెచ్చే పని ఏమీ చెయ్యవలదని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రదర్శనం దగ్గరకు రాగానే సర్దార్ పటేల్‌కు ఈ వాలంటీర్లు సైనికవందనం చేశారు. అనంతరం బాయొనెట్ కత్తులతో ప్రదర్శనం జరిపారు. ఈ ప్రదర్శనానికి యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడుకూడా హాజరైంది.

ఈ సందర్భంలో సర్దార్ పటేల్ ఇలా ఉపన్యసించారు.

"స్వతంత్ర భారతదేశాన్ని రక్షించవలసిన విధి ప్రభుత్వానిది కనుక, కేంద్రప్రభుత్వం ప్రయివేటు సేనలను నిషేధించింది. దేశరక్షణ పేరుతో ప్రయివేటు సైన్యాలు సరిగా అందుకే విరుద్ధమైన చర్యలకు పూనుకోవడంతో జాతి శ్రేయస్సుకు ఎంతో అపచారం చేసినవి. మన ప్రజలకు సైనిక, వ్యాయామ శిక్షణ ఏర్పాట్లు చేయనందుకు ఇదివరలో అందరూ మమ్మల్ని విమర్శించేవారు. ఇలాంటి శిక్షణ గరపడానికి ఇప్పుడు మేము రాష్ట్రీ[illegible] ఉత్తరువులు జారీచేశాము."

"మీకు యూనిఫారమ్ దుస్తులతో బాటు తుపాకులుకూడా సరఫరా చేశాము. మీరు రెండింటికి అపఖ్యాతి వచ్చేవిధంగా ప్రవర్తించకూడదు. ఒక రాష్ట్రాన్ని రక్షించడమంటే, ఆ రాష్ట్రంలో అంతరంగికశాంతిని, కాపాడమన్నమాట. విదేశాలనుంచి ఏదైనా దురాక్రమణ జరిగితే దానిని అరికట్టడానికి తగినంతసైన్యం మనకు వున్నది. అందుచేత ఇండియాలో, విదేశస్థుల దండయాత్ర జరిగే సమయంలో మాదిరిగా అంతరంగికమైన శాంతిభద్రతలను రక్షించడానికి సైన్యాన్ని ఉపయోగించవలసిన అవసరం రాకూడదు.

కరువులు, కాటకాలు, అంటువ్యాధులు, లేక కల్లోలాలు జరిగితే, ఆయా సమయాలలో ప్రజలను రక్షించడమే మీ కర్తవ్యం. ప్రజల శాంతిరక్షణలో కొన్నదేటట్లు పోలీసులను ఉపయోగించే అవసరం రాకుండా చెయ్యడమే మీ ప్రధాన కర్తవ్యం."

న్యూఢిల్లీకి సర్దార్ పునరాగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 6—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ బొంబాయి, నాగపూర్‌లలో ఒకవారం రోజులపాటు పర్యటించిన తరువాత నేడు ఢిల్లీకి తిరిగి వచ్చాడు.

సర్దార్ పటేల్ నేటి ఉదయం ఢిల్లీకి వెళ్ళడంకోసం నాగపూర్ నుంచి లక్నోకు మైసూరు ప్రభుత్వం ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్ళాడు. ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్‌కు సౌకర్యంగా వుండడంకోసం విమానంలో ప్రత్యేకమైన ఏర్పాటులు చేయబడినవి. ఈ విమానాన్ని 8 వేల అడుగుల కన్న ఎక్కువ ఎత్తుకు నడపకుండా పలదని, వైమానికుడు కెప్టెన్ సుందరానికి ఉత్తరువులు పంపించబడినవి.

గాంధీజీ జీవితంలో గత ముప్పై సంవత్సరాలలోని ముఖ్య సంఘటనలను, లండన్‌లో రౌండ్ టేబిల్ సమావేశానికి హాజరయినప్పటి దృశ్యాలను సైతం చూపించే ఒక వార్తా చిత్రం సర్దార్ పటేల్‌కు నాగపూర్ ప్రభుత్వభవనంలో చూపించబడింది.

ఈ ఫిలిమ్ నాగపూర్‌లో మొటమొదటిసారిగా గాంధీజీ సంవ[...]కు 1949 జనవరి 30 వ తేదీని ప్రజల[...]ంపబడగలదని, ఆ తరువాత, దేశంలో ఇతర నగరాలన్నింటిలో ప్రదర్శనార్థం విడుదల చెయ్యబడగలదని తెలుస్తున్నది.

'యూరప్‌పయనం, స్వదేశాగమనం నాకు ఆనందదాయకంగా వుంది'

బొంబాయిలో దిగగానే ఇండియా ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 6—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి మధ్యాహ్నం బొంబాయినుంచి విమానంలో ఢిల్లీ చేరారు. పాలం. విమానాశ్రయంలో ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులు, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, తక్కిన మంత్రులు, వివిధ దేశాల రాయబారులు, ఇతర పౌరప్రముఖులు ఆయనకు ఘనమైన స్వాగతమిచ్చారు. అనేక సంస్థల తరపున ఆయనకు పుష్పమాలలను సమర్పించారు.

రాష్ట్రపతిగా ఎన్నుకోబడినందుకు పండిట్ నెహ్రూ డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారిని అభినందించారు.

పిమ్మట పండిట్ నెహ్రూ కారులో గవర్నమెంట్ హౌస్‌కు బయలుదేరి వెళ్ళారు.

నిన్నరాత్రి బొంబాయి విమానాశ్రయంలో దిగగానే విలేఖరులు ప్రశ్నించగా పండిట్ నెహ్రూ చిరునవ్వుతో, "నేను యూరప్‌వెళ్ళి వచ్చినందుకు ఎంతో ఆనందిస్తున్నా"నని మాత్రం తెలియజేశారు.

బొంబాయికి పండిట్ నెహ్రూ రాక

తొలివార్తలు

బొంబాయి, నవంబర్ 6—

"నేను యూరప్ వెళ్ళి వచ్చినందుకు చాలా సంతోషిస్తున్నా" నని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడకు తిరిగి రావడంతోనే చిరునవ్వుతో విలేఖరులతో అన్నారు. పండిట్ నెహ్రూ దేశం విడిచిపెట్టివెళ్ళి నెల్లాళ్లు అయింది. ఆయన ఎయిర్ ఇండియా కంపెనీ విమానంలో ఇక్కడకు వచ్చారు. విమానం అనుకొన్న టైము కంటె మూడు గంటలు ఆలస్యంగా గత రాత్రి ...50 గంటలకు బొంబాయి చేరింది.

పండిట్ నెహ్రూతో ఆయన మేనకోడండ్రు తారా, రీటా పండిట్‌లు ఇద్దరు కూడా వున్నారు. విమానాశ్రయంలో బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్, బొంబాయి మేయరు, హోంశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, జి. పి. హతీసింగ్ దంపతులు పండిట్ నెహ్రూకు స్వాగతమిచ్చారు.

పండిట్ నెహ్రూ విమానంనుంచి ప్రసన్నవదనంతో వచ్చారు. ఆయన షేర్వాణీని, తెల్లని టోపీని ధరించి వున్నారు.

విదేశాలలో జరుగుతున్న సభలను, విశేషాలను గురించి తన దేశస్థులు శ్రద్ధగా గమనిస్తున్నారని తెలుసుకొని పండిట్ నెహ్రూ మిక్కిలి సంతసించారు.

పిమ్మట పండిట్ నెహ్రూ కారులో తన సోదరి శ్రీమతి కృష్ణాహతీసింగ్ గృహానికి బయలుదేరి వెళ్లారు. అక్కడ కొద్ది గంటలసేపు విశ్రాంతి తీసుకొన్న పిమ్మట పండిట్ నెహ్రూ ఉదయం 8 గంటలకు విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

స్థానిక కాంగ్రెస్‌నాయకులు బొంబాయిలో ఒక రోజు ఆగవలసిందని కోరుతూ పండిట్ నెహ్రూకు కెయిరోలో వుండగానే కేబుల్ చేశారుగాని, తాను బొంబాయిలో ఆగడానికి వీలులేదని ఆయన తెలియజేశారు. శనివారంనాటి మధ్యాహ్నానికి ఎలాగైనా ఢిల్లీచేరాలని ఆయన సంకల్పించుకొన్నారు.

భద్రతా సంఘంలో హైదరాబాద్ వివాదం సందర్భంలో ఇండియా తరపున వాదించిన సర్ ఎ. రామస్వామి మొదలియార్‌కూడా పండిట్ నెహ్రూ ప్రయాణంచేసిన విమానంలోనే బొంబాయి చేరారు.

కెయిరోనుంచి పయనం

కెయిరో, నవంబర్ 6—

ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ నేటి ఉదయం వేరువేరు విమానాలలో ఇక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. వీరు ఉభయులుకూడా ఇక్కడ ఆరబ్ లీగ్‌కు అతిథులుగా వున్నారు.

వీరి విమానాలు ఒకేసమయంలో ఫరూక్ విమానాశ్రయంనుంచి బయలుదేరి ఒకటి బొంబాయికి, మరొకటి కరాచీకి వెళ్ళాయి.

వీరికి విమానాశ్రయంలో అరబ్‌లీగ్ ప్రతినిధులు, ఇచ్చటి ఇండియన్, పాకిస్తాన్ వర్గాలవారు, ఇండియా రాయబారి డాక్టర్ సైయద్

(మిగతా 2 వ పేజీలో)

పండిట్ నెహ్రూ

డిశెంబర్ 29 వ తేదీని బెంగుళూరు ఆగమనం

బొంబాయి, నవంబర్ 6—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ డిశెంబర్ 29 వ తేదీని బెంగుళూరు వెడతాడని తెలుస్తున్నది.

ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొన్న కార్యక్రమంప్రకారం డిశెంబర్ 29వ తేదీని పండిట్ నెహ్రూ బెంగుళూరులో జరుగనున్న ఇండియన్ విమానమార్గాల కంపెనీల సమావేశానికి, బెంగుళూరు వైమానిక శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం జరపవలసివున్నది.

మరునాడు ఉదయం ఆయన మైసూరువెళ్ళి మైసూరు విశ్వవిద్యాలయంవారు ప్రసాదించే గౌరవ డాక్టర్ బిరుదాన్ని స్వీకరిస్తారు.

జనవరి 1 వ తేదీని ఆయన బెంగుళూరులో ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌ను, అక్కడ తన గౌరవార్థం ఏర్పాటు చేస్తున్న శాస్త్రవిజ్ఞానప్రదర్శనాన్ని సందర్శిస్తారు. ఆనాడు మధ్యాహ్నమే పండిట్ నెహ్రూ విమానంలో బయలుదేరి న్యూఢిల్లీకి తిరిగి వెడతారు. (యు. పి. ఐ.)

రష్యా తయారుచేసుకొన్న యాటంబాంబు పరీక్షకు నిలవలేకపోయిందట

పారిస్, నవంబర్ 6—

రష్యనులు యాటంబాంబును తయారుచేసి కాస్పియన్ సముద్రంలోని ఒక ద్వీపకల్పంలో ప్రయోగించి చూచారనీ, అది ఫలించలేదనీ, ఈ ప్రయత్నం గత జూన్ నెలలో జరిగిందనీ "ఫిగారో" అనే ఫ్రెంచి పత్రిక నేడొక కాపీరైట్ వ్యాసాన్ని ప్రకటించింది.

రష్యనులు తయారుచేసిన యాటంబాంబులు అనుకున్నరీతిగా ప్రేలలేదు.

ఈ పరిశోధనలు జరిగిన సమాచారాలను రష్యన్ సైన్యాధ్యక్ష కార్యాలయానికి చెందిన ఒక అధికారి కెప్టెన్ సిలోవ్ తెలియజేశాడనీ, ఇతడు దొంగ కాగితాలను సృష్టించి రష్యాలునుంచి పారిపోయాడనీ, ప్రస్తుతం దక్షిణ అమెరికాలో ఒక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడనీ ఈ వ్యాసం తెల్పుతున్నది.

యాటంబాంబును పరిశీలించిన సమయంలో జనరలిస్మో స్టాలిన్, మార్షల్ టిమొషెంకో, మార్షల్ వొరొషిలోవ్‌లు కూడా వున్నారట.

మార్షల్ టిమొషెంకో గత యుద్ధంలో మొదట పశ్చిమరంగంలోను, ఆ పిమ్మట వాయవ్యరంగంలోను రష్యన్ సైన్యాధ్యక్షుడు.

మార్షల్ వొరొషిలోవ్ శతఘ్నిదళాలను నడపడంలో నిపుణుడు. స్టాలిన్‌గ్రాడ్‌లో చుట్టుముట్టబడిన పంచమ జర్మన్ సైన్యంమీదికి రష్యన్ శతఘ్నిదళాలను పంపించాడు.

రష్యనులు రెండు యాటంబాంబులను పరీక్షించారనీ, ఇవి స్టెర్లిటమక్, ఆల్టైలలో తయారు చెయ్యబడ్డాయనీకూడా "ఫిగారో" పత్రికలోని వ్యాసం తెల్పుతున్నది.

వీరు పరిశీలించిన యాటంబాంబులు ఇంజనీర్లు అనుకున్నకంటె 16 నిమిషాలు త్వరగా ప్రేలిపోయాయి. బాంబు పడిన కొంతసేపటి వరకు కూడా అది ప్రేలకుండా వుండేటట్లు దానిని తయారు చెయ్యగల అవకాశం వున్నదని పరమాణుశక్తి సంఘంవారు అన్నారు. అందుచేత ఇటువంటి బాంబులను రష్యనులు ఇప్పట్లో తయారు చెయ్యగల అవకాశం లేదు.

స్టెర్లిటమక్ అనేది యూరపియన్ రష్యాలో కాస్పియన్ సముద్రానికి వాయవ్యంగా 600 మైళ్ళ దూరంలో వుంది.

ఆల్టై కొండలు ఆసియాలో ఔటర్ మంగోలియా సమీపంలో వుంది.

మద్రాసు, నవంబర్ 6—

మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ తన ప్రధాన అంతరంగిక కార్యదర్శి శ్రీ ఎస్. జగన్నాథరావు నాయుడుగారితో సహా నేటి వుదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

సంస్థానాల సమస్యపై కాంగ్రెసును ధిక్కరించడానికి సోషలిస్టుపార్టీ నిర్ణయం

బొంబాయి, నవంబర్ 6—

"సంస్థానాలలో రక్తపాత రహిత విప్లవం జరిగిందనడం వట్టిమోసం. పైగా, సంస్థానాలలో ప్రజావిప్లవాలు నిరోధించబడ్డవి. అక్కడ యథాస్థితి పరిస్థితులు ఏర్పడ్డానికి కాంగ్రెస్ సహాయం చేస్తున్నది. అభివృద్ధి నిరోధక శక్తుల, కూడలిస్థానాలుగా సంస్థానాలు మారిపోతున్నవి," అని ఇండియా సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా ప్రకటించాడు.

సంస్థానాల సమస్యపై కాంగ్రెసును ప్రతిఘటించాలని ఇండియా సోషలిస్టు పార్టీ చేసిన తీర్మానంకూడా నేడు ప్రకటింపబడింది.

సోషలిస్టు పార్టీ నిర్ణయాల ప్రకారం వింధ్యప్రదేశ్‌లో ముందుగా పార్టీకార్యక్రమం ప్రారంభం కావచ్చు. వింధ్యప్రదేశ్‌కు ప్రాంతీయంగావున్న యూనియన్ ప్రాంతాలలోని సోషలిస్టు ప్రచారకులకు తగిన సూచనలు కూడా చేయబడినవి.

ఈ మధ్యన మహాబలేశ్వరంలో సమావేశమైన సోషలిస్టుపార్టీ కార్యవర్గం, సంస్థానాల సమస్యను గురించి చేసిన తీర్మానం నేటి రాత్రి విడుదలచేయబడింది. ఈ తీర్మానాన్ని గురించి తన అభిప్రాయాలు తెలియజేస్తూ డాక్టర్ లోహియా పైప్రకటన చేశాడు.

ఈ సందర్భంలోనే వింధ్యప్రదేశ్, తూర్పు పంజాబు సంస్థానాలలో నిరాఘాటంగా సాగుతున్న దౌర్జన్యాలను, నిరంకుశ విధానాలను వివరిస్తూ, ప్రజాభిమానం లేనివ్యక్తులు అక్కడ మంత్రులుగా నియమింపబడుతున్నారని, అసలు శాసనసభలు అంటూ ఏమీ లేవనికూడా అన్నాడు.

"వైస్రాయి అధికారంలోని సంస్థాన మంత్రివర్గం పరిపాలిస్తున్నదని చెప్పవచ్చు. రెసిడెన్సీలు రద్దుచేయబడి సంస్థానాల కార్యదర్శి నియమింపబడ్డాడని పేర్కొనవచ్చు. కాని, సంస్థాన ప్రజలు యథాతథం అలాగే వున్నారు. వర్గభక్తి. ద్వంద్వ పౌరసత్వం మతసంస్థల నిర్మాణానికి ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది. జాగీర్‌దారుల, భూస్వాముల, ధనికుల "మానోపలీ" వర్తక వాణిజ్యాలలో సంస్థానప్రజలు నిస్సహాయులు చేయబడుతున్నారు. ఇండియారాజకీయ పురోభివృద్ధికి అడ్డుగోడలుగా సంస్థానాలలో అభివృద్ధి నిరోధకశక్తులు కేంద్రీకరింప బడుతున్నవి" అనికూడా అన్నాడు.

మహాబలేశ్వరంలో ఇండియా సోషలిస్టుపార్టీ చేసిన తీర్మానంలో సంస్థానాలలోని పరిస్థితులు ఇలా వివరింపబడినవి:

"సంస్థానాలలో యథాస్థితికి భంగం కలిగించకుండా వుండడానికి కాంగ్రెసు ఒక పార్టీగా వ్యవహరిస్తున్నది. "యథాస్థితి" పేరుతో ఇండియన్ నేషనల్ కాంగ్రెసు ఇండియాచుట్టు ఏర్పరుస్తున్న చక్రబంధం" సంస్థానాలలోనే అత్యంత బలహీనంగా వుంది: సంస్థానాలలోనే దీన్ని భేదించి ఇండియా ప్రజల ప్రజాస్వామిక హక్కుల సాంఘికపురోభివృద్ధి సిద్ధింప చేసుకొనడానికి సహాయం చేయాలని ఇండియా సోషలిస్టుపార్టీ నిర్ణయించుకొన్నది" అని వివరిస్తూ సంస్థానాల సమస్య పట్ల పార్టీ దృక్పథం ఈ క్రింది విధంగా వివరింపబడింది:.

"సంస్థానాలు, సంస్థానాల యూనియనులు రద్దు చేయబడాలి. ఇండియన్ యూనియన్, నూతన

(మిగతా 2 వ పేజీలో)

నాన్‌కింగ్ దిశలో కమ్యూనిస్ట్ సేనల పురోగమనం

చాంగ్ కై-షేక్ రాజధానికి 130 మైళ్లలో సంకుల సమరం

కియాంగ్సులో విషమ పరిస్థితి

సలహాదారులతో చాంగ్ రహస్య సమాలోచన

షాంగై, నవంబర్ 6—

కమ్యూనిస్టు దళాలు కియాంగ్సురాష్ట్రం ఉత్తర సరిహద్దులను అప్పుడే సమీపించాయనీ, నేడు పోరాటం అతి తీవ్రంగా విజృంభిస్తున్నదనీ తెలుస్తున్నది.

నాన్‌కింగ్ నగరానికి 130 మైళ్ళలో మాత్రమే గల సుచౌ తూర్పున కమ్యూనిస్టులతో చాంగ్‌కై-షేక్ సైన్యాలు హోరాహోరిగా పోరాడుతున్నవని కూడా అంటున్నారు.

చాంగ్‌కై-షేక్ నాన్‌కింగ్‌లో అతి రహస్యంగా తన ప్రధాన సలహాదారులతో తెరిపిలేకుండా సలహాలు చేస్తున్నాడు.

కియాంగ్సు, హోనాన్ రాష్ట్రాల సరిహద్దులోని కాంగ్షన్ నగరాన్ని కమ్యూనిస్టులు ముట్టడించారు. గంటగంటకు కమ్యూనిస్టులకు సహాయంగా అదనపు సైనికదళాలు వస్తున్నాయి.

నాన్‌కింగ్‌కు ఉత్తరాన ప్రభుత్వ సైనిక శ్రేణుల వెనుకతట్టున గల ప్రాంతాలలో కమ్యూనిస్టు ముఠాలు చెదురుగా ప్రభుత్వ సైన్యాలకు అవరోధాలను కలిగించడానికి ముట్టడులు జరుపు తున్నవి.

కియాంగ్సురాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పరిస్థితి విషమంగావున్నట్లు అక్కడి ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు అన్నట్లు రాజధానినగరం చింకియాంగ్‌నుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

యింగ్‌కౌనుంచి ప్రభుత్వసైన్యాలు పూర్తిగా నిర్గమించాయి. ఇది మంచూరియానుంచి ప్రభుత్వ సైన్యాలు తప్పించుకురావడానికి మిగిలిన రేవు స్థలం. ఇక్కడినుంచి ప్రభుత్వసైన్యాలు వెళ్ళిపోవడానికిముందు సైనిక స్థావరాలన్నీ విధ్వంసం చెయ్యబడ్డాయని అధికారవార్తా సంస్థ ప్రకటించింది.

హాంగ్‌కాంగ్ సమీపానగల కౌలూనుంచి ఒక రైలు కాంటన్ వెళుతూవుండగా దారిలో పడిపోయిందనీ అందువల్ల నలుగురు మరణించారనీ. ఎవరో విధ్వంసకులు రైలుపట్టాలకు గల అతుకులను తీసివేశారనీ ఈ వార్తాసంస్థ ప్రకటించింది.

హైనాన్‌లో పోరాటం త్వరలో తథ్యం

క్వాంటుంగ్ దక్షిణ కొసలో గల హైనాన్ దీవిలోని కమ్యూనిస్టులు తప్పించుకు పోడానికి ప్రయత్నిస్తున్నట్లు, అందుచేత త్వరలో అక్కడ పోరాటం తథ్యమనీ తెలుస్తున్నది.

పసిఫిక్ లో యుద్ధం ముగిసినప్పటినుంచి కమ్యూనిస్టులు ఈ దీవిలో వుండి పోయారు.

హైనాన్ దీవిలో ఉభయ పక్షాలవారు పెద్ద పెట్టున పోరాటానికి సిద్ధపడుతున్నారు. యాంగ్‌ట్సీ దాటినపిమ్మట దక్షిణ చైనాపై కమ్యూనిస్టులు ముట్టడి జరపడానికి ఈ దీవి మెట్టుగా ఉపకరించగలదని ఇంతవరకు విజ్ఞులు భావించారు.

మంచూరియానుంచి ప్రభుత్వ సైన్యాలు తప్పించుకు రావడానికి మిగిలిన చివరి రేవు స్థలం హూలుటావ్ వద్ద నౌకలలో ఈ సైన్యాలు ఎక్కడం ఆదివారంనాడు ప్రారంభం కాగలదనీ, సైన్యాలు ఇక్కడినుంచి నిర్గమించడం చాలా రోజులు పట్టగలదనీ టీన్‌టిన్‌నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

షాంగైరక్షణ సన్నాహాలు

షాంగై, నవంబర్ 6—

షాంగై రక్షణకై సన్నాహాలనుగురించి నేటి రాత్రి మేయరు కె. సి. వూ ఇక్కడి సేనానితో అత్యవసరంగా చర్చించాడని తెలుస్తున్నది.

చైనీస్ మంత్రివర్గం రాజీనామా యివ్వదు

నాన్‌కింగ్, నవంబర్ 6—

ప్రెసిడెంటు చాంగ్‌కై-షేక్ కోరిక ననుసరించి ప్రధాని వోంగ్‌వెన్‌హావ్ రాజీనామా యివ్వకుండా పదవిలో వుండడానికి అంగీకరించారు. అందువల్ల మంత్రివర్గం సందర్భంగా ఏర్పడిన విషమపరిస్థితి తొలగిపోయింది.

తన రాజీనామాను ఉపసంహరించుకోడానికి ప్రధాని చేసుకున్న నిశ్చయం నిన్నరాత్రి ప్రకటించబడింది.

రాజీనామాయిచ్చిన మిగిలిన మంత్రులందరు కూడా వాటిని ఉపసంహరించుకోగలరు. ఆర్థిక శాఖామంత్రి వోంగ్‌యున్ వుమాత్రం ఉపసంహరించుకోడు. అతడిస్థానే హనుకన్ నియమించబడుతాడని తెలుస్తున్నది. ఇతడు ప్రస్తుతం ఆడిట్ శాఖామంత్రి; మాజీ ఆర్థిక శాఖామంత్రి.

నాన్‌కింగ్, షాంగైలలో అమెరికన్‌లకు హెచ్చరిక

నాన్‌కింగ్, షాంగైలలోని అమెరికన్‌లు చైనానుంచి వెళ్ళిపోవలసిందని నేడు అధికారులు హెచ్చరించారు.

అమెరికన్ సైనికుల భార్యలను, పిల్లలను నౌకలలో అమెరికాకు పంపివెయ్యడానికి ఏర్పాట్లు చెయ్యబడ్డాయి.

ప్రయాణసౌకర్యాలు ఇంకా విషమించకుండానే నాన్‌కింగ్, షాంగైలనుంచి వెళ్ళిపోవడం ఉచితమని రాయబారి కార్యాలయంవారు హెచ్చరించారు.

సైనికులు, సైనికకార్యాలయాలకు చెందినవారు పంపివెయ్యబడరనికూడా వీరు తెలియజేశారు.

తప్పనిసరి అయితేతప్ప అమెరికన్ పౌరులు కియాంగ్సు, అన్హ్వీ రాష్ట్రాలనుంచి వెళ్ళిపోవలసిందని అమెరికన్ అధికారులు హెచ్చరించారు.

షాంగైలో అల్లరులు జరగకుండా జాగ్రత్తపడడానికై అక్కడకు అమెరికన్ నౌకా సైనికులు పంపబడవచ్చునని పసిఫిక్‌లో అమెరికన్ నౌకా సైన్యాధ్యక్షుడు వైస్ అడ్మిరల్ బాడ్జర్ అన్నాడు.

అమెరికాచే ఆయుధ విసర్జన

స్వతంత్రప్రజల మనుగడకు ప్రమాదం పూర్తిగా తప్పినప్పుడేనని జాన్ ఫాస్టర్ డూలెస్ ప్రకటన

పారిస్, నవంబర్ 6—

గ్రీస్ వివాద పరిష్కారానికి గల అవకాశాలను పరిశీలించడం కోసం గ్రీక్, బల్గేరియన్, యూగోస్లావ్, ఆల్బేనియన్ ప్రతినిధులు పారిస్‌లో సమావేశం కావాలన్న ఆస్ట్రేలియన్ ప్రతిపాదనపై మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘం నేడు చర్చజరిపిన సందర్భంలో గ్రీసును రష్యాపై దురాక్రమణ చర్యలకు అమెరికా ఆశ్రయంగా చేసుకొంటున్నదన్న సోవియట్ ఉపవిదేశాంగమంత్రి ఆరోపణకు అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు జాన్‌ఫాస్టర్ డూలెస్ సమాధానమిస్తూ, ప్రపంచంలో స్వతంత్ర ప్రజలకు ఒక కొత్త భీతి ఆవరించివున్నందుననే అమెరికా ఆయుధ విసర్జన కార్యక్రమాన్ని నిలిపివేసిందన్నాడు.

మిస్టర్ డూలెస్ ఇంకా ఈ విధంగా అన్నాడు. "జర్మనీ, జపానుల పరాజయం మనం ఆశించిన విధంగా స్వతంత్ర ప్రజల భయాందోళనలను బాపలేదు.

"ఈ భయాందోళనలను ఏ అంతర్జాతీయ సంస్థ తొలగించలేదు. దీనికి రెండు కారణాలున్నాయి. మొదటిది వీటో అధికారంతో భద్రతా సంఘం నిష్ప్రయోజకమైపోయింది. రెండవది, తన నిర్ణయాలను అమలు జరపడానికి తగినంత సైనిక స్తోమత భద్రతాసంఘానికి లేదు.

"ఈ పరిస్థితి కొనసాగినంతకాలం అమెరికా బలవత్తర రాజ్యంగా వుండదలచుకొన్నది. అంతేకాక ఈ భీతినుంచి కాపాడుకొనడానికి స్వాతంత్ర్య శక్తులను సమీకరించి, బలపరచదలచుకొన్నదికూడా.

"స్వీయరక్షణమే మా లక్ష్యం. దురాక్రమణ, దౌర్జన్యాన్ని ఏనాడు కోరని వారందరూ ఏకీభవించకమానరు.

"గ్రీక్ గెరిల్లాలకు సహాయపడకూడదని బల్గేరియా, ఆల్బేనియా యూగోస్లావియాలను ఆదేశిస్తూ పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని మా ప్రతినిధివర్గం బలపరుస్తుంది. ఈ తీర్మానానికి ఆధారమైన బాల్కన్ విచారణ సంఘం నిర్ణయాలను త్రోసివేయరాదు."

విషిన్‌స్కీకి రోములో సమాధానం

క్రిందటిసమావేశంలో తన్ను గురించి హేళనగా మాట్లాడిన విషిన్‌స్కీకి ఫిలిప్పీన్ ప్రతినిధి వర్గనాయకుడు జనరల్ రోములో నేడు సమాధానమిస్తూ "నన్ను హేళనచేసి, తన ప్రతిపత్తిని, ప్రతిష్ఠను కూడా మిస్టర్ విషిన్‌స్కీ కోల్పోయినా"డని అన్నాడు.

విషిన్‌స్కీ క్రిందటి సమావేశంలో "మహాగడబిడచేస్తున్న ఈ చిన్న మనిషి...." అన్నాడు.

బాల్కన్ విచారణసంఘం నిర్ణయాలకు తప్పుపట్టడానికి తూర్పుయూరోపియన్ రాజ్యాలు యత్నిస్తున్నవని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ అన్నాడు.

న్యూఢిల్లీ, నవంబర్ 6—

అఖిలఇండియా రైల్వేపనివారి సమాఖ్య కార్యవర్గ సభ సర్వసభ్యసమావేశం నాగపూర్‌లో నవంబర్ 23, 24 తేదీలలో జరుగుతాయి. అప్పుడు సభవారు తమ వాంఛల విషయంలో ప్రభుత్వం తెలియజేసిన సమాధానాన్ని గురించి చర్చిస్తారని రైల్వేపనివారి సమాఖ్య ప్రధాన కార్యదర్శి తెలుపుతున్నారు.

స్త్రీ సుధ, స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు

అమృతాంజనం

ఉబ్బసము
జర్మన్ కెమిస్టు డాక్టర్ కే. గోల్డ్‌స్టీన్‌చే తయారైన
పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్
ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు చుండాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును. అన్ని మందుషాపులలోను దొరుకును 6 ఔన్సుల సీసా 1కి రు. 8-12-0.
— ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్, సూర్యారావుపేట - బెజవాడ (సోల్ ఏజంట్లు)

సవరణ
ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
దాసుబీది, గొడుగుపేట, మచిలీపట్టణము

31-10-48 తేదీగల "ఆంధ్రప్రభ" రెండవ పేజీలో ప్రకటింపబడిన పై కంపెనీయొక్క పేరు ది ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ అని తప్పు పడినది. ఆ కంపెనీపేరును "ది ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్" అని చదువుకొనవలెను.

కొత్త రబ్బరుబెలూన్లు అమ్మబడును. గ్రోసు ఎనిమిది రూపాయలు. కనీసం 25 గ్రోసులకు ఆర్డర్ ఇవ్వాలి పోస్టేజి అదనం. డి. మోతీవాలా, 8 వ ఖేత్‌వాడా 38, బొంబాయి 4. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

మా ఖాతాదార్లకు తెలియచేయునదేమనగా:
తొగట మీరు మీ బాకీకు మావద్ద హామీ యుంచిన వస్తువులు వగైరాలను, వడ్డీ వ్యాపార క్లబ్బుకు మేము మూసివేసియున్నందున, విడిపించుకొని వెళ్ళవలసినదిగా మీకు తొగట ప్రచురణ మూలముగా తెలియపరచియున్నాము. మరియు మా వ్యాపారమును బెజవాడలో ముగించి దీపావళి నుండి (అనగా 31-10-48) గుడివాడ తాలూకా గుడివాడలో చేయదలచుకొన్నాము గాన వడ్డీ 31-10-48 తేదీలోగా విడిపించుకొన వలసినదిగా మీ వద్దకు స్వయముగా వచ్చియున్నూ చెప్పియున్నాము. మీరు వడ్డీ గడువులోపలనే వచ్చి తప్పక విడిపించుకొన గలవారమని చెప్పియున్నారు. కాని అట్లు చేయలేదు. గాన, మీరు నేటినుండి మూడునెలలలోగా గుడివాడ, శ్రీ జైన్ శ్వేతాంబర్ గుడివద్దనున్న నెం 6/201 రు. గల మా కొట్టువద్దకు మీ ఖర్చులపైనవచ్చి విడిపించుకొని వెళ్ళవలయునని యిందుమూలముగా మీకు తెలియపరచుచున్నాము.

గుడివాడ, 1-11-48. } షా. తారాచంద్, హిమత్‌మల్, షా. హిమత్‌మల్ రాయచంద్.

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా
పెద్ద కొండూరు గ్రామములో యుండే అప్పజోడు కృష్ణయ్య కుమారుడు రామమూర్తిని నేను దత్తు చేసుకొనుటకు పిలుచుకొనివచ్చి పెండ్లి ప్రయత్నముచేసి, పెండ్లిపత్రికలో నా దత్తుకుమారుడు అని వ్రాసినాను. పెండ్లికి వచ్చిన కృష్ణయ్యవచ్చి దత్తు స్వీకారముచేసి యివ్వలేదు. అందువలన తిరిపముగా రామమూర్తికి వివాహముచేసి యిచ్చినాను. ఇతడు నా దత్తుపుత్రుడుకాడు. అతను చేయు అప్పులకు నేను, నా ఆస్తి ఏలాటి జవాబు దారులముకాము. అతను గుంటూరు రామమూర్తి అప్పు ఎవరు చేసినను చెల్లనేరదని తెలియ చేయడమైనది. ఇట్లు,
గుంటూరు సుబ్బరామయ్య,
పోలిగ్రామం, రాజంపేట తాలూకా.
5-9-48

ప్రకటన
మహమద్ అబ్దుల్ రజాక్‌గారిని డోర్నకల్లో (ఎన్. ఎస్. రైల్వే) మా దినపత్రికల విక్రయానికి ఏజెంటుగా నియమించినాము.

శ్రీ దొడ్డపనేని అంజయ్యగారు క్లాత్ మర్చెంట్, వుయ్యూరు, (కృష్ణాజిల్లా) వుయ్యూరు, పామర్రు, మంటాడలలో మా దినపత్రికల విక్రయానికి 2-11-1948 లగాయతు ఏజెంటుగా నియమింపబడినారు.

మేనేజర్,
"ఆంధ్రప్రభ."

వ్యవసాయానికి యంత్రాల వినియోగం
నిరుద్యోగ సమస్య విషమించగలదని మద్రాస్ ప్రధాని విమర్శ
చెంగల్పట్టు నవంబర్ 6—

అత్యవసరమైతేనే తప్ప పరిశ్రమలలోగాని, వ్యవసాయంలోగాని యంత్రాలు ఉపయోగించరాదు. పెద్దపెట్టునయంత్రాలతో పనులుసాగించడం మనదేశానికి ప్రస్తుతం సరిరాదు. వాటి ఉపయోగంవల్ల పెక్కుమందికి పనిపాటలు లేకపోవడం జరుగుతుంది. నిరుద్యోగ సమస్య పెచ్చుపెరిగిపోతుంది" అని మద్రాసు ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ కలైంపూండి గ్రామంలో పాఠశాలకు శంకుస్థాపనోత్సవం జరిపిన సందర్భంలో ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 7, ఆదివారం

రాష్ట్రీయ తత్త్వం
నేను ప్రబలుతున్న రాష్ట్రీయ సంకుచితత్వాన్ని నిరసిస్తూ నాగపూర్ బహిరంగ సభలో మొన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ పలికిన ప్రతి పలుకుతో మేము ఏకీభవిస్తున్నాము.

బెంగాల్‌కు ఇటు బీహార్‌తోగాని, అటు అస్సాంతోగాని సరిపడ్డం లేదు.

సి. పి., బేరార్‌ల మధ్య కలతలు తప్పడం లేదు.

గంజాం, కోరాపుట్టి మొదలైన వాటి కారణంగా ఆంధ్రులకు, ఓఢ్రులకు మధ్య వివాదం కగలుగుతున్నది. బళ్లారిప్రాంతం ఆంధ్రులకు, కర్ణాటకులకు మధ్య కోపతాపాలను పెంచుతున్నది.

తమిళులకు ఇటు తెలుగువారితోను, అటు మళయాళీలతోను పేచీలు తప్పనట్లున్నవి.

ఒక రాష్ట్రంవారికి మరొక రాష్ట్రం వారి పట్ల అసూయాద్వేషాలు; ఒక భాషాప్రాంతంవారికి మరొక భాషాప్రాంతంవారిపట్ల ఆగ్రహావేశాలు.

ఈ పరిస్థితి ఏ జాతీయవాదినైనా ఖిన్నుని చేయగలిగినట్టిదనడం నిర్వివాదం.

ఇట్టి సంకుచిత విభేదాలే ఇండియా ఇదివరలో స్వాతంత్ర్యాన్ని కోల్పోవడానికి కారణమైనాయి. ఇవి నశించిపోకపోతే, తిరిగి దాస్యప్రమాదం తప్పదు.

కాని, రాష్ట్రీయ సంకుచితత్వాన్ని మొగ్గలోనే త్రుంచివేయడానికి భాషాప్రయుక్త రాష్ట్ర విభజన తిరుగులేని మార్గం కాదా?

విభిన్న భాషలవారిని, విభిన్న భాషలనుబట్టి సంస్కృతులలో అనివార్యంకాగల విభేదాలుగలవారిని ఏక రాష్ట్రంలో చేర్చడమే ప్రస్తుత శోచనీయ పరిస్థితికి ముఖ్యకారణంకాదా?

1 వ పేజీ తరువాయి

సోషలిస్టుపార్టీ నిర్ణయం
రాష్ట్రాలుగా నిర్మాణం చేయడానికి వీలంతే మినహా, మిగిలినవన్నీ ప్రాంతీయ రాష్ట్రాలలో మనం చేయబడాలి. నూతనంగా నిర్మాణంబడగు రాష్ట్రాలు కాశ్మీర్, భోపాల్ చేర్చబడి మధ్య భారత్, కొచ్చిన్ తిరువాన్‌కూర్‌లు చేర్చబడి కేరళ, మైసూరు చేర్చబడి కర్నాటక, రాజపుత్రస్థాన్ సంస్థానాలతో రాజపుటానాగా నిర్మాణంపబడాలి."

"ఆచరణ సాధ్యమైన భాగంనే సూత్రంతో రాష్ట్రాల నిర్మాణానికి పూనుకోవడం ప్రమాదకరంగనక దీనికి స్వస్తి జరగాలి."

"సంస్థానాధీశ్వరులు, రాజులు, రాజప్రముఖులు పూర్తిగా రద్దుకావాలి, అంతవరకు వారు తిను కోదలచినచో ఎన్నికలలో పోటీకి వారికి అవకాశం కలిగించాలి."

"అనేక సంస్థానాల యూనియన్‌లలో "దివ్య బొమ్మలవలె" రాజ్యాంగ పరిషత్తులుగా ఏర్పడి చేస్తున్న జాతీయ వ్యతిరేక శాసనాలన్నీ వెంటనే రద్దు చేయబడాలి."

"పూర్వపు సంస్థానాల ఉద్యోగులు, మంత్రులు, శాసనాలు, అధికారులు వెంటనే రద్దు కావాలి."

"జాగీర్‌దారీ పద్ధతి, దానికి సంబంధించిన ఇతర పద్ధతులు, అధికారాలు, వెంటనే రద్దు కావాలి."

"సంస్థానాలతో నూతనంగా నిర్మాణ చేయబడిన రాష్ట్రాలలో ఇండియన్ యూనియన్ రాష్ట్రాలలోని శాసనాలే అమలు జరపబడాలి."

"ఇండియాలోనూ, సంస్థానాలలోనూ కార్మిక, కర్షకోద్యమం సమిష్టిగా నిర్మాణంకావాలి.

"సైన్యాలు కరెన్సీ, ఎక్సైజ్ విషయంలో ఏ సంస్థానానికి ప్రత్యేకత వుండకూడదు. కస్టమ్సు, పరిశ్రమలు, వర్తకం విషయంలోకూడా రాష్ట్రాలతో పాటు సంస్థానాలలో సమైక్యత వుండాలి."

"ఇండియాలోని పౌరులందరికి పూర్తి సివిల్ హక్కులు, ప్రాథమిక స్వత్వాలు నూతన రాజ్యాంగం ప్రకారం వుండాలి. ఈలోగా సంస్థానాలలోను వాటి యూనియన్‌లలోను వున్న వివిధ శాసనాలు అన్నీ రద్దుకావాలి. కార్మిక కర్షక శాసనాలు ఇండియా అంతటికి ఒకేవిధంగా వుండాలి."

హైదరాబాద్ సంస్థానాన్ని గురించి పార్టీ దృక్పథాన్ని వివరిస్తూ, నిజాం నవాబును పదవీభ్రష్టుని చేయడానికి, జాగీర్‌దారీ పద్ధతిని తుడిచిపెట్టడానికి హైదరాబాదు సోషలిస్టుపార్టీ కృషిచేయాలని హెచ్చరిక చేయబడింది. హైదరాబాదును మూడుభాషా ప్రాంతాలుగా విభజించి, ప్రాంతీయ రాష్ట్రాలలో చేర్చాలనికూడా వివరించబడింది. నిజాం ప్రజాసమరం సమాప్తమైనా స్వాతంత్ర్య ఫలం ప్రజలకు నిరాకరింపబడిందని పేర్కొనబడింది.

కాశ్మీర్‌నుగురించికూడా పార్టీవిధానం వివరిస్తూ కాశ్మీరీ రాజరికాన్ని రద్దు చేయాలని, కాశ్మీర్‌లో చేయబడుతున్న అభ్యుదయ [illegible] విషయంలో సంస్థానాలకు కలగజేసుకోకుండా చూడవలసినబాధ్యత ఇండియా ప్రజలమీద వున్నదని ఉద్ఘాటించబడింది. కాశ్మీర్ విభజన ఏవిధంగానూ తగదని, అలాంటి విచ్ఛిన్నకరదారాన్ని అరికట్టాలనికూడా తెలియజేయబడింది.

ఇండియాలోని విదేశ స్థావరాలనుగురించికూడా ఈ తీర్మానంలోనే పార్టీవిధానం వివరించబడింది.

ఇండియాలోని విదేశీయ స్థావరాల ప్రజలు, తమ పాలకులమీద తిరుగుబాటు చేయడం వారి జన్మహక్కు అని రాజ్యాంగ తంత్రానికి ఈ విషయంలో స్థానంలేదని విదేశస్థావరాలలోని తమ సోదర ప్రజానీకానికి సర్వవిధాలా సహాయం చేయడం ఇండియా కర్తవ్యమనికూడా ఈ సందర్భంలో తెలియజేయబడింది.

బొంబాయి, నవంబర్ 6—

వస్త్రోత్పత్తి కంట్రోల్ సంఘంవారు నవంబర్ 3, 4 తేదీలలో ఇక్కడ సమావేశమై తాము విచారణ సాగించవలసిన పద్ధతులనుగురించి సమాలోచించుకున్నారు. వారు ఒక ప్రశ్నావళిని తయారుచేసి, దానిని మిల్లుయజమానుల సంఘాలకు, చేనేతపనివారి ప్రతినిధులకు, ఇతర సంస్థలకు అందజేసి, దానివిషయమై తమతో చర్చించడం నిమిత్తం ఆయా సంస్థల ప్రతినిధులతో ప్రదించడానికి నిర్ణయించుకున్నారు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం
మద్రాసు-హైదరాబాదుల ఒడంబడికల వివరాలు
(మన విలేఖరి)
సికిందరాబాదు, నవంబర్ 6—

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో హైదరాబాదు ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వానికి మధ్య తృప్తికరమైన సమాధానం కుదిరిందని తెలుస్తున్నది. హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వంలో పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రిగా వున్న నవాబ్ జైన్‌యార్ జంగ్‌బహదూర్ ఈమధ్యను తుంగభద్రప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై చర్చకు జరిగిన సమావేశంలోపాల్గొని న్యూఢిల్లీనుండి నేడు ఇక్కడకువచ్చారు. ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్‌ను అభినందిస్తూ తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణంలో హైదరాబాదు మద్రాసుల మధ్య సంతృప్తికరమైన సమాధానంకుదరడానికి ఆయన చాలా తోడ్పడ్డాడని నేను ఇంటర్వ్యూచేయగ చెప్పారు.

హైదరాబాదు పరిస్థితులు ఇదివరలో శాంతంగా లేవు గనక తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం ఒక ఏజన్సీ కంట్రోలు క్రింద జరగాలని మద్రాసు ప్రభుత్వం సూచించినదట. కాని ఢిల్లీలో జరిగిన సమావేశంలో హైదరాబాదు ప్రతినిధులు మాట్లాడుతూ లాయిక్ అలీమంత్రివర్గం చేసిన తప్పులకు తాము బాధ్యులము కాదని అన్నారట.

అయితే ఢిల్లీ సమావేశఫలితంగా తుంగభద్ర ప్రాజెక్టు విషయంలో హైదరాబాదు మద్రాసు ప్రభుత్వాల "చీఫ్" ఇంజనీర్లు సమిష్టిగా వ్యవహరించాలని నిర్ణయం జరిగిందని, ప్రాజెక్టు నిర్మాణం ఏ సున్నంతో జరగాలో, ఏ కాంక్రీటు ఉపయోగించాలో కూడా తీర్మానాలు జరిగినవని తెలుస్తున్నది.

ఇదివరలో ప్రాజెక్టు నిర్మాణానికి "సర్కి" సున్నం ఉపయోగించాలని హైదరాబాదు ప్రభుత్వం సూచించగా, సిమెంటుకాంక్రీట్ చేయాలని మద్రాసు ప్రభుత్వం సూచించింది. ఢిల్లీ నిర్ణయాల ప్రకారం సర్కి సున్నంతో నిర్మాణం జరిగి స్పిల్‌వేస్ సిమెంట్ కాంక్రీట్‌చేయాలని నిర్ణయం జరిగింది మద్రాసు కోరిన మేరకు ప్రాజెక్టు ఎత్తును పెంచడానికి అనువుగా పునాదులు వేయాలని కూడా అంగీకరింపబడింది.

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం
ఢిల్లీతో సంప్రతింపులకు రెవిన్యూమంత్రి శ్రీ వెంకటరావుగారు ప్రయాణం
మద్రాసు, నవంబర్ 6—

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన కొన్ని సమస్యలను గురించి ఢిల్లీలో సమాలోచనలు జరపడానికి రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు రైలులో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

సికిందరాబాదులో ఆంధ్ర ప్రభ విలేఖరి శ్రీ వెంకట్రావుగారిని కలుసుకున్న సందర్భంలో రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావడానికి కనీసం పది పదిహేను సంవత్సరాలైనా పడుతుందని అన్నారు. అయినా ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన పనిముట్లు వగైరాలు లభ్యంకావడాన్నిబట్టి ప్రాజెక్టు నిర్మాణం ఆధారపడివుంటుందని అన్నారు.

చెన్నరాష్ట్రంలో త్వరలోనే ఒకటి రెండు సిమెంటు ఫ్యాక్టరీలు నిర్మాణం కావడానికూడా అవకాశం వున్నదని సూచించారు.

మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలం ఢిల్లీలోనే వున్నారన్న సంగతి పాఠకులకు విదితమే.

తూర్పు కృష్ణా జిల్లా భాషాప్రయుక్త రాష్ట్ర సంస్థాపన సందర్భంలో ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 5 గంటలకు బందరు పురమందిరంలో బహిరంగ సభ జరుగుతుంది.

కాశిం రజ్వీ విచారణ
హైదరాబాద్‌లోనే ఖూనీనేరానికి క్రిమినల్ కోర్టు విచారించడం అత్యంత సంభవం
"(ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) న్యూఢిల్లీ, నవంబర్ 6—

రజాకార్ నాయకుడు సయ్యద్ కాశిం రజ్వీపై ఖూనీనేరానికి మామూలు క్రిమినల్ కోర్టులో కేసుపెట్టుతున్నారని, విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

జాతీయ ముస్లిం పత్రికా సంపాదకుని హత్యను రజ్వీ ప్రోత్సహించాడనే నేరారోపణతో కేసు పెట్టబడుతుందని తెలుస్తున్నది. "ఇమ్‌రోజ్" పత్రికా సంపాదకుడు షోయబుల్లాను రజాకార్లు హత్య చేసిన సంగతి "ఆంధ్ర ప్రభ" పాఠకులకు విదితమే.

వడమర ఇండియాలోని ఒక మిలిటరీ కంటోన్మెంటులో రజ్వీ నిర్బంధింపబడివున్నా, హైదరాబాదు చట్టాలప్రకారమే రజ్వీకేసు విచారణ జరుగుతుందట.

అయితే లాయిక్‌అలీ మంత్రివర్గంమీద పెట్టబడు కేసుల సంగతి ఇంకా ఇదమిత్థమని తేలలేదు.

రజాకార్ల దౌర్జన్యాలను లాయిక్‌అలీ మాత్రమే గాకుండా నిజాంకూడా ప్రోత్సహించాడని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. రజ్వీ ప్రోద్బలంతో నిజాం జారీచేసిన ఉత్తరువులను లాయిక్ అలీ అమలుపరచాడని మరికొంతమంది భావిస్తున్నారు.

నిజాం నవాబును పదభ్రష్టుని చేయడానికిగాని, శిక్షించడానికిగాని తగినంత సాక్ష్యం వున్నదని అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. కాని, ఈ విషయానికి సంబంధించని వ్యవహారాలవలన నిజాం నవాబు పదవీభ్రష్టుడుకాని పరిస్థితి ఎలా ఏర్పడిందో అందరికీ అవగాహనం అవుతూనే వున్నదట.

దీనికితోడు తన అధికారాన్ని నిలబెట్టుకోవాలనే పేరాశతో నిజాం నవాబు సెప్టెంబరు 18 వ తేదీ తరువాతకూడా పాకిస్థాన్‌కు పారిపోవడానికికూడా ప్రయత్నించలేదు. నిజాంను పాకిస్థాన్‌కు తీసుకొనిపోవాలని సిడ్నీకాటన్ తనవిమానాలలో నాలుగు దఫాలు వచ్చాడట. కాని, నిజాం నవాబు మాత్రం దీనికి అంగీకరించలేదట.

సిడ్నీకాటన్ హైదరాబాదుకు తన విమానాలలో దాదాపు 40 దఫాలు వచ్చాడని, అందులో ఇండియా పోలీసు చర్యలు ప్రారంభించిన తరువాత మూడునాలుగు పర్యాయాలు వచ్చాడని, ఒక్కదఫాకు నాలుగువేల పౌనులు ఇస్తామని వాగ్దానాలు జరిగినవట. కాని, నిజాంనుంచి 2,00,000 పౌనులు మాత్రమే సిడ్నీ కాటన్‌కు ముట్టినవనికూడా నమ్మకంగా తెలుస్తున్నది.

రజాకార్ నాయకులు, ప్రోత్సాహకులమీదనే కేసులు పెట్టబడతవని, రజాకార్లు అందరూ ప్రాసిక్యూట్ చేయబడరని కూడా అనుకుంటున్నారు.

హైదరాబాదు-మద్రాసు సరిహద్దులలో కమ్యూనిస్టుల ప్రమాదం హెచ్చుగావున్నదని, వారు కొన్ని పోలీసుస్టేషన్లమీద దాడిచేసి, వశపరచుకొన్నారనికూడా తెలుస్తున్నది.

రజాకార్లలో అనేకమంది సంస్థానంలోని మారుమూల ప్రాంతాలలో తలదాచుకొన్నారు. ఆ ప్రాంతాలకు మార్గసౌకర్యాల్లు లేకపోవడం వలన వారినిగాలించి పట్టుకోవడంకూడా కష్టంగా వున్నది.

రజాకార్ల విడుదల
కేసులు లేకుండా అనుమానంమీద అరెస్టు చేయబడినవారు మాత్రమే
హైదరాబాదు, నవంబర్ 6—

రజాకార్లుగా అనుమానింపబడి, ఏవిధమైన కేసులులేకుండా అరెస్టు చేయబడిన ఖైదీలనందరిని వెంటనే విడుదల చేయవలసిందని హైదరాబాదు మిలిటరీ గవర్నర్ నేటిరాత్రి ఉత్తరువులు జారీచేశాడని ప్రకటింపబడింది. దీనికి సంబంధించిన ఉత్తరువులు జిల్లాలలోని సివిల్ అధికారులకు పంపించబడినవి.

రజాకార్ నాయకులను, ఇతర దోషులను మాత్రమే శిక్షించాలని, అనుమానితులుగా అరెస్టు చేయబడినవారిని శిక్షించరాదని మిలిటరీ గవర్నర్ నిర్ణయించాడట, కనకనే అరెస్టులోవున్న రజాకార్ల కేసులవిచారణ వెంటనేజరగాలని, అమాయకులను విడుదల చేయాలని జిల్లా అధికారులకు సూచించాడు.

ఇండియన్ కరెన్సీ
స్టేట్‌బ్యాంకి తిరిగి జారీచేస్తుందట
హైదరాబాద్, నవంబర్ 6—

నిజాం బ్యాంకిద్వారా సంస్థానంలో ఇండియన్ కరెన్సీ మామూలుగా చెలామణి జరుగుతుందని బ్యాంకి ప్రతినిధి నేడు ప్రకటించారు.

లాయిక్‌అలీ మంత్రివర్గం ఇండియా కరెన్సీ చెలామణి, రవాణాలపై ఇదివరలో జారీచేసిన విధినిషేధాలు, మిలిటరీ గవర్నరు రద్దు చేయడంతో ఈ అవకాశం కలిగిందని అన్నారు.

ఇండియన్ కరెన్సీ ఇవ్వడానికిగాను నాలుగు నెలల కిందట పర్మిట్ పద్ధతి ఏర్పాటు చేయబడింది. కాని ఈ పద్ధతికూడా రద్దుచేయబడి, పర్మిట్లు జారీచేయడానికి ఏర్పాటు చేయబడిన బ్యాంకిలోని ఉపశాఖకూడా మూసివేయబడింది.

నిజాం బ్యాంకి శాలూకు కరాచీలోని ఆఫీసు కూడా త్వరలో మూసివేయడానికి ఆలోచనలు జరుగుతున్నవని తెలుస్తున్నది.

సరకుల రవాణాపై నిషేధాల తొలగింపు
హైదరాబాదునుంచి రవాణాచేయబడు సరకులపై నిజాం ప్రభుత్వం చేసిన విధినిషేధాలు తొలగింపబడినట్లు నేడు హైదరాబాదు వర్తకులకు తెలియజేయబడింది.

హైదరాబాదునుంచి ఎగుమతి చేయబడు సరుకులు నిజాం బ్యాంకిద్వారానే "బుక్" కావాలని ఇదివరలో ఉత్తరువులు జారీచేయబడినవి. ఈ ఉత్తరువు నేడు రద్దుచేయబడింది. సర్‌ఛార్జి వసూలుచేయడానికి అధికారం పొందిన హబీబ్ బ్యాంకిపేరు బ్యాంకిలపేర్ల లిస్టునుంచి తొలగింపబడింది. కనక ఇకనుంచి వర్తకులు తమ సర్‌ఛార్జిని ఆ బ్యాంకిలో డిపాజిట్ చేయవలసిన అవసరంలేదు.

నిజాంవర్తకులు తమ సరకులు తమ పేర్లతోగాని, లేక తమ ఏజెంట్లు, ప్రతినిధుల పేరులతోగాని "బుక్" చేసుకోవచ్చును. అయితే నిర్ణయింపబడిన సర్‌ఛార్జిని స్టేట్‌బ్యాంకులో చెల్లించి, రసీదులు పొందాలి. ఆ రసీదులలోని ఒక దళానాను రైల్వే స్టేషన్‌లోనూ, రెండవది కస్టమ్సుదగ్గర, మూడవది వస్తువులశాఖా కార్యాలయంలోనూ దఖలు చేయవలసి వుంటుంది.

హైదరాబాదులో మిలిటరీ గవర్నర్ పర్యటన
బీదర్, రాయచూర్, గుల్బర్గా జిల్లాలలో
సికిందరాబాదు, నవంబర్ 6—

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురీ బీదర్, గుల్బర్గా, రాయచూర్, మహబూబ్‌నగర్ జిల్లాలలో రెండురోజులపాటు పర్యటనచేసి నేటిరాత్రి ఇక్కడకువచ్చారు. ఈ సందర్భంలో 400 మైళ్లు కారుమీదను, 100 మైళ్లు రైలుమీదను ఆయన పర్యటనచేశారు. ప్రథమంలో అనుకున్నట్లు నిజాం స్పెషల్ రైలుమీద ప్రయాణం చేయలేదు.

మిలిటరీ గవర్నర్‌కు ప్రతిచోట ప్రజలు ఆఖండ స్వాగతం ఇచ్చారు. ఈ సందర్భంలో హిందువులు, ముస్లిములు పోటాపోటీలుకూడా పడ్డారు. 15 చోట్ల సన్మానపత్రాలు ఇవ్వబడినవి. నారాయణపేట వాస్తవ్యులు మిస్టర్ చౌధురికి రజత ఖడ్గాన్ని బహూకరించారు. ఈ జిల్లాలలోని పరిస్థితులు తృప్తికరంగానే వున్నవని ఆయనకు నమ్మకం కలిగింది.

తనను చూడవచ్చిన ప్రజాసమూహాలకు మిస్టర్ చౌధురీ, మిలిటరీ పరిపాలనావిధానాన్ని లక్ష్యాలను స్పష్టపరచారు. సంస్థానంప్రజల భవితవ్య నిర్ణయాలు చేయడానికి తాను నియమింపబడలేదని, శాంతి, భద్రతలు నెలకొల్పడమే తన కర్తవ్యమని, సంస్థాన పరిస్థితులు మామూలు స్థితికి రాగానే, హైదరాబాదు ప్రజలు తమ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకోవలసివుంటుందని వివరించాడు.

హైదరాబాదులోని ప్రస్తుత మిలిటరీ పరిపాలన ఒక పార్టీకి సంబంధించినదికాదని, అన్నివర్గాలను తాము సమదృష్టితో చూస్తున్నామని, సహకరించినవారిని మిత్రులుగాను, వ్యతిరేకించినవారిని శత్రువులుగాను తాము పరిగణించగలమని చెప్పారు. శాంతిస్థాపనలో తమకు అడ్డువచ్చినవారిపై తీవ్రమైన చర్యలు అమలుజరగగలవని హెచ్చరిక చేశారు.

మిస్టర్ చౌధురీ 13 వ తేదీనుంచి తిరిగి తన పర్యటనను ప్రారంభిస్తారు.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు
భావికర్తవ్యాన్నిగురించి వివరణ
(మన విలేఖరి)
సికిందరాబాదు, నవంబరు 5—

నేటి పరిస్థితులలో హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ భావి కర్తవ్యాన్ని గురించి స్టేట్ కాంగ్రెసు ప్రతినిధి నేడు వివరించాడు.

రాజకీయ సమస్యలతోపాటు, స్టేట్ కాంగ్రెసు నిర్మాణ వ్యవహారాలనుకూడా చక్కబరచుకోవలసిన బాధ్యత కాంగ్రెసు నాయకులమీద వున్నదని, ప్రజలకు రాజకీయ స్వాతంత్ర్యాన్ని కలగజేసి, ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాన్ని చేకూర్చవలసిన పూచీకూడా తమమీద వున్నదని అన్నాడు.

తమ భవితవ్యాన్ని నిర్ణయించగల రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలలో వయోజనులందరూ ఓటు చేయడానికి ముందు తగిన రాజకీయ చైతన్యాన్ని కలిగించవలసిన ఆవశ్యకత వున్నది. గనుక ప్రతిగ్రామంలోను రాజకీయ ప్రచారానికిగాను అనేకమంది కాంగ్రెసు ప్రచారకులను ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నదనికూడా చెప్పాడు.

ఏకలక్ష్యంతో, ఒకే దృక్పథంతో సుశిక్షితులైన ప్రచారకులతో కూడిన ఆర్గనైజేషన్‌ద్వారా పై కార్యక్రమం అమలుజరపవలసి వున్నదని, అందువల్లనే స్టేట్‌కాంగ్రెసు తన కర్తవ్యాన్ని గుర్తించి వ్యవహరిస్తున్నదనికూడా ఉద్ఘాటించాడు.

నిజాం ప్రజాసమరంలో పాల్గొనని స్టేట్ కాంగ్రెసుకమిటీ ప్రతినిధులు ఒక ఏడాదివరకు కాంగ్రెస్‌లో ఏ ఉన్నతపదవికి ఎన్నుకోబడరాదనే కార్యనిర్వాహకవర్గం చేసిన నిర్ణయం సముచితమేనని స్టేట్ కాంగ్రెసు కార్యదర్శి నేడొక ప్రకటన చేశాడు. కాంగ్రెసు ఉద్యమాన్ని పునరుత్తేజం చేయడానికి ఈ చర్య తీసుకోబడిందని పేర్కొన్నాడు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌కమిటీ ప్రతినిధులు 15,000. కార్యవర్గంచేసిన పై నిర్ణయం దాదాపు 500 మంది ప్రతినిధులకుమాత్రమే వర్తిస్తుంది.

సత్యాగ్రహోద్యమంలో అరెస్టు చేయబడిన స్టేట్ కాంగ్రెసు ప్రచారకులు, నాయకులు విడుదల చేయబడ్డారు. అయినప్పటికీ అరెస్టుచేయబడిన వారిలో ఇంకా 300 లేక 400 మంది జైళ్ళలో వున్నారు వారి విడుదలను గురించికూడా డాక్టర్ జి. ఎస్. మేల్కోటే మిలిటరీ పరిపాలకులవద్దకు రాయబారం వెళుతున్నారని తెలుస్తున్నది.

1 వ పేజీ తరువాయి

పండిట్ నెహ్రూ
హుస్సేన్, పాకిస్థాన్ రాయబారి మిస్టర్ అబ్దుర్ సత్తార్ ప్రభృతులు వీడ్కోలిచ్చారు.

ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా పండిట్ నెహ్రూ గౌరవార్థం నిన్నరాత్రి కైరోలోని మహమ్మద్ అలీక్లబ్‌లో విందుచేశారు. ఈ విందుకు ప్రస్తుతం ఇక్కడ సమావేశమౌతున్న అరబ్బీరాజ్యాల ప్రతినిధివర్గాల నాయకులు కూడా హాజరైనారు.

నిన్న తనకు ఉపిరిసలపనంతటి కార్యక్రమం వున్నప్పటికీ పండిట్ నెహ్రూ మధ్యాహ్నం భోజనానంతరం సెలవుచేసుకొని కైరోనగర పరిసరాలలో 15 మైళ్ళవరకు పర్యటనంచేసి, స్ఫింక్స్, పిరమిడ్లు మున్నగు ప్రాచీన శిల్పదృశ్యాలను సందర్శించి వచ్చారు. ఆ ప్రాంతంలో భూగర్భంలో మూతపడివున్న ప్రాచీన వస్తువిశేషాలను పరిశీలించే నిమిత్తం పరిశోధకులు త్రవ్విస్తున్నచోట్లను ఆయన ఆసక్తితో తిలకించారు.

ప్రాక్, పశ్చిమ ప్రపంచాల సమన్వయ కృషి
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ యూరప్ పర్యటన సమీక్ష
లండన్, నవంబర్ 6—

యూరప్‌లో గడిపిన నెల్లాళ్ళలోను తాను జరిపిన సంప్రతింపులలోనేమి, ఇచ్చిన ఉపన్యాసాలలోనేమి పండిట్ నెహ్రూ అనన్యసామాన్యమైన ప్రతిభను ప్రదర్శించి ప్రపంచం దృష్టియావత్తు నవభారతావనిపై కేంద్రీకృతమయేటట్లు చేశారు. పండిట్ నెహ్రూ అత్యంత ప్రముఖపాత్ర వహించిన కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం జరిగిన లండన్‌లో అభిజ్ఞ వర్గాలలో నేమి, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లి సమావేశ చరిత్రలోనే అపూర్వమైన అవకాశమిచ్చి ఆయన గంభీరోపన్యాసాన్ని విన్న పారిస్‌లోని ఉన్నతరాజకీయ వర్గాలలోనేమి నేడు సర్వత్రా ఇదే అభిప్రాయం వినబడుతున్నది. మిత్రరాజ్య సమితిలో చేసిన ఉపన్యాసంతో పండిట్ నెహ్రూ ప్రతిభావిశేషాలు ప్రసరించడానికి పూర్తిగా తేటతెల్లమైనవి.

నవ ఆసియా శాంతియుతంగా అభ్యుదయం పొందేనిమిత్తం అనేక ఆసియాదేశాలు ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక సమస్యల పరిష్కారం విషయంలో ఇండియా నాయకత్వం కొరకు ఆతురతతో ఎదురుచూస్తూవుండడం చూచి పారిస్‌లోని రాజకీయ వర్గాలవారు మిక్కిలి హర్షిస్తున్నారు.

అఖిల ఆసియా మహాసభ ద్వితీయ సమావేశాన్ని జరిపించే తలంపుతో పండిట్ నెహ్రూ ఆసియారాజ్యాల విదేశాంగ మంత్రులతో జరిపిన సంప్రతింపులు రాజకీయ విజ్ఞులలో కొత్త భావాలు, కొత్త ఆశలు రేకెత్తడానికి కారణమైనవి.

పండిట్ నెహ్రూ తన ప్రతిభావిశేషాన్ని చక్కగా ప్రదర్శించి ప్రపంచ దృష్టియావత్తు నవ ఆసియా సమస్యలపై కేంద్రీకృతమయేటట్లు చేశారు గనక ఈసారి ఆసియారాజ్యాల సమస్యలను అఖిల ఆసియా మహాసభ ద్వితీయ సమావేశపు ఎజెండాలో పేర్కొని, చర్చించి, తత్ఫలితంగా తేలిన పరిష్కారమార్గాలను గురించి మిత్రరాజ్యసమితి ప్రత్యేక ఉపసంఘాలకుగాని, నేరుగా మిత్రరాజ్య సమితికేగాని శిఫార్సులు చేయడానికి కృషిజరగగలదని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

ప్రాక్, పశ్చిమ ప్రపంచరాజ్యాలవారు ఒకరి అభిప్రాయాలను ఒకరు చక్కగా తెలుసుకోగలగడానికి పండిట్ నెహ్రూ విశేషంగా కృషిచేశారు.

ఆయన ఈసందర్భంలో బ్రిటన్, డొమినియన్లు, అమెరికా, సోవియెట్ యూనియన్, ఫ్రాన్సు, ఇంకా ఇతర యూరోపియన్ రాజ్యాల నాయకులను, సమీప, మధ్య, దూరప్రాచ్యాలలోని దాదాపు 20 రాజ్యాల నాయకులను కలుసుకొని వివిధ సమస్యలను గురించి చర్చించారు.

ఈ చర్చలన్నీ పూర్తిగా ఏకాంతికంగా జరిగినప్పటికీ వీటి ఫలితంగా ప్రపంచ రాజకీయ రంగంలో ఇండియా ప్రతిష్ఠ విశేషంగా పెంపొందిందని ఘంటాపథంగా చెప్పవచ్చునని ఇచ్చటి పరిశీలకవర్గాలవారు విశదం చేస్తున్నారు.

లండన్‌లో జరిగిన సమావేశం ఫలితంగా నవభారత నాయకుని ప్రజ్ఞావిశేషాలను స్వయంగా తెలుసుకోవడానికి కామన్‌వెల్తు రాజ్యాల నాయకులకు మంచి అవకాశం లభించింది.

ఇష్టాగోష్ఠి సంప్రతింపులలో వీరు కామన్‌వెల్తుతో సహకరించడం విషయమై ఇండియా నిశ్చితాభిప్రాయాన్ని గురించి ఆయనతో మనస్ఫూర్తిగా చర్చించారుకూడా.

ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా రూపొందాలని కృత నిశ్చయంతో వున్నప్పటికీ, అది దాని నూతన ప్రతిపత్తికి భంగంలేకుండా కామన్‌వెల్తుతో ఎప్పటివలె సహకరిస్తూ వుండడానికి అనువుగా కామన్‌వెల్తు నాయకులు చేసిన అనేకవిధములైన సూచనలను పండిట్ నెహ్రూ తనతో ఇండియాకు తీసుకువెళుతున్నాడని తెలుస్తున్నది.

ఇంతవరకు జరిగిన చర్చలపై పండిట్ నెహ్రూగాని, ఇతరరాజ్యాల నాయకులుగాని ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు. ఇండియా అవలంబించవలసిన విధానాలనన్నిటిని నిశ్చయించే అధికారం ఒక్క ఇండియా రాజ్యాంగ పరిషత్తుకేకలదు. గనుక, రాజ్యాంగ పరిషత్తు కామన్‌వెల్తుతోటి ఇండియా భావి సంబంధ బాంధవ్యాలను గురించి నిశ్చయించేసందర్భంలో ఈ సూచనలు ఉపయోగపడగలవని ఇక్కడి రాజకీయవర్గాలలో భావిస్తున్నారు.

మిత్రరాజ్యసమితిలో నెహ్రూ ఉపన్యాసం
ఆసియా రాజ్యాల పలుకుబడి ఇతోధికంకాగల సూచనలు
పారిస్, నవంబర్ 4—

నిన్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ చేసిన గంభీరోపన్యాసంతో ప్రపంచం దృష్టి యావత్తు ఆయన యూరప్ ఆగమనంపై కేంద్రీకృతమైందని, దీనితో మిత్రరాజ్యసమితి ఉపసంఘాలలో ఆసియాదేశాల పలుకుబడి ప్రబలతరం కాగలదని ఇచ్చటి రాజకీయవర్గాలలో విశ్వసిస్తున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు:

పండిట్ నెహ్రూ పారిస్‌లో వారం రోజులపాటు ప్రపంచ నాయకులను, ముఖ్యంగా ఆసియా రాజ్యాల విదేశాంగ మంత్రులను కలుసుకొంటూ సంప్రతింపులను జరిపిన పిమ్మట మిత్రరాజ్య సమితిలో ఉపన్యసించాడు.

ఈ సంప్రతింపుల ఫలితంగా ఇండియాకు, ఇతర ఆసియా రాజ్యాలకు మధ్యగల సన్నిహిత సంబంధ బాంధవ్యాలు మరింత పెంపొందగలవనడాని కెట్టి సందేహంలేదు.

అగ్రరాజ్యాలు పరస్పర విరుద్ధ కూటాలుగా ఏర్పడడం పండిట్ నెహ్రూ ఎంతమాత్రం హర్షించబోడన్న విషయం అందరకు తెలిసినదే. అయినా, ఆసియారాజ్యాల నాయకులు జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఆసియా రాజ్యాలన్నీ కలిసి కృషిచేసిననాడు అవి మిత్రరాజ్యసమితిలో నిస్సందేహంగా ఇతోధికమైన పలుకుబడిని సంపాదించ వచ్చునని ప్రాచ్య ప్రపంచ దేశాలు విశ్వసిస్తున్నట్టు విశదమౌతున్నది.

విభేదాలను పెట్టుకొని వివిధ వర్గాలుగా ఏర్పడడంవల్ల కలిగే నష్టాన్ని వీరు గుర్తించకపోలేదు. అయితే, ఈ సందర్భంలో ఇటీవల అంతర్జాతీయ న్యాయస్థానానికి జరిగిన ఎన్నికల విషయం పేర్కొంటున్నారు: అంతర్జాతీయ న్యాయస్థానంలో ఆసియా దేశాలన్నింటికి కలిసి ఒక్క దేశానికి మాత్రమే ప్రాతినిధ్యంవుండగా, యూరప్ ఖండ రాజ్యాలకు విపరీతమైన ప్రాతినిధ్యంకలిగించారు.

ఆసియా రాజ్యాల ప్రతినిధుల దృష్టిలో అంతర్జాతీయ సహకారాన్ని సాధించేనిమిత్తం ఏర్పడిన పాన్ అమెరికన్ యూనియన్, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలయూనియన్‌వంటి సంస్థలకు ప్రత్యేక ప్రాధాన్య మిచ్చినట్టు తెలుస్తున్నది.

బుడమేరు వరదలు
గన్నవరం, గుడివాడ తాలూకాలకు విపరీతనష్టం
విజయవాడ, నవంబర్ 6—

బుడమేరు వరదలవలన కృష్ణాజిల్లా గన్నవరం గుడివాడ తాలూకాలలోని తరిగొప్పుల, వేంపాడు, నాగంటిపాడు, పెదిపాడు, గొయ్యూరపాడు, లంకపల్లి, పొంగ్రంపాడు, అముదాలపల్లి, మోపర్రు, లింగాల, నందివాడ, చేకూరిపాడు, పుట్టగుంట, కుదరవల్లి, కురికి, కుమ్మలపల్లి, అరిపిరాల, కొరిపిరాల, రుద్రపాక, పోలుకొండ, తొన్నపాడు గ్రామములలో గొడ్లు మేత మేయుటకు అవకాశంలేకుండా, నిలుచుటకు తావులేకుండా జలమయమయినవని కొన్నిచోట్ల గడ్డివాములు కొట్టుకొనిపోయినవని సాగుఅయిన భూములు చాలావరకు నష్టమైనవని ముఖ్యంగా కవులుదార్లు చాలా నష్టపడ్డారని ఏలూరునుండి గుడివాడకు వచ్చుబస్సులు సుమారు 4 రోజులనుండి ఆగిపోయినవని వార్తలు వచ్చుచున్నవి.

ఇండియా-అమెరికాలు
(1 వ పేజీ తరువాయి)

పాలను గురించి ప్రస్తావించి డాక్టర్ అనుప్‌సింగ్ ఇలా అన్నారు:

"అధికారులు చేస్తున్న కృషికి అనధికారుల ప్రయత్నాలు తోడ్పడాలి. ఇండియా రాయబారి కార్యాలయంవారు సాగిస్తున్న ప్రచారంకంటె, అనధికారప్రముఖులు ఇండియాలోవున్న వివిధ శక్తులను గురించి అమెరికన్ ప్రజలకు చక్కగా నచ్చచెప్పగలరు. ఈ సందర్భంలో డాక్టర్ అనుప్‌సింగ్, సర్ రాధాకృష్ణ, ప్రభృతి ప్రముఖులు వచ్చినప్పుడు చేసిన ప్రచారంవల్ల కలిగిన సత్ఫలితాలను వివరించారు. అయన ఇంకా ఇలా అన్నారు:

"ఇప్పుడు అమెరికాలో 1500 మంది భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరు తమ సత్ప్రవర్తనవల్ల అమెరికాలో సదభిప్రాయాన్ని కలిగించారు. పండిట్ నెహ్రూ, తీరికచేసుకుని ఒక్కసారి అమెరికాకు వెడితే అందువల్ల ఎంతో మేలు జరుగగలదు.

అమెరికా సమస్యలను విశాలహృదయంతో అర్థంచేసుకోవడానికి ప్రయత్నించ వలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ డాక్టర్ అనూప్‌సింగ్ ఇలా అన్నారు.

"అమెరికనులు మన సమస్యలను సరిగా అర్థంచేసుకోకపోతే మనం చికాకుపడకూడదు. ఎంతమంది భారతీయులకు అమెరికా అంతే పూర్తిగా తెలుసును? ఎంతమంది నిరాధారమైన దుర్వ్యవహారాలకు పూనుకున్నారు? ఎంతమందికి, అమెరికా అంతే ఏవో అభిప్రాయాలు ముందే ఏర్పడివున్నవి? అని తమలో తాము ప్రశ్నించుకోవాలి. ఇండియాలో విద్యావంతులవలెకాకుండా, అమెరికనులు, వివక్షిత విపత్కర పరిస్థితులలో రాజకీయ సమస్యలను గురించి మాత్రమే తెలుసుకోవడానికి కుతూహలం పడుతున్న సంగతిని గుర్తించవలసి వున్నది. అమెరికన్ సమస్యలను మనం విశాలదృక్పథంతో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినచో వారు కూడా మనతో సహకరించకపోరని నా విశ్వాసం. ఆర్థిక సాంఘిక, రాజకీయ రంగాలలో ఇండియా సాధించిన అభ్యున్నతినిబట్టి, ఈ ఉభయదేశాల మధ్య భవిష్యత్తులో నెలకొనదగు సంబంధాలు నిర్ణయింపబడగలవని నా విశ్వాసం. నాకు తెలిసినంతవరకు, అమెరికనులు విశాలమనస్కతతో, సహేతుకంగా వ్యవహరించగలరని, ఒకరినొకరు అర్థం చేసుకోవడం ద్వారా ఇతరదేశాలతో తమ సంబంధాలను మార్చుకోవడానికి అంగీకరించగలవారు."

కొన్ని ప్రశ్నలకు జవాబిస్తూ, డాక్టర్ అనుప్‌సింగ్, అమెరికాకు కొందరు వక్తలను పంపించి, అమెరికా విశ్వవిద్యాలయాలలో ఇండియానుగురించి ఉపన్యాసాలు ఇప్పించడానికివీలు చేకూర్చడం మంచిదనే సూచనకు తాను సుముఖుడనని, పత్రికా రచయితలు అమెరికాకు వెళుతూ వుండడమే కాకుండా, అమెరికా పత్రికలలో ఇండియానుగురించి వ్యాసాలు వ్రాయడం మంచిదని సూచించాడు.

ఫ్రెంచిఇండియాలో ఎన్నికలు

ఇండియా ప్రభుత్వానికి కాన్సల్ జనరల్ నివేదిక

పుదుచ్చేరి, నవంబర్ 5—

దక్షిణాది ఫ్రెంచి స్థావరాలలో ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికలనుగురించి, పుదుచ్చేరిలోని ఇండియా కాన్సల్ జనరల్ మిస్టర్ సీదాలీ బేగ్, ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖవారికి నివేదిక పంపినట్టు తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ ఇండియాకు తిరిగివచ్చిన తరువాత ఇండియా ప్రభుత్వం ఈ వ్యవహారానికి సంబంధించినంతవరకు తాను అవలంబించవలసిన విధానాన్ని నిర్ణయించుకోగలదని తెలుస్తున్నది.

ఫ్రెంచి ఇండియా గవర్నర్ మాన్ బేరన్ రేపు మాహేనుంచి ఇక్కడకు వస్తున్నాడు.

ముష్యూర్ లియాన్ సూచనలు

ఫ్రెంచి ఇండియా ప్రతినిధుల అసెంబ్లీలో కాంగ్రెసువర్గం ప్రధాన కార్యదర్శి ముష్యూర్ లియాన్ సెయింట్ జీన్ నేడు ఒక ప్రకటన చేస్తూ, ఇండియాలో ఫ్రెంచి స్థావరాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని కొందరు చేస్తున్న ఆందోళన, ఇండియన్ యూనియన్ బలపడిననాడే దానిలో చేరాలని వారు చేస్తున్నవాదం ఎంత అర్థరహితమైనదో వివరించాడు.

ముష్యూర్ జీన్ ఇలా ప్రకటిస్తున్నాడు: "1948 జూన్ 24 వ తేదీని ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య జరిగిన ఒడంబడికలో మునిసిపల్ కౌన్సిళ్ళు పునరుద్ధరణ ప్రమేయమేలేదు. రెఫరెండం జరపడంవల్లనే ప్రజలు అభిమతం వ్యక్తం కాగలదు. ఈ రెఫరెండం జరగవలసిన పద్ధతి, తేదీ, మున్నగు వివరాలను ఈ సంప్రతింపులు చిత్తశుద్ధితో స్వేచ్ఛగా జరిగేటట్టు నిర్ణయించవలసి వున్నది.

ముష్యూర్ జీన్ ఇంకా ఇలా అన్నాడు: "ఫ్రెంచి ఇండియా స్వతంత్ర భారతదేశంతో పూర్తిగా కలిసిపోవాలని, అంతకుముందు ఈ మార్పులు జరగడానికి కొంతకాలపరిమితిని నిర్ణయించవలసి వున్నదని ఫ్రెంచి ఇండియాలోని కాంగ్రెసువాదులందరు అభిప్రాయపడుతున్నారు జాతి దృష్ట్యా, సాంఘికంగా, ఆర్థికంగా ఈ ప్రాంతాలన్నీ ఇండియాపై పూర్తిగా ఆధారపడివున్నవి. భౌగోళికరీత్యా అవి ఇండియాలో ఒక అంతర్భాగంగా పరిగణింపబడదగినవి.

పరిస్థితులు ఇప్పటి కింకా మనచేయి జారిపోలేదు. మనకు అనుకూలంగా వుండే షరతులు ఏమిటో మనం తెలియపరచవచ్చును. ఢిల్లీలో వుండేవారందరికి ఫ్రాన్సువల్ల ఎలాంటి సద్భావం వున్నదో, మనపట్లకూడా అలాంటి సద్భావమే వున్నది. అందువల్ల ఈ రెండు ప్రాంతాల సమ్మేళనాన్ని నెమ్మదిగా, ఉభయులకు సంతృప్తికరంగా క్రమేపీ జరిగే ఏర్పాట్లు చేసుకోవచ్చును. అన్ని వర్గాలకు చెందిన హక్కులను— వారిసంఖ్య ఎంతస్వల్పమైనదైనా— తప్పక గౌరవించవలసిందే. ఎవ్వరికి ఏవిధమైన ప్రయాస కలగకుండా రాజకీయంగా రానున్న ఈ కొత్త మార్పులు అమలుజరగవలసి వున్నవి. ఈ మార్పులన్నీ అమలుజరగడానికి ప్రభుత్వమూ, ప్రజలూ ఈ మార్పులకు అలవడడానికి, అందరి హక్కులు పూర్తిగా సంరక్షింపబడడానికి అయిదు లగాయతు ముప్పై సంవత్సరాలవరకు పట్టవచ్చును."

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

కందిపప్పు, మినపప్పు సరఫరాకు టెండర్లు

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే గ్రెయిన్‌షాపులకు కందిపప్పును మినపపప్పును సరఫరా చేయడానికి వేర్వేరుగా టెండర్లు పంపవచ్చును టెండర్లను సీల్డ్ కవర్లలోవుంచి, ఈ క్రింద సూచించిన రీతిగా సూపర్‌స్క్రైబ్ చేసి, 18-11-48 వ మధ్యాహ్నం 3 గంటలలోపున చేరునట్లు పంపితే డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్‌షాప్స్) వాటిని స్వీకరిస్తారు.

సరకు	టెండర్‌పై సూపర్ స్క్రైబ్ చేయవలసిన విధం
కందిపప్పు	జి. ఎస్/ఓ. ఆర్/టి. డి ఎం. ఎ. ఎస్/VII టెండర్ కందిపప్పుకొఱకు.
మినపపప్పు	జి ఎస్/ఓ. ఆర్/101/VII టెండర్ మినపపప్పుకొఱకు.

ఒక్కొక్క సరకుకు ప్రత్యేకంగావున్న టెండర్ ఫారములనే ఉపయోగించాలి. టెండర్ ఫారము ఖరీదు రు. 1/- (ఈ సొమ్ము వాపస్ చేయబడదు). ఈ సొమ్మును మనియార్డర్‌ద్వారా లేక పోస్టల్ ఆర్డర్‌ద్వారా మద్రాసు, పార్క్ టౌన్‌లోని ఈ రైల్వే పేమాస్టరు అండ్ కాషియర్‌కు అందజేయాలి.

ఈ సొమ్ము వేరుగానే టెండర్ ఫారమును, సరకు సరఫరా చేయవలసిన షరతులతో సహా పేమాస్టర్ అండ్ కాషియర్ పంపుతారు.

మద్రాసు, 4-11-1948 — డిప్యూటీ జనరల్ మేనేజర్, (గ్రెయిన్ షాప్స్).

ఈ క్రింది సరకులకు సోల్ ఏజెన్సీలు లభిస్తాయి.

5 మరియు 3 వాల్వులుగల ఆధునికమైన రేడియోలు, రోడ్‌స్టరు అండ్ స్పోర్ట్స్ సైకిల్స్, ఎక్స్ ఆర్మీ బ్లాంకెట్స్, రేజర్ బ్లేడ్స్, సూయింగ్ మెషీన్లు, డీసెల్ ఇంజన్లు, ఎలెక్ట్రిక్ మోటార్లు, చైనా, గ్లాసువేర్, ఎనామెల్‌వేర్ సామగ్రి, కట్లరీ, ఇంకా ఉపయోగపడే రకాల వస్తువులు కేటలాగుకై ఎయిర్ మెయిల్‌లో లేఖ వ్రాయండి.

Quilliam Products, 16, Waldegrave Park, Twickenham, Middlesex, England.

డచ్‌వారికి పండిట్ నెహ్రూ హెచ్చరిక: ఇండొనీసియా రిపబ్లికన్ ప్రభుత్వం కృతజ్ఞత

బటేవియా, నవంబర్ 5—

డచ్‌వారితో సాగిస్తున్న తన సమరంలో ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు ఇండియా తోడ్పాటు అవసరమని. ప్రస్తుతం ఇండొనీసియాలోని విషమపరిస్థితిని గురించి, ప్రపంచ రాజ్యాలను హెచ్చరించినందుకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు కృతజ్ఞులమని ఒక రిపబ్లిక్ ప్రతినిధి నేడు అన్నాడు.

పారిస్‌లో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సభలో మాట్లాడుతూ ఇండొనీసియాలో ఏ కలోనియల్ రాజ్యంగాని కొత్త దురాక్రమణ చర్యలకు పూనుకొనేపక్షంలో ఇండియాలోను, ప్రపంచంలోనుకూడా తీవ్రతర పరిణామాలు ఏర్పడగలవని పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరికను ఈ ప్రతినిధి పేర్కొన్నాడు.

"డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ శాంతి పరిష్కారాన్ని ఆశించే ఇప్పుడే రిపబ్లిక్ నాయకులతో సంప్రతిస్తున్నాడని కూడా ప్రపంచం గమనించాలి"అని ఒక డచ్ ప్రతినిధి అన్నాడు.

జావా: కమ్యూనిస్టుల విప్లవం తిరిగి ప్రజ్వలించిందా?

మాదియన్ నగరంపై మరల పెద్దముట్టడి కొనసాగుతున్నదని డచ్‌వారి కథనం

బటేవియా, నవంబర్ 5—

తూర్పు జావాలోని ఒక గ్రామాన్ని వశపరుచుకొన్న పిమ్మట 3,000 మంది కమ్యూనిస్టు విప్లవకారులు నేడు విప్లవ కేంద్రమైన మాదియన్ వైపుగా పురోగమిస్తున్నారని ఇక్కడి డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

రిపబ్లికనుల విప్లవకారులు తిరిగి వశపరుచుకొన్న గ్రామం దీనిబోకుకు నాలుగుమైళ్ళదూరంలోని సారంగన్ విమానాశ్రయం నుంచి మాదియన్‌కు యుద్ధసామగ్రి చేరవేయడానికి సన్నాహాలు చేస్తున్నారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

జావా దక్షిణ కోస్తాలోని పాట్జితాన్‌కు 10,000 అడుగులఎత్తునగల లావో అగ్నిపర్వతానికి మధ్యవున్న అడవులనుంచి కమ్యూనిస్టు విప్లవకారులు చర్యలు జరుపుతున్నారని కూడా డచ్ సైనిక కార్యాలయం తన ప్రకటనలో సూచించింది.

కమ్యూనిస్టులనుంచి రిపబ్లికనులు ఇటీవల తిరిగి వశపరచుకొన్న మాదియన్, బొలోరా జిల్లాలలో ఆహారధాన్యాల కరువు ఎక్కువగా వున్నదట.

సుమత్రా వాయవ్యభాగంలోని రిపబ్లిక్ ప్రతినిధి స్థానిక సేనాని మహబెబెద్‌ను తిరిగి పిలిపించివేయవలసిందనీ, తన్మూలంగా రక్తపాతం వారించవలసిందనీ డాక్టర్ హట్టాకు ఒక విజ్ఞాపన చేశారు.

ఉత్తర సుమత్రాలోని చైనీస్ బందిపోటు దొంగలు తమకు "వస్తువులు" చెల్లించరనే సాకుపైన సింగపూర్‌నుంచి వచ్చేనావలను వశపరచుకొంటున్నారని కూడా డచ్‌వారు తమ ప్రకటనలో అన్నారు.

స్టిక్కర్‌కు సోకర్నో విందు విరమణ

బటేవియా, నవంబర్ 5—

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ గౌరవార్థం ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ డాక్టర్ సోకర్నో నేటిరాత్రి తలపెట్టిన విందు రద్దుచెయ్యబడినదనీ, డాక్టర్ స్టిక్కర్ బటేవియాకు రేపు తిరిగి వస్తున్నాడనీ ఒక డచ్ ప్రతినిధి అన్నాడు.

జోగ్జకార్తానుంచి వేరు వచ్చినవార్త ఇదొక్కటే.

డచ్ రిపబ్లికన్ సంభాషణలు

పునఃప్రారంభమయ్యే అవకాశాలు తక్కువ

బటేవియా, నవంబర్ 6—

డచ్ ఇండొనీసియన్ సంభాషణలు పునఃప్రారంభం కాగల అవకాశాలు మిక్కిలి తక్కువగా కనిపిస్తున్నవి అని ఇండొనీసియన్ రిపబ్లికన్ న్యూస్ ఏజన్సీ "అంటారా" ప్రకటించింది.

డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్ రెండు రోజులుగా రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హట్టాతో సంప్రతించి, విమానంలో వేరు తిరిగి బటేవియాకు వెళ్లిపోతున్నారు.

తూర్పు పాకిస్థాన్‌లో పేపర్‌మిల్లు స్థాపనయత్నం

కరాచీ, నవంబర్ 5—

పాకిస్థాన్ ప్రభుత్వంవారు తూర్పు పాకిస్థాన్‌లో పేపర్‌మిల్లు స్థాపన సందర్భంలో స్వీడిష్, కెనేడియన్ ఇంజనీర్లతో కరాచీలో సంప్రతింపులు ముగించినారు. ఒక కోటి 50 లక్షల రూపాయలు పెట్టుబడితో ఈ మిల్లు స్థాపించబడుతుంది. ఈ మిల్లులో నూటికి 51 వాటాలు పాకిస్థాన్ పౌరులకు, తక్కిన వాటాలు ఇతరదేశాల పెట్టుబడిదార్లకు లభిస్తాయి.

కొత్త ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టుల కోరిక

ఫ్రెంచి ఇండియాలో కమ్యూనిస్టుపార్టీ అక్టోబర్ 24 వ తేదీని జరిగిన మునిసిపల్ ఎన్నికలను రద్దుచేసి కొత్త ఎన్నికలు జరపాలని నేడు ఒక ప్రకటన చేసింది.

ఈ ఎన్నికల సందర్భంలో రౌడీ చర్యలు జరిగినందున ఇవి ప్రజాస్వామిక వాతావరణంలో జరగలేదని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

మరి రెండుమాసాలు పోయిన తరువాత అనాటివరకు సవరించబడిన ఎన్నికల జాబితాతో కొత్త ఎన్నికలు ఇతరుల జోక్యం, పోలీసుల పక్షపాతం వగైరా ఏమీ లేకుండా జరగవలసిందని కూడా కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

ఇజ్రాయల్‌కు ఆయుధాలు

రష్యా ఆమోదంతో చెకొస్లొవాకియా రహస్యంగా విమానాలపై పంపుతున్నదా?

పారిస్, నవంబర్ 5—

చెకొస్లొవాకియానుంచి ఇజ్రాయిల్ ప్రభుత్వానికి ఆయుధాలు రహస్యంగా విమానాలద్వారా చేరుతున్నవని, పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక యూదు వైమానికుడు నేడు ఇక్కడ వెల్లడించాడు.

ఈ వైమానికునితో తాము ఇంటర్వ్యూ జరిపి అతనినుంచి లిఖితపూర్వక వాఙ్మూలం తీసుకొని, దానిని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకికి అందజేశామని ఇద్దరు అమెరికన్ వైమానికులు తెలుపుతున్నారు.

కొంతకాలంగా రహస్యమార్గంగుండా ఇజ్రాయిల్ వైమానికులు చెకొస్లొవాకియానుంచి పాలస్తీనాకు యుద్ధసామగ్రిని చేరవేస్తున్నారని, రష్యా దీనికి సమ్మతించిందనీ ఈ వైమానికుడు అన్నాడు.

ప్రతీకార చర్యలు సంభవించగలవనే ఈ వైమానికుని పేరు గోప్యంగా వుంచబడుతూవుంది.

ఈ ఆయుధాల సరఫరాలో ప్రముఖ రష్యన్ ఉద్యోగులున్నారనీ, 200 మంది వైమానికులు అందులో చాలమంది అమెరికనులు ఇజ్రాయిల్ వైమానిక దళాలు పనిచేస్తున్నారట.

వేర్వేరు ప్రతినిధి వర్గాలకు చేరుతున్న వర్తమానాలు ఇజ్రాయిల్ వైమానికుని కథనాన్ని ధృవపరిచాయని అమెరికన్ విలేఖరులు అంటున్నారు

బ్రిటిష్ ప్రతినిధులు ఈ విషయాన్ని డాక్టర్ రాల్ఫ్‌బంకికి సూచించారటకూడా.

పరమాణుశక్తిపై ఇంకా పరిశోధనలు:

అమెరికన్ శాస్త్రవేత్తలు సరికొత్తవిషయాలు కనిపెట్టారట

డెస్ మోయిన్స్ (అయోవా), నవంబర్ 5—

అమెరికన్ పరమాణుశక్తి వినియోగ సంఘం అధ్యక్షుడు డేవిడ్ లిలియన్‌తాల్ పరమాణుశక్తి వినియోగంలో ముఖ్యమైన సరికొత్త విషయాల్ని అమెరికన్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారని బహిరంగపరిచాడు. అయోవా స్టేట్ కాలేజీలో పరమాణుశక్తి వినియోగానికి పనికిరాగల కొన్ని వస్తువులను గురించి ముఖ్యమైన పరిశోధనలు జరుగుతున్నాయనీ, పరమాణుశక్తిలో అమెరికా అగ్రస్థానంలో వుండడానికై జరుగుతున్న ప్రయత్నాలలో ఈ పరిశోధనలు ఒకభాగం మాత్రమే ననీ అన్నాడు.

యాటంబాంబుల విషయంలో నేకాక, పరమాణుశక్తిని వ్యవసాయంపనులు మున్నగువాటికై ఉపయోగించుకొనడంలో కూడా అమెరికాకే పైచెయ్యి వుండాలని మన అభిమతమనీ లిలియన్‌తాల్ అన్నాడు.

అంతర్జాతీయ న్యాయ సంఘ సభ్యుడుగా సర్ బి. ఎన్. రావు ఎన్నిక

న్యూఢిల్లీ, నవంబర్ 5—

సర్ బెనెగల్ నరసింహారావుగారిని అంతర్జాతీయ న్యాయ సంఘంలోనికి సభ్యుడుగా మిత్రరాజ్య సమితి ఎన్నుకున్నది. ఈ సందర్భంలో వోటింగ్ జరిగినప్పుడు ఇండియాకు తృతీయస్థానం వచ్చినది. మొత్తం 15 స్థానాలు ఖాళీపడివున్నవి. ఇండియాకు 45 వోట్లు, చైనాకు 48 వోట్లు, బ్రెజిల్‌కు 48 వోట్లు వచ్చినవి.

ట్రూమన్‌కు ఘనస్వాగతం

వాషింగ్టన్ పౌరుల సమధికోత్సాహం

వాషింగ్టన్, నవంబర్ 5—

ప్రెసిడెంటు ట్రూమన్ నేడు స్వస్థలంనుంచి తిరిగి వచ్చినప్పుడు వాషింగ్టన్ పౌరులు ఘనస్వాగత మిచ్చారు. ప్రెసిడెంటు ట్రూమన్ వారికి కృతజ్ఞత తెలుపుతు ప్రస్తుతంలో ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అమెరికన్ ప్రజలు తమ శాయశక్తులా ప్రయత్నించగల రన్నాడు.

ఎన్నికలలో ట్రూమన్ గెలుపొందిన తరువాత మిస్సూరినుంచి వాషింగ్టన్‌కు రాగా సుమారు అయిదు లక్షలమంది వాషింగ్టన్ పౌరులు ఉత్సాహోత్సాహాలతో అతనికి స్వాగతం యిచ్చారు.

ప్రెసిడెంటు ట్రూమన్ ఇంకా యిలా అన్నాడు: "మనం గురుతర సమస్యలను ఎదుర్కొంటున్నాము. అందుచేత, అమెరికన్ ప్రజలందరి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఈ సమస్యల్ని మనం ఫలప్రదంగా పరిష్కరించుకోగలమని తలపోస్తున్నాను. ఏమైనా, మన శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తాము."

ప్రజలుయిచ్చిన ఘనస్వాగతంచూచి ట్రూమన్ సంతోషం పట్టలేక, చిరునగవు వారికిస్తూ ఆనందబాష్పాలు రాల్చాడు. వైట్ హౌస్ వెలుపల చేరిన ప్రజల నుద్దేశించి ఇంకా యిలా అన్నాడు:

"మీ స్వాగతం అమోఘమైనది. ఇంత గౌరవానికి తగుదునా అని మీ స్వాగతం పొందినవారికెవరికైనా అనిపిస్తుంది."

వైట్‌హౌస్‌కు వెళ్లేరోడ్లలో వేలకొంది జనులు క్రిక్కిరిసి చేరారు. ట్రూమన్‌వచ్చిన స్పెషల్ రైలు స్టేషను చేరగానే అక్కడచేరిన ప్రజలందరు ట్రూమన్‌ను గురించిన ఒక గీతంపాడారు.

స్టేషన్‌నుంచి ట్రూమన్ మోటారుకారుతో 30 మోటార్లు పూరేగుతూ వైట్ హౌస్‌కు వెళ్లాయి 100 మోటారుసైకిళ్ళపై సైనికులు కాపలాకాశారు రోడ్లలో ప్రజలు ట్రూమన్‌కు స్వాగతం చెబుతూ నినాదాలు చేశారు. పదులకొలంది స్వాగత ద్వారాలు నిర్మించబడ్డాయి.

ట్రూమన్‌తోకూడా అతడిభార్య, కుమార్తె మార్గరెట్ వున్నారు.

స్టేషన్‌లో ట్రూమన్‌కు మొటమొదట స్వాగతం చెప్పినవాడు కొత్త వైస్ ప్రెసిడెంటు ఆల్బెన్ బార్క్లీ.

ట్రూమన్ రైలు రావడానికి కొన్నిగంటల ముందే ప్రజలు కిటకిటలాడుతూ చేరారు. ట్రూమన్ పూరేగుతూ వెడుతుండగా ప్రజలు సంతోషంతో రంగురంగుల కాగితం ముక్కలు మొదలైనవి వెదజల్లారు.

ట్రూమన్ ప్రజల నుద్దేశించి అభినందన సూచకంగా ఎత్తినచేతులుదించకుండా "మీ అందరితో కరస్పర్శచేస్తున్నట్లే" అని దారిపొడవునా అన్నాడు.

ఫ్రాన్సులో రైలు కార్మికుల సమ్మె

బాలట్ ఫలితాలు ఇంకా తేలలేదట

పారిస్, నవంబర్ 6—

కమ్యూనిస్టుల నాయకత్వంలోని రైల్వే కార్మికుల ఫెడరేషన్‌వారి సమ్మెబాలటు తుదిఫలితాలను ఫ్రెంచి ప్రజలు నేడు ఆత్రంతో నిరీక్షిస్తున్నారు.

నిన్న రాత్రివరకు వచ్చిన బాలటు ఫలితాన్ని బట్టి, కమ్యూనిస్టు యూనియన్‌లతో సంబంధం లేనివారు 24 గంటల సమ్మె నిర్ణయంలో పాల్గొనడం లేదు కనుక వున్న 4,80,000 మంది కార్మికులలోను సగంమందికంటె ఎక్కువ గైర్‌హాజరు కారని తెలుస్తున్నది.

కమ్యూనిస్టు కార్మికుల ఫెడరేషన్‌లోని కార్మికులలో నూరింట 84 మంది 24 గంటల సమ్మెపట్ల సుముఖత్వం వెలిబుచ్చారు.

ఫ్రాన్సులో సమ్మె సాగుతున్న రేవులనుంచి వచ్చే ఓడలలోని సరుకును దించడానికి, అల్జీర్సులోని రేవు కార్మికులు నిరాకరించడంతో అక్కడి రేవులో కల్లోలం ఏర్పడ్డదని ఫ్రెంచి ప్రెస్ న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

ఇండియా-అమెరికాలు

సన్నిహితత్వం పెంపొందడానికి గైకొనదగు చర్యలనుగురించి డాక్టర్ అనూప్‌సింగ్ సూచనలు

మద్రాసు, నవంబర్ 6—

"ఇండియానుగురించి అమెరికా ఏమనుకుంటున్నది." అనే విషయాన్నిగురించి అమెరికాలో ఇండియా లీగ్ మాజీ సభ్యుడు డాక్టర్ అనూప్‌సింగ్ నిన్న సాయంత్రం మౌంట్‌రోడ్‌లో దక్షిణఇండియా జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యాలయంలో జరిగినసభలో ప్రసంగించారు. ఈ సభకు "దినమణి" సంపాదకులు శ్రీ ఎ. యన్. శివరామన్ అధ్యక్షత వహించారు.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి. కె. నరసింహన్ డాక్టర్ అనూప్‌సింగ్‌కు స్వాగతమిస్తూ, ఈయన వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి కార్యాలయంలో వుండేవాడని, అక్కడ "వాయిస్ ఆఫ్ ఇండియా" అనే మాసపత్రికకు సంపాదకుడుగావుండేవాడని సభికులకు పరిచయంచేశారు.

అమెరికాలో ఇండియా టొబ్యాకలాపాలను బలపరుస్తున్న అమెరికన్ వనిత మిసెస్ బొల్లర్‌ను శ్రీ ఎ. ఎన్. శివరామన్ పరిచయం చేశారు. ఆమెకూడా ఈ సభకు హాజరైంది.

అమెరికాను గురించి మనలో సామాన్య పౌరునికి ఎలాంటి అపోహలు వున్నవో, అంతకన్న ఎక్కువగానే అమెరికన్‌లకు మనలను గురించికూడా అనేకం అపోహలువున్నవి అంటూ శ్రీ శివరామన్, అమెరికా అంటే కుబేరుల రాజ్యమని, మనకు సాధారణంగావుండే కొన్ని చిత్రమైన ఊహలను సోదాహరణంగా పేర్కొన్నారు.

కేవలం అమెరికాలో ఉపన్యాసాలు ఇవ్వడానికి ఏర్పాటు చెయ్యడంవల్ల కాక, మన పత్రికలు అమెరికాలో ఇతరదేశాలలో అనేకమంది విలేఖరులను నియమించుకోవడం వల్లనే ఈ అపోహలను తొలగించడానికి వీలవుతుంది. ఇక్కడి వార్తాపత్రికలన్నీ పేజీలలో కాకుండా కాలమ్ములలో ముద్రించబడ్డ పాఠ్యపుస్తకాలవలె వున్నవని, ఇక్కడి సంఘటనల ఆంతర్యాన్ని తెలుసుకోవడానికి అమెరికనులు ఎంతో కుతూహలపడుతున్నారని. అందువల్ల మన పత్రికలు అమెరికాలో తమ ప్రత్యేక విలేఖరులను నియమించినట్లయితే. అమెరికన్ల సందేహాలను, వారికి అర్థమయ్యే భాషలో వారు తీర్చగలరని, ఇండియాకు సంబంధించిన సమాచారంకోసం వారు వీరితో సంప్రతించడానికి వీలవుతుందని, అధికారవర్గాలు చేసే ప్రచారం, ఉపన్యాసాలద్వారా చేసే ప్రచారాన్ని అపార్థం చేసుకోవడం సంభవమని శ్రీ శివరామన్ సూచించారు.

అమెరికాను గురించి సరియైన సమాచారాన్ని అందచెయ్యడం కోసం చెన్నపురిలోని అమెరికన్ సమాచారశాఖ కార్యాలయం చాలవరకు ఉపయోగించగలదని కూడా శ్రీ శివరామన్ సూచించారు.

డాక్టర్ అనూప్‌సింగ్ ప్రసంగం

ఇండియాను గురించి అమెరికా విధానాన్ని వివరిస్తూ డాక్టర్ అనూప్‌సింగ్ ఇలా అన్నారు:

ఏదేశమైనా, మరొక దేశం సమస్యలపట్ల విపరీత పరిస్థితులలో అవలంబించే దృక్పథం మములుగా వుండేటప్పుడు ఏర్పడే దానికన్న భిన్నంగా వుంటుందనే సంగతిని మనం ముందుగా గుర్తించడం అవసరం, మొదటి ప్రపంచ మహాయుద్ధం ముగిసేవరకు అమెరికాను స్వంత సమస్యలను పరిష్కరించుకోవడంతోనే తీరిపోయింది అమెరికా బలవంతంగా ప్రపంచ వ్యవహారాలలోకి జోక్యం కలిగించుకోవలసి వస్తున్నదని నేటికి భావించేవారు అనేకమంది ఆ దేశంలో వున్నారు. ఇక ఇండియాకు సంబంధించినంతవరకు గాంధీజీ అవలంబించిన అహింసాయుత సహాయ నిరాకరణం అమెరికా దృష్టిని ఆకర్షించింది.

అమెరికా ఎల్లప్పుడు ఇండియా ఆదర్శాలపట్ల ఎంతో సానుభూతి కలిగివుండేది. కాని, యుద్ధకాలంలో ఈ వైఖరి కొంత మారింది. ఫలితంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఫాసిస్టు సంస్థఅనీ, అందుకు ఉదాహరణంగా సుభాస్ చంద్రబోస్‌ను పేర్కొనేవారు. బ్రిటిష్ ప్రభుత్వంచేసే తీవ్రమైన ప్రచారం ఒకవంక, కాంగ్రెస్ తన తరఫున ప్రచారం చేయడానికి నాయకులను పంపలేకపోవడంవల్ల అమెరికాలో ఇండియా అంటే గౌరవం తగ్గిపోవడం ప్రారంభమైంది.

ఇక ఇండియాతరఫున ఏకొంచెమైనా ప్రచారం జరిగిందంటే దానికి కారణం అమెరికాలో నివసిస్తున్న వ్యక్తుల కృషే. వీరికృషికి అమెరికాలో నివసిస్తున్నవారు ధనసహాయం చేశారు. అమెరికాలో నివసిస్తూ వున్న భారతీయులలో అధిక సంఖ్యాకులు పేదవారు. అయినా వారు ఇండియాకోసం ఎంతో శ్రద్ధతో ఉత్సాహంతోపాటు ఇచ్చేవారు. ఇక రెండవ ప్రపంచయుద్ధం ముగిసినతరువాత ఈ వైఖరిలో మళ్లీ మార్పు వచ్చింది.

ఇండియా, పాకిస్థాన్‌లకు సంబంధించినంతవరకు, రెండింటితో స్నేహంగా వుండడమే అమెరికా వైఖరి. పాకిస్థాన్‌పట్ల స్నేహంగా వుంటూ అమెరికా, ఇండియాకు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నదని ఇండియాలో కొందరు భావిస్తున్న సంగతి కేవలం నిరాధారం. అమెరికాలో, నాకు తెలిసినంతవరకు ప్రజలు, ప్రభుత్వోద్యోగులు ఇలాంటి వైఖరిని అవలంబిస్తున్నారనడానికి తగు ఆధారమేదీ లేదు. అమెరికనులు, తమంతట తాము స్వయంగా అంతర్యుద్ధంలో పాల్గొన్నారు కనుక, స్వతంత్ర సంయుక్తభారతం అభివృద్ధి చెందాలనే కోరుకునేవారు కాని దేశవిభజన జరిగినప్పటినుంచి వారు తమదృష్టిని మార్చుకుని, రెండు డొమినియన్‌లు ఏర్పడిన సంగతిని రాజకీయంగా గుర్తించిచినుగుణ్యంగా వ్యవహరిస్తున్నారు.

కాశ్మీర్ వివాదానికి సంబంధించినంతవరకు అమెరికనులవైఖరిని వివరిస్తూ డాక్టర్ అనుప్‌సింగ్ ఇలా అన్నారు: "అమెరికా విదేశాంగ విధానాన్ని రష్యాపట్ల అది అనుసరిస్తున్న వైఖరిని బట్టి నిర్ణయించాలి పాశ్చాత్య రాజ్యాల కూటమికి ఆటంకాలు కలిగించడం అమెరికా ప్రజల అభిమతంకాదు. బ్రిటను, డచ్చి వగైరా దేశాలతో కలిసి వ్యవహరించాలని వారు కోరుకుంటూ వుంటారు ఇందుకు కారణం సామ్రాజ్యవాదం అంటే అమెరికాకు అభిమానం హెచ్చుఅని మనం భావించతగదు. పాశ్చాత్య రాజ్యాలకు భిన్నంగా వెళ్ళకపోవడమే అమెరికాకు అభిమతం. అందువల్ల కాశ్మీర్ వివాదానికి సంబంధించినంతవరకు అమెరికా తటస్థంగానే వున్నది. లేదా బ్రిటిష్‌వారిని బలపరచింది. ముందుముందు ప్రస్తుత కల్లోల పరిస్థితి గడచిపోతే, అమెరికా తన ఇప్పటి విధానాన్ని మార్చుకొని, స్వతంత్ర వైఖరిని అనుసరించగలదని నా అభిప్రాయం.

అమెరికాలో ఇండియా ప్రచురణ కార్యకలా

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం

కొత్త అమెరికా కాంగ్రెస్‌కు మిస్టర్ సెల్లర్ ప్రతిపాదన

న్యూయార్క్, నవంబర్ 4—

అమెరికా కాంగ్రెస్ సభ్యుడు మిస్టర్ ఇమాన్యుయల్ సెల్లర్ ఇండియాకు ఆర్థికసహాయం అందజేయవలసిందని తాను కొత్తకాంగ్రెస్‌సభను కోరదల్చుకున్నానని నేటిరాత్రి రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు. మిస్టర్ సెల్లర్ అమెరికా ప్రతినిధుల సభలో ఇండియాశ్రేయస్సును దృష్టిలో వుంచుకొని తరచు వాదిస్తూవుంటాడు.

మిస్టర్ సెల్లర్ ఇంకా యిలా అన్నాడు:

"ఇండియా, అమెరికాల మధ్య ఒకవాణిజ్య, మిత్రత్వసంధి జరగడానికి కూడా నేను కృషి చేస్తున్నాను. ఈ విషయంలో నా కృషిని తప్పక దీక్షతో కొనసాగించ దల్చుకున్నాను కూడా.

"దూరప్రాచ్యదేశాలకు మార్షల్ ప్రణాళికను వర్తింపజేసే సందర్భంలో ఇండియాకు చేయవలసిన ఆర్థిక సహాయం విషయం కూడా దానితో జతపరచడానికికి వీలున్నది.

"ప్రజలవద్దనుంచి చందాలను ప్రోగుచేసి గాంధిమహాత్ముని స్మారకచిహ్నంగా వాషింగ్టన్‌లో ఒక మ్యూజియంను స్థాపింపజేసే నిమిత్తం ఒక ప్రణాళికను కూడా నేను అమెరికా కాంగ్రెస్‌లో ప్రతిపాదించ బోతున్నాను ఈ స్మారక చిహ్నం ఇండియా, అమెరికాల మధ్య ఒక అపూర్వమైన సాంస్కృతిక అనుబంధాన్ని ఏర్పరచగలదు."

పాకిస్థాన్ కోర్టులలో శరణార్థులపై కేసులు

ఆర్డినెన్సు ప్రకటన జరగగలదా?

న్యూఢిల్లీ, నవంబర్ 4—

పశ్చిమ బంగాల్‌నుంచి, పాకిస్థాన్‌లో ఇతర ప్రాంతాలనుంచి వచ్చినట్టి శరణార్థులపై ఆయా ప్రాంతాలలోని బ్యాంకులు కోర్టుదర్యా తీసుకుంటున్నవి. ఈ శరణార్థులు పూర్వం శాంతి కాలంలో సాగించిన వ్యవహారాల సందర్భంలో బ్యాంకులు అట్టి దర్యా తీసుకుంటున్నవట.

ఈ సందర్భంలో శరణార్థులు తమకు పాకిస్థాన్‌కు వెళ్ళడానికి సాధ్యపడదని, తమపై కోర్టు దర్యాలు ఇండియాలోనే సాగాలని ఆర్తరక్షణశాఖామంత్రి కార్యాలయానికి తెలియజేశారు. ఈ విషయాన్నిగురించి ఇండియా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. ఈ సందర్భంలో ఇట్టి శరణార్థులపై కేసుల విషయంలో తప్పనిసరిగా మధ్యవర్తి పరిష్కార పద్ధతిని అమలు జరపడం నిమిత్తం ఒక ఆర్డినెన్సును ప్యాసుచేయాలని ఆర్తరక్షణ మంత్రి కార్యాలయంవారు సూచించనున్నారట.

కిరతంజరి క్షేత్రంలో కార్తీక శుద్ధ దశమి (నవంబర్ 10 వ తేదీ)నుంచి పూర్ణిమ (1[illegible] వ తేదీ) వరకు బ్రహ్మోత్సవాలు జరుపబడుతవి. ఈ సందర్భంలో ప్రతిరోజు నామసంకీర్తనం విశలకోటి పూజలు, హరికథలు కూడా జరుగుతవి.

ఏషియన్ ఎష్యూరెన్సు కంపెని లిమిటెడ్

హెడ్డాఫీసు: బొంబాయి — స్థాపితము 1910

నోట్ల ముమ్మరమును (ఇన్‌ఫ్లేషన్) తగ్గించుటకును, ధనమునునిల్వచేసి, సక్రమ వినియోగముచేయుటకును భీమా చాలా మంచి మార్గము

దక్కనీ భీమా పద్ధతులు గలవు. 25 సంవత్సరముల పైగా ఆంధ్రుల ఆదరాభిమానములను పొందుచున్న భీమా సంస్థ

సమర్థులగు ఏజంట్లు కావలెను. కొన్ని ప్రదేశములలో ఆర్గనైజర్లు కూడ కావలెను

వివరములకు:—

పి. సత్యనారాయణ, బి. ఏ. బి. ఇ. డి.
మేనేజరు,
ఆంధ్రా బ్రాంచి, గాంధినగర్, బెజవాడ.

ఆయుర్వేద సముద్ధరణకు మహత్తర సేవ

ఇండియా ప్రభుత్వానికి డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్ విజ్ఞప్తి ఫలితం

ఢాకా, సాధన ఔషధాలయాధ్యక్షుడు డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్ ఇండియాలో ఆయుర్వేద సముద్ధరణకు తిరిగి మహత్తర సేవచేశారు. ఎంతో కాలంగా అతి శ్రమపై నవభారత దేశంలో నిర్మింపబడుతున్న ఆయుర్వేద విధానానికి పాకిస్థాన్ నిర్మాణంమూలంగా మహోపద్రవం సంభవించింది. డాక్టర్ ఘోష్ నిరంతరకృషి ఫలితాంగానూ, ఇండియా ప్రభుత్వంవారి ఔదార్యం మూలంగానూ ఈ ఉపద్రవస్థితి యిప్పటికి నివారించబడినది.

పాకిస్థాన్‌నుంచి ఇండియాకు దిగుమతి చేయబడే కొన్నిరకాల సరకులపై ఇండియా ప్రభుత్వంవారు ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో తప్పనిసరిగా కస్టమ్స్ సుంకాలు విధించవలసి వచ్చింది. ఆయుర్వేదౌషధాల ధరలనుబట్టి వాటిపై 36 పర్సెంటు చొప్పున, కొన్ని సరకులపై దానికి రెట్టింపు రేటుచొప్పున సుంకాలు విధించబడినవి.



జోగేశ్ చంద్రఘోష్

భారతదేశం ఒకరోజున ఈవిధంగా విభజించబడుతుందని ఇదివరలో భారతీయులు ఎవ్వరు ఊహించుకోలేదు. అందువలన అసలైన స్వచ్ఛమైన ఆయుర్వేదౌషధాలు ఉత్పత్తిచేసే బ్రహ్మాండమైన సంస్థలు బయలుదేరినవి. ఈ ఢాకా ప్రస్తుతం తూర్పు పాకిస్థాన్‌లో చేరింది, అక్కడ బయలుదేరిన సంస్థలలో డాక్టర్ ఘోష్‌గారి సుప్రసిద్ధ సాధన ఔషధాలయంకూడా కలదు. ఈ సంస్థకు ఇండియా అంతటా 120 శాఖలు, 2,000 ఏజన్సీలు కలవు వీటిద్వారా ఈసంస్థ లక్షలకొలది ప్రజలకు కావలసిన ఔషధాలు సరఫరా చేస్తున్నది. సరిహద్దులకు రెండు వైపులా గల కస్టమ్స్ ప్రతిబంధకాలు భారవంతమైన కస్టమ్స్ సుంకాల విధింపు ఈ పరిశ్రమకు గొడ్డలిపెట్టు అయినవి అందుమూలంగా ఇండియాలో లక్షలకొలది ప్రజల ఆరోగ్యానికి భంగపాటు వాటిల్లినది.

ఆయుర్వేదౌషధాలు అతిచౌక కాబట్టి వాటిని ప్రతి భారతీయుడు సులభంగా కొనగలుగుతాడు. కాని, ఔషధాలపై సుంకము విధింపు జరగడంతో వాటిఖరీదు పెరిగిపోయింది. అందువలన ప్రజలకు అసౌకర్యం కలిగింది.

స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం ఇండియా ఇప్పుడిప్పుడే స్వశక్తులను చాటుకోగలుగుతున్నది. ప్రపంచంలో అతి పురాతనమైన ఆయుర్వేద వైద్యశాస్త్రం భారతదేశంలోని జ్ఞానుల కృషి ఫలితంగా సముద్భవించినదే నన్న విషయాన్ని భారతప్రజా వర్గాలన్నీ ఇప్పుడిప్పుడే గుర్తించుకుంటున్నవి. సాధనా ఔషధాలయంవంటి బ్రహ్మాండమైన సంస్థలే స్వచ్ఛమైన, శక్తివంతమైన ఆయుర్వేదౌషధాలను చౌకగా సరఫరా చేయగలుగుతాయి. వీటిని ప్రస్తుతం ఔషధాలు సరఫరాచేయ నివ్వకపోతే, ప్రజలు ఇతర వైద్యవిధానాలకంద లభించే ఔషధాలనే వాడుకోవలసి వస్తుంది. తత్ఫలితంగా ఇండియాలో ఆయుర్వేదాభివృద్ధికిగల అవకాశాలకు తీవ్రనిఘాతం సంభవించి వుండేది.

ఆయుర్వేదౌషధాలపై ఇట్టి సుంకాల విధింపు విషయమై ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించుకోడంమూలంగా కలుగుతున్న అనర్థాన్నిగురించి భారతీయ జాతీయ ప్రభుత్వానికి డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్ అనేక పర్యాయాలు విజ్ఞప్తిచేశారు. దేశభక్తితో ఉట్టిపడే జాతీయ ప్రభుత్వం అట్టి అనర్థాలు సంభవించాలని ఎన్నటికీ ఆశించజాలదు ఈ సందర్భంలో డాక్టర్ ఘోష్ కృషికి శ్రీ మహేంద్రకుమార్ ముఖోపాధ్యాయ, శ్రీ కె. డి. సరస్వత్, అఖిల భారత ఆయుర్వేద మహాసమ్మేళన నాయకులు, ప్రఖ్యాతయుర్వేద వైద్యులు, ఢాకా హైకోర్టు బారిస్టర్ డాక్టర్ ఎస్. కె. చక్రవర్తి మున్నగువారు ఎంతో తోడ్పడ్డారు. అంతట ఇండియా ప్రభుత్వంవారు డాక్టర్ ఘోష్‌గారి వాదంలోని ప్రాధాన్యాన్ని గుర్తించుకుని, పాకిస్థాన్‌నుంచి దిగుమతిఅయ్యే ఆయుర్వేదౌషధాలపై కస్టమ్స్ సుంకాలవిధింపును మినహాయిస్తూ ఉత్తరువు జారీచేశారు.

జ్వరమునకు జండు మలేరియా మిక్స్చర్ ఉపయోగించండి

ఈ క్రిందివారివద్ద దొరుకును:
(1) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి.
(2) S. S. మెడికల్ స్టోర్సు - సింగరాయకొండ.
(3) తాతా బాలయ్య శెట్టి - ఒంగోలు.
(4) నారాయణ మెడికల్ స్టోర్సు - చీరాల.
(5) ప్రభాత్ మెడికల్ స్టోర్సు - పొన్నూరు.

ZANDU
Sole Distributors:
DAMODER & CO.,
113, Nainiappa Naicken Street,
P.T., MADRAS.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:—ఆశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోమోని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 ఉ. రోధక: సంతాననిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. అ. 13. జాబు యింగ్లీషులో వ్రాయుడు. KAVIRAJ—M. BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA,
120|1|1, Upper Circular Road, Calcutta, 9.

గనోక్క్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0, పోస్టేజీలు అ. 6 రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 29 వీటు, మద్రాసు.

స్త్రీలకు వరప్రసాదము
సర్వగర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టును. అన్ని షాపులలో దొరకును.
వెల రు. 2/8. తపాలాఖర్చు రు. 1/- అదనం.
కృష్ణా లేబరేటరీ, బెజవాడ

జ్యువెల్సు అమర్పుగల లివర్ వాచీలు

అన్ని వాచీలు స్విట్జర్లెండులో తయారయినవి. సరియైన వేళను సూచిస్తాయి. దృఢమైన నిర్మాణం. నాణ్యమైనవి. కడు రమ్యమైనవి. ప్రతిది 7 సంవత్సరాలు గ్యారంటీ. క్రోమియం కేస్, నలుపలకలు. లేక చదరం రు. 16/- శ్రేష్ఠమైనది రు. 18/- 5 జ్యువెల్సు ప్లాట్ షేప్ క్రోమియం కేస్ రు. 20-8. శ్రేష్ఠమైనది రు. 23/- 7 జ్యువెల్సు రెక్టాంగ్యులర్ బ్రయిట్ క్రోమియం కేస్ రు. 32/-. శ్రేష్ఠమైనది. రు. 36/- 15 జ్యువెల్సు క్రోమియం కేస్ రు. 35/- 7 జ్యువెల్సు రోల్డ్‌గోల్డ్ 10 సంవత్సరాలు గ్యారంటీ గలది రు. 46/- శ్రేష్ఠమయినది రు. 50/- ప్రీలసైజు రు. 54/- 15 జ్యువెల్సు రోల్డ్‌గోల్డ్ రు. 80/- బ్యాండ్ ఉచితం. అలారం టైమ్‌పీస్ రు. 17/- శ్రేష్ఠమయినది రు. 19/- తపాలా వ్యయం అదనం 12. రెండు వాచీలకు తపాలాఖర్చు ఉచితం. రెండు వాచీలు కొన్నవారికి ఒక పెన్ ఉచితం. క్యాటలాగులు అయిపోయినవి.
IMPERIAL WATCH CO.,
Post Box No. 12220. Calcutta-5.

యునైటెడ్ స్టేట్స్ ఫెడరల్ రాజ్యాంగ విధానం

యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్ పదవికి మొన్న జరిగిన ఎన్నికల దృష్ట్యా నేమి, భావి భారత రాజ్యాంగ విధాన స్వరూపాన్ని నిర్ణయించ దానికి ప్రస్తుతం ఢిల్లీలో సాగుతున్న రాజ్యాంగ పరిషత్తు సమావేశం దృష్ట్యా నేమి యునైటెడ్ స్టేట్స్ ఫెడరల్ రాజ్యాంగ విధానం వివరాలు. తెలుసుకొనదగినవనే తలంపుతో వాటిని గురించిన వ్యాసాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము

—ఎడిటర్ "ఆంధ్రప్రభ"

అమెరికా ఫెడరల్ రాజ్యాంగం 1789 ఏప్రిల్ 30 వ తేదిని ఆమోదించబడింది. అంతకు పూర్వం అమెరికా ఒక "కాన్‌ఫెడరేషన్"గా వుండేది; 1777-1789 వరకు కాన్‌ఫెడరేషన్‌గా వ్యవహరించినప్పుడు కలిగిన అనుభవాలతోనూ, 1789 నాటిపరిస్థితులకు అనుగుణంగాను అమెరికా రాజ్యాంగ నిపుణులు ఫెడరల్ విధానాన్ని తయారు చేశారు. ఈ సందర్భంలో నాలుగు విషయాలను వారు దృష్టిలో వుంచుకొన్నారు. (1) అవసరమైనప్పుడు పన్నులద్వారా అధిక రెవిన్యూ రాబట్టడానికి అధికారాలు (2) సమయాన్నిబట్టి కేంద్రం ప్రజలదగ్గర అప్పు తీసుకోడానికి అవకాశం (3) వాణిజ్య సంబంధాలను సక్రమంగా నిర్వహించగలగడం. (4) సర్వసైనిక బలంతో జాతీయ రక్షణకు పూనుకోవడం.

ఈ నాలుగు అధికారాలు 1787 నాటి ఫెడరల్ రాజ్యాంగం ప్రకారం అమెరికన్ కాంగ్రెసుకు అప్పగింత పెట్టబడినవి.

అమెరికా రాజ్యాంగంలోని ఈ కింది విషయాలనుకూడా గమనించ తగివున్నవి.

ఒకటి: అమెరికన్ ఫెడరేషన్‌లోని రాష్ట్రాలన్నీ చరిత్రాత్మకంగా ఏర్పడిన సరిహద్దులలో సర్వాధికారాలు కలిగివున్నవి. రాష్ట్రాలన్నీ కలిసి కొన్ని అధికారాలను ఫెడరల్ ప్రభుత్వానికి అప్పగింత పెట్టినవి. వీనిలో ఫెడరల్ ప్రభుత్వానికి కావలసిన పన్నులు విధించడం, జాతీయ క్షేమానికి అప్పు చేయడం, కరెన్సీ, సైనిక, వైమానిక నౌకాబలాలు, అంతర్జాతీయ వ్యవహారాలు, పోస్టల్ సౌకర్యాలు, తూనికలు, కొలతలు నూతన రాష్ట్రాలను చేర్చుకోవడం మొదలగునవి ముఖ్యమైనవి. వీటికి సంబంధించి నంతవరకు రాష్ట్రాలన్నింటి తరపున ఫెడరల్ ప్రభుత్వమే వ్యవహరిస్తుంది.

రెండవ విషయం. అధికారాల విభజన. ప్రభుత్వయంత్రంలో భాగాలైన శాసననిర్మాణం, కార్య నిర్వాహకవర్గం, న్యాయశాఖ, దేనికది స్వతంత్రంగా వ్యవహరించడానికివీలుగా ఫెడరల్ రాజ్యాంగం తయారు చేయబడింది. శాసనసభ, కార్యనిర్వాహక వర్గంగా వ్యవహరించడానికి వీలు లేదు. అలాగే కార్యనిర్వాహక వర్గం శాసనసభగా అధికారం చెలాయించడానికి అవకాశం లేదు. అదేవిధంగా న్యాయస్థానాలు శాసనాలు చేయకుండా, శాసనాలనుబట్టి న్యాయ నిర్ణయాలు చేస్తవి.

మరొక ముఖ్యవిషయం న్యాయశాఖయొక్క సర్వస్వతంత్రత, అమెరికన్ రాజ్యాంగానికి భాష్యంచెప్పడం, అమెరికన్ కాంగ్రెసు వ్యవహారాలకు రాజ్యాంగరీత్యా "గిరి" గీయడం దీనివంతు

అమెరికా రాజ్యాంగం అక్షరక్రమంగా వ్రాయబడిన పత్రం లాంటిది. అయినప్పటికి కాలానుగుణ్యంగా సంప్రదాయాలు, ఆచారాలు కొన్ని ఏర్పడినవి. రాజ్యాంగంలో ఇవి పేర్కొనకపోయినప్పటికి ఆచరణలో ఇవి అనుసరింపబడుతున్నవి. ఇందులో ఒకటి ప్రెసిడెంటు ఎన్నికలో పార్టీ విధానాలు, రెండు: ఫెడరల్ అధికారుల నియామకంలో సెనేట్ సలహా పొందవలసివున్నా మామూలుగా తీసుకొనకపోవడం, మూడు: మంత్రివర్గం అంటూ లేకపోయినా ఫెడరల్ అధికారులు మంత్రివర్గంగా వ్యవహరించడం.

అమెరికా రాజ్యాంగం మార్పుచేయడానికి సాధ్యంకాని, రాజ్యాంగాన్ని సవరణ చేయడానికి అనేక క్లిష్టమైన నిబంధనలు వున్నవి. రాజ్యాంగ సవరణకు అమెరికన్ కాంగ్రెసులో మూడు వంతులు అధికసంఖ్యాకులు ఆమోదించాలి. దాన్నే రాష్ట్రాలలోని మూడవవంతు అధికసంఖ్యాకులు కూడా ఆమోదించాలి. అంటే అమెరికన్ కాంగ్రెసు ఏకగ్రీవంగా ప్రతిపాదించిన సవరణలు రాష్ట్రాలుకూడా అంగీకరించాలన్నమాట. అందువల్లనే గత 150 సంవత్సరాలనుంచి 20 సవరణలుమాత్రమే ఆచరణ సాధ్యమైనవి

ఫెడరల్ ప్రభుత్వంలో ప్రెసిడెంటు, కాంగ్రెస్, ఫెడరల్‌కోర్టు అన్న మూడుభాగాలు ముఖ్యమైనవి ఇందులో ప్రెసిడెంటు కార్యనిర్వాహకాధికారి. కాంగ్రెసు శాసనాధికారి ఫెడరల్‌కోర్టు న్యాయశాఖాధికారి.

ప్రెసిడెంటు

ప్రెసిడెంటు అధికారం కింద కార్యనిర్వాహకశాఖ పనిచేస్తుంది. కనుకనే శాసనసభకు బాధ్యత వహించదు. అయితే నిర్దిష్టమైన అధికారాలతో ప్రెసిడెంటుకు బాధ్యతవహించి పనిచేస్తుంది. ప్రెసిడెంటు అధికారాలుకూడా అమెరికన్ రాజ్యాంగంలో కచ్చితంగా వివరణ జరిగినవి. ఇందులో నాలుగు రకాల అధికారాలు వున్నవి. ఒకటి రాజ్యాంగరీత్యా నిర్ణయింపబడినవి. రెండు న్యాయశాఖ తీర్పులద్వారా సంక్రమించినవి. మూడు కాంగ్రెసు శాసనాలద్వారా చేకూరినవి. నాలుగు సాంప్రదాయ సిద్ధంగా వచ్చినవి.

వాటిప్రకారం కార్యనిర్వాహకశాఖ అధికారులు ఫెడరల్‌కోర్టు జడ్జీల నియామకం, చేయడానికి ప్రెసిడెంటుకు అధికారం వుంది. ఫెడరల్ శాసనాలు అమలుజరిగేటట్లు చూడవలసిన బాధ్యతకూడావుంది. అయితే అధికారుల నియామకంలో సెనేట్ అనుమతి పొందవలసివుంటుంది.

రాజ్యాంగరీత్యా ఫెడరల్ ప్రభుత్వం సర్వసైన్యాధిపతిగా ప్రెసిడెంటు వ్యవహరించాలి. అలాగే అంతర్జాతీయ వ్యవహారాలలోకూడా.

అమెరికన్ కాంగ్రెసును అత్యవసర పరిస్థితులలో మినహా, సమావేశ పరచడానికి, "ప్రొరోగ్" చేయడానికి, రద్దుచేయడానికి ప్రెసిడెంటుకు అధికారంలేదు బిల్లులను ప్రతిపాదించకూడదు. కాని, సందేశాలు పంపించవచ్చు. అయితే కాంగ్రెసు చేసిన శాసనాలను "వీటో" చేయవచ్చు. ఇలా వీటో చేయబడిన బిల్లు శాసనసభలో మూడవ వంతు మెజారిటీ ఆమోదంతో శాసనసంకావడానికి వీలున్నది.

ఫెడరల్ ప్రభుత్వంలోని వివిధశాఖలలో ప్రెసిడెంటు తన ఇష్టంవచ్చినవారిని అధికారులుగా నియమించుకోవచ్చు. అమెరికాలో ఇలాంటి ప్రధానాధికారులు పదిమంది వుంటారు. వారే మంత్రివర్గంగా వ్యవహరిస్తారు. అయితే అన్ని విషయాలలోను ప్రెసిడెంటుదే అంతిమనిర్ణయం. కనక ప్రెసిడెంటు సూచనల ప్రకారం వివిధ శాఖాధికారులు తమవ్యవహారాలు నడుపుకొంటారు. ప్రెసిడెంటు ఎన్నిక నాలుగేండ్ల కొకసారి జరుగుతుంది.

కాంగ్రెస్

అమెరికాలో శాసనాలు చేసే అధికారం "కాంగ్రెస్"కు అప్పగింప బడింది. కాంగ్రెస్‌లో రెండు భాగాలు వున్నవి. (వీటినే మనం శాసనసభలు అంటాం) ఒకటి సెనేట్. రెండు ప్రతినిధుల సభ. సెనేట్‌లో ఫెడరల్ రాజ్యాంగప్రకారం వివిధ రాష్ట్రాల ప్రతినిధులు వుంటారు. ప్రతినిధుల సభలో జాతీయప్రాతిపదికనుబట్టి ప్రకారం అమెరికన్‌జాతికి సంబంధించిన సభ్యులు వుంటారు.

సెనేట్:—అమెరికాలో 48 రాష్ట్రాలు ఉన్నవి. రాష్ట్రానికి ఇద్దరు ప్రతినిధులు చొప్పున 96 ప్రతినిధులు వుంటారు, సెనేటర్ ఎన్నికలు ఆరుసంవత్సరాల కొకపర్యాయం జరుగుతుంది. 30 సంవత్సరాలకు తక్కువలేని వయస్సు కలిగి తొమ్మిది సంవత్సరాలపాటు స్వరాష్ట్రంలో నివసించినవ్యక్తి సెనేటర్‌గా ఎన్నుకొనబడటానికి అర్హుడు. ప్రతి రెండేసి సంవత్సరాలకు మొత్తం సెనేటర్‌లలో మూడవవంతుమంది రిటైర్ అవుతూవుంటారు.

అమెరికా వైస్-ప్రెసిడెంటు సెనేట్ అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు.

సెనేట్ సమావేశాలలో గమనించవలసిన విషయం కమిటీల పద్ధతి. సెనేట్ విద్యుయించవలసిన వ్యవహారాలను ప్రత్యేక కమిటీలు పరిశీలిస్తవి. ఆర్థిక, వాణిజ్య, వర్తక, న్యాయ, అంతర్జాతీయ, సైనిక వ్యవహారాలకు ప్రత్యేక కమిటీలువున్నవి. వీటి అధ్యక్షులుగా వలుకుబడికలిగిన పార్టీ సెనేటర్ లుఫుంది. ముఖ్య నిర్ణయాలు ప్రభుత్వానికి అనుకూలంగా చేస్తారు.

ఆర్థిక వ్యవహారాలలో మినహా ప్రతినిధుల సభకున్న అధికారాలే సెనేట్‌కు వున్నవి.

రాజద్రోహ నేరాల విచారణ చేయవలసిన అధికారం సెనేట్‌కు వుంది.

ప్రతి బిల్లును గురించి సెనేట్ దీర్ఘకాలం చర్చ జరిపి త్వరగా శాసనంకాకుండా చేయడానికి పూర్తిగా అవకాశంవుంది.

ప్రతినిధుల సభ:—రాష్ట్రాలలోని జనాభాను బట్టి 30 వేలకు ఒక ప్రతినిధి చొప్పున ఎన్నుకొనబడతారు. అమెరికన్ ప్రతినిధుల సభలో 435 మంది సభ్యులు వున్నారు. రెండు సంవత్సరాలకొకపర్యాయం దానికి ఎన్నికలు జరుగుతవి 25 సంవత్సరాల వయస్సు గలిగి, స్వరాష్ట్రంలో కనీసం ఏడు సంవత్సరాలైనా నివసించిన వ్యక్తి ప్రతినిధుల సభకు ఎన్నుకొనబడటానికి అర్హుడు.

సభానాయకుడుగా "స్పీకర్"ను సభ్యులందరూ కలసి ఎన్నుకుంటారు.

ఇక్కడకూడా కమిటీలపద్ధతి అమలులో వుంది. మొత్తం 60 కమిటీలలోను పదిహేన్నెండు మాత్రం అతి ముఖ్యమైనవి.

సభ్యులు ప్రతిపాదించదలచిన ప్రతి బిల్లును ముందుగా కమిటీ పరిశీలించి తగిన సవరణలు, మార్పులు చేస్తుంది.

ప్రతి బిల్లుపేరు, ఆ బిల్లును పరిశీలించిన కమిటీ చైర్మన్ పేరుతో ప్రచారం జరుగుతుంది

కార్యనిర్వాహకవర్గం వ్యవహారాలను పరోక్షంగా మాత్రమే ప్రతినిధులసభ "చెక్" చేస్తుంది ప్రతినిధులసభలో జరిగిన నిర్ణయాలు సెనేట్‌లో తారుమారు కావడానికి వీలున్నవి అయినప్పటి పార్టీ మెజారిటీతో ప్రభుత్వానికి సంబంధించిన బిల్లులు, నిర్ణయాలు, త్వరగాను, మెజారిటీ అనుమతితోను అంగీకరింపబడుతవి.

ఫెడరల్ కోర్టు

ఫెడరల్ రాజ్యాంగానికి భాష్యం చెప్పడం ఫెడరల్ న్యాయశాఖ కర్తవ్యం.

అమెరికాలో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన కోర్టులుగాక ప్రత్యేకంగా ఫెడరల్ కోర్టులు కూడా వున్నవి. ఫెడరల్ కోర్టులకు, రాష్ట్రాల కోర్టులకు మధ్య ఎలాంటి సంబంధం లేదు.

ఫెడరల్ కోర్టులలో (1) సుప్రీంకోర్టు (2)

బవేరియాలో అమెరికన్ విమాన ప్రమాదం

ఫ్రాంక్‌ఫర్ట్, నవంబర్ 4—

బవేరియాలోని గార్మిక్ పార్టెంకిర్చెన్ అనే పట్టణం నడిబజారులో ఒక అమెరికన్ జెట్ విమానం టాంకు ప్రేలుడు మూలంగా కూలిందని వైమానికుడు వెంటనే మరణించాడని తెలుస్తున్నది.

లక్నో, నవంబర్ 5—

ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ నాగపూర్ నుంచి బయలుదేరి నేడు ఇక్కడకు వచ్చాడు.

అప్పీలు కోర్టులు తొమ్మిది (8) జిల్లాకోర్టులు 81 వున్నవి.

అమెరికన్ "లా" నాలుగు రకాలుగా వుంటుంది. (1) ఫెడరల్ రాజ్యాంగం (2) ఫెడరల్ శాసనాలు (3) రాష్ట్రాల రాజ్యాంగం (4) రాష్ట్రాల శాసనాలు

వానిలో ఫెడరల్ రాజ్యాంగం, శాసనాలు, మాత్రం సర్వాధికార సమన్వితమైనవి, రాష్ట్ర రాజ్యాంగం, శాసనాలకు కూడా త్రోసిరాజన గలవు.

ఫెడరల్ రాజ్యాంగానికి ఏవిధంగాను భంగకరం కానివిధంగా వ్యవహరిస్తూ, "రాజ్యాంగ రక్షకుడు"గా వ్యవహరించడం ఫెడరల్ న్యాయశాఖ ప్రధాన లక్ష్యం.

జపాన్ పరిశ్రమలపై అగ్రరాజ్యాల కంట్రోల్

రష్యా ప్రతిపాదన

వాషింగ్‌టన్, నవంబర్ 4—

తన యుద్ధ పరిశ్రమలను జపాన్ పునరుద్ధరించుకొనకుండా నిరోధించడానికి అంతర్జాతీయంగా కంట్రోల్స్ విధించాలనే తీర్మానాన్ని రష్యా నేడు తిరిగి ప్రతిపాదించింది.

"రాజ్యాల దూరప్రాచ్య సంఘానికంతా కమీషను సోవియట్ రాయబారి ముష్కర్ అలెగ్జాండర్ పన్యుష్కిన్ నేడు మార్షల్‌కు ఉత్తరం. సెప్టెంబర్ 28 వ తేదీని తాను చేసిన ప్రతిపాదనను తిరిగి యోచించవలసినదిగా కోరాడు. జపాన్ పరిశ్రమలను శాంతికాలపు పరిశ్రమలేవో, యుద్ధకాలపు పరిశ్రమలేవో నిర్ణయించడం విషయమై జరగవలసిన ప్రతిపాదనలనుగురించి యోచించడానికి రష్యా సిద్ధంగా వుందన్నాడు.

జపాన్ క్రొత్తగా ఎట్టి దురాక్రమణ చర్యలకు పూనుకోకుండా వారించడానికి అగ్రరాజ్యాలు పెక్కు సంవత్సరాలపాటు కంట్రోల్స్ అమలు జరపడం అవసరమని రష్యా చేసిన ప్రతిపాదన సూచిస్తున్నది.

ఈ సూచనప్రకారం అగ్రరాజ్యాలలో ఒకరుగా రష్యాకూడా వుండవచ్చు.

For Freshness
For Fragrance
ఆటపాటలకు - పనిపాటలకు, యశ్వంత శాండల్ సబ్బులోని స్వచ్ఛమైన చందన తైల పరిమళం మీకు ఆనందం కలిగించగలదు. వల్లనానిని, హాయిని, సంతృప్తిని కలిగించే యశ్వంత శాండల్ సోపు తగిన టాయిలెట్ సబ్బు.
యశ్వంత్ చందన సబ్బు
A PRODUCT OF YESHVANT SOAPS & CHEMICALS LTD.
SOLE DISTRIBUTORS:- A.R.CASIKAR & CO. 39, THAMBU CHETTY STREET, MADRAS. 1.
ఆంధ్రదేశంలో డీలర్లు: ది హింద్ ట్రేడ్సు అండ్ ఏజెన్సీస్, 10, మంకువార్ అగ్రహారం, మద్రాసు. తిరుచినాపల్లి మదుర జిల్లాలకు: ది మైసూరు మెర్కంటైల్ ఏజన్సీ, ఫోర్టు స్టేషన్‌రోడ్, తిరుచినాపల్లి

గ్రహస్థితి:

మేషంలో రాహువు; సింహంలో శని, కన్యలో శుక్రుడు; తులలో రవి, బుధ, కేతువులు; వృశ్చికంలో కుజుడు; ధనుస్సులో గురువు; మకర, కుంభ, మీనాలలో చంద్రుడు.

ఈ వారం బంగారు ధరలో కొంత తేజీ రాగల సూచనలున్నవి. 10, 11 లలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వేరుసెనగ పప్పు, నూనె ధరలు ఈ వారం తేజీ అవుతవి.

తారాబలం-చంద్రబలం

[నవంబర్ 7 వ తేదీ ఆదివారంనుంచి నవంబర్ 13 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం]

ఈ కాలంలో మనస్సుకు ఏమంత ఉత్సాహకరంగా ఉండదు. ఆరోగ్యం చెడుతుంది, అందువల్ల ముఖ్యంగా ఆరోగ్యం గురించి జాగ్రత్తగా చూచుకొనవలసి ఉంటుంది. అనేకవిధాలైన వ్యవహారచిక్కులు యెదుర్కొంటవి కుటుంబంలో కూడా శాంతి ఉండదు, స్వల్ప విషయాలలో అప్తులతోకూడా కలహాలువస్తవి. వృత్తి, ఉద్యోగాలలో యిబ్బందులు కలిగించటానికి కొందరు ప్రయత్నిస్తారు. కాని మీ అదృష్టస్థానమందు శుభగ్రహబలం పూర్తిగా వుండటంవల్ల వృత్తి, జీవనాలకు భంగంరాదు. ప్రయాణాలు సాగుతవి. కాని, సౌఖ్యం ఉండదు, పైగా తలచివెళ్లిన పనులు పూర్తిగా అనుకూలమయ్యే అవకాశాలు లేవు. ఈ వారంలో ధనాదాయం సరిగావుండదు, ఖర్చులు తగ్గించుకొనటానికి చూడండి. 7, 8, 9 లలో వృత్తిలోని చిక్కులు తొలగుతవి, సుభోజనం, అప్తుల సహాయం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

డబ్బు యిబ్బంది యెక్కువ అవుతుంది. పెద్ద మొత్తాలుగా ఖర్చులు చెయ్యవలసిన అవసరాలు అనేకం వచ్చి పడుతవి. ఈయవలసినవారు మీ అవసరాలకు తగినట్లు ఇవ్వియ్యరు, మాటపట్టుదల వల్ల కారణం పెద్దిగాలేని సందర్భాలలోకూడా వ్యవహారాలు పెరిగి ముదురుతవి. ప్రయాణాలు యెక్కువ అవుతవి. వృత్తి, వ్యాపారాల విషయమై మీరుచేసే ప్రయత్నాలు చురుకుగా ముందుకు సాగకుండా కొందరు అడ్డుపడతారు. బంధువర్గంలోని కొందరు శుభకార్య, సాంఘిక కార్యాల భారాన్ని మీపైన పెడతారు. ఈ వారం మధ్యలో నిప్పువల్ల గాని, ఆయుధాలవల్ల గాని ప్రమాదాలు సంభవించే సూచనలు కనబడుతున్నవి. కాబట్టి, మీరు తగు జాగ్రత్తకలిగి వుండటం మంచిది. 11, 12 లలో మనస్సుకు లేనిపోని భయం, త్రిప్పటలు, ఏపనులు నెరవేరవు.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం మీ మనస్సుకు తృప్తికరంగా గడుస్తుంది. ధనాదాయం అధికంగా ఉంటుంది. ఇంతవరకూ పూర్తికాకుండాఉన్న వ్యవహార ప్రయత్నాలు ప్రస్తుతం క్రమంగా ఒకకొలిక్కి వచ్చే సూచనలు కనబడుతున్నవి. స్థిరాస్తి కొనదలచినా, లేక, విలువయిన వస్తువులేమయినా కొనటానికి యత్నించినా లాభదాయకంగా ఉంటుంది. వ్రాయటం, చదువటం, వైద్యం—ఈ పనులు అంత చురుకుగా సాగవు. సాంఘిక రాజకీయ

లలో విజయం పొందుతారు. భోజనసౌఖ్యం అంతగా అమరదు. సమరులయిన స్నేహితులుండికూడా వారివల్ల మీకు తగినంత సహాయం లభించదు. మీరు మీ స్వశక్తిపైనే ఆధారపడి పనులు ముందుకు నాగిపోటం మంచిది. దేహారోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. ప్రయత్నాలు సాగేటట్లు లేదు. 7, 8, 9 లలో ధనలాభం, కుటుంబంలో సంతోషకార్యాలు, శుభవార్తలు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.]

మీకన్నా పెద్ద స్థితిలో ఉన్నవారితో కలహాలు వస్తవి; ఎంత ప్రయత్నించినా తప్పించుకొనలేరు. అయితే, మీరు వీలయినంతవరకు ఓర్పుచూపి, పరిస్థితులు విషమించకుండా యుక్తిగా గడపటం మంచిది ధనాదాయం అంత యెక్కువగా ఉండదు పుణ్య దైవకార్యాలకు యెక్కువగా డబ్బు ఖర్చు చేయవలసిఉంటుంది. నూనెతో, ఎలెక్ట్రిసిటీతో నడిచే యంత్రాలను స్థాపించి, వాటిద్వారా వృత్తిని సాగించటానికి చేసే ప్రయత్నాలు లాభిస్తవి సాహసకార్యాలకు దిగవద్దు. ఆరోగ్యం మధ్యమంగా ఉంటుంది. శుభకార్యపు ఆలోచనలు శ్రమలేకుండానే ముందుకు కొనసాగుతవి. అయితే, మొదట కొన్ని చిన్న వివాదాలు రేగుతవి. వాటిని గురించి కలతపడవద్దు. అవే తొలగిపోతవి. 11, 12, 13 లలో అన్నివిధాలా శుభదాయకమైనవి. స్థిరాస్తి, వస్త్రాలు కొనవచ్చు.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈ వారం కుటుంబంలో కొన్ని శుభ సంతోష కార్యాలు ఆడంబరంగా నెరవేరే సూచనలున్నవి. కాని, యితరులతో విరోధాలు వస్తవి. మీ మనస్సుకు, దేహానికి విశ్రాంతి ఉండదు. డబ్బు ఖర్చు అమితంగా పెరిగిపోతుంది. ప్రయాణాలు యెక్కువగా చేయటం జరుగుతుంది; కాని, నెరవేరవలసిన పనులేవీ నెరవేరవు. వృత్తి, వ్యాపారాలలో ఈ వారం ఏమంత ప్రోత్సాహకరంగా ఉండదు. చదువు బాగా సాగుతుంది. పోటీ పరీక్షలలో గెలుపు కలుగుతుంది. ముందు ముందు లాభం సంపాదించే ఉద్దేశంతో యిప్పుడు—అంటే—ఈ వారం విశేషంగా డబ్బుపెట్టుబడి పెట్టడం మంచిదికాదు. శిరస్సు ప్రదేశంలో నానారకాలయిన నొప్పులు కలుగుతవి. భార్య ఆరోగ్యం సరిగా ఉండదు. 10, 11 లలో అన్ని పనులకూ ఆటంకాలు, మనస్సుకు తీరనిబాధ.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్త 1, 2, పా.)

[illegible] ఏలెవలు పెల [illegible] చాలా [illegible] ధనాదాయం సరిగా ఉండదు, చేతికి అందినడబ్బుకూడా ప్రయోజనానికి రాని విధంగా ఖర్చయిపోతుంది. ఇంతకుముందు చేతికి అందివచ్చినట్లు కనబడిన శుభకార్య ప్రయత్నాలు తిరిగి వెనకకుపోతవి. శత్రుబాధ యెక్కువ అవుతుంది. ఈ సమయంలో

మీరు మెత్తగా ఊరుకొందామంటే లాభంఉండదు. ధైర్యం తెచ్చుకొని, మొండిగా వ్యవహరిస్తేనే నెగ్గగలుగుతారు. విద్యాభోధనం, డబ్బులెక్కల పనులు—వీటిలో గౌరవం లాభం సంపాదించగలుగుతారు. స్త్రీమూలంగా మనశ్శాంతి తగ్గే సూచనలు కనబడుతున్నవి. ఆకస్మాత్తుగా అప్పుచేయవచ్చిపడ్డే పడుతుందని ఎవరైనా ఆశలు కల్పిస్తే వాటిని నమ్మి, ఉన్నదానినికూడా పోగొట్టుకోవద్దు. 11, 12, 13 లలో అందరాని ఆశలు; ప్రయాణాలు; శుభకార్యాలు కూడివస్తవి.

తుల (చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.)

కుటుంబ చిక్కులు యెక్కువగా బాధిస్తవి. ఎంతడబ్బు చేతిలో ఉన్నా కర్పూరంవలె హరించిపోతుంది. దీనికి తగినట్లు శరీరారోగ్యం సరిగా ఉండదు; అందువల్ల మీరు డబ్బు విషయంలోనున్నూ, ఆరోగ్యం విషయంలోనున్నూ యెక్కువ జాగ్రత్తగా ఉండాలి. ప్రయాణాలు యెక్కువగా తగులుతవి; ఆ సందర్భంలో డబ్బు, వస్తువులు జాగ్రత్తగా చూచుకొనటం అవసరం. పెద్దవారితో వ్యవహారాలు వస్తవి. కాని మీరు భయపడక, ధైర్యంతో న్యాయం తప్పకుండా నడవండి. విజయం కలుగుతుంది. పిల్లల శుభసంతోష కార్యాలు నెరవేరుతవి స్థిరాస్తికొనటం, విలువయినవస్తువులు కొనటం జరుగుతుంది. వృత్తి, ఉద్యోగాలలో అంతప్రోత్సాహకరంగా ఉండదు, 7, 8, 9 లలో సభలో గౌరవం; దేవతాభక్తి; బంధుమిత్రుల సమావేశం.

వృశ్చికం (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.)

మీపాటికి మీరు నెమ్మదిగా, సంతోషంగా కాలం గడుపుతూ ఉంటే చూచి ఓర్వలేని కొందరు కారణం ఉన్నా, లేకున్నా రచ్చలకీడ్చటానికి ప్రయత్నించేస్తారు కొందరు మేడి చూపించి మేలిమి అని చెప్పి భ్రమపెట్టి తమ పనులు తీర్చుకొని తలమొత్తియాడకుండా తప్పుకుపోతారు. ఈ సందర్భాలలో మీరు చేతనయినంత హుషారుగా ఉండాలి. లేకుంటే డబ్బు, గౌరవం కూడా పోవచ్చు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు యెక్కువవుతవి. జీవితమంటే నిరసనకూడా యేర్పడుతుంది. ధైర్యం విడువవద్దు. ప్రయత్నాలు మానవద్దు. వారం చివర అనుకూల సూచనలు కనబడుతవి. చదువు, పరీక్షలు మొదలయినవాటిలో యెక్కువ శ్రమపడితేనేగాని ఫలితం కనబడదు. స్పెక్యులేషన్ వ్యాపారం పనికిరాదు. 12, 13 లలో చెడిపోయిన పనులు కూడివచ్చును. దైవకార్యాలు, సంఘ గౌరవం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తి, వ్యాపారాలలో మనశ్శాంతిని [illegible] చేకూరుతవి. రావలసిన ఆదాయం సరిగా చేతికిరాదు. చేతికి అందినకొద్ది డబ్బును ఫలవంతమయిన పనులకు ఉపయోగించటం జరగదు. ఒకటికి పదింతలుగా యేవో యితర

ఖర్చులు వచ్చిపడుతవి. ఇంట్లో శుభ సంతోష కార్యాలు జరిగే సూచనలున్నవి. పిల్లల ఆరోగ్యం బాగుండదు. కోర్టు కచేరీ వ్యవహారాలు అనుకూలమయ్యే సూచనలులేవు. పరీక్షలలో స్పర్ధలలో జయప్రదంగా ఉంటుంది. యంత్రాలతో వృత్తి, ధనార్జన చేసుకొనేవారికి ఈ వారం అంతగా బాగుండదు. ఈ రాశి వైద్యులకు లాభకరం. ప్రయాణాలు నెరవేరవు. పెద్ద ప్రయత్నంతో ఒక ప్రయాణం నెరవేరినా, దానివల్ల ఉపయోగమేమీ ఉండదు. 10, 11 లలో ఆరోగ్యం బాగుండదు కొద్ది ఆదాయం, శుభకార్య ప్రయత్నాలు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2, పా.]

ఏమైనా, ఎంతక్రమంగా ఉన్నా ఈ వారం యోగదాయకమయినదే. బంధుమిత్రులు మీకు సహాయంగానిలుస్తారు. మీ ధనాదాయం మామూలుకన్నా పెరుగుతుంది. వ్యవహారకార్యాలలో చాలా యెక్కువ విజయవంతంగా ఉంటుంది. దూరప్రయాణాలు నెరవేరుతవి. స్థిరాస్తి సంపాదించటం లేక వృద్ధిచేయటం మొదలయిన ప్రయత్నాలు కూడివస్తవి. అధికారుల ఆదారం లభించట్టం వల్ల, వృత్తి, వ్యాపారాలలో పెద్ద అభివృద్ధి యేర్పడి, దానిమూలంగా సంఘంలో మర్యాదయున్నూ, ధనాదాయమున్నూ పెరుగుతవి. కుడిభాగపు దేహంలో రక్తదోషంవల్ల బాధలు యేర్పడుతవి. 7, 8, 9 లలో హోదాలో పెరుగుదల, భార్యకు అనారోగ్యం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈ వారం క్రమకరమయిన త్రిప్పట యెక్కువగా ఉంటుంది, ధనాదాయం మామూలుగానే ఉంటుందికాని, ఖర్చులు యెక్కువ అవుతవి. స్థిరమయిన ధనాదాయమార్గాలు యేర్పరచుకొనటానికి ఈ సమయం అనుకూలంగా ఉంది. శుభకార్యాలు కూడివస్తవి కాని, ఆ సందర్భంలో అసంతృప్తికరమయిన సంఘటనలు కొన్ని జరుగుతవి. శరీరారోగ్యం అంతగా బాగుండకపోవచ్చు కాని, మీరు తగినంత జాగ్రత్తగా ఉంటే యిబ్బంది ఉండదు. పిల్లలకు అనారోగ్యం, లేక, గర్భదోషాలు కలిగే సూచనలున్నవి. శివాలయంలో పూజచేయించుకొనండి. స్థిరాస్తి, విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు ఈ వారం వద్దు. అప్పులగురించి చింత. 7, 8 లలో చోరభయం; శ్రమ; దూరంనుంచి చింతాకరమయిన వార్తలు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]

కుటుంబంలో గతవారంకన్నా యెక్కువ అశాంతికరంగా ఉంటుంది. కలతలు యెక్కువ. అనారోగ్యపు బాధలున్నూ యెక్కువ. దూరప్రయాణం ఒకటి నెరవేరుతుంది. వృత్తి, ఉద్యోగాలలో కొంతవరకు లాభదాయకంగా ఉంటుంది. ఇదివరకుకన్నా హోదా పెరుగుతుంది. శుభకార్యపు ఆలోచనలకు ఆటంకాలువస్తవి. బంధువులలో ఒకరు డబ్బు, ఆరోగ్యం విషయాలలో పెద్దగా దెబ్బతినటంవల్ల మీకున్నూ ఆ చిక్కులలో భాగం యేర్పడే సూచనలున్నవి. పుణ్యకార్యాలు జరుగుతవి. జూదంవంటి స్వభావం గల వృత్తులు ప్రవేశించవద్దు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. 10, 11 లలో ప్రతి పనిలోను ఆలస్యం; నిందలు; ఆలస్యం.

—వాతూరి సుబ్బరామయశాస్త్రి.
నెం. 147 మింట్ స్ట్రీట్, మద్రాసు. 1.

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 1680. పోటీ నెం. 84
గెలువండి అతిసులభం 1 వ బహుమతి రు. 16,000 ! రు. 26,000
2 వ బహుమతి రు. 6,000. 3 వ బహుమతి రు. 2,500. 4 వ బహుమతి రు. 1,000.
5 వ బహుమతి రు. 500.

ఈ చతురముతో 1 నుండి 16 వరకుగల అంకెలను వాటి నిలువుగాగానీ, అడ్డముగాగానీ, మూలలుగాగాని కూడిన మొత్తం 34 రావలెను. వాడిన అంకెలను తిరిగీ వాడరాదు. దీని సీలు అన్సరు మద్రాసు THE PEERDAN JUHARMAL BANK LTD. వారివద్ద సీలుచేసి వుంచబడినది. ఈ సీలు అన్సరుతో అన్నివిధాల సరియైన సొల్యూషనుకు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు సరియైన రెండవ బహుమతి. మొదటి ఒక వరుస సరియైన మూడవ బహుమతి. మొదటి రెండు అంకెలు సరియైన నాలుగవ బహుమతి. ఎక్కువ చతురములు పంపినవారికి ఐదవ బహుమతి.
పోస్టుచేయు ఆఖరుదినము 15-11-48 ఫలితములు 30-11-48
ప్రవేశ రుసుము ఒక చతురమునకు రు. 1-0-0
6 చతురములకు రు. 5-0-0
తెల్లకాగితముమీద ఎన్ని చతురములైనా వ్రాసిపంపవచ్చు. ప్రవేశరుసుము మనియార్డరు మూలంగాగానీ, క్రాసుచేయని ఇండియన్ పోస్టల్‌ఆర్డరు ద్వారాగానీ పంపవచ్చు. మనియార్డరు కూపనుతో పాటు ఫలితములు తెలుపుటకు 0-1-6 కవరుపై మీ అడ్రసువ్రాసి చతురములతోపాటు జతపరచి పంపవలెను. వసూలయిన మొత్తమునుబట్టి బహుమతులు మార్చబడును. ఈ పోటీ విషయమంతా మేనేజరుగారి తీర్పు న్యాయమయినది, పట్టు సమ్మతమయినది.
Goodwin & Co., (M) 247· Pycrofts Road, Madras 14

కన్నికా బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు: కోడంబాకం - మద్రాసు స్థాపన: 1930 లో
చెల్లింపబడిన మూలధనం రు. 4,50,000
రిజర్వు నిధి, ఇతర నిధులు రు. 2,05,500
అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహిస్తారు. ఈ బ్యాంకుశాఖలకు అన్ని శాఖలలోను ఈ క్రింది వడ్డీరేటు ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లు స్వీకరించబడుతాయి:
6 నెలలకు, సంవత్సరానికి తక్కువ కానిచో 3½%
1 సంవత్సరం, రెండు సంవత్సరాలకు తక్కువకానిచో 4%
2 సంవత్సరాల, మూడు సంవత్సరాలకు తక్కువ కానిచో 4¼%
రు. 5,000 అంతకు పైబడిన మొత్తాలకు, హెచ్చుకాలానికి ఫిక్సెడ్ డిపాజిట్లకు ప్రత్యేకపు రేట్లు.
ఎమ్. ఎస్. రామన్న, బి. కామ్. (బొంబాయి) అసిస్టెంట్ సెక్రటరీ.
కె. వి. ముత్తుకృష్ణ చెట్టియార్, మేనేజింగ్ డైరెక్టర్.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు

డాక్టర్ పర్చూరే గ్వాలియర్ వాస్తవ్యుడేనా?

గాంధీజీ హత్యాభియోగంలో మరి కొందరు సాక్షుల విచారణ

న్యూఢిల్లీ, నవంబర్ 6—

డాక్టర్ పర్చూరే గ్వాలియర్ వాస్తవ్యుడా, లేక ఇండియా వాస్తవ్యుడా అని నిర్ణయించడానికి కావలసిన సాక్ష్యాన్ని విన్నటి గాంధీజీ హత్యాభియోగ విచారణలో బొంబాయి యూనివర్సిటీ గుమస్తా వినాయక రఘునాథ్, మధ్యభారత్ ప్రభుత్వం రికార్డుల సూపరింటెండెంటు రాఘవన్‌లు చెప్పారు.

బొంబాయి యూనివర్సిటీ గుమాస్తా వినాయక రఘునాథ్ సాక్ష్యం చెబుతూ, డాక్టర్ పర్చూరేతండ్రి సదాశివ గోపాల్ పర్చూరేకి యూనివర్సిటీవారు ఇచ్చిన సర్టిఫికేట్లు వగైరాలను కోర్టువారికి అందజేశారు.

తరువాత మధ్యభారత్ ప్రభుత్వం రికార్డుల సూపరింటెండెంటు టి. వి. రాఘవన్ సాక్ష్యం చెబుతూ 1904-12, 1920-23 మధ్య గ్వాలియర్ ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించిన రికార్డులను చూపిస్తూ, సదాశివగోపాల్ పర్చూరే, ఉద్యోగకాలానికి సంబంధించిన విషయాలు తెలియజేశాడు.

తరువాత గ్వాలియర్ స్టేషన్ ఆఫీసరు కేశవ ఢిక్వాల్(?) సాక్ష్యంచెబుతూ గ్వాలియర్ పోలీసు సూపరింటెండెంటు ఉత్తరువుప్రకారం, అక్టోబరు 29 వ తేదీన డాక్టర్ పర్చూరేఇంటిని సోదాచేశామని చెప్పారు. తనవెంట కొందరు పోలీసు అధికారులు, పంచాయతీదారులుకూడా వున్నారని అన్నారు.

అప్పుడు డాక్టర్ పర్చూరే ఇంటిదగ్గర ఆయన కొడుకు ఇద్దరు సోదరులు వున్నారని, తాను సోదా చేయుటానికి వీలులేదని వారు అభ్యంతరం చెప్పలేదనిఅంటూ మూడు పెట్టెల తాళాలను తాను తీసి చూడగా దానిలో కొన్ని కాగితాలు కనిపించినవనీ, ఆతరంగా కనిపించిన మరికొన్ని పైల్సుకూడా స్వాధీనం చేసుకొన్నాననిచెప్పి, ఈ సోదా దాదాపు నాలుగు గంటలు జరిగిందని తెలియజేశాడు.

రెండవరోజున కూడా మరికొందరు పోలీసులతో డాక్టర్ పర్చూరే ఇంటికివెళ్లి ఇంకా కొన్ని పెట్టెలు వెదకగా, డాక్టర్ పర్చూరేతండ్రి సదాశివ గోపాల్ పర్చూరే పూనా వాస్తవ్యుడని పేర్కొనబడిన కొన్నిపత్రాలు దొరికినవని వివరించాడు.

ఈ సందర్భంలోనే తాను పట్టుకొన్న కాగితాలు, పైల్సు, పత్రాలు కోర్టువారికి దాఖలు చేశాడు. వీనిలో సదాశివగోపాల్ పర్చూరేకు ఇవ్వబడిన "సన్నదు", జాతకచరిత్ర, 60 సంవత్సరాల నాటి ఫోటో, (అహ్మద్‌నగర్‌స్కూలు హెడ్ మాస్టరుగా సదాశివగోపాల్ పనిచేస్తున్నప్పుడు మిత్రులతో కలిసివున్నది.) సతారా జిల్లా జడ్జి ఇచ్చిన జననధృవపు సర్టిఫికేట్, బొంబాయి యూనివర్సిటీవారు ఇచ్చిన మ్యాట్రిక్యులేషన్ బి. యే. సర్టిఫికేట్, 1888 లో వ్రాయబడిన సదాశివ గోపాల్ పర్చూరే ఆత్మకథ (దీనిలోనే పూనా జన్మస్థలం అని వ్రాయబడివున్నదట) కూడా వున్నవి.

ముద్దాయిల తరఫు వకీళ్లు కొన్ని ప్రశ్నలు అడిగిన తరువాత కేసు విచారణ నేటికి వాయిదా వేయబడింది.

బందరులో 144 వ సెక్షన్

బందరు, నవంబర్ 6—

కార్తీక ఉత్సవ సందర్భంలో హిందువులు పీర్ల పంజాలముందు, మసీదులవద్ద, ముస్లిం మతగురువుల చెంతనే వెడుతున్నప్పుడు దేవాలయాలలో భజనలు చెయ్యకూడదనీ, పాటలు పాడకూడదనీ బందరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు 144 వ సెక్షన్ కింద ఉత్తరువు జారీచేశారు. మొహరం పండుగకు సంబంధించిన ఊరేగింపులు ఏయేవేళల ఏయే వీధులగుండా వెళ్ళవచ్చునో మేజిస్ట్రేటు ఉత్తరువులో వివరించాడు.

(6 వ కాలం తరువాయి)

అన్నింటిపై సంస్థానాలు క్రమంగా అనుసరించి, కేంద్రప్రభుత్వం వసూలు చేసుకోగలవాటిని మినహాయించాలి.

లీనమయ్యే సంస్థానాలన్నింటిలో ఇండియన్ ఇన్‌కంటాక్సు చట్టాన్ని అమలుజరపాలి.

నౌకా వాణిజ్యానికి అవకాశంగల సంస్థానాలన్నింటిలో సుంకాల అధికారాన్నంతను కేంద్ర ప్రభుత్వం స్వీకరించి, అవసరమైతే ఆ సంస్థానాలకు పరిహారం యివ్వాలి.

పటిష్ఠ కేంద్రప్రభుత్వం నవభారతానికి ప్రాణావసరం

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో పలువురు ప్రముఖుల హెచ్చరిక

పోలీసు విద్యాశాఖలను కూడా ఢిల్లీ నిర్వహించాలని సూచన

వ్యవసాయాదాయాన్ని కూడా తదితర ఆదాయాలతో సమానంగాయెంచి, సమానంగా పన్ను విధించాలని శ్రీ టి.టి. కృష్ణమాచారి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 6—

నూతన రాజ్యాంగం ముసాయిదాపై నేడు రాజ్యాంగ పరిషత్తులో జరిగిన చర్చలలో ఆంగ్లో-ఇండియన్‌నాయకుడు మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ పాల్గొంటూ, ఇండియాలో విభజన శక్తులు స్వతస్సిద్ధంగా బలీయమై వుండడం చేత కేంద్ర ప్రభుత్వానికి సాధ్యమైనంత ఎక్కువగా అధికారాన్ని యివ్వాలనీ, పోలీసు, విద్య, ఆరోగ్యశాఖలపై కేంద్రప్రభుత్వానికే పూర్తి కంట్రోలు కావాలనీ, వాటిని అదే నిర్వహించాలనీ వాదించాడు.

రాజ్యాంగం ముసాయిదాలో ఆర్థిక విషయాలకు సంబంధించిన క్లాజులను విమర్శిస్తూ వ్యవసాయ ఆదాయానికి, తదితర ఆదాయాలకు గల విభేదాలను తొలగించి, అన్నిరకాల ఆదాయంపైన సర్వత్రా ఒకే రకంగా పన్ను విధింపు జరగాలని తానొక సవరణను ప్రతిపాదించనున్నట్టు శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నాడు.

జాతీయభాషా వివాదాన్ని గురించి ముచ్చటిస్తు ఇంగ్లీషును తొలగించివేయాలన్న ఆవేశంలో హిందీ తెలియనివారు దేశంలో చాలామంది వున్నారనే విషయాన్ని విస్మరించరాదనికూడా శ్రీ కృష్ణమాచారి హెచ్చరించాడు.

భారతీయ గ్రామసీమలనుగురించి డాక్టర్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యానాన్ని విమర్శిస్తూ గ్రామపంచాయితీ విధానాన్ని, పంచాయితీ రాజ్యాంగాన్ని గురించి గాంధీజీ సూత్రాలను ఆయన ఎంత మాత్రం అర్థం చేసుకున్నట్టులేదని శ్రీ హెచ్. వి. కామత్ విమర్శించాడు.

మద్రాసు అసెంబ్లీ ప్రతిపక్షనాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్ ఇంతకాలంగా రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరుకానేలేదు. నేటి సమావేశానికి వచ్చి ఆయన ప్రమాణం స్వీకరించాడు.

చర్చల వివరాలు

[కొత్త రాజ్యాంగ పరిషత్తు సంస్థాపించబడేవరకు ముసాయిదాపై చర్చను వాయిదా వేయవలెనని సోషలిస్టు పక్షంవారు ప్రతిపాదించిన సవరణ వీగిపోయినట్టుగా విన్నవే "ఆంధ్రపత్రిక" ప్రచురించింది. మిగతా వివరాలు యిక్కడ ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

నేడు రాజ్యాంగం ముసాయిదాపై చర్చ ప్రారంభంకాగానే భారతీయ గ్రామసీమలను గురించి డాక్టర్ అంబేడ్కర్ చేసిన వ్యాఖ్యానాన్ని విమర్శిస్తూ శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగించాడు.

పట్టణవాసులు గ్రామాలను చిన్నచూపు చూడ్డానికి డాక్టర్ అంబేడ్కర్ వ్యాఖ్యానం నిదర్శనమని, గ్రామ పంచాయితీ విధానాన్ని గురించిన గాంధీజీ సూత్రాలను విస్మరించవలదనికూడా శ్రీ కామత్ హెచ్చరించాడు.

సేఠ్ గోవిందదాస్ మాట్లాడుతూ, రాజ్యాంగ విధానాన్ని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించకపూర్వమే జాతీయభాషాసమస్యను నిర్ణయించకపోవడం సముచితమని, కొన్ని దేశాల రాజ్యాంగ చట్టాలలో జాతీయభాషను గురించి, జాతీయపతాకాన్ని గురించి, జాతీయ గీతాన్ని గురించికూడా పేర్కొనబడినవి, అతి ముఖ్యమైన ఈ విషయాలను గురించి ఇండియాలో ఇంతవరకు నిర్ణయం జరగనేలేదని అన్నాడు.

దేవనాగరిలిపిలో హిందీ జాతీయ భాషగాను, "వందేమాతరం" జాతీయ గీతంగాను నిర్ణయించబడాలని, ఇండియాను "భారత్" అని వ్యవహరించాలని, గోహత్యను నిషేధిస్తూ రాజ్యాంగంలో ఒక చట్టం వుండాలనికూడా సేఠ్ గోవిందదాస్ అన్నాడు.

మైనారిటీల హక్కులు

నూతన రాజ్యాంగాన్ని తయారుచేసేటప్పుడు మైనారిటీల హక్కుల సంగతి విస్మరించరాదని సర్దార్ భూపేంద్రసింగ్‌మన్ అన్నాడు.

ఒకలాటి కరదార్ల విషయంలో పౌరసత్వాలకు సంబంధించిన నియమావళిని మార్పుచేయవలసి వుంటుందని వివరిస్తూ, చాలామంది కరదారులు గ్రామసీమలలో నివసిస్తున్నారని, వారందరు జిల్లామేజిస్ట్రేట్స్ వద్దకు వచ్చి, నూతన రాజ్యాంగ విధానంలో సూచించబడినట్టు ఋజువు ప్రకటనలు చేసుకోవడం అసంభవమని అన్నాడు.

జాతీయభాషా సమస్యను నిర్ణయించడంలో అన్నిభాషలకు తగు రక్షణ యివ్వబడగలదని కాంగ్రెస్‌పార్టీ యిచ్చిన హామీని పరిషత్తు విస్మరించరాదని కూడా సూచించాడు.

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ మాట్లాడుతూ, ముసాయిదాలో అనేకచోట్ల "స్టేట్" అనే పదం ఉపయోగించబడిందని, వివిధప్రాంతాలలో వివిధ అర్థాలతో ఈ మాట ఉపయోగించబడిందని వివరిస్తూ ఇలా అన్నాడు:—

"కొన్నిచోట్ల కేంద్రప్రభుత్వ మనడానికి, మరి కొన్ని ప్రాంతాలలో రాష్ట్రీయ ప్రభుత్వమనడానికి, ఇంకా కొన్నిచోట్ల సంస్థాన మనడానికి, వేరొక ప్రాంతాలలో కేంద్రప్రభుత్వం పరిపాలనకింద వుండే ప్రాంతాలనడానికి, తుదకు స్థానిక అధికారులు, జిల్లాబోర్డులు, స్థానికసంస్థలు, మునిసిపాలిటీలు అనడానికి కూడా "స్టేట్" అనేపదం ఉపయోగించబడింది. రాజ్యాంగంపై వ్యాఖ్యానం చేయవలసి వచ్చినపుడు ఇది అనేకవిధాలుగా అర్థం తీయడానికి అవకాశమిస్తుంది.

రాజ్యాంగం ముసాయిదాలో విధినిషేధాలకు సంబంధించిన సూత్రాలను న్యాయస్థానాల సమ్మతి బడయగలిగినవై వుండాలని ఈ విషయాన్ని నిన్న న్యాయశాఖ మంత్రికూడా వివరించనేలేదని నజీర్ అహమ్మద్ అన్నాడు.

పోలీసు, విద్యాశాఖలు

మిస్టర్ ఆంథోనీ సూచన

కేంద్రప్రభుత్వానికి విశేషాధికారాలను యివ్వడంగాని, పోర్తిగా అధికారాలు లేకుండా చేయడంగాని మంచిదికాదనే సూత్రాన్ని తాను ఆమోదిస్తున్నట్లు వివరిస్తూ విభజనకు దారితీసే శక్తులు స్వతహాగా ఇండియాలో వుండడంచేత కేంద్రానికి సాధ్యమైనంత ఎక్కువ అధికారాన్ని యివ్వాలని ఫ్రాంక్ ఆంథోనీ అన్నాడు.

పోలీసు, విద్యాశాఖలు కేంద్రప్రభుత్వం కంట్రోలులోనే వుండాలని సూచిస్తూ, లోగడ పోలీసు సర్వీసుకుచెందిన ఉద్యోగులే అన్నిరాష్ట్రాలలోను ఉన్నతపదవులను నిర్వహిస్తూ వుండేవారని, ఇప్పుడు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుకుచెందిన ఉద్యోగులు వివిధ రాష్ట్రాలలోని పోలీసుశాఖల నిర్వహణకు ఎంతవరకు నియమించబడగలరో తనకు తెలియదని అన్నాడు.

విద్యాశాఖను గురించి ముచ్చటిస్తూ, ఈ విషయంలో అప్పుడే ఒక రాష్ట్రానికి దాని పరిసరాలలో వున్న ఇతరరాష్ట్రాలకు మధ్య సాంస్కృతిక విభేదాలను ఇతోధికం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని, ఇది అత్యంత వివాదగ్రస్తసమస్యగా పరిణమించిందని వివరించి, దేశమంతటా నిర్దిష్టప్రణాళిక ప్రకారం ఒకే విధమైన విద్యావిధానాన్ని అమలుజరిపినట్లయితే విభజనకు దోహదమిచ్చే శక్తులు విచ్ఛిన్నమై పోగలవని అన్నాడు.

విద్యాశాఖను, ఆరోగ్యశాఖను విభజించడానికి వీలులేదని, అవి రెండూ పరస్పరసంబంధం కలిగినవని వివరిస్తూ, దేశంనుంచి అనారోగ్యాన్ని పారద్రోలడానికి సర్వత్రా ఆరోగ్యవిషయంలో కూడా ఒకే విధమైన విధానం అమలుజరగాలని మిస్టర్ ఆంథోనీ అన్నాడు.

మైనారిటీల హక్కుల ప్రస్తావనతెచ్చి, వాస్తవిక దృక్పథంతో వ్యవహరిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీకి, ప్రత్యేకంగా సర్దార్ పటేల్‌కు జోహారు లర్పించాడు.

ఇది తేలికైన సమస్యకాదని, అయినప్పటికీ రాజ్యాంగం ముసాయిదాలో ఇది చక్కగా వివరించబడిందని హర్షిస్తూ, తన లక్ష్యమైన మతంతో సంబంధంలేని ప్రజాస్వామిక రాజ్య స్థాపనను ఇండియా అతి త్వరలోనే సాధించగలదని మైనారిటీ వర్గాలవారు అందరు విశ్వసిస్తున్నారని అన్నాడు.

రాజ్యాంగ రచనా సంఘానికి జోహారు లర్పిస్తూ, ముసాయిదాను తయారుచేయడంలో డాక్టర్ అంబేడ్కర్ అతి చాతుర్యంతో కృషి చేసినాడని, ఆ రాజ్యాంగవిధానం ఎంతటి సుహృద్భావపూరిత వాతావరణంలో తయారుచేయబడిందో, అట్టి వాతావరణంలోనే అది అమలుజరగగలదని తాను ఆశిస్తున్నానని, రాజ్యాంగవిధానాన్ని అమలుజరపడంపైనే ఇండియా లక్ష్యసిద్ధి ఆధారపడి వుండగలదని అన్నాడు.

శ్రీ కృష్ణచంద్ర శర్మ ప్రసంగిస్తూ ప్రజలచేత తగినంతపని చేయించడానికి ఒక్క చట్టంకూడా ముసాయిదాలో లేదని అన్నాడు.

విధి, నిషేధాలకు సంబంధించిన సూత్రాలలో కూడా ప్రాథమికవిద్య గరపడానికి, ప్రజలకు తగినంతపని చూపించడానికి, భృతికి తగిన సూవృత్తి చూపించడానికికూడా ప్రభుత్వం కృషి చేయవలెనని స్పష్టీకరించబడినప్పటికీ, ప్రజల చేత పనిచేయించేబాధ్యత ఎవరిదో వివరించబడనే లేదని, దృఢకాయుడైన ప్రతి పౌరునిచేత తగినంత పని చేయించకాలని రాజ్యాంగం ఎన్నటికీ తన లక్ష్యాన్ని సాధించలేదని అన్నాడు.

స్వీయసంపదను స్వీయప్రాబల్య సాధనకై వినియోగించుకొనడం రష్యన్ రాజ్యాంగంలో నిషేధించబడిందని, ఇండియా నూతన రాజ్యాంగంలో దీనిని పోలిన చట్టం ఒకటి వుండాలని వివరిస్తూ శ్రీ శర్మ ఇంకా ఇలా అన్నాడు:—

"స్వీయసంపదను స్వీయప్రాబల్య సాధనకై వినియోగించుకొనడంపై ఎలాంటి విధినిషేధాలు లేకపోవడంచేతనే, దేశంలోవున్న పత్రికలన్నీ కొద్దిమంది ధనవంతుల చేతుల్లోకే పోతున్నవి. ఇందుచేత స్వతంత్ర అభిప్రాయాలను యథేచ్ఛగా ప్రకటించడానికి అవకాశమే లేకుండా పోతున్నది"

మైనారిటీలకు ప్రత్యేక సౌకర్యాలను కల్పించడాన్ని విమర్శిస్తూ ఇందువల్ల విభేదాలు పెచ్చుపెరిగి దేశాభివృద్ధికే అవరోధం ఏర్పడగలదని కూడా శ్రీ శర్మ అన్నాడు.

సర్వత్రా ఒకేవిధమైన ఆదాయం పన్ను

శ్రీ కృష్ణమాచారి వాదన

రాజ్యాంగం ముసాయిదాలోని ఆర్థిక సమస్యలకు సంబంధించిన చట్టాలను నిపుణుల సంఘం పూర్తిగా హర్షించ లేకపోయినదని వివరిస్తూ, ఆదాయం పన్ను విధింపులో వ్యవసాయాదాయానికి, తదితర ఆదాయాలకు మధ్య చూపించబడిన విభేదాలను తొలగించాలని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నాడు. ఈ విధంగా నొక సవరణ ప్రతిపాదించగలననికూడా శ్రీ కృష్ణమాచారి అన్నాడు.

ఈ విషయంలో రాష్ట్రాలకు గల అధికారాలను తగ్గించాలనడం తన భావంకాదని, వ్యవసాయాదాయంపైన, తదితర ఆదాయాలపైన ఒకేవిధంగా ఆదాయం పన్ను విధింపు జరగాలన్నదే తన ఉద్దేశమని అన్నాడు.

"అమ్మకం పన్ను" అనే మాటకు అర్థాన్ని విస్తృతపరచడానికై నిపుణుల సంఘం ప్రయత్నించడాన్ని విమర్శిస్తూ, రాష్ట్రీయ ఆదాయం పన్నులు నూటికి 50 వంతులకు బదులుగా 60 వంతులు కేంద్రప్రభుత్వం తీసుకోవాలని నిపుణుల సంఘం చేసిన సూచనలు ముసాయిదా రచనా సంఘం త్రోసిపుచ్చిందని అన్నాడు.

పటిష్ఠమైన కేంద్రప్రభుత్వం ఆవశ్యకతను ఆమోదిస్తూ, అన్నిరాష్ట్రాలను సమైక్యంగా ఒకే మార్గాన నడిపించడం అవసరమని, కార్మిక సమస్యల విషయంలో కూడా కేంద్రప్రభుత్వానికే ఆజమాయిషీ వుండవలెనని అన్నాడు.

జాతీయభాషా వివాద సమస్యను గురించి ముచ్చటిస్తూ యు. పి., సి. పి., బీహార్‌లలో హిందీ ఎక్కువగా వాడకంలో వున్నమాటలో వాస్తవమే అయినప్పటికీ తదితర ప్రాంతాల సంగతి ఏమిటని ప్రశ్నించి దక్షిణాదిలో ఇంగ్లీషుపై ద్వేషభావం ఇప్పుడే తొలగిపోయిందని, ఇంతలోనే తిరిగి హిందీని నేర్చుకొని ఆ భాషలోనే అసెంబ్లీలో మాట్లాడవలెనంటే ఆ ప్రాంతవాసులకు చాలా కష్టంగా వుండగలదని ఇంగ్లీషును తొలగించాలని ఎంతగా ఆదుర్దాపడుతున్నప్పటికీ హిందీ తెలియని ప్రాంతాలు చాలా వున్నవన్న విషయాన్ని విస్మరించరాదని హెచ్చరించాడు.

ఈ విషయాన్ని ఇంతవరకు అంత శ్రద్ధగా ఎవరూ ఆమోదించడం పోవడంచేతనే పటిష్ఠమైన కేంద్రమంటే దక్షిణాదిలో భయోత్పాతం పెచ్చు పెరుగుతున్నదని, అప్పుడే విభజనకోసం ఆందోళనకూడా దక్షిణాదిలో ప్రారంభమైందని, వారి యత్నాలు ఫలించకుండా చూడవలసిన బాధ్యత పరిషత్తుకు కలదనికూడా కృష్ణమాచారి అన్నాడు.

రచనా సంఘంపై విమర్శ

తాను పరిశీలించవలసిన విషయాలను మించి కొత్త విషయాలను కూడా రచనాసంఘం పరిశీలించిందని, అధికారంలేని విషయాలలోకూడా జోక్యం కలిగించుకొని వాటిని సవరించిందని, కొన్ని సందర్భాలలో అది సెలెక్టుకమిటీగా మాత్రమేగాక, రాజ్యాంగపరిషత్తువలెనే వ్యవహరించిందని శ్రీ విశ్వనాథదాస్ అన్నాడు.

ఇప్పటికింకా ఉపసంఘాలు మూడూ సమర్పించిన నివేదికలను రాజ్యాంగ పరిషత్తు పరిశీలించనిదే వాటి సలహాలను ముసాయిదా రాజ్యాంగ రచనా సంఘంచేర్చిందని కూడా అన్నాడు.

ముసాయిదాపై చర్చకు నిర్ణయించబడిన వ్యవధి చాలదని వివరిస్తూ కొత్త రాజ్యాంగంలో సూచించబడిన ప్రాథమిక హక్కులవల్ల దేశంలో కల్లోలం చెలరేగక తప్పదని అన్నాడు.

కొత్త రాజ్యాంగ విధానంలో ఆర్థిక సమస్యలకు సంబంధించిన చట్టాలన్నింటిపై తీవ్రంగా నిరసిస్తూ, ఈ చట్టాలను తయారుచేయడం కేవలం సామ్రాజ్య తత్వ ప్రభుత్వాలదోరణి అనుసరించబడిందని, రచనా సంఘంలో ఇతోధికంగా కాంగ్రెసు వాదులున్నట్లయితే ఇలా జరిగివుండేది కాదని అన్నాడు.

డాక్టర్ అంబేడ్కర్‌కు జోహారులర్పిస్తూ రాజ్యాంగ సలహాదారు సర్ బి. యన్. రావు కృషిని విస్మరించరాదని, రాజ్యాంగ పరిషత్తుకు ఆయన ఎనలేని సేవచేసినాడని అన్నాడు.

శ్రీ లోకనాథమిశ్రా మాట్లాడుతూ రాజ్యాంగం ముసాయిదాను గురించి డాక్టర్ అంబేడ్కర్ గంభీర ప్రసంగం చేసినాడని, అయితే ముసాయిదా మాత్రం రాజ్యాంగ పరిషత్తు లక్ష్య నిర్వచన ప్రణాళికను ఎంతమాత్రం సంబంధించ లేదని, కేంద్ర ప్రభుత్వానికి మరింతగా అధికారులు సంక్రమిస్తే గ్రామాలకు, నగరాలకు, తుదకు రాష్ట్రాలకు కూడా లవలేశంగానైనా అధికారాలు సంక్రమించలేదని అన్నాడు.

కాజీ సయ్యద్ కరీముద్దీన్ మాట్లాడుతూ జనసంఖ్యనుబట్టి వివిధ నియోజక వర్గాలను ప్రాతినిధ్యాన్ని నిర్ణయించనిదే మైనారిటీల హక్కులు రక్షింపబడబోవని అన్నాడు.

ప్రస్తుతం సమష్టి నియోజక వర్గాలలో మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించాలని సూచించడంచేత ఇది మైనారిటీవర్గాలకు హానికరం కాగలదని అన్నాడు.

కామన్‌వెల్త్‌తో భావి ఇండియా సంబంధాలను గురించి ముచ్చటిస్తూ ఇటీవల జరిగిన సంఘటనల దృష్ట్యా కామన్‌వెల్త్‌నుంచి ఇండియా వైదొలగడం తప్ప మరొకమార్గం లేదని స్పష్టపడిందని అన్నారు.

కె. టి. షా విమర్శ

డాక్టర్ అంబేడ్కర్‌కు జోహారులర్పిస్తూ రాజ్యాంగం ముసాయిదాపై విమర్శలకు ఆయన యిచ్చిన సమాధానాలు కేవలం రాజకీయ ధోరణిలోనేవున్నవిగాని సాంఘిక, ఆర్థిక సమస్యలను అవగతం చేసుకొని యిచ్చినట్టుగా లేదని అన్నాడు.

సంఘంలో అందరికీ సమానంగా న్యాయం జరిగేందుకుగాని, నిజంగా సమానాధికారాలు సిద్ధించేందుకుగాని ప్రయత్నం జరిగిన సూచన కూడా రాజ్యాంగ ముసాయిదాలో కానరావడంలేదని అన్నాడు.

ప్రాథమిక హక్కులకు సంబంధించిన అధ్యాయంలో అనేక మార్పులు జరగడమేగాక, అనేక విధినిషేధాలు కూడా పేర్కొనబడ్డంచేత అసలు హక్కులేవో తెలియకుండాపోతున్నవని అన్నాడు.

దేశంలో విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడి వున్న సమయంలో, అందుమూలంగా అందరి హృదయాలు ఆందోళన చెందుతూవున్న సమయంలో రాజ్యాంగ రచనా ప్రయత్నం ప్రారంభం కావడంచేత, విపత్కర పరిస్థితులను గురించి మాత్రమే శ్రద్ధవహించబడిందని అన్నాడు.

పండిట్ లక్ష్మీకాంత మైత్రా మాట్లాడుతూ, "స్టేట్స్ యూనియన్" అనే పదాన్ని వాడడం మంచిదికాదని, అందువల్ల సర్వస్వతంత్ర రాజ్యాల సమ్మేళనమనే భావం కలగవచ్చునని అన్నాడు.

గవర్నర్లకు విశేషాధికారాలివ్వడాన్ని విమర్శిస్తూ, 1947 ఆగస్టు 15 వ తేదీన రద్దు అయిన ఇండియా ప్రభుత్వచట్టంలోని క్లాజులన్నీ యథాతథంగా తిరిగి కొత్త రాజ్యాంగంలో చేర్చబడినవని అన్నాడు.

మైనారిటీలకు స్థానాల కేటాయింపును విమర్శిస్తూ దాని విషపరిణామాలను ఇండియా విస్మరించడం అసంభవమని అన్నాడు.

జాతీయ భాషా సమస్యనుగురించి ముచ్చటిస్తూ, హిందీ జాతీయభాష కావాలని అన్ని రాష్ట్రాలు ఆమోదించినవని, దక్షిణాదిలో కొందరికి హిందీ రానంతమాత్రాన ఇప్పుడు ఆ నిర్ణయాన్ని మార్చడానికి వీలులేదని, హిందీని నేర్చుకోడానికి వారికి తగిన వ్యవధి ఇవ్వవచ్చునని, హిందీలో కొత్త రాజ్యాంగం లేకపోతే స్వాతంత్ర్యం నిరర్థకమైనదే కాగలదని అన్నాడు.

బాబూ రామనారాయణ సింగ్ కొత్త రాజ్యాంగ విధానంవల్ల ప్రజానీకానికి అధికారం సంక్రమించబోదని అన్నాడు.

పంజాబురావు దేశముఖ్ మాట్లాడుతూ ఇతర దేశాల రాజ్యాంగాలనుంచి చాలాభాగం అరువు తెచ్చుకోబడిందని, ఒక ప్రాథమిక హక్కుల విషయంపోతే మిగతా అంతా 1935 నాటి ఇండియా ప్రభుత్వ చట్టమే నని అన్నాడు.

శ్రీ యస్. నాగప్ప మాట్లాడుతూ, పటిష్ఠమైన కేంద్రం అత్యావసరమని వివరించి, మైనారిటీలకు విశేషాధికారాల నివ్వనందుకు మెజారిటీవర్గానికి ధన్యవాదాలు సమర్పించాడు. మైనారిటీల యోగక్షేమాలను కనిపెట్టి వుండవలసినది మెజారిటీ వర్గమే నని కూడా అన్నాడు.

జాతీయభాషాసమస్యను గురించి ముచ్చటిస్తూ జాతీయభాషను అభ్యసించడానికి ప్రజలకు తగినంత వ్యవధినివ్వడం అత్యవసరమని అన్నాడు.

అంతటితో నేటికి పరిషత్తు సమావేశం ముగిసింది. తిరిగి రేపు 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

తూర్పు పంజాబ్ జైళ్లలో కమ్యూనిస్టుల నిరశనదీక్ష

సిమ్లా, నవంబర్ 4—

తూర్పు పంజాబ్ రాష్ట్రంలోని అనేక జైళ్లలో కమ్యూనిస్టు డిటెన్యూలు పలువురు నిరశన దీక్ష సాగిస్తున్నారు. వారిలో కొందరి విషయంలో వారి జీర్ణకోశంలోనికి ఆహారాన్ని బలవంతంగా ఎక్కించవలసి వస్తున్నదని రాష్ట్రీయ ప్రభుత్వం ప్రకటించింది. ఈ డిటెన్యూలు తమను న్యాయస్థానాలలో విచారణ చేయాలని, లేక విడుదల చేయాలని, తమ తమ జిల్లాలలోని జైళ్ళకు తమను ట్రాన్స్‌ఫర్ చేయాలని, నిర్బంధకాలంలో తమకు తమ కుటుంబాలకు అలవెన్సులు ఇవ్వాలని కోరుతున్నారు. డిటెన్యూలు ఇలా నిరశన దీక్షసాగించి ఒత్తిడిచేసే పక్షంలో వారి వాంఛలను గురించి ప్రభుత్వంవారు సావధానంగా ఆలోచించడానికి సాధ్యపడదట.

కొత్త రాజ్యాంగంలో ఆర్థిక సమస్యలు

సర్కార్ ఉపసంఘంవారి నివేదికలోని వివరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 6—

రాజ్యాంగపరిషత్తుచే నియమించబడిన నాలుగు ఉపసంఘాల నివేదికలు నేడు అధికారరీత్యా వెలువడ్డాయి.

ఈ నాలుగు సంఘాలు యివి:

అస్సాం సమస్యల పరిశీలన సంఘం; మినహాయింపు, కొంతవరకు మినహాయింపు ప్రాంతాల సమస్యల పరిశీలన సంఘాలు; ఆర్థిక సమస్యల పరిశీలన సంఘం.

ఈ నివేదికలను ఉపసంఘాలవారు గత సంవత్సరమే అధ్యక్షునికి అందచెయ్యడం, రాజ్యాంగచట్ట రచనాసంఘంవారు పరిశీలించడం జరిగింది.

వీటిలో మొదటి నివేదిక రాజ్యాంగ చట్టంలో ఆర్థిక సూత్రాలకు సంబంధించినది. ఎన్. ఆర్. సర్కార్ అధ్యక్షత కింద నిపుణుల సంఘంవారు దీనిని తయారుచేశారు.

ఈ సంఘంవారు ఆర్థికసమస్యల సందర్భంగా చేసిన కొన్ని సిఫారసులను రాజ్యాంగచట్టంలో అప్పుడే చేర్చారు. ఇక మిగిలినవాటిని అధ్యక్షుడు ఆచరణలో పెట్టగలడు.

ఆర్థిక సంఘంవారు చేసిన ముఖ్యమైన సిఫారసులు యివి:

ఒకటి—కేంద్రప్రభుత్వం విధించగల పన్నులలో పెద్దమార్పులను చెయ్యకపోవడం.

రెండు—స్థానిక స్వపరిపాలనా సంస్థల ఉద్యోగాలపై విధించే పన్నును నెలకు 50 రూపాయలకు పైన సంపాదించుకుంటున్న వారిపైకాక, నెలకు 250 రూపాయలకు పైన సంపాదించుకుంటున్న వారిపై విధించడం.

మూడు: ఈ క్రిందతెల్పిన పన్నుల సందర్భంగా రాగల ఆదాయాన్నంతను కేంద్ర ప్రభుత్వమే అట్టేపెట్టుకొనడం.

కస్టమ్స్ డ్యూటీలు, (ఎగుమతి, దిగుమతి సుంకాలు), "కేపిటల్ ఎస్టేట్స్" విలువపై పన్నులు, రైల్వేప్రయాణాలు, రవాణాలు మున్నగు వాటిపై పన్నులు, పొగాకుతప్ప మిగిలిన సెంట్రల్ ఎక్సయిజు పన్నులు మొదలైనవి.

పన్నులలో భాగాలు

కార్పొరేషన్ పన్నులతోసహా ఆదాయం పన్నులలో, పొగాకుపై సెంట్రల్ ఎక్సయిజు పన్నులలో, మరణసుంకాలలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో భాగం పంచుకోవాలి

ఫెడరల్ స్టాంపు డ్యూటీలను, వస్తువులపై "టెర్మినల్" పన్నులను మొదలైనవాటిని కేంద్ర ప్రభుత్వమే వసూలుచెయ్యాలిగాని, వాటిని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చివెయ్యాలి.

ఇప్పటికంటె ఎక్కువగా అస్సాం, ఒరిస్సాలకు ఆర్థిక సహాయం చెయ్యాలి. సంవత్సరానికి ఇంత అని నిర్ణయించి ప్రతి సంవత్సరం చెయ్యాలి. తూర్పు పంజాబుకు, పశ్చిమ బెంగాలుకు కొన్ని సంవత్సరాలవరకు ఈ విధమైన ఆర్థిక సహాయం చెయ్యాలి.

ఆదాయం పన్నులలో, పెద్దకంపెనీలపై పన్నులలో నూటికి 60 వంతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ క్రిందివిధంగా పంచుకోవాలి:

జనాభానుబట్టి నూటికి 20 వంతులు; వసూళ్లనుబట్టి నూటికి 35 వంతులు; కొన్ని చిక్కులను తొలగించుకోడానికై నూటికి 5 వంతులు.

పొగాకు ఎక్సయిజు పన్నులలో నూటికి 50 వంతులకు తక్కువకాకుండా, ఆయారాష్ట్రాలలో పొగాకు వాడకం అంచనాలనుబట్టి పంపిణీ చేసుకోవాలి.

ఎస్టేటు పన్నులలో, మరణ సుంకాలలో నూటికి 60 వంతులు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో పంచుకోవాలి.

మొత్తంమీద, ఈ సిఫారసుల పర్యవసానంగా సాలీనా కేంద్రప్రభుత్వానికి రాగల ఆదాయంలో సుమారు 30 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వవలసి వుంటుంది.

ఆర్థిక సంఘం

ఒక హైకోర్టు జడ్జినిగాని, రిటైరు అయిన హైకోర్టు జడ్జినిగాని అధ్యక్షునిగా ఆర్థిక సంఘాన్ని నియమించాలని, ఈ సంఘంలో నలుగురు సభ్యులు వుండాలనీ, ఈ సంఘంవారు క్రింది విధులను నిర్వర్తించాలనీ నివేదిక సిఫారసు చేస్తున్నది:

కేంద్రప్రభుత్వానికి పన్నులద్వారా రాగల ఆదాయంనుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు రావలసిన దానిని పంచడం; రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంనుంచి ఆర్థిక సహాయాన్ని అర్థిస్తూ పెట్టుకొనే దరఖాస్తులను యోచించి, వాటిపై కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపడం; అధ్యక్షుడు ఈ సంఘంవారికి పంపగల ఆర్థిక సమస్యలను యోచించి నివేదికలు పంపడం.

స్థానికసంస్థలు మొదలైనవి లాభాలకై వ్యాపారదృష్ట్యా చెయ్యగల పనులపై కేంద్రప్రభుత్వం పన్ను విధించడానికి అధికారం వుండాలి అయితే, ఈ పన్నుల మింజువలె అవి కేంద్రానికి కొంత ధనం చెల్లించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధి నిర్వహణ సందర్భంగా వాణిజ్యాన్ని పోలినవాటిని చేస్తే వాటిని మినహాయించవచ్చు.

సంస్థానాలు

ఇండియన్ యూనియన్‌తో లీనమవుతున్న సంస్థానాలు సక్రమంగా బడ్జెట్లు తయారుచెయ్యడానికి సరియైన అక్కౌంట్లుపెట్టి, వాటిని ఆడిట్ చేయించడానికి త్వరలో ఏర్పాట్లు చెయ్యాలి.

రాష్ట్రాలలో పన్నులు విధిస్తున్న పద్ధతుల

(మిగతా 1 వ కాలంలో)

వెలువడింది! దీపావళి సంచిక!

సావిత్రి సచిత్ర మాసపత్రిక

25 సినిమా తారల ఫోటోలు .... సినిమా తారల జీవిత చరిత్రలు .... తెలుగులో సెన్సు సంబంధమయిన వ్యభిచారమును గురించిన ప్రత్యేక వ్యాసం....ఆంధ్ర నటుడు నారాయణరావు జీవిత చరిత్ర .... 500 రూపాయల ప్రథమ బహుమతి గల పజిల్....ఇంకా ఎన్నో సినిమా భోగట్టాలు....

వెల 12 అణాలు మాత్రమే!

ఏజెంట్లు లేనిచోట ఏజెంట్లు కావాలి!

వివరాలకు:
మేనేజరు,
"సావిత్రి" (హిందూ కాలేజి వెనుక)
గుంటూరు.

సపత్ అండ్ కో

ఏజెంటు కావలెను—స్టేషనరీ సామగ్రి, ఫౌంటెన్ పెన్లు, రోల్డ్‌గోల్డ్ ఆభరణాల విక్రయానికి ఏజెంటు కావలెను. వేతనం రు. 180-15-300. మరియు రోజూ రు. 4/- టి.ఏ. లభించే పద్ధతిని, కమిషన్ పద్ధతినికూడా ఏజెంటు కావలెను. గ్రీన్ ఇండియా ఇండస్ట్రీస్, సాదర్ బజార్, ఢిల్లీ.

పుస్తకం



ఎంబ్రాయిడరీ పుస్తకాలు, కొత్త డిజైనులు కలవి, ఆరు వేర్వేరుప్రతుల పెట్టెఒకటికి తపాలా ఖర్చుతో సహా రు. 6-8-0.

Mysore Needle Craft Factory,
20, 19th Cross, Cubbonpet,
Bangalore City.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

1-12-1948 లగాయతు 31-3-1949 వరకు అనగా ఈ నాలుగు నెలలకు కాన్సర్వెన్సీ కాటిల్ డిపోలకు పంచి నియ్యాల చిట్టు (బ్రాన్) దాదాపు 2,00,000 పౌనులు సరఫరాకు పంపే సీల్డ్ టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ రిపన్ బిల్డింగ్సులో తమ కార్యాలయంలో 13-11-1948 వ మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరిస్తారు.

వివరాలు, షరతులు గల టెండర్ ఫారములను ఫారము ఒకటికి రు. 2/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరుకు చెల్లించి పొందవచ్చును. టెండర్‌ఫారములో సూచించిన సొమ్మును డిపోజిట్‌గా కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక రసీదునుకూడా ప్రతి టెండర్‌తోను చేర్చి పంపవలెను. టెండర్లు వేరే సమయంలో రొక్కాన్నిగాని, చెక్కులనుగాని స్వీకరించము. మరెట్టి సర్దుబాటు చేయబడదు. టెండర్ ఆమోదించబడిన వ్యక్తి కాంట్రాక్టుమొత్తం విలువలో దాదాపు 1/10 వ వంతును కార్పొరేషన్ వద్ద డిపోజిట్ చేయాలి. అంతేకాక ఈ కాంట్రాక్టును సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఒక అగ్రిమెంటును వ్రాసిఇవ్వాలి. ఇంకా ఇతర వివరాలను మద్రాసు కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్‌నుండి తెలుసుకోవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, మద్రాసు, 30-10-1948. పి. నరసింహమ్, కమిషనర్.

నోటీసు
మద్రాసు కార్పొరేషన్

7 వ డివిజన్, బేసిన్‌బ్రిడ్జి రోడ్‌లోని కాన్సర్వెన్సీ కాటిల్ డిపోలో కొన్ని అభివృద్ధులు జరుపడం నిమిత్తంపంపే టెండర్లను మద్రాసు కార్పొరేషన్ కమిషనర్, రిపన్ బిల్డింగ్సులో తమ కార్యాలయంలో 15-11-1948 వ మధ్యాహ్నం 3 గంటలవరకు స్వీకరిస్తారు.

టెండర్ ఫారములను, స్పెసిఫికేషను వగైరాలను సెట్టు ఒకటికి రు. 5/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుకు చెల్లించి పొందవచ్చును.

రు. 125/-ను ధరావతుపైకముగా కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక చెలాన్‌ను ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి. ఈ పని విలువ రు. 6,000/-గా అంచనా వేయబడినది.

రిపన్ బిల్డింగ్స్, 3-11-1948. పి. నరసింహమ్, కమిషనర్.

కరాచీ

మ్యూచువల్ అస్యూరెన్స్ కో., లిమిటెడ్

(1888 భారత బీమా చట్టంకింద రిజిస్టర్ చేయబడినది)
(మా కంపెనీ పేరును "ది మెర్కంటైల్ మ్యూచువల్ అష్యూరెన్స్ కో., లిమిటెడ్"గా త్వరలో మార్చివేస్తున్నాము.)
హెడ్ ఆఫీసు: అజ్మీర్

• మా పాలసీదార్లకు • పర్కర్లకు • మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా నూతన వర్షాభినందనలు

మా భారతీయ సోదర సోదరీమణులకు నూతన సంవత్సరం సమధికానందైశ్వర్యాలు చేకూర్చాలని మా శుభకాంక్ష.
ఒకప్పుడు సింధు హిందువుల మన్ననలనుబడసి, నేడు ఇండియాలో ప్రసిద్ధి గాంచడానికి ఆశిస్తున్న ఈ "ఇవాక్యుయీ" ఇన్సురెన్స్ కంపెనీని దేశభక్తిగల ప్రతి భారతీయుడు విధిగా ఆదరించాలి.

కంపెనీకి చేరిన కొత్త బీమా వ్యాపారం రు. 50,00,000 కు పైగా
మా పెట్టుబడులు, ఆస్తులు అన్నీ ఇండియాలో ఇండియాప్రభుత్వ సెక్యూరిటీలుగా వున్నవి.

సౌత్ ఇండియా ఆర్గనైజేషన్: 1. శ్రీ రావిపల్లి రంగారావు, డివిజనల్ మేనేజర్. 2. శ్రీ జి. సింహాద్రిరావు, మేనేజర్, ఆంధ్రా బ్రాంచి. 3. శ్రీ సి. ఎస్. నారాయణ్, మేనేజర్, నార్తర్న్ సర్కార్స్ బ్రాంచి. 4. శ్రీ బి. వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఆఫ్ ఏజెన్సీస్. 5. శ్రీ రామానందశర్మ, డెవలప్‌మెంట్ ఆఫీసర్. 6. శ్రీ ఎమ్. రంగరావు, ఏజెన్సీ ఇన్స్‌పెక్టర్. 7. శ్రీ డి. బాల్ గంగాధర్, ప్రొబేషనరీ బ్రాంచి మేనేజర్.

అపూర్వావకాశం! సౌత్ ఇండియాలో మాకు ప్రాతినిధ్యం లేని ప్రాంతాలలో మంచి బీమా వ్యాపారం చేయగలవారికి ఇంకా కొన్ని ఖాళీలు కలవు. ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

శ్రీ ఎల్. బి. సుజాన్, మేనేజింగ్ డైరెక్టర్, నయాబజార్, అజ్మీర్.

కలకత్తా టెలిఫోన్ సర్వీసు: దుండగుల విధ్వంసక చర్యలు

కలకత్తా, నవంబర్ 4—

కలకత్తా టెలిఫోన్ హౌస్‌లో ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి ఇప్పటికి పదిరోజులైనా కాలేదు. ఈ లోపున టెలిఫోన్ విధానం విషయంలో మరల పెద్దచిక్కు వచ్చింది. పెద్ద పెద్ద పరిశ్రమలకు, వ్యాపారసంస్థలకు కేంద్రస్థలమైన బర్ట్‌బర్ట్ ప్రాంతానికి, కలకత్తా నగరానికి మధ్య టెలిఫోనులు పనిచేయలేదు.

ఆ విషయమై పరిశీలించగా కలకత్తాకు ఎనిమిదిమైళ్ళ దూరంలో అలీపూర్ విమానాశ్రయం వద్ద వేల గొంతమేర తవ్వబడినట్లు, తర్వాత మట్టితో కప్పివేయబడినట్లు కనిపించింది. అక్కడ తిరిగి తవ్వి చూడగా భూమిలో టెలిఫోన్ కేబిల్ 18 గజాల పొడుగున తెంపివేసి, తొలగించబడినది. మరి రెండుమూడు ప్రదేశాలలో కూడా టెలిఫోన్ కేబిల్స్ ధ్వంస మొనర్చబడినవి.

పశ్చిమ బెంగాల్ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్, తంతితపాలా, టెలిఫోన్ శాఖాధికారులు అలా తవ్వబడిన ప్రాంతాలను దర్శించారు.

"ఎవరైనా విధ్వంసక చర్య జరిపినట్లు మీకు అనుమానంగా వున్నదా" అని కలకత్తా టెలిఫోన్ శాఖ జనరల్ మేనేజర్‌ను విలేఖరులు ప్రశ్నించగా "ఆ విషయాన్ని మీరే ఊహించుకోవచ్చు"నని ఆయన జవాబు చెప్పారు.

"ఒకవేళ అలా కోసివేసిన కేబిల్‌ను అమ్ముకున్నా వందరూపాయల కన్న లాభించదు, అందువలన కేబిల్‌ను అమ్ముకోడమే ఈ పని చేసినవారి ఉద్దేశం అయివుండ"దని మరొక ఉద్యోగి విలేఖరులకు తెలిపినారు.

కలకత్తాలో టెలిఫోన్ విధానాన్ని చెడగొట్టడానికి కొందరు వ్యక్తులతో పనిచేస్తున్నట్లు కనిపిస్తున్నదని ఒక పోలీసు ఉన్నతోద్యోగి సూచిస్తున్నారు.

తిరిగి అగ్నిప్రమాదం

కలకత్తా టెలిఫోన్స్ సంస్థ అక్కౌంట్స్ శాఖలో నేడు తిరిగి అగ్నిప్రమాదం సంభవించింది. ఎలెక్ట్రిక్ లిఫ్ట్‌లోని మోటార్‌లో మంట మొదట బయలుదేరినది. వెంటనే మంటలను ఆర్పివేశారు.

టెలిఫోన్ తీగల మరమ్మతు

కలకత్తా, నవంబర్ 5—

కలకత్తా నగరానికి, బర్ట్‌బర్ట్ ప్రాంతానికి మధ్యన టెలిఫోన్ కేబిల్స్‌ను దుండగీండ్రు ధ్వంసం చేసినచోట, వాటి మరమ్మతుకు అధికారులు చర్యతీసుకున్నారు. గతవారం టెలిఫోన్ హౌస్‌లో అగ్నిప్రమాదంమూలంగా 6,000 టెలిఫోన్ లైనులు చెడిపోయనవి. వాటిలో కలకత్తా కార్పొరేషన్, రైల్వేలు, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలు మున్నగు ముఖ్యసంస్థల మధ్యగల దాదాపు 306 లైనులు మరమ్మతు చేయబడినవి. ఈ వారంలో మరి వంద లైనులను మరమ్మతు చేస్తారు.

"శిఖ్ఖులకందరికి అకాలీదళం" ప్రాతినిధ్యం వహించదు

మాస్టర్ తారాసింగ్ ప్రకటనపై సర్దార్ సంతోషసింగ్ ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 4—

సర్దార్ సంతోషసింగ్ (ఆలిండియా నేషనలిస్టు శిఖ్ఖు పక్ష కార్యదర్శి) నేడు ఒక ప్రకటన చేస్తూ, దేశాన్ని విచ్ఛిన్నోపహత మొనర్చే జాతీయ ప్రతికూల చర్యలను అణచడానికి కాంగ్రెస్ నాయకులు, నేషనలిస్టు శిఖ్ఖులు ఎల్లరూ తీవ్రంగా చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"శిఖ్ఖులతరపున ప్రాతినిధ్యంవహించి, వారి అభిప్రాయాలను వ్యక్తపరచగల సంస్థ శిరోమణి అకాలీ దళం ఒక్కటేనని మాస్టర్ తారాసింగ్ ప్రకటించాడు, ఆవాదం మిక్కిలి అసంబద్ధమైనది.

"శిఖ్ఖుల చరిత్ర తెలిసినవారికి ఈ విషయం సుగ్రాహ్యంకాగలదు. శిఖ్ఖుసంఘమంతా ఒక్క వర్గంకాదు. దానిలో అనేక ఉపవర్గాలు కలవు. అన్ని ముఖ్యసమస్యల విషయంలోను విభిన్నాభిప్రాయాన్ని శిఖ్ఖుసంఘమే తెలుపగలదుగాని, దానిలోని ఒక ఉపవర్గానికి అట్టి అధికారం వుండదు."

సి. పి. పోలీసులు

సర్దార్ పటేల్ ప్రశంస

నాగపూర్, నవంబర్ 4—

సి. పి. పోలీసులు గాంధీ జాతీయ స్మారక నిధికి చెల్లించిన విరాళాల మొత్తం రు 1,64,456ను హెడ్‌కానిస్టేబుల్ రామ్ ఆశ్రే నేడు సర్దార్ వల్లభాయిపటేల్‌కు సమర్పించారు. అప్పుడు సర్దార్ పటేల్ సి. పి. పోలీసులను అభినందిస్తూ ఇలా అన్నారు:

"గత సంవత్సరంలో పోలీసు ఉద్యోగుల దృక్పథం మార్పుచెందినందుకు చిహ్నంగా ఈ విరాళాన్ని నేను స్వీకరిస్తున్నాను. ఇండియా చరిత్రలో అత్యంత క్లిష్టసమయంలో సి. పి. పోలీసులు శాంతి భద్రతలను చక్కగా కాపాడగలగడం అత్యంత ముదావహం.

"పోలీసులు ప్రజలతో వ్యవహరించడంలో ఓర్పు, మర్యాదకనపరచి, వారి సద్భావాన్ని ఆర్జించడానికి ప్రయత్నించాలి ఇండియా స్వాతంత్ర్యాన్ని సుస్థిరపరచడం, జాతీయ నిర్మాణాన్ని దృఢతరమొనర్చడం మున్నగు విషయాలలో పోలీసులు వారి విధ్యుక్తధర్మాలను మున్ముందు నెరవేర్చవలసి వుంటుంది. అందువలన అన్ని రాష్ట్రాలలోను పోలీసులు ప్రప్రథమము న్యాయభద్రతలను కాపాడవలసిన ఆవశ్యకతను గుర్తించాలని హెచ్చరిస్తున్నాను."

మద్రాసు, నవంబర్ 5—

జీతాలు, పెన్షన్ల క్రింద 1947-48 సంవత్సరానికి ప్రభుత్వానికయిన వ్యయం రు. 1,371.77 లక్షలని నేడొక ప్రకటన ప్రకటించబడింది.

★ గ్రంథ సమీక్షలు ★

గ్రంథాలయశాస్త్ర ప్రథమ పాఠములు

రచన: పాతూరి నాగభూషణం (ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి). సేవాశ్రమ పక్షమున దేశకవితామండలి బెజవాడవారిచే ప్రచురించబడినవి. వెల మూడు రూపాయలన్నర. ప్రతులకు పెదపాలెం సేవాశ్రమంవారికి వ్రాయాలి.

శ్రీ పాతూరి నాగభూషణంగారు చిరకాలం నుంచి ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యదర్శిగా, తెలుగునాట గ్రంథాలయోద్యమాభివృద్ధికి విశేషంగా కృషిచేశారు. వీరు చిన్ననాటనే (అంటే 1919 లోనే) పెదపాలెంలో బాలసరస్వతీ భాండాగారాన్ని స్థాపించి, అభివృద్ధిచేసి చక్కని పద్ధతులపై నడిపారు. ఆ తరువాత సేవాశ్రమం స్థాపించి, అందులో ఆధునిక పద్ధతులపై సేవాశ్రమ వాణీమందిరం అన్న పేరుతో ఒక కేంద్రగ్రంథాలయాన్ని స్థాపించి నిర్వహిస్తున్నారు. శ్రీ నాగభూషణంగారు ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నడిపిన గ్రంథాలయ తరగతులకు హాజరై పట్టభద్రులైన అనుభవశాలురు. 1938 నుంచి ఆంధ్రదేశ గ్రంథాలయ కార్యదర్శిగా విజ్ఞానసేవ చేస్తున్నారు.

ఆయన తన అనుభవాలను పురస్కరించుకొని ఆంధ్ర గ్రంథాలయోద్యమాన్ని విజ్ఞానయుతంగా నడపడానికి అవసరమైన చర్యలను గురించిన యోచనతో తరగతివారి గ్రంథాలయ శిక్షణకు ఏర్పాట్లతో ఒక్కొక్క తరగతికి ప్రణాళికలను తయారుచేసి పాఠ్యపుస్తకాలను రచించాలనే సంకల్పము కారణంగా ఈ గ్రంథాన్ని రచించినారట.

ఇది గ్రంథాలయ శాస్త్రంలో తెలుగులో మొదటి పుస్తకం.

దీనికి మాతృకగా "ఫైవ్‌లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్" అన్న ఆంగ్ల గ్రంథాన్ని పెట్టుకున్నామని వీరు ఆ గ్రంథకర్తకు కృతజ్ఞత తెలియచేసినా నిజానికి ఇది స్వతంత్ర గ్రంథమేనని శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివంటి గ్రంథాలయోద్యమ జనకులు, అనుభవజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

ఇందులో (1) ఉపయోగంకొరకు పుస్తకాలు, (2) అందరికీ పుస్తకాలు. (3) ప్రతి పుస్తకానికి తన చదువరి; ప్రతి చదువరికి తన పుస్తకం, (4) చదువరికాలాన్ని, సిబ్బందికాలాన్ని వ్యర్థపరచవద్దు, (5) గ్రంథాలయ మొకజీవి అను అయిదుసూత్రాలను చక్కగా వివరించారు.

శ్రీ నాగభూషణంగారు ఒక్కొక్క విషయాన్ని వివరిస్తూ, స్వంత అనుభవాలను, ఇతర ప్రాంతాలలో తాను కన్నవీ, విన్నవీ, ఆయన విశేషాలను చేర్చడంచేత రచన, సాఫీగా హృదయంగమంగా వుండడమే. కాకుండా గ్రంథాలయశాస్త్రంలో ఓనమాలు తెలియని కొత్తవారికి సైతం అభిరుచి పుట్టేటంతగా, ఆకర్షణీయంగా సుబోధకంగా వున్నది.

మనదేశంలో, ముఖ్యంగా తెలుగుదేశంలో గ్రంథాలయోద్యమం శాస్త్రయుక్తంగా అభివృద్ధి చెందవలసివున్నది. అందుకు గ్రంథాలయాలను నిర్వహించే వారందరూ గ్రంథాలయ శాస్త్రంలో ప్రవేశం కలిగివుండడం అవసరం. అలాంటి వారందరికీ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుంది. శ్రీ హరిసర్వోత్తమరావుగారన్నట్లు, మన ఆంధ్రావనిలో గ్రంథాలయ సేవకులందరూ ఈ పుస్తకాన్ని సమగ్రంగాపఠిస్తే గ్రంథాలయ నిర్వహణలో కొంత పురోభివృద్ధి తప్పక కానవస్తుందనడానికి ఎవ్వరికీ సందేహం అక్కరలేదు.

గ్రంథాలయ శాస్త్ర పరిచయం కావలసినవారికి మొదటిపాఠ్యపుస్తకంగా ఇది ప్రయోజనపడుతుందనే తలంపుతో దీని "గ్రంథాలయశాస్త్ర ప్రథమ పాఠములు" అనిపేరు పెట్టినామని శ్రీ నాగభూషణంగారు వ్రాశారు. ఈ పుస్తకం అంతా చదివితే శ్రీ నాగభూషణంగారి ఆశయం చాలవరకు నెరవేరిందనే చెప్పవచ్చు.

ఇందులో ఆంగ్ల గ్రంథాలలో మాదిరిగా గ్రంథాంతంలో అకారాది విషయానుక్రమణిక వుండడం ఒక విశేషం.

ఫ్రెడరిక్ ఎంజెల్సు జీవితం: ఉపదేశాలు

రచన: వి. ఐ. లెనిన్, జెల్లాకోట్సు(?).
అనువాదం: నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రగతి ప్రచురణాలయం. వెల రు 1-0-0 ప్రాప్తిస్థానం: ప్రగతి ప్రచురణాలయం, నిడమర్రు(వయా) పెంటపాడు, పశ్చిమగోదావరిజిల్లా.

ఫ్రెడరిక్ ఎంజెల్సు కార్మికవర్గ మహానాయకుడు. ప్రపంచ కార్మికోద్యమానికి మార్గదర్శకుడు. ఈయన కూడా మార్క్సు మహాశయునివలెనే జర్మనీ దేశంలో 1820 లో ధనికుల ఇంట జన్మించి, చివరకు మార్క్సుకు ఆప్తమిత్రుడై, అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రణాళిక మూలరచయితలలో ఒకడై "సైంటిఫిక్ సోషలిజాన్ని" గురించి అనేక గ్రంథాలను, వ్యాసాలను రచించి ప్రపంచ కార్మికోద్యమసారథిగా వాసికెక్కాడు. కార్మికోద్యమ నిర్వహణలో ఆయన అనుచరుడుగా వ్యవహరించిన రష్యా విప్లవనేత లెనిన్, ఆయన జీవితాన్ని ఉపదేశాలను గురించి ఒక ఉత్తమ గ్రంథాన్ని రచించాడు. లెనిన్ వ్రాసిన ఆ గ్రంథానికి శ్రీ ఉమారాజేశ్వరరావుగారి అనువాదం సరళంగావున్నది. కార్మికోద్యమాన్ని అర్థం చేసుకోవాలన్నవారికి ఈ గ్రంథమెంతగానో తోడ్పడుతుంది.

పిల్లల బొమ్మల భారతం

రచయిత మాగంటి బాపినీడు: ప్రచురణ జాతీయ జ్ఞానమందిరం. వెల రు. 1-8-0 ప్రతులకు: జాతీయ జ్ఞానమందిరం, 5. ఎ. మోబ్రీసు రోడ్డు, రాయపేట, మదరాస్ వారికి వ్రాయాలి.

మన మహాభారతం, భారత జాతీయ విజ్ఞాన కల్పతరువనదగిన ఉత్తమ గ్రంథం. భారత గ్రంథ ప్రాశస్త్యాన్ని గురించి ప్రజలకు—వారి భాషలు ఏవైనా—ఎంతటి అభిమానమో, తెలుగు నాట ప్రచారంలోవున్న ఈ సామెతను చూస్తే తెలుస్తుంది. "వింటే భారతం వినాలి. తింటే గారెలు తినాలి" అని ఆ సామెత. అలాంటి భారతాన్ని తెలుగు పిల్లలకు తెలియచెప్పడంకోసం శ్రీ బాపినీడుగారు తెలిసేమాటలతో, చూడడానికి ముచ్చటగావుండే బొమ్మలతో చిన్న చిన్న కథలుగా, క్లుప్తంగా వ్రాశారు.

శ్రీ బాపినీడుగారు తెలుగుభాషలో పిల్లలకోసం రెండు పుస్తకాలు ప్రచురించి భాషాసేవచేశారు. అక్షర జ్ఞానంవున్న బాలబాలికల కందరికి తెలిసేటట్లు చక్కని తేటతెలుగులో వ్రాసి, అందమైన బొమ్మలు చేర్చి ఈ పిల్లల బొమ్మల భారతాన్ని బాపినీడుగారు ప్రచురించారు. శ్రీ బాపినీడుగారు ఇలాంటి బాలసాహిత్యాన్ని ఇతోధికంగా ప్రచురించి పిల్లల విజ్ఞానాభివృద్ధికి ఇంకా కృషిచేయగలరని ఆశిస్తున్నాము.

—భానుజీ

చలన చిత్రకళ

చలనచిత్ర పరిశ్రమకు ముఖ్యంగా తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన నటీనటుల, దర్శకుల, సహాయ దర్శకుల, టెక్నీషియనుల జీవితాలను గురించి, తదితరులను గురించిన వివరాలతో శ్రీ యు. డి. ప్రసాద్ రచించిన గ్రంథం. క్రౌన్‌సైజు. 178 పుటలు. అనేక చిత్రాలతో, ఆకర్షణీయంగా ముద్రించబడినది. తెలుగు చిత్రకళా పరిశ్రమలోని వారినిగురించి ఇంత వివరంగా ఇదివరలో ఏ పుస్తకం లేదు. రచయిత ప్రయత్నం మెచ్చదగ్గది. వెల రెండు రూపాయలు: ప్రాప్తిస్థానం: చిత్రకళా ప్రచురణలు: సత్యనారాయణపురం, విజయవాడ.

గ్రంథ స్వీకృతి

(1) "ఉత్పత్తి పడగొట్టింది ఎవరు?" ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రచురణ వెల: 0.4.0.

(2) "జమీందారీల రద్దు బిల్లా? శిక్ష రక్షణ చట్టమా?" ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం ప్రచురణ వెల: 0.4.0.

మహారాజశ్రీ రేడియో జవాబ్: గ్రంథకర్త: మహారాజశ్రీ క్రౌన్, 16 పుటలు; 1944 లో ముద్రించబడింది. వెల: రు. 0-8-0; దొరకుచోటు: మహారాజశ్రీ బుక్‌షాప్, దేవీచౌక్, రామలింగేశ్వరపేట, తెనాలి. ఇది సినిమా తియ్యడానికి ఉద్దేశించి వ్రాయబడిన కథ. సినిమాలోకం దృష్టిని ఇది ఆకర్షించగలదనే ఆశిస్తున్నాము.

నారదభక్తి సూత్రములు: అనువాదకుడు: శ్రీ నోముల అప్పారావు: వెల: మూడణాలు: కావలసినవారు అనువాదకునిపేర కాకినాడకు వ్రాయాలి.

శ్రీ భగవత్ పూజాగీతములు: ప్రకాశకుడు: శ్రీ నోముల అప్పారావు, వెల నాలుగణాలు కావలసినవారు ప్రకాశకునిపేర కాకినాడకు వ్రాయాలి.

"గ్రామస్థులు స్వశక్తితో తమ సమస్యలను పరిష్కరించుకోవాలి"

ఆలూరులో మంత్రి శ్రీ గురుపాదం ఉద్బోధ

ఆదోని, నవంబర్ 4—

మద్రాసు ప్రభుత్వ ఫిర్కా డెవలప్‌మెంట్ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, జిల్లా అధికారులతో కలిసి బళ్లారి నుంచి మొన్న ఉదయం 9 గంటలకు ఆలూరుకు వచ్చారు.

దారిలో మంత్రి హాలహర్విలో ఆగి అక్కడి హరిజనవాడను పరిశీలించారు. మంత్రి ఆలూరుకు రాగానే ఫిర్కా డెవలప్‌మెంటుశాఖవారు వివిధ ప్రణాళికలను అమలుపరచిన ముద్దనగిరిగ్రామానికి వెళ్ళి చూచారు. అక్కడ గ్రామ కాంగ్రెస్ కమిటీ వారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. హరిజనులు యిండ్లు కట్టుకోడానికి విశేషంగా గ్రాంటులు యివ్వవలసిందని వారు మంత్రిని కోరారు. తిరిగి కంట్రోల్సును విధించి బీదసాదలకు కష్టాలు కలిగించవలదనికూడా వారు విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ గురుపాదం సమాధానంచెబుతూ, ఒక్కొక్క హరిజన కుటుంబానికి 100 రూపాయలు గ్రాంటు యివ్వబడుతుందని తెలియజేశారు. ఈ సొమ్ము రొక్కంగాకాక గృహనిర్మాణానికి ఉపకరించే సామగ్రిరూపంలో యివ్వబడుతుందని కూడా ఆయన అన్నారు. అందరి అక్కరలు పూర్తిగా తీరేటట్లు ప్రభుత్వం సహాయంచెయ్యజాలదనీ, ప్రోత్సాహం కలిగించే నిమిత్తం స్వల్పంగా మాత్రమే గ్రాంటులనుయిస్తుందని ఆయనచెప్పారు. గ్రామస్థులసౌకర్యంనిమిత్తం వేలకొలది రూపాయలను ఖర్చుపెట్టి పాతబావులు, గ్రామచావిడి మున్నగువాటిని మరమ్మత్తు చేయిస్తున్న శ్రీ నల్లారెడ్డిగారిని మంత్రి అభినందించారు. కలవారు ఈ విధంగా ప్రజోపయోగకరమైన పనులకు పూనుకున్నప్పుడే ఫిర్కా డెవలప్‌మెంటు ప్రణాళిక పూర్ణంగా ఫలించగలదని శ్రీ గురుపాదం చెప్పారు.

మంత్రి అక్కడనుంచి సపరివారుడై ఆలూరుకు తిరిగివస్తూ అరికేరి గ్రామంలో కొన్ని నిమిషాలు నిలిచి అక్కడ కొత్తగా నిర్మిస్తున్న బావిని, చెరువును పరిశీలించారు.

ఆలూరులోని రహదారీ బంగళావద్ద జరిగిన బహిరంగసభలో మంత్రి వ్యవసాయాభివృద్ధిని గురించి ఉపన్యసించారు. ఆయన ఉపన్యాసాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఎన్. అనంతరామన్ తెలుగులోకి అనువదించారు. ప్రభుత్వం పెద్ద సమస్యలనే పరిష్కరించడానికి పూనుకోగలదనీ, చిన్న సమస్యలను ప్రజలు తమంతతామే పరిష్కరించుకోడం నేర్చుకోవాలని మంత్రి అన్నారు.

శ్రీ టంగుటూరి ప్రకాశంగారి స్వగ్రామానికి తాను వెళ్ళిన సంగతిచెబుతూ ఆ గ్రామమంతా గ్రామస్థుల స్వయంకృషితోనే నిర్మింపబడ్డదని తెలియజేశారు.

గ్రామంలోని యిండ్లు, బడి, మరుగుదొడ్లు అన్నీ గ్రామస్థులచేతనే నిర్మింపబడ్డవనీ, గ్రామం మధ్య శ్రీ ప్రకాశంగారి గృహం నిర్మించబడ్డదనీ ఆయన చెప్పారు. తాను గ్రామానికి వెళ్లినప్పుడు గ్రామస్థులు తన్ను ధనసహాయం చెయ్యవలసిందని కోరలేదనీ, బార్టర్ పద్ధతిని ప్రవేశపెట్టవలసిందని కోరారని ఆయన చెప్పారు.

అక్కడికి పదిమైళ్ళ దూరంలో ఉన్న మరొక గ్రామానికి వెళ్ళగానే పెద్ద పనికి, చిన్న పనికి స్వల్పమైన సొంతపనికికూడా ధనసహాయం చెయ్యవలసిందని గ్రామస్థులు అందరు అడిగారని ఆయన అన్నారు. చీటికిమాటికి ప్రభుత్వ సహాయంకోసం ఎదురుచూడక గ్రామస్థులు స్వశక్తిపైన ఆధారపడి తమ సమస్యలను తామే పరిష్కరించుకోడం నేర్చుకొన్ననాడు గ్రామస్థుల అభ్యుదయాన్ని ఎవరు అరికట్టజాలరని మంత్రి ఉద్బోధించారు.

ఉపహారం స్వీకరించిన తర్వాత మంత్రి పరివారంతో ఎమ్మిగనూరుకు వెళ్ళి అక్కడి చేనేత పనివారి వాడలను చూశారు, ఎమ్మిగనూరునుంచి సాయంత్రం 4 గంటలకు ఆదోనికి వచ్చి వారు మెయిలులో చెన్నపురికి వెళ్ళారు.

ప్రొద్దుటూరులో 144 వ సెక్షన్

మొహరం పండుగ నిలుపుదల

ప్రొద్దుటూరు, నవంబర్ 2—

ఈ నెం 2 వ తేదీనుంచి 14 వ తేదీవరకు ఈ వూరి సరిహద్దులలోపల ఎవరూ ఉత్సవాలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు జరపకూడదనీ, ఆయుధాలనుగానీ, అపాయకరమైన వస్తువులను గాని ఎవరూ తీసుకుపోకూడదనీ, అయిదుగురుగాని, అంతకంటె ఎక్కువమందిగాని బహిరంగ ప్రదేశంలో గుమికూడరాదనీ, లైసెన్సులేకుండా ఎవ్వరూ వేషాలు వెయ్యకూడదని 144 వ సెక్షన్ క్రింద స్థానిక సబ్ మెజిస్ట్రేటు ఉత్తరువులు జారీ చేశారు.

హిందూ సోదరులపట్ల తమకుగల సుహృద్భావానికి చిహ్నంగా ఈ సంవత్సరం ముస్లింలు మొహరం పండుగను జేసుకోడం మానివెయ్యాలనీ, హిందువుల పండుగలకు ఎట్టి ఆటంకం కలగకుండా చూడాలనీ, ప్రొద్దుటూరు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక అంజుమాన్ అల్ ఇస్లాం అధ్యక్షులు జనాబ్ షేక్ బహదూర్ సాహెబ్ ప్రొద్దుటూరు ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.

విజయవాడ, నవంబర్ 4—

ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఇలా తెలియజేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ సంఘానికి పెద్దగ్రంథాలయం ఒకటి వున్నది. ఇందులో అమూల్యమైన గ్రంథాలు అనేకం వున్నవి. ఈ గ్రంథాలయంతో సంబంధంగలిగి ఒక పరిశోధనశాఖకూడా పని చేస్తున్నది 2 రూపాయలు రుసుముచెల్లించి ఎల్లరు గ్రంథాలయంలో సభ్యులుగా చేరవచ్చును. ఆదివారంనాడుతప్ప తక్కినరోజులలో సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటలవరకు గ్రంథాలయం తెరచివుంటుంది అవకాశము వున్నవారందరు ఈ గ్రంథాలయంవల్ల కలుగగల ప్రయోజనాన్ని పొందవలసినదిగా కోరుతున్నాను."

విపణి-వీథి

సవరను రేటు

మద్రాసు. నవంబర్ 6—

అమ్మకం పన్ను	రు. అ. పై.	
నవరం దిల్లరుధర	76 10-0	
పొట్లా బంగారం	114-4-0	
మూసా బంగారం	112-8-0	
వెండి వందతులాలు	177-0-0	
వెండి తులం	1-13-0	
వేరుశెనగ గింజలు		
(531 పౌనులు) మెసిన్ పరకు కొత్తది బజారు ధర	148-0-0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	306-8-0	308-0-0
ఆముదం		
500 పౌన్లు) జాదువ	340-0-0	
పంచదార		
(2 ఆందరు) "కాన్‌పూర్"	107-0-9	108-0-9
కొబ్బరినూనె		
(39 పౌన్లు) గం డబ్బి 1 కి	31-8-9	31-9-9

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస శుద్ధ షష్ఠి

ఆదివారం నవంబర్ 7-వ తేదీ

షష్ఠి ఉదయం 7-17 గంటలవరకు. ఉత్తరాషాఢ నక్షత్రం రాత్రి 8-3 గంటలవరకు వర్జ్యం: రాత్రి 1-31 నుంచి 2-17 గంటలవరకు.

మద్రాసు రేడియో

సోమవారం, నవంబర్ 8

211 మీటర్లలో ఉదయం 7.10 అరియకుడి రామానుజ అయ్యంగార్ (రికార్డులు). 7.30 శాంత (గాత్రపాట), 8.30 మన్నార్‌గుడి ఎస్. నాగరాజ అయ్యర్ (గాత్రపాట). మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5.30 ఎ. శంకరన్ (గాత్రపాట), 6-20 ఎ. ముత్తయ్య (వీణ), 7.45 ఆంధ్ర సమ్మేళనం, 8 గంటలకు వి.ఆర్. చంద్ర (గాత్రపాట), 8-30వి కృష్ణన్ (గాత్రపాట), 9-45 'అవతార పురుషుడు' తెలుగు నాటిక రచన: జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి. 9-40 టి. బాలసుబ్రాయలు (ఫిడేలు)

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు, 7.30 అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు).

బళ్లారి పట్టణానికి ఎలక్ట్రిసిటీ సప్లయి

ప్రభుత్వానికి మునిసిపల్ కౌన్సిల్ వినతి

బళ్లారి, నవంబరు 1—

ఇటీవల శ్రీ ఎమ్ గంగప్ప (బళ్లారి మునిసిపల్ చెయిర్మెన్) గారి అధ్యక్షతను జరిగిన బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో బళ్లారి పట్టణానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే కేంద్రంలోని ఇంజన్ చెడిపోయిన కారణంగా రోజుకు యిదివరకువలె 19 గంటలు కాక 12 గంటలు మాత్రమే పవర్‌హౌస్ పనిచేసే ఏర్పాటు చెయ్యడానికి, ఇంజన్ విడిభాగాలను విమానంలో తెప్పించడానికి తీర్మానం చెయ్యబడింది. ప్రభుత్వాన్ని బళ్లారి పట్టణానికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసే పూచీ వహించవలసిందనీ, అంతవరకు రెండుఇంజన్లను సప్లయిచెయ్యవలసిందని కోరుతూ తీర్మానంచేశారు.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ మరొకతీర్మానం చేశారు.

బళ్లారి మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావుగారిపై మునిసిపల్‌కౌన్సిల్ విశ్వాసరాహిత్యతీర్మానం చేసినతరువాతకూడా ప్రభుత్వం ఆయనను బదిలీ చేయనందుకు నిరసన తెలుపుతూ వేరొక తీర్మానం చేశారు.

బళ్లారి కాంగ్రెస్ ఎన్నికలు

బళ్లారి, నవంబర్ 1—

శ్రీ కె శివరుద్రప్పగారి అధ్యక్షతను అక్టోబర్ 27 వ తేదీని బళ్లారి సర్కిల్‌కాంగ్రెస్ ఎన్నికలు జరిగినవి.

శ్రీ డి. హెచ్. వెంకోబారావుగారు అధ్యక్షులుగా, శ్రీ కె. శివరుద్రప్పగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. కె. రామాచారి, వి. రేవన సిద్దప్పగార్లు కార్యదర్శులుగా, శ్రీ బి. ఎమ్. మరుల సిద్దయ్యగారు కోశాధికారిగా, గంగావతి శ్రీ డి. హెచ్. రాఘవేంద్రరావు, టి. నారప్ప, కె. చెన్నబసప్ప, కె. రామచంద్రగుప్త, దుర్గప్పగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఎన్నికలు జరగడానికి ముందు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ. వీరాస్వామిగారి రాజీనామా ఆమోదించబడింది."

హిందుస్థానీ తరగతులు

మద్రాసు, నవంబర్ 4—

హిందుస్థానీ తరగతులు ప్రాథమిక నుంచి విశేషయోగ్యతవరకు అన్నిపరీక్షలకు 5. తంబుచెట్టివీధిలో నవంబర్ 8 వ తేదీనుంచి సాయంత్రం 6 గంటలనుంచి 8 గంటలవరకు నడుపబడుతవి. వివరాలు సిటీ ఆర్గనైజర్‌ను అడిగి తెలుసుకోవచ్చును

రేలంగి, నవంబర్ 5—

ఇక్కడి వర్తక ప్రముఖులు శ్రీ మామిడి రామారావుగారు 5 వ తేదీ తెల్లవారుజామున 4 గంటలకు స్వర్గస్థులైనారు.

బారాలకొలది బాధకరమైన వేసంకాలపు ఎండ, ఉడకపోతవలన మనస్సుకూ, శరీరానికీ కూడా కష్టంకలిగించే రోజులు - దీనంతా సమగ్రంగా నేను ఊహించగలను.! కాని, దీనిని లెక్కచేసే వారెవరు? నా మాత్రము ఇది ఈలాగులేదని మీరు నమ్మవచ్చును. సరంబీకి ఒక కాస్సెల్స్ అమర్చబడి ఉండడము చేత, నా వేసవి ఖచ్చితంగా దీనికి భిన్నంగా ఉంటుంది.



తయారీదార్లు: మాచ్‌వెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్
మానేజింగ్ ఏజెంట్లు: కాస్సెల్స్ లిమిటెడ్ సబ్జిమండి, ఢిల్లీ

మద్రాసు రాజధానికి విక్రయించే ఏజెంట్లు: మురుగప్పా ఏజెన్సీస్ లిమిటెడ్, 106, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు. టెలిఫోన్ నెం. 4195

తంజావూరు జిల్లాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎలెక్ట్రిక్ మార్ట్ లిమిటెడ్. (బ్రాంచి) బజారు వీధి - మాయవరము, తంజావూరు.

డిస్ట్రిబ్యూటర్లు: 1. మెసర్స్ ఎం. టి. రాజన్ అండ్ కో. 195, నేతాజి సుభాషచంద్రబోస్ రోడు, మద్రాసు. టెలిఫోన్ నెం. 2175. 2. ఎస్ కే ఎలెక్ట్రిక్ కో., 255, పూనమల్లి హైరోడ్. పెరియమెట్, మద్రాసు. 3. ది ఇండోలంకా ట్రేడర్స్. 38. లింగిచెట్టి వీధి. మద్రాసు 1. టెలిగ్రామ్ నెం. 4452.

లక్ష్మీ బ్రాండ్ — LUXMI BRAND GUARANTEED PURE

అల్యూమినియం పాత్రసామానులు (మిషన్ నరుకు) అన్ని రకములు దొరకును.

మహాలక్ష్మీ మెటల్ వర్క్సు, బెజవాడ

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్ నెం.790

వెసబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి
టి. వి. లాల్ & కో., బొంబాయి

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)



మేహములు, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము అతిమూత్రము, పాలుమారిక మొదలగువాని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 3-4-0. వి. పి చార్జి ప్రత్యేకం. పి. వి. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం. పెరిదేపి, నెల్లూరు జిల్లా. మద్రాసు బ్రాంచి: 7. సీను మొదలి వీధి. (సెలక్టు సినిమావద్ద) జి. టి.



దేశసంపద నెం.2. గ్రీసు

క్రీ. పూ 466-428 సంవత్సరములమధ్య ఏథెన్సు పెరిక్లీస్ మహాబలశాలి నాయకుడు. ఇతడు ఏథెన్సు నగరమును, గొప్పశిల్పులను ప్రోత్సహించి విశాలమైన వాణిజ్యశాలలను, గంభీరవిగ్రహములను, సుందరదేవళములను, సుసంకరమైనకట్టడాలను నిర్మించి పునర్జీవింపచేసెను. ఇంతేగాక ఇతడు తర్కశాస్త్రజ్ఞులను, కవులను, గాయకులను విద్యాధికశిక్షకులను ఖగోళశాస్త్రజ్ఞులను, మరి యితర బుద్ధిశాలులను ఆదరించి గ్రీసుదేశకీర్తి ఎంతో హెచ్చింపచేసెను.

ఇండియాదేశ పునర్నిర్మాణమునకు ఎంతో సొమ్ము పెట్టుబడి అవసరము. ... వివిధరకముల గవర్నమెంటు సెక్యూరిటీలలో వడ్డీకి వేసుకొండి. అయాదేశములసంపద వారి భద్రముగా వడ్డీకి వేసుకొనిన పైకములమీద ఆధారపడి ఉంటుందనే సంగతి మీరు జ్ఞాపకముంచుకొండి. ఇందువలన మీరుకూడా లాభము పొందగల్గుతారు. వస్తువుల ధరవరలు తగ్గిన కొలది గవర్నమెంటు సెక్యూరిటీలలో మీరు వడ్డీకి వేసుకున్న పైకము యొక్క కొనుబడి కిమ్మతు ఎక్కువై మీకు మంచి వడ్డీ కిడుతుంది.

లాభకరమైన పెట్టుబడుల మూలముగా మీ నిలువపైకములను భద్రపరచుకొండి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్ల పైన మీ సొమ్మును వినియోగించుకొండి.

ఈ సర్టిఫికెట్లను 5, 7, 12 సంవత్సరాల కాలములలో మీరు తీసుకుంటే, అవి పరిపక్వమైన పిమ్మట వరుసగా వాటిమీద 3%, 3½%, 4 1/6% వడ్డీ మీకు వస్తుంది.

మీ సొమ్మును యితర గవర్నమెంట్ సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీసు అందు సేవింగ్సు బ్యాంకు అక్కౌంట్లలోను, భీమాకంపెనీలలోను, సహకార సంఘములలోనూ కూడా వడ్డీకి వేసుకోండి.

భవిష్యత్తుకొరకు నేడే సొమ్ము నిల్వ చేసుకొండి

మీరు నిల్వజేసిన సొమ్ము అంతా భద్రముగా వడ్డీకి వేసుకొండి.

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

AS-416-T6

లేఖలు

కోరుకొల్లు-కైకలూరు రోడ్డు దుస్థితి

అయ్యా,

కోరుకొల్లు గ్రామంనుంచి కైకలూరువరకు 7 మైళ్ల పొడవునవున్న రోడ్డులో 4 మైళ్ళవరకు కంకర వేయబడింది. ఒకటవ మైలులో అక్కడక్కడ గోతులు పడి బట్టు, ఎడ్లకాళ్లు కూరుకుపోయేలాగా పూటిగోతులతో నిండివున్నది. పెద కొమ్మిలేరు మురుగు కాలువ మొదలుకొని పేమవరప్పాడు చినకాలువ వంతెనవరకు ఉన్నరోడ్డు వర్షాకాలంలో బళ్లుపెళ్ళ లేనంత పూడితో నిండిఉంటుంది. కోరుకొల్లు దగ్గర వాలులోవున్న ఆ రోడ్డుమీద దాదాపు ఒక ఫర్లాంగువరకు వర్షాకాలంలో మోకాలులోతు నీరు నిలిచి వుంటుంది.

సుమారు 30 గ్రామాల కుపయోగించే ఈ రోడ్డు వలన అయిన సౌకర్యాలు లేకపోవుటవలన ఎంతో ఇబ్బందిగా వుంది. వెంటనే జిల్లాబోర్డువారు దీని అభివృద్ధి విషయమై తగుశ్రద్ధ వహించవలసిందిగా కోరుచున్నాను.

కోరుకొల్లు 29-10-1948 } ఇట్లు, దన్నాంశెట్టి సత్యనారాయణ కాలూకా కిసాన్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు

చేనేత కార్మికులకు నూలు సరఫరా

అయ్యా,

గత ఆగస్టునెలలో ప్రభుత్వంవారు, నూలును క్రమమైన పద్ధతులలో, సహకారసంఘాలద్వారా చేనేత పారిశ్రామికులకు, సప్లయి చేస్తామని ప్రకటన చేశారు. అప్పటినుంచి మా గ్రామంలో నూలులేక, చేనేత పారిశ్రామికులు చాలాకష్టములు అనుభవిస్తున్నారు. ఆగస్టునెలలోగాని, సెప్టెంబరు నెలలో గాని సహకార సంఘమువారు నూలు ఇచ్చియుండలేదు. అక్టోబరునెలలో మాత్రం 40 మందికి మగ్గమునకు ఒకటికి 5 పౌనుల నూలును మాత్రమే ఇచ్చివున్నారు. కనీసం నెంబర్లు గల మగ్గములకు నూలుయివ్వలేదు. ఇట్టి పరిస్థితులలో పారిశ్రామికులు ఎటికసాలు అనుభవించు చున్నారో ప్రభుత్వమువారు గ్రహించి, తగినచర్య తీసుకొని నూలును సరఫరా చేయించగలరని ప్రార్థించుచున్నాను.

బండార్లంక 30-10-48 } ఇట్లు, గుడిసెట్ల అంకయ్య యువజన కాంగ్రెస్ ప్రెసిడెంటు

మునగాల పరగణాలో కాంగ్రెస్ ప్రచారం

శ్రీ బండి తిరుపతయ్యగారి నాయకత్వాన

విజయవాడ, నవంబర్ 1—

కమ్యూనిస్టు ప్రమాదం ఎక్కువగా వున్న మునగాల పరగణా గ్రామాలలో నందిగామ తాలూకా కాంగ్రెస్ సేవకులు అక్టోబర్ 16 వ తేదీనుంచి శ్రీ బండి తిరుపతయ్యగారి నాయకత్వాన కాంగ్రెస్ ప్రచారం చేశారు.

కొమరబండ, ఆకుపాముల, నడిగూడెం, రామాపురం, ఎకలాస్ఖాన్‌పేట, తెల్లబల్లి, కోదండరామాపురం, నరసింహాపురం, సింగవరం, మునగాల, బరాఖత్‌గూడెం, గ్రామాలలో సభలు జరుపుతూ వాలంటీర్లు భారులుతీరి, కాంగ్రెస్ నినాదాలు చేస్తూ, వ్యాండు వాయిద్యములతో ఊరేగింపులు జరిపారు; ఉపన్యాసకులు చెప్పారు.

శ్రీ బండి తిరుపతయ్య, శ్రీ సొంతూరి బాపనయ్య, శ్రీ రాపూరి వెంకటేశ్వరరావు, శ్రీ ముండ్లపాటి వెంకటసుబ్బారావుగార్లు ఉపన్యాసించారు. వంకాయలపాటి వెంకటేశ్వరరావుగారు జాతీయ గీతాలు పాడినారు. నెహ్రూ దళంవారు బుర్రకథలు చెప్పారు. పరగణా కాంగ్రెస్ ప్రముఖులు శ్రీ వంగవేటి అచ్చయ్యగారు అన్ని సౌకర్యాలు చేశారు. కాంగ్రెసు ప్రచారం బాగా సాగింది. ప్రచారకదళంవారు రోజుకు 10, 15 మైళ్ళు నడిచి రేంటు, మూడు గ్రామాల సంతున సభలు జరిపారు.

దివి తాలూకా ఆయుర్వేద వైద్యమండలి సమావేశం

బందరు, నవంబరు 3—

దివి తాలూకా మోపిదేవి గ్రామంలో దివి తాలూకా వైద్యమండలి సమావేశం జరిగింది. ధన్వంతరీ జయంతి జరుపబడింది. ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద వైద్యమండలి అధ్యక్షులు శ్రీ అగ్నిహోత్రం విజయసారథి ఆచార్య సభకు అధ్యక్షత వహించారు.

వక్తలు సర్పరావుపేటలో సమావేశమై రాష్ట్రమహామండలి కార్యక్రమాన్ని పూర్తిగా ఆమోదించారు. తమ మద్యనిషేధ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంటు "ఆసవ", "అరిష్ట" ఔషధాలను బహిష్కరించటంవల్ల ఆయుర్వేద వైద్యానికి కలిగిన తీరని నష్టాన్నిగూర్చి పలువురు ప్రసంగించారు.

రేషనింగు, కంట్రోల్సుపట్ల ప్రొద్దుటూరులో ఆక్షేపణ

ప్రొద్దుటూరు, నవంబర్ 3—

గత నెల 31 వ తేదీన సాయంత్రం మునిసిపల్ ఆఫీసు ఎదుట ఉన్న మైదానంలో ప్రొద్దుటూరు గ్రామసేవాసంఘం ఆధ్వర్యాన శ్రీ టి. శ్రీరాములు శెట్టి (వక్కీలు) గారి అధ్యక్షతను జరిగిన సభలో ప్రభుత్వంవారు తిరిగి రేషనింగును, కంట్రోల్సును ప్రవేశపెట్టడంవలన ప్రజలకు చాలా కష్టాలు గలుగగలవని, తెలియజేస్తూ ప్రజాక్షేమం దృష్ట్యా రేషనింగు, కంట్రోల్సును విధించవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

ఉప్పు ఎగుమతిపై విధి నిషేధాల తొలగింపు ఆవశ్యకత

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

శ్రీకాకుళం, నవంబర్ 3—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశం 2 వ తేదీ ఉదయం 9 గంటలకు సర్దార్ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను శ్రీకాకుళంలో జరిగింది:

కళాప్రపూర్ణ శ్రీ త్రిపురాన వెంకట సూర్యప్రసాదరాయకవిగారి మరణమువలన ఆంధ్ర సారస్వత రంగమునకు తీరని లోటు కలిగిందని పేర్కొంటూ, వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేస్తూ సభలో తీర్మానించారు.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు అభినందిస్తూ ఇందువలన ఆంధ్రుల చిరకాలవాంఛిత మీడేరినదని సంతోషం ప్రకటించారు.

ఆచార్య రంగాగారి 49వ జన్మదినోత్సవాన్ని జిల్లాలో జయప్రదంగా జరుపుటకు నిశ్చయించారు నవంబరునెలలో జరుపవలసిన డాక్టర్ పట్టాభి, పండిట్ నెహ్రూల జన్మదినోత్సవాలను జిల్లాలోని గ్రామగ్రామంలో జయప్రదంగాజరుపుటకు తీవ్రతర కృషి చేయవలెనని సోదర సంఘములవారినంతటిని కోరుతూ తీర్మానించారు.

బోర్డు పెంటు జార్జి గెజెట్‌కు, ప్రజోపయోగకర గానములకు, ప్రభుత్వం ప్రకటించు పుస్తకములకు జిల్లా కాంగ్రెసు సంఘములకు పంపించవలెనని మద్రాసు ప్రభుత్వంవారిని కోరుతూ తీర్మానించారు.

ఇటీవలలో శిస్తు తగ్గింపుచేట్లు నిర్ణయం కాగల వరకు 1857,1858 వసలీలకు శిస్తు వసూళ్ళ విషయంలో నంటలు నష్టులు, శిస్తు వసూళ్లు అపు చేయించవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఉప్పు ఎగుమతి విషయంలో రాష్ట్రాల మధ్య రవాణాకు ప్రస్తుతమున్న ఆంక్షలను తొలగించి, అన్ని ప్రాంతాల ప్రజలకు ఉప్పు సరఫరా అయ్యేటట్టు చేయవలసిందిగా మద్రాసు మంత్రివర్గాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతు మహాసభ

ఆహ్వాన సంఘం నియామకం

(మన విలేఖరి)

టెక్కలి, నవంబర్ 2—

నవంబర్ 14 వ తేదీని యిచ్ఛట జరుగనున్న ఆంధ్రరాష్ట్ర ఈనాంరైతు మహాసభకు నిన్న సాయంత్రం ఆహ్వానసంఘం ఏర్పాటు అయింది. సర్దార్ లచ్చన్న (యం. యల్. ఏ.)గారు, ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ ప్రతినిధులు, చీపురుపల్లి, పాతపట్నం, టెక్కలి, సోంపేట, పరసన్నపేట తాలూకాల రైతాంగ ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. శ్రీ కొర్ల హరికృష్ణగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ త్రిపురాన సూర్యప్రసాదరావుగారి మరణానికి సానుభూతి తీర్మానం చెయ్యబడింది.

శ్రీ హరికృష్ణ, సూర్యన్నగార్లు అధ్యక్షకార్యదర్శులుగా 8 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఎన్నుకోబడింది.

రాష్ట్ర ఈనాం రైతు మహాసభకు అధ్యక్షత వహించవలసిందిగా శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారిని ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిని ఆహ్వానించడానికి నిర్ణయించబడింది.

ఆర్థికోపసంఘం 10 మంది సభ్యులతోను, మహాసభ నిర్వహణ ఉపసంఘం 7 గురు సభ్యులతోను నియమింపబడినది. ప్రచారకోపసంఘం కూడా నియమించబడింది.

ఉత్తర విశాఖ జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యాలయం ఈ నెల 24 వ తేదీవరకు టెక్కలికి మార్చబడుతుంది.

పల్నాడుతాలూకా కాంగ్రెసు నూతన కార్యవర్గం ఎన్నికలు

గురజాల, నవంబరు 1—

అక్టోబర్ 30 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు పల్నాడుతాలూకా కాంగ్రెసుసంఘ సర్వసభ్య సమావేశం పల్నాడుతాలూకా కాంగ్రెసు ఆఫీసు శ్రీ బొజ్జా ఆదినారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. ఖాళీపడ్డ రెండు స్థానాలకు శ్రీ వెన్నపూసల చెన్నారెడ్డిగారిని శ్రీ కొమ్మా సీతారామయ్యగారిని ఎన్నుకొన్నారు, తాలూకా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా శ్రీ బొజ్జా ఆదినారాయణరావుగారిని, కార్యదర్శిగా శ్రీ పుల్యాల రమణారెడ్డిగారిని, కార్యవర్గ సభ్యులుగా, శ్రీ గొంది హనుమయ్య, శ్రీ బెగా జానూరెడ్డి, శ్రీ కొడాలి గోపాలస్వామి, సూర్యదేవర కోటయ్య, శ్రీ గోవవరపు నాసరయ్య శ్రీ గాదె వెంకటరామారెడ్డి, శ్రీ రేపాల సత్యనారాయణ, శ్రీ దేవులపల్లి మల్లయ్యగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

కోవెలకుంట్లతాలూకా రైతుమహాసభ

కోవెలకుంట్ల, నవంబరు 4—

కోవెలకుంట్లతాలూకా రైతుమహాసభ శ్రీ డి. పి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతక్రింద 31 వ తేదీ సాయంకాలం 5 గంటలకు ఎఱ్ఱవుడ్డు రీడింగురూము ఆవరణలో జరిగింది తాలూకాలోని అన్ని గ్రామాలనుంచి వచ్చిన ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ పి. రామనాథశాస్త్రి శ్రీ ఏ శేషగిరిరావు కోవెలకుంట్ల గ్రామ రైతుసంఘ అధ్యక్షులు శ్రీ జి. కేశవరెడ్డిగార్లు మున్నగు రైతునాయకులు కంట్రోల్సువలన ప్రజలు పడుచున్న అష్టకష్టాలను వివరిస్తూ ఉపన్యసించారు. అధ్యక్షుల ఉపన్యాసం పూర్తికాగానే కంట్రోల్సుకు వ్యతిరేకిస్తూ తీర్మానం చేయబడింది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

బందరు

బందరులో పట్టణ విద్యార్థి ఫెడరేషన్, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన గతనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీవరకు తెలంగాణావారం జయప్రదంగా జరుపబడింది. పట్టణంలో ఎచ్చటచూచినా "నిజాం నవాబును తొలిగించాలి, "నిజాం ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీలపై నిషేధం తొలగించాలి" వగైరా నినాదాలతో గోడలన్నీ నిండిపోయాయి. పది దళాలు ఇంటింటికి తిరిగి, ప్రజల్లో ప్రచారంచేస్తూ రు. 40 తెలంగాణా నిధికి వసూలుచేశాయి. రాత్రులందు గ్రామఫోన్లతో వారంరోజులు తీవ్రంగా ప్రచారం చేయబడింది.

తాడేపల్లిగూడెం

ఇక్కడ 2 వ తేదీ సాయంకాలం సభలో ఆంధ్రమహాసభవారు శ్రీ ఉప్పు నారాయణమూర్తిగారి అధ్యక్షతను ఒక సభజరిపి, భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతం ప్రకారం తక్కిన రాష్ట్రాలను విడదీయడంతో బాటు జరిగిన ప్పటికీ ఆంధ్రరాష్ట్రాన్ని వెంటనే నూతన రాజ్యాంగంలో ప్రత్యేక రాష్ట్రంగా పేర్కొనక ఇంకా ఉపేక్ష చేసినట్లయితే ఆంధ్రులలో తీవ్రమైన ఆగ్రహం ప్రబలివారు సత్యాగ్రహానికి సయితం పూనుకొనే పరిస్థితి యేర్పడవచ్చునని హెచ్చరిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

కోవెలకుంట్ల

కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ స్టోర్సు మహాజనసభ శ్రీ డి. పి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతక్రింద ఎఱ్ఱవుడ్డు రీడింగురూములో 31 వ తేదీన జరిగింది. 1946-47 సంవత్సరపు ఆడ్ మినిస్ట్రేషన్ ఆడిట్ రిపోర్టులు చదివి అంగీకరించబడింది. 1946-47 లో స్టోర్సుకు రు. 5690 లాభంవచ్చింది తరువాత ఈ క్రింది క్రొత్త కార్యనిర్వాహకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. శ్రీ డి. పి. సుబ్బారెడ్డి, అధ్యక్షులు, శ్రీ రాజా నంటన్న, ఉపాధ్యక్షులు, శ్రీ పి. రామనాథశాస్త్రి కార్యదర్శి, శ్రీ డి. తిరుమలరావు సహాయకార్యదర్శి శ్రీ యేరాల గజ్జలరెడ్డి, శ్రీ జి. కేశవరెడ్డి, శ్రీ జి. యల్లారెడ్డి, శ్రీ కె. అంకిరెడ్డి, శ్రీ ఆర్. కిషన్‌లాల్, సభ్యులుగా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

పెనుగంచిప్రోలు

పెనుగంచిప్రోలు గ్రామంలో అక్టోబర్ 28 వ గాంధీజీ శిలావిగ్రహాని సేవాదళంవారు ఊరేగించి, కోలాహలం అప్పలరాజుగారిచే నేతాజీ బజారులో ప్రతిష్ఠాపన చేయించారు. తరువాత శ్రీ కాకాని విశ్వనాథంగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. కోలాహలం అప్పలరాజుగారు, మామిడి నరసింహారావుగారు, తెంబరేణిస్వామిగారు, వర్ప వెంకటరంగారావుగారు గాంధీజీ జీవితాన్నిగూర్చి ఉపన్యసించారు.

బాపట్ల

అక్టోబర్ 31 వ తేదీ సాయంకాలం బాపట్ల పురమందిరంలో శ్రీ మాదవపెద్ది కాళిదాసుగారి అధ్యక్షత క్రింద సర్దార్ పటేల్ జన్మదినం సందర్భంలో ఒక సభ జరిగింది. శ్రీ దారానరసింహశాస్త్రిగారు సర్దార్ పటేలు తైలచిత్రాన్ని ఆవిష్కరించారు. సర్దార్ పటేల్ జీవితవిశేషాలను వివరిస్తూ, ఆయన భారతదేశానికి ఏలాటి సేవ చేసినది, వివరించారు.

శృంగవృక్షం

శృంగవృక్షంలో ఇటీవల శ్రీ నల్లపరాజు వెంకట తిరుపతిరాజుగారి అధ్యక్షతను గ్రామస్థుల సమావేశం జరిగింది. కాంగ్రెసు, యువజన కాంగ్రెసు కార్యాలయాలకు ప్రారంభోత్సవం శ్రీ గొట్టిముక్కల రామచంద్రరాజుగారు జరిపిరి, జిల్లా రైతు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కోడూరి రామరాయవర్మగారు రైతుకూలీ సామరస్యమును గురించి శ్రీ శివి రామారావుగారు యువకుల కర్తవ్యాన్ని గురించి విపులంగా మాట్లాడరు.

పందిళ్లపలి

గుంటూరుజిల్లా, చీరాల సర్కిల్ బాపట్ల తాలూకా పందిళ్ళపల్లిగ్రామంపై అక్టోబర్ 28 వ తేదీ సాయంత్రం 5 గంటలకు చీరాల పోలీసు ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జె. వి. చలపతిరావుగారు కొంత సిబ్బందితో, దాడిచేసి కాపుసారాయి బట్టీలను, రెండు టిని కొంత సారాయిని స్వాధీనంచేసుకొని, నలుగురిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

సోభిరాల

గుంటూరుజిల్లా చీరాల సర్కిల్ బాపట్ల తాలూకా సోభిరాల గ్రామంలో అక్టోబరు 28 వ తేదీ మధ్యాహ్నం రెండుగంటల సమయంలో చీరాల పోలీసు ప్రొహిబిషన్ సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ జె. వి. చలపతిరావుగారు కొంత సిబ్బందితో వెళ్లి, ఒక కాపుసారాయికాచే బట్టీని, కాపుసారాయి కాచడానికి పనికివచ్చే 6 ఊటకడవలను, కాచిన సారాయిఉన్న ఒక బుంగనూ పట్టుకొని ముగ్గురిని అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

వజ్రకరూరు

ఈ వారంలో ఆయుర్వేద వైద్యులసభ ఆయుర్వేద భిషక్ గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. డాక్టర్ శ్రీ సి. పి. సుబ్బరాయన్‌గారు సభను ప్రారంభిస్తూ, వ్యాధులనుంచి గ్రామస్థులను కాపాడ్డంలో ఆయుర్వేద వైద్యులు చేస్తున్న సేవను ప్రశంసించారు. అధ్యక్షులు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు ఉపన్యసించిన పిదప, ప్రభుత్వం ఆయుర్వేద వైద్యులకు సౌకర్యాలు చెయ్యాలని తీర్మానాలు చేశారు.

ఏజెన్సీ పోలవరం

అఖిలభారత ఏజెన్సీ ప్రజల సంఘాధ్యక్షులు శ్రీ పునులూరి కోదండరామయ్యగారి అధ్యక్షతను ఏజెన్సీప్రజలు ఒక సభజరిపి, శ్రీ వల్లభాయ్‌పటేల్ జన్మదినోత్సవాన్ని జయప్రదంగా జరిపారు. అధ్యక్షులు వల్లభాయ్‌పటేల్ దేశసేవను గురించి, ఆయన కార్యదీక్షనుగురించి మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలోను, తరువాత ఆ స్వాతంత్ర్యాన్ని, స్థిరపరచడానికి ఆయన చేస్తున్న కృషినిగురించి విపులంగా వివరించారు.

మార్కాపురం

మార్కాపురం పలకల పరిశ్రమ సంఘంవారు ఆగస్టు 20 వ తేదీన సమావేశమై విదేశాలనుంచి పలకల దిగుమతికి దరఖాస్తు పెట్టకోవచ్చునని ఇండియాప్రభుత్వం ఆగస్టు 20 వ తేదీన చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండించారు.

తిరుపతి

తిరుపతి పీటంవరా అభివృద్ధి స్కీము విషయమై పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారుచేసిన వాగ్దానానికి ఆయనకు కృతజ్ఞత తెల్పుతూ, ఆ స్కీమును వెంటనే ప్రారంభించాలని తిరుపతినగర కాంగ్రెసుసంఘంవారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రాయలసీమకు మరికొన్ని కళాశాలలు

అనంతపురం సభలో తీర్మానం

అనంతపురం, నవంబర్ 3—

అనంతపురం కాలేజీ సలహా సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసులుగారి యాజమాన్యాన గత సోమవారంనాడు జరిగిన బహిరంగసభలో రాయలసీమకు అవసరమైన విద్యా సౌకర్యాలను గురించి వివరంగా చర్చలు జరిగినవి. కొన్ని ముఖ్య నిర్ణయాలు చెయ్యబడినవి.

ఆ సభకు అధ్యక్షత వహించిన శ్రీ శ్రీనివాసులుగారు ఆరంభంలో సభను ఏర్పాటు చెయ్యడంలో గల ఉద్దేశాలను తెలియజేశారు. ఇదివరలో యోగ్యతగల విద్యార్థులనేకులు ఉన్నత విద్య నభ్యసించవలెనని కేవలం కాలేజీలలో సీట్లు దొరకని కారణంచేత మానుకోవలసిన వారై నారని ఆయన చెప్పారు. అచ్చగా రాయలసీమ విద్యార్థుల నిమిత్తం అన్నికాలేజీలలో కాలేజీలు ప్రత్యేకంగానెలకొల్పబడితేనేగాని రాయలసీమ జిల్లాలలో ప్రభుత్వం అమలు పరచదలచుకున్న వివిధ ప్రణాళికలను శీఘ్రంగా కొనసాగించడానికి సాంకేతిక నిపుణులు దొరకరనికూడా ఆయన చెప్పారు.

ఈ విషయాన్ని గురించి ఒక ప్రణాళిక తయారు చెయ్యబడిందనీ, అది అనంతపురంలోని వివిధ విద్యాసంస్థలలోని అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఇదివరలో తెలియచెయ్యబడిందనీ ప్రజాభిప్రాయం తెలుసుకోడం నిమిత్తం సభవారి యెదుట పెడుతున్నానని ఆయన అన్నారు.

ఇంజనీరింగ్ కాలేజీకి సమీపంలో ప్రభుత్వం 1,000 యకరాల స్థలాన్ని సంపాదించి, భవనాలు నిర్మించి, వాటిలో త్వరలో ఓవర్‌సీర్ల, ట్రెయినింగ్ తరగతులను, మైనింగ్, ఆరామేటిక్, హైడ్రాలిక్ ఇంజనీరింగ్ కోర్సులను, ఇంతవరకు గల కాలేజీని ఏర్పాటు చెయ్యవలసిందని ఆ ప్రణాళికలో సూచింపబడింది.

రాయలసీమ అంతటికి పరిశోధన విధంగా అనంతపురంలో ట్రేనింగు కళాశాలను ప్రభుత్వం స్థాపించాలని మరొక సూచన చెయ్యబడింది.

అనంతపురంలో యిప్పుడున్న ఆర్ట్సు కాలేజీని విస్తరింపచెయ్యడం అవసరమనీ, రాయలసీమకు మెడికల్ కాలేజీని, అగ్రికల్చరల్ కాలేజీని, వెటరినరీ కాలేజీని స్థాపించాలని కూడా సూచించబడినవి.

అనంతపురాన్ని రాయలసీమ అంతటికి విద్యాపీఠంగా అభివృద్ధి పరచాలని వ్యక్తులందరు ఏకగ్రీవంగా చెప్పారు. సభలో ప్రసంగించిన వారిలో శ్రీ పి. లక్ష్మయ్య, వై. రామనాథరావు, వి. రంగారావుగార్లు కూడా వున్నారు.

చిత్తూరు జిల్లాలో రైతు కాంగ్రెస్ ప్రచారం

తిరుపతి, నవంబర్ 2—

గత ఆదివారంనాడు పైడిపల్లి గ్రామంలో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. చిత్తూరు జిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. ఉమామహేశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ ఈనాం రైతుల కష్టాలను తెలియజేశారు. చంద్రగిరి తాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. ముత్యాల రెడ్డిగారు ప్రసంగిస్తూ మార్చినెలలో ప్రభుత్వంచేసిన ప్రకటన మేరకు పంటలో 3 వ వంతుభాగం ఈనాందార్లకు యివ్వడానికి ఒప్పుకున్నప్పటికీ, ఈనాందార్ల రైతులను బెదిరించి కోర్టులకు యీడ్వడం అన్యాయ మన్నారు.

సోమవారంనాడు గొల్లపల్లె గ్రామంలో శ్రీ యం. ఉమామహేశ్వర రెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ పి. రాజగోపాల నాయుడుగారు ఉపన్యసించారు.

ముండ్లపూడి గ్రామంలో కాళహస్తి తాలూకా రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మాలేపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది అందులో శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారు మాట్లాడుతూ ఈనాందార్ల చర్యలను ఖండించారు.

లింగగిరి పరగణాలో కాంగ్రెస్ ప్రచారం

లింగగిరి, నవంబర్ 1—

లింగగిరి పరగణా కాంగ్రెస్ వర్కర్సుకమిటీ ప్రచారకశాఖ కార్యదర్శి ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"నందిగామ తాలూకా కాంగ్రెస్ ప్రచారకదళం వారు శ్రీ బండి తిరుపతయ్యగారి నాయకత్వాన బయలుదేరి అక్టోబర్ 22, 23, 24 తేదీలలో సర్వవరం, సీతారామపురం, కొండాయగూడెం, గనుగబండ, అనురవరం, లక్కవరం, లింగగిరి గ్రామాలలో పర్యటనచేసి బహిరంగ సభలు జరిపారు. వారు ప్రస్తుత దేశపరిస్థితులను కాంగ్రెస్ ప్రభుత్వాల కృషిని విశదీకరించి, కాంగ్రెస్ ప్రభుత్వాలను బలపరచ వలసిందిగా ప్రజలను కోరారు. వారి వెంటవచ్చిన నెహ్రూదళం వారి బుర్రకథలు ప్రేక్షకులను రంజింపజేసినవి ప్రచారకుల యాత్రలో శ్రీ వంగవేటి అచ్చయ్య, మంత్రిప్రగడ మట్టపల్లి నరసింహారావు, శ్రీరాముకవచం సత్యనారాయణ, గుర్రం బసవయ్య, కోనుగంటి పెదవీరారెడ్డిగార్లు పాల్గొని సభలను జయప్రదంగా జరిపించారు.

నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్

ఆంధ్రశాఖ

ప్రథమ సమావేశ సన్నాహాలు

విజయవాడ, నవంబర్ 3—

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ అధ్యక్షులు సర్దార్ గౌతు లచ్చన్న యం. ఎల్. ఏ. గారు క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్రీయ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రథమ మహాసభ డిసెంబరునెల 4, 5 తేదీలలో ఏలూరులో జరుగుతుంది. మహాసభ ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించేందుకు శ్రీ కొవ్వల సత్యనారాయణగారు అధ్యక్షులుగా ఆహ్వానసంఘం ఏర్పడింది.

"నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అఖిలభారత కాంగ్రెసుసంఘంచే సోదర సంస్థగా గుర్తించబడడమేగాక, అంతర్జాతీయ కార్మిక సంస్థచేగూడ భారతీయ కార్మికుల ఏకైక ప్రతినిధి సంస్థగా గుర్తించబడింది. ఆంధ్ర కార్మిక సోదరులు ఈ సత్యాన్ని గమనించ గోరతాను. కమ్యూనిస్టులు తదితర స్వార్థపరుల పంథాలనుండి కార్మికులను సంరక్షించి, ఆర్థిక, సాంఘిక రంగాలలో వారి సర్వతోముఖ అభివృద్ధి సాధించుటకై నిరంతర కృషి గావిస్తున్నది. నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు. ఇంతవరకు వివిధ పరిశ్రమలలో పనిచేయు సుమారు 30 వేలమంది కార్మిక సోదరులు సంఘటితులైనారు. తదితర కార్మిక సంఘాలతో సంప్రతించి, కార్మికులను సంఘటితపరచడానికి నూతన ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కాకరాల కామేశ్వరరావుగారు వివిధ జిల్లాలలో పర్యటన చేస్తున్నారు. శ్రీ త్రిపురాన రామచరణుగారి స్థానే శ్రీ కామేశ్వరరావుగారు నియమించబడ్డారు.

"మా కార్మిక సంఘాల కృషి సఫలమగుటకు అన్ని కాంగ్రెసు సంఘాలు, అంతకు కార్మికోద్యమాభిమానులు తమ సహకారాలనందజేసి తోడ్పడ గోరుతున్నాను."

నంద్యాల పంచాయతీ కోర్టు ఎన్నికలు

నంద్యాల, నవంబర్ 1—

నంద్యాల తహశీల్దార్ సమక్షాన ఇటీవల పంచాయతీ కోర్టు ఎన్నికలు జరిగినవి. శ్రీ గోవు సుబ్బయ్య, జనాబ్ ఎస్. నయ్యద్ ఖాసీం, శ్రీ ఎన్. సుబ్బరాయుడు, నిట్టూరు వెంకటేశ్వరరావుగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డట్లు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ తెలియ జేస్తున్నారు.

నూతన రాష్ట్రపతి

డాక్టర్ పట్టాభిగారికి అభినందన పరంపర

సత్తెనపల్లి, నవంబర్ 3—

స్థానిక పత్రికా రచయితలు నేడు సమావేశమై డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకొనబడినందులకు తమ సంతసాన్ని వెలిబుచ్చుతూ తీర్మానంచేశారు.

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 4—

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 జన్మదినోత్సవం డాక్టర్ పట్టాభి గ్రంథాలయ షష్ఠిపూర్తి వార్షికోత్సవం విజయవాడలో ఈ నెల 26 వ తేదీనుంచి 28 వ తేదీవరకు జరపడానికి గ్రంథాలయ సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ ప్రముఖుల ఉపన్యాసాలు, పాటకచేరీలు, నాటకములు, భరతనాట్య ప్రదర్శనాలు, బుర్రకథలు ఏర్పాటు చెయ్యబడుతవని గ్రంథాలయం కార్యదర్శి శ్రీ సుంకర కనకారావుగారు తెలియజేస్తున్నారు.

తిరుపతిలో

తిరుపతి, నవంబర్ 2—

తిరుపతి పట్టణకాంగ్రెస్ కమిటీ శ్రీ పి. యస్. గురవారెడ్డిగారి అధ్యక్షతను నవంబర్ 1 వ తేదీన జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షపదవికి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకోబడినందుకు ఆయనకు అభినందిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు.

విజయనగరంలో

విజయనగరం, నవంబర్ 2—

విజయనగరం పౌరులు అక్టోబరు 30 వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు స్వరాజ్యమైదానంలో శ్రీ నారాయణం వెంకటరమణాజీగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

విజయనగరం పట్టణ మహిళాసంఘంవారు అక్టోబర్ 30 వ తేదీ పురందం 3 గంటలకు సమావేశమై డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ తీర్మానంచేశారు.

నరసన్నపేటలో

నరసన్నపేట, నవంబర్ 1—

అక్టోబర్ 30 వ తేదీని శ్రీ కె. జనకరాజుగారి అధ్యక్షతను జరిగిన నరసన్నపేట పౌరసభలో రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ తీర్మానం చేశారు.

"జనగణ మన" మన జాతీయగీతం

అయితే, "సింధు"కు బదులు "ఆంధ్ర" అని చేర్చాలని

శ్రీ నాగప్ప వివరణ

మద్రాస్, నవంబర్ 5—

రాజ్యాంగపరిషత్తు సభ్యుడు శ్రీ యస్. నాగప్పగారు "జనగణ మన" గీతాన్ని జాతీయగీతంగా పరిగణించ వలసిందని వివరిస్తూ, అందులో రెండవవాక్యంలో "సింధు" అనే పదాన్ని తీసివేసి 'ఆంధ్ర' అనే పదం చేర్చాలని వివరీకరిస్తూ రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునికి ఒక లేఖ వ్రాశారు.

"దేశాభిమాని" సంపాదకునికి శిక్ష

మద్రాసు, నవంబర్ 5—

"దేశాభిమాని" (కాలికట్ నుంచి వెలువడే మలయాళ దినపత్రిక). సంపాదకుడు మిస్టర్ ఎమ్. ఎన్. దేవదానుకు కోర్టుధిక్కారణ నేరంకింద నెల వినిర్బంధ శిక్ష విధిస్తూ చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నార్ మిస్టర్ జస్టిస్ ఎన్. సోమసుందరం నేడు మద్రాసు హైకోర్టులో ఒక కేసులో తీర్పు యిచ్చారు.

1947 నవంబర్ ఆరవతేదీ సంచికలో ప్రచురించబడిన ఒక వ్యాసానికి సంబంధించి ఈ కేసు పెట్టబడింది. వయ్యార్ జిల్లా మునిసిఫ్ యిచ్చిన తీర్పునుగురించి ఈ వ్యాసంలో కొన్ని ఆరోపణలు చేయబడినవట. ఒక కేసుకు సంబంధించిన డిక్రీదారు, పోలీస్ ఇన్‌స్పెక్టర్, జిల్లా మునిసిఫ్ కుట్ర పన్నివారని ఆ వ్యాసంలో సూచింపబడిందట.

వ్యాసకర్త క్షమాపణ కోరుకున్న కారణంగా అతనికెట్టి శిక్ష విధింపబడలేదు. పత్రికా సంపాదకుడు కోర్టుకుకూడా హాజరుకాలేదు. ఆయనపై అరెస్టు వారంటు జారీచేయడానికి న్యాయమూర్తులు తగు విధంగా ఉత్తరువు చేశారు.

బందరులో ఆరోగ్యవారం

బందరు, నవంబర్ 3—

నిన్న సాయంకాలం బందరు మునిసిపల్ కౌన్సిల్ హాలులో కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసర్ శ్రీ కె. కృష్ణారావుగారి అధ్యక్షతను జరిగిన బందరు హెల్త్ కమిటీ సమావేశంలో డిసెంబర్ 8 వ తేదీనుంచి వారంరోజులు బందరులో ఆరోగ్యవారం జరుపుటకు తీర్మానిస్తూ, దానిని నిర్వహించుటకు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. ఎస్. మలయప్పన్ గారు అధ్యక్షులుగానూ, డాక్టర్ కింజరాపు కొత్తపల్లి మంత్రావుగారు కార్యదర్శిగా ఒక కమిటీని నియమించారు.

సమష్టి శ్రేయస్సుకు సంయుక్త కృషి

కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధుల ఆశయం గురించి మిస్టర్ సేనానాయకే వివరణ

మద్రాసు, నవంబర్ 6—

"సమష్టి శ్రేయస్సుకు సంయుక్త కృషి జరపాలనే ప్రగాఢవాంఛ కామన్‌వెల్త్ దేశాల ప్రతినిధులందరికీ లేకపోలేదని నేను నొక్కివక్కాణించగలను" అని సింహళ ప్రధాని మిస్టర్ డి. ఎస్. సేనానాయకే "ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నారు.

డొమినియన్ ప్రధానుల సమావేశంలో ఇండియా, సింహళం ప్రధానులు ఒక్కటి వాదనలు చేసినారని "ఆంధ్రప్రభ" విలేఖరి అభినందించగా ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకొనడానికి ఇట్టి సమావేశాలు ఎంతయినా తోడ్పడగలవని ఆయన అన్నారు.

"కాలనిర్ణయం లేకుండా కామన్‌వెల్త్‌లోనే వుండిపోవడంవల్ల ఇండియా, సింహళంవంటి డొమినియన్‌లకు శాశ్వతంగా ఎట్టిప్రయోజనమైనా కలుగగలదా?" అని ప్రశ్నించగా "ప్రయోజనం వుండగలదనే నా నిశ్చితాభిప్రాయం. సమష్టి శ్రేయస్సుకు సంయుక్తకృషి జరపాలనే ప్రగాఢవాంఛ కామన్‌వెల్తు దేశాల ప్రతినిధులందరికీ కలదని నొక్కి చెప్పగలను" అన్నారు. మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రపంచశాంతి సాధనకు వివిధదేశాలవారు చేస్తున్న ప్రయత్నాలకు ఇట్టి మరొకయుద్ధం ఇంతలో ముంచుకు రాదని అన్నారు.

"జాతివిభేదాల విషయంలో బ్రిటిష్ వారిలో హృదయ పరివర్తనం కలిగిందని మీరు భావిస్తున్నారా? మరి మిస్టర్ చర్చిల్ ప్రసంగాలు వేరొక విధంగా సూచించడం లేదా?" అని ప్రశ్నించగా కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం జరిగినప్పుడు వారిలో హృదయ పరివర్తనం కలిగిందనే నమ్మకం తనకు కలిగిందని, బ్రిటిష్ వారేకాక అన్ని దేశాలవారు పౌరసత్వ హక్కులను గుర్తించినారని అన్నారు. విపరీతాభిప్రాయాలను పెట్టుకొనివున్న చర్చిల్ వంటి ప్రముఖులు ఏ దేశంలోనయినా వుండడం సహజమేనని సూచించారు.

ఆయన "ఆంధ్రప్రభ" విలేఖరి యిలా అన్నారు:

"ఇండియా, పాకిస్థాన్ దేశాలమధ్య యుద్ధం తప్పించడమంటాను. అప్పుడు పాకిస్థాన్ ప్రపంచంలోని ముస్లిందేశాల సహాయం అర్థించినట్లయితే ఆ డొమినియన్ ఆ విధంగా చెయ్యకుండా నిరోధించడానికి మన కామన్‌వెల్తు సభ్యత్వం ఉపకరిస్తుందా?"

"మీ ఊహలు దూరదూరం పోతున్నాయి. మీరు చెప్పిన పరిస్థితి ఏర్పడితే మిత్రరాజ్యసమితే దానిని ఎదుర్కొంటుంది. అయితే, కామన్‌వెల్తు దేశాలమధ్య శాంతి సద్భావాలు నెలకొనడానికి అన్ని సభ్యదేశాలు కృషి చేయగలవని నేను చెప్పగలను."

బర్మా భూమి సంస్కరణలపై ఢిల్లీలో చర్చలు

సోమవారంనాడు జరుగగలదట

మద్రాస్, నవంబర్ 6—

భూములను జాతీయం చేసే సందర్భంలో బర్మా ప్రభుత్వం అనుసరించిన బిల్లు నిబంధనలను పరిశీలించడానికి, ఈ బిల్లువల్ల బర్మా భారతీయులకు కలుగగల కష్టనష్టాలను గురించి చర్చించడానికి ఇండియా ప్రభుత్వం ఆధ్వర్యాన ఢిల్లీలో నవంబర్ ఎనిమిదవ తేదీన ఒక సమావేశం జరుగబోతున్నది.

ఆ తేదీన ఢిల్లీలో వుండగలందులకు మద్రాస్ ప్రధాని మంత్రులు శ్రీ భక్తవత్సలం, శ్రీ గోపాలరెడ్డి గారలు కేంద్ర ప్రభుత్వంతో ఈ బిల్లు గురించి సంప్రదింపులు జరపగలరని తెలుస్తున్నది.

ఢిల్లీ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం శ్రీ కామరాజనాడార్, శ్రీ ఎస్. రామస్వామి నాయుడు ప్రభృతులు నేటి వుదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరివెళ్ళారు.

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఈనెల 14 వ తేదీన విశాఖజిల్లా చెక్కలిలో జరుగుతుందని, ఆతేదీనే శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతుల మహాసభ కూడా జరుగుతుందని కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు తెలియజేస్తున్నారు.

రూపవాణి

చలన చిత్రాలు: దేశాభ్యున్నతికి తోడ్పడుతున్నవా?

ప్రసిద్ధ నటీమణి దుర్గాఖోటే ప్రశ్న

"విదేశాలలో పర్యటన సరదాగా గడిచింది గాని అక్కడి చలన చిత్రాలను, నాటకాలను చూసినతర్వాత మనదేశపు చలన చిత్రాలను, నాటకాలను తలచుకొంటే నా హృదయం విషాదంతో నిండిపోయింది. ఆవేదనతో పొంగిపోయింది" అని ఇటీవల ఇంగ్లండులోను, యూరప్‌లోను పర్యటన చేసివచ్చిన ప్రసిద్ధ భారతీయనటి శ్రీమతి దుర్గాఖోటే ఒక పత్రికా విలేఖరితో అన్నది.

ఇంగ్లండులో వున్న ఆరువారాలలోను ఆమె ప్రతిరోజు ఏదో ఒక నాటకాన్నో, నృత్యప్రదర్శనాన్నో చూస్తూనేవుండేది.

లండన్‌లో చలన చిత్రాలను- సుఖాంతచిత్రాలను, విషాదాంతచిత్రాలను, పిల్లలచిత్రాలను ప్రదర్శించే థియేటర్లు వున్నవనీ, ప్రతీ థియేటరు ప్రేక్షకజనంతో నిండివుంటుందనీ ఆమె అన్నది.

సినిమా గాని, నాటకాలు గాని, ఇతర వినోద ప్రదర్శనలుగాని చూడడం ఇంగ్లండు ప్రజలకు దైనం దినజీవితములోని ఒక అలవాటు.

బ్రిటన్‌లోను, యూరప్‌లోను, వేర్వేరు దేశాలలోను గల చలనచిత్రాల పరిస్థితిని గురించి ఆమె ఇంకా ఇలా అన్నది:

"బ్రిటిష్ ప్రజలు ఈ నాడు అనేకచిక్కులను ఎదుర్కొంటున్నారు. వారికి కడుపునిండుగా తిన డానికి చాలినంత ఆహారంకూడా లభించడంలేదు. రొట్టెకూడా రేషన్ చెయ్యబడినది. ఎంతకష్టపడి జీవితం గడుపుకొంటున్నవారైనా, తప్పకుండా ఒక చిత్రాన్నో, నాటకాన్నో చూసి తీరతారు.

"నిజానికి యుద్ధకాలంలో వారికి ధైర్యోత్సాహాలు కలిగించినది ఈ చిత్రాలే.

"అక్కడి ప్రజలలోని జాతీయ చైతన్యం మన ప్రజలకుంటే ఎంతో బాగుండేది. అక్కడి నటీనటులకు, నాట్యకళావేత్తలకు లభించే అవకాశాలు మనదేశంలోని నటీనటులకు కలిగితే ఎంతైనా ఉత్తమంగా వుండేది.

"ఇంగ్లండులోను, అమెరికాలోను నిర్మాతలు ప్రజల విభిన్నాభిరుచులకు తగినట్లు రకరకాల చిత్రాలను ఎలా నిర్మిస్తున్నారో, అదేవిధంగా మన దేశంలోకూడా నిర్మాతలు వేర్వేరు తరహాల చిత్రాలను తయారుచేస్తే ఎంతో సముచితంగా వుండేది.

"దీనివల్ల సంగీత, నృత్య ప్రధానములైన చిత్రాలనే చూడగోరేవారికి, విషాదాంత చిత్రాలనే చూడగోరేవారికి యోచనకు ఎడమిచ్చే 'సీరియస్' చిత్రాలను చూడగోరేవారికి—అందరికీ నిర్నిబంధంగా వినోదించే అవకాశం కలుగుతుంది.

బ్రిటిష్‌చిత్రాల ప్రాశస్త్యం

"బ్రిటిష్ చిత్రాలు అన్నివిధాల అభివృద్ధి పొందాయి. బ్రిటన్, హాలీవుడ్‌ల మధ్య తీవ్రమైన పోటీ ఏర్పడుతూవుంది. హాలీవుడ్‌తో తులతూగగల చిత్రాలను తయారు చెయ్యడానికై బ్రిటిష్ చిత్రనిర్మాతలు ప్రబల ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలు కూడా నిర్మాతలకు అనేకవిధాల సహకరిస్తున్నారు.

"బ్రిటన్ ఏ పనినైనా చెయ్యగలదు", అనే లక్ష్యంతోనే బ్రిటిష్ నిర్మాతలు పరిశ్రమలలో ముందంజవేస్తున్నారు. యుద్ధానికి పిమ్మట, యుద్ధంలో సంభవించిన కష్టనష్టాల అనుభవానికి పిమ్మట—రెండు సంవత్సరాలలో పరిశ్రమ నెంతో అభివృద్ధికి గొనిరావడంలోనే వారి దృఢసంకల్పం స్ఫురిస్తూవుంది.

మన నిర్మాతలకుకూడా అట్టి సంకల్పం ఎప్పుడు కలుగుతుందా అని నేను భగవంతుని ప్రార్థించాను.

ఇతర దేశాలలో కూడా పోటీకి ఉత్సాహం

"ఒక్క ఇంగ్లండులోనే కాదు. యూరప్‌లోని ఇతర రాజ్యాలలోకూడా చలనచిత్ర పారిశ్రామికులు హాలీవుడ్‌తో పోటీకి యత్నించడం నాకు ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

"ఇటలీలో అత్యద్భుతమైన చిత్రాలు తయారవుతున్నాయి. జర్మనులు అక్కడ వదలిపెట్టి వెళ్ళిన ఫిలిం యంత్రసామగ్రితో అమర్చబడిన స్టుడియోలు చిత్రనిర్మాణంలో అపూర్వమైన కృషి చేస్తున్నాయి.

కొంతమంది ఇటలీనిర్మాతలు చెకొస్లొవాకియాకు వెళ్ళి అక్కడ తమ చిత్రాలు తయారు చేస్తున్నారు.

"చెకొస్లొవాకియాలో గాంధీజీని గురించి ఒక చిన్న చిత్రం తయారు చేశారని విని, భారతజాతి జనకునియెడల విదేశీయులకు గల అభిమానానికి, భక్తి ప్రపత్తికి పొంగిపోయాను.

"మన దేశంలో నో గాంధీజీ పేరు చెప్పి, డబ్బు దోచుకొనడానికే కొందరు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు ఇది ఎంత శోచనీయం?

వెనిస్‌లోను, చెకొస్లొవాకియాలోని మేరియానాబాడ్‌లోను జరిగిన అంతర్జాతీయ చలన చిత్ర ప్రదర్శనలకు వెళ్ళినపుడు "మీదేశం నుండి ఒక్క చిత్రమైనా రాలేదే"మని ప్రశ్నించినపుడు నేను ఎంత బాధపడ్డానో చెప్పలేను.

"ఎక్కడకువెళ్ళినా, ఆ ప్రజలు భారతీయ చలనచిత్రాలపట్ల ఎంతో ఆసక్తిని వెలిబుచ్చారు. వాటిని వారు చూడగోరారు.

ఇంగ్లీషులో సబ్ టైటిల్స్ జోడించి ఇక్కడకు పంపిస్తే నేను ప్రదర్శనకు ఏర్పాటు చేస్తానని లండన్‌లోని ఇండియా హైకమిషనర్ నాతో అన్నారు.

"ముందు విజ్ఞాన సాంస్కృతిక సంబంధ బాంధవ్యాల పెంపుదలకోసం మన చిత్రాలను విదేశాలకు పంపిస్తే, ఆతర్వాత వాణిజ్య విషయకంగా పంపిణీకి, ప్రదర్శనలకు దానంతట అదే ఒక దారి ఏర్పడుతుంది.

"ఇదేవిధంగా స్విట్జర్లెండ్‌లోని ఇండియా రాయబారికూడా వాగ్దానం చేశారు.

"ఇక్కడకు తిరిగివచ్చిన తర్వాత మన నిర్మాతలతో సంప్రదిస్తే ఇంగ్లీష్ టైటిల్స్‌తో చిత్రాలను తయారుచేసి పంపడం వ్యయకారణమని. ముద్రిత ఫిల్ము దొరికితే కాపీలుమాత్రం సప్లయి చెయ్యగలమని అన్నారు.

"విదేశాలలోని మన రాయబారులు కావలసిన సహాయం చెయ్యడానికి సిద్ధంగా వున్నపుడు మన నిర్మాతలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అంతర్జాతీయ చలనచిత్రరంగంలో అడుగుపెట్టడం అవసరం.

ఆపెరాలు

"ఇటలీలో ఇప్పటికీ బహిరంగస్థలంలో, వేసవి కాలాన ఆపెరా ప్రదర్శనలు జరుగుతూవున్నవి. ఒక్కొక్క ప్రదర్శనకు 50,000 మంది ప్రజలు చూస్తారు. అందులో పాల్గొనడమే మహాభాగ్యమని గాయకులు, గాయనీమణులు భావిస్తారు. నూరేసి మంది కలిసి పాడుతారు. ఆ లైటింగ్ ఎఫెక్టు కళ్ళు మిరుమిట్లు గొలుపుతూవుంటాయి.

"పారిస్‌లో ఫాలీస్ బెర్జరీస్ ప్రదర్శనలు జరుగుతాయి. ప్రేక్షకుల ఎదుటనే సెట్లు మార్చబడుతాయి. వారి సమక్షంలోనే నాట్యకత్తెలు తమ వేషభూషలు మారుస్తూవుంటారు. ప్రదర్శనలో పాల్గొనేవారు ప్రేక్షకులమధ్యనుంచే స్టేజిమీదకు వెడతారు. అయినా, ఎంత రసస్ఫూర్తి! ఎంత ప్రతిభ! చివరకు ప్రేక్షకుల హర్షంతో హాలు ప్రతిధ్వనిస్తుంది. వారి ప్రకాశవంతులైన నటీనటులెవరు; థియేటర్ టెక్నీషియనులు.

పరిశ్రమ పతనావస్థ

"ఇప్పటికంటె చలనచిత్ర పరిశ్రమ మన దేశంలో ప్రారంభమైన రోజులే బాగున్నవనిపిస్తున్నది. అప్పట్లో ప్రతినిర్మాత విశిష్టతకు, కళకు ప్రథమస్థానమిచ్చే చిత్రాలను నిర్మించేవారు.

యుద్ధం ప్రారంభమైన పిదప, నిర్మాతలలో ఆ ఉత్సాహం పూర్తిగా లోపించింది. క్రమంగా మన చిత్రాలు అధోగతికే పోతున్నవిగాని ఉత్తమ చిత్రాలు తయారు కావడంలేదు.

"మన జాతీయ పునరుజ్జీవనానికి, దోహదమీయగల చిత్రాలు ఎన్ని తయారైనాయి? మన మనజాతి అభ్యుదయానికి చలనచిత్రాల ద్వారా చేసిన కృషి యేమి? అని ప్రశ్నిస్తే తగిన సమాధానం రాదు.

"ఇప్పటికీ, జాతీయాభ్యున్నతికి ఉపకరించే చిత్రాలు తయారు చెయ్యడానికి అవకాశంలేక పోలేదు. నిర్మాతలమధ్య, నటీనటులమధ్య సహకారం పొసగినపుడే ఇది సాధ్యపడుతుంది

జాతి పునరుజ్జీవనకు తోడ్పడగల చిత్రాలను కేవలం నామమాత్రవేతనంపై తయారు చెయ్యడానికి నటీనటులు సిద్ధపడాలి. అట్టి ప్రయత్నం ఏదైనా జరిగితే నేను మనఃపూర్వకంగా పాల్గొంటాను. దాసీ వేషమైనా వేస్తాను.

నిర్మాతలు కూడా తమ పై బరి మార్చుకోవాలి. స్వాతంత్ర్యం పొందినతర్వాత మన బాధ్యత ద్విగుణీకృతమయింది. మనం తయారుచేసే చిత్రాలలో మన జాతీయాశయాలు, ఆశలు ప్రతిబింబించాలి. వాటి ప్రకటనకే చలనచిత్రాలు సాధనం కావాలి. అప్పుడే మన పరిశ్రమకు సార్థకత."

("బ్లిట్జ్" నుండి)

చిత్రజగతి

రాజమండ్రి అశోక పిక్చర్స్‌వారి "వాలిసుగ్రీవుల యుద్ధం" చిత్రం తయారవుతున్నది.

శ్రీ శోభనాచల పిక్చర్స్‌వారి "కీలుగుర్రం" చిత్రం పూర్తియైనట్లే. వారి తరువాత చిత్రం "తిలోత్తమ" అట.

ఎం. ఆర్. ప్రొడక్షన్స్‌వారి "మనదేశం" చిత్రం కూడా శోభనాచల స్టుడియోస్‌లోనే శ్రీ ప్రసాద్ దర్శకత్వంలో తయారవుతూవుంది.

మాస్కోలో 'కల్పన' చిత్రప్రదర్శన

మాస్కో, నవంబర్ 4—

ప్రసిద్ధ భారతీయ నాట్యకళాకోవిదుడు శ్రీ ఉదయశంకర్‌ను, ఆయన సతీమణి శ్రీమతి అమలానందిని ఇక్కడి సోవియెట్ విజ్ఞాన సంఘం వారు నేడు సన్మానించిన సందర్భంలో "కల్పన" చిత్రం ప్రదర్శించబడింది.

శ్రీమతి అమలాదేవి సదస్యుల నుద్దేశించి రష్యా సంస్కృతి, సారస్వతం భారత ప్రజలపై తమ ప్రభావాన్ని ఏ విధంగా వ్యాప్తిచేసినదీ వివరించింది.

"భారతీయ వాఙ్మయ విజ్ఞాన సంస్కృతుల విషయమై రష్యాలో ఎంతో కృషి జరుగుతున్నదని విని నేను సంతోషించాను. ఉభయ దేశాల స్నేహ సమావేశాలకు ఇదివరలో వుండే ప్రతిబంధకాలు ఇప్పుడు తొలగిపోయినందున ఒక దేశం సంస్కృతిని, జీవనవిధానాలను, లక్ష్యాలను మరొకదేశం అవగతం చేసుకోడానికి ఇక ప్రయత్నించవచ్చు", ననికూడా ఆమె అన్నది.

ఈ సన్మానానికి అనేకమంది ప్రముఖులు, నాట్యకళావేత్తలు హాజరైనారు.

విదేశ రాయబారులందరికీ ఇండియా రాయబార కార్యాలయంలో ఈ చిత్రం గురువారంనాడు ప్రదర్శించబడుతుంది.

ఫిల్ము వ్యాపారంలో ఆగాఖాన్ ప్రవేశం

న్యూయార్క్, నవంబర్ 6—

ఆగాఖాన్ ఫిలిం నిర్మాణ వ్యాపారంలో ప్రవేశిస్తున్నాడని "వెరైటీ" వారపత్రిక వ్రాస్తున్నది.

అమెరికాలోని తన ప్రతినిధి ద్వారా ఆయన యూరోపియన్ దేశాలలో ఫిలిం పంపిణీ వ్యాపారాలను జాయింటుగా సాగించడానికి ఈగిల్‌లైన్ ఫిలింస్ కంపెనీతో ఒక అగ్రిమెంటు పూర్తి చేస్తున్నాడనీ, కొన్ని రోజులలో నే ఈ సందర్భంలో అన్ని ఏర్పాట్లు పూర్తి కాగలవనీ ఈ పత్రిక తెలుపుతున్నది.

ఈ విషయంలో వివరాలింకా తెలియక పోయినప్పటికీ, ఆగాఖాన్ యాజమాన్యంలో ఒక సిండికేట్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాన్ని సాగిస్తుందనీ, సిండికేట్ కార్యాలయం స్విట్జర్లెండ్‌లోని లాసాన్‌లో వుంటుందనీ తెలుస్తున్నది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాజ్ఞ

ఇంతలో రద్దుచేయరాదని నాగపూర్ రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గతీర్మానం

నాగపూర్, నవంబర్ 6—

వచ్చే ఏడాది కాంగ్రెసు వార్షిక సమావేశాన్ని నాగపూర్‌లో జరుపవలసిందని కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సిఫారసుచేస్తూ నాగపూర్ రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

నిషేధాజ్ఞ అమలులోవున్నా రహస్యప్రచారం చేస్తూ, మత విద్వేషాన్ని, అరాజకాన్ని రేకెత్తించడానికి, పాటుపడుతున్నది కనుక, ఆ సంస్థపై నిషేధాజ్ఞను మరి కొంతకాలంపాటు అమలుజరపవలసిందని, ఆ సంస్థ కార్యకలాపాలపై నిఘా పెట్టవలసిందని రాష్ట్రకాంగ్రెసు సంఘం మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

కొందరు కాంగ్రెసు వాదులపై తీసుకోవలసిన శిక్షణ చర్యలనుగురించికూడా చర్చించారు కాని, సమస్యపై తుది నిర్ణయాన్ని వచ్చే సమావేశానికి వాయిదావేశారు.

ప్రపంచ వైజ్ఞానిక సమితికి ఇండియా ప్రతినిధి వర్గం

కలకత్తా, నవంబర్ 4—

ప్రపంచ వైజ్ఞానిక సమితికి ఇండియా ప్రతినిధి వర్గం సర్ సర్వేపల్లి రాధాకృష్ణగారి నాయకత్వాన నవంబర్ 14 వ తేదీకి న్యూఢిల్లీనుంచి బీరూట్‌కు విమానంలో బయలుదేరగలదని తెలుస్తున్నది.

ఈ ప్రతినిధి వర్గంలో మిస్టర్ పి. యస్. బెనర్జి, ఆర్. హుమాయూన్ కబీర్, మిస్టర్ హెచ్. భాభా, శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ ఇతర సభ్యులు వుంటారు.

"ఏకాకి బ్రతుకు అసంభవం"

ద్రావిడ సంఘంవారికి ప్రధాని హెచ్చరిక

చెంగల్పట్టు నవంబర్ 4—

"ఇతరులతో సంబంధం లేకుండా కేవలం ఏకాకిగా ఉండడం అమెరికా రష్యావంటి దేశాలకే సాధ్యం కాకపోతుంటే తమిళనాడు స్వతంత్రరాజ్యంగా ఉండగలదా" అని నేటి ఉదయం కిలియంపూడిలో వైద్యశాలకు శంకుస్థాపన చేసిన సందర్భంలో ఉపన్యసిస్తూ మద్రాసు ప్రధాని శ్రీ ఓమండూరి రామస్వామి రెడ్డియార్ అన్నారు.

ఈ యుగంలో ఏ దేశంగాని పరులతో సంబంధం లేకుండా మన లేదని చెబుతూ దేశంలో అరాజక పరిస్థితులను కల్పించి ప్రజలలో చీలికలు కలుగజెయ్యక ఈ విషయాన్ని గురించి నిశితంగా ఆలోచించ వలసిందని ఆయన ద్రావిడ కజగం వారిని హెచ్చరించారు.

తమిళనాడులో కొద్దిమంది బయలుదేరి హిందీ పనికిరాదనీ, తమిళనాడు స్వతంత్రరాజ్యంగా ఉండాలని ఆందోళనచెయ్యడం ఉన్న అవివేకపుపని అని ఆయన విమర్శించారు. హిందీభాష ఇండియాలో అత్యధిక సంఖ్యాకులచే వ్యవహరింపబడుతున్నదనీ, దానిని ఇండియాప్రభుత్వం జాతీయభాషగా అనుసరించనున్నదనీ ఆయన వివరించారు. యు. పి. ప్రభుత్వం దానిని యిదివరకే రాజభాషగా అంగీకరించినదనికూడా ఆయన అన్నారు. చెన్నరాజధానిలో తెలుగు, మళయాళం, కన్నడం, తమిళభాషల వారున్నారనీ, యిందరిలోను కొందరు తమిళులుమాత్రమే హిందీకి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్నారనీ, యిది బొత్తిగా అనుచితమని ఆయన అన్నారు.

ప్రజాభిప్రాయాన్ని మన్నించడమే ప్రజాప్రభుత్వం కర్తవ్యమని చెబుతూ కేవలం ఒక వర్గంవారి ప్రయోజనంకోసం కొద్దిమంది చేసే ఆందోళన ఎన్నటికీ ఫలప్రదం కాజాలదని ఆయన అన్నారు.

ఎయిర్ మార్షల్ సర్ థామస్ ఎమ్‌హర్‌స్ట్

చెన్నపురికి ఆగమనం

మద్రాసు, నవంబర్ 6—

రాయల్ ఇండియన్ వైమానికదళం సర్వసేనాని ఎయిర్ మార్షల్ సర్ థామస్ ఎమ్‌హర్‌స్ట్ నేటి వుదయం మద్రాసుకు వచ్చారు. బెంగుళూరు వైమానిక శిక్షణ పాఠశాల ప్రధానోద్యోగి, ఎయిర్ కమొడోర్ నరేంద్ర, శిక్షణశాల డైరెక్టర్ కెప్టెన్ అర్జునసింగ్ సహితంగా ఆయన నేటి ఉదయం తాంబరం విమానాశ్రయంలో దిగారు.

విమానాశ్రయంలో ఆయనకు గ్రూప్ కెప్టెన్ ఆర్. రాజారాం స్వాగతమిచ్చారు. అక్కడ వైమానిక శిక్షణ పొందుతున్న విద్యార్థులందరూ ఆయనకు సైనికవందనం చేశారు.

తేనీటివిందు అనంతరం సర్ ఎమ్. హర్‌స్ట్, అక్కడకు వచ్చిన పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ఒక మొదటితరగతి శిక్షణ ప్రణాళికను అమలుజరుపనున్నామని అన్నారు. ఈ ప్రణాళికననుసరించి ఇంగ్లండులో వైమానికులకు ఎలాంటి శిక్షణ ఇవ్వబడుతుందో అలాంటి ఉత్తమతరగతి శిక్షణ గరపబడగలదని అన్నారు.

వచ్చే ఏప్రిల్ నెలలో బెంగుళూరులో ఒక శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పనున్నామని ఆయన ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు.

వైమానిక దళంలో ఇతోధికంగా చేరవలసిన ఆవశ్యకతను వివరిస్తూ, తమ ప్రభుత్వానికి, తమ దేశానికి సేవచేస్తున్నమనే భావంతో ప్రజలు తమంత తాముగా ముందుకువచ్చి వైమానిక దళంలో చేరవలసిందని సర్ ఎమ్ హర్‌స్ట్ విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరులో ప్రభుత్వం ఒక టెక్నికల్ కాలేజీని ప్రారంభించనున్నదని సర్ ఎమ్ హర్‌స్ట్ వెల్లడించారు.

పత్రికా విలేఖరులతో గోష్టికి పూర్వం ఎయిర్ మార్షల్ సర్ ఎమ్ హర్‌స్ట్ అక్కడి శిక్షణాలయాన్ని సందర్శించి అక్కడ ఉత్తమ తరగతి శిక్షణ ఇవ్వబడుతున్నదని తన సంతృప్తిని ప్రకటించారు.

ఆయన రేపు ఆవడిలోని, రాయల్ ఇండియన్ వైమానికదళ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఈయన ప్రస్తుతానికి గిండీలోని ప్రభుత్వ భవనంలో మకాం చేస్తున్నారు.

"ఢిల్లీ" యుద్ధనౌక

మద్రాస్ ప్రధాని, గవర్నర్ ప్రభృతుల సందర్శన

మద్రాస్, నవంబర్ 6—

మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా, ఆయన సతీమణి, ప్రధాని ఓ. పి. రామస్వామి రెడ్డియార్, మేయర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు నిన్న సాయంకాలం మద్రాస్ హార్బర్‌కు వెళ్ళి "ఢిల్లీ" యుద్ధనౌకను సందర్శించారు. రాయల్ భారత నౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ టి. టి. ఎస్. హాల్‌ను నౌకమీద కలుసుకొన్నారు. నిన్న మధ్యాహ్నం వీరినందరిని రియర్ అడ్మిరల్ కలుసుకొన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

బ్రాంచి పోస్టుమాసర్‌లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు

మద్రాసు, నవంబర్ 6—

బ్రాంచి పోస్టుమాస్టరులుగా పనిచేస్తున్న [illegible] 1948 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి [illegible] యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆహారధాన్యాలపై కంట్రోలు

తరుగుజిల్లాల కలెక్టర్ల సమావేశం

మద్రాసు, నవంబర్ 6—

చెన్నరాష్ట్రంలోని తరుగుజిల్లాల కలెక్టర్లు ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ అధ్యక్షతను సెక్రటేరియట్‌లో నిన్న సమావేశమైనారు. ఉదయం జరిగిన సమావేశంలో ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్, డాక్టర్ రాజన్ ఉపన్యసించారు. సివిల్ సప్లయిస్ కమిషనర్ మిస్టర్ వి. ఎస్. హెజ్మాడి సాయంకాలం జరిగిన సమావేశానికి అధ్యక్షతవహించారు.

తరుగుజిల్లాలలో ఆహారధాన్యాలపై కంట్రోల్ తిరిగి విధించడానికి ప్రభుత్వం చేయదగు ఏర్పాట్ల గురించి ఈ సమావేశంలో చర్చించబడినట్లు తెలుస్తున్నది. మొత్తం 14 జిల్లాల ప్రతినిధులు ఈ చర్చలలో పాల్గొన్నారు.

గడచిన ఫిబ్రవరిలో రద్దుచేయబడిన ఆహారశాఖ డిప్యూటీ కార్యదర్శి పదవి తిరిగి నెలకొల్పబడింది. శ్రీ యు. కుమరయ్యగారు ఈ పదవిలో నియమించబడినారు.

నిరక్షరాస్యులకు వోటింగ్ హక్కు

దరఖాస్తుల సేకరణకు చెన్నపురిలో ఏర్పాట్లు

మద్రాసు, నవంబర్ 6—

ఇప్పటివరకు వోటర్లుగా చేరని వయోజనుల వద్ద నవంబర్ ఏడవతేదీని దరఖాస్తులు సేకరించడానికి చెన్నపురిలోని ప్రతిడివిజన్‌లోను, మద్రాస్ కలెక్టర్ కార్యాలయం, రిప్పన్‌బిల్డింగ్స్‌లోను ప్రభుత్వం తగు విధమైన ఏర్పాట్లు చేసింది.

నిరక్షరాస్యులైన వయోజనుల పేర్లను నమోదుచేయడానికి ప్రత్యేక సౌకర్యం చూపబడిందని, అట్టివారు పైచెప్పిన కేంద్రాలలోని ఆఫీసర్లకు వాగ్రూపంగా చెప్పుకొన్నట్లయితే వారే దరఖాస్తులు పూర్తిచేసి అభ్యర్థుల వేలుముద్ర తీసుకొనగలరని ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

నిరుద్యోగ సమస్యా పరిష్కారం

ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజెస్ కృషి

మద్రాసు, నవంబర్ 6—

గడచిన సెప్టెంబర్ నెలలో ఇండియాలోని బరు ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిల ద్వారా మొత్తం 26,816 మందికి (వీరిలో స్త్రీలు 645 మంది) ఉద్యోగాలు దొరికినవి. వీరిలో నూటికి 29 మంది మాజీ సైనికులు, 27 మంది శరణార్థులు, 44 మంది తదితరులు.

ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిలు నెలకొల్పబడినప్పటినుంచి మొత్తం 4,74,909 మందికి వాటి ద్వారా ఉద్యోగాలు లభించినవి.

మద్రాసు వార్తలు

దొంగటిక్కెట్లను సృష్టించి రూ 6-7-0 లను స్వంతానికి వినియోగించుకొన్నాడనే నేరానికి సేట్ బస్సు కండక్టర్ శ్రీ పి. అంగానంతంకు మూడవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఆరు నెలల కఠినశిక్షవిధించారు.

హిందీ ప్రతికూల ఉద్యమం సందర్భంలో జార్జిటౌన్‌లోని ముత్తియాల్‌పేట సెకండరీ స్కూలుముందు గుంపు, శుక్రవారాలలో ఉదయం పికెటింగ్ జరిగింది.

అండర్ షరీఫ్ పదవిని స్వీకరించిన మొదటి వనిత మిసెస్ మేరీ ఎస్. క్లబ్‌వాలా శుక్రవారం మద్రాసు హైకోర్టు క్రిమినల్ సెషన్సుకు హాజరయింది.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల చెన్నపురికి తగినంతగా నీరు సరఫరా కాగల అవకాశం చేకూరగలదని శుక్రవారం సాయంకాలం లక్ష్మీపురం యువజన సంఘం ఆధ్వర్యాన జరిగిన ఒక సభలో శ్రీ ఏ. వి. రామన్ ఉద్ఘాటించారు

యుద్ధవీరుల సంస్మరణ

మద్రాస్, నవంబర్ 6—

ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాలలో అసువులు బాసిన వీరుల సంస్మరణ సందర్భంలో ఇండియా అంతటా నవంబర్ ఏడవతేదీని ఉదయం పదకొండు గంటలనుంచి రెండు నిమిషాలు నిశ్శబ్దంగా పాటించబడుతుంది.

చెన్నపురిలో ఉదయం సరిగా పదకొండు గంటలకు ఫోర్ట్‌సెంట్ జార్జివద్ద ఫిరంగి పేల్చబడుతుంది. రెండు నిముషాల అనంతరం మళ్ళీ ఫిరంగి పేల్చబడుతుంది. ఈరెండు నిముషాలు రైళ్ళు, ట్రాములు, బస్సులు, ఇతర వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోతవి. అందరూ నిశ్శబ్దత పాటించగలరని ఆశించబడుతున్నది.

గడియారాలు ముందుగానే సరిచేసుకొనడానికి ఉదయం తొమ్మిది గంటలకు ఒక ఫిరంగి పేల్చబడుతుంది.

చెన్నపురిలో ఆచార్యరంగా జన్మదినోత్సవం

సౌందర్యమహాల్‌లో ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు

మద్రాసు, నవంబర్ 6—

చెన్నపురిలో ఆచార్య ఎన్. జి. రంగాగారి జన్మదినోత్సవం జరపడానికి శ్రీ [illegible] గారి అధ్యక్షతను ఏర్పడిన సంఘం ఆధ్వర్యాన రేపు ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు సౌందర్యమహాల్‌లో సభ జరుగుతుంది. ఈ జన్మదినోత్సవసభకు [illegible] మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు అధ్యక్షత వహిస్తారు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ మీ సరియైన దశ గురించిన్నీ మీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ వ్రాయు తేదీ వేళ వివరమున్నూ మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, ఉచిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధినిషేధములు, లాటరి, ఆకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుడుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపినది లోగట్టా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఏ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)

ఆంస్ట్రాంగ్-సిడ్లీ

6 & 8 B.H.P. ఆయిల్ ఇంజన్లు

వీటిలో ముఖ్యంగా గమనించవలసిన విషయములు:

★ పలు సంవత్సరాలుగా జగద్విఖ్యాతి గాంచిన మోటార్ కార్లను ఉత్పత్తిచేస్తున్న ఫ్యాక్టరీలో ఇవి ఉత్పత్తి చేయబడుతున్నవి. కలగలుపు లోహా లేవీ లేకుండా ఉక్కుతోను, ఇనుముతోను కడు నిపుణతతో తయారైనవి. దృఢంగా 6 H.P. ఇంజన్ 535 పౌండ్ బరువు గలవి.

★ తక్కువ తైలంఖర్చుతో నడిచే ఇంజన్లు వీటికి తుల్యమైనవి మరేవీ లేవు. ఇవి సుమారు 1 గ్యాలనుకు 7½ గంటలు పని చేస్తాయన్న సంగతిని గుర్తించాలి. ఈ ఇంజనులు, డీసెల్ ఆయిలు, క్రూడ్ ఆయిలు రెండింటితోను పనిచేయగలవు.

★ మరియు క్రింద సూచించిన కంపెనీవారు ఈ ఇంజన్లను ఉపయోగించు వారికి ఉచితంగా సర్వీసు ఎల్లప్పుడు చేయడానికి సిద్ధంగా వున్నారు.

మీకుదగిరవున్న మెషినరీ డీలర్‌తో సంప్రదించండి. లేక క్రింది విలాసానికి వ్రాయండి:

Sole Distributors:— K. S. SHIVJI & CO., 178/79, BROADWAY, MADRAS.





తఱచు లైఫ్‌బాయ్‌తో మీరు కడుగుకొనండి!

లైఫ్‌బాయ్ సబ్బు

మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును

L. 101-111 TL

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express." Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపుటి. సంచిక
11 264
4 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు సోమవారం
8-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806604

'చాంగ్ రాజీనామా నివ్వాలి'

శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబర్ 6—

ముక్డెన్ చైనా కమ్యూనిస్టుల వశంకావడంతోను, కరెన్సీ సంస్కరణ విషయంలో తనకుగల బాధ్యతనుబట్టి ఇకనైనా చైనా అధ్యక్షుడు చాంగ్ కై-షేక్ తన పదవికి రాజీనామా నిచ్చితీరాలని చైనీస్ డెమోక్రాటిక్ కాన్‌స్టిట్యూషనలిస్టు పార్టీ తీర్మానించింది.

చాంగ్‌కై-షేక్ కీలక రాష్ట్రాలలో కమ్యూనిస్టుల ప్రవేశం

యాంగ్‌ట్సీనదికి దిగువన ప్రతిఘటనకు నాన్‌కింగ్ ప్రభుత్వం తీవ్ర సన్నాహాలు

రెండు కీలక నగరాల రక్షణకు చాంగ్‌కై-షేక్ ప్రభుత్వ సంకల్పం

టీన్‌ట్సిన్, నవంబరు 5—

పెకింగ్, టీన్‌ట్సిన్ నగరాలను కొనప్రాణం వున్నంతవరకు నిలబెట్టగలమనీ, ఈ నగరాలలోకి కమ్యూనిస్టులు రహస్యంగా వచ్చి పడ్డారనీ, ప్రభుత్వ కార్యాలయాలలో కమ్యూనిస్టులు లేకుండా చర్యలు తీసుకోగలమనీ ఇక్కడి ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు జనరల్ చెన్ చాంగ్-షీన్ అన్నాడు. మంచూరియాలో ప్రభుత్వ సైన్యాలు విశేషంగా ఆయుధాల్ని కోల్పోయినట్లు టీన్‌ట్సిన్ మేయరు ఒప్పుకున్నాడు.

రష్యా శక్తిసామర్థ్యాలు

ఏటేట ఇతోధికమవుతున్నవని మాస్కో సభలో మోలటాఫ్ ఉద్ఘాటన

"రష్యన్ వ్యతిరేక ప్రచారాన్ని అమెరికనులు నిరసిస్తున్నట్లు ట్రూమన్ విజయమే నిదర్శనం"

మాస్కో, నవంబరు 6—

రష్యన్ విప్లవం (1917) వార్షికోత్సవ సందర్భంలో నేడు విదేశాంగమంత్రి మోలటాఫ్ మాస్కో సోవియెట్ పార్టీ సమావేశంలో ఉపన్యసిస్తూ, బహిరంగంగా అభివృద్ధి నిరోధకమై, దౌర్జన్యపూరితమైన అమెరికన్ రిపబ్లికన్ పార్టీ ఇటీవల ఎన్నికలలో పరాజయం పొందడంబట్టి అమెరికన్ ప్రజలు సోవియెట్ వ్యతిరేక ప్రచారాన్ని నిరసిస్తున్నారని తెల్లమవుతున్నదన్నాడు.

రష్యా శక్తి సామర్థ్యాలు ఏటేటా ఇతోధికమవుతున్నాయని మోలటాఫ్ చెప్పి, ప్రపంచ ప్రాబల్యానికై ఇదేసమయమని బ్రిటన్, అమెరికాలు తలపోసి, యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నవని ఆరోపించాడు.

మోలటాఫ్ ఉపన్యసిస్తూ, "యుద్ధంలో జయించడమంటే శాంతిని సాధించడమని అర్థంకాదు" అని నాలుగు సంవత్సరాలక్రిందట స్టాలిన్ పలికిన పలుకులను జ్ఞప్తికితెచ్చి ఇంకా యిలా అన్నాడు:

"తిరిగి దురాక్రమణ జరగడం అసాధ్యమనిపించాలి. దురాక్రమణ ఇక ముందెన్నడు జరగకుండా చెయ్యలేకపోతే, అధమం చాలా కాలంవరకు అయినా దురాక్రమణ జరగగల అవకాశం లేకుండా చెయ్యాలి."

యాల్టా, పోట్స్‌డం ఒడంబడికల నుదహరించి యిలా అన్నాడు:

"మన ప్రజల రక్తపాతంతో ఈ అంతర్జాతీయ ఒడంబడికలను సాధించామనే విషయాన్ని ఎవరూ మరువరాదు. ఇవి జరిగినప్పటినుంచి వీటిని అమలు జరపాలని సోవియెట్ యూనియన్ పట్టుబట్టుతున్నది. ఇకముందుకూడా ఇదే గట్టిగాకోరగలదు

ఈ ఒడంబడికలు కాగితాలమీద వుండడానికి మాత్రమేనని ఎవరూ అనలేదు. వివిధసమస్యలపై పేచీలు వస్తున్నప్పటికీ మిత్రరాజ్య సమితి పని చేస్తూవుంది."

పాశ్చాత్య రాజ్యాలపై ఆరోపణ

జర్మనీలో ఏర్పడిన పరిస్థితిని చూడకుండా ఎవరూ కళ్ళు మూసుకొని వుండలేరని పేర్కొని యిలా అన్నాడు:

"జర్మనీలో తమతమ మండలాలలో అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి అధికారులు తిరిగి నాజీ నాయకులను తొలి పదవులలో నియమిస్తున్నారు. ఇది ఎంతమాత్రం తగదని సోవియెట్ యూనియన్ భావిస్తున్నది.

"జపానుకు శాంతిసంధి విస్తృతం చెయ్యడం లేదు. జర్మనీ, జపానులు తిరిగి దురాక్రమణ జరపలేకుండా చెయ్యడానికై వీటిని విధిగా నిరాయుధం చేసి, ప్రజాస్వామికం చెయ్యాలి.

"జర్మనీలోని రూర్ పరగణాను మిత్రరాజ్య సమితి కంట్రోలుక్రింద వుంచాలి.

"జపానులో యుద్ధ వస్తూత్పత్తిచేసే పరిశ్రమలను పూర్తిగా విధ్వంసం చెయ్యాలి. కాని, ఈ దేశాల శాంతికాలం అభివృద్ధికి అవసరమగు పరిశ్రమలను విధ్వంసం చెయ్యాలని దీని అర్థం కాదు. జర్మనీ, జపానులను చాలాకాలం ఆక్రమించుకొనివుండాలని అనుకొనేవారే ఈ పరిశ్రమలనుకూడా విధ్వంసం చెయ్యాలంటారు.

"యుద్ధానంతరపు విదేశవిధానం సందర్భంగా మరొక విషయం సాయుధబలాలను విర్జితం చెయ్యడం నూతన దురాక్రమణపద్ధతి, నూతన యుద్ధప్రచారం మూలంగా ఈ సమస్య ఉత్పన్నమైంది.

"యాటంబాంబులను విధ్వంసం చెయ్యాలనే సోవియెట్ యూనియన్ కోరికను అనేక దేశాలలో అనేక మంది ప్రజలు బలపరుస్తున్నారు జనరల్ అసెంబ్లీలో ఈ అభిప్రాయం కనిపించనప్పటికీ దీనిని సందేహించ పనిలేదు.

"దుర్మార్గమైన యాటంబాంబులను విధ్వంసం చెయ్యాలనే ఆందోళనకు సోవియెట్ యూనియన్ నాయకత్వం వహిస్తూ, ప్రపంచంలో శాంతికాముకులైన ప్రజాశ్రేణిలో అది అగ్రస్థానంలోవుంది

"యుద్ధకాలపు నిర్ణయాల్ని, మిత్రరాజ్యాలు ఏకోన్ముఖంగా అనుసరించినట్లే, యుద్ధానంతరం జరిగిన సమావేశనిర్ణయాల్ని కూడా అనుసరించాలని సోవియెట్ యూనియన్ కోరుతున్నది.

"సోవియెట్ యూనియన్ విదేశ విధానం ఎప్పుడూ ఒకలాగే వున్నదనడాన్ని ఎవరూ శంకించజాలరు.

"ఇది యిలావుండగా, బ్రిటన్, అమెరికాల ధోరణి తగినంతగా మార్పు చెందింది. గత యుద్ధ ప్రమాదం తప్పిపోయింది గనుక, సోవియెట్

(మిగతా 2వ పేజీలో)

షాంగైను అరక్షిత నగరంగా ప్రకటించితీరాలని అనేకుల సూచన

నాన్‌కింగ్, నవంబర్ 6—

మహాబలిష్ఠములైన చైనీస్ కమ్యూనిస్టుబలాలు కియాంగ్సురాష్ట్రం (నాన్‌కింగ్, షాంగై నగరాలున్నది) ఉత్తర సరిహద్దులను, ప్రక్కనేవున్న షాంటుంగ్, హోనాన్‌రాష్ట్రం సరిహద్దులనుకూడా అప్పుడే దాటినవని తెలుస్తున్నది.

ఇదే సమయంలో ప్రపంచంలోని పెద్ద నగరాలలో నాలుగవదైన షాంగైను అరక్షిత నగరంగాగాని, అంతర్జాతీయ రేవు నగరంగాగాని ప్రకటించే ప్రతిపాదనలు చర్చించబడుతున్నాయి.

కమ్యూనిస్టుసేనల పురోగమన ఫలితంగా మధ్యచైనాకు సన్నిహితమౌతున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి జనరలిజ్మో చాంగ్ కై-షేక్ తన బలాలను యాంగ్‌ట్సీనదికి దిగువను త్వరితగతిని పునర్వర్గీకరించు కొంటున్నాడు.

రానున్న కమ్యూనిస్టు సేనల ముట్టడి నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 110 మైళ్ళ దూరంలో నిపెంగ్‌పూ పైనే జరగగలదనుకొంటున్నారు.

పెంగ్‌పూలో చిన్న సైనిక శాసనం ప్రకటించబడింది. ప్రభుత్వం మధ్యచైనా రక్షణకు ఒక సమిష్టి సైన్యాధిపత్యాన్ని ఏర్పాటు చేస్తున్నాది. ఇక్కడ యుద్ధాలు తీవ్రస్వరూపం ధరించే సమయంలో జనరలిజ్మో చాంగ్‌కై-షేకే స్వయంగా సేనా నాయకత్వం వహించడం సంభవమనికూడా పెక్కుమంది తలపోస్తున్నారు.

అప్పుడే ఛిన్నాభిన్నమై పోతున్న చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి ఇక్కడి యుద్ధఫలితం అనుకూలంగా వుండకపోవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ రంగంలోని ప్రభుత్వ సైనికులు మొత్తం నాలుగులక్షలమందిలోను ఒకటి రెండు సైన్యాలే యుద్ధం చెయ్యగల స్థితిలోవున్నాయి, ఇవే కడకంట పోరాడుతవని చెప్పవచ్చు.

జనరల్ పు వైఖరి

ఉత్తరచైనాలోని ప్రభుత్వసేనాని జనరల్ పుటిసోయీ నాన్‌కింగ్‌కువచ్చి రెండురోజులపాటు జరిపిన రహస్య సమాలోచనలలో యాంగ్‌ట్సీ నదిదగ్గర ప్రతిఘటన సాగించాలన్న ప్రతిపాదనను త్రోసిపుచ్చినట్లు తెలుస్తున్నది.

అవసరమైతే పెకింగ్, టీన్‌ట్సీన్ నగరాలను వదిలివేసి, వాయవ్యంగా సుయువాన్, చహార్ రాష్ట్రాలలోనికి తిరోగమించి, సానబలిమిగల చోటు కనుక అక్కడనే ప్రతిఘటించడం యుక్తం కాగలదని జనరల్ పు అన్నాడు.

జనరల్ పు నేడు పీపింగ్‌లోని తన ప్రధాన కార్యాలయానికి వెళ్ళిపోయిన పిదప, జనరలిజ్మో చాంగ్ కై-షేక్ తన తొలి నిర్ణయాన్ని మార్చుకొని, ఉత్తర చైనాలో జనరల్ పుటిసోయీకే సంపూర్ణాధికార మీయడానికి, తుదకు విమానదళాలను కూడా అతని ఆధీనంలో వుంచడానికి అంగీకరించాడని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

నాన్‌కింగ్ నగరానికి ప్రమాదం తథ్యమే అయినప్పటికీ, మంచూరియాలో తమ పరిస్థితిని బలపరుచుకోకుండా కమ్యూనిస్టులు జనరల్ పు అదుపులోవున్న వుంతపై నరాసరిగా ముట్టడి జరపకపోవచ్చునని వీరు అంటున్నారు.

ప్రధాని నిరుత్సాహం

సైనికంగా పరిస్థితి దిగజారిపోవడంతో ఉన్నత ప్రభుత్వోద్యోగులనుంచి సామాన్య పౌరునివరకు నిరాశా, నిస్పృహ వ్యాపించాయి.

క్రిందటివారంలో రాజీనామాయిచ్చి, జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఆదేశానుసారం ఆయన పట్లగల విశ్వాసం పెంపునవె అధికారంలోవున్న ప్రధాని వాంగ్‌వెన్-హావో చాలా నిరుత్సాహంగా వున్నాడు.

ప్రధాన మంత్రిత్వం వహించడానికి సమ్మతించే మరొక సమర్థుని నియమించడానికి జనరలిజ్మో చేస్తున్న యత్నాలు ఇంతవరకు ఫలించలేదు

షాంగై పత్రిక సూచన

షాంగై నగరాన్ని అంతర్జాతీయ రేవునగరంగా గాని, అరక్షిత నగరంగాగాని ప్రకటించాలనే ప్రతిపాదనను చైనీయులు, విదేశీయులుకూడా హర్షించారని అమెరికనుల యాజమాన్యంలోని "షాంగై ఈవెనింగ్ పోస్ట్" పత్రికవ్రాస్తున్నది.

ఈ ప్రతిపాదనను బ్రిటన్, అమెరికాలు విరిగా తీవ్రంగా యోచించాలని కూడా ఈ పత్రికఅన్నది.

అమెరికా సలహాయిచ్చిన ప్రకారం అప్పుడే నగరాన్ని ఖాళీచెయ్యకపోయినా, ప్రమాదకర పరిస్థితులేర్పడే పక్షంలో తమ దేశీయుల రక్షణకు ఇక్కడి విదేశ రాయబారుల కార్యాలయాలు అప్పుడే సన్నాహాలు చేస్తున్నవి.

ఎటి దిక్కూ పరిస్థితులు ఏర్పడినప్పటికీ వాటి నెదుర్కొనగలగడానికి ఇక్కడి బ్రిటిష్, అమెరికన్, కెనడియన్ రాయబార కార్యాలయాలు తగు ఏర్పాట్లు చేసుకొంటున్నవి.

ప్రభుత్వం పతనం పొందేపక్షంలో, కమ్యూనిస్టులు నగరాన్ని ఆక్రమించుకొనడానికిముందు ఆహార ధాన్యాల కొరతమూలంగా లూటీలు, రక్తపాతం సంభవించవచ్చునని ఇక్కడి కాన్సలర్ కార్యాలయోద్యోగులు భయపడుతున్నారు.

షాంగై రక్షణకు సన్నాహాలు

కమ్యూనిస్టు సైన్యాలు, గగ్గరపడుతూ వుండడంతో షాంగై నగర రక్షణకు అవసరమైన సన్నాహాలను గురించి చిన్న ఇక్కడ చర్చ జరిగింది

"సెయింట్‌పాల్," "హెలెనా" అనే రెండు అమెరికన్ డిస్ట్రాయర్ నౌకలు, "కాసాక్" అనే బ్రిటిష్ డిస్ట్రాయర్ నౌక షాంగైరేవులో లంగరు వేసుకొనివున్నవి.

"హాంగ్‌కాంగ్‌లోని బ్రిటిష్‌కాలనీ ప్రభుత్వం షాంగైలోని బ్రిటిష్ పౌరులను ఖాళీచేయించడానికి కావలసిన నౌకలను సమకూర్చడానికి యత్నిస్తున్నది.

షాంగైకు ... చైనీస్ విమానాలమీదుగా ఆదేశవిగా తప్పివడుతున్నారు.

నాన్‌కింగ్‌నుంచి, పరిసరాలనుంచి హాంగ్‌కాంగ్, కాంటన్‌లకు ఓడలలోను, విమానాలలోను ఫిబ్రవరి నెలవరకు తెరిపిలేకుండా చైనీస్ ప్రజలు చేసినట్లు రిజర్వు చేసుకోబడినవట.

చైనాలోని అమెరికన్ సైనికుల కుటుంబాలకు ఓడలు లభ్యమైనంతనే పంపివేస్తామని అమెరికన్ సైనిక సలహాసంఘ నాయకుడు మేజర్ జనరల్ బార్ అన్నాడు.

టీన్‌ట్సీన్, పెకింగ్‌లలోని బ్రిటిష్ పౌరులను నగరంనుంచి ఖాళీచేసి వెళ్ళిపోవలసినదిగా అక్కడి బ్రిటిష్ కాన్సలేట్ కార్యాలయాలు సలహా యిచ్చాయి.

మార్షల్ చాంగ్‌కై-షేక్‌కు డైమింగ్‌లీ హెచ్చరిక

శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబర్ 6—

చైనీస్ డెమొక్రాటిక్ కాన్‌స్టిట్యూషనలిస్టుపార్టీ కార్యనిర్వాహకుడు, "న్యూ చైనా," "చైనీస్ వరల్డ్" పత్రికా ప్రకాశకుడు అయిన డైమింగ్‌లీ నేడు జనరలిజ్మో చాంగ్‌కై-షేక్‌ను తక్షణమే తనపదవిని పరిత్యజించ వలసినదిగా హెచ్చరిస్తూ కేబుల్ పంపాడు.

చైనీస్ కరెన్సీ అనర్థం, ముక్డెన్ పతనానికి విస్మృత ప్రజానీకంలో చాంగ్-కై-షేక్ పట్ల అతితీవ్రమైన అసంతృప్తి ప్రబలిందనీ, తన గౌరవాన్ని నిలుపుకోడానికి, తనకు సంభవించిన అఖ్యాకర పరిస్థితినుంచి కాపాడుకోడానికి పదవీ త్యాగం కంటె ఆయనకు మరొక మార్గంలేదనీ ఇక దన్నాడు.

అమెరికా వైఖరిలో మార్పు

సత్వర సహాయానికి మార్షల్ వాగ్దానం

నాన్‌కింగ్, నవంబర్ 6—

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ మార్షల్ తన వైఖరిని మార్చుకొన్నాడనీ, చైనా పూర్తిగా కమ్యూనిస్టుల వశమైపోకుండా కాపాడడంకోసం సత్వరసహాయం చెయ్యడంపట్ల సుముఖంగా వున్నాడనీ ఒక ప్రభుత్వ వర్గం అమెరికా యునైటెడ్ ప్రెస్‌కు తెలియజేసింది.

తన వైఖరిని మార్చుకున్నట్లు మిస్టర్ మార్షల్ చైనీస్ విదేశాంగమంత్రి వాంగ్‌షిష్‌చీతో చెప్పాడనీ, వాంగ్ జనరలిజ్మో చాంగ్-కై-షేక్‌కు ఈ విషయం తెలియజేశాడని వ్యక్తమౌతున్నది

సైనిక సలహాదార్లతో ట్రూమన్ చర్చ

వాషింగ్‌టన్, నవంబర్ 6—

ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు తన సైనిక సలహాదారులతో, తిరిగి ప్రెసిడెంటుగా ఎన్నుకోబడిన పిమ్మట ప్రథమ పర్యాయం సమావేశం జరిపి, అమెరికన్ సైనిక రక్షణలనుగురించి పరిశీలించారు.



మైకేల్ స్కాట్: పారిస్‌కు వెళ్ళడానికి దక్షిణాఫ్రికా ఆటంకం

జోహాన్స్‌బర్గ్, నవంబరు 6—

విమానంలో పారిస్‌కు వెళ్ళడానికై లండన్ బయలుదేరబోతుండగా రెవరెండ్ మైకేల్ స్కాట్ పాస్‌పోర్టును దక్షిణాఫ్రికా దేశీయశాఖా మంత్రివర్గంవారు నేడు రద్దు చేశారు.

నైరుతి ఆఫ్రికా ఆదివాసుల తరఫున మిత్రరాజ్యసమితి వారికి ఫిర్యాదుచెయ్యడానికై రెవరెండ్ మైకేల్ స్కాట్ వెళ్ళదలచాడు.

రెవరెండ్ స్కాట్ యిలా అన్నాడు:

"విమానాశ్రయంవద్ద కస్టమ్స్ నిబంధనల ప్రకారం తణిఖీ మున్నగునవన్నీ పూర్తిఅయాయి ఆ పిమ్మట పలన శాఖాధికారి నన్ను పాస్‌పోర్టు ఇచ్చివెయ్యమన్నాడు. పాస్‌పోర్టును రద్దుచెయ్యవలసిందని తనకు టెలిఫోన్‌లో ఉత్తరువు వచ్చిందన్నాడు.

నేను పాస్‌పోర్టును ఎందుకు ఇచ్చివెయ్యాలో అతడు సంతాయిషీ చెప్పలేదు. వ్రాతమూలకంగా నాకే కాగితం యివ్వలేదు. అందుచేత, పాస్‌పోర్టును అతడికివ్వడానికి నిరాకరించడాను వెంటనే దేశీయ శాఖామంత్రి డాక్టర్ డాంగెస్‌కు తెల్పుకుంటానని కూడా చెప్పాను.

"పాస్‌పోర్టు సౌకర్యాలు లేనిదే నాకు అప్పగించబడిన పనిని నిర్వహించలేను. అందుచేత ప్రయాణాన్ని రద్దుచేసుకున్నాను."

హెరెరో మున్నగు నైరుతి ఆఫ్రికా ఆదివాసుల నాయకులు సుమారు 50 మంది గత సంవత్సరం మిత్రరాజ్యసమితిని నైరుతి ఆఫ్రికాలో ధర్మకర్తృత్వంకింద పెట్టవలసిందని దరఖాస్తు పెట్టారు. తిరిగి ఈ సంవత్సరం కూడా దరఖాస్తు పెట్టారు. వీరితరపున మిత్రరాజ్యసమితికి నివేదించడానికై రెవరెండ్ స్కాట్ వెళ్ళబోయాడు.

'ఉత్తర పాలస్తీనలో ఇజ్రాయల్ సైనిక దళాలదే పైచేయి'

మిత్రరాజ్యసమితికి మధ్యవర్తి రాల్ఫ్ బంకి నివేదిక

పారిస్, నవంబర్ 7—

యుద్ధ విరమణ సంధిని ఇజ్రాయల్ సేనలు ఉల్లంఘించడం ఫలితంగా ఉత్తర పాలస్తీనా సైనిక పరిస్థితి విశేషంగా మారినట్లు చెప్పక తీరదని పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకి నేడు మిత్రరాజ్యసమితికి అందజేసిన నివేదికలో తెలియజేశారు.

ఇదివరకు ఫౌజీఎల్ కావుక్‌జీ అరబ్ విమోచక సైన్యాల క్రిందవున్న గెలిలీని ఆక్రమించుకొనడమేగాక, ఇజ్రాయల్ సేనలు లెబనాన్ సరిహద్దును దాటినవనికూడా ఇతడు అన్నాడు.

యూదీయులకు ఆయుధ సరఫరా

చెకోస్లొవాకియా రహస్యంగా ఇజ్రాయిల్‌కు ఆయుధసామగ్రిని పంపించడం విషయమై తమ కడవున్న బోగట్టా సంతను బ్రిటిష్ ప్రభుత్వం పాలస్తీనా మధ్యవర్తికి అందజేసినట్లు అధికారపూర్వకంగా తెలియవస్తున్నది.

చెకోస్లొవాకియాకు అమెరికావలె ఈ సందర్భంలో బ్రిటన్ ఆక్షేపణ తెలుపదలచుకొనలేదట.

ఇజ్రాయల్ ప్రభుత్వం చెకోస్లొవాకియాలో రాయబారిని నియమించిన వెంటనే ఆతడు బయలుదేరి వెళ్ళినది ఈ ఆయుధ సామగ్రి బేరంకోసమేనట.

ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించిన విదేశ ప్రభుత్వాలలో చెకోస్లొవాకియా ఒకటి.

పాలస్తీనాలోని మిత్రరాజ్యసమితి పరిశీలక దళ నాయకుడు బ్రెగేడియర్ జనరల్ విలియం రిలీ అరబ్‌రాజ్యాల ప్రతినిధులతో, యూదీయులతో ముఖాముఖీ చర్చలకుగాని, సంధికిగాని రాయబారాలు జరపవలసిన సమయం ఆసన్నమైందని అన్నాడు.

ఇజ్రాయల్ బలాలే సైనికపరిస్థితిని పూర్తిగా తమ అదుపులో పెట్టుకొన్నట్లు తెలుస్తున్నదని కూడా ఇతడు అన్నాడు.

అరబ్ లీగ్ రాజకీయ సమన్వయ సంఘం సమావేశమై అన్ని అరబ్ రాజ్యాల ఐక్యాలను సాధించడానికి అవసరమైన చర్యలపై చర్చ జరిపిందని, సమావేశం రేపుకూడా జరుగుతుందని ఈజిప్షియన్ ప్రధాని నోక్రాషీ పాషా ప్రకటించారు

గ్రీస్ పరిస్థితిపై చిత్ర ప్రదర్శన

పోలెండ్ సూచనకు మిత్రరాజ్యసమితి తిరస్కారం

పారిస్, నవంబర్ 6—

గ్రీక్ బాలబాలికలకు సంబంధించిన ఒక యూగోస్లావ్ చలనచిత్రాన్ని సభ్యులందరు వెంటనే చూడాలన్న పోలెండ్ ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి రాజకీయ సమన్వయసంఘం నేటి సమావేశంలో గ్రీస్‌పై చర్చ జరిగిన సంతర్వాత తిరస్కరించింది.

ఈ ప్రతిపాదనకు అనుకూలంగా ఎనిమిది రాజ్యాలు, ప్రతికూలంగా 19 రాజ్యాలు వోటు చేశాయి. 19 రాజ్యాలు తటస్థంగా వుండిపోయాయి.

రాజకీయ సమన్వయసంఘంలో ఫిలింప్రసారం ద్వారా తగవులకు పూనుకోరాదని పశ్చిమయూరోపియన్ రాజ్యాలు హెచ్చరించినమీదట యూగోస్లావ్ ఫిల్ము ప్రదర్శన సందర్భంలో అవసరమైన నిబంధనలను వెంటనే సమితి సెక్రెటరీ జనరల్ ట్రిగ్వీలీ సూచించాలన్న బ్రిటిష్ ప్రతిపాదనను రాజకీయ సమన్వయ సంఘం ఆమోదించింది.

బ్రిటిష్ ప్రతిపాదనకు అనుకూలంగా 43 రాజ్యాలు వోటుచేశాయి. తొమ్మిది రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

ఫిల్ము ప్రదర్శనం మూలంగా యుద్ధానికి కనక కొందరు ప్రతినిధులు పూనుకుంటే కెనడాలోని యాటంబాంబు రహస్యాలు సేకరించిన కేసు ఆధారంగా తయారైన "ఐరన్ కర్టెన్" చిత్రాన్ని అమెరికా చూపవచ్చునని మిస్టర్ జాన్ ఫాస్టర్ డూలెస్ అన్నాడు.

గ్రీస్ ఆక్షేపణలను పురస్కరించుకొని ఫిలిం ప్రదర్శనను సెక్రటరీ జనరల్ నిషేధించడం పక్షపాతభావాన్ని చూపుతున్నదని సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి ముఖ్యార్ విషిన్‌స్కీ అన్నాడు.

"సోవియెట్ యూనియన్‌కు విరోధులైనవారు అభూత, అసంబద్ధ విషయాలతో తయారుచేసిన చిత్రాన్ని చూపించడమే మిస్టర్ డూలెస్ అభిలాషగా కనిపిస్తున్నది.

"ఈ చిత్రం చాలా అసంబద్ధంగా వుందని ప్రెసిడెంట్ ట్రూమన్ స్వయంగా, ఎన్నికల ప్రచారానికి పూర్వం అన్నాడు." అని విషిన్‌స్కీ అన్నాడు.

ప్రపంచంలోని స్వతంత్ర ప్రజలకు ఏ దేశం నుంచి భయం ఏర్పడిందో సభ్యులే ఊహించుకోవాలని నిన్నటి సమావేశంలో డూలెస్ చేసిన సూచనను పేర్కొని నేడు నాలుగు చెరగుల సైనికాశ్రయాలను నిర్మిస్తున్నది శాంతి స్థాపనకోసమే అని అమెరికా చెప్పే మాటలను ఎవరు విశ్వసించగలరన్నాడు.

అమెరికా ప్రపంచ శాంతిని కాంక్షిస్తున్న పక్షంలో, ఈ ఆశ్రయాలను నిర్మించవలసిన పనియేమి అని అడిగాడు.

పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ సభకు పండిట్ నెహ్రూ నివేదిక

డాక్టర్ పట్టాభి అధ్యక్షతను జరిగిన ప్రత్యేక సమావేశంలో

న్యూఢిల్లీ, నవంబర్ 7—

ఇటీవల లండన్ వెళ్ళివచ్చిన ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ నివేదించుకునే విషయాలను ఆలకించడానికై రాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెస్ పార్టీ సభ్యుల ప్రత్యేక సమావేశం నేడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి అధ్యక్షతను ఇక్కడ జరిగింది.

పండిట్ నెహ్రూ లండన్‌లో కామన్‌వెల్త్ ప్రధానుల మహాసభలోను, పారిస్‌లోను సాగించిన కార్యకలాపాలను సభ్యులకు తెలియజేశారు. అంతర్జాతీయ పరిస్థితిని గురించి, నేడు ప్రపంచంలో ఇండియా స్థానాన్ని గురించికూడా పండిట్ నెహ్రూ ప్రసంగించారు.

ఈ ప్రత్యేక సమావేశానికి దాదాపు 141 మంది సభ్యులు హాజరైనారు. డాక్టర్ అంబేద్కర్, శ్రీ జగ్‌జీవన్‌రామ్, సర్దార్ పటేల్, శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, శ్రీ ఎన్ గోపాలస్వామి అయ్యంగార్, డాక్టర్ ఎస్. పి. ముఖర్జీ, శ్రీ మోహన్‌లాల్ సక్సేనా, శ్రీ కె. సంతానం, శ్రీ ఖుర్షిద్‌లాల్, శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ పి. డి. టాండన్, శ్రీ అక్షి ఉకేచంద్, శ్రీ జె. బి. కృపలానీ ప్రభృతి ప్రముఖులతోసహా దాదాపు 141 మంది ఈ ప్రత్యేక సమావేశానికి హాజరైనారు.

పెట్రోల్ మోటార్ డ్రివెన్ జెనరేటింగ్ సెట్లను (బ్రిటన్‌లో తయారైనవి) పీటర్ 5 మరియు 10 హెచ్. పి. డీసెల్ ఇంజన్లను మేము త్వరలో తెప్పిస్తున్నాము.

వివరాలకై ఇంక్వైర్లకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

సి. ఏ. దాస్ (డైరెక్టర్)

ది ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రయిజెస్ లిమిటెడ్,

దాను వీధి - - గొడుగుపేట - - మచిలీపట్టణము (ఇండియా)

ప్రకటన

మెసర్స్ స్పెన్సర్ అండ్ కంపెనీ, లిమిటెడ్

152, మౌంట్‌రోడ్, మద్రాసు వారిని సౌత్ ఇండియాలో అనగా పూర్తిగా చెన్నరాజధాని, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్‌లలోను, ఇతర మద్రాసు సంస్థానాలలోను మా "లార్స్ గ్రేడెడ్ క్రీమ్ బట్టర్"కు 1948 అక్టోబర్ ఒకటవ తేదీ లగాయతు ఏజెంట్లుగా నియమించినట్లు అత్యానందంగా ప్రకటిస్తున్నాము.

లార్స్ డెయిరీ ఫారమ్ లిమిటెడ్,

అహమ్మదాబాదు తరపున

దేవదత్త ఐ. త్రిపాఠి,

సెక్రెటరీ.

యోగి సాధనాశ్రమాధిపతులైన బ్రహ్మచారి శ్రీ స్వామి ముక్తరాజ్ మహరాజ్ యోగివరుల సన్నిధికి.

ఈ మధ్య నొక పాలందే సన్యాసివచ్చి ఒక దినముండి సమ్మించి స్వామిజీవారి శిష్యుల వ్రాసియున్న పుస్తకము దొంగిలించుకొని పారిపోయినాడు.

ఈ ప్రకటనమూలముగా శ్రీ స్వామివారి శిష్య వర్గమునకు తెలియజేయునదేమనగా అట్టిసన్యాసులను బట్టి శ్రీ స్వామివారితరఫున వచ్చినామని కొందరు మోసగించవచ్చును గనుక శ్రీ స్వామివారి లిఖిత పూర్వకమైన లేఖ లేనిదే యెవ్వరును నమ్మవలదని ఇందుమూలముగా హెచ్చరించుచున్నాము.

బొబ్బిలి. 3-11-48. } ఒక శిష్యుడు

కృతజ్ఞత

శ్రీ కె. వి రాజు ప్రొప్రయిటర్, మెసర్స్ శ్రీనివాస్ పిక్చర్స్, గిడాగ్, 20-10-1948 వ జరిగిన ఆరవ వార్షికోత్సవం సందర్భంలో తమకు టపా ద్వారాను, స్వయంగాను అభినందన సందేశాలు అందజేసిన వారికందరికీ కృతజ్ఞత తెలియజేసున్నారు. అలా సందేశాలు పంపినవారికందరికీ వ్యక్తిగతంగా కృతజ్ఞత తెలియజేయలేకపోతున్నందుకు ఆయన విచారిస్తున్నారు మా మిత్రులకు అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకంగా దీపావళి అభినందన సందేశాన్ని అందజేస్తున్నాము.

విజ్ఞప్తి

గార్ అండ్ కో. (స్థాపన 1903లో) గవర్నమెంట్ కమ్మర్షియల్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్, హౌస్ ప్రాపర్టీ అండ్ ఎస్టేట్ ఏజెంట్స్ కోర్టు కమిషనర్స్, వాల్యూయర్స్, నం 28. జనరల్ పాటర్స్ రోడ్డు, మౌంట్ రోడ్డు, మద్రాసు. మేము అన్నిరకాల యంత్రసామగ్రి, మోటార్ కార్లు, ట్రక్కులు, సైకిళ్లు, ఫోర్డ్ వేర్ మరియు ఇంజనీరింగ్ స్టోర్సు, భవన నిర్మాణ సామగ్రి, పీస్ గుడ్స్, ఆభరణాలు, రేడియోలు, ఇళ్లు, భూములు, తోటలు వగైరా చెన్నపురిలోగాని, ఈ రాజధానిలో మరెక్కడవున్నాగాని వాటిని వేలం వేయుటలో కడుసమర్థులము, ఎంతో సామర్థ్యంతో ప్రత్యేకంగా వ్యవహరిస్తామని ఘంటాపథంగా చెప్పగలము. వివిధ ప్రభుత్వశాఖలు, స్థానికసంస్థలు వాణిజ్య సంస్థలు, ప్రజలు మాకు ఇతోధికంగా సహకారం చేయాలని కోరుతున్నాము.

కావలయును

లోకల్ బోర్డు స్కూలు. గవర్నమెంటు కరువు ఉద్దేశముతో ఒక సెకండరీగ్రేడ్ టీచరు వెంటనే కావలయును. వయస్సు, యోగ్యత, పూర్వానుభవముల వివరములతో యీ క్రింది చిరునామాకు దరఖాస్తు పంపుకోవలయును.

మంగళగిరి 4-11-48 } తాడిపర్తి శ్రీకంఠము కరస్పాండెంటు
చింతక్రింది కనకయ్య స్కూలు.

టెండర్ నోటీసు

కృష్ణాజిల్లా పునాదిపాడు గ్రామములో బోర్డు హైస్కూలు భవనము కట్టుటకుగాను సీల్డు టెండర్లు బందరు డివిజనల్ యింజనీరుగారి ఆఫీసులో 30-11-48 తేదీ సాయంత్రము 4 గంటలలోగా తీసికొనబడును.

టెండరు ఫారములువగైరా రు. 5-0-0 కట్టిన యెడల 15-11-48 తేదీ దరిమిలా ఆఫీసులో యివ్వబడును.

టెండరు పెట్టువారు రు. 8,?00లు ధరావతు కట్టి, చలానును టెండరుతో పంపవలెను.

డివిజనల్ ఇంజనీయరు ఆఫీసు, హ. రా. (హైవేసు) కృష్ణాజిల్లా. కాయోజిరావు.
చిలకపూడి. 2-11-48. డివిజనల్ ఇంజనీయరు (H) కృష్ణా.

ప్రకటన

చుంచు నరహరిరావు, పొగాకువ్యాపారం, భావనారాయణవీధి, బెజవాడ

నాతో సదరు వ్యాపారంలో డీలింగ్సువున్న ప్రతి ఖాతాదార్లకు తెలియపర్చడ మేమనగా నేను కొలది రోజులలో వ్యాపారమును క్లోజు చేయుచున్నందున 15-11-48 తేదీలోపుగా నాతో లెక్కలు పరిష్కరించుకొని బేబాకీ చేసుకొనవలెను. అట్లు చేసుకొననియెడల కలిగే అన్ని లాభనష్టములకు పూచీకు ఖాతాదార్లే భరించవలసియుండును.

ఇట్లు,
చుంచు నరహరిరావు.
5-11-48.

ప్రకటన

శ్రీ దొడ్డవనేని అంజయ్యగారు క్లాత్ మర్చెంట్, వుయ్యూరు, (కృష్ణాజిల్లా) వుయ్యూరు, పామర్రు, మంటాడలలో మా దినపత్రికల విక్రయానికి 2-11-1948 నుండి ఏజెంటుగా నియమించబడినారు.

మేనేజర్,
"ఆంధ్రపత్రిక."

గ్రామసీమల పట్ల చిన్నచూపు

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో అంబేడ్కర్ ప్రకటనపై విమర్శపరంపరలు

సోమవారంనాడుకూడా చర్చకు ఆమోదం

న్యూ ఢిల్లీ, నవంబరు 8—

ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో నేడు నవభారత రాజ్యాంగ విధానం ముసాయిదాపై తిరిగి చర్చ సాగినది. పలువురు సభ్యుల కోరికపై సోమవారంనాడుకూడా ఈ ముసాయిదాపై చర్చ జరుగుతుందని ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ ప్రకటించాడు.

ఇండియాలో గ్రామాలనుగురించి డాక్టర్ అంబేడ్కర్ చేసిన విమర్శను నేడు వక్తలు పలువురు ఖండిస్తూ, రాజ్యాంగ విధానంలో గ్రామ పంచాయతుల నిర్మాణం విషయమై ఏర్పాటు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ రాజ్యాంగ పరిషత్తులో నవభారత రాజ్యాంగ విధానం ముసాయిదాపై నేడుతిరిగి చర్చ సాగింది. ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరైనాడు. సభ్యులు సర్దార్ పటేల్‌కు స్వాగత మొసగుతూ హర్షధ్వనులు చేశారు.

శ్రీ అరుణచంద్ర గుహా నేటి దినం చర్చ ప్రారంభిస్తూ ఇలా అన్నాడు: ఈ రాజ్యాంగ విధానం ముసాయిదాలో ఆర్థిక విషయాల ప్రసక్తి కానరాదు. బతుకుతెరువు, విద్య విశ్రాంతి మున్నగు విషయాలలో హక్కులను కూడా ఈ రాజ్యాంగ విధానంలో చేర్చి వుండవలసింది. ఇండియాలో గ్రామాలను గురించి డాక్టర్ అంబేడ్కర్ విమర్శను ఖండిస్తున్నాను. నవ భారత రాజ్యాంగ విధానం సుస్థిరమైన పునాదులపై నిర్మించాలని గాంధీజీ ఆశించాడు. ఈ సందర్భంలో ఇండియాలోని గ్రామాలే అట్టి పునాదులు కాగలవు ఈ లక్షసాధకై రాజ్యాంగ పరిషత్తు ఇప్పటినుంచి కృషిచేయాలి."

"సోవియెట్ రాజ్యాంగ విధానంకింద ఎనిమిది లేక తొమ్మిది భాషలు ప్రయోగించవచ్చు. కేవలం సంఖ్యాబలాన్నిబట్టి రష్యన్‌భాషకు ప్రాధాన్యం కలిగింది. అదేరీతిగా ఇండియా హెచ్చుమంది ప్రజలు ఉపయోగించే ప్రధాన భాషలలో సభ్యులను మాట్లాడనివ్వాలి. వాటిలో హిందీ భాషకు అగ్రస్థానం తప్పక వస్తుంది."

శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఇలా అన్నారు:- గాంధీజీ నాయకత్వంకింద గత 30 సంవత్సరాలుగా దేశస్వాతంత్ర్యం నిమిత్తం స్వాతంత్ర్య సమరరంగంలో పోరాడి తుదకు విజయం సాధించిన ప్రజల అభీష్టానుసారమే రాజ్యాంగ విధానం ఏర్పడుతుందని ఆశించాను. కాని, ఈ విధంగా జరగకపోయినందుకు నాకు తీవ్రంగా ఆశాభంగం కలిగింది. డాక్టర్ అంబేడ్కర్ ఇతరులరీతిగా స్వాతంత్ర్య సమరంలో పోరాడలేదు గనుక ఇందుకు డాక్టర్ అంబేడ్కర్‌పై నేను నిందమోపడంలేదు. గాంధి మహాత్ముని ఆదర్శాలు, కార్యక్రమం డాక్టర్ అంబేడ్కర్‌కు ఎంతమాత్రం నచ్చవు. అందుకే ఆయన గ్రామ పంచాయతుల విధానాన్ని ఖండించి వున్నాడు.

"లక్షలకొలది గ్రామస్థులకు క్షేమం ఒనగూర్చకుండా మనం స్వాతంత్ర్యాన్ని సాధించాము కనుక అట్టి గ్రామస్థులకు ప్రయోజనకరంగా వుండేలాగ ఈ రాజ్యాంగ విధానాన్ని సవరించవలసివున్నది. కాపిటలిస్టు విధానాన్ని అంతమొందించడానికి యత్నం జరగాలి. దీని ఆవశ్యకతను గాంధీజీ గుర్తించారు. అందుకే స్త్రీ పురుషులెల్లరు వారి వారి విధుల నిర్వహణ నిమిత్తం గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు."

డాక్టర్ ఆల్బన్ డి సౌజా ఇలా అన్నారు:" ఈ రాజ్యాంగ విధానం రచన అత్యద్భుతంగా వున్నది. మైనారిటీల హక్కుల రక్షణకు దీనిలో వున్న రక్షణలు నాకు సంతృప్తికరంగా వున్నవి యూనియన్‌లో చేరిన సంస్థానాలలో మైనారిటీల యోగక్షేమాల రక్షణకు నియమింపబడే ప్రత్యేకోద్యోగులు కేంద్రానికి బాధ్యత వహించేవుండేలాగ చేయాలి

"కేంద్రం దృఢతరంగా వుండడం ఆత్యవసరం. అది ఆ విధంగా వుండక పోవడంవల్లనే అనేక సామ్రాజ్యాలు, అనేక రాజవంశాలు పతన మొందినవి. అనేక శతాబ్దాలుగా పరదాస్యానికి వాల్పడి ఇప్పటికి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని స్థిరపరచుకోడానికి, దృఢపరచుకుని సంరక్షించుకోవాలంటే కేంద్రం దృఢతరంగా వుండడం అతిముఖ్యం."

శ్రీ సంతానంగారు ఇలాఅన్నారు: "ఈ సభవారు చేసిన కొన్ని ప్రధాన నిర్ణయాలను మార్చు చేయడానికి రాజ్యాంగవిధానం రచనా సంఘంవారు బాధ్యత తీసుకున్నారు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వ పరిపాలనకింద వున్న ప్రాంతాలను గురించిన విచారణకై సభ్యులచే నియమించబడిన ఒక సంఘం సమర్పించిన నివేదికను ఈ రచనా సంఘంవారు నిరసించారు.

"మార్పులకు వీలుపడేలాగ ముసాయిదాను తయారుచేయడాన్ని ఎల్లప్పుడూ ఒక సుగుణంగా భావించలేము. రాజ్యాంగ విధానం అనేది మానవ శరీరంలోని భాగాలరీతిగా ఎక్కడికి అక్కడ వంచడానికి వీలుగాను వుండాలి. అదేసమయంలో కదప శక్యంకాకుండా కొంత బింకంగాను వుండాలి. ప్రస్తుతం మనం రాజ్యాంగవిధానంలో ఇలా బింకంగా వుండవలసిన భాగాలకే అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి."

తరువాత శ్రీ సంతానంగారు ప్రాథమిక హక్కులనుగురించి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "విపరీత విపత్కర పరిస్థితిలో ప్రత్యేకాధికారాలు ప్రయోగింపబడుతున్న ఈ సమయంలో పౌరస్వత్వాలలో కొన్నిటికైనా సంరక్షణలు రాజ్యాంగ విధానంలో వుండడం ముఖ్యం.

"ప్రయోజనులకు వోటింగుహక్కుల సందర్భంలో వోటర్ల జాబితాలను కేంద్రప్రభుత్వమే సిద్ధపరచాలి. ఆ విధిని రాష్ట్రీయప్రభుత్వాలకు అప్పగిస్తే, అవి ప్రాంతీయ, వర్గీయ భాషావిషయక పక్షపాతాలను పురస్కరించుకొని, ఆ విధిని సక్రమంగా నిర్వహించకపోవడం జరగవచ్చు.

"ఎవరెవరి బాధ్యతలను స్పష్టంగా విడదీసి నిర్వచించాలి. ఇక దానిలో ఎక్కడా సందేహాలకు అవకాశం వుండరాదు. అధ్యక్షునికి, గవర్నర్లకు అధికారాల పరిమితిని గురించి సూచిస్తూ ఇచ్చిన నియమావళిలో ప్రశ్నలకు అవకాశం ఏర్పడుతున్నది.

"గ్రామీణ వ్యవస్థను గురించి డాక్టర్ అంబేడ్కర్ ప్రకటించిన అభిప్రాయాలతో నేను ఏకీభవించలేకున్నాను. గ్రామీణ వ్యవస్థ లేనిచో ఇండియాలో పరిస్థితి మరీ అల్లకల్లోలం అయిపోయేది. అందువలన గ్రామ పంచాయతులను గుర్తించ దానికై చట్టబద్ధమైన ఏర్పాటు జరగాలి."

సంస్థానప్రజలు పటిష్ఠమైన కేంద్రం ఏర్పడాలనే భావిస్తున్నట్లు శ్రీ రామ్‌శంకర్ అన్నారు సంస్థానాలను రాష్ట్రాలతో తుల్యస్థితికి తీసుకురావాలన్న అభిప్రాయంతో శ్రీ జయనారాయణవ్యాస్ ఏకీభవించాడు. కాని, ఈ ఆశయసిద్ధికి రాజ్యాంగ విధానంలో ఏర్పాటు కనిపించదని ఆయన అన్నాడు.

శ్రీ ఆర్. కె సిధ్వా ప్రసంగిస్తూ స్థానిక సంస్థలకు ఇతోధికంగా అధికారాలు కల్పించాలన్నారు. ప్రాథమిక హక్కులకు సంబంధించిన అధ్యాయంలో మార్పులు చేయడానికి రాజ్యాంగ విధాన రచనా సంఘానికి అధికారంలేదని ఆయన అన్నారు.

శ్రీ మూండ్లాయ్ ప్రసంగిస్తూ రాష్ట్రాలకు ఇతోధికంగా సొమ్ము కేటాయింపు జరగాలని కోరారు.

పండిట్ బాలకృష్ణశర్మ కొన్ని విమర్శలకు జవాబిస్తూ భారత రాజ్యాంగ విధానం సందర్భంలో రష్యన్ రాజ్యాంగ నిర్మాణాన్ని అనుసరించడానికి వీలుపడదన్నాడు.

శ్రీ పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ ప్రసంగిస్తూ పాకిస్థాన్‌నుంచి ఇండియా చేరిన శరణార్థులందరికీ యూనియన్‌లో పౌరస్వత్వాలు ఏర్పడడానికి రాజ్యాంగ విధానంలో ఏర్పాటు వుండాలన్నారు.

హిందీనే జాతీయభాషగా వాడాలన్న వాదాన్ని లాలా రాజ్ కన్వర్ బలపరిచారు.

ఇండియా ఆర్థిక స్వాతంత్ర్యానికి ఈ ముసాయిదాలో ఏర్పాటులేదని శ్రీ యుధిష్ఠిర్ మిశ్రా ఫిర్యాదు చేశారు.

గ్రామపంచాయతులు, లేక రిపబ్లిక్కుల స్థాపనకు వీలుపడురీతిగా రాజ్యాంగవిధానం ముసాయిదాను సవరించాలని శ్రీ శిబ్బన్‌లాల్ సక్సేనా అన్నారు.

శ్రీ విశ్వనాథదాస్ గారు గ్రామాల విషయంలో డాక్టర్ అంబేడ్కర్ విమర్శావాక్యాలను ఖండించారు.

సి. పి. ఒరిస్సాలలో విలీనమైన కొన్ని సంస్థానాలలోని ఆనాగరికజాతుల దుస్థితివివరిస్తూ, వారి సముద్ధరణకు కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా ధనసహాయం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఏది జాతీయ భాష అనేదో ఇప్పుడే నిర్ణయించాలని, ప్రజలు వెంటనే ఆ భాషను అభ్యసించడం మొదలుపెట్టాలని శ్రీ రణబీర్ సింగ్ చౌధురీ అన్నాడు.

శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రసంగిస్తూ రాజ్యాంగ విధానం ముసాయిదా రచనా సంఘంవారు వారి అధికారాలకు మించి ప్రవర్తించి, రాజ్యాంగ పరిషత్తు చేసిన నిర్ణయాలను మార్చివేసిన దన్నారు. రాజ్యాంగ విధానాన్ని ఆమోదించే టప్పుడు అట్టి అంశాలను గురించి జాగ్రత్తగా ఆలోచించవలెనే తప్ప నిర్లక్ష్యించడం భావ్యంకాదని ఆయన అన్నారు.

బహుశా హిందీయే జాతీయభాష కానున్నప్పటికీ, తక్షణం హిందీభాషలోనే రాజ్యాంగ విధానాన్ని ఆమోదించ నవసరంలేదు. ప్రస్తుతం హిందీ భాష ఇందుకు అనుగుణంగా పరిపక్వం కాలేదు గనుక ఇంగ్లీషుభాషలో తయారైన రాజ్యాంగ విధానాన్నే ఆమోదించాలని ఆయన సూచించారు.

శ్రీ హిమత్‌సింగ్‌కా మహేశ్వరి ప్రసంగిస్తూ, రాజ్యాంగ విధానం ముసాయిదాలోని పద ప్రయోగం న్యాయవాదులపాలిట కల్పతరువులా వున్నదని, దానిమూలంగా ప్రజలకు కోర్టు వ్యవహారాలు అధికమౌతాయని, అది ప్రజలను అంత్యమార్గంలోకి దింపుతుందని అన్నారు.

తిరిగి రాజ్యాంగపరిషత్తు సోమవారం పగలు 10 గంటలకు సమావేశం కానున్నది.

శ్రీ ఉప్పులూరి వెంకట రమణయ్యగారి మృతి

విజయనగరం, నవంబర్ 8—

శ్రీ ఉప్పులూరి వెంకటరమణయ్యగారు తమ 90 వ ఏట ఈనెల 5 వ తేదీని కీర్తిశేషులైనారు. శ్రీ వీణ వెంకటరమణదాసు, శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగార్లతోకలిసి ఆయన 40 సంవత్సరాలపైగా, విజయనగరం మహారాజా కొలువు చేసి ఆ సంస్థానానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చారు.

శ్రీ ఉప్పులూరి వెంకటరమణయ్యగారి భౌతికశరీరానికి శ్రీ ఉప్పులూరి కాళిదాసుగారు అంత్యక్రియలు జరిపినారు.

భోపాల్, నవంబర్ 8—

భోపాల్ నవాబ్ మెక్కాయాత్ర పూర్తికాగానే భోపాల్ మహారాణీతోసహా నేటి మధ్యాహ్నంవిమానంలో భోపాల్ చేరుకున్నాడు.

ఇండొనీసియా కల్లోలం:

సారంగన్ తిరిగి కమ్యూనిస్టుల వశం

తూర్పు జావాలోని పట్టణం

బటేవియా, నవంబర్ 8—

కమ్యూనిస్టు విప్లవకారులు నేడు సారంగన్ ప్రవేశించారని జోగ్జకార్తాలోని ఒక సైనిక ప్రతినిధిని పేర్కొంటూ రిపబ్లికన్ న్యూస్ ఏజన్సీ "అంటారా" ప్రకటించింది.

తూర్పు జావాలో సెప్టెంబర్ మాసాన కమ్యూనిస్టుల విప్లవం ప్రారంభమైన తర్వాత సారంగన్ కమ్యూనిస్టుల వశంకావడానికి ఇది రెండవసారి.

జోగ్జకార్తా సంభాషణలు

తిరిగి స్టిక్కర్ ప్రయాణం

బటేవియా, నవంబర్ 8—

ఇండొనేసియన్ రిపబ్లిక్ నాయకులతో తిరిగి సంభాషణలు జరుపడానికి తాను రేపు జోగ్జకార్తా వెళుతున్నానని డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ నేడు అన్నారు.

సంభాషణలు పునః ప్రారంభం విషయమై నెదర్లాండ్సు ప్రభుత్వానికి తానుచెయ్యదగు అంతిమ సూచనలు ఈ సంభాషణలే ప్రాతిపదిక కాగలవని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

పాలస్తీనా యుద్ధం:

గాజావైపుగా ఈజిప్షియన్ సైన్యాల ఉపసంహరణ

టెలవీవ్, నవంబర్ 8—

దక్షిణ పాలస్తీనాలో మజ్‌దల్ చుట్టూవున్న ఈజిప్షియన్ సేనలు అక్కడకు దక్షిణంగా 10 మైళ్ళదూరంలోని గాజావైపుగా ఉపసంహరింపబడుతున్నవని ఇజ్రాయెల్ ప్రభుత్వ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

గాజాకు ఉత్తరంగా అయిదుమైళ్ళ దూరంలోని బీట్ హనూన్‌నుంచి టెలవీవ్ వరకుగల కోస్తా ప్రాంతమంతా ఇజ్రాయెల్ సేనల అదుపులోనే ఉందనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

యూదు దళాలు బెథెల్‌హైం దగ్గరవున్న ఈజిప్షియన్ స్థానాలపై ముట్టడి జరపగా ఈజిప్షియన్ సేనలు తిరిగి దెబ్బతీసినవని కెయిరోలో ఈజిప్షియన్ రక్షణ శాఖామంత్రివర్గం ప్రతినిధి అన్నాడు.

భారతీయ చిత్రకళా ప్రదర్శనం

రాజాజీచే ప్రారంభోత్సవం

న్యూ ఢిల్లీ, నవంబర్ 8—

ఇండియాగవర్నర్ జనరల్ శ్రీ సి రాజగోపాలాచార్యులుగారు ప్రభుత్వ భవనంలో ఏర్పాటుచేయబడిన భారతీయ చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించారు. ఈ ప్రదర్శనానికి ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇతర దేశాల రాయబారులు అనేకమంది హాజరయ్యారు.

అయిదువేల సంవత్సరాలుగా భారతీయ చిత్రకళా పరిణామాన్ని సూచించే రాతిశిల్పాలు, కంచు విగ్రహాలు. ఇతర వర్ణచిత్రాలు ఇవన్నీ సేకరించి ఇది సమగ్రంగా మనోజ్ఞంగా ప్రదర్శింపబడినది.

"వ్యక్తిజీవితంలో ఉదాత్తత కనపరచిన నాడే జాతిజీవితంలో కళకుకూడా ప్రాధాన్యం రాగలదు. మన కళను పునరుద్ధరించదలచుకుంటే దానిని విశ్వసించి, ప్రేమించి మనస్ఫూర్తిగా ఆరాధించాలి." అంటూ గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచార్యులుగారు ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

ఈ చిత్రకళా ప్రదర్శనం అయిదు భాగాలుగా ఏర్పాటు చేయబడింది. శిల్పము, చిత్రలేఖనము, కంచు విగ్రహాలు, బట్టలు. ఇతర కళలు, ఇందులో విభాగాలు. ఈ ప్రదర్శనంలో మొత్తం వేయి నమూనాలు ప్రదర్శింపబడినవి. ఇండియా విశిష్టతగా పేర్కొనదగిన శిల్పము, పోతవిగ్రహాలు, చిత్రలేఖనము ఇందులో చక్కగా ప్రదర్శితమైనది.

ఈ చిత్రకళా ప్రదర్శన సంఘానికి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అధ్యక్షుడు. ఆయన ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించవలసిందని ఇండియా గవర్నర్ జనరల్ రాజాజీని ప్రార్థిస్తూ, ఇది విద్యాశాఖ తలపెట్టిన కృషికి ఉత్తమ నిదర్శనం కాగలదని అన్నాడు.

ఈ ప్రదర్శనాన్ని సందర్శించిన తరువాత ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ తన ఆనందాన్ని ప్రకటిస్తూ ఇలాంటి ప్రదర్శనాలను చదువుకుంటున్న బాలబాలికలను తీసుకువచ్చి చూపించడం చాలా మంచిదని సూచించారు.

నెహ్రూకు దాదా విజ్ఞాపన

లండన్, నవంబర్ 6—

దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ వై. ఎం. దాదా, పారిస్‌కు వెళ్ళడానికి ప్యాస్‌పోర్టును సంపాదించడానికై సహాయం గావించవలసిందని పండిట్ నెహ్రూకు విజ్ఞాపన చేశారు.

డాక్టర్ దాదా రాయిటర్ విలేఖరితో యిలా అన్నాడు:

"నా కార్యదర్శి, లండన్ ప్రతినిధి ఇద్దరూ పారిస్‌కు బయలుదేరారు. ప్యాస్‌పోర్టులేని కారణాన నేను వెళ్ళలేక పోయాను."

డాక్టర్ దాదాను పారిస్‌కు రానివ్వవలసిందని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంవారికి పారిస్‌లోని ఇండియన్, పాకిస్తాన్ ప్రతినిధులు విన్నవించారు.

న్యూయార్కు, నవంబరు 8—

అమెరికన్ ప్రెసిడెంట్ ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీవారు ఓడిపోవడానికి, విజయం రాగలదని వారికిగల మితిమీరిన విశ్వాసమే కారణమని గవర్నర్ థామస్ డ్యూయీ అన్నాడు.

సాధించిన స్వాతంత్ర్యరక్షణ

తక్షణ కర్తవ్యమని ప్రజానీకానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ సందేశం

"సంకుచితమైన రాష్ట్రీయ విభేదాలను వీడదం"

న్యూ ఢిల్లీ, నవంబర్ 8—

బొంబాయిలో ఇటీవల జరిగిన తన జన్మదినోత్సవాల సందర్భంలో నవభారతజాతికి ఒక సందేశాన్ని ఇస్తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా అన్నాడు:

"ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిన మొదటి సంవత్సరంలో, మతవిద్వేష కారకశక్తులను విచ్ఛిన్న శక్తులను ఎదుర్కొని ఇండియా విజయం సాధించి, దేశం సమైక్యతను, శాంతిభద్రతలను రక్షించుకోగలిగింది. కాని, ఆర్థిక పునర్నిర్మాణం, ఇన్‌ఫ్లేషన్ అనే రెండు అతిక్లిష్ట సమస్యలను పరిష్కరించవలసివున్నవి. ఈ సమస్యా పరిష్కారంలో ప్రజల సంపూర్ణ సహకారం ప్రభుత్వానికి ఎంతో అవసరం. ఈ క్లిష్ట పరిస్థితులలో దేశస్వాతంత్ర్యం, భద్రత, ఆర్థికసుస్థిరత, పునర్నిర్మాణం, వీటికే ప్రాధాన్యమిచ్చి వ్యవహరించడం కన్న, ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దేశానికి ప్రతివ్యక్తి చేయదగిన మహత్తర సేవ ఇంకొకటి లేదు."

సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నాడు:

"ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో మేము ఎదుర్కొనవలసివున్న సమస్యల పరిష్కారానికి మనస్ఫూర్తిగా తోడ్పడవలసిందని ప్రతి పౌరునికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ ప్రభుత్వమైనా చివరకు ఆధారపడవలసింది ప్రజాబలంమీదనే. మాకు కావలసిన దేమిటో మనకు విస్పష్టంగా ఇదివరకే తెలుసు. మనకు ఆధునిక సైన్యం వుండాలి ఆర్థికంగా సంతృప్తికరమైన పరిస్థితులు ఏర్పడాలి, దేశవ్యవస్థ సుస్థిరంగా వుండాలి ఇందుకు క్రమశిక్షణతో కూడిన, బాధ్యతాయుతమైన పౌరస్వత్వం, సుస్థిరమైన పరిపాలన, మనబలం, మన ఐక్యత, ప్రదర్శనం ఇందుకు ఎంతో అవసరం. ఆసియాలో ఇండియా ఒక ప్రముఖ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. ఆ స్థానాన్ని మనం ఆక్రమించుకోవడం ఉచితమని నిరూపించుకోవడమే కాకుండా దానిని రక్షించుకోవాలి కూడా.

స్వాతంత్ర్య పోరాట సమయంలో ఎట్టి కార్యవ్యగ్రత, పట్టుదల, ఏకాగ్రత, సమైక్యత, శక్తిశ్రద్ధలు ప్రదర్శించామో ఇప్పుడు కూడా అట్టి దృక్పథంతోనే వ్యవహరించి ఈ లక్ష్యాలను సాధించవలసివున్నది. పోరాట సమయంలో బలహీనత, కర్తవ్యంపట్ల నిర్లక్ష్యభావం ఎంత ప్రమాదకరమో ఇప్పుడూ అంతే ప్రమాదకరం.

ఇండియాలో వివిధమతాలు, సంస్కృతులు సంప్రదాయాలు, అలవాట్లు, విభిన్నభాషలు అనేకం వున్నాయి. అయినా మనదేశచరిత్ర అంతటిలో ఒక సమ్మేళనం ఒక సామరస్యం, వైవిధ్యంలో ఏకత్వం కానవచ్చినవి. ఇందుకే మనదేశం ప్రపంచ ప్రశంసలకు పాత్రమైంది. ఇంతకాలంగా మనదేశం మనుగడకు కూడా ఇదే కారణం. మనం ఈ ప్రాచీన సంప్రదాయాలకు అనుగుణ్యంగా నివసించడమే కాకుండా, మన మతం, మనభాష, మనఅలవాట్లు, ఆలోచనలు, ఒకదానికొకటి భిన్నమైనవే అయినా, దేశంకోసం మనం ఒకటే కాగలమని సకల ప్రపంచానికీ నిరూపించవలసి వున్నది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన మొదటి ఏడాదిలో మనం విచారపడదగిన అంశాలు అనేకం జరిగినవి. అయినా, తలచుకొని సంతోషపడదగినవికూడా వున్నవి.

మనం ఎదుర్కోవలసి వచ్చిన విపరీత విపత్కర పరిస్థితులలో మనం మన విశ్వాసాలపట్ల దృఢమైన పట్టుదలతో వ్యవహరించగలిగాము మతవిద్వేషకశక్తులపై, విచ్ఛిన్నకరశక్తులపై మనం అమోఘ విజయాన్ని సాధించగలిగాము. మన దేశ సమైక్యతను, భద్రతను సంరక్షించుకుంటూ, దేశం విభజనవల్ల కలిగిన దెబ్బనుంచి తేరుకొని మనకు కావలసినవిధంగా కొత్త దృక్పథాలను తయారుచేసుకోగలిగాము. సంస్థానాలకు సంబంధించినంతవరకు ఆ వైవిధ్యంలోనుంచి ఒక ఏకత్వాన్ని సాధించగలిగాము. సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నాడు:

"ఇంత జరిగినా మనం మరొక మహత్తర సమస్యను పరిష్కరించవలసి వున్నది. ఆ సమస్య ఆర్థిక పునర్నిర్మాణం, ఇన్‌ఫ్లేషన్ ఈ సమస్యలను పరిష్కరించడానికి మనం ఎంత కృషి చేసిరి, పరిస్థితి ఇంకా అదుపులోకి రాలేదు. ఈ రెండు దుష్టశక్తులను పారద్రోలడానికి తక్కువ ఖరీదుకు ఎక్కువగా ఉత్పత్తిని కొనసాగించడం ఎంతో అవసరం. నిత్యజీవితావసర వస్తువులను ప్రతి పౌరునికి అందుబాటులోకి తీసుకురావడం కోసం, మనం అవలంబించనున్న ఆర్థిక విధానంలో ఎక్కడా లొట్లు రాకుండా వుండడం కోసం మనం పంపకం ఏర్పాట్లను సమగ్రం చెయ్యవలసి వున్నది. ఈ ప్రయత్నం సఫలంకావాలంటే అందుకు ప్రభుత్వోద్యోగులు, యజమానులు, కార్మికుల సంపూర్ణ సహకారం మనకు కావలసి వున్నది. మనలో ప్రతిఒక్కరూ దేశంపట్ల అచంచల భక్తివిశ్వాసాలతో ప్రవర్తించిననాడు, దేశ అవసరాలకే మన స్వప్రయోజనాలకన్న ఎక్కువ ప్రాధాన్యమిచ్చి వ్యవహరించిననాడు మన ఆర్థిక సమస్యలను సవ్యంగా పరిష్కరించదగు ప్రణాళికలను తయారుచేయగల మనదానికి నాకేమీ సందేహంలేదు. సంకుచితమైన రాష్ట్ర ప్రయోజనాలను గురించి ఆలోచించడానికి ముందుగా మనం సుదీర్ఘ సమరానంతరం సాధించిన స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేసుకోవలసివున్నది."

1 వ పేజీ తరువాయి

మోలటాఫ్ ఉద్ఘాటన

యూనియన్‌ను ఇక అలక్ష్యం చెయ్యడం సాధ్యమని ఆవి తలపోస్తున్నాయి.

"బ్రిటన్, అమెరికాలు బహిరంగంగా చెప్పక పోయినప్పటికీ, ప్రపంచాన్నంతను తమ ప్రాబల్యంలోకి తెచ్చుకోడానికి మార్గం యేర్పర్చదలచి భావిస్తున్నాయి.

"దురాక్రమణకై జరిగే ప్రయత్నాల్ని, యుద్ధ ప్రేరేపణను సోవియెట్ యూనియన్ ఎంతమాత్రం సహించదు. అందుచేతనే, బెర్లిన్ సమస్య పరిష్కారం కాకుండావుంది.

"మరొక యుద్ధాన్ని తెచ్చిగొట్టాలని చూస్తున్న యుద్ధోన్మాదులు అన్నింటికంటె ముఖ్యంగా సోవియెట్ యూనియన్‌తో గల ఒడంబడికలను గురించి ఎక్కువగా భయపడుతున్నారు. ఎందుకంటే, ఈ ఒడంబడికల మూలంగా సోవియెట్ యూనియన్ యుద్ధప్రేరేపకుల పప్పు ఉడకనివ్వదు.

"ప్రపంచమంతటా అమెరికాకు సైనికాశ్రయాలు వుండడం దేనికి? ఈ సంవత్సరం అమెరికా మిలిటరీ బడ్జెట్ యుద్ధకాలంలో వున్నంతగా, యుద్ధానికి పూర్వంకంటె పదకొండు రెట్లు ఎందుకు వుండాలి?

"పశ్చిమరాజ్యాల యూనియన్ అనీ, అట్లాంటిక్ రాజ్యాల పరస్పర సహాయసంధి అనీ, మెడిటరేనియన్ రాజ్యాలకూటమి అనీ ఈ మధ్య తెగ అలజడి జరుగుతున్నది. వీటినిగురించి గొడవ చేస్తున్న రాజ్యాలకు ఎవరు ప్రమాదం కలిగించడం లేనప్పటికీ ఈ ప్రయత్నాలెందుకు?

"ఇవన్నీకూడా యుద్ధోన్మాదుల వ్యూహంలోవి ఒక భాగం.

"యుద్ధవ్యతిరేకమైన మహాశక్తి చర్చిల్ ముఠాను తుదముట్టించ గలిగినంత బలవత్తరమైనట్టిది.

"ఈ మధ్య "ప్రావ్డా" విలేఖరికి స్టాలిన్ చెప్పిన విషయం శాంతికాములైన ప్రపంచ ప్రజలకు ప్రస్తుతం జరుగుతున్న సోవియెట్ వ్యతిరేక తంత్రాల్ని మటుమాయం చెయ్యగల మార్గం చూపుతుంది.

"సోవియెట్ వ్యతిరేక ప్రచారాన్ని ప్రజలు అవివేకులై విశ్వసించే రోజులు గతించాయి.

"అమెరికాలో నవంబర్ 2 వ తేదీన జరిగిన ఎన్నికలలో డెమోక్రాటిక్ పార్టీకి, ప్రెసిడెంటు ట్రూమన్‌కు విజయం సిద్ధించింది.

"అభివృద్ధి నిరోధకమై దురాక్రమణ పూరితమైన విధానాన్ని బహిరంగంగా ప్రకటించిన రిపబ్లికన్‌పార్టీ పరాజయం పొందడం బట్టి, అమెరికన్ ప్రజలలో అధికసంఖ్యాకులు ఆ విధానాన్ని నిరాకరిస్తున్నారని తెల్లమవుతున్నది.

"యూగోస్లావియాలో జాతీయవర్గంవారు ఆ దేశం ప్రజలకు మహాపకారం చేశారు. కాని, యూగోస్లావ్ కమ్యూనిస్టుపార్టీ వారు ప్రజలను తిరిగి అభ్యుదయ మార్గానికి తీసుకు రాగలరనే విషయాన్ని సందేహించరాదు.

"ప్రతి సంవత్సరం సోవియెట్ యూనియన్ శక్తి ఇతోధిక మవుతున్నది. ఇప్పటికీ రష్యా ఏవిదేశ ప్రాబల్యంతో నిమిత్తంలేని విధానాన్ని అనుసరిస్తున్నది. రష్యా భద్రతను లక్ష్యంగా గల విధానాన్ని అనుసరిస్తున్నది.

"కమ్యూనిజం స్థాపనకై సోవియెట్‌ప్రజల ప్రయత్నాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి సోవియెట్ యూనియన్ ఆర్థిక సౌష్ఠవం వృద్ధి అవుతున్నది. సోవియెట్ యూనియన్ ప్రజల మధ్య మైత్రి పెంపొందుతున్నది.

"ద్వితీయప్రపంచ యుద్ధంతరువాత పోలెండ్, రుమేనియా, బల్గేరియా, ఆల్బేనియా, యూగోస్లావియా, హంగరీ మున్నగు దేశాలు కాపిటలిజం నుంచి వేరుపడిపోయాయి."

కాలనీలలోని ప్రజల స్వాతంత్ర్యోద్యమాలు విశేషంగా బలపడుతున్నాయనీ, శాంతి, ప్రజాస్వామ్యాలరక్షణకు సోవియెట్ యూనియన్ పెట్టనికోట అని దాని ఖ్యాతి విస్తృత మవుతున్నదనీ, లెనిన్, స్టాలిన్‌ల పతాకాలకింద సోవియెట్ ప్రజలు తమ భవిష్యత్తుగురించి ధైర్యస్థైర్యాలు కలిగివున్నారనీ మోలటాఫ్ అన్నాడు.

యుద్ధానంతరం సోవియెట్ యూనియన్ తన ఆర్థిక విధానాన్ని నిర్దుష్టం చేసుకోగలదని స్టాలిన్ చెప్పిన వాక్యాల్ని ఉదహరించి, "ఆ ప్రకారమే జరుగుతున్నదని మీకు సువిదితమేగదా" అని అన్నాడు.

సోవియెట్ యూనియన్ ప్రజల జీవన ప్రమాణం పెరుగుతున్నదనీ, అమెరికన్ కార్మికుల వేతనాలకుమించి ధరలు పెరిగాయనీ, దీనిబట్టి అమెరికాలో జీవనప్రమాణం తగ్గిపోతున్నదని తెలియగలదనీ చెప్పి, అమెరికాలో లక్షలకొలది ప్రజలు ఉద్యోగాలులేక బాధపడుతున్నారని చెప్పాడు.

మార్షల్ ప్రణాళికపై విమర్శ

కార్మికుల సమిష్టి వ్యవసాయం మూలంగా రష్యాలో పంటలు యుద్ధానికి పూర్వంకంటె ఎక్కువ పండినవని పేర్కొని ఇంకా యిలా అన్నాడు:

"యూరప్ పునరుద్ధరణ అమెరికన్ సహాయంపై పూర్తిగా ఆధారపడ్డది అయితే, అమెరికన్ డాలర్లు యూరప్ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచవు, అమెరికన్ వస్తువులు యూరప్‌లో అమ్ముకోవడానికి మాత్రమే అమెరికన్ సహాయం ఉద్దేశించబడిందంటే, అమెరికన్ డాలర్లు యూరప్ ప్రజల జీవన ప్రమాణాన్ని ఎన్నటికీ పెంచజాలవు."

సోవియెట్ పరిశ్రమలు, రవాణా గురించి మాట్లాడుతూ, కొత్తటెక్నికల్ పద్ధతులు, పరస్పర సహకారం ముఖ్యమైనవనీ, ఉత్పత్తులు అధికం కావడంవల్లనే రష్యా శక్తిమంతం కాగలదనీ అన్నాడు.

ఇంకా యిలా అన్నాడు:

"మనదేశంలోనివారందరు కార్మికులే. మన దేశంలో సోమరిపోతు లెవరులేరు. అటువంటి వారిని మనం వుండనివ్వరాదు. విజయాలను సాధించడంలో మనం ప్రజాస్వామిక సూత్రాలను అనుసరించడంలేదని కొందరు విమర్శిస్తున్నారు కాని, మనది వివిధజాతులతోకూడి, పరస్పరం మైత్రిగల యూనియన్."

విస్మృత ఫ్రాన్సులో కార్మికుల జీవితవ్యయ ప్రమాణం పడిపోయిందనీ, జాతీయ ఆదాయంలో నూటికి 43 వంతులు ఫ్రెంచి కాపిటలిస్టుల లాభాలకింద పడ్డాయనీ మోలటాఫ్ విమర్శించాడు.

మోలటాఫ్ గంటన్నరసేపు మాట్లాడాడు.

విస్మృత సమావేశంవారు 'మహా గురుత్వముతో, ప్రతిభాపూర్వక నాయకుడు స్టాలిన్‌కు హృదయపూర్వకాభివందనాలు" అనే సందేశాన్ని ఆమోదించారు.

ఇంతకుముందు మాస్కో సోవియెట్ పార్టీవారు, మార్షల్ స్టాలిన్, పోలిట్ బ్యూరో సభ్యులతోసహా ఆనరరీ ప్రెసిడియమ్‌ను ఎన్నుకున్నారు.

సర్వార్థసాధక సహకార సంఘాలు

మూడు ఫిర్కాలలో స్థాపించడానికి నిర్ణయం

మద్రాసు నవంబర్ 7—

సహకార సంఘాల రిజిష్ట్రారు సిఫారసుచేసిన గ్రామాలలో సర్వార్థసాధక సహకార సంఘాలను ప్రారంభించడానికి తయారుచేయబడిన ప్రణాళికకు మద్రాసు ప్రభుత్వం తన సమ్మతిని తెలియపరచింది.

ఈ ప్రణాళికను మొట్టమొదటగా ఫిర్కా డెవలప్‌మెంట్ ప్రణాళికలక్రింద, పశ్చిమ గోదావరిజిల్లాలోని పెండుబాబు ఫిర్కా, మధుర జిల్లాలోని తిరుమంగళం ఫిర్కా, దక్షిణ కెనరాలోని కెంబ్లా ఫిర్కాలలో అమలు జరపాలనికూడా నిశ్చయించబడింది.

ఈ కొత్త ప్రణాళికను అమలుజరపడానికి తయారుచేయబడిన నియమనిబంధనావళి ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

నిన్న సాయంత్రం ఎస్‌ప్లనేడ్‌లోని ప్రొవిన్షియల్ కోఆపరేటివ్ బ్యాంకి భవనంలో జరిగిన సహకార దినోత్సవసభకు అధ్యక్షతవహిస్తూ, సహకార శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారు ఈ సంగతి వెల్లడించారు. ఈ ప్రాంతాలలో జరిగిన పరిశోధనల ఫలితంగా గడించిన అనుభవం ఇతరప్రాంతాలవారికి, ఈ పద్ధతులను అనుసరించడానికి మార్గదర్శకం కాగలదని మంత్రి చంద్రమౌళిగారు అన్నారు.

తిరుచునాపల్లి జిల్లాలో మరుమూర్‌లో కొత్త పద్ధతులలో స్థాపించబడిన వ్యవసాయ సహకార సంఘాన్ని రిజిష్టరుచేసే సంగతి ప్రభుత్వం వారి ఆలోచనలో వున్నదని కూడా మంత్రి చంద్రమౌళిగారు ప్రకటించారు. ఈ సంఘం; కేవలం భూమిలేని కార్మికులకేకాక, పట్టాదారులకు, వ్యవసాయ కూలీలకుకూడా ఉపయోగించగలదని శ్రీ చంద్రమౌళిగారు వివరించారు.

వెనుకబడిన జాతులవారికీ, షెడ్యూల్డు జాతులవారికీ ప్రత్యేక సహకారసంఘాలు వున్నందుకు మంత్రి చంద్రమౌళిగారు తన విచారాన్ని ప్రకటించి ఇవివుండవలసిన అవసరంలేదని అన్నారు.

శ్రీ చంద్రమౌళిగారు ఇంకా ఇలా అన్నారు:

"స్వయం సహాయం, పరస్పర సహాయం ఇవి రెండే ప్రపంచంలో సహకారులందరి కృషికి ప్రాతిపదికలు. ఈప్రధానాశయాన్ని నొక్కివక్కాణించడానికే సహకార దినోత్సవం జరపబడుతున్నది."

పెట్రోల్ కోటాల హెచ్చింపు

న్యూఢిల్లీ, నవంబర్ 8—

1948, డిసెంబర్‌తో అంతమయే మూడు మాసాలకు ఇండియాలోని వివిధరాష్ట్రాలకు, సంస్థానాలకు యిచ్చే పెట్రోల్ కోటాలు నూటికి 25 వంతులచొప్పున హెచ్చించబడ్డాయని నేటిరాత్రి ఇక్కడ వెలువడిన ఒక అధికారప్రకటన తెలుపుతున్నది. ఈఏర్పాటువల్ల మోటారుకార్ల వారీలు మున్నగువాటికి యిచ్చేకంట్రోల్ రేషన్‌ను హెచ్చించడానికి రేషనింగ్ అధికారులకు వీలు కలుగుతుంది.

బేసిక్ రేషన్‌లో లోగడ చేసిన తగ్గింపును 1948, నవంబర్ 1వ తేదీనుంచి రద్దుచేయడానికి కూడా నిశ్చయించారు. దీనివల్ల ప్రయివేట్ కారులు, మోటారుసైకిళ్లు గలవారికి 1948, నవంబర్, డిసెంబర్ మాసాలకు అదనపు బేసిక్ రేషన్ లభిస్తుంది.

తూర్పు గోదావరిజిల్లా కోర్టులో

O. P. 153 of 48

Between

పిటీషనరు—కొత్తి బాపనమ్మ.

and

రెస్పాండెంట్లు—చోడేపల్లి వీరేశ్వరరావు, వగయిరాలు.

నోటీసు

పై నెంబరులో మైనరు అయిన గుండపునీడి సత్తెమ్మ యొక్కయూ, ఆమె ఆస్తులయొక్కయూ testamentary గార్డియను అయిన 1వ రెస్పాండెంటును తొలగించి, ఆమెకున్నూ, ఆమె ఆస్తులకున్నూ పిటీషనరునుగాని లేదా అందుకు తగిన మరియొకరినిగాని గార్డియనుగా అప్పాయింటు చేయించవలసినదనే మొదలగు ప్రార్థనలతో పై నెంబరుకు పిటీషను దాఖలు కాబడి యున్నది. నోటీసులు నిమిత్తం తే 23-11-48 దీకి వాయిదా వేయబడియున్నది గావున సదరు విషయమై అందరూ వాదించుకోవచ్చును.

ఇట్లు

రాజమండ్రి. 30-10-48 } గుండపునీడి అప్పులు దొరకి పిటీషనరు ఎడ్వకేటు

"రాయలసీమ సమేతంగా సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణం"

రాయలసీమ మహాజనసభలో ప్రముఖుల హెచ్చరిక

"పశ్చిమాంధ్ర జిల్లాలకు ప్రత్యేక రాష్ట్రాందోళన కేవలం స్వార్థపరుల కుటిల ప్రచారమే"

—శ్రీ రామాచారిగారి ఉద్ఘాటన

అనంతపురం, నవంబర్ 7 —

నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన రాయలసీమ మహాజనసభను ప్రారంభిస్తూ శ్రీ వఝ్ఝారి రామాచార్యులుగారు దేశంలో ఆర్థికపరిస్థితిని, ప్రస్తుతంలో ప్రజలు ఎదుర్కోవలసి వస్తున్న క్లిష్ట సమస్యలను, రాయలసీమ ప్రజల కర్తవ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

ప్రస్తుతంలో ఆహార క్లిష్టపరిస్థితిని పరిష్కరించడానికి ఇండియా ప్రభుత్వం తలపెట్టిన ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించి, ముఖ్యంగా రాయలసీమ ప్రాజెక్టులను గురించి ప్రస్తావించి, తుంగభద్రా ప్రాజెక్టు రాయలసీమలో ఒక ప్రాంతంవారికే ఎక్కువ ఉపయోగకారి కాగలదని, అంతకన్నా కృష్ణా సంగమేశ్వర ప్రాజెక్టు ఎక్కువ ఉపయోగకారి కాగలదని, వీటి నిర్మాణంతోపాటు ప్రభుత్వం చెరువులు, గుంటలు సైతం మేరమ్మతు చేయవలసివున్నదని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకత

ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను వివరించిన తరువాత తెలుగుదేశపు ఎల్లలను గురించి ప్రస్తావిస్తూ శ్రీ రామాచార్యులుగారు ఇలా అన్నారు.

"ఎక్కడ విరాటపర్వమును, పోతన, ప్రహ్లాద చరిత్రను, రంగనాథుని రామాయణమును ఏ యేకత నాదరింపబడుచున్నదో అది అంతయు ఆంధ్రదేశమే. వారందరు తెనుగువారే. ఆంధ్రదేశపు ఎల్లలు కనుగొనుట కిదియే పరీక్ష."

రాయలసీమ తెనుగుదేశము కాదని, శ్రీ కృష్ణదేవరాయలు తెనుగువాడు కాదని వాదించుట వృథా వాగాడంబరమని చారిత్రాత్మకమైన సంగతులతో సోదాహరణంగా శ్రీ రామాచార్యులుగారు నిరూపించారు.

రాయలమీది గౌరవముచేతనే 1928 లో నంద్యాలలో జరిగిన దత్తమండల మహాసభలో ఈ మండలముకు రాయలసీమయని నామకరణ మొనర్చితిమి. ఆ నామధేయము సర్వజనాదరణీయ మైనందుకు గర్వించుచున్నానని కూడా శ్రీ ఆచార్యులుగారు అన్నారు.

రాయలసీమ ప్రత్యేక రాష్ట్రవాంఛ నిరసన

రాష్ట్ర సరిహద్దులను గురించి చర్చిస్తూ ఆయన ఇలా అన్నారు:

"బళ్ళారి మండలములో సగము కన్నడ ప్రదేశమని అంగీకరించక తప్పదు. ఇంక మిగిలినవి చిత్తూరితో కలిసి నాలుగున్నర జిల్లాలు. చిత్తూరి నాయకులు శ్రీ అనంతశయనంగారి నాయకత్వమున భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన నిమిత్తమేర్పడిన కమీషన్ సమ్ముఖం ఎదుట సాక్ష్యమిచ్చుచూ ఆంధ్రరాష్ట్రములో తాము చేరుట కంగీకరించుటయేగాక సత్వర రాష్ట్ర నిర్మాణము జరగవలెననియే కోరిరి."

ఈ సభ నలంకరించిన బళ్ళారివారు ఆంధ్రరాష్ట్రమున కనుకూలురేగాని వ్యతిరేకులుగారు. 1946 లో బళ్ళారిలోనే అతివైభవముగా జరిగిన ఆంధ్రమహాసభలో బళ్ళారి ఆంధ్రుల హృదయము వ్యక్తిపరచబడినది. ఇంక మిగిలిన మూడు జిల్లాలు నొక రాష్ట్రముగా నేర్పరచు అవకాశమున్నదా? అందులో అనంతపుర మండల జనులు పలుచోట్ల పలుమారు తామాంధ్రరాష్ట్ర నిర్మాణమునకు అనుకూలురని చాటి చెప్పినారు. ఏకొందరో వ్యతిరేకులుండిన నుండుదురుగాక. అట్లుండుట సహజమే గాని ఆశ్చర్యకరమగు విషయముకాదు.

ఒకవేళ నాలుగున్నర జిల్లాలను ఏకమై ఒక ప్రత్యేక రాష్ట్రమును నిర్మించుకొన గోరినను అది సాధ్యముకానిపని. ఏమన మనసీమ ఆదాయ వ్యయములు పరిశీలించినచో ప్రభుత్వమున కగు వ్యయమే ప్రజలిచ్చు పన్నులకంటె అధికముగా నున్నది. స్వయం పోషణమునకే చాలని ఆదాయముతో క్షేమములనెట్లు నివారింపగలము? ప్రాజెక్టుల నెట్లు నిర్మింపగలము? ప్రజలకు విద్య నెట్లు గరపగలము? కావున ఆర్థికముగా పరిశీలించినను మనము ఆంధ్రరాష్ట్రమున చేరుటయే ప్రకృతిము లాభకరము."

ఉత్తర సర్కారులవారికిని, రాయలసీమ వాసులకును గల అభిప్రాయభేదము అల్పములు. ఎట్లయినను ఉభయులమధ్యన ఒక ఒడంబడిక ఉండుట మేలని 1938 లో ఉత్తరాంధ్రనాయకులును, రాయలసీమ వాసులగు కొందరమును శ్రీబాగ్ ఒడంబడికను చేసికొన్నాము. దానిని ఆంధ్రమహాసభయేగాదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు గూడ ఆమోదించినది. అందులో శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారును, పట్టాభి సీతారామయ్యగారును సంతకములు చేసినారు. మా పక్షమున శ్రీ కోటిరెడ్డిగారును, శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారును, నేనును సంతకములు చేసినవారిలో నున్నాము. బళ్ళారినుండి బరంపురమువరకు వెళ్ళి సకలాంధ్రులచే ఆ ఒడంబడిక నంగీకరింపజేసితిమి.

ప్రతిపక్షుల లక్ష్యం

అప్పుడూరకున్న బళ్ళారి ప్రముఖులు కొందరు తర్వాత నొకానొక కారణముగా ఆంధ్రనాయకులతో కలహించి ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వ్యతిరేక ప్రచారము సాగించుటకు రాయలసీమ మహాసభను స్థాపించిన విషయము మీ రెరుగుదురు. రాయలసీమాభివృద్ధియే ఆ సభోద్దేశమని ప్రకటింపబడినను దాని మరుగున ఉపలక్షితమైనది ఆంధ్రరాష్ట్ర నిర్మాణ వ్యతిరేకత. ఆ సభాప్రముఖుల పలుకులలో వ్రాతలలో ఉత్తరాంధ్రులను దూషించుటయు ఆంధ్రరాష్ట్రము వలదనుటయు తప్ప ఇతరము కనబడదు. శ్రీబాగ్‌వాక్కును వారు వెక్కిరించిరి. దానిలో సంతకములు పెట్టినవారి ప్రాతినిధ్యమును ఆక్షేపించిరి.

వాస్తవమునకు నంద్యాల సభలో విప్లీకత ఈ బళ్ళారి రాయలసీమ సభా మహానాయకులు శ్రీబాగ్ ఒడంబడికను అంగీకరించిరేకాని ఇట్టి మొండికాదు. ఆ సభలో జరిగిన తంతును వివరించుట అనవసరము. సెప్టెంబరు నెలలో థార్ కమీషన్ ఎదుట సాక్ష్యమిచ్చుచు ఈ బళ్ళారి ప్రముఖులు నంద్యాల తీర్మానమునుగూడ లెక్కించక ఆంధ్రరాష్ట్ర నిర్మాణము కూడదని సాక్ష్యమిచ్చిరి. అంతేకాకుండ ఆంధ్రులమీద కసితో చెన్నపట్టణము అరవముదే కావున వారికే ఇచ్చివేయవలెనని సాక్ష్యము చెప్పిరి" అని శ్రీ రామాచార్యులుగారు తీవ్రంగా విమర్శించారు.

మహాజనసభ ఆశయాలు

ఈ మహాజనసభ ఏర్పరచినవారి యుద్దేశ్యము గూడ శ్రీబాగ్ ఒడంబడిక మేరకు ఆంధ్రరాష్ట్ర మేర్పడవలెననియే, కాని ఆ ఒడంబడిక రాయలసీమ వాసులను ఉత్తరాంధ్రులను ఏకముచేయుటకు ఒక వంతెనగా నుండగలదని ఈ సభవారి అభిప్రాయము. కాని ఈ కాలస్థితిని బట్టి ఉభయులకును అంగీకారము గావలసియెడల శ్రీబాగ్ ఒడంబడికనుగూడ సవరించుకొని దానిని కాన్‌స్టిట్యూయెంటు అసెంబ్లీవారు అంగీకరించి శాసనములో కూర్చగల రొప్పు కల్పించు ఉద్దేశము ఈ మహాజనసభకు కలదని శ్రీ రామాచార్యులుగారు అన్నారు.

"ఆంధ్రరాష్ట్రాన్ని విడనాడితే మనకు పురోభివృద్ధి పూజ్యం"

—అధ్యక్షుడు శ్రీ యం. కె. వి. రెడ్డి ఉద్ఘాటన

అనంతపురం, నవంబర్ 7—

నేడు ఇక్కడ జరిగిన రాయలసీమ మహాజనసభలో శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారు ఈ క్రింది రీతిగా అధ్యక్షోపన్యాసం చేశారు:

శాంత స్వాతంత్ర్యోద్యమ కాంతిలో జరుగుతున్న ప్రథమ రాయలసీమ మహా సమావేశమిది.

గత 1½ సంవత్సరములుగా మన దేశాన్ని ఎదుర్కొన్న భీషణ పరిస్థితులు, మతోన్మాద ఫలితంగా ఏర్పడిన దేశ విభజనము, తత్ఫలితముగా చెలరేగిన మహా సంక్షోభం, రక్తపాతమూ, పూజ్యబాపూజీ ఆత్మబలి— యివన్నీ కూడా అపద్రిక్తమైన సంఘటనములు.

కాని, యీ మహాగ్ని పరీక్షలో కూడ నుత్తీర్ణులై, ప్రపంచరంగంలో మన దేశమును ఒక ప్రథమ శ్రేణి స్వతంత్రదేశంగా నిలిపి కాపాడుతున్న మన నేటి అగ్రనాయకులు, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్‌ల కృషి అనన్యసామాన్యం.

ఈ ఉభయుల ఆధ్వర్యముక్రిందనే సాగుతున్న మన రాజ్యాంగపరిషత్తుకూడా త్వరలోనే మన భవిష్యత్ స్వరాజ్యం ప్రాథమిక స్వరూపాన్ని నిర్ణయించబోతూవున్నది.

కాని, యిప్పుడు జరుగుతున్నది మన భావి స్వాతంత్ర్య స్వరూప నిర్ణయంమాత్రమే అని మనం గమనించాలి.

ప్రజాస్వాతంత్ర్యం

కాని, యిల్లలుకగానే పండుగ కాదన్నట్లు— "స్వరాజ నిర్ణయమే" యథార్థ స్వరాజ్య స్థాపనంకాదు. మనకిప్పుడే సిద్ధించిన మన నూతన స్వాతంత్ర్యాన్ని దేశంలోని ప్రతిఒక్క మానవుడు అనుభవించునట్లు చెయ్యాలి. అదే మన కార్మిక కర్షక ప్రజారాజ్య నినాదంలోని పరమార్థం.

దానిని సాధించే బాధ్యత మనమీదనే ఉన్నది. రేపు దేశంలో సంపూర్ణ వయోజన వోటింగుపద్ధతి రావడంతో, మన ప్రజాస్వామిక చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమౌతుంది.

మన ఆశయం

రాయలసీమ మహాజనసభ అంటే యే యితర ప్రాంతీయులమీదనో ఆక్రోశాన్ని వెలిబుచ్చే సంరంభంకాదు. నేటి రాజ్యాంగ పరివర్తనంవల్ల సిద్ధించే సర్వ సదవకాశాలను, సాధనసంపత్తిని రాయలసీమ ప్రజానీకం పొందేటట్లు కృషిచేసే మహాసంస్థగా పరిణమించాలి.

ఇట్టి ప్రయత్నానికికూడా అడ్డంకులు కల్పించుటయే ఏ యితరుల ప్రోద్బలంవల్లనో రాయలసీమ ప్రజలను పెడదారిలో పెట్టే ఒక కుతంత్రంగా ఖండిస్తూ కరపత్రములను ప్రకటించిన మన లీడరులు యీ మహాసభనే భగ్నమొనర్చడానికి ప్రయత్నించడంకంటె యీ సభారంగంపై నిలిచి రాయలసీమ తక్షణావసరాలను సాధించే భవిష్యత్కార్యాన్ని నిర్ణయించే కార్యకలాపానికి తాము తోడ్పడినచో రాయలసీమ ప్రజలకు ఎక్కువ ఉపకారం, సేవ చేసివుండేవారు.

భాషాప్రయుక్త రాష్ట్రాశయం

స్వయంపోషకశక్తిని, స్వపరిపాలనా పటిమను మన ప్రజానీకం పొందవలెనంటే. అందుకు వయోజన వోటింగుపద్ధతి వలెనే భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణమున్నూ అంత అవసరమని వేరుగా చెప్పనక్కరలేదు.

ఆయాప్రాంతాల పరిపాలన ఆ ప్రాంతాలలోని ప్రజల వాడుకభాషలో జరుగనంతకాలం సామాన్య ప్రజలు తమ రాజ్యాంగంలో తాముప్రత్యక్షంగా పాల్గొనడానికి అవకాశమేవుండదు. అట్టి అవకాశం లేనంతకాలం అది ఆదర్శప్రజారాజ్యం కానేరదు.

కావుననే భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణమన్నది భారత ప్రజారాజ్య స్థాపనతో సమ్మిళితమైయున్న ఒక మహాసిద్ధాంతం.

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణమెంత వెనుకపడితే, ప్రజారాజ్య సంస్థాపనం కూడా అంత వెనుకపడుతుందన్న విషయాన్ని ఎవ్వరూ మరువకూడదు.

రాయలసీమ అవసరాలు

ఇక రాయలసీమ తక్షణావసరములుకూడా మనకు ప్రధానాంశాలే. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణంవల్లనే మన రాయలసీమావసరములకు ఎక్కువ ప్రాధాన్యం, బలం ఏర్పడుతుందని మనం గుర్తించి, ఆంధ్రరాష్ట్ర తక్షణ నిర్మాణానికీ, దానితోపాటే రాయలసీమావసరాల సంసిద్ధికికూడా కృషి చెయ్యాలి.

ఆ రెండూ అవినాభావ సంబంధంగల జంట సమస్యలేకాని పరస్పర విరుద్ధములైన ప్రతికూలశక్తులు కావు.

కావున రాయలసీమావసరాలనుకూడా వెన్వెంటనే సాధించవలెను. వాటిని సాధించే ఆత్మశక్తిని పెంపొందించుకొనవలెను. అదే మన తక్షణకర్తవ్యం.

ఒకప్పుడు సర్వాంధ్రజాతీయ నాగరికతకు విజ్ఞానానికి, పౌరుష విక్రమాలకు మూలస్థానమైన మన రాయలసీమ యీనాడు వెనుకబడుటకు మన వెనుకటి పాశ్చాత్య పరిపాలనమే కొంతవరకు కారణం.

మధ్య ప్రాంతంలలోని మన ప్రాచీన సంపదనూ, ఖనిజములను, ముడిపదార్థాలను కొల్లగొట్టి తమతమ దేశాలకు ఎగుమతి చేసుకుంటూ, తమ దేశీయ పరిశ్రమలను, లాభసాటి వస్తుసముదాయమును, మనపై రుద్దుటకును సాధనములైన సముద్రతీర ప్రాంతములనే పాశ్చాత్యులు విస్తరింపజేసి వృద్ధిలోనికి తెచ్చారు.

రాష్ట్రీయ ప్రభుత్వాలు మన ప్రజా ప్రతినిధులకు సిద్ధించి సరిగా పాతికేండ్లయినా కాలేదు. ఈ పాతికేండ్ల కాలంలోనైనా మనకంటె ముందుగా ఉన్నత అధికార స్థానాలలోనూ, పదవులలోనూ వుండి, ఎక్కువ అవకాశములను కలిగియుండిన మన ఉత్తర సర్కారుల వారైన నేమి, దాక్షిణాత్యులైననేమి— తమ తమ ప్రాదేశికావసరాలకే ప్రధాన స్థానమిస్తూ, రాయలసీమ అభివృద్ధికై [illegible] ఏదో వార్షిక విప్పుమును పెట్టుట తప్ప, రాయలసీమ ఆర్థిక సౌష్ఠవమును శాశ్వతంగా పెంపొందించడానికై ఎవ్వరూ ఎటి ప్రత్యేక శ్రద్ధను వహించలేదు. అందువల్లనే మన రాయలసీమలో అసంతృప్తి, ఒక విధమైన నిస్పృహ, యితరుల సదుద్దేశాలవల్ల అవిశ్వాసం కలిగినవంటే ఆశ్చర్యమేమీలేదు.

తుంగభద్రా ప్రాజెక్టు

ఎన్నాళ్ళుగానో ఆందోళన చెయ్యగా చెయ్యగా, ఎన్నిసారులో ఎన్నెన్ని విధములుగానో వెనుకకు నెట్టివేయబడుతూ వచ్చిన తుంగభద్ర ప్రాజెక్టు ఎంతో కష్టంమీద అంగీకృతమై కార్యరూపం దాల్చినా, పనిమాత్రం జరుగవలసినంత సత్వరంగానూ, సవ్యంగానూ జరగడంలేదు.

ఎట్టకేలకు ఈనాడు హైదరాబాదుసమస్యకూడా పరిష్కారమై, అనతికాలంలోనే అందలి తెలంగాణ ప్రాంతమంతా తన మాతృభూమియైన తెలుగుదేశంతో సమ్మిళితమయేకాలం కనుచూపుమేరలో నున్నది. ఇకముందు యిటు తుంగభద్రా జలముల గురించిగాని— అటు కృష్ణా, పెన్నారు ప్రాజెక్టులతో సంబంధించిన కృష్ణాజలమును గురించిగాని, రామపాదసాగరమునకు సంబంధించిన గోదావరి విషయంలోగాని, మరెట్టి పరస్పర విభిన్నభావములకూ తావుండబోదులేదు. కావున తుంగభద్రా, కృష్ణా, పెన్నారు ప్రాజెక్టుల సత్వర నిర్మాణంమీదనే మన ప్రభుత్వాలు తమ దృష్టిని సంపూర్ణంగా నిలుపవలెను. అట్లు చేయించే కర్తవ్యం మన రాయలసీమ ప్రతినిధులయిన శాసనసభ్యులపైననే హెచ్చుగాకలదు.

రాయలసీమ పురోభివృద్ధి

రేపటి భారత స్వాతంత్ర్య విధానంలో రాయలసీమ తన యథోచితస్థానాన్ని పొందవలెనంటే రాయలసీమ సర్వసాధన సంపత్తిని యినుమడింపజేసే ఆర్థిక విధానమూ, ప్రణాళికలూ కావలెను.

రాయలసీమలోని ఖనిజసంపదనూ, అటవీ సౌభాగ్యాన్ని శాస్త్రీయ్యా పరిశోధించుటకు, పారిశ్రామికాభివృద్ధిని తక్షణ కాలములో ప్రారంభించడానికి కావలసిన ప్రణాళికలను వేయుటకు ఎవరో ఒక డెవలప్‌మెంట్ ఆఫీసరును వేసినంత మాత్రాన తమ కర్తవ్యం నెరవేరినట్లు భావించరాదు. అట్టి ఆఫీసరు ఎంతటి సమర్థులైనను, వారికవసరమైన అధికారాలు పరికరాలు లేనంతకాలం వారివలన ప్రయోజనమున్నూ లేదు.

దేశపు సమిష్టి ఖనిజసంపత్తికి, మహాపరిశ్రమలకు అధినాయకత్వం వహించిన ఇండియా ప్రభుత్వంవారి సహాయంతో ఈ పెద్ద కృషిని రాష్ట్రీయ ప్రభుత్వాలు సాగించాలి.

ప్రజా ప్రతినిధుల కర్తవ్యం

తూర్పు పంజాబ్ ప్రాంతమును దుర్దశనుండి కాపాడి. పునరుజ్జీవింపజేయుటకు ప్రత్యేక చట్టరూపేణా విపిధముగా ఒక (పురోభివృద్ధి) పథకమును (ప్రత్యేక (ఫైనాన్స్ కార్పొరేషన్) ఏర్పరచినారో, అదే పద్ధతిని రాయలసీమ ఆర్థిక విధానాన్ని సరిదిద్దే ఒక శాశ్వత ఆర్థిక మహాసంస్థను (ఫైనాన్స్ కార్పొరేషన్) రూపొందించి స్థాపించేటట్లు, అటు కేంద్రప్రభుత్వంమీదనూ, యిటు రాష్ట్రప్రభుత్వంమీదనూ, ఒత్తిడితెచ్చే బాధ్యత శాసనసభ్యులైన మన ప్రతినిధులమీదనే వున్నది.

రాష్ట్రప్రభుత్వ అలసత్వం

ఈనాటి మద్రాసు ప్రభుత్వం విద్యుచ్ఛక్తి (ఎలెక్ట్రిసిటీ) ఉత్పత్తి స్థానముల అభివృద్ధివంటి సామాన్య కార్యక్రమానూ, ప్రస్తుతావసరములైన మైసూరు యిరిగేషను స్కీములను మంజూరుచేసే విషయంలోనూ కూడా రాయలసీమ విషయంలో చూపుతున్న అలసభావ మింతింతకాదు.

ఎలెక్ట్రిసిటీ విస్తరణముమీదనే భవిష్యదభివృద్ధి ఆధారపడివున్నదని గుర్తించి చేయవలసిన ప్రయత్నాలను కొంతవరకు చేస్తూకూడా, వెనుకటి ప్రభుత్వముండిన రోజులలో అంచనాలెక్కలు వేయబడి సర్వసంసిద్ధముచేయబడిన తాడిపత్రి థర్మల్ స్టేషను నిర్మాణంవంటి స్వల్పవిషయాలలోకూడా, రాయలసీమ అవసరములు వెనుకకు నెట్టివేయబడుచుండుటవల్లనే, రాయలసీమ ప్రజలలో భవిష్యత్తునుగూర్చి అలజడికలిగి "రేపు ఆంధ్రరాష్ట్రం సిద్ధించినా మనపని యింతేకాబోలు" అనే అపోహకు సహజంగా కారణమౌతోంది.

కాబట్టి తక్షణాంధ్రరాష్ట్ర నిర్మాణంతోపాటే భవిష్యదాంధ్రరాష్ట్రంలో రాయలసీమ స్థానమూ, హక్కులూ ఆనాటి శ్రీబాగ్ ఒడంబడిక పద్ధతుల మీద యిప్పుడే చట్టరూపంగా నిర్వచించబడవలెనన్న భావం సర్వత్ర వ్యాపించివున్నది.

శ్రీబాగ్ ఒడంబడిక

ఒకనాడు శ్రీబాగ్ ఒడంబడిక రూపంగా ఎన్నెన్నో హామీలనిచ్చియుండిన రాష్ట్రనాయకులీనాడు దానిని ఎంతమాత్రము నిరసించకూడదు; నిరసించరనే నా విశ్వాసము.

కాని, ఆనాటి శ్రీబాగ్ ఒడంబడికను ఉన్నదున్నట్లుగా రేపటి ఆంధ్రరాష్ట్ర నిర్మాణ చట్టంలో అంతర్భూతం చెయ్యవలెను. అట్లు చెయ్యనంతకాలం ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నే నిరోధించాలని తలపెట్టడం చాలా తప్పు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య యీనాడు భారత రాజ్యాంగ నిర్మాణ చట్టంలోని ఒకభాగము మాత్రమే అని మనం తెలుసుకోవలెను. అసలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సూత్రమును అంగీకరింపజేయుటకే విశ్వప్రయత్నాలు చేయవలసి వస్తున్నప్పుడు, దానిలో రాయలసీమ ప్రత్యేక ప్రాతినిధ్యాది వివరములన్నీ అంతర్భూతం చేయించడమనేది ఒక్క మన నాయకులచేతిలో నున్న పని కాదు.

అసలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకే వేయి అడ్డంకులు కల్పింపబడుతున్న యీ సమయంలో మనంకూడా దాని నరికట్టినవార మనకుండా, రాయలసీమ అవసరములను గురించి, హక్కులనుగురించి ఆంధ్రరాష్ట్ర నాయకులతోనే ఒక సునిశ్చితమైన సమాధానమునకు రావలెను.

అట్టి ప్రయత్నానికి మన నేటిఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులైన ఆచార్య రంగాగారును, సహ నాయకులైన ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారును సర్వదా సంసిద్ధులైయే వున్నారు. అపైని భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధాంతానికి ఆనాటి శ్రీబాగ్ ఒడంబడికకూ కూడా మూలపురుషులైన డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారే యిప్పుడు రాష్ట్రపతిగా ఎన్నుకోబడియుండుట మనకొక మహదవకాశం.

మనలో మన మట్టి సమాధానమునకు వచ్చినప్పుడు, వెనుక మహమ్మదీయులచే చేయబడిన పూనా ఒడంబడిక ఏవిధంగా 1935 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆక్టులో అంతర్భూతం చేయబడినదో అదేపద్ధతిని మన ఒడంబడికనుకూడా నేటి రాజ్యాంగ చట్టంలో అంతర్భూతం చేసేటట్లు దేశ నాయకులపై ఒత్తిడిచేసి అంగీకరింప చేయవలెను.

అందుకు వెంటనే ఒక ప్రతినిధివర్గాన్ని ఢిల్లీకిపంపి సంప్రదింపులను జరిపే విషయం కూడా యీ మహాజనసభ యోచించి నిర్ణయించాలి.

భవిష్యత్ కర్తవ్యం

ఇట్టి కార్యకలాపమంతా వెంటనే జరుగుటకు, సంవత్సరం పొడుగునా రాయలసీమ అభ్యుదయం కొరకు పాటుపడుటకు యీ మన మహాజనసభను ఒక సుస్థిరమైన మహాసంస్థగా తీర్చిదిద్ది సమర్థతతో నిర్వహించవలెను. మన రాయలసీమ భవిష్యత్పరిణామములకిది ఎంతో అవసరం.

ఈ కార్యకలాపమంతా నిరాటంకంగా సాగవలెనంటే, విద్యావంతులు, ఉత్సాహపూరితులు అయిన మన విద్యార్థిబృందం ప్రజానీకంలో తీవ్రంగా కృషిచెయ్యవలెను. రేపటి వయోజన వోటింగు విధానాన్ని విజయవంతంచేసే కర్తవ్యభారంపూనా విద్యార్థి కార్మిక బృందాలమైన కలదు.

మద్రాసు, నవంబర్ 8—

మద్రాసు ప్రభుత్వం గ్రామాభివృద్ధి శాఖామంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు చెన్నపురినుండి నవంబర్ తొమ్మిదవ తేదీన సామర్లకోటకు మెయిలుతో బయలుదేరి వెళతారు. అక్కడ నవంబర్ 10 వ తేదీని వ్యవసాయ కూలీల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు. అనంతరం పిఠాపురం, కాకినాడ, కోరంగి, తాళ్లరేవు, రామచంద్రాపురం, అమలాపురం, నరసాపురం, నిడదవోలు, విజయవాడ సందర్శించి నవంబర్ 16 వ తేదీని చెన్నపురి తిరిగి వస్తారు.

"మన ఖనిజ సంపత్తివల్ల పూర్తిలాభం పొందడానికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణమే మార్గం"

—శ్రీ వేమారెడ్డిగారి ఉద్ఘాటన

అనంతపురం, నవంబర్ 7—

నేడు ఇక్కడ ప్రారంభమైన రాయలసీమ మహాజన సభలో శ్రీ కె. వి. వేమారెడ్డిగారు (ఆహ్వాన సంఘాధ్యక్షులు) సభా ప్రతినిధులకు స్వాగతం మొసగుతూ ఇలా స్వాగతోపన్యాసం చేశారు:

కాంగ్రెసు నాయకులగు ఆచార్య రంగాగారి జన్మదినోత్సవంనాడు మనం సమావేశంకావడం సంతోషదాయకం.

నేడు మనం రాజకీయ స్వాతంత్ర్యం అనుభవిస్తున్నాము. ఇంకను మనం ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించవలసివున్నది. ఆర్థికంగా నేటి స్వతంత్ర భారతదేశస్థితి హృదయవిదారకంగా వున్నది. సంపూర్ణ స్వాతంత్ర్య గమ్యస్థానము చేరుటకు మనము క్లిష్ట సమస్యలలో చిక్కుకొన్నాము.

రాయలసీమ ఐశ్వర్యవంతంగా నుండినట్లు చరిత్ర తెలుపుతున్నది. అట్టి ఔన్నత్యస్థితినుండి రెండు శతాబ్దములుగా అది ఆర్థికంగా అతి హీనస్థితికి గురి అయినది. విజయనగర సామ్రాజ్య కాలములో మన రాయలసీమ గొప్ప కవులతోను, విద్యావంతులతోను, కళలతోను, ఐశ్వర్యముతో నిండి, విదేశీయులను ఆకర్షించి ఆశ్చర్యము కలిగించినది. పూర్వపు కళలు నశించినవి. ప్రస్తుత రాయలసీమ పరిస్థితి దీనము ఈనాడు రాయలసీమ నుండు, దారిద్ర్యమునకు, దుఃఖమునకు, అజ్ఞానమునకు, అనారోగ్యమునకు కారణము ఆర్థిక అసమానత్వమే

ఎడతెగని క్షామబాధ, భారత దేశంలోని దారిద్ర్యం రాయలసీమలో కనిపిస్తున్నది. ప్రకృతి మాత్రం అపారమైన ఖనిజసంపదను ఇచ్చినది. బంగారు, వజ్రాలు, ఇనుము, అభ్రకము, ముగ్గురాళ్లు రాయలసీమలో ఎక్కువగా దొరుకును రాయలసీమ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నవి. భారీ పరిశ్రమలను నడుపుటకు అవసరమైన ఖనిజములు, ఇతర ముడిపదార్థములు వున్నవి. ఆనాడు రాయలవారు త్రవ్వించిన పెద్ద చెరువులు, కావులు, కాలువలు మరమ్మతులు లేక పాడుపడ్డవి. మనకు తగినంత ప్రోత్సాహము, పెట్టుబడి లేదు.

"శాశ్వతముగా కరువు నివారణకు ఒక ఆర్థిక ప్రణాళిక అవసరము. రాష్ట్ర కేంద్రప్రభుత్వములవారు రాయలసీమ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధికి దోహదమివ్వలేకపోయినారు. శాసనసభలలో రాయలసీమ ప్రతినిధులు ఏమీచేయలేకపోతున్నారు. చిన్న పెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వంవారు యేలాటిచర్య తీసుకోలేదు. మనలో రాజకీయ చైతన్యం కలుగలేదు. ఆందోళన తక్కువ. ప్రజలు తమలో వున్నశక్తిని గ్రహించలేదు ఈ దుస్థితికి కారకులు మనమే.

రాయలసీమ నాయకత్వంకూడ మన హీనస్థితికి కారణమే. స్వార్థము, ఈర్ష్యత్వం, పదవీవ్యామోహం, అవినీతి, లంచగొండితనం మితిమించి పెరిగిపోయినవి. సంఘీభావము నశించినది. విశాలబుద్ధి, ప్రజానురక్తి, సేవాదీక్ష నాయకత్వములో నశించినవి ఆనాడు వీరులనీ, విశాలదృష్టిగలవారనీ, ఉదారభావముగలవారనీ పేరు పొందిన మనం బలహీనుల మౌతున్నాము. రాయలసీమ అభివృద్ధికోరువారు ఐక్యభావంతో సంపూర్ణ ప్రజాస్వామిక రాజ్యస్థాపనకు కృషి చేయవలెను. రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనమే నేటి దైన్యస్థితికి తారకమార్గము.

రాయలసీమలో ఎక్కువ ప్రజలు గ్రామసీమలలో నివసిస్తారు. మన ప్రధాన వృత్తి వ్యవసాయం. దేశానికి వెన్నెముక రైతాంగము. దేశసౌభాగ్యమునకు దేశ సంరక్షణకు కారకుడగు కర్షకుడు నేడు కూటికి, గుడ్డకులేక మలమల మాడుతున్నాడు. దారిద్ర్యము తాండవమాడుతున్నది. వీని కష్టఫలితమును పట్టణములు, నగరములు దోచుకొంటున్నవి. దేశానికి వెన్నెముకవంటి రైతాంగం బలహీనమైన దేశం నిలువజాలదు— ప్రభుత్వ యంత్రం తిరుగదు.

ఆర్థికంగా విప్లవం రావలెను. నూతన ఆర్థిక వ్యవస్థకు తోడ్పడవలెను. సామాన్య ప్రజాభాగ్యమే దేశ సౌభాగ్యం. నేటి పరిస్థితులు విషమించాయి. దీనికి కారణం ప్రభుత్వయంత్రం నడుపు వ్యక్తులలో అధికులు పెట్టుబడిదార్లు, పరిశ్రమాధికార్లు వుండడమే.

ఆహారోత్పత్తి అధికం కావాలంటే ప్రభుత్వం రైతులతో సహకరించాలి. నీటి వసతులు కల్పించాలి. రైతాంగమునకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు విరివిగా సరఫరా చేయాలి చిన్న, పెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి, విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రభుత్వం పూనుకోవాలి.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రాన్ని మన నాయకులు, కాంగ్రెసు సంస్థ అంగీకరించారు. భాషాప్రయుక్త రాష్ట్ర విభజనవల్ల మన వ్యవహారాలన్నీ మాతృభాషలో జరుగును. ఇప్పుడు చెన్నరాష్ట్రంలో, నాలుగు భాషాప్రాంతములున్నవి. భాషాప్రాంతాల మధ్య అసూయ, అసంతృప్తి పెరిగిపోతున్నది. ఇట్టి పరిస్థితులలో న్యాయమైన, సుస్థిరమైన పరిపాలన సాధ్యమౌనా? రాష్ట్రములోని వ్యవహారములు ప్రాంతీయ భాషలో జరుపుట సులభము. సామాన్య ప్రజానీకానికి ఎక్కువ లాభకరంగా నుండును భాషాప్రయుక్త రాష్ట్ర విభజన మనఐక్యతకు దారితీయును. విశాలాంధ్ర నిర్మాణము రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనకు దోహదమిస్తుంది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి, రాయలసీమ వ్యతిరేకమనియు, ప్రత్యేక రాష్ట్రం కావలెనని కొందరు విపరీతవాదం లేవదీస్తున్నారు. తెలుగువారందరం, సువిశాలమైన ఆంధ్రరాష్ట్రంలో ఏక కుటుంబంగా కాపురము చేయవలెనని నా విజ్ఞప్తి. రాయలసీమ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అభివృద్ధికి ముందు ఏర్పడబోవు ఆంధ్రరాష్ట్రం తప్పక తోడ్పడునని నేను విశ్వసిస్తున్నాను. శ్రీబాగ్ ఒడంబడిక ననుసరించి ప్రత్యేక రక్షణలు, హామీలతో రాయలసీమ ఆంధ్రరాష్ట్రంలో చేరుట శ్రేయస్కరమని నా నమ్మకము. ఆంధ్రులలో అగ్రనాయకులగు శ్రీ పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెస్ అధ్యక్షులైనారు. గనుక ఆంధ్రుల చిరకాల రాష్ట్రవాంఛ ఫలించుననే నా నమ్మకం.

ముఖ్యంగా రాయలసీమ ఆర్థిక సమస్యను పరిష్కరించడానికి, క్షామ నివారణకు ఆర్థిక ప్రణాళిక తయారుచేయడానికి, కార్యక్రమాన్ని కరవేగంతో నెరవేర్చడానికి ఈ మహాజనసభ ఏర్పాటుచేయబడినది. రాయలసీమ రైతు సోదరులు, మిగత ప్రముఖులు యీ సభను జయప్రదముగా జరుపుటకు మాకు నైతిక ఆర్థిక సహాయ మొసగినందుకు రాయలసీమ మహాజనసభ తరఫున నా అభివందనలు అర్పిస్తాను.

Have you used

MARGO SOAP
The ideal soap
మార్గో సబ్బు
అత్యుత్తమమైన వేపనూనెతో తయారైనది



క్రిమి సంహారమునకు, పరిశుభ్రత చేకూర్చ దానికి మిగుల అనిర్వాహ్యమైనది. మనోజ్ఞ సుగంధ మిశ్రితమై ఆహ్లాదకరమైన సబ్బు. ఎంత సుకుమారమైన చర్మమునకు నెట్టి హాని కలిగించదు.

A Calcutta Chemical Product
CC.2/48-49

SAMSONS DRESSES
రమ్యమైనవి — మన్నికగలవి
ఎంతో సముపాయకరమైనవి — సరసమైన ధరలు
మాకు ప్రాతినిధ్యంలేని స్థలాలలో డీలర్లు కావలెను
వివరాలకు వ్రాయండి:
ది బెంగుళూరు డ్రస్ మాన్యుఫాక్చరింగ్ కో., నగరత్‌పేట, బెంగుళూరు సిటీ.
లేక
ఆంధ్రదేశానికి ఆర్గనైజర్లు:
శ్రీ. వెంకటప్పయ్య అండ్ సన్స్ — గాంధీనగర్ — బెజవాడ.

ప్రతినిధులు కావలెను
జీవిత, అగ్ని, మోటార్, తదితరమైన సకల భీమా వ్యవహారములలోనూ, మా కంపెనీకి బళ్లారి, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ప్రాతినిధ్యం వహించగలవారు దరఖాస్తులు పంపవచ్చును. సరియైన వ్యక్తులకు అభివృద్ధికి సదవకాశము.
హెడ్ ఆఫీసు ఆఫీసర్లు ఆయా ప్రదేశములలో దరఖాస్తుదారులను ఇంటర్‌వ్యూ చేయుటకై 1948 నవంబర్ మూడవ వారములో పర్యటన చేసెదరు.
ఈ క్రింది విలాసానికి వ్రాయండి:
బ్రాంచి మేనేజర్:
ది పృథ్వీ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
హనుమంత విలాస్, కృష్ణమాచారి రోడ్, బళ్లారి

మొయిన్ నవాజ్ మొండివాదం

నిజాం విదేశాంగ మంత్రి నేటికీ తానేనట

తన ఫిర్యాదును చర్చించాలని భద్రతా సంఘానికి లేఖ

పారిస్, నవంబర్ 6—

తక్షణం హైదరాబాద్ ఫిర్యాదును చర్చించాలని విజ్ఞప్తి చేస్తూ భద్రతా సంఘాధ్యక్షునికి హైదరాబాద్ మాజీ విదేశాంగమంత్రి నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ నేడొక లేఖ వ్రాశారు.

ఆ లేఖలో లాయిక్ అలీ మంత్రివర్గంచే లోగడ పంపబడిన ప్రతినిధివర్గ నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ ఇలా పేర్కొన్నారు:—

"హైదరాబాద్ సమస్యనుగురించి సెప్టెంబరు 28 వ తేదీన భద్రతాసంఘం చర్చించిన లగాయతు, అతి విశ్వసనీయవర్గాలద్వారా నాకు చాలా సమాచారం అందింది. హైదరాబాద్ లో మైనారిటీ వర్గమైన ముస్లిములు అప్పుడేగాక, నేటివరకు అతిదారుణంగా మూకుమ్మడిగా హింసించబడుతున్నారని ఈ సమాచారం ధృవపరుస్తున్నది.

హైదరాబాద్ ప్రభుత్వంలోని ముస్లిం ఉద్యోగులు అనేకమంది బర్తరఫ్ చేయబడుతున్నారని వీరి స్థానాలలో హైదరాబాద్ కు చెందని ముస్లిమేతరులు నియమింపబడుతున్నారని రుజువు చేయడానికి తగిన ఆధారంకూడా వున్నది.

"అందుచేత నిర్దిష్టవిధానాన్ని అనుసరించి హైదరాబాద్ లోని మైనారిటీ వర్గమైన ముస్లిములను హింసించడంద్వారా సంభవించిన వికృత పరిస్థితులను తక్షణం విచారించ వలసిందిగాను, సాధ్యమైనంత త్వరగా సముచితమైన చర్యలు తీసుకొనవలసిందిగాను భద్రతా సంఘాన్ని అర్థిస్తున్నాను."

«నేను యిప్పటికీ విదేశాంగ మంత్రినే»

పారిస్ లో తాను బసచేస్తున్న హోటలులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, తాను హైదరాబాద్ విదేశాంగ మంత్రికాదని నిజాం నవాబు చేసిన ప్రకటనను విమర్శిస్తూ, "ఇప్పటికీ నేను ఆ పదవిని నిర్వహిస్తూనేవున్నాను" అని మొయిన్ జంగ్ అన్నారు.

"పదిలక్షల పౌనులకు మించినధనం లండన్ బ్యాంకిలో మరొకరి పేరుతో భద్రంగా వున్నది. హైదరాబాద్ సంస్థానం ధనాన్ని రక్షించేందుకే నేను ఆ ధనాన్ని మరొకరి ఖాతాకుమార్పించాను." అనికూడా అన్నారు.

నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ ఉత్తరువుపై హైదరాబాద్ సంస్థానపు ఖాతానుంచి మరొకరి ఖాతాకు వెస్ట్ మినిస్టర్ బ్యాంకిచే మార్చబడిన పదిలక్షల పౌనులను తిరిగి సంస్థానానికి రాబట్టడానికిగాను దావా వేయవలసిందిగా అక్టోబర్ 5 వ తేదీన లండన్ లోని ఇండియన్ హైకమీషనర్ కు నిజాం నవాబు అధికారమిచ్చారు.

స్టేట్ కాంగ్రెసులో ముస్లిముల ప్రవేశం

ముస్లిం నాయకుల సమావేశ తీర్మానం

హైదరాబాద్, నవంబర్ 6—

భావి రాజకీయ కార్యక్రమాన్ని నిర్ణయించుకొనేందుకై వివిధపక్షాలకు చెందిన ముస్లింనాయకులందరు నేడు సమావేశమైనారు. ఈ సమావేశంలో మజ్లిస్ నాయకులుకూడా పాల్గొన్నారు.

సంస్థానంలోని ముస్లిములందరు స్టేట్ కాంగ్రెస్ లో చేరాలని, ఇంకపైన ముస్లిములకు ప్రత్యేకంగావున్న మత రాజకీయ పక్షాలను రద్దు చేయాలని తీర్మానించబడింది. (యు. పి. ఐ)

ఇంగ్లీషు దినపత్రిక

"ది ఫ్యూచర్" అన్న పేరుతో త్వరలో హైదరాబాద్ నుంచి ఒక ఇంగ్లీషు దినపత్రిక ప్రచురించబడగలదు.

హైదరాబాద్ విద్యార్థులకు శ్రీ కృష్ణమీనన్ విందు

న్యూ ఢిల్లీ, నవంబర్ 6—

ఇండియా హైకమీషనర్ శ్రీ వి. కె. కృష్ణమీనన్ హైదరాబాద్ నుంచి వచ్చిన విద్యార్థులకు నవంబర్ 3 వ తేదీన లండన్, ఇండియా కార్యాలయంలో విందు చేశారు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమీనన్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"మిమ్మల్ని ఇండియా హౌసుగా ఈ ఇండియా కార్యాలయానికి ఆహ్వానిస్తున్నాను. ఇండియాలో ఇటీవల జరిగిన మార్పుల ఫలితంగా మీకు ఇప్పుడు వెంటనే అవసరమయే సహాయం నేను చేయవలసివున్నది. హైదరాబాద్ ఎదుర్కొనవలసివచ్చే క్లిష్ట సమస్యలన్నిటిని పరిష్కరించడానికి ఇండియా ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నది."

పిమ్మట, తమకు అవసరమైన సహాయం చేయవలసిందని హైకమిషనర్ కార్యాలయానికి చెందిన విద్యాశాఖకు దరఖాస్తు పెట్టుకోవలసిందని శ్రీ కృష్ణమీనన్ విద్యార్థులను కోరారు.

కూతల గ్రామంలో పాతపట్నం తాలూకా కిసాన్ కాంగ్రెస్ కార్యకర్త సమావేశం ఈ నెల 8 వ తేదీని జరుగుతుంది. ఆచార్య రంగా జన్మదినోత్సవంకూడా ఆనాడు జరపబడుతుంది.

నవాజ్ జంగ్: అప్పిచ్చినవారి ఫిర్యాదులు

సికిందరాబాద్, నవంబర్ 6—

హైదరాబాద్ తరఫున భద్రతాసంఘంలో వాదించడానికై లాయిక్ అలీ మంత్రివర్గంచే పారిస్ కు పంపబడిన ప్రతినిధివర్గంపైన, దాని నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ పైన మిలిటరీ ప్రభుత్వానికి ఒక జోళ్ల దుకాణదారుడు ఫిర్యాదుచేశాడు.

సెప్టెంబరునెలలో వీరు రహస్యంగా బయలుదేరి పారిస్ కు వెళ్లే ముందు తన దుకాణంలో 9 జతల బూట్స్ తీసుకొన్నారని, అందుకు యివ్వవలసిన 600 రూపాయలను ఇంతవరకు ఇవ్వనే లేదని అతడు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

కుటీర పరిశ్రమలతో అతి నైపుణ్యంగా తయారుచేయబడిన కొన్ని వస్తువులను తమ దుకాణంనుంచి నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్ పారిస్ తీసుకొనివెళ్ళినాడని, ఆ బాపతు తమకింకా రెండువేల రూపాయలు ముట్టవలసివున్నవని హైదరాబాద్ కుటీర పరిశ్రమలశాఖ కూడా నవాజ్ జంగ్ పై మిలిటరీ ప్రభుత్వానికి ఫిర్యాదుచేసింది. (యు. పి. ఐ)

హైదరాబాద్ లో మతసమైక్యత

మిలిటరీ ప్రభుత్వం కార్యక్రమంలో ద్వితీయ ఘట్టం ప్రారంభం

రజాకార్ల బెడద పూర్తిగా తొలిగిందని చౌధురి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, నవంబరు 6—

హైదరాబాద్ సంస్థానం పశ్చిమ, దక్షిణజిల్లాలలో పర్యటనచేసి నేడు ఇక్కడికి తిరిగివచ్చిన మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. యన్. చౌధురి పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ రజాకార్ల బాధ పూర్తిగా తొలగిపోయిందని చెప్పవచ్చునని అన్నాడు.

రజాకార్ సంస్థను, తదితర విశృంఖల శక్తులను తాను అధికారాన్ని స్వీకరించిన ఆరువారాల్లోనే నాశనం చేసిన మిలిటరీ ప్రభుత్వం, గ్రామసీమలలోని పీద ప్రజానీకానికి ఆహారపదార్థాలను సరాసరా చేయడానికి ఇక కృషిని ప్రారంభించగలదని, చిరకాలంగా హైదరాబాద్ సంస్థానానికి విశిష్టత చేకూర్చిన హిందూ, ముస్లిం సమైక్యతకు కృషి చేయడమే మిలిటరీ ప్రభుత్వం రెండవ కార్యక్రమమని మిలిటరీ పరిశీలకుడు అన్నాడు.

వస్త్రాలు, కిరోసిన్ వంటి అత్యవసర పదార్థాలను గ్రామసీమలకు మిలిటరీ ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని, ఈ వస్తువులేక కొన్ని మాసాలుగా గ్రామసీమలు అలమటించిపోతున్నవనికూడా ఇతడన్నాడు.

పోలీసు చర్యల సందర్భంలో ప్రమాదానికి గురియైన వారందరి జాబితాను ప్రస్తుతం మిలిటరీ గవర్నర్ తయారుచేస్తున్నాడు. ఉభయ పక్షాలలోను మరణించినవారి పేర్లు, గాయపడినవారి పేర్లు, వారి చిరునామాలుకూడా ఈ జాబితాలో వుండగలవు.

ఇండియన్ సైనిక దళాలకు సంభవించిన నష్టం అత్యల్పమనికూడా తెలుస్తున్నది.

కమ్యూనిస్టు ఉపద్రవం

చిన్న రాయమార్ లో పత్రికా విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ, కమ్యూనిస్టు ఉపద్రవం ప్రసక్తితెచ్చి, హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ చౌధురి ఇలా అన్నాడు:—

'తమ ఆయుధాల సమేతంగా, తుదకు బ్రెన్ తుపాకులతో సహా అనేక మంది కమ్యూనిస్టులు తమంత తాముగా లొంగిపోతున్నారు.

"రజాకార్ల బెడద పూర్తిగా తొలగిపోయినట్లే. అయితే, ఇప్పటికీ కమ్యూనిస్టు ఉపద్రవం లేకపోలేదు. కాని, అది అంత వికృతమైనదికానే కాదు.

"ముఖ్యంగా నల్లగొండ, ఒరంగల్ జిల్లాలలోనే వారి ఆటలు సాగుతున్నాయి. అయినా అక్కడకూడా కొన్ని ప్రాంతాలలో వారి ప్రాబల్యం తగ్గిపోయింది. చాలా మంది కమ్యూనిస్టులు అరెస్టు కావించబడినారు. గుట్టలలోను, అడవులలోను వారింకా దాగివున్నారు ఆ ప్రాంతాలుకూడా గాలించబడుతున్నవి.

"హైదరాబాద్ లో శాంతిస్థాపనకు తుది ప్రతిబంధకమైన కమ్యూనిస్టు ఉపద్రవాన్ని నాశనం చేసేందుకై సైనికులు, పోలీసులు కలసి నిర్విరామంగా కృషి చేస్తున్నారు." ఇప్పుడు హిందువులు ముస్లిములు సమైక్యంగా వుంటున్నారని మిలిటరీ గవర్నర్ అన్నాడు.

పోలీసు చర్యల సమయంలో ఖైదీలుగా దొరికిన సంస్థాన సైనికు లందరికి స్వగృహాలకువెళ్ళడానికి అనుమతి యివ్వబడిందని కూడా అన్నాడు.

ప్రెస్ అడ్వయిజరీబోర్డు స్థాపనగురించి ఒకరు చేసిన సూచనను మిలిటరీ గవర్నర్ ఆమోదించాడు.

ప్రయివేటు సేనలు

సంస్థాన సైనికదళంలో త్వరలో లీనం

హైదరాబాద్ లోని మూడు ప్రైవేటుదళాలు సంస్థాన సైనికదళాలలో చేర్చుకొనబడగలవని అయిదేండ్లకు తక్కువ సర్వీసుగలవారు బర్తరఫ్ చేయబడగలరని వివరిస్తూ నేడొక అధికార ప్రకటన వెలువడింది.

ఇలా సంస్థాన సైనికదళంలో చేర్చుకొనబడే వారు 1300 మంది వుంటారు.

శరణార్థుల సమస్య

హైదరాబాద్ సంస్థానంలోని శరణార్థులకు బ్రతుకుతెరువు చూపించడానికై మిలిటరీ ప్రభుత్వ సభ్యుడు రాజా ధోండు రాజా అధ్యక్షతన 12 మంది సభ్యులతో ఒక సలహా సంఘం నియమించబడింది.

నేడు దక్కన్ రేడియోలో బ్రాడ్ కాస్టుచేస్తూ ఈ విషయాన్ని శరణార్థుల పునరుజ్జీవన శాఖను నిర్వహిస్తున్న రాజా ధోండు రాజా స్వయంగా వెల్లడించాడు.

శరణార్థులకు బ్రతుకుతెరువు చూపించే నిమిత్తమై కేంద్రం 40 లక్షల రూపాయలను కేటాయించిందని, ఇదిగాక సంస్థానంలోని 16 జిల్లాలలోనువున్న సివిల్ పరిపాలనాధికారులకు తలకొక పదివేల రూపాయలు యివ్వబడినవనికూడా ఆయన అన్నాడు.

సంస్థానంలోని శరణార్థులను రెండు రకాలుగా విభజించవచ్చునని వివరిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నాడు:—

"ఇండియా నుంచి శరణార్థులన్న పేరుతో వచ్చినముస్లిములు మొదటితరగతి కిందకువస్తారు. వీరిలో చాలామంది తిరిగి స్వస్థలాలకు వెళ్ళిపోయారు. ఇంకా వున్నది కొద్దిమంది మాత్రమే.

వారుకూడా త్వరలోనే స్వగ్రామాలకు వెళ్ళిపోగలరని ఆశిస్తున్నాము. ఇక్కడ వున్నంత కాలం వారిలో ఆర్తులకు ఉచితంగా తలదాచుకొనేందుకు నెలవు, తినడానికి రేషన్ ఇస్తాము.

"రెండవ తరగతివారు నిజంగా శరణార్థులు వారు మన సంస్థాన వాసులే. రజాకార్ల ఉపద్రవానికి భీతిల్లి ఇరుగు పొరుగులలోని రాష్ట్రాలకు వెళ్ళి తలదాచుకొని, ఇప్పుడే వారు తిరిగి వస్తున్నారు ఇందులో పట్టణవాసులు ఎక్కువ శ్రమలేకుండా స్వగృహాలు చేరుతున్నారు. తమ భూములను, గృహాలను, సర్వస్వాన్ని కోల్పోయిన రైతులుమాత్రం తిరిగి బ్రతుకుతెరువు కోసం పూర్తిగా ప్రభుత్వంమీదనే ఇప్పుడు ఆధారపడి వున్నారు.

ఈ విషయాన్ని తదితర సమస్యలకంటె ముందుగా మిలిటరీ ప్రభుత్వం పరిశీలిస్తున్నది పశువులు, వ్యవసాయ పరికరాలు, విత్తులు కావలసినవారికి అవి సరఫరా చేయబడగలవు.

శరణార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి తగు సలహాలివ్వడమేగాక సలహా సంఘ సభ్యులందరు అన్ని జిల్లాలలోను పర్యటన చేసి, పౌరులలో ఆత్మవిశ్వాసం కలిగించగలరని ఆశిస్తున్నాను. కేంద్ర సలహాసంఘానికి సలహాలివ్వడానికై ఇదే విధంగా జిల్లాలలోకూడా సలహా సంఘాలు ఏర్పాటు చేయబడగలవు. ఏ మతవర్గానికి చెందినవారైనా అపహృతస్త్రీలను స్వకుటుంబాలకు చేర్చడానికి చాకచక్యంతో స్థిరసంకల్పంతో కృషిచేయాలి."

దేవాలయాలలో హరిజన ప్రవేశోద్యమం

ఒరంగల్ కు 10 మైళ్ళ దూరంలోనున్న గీసకొండ గ్రామంలోని దేవాలయానికి నిన్న హరిజనులను హైదరాబాద్ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ హయగ్రీవాచారిగారు తీసుకొని వెళ్లారు.

రేపల్లె, నవంబర్ 4—

నేటి మధ్యాహ్నం 2 గంటలకు యిక్కడికి వచ్చిన కోచి తిరిగి వెళ్ళే సమయంలో హోమ్ సిగ్నెల్ వద్ద స్థానిక హైస్కూలు విద్యార్థి వి. నాగేశ్వరరావు (పల్లెకోన) ఎక్కబోగా కాలుజారీ పడిపోయినాడు. అతని కాళ్ళు తెగిపోయినవి. అంతట అతడు ఆసుపత్రిలో చేర్చబడ్డాడు అతని స్థితి ప్రమాదంగా ఉన్నదని తెలుస్తున్నది.

శ్రీ కే. యం. మున్షీపై సాంఘిక బహిష్కారం

లాయిక్ అలీ మంత్రివర్గం అధికారంలో సుస్పష్టపు చర్య

బొంబాయి, నవంబర్ 6—

నేడిక్కడ ఒక సన్మానంచేయడానికై మహా గుజరాత్ సమ్మేళనం ఏర్పాటుచేసిన సభలో హైదరాబాద్ లోని ఇండియా ఏజెంట్ జనరల్ శ్రీ కె. యం. మున్షీ లాయిక్ అలీ మంత్రివర్గం చేసిన ప్రయత్నాలను గురించి ఆశ్చర్యకర విషయాలను వెల్లడించారు.

సంస్థానం వాస్తవిక పరిస్థితులను తాను తెలుసుకోడానికి వీలులేకుండా తనపై లాయిక్ అలీ మంత్రివర్గం అమలుజరిపిన సాంఘిక బహిష్కారాన్ని వివరిస్తూ శ్రీ మున్షీ ఇలా అన్నారు:—

"నావద్దకు ఒక్కరినైనా చేరనిచ్చేవారుకారు. సంస్థాన పరిస్థితులను ఎక్కడ గ్రహిస్తానోనని సాంఘిక బహిష్కారం విధించారు.

"అయినా, ప్రతి విషయాన్ని స్వయంగా తెలుసుకోవాలని ప్రయత్నించాను. రజాకార్ల భీభత్సాలను గురించి అనేక సంగతులు వినేవాడిని. హిందువులను భయపెట్టడంలో వారు కృతకృత్యులైనారని ఆమోదించక తప్పదు హైదరాబాద్ కు దాదాపు 200 మైళ్ళదూరంలో వున్న విజయవాడ వరకు నేను పర్యటనచేసినా నాకు ఒక్క హిందువుకూడా కనిపించనేలేదు. దాన్నిబట్టి లాయిక్ అలీ మంత్రివర్గం నాపై ఎంత తీవ్రంగా సాంఘిక బహిష్కారాన్ని అమలుజరుపుతున్నదో గ్రహించగలిగాను. వెంటనే విదేశాలనుంచి వచ్చి హైదరాబాద్ లో నివసిస్తున్నవారిని ఆహ్వానించడం ప్రారంభించాను వీరితో పాటుగా నిజామును గురించి, రజాకార్ల చర్యలను గురించి ఉన్నది ఉన్నట్లు చెప్పడానికిధైర్యంగల నిష్పాక్షికులనుకూడా ఆహ్వానించడం ప్రారంభించాను. వీరి మూలంగానే నేను సంస్థానంలో జరుగుతున్న సంఘటనల వాస్తవిక స్థితిని గ్రహించగలిగాను.

గోవా కొనడానికి జరిగిన ప్రయత్నాలను గురించి వివరిస్తూ గోవా రేవును కొనడానికిగాను పోర్చుగీస్ ప్రభుత్వంతో రాయబారులు జరిపేందుకుగాను ఒక బ్రిటిషరుకు హైదరాబాద్ ప్రభుత్వం 10 వేల పౌనులు యిచ్చిందని అన్నాడు.

"హైదరాబాద్ ను గురించి వాస్తవిక పరిస్థితులను ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి నేను నివేదించగలిగినానంటే, అందుకు సర్దార్ పటేల్ మాత్రమే కారకుడు. ఆయనకు నా మీదవున్న విశ్వాసమే దీనికి కారణం."

శ్రీ మున్షీ ఉపన్యసించడానికి పూర్వం అనేక మంది ఆయనకు జోహార్లు సమర్పిస్తూ ప్రసంగించారు.

కైకలూరు, నవంబర్ 1—

కైకలూరు తాలూకా అవకూరు పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ నరహరిశెట్టి, రామకృష్ణయ్యగారి మరణంవల్ల ఏర్పడ్డఖాళీలో శ్రీ నరహరిశెట్టి వెంకటాచలంగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

మైసూరు దివాన్ పదవి రద్దు చెయ్యడానికి సర్దార్ పటేల్ తో సంప్రతింపులు

స్టేట్ కాంగ్రెస్ సమావేశంలో అధ్యక్షుని వివరణ

(మన విలేఖరి)

బిరూర్, నవంబర్ 6—

ఇప్పుడు మైసూరు సంస్థానాన్ని ఎదుర్కొంటున్న ప్రధానసమస్య దివాన్ పదవిని రద్దు చెయ్యడం. ఈ సమస్యను గురించి ఇప్పుడే సర్దార్ పటేల్ తో సంప్రతింపులు జరుగుతున్నవి" అని మైసూరు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. సిద్దలింగయ్య నేడు ఇక్కడ ప్రారంభమైన అఖిల మైసూరు కాంగ్రెస్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రస్తుత క్లిష్టసమయంలో మంత్రివర్గం అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నందున మంత్రివర్గంపట్ల సహనభావాన్ని ప్రదర్శించవలసిందని ప్రజలందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి ఉదయం పతాకరోహణోత్సవంతో ఈ సమావేశం ప్రారంభమైంది ఈ సమావేశంలో అధ్యక్షుడు శ్రీ టి. సిద్దలింగయ్య ఇండియన్ యూనియన్ పతాకాన్ని ఎగురవెయ్యగా, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ డి. వి. హాలప్ప మైసూరు సంస్థాన పతాకాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, శ్రీ సిద్దలింగయ్య ఇండియన్ యూనియన్ పతాక ప్రాముఖ్యాన్ని వివరించారు.

ఇందుకోసమే ప్రత్యేకంగా నిర్మించిన పట్టాభి నగర్ లో. నేటి మధ్యాహ్నం ఈ సమావేశం శ్రీ సిద్దలింగయ్య అధ్యక్షతను ప్రారంభమైంది. ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె. టి. సత్యనారాయణశెట్టి, ప్రతినిధులకు స్వాగతం ఇస్తూ, ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ డి. వి. హాలప్ప స్వాగతోపన్యాసాన్ని సభలో చదివారు.

శ్రీ సిద్దలింగయ్య తన అధ్యక్షోపన్యాసంలో మైసూరు కాంగ్రెసు కమిటీ ఆశయాలను వివరిస్తూ మంత్రివర్గం అనేక క్లిష్ట సమస్యలను ఎదుర్కోవలసి వస్తున్నది. కనుక సహనభావాన్ని ప్రదర్శించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిన్నా, గాంధీజీల మృతికి సానుభూతి తెలుపుతూ ఒక తీర్మానాన్ని అధ్యక్షుడే ప్రతిపాదించగా సభవారు దానిని ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడినందుకు అభినందిస్తూ మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

6 గంటలకు గట్టిగా వర్షం కురుస్తూ వుండడంవల్ల సభా కార్యక్రమం నిలిపివేయ్యబడింది.

వర్షం వెలిసినతరువాత, రాత్రి చాలా ప్రొద్దుపోయిన మీదట సభ తిరిగి సమావేశమైనప్పుడు, మైసూరు స్టేట్ కాంగ్రెసును ప్రత్యేక రాష్ట్రసంఘంగా గుర్తించవలసిందని శ్రీ కె. యస్. కుమరన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని శ్రీ యం. ఎల్. నాగరాజ ఉరుకు బలపరిచారు.

ముస్లిం ఉద్యోగులకు మందలింపు

తమ కుటుంబాలను పాకిస్థాన్ లో వుంచరాదని యు. పి. ప్రభుత్వంవారి విస్పష్ట ప్రకటన

లక్నో, నవంబర్ 6—

యు. పి. ప్రభుత్వంలోని 380 మంది ఉద్యోగుల బంధువులు పాకిస్థాన్ లో స్థిరపడినారని నేడు యు. పి. కౌన్సిల్ లో ప్రధాని తరఫున పార్లమెంటరీ కార్యదర్శి హరగోవింద్ సింగ్ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ప్రభుత్వోద్యోగాలలోవున్న వారందరు తమ కుటుంబాలను, తమపై ఆధారపడివున్న వారినందరిని ఇండియాలోనే వుంచాలని ఇందుమూలంగా తమ విధిని నిర్వహించడంలో పాకిస్థాన్ పట్ల వారు సానుభూతి లేకుండా వుండడానికి అవకాశం వుంటుందని యు. పి. ప్రభుత్వం నిర్ణయించిందని కూడా ఈ సమాధానంలో హరగోవిందసింగ్ వివరించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తమ ఆస్తిపాస్తులను యు. పి లో వదలి పాకిస్థాన్ కు వెళ్లినవారు కొందరు వున్నారని, వారు ఆ ఆస్తిపాస్తులపై వస్తున్న ఆదాయం పాకిస్థాన్ కు పంపుతున్నారని, కేంద్రప్రభుత్వం అనుమతిలేనిదే ఇట్టి విషయాలలో యు. పి. ప్రభుత్వ మేమీ చేయలేదని అన్నారు.

రైల్వేలలోని పలువురు ముస్లిం ఉద్యోగుల బర్తరఫ్

పాకిస్థాన్ లో సేవకు సిద్ధపడి, తరువాత అభిప్రాయం మార్చుకున్న కారణంగా

అలహాబాదు, నవంబర్ 5—

ఇదివరకు భారతీయ రైల్వేలకు చెందిన పలువురు ముస్లిం ఉద్యోగులు పాకిస్థాన్ ఏర్పడినప్పుడు పాకిస్థాన్ లోనే సేవచేయ దలచినట్లు ప్రకటించి, అక్కడికి వెళ్ళి కొంతకాలం పనిచేసి తిరిగి ఇండియాకు మరలి రావడం జరిగింది. కొందరు అసలు పాకిస్థాన్ కు వెళ్ళకుండానే వారి పూర్వ నిర్ణయాన్ని మార్చుకున్నారు. అట్టి ముస్లిం ఉద్యోగులకు ఇండియన్ యూనియన్ పట్ల గల భక్తి విశ్వాసాలను శంకించవలసివున్నందున, అట్టి వారిని కొద్దివారాలలోపున పనులనుంచి తొలగించాలని అధికారులు ఉత్తరువు జారీచేసినట్లు "రైల్వే హెరాల్డ్" ప్రకటించింది.

కాళహస్తి, నవంబర్ 5—

శ్రీ తలిశెట్టి వెంకటాచలపతిగారు (కాళహస్తి సోషలిస్టు పార్టీ కార్యదర్శి) మెటల్ వర్కర్స్ యూనియన్ సహాయకార్యదర్శి పదవికి, సోషలిస్టు పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చినట్లు తెలియజేసున్నారు.

తూర్పు బెంగాల్ సరిహద్దువద్ద కాల్పులు

కలకత్తా పత్రికలో ప్రకటించిన వార్తలు నిరాధారమైనవట

ఢాకా, నవంబర్ 5—

తూర్పు బెంగాల్ ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటనచేశారు: "పాకిస్థాన్ సైనికులు తూర్పు బెంగాల్-అస్సాం సరిహద్దు ప్రాంతంలో యూనియన్ వైపునవున్న చేలు పట్టేవారిపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు సాగించినట్లు, అస్సాం ప్రాంతంలో టెలిగ్రాఫ్ తీగలు మరమ్మత్తు చేస్తున్న వారిపైకూడా కాల్పులు సాగించినట్లు ఆరోపిస్తూ కలకత్తా పత్రికలు అక్టోబర్ 26 వ తేదీని ప్రకటించినవి దానిలో మొదటి ఆరోపణ కేవలం కల్పితం అట్టిది ఏదీ జరగనేలేదు

'ఇక రెండవ ఆరోపణ విషయంలో యూనియన్ తంతిశాఖ పనివారు సరిహద్దుదాటి తూర్పు బెంగాల్ లో ప్రవేశించి "డబుల్ జాయింట్" చేయడం నిమిత్తం ఒక టెలిగ్రాఫ్ తీగను తెంపినారు అప్పుడు వారిని ఈవిషయమై అనుమానించవలసివచ్చింది. కాని, వారుమరమ్మత్తు పూర్తిచేసిన మీదట వారిని వెళ్ళిపోనిచ్చాము. ఈ సంఘటనల సందర్భంలో సైనికులు జోక్యంకలిగించుకోడం గాని, కాల్పుసాగించడంగాని జరగలేదు."

బొంబాయిలో ధారకమిటీ విచారణ

బొంబాయి, నవంబర్ 4—

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ విచారణ సంఘంవారు బొంబాయి మకాంలో మహారాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు బొంబాయినగరం తమ దేనని అనేకమంది మహారాష్ట్ర నాయకులు వాదిస్తున్నారు.

మహారాష్ట్ర కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు, సంయుక్త మహారాష్ట్ర మహాసభ ప్రతినిధి శ్రీ బి. ఎస్. హైరె, ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ నేడు సాక్ష్యం చెప్పారు.

న్యూఢిల్లీ, నవంబర్ 4—

ఢిల్లీలోని ప్రఖ్యాత ఉర్దూ దినపత్రిక "తేజ్" రజతోత్సవం నవంబర్ 7 వ తేదీన జరుగుతుంది. ఈ సభకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. ఈ సభకు గవర్నర్-జనరల్ రాజగోపాలాచారి, కేంద్ర ప్రభుత్వ మంత్రులు కూడా హాజరవుతారు.

విపణి వీధి

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 6—

నేటి ఓపెనింగు	31.36
నేటి ముగింపు	31.31

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ సప్తమి సోమవారం నవంబర్ 8-వ తేదీ

సప్తమి పగలు 9-22 గంటలవరకు

శ్రవణం నక్షత్రం రాత్రి 10-43 గంటలవరకు

వర్జ్యం: తెల్లవారి 3-13 నుంచి 5-1 గంటలవరకు

మద్రాసు రేడియో

మంగళవారం, నవంబర్ 9

211 మీటర్లలో ఉదయం 7-30 ఎస్. కృష్ణమూర్తి (గాత్రపాట). 8-30 ఎస్. ఎస్. రంగనాయకి, ఎన్. ఎస్. రుక్మిణి (గాత్రపాట). మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 టి. ఆర్. పాప (ఫిడేలు) 6-20 మహిళాలపురం సంతానం (గాత్రపాట). రాత్రి 9-40 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ (గాత్రపాట). 10 గంటలకు తిరువెంగోడు సుబ్రహ్మణ్యం (రికార్డులు).

41 32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31 28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు. 7-30 గ్రంథ విమర్శ (పి. ఆర్. పి. ఫ్రాన్సిస్ చే).

కాశ్మీర్ కదనభూములలో సామాన్య ప్రజానీకానికి మన డాక్టర్ల అమోఘసేవ

శ్రీనగర్, నవంబర్ 4—

కాశ్మీర్ లో పోరాడుతున్న ఇండియా సైన్యం నిర్మించుకున్న మిలిటరీ ఆస్పత్రులలో సైనికుల కన్న సామాన్యపౌరులే ఎక్కువగా చికిత్స చేయించుకుంటున్నారని ఇండియా సైన్యం పరిశీలకుడు వ్రాస్తున్నాడు. కాశ్మీర్ రంగంలో మొత్తం మీద దినానికి కనీసం వేయిమంది కాశ్మీర పౌరులైనా ఈ ఆస్పత్రులలో చికిత్స చేయించుకుంటున్నారనికూడా ఈపరిశీలకుడు వ్రాస్తున్నాడు. అనాదినుంచీ ఏవో మూలికలతో గడ్డాలపుచ్చుకు వైద్యానికి అలవాటుపడ్డ కాశ్మీర ప్రజలకు ఇప్పుడు సైన్యం డాక్టర్లు ఏది నిర్ణయిస్తే అది ధన్వంతరి ప్రసాదమైంది; అందుచేత వారు కేవలం సైన్యంకోసం మాత్రమే ప్రత్యేకించబడిన ఆస్పత్రులకు రోజురోజుకు అసంఖ్యాకంగా వస్తున్నారు.

ఉరి, బారాముల్లా, గందార్బల్, తంగ్ ధర్ గురెయాస్ లలో ఇండియాసైన్యం వైద్యశాఖవారు పౌరుల ఉపయోగంకోసం అనేక ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. ఈ ఆస్పత్రులలో సైనిక డాక్టర్లు చెప్పే సలహాలను, ఇచ్చేమందులను పుచ్చుకుంటూ కూడా కాశ్మీర్ లో గ్రామీణ ప్రజలు సైన్యం కోసం ప్రత్యేకించబడిన ఆస్పత్రులకు తరచుగా వెళుతూ వుంటారు. ఇక్కడి ప్రజలకు సర్వసామాన్యంగా చర్మవ్యాధులు, కంటి వ్యాధులు, కడుపునొప్పి వగైరా ఉదరసంబంధమైన వ్యాధులు, కొత్తరకం జ్వరాలు వస్తూ వుంటాయి.

దూరదూరంగా వున్న ప్రాంతాలనుంచి కూడా రోగులు ఇక్కడికి సలహాలకోసం వస్తూవుంటారు బారాముల్లాలో ఒక్కొక్క వైద్యుడు దినానికి 130 మంది రోగులకు చికిత్సచెయ్యవలసి వస్తున్నది. గందార్బల్ లో సగటున దినానికి 80 రోగులు ఆస్పత్రులకు వస్తున్నారు తంగ్ ధర్ లో 100 మంది. గురెయాస్ లో 80 మంది సగటున ఆస్పత్రులలో ప్రతిరోజు చికిత్స చేయించుకుంటున్నారు. సోనామార్గ్ లోని వైద్యుడొక్కడే ప్రతిరోజు రోగులను చూడడంకోసం ఒకసారి కొండకొనమీదికి, మరొకసారి కొండ క్రిందికి తరచుగా వెళ్ళవలసివస్తున్నది.

జమ్మూలోని తానామండి ప్రాంతంలోవున్న 15 వేలమంది ముస్లిములు, ఇటీవల మనసేనల రక్షణలను కోరినారు. వారి పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వున్నదంటే, అక్కడ కలరావ్యాపకం అరికట్టడానికి పదివేల క్యూబిక్ సెంటిమీటర్ల కలరా మందును, సల్ఫాగునిడిన్ 20 వేల మాత్రలను పంపించవలసివచ్చింది. ఈ డాక్టర్లు ఇక్కడి పల్లెటూళ్లలో "ఆరోగ్యవారాలు" జరిపి, ప్రజలకు వైద్యసహాయం చెయ్యడమేకాకుండా, అవసరమైన మిలిటరీ ఆస్పత్రులకుకూడా పంపుతున్నారు. ప్రజల్లో ఆరోగ్యదృష్టిని ప్రోత్సహించడానికి ఏటుగా ఆరోగ్యంగా జీవించే పౌరులకు చిన్నచిన్న బహుమతులు ఇస్తున్నారు. సైనికులు ఉపయోగించగా మిగిలిపోయిన రేషన్లు అన్నింటిని సామాన్య ప్రజలకు ఈ డాక్టర్లు పంచిపెడుతున్నారు. సామాన్య ప్రజానీకానికి చికిత్సచేసే ఆస్పత్రులకు ఏయే మందులనుకూడా పంపుతున్నారు వీరు నర్సులకు తగు శిక్షణ ఇవ్వడమే కాకుండా, రాజౌరి, నౌషేరాలలో 12 మంది స్త్రీలకు నర్సింగులో తగు శిక్షణ ఇచ్చారు. ఇప్పుడుకూడా అనేకమంది ఈ శిక్షణను పొందుతున్నారు.

దావులూరుపట్టాభిరామయ్యగారిమృతి

పొన్నూరు, నవంబర్ 4—

శ్రీ దావులూరు పట్టాభిరామయ్యగారు అక్టోబర్ 26 వ తేదీరాత్రి తన సమీపంలో భావన్నారాయణ (అప్పారావు)గారి గృహంలో స్వర్గస్థులైనారు. శ్రీ పట్టాభిరామయ్యగారు బహుకాలం పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగా పనిచేశారు.

EMBROIDERY MACHINE

క్రొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పువ్వులు, సీనరీలు అతి సులభంగా కుట్టవచ్చును స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు సూదులతో సహా మిషన్ ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

Deen Brothers, Aligarh—17.

కీ సొల్యూషన్ నం. 15

మొత్తం 110

25	26	29	30
28	31	24	27
34	33	22	21
23	20	36	32

ది ప్రభాత్ ట్రేడింగ్ కంపెనీ

16, సుంకురామచెట్టి స్ట్రీట్, మద్రాసు 1

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరసాయమైన బహిష్టు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టరు) సేవించినచో పెక రోజులో తిరిగి యథాప్రకారము మొదలుబట్టును. రూ. 3. సంతాన నిరోధమునకు పర్యంతి తాత్కాలికము రూ. 2. ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అణాలు 18.

(ఒంటిబిజపు) పిచ్చుకాయవాపు, బుడ్డ కాయ, ఒంటిబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్ తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-13-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA 25.
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

ఆయిలుమిల్లు అద్దె వేలం

నా తాలూకు నూజివీడులోని పరిస్థింగు అర్బరులో వున్నటువంటి ఏలూరు గ్రౌండు నట్ శెక్ అండు ఆయిలుమిల్లును ది 21-11-48 తేదీ లగాయతు 3 సంవత్సరములవరకు పర్యంతము కొనుటకు అద్దె కంట్రాక్టు యివ్వబడును. ది 12-11-48 తారీఖున సదరు మిల్లువద్ద బహిరంగముగా పాటపాడబడును. పాట షరతులు పాట కాలమందు తెలుపబడును. మిల్లు చూడదలచిన వారు నూజివీడు వెళ్లి చూడవచ్చు.

ఏలూరు, 24-10-48. ఇట్లు, పోలిశెట్టి నారాయణరావు.

కావలెను

లైసెన్స్ డ్ సర్వేయర్లుగా పనిచేయుటకై జి. ఓ. నెం. 413, పి. హెచ్. తేదీ 18-2-48 లో తెల్పిన యోగ్యతలుగలవారు ఈ క్రింద చేసినవారికి 20-11-48 వరకు దరఖాస్తులు పంపవచ్చును. ఈ సంవత్సరానికి లైసెన్సు ఫీజుగా రు. 10/-, సెక్యూరిటీ డిపాజిట్ గా రు. 50/- కూడా దరఖాస్తుతో చేర్చి పంపాలి.

ఎస్. ఎస్. పి. ఎ. కరీమ్, కమిషనర్, విజయవాడ మునిసిపాలిటీ.

అద్దె ప్రకటన

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా జగ్గయ్యపేట గ్రామంలోవున్న శ్రీ సీతారామ ఆంజనేయ రైస్ అండ్ గ్రౌండ్ నట్ ఆయిల్ ఇంజనీరింగ్ ఫ్యాక్టరీ తాలూకు మార్షల్ బ్రిటానియా 10×12 హార్సు పవరుగల పోర్టబుల్ స్టీము యింజనున్నూ, 1 శనక్కాయ కల్యాణి డికార్డుకేటరున్నూ, 2 రైస్ సిద్ధమున్నూ, 3 అంగ్రడనన్ ఎక్కుపెల్లరున్నూ, 4 బిన్ రాటములు నాలుగున్నూ, సదరు మెషినరీలకు సంబంధించిన పరికరములున్నూ, బిల్డింగు యున్నూ కలవు. దీనిని 12-11-48 లగాయతు 30-9-51 సంవత్సరముఖంకు లీజుకు యివ్వబడును గాను జగ్గయ్యపేటలో 12-11-48 తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల లగాయతు బహిరంగంగా వేలం వేయబడును కావలసినవారు పాట షరతులు వగైరాలు యీ దిగువ వ్రాసినవారికి తెలుపుకోవచ్చును:

పొరెపల్లి సూర్యనారాయణ,
స్వామి సత్యనారాయణ,
అధికారం పొందిన మేనేజింగ్ పార్ట్నర్లు.

జగ్గయ పేట, 5-11-48.

మచిలీపట్టణం మునిసిపాలిటీ

కావలెను

మచిలీపట్టణం మునిసిపాలిటీలో లైసెన్స్ డ్ సర్వేయర్లుగా పనిచేయ దలచినవారు పంపే దరఖాస్తులు 15-11-1948 వరకు స్వీకరించబడుతాయి. రిటైర్ అయిన ఉద్యోగులుకూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డ్రాఫ్ట్స్ మన్, సర్వేయర్, ట్రేసర్ లేక ఎస్టిమేటర్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన యోగ్యతలు గలవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. వారు ఇంగ్లీషు, తెలుగు భాషలు బాగా తెలిసినవారై వుండాలి. దరఖాస్తుదారులు 1948-49 సంవత్సరానికి రు. 10 లైసెన్సు ఫీజును, రు. 50 సెక్యూరిటీ డిపాజిట్టును దరఖాస్తుతో చేర్చి పంపాలి.

ఆర్. లక్ష్మీపతి, కమిషనర్

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.

శాంపిలు ప్యాకెట్టు 0-2-6 — డజను పెట్టె 1-8-0
8 తులములడబ్బా 1-4-0 — ప్రతి షాపులో దొరకును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ-రాజమండ్రి.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 265
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
9-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

తుంగభద్ర ప్రాజెక్టు
పూర్తి బాధ్యత మద్రాసు ప్రభుత్వానికి అప్పగింత

మద్రాసు, నవంబర్ 8—

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం బాధ్యత ప్రస్తుతం పూర్తిగా మద్రాసు ప్రభుత్వానికి అప్పగించడం విషయమై ఇటీవల ఢిల్లీ సమావేశంలో నిర్ణయించబడినట్లు మద్రాసు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు నేడు పత్రికా విలేఖరులకు తెలిపినారు.

"గాంధీజీని హత్యచేసింది నేనే":- కోర్టులో నాథూరాం గోడ్సే వాఙ్మూలం

సావర్కార్‌కు, ఇతరులకు నేరంతో సంబంధంలేదట

కామన్‌వెల్త్ సమావేశంపై పండిట్ నెహ్రూ నివేదిక.

ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్‌కు జార్జిరాజు ప్రతినిధి ప్రతిపత్తి

భారత పౌరులకు కామన్‌వెల్త్ పౌరసత్వం కూడా

న్యూఢిల్లీ, నవంబరు 8—

సర్వస్వతంత్ర ప్రజాస్వామికరాజ్యప్రతిపత్తి ననుభవిస్తూ, ఇండియా కామన్‌వెల్త్ రాజ్యాలతో సన్నిహిత సంబంధాలను కలిగివుండడానికి వీలుగా ఒక ప్రణాళికను రాజ్యాంగ నిపుణులు, న్యాయశాస్త్ర ధురీణులు తయారుచేస్తున్నట్లు నిన్న రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సభలో ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఈ నూతన ప్రణాళికపై ఇప్పటికీ చర్చలు జరుగుతూనే వున్నవని, ఇంకా అది సమగ్ర రూపాన్ని పొందలేదని తెలుస్తున్నది. ఇందులో ముఖ్యాంశాలు రెండు కలవట. బ్రిటిష్ జాతీయ పౌరసత్వ చట్టాన్ని పోలిన చట్టాన్ని కామన్‌వెల్త్ రాజ్యాలన్నీ తమ దేశాలలో అమలు జరపాలన్నది ఇందులో మొదటి అంశం. దీనివల్ల కామన్‌వెల్త్ రాజ్యాల పౌరులకు తమ దేశంలోను, తక్కిన కామన్‌వెల్త్ రాజ్యాలలో కూడా పౌరసత్వం సిద్ధిస్తుంది.

ఈ విధంగా అన్ని కామన్‌వెల్త్ రాజ్యాలతోపాటు ఇండియాకూడా ఇట్టి పౌరసత్వం చట్టాన్ని అమలు జరిపినపుడు జార్జిరాజు ఇండియన్ యూనియన్‌లో తొలి పౌరుడుగా పరిగణించబడి, అందుమూలంగా బ్రిటిష్ సింహాసనంతో ఇండియా సంబంధం వుంచుకోవలసిన అవసరంలేకుండా పోతుంది. ఇది రెండవ అంశం.

1949 జనవరి ఒకటవ తేదీన బ్రిటిష్ జాతీయ పౌరసత్వ చట్టం అమలులోనికి వస్తుంది. దీని మూలంగా అనాటినుంచి బ్రిటన్ పౌరులకు బ్రిటన్‌లోను, కామన్‌వెల్తు రాజ్యాలలోను పౌరసత్వాధికారం లభిస్తుంది.

జార్జిరాజు బ్రిటన్‌కు, ఇంగ్లండు సింహాసనంతో పూర్వంనుండి వున్న సంబంధ బాంధవ్యాలను తెగతెంపులు చేసుకోదలచిన కామన్‌వెల్తు రాజ్యాలకు రాజుగా వుంటారు. ఇంగ్లండు సింహాసనంతో ఎట్టి సంబంధ బాంధవ్యాలుకూడా లేకుండా స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాలుగా వుండదలచిన కామన్‌వెల్తు రాజ్యాలలో జార్జిరాజు తొలిపౌరుడు అవుతారు. ఇటిదేశాలలోని పౌరులకు ఆదేశంతో పౌరసత్వాధికారంతోపాటు కామన్‌వెల్తు యూనియన్‌లోని దేశాలలో కూడా పౌరసత్వం సిద్ధిస్తుంది.

ఇందుమూలంగా స్వతంత్రంగా వుండదలచిన రాజ్యాలు రాయబారులను లాంఛనప్రాయంగా ఇంగ్లండురాజు నియమించవలసిన అవసరంగాని దేశానికి అత్యంతభారమైన గవర్నర్-జనరల్ వంటి అత్యధిక వేతనంతో పెద్ద హోదాగల పదవులుగాని వుండవలసిన అవసరం లేదు.

నిన్న జరిగిన కాంగ్రెసు పార్టీ సమావేశంలో ఈ ప్రణాళికనుగురించిన వివరాలను పూర్తిగా పండిట్ నెహ్రూ నివేదించినట్లు లేదు (డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షతన జరిగిన పార్టీ సభలో పండిట్ నెహ్రూ ఉపన్యసించి వెళ్లు నిన్న వే "ఆంధ్రప్రభ" ప్రచురించింది)

కామన్‌వెల్త్‌తో వుండదగు సంబంధ బాంధవ్యాలను గురించి అంతిమ నిర్ణయం చేయడానికై ప్రత్యేకంగా మరొకసారి కాంగ్రెసు పార్టీ సభ ఏర్పాటుచేయబడగలదని తెలుస్తున్నది.

ఇండియా భావిరాజ్యాంగం ముసాయిదా పరిషత్తు ఆమోదించబడి, ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యప్రతిపత్తిని పొందినట్లుగా ప్రకటించబడిన పిమ్మటనే కామన్‌వెల్త్‌తో ఇండియన్ రిపబ్లిక్ సన్నిహిత సంబంధాలను గురించి రాయబారాలు ప్రారంభం కాగలవట.

అటిలీ సభలో ఆర్థిక, రక్షణ సమస్యలు, జపాన్‌తో శాంతిసంధికి సంబంధించిన సమస్యలు చర్చించబడినవని కూడా వివరించి, కాశ్మీర్ సమస్యా పరిష్కారానికై లండన్‌లో జరిగిన ప్రయత్నాలను రాజ్యాంగపరిషత్తు కాంగ్రెసు పార్టీ సభలో పండిట్ నెహ్రూ విశదీకరించినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని అట్లీ ఆహ్వానంపై తాను పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌తో జరిపిన సంప్రతింపులను వివరిస్తూ, కాశ్మీర్ సమస్యపై ఇండో-పాకిస్తాన్ వివాద పరిష్కారానికి ఒక ప్రతిపాదన సూచించబడిందని అయితే అది ఆమోదించడానికి వీలులేదని పండిట్ నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది.

కాక్స్‌టన్ హాలులో తూర్పు ఇండియా అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన సభలో పాకిస్తాన్ మాజీ సర్వసేనాని జనరల్ మెస్సర్వీ ఉపన్యాసంలో సూచించబడిన (అనగా కాశ్మీర్ విభజన) మార్గాన్నే ఇది పోలివున్నట్లు భావించవచ్చు.

కామన్‌వెల్త్ ప్రధానుల సభలో దక్షిణాఫ్రికా, ఇండియాల వివాదం సంగతి చర్చించబడనేలేదని కాంగ్రెసు పార్టీ సభలో పండిట్ నెహ్రూ వివరించినాడట.

మిత్రరాజ్యసమితిలో చేసిన కృషివలన ఇండియా గౌరవ ప్రతిష్ఠలు పెరిగినవని పండిట్ నెహ్రూ విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది.

గాంధీజీ సిద్ధాంతాలను తు. చ. తప్పకుండా అనుసరిస్తూ ఆసియాఖండానికి నాయకత్వం వహించిన ఇండియా, ప్రపంచంలో శాంతిదూతగా వ్యవహరించడానికి తగివున్నదని కూడా పండిట్ నెహ్రూకు విశ్వాసం ఏర్పడిందట.

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో సుశిక్షితులైన, అనుభవంగల ప్రముఖులతో ఒక ప్రతినిధివర్గాన్ని శాశ్వతంగా ఇండియా ఏర్పాటు చేయడం మంచిదనికూడా పండిట్ నెహ్రూ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

మొత్తంమీద దాదాపు ఒక గంటకు పైగా కాంగ్రెసు పార్టీ సభలో ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యసించాడు.

తన పర్యటన విజయవంతమైనదని పండిట్ నెహ్రూ సంతసిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది.

"ప్రణాళిక సిద్ధమైనట్లే"
అమెరికన్ పత్రిక వివరణ

న్యూయార్కు, నవంబర్ 7—

బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో ఇండియా వుండడానికి వీలుగా ఒక ప్రణాళిక తయారు చేయబడినదనడంలో అనుమానం లేదని వివరిస్తూ, తన లండన్ విలేఖరి పంపిన వార్తను నేడు "హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక ప్రచురించింది.

బ్రిటిష్ సింహాసనంతో తన భావి సంబంధ బాంధవ్యాల ప్రసక్తి లేకుండానే ఇండియా తన రాజ్యాంగాన్ని పూర్తిచేసికొనమన్నదనీ, ఈ నూతన రాజ్యాంగం అంతిమ స్వరూపం నిర్ణయించబడిన పిమ్మట విదేశాలతో సంబంధాలకు సంబంధించినంతవరకు ఇండియా అధ్యక్షుడు బ్రిటిష్ రాజు ప్రతినిధిగా వ్యవహరించగలడని బ్రిటన్ తదితర కామన్‌వెల్తు దేశాలతోకలిసి ఇండియా ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నదని కూడా ఆ విలేఖరి వ్రాశాడు.

ఇంకా ఆ విలేఖరి ఇలా వ్రాశాడు:—

"అంతే అంతకుప్ప. ఇండియా నూతన రాజ్యాంగ చట్టంలో కామన్‌వెల్త్‌తో భావి సంబంధ బాంధవ్యాలను గురించి ఎలాంటి ప్రసక్తివుండనే వుండదు. అయితే, బ్రిటిష్ సింహాసనంతోను, కామన్‌వెల్తు దేశాలతోను సంబంధ బాంధవ్యాలను కలిగివుండడానికి వసుషి ప్రకటనవాలు.

"ఇండియా డొమీనియన్ ప్రతిపత్తితో సంతృప్తి చెందదు. అది రిపబ్లిక్ ప్రతిపత్తిని

(మిగతా 6 వ పేజీలో)

"చేసినపనికి నాకు ఎంతమాత్రం పశ్చాత్తాపంలేదు; క్షమించవలసిందిగ నేను కోరబోవడంలేదు"

లాల్‌ఖిల్లా, నవంబరు 8—

గాంధీజీ సలహాలు విని కాంగ్రెసు నాయకులు ఇండియా విభజనకు ఆమోదించిన పిమ్మట హిందువులకు సంభవించిన ఘోర విపత్తులకు తన హృదయం చలించి పోయిందని, అప్పటిలో విదేశాలలో ముస్లిం ఉపద్రవాన్ని, దేశంలో గాంధి తత్వాన్ని ఇండియా ఎదుర్కొనవలసిరావడంచేత నేమి, దాని భవిష్యత్తు అత్యంత అంధకారపూరితంగా కనుపించడంచేత నేమి, గాంధీజీని హత్యచేయాలని అకస్మాత్తుగా తాను నిర్ణయించుకొని, తానే ఆపని పూర్తిచేసానని నేడు గాంధీజీ హత్యాభియోగంలో తొలిముద్దాయి నాథూరాం వినాయక్ గోడ్సే స్పెషల్ కోర్టులో వాఙ్మూల మిచ్చాడు.

గాంధీజీని తాను హత్యచేయదలుచుకున్నట్లు ఇతరులెవ్వరికి తాను చెప్పనేలేదని, ఈ విషయం దామోదర వినాయక సావర్కార్‌కు అసలే తెలియదనికూడా ఇందులో గోడ్సే వివరించాడు.

గోడ్సే వాఙ్మూలం 88 తావులున్నది ఇందులో దాదాపు ఆయిదవవంతు చదివిన పిమ్మట గోడ్సే పడిపోయాడు కాబట్టి కాబట్టి వద్దనని తన న్యాయవాదితో గోడ్సే అన్నాడు.

కొంచెంసేపు కూర్చుని మళ్లీ వాఙ్మూలం చదవసాగారు. ఇలా చెప్పారు. తరువాత 15 నిమిషాలు మళ్లీ చదివి, తన కాలు నొప్పిగా వున్నదని జడ్జితో గోడ్సే చెప్పారు అంతట కూర్చొని మిగతాది చదవమని జడ్జి చెప్పారు.

గాంధీజీ జరిపిన తుది నిరశనవ్రత ఫలితంగా పాకిస్తాన్‌కు 55 కోట్ల రూపాయలను ఇండియా చెల్లించడంతో, అప్పటికి 32 సంవత్సరాల నుంచి తనలో దహించుకొనిపోతున్న మాత్సర్యం తక్షణం గాంధీజీని అంతమొందించాలని తనను ప్రేరేపించిందని వివరిస్తూ ఈ వాఙ్మూలంలో గోడ్సే ఇలా పేర్కొన్నాడు.

"నేనే రివాల్వరు ప్రేల్చి గాంధీజీని హత్య చేశాను."

ఇప్పటికీ తాను చేసిన పనికి లవలేశంగానైనా పశ్చాత్తాపం పొందలేదని వివరిస్తూ గోడ్సే ఇలా అన్నాడు:—

"నేను చేసినపని అత్యంత ధర్మమైనదని ఇప్పటికీ విశ్వసిస్తున్నాను. నా యీ పనినిగురించి అనేకమంది అనేకవిధాలుగా విమర్శించినప్పటికీ నా విశ్వాసం లవలేశంగానైనా సడలలేదు. భవిష్యత్తులో చిత్తశుద్ధిగల చరిత్రకారుడు నేను చేసిన యీ పని అత్యంత సముచితమైనదని, ఇందుమూలంగా భవిష్యత్తులో దేశానికి అత్యంత లాభం ఒనగూరిందని వ్రాసితీరగలడనడంలో నాకు అణుమాత్రంగానైనా సందేహంలేదు. నన్ను దయతలచవలసిందిగా నేను కోరను. నా తరఫున నన్ను క్షమించవలసిందిగా ఇతరులు కోరడం నాకిష్టంలేదు కూడా.

తాను వినాయక సావర్కార్ చేతి కీలుబొమ్మను మాత్రమేనని తనపై ప్రాసిక్యూషన్ న్యాయవాది చేసిన ఆరోపణను విమర్శిస్తూ గోడ్సే ఇలా పేర్కొన్నాడు:—

"గాంధీజీని హత్యచేయడానికి నేనుచేసిన ప్రయత్నాలలో ఒకటికూడా వీర సావర్కార్‌కు తెలుసుననడం అసత్యం. నేను వుండగానే ఆప్టేగాని, లేదా స్వయంగా నేనుగాని గాంధీజీ, నెహ్రూ, సుహ్రావర్దిలను హత్యచేయడానికి వీర సావర్కార్ అనుమతి నిచ్చాడని అప్రూవర్ బాడ్గే చెప్పిన విషయం పూర్తిగా అబద్ధం. గాంధీజీని హత్యచేసిన సందర్భంలో తుదిసారిగా వీరసావర్కార్ దర్శనం చేసుకునే నిమిత్తమై మేము బాడ్గేను సావర్కార్ ఇంటికి తీసికొని వెళ్ళినామనడంకూడా అసత్యమే "విజయుడవై తిరిగిరమ్ము, యశస్వీ హో యూ" అని సావర్కార్ ఎన్నడూ అనలేదుకూడా. నేను వుండగానే ఆప్టేగాని, లేదా నేనే స్వయంగాగాని మేము విజయం పొందడం తథ్యమని ఎప్పుడూ బాడ్గేతో చెప్పలేదు. ఇతరుల ఆశీస్సులకోసం ప్రాకులాడేటంత మూఢవిశ్వాసాలు నాకు లేవు. అంతేగాదు ఇట్టి ఆశీర్వాదాలను వెర్రిగా నమ్మేటంత పనికూ ననుకూడా కాదు.

స్వయంగా ఒక విద్యార్థినికిరాగల శక్తిసామర్థ్యాలు తనకులేవని నిరూపించడానికిగాను ప్రాసిక్యూషన్ న్యాయవాది తనను కావాలని అగౌరవ పరచినాడని వివరిస్తూ, తాను స్వయంగా ఒక విద్యార్థినికి, రాగలనని నిరూపించడానికై వీరసావర్కార్‌తో తనకు అభిప్రాయభేదాలు వచ్చిన సంఘటనలను రెండింటిని ఈ విధంగా ఈ వాఙ్మూలంలో గోడ్సే వివరించాడు:-

"వీర సావర్కార్‌కు, తదితర హిందూమహా

(మిగతా 2 వ పేజీలో)

"భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం ప్రశాంత వాతావరణంలో, నెమ్మదిగా మాత్రమే జరగాలి": —నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 8—

నేడు ఇండియా రాజ్యాంగపరిషత్తు సభలో ఉపన్యసిస్తూ ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ భాషా ప్రయుక్తరాష్ట్రాల నిర్మాణ ప్రసక్తి తెచ్చి ఇలా అన్నాడు:—

"సాంస్కృతిక, భౌగోళిక, ఆర్థిక పరిస్థితులనుబట్టి ప్రజాభీష్టానికి అనుగుణంగా ఇండియాలోని రాష్ట్రాలను పునర్విభజించక తప్పదని నాకు తోస్తున్నది. చాలాకాలం క్రితమే ఈ సూత్రాన్ని మనం ఆమోదించాము.

"కేవలం భాషాప్రయుక్తరాష్ట్రాల విభజన మాత్రమేచాలునని నేననుకోను. ఇది పరిష్కరించవలసిన వాటిలో ప్రధాన సమస్య అనడంలో సందేహంలేదు అయితే, ఇంతటికంటె ముఖ్యమైనవి, తక్షణం పరిష్కరించవలసినవి కొన్ని సమస్యలున్నవి.

"ఇప్పుడు వున్నవాటిని విభజించబోయే ముందు సమగ్రంగా పరిశీలించి, కొత్త రకమైన చిత్రాన్ని రచించుకొని, దాని ప్రకారం ఆ పనికి పూనవలసివుంటుంది. అందుచేత, ప్రశాంత వాతావరణంలో, ఈ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మటనే ప్రశాంతంగా ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. ఇది అతిముఖ్యం."

రాజభాష
హిందీతోపాటు ఇంగ్లీషు పదిహేనేళ్లు కావాలి
యూనియన్ పార్లమెంటులోని మద్రాసు ప్రతినిధుల సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 7—

రాజ్యాంగపరిషత్తులోని ఆంధ్ర, తమిళ, కర్నాటక, కేరళ, మైసూరు, కూర్గ్ ప్రాంతాల ప్రతినిధులు నేడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ (యూనియన్ పార్లమెంటు ఉపాధ్యక్షుడు) అధ్యక్షతను సమావేశమై భాషాసమస్యనుగురించి చర్చించి, హిందీనే రాజభాషగా ఉపయోగించాలని తీర్మానించారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రీయ ప్రభుత్వాలు వాటిపరస్పర వ్యవహారాలవిషయంలో హిందీభాషనే ఉపయోగించాలనికూడా సభవారు ఈతీర్మానంలో సూచించారు. అయినా, పదిహేను సంవత్సరాలవరకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రీయ ప్రభుత్వాలు వాటి పరస్పర వ్యవహారాలవిషయంలో హిందీతోపాటు ఇంగ్లీషునుకూడా రాజభాషగా వాడుక చేయాలని ఈ సభవారు ప్రకటించారు.

పాకిస్థాన్‌లో చేరిన సంస్థానాలు

కరాచీ, నవంబర్

పాకిస్థాన్‌లో చేరిన సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పే విషయంలో తమ అభిప్రాయాలను తెల్పేనిమిత్తం పాకిస్థాన్ ప్రధాని మినర్ లియాకత్ అలీఖాన్ వద్దకు రేపు (సోమవారం) రాయబారం వెళ్లాలని నేడిక్కడ మిస్టర్ ముంతాజ్ దౌల్తానా అధ్యక్షతను సమావేశమైన పాకిస్థాన్ స్టేట్స్ ముస్లింలీగ్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది. పాకిస్థాన్‌లో విలీనమైన సంస్థానాలనుంచి దాదాపు 150 మంది ప్రతినిధులు నేటిసమావేశానికి హాజరయినారు. అన్నిసంస్థానాలకన్నా భావల్పూర్ సంస్థానంనుంచి ఎక్కువమంది ప్రతినిధులు వచ్చారు.

ఇండొనీసియాపై తిరిగి యుద్ధానికి డచ్‌వారి సన్నాహం

రాయబారాల విరమణ

మిత్రరాజ్యసమితి తక్షణ జోక్యానికి రిపబ్లికన్ ప్రభుత్వం విజ్ఞాపన

బటేవియా, నవంబర్ 7—

ఇండొనీసియాలో పరిస్థితులు మరీ విపరీతంగా విషమించి, అతి క్లిష్ట పరిణామాలు ఏర్పడకుండా వెన్వెంటనే తగు చర్యలు తీసుకొనవలసిందని భద్రతాసంఘానికి ఒక ఇండొనీసియన్ వ్యాఖ్యాత జోగ్జకార్తా రేడియో ద్వారా నేడు విజ్ఞాపన చేశాడు.

"యుద్ధమేఘాలు అప్పుడే కమ్ముకుంటున్నవి. డచ్‌వారు తిరిగి సాయుధ సంఘర్షణకు సిద్ధపడుతున్నారు" అని ఇతడు హెచ్చరించాడు.

ఇండొనీసియనుల సుహృద్భావ సహకారాలు లేకుండా యూరప్ పునఃప్రతిష్ఠాపనకు అవసరమైన ముడిపదార్థాలు ఇక్కడినుంచి సరఫరా కావడం అసంభవమనికూడా ఇతడు అన్నాడు.

రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హటాతో తుది సంభాషణలకోసం నేడు జోగ్జకార్తాకు వెడదామనుకొన్న తమ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ తన ప్రయాణాన్ని నిలుపుచేశాడని డచ్‌వారు అన్నారు.

రిపబ్లిక్ ప్రభుత్వం తలపెట్టినటులంపుగా డచ్‌వారు అందజేసిన కడపటి ప్రతిపాదనలకు సమాధాన మిచ్చినందున, డాక్టర్ స్టిక్కర్ బుధవారం నాటివరకు జోగ్జకార్తాకు వెళ్ళడం వదకపోవచ్చునని విశ్వసనీయవర్గాలవారు తెలుపుతున్నారు.

రిపబ్లిక్ అందజేసిన సమాధానంపై హేగ్‌లోని నెదర్లెండ్సు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలిపేవరకు, డచ్ విదేశాంగమంత్రి జోగ్జకార్తాకు వెళ్ళడం సంభవంకాదని వీరు సూచించారు.

ముష్యూర్ స్టిక్కర్‌తోపాటు వెళ్ళిన ఆయిదుగురు సలహాదారులు జోగ్జకార్తానుంచి బటేవియాకు తిరిగి వచ్చినప్పటికీ రిపబ్లిక్ సమాధానంపై హేగ్‌నుంచే నిర్ణయం జరగాలనడంవల్ల సంభాషణలు విఫలమైపోయినట్లుగా భావించరాదని కూడా వీరు అన్నారు.

"జోక్యం మితిమీరిపోయింది"
వాన్‌మూక్ ప్రకటన

ఆమ్‌స్టర్‌డం, నవంబర్ 7—

ఇండొనీసియాలో ఇదివరకు డచ్ లెఫ్టినెంట్ గవర్నర్ జనరల్‌గావున్న డాక్టర్ హ్యూబర్టస్ వాన్‌మూక్ బటేవియానుంచి తిరిగివస్తు నేడు స్కిపోల్ విమానాశ్రయం చేరుకున్నాడు.

డాక్టర్ వాన్‌మూక్ ఇటీవలనే తన లెఫ్టినెంట్ గవర్నర్‌పదవికి రాజీనామా ఇచ్చాడు.

ఇండొనీసియన్ సమస్యలో చాలామంది అనుభవ శూన్యులు జోక్యం కలిగించుకొంటున్నట్లు సింగపూర్‌లో చేసిన ప్రకటనను గురించి ప్రశ్నించగా తాను అన్నమాటలు సరిగా గుర్తు లేవనీ, సమస్యను గురించి కొత్తగా తెలియనివారు చాలామంది స్వదేశంలోను విదేశాలలోనుకూడా ముఖ్యంగా విదేశాలలో జోక్యం కలిగించుకొంటున్నట్లు అందరికీ స్పష్టపడుతూనే వుందనీ డాక్టర్ వాన్‌మూక్ అన్నాడు.

మద్రాస్, నవంబర్ 8—

ఇండియా దక్షిణ రంగం సేనాని లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్ర సింహ్‌జీ నేటిఉదయం విమానంలో చెన్నపురినుంచి బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

పర్షియన్ ప్రభుత్వం రాజీనామా
కొత్తప్రధాని నియోగానికి షా ప్రయత్నం

టెహరాన్, నవంబర్ 7—

పర్షియన్ ప్రధాని అబ్దుల్ హుస్సేన్ హాజిర్ తనమంత్రివర్గం రాజీనామాను నిన్నరాత్రి షాకు అందజేసినట్లు, పర్షియన్ పత్రికలు నేడు ప్రకటించినవి.

పార్లమెంటు ఈ సంవత్సరపు బడ్జెట్ నామోదించకపోవడంవల్ల ప్రభుత్వ నిర్వహణ దుర్ఘటమౌతున్నదనీ, కొంతమంది పార్లమెంటు సభ్యులు ప్రధాని మార్గంలో అనేక అవరోధాలు కల్పిస్తున్నారని పరిశీలకులు అన్నారు.

షా, పార్లమెంటు అధ్యక్షుని పిలిచి, కొత్తప్రధానిని సూచించమనగా అతడు ఇదివరకు మాస్కోలో పర్షియన్ రాయబారిగావున్న మాజీ ప్రధాని మహమ్మద్ సయ్యద్ మలాహూను, ఇదివరలో అజర్‌బైజాన్ గవర్నర్ జనరల్‌గా పనిచేసిన అలీ మాన్సూర్‌ను పేర్కొన్నాడని కొన్ని వార్తలు వెలువడినవి. కాని ఇవి ఇంకా ధ్రువపడలేదు

మూడురోజుల క్రితమే పార్లమెంటు వోటుద్వారా విశ్వాసం ప్రకటించిన హాజిర్ ప్రభుత్వంలో ఏర్పడ్డ విషమస్థితి. పెక్కుమందికి విస్మయం కలిగించింది.

(7 వ కాలం తరువాయి)

కోమిన్‌ఫారమ్‌తో ఏర్పడిన వివాదాన్నిగురించి ఎట్టి ప్రసక్తి రానివ్వలేదు.

బెర్లిన్ నగరంలోని సోవియెట్ ఆక్రమిత మండలంలోకూడా నేడు స్టేట్ ఆపెరాలో అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాలను జరిపారు.

బెర్లిన్‌లోగల పెద్ద నాటకశాల డైరెక్టర్ వుల్ఫ్‌గాంగ్ లాంహూఫ్ ఈసందర్భంలో, "నేడు మనం సమధికానందోత్సాహాలతో జరుపుకుంటున్నట్లుగానే మొత్తం బెర్లిన్ నగరం యావత్తూకూడా నోచలిస్తు విప్లవ విజయోత్సవదినాన్ని జరిపే శుభ సమయంకూడా అనతికాలంలోనే రాగల"దని ఉద్ఘాటించాడు.

31 వ రష్యన్ అక్టోబర్ విప్లవవార్షికోత్సవాల సందర్భంలో ఢిల్లీలోని సోవియెట్ రాయబారి నేడు తిరువాన్కూరు భవనంలో విందుచేశారు. ఈవిందుకు ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారి, ప్రధాని పండిట్ నెహ్రూ ప్రభృతులు హాజరైనారు.

రష్యన్ విప్లవ వార్షికోత్సవం
ఎట్టి ఆపత్తునైనా ఎదుర్కొనడానికి రెడ్ ఆర్మీ సర్వదా సర్వసన్నద్ధమై వుండాలని మార్షల్ టిమోషెంకో ఉద్బోధ

మాస్కో, నవంబర్ 7—

గత ప్రపంచ మహాయుద్ధంలో రష్యన్ కమాండర్‌గా పనిచేసిన మార్షల్ సెమ్యోన్ టిమోషెంకో రష్యా విప్లవవార్షికోత్సవాల సందర్భంలో నేడు మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో జరిగిన సైనిక విన్యాసాలలో సైనిక వందనం స్వీకరిస్తూ, "శాంతియుతమైన నిర్మాణాత్మక కృషిలో నిమగ్నమైవున్న సోవియెట్ యూనియన్ ప్రజాస్వామిక సూత్రానుగుణంగా ప్రపంచంలో శాశ్వత శాంతిని సాధించడానికి నేడు దీక్షతో తన కృషిని కొనసాగిస్తున్నద"ని ఉద్ఘాటించాడు.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"మన ప్రభుత్వం అవలంబిస్తున్న శాంతియుత విధానానికి ఆంగ్లో-అమెరికన్ యుద్ధ ప్రేరేపకుల ప్రతిఘటన తీవ్రమౌతున్నది.

"అయితే శాంతిని కాంక్షించే సాంఘిక శక్తులు క్రమంగా సర్వత్రా నానాటికి ప్రబలతరము లౌతున్నందున అవి మరొక యుద్ధ ప్రమాదాన్ని రానీయవు. కనుక, ఈ యుద్ధ ప్రేరేపకుల విధానం విఫలం కాక తప్పదు.

"శాంతిని కామించే వారందరు కూడా యుద్ధ ప్రచారకులను తీవ్రంగా ప్రతిఘటించవలసిన ఆగత్యాన్ని పూర్తిగా గుర్తిస్తున్నారు. వీరందరు కూడా శాంతిభద్రతలకు, తమ స్వాతంత్ర్య సుస్థిరత్వానికి సోవియెట్ యూనియన్ పెద్ద అండయై నిలువగలదని సహజంగా విశ్వసిస్తున్నారుకూడా.

"మన సాయుధ సైనికబలాలు సోవియెట్ యూనియన్ ప్రజల నిర్మాణాత్మక కృషికి భంగం కలుగకుండా పరిరక్షించగలవు.

"సోవియెట్ సైన్యం తన విధ్యుక్త ధర్మాలను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎప్పుడు అవసరమైతే అప్పుడు సైనిక చర్యలలో పాల్గొనడానికి సర్వదా సర్వసన్నద్ధమై వుండవలసివున్నది."

రెడ్ స్క్వేర్‌లో జరిగిన ఈ సైనిక విన్యాసాలకు మార్షల్ స్టాలిన్ హాజరుకాలేదు. కాని, ఆయన కుమారుడు మేజర్ – జనరల్ వాస్సిలీ స్టాలిన్ బాంబర్ విమాన విన్యాసాలలో పాల్గొన్నాడు.

రెడ్ స్క్వేర్‌లో టాంకు దళాలు, భారీ ఫిరంగి దళాలు ఊరేగుతూ వెళ్లినప్పుడు వాద్యసమ్మేళనం యుద్ధగీతాలను వాయించింది.

మాస్కోనగర రక్షక సైనికదళాలు ముందు నడువగా, వాటి వెనుక సోవియెట్ కార్మికులు అగ్రశ్రేణి నేతస్టాలిన్ చిత్రపటాన్ని పట్టుకొనగా, బారులు తీరి ఊరేగారు.

సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మొలటావ్, రక్షణశాఖామంత్రి మార్షల్ నికోలై బుల్గానిన్, నిర్మాణశాఖామంత్రి ముష్యూర్ లాజర్ కగనోవిచ్, సోవియెట్ మంత్రివర్గపు ఉపాధ్యక్షులు ముగ్గురు-మార్షల్ మైకెల్ బూడెన్నీ, మార్షల్ క్లెమెంట్ వొరోషిలావ్, ముష్యూర్ జార్జీ మలెంకోవ్‌లు-ప్రభృతులు లెనిన్ సమాధి సమీపంలోగల వేదికపైనుంచి ఈ విన్యాసాలను సందర్శించారు.

బ్రిటిష్ రాయబారి సర్ మారిస్ పీటర్‌సన్ అస్వస్థుడై వున్నందున ఆయన స్థానే మాస్కోలోని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ జియోఫ్రే హారిసన్ ఈ విన్యాసాలకు హాజరైనారు. డెన్మార్క్, నార్వే, స్వీడన్, ఆస్ట్రేలియా, న్యూజిలండ్, ఇండియా రాయబారులుకూడా హాజరైనారు.

విదేశనాయకుల సందేశాలు

31 వ రష్యన్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంలో చైనా అధ్యక్షుడు జనరలిజ్మో చాంగ్-కై-షేక్ తన ప్రభుత్వం తరఫున, ప్రజల తరఫున సోవియెట్ యూనియన్ ప్రభుత్వానికి ప్రజలకు హృదయ పూర్వకమైన అభినందన సందేశాన్ని పంపిందాడని 'టాస్' ప్రకటించింది.

చెకోస్లొవాకియా అధ్యక్షుడు క్లెమెంట్ గోట్వాల్డ్, ఫిన్‌లెండ్ అధ్యక్షుడు జూహో పస్సికివి, పోలెండ్ అధ్యక్షుడు బోలెస్లావ్ బీరూట్ ప్రభృతులుకూడా అభినందన సందేశాలను పంపించారు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, పోలెండ్ ప్రధాని జోసఫ్ సైరాంకీవిజ్, చెక్ ప్రధాని అంటన్ జపోటోక్కి, ఉత్తర కొరియా ప్రధాని కిమ్ ఇల్ సెన్ మార్షల్‌స్టాలిన్‌కు ప్రత్యేకంగా అభినందన సందేశాలను పంపించారు.

యూగోస్లావియాలో

బెల్‌గ్రేడ్, నవంబర్ 7—

యూగోస్లావియా కమ్యూనిస్టులుకూడా నేడిక్కడ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాలను జరిపారు. ఈ సందర్భంలో వీరు యూగోస్లావియాకు

(మిగతా 6 వ కాలంలో)

మద్రాసు రాష్ట్రీయ తుమ్మల సీతారామబ్రహ్మము మెమోరియల్

చెడుగుడు పోటీ పందెములు

గాలివాన మూలముగ వాయిదా వేయబడిన పై-చెడుగుడు పోటీ పందెములు తప్పక 10-11-48 నుండి మొదలుపెట్టబడి జరుపబడును.

చెరుకూరి రాధాకృష్ణమూర్తి,
కార్యదర్శి
గుడివాడ.

వితంతు వివాహము

ఉయ్యూరుగ్రామ వాస్తవ్యులు శ్రీ పిన్నమనేని మాధవరావు, ఆమీ గొర్రెపల్లి వాస్తవ్యురాలు శ్రీమతి సుశీలాదేవిగార్లకు 5-11-48 తేది రాత్రి 8 గంటలకు ఏలూరులో డాక్టర్ శ్రీ ముల్పూరి రంగయ్యగారి యాజమాన్యమున వివాహము జరిగినది.

ప్రకటన

యీ గుడివాడలో కొంతమంది మిల్లువారు నేను కమ్యూనిస్టునని చెడుగా ప్రాపగాండా చేయుచున్నారు. నేను కాంగ్రెస్ సింపతీ గలవాడను. నాకు, కమ్యూనిస్టుపార్టీకి యెంతమాత్రము సంబంధము లేదు అని యిందుమూలముగా తెలియపర్చుకోవడమైనది.

గుడివాడ, ఇట్లు,
8-11-48. (సం) కోసూరి సుబ్బారావు వ్రాలు.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

మైలాపూరులో వడగూర్ సెల్వవినాయగర్ కోయిల్ వీధిని రోకియప్పమొదలివీధిని వెడల్పు చేయుటకు నిమిత్తం మైలాపూరు కాన్స్క్రిప్ట్ శాలెజ ఏరియా టౌన్ ప్లానింగ్ స్కీము క్రింద మద్రాసు కార్పొరేషన్ వారు తీసుకున్న ప్రాంతంలో ఆర్. ఎస్. నంబర్లు 1769/2 1766/4, 1766/1, 1765/1, 1745/2, 1818/8, 1818/12, 18 14 మరియు 1817/7 లోని మైలాపూరులోగల నిర్మాణాలను పడగొట్టడానికి హక్కు మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుచే ఆ ప్రదేశంలో 1948 నవంబర్ 19 వ తేదీ ఉదయం 9 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడుతుంది.

ఈ అమ్మకం అమ్మకపు షరతులకు బద్ధులకు లోబడి జరుగుతుంది. దీని కాపీని రిపన్ బిల్డింగ్స్‌లో కార్యాలయం పనిచేయు వేళలలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ నుంచి గాని, 44 వ డివిజన్ రోడ్ అండ్ బిల్డింగ్ ఓవర్సీర్ కార్యాలయంనుంచిగాని పొందవచ్చును.

వేలం అమ్మకం స్థిరపడినట్లు అధికారులు తెలియజేసిన తేదీ లగాయతు పదిహేను రోజులలోపున, ఆ ప్రదేశంలోగల నిర్మాణాలను నేలమట్టానికి పడగొట్టి, ఆ ప్రదేశాన్ని శుభ్రపరచాలి.

రిపన్ బిల్డింగ్స్, పి. నరసింహం,
5-11-1948. కమిషనర్.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

ఈ క్రింది పనుల సందర్భంలో వంపే సీల్డ్ టెండర్లను 17-11-1948 వ మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనర్ స్వీకరిస్తారు: (1) అనేక సైజుల సి. ఐ. మెటల్‌ను పల్లవరంలోని కార్పొరేషన్ క్వారీనుంచి నగరంలో రోడ్డుపనులు జరుగుతున్న భాగాలకు బండ్లలో తీసుకువెళ్లడం, మరియు (2) రోడ్డు మరమ్మతు పనులకు లాటిరైట్, రెడ్‌హిల్స్ గ్రేవెల్ సరఫరా, (3) కాపిటల్ రోడ్ వర్క్స్ నిమిత్తం అనేక సైజులలో సి. ఐ. మెటల్ సరఫరా, (4) కాపిటల్ రోడ్ వర్క్స్‌కు గ్రేవెల్ సరఫరా, (5) స్పర్‌టాంక్ రోడ్డులోని సెంట్రల్ అస్ఫాల్ట్ ప్లాంట్‌కు 1/2", 3/4" సి. ఐ. మెటల్ సరఫరా. కాంట్రాక్టు కాలపరిమితి 31-3-1949 వరకు వుంటుంది. 1, 2 అంశాలవిషయంలో ప్రతి ఐటెంకి వేర్వేరుగా టెండర్లు పంపాలి. ప్రతి కాంట్రాక్టుకు టెండర్ ఫారములను అందుకు అవసరమైన స్పెసిఫికేషన్లతో అగ్రిమెంటు వగయిరాలతో సెట్టు ఒకటికి రు. 3/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీర్ కార్యాలయంలో చెల్లించి పొందవచ్చును. ప్రతి అంశం విషయంలోను చెల్లించవలసిన టెండరు డిపాజిట్టు ఈ క్రింద సూచించబడినది:

	టెండర్ డిపాజిట్టు మొత్తం
నం. 1 అంశం ప్రతి ఐటెంకి	రు. 300
నం. 2 అంశం ప్రతి ఐటెంకి	400
నం. 3 అంశం నగరం మొత్తానికి	4,000
నం. 4 అంశం నగరం మొత్తానికి	300
నం. 5 అంశం నగరం మొత్తానికి	1,400

ప్రతి అంశం ఎదుటను సూచించిన సొమ్మును షెడ్యూల్డ్ డిపాజిట్టుగా రిజర్వు బ్యాంకు డిపార్టుమెంటులో చెల్లించి, వారిచ్చిన రశీదును ప్రతి టెండరుతోను జేర్చి పంపాలి.

రిపన్ బిల్డింగ్స్, పి. నరసింహం,
8-11-1948. కమిషనర్.

ఆంధ్రదేశంలో
12 దుక్కుల వర్షం

మద్రాసు, నవంబర్ 8—

బంగాళాఖాతంలో ఉద్భవించిన తుపాను వాయవ్యదిశగా సర్కార్ జిల్లాలపైకి నడచినప్పటికి దాని ఉధృతం పూర్తిగా తగ్గిపోయింది. అయినప్పటికి మద్రాసునుంచి శ్రీరంగపట్నంవరకు జోరుగా నేడు వర్షం కురిసింది. నెల్లూరు, బందరు, కాకినాడలవద్ద దాదాపు 12 దుక్కులదాకా వర్షం కురిసింది.

రాయలసీమ సహితంగా ఆంధ్రదేశ మంతటా రేపు పొద్దుంతవరకు వర్షం బాగా కురవవచ్చునని వాతావరణ శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 9, మంగళవారం

పొత్తు దేనికి?

నేడు ఆసియాఖండం పక్షాన—ప్రాచ్య జాతి పక్షాన—మాట్లాడ గలిగింది ఒక్క స్వతంత్ర భారత దేశమే.

కేవలం ఆసియా ఖండానికి మాత్రమే కాక—ప్రాచ్య జాతికి మాత్రమే కాక—శ్వేతేతర జాతుల వారికి నాయకత్వం వహించవలసింది కూడా స్వతంత్ర భారతదేశమే.

ఈ నాయకత్వం కోసం ఇండియా తాపత్రయపడ నవసరం లేదు. నిజానికి అది ఇందుకోసం తాపత్రయం చూపడం లేదు కూడా. అయినా, ప్రపంచ పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఈ బాధ్యత ఇండియా స్వీకరించక తప్పదు; ఈ గౌరవం దానికే సంక్రమించక తప్పదు.

ప్రాచ్యజాతి మహాసభ ప్రథమ సమావేశాన్ని ఢిల్లీలో జరపదగుననే సూచన ఇండియానుంచి రాలేదు; ఆ సూచనను బర్మా చేసింది.

ఇండొనీసియా సమస్యలో ఇండియా తానై జోక్యాన్ని పెట్టుకోలేదు; ఆ జోక్యాన్ని ఇండొనీసియా కోరింది.

ఈ విధంగా ఆసియా రాజ్యాలే కాకుండా, ఆఫ్రికా, అమెరికాలలోని శ్వేతేతర జాతులు సయితం ఇండియా నాయకత్వంకోసం, దాని నైతిక సహాయం కోసం ఎదురుచూస్తున్నవి.

ఇన్ని దేశాలు—ఇన్ని జాతులు—ఇండియాపై ఇంతగా ఆశ పెట్టుకొని వుండగా; బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధం పెట్టుకొనడం తగునా?

ఇండియాలో పాదం పెట్టక ముందు—ఇండియా దోపిడి ప్రారంభం కాక ముందు—బ్రిటన్ ప్రపంచ రంగంలో ప్రాధాన్యంగల రాజ్యం కాదు. అప్పటికి యూరప్‌లోనే దానికి ప్రాబల్యం తక్కువ.

తాను మహోచ్ఛస్థితి నందుకొనడానికి ఇండియా అశేషంగా తోడ్పడి నందున, ఇక ముందుకూడా ఏదో ఒక విధంగా ఇండియాతో పొత్తు మిగుల్చుకోవాలని బ్రిటన్ తాపత్రయపడడంలో అబ్బురం లేదుకదా?

ఇందు నిమిత్తం అది "బ్రిటిష్ కామన్‌వెల్త్" ను ఇక మీదట "కామన్‌వెల్త్" అని మాత్రమే వ్యవహరించడానికి సమ్మతి చూపడంలో వింతలేదు.

ఇందు నిమిత్తం బ్రిటిష్ రాజు ఆధిపత్యాన్ని లాంఛనప్రాయంగానైనా గుర్తించనొల్లని ప్రజాస్వామిక రాజ్యాలు సయితం కామన్‌వెల్త్‌లో భాగస్వామ్యం వహించవచ్చునని అది చెప్పడంలో విడ్డూరం లేదు.

ఇందు నిమిత్తం ఇండియా పౌరులకు కామన్‌వెల్త్ పౌరసత్వం సయితం లభించగలదని అది ఆశ చూపడం ఆశ్చర్యం కాదు.

కాని, ఇది [illegible] మనం భ్రమపడితే ప్రాచ్యఖండ [illegible] కీర్తిని మనం కోల్పోవడమే కాదా? శ్వేతేతరజాతులకు ఆశాభంగాన్ని కలిగించి, వారి భక్తి ప్రేమలను కోల్పోవడమే కాదా?

బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో మనం పొత్తు పెట్టుకున్ననాడు బ్రిటన్ వలెనే కలోనియల్ రాజ్యాలైన ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్, స్పెయిన్‌లతో మనకు పొత్తు కలదనే అనుమానం నేటి పీడిత ప్రపంచ ప్రజాకోటికి కలగదా?

పైగా, మనలను హీనంగా చూచే దక్షిణాఫ్రికాతో, కెనడాతో, ఆస్ట్రేలియాతో, న్యూజిలాండ్‌తో కలిసి, మనం "కామన్‌వెల్త్ యూనియన్" గా ఏర్పడ్డమా?

పండిట్ నెహ్రూ లండన్‌నుంచి ఏమి సూచనలను తెచ్చాడో విస్పష్టంగా మన కింతను తెలియదు. కాని, ఆయన తెచ్చిన సూచనలను గురించి వస్తున్న వార్తలు నిజమైనవైతే, ఇండియా ప్రధాని సౌమ్యస్వభావాన్ని, ఉదారబుద్ధిని ఆధారంగా చేసుకుని, బ్రిటిష్ రాజనీతిజ్ఞత ఘన విజయాన్ని సాధించిందనే చెప్పక తప్పదు.

కమ్యూనిస్టులతో రాజీ కల్ల

కడకంట యుద్ధం తప్పదని చాంగ్ ప్రకటన

నాన్‌కింగ్, నవంబర్ 8—

"కమ్యూనిస్టులతో కడకంట పోరాడితీరుతాము. రాజీమాట పలికే దానికి అవకాశంలేదుకూడా" అని జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ నేడు క్యుమింగ్‌టాంగ్‌పార్టీ సమావేశంలో అన్నాడు.

తూర్పు హూపేలో మూడు కమ్యూనిస్టుసేనల విజృంభణ

టీన్‌స్టిన్, నవంబర్ 8—

మంచూరియానుంచి చైనా కుడ్యప్రాకారముల మీదుగా రెండు కమ్యూనిస్టుసేనలు నేడు తూర్పు హూపేకి చొరబడుతున్నవి.

ఒక సైన్యంలో 20,000 మంది, మరొక సైన్యంలో 15,000 మంది కమ్యూనిస్టులు కలరు.

మరొక సైన్యం పీపింగ్ ముక్‌డెన్ రైలుమార్గం మీదుగా పురోగమిస్తూ చాంగ్లికి ఉత్తరంగావున్న పుటింగ్‌ను చేరుకున్నాయి.

ప్రభుత్వపక్షానికి చెందిన 62 వ సైన్యంలో ఇంకా మిగిలిన సైనికులు కమ్యూనిస్టులను ఎదుర్కొనడానికి చాంగ్లిదగ్గర కేంద్రీకరింపబడుతున్నారని మంచూరియానుంచి వస్తున్న చైనీస్ శరణార్థులు తెలుపుతున్నారు.

షాంగైలో రేషనింగ్

షాంగైలో రేషనింగ్ అమలు జరపడానికి తొలిసారిగా జనాభాలెక్కలు తీసుకొనబడగలవని, పౌరులంతా ఇళ్లదగ్గర వుండవలసిందనీ హెచ్చరిస్తూ నేడు విమానాలు కరపత్రాలను వెదజల్లాయి.

బందర్, నవంబర్ 8—

బందరు పట్టణంలో నేటి వుదయంనుంచి కుంభవృష్టి కురుస్తున్నదీ, పది దుక్కుల వర్షం కురిసినట్లు రికార్డు చేయబడింది.

పట్టణంలోని ముఖ్యవీధులు, పల్లపుప్రాంతాలు మోకాలిలోతున నీటిలో మునిగిపోయినవి. వర్షం తగ్గే సూచనలు యింకా కనబడ్డంలేదు.

1 వ పేజీ తరువాయి

"గాంధీ హంతకుడను నేనే"

సభ వృద్ధ నాయకులకు నాకుగాని దేశంలో గాంధీజీ ప్రచారాన్ని, విదేశాలలో ముస్లింలీగ్ ప్రచారాన్ని నిరోధించాలని నా వలెనే అభిప్రాయపడుతున్న హిందూ యువకులకుగాని నాయకత్వం వహించగల శక్తిసామర్థ్యాలు వారికి లేవని నాకు జ్ఞానోదయం కలిగించిన అనేక సంఘటనలలో రెండింటిని మాత్రం వివరిస్తాను.

1946 లోనో, లేక ఆ ప్రాంతంలోనో సుహ్రవర్దీ ప్రభుత్వంవారి ఆధ్వర్యాన నవఖాలీలో హిందువులపై ముస్లిములు జరిపిన అత్యాచారాలను తలచుకోగానే మా రక్తం ఉడికిపోయింది. అట్టి సుహ్రవర్దీనే గాంధీజీ వెనుక వేసుకువచ్చి, ఆయనను ప్రార్థన సమావేశాలలో కూడా "షహీద్ సాహెబ్" "మహాత్యాగి" అని వర్ణించినప్పుడు మాకు కలిగిన లజ్జావమానాలకు మేరలేదు. అంతేకాక, గాంధీజీ ఢిల్లీకి వచ్చిన మీదట కూడా హరిజనవాడలో ఒక హిందూ దేవాలయంలో ప్రార్థన సమావేశాలు జరుపుతూ, హిందూ భక్తుల అసమ్మతినికూడా లెక్కచేయక, దేవాలయంలోనే ప్రార్థనలో ఒక భాగంగా కొరాన్ పఠన సాగాలని పట్టుదల వహించాడు. ముస్లిములు తీవ్రంగా ప్రతిఘటించగా, ఆయన మశీదులో భగవద్గీతా పఠనకు సాహసించలేకపోయాడు. అలా చేస్తే ముస్లిములలో ఎంతటి తిరుగుబాటు బయలుదేరుతుందో ఆయనకు తెలుసు. అట్టిది హిందువులు సహనభావం కలవారు గనుక గాంధీజీ, వారి మనోభావాలను సులభంగా కాలదన్నగలిగాడు.

ఈ విషయంలో గాంధీజీకిగల అపోహను తొలగించి హిందువుల ఆత్మగౌరవాన్ని ఎవరైనా అవమానించబోతే, వారుకూడా ఉద్రిక్తులౌతారని గాంధీకి నేను విశదపర్చడానికి దృఢ సంకల్పం ఏర్పరుచుకున్నాను.

మా నిర్ణయం

ఇలాంటి ప్రార్థనలు జరపడం గాంధీజీకి అసాధ్యమై పోయేటట్లుగా ఢిల్లీలో ఆయన జరిపే సభలలో జరుపగా కొన్ని ప్రదర్శనాలు చెయ్యాలని, నేనూ, ఆప్టే నిశ్చయించుకున్నాము.

గాంధీజీని, షహీద్ సుహ్రవర్దీని నిరసిస్తూ చాలమంది శరణార్థులతో ఆప్టే, ఢిల్లీలో ఒక పెద్ద ఊరేగింపును ప్రారంభించి, భంగీవాడలో జరుగుతున్న గాంధీజీ ప్రార్థన సభలోనికి చొచ్చుకుపోయారు ఆసమయంలో ఎలాంటి దౌర్జన్యాన్ని ఉపయోగించాలనే బుద్ధి మాకు ఏకోశానా లేకపోయినా, ఈ నిరసన ఆటహాసం అంతా చూచి, గాంధీజీ తెలివిగా లోపలికివెళ్ళిపోయి ముఖంచాటువేశారు.

సావర్కార్ వైఖరి

కాని, ఈ ప్రదర్శన వార్త అంతా పత్రికలలో చదివినతరువాత వీర సావర్కార్, మా ఉద్దేశాన్ని హర్షించడానికి బదులుగా నన్ను పిలిచి—ఈ ప్రదర్శన శాంతియుతంగానే జరిగినప్పటికీ—ఇలాంటి అరాజక చర్యలకు పూనుకుంటున్నందుకు, రహస్యంగా చీవాట్లు పెట్టాడు. అప్పుడు ఆయన ఇలా అన్నాడు:

"కాంగ్రెసు వాదులు మీ పార్టీ సభలను చెదరగొట్టడానికి, ఎన్నికల కేంద్రాలను భగ్నం చెయ్యడానికి దౌర్జన్యం చేస్తే నేను ఎలాగ ఆదౌర్జన్యాన్ని నిరసిస్తానో, అలాగే హిందూ సంఘటన వాదుల ప్రజా పీడాకరమైన ప్రవర్తనను కూడా ఖండించవలసి వున్నది. ఒకవేళ గాంధీజీ, తన ప్రార్థన సభలలో హిందువులకు వ్యతిరేకంగా బోధిస్తుంటే, మీరు మీ పార్టీ మీటింగులుపెట్టి ఆయన ఉపదేశాలను ఖండించండి. మనలో ఎన్ని పార్టీలున్నా, అందరూ తమ ప్రచారాన్ని శాంతియుతంగా శాసన బద్ధంగా కొనసాగించవలసి వున్నది.

ఆ తరువాత చెప్పదగిన మరొక సంఘటన ఇండియాను విభజించడానికి నిశ్చయించినప్పుడు జరిగింది.

పాకిస్తాన్ వినా మిగిలిన భారతదేశం అంతనీ పరిపాలించే ప్రముఖ రాజకీయపక్షం కాంగ్రెసే కనుక, ఈ కొత్త ప్రభుత్వంపట్ల హిందూ మహాసభ ఎట్టి వైఖరిని అవలంబించవలెనో, హిందూ మహాసభలో ఒకవర్గంవారు తెలుసుకోగోరినారు.

"స్వతంత్ర భారత వ్యవహారాలను నిర్వహించడానికి ఏర్పరపబడే భారతీయుల ప్రభుత్వాన్ని కాంగ్రెసుపార్టీల ప్రభుత్వంగా పరిగణించరాదని, వీరసావర్కార్ వంటి, హిందూమహాసభ అగ్రనాయకులు స్పష్టంచేశారు. పాకిస్తాన్ ఏర్పడినందుకు మనం ఎంత నిరసిస్తున్నా, స్వాతంత్ర్య భారత నూతన ప్రభుత్వంపట్ల భక్తివిశ్వాసాలు కలిగివుండి, దానిని మనస్ఫూర్తిగా బలపరచడమే భవిష్యత్తులో మన ఆశయంగా వుండాలి ఇది ఒక్కటే మనం కొత్తగా సంపాదించుకొన్న స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవడానికి మార్గం ఇండియా ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి మనం ప్రయత్నించదామంటే, దేశంలో అంతర్యుద్ధం చెలరేగుతుంది, అందువల్ల ఇండియా అంతటినీ పాకిస్తాన్‌గా మార్చివేసే తమ దుష్ప్రయత్నంలో ముస్లిములు కృతకృత్యులు కాగలరు" అని కూడా వారు సలహా చెప్పారు.

"ఇది వినగానే భవిష్యత్తులో అనుసరించవలసిన కార్యక్రమాన్నిగురించి, ఇతర విధానాలను గురించి సావర్కార్ సలహాలను తీసుకోరాదని, వీరసావర్కార్ నాయకత్వానికి స్వస్తి చెప్పవలసిన తరుణం వచ్చినదని, ఇక మన ఆలోచనలకు, ఆయనకు సంబంధంలేకుండా చెయ్యాలని, నేను లోలోపల అనుకున్నాను."

గోడ్సే అంగీకృతి

ఈ సంగతిని అంగీకరిస్తూ, గోడ్సే ఇలా అన్నాడు:

"మూడు, నాలుగు వందలమంది జనుల సమక్షంలో ఎట్టఎదుట గాంధీజీమీద నేను తుపాకి కాల్పులు కాల్చానన్నమాట నిజమే ఆ తరువాత నేను పారిపోవడానికి ప్రయత్నించలేదు. నిజానికి పారిపోవాలనే ఉద్దేశ్యమే నాకులేదు. నన్ను నేను కాల్చుకోవడానికి ప్రయత్నించలేదు. ఎందుకంటే నా మనస్సులోవున్న ఊహలన్నింటిని కోర్టులో బహిరంగంగా ప్రకటించదలచుకోవడమే."

ఇప్పుడు నాపై మోపబడిన నేరాలు న్యాయసమ్మతమైనవికావు. ఇతర కేసులతో వీటిని ముడిపెట్టారు అసలు. 1948 జనవరి 20 వ తేదీ సంఘటనను గురించి ఒకటి, 1948 జనవరి 30 వ తేదీ సంఘటనను గురించి మరొకటి, రెండు విచారణలు ప్రత్యేకంగా జరుగవలసివున్నది కాని ఈ రెండింటినికలిపి ఒకే విచారణ జరుపడంవల్ల మొత్తం విచారణ అంతా చెల్లనేరదు.

"బాంబు ప్రయోగానికి, హత్యకు సంబంధం లేదు"

పైన చెప్పిన విషయాలకు భంగంలేకుండా నామీద చేయబడిన అనేక నేరారోపణలకు కూడా ఈ కింది సంజాయిషీని చెప్పదలచాను:

"ముద్దాయిలుగా వున్నవారు ఎవరికివారు, వేరువేరుగాను, సమష్టిగాను అనేకదోషాలు చేశారని చార్జిషీటులో పేర్కొనబడింది"

"ఒకే ఆశయంతో, ఒకే ఆదర్శసిద్ధికి జనవరి 21 వ తేదీనుండి కొన్ని సంఘటనలు జరిగినవని, వాటన్ని ఫలితం జనవరి 30 వ తేదీకి గాంధీజీ హత్య అని ప్రాసిక్యూషన్‌వారు అభిప్రాయపడుతున్నట్లు వారి ఛార్జి షీటునుబట్టి తెలుస్తున్నది ఈ విషయాన్ని గురించి కూడా నేను స్పష్టపరచదలచాను జనవరి 20 వ తేదీవరకు జరిగిన సంఘటనలకు, ఆ తరువాతను జనవరి 30 నాడు జరిగిన సంఘటనలకు ఏ మాత్రం సంబంధంలేదు. వీనిలో ఒకదానికొకటి ఏమీ సంబంధంలేదు."

"నేరారోపణలలో మొట్టమొదటిది మేమంతా గాంధీజీ హత్యకు కుట్రచేశామని. ఈ విషయాన్ని గురించికూడా ముందుగా నేను వివరించదలచాను. చార్జిషీటులో పేర్కొనబడినట్లు మాలో మేము ఏవిధంగాను ఏపనిచేయడానికికూడా కుట్ర చేయలేదు. నేను చేసినట్లుగా పేర్కొనబడిన నేరాలలో ఇతర ముద్దాయిల సహాయాన్నికూడా నేను పొందలేదని వివరింపదలచాను.

"కేసును గురించి ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన దానిని బట్టిచూస్తే కుట్రజరిగిందనే ఋజువుగాని విచారణగాని ఏ విధంగాను జరగలేదు. కుట్ర జరిగిందని సాక్ష్యం చెప్పింది. దిగంబర రామచంద్ర బాడ్గే ఒక్కడే. ఈ సాక్షిని ఏవిధంగా నమ్మడానికి వీలులేదు, అతని సాక్ష్యాన్నిగురించి నా ప్లీడర్ కోర్టువారికి వివరంగా చెప్పగలడు.

"లైసెన్సు లేకుండా ఆయుధాలు, మందుగుండు సేకరణ, జనవరి 20 వ తేదీన వాటి రవాణా, దానికి దోహదాన్నిగురించి ఆరోపణలను కూడా నేను అంగీకరించడంలేదు. నేను స్వయంగా ఆయుధాలనుగాని, మందు గుండునుగాని సేకరించలేదు అవి ఎన్నడు నాదగ్గర లేవు. జనవరి 20 వ తేదీకి ముందుగాని, ఆ తరువాతగాని లేక మరెప్పుడుగాని నేను వీటి సేకరణకు, రవాణాకు దోహదం ఇవ్వలేదు. కనక ఇండియన్ ఆయుధాలచట్టం, మందుగుండుల శాసనాలను నేను అతిక్రమించలేదు, ఈశాసనాల ప్రకారం శిక్షార్హమైన పనులు ఏవీ నేను చేయలేదు."

"దానికి సంబంధించినంతవరకు ప్రధాన సాక్షి బాడ్గే. అయితే ఇతని సాక్ష్యం నమ్మడానికి వీలు లేదని ఇదివరకే చెప్పాను. నాతో బాడ్గేకు పరిచయం వుంది. కాని కొన్ని సంవత్సరాలనుంచి నేను ఆయన ఇంటికి వెళ్ళడంగాని, అతను మా ఇంటికి రావడంగాని జరగడంలేదు.

జనవరి పదవ తేదీన ఆప్టేతో కలిసి హిందూ రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళానని బాడ్గే చెప్పిన విషయం సర్వఅబద్ధం. ఆరోజున హిందూరాష్ట్ర ఆఫీసులోనే కాదు మరెక్కడ బాడ్గే నన్ను చూడలేదు. అంతేకాదు. గన్‌కాటన్ స్లాబ్, హేండ్ గ్రెనేడులను గురించి నాముందు ఆప్టే-బాడ్గేలు మాట్లాడుకోలేదని కూడా కోర్టువారికి విన్నవిస్తున్నాను అవి బొంబాయిలో మాకు ఇవ్వడానికి అంగీకరించానని బాడ్గే చెప్పిన విషయం కూడా నేను నిరాకరిస్తున్నాను. నన్ను బయటకు రమ్మని ఆప్టే చెప్పాడని, మందుగుండును గురించి మేము ఇద్దరం అప్పుడు సంప్రదించుకొన్నామని, బాడ్గే చెప్పిన విషయాన్నికూడా నేను అంగీకరించను."

"నేను ఢిల్లీలో వుండగా నాదగ్గరగాని, నా అజమాయిషీకిందగాని పిస్టోలు వున్నదని ఛార్జిషీటులో పేర్కొనబడిన విధంగా జనవరి 20 వ తేదీని ఇతర ముద్దాయిలనుకూడా ఆయుధాలు, మందుగుండు దగ్గరవుంచుకోవలసిందని ప్రోత్సహించినట్లు జరిగిన ఆరోపణనుకూడా నేను నిరాకరిస్తున్నాను."

"ఈ విషయాన్ని గురించికూడా బాడ్గే సాక్ష్యాన్ని ప్రాసిక్యూషన్ ఆధారంగా తీసుకున్నది. తన దావుతప్పించుకోడానికి లేదా తనను విడుదల చెయ్యాలనే వాగ్దానం పొంది బాడ్గే ఇలాంటి తప్పుడు సాక్ష్యాన్ని చెప్పి విడుదల కాబడ్డాడు.

"బిర్లా భవనందగ్గర బాంబు ప్రయోగానికి నేను స్వయంగాగాని, ఇతరులతో కలిసికాని మదన్‌లాల్‌ను ప్రోత్సహించలేదు. దాన్ని ఋజువుచేయగలిగిన సాక్ష్యంకూడా లేదు. ఏదైనా సాక్ష్యం వున్నా బాంబుప్రయోగంతో నాకువున్న సంబంధాన్ని ధృవపరచలేక పోయింది."

"గాంధీజీ హత్యకు జరిగిన ప్రోద్బలానికి సంబంధించిన ఆరోపణనుకూడా నేను వ్యతిరేకిస్తున్నాను ప్రత్యక్షంగాగాని పరోక్షంగాని మదన్‌లాల్‌తోను ఇతరులతోను నాకు ఎటువంటి సంబంధంలేదు దాన్ని ఋజువుచేయగలిగిన సాక్ష్యంకూడా కోర్టులో చెప్పించబడలేదు

"నారాయణ ఆప్టేతో కలిసి లైసెన్సు లేని పిస్టోలునుగాని మందుగుండునుగాని నేను రవాణా చేయలేదు. పిస్టోలు సేకరణకు డాక్టర్ పర్చూరే, ఆప్టేలు కలిసి సమష్టిగా ప్రయత్నించి సేకరించారన్న విషయాన్ని కూడా నేను అంగీకరించను. ఈ విషయంలో ప్రాసిక్యూషన్ వారు తెచ్చిన సాక్ష్యంకూడా నమ్మదగినదికాదు."

ఢిల్లీప్రయాణం

ఢిల్లీకి తాను ఎందుకు, ఎలా రావలసివచ్చిందో వివరిస్తూ గోడ్సే తనవాఙ్మూలంలో ఇలా చెప్పాడు

"గాంధీజీ అభిప్రాయాలకు వ్యతిరేక వాదనను బలపరుస్తానని నేను ఎన్నడూ రహస్యంగా వ్యవహరించలేదు గాంధీజీ బోధిస్తున్న సంపూర్ణ అహింసామార్గం వలన హిందూసమాజం అంతరించిపోతుందని ఇతరవర్గాలు, అందులోను ముస్లింల దుర్మార్గులను ఎదుర్కొనలేని విస్పష్టతతో వుంది పోతుందని నా దృఢాభిప్రాయం. కనుకనే నేనుకూడా రాజకీయాలలో ప్రవేశించి నాఅభిప్రాయాలతో కొందరికి చెప్పాలని అభిప్రాయపడ్డాను. ఈ విషయంలో నేను, ఆప్టే, ప్రధానపాత్రవహించి, దానికి కావలసిన ప్రచారానికిగాను "అగ్రణి" దినపత్రికను ప్రారంభించాం. అయితే ఈసందర్భంలోనే మరొక ముఖ్యవిషయాన్నికూడా వివరించదలచాను. గాంధీజీ అహింసా బోధనలను గాకుండా, హిందూ సమాజానికి వ్యతిరేకంగాను, ముస్లింలపట్ల పాక్షికరంగా ఆయన చేస్తున్న బోధనలను ముఖ్యంగా నేను నా అనుచరులు వ్యతిరేకిస్తూ వుండేవారము.

అందువల్లనే ఆ విషయంలో నా దృక్పథాన్ని గాంధీజీవలన హిందూ సమాజానికి సంభవించిన అనేకఅగచాట్లను, [illegible] పూర్వకంగా పేర్కొనదలచాను."

జనవరి 30 వ తేదీ సంఘటనకు పూర్వం జరిగిన విషయాలన్నీ రాజకీయ సంబంధమైనవని పేర్కొంటూ స్వాతంత్ర్యోద్యమ ప్రారంభం నుంచి, భారత దేశ విభజన జరిగేవరకు గడచిన చరిత్రను వివిధభాగాలు గోడ్సే తన వాఙ్మూలంలో వివరించాడు.

"పాకిస్తాన్ నిర్మాణంతో నా మనశ్శాంతి పూర్తిగా పోయింది పాకిస్తాన్ నిర్మాణం తరువాత కూడా ఈ గాంధీ ప్రభుత్వం పాకిస్తాన్‌లోని హిందువులను కాపాడ్డానికి పూనుకున్నా, నా మనస్సు నాచెప్పుచేతలలో వుండేదేమో; కాని, వారిని దారుణంగా మోసంచేయడంతో నామనస్సుకు కొంతవరకైనా ఊరట లేకుండాపోయింది అనికూడా ఈసందర్భంలో అన్నాడు.

తాను సర్వనాశనం కాగలనని, గాంధీజీని హత్య చేస్తే ప్రజలంతా తనను అసహ్యించుకోగలరని తెలిసికూడా తాను ఈపనికి పూనుకోవడాన్ని గురించి వివరిస్తూ ఇలా అన్నాడు.

"నా ప్రాణంకంటె కూడా అమూల్యమైన గౌరవ ప్రతిష్ఠలు మన్నుగలిపినప్పటికి, గాంధీజీ లేనినాడు భారత రాజకీయాలు వాస్తవిక దృష్టితో సర్వబల సమన్వితమై పెంపొంద గలవని నేను భావించాను. నా భవిష్యత్తు సర్వనాశనం కావడంలో అనుమానం లేకపోవచ్చు. కాని పాకిస్తాన్ కుతంత్రాల నుండి నాజాతి తప్పించుకోగలదు. నాకు బుద్ధిలేదని, చాలా అవివేకినని ప్రజలు నన్ను నిందించవచ్చు; కాని పటిష్ట జాతీయ పునర్నిర్మాణానికి అవసరమైన హేతు విచారపై పురోగమి కాగలస్వేచ్ఛ నేనుచేసిన పనివలన సిద్ధిస్తుంది. తీవ్రమైన ఆలోచన పిమ్మటనే ఈ విషయాన్ని గురించి నేను అంతిమనిర్ణయం చేసుకొన్నాను. కాని ఈ విషయాన్ని గురించి నేను ఎవరికి చెప్పలేదు. నాకు నేనే ధైర్యం తెచ్చుకొని బిర్లా భవనంలో, ప్రార్థన సమావేశం దగ్గర ఆనాడు నా చేతులారా నేనే గాంధీజీ మీద పిస్టోలు కాల్చాను.

జాతీయ క్షేమం కోసం గాంధీజీ సర్వబాధలు అనుభవిస్తాడనే విషయాన్ని గురించి ఇలా అన్నాడు.

"ప్రజలకు ఆయన మనోవికాసాన్ని కలిగించాడు. తన స్వార్థంకోసం ఒక్క పనికూడా చేయలేదు. కాని సర్వవిధాలా అహింసా సిద్ధాంతం పరాజయం పొందిందని ఆయన తనకు తానుగా ప్రకటించడానికి నిరాకరించాడని చెప్పడానికి చాలావిచారంగా వున్నది. గాంధీజీ కన్న అనేక త్యాగాలు చేసి, నానా బాధలు పడిన భారత దేశభక్తులను నేను ఎరుగుదున్నాను. వారిలో కొంతమందిని స్వయంగా చూశాను. ఏమైనప్పటికీ గాంధీజీ దేశానికి చేసిన సేవకు నా నమోవాకాలు అందజేస్తాను. ఆయన చేసిన త్యాగాలకు భక్తిప్రపత్తులతో నమస్కరిస్తాను. పిస్టోలు కాల్చక పూర్వం నేను అదేచేశాను. వినయ విన్రముడనై నమస్కరించాను."

"అయినప్పటికి మన మాతృస్వరూపాన్ని మన మాతృభూమిని విభజించడానికి ఆయనకు హక్కులేదు. కాని ఆయన అదే చేశాడు. దేశ విభజనకు పూనుకున్నాడు.

"వ్యక్తిగతంగా గాంధీజీకి, నాకు విద్వేషాలు ఏమీ లేవు అయితే పాకిస్తాన్‌ను బలపరచడంలో గాంధీజీ సదుద్దేశ్యాన్ని గురించి మాట్లాడే వారికి నేనొక సమాధానం చెప్పదలచాను, పాకిస్తాన్ నిర్మాణంలో ప్రారంభమైన భయంకరమైన పరిణామాలకు, హృదయ విదారకమైన పరిస్థితులకు బాధ్యత వహించవలసిన, సమాధానం చెప్పవలసిన గాంధీజీ ఇలాచేయడంలో మన జాతియశ్రేయస్సునే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఆ ఉద్యమానికి ఒడిగట్టారు."

"గాంధీజీ జీవితానికి ప్రమాదం తలపెట్టిన నా ప్రయత్న ఫలితం ఎలా వుంటుందో పూర్తిగా నేను ముందుగానే ఊహించుకొన్నాను. ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకొన్న వెంటనే పరిస్థితులు ఎలా వున్నప్పటికి నా మీద వీరికివున్న అభిప్రాయాల మార్చుకోగలరని కూడా నేను గుర్తించాను. సంఘంలో నాకువున్న గౌరవం నా పట్ల ప్రజలకువుండే అభిమానం పూర్తిగా నశించిపోగలవని కూడా తెలుసు. అత నికృష్టుడుగా నన్ను పరిగణిస్తారని కూడా నేను గుర్తించాను."

"పాకిస్తాన్‌కు అంగీకరిస్తేనేగాని మన కు స్వాతంత్ర్యం సిద్ధించదని కొందరు చెప్పుతూ వుండేవారు. కాని ఇది చాలా దురభిప్రాయమని ఉద్దేశ్యం. నాయకులు చేసిన పనులను సమర్థించుకోడానికి ఇది ఒక కుంటి సాకు కల్పించేది. తమ స్వీకరించే "స్వరాజ్యాన్ని" సిద్ధింపజేశామని గాంధేయులు కొందరు చెబుతారు. అలాంటప్పుడు మనకు లొంగిపోయిన బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ఇవ్వడానికి ముందు పాకిస్తాన్‌కు సంబంధించిన షరతులకు మనను ఒప్పించారన్న విషయం స్పష్టంగా కనిపిస్తున్నదికదా? వారు తామే స్వరాజ్యం తెచ్చామనడంలో అర్థం ఏమిటి? పాకిస్తాన్ నిర్మాణానికి గాంధీజీ ఆయన అనుచరులు అంగీకరించడానికి నాకు ఒక్క కారణం కనిపిస్తున్నది. ముందుగా ప్రతిఘటిస్తున్నట్లు, ఆలోచిస్తున్నట్లు ప్రదర్శనలు చేయడం ఆతరువాత ముస్లింల కోర్కెలను సమ్మతించడం వారికిపరిపాటి అయింది."

గాంధీజీ నిరశనవ్రత ఫలితాలు

గోడ్సే తన ప్రకటనలో గాంధీజీ ఏ పరిస్థితులలో తుదిసారి, ఆమరణ నిరశన దీక్షకు పూనుకున్నారో వివరిస్తూ, ఆ ఉపవాసవ్రత విరమణకు గాంధీజీ పెట్టిన ప్రతిషరత్తు హిందువులకు వ్యతిరేకంగా, ముస్లిములకు అనుకూలంగా వున్నదని అన్నాడు.

గోడ్సే ఇంకా ఇలా అన్నారు:

గాంధీజీ తన ఆమరణ నిరశనదీక్షను, సమాప్తి చెయ్యడానికి పెట్టిన ఏడు షరతులలో ఒకటి, ఢిల్లీలో శరణార్థులు ఆక్రమించుకున్న మసీదులకు సంబంధించినది. ఈ షరతు ననుసరించి ఢిల్లీలో శరణార్థులు ఆక్రమించుకున్న ప్రతి మసీదును ఖాళీచేయించి ముస్లిములకు తిరిగి అప్పగించవలసి వున్నది.

గాంధీజీ ఈ మసీదులలోనుంచి శరణార్థులను ఖాళీ చేయించవలసిందని షరతు పెట్టినప్పుడు, ఆపని చేయించడానికి ముందుగా, వీరందరికి తలదాచుకోడానికి మరొకచోట వసతిఏర్పాటు చేయవలసిందని ప్రభుత్వాన్ని, ఇందుకు సంబంధించిన ఇతరులను అడిగివుండవలసింది."

గోడ్సే ఇంకా ఇలా అన్నాడు:

"నిజం చెప్పాలంటే గాంధీజీమీద నేను తుపాకి కాల్చినప్పుడే నా జీవితం ముగిసిపోయింది. అప్పటినుంచి ధ్యాననిష్ఠాపరుడనై రోజులు వెళ్ళబుచ్చుతున్నాను.

హైదరాబాదు సమస్యా పరిష్కారం ఎన్నిసార్లో వాయిదా పడడమేకాకుండా, అనవసర విలంబనకూడా జరిగింది. కాని మన ప్రభుత్వం గాంధీజీ మరణానంతరం ఆయుధప్రయోగంద్వారా ఈ సమస్యను సవ్యంగా, సక్రమంగా పరిష్కరించింది.

పాకిస్తాన్ వినా మిగతా ఇండియాను పరిపాలిస్తున్న ఇప్పటి ప్రభుత్వం వాస్తవ పరిస్థితుల దృష్ట్యా వ్యవహరిస్తున్నట్లు కనపడుతున్నది. ఆధునిక అస్త్ర, శస్త్ర సంపదలతోకూడిన బలిష్ఠమైన సైన్యం మనకు వుండాలని హోంమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది. ఈమాట చెబుతూ, ఇలాంటి చర్యతీసుకోవడం గాంధీజీ ఆశయాలకు అనుగుణ్యంగా వుంటుందనికూడా ఆయన అన్నాడు.

ఇది కేవలం తన ఆత్మ సంతృప్తికోసమే ఈ మాటలు చెప్పివుండవచ్చునుగాక ఇదే నిజమైనట్లయితే, దేశరక్షణకోసం, హిట్లరు, ముసోలినీ, చర్చిల్, రూజ్‌వెల్టు ప్రభృతులు అనుసరించిన పాదనాలకు, అహింస ప్రాతిపదికగా గాంధీజీ రచించిన ప్రణాళికకు తేడా ఏమీ వుండదనే సంగతిని ఎవ్వరూ మరచిపోకూడదు.

స్పెషల్ జడ్జిని సంబోధిస్తూ గోడ్సే ఇలా అన్నాడు:

"నాతో కలిగిన ఉత్సాహాన్ని, అందుమూలంగా నేను చేసినపనిని గురించి స్పెషల్‌కోర్టు ఎలాంటి అభిప్రాయానికైనా వచ్చి, తన యిష్టంవచ్చినట్టుగా తీర్పు చెప్పవచ్చు, అందునుగురించి ఒక్కమాటైనా నా కిష్టంలేదు. దయ చూపవలసిందని నేను కోరబోవడంలేదు. నా తరపున నన్ను క్షమించవలసిందిగా మరొకరు అర్థించడంకూడా నాకు యిష్టంలేదు.

"నాతోపాటు కుట్ర చేశారన్న ఆరోపణతో అనేకమందికూడా విచారింపబడుతున్నారు. నేను చేసిన పనిలో నాకు ఎవ్వరూ సహాయం చేయలేదని, నేనొక్కడనే ఈ పని చేశానని, ఇందుకు నేనొక్కడనే బాధ్యుడనని లోగడ చెప్పాను. వారుకూడా నాతోపాటు విచారింపబడకుండా వున్నట్లయితే, నా తరపున వాదించేందుకు ప్లీడర్లను పెట్టు

[మిగతా 3 వ కాలంలో]

(7 వ కాలం తరువాయి)

నియమించుకొనేవాడినికాను. ఈ అభిప్రాయంతోనే జనవరి 30 వ తేదీనాటి సంఘటనను గురించి ఒక్క సాక్షినైనా క్రాసు పరీక్ష చేయకూడదని నేను నా ప్లీడరుకు చెప్పాను.

"1948 జనవరి 20 వ తేదీన కూడా మా అభిప్రాయాన్ని, మావాదాన్ని తీవ్రంగా ప్రచారం చేయడానికి శాంతియుతంగా ప్రదర్శనొన్ని జరపడం నాకు సుతరామూ యిష్టంలేదు. అయినప్పటికి, ఆనాడు గాంధీజీ ప్రార్థన సమావేశంలో ప్రదర్శనం జరపడానికి నాకు ఎంతగా యిష్టంలేకపోయినా నేనుకూడా తుదకు చేరడానికి సమ్మతించాను కాని, దురదృష్టవశాత్తు అందులో నేను పాల్గొనలేకపోయాను. పదకు అట్టి ప్రదర్శనాల వల్లకూడా తగిన ఫలితం లభించబోదని నాకు తోచినిపుడు చాలా నిరాశచెందాను [illegible]. పూనా, గ్వాలియర్‌లో వలంటీయలను సేకరించడానికి ఆప్టే, తదితరులు చేసిన ప్రయత్నాలు వ్యర్థమైనవి. అప్పుడు ఈపని (గాంధీజీని హత్య చేయడం) తప్ప నాకు మరొక మార్గం కనుపించలేదు.

ఇంతవరకు దాఖలైన వాఙ్మూలాలన్నీ యదార్థమైనవేనని వివరిస్తూ గోడ్సే ఇంకా ఇలా అన్నాడు.

"ఇండియా ప్రభుత్వం ప్రకటిస్తున్న ఇండియన్ సమాచార పత్రికను, ఇండియన్ ఇయర్‌బుక్‌ను, కాంగ్రెసు చరిత్రను, గాంధీజీ ఆత్మకథను కాంగ్రెసు బులిటెన్లను, హరిజన్, యంగ్ ఇండియా పత్రికలను ఈ వాఙ్మూలాన్ని తయారు చేయడంలో ఉపయోగించుకున్నాను."

"ఇంతటి దీర్ఘమైన ప్రకటన చేయడంలో ముఖ్యోద్దేశ్యం నా చర్యను ప్రజలు క్షమించాలని కాదు. నన్నుగురించి ఎవ్వరూ అపార్థం చేసుకోరాదన్నదే నా లక్ష్యం. నా అభిప్రాయాలను పూర్తిగా సమగ్రంగా ప్రజలు తెలుసుకోవాలన్నదే నా తలంపు.

"కాంగ్రెసుపట్ల నాకు విద్వేషంలేదు. దానికి నేను శత్రువునుకాదు కూడా.

ప్రజలకు రాజకీయంగా పురోభివృద్ధి కల్గడానికి కృషిచేసిన సంస్థలన్నింటిలోనికి అదే మాతృసంస్థ అని నా భావం. కాంగ్రెసు నాయకులతో నాకు విభేదాలున్నమాట వాస్తవమే. 1938 ఫిబ్రవరి నెలలోనే నేను వీరసావర్కార్‌కు వ్రాసిన లేఖలో ఈ విషయం స్పష్టంగావున్నది. నేను చెప్పినదంతా సావధానంగా విన్నందుకు, నాపట్ల ఇంతటి సౌజన్యం చూపినందుకు కోర్టువారికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. ఇదేవిధంగా నా ప్లీడర్లకు కూడా అభివాదాలు సమర్పిస్తున్నాను.

"ఈ కేసుకు సంబంధించిన పోలీసు అధికారులపై నాకు ద్వేషభావంలేదు. నాపట్ల వారు చూపిన సుహృద్భావానికి హృదయపూర్వకంగా అభివందనాలు సమర్పిస్తున్నాను. ఇదేవిధంగా జైలు అధికారులకు కూడా ధన్యవాదాలు సమర్పిస్తున్నాను." అంటూ వాఙ్మూలాన్ని గోడ్సే పూర్తి చేశాడు. (యు. పి. ఐ.)

ఫ్రెంచి అప్పర్ ఛేంబర్ ఎన్నికలలో డీగోల్ పార్టీకి అఖండవిజయం

పారిస్, నవంబర్ 8—

ఫ్రెంచి పార్లమెంటు అప్పర్ ఛేంబర్ (మన లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను పోలినది) ఎన్నికలలో జనరల్ డీగోల్ నిన్న సాధించిన అఖండ విజయం కొత్త జనరల్ ఎలెక్షన్లు జరిగితీరాలన్న ఆయన లక్ష్యసిద్ధికి విశేషంగా తోడ్పడ్డదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు నేడు భావిస్తున్నారు.

అప్పర్ ఛేంబర్‌లోని 320 స్థానాలలోను నిన్న 269 స్థానాలకు వోటింగ్ జరిగింది. నేటి ఉదయానికి 264 స్థానాల ఫలితం తేలింది వీటిలో 97 స్థానాలు డీగోల్ పక్షంవారికి లభించాయి.

డీగోల్‌పక్షం సంపూర్ణమైన మెజారిటీ లభించకపోయినప్పటికీ, ఇండిపెండెంట్, మితవాద పక్షాలలో సమర్థించేవారు అనేకులున్నారు. బొగ్గుగనుల కార్మికుల సమ్మెను ముగింపజెయ్యడంలో ప్రభుత్వ సోషలిస్టు కార్యక్రమం సక్రమంగా లేదని విమర్శించేవారే వీరంతా.

వచ్చే వారంలో పార్లమెంటు పునస్సమావేశమైనపుడు అప్పర్ ఛేంబరుకు కొత్త అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

కొత్త అధ్యక్షుడు డీగోల్ పక్షంవాడైతే, కొన్ని సందర్భాలలో సంపూర్ణమైన మెజారిటీ కూడా సంపాదించవచ్చు.

ఫ్రెంచి రాజ్యాంగ విధానాన్నిబట్టి పార్లమెంట్‌లోని అసెంబ్లీ పంపిన బిల్లులకు, సవరణలు ప్రతిపాదించడంద్వారా పూర్తి మెజారిటీ లభిస్తేనేకాని ఆమోదించబడకుండా చెయ్యవచ్చు.

ఈ కౌన్సిల్ ఎన్నికలలో కమ్యూనిస్టులకు నష్టం సంభవించినప్పటికీ, ట్రేడ్ యూనియనులలో పలుకుబడి తగ్గిపోయినట్లుగా భావించరాదు. కమ్యూనిస్టులు ప్రభుత్వంపై కత్తికట్టే వైఖరి కూడా ఎంతమాత్రం సడలలేదు.

డీగోల్ పార్టీ మినహా ఇతరపక్షాలలో ఇండిపెండెంట్లకు 21 స్థానాలు, కమ్యూనిస్టులకు 16 స్థానాలు, పాప్యులర్ రిపబ్లికనులకు 15 స్థానాలు, పి. ఆర్. ఎల్. పార్టీకి ఆరుస్థానాలు, ఇతరులకు 10 స్థానాలు వచ్చినవి.

ఈ ఎన్నికలకు పూర్వం అప్పర్ ఛేంబర్‌లో కమ్యూనిస్టులకు 81 స్థానాలు, పాప్యులర్ రిపబ్లికనులకు 75 స్థానాలు, సోషలిస్టులకు 61, రాడికల్ పార్టీకి 35, ఇండిపెండెంట్ రిపబ్లికనులకు 19, రిపబ్లికన్ లిబరల్ పార్టీకి 11, ఇతరులకు 20 స్థానాలు వుండేవి.

మార్షల్ చాంగ్‌కై-షేక్ రక్షణశ్రేణి విచ్ఛేదం

మధ్యచైనాలో కమ్యూనిస్ట్ సైనికదళాల శీఘ్ర పురోగమనం

రాజీ కుదర్చడానికి కొందరు చైనీస్ నాయకుల ప్రయత్నాలు

టీన్‌ట్సిన్, నవంబర్ 7—

మధ్యచైనా యుద్ధంలో గెలుపో, ఓటమో తేల్చివేసుకోవడానికి సన్నద్ధమౌతున్న సందర్భాన చాంగ్ కై-షేక్ సేనలు ఎల్లోనది దిగువను ఏర్పరచుకొన్న బ్రహ్మాండమైన రక్షణశ్రేణిని ఆయువుపట్టు లనదగిన రెండుచోట్ల కమ్యూనిస్టు బలాలు ఛేదించినట్లు వార్తలు రావడంతో కొందరు చైనీస్ నాయకులు ప్రభుత్వ, కమ్యూనిస్టు పక్షాలమధ్య సంధి సంఘటించడానికి యత్నిస్తున్నారని తెలుస్తున్నది.

ఇదివరకు రష్యాలోని చైనీస్ రాయబారి షావోలి-టిజీ నేడు టిబెట్, ఇన్నర్ మంగోలియాల సరిహద్దులోని కాన్సురాష్ట్రానికి విమానంలో బయలుదేరి వెళ్లాడు. అక్కడనుంచి ఆయన కమ్యూనిస్టులతో సంప్రతింపులకు యత్నిస్తాడట.



ఇదివరకు పీపుల్స్ పొలిటికల్ కౌన్సిల్ సెక్రెటరీ-జనరల్‌గావున్న షావోలి— టిజీ ఉభయపక్షాలమధ్య సమాధానం సంఘటించగలడని అనేకులు తలపోస్తున్నారు.

ఉభయపక్షాలమధ్య సమాధానం కుదిర్చే సందర్భంలోనే వాయువ్యచైనాలోని ప్రభుత్వపక్ష సేనాని జనరల్ చాంగ్-చి-షుంగ్ ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్‌ను, నాన్‌కింగ్‌లోని సోవియెట్ రాయబారిని కలుసుకొన్నాడని వ్యక్తమౌతున్నది.

కమ్యూనిస్టుల విశ్వాసానికి కూడా పాత్రులైన కొలదిమంది ఉన్నత ప్రభుత్వోద్యోగులలోను జనరల్ చాంగ్-చి-షుంగ్ ఒకడు.

కమ్యూనిస్టు సేనలు 250 మైళ్ళ రంగంలో విజృంభించి పురోగమిస్తూ, హోనాన్ నైరృతి భాగంలోని నాన్యాంగ్‌ను, నాన్‌కింగ్‌కు పశ్చిమంగా 140 మైళ్ళ దూరంలోని అన్వీరాష్ట్రపు నగరం ఫెంగ్‌పైని వశపరచుకొన్నవని నాన్‌కింగ్‌లోని చైనీస్ పత్రికలు నేడు ప్రకటించినవి.

తన ప్రభుత్వం మనుగడనే నిర్ణయించదగు యుద్ధంలో వరుసను సంభవిస్తూన్న పరాజయాలను గురించి వార్తలు చేరుతున్న సమయాన జనరల్ లిజ్మో చాంగ్‌కై-షేకు తన సేనానులతో నాన్‌కింగ్‌లో రహస్య సమావేశాలు జరుపుతున్నాడు.

మధ్య చైనాలో యుద్ధానికై పురోగమిస్తున్న అయిదులక్షల కమ్యూనిస్టు సైన్యాన్ని జనరల్ చెన్‌యీ, చెన్‌కింగ్, లియోపోచెంగ్‌లు నడుపుతున్నారు.

దక్షిణ షాంటుంగ్ రాష్ట్రంలో ప్రభుత్వ సైన్యాలు పీపింగ్ నాన్‌కింగ్ రైలుమార్గం ప్రక్కనున్న కమ్యూనిస్టు బలాలు మహోద్ధతితో జరుపుతున్న ముట్టడులను ఎదుర్కొంటూ తమ స్థావరాలను కాపాడుకొంటున్నాయి.

ఇటీవల నాన్‌కింగ్‌కు వెళ్ళి జనరల్ లిజ్మో చాంగ్ కై-షేక్‌ను కలుసుకుని రావడం ఫలితంగా నియంతృత్వాధికారాలు లభించిన ప్రభుత్వపక్ష సేనాని జనరల్ పు టిసోయీ ఉత్తర చైనాలోని హోపే మైదానంలో కమ్యూనిస్టులను ప్రతిఘటించడానికి తన బలాన్ని సమాయత్తం చేస్తున్నాడు.

పీపింగ్‌కు నైరుతి దిశను 250 మైళ్ళదూరంలో షాన్సీ రాష్ట్రం రాజధాని తైయువాన్‌కు విమానాల ద్వారా అదనపు సైనికులను పంపిస్తున్నారు.

జనరల్ పు తన సైనికులను అమెరికా సప్లయి చేసిన కొత్త ఆయుధాలతో సన్నద్ధం చేస్తున్నాడని టీన్‌ట్సీన్ నుంచివచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

నాన్‌కింగ్‌లో చైనా లెజిస్లేటివ్ యువాన్‌కు చెందిన కొంతమంది సభ్యులు ప్రభుత్వాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలనీ, అంతర్జాతీయ కమ్యూనిజాన్ని నిరోధించి, పసిఫిక్ ప్రాంతంలో శాంతిభద్రతల రక్షణకు అమెరికాతో ఒక మైత్రి ఒడంబడిక చేసుకోవాలనీ ప్రతిపాదించారు.

షాంగైలో క్షుధార్తులైన ప్రజలు బియ్యం దుకాణాలపై విరుచుకుపడకుండా వారించడానికి శ్వేత శిరస్త్రాణధారులైన పోలీసులు నియోగించబడుతున్నారు.

యాంగ్‌ట్సీ, నదిపైపుగా కమ్యూనిస్టు సేనలు మహోధృతంతో పొంచబడుతున్నకొలదీ ధరలు హెచ్చిపోయి ప్రజలు గిజగిజలాడుతున్నారు.

షాంగైలో అమెరికా హక్కులు

వాషింగ్టన్, నవంబర్ 7—

షాంగైను కాపాడే పద్ధతిని ఆ నగరంలో అమెరికాకు గల ప్రాదేశిక హక్కులను తిరిగి ఈయగలనని ప్రెసిడెంట్ చాంగ్-కై-షేక్ ప్రతిపాదన చేశాడన్న టోకియో రేడియో వార్త నిజం కాదని ఇక్కడి విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

బ్రిటన్ అమెరికాలు తమకుపుండే ప్రాదేశిక హక్కులను 1942 నవంబర్ నెలలో చైనాకు వదలివేశాయి. ఆ హక్కులున్న ఇతర రాజ్యాలు కూడా వాటిని అనుసరించాయి.

ప్రాదేశిక హక్కుల సందర్భాన ఇదివరలో కొన్ని రాజ్యాలకు చైనాలోని రేవులలో సౌకర్యాలుండేవి. అలా సౌకర్యాలీయబడిన ముఖ్యమైన రేవులు షాంగై, టీన్‌ట్సీన్, హాంకోలు.

ఇట్టి హక్కులున్న రాజ్యాల పౌరులు చైనాలో ఏ నేరమైనా చేస్తే చైనీస్ న్యాయస్థానాలకు వారిని విచారించే అధికారంలేదు.

కాంగ్రెస్ మహాసభ

వచ్చేమారు నాగపూర్‌లో జరగాలని తీర్మానం

నాగపూర్, నవంబర్ 7—

వచ్చే కాంగ్రెస్ మహాసభ నాగపూర్‌లో జరగాలని సి. పి. కాంగ్రెసు సంఘం నేడు తీర్మానించింది. ఆర్. ఎస్. ఎస్. పై నిషేధం వుంచాలని మరొక తీర్మానంకూడా చేయబడింది.

మానసికచికిత్స మూలంగా ప్రపంచ శాంతిస్థాపన

ప్రపంచ విజ్ఞాన సంఘ సభ్యుల కొత్త పరిశోధన

పారిస్, నవంబర్ 7—

ప్రజల మనస్తత్వాల పరిశీలనమూలంగా, ఒకరినిగురించి ఒకరు ఏ విధంగా అభిప్రాయపడేది ఎందుకు అలా అభిప్రాయపడవలసి వచ్చినదీ తెలుసుకోవడం మూలంగా ప్రపంచశాంతిసంభవం కాగల ఒక పథకాన్ని ముగ్గురు ప్రముఖులు ఇక్కడ తయారు చేస్తున్నారు.

వీరిలో ఒకరు బ్రిటిష్ మనస్తత్వ శాస్త్రవేత్త మిస్టర్ పి. డబ్ల్యు. మార్టిన్, మరొకరు ప్రసిద్ధ భారతీయ ఆర్థిక నిపుణుడు డాక్టర్ ఎస్. చంద్రశేఖర్, వేరొకరు అమెరికన్ సాంఘిక మనస్తత్వ శాస్త్రకోవిదుడు డాక్టర్ ఓ. క్లినెన్‌బెర్గ్.

ఈ ముగ్గురుకూడా ప్రపంచ విజ్ఞాన సంఘంలోని సభ్యులే. ఈ సంఘంలోని జననమరణ వ్యాధికారణ పరిశీలకశాఖకు డాక్టర్ చంద్రశేఖర్ నాయకుడు.

మానసిక చికిత్స నిపుణులు ఏ కారణంచేనైనా మనుష్యులు తలించి జీవితాలు తగ్గినపై వారిని సరియైన త్రోవలో పెట్టగలరు.

మనస్సాంచల్యానికి అసలు కారణభూతమైన విషయమేదో, వ్యాధి పీడితుల భావపరంపరల తరచి పరిశీలించినమీదట కనుక్కొంటే ఇక చికిత్స అతి త్వరితంగా జరుగుతుంది.

శతాబ్దాల తరబడిని మానవజాతి కొన్ని అపోహలకు బలిఅవుతూవుందనీ, ఆ అపోహలే పదింబదిగా ప్రజలను పీడిస్తున్నవనీ, ప్రజల అభిప్రాయమేదో తెలుసుకొంటే మనోవ్యాధి చికిత్స వలెనే మానవజాతికి కూడా అతిశీఘ్రగతిని చికిత్స సంభవమనీ వీరు భావిస్తున్నారు.

ధాన్యాదుల అమ్మకానికి తగుఏర్పాటుల ఆగత్యం

ప్రపంచ ఆహార సంఘ నాయకుని హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 7—

అధికాహారోత్పత్తి కృషికై ప్రచారం చేయడంతోపాటు అదనంగాఅయిన ఉత్పత్తుల అమ్మకానికి సక్రమమైన ఏర్పాటులనుకూడా చేయించకపోయినట్లయితే ఇప్పుడు విశేషంగా ఆహారోత్పత్తిని చేస్తున్న దేశాలకు నష్టం వాటిల్లగలదని నేడు ప్రపంచ ఆహార వ్యవసాయక సంఘం డైరెక్టర్-జనరల్ మిస్టర్ నోరిస్ ఎవ్. డాడ్ ప్రకటించిన నివేదికలో ఒక హెచ్చరికను చేశాడు.

వచ్చే ప్రపంచ ఆహార వ్యవసాయక సంఘ సమావేశంలో సమర్పించే ఈ నివేదిక, "ఉత్పత్తి అయిన ఆహారపదార్థాల అమ్మకానికి శ్రద్ధగా తగు ఏర్పాటులను చేయించక పోయినటయితే కొన్ని ముఖ్యపదార్థాలను ఇప్పటికే అదనంగా ఉత్పత్తి చేస్తున్న దేశాల ఉత్పత్తిదారులు ప్రపంచపు ఉత్పత్తి మొత్తం అధికమైన కొద్దీ అనేకవిధములైన కష్టనష్టాలను ఎదుర్కోవలసి రాగల"దని స్పష్టం చేస్తున్నది.

ఈ నివేదికతో జతపరచిన అనుబంధంలో పశువుల వ్యాధుల నివారణకు, ఆహార పదార్థాలను పాడైపోకుండా నిలవ చేయడానికి, మత్స్య పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన ప్రచారానికి, ప్రపంచమంతట అటవికసంపదకు సంబంధించిన ప్రాంతీయ సమావేశాలను ఏర్పాటుచేయించడానికి, బలవర్థక ఆహార పదార్థాల విషయంలో పరిశోధనలు చేస్తున్న దేశాల ప్రభుత్వాలకు సహాయం చెయ్యడానికి, వ్యవసాయాభివృద్ధికి, ఇంకా అనేక ముఖ్య సమస్యలకు సంబంధించి 1949లో అవలంబించవలసిన కార్యక్రమాలు సూచించబడ్డాయి.

ఈ సంస్థలో సభ్యత్వం గల దేశాల ప్రభుత్వాలకు అవి 1950లో వ్యవసాయ సమస్యలకు సంబంధించిన అంచనాలను, లెక్కలను సక్రమంగా తయారు చేయగలగడానికి తగు సహాయం జరగాలని కూడా ఈ నివేదికలో శిఫార్సుచేయబడినది.

1 వ పేజీ తరువాయి

పండిట్ నెహ్రూ నివేదిక

పొందుతుంది. కామన్‌వెల్త్‌లోని ఒక్కొక్క రాజ్యానికి రాజుగా వుండడానికి మారుగా, కామన్‌వెల్తు అంతటికి రాజుగా బ్రిటిష్‌రాజు పరిగణించబడగలడు."

"లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సభ బ్రిటిష్‌వారు ఆశించినదానికంటె దిగ్విజయంగా జరిగింది. సమావేశానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ వస్తున్నప్పుడు ఇండియాతో కామన్‌వెల్త్ సంబంధ బాంధవ్యాల సంగతి చాలా అనుమానంగా వున్నప్పటికీ, సమావేశంలో అత్యధిక ప్రధానపాత్ర వహించిన వ్యక్తి ఆయనే కావడంచేత, సమావేశం ఇంతగా విజయవంతమైంది.

"బ్రిటిష్ ప్రధాని అట్లీ తదితర కామన్‌వెల్తు రాజ్యాల ప్రతినిధులతో జరిపిన ఇష్టాగోష్ఠి సమావేశాలలో రిపబ్లిక్ ప్రతిపత్తినిఅనుభవిస్తూ ఇండియా కామన్‌వెల్తులో సభ్యత్వం కలిగివుండడానికి వీలుగా ఒక ప్రణాళిక తయారు చేయబడింది."

పండిట్ నెహ్రూతో రాజాజీ, పటేల్ సంభాషణలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 7—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లండన్ నుంచి నిన్న విమానంలోవచ్చి పాలం విమానాశ్రయంలో దిగగానే, ఆయన వెంటనున్న వారందరిని వదలిపెట్టి, ఆయన ఒక్కడినే తనవెంట గవర్నమెంట్ హౌస్‌కు తీసుకొనివెళ్ళి, సర్దార్ పటేల్ గవర్నర్ జనరల్ రాజాజీ కలసి ఆయనతో కొంతసేపు సంభాషించారు.

బహుశా లండన్, పారిస్‌లలో ప్రపంచ రాజకీయ వేత్తలతో తాను జరిపిన సమాలోచనలను గురించి వీరిరువురికి సంగ్రహంగా పండిట్ నెహ్రూ చెప్పివుంటాడు.

నూతన రాజ్యాంగం ముసాయిదాకు ప్రతిపాదించబడిన సవరణలను చర్చించడానికై సోమవారంనాటికి ఏర్పాటుచేయబడిన రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్ పార్టీ సభ రద్దు చేయబడింది.

ఇండియా సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్య ప్రతిపత్తిని పొందే విషయాన్ని గురించి, సాధ్యమైన త్వరితంగా నిర్ణయంచేయాలని, తదనంతరమే కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధబాంధవ్యాలను గురించి చర్చించవచ్చునని కాంగ్రెసు పార్టీలో అత్యధిక సంఖ్యాకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతానికి జాతీయ భాషా సమస్యనుగురించి, రాష్ట్రాల సరిహద్దుల సమస్యనుగురించి సభ్యులందరు అతి తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

జాతీయ భాషకు ప్రత్యామ్నాయ భాషగా ఇంగ్లీషును నిర్ణయించిన పద్ధతిలో, హిందీని జాతీయ భాషగా ఆమోదించడానికి దక్షిణాది ప్రతినిధులు సుముఖంగా వున్నారు.

శాంతి స్థాపనకు ప్రబల సాధనం

కామన్‌వెల్త్ సామర్థ్యాన్నిగురించి నోయెల్-బేకర్ వివరణ

కేంబ్రిడ్జి, నవంబర్ 7—

ప్రపంచంలోని శాంతి, ప్రజాస్వామ్య, స్వాతంత్ర్య సాధక శక్తుల కృషి జయప్రదం కావడానికి ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ రాజ్యాల ప్రధానుల సమావేశం విశేషంగా దోహదం చేయగలదని బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖామంత్రి మిస్టర్ ఫిలిప్ నోయెల్ బేకర్ నేటి రాత్రి ఉద్ఘాటించాడు.

కేంబ్రిడ్జి యూనివర్సిటీ యూనియన్‌లో ప్రసంగిస్తూ మిస్టర్ నోయెల్-బేకర్ ఇంకా యిలా అన్నాడు:

"కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొన్నవా రందరుకూడా అత్యంత సుహృద్భావపూర్వకంగా జరిగిన చర్చల సరళి ధోరణిని, ఈ సమావేశ ఫలితంగా కామన్‌వెల్త్ రాజ్యాలన్నింటికి కుదిరిన లక్ష్య సమైక్యతను ఎన్నటికి మరువజాలరు.

"ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానులు మొత్తం ప్రపంచ ప్రజలలో 55,00,00,000 మందికి ప్రాతినిధ్యం వహించారు.

"పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌ను మనం అనుకొన్న ప్రకారం ప్రబలతర సంస్థగా రూపొందించ గలిగిననాడు ఈ యూనియన్ 40 కోట్లమంది ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. దీనిలో సభ్యత్వంగల దేశాలలోని వస్తు సంపద, ఇంతటి మహత్తరమైన జనబలం దీనికి అండయై నిలువగలవు. ఇదికాక, అట్లాంటిక్ రాజ్యాల మిత్రత్వసంధికూడా జయప్రదంగా పూర్తిఅయేపక్షంలో మరొక 20 కోట్లమంది ప్రజల బలం మనకు సమకూరుతుంది. ఈ ఫలితాలను చక్కగా పరిశీలించినట్లయితే ప్రపంచంలోని శాంతి, ప్రజాస్వామ్య, స్వతంత్ర్య శక్తుల సమీకరణం సాధ్యమే అని స్పష్టకాగలదు.

"ఈ శక్తుల అంతిమ విజయ సాధనకు కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం విశేషంగా దోహదంచేసి తీరగలదనడాని కెట్టి సందేహం లేదు."

స్వరూపంలో మార్పులు వచ్చినా, లక్ష్యాలు ఒకటే

కామన్‌వెల్త్ పటిష్ఠతపై ఆస్ట్రేలియా ప్రధాని వివరణ

సిడ్నీ, నవంబర్ 7—

ఆస్ట్రేలియా ప్రధాని మిస్టర్ చీఫ్లీ, "బ్రిటిష్ కామన్‌వెల్త్ రాజ్యాల మధ్యగల అపూర్వమైన పరస్పర సహకార భావమే నేడు ప్రపంచ సమస్యల పరిష్కారం విషయంలో అమోఘశక్తిగా పనిచేయగల"దని నేటి రాత్రి సిడ్నీ రేడియోద్వారా ప్రసంగిస్తూ వివరం చేశాడు.

మిస్టర్ చీఫ్లీ ఇంకా యిలా అన్నాడు:

"నేడు బ్రిటిష్ కామన్‌వెల్త్‌ను ప్రబలతర సంస్థగా చేస్తున్న ముఖ్యవిషయం దాని ప్రస్తుత స్వరూపంకాదు; శాంతి, స్వాతంత్ర్య, మానవ సభ్యతా సహకారాలకు సంబంధించిన కొన్ని లక్ష్యాల సాధన, పరిశీలనలవిషయంలో సభ్యరాజ్యాలు వాస్తవంగా ప్రదర్శిస్తున్న సహజపరస్పర సహకారభావమే దానికి ఆ విశిష్టతను కల్పిస్తున్నది.

"కామన్‌వెల్త్ అభ్యుదయాన్ని గురించి అనవసరంగా ఆందోళన చెందవలదని నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

"స్వరూపంలో మార్పులు రావడం సంభవమైనప్పటికి వాటితో నిమిత్తంలేకుండా పూర్తిగా బ్రిటిష్ ప్రజలతోగల బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ లేమి, ఫ్రెంచి, డచ్ ప్రజలు అధికంగాగల కెనడా, దక్షిణాఫ్రికా లేమి, గర్వకారణమైన తమ ప్రాచీన నాగరకతలను సహజంగా విశేషంగా ప్రేమించే ఇండియా, పాకిస్థాన్, సింహళాలేమి తాము సమష్టిగా ఆమోదించిన లక్ష్యాల కధిముఖంగా పరస్పర సహకారంతో పురోగమించడానికి కృతనిశ్చయులై వున్నందునే మన కామన్‌వెల్త్ నేడింత ప్రబలతరసంస్థ గాగలిగింది."

టెలవీవ్, నవంబర్ 7—

యూదీయులకు రష్యా సహాయంవల్లనే విమానాలద్వారా ఆయుధసామగ్రి అందుతున్నట్లు వెలువడినవార్త నిజంకాదని ఒక ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు.

ఇజ్రాయల్ రాజ్యంలో బ్రిటన్, అమెరికాలకు చెందిన వాలంటీర్లు అనేకులున్నారని, రష్యనులు ఎవరూ లేరనికూడా ఇతడు అన్నాడు.

పాలస్తీనా పరిస్థితి

బంకీ నివేదికపై చర్చకు భద్రతా సంఘ సమావేశం

లండన్, నవంబర్ 8—

ఇజ్రాయల్ సేనలు యుద్ధవిరమణ ఒడంబడికను ఉల్లంఘించడం ఫలితంగా ఉత్తర పాలస్తీనాలో పరిస్థితి చాలమటుకు మారిందంటూ పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంకీ అందజేసిన నివేదికను గురించి చర్చించడానికి భద్రతా సంఘం నేడు పారిస్‌లో సమావేశమౌతున్నది.

గెలిలీలోని పరిస్థితిని గురించి తనకు సరియైన వర్తమానం రాలేదని డాక్టర్ రాల్ఫ్‌బంకీ చెప్పడంవల్లనే భద్రతాసంఘం పాలస్తీనా చర్చను వాయిదా వేసింది:

సేనల ఉపసంహృతికి ఇజ్రాయిల్ విముఖత

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌రంగంలో ఇప్పుడున్న స్థానాలనుంచి, అక్టోబర్ 14 వ తేదీని వున్నస్థానాలకు ఉపసంహరించుకోవలసినదిగా భద్రతాసంఘం యూదులను, అరబ్‌లను ఆదేశిస్తూ, ఆమోదించిన తీర్మానాన్నిగురించి చర్చించడానికి ఇజ్రాయిల్ ప్రభుత్వ మంత్రివర్గం నిన్న సమావేశమైంది.

సమావేశానంతరం వెలువరించిన ప్రకటనలో "భద్రతాసంఘంవారి తీర్మానాన్ని ప్రభుత్వం గమనించింది" అని మాత్రమే పేర్కొన్నది.

దీనినిబట్టి ఉపసంహరణకు అంగీకరించబోమని నిష్కర్షగా చెప్పడానికి ఇష్టంలేక, విలంబనచేసే ఉద్దేశంతోనే ఇజ్రాయల్ ఈ విధంగా ప్రకటించిందని పరిశీలకులు అంటున్నారు.

ఈ తీర్మానాన్ని భద్రతాసంఘం గురువారం నాడు ఆమోదించింది.

అరబ్‌లు, యూదీయులు కూడా నెగెవ్ రంగంలో యుద్ధవిరమణ సంధిని పాటించి, ఇటీవల కొత్త సంఘర్షణల క్రితంవున్న స్థానాలకు ఉపసంహరించుకొని, స్వయంగాగాని, మిత్రరాజ్యసమితికి చెందిన మధ్యవర్తుల ద్వారాగాని, తటస్థమండలాలను, సంధి సరిహద్దులను ఏర్పాటు చేసుకోవలసిందనే భద్రతాసంఘం తన తీర్మానంలో ఆదేశించింది.

నెగెవ్ రంగంలో ప్రశాంతి

కెయిరో, నవంబర్ 7—

నెగెవ్ రంగంలో నేడు పోరాటం జరగలేదని ఈజిప్షియన్ యుద్ధ శాఖామంత్రి మహమ్మద్ హైదర్ ప్రకటించాడు.

జెరూసలెంపై యూదు కాల్పులు

అమ్మన్, నవంబర్ 7—

నిన్నరాత్రి యూదు బలాలు జెరూసలెంలోని అన్ని రంగాలలోను మోర్టార్ కాల్పులు సాగించారనీ మందుగుండులు మాటారీ అరబ్‌వర్గాలవారు నేడు అన్నారు.

ఈ కాల్పుల ఫలితంగా నలుగురు అరబ్ సైనికులు మరణించారు.

"శాంతిచర్చలేవీ జరగడంలేదు"

యూదీయులకు, అరబ్‌లకు మధ్య శాంతి సంభాషణ లేమీజరగడంలేదని, అలా జరుగుతున్నట్లు పారిస్‌నుంచి వెలువడుతున్న వార్తలు నిరాధారమైనవని ఒక ఇజ్రాయిల్ ప్రతినిధి నేడు అన్నాడు:

"అరబ్‌లతో ఏదో కొలదిగా సంబంధబాంధవ్యాలు పెట్టుకొన్నప్పటికీ, ఉభయపక్షాలమధ్య శాంతివిషయకమైన రాయబారాలు ఏమీ జరగడంలేదు" అని ఇతడన్నాడు.

పాలస్తీనాపై మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం జరిపే చర్చల సందర్భంలోనే ఇజ్రాయల్ విదేశాంగమంత్రి మోషెషెర్టాక్ పారిస్ వెళుతున్నాడని కూడా ఇతడు అన్నాడు.

ఇజ్రాయల్ భూభాగం అంతట బ్లాక్‌అవుట్ నిబంధనలు నేటి రాత్రినుంచి సడలించబడగలవని తెలుస్తున్నది.

పాలస్తీనా పరిస్థితి తెరిపినపడిన దనడానికి ఇది సూచనఅని పరిశీలకులు అన్నారు.

సిద్కీ-పాషా ప్రకటన

కెయిరో, నవంబర్ 7—

"సూడాన్, పాలస్తీనా సమస్యలకు ఈజిప్టు సమస్యకు ఎంతో సాన్నిహిత్యం వుంది. బ్రిటన్ ఈజిప్టులకు ఒడంబడిక కుదిరితే, ఇక అన్ని సమస్యలు కుదిరినట్లే" అని మాజీ ఈజిప్షియన్ ప్రధాని ఇస్మాయల్ సిద్కీ-పాషా నేడు అన్నాడు.

ప్రపంచంలో బియ్యం ఉత్పత్తి

ఈ సంవత్సరం అధికం కాగలదని అంచనా

వాషింగ్టన్, నవంబర్ 7—

1948-49 సంవత్సరంలో ప్రపంచంలో వరి పంట యుద్ధానికిపూర్వం సంవత్సరాలలో సాలీనా సగటున పండిన పంటలో సుమారు నూటికి 98 పాళ్ళవరకు పెరగగలదని అమెరికా ప్రభుత్వవిదేశ వ్యవసాయక సంబంధ బాంధవ్యాల శాఖ అంచనా వేసి నేడు ప్రకటించింది.

ఈ పంటఫలితంగా మొత్తంబహుశా 73,00,000 బుషెల్సు బియ్యం తేలవచ్చు. నిరుడు ప్రపంచం అంతటిలో కలిసి బియ్యం ఉత్పత్తి 71,00,000 బుషెల్స్‌మాత్రమే అయింది.

అనేకదేశాలలో వరిపంట గత సంవత్సరం కంటె కొంత అదనంగా పండడమే ప్రపంచపు వరిపంట మొత్తం ఈవిధంగా హెచ్చడానికి ప్రధాన కారణమని అమెరికాప్రభుత్వ నివేదిక తెలుపుతున్నది.

జపాన్, కొరియా, మలయా, నెదర్లెండ్స్ ఈస్టుఇండీస్‌లో యుద్ధానికి పూర్వం వరిపండుతూవున్నభూములన్నింటిలోను ఈ సంవత్సరం తిరిగి వరి పండించడానికి చాలవరకు కృషి జరిగింది.

చైనా, ఇండియా, పాకిస్థాన్, ఫిలిప్పైన్స్, ఫార్మోజా, సింహళాలలో ఈ యేడు బియ్యం ఉత్పత్తి విశేషంగా జరుగుతున్నది. యూరప్, ఆఫ్రికా, ఉత్తర అమెరికాలలో జరిగే బియ్యం ఉత్పత్తి ప్రమాణం నిరుటి ప్రమాణంతో సమానంగావుండవచ్చు. దక్షిణార్ధగోళంలో వరి పండించవలసిన భూమి విస్తీర్ణంలో పెరుగుదల కొద్దిగా మాత్రమే వుండవచ్చు.

ప్రపంచమంతటిలోను ఈయేడు వరి పండుతున్న భూముల విస్తీర్ణం యుద్ధానికి పూర్వం వరి పండుతూవున్న విస్తీర్ణంకంటె నూటికి మూడు వంతులు హెచ్చింది. అయితే, ఎరువుల కొరతవల్లనై తేనేమి, కొన్ని ప్రాంతాలలో కొత్తగా సాగులోనికితెచ్చిన భూములలో పంట తక్కువగా పండడంవల్లనై తేనేమి ఉత్పత్తి విశేషంగా హెచ్చలేదు.

యుద్ధకాలంలో ఇండియా, పాకిస్థాన్‌లలో వరి పండేభూమి విస్తీర్ణం హెచ్చినందుననే మొత్తం ప్రపంచంలో వరిపండే భూములవిస్తీర్ణం పెంగడానికి బాగా దోహదం జరిగింది.

సయాం బియ్యం ఎగుమతులు

బ్యాంగ్‌కాక్, నవంబర్ 7—

వచ్చే సంవత్సరం సయాం తన అవసరాలకు పోను విదేశాలకు పంపించగల బియ్యం ఎగుమతుల మొత్తం యుద్ధానికి పూర్వం సయాం చేస్తున్న ఎగుమతుల మొత్తంతో దాదాపు సమానంగా వుండవచ్చునని ఆంగ్ల దినపత్రిక "లిబర్టీ" నేడు ప్రకటించింది. యుద్ధానికి పూర్వం సయాం 15,00,000 టన్నుల బియ్యం పై దేశాలకు ఎగుమతి చేస్తూవుండేది.

సయాం వాణిజ్యశాఖామంత్రి ఈ అంచనాను ప్రకటించాడని ఈ పత్రిక వ్రాసింది.

రవాణా సౌకర్యాలు సరిగా లేనందుననేమి, వ్యవసాయకూలీలు చాలినంతమంది దొరకకపోవడంవల్లనేమి బియ్యం ఎగుమతి వ్యాపారం అనుకొన్నంత చురుకుగాసాగడంలేదని తెలుపుతూ సయాం వాణిజ్యశాఖామంత్రి బ్రిటన్‌లో కొనుబడుల నిమిత్తం వెడుతున్న సయాం ప్రతినిధివర్గం తన కార్యభారాన్ని జయప్రదంగా నిర్వహించుకొని రాగలదనడానికెట్టి సందేహంలేదని విశదంచేశాడు.

అట్లాంటిక్ ఒడంబడిక

ఏడురాజ్యాల సభ వచ్చే సంవత్సరారంభంలో

పారిస్, నవంబర్ 7—

ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒక ఒడంబడిక విషయమై చర్చించడానికి ఏడురాజ్యాల సమావేశం ఎప్పుడు జరిగేదీ ఇంకా నిర్ణయం కాలేదని కెనడా విదేశాంగమంత్రి మిస్టర్ పియర్సన్ నేడు అన్నాడు.

కెనడా రక్షణమంత్రి మిస్టర్ క్లాక్స్‌టన్ నిన్న ఆట్టావాలో ప్రసంగిస్తూ ఈ ఏడురాజ్యాల సమావేశం వాషింగ్టన్‌లో జరగగలదన్నాడు.

ఈ సమావేశం వచ్చే సంవత్సరారంభంలో జరగగలదని పరిశీలకులు భావిస్తున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి తెలుపుతున్నాడు.

తూర్పు పంజాబ్‌లో హిందూ-శిక్కు సమస్య

పరిష్కారానికి శాసన సభ్యుల కృషి

అంబాలా నవంబర్ 7—

తూర్పు పంజాబ్‌లో హిందూ, శిక్కులకు సంబంధించిన సమస్యలపై ఒక పరిష్కారం సాధించడానికి తూర్పు పంజాబ్ అసెంబ్లీలోని 25 మంది హిందూ, శిక్కు సభ్యులుగోలాదిన సంఘం (వారిలో ప్రధాని, మంత్రులు, స్పీకర్ కూడావున్నారు) నేటి వుదయం యిక్కడ సమావేశమైంది.

తూర్పు పంజాబు నుంచి భారత రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నుకోబడిన సర్దార్ బలదేవ్‌సింగ్ (ఇండియా ప్రభుత్వం రక్షణశాఖమంత్రి) శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం (ఆహార శాఖామంత్రి) ఈసమావేశంలో తదనంతరం పాల్గొన్నారు.

మామూలు విషయాలపై చర్చజరిగిన పిమ్మట ఉభయవర్గాలకు అంగీకారయోగ్యమైన ఒక ఒడంబడికను సాధ్యమైనంతత్వరలో సభవారికి అందచేయడానికి క్రింది పదిమంది సభ్యులతో ఒక ఉపసంఘం ఏర్పరచబడింది:

శ్రీ ఎల్. లాలా భీమసేన్ సాచార్, ఎల్. బెహారీలాల్ జన్నానా, సి. హెచ్. లహరిసింగ్, సి. హెచ్. సుగన్‌మల్, శ్రీమతి శన్నోదేవి, సర్దార్ స్వర్ణసింగ్, సర్దార్ ఉజ్జల్ సింగ్, జ్ఞాని కర్తార్ సింగ్, జతేదార్ ఇషార్ సింగ్ మఝైల్, బాబు బచన్ సింగ్.

ఉపసంఘసభ్యులు వెంటనే చర్చలు ప్రారంభించారు.

25 మంది సభ్యులు కల సంఘం నేటి సమావేశంలో క్రింద తెల్పిన విషయాలపై పరిశీలన జరిపినట్లు తెలుస్తున్నది.

(1) సంయుక్త నియోజకవర్గాల పద్ధతిపై జరిగే ఎన్నికలలో ఏ వర్గాని కావర్గంవారు స్వతంత్రంగా నిలబడాలి. (2) శాసనసభలోనేమి, ఉద్యోగాల విషయంలోనేమి, కులాలవారీ స్థానాల ప్రత్యేకింపు పద్ధతి క్రమేపీ పదేండ్లలో రద్దు చేయాలి (3) శిక్కులు ప్రత్యేక మత వర్గంగానే వుండిపోవాలి.

తూర్పు పంజాబ్ మైనారిటీల సమస్యను పరిష్కరించడానికి అసెంబ్లీ స్పీకర్ రాష్ట్రి ప్రధానిపై సంఘాన్ని నియమించారు.

నేటి వుదయం తూర్పు పంజాబ్ రాష్ట్ర కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎల్. సింగ్ ప్రముఖులైన నేషనలిస్టులను సమావేశపరచి మైనారిటీల సమస్యా పరిష్కారంలో వారి అభిప్రాయాలను తెలుసుకొన్నారు. శాసనసభలోనేమి, ప్రభుత్వోద్యోగాలలోనేమి మైనారిటీలకు కులాలవారీ స్థానాలు ప్రత్యేకించే పద్ధతికి వారు ఏకగ్రీవంగా అనుమతి తెల్పినట్లు తెలుస్తున్నది.

శరణార్థులకేంద్ర సహాయకసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. దత్తాకూడా పై తెల్పిన విధానం రద్దు కావలని ఢిల్లీనుంచి నేడు ఒక ప్రకటన చేశాడు. ప్రత్యేక ప్రాతినిధ్యం, అవసరమైనట్లయితే, పాకిస్థాన్ నుంచి తరలివచ్చిన శరణార్థులకు యివ్వాలని కూడా ఆయన పేర్కొన్నాడు.

శిక్కునాయకుడు మిస్టర్ తారా సింగ్ నేటి ఉదయం యిక్కడకు రాగానే శిక్కులను సమావేశపరచి తమ జాతి సమైక్యతను సంరక్షించాలని పునరుద్ఘాటన చేశాడు.

హొండురాస్ యాజమాన్యం

గ్వాటిమాలా సూచనకు బ్రిటన్ తిరస్కృతి

లండన్, నవంబర్ 8—

బ్రిటిష్ హోండురాస్ యాజమాన్యం విషయమై తాము చేసిన ప్రతిపాదనలన్నిటిని త్రోసిరాజనడమే గాక ఎట్టిసమాధానానికి అవకాశంలేకుండా చేసిందని ఆరోపిస్తూ, గ్వాటిమాలా పంపిన సందేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వం నేడు తిరస్కరించింది.

హోండురాస్ తనకు న్యాయరీత్యా చెందాలని చెబుతూ, న్యాయసమ్మతమైన తీర్పుకోసం రెండేళ్ళన్నర క్రితమే తాము హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం ఈ తీర్పును పరిష్కరించాలని సూచించినప్పటికీ దానిని లక్ష్యం చెయ్యలేదనీ, అక్టోబర్ 29 వ తేదీని పంపిన సందేశమే ఆ విషయాన్ని సూచిస్తున్నదనీ బ్రిటిష్ ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది.

గ్యారంటీ బహుమతులు!

రూ. 25,000 గెలవండి!

గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 730 పోటీ నెం. 0

దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచబడినది. సీలు అన్సరుతో అంతరైటుగా పంపినవారికి రు. 18,000 లు మొదటి బహుమతి. ఎక్కువ తప్పులు పంపినవారికి రు. 5,000 లు రెండవ బహుమతి మూలంగా 3 సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 2,000 లు మూడవ బహుమతి యివ్వబడును.

57

పోస్టుచేయుటకు ఆఖరు దినము 20-11-48 ఫలితములు 30-11-48

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0

6 చతురములకు రు. 5-0-0

ఈ చతురములో 5 మొదలు 32 వరకు గల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 57 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డర్‌ద్వారాగాని పంపి, తెల్ల కాగితంపైని యెన్ని చతురములైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను. మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశ రుసుములనుబట్టి పై బహుమతులసొమ్ము మార్పబడును. ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 20-11-48 తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు, సొమ్ము కట్టవచ్చును.

నెం. M సీలు అన్సరు

27	5	19
9	17	25
15	29	7

మనియార్డర్లు, చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను:

THE LEO TRADING CO., (A.P.)

9, Singanna Naicken Street, Madras. 1.

రజ్వీ తమ్ముని పేరుతో నిజాం ఖజానా సొమ్ము

లాహోర్ ఇంపీరియల్ బ్యాంకిలో రు. 17,200 లు కలదట

(మన విలేఖరి)

హైదరాబాద్, నవంబర్ 7—

కాశిం రజ్వీ తమ్ముడు ఇబ్రహీం రజ్వీ పేరుతో లాహోరులోని ఇంపీరియల్ బ్యాంకిలో డిపాజిట్‌గా వున్న రు. 17,200 స్తంభింప చేయవలసిందిగా ఇండియా ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయాలని విజ్ఞప్తి చేయడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించింది.

పాకిస్థాన్‌లో కొన్న గోడు మలకు గాను హైదరాబాద్ కార్పొరేషన్ తాలూకు ఏజెంటుకు ఇవ్వవలసిందిగా పాకిస్థాన్‌లో వున్న ఇబ్రహీం రజ్వీకి పంపించినరు. 20,000 లలోనూ ఈ మొత్తం మాత్రం లాహోర్ ఇంపీరియల్ బ్యాంకిలో వుంది.

లాయిక్ అలీ మంత్రివర్గం రాకపూర్వం ఇబ్రహీం రజ్వీ సెకండ్ గ్రేడ్ క్లర్కుగా వుండేవాడు. లాయిక్ అలీ ప్రధానికాగానే హైదరాబాదు సముద్ధరణ శాఖ ఏర్పాటి కార్యదర్శిగా నియమింపబడ్డాడు. ఆ తరువాత పాకిస్థాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న సముద్ధరణ కార్యక్రమాలను పరిశీలించడానికనే నెపంతో పాకిస్థాన్ పంపబడ్డాడు.

తన ద్వారా పాకిస్థాన్‌లోని హైదరాబాదు కార్పొరేషన్ ఏజెంటుకు చెలించమని పంపించిన మొత్తంలో స్వంత ఖర్చులకింద రూ. 2,800లు పోను మిగతా సొమ్ము తన పేరుతో ఇంపీరియల్ బ్యాంకిలో జమకట్టాడు. ఈ మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని హైదరాబాదు ప్రభుత్వం పై విజ్ఞప్తిని ఇండియా ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించింది.

హైదరాబాదు పోలీసు దళాల పునర్నిర్మాణం

మద్రాసు అధికారుల సహాయం

హైదరాబాద్, నవంబర్ 7—

హైదరాబాదు పోలీసు దళాల పునర్నిర్మాణం పూర్తికావచ్చింది: పోలీసుబలాల విస్తరణ పేరుతో లాయిక్ అలీ మంత్రివర్గం నియమించిన అదనపు ఉద్యోగాలన్నీ రద్దు చేయబడినవి. అన్ని జిల్లాలలో ఈ విధంగా ఏడుగురు మాత్రమే అదనంగా నియమింపబడ్డారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు హోదాకు మించిన హోదాగల పోలీసు ఉద్యోగులందరూ ప్రస్తుతం సెలవులో వున్నారు. వీరి భవిష్యత్తును గురించి ఇంకా అంతిమ నిర్ణయం జరగలేదు.

ఈ లోగా హైదరాబాద్ సాయుధదళాలు తగ్గింపు విషయం అమలు జరుగుతున్నట్టు భావించవచ్చు. స్థిరనివాసులు ఏర్పరచుకొన్న సైనికులుగా వున్న ముల్కీలు ఒక ఏడాది కన్న తక్కువకాలం సైనికులుగా వుంటే విడుదల జరగాలని ఇదివరలో జరిగిన నిర్ణయం అమలు జరగదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. కాని నాన్ హైదరాబాదీయులుగా ఉండా వున్నవారంతా విడుదల చేయబడతారట.

హైదరాబాద్ పోలీసుదళాల పునర్నిర్మాణ బాధ్యత పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి. పాత్రోకు అప్పగింపబడింది. ఈ విషయంలోనే మద్రాస్ పోలీసు అధికారులు కూడా ఈయనకు సహాయం చేస్తారని శ్రీ శ్రీనివాసాచారిగారి సహాయం తప్పక తీసుకుంటారని అనుకుంటున్నారు. విడుదల చేయబడిన హైదరాబాద్ సైనికులలోని నాన్-ముల్కీ అందరూ వెళాబుకు విడుదల చేయబడతారు. అవివాహితులైనవారు నవంబరు 16వ తేదీకి, వివాహితులైన వారు తమ కుటుంబాలతో సహా 30వ తేదీకి విడుదల అవుతారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

వైస్‌ఛాన్సలర్‌గా నవాబ్ అలీజంగ్

హైదరాబాద్, నవంబర్ 7—

నిజాం ప్రభుత్వం మాజీ-మంత్రి నవాబ్ అలీయావర్‌జంగ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నూతన వైస్‌ఛాన్సలర్‌గా పనిచేస్తారు. ఇత్తెహాద్ ముస్లిమీన్ విశ్వాసఘాతుక తీర్మానంవలన ఈయన ఇదివరలో తన మంత్రి పదవికి రాజీనామా ఇవ్వవలసి వచ్చింది. వైస్‌ఛాన్సలర్‌గా ఈయన పేరును నిజాం ఇంకా అంగీకరించవలసి వున్నదట. దక్షిణాఫ్రికా సమస్యమీద మిత్రరాజ్య సమితికివెళ్లిన ప్రథమ భారతీయ ప్రతినిధి వర్గానికి మిస్టర్ జంగ్ సలహాదారుగా పనిచేశాడు. ఇండియాతో సంప్రతింపులు జరిపిన నిజాం రాయబారవర్గంలో సభ్యుడుగా కూడా పనిచేశాడు.

చీఫ్ కమీషనర్‌చే మయూర్‌భంజ్ పరిపాలన?

బాలసూర్ (ఒరిస్సా), నవంబర్ 8—

ఇండియా సంస్థానాల మంత్రి కార్యాలయం తరఫున డాక్టర్ డి. వి. రిగీ (పూర్వం సి. పి. లో జబ్బల్‌పూర్ డివిజన్ కమీషనర్) మయూర్‌భంజ్ పరిపాలనా బాధ్యతను నవంబర్ 8వ తేదీని స్వీకరిస్తాడని తెలుస్తున్నది.

డాక్టర్ రిగీ నేటి ఉదయమే ఆ సంస్థానం ముఖ్యపట్టణం బారీపాదాకు బయలుదేరాడు.

మయూర్‌భంజ్‌లో శాంతి రక్షణకు యూనియన్ సేనలు

కటక్, నవంబర్ 7—

దాదాపు 300 మంది ఇండియన్ యూనియన్ సైనికులు నేడు కలకత్తానుంచి రూపాన్ని చేరుకున్నారు. అక్కడినుంచి వారు వెంటనే మయూర్‌భంజ్ సంస్థానంలోని బారీపాదాకు పంపబడినట్లు "ప్రజాతంత్ర" పత్రిక ప్రకటించింది. ఆ సంస్థానానికి క్రొత్తగా చీఫ్‌కమిషనర్‌గా నియమించబడిన డాక్టర్ రిగీకి, ఆ సంస్థానంలో శాంతిభద్రతల రక్షణ విషయంలో తోడ్పడడానికై అక్కడికి సైనికులు పంపబడినట్లు తెలుస్తున్నది.

మొయిన్ జంగ్ వగైరాలకు ఏ విదేశీయ ప్రభుత్వం ప్యాస్‌పోర్టు లిచ్చింది?

—ఢిల్లీ కోర్కెపై దర్యాప్తు

హైదరాబాద్, నవంబరు 7—

నిజాంతరపున మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేయడానికి వెళ్లిన హైదరాబాదు ప్రతినిధులు తమ ప్యాస్ పోర్టులను ఎలా సంపాదించారు? ఏ విదేశమైనా సహాయం చేసిందా? ఈ విషయాన్ని గురించి ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖ సూచనపై హైదరాబాదు ప్రభుత్వం తగిన దర్యాప్తులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం సూచనలను అనుసరించి ఇకనుంచి సంస్థాన వాస్తవ్యులకు కావలసిన ప్యాస్ పోర్టులు మద్రాసు ప్రభుత్వం జారీ చేయడానికి అధికార మివ్వబడింది.

హైదరాబాద్ సంస్థాన వాస్తవ్యులకు ప్యాస్ పోర్టులు జారీచేయడాన్ని గురించి ఇండియా ప్రభుత్వానికి, నిజాం ప్రభుత్వానికి గత రెండు సంవత్సరాలనుంచి జరుగుతున్న వివాదం నేటికి పై విధంగా పరిష్కారం అయింది.

ఈ పరిష్కార మార్గాన్ని ఇదివరలోనే కేంద్ర ప్రభుత్వం సంస్థానాలశాఖ సూచించింది కాని, హైదరాబాద్ సర్వస్వతంత్రతను ఈ పద్ధతిని అంగీకరిస్తే తగ్గించివేయడం కాగలదనే నెపంతో నిజాం పాలకులు ఇదివరలో త్రోసివేశారు అయితే, ప్యాస్‌పోర్టు విషయంలో మరొకవిధమైన ఏర్పాటు ఏదీ లేకపోవడంవలన అనేకమంది నిజాం అనుచరులు, అధికారులు, అనేక కార్యక్రమాలకని విదేశాలకు బయలుదేరడం, వీరికి కావలసిన ప్యాస్ పోర్టులను చివరకు పాకిస్థాన్ ప్రభుత్వం సప్లయి చేయడం జరుగుతున్నది.

మొయిన్ నవాజ్ బంగళా ప్రభుత్వ స్వాధీనం

లాయిక్ అలీ మంత్రివర్గంలో విదేశాంగ, ఆర్థికశాఖలమంత్రిగావుండి, మిత్రరాజ్య సమితికి ఇండియాపై ఫిర్యాదుచేయడానికి వెళ్లిన నిజాం ప్రతినిధివర్గనాయకుడుగా వున్న నవాబ్ మొయిన్ నవాజ్‌జంగ్ ఇంటిని హైదరాబాదు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నదని అధికారరీత్యా తెలుస్తున్నది.

మొయిన్ నవాజ్ జంగ్ బంగళా హైదరాబాద్ నగరం పొలిమేరలలోవుంది. హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగావున్న మిస్టర్ ఎల్. సి. జైన్ ప్రస్తుతం ఈ బంగళాలో వుంటున్నారు.

మొయిన్ నవాజ్ అభాండాలు

హైదరాబాదు అధికారుల విమర్శ

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 7—

హైదరాబాదు ప్రభుత్వంలోని ముస్లిం ఉద్యోగులందరూ బర్తరఫ్ చేయబడి, ఇండియా నుంచి రప్పించబడిన నాన్-ముస్లింలు నియమింపబడుతున్నారని, పారిస్‌లో మిత్రరాజ్యసమితికి మొయిన్ నవాజ్ వ్రాసిన లేఖనుగురించి మిలిటరీ ప్రభుత్వాధికారి నాతో మాట్లాడుతూ, "అది పూర్తిగా సత్యదూరం" అన్నారు. హైదరాబాదు ప్రభుత్వంలో నేటికి అనేకవేలమంది ముస్లింలు అనేక ఉన్నత స్థానాలలో అధికారులుగా వున్నారని, కాగ కొద్దిమంది మాత్రమే బర్తరఫ్ చేయబడ్డారనికూడా తెలియజేశారు.

బర్తరఫ్ చేయబడిన ఉద్యోగులకు రజాకార్ దురంతాలతో సంబంధంవున్నదని పూర్తిసాక్ష్యం సేకరింపబడిన తరువాతనే వారు తొలగింపబడ్డారనీ, అదీగాక కర్నల్ రహమాన్‌చే ఆ కేసుల పూర్తివిచారణ జరిగేవరకు ఆ ఉద్యోగులు "సస్పెన్షన్"లో వుంచబడ్డారనికూడా ఉద్ఘాటించారు: ఆ విచారణలో ఈ ఉద్యోగులు నిర్దోషులని తేలగానే, వారిమీద ఇక ఎటువంటి శిక్షణ చర్య తీసుకోబడదని వివరించాడు. "తప్పులు చేసిన ఉద్యోగులను దండించకుండావుండే ప్రభుత్వం ఎక్కడైనా వుంటుందా?" అనికూడా ప్రశ్నించాడు.

నూతన ఉద్యోగులు

హైదరాబాదులో ఆర్గనైజేషన్ ఆఫీసరుగా నియమింపబడిన మిస్టర్ జోషీ నేడు పదవీ స్వీకారం చేశాడు. శ్రీ జోషీ గత 35 సంవత్సరాలుగా బొంబాయి ప్రభుత్వోద్యోగిగా ఉన్నాడు.

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ రిపబ్లిక్ రిలేషన్సు ఆఫీసరుగా మేజర్ రాం, సదరంగాణి నియమింపబడ్డారు.

హైదరాబాదుప్రభుత్వం సముద్ధరణశాఖ సహాయ కార్యదర్శిగా శ్రీమతి సుశీలాబాయ్ పఠక్ నియమింపబడింది. ఈమె నాగపూర్ యూనివర్సిటీలో ఎమ్. యే వరకు చదివింది లాయక్‌అలీ ప్రధానికాకపూర్వం నిజాంప్రభుత్వం రేషనింగ్ ఆఫీసరుగావుండి, తరువాత డిస్‌మిస్ చేయబడింది.

హైదరాబాదు ఎలక్షన్ కమీషనర్‌గా నియమింపబడిన శ్రీ ఎమ్. శేషాద్రి మెదకు, మహబూబ్‌నగర్, రాయచూరు జిల్లాలలో రేపటినుంచి పర్యటనచేస్తాడు హైదరాబాదు రాజ్యాంగపరిషత్తు ఎన్నికలకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లను గురించి ప్రాంతీయ అధికారులతో సంప్రతింపులు జరుపుతాడు.

హైదరాబాదు ప్రభుత్వం అడిషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ ఆర్. డి. ప్రధాన్ గౌరవార్థం శుక్రవారంనాడు హైదరాబాదు క్లబ్‌లో ఏర్పాటు చేయబడిన విందు సమావేశంలో ఆయన మాట్లాడుతూ "తమ సమష్టి" క్షేమంకోసం హైదరాబాదు వాస్తవ్యులంతా ఏకంగా కృషి చేయవలసిన సమయం వచ్చిందని అన్నాడు.

రజాకార్ల అరెస్టు

హైదరాబాదు, నవంబర్ 8—

జహీరాబాద్ ప్రముఖ రజాకార్ ఇబ్రహీం హైదరాబాద్‌లో తలదాచుకొని వుండగా గత రాత్రి పోలీసులు అరెస్టుచేశారు. జహీరాబాద్‌లో జరిగిన అనేక దురంతాలకు ఇతడే బాధ్యుడట.

బలాంనుంచి శుక్రవారం సాయంకాలం వంద మంది రజాకార్ ఖైదీలు కార్వార్ టిచ్ జైలుకు తీసుకొని రాబడ్డారు. త్వరలోనే మరొక 100 లేక 150 మంది ఖైదీలు కూడా ఇక్కడకు రప్పించబడతారని తెలుస్తున్నది.

మేజర్ జనరల్ చౌధురి

హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి మద్రాసునుంచి తిరిగి విమానంలో నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చాడు.

నల్లగొండ, వరంగల్లులలో స్వామీజీ పర్యటన

సంస్థాన కాంగ్రెస్ భవితవ్యాన్నిగురించి ఢిల్లీలో ఆలోచన

సికిందరాబాదు, నవంబర్ 7—

నల్లగొండ, వరంగల్లు జిల్లాలలోని పరిస్థితులను స్వయంగా తెలుసుకోడానికి గాను స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రామానందతీర్థ రేపటి నుంచి నాలుగు రోజులు పర్యటన చేయడానికి బయలుదేరుతున్నారు. ఈ పర్యటన సందర్భంలోనే ఔరంగాబాదును కూడా దర్శిస్తారు.

ఈ పర్యటన ముగింపుకాగానే స్వామీజీ ఢిల్లీ వెళ్ళి, స్టేట్‌కాంగ్రెసు భవితవ్య సమస్యనుగురించి పండిట్ నెహ్రూతోను, సర్దార్ పటేల్‌తోను సంప్రతింపులు జరుపుతారు.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు సమావేశం నవంబరు 30వ తేదీన జరుగుతుంది. అంతకు కొన్నిరోజులు ముందుగా కార్యవర్గ సమావేశం కూడా జరుగుతుంది.

డిసిప్లినరీ చర్యలు తీసుకోబడిన సభ్యులు

హైదరాబాదు, నవంబర్ 7—

హైదరాబాదు స్టేట్‌కాంగ్రెసు హైకమాండ్‌చే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడిన సభ్యులందరు కలిసి "నిరసన తెలియజేయడానికి" ఒక కమిటీని ఏర్పాటు చేసుకొన్నారు. కార్యవర్గం తమపై తీసుకొన్న డిసిప్లినరీ చర్యలు అక్రమమని ఆందోళన చేయడానికి వీరు కార్యక్రమాన్ని నిర్ణయిస్తారట.

గోవారేవు వ్యవహారం

శ్రీ మున్షీ అసమ్మతి

బొంబాయి, నవంబరు 7—

గోవారేవును కొనడానికిగాను నిజాంప్రభుత్వం 10,000 పౌనులను పోర్చుగీసు ప్రభుత్వానికి చెల్లించిందని తాను చెప్పినట్లు పత్రికలలో ప్రకటింపబడిన వార్త అసత్యమని, గోవారేవును కొనడానికిగాను బేరం జరపడానికి ఒక బ్రిటిష్ ఉద్యోగికి ఆ మొత్తం చెల్లించిందని మాత్రమే తాను చెప్పానని, హైదరాబాదులో ఇండియా ఏజెంటు- జనరల్ శ్రీ మున్షీ నేడు ఒక ప్రకటన చేశాడు.

బొంబాయి రాజధానిలో దాంతా సంస్థానంవిలీనం

న్యూఢిల్లీ, నవంబర్ 5—

రాజపుత్రస్థానానికి పశ్చిమంగాను, పాలన్‌పూర్, సిరోహి, ఇదార్‌లకు చేరువవున్న దాంతా సంస్థానం రేపు బొంబాయి రాజధానిలో విలీనం కానున్నది. యూనియన్ ప్రవేశ నియమపత్రంపై దాంతా పరిపాలకుడు సంతకం చేశాడు. ఈ సంస్థానం జనసంఖ్య 31,000.

తొమ్మండుగురు అస్సాం ప్రభుత్వోద్యోగుల సస్పెన్షన్

ప్రభుత్వ ధన దుర్వినియోగం సందర్భంలో

షిల్లాంగ్, నవంబర్ 7—

అస్సాం మంత్రివర్గానికి సంబంధించిన వివిధ కార్యాలయాలలో ప్రభుత్వ ధనం దుర్వినియోగం సందర్భంలో తొమ్మండుగురు ఉద్యోగులు సస్పెండ్ చేయబడినారు.

ప్రభుత్వ [illegible] శాఖ, [illegible] కేంద్రాల సప్లయిలు, [illegible], పతితబాధనివారణ, అభివృద్ధి శాఖలకుచెందిన పద్దులను ఆడిట్ చేయడంలో కొన్ని వేల రూపాయలు దుర్వినియోగమైనట్లు బయటపడింది. వారి కేసులనుగురించి పోలీసు అధికారులు ఆలోచిస్తున్నారు.

సంయుక్త కర్నాటకరాష్ట్ర నిర్మాణం

ఇండియా ప్రభుత్వంతో రాయబారాలు జరపడానికి ఉపసంఘం నియామకం

మైసూరు స్టేట్ కాంగ్రెస్ తీర్మానాలు

(మన విలేఖరి)

బిరూర్, నవంబర్ 7—

సంయుక్త కర్నాటక రాష్ట్ర నిర్మాణాన్ని సత్వరమే కొనసాగించడానికి వీలుగా, ఇండియా ప్రభుత్వంతోను, మైసూరు మహారాజాతోను, ఇతర నాయకులతోను సంప్రతింపులు జరపడానికి.

మైసూరు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. సిద్ధలింగయ్య నాయకత్వాన, ఐదుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని, అఖిల మైసూరు కాంగ్రెసుసంఘం నేటి సమావేశంలో నియమించింది. కర్నాటక ఏకీకరణకు సంబంధించినంత వరకు మైసూరు వైఖరి ఏమిటో తెలియపరుస్తూ వర్కింగ్‌కమిటీ ఆమోదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి చర్చలో పాల్గొంటూ, మైసూరు ఇండియాలో ఒక అంతర్భాగమని, దేశంలో ఇతర ప్రాంతాలలో నివసిస్తున్నవారికన్న భిన్న దృక్పథాన్ని కలిగివుండ దానికిప్పుడు వీలులేదని, కాలగతిననుసరించి మైసూరు కూడా మారవలసివున్నదని అన్నారు.

అనంతరం కర్నాటక ఏకీకరణకు సంబంధించిన తీర్మానాన్ని శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు ప్రతిపాదించారు.

ఈ తీర్మానంలో సంయుక్త కర్నాటకరాష్ట్రాన్ని ఏర్పరచవలసిన ఆవసరాన్నిగురించి ప్రస్తావించి, ఇందుకోసం ఇండియా ప్రభుత్వంతోను, మైసూరు మహారాజాతో సంప్రతింపులు జరపడానికి శ్రీ టి. సిద్ధలింగయ్య అధ్యక్షతన. శ్రీ టి. సుబ్రహ్మణ్యం యస్. చన్నయ్య, ఎ. జి. బందిగౌడ (కార్యదర్శి) కె. జి. ఒడయార్, సభ్యులుగా ఒక ఉపసంఘం నియమించబడింది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మైసూరు కాంగ్రెసు కర్నాటకరాష్ట్ర నిర్మాణానికి సుముఖంగానే వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు. సంయుక్త కర్నాటకరాష్ట్రానికి మైసూరు మహారాజా నామమాత్రంగా, అధిపతిగా వుండగలడని, నిజానికి మైసూరు మహారాజాను "కర్నాటక సింహాసనాధుడు" అంటారని, అది సముచితమేనని కూడా శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని గోలివేటిపాలెం, నీలగిరులవంటి ప్రాంతాలన్నీ కర్నాటక రాష్ట్రంలోనే చేరవలసివున్నవని శ్రీ సుబ్రహ్మణ్యంగారు సూచించారు.

ఈ తీర్మానాన్ని శ్రీ ఎ. జి. బందిగౌడ బలపరిచాడు.

కర్నాటక ఏకీకరణ కార్యక్రమం అమలులోకి వచ్చేనాటికి ఈ సంస్థ రద్దు చేయబడవచ్చును కనుక ఈ తీర్మానాన్ని ఇప్పుడు ప్రతిపాదించనవసరం లేదని శ్రీ కె. పట్టస్వామి ఒకపాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను సూచించాడు.

కొంత చర్చ జరిగినమీదట ఇది సక్రమమేనని అధ్యక్షుడు అభిప్రాయపడ్డాడు. శ్రీ యం. యస్. జోషీ శ్రీ పట్టస్వామిని బలపరచారు.

ప్రధాని వాదన

మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి చర్చలో పాల్గొంటూ, మైసూరు, ఇండియాలో ఒక అంతర్భాగమని, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణాన్ని గురించి, వివాదాలు ఏమీ వుండకూడదని అన్నారు. ఆంధ్ర, తమిళ రాష్ట్రాలు ఏర్పడ్డంలోగల ఇబ్బందులను వివరిస్తూ, సరిహద్దు సమస్యలను పరస్పర సహకారంతో పరిష్కరించుకోవడం మంచిదని శ్రీ కె. సి. రెడ్డి అన్నాడు.

కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, సంయుక్త కర్నాటక రాష్ట్రం ఏర్పడ్డంవల్ల దక్షిణాదిని వున్న అనేక సమస్యలు పరిష్కరింపబడగలవని అన్నాడు. తీర్మానాన్ని ఆయన మనస్ఫూర్తిగా బలపరచాడు.

ఈతీర్మానానికి అనేక సవరణలు ప్రతిపాదించబడినవి. అందులో కర్నాటక రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో తగు చర్చలు జరపడానికి, దానితో సహకరించడానికి ఈ ఉపసంఘానికి అధికారం వుండాలని శ్రీ బి. సి. హాలప్ప ప్రతిపాదించిన సవరణ ఆమోదించబడింది.

ఈ మహాసభ జయప్రదం కావాలని మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్ పంపిన సందేశాన్ని శ్రీ కె. టి. సత్యనారాయణ చదివి వినిపించాడు.

మైసూరు స్టేట్ కాంగ్రెసును ఇండియన్ నేషనల్ కాంగ్రెసుకు అనుబంధసంస్థగా వుండే రాష్ట్ర కాంగ్రెసు సంఘంగా గుర్తించవలసిందని, శ్రీ కె. యస్. కుమరన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని, శ్రీ యం. యల్. నాగరాజ ఉరుసు బలపరచాడు ఈతీర్మానంపై జరిగిన చర్చలో యస్. కృష్ణ శర్మ, హెచ్. యం. చెన్నబసప్ప, రంగయ్య, బి. సి. హాలప్ప, హెచ్. యస్. సీతారాం ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు చర్చకు జవాబు చెప్పిన తరువాత తీర్మానాన్ని ఓటుకు పెట్టగా అత్యధిక సంఖ్యాకులు దీనిని ఆమోదించారు.

అనంతరం హైదరాబాదులో ఘనవిజయాన్ని సాధించినందుకు ఇండియాప్రభుత్వాన్ని, సేనలను అభినందిస్తూ, శ్రీ జి. రామచంద్రరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని, మిస్టర్ హుస్సేన్ సాబ్ బలపరచగా ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

శ్రీ ఏ. బి. లాతేకు తిరిగి కొల్హాపూర్‌లో ఉద్యోగం

కొల్హాపూర్, నవంబరు 7—

శ్రీ ఏ. బి. లాతే నేడు కొల్హాపూర్ చేరుకుని కొల్హాపూర్ మహారాజాతో సంభాషించాడు.

శ్రీ లాతేపైన శ్రీ ఆర్-వై-చావన్ (హుజూర్ చిట్నీస్)పై మొదట అధికారులు జారీచేసిన ఉత్తరువు రద్దు చేయబడినదట. శ్రీ ఆర్-వై-చావన్‌ను తిరిగి హుజూర్ చిట్నీస్‌గా నియమించినట్లు అసాధారణ గెజెట్టులో నేడు ప్రకటించబడినది.

ఇండియా గౌరవ ప్రతిష్ఠల రక్షణ

పత్రికల బాధ్యతలపై ఢిల్లీ సభలో పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7—

నేడు ఢిల్లీ దినపత్రిక "తేజ్" రజతోత్సవం ఆ పత్రిక మానేజింగ్ డైరెక్టర్ లాలా దేశబంధు గుప్తా ఇంటిలో జరిగింది. ఈ సభకు ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారి, ప్రధాని పండిట్ నెహ్రూ, ఇతర మంత్రులు, రాజ్యాంగ పరిషత్తు సభ్యులు అనేకమంది హాజరైనారు.

సభకు అధ్యక్షత వహించవలసిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజాలకపోవడంచేత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు

ఈ సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట పత్రికలపై పడిన బాధ్యతలను వివరించి, ప్రజలకు మానసికంగా అభివృద్ధి కలిగించే బాధ్యత పత్రికలదేనని ఉద్ఘాటించాడు.

విప్లవానంతరం ఫ్రాన్సు స్థితిగతులను గుర్తుకు తెస్తూ, పరిస్థితులు ఎంత వేగంగా పరివర్తనం చెందినవో అంత త్వరగా అప్పుడు ఫ్రెంచి ప్రజానీకానికి మానసిక పరివర్తన సంభవించలేదని, ప్రస్తుతం ఇండియాలోకూడా సరిగా ఆ పరిస్థితులే కలవని అన్నాడు.

స్వాతంత్ర్య సముపార్జనకు పూర్వం కలిగివున్న అభిప్రాయాలనే స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట కూడా ప్రజలు కలిగివుండడం ఆశ్చర్యకరమని వివరిస్తూ రోజురోజుకు పరివర్తనం చెందుతున్న ప్రపంచపరిస్థితులకు అనుకూలంగా ప్రజలకు మానసికాభివృద్ధిని కలిగించడం పత్రికల బాధ్యత అని పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలను గురించి అమెరికన్ పత్రికలుచేసిన ఊహాగానాలను గురించి ముచ్చటించి, ప్రజాభిప్రాయాన్ని పత్రికలు ప్రతిబింబించలేక పోతున్నవనడానికి అది నిదర్శనమని అన్నాడు.

ఇటీవల తాను యూరప్‌లో పర్యటన చేసివచ్చిన సంగతి ముచ్చటిస్తూ, ఇండియాకు ప్రస్తుతం ప్రపంచంలో వున్న గౌరవ ప్రతిష్ఠలను తెలుసుకోడానికి తాను పర్యటనను వెళ్ళానని ప్రపంచ రాజ్యాలలో స్వతంత్ర ఇండియా గౌరవ ప్రతిష్ఠలు అత్యధికంగా ఇనుమడించినందుకు తాను చాలా సంతసించినానని, ఇండియా గత చరిత్ర, సంస్కృతి అనన్య సామాన్యమైనవి కావడంచేత, పురుషోత్తముడు గాంధీజీ ప్రభావంవల్ల ఇంతగా ప్రపంచంలో ఇండియా-కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడించినవని పండిట్ నెహ్రూ అన్నాడు.

గాంధిమహాత్ముని దివ్యసందేశాన్ని సకల ప్రపంచం గుర్తించిందని, ప్రత్యేకంగా తమ మతం ఏదైనప్పటికీ ఆసియా రాజ్యాలన్నీ నాయకత్వం కొరకు ఇండియా వైపు చూస్తున్నవని, కాగా ఇట్టి ప్రతిపత్తికి తగు హుందాతనంతో విజ్ఞతతో ప్రవర్తించడం ప్రజలవిధి అనికూడా పండిట్ నెహ్రూ అన్నాడు.

తదనంతరం సభాధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం ఎక్కడినుంచో ఊడిపడదని, ప్రజలే దాన్ని సముపార్జించుకోవలసి వుంటుందని అన్నాడు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం

ఢిల్లీ చర్చలను గురించి మంత్రి భక్తవత్సలం వివరణ

మద్రాసు, నవంబర్ 8—

మద్రాసుప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ఇటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్రప్రభుత్వాల పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొని నిన్న సాయంకాలం చెన్నపురి తిరిగివచ్చాడు.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం కొనసాగించడానికి ఒకే ప్రభుత్వానికి సంపూర్ణాధికారం లేదని నిజాం పత్రికలు ప్రకటించిన ఒకవార్తను మంత్రికి తెలియజేయగా, అది సత్యదూరమని ఆయన అన్నాడు. ఢిల్లీ సభలో ఈ విషయంపై చర్చ జరిగిందని, త్వరలో ప్రభుత్వ ప్రకటనకూడా వెలువడగలదని వెల్లడించాడు. ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా సాగగలదనేఆశయాన్ని ప్రకటించాడు.

రామపాదసాగర ప్రాజెక్టు గురించి కూడా చర్చలు జరిగినవని, ఏ ప్రాజెక్టుల నిర్మాణం ముందుగా ప్రారంభించాలో నిర్ణయించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన సంఘం ఈ ప్రాజెక్టు విషయమై ఒక నిర్ణయం చేయగలదని తెలియపరచాడు.

"ఢిల్లీ" యుద్ధ నౌక

పత్రికా ప్రతినిధుల సందర్శన

మద్రాస్, నవంబర్ 8—

పత్రికా ప్రతినిధులు నిన్న ఉదయం మద్రాస్ హార్బరుకు వెళ్ళి "ఢిల్లీ" యుద్ధనౌకను సందర్శించారు. నౌకతో వచ్చిన రాయల్ భారత నౌకాదళోద్యోగులకు చెన్నపురి పౌరులు చక్కటి సదుపాయాలు చేసినందుకు నౌకాదళాధిపతి రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్ కృతజ్ఞత తెలిపాడు.

పత్రికా ప్రతినిధులు దాదాపు నూరుమంది జట్లు జట్లుగా వెళ్ళి నౌకను సందర్శించారు. నౌకాదళానికిచెందిన ఆఫీసర్ వారిని ఓడలోని ప్రతిభాగానికి తీసుకువెళ్ళారు.

ప్రత్యేక ఆహ్వానంపై పెక్కుమంది స్త్రీలు కూడా నిన్న ఉదయం జట్లుజట్లుగా వెళ్ళి నౌకను చూచివచ్చారు.

శనివారం చెన్నపురివచ్చిన మేజర్ జనరల్ జె. ఎన్. చౌదరి (హైదరాబాద్ మిలిటరీ గవర్నర్) కూడా యుద్ధనౌకను సందర్శించారు. ఆయన నిన్న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళారు.

ఇండియా ప్రభుత్వం ఆర్థిక విధానం

శ్రీ జయప్రకాశ్ నిశిత విమర్శ

బొంబాయి, నవంబర్ 7—

"ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి తాను తీసుకోదలచిన చర్యలను ఇండియా ప్రభుత్వం ప్రకటించి అప్పుడే చాలాకాలమైంది, కాని ధరలలో ఎలాంటి మార్పులు తీసుకురాలేక పోవడంచేత ఈచర్యలు 'ఫలమై పోయినవి. ప్రభుత్వ ప్రతినిధులు సైతం తాము ఇటీవలచేసిన ప్రకటనలలో ఈసంగతిని అంగీకరించారు." అని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో విమర్శించాడు.

శ్రీ జయప్రకాశ్ ఇంకా ఇలా అన్నాడు:

దేశంలో ఆర్థికంగా కల్లోలం ఏర్పడనున్నది దీనినుంచి ఒడ్డెక్కడానికి ఒకదారి, తెన్నూ ఏమీ కనపడడంలేదు. అన్ని వర్గాలకు చెందిన ప్రజలూ దీనితో బాధపడుతున్నారు.

ఈ సందర్భంలో కార్మికులు, రోజు కూలీలు, నెలజీతం తెచ్చుకునే చిన్న ఉద్యోగులు, మధ్యతరగతి కన్న తక్కువ ఆదాయం వచ్చేప్రజలు అందరి కంటె ఎక్కువ బాధపడుతున్నారు.

జీవన ప్రమాణం నానాటికి హెచ్చిపోతున్నందున వారి వేతనం విలువ తగ్గిపోతున్నది. అందువల్ల నిజానికి వారే ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు.

బొంబాయిలో వస్త్రపరిశ్రమలలో పనిచేసే కార్మికులు ధరల ప్రమాణాన్నిబట్టి, తగు నిష్పత్తిలో కరువు భత్యం ఇచ్చే ఏర్పాటును చేసుకోగలిగారు. కాని మిగతా రంగాలలో పని చేస్తున్న కార్మికులకు, ఒక నిర్ణీతమైన మొత్తంనుంచి సంపాదించలేని ఇతర తరగతులవారికి, నానాటికి పెరిగిపోతున్న ధరలబారినుంచి తప్పించుకోడానికి ఎలాంటి రక్షణలు లేవు. కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు జీవిత ప్రమాణాన్ని తెలిపే పాయింట్లలో, ఇరవై పాయింట్లు పెరిగితే, మరి అయిదు రూపాయలు ఎక్కువగా కరువుభత్యం ఇవ్వాలని కేంద్ర వేతన నిర్ణాయకసంఘం సిఫారసు చేసింది.

ప్రభుత్వం దీనిని ఆమోదించింది. కాని ఏదోవంక చెప్పి ఈ సిఫారసును అమలు జరపడం మానుకున్నది. ఇందువల్ల ఉద్యోగులలో తీరని అశాంతి ప్రబలుతున్నది. వారు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువల్ల వారి సామర్థ్యం తగ్గిపోతున్నది. ఏ ప్రభుత్వమైనా తన ఉద్యోగుల జీతాలను, జీవిత ప్రమాణాన్ని ఒక స్థాయిలో వుంచకపోతే, అది ఆ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానం ఎంత దివాళాకోరుగావున్నదో తెలుసుకోవడానికి మంచి నిదర్శనం కాగలదు."

ఇప్పటి పరిస్థితులను చర్చించి, ప్రభుత్వాన్ని తన ఆర్థిక విధానం మార్చుకునేటట్లు ప్రోత్సహించడంకోసం, ధరలు తగ్గడానికి అనుసరించదగు చర్యలను నిర్ణయించడంకోసం ఈ నెల 27, 28 తేదీలలో కార్మిక ప్రతినిధులసభ బొంబాయిలో జరుగగలదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటించాడు.

శ్రీ గోల్వాల్కర్‌పై నిషేధాజ్ఞలు

బహిరంగసభలలో ఉపన్యసించరాదట

న్యూఢిల్లీ, నవంబర్ 8—

రాష్ట్రీయ స్వయంసేవక సార్‌సంఘచాలక్ శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌పై ఢిల్లీ జిల్లా మేజిస్ట్రేటు పంజాబ్ శాంతిరక్షణ చట్టంకింద జారీచేసిన ఉత్తర్వు మూడు నెలలు అమలులో వుంటుంది.

ఈ నిషేధాజ్ఞను అనుసరించి శ్రీ గోల్వాల్కర్ (1) ఢిల్లీ జిల్లామేజిస్ట్రేటునుంచి లిఖితరూపంగా అనుమతి పొందనిదే ఢిల్లీ మునిసిపల్ హద్దులు దాటి వెళ్ళకూడదు; బహిరంగ సభలలో ఉపన్యసించకూడదు.

(2) జిల్లామేజిస్ట్రేటునుంచి లిఖితరూపంగా పూర్వానుమతి పొందకుండా ఆయన వార్తాపత్రికలకు, సంచికలకు వార్తలను పంపకూడదు. (3) కేంద్రప్రభుత్వంపై అసంతృప్తినిగాని, ద్వేషభావాన్నిగాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నవారితోను దేశంలో వివిధ వర్గాలమధ్య చీలికలు కల్పించడానికి, శాంతి భద్రతలను భంగపరచడానికి యత్నిస్తున్నవారితోను ఆయన ఏవిధంగాను సంబంధం వుంచుకోకూడదు.

ది భారత లక్ష్మి బ్యాంకు లిమిటెడ్

(షెడ్యూల్డు బ్యాంకు: స్థాపితం: 1929)

హెడ్డాఫీసు: మచిలీపట్టణం: సెంట్రలు ఆఫీసు: మద్రాసు.

శ్రీ॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారిచే స్థాపింపబడి శ్రీ బొబ్బిలిరాజావారి అధ్యక్షతను దిన దిన ప్రవర్ధమానమగుచున్న ఆంధ్రుల అభిమాన బ్యాంకింగు వ్యాపార సంస్థ.

ఆకర్షణీయమయిన వడ్డీరేట్లతో ఫిక్సెడు డిపాజిట్లు, ఇతరత డిపాజిట్లు అంగీకరింపబడుచున్నవి. అన్ని విధములయిన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును. వివరములకు మా యీ క్రింది కార్యాలయములకు వ్రాయుడు.

బెజవాడ, బొబ్బిలి, కాకినాడ, గుడివాడ, గుంటూరు, గవర్నరుపేట (బెజవాడ), కావలి, మచిలీపట్టణం, నర్సాపురం, నూజివీడు, రాజోలు, రామారావుపేట(కాకినాడ), మద్రాసు.

విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు మొదలగు పట్టణములలో బ్రాంచీలు పెట్టుటకు యేర్పాట్లు చేయబడుచున్నవి

మద్రాసు, 29-10-48

టి॥ వెంకటరత్నం, మేనేజింగు డైరెక్టరు.

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపించినారు. మేముఅమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మి బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతుతోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచునామ్ము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్‌చంద్ శోబాచంద్,

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్

95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 3.

శరీరం, తలపై చర్మ రోగాలు



జగత్ప్రసిద్ధమైన జామ్-బక్ నివారిస్తుంది

మూలికలతో తయారైన ఈ అద్భుతమైన జామ్-బక్ చర్మంలోనికి యింకుతుంది. అందుకే అది అతిశీఘ్రంగా బాధను నివారించి, వ్యాధికారణమైన క్రిములను సంహరించి, చర్మాన్ని కాపాడుతుంది. దీనిలో జంతుసంబంధమైన కొవ్వు చేరలేదని హామీ.

Zam-Buk

చర్మవ్యాధులు, గాయాలు, క్రిము కాట్లు, ఆడుకు పుండ్లు, కండరాల వాపుల సందర్భంలో వాడుటకు సర్వోత్తమమయినది.

మలామా సే ఎల్లప్పుడు హాయిగుండి

ఏజంట్లు:— మెసర్స్ దాదా అండ్ కో., నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

అనంతపురంజిల్లాలో పశువుల మేతకు కొరత

ప్రభుత్వానికి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞప్తి

అనంతపురం, నవంబర్ 4—

అనంతపురం జిల్లాలో ఆహారపరిస్థితి విషమించే సూచనలు స్పష్టంగా కనబడుతున్నవని ఇటీవల జిల్లా అంతటా పర్యటనచేసి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్న జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. వెంకటస్వామిగారు తెలియజేస్తున్నారు.

కొర్రపంట పూర్తిగా నాశనమైపోయిందనీ, జొన్నలు మున్నగు ఇతర పంటలు ఆరవాల పంతునకంటె దక్కవనీ ఆయన చెబుతున్నారు. చెరువుల కిందవున్న మాగాణీపంట చాలా స్వల్పమనీ అదైనా వర్షాలు తిన్నగా కురిస్తేనే దక్కుతుందనీ కంట్రోల్సు లేవింగ్ లను తిరిగి ప్రభుత్వం విధించబోతున్నదని తెలిసి పేద రైతులు భయపడుతున్నారని కూడా ఆయన చెప్పారు.

పరిస్థితులు చక్కబడేవరకు ధాన్య సేకరణ విధానాన్ని ఈ జిల్లాలో అమలుపరచవద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. అధికాహారోత్పత్తికి రైతులకు సహాయం చెయ్యవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అడవులలో నుంచి పశువులమేతను తెప్పించి చౌకధరలకు రైతులకు విక్రయించే ఏర్పాటు చెయ్యవలసిందని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇంటి యజమాని ఘోర దురాగతం

ఇల్లు ఖాళీ చెయ్యనందుకు అద్దెకున్నవాని హత్య

కడప, నవంబర్ 4—

గత ఫిబ్రవరి 7 వ తేదీని కాకల చిన వెంకట సుబ్బయ్య అనే వానిని హత్య చేసినందుకుగాను ఆరవేటి బుల్లెయ్య (22) అనే వానికి కడప సెషన్సు జడ్జి మిస్టర్ ఎ. ఎమ్ ఆర్ దావిదర్ ద్వీపాంతరవాస శిక్ష విధించాడు.

హత్య చెయ్యబడ్డ అతను ముద్దాయి యింట్లో అద్దెకు వుంటున్నాడనీ, అతను యిల్లు ఖాళీచెయ్యడానికి నిరాకరించగా, కోర్టుద్వారా అతనిని ఇంట్లో నుంచి పంపివెయ్యడానికి ఇంటి యజమాని చేసిన ప్రయత్నం వ్యర్థమైపోయినందున అతడు వెంకట సుబ్బయ్యను ప్రొద్దుటూరు పట్టణంలో నడిరోడ్డు మీద కత్తితో పొడిచి గాయపరచాడని అంతట సుబ్బయ్య ఆసుపత్రిలో చేర్చబడ్డాడనీ తరువాత 11 రోజులకు అతడు మరణించాడనీ ప్రాసిక్యూషన్ కథనం.

కడప మునిసిపాలిటీ

పరిపాలన అసంతృప్తికరమని కలెక్టర్ విమర్శ

కడప, నవంబర్ 4—

కడప మునిసిపాలిటీ 1947-48 సంవత్సరం పరిపాలన నివేదికను వ్యాఖ్యానించేస్తూ జిల్లా కలెక్టర్ పరిపాలన అసంతృప్తికరంగా ఉన్నదనే చెప్పాలన్నారు. రోడ్లు బొత్తిగా పాడుగ ఉన్నవనీ, వాటిని వెంటనే మరమ్మతు చేయించడం అవసరమనీ, వీధులలో దీపపు సౌకర్యం, పట్టణానికి నీటి సప్లయి చాలినంతగా లేదనీ ఆయన అన్నాడు.

ప్రాథమిక విద్యకూడా సంతృప్తికరంగా లేదనీ, మార్కెట్టువున్న ప్రదేశం ఆరోగ్యకరంగా లేదనికూడా ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ రచయితల సమావేశం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, నవంబరు 6—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"త్వరలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఆధ్వర్యాన ఆంధ్రరాష్ట్ర జాతీయ రచయితల సమ్మేళనం జరుప బూనుకున్నాము. ఈ సమ్మేళనం ఎక్కడ, ఎప్పుడు జరిగేది త్వరలో నే సర్వయించి ప్రకటించగలము.

"ఈ సమ్మేళనం సందర్భంగా ఉత్తమ గ్రంథములను [illegible] బహుమానాలు ఇచ్చే [illegible]

"జాతీయ కథ వ్రాసినవారు, తమతమ రచనలను అచ్చయిన రెండు కాపీలు చొప్పున, అచ్చుకానిని మాత్రం ఒక్కొక్క కాపీచొప్పున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాలయమునకు పంపగోరుతున్నాము. బుర్రకథికులు తాము ఏయే కథలు చెబుతున్నదీ రాష్ట్రకాంగ్రెసు కార్యాలయానికి తెలపగోరుతున్నాను."

మక్కువపిర్కా రైతు సభ

సాలూరు, అక్టోబర్ 30—

సాలూరు తాలూకా మక్కువ పిర్కా రైతు మహాసభ ఉత్తర విశాఖజిల్లా రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొర్ల హరికృష్ణ చౌదరిగారి అధ్యక్షతను జరిగింది. పిర్కా రైతుల తరఫున శ్రీ మక్కువ అప్పారావుగారు అధ్యక్షునికి సన్మాన పత్రం సమర్పించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి శ్రీ గొర్లెం సూర్యనారాయణగారు మాట్లాడిన పిమ్మట అధ్యక్షులవారు జమీందారీల రద్దు బిల్లు,అన్యాక్రాంతపు నిషేధచట్టం, శిస్తులు తగ్గింపు చట్టం గురించి వివరిస్తూ ఈనాందారులు రైతులను సాగునుండి తొలగించడానికి చేస్తున్న దుశ్చర్యలు ఖండిస్తూ మాట్లాడారు. 1357 ఫసలీ శిస్తుల కిస్తు తగ్గింపు రేట్లు ప్రకారం రైతులు చెల్లించవలసి వుంటుందని వివరించారు.

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 5—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ విధంగా ప్రకటిస్తున్నారు:-

"భారతదేశ నౌకాకర్ణధారి పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు నవంబర్ 14 వ తేదీకి 58 సంవత్సరాలు నిండుతవి. ప్రతిభారతీయుని కాదినము పర్వదినము. భారతదేశ ప్రధాన పౌరుడగు పండిట్ నెహ్రూ రాజకీయజ్ఞత, సుస్థిర శాంతి స్థాపనకై ఆయన కృషి, పీడిత ప్రజానీకం స్థితిపట్ల ఆయనకున్న అవ్యాజకరుణలే తరుణ స్వాతంత్ర్య భారతిని అనేక ప్రమాదాలనుంచి సంరక్షించినవి. కాంగ్రెసువాదులు, కాంగ్రెసు సంస్థలు, సోదర సంస్థలు, ప్రజానీకం అందరూ పండిట్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని అత్యంత వైభవంగా జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

"పండిట్ నెహ్రూకు ఆసియావాసుల స్వాతంత్ర్యం పట్లగల ప్రత్యేకశ్రద్ధ, అభిమానాలు ప్రపంచవిఖ్యాత ప్రశంసనందుకున్నవి. ఇటీవల లండన్లో జరిగిన కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో మనప్రధాని నెహ్రూ వహించిన ప్రముఖ పాత్ర సమావేశానికి వచ్చినవారందరిచే అత్యంతంగా గౌరవించబడినాడు. దానితో భారతదేశ ప్రతిష్ఠ, విశిష్టతలు కెన్నరాని ప్రాముఖ్యత వచ్చుట భారతీయులందరికీ గర్వకారణము. పండిట్ నెహ్రూ ఔన్నత్యాని కిది ప్రబల నిదర్శనము.

ఈ మహాపురుషునివాణి నాకర్ణించవానికై మిత్ర రాజ్యసమితి ప్రత్యేకంగా సమావేశమై ఆయనకు జోహారులర్పించినది. ఈ అపూర్వ సంఘటన పండిట్ నెహ్రూ ఆసియా ఖండానికేగాక, ప్రపంచానికే ప్రాతినిధ్యం వహించుటకు తగిన నాయకుడని నిరూపిస్తున్నది.

"భారతజాతి యేకైక నాయకుడగు పండిట్ జవాహర్లాల్ నెహ్రూ 59 వ జన్మదినోత్సవం దిగ్విజయంగా జరిపి ఆయనకు మన జోహారులర్పిద్దాము. ఈవిధంగా ఆయనపై మనకుగల విశ్వాసాన్నిచాటి, నెహ్రూ ప్రభుత్వంపై మనకున్న భక్తిని మరొకమారు నిరూపించాలి."

రాజకీయ బాధితులచే సహకారసంఘ స్థాపన

సహాయార్థం ప్రభుత్వానికి విజ్ఞప్తి

కొవ్వూరు, నవంబర్ 5—

కొవ్వూరు తాలూకా కాంగ్రెస్ రాజకీయ బాధితుల, ప్రచారకుల సమావేశం నిన్న తాలూకా కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ తల్లాప్రగడ నారాయణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది.

శ్రీ ఆకుమర్తి అమ్మిరాజుగారు ఈ సమావేశం ఉద్దేశాలను తెలియజేస్తూ, ప్రస్తుతం ఈ తాలూకాలోని కాంగ్రెస్ ప్రచారకుల, రాజకీయ బాధితుల ఆర్థిక పరిస్థితులు ఘోరంగా ఉన్నవనీ, ఒకరోజు గడపడం ఒకగండంలోనుంచి బయటపడ్డంగా ఉన్నదనీ అన్నారు.

రాజకీయ బాధితుల సహకార సంఘంద్వారా ప్రభుత్వం కంట్రోల్ వస్తువులను ప్రజలకు సప్లయిచేయిస్తే, ఆర్థికంగా వారికి కొంత సహాయకరంగా ఉండగలదని ఆయన సూచించారు.

శ్రీ బొడ్డపల్లి లక్ష్మీనారాయణనరసింహం, కేశరాజు వెంకటనరసింహం అప్పారావు వేగి వీరన్న, కుప్పల సత్యనారాయణ, ఉద్దిన వెంకన్న గార్లు మున్నగు వారుకూడా మాట్లాడారు. తర్వాత క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడింది

ప్రజాసేవకులకు, ప్రభుత్వానికి ఏర్పడ్డ విభేదాలను తొలగించి ఉభయుల మధ్య సుహృద్భావాన్ని పెంపొందింప జెయ్యడానికి కృషిచెయ్యాలనీ, లంచగొండితనం, బ్లాక్మార్కెటింగ్ నిర్మూలించడానికి కృషిచెయ్యాలనీ తీర్మానాలు చెయ్యబడినవి

ప్రచారకులు, రాజకీయబాధితుల ఆర్థిక పరిస్థితులు చక్కబడడం నిమిత్తం కొవ్వూరు తాలూకాలో వారిచే సహకార సంఘాన్ని స్థాపింపజేసి ఈ సంఘానికే కంట్రోల్ వస్తువులను ప్రభుత్వం సప్లయిచేసి అమ్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

సభ శ్రీ ఆకుమర్తి అమ్మిరాజుగారి అభివందనాలతో ముగిసింది

పేదరైతులకు పిట్టుసప్లయి

ప్రభుత్వానికి చీరాల, పేరాల రైతుల విజ్ఞప్తి

పేరాల, నవంబర్ 5—

చీరాల, పేరాల "పేదరైతు కాంగ్రెస్" కార్యవర్గ సభ నిన్న సాయంకాలం మున్నం నాగేంద్రరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఈ ప్రజలకు ఫలగాయలు, పైరులు పండించడం నిమిత్తం సూపర్ పిట్టు అధికంగా సప్లయి చేయించాలనీ, భూములను జిరాయితీ చేసుకొడానికి కో-ఆపరేటివ్ సొసైటీచేత ధనసహాయం చేయించవలసిందనీ, ఈసంఘం బీదప్రజలు బంజరు, పోరంబోకు భూములలో యిండ్లుకట్టుకొని నివసించడానికి తగు స్థలాలను యిప్పించవలసిందనీ జిరాయితీ చేసుకోడానికి గట్టిపేసుకొన్న పోరంబోకు భూములలో సకాలంలో వర్షం లేకపోవడంచేత వేసినపైరు ఎండిపోయినందువల్ల, ఆ భూములను బీద రైతులకు ఉచితంగా మంజూరుచేసి, ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించ వలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలుచేశారు.

ఉప్పు ఎక్కువధరకు అమ్మినందుకు జరిమానా

శ్రీకాకుళం, నవంబర్ 4—

శ్రీకాకుళంలో ఉప్పు ధర అర్ధశేరు 6 పైసలకు, శేరు పది పైసలకు విక్రయించవలసిందని కలెక్టర్ నిర్ణయించగా, అర్ధశేరు 8 పైసలకు, శేరు ఒక అణాకు విక్రయించినందుకు ముగ్గురు వర్తకులకు ఒక్కొక్కరికి 100 రూపాయలు జరిమానా విధించబడ్డట్టు తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజమండ్రి

రాజమండ్రి పట్టణ యువజన కాంగ్రెస్సంఘం ఎన్నికలు సంఘాధ్యక్షుడు శ్రీ లంక రాములుగారి అధ్యక్షతను జరిగినవి. అధ్యక్షుడుగా లంక రాములుగారు, ఉపాధ్యక్షుడుగా రాఘుమూర్తిమూర్తం దేయులుగారు, కార్యదర్శిగా శ్రీ రాయపూడి రామకృష్ణారావుగారు,సహాయకార్యదర్శులుగా శ్రీ అకుల సత్యనారాయణ, నందిపల్లి సూర్యనారాయణ, మెరవ సూర్యనారాయణగార్లు ఎన్నుకోబడ్డారు.

•

రాజమండ్రి టైలర్సు యూనియన్ సర్వ సభ్య సమావేశం సంఘ కార్యాలయంలో శ్రీ బళ్ళా లింగయ్యగారి అధ్యక్షతను జరిగింది. టైలర్సు ఆర్థిక సాంఘికాభివృద్ధికి సహకార ఎంపోరి సంఘాన్ని నిర్మించి వాటాధనం వసూలు చెయ్యడానికి నిర్ణయించి పనిచేస్తున్నందున టైలర్సు అందరూ అందులో వాటాదార్లుగా చేరవలెనని యూనియన్ తరపున 150 వాటాలు కావాలని తీర్మానించడమైనది. టైలర్సు ఉపయోగించే దారాన్ని కంట్రోల్ విధానంలో చేర్చకపోయినచో దారం ధర అనేకరెట్లు పెరిగిపోయి బ్లాకు మార్కెట్ పాలు కాగలదనీ అందుచేత దానిపై కూడా కంట్రోల్ విధించి అందరికీ సక్రమంగా అందుబాటుగా ఉండేఏర్పాటు చెయ్యవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానంచేశారు.

నంద్యాల

నంద్యాల ఫ్యాక్టరీ పనివాండ్ల సంఘసభ ఆదివారంనాడు నూనెపల్లి గ్రామంలో శ్రీ మూలా నారాయణస్వామిగారి డిస్టిలరీవద్ద జిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. సంఘం ఆవశ్యకతను గురించి శ్రీ బండారు నాగన్న, డి. ఎక్కిరెన్న, సింగిరి శేషన్న, సి. బాలిరెడ్డి, క్రైప. రాధాకృష్ణమూర్తిగార్లు ప్రసంగించారు. సభ్యులను విరివిగా చేర్పించి 15 రోజులలో సంఘాన్ని ఏర్పాటు చేయడానికి తీర్మానించారు.

•

భారతదేశ ఉపప్రధాని సర్దార్ పటేల్ 74 వ జన్మదినోత్సవం పట్టణకాంగ్రెస్ యాజమాన్యాన పిపిల్సు అసోసియేషన్ ఆవరణలో శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (యం యల్. ఎ.) గారి అధ్యక్షతను జరుపబడింది. పటేల్ శక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ డాక్టర్ క్రైప సుబ్రహ్మణ్యశర్మ, శ్రీ బి. రామిరెడ్డి, శ్రీ రాజా పెద్దసుబ్బరాయుడు శ్రేష్ఠి, శ్రీ ఎడుకూరు ఎల్లయ్య శ్రేష్ఠి, శ్రీ డి. సి ఎల్లప్ప, శ్రీ డి. నాగమద్దులేటిరెడ్డిగార్లు మాట్లాడారు.

రాయదుర్గం

రాయదుర్గం ఆసుపత్రి ప్రసూతివార్డుకు బళ్లారి జిల్లా కలెక్టర్ శ్రీ అనంతరామన్ సతీమణి శ్రీమతి పార్వతి అనంతరామన్ శంకుస్థాపన చేశారు. ఈ వార్డును రాయదుర్గం వర్తక ప్రముఖులు శ్రీ జయంతి రామచంద్రప్పశెట్టి బ్రదర్సు 50 వేల రూపాయలు ఖర్చుచేసి కట్టిస్తున్నారు. కలెక్టర్ శ్రీ అనంతరామన్గారు మాట్లాడుతూ ప్రజలలో ధర్మదృష్టి వున్నంతవరకూ దేశానికి ఎట్టి ముప్పువాటిల్లజాలదన్నారు. దేశాన్ని నేడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రజలు అందరు ప్రభుత్వంతో సహకరించాలన్నారు. కే. నరసింహశాస్త్రి, గంగాధర చెట్టి, నిప్పాణిగార్లుకూడా మాట్లాడారు. ఆర్. యస్ బసవనగౌడుగారు 500 రూపాయలు,వర్తక ప్రముఖులు చిందనూరు నాగయ్యగారు 300 రూపాయలు వసతి గృహానికి విరాళ మిచ్చారు.

బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం ఫిర్కా రైతులు అక్టోబర్ 31 వ తేదీని బుచ్చిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో సమావేశమై శ్రీ మేనకూరు బలరామరెడ్డి గారిని అధ్యక్షులుగా ఎన్నుకొని ఫిర్కా రైతు సంఘాన్ని స్థాపించారు. రైతుల ప్రస్తుత పరిస్థితులను గురించి కొంతచర్చ జరిగినపిమ్మట ఆహార పదార్థాలపై కంట్రోల్సు ను విధించకూడదనీ, పండినచోట లెవీ పద్ధతిన ధాన్యాన్ని సేకరించి కొరత ప్రాంతాలకు సరఫరా చెయ్యాలని వ్యవసాయపు ఆదాయంపై పన్నువిధింపు శాసనం చెయ్యకూడదనీ ఎరువులు వ్యవసాయపు పనిముట్లు రైతులకు సంతృప్తికరంగా సప్లయి చేయించాలనీ, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టును త్వరలో నిర్మాణం చెయ్యవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

పుంగనూరు

పుంగనూరు కేంద్ర ఉపాధ్యాయులకు అక్టోబర్ 26 వ తేదీనుంచి నవంబర్ 1 వ తేదీవరకు కబ్ మాస్టర్ ట్రెయినింగ్ యివ్వబడింది. మద్రాసు రాష్ట్రీయ బాలభట సంఘం ఆర్గనైజర్ శ్రీ వి సుబ్రహ్మణ్యంగారు శిక్షణ నిచ్చారు. సభమునేడు స్కౌట్సు డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. వి నాయుడుగారి అధిపత్యాన జరిగిన సభలో బాల భటోద్యమాన్ని గురించి ప్రసంగాలు చెయ్యబడినవి. పుంగనూరు ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బి వెంకటాచలమయ్యగారు క్యాంపును ఏర్పాటుచేసి కావలసిన సదుపాయాలు చేశారు.

ప్రొద్దుటూరు

స్థానిక సోషలిస్టుపార్టీ సభ్యులు 2 వ తేదీ రాత్రి డాక్టర్ టి. శ్రీనివాసరాఘవాచార్యులగారి అధ్యక్షతను సమావేశమై, సి. హెచ్. పద్మనాభశాస్త్రి, కే సుబ్బరాయుడు, సి. నారాయణ, టి. అచ్యుత రామారావుగార్లను అడ్హాక్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.కార్మికులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి హరిజనోద్ధరణకు కృషిచేయడానికి తీర్మానాలు చెయ్యబడినవి.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం విద్యార్థికాంగ్రెస్వారు శ్రీ బులెళ్ళ వెంకట్రామారావుగారి అధ్యక్షతను అక్టోబర్ 29 వ తేదీని సమావేశమై డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానంచేశారు. తరువాత నూతన సంవత్సరానికి శ్రీ కె రామారావు అధ్యక్షుడుగా, సున్నె గింగరాజు ఉపాధ్యక్షుడుగా, ఎం. భోగరాజు కార్యదర్శిగా, బండారు సుబ్బారావు సహాయకార్యదర్శిగా, ఎం. మూర్తిరావు కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

చీపురుపల్లి

చీపురుపల్లి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మహాజనసభ 2 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు చీపురుపల్లిలో జరిగింది. విశాఖజిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎ. వి. సుబ్బారావునాయుడుగారు, ప్రకాశం డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె. వెంకయ్యనాయుడుగారు, విజయనగరం సెంట్రల్ బ్యాంకి సెక్రెటరీ శ్రీ కే. పాపారావుగారు మరికొందరు ఉద్యోగులు తదితర ప్రముఖులు సభలో పాల్గొన్నారు. సొసైటీ కార్యక్రమాన్ని కార్యదర్శి శ్రీ సత్యనారాయణ పట్నాయక్ సభికులకు తెలియజేశారు. సొసైటీచే ఆహార పదార్థాలలో లోటు వ్యాపారం, చేయించవలసిందిగా రిజిస్ట్రారును కోరుతూ తీర్మానం చేశారు. సంఘానికి వేతనం పై కార్యదర్శిని నియమించవలసిన అవశ్యకతను శ్రీ పట్నాయక్గారు వివరించారు.

•

చీపురుపల్లి తాలూకా గాంధీ జాతీయస్మారక నిధి సంఘం 2 వ తేదీ సాయంకాలం 6 గంటలకు యిక్కడ లోకల్ఫండ్ బంగళాలో శ్రీ వి. సత్యనారాయణ పట్నాయక్గారి అధ్యక్షతను సమావేశమైంది. నిధివసూలు గడువు డిసెంబర్ నెలాఖరుతో పూర్తికానున్నందున సభ్యులు తమ ప్రాంతంలో ప్రచారంచేసి విశేషంగా విరాళాలు వసూలుచేసి తాలూకా పేరును నిలబెట్టవలసినదిగా ఉపాధ్యక్షుడు శ్రీ జగన్నాధస్వామిగారు సభ్యులను హెచ్చరించారు. రసీదు పుస్తకాలన్నీ కమిటీ సభ్యులకు పంచిపెట్టబడ్డవి ఈ నెలాఖరుకు కనీసం 5000/ రూపాయలు వసూలు కాగలవని కమిటీవారు అంచనావేశారు.

అనకాపల్లి

3 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గాంధీ ఆశ్రమంలో విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. వి. రమణగారి అధ్యక్షతను జరిగింది నవంబర్ 12 వ తేదీని అనకాపల్లిలో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల మహాసభకు 16 వ తేదీని గోడగొండ తాలూకా ఉరట్లకోటలో జరుగనున్న జిల్లా ఈనాం రైతు మహాసభకు అన్నివిధాల సహకార మివ్వవలసిందిగా జిల్లా ప్రజలనుకోరుతూ తీర్మానించేశారు చెఱుకుపండించే రైతులకు ప్రభుత్వం వ్యవసాయపు పనిముట్లను సరఫరా చేయించవలసిందని కోరుతూ తీర్మానం చేశారు.

నిడుబ్రోలు

నందూరు బాపయ్యగారికి, అతని సహచరులు గోటిముక్కల నరసింహం, మండేపల్లి సుబ్బయ్య గార్లకు పొన్నూరు సబ్మేజిస్ట్రేటు శ్రీ బి. వి. సుబ్బారావుగారు ఒక్కొక్కరికి 3 నెలలు కఠిన శిక్ష విధించారు. ప్రాసిక్యూషను కథనం ప్రకారం నందూరు బాపయ్య పమిడిపరిపాలెంలో మొవ్వా వెంకటరత్నంగారి యింట్లో నౌకరీగావుంటూ యజమాని గ్రామంలో లేని అదను చూచుకొని, గొట్టిముక్కల నరసింహం, మండేపల్లి సుబ్బయ్యగార్ల సహాయంతో యింటిలోని యినుపపెట్టె తెరచి 1,930 రూపాయల నగదు తీసుకొని పరారి అయినారు. విచారణలో ముద్దాయిలు నేరం ఒప్పుకున్నారు.

బారువ

వ్యవసాయకూలీల సభ యిక్కడ నవంబరు 1 వ తేదీని రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గసభ్యులు శ్రీ పున్నయ్యగారి అధ్యక్షతన జరిగింది. సర్దార్ గౌతు లచ్చన్నగారు రైతులకు, కూలీలకు మధ్య ఉండవలసిన సుహృద్భావాన్ని గురించి చెప్పారు.

•

జెండాపేటలో గతనెల 31 తేదీని సర్దార్ వల్లభభాయి పటేల్ 74 వ జన్మదినోత్సవ సభ శ్రీ బి. యం. రెడ్డిగారి అధ్యక్షతను జరిగింది.

వణుదుర్రు

కైకలూరు తాలూకా వణుదుర్రు గ్రామంలో సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినోత్సవం సందర్భంలో శ్రీ వాడపల్లి లక్ష్మణరావు పంతులుగారి అధ్యక్షతను అక్టోబర్ 31 వ తేదీ బహిరంగసభ జరిగింది. శ్రీ అగస్త్యరాజు అప్పారావు, మంతసాల సత్యనారాయణరావు, గొర్తి రామబ్రహ్మం, చిత్తజల్లు నరసింహమూర్తిగార్లు పటేల్ను ప్రశంసిస్తూ మాట్లాడారు.

యలమంచిలి

గత 15 రోజులనుంచి ఈ గ్రామంలో చోరీలు విశేషంగా జరుగుతున్నవి. 2 వ తేదీ రాత్రి శ్రీ జెట్టి సూర్యారావు (అడ్వకేటు)గారి యింట్లో దొంగలు పడి 15 తులాల బంగారం, 250 రూపాయలనగదు ఎత్తుకుపోయినారు. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలు చాల భయపడుతున్నారు

విజయవాడ

విజయవాడ ఎవణ విద్యార్థికాంగ్రెస్ ఎన్నికలు ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు భవనంలో అక్టోబర్ 30 వ తేదీని జరిగినవి. శ్రీ కె సూర్యనారాయణగారు అధ్యక్షుడుగా, శ్రీ ఆర్. కె మోహనదాస్ ఉపాధ్యక్షుడుగా, శ్రీ వి. వెంకటేశ్వరరావు కార్యదర్శిగా, శ్రీ కె. రామకృష్ణారావు సహాయకార్యదర్శిగా, మరి తొమ్మిదిమంది కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనబడ్డారు

తిరుపతి

ఈ పట్టణంలో "ఓటర్లసంఘం" అనే పేరుతో ఒక సంఘం స్థాపింపబడింది. దానికి అధ్యక్షులు: శ్రీ యం. గోపాలాచార్యులుగారు, ఉపాధ్యక్షులు: శ్రీ బండేపల్లి రామకృష్ణయ్య. పి. మునసామిరెడ్డిగార్లు కార్యదర్శులు: యస్. రామదాదారి. పి. కృష్ణయ్యగార్లు

సైకిల్ దొంగిలించినందుకు నూరు రూపాయల జరిమానా

నిడుబ్రోలు, నవంబర్ 4—

పశ్చిమ గోదావరిజిల్లా వాస్తవ్యుడు అద్దగద సూర్యనారాయణ అనే అతను అప్పటు దొంగిలించి తెచ్చిన ర్యాలీ సైకిల్ను పద్మలతాడి వద్దులో డి. వెంకటసుబ్బయ్యగారికి అమ్మిన నేరానికి పొన్నూరు సబ్ మేజిస్ట్రేటు 100 రూపాయలు జరిమానా విధించాడు.

చెన్నరాష్ట్ర చెరకు ఉత్పత్తిదారులమహాసభ

చెరకు ధరల విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 5—

చెన్నరాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల మహాసభ ప్రత్యేక సమావేశం డాక్టర్ నాగన్గౌడ్ అధ్యక్షతను నేటి ఉదయం గోఖలేహాల్లో జరిగింది శ్రీ ఇ. వి. సుందరరెడ్డిగారు (దక్షిణ ఇండియా చెరకు ఉత్పత్తి దారుల సంఘాధ్యక్షుడు) స్వాగతోపన్యాసంచేస్తూ, చెరకు ధరల నిర్ణయం విషయంలో గల సమస్యలను వివరిస్తూ ఇలా అన్నారు:

"మద్రాసు ప్రభుత్వంవారు యు పి. బీహార్ లలోని రీతిగా చెరకు ధరలను నిర్ణయించడానికి సమ్మతించారు. కాని, ఆ ధరనే ఫ్యాక్టరీలు ఆమోదించాలని ఒత్తిడి చేయడానికి తమకు అధికారం లేదని ప్రభుత్వం వారు సూచించారు. అంతటవారు ఫ్యాక్టరీలతో ఒక ఒడంబడిక చేసుకుని ధరను నిర్ణయించారు. కాని, ఈ ధర ఉత్పత్తిదారులకు నచ్చలేదు. ఈ విషయంలో ఒక శాసనం చేయదలచినట్లు వాగ్దానమిచ్చి వున్నారు. అటి శాసనాన్ని ప్రభుత్వం తలపెడుతున్నదనే మేము భావిస్తున్నాము. యు. పి. బీహారులలోని ధరలే మాకు అనుకూలమైనవి.

ఇండియా ప్రభుత్వంవారు పంచదార ధరను తగ్గించదలచినచో, చెరకు పండించేవారికి వొతున్న అధికవ్యయాన్ని దృష్టిలో వుంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

తరవాత సర్ టి. ఎస్. వెంకటరామన్ ప్రారంభోపన్యాసం చేశారు. పిదప డాక్టర్ నాగన్ గౌడ్ అధ్యక్షోపన్యాసం చేశారు.

సర్ వెంకటరామన్ ప్రసంగిస్తూ దేశంలో ధనికవర్గాలు, చెరకు ఉత్పత్తిదారులు కలిసి సామరస్యంతో వ్యవహరించినప్పుడే పంచదార పరిశ్రమ వృద్ధిచెందగలదన్నారు. పంచదారను చౌకధరకు అత్యధికంగా ఉత్పత్తిచేయాలని, ప్రపంచంలో అన్నిదేశాలలోని పంచదార ధరలకన్న తక్కువ ధరకు మనం పంచదారను ఉత్పత్తి చేయాలని ఆయన సూచించారు.

డాక్టర్ నాగన్గౌడ్ ప్రసంగిస్తూ ఈరాష్ట్రంలో కనీసం మరి పది పంచదార ఫ్యాక్టరీలు ఏర్పడడం అవసరమన్నారు. ప్రస్తుతం చెరకుధర పెరుగుదలకు పంచదార పెరుగుదల ఎంతమాత్రం అనుగుణంగాలేదని ఆయన అన్నారు. ఏయే ప్రాంతాల నుంచి ఫ్యాక్టరీలకు చెరకును రవాణాచేయాల్ ప్రభుత్వం నిర్ణయించాలని ఆయన సూచించారు. పంచదార ఉత్పత్తిదారులకు వచ్చే లాభాలలో చెరకు పండించినవారికికూడా వాటా లభించాలని ఆయన కోరారు.

వ్యవసాయ ఆదాయంపై పన్ను

చెరకు ఉత్పత్తిదారుల నిరసన

వ్యవసాయ ఆదాయంపై పన్ను విధించాలనే ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ నేటిమధ్యాహ్నం తిరిగి సమావేశమయిన చెన్నరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల మహాసభలో ఒక తీర్మానం చేయబడింది. ఒకే ఆదాయంపై రెండుమారులు పన్ను వేయడమౌతుందని విమర్శించబడింది.

బెల్లం పరిశ్రమ కుటీరపరిశ్రమ కావడంచేత దానిపై అమ్మకం పన్ను విధించరాదని ఒక తీర్మానం, చెరకు కనీసధర (టన్ను) రు 62-14-6 లకు పెంచాలని ఈ ఏడాది పంటకు ఫ్యాక్టరీలవారు టన్ను కనీసం రు 54 లకు కొనాలని ఉత్తరువు చేయవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేయబడినవి.

డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం

జాతీయ సేవాసంఘం విజ్ఞప్తి

బందరు, నవంబర్ 6—

బందరు పట్టణంలోని "జాతీయసేవాసంఘం" సభ్యులు నిన్నసాయంత్రం శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమై డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ డాక్టరుగారి జన్మదినోత్సవం ఈనెల 24 వ తేదీని సముచితంగా జరుపవలసిందని ఆంధ్రమహాజనులకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానంచేశారు.

డాక్టరుగారికి "డాక్టరేట్" బిరుదును యివ్వవలసిందిగా ఆంధ్రాయూనివర్సిటీ అధికారులను కోరుతూ మరొక తీర్మానంచేశారు.

బందరురేవును అభివృద్ధిపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వేరొకతీర్మానం చేశారు

"లా" కాలేజీని స్థిరంగా బందరులోనే ఉంచవలసిందని యూనివర్సిటీ అధికారులను కోరుతూ తీర్మానం చేశారు.

గాంధిజాతీయ స్మారకనిధి

విరాళాలకు యువజనకాంగ్రెస్ కృషి

రాజమండ్రి, నవంబర్ 5—

తూర్పుగోదావరిజిల్లా యువజన కాంగ్రెస్ ఆర్గనైజర్ పెద్దాడపాపారావుగారు, కార్యవర్గసభ్యుడు మేకాడ ఉమామహేశ్వరరావుగారు, గాంధిజాతీయ స్మారకనిధి సేకరణకు ఈ నెల 16 వ తేదీ నుంచి 23 వ తేదీవరకు రామచంద్రపురం తాలూకాలో పర్యటనచేస్తారు. ఈ నెల 16 వ తేదీని అంగరలో జరుగనున్న ఫిర్కా యువజన కాంగ్రెస్ వర్కర్ల మహాసభకు ప్రతినిధులంతా హాజరై, స్మారకనిధి సేకరణకు తోడ్పడవలసిందని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞప్తిచేస్తున్నాడు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ ధర్మకారక ద్వితీయ వార్షికోత్సవ మహాజనసభ నవంబర్ 12 వ తేదీ శుక్రవారం సాయంత్రం 3 గంటలకు కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా మానికొండలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరుగుతుంది.

మద్యనిషేధ చట్టం కింద శిక్షలు

యలమంచిలిలో

యలమంచిలి, నవంబర్ 3—

యలమంచిలికి 6 మైళ్ళ సమీపంలో గల బవి వానిపాలెంకు చెందిన బొడ్డేటి రాజులు సిరిసెట్టి కొండలరావు, క్రి అప్పన్న అనువారివద్ద 15 గాలన్ల వాషను, 60 డ్రాముల సారాయిని యలమంచిలి ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ జనాబ్ మహమ్మద్ అఫిజుల్లా సాహెబ్ స్వాధీనం చేసుకొని యలమంచిలి సబ్ మేజిస్ట్రేటు కోర్టులో కేసులు దాఖలుచెయ్యగా ఆయన మొదటివానికి 3 నెలలు, మిగిలిన యిద్దరకు ఒక్కొక్కనెల చొప్పున కఠినశిక్ష విధించారు.

నిడుబ్రోలులో

నిడుబ్రోలు, నవంబర్ 4—

చెరుకుపల్లి వాస్తవ్యుడు కావేర మస్తాన్ నిషాలో వుండగా నిడుబ్రోలువద్ద ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ జోగారావుగారు అరెస్టుచేసి, కేసు పెట్టారు. పొన్నూరు సబ్ మేజిస్ట్రేటు అతనికి 20 రూపాయలు జరిమానా విధించారు.

సింహాద్రి వెంకటేశ్వర్లు అనే కొల్లిపర్ర గ్రామస్తుని వెల్లటూరువద్ద పొన్నూరు ప్రొహిబిషన్ సబ్ఇన్స్పెక్టర్ శ్రీ జోగారావుగారు అరెస్టుచేసి. అతనివద్దవున్న 24 డ్రాముల సారాయిని పట్టుకొన్నారు. పొన్నూరు సబ్మేజిస్ట్రేటు అతనికి 50 రూపాయలు జరిమానా విధించారు.

---

9 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కైకలూరు తాలూకా గోపవరం గ్రామంలోని మాగంటి సత్యనారాయణమూర్తిగారి యింటివద్ద తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరుగుతుందని కార్యదర్శి శ్రీ యేలేశ్వరపు కృష్ణమూర్తిగారు తెలియజేస్తున్నారు.

దక్షిణ భారత వయోజన విద్యా మహాసభ

ఆహ్వాన సంఘం నియామకం

వేటపాలెం, నవంబర్ 6—

6 వ దక్షిణభారత వయోజన విద్యామహాసభకు ఈనెల 4 వ తేదీన దిగువ సభ్యులతో ఆహ్వాన సంఘం ఏర్పాటుచెయ్యబడింది:

అధ్యక్షులు:— శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమ రావుగారు; ఉపాధ్యక్షులు:—శ్రీ కె. వి నాయుడు, గొల్లపూడి రామకృష్ణయ్యశ్రేష్ఠి, రావి సత్యనారాయణ చౌదరిగార్లు; కోశాధికారి:—శ్రీ పూటుమూరి అంజనేయులుశ్రేష్ఠిగారు; ప్రధాన కార్యదర్శి:—శ్రీ అమృతపల్లి శ్రీనివాసరావుగారు; సహాయ కార్యదర్శులు:— శ్రీ సున్నా పున్నయ్య, పాతూరి నాగభూషణం చౌదరి, టి జె. ఆర్. గోపాలంగార్లు. స్త్రీలశాఖకు శ్రీమతి పూటుమూరి లక్ష్మీకాంతమ్మగారు ఆహ్వానసంఘ అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డారు.

మహాసభను ఈనెల 27, 28 వ తేదీలలో జరపడానికి నిర్ణయింపబడింది. అధ్యక్షులుగా డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారిని, ప్రారంభకులుగా విద్యామంత్రిశ్రీఅవినాశలింగం చెట్టియారును,జండా ప్రతిష్ఠాపనకు రోష్ విక్టోరియాను, స్త్రీల శాఖకు అధ్యక్షురాలుగా శ్రీమతి అమ్మన్నరాజా (మద్రాసు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్)గారిని, ప్రారంభకులుగా శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారిని. ఆహ్వానించారు

సభలో చదవడానికి వ్యాసాలను వ్రాసిపంపవలసిందిగా ప్రముఖులకు, నాయకులకు ఆహ్వానాలు పంపబడ్డవి. సభ జయప్రదంగా జరగడానికి తోడ్పడవలసిందిగా ఆంధ్ర మహాజనులను శ్రీ సున్నా పున్నయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిడుబ్రోలు, నవంబర్ 4—

ఎస్. వీరాస్వామి అనే అతను ఈ గ్రామంలో కల్తీ నెయ్యి అమ్మిన నేరానికి పొన్నూరు సబ్ మేజిస్ట్రేటు 50 రూపాయలు జరిమానా విధించారు.





అవ్వా, బువ్వా కావాలనడం తగునా?: చేనేత కాంగ్రెస్ వారికి మంత్రి సీతారామ రెడ్డిగారి ప్రశ్న

మిల్లునూలు సప్లయికి అంగలార్చుతూ కొత్త మిల్లులు కూడదనడం అపసవ్యమని హెచ్చరిక

గుంటూరు, నవంబర్ 6— మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నిన్న ఉదయం విజయవాడలో బయలుదేరి తాడేపల్లి స్టేషన్‌లో దిగారు. జిల్లాకలెక్టర్ శ్రీ ప్రభాకరరావునాయుడు పోలీసు సూపరెంటెండ్ శ్రీ బి. కళ్యాణరావుగారు, శ్రీ మద్ది సుదర్శనం, మేకూరి నాగేశ్వరరావు, ఉప్పుటూరి పున్నారావుగార్లు, మరికొందరు జిల్లా అధికారులు, కాంగ్రెస్ ప్రముఖులు మంత్రికి ఘనస్వాగత మిచ్చారు. అప్పటినుంచి మంత్రి భారత్ వనస్పతి కంపెనీకి, ఆసోసియేటెడ్ సిమెంటు కంపెనీకి వెళ్ళి చూచారు.

ఆసోసియేటెడ్ సిమెంటు కంపెనీ పనివారికి మేనేజిమెంటువారు ఏర్పాటుచేసిన వసతిగృహాలను చూచి రెడ్డిగారు సంతోషించారు. అక్కడనుంచి మంగళగిరికి వచ్చారు. మంగళగిరిలో చేనేత పారిశ్రామిక సంఘంతరపున శ్రీ అక్కలకోటయ్యగారు మంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు. నంబూరు సమీపంలో బట్టలమిల్లు స్థాపించడంవల్ల మంగళగిరిలో నున్న చేనేతపరిశ్రమ నాశనం కాగలదనీ, ఇప్పటికే నూలు సరఫరా తిన్నగా జరగకపోవడంవల్ల చేనేతవారు పస్తులుంటున్నారనీ, మహాత్ముని ముఖ్యసిద్ధాంతమైన ఖద్దరు, గ్రామోద్ధరణ కార్యక్రమాలను పునరుద్ధరించడానికి బదులు, పెట్టుబడిదారుల బట్టలమిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడం, మంత్రి అట్టి మిల్లుల శంకుస్థాపనచెయ్యడం శోచనీయమని మెమోరాండంలో తెలియజెయ్యబడింది.

మంత్రి మెమోరాండంకు సమాధానమిస్తూ యిలా అన్నారు:—

"అతిశయోక్తులవల్ల, కార్యసాధన కాదు. వాస్తవస్థితిని తెలియ జెయ్యడమే ఏనాటికైనా మంచిది. నూలు సరఫరా లేనందువల్ల అనేకమంది చేనేత పనివారు మలమలమాడి చనిపోయినట్లు మెమోరాండంలో తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఎవరు ఆ విధంగా చనిపోయారో నాకు రుజువుచెయ్యండి. మీకు నూలుసరఫరా సరిగా చెయ్యడం లేదంటున్నారు. యంత్రాలను స్థాపించ వద్దంటున్నారు. యంత్రాలు లేకపోతే మీకు నూలు ఎక్కడనుంచి వస్తుందో నాకు బోధపడ్డంలేదు. చేనేతబట్ట జనసామాన్యానికి అందుబాటులో లేనిమాట వాస్తవం. ఈ పరిస్థితులలో యంత్రాలు లేకపోతే అందరికి కావలసినంత వస్త్రం ఏవిధంగా లభిస్తుంది? ప్రభుత్వం ఒక్క చేనేతపనివారి క్షేమమేగాక యావన్మంది ప్రజల క్షేమాన్ని చూడవలసిఉన్నది.

"మీరు "ఖద్దరు", "కాంగ్రెస్", "గాంధీ మహాత్ముడు", "గ్రామోద్ధరణ", మున్నగు పదాలవాడి ప్రభుత్వాన్ని నిందించారు. ఈ మాటలలో మీ కేపాటి నమ్మక మున్నదో పరీక్షించ దలచుకున్నాను. మీలో ఖద్దరు ధరించినవారులేచి నిలుచోండి. ఇంత పెద్ద సమూహంలో ఖద్దరు ధరించినవారు బహుకొద్దిమందే. కాని, ఖద్దరునుగురించి ప్రసంగించేవారు ఎక్కువమంది. దీనినిబట్టి గాంధి మహాత్మునిపై ఖద్దరుపై మీకెంత విశ్వాసమున్నదో తెలియడం లేదా? మీకు కావలసిన నూలును సరఫరా చెయ్యడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది."

అనంతరం మంత్రి నంబూరుకు వచ్చారు. అచ్చట హేమలతా బట్టలమిల్లుకు శంకుస్థాపన చేశారు. కంపెనీ డైరెక్టర్లు శ్రీ మద్ది సుదర్శనం, గుంటూరు నరసింహారావు, తెల్లాకుల జాలయ్య, వి. సీతారామయ్యగార్లు తదితరులు మంత్రికి ఘన స్వాగతమిచ్చారు. గుంటూరు నరసింహారావుగారు కంపెనీ చరిత్రను క్లుప్తంగా తెలియజేశారు.

తనకు ఈ అవకాశమిచ్చినందుకు మంత్రి సంతోషం తెలియజేస్తూ, అనవసరంగా ప్రతి విషయంలోనూ ప్రభుత్వాన్ని నిందించడం తగదనీ, ఈనాటి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అయినందువల్ల దానినినిందిస్తే, ప్రజలు తమ్ము తామే నిందించుకొన్నట్లు కాగలదనీ, ప్రజలందరు ప్రభుత్వంతో సహకరించాలని పెట్టుబడిదారులు, పనివారలు ఒకే సంస్థలో భాగస్వాములన్నసంగతి గ్రహించి, పరస్పర విశ్వాసంతో ప్రవర్తించినప్పుడే దేశ పరిశ్రమలు అభివృద్ధి చెందగలవనీ చెప్పారు. శ్రీ మేకూరి నాగేశ్వరరావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

తరువాత మంత్రి అక్కడనుంచి గుంటూరుకు వచ్చారు. ఈ సందర్భంలో సాయంత్రం హిందూ కాలేజీలో సభ జరిగింది. అచ్చట గుంటూరుజిల్లా బియ్యపు యంత్రాలయ యజమానులు, ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సువారు, గుమాస్తాల సంఘంవారు మంత్రికి మెమోరాండములు సమర్పించారు.

మంత్రికి శ్రీ తెల్లాకుల జాలయ్యగారు అల్పాహారవిందు చేశారు. మంత్రి మెమోరాండంలకు సమాధానమిస్తూ, వాటిలో తెలియజెయ్యబడ్డ విషయాలకు సమాధానమిచ్చారు. శ్రీ తెల్లాకుల జాలయ్యగారి అభినందనములతో సభ ముగిసింది.

అచ్చటనుంచి రెడ్డిగారు శ్రీ కృష్ణాశ్రమానికి వెళ్ళారు. అచ్చట జరిగిన వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మద్దిసుదర్శనంగారు, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఆశ్రమంతరపున మంత్రికి స్వాగత మిచ్చారు. ఆశ్రమం అభివృద్ధిని తెలియచేస్తూ రిపోర్టు చదువబడింది. హరిజనోద్ధరణకు, కుటీరపరిశ్రమలు పోషించడానికి ఆశ్రమం పాటుబడుతున్నదని శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు చెబుతూ, దీనికి ప్రభుత్వం సహాయం చెయ్యవలసిందని కోరారు.

మంత్రి సమాధానమిస్తూ శ్రీ మద్ది వెంకటరంగయ్యగారు ఈ ఆశ్రమంద్వారా హరిజనోద్ధరణకై ఆత్మార్పణం చేశారని, వీలున్నంతవరకు ఈ సంస్థకు ప్రభుత్వం సహాయం చెయ్యగలదని అన్నారు. శ్రీ మద్ది సుదర్శనంగారి అభివందనాలతో సభ ముగిసింది.

మంత్రి రాత్రి గుంటూరునుంచి కారులో బయలుదేరి తెనాలి మీదుగా మద్రాసుకు వెళ్లారు.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express." Press, 100, Wallajah Road, Mount Road, Madras.

తిరుపతిలో సహకారోద్యమ వార్షికోత్సవం

(మన విలేఖరి)

తిరుపతి, నవంబర్ 7— 26 వ అంతర్జాతీయ సహకార వార్షికోత్సవ సందర్భంలో నిన్న తిరుపతి పట్టణ బ్యాంకు అధ్యక్షులు శ్రీ పరమాత్ముని రాఘాపతి, తిరుపతి పాల సరఫరా సహకార సంఘాధ్యక్షులు శ్రీ సి అన్నారావుగార్లు యిక్కడ బహిరంగసభను ఏర్పాటు చేశారు.

సభకు శ్రీ ఎం. ఎం. వెంకటాచార్యులుగార్లు అధ్యక్షత వహించారు. ఆయన సహకారోద్యమం ప్రజాసామాన్యానికి చేస్తున్న ఉపకారాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. ప్రపంచ శాంతి సహకారవర్ధ్ధతులవల్లనే ఏర్పడగలదని ఆయన చెప్పారు.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తిరుపతి పాల సరఫరా సహకారసంఘంవారి పాలడిపోకు ప్రారంభోత్సవంచేస్తూ సహకారోద్యమంవల్ల ప్రజలకు గలిగిన ఉపయోగాలను తెలియజేశారు.

ఆయన ఆరోగ్యదృష్ట్యా ఆవుపాల ప్రాశస్త్యాన్ని వివరించారు.

గేదెపాలు, మేకపాలుకూడా ఆరోగ్య ప్రదమైనవనేని ఆయన చెప్పారు.

గేదె, మేకలూ గోమాత జాతిలో చేరినవన్నారు. ఉపనిషద్వాక్యలతో తుల్యమైన ఉపదేశాలు చేసిన లోకోత్తరుడు మహాత్ముడు. మేకపాలను ప్రధానాహారంగా సేవించాడని ఆయన చెప్పారు. సహకారోద్యమంలోని ముఖ్య లక్షణం బీదవారి కష్టాలలో ధనవంతులు పాల్గొనడం, ధనవంతుని సంపదలో బీదవారు పాల్గొనడం అని ఆయన తెలియజేశారు.

శ్రీ సి. అన్నారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

కడప తాలూకాలో 144 వ శెక్షన్

సబ్-మేజిస్ట్రేటు ఉత్తరువుపై జిల్లా మేజిస్ట్రేటు సవరణ

కడప, నవంబర్ 7— మొహరం పండుగరోజులలో కడప పట్టణంలోనూ, తాలూకాలోను, మహమ్మదీయేతరులు భజనలు చేసుకుంటూ, పాటలు పాడుకుంటూ, వీధులలో ఉత్సవాలు, ఊరేగింపులు జరపకూడదని అక్టోబరు 29 వ తేదీన కడప సబ్ మేజిస్ట్రేటు 144 వ శెక్షన్‌కింద జారీచేసిన ఉత్తరువును జిల్లా మేజిస్ట్రేటు శ్రీ బి. మాధవరావు నాయుడుగారు సవరించారు.

ఇండ్లలోనూ, దేవాలయాలలోనూ, చర్చీలలోనూ సంగీతంపై ప్రయోగించబడ్డ నిషేధాన్ని ఆయన రద్దు చేశారు. వ్యక్తి స్వాతంత్ర్యానికి ఎట్టి భంగం కలగకూడదన్నారు, ఊరేగింపులు చెయ్యడానికి ముందు అనుమతి తీసుకోవాలని మాత్రం ఆయన చెప్పారు.

సవరణ చేసిన ఉత్తరువులను జిల్లా మెజిస్ట్రేటు జారీ జేస్తూ సబ్ మేజిస్ట్రేటు ఉత్తరువులు ముస్లింల హక్కులను కాపాడుతున్నా అనవసరంగా మహమ్మదీయేతరులకు కష్టం కలిగించిందనీ, అది న్యాయంకాదనీ ఆయన అన్నారు.

మద్రాసు నుంచి యిక్కడికి ఒక స్పెషల్ పోలీసు దళం వచ్చింది. నేడు జాతీయ నాయకుల చిత్రపటాలనుఊరేగించడానికి ఆచార్య యన్ జి రంగా జన్మదినోత్సవ సందర్భంలో బహిరంగ సభ జరపడానికి అనుమతి యివ్వబడింది.

డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి ఉత్సవం

శ్రీ ముక్తేవి శ్రీ రంగాచార్యులుగారి ప్రకటన

తెనాలి, నవంబర్ 4— డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తిఉత్సవ ఉపసంఘం కన్వీనర్ శ్రీ ముక్తేవి శ్రీరంగాచార్యులుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"దక్షిణ భారతీయులలో 40 ఏండ్లకు పూర్వం ప్రప్రథమంగా హోమియోపతి వైద్యశాస్త్రం అభ్యసించి అనుష్ఠించి, ఆంధ్రులలో ప్రచారం చేసిన శ్రీ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి ఉత్సవాన్ని జరపడానికి గుంటూరుజిల్లా హోమియోపతి వైద్యుల సంఘం తీర్మానించింది. ఉత్సవ కార్యకలాపాలను నిర్వహించడం నిమిత్తం ఒక ఉపసంఘాన్నికూడా నియమించింది. ఆంధ్రులలో డాక్టర్ సాంబయ్యగారిపేరు విననివారుండరు. ఈయన ప్రకృతి ఆయుర్వేదవైద్యశాస్త్రాలలోకూడా ప్రవీణులు. ఉత్సవ ఉపసంఘం నవంబర్ 7 వ తేదీని తెనాలిలోని జిల్లా సంఘ కార్యాలయంలో సమావేశమై కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది. డాక్టర్ సాంబయ్యగారిపట్ల అభిమానంగల వైద్యులు వైద్యేతరులు ఉత్సవ కార్యక్రమానికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. కార్యక్రమ వివరాలు తరువాత తెలియజెయ్యబడుతవి."

లంచగొండి ప్రభుత్వోద్యోగులకు శిక్ష

మద్రాసు, నవంబర్ 5— గడచిన ఏప్రిల్ 1 వ తేదీనుంచి, జూన్ 30 వ తేదీవరకు ఉద్యోగం కాయింకాని ప్రభుత్వోద్యోగులు మొత్తం 30 మంది లంచగొండులనే కారణాన, అవినీతికి పాల్పడినారనే అనుమానంపైన ఉద్యోగాలనుంచి తొలగించబడినట్లు నేడిక్కడ ప్రకటించబడింది. ఏయేశాఖలలో ఎంతెంతమంది ఈ శిక్షకు పాత్రులైనదీ క్రింద తెల్పబడింది.

వ్యవసాయశాఖ 7, సివిల్ సప్లయిస్‌శాఖ 23, వాణిజ్యశాఖ 1, న్యాయశాఖ 1, పోలీసు శాఖ 2, రెవిన్యూశాఖ 2.

నిర్బంధ ధాన్య సేకరణ

రాయలసీమ ఆహారోత్పత్తిదార్ల సభలో నిరసన

అనంతపురం, నవంబర్ 7— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారి అధ్యక్షతను అనంతపురం మునిసిపల్ హైస్కూలు భవనంలో రాయలసీమ ఆహారోత్పత్తిదార్ల మహాసభ మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమైంది. రాయలసీమ జిల్లాలలోని పలుప్రాంతాలనుంచి రైతులు హాజరైనారు.

సమావేశంలో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి, బాలిరెడ్డిగారు మాట్లాడుతూ రాయలసీమ రైతు ఉద్యమ చరిత్రను సమీక్షించారు. శ్రీ కందుల ఓబులరెడ్డిగారు రైతులకు చేస్తున్న సేవను ఆయన ప్రశంసించారు.

వ్యవసాయదారులెదుర్కొంటున్న వివిధ సమస్యలను వివరిస్తూ కంట్రోలు, ధాన్యసేకరణ విధానాలు తొలగించాలనీ, వాటిని రద్దుచేయించడానికి రైతులంతా పూనుకోవాలనీ హెచ్చరించారు.

ప్రభుత్వాలకు రైతులపట్ల సానుభూతి, సహనం లేకపోవడం శోచనీయమంటూ ప్రభుత్వాలకు అనుభవం లేకపోవడంచేత వారికి రైతు సమస్యలు అర్థంకావడంలేదనీ, వారి సమస్యలను తెలుసుకోవాలనే తృష్ణకూడా ప్రభుత్వానికిలేదనీ, రైతులంతా ఏకమై నిర్బంధ విధానాలను ఎదిరించాలనీ అన్నారు.

చిత్తూరునుంచి వచ్చిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ పోలకల రామచంద్రారెడ్డిగారు సభను ప్రారంభిస్తూ యిలా అన్నారు:

"ఈనాడు మనలను పాలిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రభుత్వమే మనలను బాగా నడిపిస్తుందని, రైతులకు అన్నిసౌకర్యాలు కలిగిస్తుందని ఆశించి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రజలంతా ఏకోన్ముఖంగా ప్రతిఘటించారు.

"కాని, ఈనాడు ప్రభుత్వం కొన్ని రాజకీయ పరిస్థితులవల్ల ఆ వసతులు కల్పించలేకపోతున్నామని చెప్పినప్పటికీ ప్రభుత్వం కొన్ని తప్పులను చేసిందనే చెప్పాలి.

"అడ్వైజర్ ప్రభుత్వంలో అమలు పరచిన కంట్రోల్సే ఈనాడుకూడా పెట్టాలనడం విచారకరం. వీటివల్ల రైతులు నానాబాధలు పడ్డారు. తిరిగి కంట్రోల్సును విధిస్తే రైతులు గట్టిదెబ్బ తింటారు."

శ్రీ ఓ. కందుల బులరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు.

ఆహార పరిస్థితులను గూర్చి ఆయన చర్చిస్తూ ఈ ప్రమాదాన్ని తప్పుకోడానికి స్వయంపోషకం కావడమే మార్గమన్నారు. విదేశాలు ఎప్పుడూ మనకు ఆహారధాన్యాలను దిగుమతి చేయలేవని చెబుతూ రైతుకు వ్యవసాయానికి అనువైన వసతులను కల్పించాలన్నారు. ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోడానికి ఎనలేని త్యాగాలు చేసిన రైతు నేడు అధోగతిపాలవుతున్నాడని చెప్పారు. వ్యవసాయ పరికరాలసప్లయి, ధాన్యం ధరయిన్నుగు విషయాలలో ప్రభుత్వం న్యాయం కలుగజెయ్యాలనీ, రైతులు కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ సంస్థను బలవత్తరం చెయ్యాలనీ ఉద్బోధించారు.

శ్రీ కె. వి. రామకృష్ణారెడ్డి, శ్రీ పి. రాజగోపాల్ నాయుడు, ఎక్కలి రామయ్యగారుకూడా సభలో ఉపన్యసించారు. శ్రీ యన్. వి. నాయుడు, ఎ. వెంకటస్వామినాయుడు, మంత్రి నారాయణరెడ్డిగారు, శ్రీ పి. తిమ్మారెడ్డిగార్లుగూడా సభలో పాల్గొన్నారు.

అనంతరం సభలో దిగువ తీర్మానాలు ఆమోదించబడ్డవి:

తీర్మానాలు

ఆర్థిక శాస్త్రవేత్తలు, పారిశ్రామిక యజమానుల ఉత్పత్తికి లొంగిపోయి ప్రభుత్వం కంట్రోల్సును ప్రవేశపెట్టడానికి నిర్ణయించుకున్నందుకు ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తూ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోకుండా ప్రజాప్రభుత్వం కంట్రోల్సును విధించడం ధర్మంకాదనీ, కంట్రోల్సు, ధాన్య సేకరణ, లేవీవిధింగులను తక్షణమే రద్దు చేయాలనీ కోరుతూ తీర్మానించారు.

వ్యవసాయ కూలీలకు కూలీని ధాన్యరూపంగానే యివ్వాలని రైతాంగాన్ని హెచ్చరిస్తూ తీర్మానం చేశారు.

పల్లెసీమలలోని రైతుల వాస్తవిక పరిస్థితులు తెలియని కొందరు ఆర్థిక సలహాదారుల సలహాలను పాటించి వ్యాపారపు పంటలను కంట్రోల్ చెయ్యాలని మద్రాసు ప్రభుత్వంచేసిన నిర్ణయం రైతాంగంలో భయాందోళనలు కలిగిస్తున్నదని, ఇట్టి నిర్ణయాలవల్ల ఉత్పత్తి బాగా తగ్గిపోగలదని, రైతులకు ప్రభుత్వంపట్ల అసహనం కలగగలదని అధికారోత్పత్తికోరే ప్రభుత్వం అట్టి చట్టాలను చెయ్యవద్దని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

కంట్రోల్సును ప్రవేశపెట్టడంవల్ల ఉత్పన్నం కాగల విషమ సమస్యలను రైతాంగం పరిష్కరించడానికి తగిన కార్యక్రమాలను సూచించి రాయలసీమ ఆహార ఉత్పత్తిదార్ల సంఘాన్ని నడిపించడానికిగాను శ్రీ కె రామిరెడ్డిగారిని (కర్నూల్) అధ్యక్షులుగాను, శ్రీ పి రాజగోపాల్ నాయుడుగారిని (చిత్తూరు) కార్యదర్శిగాను, శ్రీ పై. ఆదినారాయణరెడ్డి, పి. సి వెంకటరెడ్డి, సి. యల్. నరసింహారెడ్డిగారు తదితర సభ్యులతోకూడిన ఒక కమిటీని ఈ సభవారు నియమించడానికి తీర్మానించారు.

"రాజకీయాలతో కళలకు ప్రసక్తి తగదు": శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు అభిప్రాయం

విజయవాడ, నవంబరు 4— "లలిత కళల అభివృద్ధికి దేశస్వాతంత్ర్యానికి సన్నిహిత సంబంధం కల మాట నిజమే. అయినప్పటికీ కళాప్రపంచంలోనికి రాజకీయాలను దొప్పించడం మాత్రం వాంఛనీయం కాదు" అని యిక్కడ రామమోహన లైబ్రరీలో జరిగిన హిందూస్థానీ సంగీతమండలి చతుర్థ వార్షికోత్సవ సభలకు అధ్యక్షత వహించిన సంగీతకళానిధి శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడుగారు ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీ సి. వి. రెడ్డిగారు సభను ప్రారంభించారు. సంగీత మండలివారు శ్రీ నాయుడుగారికి సన్మాన పత్రికను సమర్పించారు.

ఈ సందర్భంలో శ్రీ శ్రీరంగం నారాయణబాబుగారు మాట్లాడుతూ నాయుడుగారిని సన్మానం చెయ్యడమంటే తెలుగునాటి లలితకళలను తెలుగుదేశం సన్మానించుకోవడమే నన్నారు. తరువాత శ్రీ ఆరిపిరాల సత్యనారాయణగారు, శ్రీ పోలవరపు రామచంద్రరావుగారు యింకా యితరులు నాయుడుగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

తరువాత శ్రీ వెంకటసామి నాయుడుగారు సమాధానమిస్తూ యిలా అన్నారు:

"సంగీతసభలు ఉన్నతాదర్శాలతోనే స్థాపించబడుతున్నాయి. కాని, ఆంధ్రదేశంలో కాకినాడ శ్రీ సరస్వతి గానసభతప్ప తక్కిన గానసభలు నిరాటంకంగా రెండు దశాబ్దాలు కూడా నడపడంలేదు. ఇలాంటి పరిస్థితికి ముఖ్యకారణం ఏమిటి అని ఆలోచిస్తే, ఆర్థికబలం చాలకపోవడమేనని తెలియగలదు. పూర్వకాలం లలితకళలు మహారాజుల పోషణలో ఉంటూవచ్చినవి ఈనాడు దేశానికి ముఖ్యబలం ప్రజలే లలితకళలు కూడా ప్రజాదరణనుపొందాలి ఏ దేశంలో లలితకళలు ఉచ్ఛస్థితిలో ఉంటవో ఆ దేశమే సౌభాగ్యవంతమైనదని ప్రాజ్ఞులు అంగీకరించిన విషయమే. ప్రజల వికాసానికి అత్యవసరమైన కళలను పోషించడం ప్రజల విధి. నేడు తమపైబడ్డ ఈ గురుతరబాధ్యతను ప్రజానీకం ఎంతవేగంగా గుర్తిస్తే దేశానికి అంతశుభం.

"మన భారతదేశం లలితకళలకు పుట్టినిల్లు లలితకళలు అన్నింటిలో అత్యుత్కృష్టమైనది సంగీతం. భారతీయ సంగీత లక్ష్య లక్షణాల విశిష్టతను అనేక పాశ్చాత్య సంగీత శాస్త్రవేత్తలే ప్రశంసించారు. అయితే కొంది శతాబ్దాలక్రితం అన్యదేశీయ సంపర్కంవల్ల మనదేశ సంగీత లక్ష్యం కొంత మార్పు చెంది ఉత్తర దేశంలో హిందూస్థానీ సంగీతమని, దక్షిణాదిన కర్ణాటక సంగీతమని రెండు పద్ధతులుగా ఏర్పడింది. లక్ష్యాన్ని అనుసరించి లక్షణంకూడా తగు మార్పును పొందడం సహజం. అందువల్ల ప్రస్తుతం సంగీతంలో ప్రధానంగా రెండు పద్ధతులున్నాయి. ఏ కళ అయితే తన ప్రధాన సాంప్రదాయాలలోని విశిష్టతను తనలో జీర్ణించు చేసుకొని తన్మూలంగా తన పరిపూర్ణత్వానికి కృషిచేసుకో గలుగుతుందో అదే సజీవకళ. అందుచేత భారతీయ సంగీతంలోని రెండు పద్ధతులవారు సమావేశమై చర్చించుకోడం పరస్పరం లాభదాయకం. అట్టి ప్రయోజనాలను ఈ సంస్థ చాలావరకు తీర్చగలుగుతున్నందుకు హిందూస్థానీ సంగీత మండలికి నా హృదయపూర్వక అభివందనాలు. ఈ లక్ష్యసిద్ధికై వారు చేస్తున్న ఏకైక కృషికి నా ప్రత్యేక అభివందనాలు.

"భారత ప్రభుత్వం ఉత్తరదేశంలో మారిస్ సంగీత కళాశాలను పోషించడానికి.దక్షిణాన చెన్నపట్టణంలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కర్ణాటిక్ మ్యూజిక్ అనే సంగీత సంస్థను నెలకొల్పడానికి యిదివరకే నిర్ణయించి ఒకప్రకటనకూడా చేసింది ఇది సంగీత ప్రియులందరికి ఎంతో ముదావహం. అయితే ఈ విషయమై రాష్ట్రప్రభుత్వంవారు ఎంత శ్రద్ధ వహించేదీ చూడవలసివున్నది. ఈ సందర్భంలో పని ప్రారంభించటానికి ఒక తాత్కాలిక సంఘాన్ని నియమించినట్టుతప్ప ఏమిచేసినదీ ఏమి చేయబోతున్నదీ తెలియడంలేదు.

"ఒక్కొక్క భాషలో ఒక్కొక్క సొగసు ఉన్నది. కర్ణాటక సంగీతానికి తెలుగుభాషకు సాన్నిహిత్యం ఎక్కువ. రాష్ట్రంలోని వివిధ సంగీత సంఘాలను ఒక మాతృ సంస్థక్రింద కేంద్రీకరింపజెయ్యడం అవసరం. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఆంధ్రదేశంలోని వివిధ సంగీత సంఘాలవారు, విద్వాంసులు, విద్యాపోషకులు, విద్యాభిమానులు, విద్యార్థులు దీక్షతో కృషి చెయ్యవలసిందిగా హెచ్చరిస్తున్నాను

"వచ్చే డిసెంబర్ 1 వ తేదీనుంచి విజయవాడలో రేడియో స్టేషన్ ప్రభుత్వం స్థాపించబడుతున్న సంగతి మనందరికి సంతోషదాయకమే. అప్పటినుంచి ఆంధ్ర నాయకులకు యిప్పటికంటె అధిక ప్రోత్సాహం కలుగగలదని ఆశిస్తున్నాను అందుకు గాయకులు తగిన యోగ్యతలను సంపాదించడానికి కూడా శ్రద్ధవహిస్తారని నమ్ముతున్నాను."

అనంతరం శ్రీ నాయుడుగారి పాటకచ్చేరితో మొదటిరోజు కార్యక్రమం పూర్తి అయింది రెండోవ రోజున శ్రీ వరదరాజయ్యంగారి పాట కచ్చేరి జరపబడింది.

కొత్త తోకచుక్క

ఎడిలెయిడ్, నవంబర్ 7— ఆస్ట్రేలియన్ ప్రయాణీకుల విమానాన్ని నడిపే ఒక వైమానికుడు ఒక తోకచుక్క కనపడిందని నేడు ప్రకటించాడు దక్షిణ ఆస్ట్రేలియా ప్రభుత్వ ఖగోళ శాస్త్రజ్ఞుడు మిస్టర్ జార్జి ఎఫ్ డాడ్వెల్ ఈ తోకచుక్క కొత్తదని విశ్వసిస్తున్నాడు.

ఆ విమానం పెర్త్‌నుంచి ఎడిలెయిడ్‌కు వస్తూవుండగా నేటి తెల్లవారుజామున 3 గంటలకు విమానంలోని వైమానికుడు ప్రయాణీకులుకూడా ఈ తోకచుక్కనుచూచారు. తోకచుక్క మిక్కిలి తేజోవంతంగావున్నదని, దాని పరిమాణం, కాంతి దానికి సమీపంలోనే కానవచ్చిన శుక్రగ్రహంలో సగంవున్నట్లు కనిపించాయని వైమానికుడు వర్ణించిచెప్పాడు. తోకచుక్కను తెల్లవారి నక్షత్రాలు మాయ మయేవరకు దాదాపు గంటన్నర వరకు చూడగలిగామని ప్రయాణీకులు తెలియజేశారు.

"కాశ్మీర్‌లో మీకు విజయం నిశ్చయం"

యూనియన్ సైనికుల ధైర్యసాహసాలనుగురించి మంత్రి ప్రశంస

శ్రీనగర్, నవంబర్ 6— "కాశ్మీర్ ప్రజలు ఇండియన్ యూనియన్‌లో చేరినప్పుడే తమకు సంక్షేమం ఒనగూరగలదని నిర్ణయించుకున్నారు ఇక ఈ సంస్థానంలో పాకిస్తాన్ అడుగు పెట్టడానికి ఎంతమాత్రం అధికారంలేదు. ఇండియా ప్రభుత్వంవారు, ఇండియా ప్రజలు మిమ్ముచూచి మిక్కిలి గర్విస్తున్నారు. ప్రస్తుతం మీరు సాగిస్తున్నయుద్ధం బహుక్లిష్టమైనది; ప్రపంచంలో ఇట్టియుద్ధం అశ్రుతపూర్వమైనదికూడా. మీరు మహత్తరమైన విజయాన్ని సాధించారు. మీఉద్యమం న్యాయయుక్తమైనది. కనుక మీకు విజయం నిశ్చయం" అని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు (మద్రాసుప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి) విన్న ఉరీలో ఇండియన్ యూనియన్ సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు

ఈ సందర్భంలో కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా యూనియన్ సైనికులను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు: "ఇండియా వలెనే కాశ్మీర్ కూడా మతేతర ప్రాతిపదికపై ఏర్పడివున్నది. మీరు 15 000 అడుగుల మహోన్నత శిఖరాలలో ఇండియా పతాక ప్రతిష్ఠను కాపాడగలుగుతున్నారు. దీనిని బట్టి ఎల్లచోట్లా ఇండియా పతాకం వైభవోపేతంగా ఎగరగలదని విస్పందేహంగా చెప్పవచ్చు."

"మనం కేవలం ఒక ప్రాంతాన్ని రక్షించుకోడంకోసం ఈ యుద్ధాన్ని సాగించడంలేదు మన హక్కులు, ప్రధాన సూత్రాల సముద్ధరణ నిమిత్తమే మనం యుద్ధంచేస్తున్నాము. ఇది ప్రేమ విద్వేషాలమధ్య, సత్యం, అసత్యం మధ్యన సాగుతున్న యుద్ధం. పాకిస్తాన్ దుండగీండ్లు చేసేపనులతో నిమిత్తంలేకుండా, తుదివరకు ఈ యుద్ధాన్ని మనం కొనసాగించి తీరుతాము. ఈ సంస్థానంలో పందమూంగడకానికి స్థానం ఎంత మాత్రంలేదు. పాకిస్తాన్ సైనికులు ఇక్కడ ఇస్లాం ధర్మానికి విరుద్ధమైన పనులు చేస్తున్నారు. దోగ్రాల దుండగాలనుంచి ముస్లిములను రక్షించడానికి వచ్చినట్లు మిషపెట్టి; పాకిస్తాన్ సైనికులు మనగ్రామాలలో దోపిడిచేసి, వాటిని నాశనంచేసి, మన ప్రజలపై అత్యాచారాలు సాగిస్తున్నారు .

"కాశ్మీరీల కోరిక మీదనే ఇండియన్ యూనియన్ సైనికులు కాశ్మీర్‌కు వచ్చారు, ఇక్కడ దుర్భరమైన చలిలో, సర్వత్ర శిఖరాలపై యూనియన్ సైనికులు పోరాడుతూ మన నివాసాలను, కుటుంబాలను రక్షిస్తున్నారు.'

ఉరీకి ప్రథమపర్యాయం షేక్ అబ్దుల్లా ఆగమన సందర్భంలో ఉరీపట్టణం రమ్యాలంకృతమొనర్చబడినది.

మృతవీరుల సంస్మరణ

చెన్నపురిలో

మద్రాసు నవంబర్ 7— ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాలలో అసువులు బాసిన వీరుల సంస్మరణ సందర్భంలో చెన్నపురి అంతటా నేటి వుదయం 11-0 గంటల నుంచి రెండు నిమిషాలసేపు నిశ్శబ్దత పాటించబడింది.

సరిగా 11 గంటలకు ఫోర్టువద్ద ఫిరంగి పేల్చబడింది అనంతరం రెండు నిమిషాలకు మరొక ఫిరంగి పేల్చబడింది. మొదటి ఫిరంగి పేల్చగానే ట్రాములు బస్సులు మున్నగునవి ఎక్కడికక్కడ ఆగిపోయినవి. అందరూ నిశ్శబ్దత పాటించారు. రెండవ ఫిరంగి పేల్చిన పిమ్మట రాకపోకలు, ఇతర కార్యక్రమాలు తిరిగి ప్రారంభించబడినవి.

గడియారాలను ముందుగా సరిచేయడానికి ఉదయం తొమ్మిదిగంటలకు ఫోర్ట్‌వద్ద ఒక ఫిరంగి పేల్చబడింది.

లండన్‌లో

లండన్, నవంబర్ 7— యుద్ధవీరుల స్మృతి చిహ్నంగా ఏటేటా లండన్‌లో జరిగే సమావేశానికి నేడు వర్షంతో పాటు పెనుగాలివీచిన కారణంగా ఐదువేలమంది మాత్రమే హాజరయినారు. గతంలో ఇంత తక్కువమంది ఎన్నడూ మృతవీరులకు జోహారు అర్పించలేదు.

నేటి వుదయం వైట్‌హాల్‌లో మృతవీరుల స్మృతి చిహ్నంముందు జార్జిరాజు శ్రద్ధాభక్తులతో పూలమాలను వుంచారు. అంతకుపూర్వం, (11 గంటలనుంచి) రెండునిమిషాలసేపు నిశ్శబ్దత పాటించబడింది.

ప్రథమ పర్యాయంగా ఇండియా పాకిస్తాన్, సింహళం హైకమిషనర్లు ఈ సమావేశానికి హాజరయి మృతవీరుల గౌరవ సూచకంగా స్మృతి చిహ్నం ముందు పూలమాలలు వుంచారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 8—

అమ్మకం వస్తువు	రూ. అ. పై.
నవరం చిల్లరధర	76 6.0
పాట్లా బంగారం	113 12.0
మూషా బంగారం	112. 0.0
వెండి పందతులాలు	177. 0.0
వెండి తులం	1-13.0

వేరుశెనగ గింజలు

(531 వీసులు) మెసిన్ వరకు కొత్తది బజారు ధర	148-0.0	149- 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	306-8.0	307- 8.0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్" 107-8.9 108- 8.9

కొబ్బరినూనె

(30 వీసెలు) గల డబ్బి 1 కి 31- 8.9

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస శుద్ధ అష్టమి మంగళవారం నవంబర్ 9-వ తేదీ

అష్టమి పగలు 11-31 గంటలవరకు ధనిష్ఠ నక్షత్రం రాత్రి 1-36 గంటలవరకు వర్జ్యం: లేదు.

మద్రాసు రేడియో

బుధవారం, నవంబర్ 10

211 మీటర్లలో ఉదయం 7-30 బి. సరోజని (వీణ), 8-30 పాప చూడామణి (గాత్రపాట). మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 ఆర్. అన్నపూర్ణాదేవి (సితారు), 6-20 సి. వి. సంపూర్ణం (గాత్రపాట), 7 గంటలకు పి. పకీరుస్వామి (ఫిడేలు) 8 గంటలకు "వసంతసేన" తెలుగు నాటిక. రచయిత :ఊటుకూరి సత్యనారాయణ, 9-40 (వీణ).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు. 7-30 ఎస్. వి. శ్రీనివాస అయ్యంగార్ (వీణ).

ఓట్ల నమోదుకు దరఖాస్తులు

చెన్నపురిలో ఆదివారంనాడు 5,000 సమర్పించబడినవట

మద్రాసు, నవంబర్ 8— ఓటర్లుగా చేరే సందర్భంలో దరఖాస్తులను సేకరించడానికి చెన్నపురిలోని ప్రతి డివిజన్ లోను ప్రభుత్వం తెరచిన కేంద్రాలలో నిన్న 5 000 మొదలు 7,000 దరఖాస్తులు వరకు చేరినవి. దరఖాస్తుల సేకరణకు నిన్నటితో గడువు పూర్తి అయింది.

శనివారం సాయంకాలంవరకు తమకు 88 000 దరఖాస్తులు చేరినవని, ఇళ్ళకువచ్చి వీటిని సరిచూసే కార్యక్రమం కొద్ది రోజులలో ప్రారంభం కాగలదని మద్రాస్ కలెక్టర్ శ్రీ వి. వి సుబ్రహ్మణ్యం నిన్న రాత్రి "ఆంధ్రపత్రిక" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నాడు.

డివిజన్‌లలో దరఖాస్తుల సేకరణ నిన్న సాయంకాలం ఐదు గంటలకు పూర్తి అయింది. ఉత్తర మద్రాసులో దరఖాస్తులు ఎక్కువగా చేరినట్లు తెలుస్తున్నది

దరఖాస్తులన్నీ బంగీలుకట్టి కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసరుకు పంపించారు. తర్వాత అవి మద్రాస్ కలెక్టర్‌కు పంపబడుతవి.

కలకత్తాలో

కలకత్తా, నవంబర్ 6— కలకత్తాలో వోటర్ల జాబితాలను తయారు చేయడం మురుకుగా సాగుతున్నది. ఆయవారాలలో ఈకార్యక్రమం పూర్తికాగలదని తెలుస్తున్నది.

కలకత్తానగరంలో దాదాపు 10 లక్షలమంది వయోజనులు వున్నారని, వారిలో మూడవవంతు స్త్రీలు వుండవచ్చునని అంచనా వేయబడింది.

నూలు ధరలు

మద్రాసు, నవంబర్ 3— చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ నూలు చిల్లర, టోకుధరలను క్రిందివిధంగా నిర్ణయించారు.

టోకుధర: బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ నిర్ణయించిన మిల్లువద్ద ధర—పైన నూటికి రు 3-.-0.

చిల్లర ధర: బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ నిర్ణయించిన మిల్లువద్ద ధర—పైన నూటికి రు 7-13-0.

నూలు అమ్మకం లైసెన్సులు కల వర్తకులు సహకారసంఘాలవారు పైధరలకు అదనంగా అమ్మకంపన్ను, రవాణాఖర్చులు వేయవచ్చు

ఈ విధంగా చెన్నరాష్ట్రంలోని టోకు వర్తకులకు మిల్లువద్ద ధరకుపైన నూటికి రు 3-8-0 ల లాభం, చిల్లర వర్తకులకు రు 4-11-0 ల లాభం వుంటుంది.

ఈ వుత్తరువులు నవంబర్ 15 వ తేదీనుంచి అమలులో వుంటవి.

భాషాప్రయుక్తరాష్ట్ర సమితి ఆంధ్రశాఖవారి యాజమాన్యాన పశ్చిమ గోదావరి జిల్లా సంఘస్థాపన సందర్భంలో ఈ నెల 17 వ తేదీ సాయంత్రం 5 గంటలకు తాడేపల్లిగూడెం లైబ్రరీ వద్ద బహిరంగసభ జరుగుతుంది.

కాలాలలోకెల్ల బాధకరమైన వేసంకాలపు ఎండ, ఉడకపోతవలన మనస్సుకూ, శరీరానికీ కూడా కష్టంకలిగించే రోజులు - దీనినంతా సమగ్రంగా నేను ఊహింపగలను. కాని, దీనిని లెక్కచేసే వాళెవరు? నాకు మాత్రము ఇది ఈలాగులేదని మీరు నమ్మవచ్చును. సరంబీకి ఒక కాన్సెల్స్ అమర్చబడి ఉండడము చేత, నా వేసవి ఖచ్చితంగా దీనికి భిన్నంగా ఉంటుంది.





కాన్సెల్స్-లకీ-అజాద్

తయారీదారు: మాక్‌వెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

మానేజింగ్ ఏజెంట్లు: కాన్సెల్స్ లిమిటెడ్ సబ్జిమండి, ఢిల్లీ

మద్రాసు రాజధానికి విక్రయించే ఏజెంట్లు: మురుగప్పా ఏజెన్సీస్ లిమిటెడ్, 106, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు. టెలిఫోన్ నెం. 4195

డిస్ట్రిబ్యూటర్లు: 1. మెసర్స్ ఎం. టి. రాజన్ అండ్ కో, 195, నేతాజి సుభాష్‌చంద్రబోస్ రోడు, మద్రాసు. టెలిఫోన్ నెం. 2175. 2. ఎస్ కే ఎలెక్ట్రిక్ కో., 255, పూనమల్లి హైరోడ్, పెరియమెట్, మద్రాసు. 3. ది ఇండోలంకా ట్రేడర్స్, 38, లింగిచెట్టి వీధి, మద్రాసు 1. టెలిగ్రామ్ నెం. 4452.

తంజావూరు జిల్లాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎలెక్ట్రిక్ మార్ట్ లిమిటెడ్. (బ్రాంచి) బజారు వీధి - మాయవరము, తంజావూరు.



న్యూ మోడల్ టైలరింగ్-కాలేజీ

కట్టింగు, కుట్టుపనులు నేర్పబడును. పురుషులకూ, స్త్రీలకూ నేర్పబడును ప్రాస్పెక్టను కోరినవారు 1 అణా స్టాంపు పంపవలెను.

గాంధీనగరం, రాజువీధి 17/53, బెజవాడ

రజమక్

సమస్త చర్మవ్యాధులకు దివ్యౌషధము మూలంకకు అమోఘమైన మందు. అన్నిచోట్ల దొరకును

రజమక్ లిమిటెడ్ - బెజవాడ

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 266
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
10-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

రేడియో దూరదర్శిని

మాస్కో, నవంబర్ 8—

నక్షత్ర మండల పరిశోధనాలయాలకు త్వరలో కొత్త రకం "రేడియో దూరదర్శిని" యంత్రం నిర్మించబడుతుంది. నక్షత్రాలను వాటి చుట్టు మేఘాలువున్నప్పటికీ చూడడానికి ఈ యంత్రంవల్ల సాధ్యం కాగలదట. ఇంతకు పూర్వంకంటెకూడా దీనితో అనంతవిశ్వస్వరూపాన్ని పరిశీలించడం సాధ్యపడగలదనికూడా అంటున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారి అరెస్టు

గన్నవరం తాలుకాలోని కంద్రిగ గ్రామంలో

మద్రాస్, నవంబర్ 8—

మద్రాసు అసెంబ్లీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారిని మిస్టర్ ఎమ్. ఎల్. థామస్ (స్పెషల్ డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు) నిన్న సాయంకాలం గన్నవరం తాలూకా, కంద్రిగ గ్రామంలోని జగన్నాథపురంలో అరెస్టుచేశారు. ఆయనకోసం కొంతకాలంగా పోలీసులు వెతుకుతున్నారు. కాని, ఆయన ఏడునెలలుగా పరారీ అయివున్నారు. శ్రీ వెంకటేశ్వరులుగారికి ఆశ్రయం ఇచ్చిన శ్రీ కృష్ణ వెంకటరావు శాస్త్రిగారుకూడా అరెస్టు చేయబడినారు.

ఇదివరలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వరులుగారు పార్టీనుంచి వెళ్ళగొట్టబడినారట. అయినా, ఆయన తిరిగి కమ్యూనిస్టుపార్టీలో సభ్యత్వాన్ని నిలబెట్టుకోడంకోసం ఆపార్టీ క్రమశిక్షణకు లోబడే ఇప్పటికీ మెలగుతున్నట్లు తెలుస్తున్నది.

'కామన్‌వెల్త్‌లో నిలుస్తామని నేను మాటయిచ్చి రాలేదు'

"బ్రిటన్‌తో ఇండియా భావి సంబంధాలను నిర్ణయించవలసింది రాజ్యాంగ పరిషత్తే"

ప్రధాని జవహర్‌లాల్ ఉద్ఘాటన

నూతన భారత రాజ్యాంగ ప్రాతిపదికలు విశిష్టమైనవని, వాటిని మార్చనక్కరలేదని వివరణ

విజ్ఞత, దూరదృష్టి, ధీరోదాత్తత, జాతీయసమైక్యత పురోగమనానికి ముఖ్యావశ్యకాలని ఉద్బోధ

న్యూ ఢిల్లీ, నవంబరు 8—

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధాలనుగురించి లండన్‌లో చర్చ వచ్చినప్పుడల్లా ఇండియా తరపునగాని, తుదకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఇండియా ప్రభుత్వం తరపునగాని, ఎలాంటి హామీ నివ్వజాలనని లండన్ సంప్రతింపులలో అనేకసార్లు తాను నిష్కర్షగా చెప్పినట్టు నేడు రాజ్యాంగ పరిషత్తుసభలో పండిట్ నెహ్రూ వివరించారు.

ఈ సమస్యపై అంతిమ నిర్ణయాన్ని చేయగల అధికారం రాజ్యాంగ పరిషత్తుదేనని ఉద్ఘాటిస్తూ, నేడు ప్రపంచంలో నవభారతానికి సిద్ధించిన విశిష్ట స్థానాన్ని గుర్తించి, అందుకు తగు ధీరోదాత్తతతో రాజ్యాంగపరిషత్తు ప్రతి నిర్ణయాన్ని చేయవలసి వుంటుందని ప్రధాని హెచ్చరించారు.

భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సమస్యను, జాతీయ భాషా సమస్యను ఉద్రిక్త వాతావరణంలోగాక ప్రశాంత వాతావరణంలోనే చర్చించడం సముచితమనికూడా ఆయన హెచ్చరించారు.

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యము పరిష్కరించగల అధికారం ఒక్క రాజ్యాంగ పరిషత్తుకు మాత్రమే వున్నది. (హర్షధ్వానాలు) ఈ విషయం నేను నిష్కర్షగా, స్పష్టంగా వెల్లడించాను. ఈ పరిషత్తు ఆమోదించిన లక్ష్య నిర్వచన ప్రణాళికలనుకూడా నేను దాపరికంలేకుండా వారికి చెప్పాను. తదితర తీర్మానాలను మార్చడానికి అధికారం వున్నట్లే తన శిష్టమైనపక్షంలో ఈ తీర్మానాన్ని సవరించుకొడానికికూడా పరిషత్తుకు అధికారం కలదన్న విషయంకూడా చెప్పాను. ఇతర విషయాలలోవలె ఈ విషయంలోకూడా రాజ్యాంగపరిషత్తుకు సర్వస్వతంత్రం కలదు. అయినప్పటికీ, రాజ్యాంగ రచనాసంఘానికి రాజ్యాంగపరిషత్తు సూచించిన సూత్రాలే రాజ్యాంగ పరిషత్తు లక్ష్యనిర్వచన తీర్మానం. ఇంతవరకు ఈ లక్ష్యానికి అనుగుణంగానే రాజ్యాంగపరిషత్తు వ్యవహరిస్తున్నది.

నాకు తెలిసినంతవరకు ఇకముందుకూడా దానికి అనుగుణంగానే—రాజ్యాంగపరిషత్తు లక్ష్య నిర్వచన తీర్మానంప్రకారమే రాజ్యాంగవిధానం నిర్ణయించబడుతుంది. ఈ విధంగా నిష్కర్షగా, స్పష్టంగా నేను చెప్పాను.

"అయినప్పటికీ, అన్ని దేశాలతోను, తుదకు కామన్‌వెల్త్ దేశాలతోకూడా సన్నిహిత సంబంధ బాంధవ్యాలనే ఇండియా వాంఛిస్తున్నదని చెప్పి అందుకు అనుగుణంగా ఒక విధానాన్ని అతి జాగ్రత్తగా నిర్ణయించవలసి వుంటుందని మాకు (ఇండియాకు) సంబంధించినంతవరకు అంతిమ నిర్ణయాధికారం రాజ్యాంగ పరిషత్తుదే ననికూడా చెప్పాలి. తదితరదేశాల తరపున నిర్ణయాధికారం ఆ దేశ ప్రభుత్వాలకు వుండాలనికూడా చెప్పాను.

విషయాన్ని గురించి ఇప్పుడు నేను అడినదింతా ఇదే. ఈ సమావేశంలోనే ఇప్పటికంటె స్థిరరూపంలో ఈ విషయం చర్చకు రానున్నది. కనుక, ప్రస్తుతానికి ఈ విషయాన్ని గురించి ఇక నేనేమీ చెప్పదలచుకోలేదు."

[కిదనంతరం భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం గురించి ముచ్చటిస్తూ, ప్రశాంత వాతావరణంలో నెమ్మదిగా రాష్ట్రాల పునర్విభజన జరగాలని పండిట్ నెహ్రూ చేసిన హెచ్చరికను నిన్ననే "ఆంధ్ర ప్రభ" ప్రచురించింది —ఎడిటర్.]

ప్రశాంతవాతావరణంలోనే భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరగదగునని హెచ్చరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:

"దురదృష్టవశాత్తు ఈ సమస్య అత్యంత ఉద్రిక్త పూరితమైన చర్చలకు దారితీస్తున్నది. ఎప్పుడైతే ఉద్రిక్తంగా చర్చ ప్రారంభమవుతుందో మనస్సు నిర్మలంగా వుండజాలదు. అందుచేత, తగిన సమయం అనన్యమైనదనుకున్నపుడే ఈ సమస్యను చర్చించాలని పరిషత్తు సభ్యులకు వినతి చేస్తున్నాను. అయితే, తొందరపాటుతోకాక, ఉద్రిక్త పూరిత వాతావరణంలో కాక ప్రశాంతంగా, తగిన అదను వచ్చినపుడు మాత్రమే ఈ సమస్యను చర్చించవలసి వుంటుందని పరిషత్తువారు గ్రహించాలి."

జాతీయ భాషా సమస్య విషయంలోకూడా ఈ విధానమే అనుసరించదగినదని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"ఏ దేశమైనా, అందులో స్వతంత్రదేశమైనా తన భాషలోనే—జాతీయ భాషలోనే—వ్యవహరించాలనడం సువేద్యం. అయినప్పటికీ ఇప్పుడు నేను, మరికొందరు సభ్యులుకూడా జాతీయ భాషలోనే ప్రసంగిస్తూ వుండడంవల్లనే ఇందులో ఏదో ఒక లోపం వున్నదని స్పష్టం చేస్తున్నది.

ఆ సంగతి మనం విధిగా ఆమోదించాలి అయితే, మార్చుకోనం ప్రయత్నించేటప్పుడు వివాద గ్రస్త చర్చలలోనికి మనం దిగరాదు. ఇలా జరిగిన పక్షంలో నూతన రాజ్యాంగ విధాన నిర్మాణంలోనే విలంబన జరగవచ్చు.

"ప్రతిమానవుని జీవితానికి, ప్రతిదేశం మనుగడకు భాష అత్యంత ప్రధానమైనది. అది ఇంత ముఖ్యమైనది కావడంచేతనే ఈ విషయాన్ని మనం మరింత జాగ్రత్తగా ఆలోచించాలి అంతే కాదు. త్వరపడి నిర్ణయించడం జరిగితే, మన లక్ష్యసిద్ధికే అది అవరోధంగా పరిణమించవచ్చు.

అతి ముఖ్యమైన విషయంలో అందుకు ఎంతమాత్రం ఇష్టంలేని దేశాలలోని మైనారిటీవర్గాల అభీష్టానికి విరుద్ధంగాగాని, పరిషత్తులో ఇందుకు విముఖులైన వారి అభీష్టానికి విరుద్ధంగాగాని మెజారిటీ ఒక నిర్ణయాన్ని చేస్తే ఏ లక్ష్యం సాధించదానికై కృషిచేయదలిచామో దాన్ని మనం సాధించలేము. ఇంగ్లీషు భాషకు ప్రత్యామ్నాయంగా ఒక భారతీయభాషను నిర్ణయించాలని, వివిధ రాష్ట్రాలలోను వాడుకలో వున్న భాషలకు బదులుగా ఒకేభాషను ఉపయోగించాలని వాదించేవారు చాలామంది వున్నారు. అయితే, ఎంతమాత్రం ఇష్టంలేని వారిని బలవంతంగా ఇందుకు ఆమోదింపజేయడం జరిగితే, అప్పుడు ప్రతిఘటన అత్యంత తీవ్రరూపం దాల్చవచ్చు. అప్పుడు తమ అభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం జరగాలనుకున్న వారి లక్ష్యానికి విరుద్ధంగా జరగవచ్చు."

నూతన రాజ్యాంగం ముసాయిదాపై చర్చ జరుగుతూ వుండగా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మధ్యలో లేచి ఇండియా పురోగమనంలో ఇది తొలిఘట్టమని హెచ్చరిస్తూ ఇంకా ఇలా అన్నారు:—

"దాదాపు రెండుసంవత్సరాలక్రితం తొలిసారిగా మన మిక్కడ సమావేశమైనాము.

ఆ పవిత్ర సమయంలో లక్ష్య నిర్వచన తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశం నాకు లభించింది. ఆ తీర్మానంలో కేవలం లక్ష్యాలు మాత్రమేగాక అంతకంటె ఉదాత్తమైన కొన్ని విషయాలు కూడా వున్నవి.

ఇండియా ప్రజానీకం లక్ష్యం, వారి ఉత్తేజం కూడా ఆ తీర్మానంలో గర్భితమైవున్నవి. సర్వదా అంతటి ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని కలిగివుండడం అసంభవమే కావచ్చు. అయినప్పటికీ, ఆ ఉత్సాహంతోనే, ఆ ఉత్తేజంతోనే రాజ్యాంగం ముసాయిదాను కూడా చర్చించవలసివుంటుంది.

"ఆ తీర్మానాన్ని సవరించడం ద్వారా దానికి మరింత విశిష్టతను కూడా సముపార్జించవచ్చు. అలాంటి అవకాశమేవుంటె, అవసరమే కలిగితే, తప్పకుండా ఆ తీర్మానం కూడా సవరించబడగలదు.

"ఏమైనప్పటికీ నూతన రాజ్యాంగం ప్రాతిపదికలను, మూలసూత్రాలను ఆ తీర్మానం పేర్కొన్నది. ఇంతా చేసి రాజ్యాంగం అంటే ప్రజల జీవిత విధానాలను క్రమబద్ధంచేసే న్యాయశాస్త్రమే కదా, ప్రజల జీవితంలోను, వారి లక్ష్యాలతోను, వారి ఆశయాలతోను ఏమాత్రం సంబంధం లేకుండా ప్రకాశనికానికి ప్రతిబింబం కాజాలని రాజ్యాంగం బూటకమే కాగలదు. ఈ లక్ష్యంతో ఎంతమాత్రం సరితూగజాలని రాజ్యాంగం ప్రజలను అధోగతిపాలు చేయడం తథ్యం. మహోత్కృష్టమైన లక్ష్యంవైపు ప్రజల మనస్సులను

(మిగతా 4 వ పేజీలో)

లండన్ నుంచి విమానంలో వచ్చి పాలం విమానాశ్రయంవద్ద దిగగానే పండిట్ నెహ్రూకు స్వాగతమిస్తున్న రాజాజీ, పటేల్ ప్రభృతులు (ఎడమ వైపు చిత్రం) విమానంనుంచి దిగి రాజాజీతో ముచ్చటిస్తూ విమానాశ్రయంనుంచి బయలుదేరుతున్న ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ

'నవరాజ్యాంగం ప్రాతిపదికలు సర్వోత్తమం'

'ప్రపంచంలోని ఏ ప్రజాస్వామ్య రాజ్యాంగానికి ఇది తీసిపోదు'

శ్రీ అల్లాడి కృష్ణస్వామిగారి ఉద్ఘాటన

న్యూ ఢిల్లీ, నవంబరు 8—

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ఇండియా రాజ్యాంగపరిషత్తు సమావేశంలో నూతన రాజ్యాంగం ముసాయిదాపై జరిగిన చర్చలో మాట్లాడుతూ, ఇది సౌష్ఠవమైన ప్రజాస్వామిక సిద్ధాంతాలపై ఆధారపడివున్నదని, పరిస్థితులను అనుసరించి దీనిని తగువిధంగా సవరించడానికి, ఎప్పటి కప్పుడు అభివృద్ధి చెయ్యడానికి ఇందులో అవకాశం కలదని, ప్రపంచంలోని అత్యుత్తమ ప్రజాస్వామిక రాజ్యాంగాలలో ఇది తుల్యంగా నున్నదని అన్నారు.

నవభారత రాజ్యాంగం ముసాయిదాపై నేడు తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు, మద్రాసు, యు. పి. సి. పి. అస్సాం ప్రధానులతోసహా అనేక రాష్ట్రాల ప్రధానులు, నేటి సమావేశంలో మొదటిసారిగా రాజ్యాంగ పరిషత్తుకు హాజరయ్యారు. అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్వస్థుడుగా వుండడంచేత, ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ అధ్యక్షత వహించారు.

బొంబాయినుంచివచ్చిన సర్ హెచ్. సి. మోడీకూడా సభకు హాజరయ్యారు.

ఈ తీర్మానంపై అరవైమందిసభ్యులు మాట్లాడగలమని అధ్యక్షునికి తెలియ పరచినందున, అల్పసంఖ్యాకుల ప్రతినిధులకు ముందుగా అవకాశమివ్వగలనని చెప్పి అధ్యక్షుడు సభలో ప్రసంగించవలసిందని మిస్టర్ బేగ్‌ను పిలిచాడు.

మిస్టర్ బేగ్, తన ప్రసంగక్రమంలో నూతన రాజ్యాంగాన్ని, దానిని బట్టి ఏర్పడగల ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాడు. దానిని అనుసరించి ఏర్పడేప్రభుత్వం, అల్పసంఖ్యాకవర్గాల వారి హక్కులతోసహా ప్రజల హక్కులను భగ్నంచెయ్యగల ఫాసిస్టు, నిరంకుశ రాజ్యం కాగలదని ఆయన విమర్శించారు స్విట్లర్లెండు దేశం ప్రభుత్వంమాదిరి—బాధ్యతాయుతమైనదే కాకుండా, సుస్థిరమైన ప్రభుత్వం— మనదేశంలో కూడా ఏర్పడాలని తన అభిప్రాయమన్నారు. ఇండియా రాజ్యాంగం ముసాయిదాలో కొన్ని అంశాలు ప్రధాన పౌరసత్వాలకే భిన్నంగా వున్నవని, ఇందులో పౌరసత్వాలకు సంబంధించినంతవరకు రక్షణలు ఏమీ పేర్కొనబడలేదని అపరిస్థితులలో ఏర్పడగల ప్రభుత్వం మతప్రమేయంలేని నవీన ప్రజాస్వామిక రాజ్యం కాజాలదని ఆయన విమర్శించారు.

మైనారిటీల హక్కులకు సంబంధించినంతవరకు, జనాభా నిష్పత్తి ననుసరించి ప్రాతినిధ్యం ఇవ్వగల ఏర్పాటుతో ఎన్నికలు జరగడానికి అవకాశం లేనంతవరకు వారికి కొన్ని స్థానాలను ప్రత్యేకించే పద్ధతికి స్వస్థచెప్పరాదని అన్నాడు.

మిస్టర్ హుస్సేన్ ఇమామ్ మాట్లాడుతూ, యావత్తు అధికారం ప్రజలదేనన్న ముఖ్యాంశం రాజ్యాంగంలో ఎక్కడా పేర్కొనబడలేదని, ఈ సిద్ధాంతాన్ని అంగీకరించనపోతే రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడంలో కొంత తికమక ఏర్పడవచ్చునని, ఇప్పుడే సంస్థానాలు, రాష్ట్రాలు ఈ రెండిటిని గురించి కొంత తికమకగా వున్నదని స్వరాజ్యంకోసం పోరాడి సర్వస్వ త్యాగంచేసిన రాష్ట్రాల ప్రజలకన్నా, ఆ పోరాటంలో పాల్గొనని సంస్థాన ప్రజలకే ఎక్కువ అధికారాలున్నవని [illegible]

వర్గాలు చెల్లింత సక్కరతేక పోతున్నదని అన్నారు.

బేగం రసూల్ ప్రసంగం

బేగం ఐజాజ్ రసూల్ ప్రసంగిస్తూ, గ్రామ వ్యవస్థకు సంబంధించినంతవరకు, తాను డాక్టర్ అంబేద్కర్ భావాలతో ఏకీభవిస్తున్నాననీ, ప్రజా సంపద హక్కులకన్న, ప్రజల హక్కులకే ప్రాధాన్యమివ్వడం ఆధునికకాలంలో పరిపాటి అయిందని ఆమె అన్నది.

ప్రాథమిక హక్కులనుగురించి మాట్లాడుతూ బేగం రసూల్ ఇలా అన్నది: "ఒక రూపంలో ఇచ్చినవి, మరొక రూపంలో రద్దుచేయబడుతున్నవి. స్త్రీలకు సమానహక్కులు ఇవ్వడం సముచితమే ప్రస్తుత కాలమాన పరిస్థితులలో మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించడం అర్థంలేనిపని. (హర్షధ్వానాలు). అల్పసంఖ్యాకులైన వర్గాలు సాధారణంగా అధిక సంఖ్యాకుల సౌహార్దంపై ఆధారపడివుండవలసివున్నది. అధిక సంఖ్యాకులైన ప్రజలే తమ కర్తవ్యాన్ని గుర్తించి, అల్ప సంఖ్యాకులపట్ల విచక్షణ భావాన్ని ప్రదర్శించకుండా వుండాలని డాక్టర్ అంబేద్కర్ చెప్పిన భావాలతో నేను ఏకీభవిస్తున్నాను. అధిక సంఖ్యాకులైనప్రజలు ఈ యాత్రాన్ని అంగీకరిస్తే, నియోజకవర్గాలకు సంబంధించినంతవరకు, మేము మాకోసం, కొన్ని స్థానాలను ప్రత్యేకించవలసినదని కోరబోము.

ఇక భాషకు సంబంధించినంతవరకు, దేవనాగరి, ఉరుదూ రెండులిపులతో, 10, 15 సంవత్సరాలవరకు హిందుస్థానినే జాతీయభాషగా గ్రహించాలి. అయితే దేవనాగరిలిపిలో హిందీభాషే చివరకు దేశభాష కావాలి."

శ్రీ మోహన్ లాల్ ప్రసంగిస్తూ, ఇలా అన్నారు.

"పార్లమెంటరీ ప్రజాస్వామిక పద్ధతిలో మైనారిటీలు ఎప్పుడూ మనచేతిక్రిందనే వుంటారు. అందువల్ల అధికసంఖ్యాకులు వారిపట్ల సానుభూతిని ప్రదర్శించాలి కాని బెదిరించడానికి పూనుకోకూడదు. మన రాజ్యాంగంలో గ్రామాలను యూనిట్లుగా గుర్తించడమంచిది."

శ్రీ మునుస్వామి పిళ్లె

శ్రీ మునుస్వామి పిళ్లె ప్రసంగిస్తూ, అస్పృశ్యతను రద్దుచేస్తూ నూతన రాజ్యాంగంలో ఒక అంశాన్ని చేర్చడం ఇండియాలో ప్రజలందరికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నది. అల్పసంఖ్యాకుల హక్కులనుగురించి ప్రస్తావించి శ్రీ మునిస్వామిపిళ్లె ఇలా అన్నాడు.

"ఈ అసెంబ్లీ ప్రాథమిక హక్కులసంఘం ఆంగీ[illegible]

కాశ్మీర్ భవితవ్య సమస్య

మిత్రరాజ్యసమితి పర్యవేక్షణక్రింద ప్లెబిసైట్ జరిపించడానికి కమిషన్ సుముఖత్వం

పారిస్, నవంబర్ 8—

కాశ్మీర్‌లో మిత్రరాజ్యసమితి పర్యవేక్షణక్రింద ప్లెబిసైట్ జరిపించడానికి కాశ్మీర్ కమిషన్ సుముఖంగా వున్నదని పారిస్‌లోని అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్ కమీషన్ సభ్యులు జెనీవానుంచినే దిక్కడకు రాగానే కాశ్మీర్ సమస్యపై తాము తయారుచేస్తున్న నివేదికను పూర్తిచేసే నిమిత్తం ఒక సమావేశం జరిపారు.

ఇంతవరకు తయారైన నివేదికలో కాశ్మీర్‌లో కల్లోలిత ప్రాంతంలో ఎప్పుడెప్పుడు ఏయే సంఘటనలు జరుగుతూవచ్చాయో మున్నగు వివరాలను పేర్కొన్నారని, వాటికి సంబంధించి ఇంకా ఎట్టి నిర్ణయాలనుగాని, శిఫార్సులనుగాని చేయలేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శిఫార్సులు చెయ్యడమా, మానడమా అని కొంతకాలం తటపటాయించిన పిమ్మట కమిషన్ కొన్ని శిఫార్సులనుచేయడానికే కడకు నిశ్చయించినట్టు తెలుస్తున్నది. అయితే, ఈ శిఫార్సులను నివేదిక ప్రధాన భాగంలో చేర్చకపోవచ్చునట.

ఈ విషయమై ఇంకా అంతిమ నిశ్చయమేమీ జరగలేదు. అయితే, కాశ్మీర్‌లో మిత్రరాజ్యసమితి పర్యవేక్షణక్రింద ప్లెబిసైట్ జరిపించడానికే సుముఖంగా కాశ్మీర్ కమిషన్ వున్నదని ఇచ్చటి అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్‌లో ప్రస్తుతం నాలుగు అవ్వర్యాల క్రింద పనిచేస్తున్న సైనికదళాలు వున్నందున అక్కడ ప్లెబిసైట్ జరపడంలో గల చిక్కులను పీరు గుర్తించకపోలేరు.

ఇప్పుడు మనకు లభించిన సమాచారాన్నిబట్టి ప్రస్తుతం కాశ్మీర్‌లో ఇండియా ప్రభుత్వ సైనికదళాలు, కాశ్మీర్ సంస్థాన సైనికదళాలు, ఆజాద్ కాశ్మీర్ సైనికదళాలు, కొన్ని పాకిస్తాన్ సైనికదళాలు యుద్ధంలో పాల్గొంటున్నట్టు మనకు స్పష్టంగా తెలుసు.

కనుక, ప్రస్తుత పరిస్థితులలో ఆ ప్రాంతంలో ప్లెబిసైట్ జరిపించాలంటే ఎదుర్కోవలసివున్న చిక్కులనుగురించి కాశ్మీర్ కమిషన్ సమగ్రంగా సమాలోచించి ఈ సమస్యపై భద్రతాసంఘానికి తన నివేదికను సమర్పించేసరికి కనీసం మరొక రెండువారాలైనా పట్టవచ్చునని తెలుస్తున్నది.

కరించినప్పుడే అల్పసంఖ్యాక వర్గాల హక్కులను అంగీకరించింది, తమకు ఇచ్చిన రక్షణలు యథాతథంగా వుండాలని అల్పసంఖ్యాక వర్గాలవారు కోరుతున్నారు. కాని, ఇందులో కొన్ని మార్పులను తలపెట్టడం శోచనీయం. గ్రామాలను యూనిట్లుగా గుర్తించడానికి ఈ రాజ్యాంగంలో ఎలాంటి ఏర్పాట్లు చెయ్యకపోవడం శోచనీయం. అందువల్ల కనీసం కొన్ని గ్రామాలు కలిసిన

(మిగతా 2 వ పేజీలో)

జపాన్‌తో ఇండియా వాణిజ్యపు ఒడంబడిక

అయిదు కామన్‌వెల్త్‌రాజ్యాలు కలిసిచేసుకున్న ఏర్పాటు

న్యూ ఢిల్లీ, నవంబర్ 8—

జపాన్‌లో మిత్రరాజ్యాల సర్వసేనాని ప్రతినిధులు, ఇండియాతోసహా అయిదు కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధులు నేడు సమావేశమై ఒక వాణిజ్యపు ఒడంబడిక చేసుకున్నారు. ఈ ఒడంబడికను అనుసరించి జపాన్‌లోని ఆక్రమితప్రాంతాలకు ఈ దేశాలు 1948 జులై 1 వ తేదీ ఆగాయతు 1949 జూన్ 30 వ తేదీవరకు కనీసం 550 లక్షల పౌనుల విలువగల సరకు వ్యాపారం జరగవచ్చు. ఈ ఏర్పాటుమూలంగా ఇదివరకు స్టర్లింగ్ ప్రదేశాలతో జపాన్‌సాగిస్తున్న వ్యాపారం పరిమాణం మూడున్నర రెట్లు పెరిగింది.

ఈ సమావేశంలో ఆస్ట్రేలియా, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, బ్రిటన్, దానిపలన రాజ్యాలు (హాంకాంగ్‌తప్ప) పాల్గొన్నవి.

శ్రీ బి. ఎన్. చక్రవర్తి టోకియోలో (ఇండియన్ లయజాన్ సంఘాధ్యక్షుడు) ఇండియా తరపున ఈ ఒడంబడికపై సంతకం చేయనున్నారు.

ఈ విధంగా జపాన్‌తో ఒడంబడిక చేసుకోడానికి స్టర్లింగ్ ప్రాంతంలవారు, అయిదు స్వపరిపాలనగల దేశాలు ఒకటిగా కూడడానికి ఇదే ప్రథమపర్యాయం.

గాడ్సే వాఙ్మూలం

ప్రాసిక్యూటర్ అభ్యంతరం: స్పెషల్‌జడ్జి తిరస్కృతి

న్యూఢిల్లీ, నవంబర్ 8—

నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో ప్రధానముద్దాయి గోడ్సేను స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ కొన్ని ప్రశ్నలు అడిగాడు.

నిన్నటి కోర్టు సమావేశంలో గోడ్సే తన వ్రాతమూలకమైన వాఙ్మూలం చదవడం పూర్తిగాగానే ప్రాసిక్యూటర్ దఫ్తరే మాట్లాడుతూ వాఙ్మూలంలోని కొన్ని భాగాలను కోర్టు వారు రికార్డు చేయరాదని అభ్యంతరం తెలియజేశారు. కాని, దానికి స్పెషల్ జడ్జి అంగీకరించ లేదు.

దీన్నిగురించి నేటి కోర్టు సమావేశంలో ప్రాసిక్యూటర్ దఫ్తరే అలహాబాదు కోర్టు రూలింగ్‌ను కోర్టువారికి చూపించారు. కాని ప్రాసిక్యూటర్ అభ్యంతరాన్ని జడ్జి త్రోసివేశారు.

తరువాత స్పెషల్‌జడ్జి ఆత్మచరణ్ స్వయంగా గోడ్సేను ఈ క్రింది ప్రశ్నలు అడగగా గోడ్సే సమాధానాలు చెప్పారు.

ప్రశ్న:— జనవరి పదవ తేదీ ఉదయం పది గంటలకు ఆప్టే బాడ్గేను హిందూరాష్ట్ర ఆఫీసు పూనా)కు తీసుకొని వచ్చాడని సాక్ష్యం చెప్పబడింది. అప్పుడు నీవుకూడా అక్కడే వున్నావట. కొంత మందుగుండు నీకు సరఫరా చేస్తానని బాడ్గే మీకు హామీ ఇచ్చాడట. "ఇక్కడికి తనవని పూర్తి అయింది" అని ఆప్టే నీతో అన్నాడట. ఆర్థరువాత మీరు బయటకు వచ్చారట. జనవరి 14 వ తేదీకి ఆ మందుగుండు బొంబాయిలోని హిందూమహాసభ ఆఫీసుకు చేర్చమని బాడ్గేకు చెప్పారట. దానికి నీవేమి సంజాయిషీ చెబుతావు.

సమాధానం:— అలాంటిది ఏమీ జరగలేదు.

ప్రశ్న:— నీ పేరవున్న ఇన్సూరెన్సు పాలసీలను జనవరి 14 వ తేదీన ఆప్టే భార్యకు, గోపాల్‌గోడ్సే భార్యకు ట్రాన్స్‌ఫర్ చేశావని సాక్ష్యంలో వుంది. దీనికి నీవు ఏమిచెబుతావు?

సమాధానం:— అది నిజమే.

ప్రశ్న:— జనవరి 14 వ తేదీన పూనానుంచి దాదర్ (బొంబాయి) వరకు నీతోనూ, ఆప్టేతోను కలిసి ఒకేరైలు పెట్టెలో మిస్ మోదక్ ప్రయాణం చేసిందని, మీరు ఆమెతో మాట్లాడారని, ఆమె సోదరి కారులోనే సావర్కార్ ఇంటిముందు దిగారని సాక్ష్యం చెప్పబడింది. ఇందుకు నీవేమైనా చెబుతావా?

సమాధానం:— అవును అదీ నిజమే.

ప్రశ్న:— జనవరి 14 వ తేదీన నీవు, ఆప్టే కలిసి బొంబాయి హిందూమహాసభ కార్యాలయం దగ్గర బాడ్గేను, అతని నౌకరును కలుసుకున్నారని, అప్పుడు బాడ్గేదగ్గర మందుగుండు సంచివున్నదని, శంకర్‌ను అక్కడవుంచి మీరంతా కలిసి సావర్కార్ ఇంటికి వెళ్ళారని, అక్కడకు చేరగానే మందుగుండు సంచిని ఆప్టే తీసుకొన్నాడని, నీవు, ఆప్టేకలిసి ఇంటిలోపలికి వెళ్లి పదినిముషాలకు తిరిగి వచ్చారని సాక్ష్యం చెప్పబడింది. దీనికి నీ అభిప్రాయం ఏమిటి?

సమాధానం:— అది నిజం కాదు.

ప్రశ్న:— అక్కడనుంచి మీతోకలిసి బాడ్గే, శంకర్‌లు దీక్షిత్ మహరాజ్ ఇంటికివెళ్ళి మందుగుండు సంచిని అక్కడ వుంచారట. దీనికేమి చెప్పదలచావు.

సమాధానం:— అది నిజం కాదు.

ప్రశ్న:— దాదర్‌లోని హిందూమహాసభ ఆఫీసు దగ్గర జనవరి 14 వ తేదీన ఆప్టే నీకు కొంత సొమ్ము ఇచ్చాడట. అందులో 50 రూపాయలు బాడ్గే, శంకర్‌ల ప్రయాణపు ఖర్చు కింద నీవు ఇచ్చావని సాక్ష్యంచెప్పబడింది. ఆమొత్తం నీ డైరీలో స్వదస్తూరిలో వ్రాశావని ప్రాసిక్యూషన్ వారు అంటున్నారు. దీనికి నీ సమాధానం ఏమిటో

సమాధానం:— ఆడైరీనాదే నాస్వదస్తూరిదగ్గరవే వ్రాశాను. అయితే, ఆమొత్తాన్ని పూనాలో నాటిరిపుందే నౌకరు అంతోబన్‌కు ఇచ్చాను కాని, బాడ్గేకు ఇవ్వలేదు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు. రాజమండ్రి

అమ్మకమునకు

6 H.P. లిస్టరు క్రొత్తప్యాకేజీ 12½ H.P. ఫీల్డింగు పెకందు పాక్యం, 24 H.P. రాబ్సన్ హాట్ బల్బు యింజను, 18/20 H.P. యస్ క్లాస్ పోరస్సులై 6 H 25/28 H.P. రస్టన్ సెట్టు కంప్లీటు 6 అం. యింగ్లీషు పెపీ లేతు మిషను 1½ అం. లేతు మిషను 4 H.P. క్రాస్లి ఓపెన్ టైప్ యింజను అన్నిరకముల యింజన్లు స్పేరు సామానులు విక్రయించబడును.

తెలిగ్రాం అడ్రసు "మెషీన్సు"

వివరములకు:—

రామిశెట్టి వెంకటేశ్వర్లు, విజయవాడ.

అన్నిరకముల రేడియోలు, గ్రామ ఫోనులు, రేడియో బ్యాటరీలకు విజయ అండ్ కో - గుంటూరుకు వ్రాయండి.

విజ్ఞప్తి

గోరీ అండ్ కో. (స్థాపన 1903లో) గవర్నమెంట్ కమ్మర్షియల్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్, హౌస్ ప్రాపర్టీ అండ్ ఎస్టేట్ ఏజెంట్స్, కోర్ట్ కమిషనర్స్, వాల్యూయర్స్, నం. 28, జనరల్ పాటర్స్ రోడ్డు, మౌంట్‌రోడ్డు, మద్రాసు. మేము అన్నిరకాల యంత్రసామగ్రి, మోటార్ కార్లు ట్రక్కులు, సైకిళ్లు, హార్డ్‌వేర్ మరియు ఇంజనీరింగ్ స్టోర్సు, భవన నిర్మాణ సామగ్రి, పీస్ గుడ్స్, ఆభరణాలు, రేడియోలు, ఇళ్లు, బంగళాలు, భూవసతులు వగైరా చెన్నపురిలోగాని, ఈ రాజధానిలో మరెక్కడవున్నాగాని వాటిని వేలం వేయడంలో కడునమర్థులము, ఎంతో సామర్థ్యంతో నమ్మకంగా, వ్యవహారిస్తామని పూచీపడగలము, వివిధ ప్రభుత్వశాఖలు, స్థానికసంస్థలు వాణిజ్య సంస్థలు, ప్రజలు మాకు ఇతోధికంగా సహకారం చేయాలని కోరుతున్నాము.

ధరించండి

SAMSONS DRESSES

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. బి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

గనోక్యూర్

అన్నిసెగలకు గంటలలో గుణము

ఈశ్వర ఫార్మసి, రాజమండ్రి

ఇండియాపై లియాకత్ ఆరోపణ

కాశ్మీర్ ప్రజలను అది లెఖ్ఖచేయుటంలేదట

కరాచీ, నవంబర్ 8—

నేడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ రేడియోలో ఉపన్యసిస్తూ, ఏ సూత్రాలపై కామన్ వెల్త్ నిర్మింపబడిందో ఆ సూత్రాలను విమర్శించరాదని అన్నాడు.

నేడు ప్రపంచాన్ని ఎదుర్కొన్న సమస్య లన్నింటిలోనికి అతిముఖ్యమైనది శాంతిస్థాపన సమస్యయేనని వివరిస్తూ, శాంతిస్థాపనకై కామన్ వెల్త్ విశేషంగా కృషిచేయగలదనికూడా లియాకత్ అలీఖాన్ అన్నాడు.

లండన్, పారిస్‌లలో పండిట్ నెహ్రూతో తాను జరిపిన సంప్రతింపులనుగురించి ముచ్చటిస్తూ ఏ పరిస్థితిలోను కాశ్మీర్ ప్రజానీకాన్ని నిర్బంధ పెట్టడానికి పాకిస్థాన్ ఆమోదించబోదని తాను నిష్కర్షగా చెప్పినానని అన్నాడు.

పండిట్ నెహ్రూతో తాను జరిపిన సమాలోచనలను గురించి ఇంతకు మించి వివరాలు తెలుపజాలనని వివరిస్తూ లియాకత్ అలీఖాన్ ఇలా అన్నాడు.

" నాతో కాశ్మీర్ సమస్యనుగురించి సంభాషించిన వారితోను, పండిట్ నెహ్రూతోను కూడా ఇండియా, పాకిస్థాన్‌లలో దేనిలో కాశ్మీర్ చేరాలన్న విషయమై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వెల్లడించడానికి ఆ సంస్థాన ప్రజానీకానికి సంపూర్ణ స్వాతంత్ర్యం మివ్వాలని చెప్పాను.

"ప్రజాస్వామ్యంలో తనకు విశ్వాసమున్నదని ఇండియా పదేపదే పేర్కొంటున్నది. పాకిస్థాన్ కూడా ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్నది. రాగా, తమ భవిష్యత్తును నిర్ణయించుకునేందుకు కాశ్మీర్ ప్రజలకు అవకాశ మివ్వకపోవడానికి గల కారణం నాకు కనిపించుటంలేదు. కాశ్మీర్‌లోని లక్షలాది ప్రజానీకానికి ఈ అవకాశమివ్వకపోవడం అన్యాయం కాదా?"

నాన్‌కింగ్, నవంబర్ 8—

జనరలిస్మో చాంగ్ కై-షేక్ రాజధాని నాన్‌కింగ్ ఈ సంవత్సరాంతంలోగా కమ్యూనిస్టుల హస్తగతం కాగలదని అభిజ్ఞులైన విదేశ పరిశీలకులు తలపోస్తున్నారు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1949 నవంబర్ 10, బుధవారం

చాంగ్ తిరస్కృతి

అనేకరు డిక్టేటర్ల వలె చాంగ్‌కై-షేక్ కూడా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లని వాదించేవాడే. అందువల్లనే పెక్కుమంది చైనీస్ ప్రముఖులు అంతర్యుద్ధ విరమణకేమి, శాంతిస్థాపనకేమి యత్నించదగునని చేసిన విజ్ఞప్తులను ఆయన తృణప్రాయంగా త్రోసిపుచ్చాడు.

ఈ విజ్ఞప్తులను చేసినవారు సామాన్యులైనా కాదు. కోమింగ్‌టాంగ్, కమ్యూనిస్ట్ పక్షాలలో దేనికీ చెందని ప్రతి రాజకీయప్రముఖుడు ఈ విజ్ఞప్తి చేశాడు. చైనీస్ యూనివర్సిటీలకు చెందిన ప్రతి ప్రొఫెసర్ ఈ విజ్ఞప్తి చేశాడు.

ఈ విజ్ఞప్తులు జరగడం మార్షల్ చాంగ్-కై షేక్‌కు ఆశ్చర్యంగా తోస్తున్నదట. మేధా సంపన్నులైన వారినుంచి ఇట్టి ప్రతిపాదన రావడం నమ్మశక్యంకాని విషయమట. శాంతిని కోరేవారు మాయు టిసియంగ్ వద్దకు (చైనీస్ కమ్యూనిస్టుపార్టీ చెయిర్మన్ వద్దకు) వెళ్ళడం సముచితం కాగలదట.

మేధాసంపన్నులపట్ల ఈ ప్రకటనలో గర్భితమైవున్న నిరసనభావం కూడా డిక్టేటర్లకు సహజమైనదే.

డిక్టేటర్లు మేధాసంపన్నులను నిరసించడం సులభమేకాని, మేధాసంపన్నుల దూరదృష్టికేమి, నిశిత బుద్ధికేమి కానవచ్చే భావి పరిణామాలను త్రోసిపుచ్చడం సులభంకాదు.

నేడు చైనీస్ కమ్యూనిస్టులు పొందుతున్న శీఘ్రవిజయాలకు వారి బలసంపత్తులు కారణంకాదు. చాంగ్‌కై-షేక్‌కువలె వారికి ధనరాసులు లేవు; ఆయుధసంపత్తి లేదు. రష్యా కమ్యూనిస్టులకు సహాయం చేస్తున్నదనే ఆరోపణ ఒకవేళ నిజమైనప్పటికీ, యునైటెడ్ స్టేట్సు చాంగ్ కై-షేక్‌కు చేస్తున్న సహాయంలో శతాంశమైనా రష్యానుంచి కమ్యూనిస్టులకు లభించడంలేదు.

ఈ పరిస్థితిలో చాంగ్‌కై-షేక్ ప్రస్తుతం పొందుతున్న పరాజయ పరంపరకు ఒక్కటే కారణం కలదని చెప్పక తప్పదు అది,—ప్రజావిశ్వాసాన్ని ఆయన కోల్పోవడమే.

యుద్ధాత్పూర్వం కంటె నిత్యజీవితావశ్యక వస్తువుల ధరలు మూడు, నాలుగు రెట్లు పెరిగేసరికే మన దేశంలో పేద సాదలు ఎంతగా సంకట పడుతున్నారో మనకు తెలిసిన విషయమే. ఇక, చైనాలో ధరల పెరుగుదల మూడు, నాలుగు రెట్లు కాదు; మూడు, నాలుగు వందల రెట్లు సయితం కాదు; మూడు, నాలుగు వేల రెట్లు! అయినప్పుడు చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోవడం సహజమే కాదా?

మన ప్రభుత్వోద్యోగులలో కానవస్తున్న లంచగొండితనం మనకు ఎంతో కంటగింపుకు కారణమౌతున్నది. ఇక, చైనాలో ఈ లంచగొండితనం వెయ్యిరెట్లు ఎక్కువగా కలదంటే, చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోవడం అబ్బురమా?

కాంగ్రెస్‌వారిలో ఎవరో కొందరు పర్మిట్లకోసం, లైసెన్సులకోసం ప్రాకులాడ్డమే మనకు ఏహ్యంగా కానవస్తున్నది. ఇక, చైనాలో కోమింగ్‌టాంగ్ సభ్యులలో నూటికి 95 మంది అన్యాయార్జనకోసం అవినీతికరంగా వర్తిస్తున్నారంటే, చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం ప్రజావిశ్వాసాన్ని కోల్పోవడం ఆశ్చర్యమా?

ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వానికి పట్టగల దుర్గతి—అమెరికా ఎంత సహాయం చేసినా—చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి మరి తప్పదు.

ఇదివరలో చేసిన దేశసేవ ఫలితంగా ఆయనకు ఈనాటికీ వ్యక్తిగతమైన ప్రతిష్ఠ కొంతకలదు. ఆ ప్రతిష్ఠ కారణంగా తానే నాయకుడుగా కోరితే ఆయన నేటికీ జాతీయ ప్రభుత్వాన్ని—ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని—స్థాపించవచ్చు. ఆలసిస్తే, ఈ సదవకాశం విలుప్తమైపోగలదు.

ప్రపంచయుద్ధం

ఇప్పట్లో రాబోదని ఐన్‌స్టీన్ అభిప్రాయం

టోకియో, నవంబర్ 9—

ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ సమీపకాలంలో యుద్ధం రాదన్నాడని "మైనిచి" పత్రిక ప్రకటించింది.

ఈ పత్రికా విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా ఆయన యిలా అన్నాడు:

"రష్యాకు యుద్ధమంటే భయం. అమెరికన్ ప్రజలు యుద్ధం రావాలని కోరరు. అందుచేత ఇప్పట్లో యుద్ధంరాదు."

రష్యాకు యాటంబాంబులు కలవా అని ప్రశ్నించగా ఆయన యిలా అన్నాడు:

"ఎవరికి తెలుసు? వారికి అవి ఉన్నా ఉండవచ్చు కాని, అవి అమెరికాకు గల యాటంబాంబులంత శక్తిమంతమైనవి కాజాలవు"

రష్యాపట్ల కరకుతనం

వహించరాదని నోబెల్ బహుమాన గృహీత హితవు

లండన్, నవంబర్ 8—

రష్యావిషయంలో కరకుతనంగా ప్రవర్తించాలనే చర్చిల్ మున్నగు వారి ధోరణిని ఈ సంవత్సరం నోబెల్ బహుమానాన్ని పొందిన శాస్త్రవేత్త ప్రొఫెసర్ బ్లాకెట్ నిరసించాడు.

పరమాణుశక్తి శాస్త్రవేత్తల సమావేశంలో ఉపన్యసిస్తూ, రష్యాను అణచడానికి యాటంబాంబు తిరుగులేని ఆయుధం అనుకోవడం పొరపాటని, యాటంబాంబులను ఉపయోగించడాన్ని అగ్రరాజ్యాలు మానివేసి, పరస్పరం సహకారాన్ని పొనగించుకోవడంమాత్రమే యుద్ధనివారణ మార్గమని అన్నాడు.

అమెరికాతో టిటో రహస్య ఒడంబడిక?

రోమ్, నవంబర్ 8—

మార్షల్ టిటోకు, అమెరికాకు రహస్యంగా సైనిక సహాయయం ఒడంబడిక జరిగిందనీ, యుద్ధంవచ్చేపెడల యూగోస్లావియాలోని 38 డివిజనుల సైన్యంకూడా పాశ్చాత్య రాజ్యాలపక్షంగా నిలువగలదనీ "యురోపియో" దైనిక పత్రిక ప్రకటించింది.

సాధారణంగా ఆశ్చర్యకర విషయాలను ప్రకటించడానికి ఈ వారపత్రిక ప్రయత్నిస్తూ వుంటుంది.

కాలనీల సమాచార పరిశీలన సంఘం

ఇండియాకు సభ్యత్వం

పారిస్, నవంబర్ 8—

కాలనీలులేని ఎనిమిదిరాజ్యాల ప్రతినిధులను నేడు ధర్మకర్తృత్వం ప్రత్యేక ఉపసంఘానికి సభ్యులుగా ఎన్నుకున్నారు.

స్వపరిపాలనాధికారం లేని ప్రాంతాలగురించిన సమాచారాన్ని పరిశీలించడానికై ఈ ప్రత్యేక సంఘాన్ని నియమించారు.

దీనిలో సభ్యత్వంగల దేశాలు యివి:

ఇండియా, చైనా, బ్రెజిల్, డొమినికన్ రిపబ్లిక్, ఈజిప్టు, స్వీడన్, రష్యా, వెనిజూలా.

ఈ సంఘంలో సభ్యత్వంగల మిగిలిన ఎనిమిది రాజ్యాలు యివి:

ఆస్ట్రేలియాకు, బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్ నెదర్‌లాండ్స్, న్యూజిలెండ్, బ్రిటన్, అమెరికా.

బ్రెజిల్, ఇండియా, నార్వే, పాకిస్థాన్, అమెరికాలు సంయుక్తంగా చేసిన ఒక ప్రతిపాదనను ధర్మకర్తృత్వ సంఘంవారు ఆమోదించారు.

ధర్మకర్తృత్వ సంఘంవారి నివేదికను జనరల్ అసెంబ్లీవారు "గమనించాలి" అనేది ఈ ప్రతిపాదన.

లంక ప్రధాని

కొలంబో, నవంబర్ 8—

లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ రాజ్యాల ప్రధానమంత్రుల మహాసభకు వెళ్లిన లంక ప్రధాని శ్రీ సేనానాయకే మద్రాసుమీదుగా విమాన ప్రయాణంచేసి నేటికి కొలంబో చేరుకున్నారు. విమానాశ్రయంవద్ద ఆయనకు పార్లమెంటు సభ్యులు, రాయబార కార్యాలయ ప్రతినిధులు స్వాగత మొసగినారు.

కోయంబత్తూర్‌లో ప్రముఖ రైతు శ్రీ వి. సి. వెలింగిరి గౌండర్ నిన్న మోటారు లారీకింద పడడంచేత తగిలిన తీవ్ర గాయాలవల్ల గతరాత్రి మరణించినట్లు కోయంబత్తూరు వార్త. శ్రీ గౌండర్ కేంద్ర శాసనసభ, స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు.

1 వ పేజీ తరువాయి

భావిభారత రాజ్యాంగం

సముదాయాలనైనా స్వయంపాలితమైన ప్రాంతాలుగా గుర్తించడం మంచిది. ఇక భాషకు సంబంధించినంతవరకు ఒక్కమాట. ఇక దేశంలో ఏ ఒక ప్రాంతంవారికికాని జిల్లావారికికాని అస్థం కాటిభాషను, ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దరాదు. దక్షిణాదికి సంబంధించినంతవరకు, అక్కడి జనాభాలో నూటికి ఒక్కరికైనా హిందీగాని, హిందూస్థానీగాని అర్థంకాదు.

లాలా దేశబంధు గుప్త

లాలా దేశబంధుగుప్త ప్రసంగిస్తూ, చీఫ్ కమీషనర్ల రాష్ట్రాలను గురించి ప్రస్తావించినప్పుడు రాజ్యాంగం ముసాయిదా రచనాసంఘం, ఢిల్లీకి సంబంధించినంతవరకు తన పాత భావాలను మార్చుకోలేకపోయిందని విమర్శించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

ఇండియా రాజ్యాంగపరిషత్తు, ఈసమస్యను పరిశీలించి తగు సిఫారసులు చెయ్యడం కోసం, డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతను ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘం తన సిఫారసులలో, కేంద్రప్రభుత్వం ఎదుర్కొవలసి వస్తున్న చిక్కులన్నింటిని గురించి సమగ్రంగా చర్చించింది కాని, రాజ్యాంగం ముసాయిదా రచనాసంఘం, ఈ సిఫారసులను రాజ్యాంగం ముసాయిదాలో చేర్చలేదు. ఢిల్లీలో నివసిస్తున్న 20 లక్షలమంది ప్రజల ఆశయాలను ఈ అసెంబ్లీ లెక్కచేయకపోతే, అది గొప్ప అన్యాయం మాత్రమేకాక, రాజధానిలో అశాంతిని, కల్లోలాన్ని రేకెత్తించడానికి అది తోడ్పడగలదు"

భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణాన్ని వాయిదా వెయ్యండి

శ్రీ గోకులభాయిభట్ ప్రసంగిస్తూ, భారతీయుల దృక్పథం ఈ ముసాయిదాలో కానరావడంలేదని విమర్శించాడు. ఆయన ఇంకా యిలా అన్నాడు:

"ఇతర దేశాలనుంచి రాజ్యాంగముసాయిదా రచనాసంఘం ఎంతో సమాచారాన్ని సేకరించింది. కాని, భారతీయమైనది ఏదీ ఇందులో చేర్చలేదు. గ్రామ పంచాయితిలకు సముచిత స్థానం ఇవ్వలేని రాజ్యాంగం ఇండియాకు సరిపోదు.

చిన్న రాష్ట్రాలు, సంస్థానాలు, అనేకం ఇండియన్ యూనియన్‌లో యూనిట్లుగా వుండడం నా అభిమతంకాదు దేశ సమైక్యత దృష్ట్యా రాష్ట్రాలను, సంస్థానాలను కలిపి పెద్ద రాష్ట్రాలుగా ఏర్పరచాలి. ఇట్లు ఏర్పరచే ప్రతి యూనిట్‌కు కనీసం ఇరవైకోట్ల రూపాయలు అయినా ఆదాయం రావాలి. భాషా ప్రయుక్తరాష్ట్రనిర్మాణాన్ని మరో పది సంవత్సరాలవరకైనా వాయిదా వెయ్యడం మంచిది."

శ్రీమతి వేలాయుధన్ ప్రసంగిస్తూ, ఈ రాజ్యాంగ పరిషత్తును రద్దు చెయ్యాలనే వాదంతో తాను ఏకీభవించననీ, రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత, ఈ సమస్యపై ఎన్నికలు జరపడం మంచిది. అప్పుడు ఎన్నుకోబడే కొత్త అసెంబ్లీకి దీనిని తన ఇష్టంవచ్చినట్లు సవరించడానికి అధికారం వుంటుందనికూడా ఆమె అన్నది.

జ్ఞాని గురుముఖసింగ్ ముసాఫిర్ మాటాడుతూ, ప్రస్తుతంగా పరిస్థితుల ప్రాబల్యంచేత పాకిస్థాన్‌లో నివసిస్తున్నా ఈ రాజ్యాంగం ఆమోదించబడిన తరువాత, ఇండియాకు రాదలచుకున్న మహమ్మదీయేతర ప్రజలకు కూడా పౌరసత్వపు హక్కులు సంక్రమింప చెయ్యాలని అన్నారు. జాతీయ భాషను ముందుగా నిర్ణయించి, ఆ భాషలోనే మన రాజ్యాంగాన్ని ఆమోదించాలని కూడా అన్నాడు.

రెవరెండు నికొల్స్‌రాయ్ ప్రసంగిస్తూ, ఇండియాకు "వైవిధంలో ఏకత్వాన్ని ప్రసాదించినందుకు రాజ్యాంగ రచనాసంఘంవారిని అభినందించాడు. రాష్ట్రాలగవర్నర్లను ప్రజలే ఎన్నుకోవడం మంచిదనే అభిప్రాయాన్ని ఆయన సూచించాడు.

అస్సాం రాష్ట్రం, సరిహద్దున వున్న రాష్ట్రం కనుక, అక్కడ అమలు జరుగవలసిన ప్రణాళికలకు తగు ఆర్థిక సహాయం చేయబడగలదనే ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

మిస్టర్ మహ్మద్ ఇస్మాయెల్ ప్రసంగిస్తూ, వాస్తవ పరిస్థితులదృష్ట్యా మైనారిటీల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించవలసిందని, కేవలం కొన్ని స్థానాలను, మైనారిటీలకోసం ప్రత్యేకించడంవల్ల ప్రయోజనంలేదని, ప్రత్యేక నియోజకవర్గాలద్వారా మాత్రమే వారికి తగు ప్రాతినిధ్యం చేకూర్చడానికి అవకాశం వున్నదని సూచించాడు.

విమర్శలకు శ్రీ అల్లాడి సమాధానం

శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ ప్రసంగిస్తూ, ఇండియా రాజ్యాంగం ముసాయిదాలో వివిధాంశాలను గురించి వివరంగా సభ్యులకు తెలియపరచినందుకు డాక్టర్ అంబేద్కర్‌ను ప్రశంసించారు.

ఇండియాలో గ్రామవ్యవస్థను ఖండిస్తూ డాక్టర్ అంబేద్కర్ చెప్పిన భావాలతో ఏకీభవించకుండా వాటిని తీవ్రంగా నిరసించారు.

రాజ్యాంగం ముసాయిదాలో పొందుపరచబడిన ప్రధాన సూత్రాలు, వివిధ ఉపసంఘాలు పంపిన నివేదికలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాతనే చేర్చబడినవని శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ అన్నారు.

ఈ సభలో ఆమోదించబడిన రాజ్యాంగంలో కొన్ని అంశాలను విమర్శించేవారు, ముందుగా చేయబడిన ఈ నిర్ణయాలకు తమ బాధ్యతను వదలుకోవచ్చుననే సంశయాన్ని శ్రీ కృష్ణస్వామయ్యర్‌గారు ప్రకటించారు. మనరాజ్యాంగం ఫెడరల్ స్వరూపంలో వుండడం, జాతిశ్రేయస్సు దృష్ట్యా విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు కేంద్రానికి విశేషాధికారాలు, రిపబ్లికు యొక్క అధికారం కేంద్రప్రభుత్వానికే వుండడం, రాష్ట్రాలకు, కేంద్రానికి అధికారాలు, శాసనసభ నిర్మాణం, పార్లమెంటు రెండు సభలకు ఉండదగు అధికారాలు, రాష్ట్ర శాసనసభల అధికారాలు, అధ్యక్షుడు, గవర్నర్ల ఎన్నిక, శాసనసభలు, కార్యవర్గానికి ఉండదగు సంబంధాలు, సుప్రీంకోర్టు, హైకోర్టుల, నిర్మాణం, దానికి సంబంధించిన అధికారాలు, ప్రధాన పౌరసత్వాల సేకరణ వగైరా ఈ రాజ్యాంగంలో చేర్చవలసిన అనేక ఇతర విషయాలకు సంబంధించిన వివరాలన్నింటిని, ఈ సభవారు నియమించిన వివిధ ఉపసంఘాలు పరిశీలించినవి. ఇందులో చేర్చబడిన వివిధ అంశాలకు సంబంధించినంతవరకు ఇదివరకే సభవారు చేసిన నిర్ణయాలకు రాజ్యాంగ రచనాసంఘం బాధ్యతను వహించజాలదు. కాని సభవారు కావాలంటే, ఈ నిర్ణయాలను మార్చవచ్చును ఇంతవరకు ఎట్టి నిర్ణయానికి రాకుండా, ఈ ముసాయిదాలో పొందుపరచబడిన అంశాలను గురించి, రాజ్యాంగ సూత్రాలకు, ఇదివరకు ఆమోదించిన తీర్మానాలకు లోబడి ఈ సభవారు ఎట్టి నిర్ణయమైనా చేయవచ్చును.

చాలావరకు విదేశ రాజ్యాంగాలనుంచి తీసుకోబడినదని, భారతీయమైనది ఏదీలేదని చెప్పేవాదంలో పస ఏమీలేదని, ఈ ఫెడరల్ తత్వమే ఆధునిక భావమని గుర్తించినప్పుడు స్పష్టం కాగలదు.

కేంద్రప్రభుత్వానికి అపారాధికారాలు ఇవ్వబడిన దన్న విమర్శకు జవాబు చెబుతూ, నేటి ప్రపంచంలో, వాణిజ్య, పారిశ్రామిక, ఆర్థిక పరిస్థితులు అతిక్లిష్టంగా వుండడంచేత పెద్దఎత్తున దేశరక్షణ ప్రణాళికలను అమలుజరుపవలసి రావడంచేత, ప్రతి ఫెడరేషన్‌లోను ఫెడరల్ ప్రభుత్వాన్ని విశేషంగా బలపరచడం తప్పనిసరి అవుతున్నదని. శ్రీ కృష్ణస్వామి అయ్యరు అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"రాష్ట్రాలకు కేంద్రానికిసంబంధించిన విషయాల పటిక పెద్దదిగా వున్నందుకు కొందరు విమర్శించారు. కాని, ఈ పటికను జాగ్రత్తగా పరిశీలిస్తే ఇందులో చేర్చబడిన అనేక విషయాలు అఖిలభారత దేశానికి సంబంధించినవేనని స్పష్టం కాగలదు.

ఈ కంకరెంటులిస్టు లేకుండాగాని, లేక తగ్గించుకోవడానికిగాని ప్రయత్నించడంకంటె, దీనిని మరింత విస్తృతంచేసి, మూడవభాగంలో వున్న సంస్థానాలకు కూడా వర్తింపచెయ్యడం మంచిదని నా అభిప్రాయం.

ఇండియాలో సాంఘిక, రాజకీయ వ్యవస్థలో ప్రముఖపాత్ర వహిస్తున్న గ్రామసంఘాలకు తగు ప్రాధాన్యం ఇవ్వబడలేదని మరికొందరు విమర్శిస్తున్నారు. రాష్ట్రసంస్థాన శాసనసభలకు, స్థానిక స్వపరిపాలనకు సంబంధించినంతవరకు విశేషమైన అధికారాలను ఇస్తున్నప్పుడు, ఆయా ప్రభుత్వాలు విధులను నిర్వహించడానికి గ్రామాలను యూనిట్లుగా అవి పరిగణించడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు"

ప్రధాన పౌరసత్వాలు సంకుచితం చేయబడినవనే విమర్శకు జవాబు చెబుతూ, ఈ హక్కులను పరిమితం చేసేబాధ్యతను కోర్టులకు వదలడం కంటె, రాజ్యాంగంలోనే వివరించడం మంచిదని భావించబడిందని శ్రీ కృష్ణస్వామయ్యరుగారు అన్నారు. ఈ రాజ్యాంగంలో సామాన్య మానవుల ప్రసక్తి ఏమీలేదన్న విమర్శను ప్రస్తావించి శ్రీ కృష్ణస్వామయ్యర్ ఇలా అన్నారు:

" ఈ రాజ్యాంగంలో ఒక ప్రత్యేకమైన ఆర్థిక సాంఘిక వ్యవస్థ నెలకొల్పబడగలదని స్పష్టంగా పేర్కొనలేదు కనుక, భవిష్యత్తులో తమ ఇష్టం వచ్చిన శాసనాలను చెయ్యడానికి శాసన సభలకు అధికారం ఇవ్వబడుతున్నది."

ఆర్థిక విషయాలు

ఆర్థిక విషయాలను గురించి ప్రస్తావించి శ్రీ కృష్ణస్వామి అయ్యర్‌గారు ఇలా అన్నారు:

"ఫెడరల్ ప్రభుత్వం నిర్వహింపబడడానికి తగు ఆదాయం వచ్చేఏర్పాట్లను స్వంతంగా ఏర్పాటు చేసుకోవలసివున్నా, అనేక ఫెడరేషన్లలో కేంద్రప్రభుత్వం పన్నులు వసూలుచేసే ఏకైక సంస్థగా వ్యవహరించడం, ఈ ఆదాయంలో రాష్ట్రాలకు భాగం పంచిపెట్టడంవగైరా సంప్రదాయాలు వున్నవి. అయితే ఇప్పటి ఆర్థిక వ్యవస్థ అంతటినీ సమూలంగా సంస్కరించి, కొత్త పద్ధతులపై పునర్నిర్మించడం సాధ్యమా అని నా అనుమానం.

ఈ రాజ్యాంగాన్ని రాజ్యాంగపరిషత్తు ఖాయంగా ఆమోదించబోయేముందు, పౌరసత్వం, నూతన రాష్ట్రాల నిర్మాణం, సర్దార్ పటేల్ రాజనీతి కుశలతవల్ల ఇండియన్ యూనియన్‌లో చేరిన సంస్థానాల పరిస్థితి, ఇలాంటి ముఖ్య విషయాలను గురించి, సమగ్రంగా సూక్ష్మంగా పరిశీలించవలసి వున్నది.

ఈ రాజ్యాంగం ఆమోదించబడేముందు, ఈ అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేని సంస్థానాలసంగతిని గురించికూడా పరిశీలించి తగు నిర్ణయాలు చేయవలసి వున్నది.

ఏమైనా, ఈ రాజ్యాంగం సౌష్ఠవమైన ప్రజాస్వామిక సూత్రాలు ప్రాతిపదికగా రచింపబడినదని, పరిస్థితులనుబట్టి ఎప్పటికప్పుడు మార్చుకొనడానికి ఇందులో అవకాశం వున్నదని, ఇది ప్రపంచంలో అత్యుత్తమమైన ప్రజాస్వామికాలతో తుల్యంగా వున్నదని చెప్పవచ్చును."

అంతట శ్రీ హనుమంతయ్యగారు ప్రసంగిస్తూ కేంద్రానికి విపరీతంగా, విశేషమైన అధికారాలు ఇవ్వడాన్ని గురించి హెచ్చరించారు.

ఇండియా రాజధానిని ఢిల్లీనుంచి, మధ్యపరగణాలలో వుండే మరొకచోటికి మార్చడం మంచిదనికూడా ఆయన సూచించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఏ దేశం రాజధాని అయినా దేశం మధ్యలో వుండడం ఎంతో అవసరం. అదీ కాక, ఢిల్లీలో, ఏడాదికి ఏ రెండుమూడు మాసాలో తప్ప, మిగతా సమయాలలో ఎండ, చలి ఎక్కువగా వుంటాయి. ఇందువల్ల వ్యక్తుల సామర్థ్యం తగ్గిపోతూ వుంటుంది. మరొక సంగతి ఢిల్లీ నగరం చరిత్ర ప్రసిద్ధమైనది. ఇక్కడ పుట్టి పెరిగిన, ప్రతి సామ్రాజ్యం కాలగర్భంలో కలిసిపోయింది. నవభారతంలో రాజధానీనగరం ఢిల్లీలో వుండడం నాకు ఇష్టంలేదు."

పండిట్ గోవింద మాలవ్యా ప్రసంగిస్తూ, ఇలా అన్నారు:

"ఈ రాజ్యాంగం ఉపోద్ఘాతంలో, సర్వశక్తి సంపన్నమైన భగవానుని పేరును ప్రస్తావించకపోవడం, ఈ సభవారు తమ కర్తవ్య నిర్వహణలో విఫలులైనట్లే. దేశంలో వుండే యావన్మంది ప్రజానీకం ఈ సంగతి ప్రస్తావించబడాలని కోరుతున్నారు. భగవంతుని పేరును ఇట్లు ఉపహరించుకపోతే, సభ్యులలో అధిక సంఖ్యాకులకు భగవంతునియందు విశ్వాసంలేకపోయినా వారు ఇండియాలో ప్రజలందరిపట్లగల తమ కర్తవ్య నిర్వహణలో వెనుక పడ్డట్టే కాగలదు."

ఇండియా అన్న పేరును ఇంతకంటె మరొక సముచితమైన పద్ధతిలో మార్చివెయ్యవలసివున్నది. మరి కొంతకాలంవరకు, అవసరమైతే ఆ కొత్త పేరును వ్రాసి ప్రక్కన బ్రాకెట్లలో "ఇండియా" అని వ్రాయడం మంచిది. ఈ సందర్భంలో సభవారందరికి నచ్చిన ఏ పేరైనా నాకు సమ్మతమే "

మైనారిటీలకు ఇవ్వదగిన రక్షణలను గురించి ప్రస్తావించి పండిట్ మాలవ్యా ఇలా అన్నారు:

"ఈ ముసాయిదాలో ఒక కొత్త అంశాన్ని చేర్చి అయినా, వచ్చే పది ఏళ్ళలో, అల్పసంఖ్యాక వర్గాలవారే స్వయంగా ఈ రక్షణలను వదులుకునే అవకాశాన్ని గుర్తించే ఏర్పాట్లు చెయ్యవలసి వున్నవి. ఈ రక్షణలు లేకుండా చెయ్యాలని నా అభిమతం కాదు.

నిజానికి, అధిక సంఖ్యాక వర్గాలవారు మైనారిటీలకు అన్ని రక్షణలు, హామీలు ఇవ్వవలసినదే. ఇవి కేవలం మాటలద్వారానే కాక చేతలలోకూడా ఋజువు చెయ్యాలి. కాని, ఒకవేళ ఈ మైనారిటీల ప్రజలే, గడువు పరిమితి పది సంవత్సరాలు ముగియకమునుపే ఈ రక్షణలు అక్కరలేదని ప్రకటించే ఎడల, దానిని గుర్తించడానికి వీలుగా ఈ రాజ్యాంగంలో ఒక కొత్త క్లాజును చేర్చాలి. ఈ రాజ్యాంగం ఆమోదించబడి, అమలులోకి వచ్చిన మొదటి మూడునాలుగు సంవత్సరాలలో, ఏమైనా మార్పులు చెయ్యవలసివస్తే, అందుకు మెజారిటీ సభ్యుల అనుమతి వుంటే చాలని ఒక ప్రత్యేకమైన అంశాన్ని ఈ రాజ్యాంగం చివర చేర్చాలి.

కనీసం ఒక్కసారి అయినా ఈ అవకాశం ఇవ్వాలి. ఆ తరువాత, రాజ్యాంగాన్ని మార్చడం అతిక్లిష్టతరమైన కార్యంగా మార్చివేయడం నాకు ఇష్టమే.

యూనియన్ అధ్యక్షునిఎన్నికనుగురించి ఒక్కమాట. ఈయనను నైష్పత్తిక ప్రాతినిధ్యం [illegible] ట్రాన్స్‌ఫరబుల్ ఓట్లతో ఎన్నుకోవడంకంటె ప్రత్యక్షంగా ఎన్నుకోవడమే మంచిదని నా అభిమతం. (కౌన్సిలు) 16 మందిని నియమించే అధికారం ఈ అధ్యక్షునికి లేకుండా వుండడం మంచిదని నా అభిప్రాయం. కాని వీటన్నింటిని గురించి అభిప్రాయభేదాలు వుండకతప్పదు."

ఇండియా రాజ్యాంగాన్ని రచించడంలో అద్భుత కృషి చేసినందుకు, రాజ్యాంగ రచనా సంఘాన్ని, డాక్టర్ అంబేద్కర్‌ను ఈయన మెచ్చుకున్నాడు.

అంతట సభ రేపు ఉదయం పదిగంటలకు తిరిగి సమావేశం కావడానికి వాయిదాపడింది.

నేటి వివరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఇండియా రాజ్యాంగం ముసాయిదాపై చర్చ నేడు తిరిగి ప్రారంభమైంది.

రాజ్యాంగపరిషత్తు నేటి సమావేశంలో తొలుదొల్త ప్రసంగించిన వ్యక్తి తిరువాన్కూరు ప్రతినిధి శ్రీ శంకరన్.

ఆయన ఇలా అన్నాడు.

"కేంద్రానికి విశేషాధికారాలను సంక్రమింపచేసి బలపరచడానికి చేసిన ప్రయత్నంవల్ల ఫెడరేషన్‌లో చేరిన సంస్థానాలు రాష్ట్రాలు ఒకేవిధంగా వున్నా అవి దుర్బలమైపోయినవి.

మాటవరుసకు ఒక సంగతి, తిరువాన్కూరు సంస్థానం సంగతి చూడండి. విద్యవంటి విషయాలలో అనేక రాష్ట్రాలలో కన్న అక్కడ గణనీయమైన అభివృద్ధికనపడుతున్నది. కాని, ఈ కొత్త రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత తిరువాన్కూరు సంస్థానం ఆదాయంలో నూటికి 45 వంతులు కేంద్రానికి సమర్పించుకోవలసివస్తున్నది ఎందుకంటే, నూతన రాజ్యాంగం ప్రకారం ఈ మొత్తం కేంద్రప్రభుత్వానికి చెందుతుంది. కనుక. అలాంటప్పుడు—అభివృద్ధి చెయ్యకపోతే మానిండి—ఈ సంస్థానం పరిపాలనకు సంబంధించినంతవరకు ఇప్పటి సౌష్ఠవాన్ని ఎంతకాలం నిలుపుకోగలరు? ఇక జాతీయభాషకు సంబంధించినంతవరకు దక్షిణాదినుంచి, తూర్పు ప్రాంతంనుంచి వచ్చే ప్రజలకు హిందీలోబాగా పరిచయం కలిగేవరకు పది, పదిహేను సంవత్సరాలు వ్యవధి ఇవ్వాలి."

శ్రీ తిరుమలరావుగారి ప్రసంగం

శ్రీ తిరుమలరావుగారు ప్రసంగిస్తూ, కామన్వెల్తుతో శాశ్వత సంబంధాలు పెట్టుకోవడాన్ని గురించి హెచ్చరించారు. ప్రపంచ శాంతిని కాపాడడానికి ఇండియా ఒక ప్రముఖ పాత్రను నిర్వహించవలసి వున్నదనికూడా శ్రీ తిరుమలరావుగారు అన్నారు. ఈ కృషిలో ఎవ్వరితోను శత్రుత్వం లేకుండా చూసుకోవడం ఇండియా విధి అని కూడా ఆయన అన్నారు. ఆంగ్లో-అమెరికన్ కూటమి ఏర్పడివున్నా, బ్రిటిష్ సామ్రాజ్యం పట్ల ఆసియాలో అంతర్గతంగా ద్వేషం లేకపోలేదని శ్రీ తిరుమలరావుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"బలమైన కేంద్ర ప్రభుత్వం వుండడంవల్ల రాష్ట్రాలు దుర్బలం కాకూడదు. తమ రాష్ట్రసంపదను పెంపొందించ చేసుకోడానికి రాష్ట్రాలకు తగినంత అధికారం వుండాలి. నిజానికి ఇండియా, పాకిస్థాన్‌ల రక్షణ సమిష్టిగా వుండాలి. ఇండియా పశ్చిమ సరిహద్దులు పాకిస్థాన్‌కు అవతల, తూర్పు సరిహద్దులు అస్సాంకు అవతల వున్నవి. ఇండియా, పాకిస్థాన్‌తో చేతులుకలిపి తీరాలి బహుశా ఒక నవ ఫెడరేషన్‌ద్వారా [illegible] జరుగవచ్చును. ఈ రెండు నూతనరాజ్యాలు విడివిడిగా బ్రతకలేనిరోజు అతిదూరంలో లేదని నా నమ్మకం. మన దేశంలో, మత ప్రమేయంలేని నవీన ప్రజాస్వామిక రాజ్యం ఏర్పడుతుందని పదేపదే నొక్కి వక్కాణించడం ద్వారా, దేశం ప్రాచీన సంస్కృతిని సంప్రదాయాలను భగ్నపరచడానికి ఏమీ చెయ్యకూడదు"

మతాన్ని గురించి అతిగా చెప్పదలచుకోకపోయినా, మన దేశపు సంస్కృతి దాని ప్రత్యేకత మాత్రం పూర్తిగా సంరక్షించబడాలి.

మత్స్య యూనియన్‌నుంచి వచ్చిన రాయబహదూర్ ప్రసంగిస్తూ ఫ్యూడల్ వ్యవస్థను నిర్మూలించడానికి, నూతన రాజ్యాంగంలో ఒక అంశాన్ని చేర్చాలని అన్నాడు.

సంస్థానాల యూనియన్‌లలోవున్న రాజప్రముఖులను రాష్ట్రాల గవర్నర్లతో తుల్యులుగా చెయ్యాలన్న సూచననుగురించి ప్రస్తావించి, రాష్ట్రాలలో ప్రజలమాదిరిగా కాకుండా, గవర్నర్‌గిరికి సంస్థాన ప్రజలకు అర్హతలేకుండా ఎందుకు చెయ్యవలెనని ఆయన ప్రశ్నించాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రుల ప్రవర్తనకు తగు నియమావళిని రాజ్యాంగ పరిషత్తు నియమించాలి. ఇదివరలో ప్రజల అభివృద్ధికి అపాయంగా పరిగణించిన కొన్నిబిల్లులను రద్దు చెయ్యాలని ఆయన సూచించాడు.

జనరల్ టోజో: జపనీస్ యుద్ధానికి ముఖ్యకారకుడని తీర్పు

టోకియో, నవంబర్ 8—

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం 25 మంది జాపనీస్ యుద్ధ నాయకులపై యుద్ధనేరాలను చేశారనే నేరానికిగాను విచారణజరిపి, నేడు తీర్పు చెబుతూ యుద్ధకాలంలో జపాన్ ప్రధానిగావున్న జనరల్ హిడెకీ టోజోను తూర్పు ఇండియానుంచి ఆస్ట్రేలియా, న్యూజిలెండుల వరకుగల ప్రాంతాన్నంతను జయించడానికి కుట్ర జరిపిన వారిలో ముఖ్యుడని పేర్కొన్నది

జర్మని, ఇటలీ, జపాన్‌లమధ్య మిత్రత్వ సంధి జరగడానికి టోజో విశేషంగా ఒత్తిడి చేశాడని, జపాన్ లక్ష్యాలను సత్వరంగా కార్యరూపం పొందించే నిమిత్తం ఆక్రమపద్ధతులకు, దురాక్రమణకు పూనుకొనే ఈ రాజ్యాలమధ్య ఒడంబడిక జరగడానికి విపరీతంగా కృషి చేశాడని ఈ న్యాయస్థానం నిరూపించింది.

ఈ క్రింది వారినికూడా సైనిక న్యాయస్థానం నేరస్థులలో ముఖ్యులుగా పేర్కొన్నది:—

బారొన్ హిరనుమా: అభివృద్ధి ప్రణాళికానంతరానికి అధ్యక్షుడుగావుండి జపాన్‌లో ఆయుధాల ఉత్పత్తిని విపరీతంగా హెచ్చింపజేసి, అక్ష రాజ్యాల త్రైపాక్షిక మిత్రత్వసంధికి సంబంధించిన వ్యవహారాలలో జపాన్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

డాక్టర్ పట్టాభికి ఢిల్లీలో విందు

న్యూఢిల్లీ, నవంబర్ 8—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి గౌరవార్థం నేటిసాయంకాలం "కాన్‌స్టిట్యూషన్ క్లబ్"లో విందు జరిగింది.

ఈ విందుకు శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ (ఆహారశాఖామంత్రి) శ్రీ మోహనలాల్ సక్సేనా (ఆర్తరక్షణ శాఖామంత్రి) శ్రీ సత్యనారాయణసిన్హా (డిప్యూటీమంత్రి), శ్రీ టంగుటూరి ప్రకాశంగారు, శ్రీ జి. ఎన్. బార్దొలాయ్ (అస్సాం ప్రధాని) బేగం అజీజ్ రసూల్ (భారతయూనియన్ పార్లమెంట్) సభ్యులు మరికొందరు హాజరైనారు.

మయూర్‌భంజ్‌లో చీఫ్ కమిషనర్ పాలన

ఇండియా ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 8—

మయూర్‌భంజ్ సంస్థానాన్ని కేంద్రప్రభుత్వ పరిపాలన కిందికి వచ్చే ప్రదేశంగా ప్రకటించడానికి ఇండియా ప్రభుత్వంవారు నిర్ణయించుకున్నారు. రేపు మిస్టర్ డి. ఎ. కిగో ఐ. సి. ఎస్. (జబ్బల్పూర్ కమిషనర్) ఈ సంస్థాన పరిపాలనను స్వీకరిస్తారు.

మయూర్‌భంజ్‌కు దక్షిణాన ఒరిస్సా, ఉత్తరాన పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలు కలవు. దీనిని పరిసరరాష్ట్రాలలో ఒక దానిలో విలీనం చేయడం విషయమై ఇండియా ప్రభుత్వంవారు ఇంకా ఆలోచిస్తున్నారు.

భారత నౌకాదళాధిపతి

మద్రాస్ మేయర్ విందు

మద్రాసు, నవంబర్ 9—

"ఢిల్లీ" యుద్ధ నౌకలోవచ్చిన రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్ (రాయల్ భారత నౌకాదళాధిపతి), ఇతర నౌకా దళోద్యోగుల గౌరవార్థం మద్రాస్ మేయర్ డాక్టర్ యు. కృష్ణారావుగారు నిన్న సాయంకాలం పీపుల్స్ పార్కులో విందు సంతర్పణ చేశారు.

ఢిల్లీలో టెలిగ్రాఫ్, టెలిఫోన్ తీగల తొలగింపు

దుండగీండ్ర దుశ్చర్య

న్యూఢిల్లీ, నవంబర్ 8—

ఢిల్లీ సమీపంలో దుండగీండ్రు 2,000 గజాల పొడుగున టెలిగ్రాఫ్ తీగలను తెంచివేసి తొలగించారు. అందువలన ఢిల్లీలో టెలిగ్రాఫ్‌విభాగం పనిచేయలేదు. న్యూఢిల్లీ రాబర్ట్స్ లేన్‌లోని టెలిఫోన్ తీగలు కూడా తొలగించబడినవట.

ఓటర్ల నమోదు కార్యక్రమం

మద్రాసు, నవంబర్ 9—

ఎన్యూమరేటర్లు (ఓటర్ల పేర్లను నమోదు చేసే ఉద్యోగులు) రేపటినుంచి కాకుండా మరొక తేదీనుంచి తమ పనిని ప్రారంభింగలరని నేడిక్కడ తెలియవచ్చింది.

ఇప్పటివరకూ ఓటర్లుగా చేరక, ఓటరుగా చేరడానికి దరఖాస్తులు కూడా పంపుకోకుండా వున్నవారు యిళ్ళలోనే వుండిపోయి, ఎన్యూమరేటర్లు వచ్చినప్పుడు తమ పేర్లను యివ్వవచ్చు. ఎన్యూమరేటర్లు తప్పకుండా వారి పేర్లను నమోదు చేయగలరు.

నాన్‌కింగ్‌కు 40 మైళ్లలో కమ్యూనిస్టు ముట్టడి

చాంగ్‌కై-షేక్ యుద్ధమంత్రివర్గాన్ని నిర్మించనున్నాడని వార్తలు

రాజీకి జనరలిజ్మో విముఖత్వం

నాన్‌కింగ్, నవంబర్ 9—

చైనా రాజధానీ నగరం నాన్‌కింగ్‌కు నలభై మైళ్ళ దూరంలోగల చాంగ్ప్వోలింగ్ వద్ద ప్రయాణీకుల రైలుపై నిన్న కమ్యూనిస్టుదళాలు ముట్టడి జరిపాయి.

కమ్యూనిస్టులతో రాజీ అసంభవమనీ, చైనాలో కమ్యూనిస్టులను సమూలంగా నాశనంచెయ్యడానికి తన ప్రభుత్వం దీర్ఘకాల యుద్ధానికి సన్నద్ధమవుతున్నదనీ చాంగ్-కై-షేక్ నిన్న ప్రకటించగా, గతవారం రాజీనామా ఇచ్చిన మంత్రివర్గంస్థానే "యుద్ధకాలపు మంత్రివర్గం" ఏర్పడగలదని అధికార వర్గాలవారు సూచిస్తున్నారు.

జనరలిజ్మో చాంగ్-కై-షేక్‌కు సమున్నత సహాయం చెయ్యాలని వాదిస్తున్న అమెరికన్ కాంగ్రెస్ ప్రతినిధి విలియమ్ సి. బుల్లిట్ నేడు వాషింగ్టన్‌నుంచి చైనాకు బయలుదేరుతున్నాడు.

చైనాకు అమెరికా చెయ్యదగు సహాయం గురించి పరిశీలించడానికై ఇతడిని అమెరికన్ కాంగ్రెస్ విదేశసహాయ నిర్ణయ సంఘంవారు పంపుతున్నారు.

ఈమధ్య జనరలిజ్మో చాంగ్ కై-షేక్ సైన్యాలు పెద్దదెబ్బ తిన్నప్పటికీ, చైనాకు అమెరికన్ ఆర్థిక సహాయం నిరాటంకంగా జరుగుతూనే వుండగలదని నిన్న అమెరికన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి రాబర్ట్ లోవెట్‌తో సంప్రతించిన పిమ్మట అమెరికన్ ఆర్థిక సహాయం వ్యవహర్త పాల్ హాఫ్‌మన్ ప్రకటించారు.

బియ్యం, పత్తి, గోధుమ, పిండి, ఎరువులు మున్నగునవి ఉత్తర, మధ్య, చైనాలకు అమెరికా నుంచి నౌకలలో వెడుతూనేవున్నవనికూడా హాఫ్‌మన్ అన్నారు.

అయితే, గతవారం కమ్యూనిస్టులు వశపరచుకున్న మంచూరియా రాజధానీనగరం ముక్డెన్‌కు వెళ్ళవలసినవి నిలిపివెయ్యబడ్డవన్నారు.

చాంగ్ హెచ్చరిక

కూమింగ్‌టాంగ్‌పార్టీ సమావేశంలో జనరలిజ్మో చాంగ్-కై-షేక్ ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు:

"మంచూరియాను కోల్పోవడం చాలా విచారకరంగా వుంది. కాని, సైనిక వ్యయం సందర్భంగా ప్రభుత్వానికి కొండంతభారం తగ్గింది"

ఇంతకుముందు చాంగ్-కై-షేక్ మరొక ఉపన్యాసంలో యిలా అన్నారు:

"మనం చివరివరకు పోరాడదలచాము. కమ్యూనిస్టులతో రాజీపడాలని చైనీస్ ప్రభుత్వం కొంచెంకూడా తలపోయడం లేదు."

కూమింగ్‌టాంగ్ పార్టీలో జనరల్ చాంగ్-కై-షేక్ ఉపన్యసిస్తూ ఇంకా యిలాఅన్నారు:

"చైనాలోని విద్యాధికులే కమ్యూనిస్టులతో రాజీ కుదుర్చుకుని శాంతి యేర్పరచాలంటూ ఆందోళన చెయ్యడం ఆశ్చర్యకరంగావుంది.

"కమ్యూనిస్టులతో రాజీ కుదుర్చుకోవాలనేవారందరు చైనీస్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు మావో త్సేటుంగ్ వద్దకు పోవచ్చు."

చైనీస్ ప్రభుత్వం ఇతోధికంగా అమెరికన్ సహాయాన్ని, ప్రపంచ సానుభూతిని పొందగలరీతిగా రష్యన్ వ్యతిరేక విధానాన్ని తీవ్రంగా అనుసరించాలంటూ కూమింగ్‌టాంగ్ సభ్యులు సూచించారు.

కమ్యూనిస్టుదళాలు ముట్టడించిన చాంగ్ప్వోలింగ్ స్టేషన్ టీన్‌ట్సిన్-పుకొవ్ రైలుమార్గంలో వుంది.

షాంఘై నగరంలో అత్యంత తీవ్రపరిస్థితులు యేర్పడ్డాయి. నగరంలోని 60 లక్షలమందిప్రజలు ఆహారపదార్థాలులభించక కొట్టుమిట్టాడుతున్నారు. బ్లాక్‌మార్కెట్‌లో నయితం ఎంత ధరపెట్టినప్పటికీ బియ్యం లభించడంలేదు

చాంగ్ప్వోలింగ్‌వద్ద కమ్యూనిస్టులు ప్రయాణీకుల రైలుపై ముట్టడి జరిపనఫలితంగా విశేషంగా ప్రమాదాలు, నష్టం జరిగినట్లు నాన్‌కింగ్‌కు వస్తున్న వార్తలు తెల్పుతున్నాయి. ఇద్దరు ప్రయాణీకులు మరణించడం, ఆరుగురు తీవ్రంగా గాయపడడం, అనేకమంది స్వల్పంగా గాయపడడం జరిగిందట.

చైనీస్ ప్రభుత్వానికి ముఖ్యమైన హూచా-పెంగ్పు రంగంలో చైనీస్ ప్రభుత్వ రక్షక శ్రేణులు బలియం చెయ్యబడ్డాయి.

హూచౌలోని సైనికుల కుటుంబాలు నవంబర్ 13 లోగా అక్కడినుంచి వెళ్ళిపోవాలని ప్రభుత్వ సైన్యాధ్యక్షుడు ఉత్తరువు చేశాడు.

చాంగ్లీ ప్రభుత్వసేనల వశం

మంచూరియానుంచి పీపింగ్-టీన్‌ట్సిన్ రైలుమార్గంవరకుగల దగ్గరదారిలోవున్న హోప్ పుంతను ప్రభుత్వ సైన్యాలు వశపరచుకొని, చాంగ్లీ నగరాన్ని ఆక్రమించుకొని, టీన్‌ట్సిన్‌కు చైనా ఖుద్యానికి మధ్యగల ప్రాంతాన్ని శత్రువిముక్తం చేశాయి.

మంచూరియానుంచి దక్షిణదిశగా పురోగమిస్తున్న రెండు కమ్యూనిస్టు దళాలను ప్రతిఘటించే నిమిత్తం ప్రభుత్వం 62వ సైన్యంలో మిగిలినవారిని హాంగ్లీ దగ్గర కేంద్రీకరించింది. ఈ కమ్యూనిస్టు దళాలు రెండింటిలోకలిసి మొత్తం 35,000 మంది సైనికు లున్నారు.

అణ్ణామలై విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు భాష రీడరుగా వున్న శ్రీ ఎ. సి. సుబ్రహ్మణ్య అయ్యర్ అణ్ణామలై విశ్వ విద్యాలయం విద్యార్థుల వసతి గృహానికి వార్డెన్‌గా నియమించబడినట్లు అణ్ణామలై నగర్‌నుంచి వార్త వచ్చింది.

• • •

తిరువాన్కూర్ మహరాజా సతి, పరివార సమేతంగా నవంబర్ పదవతేదీ బుధవారంనాడు ఉదయం తన ప్రత్యేక విమానంలో కొన్ని పనుల నిమిత్తం బొంబాయికి బయలుదేరనున్నాడని తిరువేంద్రం వార్త.

ధర్మకర్తృత్వ పరిపాలక ప్రాంతాలు

కాలనీలతో చేర్చరాదని మిత్రరాజ్యసమితి నిశ్చయం

పారిస్, నవంబర్ 7—

ధర్మకర్తృత్వాధికార రాజ్యాల పరిపాలన క్రిందవున్న భూభాగాలను పరిపాలనా సౌలభ్యం కొరకు వలస రాజ్యాలతో యూనియన్‌లుగా కలపరాదని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘం నిశ్చయించింది. ఈ విధంగా యూనియన్‌లుగా రూపొందింపబడ్డయెడల ధర్మకర్తృత్వాధికార రాజ్యాల పాలనక్రింద వుండే భూభాగాల ఆర్థిక, సాంఘిక, రాజకీయాది ప్రత్యేక ప్రతిపత్తి భంగం కలగగలదని ఈ సంఘం ఈ సందర్భంలో పేర్కొన్నది.

బ్రిటన్ తన ధర్మకర్తృత్వం క్రిందవున్న టాంగనీకాను, వలసరాజ్యాలైన కెన్యా, ఉగాండాలతో కలిపి యూనియన్‌గా స్థాపించినట్లుగానే ధర్మకర్తృత్వం నెరపుతున్న తక్కినరాజ్యాలుకూడా ఇట్టి యూనియన్‌లను స్థాపించడానికి పథకములను విరిస్తూ, మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికారసంఘం నిన్న ఒక తీర్మానం ఆమోదించింది. ఈ తీర్మానాన్ని బ్రిటన్, ఫ్రాన్సు బెల్జియం, ఆస్ట్రేలియాలు మొదట ప్రతిఘటించాయి.

ఈ తీర్మానాన్ని ఇండియా, ఇరాక్, ఫిలిప్పీన్స్, క్యూబా, వెనిజూలాలు సమష్టిగా ప్రతిపాదించాయి. దీనికి అమెరికా కొన్ని సవరణలను ప్రతిపాదించింది.

డాక్టర్ షాక్ట్

తిరిగి అరెస్టు చేయాలని జర్మనుల పట్టుదల

హనోవర్, నవంబర్ 7—

యుద్ధ నేరాలకు చేరాడనీ, నాజీలతో సహకరించాడనే నేరంపై విచారణ జరిపిన పిమ్మట నిర్దోషి అని తేల్చి విడుదల చేయబడిన మాజీరైష్ బ్యాంకి అధ్యక్షుడు డాక్టర్ షాక్ట్‌ను తిరిగి అరెస్టు చెయ్యవలసిందని వర్టెంబర్గ్‌బాడెన్ ప్రభుత్వం బ్రిటిష్ అధికారులను ఒకలేఖద్వారా కోరిందని ఇక్కడ నేటరాత్రి అధికారరీత్యా వెలువడిన ప్రకటన తెలుపుతున్నది.

ప్రస్తుతం డాక్టర్ షాక్ట్ వుంటున్న దిగువ శాక్సనీలోని నాజీ తత్వ నిర్మూలనశాఖామంత్రి హెర్ కోప్‌ఫ్ ఆ లేఖ ఇంకా ప్రభుత్వానికి అందలేదనీ, కనుక డాక్టర్ షాక్ట్ అరెస్టుకు తాను ఇంకా ఉత్తరువు చేయవలెనని తెలియజేశారు.

సోవియెట్ జర్మనీలో సోషలిస్టు విప్లవం వార్షికోత్సవం

సంవత్సరం శిక్ష మించని ఖైదీల విడుదలకు ఉత్తరువు

బెర్లిన్, నవంబర్ 8—

సోవియెట్ జర్మనీలో ఒక సంవత్సరానికి ఎక్కువకాకుండా జెయిలుశిక్షలు విధించబడ్డవారందరు విడుదల చెయ్యబడగలరని సోవియెట్ సైన్యాధ్యక్షుడు మేజర్‌జనరల్ కోటికోవ్ నేడు ప్రకటించాడు.

ఇది యుద్ధనేరస్థులకు, బ్లాక్‌మార్కెటీర్లకు వర్తించదు. 1918 నవంబర్ 9వ తేదీన జరిగిన జర్మన్ విప్లవం 30వ వార్షికోత్సవం సందర్భంగా కోటికోవ్ ఈ ప్రకటన చేశాడు. రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని పురస్కరించుకొని జర్మనీలో కూడా ఆనాడు విప్లవం జరిగింది.

గ్రాఫ్‌జెప్లిన్‌ను రష్యనులు తిరిగి మరామత్తు చేస్తున్నారా?

లండన్, నవంబర్ 8—

క్రిందటి ప్రపంచయుద్ధంలో రష్యనులు జర్మనులనుంచి వశపరుచుకొన్న విమాన వాహక నౌక గ్రాఫ్‌జెప్లిన్‌ను తిరిగి మరామత్తు చేస్తున్నట్లు తెలుసునా అని కన్సర్వేటివ్ సభ్యుడు సర్ వెవర్డ్ ఫాక్స్ కామన్సు సభలో త్వరలోనే ఒక ప్రశ్న వేస్తాడని తెలుస్తున్నది.

అగ్రరాజ్యత్రయం ఒడంబడిక ప్రకారం ఈ నౌకను ధ్వంసం చేస్తామని వాగ్దానం చెయ్యవలసినదిగా బ్రిటిష్ విదేశాంగమంత్రి రష్యన్ విదేశాంగమంత్రి మోలటాఫ్‌ను ఎన్నోసార్లు అడిగాడు కాని, ప్రయోజనం లేకపోయింది.

రష్యా విప్లవవార్షికోత్సవం జరపడానికి ప్రయత్నించిన 15 మంది కమ్యూనిస్టులను నిన్న యుక్రెయిన్ పోలీసులు అరెస్టుచేశారు.



ఇండొనేసియాలో చెలరేగిన సంఘర్షణలో 60 మంది రిపబ్లికన్లు మరణించినట్లు డచ్‌వారి ప్రకటన

బటేవియా, నవంబర్ 8—

"నిన్న బటేవియాకు ఆగ్నేయంగా 50 మైళ్ళదూరంలోవున్న డచ్ గస్తీదళానికి, ఒక సాయుధ రిపబ్లికన్ జట్టుకు మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా 60 మంది రిపబ్లికన్‌లు, ఇద్దరు డచ్ సైనికులు మరణించారని డచ్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది."

ఈ సందర్భంలో డచ్ గస్తీదళానికి ఒక భారీ మరఫిరంగి, మూడు చిన్నరకం మరఫిరంగులు, ఇంకా అనేకం చిన్నచిన్న ఆయుధాలు పట్టుబడ్డాయనికూడా ఈ ప్రకటనలో వున్నది.

మిత్రరాజ్యసమితి త్రైరాజ్యసంఘం ఆమోదించిన డచ్-రిపబ్లికన్ ప్రాంతాల మధ్యగల తూర్పు సరిహద్దువద్ద డచ్ సైనికులు, రిపబ్లికన్‌లు పరస్పరం మూడువార్లు తుపాకులను కాల్చుకన్నారని కూడా డచ్ సైనిక కార్యాలయం ప్రకటించింది.

డచ్‌వారికి, రిపబ్లికన్‌లకు మధ్య నేడు నాలుగుసార్లు సాయుధ సంఘర్షణ సంభవించిందనీ, తూర్పు జావా కమ్యూనిస్టు విప్లవకారులు కొన్ని కొత్త విజయాలను సాధించారని నెదర్లెండ్స్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

ఉభయపక్షాలమధ్య సంఘటనలు జరుగుతున్నట్లు ఈ విధంగా జరుగుతున్న ప్రకటనలు నేడు ఇండొనేసియన్ రిపబ్లికన్ ప్రధాని డాక్టర్ హట్టాకు, డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ నాయకత్వం క్రింద విమానంలో జోగ్‌జకార్తా చేరిన అయిదుగురు సభ్యుల డచ్ శాంతి రాయబార సంఘానికి మధ్య జరగనున్న సంభాషణలలో ఉద్రిక్తత హెచ్చడానికి దోహదం చేయగలవని ఇచ్చటి రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సంభాషణల సరళి

డాక్టర్ స్టిక్కర్ రెండున్నర రోజులపాటు డాక్టర్ హట్టాను కలుసుకొని ఆయనతో జరిపిన సంభాషణలు జయప్రదంగానే కొనసాగినవనీ, అయితే డాక్టర్ స్టిక్కర్ ఇకముందు జరిగే సంభాషణలో పాల్గొనక పోవచ్చునని తెలుస్తున్నది.

ఈ వారాంతంలోపున డాక్టర్ స్టిక్కర్ హాలెండుకు తిరిగి వెళ్ళిపోతాడని కూడా ఇక్కడ తెలియవచ్చింది.

రిపబ్లికన్ ప్రభుత్వం త్రైరాజ్యసంఘంలో అమెరికా ప్రతినిధి మిస్టర్ మెర్లీ హెచ్. కొక్రన్ ద్వారా తలవని తలంపుగా డచ్‌ప్రభుత్వాని ఒక లేఖను పంపించినందున డాక్టర్ స్టిక్కర్ ఆదివారంనాడు బటేవియాలో గడిపిన పిమ్మట తన జోగ్‌జకార్తా ప్రయాణం వాయిదా వేసుకొన్నాడని ఇంతకుముందు వచ్చిన ఒక వార్త తెలుపుతున్నది.

డచ్‌వారి సందేశానికి సమాధానంగా రిపబ్లికన్ ప్రభుత్వం పంపించిన ఈ లేఖలో యుద్ధవిరమణ ఒడంబడికను సక్రమంగా పాటించకుండా జరుగుతున్న విఘ్నాలకు, ఇండొనేసియా రాజకీయ భవితవ్య సమస్యా పరిష్కారానికి సంబంధించి ఏకకాలమందే చర్చలు జరగాలని రిపబ్లికన్‌లు సూచించినట్లు తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల పురోగమనం

రిపబ్లికన్ ప్రభుత్వం ఆధిపత్యంక్రిందవున్న తూర్పు జావాలో రిపబ్లికన్ రక్షణ శ్రేణులను భేదించుకొని సారగాన్‌ను తిరిగి ఆక్రమించుకొన్న కమ్యూనిస్టు విప్లవకారులు సురకార్తా, మాదియన్ నగరాలకు మధ్యమార్గంలోగల గ్రామాలను పట్టుకొనేనిమిత్తం పురోగమిస్తున్నారని డచ్ సైనిక కార్యాలయం ప్రకటించింది. సురకార్తా, మాదియన్‌లలోనే కమ్యూనిస్టులు సెప్టెంబర్ 18వ తేదీని తొలిసారిగా విప్లవాన్ని బయలుదేర దీశారు.

కమ్యూనిస్టులు లావూ పర్వతశిఖరానికి దక్షిణదిశగాకూడా పురోగమిస్తున్నారు.

తూర్పు జావాలోని మలాంగ్‌కు దక్షిణంగా రిపబ్లికన్‌లు డచ్ ఆక్రమిత ప్రాంతాలలో రహస్యంగా చొరబడుటకు ప్రవేశించడం తిరిగి ప్రారంభించారని, విధ్వంసకచర్యలకు పూనవలసిందని రిపబ్లికన్‌లకు వారి అధికారులు ఉత్తరువు చేశారని, పశ్చిమ జావాలో రిపబ్లికన్‌లు రబ్బరు తోటలకు నష్టం కలిగిస్తూ, హత్యాపహరణాది దారుణకృత్యాలతో ప్రజాసామాన్యంలో భీతావహం పుట్టిస్తున్నారనికూడా నేడు డచ్‌వారు ఆరోపించారు.

అమెరికన్ కాంగ్రెస్ ప్రముఖునిపై కేసు

ప్రభుత్వాన్ని మోసగించడానికి యత్నించాడని ఆరోపణ

వాషింగ్టన్, నవంబర్ 8—

ప్రతినిధుల సభలో "అమెరికన్ వ్యతిరేక చర్యల సంఘం" అధ్యక్షుడు పార్నెల్ థామస్‌పై అమెరికన్ ప్రభుత్వంపట్ల ద్రోహం చెయ్యడానికి కుట్రచేశాడనే నేరాన్ని నేడు ఆరోపించారు.

అమెరికన్ కాంగ్రెస్ ప్రతినిధుల కార్యాలయంలో ఇద్దరు కొత్తగా నియమింపబడినట్లు దొంగలెక్కలు వ్రాశాడని ఇతనిపై ఆరోపించారు.

ఇతడిపై ఇంకా మూడు నేరాలు ఆరోపించబడ్డాయి. ఈ మూడు నేరాలకు ఇతడికి శిక్షవేసినట్లయితే, 32 సంవత్సరాల జెయిలు శిక్షగాని, 40,000 డాలర్ల జరిమానాగాని, రెండూగాని విధించవచ్చునని కోర్టు అధికారు లన్నారు.

నైరృతి ఆఫ్రికా భవితవ్యం

మలాన్ సూచనలను ఇండియా, రష్యాలు వ్యతిరేకించవచ్చు

కేరిన్, నవంబర్ 8—

దక్షిణాఫ్రికా యూనియన్‌లో నైరృతి ఆఫ్రికాను సమైక్యంచెయ్యవలసిన ఆవశ్యకతను గురించి మలాన్ ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదనలపై మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘ సమావేశంలో నేడు చర్చ ప్రారంభమైనపుడు ఇండియా, రష్యాలు వ్యతిరేకించగలవని తెలుస్తున్నది.

రెండేళ్ళనుంచి నైరృతి ఆఫ్రికా ధర్మకర్తృత్వాధికారం ఒడంబడిక క్రింద పరిపాలించబడడానికి, నైరృతి ఆఫ్రికాను తమకు అప్పగించి పెట్టవలసినదిగా మిత్రరాజ్యసమితి దక్షిణాఫ్రికాను ఒత్తిడి చేస్తున్నది.

నైరృతి ఆఫ్రికా పరిపాలనపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం అందజేసిన నివేదికపై ట్రస్టీషిప్ కౌన్సిల్ తన పరిశీలనపర్యవసానంకూడా తెలియజేసింది.

నైరృతి ఆఫ్రికా ప్రజలకు వోటు హక్కు, ఉద్యోగార్హత, ప్రభుత్వ సంస్థలలో ప్రాతినిధ్యం లేదనీ, జాతి విచక్షణ పూర్తిగా తొలగిపోవాలనీ కౌన్సిల్ సూచించింది.

నైరృతి ఆఫ్రికాకు సంపూర్ణ స్వాతంత్ర్య ప్రదానం జరగడంపట్ల ఫిలిప్పైన్స్, పోలెండ్, యుక్రెయిన్‌లు ముఖ్యంగా వున్నవి.

ఇది జరగనిపక్షంలో ధర్మకర్తృత్వాధికారం తప్పదని ఈ రాజ్యాలు పట్టుపట్టక మానవు.

జాతీయ భాష

పాట్నా, నవంబర్ 8—

దేవనాగరిలిపితో హిందీని భారతజాతీయభాషగా చేయవలసిందని, రాజ్యాంగ పరిషత్తునుకోరుతూ నిన్న యిక్కడ జిల్లా హిందీసాహిత్య సమ్మేళనం అధ్వర్యాన జరిగిన ఒకసభలో తీర్మానించబడింది.

దేవనాగరి లిపితో హిందీని జాతీయభాషగా వ్యవహరించవలసిందని కోరుతూ నాగపూర్‌లోని మూడు ఆర్యసమాజాల సంఘాలు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ అంబేడ్కర్, పండిట్ నెహ్రూలకు తంతులు పంపినట్లు నాగపూర్‌నుంచి వచ్చినవార్తలు తెల్పుతున్నవి.

పాలస్తీనా సమస్య పరిష్కారం

మధ్యవర్తి బంకీచే కొత్త ప్రతిపాదన

దానిని యోచించడానికై భద్రతాసంఘ సమావేశం

పారిస్, నవంబర్ 8—

పాలస్తీనా సమస్య శాశ్వత పరిష్కారానికై మిత్రరాజ్యసమితి మధ్యవర్తి రాల్ఫ్ బంకీ తయారుచేసిన నివేదికను గురించి యోచించడానికై భద్రతాసంఘం నేటిపుదయం రహస్య సమావేశం జరపగలదు.

పాలస్తీనాలో యుద్ధవిరమణ ప్రతిపాదనబదులు శాంతిసాధనకు మరొక ప్రతిపాదన చెయ్యవలసిన సమయ మేతెంచినదని రాల్ఫ్ బంకి భద్రతా సంఘంవారికి చెప్పి, అరబ్‌లకు, యూదులకు మధ్య సంభాషణలు జరిపించడానికి తన కొత్త ప్లానును వివరించగలడు.

భద్రతాసంఘంవారు నేటి మధ్యాహ్నంకూడా సమావేశమై, బ్రిటిష్ కోరికను యోచించగలరు. గలిలీ నెగెవ్ జిల్లాలో వున్నదనీ, అందుచేత అక్కడగల యుద్ధశ్రేణులను రద్దుచెయ్యవలసిందనీ బ్రిటన్ కోరుతున్నది.

ఆదివారంనాడు కొన్ని పరస్పర విరుద్ధమైన వదంతులు బయలుదేరడం మూలంగా భద్రతాసంఘంలో పాలస్తీనా సమస్య మరింత చిక్కుపడుతున్నది.

జెరూసలేంలో యుద్ధ విరమణ ప్రయత్నాల సందర్భంగా కృషిచేస్తున్న మిత్రరాజ్యసమితి ఉపసంఘాధ్యక్షుడు మెల్‌విల్లీ నిన్న యిలా అన్నాడు:

"జెరూసలేంలో అరబ్‌లు, యూదులు యుద్ధం జరపకుండా సమ్మతించగల ఒక ప్లానును తయారుచేశాను. దానిని భద్రతాసంఘం వారికి పంపించాను."

ఈ ప్లానుపై అరబ్, వర్గాలవారి అభిప్రాయం నిన్నరాత్రి వరకు తెలవలేదు.

గాజా రంగంనుంచి ఈజిప్షియనుల నిర్గమనం?

శాంతి సంభాషణలు జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నవనే వదంతులకు ఆధారంలేదని యూదు, అరబ్‌వర్గాలవారు అంటున్నప్పటికీ ఈ ప్రయత్నాలు రహస్యంగా జరుగుతున్నవని టెల్‌అవీవ్‌లోని పరిశీలకులు భావిస్తున్నారు.

దక్షిణ పాలస్తీనాలో అరబ్‌లకు ప్రాణప్రదమైన స్థావరం గాజానుంచి ఈజిప్షియన్ సైన్యాలు నిర్గమించాయని విశ్వసనీయమైన ఇజ్రాయల్ సైనికవర్గాలవా రన్నారు.

ఈజిప్షియన్‌దళాలు ఈజిప్షియన్—పాలస్తీనా సరిహద్దులోని కొత్త శ్రేణులకు పలాయనం జరుపుతున్నవనికూడా వీరన్నారు.

అయితే, టెల్ అవీవ్‌లోని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి ఈ వార్తలు నిజం కాదన్నారు.

పారిస్‌కు ఇజ్రాయల్ విదేశమంత్రి ఆగమనం

పారిస్, నవంబర్ 8—

నేటి భద్రతాసంఘ సమావేశానికి హాజరు కావడానికై ఇజ్రాయల్ విదేశాంగమంత్రి మోషీ షెర్టాక్ నిన్న రాత్రి పారిస్ చేరాడు.

యూదులకు, అరబ్‌లకు సంభాషణలు జరగాలని పాలస్తీనాలోని అమెరికన్ సైన్యాధ్యక్షుడు బ్రిగేడియర్ రిలీ చెప్పినట్లుగా బయలుదేరిన వార్తలకు ఆధారంలేదనీ, అతడు తనతో ఆ విధంగా అనడంగాని, తనుకూడా ఆసూచన చెయ్యడంగాని జరగలేదనీ డాక్టర్ బంకీ నిన్న అన్నాడు.

అరబ్, యూదుల మధ్య సంభాషణలు జరగడానికై కొన్ని ప్రయత్నాలు జరిగాయని నిన్న న్యూయార్కులో ఇజ్రాయల్ ప్రతినిధి పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నాడు.

ఒక పెద్ద అరబ్‌రాజ్యం శాంతి ప్రతిపాదన చేసిందట

న్యూయార్క్, నవంబర్ 8—

అమెరికాలో ప్రత్యేక ఇజ్రాయల్ ప్రతినిధి ఈ క్రింది సంగతి బహిరంగ పరిచారు:

"ఒక పెద్ద అరబ్‌రాజ్యం ఈ మధ్యనే అమెరికాలో ఎన్నికలు ముగిసినవెంటనే పాలస్తీనాలో శాంతికై ప్రతిపాదనలు చేసింది. ట్రూమన్ ఎన్నికల నెగ్గడం దీనికొక కారణం."

ఈ ప్రతిపాదనలు చేసిన అరబ్ రాజ్యం పేరు తెల్పడానికి అతడు నిరాకరించాడు.

ఇజ్రాయల్ సైన్యాలకు బెన్‌గురియన్ హెచ్చరిక

టెల్‌అవీవ్, నవంబరు 9—

ఇజ్రాయల్ ప్రధాన మంత్రి డేవిడ్ బెన్‌గురియన్ ఇజ్రాయల్ సైనికోద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, "ఇజ్రాయల్ సైనికుల శక్తి సామర్థ్యాలపైనే మన రాజ్యం ఎల్లలు ఆధారపడి వుండగలవు" అని హెచ్చరించారు.

మలయా కల్లోలం:

విప్లవకారులపై గూర్ఖా సైనికుల ముట్టడి

సింగపూర్, నవంబరు 8—

నిన్న మలయాలో గూర్ఖా సైనికులు ఇపో సమీపంగా గల సుంగీసిపుట్ మీద దాడి జరపగా కొందరు చైనీస్ విప్లవకారులు మరణించారు. మరణించినవారిసంఖ్య తెలపలేదు.

ఇక్కడ 100 మంది విప్లవకారులు రైఫిలు ప్రయోగంలో శిక్షణ పొందుతున్నారని తెలిసి గూర్ఖా సైనికులు ముట్టడి జరిపారు.

గూర్ఖా సైనికులలో ఇద్దరు మరణించారు.

మలయాలో ఇతరచోట్ల జరిగిన ముట్టడులలో అయిదుగురు విప్లవకారులు మరణించారు.

విప్లవకారులు ముగ్గురుని హత్యచేశారనికూడా తెలుస్తున్నది.

ఉభయ లిపులలో హిందుస్థానిని జాతీయభాషగా వాడాలి

రాజ్యాంగ పరిషత్తులో రాజ్యాంగ విధానం ముసాయిదాపై సోమవారం చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 8—

యూనియన్ రాజ్యాంగ పరిషత్తు నేటిఉదయం సమావేశమైనప్పుడు సభ్యులు నవభారతరాజ్యాంగ విధానం ముసాయిదాను గురించి తిరిగి చర్చించారు. నేటి సమావేశానికి మద్రాసు యు. పి. సి. పి. అస్సాం రాష్ట్రాల ప్రధానులు ఇతర రాష్ట్రాల ప్రధానులు హాజరైనారు. ప్రస్తుతం సాగుతున్న సమావేశాలలో రాష్ట్రీయ మంత్రులు హాజరుకావడానికి ఇదే ప్రథమ పర్యాయం.

అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అస్వస్థతగావున్నందున ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ అధ్యక్ష స్థానాన్ని అలంకరించారు.

మిస్టర్ జడ్. హెచ్. లారీ నేడు ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "దేవనాగరిలిపిలో హిందీ భాషయే జాతీయభాష అవాలనడం సముచితం కాదు. హిందూస్థానీని ఉభయలిపులలోను వాడాలనే మా అభిలాష. హిందూస్థానీని అర్థంచేసుకోలేనివారి సౌకర్యం నిమిత్తం కొంతకాలంవరకు ఇంగ్లీషును రాజభాషగా వాడుతుండాలని సూచిస్తున్నాము.

"రాజ్యాంగ నిర్మాణాన్నిగురించి సమాలోచించేటప్పుడు మనదేశంలో రాజ్యాంగ సంబంధమైన పీఠసంగతి మన ప్రజలకేకాక, మన ప్రభుత్వాలకు కూడా కొత్తయే అని, ప్రజాస్వామిక విధానాలకుకూడా మనం దేశప్రజలు అలవాటుపడి వుండలేదని గుర్తించుకోవాలి. అందువలన ఈ రాజ్యాంగవిధానంక్రింద ప్రభుత్వానికి అనేక అధికారాలను ఒసగుతున్నప్పుడు, అవి దుర్వినియోగం కాకుండేలాగ సభవారు జాగ్రత్తపడాలి.

"ప్రజాజీవితంలో ఎంతో మేరకు సౌఖ్యం కలిగించుకోడానికి శాసన సభలకు అధికారమొసగబడినది. దానిమూలంగా రాజ్యాంగ విధానంలో ప్రాథమిక హక్కు అన్నీ నిష్ఫలమౌతున్నవి. ఆర్డినెన్సులు జారీ చేయడానికి కార్యవర్గాధికారాలకు అధికార మొసగే ఏర్పాటును నేను ప్రతిఘటిస్తున్నాను. ఎన్నికలలో ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం మూలంగానే మైనారిటీల హక్కులను దక్కగా రక్షించడానికి వీలవుతుంది. ఉద్యోగ నియామకం విషయంలో మైనారిటీల వాంఛలను గురించికూడా సమాలోచించబడుతాయనడంతో సరిపోదు. ప్రభుత్వోద్యోగులలో మైనారిటీల స్థానాలను రిజర్వుచేయడానికి శాసనరీత్యా ఏర్పాటువుండాలి."

ఒక సభ్యుడు:—"అయితే పాకిస్థాన్ విషయం ఏమంటారు?"

మిస్టర్ లారీ:—"నేను పాకిస్థాన్ వర్ధకులు అనుసరించ దలచుకోలేదు. నేను ఇండియా పౌరుడను. గనుక ఆ దృష్టితోనే నా హక్కులను కోరుతున్నాను."

మిస్టర్ హుస్సేన్ ఇమాం ఇలా అన్నారు:—సర్దార్ పటేల్ గుజరాతీ దేశస్థుడు. ఆయన మాట్లాడేది హిందీకాదు; ఉరుదూకాదు. కాబట్టి ఆయన మాట్లాడు భాషసంతటదానినే హిందుస్థానికి ప్రమాణంగా తీసుకోవాలి. అట్టిభాష అందరికీ అర్థమౌతుంది. అట్టి హిందూస్థానీ వ్యాప్తికే గాంధీజీ జీవితాంతంవరకు నిరంతరం కృషి చేశారు.

"మైనారిటీ సమస్య విషయంలో సభవారు గతాన్ని మరిచిపోయి, దోషులను క్షమించాలని విజ్ఞప్తి చేస్తున్నాను." ప్రతిసారీ ప్రజలు పాకిస్తాన్ నిర్మాణానికి ముస్లిములే బాధ్యులని చేసే విమర్శలను వినడానికి చాలా కష్టంగా వున్నది. వాస్తవంగా ముస్లిములతోపాటు ఇందుకు తుల్యంగా కాంగ్రెస్‌కూడా బాధ్యతవహించి వున్నాము. ఇండియాలో ఇతరులతో సమానంగా ముస్లిములనుకూడా యూనియన్ పౌరులనిగానే పరిగణించాలి."

సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు

రాజకోట, నవంబర్ 7—

సౌరాష్ట్ర రాజ్యాంగపరిషత్తుకు అయిదుగురు ప్రతినిధుల ఎన్నిక సందర్భంలో జాలవాడ్ జిల్లాలో నిన్న పోలింగ్ ప్రారంభమైంది. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులతో పతేసింగ్‌జీ (లింబ్డీ), వాధ్వాన్ ఠాకూర సాహెబ్ పోటీ చేస్తున్నారు.

పోలింగ్ జరిగిన అనేక కేంద్రాలలో అసలు వోటర్లకు బదులు ఎవరోవచ్చి దొంగవోట్లు వేయడం జరిగిందట. ఒకచోట శ్రీ సి. షా (యూనియన్ రాజ్యాంగపరిషత్తులో కాంగ్రెసు సభ్యుడు) వోటు వేయడానికి వెళ్ళగా, "మీవోటు ఇదివరకే వేయబడిందే" అని అక్కడివారు అన్నారట. వోటింగ్ అక్రమాలు జరగాలని సౌరాష్ట్ర ప్రభుత్వంవారు అధికారులకు ఆదేశించినా, అనేకచోట్ల ఆ విధంగా జరగలేదట. ఉదాహరణకు వధ్వాన్‌లో ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న పరిపాలకుడే పోలింగ్ గదిగుమ్మంవద్ద కూర్చుండి ఎవరెవరు ఏవిధంగా వోటుచేస్తున్నారో చూచాడట.

ఆంధ్రరాష్ట్ర సత్వర నిర్మాణావశ్యకత

రాయలసీమ మహాసభ తీర్మానాలు

అనంతపురం, నవంబర్ 8—

శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారి అధ్యక్షతను జరిగిన రాయలసీమ మహాజనసభలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమవాసులు సుముఖంగా ఉన్నారని తెలియజేస్తూ, ఇతరరాష్ట్రాలను నిర్మించడంలో గల సాధకబాధకాలు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంలో లేనందున, వెంటనే ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించవలసిందిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

రాయలసీమవారికి చేరువగా నున్నందున వారికి ఎక్కువగా ఉపయోగపడే చెన్నపురిని తమిళ రాష్ట్రంలో చేర్చవలసిందని రాయలసీమ మహాసభ ప్రముఖులు భాషాప్రయుక్తరాష్ట్ర విచారణ సంఘం యెదుట సాక్ష్యమిచ్చినందుకు తీవ్రంగా నిరసన తెలుపుతూ చెన్నపురిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని, లేదా ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పాటుచెయ్యాలని కోరుతూ తీర్మానంచేశారు.

రాయలసీమ నాయకులు, ఉత్తరాంధ్ర నాయకులు కలిసి చేసుకున్న ఒడంబడికను రాజ్యాంగ పరిషత్తువారు శాసనం చెయ్యవలసిందిగా కోరుతూ, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని యిందు నిమిత్తం ప్రత్యేక కృషి చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

శ్రీబాగ్ ఒడంబడికలోని ముఖ్యసూత్రమైన మండలంవారీ ప్రాతినిధ్యాన్ని అంగీకరించడానికి వీలుకానిచో రాయలసీమకు 75,000 మందికి ఒకరు చొప్పున కనీసం పదేండ్లవరకు ప్రాతినిధ్య మివ్వడానికి అంగీకరించవలసిందిగా రాజ్యాంగపరిషత్తును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఈ తీర్మానాన్ని శ్రీ పప్పూరు రామాచార్యులుగారు ప్రతిపాదించారు. డాక్టర్ చిలుకూరు నారాయణరావు బలపరచారు. తీర్మానానికి అనుకూలంగా శ్రీయుతులు కలచవీడు వేంకటరమణాచార్యులు, కందుల ఓబులరెడ్డి, పి. పి. తిమ్మారెడ్డి, యం. సీతారామనాయుడు, మడకశిర శిద్ధనగౌడుగార్లు ప్రసంగించారు. తరువాత తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

పిమ్మట రాయలసీమ అభివృద్ధికి శ్రీ కె. కె. సుబ్బారావుగారు తయారుచేసిన నివేదికను త్వరలో అమలుజరపవలసిందిగాను, ఇరిగేషన్‌కు సంబంధించిన స్కీములన్నింటిని వెంటనే ప్రారంభించవలసిందిగాను, పారిశ్రామికాభివృద్ధికి కావలసిన విద్యుచ్ఛక్తిని వెంటనే మైసూరు నుంచి సరఫరా చేయించవలసిందిగాను, భారీ పరిశ్రమలను, కుటీరపరిశ్రమలను వెంటనే ప్రారంభించడానికి తగు ధనసహాయం చెయ్యవలసిందిగాను, రాయలసీమలో విద్య, ఆరోగ్యం, వైద్యసహాయం మంచినీటివసతి, తపాల మున్నగు విషయాలలో ప్రజలకు సౌకర్యం కలుగచెయ్యవలసిందిగాను మద్రాసు ప్రభుత్వాని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

ఈ స్కీములను వెంటనే ప్రారంభించి త్వరలో పూర్తిచెయ్యడానికిగాను ప్రత్యేక నిధిని పదికోట్ల రూపాయల మూలధనంతో ఏర్పాటుచేసి, ఏటా ఒకకోటి రూపాయలు నిధికి మంజూరు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ధాన్యం, బట్టలపై కంట్రోల్స్ తీసివేయకూడదనీ, రాయలసీమలో ఏవిధంగానూ ధాన్యసేకరణ చెయ్యకూడదనీ, కరువుజిల్లాలలో రవాణా నిషేధాన్ని తొలగించవలసిందని కోరుతూ తీర్మానం చేశారు.

కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి, 48వ జన్మదినోత్సవ సందర్భంలో, ఆచార్య రంగాగారికి, 53వ జన్మదినం ఉత్సవసందర్భంలో శ్రీ పప్పూరు రామాచార్యులుగారికి సభవారు ఆశీస్సులు అందజేశారు.

సభ శ్రీమతి పి. సూర్యకుమారిగారి ప్రార్థనతో ప్రారంభమైంది. శ్రీ డి. రామన్నగారు సభ జయప్రదంగా జరగాలని కోరుతూ ప్రముఖులు పంపిన సందేశాలను చదివారు.

శ్రీ ఆర్. యస్. నాగేశరావుగారి వందన సమర్పణతో, శ్రీమతి సూర్యకుమారిగారి మంగళగీతంతో సభ ముగిసింది.

మొహరం పండుగ

నవంబర్ 13 వ తేదీని సెలవు

మద్రాసు, నవంబర్ 8—

మొహరం పండుగ సందర్భంలో నవంబర్ 12వ తేదీన కాక నవంబర్ 13వ తేదీని ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇదివరలో ఈ పండుగకుగాను నవంబర్ 12వ తేదీని సెలవు ప్రకటించబడిన సంగతి పాఠకులకు విదితమే.

అనకాపల్లి, నవంబర్ 8—

అనకాపల్లికి సుమారు 2½ మైళ్ళ దూరంలో చుట్టుప్రక్కల పల్లెలకు వీలుగా ఉండేలాగున యం. యస్. యమ్. రైల్వేవారు నవంబర్ 1వ తేదీనుంచి "కశింకోట హాల్" అనే పేరుతో కొత్తగా అన్ని ప్యాసింజర్ రైళ్లు ఆగే ఏర్పాటు చేశారు.

మహబీర్
ఇన్సురెన్స్ కో., లిమిటెడ్
(స్థాపితం: 1935 లో)

ఇదివరకు బెజవాడలో మా బ్రాంచి మేనేజరుగావున్న శ్రీ వసుమూర్తి రామకృష్ణయ్యగారు ప్రస్తుతం మావద్ద పనిచేయడంలేదు. ఆయన స్థానే శ్రీ వి. ఎస్. హెచ్. హెచ్ ప్రసాదరావుగారిని మేము నియమించాము. నమ్మకం కలవారు ప్రాతినిధ్యం నిమిత్తం వ్రాయవచ్చును.

పి. యమ్. పటేల్,
బి. ఎ., బి. కామ్ (లండన్)
జనరల్ మేనేజర్,
హెడ్ ఆఫీసు: 12 ఏ, గవర్నమెంట్ ప్లేస్, ఈస్ట్, కలకత్తా.

తిలక్ మిస్కీ

ఇంగువ

గడియారం మార్కు

కర్పూరం - వెంతాలీ

వేమువ్వు

పచ్చ కర్పూరం

పలీమువరలకు హోల్ సేల్‌గాను రీటెయిలుగాను

సప్లయి చేయబడును

గోపాల్‌జీ చాంప్‌సీ అండ్ కంపెనీ, 80, గోవిందప్ప నాయక్ వీధి, జి. టి. మద్రాసు.

కాళ్లపై కురుపులు

3 రోజులలో నివారణ

మీకు ఒక్క-క్షణం కూడా తోచకుండా పెర్రెత్తించే రీతిగా, కాళ్లపై కురుపులు దురదపెట్టడం, వుండడం ఎప్పుడైనా వుంటుందా? మీ చర్మం చిట్లిపోయడం, లేక పొరలు ఊడిపోడం, లేక, నెత్తురుకారడం ఎప్పుడైనా సంభవిస్తుందా? ఇటి బాధలకు కారణభూతమైన క్రిములు ప్రపంచం అంతటా వ్యాపించివున్నాయి. వాటికి అతిలెట్స్ ఫుట్, సింగపూర్ ఇచ్, ధోబీ ఇచ్, అని అనేక పేర్లు వున్నవి. ఇట్టి బాధలను, వాటికి మూలకారణమైన క్రిములను సంహరించినమీదట గాని, నివారించడానికి వీలుపడదు. నిక్సోడెర్మ్ (NIXODERM) అనే నూతన వస్తువిశేషం దురదను 7 నిమిషాలలో పోగొట్టుతుంది. 24 గంటలలో క్రిములను సంహరిస్తుంది. మూడు రోజులలో చర్మాన్ని, మృదువుగా, పరిశుభ్రంగా అద్దంలాగ చేస్తుంది. ఈ నిక్సోడెర్మ్ (NIXODERM) కాళ్ళమీద కురుపులనే కాక, ముఖంమీదగాని, శరీరంమీదగాని తీట, మొటిమలు, కురుపులు, దద్దుళ్లు, తామర మొదలగునవి ఎంత బాధిస్తున్నా, వాటిని కూడా తక్షణంగా నివారించగలదని గ్యారంటీ చేయబడినది. అలాగ జరగనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. నేడే మీ కెమిస్టువద్ద కోరి నిక్సోడెర్మ్ (NIXODERM) సంపాదించండి. ఈ సంరక్షణ మీకు హామీ పొందగలరు.

Nixoderm చర్మ వ్యాధులకు

నిక్సోడెర్మ్

BD. 2412

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

స్థానిక కార్యాలయాలు:

ఎస్ప్లనేడ్, ఎగ్మూరు, తిరువల్లిక్కేణి, మౌంట్ రోడ్, రాయపేట, మైలాపూరు, త్యాగరాయ నగర్, పురశవాకం, రాయపురం.

చెన్నరాజధానిలోను, అన్ని ముఖ్య కేంద్రాలలోను, బొంబాయిలోను, బ్రాంచిలు, సబ్ ఆఫీసులు కలవు

జారీచేయబడిన, చందావేయబడిన

మూలధనం	రు. 72,00,000
కాల్డ్ అప్ మూలధనం	రు. 58,00,000
రిజర్వ్ ఫండ్	రు. 62,00,000

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించబడుతాయి.

ఎస్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టు 1945 లోని 51 3 సెక్షన్ ప్రకారం

నోటీసు

సిల్వాన్ లాడ్జి ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్

కింద వివరించబడినట్లుగా పై స్కీముకు 1948 అక్టోబర్ 6 వ తేదీన ట్రస్టీబోర్డు ఆమోదించి, 51 (1) సెక్షన్ ప్రకారం ప్రభుత్వానికి నివేదించిందని ఎల్లరూ గమనించాలి.

షెడ్యూలు

ఉత్తరాన: పురశవాకం హైరోడ్డు.

తూర్పున: ఈ స్కీమ్‌తోపాటు ఉన్న చిత్రంలో ఎర్రటి గుర్తువేయబడిన పురశవాకం మునకు చెందిన ఆర్. యస్. నెం. 3101/2 మరియు 3101/1 స్థలాలు, మరియు పురశవాకమ్‌లోని ఆర్. ఎస్. నెం. 3110/2, 3110/9 లో కొంత భాగం, 3110/7, 3111 నెంబర్లు.

దక్షిణాన: ఆరమ్స్ రోడ్డు.

పశ్చిమాన: పురశవాకానికి చెందిన ఆర్. యస్. నెం. 3132, 3133/5, 3103/1, 3105 నెంబర్లు.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీబోర్డు తరఫున 1948 అక్టోబర్ 27 వ తేదీన ప్రచురించబడినది.

(సం) కె. కె. నంబియార్, ట్రస్టీబోర్డు చెయిర్మన్.

కార్మిక సమస్య

“విషమించడానికి ఇండియా ప్రభుత్వ విధానాలే కారణం”

ఢిల్లీ సోషలిస్టుల తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 7—

ఇండియాలో నానాటికి విషమిస్తున్న కార్మిక సమస్యకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలే కారణమని ఢిల్లీ సోషలిస్టు పార్టీ వాంవత్సరిక సమావేశంలో నేడు ఒక తీర్మానం చేయబడింది.

“పార్శ్రామిక శాంతి”నిగురించి చేయబడిన తీర్మానాన్ని అధికోత్పత్తి జరిగి కార్మికులకు సక్రమవృత్తి ఇవ్వడానికి ఉపయోగించకుండా పార్శ్రామికులతో కలిసి ఇండియా ప్రభుత్వం స్వంతంగా కార్మికోద్యమ నిర్మాణానికి పూనుకొని, స్వతంత్ర కార్మిక సంస్థల విచ్ఛిత్తికి ప్రయత్నిస్తున్నదనికూడా మరొక తీర్మానం చేయబడింది.

శనక, పార్శ్రామిక శాంతి ఒకరిఒకరికను కాదని, ఇండియాకార్మికులు తమ శ్రేయస్సుకోసం, ప్రజాక్షేమంకోసం స్వతంత్ర విధానాలను, అధికోత్పాదన తీస్తున్న పార్శ్రామిక, వాణిజ్య వర్తకులకు వ్యతిరేకంగా అవలంబించడం సముచితమేనని మరొక తీర్మానం చేయబడింది.”

వయోజన ఓటింగ్ తో ప్రజాప్రతినిధిత్వం వహించే శాసనసభతో ఢిల్లీ పరిపాలన జరగాలని కూడా కోరుతూ మరొక తీర్మానం చేయబడింది. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ ఉపన్యసించిన సభ్యులందరు ఢిల్లీ పరిపాలన “నిరంకుశం”గా జరుగుతున్నదని విమర్శించారు.

సంస్థానాల సమస్యపై డాక్టర్ లోహియా విమర్శ

ఢిల్లీ రాష్ట్ర సోషలిస్టు సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రామమనోహర లోహియా మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల నెచ్చెలులైన సంస్థానాధీశులపట్ల ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాశ్వతానికి అనురాగంతో సర్వసౌకర్యాలు చేస్తున్నారు,” అని అన్నారు. రాజప్రముఖులందరూ రద్దుచేయబడి, యూనియన్లుగా ఏర్పాటు చేయబడిన సంస్థానాలన్నీ ప్రాంతీయ రాష్ట్రాలలో లీనం చేయాలని ఉద్ఘాటించారు.

ఇండియాలోని బ్రిటిష్ కంపెనీలన్నీ జాతీయం చేయబడాలని, బ్రిటిష్ ఫ్యాక్టరీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటి ఖరీదుకు స్టెర్లింగ్ నిల్వలలో మినహాయింపు చేయాలని కూడా సూచించారు.

కాశ్మీర్ సమస్యనుగురించి ప్రస్తావిస్తూ, కాశ్మీర్‌ను రెండుగా విభజించాలని ఆవేదనంతా “దేశద్రోహం” అని పేర్కొన్నారు. షేక్‌అబ్దుల్లా ప్రభుత్వానికి, కాశ్మీర్ ప్రజలకు మనం అండగా నిలవాలని కూడా చెప్పారు.

శ్రీమతి అరుణాఆసఫాలీ మాట్లాడుతూ, “బ్రిటిష్ వారి సూత్రాలనే నేటి ఇండియా పరిపాలకులు యథాతథంగా అనుసరిస్తున్నారని విమర్శించింది.

“అధికారులతో ఉన్నత జీవిత ప్రమాణాలు, పాలక-పాలితుల మధ్య యథాస్థితి సంబంధాలు, అలాగే వుంచుతూ, నేటి కేవ్యవహారాలు జరగడం సహించరాదనికూడా ఉద్ఘాటించింది. కార్మికుల దోపిడి శాసనబద్ధం చేయబడి పరిస్థితులు నానాటికి విషమిస్తున్నవనికూడా వివరించింది.

ఫ్రెంచి-ఇండియా అధికారుల పక్షపాత బుద్ధి

జాతీయవర్గాలలో ఆందోళన

పుదుచ్చేరి, నవంబర్ 8—

మాహేలో ఫ్రెంచివారి విజయం సందర్భంలో కొందరు మాజీ ప్రభుత్వోద్యోగులు, ఫ్రెంచి అధికారుల అభిమానులు మొత్తం యాభై మంది విన్న మేళతాళాలతో ఫ్రెంచి పతాకాన్ని ఊరేగించారని శ్రీ డి. మునిస్వామిగారు (పుదుచ్చేరి నగర కాంగ్రెస్ సంపాదకుడు) ప్రకటించారు.

స్థానికాధికారుల అనుమతి లేకుండానే ఈ ఊరేగింపు బయలుదేరిందట. వారు మునిసిపల్ ఆఫీసు ఎదుట కొంతసేపు ఆగి “ఫ్రెంచి జాతీయ గీతం” పాడినారట. అయితే వారిని పోలీసులు ఏమి వెళ్ళినా బాధించలేదట.

“ఫ్రెంచి ఇండియాను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయాలని కోరుతూ కొన్ని నాళ్లకిందట వందమంది విద్యార్థులు అధికారుల పూర్వానుమతిలేకుండా ఊరేగినప్పుడు అధికారులు వారిని మొత్తంగా అరెస్టుచేసి, హింసించి, వారికి ఎనిమిదిరోజులు మొదలు ఒక నెలవరకు శిక్షలు విధించారు.

“స్థానికాధికారుల పక్షపాత వైఖరి ఇక్కడి జాతీయవర్గాలకు ఆందోళనకరంగా వున్నది.

అమర గురునాద్ హింది విద్యాలయం

మద్రాస్, నవంబర్ 9—

గోవిందప్పనాయక్ స్ట్రీట్ (జార్జిటౌన్, చెన్నపురి) 228 వ నెంబరు గృహంలో నవంబర్ 10 వ తేదీ ఉదయం 9.0-9.45 గంటలకు మధ్య మద్రాస్ ప్రభుత్వం పార్శ్రామికశాఖామంత్రి శ్రీ హోలాహర్వి సీతారామరెడ్డిగారు అమరగురునాద్ హింది విద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు. స్వామి ఆదిదేవానంద (రామకృష్ణ మిషన్) అధ్యక్షత వహిస్తారు.

బందరు పట్టణం జలమయం

బందరు, నవంబర్ 9—

బందరులో నిన్న సాయంకాలం మరి అయిదు ముక్కాల వర్షం కురియడంతో పట్టణంలోని వీధులన్నీ జలమయమై పోయినవి. బందరు, దివి, కైకలూరు తాలూకాలలో కోతకు సిద్ధంగా వున్న పైరులు చాలావరకు నష్టమైనవి.

ఓటర్‌గా పేరు నమోదుకు మరొక అవకాశం కల్పన

మద్రాసు, నవంబర్ 8—

తమను ఓటర్లుగా చేర్చుకోవలసిందని అక్టోబర్ నవంబర్ ఏడవతేదీలోగా వయోజనులు పంపుకొన్న దరఖాస్తులను దరఖాస్తుదారులు ఇక్కడ వచ్చి పరిశీలించడానికి చేయదగు తుది ఏర్పాట్ల గురించి చెన్నరాష్ట్రం ఎన్నికల కమిషనర్ శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ పరిశీలన జరుపుతున్నారు.

నిన్న ఆయన పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ చెన్నపురిలోనేమి, జిల్లాలలోనేమి దరఖాస్తులను పరిశీలించడం, కొన్ని యిండ్లకు అభ్యర్థులు వచ్చి తనిఖీచేయడం మున్నగు కార్యక్రమాలు నవంబర్ మాసాంతంలోగా పూర్తి కాగలవని, వోటర్ల మొదటిజాబితాలను వ్రాయడం డిసెంబర్ ఒకటవ తేదీనుంచి ప్రారంభం కాగలదని అన్నారు.

నూతన రాజ్యాంగం అమలులోకి రాగానే వోటర్ల మొదటి జాబితాలను ప్రకటించగలమని, అప్పటివరకూ వోటర్లుగా చేరని వయోజనుల పేర్లనుకూడా తీసుకొనడానికి, మరొక అవకాశం యివ్వగలమని సూచించారు.

చెన్నపురిలో నవంబర్ 10 వ తేదీ నుంచి పదిరోజులపాటు ఎన్యూమరేటర్లు ఇక్కడకు వచ్చి పేర్లను నమోదు చేయగలరని. రెండు రోజులలో ఉదయంపూట, సాయంకాలం ఆరు గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు, పనిరోజులలో సాయంకాలం ఆరుగంటలనుంచి రాత్రి 9 గంటలవరకు వార్డు తమపనిని నిర్వహించగలరని తెలియజేశారు. ఇళ్ళలోలేని వయోజనుల పేర్లను మరొకమారు తీసుకొనడానికి కూడా సౌకర్యం చూపబడగలదని అన్నారు.

చెన్నపురిలో ఇప్పటివరకు వోటర్లుగాచేరని వయోజనుల పేర్లను ఇక్కడకువచ్చి నమోదుచేసే నిమిత్తం 300 మంది ఉద్యోగులు పనిచేయగలరని. వీరిలో పెక్కు మంది కార్పొరేషన్ కు చెందినవారై వుండగలరని మద్రాస్ కలెక్టర్ కార్యాలయంలో విచారించగా తెలియవచ్చింది వచ్చేవారంలో వీరు పనిని ప్రారంభించగలరని కూడా ఆయన అన్నారు.

అక్టోబర్ ఏడవ, ఎనిమిదవ తేదీలలో ఎన్యూమరేటర్లు వదలివేసిన యిండ్లను, పేటలను కూడా వీరు సందర్శించగలరట.

తమ వోటు నమోదు చేయించుకోడానికి చెన్నపురిలో మొత్తం 96,500 మంది దరఖాస్తులు పంపుకొన్నారట.

1 వ పేజీ తరువాయి

దేశానికి నెహ్రూ హితబోధ

అగ్నం చేయగలట్టి సామర్థ్యం రాజ్యాంగానికి వుండాలి.

“రాజ్యాంగ పరిషత్తు లక్ష్య నిర్వచన తీర్మానం ఇట్టి విశ్వాలక్షణాలు కలదే.”

“లక్ష్యనిర్వచన తీర్మానం ఆమోదించబడినప్పటినుంచి జరిగినచర్చలలో ఇండియా లక్ష్యానికి. ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించాలన్న విశాల లక్ష్యంతో పోల్చినపుడు అతి సామాన్యమైన విషయాలు కూడా సుదీర్ఘంగా చర్చించబడినవని చెప్పకతప్పదు. అవి అతి సామాన్యమైన విషయాలని మాత్రమేకాదు. అంతటికంటే అతి ముఖ్యమైన విషయాలు అనేకం వున్నవనే సంగతి కూడా మనం విస్మరించరాదు దేన్ని ముందు చర్చించాలో, దేన్ని తరువాత చర్చించాలో కూడా మనం ఆలోచించాలి. ఇదనంతరం ఎప్పుడో చర్చించ తగిన విషయాలను, ముందుగా చర్చించపూనితే అతిముఖ్యమైన విషయాలు వెనకబడిపోగలవు.”

చర్చలో తాను కల్పించుకొని మాట్లాడంలో తన ప్రధానోద్దేశ్యం ఏదో ఒక శాఖను సమర్థించవలెనని కాక, ప్రాథమిక సూత్రాలను కొన్నింటిని వివరించాలని మాత్రమే నంటూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:—

“ఇటీవల నేను మన మాతృదేశంనుంచి వెళ్లి, విదేశాలలో పర్యటన చేశాను. విదేశాలకు చెందిన సుప్రసిద్ధ రాజకీయ వేత్తలతో సంభాషించాను. అంతదూరం నుంచి ప్రియతమమైన మాతృదేశాన్ని పరికించే అదృష్టం నాకు లభించింది. దూరంలోవున్నవారికి దేశంలోని అనేక పరిస్థితులు తెలియవవడం నత్యమే. అలాగే సర్వదా దేశంలో వుండేవారికి అనేక సమస్యలు అనేకకష్టాలు కళ్లెదుట కనుపిస్తూ వుంటవికూడా, అందుచేత సమగ్రమైన చిత్రాన్ని అవలోకించడం కొందరికి సాధ్యం కాకపోవచ్చు. ప్రతిసమస్యను వివరాలతో సహా పరిశీలించడం. అన్నింటిని కలిపి సమగ్రమైన రూపంలో పరికించడం కూడా మన విధి. అత్యంత శరవేగంతో పరిస్థితులు పరివర్తనం చెందుతున్నపుడు ఇది మరింత అవసరం.

“అనేక కష్టసుఖాలతో, సంభ్రమాశ్చర్యాలతో, విద్వేష మాత్సర్యాలతో కూడివున్న ఈ పరివర్తనాన్ని మనం అనుభవించాము మనమే ఎంతగానో మారిపోయినాము. కాని, మనం మారిపోతున్నట్లు మనమే గ్రహించలేక పోయాము. కొంతకాలం ఈ అనుభూతికి దూరంగా వుండి, అక్కడినుంచి విదేశస్థుల దృక్పథంతో దేశాన్ని పరికించడం కొంతవరకు మనకు సహాయకారి కావచ్చు. ఆ అవకాశం నాకు లభించింది. అందుకు నేను చాలా సంతసిస్తున్నాను కూడా.

“అంతదూరంనుంచి చూస్తుంటే నవభారత తార, ధగధగాయమానంగా విపుల విర్మల గగనంలో ప్రకాశిస్తూ గోచరించింది. ఇంతకు ముందు ఏమిజరిగినప్పటికీ, నవస్వతంత్రభారతం నుంచి ప్రపంచ సంక్షేమానికి కృషిచేయగల అనేక శక్తులు ఉద్భవించగలవని, ప్రపంచాన్ని నేడు ఎదుర్కొన్న దుర్గతినుంచి రక్షించడానికై తదితర చిన్న దేశాలతో సహకరించడానికి దానికి హక్కు కలదని ఇండియాపై ఆశలు పెట్టుకొన్న దేశాలు అనేకం వున్నవి.

“మహాశక్తి సమన్వితమైన ఆసియా ఖండం. తదితర ప్రపంచ మంతటితోపాటుగా నేడు అత్యంత శోచనీయస్థితిలో వున్నదని, అనేక గడ్డు సమస్యలను అది ఎదుర్కొంటున్నదని మనం ఆమోదించగలం. నేడు ప్రపంచంలో జరుగుతున్న విషాదాంత నాటకంలో మన మందరం పాత్రధారులమే నని అప్పుడప్పుడు కొందరికి స్మృతికి వస్తూవుండడం సహజం. అయినప్పటికీ ఇక్కడికి ఎంతోదూరం నుంచి సమగ్రమైన ప్రపంచ చిత్రాన్ని పరికించినపుడు నాలో ఆశాభావం కలిగింది. ఒక్క ఇండియా వల్లనేగాక, నేను గమనించగలిగిన తదితర విషయాలవల్లకూడా అత్యంత సంభవంగా గోచరిస్తున్న విషాదాంత పరిణామంకూడా నిజంగా సంభవించకపోవచ్చునని, (మరొక ప్రపంచ సంగ్రామం అనివార్యమని) ప్రపంచంలో తదితర శక్తులుకూడా కలవని, ఘోర దుర్గతాన్ని తప్పించదలచి సుహృద్భావంతో కృషిచేస్తున్న అసంఖ్యాక ప్రజానీకం కలదని, వారికి విజయం తథ్యమని కూడా నాకు నమ్మకం కలగడం వల్లనే నాలో ఇంతగా ఆశ జనించింది.

“దాదాపు 23 నెలల క్రితం ఈ సభలో లక్ష్యనిర్వచన తీర్మానాన్ని నేను ప్రతిపాదించాను. ఈలోగా అనేక మార్పులు సంభవించినవి. నాటికంటే నేడు మనం మరింత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాము. నేడు మనదేశం సర్వస్వతంత్ర ప్రతిపత్తి ననుభవిస్తున్నది. అయితే, ఈలోగా మనం అనేక కష్టాలను అనుభవించాము కూడా. ఇందువల్ల మనలోకూడా అతి తీవ్రమైన మార్పు సంభవించింది. ఏదేశం రాజ్యాంగాన్ని తయారుచేయ బోతున్నామో ఆదేశం విభజించబడింది. ఆ తరువాత జరిగిన సంఘటనలు ఇప్పటికేకాక, మరి కొంతకాలంవరకు మనకు కళ్ళకుకట్టినట్లు కనిపిస్తునే వుండగలవు. ఇన్ని జరిగినప్పటికీ ఇండియా శక్తిసంపత్తుల అభివృద్ధి గాంచినవి. స్వతంత్ర ప్రతిపత్తి సముపార్జించిన ఇండియా ఇలాంటి శక్తిసంపత్తులు సంపాదించి ఈ తరం వారి చరిత్రలో అపూర్వమైన విషయం. ఇది మన కొక్కరికే గాక ఈ దేశంలో నివసిస్తున్న కోటానుకోట్ల ప్రజానీకానికే గాక సకల ఆసియా ఖండానికి, సమస్త ప్రపంచానికి కూడా ఇది మహత్తరమైన విషయం.

“ఈ విషయాన్ని ఇప్పుడిప్పుడే ప్రపంచం గుర్తిస్తున్నది. ఆసియా ఖండంలో ఇండియా నాయకత్వం ప్రపంచానికి లాభదాయకమని ప్రపంచంలో అత్యధికభాగం గుర్తిస్తున్నందుకు నేను ఆనందపరవశుణ్ణి అవుతున్నాను. కొన్ని సందర్భాలలో తమకు నష్టం సంభవించగలవిధంగా ఇండియా వ్యవహరించగలదని కొన్ని దేశాలవారు భయపడుతున్నారు కూడా. అయితే, ఏమైనప్పటికీ అనేకవందల సంవత్సరాలు బానిసత్వం అనుభవించిన ఇండియా స్వాతంత్ర్యంపొంది సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యమైంది. చరిత్రలో అపూర్వమైన పరిణామాలు ఇప్పటికే సంభవించడానికేమి, ఇంకా సంభవిస్తూ వుండడానికేమి ఇదే ప్రధానకారణం. అయితే, ఇకముందుకూడా చరిత్రను ఈ ఘటం ఎంతవరకు మార్చగలదన్న విషయం ఈ పరిషత్తులో వున్న సభ్యులపైన. (రాజ్యాంగ పరిషత్తు సభ్యులపైన) భవిష్యత్తులో ఏర్పడగల మరొక సభలోని సభ్యులపైన (భావి ఇండియా పార్లమెంటుపైన) ఆధారపడి వుంటుంది. ఇది మాయలేని కారణం.

“స్వాతంత్ర్యంతోపాటు బాధ్యతకూడా నమ్మికతమై వుంటుంది. బాధ్యతలేకుండా స్వాతంత్ర్యం అనేది లేనేలేదు. విశృంఖలత్వమే. బాధ్యతారహితత్వమే బానిసత్వం. అందుచేత, స్వాతంత్ర్యం మనపై పెట్టిన బాధ్యతను మనం గుర్తించాలి.

“అయితే. ఈ బాధ్యత సామాన్యమైనదికాదు. అనేక ఉత్కృష్టమైన విషయాలవల్ల, దాని చరిత్రవల్ల, సంస్కృతివల్ల, సాంప్రదాయాలవల్ల, పాదన సంపత్తివల్ల భౌగోళికంగాగల ప్రాధాన్యత వల్ల ప్రపంచ వ్యవహారాలలో ఇండియా అత్యధిక ప్రధానపాత్ర వహించవడం తథ్యం.

“ప్రపంచ వ్యవహారాలలో మనం ఇంతటి ప్రధాన పాత్రను నిర్వహించడం తథ్యం కనుక మనపైబడిన బాధ్యత మరింత భారమైనది. మాతృదేశంపట్ల ఇంతటి విశ్వాసం, ఇంతటి ఆశ వున్నప్పటికీ మనపై బరువెంత ఉన్నదో ఈ బాధ్యతను తలచుకొని నేను కొన్ని సందర్భాలలో దిగ్భ్రమ చెందుతూ వుంటాను. సంకుచితమైన విభేదాలలో మనం మునిగిపోతే ఆబాధ్యతనే మనం విస్మరించగలమని కూడా అనుకుంటూ వుంటాను. దాని సంగతి మనం విస్మరించినా విస్మరించక పోయినా అది మనబాధ్యతే.”

ఇండియాపై పడిన ఈ గురుతర బాధ్యతను గుర్తించవలసిందిగా సభాసదులను హెచ్చరిస్తూ, అది రాజ్యాంగవిధాన నిర్మాణానికి సంబంధించిన కృషియైనా, మరొకటియైనా ఇండియాపై ఎంతో ఆశలు పెట్టుకున్న సకల ప్రపంచం వేయికళ్లతో దానిపైపు చూస్తున్న విషయాన్ని సర్వదా స్మరించుకోవాలని కూడా పండిట్ నెహ్రూ ఉద్బోధించారు.

“మన అంతస్తుకు, మన హోదాకు, మన ప్రతిపత్తికి తగినట్లుగా మనం వ్యవహరించాలి అంతకు తక్కువగా మనం వ్యవహరించినపుడు మనపై ఆశలు పెట్టుకొన్న దేశాల ఆశలన్నీ నిరాశలవుతవి. ఈ దృష్టితోనే నూతన రాజ్యాంగాన్ని ఈ పరిషత్తు చర్చించాలని నా ఉద్దేశ్యం.

మొదట లక్ష్య నిర్వచన తీర్మానాన్ని పరికించి, దానిలో నిర్వచించబడిన లక్ష్యాన్ని ఎంతవరకు మనం చేరగలిగామో ఆత్మపరీక్ష చేసుకుంటూ వుండాలి. ప్రజల దృక్పథంతో ఎంతవరకు సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాన్ని మనం నిర్మించగలుగుతున్నామో కూడా పరిశీలించుకుంటూ వుండాలి.”

లక్ష్య నిర్వచన తీర్మానం నుంచి కొన్ని భాగాలను చదివి, దానికట్టి రాజ్యాంగపరిషత్తుపై ఎంతటి బాధ్యతపడిందో గ్రహించవలసిందిగా సభ్యులను హెచ్చరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు.

“అతిప్రాచీనమైన మన మాతృదేశం ప్రపంచ శాంతిస్థాపనకు. మానవజాతి అభ్యున్నతికి కృషి చేయుటందు తనకు సముచితమైన స్థానాన్ని పొందగలదని ఆ తీర్మానంలో మనం వివరించాము. ఈ దృష్టితోనే వివిధ వివాదగ్రస్త సమస్యలను మనం పరిశీలించాలి. వివాదగ్రస్త సమస్యలు వుండడం తథ్యం. అది సహజంకూడా. నేడు వ్యవహరిస్తున్న మహాశక్తి సమన్వితమైన దేశం ఇండియా కాబట్టి దానిలో వివాదగ్రస్త సమస్యలుండడం ప్రకృతిసహజం. విభిన్న దృక్పథాలతో ఏ సమస్యపైనా పరికించడం. విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చడం, వివిధమార్గాల వాదించడం ధర్మం. సముతతాం కూడా అయితే, ఆ సమస్యపై ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు ఆ నిర్ణయాన్ని అమలుజరపడానికై అందరు సమైక్యతతో, ఒక్కమాటన నడవడం అత్యంత అవసరం.”

బాషాప్రయుక్త రాష్ట్రాలు: జాతీయ భాషా సమస్య

ఈ సందర్భంలో వివాదగ్రస్త సమస్యలైన భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం, జాతీయభాషల ప్రసక్తి తెచ్చి ఇది అతి ముఖ్య సమస్యలని. వీటిని ప్రశాంత వాతావరణంలో పరిష్కరించడం సముచితమని అన్నారు.

జాతీయభాషగా దేనినో ఒకదానిని నిర్ణయించి, ఆ నిర్ణయాన్ని బలవంతాన అమలుజరపడం మంచిదికాదని వివరిస్తూ, రాజ్యాంగంలో తదితర ప్రధాన సమస్యలను చర్చించిన పిమ్మట ప్రశాంత వాతావరణం ఈ సమస్యను చర్చించి, నిర్ణయించవచ్చునని అన్నారు.

తిరిగి లక్ష్యనిర్వచన తీర్మానంలో కొన్ని భాగాలను పేర్కొంటూ సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యప్రతిపత్తి ఇండియాకు చేకూరేవిధంగా దాని రాజ్యాంగం వుండాలని అంటూ వివరించబడిందని, ఇండియా రిపబ్లిక్ కావలెనో లేదో నిర్ణయించుకోవలసింది ఇండియాయేనని, బ్రిటన్‌తోగాని, కామన్‌వెల్తు దేశాలతోగాని ఇండియా సంబంధ బాంధవ్యాలతో ఈ సమస్యకు యేలాంటి సంబంధంలేదని అన్నారు.

ఈ సమస్యను నిర్ణయించగల అధికారం రాజ్యాంగ పరిషత్తుకు మాత్రమే కలదని వివరిస్తూ తన పర్యటనలలో ఇష్టాగోష్ఠి చర్చలలో ఈ సంగతి వచ్చినపుడల్లా ఈ విషయమే తాను వివరించానని అన్నారు.

ప్రపంచ వ్యవహారాలలో ఇండియా ప్రాధాన్యాన్ని తిరిగి వక్కాణిస్తూ విధి ఇండియాపై ఇంతటి గురుతర బాధ్యతను పెట్టిందని ఈ దృష్టితోనే రాజ్యాంగపరిషత్తు సభ్యులు అన్ని సమస్యలను పరిశీలించాలని అన్నారు.

ఈ రాజ్యాంగం శాశ్వతంగా వుండేవిధంగా మనం దాన్ని తయారుచేయదలచినప్పటికీ, రాజ్యాంగాలు శాశ్వతమైనవి కావని గుర్తించండి. అవసరమైనప్పుడు మార్పులకు అవకాశం వుండాలి. మీరు పరిమితులను నిర్ణయించడం జరిగితే, సముచితం చైతన్యవిలసితమైన జాతిపురోభివృద్ధిని మీరు నిరోధించినట్టే. అందుచేతనే మనం మన రాజ్యాంగాన్ని ఆమోదించేటప్పుడు దానిని అవసరమైన విధంగా మార్చడానికి కొంతకాలంవరకు కష్టంలేకుండానే అవకాశం లభించేటట్లు మనం చూడాలి. అనేక కారణాలవల్ల ఇది అత్యంత ముఖ్యమైన విషయం.

“ఇక్కడ చేరిన మనం ఇండియా ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించడానికి అధికారాన్ని కలిగివున్నప్పటికీ, ఈ రాజ్యాంగచట్టం ప్రకారం వయోజనులకు ఓటింగ్ అధికారంలో కొత్త పార్లమెంటు ఎన్నుకొనబడినపుడు అది ప్రజానీకానికి సంపూర్ణంగా ప్రాతినిధ్యం వహించగలదని, అట్టి పార్లమెంటుకు అది ధర్మమని భావించక మార్పులు చేయడానికి అవకాశం వుండి తీరాలని మనం విస్మరించరాదు.

“ఏమైనప్పటికీ అనుకూలం పరివర్తనం చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా పరివర్తనం చెందడానికి వీలులేని రాజ్యాంగాన్ని మనం ఎన్నడు ఆమోదించరాదు. నేడు సమస్త ప్రపంచం అత్యంత కల్లోలంగా వుండగా మనం అనేక కష్టాలను ఎదుర్కొంటూ ఇప్పుడు మనం ఆమోదించనున్న రాజ్యాంగం రేపటిపరిస్థితులకు అనుగుణంగా వుండకపోవచ్చు.”

కొన్ని వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కావాలన్న వాదనను ఖండిస్తూ మైనారిటీ వర్గాలకు కొన్ని హక్కు లివ్వాలని లక్ష్యనిర్వచన తీర్మానంలో పేర్కొనబడిందని, అది మెజారిటీ ధర్మమని, అయితే ఇందునిమిత్తమై కొన్నివర్గాలను ప్రత్యేకించి, వాటిని భిన్నమైనవిగా ఎంచి ప్రత్యేక సౌకర్యాలు కల్పించ బూనడం అనుచితమని అన్నారు.

పండిట్ నెహ్రూ దాదాపు 45 నిమిషాలసేపు ఉపన్యసించిన విస్మృత ఉపన్యాసాన్ని ముగిస్తూ వుండగా సభలో హర్ష నినాదాలు మిన్నుముట్టినవి.

పండిట్ నెహ్రూ గంభీరోపన్యాసాన్ని రాజ్యాంగ పరిషత్తులోని అన్ని వర్గాలవారు ఎంతగానో ప్రశంసించారని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఆర్. ఎస్. ఎస్. నిషేధం

తొలగించరాదని శ్రీ కాళేశ్వరరావుగారి ప్రకటన

విజయవాడ, నవంబర్ 9—

చాలాకాలంవరకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధం తొలగించవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు కింది ప్రకటనచేశారు:

“హిందూజాతికి, ఇండియాకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పెద్ద కళంకం తెచ్చిపెట్టింది, ఆ సంస్థ. లేకపోయినా హిందువులు గొప్పజాతిగా మనగలరు.

ఆర్. ఎస్. ఎస్. ఒక మతవర్గానికి ప్రాతినిధ్యం వహించే సంస్థ అది హింసాయుత మార్గాలను అవలంబిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలద్రోసి అధికారం చేజిక్కించుకోవడమే దాని ఆశయం. నిషేధం వున్నా లెక్కచేయకుండా ఆ సంఘ సభ్యులు రహస్యంగా యిప్పటికీ పెక్కుచోట్ల సమావేశమౌతున్నారు.”

హిందూమహాసభ ప్రధానాశయం

“అఖండ హిందూస్థాన్” కావాలని కార్యవర్గం తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 7—

అఖిలభారత హిందూమహాసభ కార్యవర్గం నేడు తిరిగి సమావేశమైనప్పుడు, క్రింది తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా అఖిలభారత హిందూమహాసభ కౌన్సిల్‌కు సిఫారసు చేసింది:

“అఖండ హిందూస్థాన్ స్థాపనకు, వివిధ జాతులవారికి, వివిధ మతాలవారికి సమానమైన హక్కు బాధ్యతలు వుండేటట్లు వీలుగా నూతన సాంఘిక వ్యవస్థను నిర్మించడానికి, దేవనాగరిలిపితో హిందీని జాతీయభాషగా వ్యవహరించడానికి, హిందూస్థాన్ రాజకీయంగా, ఆర్థికంగా సర్వశక్తి సమన్వితంగా ప్రవర్ధిల్ల చెయ్యడానికి, సంపదను వికటించడంలో అక్రమమైన హెచ్చుతగ్గులను నిర్మూలించడానికి, గోసంరక్షణకు, గోవధ నివారణకు కృషి చెయ్యడానికి, ప్రపంచశాంతినిమిత్తం ఇతర దేశాలతో స్నేహ సుహృద్భావాలను అలవర్చుకోవడానికి పాటుపడటమే ప్రధానాశయంగా హిందూమహాసభ పునర్నిర్మింప బడవలసివున్నది.”

ఈ సిఫారసులను ఆమోదించడంకోసం అఖిలభారత హిందూమహాసభ కౌన్సిల్ డిసెంబర్ 25 26 తేదీలలో సమావేశం కావాలని ఈ కమిటీ వారు తీర్మానించారు.

ఇప్పుడు అమలులో వున్న రాజ్యాంగపరిషత్తును ఎన్నుకొన్న రాష్ట్ర శాసనసభలు, ఇతర సమస్యలపై ఎన్నుకొనబడినవి. విశేషించి వయోజన నియోజకాధికారం ప్రాతిపదికగా ఆ ఎన్నికలు జరగలేదు కనుక భారత రాజ్యాంగాన్ని రచించడానికి ఈ రాజ్యాంగ పరిషత్తుకు అధికారంలేదని ఈ కమిటీవారు తీర్మానించారు.

“హిందువులు కానివారికి ప్రవేశం లేదు”

న్యూఢిల్లీ, నవంబర్ 8—

హిందూ మహాసభ ప్రధాన ఆశయం “అఖండ హిందూస్థాన్” స్థాపన కావాలని మహాసభ కౌన్సిల్‌కు సిఫారసుచేస్తూ అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గంచేసిన తీర్మానంలో హిందూ మతస్థుని గురించి ఒక నిర్వచనం చేయబడింది.

తాను హిందువుగా భావించుకొని, సింధు మొదలు సముద్రాలవరకు విస్తరించివున్న భరతవర్షం తన మాతృభూమిగా, పవిత్రభూమిగా పరిగణించే ప్రతివ్యక్తి హిందువని ఆ నిర్వచనంలో పేర్కొనబడింది.

హిందువులు కానివారికి ప్రవేశం యివ్వకుండా హిందూమహాసభ రాజకీయంగా కార్యక్రమాలు సాగించాలనికూడా కౌన్సిల్‌కు సిఫారసు చేయబడింది.

గ్వాలియర్ సభపై నిషేధం

గ్వాలియర్ స్టేట్ హిందూసభపై వున్న నిషేధాన్ని రద్దుచేయాలని, అక్టోబర్ 28 వ తేదీని విడుదలచేసి తిరిగి వెంటనే అరెస్టుచేసిన శ్రీ వి. జి. దేశపాండేను (అఖిలభారత హిందూమహాసభ కార్యదర్శి) విడుదలచేయాలని కార్యవర్గం తీర్మానించింది.

శ్రీ అశుతోష్ లహిరీ, ఆర్. ఎస్. మండ్లిక్, రామనాథ్ కలియా, ఇంద్రప్రకాశ్, దేవేంద్రనాథ్ ముఖర్జీ, మహంత్ దిగ్విజయనాథ్, పండిట్ రామకృష్ణ పాండే, లాలా నారాయణ్ దత్తు, కేశవచంద్ర ప్రభృతులు కార్యవర్గ సమావేశానికి హాజరయినారు.

తుంగభద్ర ఆనకట్ట నిర్మాణం

మద్రాసు ప్రభుత్వానికే పూర్తిగా బాధ్యత అప్పగింత

మద్రాసు, నవంబర్ 8—

తుంగభద్ర ప్రాజెక్టు ఆనకట్ట నిర్మాణం బాధ్యత పూర్తిగా మద్రాసు ప్రభుత్వానికి అప్పగించబడుతుంది. (ఈ వార్తను “ఆంధ్రపత్రిక” నిన్ననే ప్రకటించింది.) ఇదివరలో ఈ ఆనకట్ట నిర్మాణం సందర్భంలో మద్రాసు ప్రభుత్వం, హైదరాబాదు ప్రభుత్వాలకు రెండింటికీ బాధ్యత వుండేలాగ వెనుక జరిగిన ఏర్పాట్లు ప్రస్తుతం రద్దు చేయబడినది ఇటీవల ఢిల్లీలో రాష్ట్రీయ పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రుల సమావేశమైనప్పుడు సభవారు పై రీతిగా నిర్ణయించినట్లు, ఆ సమావేశానికి హాజరైన శ్రీ ఎం. భక్తవత్సలంగారు (మద్రాసు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి) నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ భక్తవత్సలంగారు ఇంకా ఇలా అన్నారు; “ఈ నిర్మాణం విషయంలో ఒక్క ప్రభుత్వానికే బాధ్యత వుండాలన్న మద్రాసు ప్రభుత్వంవారి అభిప్రాయంతో ఇండియా ప్రభుత్వం వర్క్సు శాఖవారు ఏకీభవించారు. తత్ఫలితంగానే ఢిల్లీసమావేశంలో పైవిధంగా నిర్ణయం జరిగింది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంవారు త్వరలో ఒక ప్రకటనను చేయనున్నారు.

“ప్రస్తుతం జరగనున్న ఏర్పాట్ల ననుసరించి ఈ ఆనకట్ట నిర్మాణం బాధ్యత సంపూర్ణంగా మద్రాసు చీఫ్ ఇంజనీర్‌కు, మరి ఇద్దరు సూపరింటెండింగ్ ఇంజనీర్లకు అప్పగించబడుతుంది. ఈ ఇద్దరు సూపరింటెండింగ్ ఇంజనీర్లలో ఒకరు మద్రాసు ప్రభుత్వానికి, రెండవవారు హైదరాబాదు ప్రభుత్వానికి చెందినవారై వుంటారు. వీరు ఉభయులు మద్రాసు చీఫ్ ఇంజనీర్ కింద పనిచేస్తారు.

మద్రాసు ప్రభుత్వానికి, హైదరాబాదు ప్రభుత్వానికి మధ్యన ఏ విషయంలోనైనా వివాదాలు బయలుదేరితే, ఇందునిమిత్తం ఏర్పడిన ఒక విచారణ సంఘానికి ఆ వివాదాంశాలను, తెలియజేస్తారు. ఆ సంఘంలో మద్రాసు హైదరాబాదు ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లు ఉభయులు, సెంట్రల్ వాటర్ వేస్, ఇరిగేషన్, నావిగేషన్ కమిషన్ అధ్యక్షుడు సభ్యత్వం కలిగి వుంటారు.

సహజ సౌందర్యం

కేశాలంకి ప్రియ ప్రతిదినం, కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పొందిచేసుకొన్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది, బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

(రిజిష్టర్డ్)

ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్‌బహార్

(రిజిష్టర్డ్)

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ ఆక్టు, 1945 లో 47 వ సెక్షన్ కింద

నోటీసు

మాబ్రేస్ రోడ్ ప్రాంతం ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్

ఈ క్రింది షెడ్యూల్‌లో నిర్ణీతమైన సరిహద్దులుగల పునగల ప్రాంతం అభివృద్ధి విషయంలో మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టీల బోర్డువారు ఒక ఇంప్రూవ్‌మెంట్ స్కీమును సిద్ధపరచినట్లు ఇందు మూలంగా తెలియజేయడమైనది.

2. ఈ స్కీమునుగురించి అన్ని వివరాలను ఈ క్రింది డాక్యుమెంట్లతోసహా నం. 180, మౌంట్‌రోడ్ (ఫస్ట్ ఫ్లోర్) మద్రాసు-2 విలాసంలో వున్న బోర్డు కార్యాలయంలో కార్యాలయం పనిచేసే రోజులలో ఏరోజునైనా కార్యాలయం పనిచేయువేళలో (ఉదయం 11 గంటలకు, సాయంకాలం 5 గంటలకు మధ్యన) వచ్చి ఉచితంగా పరిశీలించవచ్చును.

(ఎ) ఈ స్కీము తాలూకు డ్రాఫ్ట్ ప్లానులు.

(బి) ఈ స్కీమునుగురించిన ప్రాంతం తాలూకు మ్యాప్.

(సి) ఈ సందర్భంలో తీసుకోదలచిన భూమినిగురించిన ఒక స్టేట్‌మెంటు.

(డి) ఇలా తీసుకునే భూమి విషయంలో బెటర్‌మెంట్ ఫీజు విధింపునుగురించి ఒక స్టేట్‌మెంటు.

3. పైనున్న 2 వ పేరాలో (ఎ) మొదలు (డి) వరకు తెలిపిన డాక్యుమెంట్ల కాపీలను బోర్డు చెయిర్మన్‌కు రెండు రూపాయలుమాత్రం చెల్లించి పొందవచ్చును. ఈ స్కీములో ఒక భాగమైన నం. 2 ప్లాను తాలూకు ఒక కాపీనికూడా మూడు రూపాయలుమాత్రం చెల్లించి పొందవచ్చును.

4. ఈ స్కీములోగల ప్రతిపాదనల విషయంలో ఎవరికైనా అభ్యంతరాలున్నచో, వాటిని వారు లిఖితరూపంగా 1949 జనవరి 5 వ తేదీని గాని, అంతకు ముందుగాగాని పంపితే వాటిని బోర్డు చెయిర్మన్ స్వీకరిస్తారు.

షెడ్యూలు

ఈ ప్రాంతం సరిహద్దులు:

ఉత్తరాన, ఆర్. ఎస్. నంబర్లు. 1594/14, 12, 2, 41, 17, 29, 30, 31, 38, 39 ఆఫ్ మైలాపూర్.

తూర్పున మల్లివాన్సరోడ్.

దక్షిణాన ఆలివర్సరోడ్.

పశ్చిమాన మాబ్రేస్‌రోడ్.

1948 అక్టోబర్ 18 వ తేదీని మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ వారిచే, వారి తరపున నా సంతకంతో జారీచేయబడినది.

కె. కె. నంబియార్, బోర్డు చెయిర్మన్.

వైద్యులు - రిజిస్ట్రేషన్

ఆయుర్వేద వైద్యులు రిజిస్ట్రేషన్ కొరకును, యూనివర్సల్ డిప్లొమాలుపొందుటకును రు. 1 మనియార్డరుచేసిన అచ్చు దరఖాస్తు పారము వివరములు పంపబడును. ఇండియాలోని అన్ని ప్రాంతములవారికి తరుణం. మీ ప్రాంతమందలి వైద్య సోదరులకు తెలుపుడు. రిజిస్ట్రారు. ఎ. ఐ. ఎ. డి. ఎస్ సాలూరు. (B. N. R)

లేఖలు

భీమవరం తాలూకాలో వరిపంట నష్టం

అయ్యా!

భీమవరం తాలూకాలోని పట్టాభూమి సుమారు లక్ష 25 వేల యకరాలలోను సుమారు 6 వేల యకరాలలో గరికిసన్నాలు, బసంగికోతలు పూర్తిఅయినవి. గరికిసన్నాలు యకరం ఒకటికి దామాషాను 15 బస్తాలు చొప్పునను, బసంగి యకరం ఒకటికి సగటున 20 బస్తాలు చొప్పు ననూ పంట పండినది. అక్కుళ్ళు ధాన్యంకూడా బాగానే పండినది. యకరానికి సుమారు 18 బస్తాలు చొప్పున పంట కోతకు సిద్ధంగా ఉన్నవి. మురుగుకాలువలు సరిగా లేకపోవుటచేత పంట కాలువలకు శివాష్లభూములు ప్రతి పిర్కాలోను సుమారు 10-15 యకరాలలో పంట సగానికి సగం తగ్గిపోయింది. ఆకివీడు పిర్కాలో 5-6 వేల యకరాలలో పంట 2 వంతులు నష్టమైంది. ప్రభుత్వం ఆశ్రద్ధవల్ల తాలూకాలోని కొందరు రైతులకు పూర్తిగా నష్టం సంభవిస్తున్నది.

భీమవరం 6-11-48 } ఇట్లు, కోతా విష్ణునారాయణమూర్తి, భీమవరం తాలూకా రైతుకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

సహకారోద్యమ జయంత్యుత్సవం

రాజమండ్రిలో సభ

రాజమండ్రి, నవంబర్ 7—

"అటు వాళ్లకిపారానికిగాని, యిటు ప్రజాక్షేమానికిగాని పూర్తిగా ఉపకరించక పోవడంవల్ల నేటి సహకార సంస్థలు తగినంత అభివృద్ధి చెందటం లేదు. ప్రపంచ పురోభివృద్ధి సంపూర్ణంగా సహకార పద్ధతులపై ఆధారపడివున్నదన్న సగ్నన త్యాన్ని దృష్టియందుంచుకొని ఈ సంస్థలు ఆదర్శ ప్రాయంగా పనిచెయ్యటానికి సహకార ఉద్యోగులు కృషిచెయ్యడం ముఖ్యావసరం" అని నిన్న ఇక్కడ జరిగిన 26 వ అంతర్జాతీయ సహకార జయంత్యుత్సవ సభకు అధ్యక్షత వహించిన శ్రీ గ్రొవ్విత్రి లింగరాజు (యం. ఎల్. ఏ.)గారు ఉద్ఘాటించారు. శ్రీ సి. వి. కృష్ణారావుగారు సహకార సభాకార్యక్రమాన్ని ఎగురవేశారు. శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్యగారు సభకు ప్రారంభించారు. కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ బాలకృష్ణయ్యర్, నరసింహం, అంకరాజు వెంకటరావుగార్లు ఉపన్యసించారు.

శ్రీ యస్. కృష్ణస్వామి నాయుడుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పిమ్మట రామదాసు సహకార శిక్షణాలయ విద్యార్థులు "శ్రీకృష్ణ", "రాగుడు" అనే విషయాలను గూర్చి రచించబడ్డ ప్రహసనాలను ప్రదర్శించారు.

తడిల విశాఖజిల్లా రైతుమహాసభ ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను 18 వ తేదీని గొలుగొండతాలూకా కోటఉరట్లలో జరుగుతుంది.

చెరుకువాడవారి విశిష్టత

ఆంధ్రప్రజానీకానికి మంత్రి శ్రీ కూర్మయ్యగారి వినతి

మద్రాసు, నవంబర్ 7—

చెరుకువాడవారిని సన్మానించడానికి ఏర్పడిన సన్మానసంఘంవారి కృషిని ప్రోత్సహించవలసిందని సకల ఆంధ్రప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ మంత్రి కూర్మయ్యగారు క్రింది ప్రకటన చేశారు:

"ఏ పీరు నైనను జీవించి వుండగా సన్మానించి నప్పుడే ఆయన ప్రతిభ రాణించినట్లు కాగలదు.

"ఆంధ్రదేశంలో శ్రీ నరసింహంగారి పేరు వినని ఆంధ్రుడుగాని, వారు ఉపన్యసించని ఊరు, పల్లెగాని లేదంటే అతిశయోక్తి కాదు.

"నేటికైనా ఆయన ఉపన్యసించిన వేదికపై మరొకరు ప్రసంగించి సభను రంజింప చేయలేరు. "ఆంధ్రవతి" వ్రాసినట్లు ఆయన తాను నాయకుడగుటలోకంటె నాయకులను తయారుచేయుటలోను, వారిని దేశాని కర్పించుటలోను పొందు ఆనందము వర్ణనాతీతము. ప్రతి ఆంధ్రునికి సభాకంపం పోగొట్టి తమ హృదయాంతరాళాలలో రెపరెపలాడే విగూఢ భావాలను వెలిబుచ్చు సాహసాన్ని ఉగ్గుపాలతో నూరిపోసిన ధీరుడు.

"ఈ పీరుడు పార్టీలని రాజకీయోద్యమం కాని, సాంఘికోద్యమంగాని లేదనడం సత్యదూరంకాదు.

"సహకారసంఘాల ఆవశ్యకతను గురించి ఆంధ్రులకు దానినిగురించి బోధించిన ఆంధ్ర సహకార శిఖామణి.

"మహాత్ముని అడుగుజాడలలో నడుస్తూ సత్యాగ్రహం గొప్పతనాన్ని వివరించి ఆచరించిన ఆంధ్ర సత్యాగ్రహి.

"అపర ఉద్యమంలో తన సహజమధుర వాగ్ధాటితో ఆంధ్రులలో విపూర్వ వికాసాన్ని కల్పించి, తదనుష్ఠాన పరులుగా చేసిన అదిరుప్రియుడు.

"నాయకు డనిపించుకొనుట కిష్టపడక జంకొకరి ఆధ్వర్యాన నడుస్తున్నట్లువ్యవహరించి ఏకనాయకత్వంలోని పరిష్టితను ఆ వరబలో చూపిన ఆంధ్ర నాయక శిరోభూషణం.

"తన ఉపన్యాసాలలో తెలుగు భాషకే ప్రాధాన్య మిచ్చి అతి గహనమైన రాజకీయరహస్యాలను పల్లెటిప్రజలకు తేటతెల్లం చేసిన మహావక్త.

"గాంధీజీ మహాత్ముని శంఖారావ మాలించి హరిజనోద్ధరణకొరకు నడుముకట్టిన సంస్కర్త.

"శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగారిని బోలిన వీరపురుషు నారాధించుట ప్రతి ఆంధ్రుని కనీస ధర్మం. ప్రతి ఆంధ్రుడు వారికి తోచిన కాన్కను సన్మాన సంఘానికపంపి తమఋణాన్ని తీర్చుకొనగుదురు గాక."

పోలీసులకు, వ్యవసాయకూలీలకు సంఘర్షణ

నెల్లూరు, నవంబరు 6—

ఈ నెల 2 వ తేదీని కోవూరుతాలూకా రేగుంట పాడుగ్రామంలో పోలీసులకును, వ్యవసాయ కూలీలకును సంఘర్షణ జరిగినట్లు, ఆ సందర్భంలో కోవూరు సబ్ ఇన్స్పెక్టర్ చేతిమీద కత్తిదెబ్బ తగిలినట్లు 4 గురు కూలీలు అరెస్టు చెయ్యబడ్డట్లు తెలుస్తున్నది.

బళ్ళారి జిల్లాకలెక్టర్ శ్రీ అనంతరామన్‌గారి సతీమణి శ్రీమతి పార్వతమ్మగారు రాయదుర్గం ప్రసూతి గృహానికి ఇటీవల శంకుస్థాపనోత్సవం చేసినప్పుడు తీసిన ఛాయాచిత్రం. పటంలో గుర్తువున్నచోట నిలిచినవారు శ్రీ జయంతి ఈశ్వరప్పశెట్టిగారు. ఆయన ఈ ప్రసూతిగృహానికై రు. 50 వేలు విరాళమిచ్చారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

భీమవరం

భీమవరంతాలూకా రైతు మహాసభ అక్టోబర్ 28 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు భీమవరం వర్తక సంఘం భవనంలో పశ్చిమగోదావరి జిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోడూరి రామరాయవర్మగారి అధ్యక్షతను జరిగింది. సదరు సభకు ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘ సభ్యులు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు, మిస్టర్ షేక్ అల్లీ సాహెబ్ హాజరైనారు. గతసంవత్సరంలో భీమవరం తాలూకా రైతు కాంగ్రెసు సంఘానికి అధ్యక్షులుగా పనిచేసి కాంగ్రెస్ నుంచి విడిపోయిన శ్రీ గోకరాజు శ్రీ రామరాజుగారి రాజీనామా అంగీకరించబడింది. శ్రీ రామరాజుగారివద్దనున్న రికార్డులను, జమఖర్చుల బాపతు సొమ్మును వసూలుచేయడానికి శ్రీ వేగేశ్న కృష్ణంరాజుగారికి అధికారమిస్తూ తీర్మానంచేశారు. నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీ కొత్తపల్లి నరసరాజుగారు (పాలకోడేరు) అధ్యక్షులుగాను, శ్రీ కోసా విష్ణునారాయణమూర్తిగారు (భీమవరం) ప్రధానకార్యదర్శిగాను, మరి 13 మంది కార్యవర్గసభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

వేలూరు

6 వ తేదీ సాయంకాలం దేవస్థానం హైస్కూలు భవనంలో "ఆంధ్ర భాషా సమితి" ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. నాటి సభకు స్థానిక కళాశాలాంధ్రపండితులు శ్రీ రామచంద్ర శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ తిమ్మావఝ్ఝుల కోదండరామ శాస్త్రిగారు తెలుగుతనాన్ని గూర్చి, దక్షిణాంధ్ర విద్యార్థుల కర్తవ్యాన్ని గూర్చి ఉపన్యసించారు. శ్రీ టి. పి. వాన్యకారాచార్యులవారి వందనసమర్పణతో సభ ముగిసింది.

• • •

6 వ తేదీ సాయంకాలం ఇచట ఆంధ్రప్రముఖులు స్థానిక హైస్కూలు భవనంలో సమావేశమై దక్షిణ దేశంలో ఆంధ్రుల అభ్యుదయం కొరకు పాటుబడడం నిమిత్తం "దక్షిణాంధ్ర మహాసభ"ను స్థాపింప నిశ్చయించారు.

తెనాలి

7 వ తేదీన తెనాలిలోని గుంటూరు జిల్లా హోమియోపతి వైద్యుల సంఘ కార్యాలయంలో సదరు సంఘ కార్యవర్గం ఆర్. కె. రంగనాయకులుగారి అధ్యక్షతను సమావేశమై హోమియో వైద్య పురోభివృద్ధికి వైద్యుల సంరక్షణకొరకు ప్రభుత్వానికి అందజేయ్యడం నిమిత్తం ఒక మెమోరాండమును తయారుచెయ్యడానికి శ్రీ ఆర్. కె. రంగనాయకులు ముక్తేవి, శ్రీ రంగాచార్యులు, అంద్రిద్ బ్రహ్మయగార్లను నియమించడానికి, సంఘ వార్షికోత్సవం జనవరి 21 వ తేదీన జరపడానికి సంఘాన్ని రిజిష్టరు చెయ్యడానికి తీర్మానాలు చేశారు.

గుడివాడ

శ్రీ కోడూరు అచ్చయ్యగారి దర్శకత్వాన నాటక కళోపాసనకై నేడు "జ్యోతి నాట్యమండలి" స్థాపించబడింది. దీనికి కృషావత్రిక సహాయ సంపాదకులు శ్రీ రావూరు సత్యనారాయణరావుగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీయుతులు కొండముది గోపాల రాయశర్మ, సూరపనేని శ్రీరాములు, మధుసూదనరావుగార్లు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. తదనంతరం తేనీటివిందు జరిగింది.

కాకినాడ

చలన చిత్ర దర్శకులు, శ్రీకాటూరి మోహన్‌గారు, ఈనగరం సందర్శించిన సందర్భంలో, మినర్వా టాకీస్ ప్రొప్రయిటర్ శ్రీ పి. శ్రీనివాసరావుగారు, తేనీటి విందు చేశారు. పలువురు ప్రముఖులు విందుకు హాజరైనారు. చలనచిత్ర నిర్మాణ పద్ధతిని గురించి మోహన్‌గారు సంభాషించారు.

గోపవరం

7 వ తేదీన గోపవరం కమ్యూనిస్టుపార్టీ యువజన సంఘాల ఆధ్వర్యాన ఈ గ్రామంలో పెద్ద బహిరంగసభ జరిగింది. గ్రామంలో అనేకవోట్ల నవంబర్ దినోత్సవ ప్రాముఖ్యతనుగూర్చి ప్రజల కర్తవ్యాన్నిగూర్చి పలువురు వుపన్యసించారు.

కూరిచేడు

ఇక్కడ శ్రీ వాసవాంబ గ్రంథాలయ వార్షికోత్సవం 2 వ తేదీని జరిగింది. ఉదయం ప్రభాతభేరి, పతాకప్రతిష్ఠ, వందనోత్సవం జరిగినవి. మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం, కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. సాయంత్రం ఫోటో తీయబడింది. తరువాత తేనీటివిందు జరిగింది. అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ వడేపే జగన్నాథరావు పంతులుగారు (దివాన్ పేష్కారు) అధ్యక్షతవహించారు. శ్రీ కురిచేటి లక్ష్మీశేషయ్యగారు బాపూజీ చిత్రపటాన్ని, శ్రీ రావివాటి మహావందగారు నేతాజీ పటాన్ని, అధ్యక్షులు పండిట్ నెహ్రూ పటాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి వందనసమర్పణతో సభ ముగిసింది.

రాయదుర్గం

6 వ తేదీ సాయంత్రం బళ్లారి డిప్యూటీ కలెక్టర్ శ్రీ పున్నయ్యనాయుడుగారు రాయదుర్గంలో నూతనంగా నిర్మించబడ్డ కే. బి. పిక్చర్ ప్యాలెస్సుకు ప్రారంభోత్సవంచేశారు. ఆయన ఉపన్యసిస్తూ, భారతదేశ భావి సౌభాగ్యానికి సినిమాల ఆవశ్యకతను తెలియజేశారు. మద్య నిషేధ కార్యక్రమం జయప్రదంగా కొనసాగడానికి యిట్టి వినోదగృహాలు సహాయపడగలవన్నారు. శ్రీ కే. బాలప్పగారి అభినందనాలతో సభముగిసింది.

• •

సందాయభిడోష్య ఆఫీసు ఆవరణలో బళ్లారి డిప్యూటీకలెక్టరు శ్రీ పున్నయ్య నాయుడుగారి అధ్యక్షతను కార్మికు సైనికుల సహాయార్థం సభ జరిగింది. రాయదుర్గంతాలూకాలో చందాలు వసూలు చెయ్యడం నిమిత్తం, ఒకకమిటీ నియమించబడింది. దానికి శ్రీ జయంతి ఈశ్వరప్పశెట్టిగారు అధ్యక్షులు యం. వి. లక్ష్మీపతినాయుడుగారు కార్యదర్శి చిందనూరు నాగయ్యగారు కోశాధిపతి.

చీరాల

చీరాల దేవ్య హైస్కూలు పాతవిద్యార్థుల సంఘ కార్యవర్గ సమావేశం 6 వ తేదీని శ్రీ డి. సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఇటీవల జరిగిన అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికలో విజయం పొందిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ తీర్మానంచేశారు. చీరాలలో ఒక కాలేజీని త్వరలో స్థాపించవలసిందిగా ప్రభుత్వాన్ని విద్యాధికారులను కోరుతూ తీర్మానం చేశారు.

తోటపూరు

సోంపేట తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ డి. దానన్నగారి అధ్యక్షతను తోటపూరు గ్రూప్ కాంగ్రెసు సంఘం స్థాపించబడింది. శ్రీ కర్రు తాతారావుగారు అధ్యక్షులుగా శ్రీ జైసిల్లి అప్పారావుగారు ప్రధాన కార్యదర్శిగా శ్రీ తోట తోగులు సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

తాడేపల్లిగూడెం

ఇటీవల ఇక్కడ శ్రీ ఉప్పు నారాయణమూర్తిగారి అధ్యక్షతను "వేదమత ప్రచారక సంఘం" స్థాపించబడింది. ఈ సంఘం ఆధ్వర్యాన 6 వ తేదీని జరిగిన బహిరంగ సభలో శ్రీ రాళ్ళబండి వీరభద్రరావు (డిప్యూటీఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ భద్రాచలం) గారు, వేదమతాన్ని గురించి భక్తిసాధనను గురించి ఉపన్యసించారు.

కమ్యూనిస్టుల అరెస్టులు

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 4—

నిజాం సంస్థానానికి చెందిన వాశిరెడ్డి వెంకటపతి అనే ప్రముఖ కమ్యూనిస్టు నాయకుని స్పెషల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ యమ్. యస్. థామస్ అరెస్టు చేశారు. వెంకటపతి హైదరాబాద్ కమ్యూనిస్టు, ఆంధ్ర మహాసభ వాలంటీర్ల నాయకులలో ఒకడని, సరిహద్దు గ్రామాలపైన, సంస్థాన గ్రామాలపైన జరిగిన దాడులలో ముఖ్యమైన పాత్రను నిర్వహించాడని, సుమారు 12 హత్యలకు యితడు కారకుడని తెలుస్తోంది. ఈయన మధిర, పాల్వంచ తాలూకాలలో కమ్యూనిస్టు కార్యకర్త.

ఏలూరులో

ఏలూరు, నవంబర్ 7—

మూరంపూడి రంగయ్య, జ. శ్రీరాములు, అచ్చిరెడ్డి శ్రీరాములు, గొల్లరాముడు అనే కమ్యూనిస్టులు గతరాత్రి నిషిద్ధకర పత్రాలను పంచిపెడుతూ, పోస్టర్లను గోడలమీద అంటిస్తుండగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ టి. టి. పాణి, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. రామానుజాచారిగారు ప్రెస్ చట్టం సెక్షన్ 18 (1) క్రింద అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది.

సభలు : సమావేశాలు

గుంటూరు జిల్లా పత్రికారచయితల నాల్గవ మహాసభ నిడుబ్రోలులో ఈ నెల 14 వ తేదీ పువయం 9 గంటలకు శ్రీ అవుల గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ గాడి చర్ల హరిసర్వోత్తమరావుగారు సభను ప్రారంభిస్తారు.

• •

ఆంధ్రరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదార్ల మహాసభ ఈ నెల 12 వ తేదీని అనకాపల్లిలో శ్రీ గోగినేని లక్ష్మీ నారాయణగారి అధ్యక్షతను జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు పతాకోత్సవం చేస్తారు. శ్రీ పి. రాజగోపాలనాయుడుగారు సభను ప్రారంభిస్తారు.

గుడివాడ మునిసిపల్ చైర్మన్‌పై రాష్ట్రకాంగ్రెస్ సంఘానికి ఫిర్యాదు

గుడివాడ, నవంబర్ 6—

శ్రీ మాగంటి అంకినీడుగారు (తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు), మరి ఆరుగురు సభ్యులు కలసి మునిసిపల్ చైర్మన్ శ్రీ గోటుగుంట్ల సుబ్రహ్మణ్యంగు ప్తగారిచే చైర్మన్ పదవికి రాజీనామా యిప్పించవలసిందిగా కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్‌సంఘానికిని ఒక పిటీషన్ పెట్టుకున్నారు.

ఈ విషయమై విచారణకు రాష్ట్రసంఘం శ్రీ పుత్తూరు నాయుడుగారు (చిత్తూరు), మిస్టర్ వెయర్ అలీ (భీమవరం)లతో ఒక ఉపసంఘాన్ని నియమించింది ఆ ఇద్దరిలో మిస్టర్ వైయర్. అలీ ఒక్కరే వచ్చి, విచారించి ఏడుగురివద్దనుంచి స్టేట్ మెంట్లు తీసుకొన్నారు.

శ్రీ గుప్తాగారు స్టేట్‌మెంట్ యివ్వలేదు. మిస్టర్ వైయర్ అలీ తమనివేదికతో ఈ స్టేట్‌మెంట్లను రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి కార్యాలయంలో అందజేస్తానని చెప్పారు.

పశ్చిమ గోదావరిలో జమీన్ రైతుల ఇక్కట్లు

పరిశీలనకై శ్రీ చెన్నా వీరన్నగారి నియామకం

ఏలూరు, నవంబర్ 6—

పశ్చిమ గోదావరిజిల్లాలోని జమీన్, ఈనాం రైతులకు గల కష్టాలను విచారించి వారికి తగు సహాయం చెయ్యడం నిమిత్తం శ్రీ చెన్నా వీరన్నగారు పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు తరఫున గౌరవ అర్గనైజరుగా నియమింపబడ్డారని, రైతులు తమ కష్టసుఖాలను శ్రీ చెన్నా వీరన్నగారికి (ఉనకరమిల్లి, కొవ్వూరు తాలూకా విడదవోలు పోస్టు) తెలియజేసుకోవచ్చునని పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ప్రకటన చేస్తున్నారు.

మద్యనిషేధ కార్యక్రమం

ప్రజల సహకారానికి కృష్ణాజిల్లా కలెక్టర్ వినతి

గుడివాడ, నవంబర్ 6—

కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. యన్. మలయప్పన్ జిల్లాలో మద్యనిషేధ కార్యక్రమాన్ని జయప్రదంగా కొనసాగించడానికి సాధనోపాయాలను చర్చించడం నిమిత్తం తాలూకాలోని గ్రామ మునసబులను, కరణాలను, గ్రామ పెద్దలను సమావేశపరచారు. ఈ సభకు గుడివాడ పురప్రముఖులు కూడా పలువురు హాజరైనారు. శ్రీ మలయప్పన్ మాట్లాడుతూ, పిర్కాలలో అనధికార సంఘాలు ఏర్పడి దొంగతనంగా త్రాగేవారిని, సారాయి తయారు చేసేవారిని పట్టి ప్రభుత్వానికి అప్పగించాలని చెప్పారు. ఇందుకు కొంత మంది వలంటీర్లకు శిక్షణయిచ్చి తర్ఫీదు చెయ్యడం కూడా అవసరమన్నారు. ప్రజలు తోడ్పడకపోతే ఈ చట్టంవలన ప్రయోజనం కలుగజాలదని కూడా చెప్పారు.

తర్వాత శ్రీ యెర్నేని సుబ్రహ్మణ్యంగారు ప్రజల నైతికపతనాన్ని గూర్చి మాట్లాడారు. పదవీ వ్యామోహానికి విడిచిపెట్టి పనికి పూనుకోవలసిందిగా ఆయన హెచ్చరించారు.

జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ చుండూరు వెంకయ్యగారు, మరికొందరు మాట్లాడిన తర్వాత శ్రీ ఆట్లూరి ధర్మారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

డాక్టర్ ఖండ్రిక సాంబయ్యగారి షష్టిపూర్తి ఉత్సవం

ఆహ్వానసంఘం నియామకం

తెనాలి, నవంబర్ 7—

తెనాలిలోని గుంటూరు జిల్లా హోమియోసంఘ కార్యాలయంలో ఈ నెల 7 వ తేదీ సాయంకాలం 3 గంటలకు శ్రీ సాంబయ్యగారి షష్టిపూర్తి సంఘం శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తి గారి అధ్యక్షతను సమావేశమైంది. షష్టిపూర్తి మహోత్సవం తెనాలిలో స్వరాజ్య టాకీస్‌లో జనవరి 25 వ తేదీన జరపడానికి ఆహ్వానసంఘం ఏర్పాటు చెయ్యబడింది. ఆహ్వానసంఘ కార్యదర్శిగా శ్రీ ముక్తేవి శ్రీ రంగాచార్యులుగారు ఎన్నుకోబడ్డారు. మహోత్సవానికి అధ్యక్షత వహించడానికి డాక్టర్ గోవిందరాజుల వెంకట సుబ్బారావుగారిని ఆహ్వానించడానికి ఆమోదిస్తూ, కార్యకలాపాలు నిర్వహించడానికి కార్యదర్శికి అధికారమిస్తూ తీర్మానం చేశారు.

దేశసేవకుల మహాసభ

రాజమండ్రిలో, డిశెంబర్ 16, 17 తేదీలలో

రాజమండ్రి, నవంబర్ 7—

కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొంటూ విద్యావిషయిక, పారిశ్రామిక, వైజ్ఞానికరంగాలలో పనిచేస్తున్న దేశసేవకుల మహాసభ డిశెంబర్ 16, 17 తేదీలలో రాజమహేంద్రవరంలోని ఇండస్ట్రియల్ మ్యూజియంలో జరపడానికి నిశ్చయింపబడింది. ఈ మహాసభ ప్రారంభోత్సవం మంత్రి శ్రీ యస్. గురుపాదంగారు జరుపుతారు. 17 వ తారీఖు మధ్యాహ్నం 3 గంటలనుంచి $4\frac{1}{2}$ గంటలవరకు జరిగేసభలో తమ సందేశాన్ని వినిపించడానికి మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా శ్రీ కృష్ణకుమార్ సింహజీ అంగీకరించారు.

సమావేశాలతో పాటు ఫొటో లలితకళం ప్రదర్శనం, చేతిపనుల ప్రదర్శనం కూడా ఏర్పాటు చెయ్యబడుతవి. డిశెంబర్ 17 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భావనగర్ మహారాజా ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచెయ్యడానికి అంగీకరించారు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు, శిక్షలు

అనకాపల్లితాలూకాలో

అనకాపల్లి, నవంబర్ 7—

అనకాపల్లి తాలూకా ఏరవాడగ్రామం ప్రొహిబిషన్ సబ్‌యిన్స్పెక్టర్ శ్రీ చేబోలు నారాయణరావుగారు తన సిబ్బందితో దోసూరులోని లాలం తమ్మయ్య యింటిని సోదాచేసి సారాయి తయారు చేసే పరికరాలను, బాంధ్ర ముత్యాలు పొలంలో పాతిపెటిన 16 గాలనుల ఊటసారాయిగల రెండు కుండలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ముద్దాయిలను అరెస్టుచేసి అనకాపల్లి మేజిస్ట్రేటు వద్ద హాజరు చేశారు.

సోంపేటలో

సోంపేట, నవంబర్ 6—

సోంపేట తాలూకా మందస గ్రామమునకు సరకుండా అనే అడవి తవ్వడ $1\frac{1}{2}$ గ్రాములు సారాయి ఉంచుకున్నందుకు రెండు నెలలు, సోంపేట గ్రామస్థుల కొల్లి అప్పయ్య, జంట చిన్నారు, కొంట్యాల పెద్దలది అనే వారు సారాయి గ్రాగినందుకు ఒక్కొక్కరికి ఆరు వారాలు శిక్షను డిప్యూటీ తహసీల్దారు విధించారు.

జగ్గయ్యపేటలో

జగ్గయ్యపేట, నవంబర్ 6—

ఇటీవల ప్రొహిబిషన్ అధికారులు జగ్గయ్యపేటలో 10 యిండ్లను సోదాచెయ్యగా సారాసీసాలు దొరికినవి. ఈ సందర్భంలో కొందరు అరెస్టు చెయ్యబడ్డారు. వారిలో స్త్రీలు కూడా వున్నారు.

బలుసుపాడులో

అక్టోబర్ 24 వ తేదీని శ్రీ యం. రాజారావు (ప్రొహిబిషన్ ఆఫీసర్)గారు శ్రీ యన్. హెచ్. మాచయ్య (సబ్‌యిన్స్పెక్టర్)గారు జగ్గయ్యపేట పోలీసు సబ్‌యిన్స్పెక్టర్ సహాయంతో జగ్గయ్యపేటకు 6 మైళ్ళ దూరంలో ఉన్న బలుసుపాడు గ్రామంపై తెల్లవారేసరికి దాడిచేసి 104 గాలన్ల సారాయిని పట్టుకున్నారు. 14 మందిని అరెస్టు చేశారు.

అక్టోబర్ 22 వ తేదీని స్థానికపోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ వి. వాసుదేవరావుగారు మూలగూడెం సోదాచెయ్యగా కొన్ని సారాసీసాలు దొరికినవి. చేబోలు కనకయ్యవద్ద గాలన్ సారా దొరికింది. 10 మందిని అరెస్టుచేశారు. అధికారులకు పంచాయతీబోర్డు సభ్యులు దాసరి తిరుపతి దూళిపాళ వెంకటేశ్వర్లున్ను, దివ్వెల విశ్వనాథంగారలు సహాయం చేశారు.

2 వ తేదీని శ్రీ బి. రామచంద్రరావు (సబ్‌మేజిస్ట్రేటు)గారు అరెస్టు చెయ్యబడ్డవారిని విచారించి 10 రూపాయల మొదలు 50 రూపాయలవరకు జరిమానాలు విధించారు.

తాడిపత్రి మునిసిపల్ చైర్మన్‌పై విశ్వాస రాహిత్య తీర్మానం

తాడిపత్రి, నవంబర్ 6—

తాడిపత్రి మునిసిపల్ చెయిర్మెన్ జనాబ్ అల్లాబక్ష్ పెద అబ్దుల్‌ఖాదర్ సాహెబ్‌పై ప్రవేశపెట్టబడ్డ విశ్వాసరాహిత్య తీర్మానాన్ని గురించి ఓటింగ్ తీసుకోడం నిమిత్తం గుత్తి డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతను 6 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మునిసిపల్ ఆఫీసులో కౌన్సిల్ సమావేశం జరిగింది. విశ్వాసరాహిత్య తీర్మానానికి అనుకూలంగా 10 మంది, ప్రతికూలంగా ముగ్గురు ఓటు వేశారు. ఇద్దరు తటస్థంగా ఉన్నారు. మరిఇద్దరు సభకు హాజరుకాలేదు.

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం

వైభవంగా జరపవలసిందిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, నవంబర్ 6—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం నవంబర్ 24 వ తేదీన జరుగనున్నది. ఆయన మేధాశక్తి, కాంగ్రెస్‌వట్ల ఆయనకు గలభక్తి, ఆయన చేసిన దేశసేవ ఎల్లరకు సువిదితమే. ఆయన రాష్ట్రపతి కావడం దక్షిణ భారతీయులంతటికి గర్వకారణం.

"డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం ఆంధ్రసహోదరులందరు మహావైభవంగా జరపవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్‌వాదులు, కాంగ్రెస్ సంఘాలు, సోదరసంస్థలు, తదితర ప్రజలందరు ఈ ఉత్సవంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

రైతులకు ఎరువులసప్లయి

గుంటూరు, నవంబర్ 6—

మద్రాసు ప్రభుత్వ పరిశ్రమలశాఖామాత్యులు శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు గుంటూరు పర్యటన సందర్భంలో ఆయనకు గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెస్ తరుఫున అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కల్లూరి వీరయ్య, వెలిగండ్ల సత్యనారాయణగార్లు ఒక వినతిపత్రం సమర్పించారు.

మంత్రి వినతిపత్రంలోని కొన్ని విషయాలకు సమాధానం చెబుతూ, రైతులకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు మున్నగునవి సప్లయిచేస్తామని వాగ్దానంచేశారు.

ప్రకటన

★ ముడిపదార్థాల ధరలు, ప్యాకింగ్ సామగ్రి ధరలు ఇప్పటికీ అధికంగా వున్నందున, నేటిలగాయతు మా సుప్రసిద్ధ ఎల్. జి. ఇంగువ ధరలను ఈ క్రింది రీతిగా తప్పనిసరిగా మార్చవలసివచ్చింది:

1 పౌను రు. 3-0-0	½ పౌను రు. 1-8-0	¼ పౌను అ. 0-13-0
1 తేల రు. 2-2-0	½ తేల రు. 1-2-0	¼ తేల అ. 0-9-0
		1 పలం అ. 0-4-0

లాల్‌జీ గోధూ అండ్ కో.,
మద్రాసు - బొంబాయి - కలకత్తా.

ప్రజారంజకుడైన వెయిటర్

చిన్నముత్తును చూచి అతని సహచరులు అసూయ పడడానికి కారణం………



1. "నేనూ నీలాగే పనిచేస్తాగదా. అందరూ నీదగ్గరకే విశేషంగా ఎందుకు వస్తా"రని చిన్నముత్తును ప్రశ్నించాడొక సహచరుడు.

2. వచ్చినవారికి హెడ్ వెయిటర్ ఒక స్థలం చూపాడు. కాని, వారిని చిన్నముత్తు ముఖవర్చస్సు ఆకర్షించగా, వారు అతని వద్దకే వెళ్ళారు.



3. చిన్నముత్తు అదృష్టాన్నిగురించి సహచరులు మాట్లాడుతుండగా, అతని ముఖవర్చస్సు స్త్రీలను ఆకర్షిస్తుందని హెడ్ వెయిటర్ అన్నాడు.

4. నీవు రోజూ ఎలా క్షౌరం చేసుకోగలుగుతున్నా"వని వారు ప్రశ్నించారు. "నేను సెవెన్ ఓ'క్లాక్" బ్లేడ్లతో రోజూ క్షౌరంచేసుకుంటాను ఒకప్యాకెట్ ఎన్నో వారాలువస్తుం"దని చిన్నముత్తు అన్నాడు.

• విజయానికి ముఖవర్చస్సే ముఖ్యం. మీరు సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్స్‌వాడితే, చిన్నముత్తువలె వృద్ధిలోకిరావచ్చు. ఈ బ్లేడ్స్ శ్రేష్ఠమైనఉక్కుతో తయారై మూడుసార్లు పదును పట్టబడినవి. మీరు చెల్లించేసొమ్ముకు లభించే సర్వోత్తమమైన పదును.



నిత్యం క్షౌరం చేసుకోడానికి

7 o'clock
SLOTTED BLADES

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు

ఈ బ్లేడ్ల పదును తక్కువ. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు

10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

అన్నింటికీ ఉపయోగపడు సౌందర్యమునిచ్చు క్రీము

కాస్మొలిన్ స్నో వెన్నెను విడువక క్రమముగా వాడుచున్నయెడల దర్మము మెత్తగాను నిర్మలముగాను గాలి, ధూళి, ముఖమును ఎండ వేడి, దుమ్ముమురికి (కాషాది) ముదురను కరకుండా చేయును.

ఇది జిడ్డులేని, పొడరు కూడా తుడుచుకొనుటకు ఉపయోగపడు క్రీము.

కాస్మొలిన్ స్నో

ఆర్ఫెన్ కాస్మెటిక్ లేబొరేటరీస్,
జస్మీలిమి ఛాంబర్స్, ఫోర్టు, బొంబాయి.

AA 15.

ది జనరల్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

(స్థాపన 1907 లో)

మద్రాసు డివిజనల్ ఆఫీసు:— 304, తంబుచెట్టి వీధి, మద్రాసు 1.

అసలైన జాతీయ సంస్థ	అమలులోవున్న వ్యాపారం	దాదాపు రు.	20,00,00,000
	జీవితభీమా నిధులు	.. రు.	2,00,00,000
	మొత్తం ఆస్తులు	.. రు.	2,20,00,000
	చెల్లించిన క్లెయిములు	.. రు.	1,00,00,000

చెయిర్మన్:— ఎ. ఎన్. జలన్‌గారు, సురాజ్‌మల్ నగర్‌మల్, కలకత్తా. దక్షిణ ఇండియాలో బ్రాంచిలు: మద్రాసు, మదుర, తిరుచినాపల్లి, కోయంబత్తూరు, కొలంబో, బెంగుళూరు, బళ్లారి, బెజవాడ. ఇన్స్పెక్టరేట్ ఆఫీసులు అన్ని ప్రధాన పట్టణాలలోను కలవు.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపి సుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శరీరపుష్టికానందము కలుగును.

చిన్నసీసా 0-2-6 | డజను పెట్టె 1-8-0
8 ఔన్సు 1-4-0 | ప్రతి షాపులో దొరుకును.

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ-రాజమండ్రి.

హైదరాబాదు కాంగ్రెస్ వ్యవహారాలు

రాష్ట్రపతికి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 8—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసులో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని గురించి తమ నిరసన తెలియజేస్తూ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి టెలిగ్రాములు పంపించారు. దాదాపు 500 మంది ప్రతినిధులపై వర్కింగ్ కమిటీ డిసిప్లినరీ చర్య తీసుకోవడంతో "కాంగ్రెసువాదులలో తీవ్ర ఆందోళన బయలు దేరిందని, అనైక్యతకు మార్గం ఏర్పడుతున్నదని" తెలియజేశారట.

కనక పరిస్థితులు విషమించకముందు హైదరాబాదు స్టేట్ కాంగ్రెసును ఇండియన్ కాంగ్రెస్‌లో చేర్చి, పరిస్థితులను కంట్రోలు చేయాలనికూడా కోరారట.

"నిజాం ప్రజాపోరాటంలో పాల్గొనని సభ్యులు ఒక ఏడాదివరకు కాంగ్రెస్‌లో అధికారపదవులకు ఎన్నుకొనబడరాదని" స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం ఈమధ్యను తీర్మానంచేసిన సంగతి పాఠకులకు విదితమే.

డిసిప్లినరీ చర్యలు తీసుకోవలసిన కాంగ్రెస్ సభ్యులు తమ వాఙ్మూలాలన్ని స్టేట్ కాంగ్రెస్ హై కమాండ్‌కు పంపించవలసిన కాలపరిమితిని మరొక వారంవరకు పొడిగిస్తూ అధ్యక్షుడు రామానందతీర్థ నేడొక ప్రకటన చేశారు.

కాంగ్రెస్‌లో చేరడానికి క్రిస్టియన్ సమితి నిర్ణయం

హైదరాబాదులోని క్రిస్టియన్‌లందరూ స్టేట్ కాంగ్రెస్ సభ్యులుగా చేరాలని సూచిస్తూ హైదరాబాదు ఇండియన్ క్రిస్టియన్ సంఘంవారు తమ సభ్యులకు నోటీసులు పంపించారు.

హైదరాబాదు భవితవ్యనిర్ణయంలో క్రిస్టియన్‌లు కూడా తమ పాత్రను నిర్వహించవలసివుంటుందని, కనక స్టేట్ కాంగ్రెస్‌లో చేరడంతో హైదరాబాదు పౌరులుగా క్రిస్టియన్‌ల హక్కులు రక్షింపబడగలవనికూడా ఆ నోటీసులో వివరింపబడింది.

మిలిటరీ ప్రభుత్వాన్ని అభినందిస్తూ నేటిరాత్రి సికిందరాబాదులో జరిగిన క్రిస్టియన్ సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది. ఈ సమావేశంలో మేజర్ జనరల్ చౌధురికూడా ఉపన్యసించారు.

సంస్థాన కార్మిక మహాసభ

హైదరాబాదు సంస్థానం మజ్దూర్ సంఘం సాంవత్సరిక సమావేశానికి ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ ఎన్. ఎమ్. జోషీ ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సమావేశం డిసెంబరు 11 వ తేదీన జరుగుతుంది.

హైదరాబాదు కార్మిక సంఘాలలో ఈ సంఘం పెద్దది. సోషలిస్టుల ఆధ్వర్యంలో నడపబడుతున్నది. సికిందరాబాదులో జరుగు ఈ సమావేశం మూడు రోజులు జరుగుతుందని, దాదాపు 200 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

బొంబాయి కార్మికనాయకుడు శ్రీ అశోక మెహతా అధ్యక్షతవహిస్తారు; ఇండియాలోని వివిధ ప్రాంతాల కార్మికనాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఇండియా-నిజాం యథారీతి ఒడంబడిక

మరొక ఆరునెలల కాలపరిమితి పొడిగింపబడే సూచనలు

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 8—

ఇండియా-హైదరాబాద్‌ల మధ్య ఇదివరలో జరిగిన యథారీతి ఒడంబడిక కాలపరిమితి నవంబర్ 30 వ తేదీతో పూర్తి అవుతుంది. కాని, ఈ ఒడంబడిక కనీసం ఇంకా ఆరు నెలలవరకు పొడిగింపబడవచ్చునని, లేదా రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల ఏర్పాట్లను మిలిటరీ ప్రభుత్వం పూర్తి చేయుపర్యంతైనా పొడిగింపబడవచ్చునని తెలుస్తున్నది.

అయితే, మొదటి ఒడంబడికలో కొన్ని మార్పులు జరగవచ్చునని, హైదరాబాద్ సైన్యాల గరిష్ఠ సంఖ్య పేర్కొనడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో ఇండియా ఏజెంట్-జనరల్ కార్యాలయాన్ని మూసివేయడాన్నిగురించి పదిహేను రోజులలో ప్రకటన జరుగుతుందట. మైసూరు, తిరువాన్కూరులలో రెసిడెన్సీలు లాగనే ఒకటవతేదీ తరువాత రద్దు చేయబడి, కొన్నిమంది ఉద్యోగులు ఒక అధికారికింద అక్కడ పనిచేయడానికి ఏర్పాటులు జరిగినట్లుగానే హైదరాబాద్‌లోకూడా ఏర్పాట్లు జరుగుతవని తెలుస్తున్నది. రెసిడెన్సీల వ్యవహారాలనే స్పెషల్ ఆఫీసర్ చూస్తూవుంటారు.

హైదరాబాద్‌లో ఇండియా ఏజెంట్-జనరల్ పదవినుంచి తనను తొలగించవలసిందిగా శ్రీ కె. ఎమ్. మున్షీ చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ అంగీకరించిందిగాని, ఆయన ఇక హైదరాబాద్‌కు తిరిగి రాడని నమ్మకంగా తెలుస్తున్నది.

యథారీతి ఒడంబడిక కాలపరిమితి పొడిగింపబడిన సందర్భంలో హైదరాబాద్ మిలిటరీ గవర్నర్, చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ స్వయంగా కేంద్ర ప్రభుత్వం సంస్థానాల శాఖవారితో సంప్రదింపులు జరుపుతారు.

ఉత్తరజిల్లాలలో మిలిటరీ గవర్నర్ పర్యటన

హైదరాబాద్ సంస్థానంలోని ఉత్తర జిల్లాలలో నాలుగు రోజులపాటు పర్యటన చేయడానికిగాను నవంబర్ 12 వ తేదీన మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి ఇక్కడనుంచి బయలుదేరుతున్నారు.

పఠానుల నిర్బంధం

నాగపూర్, నవంబర్ 8—

హైదరాబాద్‌నుంచి విమానంలో కరాచీకి వెళుతూ మొన్నను ఇక్కడకు వచ్చిన ముగ్గురు పఠానులను నాగపూర్ పోలీసులు అరెస్టుచేసి నిర్బంధంలో వుంచారు.

భాషాప్రయుక్తంగా సంస్థానం విభజనకు నిజాం రాజ్యాంగ పరిషత్తు సమ్మతి తథ్యమట

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) హైదరాబాద్, నవంబర్ 8—

హైదరాబాదు సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి, ప్రాంతీయ రాష్ట్రాలలో విభిన్నభాగాలను విలీనంచేయడానికి సంస్థానంలోని ప్రధాన రాజకీయపక్షాలన్నీ అంగీకరిస్తున్నవి. త్వరలో సమావేశం కానున్న హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు దీనికి అనుకూలంగా తీర్మానం చేయగలదని విశ్వసించవచ్చు.

హైదరాబాదులో ప్రధాన రాజకీయ పార్టీ స్టేట్ కాంగ్రెస్ కూడా ఈ విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నది. హైదరాబాదును భాషాప్రయుక్తంగా విభజించి, ఇండియన్ యూనియన్‌లో లీనం చేయడానికి తగిన ప్రణాళికను శ్రీ మాడపాటి రామచంద్రరావుగారు తయారు చేస్తున్నారని, ఆ ప్రణాళికను స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గంవారికి అందజేస్తారని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్‌లోని సోషలిస్టు గ్రూపువారుకూడా హైదరాబాదును భాషాప్రయుక్తంగా విభజించడానికి సుముఖులుగా వున్నారు. వారినాయకుడు శ్రీ బి. ఎస్. మహాదేవసింగ్ "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ "విభజనతప్పదు" అన్నారు. ఈ సందర్భంలోనే ఇండియా సోషలిస్టు పార్టీవారు చేసిన తీర్మానాన్ని పేర్కొన్నారు. హైదరాబాదు సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా మూడు భాగాలు చేసి, ప్రాంతీయ రాష్ట్రాలలో లీనం చేయాలని ఆ తీర్మానంలో వివరింపబడింది.

హైదరాబాదు షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. సుబ్బయ్యగారు మాట్లాడుతూ తమ ఫెడరేషన్ హైదరాబాదులోని 30 లక్షల హరిజనులకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని, సంస్థానం భాషాప్రయుక్తంగా విభజింపబడాలని తాము కోరడానికి నిశ్చయించుకొన్నామని తెలియజేశారు. ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఈ వారంలోనే సమావేశమై దానికి సంబంధించిన తీర్మానం చేస్తుందనికూడా ప్రకటించారు.

కనక త్వరలో సమావేశం కానున్న హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తులో పై రాజకీయపక్షాల ధోరణిబట్టి భాషాప్రయుక్తంగా సంస్థాన విభజన జరగాలనే తీర్మానం ఏకగ్రీవంగా జరుగుతుందని విశ్వసించవచ్చు.

హైదరాబాదు సంస్థానం భాషాప్రయుక్తంగా విభజింపబడినప్పుడు, ఆంధ్రరాష్ట్రంలో చేరేభాగం సంస్థానంలో ఎక్కువభాగం వుంటుంది. హైదరాబాదు సంస్థానంలోని ఎనిమిది తెలంగాణా జిల్లాలలో 80 లక్షలమంది ఆంధ్రులువున్నారు. ఇంక సంస్థాన జనాభాలో నూటికి 24 వంతులు మహారాష్ట్రంలోను, 18 వంతులు కర్నాటక ప్రాంతంలోను చేరతారు.

అయితే హైదరాబాదులో నూటికి పదివంతులుగా వున్న ఉర్దూ మాట్లాడేవారి భవితవ్యాన్ని గురించి కూడా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయిస్తుంది. ఇండియన్ యూనియన్‌లో భాషాప్రయుక్త మైనారిటీ వర్గాలవారికి కలిగింపబడే రక్షణలు వీరికికూడా వుంటవని తెలుస్తున్నది.

హైదరాబాదు ఆంధ్రా కాంగ్రెస్ తీర్మానం

హైదరాబాదు, నవంబర్ 8—

"హైదరాబాదులో రామరాజ్య స్థాపనమే హైదరాబాదు ఆంధ్రుల ఆశయం," అని హైదరాబాదు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు శ్రీ జమలాపురం కేశవరావుగారి అధ్యక్షత కింద నిన్న సాయంకాలం సమావేశమై తీర్మానం చేశారు."

మహాత్మాగాంధీ నిర్యాణానికి సంతాపం తెలియజేస్తూ, షోయబుల్లాఖాన్ మొదలగు మృతవీరులపట్ల సానుభూతి ప్రకటిస్తూ తీర్మానంకూడా చేయబడింది.

నూతన రాష్ట్రపతిగా డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకోబడినందుకు సంతోషాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

సంస్థానంలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలను ఖండిస్తూ, వీరిని అణచివేయడంలో మిలిటరీ ప్రభుత్వానికి ప్రజలు సర్వవిధాలా సహాయం చేయాలనే విజ్ఞప్తితో ఒక రాజకీయ తీర్మానం చేయడానికి కూడా కమిటీవారు సంప్రతింపులు జరుపుతున్నారు

రజ్వీ విచారణ

హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వ నిర్ణయం

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 8—

"ఇమ్‌రోజ్" పత్రికా సంపాదకుడు షోయబుల్లా హత్యాభియోగ విచారణ సందర్భంలో రజాకార్ నియంత కాశిం రజ్వీ విచారణకూడా జరపాలని హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం నిర్ణయించిందని విశ్వసనీయంగా తెలుస్తున్నది."

షోయబుల్లా హత్యాభియోగ విచారణలో అప్రూవర్ క్వదీర్ మొహిద్దీన్ ఆసిఫ్ చెప్పిన సాక్ష్యాన్నిబట్టి షోయబుల్లా హత్యలో రజ్వీకి సంబంధించిన సాక్ష్యంవగైరాలను హైదరాబాదు ప్రభుత్వం ప్రస్తుతం సేకరిస్తున్నది.

షోయబుల్లా హత్యకు సంబంధించిన ఛార్జిషీటు హైదరాబాదు అయుదవ సిటీ మేజిస్ట్రేటు దగ్గర త్వరలో దాఖలు చేయబడుతుందని, ఈ కేసులో రజ్వీ ప్రధానుడుగా వుంటాడనికూడా తెలుస్తున్నది.

గూండా నాయకుడు రజ్వీని తప్పక విచారణ చేయాలని సంస్థాన ప్రజలలో అనేకమంది ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకు తగు పరిస్థితులు నిజాంలో ప్రస్తుతం లేవట

బొంబాయి, నవంబర్ 8—

"హైదరాబాదులో ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపన జరగడానికి చాలా వ్యవధి కావాలని ఆ సంస్థానాన్నిగురించి నాకుగల పరిజ్ఞానాన్నిబట్టి చెప్పగలను. ప్రస్తుత జాతీయ విషమ పరిస్థితులు చక్కబడేవరకు హైదరాబాద్ సంస్థానాన్ని యథారీతిగా వుంచడమే ఇండియా భద్రతకు అత్యవసరం," అని హైదరాబాద్‌లో ఇండియా ఏజెంటు జనరల్ శ్రీ కె. ఎమ్. మున్షీ చెప్పారు.

హైదరాబాదు విచ్ఛిత్తి లేక విభజన జరగాలనే వాదాన్ని వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"హైదరాబాదు విభజన జరగాలని పట్టుదల చూపడంతో సంస్థానంలోని పరిస్థితులు క్షోభించగలవు. దక్షిణ భారతదేశంలో నూతన సమస్యలు ఉత్పన్నమగలవు. ప్రమాదకరమైన శక్తుల విజృంభణకు అవకాశం కలుగుతుంది. నా అభిప్రాయం ప్రకారం ప్రస్తుత జాతీయ విషమ పరిస్థితులనుండి మనం బయటపడేవరకు నిజాం సంస్థానాన్ని యథారీతిగా వుంచడం అత్యవసరం" అని కూడా అన్నారు.

బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నేటి సాయంకాలం జిన్నాహాలులో శ్రీ మున్షీ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ శ్రీ మున్షీ అభిప్రాయాన్ని తెలియజేశారు.

బొంబాయి మేయరు డాక్టర్ ఎమ్. యు. మొకాస్త్రీ హోస్, శ్రీమతి లీలావతిమున్షీ, మద్రాసు మాజీ మంత్రి డాక్టర్ సుబ్బరాయన్ ఈ విందులో పాల్గొన్నారు.

డాక్టర్ సుబ్బరాయన్ శ్రీ మున్షీ అభిప్రాయలను బలపరుస్తూ తరువాత మాట్లాడారు.

హైదరాబాదులో ఇండియా ఏజెంట్-జనరల్‌గా నియమింపబడిన తరువాత హైదరాబాదులో జరిగిన వ్యవహారాలనుగురించి ప్రథమంగా శ్రీ మున్షీ ఈ సమావేశంలో తెలియజేశారు.

అంతర్జాతీయంగా ప్రధాని నెహ్రూ, అంతరంగికంగా సర్దార్ పటేల్ ఇండియాపేరు ప్రతిష్ఠలను నానాటికి ద్విగుణీకృతం చేస్తున్నారని అంటూ "మన చరిత్రనుండి మనం కొన్ని గుణపాఠాలు నేర్చుకోవాలి. కేంద్ర ప్రభుత్వం బలహీనంగా వుండటమే మన చరిత్రలో ప్రథమంగా కనిపించే పెద్ద కళంకం అలెగ్జాండరు నాటినుంచి ఇండియా విచ్ఛిత్తికి పశ్చిమోత్తర సరిహద్దు సింహద్వారంగా వుంటున్నది. కనక మన కేంద్రాన్ని మనం పటిష్ఠంచేయాలి" అని అన్నారు. వచ్చే అయిదు సంవత్సరాలలో జాతీయ విషమ పరిస్థితులు ఏర్పడగలవని, జాతీయశ్రేయస్సు దృష్ట్యా విపర్యలకు స్వస్తి జరగాలని సర్వవిధాలా జాతీయ ప్రభుత్వాన్ని సర్వశక్తివంతం చేయడానికి పూనుకోవాలని వివరిస్తూ, హైదరాబాదు సంస్థానాన్ని విభజించాలనే నినాదాలను నిరసిస్తూ దీర్ఘకాలిక ప్రణాళికలను ప్రస్తుతానికి వాయిదా వేయాలని అంతరంగిక రాష్ట్రీయ విద్వేషాలను లేకుండా చేసుకోవాలని కూడా ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో హైదరాబాదును గురించి ఆయన ఇలా అన్నారు:—

"హైదరాబాదులో శాంతిస్థాపన, క్రమబద్ధమైన ప్రభుత్వ నిర్మాణం ఇండియా భద్రతకు అత్యవసరం. హైదరాబాదునుగురించి నాకు తెలిసినంతవరకు, ఆ సంస్థానంలో ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనకు కొంత వ్యవధి కావాలని చెప్పగలను."

ఈ సందర్భంలోనే ఇండియా శ్రేయస్సు దృష్ట్యా నిజాంసంస్థానం యథారీతిగా కనీసం అయిదు సంవత్సరాలవరకైనా వుండవలసిన అవసరాన్ని వివరిస్తూ ఇలా అన్నారు.

"హైదరాబాద్ సమస్యా పరిష్కారం చాలా సులభమని నేను అనుకోవడంలేదు. రజాకార్లందరూ ఒక్క రాత్రిలో సాధువులుగా మారిపోయారంటే నాకు నమ్మకంలేదు. నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో కమ్యూనిస్టు ప్రమాదం తుడిచిపెట్టబడిందన్నా నేను అంగీకరించను. కనకనే, హైదరాబాద్‌లో శాంతిస్థాపన, సక్రమ ప్రభుత్వ నిర్మాణం ఇండియా భద్రత దృష్ట్యా అత్యవసరం."

"విభజన మహాప్రమాదం"

"మరికొంత కాలం వరకు నిజాం సంస్థానం యథారీతిగా వుండటం అత్యవసరం, అక్కడ వున్న ఆంధ్రులు మహారాష్ట్రులు, కన్నడులు చాలా ఐకమత్యంతో వుంటున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు గనక విభజన అనే విషబీజం నాటబడితే పరిస్థితులు మొత్తంగా విషమించగలవు."

"నిజాంపై పోలీసు చర్యలనుగురించి ప్రస్తావిస్తూ, అనుకున్న దానికంటె అధికంగా పోలీసు చర్యలు దిగ్విజయంగా ముగింపు అయినవి", అన్నాడు. ఈ సందర్భంలోనే జనరల్ రాజేంద్ర సింహ్‌జీకి, మేజర్‌జనరల్ చౌధురికి, శ్రీ డి. ఎస్. బాక్లేకు అభినందనలు తెలియజేశారు.

పోలీసు చర్యలు ప్రారంభం కావడానికి ముందు హైదరాబాద్‌లో జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్ కంటె హైదరాబాద్ అత్యంత ప్రమాదకరమైనదని తాను అభిప్రాయపడుతూ వుండేవాడినని అన్నారు.

నిజాం పాలకులు తమ శక్తికొలది మొండిగా ఇండియాను ప్రతిఘటించడానికి ఏర్పాట్లు చేశారని, ఆయుధాలు కొనుగోలు చేయడానికి పారిస్‌లో బ్రోకర్ల నియామకం, గోవారేవును తీసుకోడానికి లండన్‌లో ఏజెంట్లు, తెనాలిలో ఆయుధాల సేకరణకు ప్రతినిధులను కూడా పంపించడం జరిగిందని చెప్పారు.

సర్ వాల్టర్ మాంక్టన్ నిజాం రాజ్యాంగ సలహాదారుడేగాకుండా నిజాం రాయబారి అని కూడా అంటూ, సంస్థానంలో నానా దౌర్జన్యాలు జరుగుతూ వుండగా, వరంగల్లులో గ్రామాలన్నీ నేలమట్టం చేయబడుతూ వుండగా, విదేశపత్రికా విలేఖరులకు ధనాశచూపి, సంస్థానంలో ఎంత సమైక్యత మహోత్కృష్టంగా వున్నదని ప్రచారం చేయించారని కూడా పేర్కొన్నారు.

ఈ సందర్భంలో రజాకార్ల దురంతాలు, ఇమ్‌రోజ్ పత్రికాసంపాదకుడు షోయబుల్లా హత్యను గురించికూడా ఉద్ఘాటించారు.

"హైదరాబాద్ పాలకులుగా ఆనాడు వున్నవారు చాలా తెలివిగలవారు ఇండియాతో సత్వరం సక్రమ పరిష్కారం చేసుకోడానికి తాము ఆశిస్తున్నామని లార్డ్ మౌంటుబాటెన్ అభిప్రాయపడేట్టు వ్యవహరిస్తుండేవారు—'తుంటరీమున్షీ' వారికి అడ్డువచ్చాడు. లార్డ్ మౌంట్‌బాటెన్ శక్తికొలది ప్రయత్నించి విఫలుడయ్యాడు. దానికి కారణం నిజాం పాలకులు పాకిస్థాన్ అనుచరులుగా వ్యవహరించడమే కాలవ్యవధిని చేకూర్చుకోడానికి వారు ఆ నాటకం ఆడారు" అనికూడా శ్రీ మున్షీ అన్నారు.

ఇండియాకు వ్యతిరేకంగా హైదరాబాద్‌ను శక్తివంతం చేయడానికి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి విరివిగా జరిగిన దొంగరవాణాలను గురించి వివరిస్తూ, "కొన్ని రూపాయల లాభానికి బొంబాయి, హైదరాబాద్‌లోని కొందరు హిందూ వర్తకులు ఈ దొంగరవాణాలకు పాలుపడ్డారు; ధనమే తమ ప్రాణం అనుకునే తరగతికి చెందిన కొందరు ఈ దేశంలో వున్నారు. వారికి దేశభక్తి, జాతీయ రక్షణలతో పనిలేదు బహిరంగ శత్రువుకంటె ఈ అంతరంగిక శత్రువులు చాలా ప్రమాదకరం" అన్నారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ శ్రీ మున్షీ "హైదరాబాద్ దుఃసింహుడని" పొగడుతూ మాట్లాడారు.

హైదరాబాదులో నీళ్ల సరఫరాకు ఆటంకం

పంపులు దొంగిలింపబడినవట

సికిందరాబాద్, నవంబర్ 8—

హైదరాబాద్ మునిసిపాలిటీ తాలూకు హైడ్రాలిక్ శాఖకు చెందిన 100 అడుగుల పొడవుగల నీటి సరఫరా గొట్టాలు ఎవరో ఎత్తుకొనిపోయారు దీని ఫలితంగా సెనిటెంటు భవనప్రాంతంలో మంచి నీటి సరఫరాకు ఆటంకం సంభవించింది. అధికారులు తగిన ఏర్పాట్లు వెంటనే చేశారు.

నిజామాబాద్‌లోని నిజాం సాగర్ కాలవ నౌకాయానానికి తిరిగి ఉపయోగించాలని హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించిందని నేడు అధికార ప్రకటన వెలువడింది.

పోలీసు అధికారులపై కేసులు

మహబూబ్ నగర్ జిల్లా మాజీ-పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ రసూల్, ఇద్దరు సబ్-ఇన్స్‌పెక్టర్లు నయుడు కాన్‌స్టేబుల్స్‌మీద కేసులు పెట్టాలని హైదరాబాద్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది

కమ్యూనిస్టు డిప్యూటీ సి. ఆర్. శర్మను కాల్చిన సందర్భంలో ఈ కేసు పెడుతున్నారు సెప్టెంబర్ 17 వ తేదీన శ్రీ శర్మను స్థానిక జైలునుండి తీసుకొనివచ్చి బైటికి పంపారు ఆతరువాత గుండుదెబ్బలతో ఆయన మరణించివున్నారు ఈ సందర్భంలోనే కుట్ర, హత్య నేరారోపణ విచారణ జరుగుతుంది.

పాకిస్తాన్ రేడియో అభూత కల్పనలు

హైదరాబాద్ సంస్థానంలోని పరిస్థితులను గురించి దురభిప్రాయం కలిగే విధంగా అభూత కల్పనలతో పాకిస్తాన్ రేడియో ప్రచారం చేస్తున్నదని హైదరాబాద్ సంస్థానంలోనినలుగురు ప్రముఖ ముస్లింనాయకులు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురికి ఒక లేఖ వ్రాశారు.

ఈ లేఖ వ్రాసిన వారిలో డాక్టర్ నటీక్ యూన్ జంగ్, డాక్టర్ సయ్యద్ అబ్దుల్‌లతీఫ్, మిస్టర్ అలీఖాన్, నవాబ్ లియాకత్‌జంగ్ మొదలైన ముస్లిం ప్రముఖులు వున్నారు.

తమ పేర్లను ఉపయోగించుతూ పాకిస్తాన్ రేడియో చేస్తున్న ప్రచారాన్నికూడా వీరు తమ లేఖలో ఖండించారు.

[illegible]

నవరను రేటు

మద్రాసు, నవంబర్ 8—

అమ్మకం ఎన్ను	రు. అ. పై.
నవరం చిల్లరధర	78 4-0
పాల్లా బంగారం	113 12-0
మూసా బంగారం	112. 0-0
వెండి వందతులాలు	178 8-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెసిన్ సరకు కొత్తది బజారు ధర	148-0-0	150- 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	30‥0-0	308- 0-0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల తప్పి 1 $	31-8-9	31-12-9

ఆముదం

500 పౌన్లు) బారుడ	330-0-0	332- 0-0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	107-8-9	108- 8-"

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 8—

నేటి ఓపెనింగు	31.45
నేటి క్లోజింగు	31.43

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస శుద్ధ నవమి బుధవారం నవంబర్ 10-వ తేదీ

నవమి పగలు 2-3 గంటలవరకు

శతభిషం నక్షత్రం తెల్లవా: 4.34 గంటలవరకు

వర్జ్యం: పగలు 9-42 నుంచి 11-30 గంటలవరకు

మద్రాసు రేడియో

గురువారం, నవంబర్ 11

311 మీటర్లలో ఉదయం 7-10 భక్తి రంజని (విల. గాత్రపాట). 7-30 టి. ఎస్. బాలసుబ్రహ్మణ్యన్ (గాత్రపాట) 8-30 టి. శ్రీనివాసన్ (వీణ) మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 డి. సూర్యనారాయణ (నాగస్వరం), 6-20 సి. ఎస్. బరిశ, సి. ఎస్. కల్యాణం (గాత్రపాట). 7-45 రాష్ట్ర పరిపాలన విషయాలు తెలుగులో ప్రసంగం, 8-15 వి. దొరైస్వామి అయ్యంగార్ (రాగం, తానం, పల్లవి) మృదంగం: ఎ. రామనాథన్, 9.40 ఎమ్. ఎమ్. ముత్తు (గాత్రపాట).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 గొల్లభామ (రికార్డులు).

చెన్నరాష్ట్రానికి బరోడా మిల్లుగుడ్డ

మద్రాసు, నవంబర్ 8—

బరోడాలో ఉత్పత్తి చేయబడిన 500 బేళ్ళ మిల్లుగుడ్డను బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ చెన్నరాష్ట్రానికి యిప్పుడు ప్రత్యేకించడు. నవంబర్ కోటా కింద చెన్నరాష్ట్రానికి మొత్తం 13,100 బేళ్ళ మిల్లుగుడ్డ ప్రత్యేకించబడింది.

చెన్నరాష్ట్రానికి నూలు కోటా

మద్రాసు, నవంబర్ 8—

బొంబాయి టెక్స్‌టైల్ కమిషనర్ చెన్నరాష్ట్రం వినియోగానికి 57,890 బేళ్ళ నూలును విడుదలచేశారు. గడచిన అక్టోబర్‌వరకు ఉత్పత్తి చేయబడిన నూలులో ఈ కోటా ప్రత్యేకించబడింది.

ఈ కోటాలో అప్పుడే 43.221 బేళ్ల మిల్లుల నుంచి తరలించ బడినవని, చెన్నరాష్ట్రం చేనేత పారిశ్రామికుల సహకార సంఘానికి చెందిన దుకాణాలకు ఈ కోటాలో 36 219 బేళ్ల అప్పుడే చేరినవని చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ ప్రకటించారు.

మిల్లులనుంచి నూలుకోటాలను తరలించడంలో ముందు కొంత ఆలస్యం జరిగిందని ఇకమీదట త్వరితంగా కోటాలను పంపివేయడానికి తగు చర్యలు తీసుకొన బడినవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

"ఢిల్లీ" యుద్ధనౌక

నవంబర్ 11వ తేదీని విశాఖపట్టణానికి ఆగమనం

విశాఖపట్నం, నవంబర్ 8—

"ఢిల్లీ" యుద్ధ నౌక ఈ నెల 11 వ తేదీ సాయంత్రం 6 గంటలకు విశాఖపట్నం రేవు చేరనున్నది. అక్కడ అయిదు రోజులు ఉన్న తర్వాత 16 వ తేదీన అదితిలకర్తూకు పయనం కాగలదు. ప్రతిరోజు పౌరులు నౌకనుచూడ రావడానికి తగిన ఏర్పాట్లు చేయబడుతవి నౌకను చూడడానికి పర్మిట్లు అవసరంలేదు. స్త్రీలకు ఒక రోజు ప్రత్యేకించబడుతుంది.

బాల విద్యార్థుల సందర్శన

మద్రాస్, నవంబర్ 8—

బడి పిల్లలు వేలాదిగా నేడు మద్రాస్ హార్బర్‌కు వెళ్ళి "ఢిల్లీ" యుద్ధ నౌకను చూచి వచ్చారు. బాల విద్యార్థులు అరమైలు పొడవు "క్యూ"లో వేచివుండి తమకు అవకాశం వచ్చినప్పుడు నౌకను సందర్శించారు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సంగలో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది మీ సరియైన దశ గురించియు మీకు తెలియవలెనని కోరినచో, ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరును, మీ వ్రాయు తేదీ వేళ వివరములును మీ సరియైన చిరునామాయును వెంటనే వ్రాసిపంపుడు.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణిత సూత్రములుగా మేము గుణించి, మీవు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారీగా వ్రాసి రు 1-4- అణా మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపబడుచేయబడుగును వివరములు మా ఫలితపైని పంపబడును. మేము పంపిన లోగట మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయుదుము. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఈ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P M.) KARTARPUR. (E.P)



మీ శ్వాస దుర్గంధం నివారణకు కాల్‌గేట్ డెంటల్‌క్రీమ్, లేక పౌడర్‌ను సిఫారసు చేస్తున్నాను. ప్రతి 10 మందిలో ఏడుగురికి శ్వాస దుర్గంధాన్ని ఇది తక్షణం పోగొట్టినట్లు శాస్త్రపరిశోధనలనుబట్టి రుజువైనది. ఈ దుర్గంధం నోటిలోనుంచే బయలుదేరుతుంది. కాల్‌గేట్స్ నురగ దంతాల సందులలో దూరి, దుర్గంధానికి మూలకారణమైన, కుళ్లుతున్న ఆహారం నలుసులను పారదోలుతుంది. కాబట్టి నా సలహా పాటించి "రోజుకు రెండుసార్లు కాల్‌గేట్‌తో పళ్ల తోముకోండి"

కాల్‌గేట్ పౌడర్ లేక క్రీమ్ మీ కేది నచ్చితే దానిని వాడవచ్చు

పళ్లు శుభ్రం చేయడంతోపాటు దుర్గంధం పోగొట్టుతుంది;

కాల్‌గేట్ పళ్లను తళతళలాడేలాగ చేస్తూ ఎనామెల్‌ను కాపాడుతుంది.

శ్రేష్ఠమయిన కాల్‌గేట్‌తో అంతకంటె మైన కావల్సి లేదు.

వైద్యులు దీనిని సిఫారసు చేశారు.

ఖరీదు స్వల్పం - ఫలితం అధికం.



Colgate Dentifrices are backed by a company internationally known for "Quality Products".

COLGATE CLEANS AND BEAUTIFIES THE TEETH

నేషనల్ కార్బన్ కంపెనీలో తయారైనవి

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 267
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
11-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 806607

'చైనా యుద్ధం మరి ఎనిమిదేళ్ళు'

—చాంగ్ కై-షేక్

నాన్‌కింగ్, నవంబర్ 8—

చైనీస్ కమ్యూనిస్టులతో రాజీ చేసుకొనే ప్రసక్తి లేనేలేదనీ, కమ్యూనిస్టులను పూర్తిగా రూపుమాపడంకోసం తన ప్రభుత్వం దీర్ఘకాలిక యుద్ధానికి సిద్ధపడుతున్నదనీ, ఈ అంతర్యుద్ధం ఎనిమిదేళ్లు జరగవచ్చుననీ జనరలిజ్మో చాంగ్ కై-షేక్ నేడు కోమింగ్‌టాంగ్ పార్టీ సమావేశంలో పేర్కొన్నారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ

నవంబరు 12 వ తేదీన సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 8—

నవంబరు 12 వ తేదీ ఉదయం 8-30 గంటలకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఇంట్లో (న్యూఢిల్లీలోని క్వీన్ విక్టోరియా రోడ్డులో వున్నది) కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం జరుగుతుంది. నవంబరు 13 వ తేదీనకూడా ఈ సమావేశం జరుగవచ్చు.

నూతన భారత రాజ్యాంగ విధానానికి తొలి సమ్మతి

సభ్యుల విమర్శలకు రచనా సంఘ సారథుల సమాధానం

గురువారం ప్రారంభం కానున్న క్లాజువారీ చర్చ సందర్భంలో మూడువేల సవరణల ప్రతిపాదన

ప్రధానిగాని, ఉపప్రధానిగాని, మరొకరుగాని ప్రస్తుతం భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రసక్తి తేవడం భావ్యం కాదని ఆచార్య రంగా హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 8—

నేడు నూతన భారతరాజ్యాంగం ముసాయిదాపై సాధారణ చర్చ మరికొంత కొనసాగినపిమ్మట రాజ్యాంగాన్ని క్లాజువారీగా చర్చకు తీసుకోవాలన్న డాక్టర్ అంబేడ్కార్ ప్రతిపాదనను ఆమోదించింది.

రాజ్యాంగ రచనా సంఘంపై సభ్యులుచేసిన విమర్శలకు సంఘసభ్యులౌ శ్రీ యన్. మాధవరావు సమాధాన మిచ్చారు.

నేటికి పరిషత్తు సమావేశాన్ని ముగింపుచేస్తూ, సోమవారంనాడు తిరిగి పరిషత్తు సమావేశం కాగలదని ప్రకటించి, రాజ్యాంగం ముసాయిదాకు మూడువేలకు పైగా సవరణలు ప్రతిపాదించబడినవని, గురువారం సాయంత్రంవరకు ఇంకా సవరణలను ప్రతిపాదించవచ్చునని నేటి సభకు అధ్యక్షత వహించిన (ఉపాధ్యక్షుడు) హెచ్. సి. ముఖర్జీ అన్నారు.

నేటి చర్చలో ముందు శ్రీ శంకరన్ (తిరువాన్కూర్ ప్రతినిధి) మాట్లాడుతూ కేంద్రాన్ని పటిష్టం చేయాలన్న తలంపుతో ఫెడరేషన్‌లోని భాగాలకు అధికారాలు తగ్గించబడినవని అన్నారు.

నూతనరాజ్యాంగం అమలులోనికి వచ్చినపుడు రాష్ట్రాలకంటె పూర్తిగా అభివృద్ధిపొందిన తిరువాన్కూర్ వంటి సంస్థానాలకు సాలీనా ఆదాయంలో నూటికి 45 వంతులపైగా కేంద్రానికే పోగలదని అన్నారు.

జాతీయ భాషయైన హిందీని అభ్యసించడానికి దక్షిణాదివారికి తగిన వ్యవధియివ్వాలని కూడా అన్నారు.

"కామన్‌వెల్త్‌తో సంబంధం పనికిరాదు"

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు మాట్లాడుతూ బ్రిటిష్ ఇంపీరియలిజమ్‌తోను, లేదా కామన్‌వెల్తుతోను శాశ్వత సంబంధాలు పెట్టుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు.

భౌగోళికంగా తనకుగల ప్రాధాన్యతనుబట్టి ప్రపంచ శాంతిరక్షణలో ఇండియా అతి ముఖ్యమైనపాత్రను నిర్వహించడం తథ్యమని వివరిస్తూ, ప్రపంచంలోని ఏదేశానికైనా ఇండియా దూరంగా వుండరాదని, ప్రపంచ రాజకీయాలలో ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు ఒక కూటమిగా వ్యవహరిస్తున్నప్పటికీ, నేటికి బ్రిటిష్ సామ్రాజ్యంపై అమెరికాకు ద్వేషభావం పెచ్చుపెరిగి వున్నదని కూడా అన్నారు.

కేంద్రం పటిష్టంగా వున్నప్పటికీ, అంతమాత్రంచేతనే రాష్ట్రాలు బలహీనంగా వుండరాదని తమ ప్రాంతాలలో అభివృద్ధికి తగు పన్నులు విధించుకోడానికి రాష్ట్రాలకు పరిపూర్ణాధికారం వుండాలనికూడా శ్రీ తిరుమలరావుగారు అన్నారు.

ఇండియా పాకిస్థాన్‌ల రక్షణ సన్నాహాలు ఒకదానితో మరొకటి సమ్మిళితమై వున్నవని, దేనికదే తనకు తనంతగా వ్యవహరించడం అసంభవమని ఇండియా పాకిస్థాన్‌లు రెండూ గ్రహించగలిగిన శుభదినం రాకపోదని కూడా అన్నారు.

మతంతో ఎంతమాత్రం సంబంధం లేకుండా వుండాలన్న ఆశయంతో ప్రాచీన సంస్కృతిని, సంప్రదాయాలను నాశనం కావడానికి దోహదమివ్వగల చర్యలకు పూనుకోవలదని హెచ్చరిస్తూ, మతాలనుగురించి తాను ఎక్కువగా చెప్పబోవడం లేదని, ప్రాచీనకాలంనుంచి ఇండియాకు రక్షణను చేకూర్చిన సంస్కృతినిమాత్రం వేయికండ్లతో కాపాడ్డం అతి ముఖ్యమని శ్రీ తిరుమలరావుగారు అన్నారు.

శ్రీ రాజా బహదూర్ (మత్స్య యూనియన్ ప్రతినిధి) మాట్లాడుతూ, ఫ్యూడల్ విధానాలను రద్దు చేయడానికి నూతన రాజ్యాంగం దోహదమివ్వాలని అన్నారు. సంస్థానాల యూనియన్ రాజ ప్రముఖులు రాష్ట్రాల గవర్నర్లతో సమాన ప్రతిపత్తి కలిగివుండాలన్న సూచనను విమర్శిస్తూ, ఇందుమూలంగా సంస్థానంలోనిసామాన్యప్రజలకు ఆ పదవి ఎన్నటికైనా సంక్రమించే అవకాశం పోతుందని అన్నారు. కేంద్రప్రభుత్వ మంత్రులలోను, ఫెడరేషన్‌లోని భాగాల మంత్రులలోను వారి ప్రవర్తనకు సంబంధించిన కొన్ని విషయాలు రాజ్యాంగంలో చేర్చబడాలని కూడా అన్నారు.

" స్వాతంత్ర్య వీరులను విస్మరిస్తున్నారు "

గాంధిమహాత్ముని నాయకత్వాన స్వాతంత్ర్య సమరంలో పాల్గొని అనుభవం గాసిన అసంఖ్యాకులైన వీరుల త్యాగఫలితంగానే నేడీ పరిషత్తు సమావేశమై నూతన రాజ్యాంగాన్ని గురించి చర్చించ గలుగుతున్నదని, అట్టి స్వాతంత్ర్య వీరుల ప్రసక్తి రాజ్యాంగంలో మచ్చుకేనా లేకపోవడం శోచనీయమని ఆచార్య యన్. జి. రంగా హెచ్చరించారు.

రాజ్యాంగంలో మృతవీరుల ప్రసక్తి వుండితీరాలని సూచిస్తూ, గ్రామసంఘాలయెడల డాక్టర్ అంబేడ్కార్ వెలువరించిన అభిప్రాయాన్ని ఆచార్య యన్. జి. రంగాగారు విమర్శించారు.

ఇతర దేశాల చరిత్రలను సమగ్రంగా తెలుసుకోడానికై ఆయన చూపిన శ్రద్ధలో కనీసం ఒకపాలునైనా భారత చరిత్రను తెలుసుకోడానికి డాక్టర్ అంబేడ్కర్ ప్రదర్శించినట్లయితే, గ్రామసీమలను గురించి ఆయన ఇంత తేలికగామాట్లాడి వుండేవారుకాదని వివరిస్తూ ఆచార్య రంగా ఇంకా ఇలా అన్నారు:

"ప్రజాస్వామ్యంలో తమ విధులను సక్రమంగా నిర్వహించడానికై గ్రామీణులకు తగు శిక్షణయివ్వడానికిగాను గ్రామాలను, గ్రామాల యూనియన్‌లను రాజ్యాంగం గుర్తించాలి."

"కేంద్రానికి ఎక్కువగా అధికారాలివ్వడం నాకు లేదా ఎక్కువకాలంపాటు కేంద్రప్రభుత్వ పరంచేసినపుడు దేశాన్ని ప్రజాస్వామ్య సూత్రాలలో పురోగమింపజేయడానికి మారుగా అది నిరంకుశత్వానికి దారితీయగలదు. దేశంలోని ఆర్థిక, పారిశ్రామిక పరిస్థితులనుబట్టి కేంద్రం పటిష్ఠం గావడం సహజం. అందుచేత, ముందుగానే కేంద్రాన్ని బలిష్ఠంచెయ్యాలన్న తలంపుతో వ్యవహరించడం ప్రమాదానికి దారితీయవచ్చు. నిజానికి చాలాశాఖలు కేంద్రానికి అప్పగించబడినవని నా భావం. ఇన్ని శాఖలను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడాన్ని నేను ఆమోదించలేను అయిదో లేక పది సంవత్సరాలలో ఈ శాఖలలో చాలాభాగం ఫెడరల్ శాఖలు కావడం సహజం."

భాషాప్రయుక్తరాష్ట్రాలు

రాష్ట్రాల పునర్విభజన సమస్యను గురించి ముచ్చటిస్తూ ఆచార్యరంగా ఇలా అన్నారు:-

"భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణ సమస్యను పరిశీలించడానికై రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునిచే నియమించబడిన విచారణసంఘం ఇంకా తన కృషిని పూర్తి చేయనేలేదు. కాగా, ఆ విషయాన్ని గురించి ఇప్పుడు మాట్లాడడం దోషమే. ఆయన ప్రధాని అయినప్పటికీ, ఉపప్రధాని అయినప్పటికీ, లేదా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడైనప్పటికీ ప్రస్తుతానికి ఈ విషయాన్నిగురించి మాట్లాడే అధికారం ఎవరికీ లేనే లేదు."

సంస్థానాలు, సంస్థానాల యూనియన్‌లు రాష్ట్రాలకోసం తయారుచేయబడిన రాజ్యాంగ విధానాన్నే ఆమోదించి, దానినే అమలు జరుపుకోవలసివుంటుందని హెచ్చరిస్తూ, ఈ విషయంలో సంస్థానాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి, తమ రాజ్యాంగవిధానాన్ని నిర్ణయించుకునేందుకు రాజ్యాంగ పరిషత్తులను ఏర్పాటు చేసుకునేందుకు సంస్థానాలకు మాత్రమే ఎందుకు అవకాశం యివ్వాలో తనకు అర్థం కావడంలేదని ఆచార్య రంగా అన్నారు.

ముస్లిములకుగాని, మరొకరికిగాని కౌన్సిల్స్‌లో గానీ, అసెంబ్లీలలోనైనా కౌన్సిల్స్‌లోనైనా స్థానాలను ప్రత్యేకించడం తనకు యిష్టంలేదని, ఈ పురోభివృద్ధికి ఈ విధానం ఎంతటి అవరోధకరమో చరిత్ర తెలిపిన గుణపాఠాన్ని గ్రహించవలసివుంటుందని కూడా ఆచార్య రంగా హెచ్చరించారు.

(మిగతా 6 వ పేజీలో)



ఇటీవల సేవాగ్రామంలో గాంధీజీ కుటీరాన్ని దర్శించినప్పుడు ఏయే తలంపులు ముప్పిరిగొన్నవోగాని, నిశ్చలుడని ప్రతీతి గల సర్దార్ వల్లభాయ్ పటేల్ అతి ఖిన్నుడై పోయారు

చైనీస్ కమ్యూనిస్టుసేనలచే సూచౌ రక్షణల విచ్ఛేదన

చాంగ్ కై-షేక్ కీలక నగరం

నాన్‌కింగ్ పతనం 1948 అంతానికి సంభవమట

షాంఘైలో క్షుధార్తిజ్వాలల ప్రజ్వలన

షాంఘై, నవంబర్ 8—

మహా బలిష్ఠములైన చైనీస్ కమ్యూనిస్టు సేనలు చైనా రాజధాని నాన్‌కింగ్‌కు ఉత్తరదిశను దుర్గమస్థానంగా వున్న సూచౌ నగరరక్షణలను భేదించి, ఆ నగరంపై మూడు దిక్కులనుంచి ముట్టడి జరపడానికి విజృంభిస్తున్నవని, నేటిరాత్రి షాంఘైనుంచి చేరిన వార్తలు తెలుపుతున్నవి.

నాన్‌కింగ్‌పతనం సంవత్సరాంతంనాటికి సంభవించగలదని అభిజ్ఞ విదేశపరిశీలకులు తెలుపుతున్నారు.

షాంఘైలో నూరేళ్లగా లేని ఆర్థికదుస్థితి ఏర్పడింది. ఆహారధాన్యాలకోసం ప్రజలు సాగిస్తున్న అల్లరులనుఅణచడానికి పోలీస్ కవచ శకటదళాలు రప్పించబడ్డాయి.

మహాసముద్రంవచ్చి మీద పడ్డట్లు అసంఖ్యాక సేనావాహినులతో విరుచుకపడి ముట్టడులు జరిపే తంత్రాన్ని అనుసరించి 72 గంటలపాటు బ్రహ్మాండమైన ముట్టడులు సాగించిన పిమ్మట కమ్యూనిస్టు సేనలు హాయుచౌకు ఉత్తరంగా 60 మైళ్ళ దూరంలోని లిన్‌చెంగ్‌పై విరుచుకుపడ్డవి. దీనితో ప్రభుత్వ సేనల రక్షణలు ఒక్క దెబ్బను కదలిపోయినవి. వెంటనే కమ్యూనిస్టుబలాలు నగరం ఉభయపార్శ్వాలను చొరబడి, విరంగి ప్రేయడానికి చేరుకున్నవి.

జనరల్ లియు షౌ-చెంగ్ నాయకత్వంలో పశ్చిమ దిశనుంచి పురోగమిస్తున్న కమ్యూనిస్టు దళాలు హాయుచౌకు 40 మైళ్ళ దూరంలోని టాంగ్‌షాన్‌ను ముట్టడిస్తున్నవి.

హాంకౌ, నాన్‌కింగ్‌లలోని విమానాల తోడ్పాటుతో కమ్యూనిస్టులను ప్రతిఘటిస్తున్న చాంగ్-కై-షేక్ సేనలు హాయుచౌ, నాన్‌కింగులకు మధ్యనున్న పెంగ్‌పూ వైపుగా వెనుకగ్గుతున్నవని ప్రభుత్వ వర్గాలవారు నేడు తెలియజేస్తున్నారు.

కమ్యూనిస్టుబలాల తక్షణ ప్రధాన లక్ష్యం పెంగ్‌పూ యే కావచ్చునని తోస్తున్నది.

నాన్‌కింగ్ ఈ సంవత్సరాంతంలోగా కమ్యూనిస్టులకు వశపడక తప్పదని అభిజ్ఞ విదేశ పరిశీలకులు తలపోస్తున్నారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 170 మైళ్ళదూరం పొడుగున వున్న రైలుమార్గంలోని పెంగ్‌పూ దగ్గరగాని, హాయుచౌ దగ్గరగాని ప్రభుత్వసేనలు కమ్యూనిస్టులను ప్రతిఘటించడం కష్టమని, ప్రభుత్వ సైనికుల ధైర్యోత్సాహాలు పూర్తిగా సన్నగిల్లినవని నాన్‌కింగ్‌లోని విదేశ పరిశీలకులు భావిస్తున్నారు.

నాన్‌కింగ్ పతనం తప్పదని ఎప్పుడైతే రూఢి అవుతుందో అప్పుడు కోమింగ్‌టాంగ్ పార్టీలోని కొన్నివర్గాలు కమ్యూనిస్టులతో కలిసి మిశ్రమప్రభుత్వ స్థాపనకు ఒక విశిష్ట ప్రయత్నం చెయ్యవచ్చునని కొంతమంది పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

పీపింగ్‌ను అరక్షితనగరంగా ప్రకటించేటట్లు చెయ్యడానికి నేషనల్ డెమొక్రాటిక్‌పార్టీ ప్రముఖుడు నయాంగ్ చియూసీ యత్నిస్తున్నారు.

షాంఘై కల్లోలం

క్షుధార్తులైన చైనీస్ ప్రజలు షాంఘై నగరంలోని బియ్యపు దుకాణాలపై దాడి జరపడంతో పోలీసులు అల్లరులను అణచివెయ్యడానికి కవచ శకటాలలో చర్యలు జరిపారు.

అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

నిత్యజీవితావసర వస్తువులతో బాటుగా ధరలు నిన్నటి నుంచి రెట్టింపు పెరిగాయి.

ఒక ప్రక్క నగరానికి పదిమైళ్ళ దూరంలో రైతుల దగ్గర ధాన్యం పుష్కలంగా వున్నప్పటికీ గోల్డు యువాన్ కరెన్సీ రేటు పెరుగుదల వల్లంగా ఆ ధాన్యాన్ని అమ్మడానికి వారు నిరాకరించడంవల్ల ఇంత షాంఘై ప్రజలు తీవ్రార్తితో అలమటిస్తున్నారు.

మితిమీరి పోతున్న ఈ ఆర్థిక దుస్థితిని తొలగించడానికి, కరెన్సీ మారకపు రేటును సవరణ చెయ్యడానికి ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ సవరణరేటు ప్రకారం ఆగస్టులో నిషేధించబడిన బంగారం, వెండి బులియన్, విదేశ మారకం తిరిగి యథాప్రకారం అమలుకువస్తుంది.

ఈ పర్యాయ ఆగస్టులో కరెన్సీ సంస్కరణలు అమలు జరిగిన తర్వాత అనుసరిస్తున్న ఆర్థిక విధానం ఈ సవరణతో తారుమారు కాగలదని అనేకులు విశ్వసిస్తున్నారు.

ఈ ఆర్థికవిధానం వైఫల్యమే క్రిందటివారంలో ప్రధాని డాక్టర్ వాంగ్ వెన్ హావో రాజీనామా యిచ్చారు.

విలాసవస్తువులు, అనవసర వస్తువుల దిగుమతికాకుండా కంట్రోల్‌చేస్తూ విదేశ మారకంపై నిషేధాలు తొలగించబడగలవని పెక్కుమంది తలపోస్తున్నారు.

(మిగతా 6 వ పేజీలో)

కామన్‌వెల్త్ పటిష్ఠత

ప్రస్తుతం ప్రదర్శితమౌతున్న పరస్పర సహన, సహకారాలను గురించి బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రశంస

ఇట్టి సౌహార్ద్రం ప్రపంచంలో నెలకొన్ననాడు సుస్థిర శాంతి తథ్యమని ఉద్ఘాటన

లండన్, నవంబర్ 10—

బ్రిటిష్ ప్రధాని మిస్టర్ క్లెమెంట్ అట్లీ నిన్నరాత్రి లండన్, గిల్డ్ హాల్‌లో విందు జరిగిన సందర్భంలో ఉపన్యసిస్తూ, "కామన్‌వెల్త్ అంటే తమ అందరకు ఉపద్రవం తెచ్చిపెట్టగల శత్రుభయంతో ఆత్మరక్షణోద్దేశంతోనో, నిరంకుశ పరిపాలనక్రింద తాము అనుభవిస్తున్న దాస్యంనుంచి విముక్తినందే ఉద్దేశంతోనో ఒకచోట చేరిన ఉపగ్రహరాజ్యాల కూటం కాదు. ఇది ఒక సర్వస్వతంత్ర రాజ్యాల సమ్మేళనం. ఈ కామన్‌వెల్త్ రాజ్యాల ప్రజలు ప్రదర్శిస్తున్న పరస్పర స్నేహ సహకార సమన్వయ భావాలను ప్రపంచ ప్రజలందరికీ మనం వ్యాపింపజేయగలిగిననాడు శాశ్వతశాంతికి గట్టి పునాదులను వేసినట్టే కాగలదు" అని ఉద్ఘాటించారు.

లండన్ లార్డ్ మేయర్ ఏటేటా గిల్డుహాల్‌లో విందుచేయడం, ఆ విందులో బ్రిటిష్ ప్రధాని దేశీయ సమస్యలను, విదేశాంగ వ్యవహారాలను సమీక్షిస్తూ ప్రసంగించడం ఆచారం. ఈ సందర్భంగా నిన్నరాత్రి లండన్ లార్డ్ మేయర్ చేసిన విందుకు హాజరై ఉపన్యసిస్తూ ప్రధాని మిస్టర్ అట్లీ ప్రత్యేకంగా ఏ డొమినియన్‌ను గురించి పేర్కొనకుండా ఇంకా యిలా అన్నారు:

"కామన్‌వెల్త్‌లోను, బ్రిటిష్ సామ్రాజ్యంలోను కూడా నేడు శరవేగంతో వస్తున్న రాజ్యాంగ పరిణామాలకు అనుగుణంగా వివిధ సభ్య రాజ్యాలు మార్పు చెందుతున్న తమ విధానాలను సంబంధ బాంధవ్యాలను పరస్పరం సమన్వయించుకోవడానికి ప్రస్తుతం కృషి సాగిస్తున్నవి.

"కామన్‌వెల్తు ఈ విధంగా దినదిన ప్రవర్ధమానమౌతున్న ఫలితంగా సభ్య రాజ్యాలు తమ విధానాలను, పరస్పర సంబంధ బాంధవ్యాలను సమన్వయించుకోవలసిన సందర్భంలో ఒక్కొక్కసారి క్లిష్ట సమస్యలు ఉత్పన్నమౌతున్న మాట నిజమే. అయితే, కామన్‌వెల్త్ పటిష్ఠతతో అప్రతిహతంగా అభ్యుదయం పొందుతున్నప్పుడు ఇట్టి సమస్యలు ఉత్పన్నం కావడం సహజమేకూడా.

"ఇటీవల ఇక్కడ జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి ఆసియాఖండానికి చెందిన మూడు మహత్తరరాజ్యాల ప్రధానులు కూడా హాజరైనారు. పదకొండు పాతడొమినియన్ల ప్రధానులను, బ్రిటిష్ ప్రధానినైన నన్ను సరిసమానమైన హోదాలో కలుసుకుని సంప్రతింపులు, చర్చలు జరిపారు.

"కామన్‌వెల్త్‌రాజ్యాల లక్ష్యాల ఏకత్వాన్ని, వాటి సంఘీభావబలాన్ని ఈ సమావేశమే స్పష్టంగా నిరూపిస్తున్నది. కామన్‌వెల్త్‌లోని ప్రతిదేశం [illegible] సహాయభూతంగా వుండేవిధంగా పరస్పర సమన్వయంతో నడుపుకోవాలన్నదే కామన్‌వెల్త్ ప్రధానుల ముఖ్య ఆశయం.

"ఇట్టి సమావేశాలలో మనం చక్కని మాటలతో కూర్చిన తీర్మానాలను ఆమోదించడంతో కాలక్షేపం చెయ్యాలని చూడం. కల్ల కపటం, దాపరికం అనేవిలేకుండా ఏకకుటుంబ సభ్యులవలె వివిధ సమస్యలపై ఒకరి అభిప్రాయాలను ఒకరికి తేటతెల్లం చేసుకోవాలన్నదే ఈ సమావేశం జరపడంలో మా ప్రధానోద్దేశం.

"సమగ్రమైన పరస్పర సహకారాన్ని సంతరించుకోవడానికి ఇదే సరియైన మార్గం. నేడు ప్రపంచమంతటా కూడా ఇట్టి పరస్పర సహకార భావమే వెల్లివిరిస్తే ఎంత బాగుండును!

"నేడు కామన్‌వెల్త్‌రాజ్యాల ప్రజలమధ్య చాయనున్న ఈ పరస్పర సహనసహకార భావాలనే ప్రపంచ ప్రజలందరకు కూడా మనం వ్యాపింపచేయగలిగిననాడు శాశ్వత శాంతికి గట్టి పునాదులను వేసినట్టేకాగలదు.

"కామన్‌వెల్త్ సర్వస్వతంత్ర రాజ్యాల సమాఖ్య. దీనిలో అనేకవిధములైన జాతులకు, మతాలకు చెందిన ప్రజలున్నారు. అయినప్పటికీ పరస్పర సానుభూతి సహకారాల విషయంలో, ప్రజాస్వామిక సూత్రాలలో గాఢ విశ్వాసం విషయంలో వీరందరుకూడా ఏకత్వాన్ని ప్రదర్శిస్తున్నారు.

"ప్రతి దేశానికి దాని సొంతసమస్యలు ప్రత్యేకమైన సమస్యలు [illegible] క్లిష్టపరిస్థితులు వుండడం సహజం.

"అయినప్పటికీ, ఈ కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధులు అప్పుడప్పుడు ప్రధానులను కలుసుకొని తమ దేశాలకు సమష్టిగా సంబంధించిన సమస్య [illegible] నిమిత్తం శ్రమ అనక వేలాదిమైళ్లు ప్రయాణం చేసివచ్చి ఇటీవల ఇక్కడ సమావేశమైనారంటే అది వారి లక్ష్యంలో ఏకత్వానికి, పరస్పర సహకారం విషయంలో అకుంఠిత దీక్షకు ప్రబల నిదర్శనం."

కామన్‌వెల్త్ వ్యవహారంలో ఇట్టి మహత్తర పరిణామాలు రావడం తన జీవితకాలంలో చూడగలిగినందుకు ఆశ్చర్యం ప్రకటిస్తూ మిస్టర్ అట్లీ ఇలా అన్నారు:

"కాలనీలనుగురించి, బ్రిటన్ పరిపాలనక్రింద వుండే ఇతర దేశాలనుగురించి వెనకమనం చర్చలు జరుపుతూ వచ్చిన రోజులు నాకిప్పటికి జ్ఞాపకం వస్తున్నవి. మనం అప్పుడు మన సామ్రాజ్యాన్ని గురించి గొప్పగా చెప్పుకుంటూ వుండేవారము. నిజానికి ఆ రోజులలో సామ్రాజ్యం అని వాడితే, అప్పుడు బ్రిటనే సర్వాధిపత్యం నెరపే ప్రజల తన రాజ్యంగా వుండేదిగనక, అవతల ఒక్క ఇండియా విషయంలోనేకాక, తక్కిన బ్రిటిష్ సామ్రాజ్యానికంతకు వర్తించేది.

"అప్పటినుంచి మన డొమినియన్లు క్రమంగా అభివృద్ధిచెందనారంభించాయి. కడకు వెస్ట్‌మినిస్టర్ చట్టంద్వారా డొమినియన్లు అన్నింటికీ సమాన ప్రతిపత్తిని ప్రసాదించాము."

పొరుగురాజ్యాలతో మైత్రికి కృషి

ఉపన్యాస ప్రారంభంలో మిస్టర్ అట్లీ ఇలా అన్నారు:

"సంఘర్షణలు ప్రబలడానికి దోహదం చేసేవారు ప్రపంచంలో కొందరు వున్నందున బ్రిటన్ ఆత్మరక్షణ విధానాలను సమగ్రతరం చేసుకోవలసి వచ్చింది. పైగా, ప్రపంచమంతటా సుస్థిర శాంతిని స్థాపించి, రక్షించగల స్తోమతగాని, అధికారంగాని మిత్రరాజ్యసమితికి ఇంకా సిద్ధించలేదుకూడా.

"అట్లాంటిక్ రాజ్యాలన్నీ కలిసి ఒక మిత్రత్వ సంధిని చేసుకోవాలని అమెరికా ప్రభుత్వం చేసిన సూచనను బ్రిటన్, ఫ్రాన్స్ [illegible] తక్కిన రాజ్యాలు, కెనడాకూడా ఆమోదించాయి. అయితే [illegible] వ్యవహారాల విషయంలో [illegible] ఆసక్తిని ప్రదర్శిస్తున్నప్పటికీ, దానికి కామన్‌వెల్త్ రాజ్యాలతోను, సామ్రాజ్యంలోని తక్కిన దేశాలతోను అంతకంటె ఎక్కువ సన్నిహితమైన సంబంధ బాంధవ్యాలు కలవనడానికెట్టి సందేహం లేదు."

భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణం

నవంబరు ఆఖరుకు విచారణసంఘం నివేదిక

19, 20 తేదీలలో ఢిల్లీలో సభ్యుల సమాలోచన

బొంబాయి, నవంబర్ 10—

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం విషయమై ఇంతవరకు తాను సేకరించిన సాక్ష్యంపై నివేదికను తయారుచేసే ముందుగా నవంబరు 19, 20 తేదీలలో న్యూఢిల్లీలో భాషాప్రయుక్త రాష్ట్ర విచారణ సంఘం ఒక సమావేశాన్ని జరపగలదని, ఈ సమావేశంలో అసోసియేట్ సభ్యులందరు పాల్గొనగలరని తెలుస్తున్నది.

ఈ నెలాఖరులోగా తన నివేదికను ఈసంఘం తయారు చేయగలదని కూడా తెలుస్తున్నది.

నిన్నటితో తొమ్మిదిరోజులనుంచి బొంబాయిలో ఈ సంఘం జరుపుతున్న విచారణ పూర్తిఅయింది.

వివిధ వర్గాలకు, సంస్థలకు చెందిన దాదాపు వెయ్యిమంది సభ్యులను ఈ విచారణ సంఘం విచారించింది.

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ సమస్యను గురించి అంతిమ నిర్ణయానికి వచ్చేలోగా ఆ ప్రతిపాదన అందరికి ఆమోదకరం కాదో అవునో తెలుసుకోడానికి అన్ని వర్గాల ప్రతినిధులతోను ఒక సమావేశం జరగడం సముచితమని నేడు వాఙ్మూలమిచ్చిన సర్ రుస్తుమ్ మసానీ అన్నారు.

శ్రీమతి తారా పండిట్

గౌతమ సైగల్‌తో డిశెంబర్‌లో వివాహం

అలహాబాదు, నవంబర్ 8—

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ కుమార్తె శ్రీమతి తారా పండిట్‌కు, శ్రీ గౌతమ సైగల్‌కు డిశెంబర్ మాసంలో ఇక్కడ వివాహం జరుగనున్నది. ఈ వివాహానికి ఇండియాలోని ప్రముఖ నాయకులు, విదేశాల రాయబారులు, మంత్రులు, విద్యావేత్తలు మొదలైన అనేకమంది రావచ్చు.

రాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెస్ సభ్యుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 8—

రాజ్యాంగ పరిషత్తులోని కాంగ్రెస్ సభ్యుల సమావేశం నవంబర్ 12 వ తేదీన సాయంత్రం 5 గంటలకు రాజ్యాంగ పరిషత్తు భవనంలో జరుగుతుంది.

ఉదయపూరు, నవంబర్ 8—

మహారాణా పాఠశాల విద్యార్థులు గత నాలుగు రోజులనుంచి సమ్మె చేస్తున్నారు. తమ కాగితాలు, కిరసనాయిలు సరిగా సరఫరా కావడంలేదని వీరు సమ్మెచేస్తున్నారు. వీరికి సానుభూతిగా ఉదయపూర్‌లోని ఇతర పాఠశాలల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

కళ్ళకు కట్టినట్లు గా మీ రూత, భవిష్యత్తులను తెలియజెప్పుటకు 16 వంటల పరిణతమైన అనుభవముగల జ్యోతిష్కుడు మీకు సమయం నిచ్చుటకై నేటికి మరల సంసిద్ధుడైనాడు.
తేది, సమయము (తెలిసినచో) పంపుడు.
2 ప్రశ్నలు రు 3/-
1 సం॥ ఫలితములు (వివరముగా) రు. 4/-
ఖర్చునరచుకొనండి: ఇప్పుడే వ్రాయండి:
KRISHNAM RAJ,
Astrological Consultant,
31, Sowrashtranagar, MADRAS-24.

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

ఈ క్రింది పనుల సందర్భంలో వంపే సీల్డ్ టెండర్లను 17-11-1948 వ మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనర్ స్వీకరిస్తారు: (1) అనేక సైజుల సి. ఐ. మెటల్ను పల్లవరంలోని కార్పొరేషన్ క్వారీనుంచి నగరంలో రోడ్డువనులు జరుగుతున్న భాగాలకు బండ్లలో తీసుకువెళ్లడం, మరియు (2) రోడ్ల మరమ్మతు పనులకు లాటరైట్స్, రెడ్హిల్స్ గ్రేవెల్ సరఫరా, (3) కాపిటల్ రోడ్ వర్క్సు నిమిత్తం అనేక సైజులలో సి. ఐ. మెటల్ సరఫరా, (4) కాపిటల్ రోడ్ వర్క్సుకు గ్రేవెల్ సరఫరా, (5) స్వరటాంక్ రోడ్డులోని సెంట్రల్ అస్ఫాల్ట్ ప్లాంట్కు 1/2", 3/4" సి. ఐ. మెటల్ సరఫరా. కాంట్రాక్టు కాలపరిమితి 31-3-1949 వరకు వుంటుంది. 1, 2 అంశాల విషయంలో ప్రతి టెండరుకి వేర్వేరుగా టెండర్లు పంపాలి. ప్రతి కాంట్రాక్టరు టెండర్ ఫారాలను అందుకు అవసరమైన స్పెసిఫికేషన్లతో అగ్రిమెంటు వగయిరాలతో సెట్టు ఒకటికి రు. 3/- చొప్పున మద్రాసు కార్పొరేషన్ ఇంజనీర్ కార్యాలయంలో చెల్లించి పొందవచ్చును. ప్రతి అంశం విషయంలోను చెల్లించవలసిన టెండర్ డిపోజిట్లు ఈ క్రింద సూచింపబడినది:

	టెండర్ డిపోజిట్లు మొత్తం
నం. 1 అంశం ప్రతి టెండర్	రు. 300
నం. 2 అంశం ప్రతి టెండర్	400
నం. 3 అంశం నగరం మొత్తానికి	4,000
నం 4 అంశం నగరం మొత్తానికి	300
నం. 5 అంశం నగరం మొత్తానికి	1,400

ప్రతి అంశం ఎదుటను సూచించిన సొమ్మును టెండర్ డిపోజిట్లుగా రెవిన్యూ డిపార్టుమెంటులో చెల్లించాలి. వారిచ్చిన రశీదును ప్రతి టెండర్తోను చేర్చి పంపాలి.

రిప్పన్ బిల్డింగ్స్, 6-11-1948. సి. నరసింహన్, కమిషనర్.

నైరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు సహజ నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంతమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5.
గమనింపు:— ఇది మొదటను కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.
GUPTHA LABORATORIES (F)
4, Commercial Bldgs.
Netaji Subhas Road, Calcutta.

బెర్లిన్ సమస్య

పరిష్కారానికి ట్రిగ్వేలీ కొత్త ప్రతిపాదన

ప్రతిష్టంభనను తొలగించడానికి స్వయంగా ప్రయత్నం

పారిస్, నవంబర్ 9—

బెర్లిన్ కరెన్సీ సమస్యను పరిష్కరించి, తూర్పు పాశ్చాత్య రాజ్యాల మధ్య ప్రతిష్టంభనను తొలగించడానికై మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీ స్వయంగా ఒక ప్లాను తయారు చేసి తుదిప్రయత్నం చేయగలడని నేడిక్కడ తెలుస్తున్నది.

ప్లానును ముందుగానే మిత్రరాజ్యసమితి నిపుణులు వివరంగా తయారుచేసి జర్మనీలోని తూర్పు, పశ్చిమ రాజ్యాల అధికారులకు పంపగలరు వారు దాని నామోదించినట్లయితే, బెర్లిన్ బ్లాకేడ్ను తొలగించడం, ఈ ప్లానును అమలు జరపడం ఒకే సారి జరగగలవు.

బెర్లిన్ సమస్యా పరిష్కారానికి ముఖ్యంగా ఆటంక పడుతున్నట్టిది, పాశ్చాత్య రాజ్యాల కరెన్సీ ఉపసంహారం గురించి సంభాషణలు జరగడానికి బెర్లిన్ బ్లాకేడ్ను తొలగించడానికి మధ్య వుండగల వ్యవధి. ఈ పేచీని ట్రిగ్వేలీ ప్రతిభాపూర్వక ప్రతిపాదన తొలగించగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

బెర్లిన్ సమస్యపై తను సంభాషణలు జరపడం లేదని ట్రిగ్వేలీ చెప్పి, "కరెన్సీ పరిస్థితిని పరిశీలిస్తున్నాను" అని అన్నాడు.

అమెరికా వ్యతిరేక చర్యల సంఘం

ఈఏడాదికి కార్యక్రమం నిలిపివేత

వాషింగ్టన్, నవంబర్ 9—

అమెరికా వ్యతిరేక చర్యల సంఘం ఈ సంవత్సరానికి తన చర్యలను నిలిపివేసింది.

యాటంబాంబు రహస్యాలను అపహరించిన గూఢచారుల కేసు దర్యాప్తు, హాలీవుడ్లో కమ్యూనిస్టు సంచలనం ఈరెండు ఆగిపోయాయి.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1948 నవంబర్ 11, గురువారం

భారత రాజ్యాంగం

నూతన భారత రాజ్యాంగ విధానంపై తొలిచర్చ ముగిసింది; అది తొలి ఆమోదం బడసింది.

ఇక ప్రతి సూత్రంపై చర్చ ప్రారంభం కావాలి; ప్రతినియమం ఆమోదం పొందాలి.

తొలిఘట్టంకంటె ఈ మలిఘట్టమే దీర్ఘమైనది కాగలదు; ఇదే క్లిష్టమైనది కాగలదు కూడా.

ఈ ద్వితీయఘట్టం సందర్భంలో ఇప్పటికి ప్రతిపాదించబడిన సవరణల సంఖ్య — మూడువేలు. గురువారం సాయంత్రం వరకు కొత్త సవరణలకు గడువు కలదు. ఈ గడువులోపల సవరణల సంఖ్య మరింత పెరగవచ్చు.

మన భావి ఆర్థిక, సాంఘిక, రాజకీయ, వ్యావసాయక, పారిశ్రామిక వ్యవస్థల స్వరూప స్వభావాలను— ఒక్కమాటలో, మన జాతీయ జీవిత స్వరూప స్వభావాలను— నిర్ణయించనున్నది ఈ రాజ్యాంగ విధానమే. అందువల్ల నిర్దిష్టంకాకపూర్వం నేని రూపం నిర్దుష్టం కావాలనే పట్టుదల ఇంతగా ప్రదర్శితం కావడం సంతసించదగిన విషయమే.

కాని, ఏ సవరణలను ప్రతిపాదించినా, ఎన్ని సవరణలను ప్రతిపాదించినా, కొన్ని ప్రధాన సూత్రాలను విస్మరిస్తే, కాలయాపన, వృథాశ్రమ, అకారణోద్రేకాలు తప్పవు.

మానవునికి, అతని ప్రపంచానికి సంబంధించిన అన్నింటిలోవలె రాజ్యాంగ విధానంలో సంపూర్ణత ("పర్ఫెక్షన్") అసంభవం. అందు నిమిత్తం ప్రయత్నిస్తే, ఆశాభంగం తప్పదు. పైగా, నేడున్న పరిస్థితులు రేపు లేకపోవచ్చు. నేటి పరిస్థితులు రేపు మార్పు చెందినంతనే— నేడు విశిష్టమైనదిగా తోచినదే, రేపు తద్భిన్నమైనదిగా పరిణమించవచ్చు. అందువల్ల, సంపూర్ణతకేమి, సర్వజ్ఞతకేమి యత్నించక, కాలానుగుణంగా పరిణతి చెందగల రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించుకొనడం ముఖ్యం.

ఈ సందర్భంలో ముఖ్యంగా గమనించ వలసిన మరొక విషయం కూడా కలదు. మన విధానాలు మారవచ్చు; మన సాధనాలు మారవచ్చు. కాని, మన లక్ష్యంలో, మన గమ్యంలో మార్పు రానవసరం లేదు. న్యాయం, ధర్మం, శాంతి, సుభిక్షం మొదలైనవి అన్ని కాలాలకు వర్తించే లక్ష్యాలు. సమాన స్వాతంత్ర్యాలిచ్చి, సమానావకాశాలు కల్పించి, ప్రతి పౌరుడు తన శక్తిసామర్థ్యాలకు తగినట్టు వికాసం చెందగల పరిస్థితులను కల్పించడం— ఇదికూడా అన్ని కాలాలకు వర్తించే లక్ష్యమే. అందువల్ల ఇట్టి లక్ష్యాల నిర్ణయంపై, అంతకంతకు అధికంగా వీటి సాధనకు తగు పరిస్థితులపై దృష్టిని కేంద్రీకరించడం ముఖ్యమే.

వివరాలను గురించి పట్టుదలలకు పోయి, ఈ పట్టుదలలను క్రోధావేశాలుగా పెరగనిస్తే, లక్ష్యాలకే ముప్పు తప్పదు.

ఈ హెచ్చరికనే మొన్న నూ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ, రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు చేయడం ముదావహం.

ప్రధాన విషయాలకు ప్రాధాన్యమివ్వవలసిందిగా ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

తాత్కాలికోద్రేకాలకు తావివ్వక, శాంత గాంభీర్యాదార్యాలతో సమస్యలను పరిశీలించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశాడు.

తన తనయులపట్లనే కాక, మానవాళిపట్లకూడా నిర్వర్తించవలసిన విధులు ఇండియాకు కలవని ఆయన ఉద్బోధించాడు.

భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యుల దృష్టిని ఈ మహోన్నత శిఖరాలపైకి మళ్లించినందుకు పండిట్ నెహ్రూ అభినందనీయుడు.

నహాస్ పాషాపై హత్యాయత్నం

ఈజిప్ట్ మాజీ ప్రధాని

కెయిరో, నవంబర్ 9—

మాజీ ఈజిప్షియన్ ప్రధాని, వాఫ్డ్పార్టీ నాయకుడు ముస్తాఫా నహాస్పాషాను హత్య చెయ్యడానికి నిన్నరాత్రి కెయిరోలో అతడి యింటివద్ద ప్రయత్నం జరిగిందిగాని, అది ఫలించలేదు.

నహాస్ పాషా తన మోటారుకారు దిగుతూ వుండగా హత్య చెయ్యడానికి వచ్చినవాడు స్టెన్ తుపాకిని కాల్చలేదు. కాని, ఇంతలో రెండు గ్రెనేడ్లను విసిరి పారిపోయాడు.

నహాస్పాషాకు అవి తగులలేదనీ, అక్కడ గల నలుగురికి గాయాలు తగిలాయనీ తెలుస్తున్నది.

నహాస్పాషాపై ఇది ఆరవహత్యా ప్రయత్నం.

నైరుతి ఆఫ్రికాను కబళించడానికి దక్షిణాఫ్రికా ఎత్తు

దానిని ధర్మకర్తృత్వం కింద పెట్టరాదని అభ్యంతరం

చర్చలు పూర్తి కాకుండా వాయిదా

పారిస్, నవంబర్ 9—

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంవారు నేడు నైరుతి ఆఫ్రికా భవిష్యం గురించి చర్చ జరుపుతూ, దానిని మిత్రరాజ్యసమితి అధికారం క్రింద వుంచడానికి దక్షిణాఫ్రికన్ ప్రతినిధి వర్గ నాయకుడు ఎరిక్లో విరాకరించగా, చర్చను ఆకస్మాత్తుగా వాయిదా వేశారు.

నైరుతి ఆఫ్రికా భవిష్యం గురించి తమ అభిప్రాయం చెప్పడానికి వ్యవధి కావాలని ఇరాక్ ప్రతినిధి ఖలీదీ అన్నాడు.

ఇండియన్ ప్రతినిధి వర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అతడిని బలపరుస్తూ ఇలా అన్నది.

"ఎరిక్లో చాలా వివాదగ్రస్త అంశాలను లేవదీశాడు. అందుచేత, వాటిని గురించి యోచించడానికి వ్యవధి కావాలని చాలామంది కోరుతున్నారు"

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంకింద పెట్టడానికి న్యాయమైన కారణం లేదనలేదని ఎరిక్లో అనగా, చైనీస్ ప్రతినిధి లిన్షీ యిలా సమాధానమిచ్చాడు:

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రింద పెట్టడం దక్షిణాఫ్రికా విధి అనేది స్పష్టంగా తెలుస్తున్నది. జనరల్ అసెంబ్లీలో మెజారిటీ అభిప్రాయానికి దక్షిణాఫ్రికా కట్టుబడనంటే తప్పు దానివాదనలో న్యాయంలేదు

"నైరుతి ఆఫ్రికాను పూర్తిగా కలిపివేసుకోడానికే దక్షిణాఫ్రికా చర్యలు తీసుకుంటున్నదని విని ఆశ్చర్యపడుతున్నాము.

"నైరుతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికాకు సర్వాధికారం మాండేటుక్రింద ఎన్నడూ లేదు.

"దక్షిణాఫ్రికా సరసనే అదివున్నదనీ, అందుచేత దానిని దక్షిణాఫ్రికాలో కలిపి వెయ్యాలనీ వాదిస్తే అది మిక్కిలి ప్రమాదకరమైన వాదన కాగలదు."

చైనీస్ ప్రతినిధికి సరియైన సమాధానం చెప్పగలనని ఎరిక్లో అన్నాడు.

దక్షిణాఫ్రికాతో కలపడానికి ఉభయరాజ్యాలకు సమాధానం ఇదివరకే పొసగిందనీ, దక్షిణాఫ్రికా పార్లమెంటులో, సెనేటులో నైరుతి ఆఫ్రికాకు ప్రాతినిధ్యాన్ని యివ్వగలమనీ ఎరిక్లో చెప్పిన పిమ్మట, ఇండియా, ఇరాక్ల కోరికపై చర్చలు వాయిదా వెయ్యబడ్డాయి

తూర్పు జర్మనీలో ఇతర రాజ్యాల పెట్టుబడి

రష్యా స్వాధీనం చేసుకొన్నదట

బెర్లిన్, నవంబర్ 9—

తూర్పు జర్మనీలోని ఒకప్పటి పాశ్చాత్య రాజ్యాల పౌరులు, తటస్థ రాజ్యాలపౌరులు నడుపుతున్న కంపెనీలను రష్యనులు జాతీయం చెయ్యడమో, లేక కంపెనీల యాజమాన్యాన్ని తామే వహించడమో జరిగిందని, ఈ కంపెనీల పెట్టుబడి రెండుకోట్ల పౌనులకుపైబడి వుందని ఇక్కడ నేడు వెలువడిన వార్తలు తెలుపుతున్నవి.

గాంధీ హత్య: జనవరి 30 చర్యలపై నాథూరాం గోడ్సే వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 10—

నాథూరాం గోడ్సే తాను జనవరి 30 వ తేదీ (1948)న మహాత్ముని ఏ విధంగా హత్యచేసిందీ నిన్నటి గాంధీజీ హత్యాభియోగ విచారణలో స్పెషల్ జడ్జి ఆత్మచరణ్కు వివరించాడు.

"మహాత్మాగాంధీ ప్రార్థన సమావేశం దగ్గరకు వచ్చి నాలుగు అయిదు అడుగులు ముందుకు వేశారు. వెంటనే నేను గాంధీజీ ముందుకు దూకాను. ఆయనకు ఎదురుగా నిలబడి, మరెవ్వరికి గాయాలు తగులకుండా పిస్టోలు కాల్చాలని నా అభిప్రాయం, పిస్టోలు చేతిలో వుంచుకొని ఆయనకు నేను వంగి నమస్కరించాను. తరువాత రెండు గుండ్లు కాల్చానని అనుకున్నాను. కాని మూడుగుండ్లు కాల్చానని తరువాత తెలుసుకున్నాను. అప్పుడే నేను ఎంతో ఉద్రిక్తుడనయ్యాను. "పోలీస్! పోలీస్, రండి" అంటూ కేకలు వేశాను. అంతలోనే అనేకమంది నన్ను పట్టుకున్నారు. తరువాత నన్ను పోలీస్ స్టేషన్కు తీసుకొనివెళ్లారు."

అని స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా గోడ్సే చెప్పారు. దాదాపు అయిదు గంటలసేపు ఆత్మచరణ్ గోడ్సేను ప్రశ్నలు అడిగాడు.

ప్రశ్నలు పూర్తికాకముందే కోర్టు సమావేశం నేటికి వాయిదా వేయబడింది.

[స్పెషల్జడ్జి ప్రశ్నలకు గోడ్సే సమాధానాలు అందినంతవరకు "ఆంధ్రపత్రిక" విన్నవే ప్రకటించింది— ఎడిటర్]

ప్రశ్న:— జనవరి 15 వ తేదీ ఉదయం నీవు, ఆప్టే, కార్కరే, మదన్లాల్ కలిసి, దీక్షిత్ మహరాజ్ ఇంటికివెళ్లి, మందుగుండు సంచిని విప్పదీసి, దానిలోవున్న పేలుడుపదార్థాలు వగైరాలను బాడ్గే చూపించాడని, ఆ తరువాత అసంచి కార్కరేకు అప్పగింత పెట్టబడిందని, ఆనాటి సాయంకాలమే కార్కరే, మదన్లాల్లను ఢిల్లీ వెళ్ళవలసిందని ఆప్టే చెప్పాడని నీవుకూడా ఢిల్లీవచ్చి మాతో కలుస్తావా అని ఆప్టే బాడ్గేను అడిగాడని, అంతేగాకుండా నీవు ఆప్టే కలిసి పండిట్ నెహ్రూ మహాత్మాగాంధీ, సుహ్రావర్దీలను హతచేయాలని సావర్కార్ నిర్ణయించాడని కూడా ఆప్టే చెప్పాడని, ఆ మీద తాను కూడా ఢిల్లీ రావడానికి బాడ్గే అంగీకరించాడని, నీవు మాత్రం పూనా వెళ్లి గోపాల్ను కలుసుకొని అతను సంపాదించిన రివాల్వరును అతని తీసుకొని బొంబాయివచ్చి అక్కడనుంచి ఢిల్లీ బయలుదేరగలనని చెప్పావని సాక్ష్యం వచ్చింది. దీనికి నీ సమాధానం ఏమిటి?

సమాధానం:— అదంతా సర్వాబద్ధం.

ప్రశ్న:— జనవరి 16 వ తేదీన నీవు రెండుదఫాలు బాడ్గే ఇంటికి వచ్చావట. ఆ తరువాత బాడ్గే హిందూరాష్ట్ర ఆఫీసులో నిన్ను కలుసుకున్నాడట. ప్రయాణానికి సిద్ధమేనా అని నీవు అతనిని అడిగావట. తాను సిద్ధమేనని బాడ్గే చెప్పాడట. అప్పుడు నీవు ఒక పిస్టోలును అతనికిచ్చి, ఒక రివాల్వరు సంపాదించమని అన్నావని సాక్ష్యంలో వుంది: దానికి సమాధానం ఏమిటి?

సమాధానం:— అదంతా సర్వాబద్ధం. జనవరి 16 వ తేదీన నేను పూనాలో లేను.

ప్రశ్న:— జనవరి 17 వ తేదీన 110 వ నెంబరు టాక్సీలో నీవు, ఆప్టే, బాడ్గే కలిసి బొంబాయిలోని అనేక ప్రాంతాలలో తిరిగి డబ్బు వసూలు చేశారా?

సావర్కార్ను కలుసుకోలేదు

సమాధానం:— అవును, అయితే, సావర్కార్ సదన్కు మాత్రం వెళ్ళలేదు.

ప్రశ్న:— శేడీ జెమ్ పెడ్ రోడ్డుదగ్గర శంకర్ను మీకారులో ఎక్కించుకొని తాత్యారావు అంతిమ దర్శనం చేసుకోవాలని నీవు చెప్పావట. అప్పుడు మీరు సావర్కార్ సదన్కు వెళ్ళావట నీవు, ఆప్టే కలిసి రెండవ అంతస్థుకు వెళ్ళి కొద్దిసేపటికి నీవు మెట్ల మీదకు వచ్చావట. అప్పుడే సావర్కార్ కూడా వచ్చి "జయం పొందిరండి" అన్నాడట కదా?

సమాధానం:— బాడ్గే చెప్పిన దానిని బట్టి ఒకరిని మా కారులో ఎక్కించుకొన్నాం. కాని, అతను శంకరో అవునో, కాదో నాకు తెలియదు. తరువాత సావర్కార్ ఇంటికి వెళ్ళమని నేను చెప్పలేదు మేము వెళ్ళనూలేదు.

ప్రశ్న:— గ్రీన్ హోటలు దగ్గర నీవు ఆప్టేను కలుసుకొని, ఇద్దరు కలిసి టాక్సీలో శాంటాక్రజ్ విమానాశ్రయం దగ్గరకు వెళ్ళి 17 వ తేదీన బొంబాయినుంచి విమానంలో ఢిల్లీ వెళ్ళారట మారు పేరులతో మీరు టిక్కెట్లు సంపాదించారు. దాదాజీ మహరాజ్ కూడా ఆ విమానంలోనే ప్రయాణం చేశాడట.

అహ్మదాబాద్లో విమానంనుండి దిగుతున్నప్పుడు దాదా మహరాజ్ ఆప్టేతో "మీరు చాలా కబుర్లుచెప్పారు,' కాని ఒక్కటికూడా చేసినట్లు కనిపించదే" అన్నాడట. దానికి ఆప్టే "మేముచేసిందంతా తరువాత తెలుసుకుంటారు" అన్నాడని సాక్ష్యం చెప్పబడింది: దీనికి నీ సమాధానం ఏమిటి?

సమాధానం:— మేము మారు పేరులతో ఆనాడు విమానంలో ప్రయాణం చేశాం. దాదాజీ మహరాజ్కూడా వచ్చాడు. పాకిస్థాన్ను గురించి, ఇతర రాజకీయాలను గురించి ఆప్టే, ఆయన మాట్లాడుకున్నారు. కాని, దాదాజీ మహరాజ్ అన్న మాట నేను వినలేదు. అయితే టిక్కట్లను మారు పేరుతో కొన్నామని ఆప్టే నాతో చెప్పాడు

ప్రశ్న:— జనవరి 17 నుంచి 20 వ తేదీవరకు మారు పేర్లతో నీవు, ఆప్టే కలిసి ఢిల్లీ మెరీనా హోటలులో 40 నెంబరు గదిలో వున్నారు. కేళీరాంకు జప్తీ చేయమని నీవు కొన్ని బట్టలుకూడా ఇచ్చావుకదూ?

సమాధానం:— అవును. అయితే హోటలు రిజిష్టరులో నేను ఆ మారుపేర్లు వ్రాయలేదు. నేను చూస్తూవుండగా ఆప్టేకూడా వ్రాయలేదు. కేళీరాంకు బట్టలు వేసినమాటకూడా నిజమే.

ప్రశ్న:— జనవరి 19 వ తేదీ రాత్రి నీవు, ఆప్టే, కార్కరే కలిసి న్యూఢిల్లీ హిందూ మహాసభ భవనంలోవున్న బాడ్గేను కలుసుకున్నారు. అక్కడే మదన్లాల్ కూడా వున్నాడని సాక్ష్యం చెప్పారు?

సమాధానం:— ఇది నిజం కాదు.

ప్రశ్న:— జనవరి 20 వ తేదీన గోపాల్, మదన్లాల్, కార్కరే, బాడ్గేలు మెరీనా హోటలుకు వచ్చారు. నీ గదిలోవున్న రివాల్వరును గోపాల్ బాగుచేశాడు. స్నానాల గదిలో కూర్చుని బాడ్గే ఆప్టే, కార్కరే, మదన్లాల్లు బాంబులు, గన్కాటన్ స్లాబ్లను ప్రయోగానికి సిద్ధంచేశారు. నీవు ఇదంతాచూస్తూ కూర్చుని "బాడ్గే! ఇది మన ఆఖరు ప్రయత్నం, వనిపూర్తికావాలి, ఏర్పాట్లు సరిగా జరిగేట్టు చూడు" అన్నారటగా?

సమాధానం:— సర్వాబద్ధం. జనవరి 16 వ తేదీ ఉదయం బాడ్గే నా గదికి వచ్చాడు. అప్పుడు నాకు తలనొప్పిగావుంది. బిర్లాభవనానికి వెళ్ళాలని బాడ్గే, ఆప్టేలు మాట్లాడుకొన్నారు. నాకు తలనొప్పిగావుంది అవతలకి పొండి అని వారితో నేను అన్నాను.

ప్రశ్న:— ఆతరువాత మందుగుండు, ఆయుధాలు ఎవరెవరు ఎలా పంచుకోవాలో మాట్లాడుకున్నారట. బిర్లాభవనంలోని ప్రార్థనా సమావేశం దగ్గర నీవు, ఆప్టే సిగ్నల్ ఇవ్వగానే మదన్లాల్ బాంబుప్రయోగం చేయాలని, ఇంతలో మిగిలిన వారు గాంధీజీమీద హాండుగ్రెనేడ్లు విసరాలని నిర్ణయించుకొన్నారా?

సమాధానం:— ఇదికూడా అబద్ధం.

ప్రశ్న:— అంతేకాదు, ఫోటోగ్రాఫరుగా బాడ్గే ప్రార్థనా స్థలంలోకి వెళ్లాలని, అక్కడవున్న తడికె సందులగుండా రివాల్వరు కాల్చాలని, హాండుగ్రెనేడు విసరాలనికూడా నిర్ణయించుకున్నారటగా?

సమాధానం:— లేదు.

ప్రశ్న:— జనవరి 20 వ తేదీ సాయంకాలం ఆప్టే, కార్కరే బాడ్గేలు బిర్లాభవనం నౌకరుల ఇండ్లదగ్గరవున్నారని, ఫోటూరాంగదిలోకి ఫోటోగ్రాఫర్గా బాడ్గేను వెళ్ళమని ఆప్టే అన్నాడని, అప్పుడు నీవుకూడా అక్కడవున్నావని, లోపలికి వెళ్ళడానికి బాడ్గే భయపడగా "ఫరవాలేదు వెళ్లు" అని నీవు చెప్పావని సాక్ష్యం చెప్పబడింది. దీనికి ఏమంటావు?

సమాధానం:— ఇదికూడా అబద్ధం. నేను అసలు బిర్లా భవనందగ్గరకు వెళ్ళలేదు.

ప్రశ్న:— తరువాత టాక్సీలో బిర్లాభవనం నుంచి కనాట్ ప్లేస్కు వచ్చారని, అప్పుడు ఆప్టే, గోపాల్ నీవెంట వున్నారనికూడా సాక్షులు చెప్పారు. అక్కడనుంచి హిందూమహాసభ భవనందగ్గరకు వెళ్లి బాడ్గేను కలుసుకున్నారట. తరువాత మెరీనాహోటలుకు ఆప్టేతో వెళ్ళి బిల్లు తయారుచేయమనిసొమ్ము చెల్లించావట కదా?

సమాధానం:— ఆప్టేను, నేను కలిసి హిందూ మహాసభ భవనానికి వెళ్ళలేదు. నేను హోటలు బిల్లు చెల్లించలేదు. బహుశా ఆప్టే చెల్లించివుంటాడు.

ప్రశ్న:— జనవరి 21 వ తేదీన నీవు, ఆప్టే కలిసి ఢిల్లీ నుంచి రాత్రి బండిలో వస్తు కాన్పూరు వెళ్ళి, రిటైర్రింగురూమ్లో మకాం వేశారట కదా?

సమాధానం:— నిజమే

ప్రశ్న:— జనవరి 24 నుంచి 27 వరకు బొంబాయి ఎల్ఫిన్స్టన్ హోటలులో వున్నారట మిమ్ములను చూడ్డానికి గోపాల్ వచ్చాడు: 25 వ తేదీన మీరు తానాలో విఠోగి ఇంటికివెళ్ళి కార్కరే, గోపాల్లను కలుసుకున్నారు. 27 న హోటలునుంచి వెళ్ళిపోయారు అవునా?

సమాధానం:— అవును అయితే గోపాల్ మమ్ములను చూడ్డానికి రాలేదు మేము జోషీ ఇంటికి వెళ్ళాం.

ప్రశ్న:— జనవరి 27 వ తేదీన బొంబాయి నుంచి ఢిల్లీవెళ్ళే విమానంలో నీవు ఆప్టే కలిసి, 25 వ తేదీన మారుపేర్లతో సీట్లు రిజర్వుచేయించుకొన్నారా?

సమాధానం:— అవును.

ప్రశ్న:— జనవరి 28 ఉదయం, నీవు ఆప్టే కలిసి దాదామహరాజ్ను కలిసికొని రివాల్వరు కావాలని అడిగారు. 28 వ తేదీన దీక్షిత్ మహరాజ్నుకూడా కలుసుకొని రివాల్వరు అడిగారు. జైపాల్కర్ సంస్థానాన్ని గురించి ఆనాటి సాయంకాలం జరిగిన ఒక సమావేశం దగ్గర కూడా ఆయనను కలుసుకొనగా రివాల్వరు సరఫరాకు ఆయన అంగీకరించలేదని సాక్ష్యంవచ్చింది. దానికి ఏమిటి సమాధానం?

సమాధానం:— దాదామహరాజ్ను కలుసుకున్నాం. దీక్షిత్ మహరాజ్నుకూడా కలుసుకున్నాం. కాని, రివాల్వరును గురించి మాట్లాడుకోలేదు అయితే హైదరాబాదు సరిహద్దులలో దౌర్జన్యాలు అరికట్టడానికి మందుగుండు ఆయుధాల సరఫరానుగురించి ఆప్టే దాదామహరాజ్తో మాట్లాడాడు. కాని, రివాల్వరునుగురించి నేను మాట్లాడలేదు.

ప్రశ్న:— నీవు ఆప్టే కలిసి 27 వ తేదీన బొంబాయినుంచి ఢిల్లీ వెళ్ళారా?

సమాధానం:— అవును.

ప్రశ్న:— అయితే 27, 28 తేదీలలో మిమ్ములను గ్వాలియర్లో గలిబా, జమ్నా, జగదీష్ ప్రసాద్, కేశవ్ కాశేలు చూశామని సాక్ష్యం చెప్పారా?

గ్వాలియర్ ప్రయాణం

సమాధానం:— వారెవ్వరూ మమ్ములను గ్వాలియర్లో చూడలేదు. 27 వ తేదీ రాత్రిబండిలో బయలుదేరి 28 వ ఉదయానికి గ్వాలియర్వచ్చి ఒక ధర్మశాలలో మకాంచేశాం.

ప్రశ్న:— 28 వ తేదీన డాక్టర్ పర్చూరే ఇంటి దగ్గర కేశవకాశే మిమ్ములనుచూశాడు. మీ దగ్గర అప్పుడు రివాల్వర్లు వున్నవి. జగదీష్ ప్రసాద్ ఆ పిస్టోలును గుర్తుపట్టాడు, అవునా?

సమాధానం:— జనవరి 28 వ తేదీ ఉదయం పది నిముషాలపాటు నేను, డాక్టర్ పర్చూరే ఇంటి దగ్గర వున్నాను. అప్పుడు ఆప్టేకూడా నాతో వున్నాడు. కాని కాశేను నేను చూడలేదు. సాయంకాలంకూడా ముప్పావుగంట అక్కడ వున్నాను. అయితే జగదీష్ప్రసాద్ ద్వారాగాని ధన్వాటే ద్వారాగాని నేను పిస్టోలు సంపాదించలేదు అయితే, నేను, ఆప్టే, గ్వాలియర్ ఎందుకు వెళ్లామో నా వాఙ్మూలంలో వివరంగా చెప్పాను.

ప్రశ్న:— జనవరి 29 వ తేదీన ఢిల్లీ రైలు స్టేషన్ రిటైరింగ్రూంలో మారుపేరుతో ఒక రూంను రిజర్వుచేయించావని, అప్పుడు ఆప్టే కూడా నీతోవున్నాడని అప్పుడే హాతిక్కువరం కొన్ని బట్టలు ఇస్త్రీ చేయడానికి ఇచ్చావని, ఆ గదిలో ఇంకొక రోజుపుండటానికి అంగీకరించమని నీవు కోరగా అధికారులు అంగీకరించలేదని 30 వ తేదీన నీవు మరొకగదికి మారి, జున్నా అనే వానిచేత బూట్లు పాలిష్ చేయించుకున్నావని 29, 30 తేదీలలో ఆప్టే, కార్కరేలు నీతో వుండగా కొందరు చూశారని సాక్ష్యంవచ్చింది. దీనికి నీ సమాధానం ఏమిటి?

సమాధానం:— మారుపేరుతో గదిని రిజర్వు చేయించాను. కాని, ఆప్టే నావెంటలేడు. ఇస్త్రీకి నా బట్టలు ఎవరికీ ఇవ్వలేదు నా బూట్లుకూడా పాలిష్ చేయించుకోలేదు. ఆప్టే కార్కరేలుకూడా నన్ను కలుసుకోలేదు. గ్వాలియర్లోనే నేను, ఆప్టే, విడిపోయాం

ప్రశ్న:— 30 వ తేదీన గాంధీజీ మీద నీవు మూడుదఫాలు వెంటవెంటనే పిస్టోలు కాల్చావని అమరనాథ్, నందలాల్ మెహతా, ధర్మసింగ్, రఘునాథ నాయక్, సర్దార్ గురువచనసింగ్, సాక్ష్యం చెప్పారు: నాలుగుసార్లు గుండ్లు వుండగా వాడగ్గరనుంచి పిస్టోలు తీసుకున్నారని, పిస్టోలు గుండ్లవలన గాంధీజీ మరణించాడని కర్నల్ బి ఎల్ తానీజా సాక్ష్యం చెప్పాడు?

"నేను చేసిన హత్య"

సమాధానం:— ప్రార్థనా సమావేశందగ్గరకు వచ్చి, గాంధీజీ నాలుగు అయిదు అడుగులు వేయడంవరకు ఆ సాక్షులు చెప్పినదంతా నిజమే"

"తరువాత నేను గాంధీజీ ముందుకు ఉరికాను. ఇతరులకు గాయాలు తగలకుండా ఆయన ముందుగా నిలబడి కాల్చాలని నా అభిప్రాయం పిస్టోలు చేతులో ఉంచుకొని ముందుకుంగి ఆయనకు నమస్కరించాను. నా బుష్కోటులో నుంచి పిస్టోలు తీసినప్పుడు, దానికి వున్నసంచి తీసివేశాను. నేను రెండుదఫాలు కాల్చాను. కాని, మూడుదఫాలు కాల్చినట్లు తరువాత తెలుసుకున్నాను."

"నేను పిస్టోలు కాల్చిన ఒక నిముషంవరకు ప్రశాంతంగా వుంది. ఆ తరువాత నేను ఉద్రేకినయ్యాను "పోలీస్! పోలీస్, రండి అంటూ కేకలు వేశాను."

"నాకు తెలిసినంతవరకు అమరనాథ్ వచ్చి నన్ను పట్టుకున్నాడు. తరువాత కాన్స్టేబుల్ వచ్చాడు. తరువాత ఎవరోకొందరు నా చేతిలోని పిస్టోలు లాక్కొన్నారు. తోటమాలి నన్ను కొట్టలేదు కాని, ఒక పెద్దమనిషి తన కర్రతో నా నెత్తిమీద వెనుకవైపున కొట్టాడు రెండుమూడు దెబ్బలు కొట్టగానే రక్తంకారడం ప్రారంభించింది. నా పుఱ్ఱె చితకగొట్టినా నేను ఏమీ అనను అని అప్పుడు ఆ పెద్దమనిషితో చెప్పాను. నేను చేయదలచింది చేశాను. పశ్చాత్తాపపడననికూడా అన్నాను."

"ఆ గుంపునుంచి నన్ను తీసుకొనిపోవడానికి పోలీసులు ప్రయత్నించారు పిస్టోలు చేతిలోవున్న ఒకరిని నేనుచూశాను. ఆ పిస్టోలును ఆయన పట్టుకున్నవిధం చూడగా ఎన్నడూ అసలు పిస్టోలును ఉపయోగించడం తెలియదని అనుకున్నాను. సంచితొడగకపోతే మీకైనా గాయం తగులుతుంది, మరెవరికైనా ప్రమాదం సంభవిస్తుంది, అని ఆయనతో అన్నాను"

"నన్ను కాల్చి వేయబోతున్నానని ఆయననన్ను బెదిరించాడు. అయినా, నేను బెదరనని అంటూ మీ మంచికోసం చెప్పానని అన్నాను. అమర్నాథ్ కలగచేసుకొని నేను చెప్పినమాట బాగున్నదని అన్నాడు. తరువాత పోలీసులు పిస్టోలును స్వాధీనపరచుకొన్నారు. సర్దార్ గురువచన్సింగ్ నాచేతిని ఎప్పుడు పట్టుకొనలేదు పిస్టోలు గుండ్ల గాయాలతో గాంధీజీ మరణించివుండాలి."

"ఇది జరిగిన రెండు గంటలకు నన్ను ఒక డాక్టరుకు చూపించమని అడిగాను నా గుండె సరిగా కొట్టుకుంటున్నదా? రక్తస్రావం సరిగా జరుగుతున్నదా? అని డాక్టర్ను అడిగాను డాక్టర్ నన్ను, పరీక్షించి గుండె మామూలుగానే కొట్టుకుంటున్నది, రక్తస్రావం మామూలుగానే జరుగుతున్నదని చెప్పాడు"

తరువాత కోర్టు విచారణ నేటికి వాయిదా వేయబడింది.

బుధవారంనాటి విచారణ

లాల్ఖిల్లా, నవంబర్ 10—

గాంధీజీని తానే హత్యచేసినట్లు చెబుతున్న ముద్దాయి నాథూరాం గోడ్సేను నేడుకూడా స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ మరికొన్ని ప్రశ్నలు వేయగా గోడ్సే సమాధానా లిచ్చాడు:—

జడ్జి:— "జనవరి 20 వ తేదీన కార్కరే, శంకర్లు నీతోకలసి మెరీనాహోటల్లో టీత్రాగిన మాట వాస్తవమేనా" మెరీనా హోటల్లోని 40 వ నెంబరు గదిలో కార్కరేకు విదేశాలనుంచి దిగుమతి అయిన బ్రాందీ సరఫరా చేయబడినమాట కూడా వాస్తవమేనా?"

గోడ్సే:— జనవరి 20 వ తేదీన కార్కరే, శంకర్లు మెరీనా హోటలులోలేరు. జనవరి 20 వ తేదీన అతిథులకోసం టీకి నేను ఆర్డర్ ఇవ్వలేదు. నేను మాత్రం కాఫీ త్రాగాను. జనవరి 17,18 తేదీలలోవారికి విస్కీ యివ్వలేదు నాగదిలో ఎవరికీ, ఎప్పుడూ బ్రాందీ ఇవ్వలేదు. నేను త్రాగను. మెరీనా హోటలులో నేను ఎప్పుడూ కార్కరేను చూడలేదు.

వివిధ సందర్భాలలో జరిగిన పెరేడ్స్లో తనను గుర్తించిన ప్రాసిక్యూషన్ సాక్షులకు సంబంధించిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, మెరీనా హోటల్ సాక్షిని గురించి తాను చెప్పవలసిందేమీలేదని, జనవరి 20 వ తేదీన బిర్లా భవనంలో తన్ను చూచినట్టుగా చెప్పిన సులోచన, ఫోటూరామ్ల విషయంలో తనను తుగ్లక్రోడ్ పోలీసుస్టేషన్లో వారికి చూపించారని చెప్పకతప్పదని అన్నాడు. టాక్సీడ్రైవర్ సర్జిత్ సింగ్నుకూడా నేను తుగ్లక్రోడ్ పోలీసుస్టేషన్లో చూశాను. ఒకసారి అతను నేను నిర్బంధించబడివున్న గది ముందు తారట్లాడుతూ వున్నాడు. అప్పుడు ఏమికావాలని నేను అడిగాను. ఏమీ లేదని అతను సమాధానమిచ్చాడు.

నేను చేసినదని ఒప్పుకొనబోయే ముందు ఢిల్లీ మేజిస్ట్రేటుకు నేను ఎలాంటి ఆక్షేపణ చెప్పలేదు. కుట్ర ఆరోపణకూడా వున్నట్టు నాకు అప్పటికి తెలియదు. ఢిల్లీలో నన్ను గుర్తుపట్టించడానికై పెరేడ్ జరిగినపుడు నా తలచుట్టు కట్టువున్నది. కట్టు పూడదీయండమంటావా అని మేజిస్ట్రేటు నన్ను అడిగాడు. ఎలావున్నా సరేనని అన్నాను. అప్పుడు నాతోపాటు వున్నవారితో తలకు జేబురుమాళ్లు కట్టుకోవలసిందని మేజిస్ట్రేటు చెప్పాడు. బహుశా నలుగురుమాత్రమే తలకు జేబురుమాళ్లు కట్టుకున్నట్టు నాకు జ్ఞాపకం. తలకు తగిలిన గాయానికి కట్టేకట్టుకు, తలలో ఉత్తినే జేబురుమాలు చుట్టుకోడానికి చాలాతేడా ఉంటుందిగా.

"సూర్దేవ్సింగ్, గిరిజా, జమ్మాలకు నన్ను ఎవరైనా ముందుగా చూపించారో లేదో నాకు తెలియదు. నన్ను చూడ్డానికి వారికి చాలా అవకాశం వున్నది. పోలీసులు అనుకుంటే నాకు తెలియకుండానే వారికి నన్ను చూపింపడానికి అవకాశం వున్నది.

"బొంబాయిలో నన్ను సాక్షులచేత గుర్తుపట్టించడానికి ఏర్పాటు చేయబడిన పెరేడ్లో చాలావరకు సమగ్రంగా వున్నవి. ముందుగానే నన్ను పోలీసులు కొంతమంది సాక్షులకు చూపించినట్టుగాను అనుమానం తగిలిందని బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ట్రాన్కు చెప్పాను. ఈ విషయం క్రాసువరీక్షలో తనను ప్రశ్నించమని, అనుమానం సంగతి నేను ఆయనకు చెప్పినట్టు తాను కోర్టులో చెప్పగలనని ఆయనకు చెప్పాను."

తుగ్లక్ రోడ్లో తాను బంధింపబడివున్న గదిని వర్ణిస్తూ గోడ్సే ఇలా అన్నాడు:—

"పోలీసుల స్టేషన్ నేను వున్నగది ముందు పోలీసులు ఒక జంపఖానా వ్రేలాడవేసేవారు ఒక ఉన్నతోద్యోగిగాని, ఇన్స్పెక్టర్గాని వచ్చినప్పుడు దాన్ని సగమో లేక పూర్తిగానో చుట్టిపెట్టేవారు. సర్వకాలం ఆ జంపఖానా పూర్తిగా వ్రేలాడుతూ వుండాలని ఆఫీసర్కు ఉత్తరువు చేయబడింది.

అంతర్జాతీయ సహకారం

నేటి పరిస్థితులలో ప్రపంచానికి అత్యంతఅవసరమని వాతావరణ పరిశోధక సంఘ సమావేశంలో పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 10—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ నేడిక్కడ అంతర్జాతీయ వాతావరణ పరిస్థితి పరిశోధక సంస్థల ఆసియా ప్రాంత సంఘ ప్రథమ సమావేశానికి ప్రారంభోత్సవంజరుపుతూ, ఏ నాటికైనా అంతర్జాతీయ పరస్పర సహకార శక్తులే విజయం పొందడం తథ్యమని ఆశాభావం ప్రకటించాడు.

" ఈ శక్తులు విజయాన్ని సాధించనినాడు మరే శక్తులు విజయం పొందజాలవ"ని కూడా ఆయన ఉద్ఘాటించాడు.

ఈ సమావేశానికి బర్మా, లంక, హాంగ్కాంగ్, ఇండియా, ఇండో-చైనా, ఇండోనీసియా, జపాన్, మలయా, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, సయాం దేశాల ప్రతినిధులు, బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాల పరిశీలకులు, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రతినిధులు హాజరైనారు. రష్యా, పర్షియా, మంగోలియాల ప్రతినిధులుకూడా నేడో, రేపో రాగలరని ఎదురుచూస్తున్నారు.

ఇండియా ప్రభుత్వం తరఫున ప్రతినిధులకు స్వాగతమిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"సంకుచిత జాతీయతత్వంతో ఒకరితో ఒకరు పోటీపడే నిమిత్తం కాకుండా అంతర్జాతీయ పరస్పర సహకార దృక్పథంతో పరిశీలించి వాతావరణ శాస్త్ర సమస్యలను గురించి చర్చించే నిమిత్తం ఇన్ని దేశాలనుంచి, ఇంతమంది ప్రతినిధులు ఇక్కడికి వచ్చినందుకు చాలా ఆనందంగా వున్నది. నేడు ప్రపంచంలో పరస్పర విరుద్ధ శక్తుల మధ్య సంఘర్షణ జరుగుతూ వుండడం మనం చూస్తున్నాము. ఒకవైపున ప్రబలతరం, అనివార్యముఅయినా అంతర్జాతీయ సహకారభావం అభివృద్ధిచెందుతున్నది; మరొకవైపునే ప్రజల మనస్సులలో సంకుచితభావాలు తలయెత్తుతున్నవి.

"అంతర్జాతీయ సహకారంలేనిదే నేడు ప్రపంచం అభ్యుదయం పొందజాలదు. దీనికి నేడిక్కడ ప్రారంభమైన ఈ సమావేశమే ఒక ప్రబల తార్కాణం, వాతావరణ పరిస్థితులు జాతర విషయాలవలెకాక, దేశాల సరిహద్దులకు అతీతములు.

ఫ్రెంచి మంత్రివర్గ సమావేశం

రాజకీయ పరిస్థితిపై చర్చ

ఫ్రెంచి అప్పర్ ఛేంబర్ ఎన్నికలలో డీగోల్పార్టీకి ఇంకా విజయం

పారిస్, నవంబర్ 10—

"ఫాసిజం మార్గాన్ని నిరోధించండి" అంటూ కమ్యూనిస్టులు ఫ్రెంచి కార్మికులకు చేసిన విజ్ఞాపనను పురస్కరించుకొని, 24 గంటలు సమ్మె చెయ్యాలని రైల్వేకార్మికులు నిర్ణయించుకోగలరని తెలుస్తున్నది.

నిన్నరాత్రి ఫ్రెంచి మంత్రివర్గం వారు సమావేశమై రాజకీయ పరిస్థితినిగురించికూడా చర్చించారు.

ఫ్రెంచి అప్పర్ ఛేంబర్ ఎన్నికలలో వోట్ల లెక్కింపు పూర్తిఅయింది. డీగోల్పార్టీ వారికి 116, సోషలిస్టులకు 48, రాడికల్ పార్టీవారికి 46, ఇండిపెండెంట్ పార్టీవారికి 19, కమ్యూనిస్టులకు 16, పాప్యులర్ రిపబ్లికన్లకు 13, కుడిపక్షంవారికి 3, ఇతరులకు 7 స్థానాలు లభించాయి

ఇతర పార్టీలకు చెందిన 128 మంది డీగోల్ పార్టీవారి విధానాన్ని అనుసరించగలమని ప్రమాణపత్రాలపై సంతకాలు చేశారని వారు అంటున్నారు.

స్టాలిన్‌తో ట్రూమన్ చర్చ సంభవమా?

లండన్, నవంబర్ 9—

అమెరికన్ కొత్త కాంగ్రెస్ సమావేశం కావడానికి ముందు స్టాలిన్‌తో ముఖాముఖి సంభాషణలకై ప్రెసిడెంటు ట్రూమన్ యూరప్ వెళ్ళవచ్చునని వాషింగ్టన్ "టైమ్స్ హెరాల్డ్" పత్రిక ఒక ధ్రువపడని వార్తను ప్రకటించింది. వాషింగ్టన్‌నుంచి టాస్ వార్తా సంస్థ దీనిని పంపగా నేటిరాత్రి మాస్కో రేడియో రష్యన్ రాష్ట్రీయ పత్రికలలో ప్రచురించడానికై బ్రాడ్ కాస్టు చేసింది.

స్టాలిన్ అమెరికాకు రాగలడనికూడా ట్రూమన్ ఆశిస్తున్నాడని ఈ వార్త తెల్పుతున్నది.

మాస్కో రేడియో ప్రకటనపై వాషింగ్టన్ అధికారవర్గాల వారు ఎట్టి వ్యాఖ్యానం చెయ్యడం లేదు.

"స్టాలిన్‌తో సమావేశం జరపడానికి—వాషింగ్టన్‌లో మాత్రమే—సిద్ధంగా వున్నాను," అని ఇదివరలో ప్రెసిడెంటు ట్రూమన్ చేసిన ప్రకటనను ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకుంటున్నారు.

నవంబర్ 8వ తేదీన వాషింగ్టన్ "టైమ్స్ హెరాల్డ్" పత్రికలో దానివిలేఖరి టాయిన్ కోపిన్ ఈ క్రింది విధంగా వ్రాశారు:

"ప్రపంచ నాయకులతో ముఖాముఖి సంభాషణలు జరపాలని ప్రెసిడెంటు అభిలాష. ప్రపంచ నాయకులు తమ పట్టుదలను వీడాలని ఆయన కోరిక. ప్రపంచానికి శాంతికూర్చగల మార్గం ఇదే అని ట్రూమన్ పరిపూర్ణ విశ్వాసం. స్టాలిన్‌తో దూరికంలేకుండా ముఖాముఖి సంభాషణలను జరపడం ట్రూమన్ కార్యక్రమంలో ఒకభాగం.

"తను మాస్కోకు వెళ్ళకుండా స్టాలిన్‌ను వాషింగ్టన్‌కు రప్పించడానికి తనకు తగినంత ప్రేమతువున్నదని ట్రూమన్ తలపోస్తున్నాడు. కాని, రష్యన్ డిక్టేటర్ క్రెమ్లిన్‌నుంచి కదలి రానని భీష్మించి కూర్చుంటే, క్రెమ్లిన్‌కు ట్రూమనే వెళ్ళడం జరగవచ్చు."

జపాన్ యుద్ధ నేరస్థులు

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం తీర్పు

టోకియో, నవంబర్ 9—

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం యుద్ధనేరాలు గావించారనే ఆరోపణతో విచారణ జరిపి, టోజో ప్రభృతులు మొత్తం 25 మంది జాపనీస్ యుద్ధనాయకులను దోషులుగా నిర్ణయించినట్లు "అంత్ర ప్రెస్" (?) విన్నదే ప్రకటించింది.

జపాను యుద్ధంలోనికి దిగడానికి జనరల్ టోజో ముఖ్యకారకుడని నిర్ణయిస్తూ, సైనిక న్యాయస్థానం ఈ క్రిందివారిని కుట్రదారులలో ముఖ్యులనికూడా పేర్కొన్నది:—

కానోకి హోషినో: జపాన్ అభివృద్ధి ప్రణాళికా సంఘానికి అధ్యక్షుడుగా వుండి జపాన్‌లో ఆయుధాల ఉత్పత్తి విపరీతంగా హెచ్చింపజేసి, అక్షరాజ్యాం త్రైపాక్షిక మిత్రత్వసంధికి సంబంధించిన వ్యవహారాలలో జపానుకు ప్రాతినిధ్యం వహించాడు.

కిడో: జపాన్ చక్రవర్తి హిరోహిటోకు సలహాదారుడుగా వుండి మితవాద నాయకులను అధికారంలోనుంచి తొలగింపజేసి, త్రైపాక్షిక సంధి విషయంలో చక్రవర్తి ప్రదర్శించిన ప్రతిఘటనల్ని సాగనివ్వకుండా చేశాడు.

కోయిసో: విదేశవ్యవహారాల శాఖామంత్రిగా వుండి జపాన్ సైన్యాల దక్షిణదండయాత్రకు వ్యూహాలను నిర్మించడంలో ప్రధాన పాత్ర నిర్వహించాడు.

అకిరామూటో: ఫిలిప్పీన్స్‌లో మాజీ జపాన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు; జపాన్ నిరంకుశ రాజ్యంగా వుండాలని ప్రతిపాదించి, జపాన్‌లోని సమస్త రాజకీయపక్షాలను రద్దుగావించడానికి ఒక ప్రణాళికను సిద్ధపరచి, రాజకీయపక్షాలను తిరిగి తలయెత్తకుండా చేసే నిమిత్తం ఇంపీరియల్ అసోసియేషన్‌ను స్థాపించాడు.

హిరోషీ ఓషిమా: యుద్ధకాలంలో బెర్లిన్‌లో జాపనీస్ రాయబారిగా పనిచేశాడు.

టాస్మియో షిరాటోరీ: యుద్ధకాలంలో జపాన్‌లో పనిచేసిన ఏకైక రాజకీయపక్షం నాయకుడు; జర్మనులతోకలిసి కుట్రచేసి జపాన్ యుద్ధంలోకి దిగేటట్లు చేసినవాడు.

ఘుద్రాయిల తరఫు న్యాయవాదులు తీర్పులో న్యాయమూర్తులు ప్రకటించిన పరస్పర విరుద్ధాభిప్రాయాలను బహిరంగంగా చదివి వినిపించాలని కోర్టువారిని కోరారు. మిత్రరాజ్యాలకు చెందిన జడ్జీలు 11 మందిలోను కనీసం ఇద్దరైనా తీర్పును తయారు చేయడం సందర్భంలో అభిప్రాయ భేదాలను ప్రకటించారని ఈ న్యాయవాదులు తెలియజేశారు.

ఇండియన్ జడ్జి డాక్టర్ రాధావినోద్ పాల్, హాలెండ్ జడ్జి ప్రొఫెసర్ విక్టర్ రోలింగ్, వీరిద్దరు తీర్పు విషయంలో అభిప్రాయ భేదాలను ప్రకటించినమాట నిజమేగాని, ఆ విషయాలను బాగితంపై మాత్రం పెటలేదని అమెరికన్ న్యాయవాది వివరం చేశారు.

షీగెమిట్సూ నిర్దోషి

1938 నుంచి 1941 వరకు బ్రిటన్‌లో జాపనీస్ రాయబారిగాను, అపిమ్మట టోజో ప్రభుత్వంలో విదేశాంగమంత్రిగాను పనిచేసిన షీగెమిట్సూను అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం నేడు నిర్దోషిగా ప్రకటించినదే. ఆక్రమయుద్ధానికై జరిగిన కుట్రలో పాల్గొన్నాడనే నేరంక్రింద ఇతనిపై కూడా సైనిక న్యాయస్థానం విచారణ జరిపింది.

షీగెమిట్సూ జపాన్, బ్రిటన్‌ల మధ్య మైత్రిని ఇనుమడింప జేయడానికి, చైనాలో పాశ్చాత్య రాజ్యాలకు అత్యంతరకిరం కాని ప్రభుత్వాన్ని స్థాపింపజేసి చైనాతో రాజీచేసుకోవడానికి విశేషంగా కృషిచేసినట్లు యుద్ధకాలంలో ఇతడు పనిచేసిన అనేక ఉత్తర ప్రత్యుత్తరాలు విరూపిస్తున్నవని సైనిక న్యాయస్థానం తన తీర్పులో పేర్కొన్నది. జర్మనీయు సాధించిన విజయాలను ఇతనికి తెలియజేయకుండా తక్కిన జాపనీస్ మంత్రులు ఇతనిని అనుమానించేవారట.

జపాన్ తటస్థ రాజ్యంగా వుండడం ద్వారానే తన లక్ష్యాలను సాధించగలుగుతుందన్నదే ఇతడు మొదటినుంచి ప్రతిపాదిస్తున్న విధానమనికూడా తీర్పులో వివరం చేశారు.

పాలస్తీనాలో తిరిగి బ్రిటిష్ సేనలు అడుగుపెట్టినవా?

వెంటనే తమకు యథార్థ పరిస్థితి తెలుపమని మిత్రరాజ్యసమితికి ఇజ్రాయల్ వినతి

టెలవీవ్, నవంబర్ 9—

ట్రాన్స్‌జోర్డాన్‌నుంచి బ్రిటిష్ సేనలు అధికంగా పాలస్తీనాలో ప్రవేశించినట్లు వెలువడిన వార్తల యాదార్థ్యాన్ని కనుగొనవలసినదిగా మిత్రరాజ్యసమితి అధికారులను తాము కోరామని ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

స్వల్పంగా గాక అధికంగానే బ్రిటిష్ సైనిక దళాలు ఇటీవల పాలస్తీనాలోని కొన్ని ప్రాంతాలను చేరుకొన్నట్లు వార్తలు వచ్చినందువల్లనే టెలవీవ్‌లోని పాలస్తీనా మధ్యవర్తి ప్రతినిధి డాక్టర్ పాల్ మోన్‌కు ఫిర్యాదు చెయ్యవలసినదిగా తమ్ము ప్రేరేపించినవని ఈ ప్రకటనలో ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం తెలియజేసింది.

ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం డాక్టర్ మోన్‌కు ఒక లేఖవ్రాస్తూ, ఈ వార్తలే నిజమయ్యే పక్షంలో ఇజ్రాయల్ ప్రభుత్వం ఈ సంఘటనపట్ల అతి తీవ్రవైఖరిని అవలంబించగలదని, విదేశీ జోక్యంగా పరిగణిస్తుందని తెలియజేసింది.

ఈ వార్తనుగురించి దర్యాప్తుచెయ్యవలసినదిగా మిత్రరాజ్యసమితిని కోరింది కూడా.

ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం డాక్టర్ మోన్‌కు మరొక లేఖవ్రాస్తూ, ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇటీవల చేసిన ఒక ఉపన్యాసంలో అరబ్ లీజియనకు ఇప్పుడు ప్రత్యేకంగా విమానదళంవుంది, అన్నమాటను పేర్కొని, ఈ విషయాన్ని మిత్రరాజ్యసమితి గమనించాలన్నది.

ఇదివరలో ఒక్క విమానమైనా లేని అరబ్ లీజియన్‌కు ఇప్పుడు విమానదళం వున్నట్లు అబ్దుల్లా రాజు ప్రకటించడం చూస్తే ఆ దళం యుద్ధ విరమణ సంధికాలంలోనే సమకూర్చబడినట్లు వ్యక్తమౌతున్నదని ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయం తన లేఖలో స్పష్టీకరించింది.

ఇటీవల కొన్నివారాలుగా ఇరాక్‌లోని బస్రా రేవుకు ఓడలమీదుగా యుద్ధ సామగ్రి వచ్చి పడుతున్నదనీ, ఇవి బ్రిటన్ నుంచే వచ్చినట్లుగా ఇజ్రాయల్ విశ్వసిస్తున్నదనీ, ఈ సామగ్రిలో అన్నిరకాల టాంకులుకూడా వున్నవనీ ఒక ఇజ్రాయల్ సైనిక ప్రతినిధి అన్నాడు.

ట్రాన్స్‌జోర్డాన్‌కు బ్రిటిష్ సేనలు ఏమీ వెళ్లలేదని లండన్‌లోని బ్రిటిష్ యుద్ధ కార్యాలయం తెలియజేసింది.

"ఈ వార్త పూర్తిగా అసంబద్ధమైనది" అని ఒక యుద్ధకార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ముగ్గురు సిరియన్ మంత్రుల రాజీనామా

డమాస్కస్, నవంబర్ 9—

ముగ్గురు సిరియన్ మంత్రులు నేడు రాజీనామా చేశారు. అయితే ప్రధాని జమీల్ మర్దాంబే నేడు ఒక ప్రకటనచేస్తూ మంత్రివర్గంలో విషమస్థితి ఏర్పడలేదన్నాడు.

చెకొస్లోవాకియాకు అరబ్‌ల ఆక్షేపణ

కెయిరో, నవంబర్ 9—

అరబ్ లీగ్ సమావేశానంతరం సిరియన్ ప్రధాని జమీల్ మర్దాంబే నేడు ఒక ప్రకటనచేస్తూ పాలస్తీనాలోని యూదీయులకు ఆయుధాలు సరఫరా చెయ్యడంపట్ల అరబ్ లీగ్ చెకొస్లోవాకియాకు ఆక్షేపణ తెలియజేసింది.

"ఒక్క ఆక్షేపణతో సరిపుచ్చక ఇతరచర్యలను గురించికూడా యోచించవచ్చునని. ఈజిప్టు తాత్కాలిక విదేశాంగమంత్రి దెసోకీ అబాసా పాషా అన్నాడు.

పాలస్తీనాకు ఓడలో ఆయుధ సామగ్రి పంపించినట్లు వెలువడిన వార్తల విషయంలో అమెరికా అందచేసిన ఆక్షేపణకు చెకొస్లోవాకియా అస్పష్టంగాను, సందిగ్ధంగాను సమాధాన మిచ్చినట్లు వాషింగ్టన్‌లోని మిత్రరాజ్యసమితి ఉద్యోగులు తెలియజేసిన నాలుగురోజులకు పిమ్మటనే అరబ్ లీగ్ ఆక్షేపణ నందజేస్తున్నది.

చెకొస్లోవాకియానుంచి ఇజ్రాయల్‌కు ఆయుధాలు రహస్యంగా అందజేయబడుతున్నవనేవార్త అసత్యమని ఆదివారంనాడు ఒక ఇజ్రాయల్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయల్ స్థాపన అసంగతం

సర్ జఫ్రుల్లాఖాన్ ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 9—

ఇజ్రాయల్ ప్రత్యేక రాజ్యస్థాపన అసంగతమని పాకిస్థాన్ భావిస్తున్నదని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడు అన్నాడు.

"ఇది దురాక్రమణచర్య అనడానికి సందేహం లే"దనికూడా ఆయన అన్నాడు.

ఆయన నేడు విమానంలో ఇక్కడనుంచి లండన్ వెళుతున్నాడు. ఇక్కడ నుంచి పాలస్తీనా సమస్యపై మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో చర్చజరిగే సమయానికి అందులో పాల్గొనడంకోసం పారిస్ వెళుతాడు.

అమెరికా అధ్యక్షుడుగా ప్రెసిడెంట్ ట్రూమన్ తిరిగి ఎన్నుకోవడం పాలస్తీనాపట్ల అమెరికా నిర్దిష్ట విధానాన్ని అనుసరించడానికి దారితీయదనికూడా ఆయన అన్నాడు.

బ్రిటన్‌కు రష్యన్ పెట్రోలు దిగుమతి

ఇకమీద నిల్పివేస్తారట

లండన్, నవంబర్ 9—

బ్రిటన్‌కు రష్యన్ పెట్రోలు దిగుమతి నిల్పివెయ్యబడగలదని నేడు తలపోస్తున్నారు.

బ్రిటన్‌కు రష్యన్ పెట్రోలు మున్నగునవి దిగుమతి చేసే కంపెనీల నన్నింటినీ కొనివేశామని కీకెంట్ అయిల్ కంపెనీవారు ప్రకటించారు. "మాకంపెనీవారు ఇకముందు బ్రిటిష్ ప్రాంతాలనుంచి మాత్రమే ఈ సరుకులను తెప్పిస్తారు" అని ఈ కంపెనీ ప్రతినిధి వాకడన్నారు.

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఇండియాలో బెల్జియం రాయబారి పదవిని ప్రిన్స్ డిలింజ్ 1948 అక్టోబర్ 27వ తేదీన స్వీకరించినట్లు నేడు అధికార ప్రకటన వెలువడింది.

బాల్కన్ రాజ్యాలలో ప్రయివేట్ సైన్యాల వినియోగ యత్నం: యూగోస్లావియా ఆరోపణ

పారిస్, నవంబర్ 9—

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో యూగోస్లావ్ ప్రతినిధి డాక్టర్ ఏలిస్ బెబ్లర్ నేడు బాల్కన్ ఉపసంఘంపై ఆరోపణచేస్తూ ఒక చిన్నబాంబు విసిరినంత పనిచేశాడు.

బాల్కన్ రాజ్యాల సమస్యా పరిశీలనకై నియుక్తమైన ఉపసంఘ సభ్యులు మిత్రరాజ్యసమితి ఆధ్వర్యానకాక తమ రాజ్యాల సైనికబలాలను బాల్కన్ రాజ్యాలలో ఉపయోగించడానికి తంత్రం చేస్తున్నారని ఇతడు చేసిన ఆరోపణ.

మిత్రరాజ్యసమితి కార్యాలయంవారు తయారుచేసిన ఒక రహస్య పత్రాన్ని ఇతడు పేర్కొన్నాడు. బాల్కన్ సంఘం పునర్నిర్మాణానికై ఈ పత్రమే ప్లాను అని ఆరోపించాడు.

తనకు అనుమానం కలిగిస్తూ ఈ పత్రంలో గల విషయాలను ఆతడీ క్రిందివిధంగా ఉదహరించాడు:

ఒకటి— బాల్కన్ ఉపసంఘంలో సభ్యత్వం గల రాజ్యాల ప్రతినిధులనే బాల్కన్ రాజ్యాలలో పరిశీలకులుగా నియమించాలని ఈ పత్రంలో కలదు. బాల్కన్ సంఘంలో ఆస్ట్రేలియా, బ్రెజిల్, చైనా, ఫ్రాన్సు, మెక్సికో, నెదర్లాండ్స్, పాకిస్థాన్, బ్రిటన్, అమెరికాలకు సభ్యత్వంవుంది. అందుచేత, గ్రీస్‌లో ఎక్కువ సైన్యాలుగల బ్రిటన్, అమెరికాలకే ఈ పరిశీలకులపై కూడా ప్రాబల్యం లభించగలదనీ, బాల్కన్ ఉపసంఘాన్ని ఇవి తమ అదుపు ఆజ్ఞలలో పెట్టుకోగలవనీ నాకు అనుమానం కలుగుతున్నది.

రెండు— బాల్కన్ రాజ్యాలలోని పరిశీలకులకు అక్కడ అయే ఖర్చులను మిత్రరాజ్యసమితివారు యివ్వాలి. జీతాలు ఇతర అలవెన్సులను వారివారి ప్రభుత్వాలు యివ్వాలి.

"చిత్తు నివేదికలో ఇంకా యిలా వున్నది: "ఈ కొత్త సంఘం మిత్రరాజ్యాల రాజకీయాధికారుల సహాయం అవసరం లేకుండా పరిశీలకులు స్వంతంగా తమ నివేదికలను తయారు చేసుకోగలరు."

"అందుచేత, బాల్కన్ రాజ్యాల పరిశీలక సంఘాన్ని మిలిటరీ పద్ధతులపై పునర్నిర్మాణం చేస్తున్నారనీ, "పరిశీలకులలో సైనిక నిపుణులు వుండి, మిత్రరాజ్య రాజకీయాధికారులతో నిమిత్తం లేకుండా తమ యిష్టం వచ్చిన నివేదికలను పంపగలరనీ యూగోస్లావియా ఫిర్యాదు చేస్తున్నది."

రాజకీయ సంఘం వారు నేటి పూర్వాహ్ణం సమావేశమైనప్పుడు యూగోస్లావియా, అల్బేనియా, బల్గేరియాలు గ్రీస్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నాయని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, చైనాలు ఆరోపణ చేస్తూ తెచ్చిన ప్రతిపాదనలోని పేరాలపై వరుసగా వోటుచేశారు.

అయితే, మొత్తం తీర్మానంపై వోటింగ్ జరగకుండా చెయ్యడానికై నేడంతా తూర్పు రాజ్యాల ప్రతినిధులు ఉపన్యాసాలతో కాలం వ్యర్థపుచ్చారు.

కొత్త తోకచుక్క: ఖగోళశాస్త్రజ్ఞులలో అమితాశ్చర్యం

కేంబ్రిడ్జి (మెసాచుసెట్స్), నవంబర్ 9—

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, అర్జెంటీనా, మెక్సికోలలో కనిపించిన కొత్త తోకచుక్క ఏదారిన పోతున్నదో తెలుసుకోడానికి ప్రయత్నిస్తున్న ఖగోళశాస్త్రజ్ఞులకు అయోమయంగావుంది.

"ఆకాశం: దూరదర్శిని" అనే పత్రిక ఎడిటర్ చార్లెస్ ఫెడెరర్ యిలా అన్నారు:

"ఈ తోకచుక్క ఏదారిన పోతున్నదో ఇప్పటికింకా తెలియలేదు. దాని మార్గాన్ని నిర్ణయించడానికి మరొక సూచనను మేము తెలుసుకోవలసివుంది."

ఈ కొత్త తోకచుక్క కాంతి గురించిన సమాచారాలు పరస్పర విరుద్ధంగా వున్నాయి. ఇది అన్నింటికంటె ప్రకాశవంతమైన శుక్ర నక్షత్రం కాంతిలో 15వ వంతు కాంతి కలదని దక్షిణాఫ్రికన్ ఖగోళశాస్త్రజ్ఞులంటున్నారు.

శుక్రనక్షత్రంకంటె కూడా కాంతివంతమైనదని మెక్సికన్ ఖగోళశాస్త్రజ్ఞుడు లూయిస్ ఎన్రిక్ ఎర్రో అంటున్నారు.

ఇంతకూ, ఈ తోకచుక్క కొత్తదవునోకాదో చెప్పలేమని ఆస్ట్రేలియన్ శాస్త్రజ్ఞులంటున్నారు.

దక్షిణాఫ్రికన్ శాస్త్రజ్ఞులు దానికప్పుడే "1948 తోకచుక్క" అని పేరుపెటారు.

బహామా దీవిలోని నస్సావ్ నుంచివచ్చిన వార్త ఈ క్రింది విధంగా తెల్పుతున్నది:

"ఆకాశంలో ఆగ్నేయదిశగా తెల్లవారుజామున 5-15, 5-30 నిముషాలమధ్య తోకచుక్క కనిపించింది. మొదట, తోక స్పష్టంగా కనిపించి క్రమంగా తగ్గిపోయింది."

ఈ తోకచుక్క 1947 డిసెంబర్ 8న కనిపించిన దానివలె వున్నదనీ, డాలాహోట్ల కనిపించినదనీ యురుగ్వేనుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

కొత్త తోకచుక్క శుక్రనక్షత్రానికి సమీపంగా కనిపించిందనీ, గత సంవత్సరం కనిపించిన దానికంటె కాంతివంతంగా వున్నదనీ దక్షిణాఫ్రికాలో చూచినవా రంటున్నారు.

గ్రీక్ పార్లమెంటులో గలభా

మితవాదపక్ష సభ్యునిపై దౌర్జన్య ప్రయోగం

ఏథెన్స్, నవంబర్ 9—

గ్రీక్ పార్లమెంటులో మితవాదపక్ష సభ్యుడు ముష్యూర్ వారాజనీస్ గ్రీస్‌లో అంతర్యుద్ధాన్ని నిమిత్తం మధ్యవర్తిత్వం వహించవలసిందని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్‌ను కోరినందుకు తక్కినసభ్యులు నేటిరాత్రి ఆయనను పార్లమెంటునుంచి దౌర్జన్యంగా బయటికి గెంటివేశారు.

ముష్యూర్ వారాజనీస్‌ను పార్లమెంటు సభాభవనంనుంచి బయటకు తీసుకు వెళ్ళిపోతూవుండగా కొందరు సభ్యులు, "దేశద్రోహి, దేశద్రోహి" అని కేకలువేశారు.

వారాజనీస్ వెనుక గ్రీస్ అర్థికమంత్రిగా పనిచేశాడు. బాల్కన్ రాజ్యాలమధ్య రాజీ కుదర్చడానికి కృషిజరగాలని మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఆస్ట్రేలియా చేసిన ప్రతిపాదనను బలపరుస్తూ నిన్న డాక్టర్ ఇవాట్‌కు పంపినలేఖపై సంతకాలు పెట్టిన పదిమంది ప్రముఖులలోను వారాజనీస్ ఒకడు.

వారాజనీస్‌ను బయటికి పంపించి వేయడం సందర్భంలో పెద్దగలభా జరగడంతో స్పీకర్ పార్లమెంటు సమావేశాన్ని రేపటికి వాయిదా వేశారు.

ఆస్ట్రేలియా చేసిన ప్రతిపాదనను ఏథెన్స్‌లోని రాజకీయవర్గాలవారు ఎంతగానో నిరసిస్తున్నారు. విరమించేయడానికి ఈ సంఘటనే ప్రబల నిదర్శనమని నేటి రాత్రి ఇక్కడి పరిశీలకవర్గాలవారు భావిస్తున్నారు.

"గ్రీస్ అంతరంగిక వ్యవహారాలలో అనవసరంగా కలగజేసుకుంటున్నా"డని డాక్టర్ ఇవాట్‌ను నేడు గ్రీక్ కన్సర్వేటివ్ పత్రికలు నిశితంగా విమర్శించాయి.

ఫ్రెంచి మంత్రివర్గం పునర్నిర్మాణం?

డిగోల్ పార్టీ విజయం ఫలితంగా జరగగలదని పరిశీలకుల ఊహ

పారిస్, నవంబరు 9—

నిన్న ఫ్రాన్సులో జరిగిన కౌన్సిల్ ఎన్నికలలో ఇద్దరు మంత్రులు ఓడిపోవడంచేత, మంత్రివర్గ పునర్నిర్మాణం జరగవచ్చునని పరిశీలకులు నమ్ముతున్నారు.

కౌన్సిల్ ఎన్నికలలో జనరల్ డిగోల్ పార్టీ విజయం పొందడంవల్ల, జనరల్ ఎన్నికలు జరపాలనే కోరిక ఇతోధికం కాగలదంటున్నారు.

రాజా సమాచారాల ప్రకారం, ఇంతవరకు ఎన్నిక అయిన 269 మంది సభ్యులలో డిగోల్ పార్టీ వారు 121 మంది అనీ, ఇండిపెండెంటు సభ్యులు, రుడికపక్షంవారుకూడా ప్రస్తుత ప్రభుత్వంపట్ల ప్రతికూలంగా డిగోల్‌తో కలవగలరనీ అంటున్నారు.

ఢిల్లీలో దుండగీండ్రచే టెలిగ్రాఫ్ తీగల ధ్వంసం

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఢిల్లీ కంటోన్మెంటుకు సెరాయ్ రోహిల్లాల మధ్యన అరమైలు పొడుగున టెలిగ్రాఫ్ తీగను దుండగీండ్రు తొలగించారు. ఢిల్లీ, ఆగ్రాలమధ్య కూడా నిన్న ఇలా తీగలు తొలగించబడినవి. గత రెండు మాసాలలో ఇట్టి సంఘటనలు 13 వరకు జరిగినవి. కాని, ఈ సందర్భంలో ఎవ్వరూ అరెస్టు చేయబడలేదు.

షాంఘై, నవంబర్ 9—

గోర్డ్ యూనియన్ కరెన్సీకి బదులు తమ వేతనాలను బియ్యంరూపంలో ఇమ్మన్న కోరికను రైల్వే అధికారులు తిరస్కరించినందున యుద్ధప్రమాదం ఏర్పడుతున్న షాంఘై, నాన్‌కింగ్, హాన్‌చౌలోని రైలు కార్మికులు 12,000 మంది నేడు సమ్మెచేశారు.

నూతన ప్రతిపదికపై ఇండోనేసియా రిపబ్లిక్‌తో డచ్‌వారి రాయబారాలు

బటేవియా, నవంబర్ 9—

ఇండొనేసియన్ రిపబ్లిక్‌తో శాంతి సంభాషణలు జరిపేనిమిత్తం జోగ్జకార్తాకు వచ్చిన అయిదుగురు డచ్ సలహాదారులు రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హాటాతో ఇండొనేసియా భావిపై నేడుకూడా సంభాషణ కొనసాగించడానికి నిర్ణయించారు.

ముందు అనుకొన్నరీతిగా జరగకపోతదిక్కాంతలో జరిగిన ఈ మార్పు, వారిని బటేవియాకు తిరిగి గొనిరావడానికి వెళ్ళిన అమెరికన్ విమానం ఖాళీగా రావడంతో వెల్లడిఅయింది.

ఈ నిర్ణయంవల్ల డచ్ ఇండొనేసియన్ ప్రతిష్టంభన తొలగిపోగలదనే ఆశను కలిగిస్తున్నదని పరిశీలకులు అంటున్నారు.

డచ్ శాంతి రాయబార సభ్యులు బటేవియాకు రేపు రావచ్చునని, వీరు రాజకీయ పరిష్కారానికి సంభాషణలు పునఃప్రారంభించనట్కు కొత్త ప్రాతిపదికపట్ల హాటావైఖరినే తెలుసుకొన యత్నిస్తున్నారని ఇక్కడ పెక్కుమంది భావిస్తున్నారు.

ఈ శాంతి సంభాషణలను డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ సిక్కర్ క్రిందటివారం ప్రారంభించాడు. డచ్‌వారు అంతకు ముందు అందజేసిన ఒక సందేశానికి రిపబ్లిక్‌నుంచి తలవని తలంపుగా సమాధానం రావడంతో డాక్టర్ స్టిక్కర్ సంభాషణలనుంచి తప్పుకొన్నాడు.

సంభాషణల పునఃప్రారంభానికి ఏ ప్రతిపాదనలైనా త్రైరాజ్య మధ్యవర్తి సంఘమే చెయ్యాలని రిపబ్లిక్ తన సమాధానంలో సూచించడంవల్లనే డాక్టర్ స్టిక్కర్ సంభాషణలను సలహాదారులకు వదిలి పెట్టాడని, వీరు బటేవియాకు రాగానే డాక్టర్ స్టిక్కర్ హాలెండుకు వెళ్ళి డచ్ మంత్రివర్గానికి జోగ్జకార్తా సంభాషణల పరిణామాన్నిగురించి నివేదిస్తాడని తెలుస్తున్నది.

రిపబ్లిక్‌కు డచ్‌వారికి మధ్య కొత్త ఒడంబడిక సాధ్యపడేదీ లేనిదీ, యుద్ధవిరమణ సంధి షరతులను రిపబ్లికనులు సరిగా పాటించగలిగేదీ లేనిదీ ఇతడు సూచిస్తాడని అనుకొంటున్నారు.

కమ్యూనిస్టులచే సూరెన్ ఆక్రమణ

తూర్పు జావాలోని సూరెన్‌ను కమ్యూనిస్టు విప్లవకారులు ఆక్రమించుకొన్నారనీ, పశ్చిమ జావాలోని బాంటం దగ్గర రిపబ్లికన్ సైనికులు కమ్యూనిస్టులను చుట్టివేస్తున్నారనీ డచ్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

అలిమన్‌ను ఉరితీయలేదు

కమ్యూనిస్టు నాయకుడు అలిమన్‌ను ఉరితీయలేదనీ, మాజీ ప్రధాని అమీర్ షరిఫుద్దీన్ లావో కొండ దగ్గర కమ్యూనిస్టు విప్లవకారులను నడుపుతున్నాడనీ ఇండొనేసియన్ రిపబ్లిక్ రక్షణ మంత్రివర్గం ప్రతినిధిని పేర్కొంటూ జోగ్జకార్తా రేడియో నేడు ఒక ప్రకటన చేసింది.

ఆస్ట్రేలియా విధానం

కాన్‌బెరా, నవంబర్ 9—

ఇండొనేసియా పరిస్థితిని తొలిరోజులలో జాగ్రత్తగా యోచించివుంటే కమ్యూనిస్టులనుంచి చిక్కు సంభవించి వుండకపోయేది అని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ చీఫ్లీ నేడు పార్లమెంటు సభలో అన్నాడు.

ఆస్ట్రేలియాకు ఇండొనేసియాలో స్థానం లేదన్న డాక్టర్ వాన్ మూక్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ త్రైరాజ్య సంఘంలో ఆస్ట్రేలియాకు మొదట్లో భద్రతాసంఘం సభ్యత్వం ఇవ్వడంవల్లనే ఆస్ట్రేలియాకు ఇండొనేసియాలో గల శ్రద్ధాసక్తులు తేటతెల్లమైనవన్నాడు.

త్రైరాజ్య సంఘంచేసిన సూచనలనే అమలులో పెట్టివుంటే పరిస్థితి ఈ విధంగా విషమించివుండేది కాదని కూడా మిస్టర్ చీఫ్లీ అన్నాడు.

పాకిస్థాన్ రాయబారం

బటేవియా, నవంబర్ 9—

పాకిస్థాన్ సుహృద్భావ రాయబారం నేడు జోగ్జకార్తాకు బయలుదేరి వెళ్ళింది.

ఇండియా పౌరులకు ద్వంద్వ పౌరసత్వం

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశ సూచనలపై ఢిల్లీ అగ్రనాయక వర్గాలలో చర్చ

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఇండియా తన సర్వస్వతంత్ర ప్రజాస్వామిక ప్రతిపత్తికి భంగంలేకుండానే కామన్‌వెల్త్ యూనియన్‌లో సభ్యత్వం కలిగి వుండడానికి అనువుగా చేసిన సూచనల విస్పష్టస్వరూపాన్ని గురించి పండిట్ నెహ్రూ నిన్న రాజ్యాంగ పరిషత్తులో వివరించక పోయినప్పటికి ఇండియా పౌరులు ఇండియాలోను, కామన్‌వెల్త్‌లోను ద్వంద్వ పౌరసత్వాన్ని కలిగివుండ గలగడానికి సంబంధించిన ప్రణాళిక స్థూలస్వరూపంపై న్యూఢిల్లీ అగ్రనాయక వర్గాలలో అప్పుడే చర్చ ప్రారంభమైంది.

రాజ్యాంగనిర్మాణ పీఠికకు డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన ముఖ్యమైన సవరణలో పేర్కొన్న విధానమే ఈ సమస్యకు అత్యంత యోగ్యమైన సులభపరిష్కార మార్గమని చాలామంది భావిస్తున్నారు. ఈ సవరణలో ఇండియాను సర్వతంత్ర స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా కాక, మామూలు సర్వ స్వతంత్ర రాజ్యంగా మాత్రమే ప్రకటించినట్లయితే ఇండియా పౌరులకు ద్వంద్వ పౌరసత్వం సమకూర్చ నవసరం లేకుండానే ఇండియాకూడ కామన్‌వెల్త్‌లో తన సభ్యత్వాన్ని కొనసాగించ వచ్చునని డాక్టర్ అంబేద్కర్ సూచించాడు.

ఈ విధానాన్ని సమర్థిస్తున్నవారు ఈ ద్వంద్వ పౌరసత్వం ఈ సమస్యను పరిష్కరించ జాలదని, అయినా, ద్వంద్వ పౌరసత్వవిధానం అత్యంత యోగ్యమైనది కాదని విశ్వసిస్తున్నారు. ఈ వర్గం వారు ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్త్‌తో ప్రత్యక్ష సంబంధం కలిగి వుండాలనే కోరుతున్నారు. సమయం వచ్చినప్పుడు డాక్టర్ అంబేద్కర్ తన సవరణను సభవారిచే ఆమోదింప చెయ్యడానికి గట్టిప్రయత్నం చేయగలడని భావిస్తున్నారు.

ఈ సమస్యపై ఇండియాలోని న్యాయశాస్త్ర పండితులు, రాజ్యాంగ పండితులుకూడా ఏకాభిప్రాయులై వున్నట్లులేదు. పైగా, ఈ సందర్భంలో లండన్ రాజ్యాంగవేత్తలు సూచించిన విధానమైనా విస్పష్టంగాలేదు. దీనినిబట్టి ఈ విధానం అంతిమస్వరూపాన్ని తీర్చిదిద్దడానికిముందు దీనికి సంబంధించిన సూచనలపై ఇండియాలోని అభిజ్ఞుల అభిప్రాయాలను తెలుసుకోవలసిందని వారు పండిట్ నెహ్రూను కోరివుంటారని తోస్తున్నది.

ఇండియాపౌరుల ద్వంద్వపౌరసత్వానికి సంబంధించి ఇండియాయే స్వయంగా ఒక విస్పష్టమైన ప్రణాళికను రూపొందించి దానిని పరిశీలననిమిత్తం లండన్‌లోను, ఇతర కామన్‌వెల్త్ రాజ్యాల ముఖ్యపట్టణాలలోను గల రాజ్యాంగ నిపుణులకు పంపగలదని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

ఈ ప్రణాళికపై బ్రిటన్, తక్కిన కామన్‌వెల్త్ రాజ్యాల అభిప్రాయాలను తెలుసుకొన్న పిమ్మట దీనికి సంబంధించిన సూచనలను రాజ్యాంగ పరిషత్తులో, లేదా అంతకు ముందుగా కాంగ్రెస్ పార్టీలో చర్చకు ప్రతిపాదిస్తారు.

పాటియాలాలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని స్థాపించాలి

హరిజన రాజకీయ మహాసభ తీర్మానం

పాటియాలా, నవంబర్ 9—

పాటియాలాలోను తూర్పుపంజాబ్ సంస్థానాల యూనియన్‌లోను బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచాలని రోపటా చార్‌సకాల్‌లో నేడు జరిగిన హరిజన రాజకీయ మహాసభలో సభవారు ఒక తీర్మానంచేశారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సర్దార్ రంజిత్‌సింగ్ (అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు) దేశ రాజకీయ పరిస్థితిని, తమ యూనియన్‌లోని పరిస్థితిని సమీక్షిస్తూ ప్రజలు సంఘటితంగా కాంగ్రెస్ పతాకంక్రింద చేరవలసినదని పిల్పు నిచ్చారు.

1వ పేజి తరువాయి

చైనా యుద్ధం

హుసుచే రక్షణల విచ్ఛేదన

నాన్‌కింగ్, నవంబర్ 10—

పెంగ్‌పూనగరానికి ఎగువనున్న రక్షణలు కమ్యూనిస్టు ముట్టడులకు తట్టుకోలేకపోయా వుండడంతో చైనీస్ ప్రభుత్వ సేనలు పెంగ్‌పూ వైపుగా తిరోగమిస్తున్నవనీ, మధ్య చైనాలోని హుసుచే రక్షణ అనుకూడా భగ్నంచేసి, మూడు వైపులనుంచి కమ్యూనిస్టు సేనలు ముట్టడిజరుపుతున్నవని తాజా వార్తలు తెలుపుతున్నవి.

హుసుచే, పెంగ్‌పూల నుంచి రోజుకు 1000 మంది శరణార్థులు నాన్‌కింగ్ వస్తున్నారు.

చాంగ్టెనుంచి ప్రభుత్వ సేనల నిర్గమనం

షాంఘై, నవంబర్ 9—

జెహోల్ రాజధానీనగరం చాంగ్టెనుంచి చైనీస్ ప్రభుత్వసైన్యాలు నిర్గమిస్తున్నట్లు టిన్ట్సిన్‌నుంచి ఇక్కడకు చేరిన వర్తమానాలు తెలుపుతున్నవి.

ఈ సేనలు ఉత్తర చైనాలోని జనరల్ ఫుటిసోయీ బలాలను చేరనున్నవి.

చాంగ్టెనుంచి పెకింగ్ వైపుగా పోతూ రోడ్లన్నీ శరణార్థులతో నిండివున్నవట.

అమెరికా నుంచి అధిక సహాయం

వాషింగ్టన్, నవంబర్ 10—

అర్థికంగాను, సైనికంగాను ఎక్కువ సహాయం కోసం అమెరికాతో రాయబారాలు జరుపుతున్నామని వాషింగ్టన్‌లోని చైనీస్ రాయబార కార్యాలయం నిన్నరాత్రి ప్రకటించింది.

చైనా పరిస్థితిపై బ్రిటన్, అమెరికాల యోచన

అమెరికానుంచి మరి 100 కోట్ల డాలర్ల ఋణానికి చైనా యత్నం

లండన్, నవంబర్ 9—

చైనాలో చాంగ్‌కైషేక్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న విషమ పరిస్థితినిగురించి బ్రిటన్, అమెరికాలు సంప్రతిస్తున్నవని తెలుస్తున్నది.

ఇప్పటికి అధికంగా సైనిక, అర్థిక సహాయం చేసి పరిస్థితిని చైనీస్ ప్రభుత్వానికి అనుకూలం చెయ్యవచ్చునని పరిశీలకులు తెలుపుతున్నారు.

కిన్నెర

మొదటి సంచిక తయారయింది

త్వరలో వస్తోంది　　సంచికలకు త్వరపడుడు

సంచికలు విక్రయించుటకు ఏజెన్సీలకు నేడే వ్రాయండి

సంచిక వెల ఎనిమిది అణాలు

ఈ సంచికకు వ్రాసిన ప్రఖ్యాత రచయితలు:

శ్రీ కొంతి రామమూర్తిగారు
శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు
శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు
శ్రీ ఎం. వెంకటరంగయ్యగారు
శ్రీ సి. వి. హనుమంతరావుగారు
శ్రీ తమిడిపాటి కామేశ్వరరావుగారు
శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు
శ్రీ "జమదగ్ని" వగైరా,

కిన్నెర, 16, జోన్సు వీధి, మద్రాసు 1.



దగ్గు, జలుబు.

ఇన్‌ఫ్లుయెంజాల నివారణకు పెప్స్ విరాకు సుఖ్యావసరం



పెప్స్ సారం శ్వాస కోశం చేరు చిత్రం నిరూపించే చిత్రం.

రుచ్యమైన పెప్స్ టేబ్లెట్సును చప్పరించగానే దాని సారం మీ శ్వాసతో చేరి నాళాలు లోంగిస్తుంది. వెంటనే దగ్గు తగ్గుతుంది. ఇది కఫాన్ని కోసివేసి వాపు రోగాణు క్రిములను సంహరించి రొమ్ముకు, గొంతుకు రక్షణం చేకూర్చుతుంది.

PEPS

పెప్స్ అంటిసెప్టిక్

థ్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్స్

గొంతు, రొమ్ము, శ్వాసకోశానికి సంబంధించిన వ్యాధుల నివారణకు అమోఘమైన మందు.

మద్రాసు వార్తలు

హిందీ ప్రతికూల ఉద్యమం సందర్భంలో జార్జిటౌన్‌లోని ముత్తియాల్‌పేట (ట్రాంచి) హైస్కూలు ముందు ద్రావిడ కజగం వాలంటీర్లు మంగళవారంనాడు పికెటింగ్ జరిపారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి 1948-49 బడ్జెట్ అంచనాలలో కార్పొరేషన్ సూచించిన వ్యయానికి మద్రాసు ప్రభుత్వం తమ ఆమోదం తెల్పింది. అయితే, కోడంబాకంలోను, అమింజికరైలోను ముస్లిం బాలికలకు ప్రత్యేకంగా స్కూల్స్ నెలకొల్ప నవసరం లేదని ప్రభుత్వం తెలియజేసింది. మతవర్గానికి ప్రాతినిధ్యం వహించే స్కూల్స్‌ను నెలకొల్పడానికి ప్రోత్సాహమివ్వడం తమ అభిమతం కాదని వివరం చేసింది.

మేయర్‌ను, డిప్యూటీ మేయర్‌ను, స్థాయి సంఘాల సభ్యులను ఎన్నుకొనే నిమిత్తం మద్రాస్ కార్పొరేషన్ కొత్త కౌన్సిల్ నవంబర్ 23 వ తేదీ సాయంకాలం సాధారణ సమావేశం జరుపుతుంది.

ట్రామ్వే కార్మికులలో కొంతవరకు, నిపుణత కలవారికి నాలుగు అణాల చొప్పున, పూర్తిగా నిపుణులైనవారిలో రోజుకు రూ 1-8-0 కి పైవేతనం తెచ్చుకొంటున్నవారికి ఐదు అణాల చొప్పున, తక్కినవారికి ఐదున్నర అణాల చొప్పున, మేస్త్రీలకు ఆరు అణాలచొప్పున దినవేతనాలు హెచ్చుచేయవలసిందిగా మద్రాస్ లేబర్ కమిషనర్ శ్రీ సి. రెడ్డిగారు యిచ్చిన తీర్పును ట్రామ్వే కంపెనీవారు ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఎగ్మూర్ ట్రామ్ షెడ్‌వద్ద సోమవారం పుదయం జరిగిన ఒక ప్రమాదంలో పరస్పరాభిముఖంగా వస్తున్న రెండు ట్రాములమధ్య కుప్పుడు అనే ఒక ట్రామ్వే కార్మికుడు చిక్కుకొనిపోయి రెండు కాళ్లు చితికిపోయిన కారణంగా మరణించాడు.

రైల్వే మెయిల్ సర్వీసుకు చెందిన ఒక లారీ సోమవారంనాడు మీనంబాకం విమానాశ్రయంవద్ద బోల్తాపడింది. లారీలోవున్న 15 మంది పనివారలు (ఆర్. ఎమ్. ఎస్. కు చెందినవారు) గాయపడ్డారు.

చెన్నపురిలో ప్రైవేట్ బస్సురేట్లను పునర్నిర్ణయించడానికి ప్రభుత్వం చేసిననిర్ణయంపట్ల నిరసన తెల్పుతూ ఆదివారంనాడు పెరంబూరులో జరిగిన కారవంవు సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది.

చెన్నపురిలో స్త్రీల హిందీ కళాశాల

మద్రాస్, నవంబర్ 8—

హిందూస్థానీ ప్రచార సభవారు ఓర్వహిందమన్న స్త్రీల హిందీ విశారద కళాశాల నవంబర్ 5 వ తేదీనుంచి పనిచేయగలదు. ఈ కళాశాలలో 16 నెలల కోర్సు వుంటుంది. ఈ కోర్సులో ఉత్తీర్ణులైనవారు చెన్నరాష్ట్రంలోని హైస్కూళ్లలో హిందీ ఉపాధ్యాయినులుగా నియమింపబడుతారు.

విలాస వస్తువులపై దిగుమతి పన్నుల హెచ్చింపు: ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు చర్య

ఆముదంపై, ఆముదంగింజలపై ఎగుమతిపన్ను రద్దు

నూలుబట్టల ఎగుమతి పన్ను కొంత తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబరు 9—

ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాలను అరికట్టే నిమిత్తం విలాసవస్తుసామగ్రిపై దిగుమతి సుంకాలను హెచ్చించడానికీ, నూలుబట్టలపై ఎగుమతి పన్నును తగ్గించడానికీ, ఆముదంపైన, ఆముదం గింజలపైన ప్రస్తుతం విధించబడుతున్న ఎగుమతి సుంకాన్ని వెంటనే పూర్తిగా రద్దు చెయ్యడానికీ ఇండియా ప్రభుత్వం సంకల్పించినట్టు నేటొక ప్రకటన చెయ్యబడింది.

ఈ ప్రకటనలో ఇలా వున్నది:

1948 అక్టోబర్ 4 వ తేదీన, అక్టోబర్ 22 వ తేదీన చేసిన ప్రకటనలలో, ఇన్‌ఫ్లేషన్ ప్రమాదలను అరికట్టడానికీ, పారిశ్రామికోత్పత్తిని అధికం చెయ్యడానికీ తాను తీసికొంటున్న చర్యలను ఇండియా ప్రభుత్వం వివరించింది.

పారిశ్రామికాభివృద్ధికి లభ్యపడగల ఆర్థిక సంపదను పెంపొందించడానికి ప్రయత్నిస్తూ; ప్రజల అదనపు కొనుగోలుశక్తిని హరించి వెయ్యాలని అప్పుడు భావించబడింది. విలాస వస్తు సామగ్రిపై సుంకాలను హెచ్చిస్తే ఈ రెండు లక్ష్యాలు కొంతవరకు సిద్ధిసవి. తక్షణమే కొన్ని దిగుమతి సుంకాలను హెచ్చించడానికి ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీచేసిందికూడా.

ముఖ్యంగా బీరు, బ్రాందీ, విస్కీ, మున్నగు సారాయములపైన, పొగాకు, సిగరెట్లు మున్నగు వాటిపైన బంగారపు పూతపూసిన విలాసవస్తువులపైన, ఆటవస్తువులపైన దిగుమతి సుంకాలు హెచ్చించబడుతవి. ఇప్పుడున్నదానికంటె ఈ వస్తువుల అసలు విలువలో నూటికి 25 వంతుల వరకు సుంకాలు హెచ్చించబడుతవి.

సిల్కుగుడ్డలు, ఆర్టుసిల్కుగుడ్డలు మున్నగు విలాసవస్తువులపై విధించబడుతున్న సర్ ఛార్జి ఆయిదవవంతునుంచి సగానికి హెచ్చించబడుతుంది. ఇందువల్ల ప్రస్తుత మున్నదానికంటె ఈ వస్తువుల విలువలో నూటికి 25 వంతుల పన్ను నిక్కర్షంగా ఎలాగూ హెచ్చించబడుతుంది.

మోటారు కార్లపైన, టాక్సీకార్లపైన కూడా దిగుమతిపన్నును హెచ్చించవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నప్పటికి, అందువల్ల, "స్టాండర్డ్ రేటును" వాటి అసలు విలువలో నూటికి 50 వంతుల నుంచి 60 వంతుల వరకు హెచ్చించాలని "ప్రిఫరెన్షల్ రేటును" వాటి అసలు విలువలో నూటికి 42½ వంతులనుంచి 54 వంతుల వరకు హెచ్చించాలనీ ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే, రవాణాసౌకర్యాల దృష్ట్యా, మోటారు బైసికిల్స్, బస్సులు మున్నగువాటిపై సుంకాలను మాత్రం హెచ్చించకూడదని ప్రభుత్వం భావించింది.

పైన పేర్కొనబడిన వస్తువులలో చేటి దిగుమతులకు ఇప్పటికే విధినిషేధము ఉన్నవో ఆ వస్తువులను "ఓపెన్ జనరల్ లైసెన్సు" కింద దిగుమతి చేసుకోడానికి ప్రభుత్వం అనుమతిస్తుంది. ఇన్‌ఫ్లేషన్ను నిరోధించడానికి ప్రభుత్వం తీసికొంటున్న చర్యలలో ఇదొకటి.

నూలుబట్టలపైన నూనెలపైన, నూనెవిత్తులపైన ముఖ్యంగా ఆముదంపైన, ఆముదపు విత్తులపైన- ఎగుమతి పన్నులు విధించబడడం మన ఎగుమతి వ్యాపారానికి భంగకరంగా వున్నదని ఇటీవల ప్రభుత్వానికి కొంతమంది తెలియజేశారు.

ఈ విషయాన్ని ప్రభుత్వం కూలంకషంగా పరిశీలించి, మన పరిశ్రమలకు, వ్యాపారానికి కూడా దోహదమివ్వడానికి కొన్ని పన్నులపై ఎగుమతి పన్నును తగ్గించడానికీ, కొన్నింటిపై గల పన్నును రద్దుచెయ్యడానికీ నిర్ణయించింది. ప్రస్తుతం నూలుబట్టలపై, వాటి అసలు విలువలో నూటికి 25 వంతుల ఎగుమతి పన్ను విధించబడుతున్నది. దీనిని నూటికి 10 వంతులకు తగ్గించడానికీ, ఆముదంపైన, ఆముదపు విత్తులపైనా ప్రస్తుతం విధించబడుతున్న ఎగుమతి పన్నును తక్షణమే రద్దుచెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మార్పులను తెలియజేస్తూ అసాధారణ గెజెట్ ప్రకటనకూడా వెయ్యబడింది."

ఢిల్లీ వ్యవసాయ కళాశాల విద్యార్థుల సమ్మె

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఇండియాప్రభుత్వం ఆహార, వ్యవసాయశాఖ నిర్వహిస్తున్న వ్యవసాయ కాలేజీలోని 120 మంది విద్యార్థులు నిన్న సమ్మె ప్రారంభించారు.

తాము చెల్లించే నెలసరి జీతాలను తగ్గించాలని, విద్యార్థిక్కు వ ప్రొఫెసర్లను శాశ్వతంగా నియమించి విద్యాబోధన సక్రమంగా జరిగేటట్టు చూడాలని, ఒక ప్రిన్సిపాల్‌నుకూడా నియమించి, ఆయనకే పరిపాలనాధికారం మివ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ కే. యస్. పంజాబీ నేడు సమ్మెసాగిస్తున్న విద్యార్థులను కలుసుకొని వారికోర్కెలను తీర్చడానికి ప్రయత్నిస్తానని అన్నారు.



కాశ్మీర్ యుద్ధం: శత్రువు జరిపిన ముట్టడి వైఫల్యం

శ్రీనగర్, నవంబర్ 9—

ఉరీ యుద్ధరంగంలో ఝీలంనది అవతలిగట్టున భాకోటికి ఉత్తరదిశనున్న ఇండియన్ యూనియన్ అగ్రరక్షణస్థానంలో చొరబడడానికి శత్రువులు ఇటీవల సాగించిన యత్నం సందర్భంలో శత్రువక్షంలో 32 మంది మరణించినట్లు, అనేకమంది గాయపడినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నారు. ఇండియన్ యూనియన్ సైనికులు ఎదురు ముట్టడి జరిపి, శత్రువులను పారదోలి, ఘన విజయం సాధించారు.

ఈ ముట్టడినిగురించి తెలుస్తున్న వివరాలివి: శత్రువులు పెద్దపెద్ద ఫిరంగులను ప్రయోగిస్తూ భాకోటికి ఉత్తరదిశను ఛోటా కాజీనాగ్ పర్వతంవద్ద మొదట కనిపించారు. వెంటనే యూనియన్ సైనికులు శత్రువులను ఎదుర్కొని వారిని తరిమివేశారు. తరవాత శత్రువులు 300 మంది మూడువైపులనుంచివచ్చి, యూనియన్ సైనికులను ముట్టడించారు. అప్పుడు రెండుగంటలసేపు యుద్ధంచేయగా శత్రువులు వారిపక్షంలో మరణించినవారిని 20 మందిని వెంటబెట్టుకుని పారిపోయారు.

ఆ దేసమయంలో శత్రువులు ఛోటాకాజ్‌నాగ్‌కు వాయవ్యదిశను ఒక మైలు దూరానవున్న భిజాల్ దోరీవద్ద యూనియన్ అగ్రస్థానాలపై దాడి జరిపినారు. అక్కడ జరిగిన యుద్ధంలో శత్రువులు పరాజితులై పారిపోయారు అప్పుడు శత్రువులలో 12 మంది మరణించారు; పలువురు గాయపడ్డారు.

ఈ యుద్ధాల సందర్భంలో ఇండియన్ యూనియన్ సైనికులకు రాయల్ ఇండియన్ వైమానికులు సహకారంచేసి, శత్రుశ్రేణులను ఛిన్నాభిన్న మొనర్చారు.

వారిని తరిమివేశారు. అప్పుడు శత్రువులు వారిపక్షంలో గాయపడినవారిని, మరణించినవారిని 15 మందిని తీసుకుని పారిపోయారు.

ఉరీ వాయవ్యదిశలో ఇండియన్ యూనియన్ స్థానాలపై శత్రువులు నవంబర్ 6 వ తేదీని 46 ఫిరంగిగుండ్లు ప్రయోగించారు.

టిత్వాల్ రంగంలో కూడా యూనియన్ సైనికులు, శత్రువులు ఒకరిపైనొకరు ఫిరంగులు పేల్చుకున్నారు.

పూంచ్ ప్రాంతంలో పురోగమనం సాగిస్తున్న 500 మంది శత్రువులపై యూనియన్ సైనికులు ఫిరంగులు ప్రయోగించారు. అప్పుడు గాయపడిన, మరణించిన శత్రువులసంఖ్య 35 వుంటుందట.

ఢిల్లీకి కాశ్మీర్ మహారాజా రాక

న్యూఢిల్లీ, నవంబర్ 8—

కాశ్మీర్ మహారాజా, మహారాణీతోసహా జమ్మూనుంచి బయలుదేరి నేటి మధ్యాహ్నానికి నూఢిల్లీ చేరుకున్నారు.

రక్షణశాఖ మంత్రి కార్యాలయ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 9—

లదిక్ లోయలో లెహ్‌కు వాయవ్యదిశలో నున్న శత్రుసమూహంపై యూనియన్ సైనికులు నవంబర్ 7 వ తేదీని శతఘ్నులను ప్రయోగించినట్లు ఇండియా రక్షణశాఖమంత్రి కార్యాలయం వారు ప్రకటించారు.

గురాయిస్‌కు ఉత్తరదిశకు, వాయవ్యదిశకు మధ్య శత్రువుల సంచలనం అధికంగా వున్నందున వారిని యూనియన్ సైనికులు ఎదుర్కొని చెదరగొట్టారు.

టిత్వాల్ రంగంలో నవంబర్ 5, 6, 7 తేదీలలో యూనియన్ గస్తీదళాలు శత్రువులపై మోర్టార్ బాంబులను ప్రయోగించి వారిని చెదరగొట్టినవి.

టిత్వాల్‌కు నైరుతిదిశనుంచి శత్రువులు యూనియన్ స్థానాలపై మోర్టార్ ఫిరంగులను ప్రయోగించగా, యూనియన్ సైనికులుకూడా శతఘ్నులను ప్రయోగించి శత్రువుల ఉద్యుత్తాన్ని అణిచివేశారు.

పూంచ్‌కు ఈశాన్యదిశలో శత్రువులు కందకాలు తవ్వుకుంటుండగా, కందర గాడిదలతో కాల్వలు దాటుతుండగా వారిపై యూనియన్ సైనికులు మోర్టార్ ఫిరంగులు ప్రయోగించి వారిని చెదరగొట్టారు.

పూంచ్ తూర్పువైపున నవంబర్ 6 వ తేదీని ఇండియన్ యూనియన్ విమానాలపై శత్రువులు మరతుపాకులు ప్రయోగించారు. కాని, వాటి మూలంగా వైమానికులకు బాధ కలుగలేదు.

నవంబర్ 6, 7 తేదీలలో నౌషేరావద్ద వున్న యూనియన్ స్థానాలపై శత్రువులు 80 ఫిరంగిగుండ్లను ప్రయోగించారు. దానివల్ల శత్రువులు సాధించగలిగిన దేమీలేదు.

సాంబా-కథూరా సరిహద్దు ప్రాంతంలో నవంబర్ 4, 5 తేదీలలో రెండు యుద్ధాలు జరిగినవి. సాంబాకు ఈశాన్య దిశను, కిరన్ సాహెబ్ ప్రాంతానికి ఆగ్నేయ దిశను జరిగిన ఈ యుద్ధంలో ఆరుగురు శత్రువులు మరణించారు; ఆయిదుగురు గాయపడ్డారు. ఈ యుద్ధాల సందర్భంలో రాయల్ ఇండియన్ వైమానికులు యూనియన్ సైనికులకు సహకారంచేసి, శత్రుస్థానాలపై మరతుపాకులు ప్రయోగించారు.

నిమిషానికి పన్నెండు ఫిరంగిగుండ్ల ప్రయోగం

ఛాంబ్‌వద్ద శత్రువుల దాడి వివరాలు

జమ్మూ, నవంబర్ 8—

ఛాంబ్ సమీపంలోను హమీర్‌పూర్‌వద్దను ఇండియన్ యూనియన్ స్థావరాలపై శత్రువులు యిరవై ఆయిదేసి పౌనుల బరువుగల ఫిరంగిగుండ్లను ప్రయోగించడాన్ని గురించిన మరికొన్ని వివరాలు తెలుస్తున్నవి. అప్పుడు శత్రువులు కనీసం 24 ఫిరంగులతో నిమిషానికి ఆరుమొదలు పన్నెండు ఫిరంగిగుండ్ల చొప్పున ప్రయోగించినట్లు అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెలుపుతున్నారు.

నవంబర్ 8 వ తేదీని మాత్రమే శత్రువులు 300 ఫిరంగిగుండ్లు ప్రయోగించారు. ఆ తరవాత రోజులలోవారు అంతకన్న అధికంగా ఫిరంగిగుండ్లు పేల్చారట. యూనియన్ సరిహద్దులో ఒక మైలుదూరం చొరబడి అక్కడినుంచి శత్రువులు ఈ ఫిరంగిగుండ్లను ప్రయోగించారట.

సరిహద్దు ప్రాంతాలలో అనేకసార్లు యుద్ధాలు జరిగాయి. కాని, శత్రువులు యూనియన్ ప్రాంతంలోనికి ఇలాటి ఫిరంగులను తీసుకురావడానికి ఇదే ప్రథమ పర్యాయమట.

కాశ్మీర్ సంస్థానం పరిహద్దుకు లోవలి వైపు మూడుమైళ్ళప్రాంతంలో ఏనావరంమీదా బాంబులు వేయకూడదని అధికారులు రాయల్ ఇండియన్ వైమానికులకు ఉత్తరువులు జారీచేసివున్నందున, ఛాంబ్ సమీపంలో శత్రువులు వుంచిన ఫిరంగులు చెక్కు చెదరకుండా వున్నవి.

ఛాకోటీవద్ద శత్రువుల ముట్టడి వైఫల్యం

న్యూఢిల్లీ, నవంబర్ 8—

కాశ్మీర్ యుద్ధరంగంలో ఛాకోటికి ఈశాన్యదిశను అయిదు మైళ్ల దూరానవున్న ఇండియన్ యూనియన్ సైనిక స్థావరంపై దాదాపు 300 మంది శత్రువులు ముట్టడి సాగించబోగా, వారిపై యూనియన్ సైనికులు ఎదురుముట్టడిజరిపి

వింధ్య ప్రదేశంలో సోషలిస్టులపై నిఘా

ఒకని అరెస్టు: ఒకరికి బహిష్కారాజ్ఞ

రీవా, (వింధ్యప్రదేశ్), నవంబర్ 9—

సంస్థానాల పట్ల తన విధానాన్ని వివరిస్తూ ముందుగా వింధ్యప్రదేశంలో ఉద్యమాన్ని ప్రారంభించాలని ఇండియా సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించడంచేత, వింధ్యప్రదేశంలోని సోషలిస్టులపై నిఘా వుంచబడుతున్నది.

సోషలిస్టులకు ప్రాబల్యంవున్న స్థానిక కిసాన్ పార్టీ కార్యదర్శి వైద్యనాథ్ ప్రసాద్‌కు తక్షణం రీవా నుంచి వెళ్లిపోవలసిందిగా ఉత్తరువులు జారీ చేయబడినవి. ఠాకూర్ ప్రసాద్ అనే కిసాన్ వర్కరు అరెస్టు గావించబడినాడు.

వింధ్యప్రదేశ్ యూనియన్ అంతటి నుంచి వస్తూన్న వార్తలనుచూస్తే, ప్రస్తుతంవున్నట్టుగానే వింధ్యప్రదేశ్ ప్రత్యేక యూనియన్‌గావుండాలని అంటున్న వర్గం ఒకటి, యూనియన్‌ను రద్దుచేసి సంస్థానాలన్నీ సి పి తోనూ యు. పి. తోనూ చేరిపోవాలన్న వర్గం మరొకటివున్నట్టు తెలుస్తున్నది.

బర్మాలోని భారతీయుల భూముల సమస్య

పండిట్ నెహ్రూతో ప్రధాని రెడ్డియార్ సంభాషణలు

న్యూఢిల్లీ, నవంబర్ 10—

బర్మాభూమి సంస్కరణల చట్టం గురించి మద్రాసు ప్రధాని శ్రీ ఒ. పి. రామస్వామి రెడ్డియార్, ఆర్థిక శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ లాల్జీ మెహరోత్రా నిన్న ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూతో చర్చలు జరిపారు.

బర్మాలో భూములువున్న భారతీయ ప్రతినిధులు సోమవారంనాడు కేంద్ర ప్రభుత్వం కామన్‌వెల్తు వ్యవహారాలశాఖ ఉద్యోగులతో ఈ చట్టంపై చర్చలు సాగించారు ఈ చట్టం పెద్దపెట్టున ఆస్తిపాస్తుల ఉద్దేశించబడిందని, అక్కడి అనేక వేలమంది భారతీయుల ఆర్థిక స్థితిపై ఇది దెబ్బతీయగలదని ప్రతినిధులు నొక్కివక్కాణించారు.

భూములను జాతీయంచేసే విధానానికి భారతీయ భూస్వాములు ఎన్నటికీ వ్యతిరేకులుకారని, భూమి సంస్కరణల చట్టంలో సూచించబడిన నష్టపరిహారం వొట్టి బూటకమని వాదించారు.

బర్మాలో భారతీయులకు 30 లక్షల ఎకరాల భూమి (దాదాపు రు. 90 కోట్లు ఖరీదుచేసేది) కలదని తెలుస్తున్నది.

విమానాల ద్వారా సత్వరంలేఖల బట్వాడా

రాత్రులలో విమానసర్వీసు విషయమై సమాలోచన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 8—

మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీలమధ్య విమాన టపా సౌకర్యాలు అధికతరం చేయడం విషయమై రహదారుల శాఖామంత్రి కార్యాలయం వారు ఆలోచిస్తున్నారు. ఈ నాలుగు నగరాలనుంచి రాత్రివేళలలో విమాన సర్వీసులను వారు నడపదలచినారు. ఈ విమానాలు నాగపూర్ వంటి ఒక కేంద్రస్థలం మీదుగా వెళతాయి.

ప్రతిరోజు రాత్రివరకు విమాన టపా ఉత్తరాలను సేకరించి, వాటిని రాత్రివేళ విమానాలలో పంపుతారట. ఈ విమానాలలో ప్రయాణీకులను కూడా తీసుకువెళతారు వారికి వాటిలో నిద్రపోడానికి సౌకర్యాలు చేస్తారట. తెల్లవారే సరికి ఈ విమానాలు గమ్యస్థానాలు చేరుకోగానే వాటిలోని విమాన టపాను తపాలాఫీసులద్వారా వారులకు అందజేస్తారట.

ఈ ఏర్పాట్ల విషయమై మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ (మంత్రి) శ్రీ ఖుర్షీద్‌లాల్ (డిప్యూటీ మంత్రి) తంతి, తపాలా విమాన శాఖాధికారులతో సమాలోచిస్తున్నారు.

తూర్పు బెంగాల్ హిందువుల వలస సమస్య

ఢిల్లీలో ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశంలో చర్చనీయాంశం

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులు డిసెంబర్ మొదటివారంలో న్యూఢిల్లీలో సమావేశమై, పాకిస్తాన్‌నుంచి ఇండియాకు హిందువుల వలస మున్నగు సమస్యలను గురించి చర్చించనున్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో హిందువులకై కొన్ని జిల్లాలను ప్రత్యేకించవలసిందని ఒక కొత్త ప్రణాళికను ఇండియా ప్రభుత్వంవారు ప్రతిపాదించనున్నారని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. హిందువుల తరలింపును పాకిస్తాన్ అధికారులు నిరోధించలేకపోతే, తూర్పుబెంగాల్ నుంచి వస్తున్న హిందువుల నివాసానికి కావలసిన ప్రాంతాన్ని పాకిస్తాన్ వదులుకోవలసి వస్తుందని ఇండియా ప్రభుత్వాధికారులు సూచించివున్నారట.

ఈ సమావేశానికి పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ కూడా హాజరుకానున్నాడట.

సర్దార్ పటేల్ సూచనపై చర్చ జరుగుతుందట

తూర్పుబెంగాల్ హిందూ శరణార్థుల పునరుజ్జీవన సౌకర్యం నిమిత్తం పాకిస్తాన్ కొంత ప్రాంతాన్ని ఇండియాకు వదలుకోవాలని ఇటీవల సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన ప్రకటనను గురించికూడా ఢిల్లీ సమావేశంలో చర్చ సాగుతుందని పాకిస్తాన్ ఆర్థికశాఖామంత్రి ఖ్వాజా షాహబుద్దీన్ తెలిపినాడు.

"బెదరింపులకు పాకిస్తానీలు లొంగరు!"

సర్దార్ పటేల్‌కు తూర్పుబెంగాల్ ప్రధాని జవాబు

ఢాకా, నవంబర్ 8—

తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ నూరుల్ అమీన్ నేడు మైమెన్ సింగ్‌లో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, తూర్పుబెంగాల్ శరణార్థులకు పునరుజ్జీవన సౌకర్యాలు చేయడానికి సరిపడునంత భూభాగాన్ని పాకిస్తాన్ వదలుకోవాలని ఇటీవల సర్దార్ పటేల్ నాగపూర్‌లో చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా ఖండించాడు.

తూర్పు బెంగాల్ ప్రధాని ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నాడు:

"సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగాన్ని బట్టి చూస్తే ఇండియా పాకిస్తాన్‌ల మధ్యన సాయుధ సంఘర్షణ అనివార్యంగా కనిపిస్తున్నది. దీని మూలంగా తూర్పు బెంగాల్ హిందువులు తరలి వెళ్ళడం మరింత అధికమౌతుందేగాని తగ్గదు. దీనినిబట్టి చూడగా పాకిస్తాన్‌పై ఇండియాకు దురాక్రమణోద్దేశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ఇండియా నాయకులు పాకిస్తాన్ నిర్మాణానికి హృదయపూర్వకంగా ఒడబడక, ఆర్థిక దిగ్బంధాలద్వారా పాకిస్తాన్‌ను రూపుమాపడానికి చూస్తున్నందుకు వారిని నిందించవలసి వస్తున్నది. ఇండియా నాయకులు వారి ఆశయసిద్ధికి బలప్రయోగం చేయనున్నారు కాబోలు.

"తూర్పు బెంగాల్ తరలింపు సమస్య తూర్పుబెంగాల్ ప్రభుత్వం కంట్రోల్ చేయగల విషయాల కిందికివచ్చే అంశంకాదు. తూర్పు బెంగాల్ హిందువులు మానసిక, ఆర్థిక కారణాలను పురస్కరించుకునే తరలివెడుతున్నట్లు మా ప్రభుత్వం ఇటీవల ప్రకటించివున్నది.

"ఇండియన్ యూనియన్‌లోని నాయకులు బాధ్యతారహితంగా చేసే ప్రకటనలే ఈ తరలింపుకు ముఖ్యకారణం. మైనారిటీలకు తూర్పు బెంగాల్‌లో భద్రత ఎంత మాత్రం వుండదనే భావాన్ని ఈ నాయకులు కల్పించారు. తూర్పు బెంగాల్‌నుంచి పశ్చిమ బెంగాల్‌కు వెళ్లిన హిందూ నాయకులు ఎన్నికల సంబంధమైన ప్రయోజనాల నిమిత్తం హిందువుల తరలింపును ప్రోత్సహిస్తున్నందుకు వారిని నిందిస్తున్నాను.

"సర్దార్ పటేల్ ప్రసంగాన్ని బట్టిచూడగా ఆయన తూర్పుబెంగాల్ హిందువుల తరలింపు సందర్భంలో పాకిస్తాన్‌ను బెదరిస్తున్నట్లు కనిపిస్తుంది. పాకిస్తాన్ విషయంలో ఎవరికైనా దురుద్దేశాలున్నచో, తద్విమూలంగా కలిగే తీవ్ర ఫలితాలనుగురించి వారిని తిరిగి హెచ్చరిస్తున్నాను ఇలాటి బెదరింపులకు పాకిస్తానీలు లొంగిపోరు ఇదివరలో ముస్లిములకు మాతృభూమి సంపాదించడానికి విద్వేషాలను అంతరించుకుని, పాకిస్తాన్ పతాకం కిందచేరి, అనేక త్యాగాలుచేసి పాటుపడినవారు, అంత అప్యాయంగా సంపాదించుకున్న పాకిస్తాన్‌ను రక్షించుకోడం సందర్భంలో ప్రాణాలు అర్పించడానికి కూడా వెనుదీయరు."

తూర్పుబెంగాల్ హిందువులకు ఇక న్యాయం జరగవచ్చు

డాక్టర్ బి. సి. రాయ్ ప్రకటన

కలకత్తా, నవంబర్ 8—

డాక్టర్ బి. సి. రాయ్ (పశ్చిమ బెంగాల్ ప్రధాని) నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, తూర్పు బెంగాల్‌లో హిందువుల సురక్షితజీవనమకు అనుకూల పరిస్థితి కల్పించడానికి ఇండియా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు సూచించారు.

త్వరలో ఢాకాకువెళ్ళనున్న పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ అక్కడిప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నట్లే కనిపిస్తున్నదని డాక్టర్ రాయ్ అన్నారు.

ఢాకాలో ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ నియామకం మూలంగా అక్కడిమైనారిటీవర్గాలకు విశ్వాసం చేకూరగలదని, ఇక అక్కడి హిందువులు పశ్చిమబెంగాల్‌కు తరలిరావడం మానివేస్తారని డాక్టర్ రాయ్ అన్నాడు. మున్ముందు తూర్పు బెంగాల్ హిందువులకు న్యాయం జరగగలదనే ఆశను డాక్టర్ రాయ్ ప్రకటించారు.

భోజనమే గండం?

కడుపునొప్పి, వాయువు, గుండెమంట మూలంగా మీకు భుజించడమే గండమనిపిస్తే, భోజనానంతరం కొంచెం "బిస్‌మాగ్" "BISMAG" ("బైసురేటెడ్" మెగ్నీషియా)ను సేవించండి. అది జీర్ణకోశబాధలకు మూలకారణమైన అదనపు ద్రవాలను విరిచివేస్తుంది. అప్పుడు మీకు ఇష్టం వచ్చినవి తిని చక్కగా వాటిని జీర్ణించుకోవచ్చును.

అప్పుడు మీకు కావలసింది

"బిస్‌మాగ్"

BISMAG

అందరు కెమిస్టులవద్ద, స్టోర్లలోను పౌడర్, టేబ్లెట్లుగా లభిస్తుంది.

సోల్ ఏజంట్లు

జియోఫ్రే మానర్స్ అండ్ కో; లిమిటెడ్

బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోర్

మధుమేహంతో బాధపడుతున్నవారికి ప్రాణరక్షణ

"సోమ మహాంతక్" ఒక్కటే శరణ్యం: అన్ని రకాల మధుమేహ వ్యాధుల నివారణకు ఇది దివ్యౌషధం. ఇది మూత్రంలోని పంచదారను తగ్గించి, రోగికి బలాన్ని ఒసగుతుంది. ప్లీహం, యకృత్ సంబంధమైన దోషాలను సరిదిద్దుతుంది. ఇంజక్షన్, ఉపవాసాలు అవసరంలేకుండా శాశ్వతశక్తి కృతు "సోమ మహాంతక్" అమోఘమైనది. ఇదివరలో నిరాశచెందిన వారికంతరికీ ఈ ఔషధాన్ని మేము సిఫారసుచేస్తున్నాము. వెల రు. 5/8. వి. పి. అణాలు 13/-. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

KAVIRAJ—M. BHATTACHARYYA (A.M.)
120/1/1, Upper Circular Road, Calcutta 6

EMBROIDERY MACHINE

కొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పువ్వులు, సీనరీలు అతి సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు సూదులతో సహా మిషను ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే

Deen Brothers, Aligarh—17.

ఉబ్బసం-శ్వాసకాస కఫం కరిగిపోతుంది..

దగ్గు, ఊపిరినొప్పి పోతుంది

దగ్గు, గురక, ఊపిరినొప్పితో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తంలో ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణిచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణిచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుళ్ల హాయిగా నిద్రపట్టుతుంది. పొగుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) టేబ్లెట్లు సేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీద శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికి, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలుపడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ. గుణం కనిపించనిచో, ఖాళీసీసాతిరిగిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీ కెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ నిస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాసను, శ్వాసాన్ని నివారిస్తుంది.

Mendaco
మెండాకో

Ad. No. B. D. 10/2

బహిష్టు

ఏ కారణంవలననైనా కాలంగా నిలిచిపోయినా, "మంజికేసరి"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కంట్రాక్టువ్రాసిఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు. 5-0-0.

"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది. శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 2-0-0.

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదనవిలాస్ రసాయన్" వీర్యక్షీణతను, నరాల బలహీనత, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 2-8-0.

KAVIRAJ M. KABYATIRTHA,
70, Cornwalis Street, Calcutta 6.

జిల్లాలు

చేనేత పారిశ్రామికులకు నూలు సప్లయి

అర్యా,

చేనేతపనివారికి మూడునెలల నుంచి నూలు సప్లయి చెయ్యకపోవడం ఆశ్చర్యకరంగా ఉన్నది. మగ్గాలు మూలబడి బూజుపట్టిపోతున్నవి. ప్రభుత్వంచేసిన నూలు సరఫరా ఏర్పాటు చాలా అసంతృప్తికరంగా ఉన్నది. "ఏజెన్సీల ద్వారా" అనే నియమమయం లేకుండా నేరుగా చేనేత పనివారందరికీ వెంటనే నూలు సప్లయి చెయ్యకపోతే చేనేత పారిశ్రామికులు పస్తులుండవలసిన పరిస్థితి ఏర్పడగలదు. ఆగస్టునెల కోటా యింతవరకు యివ్వలేదు. అధికారులు ఈ విషయమై నిర్లక్ష్యంగా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే శ్రద్ధవహించి పారిశ్రామికులందరికీ నూలు సరఫరా చేయించవలసిందిగా కోరుతున్నాను.

వరదన్నపేట 8-11-1948. } ఇట్లు, వల్లా ...రాజు, వరదన్నపేట తాలూకా చేనేత పారిశ్రామిక సంఘ...

విద్యుచ్ఛక్తి ద్వారా అధిక ఆహారోత్పత్తి

మద్రాసు ప్రభుత్వం సన్నాహాలు

మద్రాసు, నవంబర్ 9—

ఎలక్ట్రో-కల్చర్ విధానంద్వారా ఆహారోత్పత్తిని అధికం చెయ్యడానికి మద్రాసు ప్రభుత్వం తగు సన్నాహాలు చేస్తున్నది.

ఈ విధానం అమలుపరచే సందర్భంలో స్పెషల్ ఆఫీసరుగా శ్రీ ఎ. ఆర్. శ్రీనివాసరావు గారిని ప్రభుత్వం ఇటీవలనే నియమించింది. ఈ విధానంవల్ల ఉత్పత్తి ఎంత ఎక్కువవుతుందీ తెలుసుకునేందుకు ... జిల్లాలోని తిరూర్ గ్రామంలో పరిశోధనలు జరపడానికి ప్రభుత్వంవారికి అన్ని సదుపాయాలు కలుగజేసింది.

ఎలక్ట్రో-కల్చర్‌గురించి ఒక ప్రభుత్వప్రకటన తెల్పిన వివరాలివి:

"... విద్యుచ్ఛక్తిని ప్రవహింపజేసే విధానాన్ని ఎలక్ట్రోకల్చర్ అంటారు. దీనిమూలంగా విద్యుచ్ఛక్తి ప్రసారం జరుగుతుంది. కాబట్టి, సంబంధమున్న ప్రాంతానికంతటికీ అది సులభంగా చేరుతుంది."

మద్రాసుప్రభుత్వం ఇట్టి పరిశోధన జరపడానికి అన్నివిధాలైన సదుపాయాలు చేసింది. వాటి ఫలితాలకై ఎదురుచూస్తున్నది. తిరూర్ వ్యవసాయ కేంద్రంలో జరిగే ఈ పరిశోధన ఫలితను చూచి మరికొన్ని ప్రాంతాలలోకూడా వీటిని జరిపించే విషయమై ఆలోచించగలమని తెలుస్తున్నది.

ఫలోత్పత్తి పరిశోధనలు

ప్రభుత్వం క్రొత్త ఏర్పాట్లు

మద్రాసు, నవంబర్ 9—

చెన్నరాష్ట్రంలోని ప్రతి వ్యవసాయ కేంద్రంలోను పండ్ల ఉత్పత్తికి సంబంధించిన పరిశోధనలు జరిపే నిమిత్తం ఒక యూనిట్‌ను నెలకొల్పవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఆదేశించింది. మన రాష్ట్రంలో మొత్తం 41 వ్యవసాయ కేంద్రాలున్నవి.

ప్రత్యేకంగా పండ్ల పరిశోధక కేంద్రాన్ని నెలకొల్పడానికయ్యే ఖర్చుకన్నా ఈ విధంగా ఖర్చు తక్కువ కాగలదని తెలుస్తున్నది.

ఒక్కొక్క యూనిట్‌కు సంబంధించి పరిశోధనను ప్రత్యేకించవలసిన్నదని కూడా తెలియవచ్చింది.

ఇప్పుడు చెన్నరాష్ట్రంలో పండ్ల పరిశోధక కేంద్రాలు ఐదుమాత్రమే వున్నవి. మరి ఐదింటి స్థాపనకు ప్రభుత్వం ఇదివరలోనే ఉత్తరువులు జారీచేసింది.

గాంధీజీపై క్రొత్త అమెరికన్ పుస్తకాలు

విరివిగా ప్రచురణ

న్యూయార్కు, (నిదానంగా)—

భారత జాతిపిత గాంధీజీ హత్య జరిగిన తరువాతనుంచి అమెరికన్ పబ్లిషర్లు ఆయన జీవితంగురించి, ఆయన ఉద్యమంగురించి క్రొత్త పుస్తకాలను అచ్చువేస్తున్నారు.

గాంధీజీగురించి జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన వ్యాసాలను ఈమధ్యనే జాన్ డే ఒక సంపుటంగా ప్రచురించాడు.

సెప్టెంబర్ నెలలో పబ్లిక్ ఎఫైర్స్ ప్రెస్‌వారు "గాంధీ ఆత్మకథ"ను అమెరికాలో మొదటిసారి ప్రకటించారు. అమెరికన్ పత్రికలు దీనిని విరివిగా సమీక్షచేసి ఎక్కువగా పబ్లిసిటీ ఇచ్చాయి.

లూయిస్ ఫిషర్ గాంధీజీ గురించి ఒక పుస్తకం వ్రాస్తున్నారు.

హెర్రీసోన్ మౌరెర్ గాంధీజీ జీవితచరిత్రను గురించి వ్రాసిన 128 పేజీల పుస్తకాన్ని డబుల్ డే ప్రచురించారు. గాంధీజీని మౌరెర్ పుస్తకం ప్రస్తుతించినంతగా ఇంకే పుస్తకం ప్రస్తుతించదు. ఇతను గాంధీజీని గురించి ఈ క్రింది విధంగా వ్రాశారు.

"సత్య, అహింసా స్వరూపుడైన దైవము వున్నాడా? అహింసద్వారా ఆయన్ని తెలుసుకోగలమా? గాంధీజీ ఉపదేశాలనుబట్టి ఈ ప్రశ్నలు ఉదయించగలవు."

ఈ పుస్తకాన్ని సమాప్తిచేస్తూ ఆతడీ క్రింది విధంగా వ్రాశాడు:

"గాంధీజీ మహత్తర ఉపదేశాలవల్ల నాకు విశ్వాసం కలదనీ వాటిని అనుసరించాలనే కోరిక కలదనీ మాత్రమే ఈ అల్పమానవుడు (రచయిత) చెప్పగలడు."

విజయనగరం, నవంబర్ 9—

ఇక్కడి ... ప్రముఖులు శ్రీ బొడ్డు శ్రీరాములుగారు నేడు విశాఖపట్నం ఆసుపత్రిలో స్వర్గస్థులైనారు.

జమీందారులకు నష్టపరిహారం

ఇబ్బంది లేకుండా మద్రాసు ప్రభుత్వం చెల్లిస్తుందని రెవిన్యూమంత్రి ప్రకటన

మద్రాసు, నవంబరు 9—

"జమీందారీల రద్దుబిల్లును లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా ఆమోదించి అది చట్టమైన పిమ్మట భూమిని సర్వేచేసి, లెక్కలను తయారు చేసిన తదనంతరమే ఒక్కొక్క జమీందారుకు చెల్లించవలసిన నష్టపరిహారం చెల్లించబడుతుంది" అని నేడే ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చిన రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు "ఆంధ్రపత్రిక" విలేఖరి ఇంటర్వ్యూ చేయగా అన్నారు.

రొక్కం రూపంలోగాని, బాండులరూపంలోగాని జమీందారులకు నష్టపరిహారం చెల్లించడానికి మద్రాసు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని కూడా రెవిన్యూమంత్రి అన్నారు.

కావలసిన డబ్బును సేకరించడంలో ఎంత మాత్రం ఇబ్బంది ఏర్పడవలసిన అవసరం లేదని కూడా అన్నారు. మద్రాసు ప్రభుత్వం జమీందారులకు చెల్లించవలసిన మొత్తం పన్నెండుకోట్ల రూపాయిలు అని పాఠకులకు విదితమే.

"జమీందారీల రద్దును ఆపడం బ్రహ్మకైనా వశంకాదు"

మద్రాసు, నవంబర్ 10—

జమీందారీల రద్దుబిల్లు చట్టమైన పిమ్మట అది అమలుజరగకుండా వారిలో ఏదో ఒక ప్లానును వ్యూహాలకు ఆటంకాలు కల్పించడానికి జమీందారులకు అవకాశం కల్పించే విధంగా బిల్లును మద్రాసు ప్రభుత్వం తయారుచేయలేదని, లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా ఆమోదించినపిమ్మట అమలులోనికి రాకుండా దాన్ని నిరోధించడానికి అవకాశ మేదీలేదని నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు అన్నారు.

ప్రజలవద్ద అప్పుతీసుకొని, ఆ డబ్బును నష్టపరిహారం క్రింద జమీందారులకు చెల్లించవలసినంత నష్టపరిహారం చెల్లించడానికి గల విధానంలో ఒక ... కూడా శ్రీ వెంకటరావుగారు అన్నారు.

'దేశశ్రేయస్సు దృష్ట్యా హిందీ అభ్యసించండి'

యువజనులకు మంత్రి సీతారామరెడ్డిగారి హితవు

మద్రాసు, నవంబర్ 10—

నవీన భారతంలోని యువజనులు తమ అభ్యున్నతి దృష్ట్యా, దేశ శ్రేయస్సు దృష్ట్యా హిందీ అభ్యసించాలని మద్రాసు ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ పోలూరు సీతారామరెడ్డిగారు నిన్నసాయంకాలం ... కాలేజీలో హిందీ అసోసియేషన్‌ను ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఉద్బోధించారు.

విద్యార్థులు విద్యేతర విషయాలు అభ్యసించవలసిన ఆవశ్యకతను గురించి, నవభారత నిర్మాణానికి కృషిసాగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

"ఢిల్లీ" యుద్ధనౌక

మద్రాసునుంచి పయనం

మద్రాసు, నవంబర్ 10—

హెచ్. ఎమ్. ఐ. ఎస్. "ఢిల్లీ" యుద్ధనౌక నేడు ఉదయం మద్రాస్ హార్బరునుంచి బయలుదేరి దక్షిణ దేశ పర్యటనకు వెడుతున్నది. ఈ యుద్ధనౌకతోపాటు వారి రెండు చిన్ననౌకలు హెచ్.ఎమ్.ఐ.ఎస్. "కృష్ణ" హెచ్. ఎమ్. ఐ. ఎస్. "కవేరి" కూడా వెళ్ళినవి.

అవి మద్రాస్ హార్బర్‌లో ఐదురోజులపాటు వున్నవి.

ప్రజలకు సందర్శన

నిన్న మధ్యాహ్నం 12 గంటలనుంచి కొంది వేలమంది మద్రాసు హార్బరుకువెళ్ళి యుద్ధనౌకను చూచినారు.

సాయంకాలం మంత్రి భక్తవత్సలం, ఛీఫ్ మిస్టర్ శ్రీ పాశాల వెంకటరామయ్యగారు, హైకోర్టు జడ్జీలు నౌకను సందర్శించారు.

రాజాజీహాల్‌లో సన్మానం

మద్రాసు, నవంబర్ 9—

రియర్ అడ్మిరల్ జె. టి. ఎస్. హాల్‌కు నిన్నరాత్రి రాజాజీహాల్‌లో సన్మానం జరిగింది. మేజర్ జనరల్ ఏ. ఏ. రుద్రా, మంత్రి కె. మాధవ మీనన్, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు, కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. ఎస్. మలయప్పన్, ఉన్నత సైనికోద్యోగులు సన్మానసభకు హాజరయినారు.

శ్రీ టి. ఆర్. వెంకటేశ అయ్యర్ రియర్ అడ్మిరల్‌కు స్వాగతం చెప్పారు.

కుమారి కమల నృత్యప్రదర్శనం చేసింది.

పాటియాలాలో మంత్రులతో శ్రీ వి. పి. మీనన్ చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 9—

శ్రీ వి. పి. మీనన్ (ఇండియాప్రభుత్వం సంస్థానాల మంత్రిత్వ సలహాదారు) నిన్న పాటియాలాకువెళ్ళి, నేటికి న్యూఢిల్లీకి మరలివచ్చాడు. పాటియాలాలో మిస్టర్ బచ్‌రోసహా ఆయన పాటియాలా యూనియన్ మంత్రులతోను, ఉద్యోగులతోను చర్చించాడు.

తిరుపతి, నవంబర్ 7—

విల్లిపురం సమీప గ్రామానికి చెందిన ఆర్. గాఖవులు నాయిడు కుమారుడు కన్నన్ నాయకర్ తిరుమలలో ఉరిపోసుకుని చనిపోయినాడు. తిరుమల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్బరాయలుగారు దర్యాప్తుచేసి అతడు ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ణయం చేశారు.

తెలుగు జిల్లాలలో రేవుల అభివృద్ధి

మద్రాసు ప్రభుత్వం సన్నాహాలు

మద్రాసు, నవంబర్ 9—

కాకినాడ రేవును అభివృద్ధిపరచడం యుద్ధానంతరపునర్నిర్మాణ ప్రణాళికలలో ఒక ముఖ్య కార్యక్రమమని మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నిన్న రాత్రి ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రం నుంచి ప్రసంగించిన సందర్భంలో సూచించారు.

కాకినాడ, కడలూర్, నాగపట్నం రేవులలో ఓడలనుంచి సరకులు దింపడానికి, ఓడలకు సరకు ఎత్తడానికి వార్ఫులను పునర్నిర్మించి అధిక సౌకర్యాలు కలుగచేయడం, కాకినాడ డ్రెడ్జర్‌ను, వర్క్ షాప్సును పునర్నిర్మించడం, కొన్ని రేవులలో ఆధునాతన పద్ధతులపై విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలుగచేయడం, మరి కొన్ని రేవులలో గోడౌన్లు మరమ్మతులు చేయడం చెన్నరాష్ట్రంలోని రేవుల అభివృద్ధి కార్యక్రమంలో ముఖ్యాంశాలని వివరించారు. తూత్తుకుడి రేవు అభివృద్ధికి నాలుగు లక్షల రూపాయిలు మంజూరు చేయబడినవని తెలియజేశారు.

ఈ కార్యక్రమాలకు చిన్నరేవుల నిధులు వినియోగించబడుతవని విదితం చేశారు.

కొన్నాళ్లలో మరి కొన్ని చిన్నరేవులను ఏర్పాటు చేసేవిషయమై ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నది. కొన్నారేవులద్వారా చౌకలో రవాణాలు సాగించడం ప్రభుత్వం లక్ష్యమని విదితంచేశారు.

గుంటూరు జిల్లాలో అతి పురాతనమైన నిజాంపట్నంరేవును, పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురం రేవును అభివృద్ధిపరచవలసిందిగా ప్రభుత్వం ఇదివరలోనే ఉత్తరువులు జారీ చేసిందని తెలియజేశారు.

ఓడలు లంగరు వుత్తరించవలసిన అవసరం లేకుండా రామేశ్వరంగుండా ఒక పెద్దకాలువను త్రవ్వేవిషయమై పరిశీలన జరుగుతున్నదని తెలియజేశారు.

ఇక రాష్ట్రంలోని చిన్నకాలువల ప్రసక్తి తెచ్చి రైళ్లు, రోడ్లు రవాణాలు రాగానే వీటి ప్రాముఖ్యత తగ్గిపోయిందని, కొన్ని ప్రాంతాలలో వీటి ఉపయోగం లేదని, మరికొన్ని ప్రాంతాలలో వీటి మరమ్మతులు అవసరమై వున్నవని పేర్కొన్నారు.

సరుకు రవాణాకు వీటిని అత్యంత ఉపయోగకరమైనవిగా వుంచడానికి గల అవశ్యకతను వివరిస్తూ ఇలా అన్నారు:

"చెన్నరాష్ట్రంలోని కాలువలన్నీ కాలా ఆలోచనలో వున్నవనే చెప్పాలి. వాటిపై తక్కువ ఖర్చుతో సకాలంలో ... వారి కొన్ని మరమ్మతులు అవసరమైవున్నవి.

కొన్నియేండ్లక్రితం కాలువల అభివృద్ధి కెన్నో ప్రణాళికలు పరిశీలించబడినవి. యుద్ధకాలంలో రైల్వేరవాణాకు విపరీతంగా ఏర్పడిన కారణంచేత కాలువల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి కొంతవరకు మరలింది. అభివృద్ధి కార్యక్రమాలు కొంతవరకు కొనసాగినవి. మరికొన్నింటిని వాయిదావేయడం జరిగింది.

ప్రస్తుతం వున్న కాలువలను బాగా అభివృద్ధి పరచడానికి కొన్ని ప్రణాళికలు ఉద్దేశింపబడినవి. కాలువలపై రవాణాలు విశేషంగా కొనసాగించడానికి వాటిని అభివృద్ధిపరచడం ఎంతయినా అవసరం.

ప్రస్తుతకాలంలో ఉత్పత్తి అధికంగా కొనసాగించవలసిన చౌకగా రవాణాలు సాగించవలసిన ఆవశ్యకత ఎక్కువగా ఏర్పడుతుంది. ముఖ్యంగా కొన్నిసరకులను చౌకగా రవాణా చేయవలసిన అగత్యంకూడా ఏర్పడుతుంది. కాలువల్లోనే వాటి చౌకరవాణాలు సాధ్యం కాదు. అట్టి సందర్భంలో కాలువల ప్రాముఖ్యత ఇనుమడించగలదు.

కాలువల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు ప్రభుత్వానికి అధికారాలు లేకపోయినా దేశం సర్వతోముఖాభివృద్ధికి అవి అతిముఖ్యమైనవని ప్రభుత్వం గమనించింది. ఆర్థికాభివృద్ధి ప్రణాళికలో వాటిని జతపరచి ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి అన్నారు."

కమ్యూనిస్టుపార్టీ లాడ్జిపై పోలీసుల దాడి

చెన్నపురిలోని పెక్కు ప్రాంతాలలో సోదాలు

మద్రాస్, నవంబర్ 9—

చెన్నపురిలో కమ్యూనిస్టులు నివసించే 12 ప్రాంతాలపై నిన్నపోలీసులు నిన్నరాత్రి ఒక్కమారుగా దాడిజరిపి దాదాపు మూడుగంటలసేపు సోదాలుజరిపారు. పోలీసులు 12 లారీలలో వెళ్ళినట్లు తెలుస్తున్నది. పోలీసు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆదేశాలననుసరించి ఈ సోదాలు జరిగినవి.

సోదాల ఫలితంగా అభ్యంతరకరమైన కొన్ని పత్రాలు దొరికినవి. తాయినేటలోని కమ్యూనిస్టుపార్టీ లాడ్జిపై దాడి జరిపిన సందర్భంలో చెన్నపురికి క్రొత్తగా వచ్చిన ఇద్దరిని ప్రశ్నించే నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తీసుకొనివెళ్ళారు. వారిలో ఒకరిని (కరణం విజాసి) ఇండియన్ పీనల్ కోడ్ 505 వ సెక్షన్ క్రింద అరెస్టుచేసి నిర్బంధంలో వుంచారు. త్యాగరాయనగర్‌లోని ఒక కమ్యూనిస్టు ఇంటిపై కూడా దాడిజరిగింది.

ఉత్తర మద్రాసులోను, ముంగంబాకం, చింతాద్రిపేట, ఓటేరి, వ్యాసర్పాడిలోను ఈ విధమైన సోదాలే జరిగినవి.

అలహాబాదులో రైల్వే టెలిగ్రాఫ్‌శాఖల ఆస్తి రక్షణ

అలహాబాదు, నవంబర్ 9—

కలకత్తా, ఢిల్లీనగరాలలో దుండగీండ్రు టెలిఫోన్ టెలిగ్రాఫ్ విధానాలను చెడగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు చేరుతున్నవి గనుక, అలహాబాదులో టెలిగ్రాఫ్, టెలిఫోన్, రైల్వే శాఖవారి ఆస్తుల రక్షణకు స్థానికాధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కీలక స్థానాలలో సాయుధ పోలీసులను, సైనికులను కాపలా వుంచారు. ఈ శాఖల కార్యాలయాలలోకి ఎవ్వరినీ పోవటానివ్వకుండా చేస్తున్నారు.

1 వ పేజీ తరువాయి

భారత రాజ్యాంగ పరిషత్తు

శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ, గ్రామపంచాయితీలను గురించి డాక్టర్ అంబేద్కర్ అనవసరమైన విమర్శ చేయకుండా వున్నట్లయితే, అసెంబ్లీలో ఇంతగా ఈ సమస్యనుగురించి చర్చ జరపవలసిన అవసరంవచ్చి వుండేదికాదని అన్నారు.

సంపూర్ణ స్వపరిపాలనాధికారంగల గ్రామప్రజారాజ్యాలే ప్రాతిపదికగా నూతన రాజ్యాంగం వుండాలని వివరిస్తూ, ప్రస్తుతంవున్నదాన్ని చూస్తే ప్రజాస్వామ్య సూత్రాలలో అనుభవం పొందేందుకు గ్రామీణులకు అవకాశమేలేదని అన్నారు. కొన్ని సంస్థలకు సభ్యులను ఎన్నుకొనడానికి ఐదేండ్లకు ఒకసారి గ్రామీణులు సమావేశం కావడం తప్ప నూతన రాజ్యాంగంలో గ్రామప్రజలకు ఎలాంటి అవకాశం లేనేలేదనికూడా అన్నారు.

ప్రాథమిక హక్కులనుగురించి ముచ్చటిస్తూ, జీవించడానికి ప్రతివ్యక్తికిగల హక్కుగాని, ఆ వ్యక్తి జీవనోపాధికిగల సాధనంగాని రాజ్యాంగంలో వివరించబడలేదని విమర్శిస్తూ, రాజకీయ ప్రజాస్వామ్యంతోపాటు ఆర్థిక ప్రజాస్వామ్యమే దేశం ఆశిస్తున్నది. ఈ ప్రసక్తే రాజ్యాంగం ముసాయిదాలో కానరాదని శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు.

భవిష్యత్తులో ఉత్పత్తి కొందరు స్వార్థపరులచేతుల్లోనే నిలిచిపోకుండా చూడవలసిన అవసరం ఉందని వివరిస్తూ, ఇందుకుగాను తమకై సోవియట్ రష్యా అనుసరించిన సూత్రాలనే ఇండియా కూడా అనుసరించడం అత్యవసరమని అన్నారు.

స్వత్తులు చేతులలో దేశం ఉత్పత్తి వుండగల సత్తలో దాని మూలంగా దేశానికి ఎంత నష్టం వాటిల్లగలదో స్పష్టమైనదని వివరిస్తూ, ఇండియా ... కమ్యూనిజమ్ చెరగబోయిందని,

ఆర్థిక ప్రజాస్వామ్యం విషయమై తమచేసే రాజ్యాంగపరిషత్తు ఒక నిర్ణయానికి రాకపోయిన ... ఇండియాలోకూడా కమ్యూనిజమ్ ప్రవేశించకుండా దాన్ని నిరోధించడం అసంభవం కావచ్చునని కూడా శ్రీ అనంతశయనం అయ్యంగార్ హెచ్చరించారు.

శ్రీ కాజీసయ్యద్ కరీముద్దీన్ ... నూతన రాజ్యాంగం ముసాయిదాలో ఆర్థిక విషయాలకు సంబంధించిన ప్లానులో అస్పష్టం ... చేయబడిందని అన్నారు.

అస్సాం నష్టపరిహారంలో అతి ముఖ్యం ఇండియాకంతటికీ ... విషయాన్ని విస్మరించరాదని సభ్యులకు శ్రీ చౌదరి హెచ్చరించారు.

శ్రీమతి రేణుకారే మాట్లాడుతూ, ఇదివరలో ... రాజ్యాంగంలో నిర్ణయించడం అవసరమని అన్నది.

శ్రీ హనుమాన్ గుప్తా మాట్లాడుతూ, హిందుస్థానీనే జాతీయభాషగా ఆమోదించాలని చాలా మంది వాదిస్తున్నారని, అది ఉర్దూగాని, హిందీగాని కాదని, అసలు ఆ భాషేదని, అట్టిదానిని జాతీయభాషగా నిర్ణయించడం ఎలా సంభవమని ప్రశ్నించారు.

మహావీర త్యాగి మాట్లాడుతూ, ముసాయిదాను గాంధీజీ దృక్పథంలో పరిశీలించడం అవసరమని, ఆ దృష్టితో చూచినపుడు నిరాశ జనించడం సహజమని, గాంధీజీ హత్య గావించబడిన వెంటనే ఆయన సూత్రాలను విస్మరించడం శోచనీయమని అన్నారు.

ప్రభుత్వం స్వాధీనపరచుకొన్న ఆస్తులకు నష్టపరిహారం చెల్లించాలన్న క్లాజును విమర్శిస్తూ, ఇందుమూలంగా తగిన నష్టపరిహారమివ్వనిదే పెద్దపరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేందుకు అవకాశం వుండబోదని, దీన్నిబట్టి పరిశ్రమలను జాతీయం చేసే ఆలోచనకే స్వస్తి చెప్పవలసివస్తుందని అన్నారు.

మిస్టర్ పోకర్ సాహెబ్ మాట్లాడుతూ కొంతకాలంవరకు ఇంగ్లీషు-మాత్రమే రాజభాషగావుండాలి అన్నారు.

నవరాజ్యాంగంలో విచారణ లేకుండా ఒక వ్యక్తిని నిర్బంధంలో వుంచేందుకు ప్రభుత్వాలకు అధికారం వుండరాదని, వ్యక్తి స్వాతంత్ర్యాన్ని రక్షించడంలో హైకోర్టులఅధికారాలను ఇందుమూలంగా తగ్గించేఅధికారం శాసనసభలకు కూడా వుండరాదని అన్నారు.

అనంతరం శ్రీ కృష్ణస్వామి భారతి మాట్లాడుతూ, అరవైనుంచి కాంగ్రెస్ ఒక్కటే ఇండియా రాజకీయ రంగంలో పనిచేసిందని, ఈ రాజ్యాంగం ఫెడరల్ విధానం ప్రకారంగాక, యూనిటరీ విధానానుసారమే రూపొందించబడిందని, కొంతకాలంపాటు మైనారిటీలకు ప్రభుత్వోద్యోగాలలో ప్రత్యేక స్థానాలను కేటాయించడం సముచితమేననీ, ఎన్నికల సమయంలో దుష్కృత్యాలు జరగకుండా, వోటర్లందరికీ ఐడెంటిటీ కార్డులు (ఫోటోలతో సహా) యివ్వడం అవసరమని పేర్కొన్నారు.

శ్రీ కిశోర్ మోహన్ త్రిపాఠి ప్రసంగిస్తూ, వ్యవసాయాభివృద్ధిని నిర్వహించే కార్యభారాన్ని కేంద్రప్రభుత్వమే వహించాలని, జీవితావసరములైన ఆహారాది వస్తువుల ఉత్పత్తి, సేకరణ, పంపకం మున్నగు కార్యకలాపాలను కేంద్రప్రభుత్వమే నిర్వహించాలనీ, ఎన్నికలు జరుగవలసిన విధానం రాజ్యాంగంలోనే నిర్దిష్టంగా పేర్కొనబడాలనీ, పంద ఎకరాలకు మించి భూములు లేనివారు, ఆదాయపు పన్ను చెల్లించనివారు మాత్రమే ఎన్నికలలో పోటీచెయ్యడానికి అర్హులుగా పరిగణించబడాలనీ, అప్పుడే లక్షలాది గ్రామీణుల ప్రతినిధులు శాసనసభలకు ఎన్నుకోబడడం సంభావ్యమవుతుందనీ వుద్ఘాటించారు.

జాతీయపతాక, జాతీయభాష, జాతీయగీతం— వీటినిగురించి రాజ్యాంగంలో నిర్దిష్టంగా పేర్కొనాలనీ, "వందేమాతరం" గీతాన్ని జాతీయగీతంగా నిర్ధారించాలనీ, రాష్ట్రాలలో మాత్రం ఆయా రాష్ట్ర భాషలే రాజభాషలుగా వ్యవహరించబడాలనీ శ్రీ ... వక్కాణించారు.

శ్రీ బ్రజేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంటరీ డెమొక్రసీ ఇండియా పరిస్థితులకు అనుగుణంకాదనీ, ఫెడరల్ రాజ్యాంగవిధానంవల్ల పెక్కు పాకిస్థానులు దేశంలో యేర్పడే ప్రమాదం కలదని, అందువల్ల రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలన్నిటిని రద్దుచేసి దేశపరిపాలనను యావత్తు సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూల చేతులకు అప్పగించాలని అన్నారు. పార్లమెంటరీ డెమాక్రసీకి వెంటనే స్వస్తి చెప్పాలని, రాజ్యాంగ పరిషత్తు అర్థరహిత ప్రసంగాలతో దిక్కుతోచకున్నదని శ్రీ ప్రసాద్ చెప్పేసరికి సభ్యులంతా ఘొల్లున నవ్వారు.

శ్రీ మోటూరి సత్యనారాయణగారు మాట్లాడుతూ, రాజ్యాంగపు ముసాయిదాలో జాతీయతకంటె, అంతర్జాతీయత ఎక్కువగా ప్రతిబింబిస్తున్నదని, లోగడ ప్రజలకు చేసిన వాగ్దానాలను చెల్లించుకోడానికి ఏది ప్రభుత్వం జరగలేదని, సభవారితంలో జాతీయభాషను, రాష్ట్రభాషను ఏది నిర్ణయించవలసినది విస్పష్టంగా నిర్ణయించాలని చెప్పారు.

పూర్వకాలంలో, బలిష్ఠమైన కేంద్రప్రభుత్వం పరిపాలన చేసిన కాలాలలో మాత్రం భారతదేశం కీర్తి ప్రతిష్ఠలతో వర్ధిల్లిందని, అందువల్ల నేటి పరిస్థితులకు అనుగుణంగా తిరిగి సమర్థ కేంద్రప్రభుత్వం ... జరిగినప్పుడే దేశానికి సుస్థిరత యేర్పడుతుందని, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ కార్యక్రమం అభిలషణీయమైనదైనా, ప్రస్తుత పరిస్థితులలో పదిసంవత్సరాలవరకు దానిని వాయిదా వెయ్యాలని శ్రీ సురేష్ చంద్రమజుందార్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పరిపాలనక్రింద గల ప్రాంతాలలో ప్రజాస్వామిక విధానాలను ప్రవేశపెట్టాలని పండిత్ ముకుట్ బిహారీలాల్ భార్గవ కోరారు.

పత్రికా స్వాతంత్ర్యం

శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు మాట్లాడుతూ, పత్రికా స్వాతంత్ర్య రక్షణకై రాజ్యాంగంలో ఒక నిబంధనను పొందుపరచాలని, పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఎట్టి ప్రత్యేక శాసనాలు చెయ్యకూడదని, అమెరికన్ రాజ్యాంగంలోని నిర్దిష్టమై వున్నదని, ఇండియా కూడా ఆ ఆదర్శాన్ని అనుసరించాలని, భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణంవల్ల ఎట్టి విపత్తు కలుగబోదు సరికదా దానికి వెంటనే పూనుకోవచ్చునని ఉద్ఘాటించారు.

శ్రీ మాధవరావు సమాధానం

రాజ్యాంగ రచనాసంఘ సభ్యులు శ్రీ ఎన్. మాధవరావు విమర్శలకు జవాబు చెబుతూ ఇలా అన్నారు:

"రాజ్యాంగంలో అది చేర్చలేదు ఇది చేర్చలేదని చెప్పడం ... విమర్శించారు. గాంధీజీ ఆదర్శాలను పాటించలేదని మరికొందరు విమర్శించారు. కాని, అన్ని విషయాలలోను గాంధీజీ ఆదర్శాలను పాటించడానికి వీరు సిద్ధంగా వున్నారా? ... గాంధీజీ సాయుధబలాలను ప్రతిఘటించారు; శాసనసభలలో జరిగే చర్చలవల్ల కాలయాపనతప్ప వేరు ఫలితం వుండబోదని ఆయన అభిప్రాయం. ఇవన్నీ మనకు నచ్చుతవా?

"అంతేకాక, ప్రభుత్వోద్యోగుల జీతాలు నెలకు 500 రూపాయలకు మించకూడదని గాంధీజీ అభిప్రాయం. విమర్శకులందరు దీనికి సమ్మతిస్తారా? అసలు రాజ్యాంగ పరిషత్తు చేసిన నిర్ణయాలు మాత్రం గాంధీజీ ఆదర్శాలకు ఎంతవరకు అనుగుణంగావున్నవి? కనుక, అట్టి నిర్ణయాలను అనుసరించి, రాజ్యాంగాన్ని తయారుచేసిన రాజ్యాంగ రచనా సంఘానిది తప్పుకాదుకదా? గాంధీజీ ఆదర్శాలు వెనుకపడిపోతున్నవనీ, రామరాజ్య సిద్ధి దూరమైపోతున్నదనీ కొంతమంది కాంగ్రెస్ వాదులు దిగులుపొందుతున్న మాట వాస్తవం కాని, ఈవిషయంలో దానికి బాధ్యులయినవారిని విమర్శించడం తగునుగాని, రాజ్యాంగరచనాసంఘాన్ని దుయ్యబట్టుకొంటే ప్రయోజనం ఏమిటి?

"గ్రామాలను విశేషంగా అభివృద్ధి చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నో అవకాశాలున్నవి. కాని, అసెంబ్లీ ఎన్నికలు కూడా గ్రామపంచాయతీలద్వారా జరగాలంటే మాత్రం, గ్రామ పంచాయతీలలో పార్టీ రాజకీయాలతో ఉలకపలుకయేర్పడి, గ్రామపరిపాలన అధ్వాన్నం కాగలదు."

రాజ్యాంగ రచనాసంఘంలోని మరొకసభ్యుడు సర్ మహమ్మద్ సాదుల్లాకూడా విమర్శలకు జవాబుచెబుతూ, లక్ష్యనిర్వచన తీర్మానంలోని ఎనిమిది ప్రధానసూత్రాలకు రాజ్యాంగవిధానం బద్ధమై వున్నదనీ, మూడు అంశాలలోని వివిధ రాజ్యాంగాలను ... రాజ్యాంగ నిర్మాణం ... కొందరు దీనిని అతుకుల బొంతయని విమర్శిస్తున్నారనీ, కాని కళా వైదగ్ధ్యం ప్రస్ఫుటమయ్యే చక్కని అల్లికవలె ఈ రాజ్యాంగం రాణిస్తున్నదని తాను అభిప్రాయపడుతున్నాననీ వక్కాణించారు.

ఈ రాజ్యాంగపు ముసాయిదాను రాజ్యాంగ పరిషత్తు యథాతథంగా ఆమోదించ నక్కరలేదని, తగు మార్పులు చేసుకోడానికేమి, ఇష్టంలేని పక్షంలో త్రోసిపుచ్చడానికేమి దానికి అధికారమున్నదని చెబుతూ, కేంద్ర ప్రభుత్వ పాలనక్రిందగల ప్రాంతాల పాలనవిధానం నిర్ణయించే బాధ్యతను తాము రాజ్యాంగ పరిషత్తుకే వదిలిపెట్టామని సర్ సాదుల్లా పేర్కొన్నారు.

రాజ్యాంగపు ముసాయిదాను పరిశీలించవలసిందని డాక్టర్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదన అనంతరం ఆమోదించబడింది.

వచ్చే సోమవారంవరకు రాజ్యాంగ పరిషత్తు సమావేశం వాయిదాపడింది. ఆ నాడు తిరిగి రాజ్యాంగంపు ముసాయిదాపై క్లాజువారీగా చర్చ జరుగుతుంది.

బ్రిస్టల్, నవంబర్ 8—

నేడు బ్రిస్టల్ మ్యూజియంలో దక్షిణాఫ్రికా తరపున ప్రదర్శనం ప్రారంభం కాగా, బ్రిస్టల్ విశ్వవిద్యాలయ విద్యార్థులు అక్కడినుంచి వెళ్లిపోవాలని ఉత్తరువు చెయ్యబడింది.

ఈ విద్యార్థులు ఇంతకుముందు నగరంలో ఊరేగుతూ, దక్షిణాఫ్రికా జాత్యహంకారాన్ని విరసించే నినాదాలు చేశారు. మలాన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కరపత్రాలన్నీ పంచిపెట్టారు. ఆ కారణంచేత, ప్రదర్శనకుండి వీరిని పొమ్మన్నారు.

అతి శ్రేష్ఠమైన తేయాకుల మిశ్రణమే
దీని సాటిలేని రుచికి కారణము

Blended by
ISPAHANIS
FOR YOUR PLEASURE

మద్రాసు ఏజంటు: కే. టి. షరీఫ్, 31, గిడ్డంగి వీధి, జి. టి. మద్రాసు.

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపింది నారు. "మేముఅమ్మకముచేయు మావంటి (ఇమిటేషన్) "లక్ష్మీ బ్రాండ్ కాజాసూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గుర్తు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. అట్టి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచునాము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయుడు. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీసుకొనవచ్చును.

అమర్‌చంద్ శోభాచంద్,
కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్
96, నైనియప్ప నాయక్ వీధి మదరాస్ 3.

చీఫ్ టెక్నికల్ అడ్వయిజర్ (ఫెర్టిలైజర్ ప్రాజెక్ట్), న్యూఢిల్లీ 5-11-48 వ తేదీని వ్రాసిన నం. ఎఫ్ పి-6 (6)/48-Est. లేఖలో ఉదాహరించబడిన డ్రాఫ్ట్ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇది:

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

ఫెర్టిలైజర్ ప్రాజెక్ట్, సింద్రీ (బీహార్)

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫెర్టిలైజర్ ప్రాజెక్ట్, సింద్రీ (బీహార్)లో 25 "విద్యార్థి అప్రెంటిస్" స్థానాలకు, 25 "ట్రేడ్ అప్రెంటిస్" స్థానాలకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. ఈ రెండు రకాల అప్రెంటిస్‌ల సందర్భంలో అప్రెంటిస్ కోర్స్ మూడు సంవత్సరాలుంటుంది. ఉద్యోగ నియామకం పద్ధతులివి:—

1. విద్యార్థి అప్రెంటిస్‌లు: (ఎ) యోగ్యతలు: మెకానికల్, లేక ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్‌లోగాని, లేక అప్లయిడ్ కెమిస్ట్రీగల సైన్సులోగాని యూనివర్సిటీ డిగ్రీ పొందివుండాలి. లేక తత్తుల్యమైన యోగ్యతలు కలిగివుండాలి (బి) వేతనం స్కేలు: నెలకు రు. 150-15-60. (సి) వయస్సు: ఇరవైనిమిది సంవత్సరాలకన్న తక్కువ వుండకూడదు. (డి) అభివృద్ధికి అవకాశాలు: ఖాళీలు ఏర్పడినప్పుడు సింద్రీ ఫెర్టిలైజర్‌లోను, అట్టి గవర్నమెంట్ ప్రాజెక్టులలోను, ఈ అభ్యర్థులు అసిస్టెంట్ ఫోర్‌మన్, ఫోర్‌మన్ పదవులలోకి ప్రమోషన్ పొందడానికి అర్హత కలిగివుంటారు.
2. ట్రేడ్ అప్రెంటిస్‌లు: (ఎ) యోగ్యత: మెట్రిక్యులేషన్ (బి) వేతనం స్కేలు: నెలకు రు. 75-5-85 (సి) వయస్సు: పదిహేను సంవత్సరాలకన్న తక్కువ వుండకూడదు. (డి) అభివృద్ధికి అవకాశాలు: సింద్రీ ఫెర్టిలైజర్‌లోను లేక అట్టి గవర్నమెంటు ప్రాజెక్టులలోను ఖాళీలు వచ్చినప్పుడు, చార్జిమన్, అసిస్టెంట్ ఫోర్‌మన్, లేక ఫోర్‌మన్ ఉద్యోగాలలోకి అభ్యర్థులకు ప్రమోషన్ పొందడానికి వారు అర్హత కలిగివుంటారు.

అభ్యర్థులు ఎన్‌రోల్ కావడానికి పూర్వం, వారు నిర్దిష్టమైన కోర్సును పూర్తి చేయడం విషయమై వారుగాని, వారి తల్లిదండ్రులుగాని, వారి పోషకులుగాని బాండు వ్రాసి ఇవ్వాలి. పేరు, వయస్సు, విద్య, టెక్నికల్ యోగ్యతలు గురించిన వివరాలను, టెస్టిమోనియల్స్, నకిలీ కాపీలను, 1948 డిసెంబర్ 10 వ తేదీలోపున చీఫ్ టెక్నికల్ అడ్వయిజర్ (ఫెర్టిలైజర్ ప్రాజెక్టు) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సప్లయి, "ఎల్" బ్లాక్, న్యూఢిల్లీ, న్యూఢిల్లీ విలాసానికి చేరునట్లు పంపవలెను. ఉద్యోగాలను గురించి, నియామకం షరతుల గురించిన వివరాలకు చీఫ్ టెక్నికల్ అడ్వయిజర్ (ఫెర్టిలైజర్ ప్రాజెక్టు)కు వ్రాసి తెలుసుకోవచ్చును.

బాధ్యతాయుత ప్రభుత్వం: నిజాం నవాబు అధ్వర్యానికి స్టేట్‌కాంగ్రెస్ ప్రాతికూల్యం

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 9—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నియమావళిలో "నిజాం నవాబు అధ్వర్యం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన" అనే దానిలో "నిజాం నవాబు అధ్వర్యం కింద" అనే ముక్క మినహాయింపుకు నవంబర్ 13 వ తేదీన జరుగు స్టేట్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో నిర్ణయం జరుగుతుందని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెసులో నూతనంగా సభ్యులను చేర్పించడానికి తయారు అవుతున్న రసీదు ప్రస్తావాలలో "నిజాం నవాబు అధ్వర్యం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన" జరగాలనే లక్ష్యసిద్ధికి సంబంధించిన మాటలు తీసివేయబడినవి. నిజాం నవాబును పదవీభ్రష్టుణ్ణి చేయాలని ప్రజలు ఏదేవదే కోరడం వలన ఈ మార్పు జరుగుతున్నదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు సమావేశం అయిన వెంటనే భాషా ప్రయుక్త ప్రాతిపదిక మీద సంస్థాన విభజన జరగాలనే తీర్మానం చేయడంతో హైదరాబాదు రాజధానిగా, ఆసఫ్ జాహీ వంశ అధికారవిర్వహణకుగాని అవకాశంవుండదని కూడా సూచనప్రాయంగా తెలుస్తున్నది. నిజాం రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో ఈ తీర్మాన ప్రతిపాదన ప్రథమంగా జరుగుతుందని కూడా అభిజ్ఞవర్గాలలో ప్రచారం జరుగుతున్నది. ఈ తీర్మానంతో రాజరికాన్ని ఇంకా సహిస్తున్న తిరువాన్కూరు, మైసూరు, కొచ్చిన్ సంస్థానాలకు హైదరాబాదు మార్గదర్శకం కాగదని ప్రముఖ స్టేట్ కాంగ్రెసు సభ్యుడు నాతో మాట్లాడు చెప్పారు. ఇండియన్ యూనియన్‌లో భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణం జరగడానికి కూడా ఈ తీర్మానం ప్రోత్సాహకారి కాగలదని ఆయన వివరించారు.

భాషాప్రయుక్తంగా సంస్థాన విభజన జరిగి విభిన్న భాగాలను ప్రాంతీయరాష్ట్రాలలో విలీనం చేయడానికి రాజ్యాంగపరిషత్తు నిర్ణయించిన తరువాత, అది నిర్వహించవలసిన కార్యక్రమం బహు కొద్దిమాత్రమేననికూడా అనుకుంటున్నారు. కాగా, భాషాప్రయుక్త ప్రాంతీయులు ప్రాంతీయ రాష్ట్రాలలో లీనం అగుటకు, సంస్థానానికి కావలసిన తాత్కాలిక రాజ్యాంగాన్ని తయారుచేయవచ్చు ననికూడా తెలుస్తున్నది.

ఈలోగా స్టేట్ కాంగ్రెస్ సక్రమంగా, తగిన కట్టుదిట్టాలతో, క్రమశిక్షణతో వ్యవహరించగలిగే సంస్థగా తయారు చేయడానికి నాయకులు పూనుకున్నారు. దీనికి సంబంధించిన కార్యక్రమంలో ఒక భాగమే కొంతమంది సభ్యులపై డిసిప్లినరీ చర్యలు తీసుకోవడం. వీరిలో కొందరు ప్రజాస్వామికసూత్రాలకు విరుద్ధంగా కాంగ్రెసులో కొన్ని పదవులకు ఎన్నిక అయ్యారట. కాంగ్రెసు ప్రతినిధులుగా వున్న 1640 మందిలోను 250 మంది మీద, కాంగ్రెసుకమిటీ సభ్యులుగా వున్న 320 మందిలోను 40 మందిమీద క్రమశిక్షణ చర్య తీసుకుంటారట.

"ఇలాంటి తీవ్రచర్యలతో కిసాన్ మజ్దూర్ ప్రజాగ్రూపుకుచెందిన కొన్ని వర్గాలమీద పగ తీర్చుకొనే పద్ధతిలో స్టేట్‌కాంగ్రెస్ హై కమాండ్ వ్యవహరిస్తున్నదని ప్రజలు భావించడానికి అవకాశం వుంటుందికదా" అని నేను ప్రశ్నించగా స్టేట్‌కాంగ్రెస్ కార్యాచరణ సంఘ సభ్యుడు శ్రీ మాడపాటి రామచంద్ర రావుగారు సమాధానం చెబుతూ "క్రమశిక్షణచర్య తీసుకుంటున్న స్టేట్ కాంగ్రెస్ సభ్యులు ప్రతినిధులలో చాలా మంది కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్‌గ్రూపు సభ్యులుకాదని నేను స్పష్టపరచదలచాను. కాంగ్రెసులో ఉన్నత పదవులకు ఏదోవిధంగా ఎన్నిక కాబడిన వారి మీదనే డిసిప్లినరీ చర్యలు తీసుకోబడినవి" అని అన్నారు.

ఒకప్పుడు నిజాం పాలకులతో రాయబారాలు జరిపిన శ్రీ రామకృష్ణరావు, శ్రీ వైద్యగార్ల వ్యవహారాలను గురించి ప్రత్యేక కమిటీ పరిశీలన జరిగింది.

స్టేట్ కాంగ్రెస్ భవితవ్యం

హైదరాబాదు సంస్థానం ఇండియన్ యూనియన్‌లో లీనం అయిన తరువాతనే స్టేట్ కాంగ్రెస్‌ను ఆలిండియా కాంగ్రెసు కమిటీ అనుబంధ సంస్థగా చేయాలని నిర్ణయం జరిగింది. స్టేట్ కాంగ్రెసు ప్రస్తుత ప్రాథమిక సభ్యత్వం రెండున్నర లక్షలు. నూతనంగా కాంగ్రెసు సభ్యులను చేర్పించడం ప్రారంభం అయితే దాదాపు పదిలక్షల వరకైనా ఈ సభ్యత్వం జరుగుతుందని అనుకుంటున్నారు.

లాయిక్ ఆలీపై కేసు విచారణ

హైదరాబాద్ నవంబర్ 9—

నిజాం నవాబు మాజీ-ప్రధాని లాయిక్ ఆలీ తప్పించుకొని పారిపోయాడని, లేక తీవ్రంగా జబ్బుచేసిందని ప్రతిరోజు అనేక పుకార్లుబయలు దేరుతున్నవి. కాని మిలిటరీ ప్రభుత్వాధికారులు మాత్రం వీటిని అంగీకరించడంలేదు.

లాయక్ ఆలీ ఇంటికి ఇరుగుపొరుగున వున్న వారుమాత్రం, అప్పుడప్పుడు ఆయనకిటికీదగ్గరకు వస్తూవుండగా తాము చూశామని చెబుతున్నారు. ఆయన చాలా ఆరోగ్యంగా వున్నాడని, కాని ఆయనముఖంలో చిరునవ్వు కనిపించడంలేదని కూడా వారు అంటున్నారు.

లాయక్ ఆలీ ఫోటోతీయడానికి ఈ మధ్యను కొందరు పత్రికా విలేఖరులు ప్రయత్నించారు. కాని బంగళాగేటు కాపలాదారులు వారిని లోపలికి పోనీయలేదు. ఈ సందర్భంలో జరిగిన అలజడి విని లాయక్ ఆలీ ఒక బాల్కనీదగ్గరకువచ్చి నిలబడ్డాడట. ఇంతలో పత్రికా విలేఖరులు తమ కేమెరాలను ఫోకస్ చేస్తూవుండగా వెంటనే లోపలికి వెళ్ళిపోయాడు.

మధ్య వయస్సులోవున్న తలనెరసిన ఈ మాజీ.

నిజాం సరిహద్దులో కాంగ్రెస్ ప్రముఖుని ఘోరహత్య

విజయవాడ, నవంబర్ 9—

జగ్గయ్యపేట తాలూకాకు చెందిన ఒక ప్రముఖ కాంగ్రెసువాదిని నిజాం సరిహద్దు ప్రాంతంలో హత్య చెయ్యబడ్డట్లు వార్త వచ్చింది. 15 మంది కమ్యూనిస్టులు తుపాకులు, బల్లెములతో ఈ నెల 6 వ తేదీని తక్కెళ్లపాడు కాంగ్రెస్‌వాది శ్రీ జి. సీతారామారావుగారి యింటిపై దాడిచేశారట. వారు సీతారామయ్యగారిని దొడ్డిలోకి తీసుకొనిపోయి, కాళ్లు, చేతులు కట్టివేశారట. తరువాత ఆయనను వీధిలోకి లాగుకొనివచ్చి పొడిచి చంపివేశారట.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎన్. అప్పల నరసయ్యనాయుడుగారు, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె. వెంకటప్పనాయుడుగారు మలబార్ స్పెషల్ పోలీసుదళంతో కూడవరం, తమ్మర, లక్ష్మీపురం (సంస్థానం గ్రామాలు) గ్రామాలకువెళ్ళి అనుమానంపై ఆయిదుగురు సంస్థాన కమ్యూనిస్టులను అరెస్టు చేశారు.

శ్రీ సీతారామారావుగారు స్టేట్ కాంగ్రెస్ వారి పట్ల విశేష ఆదరాభిమానాలు చూపడం చేత ఆయనపై స్టేట్ కమ్యూనిస్టులు శత్రుత్వం వహించారని ఆ గ్రామాల ప్రజలు పోలీసు అధికారులకు తెలియజేశారు.

ప్రచారవిచారణ ప్రత్యేక ట్రిబ్యునల్‌ద్వారా జరుగుతుందని తెలుస్తున్నది. ఇండియా పోలీసుచర్యలు ప్రారంభింగానికి కొన్నిరోజులు ముందుగా నూతనంగా నియమింపబడిన ఇద్దరు మంత్రుల విముదల కావచ్చునని తెలుస్తున్నది. లాయక్ ఆలీ మంత్రివర్గంమీద ఆరోపింపవలసిన నేరాల సేకరణ దాదాపు పూర్తి కావచ్చిందట. నిజాం ఖజానాను స్వంతంగా ఉపయోగించుకోవడం, లూటీలు దౌర్జన్యాలు, హత్యలను ప్రోత్సహించడం మొదలగు నేరాలోపణలతో వీరిపై కేసులవిచారణ జరుగుతుందని తెలుస్తున్నది.

రజాకార్ల పీడ: తొలగిపోయిందని జనరల్ చౌధురి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 9—

"రజాకార్లవల్ల ఇక భయపడవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. హైదరాబాద్ ముస్లిములను నానాబాధలు పెడుతున్నామని మొయిన్ నవాజ్ ప్రచారం చేస్తున్న అభూతకల్పనలు సత్యవిదూరం. నిజాం నవాబుతో నేను చాలా సన్నిహితంగా వుంటున్నాను," అని హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి నేడు అసోసియేటెడ్‌ప్రెస్ విలేఖరికి చెప్పారు.

నిజాం నవాబు మిలటరీ గవర్నర్-మేజర్ జనరల్ చౌధురిని ప్రియమైన మిత్రుడా "(మై డియర్‌ఫ్రెండ్) అని బోధిస్తూ వుంటాడని ఈ సందర్భంలోనే తెలుస్తున్నది.

మెదక్ జిల్లాలో పర్యటన చేయడానికిగాను మిస్టర్ చౌధురి రేపు బయలుదేరి వెడుతున్నారు. నవంబర్ 12 వ తేదీ నుంచి ఉత్తర జిల్లాలలో పర్యటన చేస్తారు.

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేసిన సందర్భంలో మిలటరీ పరిపాలనపై మొయిన్ నవాజ్‌జంగ్ చేస్తున్న విష్ప్రచారాన్ని ఖండిస్తూ, ఈ మధ్యను సంస్థానంలోని జిల్లాలలో పర్యటన చేసిన సందర్భంలో పరిస్థితులు నానాటికి ప్రశాంత స్థితికి రావడం చూశానని, ప్రతిచోట హిందు, ముస్లిములు సమష్టిగా వ్యవహరించడం చూడగా తనకు చాలా ఆనందం కలిగిందని చెప్పారు.

"ఏవిధమైన కేసులు, ఆరోపణలు లేని రజాకార్లందరు వారి స్వగృహాలకు తిరిగిరావడానికి అవకాశం కలిగించబడుతున్నది. అనేకమంది విడుదల చేయబడ్డారు," అనికూడా అన్నాడు.

తనప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానం వలన సంస్థానకాంతికి భంగం కలుగుతుందని తాను భావించడంలేదని విలేఖరి ప్రశ్నకు సమాధానం చెబుతూ "రజాకార్లవల్ల ఇంక భయపడవలసిన అవసరంలే"దని అన్నాడు.

బడ్జెట్ వివరాలు

హైదరాబాద్ బడ్జెట్ వివరాలు త్వరలో ప్రకటిస్తారని తెలుస్తున్నది.

హైదరాబాద్ బడ్జెట్‌ను గురించి మిస్టర్ చౌధురి ఇలా అన్నారు:

"హైదరాబాద్ బడ్జెట్ సవ్యంగా వుంటుందని నేను ప్రకటించడంవలన బడ్జెట్ ప్రతిపాదనలు బహిరంగపరచబడినట్లుకాదని నా అభిప్రాయం. అనేక విధాలుగా మేము ఖర్చు తగ్గిస్తున్నాం. నిజాం సైనిక వ్యయాన్ని తగ్గించడంవల్లనే దాదాపు మూడుకోట్లరూపాయల ఆదాయం వస్తున్నది."

ఈ సందర్భంలో మిలిటరీ ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించవలసిన నిజాంసైనిక పోలీసుదళాల తగ్గింపు, సంస్థానంలోని విదేశీయులను స్వస్థలాలకు పంపించి వేయడాన్ని గురించి మాట్లాడుతూ "ఈ కార్యక్రమం అంతా అనుకున్న ప్రకారం జరుగుతున్న"దని చెప్పారు.

నిజాం సైన్యాలు మొత్తం మీద పదివేలు వుండేట్లు చేయడానికి అంచెలమీద కార్యక్రమం నిర్ణయించబడింది.

నిజాం పోలీసు దళాలను 25,000 నుంచి 15,000 తగ్గించడానికి ప్రణాళికలు తయారు చేయబడినవి.

ప్రభుత్వ భవనాలు, ఆఫీసుల దగ్గర కాపలా దారులుగా వుంచబడిన విదేశీయులు, అరబ్బులు, పఠానులు మొదలగువారిని స్వస్థానాలకు పంపించి హైదరాబాద్‌లో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొన్న వారిని ఆ పనులకు నియమిస్తారు.

కాపలాదర్యలు ఇండియా సైన్యాలు అమలు జరపడం అన్న ప్రసక్తి లేనేలేదనికూడా ఈ సందర్భంలో మిలటరీ గవర్నర్ చెప్పారు.

నవంబర్ 30 వ తేదీతో రద్దుకాగల ఇండియా, హైదరాబాద్‌ల యథాతథ ఒడంబడిక కాలపరిమితి పొడిగింపును గురించి అడిగినప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆ విషయానికి సంబంధించిన విర్ణయాలు తనకు ఏమీ, తెలియవని, కాగా బొంబాయిలో ఈ మధ్యను జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని గురించి చర్చ జరిగిందని, నిర్ణయాలను గురించి త్వరలోనే ఇండియా ప్రభుత్వం ప్రకటిస్తుందని తాను ఆశిస్తున్నానని తెలియజేశారు.

బొలారంలో మద్యనిషేధం

సికిందరాబాదు, నవంబరు 9—

తిరుమలగిరి, బొలారం ప్రాంతాలలోని గ్రామాలలోవున్న కల్లు, సారాయి దుకాణాలన్నింటిని మూసివేయాలని మిలిటరీ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఇక్కడవున్న మిలిటరీ సైనికులు అక్కడకు వెళ్ళకుండా చేయడానికి ఈ ఉత్తరువుచేశారు.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం?

కొన్ని వర్గాల ఆలోచన

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 9—

స్టేట్‌కాంగ్రెస్ హైకమాండ్ డిసిప్లినరీ చర్యలు తీసుకోదలచిన సభ్యుల ప్రతినిధులు కలిసి, త్వరలో సమావేశం కానున్న హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సర్వసభ్యసమావేశంలో కార్యవర్గంమీద విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించాలని ఆలోచనలు జరుగుతున్నవి.

అయితే కాంగ్రెసునుంచి తొలగించబడిన సభ్యులు ప్రతినిధులు ఆ సమావేశంలో పాల్గొనడానికి రావలసిందని ఆహ్వానాలు పంపించరు. కాని ఒకవేళ వారు ఏదోవిధంగా సమావేశంలో పాల్గొన్నా ఓటు చేయు అధికారం లేదుగనక, ఆవిధంగా విశ్వాసరాహిత్య తీర్మానం తీసికొని రావడానికి అవకాశాలు లేవని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు నాకు తెలియజేశారు.

నిజాంలో జాతీయ కార్మిక సంఘం

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదు అనుబంధశాఖ నియమావళి తయారు అగువరకు మిస్టర్ హెచ్. సి. హేద అధ్యక్షతక్రింద హైదరాబాదు కార్మికసమితి స్థాపించబడింది.

ఆచార్య వినోబా భావే హైదరాబాదు ప్రయాణం

సికిందరాబాదు, నవంబర్ 9—

సేవా గ్రామవాసి ఆచార్య వినోబా భావే నవంబర్ ఆఖరువారంలో హైదరాబాదు వస్తారు.

నిజాం బ్యాంకి లాభాలు

సికిందరాబాదు, నవంబర్ 8—

1948 సెప్టెంబరు 30 వ తేదీతో అంతంగు గత ఏడాదిలో నిజాం బ్యాంకి నికర లాభం రు 13,14,632-6-2 (ఉస్మానియా కరెన్సీ) అని నేడు బ్యాంకి అధికారులు ప్రకటించారు. ఈ మొత్తంలో రు. 90,000 బ్యాంకి ఉద్యోగులకు బోనస్ ఇస్తారు.

పాకిస్థాన్‌కు ఇండియా నుంచి వస్త్రాల సరఫరా

కరాచీ ఒడంబడికను అమలు జరపడానికి నిర్ణయం

బొంబాయి, నవంబర్ 9—

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులు నేడు బొంబాయిలో సమావేశమై 1948 మేనెలలో జరిగిన కరాచీ ఒడంబడికను అమలుజరపడం విషయమై నిర్ణయించుకున్నారు. ఈ ఒడంబడిక ప్రకారం పాకిస్థాన్‌కు ఇండియా మూడు లక్షల బేళ్ళ నూలు బట్టలను, లక్షబేళ్ల నూలును సరఫరా చేసి, పాకిస్థాన్ నుంచి 6½ లక్షల ముడిప్రత్తిని దిగుమతి చేసుకోవచ్చు.

ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలు ఆమోదించినమీదట దానిలోని వివరాలను కరాచీ ఏకకాలంలో ప్రకటిస్తారు.

నేటి బొంబాయిసమావేశంలో ఇండియా ప్రభుత్వ రాయబార వర్గానికి శ్రీ సి. సి. దేశాయ్ (వాణిజ్యశాఖా కార్యదర్శి), పాకిస్థాన్ రాయబార వర్గానికి మిస్టర్ జి. ఫారూక్ (పాకిస్థాన్ వాణిజ్యశాఖ కార్యదర్శి) నాయకత్వం వహించారు.

ఆయుర్వేదశాఖను పునర్నిర్మించే విషయమై విచారించడానికిగాను తిరువాన్కూర్ ప్రభుత్వం ఒక సంఘాన్ని మంగళవారంనాడు నియమించింది.

"నిజాంసాగర్" లక్షన్నర ఎకరాల అదనపు సాగుకు ప్రయత్నాలు

హైదరాబాదులో పదవప్రయాణాలకు కూడా ఏర్పాట్లు

హైదరాబాదు, నవంబర్ 8—

పదికోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 16 సంవత్సరాలక్రిందట పూర్తిచేయబడిన నిజాం సాగర్ రిజర్వాయరు పరిస్థితిని పరిశీలించవలసిందని హైదరాబాదు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

నిజాం సాగర్ రిజర్వాయర్ కాలువలు పదవలరాకపోకలకు ఉపయోగించడానికి అలోచనలు జరుగుతున్నట్లు నేటిరాత్రి చేయబడిన ఒక ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

నిజాం సాగర్ రిజర్వాయరు నిర్మాణం పూర్తి అయిన తొమ్మిది సంవత్సరాలలో 2,75,000 ఎకరాల భూమిని అదనంగా సాగుచేయడానికి అవకాశం వుంటుందని అంచనా వేయబడింది. కాని ఇంతవరకు 1,375,00 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చిందట.

హైదరాబాదు నగరానికి నూరుమైళ్ళ దూరంలో వున్న నిజాం సాగర్ విస్తీర్ణం 50 చదరపుమైళ్ళు. ఇండియాలో కృత్రిమంగా తయారు చేయబడిన పెద్ద సరస్సులలో ఇది రెండవది:

అంచనా వేయబడిన దానికంటె తక్కువ భూమి ఈ రిజర్వాయరుకింద సాగు అవడానికి గల కారణాలు పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒక డిపార్టుమెంటు ఏర్పాటు చేయబడింది. కావలసిన అభివృద్ధి కార్యక్రమాలనుకూడా త్వరత్వరగా అమలు చేస్తారు. సర్వే లు, కాలవల బాగుచేత, ఆయకట్‌రోడ్లు కూడా వేస్తారట. కాలవల నీటిని దుర్వియోగం చేయడానికి ప్రజలలో ప్రచారంచేస్తూ రైతులకు కావలసిన విత్తులు ఎరువులు సరఫరాకుకూడా పూనుకుంటారు.

నిజాం సాగర్ కాలువలలో పడవల ప్రయాణం ఏర్పాట్లు చేయడంతో వ్యవసాయ సరుకుల రవాణా చాలా సులభం కాగలదని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం

వరంగల్లు జిల్లాలో

సికిందరాబాద్, నవంబర్ 9—

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు చెందిన హైదరాబాదు కార్మికసమితి వారు వరంగల్లు జిల్లాలో సింగరేణి బొగ్గుగనుల దగ్గర నవంబరు 18 వ తేదీన పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం చేసుకొంటారు.

సికిందరాబాదు, నవంబర్ 9—

హైదరాబాదు కో-ఆపరేటివ్ కమ్యూనిటీ కార్పొరేషన్ ట్రాన్సుపోర్టు ఆఫీసరుగా వుంటున్న ఎన్. కె. గురుస్వామి నిజాం రేషనింగ్ డైరెక్టరుగా నియమించబడ్డారు.

వినిమయ వీధి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 10—

అమ్మకం సరుకు	రు. అ. పై.
నవరం దిబ్బరధర	76 2-0
పొట్లా బంగారం	113 6-0
మూసా బంగారం	112- 0-0
వెండి కడ్డీలు	176- 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెరిన్ నగరు కొత్తది బజారు ధర	144-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	867-0-0

కొబ్బరినూనె

(38 పౌనులు) గల తప్పి 1 కి	31-12-0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 9—

నేటి ఓపెనింగు	31.47
నేటి క్లోజింగు	31.45

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ దశమి గురువారం నవంబర్ 11-వ తేదీ

దశమి సాయంత్రం 4.48 గంటలవరకు

పూర్వాభాద్ర నక్షత్రం పూర్తిగా

వర్జ్యం: పగలు 11.47 నుండి 1.35 గంటలవరకు

మద్రాసు రేడియో

శుక్రవారం, నవంబర్ 12

211 మీటర్లలో ఉదయం 7.10 వెస్ట్మన్‌గుడి త్రివిజాకయ్యర్ (కచ్చేరి). 7.30 ఆర్. సరస్వతి రామమూర్తి (గాత్రము). 8.30 ఎం. గోవిందస్వామినాయుడు (వేణుగానం). మధ్యాహ్నం 12-30 ఎ.బి. రామం (గాత్రము). 2.15 మేడూరి రాజాకృష్ణ (పిడేలు). సాయంత్రం 4 గంటలకు ఎమ్. ఎస్. చంద్రశేఖరయ్య (గాత్రము). 5.30 ఎస్. గోపాల్ (గాత్రము). 6.20 ఎమ్. కన్నబిరాన్ (గాత్రము). 8.30 వి. గోవిందస్వామినాయకర్ (పిడేలు). 9.40 శ్రోతలు కోరిన రికార్డులు. 10 గంటలకు భద్రాచలరామదాసు కీర్తనలు. ప్రయాగ నరసింహశాస్త్రిచే.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60 86 మీటర్లలో సాయంత్రం 4.30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు 7.30 మొహరం తెలుగులో ప్రసంగం. ఎస్. షరఫుద్దీన్.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు

సర్వే ప్రారంభానికి మద్రాస్, నిజాం ప్రభుత్వాల అనతి

78 కోట్ల రూపాయలు వ్యయంకాగలదట: 25 లక్షల ఎకరాలను సాగుచేయగలదట

మద్రాసు, నవంబర్ 9—

చెన్నరాష్ట్రంలోని వివిధ ప్రాంతాలభూములకు నీటిని సరఫరా చెయ్యడానికేగాక చెన్నపురికి మంచినీటిని పుష్కలంగా సప్లయి చెయ్యగల కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణ వివరాలు కింది విధంగా ఉండగలవని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

హైదరాబాద్ సరిహద్దు ప్రాంతాలలో కృష్ణానదికి ఎగువను ఒక అనకట్ట నిర్మించబడుతుంది. ఈ అనకట్ట, దానిచుట్టుప్రక్కల ప్రాంతాన్ని సర్వే చెయ్యవలసిందిగా మద్రాసు ప్రభుత్వం అప్పుడే ఉత్తర్వులు జారీచేసింది. హైదరాబాద్ సంస్థానంలోని ప్రస్తుతప్రభుత్వంకూడా ఈ కృషిలో మద్రాసు ప్రభుత్వానికి సత్వరమే తోడ్పడడానికి వీలుగా యిట్టి ఉత్తరువులను జారీచేసిందని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 78 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదనీ, యిందువల్ల 25 లక్షల యకరాలకు నీరు సరఫరా కాగలదని అంచనా వెయ్యబడింది.

ఈ సందర్భంలో పెన్నార్‌నదికి దిగువను మరొక అనకట్టను కట్టి, కృష్ణా నీటిని ఉత్తర పెన్నకు తీసుకురాగలరనీ, అ కాలువ పూండి మీదుగా రావడంచేత పూండి రిజర్వాయర్‌కు నీరు పుష్కలంగా సరఫరాకాగలదని అంచనా వెయ్యబడింది. చివరకు ఈ నీరు దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని వెల్లారులో కలుస్తుంది.

ప్రాజెక్టుకు సంబంధించిన విషయాల పూర్తి పరిశీలనకు దాదాపు ఒక సంవత్సరం పట్టుతుందని, ఆ పిమ్మటే తుది నిర్ణయాలు జరుగగలవని తెలుస్తున్నది.

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టువల్ల చెన్నపురికి జరుగగల ప్రయోజనం దృష్టిలో వుంచుకొని ఏయే ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యం యివ్వవలెనో నిర్ణయం చేయబడగలదనికూడా తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, నవంబర్ 9—

నవంబర్ 19 వ తేదినుంచి 21 వ తేదీవరకు లక్నోలో కేంద్రసలహా సంఘ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి కార్మిక మంత్రి జగజీవనరామ్ అధ్యక్షత వహిస్తారు.

యజమానులకు కార్మికులకు మధ్య రాజీ సంసకం, సమంజస వేతనాలకు సూత్రాలను నిర్ణయించడం, కార్మికులకు యజమానులచేత సముచిత వేతనా లిప్పించేందుకు తగు సంస్థల స్థాపించడం మొదలగు విషయాలన్నీ ఈ సమావేశం ఎజెండాలో ప్రధానాంశాలు.

తుంగభద్ర ప్రాజెక్టుకు ప్రాధాన్యం

శ్రీ కళా వెంకట్రావుగారి వివరణ

మద్రాస్, నవంబర్ 9—

రామపాదసాగర్ ప్రాజెక్టు కన్నా తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికే ప్రాధాన్యం యివ్వబడుతుందని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు "ఆంధ్రప్రభ" విలేఖరికి నేడు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఢిల్లీనుంచి ఈ రోజునే వీరు చెన్నపురికి తిరిగి వచ్చారు.

ఏయే ప్రాజెక్టుల నిర్మాణం ముందుగా ప్రారంభించవలెనో నిర్ణయించేనిమిత్తం కేంద్రప్రభుత్వం నియమించినసంఘం యింకా తుది నిర్ణయాలు చెయ్యవలసివున్నదని విదితం చేశారు.

రామపాద సాగర ప్రాజెక్టుకు యివ్వవలసిన ప్రాధాన్యం దాని నిర్మాణానికి అవసరమైన వస్తుసామగ్రి లభ్యంకావడంపై ఆధారపడివుంటుందని తెలియజేశారు.

ఓటర్లుగా చేరిన వయోజనులు

నూటికి 90 మంది

మద్రాస్, నవంబర్ 9—

చెన్నరాష్ట్రంలోని వయోజనులలో నూటికి 90 మంది అక్టోబర్ ఎనిమిదవ, తొమ్మిదవ తేదీలలోనే వోటర్లుగా చేర్చుకోబడినారని చెన్నరాష్ట్రం ఎన్నికల కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వరన్ నేడు "ఆంధ్రప్రభ" విలేఖరికి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. మొత్తం జనాభాలో నూటికి దాదాపు 46 మంది వయోజనులై వుంటారని అంచనా వేయబడిందట. ఆ రెండుతేదీలలోను మొత్తం 2, 38, 74, 712 మంది వోటర్లుగా చేర్చుకోబడినారు.

కటక్, నవంబర్ 9—

కటక్‌కు అయిదు మైళ్ళదూరంలో కట్‌జూరీ నదిపై ఆనకట్ట నిర్మాణం సందర్భంలో శంకుస్థాపన చేయడానికి ఇక్కడికివచ్చిన శ్రీ ఎన్. వి. గాడ్గిల్ (ఇండియా ప్రభుత్వం వర్క్సు, గనుల శాఖామంత్రి) నేడు కలకత్తా మీదుగా ఢిల్లీకి మరలి వెళ్ళారు.

సూపర్ ఆటోమాటిక్ "మిల్స్" ఐస్ క్రీమ్ ఫ్రీజర్

40—గ్యాలన్ కెపాసిటీ హార్డెనింగ్ కాబినెట్‌తో సహా



వెంటనే డెలివరీకి సిద్ధంగా వున్నది

మూడు సూక్ష్మ ప్రక్రియలు:—

మొదట స్విచ్‌ని స్టార్ట్ చేయండి. తక్కిన పనినంతా ఫ్రీజర్ చూసుకుంటుంది. కావలసిన వస్తువులన్నిటినీ హోపర్‌లో వుంచండి. కంట్రోల్స్‌ను సరిగ్గా అమర్చండి. దానితో అంతా సరిపోతుంది. వేసిన సామగ్రి అంతా చక్కగా గడ్డకట్టగానే, ఫ్రీజింగ్ టైమ్ కంట్రోల్స్ అనుద్ర వానంతట అదే రిఫ్రిజరేషన్‌ను విరిపివేస్తుంది.

ఇతర వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

ఆడిసన్ అండ్ కో, లిమిటెడ్

మద్రాసు — బెంగుళూరు — వెల్లింగ్టన్

హెచ్చరిక

ప్రస్తుతం కర్పూరం అత్యధికంగా నాసిరకమయినది కర్పూరంలో కాగ్ ... ఎక్కువ పాలకును తెచ్చి, అసలైన కర్పూరంగా అమ్ముతున్నారు. ఇట్టి కర్పూరాన్ని వాడకాలలో వాడితే ఆరోగ్యానికి ఎంతో ప్రమాదం సంభవిస్తుంది.

మా వాక్ బ్రాండ్ కర్పూరం స్వచ్ఛమైన ఆహారమని ... మా బ్రాండ్ గ్యారంటీ.

మేము పెంచరీ, ... ఇంగ్లీషు ... అమ్ముతాము.

గోపాల్‌జీ ఛాంపి అండ్ కో.,

30, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు ...

హెడ్ ఆఫీసు: బొంబాయి. బ్రాంచి: మధుర.



ఉపయోగకరమైన, నమ్మకమైన మందు. అజీర్ణాశయంలోను, పేగుల్లోను, వాత, కడుపులో తిప్పడం, భోజనానికి ముందుగాని, భోజనానంతరం గాని నొప్పి, పేగుల్లో పుండుపడం, మొదలయిన దోషాలని నివారణ చేస్తుంది.

ఆమ్లప్రకోపం వల్ల కలిగే దోషాల నివారణకు, పోయనిద్ర మందులలో ముఖ్యమయినదానిని, శాస్త్రీయమైన పద్ధతులలో తయారు చేసినమందు.

కార్బో-కెమొలిన్

అలెంబిక్ వారిచే తయారు చేయబడినది.

AL. 500 Telugu

రు. 22/8 విలువగల రిస్ట్‌వాచీ ఉచితం

దసరా కన్సెషన్—15 రోజులు మాత్రమే

ఈ గడియారాలకు 10 సంవత్సరాల క్రిందటి ధరలకు ఇప్పుడు ప్రకటిస్తున్నాము. అన్ని వాచీలు శ్రేష్టమైనవి. కదు నైపుణ్యంతో స్విట్జర్లెండ్‌లో తయారైనవి. ఫ్లాట్ ... పెర్ఫెక్ట్ రేడియం. ప్రతి 5 సంవత్సరాల గ్యారంటీ.



నం. 122 రెక్టాంగ్యులర్ షేప్

5 జ్యువెల్స్ క్రోమ్	32/-	రోల్డ్‌గోల్డ్	38/-
7 " సుపీరియర్	44/-	రోల్డ్‌గోల్డ్	55/-
15 "	58/-	రోల్డ్‌గోల్డ్	72/-



నం. 121 (టొన్యూ లేక కర్వ్)

5 జ్యువెల్స్ క్రోమ్	37/-	రోల్డ్‌గోల్డ్	44/-
7 " క్రోమ్ సుపీరియర్	46/-	రోల్డ్‌గోల్డ్	58/-
15 " "	60/-	రోల్డ్‌గోల్డ్	75/-



నం. 123 ఫ్లాట్ షేప్ 4 జ్యువెల్స్ 28/-

7 జ్యువెల్స్ క్రోమ్	35/-	రోల్డ్‌గోల్డ్	48/-
15 " "	37/-	రోల్డ్‌గోల్డ్	60/-

నం. 124 (13 సైజు)

క్రోమ్ కేస్	18/8	రేడియం	20/-
సెంటర్ సెకండ్	22/8	"	24/-

అలారంటైమ్‌పీసు 16/-, సుపీరియర్ 20/-, శ్రేష్టమైనది 25/-.

పోస్టేజి, ప్యాకింగుకు 1/- అదనం. ఒక్కసారి ఏ మూడుకాలవాచీలనైనా కొనువారికి రు. 22/8 విలువగల ఒక వాచీ ఉచితం.

H. DAVID CO., Post Box No. 11424, Calcutta.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express." Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 268
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
12-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 806608

నాన్‌కింగ్‌లో సైనికశాసనం

నాన్‌కింగ్, నవంబర్ 11—

క్షుధార్తులైనవారు వేలకువేలుగా నిన్న రాత్రి నాన్‌కింగ్ వీధులలో తిరుగుతూ, మిలిటరీ ఆహారధాన్యాల డిపోలపై ముట్టడులు జరిపారు. సైనికులు సాగించిన కాల్పులలో అయిదుగురు పౌరులు మరణించారు. నాన్‌కింగ్‌లోను, చుటూ 40,000 చదరపుమైళ్ల ప్రాంతంలోను నేడు సైనిక శాసనం ప్రకటించబడింది.

పండిట్ నెహ్రూ

శుక్రవారం సాయంత్రం పత్రికా విలేఖరులతో గోష్ఠి

న్యూఢిల్లీ, నవంబర్ 11—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ శుక్రవారం సాయంత్రం పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగించగలరని తెలుస్తున్నది.

హోపే రాజధానికి ఉత్తరంగా చైనీస్ కమ్యూనిస్టుల విజృంభణ

నాన్‌కింగ్ సింహద్వారాన్ని పోలిన హుసుచౌదగ్గర తీవ్ర సమరం

షాన్సీ రాజధానిపై ఫిరంగికాల్పులు

చాంగ్ సైనికదళాల తిరుగుబాటు

నాన్‌కింగ్, నవంబర్ 10—

హోపే రాజధానీనగరం పావోటింగ్‌కు ఉత్తరంగా పదిమైళ్లదూరంలో తలవనితలంపుగా 20,000 మంది కమ్యూనిస్టు సైనికులు ప్రత్యక్షమవడంతో అక్కడకు నైరుత్యంగా 170 మైళ్లదూరంలోని షాన్సీ రాష్ట్రంలో సహాయపడడానికి పంపిన అదనపుబలాలను, జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ ఇటు మళ్లించవలసివచ్చింది.

ఇదేసమయంలో నాన్‌కింగ్‌కు ఉత్తరంగానున్న దుర్గమస్థానం హుసుచౌ దగ్గర రెండు ప్రభుత్వ సైనికదళాలు తిరుగుబాటు చేశాయి.

షాన్సీ రాజధానీనగరం తైయువాన్‌లో కమ్యూనిస్టు ఫిరంగి కాల్పులధ్వనులు అప్పుడే వినిపిస్తున్నాయి. నగరంపై ఫిరంగులు గురిపెట్టడానికి వీలైన స్థానాలకోసం భీషణ పోరాటం సాగుతున్నది. కమ్యూనిస్టులు షాన్సీ ఉత్తరభాగంలో కూడా ముట్టడులు జరుపుతున్నారు. ఈ ముట్టడులు కల్గాన్‌కు నైరృతిదిశను 100 మైళ్ళ దూరంలో పీపింగ్-సూయువాన్ రైలుమార్గంమీదుగా జరుగుతున్నవి.

మంచూరియానుంచి తూర్పు హోపేలోనికి 40,000 మంది కమ్యూనిస్టు సైనికులు చొరబడడంతో బొగ్గుగనుల కేంద్రం టోంగ్‌షాన్‌కు ప్రమాదం హెచ్చింది.

హుసుచౌలో ప్రభుత్వ సైనికుల తిరుగుబాటు

హుసుచౌకు రప్పించబడిన అదనపు ప్రభుత్వ బలాలు రెండు డివిజన్ల సైనికులు చేసిన తిరుగుబాటును అణచివేసినవి.

ఈ తిరుగుబాటును ప్రభుత్వ సైనికుల ఉడుపులలోని కమ్యూనిస్టు గూఢచారులు ప్రేరేపించారని సెంట్రల్ న్యూస్ ఏజన్సీ ప్రకటిస్తున్నది.

హుసుచౌ రక్షణలు పూర్తిగా విచ్ఛిన్నమైపోకుండా ప్రభుత్వ సైనికదళాలు ప్రథమశ్రేణిలోని నాలుగు స్థానాలను ఖాళీచేశారని ప్రభుత్వవర్గాలవారు అన్నారు.

రక్షణ శ్రేణులను కుదుపచేసుకోవడంవల్ల హుసుచౌదగ్గర గెలుపో ఓటమో తేల్చివేసుకోగలగడానికి వీలుగా సేనలను కేంద్రీకరించుకోవచ్చునని వీరు సూచించారు.

మంచూరియానుంచి కొన్ని ప్రభుత్వ సైనికదళాలు నేడు టీన్‌ట్సీన్‌కు వచ్చి, తమ వసతికి సన్నాహాలు ఏమీ జరగనందున ఏడు ఇళ్ళను ఆక్రమించుకొన్నాయి.

నాన్‌కింగ్‌లో కూడా క్షుధార్తిజ్వాలలు

నాన్‌కింగ్‌లోకూడా ఆహార ధాన్యాలకోసం ప్రజలు బియ్యం దుకాణాలపైన, ఇతర దుకాణాలపైన జరిపిన ముట్టడులలో ముగ్గురు పౌరులు నలిగిపోయి మరణించారు. కరెన్సీ ఒడుదుడుకుల ఫలితంగా ధాన్యాలను అమ్మడానికి నిరాకరిస్తున్నారనే అనుమానంతో గుంపులు దుకాణదారులను, అసిస్టెంటులను కొట్టాయి. దుకాణాల తలుపులను, కిటికీలను భగ్నంచేశాయి.

కానికి టికాణలేక, ఆకలితో అల్లాడుతూ 8,000 మంది శరణార్థులు ముఖ్యంగా విద్యార్థులు నేడు నాన్‌కింగ్ రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వాధికారులు వాగ్దానంచేసిన వసతి సౌకర్యాలకై నిరీక్షిస్తున్నారు.

బ్లాక్ మార్కెటీర్లకు మరణ దండన

ఆహారధాన్యాలు దాచినా, ఆహారధాన్యాలపై స్పెక్యులేషన్ వ్యాపారం చేసినా ఏడాదిలైదునుంచి మరణదండనవరకు శిక్షించడానికి అవకాశమిచ్చే ఒక ఉత్తరువును జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ నేడు జారీచేశారు.

గత రెండువారాలలో మా టీన్‌ట్సీన్—నాన్‌కింగ్ రైళ్లలో—నాన్‌కింగ్‌కు 20,000 మంది విద్యార్థులు వచ్చారు.

షాంఘైలో కొన్నివేలమంది శరణార్థులు పన్నెండు వీధులలోని ఇళ్ళలోగల ఆహారధాన్యాలను వశపరచుకొన్నారు

హుసుచౌకోసం తీవ్రసమరం

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 200 మైళ్ళదూరంలోని హుసుచే నగరంకోసం చైనీస్ కమ్యూనిస్టు, ప్రభుత్వసైన్యాలు తీవ్రమైన యుద్ధానికి తలపడినవి. ఇది నాన్‌కింగ్‌కు సింహద్వార మనదగిన దుర్గమస్థానం.

కమ్యూనిస్టుబలాలు ఈ నగరంపై ఉత్తర, తూర్పు, పశ్చిమ దిశలనుంచి ముట్టడులు జరుపుతున్నవి. మూడు దిశలలోను కూడా ప్రభుత్వ సైనికులనుంచి ప్రచండ ప్రతిఘటన నెదుర్కొంటున్నవి.

మంచూరియానుంచి ఖాళీచేసి, ఓడలలో వచ్చిన జనరల్ లు యు-మింగ్ 31 వ సైన్యం రక్షణలు కూలిపోవడానికి సిద్ధంగావున్న నగరం తూర్పు పార్శ్వానికి హుటాహుటిగా పంపబడినవి

హుసుచౌకు 500 మైళ్ళ దూరంలోని తైయువాన్‌నుంచి అమెరికనుల శిక్షణ పొందిన చైనీస్ దళాలుకూడా ఇక్కడకు రప్పించబడుతున్నవి.

మంచూరియానుంచి ఏదో విధంగా బయటకు గొనివచ్చిన మరి మూడు సైన్యాలు ఉత్తర చైనాలోని జనరల్ ఫుటిసోయీ రంగానికి వెళుతున్నవి.

హుసుచౌపై పశ్చిమ దిశనుంచి ముట్టడి జరుపుతూ టాంగ్‌షాన్‌ను పట్టుకొన్న కమ్యూనిస్టుబలాలు ప్రభుత్వ సైన్యాల ప్రతిఘటనోద్ధతిని తట్టుకోలేక వెనుకంజవేస్తున్నవని, టాంచెంగును పట్టుకొని తూర్పు దిశనుంచి చొచ్చుకవస్తున్న కమ్యూనిస్టుబలాలను ప్రభుత్వసేనలు షాంటుంగ్ రాష్ట్రం సరిహద్దుకు దగ్గరలో హిసిపెన్ దగ్గర నిరోధించినవని తెలుస్తున్నది.

ఉత్తర ఆన్వీరాష్ట్రంలో పెంపో పట్టణానికి ఆగ్నేయంగా వున్న మింగ్‌కియాన్‌ను కమ్యూనిస్టులు ఆక్రమించుకొన్నారు. ఇది నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 70 మైళ్ళదూరంలోవుంది. ఈ పట్టణాన్ని ఆక్రమించుకొన్నది. చెదురుగా వచ్చిన కమ్యూనిస్టు విపహాలే కనక వీరినుంచి తీవ్ర ప్రమాదం లేదనుకొంటున్నారు.

చైనానుంచి అమెరికన్ కుటుంబాల తరలింపు

వాషింగ్టన్, నవంబర్ 10—

చైనాలోని అమెరికన్ సైనికుల కుటుంబాలను గొనిరావడానికి అమెరికా దూరప్రాచ్య నౌకాబలం మూడు నౌకలను పంపినట్లు తెలుస్తున్నది.

చైనాకు హాఫ్‌మన్ ప్రయాణం

అమెరికన్ ఆర్థిక సహకార వ్యవహర్త

వాషింగ్టన్, నవంబర్ 10—

చైనాలోని వాస్తవిక పరిస్థితులను గురించి స్వయంగా తెలుసుకొనడంకోసం అమెరికా ఆర్థిక సహకార వ్యవహర్త మిస్టర్ పాల్ జి. హాఫ్‌మన్ డిసెంబరు మాసారంభంలో విమానంమీద వెళ్ళవచ్చునని, ఆయన ప్రయాణం అప్పటి పరిస్థితిపై ఆధారపడి వుంటుందని ఆర్థిక సహకార సంఘానికి సన్నిహితమైన వర్గాలవారు నేడు అన్నారు.

పరిస్థితి ప్రమాదకరంగాగాని, అనుచితంగాగాని పరిణమించని పక్షంలో ఆయన ప్రయాణం తథ్యమని ఈవర్గంవారు అన్నారు.

బహుశా విదేశాంగ శాఖగాని, ప్రెసిడెంట్ ట్రూమన్‌గాని మిస్టర్ హాఫ్‌మన్ ప్లానులను వీటో చెయ్యడం అసంభవమని కొందరు సూచించారు.

చైనాలో పరిస్థితి 'దారుణం'గా వుందని మిస్టర్ హాఫ్‌మన్ నిన్న అన్నారు.

షాంఘైలో యుద్ధకాలపు పరిస్థితి

షాంఘై, నవంబర్ 11—

ఇక్కడి ప్రభుత్వ సేనాని జనరల్ హుసువాన్‌టిస్ నేడు ఒక ప్రకటనచేస్తూ షాంఘైలో యుద్ధకాలపు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించదలచినామని, బియ్యం దోపిడిదారులపై తీవ్ర చర్య తీసుకోబడగలదని అన్నారు.

నాన్‌కింగ్‌లోను, చుట్టూ 40,000 చదరపు మైళ్ళలోను సైనిక శాసనం అమలు జరపబడింది.

షాంఘై నుంచి, నాన్‌కింగ్‌కు దక్షిణ దిశను 180 మైళ్ళలోని హాంగ్‌చే వరకు సైనిక శాసనం అమలు జరిగినట్లు వ్యక్తమౌతున్నది.

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 10—

ఇండియా ప్రభుత్వం సమాచార శాఖాధికారి శ్రీ వి. కృష్ణస్వామి మద్రాసు ప్రభుత్వం సమాచార శాఖ డైరెక్టర్‌గా నియమించబడతాడని విశ్వసనీయంగా తెలుస్తున్నవి.

ఇండియాప్రభుత్వం సమాచారశాఖ ప్రధానాధికారి శ్రీ ఎ. ఎస్. అయ్యంగార్ స్థానే డిప్యూటీ అధికారి శ్రీ బి. ఎల్. శర్మ నియమింప బడవచ్చునని తెలుస్తున్నది.

సోవియెట్ విప్లవం 31 వ వార్షికోత్సవం సందర్భంలో ఢిల్లీలో నవంబరు 7 వ తేదీన రష్యన్ రాయబారి నోవికాఫ్ చేసిన విందుకు గవర్నర్-జనరల్ రాజగోపాలాచారి, ప్రధాని పండిట్ నెహ్రూ హాజరైనారు. ఎడమవైపు చిత్రం: నోవికాఫ్ దంపతులతో ముచ్చటిస్తున్న నెహ్రూ. కుడివైపు చిత్రం: రాజాజీకి నోవికాఫ్ రష్యన్ క్యాలెండర్‌ను విశదపరుస్తున్నాడు

రెండు డాలర్లు

అమెరికాలోని ఇండియా రాయబారి ఆఫీసులో చోరీ

వాషింగ్టన్, నవంబర్ 10—

మొన్న రాత్రి ఇండియన్ రాయబారి కార్యాలయంలో దొంగతనం జరిగి, రెండు డాలర్లు పోయాయి. అందుచేత, ఈ దొంగ, లేదా దొంగలు కొత్తగా దొంగతనం నేర్చుకుంటున్నవారై వుండాలని పోలీసు అధికారు లంటున్నారు. ఈ దొంగ పొగగొట్టం ద్వారా అయిదవ అంతస్థువరకు ఎక్కి, కిటికీలోనుంచి లోపలికి వెళ్లాడు. కాగితాలను, ఫైల్సును చిందరవందర చేశాడు. (యు. పి. ఏ)

నైరుతి ఆఫ్రికాపై ధర్మకర్తృత్వాధికార స్థాపనావశ్యకత

విలంబన ప్రమాదకరమని ఇండియా ప్రతినిధి హెచ్చరిక

నిష్పాక్షికమైన విచారణ సంఘాన్ని మిత్రరాజ్యసమితి పంపించడం అవసరమనికూడా సూచన

పారిస్, నవంబర్ 10—

నైరుతి ఆఫ్రికాను తక్షణమే ధర్మకర్తృత్వంక్రింద పెట్టడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం అంగీకరించి తీరాలనీ, అది ధర్మకర్తృత్వంక్రిందకు వచ్చేవరకు నైరుతి ఆఫ్రికాలో ప్రస్తుత పరిపాలననే సాగిస్తూ వుండాలనీ, దానిని మాండేటరీ ప్రాంతంగా భావించి పరిపాలనా నిర్వహణ సాగించాలనీ మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలో ఇండియన్ ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఉద్ఘాటించింది.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం పేర్కొంటున్నట్లు నైరుతి ఆఫ్రికా ప్రజలు దక్షిణాఫ్రికాలో లీనమైపోతామంటున్నారో, ధర్మకర్తృత్వానికి వ్యతిరేకంగా నున్నారో తెలుసుకోడానికి అక్కడకు నిష్పక్షపాత, విచారణ సంఘాన్ని పంపాలి" అని కూడా ఆమె వక్కాణించింది.

నైరుతి ఆఫ్రికాపట్ల దక్షిణాఫ్రికా విధానం ఫలితంగా అక్కడకు ఎక్కువగా పవిత్రనంలేని కార్మికులు, భూమిలేనివారు పెరుగుతున్నారనీ, అందువల్ల ఒకానొకప్పుడు సగర్వంగా, ఆత్మగౌరవంతో బ్రతికిన నైరుతి ఆఫ్రికా ఆదివాసులు క్రమంగా నిస్తేజులై పోతున్నారనీ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఆరోపించింది.

దక్షిణాఫ్రికన్ ప్రతినిధి వర్గ నాయకుడు ఎరిక్‌లో నిన్నటి సమావేశంలో నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టడానికి దక్షిణాఫ్రికా ఎందుకు నిరాకరిస్తున్నదో కారణాలు తెల్పాడు. ఆ కారణాలను పరిశీలించడానికై ధర్మకర్తృత్వ సంఘంవారు నేటి పుదయం తిరిగి సమావేశమయారు.

ఇదివరలో జర్మన్ కాలనీ నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం పెట్టడానికి దక్షిణాఫ్రికా మిత్రరాజ్యసమితిలో నిరాకరించడం ఇది మూడవసారి.

నిన్నటి సమావేశంలో ఎరిక్‌లో మాట్లాడుతూ, నైరుతి ఆఫ్రికాకు ఇతోధిక స్వపరిపాలనాధికారాల్ని యివ్వడం మొదలైనవి దక్షిణాఫ్రికా ప్రభుత్వం తాజా నిర్ణయాలని అన్నాడు.

ఉభయదేశాలకు మధ్య జరిగిన ఒడంబడిక సన్నిహితత్వంకోసం జరిగినదేగాని, నైరుతి ఆఫ్రికాను కబ్బుకోడానికి కాదని వాదించాడు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ ఇంకా యిలా అన్నది:

"నైరుతి ఆఫ్రికాను వెంటనే ధర్మకర్తృత్వం కిందపెట్టాలని మిత్రరాజ్యసమితివారు దక్షిణాఫ్రికాను ఆదేశించాలి. నైరుతి ఆఫ్రికాకు ఒక ప్రత్యేక విచారణసంఘాన్నికూడా పంపించాలి.

"ఈ విషయంలో జనరల్ అసెంబ్లీవారుగాని, ఏరాజ్యంగాని అశ్రద్ధ వహించడంలో న్యాయం లేదు.

"దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం వాదనకు అంగీకరించమనీ, నైరుతి ఆఫ్రికాను కలుపుకొనడం యూనియన్ ప్రభుత్వ హక్కానికి భంగమనీ, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టాలని జనరల్ అసెంబ్లీవారు పదేపదే కోరిన కోరికలను అది అలక్ష్యం చేసిందనీ, నైరుతి ఆఫ్రికాను కబ్బుకోరాదని 1946 లో యిచ్చిన ఆదేశాన్ని దక్షిణాఫ్రికా ఉల్లంఘించినదనీ ఈ సమావేశంవారు నొక్కివక్కాణించాలి.

"జనరల్ అసెంబ్లీవారు అనుసరించదగిన మార్గాలు రెండే. అవి, నైరుతి ఆఫ్రికాను కబ్బుకుంటాననే దక్షిణాఫ్రికాకు దాసోహమని మన ఓటమిని అంగీకరించడం, లేదా నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంకింద పెట్టవలసిందని నిర్ణయించడం.

"నైరుతి ఆఫ్రికాను కబ్బుకోడానికి ఎట్టిచర్యలను తీసుకో నివ్వరాదు. అందుకై ఏ చర్యలను తీసుకోదలచినా వాటిని విరమించాలి.

విచారణ సంఘం

"నైరుతి ఆఫ్రికా ప్రజల అభిమతాన్ని తెలుసుకోడానికై అక్కడకు ఈ సభవారు విచారణ సంఘాన్ని పంపడం పూర్తిగా న్యాయం. నైరుతి ఆఫ్రికా ప్రజలే దక్షిణాఫ్రికాలో కలుస్తామని అంటున్నారని దక్షిణాఫ్రికా పదేపదే వాదిస్తూ వున్నందున దీనిని పంపడం సముచితం.

"రెఫరెండం అనే సాకుతో దక్షిణాఫ్రికన్ ప్రభుత్వం నైరుతి ఆఫ్రికాలో జరిపిన ఎన్నికలు న్యాయంగా జరగలేదని మిత్రరాజ్య సమితికి అనేక ఫిర్యాదులు వచ్చినందునకూడా ఈ విచారణ సంఘాన్ని పంపడం న్యాయం.

"పక్షాల వాదనలను వినిన తరువాత ఇప్పుడు నేను తెల్పిన అంశాలతోగాని, మరొక విధంగాగాని తీర్మానాన్ని ప్రతిపాదించడానికి ఇండియన్ ప్రతినిధివర్గంవారు అధికారాన్ని అట్టేపెట్టుకుంటున్నారు."

నైరుతి ఆఫ్రికాలో పరిస్థితులు అంతకంతకు అంధకారపూరితమవుతున్నాయని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వక్కాణించి, ఇంకా యిలా అన్నది:

"నైరుతి ఆఫ్రికా ఆదివాసుల స్థితిగతులు

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్ రంగం: పాకిస్థాన్ సప్లయి విమానంపై ముట్టడి

గట్టి దెబ్బ తిని, వచ్చినదారినే పారిపోయిందట

శ్రీనగర్, నవంబర్ 10—

రాయల్ పాకిస్థాన్ వైమానికదళానికి చెందిన ఒక 'డకోటా' విమానం కాశ్మీర్ సరిహద్దులనుదాటి, తన సైనిక దళాలకు గిల్గిట్‌కు దక్షిణంగా సరఫరాలను పడవేస్తుండగా, చిలాస్ విమానాశ్రయందగ్గర, రాయల్ ఇండియన్ వైమానికదళానికి చెందిన ఫైటర్ విమానం దానిని వెంటతరిమి, దెబ్బతీసింది.

ఈ డకోటా విమానంపై పాకిస్థాన్ గుర్తులు స్పష్టంగా కనవడుతూ వుండడమేకాకుండా, దానిరెక్కలపై "డి" గుర్తుకూడా వున్నది. ఈ డకోటాకు తలుపు మూసి వుండక పోవడాన్ని బట్టి, ఇది సరఫరాలను చేర వెయ్యడానికి ఉపయోగపడే విమానమని స్పష్టమవుతున్నది.

రాయల్ ఇండియన్ వైమానిక దళానికి చెందిన ఇద్దరు వైమానికులు, చిలాస్ విమానాశ్రయం, దాని పరిసర ప్రాంతాలపై బాంబులు వేసి ఇంటికి తిరిగివస్తుండగా వారు ఈ పాకిస్థాన్ "డకోటా" విమానాన్ని కనుగొన్నారు. అంతట మన ఫైటర్ విమానం ఒకటి దానికి సమీపంగా వెళ్ళి దానిపై తుపాకి కాల్పులు సాగించడంతో కొంతనష్టం కలిగింది. ఈ డకోటా పాకిస్థాన్ సరిహద్దుకేసి తిరిగి వెళ్ళిపోవడమే కాకుండా, అంతకంతకు అది నేలబారుగా దిగిపోతుండడాన్నికూడా మన వైమానికులు గమనించారు.

పాకిస్థాన్‌కు తిరుగుముఖంపట్టిన ఈ డకోటాను మన వైమానికులు కొంతదూరం తరిమారు.

దేశరక్షణ శాఖా మంత్రివర్గం ప్రకటన

"గిల్గిట్‌కు నలభైమైళ్లు దక్షిణంగా చిలాస్ విమానాశ్రయం సమీపంలో మకాంచేసిన శత్రు విపహాలకు సరఫరాలు చేరవేస్తున్న ఒక పాకిస్థాన్ విమానాన్ని రాయల్ ఇండియన్ వైమానిక దళం గస్తీ విమానాల వైమానికులు నవంబర్ 4 వ తేదీన కనుగొన్నా" రని ఇండియా దేశరక్షణ శాఖా మంత్రివర్గం నేటి రాత్రి కాశ్మీర్ యుద్ధాన్ని గురించి ఒక ప్రకటన చేసింది.

చిలాస్ కోటప్రాంతంలో సమీకరించబడిన శత్రుసేనల సంచలనాన్నికూడా ఈ వైమానికులు కనుగొన్నారు.

ఈ వైమానికులు రేడియో టెలిఫోన్ ద్వారా ఈ పాకిస్థాన్ విమానాన్ని నడుపుతున్న వైమానికులకు వెంటనే, అతి సమీపంలో వున్న ఇండియన్ విమానాశ్రయానికి మరలి రావలసిందని ఒక హెచ్చరిక చేశారు. కాని, పాకిస్థాన్ వైమానికులు ఈ హెచ్చరికను పాటించకపోవడంతో మన వైమానికులు వారిని తిరిగి హెచ్చరించడానికి, ఒకసారి తుపాకులు కాల్చారు. అంతతో పాకిస్థాన్ విమానం త్రోవ మార్చి పాకిస్థాన్ వంకకు ప్రయాణం ప్రారంభించింది. అందువల్ల ఈ విమానంపై రెండవసారి కూడా కాల్పులు సాగించవలసివచ్చింది."

మన విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

"గిల్గిట్, చిలాస్, స్కార్డు రంగాలలో కేంద్రీకరించబడిన శత్రుసైన్యాలను, గత కొలది వారాలుగా పాకిస్థాన్ విమానాలు సరఫరాలు చేరవేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సరఫరాలు అందుకుంటూ, శత్రుసైనికులు జోజిలా కనుమ, గురెజ్, స్కార్డు కేంద్రంగా స్కార్డు ప్రాంతంలోను వున్న మన సైనికులపై ముట్టడులు జరుపుతున్నారు.

ఇటీవల మన వైమానికులు ఒక పాకిస్థాన్ విమానాన్ని అడ్డగించగా ఒక వైమానికుడు గాయపడ్డాడు. మరొకడు మరణించాడు. అయితే ఈ విమానం ఎక్కడ దిగిందో ఆ వివరాలుమాత్రం తెలియరావడంలేదు.

శత్రుసైనికులకు తన విమానబలంతో తోడ్పడరాదని, పాకిస్థాన్ ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం తీవ్రంగా హెచ్చరించినట్లు తెలుస్తున్నది. కాని, పాకిస్థాన్ విమానాలుమాత్రం, శత్రుసైనికులకు ఆహారపదార్థాలనే కాక తుపాకులను ఇతర ఆయుధాలనుకూడా సరఫరా చేస్తున్నవని స్కార్డువంటి కీలకప్రాంతాలకు తుపాకులను సైతం చేరవేసినవని తెలుస్తున్నది.

ఇది ఇలా వుండగా పాకిస్థాన్ విమానం ఒకటి ఆ ప్రాంతంలో సివిలియన్ పౌరులకు, గత గురువారంనాడు బట్టలను, ఇతర సరఫరాలను తీసుకువెళుతున్నట్లు, కరాచీనుంచి వచ్చిన ఒక వార్తను స్టేట్స్‌మన్ పత్రిక ప్రకటించింది. కాశ్మీర్ యుద్ధంలో ఇరుపక్షాలవారు విమానాలను ఉపయోగించరాదని, ఇండియా పాకిస్థాన్‌ల మధ్య మూగ వాడీఒప్పందం వున్నట్లుకూడా ఆ పత్రిక మరొక వార్తను ప్రకటించింది.

కాశ్మీర్ రంగంలో తాను విమానాలను ఉపయోగించ గలనని పాకిస్థాన్ ప్రభుత్వం బెదిరించగా, ఇండియా ప్రభుత్వం దృఢవైఖరిని అవలంబించి, కాశ్మీర్‌లో పాకిస్థాన్ విమానాలను ఉపయోగించే పక్షంలో ఇండియా ప్రభుత్వం ఆ చర్యను యుద్ధప్రకటనగా భావించగలదని, ఆ తరువాత జరిగే చర్యలకు పాకిస్థాన్ బాధ్యత వహించవలసి వుంటుందని స్పష్టంచేసిందని తెలుస్తున్నది. ఇండియా ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చెయ్యడంవల్ల పాకిస్థాన్ ప్రభుత్వం తన విమానాలను యుద్ధ చర్యలకోసం ఉపయోగించడం మాని వేసినా, రోడ్లు రహదారులు సరిగా లేని దుర్గమ ప్రాంతాలలో మకాం చేసిన శత్రు సేనలకు ఆయుధాలను, ఇతర సంభారాలను చేరవేయడానికి తన విమానాలను ఉపయోగిస్తూనే వున్నది. కీలకప్రాంతాలలో స్థావరం ఏర్పరచుకొని ఇండియా సేనలను ముట్టడిస్తున్న శత్రుసైనికులకు ఈ సరఫరాలు అందకుండా చెయ్యాలని ఇండియాప్రభుత్వం భావిస్తున్నది.

ఆ కృషిలో కనీసం ఒక్క పాకిస్థాన్ విమానమైనా అడ్డగించబడినదని చెప్పవచ్చు.

ఈ విషయాన్నంతను నేడు కాశ్మీర్ పరిస్థితిని గురించి చర్చిస్తున్న ఇండియా ప్రభుత్వం రక్షణ సంఘం పరిశీలించగలదని తెలుస్తున్నది.

సౌరాష్ట్ర ఎన్నికలు

తన వైఖరినిగురించి సర్దార్ పటేల్ స్పష్టీకరణ

రాజకోట, నవంబర్ 9—

"సౌరాష్ట్ర ఎన్నికల సందర్భంలో మీరు మౌనంవహించడానికి కారణం ఏమిటి? మీరు [illegible] మీరు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీ చేస్తున్న తాలూకాదార్లను, రాజకుటుంబంలోని అభ్యర్థులను పరోక్షంగా బలపరుస్తున్నట్లు కనిపిస్తున్న"దని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు "జైహింద్" అనే స్థానిక గుజరాతీ పత్రిక ఒక తంతివార్త పంపింది. దానికి సర్దార్ పటేల్ ఇలా జవాబిచ్చారు:

"సౌరాష్ట్ర యూనియన్‌లోని కోట్లాది ప్రజలు తమ యోగక్షేమాలను కాపాడగల వారెవరో తెలుసుకోలేనంతటి అవివేకులు కారన్న అభిప్రాయంతోనే నేను ఈ ఎన్నికల సందర్భంలో జోక్యం కలిగించుకోలేదు. సౌరాష్ట్రంలో కాంగ్రెస్ సంస్థ ప్రబలతరమైనది. కాబట్టి, దానికి ప్రైవేటువారి తోడ్పాటు అనవసరం. ప్రస్తుతం ప్రధానిగా వున్న శ్రీ ఢేబర్ ఉత్తమ ప్రజాసేవకుడు. జామ్‌నగర్ నియోజకవర్గాలకు ఆయనకన్న ఉత్తములు లభించడం అసాధ్యం."

ఇండియన్ యూనియన్‌లో చేరడానికి చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లి సమ్మతి

చంద్రనగర్, నవంబర్ 9—

చంద్రనగర్ మునిసిపల్ అసెంబ్లీ నిన్నటి సమావేశంలో ఈ ప్రాంతాన్ని ఇండియన్ యూనియన్‌లో చేర్చివేయడానికి అనుకూలంగా ఓటు చేయబడింది.

అస్సాం ప్రభుత్వ వయోజన విద్యా ప్రచార శాఖవారు అస్సాం చరిత్రను సూచించే 1,000 అడుగుల చలనచిత్రాన్ని తయారు చేస్తున్నట్లు గౌహతివార్త.

మద్రాసు సైనికులకు అబ్దుల్లా జోహారులు

కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారికి ఒక లేఖ వ్రాస్తూ, కాశ్మీర్‌లోని వివిధ రంగాలలో మద్రాసు సైనికులు ప్రదర్శించిన సాహసాన్ని విశేషంగా ప్రశంసించారు. ఆయన ఇక ఇలా వ్రాశారు:

"ప్రజాస్వామికాన్ని, న్యాయాన్ని సంరక్షించడంకోసం స్వతంత్ర భారతదేశం జరపవలసివచ్చిన మొదటి పోరాటంలో మద్రాసు సైనికులు ఇండియాకు అనుపమ ఖ్యాతిని ఆర్జించిపెట్టారు. నిర్మనుష్యం కొలిపే శిఖరాగ్రాలపై, దారితెన్నూ లేని పర్వత ప్రాంతాలలో మద్రాసు సైనికులు అపూర్వ ధైర్య సాహసాలను ప్రదర్శించారు. ధైర్యంతో పట్టుదలతో దక్షిణాది సైనికులు—మంచుకొండల్లో పని చెయ్యడం తమకు ఎప్పుడూ అలవాటు లేకపోయినా—తమ విధిని నిర్వర్తించి కాశ్మీర్ ప్రజలందరి ప్రశంసలకు పాత్రులైనారు.

దక్షిణాదినుంచివచ్చిన నాయకులు, మైసూర్లు, సైనిక చరిత్రలో ఒక వీరగాథగా పరిగణించదగిన విధంగా తమ విధిని అపూర్వంగా నిర్వహించారు."

సీతారామ గానసభ - తెనాలి
ములుగు శివానందశాస్త్రి, వీణ
చిలకలపూడి కుమారస్వామి, మృదంగం
14-11-48 సాయంత్రం 6 గంటలకు
తాలూకా హైస్కూలులో

వేలం అమ్మకం

ఉంగరాలు, దుద్దులు, కర్ణభూషణాలు, లేసులు, ముక్కుపుడకలు, చేతిగాజులు వగయిరా వెండి, బంగారు ఆభరణాలు (పబ్లిక్ బ్యాంక్ లిమిటెడ్‌లో తాకట్టు పెట్టబడినవి) నం. 28, జనరల్ పాటర్స్ రోడ్, మద్రాసులో మా సేల్స్ రూమ్‌లో 13 వ తేదీ శనివారం పగలు 11 గంటలకు వేలం వేయబడుతాయి. గార్ అండ్ కో, గవర్నమెంట్ ఆక్షనీర్స్.

అమెరికన్ వాషింగ్ సోడా

58% బ్లాక్ సిద్ధంగా వున్నది. దిగుమతి చేసిన ధరకు మద్రాసులో లేక బెజవాడలో సరఫరా.
వివరాలకు:— ఎన్. వెంకట్ అండ్ సన్, మెయిన్ బజార్, బెజవాడ.

మాంచెస్టర్ కాటన్ యార్న్

120 నంబరు, కాప్స్ రూపంలో అమ్మకానికి సిద్ధంగా వున్నది.
వివరాలకు వ్రాయుండి:—
మద్రాసు కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్
పోస్టుబాక్సునం. 366. 19, మౌంట్‌రోడ్డు, మద్రాసు

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

1-12-1948 లగాయతు 31-3-1949 వరకు కార్పొరేషన్ కాటిల్ డిపోలకు దాదాపు 2,00,000 పౌనులు మంచి వియ్యపుచిట్టు సరఫరా సందర్భంలో టెండర్లు పెట్టుకోడానికి కాలపరిమితి 1948 నవంబరు 13 వ తేదీ, మొహరం సందర్భంలో సెలవురోజుగా ప్రకటించబడినందున, అది 15-11-1948 వ మధ్యాహ్నం 3 గంటల వరకు పొడిగించబడినది.
టెండర్ బిల్డింగ్, మద్రాసు, 10-11-1948. సి. నరసింహం, కమిషనర్.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కాంట్రాక్ట్ - ఎఫ్. ఓ. ఎల్. నం. 22 రివర్ బిల్డింగ్స్ పెకలకున్న పాతోంటి లేబరేటరీలో కాటరీ ఇన్‌స్టలేషన్స్ ఏర్పాటు.
పైన సూచించిన కాంట్రాక్టు సందర్భంలో వచ్చే సీల్డ్ టెండర్లను 1948 నవంబరు 28 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనర్ స్వీకరిస్తారు. టెండర్లకు నిర్ణీతమైన ఫారములను ఉపయోగించాలి. ఫారము ఒకటికి ఫీజు రు. 3/- ఈ సొమ్మును స్పెషల్ ఇంజనీర్‌కు చెల్లించి టెండర్ ఫారమును పొందవచ్చును. టెండర్ డిపాజిట్టుగా రు. 300/-ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక రశీదును ప్రతి టెండర్‌తోను చేర్చి పంపాలి. డిపాజిట్టును రొక్కరూపంగా చెల్లించినట్లు రశీదును కూడా చేర్చి పంపని టెండర్లు తోసివేయబడును.
రిప్పన్ బిల్డింగ్స్, మద్రాసు, 8-11-48. సి. నరసింహం, కమిషనర్.



—: స్టాకిస్టులు :—
స్టాండర్డ్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, 180-31, నైనియప్పనాయక వీధి, పి. టి. మద్రాసు.

రజ్‌మక్

కండ్ల జబ్బులకు, గోరుచుట్టు, రాచపుండ్లు, నారకురుపులు, నోటిలో ముక్కులో అయ్యేటి పుండ్లకును రజమక్‌కంటె మంచిమందు లేదు. అన్నిచోట్ల దొరకును. రజమక్ లిమిటెడ్, బెజవాడ.

ధరించండి
SAMSONS DRESSES

సర్ ఎ. ఆర్. ముదలియార్

లండన్, నవంబర్ 10—
మిత్రరాజ్యసమితికి చెందిన ప్రపంచ విజ్ఞాన సంస్థకు డైరెక్టర్ జనరల్ పదవిని నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జూలియన్ హక్స్లీ ఈ నెలాఖరుకు రిటైర్ కాబోతున్నారు. గనుక ఈ పదవిలో సర్ ఎ. రామస్వామి మొదలియార్‌ను నియమించవలసిందని వదంతులు సూచించాయి.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 12 శుక్రవారం

"అదుగో! తోడేలు!!"

స్వీయ భాషాభిమానాన్ని నా జీవంతోను, ప్రాణంతోను శ్రీ కె. యం. మున్షీ పోల్చుతున్నాడు.

ఇంతే కాదు. దానికి జాత్యహంకారంతో కూడా ఆయన పోలిక తెస్తున్నాడు.

ఎవరు తెచ్చినా, ఈ పోలిక అపసవ్యమే, అర్థరహితమే. ఇక శ్రీ కె. యం. మున్షీని పోలిన స్వీయ భాషాభిమాని ఇట్టి పోలిక తేవడం విస్తుపోవలసిన విషయం.

కథలు, నవలలు, నాటకాలు, చరిత్రలు—శతాధిక గ్రంథాలను ఈయన గుజరాతీలో రచించాడు. గాంధీజీ తర్వాత గుజరాతీ భాషావికాసానికి, దాని సాహిత్యాభివృద్ధికి అధికంగా సేవచేసిన వ్యక్తిగా శ్రీ మున్షీనే పేర్కొంటారు.

ఇంతగా స్వీయ భాషా సేవను చేసిన ప్రముఖుడు—ఇంతగా స్వీయ సారస్వతాభివృద్ధికి దోహదం కూర్చిన ప్రముఖుడు—స్వీయ భాషాభిమానాన్ని జాత్యహంకారంతో పోల్చడం విస్తుపోవలసిన విషయమే కాదా?

శ్రీ మున్షీ ప్రస్తుతాభిప్రాయ తాత్పర్యం ఇంత కాలంగా ఆయన గుజరాతీ భాషపట్ల ప్రదర్శించిన ప్రేమాభిమానాలు దుష్టమైనవనేనా?

లేక, గుజరాతీపట్ల ప్రేమాభిమానాలు హర్షనీయమై, అన్య దేశ భాషలపట్ల ప్రేమాభిమానాలే దుష్టమైనవా?

ఈ రెండవ ప్రశ్న వేయడం శ్రీ మున్షీకి అన్యాయం చేయడమే కావచ్చు. ఈయన కొంతకాలంగా సంస్కృతభాషపట్ల అధికాభిమానాన్ని ప్రదర్శిస్తున్నాడు. అదే జాతీయభాష కావాలని వాదిస్తున్నాడు కూడా.

శ్రీ మున్షీ లక్ష్యమైన "అఖండ హిందుస్థాన్" సంస్కృత భాషపై ప్రేమానురాగాలను పెంచడం సహజమే.

కాని, సంస్కృతం రాజభాష కాలేదు; కారాదు. జాతీయభాష కాదగు యోగ్యత దానికి లేనందునే అది రెండువేల సంవత్సరాల నాడు ఆ స్థానాన్ని కోల్పోయింది. ఈనాడు దానికి తిరిగి ఆ స్థానాన్ని కట్టబెట్ట దానికి ప్రయత్నించడం దుస్సాహసం.

ఇండియాలో విభిన్న భాషలు రూపొందడానికి అది దాదాపు ఒక ఖండం కావడమే కారణం. బ్రిటిష్ దీవులు ఇండియాలోని ఒక రాష్ట్రం పాటిగానైనా వైశాల్యం లేనివైనా వాటిలోనే విభిన్న భాషలు తప్పలేదు.

యూరోపియన్ రష్యాను మినహాయిస్తే, మిగిలిన యూరప్ ఖండం వైశాల్యంలో ఇండియాకు సమానం. దానిలో ఫ్రెంచి, జర్మన్, డచ్, డేనిష్, ఇటాలియన్, నార్వీజియన్, స్వీడిష్, ఫిన్నిష్, రుమేనియన్, హంగరియన్, పోలిష్, గ్రీక్, టర్కిష్ భాషలు కాక, మరి ఏడెనిమిది కూడా లేవా? అయినప్పుడు, ఇండియాకు హిందీ, బెంగాలీ, తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం, ఓఢ్రం, గుజరాతీ, మరాఠీలు ప్రధాన భాషలు కావడం అసహజమా? ప్రమాదకరమా?

అయితే, తాను ఖండిస్తున్నది స్వీయ భాషాభిమానాన్ని కాదని, దురభిమానాన్ని మాత్రమేనని శ్రీ మున్షీ పేర్కొనవచ్చు. భాషా దురభిమానం విమర్శనీయమైనదే. అయినప్పటికీ, అది స్వీయభాషాభిమానం లేమికంటె తక్కువ విమర్శనీయమైనది కాదా?

భాషాభిమానాన్ని దురభిమానం కింద జమకట్టడమేమి, అది మనం కొత్తగా సంపాదించుకున్న స్వాతంత్ర్యానికి ప్రమాదకరం కాగలదని హెచ్చరించడమేమి, ఇటీవల నిష్కళంక జాతీయాభిమానానికి తార్కాణంగా పరిణమించింది. ఇది శోచనీయం.

ఇండియాకువలె రష్యాకు కూడా విభిన్న దేశ భాషలు కలవు. ఇక్కడివలె అక్కడ కూడా భాషా ప్రయుక్తంగా దేశవిభజన సమస్య ఉత్పన్నమైంది. ఆ సమస్యా పరిష్కారంలో విలంబన బోల్షివిక్ ప్రభుత్వానికి అవసరంగా తోచలేదు. 1917-1921 మధ్య బోల్షివిక్ ప్రభుత్వం ఎదుర్కొన్న పరిస్థితుల కంటె క్లిష్టమైన వాటిని నేడు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నదా?

1917 నవంబర్ 7 వ తేదీని పెట్రోగ్రాడ్‌లో (ఇప్పుడు దీనిపేరు-లెనిన్‌గ్రాడ్) బోల్షివిక్ విప్లవం ప్రారంభం కాగా, ఆ మర్నాడే—అప్పటికి బోల్షివిక్ ప్రభుత్వాధికారం దాదాపు పెట్రోగ్రాడ్ నగరానికే పరిమితం—అమెరికన్ రెడ్‌క్రాస్ ప్రతినిధి పేరుతో యునైటెడ్ స్టేట్సుకు గూఢచారిగా పనిచేస్తున్న మేజర్ రేమాండ్ రాబిన్స్‌తో ప్రసంగిస్తూ, భాషాప్రయుక్తంగా దేశ విభజనకై తన పథకాన్ని లెనిన్ వివరించాడు. ("ది గ్రేట్ కాన్‌స్పిరసీ", 14 వ పేజీ)

అయినప్పుడు స్వాతంత్ర్యం పొంది సంవత్సరమైన తర్వాత భాషాప్రయుక్త విభజన మన విషయంలో ఎందుకు ప్రమాదకరం కావాలి? దాదాపు 30 సంవత్సరాలనుంచి భాషాప్రయుక్తంగా దేశవిభజన తప్పదని ప్రచారం చేస్తూ, దేశభాషాభివృద్ధికి కృషిచేస్తూ, ఈనాడు "అదుగో! తోడేలు!" అనడం తగునా?

కొల్హాపూర్ మహారాజా ఢిల్లీ ప్రయాణం

ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖతో చర్చ నిమిత్తం

కొల్హాపూర్, నవంబర్ 10—
కొల్హాపూర్ మహారాజా పూనా మీదుగా గ్వాలియర్‌కు వెళ్ళారు. ఆయన నవంబర్ 12 వ తేదీకి ఢిల్లీ చేరుకుని ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖాధికారులతో కొల్హాపూర్ సంస్థాన వ్యవహారాలను గురించి చర్చించనున్నారని తెలుస్తున్నది.

ఆయనతో గ్వాలియర్ మహారాజాకూడా ఢిల్లీ వెళుతున్నారట. చర్చ జరిగే సమయానికి కొల్హాపూర్ అడ్మినిస్ట్రేటర్ కెప్టెన్ వి. నంజప్ప కూడా జస్టిస్ ఎన్. ఎస్. లోకూర్‌తో ఢిల్లీకి వెళతారు.

కొల్హాపూర్ ప్రధాని మొదట మహారాజాతో బయలుదేరాలనుకున్నాడు గాని, ఆయన ప్రయాణం సాగలేదు. ఈ సారి ఢిల్లీలో జరిగే సంప్రదింపులు చాలా ముఖ్యమైనవని ఇక్కడి రాజకీయ వర్గాలు భావిస్తున్నవి.

విజయవాడ రేడియో

డిసెంబరు ఒకటవ తేదీనుంచి ప్రారంభం

మద్రాసు, నవంబర్ 10—
ఆలిండియా రేడియో విజయవాడ స్టేషన్ ప్రారంభోత్సవం డిసెంబరు ఒకటవ తేదీన జరుగుతుంది. ఈ ప్రారంభోత్సవానికి నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని తీసుకొని రావాలని రేడియో అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది.

ప్రారంభోత్సవంనాడు నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి, సర్దార్ పటేల్, మద్రాసు గవర్నరు, ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్, గార్ల "రికార్డు ఉపన్యాసాలు" ప్రసారం చేయబడతవనికూడా ఈ సందర్భంలో తెలుస్తున్నది.

డిసెంబర్ 31 వరకు "గాంధీ తపాలా బిళ్ళలు" విక్రయం

న్యూఢిల్లీ, నవంబర్ 10—
డిసెంబర్ నెలలో జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో "గాంధీ తపాలా బిళ్ళలు" పలువురికి కావలసి వస్తాయని ఇండియా ప్రభుత్వం వారు అభిప్రాయపడుతున్నారు. అందువలన ఈ గాంధీజీ స్మారక చిహ్నంగా అమ్ముతున్న ఈ తపాలాబిళ్ళ విక్రయం కాలపరిమితిని 1948 నవంబర్ 14 వ తేదీ నుంచి, 1948 డిసెంబర్ 31 వ తేదీ వరకు ఇండియా ప్రభుత్వంవారు పొడిగించారు.

1 వ పేజీ తరువాయి

నైరుతిఆఫ్రికా భవితవ్యం

పూర్తిగా అర్థ్యానమవుతున్నవి. నానాజాతిసమితి అంతరించడంతో దానిపై తనకు సంపూర్ణాధికారం లభించినదనే ఎరిక్ లో వాదనను సవాలు చేస్తున్నారు.

"నైరుతి ఆఫ్రికా పరిపాలనను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వం పంపిన నివేదికను స్థాలీపులాక న్యాయంగా తిరగవేసినంత మాత్రంచేతనే అక్కడి పరిపాలన న్యాయంగా లేదనీ, ఆదివాసులు అజ్ఞానంతో, దరిద్రంతో బాధపడుతున్నారనీ, ప్రజల ఆర్థిక వైజ్ఞానిక జీవనం కూకటివ్రేళ్ళతో పెరికివెయ్యబడ్డదనీ, వ్యాధులతో అలమటిస్తున్నారనీ, వారికి రాజకీయాధికారాలు సున్న అనీ తెలియగలదు.

"మనం కాలప్రవాహంలో చాలా దూరం ముందుకుపోతున్నాము. అందుచేత, దాని దృష్ట్యా మాండేటరీ సంస్కరణలను యోచించాలి. వెనుకబడ్డ ప్రాంతాలపట్ల మన ధోరణియావత్తు మారిపోయింది. ఈనాడు ప్రపంచం ఆత్మసంరక్షణకంటె మరొక ఉత్తమాశయ మేదీలేదు. అందుకోసమైనా అభ్యుదయ మార్గాన్ని అనుసరించాలి. పది సంవత్సరాల క్రిందటి సంగతులను ఈనాడు మాట్లాడటంలో అర్థంలేదు.

"యూరపియనులు ఫలితం అనుభవించగలరు"

నిన్న దర్బన్‌లో జనరల్ స్మట్స్ ఈ క్రింది విధంగా ఉపన్యసించాడని ఆమె ఉదహరించింది:

"నేషనలిస్టు పార్టీవారు (దక్షిణాఫ్రికా ప్రభుత్వపక్షం) ప్రమాదకరమైన విధానాలను అనుసరిస్తూ వుంటే నేను చూస్తూ మిన్నకుండజాలనింకేనా, ఉపద్రవం కలగబోతున్నదని ప్రజలను హెచ్చరిస్తున్నాను. దక్షిణాఫ్రికాలో యూరపియనులు కానివారికిగల స్వల్ప హక్కులనుకూడా తీసివేయగల విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నది. చివరకు దీని ఫలితాన్ని యూరపియనులు అనుభవించవలసి వుంటుంది."

పిమ్మట శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది:

"జనరల్ స్మట్స్ వేరేవిధంగా ఈ శ్లోకాన్ని చెప్పలేదు. ఆయన హెచ్చరికను గమనించడం దక్షిణాఫ్రికాకు మంచిది. చివరకు యూరోపియనులు ఫలితాన్ని అనుభవించగలరు.

"జాతిజాతివారి ప్రాంతం వారికే యివ్వబడగలదనే విశ్వాసంతో వారినాయకులు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారనీ, అది కేవలం పొరపాటనీ, జాతిజాతి నాయకులకి అట్టి ఆశలు కల్పించారనీ ఫీల్డ్‌మార్షల్ స్మట్స్ చెప్పినట్లు నేడు దర్బన్‌నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది."

పిమ్మట ఆమె ఒక్కక్షణం ఆగి యిలా అన్నది:

"నేను విదేశీయభాషలో మాట్లాడుతున్నాను గనుక స్మట్స్ చెప్పిన మాటలభావం నాకు పూర్తిగా అవగతమైనదని నటన చెయ్యను. కాని, ఆయన మాటలు ఎంతవరకు ఆచరణలోకి రాగలవో విస్పష్టమేనని, వేరే వ్యాఖ్యానం అనవసరంలేదని నా విశ్వాసం.

హెరెరో తెగవారికి అన్యాయం

"ప్రస్తుతం ప్రవాసంలోగల అనేకమంది హెరెరో తెగ నాయకుల విశ్వాసాన్ని చూరగొని, అకలంక చరిత్రుడైన రెవరెండ్ మైకేల్ స్కాట్ పారిస్ రావడానికి యూనియన్ ప్రభుత్వం అనుమతించలేదని ఇప్పుడే మా ప్రతినిధివర్గం వారికి తెలిసింది.

"హెరెరో తెగవారికి తను ఇంటర్వ్యూ ఇవ్వడానికి దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ నిరాకరించాడు. మైకేల్ స్కాట్‌ను పారిస్‌కు రానివ్వడానికి నిరాకరించాడు. ఒక వైపున ఈ విధంగా ప్రవర్తిస్తూ మరొక వైపున డాక్టర్ మలాన్ నైరుతి ఆఫ్రికా రాజకీయ నాయకులను కలుసుకొని, నైరుతి ఆఫ్రికా ఆదివాసులపట్ల దక్షిణాఫ్రికా విధానం మారబోదంటూ వాగ్దానం ఇస్తున్నాడు.

"యూరపియనులు కానివారికి వోటింగ్ అధికారం యివ్వడమనే ప్రశ్న లేనేలేదని అతడన్నాడు. నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రింద పెట్టినట్లయితేతప్ప, ఆదివాసులకు వోటింగు అధికారాన్ని యిచ్చే అవకాశమే లేదని అన్నాడు.

"మిత్రరాజ్య సమితికే అగౌరవం"

"నైరుతి ఆఫ్రికా ఖాని సమస్య మిత్రరాజ్య సమితిలో మూడవసారికూడా చర్చకు రావడం వల్ల ఇండియన్ ప్రతినిధివర్గంవారు ఎంతైనా విచారిస్తున్నారు. ఇన్నిసార్లు ఇది చర్చకు రావడం బట్టి మిత్రరాజ్యసమితిపట్ల అగౌరవం పెరుగుతున్నదనీ, ప్రపంచానికి విశ్వాసం తగ్గుతున్నదనీ సూచన.

"గత సంవత్సరం జనరల్ అసెంబ్లీలో విశేషంగా తర్జనభర్జన జరిగిన పిమ్మట ఈ విషయమై తీర్మానాన్ని ఆమోదించాము. నైరృతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కిందపెట్టి, సాధ్యమైనంతవరలో ఒడంబడికను తయారుచేసి మిత్రరాజ్యసమితికి పంపించాలని ఆ తీర్మానంలో పునరుద్ఘాటించాము.

"జనరల్ స్మట్స్ ప్రభుత్వం ఆ తీర్మానాన్ని తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ కొన్ని వాగ్దానాలివ్వడం జరిగింది.

"నైర్‌రుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో కల్పుకోడానికి ఇకమీద చర్యలు తీసుకోమని యిచ్చిన వాగ్దానం మొదటిది. మాండేట్ దృష్టితో దానిని పరిపాలించడం సాగిస్తూ, మిత్రరాజ్యసమితికి నివేదికను పంపగలమనేది రెండవ వాగ్దానం.

"జనరల్ అసెంబ్లీలో గత సంవత్సరం తీర్మానాన్ని చేసినతరువాత నైర్‌రుతి ఆఫ్రికాసమస్య మరింత విషమస్వరూపాన్ని దాల్చింది. దక్షిణాఫ్రికాలో క్రొత్త ప్రభుత్వం ఏర్పడింది జాతివిభేదాన్ని పూర్తిగా పాటించగలమని ప్రచారంచెయ్యడం చేతనే ఇప్పుడు అధికారంలోగల పార్టీవారు ఎన్నికలలో నెగ్గారు. మనం చర్చలు జరుపుకుంటున్న సమయంలో సయితం మలాన్ ప్రభుత్వం వారు తమ విధానాన్ని చురుకుగా సాగిస్తూనే వున్నారు.

"నిన్న దక్షిణాఫ్రికన్ ప్రతినిధివర్గనాయకుడు ఇక్కడ ప్రకటన చేసిన పిమ్మట, స్మట్స్ ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాలను ఎంతవరకు చెల్లించారని మలాన్ ప్రభుత్వాన్ని అడగవలసిన అవసరమే కానరాదు.

"ధర్మకర్తృత్వ సంఘంవారు దక్షిణాఫ్రికన్ ప్రభుత్వానికి పంపిన ప్రశ్నావళికి వచ్చిన సమాధానాలు విస్పష్టదేహంగా అసంతృప్తి కలిగించాయి.

"దక్షిణాఫ్రికాలో నైరుతి ఆఫ్రికాను కల్పుకోడానికి చూస్తున్నారనే సమస్య సందర్భంగా నేనిప్పుడు చెప్పదలచిన అంశాలివి:

"నైరుతి ఆఫ్రికాను కల్పుకోలేదు, అది యూనియన్‌లో ఒక భాగం కాగలరీతిగా పట్టాన్నయనా చేస్తాననీ, లేదా మరొక చర్యనైనా తీసుకుంటాననీ అగస్టులో ప్రధాని డాక్టర్ మలాన్ అన్నాడు.

"మనకు చేరిన సమాచారం ప్రకారం యూనియన్‌లో అసెంబ్లీలో నైరుతి ఆఫ్రికాకు ఆరు స్థానాలు, సెనేటులో రెండుస్థానాలు యివ్వగలరట. స్థానిక పరిపాలనను ఒక కార్యవర్గం నిర్వహిస్తుందట. నైరుతి ఆఫ్రికా అసెంబ్లీలోని 18 మంది సభ్యులనుంచి నలుగురు ఈ కార్యవర్గానికి ఎన్నుకోబడగలరట.

"ఈ విషయాలను నిన్న దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు పేర్కొన్నాడు.

"ఉభయదేశాలమధ్య రాజకీయంగా సన్నిహితత్వాన్ని సాధించడానికై ఈ చర్యలను తీసుకుంటున్నామంటూ అతడు సూచించాడు:

"ఈ విషయాలను బట్టి, నైరుతి ఆఫ్రికాను నేడుకాకపోతే రేపైనా దక్షిణాఫ్రికా ప్రభుత్వం కల్పుకొనడం తథ్యమనడానికి నేను సందేహించను. ఇప్పటికే ఇది పూర్తిగా జరిగివుండకపోతే ఈ విధంగా జరగకపోదు. కాని, ఉభయదేశాల ఆర్థిక వ్యవస్థను సమైక్యం చెయ్యడం అసంభవ సాధ్యమనో కాదో తేల్చుకోడానికి ఒక సంయుక్త విచారణ సంఘం ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ఆదివాసుల శోచనీయస్థితి

"వజ్రాలు, కారకూల్ చర్మాలు మున్నగువాటి వర్తకం విపరీతంగా పెంపొందినందున ఈ ప్రాంతం ఆర్థికం విశేషంగా అభివృద్ధి చెందినదని ధర్మకర్తృత్వాధికారసంఘం పేర్కొన్నది.

"అయితే, ఈ ఆర్థికాభివృద్ధి లాభమంతా ఎవరు పొందుతున్నారని ఈ సందర్భంలో మనం ప్రశ్నించవలసి వుంటుంది. ఈ ఆర్థికాభివృద్ధి అచ్చటి మొత్తం జనాభా అంతటికీ చెందుతుందా, లేక జనాభా మొత్తంలో నూటికి పదిపాళ్లమాత్రమే వున్న అచ్చటి యూరోపియన్ వర్గానికి చెందుతుందా?"

"మాకు లభించిన సమాచారాన్నిబట్టి గొఱ్ఱె చర్మాల విక్రయంద్వారా అక్కడ విపరీతమైన లాభాలు వస్తున్నమాట నిజమే. అయినప్పటికీ అచ్చటి గొఱ్ఱెలను పెంచే ఆఫ్రికన్ జాతివారికి యిచ్చే వేతనాలు ఇప్పటికీ నెలకు తొమ్మిది, పది షిల్లింగులు మాత్రమే వుంటున్నవి.

"ఈ ప్రాంతపు భూస్వామ్యానికి సంబంధించిన మరొక ముఖ్య విశేషాన్ని సభవారు శ్రద్ధగా గమనించవలసివున్నది: అక్కడ మొత్తం భూమిలో ఆదివాసుల అధీనంలో వున్న భూములకంటె యూరోపియన్ల అధీనంలో దాదాపు ఒకటిన్నర రెట్లు వున్నది.

"ఈ సందర్భంలో ధర్మకర్తృత్వాధికార సంఘం అచ్చటి భూముల స్వామ్యం విషయంలో యూరోపియన్లకు, ఆదివాసులకు విశేషంగా వ్యత్యాసం కలదని పేర్కొని వూరుకొన్నదేగాని, దేశస్థ జాతులవారి అధీనంలోవున్న ఆ కొద్దిపాటి భూములైనా యూరోపియన్ల చేతులలోవున్న భూములంత సారవంతమైనవి కావని విశదం చేయలేదు.

"అచ్చటి ఆదివాసులపై జాతి పశువులను పెంచుకోవడం విషయంలో కొన్ని నిర్బంధాలు అమలులోవున్నవి. కాని, యూరోపియన్లకు ఈ నిర్బంధాలు వర్తించవు.

ఆ ప్రాంతంలో పనిచేసే ఒక ఉద్యోగి తెలిపిన వివరాలను ఇక్కడ వివరించేయ దలచుకున్నాను. అచ్చటి హెరెరో జాతివారు పశువుల పెంపకంలోను, పాల పరిశ్రమలోను ప్రసిద్ధికెక్కారు.

"ధర్మకర్తృత్వాధికార సంఘం కట్టకడపట హెరెరో జాతివారి ఆర్థిక, సాంఘిక పరిస్థితులను వివరిస్తూ వారునివసించడానికి ఎనిమిది ప్రాంతాలను ప్రత్యేకించారని పేర్కొన్నది."

హెరెరో జాతివారి సాంఘిక వికాసానికి జరిగిన ఏర్పాట్లనుగురించి వర్ణిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలాఅన్నది:

"ఆదివాసుల విషయంలో దక్షిణాఫ్రికా యూనియన్ చేస్తున్న వ్యయాన్నిగురించి ధర్మకర్తృత్వాధికార సంఘంవారు చేసినవ్యాఖ్యను శ్రద్ధగా గమనించవలసివున్నది. 1946-47 సంవత్సరంలో ఆ ప్రాంతంలోని జనాభా మొత్తంలో నూటికి దాదాపు 90 పాళ్ళవరకువున్న ఆదివాసుల నిమిత్తం మొత్తం బడ్జెట్‌లో నూటికి సుమారు పది పాళ్ళు మాత్రమే వ్యయం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకించింది.

"ఇంక వైద్య సహాయం విషయంలో ధర్మకర్తృత్వాధికార సంఘానికి అందిన సమాచారం ప్రభుత్వ ధనసహాయంతో నడిచే-పే ఆస్పత్రులు యూరోపియన్లకు ఏడువుండగా, ఆదివాసులకు నాలుగుమాత్రమే కలవని విశదమౌతున్నది. అయితే, పోలీసు మండలాలకు చుట్టుపట్ల వున్నప్రాంతంలో ప్రభుత్వదేశీయ వైద్యశాల ఒక్కటికూడా లేదని సంఘంవారే పేర్కొన్నారు. ఈ పోలీసు మండలానికి చుట్టుపట్ల వున్న ప్రాంతాలలోనే నైరుతి ఆఫ్రికా జనాభాలో దాదాపు సగం మంది నివసిస్తున్నారు. పైగా ఆదివాసులకు గానీ, ఇతర రంగుజాతులవారికి గాని డాక్టర్లుగా శిక్షణ యివ్వడానికి కూడా అక్కడ ఎట్టి ఏర్పాట్లు లేవు.

"మరొక ముఖ్య విషయం: నైరుతి ఆఫ్రికాలోని పరిస్థితులకు సంబంధించి మనకు సమాచారం అందచేసిన 1946 వ సంవత్సరపు వివరాలలో అచ్చటి పోలీసు మండలంలో ఆదివాసులు నివసిస్తున్న ప్రత్యేక ప్రాంతాలలో ఆ సంవత్సరం జననాలకంటె మరణాలే అధికంగా వున్నవని స్పష్టంగా వున్నది.

"అక్కడ ఆదివాసులకు వైద్యసహాయం వలెనే విద్యా సౌకర్యాలుకూడా మిక్కిలి అసంతృప్తికరంగా వున్నవి. 1946 లో ఆదివాసుల బాలబాలికలకు ప్రభుత్వం పెట్టించిన పాఠశాలలు అరుదుమాత్రమే. అవైనా ఒక్క పోలీసు మండలంలో మాత్రమే వున్నవి. ఈ పోలీసు మండలానికి వెలుపలనేనిప్పుడు చెప్పినట్లు మొత్తం జనాభాలో దాదాపు సగం మంది వరకు నివసిస్తున్నప్పటికీ అక్కడి వారికి విద్యా సౌకర్యాలు పూర్తిగా లేవనే చెప్పవచ్చు. ఈ అంశం ధర్మకర్తృత్వాధికార సంఘ నివేదికలో కూడా వున్నది గనక దీనిని గురించి నేను విపులీకరించనవసరం లేదు.

"నైరుతి ఆఫ్రికాలో ఆదివాసులచే బలవంతంగా కూలిపనులు చేయించుకోవడానికి అనువైన శిక్షాస్మృతి అమలులో వున్నది.

"ఉదాహరణకు, వివిధ హోటళ్ళవంటి వటకాలలో సాయుధులైన పోలీసువారు తండలాడి ఖైదీలను ప్రయివేటు కంపెనీలకు, ప్రభుత్వానికి చెందిన భవనాల నిర్మాణంలో కూలిపని చేయించే నిమిత్తం నడిపించుకొని వెళ్ళడం ఉదయపువేళ మనం చూస్తూ వుంటాము.

"కార్మికుల జీవనవ్యయ ప్రమాణం నైరుతి ఆఫ్రికాలో వున్నంత విశృంఖలంగా ప్రపంచంలో మరెక్కడా వుండబోదు. అక్కడి ప్రమాణం అంత తక్కువగా వుండడానికి ప్రభుత్వం ఖైదీలచేత ఆ విధంగా కూలిచ్చేవనవసరం లేకుండా పని చేయించడమే ప్రధాన కారణం.

"నైరుతి ఆఫ్రికాలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇట్టి విధానాన్ని అవలంబిస్తున్న ఫలితంగానే అచ్చటి ఆస్తిపాస్తులులేని నిపుణులుకాని కార్మికులు విశేష సంఖ్యలో ఇతర ప్రాంతాలకు వలస పోవడానికి, ఒకప్పుడు సగర్వంగా, ఆత్మగౌరవంతో జీవించిన దేశస్థ జాతులవారిలో ధైర్యోత్సాహాలు నశించడానికి దోహదం జరుగుతున్నది.

"దక్షిణాఫ్రికా ప్రతినిధి నానాజాతి సమితి రద్దుకావడంతోనే దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి అంతవరకు మాండేటరీ పరిపాలనక్రింద వుంటూ వచ్చిన నైరుతి ఆఫ్రికాపై సంపూర్ణరాజ్యాధికారం సిద్ధించిందనీ, అందుచేత దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి నైరుతి ఆఫ్రికా విషయంలో తన చిత్తంవచ్చిన విధానాలను అమలుపరచడానికి హక్కుకలదని వాదిస్తున్నాడు.

"మా ప్రతినిధివర్గం ఇది పూర్తిగా తప్పుడు అభిప్రాయమని విశ్వసిస్తున్నది.

"దక్షిణాఫ్రికా ప్రతినిధి తన ప్రభుత్వానికి నైరుతి ఆఫ్రికా విషయంలో నిర్వర్తించవలసిన నైతిక బాధ్యత ఒకటి వున్నదని అంగీకరించడానికి నిరాకరించడం చూడగా నాకు చాలా ఆశ్చర్యంగావున్నది. దక్షిణాఫ్రికా ఈ విధంగా తనకుగల నైతిక బాధ్యతను లేదని నిరాకరించడం, దానికికూడా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కలదు గనక, మిత్రరాజ్యసమితి ద్వారా మొత్తం మానవజాతి నైతిక ప్రమాణం ఈ విధంగా వున్నదని అర్థం చేసుకోవలసివస్తుంది. దీనిలో మిత్రరాజ్య సమితి ప్రతిష్ఠకే భంగంరాగలదు.

"పైగా, దక్షిణాఫ్రికా ప్రతినిధి నైరుతి ఆఫ్రికా ప్రజలు యావన్మంది తమదేశాన్ని దక్షిణాఫ్రికా యూనియన్‌లో విలీనం చేసుకోవాలని వాంఛిస్తున్నారని వాదిస్తున్నాడుకూడా. దీనికి ప్రబల తార్కాణం దక్షిణాఫ్రికాప్రధాని డాక్టర్ మలాన్ నైరుతి ఆఫ్రికాలో పర్యటనం చేసినప్పుడు అచ్చట వేలాది ప్రజలు ఆయనను చూడగానే హర్షధ్వనులను చేస్తూ స్వాగతమిచ్చినమేనట.

అయితే, ఇండియాలోకూడా బ్రిటిష్ ప్రముఖులు వివిధ జిల్లాలకు వచ్చినప్పుడు ఇట్టి ప్రదర్శనాలే మొన్న మొన్నటివరకుకూడా జరుగుతూవుండేవి. ఇట్టి సమయాలలో జనం గుంపులు గుంపులుగా వచ్చేటట్టు చెయ్యడానికి ఎట్టి చర్యలను తీసుకుంటారో మాకు బాగా తెలుసు."

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన ఉపన్యాసం ముగించగానే వివిధ దేశాల ప్రతినిధులు సంతోషాతిరేకంతో ఆమె కరచాలనంచేసే నిమిత్తం గబగబవచ్చి ఆమె చుట్టూ మూగారు. ఆమె ఉపన్యాసపు ప్రతులు తమకు కావాలని ఆమెను అనేకమంది కోరారు.

న్యాయశాస్త్రరీత్యా బాధ్యతలేదు

బ్రిటిష్ ప్రతినిధి వాదం

అంతట బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల శాఖ ఉపమంత్రి మిస్టర్ గోర్డాన్ వాకర్ లేచి మిత్రరాజ్య సమితి ప్రణాళికలో ధర్మకర్తృత్వాధికారానికి సంబంధించిన సూత్రాలలోని భావమేదో అదేగాని, వాటికి విపరీతార్థాలను చెప్పడానికి ప్రయత్నించడంలో ప్రమాదం కలదని తెలియజేశాడు.

అతడింకా యిలా అన్నాడు:

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వ సంఘపరిపాలనకు అప్పగించవలసిన బాధ్యత దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి ఏమాత్రంలేదు. మిత్రరాజ్య సమితి ప్రణాళికను న్యాయశాస్త్రరీత్యా ఏవిధంగా పరిశీలించినా అది ఇట్టి బాధ్యతను విధించడంలేదు."

"తన మాండేటరీ అధికారం క్రిందవున్న అనేక ప్రాంతాలను ధర్మకర్తృత్వానికి అప్పగించాలని లోగడ బ్రిటనే ప్రతిపాదించి వున్నది. అయితే ఈ విశ్వయాలన్నీ బ్రిటిష్ ప్రభుత్వం యథేచ్ఛగా, సమగ్రంగా ఆలోచించుకొన్న పిమ్మట చేసినవేనని బ్రిటన్ మొదటినుంచి స్పష్టంచేస్తూనే వున్నది."

"అయితే నైరుతిఆఫ్రికాను ధర్మకర్తృత్వ పరిపాలనకు అప్పగించవలసిందని దక్షిణాఫ్రికాను కోరడానికి మిత్రరాజ్య సమితికి సంపూర్ణమైన హక్కువున్నది. కాని, ఇట్టి కోరికను కోరడానికి మిత్రరాజ్య సమితికి ఎంత హక్కుకలదో దానిని నిరాకరించడానికి దక్షిణాఫ్రికాకు కూడా అంతే హక్కుకలదు."

పిమ్మట చైనా ప్రతినిధి మిస్టర్ ల్యూచియే ధర్మకర్తృత్వాధికారంక్రిందవుండే భూభాగాలకు సంబంధించిన మిత్రరాజ్య ప్రణాళికలోని ఆర్టికల్స్‌పై అనేక విధములైన వ్యాఖ్యానాలను చేయడానికి వీలున్నదనీ, అయితే, బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ వాకర్ వాదిస్తున్నట్లు లోకజ్ఞానంతో ఆ ఆర్టికిల్స్‌లో వున్న అర్థాన్నే స్వీకరించదలచుకున్నప్పుడు ఆ అర్థం నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ పరిపాలనాధికారానికి అప్పగించాలనడమే కాగలదని స్పష్టంచేశాడు.

చైనా ప్రతినిధి ఇంకా యిలా అన్నాడు:

"నైరుతి ఆఫ్రికాపై మాండేట్‌ను ఒక అంతర్జాతీయ ధర్మకర్తృత్వం సంఘం వహించవలసి వున్నది. ఈ మాండేటరీ విధానం అమలులోకి వచ్చిన పిమ్మట మరొక ప్రపంచయుద్ధం వచ్చినప్పటికీ ఆ యుద్ధం ఫలితంగా మాండేటరీ పద్ధతిని రద్దు గావించాలని ఎక్కడా లేదు. ఇట భూభాగాలలో కొన్ని ఇటీవల సర్వస్వతంత్ర ప్రతిపత్తిని పొందివున్నవి. తక్కినవి మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికారం క్రిందనే వుండవలసివుంటుంది.

"ప్రణాళికలోని ఈ సమస్యకు సంబంధించిన ఆర్టికల్స్‌కు లోకజ్ఞానంతో కూడుకొన్న వ్యాఖ్యానాన్నే చేసినట్టయితే ప్రస్తుతం మాండేటరీ అధికారంక్రిందవున్న భూభాగాల నన్నిటికీకూడా అంతర్జాతీయ ధర్మకర్తృత్వాధికారానికి అప్పగించవలసివుంటుంది.

"ఈ వ్యాఖ్యానానికి అనుగుణంగానే ఇంతకు ముందు జరిగిన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలు రెండింటిలోనుకూడా నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వ పరిపాలనకు అప్పగించవలసిందని దక్షిణాఫ్రికాను కోరడమైనది.

అంతట సమావేశం రేపు సాయంకాలానికి వాయిదా వేశారు.

మద్రాస్ లెజిస్లేచర్ బడ్జెట్ సమావేశాలు

తేదీల నిర్ణయం

మద్రాసు, నవంబర్ 10—
మద్రాసు లెజిస్లేచర్‌లో 1949-50 సంవత్సరాల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం క్రింది తేదీలను నిర్ణయించింది:

లెజిస్లేటివ్ అసెంబ్లీ

"బడ్జెట్ ప్రతిపాదన-ఫిబ్రవరి 26; సాధారణ చర్చ—ఫిబ్రవరి 28 వ తేదీనుంచి మార్చి మూడవ తేదీవరకు; గ్రాంటు మంజూరుపై వోటింగ్—మార్చి 10 వ తేదీనుంచి 28 వ తేదీవరకు (మార్చి 18, 20 తేదీలు మినహా); 1948-49 సంవత్సరాలలో అదనంగా చేయబడిన వ్యయాలపై సప్లిమెంటరీ ప్రకటన, 1949-50 సంవత్సరాలకు, అవసరమయ్యేపక్షంలో, మరికొన్ని డిమాండుల ప్రతిపాదన—మార్చి 19; పై తెల్పబడిన సప్లిమెంటరీ ప్రకటనలో వోటింగ్‌కు పెట్టవలసినవి లేని మొత్తాలు వున్నట్లయితే వాటిపై చర్చ, 1949-50 బడ్జెట్‌పై వోటింగ్—మార్చి 24; 1949-50 సంవత్సరాలకు అదనపు గ్రాంటులపై వోటింగ్, పై తెల్పబడిన సప్లిమెంటరీ ప్రకటనపై వోటింగ్—మార్చి 25; 1949-50 బడ్జెట్‌పై వోటింగ్—మార్చి 26, 28; పై తెల్పబడిన సప్లిమెంటరీ ప్రకటనకు, 1949-50 సంవత్సరాలలో వ్యయం చేయడానికి అనుమతి యివ్వబడిన మొత్తాలకు సరియైన షెడ్యూల్ సిద్ధపరచి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం—మార్చి 31.

లెజిస్లేటివ్ కౌన్సిల్

బడ్జెట్ ప్రతిపాదన—ఫిబ్రవరి 26 (అసెంబ్లీతో కూడా ఇదేరోజున ప్రతిపాదించబడుతుంది); 1949-50 సంవత్సరాల బడ్జెట్‌పై సాధారణ చర్చ—మార్చి ఐదవ, ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ తేదీలు; 1948-49 సంవత్సరాలలో అదనంగా చేయబడిన వ్యయాలపై సప్లిమెంటరీ ప్రకటన-మార్చి 19, దీనిపై చర్చ—మార్చి 24.

కోర్టు పక్షులకు స్వస్తివాచకం

మద్రాసు ప్రభుత్వం కొత్తబిల్లు

మద్రాసు, నవంబర్ 10—
చీటికి మాటికి కోర్టు కెక్కేపద్ధతికి స్వస్తిచెప్పే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం ఒక బిల్లును తయారు చేసింది. "అనవసరకోర్టు వివాదాల నివారణ బిల్లు" అనే పేరుతో నేడది ప్రకటించబడింది.

న్యాయశాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ బిల్లు లక్ష్యాలు గురించి యిలా పేర్కొన్నాడు:

"కోర్టు పనుల వర్తులను కానసరీత్యా నిరోధించడానికి ఇప్పటివరకు ఎట్టి అవకాశంలేదు. చీటికి మాటికి కోర్టులో పిటిషన్ పెట్టుకొనే తంటాలమారి రూపుమాపి న్యాయశాఖ ఉద్యోగుల, కోర్టుల పనిని తగ్గించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఈ విధంగా కాలం వృధాకాకుండాకూడా వుంటుంది.

ఒకానొక వ్యక్తి ఇట్టి—సివిల్ కాని క్రిమినల్ కాని—కేసులను పెట్టడానికి అలవాటుపడ్డాడని అడ్వొకేట్ జనరల్ చేసేవాదనను హైకోర్టు ఆమోదించే పక్షంలో ఆ వ్యక్తి చెన్నపురిలో అయితే హైకోర్టు, ఇతరచోట్ల అయితే జిల్లా సెషన్సుజడ్జి అనుమతిలేనిదే కోర్టు కెక్కరాదని మద్రాసు హైకోర్టు ఆదేశించడానికి ఈ బిల్లు అధికార మిస్తున్నది. అయితే ఆ వ్యక్తి తన స్థితిని విశదంచేయడానికి హైకోర్టు అవకాశం యిస్తుంది. అతడు తన పీకపాటైన పక్షంలో న్యాయవాదిని కూడా నియమిస్తుంది. హైకోర్టు ఉత్తర్వులను ప్రకటించడానికికూడా వీలు చూపబడింది.

సుప్రీం కోర్టు ఆఫ్ జ్యుడికేచర్ కన్సాలిడేషన్ యాక్టు (ఇంగ్లండు) 51 వ సెక్షన్‌ను ఎక్కువగా అనుసరించి ఈ బిల్లు తయారు చేయబడింది.

నిజాం పత్రికపై మద్రాసు ప్రభుత్వం నిషేధం

మద్రాసు, నవంబర్ 10—
నిజాం సంస్థానంనుంచి వెలువడుతున్న "పయాం-ఎ-అమన్" అనే వార్తా పత్రికను ప్రజాశాంతి రక్షణచట్టంకింద మద్రాసు ప్రభుత్వం నిషేధించింది.

శ్రీ కె. సి. నియోగి

మద్రాసు, నవంబర్ 10—
ఎగుమతుల సలహాసంఘ సమావేశానికి అధ్యక్షత వహించే నిమిత్తం నవంబర్ 20 వ తేదీని చెన్నపురి రాదలచిన శ్రీ కె. సి. నియోగి (ఇండియా వాణిజ్య శాఖామంత్రి) తమ ప్రయాణాన్ని విరమించుకొన్నారు.

ఎగుమతుల సలహాసంఘం న్యూఢిల్లీలోనే సమావేశం కాగలదని తెలుస్తున్నది.

కలకత్తా, నవంబర్ 11—
శ్రీ జి. పరమేశ్వరన్‌పిళ్లై (ఆస్ట్రేలియాలో ఇండియన్ ట్రేడ్ కమిషనర్) కలకత్తా చేరుకున్నారు. ఆయన ఈ నెల 17 వ తేదీని విమానంలో ఆస్ట్రేలియాకు వెడతారు.

గ్రీస్: బాల్కన్ రాజ్యాలకు మిత్రరాజ్యసమితి ఉపసంఘం ఆదేశం

"పారిస్‌లో తక్షణమే సమావేశమై సమాధానం కుదరడానికి గల అవకాశాలను పరిశీలించండి"

విదేశసైన్యాల తరలింపుపై సోవియెట్ రష్యా ప్రతిపాదనకు ఉపసంఘం తిరస్కృతి

పారిస్, నవంబర్ 11—

గ్రీక్ వివాదంతో సంబంధంగల రాజ్యాలను తక్షణమే పారిస్‌లో సమావేశమై రాజీ సంభాషణలను ప్రారంభించ వలసినదిగా మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘం ఆదేశించింది. మార్కోస్ గెరిల్లా దళాలకు సాయపడుతున్నందుకు యుగోస్లావియా, బల్గేరియా, ఆల్బేనియాలను నిందించిందికూడా.

గ్రీస్‌లోని విదేశ సైన్యాలన్నిటినీ పంపివేయవలసిందన్న రష్యా సూచనను రాజకీయ సమస్యల సంఘం తిరస్కరించింది.

గ్రీస్, ఆల్బేనియా, బల్గేరియా, యూగోస్లావియాల ప్రతినిధులను మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు పారిస్‌లో సమావేశపరచి తమ వివాద పరిష్కారావకాశాలను పరిశీలించుకోవలసినదిగా ఆదేశించవలెనన్న ఆస్ట్రేలియా ప్రతిపాదనను వోటుకు పెట్టినప్పుడు తూర్పు, పశ్చిమ యూరప్ రాజ్యాలు ఏకమైనవి.

యూగోస్లావియా, బల్గేరియా, ఆల్బేనియా సరిహద్దులమీదుగా ఆయుధసామగ్రి గెరిల్లాలకు చేరుతున్నదన్న బాల్కన్ విచారణసంఘంవారి నిర్ణయాన్ని పేర్కొంటూ, ఈ తీర్మానం గెరిల్లాలకు సాయం విరమించి, గ్రీస్ ప్రభుత్వానికి తమకు గల వివాదం పరిష్కరించుకోవడంలో సహకరించవలసిందని ఆస్ట్రేలియా ప్రవేశపెట్టిన తీర్మానం యూగోస్లావియా, బల్గేరియా, ఆల్బేనియాలను ఆదేశించింది.

బాల్కన్ విచారణసంఘం తన కార్యకలాపాలను కొనసాగించాలనికూడా తీర్మానం సూచించింది.

రష్యన్ తీర్మానం

గ్రీస్‌లోని విదేశ సైన్యాలు, విదేశ సైనికోద్యోగులు ఉపసంహరించాలని, బాల్కన్ విచారణ సంఘాన్ని రద్దుచెయ్యాలనీ రష్యా ఒక తీర్మానం ప్రతిపాదించింది.

తీర్మానంలోని రెండు సూత్రాలను ఆమోదించింది.

బల్గేరియా, ఆల్బేనియాలతో గ్రీస్ రాజకీయ సంబంధబాంధవ్యాలను పెట్టుకోవాలన్న రష్యా తీర్మానంలోని సూత్రాన్నికూడా ఆమోదించింది.

విదేశ సేనలను ఉపసంహరించాలన్న సూత్రానికి వ్యతిరేకంగా 46 వోట్లు, అనుకూలంగా ఏడు వోట్లు రావడంతో అది వీగిపోయింది. 11 రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

బాల్కన్ విచారణ సంఘాన్ని రద్దుచెయ్యాలనే సూత్రానికి వ్యతిరేకంగా 44 వోట్లు, అనుకూలంగా ఆరువోట్లు వచ్చాయి. ఆరురాజ్యాలు వోటు వెయ్యలేదు. దీనితో ఈ సూత్రంకూడా వీగిపోయింది.

ఇవాట్ మధ్యవర్తిత్వం

కాన్‌బెరా, నవంబర్ 10—

మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘం చర్చిస్తున్న గ్రీస్ వివాదంలో మధ్యవర్తిత్వం వహించవలసినదిగా ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఇవాట్ కోరబడవచ్చునని ప్రధాని మిస్టర్ ఛిప్లీ నేడు అన్నారు.

'కంగారు' లా ఒక్కటే గంతు

ఆస్ట్రేలియన్ ప్రతినిధిపై యూగోస్లావియా విమర్శ

పారిస్, నవంబర్ 9—

గ్రీక్ విషయంలో రాజకీయ సమస్యల సంఘం నేడు చర్చ జరిపిన సందర్భాన బాల్కన్ విచారణ సంఘం అధ్యక్షుడైన ఆస్ట్రేలియన్ ప్రతినిధి కల్నల్ హాగ్సన్‌తో సంభవించిన దీర్ఘ వాదంలో యుగోస్లావ్ ఉపవిదేశాంగమంత్రి ఆక్షేపిస్తూ "ఎక్కడ్నుంచి ఎక్కడకు నిర్ణయం చేశారు? ఒక్కటే గంతు—కంగారు జంతువులా" అన్నారు.

ఇండియా పరమాణుశక్తి శాస్త్రవేత్తలు

సర్ క్రిప్స్‌తో, బ్రిటిష్ శాస్త్రజ్ఞులతో లండన్‌లో సంభాషణలు

లండన్, నవంబర్ 11—

ఇండియన్ పరమాణుశక్తి వినియోగ సంఘ సభ్యులు ముగ్గురుకూడా నిన్న ఇండియా హౌస్‌లో బ్రిటిష్ కోశాంగ శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను, బ్రిటిష్ పరమాణుశక్తి వినియోగ పరిశోధనాలయం డైరెక్టరు సర్ జాన్ కాక్ క్రాఫ్టును కలుసుకున్నారు.

నేషనల్ ఫిజికల్ లేబరేటరీ డైరెక్టర్ సర్ ఛార్లెస్ డార్విన్, ఇండియా ప్రభుత్వానికి 1948-49 లో శాస్త్ర విషయంలో సలహాదారుడు ప్రొఫెసర్ ఏ. వి. హిల్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియన్ శాస్త్రవేత్తలు డాక్టర్ హెచ్. జె. భాభా, సర్ ఎస్. ఎస్. భట్నాగర్, డాక్టర్ కె. కృష్ణన్‌లు ప్రముఖ బ్రిటిష్ శాస్త్రవేత్తలతో సంభాషణలు జరపడానికై ఇక్కడకు వచ్చారు.

సామ్రాజ్యానికి స్వస్తివాచకం

కామన్‌వెల్తు చరిత్రలో ముందడుగని సర్ క్రిప్సు ఉద్ఘాటన

లండన్, నవంబర్ 10—

బ్రిటిష్ ఎక్స్‌చెకర్ ఛాన్సెలర్ సర్ స్టాఫర్డ్ క్రిప్సు, కెనడా క్లబ్ విందులో ప్రసంగిస్తూ, "ఇటీవల జరిగిన కామన్వెల్తు సభకు, ఇండియా, పాకిస్తాన్ లంకదేశాల ప్రధానులు హాజరుకావడం, సామ్రాజ్యం అనే పాతఅభిప్రాయానికి స్వస్తిచెప్పడమే, ఆ దేశాలు సర్వస్వతంత్రాన్ని పొందాయనడానికి ప్రబల తార్కాణం" అని అన్నారు.

కామన్వెల్తును బలపరచే ప్రతిష్ఠ [illegible] ఈ పునర్విభవవృద్ధికర పద్ధతి తప్పక బలపరచవలసి వున్నదని సర్ స్టాఫర్డ్ అన్నారు.

మన ఆర్థిక బంధమును పెంపొందించుకొని, పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాలమధ్య పరస్పరవిశ్వాసం, సహకారాన్ని పెంపొందించుకోవడంలోనే "ఇనుపతెర" వెనకవున్న రాజ్యాలవారు చేసే రాజకీయ యుద్ధంనుంచి రక్షించుకునే ఉపాయం ఇమిడివున్నది.

ఢిల్లీలో వాతావరణ శాస్త్రవేత్తల సమావేశం

పండిట్ నెహ్రూ ఉపన్యాసం

న్యూఢిల్లీ, నవంబర్ 10—

[నిన్న ఢిల్లీలో అంతర్జాతీయ వాతావరణ పరిస్థితి పరిశోధక సంస్థల ఆసియా ప్రాంత సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ఉపన్యాసంలో కొంత భాగాన్ని "ఆంధ్ర పత్రిక" నిన్న నే ప్రకటించింది. తక్కిన ఉపన్యాస భాగాన్ని, సమావేశంలో జరిగిన ఇతర కార్యక్రమాల వివరాలను ఈ క్రింద ప్రకటిస్తున్నాము—ఎడిటర్]

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:—

"అంతర్జాతీయ సహకారం లేనిదే నేడు ప్రపంచం అభ్యుదయం పొందజాలదు. దీనికి నేడిక్కడ ప్రారంభమైన ఈ సమావేశమే ఒక ప్రబల తార్కాణం. వాతావరణ పరిస్థితులు, ఇతర విషయాలవలె కాక దేశాల సరిహద్దులకు అతీతములు.

"ఈ రెండు విభిన్న శక్తులలోను ఏది విజయం పొందగలదో చెప్పడం కష్టమే. అయితే, ఎప్పటికైనా అంతర్జాతీయ సహకారతత్వమే విజయం పొందవలసివున్నది. అలాగ జరగనిచో, దీనికి విరుద్ధమైన మహోపద్రవకర శక్తులదే పైచేయి కావడం, తత్ఫలితంగా ప్రపంచంలో కొనసాగుతున్న సత్కార్యాలు, జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలు రెండుకూడా విపరీత నష్టాలకు గురికావడం తప్పదు.

"ఈ సమావేశం సందర్భంగా అధికతర పరిశోధనలను పురస్కరించుకొని మనం అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందింపజేయడానికి పూనుకోవడం చిక్కులేని మార్గం. ఈ సమావేశం వాతావరణ పరిస్థితి పరిశోధనా రంగానికి మాత్రమే సంబంధించినదైనప్పటికీ, ఇది మొత్తం ప్రపంచ ప్రజానీకపు పరస్పర సంబంధ బాంధవ్యాలకు సంబంధించినదనే దృష్టితో వ్యవహరించి నేటి ప్రపంచంలో ఏపనియైనా జయప్రదంగా జరగాలంటే దానికి అంతర్జాతీయ సహకారం అత్యంత అవసరమని ప్రజలు గుర్తించేలాగ చేయవలసి వున్నది.

"రహదార్లు, రవాణా సమస్య నేడు క్రమంగా అంతర్జాతీయ సమస్యగా పరిణమించింది. మానవ శ్రేయస్సుకు అత్యంత ముఖ్యమైన ఈ వాతావరణ పరిశోధక సమావేశం జయప్రదం కాగలదని ఆశిస్తున్నాను."

ఇండియా వాతావరణ పరిశోధన కార్యాలయం డైరెక్టర్-జనరల్ శ్రీ ఎస్. కె. బెనర్జీని ఈ ప్రాంతీయ సంఘ సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు. పాకిస్తాన్ ప్రతినిధి ఈయన పేరును అధ్యక్ష పదవికి ప్రతిపాదించగా ఇండొనీషియా ప్రతినిధి దానిని బలపరచారు.

పిమ్మట సమావేశంలో ఎజెండాపై చర్చ ప్రారంభమైంది.

ఈ ప్రారంభ సమావేశానికి వివిధరాజ్యాల రాయబారవర్గ ప్రతినిధులు, ఇండియా మంత్రివర్గ సభ్యులుకూడా హాజరైనారు.

ఈ ఆసియా ప్రాంతీయ సంఘానికి సమావేశంవారు ఇండొనీషియా ప్రతినిధి (ఇండొనీషియా వాతావరణ పరిశోధక శాఖల డైరెక్టర్) డాక్టర్ హెచ్. పి. బెర్లాగెను, రష్యన్ ప్రతినిధి అర్కీరల్ సుకాకిన్‌ను ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎస్. కె. దాస్‌ను కార్యదర్శిగానుకూడా ఎన్నుకొన్నారు.

సమావేశానికి వచ్చిన ప్రతినిధులకు, ప్రారంభోత్సవం జరిపిన ప్రధాని పండిట్ నెహ్రూకు స్వాగతం చెప్పి డాక్టర్ బెనర్జీ ఈ సమావేశం జయప్రదంగా జరగాలని కోరుతూ అంతర్జాతీయ వాతావరణ పరిశోధకసంస్థ అధ్యక్షుడు సర్ నెల్సన్ జాన్సన్, వైమానిక సమస్యలకు సంబంధించిన వాతావరణ పరిశోధక సంఘాధ్యక్షుడు మిస్టర్ ఎ. హెచ్. నాగిల్, తూర్పు ఆఫ్రికా వాతావరణ పరిశోధకశాఖ డైరెక్టర్ మిస్టర్ గ్రీన్‌సైడ్ ప్రభృతులు, ఇంకా ఆస్ట్రేలియా, సూడాన్, ఇరాక్ వాతావరణ పరిశోధకశాఖల డైరెక్టర్లు అభినందన సందేశాలను పంపించారని తెలియజేశారు.

ఈ ప్రాంతీయ సంఘసభ్యులందరు కలిసి నేటి మధ్యాహ్నం సమావేశమౌతున్నారు.

దక్షిణ పాలస్తీనా: ఇప్పటికీ సంఘర్షణ

యూదు, ఈజిప్షియన్ సేనల మధ్య పోరు

ఇజ్రాయల్ మిలిటరీ పోలీసులచే ఇద్దరు మిత్రరాజ్యసమితి పరిశీలకుల అరెస్టు

లండన్, నవంబర్ 11—

దక్షిణ పాలస్తీనాలో నెగెవ్‌కు వుత్తరంగా ఫాలుజాదగ్గర ఈజిప్షియన్, ఇజ్రాయల్ సైనికులు ఇప్పటికీ పోరాడుతుంటున్నారని ఒక ఈజిప్షియన్ సైనిక ప్రతినిధి నిన్నరాత్రి కైరోలో అన్నాడు.

"ఫాలుజా దగ్గరవున్న ఈజిప్షియన్ స్థావరాలపై యూదు సైనికులు ముందు ముట్టడి జరిపారు. ఈజిప్షియన్‌లు ధైర్యంగా ఎదురు ముట్టడి జరిపారు. ఉభయపక్షాల మధ్య పోరాటం చెలరేగుతూవుంది," అని ఆ ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయల్ పోలీసులచే పరిశీలకుల అరెస్టు

ఇరాక్ సువెదాన్ దగ్గర ఒక ఈజిప్షియన్ సైనిక స్థానంపై యూదు బలాలు జరుగుతున్న ముట్టడిని ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు మిత్రరాజ్య సమితి పరిశీలకులను ఇజ్రాయల్ మిలిటరీ పోలీసులు నిన్న అరెస్టుచేశారని తెలుస్తున్నది.

ఇరాక్ సువెదాన్ మధ్య పాలస్తీనాలో వుంది.

ఈ ప్రాంతంలో కాల్పులు వినిపించగానే పరిశీలకులు అక్కడకు ఒక ఇజ్రాయల్ లయెజాన్ ఉద్యోగిని వెంటపెట్టుకొని వెళ్లారు. అక్కడ వుండడం ప్రమాదకరం కనుక తమతో వచ్చి వేయవలసిందని లయెజాన్ ఉద్యోగి కోరినా పరిశీలకులు తమ స్థానంలో 45 నిమిషాలు వున్నారు.

మూడు విమానాలు ఇరాక్ సువెదాన్‌పై ఎగరడం, శతఘ్ని కవచశకట దళాలతో యూదు కాల్బలదళాలు ముట్టడిజరపడం గమనించారు.

తరువాత ఇజ్రాయల్ మిలిటరీ పోలీసులు వచ్చి వారిని అరెస్టుచేసి టెలివివ్‌కు గొనిపోయి అక్కడ వదిలిపెట్టారు.

ఇది పారిస్‌లోని పాలస్తీనా మధ్యవర్తి కార్యాలయానికి తెలియజేయబడినది. ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి సైనికశాఖ ప్రధానోద్యోగి జార్జి మిల్లెట్ ఇజ్రాయల్ ప్రభుత్వానికి ఒక ఆక్షేపణ పంపారు.

ఇరాక్ సువెదాన్‌నుంచి ఈజిప్షియన్ సైనికులు పారిపోవడానికి యత్నించినందువల్లనే శతఘ్ని దళాలతో ఈ ముట్టడి జరిపామని, కొందరు ఈజిప్షియన్ సైనికులు ఫాలూజా చేరుకున్నారని, మిగిలినవారు లొంగిపోయారని ఒక ఇజ్రాయల్ ప్రతినిధి అన్నారు.

ఇజ్రాయల్ బలాలు కొత్త అరబ్ ప్రభుత్వ కేంద్రం గాజాను వశపరుచుకొన్నట్లు వెలువడిన వార్తలు నిజంకావని ఇప్పటికీ గాజా ఈజిప్షియనుల అధీనంలోనే వున్నదని, ఒక మిత్రరాజ్య సమితి ప్రతినిధి అన్నారు.

రాజీకి అరబ్ ప్రయత్నాలు

మిత్రరాజ్యసమితిలోని ఇజ్రాయల్ ప్రతినిధి వర్గ సభ్యుడు మిస్టర్ మైకేల్‌గోమ్ నేడు వాషింగ్టన్‌లో ఒక ప్రకటనచేస్తూ, అరబ్ రాజ్యాలు ఒకటికిపైగా పాలస్తీనా సమస్యను పరిష్కరించుకొందామని ఇజ్రాయల్ ప్రభుత్వానికి ప్రతిపాదించిన వన్నారు.

ఆలా ప్రతిపాదనచేసిన అరబ్ రాజ్యాలపేర్లను చెప్పడానికి అతడు నిరాకరిస్తూ ఈ విషయం పారిస్‌లోని యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి వర్గానికి తెలియజేశామనికూడా మిస్టర్ గోమ్ అన్నారు.

పాలస్తీనాకు అబ్దుల్లారాజు రాక

అమ్మన్, నవంబర్ 10—

(ట్రాన్స్) జోర్డాన్‌రాజు అబ్దుల్లా పాలస్తీనాలోని హెబ్రాన్, బెత్లెహెం, రామల్లాలదగ్గర ఇరాక్, అరబ్ సేనలరంగాలలో రెండు రోజులపాటు పర్యటన చేసి, ఇక్కడకు తిరిగి వచ్చారు. ఈ ప్రాంతాలలో ప్రజలు అబ్దుల్లా రాజుకు ఘనమైన స్వాగతమిచ్చి రక్షకుడని ఉగ్గడించారట.

శరణార్థులకు బ్రిటన్ సహాయం

పాలస్తీనా శరణార్థుల సహాయానికి పదిలక్షల పౌనులు వినియోగిస్తామని బ్రిటన్ నేడు ప్రకటించింది.

వైజ్మన్ జోక్యం

అమెరికన్ ప్రభుత్వంతో సంప్రతింపులు

జెరూసలేం, నవంబర్ 10—

ఇజ్రాయల్ అధ్యక్షుడు డాక్టర్ వైజ్మన్ స్వయంగా, అమెరికన్ ప్రభుత్వంలోని అత్యంత ముఖ్యులైన అధికారులతో పాలస్తీనా విషయమై సంప్రతిస్తున్నాడని "పాలస్తీనా పోస్టు" రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

దండయాత్ర సాగిస్తున్న సైన్యాల ఉపసంహరణ, యూదురాజ్యానికి ఆమోదం, మిత్రరాజ్య సమితిలో ఇజ్రాయిల్‌కు సభ్యత్వం ప్రాతిపదికగా యూదు అరబ్ ప్రభుత్వాలు ముఖాముఖీ రాయబారాలు జరిపాలని డాక్టర్ వైజ్మన్ సూచిస్తున్నాడట.

"నెగెవ్‌ను తటస్థ ప్రాంతంగా మార్చాలి"

భద్రతాసంఘంలో బంకీ సూచన

లండన్, నవంబర్ 11—

పాలస్తీనాలో శాశ్వత శాంతి స్థాపనకు మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ నిన్న భద్రతాసంఘం నియమించిన ఉపసంఘం రహస్య సమావేశంలో దక్షిణ పాలస్తీనాలో యుద్ధ విరమణ సంధి సరిహద్దులను నిర్ణయిస్తూ ఒకపథకం ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనలను బట్టి నెగెవ్ రంగం చాలమట్టుకు యూదీయులకుగాని, అరబ్‌లకుగాని చెందని తటస్థ ప్రాంతం అవుతుంది.

ఈ పథకంపై వ్యాఖ్యానించడానికి యూదు, అరబ్ పక్షాలను పిలిపించాలని రష్యా సూచించింది.

ఉభయ పక్షాలను ఆహ్వానించవలసిన సమయం ఇంకా రాలేదని బ్రిటన్, ఫ్రాన్సులు అన్నాయి.

ఆంగ్లో-అమెరికన్ విభేదాలు

పాలస్తీనావిషయంలో బ్రిటన్, అమెరికాల మధ్య ఏర్పడ్డ విభేదాలు నేటి సమావేశంలోకూడా పరిష్కారంకాలేదు.

గెలీలీనుంచి తమ తొల్లిటి స్థానాలకు [illegible] హరించుకొనే పక్షంలో యూదీయులపై ఆంక్షలు విధించాలనే ప్రతిపాదనను అమెరికన్‌వర్గాలు సుముఖంగా లేనట్లు కనిపిస్తుంది, నెగెవ్‌రంగంలో తమ స్థానాలను ఉపసంహరించని పక్షంలో ఇజ్రాయల్‌పై ఆంక్షలు విధించాలన్న బ్రిటిష్ ప్రతిపాదనను కూడా అమెరికన్‌వర్గాలు సమర్థించలేదు. ఏమైనప్పటికీ, సర్వపక్షసమ్మతంకాగల మార్గాన్ని అన్వేషించడానికి ఇంకా చర్చలు జరుగుతున్నాయి.

చైనాకు అమెరికా సహాయం

నేషనల్ కౌన్సిల్ సిఫారసులు

వాషింగ్టన్, నవంబర్ 10—

చైనాలో తలుకలం క్షీణమైపోతున్న పరిస్థితుల విషయంలో యునైటెడ్ స్టేట్స్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు తమ అధ్యక్షునకు కొన్ని సిఫారసులను చేశారని తెలుస్తున్నది. అమెరికా కొనసాగిస్తున్న సహాయం చైనా ప్రభుత్వానికి అందే అవకాశాలకు సన్నిహితమౌతున్న చిక్కులను గురించి కూడా వీరు యోచించారని ఇక్కడి అధికారవర్గాలవారు అన్నారు.

ఈ సిఫారసులలో పలానా అని చెప్పడానికి వీరు నిరాకరించారు.

ప్రత్తి, బియ్యం

ఆర్థిక సహకార సంఘంవారు 1,50,90,000 డాలర్ల విలువగల ముడిప్రత్తిని చైనాకు పంపడానికి ఆమోదించింది.

ఈ ప్రత్తి 1949 మొదటి మూడు నెలలలోను చైనీస్ ప్రభుత్వానికి అందగలదట.

దీనితోబాటు ఈ సంవత్సరాంతం లోపుగ 38,01,000 డాలర్ల విలువగలబియ్యాన్ని బర్మాలో కొని చైనాకు పంపాలనికూడా ఆర్థిక సహకార సంఘం ఆమోదించింది.

అమెరికా చైనాకు వాగ్దానం చేసిన 12,50,00,000 డాలర్ల సహాయంలోను 11,20,00,000 డాలర్లు విలువగల సహాయం ఈ పరకే అందజేశామని ప్రభుత్వోద్యోగులు అన్నారు.

బాంగ్‌కాక్, నవంబర్ 9—

సయామీస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పంచిపెట్టబడిన కరపత్రాలను గురించి నిన్న పోలీసువారు దర్యాప్తులు ప్రారంభించారు.

విప్లవ కారుల నాయకులు అక్టోబర్ 2 వ తేదీన ప్రభుత్వ [illegible] లొంగిపోవడం జరిగింది.

"మేము పరాజయం పొందినా మేము విజయం పొందగలగడానికి ఒక సుభసూచకం" అని ఈ కరపత్రాలలో పేర్కొనబడ్డది, ప్రధాని పిబూన్ సాంగ్రాం అధికారానికి రావడానికి తోడ్పడిన విప్లవం వార్షిక దినం నిన్నటి రోజే.

"దూరప్రాచ్య దేశాల పునర్నిర్మాణం ముఖ్యావసరం"

అమెరికన్ సైనికశాఖ ఉపమంత్రి ఉద్ఘాటన

"దూరప్రాచ్యంలో నిజమైన శాంతి ఇంకా యేర్పడవలసివున్నది"

న్యూయార్క్, నవంబర్ 9—

దూరప్రాచ్య దేశాలలో శాంతి నెలకొనడం, వాటి పునర్నిర్మాణం అత్యవసరమని నేటాక్ సభలో అమెరికన్ సైనికశాఖ ఉపమంత్రి విలియమ్ డ్రేపర్ ఉపన్యసించాడు.

విదేశ వాణిజ్యమండలివారు తన గౌరవార్థం యిచ్చిన విందులో ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నారు:

"ఎన్నిగొడవలు జరుగుతున్నప్పటికీ మూడు సంవత్సరాలనుంచి యూరప్‌లో శాంతియేర్పడింది. ఇలాగయితే జరగముందుకూడా వుంది. యుద్ధం రాకుండా వుంటే పోవి ఆర్థిక పునరుద్ధరణ విరిగా జరగగలదు."

దూరప్రాచ్య రాజ్యాలను గురించి యిలా అన్నారు:

"దూరప్రాచ్య రాజ్యాలలో కల్లోలం తగ్గి, శాంతి నెలకొని, ఉత్పత్తులు వృద్ధిఅయి, విదేశాలకు ఆ ముడిపదార్థాలను ఎగుమతిచేస్తూ వాణిజ్యాన్ని అభివృద్ధి చేసుకొనేయెడల దూరప్రాచ్యం సౌభాగ్య విలసితం కాగలదు."

"ఇండియా, పాకిస్తాన్‌లు స్వాతంత్ర్యాన్ని పొందినాయిగాని, వాటిలో రక్తపాతం జరగవలసి వచ్చింది. ఇండో-చైనా, ఇండొనీసియాలు కల్లోల పడుతున్నాయి. చైనా అంతర్యుద్ధంతో సర్వనాశన మవుతున్నది."

"దూరప్రాచ్యంలో నిజమైన శాంతి ఇకపై ఏర్పడవలసివుంది.

"దూరప్రాచ్య పునర్నిర్మాణం కష్టతరమైన సమస్య కాని, చాలా ప్రాంతాలలో ఉత్పత్తులు వృద్ధి అవుతున్నాయి"

అమెరికా రక్షణకై, జాతి సౌభాగ్యానికై అమెరికన్‌లు జర్మనీ, జపానులలో సంపూర్ణ శాంతి స్థాపనవరకు వుండటం అవసరమన్నాడు.

వివాహం విషయంలో స్త్రీ, పురుషులకు సమాన హక్కులు

మిత్రరాజ్యసమితి ఆమోదం

పారిస్, నవంబర్ 8—

వివాహం, విడాకుల విషయంలో స్త్రీ పురుషులకు సమానమైన హక్కులు వుండాలనే సూత్రానికి మిత్రరాజ్యసమితి సాంఘిక సమస్యల పరిశీలక సంఘం నేడు ఆమోదించింది.

మానవస్వత్వాల ప్రణాళిక ముసాయిదాలోని 14 వ ఆర్టికల్‌ను సంఘం ఆమోదించింది. దీనికి అనుకూలంగా 37 వోట్లు, ప్రతికూలంగా 3 వోట్లు వచ్చాయి. ముగ్గురు సభ్యులు వోటు వేయకుండా తటస్థంగా వూరుకొన్నారు.

మానవస్వత్వాల ప్రణాళిక ముసాయిదాలోని 14 వ ఆర్టికల్‌లోని విషయాలు ఇవి:

"(1) వయసువచ్చిన స్త్రీలకు, పురుషులకు కూడా జాతి మతవర్గ విపక్షతతో నిమిత్తంలేకుండా వివాహం చేసుకొని తమ సంతతిని విస్తరింపజేసుకోడానికి సంపూర్ణమైన హక్కువున్నది. వివాహం విషయంలో స్త్రీ పురుషులకు సమానమైన హక్కులు కలవు.

(2) వధూవరుల పూర్తియిష్టంమీద, వారు మనస్ఫూర్తిగా కోరినప్పుడే వివాహం జరగవలసి వున్నది.

(3) దంపతులుగా కలిసి కాపురం చేస్తున్నప్పుడు, విడాకులుపుచ్చుకొని వేరువేరుగా జీవిస్తున్నప్పుడుకూడా స్త్రీ పురుషులకు సమానమైన హక్కులు వుండాలి.

(4) సంఘానికి కుటుంబం ప్రధానమైన పునాదిరాయి వంటిది. కనుక కుటుంబాలు అభివృద్ధిపొందే నిమిత్తం తగు రక్షణనిచ్చే బాధ్యత సంఘంపైన, దేశ ప్రభుత్వంపైన వుంటుంది."

ఈ ఆర్టికల్‌కు మెక్సికో, సోవియట్ రష్యా, లెబనాన్‌లు అనేక విధములైన సవరణలను ప్రతిపాదించాయి.

పాకిస్తాన్ ప్రతినిధి బేగం షైస్తా ఇక్రముల్లా సవరణలతో తీర్చిదిద్దిన ఈ తీర్మానం బాల్య వివాహాలు, వధూవరులలో ఏదో ఒకరి సమ్మతి లేకుండా జరిగే వివాహాలు మున్నగు అనర్థాలను తొలగించి, విడాకులు పుచ్చుకొన్న స్త్రీలకు, వారి ఆస్తిపాస్తులకు తగు రక్షణ కల్పించడానికి ఉపకరించగలదని వివరించింది.

పారిస్‌లో తిరిగి "పండిట్ నెహ్రూ"

పారిస్, నవంబరు 10—

పదిరోజులక్రింద ఇండియాకు వెళ్ళిన ప్రధాని నెహ్రూ జనరల్ అసెంబ్లీ సమావేశం జరుగుతున్న సభాస్థలిలో ఆకస్మాత్తుగా "ప్రత్యక్షం" అయ్యారని విలేఖరులు భ్రాంతి చెందారు. ధర్మకర్తృత్వ సంఘ సమావేశం చర్చలు గురించి అధికారరీత్యా వెలువడ్డ ప్రకటన చూసి, ఈ చర్చలలో పండిట్ నెహ్రూ పాల్గొన్నాడని ఆశ్చర్యపడ్డారు. అంతకూ, ఈ అధికారప్రకటన వెలువరించిన ప్రెస్ ఆఫీసరు విజయలక్ష్మి పండిట్ పేరుకు బదులుగా పండిట్ నెహ్రూ పేరు ఉదహరించడం ఇందుకు కారణమని తేలింది.

పర్షియాకు కొత్త మంత్రివర్గం

టెహరాన్, నవంబర్ 9—

అబ్దుల్ హుస్సేన్ హజీర్ స్థానే ప్రధాన మంత్రిత్వం వహించి, కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా మహమ్మద్ సయ్యద్ మరాఘాయిషాకు షా నేడు కో—



రు. 5

మావర్ సీల్ రైటిక్ హుడెడ్ పెన్. ది న్యూ గోల్డెన్ ప్లాటిగ్నమ్ బహూకరణసమైన దరకు లభిస్తున్నది. అతిమృదువుగా సాఫీగా వ్రాస్తుంది. అనేక మోడల్స్‌లో చక్కని ఫినిష్‌లో, ఇంజిన్ టర్న్డ్, నికెల్ సిల్వర్ కాప్‌తో లభిస్తుంది.

ది న్యూ గోల్డెన్

ప్లాటిగ్నమ్

THE NEW GOLDEN

Platignum

కొని ..

"ముదుటవెరల సరం అయిపోయింది. ముమ్ముందు చేయబోయే ప్రకటనలకు ఎదురుచూడండి"



...tors for Andhra and Nizams: CHAMRIA TALKIE DISTRIBUTORS MADRAS BEZWADA GUNTAKAL - SECUNDERABAD

గాంధీజీ హత్యాభియోగంలో ఆప్టే వాఙ్మూలం: తనపై మోపబడిన నేరాలు నిజం కావట

ప్రాసిక్యూషన్ కట్టుకథలను కల్పించిందట

న్యూఢిల్లీ, నవంబర్ 10—

గాంధీజీ హత్యాభియోగంలో రెండవ ముద్దాయి నారాయణ దత్తాత్రేయ ఆప్టే నేడు స్పెషల్ కోర్టులో వాఙ్మూలమిస్తూ, తనపై ఆరోపించబడిన నేరాలేవీ తాను చెయ్యలేదని వక్కాణించాడు. ఈ సందర్భంలో తా నెవరితోను కుట్రచెయ్యలేదనీ, ఈ నేరాలను చెయ్యవలసిందని తక్కిన ముద్దాయిల నెవరినీ తాను ప్రోత్సహించలేదనీ, గాంధిమహాత్ముని హత్య చెయ్యడానికి తా మెవ్వరము (ముద్దాయిలు) కుట్రచెయ్యలేదని, ఒకచోటికెకు రాలేదని ఆప్టే పేర్కొన్నాడు.

ప్రాసిక్యూషన్‌పాత హాజరుపరచిన సాక్షుల ప్రకటనలవల్ల తనపై ఆరోపించబడ్డ నేరాలేవీ రుజువుకాలేదని చెబుతూ ఆప్టే ఇలా అన్నాడు:

"నాపై ఆరోపించబడిన నేరాలను రుజువు చెయ్యడానికి చాలా సాక్ష్యం అల్లారు. సాక్ష్యం ఎలా చెప్పాలో ముందుగానే సాక్షులకు పాఠం చెప్పారు. ఈ అభియోగంలో నాకుకూడా పాలున్న దని నిరూపించడానికి ఈ కుట్రలో నేనుకూడా పాల్గొన్నానని రుజువు చెయ్యడానికి కోర్టువారికి అనుమానాలు కలిగేటట్టు పెక్కు ఆరోపణలు చేశారు.

"గాంధీజీని హత్య చెయ్యడానికి జనవరి 20 వ తేదీ ప్రాంతాలకాని, మరొకప్పుడుకాని కుట్ర జరగనేలేదు. గాంధీజీపై బాంబు ప్రయోగం జరిగిన సంఘటనతోకాని, జనవరి 30 వ తేదీ సాయంత్రం బిర్లాభవనంలో జరిగిన సంఘటనతోకాని నాకేమీ సంబంధంలేదు.

"జనవరి 30 తేదీకి పూర్వం జరిగిన సంఘటనలను గురించి అప్రూవర్ బాడ్గే చెప్పింది చాలాభాగం అసత్యం. ఆయన వివరించిన కొన్ని సంఘటనలు మాత్రం హైదరాబాద్ ఉద్యమ సందర్భంలో నేను నిర్వర్తించిన కార్య కలాపాలకి సంబంధించినవి. కాని, వాటికికూడా పూనా, కాయలా అల్లి, అత్యుక్తులతో వర్ణించాడు, చాటిలోకూడా కొన్ని సత్యదూరమైనవి.

ఆప్టే పుట్టుపూర్వోత్తరాలు

తన పుట్టు పూర్వోత్తరాలనుగురించి చెబుతూ ఆప్టే ఇలా అన్నాడు:

"నేను బి. ఎస్. సి. పరీక్షలో ఉత్తీర్ణుడ నయ్యాను. బొంబాయి యూనివర్సిటీలో బి. టి పరీక్షలోకూడా ఉత్తీర్ణుడయ్యాను. అహమ్మద్ నగర్‌లోని అమెరికన్ మిషన్ హైస్కూల్‌లో దాదాపు ఏడు సంవత్సరాలు ఉపాధ్యాయుడుగా పనిచేశాను. 1939 వ సంవత్సరంలో అహమ్మద్ నగర్‌లోనే హిందూమహాసభలో సభ్యుడుగా చేరాను. హిందూమతాన్ని, హిందూ సంస్కృతిని చూచి నేను గర్విస్తూవుంటాను. ఇంత గొప్ప మతాన్ని, సంస్కృతిని పరిరక్షించి వాటికి పుష్టి చేకూర్చాలంటే, హిందూసంఘం సమైక్యమై బలిష్ఠం కావలసినదని నేను విశ్వసిస్తూ వుండేవాణ్ణి. అహింసా మార్గానికి విశేష ప్రాధాన్యమిచ్చే గాంధీ తత్వం, హిందూసంఘం అభివృద్ధికి భంగకరమని నేను విశ్వసించాను.

"గాంధీజీతో నాకుగల వైరుధ్యమంతా సిద్ధాంతంలో మాత్రమే. వ్యక్తిగతంగా ఆయనతో నాకు శత్రుత్వంలేదు. శారీరకంగా గాంధీజీకి హానికలిగించాలని కాని, ఆయనపై దెబ్బతీసుకోవాలని గాని నేనెన్నడు భావించివుండలేదు.

"విదేశీయుల దాడులనుంచిగాని, తీవ్రవాదులైన పర మతములనుంచి కాని ఆత్మరక్షణచేసుకొనే నిమిత్తం హిందువులను తయారుచెయ్యాలనే ఉద్దేశంతో 1938 లో రైఫిల్‌క్లబ్బు స్థాపించాలని అనుకొన్నాను. స్వీయరక్షణ నిమిత్తం మహారాష్ట్రంలోని యువకులకు ఆయుధ శిక్షణ గరపడమే ఈ క్లబ్ ఉద్దేశం. ఈ విషయంలో నాకుగల ఉత్సాహాలన్ని చూచి 1943 జనవరిలో నన్ను అసిస్టెంట్ టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసర్‌గా నియమించారు. ఇండియన్ వైమానిక దళంలో నాకు కింగ్సు కమీషన్ కూడా యిచ్చారు. కాని, ఒక సంవత్సరం గడచినప్పటికి మా అన్నగారి గతించినందువల్ల నేను దానిని పరిత్యజించాను.

"1941 లో నాథూరాం గోడ్సేనుగురించి నాకు తెలియవచ్చింది. పూనాలో ఆయనతో నాకు పరిచయమయింది. అప్పుడు ఆయన హిందూ మహాసభ కార్యకర్త. హిందూమహాసభ అగ్రనాయకుల అభిప్రాయాలను ప్రకటిస్తూ వుండడానికి, "హిందూ సంఘటన" ఆదర్శాలను గురించి, రాజకీయ కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వుండడానికి 1944 లో మేము ఉభయులం "అగ్రణి" అనే పత్రికను ప్రారంభించాము. ముఖ్యంగా గాంధి మహాత్ముడు, కాంగ్రెస్ సంస్థ ముస్లిములకు అనుకూలంగా అనుసరిస్తున్న విధానాలను విమర్శించాలని కూడా మా అభిప్రాయం.

ప్రార్థన సమావేశాలలో ప్రదర్శనలు

గాంధీజీ అభిప్రాయాలకు, కాంగ్రెస్ అభిప్రాయాలకు అసమ్మతి తెలపడానికి గాంధి మహాత్ముని ప్రార్థన సమావేశాలలో అప్పుడప్పుడు ప్రదర్శనలు జరిగేవి. 1944 లో పంచగనిలో ఒకసారి, 1946 ఢిల్లీలో ఒకసారి నేను కూడా ఈ ప్రదర్శనలలో పాల్గొన్నాను. ప్రార్థన సమావేశానికివచ్చి ఒక ఉపన్యాసాన్ని చదవడం; దేశ విభజనను గురించి, ముస్లిములకు అనుకూలంగా ఆయన అనుసరిస్తున్న విధానాలను గురించి గాంధీజీని ప్రశ్నించడం—ఇదే ప్రదర్శనలు జరిపే పద్ధతి. నే నెప్పుడు మైక్రోఫోన్‌లోనే మాట్లాడే వాణ్ణి. నాతో వచ్చేవాలంటీర్లు నినాదాలు చేశేవారు.

"1947 ఆగస్ట్ 15 వ తేదీన దేశవిభజన జరిగిన పిమ్మట, పంజాబ్‌లోను, ఇతర రాష్ట్రాలలోను, హైదరాబాద్‌లోను, హిందువులు పొందిన దురవస్థలను చూచి హిందూమహాసభ కార్యకర్తలు చాలా కలవరపడ్డారు. రాజకీయదృష్ట్యా చూచినట్లయితే ఇండియా ప్రభుత్వం శక్తిహీనంగా కనిపిస్తున్నదని హైదరాబాద్ హిందువుల కొరకు తమ ప్రాణాలనైనా పణంగాపెట్టి పోరు సల్పవలసి వుంటుందని హిందూ మహాసభ కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

"హైదరాబాదులోని హిందువులకు, స్టేట్ కాంగ్రెస్ నాయకులకు, హిందూమహాసభ కార్యకర్తలకు ఆయుధాలను, మందుగుండు సామానును పంపించడానికి నేనెంతో సహాయపడ్డానని చెప్పుకొనేందుకు చాలా గర్విస్తున్నాను.

"నాపై చెయ్యబడిన ఆరోపణలను సమర్థిస్తూ సాక్షులు తెల్పిన విషయాలు మాత్రం సత్యదూరమైనవి.

"1948 జనవరి 13 వ తేదీన గాంధీజీ నిరాహారదీక్ష పూనాడు. పాకిస్థాన్‌కు తాను యివ్వవలసిన 55 కోట్ల రూపాయల విషయంలో ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయమే ఈ నిరశన దీక్షకు కారణమని నా అభిప్రాయం. గాంధీజీ జరుపుతున్న ఆత్మశుద్ధిమైన సత్యాగ్రహానికి అసమ్మతిగా, ఢిల్లీలో ప్రదర్శనలు జరపాలని భావించాను. ఈ విషయమై నా ఆప్తమిత్రుడు నాథూరాం గోడ్సేతో చర్చించాను. గాంధీజీ నిరాహారదీక్ష సందర్భంలో శాంతియుతంగా ఏదో ఒక ప్రదర్శనను జరిపి తీరాలని మేము నిశ్చయించుకున్నాము.

బిర్లా భవనానికి వెళ్లలేదు

"నేను, గోడ్సే, బాడ్గే కలిసి, 1948 జనవరి 17 వ తేదీన సావర్కార్ యింటికి వెళ్ళినమాట నిజంకాదు. మేము అక్కడనుంచి వస్తుండగా సావర్కార్ మేడ మెట్లు దిగుతూవచ్చి "విజయం పొంది తిరిగిరండి" అని చెప్పినట్టుకూడా కాదు. జనవరి 17 వ తేదీన నేను బాడ్గేతో కలిసి, దీక్షిత్ మహరాజ్ వద్దకు వెళ్ళామని, 1948 జనవరి 20 వ తేదీ ఉదయం బాడ్గేతో కలిసి నేను బిర్లా భవనానికి వెళ్ళానని తెలుపబడిన విషయాలు కూడా నిరాధారమైనవే.

"1948 జనవరి 20 వ తేదీన గాంధీజీ ప్రార్థన సమావేశానికి మాత్రం నేను వెళ్లాను. లోగడవలె ప్రదర్శనలు జరపడానికి ఏమైనా అవకాశం వుంటుందేమో పరిశీలించడానికి మాత్రమే నేను వెళ్ళను. కాని మైక్రోఫోన్ చెడిపోయినందువల్ల నా ప్రయత్నం సఫలం కాలేదు. బిర్లా భవనం విడిచివచ్చివేశాను. తర్వాత, బాంబు ప్రేలిన సందర్భంలో మదన్‌లాల్‌ను పోలీసులు అరెస్టుచేశారని నేను విన్నాను. తమకు కావలసిన విషయాలను మదన్‌లాల్‌చేత చెప్పించడానికి పోలీసులు అన్ని విధాల ప్రయత్నిస్తారని నాకు తెలుసు.

"అంతట నేను ఢిల్లీలో తరుక అరెస్టు చెయ్యబడినట్టయితే, ఇక ప్రదర్శనలన్ని ఏగిరి పోక్కాపోతాయి. అందువల్ల వెంటనే నేను బొంబాయి వచ్చి, పరిస్థితిని గురించి గోడ్సేతో చర్చించాను. మా త్వరలోనే మేము అరెస్టు చెయ్యబడవచ్చునని, అందువల్ల ఆ ప్రదర్శనను త్వరగా జరపడం సమంజసమని మేము అభిప్రాయపడ్డాము. కాని, ప్రదర్శన నిమిత్తం వలంటీర్లను తీసికొనిరావడం అసాధ్యమై పోయింది. పైన, వలంటీర్లను బొంబాయినుంచి ఢిల్లీ తీసికొనిరావడానికి మావద్ద డబ్బులేదు కూడా.

డాక్టర్ పర్చూరేతో సమావేశం

"ఈ సందర్భంలో గ్వాలియర్‌వాసి డాక్టర్ పరచూరేవల్ల కొంతమేలు కలుగవచ్చునని నాకు తోచింది. అందువల్ల, గ్వాలియర్ వెళ్ళి, వలంటీర్లను పంపవలసిందిగా డాక్టర్ పర్చూరేను ప్రోత్సహించాలని నిర్ణయించాను. కేవలం విషయం గోడ్సేకు చెప్పినట్టు ఆయనకు అది నచ్చినట్టు కనపడలేదు కాని, సాన్నిహిత్యమున్న గౌరవంకొలదీ నాతో గ్వాలియర్ రావడానికి ఒప్పుకొన్నాడు. కొంత కాలంనుంచి ఆయన పరధ్యానంతో వుంటున్నట్టు గమనిస్తూ వచ్చాను. ఇట్టి శాంతియుత ప్రదర్శనలు ఆయనకు నచ్చునట్టు కూడా కనబడుతూ వచ్చాడు.

'1948 జనవరి 27 వ తేదీన నేను, గోడ్సే కలిసి విమానంలో ఢిల్లీ వెళ్లాము. అక్కడనుంచి గ్వాలియర్ వెళ్ళి డాక్టర్ పర్చూరేను కలిసికొన్నాము. గాంధి మహాత్ముని ప్రార్థన సమావేశాలలో ప్రదర్శనలు జరిపించే నిమిత్తం వలంటీర్లను పంపవలసిందని కోరాము, పెక్కుమంది వలంటీర్లు అరెస్టు చెయ్యబడడంవల్లనేమి, గ్వాలియర్ జనవరి 2 వ తేదీన ప్రదర్శనలు జరిపినఫలితంగా కొంతమంది అజ్ఞాతవాసం చేస్తున్నందువల్లనేమి, కావలసినంత మాకు తోడ్పడజాలనని డాక్టర్ పర్చూరే చెప్పాడు.

"గోడ్సే నన్ను బొంబాయివెళ్ళి కొంతమంది వలంటీర్లను తీసికొని రమ్మన్నాడు. తాను ఢిల్లీ వెళ్ళి, నేను వచ్చేవరకు వేచి వుంటానని కూడా గోడ్సే చెప్పాడు. జనవరి 28 వ తేదీన నేను బొంబాయికి, గోడ్సే ఢిల్లీకి వెళ్ళాము.

"జనవరి 30 వ తేదీన, గాంధీని హత్యచేసిన సందర్భంలో గోడ్సేను అరెస్టుచేశారని విన్న తర్వాత, గోడ్సేకు సహాయపడడానికి వెళ్ళడం నా కర్తవ్యంగా భావించాను. కాని గోడ్సేతో నాకుగల సాన్నిహిత్యం వల్ల, అలా చెయ్యడం అవివేకమని నేను భావించాను. కొంతకాలంపాటు నేను ఏనిర్ణయమూ చేసుకోలేక మదనపడ్డాను.

గోడ్సే లేఖ

ఫిబ్రవరి 2 వ తేదీని, పూనాలో వుండగా న్యూఢిల్లీనుంచి 30 వ తేదీని వ్రాయబడిన ఒక లేఖ నాకు చేరింది. ఈ లేఖలో గోడ్సే ఫోటో ఒకటికూడా పంపబడింది. ఆ లేఖలో గోడ్సే ఇలా వ్రాశాడు: "ఢిల్లీలో ప్రదర్శనలు జరపడం కోసం పూనానుంచిగాని బొంబాయినుంచిగాని వలంటీర్లను తీసుకువచ్చే ప్రయత్నాలను మాని వేయవలసి వున్నది. ఇదివరకటి అనుభవాన్నిబట్టి చూస్తే తగినంతమంది వాలంటీర్లు లేకపోవడం చేతనేమి, ధనం వలకపోవడం చేతనేమి, లేక ఒక మిత్రుని దుండగంవల్లనైతేనేమి ఒక చిన్న ప్రదర్శనం నైతం విఫలమైపోయింది" తాను నిగ్రహించుకోజాల నంతగా తన మనస్సు ఉద్రేకపూరితమైపోయిందని, అందువల్ల తాను అతిత్రమైన చర్య తీసుకోవడానికి, నిశ్చయించుకున్నానని, ఆదేదో రెండుమూడు రోజులలో నాకు తెలియగలదని ఆలేఖలో వ్రాశాడు. జనవరి 31 వ తేదీనుంచి తాను అరెస్టుచేయబడిన ఫిబ్రవరి 14 వ తేదీ వరకు అనేకమంది మిత్రుల ఇండ్లలోను, హోటళ్ళలోను మకాంచేశానని ఆప్టే అన్నాడు.

జనవరి 17 వ తేదీనుంచి, ఫిబ్రవరి 14 వ తేదీవరకు తాను మకాంచేసిన హోటలు రిజిస్టర్లు కొన్నింటిలో తన పూర్తిపేరు వ్రాయలేదనీ, మరి కొన్నింటిలో మారుపేరు వ్రాశానని, ముందు జాగ్రత్తకోసమే ఇలా వ్రాశానని ఆప్టే అన్నాడు.

తనపై ఆరోపించబడిన నేరాలకు సంబంధించినంతవరకు, ప్రాసిక్యూషన్ కేసును రుజువుచెయ్యలేకపోయిందని, తామే పూర్తిగా నిర్దోషినని, తన్ను స్వేచ్ఛగా విడుదల చెయ్యవలసినదని అభ్యర్థిస్తూ ఆప్టే తన వాఙ్మూలాన్ని ముగించాడు.

ఇరవైమూడు పేజీలున్న తన వాఙ్మూలాన్ని చదవడానికి నారాయణ డి. ఆప్టేకు ఒకగంటసేపు పట్టింది. అంతట కేసు విచారణ మర్నాటికి వాయిదా పడింది.

గోడ్సే వాఙ్మూలం: మరికొన్ని వివరాలు

ఆప్టే వాఙ్మూలానికిముందు స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ గోడ్సేను కొన్నిప్రశ్నలు అడిగాడు. ఆ ప్రశ్నోత్తరాల వివరాలను "ఆంధ్రపత్రిక" అందినంతవరకు నిన్ననే ప్రకటించినసంగతి పాఠకులకు విదితమే —(ఎడిటర్ "ఆంధ్రపత్రిక")

జడ్జి ఆత్మచరణ్, అంతట గోడ్సేదగ్గర దస్తూరీనమూనాలను తీసుకొని తాటిపై సంతకం చేయించిన సంగతిని గురించి ప్రశ్నించగా నాథూరాంగోడ్సే ఇలా అన్నాడు:

"ఈ దస్తూరీ నమూనాలన్నీ నావే, వాటిపై సంతకాలుకూడా నావే. మరాటీ దస్తూరీనిగురించి ఒక నమూనా వ్రాయమనగా, గత రెండుసంవత్సరాలనుంచి వున్న అలవాటునుబట్టి గీతలు లేకుండా, వ్రాయడం ప్రారంభించాను. కాని గీతలు పెట్టి వ్రాయవలసిందని ఆ తరువాత నన్ను కోరాడు."

జడ్జి: "మీకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ తరఫున చెప్పబడిన సాక్ష్యాన్నిగురించి మీరు చెప్పవలసినది ఏమైనా వున్నదా? ఈసాక్షులందరూ మీకు వ్యతిరేకంగా ఎందుకు సాక్ష్యమిచ్చారు చెప్పగలరా?"

గోడ్సే:—"ప్రాసిక్యూషన్ తరఫున 39 వ సాక్షి జగదీశ్‌ప్రసాద్ గోయల్‌ను నేను ఎప్పుడూ చూడలేదు. గాంధీ మహాత్ముని కాల్చి చంపడానికి నేను ఉపయోగించిన పిస్తోలు తనదని ఖాన్ సాహెబ్ ఉమ్మరఖాన్ ప్రోత్సాహన ఈ సాక్షి చెప్పడం నాకు వింతగావున్నది. ఉన్నది వున్నట్టుగా నిజం చెప్పమని నేను ఈయనను అడిగాను. ఇంతలో పోలీసులు నన్ను తీసుకుపోయారు.

"ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యం చెప్పిన 50 వ వ్యక్తి శ్రీ విధూలకర్ కేశవరావు నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పమని, గ్వాలియర్ పోలీసులు బలవంతంచేసి వుండవచ్చు. ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యం చెప్పిన దాదామహారాజ్‌తో నాకు స్నేహం వున్నది. దీక్షిత్ మహారాజ్‌తో పరిచయంమాత్రమే వున్నది. వీ రుభయులూ, నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి కారణం, మొదటివారు గాంధీజీ హత్యచేయబడడాన్ని అమోదించక పోవడం, రెండవది, నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పకపోతే తమకుఇబ్బంది కలుగవచ్చునవే భయంచేతకూడా వీరు నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారని నాఅభిప్రాయం.

"అనంత గోవిందన్ జోషి (ప్రాసిక్యూషన్ తరఫున 79 వ సాక్షి) బొంబాయి పోలీసుల ఒత్తిడికి లొంగిపోయి నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చి వుండవచ్చును.

బాడ్గే సాక్ష్యం ఇవ్వడానికి కారణం

అప్రూవర్ దిగంబర్ బాడ్గే తనకు వ్యతిరేకంగా ఎందుకు సాక్ష్యం ఇచ్చినందుకు వివరిస్తూ గోడ్సే ఇలా అన్నాడు:

"బాడ్గే సాధారణంగా ఆయుధాలతో, మందుగుండు సామగ్రితో వ్యాపారం చేస్తూవుండేవాడు. ఆ సంగతి అంతా నాకు తెలుసు. రెండు మూడు సందర్భాలలో హైదరాబాదు వ్యవహారాలకు సంబంధించినంతవరకు, నాకు, ఆతనో, ఆతనికి నేనో ఆయుధాలను సరఫరా చెయ్యడం జరిగింది. అప్పటినుంచి తదవకు పందరూపాయలు తక్కువ వకాకుండా డబ్బు కావాలని మాటిమాటికి అడిగడం ప్రారంభించాడు. ఇది అంతాచూస్తే ఒక విధమైన బెదిరింపువలె కనబడింది. బాడ్గే అరెస్టు అయినతరువాత బొంబాయి పోలీసులు ఆతనిని పీడించడం ప్రారంభించారు.

గాంధీమహాత్ముని హత్యానంతరం అనేక పత్రికలలో మహారాష్ట్ర బ్రాహ్మణులకు వ్యతిరేకంగా దుష్ప్రచారం జరిగింది. ఈ అన్ని కారణాలచేత బాడ్గే నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చి వుండవచ్చును."

"కోర్టువారికి మీరు ఇంకా చెప్పుకోవలసినది ఏమైనా వున్నదా?" అని జడ్జి ఆత్మచరణ్ తిరిగి ప్రశ్నించాడు.

గోడ్సే ఇలా అన్నాడు: ఇక్కడ ప్రదర్శింపబడిన రెండు మూడు ఉత్తరాలను గురించి నేను ఒకమాట చెప్పవలసి వున్నది. ఇందులో ఒకటి నేను 1938 లో సావర్కార్‌కు వ్రాసినది. రెండవది 1948 జనవరి 30 వ తేదీని ఢిల్లీనుంచి ఆప్టేకు వ్రాసినది. ఈ రెండు ఉత్తరాలు నా దస్తూరీలోనే ఉన్నది. వీటిపైవున్న సంతకంనాదే. జనవరి 30 వ తేదీని నేను ఆప్టేకు వ్రాసినలేఖలో నా ఫోటోకూడా పంపించాను. ఈ ఫోటోను ఢిల్లీలో జనవరి 30 వ తేదీని తీయించాను. ఇంతకు పూర్వం ఫోటో ఎప్పుడూ తీయబడలేదు. నన్నుగురించి నా స్నేహితులకు జ్ఞాపకం పెట్టుకోడానికి వీలుగా, ఈ ఫోటోను నేను ఆ లేఖతో పంపించాను."

నాథూరాం గోడ్సే ఇలా అన్నాడు:—

బొంబాయి పోలీసు డిప్యూటీకమీషనర్ మిస్టర్ డి. నగర్వాలాకు, ప్రధాన పరిశోధకాధికారి రావ్ సాహెబ్ షికేషకు, ఇందుకు సంబంధించిన పరిశోధన, విచారణ జరుగుతున్నంతకాలం వారిట్ల ప్రదర్శించిన ఆదరణకు నా కృతజ్ఞతను తెలియజేయవలసివున్నది."

జడ్జి:— "డిఫెన్సు తరపున సాక్ష్యం పెట్టుకో దలచినారా?"

గోడ్సే:—"ఎలాంటి సాక్ష్యం పెట్టుకోదలచలేదు."

ఢిల్లీలో గోడ్సే ప్రకటన ప్రచురణపై నిషేధం

న్యూఢిల్లీ, నవంబర్ 10—

స్పెషల్ మేజిస్ట్రేటు ఆత్మచరణ్ కోర్టులో నాథూరాం గోడ్సే వాఙ్మూలాన్ని ఎవ్వరూ ముద్రించరాదని, ప్రచురించరాదని ఢిల్లీ చీఫ్ కమిషనర్ పంజాబ్ ప్రజా శాంతి రక్షణచట్టం క్రింద ఒక నిషేధాజ్ఞను జారీచేశాడు.

బాడ్గేతో నా పరిచయం

స్పెషల్ జడ్జి ప్రశ్నలకు ఆప్టే వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 11—

"గత నాలుగు సంవత్సరాలనుంచి రామచంద్ర బాడ్గేతో నాకు పరిచయంవుంది. నిజాం ప్రభుత్వంలో స్టేట్ కాంగ్రెస్‌కు కావలసిన మందుగుండు, ఆయుధాలు, బాడ్గే నాకు సప్లయిచేశాడు: కాని స్టెన్‌గన్ మాత్రం సరఫరా చేయలేదు. ఆ తరువాత ఈ మందుగుండు, ఆయుధాలు ఆతనికి ఎక్కడనుంచి వస్తున్నవో మాకు తెలిసింది. కనుకనే 1947 నవంబర్‌నెల తరువాత ఆతనితో సంబంధం వదులుకున్నాం" అని గాంధీజీ హత్యాభియోగంలో రెండవ ముద్దాయి నారాయణ ఆప్టే, నేటి కేసు విచారణలో స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ అడిగిన అనేకప్రశ్నలకు సమాధానం చెబుతూ అన్నాడు.

జనవరి పదవ తేదీన బాడ్గేను నీవు హిందూ రాష్ట్ర ఆఫీసుకు తీసుకొనివెళ్లి మందు గుండు సప్లయి చేయమని అడిగావని దానికి అతడు అంగీకరించగా ఆ విషయం గోడ్సేకు తెలియజేస్తూ "ఇక పరిపూర్తి అయింది." అన్నావని అంతే కాకుండా ఆ మందు గుండు 14 వ తేదీకి బొంబాయి హిందూ మహాసభ ఆఫీసుకు చేరాలని సాక్ష్యంలో చెప్పబడిందని స్పెషల్ జడ్జి ఆప్టేను అడిగాడు.

నాథూరాం గోడ్సే తన ఇన్సూరెన్సు పాలసీని తన కార్యపేర, గోపాల్ గోడ్సే కార్యపేర వరదాయంపు చేయించినమాట నిజమేనని కూడా జడ్జి అడిగిన ప్రశ్నల సందర్భంలో ఆప్టే అంగీకరించాడు.

జనవరి 14 వ తేదీన తాను, నాథూరాం గోడ్సే కలిసి పూనానుంచి ఒక రైలుస్టేషన్‌లో మిస్ మోదక్‌తో కలిసి ప్రయాణం చేసినమాట నిజమే నని, ఆమె సోదరుని తాడులోనే సావర్కార్ సదన్ ముందు దిగామనికూడా ఆప్టే కోర్టులో అంగీకరించాడు.

కాని ఆ నాటి సాయంకాలం దాదర్‌లోని హిందూమహాసభ కార్యాలయంలో తాను బాడ్గేను కలుసుకొని సావర్కార్ ఇంటికి వెళ్ళలేదని, దీన్ని గురించి చెప్పిన సాక్ష్యం అంతా అబద్ధమని అన్నాడు.

చిల్లర దుకాణాలలో మిల్లుగుడ్డ ధరలు

త్వరలో తగ్గగలవని మంత్రి సీతారామరెడ్డిగారి ఆశాభావం

మద్రాసు, నవంబర్ 10—

కేవలం కోటామూలంగానే ఈ చిల్లర వర్తకులు మిల్లుగుడ్డను సహకారసంఘాలవారు అమ్మే ధరలకు విక్రయించగలరని మద్రాసుప్రభుత్వం పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ హాలహర్వి సీతారామరెడ్డిగారు నేడు "ఆంధ్రపత్రిక" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు.

అమ్మకానికి మిల్లుగుడ్డ కోటాలు విశేషంగా సరఫరా చేయబడుతున్నవని, కొద్దిరోజులలో అవి ఎక్కడచూచినా తృప్తికరంగా వుంటవిగలవని అన్నారు. దోవతులు, చీరలు, వాయిల్సు మున్నగు నాణ్యమైన సరుకును ప్రజలు విస్తారంగా కొనడం చేత చిల్లరదుకాణాల ధరలకు సహకార సంఘాలలోని ధరలకు ఇప్పుడు వ్యత్యాసం వుంటున్నదని, కొల్లలుగా గుడ్డ సరఫరా చేయబడిననాడు ధరలు అవంతట అవే తగ్గిపోగలవని అన్నారు.

కానుగోలుదార్ల అవసరాలను తీర్చడానికి వీలుగా ట్రిప్లికేన్ అర్బన్ కో-ఆపరేటివ్ సొసైటీవారు (చెన్నపురి) తమ నిల్వందిని హెచ్చు చేయాలని సూచించారు.

సహకార సంఘాలకు తమకు చేరవలసిన కోటాకన్నా మూడవవంతు కోటా అదనంగా అప్పుడే చేరివున్నదని తెలియజేశారు.

ఇండియాప్రభుత్వ మోహరు

స్వరూపంలో స్వల్పమైన మార్పు

పాట్నా, నవంబర్ 10—

ఇండియా ప్రభుత్వంవారి మొహరు ముద్రల ఆకారం స్వల్పంగా మార్పుచేయబడినది. మొహరులో ఇదివరకు అశోకస్తంభ తలాటం బొమ్మచుట్టు దీర్ఘ చతురస్రాకారంలో రెండు అంతస్తులు వుండేవి. వాటికిబదులు ఇప్పుడు ఈ అంతస్తులను తీసివేసి, కొడుగుద్దు ఆకారంలో ఒకే చుట్టు గీతను వేస్తున్నారని తెలుస్తున్నది.

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం

మద్రాసు, నవంబర్ 10—

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం (1947) క్రింద ఏర్పరచబడిన సలహాసంఘానికి అధ్యక్షుడుగా మిస్టర్ జస్టిస్ కె.సుబ్బారావుగారిని ప్రభుత్వం నియమించింది. స్వర్గీయ గోవిందరాజాచారిగారు ఈ పదవిని నిర్వహించిన సంగతి పాఠకులకు విదితమే.

మయూర్‌భంజ్‌లో కేంద్రప్రభుత్వ పరిపాలన

చీఫ్ కమిషనర్ చే యూనియన్ పతాకస్థాపన

బారిపాద, నవంబర్ 9—

ఇండియా ప్రభుత్వం తరఫున మయూర్‌భంజ్ సంస్థాన పరిపాలనాధికారాన్ని మిస్టర్ డి. వి. రిగి స్వీకరించాడు. ఈ సందర్భంలో ఆయనను ఈ సంస్థానానికి ప్రత్యేకంగా చీఫ్ కమిషనర్‌గా నియమించారు. ఇండియన్ యూనియన్‌లో మయూర్‌భంజ్ ప్రవేశ ఒడంబడికపై మయూర్‌భంజ్ మహారాజా ఇదివరకే సంతకం చేశాడు.

నేడు బారిపాదలూర్ జరిగిన పెరేడ్‌లో మిస్టర్ రిగి సైనిక వందనాన్ని స్వీకరించాడు. తరవాత ఆయన ఇండియన్ యూనియన్ పతాకాన్ని ప్రతిష్ఠించాడు. మహారాజా, సంస్థాన ప్రభుత్వోద్యోగులు ఈ ఉత్సవ సమయంలో హాజరైనారు.

ఈ సందర్భంలో మిస్టర్ రిగి ఇలా అన్నాడు: మయూర్‌భంజ్ సంస్థానం, దాని పరిసరాలలో గల ఒక రాష్ట్రంలో విలీనంకావడం విషయమై అంతిమ నిర్ణయం జరిగేవరకు ఈ సంస్థానం కేంద్ర ప్రభుత్వ పరిపాలనక్రింద వుంటుంది, ఇది వరకు సంస్థానం ప్రజల సంక్షేమానికై మహారాజా సాగించిన కార్యక్రమాలన్నిటినీ ఇండియన్ యూనియన్ ప్రభుత్వంకూడా కొనసాగిస్తుందనే విశ్వసిస్తున్నాను."

మయూర్‌భంజ్ జనసంఖ్య దాదాపు పదిలక్షలు, వైశాల్యం 4,200 చదరపు మైళ్ళకు పైగా.

భోపాల్ సమస్య

భోపాల్, నవంబర్ 10—

పండిట్ చతుర్ నారాయణ్ మాళవీయా (భోపాల్ ఉపప్రధాని) నిన్న జావర్‌లో రైతు సమావేశంలో ప్రసంగిస్తూ, ఇలా అన్నాడు:

"మధ్యభారత్ యూనియన్‌లో భోపాల్ విలీనం కావడం సందర్భంలో కొందరు కుతంత్ర సమస్యలను బయలుదేరదీస్తున్నారు. ఇలా మత కారణాలను పురస్కరించుకొనిగాని, భోపాల్ నవాబ్ పేరుచెప్పిగాని ఈ సంస్థానం విలీనం కాకాలనే సమస్యను తీసుకువస్తే, అట్టి ఉద్యమాన్ని నేనెన్నటికీ బలపరచలేను. ముస్లిములు ఈ ప్రభుత్వం తమదేనని భావించినప్పుడే కూడా నేను వారి పాదాన్ని బలపరచగలను."

తోకచుక్క

మద్రాసు, నవంబర్ 11—

చెన్నపురిలో నేటి తెల్లవారుజామున 4-50 గంటలకు "ఆంధ్రపత్రిక" కార్యాలయం డాబామీదినుంచి చూచినవారికి తూర్పుదిక్కున ఒక తోకచుక్క స్పష్టంగా కనిపించింది. ఉదయం 5-20 గంటలవరకు అది కనిపించింది. తరువాత సూర్యుని వెలుతురులో అది మరుగుపడిపోయింది. ఈ తోకచుక్కలో నక్షత్రం తక్కిన చిన్న చిన్న నక్షత్రాలరీతిగానే వున్నదిగాని, తోకమాత్రం దాదాపు ఒక గజం పొడుగున మీదివైపు వ్యాపించివున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఈ తోకచుక్క వేగుచుక్కకు సమీపంలో వున్నది.

"ధాన్యాదుల దిగుమతిని తగ్గించుకోవాలి"

ప్రపంచ ఆహార మహాసభకు వెడుతున్న ప్రతినిధివర్గం నాయకుని విజ్ఞప్తి

బొంబాయి, నవంబర్ 9—

శ్రీ దినకరరావు ఎన్. దేశాయి, (బొంబాయి సివిల్ సరఫరాల శాఖమంత్రి) వాషింగ్టన్‌లో జరగనున్న ప్రపంచ ఆహార వ్యవసాయవిషయక మహాసభకు వెడుతున్న ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించనున్నారు. నిన్న సాయంకాలం ఆయనకు ఇక్కడ విందుజరిగిన సందర్భంలో శ్రీ దేశాయి ప్రసంగిస్తూ, సరసమైనధరకు ఇండియాకు వీలైనంత ధాన్యాదుల కోటా సంపాదించడానికి ఆయన ప్రయత్నించవలసినట్లు ప్రకటించాడు.

ఇదివరకలో వస్త్రాలు, ధాన్యాలపై కంట్రోళ్ విషయంలో శ్రీ దేశాయి స్వానుభవం తెలుపుతూ ఇలా అన్నారు: "బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగించే వారి మూలంగాను, ఫాయిల విముఖత మూలంగాను కంట్రోల్సు విఫలమైనవి. సంఘవిద్రోహకరమైన అట్టివారిని చేసే కూడదని వాణిజ్య సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

"విదేశాలలో లభించే ధాన్యాదులు నాణ్యమైనవి కావు. వాటి ధరలుకూడా అధికంగానే వున్నాయి. పైగా ఆ దేశాలు పెత్తేవరకుంటే అన్నింటికి మనం ఒడబడాలి. అట్టి దిగుమతులకై మనం విదేశమారకాన్ని విశేషంగా ఉపయోగించుకోవలసి వస్తుంది. మనం స్వదేశంలోనే ఉత్పత్తిని అధికం చేసుకుని విదేశపు మారకాన్ని ధాన్యాదుల దిగుమతికి వ్యర్థపరచకుండా పొదుపుచెయగలిగితే, దానిని పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలకు కావలసిన యంత్రసామగ్రిని తెప్పించుకోడానికి ఉపయోగించుకోవచ్చు."

ఇండియా ప్రతినిధివర్గం పయనం

బొంబాయి, నవంబర్ 9—

ప్రపంచ ఆహారసంస్థ వార్షిక సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఇండియా ప్రతినిధివర్గ సభ్యులు నేటరాత్రి విమానంలో బయలుదేరి లండన్ వెళ్ళారు. అక్కడనుంచి వీరు వాషింగ్‌టన్‌కు వెళ్తారు.

బొంబాయి ప్రభుత్వం సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి శ్రీ దినకరరావు దేశాయి నాయకుడు శ్రీ టిప్ నారాయణ్‌సిన్హా, డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ (రాజ్యాంగ పరిషత్తు సభ్యులు), సర్ దాతార్ సింగ్ (ఇండియా వ్యవసాయ పరిశోధక సంఘం ఉపాధ్యక్షుడు) మిస్టర్ డబ్ల్యు. ఆర్. నాటు (ఇండియా ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారు) వీరు ప్రతినిధివర్గంలో తక్కిన సభ్యులు.

వీరుకాక, ప్రతినిధివర్గంలో నియమించబడిన మరి ముగ్గురు సభ్యులు ఇదివరకే వాషింగ్టన్‌లో వున్నారు.

ప్రపంచ ఆహారసంస్థ నవంబర్ 15 వ తేదీన వాషింగ్టన్‌లో సమావేశమై ప్రపంచంలో జరుగుతున్న ఉత్పత్తిని గురించి, ఆహార పదార్థాల వినిమయ వ్యాపారాలను గురించి, వ్యవసాయ పరికరాల వినిమయ వ్యాపారాలను గురించి చర్చలు జరుపుతుంది.

శాంతాక్రుజ్ విమానాశ్రయం

మూడుకోట్ల రూపాయలతో అభివృద్ధిపరచడానికి తాత్కాలిక నిర్ణయం

బొంబాయి, నవంబర్ 9—

మూడుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, మూడు సంవత్సరాల కాలంలో శాంతాక్రుజ్ విమానాశ్రయాన్ని అభివృద్ధి పరచడానికి, నేడిక్కడ సమావేశమైన పౌర విమానయానశాఖ పుద్యోగులు, దేశంలోగల ఏడు విమానయాన నిర్వహణ సంస్థల ప్రతినిధులు తాత్కాలికంగానిర్ణయించారు. విమానంలో ఇండియా రాగోరేవారికి సింహద్వారంగా ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధిపరచడానికి ఏడుకోట్ల రూపాయల వ్యయంతో పదిసంవత్సరాల కాలపరిమితిలో పూర్తిచెయ్య నమకట్టిన కార్యక్రమంలో ఇ దొకభాగం మాత్రమేకట.

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టుల అరెస్టులు

కలకత్తా, నవంబర్ 9—

స్పెషల్ బ్రాంచి పోలీసులు నేడు కలకత్తాలోని వివిధ ప్రాంతాలపై దాడిచేసి విధ్వంసకచర్యలు జరుపుతున్నారనే ఆరోపణపై పదిగురు వ్యక్తులను అరెస్టుచేశారు. వీరు కమ్యూనిస్టులు.

గడచిన వారంరోజులలోను 53 మంది కమ్యూనిస్టులను పోలీసులు కలకత్తాలో అరెస్టుచేశారనీ, పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాలలోకూడా కమ్యూనిస్టులను అరెస్టుచేసే వుద్దేశంతో పోలీసులు దాడులు జరిపారని తెలుస్తున్నది.

హైకోర్టుకు క్రిస్టమస్ సెలవులు

మద్రాసు, నవంబర్ 10—

మద్రాసు హైకోర్టుకు డిసెంబర్ 20 వ తేదీనుంచి 31 వ తేదీ వరకు క్రిస్టమస్ సెలవులు. ఆ కేడింలో హైకోర్టు పని చేయదు.

పాకిస్థాన్ ప్రతినిధుల ప్రయాణం

కరాచీ, నవంబర్ 9—

మిస్టర్ ఎం. ఎ. హెచ్. ఇస్పహానీ (అమెరికాలో పాకిస్తాన్ రాయబారి) నాయకత్వంకింద ముగ్గురు పాకిస్థాన్ రాయబారులు నేడు లండన్‌కు బయలుదేరారు. వారు వాషింగ్టన్‌లో జరగనున్న ప్రపంచ ఆహార వ్యవసాయ విషయక మహాసభలో పాల్గొంటారు. పాకిస్థాన్‌కు 1,80,000 టన్నుల ధాన్యాదులను పంపవలసిన కేటాయింపు కలసిన ఆవశ్యకతను గురించి వాషింగ్టన్ సమావేశంలో నొక్కి చెప్పదలచినారట.

దేశ సంపద సెం.కి.చీనా

చీనాదేశ సౌభాగ్యము క్రీ. శ. ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ శతాబ్దములలో అత్యున్నతస్థితిని పొందెను. ఆ కాలమున చీనా దేశ మత్యంత శక్తి బలములు గానుండెను. అందరి క్షేమము సుఖముగా ఉండేవారు; కళలకును, విజ్ఞానమునకు మునకు అదియొక స్వర్ణ కాలము. విశాలములు సమకూర్చబడి; మతము, తత్వశాస్త్రము, సాహిత్యమున్నూ అత్యున్నత సోపానములను ఆక్రమించాయి; [illegible] ప్రాముఖ్యమునకెక్కెను. [illegible] శకము విశేషముగా అభివృద్ధిగాంచినాయి.

బలీయమును, భాగ్యవంతమును అయిన ఇండియా దేశము నేడు నిర్మింపబడుతూవున్నది. కాని ఒక దేశనిర్మాణానికి సొమ్ము అవసరము. మీరు పొదుపుచేయండి, పరిశ్రమించి, నిల్వచేయగలిగినంత సొమ్మును నిల్వచేసి, [illegible] వడ్డీకి వేసినయెడల, [illegible]

కాని ఆర్థికరంగా వడ్డీకి వేసి [illegible] సంకలిత జ్ఞాపకముంచుకోండి. ఇందువల్ల మీరుకూడా లాభం పొందగల్గుతారు. నిల్వచేసిన సొమ్ముపై వడ్డీ వేసుకుంటే [illegible] సుఖముగాను, భద్రముగాను జీవించడానికి [illegible] మూలధనము ఏర్పడును.

లాభకరమైన పెట్టుబడుల మూలముగా మీ నిలువ ధనమును భద్రపరచుకోండి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు [illegible] వినియోగించుకోండి.

ఈ సర్టిఫికెట్లను 5, 7, 12 సంవత్సరముల తరువాత కాలంలో మీరు తీసుకుంటే, అవి వరుసగా [illegible] వడ్డీ మీకు వస్తుంది.

మీ సొమ్మును [illegible] పోస్టు ఆఫీసు [illegible] అక్కౌంట్లలోను, [illegible] సహకార సంఘములలోను కూడా వడ్డీకి వేసుకోండి.

రేపటికోసం నేడే సొమ్ము నిల్వ చేసుకోండి

మీరు నిల్వచేసిన సొమ్ము అంతా భద్రముగా వడ్డీకి పెరుగుతుంది

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన

లేఖలు

చేనేత పారిశ్రామికుల కడగండ్లు

అయ్యా!

6 వ తేదీని మంగళగిరిలో జరిగిన చేనేత పారిశ్రామికుల మహాసభలో మద్రాసు ప్రభుత్వం పరిశ్రమలశాఖామంత్రి శ్రీ హాలాహర్వి సీతారామరెడ్డిగారికి సమర్పించిన మెమోరాండంలో నూలు సరఫరా సక్రమంగా జరగకపోవడంచేత చేనేత పారిశ్రామికులు పడుతున్న యిబ్బందులు తెలియజెయ్యబడినవి. దానిలో కొందరు ఆకలిబాధవల్ల మరణించారని మేము తెలపగా, ఆవిషయాలను ఋజువుచెయ్యగలరా అని మంత్రిగారు మమ్ము ప్రశ్నించారు.

పారిశ్రామిక కుటుంబానికి చెందిన గాలిరెడ్డిమ్మ, సుబ్బమ్మ అనే యిద్దరు నూలు సరఫరా కాకపోవడంవల్ల అర్ధనలేక ఆకలిబాధతో మరణించినట్లు ఋజువు చెయ్యడానికి తగిన సాక్ష్యం కూడా ఉన్నది. మెమోరాండంలో తెలియజేసిన నూలు కరువుకు సంబంధించిన యావత్తు విషయాలను ఋజువు చెయ్యడానికి చేనేత కాంగ్రెస్ సిద్ధంగా వున్నది. ప్రజాప్రతినిధి అయిన మంత్రి ప్రజా సంస్థల విజ్ఞాపనలను తృణీకరింపక యథార్థం తెలుసుకొని చేనేత పారిశ్రామికులకు నూలు కరువును తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పేరాల } ఇట్లు,
9-11-48 } అక్కల కోటయ్య
గుంటూరుజిల్లా చేనేతకాంగ్రెస్ అధ్యక్షుడు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా

చల్లపల్లి, నవంబర్ 6—

దిగువ తెలియజేసిన కమ్యూనిస్టులు, తమకూ మాకుగల కమ్యూనిస్టు పార్టీతో సర్వసంబంధం వదులుకొని కాంగ్రెసులో చేర్చుకోవలసిందిగా దరఖాస్తులు పెట్టుకొన్నట్లు దివితాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొనిపాక వీరభద్రరావుగారు తెలియజేస్తున్నారు.

జాస్తి టి. హనుమంతరావు, మండవ అంజయ్య, గనుని మాధవరావు, మత్తి హనుమంతరావు, మత్తి సీతారామయ్య, దుట్టా కుటుంబరావు, చంద్ర సుబ్బారావు, కుటారం సుబ్బారావు, మత్తి గోపాలకృష్ణయ్య, మత్తి వెంకటేశ్వర్లు, మత్తి సుబ్బారావు, మత్తి పెదసుబ్బారావు, పర్వతనేని వుమామహేశ్వరరావు, కొల్లి వెంకటేశ్వర్లు, కూరపాటి సత్యనారాయణ, ... వెంకటసుబ్బారావు, పడమటి నాగేశ్వరరావు, పోతన సుబ్బారావు, కొల్లి రామయ్య, ... అంజయ్య, దానకోట్ల లక్ష్మీనారాయణ, ... అన్నపూర్ణయ్య, మూతెంపాటి కోటేశ్వరరావు, తుంబనాల ప్రకాశ నరసింహం.

లైసెన్సు విధానం

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ నిరసన

చిత్తూరు, నవంబర్ 8—

ఈ జిల్లాలో మిల్లుబట్టల అమ్మకానికి వర్తకులకు జిల్లా కలెక్టర్ నిర్ణయించిన విధానం నిన్న యిక్కడ శ్రీ ఆర్ వెంకటరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో తీవ్రంగా విమర్శింపబడింది.

ఈ విషయమై కొంత చర్చజరిగిన తర్వాత చిరకాలంనుంచి వ్యాపారంచేస్తున్న వారందరికి లైసెన్సులు యివ్వవలసిందిగా కలెక్టర్‌ను కోరుతూ తీర్మానంచేశారు.

ఈ జిల్లాలో నిషమించి పోతున్న ఆహారసరి... గురించి ఆందోళన తెలియజేస్తూ, వెంటనే కరువు నివారణకు తగు ఏర్పాట్లు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానంచేశారు.

విద్యార్థులపై హత్యానేరం

తిరుపతి, నవంబర్ 9—

శ్రీకాళహస్తి హైస్కూలు విద్యార్థులు పెద్ద రెడ్డప్ప, కత్తం అనేవారు, గొల్లరాముడు అనే అతని సహాయంతో అక్టోబర్ 7 వ తేదీని నారాయుడు అనే అతనిని హత్యచేసినట్లు పోలీసువారు నేరమారోపించారు.

ముద్దాయిలు ముగ్గురిపై పోలీసువారు తిరుపతి సబ్-మేజిస్ట్రేటుకోర్టులో ఛార్జి షీటు దాఖలుచేశారు విచారణ జరుగుతున్నది. పాకాల సబ్-ఇన్స్పెక్టర్ రామనాథన్ ఆచూకి తీశారు.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపి సుఖవిరేచనమును చేయును. మలేరియా, బోధజ్వరములు దరిజేరవు. శరీరపుష్టి నాసందము కలుగును.

కాంపిలు ప్యాకెట్టు 0-2-6 డబ్బు పెట్టి 1-8-0
8 తులముల డబ్బా 1-4-0 ప్రతి షాపులో దొరకును.

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ-రాజమండ్రి.

స్థాపన 1906
నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్
సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ., వారిచే స్థాపించబడినది.
హెడ్ ఆఫీసు: 8 లాల్‌బజారు, 'మర్కంటైల్ బిల్డింగ్స్', కలకత్తా.
బెజవాడ ఆఫీసు: బిసెంట్ రోడ్, బెజవాడ. మద్రాసు ఆఫీసు: 34, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.
టుటికొరిన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్ రోడ్, టుటికొరిన్.
హైదరాబాద్ ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)
మధుర ఆఫీసు: వెస్ట్ ఆవణి వీధి, మధుర.

రామపాదసాగర్ ప్రాజెక్టు ప్రసాదించగలవరాలు

శ్రీ టి. ఎస్. శేషాద్రి వివరణ

మద్రాసు, నవంబర్ 9—

భూగోళశాస్త్రజ్ఞుల సమితి ఆధ్వర్యాన నేటి సాయంత్రం యిక్కడ జరిగిన సమావేశంలో రామపాదసాగర్ ప్రాజెక్టునుగురించి ప్రొఫెసర్ టి. శేషాద్రి ప్రసంగిస్తూ, కాలం గడచినకొలదీ, దక్షిణ భారత ప్రజాజీవితంలో ఈ ప్రాజెక్టు ప్రభావం చాలా వరకు కనబడగలదని ఉద్ఘాటించారు.

శ్రీ ఆర్. ఎస్. మణి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ టి. ఎస్. శేషాద్రి ఇలా అన్నారు:

"గోదావరికి పోలవరం వద్ద ఈ ఆనకట్ట నిర్మించబడుతుంది. పాపికొండలవద్ద సెకండుకు 20 లక్షల ఘనపు అడుగుల నీరు నదిలో ప్రవహిస్తున్నది. ఇలా రెండు నిముషాలలో లభ్యపడగల నీరు చెన్నపురికి సంవత్సరంవరకు సరిపోతుంది. గోదావరి జలసంపదలో నూటికి ఐదవంతులు కూడా వ్యవసాయం నిమిత్తం నేడు వినియోగించబడటం లేదు.

"ఆనకట్ట మూలంగా భద్రపరచబడగల నీటిని వ్యవసాయ సౌకర్యార్థం వినియోగించాలని ప్రభుత్వం తలపోస్తున్నది విద్యుచ్ఛక్తిఉత్పత్తి చెయ్యాలనీ వరదలను నిరోధించాలని నౌకా సౌకర్యాలను ఇతోధికం చెయ్యాలనీ కూడా ప్రభుత్వం తలపోస్తున్నది. రామపాదసాగర్ ప్రాజెక్టు మూలంగా బహుళ ప్రయోజనాలు సిద్ధించనవి. సముద్ర మట్టానికి ఆనకట్ట 200 అడుగుల ఎత్తున వుంటుంది.

"ఈ ఆనకట్టకు పునాది వెయ్యడం బహు క్లిష్టమైన సమస్య. చాలా గట్టిగావుండే ఈ ప్రదేశంలో 200 అడుగుల లోతున పునాదులు త్రవ్వి, ఆనకట్ట నిర్మాణాన్ని జయప్రదంగా ప్రారంభించగలిగామంటే, ఇంజనీరింగ్ శాస్త్ర దృష్ట్యా మనం పెద్ద ఘన కార్యాన్ని సాధించగలిగామన్న మాటే. ఈ పునాదుల త్రవ్వకానికి ఇండియా ప్రభుత్వం అమెరికన్ ఇంజనీర్ల సాహాయ్యమపేక్షిస్తున్నది ప్రపంచంలోని పెద్ద ఆనకట్టలలో ఇది ద్వితీయస్థానం ఆక్రమిస్తుంది. ప్రస్తుతం గోదావరీ జలాలవల్ల 11 లక్షల ఎకరాలు మాత్రమే సాగులో వున్నవి. ఈ ఆనకట్టవల్ల మొత్తం 21 లక్షల ఎకరాల భూమి సాగు చెయ్యబడుతుంది. ఈ ప్రాజెక్టు మూలంగా బంగాళాఖాతంనుంచి గోదావరినదిగుండా సి. పి. వరకు ఓడలు రాకపోకలు సాగించవచ్చు. ప్రస్తుతం చెన్నరాష్ట్రం మొత్తం కలిసి వుత్పత్తి చెయ్యబడుతున్న హైడ్రో—ఎలెక్ట్రిసిటీకి రెండింతలు ఈ ఒక్క ప్రాజెక్టు వల్లనే లభ్యమవుతుంది. దీనికి 135 కోట్ల రూపాయలు వ్యయమవుతుందని అంచనా. పని ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతించడమే తరువాయి.

భద్రాద్రిరాముని పాద ప్రక్షాళన

అనంతరం శ్రీ ఆర్. ఎస్. మణి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి త్వరలోనే అనుమతించగలదని ఆశిస్తున్నాననీ, ఇందువల్ల ఆహారసమస్య చాలావరకు పరిష్కృతంకాగలదనీ అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణంవల్ల, గోదావరి జలాలు భద్రాద్రిరాముని దేవాలయంవరకు ముంచుకొనివస్తవి. ఆలయం మునిగిపోయేటంత ఎత్తుకు నదీజలం పొంగదుకాని, భద్రాద్రి కొండ మాత్రం గోదావరీ జలాలచే ఆవృతమై వుంటుంది. ఆ ఉంగరంలో భద్రాద్రి రాముని ఆలయం తేలియాడుతూ వుంటుందన్నమాట. ఈ విషయమై "ఆంధ్ర పత్రిక" విలేఖరి ఒక వున్నత ప్రభుత్వోద్యోగిని ప్రశ్నించగా, నిజానికి కోదండరాముని పాదస్పర్శ తగిలేవరకుమాత్రమే నదీ జలాలు ముంచుకొని వస్తవి. ఆ విధంగా గోదావరి భద్రాద్రిరాముని పాద ప్రక్షాళనం చేస్తుందనీ అన్నాడు.

అధికోత్పత్తికి గుంటూరుజిల్లా కలెక్టర్ హెచ్చరిక

గుంటూరు, నవంబర్ 7—

గత యుద్ధంలో ప్రశంసాపాత్రంగా పనిచేసిన వారికి సర్టిఫికెట్లను, బాడ్జీలను బహూకరించడం నిమిత్తం నిన్న యిక్కడ ఏర్పాటు చెయ్యబడ్డ దర్బారులో జిల్లా కలెక్టర్ శ్రీ టి. ప్రభాకరరావు నాయుడుగారు ప్రసంగిస్తూ అధికోత్పత్తిని సాగించడానికి మిల్లు యజమానులు, కార్మికులు ప్రభుత్వంతో సహకరించడం అత్యవసరమన్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

మాధవరం

7 వ తేదీ మధ్యాహ్నం మెదక్‌జిల్లా, కల్లగూరుతాలూకా, మాధవరం గ్రామంలో శ్రీ అర్జున సింగ్‌గారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ నేతి బ్రహ్మయ్యగుప్తగారు పతాకోత్సవంచేశారు. ఈ సందర్భంలో ఆయన హిందూ, ముస్లిం సఖ్యతను గురించి, మహాత్ముని అహింసా విధానాన్నిగురించి వుపన్యసించారు. ప్రముఖకాంగ్రెసు కార్యకర్తలు శ్రీ జానకంపేట శ్రీనివాసరావుగారుకూడా ప్రసంగించారు. ఈ సభకు యాభై గ్రామాలనుంచి 10,000 మంది హాజరైనారు.

కోవెలకుంట్ల

ఇక్కడి గవర్నమెంటు డాక్టర్ శ్రీ యం. వి. రమణమూర్తిగారు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంలో ఈగ్రామస్థులు ఆయనగౌరవార్థం ఎడ్వర్డు రీడింగ్ రూములో 5 వ తేదీ వుదయం 8 గంటలకు తేనేటివిందు చేశారు. శ్రీ సి. రామనాథశాస్త్రిగారు, డాక్టర్ రమణమూర్తిగారు ప్రజలకు చేసిన సేవను ప్రశంసించారు.

మేళ్లచెరువు

హుజూర్‌నగర్ తాలూకా మేళ్ళచెరువు గ్రామంలో 2 వ తేదీన గాంధీజీ పండిట్ నెహ్రూల చిత్రపటాలు అలంకరించబడిన బండిమీద మేళతాళాలతో గ్రామమంతటా ఘనంగా వూరేగించబడినవి. ఊరేగింపులో పెక్కుమంది స్త్రీలు, పురుషులు పాల్గొన్నారు. కూడలిలో జాతీయ పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది. తరువాత తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకట సుబ్బారావురెడ్డిగారి అధ్యక్షతను పెద్ద సభ జరిగినది. స్థానికస్టేటుకాంగ్రెస్ ప్రముఖులు శ్రీ వాసుదేవరావుగారుకూడ ప్రసంగించారు. ప్రస్తుతరాజకీయ పరిస్థితులను వివరిస్తూ, స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకొని దానివల్ల ప్రయోజనం పొందడానికి శ్రద్ధ, కృషి, సంఘీభావం చాలా అవసరమని ఆయన చెప్పారు.

చిత్తూరు

రాయలసీమ, కర్ణాటక ప్రాంతాల దివ్యజ్ఞాన సామాజికుల వార్షిక సమావేశం 6 వ తేదీని యిక్కడి దివ్యజ్ఞాన సమాజమందిరంలో జరిగింది. ఆంధ్రథియసాఫికల్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వెంకటరామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. సభకు పలువురు హాజరైనారు. మద్రాస్ థియసాఫికల్ సొసైటీ ఉపాధ్యక్షుడు మిస్టర్ సిడ్నీ ఎ. కుక్ ప్రసంగిస్తూ భారతీయుల తత్వజ్ఞానం, సంస్కృతి సర్వోత్కృష్టమైనవన్నారు ప్రజలు తమ సాంప్రదాయాలకు అనుగుణంగా పరిపాలన నాయకులను ఎన్నుకుని, కార్యశూరులై పరిస్థితులను చక్కబరచుకోవాలని చెప్పారు.

* *

స్థానిక హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవం చిత్తూరుపట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో అక్టోబర్ 27 వ తేదీన జరిగింది. ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ సభకు అధ్యక్షతవహించారు. ఫెడరల్ సర్వీసులలో పనిచెయ్యదలచుకున్నవారికి ముందుముందు హిందీ భాషాజ్ఞానం అవసరం కాగలదనీ, బాల, బాలికలకు హిందీ నేర్పించడంపట్ల విముఖత్వం వహించడం వివేకమైన పనికాదని ఆయన చెప్పారు. హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ సి. లక్ష్మీనారాయణ గారివందనసమర్పణతో సభ ముగిసింది.

పాకాల

ఈగ్రామంలో గృహనిర్మాణ సంఘం స్థాపించబడింది, దానికి సభ్యులు, శ్రీయుతులు. టి. కె. టి. యస్. ఆర్. తాతాచారి, (ఎం. యల్. ఏ.) టి. సి. విశ్వనాథం. యస్. రంగయ్యనాయుడుగార్లు, చంద్రగిరి సబ్ కలెక్టర్, సహకారసంఘాల డెప్యూటీ రిజిస్ట్రార్ కమిటీవారు సూచించిన జాగాలో 2000 రూపాయలనుంచి 6,000 రూపాయలవరకు ఖరీదుచేసే ఇండ్లను నిర్మించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

రైతు నాయకునికి జోహార్లు

ఆచార్య రంగా జన్మదినోత్సవం

రాయలసీమ మహాజనసభ అభినందన

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో రాయలసీమ మహాజనసభవారు రంగాగారికి ఈ విధంగా శుభాశీస్సులను అందజేశారు:

"ప్రపంచ రైతాంగం ఆశాజ్యోతి, భారత రైతాంగం పెన్నిధి, రైతుకూలీ ప్రజారాజ్యనినాద ప్రదాత మహాత్ముని అఖండ ఆశీస్సులనుపొంది, తన మాన, ధన, శరీరాలను ప్రజాసేవ కంకితం చేసి అనవరతం పాటుపడుతున్న నేతాజీ, మన సచివుడు, ఆచార్య రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో మన గమ్యస్థానమైన రైతుకూలీ ప్రజారాజ్య స్థాపనకు ఆయన చిరాయురారోగ్యాలతో యిప్పటివలెనే కృషి చేస్తుండాలని కోరుతూ ఈ మహాసభవారు హృదయపూర్వక శుభాశీస్సులను జోహార్లను అందజేస్తున్నారు."

అనంతపురంలో

ఆచార్య రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో అనంతపురంలో స్వామీనారాయణయ్యగారి అధ్యక్షతనుబహిరంగసభ జరిగింది. ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి గారు, సహాయ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాల నాయుడుగారు శ్రీ అశ్వర్థప్పగారు, శ్రీ నరసింహారెడ్డిగారు, శ్రీ సీతారామనాయుడుగారు శ్రీ చెన్నప్పగారు శ్రీ శివభావ్యంగారు తదితరులు ఉపన్యసిస్తూ శ్రీరంగారు ప్రపంచ కర్షకవర్గానికి, శ్రామిక వర్గానికి చేస్తున్న, సేవను అభినందించారు, రైతుకూలీ ప్రజారాజ్యసాధనకోసం ఆయన చిరకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు, వారు తమ ఆశీస్సులను రంగాగారికి అందజేశారు.

పెద్దాపురంలో

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో పెద్దాపురం యువజన కాంగ్రెస్, తాలూకా రైతు కాంగ్రెస్ సంఘాల ఆధ్వర్యాన, యువజన కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ గోకిన చంద్రరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ రంగాగారి రైతుసేవను ప్రశంసిస్తూ శ్రీ చల్లా అప్పారావుగారు, చేనేత పారిశ్రామికులకు రంగాగారు చేసిన సేవనుగూర్చి శ్రీ అల్లక చినవీరభద్రంగారు ఉపన్యసించారు. అధ్యక్షులు శ్రీ రంగాగారు వివిధ రంగాలలో చేస్తున్న కృషిని వివరించారు. తరువాత శ్రీ రంగాగారికి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించుగాక యని భగవంతుని ప్రార్థిస్తూ సభ ముగించారు.

తాడేపల్లిగూడెంలో

7వ తేదీ సాయంకాలం పట్టణకాంగ్రెస్, గాంధీ సేవాసంఘాల ఆధ్వర్యాన ఆచార్యరంగాగారి జన్మదిన ఉత్సవ సందర్భంలో శ్రీ యిర్రనపూడి వెంకటరత్నంగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడినది. ఆ సభలో శ్రీ యం. కె. నాథ్ గారిచే వ్రాయబడిన రంగాగారి చిత్రపటాన్ని తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు ఆవిష్కరించారు. సత్యనారాయణమూర్తిగారు, రంగాగారితో తమకు గల పరిచయాన్ని తెలియజేస్తూ, ఆయన దేశసేవను, స్తుతించారు. తరువాత శ్రీ యం. పి. నారాయణరావు, తేతలి సత్యనారాయణమూర్తి, వి. నారాయణమూర్తి, డి. సత్యనారాయణయ్యగార్లు, రంగాగారి జీవితాన్నిగూర్చి మాట్లాడారు.

* * *

7 వ తేదీ సాయంకాలం డాక్టర్ యస్. ఆర్. అత్తిలి డిస్పెన్సరీ ఆవరణలో శ్రీ కళాశాల థియేటర్స్‌వారి యాజమాన్యాన యన్. జి. రంగాగారి జన్మదినోత్సవసభ శాస్త్రుల పాపరాజుగారి అధ్యక్షతను జరిగింది. "కళాదర్శక" పి. వి. యస్. రాయ్ బాస్టీగారు ఆచార్యాజీ జీవిత విశేషాన్ని గూర్చి ప్రసంగించారు. డాక్టర్ యస్. ఆర్. అత్తిలిగారు మాట్లాడుతూ, రంగాగారి రైతు ఉద్యమం ఆంధ్రావనికి ఒక నూతన వికాసాన్ని యిచ్చిందని, చెప్పారు. అధ్యక్షులు శ్రీ పాపరాజుగారు తమ అంతిమోపన్యాసంలో రంగాగారి రాజకీయ పరిజ్ఞానం ఆయన ఆధునిక రాజ్యాంగ సంస్థల ద్వారా ప్రస్ఫుటం అవుతున్నదన్నారు. ఆచార్య రంగాగారికి చిరాయురారోగ్య శక్తులను పరమాత్మ పసాదించుగాకయని సభవారుకోరుతూ తీర్మానించారు. కార్యదర్శి రాయ్ బాస్టీ, సబ్బితి గంగిరాజుగార్ల వందనాలతో సభ ముగిసింది.

శ్రీకాకుళంలో

7 వ తేదీని, శ్రీ కాకుళం పట్టణ కాంగ్రెసువారిచే ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవం అతి వైభవంగా జరుపబడింది. సాయంత్రం జిల్లాకాంగ్రెసు కార్యాలయ భవనంలో సభ ఏర్పాటు చెయ్యబడింది. సభకు, జిల్లాకాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ కన్నేపల్లి మార్కండేయ శర్మగారు అధ్యక్షత వహించారు. శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు రైతుకూలీ ప్రజారాజ్యాన్ని గూర్చి ప్రసంగించారు. సభలో శ్రీ త్రిపురాన రాఘవదాసుగారు, శ్రీ త్రిపురాన రంగనాథరావుగారుకూడా మాట్లాడారు. జన్మదినోత్సవ కార్యక్రమాలు జయప్రదంగా జరిపినందుకు పట్టణ కాంగ్రెసువారిని, జిల్లాకాంగ్రెసు కార్యదర్శి అభినందించారు.

తుణుకులో

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో 7 వ తేదీని బాలసరస్వతీ స్త్రీ సమాజంలో సభ జరిగింది. శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మగారు సభకు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు ఆజ్జరపు సుబ్బారావు, డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావు, కె. రంగనాథాచార్యులు, చోప్పెల్ల మహాలక్ష్మమ్మ గార్లు రంగాగారి జీవితాన్నిగూర్చి ముచ్చటించారు. రంగాగారికి అభినందనములు తెల్పుచూ ... తెలికిచర్ల వీరేశ్వరరావుగారు పంపారు.

సూళ్ళగిరిలో

హోసూరుతాలూకా సూళగిరిపురంలో స్థానిక యువజన సంఘం ఆధ్వర్యాన 7 వ తేదీని శ్రీ పేశాయి సిల వెంకటకృష్ణన్ అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. శ్రీయుతులు సి. ఆర్. రంగసామి, ఎమ్. ఎస్. పార్థసారధి మరుళయ్య, ఎస్. సోమసుందర పాండ్యన్ మున్నగువారు ఆచార్య రంగాగారు దేశానికి చేసిన సేవను గురించి ప్రసంగించారు. రంగాగారికి భగవంతుడు చిరాయురారోగ్యాలు ప్రసాదించాలనికోరుతూ తీర్మానం చేశారు.

కొడపలివారిపాలెంలో

ఆచార్యరంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో 7 వ తేదీని బాపట్లతాలూకా కొడపలివారి పాలెంలో రైతులు, కూలీలు రైతుగృహాలను అలంకరించుకొని పండుగ చేసుకున్నారు రంగాగారు రైతులకు కూలీలకుచేసిన సేవను ప్రశంసిస్తూ, ప్రజాస్వామ్య కార్మికకర్షక రాజ్యంకోరకు ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించవలసిందిగా పలువురు భగవంతుని ప్రార్థించారు.

రంగరాయపురంలో

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో 7 వ తేదీని బొబ్బిలి ఎస్టేటులోని రంగరాయపురంలో మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. సాయంత్రం శ్రీ పుండరీకాక్షాచారి (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు) గారి అధ్యక్షతను పెద్ద సభ జరిగింది. అధ్యక్షులు ముందుగా జాతీయపతాకను ఎగురవేశారు. సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి పెక్కుమంది హాజరైనారు. సభలో రంగరాయపురం రైతులు తమ కష్టనిష్ఠూరాలను తెలియజేస్తూ మాట్లాడిన తర్వాత తమ సమస్యలను పరిష్కరించుకోడానికి తమ హక్కులను కాపాడుకోడానికి సత్యాగ్రహం చెయ్యాలన్న అభిప్రాయాన్ని ప్రకటించారు.

సల్లూరులో

ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో రంగా చౌకులో శ్రీ వారి శిలావిగ్రహంవద్ద శ్రీ యార్లగడ్డ శ్రీకృష్ణ చౌదరిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరపబడింది. పలువురు శ్రీ రంగాగారి గుణగణాలను, ఆయన సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు. అధ్యక్షుని అంత్యోపన్యాసం అయిన తర్వాత శ్రీ రంగాగారికి ఆయురారోగ్యాలు ప్రసాదింపవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానంచేశారు.

రేపల్లెలో

ఆచార్యరంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో రేపల్లెతాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నాగళ్ళ శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతను కాంగ్రెసు కార్యాలయం ఆవరణలో సభ జరిగింది. శ్రీ రంగాగారిని గురించి పలువురు మాట్లాడిన పిదప ఆయనకు చిరాయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ సభలో తీర్మానంచేశారు.

నిడుబ్రోలులో

ఆచార్యరంగాగారి 49 వ జన్మదినోత్సవం సందర్భంలో నిడుబ్రోలుబోర్డు పాఠశాలాభవనంలో శ్రీ యడ్లపల్లి దేవయ్య చౌదరిగారి అధ్యక్షతను సభ జరిగింది. పలువురు రంగాగారిజీవిత విశేషాన్ని గూర్చి మాట్లాడారు. అనంతరం సదస్యులకు మిఠాయి పంచిపెట్టబడింది.

వీరులపాడులో

వీరులపాడు గ్రామంలో 7 వ తేదీన గ్రామ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన ఆచార్య యన్. జి. రంగాగారి జన్మదినోత్సవం అత్యద్భుతంగా జరిగింది ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభ శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణరావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు చావ సాంబయ్య, పాటిబండ్ల వెంకటకృష్ణయ్యగార్లు శ్రీ రంగాగారి జీవిత విశేషాలనుగురించి ప్రసంగించారు.

శలపాడులో

ఆచార్య రంగా 49 వ జన్మదినోత్సవం గ్రామ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన వైభవంగా జరుపబడింది. సాయంత్రం 6 గంటలకు శ్రీ తాళ్ళూరు కోటయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది సభలో ఆచార్య రంగాగారి జీవిత విశేషాన్ని గురించి శాస్త్రి సీతారామయ్యగారు మాట్లాడారు.

వృత్తి విద్యకు కాల పరిమితి

పొడిగించాలని

శ్రీ ఇ. ఎస్. సుబ్రహ్మణ్యంగారి సూచన

చిత్తూరు, నవంబర్ 7—

ఇక్కడ జరిగిన విద్యా వారోత్సవాలు 5 వ తేదీని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సి. రఘునాథన్‌గారి అధ్యక్షతను స్థానిక ట్రెయినింగ్ స్కూలులో జరిగిన సభతో ముగిసినవి.

శ్రీ ఇ. ఎస్. సుబ్రహ్మణ్యంగారు (మదనపల్లి) ప్రసంగిస్తూ, బాలబాలికలకు 14 సంవత్సరాల వయస్సు వరకు నిర్బంధంగా వృత్తివిద్యను చెప్పించవలసిందిగా వర్ధా విద్యా విధానంలోను, సార్జెంటు విద్యా ప్రణాళికలోను సూచింపబడ్డప్పటికీ, ఆర్థిక స్తోమతు తగినంతగా లేనికారణంచేత 11 సంవత్సరాల వయస్సువరకే పరిమితం చెయ్యవలసివచ్చిందన్నారు. అంతటి స్వల్ప కాలంలో నిరక్షరాస్యతను పూర్తిగా పోగొట్టడం సాధ్యంకాదని కూడా ఆయన చెప్పారు.

కాలేజీలలో ఏ భాషలో విద్యాబోధ జరగాలి అనే విషయాన్ని గురించి ఆయన చెబుతూ, ఇంగ్లీషుకుపూర్తిగా స్వస్తిచెప్పి ప్రాంతీయభాషలకే సర్వాధిపత్యం యివ్వడానికి 15 సంవత్సరాల వ్యవధి అయినా అవసరమన్నారు.

సంస్కృతవ్యాస రచనలో పోటీ పరీక్షలు

మద్రాసు, నవంబర్ 10—

దక్షిణ దేశీయ సంస్కృత పండిత పరిషత్తు కార్యదర్శి శిరోమణి శ్రీ ఎస్. ఎన్. శ్రీ రామదేశికన్ యిలా తెలియజేస్తున్నారు:

"త్వరలో జరుగనున్న దక్షిణ దేశీయ సంస్కృత పండిత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో పరిషత్తువారు సంస్కృతభాషలో వ్యాసరచనలోను, శ్లోకాలు వల్లించడంలోను పోటీపరీక్షలు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కపరీక్షలో ఘనంగా ఉత్తీర్ణులైన యిద్దరికి బహుమతులు లివ్వబడుతవి. విద్యార్థులేగాక, సంస్కృతభాషా ప్రవేశం కలిగినవారందరు ఈ పోటీ పరీక్షలలో పాల్గొనవచ్చును.

"వ్యాసరచనకు విషయం: "స్వతంత్ర భారత దేశంలో సంస్కృతభాషను వృద్ధిచేయువిధానము." రచన దేవనాగరిలిపిలో వ్రాయబడి వుండాలి. వ్యాసాలు డిసెంబర్ 1 వ తేదీలోగా కార్యదర్శికి చేరాలి. శ్లోకాలను వల్లించే పరీక్షకు "భగవద్గీత లోని 11 వ అధ్యాయం నిర్ణయించబడింది; పోటీ జరిగే తేదీ తర్వాత తెలియచెయ్యబడుతుంది. వివరాలకు కార్యదర్శి (8 హనుమంతరాయన్ కోయిల్ వీధి, తిరువల్లిక్కేణి, మద్రాసు) కి వ్రాసి తెలుసుకోవచ్చును."

సభలు : సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా రైతునా, జమీన్ రైతు కాంగ్రెసు మహాసభ కొవ్వూరు తాలూకా, నిడదవోలు స్టేషన్‌కు సమీపంలో వున్న తిమ్మరాజుపాలెం గ్రామంలో ఈ నెల 18 వ తేదీని జరుగుతుంది. శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు (ఎమ్. ఎల్. ఏ) గారు అధ్యక్షతవహిస్తారు. ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు సభను ప్రారంభిస్తారు. శ్రీ బయ్యా సూర్యనారాయణ మూర్తి (ఎమ్. ఎల్. ఏ) గారు పతాకోత్సవం చేస్తారు.

ఉత్తర విశాఖజిల్లాలో ప్రాజెక్టు మహాసభలు

శ్రీ కొర్ల హరికృష్ణచౌదరి ప్రకటన

టెక్కలి, నవంబర్ 8—

ఉత్తర విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొర్ల హరికృష్ణ చౌదరిగారు యిలా తెలియ జేస్తున్నారు:

"ఉత్తర విశాఖజిల్లా ఇరిగేషన్ స్థాయిసంఘ కార్యదర్శి దిగువ కార్యక్రమం ప్రకారం ఈనెల 23 వ తేదీనుంచి 28 వ తేదీవరకు పర్యటనచేస్తూ వివిధ తాలూకాలలో ప్రాజెక్టుసభలను ఏర్పాటు చేస్తారు.

"ఇచ్ఛాపురం తాలూకా ఇరిగేషన్ సభ, బాహుదా ప్రాజెక్టు కమిటీ నియామకం నవంబర్ 23 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ధర్మాపురంలో జరుగుతుంది. సోంపేట తాలూకా ఇరిగేషన్‌సభ, మహేంద్రతనయ ప్రాజెక్టు కమిటీ నియామకం 24 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కరిపురంలో జరుగుతుంది. టెక్కలి తాలూకా ఇరిగేషన్‌సభ, పద్మనాభసాగర్ రిజర్వాయర్ కమిటీ నియామకం 25 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నీలిపురంలో జరుగుతుంది. పాతపట్నం తాలూకా ఇరిగేషన్‌సభ, వంశధారా ప్రాజెక్టు కమిటీ నియామకం 27 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పెద్దిమిలిలో జరుగుతుంది. పాలకొండ తాలూకా ఇరిగేషన్ మహాసభ, లాంగుల్య-నాగావళి ప్రాజెక్టుకమిటీ నియామకం 28 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు పాలకొండలో జరుగుతుంది.

"తాలూకా కిసాన్ కాంగ్రెస్ సంఘాలవారు తమ తాలూకాలలో సభలను జరిపించవలసిందనీ, మైనర్ ఇరిగేషన్‌పనులను గుర్తి-దిగూడా పరిశీలన చెయ్యవలసిందనీ విజ్ఞప్తి చేస్తున్నాను. కిసాన్ నాయకులు శ్రీ వి. ఎమ్. రెడ్డి, రంగబాబు, ఎల్. ఎల్. దాసు, హరిహరరావు, బైరాగిదాసుగార్లు కూడా ఈ సందర్భంలో పర్యటన చేస్తారు.

గాంధి జాతీయ స్మారకనిధికి నర్సరావుపేట మునిసిపల్ ఉద్యోగుల విరాళం

నర్సరావుపేట, నవంబర్ 7—

4 వ తేదీ సాయంత్రం నర్సారావుపేట మునిసిపాలిటీ ఉద్యోగులు కమీషనర్ అధ్యక్షతను సమావేశమైనారు.

గాంధీ జాతీయ స్మారకనిధికిగాను ఒక్కొక్కరు పదిరోజుల జీతం విరాళమివ్వడానికి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ విరాళం డిసెంబర్ 1వ తేదీ నుంచి 5 వాయిదాలలో చెల్లించడానికి నిర్ణయంచెయ్యబడింది. చందాల వసూలు నిమిత్తం శ్రీ జాయని సుబ్బారావు (మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టర్)గారిని అధ్యక్షులుగాను, శ్రీ వి. నారాయణమూర్తి (మునిసిపల్ ఆఫీసు మేనేజర్) గారిని కార్యదర్శిగాను, శ్రీ యన్. సత్యనారాయణగారిని శ్రీ కె. వి. కృష్ణయ్యగారిని కార్యవర్గ సభ్యులుగా ఒక కమిటీ నియమించబడింది.

నిర్బంధ ధాన్యసేకరణకు ఉరవకొండ తాలూకా రైతుల అసమ్మతి

ఉరవకొండ, నవంబర్ 8—

మద్రాసు సివిల్ సప్లయిస్ కమిషనర్ ఇటీవల యిక్కడికి వచ్చిన సందర్భంలో తాలూకా కాంగ్రెస్ సంఘంవారు ఆయనకు ఒక మెమోరాండం సమర్పించారు. దానిలో యిక్కడి ముంగారిపైర్లు సకాలంలో వర్షం లేకపోవడంవల్ల, మిడుతలవల్ల నాగా నష్టమైనవని తెలియజెయ్యబడింది. ధాన్యసేకరణపట్ల ఈ తాలూకా రైతులందరు ప్రతికూలంగా ఉన్నారనీ, గ్రామాలలో ధాన్యం దొరకక పేదవాళ్లు నానా అగచాట్లుపడుతున్నారని చెప్పబడింది. రిలీఫ్ షాపులను ఏర్పాటు చెయ్యవలసిందిగా వారు కమిషనర్‌ను కోరారు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు

భద్రాచలం, నవంబర్ 4—

భద్రాచలం ఎక్సైజ్ సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ ఇ. రంగారావు నాయుడుగారు తన సిబ్బందితో 2 వ తేదీని కొండిపల్లిగ్రామంపై దాడిచేసి 10 గాలనుల వాష్‌ను, సారాయిని తయారుచేసే పరికరాలను స్వాధీనంచేసుకున్నారు. ఈ సందర్భంలో పున్నం వీరప్ప, కంగల చినప్రసాదు అనే వారు అరెస్టుచెయ్యబడ్డారు.

కైకలూరు తాలూకాలో పంటనష్టం

కైకలూరు, నవంబర్ 8—

ఈ తాలూకాలో వారంరోజులనుంచి కురిసిన వర్షంవల్ల వరిపంటలకు విపరీతంగా నష్టంకలిగింది. బుడమేరువరదలవల్ల కొల్లేరు నీటిమట్టం ఆరోజుకారోజు పెరిగిపోతున్నది. కొల్లేటిలోని పరిస్థితి భయంకరంగా చెడిపోయింది అధికారులు వెంటనే పరిస్థితిని పరిశీలించి ఎంతనష్టం కలిగింది అంచనా వెయ్యాలని కొల్లేటి రైతాంగం కోరుతున్నారు.

శ్రీ గౌతు లచ్చన్న

విజయవాడ, నవంబర్ 7—

కార్మికుల స్థితిగతులను స్వయంగా పరిశీలించడం నిమిత్తం శ్రీ గౌతు లచ్చన్న (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆంధ్రశాఖ అధ్యక్షుడు)గారు దిగువకార్యక్రమంప్రకారం తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన చేస్తారు:

నవంబర్ 9 వ తేదీ రాజమండ్రి; నాటి సాయంత్రము ధవళేశ్వరం వెళతారు. 10 వ తేదీ పెద్దాపురం, సామర్లకోట, 11 వ తేదీ కాకినాడ, పిఠాపురం, తుని 12 వ తేదీని అనకాపల్లి వెళ్ళి అక్కడ జరిగే చెరకు ఉత్పత్తిదార్ల మహాసభలో పాల్గొంటారు.

ధరలలో విపరీతమైన తగ్గింపు

స్విస్‌లివర్ గడియారాలు సరికొత్త సరకు ఇప్పుడే చేరింది. వాటిని ఈ క్రిందిరీతిగా ఎంతో తగ్గింపు ధరలకు ఒసగుచున్నాము. ఈ తగ్గింపు ధరల సదుపాయం 1948 నవంబర్ 30 వ తేదీ వరకు మాత్రమే వుంటుంది.

ఈ గడియారాలు అన్నిటికీ మూడు సంవత్సరాల గ్యారంటీకలదు. ప్రతి గడియారంతో గ్యారంటీ సర్టిఫికేటును ఒసగుతాము. గడియారాలను వి. పి. పి. ద్వారా పోస్టేజి ఉచితంగా పంపుతాము.


నం. 1. రౌండ్ (సైజు 10½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 18-8. రేడియం రు. 20-0
15 జ్యూ॥ క్రోమ్ రు. 33-8. రేడియం రు. 35-0
15 జ్యూ॥ రోల్డ్‌గోల్డ్ ఫాన్సీ డయల్ రు. 50-8
5 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 39-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 55-8


నం. 2. సెంటర్ సెకండ్ (సైజు 10½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 20-8. రేడియం రు. 22-0
15 జ్యూ॥ క్రోమ్ రు. 38-8. రేడియం రు. 40-0
15 జ్యూ॥ రోల్డ్‌గోల్డ్ ఫాన్సీ డయల్ రు. 54-8
5 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 48-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 59-8
7 జ్యూ॥ క్రోమ్-స్టీల్ (లేడీస్ సైజు) రు. 39-8


నం. 3. టోనూ (సైజు 6¾)
5 జ్యూ॥ క్రోమ్ రు. 34-8. రోల్డ్‌గోల్డ్ రు. 39-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-8 రోల్డ్‌గోల్డ్ రు. 66-8


నం. 4. కర్వెక్స్ (సైజు 7¾)
5 జ్యూ॥ క్రోమ్ రు. 34-8. రోల్డ్‌గోల్డ్ రు. 39-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-8. రోల్డ్‌గోల్డ్ రు. 66-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్, అల్‌ప్రూఫ్ రు. 105-0


నం. 5. స్క్వేర్ (సైజు 8¾)
4 జ్యూ॥ క్రోమ్ రు. 32-0. రోల్డ్‌గోల్డ్ రు. 37-0
15 జ్యూ॥ క్రోమ్ రు. 38-8. రోల్డ్‌గోల్డ్ రు. 58-8


నం. 6. లేడీస్ (సైజు 5¼)
5 జ్యూ॥ క్రోమ్ రు. 35-8. రోల్డ్‌గోల్డ్ రు. 46-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-0. రోల్డ్‌గోల్డ్ రు. 64-8
15 జ్యూ॥ 18 క్యా సాలిడ్ గోల్డ్ కేస్, ఫాన్సీ డయల్ రు. 115-0


నం. 7. లేడీస్ (సైజు 5¼)
5 జ్యూ॥ క్రోమ్ రు. 40-0. రోల్డ్‌గోల్డ్ రు. 49-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 64-0. రోల్డ్‌గోల్డ్ రు. 69-8
17 జ్యూ॥ 20 Micro తో గోల్డ్ కేస్ రు. 80-0

నం. 8 అలారమ్ టేబిల్‌క్లాక్ (డయల్ సైజు 4½)
అమెరికన్ జేన్‌మోహల్ ప్లెయిన్‌డయల్ రు. 22-8
అమెరికన్ జేన్‌మోహల్ రేడియండయల్ రు. 25-0


నం. 9. అలారమ్ టేబిల్‌క్లాక్ (సైజు 4½)
ఇంగ్లీష్, ఎనామల్ బాడీతో రు. 25-8

ఉచితం: ఏ రెండు గడియారాలకైనా ఒకేసారి ఆర్డర్ ఇచ్చేవారికి గోల్డ్ టాప్‌గల "దాలో మాటిక్" అమెరికన్ ఫౌంటెన్ పెన్ ఒకటి ఉచితం.

American Novelty Stores,
(Department 5) Post Box No. 3582,
BOMBAY-4.

నిజాం సంస్థానంలో రాజ్యాంగ పరిషత్తు నిర్మాణానికి త్వరలో నవాబ్ ఫర్మానా

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేఖరి) సికిందరాబాద్, నవంబర్ 11—

హైదరాబాద్ భవితవ్య నిర్ణయానికిగాను వయోజనులందరికీ వోటింగు హక్కుతో రాజ్యాంగపరిషత్తు సమావేశం జరగాలని నిజాం నవాబు త్వరలోనే ఫర్మానా జారీ చేస్తాడని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

లాయిక్ ఆలీ మంత్రివర్గం ప్రోత్సాహంమీద హిందూ-ముస్లిం సమాన ప్రాతినిధ్యంతో నిజాం రాజ్యాంగపరిషత్తు నిర్మాణం జరుగుతుందని ఇదివరలో జరిగిన ప్రకటనలుకూడా ఈ ఫర్మానాతో రద్దు అయినట్టు ప్రకటించడం జరుగుతుందట.

ఈ విషయాన్నిగురించి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్న సమాచారాన్నిబట్టి, ఓటర్ల పట్టికలు తయారుచేయడానికి ప్రాథమిక ఏర్పాట్లు పూర్తి అయినవని, ఎలెక్షన్ కమిషనర్ శ్రీ శేషాద్రి వివిధ జిల్లాలలో ప్రస్తుతం పర్యటన చేస్తూ జిల్లా అధికారులతో సంప్రతించి, అంతిమ ఏర్పాట్లకు తగిన సూచనలు చేస్తున్నాడని తెలుస్తున్నది.

ఓటర్ల నమోదుకు తయారుచేయబడిన ప్రణాళిక ప్రకారం, పోలీసు స్టేషన్ అధికారం కిందవుండే ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క ఆఫీసరు ఓట్ల నమోదుకు నియమించబడతాడని, సంస్థానం మొత్తంమీద 450 ఆఫీసర్లు నియమించబడవచ్చునని తెలుస్తున్నది. ప్రతి జిల్లాకు ఒక్కొక్క ఎలెక్షన్ తాలూకాదారు వుంటాడు. జిల్లా కలెక్టర్ హోదాకలిగిన సివిల్ అడ్మినిస్ట్రేటర్ అధికారం కింద వీరు పనిచేస్తారు.

ఈ సందర్భంలో గ్రామ పటేళ్ళు, పట్వారీలు కూడా ఓటర్ల నమోదుకు నియమించబడతారు.

అభివృద్ధి నిరోధకవర్గాలు ఓటర్ల లిస్టులలో తీవ్రమైన మార్పులు, సవరణలు చేయడానికి వీలులేకుండా ఈ ప్రణాళిక తయారు చేయబడింది.

వయోజనులందరూ 1947 జనవరికి పూర్వం సంస్థానంలో నివసిస్తూవుండే వారంతా ఓటర్లుగా చేరడానికి అర్హులు. 1947 జనవరి తరువాత సికిందరాబాద్, బొలారంనుంచి ఇండియా సైన్యాలను ఉపసంహరించడంతో అనేకమంది సంస్థాన పౌరులు యూనియన్ ప్రాంతాలకు తరలివెళ్ళడం జరిగింది. ఆ సందర్భంలోనే దాదాపు పన్నెండు లక్షలమంది శరణార్థులు సంస్థానానికి రప్పించడం జరిగింది. వీరిలో చాలామందిని స్వస్థలాలకు పంపించివేస్తారని, వీరికి ఓటుచేయు హక్కు వుండదని తెలుస్తున్నది.

ఎన్నికలకు దాదాపు 33 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. దీనిలో 25 లక్షల రూపాయలు స్టేషనరీ ప్రింటింగ్ ఖర్చులు అవుతవట. ఎలెక్షన్ కమిషనర్ సెక్రటరియట్ ఉపయోగానికి 180 టన్నుల కాగితం మంజూరుచేయబడింది.

పఠానులు-అఫ్ఘనుల సమస్య

"సంస్థానంలోవున్న అఫ్ఘన్లు, పఠానులు వెంటనే తమపేర్లు రిజిస్టరు చేయించుకోవాలని మిలిటరీ గవర్నరు చేసిన ఉత్తరువుల కాలపరిమితి నిన్న మధ్యాహ్నంతో సమాప్తమైనది.

అయితే, ఇంతవరకు ఎందరు రిజిస్టరు చేయబడ్డారో అధికార వర్గాలనుండి అంచనాలు తెలియడంలేదు. ఇంకా జిల్లాలనుంచి ఏ విధమైన సమాచారం ఇక్కడకు చేరలేదు.

'నిజామును ఉంచడమో, తొలగించడమో ప్రజలే నిర్ణయించాలి'

శ్రీ జమలాపురం కేశవరావుగారి వివరణ

భద్రాచలం, నవంబర్ 8—

శ్రీ జమలాపురం కేశవరావు (తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షులు)గారు, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు (స్టేట్ కాంగ్రెస్ తెలంగాణా కాంగ్రెసు సభ్యుడు), శ్రీ కొలిపాక కృష్ణరావు (వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు), శ్రీ పింగళి తిరుమలరావు (వరంగల్ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి), శ్రీ చెటిపల్లి వెంగళరావు (పాల్వంచ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) గార్లతోను, మరి కొందరు ప్రముఖులతోను కలిసి పాల్వంచ తాలూకాలో పర్యటనచేస్తూ నిన్న ఉదయం 9 గంటలకు రెడ్డిపాలెం గ్రామం వచ్చారు.

రెడ్డిపాలెం పురప్రముఖులు, శ్రీయుతులు వెన్నా చెన్నారెడ్డి, వెంకటరెడ్డిగార్ల ఆధ్వర్యాన, ఆయనకు స్వాగత మివ్వబడింది. అలంకరించబడ్డ రెండుజతల ఎడ్లబండ్లపై శ్రీ జమలాపురం కేశవరావుగారిని, తదితర నాయకులను ఊరేగించారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి నాయకులను చూడడానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. ఊరేగింపు అయినతర్వాత పెద్ద సభ జరిగింది. శ్రీ వెన్నా చెన్నారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కేశవరావుగారు జెండా ప్రతిష్ట చేశారు. శ్రీ కేశవరావుగారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"లోగడ నిజాం ప్రభుత్వం పెట్టిన కష్టాలలోనుంచి భగవంతుని దయవల్ల గట్టెక్కాము. ఇక రాజ్యం ప్రజల హస్తగతమైంది. ఇకముందు ప్రజాప్రభుత్వంలో నిజాయితీ, సామర్థ్యంగలనాయకులను ఎన్నుకొని, సక్రమంగా రాజ్యపరిపాలన జరిగేటట్టు చూడవలసిన బాధ్యత ప్రజలది. ఒక్కొక్క జిల్లానుంచి సుమారు 10 మంది ప్రతినిధులు ఎన్నుకోబడుతారు. 21 సంవత్సరాలు నిండిన పురుషులు, స్త్రీలు ఓటర్లుగా నమోదు చెయ్యబడుతారు. నవాబును ఉంచడంగాని, తొలగించడంగాని ప్రజల చేతిలోని పని."

తదనంతరం శ్రీ బొమ్మకంటి సత్యనారాయణగారు వుపన్యసిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగించే వారినిపట్టి మిలిటరీ ప్రభుత్వానికి అప్పగించ వలసిందని హెచ్చరించారు. ఇకముందు ప్రభుత్వం ప్రజలదే కనుక వారు యిప్పటినుంచే క్రమశిక్షణను అలవరచుకోవాలని చెప్పారు. పిమ్మట రెడ్డిపాలెంవారిచే అమర్చబడిన తేనీటి విందులో వారు పాల్గొని శ్రీరామ దర్శనార్థం భద్రాచలం వెళ్ళారు.

తెలంగాణా భవిష్యత్తు

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగితేనేకాని తెలియదని శ్రీ జమలాపురం కేశవరావుగారి వివరణ

భద్రాచలం, నవంబర్ 7—

శ్రీ జమలాపురం కేశవరావుగారు 5 వ తేదీ సాయంత్రం 3 గంటలకు, భద్రాచలంనుంచి పాల్వంచ తాలూకా బూర్గంపాడు గ్రామానికి తన అనుచరులతో వచ్చారు.

ఆయన రాకకై సుమారు మూడువేలమంది ప్రజానీకం వేచివున్నారు. ఆయన రాగానే జయజయధ్వానాలు మిన్నుముట్టినవి. తప్పెటా విరే ఖరులుకూడా ఆయనవెంటవున్నారు. బూర్గంపాడు పౌరులు శ్రీయుతులు బండారుపల్లి రంగారావు, దుద్దుకూరి వెంకటప్పయ్య సోదరులు శ్రీ కేశవరావుగారికి ఘనస్వాగత మిచ్చారు, తరువాత బ్యాండు మేళాలతో పెద్ద ఊరేగింపు చెయ్యబడినది.

సాయంత్రం 5 గంటలకు స్టేడియంలో బహిరంగసభ జరిగింది. శ్రీ కేశవరావుగారు పతాకను ప్రతిష్ఠించారు. పాల్వంచతాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చెట్టిపల్లి వెంగళరావుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి రేపాక సత్యవాణిగారు సభను ప్రారంభించారు.

శ్రీ కేశవరావుగారు తమ ఉపన్యాసంలో ఆహ్వానసంఘంవారిని, పురజనులను అభినందించారు. ఆయన నిజాం పూర్వచరిత్రను ప్రజా పోరాటాన్ని వివరంగా తెలియజేశారు.

ప్రజారాజ్యస్థాపన విధానాన్ని గురించి వివరిస్తూ సరిఅయిన నాయకులనే ఎన్నుకొని వీరి ద్వారా సక్రమంగా రాజ్యపాలన జరిగేటట్టు చూడాలన్నారు.

భద్రాచలం విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. ఎల్. నారాయణరావుగారు అడిగినప్రశ్నకు సమాధానంచెబుతూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం త్వరలోనే జరగగలదనీ, ఆ తరువాతగాని తెలంగాణా ప్రాంతం ఆంధ్ర రాష్ట్రంలో చేర్చబడేదీ లేనిదీ నిర్ణయం కాదనీ అన్నారు.

శ్రీ బొమ్మకంటి సత్యనారాయణగారు ప్రసంగిస్తూ ప్రజారాజ్యంలో ధనికవర్గాలకుగాక రైతాంగానికే ప్రాధాన్యం ఉండేటట్టు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

మరికొందరు మాట్లాడిన తర్వాత తెలంగాణా బుర్రకథ చెప్పబడింది.

శ్రీ జమలాపురం కేశవరావుగారికి పర్యటన నిమిత్తం పాల్వంచ తాలూకా ప్రజలు ఒక టూరింగ్ కారును యిస్తామని ఆహ్వానసంఘంవారు సభలో వాగ్దానం చేశారు. ఇందునిమిత్తం పాల్వంచప్రజలు రు. 3,116 మల్లూరు మంగపేటవారు రు. 2,116, రెడ్డిపాలెంవారు రు. 716/- నగరంవారు రు 150. బూర్గంపాడు ప్రజలు 3,116. విరాళమిచ్చినట్టు తెలియజేయబడింది. శ్రీ కేశవరావుగారు ఆరాత్రి అచ్చట విశ్రాంతి తీసుకొని నిన్న వుదయం 9 గంటలకు హైదరాబాదుకు వెళ్ళారు.

మెదక్ జిల్లాలో మిలిటరీ గవర్నర్ పర్యటన

హైదరాబాదు, నవంబర్ 10—

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి మెదక్ జిల్లాలో పర్యటన చేసినప్పుడు ఆ జిల్లా ప్రజలు ఎంతో అభిమానంతో ప్రేమానురాగాలను సూచిస్తూ రజిత పేటికలను బహూకరించారు. హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, కాంగ్రెస్ కమిటీలు కలిసి 14 చోట్ల స్వాగతపత్రాలు సమర్పించినవి. తూర్పు దేశాలలోవున్న చర్చిలలో అత్యంత అందమైనదిగా పరిగణింపబడు మెదక్ కెథడ్రల్ను కూడా ఆయన దర్శించి, బాలబాలికల "రాలీ"ని పరిశీలించారు.

కమ్యూనిస్టు ప్రమాదం చాలావరకు తగ్గిపోయిందని, కాని పూర్తిగా తొలగలేదని వివిధ ప్రాంతాల ప్రజలు మేజర్ చౌధురికి తెలియజేశారు.

సంస్థాన న్యాయ శాఖకు చెందిన ఒక అధికారి మిలిటరీ పాలకులను అభినందిస్తూ, సంస్థానంలో శాంతి ఏర్పడి బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన జరిగేవరకు మిలిటరీ పరిపాలన కొనసాగాలని ప్రజలు వాంఛిస్తున్నారనికూడా వివరించారు.

రజాకార్ ఇంటిలో ఆయుధాలు

హైదరాబాదు, నవంబర్ 10—

నిజామాబాదు జిల్లాలోని ఒక గ్రామంలో వున్న రజాకార్ ఇంటిదగ్గర రైఫిల్సు, తుపాకులు, మొదలగు అనేక మందు గుండు ఆయుధాలు పట్టుబడినవని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

'నిజాంలో నా అనుభవాలు'

శ్రీ కె. యం. మున్షీ రచిస్తున్న గ్రంథం

బొంబాయి, నవంబర్ 10—

నిజాంలో ఇండియా ఏజెంటు జనరల్గా నున్న పన్నెండు నెలలో తనకు కలిగిన వివిధానుభవాలను ప్రత్యేకంగా పేర్కొంటూ శ్రీ కె. యం. మున్షీ హైదరాబాదు సంస్థానాన్ని గురించి ఒక పుస్తకం వ్రాస్తున్నాడని తెలుస్తున్నది.

నిజాం స్టేట్ కాంగ్రెస్లో విభేదాలు: కాంగ్రెసు అగ్రనాయకుల సలహాతో పరిష్కార ప్రయత్నం

సికిందరాబాదు, నవంబరు 10—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్లోని వివిధవర్గాల మధ్య వున్న భేదాభిప్రాయాలను పరిష్కారం చేయడానికి ఈ వారాంతంలోగా న్యూఢిల్లీలో ప్రయత్నాలు జరుగుతవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ సన్నిహిత అనుయాయులతో కలిసి నవంబరు 13 వ తేదీకి న్యూఢిల్లీ వస్తున్నారు. ఈ సందర్భంలోనే నిజాం నవాబు మాజీమంత్రి, స్టేట్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి. రామాచార్, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ గ్రూపునాయకుడు శ్రీ బి. రామకృష్ణరావుగారితో కలిసి న్యూఢిల్లీ వస్తున్నారు. స్టేట్ కాంగ్రెస్లో మరొక వర్గం నాయకుడు శ్రీ కృష్ణారావు వైద్యా ఇదివరకే న్యూఢిల్లీలోవున్నారు. సంస్థాన రాజకీయ సమస్యలపై శ్రీ రామాచార్కి, స్వామి రామానంద తీర్థకు అభిప్రాయభేదాలు వున్నమాట పాఠకులకు విదితమే.

నిజాం ప్రజాసమరంలో పాల్గొనని వారంతా స్టేట్ కాంగ్రెస్ అభిప్రాయాలను వ్యతిరేకిస్తూ ఈ నాడు ప్రజాసమరం దిగ్విజయం పొందిన తరువాత దాని ఫలితాలు తాముకూడా అనుభవించడానికి వారు సిద్ధం అవుతున్నారని స్వామీజీ అనుయాయుల వాదన.

స్టేట్ కాంగ్రెస్లో అధికసంఖ్యాకులుగావున్న నేటి కార్యకర్తలకు సంస్థాన పరిపాలనా బాధ్యత అప్పగింప పెట్టడం మహాప్రమాదకరమని స్వామీజీతో ఏకీభవించని వర్గంవారు అంటున్నారు.

స్టేట్ కాంగ్రెస్ కార్యక్రమంతో ఏకీభవించని వారిపై డిసిప్లినరీ చర్యలు తీసుకోవాలని కార్యవర్గం తీర్మానించడంతో వీరి మధ్యవున్న భేదాభిప్రాయాలు మరింత హెచ్చుఅయినవి.

హైదరాబాదులోని నేటి పరిస్థితులను బట్టి కాంగ్రెస్వారు అందరూ సమైక్యంకావలెనని వుంటుంది గనక, వివిధ వర్గాలమధ్య ఏకీభావం కలగజేయడానికి సర్దార్ పటేల్ మొదలగు కాంగ్రెస్ అగ్రనాయకుల సలహా తీసుకోవాలని వీరంతా నిర్ణయించుకొన్నారట.

నిజాం కాంగ్రెస్ నాయకులకు డాక్టర్ పట్టాభి సలహా

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్లో లీనం చేయవలసిందని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్వద్దకు కొందరు రాయబారం వెళ్ళిన సంగతి తమకు తెలియదని స్టేట్ కాంగ్రెసు అధికారవర్గాలు యునైటెడ్ప్రెస్ విలేకరికి తెలియజేశారు.

అయితే నిజాం స్టేట్ కాంగ్రెస్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్కు అనుబంధం చేసుకోవలసిందని నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారు తమకు సలహాఇచ్చారని వీరు అంగీకరిస్తున్నారు. కాని ఈ సలహాప్రకారం స్వామి రామానందతీర్థ ఏవిధమైన చర్య తీసుకోలేదని ఇండియన్ యూనియన్లో హైదరాబాదు లీనం కాకముందు స్టేట్ కాంగ్రెస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్కు అనుబంధంకావడం అశాస్త్రీయమని స్వామీజీ అభిప్రాయమనికూడా వీరు తెలియజేస్తున్నారు.

డిసిప్లినరీ చర్యలు

డిసిప్లినరీ చర్యలు తీసుకొనబోతున్నట్టుగా స్టేట్ కాంగ్రెస్ హైకమాండ్ నోటీసులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రచారకులు పంపించిన సంజాయిషీలను శ్రద్ధగా పరిశీలించడానికిగాను అధ్యక్షుడు రామానందతీర్థ ఒక ఉపసంఘాన్ని నియమించాడు. డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ డి. జి. బిందూ ఈ కమిటీ సభ్యులుగా నియమింపబడ్డారు.

నిజాం ప్రజాసమరంలో పాల్గొనకుండా స్తబ్దగా వ్యవహరించిన కాంగ్రెస్ నాయకులపై డిసిప్లినరీ చర్యలు తీసుకోవాలని ఇదివరలో స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించినవిషయం ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

ఉపసంఘంచేసిన సూచనల ప్రకారం డిసిప్లినరీ చర్యలు ఏ విధంగా వుండాలో వర్కింగ్ కమిటీ వారు తిరిగి నిర్ణయిస్తారట.

అఖిలపక్ష ముస్లిం సమితి

స్టేట్ కాంగ్రెస్తో సన్నిహిత సంబంధాలు ఏర్పాటుచేసుకోడానికి హైదరాబాదు అఖిలపక్ష ముస్లిం సమితివారు ఒక కేంద్ర కమిటీని నియమించారు. ఏవిధమైన అనుమానాలు లేకుండా ముస్లింలందరు స్టేట్ కాంగ్రెస్లో చేరాలని వీరు ముస్లిం ప్రజానీకంలో ప్రచారంచేస్తారు.

కాంగ్రెస్ ప్రాథమిక సభ్యులుగా చేరిన మాత్రాననే పార్టీనుంచి బహిష్కరింపు చేయడం జరగదని ప్రముఖ ముస్లిం సోషలిస్టు నాయకుడు కాజీ అబ్దుల్ గఫార్ నేడు ప్రకటించారు.

నిజాం ప్రజాసమర సందర్భంలో నాగపూర్లో స్థాపించబడిన స్టేట్ కాంగ్రెస్ కార్యాలయం మూసివేయబడింది.

స్వామి రామానంద తీర్థ

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ, మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురిని కలుసుకొని, కమ్యూనిస్టుల బలంబాగా అధికంగావున్న నల్లగొండ, వరంగల్లు జిల్లాల పరిస్థితులను గురించి తెలియజేస్తారు. గత నాలుగు రోజులనుంచి స్వామీజీ ఈ జిల్లాలలో పర్యటన చేశారు. నల్లగొండ జిల్లాలోని భువనగిరిదగ్గర స్వామీజీకి రు. 65,000 విరాళం ఇవ్వబడింది.

స్వామీజీ పదకొండవ తేదీన మన్మాడ్ వెడుతూ ఔరంగాబాదులోకూడా పర్యటన చేస్తారు. అక్కడనుంచి 13 వ తేదీకి ఢిల్లీ వెడతారని సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలతో ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరుపుతారని తెలుస్తున్నది.

పీఠిగాంలో వున్న ఏకనాథ దేవాలయంలో హరిజన ప్రవేశం జరపడానికిగాను పదకొండవ తేదీన బయలుదేరి జాల్నా వెడుతున్నారు అక్కడ జాల్నా ప్రజలు స్వామీజీకి లక్షరూపాయల విరాళం ఇస్తారట. అక్కడనుంచి ఔరంగాబాద్ వెడతారు.

హైదరాబాదు సంస్థాన పునర్నిర్మాణం

230 కోట్ల రూపాయలతో దశవర్ష ప్రణాళిక

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 9—

హైదరాబాదు సంస్థాన పురోభివృద్ధికి, గత ఏడాది తయారుచేయబడిన దశవర్ష ప్రణాళికను వెంటనే అమలు జరపాలని హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికను అమలు జరపడానికి 230 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని ఇదివరలో అంచనావేయబడింది.

ఇండియన్ యూనియన్ రాష్ట్రాలకు తయారు చేయబడిన యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలను పోలినట్టిదే హైదరాబాదు పురోభివృద్ధికి తయారు చేయబడిన దశవర్షప్రణాళిక, నిజాంలో గ్రామోద్ధరణ, వ్యవసాయపురోభివృద్ధి, పశుపోషణ, వార్తాసౌకర్యాలు, ఇరిగేషన్ ఏర్పాట్లు ఎలెక్ట్రిసిటీ సరఫరా, విద్య, వైద్యసౌకర్యాలు, మొదలగు వానిని గురించి ఈ ప్రణాళిక తయారు చేయబడింది.

నిజాంలో పెద్దదగు నిజాం సాగర్ రిజర్వాయరుద్వారా ప్రస్తుతం 135,000 ఎకరాల సాగు అవుతున్నదట. ఇంతకురెట్టింపు భూమిని సాగు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

ఇంక గోదావరి ప్రాజెక్టు నిర్మాణంకూడా త్వరగా జరుగుతుందని; దానిద్వారా 65,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవకాశం వుందని, గోదావరి ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు ఎక్కువగా వున్నవని, అందువలన థర్మల్ పవర్ ఉత్పత్తికి వీలుకలుగుతుందని అంచనా వేయబడింది. గ్రిడ్ పద్ధతులలో సంస్థానంఅంతటికీ ఎలెక్ట్రిసిటీ సరఫరా జరగాలని అధికారులు ఆలోచనలు చేస్తున్నారు.

గోదావరినదికి ఇరువైపుల నిజాంలోని కరీంనగర్, ఆదీలాబాద్, వరంగల్లు జిల్లాలలో వున్న 1,250,000 ఎకరాలను గోదావరి ప్రాజెక్టుద్వారా సాగుచేయడానికి వీలుంటుందని తలుస్తున్నారు.

నిజాం పారిశ్రామిక అభివృద్ధిలో టెక్స్టైల్ పరిశ్రమకు ప్రధానంగా ప్రోత్సాహం జరుగుతుంది ఇండియన్ యూనియన్లో వస్త్ర ఉత్పత్తి జరుగు రాష్ట్రాలలో హైదరాబాదు మూడవస్థానం ఆక్రమిస్తుంది. కనకనే 355 000 మగ్గాలకు 7,000 మగ్గాలు అదనంగా చేర్చి, టెక్స్టైల్ పరిశ్రమ నిజాంలో ప్రధాన పరిశ్రమగా అభివృద్ధిలోకాబడు సంస్థానంఅంతటా రాకపోకలు వార్తాసౌకర్యాలకు కూడా ఆ ప్రణాళికలో ఏర్పాట్లు వున్నది. ఏడుకోట్ల రూపాయలు వ్యయంతో మైనర్ రోడ్లు, గ్రామ రహదారులు వేయాలని. 32 కోట్ల రూపాయలతో జాతీయ రహదార్ల నిర్మాణానికి కేటాయింపు జరిగింది.

సి.పి. లోని నిజాం కాందిశీకులు

సికిందరాబాదు, నవంబర్ 10:—

సి. పి. బేరార్లలోవున్న నిజాం కాందిశీకులను స్వస్థానాలకు రప్పించడాన్ని గురించి ఆ ప్రభుత్వాధికారులలో సంప్రతింపులు జరిపి డాక్టర్ జి. ఎస్. మేల్కోటే స్టేట్ కాంగ్రెసు ప్రముఖుడు, నేడు సికిందరాబాదుకు తిరిగివచ్చాడు. శరణార్థులు స్వస్థలాలకు తిరిగి రావడానికి కావలసిన సౌకర్యాలు చేయాలని సి. పి. హోమ్ మంత్రికి ఆయన విన్నవించాడట.

ఔరంగాబాదులో ముస్లిం ఖైదీల విడుదల

సికిందరాబాదు, నవంబర్ 10—

రజాకార్లనే అనుమానంమీద అరెస్టుచేయబడిన 400 మంది ముస్లింలు ఔరంగాబాదు సబ్-జైలునుండి మొన్నను విడుదల చేయబడ్డారు. ఇదే విధంగా సంస్థానంలోని ఇతర జైళ్ళలో నిర్బంధంలోవున్న అనుమానితులైన రజాకార్లు కూడా విడుదల చేయబడ్డారు.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 11—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం చిల్లరకం	76 4-0
పాట్లా బంగారం	114 0-0
మూసా బంగారం	112. 6-0
వెండి వందతులాలు	177. 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషీన్ పరకు కొత్తవి		
బజారు ధర	148-0-0	149-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	308-0-0	310-0-0

కొబ్బరినూనె

(30 వీశెల్లు) గంపచ్చి 1 కి	31-8-0	32-0-0

ఆముదం

500 వీశెల్లు) జాతువ	330-0-0	335-0-0

పంచదార

(2 బంతరు) "కాన్పూర్"	107-8-0	108-8-0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 10—

నేటి ఓపెనింగు	31.43
నేటి క్లోజింగు	31.45

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ ఏకాదశి శుక్రవారం నవంబర్ 12-వ తేదీ

ఏకాదశి రాత్రి 7-7 గంటలవరకు

పూర్వాషాఢ నక్షత్రం ఉ॥ 7.38 గంటలవరకు

వర్జ్యం: సా॥ 6-21 నుండి 8-8 గంటలవరకు

మద్రాసు రేడియో

శనివారం, నవంబర్ 13

211 మీటర్లలో ఉదయం 7-10 మధుర మణి అయ్యర్ (రికార్డులు), 7-30 ఎస్. సుధ, ఎస్. జయలక్ష్మి (గాత్రపాట), 8-30 బాలానందం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, సాయంత్రం 5-30 సి. హెచ్. వి. కామేశ్వరశర్మ (వీణ), 6-20 పలయూర్ కనకసభాపతి అయ్యర్ (గాత్రపాట), 7 గంటలకు వి. రుక్మిణి (వీణ), 7-45 వెంబై వైద్యనాథఅయ్యర్ (గాత్రపాట).

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 4-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 తెలుగులో వార్తలు; 7-30 "శత్రువుకైనా వద్దు: రేషన్ రోజులు, అభ్యాగతి లాక" (కె. వి. వెంకటాపుగారి ప్రసంగం).

యూనివర్సిటీ విద్యావిధానం సంస్కరణ

డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతను సంఘం నియామకం

మద్రాసు, నవంబర్ 10—

యూనివర్సిటీ విద్యావిధానానికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించి, విద్యాభివృద్ధికి తగు సూచనలుచేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఏర్పరచిన సంఘంలో క్రిందివారు కలరని తెలుస్తున్నది.

అధ్యక్షుడు: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కార్యదర్శి: డాక్టర్ ఎన్. కె. సిద్ధాంత్ (లక్నో యూనివర్సిటీ) సభ్యులు: డాక్టర్ తారాచంద్ (ఇండియా ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి), ప్రొఫెసర్ జె. డి. హెచ్. కౌల్ (ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ), డాక్టర్ ఆర్థర్ మోర్గన్, డాక్టర్ జె. టిగర్ట్ (ఫ్లారిడా యూనివర్సిటీ, అమెరికా). ప్రొఫెసర్ ఎమ్.ఎన్. సహ (కలకత్తా యూనివర్సిటీ), డాక్టర్ బీర్బల్ సహానీ (లక్నో యూనివర్సిటీ), డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ (మద్రాసు యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు), డాక్టర్ జకీర్ హుస్సేన్.

ఈ సంఘంవారు డిసెంబర్ మూడవవారంలో చెన్నపురి సందర్శించగలరు.

రైల్వే బోర్డు నిర్ణయాలు

ఎస్. ఐ. రైల్వే కార్మిక సంఘ కార్యవర్గం నిరసన

తిరుచినాపల్లి, నవంబర్ 10—

రైల్వే పనివారల కిస్తున్న సౌకర్యాలను తగ్గించే విషయంలో రైల్వే బోర్డు చేసిన నిర్ణయం నిరాశాజనకంగా వున్నదని, దానిని అంగీకరించ జాలమని నేడిక్కడ జరిగిన సౌత్ ఇండియన్ రైల్వే కార్మిక సంఘ కార్యవర్గ సమావేశంలో తీర్మానించబడింది.

అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ తెల్పిన కనీసపు కోర్కెలకు రైల్వే బోర్డు యిచ్చిన సమాధానం, ధాన్యం దుకాణాల నిర్వహణ విషయంలో విచారణ సంఘం అందజేసిన నివేదికపై రైల్వే బోర్డు జారీచేసిన ఉత్తరువు పరిశీలించిన పిమ్మట కార్యవర్గం పై తీర్మానం చేసింది.

చెన్నపురిలో కలరా తగ్గుదల

మద్రాసు, నవంబర్ 10—

నిన్న, నేడు చెన్నపురిలో ఎవరూ కలరా వ్యాధికి గురికాలేదని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి తెలియజేశారు నవంబర్ ఆరవతేదీతో అంతమయినవారంలో మొత్తం 29 మందికి, ఆ క్రిందటివారంలో 49 మందికి కలరాతగిలిందని తెలియపరిచారు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదియు మీ సరియైన చర్య గురించియు మీకు తెలియ గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరునూ మీరు వ్రాయు తేదీ వేళ వివరమునూ మీ సరియైన చిరునామాయునూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణిత మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డల మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయబడును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన లోగడా మీకు తృప్తిగానుండని ఎడల, సొకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR, (E.P)

చర్మబాధల కన్నిటికీ

CIBOL

సైబాల్



చర్మ వ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్ళు, వ్రణములు మొదలైనవాటిని కుదర్చటములో అద్భుతంగా పనిచేస్తుంది.

తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కో., మధుర.

ఏజెంట్లు: మెసర్సు సితారాము జనరల్ స్టోర్స్ ఏజెన్సీస్, బెజవాడ. శ్రీ గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ. మెసర్సు రాజన్ డ్రగ్ స్టోర్సు, మద్రాసు.

డిస్పోజల్స్

1948-వ సంవత్సరము నవంబరునెలకు వేలం ప్రోగ్రాము దిగువ చూపబడినది. ముగ తెలిపినవే తప్ప, అన్ని వేలములు ఉదయం 10 గంటలకు ప్రారంభింపబడును.

సీరియల్ నెంబరు	తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారుని
1.	22-11-48	ఆర్మినెన్సు డిపో. వైట్ ఫీల్డ్.	మిగిలిపోయిన టెంటేజి వగైరా.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
2.	22-11-48 (2 p.m.)	శాల్వేజి డిటాచ్మెంటు యలహంకా, బెంగుళూరువద్ద.	శాల్వేజి ఏరోస్పేర్సు	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం బెంగుళూరు.
3.	23-11-48	శాల్వేజి సబ్ డిపో. అగ్రాం. బెంగుళూరు	శాల్వేజి మామూలు శాల్వేజి సామానులు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం. బెంగుళూరు.
4.	24-11-48	నెం. 6, ఫీ సెంటరు. బెంగుళూరు.	మిగిలిపోయిన 2 & 4 గాలనుల కె. ఒ. సైపు టిన్నులు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు
5.	25-11-48 10 a.m.)	సివిల్ ఏరోడ్రోం. తిరుచ్చినాపల్లి.	మిగిలిపోయిన మారిస్ 8 చక్రాలవి. కమర్షియల్ అంబ్యులెన్సు 1 నెం.	మెసర్సు మర్రే అండ్ కో., మదరాసు.
6.	25-11-48 (3 p.m.)	ఆలిండియా రేడియో తిరుచ్చినాపల్లి.	మిగిలిపోయిన ఫోర్డు వి. 8. స్టేషన్ వాగన్ 1 నెం. ఉక్కు తోపీలు.	మెసర్సు మర్రే అండ్ మదరాసు.
7.	25-11-48 (4 p.m.)	అసిస్టెంటు గారిసన్ ఇంజనీర్సు ఆఫీసు, తిరుచ్చి.	మిగిలిపోయిన పెంకులు సముద్రపు తక్కు 144 పౌనులు.	మెసర్సు మర్రే అండు మదరాసు.
8.	26-11-48 27-11-48	శాల్వేజి సబ్ డిపో, ఆవడి.	శాల్వేజి మామూలు శాల్వేజి సామానులు.	మెసర్సు వారి అండు కో మదరాసు.
9.	27-11-48	నెం. 4 ఆర్. ఎన్. డి. ఆవడి.	మిగిలిపోయిన ఎండుచేపలు, పిండి మూట్లు వెదురు బుట్టలు.	మెసర్సు వారి అండు కో. మదరాసు.

నోటు: 1. వేలమునకు రెండురోజులు ముందుగా స్థలమువద్ద సరుకులు పరీక్షించుకొనవచ్చును.
2. మిగత వివరములకు ఆయా వేలముదారులకు వ్రాయుము.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్),
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మదరాసు.

'ZEPHROL' TRADE MARK

'జెఫ్రాల్' దగ్గు సిరప్

గుణమునిచ్చును...
ఇష్టమైన వాసనగలది
డాక్టర్లు సిఫార్సుచేస్తున్నారు

ఇది యం అండ్ బి వారిచే
తయారు చేయబడినది

MAY & M&B BAKER

మే అండ్ బేకర్ - బొంబాయి - మద్రాసు - కలకత్తా - లక్నో

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express." Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 269
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శనివారం
13-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

206609

"లండన్‌లో నెహ్రూ" ఫిల్ము

లండన్, నవంబర్ 11—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇటీవల లండన్ వచ్చి వివిధ సభలలో పాల్గొన్న సందర్భాలను "సిటిజన్స్ ఫిలిమ్స్" వారు 4 వేల అడుగుల ఫిల్మును తీశారు. తమిళనాడు కాంగ్రెసు సంఘంవారి కోరికపై ఈ చిత్రం తీయబడిందనీ, చిత్ర నిర్మాణంలో ఇండియాహౌస్ పూర్తిగా సహకరించి, కామెంటరీనికూడా తయారుచేయించిందనీ, త్వరలోనే ఈ చిత్రం ఇండియాకు రాగలదని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

గోడ్సే వాఙ్మూలం ప్రచురణపై నిషేధం

చెన్నరాష్ట్రంలోకూడా

మద్రాసు, నవంబర్ 11—

గాంధీజీని హత్యచేసిన నేరారోపణతో ఢిల్లీలో స్పెషల్ కోర్టులో విచారింపబడుతున్న నాథూరామ్ గోడ్సే కోర్టులో ఇచ్చిన పూర్తి వాఙ్మూలాన్ని చెన్నరాష్ట్రంలోని పత్రికలు, పత్రికలు, ఎడిటర్లు ప్రచురింపరాదని మద్రాసు ప్రజారక్షణ చట్టంకింద ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది

నాన్‌కింగ్ సమీపంలో 80,000 కమ్యూనిస్టు సైనికుల విజృంభణ

ప్రతిఘటనకు మార్షల్ చాంగ్ కై-షేక్ బలాల సమీకరణ

ఇటో, అటో తేల్చివేసుకోవాలని ఉభయపక్షాల ఏపుల సన్నాహాలు

నాన్‌కింగ్, నవంబర్ 12—

నాన్‌కింగ్ సింహద్వారం హంసుచౌకు తూర్పున 70 మైళ్ళదూరంలోని గ్రాండ్ కెనాల్‌ను (కాలువను) దాటడంకోసం 80,000 మంది చైనీస్ కమ్యూనిస్టు సైనికులు నేడు చాంగ్‌కై-షేక్ బలాలతో యుద్ధం చేస్తున్నారు. ఈ యుద్ధం ఫలితంపైనే నాన్‌కింగ్ భావి ఆధారపడివున్నది.

నాన్‌కింగ్-షాంఘై ప్రాంతంపై కమ్యూనిస్టు సేనల విజృంభణను నిరోధించడానికి బలిష్ఠమైన అదనపు ప్రభుత్వ సైన్యాలు ఉత్తర దిశగా వెళుతున్నాయి. మంచూరియానుంచి ఉత్తర చైనాలో చొరబడ్డ కమ్యూనిస్టు సైన్యాలు హంసుచౌ రంగంలో అటో, ఇటో తేలిపోగల బ్రహ్మాండమైన ముట్టడికై చైనా మధ్యం దిగువను కేంద్రీకరింపబడుతున్నాయి.

హంసుచౌ రంగంలో కేంద్రీకరింపబడుతున్న ఈ కమ్యూనిస్టు సేనలనుంచి అప్పుడే లోంగ్ హాయ్ రోడ్డుగుండాకు ప్రమాదం ఏర్పడ్డది.

గ్రాండ్ కెనాల్ రంగానికి పశ్చిమ, ఉత్తర దిశలనుంచి అదనపు సైన్యాలు వచ్చిపడుతున్నవనీ, విజయం విషయంలో ప్రభుత్వం ఆశాభావంతో వున్నదనీ చైనీస్ ప్రభుత్వ మిలిటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ టెంగ్‌వెన్ అన్నారు.

గ్రాండ్ కెనాల్ దగ్గర ప్రభుత్వ సైన్యాలు విజయం సాధించగలిగితే మధ్యచైనాలో కమ్యూనిస్టు పురోగమనాన్ని అరికట్టడమేగాక, నాన్‌కింగ్, పెంగ్‌పూలకు ఏర్పడ్డ తక్షణప్రమాదం కూడా తొలగిపోగలదని ఇతడు అన్నారు:

హంసుచౌకు పశ్చిమ పార్శ్వంలోని లోంగ్‌షాన్ కొగుగామం ప్రాంతంలో 10,000 మంది కమ్యూనిస్టు సైనికులను ప్రభుత్వబలాలు ఓడించినవని, ఉత్తరదిశను హంసుచౌకు పదిమైళ్ళ దూరంలోని లింగాన్ దగ్గర కమ్యూనిస్టు బలాలను ముందుకు రాకుండా ప్రభుత్వ సైనికులు అవరోధించాయనీ నిన్నరాత్రి యుద్ధరంగాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

మధ్యచైనానుంచి దక్షిణ దిశగా చొచ్చుకుపోతున్న బలిష్ఠమైన కమ్యూనిస్టు సైనిక దళాలు షాంఘై, నాన్‌కింగ్ ప్రాంత ప్రవేశ మార్గాలలో ప్రభుత్వసైనికుల తీవ్రప్రతిఘటన నెదుర్కొన్నవి.

మంచూరియానుంచి టీన్‌ట్సీన్ రేవును తిరిగి వచ్చిన ప్రభుత్వ సైనికులు తమ ఆహారపదార్థాలనుకూడా నేపాలు ఎవరూ లేకపోవడంతో, ఆకలిబాధను తాళలేక హోటళ్ళపైన, ఆహారపదార్థాలమ్మే దుకాణాలపైన దాడిజరిపారు.

సూచౌ నగరముపై తూర్పు పశ్చిమ దిశలనుంచి పురోగమిస్తున్న కమ్యూనిస్టు సైన్యాలను ప్రభుత్వబలాలు ప్రచండంగా ప్రతిఘటిస్తున్నవి.

చైనీస్ ప్రభుత్వాధికారులు నాన్‌కింగ్‌లో సైనిక శాసనానికితోడు రాత్రిపూటలలో పది గంటలనుంచి ఉదయం ఆరు గంటలవరకు కర్ఫ్యూకూడా అమలు జరుపుతున్నారు.

అమెరికానుంచి ఆయుధ సరఫరా

చైనాకు అమెరికా తలపెట్టిన సైనిక సహాయక కార్యక్రమానికి అనుగుణంగా అమెరికన్ తుపాకులు, మందుగుండు సామగ్రి త్వరలోనే పశ్చిమకోస్తా రేవులనుంచి ఓడలలో పంపించనున్నామని వాషింగ్టన్‌లో "అమెరికన్ ప్రభుత్వోద్యోగులు నిన్నరాత్రి సూచించారు.

షాంఘైనుంచి బ్రిటిష్ నిర్గమనం

షాంఘై, నవంబర్ 11—

చైనీస్ ప్రభుత్వం షాంఘైనగరంలో సైనిక శాసనం ప్రకటించడందృష్ట్యా, నగరానికి ఏర్పడ్డ ప్రమాదాన్ని పురస్కరించుకొని, ఇక్కడి బ్రిటిష్ కాన్సల్ జనరల్ కార్యాలయోద్యోగులు బ్రిటిష్ పౌరులను నగరంనుంచి ఖాళీచేయించడానికి ప్లానులు తయారుచేస్తున్నారు.

రాకపోకల సౌకర్యాలు సులభంగా లభ్యమౌతున్నపుడే వెళ్ళిపోవలసిందని తమ పౌరులకు సలహా ఇచ్చిన అమెరికనులవలెకాక వీరు బ్రిటిష్ పౌరులకు సలహా యివ్వక, ఖాళీచేసే బ్రిటిష్‌పౌరులకు రక్షకులుగా డ్రైవర్లుగా, దూతలుగా సేవ చెయ్యగోరేవారి జాబితాను, బ్రిటిష్ పౌరులకు గల మోటారుకార్ల జాబితాను సిద్ధంచేస్తున్నారు.

షాంఘైలో మొత్తం 2,000 మంది బ్రిటిష్ పౌరులున్నారు. వీరిలో చాలామంది త్వరలో నగరం నుంచి వెళ్ళిపోవడానికి ఇష్టపడడంలేదు కొందరు పరిస్థితి ఎలా పరిణమించినప్పటికీ అక్కడనే వుంటామంటున్నారు.

ఇక్కడి బ్రిటిష్‌పౌరులు బహుశా హాంగ్‌కాంగ్‌కే వెళ్ళవచ్చు. షాంఘైనుంచి హాంగ్‌కాంగ్‌కు విమానంలో అయితే అయిదుగంటలలోను, ఓడలో అయితే 45 గంటలలోను చేరవచ్చు.

షాంఘైలో ఆహారం విషయంపై ఏర్పడ్డ విషమ పరిస్థితి గంభీరతరం కావడానికి పూర్వం ముఖ్యంగా పుంజుకొనవలసిన చైనీస్ ప్రజలను పంపివేయడానికి ఒక ప్లానును సిద్ధం చేస్తున్నట్లు ఇక్కడి చైనీస్ ప్రభుత్వ సేనాని జనరల్ హాను వాంగ్ టీ-హా నేడు అన్నారు.

షాంఘైనుంచి పొరుగు గ్రామాలకు వెళ్ళిపోవడంకోసం రైల్వేస్టేషన్ దగ్గర చైనీస్ ప్రజలు ఎగబడుతున్నారు. రోజుకు ప్రయాణీకులతో క్రిక్కిరిసి 30 రైళ్ళు వెడుతున్నవి.

నేడు స్టేషన్ దగ్గర జనం రద్దీలో నలిగి పోయి నలుగురు పౌరులు మరణించారు.

అమెరికన్ పౌరుల నిర్గమనం

నాన్‌కింగ్, షాంఘై ప్రాంతాలనుంచి పాన్ అమెరికన్ ఎయిర్‌వేస్ విమానాలలో అమెరికన్ పౌరులు జపాన్‌కు వెళ్ళిపోతున్నారని శాన్‌ఫ్రాన్సిస్కోనుంచి అమెరికా యునైటెడ్ ప్రెస్ తెలుపుతున్నది.

అప్పుడే జపాన్ చేరుకొన్న 400 మంది శరణార్థులను అమెరికాకు వెంటనే రప్పించుకోవలసిందని జనరల్ మెకార్థర్ కార్యాలయం అమెరికన్ ప్రభుత్వాన్ని కోరిందట.

చైనానుంచి ఓడపై యునైటెడ్ స్టేట్సుకు వెళ్ళిపోగోరే అమెరికన్ పౌరులు తనకు మరునాటి సాయంకాలం లోపుగా తెలియజేయవలసిందని టీన్‌ట్సీన్‌లోని అమెరికన్ కాన్సల్ జనరల్ నేడు ప్రకటించారు.

నాన్‌కింగ్‌నుంచి నిష్క్రమణ జరగదట

చైనీస్ ప్రభుత్వాన్ని నాన్‌కింగ్‌నుంచి తరలించే ఏర్పాట్లు ఏమి చేసుకోలేదని ప్రభుత్వ సమాచార శాఖాడైరెక్టర్ డాక్టర్ హాలింగ్టన్ టాంగ్ నేడు అన్నారు.

ఇట్టి విషమఘట్టాల నెన్నిటినో ప్రభుత్వం ఎదుర్కొని గట్టెక్కిందనీ, అదేవిధంగా ఇప్పుడు కూడా గట్టెక్కగలననే విశ్వాసంతో వున్నదని ఇతడు అన్నారు.

నాన్‌కింగ్‌లో ప్రజలకు పదిరోజులకు సరిపడే బియ్యం 50,000 మూటలున్నవని, కొత్త సప్లయిల కోసం యత్నాలు జరుగుతున్నవనికూడా ఇతడు అన్నారు.

మిత్రరాజ్యసమితికి చెందిన ఆసియా దూర ప్రాచ్యాల ఆర్థిక సంఘం ప్రస్తుత సైనిక పరిస్థితుల దృష్ట్యా తన ప్రధాన కార్యాలయాన్ని షాంఘైనుంచి బాంగ్‌కాక్‌కు మార్చుకోవచ్చునట.

నాన్‌కింగ్‌లో "అత్యవసర పరిస్థితి"

హంసుచౌ రంగంలోని యుద్ధ పరిస్థితులనుబట్టి ఆహారం విషయంలో రేగుతున్న కల్లోలాన్నిబట్టి చైనీస్ ప్రభుత్వం నాన్‌కింగ్‌లో అత్యవసర పరిస్థితి ఏర్పడ్డట్టుగా ప్రకటించింది.

చైనా నాణెం యువాన్ విలువ తగ్గింపు

ఆర్థిక శాఖామంత్రి సూచనలకు కోమింటాంగ్ కార్యవర్గం ఆమోదం

నాన్‌కింగ్, నవంబర్ 11—

చైనీస్ ప్రభుత్వపక్షం కోమింగ్‌టాంగ్ కేంద్ర కార్యవర్గంవారు నేడు చైనీస్ నూతన ఆర్థికశాఖామంత్రి హూసుకాన్ అందచేసిన ప్రతిపాదనలను ఆమోదించారు.

చైనాలో బంగారు నాణెం యువాన్ విలువను అధికారరీత్యా తగ్గించడానికి ఇతడు ఈ క్రింది ప్రతిపాదనలను చేశారు:

ఒకటి—వెండి, బంగారాలను ప్రభుత్వమే కొని అమ్మడం;

రెండు—వెండి నాణాలను యథేచ్ఛగా వాడుకలో పెట్టడం;

మూడు—అమెరికన్ కరెన్సీతో ఎక్స్‌ఛేంజి రేటును మార్చు చెయ్యడం, ప్రస్తుతంలో నాలుగు బంగారు యువాన్‌లు ఒక డాలర్‌తో సమానం. ఎక్స్‌ఛేంజిరేటు ఇకముందు నిర్ణయించబడుతుంది.



చైనీస్ కమ్యూనిస్టులకు రష్యా తోడ్పడుతున్నదని చాంగ్ ప్రతినిధి విలాపం

పారిస్, నవంబర్ 11—

సోవియెట్ రష్యాకు ప్రపంచశాంతిస్థాపనేచ్ఛ లేదనీ, మంచూరియాలో కమ్యూనిస్టులకు అది తోడ్పడుతున్నదనీ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో చైనీస్ ప్రతినిధి ఆరోపించారు.

అగ్రరాజ్య పంచకం సాయుధ బలాలలో మూడవవంతును తగ్గించాలని రష్యా చేసిన ప్రతిపాదనపై నేడు రాజకీయ సంఘం చర్చ జరిపినప్పుడు చైనీస్ ప్రతినిధి డాక్టర్ వింగ్చు సియాంగ్ యింకా యిలా అన్నారు:

"మేము కమ్యూనిస్టులతో మాత్రమే కాకుండా, రష్యనులకు యుద్ధఖైదీలుగా చిక్కిన జపానువారితో కూడా పోరాటం జరుపుతున్నాము.

"యుద్ధఖైదీలుగా రష్యనులకు చిక్కిన జపానువారిలో అధమం 13,000 మంది అయినా మంచూరియాలో టెక్నికల్ పనులు చేస్తున్నారు.

"ఒకదేశం ఇంకొకదేశం విషయంలో పంచమాంగ దళంగా పనిచేస్తున్నంతకాలం మనం శాంతిని సాధించలేము. శాంతి సాధనకు ఏ ప్రతిపాదనైనా చెయ్యడానికి ముందు కొరియా, చైనాలోని మంచూరియా, గ్రీస్‌లలో గల రష్యన్ పంచమాంగ దళాలను నిరాయుధం చెయ్యాలి.

"అందుచేత, ప్రపంచంలో గల పంచమాంగ దళాలను నిరాయుధం చెయ్యడానికి చైనా ఇదమిత్థ ప్రతిపాదనలను చెయ్యగలదు"

రష్యన్ సమాధానం

చైనీస్ ప్రతినిధికి నోటిదురుసుగల ఆంధ్రీ విషిన్‌స్కీ సమాధాన మిస్తూ, చైనీస్ ప్రతినిధి చెప్పినవన్నీ అబద్ధాలనీ, కల్లబొల్లి మాటలనీ, తంత్రగొట్టు మాటలనీ అన్నారు. ఇంకా యిలా అన్నారు:

ఆయుధాలను తగ్గించుకోవాలనే రష్యన్ ప్రతిపాదనను చైనా అంగీకరించినా, అంగీకరించక పోయినా చైనా ప్రజల పోరాటానికి (కమ్యూనిస్టులు) ఏ ఆటంకం రాబోదు.

"చైనీస్ సైన్యాన్ని హెచ్చుచేసినాకూడా చైనీస్ యుద్ధరంగాలలో ఎట్టి మార్పు కలగబోదు."

అంతర్జాతీయ సహకారం పొసగకుండా చెయ్యడానికి అన్ని ప్రయత్నాలను బ్రిటన్, అమెరికాలు విషపూరితం చేస్తాయనడానికి బెర్లిన్ సమస్య ఉదాహరణ అని కూడా విషిన్‌స్కీ ఆరోపించారు.

ఇంకా యిలా అన్నారు:

"ప్రపంచంలో సైనికంగా చర్యలు తీసుకోదలచిన వారందరు మా ప్రతిపాదనను సహజంగా ప్రతిఘటిస్తారు."

తీర్మానాన్ని ఆమోదింప చెయ్యడానికై రష్యా అవిరళంగా పోరాడుతుందని కూడా అన్నారు.

పిమ్మట సమావేశం వాయిదా వెయ్యబడింది.

చైనాపట్ల అమెరికా విధానం

వాషింగ్టన్, నవంబర్ 11—

చైనాలో ఏర్పడ్డ విషమపరిస్థితులను బట్టి అక్కడ అనుసరించదలచుకున్న విధానంపై తమ సిఫారసులను ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అందజేసినట్లు విదేశాంగశాఖోద్యోగులు నేడు అన్నారు.

చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి ఆర్థిక సైనిక సహాయం అతోధికంగా చెయ్యడాన్ని గురించే ఈ సూచనలు జరిగినవని వీరు సూచించారుకూడా.

"అగ్ని పర్వతంపై పిండికట్టు"

లండన్, నవంబర్ 11—

చైనీస్ బంగారు నాణెం యువాన్ విలువను అధికారరీత్యా తగ్గించడానికి తీసుకుంటున్న చర్యలు అగ్ని పర్వతంపై పిండికట్టు కట్టడం వంటిదని లండన్ బ్యాంకింగ్ వర్గాలవారన్నారు.

సైనికంగా, రాజకీయంగా తీవ్ర సంస్కరణలు చెయ్యక, భూమి సంస్కరణలు చెయ్యక ఇటువంటి చర్యల్ని ఎన్ని తీసుకున్నప్పటికీ, చైనీస్ కరెన్సీ విధ్వంసానికి మరొక మెట్టు కాగలదే గాని, అంతకంటె లాభమేమీలేదని అంటున్నారు.

ఇంకా ఈ క్రిందివిధంగా అంటున్నారు:

"ఆగస్టులో గోల్డుయువాన్ ప్రవేశ పెట్టబడినప్పుడు లండన్‌వర్గాలవారు ఇది ఫలించబోదనే భావించారు. అధికంగా ఏర్పడిన కల్లోలనివారణకు చర్యలు తీసుకోవడే కరెన్సీ [illegible] తప్ప."

పశ్చిమ జర్మనీలో సమ్మె

కోటిమంది కార్మికులు పాల్గొనవచ్చునట

ఫ్రాంక్‌ఫర్ట్, నవంబర్ 12—

జర్మనీలోని ఆంగ్లో అమెరికన్ మండలాలలో ప్రారంభమైన సమ్మె పర్యవసానంగా కోటిమంది కార్మికులు బయటకువచ్చి, ఉభయమండలాలలోని పనిపాటలు 24 గంటలపాటు స్తంభించిపోగలవని అనుకొంటున్నారు.

ఈ సమ్మె బ్రిటిష్ మండలంలోని దిగువ శాగ్జనీలో కార్మికులు నిన్న అర్ధరాత్రిపని విడిచి వేయడంతో ఈ సమ్మె ప్రారంభమయింది.

అమెరికన్ మండలంలోని ఉర్టెంబెర్గ్‌బాడెన్ దగ్గర సుమారు అయిదులక్షలమంది కార్మికులు నేటి ఉదయమే సమ్మె ప్రారంభించారు.

జనరల్ టోజోకు మరణశిక్ష

మరి కొందరికికూడా మరణదండన

జపాన్ యుద్ధ నేరస్థుల కేసులో కోర్టు తీర్పు

టోకియో, నవంబర్ 12—

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారు మాజీ జపాను ప్రధానమంత్రి హిడెకి టోజోకు, మరికొందరు జాపనీస్ యుద్ధనేరస్థులకు ఉరిశిక్ష విధించారు.

యుద్ధనేరస్థులుగా విచారణ చెయ్యబడ్డ 25 మందిలో తొమ్మండుగురికి యావజ్జీవం జెయిలుశిక్ష విధించారు.

పదకొండు రాజ్యాల ప్రతినిధులతో కూడిన సైనిక న్యాయస్థానంలోని ఇండియన్ జడ్జి జస్టిస్ పాల్ మెజారిటీ తీర్పుతో ఏకీభవించలేదు హాలెండ్ ప్రతినిధి డాక్టర్ బి. వి. రోలింగ్ ఫ్రాన్సు ప్రతినిధి జస్టిస్ బెర్నార్డ్‌లుకూడా తీర్పులో కొన్ని భాగాలతో ఏకీభవించలేదు

తాలి తీర్పుతో ఏకీభవించనివారి తీర్పులను అంగీకరించరాదని ఆదిలో జరిగిన నిర్ణయాన్నే కోర్టువారు అమలుజరుపగలరు.

ఈ క్రింది వారికి కోర్టువారు ఉరిశిక్ష విధించారు:

జనరల్ హిడెకిటోజో, హిరోటా, హైటారో కిమూరా, ఇవేన్‌మట్సుయి, ఐతాముటో, సైషిరో ఇటాగి.

ఈ క్రిందివారికి యావజ్జీవ జెయిలుశిక్షలు విధించబడ్డాయి:

కింగోరో హషిమోటో, షుంరోకు హటా, కిచిరో హిరనూమా, కునియాకి కోయిసో, కాచికిటో, జిరోమినామి, టొజూమి, సైచి సుజుకి, హెన్నోసాటో.

విచారణ చెయ్యబడ్డ నేరస్థులపై కోర్టువారు ఈక్రింది విధంగా తీర్పులు చెప్పారు:

జనరల్ టోజో—వయస్సు 64 సంవత్సరాలు. 1941 లో జాపనీస్ ప్రధాన మంత్రి, యుద్ధశాఖ మంత్రి అయారు. జపాను యుద్ధం చెయ్యడానికి కుట్రచేశారు. శాంతిని భగ్నపరుస్తూ నేరాలుచేసి, హింసాకాండ జరిగించారు.

సదావో అరకి—వయస్సు 71 సంవత్సరాలు. చైనా విషయంలో జాపనీస్ ప్రభుత్వానికి సలహాదారుడు. శాంతిని భగ్నపరచే నేరాలు చేశారు.

హింగోరో హషిమోటో— వయస్సు 58 సంవత్సరాలు. దురాక్రమణ జరపాలని జపానువారిని రెచ్చగొడుతూ పుస్తకాలువ్రాశారు. శాంతిని భగ్నపరచే నేరాలు చేశారు.

షుంరోకు హటా— వయస్సు 69 సంవత్సరాలు. మంచూరియా, చైనాలలో సైన్యాధ్యక్షుడు. హింసాకాండకు బాధ్యుడు.

హోషినో—వయస్సు 56 సంవత్సరాలు. టోజోకు ప్రధాన సలహా దారులలో వొకరు. శాంతిని భగ్నపరచే నేరాలు చేశారు.

ఒకినోరి—వయస్సు 58 సంవత్సరాలు. 1945 లో జాపనీస్ ఆర్థికశాఖామంత్రివర్గానికి సలహాదారుడు. శాంతిని భగ్నపరచే నేరాలు చేశారు.

హైటారో కిమురా—వయస్సు 60 సంవత్సరాలు. 1941 లో బర్మాలో జాపనీస్ సర్వసైన్యాధ్యక్షుడు. యుద్ధనేరాలుచేసి, హింసాకాండకు బాధ్యుడు.

కునియాకి కోయిసో—వయస్సు 68 సంవత్సరాలు. 1944 లో టోజో స్థానే ప్రధానమంత్రి అయారు. శాంతిని భగ్నపరచే నేరాల్ని చేశారు హింసాకాండకు బాధ్యుడు.

ఇదేవిధంగా నేరాలుచేశారనీ, హింసాకాండకు బాధ్యులనీ ఈక్రిందివారిపై తీర్పు చెప్పారు:

ఇవేన్‌మట్సుయి, సైషిరో ఇటాగి, అకిరా ముటో, హిరోషి ఒషిమా, కెన్రోసాటో, టజూమి ఓకా, మామోరు షిగెమిట్సు, తెలిచి సుజుకి, కిచిరో హిరనూమా, కోకి హిరోటా, ఇరో మినమి, షిమాడా, షిరటోరి.

జపానులో యుద్ధంతో తిరగడానికి ప్రధానకారకులనీ, అందుకై కుట్రలు జరిపారనీ, జపాను తన పొరుగురాజ్యాలపై దురాక్రమణ జరుపడానికి ముఖ్యంగా బాధ్యులనీ టోజో విషయంలో పేర్కొనబడ్డది.

ఇంకా ఈ క్రిందివిధంగా తీర్పులో ఉదహరించారు:

"టోజో, ఒకసమయంలో జనరల్ కుమారుడు. తనుస్వశక్తిపై జనరల్ పదవికివచ్చి, 1944 వరకు ప్రధానిగా వున్నారు.

"యుద్ధఖైదీలను, నిర్బంధంలో గల శాంతిని జపానువారు హింసించడం టోజోకు పూర్తిగా తెలుసు, బర్మా-సయాము రైలు మార్గాన్ని నిర్మించడానికి యుద్ధఖైదీలను ఉపయోగించవలసిందని ఇతడు ఉత్తరువిచ్చారు."

శ్రీనగర్, నవంబర్ 11—

కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సుకు చెందిన మహిళాశాఖవారు నవంబర్ 16, 17 తేదీలలో సమావేశమై, కాశ్మీర్ సంస్థానంలో ప్రస్తుత నూతన ఆర్థిక, సాంఘిక రాజకీయ పరిస్థితిలో కాశ్మీర్ వనితలు నిర్వహించవలసిన పాత్రను గురించి ముఖ్యంగా పర్యాలోచించగలరని తెలుస్తున్నది.

బర్మాలో కొత్త రాజకీయపక్షం

థాకిన్ బాసీన్ నాయకత్వంకింద స్థాపన

రంగూన్, నవంబర్ 11—

మాజీ బర్మా గవర్నర్ కార్యవర్గసభ్యుడు థాకిన్ బాసీన్ నేడు తన నాయకత్వంకింద "బర్మా డెమోక్రాటిక్ పార్టీ" అనే కొత్త రాజకీయ పక్షాన్ని స్థాపించినట్లు ప్రకటించారు. ఈ కొత్త పార్టీ బర్మాకు, బ్రిటన్ ఇండియాలకుమధ్య సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఇతోధికం కావడానికి, బర్మాలో విదేశీయులు సాగిస్తున్న పరిశ్రమ వ్యాపారాలపై నిర్బంధాలను ఇనుమడింపజేయడానికి కృషి చేయగలదని కూడా ఆ ప్రకటనలో వున్నది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం: లండన్ చర్చలపై నెహ్రూ నివేదిక

ఫ్రెంచి-ఇండియా భవితవ్యంపై సమాలోచన

న్యూఢిల్లీ, నవంబర్ 12—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు నేటి ఉదయం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మందిరంలో సమావేశమై మూడు గంటలకు పైగా చర్చించుచున్నారు. రాజేంద్రబాబు అస్వస్థతగా వున్న కారణాన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఇండియాప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, కామన్‌వెల్త్‌రాజ్యాల ప్రధానమంత్రుల మహాసభ సందర్భంలో తన లండన్ ప్రయాణాన్ని గురించి సభవారికి నివేదించుకున్నారు.

ఈ కామన్‌వెల్త్‌రాజ్యాల ప్రధానమంత్రుల సమావేశాన్నిగురించి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీనిగురించి స్వాభిప్రాయం తెలియజేయవలసిందని కోరుతూ సభ్యులు అడిగిన ప్రశ్నలకు పండిట్ నెహ్రూ జవాబిచ్చారు.

ఇండియాలో ఫ్రెంచి భాగాలలో ఇటీవల జరిగిన ఎన్నికలమూలంగా ఏర్పడిన పరిస్థితిని గురించి నేడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు చర్చించినట్లు తెలుస్తున్నది.

వివిధ సంస్థాన ప్రజామండలులను రాష్ట్రీ కాంగ్రెసు సంఘాలుగా పునర్నిర్మాణం చేయడం విషయమైకూడా వర్కింగ్ కమిటీ సభ్యులు నేడు చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్, పండిట్ గోవింద వల్లభపంత్, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులు, ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ శంకరరావుదేవ్, ఆచార్య జుగల్‌కిశోర్, శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ పి. సి. ఘోష్, సర్దార్ ప్రతాప్‌సింగ్‌లు హాజరైనారు.

ప్రత్యేకాహ్వానంపై శ్రీ జగ్‌జీవన్ రామ్ (ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి) నేటి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశం రేపు ఉదయం తిరిగి సర్దార్ వల్లభాయ్‌పటేల్ మందిరంలో జరుగుతుంది.

వాషింగ్టన్, నవంబర్ 11—

జపాన్ యుద్ధ పరిశ్రమలపై అంతర్జాతీయంగా కంట్రోల్ విధించాలన్న రష్యా ప్రతిపాదనను 11 రాజ్యాల దూరప్రాచ్య మిత్రరాజ్య సలహా సంఘ సమావేశంలో అమెరికా తిరస్కరించింది

జపాన్‌తో శాంతిపరిష్కారం జరిగినపిమ్మటనే కంట్రోల్స్ ప్రవర్తిరాగలదని అమెరికన్ ప్రతినిధి మేజర్ జనరల్ ఫ్రాంక్ ఆర్. మెక్‌కోయ్ అన్నారు.

అచ్యుత పట్వర్ధన్ అరెస్టు

సోషలిస్టు నాయకుడు

నాసిక్, నవంబర్ 11—

ప్రముఖ సోషలిస్టు నాయకుడు శ్రీ అచ్యుత పట్వర్ధన్, సోషలిస్టుపార్టీ సభ్యులు వసంత ఉపాధ్యాయ, సదాశివ బగైత్‌కర్‌లను మామ్లత్‌దార్ ఉత్తరువు సల్లంఘించినారనే ఆరోపణపై నాసిక్ జిల్లాలోని సిన్నార్‌లో గతరాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

నేటి ఉదయమే వారు ముగ్గురినీ నాసిక్ తీసుకొనివచ్చి మేజిస్ట్రేటువద్ద హాజరుపెట్టగా రేపు ఉదయం వరకు రిమాండులో వుంచవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తరువుచేశారు. తదనంతరం వారిని నాసిక్ సెంట్రల్ జెయిలుకు పంపారు.

శ్రీ పట్వర్ధన్ నాసిక్ జిల్లాలో పర్యటన చేస్తున్నారు. గతరాత్రి సిన్నార్‌లో జరుగనున్న బహిరంగసభలో ఆయన ఉపన్యసించడానికి నిశ్చయించబడింది.

సభలో ముందుగా శ్రీ ఉపాధ్యాయ ఉపన్యసించిన పిమ్మట తానుకూడా ఉపన్యసించడానికి శ్రీ పట్వర్ధన్ లేవగా సభలో సోషలిస్టు పార్టీ వ్యతిరేక నినాదాలు మిన్నుముట్టినవి.

ఆ పిదప రాళ్ళుకూడా రువ్వబడినట్లు తెలుస్తున్నది.

అంతటితో కల్లోలం సంభవించగలదనే అభిప్రాయంతో మామ్లత్‌దార్ అక్కడికి వచ్చి సభనుంచి వెళ్ళిపోవలసిందిగా సోషలిస్టు నాయకులను కోరారు. అందుకు సోషలిస్టు నాయకులు సమ్మతించక పోవడంచేత సభను అక్రమమైనదిగా ప్రకటిస్తూ, సభనుంచి వెళ్ళిపోవలసిందిగా సోషలిస్టునాయకులకు ఉత్తరువు చేశారు.

ఆ ఉత్తరువు ప్రకారం వ్యవహరించడానికి శ్రీ పట్వర్ధన్ నిరాకరించగా ఆయనను మామ్లత్‌దార్ అరెస్టు చేశారు. ఈ సభ్యులను శ్రీ పట్వర్ధన్ వెంటవున్న సదాశివ బగైత్‌కర్, వసంత ఉపాధ్యాయులను కూడా అరెస్టు చేశారు.

పారిస్, నవంబర్ 11—

మిత్రరాజ్యసమితిలో స్పెయిన్ సభ్యత్వం ఇప్పించడం విషయమై పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు తీవ్రంగా యోచిస్తున్నవని ఫ్రెంచి విదేశాంగమంత్రి మస్యూర్ రాబర్ట్ షూమన్ ఫ్రెంచి మంత్రివర్గ సమావేశంలో తెలియజేసినట్లు ఇక్కడి అధికార వర్గాలవారు నేడు అన్నారు.

యాటంబాంబు: అమెరికాతో పోటీలో రష్యా వెనుకంజ

లండన్, నవంబర్ 11—

యాటంబాంబు నిర్మాణంలో అమెరికాతో రష్యా పోటీ చెయ్యలేకపోతున్నది.

రష్యా కంట్రోలులో గల యురేనియమ్ గనులలో యాటంబాంబులకు అవసరమైన ఉత్తమరకం ఖనిజం లభించడంలేదు. వాటిలో లభిస్తున్నట్టిది చవకరకం. అందుచేత పాశ్చాత్య రాజ్యాల్ని అది సవాలుచెయ్యడానికి చాలినన్ని బాంబుల్ని తయారుచెయ్యడానికి కొన్ని సంవత్సరాలు పట్టగలదు.

ఏమైనా, అయిదు వందల యాటంబాంబులు తయారుచేసి నిల్వలో వుంచుకోవడానికి రష్యా తీవ్ర యత్నాలు చేస్తున్నది ఏ అగ్రరాజ్యమైనా యుద్ధానికి సన్నాహపడేయెడల దానిదగ్గర యాటంబాంబులు అధమం 500 అయినా వుండడం అవసరమని మిలిటరీ నిపుణుల అంచనా.

అందుచేత, అధమం 500 యాటంబాంబులు తయారు చెయ్యాలనేతలంపుతో రష్యనులు తమ జర్మన్ మండలంలో కార్మికులను బానిసలుగా సమీకరించి, జక్సోనియా, సైబీరియాలలోని యురేనియమ్ గనులలో పనులకు పంపుతూ వున్నారు.

అన్ని ప్రాంతాలలోకంటే బోహీమియాలోని ఎర్జ్‌కొండలలో రష్యనులు ఎక్కువగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

బోహీమియా కొండలలో మొత్తం 80,000 మంది పనిచేస్తున్నారని వారిలో ఒకడైన గెర్హార్డ్ రైఫెన్ స్టాల్ అన్నాడు. ఈ కొండలలోని గనులన్నింటిలో కలిపి రోజు వొకటికి అరపౌనుకు తక్కువగా మాత్రమే యురేనియం లభిస్తుందని ఇతడంటున్నాడు. అందుచేత ఎర్జ్ కొండలలో లభించే యురేనియం రష్యనులు సంవత్సరానికి రెండు బాంబులను తయారుచెయ్యడానికికూడా సరిపోదన్నమాట.

మాసపత్రికలలో మాణిక్యం

'మాలి'

విడి అరణాలు. సంవత్సర చందా రు. 10.

సభ్యులకు నెలానెలలోగా సంవత్సరచందా రు. 10 చెల్లించువారికి రు. 7-8-0 విలువగల ప్రతిమాలిక్స్ (శ్రీ శ్రీ, చలం, బందూకి, నండూరి, శివరాజు, కృష్ణశాస్త్రిగార్ల రచనలు) ఉచితం.

25 కాపీలకు రు. 10 డిపాజిట్ కట్టగల ఏజంట్లు అన్నిచోట్లా కావాలి. మేనేజరు, మాలి 49, మూకాల్ వీధి - పేటెక్ - మద్రాస్ 7.

కావలెను

తూ. గో. జిల్లాలో సబ్ మేనేజర్లుగా చేయుటకు శక్తిమంతమైనవారు కావలెను. అభివృద్ధికి మంచి అవకాశాలు కలవు. వివరములకు: వి. వి. రాజు, బి. ఎ. జిల్లామేనేజరు, హిందూస్థాన్ అండ్ పారన్ కమ్మర్షియల్ సర్వీస్ లిమిటెడ్, రాజమండ్రి

ప్రకటన

ఆర్యా ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్

హెడ్ ఆఫీసు : కలకత్తా

ఈ కంపెనీవారు ఆంధ్రదేశంలో అర్హమైన శాఖ నిమిత్తం "సూర్య భవన్" బందర్ రోడ్డు, బెజవాడలో ఒక కార్యాలయాన్ని స్థాపించినట్లు అత్యానందంగా ప్రకటిస్తున్నారు.

ముఖ్యమైన అన్ని కేంద్రాలలోను అర్హులైన ఇన్‌స్పెక్టర్లు, స్పెషల్ ఏజెంట్లుగా పనిచేయడానికి సమర్థులు దరఖాస్తులు పంపవచ్చును. వివరాలకై వెంటనే శ్రీ ఎ. కె. బోస్, ఏజెన్సీ మేనేజర్ 165, బ్రాడ్వే, మద్రాసుకు వ్రాయండి. ఆయన పర్యటన చేస్తూ, నవంబర్ 18 వ తేదీ ఆగాయకు 19 వ తేదీవరకు బెజవాడలో వుంటారు; లేక, బెజవాడ బ్రాంచి ఆఫీసుకు జనరల్ ఆర్గనైజర్గా వున్న శ్రీ ఎస్. వి. నరసింహారావు గారికి వ్రాయవచ్చును.

''మా తాలూకు వర్క్‌షాప్ అనగా మూడు లేతు మిషన్లు, డ్రిల్లింగ్ మిషన్, కాస్టింగ్ సెక్షన్, మూడు ఎలెక్ట్రిక్ మోటార్లు. యితర పరికరములు, బిల్డింగ్స్ సహా, మూడు సంవత్సరములు ఆగాయతు అయిదు సంవత్సరములవరకు, కంట్రాక్టుగా అద్దెకు యివ్వబడగలవు. కంట్రాక్టు తీసుకొనదలచినవారు వివరములు మా వద్దనుండి వెంటనే తెలుసుకోవచ్చును. మేనేజింగ్ ట్రస్టీ, శ్రీ కృష్ణాశ్రమము, రింగ్ రోడ్, గుంటూరు.

టెండర్ నోటీసు

ఈ క్రింద తెలిపిన పనుల నిర్వహణ కంట్రాక్టుకై ఎ. బి. సి. డి. గ్రూపులకు వేర్వేరుగా పంపే సీల్డ్ షెడ్యూల్ టెండర్లను 25-11-48 వ సాయంకాలం 4 గంటలవరకు గుడివాడ మునిసిపాలిటీ కమిషనర్ స్వీకరిస్తారు. టెండర్ దాఖలు మెంట్లను, ఇతర వివరాలను మునిసిపల్ ఆఫీసునుంచి కార్యాలయం పనిచేసే రోజులలో, పని చేయువేళలలో ఎప్పుడైనా వచ్చి పొందవచ్చును.

	డిపాజిట్ మొత్తం
"ఏ" గ్రూప్ వర్క్స్. గుడ్‌మన్‌పేట రోడ్డు కంకరపోయడం వగైరా. ఈ పని విలువ దాదాపు రు. 21,000.	రు. 1,050
"బి" గ్రూప్ వర్క్స్. ఆంజనేయస్వామి ఆలయం వీధి కంకరపోయడం వగైరా. ఈ పని విలువ దాదాపు రు. 23,200	1,160
"సి" గ్రూప్ వర్క్స్. బల్లి సుబ్బయ్య వీధి కంకరపోయడం వగైరా. ఈ పని విలువ దాదాపు రు. 21,400	1,070
"డి" గ్రూప్ వర్క్స్. ఓప్పులపాటివారి వీధి కంకరపోయడం వగైరా. ఈ పని విలువ దాదాపు రు. 15,100	755

గుడివాడ. (సంతకం) టి. బసప్ప, కమిషనర్.

పశుసంపద పెంపు

మద్రాసు ప్రభుత్వం సన్నాహాలు

మద్రాసు, నవంబర్ 11—

పశు సంపదను పెంపొందించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోదలచిందని తెలుస్తున్నది.

పెద్దపెట్టున వ్యాధులు ప్రబలకుండా ప్రతిజిల్లాలోను పశువులకు ముందుగానే టీకాలు వెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించిందట. వ్యాధివచ్చిన పశువులకు సంచార వైద్యశాలల సహాయంతో చికిత్స గరపాలనికూడా తలపెట్టబడింది.

తప్పని సరిగా గిత్తలకు పొగరు తీసివేయడానికి లోగడ ఆమోదించిన చట్టాన్ని అమలు పరచాలనికూడా ప్రభుత్వం తలపోస్తున్నది.

రేపల్లెలో కుంభవృష్టి

రేపల్లె, నవంబర్ 9—

రేపల్లెలో కొద్ది రోజుల నుంచి తెరపి లేకుండా కురుస్తున్న వర్షంవల్ల గాంధీనగర్ (నూతనంగా నిర్మించబడిన పేటలో) నాలుగడుగుల లోతున నీరు నిలిచివున్నది. నీరు పోవడానికి అధికారులు ప్రయత్నంచేస్తున్నారు. ఇక్కడ నిలిచివున్న నీరు పూర్తిగా పోవడానికి వారంరోజులైనా పట్టుతుందని అనుకుంటున్నారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 13, శనివారం

నైరుతి ఆఫ్రికా

''నన్ను మీ చేతులలో పెట్టినవారి గొంతును మీరు నిలువునా కోస్తున్నా''రని నైరుతి ఆఫ్రికా భవితవ్య సమస్య సందర్భంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విమర్శించగా, "మీ దేశంలో అంటరానివారిపట్ల మీరు అమానుషంగా ప్రవర్తించడం లేదా ?" అని సమాధానం వచ్చింది.

ఇండియా కొందరిపట్ల అమానుషంగా ప్రవర్తించడం ఒకవేళ నిజమైనా, అది దక్షిణాఫ్రికా కిరాతకత్వానికి సమర్థన కాగలదా ? రెండు తప్పులు చేరితే, ఒక ఒప్పు కాదు గదా ?

ఇండియాలో అస్పృశ్యత కలదనడం నిజమే. కాని, దానికి ఇండియా సిగ్గిలడం లేదా ? దాన్ని నిర్మూలించడానికి ఎన్ని చర్యలను గైకొనదగునో అన్నింటిని గైకొనడంలేదా?

కాగా, దక్షిణాఫ్రికా శ్వేతేతర జాతులపట్ల తన క్రౌర్యానికి, కిరాతకత్వానికి సిగ్గిలక పోగా, గర్వించడం లేదా ? అస్పృశ్యత శిక్షార్హమైన నేరం కాగలదని ఇండియాలో శాసనాలు జరుగుతున్న సమయంలోనే, దక్షిణాఫ్రికాలో ''మాలపల్లెల''నిర్మాణానికి చట్టం జరగ లేదా ? అయినప్పుడు ''మీ దేశంలోమాత్రం ?'' అని దక్షిణాఫ్రికా ప్రతినిధి ధర్మకర్తృత్వ సంఘంలో పలకడం సిగ్గుబిడియాలు లేకపోవడం వల్లనే కాదా ?

ప్రథమ ప్రపంచ మహా సంగ్రామానికి పూర్వం నైరుతి ఆఫ్రికా జర్మన్ సామ్రాజ్యంలో భాగం. ఆ యుద్ధంలో జర్మనీ పరాజయానంతరం నైరుతి ఆఫ్రికావాసుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలననే వాగ్దానంపై— వారిని క్రమగతిని స్వపరిపాలనాధికార బాధ్యతాస్వీకరణకు సంసిద్ధపరచగలననే వాగ్దానంపై—"మాండేటరీ" ప్రాంతంగా నైరృతి ఆఫ్రికాను నానాజాతి సమితినుంచి దక్షిణాఫ్రికా స్వీకరించింది.

నాటినుంచి నేటివరకు తాను చేసిన వాగ్దానాలలో ఒక్కదాన్ని కూడా దక్షిణాఫ్రికా నిలుపుకోలేదు.

నైరుతి ఆఫ్రికాలో మూడు లక్షల మంది ఆదివాసులైతే (ఆఫ్రికనులైతే) 38,000 మంది మాత్రమే తెల్లవారు.

ఈ 38,000 మంది తెల్లవారికింద మొత్తం విస్తీర్ణంలో నూటికి 58 వంతులుండగా, మిగిలిన 42 వంతులలోనే తక్కిన మూడు లక్షలమంది నల్లవారు కాలక్షేపం చేయవలసి వస్తున్నది.

మొత్తం ప్రభుత్వాదాయంలో నూటికి 90 వంతులు తెల్లవారికింద ఖర్చుపడుతుండగా, మిగిలిన పది వంతులతోనే నల్లవారు సంతృప్తి పడవలసి వస్తున్నది.

తెల్లవారికి ఏడు పెద్ద అనుపత్రులుండగా, నల్లవారికి నాలుగు చిన్నవి కలవు. తెల్లవారికి ఎన్నో విద్యాలయాలుండగా, నల్లవారికి ఆరు మాత్రమే.

ఇంత న్యాయంగా— ఇంత ధర్మంగా—గడిచిన ముప్పై సంవత్సరాలలో నైరుతి ఆఫ్రికా ఆదివాసులను పరిపాలించి, తనపై ప్రేమానురాగాలుకొద్దీ తన సరిహద్దులలో చేరిపోవాలని వారు (ఆదివాసులు) కొందరపడుతున్నారని దక్షిణాఫ్రికా లోకాన్ని నమ్మమంటున్నది.

''ధర్మ పరిపాలన చేయమని నీకు అప్పగించిన ప్రాంతాన్ని దిగమ్రింగ దగునా ?'' అని ప్రశ్నిస్తే, ''నేను దిగమ్రింగివెయ్యలేదు. రాజకీయంగా నాతో సన్నిహిత సంబంధం పెట్టుకోవలసిందిగా మాత్రమే కోరుతున్నాను'' అని అబద్ధమాడుతున్నది.

ఇది అబద్ధమని విమర్శిస్తే, "నాకు ఈ ప్రాంతాన్ని అప్పగించిన నానాజాతిసమితి ఈ నాడు లేదు. నన్ను అడగడానికి మీ రెవ్వరు ?" అని మూర్ఖిస్తున్నది.

ఈ దుష్టవైఖరిని మిత్రరాజ్య సమితి సహిస్తే, అది చేతులారా తన ప్రతిష్ఠను గంగ కలుపుకొనడమే కాగలదు. అందువల్ల ఇండియా ప్రతిపాదనలను మన్నించి, నైరుతి ఆఫ్రికాలోని ప్రస్తుత పరిస్థితులను పరిశీలించడానికి నిష్పాక్షిక విచారణ సంఘాన్ని పంపించడమేమి, దాన్ని మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వాధికారం కిందికి తీసుకురావడమేమి కనీస ధర్మాలు; తక్షణకర్తవ్యాలు.

జాతీయ గీతం

పండిట్ శుక్లా సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 11—

టాగోర్ మహాకవి రచించిన "జనగణమన" గీతాన్ని అనుసరించి పండిట్ ద్వారకాప్రసాద్ మిశ్రా కూర్చిన క్రింది గీతాన్ని ఇండియా నూతన జాతీయ గీతంగా ఆమోదించవలసిందని సి. పి. ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్ల ఒక సూచన చేశారు.

ఆగీతం ఇది:

నూతన జాతీయగీతం

"జన-గణ-మన-అధివాసిని, జయ
హే మహిమమయి భారతమాత.
"హిమకిరీటిని, వింధ్యమేఖలే,
ఉదధి-ధౌత-పద-కమలే.
"గంగా-యమునా-రేవా-కృష్ణ-
గోదావరి-జల-విమలే,
"వివిధ తదపి అవిభక్తే,
శక్తి-సంయుక్తే,
"యుగ-యుగ అభినవమాత,
"జన-గణ-క్లేశ వినాశిని-
జయ హే మహిమమయి భారతమాత.
"జయహే జయహే, జయహే-జయ-
జయ-జయ-హే ।"

ఈ గీతం తాత్పర్యం సంగ్రహంగా ఇది:

జనగణముల మనస్సులలో అధివసించిన ఓ భారతమాతా! నీవు వృద్ధికి శిరోభూషణం, మాతా! నీవు విజయోపేతవు; నీవు హిమకిరీటినివి; వింధ్యాద్రిపీఠ మేఖల. నీ పదకమలములు ఉదధిధౌతములు నీ శరీరము గంగా, యమునా, రేవా, కృష్ణా, గోదావర్యాది నదీజల పరిపూతము. వైవిధ్యములో అవిభక్తమైనదానవు నీవు. శక్తి సంయుక్తము నీ స్వరూపము. నిత్యనూతనమైనది నీ జీవితము. యుగయుగాలలో, నిత్యయౌవనమైన దానవు నీవు. ఓ భారతమాతా! సకల మానవజాతికి క్లేశవినాశకవి నీవు, వృద్ధికి శిరోభూషణమైన ఓ భారతమాతా నీకు జయము.

నీకు జయమగు గాక, ఎల్లవేళల విజయము నీదే."

ఈ గీతాన్ని జాతీయ గీతంగా ఆమోదించవలసిందని సిఫారసు చేస్తూ, తన కోరికపై శ్రీ ద్వారకాప్రసాద్ మిశ్రా టాగోర్ కవిగీతాన్ని అనుసరించి వ్రాశాడనీ, ఇందులో "జనగణమన" సంగీత మాధుర్యం, "వందేమాతరం"లోని భారతమాతృ గంభీర స్వరూపం పొందుపరుపబడి వున్నవనీ. ఈ గీతంలో సంకుచిత రాష్ట్రీయతత్వానికి స్థానంలేదనీ, ఆ పాత మధురమైన యావద్భారత మాతృభక్తి యందులో ప్రతిబింబితమైనదని శ్రీ రవిశంకర్ శుక్ల అన్నారు.

మెక్సికో ప్రెసిడెంటుకు గాంధీజీ చిత్రపటం

మెక్సికోసిటీ, నవంబర్ 10—

ఒక మెక్సికన్ ప్రపంచ యాత్రికుడు ఈ వారంలో మెక్సికో ప్రెసిడెంటుకు దస్కతులో వున్న గాంధిమహాత్ముని చిత్రపటాన్ని ఈ వారంలో బహూకరిస్తాడని తెలుస్తున్నది.

వ్యాపారరీత్యా ఇటీవలనే ప్రపంచ పర్యటనం చేసి వచ్చిన రాబర్టో గోమెజ్ త్రెస్సెరాన్ గాంధి మహాత్ముని హత్యకు ఒక నెల రోజుల ముందుగా మహాత్ముడే తన చిత్రపటాన్ని ప్రసాదించాడని, ఈ పటాన్ని మెక్సికన్ ప్రెసిడెంటుకు స్వయంగా అందజేయవలసిందని మహాత్ముడు తనను కోరాడని తెలియజేశాడు.

కెయిరోలో పెద్ద ప్రేలుడు

కెయిరో, నవంబర్ 12—

కెయిరోలో ఇంతకుమున్ను కనివిని ఎరుగనంతటి బ్రహ్మాండమైన ప్రేలుడు నేటిఉదయం ఒక వార్తా పత్రికా కార్యాలయ భవనం దగ్గర సంభవించింది. ఈ ప్రేలుడు ఫలితంగా ఏడుగురు పౌరులు మరణించారు. 34 గురు గాయపడ్డారు.

రైన మెకల్లగాని, గెలిగ్నైట్‌వల్లగాని ఈ ప్రేలుడు సంభవించివుండా లనుకుంటున్నారు

వార్తా పత్రికా కార్యాలయ భవనం కిటికీలు తలుపులు తుత్తునియలైపోయినవి. రెండు ముద్రణ యంత్రాలు పూర్తిగా ధ్వంసమైనవి.

నష్టం 2,50,000 పౌనులకు. 5,00,000 పౌనుల మధ్య వుండవచ్చు ననుకొంటున్నారు.

స్టాలిన్‌తో చర్చ

మిస్టర్ అట్లీ వైముఖ్యం

ప్రెసిడెంట్ ట్రూమన్ మాస్కో ప్రయాణానికి ప్రయత్నాలు జరగనేలేదట

లండన్, నవంబర్ 11—

శాంతిస్థాపన సమస్యలనుగురించి చర్చించే నిమిత్తమై ప్రెసిడెంట్ ట్రూమన్, జనరలిస్సిమో స్టాలిన్, తాను కలిసి ప్రత్యేక సమావేశాన్ని జరపడం తనకు సుతరామూ యిష్టంలేనట్లు బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ వెల్లడించారు.

నేడు పార్లమెంట్‌లో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ జాతీయ సమస్యలను రాయబారాలద్వారా పరిష్కరించుకోవడం అసంభవమైనపుడు మిత్రరాజ్యసమితిద్వారా వాటిని పరిష్కరించుకొనడం సముచితమని వివరిస్తూ మిస్టర్ అట్లీ ఇంకా ఇలా అన్నారు:—

"ప్రత్యేక సమాలోచనలద్వారా ఇట్టి సాధనలను నిష్ప్రయోజనం చేయడం నాకు సమ్మతికరం కాదు."

స్టాలిన్‌కు అమెరికన్ పత్రికారచయిత కేబుల్

వాషింగ్‌టన్, నవంబర్ 10—

వాషింగ్‌టన్‌లోని వార్తా పత్రికల కాలమిస్టు హ్యూస్ కాఫిన్ నేడు జనరలిస్సిమో స్టాలిన్‌కు ఒక కేబుల్ పంపాడు. అందులో ఇరువురికి అమోదకరం కాగల ఒక ప్రదేశంలో ప్రెసిడెంట్‌తో సమాలోచన జరిపి, ప్రపంచ శాంతిస్థాపనకు గల సాధనాలను చర్చించడానికి తనకిష్టమేమో తెలియజేయవలసిందని స్టాలిన్‌ను అతడు కోరాడు.

మిస్టర్ కాఫిన్ వ్యాసాలను "టైమ్స్", "హెరాల్డ్" పత్రికలు ప్రచురిస్తున్నవి. వాషింగ్‌టన్‌కు రావడానికి జనరలిస్సిమో స్టాలిన్ సమ్మతించకపోవడంచేత, ప్రెసిడెంట్ ట్రూమన్ స్వయంగా మాస్కోకు రానున్నాడని సూచిస్తూ మిస్టర్ కాఫిన్ గత సోమవారంనాడు పంపిన కేబుల్‌ను రష్యన్ పత్రికలు ప్రముఖంగా ప్రకటించినట్లు మాస్కోనుంచివస్తున్నవార్తలవల్ల తెలుస్తున్నది.

మిస్టర్ కాఫిన్ పంపిన కేబుల్ పాఠమిది:—

"అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలకు పూర్వం, ఎన్నికల అనంతరంకూడా సమస్త ప్రపంచానికి శాంతిని ప్రసాదించడమే తన ప్రభుత్వం లక్ష్యమని ప్రెసిడెంట్ ట్రూమన్ అనేకసార్లు ఉద్ఘాటించారు. ఆ ప్రకటనలదృష్ట్యా, ఉభయపక్షాలలో పాల్గొననున్న వారందరికి సమ్మతికరం కాగల ఒక ప్రదేశంలో యునైటెడ్ స్టేట్స్ ప్రెసిడెంట్‌ను కలుసుకొని ఆ లక్ష్యసాధనకు గల మార్గాలను గురించి చర్చించడానికి మీరు సమ్మతించగలరా ?"

"టైమ్స్", "హెరాల్డ్" పత్రికల సంపాదకుల అనుమతితోనే ఈ కేబుల్‌ను తాను పంపినట్లు మిస్టర్ కాఫిన్ వివరించారు.

అమెరికా డిప్యూటీ విదేశాంగశాఖామంత్రి మిస్టర్ రాబర్ట్ లొవెట్ గతరాత్రి ఒక ప్రకటన చేస్తూ ట్రూమన్ - స్టాలిన్ సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్న మాట అసత్యమని అన్నారు.

''ఔదార్యం చూపవలసింది నేనుకాదు''

పాశ్చాత్యరాజ్యాలని ఫ్రాంకో ప్రకటన

లండన్, నవంబర్ 12—

ఇటీవల స్పెయిన్‌ను దర్శించిన బ్రిటిష్ పార్లమెంట్ కార్మికపక్ష సభ్యుడు డాక్టర్ మాంట్ ఫోలిక్ నేడు లండన్‌కు తిరిగి వచ్చాడు. స్పెయిన్‌లో వున్నప్పుడు జనరల్ ఫ్రాంకోతో 90 నిమిషాలసేపు ఒక ఇంటర్వ్యూ జరిపాడు.

ఆ ఇంటర్వ్యూలో పశ్చిమ యూరోపియన్ రాజ్యాలతో స్పెయిన్ సంబంధ బాంధవ్యాలను గురించి, స్పెయిన్‌లో రాజరిక పునస్థాపనను గురించి చర్చించారు.

రాజరిక పునస్థాపనమే తన అభిమతమైనట్లు జనరల్ ఫ్రాంకో తనతో చెప్పాడనీ రాజకుటుంబానికి తనకూ మధ్య సంబంధబాంధవ్యాలు సుహృద్భావ పూర్వకంగా వున్నవనీ డాక్టర్ ఫోలిక్ రాయిటర్ విలేఖరితో అన్నాడు.

స్పెయిన్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి తన సమాధాన వైఖరిని ప్రదర్శించాలని సూచించగా, జనరల్ ఫ్రాంకో "ఔదార్యం చూపవలసింది నేను-కాదు; పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు స్పెయిన్‌తో సంబంధ బాంధవ్యాలను పరుచుకొన్నది వారేకనక వారేఔదార్యాన్ని చూపాలి" అని బదులు చెప్పాడని కూడా డాక్టర్ ఫోలిక్ అన్నాడు.

కామన్వెల్త్‌లో లేనప్పుడే ఎక్కువ స్నేహం

ఐర్లెండ్ ఆర్థికమంత్రి ప్రకటన

డబ్లిన్, నవంబర్ 11—

గత 28 సంవత్సరాలుగా కామన్వెల్త్‌లో కలిసి వున్నందుకు తన దేశానికి తగినంత లాభం కలగకపోలేదని ఐర్లెండ్ ఆర్థికమంత్రి మిస్టర్ పాట్రిక్ మెక్‌గిల్ నేడు అన్నాడు.

బ్రిటిష్‌రాజుతో తమ సంబంధం పూర్తిగా తెంచుకొనడానికి అవకాశమిచ్చే విదేశసంబంధాల చట్టాన్ని రద్దుచెయ్యడానికి ఐర్లెండు చేస్తున్న యత్నంపట్ల ఎవరూ అపోహ పడరాదని కామన్వెల్తులో వున్నప్పటికంటే స్వతంత్రంగా వున్నప్పుడే ఉభయదేశాల మైత్రి ఎక్కువగా అభివృద్ధి పొందగలదనికూడా మిస్టర్ మెక్‌గిలాన్ అన్నాడు.

సింధు మంత్రివర్గంపై ఆరోపణలు

గవర్నర్‌చే విచారణ

కరాచీ, నవంబర్ 11—

పీర్ ఇలాహీ బక్ష్ మంత్రివర్గంపై పాకిస్థాన్ వార్తాపత్రికలు చేసిన ఆరోపణలను గురించి గవర్నర్-జనరల్ మందిరంలో నేడు జరిగిన సమావేశంలో చర్చించబడినట్లు తెలుస్తున్నది

తాత్కాలిక గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, సింధు గవర్నర్ మిస్టర్ దీన్ మహమ్మద్, పాకిస్థాన్ సెక్రటరీ-జనరల్ మిస్టర్ మహమ్మద్ అలీ ప్రభృతులుకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. తుదకు ఈ విషయాన్ని గవర్నర్ నిర్ణయానికి సభవారు విడిచిపెట్టారట.

ఈ సందర్భంలో సింధు ప్రభుత్వంవారు ఈ కింది ప్రకటన చేశారు: "అనేక వర్గాలనుంచి సింధు మంత్రివర్గంపై పాకిస్థాన్ పత్రికలు కొన్ని చేసిన ఆరోపణలను గవర్నర్ గుర్తించారు. ఈ ఆరోపణలలోని సత్యాసత్యాలను గురించి గవర్నర్ విచారణ చేస్తున్నారు. ఈ విచారణ ఫలితం కాలక్రమంలో ప్రజలకు తెలియజేయబడుతుంది. ఈలోపున ప్రస్తుతం సమాలోచింపబడుతున్న అంశాన్ని గురించి ప్రజలుగాని, వార్తాపత్రికలుగాని ఏ నిర్ణయం చేసుకోకూడదనే ఈ ప్రభుత్వం విజ్ఞప్తిచేస్తున్నది."

గవర్నర్ విచారణ విషయమై సింధు ప్రధాని అభిప్రాయం

ఈ సందర్భంలో విలేఖరికి సింధు ప్రధాని ఈ క్రింది సంగతులు తెలిపినారు:

"సింధు గవర్నర్ నిష్పక్షపాతయుక్తంగా వ్యవహరించగలడనే నా దృఢవిశ్వాసం. ఈ విషయం ఆయన నిర్ణయానికి వదలిపెట్టబడినందుకు హర్షిస్తున్నాను.

"హైదరాబాద్ (సింధు)లో నవంబర్ 16 వ తేదీని సమావేశంకానున్న సింధు లీగ్ అసెంబ్లీ పార్టీ నాపట్ల విశ్వాసాన్ని ప్రకటించాలని నేను కోరడంలేదు.

"ఇతరులెవరైనా నాపై విశ్వాసరాహిత్య ప్రతిపాదనచేస్తే, లీగ్ అసెంబ్లీపార్టీ నాకు అండగా చేరి వుంటుందనే నా దృఢవిశ్వాసం."

త్వరలో ముఖ్యమైన మార్పులు

బొంబాయి, నవంబర్ 10—

సింధు మంత్రివర్గ ప్రతిష్టంభన సందర్భంలో త్వరలో ముఖ్యమైన మార్పులు జరగనున్నవని "టైమ్స్ ఆఫ్ ఇండియా" కరాచీ విలేఖరి తెలుపుతున్నాడు. సింధు ప్రధాని పీర్ ఇలాహీ బక్ష్‌ను అతని పార్టీబలం ఎంతవున్నదో వెంటనే తెలియజేయవలసిందని సింధు గవర్నర్ మిస్టర్ దీన్ మహమద్ వార్త పంపారట.

సింధు అసెంబ్లీలోని హిందూస్థానాలు

ముస్లిం శరణార్థులను నామినేట్ చేయడానికి ఆలోచన

కరాచీ, నవంబరు 10—

సింధునుంచి అసెంబ్లీ సభ్యులైన హిందువులు ఇండియాకు వలస వెళ్ళడంచేత అసెంబ్లీలో ఖాళీ అయిన 14 స్థానాలను ఇండియానుంచి సింధుకు వలసవచ్చిన ముస్లింశరణార్థుల ప్రతినిధులనునామినేట్ చేయడం ద్వారా భర్తీ చేయాలని సింధు గవర్నర్‌కు ప్రధాని సమర్పించిన మినిట్స్‌లో వివరించ బడినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం అసెంబ్లీలో ఆరుగురు హిందూ సభ్యులున్నారనీ, రాష్ట్రంలో వున్న హిందువుల జనసంఖ్యతో పోలిస్తే ఈ ప్రాతినిధ్య నిష్పత్తి చాలా ఎక్కువగా వున్నదనికూడా ఇందులో ప్రధాని వివరించినట్లుకూడా తెలుస్తున్నది.

సింధు అసెంబ్లీలో ఖాళీగావున్న 14 స్థానాలకు ముస్లిం శరణార్థులను నామినేట్‌చేసే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికి సంక్రమింపజేయడానికై అవసరమైన పక్షంలో గవర్నర్ జనరల్ ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేయాలనికూడా సింధుప్రధాని ఇందులో పేర్కొన్నాడట.

శిఖ్ఖులకు స్థానాల ప్రత్యేకింపు

శిఖ్ఖు సంఘ కార్యవర్గ తీర్మానం

పాటియాలా, నవంబర్ 11—

పాటియాలా మహారాజా అధ్యక్షతను శిఖ్ఖు సంఘం కార్యవర్గ సభ్యులు నేడు సమావేశమై శిఖ్ఖులకు సంబంధించినంతవరకు నవభారత రాజ్యాంగవిధానం ముసాయిదాను గురించి చర్చించు చున్నారు.

మతప్రాతిపదికపై నియోజకవర్గాలు ఏర్పడకూడదని సభవారు అభిప్రాయపడుతున్నారు. కాని, నూతనవిధానం అమలులోని వచ్చేవరకు సంయుక్త నియోజకవర్గాల పద్ధతి కింద మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించే ఏర్పాటు వుండాలని సూచిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు.

ఇతర రాష్ట్రాలలో శిఖ్ఖుల స్థితిగతులను గురించి సభవారు సమీక్షించి, ప్రాంతీయ వాదాలు ప్రస్తుతం శిఖ్ఖులపట్ల మతద్వేషంగా పరిణమిల్లుతున్నవి గనుక అట్టి తత్వాలను అంత మొందించవలసిందని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి సభవారు నిర్ణయించుకున్నారు.

రాజ్యాంగ పరిషత్తుకు శ్రీ ఖర్డేకర్ నామినేషన్

మిరాజ్, నవంబర్ 11—

ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తుకు శ్రీ ఎ. బి. లాఠే రాజీనామాను రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షులు ఆమోదించారు. అందువలన శ్రీ లాఠే స్థానంలో కొల్హాపూర్ సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడగు శ్రీ బి. హెచ్. ఖర్డేకర్‌ను కొల్హాపూర్ మహారాజా నామినేటు చేశారు.

ప్రపంచ ఆహార సంస్థ: ఇండియా బాధ్యతలు

ప్రత్యేక సంఘ నియామకం

న్యూఢిల్లీ, నవంబర్ 11—

మిత్రరాజ్యసమితికి చెందిన ప్రపంచ ఆహార సంస్థలో సభ్యత్వం కారణంగా తాను నిర్వహించవలసిన బాధ్యతల పరిపాలనకు ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించింది.

ఈ కమిటీ, ఇండియాను గురించి ప్రపంచ ఆహారసంస్థకు కావలసిన సమాచారాన్ని సేకరించడమే కాకుండా, ప్రపంచ ఆహారసంస్థ పంపే సమాచారాన్ని ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర, సంస్థానాల మంత్రులకు అందజేయగలదని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ కార్యదర్శి ఈ కమిటీకి అధ్యక్షుడు. దీనిలో కేంద్ర శాసనసభ తరపున అయిదుగురు అనధికారులు, భారతీయ వాణిజ్య, పారిశ్రామిక సంస్థ సమాఖ్యతరపున ఇద్దరు ప్రతినిధులు, గ్రామీణ ప్రజల తరపున ఇండియా వ్యవసాయశాఖమంత్రి నియమించగల ముగ్గురు ప్రతినిధులు, వ్యవసాయం, ఆహారం, ఆరోగ్యం, వాణిజ్యం, విదేశాంగ వ్యవహారాలు, కామన్వెల్తు రిలేషన్స్ శాఖల తరపున ఒక్కొక్క ప్రతినిధి సభ్యులుగా వుంటారు.

ఇండియన్ అగ్రికల్చరల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడుకూడా దీనిలో సభ్యుడుగా వుంటాడు.

ఈ అనధికార సభ్యులు మూడేళ్ళపాటు సభ్యులుగా వుంటారు.

ప్రపంచ ఆహారసంఘానికి ఇండియా వినతి

లండన్, నవంబర్ 11—

వాషింగ్‌టన్‌లో జరుగనున్న ప్రపంచ ఆహార సంస్థ సమావేశానికి హాజరుకానున్న ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు, బొంబాయి సివిల్ సప్లయిస్ మంత్రి శ్రీ దినకరరావు దేశాయ్ రాయిటర్ విలేఖరితో ప్రసంగిస్తూ, తమకు కొరతగా వున్న వస్తువులకు సంబంధించినంతవరకు ఇండియాకు పెద్ద కోటాలను ప్రత్యేకించవలెనని. తాము ప్రపంచ ఆహారసంస్థను కోరగలమని అన్నారు

శ్రీ దినకరరావు దేశాయ్. ఇతర ప్రతినిధివర్గమూ, అనుకున్నదానికంటె 18 గంటలు ఆలస్యంగా లండన్‌కు వచ్చారు. వీరు ప్రయాణం చేస్తున్న "ఎయిర్ ఇండియా" విమానం వాతావరణం సరిగా లేకపోవడంచేత ట్యునిస్‌లో దిగవలసివచ్చింది.

శ్రీ దేశాయ్ ఇంకా ఇలా అన్నారు:

"కొన్ని ప్రాంతాలలో వరదలవల్ల పంటలకు నష్టం వచ్చినా, ఇండియా ఆహార పరిస్థితి మరీ అంత విషమంగా లేదు."

ఈ ప్రతినిధివర్గంలో మరొక సభ్యుడు శ్రీ అనుగ్రహ నారాయణ సిన్హా ఇలా అన్నారు:

"ప్రపంచం మొత్తంమీద, ముఖ్యంగా తరుగు ప్రాంతాలలో ఆహారధాన్యాల ఉత్పత్తిని అతిశీఘ్రం చెయ్యడానికి, అందరికి సమానంగా పంపకం చెయ్యడానికి తగు సాధనాలు అన్వేషించడమే వాషింగ్‌టన్ సభ ప్రధాన కర్తవ్యం.

ఇండియాలో ఏడాదికి 50 లక్షల టన్నుల ఆహారపదార్థాల కొరత అవుతున్నది. రేషనింగ్ ఎత్తివేసేటట్టయితే ఒక కోటి టన్నులు కావలసి వుంటుంది."

అపురూపంగా దొరికే కొన్ని రకాల ఆహార పదార్థాల హెచ్చుధరలను గురించి ప్రస్తావించి, ధరలను సవరించడానికి తాను అనుకూలుడను కాదని, ఇందువల్ల రైతులలో ఆందోళన పెరగవచ్చునని శ్రీ సిన్హా అన్నారు. ఏమైనా, సరసమైన ధరలను నిర్ణయించడం అవసరమని ఆయన వాదించారు.

నిజాంలో ఇండియన్ కరెన్సీ చలామణి

ఇంపీరియల్ బ్యాంకిచే కోటి రూపాయల సహాయం

హైదరాబాదు, నవంబరు 12—

కోటిరూపాయల ఇండియన్ కరెన్సీని ఇండియన్ ఇంపీరియల్ బ్యాంకివారు నిజాం బ్యాంకికి సరఫరా చేశారని బ్యాంకి ప్రతినిధి నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు. నిజాం బ్యాంకిలో ఇండియన్ కరెన్సీ కొరతగా వుండడం వల్ల ఈ ఏర్పాటు జరిగిందట.

ఇండియన్‌యూనియన్ నుంచి సరుకులు హైదరాబాదుకు దిగుమతి కావడంతో ఇండియన్ కరెన్సీ అవసరం హెచ్చింది. కాని, సంస్థానం నుంచి యూనియన్ ప్రాంతాలకు జరుగుతున్న సరకుల దిగుమతికి తగినట్టుగా ఇండియన్ కరెన్సీ నిజాం బ్యాంకికి రాకపోవడంతో ఏర్పడిన చిక్కును పరిష్కరించడానికి తాత్కాలికంగా ఈ సహాయం జరిగిందని ఆ ప్రతినిధి వివరించాడు.

నిజాం రూపాయి విలువనుగురించి అంతిమ నిర్ణయం జరగకపోవడంతో, హైదరాబాదు సంస్థానంలోని ఇండియన్ బ్యాంకులు నిజాం కరెన్సీని తీసుకొని ఇండియా కరెన్సీని ఇవ్వకపోవడంతో నిజాం బ్యాంకి ఇండియన్ కరెన్సీకి మరింత కటకట పడవలసి వచ్చిందట.

ఆస్ట్రేలియాకు వలస వెళ్లడానికి అర్హత

నూటికి 75 వంతులు తెల్లరక్తం వుండాలట

కాన్‌బెర్రా, నవంబర్ 10—

ఆస్ట్రేలియా వలసశాఖామంత్రి నేడు ఆస్ట్రేలియన్ పార్లమెంటులో యిలా అన్నారు:

"ఆస్ట్రేలియాకు రావడానికి అనుమతించబడని అనేకమంది ఆంగ్లపౌరులకు ఆస్ట్రేలియన్ ప్రభుత్వం తిరుగు ప్రయాణాలకై ఖర్చు ఇచ్చి పంపించివేసింది.

"వలసచట్టాన్ని అనుసరించి నూటికి 75 వంతులైనా యూరపియన్ అంశగలవారిని మాత్రమే ఆస్ట్రేలియాకు రానిచ్చాము. లంకనుంచి రాదలచిన వారిలో కొందరికి పొరపాటున ప్యాస్‌పోర్టులు యివ్వడం జరిగింది."

సర్దార్ పటేల్ ఆంధ్రదేశ పర్యటన

ఆచార్య రంగాగారి ఆహ్వానానికి జవాబు

న్యూఢిల్లీ, నవంబర్ 9—

బెజవాడను, ఆంధ్రదేశంలోని ఇతర ప్రదేశాలను దర్శించవలసిందని ఆచార్య రంగాగారు ఆహ్వానించగా, అందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఇండియా ఉపప్రధాని) ఇలా జవాబిచ్చారు:

"చెన్నరాష్ట్రానిలోని వివిధ ప్రాంతాలను దర్శించాలని నేనే ఎంతో ఉబలాటంతో వున్నాను. గత మార్చి నెలలో నేను జబ్బుపడ్డాను మార్చి కడపటి వారంలో చెన్నరాష్ట్రంలో పర్యటన చేయాలని జబ్బు పడకముందే నేను మొదట నిర్ణయించుకున్నాను. గాని, దురదృష్టవశాత్తు ఈ వ్యాధిమూలంగా ఆ వాంఛ సఫలంకాలేదు. నాకు స్వస్థత చేకూరగానే ప్రప్రథమం బెజవాడను, చెన్నపురిని దర్శిస్తానని పూచీ పడగలను."

ఆంధ్రులకు సర్దార్ పటేల్ కృతజ్ఞత

న్యూఢిల్లీ, నవంబర్ 9—

ఆచార్య ఎన్. జి. రంగాగారు (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) పంపిన అభినందన సందేశానికి ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ కృతజ్ఞత తెలియజేస్తూ, ఇలా జవాబిచ్చారు:

"నన్నుగురించి మీరు ఉదహరించిన ప్రేమాదర వాక్యాలు నా కత్యంతానందం కలిగించినవి. నా కృతజ్ఞతను ఆంధ్రులకు తెలియజేయవలసిందని కోరుతున్నాను."

మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలు

మద్రాసు ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు, నవంబర్ 11—

20 లక్షల రూపాయలకు మించి వ్యయంకాని మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలన్నింటిని సత్వరమే అమలుపరచడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ విధంగా దాదాపు ఐదుకోట్ల రూపాయలను వ్యయంచేసి, 286 మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలను అమలుపరచడం జరుగగలదని, తాము అధికారారోహణ తర్వాత కృషికి తలపెట్టిన పంచ వర్ష ప్రణాళికలో కొంత ప్రాధాన్యం కూడా సంతరించగలదని తెలుస్తున్నది.

పంబన్‌వద్ద కాలువ నిర్మాణం వాయిదా

150 లక్షల రూపాయలు వ్యయంచేసి, పంబన్ సమీపంలో రామేశ్వరంగుండా పెద్దకాలువ త్రవ్వడానికి ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళిక ఇండియా ప్రభుత్వం సూచనపై విరమించుకోబడింది. ఇన్‌ఫ్లేషన్ ప్రమాద నివారణ దృష్ట్యా ఈ కార్యక్రమాన్ని తదనంతరం తలపెట్టవలసిందని కేంద్ర ప్రభుత్వం సూచించినదట.

అడిసన్ కంపెనీలో సమ్మె

మద్రాసు, నవంబర్ 12—

అడిసన్ కంపెనీ వార్కోట్స్ కంపెనీ, అడిసన్ అసోసియేటెడ్ ప్రింటర్స్ కార్మికులు, దాదాపు 625 మంది మూడు నెలల జీతం బోనస్‌గా యివ్వవలసిందని, వోటర్ల నమోదు సందర్భంలో లోగడ సెలవు యివ్వబడిన రెండురోజులకు జీతాలు యివ్వవలసిందని కోరుతూ నిన్న మధ్యాహ్నంనుండి పని చేయకుండా సమ్మెచేశారు.

ఆ కంపెనీల యజమానులు లాకౌట్ ప్రకటించారు.

సమ్మెదారులు ఊరేగింపు చేసినసందర్భ పోలీసులు మొత్తం 64 మందిని అరెస్టు చేశారు.

కార్మికులు ముందుగా నోటీసు యివ్వని కారణంచేత ఈ సమ్మె చట్టవిరుద్ధమైనదిగా ప్రభుత్వం ప్రకటించగలదని లేబర్ కమీషనర్ శ్రీ సి. జి. రెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు.

క్రౌన్ ప్రాసిక్యూటర్

మద్రాస్, నవంబర్

మద్రాస్ ప్రభుత్వం క్రౌన్ ప్రాసిక్యూటర్‌గా శ్రీ ఎన్. గోవిందస్వామినాథన్ (బారిష్టర్) నియమించబడినారు. ప్రస్తుతం శ్రీ వి. ఎల్. ఎతిరాజ్ (పబ్లిక్ ప్రాసిక్యూటర్) ఈ పదవిని కూడా నిర్వహిస్తున్నారు.

క్రౌన్ ప్రాసిక్యూటర్ పదవినుంచి హైకోర్టు జడ్జీగా శ్రీ పి. గోవిందమీనన్ నియమించబడిన కారణంగా ఈ పదవికి ఖాళీ ఏర్పడిన సంగతి పాఠకులకు విదితమే.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

మద్రాసు, నవంబర్ 11

గడచిన అక్టోబర్‌లో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలలో ఉత్తీర్ణులు కాని అభ్యర్థులు 1949 మార్చినెలలో జరిగే పరీక్షలకు హాజరు కావచ్చునని ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. జనవరి 31 వ తేదీలోగా వీరు అప్లికేషన్ పంపుకోవచ్చు.

ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో కొన్ని చిక్కులు ఏర్పడగలవనే కారణంచేత అక్టోబర్ పరీక్షలకు కూర్చున్న అభ్యర్థులు మార్చి పరీక్షలకు హాజరుకారాదని ప్రభుత్వం ఇదివరలో ఒక ప్రకటన చేసినసంగతి పాఠకులకు విదితమే.

మద్రాస్, నవంబర్ 12—

మద్రాస్ ఆంధ్రమహిళా సభ (ఆంధ్రరాష్ట్ర మహిళాసభ మద్రాస్‌శాఖ) ప్రథమ వార్షికోత్సవం మైలాపూర్‌లోని ఆంధ్రమహిళాసభా భవనంలో నవంబర్ 14 వ తేదీ (ఆదివారం) సాయంకాలం 3.30 గంటలకు జరుగుతుంది.

నైరుతి ఆఫ్రికా భవితవ్యం

మలాన్ ప్రభుత్వం ధర్మపన్నాలను సరకుగొనక, ధర్మకర్తృత్వాధికారాన్ని స్థాపించి తీరాలని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తీర్మానం

పారిస్, నవంబర్ 12—

నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వం క్రింద వుంచాలని ఇండియా తరఫున శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో ప్రతిపాదించగలదని తెలుస్తున్నది.

ఈ సంగతిని వివరిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది:

"నిన్న ఈ ఉపన్యాసంలో సూచించబడిన విషయాలన్నీ ఈ తీర్మానంలో పొందుపరచబడి వున్నవి."

ఈ తీర్మానాన్ని బట్టిచూస్తే, దక్షిణాఫ్రికా, అనవసర విలంబన లేకుండా, వెంటనే ధర్మకర్తృత్వవు ఒడంబడికను అందచేయాలని ఆమె కోరగలదని తెలుస్తున్నది.

నైరుతి ఆఫ్రికా ప్రజలు, యూనియన్ ప్రభుత్వం వాదిస్తున్నట్లు, ధర్మకర్తృత్వాధికారానికి వ్యతిరేకంగా దక్షిణాఫ్రికాలో చేరిపోవటానికి ఇష్టపడుతున్నారేమో తెలుసుకోవడానికి ఒక నిష్పాక్షిక విచారణసంఘాన్ని వెంటనే నియమించవలసిందనికూడా ఆమె కోరవచ్చునని భావింబట్టి తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి సభాభవనంనుంచి తనగదికి బయలుదేరే సమయంలో, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ ఎరిక్ లో, తన్నుగురించి చేసిన విమర్శకు, కొంచెం కష్టం కలిగినట్లు కనబడ్డది.

వేరే ఇతరవనులు చూసుకోవలసి రావడం చేత, శ్రీమతి విజయలక్ష్మి పండిట్, సభకు ఇరవై నిమిషాలు ఆలస్యంగా వచ్చింది. అందువల్ల, నైరుతి ఆఫ్రికాలో, దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న విధానాలను, తీవ్రంగా విమర్శిస్తూ నిన్న తాను చేసిన ప్రసంగానికి జవాబుగా, దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ లో ప్రారంభంలో వినిపించిన విమర్శ ఆమె వినడానికి వీలుపడలేదు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్, దక్షిణాఫ్రికా ప్రతినిధి వర్గనాయకుడు, తననుగురించి చేస్తున్న విమర్శలను వినడానికి నిన్న రకరకా కమిటీ హాలులోకివచ్చి కూర్చున్నది. మిస్టర్ లో ప్రసంగిస్తూ "ఆమెను అన్యాకారాలి, అన్యాకారాలు ...... అని తను అభిమానవు ...... ఆమె నన్నగా విమర్శించకూడదు. ఆమె అవగణించడం ...... ఇది సమర్థనీయం....." అని ఇంకా ఏమేమో అంటూ వుండగా సభకు అధ్యక్షత వహించిన ఇరాన్ ప్రతినిధి మిస్టర్ ఎంటిజాం "ఆర్డర్; ఆర్డర్" అని ఫ్రెంచి భాషలో మిస్టర్ లోను హెచ్చరించారు. విషయానికి సంబంధించినమాత్రమే మాట్లాడవలసిందని మందలించారు.

మిస్టర్ లో మాట్లాడడం ముగించేసిన తరువాత శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అప్పుడేమీ జవాబు చెప్పలేదు కాని, తరువాత రాయిటర్ విలేకరితో మాట్లాడుతూ, దక్షిణాఫ్రికా ప్రతినిధి చేసిన ప్రసంగానికి సమాధానం చెప్పే ప్రశ్నే లేదని, తనవంటి వాళ్ళు సమాధానంచెప్పడం అసాధ్యమని అన్నది.

నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంక్రింద వుంచడానికి నిరాకరించినందుకు, పాకిస్తాన్, ఉరుగ్వే, ఫిలిప్పయినులు, బ్రెజిల్ దేశాల ప్రతినిధులు గతరాత్రి దక్షిణాఫ్రికాను తీవ్రంగా విమర్శించారు. పాకిస్తాన్ ప్రతినిధి, కూడా ఇండియా ప్రతినిధివర్గం విమర్శించి నట్లుగా దక్షిణాఫ్రికా వర్యంను అతి తీవ్రంగా విమర్శిస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వాదాన్ని బలపరిచారు.

"వీటిని బట్టి నైరుతి ఆఫ్రికా అభివృద్ధికిగాని, దాని ప్రజల ఉన్నతికిగాని గత 20 సంవత్సరాలలోను అవంతకూడా కృషి జరగలేదని స్పష్టపడుతున్నది.

"అక్కడ యూరోపియన్ జాతులకు చెందిన బ్రిటిష్ పౌరులకు మాత్రమే వోటింగు అధికారం వున్నది. స్థానిక ఆదివాసులకు ఉద్యోగాలివ్వరు; దేశ పరిపాలనలో వారికి ప్రాతినిధ్యంలేదు.

"మొత్తం పంట భూములలో నూటికి 58 పాళ్లు యూరోపియన్ల ఆధీనంలో వున్నవి; ఆదివాసులకు నూటికి 42 పాళ్ళ భూములు మాత్రమే గలవు.

"ఈ విధంగానే, అప్పటి ఆదివాసులకు వైద్యవిద్యాసౌకర్యాలు మిక్కిలిఅసంతృప్తికరంగా వున్నవి. దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం క్రింద ఇన్ని విధములైన కడగండ్లను అనుభవిస్తున్న తెలివిగల నైరుతి ఆఫ్రికా ప్రజలు తాము ఇంకా దక్షిణాఫ్రికాతోనే కలిసి వుంటామని మనస్ఫూర్తిగా కోరుతున్నారంటే నాకు చాలా ఆశ్చర్యంగా వున్నది.

"ఇందుచేతనే, మిత్రరాజ్య సమితివంటి ఒక నిష్పాక్షికమైన సంస్థ ఆధ్వర్యం క్రింద ఒక విచారణ సంఘాన్ని అక్కడకు పంపి, నైరుతి ఆఫ్రికా ప్రజల మనోభీష్టాన్ని తెలుసుకోవలసిన అగత్యం ఎంతైనావున్నదని తెలుపుతున్నాను.

"ఇంక, దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ లో మునుపు చదివి వినిపించిన ఫీల్డ్ మార్షల్ స్మట్స్ ప్రకటనలో ఆయన నైరుతి ఆఫ్రికా ఆర్థికంగా, భౌగోళికంగా, యుద్ధతంత్రరీత్యా కూడా దక్షిణాఫ్రికా యూనియన్ లో భాగంగా వుండవలసి వున్నదని ఉద్ఘాటిస్తున్నారు. ఈ సందర్భంలో నా అభిప్రాయం ఇది: నైరుతి ఆఫ్రికా, దక్షిణాఫ్రికా యూనియన్ లో భాగంగా కలిసివుండాలంటే ఆ రెండు దేశాల ప్రభుత్వాలు అప్పటి ఆదివాసుల చేతులలోనైనా వుండాలి. లేదా వారికి ప్రభుత్వంలో తగు ప్రాతినిధ్యమైనా వుండాలి.

"అలాగాక, నైరుతి ఆఫ్రికాకుకూడా సమప్రాతినిధ్యం ఒక్క యూరోపియన్ల చేతులలోనే వున్న దక్షిణాఫ్రికా యూనియన్ కుగల ప్రభుత్వం వంటి ప్రభుత్వమే కడకు సిద్ధించినట్లయితే ఆర్థిక, భౌగోళిక, యుద్ధతంత్ర సంబంధమైన సామ్యం ప్రాముఖ్యం నశిస్తుంది.

"ఇంతకు, నైరుతి ఆఫ్రికా దక్షిణాఫ్రికాలో భాగంగా కలిసి వుండాలా, లేక ప్రత్యేకంగా స్వతంత్రదేశంగా వుండాలా అనే సమస్యను నైరుతి ఆఫ్రికా ప్రజలే నిర్ణయించుకోవలసి వున్నది."

దక్షిణాఫ్రికా మంత్రి వితండవాదం

పారిస్, నవంబర్ 11—

దక్షిణాఫ్రికా ఆర్థిక మంత్రిమిస్టర్ ఎరిక్ లో నైరుతి ఆఫ్రికాను తనలో విలీనం చేసుకోవడానికి దక్షిణాఫ్రికా చేస్తున్న ప్రయత్నాలను గురించి నిన్న ఇండియా ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చేసిన విమర్శలకు నేటి రాత్రి సమాధానమిచ్చారు.

దక్షిణాఫ్రికా ఈ సందర్భంలో చేస్తున్న ప్రయత్నాలు అది మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిశ్చయాన్ని లక్ష్యపెట్టకుండా ధిక్కరిస్తున్నదనడానికి ప్రబల తార్కాణములని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న స్పష్టంచేసింది.

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో నేటిరాత్రి నైరుతి ఆఫ్రికా సమస్యపై చర్చ తిరిగి ప్రారంభంకాగా మిస్టర్ లో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పెనుకటి మిత్రరాజ్యసమితి సమావేశంలో చేసినట్టే ప్రస్తుత సమావేశంలో జరుగుతున్న నైరుతి ఆఫ్రికాపై చర్చను దక్షిణాఫ్రికాపట్ల ఇండియాకుగల కార్పణ్యాన్ని వెడలగక్కడానికి వినియోగించుకొన్నది.

"దక్షిణాఫ్రికా వ్యవహారాలనుగురించి గత మూడు సంవత్సరాలుగా ఇండియా చేస్తున్న విమర్శలతో ప్రతినిధులలో చాలామందికి ఈపాటికే విసుగెత్తిపోయివుంటుంది.

"ఇది ఇండియాకు పరిపాటి అయిపోయింది. ఏదో ఉన్నతాశయాలను గురించి చర్చించి, నిర్ణయించవలసిన మానవ స్వత్వాల సంఘసమావేశంలో కూడా ఆ చర్చను అవకాశంగా తీసుకొని ఇండియా ఈ విధంగానే సందర్భంలేకుండా దక్షిణాఫ్రికాను విమర్శించడానికి పూనుకొన్నది; దక్షిణాఫ్రికాలోని నాన్-యూరోపియన్ జాతులవారిని అప్పటి ప్రభుత్వం అమానుషమైన పరిస్థితులకు గురిచేస్తున్నదని నిరూపించడానికి ప్రయత్నించింది.

"ఇండియా ప్రతినిధివర్గం చేసిన తీవ్ర ప్రయత్నం ఫలితంగా మిత్రరాజ్య సమితిలో ఉపన్యసించే అపూర్వావకాశం కలిగిన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సయితం గతవారం తన ఉపన్యాసంలో ఎజెండాలోవున్న దక్షిణాఫ్రికాపై ఇండియా ఫిర్యాదుకు సంబంధించి అన్యాపదేశంగా కొన్ని విసురులు విసరడానికి సందేహించలేదు.

"ఆయన మిత్రరాజ్యసమితిలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించడంలేనందున ఆ విధంగా ఎటువంటి అంశాల ప్రసక్తిని తేవడం కేవలం అక్రమమని నాయభిప్రాయము.

"నిన్నటి సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గం తిరిగి ఆ రంగాన్నే ప్రయోగించింది. ఇండియా ప్రతినిధివర్గం దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని ఈ విధంగా విమర్శించడానికి గల మూలకారణం మనకు బాగా తెలిసినందున వివరించి ఈ విమర్శలను నేను సమాధానమియ్యవలసినవసరంలేదు.

ఇండియా వాదానికి హృదయపూర్వకంగా పాకిస్తాన్ సమర్థన

పారిస్, నవంబర్ 11—

నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వం క్రింద వుంచడానికి దక్షిణాఫ్రికా నిరాకరిస్తున్నందుకు, దాని మొండి వైఖరిని నిన్న రాత్రి పాకిస్తాన్ కూడా ఇండియావలెనే తీవ్రంగా ఖండించింది.

పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ ముదబ్బీర్ హుస్సేన్ చౌద్రీ నిన్నరాత్రి మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘసమావేశంలో నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వానికి అప్పగించమని మిత్రరాజ్యసమితి పదేపదే చేస్తున్న సిఫారసులను ఈ విధంగా ధిక్కరించడానికి దక్షిణాఫ్రికా యూనియన్ కు ఎంతమాత్రం అధికారం లేదని ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ ప్రతినిధి ఇంకా యిలా అన్నారు:

"మాండేటరీ పరిపాలనక్రిందవున్న భూభాగాలపై ఆధ్వర్యంవహించే బాధ్యతను మిత్రరాజ్య సమితి వదలుకోజాలదని మా ప్రతినిధివర్గం సుదృఢాభిప్రాయంతో వున్నది.

"నైరుతి ఆఫ్రికా ప్రజల శ్రేయోభివృద్ధికై దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన మాండేటరీ అధికారానికి సంబంధించిన విధులను సక్రమంగానే నిర్వర్తిస్తున్నదని అంటున్నారు. నైరుతి ఆఫ్రికా ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు దక్షిణాఫ్రికా యూనియన్ తో కలిసివుండాలనే తమ నిశ్చయాన్ని ప్రకటించారనికూడా మనకు తెలుపుతున్నారు.

"కాగా, ఈ సందర్భంలో నైరుతి ఆఫ్రికా ప్రజల శ్రేయోభివృద్ధికై జరిగిన కృషి ఎట్టిది? గత 20 సంవత్సరాలలోను ఆ ప్రాంతంలోని ప్రజలు పొందిన అభివృద్ధి ఏమిటి? అని మనం ప్రశ్నించవలసి వుంటుంది. ధర్మకర్తృత్వాధికారసంఘ నివేదికను ఒకసారి పరిశీలించినట్లయితే ఈ ప్రశ్నలకు మనకు సమాధానాలు దొరకగలవు.

"ప్రపంచ ప్రఖ్యాతి పొందిన నిడుమీయింది ఇండియా ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నివేదికలో ఈ సమస్యకు సంబంధించిన కొన్ని విషయాలను ఇంతకు ముందుగానే పేర్కొన్నది.

గ్రీక్ ప్రభుత్వం రాజీనామా?

రాజుతో ప్రధాని సోఫోలిస్ సమావేశం

ఏథెన్స్, నవంబర్ 11—

గ్రీక్ రాజు పాల్ ప్రధాని డెమొక్రాట్ సోఫోలిస్ కు తన్ను రేపు ఉదయం కలుసుకోవలసినదిగా ప్రధాని డెమొక్రాట్ సోఫోలిస్ కబురుచేసినట్లు నేటిరాత్రి అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ప్రధాని పాల్ రాజుకు తన రాజీనామాను అందజేయవచ్చునని ఒక విశ్వసనీయవర్గం నేటి ఉదయం సూచించింది.

గ్రీక్ పార్లమెంట్ సమావేశం నిన్న ఒక పక్షంరోజులకు వాయిదావేయబడినది. ప్రధాని సోఫోలిస్ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గ్రీక్ ప్రతినిధివర్గనాయకుడుగా పాల్గొంటున్న విదేశాంగమంత్రి సాల్డరిస్ కు వెంటనే తిరిగి రావలసినదిగా వర్తమానం పంపారు.

మితవాదపక్షనాయకుడు సోఫోక్లిస్ వెనిజిలోస్, సోషల్ డెమోక్రాట్ నాయకుడు జార్జి పాపండ్రూ ప్రభుత్వంపట్ల తమ విశ్వాసాన్ని ఉపసంహరించుకోవడానికి నిశ్చయించారని కూడా తెలియజేశారు.

గడచిన వారంలో స్పెషల్ పోలీసులు చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాట్ జిల్లాలలోని పెక్కు గ్రామాలలో సోదాలు జరిపి చెన్నపురిలో దొంగిలించబడిన 21 సైకిళ్ళను పట్టుకొన్నారు.

"అయితే ఒక్క విషయం మాత్రం చెప్పదల్చుకొన్నాను: ప్రపంచంలో మరే దేశంలోను లేనంతటి నికృష్టమైన అస్పృశ్యత అనే ఘోర సాంఘిక దురాచారం అమలులోవున్న ఇండియా నుంచివచ్చిన ప్రతినిధులకు దక్షిణాఫ్రికాలో జాతి వివక్షా విధానం అమలులో వున్నదని ఆరోపించడానికి ఎంతమాత్రం అర్హతలేదు.

"అస్పృశ్యతను నిర్మూలించడానికి కృషిచేస్తున్నామని ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం పాడు చెప్పవచ్చు. అయితే ఈ కృషి ఎంతవరకు ఫలించిందో ఒక్కసారి పరిశీలిస్తే మనకు నిజపరిస్థితి బోధపడకపోదు.

"హైదరాబాద్ లో ఇండియా ప్రభుత్వం ప్రయోగించిన దారుణ ప్రభుత్వ ప్రపంచ ప్రజలచెవులలో ఇంకా గింగురుమంటున్నది. కాశ్మీర్ లోను, పంజాబ్ లోను, కడకు ఢిల్లీలోను జరిగిన సోదర ఆసియా జాతిప్రజల (ముస్లిముల) దారుణ హత్యాకాండలను నాగరక ప్రపంచం ఇంకా విస్మరించలేదు. అట్టి ఇండియా ప్రభుత్వ ప్రతినిధులా "నిర్దాక్షిణ్యంగా, అమానుషంగా" జాతి వివక్షా విధానాన్ని అమలు జరుపుతున్నదని దక్షిణాఫ్రికాపై ఆరోపణలను చేయడం?"

దక్షిణాఫ్రికా ఔదార్యం!

దక్షిణాఫ్రికా ప్రభుత్వం నైరుతి ఆఫ్రికాలో నెరపుతున్న పరిపాలనా విధానాన్నిగురించి వివరిస్తూ మిస్టర్ లో దక్షిణాఫ్రికా నైరుతి ఆఫ్రికా అభివృద్ధికై తోడ్పడే ఉద్దేశంతో, ఔదార్యంతో తనకుతానై అక్కడ పరిపాలనను నెరపుతున్నదని తెలియజేశారు.

మిస్టర్ లో ఇంకా యిలా అన్నారు:

"నైరుతి ఆఫ్రికా దక్షిణాఫ్రికాలో ఇతోధిక సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కలిగివుండాలని మేము కోరుతున్నామంటే నైరుతి ఆఫ్రికాను మా యూనియన్ లో కలిపివేసుకోవడానికి యత్నిస్తున్నామని తాత్పర్యంకాదు.

"ఈ సందర్భంలో ఇండియా ప్రతినిధి దక్షిణాఫ్రికా వాగ్దానాన్ని విలుప్తకోవడంలేదని ఆరోపిస్తూ దానికి తార్కాణంగా జనరల్ స్మట్స్ వెనక ఒక హామీ యిచ్చాడని పేర్కొన్నది. జనరల్ స్మట్స్ "దక్షిణాఫ్రికా ఇకముందు ఇతర ప్రాంతాలను తనలో విలీనం చేసుకోబో"దని వాగ్దానం చేశారట.

"దక్షిణాఫ్రికా యూనియన్ కు అప్రతిష్ఠ పాలు చేసే నిమిత్తం ఇట్టి ఆరోపణలను చేయడం ఇండియాకు పరిపాటి."

"గత సంవత్సరం మా దక్షిణాఫ్రికా ప్రతినిధి చెప్పినట్లు మాండేట్ షరతుల ప్రకారం నైరుతి ఆఫ్రికాకు దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో ప్రాతినిధ్యం యివ్వడానికి వీలున్నది. ఈ విధంగా ప్రాతినిధ్య మివ్వడంవల్ల నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాను తనలో భాగంగా కలుపుకోదల్చుకున్నదని అర్థంకాదు."

"ప్రస్తుతం నావద్ద స్మట్స్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఒక బిల్లు ప్రతి వున్నది. ఈ బిల్లు ఆగ్నేయ ఆఫ్రికాకు దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో ప్రాతినిధ్యాన్ని కల్పించే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిపాదించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా నైరుతిఆఫ్రికాతో ఇంతకంటే ఎక్కువ సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కలిగివుండడానికి కృషి చేస్తున్నది.

"కాగా, ఆదిలో దక్షిణాఫ్రికాకు యివ్వబడిన మాండేట్ నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో ఒక భాగంగా పరిగణించి పరిపాలించడానికి సర్వాధికారాలను ప్రసాదించింది.

"దక్షిణాఫ్రికా పద్ధత్యాన్ని ఈ విధమైన విమర్శలు బయలుదేరడానికి వారికి నైరుతి ఆఫ్రికాలోని వాస్తవ పరిస్థితులు తెలియకపోవడమే కారణం.

"అనాగరకులైన అప్పటి ఆదివాసులకు వారి సంస్కృతి సంప్రదాయాలకు విజాతీయమైన ఆధునికరాజ్యాంగ విధానాలతో కూడా రాజ్యాధికారాన్ని ఒక్కసారిగా అప్పగించడం మంచిది కాదన్న సంగతి వీరు గుర్తించడంలేదు.

"ఇది జరిగేపని కాదు."

"దక్షిణాఫ్రికాలో వెనుక అధికారంలో వున్న స్మట్స్ ప్రభుత్వం నైరుతి ఆఫ్రికా పరిపాలన విషయంలో ఎట్టి పొరపాట్లను చేయలేదని నా విశ్వాసం.

"ప్రస్తుతం ధర్మకర్తృత్వాధికారసంఘం ఎదుట వున్న నివేదిక అప్రభుత్వంకాలంలో తయారైనదే.

"అయితే, ధర్మకర్తృత్వాధికార సంఘం ఈ సందర్భంలో అనుమానాలకు తావియడం శోచనీయం."

మలయా విప్లవం

పూర్తిగా విఫలమై పోయినట్లే

ప్రభువులసభలో లిస్టోవెల్ ప్రకటన

లండన్, నవంబర్ 10—

మలయాలో ప్రభుత్వాన్ని కూలద్రోసి, అధికారాన్ని చేజిక్కించుకోవలెనన్న "కమ్యూనిస్టు బందిపోట్ల" లక్ష్యం పూర్తిగా విఫలమైపోయిందని అయిదు నెలలపాటు అక్కడ పోరాటం సాగిన పిదప నేడు నిశ్చయంగా చెప్పడం సాహసం కానేరదని బ్రిటిష్ వలస శాఖామంత్రి లార్డ్ లిస్టోవెల్ నేడు ప్రభువుల సభలో అన్నారు.

మలయా ప్రజలలో అధిక సంఖ్యాకులను కమ్యూనిస్టులు తమ పక్షానికి త్రిప్పుకొనలేకపోయారు మలయా జనాభా 60,00,000 మంది లను, కమ్యూనిస్టు విప్లవకారుల సంఖ్య 3,000 కు, 5000 కు మధ్య వుండవచ్చునని చెప్పి, లార్డ్ లిస్టోవెల్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"మలయాలో విప్లవకారులు పూర్తిగా విశ్వేషమై పోయేవరకు సైనికచర్యలు కొనసాగగలవు."

ఇక అక్కడి రాజ్యాంగ విషయక పరిణామాలు ఇష్టమైతే, సింగపూర్ మలయా ఫెడరేషన్ లో చేరవచ్చు-బ్రిటిష్ ప్రభుత్వం ఏలాటి ఆక్షేపణను చెప్పబోదు.

"అయితే ముందు అక్కడ శాంతిభద్రతలు నెలకొనితీరాలి."

కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు-వైకౌంట్ స్వింటన్ 1945 లోనే కమ్యూనిస్టుల కుట్రలను గ్రహించి, వారిని దేశంనుంచి బయట కు పంపివేసివుండవలసింది దన్నారు.

24 గంటలపాటు ముట్టడులు

సింగపూర్, నవంబర్ 10—

గత 24 గంటలలోను మలయాలో కమ్యూనిస్టు విప్లవకారులపై జరిగిన ముట్టడులలో 17 మంది విప్లవకారులు, నలుగురు పోలీసులు మరణించారని, జోహార్ లోని మువార్ జిల్లాలో జరిగిన దర్యాలలో 12 గురు విప్లవకారులు నిహతులైనారని నేడు కౌలాలంపూర్ నుంచి ప్రకటించబడింది.

మాక్డొనాల్డ్ పునరాగమనం

కలకత్తా, నవంబర్ 10—

కామన్ వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళిన ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్ మిస్టర్ మాల్కొం మాక్డొనాల్డ్ నేడు సింగపూర్ వెడుతూ కలకత్తా వెళ్ళారు.

తిరిగి హిట్లర్ అనుచరులకేనా పరిశ్రమల అప్పగింత?

బ్రిటన్, అమెరికాలకు ఫ్రాన్సు ఆక్షేపణ

పారిస్, నవంబర్ 11—

ఫ్రెంచి రిపబ్లిక్ ప్రెసిడెంట్ విన్సెంట్ ఆరియోల్, ప్రముఖ రాజనీతివేత్త ఎడువార్డ్ హెరియట్ నేడు జరిగిన ప్రథమ ప్రపంచ మహాసంగ్రామ సంధి దినోత్సవం సందర్భాన కాంపిన్ ఫారెస్ట్ లో ప్రసంగిస్తూ జర్మనీలోని ఉక్కు, ఇనుము, బొగ్గు పరిశ్రమలను తిరిగి జర్మనులకు అప్పగింత పెట్టడానికి బ్రిటన్, అమెరికాలు చేస్తున్న యత్నాలను నిరసించారు.

"ఆ పరిశ్రమలను హిట్లర్ అనుయాయులకుగాని, ప్రపంచశాంతికి తిరిగి మహోద్రవం సంభవింపజేయగల శక్తిగల జర్మనులకుగాని అప్పగింత పెట్టడం క్షమించరాని అపరాధమే కాగల"దని ప్రెసిడెంట్ విన్సెంట్ ఆరియోల్ అన్నారు.

మాజీ ప్రధాని హెరియట్ లాయన్స్ లో జరిగిన వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

1918 లో ప్రథమ ప్రపంచ సంగ్రామానికి విమ్మట తాము చేసిన తప్పులను ప్రజలు మరిచిపోయి, ఏదో విశ్రాంతిలో చిక్కుకొన్నట్లు కవిపిస్తున్నది. నేను విదేశాలలోని మన మిత్రులను గురించే ఈమాట అంటున్నాను."

ఫ్రాన్సు ఆక్షేపణను పారిస్ లోని బ్రిటిష్, అమెరికన్ రాయబారులకు ఫ్రెంచి విదేశాంగమంత్రి మ్యుస్యూర్ రాబర్ట్ షూమన్ అందజేశారు.

ఆరురాజ్యాలసభలోకూడా ఆక్షేపణ

లండన్, నవంబర్ 12—

రూర్ భావినిగురించి చర్చించడంకోసం నిన్న ఇక్కడ ప్రారంభమైన ఆరురాజ్యాల సమావేశంలో కూడా రూర్ పరిశ్రమలను తిరిగి జర్మనులకు అప్పగింత పెట్టడానికి బ్రిటన్, అమెరికాలు చేస్తున్న ప్రయత్నాలపట్ల ఫ్రాన్సు మరొక ఆక్షేపణ నందజేసింది.

రూర్ పరిశ్రమలను అంతర్జాతీయంగా కంట్రోల్ చెయ్యాలన్నవాదం పట్లనే తన సుముఖత్వాన్ని వెలిబుచ్చింది.

ఆ తర్వాత కార్యానుసరణ విధానంపై చర్చ జరిగింది.

బ్రిటన్, అమెరికాల నిర్ణయం

ఫ్రాంక్ ఫర్ట్, నవంబర్ 10—

పశ్చిమ జర్మనీలోని ఉక్కు, బొగ్గు మొదలైన కీలక పరిశ్రమలను తిరిగి జర్మనులకే ఇచ్చివేసి నడిపించడానికి నిర్ణయించుకొన్నామనీ, మిలిటరీ గవర్నర్లు పరిమితంగా కొన్ని అధికారాలు మాత్రమే అట్టిపెట్టుకొంటారనీ ఇక్కడి ఆంగ్లో-అమెరికన్ ఉండలాల అధికారులు అన్నారు.

జర్మన్ ట్రస్ట్ బోర్డుల ఏర్పాటు జరిగినంతనే ఈమార్పు జరుగగలదనీ, ఇదివరకు నాజీలతో సంబంధం కలవారు మినహాయించబడగలరనీ వీరు అన్నారు.

ఉత్తర కొరియా రిపబ్లిక్ కు హంగరీ ఆమోదం

బుడాపెస్ట్, నవంబర్ 12—

ఉత్తర కొరియా రిపబ్లిక్ ను గుర్తించడానికి తాము నిశ్చయించుకున్నామని హంగరీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇండొనీసియా: త్వరలోనే తిరిగి రాయబారాలు

ప్రజా మంత్రులతో కూడిన ఫెడరల్ ప్రభుత్వ సంస్థాపన జరగవచ్చునని అభిజ్ఞవర్గాలలో ఊహలు

బటేవియా, నవంబర్ 11—

ఇండొనీసియన్ వివాద సమస్యా పరిష్కారానికై డచ్, రిపబ్లికన్ నాయకులు తిరిగి సంభాషణలు జరపడానికి ఉభయులు అంగీకరించారని నేడు జోగ్జకార్తా రేడియో బ్రాడ్కాస్టు చేసింది. మిత్రరాజ్యసమితి త్రైరాజ్య మధ్యవర్తిత్వసంఘంలోని అమెరికన్ ప్రతినిధి ఈ మధ్య ఉభయపక్షాలకు అందజేసిన ప్రతిపాదనల ప్రాతిపదికమీదనే ఈ సంభాషణలు జరగగలవని ఇండొనీసియన్ సమాచారశాఖామంత్రి ప్రకటించాడని జోగ్జకార్తా రేడియో పేర్కొన్నది.

డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్, రిపబ్లికన్ ప్రధానమంత్రి డాక్టర్ మహమ్మద్ హట్టాలు "శాంతి సంభాషణలు" జరిపినప్పుడు ఈ నిర్ణయం జరిగింది.

రిపబ్లికన్ సమాచారశాఖామంత్రి మహమ్మద్ నట్సిర్ తన ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా తెలియజేసినట్లు బ్రాడ్ కాస్టులో ఉదహరించబడ్డది:

"డచ్ వివాద పరిష్కారానికై తిరిగి సంభాషణలు కొలదిరోజులు జరగగలవని భావించవచ్చు.

ఇవి ఫలించగలవని ఆశలకు పోవడంవలె ప్రయోజనరహితం కాగలదని నిస్పృహచెందడం సముచితం అనుచితమే కాగలదు.

సాధారణంగా విశ్వసనీయులైన వర్గాలవారు ఇలా అంటున్నారు:

"డాక్టర్ స్టిక్కర్ హట్టాతో జరిపిన సంభాషణల ప్రతిని తనతో తీసుకువెళ్ళారు.

"బహుశా, ఇండొనీసియన్ తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వాన్ని మంత్రివర్గంతో స్థాపించడం జరగవచ్చు."

పోరాటంలో 45 మంది మరణం

డచ్ సైనిక కార్యాలయంవారు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:

"నవంబర్ 9 వ తేదీతో అంతమైన 15 రోజులలో జావాలో డచ్ వారి ఆధీనంలో గల ప్రాంతాలలో ప్రేలుడులు, దోపిడీలు, గృహదహనాలు మొత్తం కలిపి 305 జరిగాయి. ఈ సంఘటనలలో 47 మంది మరణించడం, 48 మంది అపహరించబడడం, 18 మంది గాయపడడం జరిగాయి.

"రిపబ్లికన్ల వశంలో గల పెగర్ రేస్టోనుంచి నిన్న డచ్ గస్తీ సైనికులపై కాల్పులు జరిగాయి. రిపబ్లికన్ల "పోగరు ఆజాదానికి" డచ్ సైనికులు సరిహద్దు దాటి వెళ్ళారు. తత్ఫలితంగా ఆరుగురు రిపబ్లికన్లు మరణించారు. పదిమంది ఖైదీలుగా పట్టుబడ్డారు."

ఇండొనీసియా పరిస్థితి

తెరిపిన పడినట్లే

డచ్ విదేశాంగమంత్రి స్టిక్కర్ ప్రకటన

బటేవియా, నవంబర్ 10—

"ఇండొనీసియాలో విషమస్వరూపం ధరించిన పరిస్థితి ఇప్పుడు తాలమట్టుకు తెరిపినపడ్డ"దని హాలెండ్ కు తిరిగి బయలుదేరివెళ్లిపోవడానికి ముందు డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ నేడు అన్నారు.

రిపబ్లిక్ విదేశాంగమంత్రి డాక్టర్ హట్టాతో తాను జరిపిన సంభాషణలు సక్రమంగానే వున్నవనీ, ఉభయపక్షాల మధ్య ఒడంబడిక కుదరడానికి కొంత అవకాశంకలదనీ ఆయన అన్నారు.

జోగ్జకార్తాలో నిన్న వుండిపోయిన ఆయిదుగురు డచ్ సలహాదారులు నేడు తిరిగి బటేవియాకు వచ్చారు. తమ సంభాషణలను గురించి డాక్టర్ స్టిక్కర్ కు నివేదించనున్నామన్నారు.

పాలస్తీనాలో యుద్ధ విరమణ

బంకీ సూచనలపై భద్రతాసంఘంలో తిరిగి నేడు చర్చ

పారిస్, నవంబర్ 12—

పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ సిద్ధంచేసిన తాత్కాలిక సంధిషరతులనుగురించి చర్చించడానికి భద్రతాసంఘం శుక్రవారంనాడు సమావేశమౌతుందనీ, తమపై షరతులనువివరించడంకోసం నాటి సమావేశానికి ఇస్రాయల్, అరబ్ ప్రతినిధులు ఆహ్వానించబడవచ్చుననీ తెలుస్తున్నది.

నెగెవ్ లో దాడితాగాన్ని విచ్ఛిన్నంచేసి, కీలక స్థానాలలో మిత్రరాజ్యసమితి పరిశీలకులను అట్టిపెట్టడమే డాక్టర్ బంకీ కొత్త ప్రతిపాదనల లక్ష్యం.

ఇస్రాయిల్ మిలిటరీ పోలీసులు ఇద్దరు పరిశీలకులను నిర్బంధించారన్న వర్తమానం నేడు హైఫానుంచి డాక్టర్ బంకీకి అందింది.

ఇరాక్ వాడెన్ పై జరిగిన ముట్టడిలో ఇస్రాయిల్ ఫ్లయింగ్ ఫార్ట్రెస్ విమానాలను ఉపయోగించారనికూడా హైఫానుంచి డాక్టర్ బంకీకి అందినవార్తలు తెలుపుతున్నవి.

పారిస్, నవంబర్ 11—

తలిదండ్రులుగాని, దగ్గర బంధువులుగాని కోరేవక్షంతో తిరిగి వారికి అప్పగింత పెట్టవలసిందని మిత్రరాజ్యసమితి రాజకీయసమస్యల సంఘం నేడు అన్నిదేశాలకు విజ్ఞప్తిచేసింది.

తండ్రిగాని, తల్లిగాని, దగ్గరబంధువులు కోరే పక్షంలో తన రాజ్యంలోని గ్రీక్ బాలబాలికలను వారికి నేషనల్ రెడ్ క్రాస్ సంఘాలద్వారా అప్పగించవలసిందన్న బెల్జియం ప్రతిపాదించిన తీర్మానానికి, రష్యా, ఆస్ట్రేలియాలు ప్రతిపాదించిన సవరణలతోపాటు రాజకీయసంఘం తన ఆమోదం తెలిపింది.

ఘవం సుల్తానే తిరిగి పర్షియాకు ప్రధాని కానున్నాడా?

టెహరాన్, నవంబర్ 11—

హజీర్ మంత్రివర్గం రాజీనామా పెట్టకంతో, మాజీ ప్రధాని ఘవం సుల్తానే నాయకత్వంలో ఒక సమర్థ ప్రభుత్వం ఏర్పడవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ప్రస్తుతపు మంత్రివర్గం రాజీనామాకు బ్రిటన్, అమెరికాల చెప్పుచేతలు కొంతవరకు కారణమని కొన్ని పత్రికలు వ్యాఖ్యానించినవి.

రిజయన్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
హెడ్ ఆఫీసు:
13-14, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు 1.

వడ్డీ రేట్లు—		
	కరెంట్ అక్కౌంట్	½%
	సేవింగ్స్ అక్కౌంట్	3%
	ఫిక్సెడ్ డిపాజిట్స్ 1 సం॥	3%
	.. 2 సం॥	3½%

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించబడును.
జి. స్వామినాథన్, ఎం. ఏ; బి. ఎల్;
సెక్రటరీ.

ఎమ్. అండ్ ఎస్. ఎమ్. రైల్వే
నోటీసు
1948 నవంబర్ 15 వ తేదీ లగాయతు నం. 376, కాకినాడ—నిడదవోలు పాసింజర్ ట్రెయిను బ్రాహ్మణగూడెం హాల్టువద్ద ఆగదు. (బయలుదేరు వేళ: 28.6 గం.)

కుష్ఠు ★ బొల్లి
నగైరా మేహావ్యాధులు, తెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; వ్యాధులాగు ఉచితం. బి. వి. రెడ్డి, (ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (శిల్ప శ్రేష్ఠ) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

మీరు మలబద్ధకము లేక హెచ్చుగాపులితేపులవల్ల బాధపడుతుంటే మీకు
అలెంబిక్ మిల్కఆఫ్ మెగ్నీషియా
ప్రశస్తమైనఔషధము



దానియొక్క వులుపును పిరికేగులమును, జీర్ణాశయమునకు సంబంధించిన వ్యాధులను సన్నింటిని త్వరితముగా నివారణ చేస్తాయి. దానియొక్క మెత్తనైన విరోచన కార్యక్రియ ఎక్కువవిశ్రాంతిని యిస్తుంది.
అలెంబిక్ మిల్కఆఫ్మెగ్నీషియా పిల్లలకు, కొవిదరమైన, గుణిత్వం కలిగిరేదు, ఇది రుచిగానుంటుంది, పాలక రేకులకు యుంటుంది.
A L. 687. Telugu. అలెంబిక్ వారిచే తయారుచేయబడినది.

డిస్పోజల్స్

1948 వ సంవత్సరము నవంబరునెలలు వేలం ప్రోగ్రాము దిగువ పొందుపరచబడినది. వేలం కేవలముగ తెలిపినవే తప్ప, అన్ని వేలములు ఉదయం 10 గంటలకు ప్రారంభించబడును.

సీరియల్ నెంబరు	తేది	స్థలము	స్టోరుల వివరము	వేలముదారుని పేరు
1.	22-11-48	ఆర్డినెన్సు డిపో, వైట్ ఫీల్డు.	మిగిలిపోయిన పెంటేజ సరుకు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
2.	22-11-48 (2 p.m.)	కార్ప్స్ డిటాక్ మెంటు యలహాంకా, బెంగుళూరువద్ద.	కార్ప్స్ జీ పెరోషుట్లను	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
3.	23-11-48	కార్ప్స్ సబ్ డిపో, అగ్రాం, బెంగుళూరు.	కార్ప్స్ జీ నూ మూ లు కార్ప్స్ జీ అంటుకొనునవి.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు.
4.	24-11-48	నెం. 8, పి. సెంటరు, బెంగుళూరు.	మిగిలిపోయిన 2 & 4 గాలనుల డి. జ. సైజు టిన్నులు.	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు
5.	25-11-48 10 a.m.)	సివిల్ ఏరోడ్రోం, తిరుచ్చినాపల్లి.	మిగిలిపోయిన మారిన్ 7 వ్యాలంది. కమర్షియల్ అంబ్యులెన్సు 1 నెం.	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
6.	25-11-48 (3 p.m)	ఆలిండియా రేడియో తిరుచ్చినాపల్లి.	మిగిలిపోయిన పోర్టు బి. ఓ. స్టేషన్ వాగన్ 1 నెం. ఉక్కు టోపీలు.	మెసర్సు ముర్రే అండ్ కో, మదరాసు.
7.	25-11-48 (4 pm)	అనిసంటు గారిజన్ ఇంజనీర్సు ఆఫీసు, తిరుచ్చి.	మిగిలిపోయిన పెంటంలు సముద్రపు నత్తు 144 పౌనులు.	మెసర్సు ముర్రే అండు కో, మదరాసు.
8.	26-11-48 27-11-48	కార్ప్స్ జీ సబ్ డిపో, అవడి.	కార్ప్స్ జీ నూ మూ లు కార్ప్స్ జీ బటములు.	మెసర్సు బారి అండు కో, మదరాసు.
9.	27-11-48	నెం. 4 ఆర్. ఎ. ఓ. డి. అవడి.	మిగిలిపోయిన ఎండుచేపలు, పి మూత్ను పెదురు బుట్టలు.	మెసర్సు బారి అండు కో, మదరాసు.

నోటు: 1. వేలమునకు రెండురోజులు ముందుగా స్థలమువద్ద సరుకులు పరీక్షించుకొనవచ్చును.
2. మిగత వివరములకు ఆయా వేలముదారులకు వ్రాయుడు.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్),
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్స్, ఎస్ప్లనేడ్, మదరాసు.

ఆర్.యస్.యస్.

నిషేధం తొలగింపుకు ఢిల్లీ వైముఖ్యం

న్యూఢిల్లీ, నవంబర్ 11—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని ఇండియా ప్రభుత్వం రద్దు చేయబోవడం లేదని అతి విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది.

సంఘ నాయకులు గోళ్వాల్కర్ కొంతకాలంగా ఢిల్లీలో వుంటున్నారు. ఆయన రెండుసార్లు ఇండియా హోంశాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో సంభాషించారు. ఈ సందర్భంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని రద్దుచేయవలసిందిగా సర్దార్ పటేల్‌ను శ్రీ గోళ్వాల్కర్ అడిగినాడని, హిందువుల సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికోసం కృషిచేయడమే ఈ సంఘం ఆశయమని ఈ సందర్భంలో పటేల్‌కు ఆయన చెప్పినాడని తెలుస్తున్నది.

గాంధి మహాత్ముని హత్యానంతరం హింసను, విద్వేషాన్ని ప్రచారం చేస్తున్నదన్న కారణంతో రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నిషేధింపబడిందన్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఇటీవలనే రాష్ట్రీయ స్వయం సేవక సంఘంపై నిషేధాన్ని తొలగించే విషయాన్ని ఇండియా ప్రభుత్వం పరిశీలించనట్లు, మరికొంతకాలంవరకు నిషేధాన్ని అమలుజరపాలని రాష్ట్రీయ ప్రభుత్వాలు సూచించినట్లు తెలిసింది. ఇండియా ప్రభుత్వం అభిప్రాయంకూడా ఇదేనట. మత సంస్థలను ప్రోత్సహించరాదన్న తన విధానానికి అనుగుణంగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘంపై రద్దును తొలగించకుండా వుండడానికే ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. త్వరలోనే ఈ విషయమై ఒక అధికార ప్రకటన వెలువడవచ్చు.

ఢిల్లీలో నలుగురి అరెస్టు

టెలిగ్రాఫ్ తీగల అపహరణ సందర్భంలో

న్యూఢిల్లీ, నవంబర్ 10—

న్యూఢిల్లీలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగల అపహరణ సందర్భంలో పోలీసులు రాత్రి అంతా కొన్ని వీధులలో రాకపోకలను నిలిపివేసి గాలించి నలుగురిని అరెస్టుచేశారు. టెలిగ్రాఫ్ తీగల అపహరణకు ఒక ముఠా రెండు నెలలుగా పని చేస్తున్నట్లు అరెస్టు చేయబడిన వారిద్వారా తెలిసింది.

పోలీసులు నిన్న 18 ఇళ్ళు సోదాచేయగా అరమణుగు ఐదువుగల రాగి తీగలు దొరికినవి.

న్యూ ఢిల్లీలో కరోల్‌బాగ్ సమీపంలో 270 గజాల పొడుగున టెలిగ్రాఫ్ తీగలు ఈ వారంలో అపహరించబడినవి. ఢిల్లీ—ఆగ్రా టెలిగ్రాఫ్ లైన్‌లో కూడా ఇట్టి సంఘటన జరిగిందట.

పాకిస్థాన్ మెప్పుకోసం కాశ్మీర్ కమిషన్ తిరిగి ప్రాకులాడుతున్నదట

(మన విలేఖరి)

న్యూ ఢిల్లీ, నవంబర్ 11—

కాశ్మీర్ కమిషన్ చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనను ఆమోదించి, ఇండియా తన వైఖరి సమంజసత్వాన్ని లోకానికి నిరూపించుకొనగా, ఆ ప్రతిపాదనను త్రోసిపుచ్చిన పాకిస్థాన్‌ను మెప్పించడానికే కాశ్మీర్ కమిషన్ ప్రయత్నిస్తున్నదని పారిస్‌నుంచి వస్తున్న అతి విశ్వసనీయమైన వార్తలద్వారా తెలుస్తున్నది.

యుద్ధం విరమించబడి, పాకిస్థాన్ సేనలు, దుండగీండ్రుకూడా కాశ్మీర్‌నుంచి ఉపసంహరించబడినతరువాత అది ఏ డొమినియన్‌లో చేరవలసిన విషయమై కాశ్మీర్‌లో ప్లెబిసైట్ తీసుకోడానికి ఇండియా సంసిద్ధంగా వున్నసంగతి లోకవిదితమే. తన సేనలతోపాటుగా కాశ్మీర్‌నుంచి ఇండియన్ సేనలుకూడా ఉపసంహరించబడిన పిమ్మటనే స్వతంత్రమైన తటస్థరాజ్యాల ఆధ్వర్యంకింద కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలని పాకిస్థాన్ కోరుతున్నది.

అయితే, సంస్థానంలో శాంతి, భద్రతలను రక్షించడంలో కాశ్మీర్ ప్రభుత్వానికి సహాయం చేయడానికి ఇండియన్ సేనలు సంస్థానంలోనే వుండవచ్చునని కాశ్మీర్ కమిషన్ ఆమోదించింది. ప్లెబిసైట్ కేవలం మిత్రరాజ్యసమితి, కాశ్మీర్, ఇండియాలకు మాత్రమే సంబంధించిన విషయమనికూడా కమిషన్ ఆమోదించింది.

ఇక్కడి ఇన్ని విషయాలను అరమరలేకుండా ఆమోదించిన కమిషన్, ఇక్కడినుంచి వెళ్ళిన పిమ్మట తనవైఖరిని మార్చుకొని, యుద్ధవిరమణ ప్రతిపాదనకు పాకిస్థాన్ ఆమోదించక పోయినప్పటికీ, ప్లెబిసైట్‌కు ఆమోదించవలసిందిగా ఇండియాను కోరడానికి ఇప్పుడు కమిషన్ నిర్ణయించినట్లుగా పారిస్ నుంచి వస్తున్న వార్తలవల్ల తెలుస్తున్నది. ఈ వార్తలే నిజమైన పక్షంలో, యుద్ధాన్ని విరమించకుండానే, తన సేనలను ఉపసంహరించకుండానే ప్లెబిసైట్ నిర్వహణలో పాకిస్థాన్ కూడా భాగస్వామి కావడానికి ఇండియా ఎన్నటికీ ఆమోదించదు. ఆమోదించబోదు.

కాశ్మీర్ యుద్ధరంగం

శత్రు స్థావరాలపై విమానదాడులు

న్యూఢిల్లీ, నవంబర్ 10—

రాయల్ ఇండియన్ వైమానికులు కాశ్మీర్ యుద్ధరంగంలో నిన్న పర్యవేక్షణ జరుపుతూ సాగిస్తూ శత్రుసమూహాలమీద, శత్రువుల విమానాశ్రయాలమీద దాడి జరిపినట్లు ఇండియా రక్షణ శాఖ కార్యాలయంవారు ప్రకటించారు.

గిల్గిత్‌కు దక్షిణదిశగా 40 మైళ్ళ దూరాన సింధునది గట్టునవున్న చిలాస్ కోటలో శత్రువులు సైనికులను వుంచినందున దానిపై కూడా ఇండియన్ వైమానికులు దాడిచేశారు.

రాయల్ ఇండియన్ వైమానికులు గిల్గిత్ ప్రాంతంపై ఎగిరి పర్యవేక్షణ చర్యలు సాగించినప్పుడు వారికి అంతకుపూర్వం అక్కడ దాడిజరిపిన సందర్భంలో బాంబులు పడినందువలన ఏర్పడిన గోతులు వారికి కనిపించినవి. గిల్గిత్ ప్రాంతంలో వారు తిరిగి దాడిచేశారు.

పూంచ్ ప్రాంతంలో రెండు పర్యాయాలు శత్రువులపై ఇండియన్ యూనియన్ సైనికులు శతఘ్నులను ప్రయోగించారు. జమ్మూ, కాశ్మీర్‌లలో, ఇతర రంగాలలో ఇండియన్ యూనియన్ సైనికులు గస్తీ చర్యలు మాత్రం సాగించారు. ఈ సందర్భంలో అక్కడక్కడ చిన్న సంఘర్షణలు జరిగినవి.

పూంచ్ ప్రాంతంలో 400 మంది శత్రువుల శ్రేణిపై ఇండియన్ యూనియన్ సైనికులు శతఘ్నులను ప్రయోగించారు. మరొక ప్రాంతంలో 600 మంది శత్రువులపై యూనియన్ సైనికులు సూటిగా శతఘ్నులు ప్రయోగించారు. ఈ సంఘటనల సందర్భంలో శత్రువులకు అధిక నష్టం సంభవించింది. కాని, శత్రుపక్షంలో ఎందరు మరణించారో, ఎందరు గాయపడ్డారో వివరాలు తెలియడంలేదు.

ఢాకోటకి ఉత్తరదిశలో ఇండియన్ యూనియన్ స్థావరాలపై శత్రువులు ఫిరంగులు ప్రయోగించారు. ఇండియన్ యూనియన్ అగ్రస్థానాల వద్దకు వచ్చిన ఒక శత్రుపక్షాన్ని యూనియన్ సైనికులు ఎదుర్కొని తరిమివేశారు.

శ్రీనగర్, నవంబర్ 11—

టిత్వాల్ రంగంలో రెండుచోట్ల శత్రువులతో యూనియన్ సైనికులు మంగళవారంనాడు పోరాడిన సందర్భంలో 23 మంది శత్రువులు మరణించినట్లు యుద్ధరంగంనుండి యునైటెడ్



ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పుకుంటున్నారు...

కాప్‌స్టన్‌లో

సమ్మిశ్రణ అత్యుత్తమమైనదిగనుక

దానినే కొనడం శ్రేయస్కరమని

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON.

CAP/216

గాంధీజీ హత్యాభియోగం:

"బాంబు పేలిన సమయంలో ప్రార్థనసభలో నేను లేను"

జడ్జి ప్రశ్నలకు ఆప్టే సమాధానం

లాల్ ఖిల్లా, నవంబర్ 11—

గాంధీజీ హత్యాభియోగంలో రెండవముద్దాయి నారాయణ దత్తాత్రేయ ఆప్టేను నేడు స్పెషల్‌జడ్జి ఆత్మచరణ్ కోర్టు ముగిసేవరకు పరీక్షించారు. నేటితో పరీక్ష పూర్తికాకపోవడంచేత రేపు కూడా ఈ పరీక్ష సాగుతుంది.

[బాగ్డేతో తనపరిచయాన్ని గుర్తించి స్పెషల్ జడ్జి అడిగిన ప్రశ్నలకు ముద్దాయి ఆప్టే యిచ్చిన సమాధానాలను కొంతవరకు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది. మిగతా విచారణ వివరాలను ఇక్కడ ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

మొదటి ముద్దాయి నాథూరామ్ గోడ్సే, అప్రూవర్ బాగ్డేలతో కలిసి తాను దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్లి, అక్కడ ప్రేలుడువస్తువులున్న ఒక సంచిని వదిలివేసిన సంగతి పూర్తిగా అసత్యమని, దాదర్‌లోని హిందూమహాసభ కార్యాలయంలో తాము గోడ్సేకు కొంతధనమివ్వగా, దానిలో 50 రూపాయలను శంకర్‌కు, బాగ్డేకు ప్రయాణపు ఖర్చులకింద గోడ్సే యిచ్చిన సంగతి పూర్తిగా అబద్ధమని కూడా ఆప్టే అన్నాడు.

స్పెషల్‌జడ్జి:— జనవరి 15వ తేదీ ఉదయాన నీవు, నాథూరాంగోడ్సే, బాగ్డే, శంకర్ కలిసి శివాజీ ప్రింటింగ్‌కు వెళ్ళి కార్కరేను కలుసుకొన్న సంగతి నిజమేనా? నీవు, గోడ్సే, కార్కరే, శంకర్, బాగ్డేలు కలసి ప్రెస్‌లోనికి ప్రవేశించారా? తదనంతరం నీవు, గోడ్సే, కార్కరేకలసి జి. యమ్. జోషీతో సంభాషించిన మాటలు వాస్తవమేనా? తిరిగి మీరందరు కలసి దాదర్‌లోని హిందూ మహాసభ కార్యాలయానికి వెళ్లారా? అపిదప నీవు, గోడ్సే, కార్కరే, మదన్‌లాల్, బాగ్డే కలసి టాక్సీలో మదన్‌లాల్‌ఎక్క చుట్టనుకూడా పెట్టుకొని దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్లారా? ప్రేలుడు వస్తువులున్నవన్న సంచిని తెప్పించగా, దాన్ని బాగ్డే విప్పి, రెండు గన్‌కాటన్ స్లాబ్‌లను, ఐదు చేతిబాంబులను, డెటోనేటర్లు మొదలైనవాటిని చూపించారా. అప్పుడు వాటిని ప్రయోగించే విధానాన్ని బాగ్డే, దీక్షిత్ మహారాజ్‌లు కలసి మీకు వివరించారా?

అపిమ్మట ఆ సంచీని, దానిలోని వస్తువులతో సహా నీవు కార్కరేకు యిచ్చి, ఆ సాయంత్రమే కార్కరేను, మదన్‌లాల్‌ను ఢిల్లీ వెళ్ళవలసిందిగా నీవు చెప్పావా?

ఆప్టే:— అదంతా అబద్ధం. జనవరి 15వ తేదీ ఉదయాన (దాదర్ బొంబాయి)లోని హిందూ మహాసభ కార్యాలయంలో నాథూరాం గోడ్సే, నేనుకలసి బాగ్డేను చూశాము. దాదర్‌లోని హిందూ మహాసభ కార్యాలయానికి మేము తరుచువెళ్లుతూ వుండేవాళ్ళం. మమ్ము బొంబాయి ఎందుకువచ్చారని బాగ్డే అడిగాడు. అంతకుపూర్వమే చెప్పినట్టు ఢిల్లీలో ప్రశాంతంగా ఒక ప్రదర్శనాన్ని జరపదలచిన సంగతి నేను బాగ్డేకు చెప్పాను. అప్పుడు తాను కూడా మావెంట ఢిల్లీ రావడానికి వీలున్నదా అని బాగ్డే అడిగాడు. తనవద్ద కొంత మందుగుండు సామగ్రివున్నదని, దాన్ని ఢిల్లీలో తాను అమ్ముకోడానికి వీలుంటుందనిఅతడన్నాడు. ఢిల్లీకి మావెంట రావడానికి మాకేమి అభ్యంతరం లేదని, అయితే మాతో వచ్చేటప్పుడు ప్రేలుడు వస్తువులు తీసుకొనిరావడానికి వీలులేదని, అందు మూలంగా మాకు చిక్కురావచ్చునని మేము చెప్పాము. ఆపిదప జనవరి 17వ తేదీన మమ్ము కలుసుకుంటానని బాగ్డే చెప్పాడు. ప్రవీణచంద్ర సత్యకు అమ్మవలసిన మందుగుండు సామాగ్రి కొంత తనవద్దవున్నట్టు కూడా అతడు చెప్పాడు.

హిందూమహాసభ కార్యాలయంలో మేము బాగ్డేతో మాట్లాడినపుడు శంకర్ వున్నట్టు నాకు గుర్తులేదు. అక్కడ కార్కరేనుగాని మదన్‌లాల్‌నుగాని నేను చూడలేదు. తరువాత జనవరి 17వ తేదీన నాకు, గోడ్సేకు బాగ్డే కనుపించాడు.

స్పెషల్‌జడ్జి:— దీక్షిత్ మహారాజ్ ఇంట్లో గోడ్సే వుండగా శుకోకలని ఢిల్లీ రావడానికి వీలుంటుందా అని బాగ్డేను నీవు అడిగావుకదూ. గాంధిమహాత్ముని, జవాహర్‌లాల్ నెహ్రూను, సుహ్రావర్దీని అంతమొందించాలని సావర్కార్ నిర్ణయించాడని, నీకు, గోడ్సేకు అపని అప్పగించబడిందని నీవు బాగ్డేకు చెప్పావుకదూ?

ఆప్టే:— అదంతా వట్టిది. తాను అతిముఖ్యమైన పనిమీద ఢిల్లీ పోతున్నానని, ఒకటి రెండు రివాల్వర్లు తనకు యివ్వవలసిందని దీక్షిత్ మహారాజ్‌ను తాను కోరినసంగతికూడా నిజంకాదని ఆప్టే అన్నాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, జనవరి 17వ తేదీన ఎయిర్‌ఇండియా విమానంలో తాను బొంబాయినుంచి ఢిల్లీవెళ్ళినమాట వాస్తవమే నని అన్నాడు.

జనవరి 17వ తేదీన విమానంలో టిక్కెట్లు కొనడానికి 15వ తేదీన ఎయిర్ ఇండియా ఆఫీసుకు వెళ్ళగా 17 తేదీనాటికి రెండుటిక్కెట్లు వున్న వ్యక్తి ఒకరు తనకు కనుపించారని, అతని వద్ద ఆ టిక్కెట్లు తాను తీసుకొన్నానని, అందు చేతనే తామిద్దరు ఆ టిక్కెట్లు కొన్నివ్యక్తుల పేర్లతో అనగా వి. యస్. కార్మికర్, యస్ మరాఠీల పేర్లతో ప్రయాణంచేయవలసి వచ్చిందని ఆప్టే అన్నాడు.

తాను ఎయిర్ ఇండియా ఆఫీసులోనే టిక్కెట్లు కొనడం సంభవించినా మారుపేర్లతోనే కొని వుండేవాడినని, అందుకు "అగ్రణి" పత్రికలో తాము వ్రాస్తున్న వ్రాతలకు తమను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తూ వుండడమే దీనికి కారణమని అన్నాడు.

జనవరి 17వ తేదీన విక్టోరియా టెర్మినస్ వద్ద బాగ్డేను, నాథూరాం గోడ్సే కలుసుకున్నమాట నిజమేనని ఒప్పుకుంటూ, అయితే విరాళాలు వసూలు చేసేందుకే తాము టాక్సీలో తిరిగామని అన్నాడు.

స్పెషల్ జడ్జి:— మీరందరు కలిసి తుదిసారి సావర్కార్ దర్శనం చేసుకోవాలని టాక్సీలో గోడ్సే సూచించగా, నీవు, గోడ్సే, బాగ్డే, శంకర్ కలిసి సావర్కార్ ఇంటికి వెళ్లి, నీవు, గోడ్సే మాత్రం పైభాగానికి వెళ్లారు. కొంచెంసేపటికి మీరిద్దరు తిరిగి వస్తుండగా మీవెంట సావర్కార్ కూడా మెట్లవరకువచ్చాడు. అప్పుడు "విజయులరై తిరిగి రండి" అని సావర్కార్ మిమ్ము ఆశీర్వదించాడు. ఇది నిజమేనా?

ఆప్టే:— అదంతా వట్టిదండి.

స్పెషల్‌జడ్జి:— తదనంతరం మీరందరుకలిసి టాక్సీలో వెడుతూవుండగా, గాంధీజీకి నూరేండ్లు నిండినవని సావర్కార్ అన్నాడని, మీ పని జయప్రదంగా పూర్తికాగలదని నీవు అన్నావు కదూ?

ఆప్టే:— అదికూడా వట్టిదే.

తాను, బాగ్డే కలిసి బొంబాయి డైయింగ్ మిల్స్‌కు వెళ్ళినమాట నిజమేనని, శంకర్ అప్పుడు తమ వెంట వున్నసంగతి తనకు గుర్తులేదని, సీగ్రీన్ హోటల్‌నుంచి నాథూరాం గోడ్సేను కారులో ఎక్కించుకొనివచ్చి ఎయిర్ ఇండియా ఆఫీసువద్ద దింపానని, మరొక స్త్రీని కారులో తీసికొని రాలేదని, తదనంతరం శాంతాక్రుజ్ విమానాశ్రయానికి వెళ్ళి, ఆ రోజునే బొంబాయినుంచి ఢిల్లీ రావలసిందిగాను, ఢిల్లీ వచ్చి ఇంపీరియల్ బ్యాంకిలోగాని, మెరీనా హోటలులో గాని కలుసుకోవలసిందిగా కూడా తాను చెప్పినానని ఆప్టే అన్నాడు.

జనవరి 17వ తేదీన బొంబాయినుంచి అహమ్మదాబాద్ వరకు విమానంలో దాదామహారాజ్‌తో కలిసి తాను ప్రయాణంచేసిన మాట, ఆయనతో రాజకీయాలను గురించి చర్చించిన మాటకూడా వాస్తవమేనని అన్నాడు.

జనవరి 17వ తేదీ నుంచి 20 వరకు యం. దేశపాండే, యస్. దేశపాండే అనే మారు పేర్లతో తాను, గోడ్సే కలిసి మెరీనాహోటలులో వున్న మాట వాస్తవమేనని అన్నాడు.

జనవరి 20వ తేదీ ఉదయాన మెరీనా హోటల్‌కు బాగ్డే వచ్చి తనను కలుసుకొని సాయంత్రం బిర్లాభవనానికి రావలసిందని, అక్కడ ప్రదర్శనం జరపడానికి అవకాశం వున్నదేమో పరిశీలించుదామని తాను చెప్పినానని ఆప్టే అన్నాడు.

బాగ్డేతో కలిసి జనవరి 20వ తేదీన తాను బిర్లా భవనానికి వెళ్లిన మాట అసత్యమని అన్నాడు.

జనవరి 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఢిల్లీలోని హిందూ శరణార్థుల శిబిరాలకు వెళ్ళి 20వ తేదీ సాయంత్రం ప్రదర్శనం జరపడానికి దాదాపు 25 మంది వలంటీరులను నాథూరాం గోడ్సే సేకరించినాడని వివరిస్తూ హిందూమహాసభ వెనుక వున్న అడవికి 20వ తేదీ ఉదయం తాను వెళ్ళిన సంగతి అసత్యమని అన్నాడు.

మెరీనా హోటల్‌లోని 40వ నెంబర్ గదిలోనికి బాగ్డే, గోపాల్‌గోడ్సే, శంకర్, మదన్‌లాల్, కార్కరేలు వెళ్ళి ఆయుధాలు పంచుకొని, మారుపేర్లు పెట్టుకొని దుస్తులు మార్చుకొన్న సంగతి, ప్రార్థన సమావేశంలో తాను, నాథూరాం గోడ్సె కలిసి గుర్తుగా మదన్‌లాల్ బాంబు ప్రేల్చాలని నిర్ణయించబడిన సంగతికూడా అసత్యమని ఆప్టే అన్నాడు.

20వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు మెరీనా హోటల్‌నుంచి బిర్లా భవనానికి తాను వెళ్ళినానని, అప్పుడు తలనొప్పిగా వుండడంచేత గోడ్సే పడుకొని వున్నాడని, తాను కిందకువచ్చి బాగ్డే, శంకర్‌లనుకూడా కారులో ఎక్కించుకొని బిర్లా భవనానికివెళ్ళి, దొడ్డిగుమ్మంగుండా ప్రార్థన సభాస్థలికి చేరినామని అన్నాడు. అప్పటి ప్రార్థన ప్రారంభంకావడానికి పదినిమిషాలు మాత్రమే వ్యవధి వున్నప్పటికీ, తాను అక్కడికి రమ్మన్న వలంటీరులు అప్పటికి రాలేదని, ప్రార్థనలు ప్రారంభమైన పిమ్మట లౌడ్ స్పీకరు చెడిపోయినట్టు తెలిసిందని ఇక అప్పుడు ప్రదర్శనం జరపడానికివీలులేదని తాను, శంకర్ కలిసి మెరీనా హోటల్‌కు తిరిగివెళ్ళామని, బాగ్డేమాత్రంఅక్కడేవుండిపోయినాడనిఅన్నాడు. హోటల్‌కు వెళ్ళగానే గోడ్సేవద్దకు వెళ్ళి జరిగినదంతా చెప్పి ప్రదర్శనం జరపడానికి వీలుపడదని తాను చెప్పినట్టు కూడా ఆప్టే అన్నాడు.

జనవరి 20వ తేదీన బాంబుప్రేలిన పిమ్మట తాను, గోడ్సే కలిసి బాగ్డేను కలుసుకోడానికి హిందూమహాసభ భవనానికి వెళ్ళలేదని, బాంబు ప్రేలుడుసంభవించినపిమ్మటబాగ్డేమెరీనాహోటల్‌కు వచ్చుతూవచ్చి బాంబుప్రేలుడు సందర్భంలో మదన్‌లాల్ అనే శరణార్థి అరెస్టు గావించబడినాడని బాగ్డేయే, తమకు చెప్పినాడని అన్నాడు.

తాను వెంటనే పరారై పూనా వెడుతున్నానని, అక్కడ వుండడం తనకు క్షేమంకాదని కూడా బాగ్డే తమకు చెప్పాడని అంతట తాను, గోడ్సే కలిసి వెంటనే అక్కడినుంచి వెళ్లాలని నిర్ణయించుకున్నామని, మదన్‌లాల్ పోలీసులకు బాగ్డేపేరు చెప్పవచ్చునని, అతడు తమ పేర్లనుకూడా చెప్పవచ్చునని అందుచేతనే తక్షణం అక్కడినుంచి తాము బయలుదేరివచ్చేశామని ఆప్టే అన్నాడు.

అంతటితో నేటికి విచారణ పూర్తిఅయింది.

గోడ్సే ప్రకటన ప్రచురణపై బొంబాయి నిషేధం

బొంబాయి, నవంబర్ 12—

గాంధీజీ హత్యాభియోగంలో తొలి ముద్దాయి గోడ్సే వాఙ్మూలాన్ని ఏ రూపంలోను ప్రచురించరాదని నేడు బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ముద్రాపకులకు, ప్రచురణ కర్తలకు, వార్తా పత్రికల సంపాదకులకు ఈ ఉత్తరువు వర్తిస్తుంది.

షాంఘైకు హాంగ్‌కాంగ్ బియ్యం

లండన్, నవంబర్ 11—

షాంఘై అధికారుల విజ్ఞాపనను గురించి హాంగ్‌కాంగ్ ప్రభుత్వాధికారులు 10,000 టన్నుల బియ్యాన్ని రవాణా చేస్తున్నారట.

కాంగ్రెస్ భావి లక్ష్యం

"ఆర్థికంగా, సాంఘికంగా అహింసాత్మక విప్లవం"

శ్రీ శంకరరావ్‌దేవ్ వివరణ

జయపూర్, నవంబర్ 11—

స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ప్రథమ పర్యాయంగా కాంగ్రెస్ మహాసభ జయపూర్‌లో జరగబోవడం హర్షించదగిందని నిన్న యిక్కడకు వచ్చిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావ్‌దేవ్ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినందున ఆర్థిక, సాంఘిక రంగాలలో అహింసాపూర్వక విప్లవాన్ని తీసుకొనిరావడం ఇక కాంగ్రెస్ ప్రధాన కర్తవ్యమని శ్రీ శంకరరావ్‌దేవ్ అన్నారు. జయపూర్ కాంగ్రెస్‌మహాసభ రాజకీయంగా కాంగ్రెస్ సాధించిన ఘన విజయాలకు హర్షం ప్రకటించడంతోపాటు తమ లక్ష్యసాధనకు ఒకకార్యక్రమం నిర్ణయించగలదనే ఆశయాన్ని ప్రకటించారు.

జయపూర్ నగరలో నవశకారత రాజ్యాంగం చర్చలు జరిగాయని తెల్లడించారు.

సభకు సన్నాహాలు చురుకుగా సాగుతున్నవని, అన్ని ఏర్పాట్లు సకాలంలోనే పూర్తికాగలవని కాంగ్రెస్ ప్రచారకులు భావిస్తున్నారని తెలియజేశారు. రైల్వే అధికారులుకూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నారని, సభ జయప్రదంగా జరగడానికి సమస్త సంఘంవారితో ప్రేక్షకులు సహకరించాలని అన్నారు.

సంస్థానాలలో ప్రథమ పర్యాయంగా జయపూర్‌లో కాంగ్రెస్ మహాసభ జరగబోవడం రాజపుత్రస్థాన్ ప్రజల మహద్భాగ్యమని కూడా అన్నారు.

జయపూర్‌కు రైల్వే సౌకర్యాలు

అధికారుల చర్చలు

మద్రాసు, నవంబర్ 11—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో రైల్వేవారు చేయదగు ఏర్పాట్లు గురించి వివిధ రైల్వేల చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్స్ శ్రీ భండార్కర్ (రైల్వేబోర్డు సభ్యుడు) అధ్యక్షతను నేడిక్కడ సమావేశమై చర్చలు జరిపారు.

ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్, బి. బి. అండ్ సి. ఐ. రైల్వే చీఫ్‌ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్, జి. ఐ. పి. రైల్వే చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంట్ కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఉక్కు, ఇనుము రవాణా సమస్యగురించి, రైల్వేల నిర్వహణకు సంబంధించిన సమస్యలు గురించికూడా చర్చలు జరిగినవి.

టిక్కెట్లు, వసతి సౌకర్యాల వివరాలు

బొంబాయి, నవంబర్ 11—

డిసెంబర్ 14వ తేదీ లగాయతు 20వ తేదీ వరకు జరగనున్న జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో, విషయనిర్ణయ సంఘంవారు డిసెంబర్ 16, 17 తేదీలలో సమావేశం కానున్నారని, కాంగ్రెస్ మహాసభ బహిరంగ సమావేశాలు డిసెంబర్ 18,19 తేదీలలో జరుగుతాయని తెలుస్తున్నది.

కాంగ్రెస్ మహాసభలో ప్రవేశం టిక్కెట్టు మూలంగానే. బహిరంగ సమావేశం సందర్భంలో టిక్కెట్లు రు. 10 మొదలు రు. 1000 వరకు కలవు. విషయనిర్ణయ సభ సందర్భంలో అన్ని సమావేశాలకు హాజరవడానికి టిక్కెట్లు రు. 25 మొదలు రు. 500 వరకు కలవు.

వసతి సౌకర్యాలు

డెలిగేట్ల శిబిరంలో వసతి సౌకర్యాలు కలవు. డెలిగేట్లు కుటుంబాలతోగాని, విడిగాగాని వీటిలో నివసించవచ్చు. విడిగా వున్నవారు తలకు రు. 5 చొప్పున చెల్లించాలి. ఆరుగురు కుటుంబీకులైతే రు. 200 నలుగురే అయితే రు. 125 చెల్లించాలి భోజన సౌకర్యం కోరువారికి తలకు పూటకు ఒక రూపాయ రేటుచొప్పున భోజనం ఏర్పాటు చేయబడుతుంది.

ఈ సౌకర్యాలు కోరేవారు డిసెంబర్ 1వ తేదీకి ముందుగా సమ్మాన సంఘానికి తెలియచేయాలి.

జయపూర్‌లో కాంగ్రెస్ మహాసభతోపాటు అఖిలభారత వస్తుప్రదర్శనం కూడా డిసెంబర్ 14వ తేదీనుంచి ఏర్పాటు చేయబడుతుంది.

ఈ వస్తుప్రదర్శన విజ్ఞానబోధకంగానే వుండుందిగాని, దానికి వాణిజ్యదృష్ట్యా ప్రాముఖ్యం వుండదట.

ఆంధ్రదేశంనుంచి స్పెషల్ ట్రెయిన్

రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

విజయవాడ, నవంబర్ 10—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రధానకార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"జయపూర్ కాంగ్రెసు మహాసభకు వెళ్లదలచుకున్నవారి సౌకర్యార్థం ఒక స్పెషల్ ట్రెయిన్ ఏర్పాటు చెయ్యబడింది.

ఇది ఎప్పుడు, ఎక్కడనుంచి బయలుదేరేదీ, ఎంతమందిని తీసుకువెళ్లేదీ త్వరలో తెలియజెయ్యబడుతుంది. దీనిలో ప్రయాణంచేసే కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రేక్షకులు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయానికి అడ్వాన్సుగా 100 రూపాయలు పంపాలి. ఖర్చులనుబట్టి అదనంగా మరికొంతడబ్బు చెల్లించవలసి వుంటుంది. లేదా మిగిలితే వాపస్ చెయ్యబడుతుంది. ఆవిషయం తర్వాత నిర్ణయించబడుతుంది. అడ్వాన్సు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యాలయానికి నవంబర్ 30వ తేదీలోగా చేరాలి

"ప్రేక్షకులుగా వెళ్ళదలచిన కాంగ్రెసు కార్యకర్తలు, సోదరసంస్థల కార్యకర్తలు ఆయాజిల్లా, లేక తాలూకా, లేక పట్టణ కాంగ్రెసు సంఘాలచే సిఫార్సు చేయించుకుని తమ దరఖాస్తులను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయానికి నవంబరు 25వ తేదీలోగా పంపుకోవాలి. సోదరసంస్థల కార్యకర్తలు ఆయాజిల్లా సోదరసంస్థలచేకూడా సిఫారసు పత్రాలను పొందవచ్చు."

రక్తహీనతాబాధితులకు ప్రశస్తమైన ఆహారం.

బలహీనులకి, రక్తహీనులకి, ఆరోగ్యమిచ్చి, కళ్లలో దముకు, అవయవాలకి చలాకీతనమూ ప్రసాదించే టానిక్ రక్తోజ్. మాతలకే గాక, శిశువులకూడా, అవసరముయిన ఆహారం ఇస్తుందికనక, అప్పుడే ప్రసవించిన తల్లులకి, రక్తోజ్, మంచి ప్రశస్తమయిన టానిక్.

రక్తోజ్

దక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్
హైదరాబాద్, దక్కన్.

SISTA'S-DAY-534 T. L.

మాంచెస్టర్ కాటన్ యార్న్

120 నంబరు. కాన్ప్ రూపంలో అమ్మకానికి సిద్ధంగా వున్నది.

వివరాలకు వ్రాయండి:—

మద్రాసు కమ్మర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్

పోస్ట్‌బాక్స్‌నం. 368 19, మౌంట్‌రోడ్డు, మద్రాసు

ఆపరేషన్ లేకుండానే శక్త్యుత్సాహాల పునఃప్రాప్తి

మీరు శరీరం, మెదడు, నరాల దౌర్బల్యం మూలంగా బాధపడుతున్నచో, ఒక అమెరికన్ వైద్యసృష్టివిశేషం మీకు గ్రంథుల ఆపరేషన్ అవసరంలేకుండా అంతకన్న సత్వరంగా తిరిగి శక్త్యుత్సాహాలను, ఆనందారోగ్యాలను చేకూర్చగలదు. ఇది చాలా సులభమైన గృహవైద్యం వంటిది. ఇది టేబ్లెట్లరూపంలో వుంటుంది. వీటిని ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టాడు. ఇవి సంపూర్ణంగా నిరపాయమైనవి. సులభంగా సేవించవచ్చు. కాని, అది అతి నిపుణతనమైనది. ఇంత సత్వరం శక్త్యుత్సాహం చేకూర్చగల సాధనాన్ని ఇంతవరకు విజ్ఞానశాస్త్రజ్ఞ లెవరూ కనిపెట్ట వుండలేదు. ఇది సూటిగా గ్రంథులపైన, నరాలపైన పనిచేస్తుంది. క్రమమైన కొత్త రక్తాన్ని కల్గిస్తుంది. దీని అద్భుతగుణం సత్వరం మీకు కనిపిస్తుంది. 24 గంటలు మొదలు 48 గంటల లోపున మీ శరీరతత్వం పూర్తిగా మారిపోయినట్లు, మీకు నూతన శక్త్యుత్సాహాలు చేకూరినట్లు మీకే తెలుస్తుంది. ఇది గ్రంథులమీద, నరాలమీద ప్రకృతి సిద్ధంగా పనిచేస్తుంది. కాబట్టి, తదుపరి దీనిమూలంగా మీ జ్ఞాపకశక్తి, బుద్ధిబలం, దృష్టి ఆశ్చర్యకరంగా వృద్ధిచెందుతుంది.

ఇలా అత్యద్భుతంగా మీ గ్రంథులను చురుకు పరచి శక్త్యుత్సాహ లొసగే ఈ వైటాబ్స్ (VI-TABS) ఔషధం గ్యారంటీ కలది. అమెరికాలో అనేకవేలమంది దీనిని పరీక్షించారు. దీని మహిమను రుజువు చేసివున్నారు. ప్రస్తుతం ఇది ఇక్కడ అందరికి లభిస్తుంది. మీ కెమిస్టునుండి నేడే వైటాబ్స్ (VI-TABS) సంపాదించండి, దాని మహిమను పరీక్షించండి. 24 గంటలలో కనిపించే గుణాన్ని గుర్తించండి. ఎనిమిదిరోజులకు సరిపోయే పూర్తి సీసాను పుచ్చుకొండి. మీకు సంపూర్ణంగా శక్త్యుత్సాహాలు, యవ్వనం చేకూర్చి, అనుభవయినుకన్న మీ రెన్నో సంవత్సరాలు తక్కువవయసు కలిగివున్న భావాన్ని మీకు కలిగిస్తుందని, లేనిచో ఖాళీ ప్యాకెట్‌ను పంపితే, మూల్యం వాపసుచేయబడుతుందనే గ్యారంటీపై ఇది మీకు లభిస్తుంది. మీకు త్రిగుణీకృతోత్సాహ మొసగే 48 వైటాబ్స్ (VI-TABS) గల స్పెషల్ సీసా కొంచెం అధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగుతుంది.

Vi-Tabs
వై-టాబ్స్
శక్త్యుత్సాహాలను తిరిగి చేకూర్చుతుంది.

30;2

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మెదడుకు శాంతి నుంచి పోషణ నిచ్చు ఔషధము.

KESH RANJAN AUSHADHALAYA,
P. O. RANIGANJ (Burdwan).

"గ్రామాభ్యుదయమే మన ప్రస్తుత లక్ష్యం"

డాక్టర్ గురుపాదం ఉద్బోధ

విశాఖపట్టణం, నవంబర్ 8—

మద్రాసు ప్రభుత్వ పిన్నా- అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ యస్. గురుపాదం 6 వ తేదీని విశాఖపట్టణానికి విమానంలో వచ్చారు. వెంటనే ఆయన పెందుర్తి ఫిర్కాలో పర్యటన చేశారు. మరునాడు ఉత్తర విశాఖజిల్లాలోని గారా ఫిర్కాకు వెళ్లారు. ఆదివారంనాడు అరకు లోయను పరిశీలించడానికి వెళ్లి సాయంకాలం విశాఖపట్టణానికి తిరిగి వచ్చారు.

పురమందిరంలో, శ్రీ వనుమర్తి వీరభద్రస్వామిగారి అధ్యక్షతను జరిగిన నిర్మాణకార్యక్రమ సేవకులసభలో మంత్రి ప్రసంగిస్తూ, గాంధి మహాత్ముని సేవా సూత్రాలను వివరించి, మన ప్రస్తుత కర్తవ్యాన్ని తెలియజేశారు. రైతు అభివృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని, చెప్పారు. సహకార విధానాలద్వారా పొందగల సౌకర్యాలను ఆయన వివరించారు.

హిందూదేశసంపద అంగాలు గనులలో లేదని, భూమిలోనుంచి అంతు తేలని వంతే సంపదలే ఉన్నదని తెల్పుతూ, పరిశ్రమలను, ఇతర అభివృద్ధి ప్రణాళికలను కొంతకాలం నిలిపివేసి గ్రామ సౌభాగ్యంకోసం కృషి చెయ్యడమే ప్రయోజనకరమని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్య పరిపాలనకోసం త్యాగం చేసిన ప్రతివ్యక్తి నేడు తన దృష్టి పల్లెలమీదే మరల్చి, పరిపాలన నాయకత్వం వహించి, పల్లెలలోగల ప్రజలకు సంతుష్టికరమైన సహకార పద్ధతులమీదే పల్లెల అభివృద్ధికి కావలసిన సహకార్యాలను సాధించుటకు పాటుపడవలసిందిగా హెచ్చరించారు. మంత్రి నేడు ఉదయం రైలు చెన్నపురికి వెళ్ళారు.

మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి

తెనాలికి ఆగమనం

తెనాలి, నవంబర్ 10—

మద్రాసు ప్రభుత్వ ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ ఎ. బి. శెట్టి 9 వ తేదీ ఉదయం స్పెషల్ బండిలో తెనాలికి వచ్చారు. వెంటనే ఆయన సంగం జాగర్లమూడి గ్రామంలో స్థాపించబడ్డ ఆరోగ్యకేంద్రానికి ప్రారంభోత్సవం చెయ్యడానికి వెళ్లారు. ఆయనతో ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీ వి. అరకన్నాపుగారు, శ్రీ చేగూరి నాగేశ్వరరావు (ఎం. యల్. ఏ.) గారుకూడా ఉన్నారు. శ్రీ ఎ. అరన్ రావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

శ్రీ వింతమనేని బాలయ్యచౌదరిగారు, ఆంజనేయ శ్యామసుందర ప్రసాద్‌గారు, గ్రామ కాంగ్రెసు సంఘంవారు మంత్రికి మెమోరాండంలను సమర్పించారు.

మంత్రి సమాధానం చెబుతూ ప్రభుత్వంవారు ప్రజారోగ్యరీత్యా కృషిచేస్తున్నారని, దుర్భిక్షంవల్ల వైద్యాలు వసతులను విదిచిపెట్టి పల్లెలకు పోవడానికి ఇష్టపడక పోవడం చేత అనేక గ్రామాలలో వైద్యశాలలు మూసివెయ్యవలసి వస్తున్నదని, కొత్తగా స్థాపించిన ఆరోగ్యకేంద్రాలవల్ల గ్రామీణులు అధిక ప్రయోజనాలు పొందగలరని ఆశిస్తున్నానని చెప్పారు. శ్రీ ఏ. వీరయ్యచౌదరిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తెనాలి, నవంబర్ 10—

తెనాలి మునిసిపల్ కౌన్సిల్‌వారు శ్రీ దాది వెంకటనారాయణ చౌదరిగారి అధ్యక్షతను సమావేశమై గాంధీ స్మారకనిధికి 1000 రూపాయలు మంజూరు చేశారు.

పంచాయతీ రాజ్య స్థాపనద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారం

శ్రీ కల్లూర చంద్రమౌళిగారి ప్రకటన

తంజావూరు, నవంబర్ 8—

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు (మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి) కిపట్టుకోట పంచాయతీ బోర్డువారు నేడు సమ్మానపత్రం సమర్పించిన సందర్భంలో ఆయన జవాబిస్తూ దేశంలో సక్రమంగా పంచాయతుల స్థాపనావశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

ఈ సందర్భంలో ఆయన ఇలా అన్నారు:

"గ్రామాలలో పరిస్థితి మొదట చక్కబడితేనే గాని దేశాభ్యున్నతి సాధ్యపడదన్న విషయం అందరికి తెలిసినదే. ఈ విషయాన్ని ఎల్లరూ గుర్తించుతున్నారు. గనుక, గ్రామాభివృద్ధికై మద్రాసు ప్రభుత్వంవారు బద్ధకంకణులై వున్నారు.

"గ్రామ పంచాయతులను సక్రమంగా స్థాపించడంతో స్థానికావసరాలు, స్థానిక సమస్యలు సత్వరం సులభంగా పరిష్కారం కాగలవు. గాంధీజీ తలపెట్టిన రీతిగా పంచాయత్‌రాజ్యం ఏర్పాటు. అందుకై మద్రాసు ప్రభుత్వం కృషి చేస్తుందనే ఆశిస్తున్నాను,

"సహకార, గ్రామ పంచాయతు విధానాలను రెండింటినీ సక్రమంగా నిర్వహిస్తే, పేదలను పీడించే స్థానిక, గ్రామీణ సమస్యలు పరిష్కారం కాగలవనే నేను ఆశిస్తున్నాను.

మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి పర్యటన

మద్రాసు, నవంబర్ 11—

మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణశాఖ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు దిగువ కార్యక్రమం ప్రకారం కృష్ణాజిల్లాలో పర్యటనచేస్తారు:

14 వ తేదీ ఉదయం 6.25 విజయవాడకు వస్తారు. 10.30 బయలుదేరి మోటారుకారులో గుడివాడ చేరతారు. అక్కడ ఆర్. సి. ఎమ్. స్కూలును చూస్తారు. 12.30 తేలప్రోలుకు వస్తారు. 2 గంటలకు పిన్నా- వ్యవసాయ మహాసభలో పాల్గొంటారు. 6.30 కొండపల్లికి వెడతారు. అక్కడ గాంధీజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 7 గంటలకు విజయవాడకు వస్తారు.

15 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలోని రజతాది అంగాలలో జరిగే సర్వర్ల సమావేశంలో పాల్గొంటారు. నాటిరాత్రి మెయిలులో బయలుదేరి 16 వ తేదీ ఉదయానికి చెన్నపురికి వస్తారు.

మంత్రి శ్రీ కూర్మయ్యగారి తూర్పుగోదావరి జిల్లా పర్యటన కార్యక్రమం రద్దు

మద్రాసు, నవంబర్ 11—

ఇదివరలో ప్రకటించబడ్డ మద్రాసు ప్రభుత్వ గ్రామోద్ధరణ శాఖామంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి తూర్పుగోదావరిజిల్లా పర్యటన కార్యక్రమం వర్షాల మూలంగా రద్దు చెయ్యబడింది.

"ఆంధ్ర హెరాల్డ్"పై నిషేధం రద్దు

మద్రాసు, నవంబర్ 10—

"ఆంధ్ర హెరాల్డ్" (వైద్యుల రామారావుగారి సంపాదకత్వాన చెన్నపురి నుంచి వెలువడిన ఇంగ్లీషు వారపత్రిక)ను నిషేధిస్తూ గతంలో 16 వ తేదీని జారీచేసిన ఉత్తరువులను మద్రాసు ప్రభుత్వం రద్దుచేసినట్లు నేడు ప్రకటించబడినది.



ఆంధ్రరాష్ట్రవార్తలు

శ్రీకాకుళం

ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 3 గంటలకు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకివద్దనుంచి పెద్ద వుత్సవం బయలుదేరింది. పురజనులు, పెద్దలు, బాలామణి ఈ వుత్సవంలో పాల్గొన్నారు. సాయంకాలం 6 గంటలకు శ్రీ కలిశపల్లి నాగేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతను సెంట్రలు బ్యాంకి ఆధ్వర్యాన ఒక బహిరంగసభ హైస్కూలులో జరిగింది. పుర పెద్దలు చాలామంది సహకార సిద్ధాంతాన్ని గురించి మాట్లాడారు. సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ పుప్పాల కామేశ్వరరావు నాయుడుగారి వందనాలతో సభ ముగిసింది.

మదనపల్లి

మదనపల్లిపట్టణంలో రాత్రివేళల దొంగతనాలు రోజురోజుకు ఎక్కువవుతున్నవి. జాగ్రత్తగా వుండవలసిందిగా అధికారులు దండోరా మూలంగా ప్రజలకు హెచ్చరికచేశారు.

నిడదవోలు

కొవ్వూరు తాలూకా ఆయుర్వేద వైద్యసంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ వాతపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను ఈ నెల 7 వ తేదీని సమావేశమై ఆనవాలిహాలుపై నిషేధాన్ని తొలగించాలనీ "బి" క్లాసు ఆయుర్వేద మెడికల్ సర్టిఫికేట్లను త్వరలో వైద్యులకు అందజేయ్యాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

గుంటూరు

స్థానిక న్యాయవాది ప్రముఖుడు శ్రీ దేశరాజు హనుమంతరావుగారు స్వర్గస్థులైన సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ గొల్లపూడి రామశాస్త్రయ్యగారి చిత్రపటాన్ని న్యాయవాదసంఘ కార్యాలయంలో 7 వ తేదీ వుదయం ఆవిష్కరించారు.

ఆచార్య రంగాకు జోహార్లు

ప్రతి ఆంధ్ర ప్రాంతంలో వైభవంగా జన్మదినోత్సవం

విజయవాడలో

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో యిక్కడ 7 వ తేదీ సాయంత్రం గాంధీజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో విజయవాడ మునిసిపల్ చెయిర్‌మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. సభకు ప్రముఖులు పలువురు హాజరైనారు.

భగవంతుడు శ్రీరంగాగారికి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీనాయుడు, అస్సాం గవర్నర్ అక్బర్ హైదరీ, పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ కె. యన్. కట్జూ, కేంద్రప్రభుత్వ కార్మికశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రాం, మద్రాసు ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్, మంత్రులు శ్రీ కళా వెంకట్రావుగారు, శ్రీ కూర్మయ్యగారు, డాక్టర్ టి. యస్. యస్. రాజన్, శ్రీ భక్తవత్సలంగారు, మైసూరు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్దలింగయ్యగారు, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్, మద్రాసు కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు, డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు, మరి కొందరు ప్రముఖులు సందేశాలు పంపారు.

శ్రీ తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు, మిస్టర్ బాషా, శ్రీ శాస్త్రి వెంకటనర్సయ్యగారు, కవితలు రచించిన ప్రశంసా పద్యాలు సభా ప్రారంభంలో చదువబడినవి.

అధ్యక్షులు డాక్టర్ చలపతిరావుగారు ప్రసంగిస్తూ రంగాగారు కర్షక లోకానికి, పేద ప్రజోద్ధరణకు చేస్తున్న సేవను తెలియజేశారు.

తరువాత శ్రీ కాశీశ్వరరావుగారు ఉపన్యసిస్తూ రైతు ఉద్యమ చరిత్రను సమీక్ష చేశారు, శ్రీ రంగాగారి కృషిఫలితంగానే రైతు ఉద్యమం నేడింత అభివృద్ధి పొందగలిగిందన్నారు. రైతు ఉద్యమం శ్రీ రంగాగారి నాయకత్వాన ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

శ్రీ ఏటుకూరి వేంకటనర్సయ్యగారు మాట్లాడుతూ రంగాగారి ప్రతిభను ప్రశంసించారు. అనంతరం శ్రీ గుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు తమ ఉపన్యాసంలో నేడు కాంగ్రెసువర్గాలలో ప్రబలియున్న అవినీతిపై విశదవిమర్శ చేశారు. శ్రీ రంగాగారి నాయకత్వాన్ని అభినందిస్తూ, రంగాగారు కరుడు సహోద్యమాల నాయకుడు కాలేదని, కేవలం స్వయంకృషివల్లనే పైకివచ్చిన ప్రజానాయకుడని బలరామకృష్ణయ్యగారు చెప్పారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి తిరిగి ఆయననే ఎన్నుకోడంవల్ల ప్రజానీకానికి, ముఖ్యంగా రైతాంగానికి ఆయనపైగల అచంచల ప్రేమాభిమానాలు తెలుస్తున్నవన్నారు. అట్టి నాయకుడు లభించడం ఆంధ్రుల భాగ్యమని, ఆయన ఆయురారోగ్యాలు కలిగి చిరకాలం ప్రజాసేవ చేస్తుండాలని బలరామకృష్ణయ్యగారు కోరారు.

ఇడుపులపాడులో

7 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యాన విద్యార్థి కాంగ్రెస్‌వారిచే రైతునాయకుడు ఆచార్య యన్. జి. రంగాగారి చిత్రపటం అలంకరించబడి ఊరేగించబడింది. సాయంత్రం 7 గంటలకు గ్రామకాంగ్రెసుకార్యాలయం వద్ద శ్రీ పుల్లెల రాఘవులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ పుల్లెల రత్తయ్యగారు (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) మాట్లాడుతూ, రంగాగారు జాతీయోద్యమములో పాల్గొనినప్పటినుంచి నేటివరకు ఆంధ్ర ప్రజానీకానికి చేసిన సేవను తెలియజేశారు. మిస్టర్ ఎస్. జోసఫ్ (గుంటూరుజిల్లా వ్యవసాయ కూలీకాంగ్రెస్ అధ్యక్షులు) కూడా శ్రీ రంగాగారి సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

నరసింగబెల్లిలో

7 వ తేదీని ఆచార్య రంగాగారి జన్మదినోత్సవం అనకాపల్లితాలూకా నర్సింగబెల్లిలో కిసాన్ కాంగ్రెసు, గ్రామ కాంగ్రెసుసంఘాల యాజమాన్యాన శ్రీ మజ్జి పయిడయ్యనాయుడుగారి అధ్యక్షతను సభ వైభవంగా జరుపబడింది. సాయంత్రం నర్సింగబెల్లి బోర్డు ప్రాథమిక పాఠశాలావరణలో బహిరంగసభ జరిగింది. దక్షిణ విశాఖజిల్లా కార్యదర్శి శ్రీ వీశెట్టిఅప్పారావుగారు, అనకాపల్లితాలూకా కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మజ్జి పోతురాజు నాయుడుగారు శ్రీ రంగాగారి జీవితాన్నిగురించి రైతుసంఘాల బాధ్యతనుగురించి ఉపన్యసించారు.

ద్రాక్షారామంలో

7 వ తేదీ ఉదయం రైతు నాయకుడు ఆచార్య యన్. జి. రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో తూర్పుగోదావరిజిల్లా అర్చక సంఘం వారు శ్రీ భీమేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ ఆయులూరి సుబ్రహ్మణ్య గురుక్కళ్‌గారి అధ్యక్షతను సమావేశమైనారు. శ్రీ రంగాగారి ప్రజాక్షేమం నిమిత్తం చిరాయురారోగ్యాలతో వర్ధిల్లేటట్లు చెయ్యవలసిందిగా ప్రార్థిస్తూ శ్రీ భీమేశ్వరస్వామికి అభిషేకం చేశారు. అనంతరం రంగాను గురించి వారి ప్రజాసేవను గురించి కార్యదర్శి శ్రీ కళ్ళేపల్లి రామమూర్తిగారు, సహాయకార్యదర్శి వాదంపూడి వెంకటశాస్త్రిగారు మాట్లాడారు. పిమ్మట శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

దుర్గిలో

దుర్గిగ్రామంలో జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజర్ ఆధ్వర్యాన 7 వ తేదీని ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవం జరుపబడింది. సాయంత్రం 7 గంటలకు నెహ్రూ విగ్రహంవద్ద బహిరంగసభ డాక్టర్ యం. డి. జాన్ అధ్యక్షతను ఏర్పాటు చేయబడింది. ఆచార్యరంగాగారినిగురించి స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వి. వి. నర్సింహాచార్యులుగారు శ్రీ యన్. సుదర్శనరావుగారు దుర్గిగ్రామ మునసబు శ్రీ కోట రామయ్యగారు మరి కొంతమంది ప్రముఖులు ఉపన్యసించారు. తరువాత శ్రీ చిరుమామిళ్ళ నారాయణగారి వందనసమర్పణతో సభముగిసింది.

పెదనలో

7 వ తేదీని రంగా 49 వ జన్మదినోత్సవ సందర్భంలో పెదన పట్టణ కాంగ్రెస్ సేవాదళమువారు శ్రీ రంగాగారి చిత్రపటాన్ని కాంగ్రెస్ సేవాదళం ఆఫీసువద్దనుంచి ప్రభాత్ భేరీతో ఊరేగించడం జరిగింది. సాయంకాలం 6 గంటలకు కాంగ్రెస్ సేవాదళం ఆఫీసువద్ద స్థానిక కాంగ్రెస్ సేవాదళ బోర్డు ప్రధానకార్యదర్శి శ్రీ కాకర్ల వెంకటసుబ్బారావు నాయుడుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. పటుల రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళం ఆఫీసర్ శ్రీ సామిరెడ్డి సత్యన్నారాయణరెడ్డిగారు రంగాజీ జీవిత విశేషాన్నిగురించి మాట్లాడారు. శ్రీ శేషగిరిరావుగారుకూడా ప్రసంగించారు.

గుణుపురంలో

7 వ తేదీని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో గుణుపురం డివిజన్ ఆంధ్రా కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కొత్తపల్లి రామమూర్తినాయుడుగారి అధ్యక్షతను కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో సభ జరిగింది. పతిత పీడిత ప్రజానీకాన్ని ఉద్ధరించడం నిమిత్తం వివిధ రంగాలలో శ్రీ రంగాగారు చేస్తున్న కృషిని తెలియజేస్తూ పలువురు ప్రసంగించారు.

కురుపాంలో

ఆచార్య రంగాగారి 49 వ జన్మదినోత్సవం ఈ నెల 7 వ తేదీని కురుపాంగ్రామంలో వైభవంగా జరుపబడింది. స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మంతిన కలిట్నాజయ్యగారు, శ్రీ వనుమర్తి రాఘవరావుగారు, శ్రీ జంధ్యాల సుబ్బారావుగారు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు తమఉపన్యాసాలలో శ్రీ రంగాగారి జీవిత విశేషాలను, దేశపరిస్థితులను తెలియజేశారు. సభకు డాక్టర్ ఏ. సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

కొణిజర్లలో

రైతు నాయకులు ఆచార్య యన్. జి. రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో 7 వ తేదీని నందిగామతాలూకా కొణిజర్ల గ్రామంలో 7 వ తేదీ రాత్రి 8 గంటలకు గ్రామ కాంగ్రెస్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవభక్తిని సీతారామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ రంగాగారి జీవిత విశేషాలను తెలియజేస్తూ, రైతులకు, కార్మికులకు ఆయన చేస్తున్న సేవను ప్రశంసిస్తూ పలువురు ప్రసంగించారు శ్రీ రంగాగారికి సమర్పించడం నిమిత్తం 500 రూపాయలు వసూలు చెయ్యబడింది.

బరంపురంలో

7 వ తేదీని ఆంధ్రభాషాభివర్ధినీ సమాజంలో శ్రీమతి ఆ లక్ష్మీబాయమ్మ (ఎం. ఎల్. ఏ) గారి అధ్యక్షతను జరిగిన పౌరసభలో ఆచార్య రంగాగారికి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయనకు బరంపురం పౌరులు తమ అపార ఆనందాన్ని, వారికి అభినందనాలు అర్పిస్తూ ఆయన దేశానికి యింకా అధికంగా సేవచెయ్యడం నిమిత్తం భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ప్రసాదించుగాక యని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

గుత్తావిల్లిలో

ఆచార్య రంగాగారి జన్మదినోత్సవ సందర్భంలో ఈ గ్రామంలో 7 వ తేదీని ఆచార్యగారి చిత్రపటానికి పుష్పమాలలు వెయ్యబడినవి. రంగాగారు రైతులోకానికి చేసిన సేవను గురించి పలువురు ఉపన్యసించారు.

గోవాడలో

ఇక్కడ 7 వ తేదీన శ్రీ ఆలపాటి సూర్యనారాయణ చౌదరిగారి అధ్యక్షతను "ఆచార్య రంగా"గారి జన్మదినోత్సవ సభ జరిగింది. సభలో పలువురు రైతునాయకుని గుణగణాలను, ఆయన దేశసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

విద్యామంత్రికి ఆంధ్రాటీచర్స్ ఫెడరేషన్ మెమోరాండం

కార్యదర్శి ప్రకటన

భీమవరం, నవంబర్ 11—

ఆంధ్రా టీచర్స్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ బోడూరి జోగయ్యగారు యిలా తెలియజేస్తున్నారు:

"మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ ఈ నెల 13,14,15 తేదీలలో ఉభయ గోదావరిజిల్లాలలో పర్యటన చెయ్యనున్నారు. ఈ సందర్భంలో భీమవరంలో 14 వ తేదీ సాయంత్రం 4 గంటలనుంచి 5 గంటల వరకు ఆంధ్రా టీచర్స్ ఫెడరేషన్ వారికి ఇంటర్వ్యూ యివ్వడానికి అంగీకరించారు.

"ఆ సమయంలో ఆంధ్రా టీచర్స్ ఫెడరేషన్ కార్యవర్గం యాజమాన్యాన మంత్రికి ఒక మెమొరాండం సమర్పించడానికి నిర్ణయింపబడింది. అప్పుడు జరగనున్న సభకు ఫెడరేషన్‌కు అనుబంధంగా ఉన్న ఉన్నత పాఠశాల, జిల్లాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, పాఠశాల ప్రతినిధులు హాజరు కావలసిందిగా కోరుతున్నాను."

రేషనింగ్ విధానం

మార్చి నెలాఖరులోగా పూర్తిగా అమలు

మద్రాసు, నవంబర్ 11—

ప్రస్తుతపు ఏర్పాట్ల ప్రకారం చెన్నరాష్ట్రమంతటా తిరిగి రేషనింగ్ అమలుపరచడం 1949 మార్చి నెలాఖరులోగా పూర్తికాగలదని తెలుస్తున్నది.

రేషనింగ్ అమలుపరచడానికి ముందుగా చేయదగు కార్యక్రమాలు అన్ని జిల్లాలలోను యిప్పుడు నిర్వహించబడుతున్నవి. డిసెంబర్ నెలాఖరులోగా చెంగల్పట్టు జిల్లాలో రేషనింగ్ తిరిగి అమలుపరచబడగలదని తెలుస్తున్నది.

బర్మా బియ్యం దిగుమతి

1500 టన్నుల బర్మా బియ్యంతో ఒక ఓడ నవంబర్ 10 వ తేదీని మద్రాస్ హార్బర్ చేరింది. ఈ కోటాలో 500 టన్నులు మైసూర్ సంస్థానానికి పంపబడుతవి.

నవంబర్ తొమ్మిదవ తేదీని 1761 టన్నుల సయాం బియ్యంతో ఒక ఓడ కొచ్చిన్ హార్బర్ చేరింది. ఈ కోటా కొచ్చిన్‌కు, తిరువాన్కూరుకు ప్రత్యేకించబడింది.

విశాఖ రేవులో "ఢిల్లీ" యుద్ధనౌక

విశాఖపట్టణం, నవంబర్ 11—

ఇండియా మొదటి యుద్ధనౌక హెచ్. ఎమ్. ఐ. ఎస్. "ఢిల్లీ", దాని చిన్ననౌకలు హెచ్. ఎమ్. ఐ. ఎస్. "కృష్ణ", హెచ్. ఎమ్. ఐ. ఎస్. "నర్బదా" నేటి సాయంకాలం నాలుగు గంటలకు విశాఖపట్టణం హార్బర్ చేరినవి. నౌకలు హార్బర్ చేరుతున్న సమయంలో సముద్రతీరాన వున్న ప్రజలు, కొండ గుట్టల పైకెక్కిన ప్రజలు హర్షధ్వానాలుచేసి తమ సంతసం ప్రకటించారు.

హార్బర్ మూడవ ప్లాట్‌ఫారంవద్ద "ఢిల్లీ" నౌకను లంగరు వేసినారు. అక్కడ పురప్రముఖులు పెక్కుమంది, జిల్లాకలెక్టర్ శ్రీ పెనాయ్ నౌకకు స్వాగతం యిచ్చారు.

హార్బరు చేరగానే రాయల్ భారత నౌకాదళాధిపతి, రియర్. అడ్మిరల్ టి. ఎస్. హాల్ నౌక దిగివచ్చి, హెచ్. ఎమ్. ఐ. ఎస్ "సర్కార్స్" ఉద్యోగులు సమర్పించిన సైనిక వందనం అందుకొన్నాడు. కమాండర్ జి. ఎస్. కపూర్ ("సర్కార్స్" నౌకకు ప్రధానోద్యోగి) శ్రీ పెనాయ్‌ను, డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి శ్రీ వి. కృష్ణ గారలను రియర్ అడ్మిరల్‌కు పరిచయం చేశారు. సింధియా నేవిగేషన్ కంపెనీ ప్రతినిధులను కూడా ఎరుకపరచారు.

అనంతరం కమాండర్ కపూర్, కొందరు ప్రముఖులు రియర్ అడ్మిరల్‌ను నౌకమీద కలుసుకొన్నారు.

ఇక్కడి పత్రికా ప్రతినిధులకు "ఢిల్లీ" పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ నౌకలోని, అన్ని భాగాలను చూపించారు.

హెచ్. ఎమ్. ఐ. ఎస్. "రోహిల్‌ఖండ్"

మద్రాసు నవంబర్ 12—

హెచ్. ఎమ్. ఐ. ఎస్. "రోహిల్‌ఖండ్" విశాఖపట్టణంనుంచి బొంబాయికి బయలుదేరి నిన్న సాయంకాలం మద్రాస్ చేరుకొన్నది.

చెట్‌పట్ స్టేషన్‌లో దౌర్జన్యం

ముగురికి కఠినశిక్ష

మద్రాసు, నవంబర్ 10—

గడచిన జనవరిలో చెట్‌పట్ స్టేషన్‌లో ఒక ప్రయాణీకుని పర్సు దొంగిలించి, ఆ పిమ్మట స్టేషన్‌మాస్టర్‌ను, ఒక రైల్వే హెడ్‌కాన్‌స్టేబిల్‌ను మారణాయుధాలతో తీవ్రంగా గాయపరచిన నేరానికి దాస్, మురుగేసన్, వెల్లాయ్, మణి అనే నలుగురికి వరుసగా మూడు, ఏడు, ఏడు, ఐదు ఏండ్ల కఠినశిక్షను విధిస్తూ నేడు మద్రాస్ హైకోర్టులో మిస్టర్ జస్టిస్ కె. సుబ్బారావుగారు తీర్పుచెప్పారు.

జిల్లా రిజిస్ట్రార్ల జీతాల స్కేలు

మద్రాస్, నవంబర్ 10—

జిల్లా రిజిస్ట్రార్లుగా ప్రమోట్ చేయబడిన సబ్-రిజిస్ట్రార్లకు రూ 230-30/2—320-40/2-400-50/2—500 ల స్కేలును నిర్ణయిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. వీరికి ఈ స్కేలులో మొట్టమొదటే రూ. 260 ల జీతం యివ్వబడుతుంది.

1948, జూలై ఒకటవ తేదీనుంచి ఈ ఉత్తరువు అమలులోకి వస్తుంది.

పాల్వంచ తాలూకాలో కమ్యూనిస్టుల దుశ్చర్యలు

గ్రామస్థుని అపహరణ

భద్రాచలం, నవంబర్ 11—

పాల్వంచ తాలూకా ఏదేరు గ్రామస్థుడు శ్రీ షామీదు రామారావుగారిని (50) 20 మంది సేట్ కమ్యూనిస్టులు 9 వ తేదీని ఎత్తుకు పోయినట్లు వార్త వచ్చినది. ఈ సంగతి తెలియగానే ప్రత్యేక సాయుధ పోలీసులు తిమ్మాపేటకు, చుట్టుపట్ల ప్రాంతాలకు వెళ్ళారు. తరువాత దర్యాప్తు తీసుకొని దానికి మిలిటరీ ప్రభుత్వానికి పరిస్థితులు తెలియజెయ్యబడినవి.

దాపులూరులో 32 మంది కమ్యూనిస్టుల అరెస్టు

తెనాలి, నవంబరు 10—

తెనాలితాలూకా దాపులూరుగ్రామంనుంచి వచ్చిన వార్తలను పురస్కరించుకొని, తెనాలి పోలీసు అధికారులు రిజర్వుదళాన్ని తీసుకువెళ్ళి, 32 మందిని కమ్యూనిస్టు లనేఅనుమానంపై అరెస్టు చేశారు. వారు తెనాలి సబ్‌జైలులో రిమాండులో ఉంచబడ్డారు.

నిడదవోలులో ముస్లిం డాక్టర్ అరెస్టు

నిడదవోలు, నవంబర్ 10—

హైదరాబాదులో రజాకార్ ఉద్యమంలో పనిచేశాడనే అనుమానంపై ఈ నెల 8 వ తేదీని స్పెషల్‌పోలీసువారు నిడదవోలులోని డాక్టర్ ఎం. ఏ. ఖాన్‌ను అరెస్టు చేశారు. ముస్లిం లీగుకు సంబంధించిన కొంత రికార్డుకూడా స్వాధీనం చేసుకోబడింది.

ఆంధ్రరాష్ట్ర ధాన్యోత్పత్తిదార్ల ద్వితీయ మహాసభ వాయిదా

(మన విలేఖరి)

విద్యుద్రోలు నవంబర్ 9—

నవంబర్ 15 వ తేదీన మాచవరంలో జరుగవలసివున్న "ఆంధ్ర రాష్ట్ర ధాన్యోత్పత్తిదార్ల ద్వితీయ మహాసభ" నవంబర్ 21 వ తేదీని వాయిదా వెయ్యబడింది.

విజయవాడ నగర కేంద్రకాంగ్రెస్ ఎన్నికలు ఈ నెల 16 వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడలోని ఆంధ్రరత్నభవనంలో జరుగుతవని, ఆదేశంలో 11 గంటలకు నగరంలోని 8 డివిజనులకు (ప్రత్యేకంగా) అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోడానికి వేరువేరుగా ఆయా డివిజను సభ్యుల సమావేశాలు జరుగుతవనీ శ్రీ కాకాని వెంకటరత్నం (పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు)గారు తెలియజేస్తున్నారు.

మార్కెట్ వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 11—

అమ్మకం వస్తువు	రు. అ. పై.	
సవరం దిల్లీరకం	78 2.0	
సాదా బంగారం	118 12.0	
[illegible] బంగారం	112. 4.0	
వెండి వంపకంలా	177. 8.0	
వెండి తులం	1.13.0	
వేరుశెనగ గింజలు		
(581 పౌనులు) మెషిన్ నరకు కొత్త బజారు ధర	148-0-0	149. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	306-0-0	308. 0.0
కొబ్బరినూనె		
(30 వీసెలు) గల డబ్బి 14		42.0.0
ఆముదం		
(500 పౌన్లు) ఖాతా	330-0-0	335. 0.0
పంచదార		
(2 బండ్లు) "కాన్‌పూర్"	107-0-0	108. 0.0

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ ద్వాదశి శనివారం నవంబర్ 13-వ తేదీ

ద్వాదశి రాత్రి 9.4 గంటలవరకు
ఉత్తరాభాద్ర నక్షత్రం పగలు 10.27 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 11.30 నుండి 1.14 గంటలవరకు

మద్రాసు రేడియో

ఆదివారం, నవంబర్ 14

211 మీటర్లలో: ఉదయం 7-10 ని. ఎస్. జయరామన్, (రికార్డులు). మధ్యాహ్నం 1-40 గ్రామఫోను రికార్డులు. 2-15 ఆట విడుపు 3.0 గంటలకు సి. ఎస్. రామయ్యంగార్, (గాత్రము). 5-30 ఎస్. గణేశన్ (గాత్రము). 6-30 శకుంతల శ్రీనివాసన్, (గాత్రము). 6-45 సి. ఎ. నారాయణన్, (గాత్రము). 7-45 మాధవన్ (గాత్రము). 8.30 ఎమ్. ఎస్. రంగప్ప (వేణుగానం).

41:82 మీటర్లలో: ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో: మధ్యాహ్నం 3.5 తెలుగులో వార్తలు.

60,98 మీటర్లలో: సాయంత్రం, 6.30 గ్రామ కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు. 7.30. గోష్ఠి. 8.40 వి. సుబ్రహ్మణ్య అయ్యర్ (గాత్రము).

నికార్సైనట్టియు, మితవ్యయకారియైన కారు
వెంటనే విడుదలకు ఆర్డర్లు "బుక్" చేయుచున్నాము

ఈ క్రింది వారిని కలుసుకొనుడు:
ది యూనియన్ కంపెనీ (మోటార్సు) లిమిటెడ్
బ్రాంచీలు:—బెంగుళూరు, ఉదకమండలము :: మౌంట్‌రోడ్డు, మద్రాసు

నిజాం సైన్యాల తగ్గింపు

పాకిస్థానీయులకు ముందుగా స్వస్తివాచకం

హైదరాబాదు, నవంబర్ 11—

ఇప్పుడు వున్న నిజాం సైన్యాలను ఆరునెలల నాటికి సగానికిసగం తగ్గించివేయడానికి కార్యక్రమం నిశ్చయించబడిందని, అందరికన్నా ముందు నిజాం సైనికులుగా వున్న పాకిస్థాన్ వాస్తవ్యులు వెళ్ళిపోతారని నిజాం సైన్యం ప్రతినిధి నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

నిజాం సైనికుల విడుదలకు అంతిమ అంచెలుగా తయారుచేయబడిన కార్యక్రమాన్ని వివరిస్తూ ఆయన ఈ కింది వివరాలనుకూడా తెలియజేశారు.

గత యుద్ధానంతరం, ఇండియా అంతటా సైనికుల విడుదలకోసం రాష్ట్రాలలో ఏర్పాటు చేయబడిన ఆఫీసులను పోలిన నిజాం కేంద్ర సైనిక కార్యాలయానికి అనుబంధంగా బ్రిగేడియర్ జి. టి. డామరెట్ ఆధ్వర్యంకింద నూతనంగా ఒక ఆఫీసు ఏర్పాటు చేయబడి, దానిద్వారా నిజాం సైనికుల విముదల కార్యక్రమం ప్రారంభించబడుతుంది.

నిజాంకు మొత్తంమీద 10,000 సైనికులు మాత్రమే వుండబడతారు. నిజాం సైన్యాల ఆధ్వర్యంలోవున్న భవనాలుకూడా ఖాళీచేయబడుతవి.

నిజాం సైనికాధికారులుగావున్న బ్రిటిష్ ఆఫీసర్లను గురించి మాట్లాడుతూ వీరిలో అధిక సంఖ్యాకులు ఇదివరకే వెళ్ళిపోయారని మిగిలినవారుకూడా తమ కంట్రాక్టు కాలపరిమితి పూర్తి కాగానే వెళ్ళిపోతారని అన్నాడు.

చాలాకాలంనుంచి సైనికులుగావుండి పెన్షన్లు తీసుకోడానికి సిద్ధంగా వున్నవా రందరికీ ముందుగానే పెన్షన్లు ఇచ్చివంపించి వేస్తున్నారని తెలియజేశారు.

ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనర్ కార్యాలయోద్యోగి మేజర్ ఎల్. సి. గ్రే హైదరాబాదు వచ్చారని యునైటెడ్ ప్రెస్ విలేఖరిద్వారా వార్త వచ్చింది.

నిజాంపై పోలీసుచర్యలు ప్రారంభం కావడానికిముందు హైదరాబాదులోని యూరపియన్లు ఈయన అధ్వర్యంకిందనే తరలింప బడ్డారు. అయితే తరలించబడిన యూరపియన్ల ఆస్తులు, ఉద్యోగాలు వగైరా సమస్యలనుగురించి స్థానిక అధికారులతో చర్చించడానికి ఈయన ప్రస్తుతం హైదరాబాదు వచ్చాడని ఈ సందర్భంలో తెలుస్తున్నది.

నిజాం సైన్యాలలోని పాకిస్థాన్ అధికారులను స్వస్థలాలకు పంపించడం సందర్భంలో పాకిస్థాన్ ప్రభుత్వం అభిమతాన్నిగురించి ఉన్నతవర్గాలద్వారా చర్చజరగుతుందనికూడా ఈ సందర్భంలో తెలుస్తున్నది.

అసఫ్జా వంశీకుల సమితి అధ్యక్షునిపై విశ్వాసరాహిత్య తీర్మానం

హైదరాబాదు, నవంబరు 11—

హైదరాబాదు ఆసఫియా వంశీకులకు ప్రాతినిధ్యం వహించే మజ్లిస్-సాహెబజాదా అధ్యక్షుడు మీరగోహరాలీ (80 సంవత్సరాల వయస్సు) పట్ల విశ్వాసం లేదని నూరుమంది నవాబుపై వంశీకులు సంతకాలుచేసిన మెమోరాండం నిజాం నవాబుకు అందజేయబడింది.

మజ్లిస్ వర్కింగ్ కమిటీ కూడా తమ అధ్యక్షునిమీద విశ్వాసరాహిత్యతీర్మానం చేసింది. ఆదివారంనాడు సమావేశం జరుగు మజ్లిస్ సర్వసభ్య సమావేశంలో కూడా ఈ తీర్మానం ప్రతిపాదింపబడుతుంది.

సర్దార్ వల్లభాయిపటేల్ 74 వ జన్మదినోత్సవ సందర్భంలో తమ అభివందనాలు తెలియజేయాలని వర్కింగ్ కమిటీ తీర్మానించిందని, కాని సర్దార్ పటేల్కు పంపించే టెలిగ్రాముమీద సంతకం పెట్టడానికి మజ్లిస్ అధ్యక్షుడు సాహెబ్జాదా మీర్ గోహరాలీ నిరాకరించాడని అందువల్లనే విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టబడిందని తెలుస్తున్నది.

నిజాంలో మొహరం

సినిమాలు మూసివేయాలనడంతో ఆలజడి

సికిందరాబాదు, నవంబరు 11—

మొహరం పండగ సందర్భంలో హైదరాబాదు సంస్థానం అంతటా సినిమాహాలు లన్నీ రెండురోజులపాటు మూసివేయాలని పోలీసు అధికారులు ఉత్తరువులు జారీచేశారు.

అయితే ఈ ఉత్తరువులను వెంటనే రద్దుచేయాలని సినిమాహాలు యజమానులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముస్లిమేతరులంతా ఈ ఉత్తరువుల పట్ల తెలియగానే తమ అసమ్మతిని తెలియజేశారు.

నిజాంలో ముస్లింలు చాలా అల్పసంఖ్యాకులుగా వున్నారని, అంతగా కావాలంటే వారు సినిమాహాలులకు రాకుండా అధికారులు నిషేధాజ్ఞలు జారీ చేయవచ్చునని, మొహరం సెలవులలో ఇతరులుకూడా సినిమాలు చూడటానికి వీలులేకుండా ఇలాంటి ఉత్తరువులు జారీ చేయడం తమ సివిల్ హక్కులను తగ్గించడమేననికూడా వీరు అంటున్నారు.

నిజాంలో వార్తాసౌకర్యాలు

అభివృద్ధిపరచడానికి ఆలోచన

హైదరాబాదు, నవంబర్ 11—

హైదరాబాదు సంస్థానంలో ఆటోమాటిక్ టెలిఫోన్ పద్ధతి ఏర్పాటుకు, కేబుల్స్ వంపిందదానికి వీలుగా జరగవలసిన కార్యక్రమాల పరిశీలనకుగాను ఇండియా ప్రభుత్వం టెలిఫోన్ వర్క్షాపులశాఖ జనరల్ మేనేజరు శ్రీ ఆర్. నటరాజన్, ఇంగ్లండులోని టెలిఫోన్ కంపెనీ ప్రతినిధి మిస్టర్ కె. పిన్నీ నేడు ఇక్కడకు వచ్చారు.

హైదరాబాదు నగరంలో ఆధునాతన టెలిఫోన్ ఎక్స్చేంజి యంత్రాల స్థాపనకు 68 లక్షల రూపాయలతో ఇదివరకే ఒక ప్రణాళిక తయారు చేయబడింది. తిరుమల్గిరి దగ్గరవున్న ట్రంక్ టెలిఫోన్ ఎక్స్చేంజినికూడా అభివృద్ధిపరచడానికి ఆలోచనలు జరుగుతున్నవి.

"నవాబ్ దొరతనం వద్దు"

"నిజాం సంస్థానాన్నే మిగల్చవద్దు"

షెడ్యూల్డ్ తరగతుల ఫెడరేషన్ తీర్మానం

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 11—

హైదరాబాదు షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ శ్రీ జె. హెచ్. సుబ్బయ్యగారి అధ్యక్షతను నేడు సమావేశమై నిజాం నవాబును పదవీభ్రష్టుని చేయాలని, నిజాం సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించాలని తీర్మానించింది.

"నిజాం నవాబు సంస్థానపాలకుడుగా రజాకార్లతో కలిసి తనప్రజలకు, ఇండియన్ యూనియన్కు వ్యతిరేకంగా కుట్రచేయడంతో తన ప్రజల భక్తివిశ్వాసాలను కోల్పోయి, సంస్థానంపై తనకు వున్న హక్కును కోల్పోయాడని మేము అభిప్రాయపడుతున్నాం" అని వర్కింగ్ కమిటీ నిన్న చేసిన తీర్మానంలో పేర్కొనబడింది.

"ఇండియన్ యూనియన్లో లీనం అయినప్పటికీ హైదరాబాదు సంస్థానాన్ని నేటి స్థితిలో వుంచటం షెడ్యూల్డు తరగతుల అభివృద్ధికి భంగకరం" అని కూడా మరొక తీర్మానంలో వివరిస్తూ భాషాప్రయుక్త విభజన జరగాలనికూడా పేర్కొనబడింది.

"నిజాం భవితవ్య నిర్ణయానికి నిర్మాణం జరుగు రాజ్యాంగపరిషత్తులో షెడ్యూల్డు తరగతుల జనాభానుబట్టి ప్రత్యేక నియోజకాధికారంతో ప్రాతినిధ్యం వుండా"లని కూడా మరొక తీర్మానం చేయబడింది. నిజాం జనాభాలో అరవవంతు షెడ్యూల్డు తరగతులవారు వున్నారని, వారికి తాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని వీరి వాదన.

"నిస్సహాయులుగా వున్న షెడ్యూల్డు తరగతులమీద ప్రతిరోజూ సంస్థాన సవర్ణ హిందువులు చేస్తున్న అత్యాచారాలను" వెంటనే అరికట్టడానికి మిలిటరీ గవర్నర్ తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తూ మూడవ తీర్మానంచేశారు.

"విభజన సమస్యపైనే ఓటింగ్"

"భాషాప్రయుక్తంగా హైదరాబాదు సంస్థాన విభజన జరగాలా, లేదా అన్న సమస్యమీద ఎన్నికలు జరిగితేనే షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ ఆ ఎన్నికలలో పాల్గొంటుంది" అని దాని అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. సుబ్బయ్యగారు నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు. సంస్థానంలో ఏ విధంగాను ఫ్యూడల్ వ్యవస్థ వుండటాన్ని తాము సహించమనికూడా ఉద్ఘాటించాడు.

త్వరలోనే నిజాం రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం జరగాలనే అభిప్రాయానికి తాను వ్యతిరేకిస్తున్నానని అంటూ ఆయన ఇలా అన్నాడు:

"ఇదివరకు హైదరాబాదులో ఎన్నికలు జరగలేదు. సంస్థాన ప్రజలలో చాలామంది నిరక్షరాస్యులు. రాజకీయంగా వారికి ఏ విషయం తెలియదు. అలాంటి పరిస్థితులలో ఒక్క వయోజనాధికారంతో ఎన్నికలు జరగడం దేనికో నాకు బోధపడడంలేదు. ఒకవేళ ఎన్నికలు జరిగినా, భాషా విభజన సమస్యమీదనే జరగాలి"

ఇంక నిజాంలో ప్రధాన రాజకీయపక్షంగావున్న స్టేట్ కాంగ్రెస్ అంతరంగికమైన అనేక సమస్యలను పరిష్కరించుకొంటూ, ఈ మధ్యను జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రధాన సమస్యలపై "అంతిమ నిర్ణయం ప్రజలదే" అని తీర్మానం చేసింది. కాని, ఈ తాటస్థ్య వైఖరిని స్టేట్ కాంగ్రెస్ అవలంబించదని, నిజాంలో ఎన్నికలు జరిగే సందర్భంలో ప్రజలకు సరైన మార్గం చూపుతూ నాయకత్వంవహించవలసిన అవసరం ఏర్పడుతుందని కాంగ్రెస్ హైకమాండులోని కొన్ని వర్గాలు ప్రకటించినవి.

"ఈలోగా, నిజాం స్టేట్ కాంగ్రెస్లో అధిక ప్రాబల్యం కలిగిన హైదరాబాదు ఆంధ్రాకాంగ్రెసు వర్కింగ్ కమిటీ సోమవారంనాడు సమావేశమై జయపూర్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని అభినందిస్తూ చేసిన తీర్మానంలో భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణావశ్యకతను గురించి తన అనుకూలత ప్రకటించింది.

నిజాంలోని 16 జిల్లాలలోను 10 జిల్లాలలో ఆంధ్రా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నది. సంస్థానంలోని 160 లక్షల జనాభాలోను, దాదాపు 80 లక్షల మందికి ఆంధ్రాకాంగ్రెసు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ వారు కూడా కేంద్ర కమిటీ చేసిన తీర్మానం ప్రకారం, సంస్థాన విభజనకు అనుకూలంగా వున్నారు.

అయితే, నిజాంను తాత్కాలికంగా నైనా యథాస్థితిలో వుంచాలని అనేకమంది మితవాద నాయకులు, పారిశ్రామికులు, వాణిజ్య వేత్తలు, ధనికులు, ఉర్దూమాట్లాడే మైనారిటీ వర్గాలవారు మాత్రం కోరుతున్నారు.

"ముస్లింలుకూడా బలపరుస్తారు"

"నిజాం సంస్థాన విభజనకు స్టేట్కాంగ్రెస్ అంగీకరిస్తే, హైదరాబాదు వాస్తవ్యులమైన మేము కూడా ఆ నిర్ణయాన్ని బలపరుస్తాం" అని నిజాం ముస్లిం సమితి కార్యదర్శి సయ్యద్ లీడర్ హాస్సేన్ నేడు పత్రికావిలేఖరులకు చెప్పారు. ముస్లింలు స్టేట్కాంగ్రెస్ సభ్యులుగా చేరాలని ప్రచారంచేయడానికి ఈ సమితి ఏర్పాటు జరిగింది. మిస్టర్ హాస్సేన్ రిటైర్డు చీఫ్ ఇంజనీర్.

స్టేట్ కాంగ్రెస్లో మతవర్గాల నిర్మాణానికి గాకుండా ఇండియా పౌరులవలె కాంగ్రెస్ సభ్యులుగా ముస్లింలు చేరతారనికూడా ఆయన ఈ సందర్భంలో స్పష్టపరచాడు.

హైదరాబాదులో బస్సుల రవాణా

హైదరాబాదు, నవంబరు 11—

నిజాం రోడ్డు రవాణాశాఖవారు దాదాపు కోటి రూపాయలు ఖర్చుచేసి విదేశాలలో కొన్న 190 బస్సులు, ఇంతవరకు బొంబాయి రేవులలో విడుదలకాకుండా వున్నవి ఇవన్నీ త్వరలోనే హైదరాబాదు చేరడానికి ఏర్పాట్లు జరిగినవి.

ఇంతవరకు 88 బస్సులు హైదరాబాదు నగరం చేరినవని, ప్రభుత్వ ప్రతినిధి నేడు ప్రకటించాడు.

ఇంకా బొంబాయి రేవులలో వున్న బస్సులకు "బాడీ"లు కట్టడానికిగాను కొన్ని బొంబాయి కంపెనీల టెండర్లను ప్రభుత్వం తీసుకుంటున్నదట.

ఈలోగా నిజాంలోని ప్రభుత్వం బస్సుల ఛార్జీలు నవంబరు 21 నుంచి మూడవ వంతుకు తగ్గించబడినవి.

నిజాం ముస్లిముల కష్టనష్టాల వివరాలు:

పాకిస్థాన్ చే సేకరణ!

కరాచీ, నవంబరు 11—

కాశ్మీర్ కమిషన్ తిరిగి ఇండియాకు రానుండడం చేత, హైదరాబాద్ సంస్థానంలో పోలీసు చర్యల సందర్భంలోను, తదనంతరమూ కూడా ముస్లిములు పొందిన కష్టనష్టాలకు సంబంధించిన వివరాలను సేకరించవలసిందిగా లోగడ పాకిస్థాన్ దేశీయ శాఖామంత్రిచే నియమించబడిన బోగట్టా సేకరణ సంఘానికి ఉత్తరువులు జారీ చేయబడినవి.

హైదరాబాద్నుంచివచ్చి, పాకిస్థాన్లో నివసిస్తున్న ముస్లిం శరణార్థులలో సంస్థానంలోని ముస్లిములు పొందిన కష్టనష్టాలు వివరించవలసినవారందరు ఈ సంఘాన్ని కలుసుకోవలసిందిగా కోరబడినారు. దేశవిభజన సమయంలోను, తదనంతరమూ ఇండియాలో ముస్లిముల స్థితిగతులను తెలుసుకోడానికై లోగడ బోగట్టా సేకరణసంఘం నియమించబడింది. (యు. పి. ఐ)

తెలంగాణాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు: మిలిటరీ గవర్నర్తో స్వామి రామానంద చర్చ

తక్షణమే తగు తీవ్ర చర్యలను గైకొనకతప్పదని హెచ్చరిక

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేఖరి) సికిందరాబాద్, నవంబర్ 11—

నల్లగొండజిల్లా కమ్యూనిస్టులు రైతులు, స్టేట్ కాంగ్రెస్ ప్రచారకులమీద నేటికీ సాగిస్తున్న దౌర్జన్యాలను గురించి హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ మిలిటరీ గవర్నర్ మేజర్-జనరల్ చౌధురికి వివరించాడు.

తీవ్రమైన మిలిటరీ చర్యలద్వారా సంస్థానానికి కమ్యూనిస్టులనుంచి బెడదలేకుండా చేయాలని మిలిటరీ గవర్నరుకు స్వామీజీ నొక్కి వక్కాణించాడు.

మేజర్ జనరల్ చౌధురితో స్వామీజీ దాదాపు ఒకగంటసేపు సంభాషణలు జరిపాడు. కమ్యూనిస్టు ప్రమాదానికి తీవ్రంగా గురిఅయిన నల్లగొండ జిల్లా ప్రాంతాలలో గత రెండురోజులనుంచి స్వామీజీ పర్యటనచేసి, అక్కడి పరిస్థితులను స్వయంగా తెలుసుకుని వచ్చినవెంటనే మిలిటరీ చౌధురిని కలుసుకున్నాడు. వెంటనే తగిన చర్యలు తీసుకొంటానని, మిలిటరీ గవర్నర్ స్వామీజీకి వాగ్దానంచేశాడని తెలుస్తున్నది.

నల్లగొండజిల్లాలో పర్యటన సమాప్తి కాగానే స్వామీజీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టులు వ్యవసాయ సంస్కరణలు జరపాలనే ఆశయంతో గాకుండా కొంత రాజకీయ ప్రాబల్యం సంపాదించాలనే ఆశతో కృషి చేస్తున్నారనే నిర్ణయానికి తానువచ్చినట్లు చెప్పారు. తెలంగాణాలో ఆర్థిక విచ్ఛిత్తి కలుగజేసి అరాజక పరిస్థితులు కలగచేయడం వారి ఉద్దేశ్యంగా కనిపిస్తున్నదని, కాంగ్రెసు అభిప్రాయాలు కలిగివున్నవారి నందరినీ ప్రధానంగా వీరు ఎదుర్కొంటూ, ప్లానుప్రకారం నిర్మూలన చేయడానికి పూనుకుంటున్నారనికూడా వివరించాడు.

గతవారంలో కొంతమంది కాంగ్రెసువాదులు హత్య చేయబడ్డారని కూడా స్వామీజీ చెప్పినట్లు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

"నల్లగొండ జిల్లాలో దాదాపు 500 వందల గ్రామాలలో కమ్యూనిస్టులు అధికప్రాబల్యం కలిగి వున్నారని నాకు తెలిసింది. అయితే ఈ గ్రామీణ రైతులు వారిని బలపరుస్తున్నారని విశ్వసించరాదు. ప్రజలందరిని బెదిరించి తుపాకులతో అణచి వుంచుతున్నారు. వీరిని పెడుతున్న బాధలకు అంతులేదు. నేను కొంత గ్రామీణుల కన్నీరు కారుస్తూ నా ముందు నిలబడి తమ ఘోర దురవస్థను తెలియజేశా"రనికూడా ఆయన అన్నాడు.

కమ్యూనిస్టు పార్టీకి విరాళాలు ఇస్తున్న కొంతమంది పెద్ద భూస్వాములు (వారిని బూర్జువాలనవచ్చు) మాత్రం స్వేచ్ఛగా వారి అధికారాన్ని చెలాయిస్తున్నారు. తెలంగాణాలో అరాజక పరిస్థితులు ఏర్పరచడమే వారి ఉద్దేశ్యం. ఒక తాలూకాలోని పశువులను మరొక తాలూకాకు తరలిస్తున్నారు. ఆహారం లేకపోవడంవలన ప్రజలు ప్రభుత్వంమీద తిరుగుబాటు చేయాలంటూ పంటల విధ్వంసక కార్యక్రమాన్ని అవలంబిస్తున్నారు. తెలంగాణా రైతులను భూస్వాముల దోపిడినుంచి రక్షిస్తున్నామనే నినాదంతో అక్కడ ప్రభుత్వయంత్రం నామరూపాలు లేకుండా చేస్తున్నారు.

శాంతిస్థాపన చేయడం నిజాం మిలిటరీ పాలకుల కర్తవ్యమని స్వామీజీ అంటూ ఈ సమస్యను ప్రాథమికంగా పరిష్కరించడం కాంగ్రెసు బాధ్యత అన్నారు. తెలంగాణా ప్రజలకు కమ్యూనిస్టులు మహాద్రోహం చేస్తున్నారని అంటూ తెలంగాణా వ్యవసాయక సమస్యాపరిష్కారానికి స్టేట్ కాంగ్రెస్ ఒక ప్రణాళికను తయారుచేస్తుందని, నవంబరు 30 వ తేదీన జరుగు స్టేట్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని గురించి తప్పకుండా ఆలోచించబడుతుందని కూడా ఉద్ఘాటించాడు.

నిజాం శరణార్థులకు వస్త్రాలదానం

హైదరాబాదు, నవంబరు 11—

హైదరాబాద్ టెక్స్టైల్ కమీషనర్ స్వాధీనంకిందవున్న రు. 60,000 విలువగల వస్త్రాలు, 1,600 కంబళ్లు బేరార్ యువరాజు సహాయ సంఘం ఆధ్వర్యాన నిజాంలోని హిందూముస్లిం శరణార్థులకు పంచిపెట్టబడుతున్నవి.

ఈ వస్త్రాలు ఎవరివో తెలియని సందర్భంలో టెక్స్టైలు కమిషనర్ స్వాధీనంలో వుంచబడినవట. శ్రీమతి సరోజినీనాయుడు కుమార్తె మిస్. పద్మజానాయుడు ఆధ్వర్యంలో ఈసహాయ కార్యక్రమం ప్రారంభింపబడింది.

ఈ కమిటీవారు ప్రస్తుతం పంచిపెడుతున్న కంబళ్లు లక్షన్నర రూపాయలు విలువచేసే నవని. ఇంకా లక్షరూపాయల విలువగలవి కమిటీవారి దగ్గర వున్నవని తెలుస్తున్నవి.

బేగంపేట దగ్గరవున్న ఎర్రగడ్డ శరణార్థుల కేంద్రంలోనే హైదరాబాదు సాంఘిక సేవాదళం వారు మూడువేల కంబళ్లు, 6 వందల కోకలు పంచిపెట్టారు.

రజాకార్ ఇంటిలో ఆయుధాలు

సికిందరాబాద్ నవంబర్ 11—

నిజామాబాదు జిల్లాలోని కోదన్ అనే గ్రామంలోని రజాకార్ ఇంటిని పోలీసులు సోదా చేయగా అనేక మందుగుండు ఆయుధాలు పట్టుబడినవని అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది.

లండన్లోని నిజాం ఏజెంట్ కార్యాలయం మూసివేత

హైదరాబాదు, నవంబరు 12—

బ్రిటన్లోని హైదరాబాదు విద్యార్థులకు కావలసిన ఆర్థిక సహాయం జరగడానికి వీలుగా లండన్లోని ఇండియా హైకమీషనర్ కార్యాలయంవారికి నిజాంనుంచి తగిన సొమ్ము పంపించడానికి మిలిటరీ పాలకులు ఏర్పాటుచేశారని ఒక ప్రభుత్వప్రతినిధి నేడు ప్రకటించాడు.

ఇండియా హైకమీషనర్ కోరగానే నిజాం ప్రభుత్వం సొమ్ము పంపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

లండన్లోని హైదరాబాదు ఏజెంట్ జనరల్ కార్యాలయాన్ని మూసివేయడానికి కావలసిన ప్రయత్నాలన్నీ పూర్తి అయినవని ఆ ప్రభుత్వ ప్రతినిధి చెప్పాడు.

గోవారేవు వ్యవహారం

బ్రిటిష్ బ్రోకర్కు నిజాం చెల్లించిన మొత్తం

హైదరాబాదు, నవంబర్ 12—

పోర్చుగీసువారికి చెందిన గోవారేవును కొనడానికి బ్రోకర్గా పనిచేయమని ఒక బ్రిటిష్ ప్రముఖునికి నిజాం ప్రభుత్వం ఇదివరలో 10,000 స్టెర్లింగులు చెల్లించదనీ, అయితే ఆ మొత్తానికి సంబంధించిన జమాఖర్చుల వివరాలు నిజాం ప్రభుత్వానికి అందజేయుగా, నిజాం ఖజానాలో ఆ మొత్తం కొట్టివేయబడిందనీ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీ బులుసు సాంబమూర్తిగారికి తెలంగాణా సన్మానం

గోసవీడు, నవంబర్ 8—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు శ్రీ ఊటుకూరి నరసింహారావుగారితో కలిసి అక్టోబర్ 26 వ తేదీ నుంచి 31 వ తేదీవరకు తెలంగాణాలోని యర్రుపాలెం, మధిర, చిరునామల, దెందుకూరు, మాటూరు, మర్లపాడు, రేమిడిచర్ల, గోసవీడు తునికిపాడు (యూనియన్) ఖాజీపురం గ్రామాలలో పర్యటన చేసి రజాకార్లచే నాశనం చెయ్యబడ్డ ప్రాంతాలను పరిశీలించారు.

ప్రతి గ్రామంలోను తెలంగాణా ప్రజలు వేనవేలుగా వచ్చి బ్యాండుమేళములతో శ్రీ సాంబమూర్తిగారికి ఘన స్వాగతమిచ్చారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చెయ్యబడ్డ బహిరంగ సభలలో శ్రీ సాంబమూర్తిగారు ఉపన్యసించారు. స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తలు, వలంటీర్లు శ్రీ సాంబమూర్తిగారికి ఈ పర్యటనలో చక్కని ఏర్పాట్లు చేశారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు సాంబమూర్తిగారికి సన్మాన పత్రాలు సమర్పించారు. వాటిలో తెలంగాణా ప్రజల ప్రస్తుత స్థితి గతులు తెలియచెయ్యబడ్డవి. సంస్థాన పీడిత ప్రజానీకానికి త్వరలో మద్రాసునుంచి వస్త్రాలను పంపించే ఏర్పాటు చేయిస్తానని వాగ్దానం చేశారు.

'భాషాభిమానం'

"ఫాసిజం, నాజీజంవలె ప్రమాదకరం"

భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణ వాదులపై శ్రీ మున్షీ విసుర్లు

బొంబాయి, నవంబర్ 10—

హిట్లరిజం, ఫాసిజం, జాత్యహంకారాలను వలెనే భాషా దురభిమానాన్ని ప్రతిఘటించకపోతే నూతనంగా మనకు సిద్ధించిన స్వాతంత్ర్యానికే అది అనర్థదాయకం కాగలదని శ్రీ కె. ఎమ్. మున్షీ ఇండియా ప్రజలకు నేడొక హెచ్చరిక చేశాడు.

ఇండియా వాణిజ్యమండలివారు తన గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో శ్రీ మున్షీ మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నాడు:—

"జాతీయ దృక్పథాన్ని ప్రతిబింబించే జాతీయ సైన్యం ఏర్పడేవరకు, ఒకే జాతీయ భాషద్వారా మనందరి మధ్య ఏకకుటుంబీకులవలె సన్నిహితత్వం కలిగేవరకు, బ్రిటిష్ పాలనలోవలెనే మన జాతీయ ప్రభుత్వంకూడా రాష్ట్రాల నన్నిటినీ సమైక్యంతో సమష్టిగా ఏక జాతీయ ప్రభుత్వం కింద వ్యవహరింపజేసేవరకు, భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణసమస్యను ఆపుచేయవలసిందే."

"కనక స్వీయభాషాభిమానాన్ని గురించి యిష్టంవచ్చినట్లు మాట్లాడటం తగదు. దేశ భవితవ్యాన్ని, మాతృభూమి శ్రేయస్సును దృష్టిలోవుంచుకొన్నవారెవ్వరూ భాషా దురహంకారానికి తావు యివ్వరు. ప్రచారానికి పూనుకోరు.

"అసలు స్వీయభాషాభిమానానికి, జాతీయతకు ఎప్పుడూ స్పర్ధ వుంటూనేవుంటుంది. ఒక్కొకభాషాదానికి ప్రారంభోత్సవం జరిగిందంటే, జాతీయతనే అది విచ్ఛిత్తిచేస్తుంది."

"కొన్నియుగాల తరువాత మనకు స్వాతంత్ర్యం సిద్ధించింది. మన చరిత్రను చూస్తే ప్రతి యుగంలోనూ, అంతరంగిక కలహాలు, విదేశీయ దురాక్రమణలు జరుగుతూవుండగా, కేంద్రం ఎప్పుడు బలహీనంగా వుండన్న విషయం స్పష్టమౌతుంది. కనకనే మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని సర్వవిధాలా పటిష్ఠం చేసుకోవాలి. నేడు మన ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యల పరిష్కారానికి సర్వవిధాలా మనం సహకరించాలి. రాష్ట్రీయతత్వం సంకుచితత్వంతో కూడిన భాషా రాష్ట్ర నిర్మాణం జరగాలనే ఉద్రేకపూరిత విష ప్రచారం మహా ప్రమాదకరం."

"జాతీయ దృక్పథానికి, జాతీయ భాషకు వ్యతిరేకంగా తమ రాష్ట్ర భాషను అభివృద్ధిచేయాలనే స్వీయభాషాభిమానం మహా ప్రమాదకరమైనది. దానిని ఏవిధంగానూ అభివృద్ధిలోకి రానివ్వ కూడదు. జాతీయదృక్పథం తరువాతనే స్వీయభాషాభిమానం."

"అలా లేనినాడు రాష్ట్రం అనేది దేశంలో ఒక భాగం అనే సంగతి విస్మరించి, తమ రాష్ట్రభాషలో ఆ రాష్ట్ర మనకనుగురించి చరిత్ర వ్రాయడం అనే విపరీతభాషా దురహంకారానికి మార్గం ఏర్పడుతుంది. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలనే ఆశయసిద్ధికికృషిచేస్తున్న విశ్వవిద్యాలయాలుకూడా స్వభాషాభివృద్ధికే చేయూతనివ్వవి. కనకనే అనేక రాష్ట్రవాసులమధ్య పరస్పర సౌమనస్యం ఏర్పడటానికి కావలసిన జాతీయభాష అభివృద్ధిచెందే వరకు స్వీయభాషాభిమానాన్ని రాజకీయ ప్రాబల్యానికి ఒక సాధనంగా వినియోగపడకుండా చూడాలని విజ్ఞప్తిచేస్తున్నాను"

ఈ సందర్భంలో హైదరాబాదు సమస్య ప్రసక్తివచ్చి, బ్రిటిష్ బోర్డులో నిజాముకు సహాయంచేయాలని ఎందరు ఎన్ని ప్రయత్నాలు చేసినా బ్రిటిష్ ప్రభుత్వంమాత్రం తాము ఇండియాతో చేసుకొన్న ఒడంబడికకు కట్టుబడి వ్యవహరించిందని అన్నాడు.

బ్రిటిష్ కామన్వెల్త్తో సంబంధం ఏర్పరచుకొంటేనే ఇండియా సత్వరపురోభివృద్ధి చెందుతుందనే తన దృఢ విశ్వాసాన్ని కూడా శ్రీ మున్షీ వివరించాడు.

సిగరెట్ల కొరత

చెన్నపురిలో

మద్రాసు, నవంబర్ 12—

రెండు, మూడురోజులనుంచి చెన్నపురిలో సిగరెట్లకు తీవ్రమైనకొరత ఏర్పడింది. చాలా దుకాణాలలో మచ్చుకయినా సిగరెట్లులేవు. కొద్ది దుకాణాలలో తడవకు ఒకటి, రెండుసిగరెట్లు మాత్రమే యిస్తున్నారు. ధరలుకూడా చాలవరకు పెరిగిపోయినవి.

హైదరాబాద్లో

హైదరాబాద్, నవంబర్ 11—

విలాస వస్తువులపై హెచ్చువన్నులను విధించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందన్న వార్త చేరగానే ఇక్కడ సిగరెట్ల, విలాస వస్తువులధరలు నూటికి 25 పాళ్లు పెరిగినవి.

బొంబాయిలో

బొంబాయి, నవంబర్ 11—

దిగుమతి సుంకాలు హెచ్చుచేసిన కారణంగా నిన్న మొన్నటివరకు ఎక్కడచూచినా కుప్పతిప్పలుగా పడివున్న విదేశీ సిగరెట్టు టిన్నులు చుట్టలు మున్నగునవి నేడు ఒక్కమారుగా మటుమాయమయినవి. నేడు పెక్కు దుకాణాలలో ఇవి అమ్మకానికి పెట్టలేదు. కొన్ని దుకాణాలలో హెచ్చుధరలకు మాత్రం వీటిని అమ్ముతున్నారు. సారాయి ధరలుకూడా పెరిగిపోయినవి.

కొత్త తోకచుక్క

మద్రాసు, నవంబర్ 11—

బొంబాయి, ఢాకా, హజారిబాగ్, పుదుచ్చేరి, తిరుపతి, వందవాసి, ధర్మపురి, మధుర, కలకత్తాలోను, సింహళంలోను తోకచుక్క స్పష్టంగా కనపడినదని, గడచినడిసెంబర్లో చూచినదానికన్నా ఇది పొడుగుగావున్నదని "ఆంధ్రప్రభ" కార్యాలయానికి చేరినవార్తలవల్ల తెలుస్తున్నది. హైదరాబాద్లో ఇప్పటివరకు తోకచుక్క కానరాలేదట.

మొహరం పండుగ సందర్భంలో నవంబర్ 13 వ తేదీని మద్రాసు హైకోర్టుకు కూడా సెలవు ప్రకటించబడింది.

చక్కని ఆకృతి

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు

7 o'clock SLOTTED BLADES

10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపింది నారు. మేముఅమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మి బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గుర్తుతోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచునామ్ము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీసుకొవచ్చును.

అమర్ చంద్ శోభాచంద్,

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్

95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 1.

10 ప్రసిద్ధికెక్కిన ఔషధములు

I.T.L.

1. కాడ్లివర్ ఆయిలుగల మాల్ట్ ఎక్స్ట్రాక్టు: పెద్దవారికి, పిల్లలకూ పుష్టి నిచ్చేమందు.
2. గ్రైప్ సిరప్: పిల్లల అజీర్ణవ్యాధులకు క్షేమకరమైన తీయటిమందు.
3. ఐటియాల్: అద్భుతప్రాయమైన విషక్రిమిహారిణి. దీనిలో విషపదార్థములేదు, దీనివల్ల మచ్చపడదు, దీనికి కొరుకుడు గుణములేదు, ఇంపైన వాసనకలదు.
4. జెకొరాల్: లైము, సోడా హైపో ఫాస్ఫేట్లుగల కాడ్లివర్ ఆయిలు ఎమల్షను.
5. రెటిక్యులిన్: లివర్ ఎక్స్ట్రాక్టు. ప్రమాదకరమైన రక్తక్షీణతకు సాటిలేనిమందు.
6. సెడాటిన్: ఎలిక్సిర్ హైడ్రాస్టిస్ కాంపౌండ్. స్త్రీలు క్షేమకరంగా వాడతగిన సున్నితమైన మందు.
7. విటోఫెర్రిన్: లోహము, ఎ. డి విటమినులును, ఖనిజములునుగల రుచిమైన మందు. శరీరాని కంతటికి బలమిచ్చును.
8. గ్లూకొనేట్ డి: కాల్షియం లోపము గల అన్ని సందర్భాలలోను వాడవలసిన మందు. చాలా రుచిగా నుండును.
9. విటోమాల్ట్: ఎ. బి. సి. డి విటమిన్లుగల మాల్ట్ ఎక్స్ట్రాక్టు. విటమిన్ల లోపముగల అన్ని సందర్భాలలోను వాడతగినది.
10. హైసర్-డి కాడ్లివర్ ఆయిలు: ఎ. డి విటమిన్లుగల శుద్ధమైన కాడ్లివర్ ఆయిలు.

విక్రయించే ఏజెంట్లు:

బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్.,

పోస్టు బాక్సు నెం. 63, మదరాసు.

BJK-78TG

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 270
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
15-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

కొత్త రాష్ట్రాలు: వర్కింగ్ కమిటీ వైఖరి

న్యూ ఢిల్లీ, నవంబర్ 13—

పరిపాలనా సౌలభ్యందృష్ట్యా నిర్ణయించబడిన రాష్ట్రాల సరిహద్దులు, కాంగ్రెస్ రాష్ట్రాల సరిహద్దులు కూడా సాధ్యమైనంతవరకు ఒకటిగా వుండాలన్న కారణంతో పూర్వాచల్ ప్రదేశ్‌ను ప్రత్యేక కాంగ్రెస్ రాష్ట్రంగా గుర్తించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ త్రోసిపుచ్చింది. (యు. పి. ఐ.)

శ్రీ అరవిందునికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సన్మానం

వాల్తేరు, నవంబర్ 14—

వేదాంతాది శాస్త్ర విషయాలలో ఘనత వహించిన శ్రీ అరవింద మహర్షికి "1948 సంవత్సరపు సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారి జాతీయ బహుమానము"ను ఆంధ్రా యూనివర్సిటీ ధావ్వలంతు సమర్పిస్తు.

ఆర్. యస్. యస్. పై నిషేధం తొలగించరాదని ఢిల్లీ నిర్ణయం

జాతీయ విద్రోహసంస్థగా నేటికీ సర్వత్రా పనిచేస్తూనేవున్నదని విస్పష్టప్రకటన

హింసాయుత పద్ధతులపై విశ్వాసం వీడలేదని ఆరోపణ

తక్షణం ఢిల్లీనుంచి నాగపూర్ వెళ్లవలసిందిగా సార్ సంఘ చాలక్ గోల్వాల్కర్‌కు ఉత్తరువు

న్యూ ఢిల్లీ, నవంబరు 14—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని తొలగించరాదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టుగా నేడొక అధికార ప్రకటన వెలువడింది.

రాష్ట్రీయ స్వయంసేవక సంఘంతో సంబంధం గలవారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, హింసాత్మక విధానాన్ని అనుసరిస్తూ జాతీయ ద్రోహకర చర్యలకు ఒడిగట్టుతున్నారని వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలవద్దనుంచి చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నదనికూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

ప్రస్తుతం ఢిల్లీలోవున్న రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సార్ సంఘ చాలక్ శ్రీ గోల్వాల్కర్‌కు తక్షణం నాగపూర్ వెళ్ళవలసిందిగా ఉత్తరువు జారీచేయబడింది.

రాష్ట్రీయ స్వయంసేవకసంఘంపై నిషేధాన్ని తొలగించబోవడంలేదని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం హోంశాఖామంత్రి కార్యాలయం ఇలా ఒక ప్రకటన చేసింది:—

"గాంధీజీ హత్యానంతరం నాగపూర్ జైలులో నిర్బంధించబడినపిమ్మట విడుదలైనవెంటనే రాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాయకుడు శ్రీ గోల్వాల్కర్ దేశంలో మతవిద్వేషాలతో ఎలాంటి సంబంధం లేని విధంగా సంఘంకార్యక్రమాన్ని మార్చుకో గలమన్న సూచనతో ఇండియా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. ఇండియా ప్రభుత్వం హోంశాఖామంత్రితో ఇంటర్వ్యూ చేయడానికి తాను కుతూహలం వహిస్తున్నట్టు తెలియజేశాడు.

"ఇండియా ప్రభుత్వం హోంశాఖా మంత్రి (సర్దార్ వల్లభాయ్ పటేల్)తో ఇంటర్వ్యూ చేయడానికి శ్రీ గోల్వాల్కర్‌కు అవకాశం కల్పించేందుకై నాగపూర్‌ను విడిచి పోరాదని ఆయనపై సి. పి. ప్రభుత్వం జారీచేసిన నిషేధపుటాజ్ఞను రద్దు చేసి, హోంశాఖ మంత్రితో ఇంటర్వ్యూ చేసేందుకుగాను ఆయన ఢిల్లీ రావడానికి వీలు కలిగించవలసిందని సి. పి. ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం కోరింది.

"ఆ ప్రకారమే శ్రీ గోల్వాల్కర్ ఢిల్లీ వచ్చి ఇండియా హోంశాఖామంత్రితో సంభాషించాడు. అప్పుడు వారిరువురు ఒండొరుల అభిప్రాయాలను వ్యక్తంచేసుకున్నారు. సముచితమైన మార్గాలతో వ్యవహరించడానికి తన అనుయాయుల మనస్సులను మార్చడానికి తనకు కొంత వ్యవధి కావాలని శ్రీ గోల్వాల్కర్ కోరాడు. తరువాత కొన్ని రోజులు గడచిన పిమ్మట రెండవసారి హోంమంత్రితో ఆయన ఇంటర్వ్యూచేశాడు. ఈ సందర్భంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై నిషేధాన్ని తొలగించేవరకు సంఘ కార్యక్రమం మార్పునుగురించి దిశానేమీ హామీ యివ్వజాలనని శ్రీ గోల్వాల్కర్ స్పష్టం చేశాడు. అయితే, సంఘంపై నిషేధాన్ని తొలగించడం తన అనుయాయుల మనస్సులను మార్చడానికి తనకు సహాయకారి కాగలదనికూడా ఆయన ప్లీడించాడు.

"ఢిల్లీలో ఒక వైపున సంప్రతింపులు జరుగుతూ వుండగానే తమ తమ రాష్ట్రాలలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాల చర్యలను గురించి తాజా సమాచారాన్ని పంపుతూ, నిషేధం తొలగింపును గురించి తమ అభిప్రాయాలనుకూడా తెలియజేయవలసిందని రాష్ట్రీయ ప్రభుత్వాలను ఇండియా ప్రభుత్వం కోరింది. ఇండియా ప్రభుత్వానికి చేరిన సమాచారాన్నిబట్టి రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సభ్యులు ఇంకా తిరిగివున్నారని వివిధ రూపాలలో చేస్తున్న కార్యాలు దేశ విద్రోహకరంగాను, తరుచు ప్రభుత్వాన్ని కూలద్రోయడమే లక్ష్యంగా హింసాత్మకంగాను వున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది. గతంలోవలె దేశాన్ని కల్లోలసంకులితం చేయగల వాతావరణాన్ని కల్పించడానికి రాష్ట్రీయ స్వయంసేవకసంఘం తరుచు కృషి చేస్తున్నట్టుకూడా స్పష్టంగా తేలింది. ఈ కారణాలచేత, సంఘంపై నిషేధాన్ని రద్దుచేయడం తమకు ఎంతమాత్రం ఇష్టంలేనట్టు రాష్ట్రీయప్రభుత్వాలు తెలియజేసినవి. రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయంతో ఇండియా ప్రభుత్వం ఏకీభవిస్తున్నది.

"ఈ విషయం కిందటి నెలాఖరులో శ్రీ గోల్వాల్కర్‌కు తెలియజేయబడింది. ఎందునిమిత్తమై తాను ఢిల్లీరావడానికి అవకాశం కల్పించబడిందో ఆ విషయం ఇప్పుడు తీరిపోయింది కనుక ఇక తాను తిరిగి నాగపూర్ వెళ్ళడం సముచితమనికూడా శ్రీ గోల్వాల్కర్‌కు తెలియజేయబడింది. అయితే, ఇందుకు ఆయన సుముఖత్వంచూపక, హోంశాఖామంత్రి (సర్దార్ పటేల్) ఇండియా ప్రధాని (పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ) కూడా రాజధానికి తిరిగి వచ్చేవరకు వుండి వారితో సంభాషించాలని తాను ఆశిస్తున్నట్టు సమాధానమిచ్చాడు. అయితే ఇంకొక ఇంటర్వ్యూ యివ్వడానికి హోంశాఖా మంత్రి సమ్మతించలేదు. కాని, ప్రధాని తిరిగి వచ్చిన పిమ్మట ఆయనకు యిష్టమైన పక్షంలో శ్రీ గోల్వాల్కర్ ఇంటర్వ్యూ చేయడానికి అవకాశమిచ్చేందుకుగాను ఢిల్లీ మేజిస్ట్రేటు జారీచేసిన కొన్ని నిర్బంధాజ్ఞలకు లోబడి ప్రధాని వచ్చేవరకు ఢిల్లీలోనే వుండడానికి గోల్వాల్కర్‌కు అవకాశం కల్పించబడింది. అయితే, ఢిల్లీ మేజిస్ట్రేటు నిర్బంధాజ్ఞలను స్వీకరించడానికి గోల్వాల్కర్ సమ్మతించలేదు. కాని, తనపై విధించబడిన నిషేధాజ్ఞలను మల్లంఘించడానికి ఆయన ప్రయత్నించలేదు.

"ప్రధానికి, హోంశాఖామంత్రికి కూడా గోల్వాల్కర్ ఉత్తరాలు వ్రాశాడు. ఇండియా మతంతో సంబంధంలేని రాజ్యంగా వుండాలన్న సూత్రాన్ని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం పూర్తిగా ఆమోదిస్తున్నదనీ, జాతీయ పతాకాన్ని ఆది ఆమోదించ గలదనీ వివరిస్తూ గత ఫిబ్రవరి మాసంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘంపై విధించబడిన నిషేధాజ్ఞలను రద్దు చేయాలని ఈ లేఖలలో గోల్వాల్కర్ కోరాడు.

"అయితే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ నాయకుడు యిస్తున్న హామీలను ఆయన అనుయాయుల చర్యలు పరస్పర విరుద్ధంగా వున్నవి.

"కాగా, పైన వివరించబడిన కారణాలవల్ల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘంపై నిషేధాన్ని తొలగించవలసిందిగా రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఇండియాప్రభుత్వం సలహా యివ్వజాలదు. అందుచేతనే, గోల్వాల్కర్‌కు ఇంటర్వ్యూ యివ్వడానికి కూడా ప్రధాని సమ్మతించలేదు.

"కాగా, తక్షణం నాగపూర్ తిరిగి వెళ్ళిపోవడానికి తగు ఏర్పాటులు చేసుకోవలసిందిగా గోల్వాల్కర్‌కు తెలియజేయబడింది. ఈఉత్తరువు ప్రకారం గోల్వాల్కర్ వ్యవహరించేందుకు అవసరమైన చర్యలనుకూడా ఇండియా ప్రభుత్వం తీసుకుంటుంది."

విశ్వవిద్యాలయాల విద్యావిధాన సంస్కరణ

ఇండియా ప్రభుత్వంచే సంఘం నియామకం

న్యూ ఢిల్లీ, నవంబరు 12—

స్వాతంత్ర్యం సిద్ధించినందున నవభారత పరిస్థితులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలలో విద్యావిధానాన్ని సంస్కరించడానికి తగు సూచనలు చేసేందుకై ఈ కిందివారితో ఇండియా ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది:

డాక్టర్ యస్. రాధాకృష్ణన్ (అధ్యక్షుడు), మిస్టర్ సి. డి. హెచ్. కోల్ (ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ), మిస్టర్ టి గార్డ్ (అమెరికా) వి హెచ్. మోర్గాన్ (టిన్నసీవాలీ). డాక్టర్ యస్. యస్. షా (కలకత్తా యూనివర్సిటీ), డాక్టర్ బీర్బల్ సహానీ (లక్నో యూనివర్సిటీ), డాక్టర్ సర్ లక్ష్మణస్వామి మొదలియార్ (మద్రాసు యూనివర్సిటీ), డాక్టర్ జకీర్ హుస్సేన్, డాక్టర్ తారాచంద్.

ఈ సంఘ సభ్యులు డిశెంబరు మొదటి వారంలో ఢిల్లీలో సమావేశమవుతారు.

పుదుచ్చేరి, నవంబర్ 13—

ఢిల్లీనుంచి భారత సోషలిస్టుపార్టీవారు ప్రకటిస్తున్న 'జనతా' పత్రికను ఫ్రెంచి ఇండియా అధికారులు ఫ్రెంచి ఇండియా ప్రాంతాలలో నిషేధించారు.

కలకత్తాలో మొహరంనాడు అల్లరులు: సైనికదళాల ఆగమనంతో పరిస్థితి శాంతించినట్టు ప్రకటన

అయిదుగురి మరణం; 83 మందికి గాయాలు

కలకత్తా, నవంబర్ 14—

కలకత్తానగరం ఉత్తరభాగంలో మొహరం పండుగ సందర్భంలో ప్రజలు నిన్న సాయంకాలం ఊరేగింపునారులను నిరోధించడం మూలంగా కల్లోలం చెలరేగింది.

నేటి రాత్రి 12-30 గంటలయేసరికి ఈ కల్లోలం సందర్భంలో అయిదుగురు మరణించారు. గాయపడినవారిని 83 మందిని ఆసుపత్రులలో చేర్చారు.

కల్లోలాన్ని అణచడం నిమిత్తం సివిల్‌అధికారులకు తోడ్పాటు నిమిత్తం మిలిటరీని రప్పించారు.

ఇంతకు పూర్వం నిన్న సాయంకాలం సంఘర్షణలను అణచడానికై పోలీసులు బాష్పవాయువును ఉపయోగించి కాల్పులుకూడా సాగించవలసివచ్చింది.

దుండగీండ్రు ప్రజలను బాకులతో పొడిచినట్లు, వారిపై ద్రావకం సీసాలను విసిరినట్లు, తుపాకులు ప్రయోగించినట్లు తెలుస్తున్నది. నిన్న రాత్రి 10-30 గంటలయేసరికి పోలీసులు పరిస్థితిని సంపూర్ణంగా అదుపులోకి తీసుకురాగలిగినారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంవారు రాత్రి 12-30 గంటలకు కల్లోల పరిస్థితిని గురించి ఈ కింది ప్రకటన చేశారు:

"ఈ కల్లోల కారణం విషయమై అధికారులు విచారణ చేస్తున్నారు. అప్పర్ సర్క్యులర్ రోడ్డులో వెళుతున్న మొహరం ఊరేగింపుదారులపై విద్యాసాగర్ వీధిలోని ప్రజలు ఇటుకరాళ్లను విసరడం పోలీసుల కంటబడింది. అప్పుడు ఆ దుండగీండ్రపై ఊరేగింపుదారులు తిరగబడ్డారు. ఊరేగింపు వెంట బయలుదేరిన పోలీసు ఉద్యోగులు ఉభయపక్షాలను ప్రశాంతపరచడానికి ప్రయత్నించినా లాభంలేకపోయింది. తదనంతరం ఫెడరేషన్ వీధిలోనుంచి ప్రయివేటువ్యక్తులు కొందరు తుపాకులు పేల్చారు. ఇక పరిస్థితి రానురాను విషమిస్తున్నందున పోలీసు అధికారులు కాల్పులు సాగించి, బాష్పవాయు ప్రయోగం చేశారు. అప్పటికి పోలీసులస్థానే ఆశ్వారూఢులైన పోలీసులువచ్చి ఊరేగింపుదారులను దుండగీండ్రను దూరదూరంగా వుంచగలిగారు. అయినా పరిస్థితి అట్టుడుకుతూనే వున్నది. పోలీసు ప్రధాన కార్యస్థానంనుంచి అదనంగా పోలీసులను సత్వరం రప్పించారు. కొంతమంది స్త్రీలకు పిల్లలను రక్షించడానికి వచ్చినవారిని దుండగీండ్రు హింసించారు. అప్పుడు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించవలసివచ్చింది.

తరవాత అప్పర్ సర్క్యులర్ రోడ్డులో ఒక గృహయజమాని ఊరేగింపు దారులపై కాల్పులు సాగించారు అప్పుడు అతనిపై పోలీసులుకూడా కాల్పులు సాగించి, అతనిని అరెస్టుచేశారు.

ఆదేసమయంలో కొందరు దుండగీండ్రు రెండు గుర్రపుబండ్లను దగ్గరపరిచారు. వెంటనే అగ్ని మాపక దళాలను రప్పించి, మంటలను ఆర్పివేయించారు.

ఈ పరిస్థితిలో అధికారులు ఊరేగింపును ముందుకు సాగనివ్వలేదు. కల్లోలం బయలుదేరిన మానిక్‌తోలా, బెల్లియఘాటా, అంహర్స్ట్‌స్ట్రీట్ ప్రాంతాలలో సాయంకాలం 6 గంటలకు ఉదయం 6 గంటలకుమధ్య కర్ఫ్యూ ప్రవేశపెట్టారు. దుండగీండ్రు ప్రజలను బాకులతో పొడవడమేకాక, వారిపై ద్రావకం సీసాలను బాంబులను విసిరినట్లు, తుపాకులుకూడా పేల్చినట్లు తెలుస్తున్నది.

సివిల్ అధికారులకు శాంతిస్థాపన సందర్భంలో తోడ్పాటునిమిత్తం మిలిటరీనికూడా రప్పించారు. సంక్షోభాన్ని ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా చేయడానికై పోలీసులు, మిలిటరీ తీవ్రతరంగా గస్తు చర్యలు సాగించారు. అప్పటికి సంక్షుభిత ప్రాంతాలలో తిరిగి ప్రశాంతపరిస్థితి ఏర్పడింది.

కాలీతోలా, మచిపాడా ప్రాంతాలలోకూడా సాయంకాలంవేళ చెదురుగా సంఘర్షణలు జరిగినట్లు వార్తచేరింది. ఈ ప్రకటన చేసేవేళకు అయిదుగురు మరణించారు. తీవ్రంగా గాయపడినవారిని 83 మందిని ఆసుపత్రులలో చేర్చారు. 45 మంది స్వల్పంగా గాయపడ్డారు. కల్లోల ప్రాంతాలలో హోంశాఖామంత్రి పర్యటన సాగించాడు. రాత్రి 10-30 గంటలకు ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తి

ఇంతకు పూర్వం పశ్చిమబెంగాల్ ప్రభుత్వంవారు ఈ క్రిందిప్రకటన చేశారు: "శుక్రవారంనాడు మొహరం ఊరేగింపు ప్రశాంతంగా సాగింది. శనివారంనాడు కూడా ఊరేగింపు అదేరీతిగా ప్రశాంతంగా సాగుతుందనుకున్నాము. అప్పర్ సర్క్యులర్ రోడ్డుతో ఊరేగింపుదారులు సైన్స్ కాలేజి ఎదుటికి వచ్చేసరికి వారిని ప్రజలు నిరోధించినట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితిలో ఈ కల్లోలానికి మొదట ఎవరు దారితీశారో నిర్ణయించడం చాలాకష్టం. కాని, దుండగీండ్రే దీనికి బాధ్యత వహిస్తారని.నిస్సందేహంగా చెప్పవచ్చు 28 మంది గాయపడినందుకు ప్రభుత్వంవారు విచారిస్తున్నారు. ప్రజలు ఎంతమాత్రం ఆందోళన చెందకూడదని త్వరపడి ఆనాలోచితంగా ఏపనీ చేయకూడదని ప్రభుత్వంవారు పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చింది. కలోలిత ప్రాంతాలలో పోలీసులు, మిలిటరీగస్తీ తిరుగుతున్నారు. ఎలాగైనా శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వంవారు కృతనిశ్చయులైవున్నారు. శాంతిప్రియులగు ప్రజలు వ్యవహారాలు చూచుకునేటప్పుడు తప్ప ఇతరవేళలలో ఇళ్ళువిడిచి కదలకుండా వుంటే, వారికి మరే ప్రమాదం సంభవించదు, అంతేగాని, వారు వీధులలో అనవసరంగా సమూహాలుగా ఏర్పడకూడదు. శాంతిరక్షణ సందర్భంలో ప్రభుత్వ యత్నాలకు శాంతిప్రియులగు ప్రజలందరూ సహకారంచేస్తారనే ప్రభుత్వంవారు విశ్వసిస్తున్నారు.

నెహ్రూకు జోహార్లు

జన్మదినోత్సవ సందర్భంలో అభినందన సందేశ పరంపర

బర్మా, ఇండొనీసియాల శుభాశీస్సులు

మద్రాసు, నవంబర్ 14—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవ సందర్భంలో ఇండియా అంతటా నేడు ఊరేగింపులు, సభలు జరిగినవి.

మాతృదేశానికి పదికాలాలపాటు సేవచేసి, ప్రపంచ రాజ్యాలలో ఇండియాకు ఇతోధిక గౌరవ ప్రతిపత్తులను చేకూర్చగలందుకై ఆయన దీర్ఘాయుష్మంతుడు కావాలని ప్రార్థిస్తూ పలువురు సందేశాలు పంపారు.

న్యూఢిల్లీలో ఇండొనీసియన్ రిపబ్లిక్ తాత్కాలిక ప్రతినిధి మిస్టర్ డి. ఏ. యుకాని, పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఈ క్రింది అభినందన సందేశం పంపించాడు:

"ఇండియా ప్రజలకు, ప్రభుత్వానికి మీ జన్మదినోత్సవం సందర్భంగా ఇండొనీసియన్ రిపబ్లిక్ తరఫున హృదయ పూర్వకాభినందనలు తెల్పుతున్నాను.

"ఈ శుభసమయంలో ఇండియా ప్రజలతోపాటు మేము ఆనందోత్సాహపూరితులము కావడానికి తగు కారణాలున్నాయి.

"స్వాతంత్ర్యప్రియులైన ప్రజల పోరాటానికేమి, ప్రజాస్వామ్య రక్షణకేమి వాస్తవంగా సంపూర్ణ దోహదమిచ్చే ధీరుడవు ఈప్రపంచంలో వాస్తవ స్వాతంత్ర్య, ప్రజాస్వామ్యాలు వెలుగొందేవరకు పోరాటం సాగించగల ధైర్యసైర్యాలు మీ నాయకత్వాన ఆసియా ప్రజలకు, ముఖ్యంగా మాకు, లభించగలవు." (యు. పి. ఐ)

బర్మా ప్రతినిధి శుభాకాంక్షలు

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, 60 వ జన్మదినోత్సవం సందర్భంలో, ఇండియాలో బర్మా ప్రతినిధి క్రింది సందేశాన్ని పంపించాడు:

"మీ 60 వ జన్మదినోత్సవం సందర్భంలో బర్మాయూనియన్ ప్రభుత్వం తరఫున, బర్మా ప్రజల తరఫున నాహృదయపూర్వకమైన శుభాకాంక్షలను మీకు తెలియచేయడానికి ఎంతో ఆనందంగా వున్నది. మీ ఉజ్జ్వలదేశభక్తిని. భారత స్వాతంత్ర్యంకోసం మీరుచేసిన మహత్తర త్యాగాన్ని, ప్రపంచంలో ఎక్కడ, ఏ విధమైన అన్యాయం జరిగినా దానిని ఎదుర్కొని పోరాడడానికి మీరు ప్రదర్శించే అచంచల వైఖరినిచూచి బర్మా ప్రజలు మిమ్మల్ని ఎప్పుడూ విశేషంగా గౌరవిస్తూనే వున్నారు. మా నాయకులు ఎల్లప్పుడూ, తమ స్వాతంత్ర్య పోరాటంలో ఒక సహచరుడుగాను, మా ప్రజలు తమకు అత్యంత సన్నిహితుడైన ఆప్తమిత్రునిగాను, మిమ్మల్ని ఎల్లప్పుడూ పరిగణిస్తున్నారు.

దురాక్రమణదారులకు వ్యతిరేకంగా వుండే మీధీశక్తిని. మీ పలుకుబడిని మా ప్రజలు ఎల్లప్పుడూ ప్రశంసిస్తున్నారు

మహాత్మాజీ తన నిరుపమత్యాగమయజీవితంవల్ల, తన ఆత్మార్పణవల్ల చూపించిన శాంతి, అహింసా పథములవెంట ప్రస్తుత కల్లోల ప్రపంచాన్ని నడి

(మిగతా 2 వ పేజీలో)

"నేనుకూడా అందరితోపాటే" —టోజో భార్య

టోకియో నవంబర్ 14—

జపాను పరాజయమైనప్పుడే తన భర్త ఆత్మ మరణించినట్లే భావించానని, ఇప్పుడు అతడి భౌతిక దేహంమాత్రమే గతించగలదని, జాపనీస్ నేరస్థులపైశిక్షలు విధించబడ్డ తరువాత జనరల్ టోజో భార్య కట్సుకో టోజో అన్నది.

ఇంకా యిలా అన్నది:

"ఆయన మరణశిక్షను కోరుకొనే వుంటారని నా విశ్వాసం. ఆయన ఏది వాంఛించినప్పటికీ మా కుటుంబం శాంతకూడా అదే. ఏమైనా, మనవుడికి మరణప్రాప్తి ఒకసారి మాత్రమేగదా. యుద్ధం మూలంగా ఆత్మీయులను కోల్పోయిన వారెందరో వున్నారు. ఈ తీర్పు ఫలితంగా మేము వాళ్ళలో ఒకళ్ళం అవుతాము. అందుచేత, ఈ తీర్పుతో మాకు విచారంలేదు."

కరాచీ, నవంబర్ 13—

సింధురాష్ట్రం రాజధాని నగరాన్ని హైదరాబాదు (సింధు)కు మార్చడానికి గల అవకాశాల పరిశీలనకై సింధు గవర్నర్, ప్రధాని వచ్చేవారం హైదరాబాదుకు వెళ్ళనున్నారు.

సాయుధబలాల తగ్గింపు

రష్యా చేసిన ప్రతిపాదనకు రాజకీయ సంఘం నిరాకరణ

సైనికదళాల యావత్తు సమాచారాలను తెల్పాలనే పాశ్చాత్యరాజ్యాల తీర్మానానికి ఆమోదం

పారిస్, నవంబర్ 13—

యాటంబాంబును నిషేధించాలనీ, ఒక సంవత్సరంలోగా అగ్రరాజ్యపంచకం తమ సాయుధబలాలలో మూడవవంతును తగ్గించాలనీ రష్యా చేసిన ప్రతిపాదనను నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం వారు నిరాకరించారు.

తీర్మానాన్ని వోటుకు పెట్టగా 36 మంది వ్యతిరేకంగాను, ఆరుగురు అనుకూలంగాను వోటు చేశారు. ఏడుగురు తటస్థంగా వున్నారు.

రష్యన్ తీర్మానం వీగిపోయిన పిమ్మట, ఏయే దేశానికి ఎన్నెన్ని సాయుధబలాలు కలవో తెలియచెయ్యాలనే పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదనను ఆమోదించారు. దీనికి అనుకూలంగా 40 మంది ప్రతికూలంగా ఆరుగురు వోటుచేశారు. ఒకరు తటస్థంగా వున్నారు.

వివిధదేశాల సాయుధ బలాల సమాచారాలను భద్రతా సంఘంవారు సేకరించి, వాటిని పరిశీలించి ప్రకటిస్తూ, సాయుధ బలాలపై అంతర్జాతీయంగా కంట్రోలు కలిగివుండడానికి ఈ తీర్మానంచేశారు.

ఆయుధవిసర్జన సమస్యను పరిశీలిస్తూ, సాధ్యమైనంత త్వరలో సత్ఫలితాలను సాధించే బాధ్యతను భద్రతాసంఘంవారిపై పెట్టారు.

బ్రిటన్‌తో రాజకీయ సంబంధాలను పెట్టుకోవలసిందని బ్రిటిష్ ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్ యూక్రెయిన్‌ను కోరగా, యూక్రెయిన్ విదేశాంగ మంత్రి దిమిట్రీ మాన్యూలిస్కీ ఈ క్రింది రెండు షరతులు పెట్టాడు:

ఒకటి— పోట్స్‌డాం ఒడంబడిక ప్రకారం జర్మనీనుంచి తనకు నష్టపరిహారం రావాలని యూక్రెయిన్ కోరుతున్న కోరికలనుసంతృప్తి పరచడం.

రెండు—యూక్రెయిన్‌కు విద్రోహకరంగా చర్యలు సాగిస్తున్న యూక్రెయిన్ దేశద్రోహులకు బ్రిటన్ ఆశ్రయ మివ్వకపోవడం.

వివిధ దేశాల సాయుధ బలాల సమాచారాలను తెల్పడంవల్ల లాభం పొందగలవి బ్రిటన్, అమెరికాలే ననికూడా మాన్యూలిస్కీ విమర్శించాడు.

ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ హాడ్జసన్ మాట్లాడుతూ, పాశ్చాత్యరాజ్యాల ప్రస్తుత ప్రతిపాదనవల్ల ఏ ప్రయోజనం లేదనీ, పైగా ప్రమాదకరం కాగలదనీ అన్నాడు.

సోవియెట్ ప్రతిపాదనను బలపరుస్తూ యూగోస్లావియా, బైలో రష్యాలు మాట్లాడిన పిమ్మట వోటింగు జరిగింది.

రాజకీయ సంఘంవారు ఆమోదించిన తీర్మానాన్ని బెల్జియం, ఫ్రాన్సులు సంయుక్తంగా ప్రతిపాదించాయి.

సాయుధబలాలపై ప్రయోగించబడిన కంట్రోలు భద్రతా సంఘంద్వారా అవరణలోకి రావలసిన దైనప్పటికీ, దానిని వీటో చెయ్యడానికి వీలుకాదని బెల్జియన్, ఫ్రెంచి ప్రతినిధులు వివరించారు.

నిన్న రాజకీయసంఘ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్, "రష్యన్ సాయుధబలాల వివరాలను తెల్పాలి" అని అడగగా రష్యన్ ఉప విదేశాంగమంత్రి విషిన్‌స్కీ జవాబిస్తూ యిలా అన్నాడు:

"వివరాలను తెల్పుతునడం మీవదికాదు. మీ సైన్యాల వాస్తవ వివరాలను మీరు అంతర్జాతీయ కంట్రోలు సంస్థకు తెల్పే సమయంలోనే మా సైన్యాల వివరాలను తెల్పగలము."

సైన్యాల వివరాలను తెల్పాలనే పాశ్చాత్య రాజ్యాల ప్రతిపాదన అనిర్దిష్టంగా, అసంపూర్ణంగా వున్నదని విమర్శించాడు.

ఇంకా యిలా అన్నాడు:

"ప్రస్తుతం మాకు రెండు తరగతుల సైన్యాలు మాత్రమే కలవు. ఇవి 1946, 1947 లో నిర్మాణమైనవి. ఇవి తప్ప ఇంకేమీలేవు. మిగిలినవాటిని రద్దుచేసి, సైనికులను ఇళ్ళకు పంపివేశాము.

"మేము వివరాలను తెల్పమని మీ తలంపు. మేము ఈ విషయాలను తెలియజేస్తే, మీరు వీటిని విరాకరిస్తారు."

బ్రిటన్, అమెరికాలపై ఆరోపణ

బెర్లిన్ సమస్య ప్రస్తావన తెచ్చి విషిన్‌స్కీ యిలా అన్నాడు:

"భద్రతాసంఘం తాత్కాలిక అధ్యక్షుడు డాక్టర్ జాన్ బ్రాముగ్లియా (అర్జెంటీనా)తో మాట్లాడుతూ బెర్లిన్ సమస్యా పరిష్కారానికై ఒడంబడికను బ్రిటన్, అమెరికాలు తుత్తునియలు చేశాయి. అందరూ అంగీకరించిన దానిని అవి త్రోసిపుచ్చాయి" అన్నాడు.

"అటువంటప్పుడు మీతోమేము ఎలాగ వ్యవహరించగలము? మేము ఒక ఒడంబడికను ప్రతిపాదిస్తే దానిని అందరూ ఒప్పుకుంటారుగాని మీరు (బ్రిటన్, అమెరికాలు) అంగీకరించరాయె."

బ్రిటిష్ సాయుధ బలాల వివరాలు

హెక్టర్ మెక్‌నీల్ ఇంతకుముందు మాట్లాడుతూ యిలా ప్రశ్నించాడు:

"రష్యాకు ఏరాజ్యానికి లేనంతగా, 30 లక్షల నుంచి 40 లక్షల వరకు సైనికులున్నారు. దీనివి రష్యా కాదంటుందా?"

సాయుధ బలాలలో మూడవవంతును తగ్గించా

[మిగతా 2 వ పేజీలో]

టెండర్ నోటీసు

మడకశిర పంచాయతీ బోర్డు

(అనంతపురం జిల్లా)

ఈ దిగువవానికి 25-11-48 వ తేదీ సాయంత్రము 5 గంటలలోగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారి వద్ద టెండర్లు తీసుకోబడును:

డిపాజిట్టు

1. ఎలక్ట్రిక్ మరమ్మతులకు మెటీరియల్సు రు. 800. రు. 20
2. ఆఫీసుకు కొయ్య కుర్చీలు (6) ఒకటి. రు. 10
3. తెల్లకాగితములు నక్షలు 4 రీములు.........
4. వీధి లైట్లు అద్దములతోసహా 14"×12" 15.
5. వీధి లైట్లకు యినుప చువ్వ ఫ్రేములు 15. రు. 10
6. 28 నంబరు మునిసిపల్ చిమ్నీలు 4 డజన్లు.
7. ఎనామిల్ బోర్డులు 18"×18" 30.

ఇతర వివరములు పంచాయతీబోర్డు ఆఫీసులో తెలుసుకొనవలెను.

(సం) సి. వెంకట్రామయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఢిల్లీలో డాక్టర్ పట్టాభికి సన్మానం

న్యూ ఢిల్లీ, నవంబర్ 13—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారికి ఇక్కడ ఆర్యనగర్‌లో వివిధ విద్యాశాఖలు సన్మానంచేసినవి. ఆ సన్మానసభకు డాక్టర్ దేశబంధు గుప్తా (రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు) అధ్యక్షత వహించారు.

హరిజన్ వాలంటీర్లు డాక్టర్ పట్టాభికి సైనిక వందనం సమర్పించారు. తరవాత శ్రీమతి రామేశ్వరి నెహ్రూ స్వాగతపత్రాన్ని సమర్పించినది.

ఇండియాలో అమెరికన్ రాయబారి

బొంబాయికి హెండర్సన్ రాక

బొంబాయి, నవంబర్ 14—

ఇండియాలో అమెరికన్ రాయబారిగా నియమితుడైన మిస్టర్ లోయ్ హెండర్సన్ భార్యాసమేతుడై లండన్‌నుంచి నిన్న రాత్రి బొంబాయివచ్చారు. బొంబాయి గవర్నర్ అంగరక్షకుడు, బొంబాయిలోని అమెరికన్ కాన్సల్ జనరల్ అతనికి స్వాగతమిచ్చారు.

ఇండియాలో అమెరికన్ రాయబారిగా నియమించబడడానికి ఇతడు రెండవవాడు. ప్రస్తుత రాయబారి హెన్రీ గ్రాడీ నుంచి త్వరలో పదవిని స్వీకరిస్తారు.

"నేను, నా భార్య ఇండియా ఎప్పుడు చేరుతామా అని ఉవ్విళ్ళూరాము" అని హెండర్సన్ పత్రికా విలేఖరులతో అన్నాడు.

హెండర్సన్ దంపతులు బొంబాయి గవర్నర్ అతిథులుగా వుండి సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళగలరు.

ఇండియాలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్

లండన్, నవంబర్ 12—

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ ప్రధాన కార్యదర్శి ఫ్రాంక్ రాబర్ట్స్ ఇండియాలో బ్రిటిష్ డిప్యూటీ హైకమీషనర్‌గా నియమించబడనున్నాడనే వదంతిని ఖండించడానికిగాని, ధ్రువపరచడానికిగాని బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇచ్చగించడంలేదు.

విదేశాంగ శాఖకు చెందిన ఒక ఉద్యోగిని ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ కార్యాలయంలో నియమించడం అపూర్వమైన విషయం. కాదు. ఇండియా డొమినియన్‌ప్రతిపత్తిని పొందిన పిమ్మట బ్రిటిష్ రాయబారులలో ఒకడైన సర్ టెరెన్స్ షోన్ ఇండియా తొలి బ్రిటిష్ హైకమిషనర్‌గా నియమించబడినారు.

రైళ్ల రాకపోకలు

మద్రాసు, నవంబర్ 12—

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రాకపోకల వేళలు తిరిగి నవంబర్ 15 వ తేదీనుంచి మార్చబడుతున్నవి. అందుచేత మద్రాసు, బెజవాడల మధ్య నడిచే కొన్ని రైళ్ళవేళలు కూడా మార్చబడుతవి.

నవంబర్ 16 వ తేదీ సోమవారంనుంచి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ వేళలు కిందివిధంగా వుంటవి:

	చేరు కాలం	బయలుదేరు కాలం
మద్రాసు		ఉ 10-45
గూడూరు	మ 1-18	మ 1-33
నెల్లూరు	మ 2- 7	మ 2- 0
ఒంగోలు	సా 4-10	సా 4-12
తెనాలి	సా 6-42	సా 6-45
బెజవాడ	సా 7-35	సా 7-45
బల్లార్షా	ఉ 4-35	ఉ 4-55
ఢిల్లీ		ఉ 8-35 (మూడవరోజున)
	చేరు కాలం	బయలుదేరు కాలం
ఢిల్లీనుంచి		సా 6-25
బల్లార్షా	రా 10-0	రా 10-15
బెజవాడ	ఉ 7- 0	ఉ 7-20
తెనాలి	ఉ 7-56	ఉ 7-59
ఒంగోలు	ఉ 9-50	ఉ 10-5
నెల్లూరు	మ 12-5	మ 12-7
గూడూరు	మ 1-10	మ 1-25
మద్రాసు	సా 4-10 (మూడవరోజున)	

ఢిల్లీ కార్మిక సమ్మె విఫలమైనట్లే

స్థానిక సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అరెస్టు

న్యూఢిల్లీ నవంబర్ 13—

ఢిల్లీలో హింద్‌మజ్దూర్ పంచాయత్‌వారు తలపెట్టిన లాంఛనప్రాయమైన సమ్మె విఫలమైనట్లే.

ఢిల్లీలో వస్త్రాలమిల్లులలో పనులుమామూలుగా సాగుతున్నవి. వీటిలో కార్మికులు నూటికి 80 మందికిపైగా పనులకు హాజరైనారు. బిర్లా మిల్లులలో కొన్ని శాఖలలోని కార్మికులుమాత్రం సమ్మె కట్టారు. ఢిల్లీ క్లాత్‌మిల్లుద్వారంవద్ద పికెటింగ్ జరపడానికి కొందరు యత్నించారు. కాని, పోలీసులు వారిని చెదరగొట్టి వారిలో ఆరుగురిని అరెస్టు చేశారు.

కార్మికనాయకుడు శ్రీ లాల్ బిహారీ పాండేను పంజాబ్ శాంతిరక్షణచట్టంలో మూడవ సెక్షన్ కింద అరెస్టు చేశారు.

వివిధ కార్మిక కేంద్రాలలో 20 మంది కార్మికులనుకూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఢిల్లీలో సెంట్రల్ పవర్‌హౌస్, వాటర్‌వర్క్స్ మామూలుగా పనిచేస్తున్నవి. అధికారులు అనేకచోట్ల బందోబస్తు ఏర్పాట్లుచేశారు అనేక పారిశ్రామిక కేంద్రాలవద్ద పోలీసులను కాపలా వుంచారు. ఒకవేళ విద్యుచ్ఛక్తి సప్లై శాఖలో కార్మికులు అకస్మాత్తుగా సమ్మెకడితే పనులు చెడిపోతాయి గనుక, ముందు జాగ్రత్తకై మిలిటరీ ఇంజనీర్లను రప్పించి వుంచారు.

పోలీసులు నిన్నరాత్రి ఢిల్లీ సోషలిస్టు పార్టీ కార్యాలయాన్ని సోదా చేశారు.

శ్రీ ఎస్. కె. సక్సేనా (ఢిల్లీ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి), మీర్ ముష్తాక్ అహ్మద్ (మాజీ ప్రధాన కార్యదర్శి) అను ఉభయులను పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీ ఖండూభాయిదేశాయ్ (భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి) ఈ కింది ప్రకటన చేశారు: "ఢిల్లీ రాజధానీనగరంలో ఒక రోజు లాంఛన ప్రాయంగా సమ్మెకట్టవలసిందని చేసిన విజ్ఞప్తికి పట్టవలసిన గతే పట్టింది.

"ఢిల్లీ పరిశ్రమలకుచెందిన కార్మికులు హెచ్చుమంది ఎంతో ఓర్పు వహించి, వివేకంతో మెలగి వారివారి ఉద్యోగాలను మామూలు ప్రకారం నిర్వహించినందుకు మిక్కిలి ఆనందిస్తున్నాను.

"కార్మిక సంఘాలలో బాధ్యత తెలియనివారు కొందరు తరచు సమ్మెలు ఏర్పాటుచేయడం మూలంగా కార్మిక వర్గాల ప్రతిష్ఠకు భంగపాటు సంభవిస్తుంది. అంతేకాక కార్మికుల చిత్తస్థైర్యం కూడా ఇట్టి సమ్మెలమూలంగా దెబ్బతింటుంది. అందువలన త్రికరణశుద్ధిగా ట్రేడ్‌యూనియన్ ఉద్యమం సాగించదలచినవారు ఈ ప్రకారం కార్మికోద్యమాన్ని స్వప్రయోజనాలకు ఉపయోగించుకోడం తగదు."

మరికొన్ని ఆర్తరక్షణ కేంద్రాల స్థాపన

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శరణార్థుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 13—

అఖిలభారత శరణార్థుల సంఘం తరఫున ఆరుగురు రాయబారులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను నేటి ఉదయం కలుసుకుని, ప్రస్తుతంవున్న ఆర్తరక్షణ శిబిరాలను మూసివేయరాదని కొత్తగా మరికొన్ని శిబిరాలను స్థాపించాలని ఇండియా ప్రభుత్వం ఆర్తరక్షణశాఖకు సిఫారసు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

మౌలానా ఆజాద్, సర్దార్ పటేల్ ప్రభృతులు రాయబారుల విజ్ఞప్తిని సావధానంగా విని, ఈ విషయమై పండిట్ నెహ్రూతోను, శ్రీ మోహన్‌లాల్ సక్సేనాతోను చర్చిస్తామని పూచీపడ్డారు.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభల వాయిదా

విజయవాడలో నవంబరు 14, 15, 16 తేదీలలో జరుగుతవని యిదివరలో ప్రకటింపబడ్డ రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ మహాసభలు కారణాంతరాలవల్ల కాలనిర్ణయంలేకుండా వాయిదా వెయ్యబడినవి.

1 వ పేజీ తరువాయి

అని రష్యన్ ప్రతిపాదనను విమర్శిస్తూ యిలా అన్నాడు:

"మా దేశంలో సాయుధబలాలు ఇదివరకే తగ్గించబడ్డాయి. మేము శాంతిని కోరుతున్నామని మాటలతో చెప్ప నవసరం లేకుండా ఇదే తేటతెల్లం చేస్తుంది.

"1945 జూన్‌లో మా సైనికుల సంఖ్య 50,90,000.

"1946 జూన్‌లో ఈ సంఖ్య 20,32,000.

"ప్రపంచమంతటా కమ్యూనిస్టు పంచమాంగ దళాలు అలజడి కలిగిస్తున్నప్పటికీ 1947 జూన్ నాటికి మా సైనికుల సంఖ్య 12,92,000 కు తగ్గించాము."

1948 నాటికి 8,46,000 మంది, గత సెప్టెంబరు నాటికి 7,87,000 మంది సైనికులు గలరని మెకేనీల్ వివరించి తనకు సమగ్రంగా తెలిసినంతవరకు రష్యాకు ఈ క్రింది విధంగా సైనికులున్నారని అన్నాడు:

1945—70,00,000 మంది సైనికులు.
1946—58,00,000 ,,
1947—39,60,000 ,,
1948—40,00,000 ,,

బ్రిటన్ తన సైన్యాల్ని యుద్ధంపిమ్మట అరవవంతుకు తగ్గించుకోగా, రష్యా సగంపైగా అట్టే పెటినదనీ, ఉద్వేగంగా అది శాంతిస్థాపనకు తోడ్పడడంలేదనీ విమర్శించాడు.

గాంధీజీహత్యాభియోగం:

"కుట్ర జరుగనే లేదు; పోలీసులే కథనంతా అల్లి, సాక్షులచేత చిలుకపలుకులు పలికించారు":

—ఆప్టే జవాబులు

న్యూ ఢిల్లీ, నవంబర్ 13—

గాంధీజీ హత్యాభియోగంలో రెండవముద్దాయిగా విచారింపబడుతున్న నారాయణ ఆప్టేను స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ మూడవ రోజుకూడా విచారణ చేశారు.

జడ్జి అడిగిన ప్రశ్నలకు జవాబుచెబుతూ, ఆప్టే ఇలా అన్నాడు: "జనవరి 17 తేదీని ఢిల్లీకిబయలుదేరకముందే నాకు నాథూరాం గోడ్సే, కర్కరే, గోపాల్‌గోడ్సే, సావర్కార్, బాగ్డేలతో పరిచయమున్నది. నేను డాక్టర్ పర్చూరే పేరుమాత్రం విన్నాను కాని, శంకర్‌తో ఢిల్లీకివచ్చిన తరువాత పరిచయమైంది.

వివిధ సందర్భాలలో తన్ను గుర్తించిన సాక్షులలో ఢిల్లీలో టాక్సీడ్రైవరు సుర్జిత్‌సింగ్, ఆదిలో కాపలాదారు మెహర్‌సింగ్, బుకింగ్ గుమాస్తా జన్ను, మధుకర్ కాలేలను గురించి మినహా, మిగతావారిని గురించి నేను చెప్పవలసింది ఏమీ లేదు. వారందరికిమాత్రం పోలీసులు నన్ను ముందుగా చూపించారు.

బొంబాయినుంచి ఢిల్లీకి తీసుకువచ్చిన తరువాత తుగ్లక్‌రోడ్డు పోలీసు స్టేషనులో సుర్జిత్‌సింగ్, మెహర్ సింగ్‌లకు ఢిల్లీ రైలు స్టేషన్‌లో సర్దారీలాల్, జన్నూలకు బొంబాయిలోని సి. ఐ. డి. కార్యాలయంలో మధుకర్ కాలేకు పోలీసులు ముందుగా చూపించారు.

బొంబాయిలో సి. ఐ. డి. కార్యాలయంలో నాకు తెలియకుండానే, నన్ను సాక్షులకు చూపించడానికి ఎంతో అవకాశం వున్నది. బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మిస్టర్ బ్రౌన్, మమ్మల్ని గుర్తించడానికి చేసిన ఏర్పాటులన్నీ సంతృప్తికరంగానే వున్నవి. ఢిల్లీ సాక్షులకు ఢిల్లీలోను గ్వాలియరు సాక్షులకు బొంబాయిలోను, నన్ను పోలీసులు చూపించారు. మార్చి 24 వ తేదీని మేమందరం చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కార్యాలయానికి వెళ్ళినప్పుడు. ఢిల్లీనుంచి వచ్చిన ఒక్క పోలీసు ఉద్యోగి ఒకడు రిజిస్ట్రారు ఆఫీసులో వుండి మమ్మల్ని ఆలోచలవున్న కొందరికి చేయిపట్టి చూపించారు. ఈ ఉద్యోగే తరువాత సాక్ష్యం ఇవ్వడమే కాకుండా, తనకు, చీఫ్ మేజిస్ట్రేటుకు మధ్య జరిగిన వ్యవహారాన్నికూడా కోర్టులో వివరించాడు. మేము కొంచెందూరం వెళ్లేసరికి "సాక్షులతో మీ రేమీ జోక్యం పెట్టుకోకండి. ఇక్కడినుంచి వెళ్లిపొండి అని మిస్టర్ బ్రౌన్ ఢిల్లీ పోలీసు ఉద్యోగిని మందలించడం నేను గమనించాను. అప్పట్లో ఈ విషయాన్ని గురించి నేను అంతగా పట్టించుకోలేదు. కొంతమంది సాక్షులకు నన్ను చూపించారని నేను ఫిర్యాదు చెయ్యగా, ఇప్పుడు ఈ పత్రంలో దానిని ప్రస్తావించవలసిన అవసరం లేదని, కోర్టువారు క్రాసుపరీక్ష చేసినప్పుడు ఈ సంగతిని నేను తనకు చెప్పానని కోర్టువారికి విన్నవించగలనని మిస్టర్ బ్రౌన్ నాతో అన్నాడు. మార్చి 24 వ తేదీని ఈ ఢిల్లీ పోలీసు ఉద్యోగినిగురించి నేను తిరిగి ఫిర్యాదు చెయ్యగా, మిస్టర్ బ్రౌన్‌కు చికాకు కలిగి ఇలా అన్నాడు: "ఈ ప్రదర్శనాలలో ఢిల్లీ ఉద్యోగులు జోక్యం కలిగించుకుంటూ వుంటారు దేనికి? "రిజిస్ట్రారు ఆఫీసునుంచి బయటకువెళ్ళవలసిందని ఈయనతో నేను చెప్పినసంగతి మీకు గుర్తువున్నదా?"

ఇక్కడ కోర్టులో దాఖలు చెయ్యబడ్డ తమ్మారి సమోనాలు అన్నీ తనవే అని ఆప్టే అన్నాడు.

జడ్జి: "ఈ కోర్టులో సాక్ష్యం యిచ్చినవారంతా నీకు వ్యతిరేకంగానే చెప్పిన సంగతి నీవు గమనించే వుండవచ్చును. ఇందుకు కారణం ఏమిటో చెప్పగలవా?

ఆప్టే: "రామచంద్ర, సుర్జిత్ సింగ్ ఉభయులూ నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడానికి కారణం పోలీసుల ఒత్తిడే. ప్రాసిక్యూషన్ కథనాన్ని బలపరచడంకోసమే వారిసాక్ష్యం కావలసివచ్చింది. గరికా మధుకర్ కాలేలు కూడా పోలీసుల ఒత్తిడివల్లనే, నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారు. దాదా మహరాజ్, దీక్షిత్ మహరాజ్, దిగంబర్ బాగ్డేలు, కూడా పోలీసుల ఒత్తిడికి ఆగలేకనే నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చారు. నాకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇవ్వకపోతే తమ్మునుకూడా ఈ కేసులో ఇరికించగలరని వారు భయపడ్డారు. తన తండ్రి జి. యం. జోషి ప్రోత్సాహంవల్ల వసంత్‌జోషి సాక్ష్యం ఇవ్వడానికి ముందుకువచ్చాడు. జోషీనికూడా కొంతకాలంపాటు సి. ఐ. డి. కార్యాలయంలో నిర్బంధించారు. అప్పుడు పోలీసులు చెప్పినటు సాక్ష్యం ఇవ్వకపోతే తనకు చిక్కులు రావచ్చునని అతను భావించి వుండవచ్చును."

జడ్జి: "ఇంకా ఏమైనా వున్నదా?"

ఆప్టే: "నాకు తెలిసినంతవరకూ, జనవరి 20 వ తేదీని జరిగిన సంఘటనకు, జనవరి 30 వ తేదీన జరిగిన సంఘటనకు ఏమీ సంబంధం లేదు. ఇవి రెండూ వేర్వేరు సంఘటనలు. మొదటి సంఘటన అయిన తరువాత నాథూరాం గోడ్సే, నేనూ ఇద్దరం అరెస్టుచేయబడగలమని మేము అనుకున్నాము. ఈ కేసు గురించి పత్రికలలో ప్రచురింపబడినదానిని నేను గమనించాను.

జనవరి 30 వ తేదీనుంచి ఫిబ్రవరి 14 వ తేదీవరకు జరిగిన సంగతులు అన్నింటిని నేను పత్రికలద్వారా పూర్తిగా తెలుసుకున్నాను. పత్రికలలో అనేక సంగతులు ప్రచురించబడినవి. జనవరి 20, జనవరి 30 తేదీ సంఘటనలను గురించి. అనేక రకములైనకథలు ప్రచురించబడినవి.

మొదట్లో ఇండుసు గురించి, అంతర్జాతీయంగా కుట్ర జరిగిందని పత్రికలలో ప్రచురించబడింది.

నేను సి. ఐ. డి. ల చెరలో వుండగా మాకు బ్రిటిష్‌వారు, రష్యన్‌లు సహాయం చేసినమాట నిజమేనా? అని అడగడానికి, కొన్ని పత్రాలు పుచ్చుకుని పోలీసులు నాదగ్గరకువచ్చారు. అయితే ఈ కథ అంతా నమ్మదగినది కాదని పోలీసులు ఆ ప్రయత్నం వదలుకున్నారు. అంతట అంతర్జాతీయంగా కుట్ర జరిగిందనే వాదాన్ని వదలుకుని, రాష్ట్రాలమధ్య, సంస్థానాలమధ్య కుట్ర జరిగి వుండవచ్చుననుకొని వారు భావించారు.

అంతట పత్రికలలో ఆల్వార్‌ను గురించి, జనవరి 27, 28, 29 తేదీలలో గోడ్సే ఆల్వారులో వున్నాడన్న సంగతినిగురించి పత్రికలలో కొన్ని వార్తలు పడినవి. జనవరి 29, 30 తేదీలలో గోడ్సేను ఆల్వారులోవుండగా చూచామని సాక్ష్యం చెప్పడానికి కొందరువ్యక్తులు వచ్చారు. ఈ కుట్రలో ఆల్వార్ సంస్థానానికి పాలువున్నదో లేదో తెలుసుకోవడానికి విచారణ చెయ్యడం ప్రారంభించి, ఆల్వారు మహారాజాను పదభ్రష్టుడ్ని చేశారు. ఆ వెనువెంటనే హిందూమహాసభ, ఆర్. ఎస్. ఎస్‌కు చెందినవారిని అసంఖ్యాకంగా అరెస్టు చెయ్యడం ప్రారంభించారు.

సి. ఐ. డీల నిర్బంధం

ఈ కుట్రకు సంబంధించి పోలీసులవద్ద కొరతంత సాక్ష్యంవున్నది. అప్పుడు పోలీసులు మరి కొంత సాక్ష్యాన్ని సేకరించాలనికాక, తమవాదాన్ని బలపరచుకోవడంకోసం కొంత సాక్ష్యాన్ని వదులుకోవలసి వచ్చింది.

ఫిబ్రవరి 14 వ తేదీని నన్ను అరెస్టు చేసిన తరువాత నన్ను కొంతకాలంపాటు సి. ఐ. డి. నిర్బంధంలో వుంచారు. మొదట్లో గోడ్సేను నేను అక్కడే కలుసుకున్నాను. అప్పుడు పోలీసులు ఏదో కుట్రకేసును ఆరోపించడానికి చూస్తున్నారని అందుకు తనకు ఎంతోచింతగా వున్నదని ఆయన నాతో అన్నాడు.

అనంతరం నేను గోపాల్‌గోడ్సేను కలుసుకున్నాను. అప్పుడు కర్కరేకూడా నాతోనే వున్నాడు.

ఇక సి. ఐ. డి. నిర్బంధంతో వున్నప్పుడు అక్కడ దాపరికం ఏమీలేదు. నన్ను ముస్లిం శాఖలో వుంచారు. అక్కడికి రోజుకు రెండు, మూడు వందలమంది ప్రజలు వస్తూపోతుంటారు. విచారణ అంతా మొదటి అంతస్తులోనే జరిగింది మమ్మల్ని అక్కడే వుంచారు. సాక్షులను, మాతోబాటు అరెస్టుచేసిన అనేకమందిని అక్కడకు తీసుకు వచ్చారు. అందువల్ల మమ్మల్ని కుణ్ణంగా చూడడానికి ఇతరులకు కావలసినంత అవకాశం లభించింది.

కర్కరేను వుంచిన గది అంతా వివిధరాష్ట్రాలనుంచి వచ్చిన ఉద్యోగులతో నిండిపోయింది. ఈ ఉద్యోగులతోను, నగర్వాలాతోను ఇంచుమించు రోజు విడిచి రోజు మాట్లాడుతూనే వున్నాను. బాగ్డే అప్పుడే పోలీసులకు కుట్ర వివరాలను కొంతవరకు తెలియజేశాడు. మిగిలిన పనిఅంతా, ఈ వాదాన్ని పూర్తిచెయ్యడమే. జనవరి 20 వ తేదీని నాథూరాం గోడ్సేతో కలిసి వున్నానని, ఢిల్లీలో ప్రదర్శనం జరిపే సందర్భంలో మేము ఇద్దరం గ్వాలియర్‌కు వెళ్ళామని నేను ఇది వరకే చెప్పాను. పోలీసులు, ఈ తర్కం ఉపయోగించి ఈ రెండింటికి ముడిపెట్టడానికి ప్రయత్నించారు. ఎక్కడోచోట రెండు రివాల్వర్లను తీసుకు వచ్చారన్న అంశం వారికి కావలసి వచ్చింది. దాదా మహరాజ్, దీక్షిత్ మహరాజ్, బాగ్డేల సాక్ష్యాన్ని సంపాదించడంవల్ల వారి ఆశయం నెరవేరింది.

నగర్వాలాతో నేను మాట్లాడిన తరువాత కుట్ర జరగలేదని ఆయన పూర్తిగా విశ్వసించాడు. బొంబాయిలోనే ఆయుధాలు లభ్యమవుతూ వుండగా మేము ఇద్దరమూ గ్వాలియర్‌కు ఎందుకు వెళ్ళామని, నగర్వాలా అనేకసార్లు నన్ను ప్రశ్నించాడు. మేము ఏదో కుట్ర చేసుకొనే భావంతో బాధపడుతున్నారని, ఢిల్లీలో ప్రదర్శనలు జరపడమే మా అభిమతమని నేను ఆయనకు అనేకసార్లు నచ్చ చెప్పాను.

రావుసాహేబ్ పట్వర్ధన్, శ్రీ యస్. కె. పాటిల్, పశ్చిమబెంగాల్ గవర్నర్ మా దగ్గరకు వచ్చి మాతో చాలాసేపు సంభాషించారు. ఇందుకు కుట్ర జరిగిందని నిరూపించడానికి తగిన ఆధారం ఏమీ లభ్యం కాకపోయినా. గాంధీ మహాత్మునివంటి గొప్పవ్యక్తి హత్య చేయబడ్డప్పుడు పెద్ద కుట్ర జరిగివుండాలి కాని, సామాన్యమైన కుట్ర జరిగివుండడానికి వీలులేదని పోలీసులు అనుకున్నారు. అంతకన్న నేను చెప్పేది ఏమీలేదు."

జడ్జి: "మీ వాదాన్ని బలపరచుకోడానికి మీరు ఏమైనా సాక్ష్యం పెట్టుకుంటారా?

ఆప్టే: ఎలాంటి సాక్ష్యాన్ని పెట్టుకోదలచలేదు

అంతట, కర్కరే వాఙ్మూలాన్ని వినడం కోసం విచారణ సోమవారం నాటికి వాయిదా వెయ్యబడింది.

గోడ్సే వాఙ్మూలం ప్రచురణ నిషేధాజ్ఞ

పశ్చిమ బెంగాల్, యు. పి. లలో

కలకత్తా, నవంబర్ 14—

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గాంధీజీ హత్యాభియోగంలో మొదటి ముద్దాయి గోడ్సే ఇచ్చిన వాఙ్మూలాన్ని ఎవ్వరూ ప్రచురించరాదని నిషేధిస్తూ ఒక ఉత్తరువును జారీచేసింది.

యు. పి. లో

లక్నో, నవంబర్ 13—

గాంధీజీ హత్యాభియోగంలో మొదటి ముద్దాయి గోడ్సే వాఙ్మూలాన్ని యు పి రాష్ట్రంలోఎవ్వరూ ప్రచురించరాదని యు. పి. ప్రభుత్వం నిషేధించింది.

కలకత్తానుంచి ప్రచురించబడుచున్న "వసుమతి" అనే వార్తాపత్రికను నవంబర్ 2 వ తేదీనుంచి తూర్పు పాకిస్తాన్ నిషేధించింది.

మరొక రాజకీయసంఘ నిర్మాణం

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిశ్చయం

పారిస్, నవంబర్ 13—

రెండు రాజకీయ సమస్యలను ఒకేసారి యోచించేనిమిత్తం మరొక రాజకీయ సమస్యల విచారణ సంఘాన్నికూడా ఏర్పాటుచెయ్యడానికి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీవారు నిశ్చయించారు.

ఈ కొత్త "హన్‌హాక్" రాజకీయ సంఘం ఏర్పడ్డ తరువాత బహుశా మొటమొదట పాలస్తీనా సమస్యపై చర్చలను ప్రారంభించవచ్చు.

బెల్జియంలో మాంట్‌గోమరీ

నాలుగురోజులపాటు సైనికోద్యోగులతో చర్చలు

బ్రస్సెల్, నవంబర్ 13—

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ సేనాపతుల కమిటీ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ వైకౌంట్ మాంట్‌గోమరీ నేడు హాలెండునుంచి విమానంలో బ్రస్సెల్స్‌కు వచ్చాడు.

బ్రస్సెల్స్‌లో నాలుగు రోజులుండి, బెల్జియం రక్షణశాఖ ఉద్యోగులతో సంప్రతిస్తాడు.

నేటి ఉదయం హేగ్‌లో వెలువడిన అధికార ప్రకటననుబట్టి బ్రస్సెల్స్ ఒడంబడిక దృష్ట్యా ఉత్పన్నమైన సైనిక సమస్యలను గురించి వైకౌంట్ మాంట్‌గోమరీ తన సైనికశాఖ ఉద్యోగులతో మూడు రోజులపాటు చర్చలు జరిపేదని తెలుస్తున్నది.

మలయా కల్లోలం:

సెలింగర్‌దగ్గర చైనీస్ బందిపోటు మరణం

సింగపూర్, నవంబర్ 13—

సెలింగర్ ఉత్తర భాగంలో స్కాట్స్‌గార్డు దళాలు నేడు ఒక చైనీస్ బందిపోటు దొంగను కాల్చి, చంపివేశాయి.

ఈ దళాలు పోలీసులతో ఉత్తర సెలింగర్‌లోని ఒక అడవిలో విప్లవకారుల శిబిరంపై దాడిజరిపినప్పుడే ఈ సంఘటన జరిగింది.

ఈ ప్రాంతంలో గతవారం విప్లవకారులు చంపివేసిన ఒక రబ్బరుతోట యజమాని నార్మన్ సియర్సన్ కిచ్చిన రివాల్వర్ ఈ బందిపోటు చేతిలో వుందట.

బ్రిటిష్ సైనికులు, పోలీసులు సంయుక్తంగా జరిపిన ఈ ముట్టడిలో మరి యిద్దరు విప్లవకారులు గాయపడ్డారు.

తమ భవితవ్యం గురించి ఫ్రెంచి ఇండియా ప్రజల వ్యాకులత

పండిట్ నెహ్రూ ప్రకటనపై డాక్టర్ రాజకుమార్ హర్షం

న్యూ ఢిల్లీ, నవంబర్ 13—

"పండిట్ నెహ్రూ నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో ఫ్రెంచి ఇండియా మునిసిపల్ ఎన్నికలను గురించి ప్రసంగిస్తూ, విదేశాలకు ఇండియాలోగల ప్రాంతాలు ఇండియాలో విలీనమైనప్పుడుతప్ప వాటి మనుగడ అసాధ్యమని సూచించారు. ఇట్టి ప్రకటన మూలంగా అక్కడి ప్రజలకు నైతికబలం చేకూరుతుందని డాక్టర్ రాజకుమార్ (అఖిలఇండియా కాంగ్రెస్ కమిటీ విదేశాంగశాఖ కార్యదర్శి) విలేఖరికి తెలిపినారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నేడు ఫ్రెంచి ఇండియా ప్రజలు, వారిని అణచడానికి స్థానికాధికారులు జయప్రదంగా సాగిస్తున్న పన్నాగాలకు లొంగిపోయి మిక్కిలి నిరాశచెంది కృన్నులైవున్నారు. ఫ్రెంచి ఇండియా ప్రజలు వారి భవితవ్యం విషయమై అధైర్య పడుతున్నారు. పండిట్ నెహ్రూ ప్రకటన వారికి భావి సంక్షేమం విషయంలో ధైర్యపడవలు కాగలవు."

పండిట్ నెహ్రూతో మాహే నాయకుని సంభాషణ

న్యూఢిల్లీ, నవంబర్ 13—

శ్రీ పి. కె. భరతన్, (మాహే మహాజన సభ కార్యదర్శి) ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో నేటి వుదయం రెండవ పర్యాయం సంభాషించారు. అంతకు పూర్వం ఆయన హోంమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్‌ను, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారిని, శ్రీ శంకరరావు దేవ్‌ను కలుసుకున్నారు. ఫ్రెంచి ఇండియా ఎన్నికలను గురించి, మాహేలో బయలుదేరిన కల్లోలాన్ని గురించి ఆయన వారితో చర్చించినట్లు తెలుస్తున్నది.

తూర్పు పంజాబ్ కమ్యూనిస్టు డిటెన్యూల నిరశనదీక్ష సమాప్తి

అంబాలా, నవంబర్ 13—

జలంధర్ జెయిలులో నాలుగు వారాలుగా నిరశనదీక్ష సాగిస్తున్న కమ్యూనిస్టు డిటెన్యూలు నేటితో దీక్షను విరమించినట్లు ఇక్కడికి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

వారిచే నిరశనదీక్ష మానిపించడానికై ఇండియా ప్రభుత్వానుమతిపై శ్రీ రాయి బాదా హంసరాజ్ (యూనియన్ పార్లమెంటు సభ్యుడు) ఒసగిన ద్రాక్షపండ్లను డిటెన్యూలు స్వీకరించి నిరశనదీక్షను చాలించారు.

మద్రాస్ గవర్నర్ భావనగర్ మహారాజా శుక్రవారంనాడు మౌంట్‌రోడ్డులోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిని, త్యాగరాయనగర్‌లోని మెకానిక్, ట్రెయినింగ్ సెంటర్‌ను సందర్శించారు.

1 వ పేజీ తరువాయి

పండిట్ నెహ్రూకు జోహార్లు

పించడానికి మీరు ఆయురారోగ్యంతో చిరంజీవులు కావాలని నా ఆకాంక్ష."

మద్రాసులో

మద్రాసు, నవంబర్ 14—

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవ సందర్భంగా నిన్న సాయంత్రం లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను ఆంధ్ర విజ్ఞానసమితి ఏర్పాటుచేసిన సభలో ఇండియా ప్రధాని గుణగణాలను పొగడుతూ, ఆయన నాయకత్వంలో సంపూర్ణవిశ్వాసాన్ని వెల్లడిస్తూ అనేకమంది ఉపన్యసించారు.

మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఉపన్యసిస్తూ ఇటీవల అమెరికాలో జరిగిన ప్రెసిడెంటుగిరి ఎన్నికలు ఇండియాకు చక్కని గుణపాఠం కాగలవని వివరిస్తూ ఇంకా ఇలా అన్నారు:—

"అనేక ప్రతికూలతలు, అనేక ప్రతిబంధకాలు ఎదుర్కొన్నప్పటికీ అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలలో ట్రూమన్ విజయంపొందడం సంభవించిందంటే ఆయన సామాన్య ప్రజానీకం శ్రేయోభిలాషి కావడం వల్లనే.

"నేడు ఒక్క ఇండియాలో కాకుండా, సకల ప్రపంచంలోను సామాన్య ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించి, అందుకోసం అహోరాత్రులు కృషిచేసే వారిలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను మించినవారు లేనేలేరు.

"సమస్త భోగభాగ్యాదులు అనుభవించడానికి తగు సిరిసంపదలు కలిగివున్న కుటుంబంలో జన్మించినప్పటికీ గాంధీతత్వాన్ని విశ్వసించి, అతి సామాన్య జీవితాన్ని కోరి తెచ్చుకున్నారు. ఆయనే నవభారత భాగ్యవిధాత ఆయన సిద్ధాంతాలను విశ్వసించి, ఆయన నాయకత్వాన పురోభివృద్ధి గాంచవలసినవారు భారత ప్రజలే.

"చైనా, ఇండొనేషియా, మలయా మొదలగు ఆసియాదేశాలు కల్లోలంలో, రక్తపు టేరులో మునిగి తేలుతున్నవి. స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే ఇటి స్థితి ఇండియాకు కూడా తప్పదని అనేకమంది విపరీత జోస్యాలు చెప్పారు.

"కాని, గాంధీ తత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకొన్న పండిట్ నెహ్రూవంటి ధీరోదాత్తుల చేతులలో కాంగ్రెస్ నాయకత్వం వుండడంచేత అనేక కష్టాలను ఇండియా అవలీలగా దాటగలిగింది. ఇది చరిత్రలో అపూర్వమైన విషయం కావడంచేత సమస్త ప్రపంచం ఇండియావైపు, గాంధీజీ వారసునివైపు దృక్కులు బరపింది. అంతర్జాతీయరంగంలో మనకు సిద్ధించిన ఈ మహత్తర ప్రతిపత్తిని సుస్థిరం చేసుకొని, సద్వినియోగం చేసుకొనవలసిన బాధ్యత ఇక ప్రజలదే.

"రాజకీయంగా ఇప్పటికే దేశం సుస్థిరత్వాన్ని చేరగలిగింది. ఇక ఆర్థికంగా సుస్థిరత్వాన్ని అది సముపార్జించుకోవలసి వున్నది. ఈ సమయంలోనే ఇండియాపై సమస్త ప్రపంచానికి పొడసూపిన విశ్వాసాన్ని మనం దృఢతరం చేసుకోవాలి."

"ఇన్‌ఫ్లేషన్ తగ్గించు కృషిలో సమస్త ప్రజానీకం ఒక్క త్రాటిమీద నడచి, ఉత్పత్తిని అధికతరం చేయగల పక్షంలో, ఇండియాపట్ల ప్రపంచంలోని విశ్వాసం ఫలీభవించి విదేశాలనుంచి మనకు పెట్టుబడి, యంత్ర సామగ్రి కూడా ధారాళంగా రాగలదు.

"పరస్పర విరుద్ధప్రకటనలు, భిన్నాభిప్రాయాలు వెలువరించడమే జరిగితే, ప్రపంచానికి ఇండియాపై గల విశ్వాసం పడిపోయి, మన ఆశయసిద్ధియే అనంతంగా పరిణమిస్తుంది.

"విదరైతు, తిరిగి కొంతం కుదుటపడవలె నంటే, భూసారం వృద్ధిపొందాలి. ఉత్పత్తి అధికతరం కావాలి. ఇందుకు పెద్దపెద్ద ప్రాజెక్టులను నిర్మించడం అత్యవసరం. అవగా ప్రాజెక్టుల నిర్మాణానికి గాను యంత్రసామగ్రికి మనం విదేశాలపై ఆధారపడవలసి వుంటుంది.

"కాగా, ఇండియాపై ప్రపంచ మంతటా విశ్వాసాన్ని పెంపొందించగల సామర్థ్యం, ఇండియాకు విదేశాల సహాయాన్ని ఆర్జించగల ప్రతిభవున్న వ్యక్తి ఒక్క పండిట్ నెహ్రూయే. అందుచేత, ఆయన నాయకత్వాన సుస్థిరంగా నిలబడవలసిన విద్యుక్త ధర్మం ఇండియా ప్రజానీకానిదే."

సముచితమైన సమయంలో సముచితమైన చర్యతీసుకొని, మాతృభాషలో ప్రభుత్వపరిపాలనా వ్యవహారాన్ని నిర్వహించడంలో సామాన్య ప్రజలకుగల హక్కును సద్వినియోగం చేసుకొనే అవకాశాన్ని చేకూర్చగలడన్న విశ్వాసం పండిట్ నెహ్రూపై ప్రజానీకానికి కలదనికూడా ఈ సందర్భంలో రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఉద్ఘాటించారు.

పరిపాలనా కార్యక్రమాన్ని నిర్వహించేవారికిని పరిపాలించ బడుతున్న వారికి లక్ష్య సమైక్యతను సాధించడానికి అవినాభావ సంబంధాన్ని పెంపొందించగల మార్గం ఒకటి వుండాలని వివరిస్తూ, ఈ రెండు వర్గాలవారికి ఒకేభాష లేకపోవడం చేతనే ప్రస్తుతం ఈ సమైక్యత అంతగా కానరావడం లేదని శ్రీ కళా వెంకటరావుగారు అన్నారు.

ఈ సమస్యను పరిష్కరించడంలో కూడా పండిట్ నెహ్రూ సముచితమైన సమయంలో సముచితంగా వ్యవహరించగలడన్న విశ్వాసం తనకు గలదని వివరిస్తూ భాషా సమస్యపై శ్రీ కె. యం. మున్షీవంటి పెద్దలు అనుచితమైన పోకడని వహించడాన్ని విమర్శించారు.

తదనంతరం 60 వ జన్మదినోత్సవ సందర్భంలో పండిట్ నెహ్రూకు జోహారులర్పిస్తూ, మాతృదేశానికి ఇతోధికంగా సేవచేయడానికై ఆయన చిరంజీవియై వర్ధిల్లాలని భగవానుని ప్రార్థిస్తూ ఒక తీర్మానాన్ని శ్రీ మాగంటి బాపినీడు గారు ప్రతిపాదించారు.

ఈ సందర్భంలో శ్రీ బాపినీడుగారు ఉపన్యసిస్తూ, హైదరాబాద్ సమస్యను పరిష్కరించడంలో గాంధీజీకి విశిష్ట చేకూర్చిన ఓరిమిని, సాహసాన్ని ప్రదర్శించడం ద్వారా ప్రపంచంలో సాటిలేని రాజకీయవేత్తగా పండిట్ నెహ్రూ గణన పొందినాడని అన్నారు.

తదనంతరం హర్షధ్వానులతో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు సభను ముగింపుచేస్తూ మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సభలో ఉపన్యసించవలసిందిగా పండిట్ నెహ్రూను డాక్టర్ ఇవాట్ కోరి, ఇంతవరకు ప్రపంచ నాయకులెవ్వరికీ లభించనంతటి అపూర్వ గౌరవాన్ని ఆయనకు ఒక్కడికే చూపించాడంటే ప్రపంచంలో పండిట్ నెహ్రూపట్ల గల ఆరాధనం స్పష్టం కాగలదని, పండిట్ నెహ్రూకూడా గాంధీజీ శిష్యునికి అనుగుణమైన విధంగా ఆ సభలో గంభీరోపన్యాసం చేసి తన ఖ్యాతిప్రతిష్ఠలను ఇనుమడింపజేసుకున్నాడని అన్నారు.

తదనంతరం శ్రీరామమూర్తిగారి వందనాలతో సభ ముగిసింది.

షరీఫ్ సందేశం

మద్రాస్ షరీఫ్ మిస్టర్ యస్. పి. షాహిమహమ్మద్, 60 వ జన్మదినోత్సవ సందర్భంలో పండిట్ నెహ్రూకు జోహార్లుసమర్పిస్తూ, దీర్ఘాయువును ఆశీర్వదిస్తూ ఒక సందేశం పంపారు.

కలకత్తాలో

కలకత్తా, నవంబర్ 13—

పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవ సందర్భంలో నేడిచ్చట జరిగిన బహిరంగసభలో ఆయనకు జోహారు లర్పిస్తూ అనేకమంది ఉపన్యసించారు.

కలకత్తా జమైత్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా మహమద్ జమాన్ ఈ సభకు అధ్యక్షతవహించి, రాష్ట్రీయ సంకుచితత్వానికి గాని, మత పిపాసకుగాని పట్టుకాకుండా విశుద్ధ వర్తనులైన వారి నాయకత్వమే ప్రస్తుతం ఇండియాకు అవసరమని, ఈ దృష్టితో చూచినపుడు ఇండియాకు నాయకత్వం వహించగల ప్రతిభావిశేషాలుగలవ్యక్తి పండిట్ నెహ్రూకు మించినవారు లేరని అన్నారు.

రాష్ట్రీయమంత్రి యాజమాన్యాన జరిగిన ఈ సభలో పండిట్ నెహ్రూను, ఆయన మంత్రివర్గానికి సంపూర్ణ సహకారాన్ని వాగ్దానంచేస్తూ తీర్మానం చేయబడింది.

బొంబాయిలో

బొంబాయి రాష్ట్రకాంగ్రెస సంఘంవారి ఆధ్వర్యాన రాజ్‌మహల్ హైస్కూల్‌లో నేడు పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ కె. ఎం. మున్షీ (హైదరాబాద్‌లో ఇండియా ఏజెంట్ జనరల్) ఉపన్యసిస్తూ, ఇండియా ప్రధాని రాజనీతిజ్ఞతను, నాయకత్వాన్ని ప్రశంసించారు.

శ్రీ మున్షీ మొదట [illegible] చేశారు. తరువాత ఆయన ఇలా అన్నారు:

"స్వతంత్ర భారతదేశంలో ప్రథమ ప్రధాని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవంనాడు ఈ [illegible] పతాకాన్ని ప్రతిష్ఠచేయడానికి నేను [illegible] గర్విస్తున్నాను."

"పండిట్ నెహ్రూ ఆదర్శవంతుడైన [illegible] వ్యక్తి. కనుకనే, ఆయన దృఢతరం, సైన్య, ప్రతిభాన్వితమైన నవభారతదేశ నిర్మాణం పక్షంలో మన కృషికి దోహదమిస్తున్నారు.

1930 లో ఆయన మనకు స్వాతంత్ర్య మంత్రాన్ని ఉపదేశించారు. ఆయన గొప్పరాజనీతిజ్ఞుడు గనుక, ఇండియా శాంతి, సుఖ, శ్రేయస్సులకు అతీతమై వుండాలని నాకు తెలుసు. ప్రపంచశాంతియే ఆయన పరమలక్ష్యం. ప్రజాస్వామ్యరక్షకులలో అగ్రగణ్యుడుగా పండిట్ నెహ్రూ జగద్విఖ్యాతి గాంచివున్నారు. ప్రపంచమంతా సమైక్యమై ఆనందాబ్ధిలో ఓలలాడుతుండాలనే మహోన్నతదృక్పథం గల ఈ నాయకుడు ప్రపంచ ప్రజల దృష్టిలో ఇండియా గౌరవప్రతిష్ఠలను ఇనుమడింపజేశారు. ఇండియా సంకల్పసిద్ధిని కల్గజేయడానికై పండిట్ నెహ్రూ చిరాయువై ఆరోగ్యంతో వర్ధిల్లాలని కోరుకుంటూ ప్రార్థిస్తున్నారు."

జే. జే. సింగ్ సందేశం

న్యూయార్క్, నవంబర్ 13—

అమెరికాలో ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జే. జే. సింగ్, పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ సౌభ్రాతృత్వాభిలాషి, ప్రజాస్వామ్యాభిలాషి ఆయన మహోన్నతుడు పండిట్ నెహ్రూనుగన్న భారతమాత అత్యంత వంతురాలని. ఆయన చిరవాంఛితమైన సర్వసౌభాగ్య విలసిత భారతదేశాన్ని కన్నారా చూడగలగడానికై ఆయన చిరాయుష్మంతులు కావాలని సందేశంలో పేర్కొన్నారు.

ఇండొనీసియాలో యుద్ధ ప్రజ్వలన

ఇండియా అభిమతంకాదని శ్రీ అలగప్పన్ వివరణ

బటేవియా, నవంబర్ 13—

ఇండొనీసియాలో ఇండియా కాన్సల్ జనరల్‌గా నియమించబడిన, మేజర్ జనరల్ యస్. కె. అలగప్పన్, నేడు పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, ఇండొనీసియాలో ఏవిధంగాను యుద్ధం జరగడం ఇండియాకు ఇష్టం కాదని వివరించాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ప్రస్తుత రాజకీయ పరిస్థితి ఇండొనీసియా ప్రజలకు సంతృప్తికరంగా వుండేటట్లు పరస్పర సహకారంతో వివిధ రాజకీయ పక్షాలు, ప్రభుత్వాల మధ్య సంప్రతింపులద్వారా పరిష్కరింపబడగలవని మేము ఆశిస్తున్నాము.

రాజకీయంగా ఇండొనీసియా స్వేచ్ఛగా సంతృప్తికరంగా వుండడమే ఇండియా అభిమతం. తమ పొరుగువారు స్వేచ్ఛగా వుండడమే ఇండియా ఆశయం. ఇండియాకు దురాక్రమణ వాంఛలేదు.

కలకత్తా, నవంబర్ 13—

తూర్పుబెంగాల్‌నుంచి వచ్చిన 180 మంది శరణార్థులు నిన్న కలకత్తానుంచి, తూర్పు పాకిస్తాన్‌లోని చాంద్‌పూర్ ఆర్తరక్షణ కేంద్రానికి బయలుదేరి వెళ్ళారు.

పారిస్‌లో 24 గంటల సమ్మె

నగరం పడమటిశివార్లలో పోలీసుల కాల్పులు

పారిస్, నవంబర్ 14—
గురువారంనాటి యుద్ధవిరమణ ప్రదర్శనోత్సవం సందర్భంలో ఫ్రెంచి అజ్ఞాతయోధుని సమాధిదగ్గర పోలీసులు అమానుషంగా వర్తించి కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేశారన్న కారణంపై దాదాపు పది లక్షల మంది కార్మికులు నేడు 24 గంటల సమ్మె జరిపారు.

కార్మికులు ముఖ్యంగా నివసించే పుటేవరెస్నెస్ పేటలో పోలీసులకు, కార్మికులకుమధ్య సంఘర్షణ జరిగింది. ఈ పేట పారిస్ పశ్చిమ శివార్లలో వుంది. సంఘర్షణలో పోలీసులు కార్మికులపై కాల్పులు జరిపారు. ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి గొనిపోబడ్డారు. ఈ కాల్పులు నేటి సాయంకాలం జరిగినవి.

పారిస్ మునిసిపల్ పోలీస్ డైరెక్టర్ జనరల్ మున్యూర్ జార్జెస్ మారిస్ స్వయంగా అదనపు పోలీస్ దళాలతో అక్కడకు వెళ్ళారు.

ఈ సంఘర్షణలో 17 గురు పోలీసులు గాయపడ్డారని, సంఘర్షణ కారణాలను దర్యాప్తు చెయ్యవలసినదిగ్గా ప్రభుత్వం ఉత్తరువు చేసిందని తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల నాయకత్వంలోని ట్రేడ్ యూనియన్ ఆదేశానుసారంగా జరిగిన ఈ సమ్మె ఫలితంగా పారిస్ ప్రజలకు వార్తాపత్రికలు లేకపోయినవి. నగరంలోని కొన్ని భాగాలలో నీరు, గాస్, విద్యుచ్ఛక్తి కూడా కరువైనాయి.

టాక్సీ, బస్సు డ్రైవరులు కూడా పెక్కుమంది సమ్మెలో పాల్గొనడంచేత నగరంలోని 50 లక్షలమంది ప్రజలు ఇబ్బందిపడి, ఆఫీసులకు నడిచే వెళ్లారు.

[illegible] వార్తలకు వేచియుండి అపార కలవరం ఏర్పడింది.

మధ్య ఫ్రాన్సులో సమ్మె చేస్తూన్న కార్మికులు ఫ్యూడిపోమ్ దగ్గర ప్రదర్శకులను చెదరగొట్టడానికి వచ్చిన ముగ్గురు పోలీస్ ఉద్యోగులను ఎత్తుకపోయారు.

సాతిన్‌కు అగ్నేయంగా విల్లీజా ఓ దే ఒ లో ప్రయాణీకులను ఎక్కించుకొని వెళుతున్న ఒక బస్సును సమ్మెదారులు నిలిపివేసి పోలీసులుగా కాల్చ తున్నారు.

సాయంకాలం పత్రికలు కూడా వెలువడ లేదు.

చైనా అంతర్యుద్ధం:

హుసుచౌరంగంలో కమ్యూనిస్టుల తిరోగమనం

60,000 మందికిపైగా సైనికుల నష్టం

నాన్‌కింగ్, నవంబర్ 13—
నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా మహనగర హుసు చౌకు తూర్పుగా హాన్‌జువాన్ రంగంలో 60,000 మంది సైనికులు నిహతులుకాగా, క్షతగాత్రులుకాగా కావడంతో కమ్యూనిస్టు సేనల ప్రతిఘటన పూర్తిగా చెదరిపోయిందని నేటి చైనీస్ రక్షణ మంత్రివర్గ కార్యాలయం ప్రకటన తెలుపుతున్నది.

ఈ రంగం నుండి విశేషంగా నష్టపడిన పిదప సుమారు 80,000 మంది కమ్యూనిస్టు సైనికుల పలాయనం చిత్రగించారనికూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

ఈరంగంలో ముందు సాధించిన విజయాన్ని పురస్కరించుకొనే ప్రభుత్వబలాలు ఎనిమిది కమ్యూనిస్టు సైనికదళాలకు సంపూర్ణ పరాజయం ఘటించినవి.

హాన్‌చువాన్‌కు నైరుత్యంగా గ్రాండ్ కెనాల్ తీరంపైనే ప్రభుత్వ సైన్యాలు యూనోవాన్ దగ్గర 6,000 మంది కమ్యూనిస్టు సైనికులను ఓడించినవి. యూనోవాన్ యుద్ధంలో కమ్యూనిస్టులు విషవాయువును ప్రయోగించారని కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

షాన్సీ రాజధానీనగరం తైయువాన్‌పై కమ్యూనిస్టుసేనల ముట్టడి ఇంకా కొనసాగుతూవుంది.

నగరరక్షకోసం ప్రభుత్వ సైనికులు ఆధారపడ్డ రెండు విమానాశ్రయాలపైన కమ్యూనిస్టుబలాలు కాల్పులు జరిపి, నిరుపయోగం చెయ్యడంతో, వారి పరిస్థితి క్లిష్ట స్వరూపం ధరించింది.

హూసుచౌ రంగంలో లభించిన గొప్ప విజయం వార్తలు రావడంతో యుద్ధ ఫలితంపట్ల చైనీస్ నాయకులు ఆశాభావం వెలిబుచ్చారు.

ఒక ప్రభుత్వ ప్రతినిధిమాత్రం గెలుపు లభించడానికి, ఓటమి సంభవించడానికికూడా సమానావకాశాలున్నాయి" అన్నారు.

అమెరికా సహాయం

తమ సైనికులకు ఆమోదించిన ఆయుధ సరఫరాలను, ఇతరత్రకొన్న ఆయుధాలను వెంటనే రవాణా చెయ్యవలసినదిగా చైనా అమెరికాను కోరింది.

చైనా రాయబారి డాక్టర్ వెలింగ్టన్‌కూ అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లొవెట్‌తో ఆయుధాల రవాణా విషయమై నేడు ఒక గంటసేపు సంభాషించారు.

కెనడా నుంచి బాంబర్ విమానాలు

కెనడా కూడా బాంబర్ విమానాలను, మిలిటరీ సప్లయిలను చైనాకు పంపిస్తున్నదని, అప్పుడే 150 విమానాలను పంపినదని విశ్వసనీయ వర్గాలవారు తెలుపుతున్నారు.

ఆసియా సముద్రాలలోని తమ నౌకాబలాన్ని ప్రస్తుతంలో హెచ్చించ దలచుకోలేదని అమెరికన్ నౌకాదళం నేడు ప్రకటించింది.

ఇప్పుడు ఆసియా సముద్రాలలో అమెరికాకు రెండు విమానవాహక నౌకాలు, అయిదు క్రూయిజర్ నౌకలు, 24 డిస్ట్రాయర్ నౌకలు వున్నవి.

రర్ పరిశ్రమల భవితవ్యం

పాశ్చాత్యరాజ్యాలలో విభేదాలు

వాషింగ్టన్, నవంబర్ 12—
రర్ సమస్యపై పశ్చిమ జర్మనీలో బ్రిటన్, అమెరికా. ఫ్రాన్సుల సమైక్యతకు భంగం వాటిల్లవచ్చుననే భయాందోళనలు ఇక్కడి ప్రజలలో నేడు అతిశయించిన సమయంలోనే ఆంగ్లో-అమెరికన్ విధానం విజ్ఞతావిరహితమైనదని అమెరికన్ పత్రికలుకూడా విమర్శించినవి.

రర్ పరిశ్రమలను తిరిగి జర్మనులకు అప్పగించడంపట్ల బ్రిటన్, అమెరికాలకు తన ఆక్షేపణ తెలియజేయడమే గాక, ఈ సందర్భంలో తమకు ఎటి ప్రమేయంలేదని రష్యాకు ఫ్రాన్సు స్పష్టీకరించడం గమనార్హమని అమెరికన్ పత్రికలు అన్నవి.

తమ సమైక్యతకు ప్రమాదం సంభవించినా సరే అవి జర్మనీలో ఉత్పత్తి హెచ్చుదలకై యత్నించడం సార్వభౌమ రాజ్యాలపట్ల విజ్ఞతాపూర్వ దర్శకాగలదా అని "వాషింగ్టన్ పోస్టు" తన సంపాదకీయంలో వ్రాసింది.

ఈ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ జర్మనీని బలిష్టం చెయ్యడానికే బ్రిటన్, అమెరికాలు శాత్ర యత్నిస్తున్నవి. ఇది సరియైన అభిప్రాయంకాదు. తలుచుకొంటే రష్యన్ సేనలు ఒక్క ఊపున పశ్చిమ జర్మనీని చుట్టివేయగలవు. నేటి యుద్ధతంత్రశాస్త్ర జ్ఞాతయ బలాలకిగాక, ప్రాంతీయబలాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి.

"ఈ ప్రయత్నం అప్రస్తుతమనీ, ఫ్రాన్సు దృష్టినే ప్రదర్శిస్తుందని చెప్పకతీరదు. బెర్లిన్ విషయంలో ఒక్క త్రాటిపై నడిచి, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు రష్యాకు విభ్రమ కొలిపినవి.

"బెర్లిన్ సమస్య ఇంకా తీరకుండానే ఫ్రాన్సుకు, జర్మనీ పతితర రాజ్యాలకు మనస్సు నొచ్చే ప్రయత్నాన్ని బ్రిటన్, అమెరికాలు చెయ్యడం దేనికి?

లండన్ సభలో ఫ్రాన్సు సూచనకు ఆమోదం

పారిస్, నవంబర్ 12—
రర్ పరిశ్రమల నిర్వహణను గురించి ప్రస్తుతపు సమావేశంలో చర్చించాలన్న ఫ్రాన్సు ప్రతిపాదనలను లండన్‌లో రర్ భవితవ్యంపై సమాలోచనలు జరుపుతున్న ఆరు రాజ్యాల సమావేశం నేడు ఆమోదించింది.

రర్ పరిశ్రమల యాజమాన్యాన్ని గురించి బ్రిటన్, ఫ్రెంచి ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నప్పటికీ, వాటి నిర్వహణను గురించి ప్రస్తుత సమావేశంలో చర్చించడానికి తనకు అభ్యంతరం లేదని బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

దీనికి ఇతర రాజ్యాలు కూడా ఆమోదించినవి.

జర్మనీకి ఫ్రెంచి రాయబారి పయనం

బ్రిటన్, అమెరికాలకు ఆక్షేపణ తెల్పడంతో సరిపుచ్చక ఫ్రాన్సు అండ్రే ఫ్రాంకోయిస్ పోన్సెట్ అనే ప్రసిద్ధ రాజనీతిజ్ఞుని ప్రత్యేకమైన కార్యభారంపై జర్మనీకి పంపింది. ఇతడు జర్మనీలో నిర్వర్తించే పనిఏమో వెల్లడికాలేదు.

బెర్లిన్ వివాదం: అగ్రరాజ్య నాయకులకు ట్రిగ్వేలీ, ఇవాట్‌ల వినతి

"ప్రతిష్టంభన వున్నంతకాలం ప్రపంచ శాంతికి, భద్రతకు ప్రమాదం హెచ్చుతునే వుంటుంది"

పారిస్, నవంబర్ 13—
మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ (ఆస్ట్రేలియా), మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మున్యూర్ ట్రిగ్వేలీ లిరువురు బెర్లిన్ విషయమై తూర్పు, పశ్చిమ యూరపుల మధ్య ఏర్పడ్డ వివాద పరిష్కారానికి యత్నించవలసినదిగా అగ్రరాజ్యాల నాయకులు జనరలిజ్మో స్టాలిన్, మిస్టర్ అట్లీ, ప్రెసిడెంట్ ట్రూమన్, మున్యూర్ క్వెల్లీ (ఫ్రెంచి ప్రధాని) లకు సమష్టి విజ్ఞాపన చేశారు.

భద్రతాసంఘానికి తాత్కాలికంగా అధ్యక్షత వహిస్తున్న డాక్టర్ బ్రాముగ్లియా ఈ సందర్భంలో చేస్తున్న మధ్యవర్తిత్వ యత్నాలను బలపరచవలసిందని ఇవాట్, ట్రిగ్వేలీలు అగ్రరాజ్య తత్సహాయ్యాన్ని కోరారు.

ఈ వివాదం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కార్యక్రమాన్ని అనుకొన్నట్లుగా నెరవేర్చకుండా అలక్ష్యంచేసి, ఆవాంతరాలు కల్పిస్తున్న దన్నారు.

నాలుగురాజ్యాల నాయకులకు ఒక లేఖ రూపంలోవున్న ఈ విజ్ఞాపనలో 1945 డిసెంబర్ 24 వ తేదీని జరిగిన మాస్కో ఒడంబడికను, అసెంబ్లీ శాంతి తీర్మానాన్ని పేర్కొని వీరు ఈ విధంగా అన్నారు:

"అసెంబ్లీ శాంతి తీర్మానాన్ని మాస్కో ఒడంబడికలో సంతకాలుచేసిన రాజ్యాలన్నీ పూర్తిగా సమర్థించాయి. తీర్మానాన్ని ఆమోదించాయి. ఆ తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికి ఇక ఎట్టి విలంబనలేకుండా తగుచర్యలు తీసుకోవాలని ప్రపంచప్రజలు ఆశించడం అనుచితం కానేరదు.

"శాంతిస్థాపనకు తొలిదశ బెర్లిన్ సమస్యాపరిష్కారమేనని మేము విశ్వసిస్తున్నాము. ఈ వివాదం ఇంకా భద్రతాసంఘం ఎదుటనే వుంది. భద్రతాసంఘం చర్చలను పరిశీలిస్తే, అది ఈ వివాదాన్ని తప్పక పరిష్కరించగలదనే ఆశ కలుగుతున్నది.

"బెర్లిన్‌లో ప్రతిష్టంభన అరోజుకారోజు కొనసాగినకొలదీ అన్నిరాజ్యాల శాంతిభద్రతలకు ప్రమాదం హెచ్చుతున్నది.

"మరొకయుద్ధం సంభవించగలదనే భయం, గడచిన యుద్ధంలో కలిగిన నష్టాన్ని పూడ్చుకొని, మామూలు శాంతిపరిస్థితులు నెలకొనడానికై అన్నిరాజ్యాలు చేస్తున్న యత్నాలను విచ్ఛిన్నం చేస్తున్నది.

"జనరల్ అసెంబ్లీ కార్యక్రమం, మొత్తం మీద మిత్రరాజ్యసమితి కార్యక్రమం క్రమంగా కొనసాగకుండా అవరోధాలు కల్పిస్తున్నది.

"ప్రపంచ శాంతికి సంభవిస్తున్న ఈ ముప్పును తొలగించడం అగ్రరాజ్య నాయకుల చేతిలోనే వుంది.

"బెర్లిన్ సమస్యా పరిష్కారానికి వెంటనే సంభాషణలు ప్రారంభించి, ఇంకా అవసరమైన తదితర చర్యలను గైకొని, జర్మనీ, ఆస్ట్రియా, జపానుల శాంతి సంధుల పరిష్కారానికి మార్గం ఏర్పాటుచెయ్యడం అత్యవసరమని అగ్రరాజ్య నాయకులకు మేము మరొకసారి వినతిచేస్తున్నాము.

"భద్రతా సంఘాధ్యక్షుడు బెర్లిన్ వివాద పరిష్కారానికై మధ్యవర్తిగా చేస్తున్న యత్నాలను నాలుగురాజ్యాల ప్రభుత్వాలు సమర్థించి, సహకరించడం అవసరమని కూడా మేము విశ్వసిస్తున్నాము."

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ వ్యాఖ్య

ఇవాట్, ట్రిగ్వేలీల విజ్ఞాపనపై శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ విధంగా వ్యాఖ్యానించింది:

"ప్రపంచ శాంతిస్థాపనకు కొత్త యత్నాలు జరగడం ముదావహం. ఈ సందర్భంలో ఏదో ఒక ఒడంబడిక కుదిరి, ఇతర ముఖ్యసమస్యల పరిష్కారానికి దారితీయగలదనే మనం ఆశించగలం."

రష్యాకు బ్రిటన్ హెచ్చరిక

సప్లయి విమానాలను కూల్చివేస్తే తీవ్రతర పరిణామం తప్పదని

బెర్లిన్, నవంబర్ 13—
బ్రిటిష్ గుర్తులున్న విమానాలు బెర్లిన్‌కు సరఫరాలతో వచ్చి వెడుతున్నప్పుడు రష్యన్ ఫైటర్ విమానాలు వాటిని కూల్చివేయడానికి ప్రయత్నిస్తే, తాము తీవ్రంగా యోచించగలమని జర్మనీలోని బ్రిటిష్ అధికారులు నేటి రాత్రి రష్యాను హెచ్చరించారు.

బెర్లిన్ విమాన మార్గాలలో గుర్తులులేని విమానాలు ఎగురుతున్నవనీ, వాటిని రష్యన్ విమానాశ్రయాలలో దిగేట్లు చేస్తామనీ సోవియెట్ సైనికోద్యోగి లెఫ్టినెంట్ జనరల్ జి. ఎస్. లుక్యాన్ చెంకో హెచ్చరికకు బ్రిటిష్ సైనికశాఖ సహాయోద్యోగి మేజర్ జనరల్ వి. జె. ఎవెట్స్ ఇచ్చిన సమాధానంలోనే పై విధంగా హెచ్చరించాడు.

ఇదేవిధంగా మూడురోజుల క్రితమే అమెరికన్ అధికారులుకూడా రష్యాను హెచ్చరించారు.

పశ్చిమ బెర్లిన్‌లో రైలుమార్గాల విధ్వంసన

అమెరికాకు రష్యా ఆక్షేపణ

బెర్లిన్, నవంబర్ 13—
పశ్చిమ బెర్లిన్‌లో అమెరికన్ అధికారులు దుండగీండ్రకు ఆశ్రయమిచ్చారని, అమెరికన్ మండలంలో తమ రైలుమార్గాన్ని ఆ దుండగీండ్రు పెక్కుచోట్ల ధ్వంసంచేసి నగర ఆర్థిక జీవనానికి ప్రతిబంధకాలు కల్పింపజూస్తున్నారని సోవియెట్ ఉపసేనాని ఎలెక్సిస్ ఎల్ర్రోవ్ నేడు అమెరికన్ సేనాని కర్నల్ ఫ్రాంక్ హౌలీకి ఒక ఆక్షేపణ పంపించాడు.

ఈ సందర్భంలో బాధ్యులైనవారిపై తగు చర్యలు గైకొనవలసినదిగా కర్నల్ ఎలిస్రోవ్ అమెరికన్ సేనానిని కోరాడుకూడా.

అమెరికాపట్ల బ్రిటన్ సద్భావం

బ్రిటన్‌కు వచ్చే అమెరికా పౌరులకు పాస్‌పోర్టులు అక్కరలేదట

లండన్, నవంబర్ 13—
అమెరికా నుంచి గ్రేట్ బ్రిటన్‌కు వచ్చేవారికి నేటి నుంచి పాస్‌పోర్టులు అక్కరలేదని ప్రకటించబడింది.

ఇకనుంచి బ్రిటన్‌కు వచ్చే మిత్రరాజ్యాల పౌరులకు ఒకే ఒక పాస్‌పోర్టు వుంటే చాలునని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది కేవలం అమెరికాపట్ల తన సద్భావాన్ని సూచించడానికే బ్రిటన్ ఇందుకు పూనుకున్నది. కాని పరస్పరం సంప్రతింపులవల్ల జరిగిన నిర్ణయం కావని, అమెరికావెళ్లే బ్రిటిష్ పౌరులకు పాస్‌పోర్టులు ఇంకా కావాలని ఆ ప్రకటనలో వివరించబడింది.

ఇండొనీసియా ప్రతిష్టంభన

రాయబారాల పునః ప్రారంభంపై నిర్ణయానికి డచ్ మంత్రివర్గం సమావేశం ఏర్పాటు

ఏ నిర్ణయాలనైనా అమలు జరపడం విషయమై డచ్‌వారు రిపబ్లిక్‌నుంచి హామీ కోరవచ్చునట

హేగ్, నవంబర్ 14—
ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో రాజకీయ పరిష్కారం నిమిత్తమై సమాలోచనలను పునః ప్రారంభించడమో, మానడమో నిర్ణయించడానికి డచ్ మంత్రివర్గం రేపు సమావేశమౌతున్నది.

ఈ సమాలోచనల సందర్భంలో గత జులై నెల నుంచి ప్రతిష్టంభన కొనసాగుతూవుంది.

బటేవియానుంచి ఇక్కడకు వచ్చిన డచ్ విదేశాంగమంత్రి డాక్టర్ డి. యు. స్టిక్కర్ తాను వెళ్ళిన పనిని గురించి నెదర్లెండ్స్ మంత్రివర్గానికి సోమవారంనాడు నివేదించడానికి పూర్వం తన సహచరులను నేడు కలుసుకొనవచ్చునని అనుకొంటున్నారు.

ఇండొనీసియన్ రిపబ్లిక్‌తో సంభాషణల పునః ప్రారంభానికి గల అవకాశాలను పూర్తిగా పరిశీలించవలసినదని డచ్ ప్రభుత్వంచే ఆదేశించబడిన విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ తనతోపాటు గొనివచ్చిన విషయాలలో ఉభయపక్షాల మధ్య పూర్తిగా ఒడంబడిక కుదిరినవి కొన్ని వున్నాయి. కొన్ని సౌకర్యాలు ఇచ్చేపక్షంలో ఒడంబడిక కుదిరేవి కొన్ని వున్నాయి. ఒడంబడిక అసలు కుదిరే ఆశలేనివిషయాలు కొన్ని వున్నాయి.

ఒడంబడిక సందిగ్ధంగా వున్న విషయాలపై తమ పట్టుదలను సడలించి కొన్ని సౌకర్యాలివ్వడం సాధ్యమా, కాదా అని ఒడంబడిక కుదిరిన అంశాలు సంభాషణల పునఃప్రారంభానికి తగినంత అవకాశకతను కల్పిస్తనాలని డచ్‌మంత్రివర్గం నిర్ణయించవలసి వుంది.

చర్చలను తిరిగి ప్రారంభించడానికే తగ నిర్ణయించే పక్షంలో డచ్ ప్రభుత్వం ఏ నిర్ణయాన్నైనా ఆచరణలో పెట్టడంలో తమ సమర్థతను గురించి, తమ విశ్వాసపాత్రతను గురించి రిపబ్లిక్ వాగ్దానాలను గాని హామీలను గాని కోరవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

సరిహద్దుల మీదుగా డచ్ సైనికులపై ఇప్పుడు జరుగుతున్న కాల్పులు, గ్రామాల దోపిడులు నిలిచిపోవాలని కూడా డచ్ ప్రభుత్వం రిపబ్లిక్‌తో షరతు పెట్టవచ్చునని వీరు సూచిస్తున్నారు.

వీటికి రిపబ్లిక్-ప్రభుత్వం సమ్మతించేపక్షంలో డచ్ విదేశ యాభాగ్యశాఖామంత్రి ముస్యూర్ సాస్సెన్ రిపబ్లిక్‌తో సమాలోచనల పునరారంభానికై ఇండొనీసియాకు వెళ్ళవచ్చునని అనేకులు తలపోస్తున్నారు.

డచ్ రిపబ్లిక్ సంభాషణలు త్వరలోనే ప్రారంభం

లండన్, నవంబర్ 13—
డచ్-ఇండొనీసియన్ రాజకీయ సంభాషణలు త్వరలోనే ప్రారంభం కావచ్చునని మెల్‌బోర్న్ రేడియో నేటి రాత్రి ప్రకటించింది.

మార్షల్ వాసిలెవస్కీ

రష్యన్ యుద్ధతంత్ర కార్యాలయం అధ్యక్షతనుంచి విరమణ

లండన్, నవంబర్ 13—
రష్యన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్ష పదవి నుంచి మార్షల్ వాసిలెవస్కీ విరమించాడని నేటి రాత్రి మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

మార్షల్ వాసిలెవస్కీకి పని మితిమీరివుండడంవల్ల ఈ బాధ్యతను తొలగించామని మంత్రి వర్గం ప్రకటించినట్లు బ్రాడ్‌కాస్టులో తెల్పబడ్డది.

మార్షల్ వాసిలెవస్కీ స్థానంలో ష్టెమెన్‌కోను యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడుగా నియమించారు.

సెర్గీమష్టెమెన్, వ్లాదిమిర్ వాసిలెవిచ్, హెర్మన్ కపిటొనోవిచ్, వాసిలీ ఇవానోవిచ్‌లు సైన్యాధ్యక్షులుగా నియమించబడ్డారనికూడా ఈ ప్రకటనలో తెల్పబడింది.

స్టాలిన్‌గ్రాడ్ యుద్ధాన్ని విజయవంతంగా సాగించిన పిమ్మట వాసిలెవస్కీ సైనిక కార్యాలయాధ్యక్షుడుగా 1943 లో నియుక్తుడయ్యాడు. 1943 లో ఇతడు జనరల్ ఝుకోవ్‌కు కుడిభుజం.

ఇతడికి "వోరొనెజ్ వీరుడు" అని ప్రతిష్ఠ. ఈ నగర రక్షణలో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించాడు.

వాసిలెవస్కీ వయస్సు 47 సంవత్సరాలు. మార్షల్ మాంట్‌గోమరీ 1947 జనవరిలో మాస్కో వెళ్ళినప్పుడు అతడితో వాసిలెవస్కీ అనేకసార్లు సంభాషణలు జరిపారు.

వాసిలెవస్కీని మాంట్‌గోమరీ బ్రిటన్‌కు ఆహ్వానించాడు. కాని, అనారోగ్య కారణంగా అతడు వెళ్ళడం జరగలేదు.

క్రిందటి సంవత్సరం మార్షల్ బుల్గానియన్ స్థానంలో సాయుధ బలాలకు ఉపమంత్రిగా నియమించబడ్డాడు.

ఆంగ్లో-అరేబియన్ సంధికి త్వరలో రాయబారాలు

డమాస్కస్, నవంబర్ 12—
కైరోలో నేడు సమావేశమవుతున్న అరబ్ లీగ్ రాజకీయ సంఘం ఆంగ్లో-అరేబియన్ ఒడంబడికకు రాయబారాలు జరపడానికి, అమెరికాతో చర్చించడానికి అంగీకరించిందని సిరియన్ పత్రికలు నేడు ప్రకటించినవి.

పెట్రోలు ఉత్పత్తికి సంబంధించి నంతవరకు అరబ్ రాజ్యాలు ఏకవిధానాన్ని అనుసరించడానికి కూడా ఈ సంఘం అంగీకరించినట్టు తెలుస్తున్నది.

పారిస్, నవంబర్ 12—
ఆగాఖాన్ బహుశా ఆపరేషను చేయించుకోవచ్చునని ఆయన పరివారకులలో ఒకరుఅన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒక హోటల్‌లో ఆగాఖాన్ బసచేస్తున్నారు.

జావా కల్లోలం:

తెజ్‌పూ దిశగా కమ్యూనిస్టుల పురోగమనం

రెండుగ్రామాల ఆక్రమణ

బటేవియా, నవంబర్ 13—
ఇండొనీసియన్ కమ్యూనిస్టు విప్లవకారులు నేడు తూర్పు జావాలోని సెపొలో కేంద్రం తెజ్‌పూ పట్టణానికి తూర్పు దిశగా పురోగమిస్తూ, అప్పుడే రెండు గ్రామాలను ఆక్రమించుకొన్నారని డచ్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

తెజ్‌పూ రంగంలో నాలుగు విప్లవకారుల విహారాలు ముట్టడులు జరుపుతున్నాయి.

రిపబ్లికన్, కమ్యూనిస్టులలాంటి మధ్య తెజ్‌పూ అనేకసార్లు చేతులు మారింది.

రిపబ్లికనులు విప్లవకేంద్రం మాడియూన్‌ను వశపరచుకొన్న పిమ్మట, జావా దక్షిణకోస్తాలో తిరిగి సమాయత్తమైన కమ్యూనిస్టువరాలే ఈ ముట్టడులు జరుపుతున్నాయి.

ఇండొనీసియా శాంతి సౌభాగ్యాలే ఇండియా అభిమతం

మేజర్ అలగప్పన్ ప్రకటన

బటేవియా, నవంబర్ 13—
బటేవియాలో ఇండియా కొత్త కాన్సల్ జనరల్ మేజర్ జనరల్ ఎస్. సి. అలగప్పన్ నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ, ఇండొనీసియాలో ఏరూపంలోనూకూడా యుద్ధం జరగరాదనే ఇండియా అభిలషిస్తున్న దన్నారు.

మేజర్ అలగప్పన్ ఇంకా ఈ విధంగా అన్నారు:

"ప్రస్తుత రాజకీయ సమస్యలు ఇండొనీసియా ప్రజలకు, పార్టీలకు, ప్రభుత్వాలకు తృప్తికలిగేటట్లుగా సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగలదనే మేము ఆశిస్తున్నాము.

"ఇండొనీసియా రాజకీయంగా స్వాతంత్ర్యం పొంది, అభ్యున్నత స్థితిలో వుండడమే ఇండియా అభిలాష. ఇండియాకు ఎట్టి దురాక్రమణ వాంఛలు లేవు".

పాలస్తీనా కల్లోలం:

నెగెవ్‌రంగంలో సరిహద్దులు

బంకీ సూచనలకు భద్రతాసంఘం ఆమోదం

పారిస్, నవంబర్ 13—
దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్‌రంగాన్ని నిస్సైన్యంచేసి, యుద్ధవిరమణ సంధిసరిహద్దులను నిర్ణయించడానికి పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ సిద్ధంచేసి, ప్రతిపాదించిన పథకాన్ని భద్రతాసంఘంలోని ఏడుగురు సభ్యుల ఉపసంఘం నేడు ఆమోదించింది.

నవంబర్ నాలుగవతేదీని ఇజ్రాయెల్, ఈజిప్షియన్ బలాలను నెగెవ్‌రంగంతో యుద్ధం విరమించవలసినదిగా ఆదేశిస్తూ భద్రతాసంఘం ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగానే బంకీ పథకం వున్నదని ఉపసంఘ సభ్యులన్నారు.

డాక్టర్ బంకీ ప్రతిపాదించిన పథకం వివరాలు నేడు ఈజిప్టు ఇజ్రాయెల్ ప్రభుత్వాలకు అందజేయబడినవి. ఈ పథకం వివరాలు రేపు ప్రకటించబడుతవి. తర్వాత ఉభయ ప్రభుత్వాల సమాధానాల కోసం డాక్టర్ బంకీ నిరీక్షిస్తారు.

అరబ్‌లకు పాకిస్థాన్ సహాయం

లియాకత్ అలీఖాన్ వాగ్దానం

కరాచీ, నవంబర్ 13—
జెరూసలెం మఫ్తీ అంతరంగిక ప్రతినిధులు సలీమ్ హూస్సేనీ, షేక్ అబ్దుల్లా హొసేలు శుక్రవారంనాడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌ను కలుసుకొని పాలస్తీనా కల్లోలం మూలంగా అరబ్ రాజ్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించారు.

అరబ్ రాజ్యాలకు పాకిస్థాన్ తన చేతనైన సహాయం చెయ్యగలదని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌వారికి వాగ్దానం చేశారు.

అరబ్ శరణార్థులకు మిత్రరాజ్యసమితి సహాయం

పారిస్, నవంబర్ 13—
పాలస్తీనా అరబ్ శరణార్థులకోసం కేటాయించిన 2,95,00,000 డాలర్ల మొత్తాన్ని వ్యయపరచడంకోసం మిత్రరాజ్యసమితి సాంఘిక సమస్యల సంఘం ఒక కమిటీని నియమించడానికి నిశ్చయించింది.

మిత్రరాజ్యసమితి ద్రవ్యంనుంచి అయిదు లక్షల డాలర్లు అడ్వాన్సుగా ఇచ్చి కార్యక్రమం ప్రారంభించవలసినదిగా ఈ కమిటీ సమితి సెక్రెటరీ జనరల్ మున్యూర్ ట్రిగ్వేలీకి ఆదేశించింది.

Sparkling Teeth & Healthy Gums

నీమ్ టూత్ పేస్టును వాడి మీ పళ్ల స్వచ్ఛంగా మిలమిలలాడునట్లున్నూ, చిగుళ్లు, దృఢతరముగ నుండునట్లు చూచుకొనండి. ఆధునాతన భౌతిక విజ్ఞాన సిద్ధాంతముల ననుసరించి, మిక్కిలి ఆరోగ్యకారక పద్ధతులపై తయారైన అపర్వ దంతశుద్ధకారిణి. వేప చెక్కయొక్క విషనివారకగుణములుకలది.

A Calcutta Chemical Product

గవర్నుమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

కొచ్చిన్, విల్లింగ్డన్ ఐలెండ్‌లో నేవల్‌బేస్‌కద్ద వున్న ఈ క్రింది క్రాఫ్టును కొన్నిటినిగాని, అన్నింటినిగాని కొని, తీసుకుపోడానికి డబల్ కవర్సులో సీల్డ్ టెండర్లను పంపవచ్చును:—

			రిజర్వు ధర
(1)	ఎమ్. ఎల్.	విక్రం	రు. 1,000/-
(2)	"	పెరీనా	4,000/-
(3)	"	సేన్	1,500/-
(4)	"	పెండురుతి నం. 1	2,000/-
(5)	"	పెండురుతి కట్టర్ నం. 2	1,000/-
(6)	"	పెండురుతి కట్టర్ నం. 3	1,000/-

సూపర్‌స్క్రిప్షన్ రెఫరెన్స్: టెండర్ నం. ఆర్ & ఎమ్/3238/ఎం. ఎం హెచ్/ఎమ్ డబ్ల్యు-2.
టెండర్లు చేరవలసిన కడపటి తేదీ 10-12-1948 మధ్యాహ్నం 3 గంటలు.
టెండర్లు 10-12-1948 న మధ్యాహ్నం 4 గంటలకు బహిరంగంగా తెరువబడుతాయి.
టెండర్లను గురించి 9-1-1949 న నిర్ణయింపబడుతుంది.

ఎర్నెస్ట్ మనీ: టెండర్ విలువలో 10% కు తక్కువకాని మొత్తాన్ని ఇంపీరియల్ బ్యాంక్‌లోగాని, రిజర్వ్ బ్యాంక్‌లోగాని, గవర్నమెంట్ ట్రెజరీలోగాని డిపాజిట్ చేసి, పొందిన చెలాను లేక రశీదును టెండర్‌తో చేర్చవలెను.

అమ్మకం ఫారమ్ కాన్. 117 లోని షరతులకు, నిబంధనలకు అనుగుణంగా జరుగుతుంది. దీనిని అన్ని డిస్పోజల్స్ ఆఫీసులలోను చూడవచ్చును.

టెండర్ డాక్యుమెంట్ల పూర్తి సెట్టును రు. 5 రొక్కం తూకంగా రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసుకు చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫీజు వాపసు చేయబడదు. ఒకరు తెప్పించుకున్న టెండర్ ఫారమును మరొకరు ఉపయోగించకూడదు.

ఈ క్రాఫ్టును పరిశీలించడానికి పెర్మిట్లనిమిత్తం ఈ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చును.

రీజినల్ కమీషనర్ (డిస్పోజల్స్),
సదరన్ సర్కిల్,
యునైటెడ్‌ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

అతని దృష్టి అతనికి "సాతే" చాకలేట్లనే చూపించును

నైరుతి ఆఫ్రికా: ఇండియన్ తీర్మానం ప్రతిపాదన

జర్మనీగతి పట్టగలదని దక్షిణాఫ్రికాకు హెచ్చరిక

పారిస్, నవంబరు 13—

నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి ధరకర్తృత్వం కింద పెట్టాలని దక్షిణాఫ్రికాను జనరల్ అసెంబ్లీవారు ఆదేశించాలని ఇండియన్ ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ధర్మకర్తృత్వ సంఘంలో తీర్మానాన్ని ప్రతిపాదించింది.

ఉభయదేశాలమధ్య సన్నిహిత రాజకీయ సంబంధ బాంధవ్యాలు యేర్పడడానికే నైరుతి ఆఫ్రికా విషయమై దక్షిణాఫ్రికా ఇటీవల తీసుకున్న చర్యల ఉద్దేశమని అంటున్నప్పటికీ, వీటి పర్యవసానంగా నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా కల్పివేసుకోడానికే ఈ చర్యలు ఉపకరించగలవని తీర్మానంలో పేర్కొనబడింది.

తీర్మానం పాఠం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వసంఘంలో ప్రతిపాదించిన తీర్మానం పాఠం ఇది:

"నైరుతి ఆఫ్రికాను తనలో కల్పుకోడానికి దక్షిణాఫ్రికా చేసిన ప్రతిపాదనకు అంగీకరించలేమనీ, దానిని ధర్మకర్తృత్వం కింద పెట్టడానికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో ఒడంబడిక నొకదానిని తయారుచేసి, జనరల్ అసెంబ్లీ వారి యోచనకు పంపాలనీ 1946 డిసెంబరు 14 వ తేదీన జనరల్ అసెంబ్లీలో తీర్మానాన్ని చేశారు.

"కాని, 1947 జులై 23 వ తేదీన దక్షిణాఫ్రికా ప్రభుత్వం జనరల్ అసెంబ్లీకి లేఖవ్రాస్తూ, దానిలో కొన్ని వాగ్దానాలిచ్చింది. నైరుతి ఆఫ్రికాను కల్పుకోడానికి చర్యలు తీసుకోమనీ, దానిని మాండేటరీ ప్రాంతంగా మాత్రమే పరిపాలన నిర్వహిస్తామనీ, పరిపాలనా నిర్వహణగురించి జనరల్ అసెంబ్లీకి నివేదికను పంపగలమనీ ఆ లేఖలో దక్షిణాఫ్రికా యిచ్చిన వాగ్దానాలు.

"జనరల్ అసెంబ్లీవారు 1947 నవంబరు 1 వ తేదీన మరొక తీర్మానంచేస్తూ, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టి తీరాలని పునరుద్ఘాటించారు. దక్షిణాఫ్రికా పంపిన నివేదికను పరిశీలించాలని ధర్మకర్తృత్వ సంఘంవారిని ఆదేశించారు కూడా.

"దక్షిణాఫ్రికా పంపిన నివేదికను పరిశీలించి ధర్మకర్తృత్వ సంఘంవారు ముఖ్యంగా ఈ క్రింది నిర్ణయాలకు వచ్చారు:

ఒకటి—దక్షిణాఫ్రికా పంపిన నివేదిక సమగ్రంగా లేదు.

రెండు—దక్షిణాఫ్రికా ప్రభుత్వ ప్రతినిధి ఈ నివేదిక పరిశీలన సమయంలో లేనందున ఇంకా వివరాలను తెలుసుకోలేకపోయారు.

"పైన తెల్పిన కారణాలను పురస్కరించుకొని జనరల్ అసెంబ్లీవారు ధర్మకర్తృత్వ సంఘంవారి నిర్ణయాల్ని ఆమోదిస్తున్నారు. నైరుతి ఆఫ్రికా విషయమై ధర్మకర్తృత్వం ఒడంబడికకు సంతకానికి దక్షిణాఫ్రికా నిరాకరిస్తున్నందుకు విచారం తెల్పుతున్నారు.

"నైరుతి ఆఫ్రికాలో రాజకీయ సన్నిహితత్వానికై చర్యలు తీసుకుంటున్నామని దక్షిణాఫ్రికా తెల్పుతున్నప్పటికీ, వీటిపర్యవసానంగా నైరుతి ఆఫ్రికా త్వరలోనే దానిలో లీనంకాగల అవకాశంఉందని జనరల్ అసెంబ్లీవారు ఆందోళన పడుతున్నారు

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంకింద పెట్టాలని పునరుద్ఘాటిస్తూ, జనరల్ అసెంబ్లీవారి యోచనకై ధర్మకర్తృత్వం ఒడంబడికను దక్షిణాఫ్రికా అందచెయ్యాలని ఆదేశిస్తున్నారు.

"ఈలోగా దక్షిణాఫ్రికాకు జనరల్ అసెంబ్లీవారు ఈక్రింది సిఫారసులను చేస్తున్నారు:

ఒకటి—జనరల్ అసెంబ్లీకి దక్షిణాఫ్రికా ఏటేట నివేదికలను పంపించాలి.

రెండు—ఆ నివేదికలను ధర్మకర్తృత్వ సంఘంవారు పరిశీలించాలి.

మూడు—నైరుతి ఆఫ్రికాను కల్పుకోడానికి దక్షిణాఫ్రికా చర్యలు తీసుకోవడం మానాలి.

నాలుగు—నైరుతి ఆఫ్రికాలో రాజకీయ, ఆర్థిక, సాంఘిక, విద్యావిషయక స్థితిగతులను పరిశీలించడానికై అక్కడకు ధర్మకర్తృత్వ సంఘంవారు ఒక విచారణ సంఘాన్ని సాధ్యమైనంత త్వరలో పంపించాలి.

ఈ సంఘంవారు తమ విచారణ ఫలితాలను ధర్మకర్తృత్వ సంఘంవారికి పంపాలి. వారు వానిని తమ సిఫారసులతోసహా ముందు సంవత్సరం జరిగే జనరల్ అసెంబ్లీ సమావేశానికి అందచెయ్యాలి."

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై స్లావ్‌దేశాల విమర్శ

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తీర్మానాన్ని ప్రతిపాదించినతరువాత, రష్యా, పోలెండ్, చెకోస్లొవేకియా ప్రతినిధులు మాట్లాడుతూ దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని దుయ్యబడుతూ విమర్శలు సాగించాయి.

దక్షిణాఫ్రికా జాత్యహంకార విధానాన్ని పూర్తిగా అనుసరించి, ఆదివాసులు జీవించడానికి వీలులేకుండా చేస్తున్నదని రష్యన్ ప్రతినిధి సిమోన్ సారప్కిన్ విమర్శించారు.

సమావేశం పిమ్మట డెన్మార్కు, నార్వే, యురుగ్వేలుకలిసి, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టాలని తీర్మానాన్ని సభ్యుల కందచెయ్యగా ఆశ్చర్యపడ్డారు.

నేడు చెకోస్లొవేకియా ప్రతినిధి ఓల్డ్రిచ్ హైలెగ్ మొదట మాట్లాడుతూ, నైరుతి ఆఫ్రికావల్ల దక్షిణాఫ్రికా హిట్లరు, ముసోలినీలవలె ప్రవర్తిస్తున్నదనీ, వారివలెనే అది ప్రపంచానికి చేసిన వాగ్దానాల్ని వమ్ముచేస్తున్నదనీ అన్నారు

నైరుతి ఆఫ్రికాను కలుపుకోడానికి ఏదో చట్టం చెయ్యబోతున్నానని ఈమధ్య మలాన్ చేసిన ప్రకటన ప్రసక్తితెచ్చి, తన శత్రువులను ఏదోవిధంగా నాశనం చేస్తానంటూ హిట్లరుకూడా అంటూవుండే వాడుగదా అని హెచ్చరించాడు.

తరువాత పోలిష్ ప్రతినిధి లాన్గర్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఇండియన్ ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను దక్షిణాఫ్రికన్ ప్రతినిధివర్గనాయకుడు పక్షపాయంగా విమర్శించినందుకు అతడిని ఏమనాలో నాకు మాటలు దొరకడంలేదు. అతడి విమర్శలను అధ్యక్షుడు అంగీకరించడని ఆశిస్తున్నాను.

ఆ విషయాన్ని తనకు వదిలివెయ్యమనీ, అసలు విషయంవిడిచి మాట్లాడవద్దనీ అధ్యక్షుడు ఎంటియమ్ (ఇరాక్) మందలించాడు.

పిమ్మట లాన్గర్ ఇంకా యిలా అన్నాడు:

మిత్రరాజ్య సమితినుంచి సభ్యత్వాన్ని దక్షిణాఫ్రికా ఉపసంహరించుకోగలదని బెదిరిస్తున్నారు. అయితే, దక్షిణాఫ్రికన్ ప్రతినిధికి ఒక సంగతిని జ్ఞాపకం చేస్తాను నానాజాతిసమితినుంచి మొట్టమొదట సభ్యత్వాన్ని ఒదులుకొనిపోయిన రాజ్యం జర్మనీ, నాజీజర్మనీని అదినుంచి హర్షించినవారు ప్రపంచంలో కల్లా ప్రస్తుతంలో ప్రభుత్వంలోగల దక్షిణాఫ్రికన్ నేషనలిస్టుపార్టీ వారు మాత్రమే."

పిమ్మట, ఇండియన్ తీర్మానంతో ఏకీభవిస్తున్నానన్నారు.

స్మట్సు ప్రసంగం

దేశద్రోహకరంగా వున్నదని డాక్టర్ మలాన్ ఆరోపణ

జోహాన్స్‌బర్గ్, నవంబర్ 12—

దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ డేనియల్‌మలాన్ నేడు నేషనలిస్టు వార్తాపత్రిక "డై ట్రాన్సువాలర్" ప్రతినిధికి యిచ్చిన ఇంటర్వ్యూలో జనరల్ జాన్‌స్మట్స్ ఇటీవల చేసిన ప్రకటనలవల్ల దక్షిణాఫ్రికాకు జరిగిన నష్టం ఇంతంతని చెప్పడానికి సాధ్యంకాదని విశదంచేశారు.

ఈ పత్రికా ప్రతినిధి డాక్టర్ మలాన్‌ను కలుసుకొని "దక్షిణాఫ్రికాలోని శ్వేతేతర జాతులవారికి ప్రస్తుతంగల కొద్దిపాటి హక్కులనుకూడా రద్దుగావించడానికి ప్రభుత్వం పూనుకొన్న"దని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని నిందిస్తూ, ఇటీవల జనరల్ స్మట్స్ చేసిన ప్రకటనలోని భాగాన్ని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో ఇండియా ప్రతినిధివర్గనాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తన వాదానికి బలంగా వినియోగించుకొన్న విషయం పేర్కొని దానిపై ఆయన అభిప్రాయాన్ని కోరగా దక్షిణాఫ్రికా ప్రధాని పైవిధంగా సమాధానమిచ్చారు.

స్మట్స్ చేసిన ఉపన్యాసాన్ని ఖండించడానికి మాటలు చాలవని తెలుపుతూ డాక్టర్ మలాన్ ఇలా అన్నారు:

"రాజకీయ రంగంలో ఓటమిపొందిన ఫలితంగా జనించిన ఆగాతంగం, ఆగ్రహావేశం ఇంత వరకు తెస్తాయని ఎవరూ అనుకోలేరు. ఒక దేశపు అంతరంగిక వ్యవహారాల విషయంలో వివిధపక్షాలమధ్య ఎట్టి అభిప్రాయభేదాలు వచ్చినప్పటికి విదేశాలను జోక్యం కలిగించుకోవలసిందని ఆహ్వానించడం తగదన్న సంగతి ఆత్మగౌరవంగల జాతులన్నీ అంగీకరించినదే.

"ఇట్టి వైఖరిని సర్వత్రా రాజకీయ ద్రోహచర్యగా పరిగణిస్తారు.

దక్షిణాఫ్రికాను గురించి ప్రపంచ దృష్టిలో ఎట్టి దురభిప్రాయాలు, అపోహలువున్నవో స్వానుభవపూర్వకంగా తెలిసినవ్యక్తి ఎవరైనా వున్నారంటే అతడు స్మట్సే.

అట్లీ కాసెల్లో సమావేశం త్వరలో సంభవమా?

లండన్, నవంబర్ 13—

ఐర్లెండ్ విదేశ వ్యవహారాల చట్టాన్ని రద్దుచేసిన పిమ్మట ఉద్భవించగల పరిస్థితులను గురించి, ఐర్లెండు ప్రధాని కాస్టెలో, బ్రిటిష్ ప్రధాని అట్లీ సమాలోచనలు జరపడమో, లేక ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడమో త్వరలోనే సంభవమని ఇక్కడి రాజకీయవర్గాలవారు అంటున్నారు.

ఈ చట్టాన్ని రద్దుచేయడంతో కామన్‌వెల్తుతో ఐర్లెండుకుగల తుదిసంబంధం కూడా తొలగిపోయింది.

బ్రిటిష్ సింహాసనాన్ని ఏదో ఒకరూపంలో ఐర్లెండ్ గుర్తించడం సంభవమనికూడా రాజకీయవేత్తలు అంటున్నారు.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరపుూసనికానందము కలుగును.

శాంపిలు ప్యాకెట్టు 0-2-6 డజను పెట్టె 1-8-0
8 ... 1-4-0 అన్ని షాపులలో దొరకును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

లెహరంగంలో 20 మంది శత్రువుల వధ

పలాండ్రిలో శత్రు స్థానాలపై మన వైమానికుల దాడి

న్యూఢిల్లీ, నవంబర్ 13—

లెహ్‌కు 46 మైళ్ళ పశ్చిమాన ఇండస్ లోయలో శత్రువుల కాన్వాయ్ దళాన్ని ఇండియన్ యూనియన్ గస్తీ దళాలు చేదించి చెదరగొట్టిన సందర్భంలో 20 మంది శత్రువుల వధ జరిగిందని అధికారికంగా తెలుస్తున్నది. ఆ కాన్వాయ్‌లో శత్రువులు మోర్టార్ బాంబులను మందుగుండు సామగ్రిని, పున్నివస్త్రాలను ఆహారపదార్థాలను గుర్రాల మీదవేసి తీసుకుపోతున్నారట. వాటిలో కొంత భాగాన్ని ఇండియన్ యూనియన్ సైనికులు వశపరచుకున్నారు.

టిత్వాల్, ఛకోతి, పూంచ్, ఝూంగర్ రంగాలలో శత్రువుల ఉధృతం అణచివేయబడినది. ఇండియన్ యూనియన్ అగ్రస్థానాలపై శత్రువులు మోర్టార్‌బాంబులను ప్రయోగిస్తూనే వున్నారు. శత్రువులు కందకాలు తవ్వుకుంటున్న ప్రాంతాలలో ఇండియన్ యూనియన్ శతఘ్నిదళాలు ఫిరంగులు ప్రయోగించాయి.

పలాండ్రివద్ద శత్రుస్థావరాలపై రాయల్ ఇండియన్ వైమానికులు నవంబర్ 11 వ తేదీన బాంబులు వేశారు.

శత్రువుల బారకానులపై ముఖ్యంగా ఈ వైమానదాడులు జరిగినవి.

శత్రు ఆక్రమితప్రాంతాలలో క్లిష్ట ఆహారపరిస్థితి

శ్రీనగర్, నవంబర్ 13—

ముజఫరాబాద్, పూంచ్, గిల్గిత్‌లలో శత్రువులు ఆక్రమించుకున్నభాగాలలో ఆహారపదార్థాల లోపంమూలంగా స్థానిక ప్రజలు మలమలమాడిపోతున్నట్లు ఇక్కడ చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సరిహద్దు రాష్ట్రంలోను, పశ్చిమ పంజాబ్ లోనుకూడా ఆహార పరిస్థితి విషమించివున్నందున కాశ్మీర్‌లో శత్రువులు ఆక్రమించుకున్న ప్రాంతాలకు పై రెండు పాకిస్తాన్ రాష్ట్రాలనుంచి ధాన్యాదులు సరఫరా చేయడానికి ఏర్పాటు జరగలేదు.

ఒక ప్రత్యక్షసాక్షి కథనాన్నిబట్టి ఆ ప్రాంతాలలో ఒక అంగుళంవస్త్రంకూడా దొరకడంలేదని తెలుస్తున్నది. ఆ ప్రాంతాలలో ప్రజలు చినిగిపోయిన వస్త్రాలు ధరిస్తున్నారు. వారు వొంటినిండా బట్టలేక, చలికి చాలా బాధపడుతున్నారట.

కాశ్మీర్ విభజన జరగాలని బ్రిటిష్ పత్రికల సూచన

లండన్, నవంబర్ 13—

ఈసారి మిత్రరాజ్యమండలి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కాశ్మీర్ సమస్య చర్చకు రానున్నది. ఈ సమావేశంలో కాశ్మీర్ కమిషన్‌సభ్యుల సిఫారసులు బహుశా ఇండియా వాదానికి ప్రతికూలంగానే వుండగలవనీ, వారు కాశ్మీర్ సంస్థాన విభజన విషయమై సూచిస్తారని తెలుస్తున్నది. ఈ సందర్భంలో బ్రిటిష్ పత్రికలుకూడా కాశ్మీర్ విభజన జరగాలనే ప్రచారంచేస్తూ వార్తలను ప్రకటిస్తున్నవి.

"డెయిలీ టెలిగ్రాఫ్" పత్రిక దాని కరాచీ ప్రత్యేక విలేఖరి పంపిన ఈక్రిందివార్తను ప్రకటించింది:

"ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ విషయమై బయలుదేరిన వివాదం పరిష్కారమయ్యే సూచనలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నవి. డిసెంబర్ 6 వ తేదీని ఉభయప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమై ఈ వివాదపరిష్కారానికి సంబంధించిన వివరాలను గురించి చర్చించుకుంటారు.

"కాశ్మీర్‌లో ముస్లిములు హెచ్చుమంది నివసించే ప్రాంతం పాకిస్తాన్ అధికారంకిందికి వచ్చేలాగ విభజన జరగవలసి వుంటుంది.

"ఇలా గెరిల్లా పద్ధతులతో అధికవ్యయంతో ఏడాదిగా యుద్ధం సాగించడంవలన ప్రయోజనమేమీలేదని ఇండియా, పాకిస్తాన్‌లు గుర్తించుకున్నవి. స్థానిక, సైనిక పరిస్థితినిబట్టి, అక్కడ ప్లెబిసైట్ తీయడానికి అవకాశాలే లేవు. ఈ సమస్య ఈ సంవత్సరాంతానికి పరిష్కారం కావచ్చునని అఖిల భారతీయవర్గాలు భావిస్తున్నవి."

కొల్హాపూర్ సమస్య

ప్లెబిసైట్‌ద్వారా ప్రజానిర్ణయాన్ని ఆమోదించడానికి మహారాజా సంసిద్ధత

కొల్హాపూర్ నవంబర్ 12—

ఇండియన్ యూనియన్‌లో కొల్హాపూర్ సంస్థానాన్ని విలీనంచేసే సమస్య సందర్భంలో ప్లెబిసైట్‌ద్వారా ప్రజలు చేసే నిర్ణయానికి బద్ధమై వుండడానికి కొల్హాపూర్ మహారాజా అంగీకరిస్తున్నట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

శ్రీమతి సరళా గుప్తాను విడుదల చేయాలి

పండిట్ నెహ్రూకు ఢిల్లీ మహిళల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 13

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ వద్దకు నేడు స్త్రీలు కొందరు రాయబారంపై వచ్చి ప్రస్తుతం డిటెన్యూగావున్న శ్రీమతి సరళాగుప్త అను స్థానిక ప్రముఖ కమ్యూనిస్టు ప్రచారకురాలు జబ్బుపడివున్నందున ఆమెను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆమెను విడుదలచేయాలని, లేనిచో న్యాయస్థానంలో ఆమెను విచారణకు పెట్టాలనికూడా వారు కోరారు.

లండన్, నవంబర్ 12—

పాకిస్తాన్ ప్రభుత్వం సలహాపై పాకిస్తాన్ గవర్నర్-జనరల్‌గా ఖ్వాజా నజీముద్దీన్ నియామకాన్ని జార్జిరాజు ఆమోదించినట్లు నేడు బకింగ్‌హామ్ భవనం నుంచి ఒక ప్రకటన వెలువడింది జిన్నా మరణించినప్పటి నుంచి తాత్కాలిక గవర్నర్-జనరల్‌పదవిని ఈయన నిర్వహిస్తున్నారు.

లాయిక్ ఆలీ పడిన పాట్లు

సాదరు ఖర్చుల కింద సైనికదళాల అభివృద్ధికై బడ్జెట్‌లో మూడుకోట్ల రూపాయలు కేటాయింపు

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 12—

లాయికాలీ ప్రభుత్వం తగిన అనుమతి లేకుండా, సంస్థాన సైన్యాన్ని, పోలీస్ బలగాన్ని వృద్ధి చెయ్యడానికి సంస్థాన ధనాన్ని దుర్వ్యయం చేసిన దనడానికి మరొక నిదర్శనం దొరికింది.

లాయికాలీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన మొయిన్ నవాజ్‌జంగ్, ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలు తీసుకోవడానికి ఒకవారం రోజులు ముందుగా నిజాం అసెంబ్లీలో ప్రతిపాదించిన బడ్జెటులో "సాదరుఖర్చులు" అన్న పద్దుకింద చూపించిన మూడుకోట్లు మొత్తమంతా దాదాపు సైన్యం, పోలీసు బలాలకింద ఖర్చు పెట్టబడిందని, నిజాం సంస్థాన నిధులకు సంబంధించిన లెక్కలను పరిశీలించిన ఆర్థిక నిపుణులు వెల్లడించారు.

ఈ చిల్లరఖర్చుల పద్దులో చూపబడిన మొత్తంఅంతా న్యాయానికి వినోదాలక్రింద ఖర్చు పెట్టవలసివున్నది. ఇదివరలో ఈ మొత్తం 10 లక్షల రూపాయలకు మించివుండేదికాదు. లాయికాలీ ప్రభుత్వం సంస్థానం ఆదాయాన్ని ఖర్చుపెట్టడంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించింది కనుకనే గత పన్నెండు సంవత్సరాల బడ్జెటులలో మిగులుకనపడగా, ఈ ఏడాది రెండు కోట్ల రూపాయల లోటు ఏర్పడింది.

1944 బడ్జెటులో 24 కోట్ల రూపాయలు మిగులు చూపించబడింది. ఇది; ఇంచుమించు నిజాం సంస్థాన ప్రభుత్వం ఏడాది ఆదాయానికి సరిపోగలిగినంత పెద్ద మొత్తం. కాని 1947, 1948 సంవత్సరాలలో సైనికశాఖక్రింద ఖర్చు మొత్తం నాలుగురెట్లు పెరిగిపోయింది. పోలీసుశాఖక్రింద రెట్టింపు ఖర్చు అయింది.

గత సంవత్సరంలో ఒక్క సైన్యం కోసమే ఆరుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ఇప్పుడు తెలియవస్తున్నది.

నిజాంను తప్పుత్రోవలు పట్టించారట

లాయికాలీ మంత్రివర్గం అమలులోవున్న చివరి రోజులలో, నిజాంకు తప్పుడు సమాచారాన్ని అందచేసి, తప్పుడు సలహాలుచెప్పి ఆయనను తప్పుద్రోవలు పట్టించారని, నిజాం సంస్థానం మాజీ ఉద్యోగి ఒకరు నేడు "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ అన్నాడు.

నిజాంకు ఇతరులు ఎవ్వరితో సంబంధం లేకుండా, లాయికాలీ చేశాడనేవి తుదకు శ్రీ కె. యం. మున్షీకి సైతం నిజాంతో సంభాషించడానికి సౌకర్యాలు కలుగచెయ్యలేదనికూడా ఈ మాజీ ఉద్యోగి అన్నాడు, ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"నిజాంకు, ఆయన ప్రజలకు సంబంధం లేకుండా చేసివేసిన, ఒక అరడజనుమంది వ్యక్తులతో తప్ప ఇతరులతో సంభాషించడానికి నిజాముకు అవకాశాలు లేకుండా చేసివేశారు. సైన్యాన్ని, పోలీసులను చాలవరకు తమ పలుకుబడిలో వుంచుకున్న మజ్లీస్ నాయకులు నిజామును కూడా ఒక కంటితో కనిపెట్టి ఉండడానికే నిశ్చయించుకున్నారని ఈ ఉద్యోగి అన్నాడు.

సంస్థాన ప్రభుత్వం కార్మిక విధానం

నిజాంలో సైనిక ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్థాపించబడిన కార్మికశాఖ, ఎలాంటి విధానాన్ని అవలంబించగలదో ఒక ప్రభుత్వప్రతినిధి నేడు వివరించాడు

స్థానిక ప్రజల శ్రేయస్సుకు పాటు పడడం కోసమే ఈ శాఖ స్థాపించబడిందని, హైదరాబాదు సంస్థానం ఇండియాలో ఒక అంతర్భాగమే నని, భారతదేశాన్ని పటిష్ఠం చెయ్యాలనే దృక్పథంతోనే ఈశాఖ తన విధానాలను నిర్ణయించుకొని అమలు జరుపగలదని ఈ ప్రతినిధి వివరించాడు.

కార్మికులకు, యజమానులకుమధ్య నెలకొనవలసిన సంబంధాలను గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ సాధ్యమైనంతత్వరలో ఈ రెండు వర్గాలమధ్య గల అభిప్రాయ భేదాలు అన్నీ నమసిపోగలవని ఈయన అన్నాడు. సౌష్ఠవమైన పద్ధతులలో కార్మిక సంఘాలను ప్రోత్సహించడమే ప్రభుత్వం అభిమతమని కూడా ఈయన వివరించాడు.

ఈ కార్మిక శాఖ ఉద్యోగులు భవిష్యత్తులో అనుసరించదగు విధానాన్ని నిర్ణయించడానికోసం జిల్లా అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నారని తెలుస్తున్నది.

సంస్థానంలో ఆహారపదార్థాలను అత్యధికంగా ఉత్పత్తి చెయ్యడానికి వీలుగా, చిన్న చిన్న ఇరిగేషన్ ప్రణాళికలను తక్షణమే అమలుజరపడం కోసం మిలిటరీ ప్రభుత్వం 118 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలుస్తున్నది

హైదరాబాదులో ప్లేగు వ్యాధి

హైదరాబాదు, నవంబర్ 13—

హైదరాబాదు నగరంతోసహా, హైదరాబాదు సంస్థానంలోని జిల్లాలలో అనేకమంది ప్రజలకు ప్లేగువ్యాధి తగిలినట్లు వార్తలు వస్తున్నవి.

అధికారుల అంచనాలనుబట్టి 1948 అక్టోబర్ నెలాఖరునాటికి 284 మందికి ఈ వ్యాధి సోకినదని, ఇందులో 83 మంది మరణించారని అక్టోబరు నెలలో 15 మందికి వ్యాధి సోకగా, ఏడుగురు మరణించారట. ఒక్క హైదరాబాదు నగరంలోనే 233 మందికి వ్యాధి సోకినదని 45 మంది మరణించారని తెలుస్తున్నది.

ఈ వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా అధికారులు తగుచర్యలు తీసుకుంటున్నారు

హైదరాబాదులో గాంధీ స్మారకనిధి వసూళ్లు

హైదరాబాదు సంస్థానం గాంధీ జాతీయ స్మారకనిధి సంఘం కార్యదర్శిని, శ్రీమతి జ్ఞానకుమారి హెడా, నేడు ప్రకటన చేస్తూ, గాంధీ జాతీయ స్మారకనిధికి ప్రతివారు కనీసం పది రోజుల ఆదాయం విరాళం ఇవ్వవలసిందని విజ్ఞప్తి చేసింది. శ్రీమతి జ్ఞానకుమారి హెడా, ఈ సందర్భంలో జిల్లా లన్నింటిలో పర్యటన చెయ్యగలదని తెలుస్తున్నది.

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టు కేంద్రాల నిర్మూలన

త్వరలో పోలీసు చర్యలు ప్రారంభం?

హైదరాబాద్, నవంబర్ 14—

డాక్టర్ డి. ఎస్. బాక్లే (ప్రధాన పాలకపరిపాలకుడు) శ్రీ ఎ. వి. పాత్రో (పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్) నాలుగురోజులు కరీంనగర్, వరంగల్, నల్లగొండ జిల్లాలలో పర్యటన సాగించి వచ్చారు. ఇక ఆ జిల్లాలలో కమ్యూనిస్టు స్థావరాల నిర్మూలనకు తీవ్రంగా పోలీసు చర్య తీసుకోబడుతుంది.

కరీంనగర్ జిల్లాలో కమ్యూనిస్టుల చర్యలు పూర్తిగా మాటు మణిగిపోయినవనవచ్చు. కాని, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టుల ఉధృతం ఇంకా అణగలేదు. సూర్యాపేట, వరంగల్ ఆగ్నేయభాగం, తూర్పు నర్సంపల్లి ప్రదేశాలు ఇప్పటికి కమ్యూనిస్టులకు నిలయమై వున్నవట.

ఆయా జిల్లాలలో కమ్యూనిస్టుల చర్యలను అరికట్టడానికి పోలీసు అధికారులకు ఉత్తరువులు జారీ చేయబడినవట.

శ్రీ బాక్లే, శ్రీ పాత్రో ఈ జిల్లాలలో పర్యటన సాగించినప్పుడు వారు పలువురు హిందూ, ముస్లిములను కలుసుకున్నారు. వారందరూ ప్రస్తుతాధికారుల పాలనకింద పరిస్థితి సంతృప్తికరంగానే వున్నట్లు తెలియజేశారట.

శ్రీ బాక్లే నవంబర్ 17 వ తేదీని శ్రీ పాత్రోతో సహా ఉస్మానాబాద్, ఔరంగాబాదు జిల్లాలలో పర్యటన సాగించనున్నారు

వరంగల్ జిల్లాలో బాక్లే పర్యటన

వరంగల్, నవంబర్ 13—

హైదరాబాదు ప్రధాన పరిపాలకుడు మిస్టర్ డి. యస్. బాక్లే, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి. పాత్రోగారితోసహా, ఈ జిల్లా పరిపాలనకు సంబంధించిన సమస్యలను స్వయంగా పరిశీలించి తెలుసుకోవడం కోసం నవంబర్ 10 వ తేదీని ఇక్కడకు వచ్చారు.

ప్రస్తుతంలో అమలులోవున్న లేవీ పద్ధతినిరద్దుచేసి, దానికిబదులుగా సరసమైనధరలకు రైతులే స్వయంగా తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చే ఏర్పాటు చేయించవలసిందని ఇక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు రాయబార వర్గంవారు మిస్టర్ బాక్లేను సందర్శించి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు,

ఇంతవరకు నిలవవుండిపోయిన శిస్తు బకాయిలన్నింటినికూడా పూర్తిగా రిమిషన్ ఇప్పించవలసిందని వారు విజ్ఞప్తి చేశారు. వీరి ఇబ్బందులను తీర్చడానికి తాను సాధ్యమైనంతకృషి చెయ్యగలనని మిస్టర్ బాక్లే ఈ రాయబారవర్గంవారికి వాగ్దానం చేశారు.

హైదరాబాదులో మృతవీరుల సంస్మరణోత్సవం

అఖిల హైదరాబాద్ విద్యార్థి సంఘం వినతి

హైదరాబాదు, నవంబర్ 12—

నవంబర్ 17 వ తేదీని మృతవీరుల సంస్మరణ దినోత్సవంగా పరిగణించవలసిందని అఖిల హైదరాబాదు విద్యార్థిసంఘం నేడు ఒకప్రకటనను చేసింది.

విద్యార్థిసంఘం తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ, రాజకీయ ఖైదీలందరి విడుదల కోసం, ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుపార్టీలపై గల నిషేధాన్ని రద్దు చెయ్యడంకోసం, తెలంగాణ ప్రాంతంనుంచి సైన్యాల ఉపసంహరణకోసం, హైదరాబాదు సంస్థానంలో అసఫ్‌జాహి వంశాన్ని రద్దుచేసి, సంస్థానాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా విభజించడంకోసం, ఆరోజున ఆందోళన చెయ్యాలని విజ్ఞప్తి చేశాడు.

శ్రీ ప్రకాశంగారి హైదరాబాదు ప్రయాణం రద్దు

ఢిల్లీలో రామానంద్‌తో సంభాషణలు

హైదరాబాదు, నవంబర్ 13—

మద్రాసు మాజీప్రధాని శ్రీ టంగుటూరిప్రకాశం పంతులుగారు, రేపు హైదరాబాదుకు రావడం లేదని తెలుస్తున్నది.

ఇదివరలో ఇక్కడకు వద్దామని అనుకున్నా ఇప్పుడు ఆ కార్యక్రమాన్ని శ్రీ ప్రకాశంపంతులుగారు రద్దు చేసుకున్నారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద్ తీర్థ ఢిల్లీకి వచ్చినప్పుడు శ్రీ ప్రకాశంగారు ఆయనతో సంభాషించగలరని తెలుస్తున్నది.

సూరత్ సమీపంలోని రెండు ఫ్రెంచి పేటలు

బొంబాయిలోని భాగాలుగా ఇండియా ప్రభుత్వం ప్రకటన

బొంబాయి, నవంబర్ 13—

ఇదివరలో సూరత్ పరిసరాలలోవున్న రెండు ఫ్రెంచి పేటలు ఇండియా ప్రభుత్వానికి అప్పగించబడినవి ఆ రెండు ఫ్రెంచి పేటలను 1947 అక్టోబర్ 6 వ తేదీ లగాయితు బొంబాయి రాజధానికి చెందిన ప్రాంతాలుగా పరిగణించాలని ఇండియా ప్రభుత్వంవారు ప్రకటించారు.

విపణి వీథి

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 13—

నేటి ఓపెనింగు	31.61
నేటి క్లోజింగు	31.63

1948 సర్వధారినామ సంవత్సరం కార్తికమాస శుద్ధ చతుర్దశి సోమవారం నవంబర్ 15-వ తేదీ

చతుర్దశి రాత్రి 11-34 గంటలవరకు
అశ్విని నక్షత్రం పగలు 2-19 గంటలవరకు
వర్జ్యం: పగలు 10-0 నుంచి 11-48 గంటలవరకు
తిరిగి రాత్రి 12-25 నుంచి 2-6 గంటలవరకు

తూర్పు పాకిస్థాన్‌నుంచి హిందువుల వలస

పాకిస్థాన్ గవర్నర్-జనరల్‌కు ఇండియా-పాకిస్థాన్ సమైక్య సాధకసంఘం వినతి

లండన్, నవంబర్ 13—

తూర్పు పాకిస్థాన్‌నుంచి హిందువుల వలసను ఆపుచేయవలసిందని విజ్ఞప్తిచేస్తూ, లండన్‌లోని ఇండియా-పాకిస్థాన్ సమైక్య సాధకసంఘంవారు పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్‌కు విజ్ఞప్తిచెయ్యాలని నిన్నరాత్రి జరిగిన సమావేశంలో నిశ్చయించారు.

"యుగపురుషుడు మహాత్మాగాంధీ తూర్పు బెంగాలులో చేసిన అద్భుతకృషిని కొందిమంది అధికార వ్యామోహపరులైన ముస్లిములు వమ్ముచేయడం శోచనీయం" అని ఈ సంఘాధ్యక్షుడు మిస్టర్ యస్. ఏ. ఖాన్ అన్నారు.

180 మంది తూర్పు బెంగాల్ శరణార్థుల తిరుగు ప్రయాణం

కలకత్తా, నవంబర్ 13—

దాదాపు 180 మంది తూర్పు బెంగాల్ శరణార్థులు నిన్ననే తూర్పు పాకిస్థాన్‌లోని చాంద్‌పూర్ ఉత్తరకుల కేంద్రానికి మరలి వెళ్ళారు.

నవఖాలీకి శ్రీ ప్యారీలాల్ ప్రయాణం

కలకత్తా, నవంబర్ 11—

శ్రీ ప్యారీలాల్ (పూర్వం గాంధీజీకి కార్యదర్శి), నవఖాలీలో పరిస్థితిని పరిశీలించడానికై శ్రీ సతీశ్‌చంద్రదాస్ గుప్తాతో అక్కడికి వెళ్ళనున్నాడు.

ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య పరస్పరసహకారం

పండిట్ నెహ్రూ ఆకాంక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 12—

"లండన్‌లో పాకిస్థాన్ ప్రధానిని కలుసుకుని కాశ్మీర్ వగైరా సమస్యల పరిష్కారానికి సంబంధించినంతవరకు సంప్రతింపులు జరిపారా?" అని ఒక పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, పాకిస్థాన్ ప్రధానితో తాను జరిపిన సంప్రతింపులు సఫలంకాలేదని ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేటి సాయంత్రం పత్రికా విలేఖరుల గోష్ఠిలో వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"గత సంఘటనలను తలచుకున్నప్పుడేమి, ఇదివరలో మనం చేసిన ఆందోళనను తలచుకున్నప్పుడేమి మనకు భయసందేహాలు కలగడం సహజం. ఇంతకీ యావత్తుజాతికి సంబంధించిన సమస్యలను పరిష్కరించవలసి వచ్చినప్పుడు ఎవరైనా కొంచెం వెనుకముందాడడం సహజమే. అయినప్పటికి ప్రతి సమస్యపట్ల ఇలాంటి భయసందేహాలను ప్రదర్శించే దృక్పథాన్ని కలిగివుండడం వాస్తవ పరిస్థితులదృష్ట్యానేమి, ధార్మిక దృష్ట్యానేమి మంచిదనికాదు. ఇది దుర్బలులు, భయగ్రస్తులు మాత్రమే అవలంబించవలసిన దృక్పథం. కాని, ఆత్మవిశ్వాసం గల ధీరోదాత్తుల పద్ధతికాదు. ఒక బ్రిటిష్ రాజకీయవేత్తయో, లేక దక్షిణాఫ్రికా రాజకీయవేత్తయో, ఏదో మనకు ఇష్టంలేనిది చెప్పాడని మనం ఎందుకు ఉద్రేకపడాలి? ఈయన ఏదో చెప్పినంతమాత్రాన ప్రపంచం తలక్రిందై పోతున్నదని మనం అనుకోకూడదు.

ఇతరు లందరికంటె ఈ సంగతి ముఖ్యంగా పాకిస్థాన్‌కు బాగా అన్వయిస్తుంది. చివరకు పాకిస్థాన్‌వల్ల మనం ఎలాటివైఖరిని అవలంబించవలసివున్నా, ఈ మధ్యకాలంలో ఏమి జరిగినా, ఇండియా-పాకిస్థాన్‌లు పరస్పరం సహకారంతో వ్యవహరించవలసివున్నది; పరస్పరం సన్నిహితులు కావలసివున్నది.

పాట్నాలో పాకిస్థాన్ ఏజెంట్ల అరెస్టు

పాట్నా, నవంబర్ 13—

ఇద్దరు ముస్లిములు రైలు దిగుతుండగావారు పాకిస్థాన్ ఏజెంట్లనే అనుమానంపైవారిని గవర్నమెంట్ రైల్వే పోలీసులు పాట్నా జంక్షన్‌వద్ద అరెస్టుచేశారు. వారివద్ద రు. 300, కొన్ని పత్రాలు వున్నవట.

పశ్చిమ పంజాబ్‌లో నూతన మంత్రివర్గ స్థాపన యత్నం

కరాచీ, నవంబర్ 13—

మియాన్ యిఫ్తికార్ హుస్సేన్ తన నూతన మంత్రివర్గంలో మంత్రులుగా నియమించవలచిన వారి పేర్లను పశ్చిమపంజాబ్ గవర్నర్‌కు సోమవారం నాడు అందజేయనున్నాడని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియావారికి తెలుస్తున్నది.

CENTRAL MERCANTILE ASSURANCE COMPANY LTD. BOMBAY

మేము మీకు అపూర్వావకాశాలు కల్పించి, ఎంతో సేవ చేస్తాము. అనుభవంగల ఉత్పత్తిదారులకు అధికాదాయం చేకూరుస్తాము.

CENTRAL MERCANTILE ASSURANCE CO. LTD. 10, CHURCHGATE STREET, FORT, BOMBAY.

శాఖలు: 1. 32/33, కాయిలంతా దాని స్ట్రీట్, మద్రాసు. 2. పోస్ట్‌బాక్స్ నం. 40, రాజమండ్రి. 3. 125, వెస్ట్‌మాసి, మధుర.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరపాయమైన బహిష్టు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టరు) సేవించినచో పెక రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పట్టును. రూ. 3. సంతాన విరోధమునకు వర్తుల్ తాత్కాలికము రూ. 2. ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అదనం 13.

(ఒఱుబీజవము) పిత్తకాయముక్కులు, వాతము, ఒఱుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారించబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. రోపికి మందు రూ. 3. వి. పి. అదనం 0-13-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.),
Bhowanipore : : CALCUTTA 25.
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

EMBROIDERY MACHINE

క్రొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పువ్వులు, పేర్లు అతి సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు సూదులతో సహా మిషన్ ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.
Deen Brothers. Aligarh—17.

"మా తాలూకు వర్క్‌షాప్ అనగా మూడు లేతు మిషన్లు, డ్రిల్లింగ్ మిషన్, కాస్టింగ్ సెక్షన్, మూడు ఎలెక్ట్రిక్ మోటార్లు, ఇతర పనిముట్లు, బిల్డింగ్స్ సహా, మూడు సంవత్సరముల అగాయతు ఐదు సంవత్సరములవరకు కంట్రాక్టుగా అద్దెకు ఇవ్వబడగలదు. కంట్రాక్టు తీసుకొనదలచినవారు వివరములు మా వద్దనుండి వెంటనే తెలుసుకోవచ్చును. మేనేజింగ్ ప్రొప్రైటర్.
శ్రీ కృష్ణా క్రమము, టింగ్‌లోడ్,
గుంటూరు.

ఇప్పుడే వచ్చినవి

అమెరికన్ రోల్డుగోల్డు గాజులు వస్తున్నవి. ఒక్కటికి పూచీ. గ్రోసు 13 రూ. 150. డజను 1 కి రూ. 13-8-0. కొలది సరకుమాత్రమే గలదు. వెంటనే యీ క్రిందివారికి వ్రాయుడు.
M/S O. C. Company
Ootacommund (Nilgri)

మద్రాసు కార్పొరేషన్

నోటీసు

మైలాపూరులో వడగూర్ సెల్వవినాయగర్ కోయిల్ వీధిని రోకియప్పముదలియార్ వీధిని వెడల్పు చేయడం నిమిత్తం మైలాపూరు కాన్‌స్కిట్ కాలేజ్ ఏరియా టౌన్ ప్లానింగ్ స్కీముకింద మద్రాసు కార్పొరేషన్‌వారు తీసుకున్న ప్రాంతంలో ఆర్. ఎస్. నంబర్లు 1768/2, 1763/4, 1766/1, 1765/1, 1745/2, 1818/8, 1818/12, 13, 14 మరియు 1817/7 ఆఫ్ మైలాపూరులోగల నిర్మాణాలను పడగొట్టడానికి హక్కు మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరుచే ఆ ప్రదేశంలో 1948 నవంబర్ 19 వ తేదీ ఉదయం 9 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడుతుంది.

ఈ అమ్మకం అమ్మకపు షరతులకు పద్ధతులకు లోబడి జరుగుతుంది. దీని కాపీని రిపన్ బిల్డింగ్స్‌లో కార్యాలయం పనిచేయు వేళలలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ ఇంజనీర్‌నుంచి గాని, 44 వ డివిజన్ రోడ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ కార్యాలయంనుంచిగాని పొందవచ్చును.

వేలం అమ్మకం స్థిరపడినట్లు అధికారులు తెలియజేసిన తేదీ లగాయతు పదిహేను రోజులలోపున, ఆ ప్రదేశంలోగల నిర్మాణాలను నేలమట్టానికి పడగొట్టి, ఆ ప్రదేశాన్ని శుభ్రపరచాలి.

రిపన్ బిల్డింగ్స్, పి. నరసింహం,
5-11-1948. కమిషనర్.

Edited, Printed and Published by NARE VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 271
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు మంగళవారం
16-11-1948

ఆంధ్రప్రభ

ఎడీటర్: నార్ల వెంకటేశ్వర రావు

గోల్వాల్కర్ డిటెన్షన్

నాగపూర్, నవంబర్ 14—
రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సార్ సంఘ చాలక్ శ్రీ యం. యస్. గోల్వాల్కర్ పోలీసు గస్తీతో నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి గొని రాబడినాడు. విమానాశ్రయంవద్దనుంచి సరాసరి ఈయనను నాగపూర్ సెంట్రల్ జెయిల్‌కు తీసుకొనివెళ్లి డిటెయిన్ చేశారు.

చైనా యుద్ధం:

జెహోల్‌నుంచికూడా ప్రభుత్వ సేనల తిరోగతి

టెన్‌ట్సిన్, నవంబర్ 15—
రక్షణ శ్రేణులకు కుదుట చేసుకొనడంకోసం ఉత్తర చైనాలోని చాంగ్‌కై-షేక్ సేనాని జనరల్ ఫుటిసోయీ హోపే రాజధాని పావోటింగ్‌నుంచి, జెహోల్ రాజధాని చాంగ్టేనుంచి తన సేనలను వాపసు చేయించాడని ప్రభుత్వ వర్గాలవారు నేడు అన్నారు.

"ఇండియా ప్రతిష్ఠను ఇనుమడింప చేసిన నాయకుడు" - నెహ్రూకు పటేల్ జోహార్లు

"గాంధీజీ సిద్ధాంతాలను తు. చ. తప్పకుండా పాటిస్తున్నా"డని ప్రశంస

ఇండియా పలుకుబడి యుద్ధ ప్రమాదాన్ని తగ్గించ వచ్చునని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ నవంబర్ 14—
శ్రీ గురునానక్ జన్మదినోత్సవ సందర్భాన వేడుకగా జరిగిన శిఖ్ఖుల సమావేశంలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ మాట్లాడుతూ, ఇతర దేశాలపై కాలావరకు తన పలుకుబడిని వినియోగించే స్థితిలో ఇండియా నేడున్నదనీ, మరొక ప్రపంచ మహాసంగ్రామ ప్రమాదాన్ని తగ్గించడం కూడా ఇండియాకు సాధ్యమేనని వక్కాణించారు. కాని, సంకుచిత తత్వాలకు ఇండియా లొంగిపోకుండా వున్నంతవరకే అది సాధ్యమనికూడా పండిట్ నెహ్రూ వుద్ఘాటించారు.

ప్రపంచంలో నేడు కానవస్తున్న అశాంతిని గురించి ప్రసంగిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"మానవజీవిత ప్రధాన ధర్మాలను ప్రపంచం విస్మరించడమే నేటి అశాంతికి కారణమని చెప్పాలి. ప్రపంచంలోని వివిధ దేశాలు పరస్పరం అవిశ్వాసాలతో, భయ సందేహాలతో కొట్టుమిట్టాడుతున్నవి. తమ వెనుకటి అనుభవాన్నిబట్టి ఈ దేశాలు నేర్చుకోలేదు. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం సమాప్తమై ఎన్నాళ్లో కాలేదు. అప్పుడే మరొక యుద్ధప్రవక్తి వినబడుతున్నది

"నేను యిటీవల యూరప్ వెళ్ళినప్పుడు వివిధ దేశాల నాయకులతో సమావేశం కావడానికి అవకాశం చిక్కింది. మరొక ప్రపంచయుద్ధం జరగాలని వారేమీ వాంఛించడంలేదు. వారందరు చిత్తశుద్ధికల యుద్ధప్రతికూలురే. అయినా, తృతీయ ప్రపంచ సంగ్రామంగురించి మాట్లాడకుండా వారు గడపలేకపోతున్నారు. ప్రతి సమస్యనుకూడా వ్యక్తిగతమైన దృక్పథంనుంచి పరిశీలిస్తున్నందువల్లనే, బహుశా వారు ప్రశాంత వాతావరణాన్ని సృష్టించలేకున్నారని చెప్పవచ్చు.

"చాలామంది ప్రజలు స్వల్పవిషయాలకు, అప్రధానవిషయాలకు లేనిపోని ప్రాధాన్యమిచ్చి, వాస్తవ విషయం చేసుకోలేక పోతూవుండడం శోచనీయం. ఒక సంఘాన్ని గురించిగానీ, ఒక జాతినిగురించిగానీకాక, యావత్ప్రపంచాన్ని దృష్టిలో పెట్టకొని పరిశీలించాలి.

ప్రారంభంలో పాటియాలా మహారాజా ప్రసంగిస్తూ, విభేదాలను విస్మరించి, కుల, మత తత్వాలను అధిగమించి, దేశసేవకు జీవితాలను అంకితం చెయ్యవలసిందని శిఖ్ఖులకు విజ్ఞప్తి చేశారు.

సభకు అధ్యక్షత వహించిన బాబా ఖరక్‌సింగ్ పండిట్ నెహ్రూకు "సరోపా" (గౌరవార్థం ధరించే పై బట్ట) బహూకరించారు.

60 వ జన్మదినోత్సవ సందర్భంలో ఇండియా ప్రధానికి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 14—
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవాన్ని పరిష్కరించుకుని, ఆయనకు నేడు ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సభ్యులుచేసిన విందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగిస్తూ, గాంధి మహాత్ముడు నిర్వచించిన లక్ష్యాలను తు. చ. తప్పకుండా అనుసరిస్తూ, ప్రపంచ రాజ్యాలలో ఇండియాకు ఎనలేని గౌరవప్రతిష్ఠలను పండిట్ నెహ్రూ చేకూర్చినాడని అన్నారు.

గవర్నర్-జనరల్ రాజగోపాలాచారి ఒక చక్కని పుష్పగుచ్ఛాన్ని పండిట్ నెహ్రూకుపంపి; అందుతో బాటు పంపిన సందేశంలో "మీకు, మీరుచేస్తున్న సేవకు సంపూర్ణ విజయం చేకూరడానికిగాను నేను సహస్రనామవ్రతం చేశాను" అని పేర్కొన్నారు.

నేటి ఉదయాన తనను సందర్శించడానికి వచ్చిన అనేకమంది ప్రముఖులతో ముచ్చటించిన పిమ్మట, దాదాపు 400 మంది బాలబాలికలతో చేరి వారితో కలిసి కులాసాగా పండిట్ నెహ్రూ ఒక గంటసేపు ఆడుకున్నారు.

జన్మదినోత్సవాలు జరపుకోవడం పండిట్ నెహ్రూకు ఏంతమాత్రం యిష్టలేదు. తన జన్మదినోత్సవసందర్భంగా సభలు ఏర్పాటుచేయడానికి వచ్చిన అనేకమందిని నిరుత్సాహపరచి, అట్టి సభలకు తాను హాజరుకాజాలనని ఆయన చెప్పివేశారు.

అయితే, స్వాతంత్ర్యం తన గౌరవార్థమై ఇండియారాజ్యాంగపరిషత్తుకాంగ్రెసు పార్టీసభ్యులు చేసిన అల్పాహార విందుకు ఒక్కదానికి మాత్రం ఆయన హాజరైనాడు.

నేడు ఢిల్లీలో జరిగిన అనేక సభలలో పండిట్ నెహ్రూ ఉపన్యసించారు. అయితే ఈ సభలు ఆయన జన్మదినోత్సవానికి సంబంధించినవి కావు.

తెల్లవారినదే తడవుగా, కాంగ్రెసువాదులు, విద్యార్థులు, శరణార్థులు ఊరేగింపులతో బయలుదేరి పండిట్ నెహ్రూ బసకు "పండిట్ నెహ్రూ దీర్ఘాయుష్మాన్ భవ, పండిట్‌జీకి జై" అని ...

(మిగతా 2 వ పేజీలో)

పండిట్ నెహ్రూకు స్టాలిన్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, నవంబర్ 14—
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు 60 వ జన్మదినోత్సవ సందర్భంలో నేడు ప్రపంచ రాజకీయవేత్తలు, ఇండియాలోని వివిధ దేశాల రాయబారులు అనేకమంది శుభ సందేశాలు పంపారు. సోవియెట్ రష్యా ప్రధాని జనరలిజ్మో స్టాలిన్ స్వయంగా పండిట్ నెహ్రూకు ఒక సందేశం పంపాడు. మామూలుగా ఈ శుభసందేశాన్ని రష్యా రాయబారిద్వారా పంపక, తానే స్వయంగా సరాసరి ఇండియా ప్రధానికి టెలిగ్రామ పంపాడు.

పండిట్ నెహ్రూకు పెక్కు కానుకలు

న్యూఢిల్లీ, నవంబర్ 14—
నేడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ అనేకమందివద్ద అనేక బహుమానాలు స్వీకరించారు. ఇందులో నేటి ఉదయమే పండిట్‌జీ ఇంటికివచ్చిన కొందరు బాలికలు ఆయనకు కానుకగా యిచ్చిన రంగురంగుల రబ్బరు బెలూనులు కూడా వున్నవి.

* * *

అన్నింటికంటె నేడు పండిట్‌జీ స్వీకరించిన కానుకలలో విచిత్రమైనది ఒక పాత తుపాకి.

రాయల్ వైమానిక దళానికి చెందిన మాజీ సైనికుడు (?3 సంవత్సరాల వృద్ధుడు) నేడు పండిట్‌జీ బసకువచ్చి ఈ పాత తుపాకిని ఆయనకు సమర్పిస్తూ "నేడు మీరు మా పరిపాలకులు. సముచితమైన కానుకను మీకు సమర్పిస్తున్నాను" అన్నాడు.

ఆ తుపాకిని పుచ్చుకుంటూ "గత ముప్పది సంవత్సరాలుగా నేను తుపాకిని ఉపయోగించి ఎరుగను" అని పండిట్‌జీ అన్నాడు.

* * *

ప్రఖ్యాత హిందీ రచయితలు, పత్రికా రచయితలు పండిట్‌జీ బసకువచ్చి ఆయనను గురించి వివిధదృక్పథాలతో, అనేకమంది రచించిన వ్యాసాలతో అందమైన జన్మదినోత్సవ సంచికను బహూకరించారు.

"జాతి సమత్వాన్ని నేను ప్రతికూలించాను"

ఆస్ట్రేలియన్ మాజీ ప్రధాని ఉద్ఘాటన

మిస్టర్ జస్టిస్ పాల్ ఆరోపణలకు సమాధానం

సిడ్నీ, నవంబర్ 14—
ప్రథమ ప్రపంచ మహాసంగ్రామకాలంలో ఆస్ట్రేలియన్ ప్రధానిగా పనిచేసిన మిస్టర్ విలియం మోరిస్ హ్యూఘెస్ నేటిరాత్రి ఒక ప్రకటనచేస్తూ జపానీయులు మానసికంగా యుద్ధసన్నద్ధులు కావడానికి తాను (హ్యూఘెస్) కొంతవరకు కారకుడని మిస్టర్ జస్టిస్ పాల్ చేసినఆరోపణలు విపరీతంగా వున్నవనీ, యథార్థ విషయాలను ఆయన తారుమారుచేసి చెప్పాడనీ వుద్ఘాటించాడు. 84 సంవత్సరాల వృద్ధుడైన ఆస్ట్రేలియన్ మాజీ ప్రధాని ఈ ప్రకటనలో ఇంకా ఇలా అన్నాడు:

"అత్యున్నతమైన న్యాయమూర్తి పదవిని నిర్వహిస్తున్న ప్రముఖుని ముఖతః ఇట్టి ప్రకటన వెలువడడం ఆశ్చర్యకరమని చెప్పవలసి వుంటుంది. ఆస్ట్రేలియానుగురించి కానీ, దాని విధానంగురించి కానీ ఆయనకేమీ తెలియదని చెప్పా... జాతిసమత్వాన్ని ప్రతిపాదించే క్లాజునుగురించి ఒకమాట చెబుతాను. మిస్టర్ జస్టిస్ పాల్ చెప్పినట్లు, నామూలానే ఈ నిబంధన వర్సెయిల్సు సంధిపత్రంలో పొందుపరచబడలేదు.

ఈ నిబంధన ఆనాడు ఆమోదించబడివున్నట్టయితే—ఆస్ట్రేలియామాట దేనికి—సుశిక్షితమైన జపాన్ సైనిక నివహాలతో న్యూగినీయే నిండిపోయివుండేది. గత ప్రపంచసంగ్రామం ప్రారంభమయ్యే నాటికే జపాన్ సైనికులు ఆస్ట్రేలియాలోకి చొచ్చుకుని వచ్చేవారు.

"నిజమే, జాతిసమత్వాన్ని ప్రతిపాదించే నిబంధనను నేను ప్రతికూలించాను. అలా చెయ్యనిపక్షంలో నేను ఆస్ట్రేలియాకు ద్రోహం చేసి వుండేవాణ్ణి."

బ్రిటిష్ సింహాసనానికి వారసుడు: ఎలిజబెత్ రాకుమారికి పుత్రజననం

లండన్, నవంబర్ 15—
బ్రిటిష్ సింహాసనానికి వారసురాలైన ఎలిజబెత్ రాకుమారికి నిన్నరాత్రి బక్కింగ్‌హాం పాలెస్‌లో ఒక కుమారుడు కలిగాడు. మాతా శిశువులు సుఖంగానున్నట్లు ప్రకటించారు.

ఎలిజబెత్ రాకుమారి నిన్నరాత్రి 9.14 గంటలకు (గ్రీన్‌విచ్ టైమ్) సుఖంగా ప్రసవించింది. పురిటిగదిలో నలుగురు డాక్టర్లు హాజరుగా వున్నారు. రాజప్రాసాదానికి వెలుపల 3,000 మంది పౌరులు గుమిగూడి ఈ శుభవార్తకై ఎదురు చూచారు.

పుత్రుడువచ్చిన దాదాపు ఒక గంట సేపటి వరకు ఈ వార్తను రాజప్రాసాదంలో వున్న పత్రికా విలేఖరులకు తెలుపలేదు. ఒక గంటసేపటికి ఒక రాజభటుడు, ఒక పోలీసు జవానువచ్చి ప్రాసాదసింహద్వారాల వద్ద గుంపులుగుంపులుగా వేచివున్న పౌరసమూహానికి ప్రకటించడంతో వారు ఆనందాతిరేకంతో మిన్నుముట్టేలాగ జయజయధ్వానాలు చేశారు.

కొత్త రాకుమారుని తాతమ్మ 81 సంవత్సరాల వయస్సుగల మేరీరాణి (ఎలిజబెత్ రాకుమారి నాయనమ్మ) పసిబిడ్డను చూచేనిమిత్తం కారులో ప్రాసాదానికి వచ్చినప్పుడు బయట వేచివున్న ప్రజాసమూహం మరొకసారి ఆనందోత్సాహాలతో పెద్దపెట్టున జయజయ ధ్వానాలు గావించారు.

రాకుమారుని జన్మించినట్లు రాజప్రాసాదంనుంచి నిన్నరాత్రి వెలువడిన అధికార ప్రకటనలో ఇలా వున్నది:

"ఎడిన్‌బర్గ్ డచ్చెస్ ఎలిజబెత్ రాకుమారి నేటిరాత్రి 9-14 గంటలకు సుఖప్రసవమై ఒక రాకుమారుని కన్నది.

"మాతా శిశువు లిద్దరు కూడా సుఖంగా వున్నారు."

ఈ ప్రకటనపై నలుగురు డాక్టర్లు—సర్ విలియం గిల్లియట్, జాన్ హెచ్. పీల్, వి. ఎఫ్. హాల్, సర్ జాన్ వైర్—సంతకాలు వున్నవి.

బ్రిటిష్ సింహాసనానికి వారసురాలైన ఎలిజబెత్ రాకుమారికి ఇప్పుడు వయస్సు 22 ఏళ్లు. ఈమెకు నిన్నరాత్రి జన్మించిన రాకుమారుడే ఈమె అనంతరం బ్రిటిష్ సింహాసనానికి వారసు అవుతాడు.

డాక్టర్లు కుమారుడు జన్మించాడని చెప్పీచెప్పడంతోనే ఎడిన్‌బర్గ్ డ్యూక్ (ఎలిజబెత్ రాకుమారి భర్త) లోపలికివెళ్ళి భార్యను చూచి వచ్చాడు. అప్పటికి ఆమెకు ఇంకా మత్తుమందు నుంచి స్పృహరాలేదు. ఆ పిమ్మట ఆయన ప్రక్కగదిలో మంత్రసానివద్ద వున్న తన కుమారుని తనివితీరా చూచి మురిసిపోయాడు. తరవాత కొద్ది నిమిషాలకు ఎడిన్‌బర్గ్ డ్యూక్ జార్జి రాజుకు, ఎలిజబెత్ రాణికి తనకుమారుని చూపించాడు. ఎలిజబెత్ రాణి ఆయనను కౌగిలించుకొన్నది. జార్జిరాజు ఆనందాతిరేకంతో అల్లుడితో కరచాలనం గావించాడు.

ఆ పిమ్మట రాజమాత మేరీరాణి తన మునిమనుమణ్ణి చూడడానికి వచ్చింది.

తరవాత ఎడిన్‌బర్గ్ డ్యూక్ ఎలిజబెత్ రాకుమారికి స్పృహవచ్చిన పిమ్మట ఆమె గదిలోపలికివెళ్ళి ఆమెతో కొంతసేపు సంభాషించాడు.

ఈ శుభవార్తను తెలుసగానే బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ "నాకు చాలా ఆనందంగా వున్న"దని తెలియజేశాడు.

నేడు బ్రిటన్ అంతటాకూడా సైనిక ప్రధాన కార్యాలయాలవద్ద, యుద్ధనౌకలనుంచి తుపాకులు లాంఛనంగా పేలుస్తారు.

కొత్త రాకుమారుని "హిస్ రాయల్ హైనెస్ ప్రిన్స్ (పేరు....) ఆఫ్ ఎడిన్‌బర్గ్" అని పిలుస్తారు.

ఈ కొత్త రాకుమారుడు బ్రిటిష్ సింహాసనం అధిష్ఠించినట్లయితే క్రీ. శ. 1066 లో బ్రిటన్‌పై నార్మన్ దండయాత్ర జరిగి విలియం రాజైన పిమ్మట రాజ్యానికి వచ్చిన బ్రిటన్‌రాజులలో 36 వ వాడౌతాడు.

హోపే రాజధానినుంచి చాంగ్‌కై-షేక్ సైన్యాల నిర్గమనం

ఆ ప్రాంతంలో ఇక గెరిల్లా చర్యలు మాత్రమే సాగించడానికి నిర్ణయం

కమ్యూనిస్టు ముట్టడుల మూలంగా ఇన్నర్ మంగోలియాలోని ఒకముఖ్య నగరానికి ప్రమాదం

టీన్‌ట్సిన్, నవంబర్ 14—
జెనరలిజ్మో, చాంగ్‌కై-షేక్‌సేనలు నేడు హోపే రాజధానీ నగరం పావోటింగ్‌ను ఖాళీచెయ్య నారంభించినవని ఇక్కడకు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. పెకింగ్-టీన్‌ట్సిన్ ప్రాంతానికి పావోటింగ్ నగరం సింహద్వారమని చెప్పవచ్చు.

పావోటింగ్ నగరంకోసం అనేక మాసాలుగా చైనీస్‌ప్రభుత్వ, కమ్యూనిస్టు సైన్యాలమధ్య పోరాటం జరుగుతూ వుంది. ఇటీవల కమ్యూనిస్టు బలాలు ఈ నగరంపైన మరింత ఒత్తిడితెచ్చిపెట్టసాగాయి.

తాజావార్తలను బట్టి, కమ్యూనిస్టు సైన్యాలు నగరానికి 40 మైళ్ళదూరంలోవున్నవని తెలుస్తున్నది.

హోపేరాష్ట్రం మధ్యభాగాన్ని కాపాడుకొనడంకోసం ప్రభుత్వసైనికులు గెరిల్లా చర్యలు జరపడానికి సిద్ధపడుతున్నారని తెలియవస్తున్నది.

రెండు రాష్ట్రాల రాజధానీ నగరాలు అప్పుడే కమ్యూనిస్టులకు వశవర్తాయి. ఒకటి హోనాన్ రాజధాని కైఫెంగ్, రెండవది షాంటుంగ్ రాజధాని టిసినాన్ కమ్యూనిస్టుల ముట్టడుల మూలంగా షాన్సీ రాజధాని తైయువాన్‌కు, ఇన్నర్ మంగోలియాలోని సూయువాన్ రాజధాని క్వీసూయ్‌కి ఇప్పుడు ప్రమాదం సన్నిహితమయింది.

తైయువాన్ దగ్గర ప్రభుత్వ సైనికులు నగరానికి తూర్పు, ఉత్తర దిశలలోని రక్షణస్థావరాల నుంచి కమ్యూనిస్టు సైనికులను ప్రతిఘటిస్తున్నారు.

ఉత్తర చైనాలో పరిస్థితి ఈవిధంగా వున్న సమయంలోనే ప్రభుత్వ సేనల కదలికనుగురించిగాని, సేనానుల ఉత్తరువులను గురించిగాని పేర్కొనేటప్పుడు ఆ వార్తలు శత్రువుకు తెలిసి భద్రతకు ముప్పువాటిల్లకుండా చూచుకోవలసిన ఆవశ్యకతను గురించి ప్రభుత్వాధికారులు పత్రికలను హెచ్చరించారు.

అమెరికా సహాయంకోసం ఆరాటం

తన పరిస్థితిని జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ చక్కబరుచుకొనడానికి యునైటెడ్‌స్టేట్స్, సత్వరంగా అధికంగా సహాయం చెయ్యడం అవసరమన్నమాటే షాంగ్‌హైలోని చైనీసువర్గాల సంభాషణలలో ముఖ్యంగా వినవస్తున్నది. ఇదివరకు రష్యా ప్రాప్యంలో అమెరికన్ రాయబారిగావున్న మిస్టర్ బుల్లిట్ చైనాలో పరిస్థితిని స్వయంగా పరిశీలించడంకోసం ఎప్పుడువస్తాడా అని చైనీయులంతా ఎదురు చూస్తున్నారు.

చైనాకు అమెరికా సహాయం ఏ విధంగా అందజేయబడుతున్నది పర్యవేక్షించడంకోసం మిస్టర్ బుల్లిట్ నేటి రాత్రిగాని, రేపుఉదయంగాని షాంఘై వస్తాడనుకుంటున్నారు.

"చైనాప్రజలు మిస్టర్ బుల్లిట్ రాకను అతిముఖ్యమైన సంఘటనగా భావిస్తున్నారు. ఆయన నిర్ణయాలపైనే చైనాపట్ల అనుసరించవలసిన విధానం ఆధారపడివుండగలదని పలుకుబడిగల వర్గాలవారు అంటున్నారు.

వియ్యం నరవరా పరిస్థితి చక్కబడడంతో నాన్‌కింగ్, షాంఘైలలోని కల్లోలం కొంత తగ్గింది. డబ్బు కురదలా మూలంగా ధరలు పడిపోయింది.

కష్టించవలసివస్తున్న శరణార్థులతో నాన్‌కింగ్, షాంఘై నగరాలు ఇప్పటికే క్రిక్కిరిసివుంటున్నవి.

షాంఘైలోని రైల్వేస్టేషన్‌లో ఇసుకవేస్తే రాలనంత మంది జనం వున్నారు. ఓడలు కంపెనీలను కూడా శరణార్థులు ముట్టడిస్తున్నారు.

షాంఘైనుంచి అమెరికనులు వెళ్ళిపోగోరితే అమెరికన్ సాయుధబలాలు ఓడలను పంపగలవని అమెరికన్ కాన్సల్ జనరల్ అన్నాడు.

షాంఘైలోని 3,500 మంది అమెరికనులలోను మూడవవంతుమంది నగరంనుంచి వెళ్లిపోగోరుతున్నారు.

మొన్న బుధవారంతో ముగిసినవారంలో మార్షల్ ప్రణాళికక్రింద 2.32.77,000 డాలర్ల సహాయం చైనాకు ముట్టినట్లు అమెరికా ఆర్థిక సహకారసంఘం నేటి రాత్రి ప్రకటించింది.

డాక్టర్ చెన్‌లావాయ్ మరణం

కోమింగ్‌టాంగ్ పార్టీ విధాన పర్యవేక్షక, చైనా రాజకీయసంఘం ఉపాధ్యక్షుడు అయిన డాక్టర్ చెన్‌లూవాయ్ నేడు మరణించాడు. జనరలిజ్మో చాంగ్-కై-షేక్ ప్రధాన సలహాదారులలో ఆయన ఒకడు.

పురపాలక సంఘాల నిర్మాణం

మద్రాస్ ప్రభుత్వం చేస్తున్న సంస్కరణలు

ప్రజలే ఛైర్మన్‌ను ఎన్నుకోవాలి: కమీషనర్‌కు కార్యదర్శి హోదా: ప్రత్యేక ఇంజనీరింగ్ ఆరోగ్య శాఖాధికారుల రద్దు

మద్రాసు, నవంబర్ 15—
చెన్నరాష్ట్రంలో మునిసిపల్ సంస్కరణలకుగాను మద్రాసు ప్రభుత్వం జిల్లా మునిసిపాలిటీల చట్టానికి సవరణ ప్రతిపాదించడానికి నిర్ణయించింది.

దాని ప్రకారం మునిసిపల్ ఛైర్మన్ ప్రజలచే ఎన్నుకొనబడవలసివుంటుంది మునిసిపల్ కమీషనర్ అధికారాలు తగ్గింపబడి, ఛైర్మన్ కార్యదర్శి హోదాలో వ్యవహరిస్తాడు.

మునిసిపల్ ఇంజనీర్ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ పదవులుకూడా రద్దుచేయబడి జిల్లా ఇంజనీర్, జిల్లా ఆరోగ్య శాఖాధికారికి ఎక్కువ అధికారాలు ఇవ్వబడుతవి. మునిసిపల్ ప్రాంతాల కార్యక్రమం పరిశీలించి, వారికికావలసిన సౌకర్యాలు చేకూరుస్తూ వుంటారు.

ఈ విషయాన్నిగురించి మద్రాసు ప్రభుత్వం స్థానికసంస్థల శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ వివరించారు.

మునిసిపల్ సంస్కరణ ప్రణాళికపై అంతిమ నిర్ణయం జరగడానికి మంత్రివర్గ సమావేశంలో ప్రతిపాదింపబడుతుందని తెలుస్తున్నది. ఆ తరవాత ఈ ప్రణాళిక ఒక బిల్లురూపంలో జిల్లా మునిసిపాలిటీల చట్టకు సవరణగా ప్రతిపాదింపబడుతుంది.

ఈ సందర్భంలో పంచాయితీ బిల్లునుగురించి శ్రీ చంద్రమౌళిగారు మాట్లాడుతూ మంత్రివర్గ నిర్ణయం దీన్నిగురించికూడా త్వరలో జరుగుతుందని చెప్పారు.

మునిసిపల్ పరిపాలనలో సంస్కరణలన్నీ ఒకే దఫా జరగాలని, ఏదో ఒకటి, రెండు సంస్కరణల వలన ఫలితం వుండదని తన అభిప్రాయమనికూడా ఆయన అన్నాడు. కనకనే ఈ మొత్తం ప్రణాళికపై త్వరలో నిర్ణయాలు జరుగుతవని చెప్పారు.

మద్రాసు ప్రభుత్వం తయారుచేస్తున్న మునిసిపల్ సంస్కరణల ప్రణాళిక ప్రకారం, మునిసిపల్ ఛైర్మన్ ఇప్పటివలె కౌన్సిలర్ల నుండి గాకుండా ఓటర్లందరూ ఎన్నుకోవలసివుంటుంది.

మునిసిపల్ కమీషనర్ అధికారాలు చాలావరకు తగ్గింపబడుతవి.

ప్రస్తుతంవలె మునిసిపల్ కార్యనిర్వాహక వర్గానికి కమీషనర్ సర్వాధికారిగాకుండా, ఇకనుంచి మునిసిపల్ ఛైర్మన్ ఒకవిధంగా సర్వాధికారిగా వుండటానికి అవకాశాలు కలిగింపబడతవి.

అలాంటి పరిస్థితులలో మునిసిపల్ కమీషనర్, ఛైర్మన్ కార్యదర్శి హోదాలో కొంతవరకు వ్యవహరించవలసి వుంటుంది.

ప్రస్తుతం మునిసిపాలిటీకి ఒక అసిస్టెంటు ఇంజనీర్ వుంటాడు. ఈయన జిల్లా ఇంజనీర్ అధికారంకింద మునిసిపాలిటీ ఇంజనీరింగ్ వ్యవహారాలు చూస్తూవుంటాడు. ఇంక మిగిలిన మునిసిపాలిటీలకు ఒక్కొక్క ఓవర్‌సీర్ నియమింపబడతాడు.

జిల్లాలోని మునిసిపాలిటీల ఆరోగ్యప్రణాళికలు, ఇంజనీరింగ్ ప్రణాళికల విషయంలో అంతిమ నిర్ణయాధికారం జిల్లా ఇంజనీరు ఆరోగ్యశాఖాధికారులదే.

ఒకవేళ ఒకప్రణాళికను గురించి జిల్లా అధికారి (ఇంజనీర్, హెల్త్ ఆఫీసరు)కి, మునిసిపల్ ఛైర్మన్‌కి భేదాభిప్రాయం కలిగినప్పుడు రాష్ట్రీ అధికారుల నిర్ణయానికి ఆ ప్రణాళిక పంపించబడుతుంది. భేదాభిప్రాయం లేనప్పుడు జిల్లా అధికారులే వీటిని అమలు జరుపుతారు.

[ప్రస్తుతపు పద్ధతి ప్రకారం మునిసిపాలిటీలలో అమలు జరపవలసిన ప్రణాళికల అంతిమ స్వభావ నిర్ణయం గవర్నమెంటు చీఫ్ ఇంజనీర్ లేదా విద్యాశాఖ డైరెక్టర్ చేయడం జరుగుతున్నది]

పై మునిసిపల్ సంస్కరణలలో మునిసిపల్ వ్యవహారాలు సక్రమంగాను, త్వరితంగాను జరగగలవని ప్రభుత్వం ఆశిస్తున్నదట.

నవభారత రాజ్యాంగం

పరిషత్తులో మలిసారి చర్చ ప్రారంభం

ఇండియా పేరును మార్చవలెనని జరిగిన ప్రతిపాదనలపై ప్రస్తుతానికి చర్చ వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 15—
ఇండియన్ యూనియన్ రాజ్యాంగ పరిషత్తులో నేడు నవభారత రాజ్యాంగ విధానం ముసాయిదాపై క్లాజువారీగా చర్చ ప్రారంభమైనది.

ఇండియా సర్వతంత్ర స్వతంత్ర రిపబ్లిక్‌గా వుండాలా, లేక సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా వుండాలా, లేక సర్వతంత్ర ప్రజాస్వామిక స్టేట్‌గా వుండాలా అనే ప్రశ్నను గురించి నిర్ణయించేవరకు క్లాజువారీ చర్చను వాయిదావేయాలని మౌలానా హస్రత్ మొహానీ ప్రతిపాదించారు.

అప్పుడు అధ్యక్ష స్థానంలోవున్న ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ ఈ ప్రతిపాదనను తోసివేస్తూ, సాంప్రదాయాన్నిబట్టి, బిల్లులోని ఉపోద్ఘాతాన్ని గురించి చిట్టచివరకు చర్చించవలసి వుంటుందన్నారు. ఉపోద్ఘాతాన్ని గురించి చర్చించేటప్పుడు మౌలానా హస్రత్ మొహానీ తన ప్రతిపాదనను ఒక సవరణ రూపంగా తెలియజేయ వచ్చునని ఉపాధ్యక్షుడు సూచించారు.

శ్రీ అనంతశయనం అయ్యంగారి సూచనపై "ఇండియా" పేరు మార్పు విషయమై ప్రతిపాదించబడిన పన్నెండు సవరణలపై చర్చను ప్రస్తుతానికి నిలిపి వుంచడానికి సభవారు నిశ్చయించుకున్నారు.

రాజ్యాంగంలో "ఇండియా" అన్న పేరును మార్చి, "భారత్" అని, "భారతవర్షం" అని గాని, లేదా "హిందూస్థాన్" అని గాని చేర్చాలని అనేక సవరణలు ప్రతిపాదించబడినవి.

రాజ్యాంగ విధానం ఉపోద్ఘాతంపై చర్చ ప్రారంభమయ్యేవరకు ఈ సవరణలపై చర్చలను నిలిపివేయాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ సూచించారు.

సింధురాష్ట్రంనుంచి చాలామంది హిందువులు ఇండియాకు వలసవచ్చినారన్నసాకుపై సింధు అసెంబ్లీలో 14 మంది హిందువులకు సభ్యత్వాలు రద్దు చేయబడినవని. ఇప్పుడు కేవలం సింధునుంచి ఇండియాకు వచ్చినవారు 14 లక్షల మంది అయినా వుంటారు కనుక, వారికికూడా ఈ సభలో ప్రాతినిధ్యాన్ని సమకూర్చాలని ఒక సభ్యుడు సూచించగా, ఆ సంగతిని ఇప్పుడు చర్చించడానికి వీలులేదన్న కారణంపై దానిని ఉపాధ్యక్షుడు త్రోసిపుచ్చారు.

తదనంతరం ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించిన సవరణపై చర్చ ప్రారంభించబడింది.

"యూనియన్ ఆఫ్ స్టేట్స్" (రాష్ట్రాల సమ్మేళనం) అని రాజ్యాంగ విధానంలో పేర్కొనబడిన పదానికి "సెక్యులర్, ఫెడరల్, సోషలిస్టు" అనేమాటలను కలపాలని ఈ సవరణలో వివరించబడింది.

ప్రొఫెసర్ కె.టి.షా తన తీర్మానాన్ని గురించి ఇలా అన్నారు:

"నా సవరణను ఆమోదించినట్లో, ఇండియా మత ప్రాతిపదికతో సంబంధంలేకుండా ఫెడరల్ సోషలిస్టు యూనియన్‌గా వుండాలన్న ప్రజాసంకల్పాన్ని ఆకలను రాజ్యాంగ విధానం చేర్చినట్లౌతుంది.

ఇది ఒకే ప్రభుత్వంకాదని, ఫెడరల్ యూనియన్ అని స్పష్టంగా సూచించడానికై "ఫెడరల్" అనే పదాన్ని వుంచవలసివచ్చింది. దేశంలో జరిగిన సంఘటనలను పురస్కరించుకుని "మత ప్రాతిపదికతో సంబంధంలేని" అనే పదాన్నికూడా వుంచవలసివచ్చింది ఇతర రకాల ప్రభుత్వం ... ఇది విస్పష్టమైనదని సూచించడానికికూడా ఈపదప్రయోగం అవసరం. ప్రజలనందరినీ ప్రభుత్వం సమానంగా ఆదరించి, అందరికీ సమాన న్యాయం ఒనగూర్చుతుందని సూచించడానికే "సోషలిస్టు" అనే పదాన్ని వుంచవలసివచ్చింది ఇట్టి పదప్రయోగాన్నిబట్టి ఈదేశంలో ప్రజలెల్లరు వారి యావచ్ఛక్తిని వినియోగించి దేశంకోసం పాటుపడుతారని.

[మిగతా 2 వ పేజీలో]

పునర్దర్శనం
డిసెంబరు 1 వ తేదీన

సచిత్ర

కారణాంతరాలవల్ల ఆగిపోయిన సచిత్ర డిసెంబరునుంచి క్రమంగా వెలువడుతుంది. తదుపరి, ఏజంట్లూ యథాలీతిగా సహకరిస్తారని ఆశిస్తున్నాం.

సచిత్ర కార్యాలయం - - మద్రాసు 21

కావలెను
మంచి అర్హతలో యుండి పని చేయుచున్న టెకండు షోందు టూరింగు సినిమా సెల్లు అద్దెకు గాని, ఖరీదుకుగాని కావలసియున్నది. వివరములతో దిగువ అడ్రసుకు ఉత్తర ప్రత్యుత్తరములు జరపవలెను.

శ్రీ విజయ మిల్,
అనంతవరంపోస్టు, (వయా) కొల్లూరు, తెనాలి తాలూకా.

8 పొజిషన్ నెం. N - మొత్తం 54

29	6	20
9	18	27
16	31	7

ది లియో ట్రేడింగ్ కంపెనీ
8, సింగన్న నాయకన్ స్ట్రీట్, మద్రాసు 1

"**1949** గ్రహచలనములు — జీవితాల్లో గొప్ప మార్పులు. మరి మీ భవిష్యత్తు? వివిక్తరముగ వ్రాయుటకు రు. 4. పుట్టిన తేది సమయము, స్థలము పంపుడు. 16 సంవత్సరముల అనుభవము.

KRISHNAM RAJ,
Astrological Consultant,
31, Sowrashtranagar, MADRAS-24.

టెండర్ నోటీసు
సుమారు రు. 23,000/-లు విలువగల ధర్మాసుపత్రి కాంపౌండుపై తర కాలిఫంటెస్ కట్టుబడు మూడు సెప్టిక్ టేంకు సాయిఖానా దొడ్లు కట్టుటకు మరి మూడు వివిధ పనులు చేయుటకు పాలకొల్లు మునిసిపల్ కమీషనరుగారికి సీలు టెండర్లు ది 25-11-1948 వ తేదీ సాయంత్రం 4 గం॥ లోపుగా దాఖలు చేసుకోవలయును. టెండరు పెట్టదలచువారు ఒక్కొక్క పనికి రు. 1/- మునిసిపల్ ట్రెజరీలో ది 23-11-1948 వ తేదీలోగా కట్టవలెను. టెండరు ఫారములు ఇచ్చుటయగును; పనుల వివరములు ఈ టెండరుకు సంబంధించిన యావత్తు విషయములు ఆఫీసుకాలంలో ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

పాలకొల్లు మునిసిపాలిటీ, (సం) వి. సుబ్రహ్మణ్యం
ది 11-11-1948. కమీషనర్.

వైట్ ఆయిల్
మంచి రకము, కల్తీలేని తెలుపు రంగు గల క్రిందివారినుండి పొందవచ్చును.
ఏ. నారాయణ చెట్టి,
స్ట్రేకెన్ ముత్తియాముదలి వీధి, మద్రాసు.

అమ్మకమునకు
కర్లోస్త P.S.G. చెరుకుమిల్లు L క్లాసు 14-16 H.P. రస్టన్ హార్స్‌పవర్ ఆయిల్ ఇంజను 5 నెం. మిల్లులు. వివరములకు:
సి. కుచనైకరావు, అడ్వకేటు,
గోపాలం (పోస్టు) (Via) తాడేపల్లిగూడెం,
(ప. గో. జిల్లా).

మద్యనిషేధ చట్టం ఉల్లంఘన

వినుకొండలో అరెస్టు
మొహరం పండుగ సందర్భంలో 10 వ తేదీ రాత్రి 9 గంటలకు కుర్చేడునుంచి ఒక మహమ్మదీయుడు త్రాగి ఒక సీసా కాలు సారాయిని తీసుకొని వస్తుండగా వినుకొండ రైలు స్టేషన్‌లో స్టాఫ్ ప్రొహిబిషన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పసుపులేటి యల్లమందగారు అరెస్టు చేసి సారాయిని స్వాధీనపరచుకున్నారు. సెక్షన్ 41 ఎ క్రింద అతనిపై కేసు పెట్టబడింది.

అంగరలో సోదా
అంగర, నవంబర్ 13—

ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, హోంగార్డులు, గ్రామాధికారులు 13 వ తేదీ ఉదయం 8 గంటలకు తూర్పు గోదావరిజిల్లా అంగర గ్రామస్థలోని మోటమర్రి సత్యనారాయణ చిల్లర దుకాణాన్ని తనిఖీచెయ్యగా 4 తులాల గంజాయి, 2 తులాల నల్లమందు దొరికాయి.

ఆ వర్తకుడు ఈ నాణాల వర్తకులకు అమ్మగా వచ్చిన డబ్బును ఒక సిగరెట్టు డబ్బాలో దాచి పెడుతున్నాడట. ఆ డబ్బాను కూడా అధికార్లు స్వాధీనపరచుకొన్నారు.

అనుమానంపై పెల్ల వెంకయ్య యిల్లు కూడా సోదా చెయ్యబడింది.

కాళహస్తిలో అరెస్టులు
కాళహస్తి ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో వెంకటగిరికి సమీపంలో వున్న నగలూరుగ్రామంలోని బోలి వెంకటపతి యింటిని సోదాచెయ్యగా 15 గాలన్లు సారాయి దొరికినవి. ఈ సందర్భంలో ముగ్గురు అరెస్టు చేయబడ్డారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 16, మంగళవారం

"చర్విత చర్వణం"

మానవుడు మూర్ఖుడా? లేక, తన కంటె బలీయమైన — కేవలం అంధప్రాయమైన — కొన్ని శక్తుల చేతిలో మట్టిబొమ్మగా అతడిని పరిగణించాలా?

మానవ చరిత్రను పరికిస్తే ఈ సందేహం కలగక తప్పదు.

ఒక శతాబ్దిలో జరిగిన పొరపాట్లే మరొక దానిలో తప్పవు.

ఒక తరం నడిచిన తప్పుదారినే మరొకటి నడుస్తుంది.

చేసిన పొరపాట్లనే తిరిగి చేయడం, చేసిన తప్పిదాలనే తిరిగి చేయడం, పొందిన కష్టనష్టాలనే తిరిగి తిరిగి పొందడం—ఈ మూర్ఖత్వ చర్వితచర్వణమే మానవజాతి చరిత్ర.

పోనీ, ఒక శతాబ్దం గడిచి మరొకటి ప్రవేశించిన పిమ్మట, ఒక తరం పోయి మరొకటి తలయెత్తిన పిదప, ఈ చర్వితచర్వణం తప్పక పోతే, అది ఎంతశోచనీయమైనా, పూర్తిగా దుర్గ్రాహ్యం కాదేమో!

కాని, ఒకే శతాబ్దంలో ఈ చర్విత చర్వణం తప్పడంలేదు; ఒకే తరంలో ఈ చర్వితచర్వణం కానవస్తున్నది.

ఇందుకు ఒక తార్కాణం,— జర్మనీ విషయంలో బ్రిటన్, అమెరికాలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలే.

ప్రథమ ప్రపంచ మహాసంగ్రామానంతరం జర్మనీ యుద్ధ పాటవాన్ని విచ్ఛిన్నం చేయడం ప్రపంచ శాంతి రక్షణకు ముఖ్యావశ్యకంగా భావించబడింది. అందు నిమిత్తం కొంత ప్రయత్నం జరిగింది కూడా.

ఆ ప్రయత్నం వివేకవంతమైనది కాకపోవచ్చు; విజ్ఞతా విలసితమైనది కాకపోవచ్చు. అయినప్పటికీ ప్రయత్నమేమో జరిగింది. అంతవరకు అదే మేలు.

కాని, ఇది కొనసాగింది బహు స్వల్పకాలం మాత్రమే. ఈ లోగా హ్రస్వదృష్టి హెచ్చింది; స్వార్థబుద్ధి బలిసింది. ఫ్రాన్సు బలపడరాదని బ్రిటన్ తాపత్రయం; బ్రిటన్ బలపడరాదని ఫ్రాన్సు పట్టుదల; రష్యా బలపడిపోగలదేమోనని ఈ రెండింటికి సమానంగా భయం.

ఫలితం,— ఇవి రెండూ చేరి జర్మనీని తిరిగి పటిష్ఠితరాజ్యాన్ని చేయడం; తిరిగి ప్రపంచ యుద్ధాన్ని అనివార్యం చెయ్యడం.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానంతరం తిరిగి ఇంతే జరుగుతున్నది.

జర్మనీతో యుద్ధం సాగుతుండగా, కలకాలానికి దాని యుద్ధ పాటవాన్ని ఏ విధంగా భగ్నం చేయగలమనే ఆలోచన తప్ప అన్యం బ్రిటన్, రష్యా, అమెరికాలలో దేనికీ లేదు.

ఈ అగ్రరాజ్యత్రయ నాయకులు (చర్చిల్, స్టాలిన్, రూజ్‌వెల్టులు) 1943 లో టెహరాన్‌లో [illegible] యాన్ని గురించే ఆలోచించారు. వీరు ముగ్గురు 1945 లో యాల్టాలో ఈ విషయాన్నే చర్చించారు. అటు పిమ్మట కొన్ని నెలలకు పాట్స్‌డమ్‌లో ఈ మూడురాజ్యాల ప్రతినిధులు జర్మనీ యుద్ధ పాటవ విచ్ఛిత్తికి అనుసరించదగు విధానాలను గురించి కొన్ని నిర్దిష్ట నిర్ణయాలకు వచ్చారు కూడా.

కాని, జర్మనీతో యుద్ధం సమాప్తి చెందిన పిదప ఒక్క సంవత్సరమైనా గిర్రున తిరిగి రాకముందే చరిత్ర చర్వితచర్వణం కావడం తప్పలేదు.

ప్రతి నాజీ సైనికుని నిరాయుధుని చేయడం యాల్టాలో జరిగిన నిర్ణయం.

ఇదే పాట్స్‌డమ్‌లో ధ్రువపరచబడిన నిర్ణయం. అయినా, బ్రిటిష్‌వారి జర్మన్ మండలంలో ఈనాటికీ ఇంచుమించు అయిదు లక్షల మంది సాయుధులైన నాజీ సైనికులు కలరట. ఇక, అమెరికన్ మండలంలో 17,000 మంది పోలిష్‌వారు; 10,000 మంది యూగోస్లావియావారు సైనిక శిక్షణ పొంది, తమ తమ దేశాలలో పతనమైపోయిన పాత ప్రభుత్వాల పునరుద్ధరణకు—అమెరికా ఆశీర్వాదంతో — సన్నద్ధులౌతున్నారట. "న్యూయార్క్ టైమ్స్" పత్రిక జర్మనీ విలేఖరి అభిప్రాయంలో ఈ 27,000 మంది సోవియెట్ రష్యా పట్ల, యూదీయ జాతిపట్ల విద్వేషంలో — విరోధంలో— నాజీలకు ఎంతమాత్రం తీసిపోనివారే.

ఈ విపరీత విధానపు అనుల్లంఘనీయ పరిణామమే,—రర్ పరగణాలోని పరిశ్రమలను తిరిగి జర్మన్ పారిశ్రామిక వేత్తలకు అప్పగించి వేయాలని బ్రిటన్, అమెరికాలు మొన్న జరిపిన నిశ్చయం.

యాల్టా, పాట్స్‌డమ్ నిర్ణయాల ప్రకారం జర్మన్ పారిశ్రామిక సంస్థలను ("కార్టెల్స్")ను భగ్నపరచకుండా ఇంతవరకు కాపాడుకొని రావడంతో నయితం సంతృప్తి చెందక, వాటికే రర్ పరిశ్రమలను బ్రిటన్, అమెరికాలు అప్పగించివేశాయి.

ఈ చర్యవల్ల తిరిగి ప్రాబల్యంలోకి వచ్చేవారు నాజీజం బ్రహ్మరాక్షసిని పెంచి పెద్దదాన్ని చేసిన ఫ్రిట్జ్ థయిసన్, అర్నాల్డ్ రెచ్‌బర్గ్ లను పోలిన జర్మన్ పారిశ్రామిక వేత్తలే. వీరే హిట్లర్‌ను ఆదిలో పోషించినవారు; వీరే నాజీపార్టీని బలపరచినవారు; వీరే ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానికి పునాదులను వేసినవారు.

అయినా, ఈనాడు తిరిగి వీరినే జర్మన్ పారిశ్రామికరంగానికి బ్రిటన్, అమెరికాలు పట్టాభిషిక్తులను చేశాయి. హిట్లర్‌కు రోజెన్‌బర్గ్‌తో పరిచయం కలగజేసిన రెచ్‌బర్గ్, నాజీ పార్టీకి ధనాభావం లేకుండా చేసిన రెచ్‌బర్గ్, నాజీ పరిపాలనకాలంలో దాదాపు 75 కోట్ల రూపాయలు మూటకట్టిన రెచ్‌బర్గ్ ఈనాడు అమెరికాకు చెందిన జర్మన్ మండలంలో పూర్వసంపత్తి వైభవాలకు ఏ విధమైన లోపం లేకుండా జీవిస్తున్నాడు. ఇంతే కాదు. తన "రాజప్రాసాదం"నుంచి జర్మనీలోని అమెరికన్ అధికారులకు బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు సోవియెట్ రష్యాకు వ్యతిరేకంగా సైనిక సంధిని చేసుకోవలసిన అగత్యాన్ని గురించి ఉద్బోధలు చేస్తున్నాడు.

జర్మనీలో జరుగుతున్నట్టే జపానులో నయితం జరుగుతున్నది. జపాను యుద్ధ పాటవాన్ని భగ్నపరచడానికి మారుగా దాన్ని పునరుద్ధరించడానికే అమెరికా అవిరళ కృషి చేస్తున్నది.

చరిత్ర ఈ విధంగా చర్వితచర్వణం కావడాన్ని చూడగా, "మానవుడు మూర్ఖుడా? లేక, తన కంటె బలీయమైన—కేవలం అంధప్రాయమైన—కొన్ని శక్తుల చేతిలో మట్టిబొమ్మగా అతనిని పరిగణించాలా?" అనే సందేహం కలగడం సహజమే కాదా?

మంత్రులకు, రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలకు సన్నిహిత సంబంధం
మద్రాస్, నవంబర్ 15—

శ్రీ కె. కామరాజనాడార్ (తమిళనాడు కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) నేడు రామనాడ్‌జిల్లా రాజకీయ మహాసభలో అధ్యక్షోపన్యాసం చేస్తూ మంత్రులకు, రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాలకు సన్నిహిత సంబంధం వుండవలసిన ఆవశ్యకతను గురించి నొక్కిచెప్పారు.

ఈ సభా సందర్భంలో మంత్రి శ్రీ భక్తవత్సలం గారు జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠ చేశారు. మంత్రి శ్రీ మాధవమీనన్ కూడా ఈ మహాసభకు హాజరైనారు.

1 వ పేజీ తరువాయి

నెహ్రూ జయంతి

దాలు చేసుకుంటూవచ్చి, తమతామెల్లా భక్తి విశ్వాసాలను వెల్లడించారు.

పండిట్ నెహ్రూ సహచరులు, స్నేహితులు అనేకమందికూడా ఆయన బనకువచ్చి స్వయంగా అభినందనాలను అందజేశారు. ఇండియా మంత్రివర్గ సభ్యులు వెంటరాగా అందరికంటె ముందుగా పండిట్ నెహ్రూ బనకు సర్దార్ వల్లభాయ్ పటేల్ వచ్చి ఆయనను ఆశీర్వదించారు. తదనంతరం యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి, తూర్పుపంజాబ్ గవర్నర్ సర్ చందులాల్ త్రివేది, ఇండియా సర్వసేనాని జనరల్ రాయ్‌బుచర్, తూర్పుపంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవా, యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభ పంత్, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా ప్రభృతులు అనేకమంది వచ్చి పండిట్ నెహ్రూకు జోహార్లు సమర్పించారు.

గవర్నర్-జనరల్ రాజగోపాలాచారి పంపిన పుష్పగుచ్ఛాన్ని గవర్నర్-జనరల్ మిలిటరీ కార్యదర్శి తీసుకొనివచ్చారు. అయితే పండిట్ నెహ్రూ ఇంటినిండా జనం కిటకిటలాడుతూ వుండడంచేత ఆయన వాకిటనే నిలబడిపోవలసి వచ్చింది. ఆయనను దూరాన్నుంచి చూచి పండిట్ నెహ్రూ స్వయంగా వచ్చి, ఆయనను లోపలికి తీసుకొనివెళ్ళాడు.

ఇంతమంది నాయకులు, ఇంతమంది స్నేహితులు, తన ఇంటికి రావడంతో పండిట్ నెహ్రూ కొంచెం ఉక్కిరిబిక్కిరి అయినారు. కాని అమిత ఖులాసాగా ఛలోక్తులతో అందరితోను కబుర్లు చెబుతూ ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీసుకోడానికి నిలబడ్డారు.

పండిట్ నెహ్రూ ఇంటికివచ్చిన పెద్దలలో ఒకరు హిందూ పంచాంగం ప్రకారం "నేడు మీ అరవయ్యవ జన్మదినోత్సవం కాదా." అనగా, అందుకు సమాధానంగా తనకు 59 సంవత్సరాలు మాత్రమేనని పండిట్ నెహ్రూ అన్నారు. జన్మదినోత్సవాలు తనకు చిన్ననాటి కులాసా రోజులు జ్ఞాపకంచేస్తూ వుంటవని అంటూ తాను రోజు రోజుకు పెద్దవాడినై పోతున్నట్టు చెప్పడంగాని, లేదా అసలు వయస్సుకంటె తనకు ఒక ఏడు కలిపిచెప్పడంగాని తనకు అంతగా యిష్టంలేదని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

వీరందరితోను కొంతసేపు మాట్లాడిన పిమ్మట తన మనుమడితో కలిసి, తనయింటికి వచ్చిన 400 మంది పిల్లలతోకలసి దాదాపు ఒక గంట సేపుదాకా పండిట్ నెహ్రూ ఆడుకున్నారు.

అనేక మణుగుల మిఠాయి తెప్పించి, ఆటల అనంతరం పిల్లలందరికి పండిట్‌జీ స్వయంగా పంచిపెట్టారు. ఆ పిల్లలందరు పండిట్ నెహ్రూకు పూలమాలలువేసి, ఆయనను పొగడుతూ పాటలు పాడారు. పిమ్మట వారినందరిని చెట్లనీడకు తీసుకొనివెళ్ళి ఒక్కొక్కరికి వరసగా "జైహింద్" అంటూ వీడ్కోలిచ్చారు.

మధ్యాహ్నం ఇంటి వెనుకవైపున వున్న దొడ్డిలో ఒక మొక్కనునాటి, ఆయనే స్వయంగా నీరు పోశారు.

పగలల్లా నేడు పండిట్ నెహ్రూ దాతాకులా సాగావున్నాడు. తన వద్దకువచ్చిన వారికి అనేకమందికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. ఒక రాజ్యాంగ పరిషత్తు సభ్యునికి ఇచ్చిన ఆటోగ్రాఫ్‌లో హిందీలో పండిట్ నెహ్రూ సంతకం చేయగా, హిందూస్థానీలో సంతకం చేయవలసిందిగా ఆ సభ్యుడుకోరాడు. అందుకు పండిట్ నెహ్రూ నవ్వుతూ "హిందీలో నా పేరు లేదనుకున్నావా?" అన్నారు.

కాంగ్రెస్‌పార్టీ సభ్యులవిందు
సాయంత్రం పండిట్ నెహ్రూ గౌరవార్థమై రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్ పార్టీ సభ్యులు అల్పాహారవిందు చేశారు. ఈ విందుకు మంత్రులు అందరు, పార్టీ సభ్యులందరుకూడా హాజరైనారు.

ఈ సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ దీర్ఘాయుష్మంతుడు కావాలని ప్రార్థిస్తూ ఇలా అన్నారు:—

"రాజకీయ రంగంలో తన వారసుడుగా పండిట్ నెహ్రూను గాంధిమహాత్ముడు ఎన్నుకున్నాడు. సముచితమైనవ్యక్తినే గాంధీజీ ఎన్నుకోవడం అత్యంత సంతోషకరం. గాంధీజీ నిర్వచించిన లక్ష్యాలను, సూత్రాలను తు. చ. తప్పకుండా అనుసరిస్తూ ప్రపంచరాజ్యాలలో ఇండియాకు ఎనలేని ఖ్యాతిని పండిట్ నెహ్రూ సమకూర్చగలిగారు".

గత 30 సంవత్సరాలుగా తాను, పండిట్ నెహ్రూ సోదరులవలె కలసి మెలసి వ్యవహరిస్తున్నామని అంటూ సర్దార్ పటేల్ ఉపన్యాసాన్ని ముగించారు.

ఇందుకు సమాధానమిస్తూ ఇండియా అహింసాయుతంగా స్వాతంత్ర్య సమరాన్ని నిర్వహించి వుండకపోయినట్టయితే, లక్షలాది ప్రజలు మరణించి వుండేవారని, సత్యాగ్రహోద్యమం లేకుండా విప్లవోద్యమాన్నే సాగించివుంటే అది ఇంతగా వ్యాపించివుండేదికాదని అప్పుడు దాన్ని అణిచివేయడం సులభసాధ్యమయే వుండేదని పండిట్ నెహ్రూ అన్నారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు సమాధానమిస్తూ ఆయనతో తనకు పరిచయంకలిగి 30 సంవత్సరాలు మించిందని, ఆయనతో పరిచయం తన మహద్భాగ్యమని తాను విశ్వసిస్తున్నానని, ఆయన సలహా తనకు లభించక పోయినట్టయితే ప్రభుత్వ పరిపాలనా నిర్వహణ తనకు సాధ్యమైవుండేది కాదని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

నేత్రానందకర దృశ్యం
తదనంతరం ఇండియా రాజ్యాంగపరిషత్తు ఉపాధ్యక్షుడు, రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ కార్యదర్శి అయిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ పండిట్ నెహ్రూకు పుష్పమాలను సమర్పించబోతూవుండగా, శ్రీ అయ్యంగార్ వద్దనుంచి పుష్పమాలను తీసుకొని పండిట్ నెహ్రూ దగ్గరికి వెళ్ళి ఆయనమెడలో స్వయంగా ఆ మాలను సర్దార్ పటేల్ వేసి, ఆయనను గాఢంగా కౌగిలించుకున్నారు. అంతట కాంగ్రెస్ పార్టీ సభ్యులందరు ముక్తకంఠంతో హర్షధ్వనులు చేశారు.

పిమ్మట శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ ఇండియాను కోటానుకోట్ల ఇండియా ప్రజానీకాన్ని, రాజకీయరంగంలో తన వారసుడైన పండిట్ నెహ్రూకు, సర్వసేనానిస్థానం సర్దార్ పటేల్‌కు అప్పగించి గాంధీజీ వెళ్ళిపోయినారని, వారి తిరువురు దీర్ఘాయుష్మంతులు కావాలని తను ప్రార్థిస్తున్నానని అన్నారు.

"జై హింద్", "మహాత్మా గాంధీజీకి జై" అనే నినాదాలు పిక్కటిల్లుతూవుండగా విందు పూర్తి అయింది.

"ఆదర్శపురుషుడే కాని, ఆరాధ్యదైవం కాదు"

"కాశ్మీర్ కేసరి" సందేశం
పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా నేడు ఢిల్లీలోని కాశ్మీర్ మహాసభ ఏర్పాటుచేసిన సభకు కాశ్మీర్‌ప్రధాని షేక్ అబ్దుల్లా ఇలా ఒక సందేశాన్ని పంపారు:—

"పండిట్‌జీ దీర్ఘాయుష్మంతుడు కావాలని ప్రార్థిస్తూ ఆయన పురుషరత్నం కావడానికి గల గుణగణాలను పరిశీలించడం అత్యవసరం. చిత్తశుద్ధి, అచంచల ధైర్యం, దీన ప్రజానీకం శ్రేయస్సు పట్ల ఆయనకుగల కౌతుకం—ఇవే పండిట్‌జీకి ఇంతటి విశిష్టతను చేకూర్చినవి. ప్రతీకారేచ్ఛను ఎరుగని వెన్నవంటి హృదయం. అపకారికి ఉపకారం, తనను ద్వేషించినవారిని ప్రేమించడం ఆయన ప్రత్యేకతలు. ఇట్టి నాయకులు నేడు ఇండియాకు అత్యవసరం.

"ఆయనలక్ష్యాలు చిరకాలం వర్ధిల్లాలని ప్రార్థిస్తున్నాను. పండిట్‌జీ జన్మస్థలమైన కాశ్మీర్ మా మాతృభూమి కావడంచేత మేము గర్విస్తున్నాము. అయితే, సమస్త భారతదేశానికి చెందినవాడే. ఇండియా మాతృభూమి అని చెప్పుకునే అవకాశం మాకు లభించినందుకుకూడా మేము గర్విస్తున్నాము. పండిట్‌జీ మనకు ఆదర్శపురుషుడే; కాని ఆరాధ్య దైవంకాదు."

కాశ్మీర్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన సభకు పండిట్ నెహ్రూ హాజరైనారు. కాశ్మీర్‌ప్రజలకు ఆయనపట్ల గల భక్తివిశ్వాసాలకు చిహ్నంగా ఒక రజతపేటిక బహూకరించబడింది.

ఈ సభకు సర్దార్ పటేల్, సర్దార్ బల్‌దేవ్ సింగ్, శ్రీ గోపాలస్వామి అయ్యంగార్, మిస్టర్ గులామ్‌మహమ్మద్ బక్షి, శ్రీమతి రామేశ్వరి నెహ్రూ హాజరైనారు.

ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ కాశ్మీర్‌లో జరుగుతున్న యుద్ధం లక్ష్యాలమధ్య జరుగుతున్న సంగ్రామమేనని, ఏజాతిద్వయ సిద్ధాంతంపై పాకిస్తాన్ ఉద్భవించిందో ఆ సిద్ధాంతం కేవలం అసత్యమని రుజువుచేసేందుకే కాశ్మీర్‌కు ఇండియన్‌సేనలు వెళ్ళినవని పండిట్ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్‌పట్ల ఇండియా అవలంబించిన వైఖరి నైతికంగా ఉత్కృష్టమైనదని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధంపట్ల గాంధీజీకి ఎంతమాత్రం విశ్వాసం లేదు. అయినప్పటికీ, కాశ్మీర్‌ను రక్షించడానికై ఇండియా ప్రభుత్వం సైనికదళాలను పంపడం అనుచితకార్యమని ఆయన ఎన్నడూ అనలేదు."

కాశ్మీర్‌లేకుండా పాకిస్తాన్ మనజాలదన్న వాదనను రవంతమాత్రం ఆమోదించజాలనని వివరిస్తూ, పైగా పాకిస్తాన్‌లోనే కాశ్మీర్ సంస్థానం ప్రవేశించడం సంభవిస్తే ఆర్థికంగా కాశ్మీర్ సర్వనాశనంకావడం తథ్యమని, ఇండియాను, కాశ్మీర్‌ను విడివిడిగా ఎంచడం తప్పిదమనికూడా పండిట్ నెహ్రూ అన్నారు.

పండిట్ నెహ్రూకు నేడు కాశ్మీర్ మహారాజా ఒక సందేశం పంపుతూ ఆయన చిరంజీవియై వర్ధిల్లాలని తాను ప్రార్థిస్తున్నట్టు వివరించారు.

పండిట్ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీకి కాశ్మీర్ మహారాణి ఒక సందేశం పంపుతూ, పండిట్ నెహ్రూను "కాశ్మీర్ రత్నం" అని వర్ణిస్తూ కాశ్మీర్ ప్రజానీకం ఆయనకు ఆజన్మాంతం రుణపడి వుండగలరని అన్నది.

సర్ తేజ్‌బహదూర్ సప్రూ, డాక్టర్ కైలాసనాథ్ కట్జూ, యం. యస్. అణే, బి. జి. ఖేర్, రాజా సర్ మహారాజసింగ్ మున్నగువారు అనేకమంది కూడా పండిట్‌జీకి శుభాశీస్సులు పంపారు.

నేటి ఉదయమే ఇక్కడికి వచ్చిన హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ పండిట్ నెహ్రూ బనకువెళ్ళి ఆయనను అభినందించారు.

హైదరాబాద్‌లో కూడా నేడు పండిట్‌జీ జన్మదినోత్సవ సందర్భంగా అనేక ప్రాంతాలలో సభలు జరిగినవి.

శ్రీ ఎస్. కె. పాటిల్
బొంబాయి, నవంబర్ 14—

బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు కిందివిధంగా ఒక సందేశం పంపించారు:

"మీ 60 వ జన్మదినోత్సవ సందర్భంలో బొంబాయి పౌరులతరపున హృదయపూర్వకమైన అభినందనలు తెల్పుతున్నాను. అనుపమసేవ, త్యాగాలతో మీరు సాధించిన స్వాతంత్ర్యాన్ని సుసంఘటితం చెయ్యడానికి ఆయురారోగ్యవంతులై చిరకాలం వర్ధిల్లెదరుగాక!"

శ్రీ ప్రఫుల్లసేన్
కలకత్తా, నవంబర్ 14—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఇండియన్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సభకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వం సివిల్ సప్లయిస్ శాఖామంత్రి శ్రీ ప్రఫుల్లసేన్ అధ్యక్షత వహిస్తూ రాజకీయాలలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అచ్చమైన ప్రజాస్వామికవాది అని, ఆయనగాని, కాంగ్రెస్ సంస్థగాని పొరబాట్లు చేసినప్పటికీ, ప్రజలు వారిపట్లనే విశ్వాసముంచాలని ఉద్ఘాటించారు.

డాక్టర్ పట్టాభి
న్యూఢిల్లీ, నవంబర్ 14—

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని జరిపే నిమిత్తం ఢిల్లీరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసువారు ఏర్పాటుచేసినసభలో నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ప్రసంగిస్తూ విద్యార్థులందరు పండిట్ నెహ్రూ అడుగుజాడలలో నడవాలనీ, అప్పుడే దేశం సౌభాగ్యవంతం కాగలదనీ అన్నారు.

ఇండియాప్రభుత్వం ఆహారశాఖ మంత్రి శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ప్రసంగిస్తూ ప్రపంచ ప్రముఖులలో ఒకరుగామాత్రమే కాక, ఆసియా నాయకుడుగాకూడా పండిట్ నెహ్రూను లోకం గుర్తించిందని అన్నారు.

శ్రీ బి. జి. ఖేర్
బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ పండిట్ నెహ్రూకు కిందిసందేశం పంపించారు:

"మీ జన్మదినోత్సవ శుభసమయాన నా తరపున, మంత్రివర్గంలోని నా సహచరుల తరపున మీకు హృదయపూర్వకమైన అభినందనలు తెల్పుతున్నాను. ఇండియా అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం మీరు చిరకాలం ఆయురారోగ్యవంతులై వర్ధిల్లగలందులకు దైవాన్ని ప్రార్థిస్తున్నాను".

విజయవాడలో
విజయవాడ, నవంబర్ 14—

"ప్రపంచ రాజకీయవేత్తలందరిలోనికి అగ్రగణ్యుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాని కావడం ఇండియా మహద్భాగ్యం. ఆయన నాయకత్వం కింద ఒక్క ఆసియాకేగాక సమస్త ప్రపంచానికి ఇండియా నాయకత్వం వహించి శాంతిస్థాపనకై అది కృషి చేయగలదనడం ముమ్మాటికి సత్యం" అంటూ నేడిక్కడ పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన బహిరంగసభలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఉపన్యసించారు.

ఉదయం నగరంలో ఊరేగింపులు జరుపబడినవి.

బహిరంగసభలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు ఉపన్యసిస్తూ పండిట్ నెహ్రూ నాయకత్వాన కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యనిర్మాణం తథ్యమనిఅన్నారు.

మరికొందరు కూడా ఉపన్యసించిన పిమ్మట విజయవాడ నగరంమధ్యన పాలరాతితో పండిట్ నెహ్రూ విగ్రహాన్ని స్థాపించాలని తీర్మానించబడింది.

మిత్రరాజ్యసమితి పట్లనే అవిశ్వాసం

దక్షిణాఫ్రికా శ్వేతజాతుల అహంకృతి
(మన విలేఖరి)

జోహాన్స్‌బర్గ్, నవంబర్ 14—

పోర్టు ఎలిజబెత్‌లో జరుగుతున్న కేప్ నేషనలిస్టు కాంగ్రెస్ సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ తన ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి విద్వేష విధానాన్ని సూచిస్తున్న సమయంలోనే పారిస్‌లో సమావేశమైన ప్రపంచ విజ్ఞానసమితి దక్షిణాఫ్రికా విధానాన్ని తీవ్రంగా ఖండించడం గమనార్హమైన విషయమే. మిత్రరాజ్యసమితిపట్ల అవిశ్వాసాన్ని ప్రకటించినంత తీవ్రంగా ఒక తీర్మానాన్ని శ్వేతజాతుల పవిత్రతను పరిరక్షించేనిమిత్తం జాతివిభక్తుల విధానాన్ని ఇంకా అమలుపరచడానికిఉద్దేశ్యమైన మరికొన్ని తీర్మానాలను పోర్టు ఎలిజబెత్ కాంగ్రెస్ సమావేశం చేసిందని తెలిస్తే బయటివారు ఆశ్చర్యపోవచ్చు. దక్షిణాఫ్రికా ఆంతరంగిక వ్యవహారాలతో మిత్రరాజ్యసమితి జోక్యం కలిగించుకొంటున్నదని అనుమానిస్తూ, జాతివిభక్తుల విధానాన్ని అమలుపరచడంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని బలపరచడానికి ఈ కాంగ్రెస్ సమావేశం తీర్మానించింది. ఆదివాసులు పట్టణాలలో ప్రవేశించకుండా నిరోధించవలసిందనీ, దక్షిణాఫ్రికాలోని భారతీయులను ఇండియాకు తరలించి వెయ్యాలనీ యూరోపియన్లు, ఇతరులు వివాహం చేసుకోకూడదని శాసనం చెయ్యాలనీ, కమ్యూనిస్టులపై కఠినచర్య తీసుకోవాలనీ కూడా ఈ సమావేశం తీర్మానించింది.

'కాలాన్నిబట్టి మారండి'

కాశ్మీర్ వర్తకులకు ప్రధాని షేక్ అబ్దుల్లా వినతి
శ్రీనగర్, నవంబర్ 14—

కాశ్మీర్ ప్రధాని షేక్‌అబ్దుల్లా కాశ్మీర్ వాణిజ్యమండలి 70 వ సమావేశంలో ఉపన్యసిస్తూ సంస్థానంలో నెలకొన్న నూతన పరిస్థితులదృష్ట్యా తమ వ్యాపార పద్ధతులలో నూతన దృక్పథాన్ని అవలంబించవలసిందని, వర్తకులందరికి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంలో షేక్ అబ్దుల్లా ఇంకా ఇలా అన్నారు:

"కాలం పూర్తిగా మారిపోయింది. కాలంతో పాటు మీరు మారవలసివున్నది. లేకపోతే మీరు నామరూపాలు లేకుండాపోతారు. ఇతరులతో పోటీ చెయ్యడానికి కాకుండా, కాశ్మీర్‌కు బయటవున్న ప్రాంతాలలో ప్రజల అభిరుచులకు సరిపోగల వస్తువులను మీరు ఉత్పత్తి చెయ్యడానికి పూనుకోవాలి."

సంస్థానంలో వాణిజ్యాన్ని, పరిశ్రమలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ షేక్ అబ్దుల్లా ఇలా అన్నారు:

"కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థ సుస్థిరంగా వుండడానికి, ఇక్కడికి యాత్రికులను ఇతోధికంగా రప్పించవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి, అందుకు అవసరమైన ఏర్పాటులను ఇదివరకే చేసింది. సహేతుకమైన టారిఫ్ పద్ధతులను అవలంబించడంలో ప్రభుత్వానికి తగు సలహాలు చెప్పడంకోసం, ప్రభుత్వం త్వరలోనే ఒక టారిఫ్ బోర్డును నియమించనున్నది. సంస్థానంలోని వివిధ ప్రాంతాలకు రోడ్లనువేసి తద్వారా పరస్పర సంబంధాలను పెంపొందించడానికి, ప్రభుత్వం పాటుపడుతున్నది. ఇప్పుడిప్పుడే రవాణా ఇబ్బందులు క్రమంగా తొలగించబడుతున్నవి. వర్తకులకు సౌకర్యంగా వుండడంకోసం సంస్థానంలోని ప్రాంతాలలోకూడా రైలుమార్గాలను నిర్మించవలసిందని ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది."

వినుకొండ, నవంబర్ 8—

వినుకొండతాలూకా, నూజెండ్ల గ్రామ కాంగ్రెస్ సంఘానికి శ్రీ తుండూరి వెంకయ్యగారిని అధ్యక్షులుగా, శ్రీ యుక్కవల్లి రామారావు గారిని కార్యదర్శిగా, శ్రీయుతులు మేడం మెట్ల జాలయ్య, జైసాని సుబ్బారావు, రామనేని రామసుబ్బయ్య, మన్నేపల్లి వీరయ్యగార్లు కార్యవర్గ సభ్యులుగానూ ఎన్నుకోబడ్డారు.

1 వ పేజీ తరువాయి

నవ రాజ్యాంగం

ఆదేశంలో అందరి జీవితావసరాలు తీర్చబడుతాయని నిరూపితంకాగలదు. ఇట్టి స్థితి హింసారహితంగా సమకూడగలదు. ధనిక వర్గాలను తొలగించడానికై హింసాపూర్వకమైన విప్లవం సంభవిస్తుందని భీతిల్ల నవసరంలేదు."

డాక్టర్ అంబేద్కర్ ఈ సవరణను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు: "రాజ్యాంగవిధానం అనేది ప్రభుత్వంలోని వివిధ అంగాలకుగల అధికారాలను క్రమబద్ధం చేయడానికి ఏర్పడిన సాధనమేగాని, అది ప్రధాన సూత్రాలకుగాని, పదవులు నిర్వహించే పార్టీలకుగాని సంబంధించినదికాదు" ప్రభుత్వం ఏవిధంగా వుండాలి? సాంఘిక ఆర్థిక, జీవనను ఏవిధంగా పొందించాలి? ఇట్టివిషయాలను పరిస్థితులకు అనుగుణంగా ప్రజలే స్వయంగా నిర్ణయించుకోవాలి. ఇట్టి అంశాలను రాజ్యాంగ విధానంలో చేర్చడానికి వీలుపడదు. ఆ విధంగా ఎవరైనా చేసినచో, ప్రజలకు వారి సాంఘిక వ్యవస్థ ఏ విధంగా వుండాలో నిర్ణయించుకోడానికి గల అధికారాన్ని తొలగించ నట్లౌతుంది.

"ప్రజలలో హెచ్చుమంది సోషలిస్టువ్యవస్థను వాంఛించవచ్చు. కుశాగ్ర బుద్ధిగల ప్రజలు ఈ సోషలిస్టు వ్యవస్థకన్న ఉత్తమమైన సాంఘిక వ్యవస్థను గురించి ఆలోచించుకోడానికి సాధ్యపడవచ్చుగదా? ఈ రాజ్యాంగవిధానం ముసాయిదాలో గల కొన్ని ప్రధాన సూత్రాలు కొన్నిసోషలిస్టు సిద్ధాంతాలను ననుసరించే వున్నవి."

శ్రీ హెచ్. వి. కామత్ ప్రసంగిస్తూ దేశంలో విభజనవైపు అనేక శక్తులు మొగ్గుతున్నందున "యూనియన్" అనే పదానికే ప్రాధాన్యం ఇవ్వాలిగాని, అది ఫెడరల్ యూనియన్‌గా వుండాలా, లేక మరోవిధంగా వుండాలా అనే విషయానికి ప్రాధాన్య మివ్వనవసరం లేదన్నారు.

అంతట ఈ సవరణను సభవారు త్రోసివేశారు.

ఉపాధ్యాయులకు అదనపు సౌకర్యాలు

భీమవరం సమావేశంలో విద్యాశాఖ మంత్రి వివరణ
భీమవరం, నవంబర్ 14—

ఆంధ్రరాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశంలో మద్రాసు ప్రభుత్వం విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశలింగం చెట్టియార్‌గారు ఉపన్యసిస్తూ ఉపాధ్యాయవృత్తి ఉత్కృష్టతను గురించి ఉద్ఘాటించారు.

ఉపాధ్యాయుల సంస్థలు తమ సభ్యుల స్వార్థమైన కోర్కెలను తీర్చుకొనడానికేగాకుండా తమ వృత్తికి సంబంధించినంతవరకు నూతన విధానాలను అవలంబించి, వైజ్ఞానిక ప్రకారానికి కావలసిన పరిశోధనలు విశ్వం జరపవలసిన ఆవశ్యకతను వివరించారు. కాని ఈ భాగానికి సంబంధించినంతవరకు ఉపాధ్యాయ సంఘాలు తమ బాధ్యతను నిర్వహించడంలేదని అంటూ పరీక్షా విధానాలలో ఈ మధ్యను అవలంబించబడుతున్న దురభ్యాసాలను గురించి ప్రస్తావిస్తూ, వాటిని అరికట్టడానికి ఏ విధమైన విధానాలు అవలంబించాలో ఉపాధ్యాయులు, వారి సంఘాలు తీవ్రంగా ఆలోచించి నిర్ణయించుకోవలసి వుంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంలోనే ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"విద్యావిధాన సంస్కరణకు తయారుచేయబడిన ఏ ప్రణాళిక అయినప్పటికీ, ఆ విద్యావిధానాన్ని అమలుపరుస్తున్న విద్యాబోధకుల, అధికారులమీద దాని దిగ్విజయం ఆధారపడివుంటుంది. ఏ విద్యా ప్రణాళికను అయినప్పటికీ అమలుపరచవలసిన బాధ్యత ముఖ్యంగా ఉపాధ్యాయులమీద, ఇన్‌స్పెక్టర్లమీద ఆధారపడి వుంటుంది. కనకనే ఉపాధ్యాయులకు కావలసిన సౌకర్యాలు ముందుగా చేయవలసిన అవశ్యకత వుంది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు చేసింది."

"ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు సెకండరీ గ్రేడ్ అర్హత పొందడానికి, ప్రయివేటుగా పరీక్షలకు హాజరై కాలేజీ గ్రేడ్ పొందడానికివీలుగా అవకాశాలు కలిగించ బడినవి."

"ఎలిమెంటరీ ఉపాధ్యాయులకు కరువు భత్యాలు చెల్లించవలసిన బాకీ ప్రభుత్వం తీసుకున్నది. ఈమధ్యను ప్రభుత్వోద్యోగులకు పెంచబడిన మేరకు కరువుభత్యాలు ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు కూడా పెంచబడినవి; నాన్-గవర్నమెంటు సర్వీసులలోవున్నవారి సౌకర్యార్థం గవర్నమెంటు సర్వీసులలోని జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు పదవులలో నూటికి 40 సీట్లు, ఎయిడెడ్ స్కూల్సు, స్థానిక సంస్థల మేనేజిమెంటు కిందవున్న పాఠశాలలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకోసం ప్రత్యేకించబడినవి".

"సెకండరీ స్కూలు ఉపాధ్యాయులకు సంబంధించినంతవరకు స్థానిక సంస్థలు చెల్లిస్తున్న మేరకు ఎయిడెడ్ మేనేజిమెంట్లు వేతనాలు చెల్లించితీరాలని ప్రభుత్వం నిర్ణయించి, దానికి తగిన ఆర్థిక సహాయం ప్రభుత్వం చేయడానికి నిర్ణయించింది."

ఎయిడెడ్ మేనేజిమెంట్లతో ఉపాధ్యాయులు కోరినట్టు, అగ్రిమెంట్ల ఫారంలో మార్పులు జరిగినవని అన్నారు.

హైస్కూలు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారులుగా నియమింపబడటానికి అవకాశం కలుగజేయబడిందని చెప్పారు.

గవర్నమెంటు పాఠశాలలలోని ఉపాధ్యాయులకు ఇస్తున్న కరువుభత్యాల రేట్లు మేనేజిమెంటు కిందవున్న సెకండరీ స్కూలు ఉపాధ్యాయులకు కూడా వర్తింపబడతవని అన్నారు.

పుదుచ్చేరి, నవంబర్ 14—

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం పుదుచ్చేరిలో వైభవంగా జరుపబడింది. పట్టణ కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో పెక్కుమంది వక్తలు ప్రసంగిస్తూ, ఫ్రెంచి ఇండియా ప్రాంతాలువీలైనంతత్వరలో ఇండియన్ యూనియన్‌లో చేరవలసివుందనిపండిట్ నెహ్రూ చేసిన ప్రకటనను ఆయన జన్మదిన సందేశంగా భావించవచ్చునని పేర్కొన్నారు.

పాలస్తీనా: శాంతి స్థాపనకు మధ్యవర్తి డాక్టర్ బంకి కొత్త పథకం

నెగెవ్ ముఖ్యపట్టణాన్ని అరబ్‌లకివ్వాలని సూచన

మధ్యవర్తి సూచనపై యూదువర్గాల తీవ్ర విమర్శ

పారిస్, నవంబర్ 14—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ ప్రాంతానికి కేంద్రమైన బీర్‌షెబాను నిస్సైన్యం చేసి, దాన్ని అరబ్ పట్టణంగా పరిగణించాలనీ, ఒక ఈజిప్షియన్ ఉద్యోగి దాన్ని పాలించాలనీ పాలస్తీనా మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకీ తన కొత్త యుద్ధవిరమణ పథకంలో సూచించినట్లు తెలుస్తున్నది.

ఇటీవల ఇజ్రాయల్, ఈజిప్షియన్ సేనల యుద్ధరంగమైన నెగెవ్‌నుంచి ఉభయపక్షాల సేనలు క్రమబద్ధంగా ఉపసంహరించుకొనడానికీ, ఉపసంహరించుకున్న సేనలకు వెనుక సరిహద్దుల నిర్ణయంద్వారా చాలభాగాన్ని తటస్థ ప్రాంతం చెయ్యడానికీ ఈ పథకం నిర్దేశించబడింది.

ఈ ప్రాంతంలో ఏ పక్షం సైనికులుగాని గస్తీ చర్యలు జరపరాదనీ, యుద్ధవిరమణ సంధి పర్యవేక్షకుల అనుమతి లేకుండా సేనలను కదలించరాదనీ ఈ పథకం నిషేధిస్తున్నది.

మిలిటరీకి సంబంధించిన సరఫరాలను యూదు, అరబ్ ప్రజలకు అందజేయడం సందర్భంలో ఎట్టి నిర్బంధాలను విధించబోమనికూడా డాక్టర్ బంకి పథకం సూచిస్తున్నది.

యూదీయుల విమర్శ

టెలివీవ్, నవంబర్ 14—

ఇజ్రాయల్‌కు చెందిన భూభాగంలోని ఒక పట్టణానికి మిత్రరాజ్యసమితి ఆదేశాలకు విరుద్ధంగా బలప్రయోగంచేత వశపరచుకొన్న ఈజిప్టు ఉద్యోగిని పాలకునిగా నియమించాలని మధ్యవర్తి డాక్టర్ బంకి చేసిన ప్రతిపాదన విస్మయవిభ్రాంతులను కలిగిస్తున్నదని ఇజ్రాయల్ విదేశాంగశాఖాలయ ప్రతినిధి అన్నాడు.

డాక్టర్ బంకి ప్రతిపాదన, అవాస్తవికంగాను, అక్రమంగాను వున్నదని చెప్పి ఇతడు ఇలా అన్నాడు:

"ఒక్క బీర్‌షెబాను అరబ్ పరిపాలనక్రింద వుంచి, మిగిలిన నెగెవ్ ప్రాంతాన్ని తటస్థ ప్రాంతంగా చేసి, తమ పరిశీలనకు అజమాయిషీలో పెట్టడమే డాక్టర్ బంకి సూచనల అంతర్యమై వుండాలి."

డాక్టర్ బంకి ఒకలేఖ రూపంలో, తన ప్రతినిధి డాక్టర్ పాల్ మోన్‌ద్వారా అందజేసిన ఉత్తరువును ఇజ్రాయల్ మంత్రివర్గం పరిశీలిస్తున్నది.

యుద్ధవిరమణ సంధి సరిహద్దులను ఆదేశించే డాక్టర్ బంకి ప్రతిపాదనలను ఇజ్రాయల్ ప్రభుత్వం తిరస్కరించడం తథ్యమని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు.

గత నవంబర్ 29 వ తేదీనాటి మిత్రరాజ్యసమితి అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని బట్టి నెగెవ్ తమదేనని స్థిరపడ్డదనీ, ఈ ఏడాది మే నెల 15 వ తేదీకి పిమ్మట ఈజిప్షియనులు దురాక్రమణ జరిపి వశపరచుకొన్నారని ఇజ్రాయల్ వాదం.

ఈ ప్రతిపాదనలను ఇజ్రాయల్ ఏ రూపంతో తిరస్కరిస్తుందో ఇంకా తెలియలేదు.

ఉభయపక్షాల సేనలు నెగెవ్ రంగంలోని పాలుజాదగ్గర తుపాకులతోను, శతఘ్నులతోను కాల్పులు జరుపుకొన్నారని ఒక ఇజ్రాయల్ మిలిటరీ ప్రతినిధి అన్నాడు.

తమ ప్రధాన కార్యాలయంతో సంబంధం లేకుండా వేరైపోయిన ఈజిప్షియన్ సైనికుల మందుల సరఫరాల ఆవశ్యకతను గురించి తను గొనడానికి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధు లిద్దరినిమాత్రం ఫాలుజాకు యూదు సైనికులు రానిచ్చారట.

బెర్లిన్ వివాద పరిష్కారానికి ఇవాట్ వినతి

బ్రిటిష్ మంత్రుల యోచన

లండన్, నవంబర్ 14—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్, సమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీ బెర్లిన్ సమస్యా పరిష్కారానికై అగ్రరాజ్య చతుష్టయం యత్నించాలంటూ చేసిన విజ్ఞాపనను గురించి యోచించడంకోసం ప్రధాని మిస్టర్ అట్లీ అధ్యక్షతను బ్రిటిష్ మంత్రివర్గం నేడు సమావేశమౌతున్నది.

ఈ విజ్ఞాపనను గురించే చర్చించడం కోసం పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు మంగళవారం నాడు సమావేశం కావాలని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులకు ప్రతిపాదించనున్నదని కూడా నేడు తెలియవచ్చినది.

బొంబాయి, నవంబర్ 14—

తిరిగి తెలియజేసేవరకు చెఫూ, చెంగ్‌సిన్‌హో, కైఫెంగ్, లోయాంగ్, ముకెన్, షిన్‌కియావాంగ్ టిసికాన్‌లకు. చైనా ఈశాన్యభాగం రాష్ట్రాలకు ఉత్తరాలు అంగీకరించబడవు అని చైనా ప్రభుత్వం తెలియజేసింది.

"ఒక్కసారిగా! మమ్ము వధించరావా"

మ్యూనిక్, నవంబర్ 14—

నాజీల హింసలకు పీడపడ్డ డాచావ్ శిబిరంలో పనిచేస్తున్న నిరాశ్రయులు 1,300 మంది నేడు బవేరియన్ ప్రభుత్వానికి ఒక విజ్ఞాపనచేస్తూ, యుద్ధకాలపు విషవాయు శాలలలో "మమ్ము ఒక్కసారిగా చంపివేసి, మా యాతనలను తుదముట్టించండి" అని కోరారు.

జపాన్ దుర్నీతిమార్గానికి ఆస్ట్రేలియా జాత్యహంకారమే ముఖ్యకారణం: ఇండియన్ జడ్జి శ్రీ పాల్ వివరణ

టోకియో, నవంబర్ 14—

25 మంది జాపనీస్ యుద్ధనాయకులపై వారు నేరాలను గావించారని రూఢిపరచి గతవారం తీర్పుచెప్పిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానపు జడ్జీలలో ఒకరైన ఇండియన్ జడ్జి మిస్టర్ జస్టిస్ పాల్ జపాన్‌వారికి అసలు యుద్ధంలో దిగాలనే ఆలోచన పుట్టి, అదృష్టావశాత్తు వారు సర్వం సమాయత్తం గావించుకోడానికి ఆస్ట్రేలియా విశేషంగా దోహదం చేసిందని ఇందుకు ముఖ్యంగా 1915 నుంచి 1923 వరకు ఆస్ట్రేలియా ప్రధానిగానున్న మిస్టర్ విలియం మోరిస్ హ్యూస్ బాధ్యుడనీ స్పష్టపరిచాడు.

మిస్టర్ జస్టిస్ పాల్ ఈ సందర్భంలో తక్కిన జడ్జీల తీర్పులో ఏకీభవించక టోజో ప్రభృతులు 25 మందిని కూడా నిర్దోషులుగా పరిగణిస్తూ ఇలా పేర్కొన్నారు:

"జపాన్‌వారు వెనుక నానాజాతి సమితిలో సంకుచితమైన జాతివిచక్షణ సమస్యలను విశాల దృక్పథంతో ఒక్కసారిగా పరిష్కరింప జెయ్యడానికి ప్రయత్నించగా బ్రిటిష్‌సామ్రాజ్య ప్రతినిధివర్గం ఈకృషికి అవరోధం కల్పించింది. అయితే ఇది జరగకుండా అప్పుడు అవరోధం కలిగించినది బ్రిటన్ కాకపోయి నప్పటికీ ఆస్ట్రేలియన్ ప్రతినిధి మిస్టర్ హ్యూస్ దీనిని తీవ్రంగా ప్రతిఘటించాడు. ఇతనిలో శ్వేతజాతి ఉత్కృష్టమైనదనే దురహంకారం కరడు గట్టినది.

"ఇట్టి ప్రతిఘటనవల్ల కలుగగల విషఫలితాలను గురించి జాపనీస్ ప్రతినిధివర్గం అప్పుడు హెచ్చరించిందికూడా. అయినా, నానాజాతి సమితిగాని, మరే ఇతర అంతర్జాతీయ సంస్థగాని ఈ స్వజాతి దురహంకారాన్ని విడనాడలేకపోయింది.

"దీనికి తోడు పసిఫిక్ మహాసముద్రతీర ప్రాంతాలలోని శ్వేతజాతులవారు ఈ దురహంకారంతోనే ఆర్థికకారణాల దృష్ట్యానేమి, రంగుజాతులకు చెందిన వారనే కారణంగానేమి ఆసియా వాసులపట్ల చిన్నచూపు చూడడానికి పూనుకొన్నారు.

"ఆదిలో రంగుజాతులవారిని వెలివేసే నిమిత్తం పసిఫిక్ తీర ప్రాంతాలలో శ్వేతజాతులు ప్రారంభించిన ఉద్యమం స్థానికంగానే వుండేది. కాని కాలక్రమేణ దీనికి ప్రపంచంలోని శ్వేతజాతులన్నీ జాతీయ స్వరూపాన్నిచ్చి, ఈ ఆంక్షను అమలుజరిపే నిమిత్తం శాసనాలనుకూడా చేశాయి. మొదట ఆర్థిక కారణాలతో ఆరంభమైన ఈ జాతివిచక్షణావాదం క్రమంగా సంస్కృతి విభేదాలకు, జాతి విభేదాలకు ప్రాధాన్యమివ్వడంద్వారా ప్రబలతర రూపం ధరించింది.

"కనుక, ఇట్టి వికృత పరిణామాలు కలగడానికి నేను వివరించిన కారణాలనుబట్టి చూస్తూ ఈ జాపనీస్ నాయకులను నేను దోషులుగా పరిగణించజాలను. వీరు తమ దేశంలోని యువకుల లేత మనస్సులలో తమజాతి ఉత్కృష్టతను గురించి పక్కాగా నాటుకొనేలాగ బోధించడం ద్వారా తమ జాతిని సముద్ధరించుకోవడానికి యత్నించివుంటారని నేను అభిప్రాయపడుతున్నాను."

కాశ్మీర్ పురోభివృద్ధికి అబ్దుల్లా ప్రభుత్వం కృషి

ఢిల్లీ విలేఖరులగోష్ఠిలో కాశ్మీర మంత్రి సాదిక్ వివరణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 13—

కాశ్మీర్ ప్రభుత్వం డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మిస్టర్ గులాం మహమ్మద్ సాదిక్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, పాకిస్థాను నుంచి వచ్చిన దుండగీండ్రు సంస్థానంలో అక్కడక్కడ వుంటున్నా, గత ఏడాదిలో కాశ్మీరు ఎదుర్కొనవలసి వచ్చిన గడ్డుసమస్యలలో చాలభాగం పరిష్కరింపబడినవని, గత సంవత్సరం ప్రజలను ఆవహించిన భయం, ఆందోళన చాలవరకు సమసిపోయిందని, క్రమక్రమంగా మామూలు పరిస్థితి ఏర్పడుతున్నదని వివరించాడు.

ఇప్పుడే మనం గట్టిదెబ్బ తీసినట్టయితే, శత్రువును పూర్తిగా తరిమివెయ్యడంలో మనం కృతకృత్యులము కాగలమనికూడా ఆయన అన్నాడు.

ఆయన ఇంకా ఇలాఅన్నాడు:

"ప్రస్తుత ప్రభుత్వం భూమి సంస్కరణలు అమలు జరపడంవల్ల ఈ ప్రభుత్వం ప్రతిష్ఠ చాలవరకు పెరిగింది. ఇందువల్ల ఎన్నికలలో పాల్గొనడానికి వారికితగు విశ్వాసం కలుగుతున్నది. దేశంలోవుండే ప్రతిరైతు, తనకు ఇదివరకులేని ఏదో నూతన సౌకర్యాన్ని ప్రస్తుత ప్రభుత్వం కల్పించినట్టు తలపోస్తున్నారు. ఇప్పుడు కాశ్మీరు జాతీయ మహాసభను బలపరచకపోతే, తమకు కొత్తగా సంక్రమించిన దంతా పోగొట్టుకోవలసి వస్తుందనే వారు భావిస్తున్నారు."

ప్రభుత్వం అమలు జరిపిన భూమి సంస్కరణలను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నాడు:

"భూమిదున్నే వారందరికి ప్రభుత్వం శాశ్వత హక్కు నొసంగింది. తాత్కాలికంగా ఇచ్చివేసింది. ఇదివరలో మాదిరిగా ఇప్పుడు భూస్వాముల దయ్యాలు తప్పవు. తమ ఇష్టం వచ్చినప్పుడు రైతులను పొలమునుంచి వెళ్ళగొట్టడానికి వీలులేదు. తాను స్వయంగా భూమి దున్నుకుంటే తప్ప, మరే సందర్భంలోను రైతులను వెళ్ళగొట్టడానికి వీలులేదు. ఇందుకోసమై ఒక నిర్ణీతమైన పద్ధతిని అనుసరించవలెనని నిర్ణయించబడింది. కొన్ని విధాలైన జాగీర్దారీ పద్ధతులు పూర్తిగా రద్దుచేయబడినవి. కొన్నిసంవత్సరాలుగా, రైతులదగ్గరనుంచి శిస్తులన్నింటిని ప్రభుత్వానికి బదులు జాగీర్దారులే వసూలుచేసుకుంటున్నట్టు వ్యక్తి చెప్పారు. ఏదైనా ఒక్క సెంటు అయినా లేని భూమిలో ప్రభుత్వం పంచిపెట్టింది."

పారిశ్రామికాభివృద్ధి

"గత సంవత్సరం ఏమీ పనిచెయ్యకుండా నిలిచిపోయిన యంత్రాగారాలు, పరిశ్రమలు ఇప్పుడు తిరిగి పని ప్రారంభించినవి. వాణిజ్యం కూడా వృద్ధి అయింది కాని, ఇదివరకటికన్న నూటికి 30 వంతులు కాలేదు.

సంస్థానంలో రవాణా ఏర్పాటు అన్నింటినీ ప్రభుత్వమే చేసింది. ఇటీవల నేను అమృతసర్‌కి వెళ్ళినప్పుడు కాశ్మీర్ ముస్లిములు నిర్భయంగా తమ పనులు తాము చేసుకుపోతూ వుండడాన్ని నేను గమనించాను.

కాశ్మీర్‌లో విద్యుచ్ఛక్తిని అధికంగా ఉత్పత్తి చేయవలసి వున్నది. ఇందుకోసం, అవసరమైన హైడ్రో ఎలెక్ట్రిక్ యంత్రాలకోసం, ఫ్రాన్సు, చెకోస్లోవాకియా దేశాలతో రాయబారాలు జరుపుతున్నారు.

వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యడానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నవి. ట్రాక్టర్ల కోసం మేము ఇండియా ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నాము. కొందరు నిపుణులు వచ్చి, కాశ్మీర్‌లో పండించే మాగాణి భూములకు ట్రాక్టర్లు వస్తాయో రావో పరిశీలించవలసిందని ఇండియా ప్రభుత్వం సూచించింది. అమ్మకాలు సంబంధించినంతవరకు, మామూలు ట్రాక్టర్లే ఉపయోగపడవచ్చును. ఇక్కడ ఈపని అత్యవసరంగా జరగవలసి వున్నది. జమ్మూలోవున్న పశుసంపద అత్యధికభాగాన్ని దుండగీండ్రు చెయ్యడమో, అపహరించడమో జరిగింది.

సంస్థానంలో సిల్కు పరిశ్రమను అభివృద్ధి చెయ్యడానికి వీలుగా కాశ్మీర్ ప్రభుత్వం పురుగుల గుడ్లకోసం చీనా, ఫ్రెంచి ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది. మల్బరీ చెట్లను విరివిగా నాటడంకోసం ఒకపంచవర్ష ప్రణాళిక ఫ్రాన్సునుంచి, ఇటలీనుంచి పట్టుపురుగుల గుడ్లు అప్పుడే కొన్ని సరఫరా అయినవి. దీనివల్ల ఏడువేల బొమ్మలపట్టు లభ్యంకాగలదని అంచనా వేయబడింది. దేశంనుంచి ముడిపట్టు ఎగుమతి నిషేధించబడింది. ఈ పట్టునంతా కుటీర పరిశ్రమలు పెంపొందించడంకోసం వారికి సరఫరాచేశాము.

పాకిస్థాన్‌తో ఏమీ సంబంధంలేదు

ఈ సారివరకు నేసిన వస్త్రాలను అంతటి మొత్తంగా ప్రభుత్వం కేంద్రసంస్థ ఖరీదు సంస్థానం నుంచి ఇతరప్రాంతాలకు ఎగుమతిచేస్తున్నది ప్రభుత్వమే నడుపుతున్న కర్మాగారాలన్నింటిలో, కార్మికులకు జీతాలను హెచ్చు చేశారు. కార్మిక సంఘాలను ప్రభుత్వం గుర్తించింది.

(మిగతా 4 వ కాలంలో)

సోవియెట్ చర్య: యునైటెడ్‌స్టేట్సుకు ఆమితాశ్చర్యం

యుద్ధతంత్రరీత్యా ముఖ్యమైన వస్తుసముదాయాన్ని రష్యా ఎందుకు ఎగుమతి కానిస్తున్నదో తెలియదట

వాషింగ్టన్, నవంబరు 14—

ఒకవంక రాజకీయపరమైన్యాలను పురస్కరించుకొని శక్తితో వివాదం కొనసాగిస్తూనే మరొకవంక ఇటీవల కొన్నిమాసాలుగా రష్యా తన ఎగుమతులను—ముఖ్యంగా యుద్ధతంత్రరీత్యా అవసరమైన వస్తుసముదాయాన్ని హెచ్చించడ ంయునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వోద్యోగులకు విస్మయవిభ్రమాలను కలిగిస్తున్నదట.

అమెరికన్ వాణిజ్యశాఖవారు ఇటీవల ఈ సందర్భంలో వివరాలు ప్రకటిస్తూ గత అర్థసంవత్సరంలో అమెరికానుంచి రష్యాకు ఎగుమతులు నూరింట 81 వంతులు పడిపోగా, రష్యానుంచి అమెరికాకు ఎగుమతులు మూడింట ఒకవంతు హెచ్చినవన్నారు.

అమెరికాలో దుర్లభంగా వున్న క్రోమ్, మాంగనీస్‌వంటి అతిముఖ్యమైన వస్తువులు తమకడ ఎక్కువగా వున్నందున, వాటిని అమెరికాకు సప్లయిచేసి, ఎక్కువగా డాలర్లు పేకరించుకొనడమే రష్యా ఉద్దేశమై వుండాలని అమెరికన్ విదేశాంగశాఖ ఉద్యోగులు అన్నారు.

విదేశాంగశాఖకు చెందిన విదేశవాణిజ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్ ఎడ్విన్ మార్టిన్ ఈ మధ్యనే ఈ విషయాన్ని వివరిస్తూ ఇలాఅన్నాడు:

"మాంగనీస్, క్రోమ్‌ల ఉత్పత్తి రష్యాలో అధికంగా జరుగుతున్నట్టులోస్తుంది. ఎగుమతులకు ఈ రెండింటిలోను కూడా వారికి మిగులు వుండవచ్చు. మనకు అవి కావాలి; మన డాలర్లు రష్యాకు కావాలి. అయితే ఈ డాలర్లతో రష్యా ఏమి చేస్తున్నదో, ఏమి చెయ్యనున్నదో తెలియడం లేదు."

రష్యాకు అమెరికా ఎగుమతులు తగ్గించినప్పటికీ, దానికి ప్రతిక్రియగా రష్యా తన విధానాన్ని మార్చుకొనే సూచన కూడా ఇంతవరకు జరగలేదు.

రష్యాకు ఇప్పటికే కావలసినంత బంగారం డాలర్లు నిలువలోవున్నందున, తన ఎగుమతులను రష్యా హెచ్చించవలసిన పనేమిటూ అని అమెరికన్ ప్రభుత్వోద్యోగులు ఆందోళనపడుతున్నారు.

"మాంగనీస్, క్రోమ్‌వంటివాటి విషయంలో అమెరికా తనపై ఆధారపడేటట్లు చేసుకోవాలనే రష్యా తలపోస్తూ వుండవచ్చు. అయితే, వీటి సరఫరాకు అమెరికా అనేకమార్గాలను సిద్ధంచేసి వుంచుకొన్నది" అని ఒక ఉద్యోగి అన్నాడు.

రాజకీయరంగాలలో ఏర్పడుతున్న వైషమ్యాల ఉద్ధతిని తగ్గించడంకోసమే రష్యా అమెరికాతో వాణిజ్యం విషయమై సుహృద్భావ పూర్వక సంబంధబాంధవ్యాలను పెంపొందించుకొనగోరుతూ వుండవచ్చు" నని మరొక ఉద్యోగి అన్నాడు.

గ్రీక్ గెరిల్లాలకు ఘోర పరాజయం

పశ్చిమ మాసిడోనియాలో

ఏథెన్స్, నవంబర్ 14—

పశ్చిమ మాసిడోనియాలోని వెర్నన్ కొండల ప్రాంతంలో గ్రీక్ ప్రభుత్వ సేనలు నాలుగు రోజులపాటు యుద్ధంచేసి, కమ్యూనిస్టు గెరిల్లాలకు ఘోర పరాజయం సంఘటించినవని ఏథెన్స్ న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

గెరిల్లాలు యుద్ధరంగంలో 76 మంది నిహతులైనవారిని వదిలివేసి వెళ్ళిపోయారనీ, ప్రభుత్వ సైనికులు కొన్ని ముఖ్యమైన మిట్టలను వశపరచుకొన్నారనీ కూడా ఈ ప్రకటన తెలుపుతున్నది.

గ్రీస్‌లో కొత్తప్రభుత్వం

ఇంకా ఏర్పడలేదట

ఏథెన్స్, నవంబర్ 14—

రాజీనామాఇచ్చిన సోఫోలీస్ ప్రభుత్వంలోని విదేశాంగమంత్రి ముష్యూర్ కాన్‌స్టాంటాంబెన్ సాల్దిరాస్ కొత్త మంత్రివర్గం ఏర్పాటు విషయమై వేర్వేరుపార్టీల నాయకులతో ఇంతవరకు సాగించినసంప్రతిపులు ఫలించక పోవడంతో నేటిరాత్రికూడా గ్రీస్ అరాచకంగానే వుండిపోయింది.

పార్టీనాయకులతో వెంటనే సంభాషణలు ప్రారంభించి, కొత్తమంత్రివర్గ నిర్మాణానికి యత్నించవలసినదిగా పాల్‌రాజు నిన్ననే సాల్దిరాస్‌ను ఆదేశించాడు.

సాల్దిరాస్ శుక్రవారంనాడు రాజీనామా యిచ్చిన లిబరల్ పక్షనాయకుడు ముష్యూర్ సోఫోలీస్‌తో ఇంకా సమాలోచనలు జరుపుతాడని అనుకొంటున్నారు.

ఒకవేళ సాల్దిరాస్ ప్రయత్నాలు ఫలించని పక్షంలో, పార్టీబలాలను పురస్కరించుకొని మంత్రులను నియమించాలనే నిర్బంధాలు ఏమీలేని పక్షంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు తాను యత్నిస్తానని సోఫోలీస్ చెప్పగలడని అనేకులు భావిస్తున్నారు.

సూడాన్‌లో ఎన్నికలు

అసమ్మత ప్రదర్శకులు 65 మంది అరెస్టు

ఖార్టూమ్, నవంబర్ 14—

సూడాన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నికలవల్ల ఎన్నికల వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన సందర్భంలో పోలీసులు 65 మందిని అరెస్టు చేశారనీ, వీరిలో ఇద్దరు రాజకీయనాయకులనీ తెలుస్తున్నది.

అరెస్టయినవారిలో నైల్‌వాలీ యూనిటీపార్టీ అధ్యక్షుడు దర్దిర అహమ్మద్ ఇస్మాయిల్, యూనియనిస్టుపార్టీనాయకుడు అహమ్మద్ తెఫిక్ వున్నారు.

ఇండిపెండెంట్ పార్టీ ఎన్నికలను సమర్థించింది. ఇటీవల వేర్వేరు పక్షాల సంఘర్షణలకు పిమ్మట ప్రభుత్వం ప్రదర్శనలను నిషేధించింది.

దక్షిణ కొరియా: చతుర్థభాగంలో సైనికశాసనం

ప్రభుత్వంపై తిరిగి విశేషంగా కుట్రలు

కొనసాగుతున్నట్టు జాతీయరక్షణశాఖ ప్రతినిధి ప్రకటన

సియోల్, నవంబర్ 13—

దక్షిణ కొరియా ప్రభుత్వంపై కొత్తగా "కుట్రలు" జరుగుతున్నవని తెలిసినందువల్ల, వాటిని యెదుర్కొనే నిమిత్తం దేశంలోని నాల్గవవంతు ప్రాంతంలో సైనికశాసనం అమలు జరపబడిందని దక్షిణ కొరియా జాతీయ రక్షణశాఖ ప్రతినిధి నేడు ప్రకటించాడు.

జాతీయ సైనిక దళాలకు పట్టుబడిన కొన్ని పత్రాల మూలంగా ప్రభుత్వ ప్రతికూల చర్యలు జరుగుతున్నట్టు తెలిసినందువల్ల. ముందు జాగ్రత్తల నిమిత్తం ఉత్తర, దక్షిణ చొల్లా రాష్ట్రాలలో ఈ సైనిక శాసనం అమలుపరచబడిందని ఆయన పేర్కొన్నారు.

కిందటి నెల యోసు, సుంచోన్‌లలో జరిగిన సైనిక విప్లవం గురించి చెయ్యబడిన ప్రాథమిక విచారణ పర్యవసానంగా సైన్యంలోగల ప్రభుత్వ ప్రతికూలురందరినీ తొలగించడానికి ఉత్తరువు లివ్వబడ్డవనికూడా ఆయన ప్రకటించాడు.

చేఫ్యాంగ్ డాక్ (చీఫ్ ఆఫ్ స్టాఫ్)మాట్లాడుతూ, డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ కర్నల్ రీయంగ్‌సప్‌తో సహా 2100 మందికిపైగా శిక్ష విధించబడవచ్చునని పేర్కొన్నాడు.

రిజర్వు సైనికదళాల నూతన కార్యక్రమం ప్రకారం జాతీయసైన్యం ఇప్పుడున్నదానికి రెట్టింపు చెయ్యబడుతుందట. ప్రస్తుతం జాతీయ సైన్యంలో 50,000 మంది సైనికులున్నారు.

"సమైక్యంతోపాటు స్వాతంత్ర్యం"

ఇండియా విధానంపై శ్రీ కె. పి. ఎస్. మీనన్ వివరణ

తిరువేంద్రం, నవంబర్ 13—

ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కె. పి. ఎస్. మీనన్ (మిత్రరాజ్యసమితి లోగడ నియమించిన కొరియా విచారణ సంఘానికి ఈయన అధ్యక్షుడుగా పనిచేశారు) తిరువేంద్రం రేడియోలో ప్రసంగిస్తూ, కొరియాకు స్వాతంత్ర్యంతోపాటు సమైక్యం కూడా సిద్ధించాలనడమే ఇండియా విధానమని వుద్ఘాటించారు.

సోవియెట్ రష్యాచే నెలకొల్పబడిన కమ్యూనిష్టు పరిపాలన కిందగల ఉత్తర కొరియా అమెరికనల అధ్వర్యానగల దక్షిణ కొరియా—ఈ రెండు ప్రాంతాలు ఒకదాని నొకటి క్రోధారుణ నేత్రాలతో వురిమి చూచుకొంటున్నవని శ్రీ మీనన్ చెప్పారు. తాను కొరియా విచారణ సంఘానికి అధ్యక్షుడుగా పనిచేసినప్పుడు, సోవియెట్ కమాండరును లాంఛనానికి చూడడానికి కూడా తనను అనుమతించలేదని ఆయన అన్నాడు.

అయితే దక్షిణ కొరియా ప్రభుత్వాన్నిమాత్రం ఇండియా గుర్తించవాలనీ, అలా గుర్తించిన పక్షంలో కొరియా విభజనకు ఇండియా అంగీకరించినట్లే కాగలదనీ, కాని కొరియా విభజన ఇండియాకు సమ్మతంకాదనీ కూడా శ్రీ మీనన్ అన్నారు.

కొరియా ప్రజలకు జోహారులు అర్పిస్తూ గాంధీజీ, రవీంద్రనాథ్ టాగూర్‌ల వంటి భారత ప్రముఖులపట్ల వారికి విశేష గౌరవాభిమానాలున్నవని ఆయన పేర్కొన్నారు.

సమైక్యంతో కూడిన స్వాతంత్ర్యమే కొరియా ప్రజలకు శాంతి, సౌభాగ్యాలను చేకూర్చగలదని ఆయన వుద్ఘాటించారు.

ఇరాక్‌లో పెట్రోల్ కంపెనీలు

ఒడంబడిక క్లాజుల పునఃపరిశీలనకు ప్రభుత్వం సూచన

బాగ్దాద్, నవంబర్ 14—

ఇరాక్‌లో పెట్రోల్ గనులు త్రవ్వించి వ్యాపారంచేస్తున్న మూడు కంపెనీలకు సౌకర్యాలను కలిగిస్తూ వ్రాసియిచ్చిన ఒడంబడిక షరతులను ఇరాక్ ప్రభుత్వం పునఃపరిశీలన చెయ్య గోరుతున్నదని ఆర్థిక మంత్రివర్గశాఖ ఆక్టింగ్ డైరెక్టర్ జనరల్ సయ్యద్‌మహమ్మద్‌అలీ నక్వీబ్ నేడు ఒక ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

1925 లో ఇరాకీ పెట్రోలియం కంపెనీకి, 1926 లో మోసుల్ పెట్రోలియం కంపెనీకి 1938 లో బస్రా పెట్రోలియం కంపెనీకి పెట్రోల్ గనులు త్రవ్వుకొని, వ్యాపారం చెయ్యడానికి ఇరాక్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

మొదటి రెండు కంపెనీలకు వ్రాసియిచ్చిన ఒడంబడిక పత్రంలోని 34 వ క్లాజును, మూడవ కంపెనీ బస్రా పెట్రోలియం కంపెనీకి వ్రాసియిచ్చిన పత్రంలోని 36 వ క్లాజును ఈ క్రింది ప్రాతిపదికపై మార్చాలని కంపెనీ షేర్లలో ఇరాకీలకు భాగంవుండాలని ప్రభుత్వం సూచించింది."

ఈ సూత్రాలలో ఇలా వుంది:

"కంపెనీ షేర్లు ప్రజలకు విక్రయించేటప్పుడు ఆ షేర్ల అమ్మకం ఇరాక్‌లోను, ఇతర ప్రాంతాలలోను కూడా ఒక్కసారే ముగుస్తుంది. ఇరాకీలకు కనీసం నూరింట 20 వంతులు అధికంగా షేర్లు కేటాయించాలి.

రెండవది: ప్రతి కంపెనీ అప్పటి మార్కెట్ ధరలప్రకారం ప్రభుత్వానికి బంగారు రూపంలోనే రాయల్టీలు చెల్లించాలి.

"మూడవది: ఇరాక్ పెట్రోలియం కంపెనీ తన ఉత్పత్తులను ద్విగుణీకృతం చెయ్యగలదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిగిలిన రెండు కంపెనీలుకూడా తమ ఉత్పత్తులను హెచ్చించాలని ప్రభుత్వం కోరుతున్నది.

నాలుగవది: బ్రిటన్, అమెరికాలలో శిక్షణ పొందిన ఇరాకీ ప్రవీణులను బ్రిటిష్, అమెరికన్ నిపుణులస్థానే నియమించాలి.

ప్రస్తుత ప్రపంచ పరిస్థితులదృష్ట్యా ఇరాకీ పెట్రోలియం కంపెనీ ఒడంబడికలోని 10 వ క్లాజు మార్చాలి. ప్రభుత్వానికిచ్చే రాయల్టీల మొత్తాన్ని హెచ్చించాలి."

అధికారవర్గాలు చెబుతున్న దానినిబట్టి పాలస్తీనాలో స్వతంత్ర అరబ్ ప్రభుత్వం అరబ్‌ల తృప్తి మేరకు ఏర్పడి, సమస్య పూరాగా పరిష్కారమయ్యేవరకు హైఫా గొట్టాలద్వారా పెట్రోల్ పంపింగ్ పునఃప్రారంభంకాదని తెలుస్తున్నది.

ఇండొనీసియన్ రిపబ్లిక్ నాయకుని హత్య

తూర్పు జావాలో విప్లవకారుల చర్య

బటేవియా, నవంబర్ 14—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వం సుప్రీం సలహా సంఘం అధ్యక్షుడు సుర్జోను కమ్యూనిస్టు విప్లవకారులు ఈ నెల 11 వ తేదీని తూర్పు జావాలో మాదియన్‌కు వుత్తరంగా చంపివేశారని రిపబ్లిక్ రక్షణశాఖా మంత్రివర్గం ప్రకటించింది.

సుర్జో అయిదుకార్ల కాన్వాయిలో వెళుతుండగా వాలికుపన్‌దగ్గర విప్లవకారులు దాటున పొంచివుండి దెబ్బతీశారని, ముగ్గురు రిపబ్లికన్ సైనికోద్యోగులు, ఇంకా అనేకులు నిహతులైనారని, వారి కార్లు దగ్ధంచెయ్యబడినవని ఈ ప్రకటన తెలుపుతున్నది.

అల్లాహాబాద్, నవంబర్ 14—

పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం ఆయన జన్మస్థలమైన అల్లాహాబాద్‌లో ఘనంగా జరుపబడింది. అల్లాహాబాద్ మునిసిపల్ బోర్డు ఆధ్వర్యాన పౌర సమావేశం జరిగింది.

పండిట్ నెహ్రూ చిరాయువుకావాలని కోరుతూ సర్ తేజ్‌బహదూర్ సప్రూ, పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూలు సందేశాలు పంపించారు.

(7 వ కాలం తరువాయి)

కరువు భత్యాలకు తోడుగా కార్మికులకు రెండు నెలలజీతం బోనస్‌గా ఇచ్చారు. దళారులకు రద్దు చెయ్యడంకోసం సహకార సంస్థలకు అధిక ప్రాధాన్యం, ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది."

కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడాన్ని గురించి ప్రస్తావించి మిస్టర్ సాదిక్ ఇలా అన్నాడు.

"జాతీయ మహాసభ ఇటీవలనే ఈ తీర్మానాన్ని ఆమోదించింది

ఇండియాతో కాశ్మీర్‌కు గల సంబంధాలు, కేవలం ఆ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరడంతోనే ప్రారంభం కాలేదు. ఇదివరలోను, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జాతీయ మహాసభ పోరాడిన కాలంలోను, ఇండియన్ నేషనల్ కాంగ్రెసు, దాని నాయకులు కాశ్మీర్‌కు ఎంతో సహాయం చేశారు.

ఈ ఉద్యమం శుభప్రదమేయం ఏమీలేకుండా కొనసాగింది. అందువల్ల కాశ్మీర్ ఒక్క ఇండియన్ యూనియన్‌తోనే మరే రాజ్యంతోను ముఖ్యంగా పాకిస్థాన్‌తో కలిసి వుండజాలదు. కాశ్మీర్ అనుసరిస్తున్న రాజకీయ విధానానికి, పాకిస్థాన్ ఎన్నటికీ పొసగదు. అంతేకాదు, ఇండియా తమ విధానాలను, ఆశయాలను విశేషంగా ప్రోత్సహించగలదని కాశ్మీర్ ప్రజలకు చక్కగా తెలుసును."

పారిస్‌లో 24 గంటల సమ్మె పరిసమాప్తి

పారిస్, నవంబర్ 14—

పారిస్‌నగరంలో కమ్యూనిస్టుల ప్రేరేపణచే ప్రారంభమైన 24 గంటల సమ్మె ముగియడంతో, నగరంలోను, శివార్లలోను రైళ్ళు, బస్సులు, కార్లు యథాప్రకారం నడుస్తున్నవి.

మధ్యఫ్రాన్సులో బ్రాస్సాక్-లె-మినెస్ దగ్గర ప్రదర్శకుల సమావేశాన్ని చెదరగొట్టడంకోసం వచ్చి, ఎత్తుకపోబడిన నలుగురు ఫ్రెంచిపోలీసులు బ్రాస్సాక్‌కు 29 మైళ్ళ దూరంలోని చాటూనుంచి తప్పించుకువచ్చారు.

16 రోజులుగా సమ్మెచేస్తున్న మార్సెయిల్స్ రేవుకార్మికులు కాలనియతి లేకుండా సమ్మె సాగించడానికిది తగిన సమయం కాదని నిర్ణయించుకొన్నారు. కమ్యూనిస్టు నాయకత్వంలోని ఫెడరేషన్ బుధవారంనాడు ఈ సందర్భంలో ఏదో ఒకనిర్ణయం చేసేవరకు వీరు నిరీక్షించ దలచుకొన్నారు.

డిగోల్‌పార్టీకి మరి మూడుస్థానాలు

ఫ్రెంచి అప్పర్ ఛేంబర్‌కు జనరల్ డిగోల్ పార్టీకి మరి మూడు సాథాలు లభించినవని ఆఫ్రికాలోని ఫ్రెంచి కాలనీలనుంచి వార్త వచ్చినది

ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు

సిటడెల్ వారి

జ్ఞాన సౌందరి

తారాగణం:

టి. ఆర్. మహాలింగం, యం. వి. రాజమ్మ

మద్రాసు — నవభియేటర్ — 50 వ వారం

బెజవాడ — లక్ష్మీటాకీస్ — 3 వ వారం

ఇంకా ఇతర కేంద్రాలలో

ఆంధ్రదేశానికి, చెన్నపురికి డిస్ట్రిబ్యూటర్లు

జయలక్ష్మి పిక్చర్స్

18/312, లక్ష్మణరావు స్ట్రీట్

పూర్ణానందంపేట, బెజవాడ

(హెడ్ ఆఫీస్, మద్రాసు-10)

మీరు ఇంతకు ముందెప్పుడు కొనని శ్రేష్ఠమైన సైకలు

బి. ఎస్. ఎ. సైకిళ్ళ ఆకృతిలో పొరపాటు పడే అవకాశములేని వ్యత్యాసమున్నది. ఇతరులు దానిని చూచి మెచ్చుకొనెదరు. సవారిచేసేమీరు అందరికన్న ఎక్కువ మెచ్చుదురు. కొత్త నమూనా బి. ఎస్. ఎ. సైకిళ్ళ లాభమును గ్రహించువారు అతిత్వరగా తమపేర్లను రిజిస్టరు చేయుచున్నారు. మీస్థానిక బి. ఎస్. ఎ. డీలరును నేడే చూడుడు. మీ పేరును సంతోషముతో రిజిస్టరు చేయును.

బి. ఎస్. ఎ. సైకిల్స్ లి॥ ఇంగ్లాండు.

BSA

సుప్రసిద్ధాయుర్వేద కాయకల్ప సాధనం

(రసాయన)

మకరధ్వజరస

నశించిన అణువులస్థానే కొత్త అణువులు పుట్టిస్తుంది

జీవాణువులకు ఆహారమొసగుతుంది

శరీరానికంతటికి నూతన శక్త్యుత్సాహాలు చేకూర్చుతుంది

శాస్త్రీయ పద్ధతులలో ఉత్పత్తిచేసినవారు:

ది జామ్‌నగర్ సారంగధర్ లేబరేటరీ లిమిటెడ్

జామ్‌నగర్, (సౌరాష్ట్ర)

కలకత్తాలో అల్లరులు

చెదురుగా సంఘర్షణలు

ఆదివారం రాత్రికూడా కర్ఫ్యూ

కలకత్తా, నవంబరు 14—

కలకత్తానగరంలో నేడు ఎక్కడా పెద్ద సంఘర్షణలు జరగలేదు. కలకత్తా మధ్య భాగంలో కొన్నిచోట్ల చెదురుగా కొమ్మిది సంఘర్షణలు జరిగినవి. ఆ సందర్భంలో అయిదుగురు గాయపడ్డారు. వారిలో ఒకరు ఆసుపత్రిలో మరణించినట్లు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంవారు ప్రకటించారు.

నిన్న కల్లోలం చెలరేగిన ప్రాంతాలతోపాటు నేడు ముచిపారా పోలీసుస్టేషన్ అధికారంకింద వున్న ప్రాంతాలలోకూడా కర్ఫ్యూను ప్రవేశ పెట్టారు.

నేడుకూడా కలకత్తాలో కల్లోలిత ప్రాంతాలలో పోలీసులు, మిలిటరీ గస్తీ చర్యలు సాగించారు. నేటి రాత్రి 7 గంటలకు ప్రభుత్వం వారు ఈ క్రింది ప్రకటన చేశారు: "పెద్ద సంఘర్షణలేవీ జరగకుండా నేటిదినం ప్రశాంతంగా గడిచిపోయింది. నగరంలో కొన్ని ప్రాంతాలలో చెదురుగా సంఘటనలు జరిగినట్లు వార్తలు చేరినవి. దీనినిబట్టి నగరంలో పరిస్థితి ఇంకా అదుపుతున్నట్లే స్పష్టం కాగలదు. అందువలన కల్లోలిత ప్రాంతాలలో మరొక రోజుకూడా రాత్రివేళ కర్ఫ్యూవవేశ పెట్టవలసివచ్చింది.

శనివారంనాడు అసలు అల్లరులు జయలుదేరడానికి మూలకారణాన్ని కనిపెట్టి, అందుకు బాధ్యులైనవారిని శిక్షించడానికి ప్రభుత్వంవారు చర్య తీసుకుంటున్నారు. పోలీసు-కమిషనర్ ఉత్తరువులననుసరించి పోలీసులు వెంటరాగా ఊరేగింపు వీధులలో సాగుతుండగా, ఒకచోట ఊరేగింపుదారులను ప్రజలు విరోధించారు. వారలా విరోధించడానికి కారణమేమిటో ఇప్పుడు తెలియదు. నిన్న జరిగిన శోచనీయమైన సంఘటనలన్నీ ఈ విరోధానంతరమే జరిగినవి. తదనంతరం కొందరు ప్రముఖులు వ్యక్తులు ఈ పౌరులను విశేషంగా ప్రయోగించడం మూలంగా ఈ సమస్య మరింత క్లిష్టమైనది. అట్టి వ్యక్తులను కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. ఇన్నిటికి నగరంలో అనేకమంది వద్ద ఇట్టి ఆయుధాలు కలవని నిస్సందేహంగా చెప్పవచ్చును.

తుపాకులు గలవారికి హెచ్చరిక

ఈ విధంగా ప్రజలు రైఫిల్సులు లేకుండా తుపాకులకు మందుగుండు సామగ్రిని కలిగివుంచే ప్రభుత్వం ఎంతమాత్రం సహించలేదని హెచ్చరిస్తున్నాము. నిన్న ఆసుపత్రులలో చేరిన క్షతగాత్రుల గాయాలను పరిశీలించగా, వారిలో 28 మంది తుపాకిగుండు దెబ్బలు మూలంగా గాయపడినట్లు, మరికొందరు బాంబుల గాయాల వలన, శరీరంమీద ద్రావకం పడినందున గాయపడినట్లు తెలిసింది. ఈ విధంగా ద్రావకం పోసిన ప్రయోగించారు. అంటే, అవి విమిషాలమీద దొరికే వస్తువులుకావు. అటువంటి ఉత్పత్తికి కొంతకాలంగా ప్రయత్నం జరిగి ఉండాలి. దీనినిబట్టి మిగతా విషయాలను ఊహించుకోవచ్చు.

శాంతియుతమార్గంగా నడుచుకునే ప్రజల సంరక్షణ బాధ్యత సంపూర్ణంగా వహిస్తుందని తిరిగి హామీ ఇస్తున్నాము. ఇప్పటికి అల్లరులు జరుగుతున్న ప్రాంతాలలో పోలీసులు, మిలిటరీ గస్తీ చర్యలు ప్రజలను రక్షిస్తారు. అవసరమైతే ఇక్కు కర్ఫ్యూ వేళలలో ఇక్కడ ఉంటారు.

ఈ సందర్భంలో మిగతా భాగం ప్రశాంతంగానే ఉన్నది. శాంతియుతంగా నడుచుకునే ప్రజలు పగటి సమయాలలో మామూలుగా వారి ఉద్యోగవిధులను నిర్వహించుకొనవచ్చును. వారికి ప్రభుత్వంవారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్రజలు వృత్తి వ్యాపారాలు మా. 7-15 వరకు సాగుతున్నవి. నిన్న కల్లోలం జరిగిన ప్రాంతాలలోకూడా ప్రజలు నేడు మామూలుగా వ్యవహరిస్తున్నారు."

మా. 9.5

నేటిరాత్రి 10.45 గంటలకు ప్రభుత్వంవారు ఈ క్రింది ప్రకటన చేశారు:—

"ఆదివారంనాడు అక్కడక్కడ చెదురుగా కొన్ని సంఘర్షణలు జరిగినట్లు లాల్‌బజార్ కేంద్ర ప్రధాన కార్యాలయానికి వార్తలు చేరినవి. 15,256 మహరాజ్ పోలీసు స్టేషన్ అధికారంకింద ప్రాంతంలో నాలుగు చోట్ల చెదురుగా గాయాలు జరిగినవి. ముచిపారాలో ఒకచోట, ... రెండుచోట్ల సంఘర్షణలు జరిగినవి. ఈ సందర్భంలో ... అరెస్టు చేయబడినారు. ఈ సంఘటనలలో అయిదుగురు గాయపడ్డారు. వారిలో ఒకరు ఆసుపత్రిలో మరణించారు.

నిన్న సంఘర్షణలు జరిగిన ప్రాంతాలలోను, ముచిపారాలో కొన్ని ప్రాంతాలలోను నేటి సాయంకాలం 5-0 గంటలు లగాయతు 2 గంటల కాలం తిరిగి కర్ఫ్యూ ప్రవేశపెట్టబడినది.

హోం మంత్రి ప్రకటన

శ్రీ కిరణ శంకర్‌రాయ్ (హోం మంత్రి) నేడు ఒక సమ్మానసభలో ప్రసంగిస్తూ కల్లోల పరిస్థితి ప్రస్తుతం అదుపులోకి వచ్చినట్లు ప్రకటించాడు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు: "సంఘర్షణలు జరిగిన స్థలాలలోచేరిన ప్రేక్షకులు ... పరిస్థితి మరింత క్లిష్టతరమైనది. అసలు ... పోలీసులకు గూండాలకు మధ్యనే ... గూండాల సంఖ్యయే ... తక్కువగా వుంటుంది. అప్పుడు ... బహుసులభంగా అణచివేయవచ్చు. నిన్నటిదినం గాయాలకు గురియైనవారిలో హెచ్చుమంది ప్రేక్షకులే. సర్వసాధారణంగా కల్లోల సమయాలలో శాంతిప్రియులగు ప్రజలు ఇళ్లలో వుండడమే సముచితం. అనేకమంది తాము ఏ నేరం చేయనిదే హింసకు గురియైనట్లు తెలిపినారు. అందుకు నేను మిక్కిలి విచారిస్తున్నాను. ఈ కల్లోలాలు జరిగేసమయాలలో వారు వీధులలోకి ఏల రావలసివచ్చిందనేదే నా ప్రశ్న."

శాసనసభలలో శిఖులకు కొన్ని స్థానాల కేటాయింపు

న్యూ ఢిల్లీ, నవంబర్ 14—

తూర్పు పంజాబ్‌లోని ఇల, మత వర్గాల సమస్యల పరిష్కారానికి సభ్యులకు అంగీకారయోగ్యం కాగల సూత్ర మొదటిదని రూపొందించే నిమిత్తం మైనారిటీల హక్కుల సంఘం పనిమంది సభ్యులతో నియమించిన ఉపసంఘం క్రింది విధంగా సిఫారసులు చేసింది:

"తూర్పు పంజాబ్ సంస్థానాల శాసనసభలోను, తూర్పు పంజాబ్ లెజిస్లేటివ్ అసెంబ్లీలోను మైనారిటీలైన ఇతర మతవర్గాలవారికి కొన్ని స్థానాలు ప్రత్యేకించబడినవి కనుక, కోరిన పక్షంలో శిఖులకుకూడా అలాగే కొన్ని స్థానాలను ప్రత్యేకించవలసివుంటుంది. కేవలం జనాభా ప్రాతిపదికినుబట్టి మాత్రమేకాక, శిఖులకు ఇంకా ఎక్కువ స్థానాలను ప్రత్యేకించాలనికూడా ఉపసంఘంలోని కొందరు సభ్యులు కోరారు. కాని, ఈ విషయమై సభ్యులందరు ఏకాభిప్రాయానికి రాలేకపోయారు.

కాంగ్రెస్ నాయకులకు జయపూర్ ఖాదీ బహూకరణ

సమ్మాన సంఘంవారి సంకల్పం

జయపూర్, నవంబర్ 14—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ సందర్భంలో సమ్మాన సంఘంవారు కాంగ్రెస్ అధ్యక్షునికి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులకు రాజపుత్ర స్థానంలోని కాంగ్రెస్ ప్రచారకులు ఉత్పత్తిచేసిన ఖాదీ వస్త్రాలను బహూకరించదలచినారు.

నవంబర్ 17 వ తేదీ లగాయతు ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన సప్తాహ కార్యక్రమం సందర్భంలో కాంగ్రెసు నాయకులు ఖాదీ ఉత్పత్తి కేంద్రాలను దర్శించి, స్థానిక ప్రచారకులు బహూకరించే ఖాదీ వస్త్రాలను. మాలను స్వీకరిస్తారు.

అంతేకాక కాంగ్రెస్ మహాసభ సందర్భంలో కావలసినన్ని ఖాదీని కూడా వారు విశేషంగా సేకరించనున్నారట.

మాహేలో ఫ్రెంచి అధికారుల దమననీతి

పుదుచ్చేరి, నవంబర్ 13—

ఫ్రెంచి-ఇండియా దేశపరి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ వి నారాయణ్, కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. సుబ్రహ్మణ్యంగార్లు గత రెండు రోజులనుంచి మాహేలో పర్యటన చేసి నేడు ఇక్కడకు వచ్చారు. అక్కడ పరిస్థితులను తెలుసుకున్న తరువాత వారు నేడొక ప్రకటనచేస్తూ ఫ్రెంచి-అధికారుల దమననీతిని తీవ్రంగా ఖండించారు. ఇప్పుడే మాహేలో మునిసిపల్ ఎన్నికలు జరపడానికి వీలులేదని హెచ్చరిక చేశారు. మాహేలో ఏవిధంగాను కల్లోలాల పరిస్థితులు లేనప్పటికి, శాంతిభద్రతల నెలకొల్పడం అనే సాకుతో స్థానిక ఫ్రెంచి-అధికారులు నానాదౌర్జన్యాలు చేస్తున్నారని విమర్శించారు.

రైల్వేప్యాస్ నిబంధనల సవరణ

అప్పర్‌క్లాసులో ప్రయాణానికి గెజెటెడ్ ఆఫీసర్లకే అర్హత

న్యూ ఢిల్లీ, నవంబర్ 14—

1949 జనవరి మొదటితేదీ లగాయతు రైళ్లలో నాలుగు తరగతులకు బదులు అప్పర్‌క్లాసు, ఇంటర్‌క్లాస్, ఆర్డినరీక్లాస్ అని మూడుతరగతులు మాత్రమే వుంటాయి. అప్పర్‌క్లాసులో టిక్కట్టు కొని ప్రయాణంచేసేవారికి అభ్యంతరం లేకుండా డానికై రైల్వే ఉద్యోగులకు ప్యాసులు ఇచ్చే విధానం సవరించ బడినవి. కొత్త నిబంధనల ప్రకారం గెజెటెడ్ ఉద్యోగులకు, గౌరవ పదవులుగల ఉద్యోగులకుమాత్రం అప్పర్‌క్లాసులో ప్రయాణంచేయడానికి వీలుపడుతుంది. రు 225కు పైగా నెలజీతంకల ఉద్యోగులు ఇంటర్‌క్లాసులో ప్రయాణంచేయాలి. తక్కిన రైల్వే ఉద్యోగులు ఆర్డినరీక్లాసులోనే ప్రయాణంచేయాలి.

సౌరాష్ట్ర ప్రధాని శ్రీ ఢేబర్ అస్వస్థత

రాజకోట, నవంబర్ 14—

శ్రీ యు. ఎన్. ఢేబర్ (సౌరాష్ట్ర ప్రధాని) ఎన్నికల ప్రచారం సందర్భంలో ధ్రోల్‌లో పర్యటన సాగిస్తున్నారు. రేపు ధ్రోల్‌లో శ్రీ భక్తిబా దేశాయి (కాంగ్రెస్)కు, ధ్రోల్ ఠాకూర్ సాహెబ్‌కు ఎన్నికలలో తీవ్రంగా పోటీ జరగనున్నదట.

శ్రీ ఢేబర్‌కు అకస్మాత్తుగా జబ్బుచేయగా, ఆయనను రాజకోటకు తీసుకువచ్చారు. ఆయనను జ్వరం, రక్తపుపోటు పీడిస్తున్నదట. కాని, ఆయన ఆరోగ్యంవిషయమై ఆందోళన చెందనవసరంలేదని తెలుస్తున్నది.

పశ్చిమ పాకిస్థాన్‌లో నజీముద్దీన్ పర్యటన

కరాచీ, నవంబర్ 15—

ఖ్వాజా ఎ. నజీముద్దీన్ (పాకిస్థాన్ గవర్నర్ జనరల్) పశ్చిమ పాకిస్థాన్‌లో పది రోజుల పర్యటన నిమిత్తం నేటిఉదయం కరాచీనుంచి పెషావర్‌కు విమానంలో వెళ్లారు. ఈపర్యటన సందర్భంలో ఆయన కాకూల్‌వద్ద పాకిస్థాన్ మిలిటరీ అకేడిమీకి ప్రారంభోత్సవం చేస్తారు.

గుజరాత్ సంస్థానాలలో బొంబాయి ప్రధాని పర్యటన

కాంచీ, నవంబర్ 14—

బొంబాయి రాష్ట్రంలో లీనం అయిన గుజరాత్ సంస్థానాలలో బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్, హోం శాఖమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిగార్లు అయిదు రోజులపాటు పర్యటన చేయడానికి మొన్నను ఇక్కడనుంచి బయలుదేరారు.

జాతీయభాషా వివాదం

పది, పదిహేను సంవత్సరాలలోగా ఇంగ్లీషును పూర్తిగా తొలగించడం ప్రమాదకరమని

శ్రీ మోటూరి సత్యనారాయణగారి హెచ్చరిక

న్యూ ఢిల్లీ, నవంబర్ 14—

"వివిధ వైజ్ఞానిక, రాజకీయ సంస్థలు సహజపరిణామాన్ని చెంది, సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ప్రతివర్గంనుంచి సంపూర్ణ సహకారం పొందడానికి మనం తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. తత్ఫలితంగా ప్రతి రాష్ట్రంలో అఖండభారతం ప్రతిబింబించాలి" అని దక్షిణభారత హిందీ ప్రచారసభ ప్రధాని, ఇండియా రాజ్యాంగపరిషత్తు సభ్యుడు శ్రీ మోటూరి సత్యనారాయణగారు నేడొక ప్రకటన చేశారు.

గత పాతిక సంవత్సరాలుగా దక్షిణాది హిందీ ప్రచారోద్యమం సారథిగావున్న శ్రీ సత్యనారాయణగారు దేశంలో ప్రస్తుతం జరుగుతున్న భాషా వివాదాన్ని విరసిస్తూ, పైన పేర్కొనబడిన ఉద్బోధనచేశారు.

ఇండియా రాజ్యాంగపరిషత్తులో ఈమధ్యను చాలామంది సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్తులోను, ఇండియా ప్రభుత్వంలోను హిందీ ద్వారా ప్రభుత్వ వ్యవహారాలు జరగాలని చేస్తున్న వాదనను గురించి తన ప్రకటనలో ప్రస్తావిస్తూ గత 8 సంవత్సరాలుగా దక్షిణాదిని జాతీయ భాషా ప్రచారంతో సంబంధం కలిగివున్న తన అభిప్రాయం ప్రకారం, ఇంగ్లీషుభాషను పూర్తిగా స్వస్తిచెప్పి, ఇండియన్ భాషను అవలంబించడానికి అనువైన సమయం రాలేదని అన్నారు.

ఇండియా ప్రజానీకంలో హిందూస్థానీ లేక హిందీని అధిక సంఖ్యాకులు మాట్లాడుతారని, అర్థంచేసుకోగలరని ఇతర ఇండియన్ భాషల కంటె అది సుబోధకమైనది గనక అదే జాతీయ భాష కావాలనే వాదాన్ని గురించికూడా శ్రీ సత్యనారాయణగారు తన ప్రకటనలో పేర్కొంటూ హిందీ, లేక హిందూస్థానీ పొందిక, నిండుతనం ఇతర ఇండియన్ భాషలకంటె చాలా వెనకబడి వున్నదని అన్నారు. పదప్రయోగ పద్ధతి, అన్వయం పూర్తిగా యీ నగరనుంచి లాహోర్ వరకు ఒకే పద్ధతిలో వుండటంవలన ఉత్తర హిందూస్థానంలోను, సెంట్రల్ ఇండియాలోను అది ప్రజాసామాన్యం లోనిదిగావ్యాప్తిచెందిందని, అయితే ఈ పునాదిమీదనే వివిధ ప్రాంతాల చారిత్రక, సాంస్కృతిక, స్థానిక పరిణామాలనుబట్టి హిందీ లేక హిందూస్థానీ భాష రూపొందిందని పేర్కొన్నారు. ఇదే ప్రతిపాదిక గా హిందీకైతే, అనేపేరుతో అనేక సంస్కృత పదాలు చేర్చడం, ఉర్దూ శైలి అనేపేరుతో విపరీతంగా అరబిక్, పర్షియన్ మాటలు వాడడం జరుగుతున్నదని అంటూ హిందూస్థానీఅని పిలువబడే దీనినే మహాత్మాజీ చెప్పినట్లు ఇండియా జాతీయ భాష (రాజభాష, ఫెడరల్‌భాష)గా అంగీకరించవలసి వుంటుందని ఉద్ఘాటించారు. అయితే హిందూస్థానీ భాషలోని హిందీ, ఉర్దూ, శైలిలు ప్రాంతీయ రాష్ట్ర భాషలుగా గాని లేక సాహిత్య ప్రచారానికిగాని ఉపయోగంలోకి రావడం జరుగుతుం దన్నారు.

"కనక ఇండియా రాజభాష అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది గనక, అన్ని రాష్ట్రాలవారు దానిసర్వతోముఖాభివృద్ధికి కృషి చేయవలసి వుంటుంది"

"గత 50 సంవత్సరాలనుంచి ఇండియాలో ప్రధాన భాషలైన బెంగాలి, మరాటీ, గుజరాతీ, తెలుగు, తమిళం, కన్నడం, ఒరియా, మలయాళం మొదలగునవి ఆయా ప్రాంతాలలో అభివృద్ధి చెందుతూ, తమ ప్రాంతాలవా రందరికి సుబోధకరమైన అనేక నూతన పదజాలాన్ని తనలో లీనం చేసుకుంటూ, దక్షిణాది వ్యవహారాలకు, విజ్ఞాన ప్రచారానికి తగినవిధంగా రూపొందినవి. హిందూస్థానీకూడా రాజకీయ భాషగా, ఫెడరల్ వ్యవహారాలకు ఉపయోగింపదగంతో ఇతరరాష్ట్రాలన్నింటికి సుబోధకంగాగల పదజాలాన్ని తనలో లీనం చేసుకోగలదు. ఆవిధంగా మన రాజభాష, కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకు, దక్షిణసంబంధమైన విషయాలకు, రాష్ట్రాలకు. కేంద్రానికి, రాష్ట్రాలకు-రాష్ట్రాలకు మధ్య ఉత్తరప్రత్యుత్తరాలకు ఉర్దుక, వాణిజ్యం పెంపుదలకు వీలుగా సర్వసామాన్యమైన పదజాలాన్ని కలిగివుంటుంది. అంతేగాకుండా ఇండియన్ యూనియన్‌అంతటా ప్రచారంలోవున్న భాషాంతర పదాలను యూరపియన్ భాషలలోని మాటలనుకూడా స్వీకరించ చేసుకుంటుంది."

"ఈమేరకు ఇంగ్లీషుతోపాటు హిందూస్థానీకూడా ప్రస్తుతం మన రాజభాషగా అంగీకరించవచ్చు. ఇంగ్లీషుభాషకు పూర్తిగా స్వస్తి జరిగి, హిందూస్థానీభాష దాని స్థానం ఆక్రమించడానికి కనీసం పది పదిహేను సంవత్సరాలు పట్టవచ్చు" అనికూడా ఆయన తెలియజేశారు.

కమిటీ ఆవశ్యకత

"ఇటోగా పండిత ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించి వారిద్వారా మన రాజభాషకు కావలసిన నిఘంటువు, తర్జుమా చేయబడిన ప్రభుత్వ ప్రకటనలు వగైరాలను తయారు చేయవలసిన పూర్తి బాధ్యత అప్పగింత పెట్టాలి. ఈ విధంగా మన రాజభాషయొక్క పదజాలం ఇండియన్ యూనియన్ అంతటా ప్రచారంలోకి వస్తుంది."

"ఉచ్చారణబట్టి చూస్తే ఇండియాలోని భాషలన్నిటిలో ఒక్కటే. కాగా లిపులుమాత్రమే భేదం. అయితే నాగరలిపి ఎక్కువగా వాడుకలో వుండటంవలన, దానిని వ్రాయడం చాలా సులభం గనక, ఇండియా కంతటికి వర్తించగల తాహతు దానికి వున్నది. అయితే శతాబ్దాలుగా అమలులో వున్న ఉత్తరాదినివున్న ముఖ్యనగరాలలోని మేధావంతుల పోషణకిందవున్న పర్షియన్ లిపికి మన ఫెడరల్ భాషలో స్థానంలేకుండా చేయకూడదు."

"నాగరిలిపిని అందురూ నేర్చుకొనడానికి తగినఅవకాశం ఇవ్వాలి. పర్షియన్ లిపిలో వస్తుతహా దోషం ఏమీలేదు: దానిలో వున్నమంచి దానిలో నూవుంది. మన ఇరుగు పొరుగున వున్న సమీప ప్రాచ్యం సమీప ఆగ్నేయ ఆసియాలలోని ప్రజానీకంతో మన సంబంధాలు దానిద్వారా దృఢతరం కాగలవని విరాకరించడానికి వీలులేదు. కనకనే దాన్ని తిరస్కరించరాదుకూడా."

"కేంద్రప్రభుత్వంలో వాడవలసిన భాషను గురించి ముందు నిర్ణయించుకొని, తరువాత ఆయా రాష్ట్రాలు ప్రాంతీయ భాషలను తమ అధికారభాషగా వాడుకొనవచ్చునని" అన్నారు. "ఏ రాష్ట్రము ప్రాంతీయ భాషల అభివృద్ధికి అంతరాయం కలగకుండానే అంతేగాక దక్షిణాదివారిలోను తూర్పు రాష్ట్రాలలోను వుంది. దానికి రెండు ప్రధాన కారణాలున్నవి. (1) హిందీ జాతీయభాష కావాలని పదేపదే నొక్కి వక్కాణించడం, (2.) రాజభాష నిర్ణయించవలసిన పద్ధతిని ఇతిమిద్ధమని పేర్కొనకపోవడం.

"గత 150 సంవత్సరాలుగా ఇంగ్లీషుభాష, రాష్ట్రభాషలను కుంచింపచేసింది కనక, ఈనాడు ఇంగ్లీషుభాషకుగల స్థానాన్ని క్రమంగా పరిమితం చేసి, ఫెడరల్ భాషకు, రాష్ట్రభాషలకు మధ్య వుండవలసిన సంబంధాన్ని శాస్త్రీయంగా నిర్వచించాలి. రాష్ట్రాల రాష్ట్రభాషల అభివృద్ధికి విరోధకంగా జాతీయభాషను వర్తింపచేయడాన్ని ఎన్నటికి అంగీకరించరాదు. ఎక్కడ హక్కులకు భంగం కలగకుండా, సహజమైన సర్వతోముఖాభివృద్ధి జరిగిననాడే మనం కోరినఫలితం సిద్ధిస్తుంది."

"మన పరిపాలనావ్యవహారాలకు, న్యాయశాస్త్ర విషయాలకుకూడా, కొంతవరకు వికేంద్రీకరణ చేయడం ఆవశ్యకతకం. ఈనాడు ఇంగ్లీషుభాష ద్వారా జరుగుతున్న న్యాయపరిపాలనలో శాసన లక్ష్యం కంటె, మాటల పొందిక అత్యంత ముఖ్యంగా పరిగణింపబడుతున్నది. శాసనలక్ష్యాన్నే ముఖ్యంగా పరిగణించినపుడు న్యాయశాస్త్రాదికారాల వికేంద్రీకరణ చాలా సులభం కాగలదు."

"ఇతరదేశాల జాతీయతతోపాటు సముద్ధిగా ఇండియా జాతీయతను కూడా అన్ని రకాల రాష్ట్రీయ, ప్రాంతీయ భాషాభిమానాలను విలీనం చేసుకుంటూ అభివృద్ధికి తీసుకొనిరావడం మన లక్ష్యం. కనక మన రాజకీయ వైజ్ఞానిక సంస్థల సమన్వయ సర్వతోముఖాభివృద్ధికి, ప్రజలలోని ప్రతివర్గం సంపూర్ణంగా సహకరించేట్టుగా మనం తగినఏర్పాట్లు చేయాలి తత్ఫలితంగా ప్రతిరాష్ట్రంలోను అఖండభారతము, ప్రతిబింబించాలి, భారత దేశంఅంతటా ప్రతిరాష్ట్రం మూర్తీభవించేటట్లు చూసుకోవాలి."

కంట్రోల్స్‌పట్ల అసమ్మతి

ప్రొద్దుటూరు తాలూకా రైతుల సమావేశంలో తీర్మానం

ప్రొద్దుటూరు, నవంబర్ 11—

నిన్న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో ప్రొద్దుటూరు తాలూకా వ్యవసాయదారుల సమావేశం జరిగింది. పరిసర గ్రామాలనుంచి పెక్కుమంది ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ కె. రాంనారాయణరెడ్డి (ఎం. ఎల్. ఎ.) గారు సభకు అధ్యక్షత వహించారు. తిరిగి కంట్రోల్సును, రేషనింగును అనుభవరానికూడదని, వర్తకులకు నెలకొల్పించవలసిందని, ధాన్యాలు, తౌన్నలు ముఖ్యంగు ఆహార పదార్థాలకు రేషనింగ్, కంట్రోల్సు తొలగించవలసిందని, రైతులకు కావలసిన పనిముట్లు, ఎరువులను క్రమమైన ధరలకు అందజేయవలసిందని ప్రభుత్వాన్నికోరుతూ శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు, శ్రీ బి. కొండారెడ్డిగారు, శ్రీ బి. రామారెడ్డిగారు, శ్రీ దాపుల మునిరెడ్డిగారు ఉపన్యసించారు. కంట్రోల్సును, రేషనింగును తిరిగి అమలుపరచడానికి అనమ్మతిని తెలియజేస్తూ తీర్మానం చెయ్యబడింది.

తాలూకా వ్యవసాయదార్ల తరఫున పనిచెయ్యడానికి, ప్రభుత్వోద్యోగులకు రైతుల ఇబ్బందులను తెలియజెయ్యడానికి శ్రీమతి కె. రామసుబ్బమ్మ, శ్రీయుతులు నారాయణ సుబ్బరామయ్యశ్రేష్ఠి, బి. రామారెడ్డి, ఆర్. మునిరెడ్డిగార్లతో ఒక ప్రతినిధి సంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి ఉత్తర విశాఖజిల్లా పర్యటన

ఇచ్ఛాపురం, నవంబర్ 12—

"హిందీ ప్రచారం", "నిర్మాణ కార్యక్రమం", "కుటీర పరిశ్రమలు" మున్నగు విషయాలను గురించి ప్రచారం చెయ్యడం నిమిత్తం శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు (వినయాశ్రమం) నవంబర్ 22 వ తేదీనుంచి 26 వ తేదీవరకు ఉత్తర విశాఖజిల్లాలో పర్యటనచేస్తారు.

మదనపల్లిలో ఉప్పుడు బియ్యం

మదనపల్లి, నవంబర్ 12—

మదనపల్లి, పట్టణంలోను ఈ తాలూకాలోని మరికొన్ని గ్రామాలలోను రేషన్ డిపోలలో 7 వ తేదీనుంచి ఉప్పుడుబియ్యం యిస్తున్నారు. ఈ బియ్యానికి అలవాటుపడనివారు నానాబాధలు పడుతున్నారు.

ఈ సందర్భంలో నిన్న యూనియన్ ఆఫీసు ఆవరణంలో జరిగిన పౌరసమావేశంలో వెంటనే పచ్చిబియ్యం యిప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

తెనాలి, నవంబర్ 11—

గోవవరంలో జరగవలసివున్న తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం వివరీత పరిస్థితులమూలంగా వాయిదా వెయ్యబడింది. సమావేశం ఎప్పుడెక్కడ జరిగేది తర్వాత తెలియజెయ్యబడుతుంది.

ఢిల్లీలో నిజాం కాంగ్రెస్ నాయకులు

డాక్టర్ పట్టాభిగారితో సంప్రతింపులు

న్యూ ఢిల్లీ, నవంబర్ 15—

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ, కార్యవర్గం సభ్యులు డాక్టర్ మేల్కోటె, శ్రీ జి. ఎమ్. షరీఫ్ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శంకరరావు దేవ్‌ను, స్వామీజీ నేటిఉదయం కలుసుకున్నారు.

పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్‌నుకూడా రేపు కలుసుకుంటారు.

నిజాం నవాబు వంశీకులసమితి నూతన అధ్యక్షుడు

బొంబాయి, నవంబర్ 14—

నిజాం నవాబు వంశీకుల సమితి, మజ్లిస్-సాహెబ్‌జాదా సభ్యులందరూ నేటి నవాబ్ వంశం ఆవరణంలో సమావేశమై అధ్యక్షుడు మీర్ గౌహర్ అలీపై చేయబడిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆమోదించారు. మాజీ-ఉపాధ్యక్షుడు నవాబ్ అలీఖాన్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

నవాబు వంశీకుల హక్కులకు ఏ విధమైన భంగం కలగకుండా తాను తన సభ్యత్వం వినియోగించి కృషిచేస్తానని నూతన అధ్యక్షుడు సభ్యులకు హామీ ఇచ్చారు. నవాబులో ఇండియా ప్రభుత్వం కలగజేసుకొని సంస్థాన పరిస్థితులను శాంతపరచినందుకు తమ ధన్యవాదాలు అందజేశారు.

'సర్దార్ వల్లభాయ్ పటేల్ 74 వ జన్మదినోత్సవ సందర్భంలో మజ్లిస్ సాహెబ్‌జాదా కార్యవర్గం తమ అభినందనలు తెలియజేస్తూ పంపించదలచిన టెలిగ్రాంమీద మీర్ గౌహర్ అలీఖాన్ సంతకంపెట్ట నిరాకరించడంతో విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టబడింది.

జాల్నా సమీపంలో పత్రికా విలేఖరులకు గాయాలు

కారు ప్రమాదం

హైదరాబాద్, నవంబర్ 14—

నిజాంలోని ఉత్తరజిల్లాలలో పర్యటన చేస్తున్న హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదురి వెంట ప్రయాణంచేస్తున్న పత్రికా విలేఖరుల మిలిటరీట్రక్కు నేటిసాయంకాలం బోల్తాపడి, రోడ్డుకు 20 అడుగుల కిందుగా వున్న కాల్వలోకి దొర్లిపోవడంతో వారికి కొద్దిపాటి గాయాలు తగిలినవి. ఈ ట్రక్కులో నలుగురు పత్రికా విలేఖరులు, ఒక పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ వున్నారు.

ఔరంగాబాద్‌కు 80 మైళ్ళు, జాల్నాకు 20 మైళ్ళు దూరంలో ఈ సంఘటన జరిగింది.

గాయాలు తగిలిన వారందరూ వెంటనే జాల్నా ఆసుపత్రికి చేర్చబడ్డారు. తరువాత అంబ్యులెన్సులో ఔరంగాబాద్ చేర్చబడ్డారు. నేడు వారిని సికిందరాబాద్‌కు తీసుకొనివచ్చి సి. ఎం. హెచ్. ఆసుపత్రిలో చేర్చుతారు.

"హిందువులు, ముస్లింలు పరస్పరం సుహృద్భావంతో వ్యవహరించాలి"

శ్రీ జమలాపురం కేశవరావుగారి ఉద్బోధ

ఖమ్మంపాడు, నవంబర్ 11—

నిజామ్‌స్టేట్ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ జమలాపురం కేశవరావుగారు పాల్వంచ తాలూకాలో ఈ నెల 1 వ తేదీనుంచి 8 వ తేదీ వరకు పర్యటన చేసిన సందర్భంలో దమ్మపేట, అశ్వారావుపేట, ముజాత్‌నగర్, కొత్తగూడెం, పాల్వంచ, ఖమ్మంపాడు, రెడ్డిపాలెం గ్రామాలలో ఏర్పాటు చెయ్యబడ్డ సభలలో ఉపన్యసిస్తూ, నిజాం స్వాతంత్ర్య సమరగాథను, తన జైలుఅనుభవాలను వివరించారు.

హిందువులు, ముస్లింలు పరస్పర సుహృద్భావంతో వ్యవహరించవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కిచెప్పారు.

ఖమ్మంపాడులో జరిగిన బహిరంగసభకు శ్రీ వెంగళరావుగారు అధ్యక్షత వహించారు. వేలకొలది ప్రజలు హాజరై ఆయనయందు తమకుగల భక్తివిశ్వాసాలను వెల్లడించారు.

పాల్వంచతాలూకాలో కమ్యూనిస్టుల దుశ్చర్యలు

కమ్యూనిస్టులు ఈ తాలూకాలోని అశ్వారావుపేటకు, ఖమ్మంపాడుకు మధ్య ఉన్న అడవులలోను, కొండలలోను, గుట్టలలోను స్థావరాలు ఏర్పరచుకొని, ప్రజలకు ఉపద్రవం కలిగిస్తున్నారు. 9 వ తేదీన యేలేరు గ్రామంలో మక్తేదారు షామీరు తాహారావుగారిని మధ్యాహ్నం 12 గంటలకు కమ్యూనిస్టులు ఆయుధాలతోవచ్చి భయపెట్టి ఆయనను పట్టుకొని వారి స్థావరాలలోకి ఎత్తుకుపోయినారు. ఇంతవరకు వారిజాడ తెలియలేదు. ఈ వార్త తెలిసినప్పటినుంచి ప్రజలు భయపడిపోతున్నారు.

యువకుని ఆత్మహత్య

రాజమహేంద్రవరంలో విషాద సంఘటన

రాజమండ్రి, నవంబర్ 13—

నేటి ఉదయం 8 గంటలకు గోదావరి స్టేషనుకు రెండు ఫర్లాంగులదూరంలో విజయవాడవైపువెళ్లే ప్యాసింజర్ రైలుక్రింద తలపెట్టి రాజమండ్రి కాపురస్థుడువడాల అప్పారావు అను గొల్లకులానికి చెందిన 20 సంవత్సరాల యువకుడు జీవితాన్ని అంతమొందించుకొన్నాడు.

తల్లిదండ్రులకు అపఖ్యాతి తెచ్చే పనులు ఎన్నో చేసినట్లు, అటువంటిజీవితం ఈలోకంలో విరక్తకమనీ, అందువల్ల ఆత్మహత్య చేసుకొంటున్నట్లు వ్రాసున్న ఒక కాగితం అతని జేబులో ఉన్నది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధానకార్యాలయం

"శ్రీ భావనారాయణ హాలు"కు శంకుస్థాపన

విజయవాడ, నవంబర్ 13—

నిన్న ఉదయం సుముహూర్తంలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం "ఆంధ్ర రత్న భవనం" పై భావనారాయణ హాలు నిర్మాణానికి శంకుస్థాపనోత్సవం జరిగింది. ఈ సందర్భాన శ్రీ పిడికిటి రామకోటయ్యగారు, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు, శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు, హాలు నిర్మాతలు రామప్రసాద్ లిమిటెడ్ వారూ ఇంజనీర్ ప్రభృతులు ఉత్సవానికి హాజరైనారు.

లోగడ విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ కాకరపర్తి భావనారాయణగారు ఈ భవన నిర్మాణానికి అయ్యే ఖర్చు యావత్తు విరాళమివ్వడానికి అంగీకరించారు.

యధావిధి కార్యక్రమం ముగిసినపిదప శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు శ్రీ భావనారాయణగారి దాతృత్వాన్ని ప్రశంసిస్తూ, పెద్దభవనం కట్టించడానికి తలంతకానే ముందుకు రావడం మూలాన ఆయనపేరు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ చరిత్రలో చిరస్థాయిగా వుండగల దన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, శ్రీ భావనారాయణగారు దానధర్మాలను శ్రద్ధాబుద్ధిగా చేస్తారన్నారు. కాంగ్రెస్‌సంఘాలకు విరాళాలివ్వడం ఆయనకు స్వభావమై పోయిందని చెప్పారు. దాత, పరిగ్రహీత, దానం పరస్పరం యోగ్యమైనవని అభినందించారు.

కలవారవేరులు శ్రీ భావనారాయణగారిని అనుసరించాలని ఆయన హెచ్చరించారు.

శ్రీ చలపతిరావుగారుకూడా వారకు ప్రశంసిస్తూ మాట్లాడారు.

శ్రీ భావనారాయణగారికి రాష్ట్ర కాంగ్రెసు తరఫున శ్రీ కందుల ఓబులరెడ్డిగారు కృతజ్ఞతను తెలియజేశారు.

రైతులకు ప్రభుత్వ సహాయం

భీమవరం తాలూకా రైతుసభలో తీర్మానాలు

భీమవరం, నవంబర్ 11—

భీమవరంతాలూకా రైతు మహాసభ పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఇందుకూరి సత్యనారాయణగారి అధ్యక్షతను భీమవరం వర్తకసంఘం కార్యాలయంలో 9 వ తేదీని జరిగింది. తాలూకాలోని వివిధగ్రామాలనుంచి 500 మంది రైతులు సభకు హాజరైనారు.

తాలూకాలోని రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తెలియజేస్తూ అధ్యక్షునికి 12 అర్జీలు సమర్పించబడినవి. రైతుల పరిస్థితులనుగురించి 12 మంది రైతు ప్రముఖులు ఉపన్యసించారు.

తాలూకాలోని మిల్లర్లు యూనియన్‌గాచేరి రైతులవద్ద బస్తా 166 పౌనుల బరువు ఉండాలని నిర్ణయించడాన్ని, కొందరు రైతులకు కంట్రోల్ ధరకంటె తగ్గించి సొమ్ము యివ్వడాన్ని, డబ్బు యివ్వడంతో రైతులకు అనేకసార్లు త్రిప్పడాన్ని, రైతులకు మిల్లర్లు 180 పౌనుల తవుడుబస్తా 8 రూపాయలకు అమ్మడాన్ని, దూగర బస్తా 8 రూపాయలకు అమ్మడాన్ని, నేడు పెసర పిండి బస్తా 15 రూపాయలకు అమ్మడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాలకు ధాన్యసేకరణ రైతులకు ఇచ్చి రైతులలో కళ్లాలలో ధాన్యం ఖరీదుచేసే తరుగు ప్రాంతాలకు ఎగుమతి చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు, పశువులు, వ్యవసాయ పనిముట్లు మున్నగు వస్తువులు ఏయే ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు సప్లయి చెయ్యబడేదో అధికారులకు తెలియకపోవడంచేత రైతులకు ఇబ్బంది కలుగుతున్నందున వాటిని తాలూకా రైతు కాంగ్రెస్ సంఘంద్వారా పరపరా చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

మురుగు కాలువలను మరమ్మత్తు చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఈ తాలూకా తరఫున కాలువ సరఫరా చెయ్యబడ్డ 21 టన్నుల కిరాసనాయిలులో 17 టన్నుల రేకులు పొగాకు పండించే నిమిత్తం కొవ్వూరుకు, తాడేపల్లి గూడెంకు పంపిన పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయశాఖా ఆఫీసర్ చర్యను విరసిస్తూ వేరొక తీర్మానంచేశారు.

సొంత భూములు, నివేశగృహాలు లేని భీద రైతులకు భూవసతి, నివేశనసరి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్

మద్రాస్, నవంబర్ 16—

దక్షిణాది రైల్వేవారికోరికపై ఈ మధ్యను జరిగిన మార్పులప్రకారం ఢిల్లీ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేటిఉదయం గం 10.45 లకు మద్రాసు సెంట్రల్‌నుంచి బయలుదేరింది. ఢిల్లీనుంచి వచ్చే బండి మద్రాసు సెంట్రల్‌కు బుధవారంనుంచి మధ్యాహ్నానికి వస్తుంది.



నిత్య స్నానమునకు



హమాం సబ్బు

టాటా ఆయిల్ మిల్స్ కం., తిరుపెర్

తిరుమల మీఆరోగ్యమునకు కావలసినది

ప్రొడెక్ట్సు వారి హెరాయిల్స్

సువాసన తైలములు, పామేడ్

పల్లుపొడి, బేతింగ్ పౌడర్

వక్కపొడి, బీడామసాలా

ఉపయోగింపుడు.

T.P.M. CO, TIRUMALAI P.O.

ఏజెంట్లు కావలెను

రజమక్

సమస్త చర్మవ్యాధులకు దివ్యౌషధము. మారంగలకు అమోఘమైన మందు. అన్నిచో దొరకును.

రజమక్ లిమిటెడ్ - బెజవాడ



దరించండి

SAMSONS DRESSES

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.

తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళేయపిళ్లై వీధి, తెప్పకుళం. P. O.

రైతులు

ధాన్యపు బోనస్

అయ్యా:

అధిక ఆహారోత్పత్తికి దోహదమివ్వడానికి మద్రాసుప్రభుత్వం 1947 వ సంవత్సరానికి ధాన్యం బోనసు ప్రణాళికను అమలు జరిపింది కాని, దురదృష్టవశాత్తు మా కైకలూరు తాలూకాలో ప్రభుత్వం నిర్ణయించిన గడువులో ఏజెంట్లకు తామే స్వయంగా ధాన్యంవిక్రయించిన పలువురు ధాన్యం ఉత్పత్తిదార్లు బోనసు పొందడానికి అనర్హులుగా పరిగణింపబడ్డారు.

తాలూకా ధాన్యసేకరణోద్యోగి ధాన్యంఉత్పత్తిదారుని స్వాధీనంలోనే ఉంచినట్లు-నోటీసులు జారీ చేయించడమే దీనికి కారణం. ధాన్యం కంట్రోలు ఉత్తరువు 9 వ నిబంధన ననుసరించి జారీచెయ్యబడ్డ "సీజర్" పూర్తికావడానికి కొన్ని షరతులు గలవు. ధాన్యాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొని, తామే విక్రయించి, ఉత్పత్తిదారునికి ధాన్యం కిమ్మతుయివ్వాలి. ఉత్పత్తిదారు ధాన్యాన్ని రహస్యంగా నిలువ చేస్తాడని గాని, ధాన్య సేకరణకు ఆటంకం కలిగిస్తాడని గాని వ్యవహారాలి ధాన్యం ఉత్పత్తిదారుపై స్వయంగా నోటీసును అమలు జరపాలి. ఇవేవి లేక కేవలం నోటీసులు జారీచెయ్యబడ్డవనే కారణంతో బోనసు పొందడానికి అనర్హులుగా నిర్ణయించడం న్యాయం కాదు. అనేక కేసులలో ఈ "సీజరు" నోటీసులు ఇండ్లకు అంటించడంద్వారా జారీ చెయ్యబడ్డట్లు కూడా తెలుస్తున్నది.

ఈ నోటీసులు జారీ చేయబడ్డ కారణంచేత 1947 సంవత్సరం జూన్ నెలలో ధాన్యం విక్రయించిన ఉత్పత్తిదార్లకు బోనసు నిరాకరింపబడింది నవంబరు, డిసెంబరు నెలలలో విక్రయించిన ఉత్పత్తిదార్లు బోనసు పొందారు. ఇది రైతులలో అసంతృప్తికి కారణమైనది. ఇటువంటి చర్యలవల్ల ఆహారోత్పత్తికి దోహదమివ్వడానికి అమలు జరుపబడుతున్న ఈ బోనసు ప్రణాళిక ఫలించగలదా? ప్రభుత్వానికి ఈ విషయమై అనేక విజ్ఞప్తులు పంపబడ్డట్లు తెలుస్తున్నది. ఈ జిల్లా తరఫున శాసన సభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యులైనా ఈ తాలూకాలోని రైతాంగానికి జరిగిన ఈ అన్యాయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి తగిన న్యాయం జరిగేటట్లు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వణుదుర్రు 11-11-48 — నాదెళ్ల లక్ష్మణరావు. పంచాయితీబోర్డు అధ్యక్షుడు.

చెన్నరాష్ట్రంలో వరిపంట అంచనాలు

మద్రాసు, నవంబర్ 14—

1948 సెప్టెంబర్ 30 వ తేదీ వరకు చెన్న రాష్ట్రంలో 80, 99, 000 ఎకరాలలో వరి పండింప బడినట్లు అంచనా వేయబడింది. క్రిందటి సంవత్సరం ఈ తేదీ లోగా 82, 03, 000 ఎకరాలలో సాగుచేయబడింది. అంటే, ఈ యేడాది పంట విస్తీర్ణం నూటికి 1.7 పాళ్లు తగ్గిందన్నమాట.

విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, కర్నూలు, బళ్ళారి, మలబార్, దక్షిణ కనరా జిల్లాలలో క్రిందటి ఏడాదికన్న ఈ యేడాది ఎక్కువగాను, నీలగిరి జిల్లాలో సమానంగాను, మిగిలిన జిల్లాలలో తక్కువగాను పండించబడినట్లు తెలుస్తున్నది.

ఆలస్యంగాను, తక్కువగాను వర్షాలు కురవడంవల్ల, నీటి సదుపాయం తక్కువగా వుండడంవల్ల ఈ యేడాది తక్కువ ఎకరాలలో వరి పండింప బడింది.

సర్కారు జిల్లాలలోను, మలబార్, దక్షిణ కనరా జిల్లాలలోను పంట మామూలుగానే వున్నది. తక్కినజిల్లాలలో పంట తగ్గగలదని అంచనా వేయబడింది.

తూర్పు గోదావరిజిల్లాలోని కొన్ని ప్రాంతాలలో కోతలు జరుగుతున్నవి.

అక్టోబర్ 16 వ తేదీన కొన్ని ముఖ్య కేంద్రాలలో రెండవ రకం ధాన్యం ఇంపీరియల్ మౌండ్ కు ఈ క్రింది విధంగా వున్నట్లు తెలుస్తున్నది:

బందరు రూ. 6-10-0; నాగపట్నం రూ. 6-5-0; మంగళూరు రూ. 6-14-0; కుంభకోణం రూ. 7-1-0; తిరునెల్వేలి రూ. 7-2-0; విజయవాడ, కడలూర్ రూ. 7-6-0; తిరుచునాపల్లి రూ. 7-13-0; ఏలూరు రూ. 8-11-0; విరూద్‌నగర్ రూ. 8-9-0;

ధాన్యసేకరణలో తగ్గుదల

నవంబరు ఆరవతేదీతో అంతమయిన వారంలో అంత్రిందటివారంలోకన్నా 5,446 టన్నుల బియ్యం తక్కువగా సేకరించబడినవి. గడచినవారంలో 25,256 టన్నుల బియ్యం సేకరించబడినవి ఆవారంలోను, అంత్రిందటవారంలోను సేకరించిన కోటా వివరాలు క్రింద ఇవ్వబడినవి. (బ్రాకెట్లలో అక్టోబర్ 30 వ తేదీతో అంతమయిన వారంలో సేకరించబడిన కోటా సూచింపబడింది)

తూర్పుగోదావరి: 289 టన్నులు (411); పశ్చిమగోదావరి 8202 (8242); తంజావూరు 13,151 (11,087); మలబార్: 3347 (8892).

రాష్ట్రం నిల్వలలో కొద్దిగా హెచ్చుదల కనబడింది. గడచినవారంలో 2,08,292 టన్నుల బియ్యం నిల్వవున్నవి. అంత్రిందటి వారంలో నిల్వ 2,05,046 టన్నులు.

చెన్నపురిలో మూడువారాలకు సరిపోను బియ్యం నిల్వ

చెన్నపురిలో 6,286 టన్నుల బియ్యం నిల్వవున్నవి. ఈ కోటా 20 రోజులకు సరిపోతుంది.

గుంటూరు, నవంబర్ 8—

6 వ తేదీని జరిగిన గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చెయ్యబడ్డ తీర్మానాన్ని అనుసరించి సత్తెనపల్లి తాలూకా కాంగ్రెసు నూతన కార్యవర్గం ఎన్నికలు జరపడానికి శ్రీ వాసిరెడ్డి వెంకయ్యగారు జిల్లా కాంగ్రెస్ సంఘం తరఫున స్పెషల్ ఆఫీసర్‌గా నియమింపబడ్డారని ఎన్నికలు ఈ నెల 20 వ తేదీని సత్తెనపల్లిలో జరుగుతవని గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘకార్యదర్శి శ్రీ దాసరాల కృష్ణబ్రహ్మంగారు తెలియజేస్తున్నారు.

వ్యవసాయ మంత్రి శ్రీ మాధవమీనన్

కాళహస్తికి ఆగమనం

కాళహస్తి, నవంబర్ 14—

మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కె మాధవమీనన్ తన సతీమణి శ్రీమతి కుట్టి అమ్మాళ్ (ఎం. ఎల్ ఏ) తో కలిసి మద్రాసునుంచి కారులో కాళహస్తికి వచ్చారు. రహదారి బంగళావద్ద కడప వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్, చిత్తూరుజిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్, చిత్తూరుజిల్లా వెటర్నరీ ఆఫీసర్, చంద్రగిరి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, శ్రీ టి. కె టి. యస్. ఆర్. తాతాచారి (ఎం. ఎల్. ఎ), శ్రీ ఆర్. నాదముని రెడ్డి (ఎం. ఎల్. ఏ.) గార్లు మున్నగు ప్రముఖులు మంత్రికి స్వాగతమిచ్చారు.

శ్రీ మాధవమీనన్ 9 గంటలకు కాళహస్తి సబ్‌జైలును తనిఖీ చేశారు. అక్కడ ఖైదీలకు యిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, ఖైదీలను పరిశుభ్రంగా వుంచాలని హెచ్చరిక చేశారు. తరువాత శాసన సభ్యులతో కలిసి అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేషన్‌వారి ఆఫీసు చూచారు. వ్యవసాయ పనిముట్లు సరఫరా, సాకు మున్నగు విషయాలను తెలుసుకున్నారు. రైతులకు పనిముట్లు అందజెయ్యడంలో కాలయాపన జరగగూడదన్నారు

మంత్రి శ్రీ మాధవమీనన్ శ్రీమతి కుట్టిమాళ్‌తో కలిసి శ్రీ కాళహస్తీశ్వర దేవాలయానికి పోయి ఈశ్వరుని దర్శనం చేసుకున్నారు.

అచ్చటనుంచి మంత్రి అగ్రికల్చరల్ డిపార్టుమెంటు ఫారానికి వెళ్లి అచ్చట పైరుపంటలను చూచారు రైతులు తమ కష్ట నిష్ఠూరాలను మంత్రికి తెలియజేశారు. గతసంవత్సరం వర్షాలు సరిగా లేకపోవడంచేత కరువుసంభవించిందనీ, ఈసంవత్సరం ఇంతవరకు వర్షాలు కురియలేదనీ, ఈ తాలూకాలో జలాధారాలు చాలినంతగా లేవనీ. శ్రీ ఎం. బలరామరెడ్డిగారు మంత్రికి తెలియజేస్తూ, దీర్ఘ కాలంలో తీర్చుకునే పద్ధతిని ప్రభుత్వం రైతులకు ఋణాలు యివ్వవలసిందని కోరారు.

భోజనానంతరం మంత్రి సతీసమేతంగా కిగటి లవ గాజు పరిశ్రమ కేంద్రానికి వెళ్లారు. అక్కడి వారు గాజులు, పూసలుచేసే పద్ధతిని గమనించారు

తరువాత శ్రీ బలరామరెడ్డిగారితో కలిసి కోనమూర్, రేణిగుంటగ్రామాలను చూచి అచ్చటి పైరులను చూచారు. రైతులు వీలైన సహాయం చేస్తానని మంత్రి చెప్పారు. సాయంత్రం మద్రాసుకు కారులో వెళ్లారు.

నూతన విద్యా విధానం

ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ఉపాధ్యాయులకు మంత్రి వినతి

ఏలూరు, నవంబర్ 14—

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ టి యస్. అవినాశిలింగం చెట్టియార్ నిన్న ఉదయం మెయిలుతో చెన్నపురినుంచి ఇక్కడికి వచ్చారు ఏలూరు స్టేషన్‌లో శ్రీయుతులు మోతే నారాయణరావు. (యం. ఎల్. ఏ.), జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ పి. యస్. విశ్వనాథఅయ్యర్ పోలీస్ సూపరింటెండెంటు కె. రామచంద్రా రెడ్డి, మునిసిపల్ చైర్మన్ శిష్ట బ్రహ్మయ్యగార్లు మరికొందరు కాంగ్రెసు నాయకులు, జిల్లా ఉద్యోగులు మంత్రికి ఘన స్వాగత మిచ్చారు.

తరువాత మంత్రి శ్రీమతి తనతర సుబ్బమ్మా దేవి మునిసిపల్ హైస్కూలులో జరిగిన సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల సభకు అధ్యక్షత వహించారు.

మంత్రికి పశ్చిమ గోదావరిజిల్లా టీచర్స్ గిల్డ్ తరఫున, ఏలూరు ఉపాధ్యాయుల తరఫున స్వాగత పత్రాలు సమర్పింపబడినవి.

మంత్రి స్వాగత పత్రాలకు సమాధానం చెబుతూ ఉపాధ్యాయుల స్థితిగతులను గురించి ప్రభుత్వంవారు ఇదివరకే తగినశ్రద్ధ తీసుకొన్నారని, ఇంకా ఎక్కువచేసుకోవలసి వున్నయెడల అవకాశం లభించినప్పుడు తప్పకుండా తీసుకోగలరని తెలియజేశారు. కొత్తరకపు విద్యావిధాన స్వరూపాన్ని గురించి మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:

"ప్రస్తుత విద్యావిధానం నూటికి గుత్తకు కొరగాక వున్నది. స్కూలుఫైనల్ క్లాసు అయిన తరువాత విద్యార్థికి ఏమిచెయ్యాలో తెలియక, బి. ఏ. వరకు చదువు తున్నారు. నూతన విద్యావిధానంలో జీవితావసరాలకు సంబంధించిన వృత్తులు నేర్పబడతవి. పౌర జీవితానికి కావలసిన శిక్షణ యివ్వబడుతుంది. బాలికలకు గృహకృత్య నిర్వహణలో శిక్షణ యివ్వబడుతుంది.

"కాబట్టి ఈ నూతన విద్యావిధానాన్ని అమలు జరపడంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరించవలసిందని కోరుతున్నాను."

సాయంకాలం మంత్రి స్థానికవిద్యా సంస్థలు, సర్. సి. ఆర్. రెడ్డి కాలేజి, మునిసిపల్ హైస్కూలు, గవర్నమెంటు గరల్స్ హైస్కూలు, ట్రెయినింగు స్కూలు, సెంటు థెరిసా గరల్స్ హైస్కూళ్ళను తనిఖీ చేశారు. ఆయనకు వారు సమర్పించిన స్వాగత పత్రాలకు ఒకటే సమాధాన మిచ్చారు. సాయంకాలం శ్రీ జాతీయ గాంధీ విద్యాలయంలో కాంగ్రెస్ సత్కారంతో ఇష్టాగోష్ఠి జరిపి రాత్రి కారులో తాడేపల్లిగూడెం వెళ్ళారు.

విదుబ్రోలు, నవంబర్ 8—

శ్రీ పాములపాటి కృష్ణయ్య అనే 40 సంవత్సరాల వయస్సుగల ఈ గ్రామ వాస్తవ్యుడు నేడు మద్రాసునుంచి వస్తూ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ క్రిందపడి వెంటనే మరణించాడు.

శవపంచాయితీలో చెవుడు కారణంగా రైలు క్రింద పడ్డట్లు నిర్ణయం చెయ్యబడింది. దహన సంస్కారంనిమిత్తం శవాన్ని బంధువులకు యివ్వబడింది.

ప్రస్తుతం మద్రాసు హైకోర్టు రిజిస్ట్రార్‌గా పని చేస్తున్న శ్రీ కె ఎస్. గణపతిగారి పదవీకాలం నవంబర్ 15 వ తేదీనుంచి మరొక ఏడాదికు పొడిగింపబడింది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

నూజవీడు

నూజవీడు పట్టణ హరిజనవాడలో 9 వ తేదీ రాత్రి మిస్టర్ బి. యేసురత్నం అధ్యక్షతను "జాతీయ గ్రామోద్ధరణ సంఘం" స్థాపించబడింది సంఘం ఉద్దేశాలను తెలియజేస్తూ మిస్టర్ జి. జయశీలం, శ్రీ కొత్తపల్లి ఆంజనేయులుగారు తదితరులు మాట్లాడారు. ఈ సంఘమునకు జయశీలం అధ్యక్షులుగాను శ్రీ కె ఆంజనేయులుగారు కార్యదర్శిగాను, మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు ఆయన జన్మదినోత్సవం సముచితంగా జరపడానికి నిర్ణయింపబడింది. హరిజనవాడకు వెయ్యబడ్డ రోడ్డును మరమ్మతు చేయించవలసిందనీ, విద్యుద్దీప సౌకర్యంకూడా ఏర్పాటు చేయించవలసిందని పంచాయితీ బోర్డువారిని కోరుతూ తీర్మానం చేశారు

చెన్నూరు

గూడూరు తాలూకా చెన్నూరుగ్రామంలో 4 వ తేదీని శ్రీ పులగం పుల్లారెడ్డిగారి అధ్యక్షతను యువజనగ్రంథాలయ ద్వితీయ మహాసభ జరిగింది. మధ్యాహ్నం 3 గంటలనుంచి 6 గంటలవరకు సాధారణ సభ్యుల సమావేశం జరిగింది కార్యదర్శి నివేదికను చదివినతరువాత ఎన్నికలు జరిగినవి. శ్రీ పులగం పుల్లారెడ్డిగారు, అధ్యక్షులుగా, శ్రీ మతిక శ్రీరాములుగారు, ఉపాధ్యక్షులుగా, శ్రీ అల్లి కృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శిగా, వి. వీరాస్వామి, ఎస్. వెంకయ్యగార్లు సహాయ కార్యదర్శులుగా, మరి 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. రాత్రి 8 గంటల నుంచి బహిరంగసభ జరిగింది. శ్రీ పెళ్ళకూరు గోపాలకృష్ణారెడ్డిగారు గ్రంథాలయాల ప్రాముఖ్యాన్నిగురించి ఉపన్యసించారు. తరువాత వి రాఘవయ్యగారు మాట్లాడారు. బలరామయ్య దళం (గూడూరు) బుర్రకథతో సభ ముగిసింది.

మాతల

7 వ తేదీని మాతల గ్రామంలో పాతపట్నం తాలూకా రైతుకాంగ్రెస్ కార్యవర్గం శ్రీ యన్. యల్. దాసుగారి అధ్యక్షతను సమావేశమైంది. 49 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆచార్య రంగాగారిని, రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారిని, జమీందారీలను రద్దు చేస్తున్న మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని, మద్రాసు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానాలు చెయ్యబడినవి. వంశధారానదికి కంగిడివద్ద ఆనకట్ట నిర్మించి, సముద్రంలో కలిసిపోతున్న నీటిని అధికాహారోత్పత్తికి వినియోగించాలని, అన్యాయంగా యిదివరలో ఒరిస్సాలో కలుపబడిన పర్లాకిమిడి తాలూకాను ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని తీర్మానాలు చెయ్యబడినవి. కంట్రోల్స్ పట్ల నిరసన తెలుపుతూ తీర్మానం చెయ్యబడింది ధాన్యసేకరణకు లైసెన్సులను వ్యక్తులకుగాక సహకార సంస్థలకే యివ్వవలసిందిగాను రైతులకు ఎరువులు, పనిముట్లు సకాలంలో అందజేయించవలసిందిగాను, కోరుతూ తీర్మానాలు చెయ్యబడినవి.

విజయనగరం

శృంగవరపుకోట తాలూకా శాశిపట్నంపై డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ మిస్టర్ ఎం. మస్తాన్ దాడిచేసి 100 గాలనుల సారాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంలో 19 మంది అరెస్టు చెయ్యబడ్డారు.

ఇటీవల ఇక్కడ యూనివర్శిటీ స్టూడెంట్సు యూనియన్‌కు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగినసభకు ఆంధ్రా యూనివర్శిటీ కాలేజి ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి కుమారుడు ఎస్. గోపాలంగారు ఆక్స్‌ఫర్డు యూనివర్శిటీలో స్టూడెంట్సు యూనియన్‌లను గురించి ఉపన్యసించారు. డాక్టర్ ఎ. ఎల్. నారాయణగారు సభను ప్రారంభించారు. డి. బ్రహ్మానందంగారు అడవి బాపిరాజుగారి పాటలు పాడారు.

తాడేపల్లిగూడెం

9 వ తేదీ సాయంకాలం యిచ్చట బేసిక్ స్కూలులో తాలూకా హరిజనసేవాసంఘం యాజమాన్యాన శ్రీ బుద్దన వెంకటస్వామి (పంచాయితీ బోర్డు తాత్కాలికాధ్యక్షులు) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. గత సమావేశ తీర్మానాన్ని అనుసరించి హరిజన హాస్టల్‌నిధికి సభలో పలువురు నెలకు 5 రూపాయలకు తక్కువ కాకుండా విరాళాలు యిస్తామని వాగ్దానం చేశారు.

డెందులూరు ఫిర్కా డెవలప్‌మెంటుస్కీమ్ ప్రధానానికి స్థానిక గాంధీ సేవాసంఘం వారిని కొందరు కార్యకర్తలను పంపించవలసిందిగా డెవలప్‌మెంటు ఆఫీసరు, అహ్వానించినట్లు తెలుస్తున్నది.

కాళహస్తి

శ్రీ తరిగొప్పల వెంకటాచలపతి గారి అధ్యక్షతను కాళహస్తి హరిజన సేవాసంఘ కార్యవర్గ సమావేశం 7 వ తేదీ సాయంత్రం 6 గంటలకు హరిజనవాడలో జరిగింది. డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు. ఆచార్య యన్. జి. రంగాగారి 49 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయనను అభినందిస్తూ తీర్మానం చేశారు.

మార్కాపురం

మార్కాపురం పట్టణకాంగ్రెస్ సంఘసమావేశం 9 వ తేదీని జరిగింది. ప్రజలకు తెలియడం నిమిత్తం పట్టణ కో.ఆపరేటివ్ సొసైటీవారు లెక్కల వివరాలను ప్రకటించవలసిందనీ, తిరిగి కంట్రోల్సును రేషనింగ్‌ను అమలుపరచడం ప్రజాభిప్రాయానికి విరుద్ధమనీ ప్రతియింటికిరేషన్ కార్డు ద్వారా కిరసనాయిలు అందేటట్లు అధికారులు చూడాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు. ప్రతి యింటికి కిరసనాయిలు సక్రమంగా అందేటట్లు చూడడంలో ఈ కమిటీవారు అధికారులతో సహకరించడానికి తీర్మానించారు. రిలీఫ్ షాపులలో ఉప్పుడుబియ్యంగాక మంచిబియ్యాన్నే యిప్పించవలసిందిగా కలెక్టరును కోరుతూ మరొక తీర్మానం చేశారు.

అనంతపురం

7 వ తేదీని అనంతపురంజిల్లా రజక మహాసభ అనంతపురంలో ఆంధ్రరాష్ట్ర రజక సంఘాధ్యక్షులు శ్రీ ఎగదాల లక్ష్మయ్యగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు ("రజక పత్రిక" సంపాదకులు) గారు సభను ప్రారంభిస్తూ రాయలసీమలో రజకుల కష్టనిష్ఠూరాలను తెలియజేశారు శ్రీ పి. తిమ్మారెడ్డి (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) గారు మరికొందరు ప్రముఖులు కూడా మాట్లాడారు. అనంతపురం మునిసిపాలిటీ వారు రజకులపై వృత్తి పన్ను విధించినందుకు అసమ్మతి తెలుపుతూ తీర్మానం చేశారు. 1009 జి. ఓ.ను అమలుపరచి దోబీఖానాలు ఏర్పాటు చెయ్యాలనీ, వృత్తి సౌకర్యంకొరకు ప్రతి గ్రామంలోని చెరువులన్నింటిని రజక సంఘాలకే యివ్వాలనీ కోరుతూ తీర్మానం చెయ్యబడింది. నూతన సంవత్సరానికి శ్రీ ని ఆదెన్న (కాశిపత్రి)గారు అధ్యక్షులుగా, శ్రీ డి. రంగప్పగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ని నారాయణప్పగారు ఆర్గనైజర్‌గా మరి అయిదుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కర్లపాలెం

కర్లపాలెంగ్రామంలో నూతనంగా నిర్మింపబడ్డ గ్రంథాలయభవనంలో 10 వ తేదీని గ్రామస్థులు సమావేశమై గ్రంథాలయ భవన నిర్మాణానికి చందాలిచ్చిన దాతల నభినందించారు. కొరవ పనులకు ధనసహాయం చెయ్యవలసిందిగాకోరగా, దాతలు 689 రూపాయలు విరాళమిస్తామని వాగ్దానంచేశారు. గ్రంథాలయాన్ని రిజిష్టరుచేయించడానికి తీర్మానంచెయ్యబడింది. శ్రీ చెరుకువాడ వేంకట నరసింహంగారిని సన్మానించడానికి ఏర్పాటు అయిన సన్మానసంఘంవారి కృషిని అభినందిస్తూ, సన్మాననిధికి ఈ గ్రంథాలయం తరఫున 5 రూపాయలను యివ్వడానికి తీర్మానం చేశారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ మరొక తీర్మానం చెయ్యబడింది.

పాణ్యం

ఈ గ్రామస్థులకు కిరసనాయిలు సరిగా దొరకపోవడంచేత పట్టణ కాంగ్రెసువారు, తదితరులు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌తోకలిసి నంద్యాల తహసీల్‌దారువద్దకు రాయబారంవెళ్ళి పరిస్థితిని తెలియజెయ్యగా, ఈ గ్రామంలో కార్డు పద్ధతిని అమలుపరచడానికి ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

టెక్కలి

ఇక్కడి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. వి. భోగారావుగారు సర్వీసట్నానికి బదిలీ చెయ్యబడ్డ సందర్భంలో 7 వ తేదీని హైస్కూలు ఉపాధ్యాయులు ఆయనకు తేనీటి విందుచేశారు కార్యదర్శి శ్రీ పద్మనాభ సుబ్బారావుగారు తదితరులు భోగారావుగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

కాకినాడ

అగ్నికులక్షత్రియ విద్యార్థి ద్వితీయ మహాసభ కాకినాడలో శ్రీ మల్లాది సత్యలింగ నాయకర్ గారి ఛారిటీస్ ఆవరణలో 6,7 తేదీలలో శ్రీ పెదకింగు వీరరాఘవయ్యగారి అధ్యక్షతను జరుపబడింది. శ్రీ కామాది వెంకటరెడ్డిగారు సభను ప్రారంభించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన విద్యార్థిప్రతినిధులు: వెనుకబడిన తమ జాతి సర్వతోముఖ భవిష్యత్తునిగురించి చర్చించారు.

నిడదవోలు

7 వ తేదీ సాయంకాలం స్థానిక వశిష్ఠాశ్రమంలో శ్రీ కాడిమేటి సూర్యకుటుంబశాస్త్రిగారి అధ్యక్షతను స్థానిక దివ్యజ్ఞాన సమాజవార్షిక సభ జరిగింది. నూతన సంవత్సరానికి డాక్టర్ చామర్తి సత్యనారాయణగారు లాడ్జి అధ్యక్షులుగాను, శ్రీ నిడదవోలు శేషగిరిరావుగారు లాడ్జి కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

కృష్ణాజిల్లాలో ఇరిగేషన్ మహాసభలు

ఏర్పాటు చెయ్యడానికి కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులకు అధికారం

బందరు, నవంబర్ 10—

తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం శ్రీ కానూరి వెంకటదాసయ్యగారి అధ్యక్షతను 8 వ తేదీని జరిగింది శ్రీ బొబ్బా నరసయ్యగారి మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానం చేశారు. కోడ్రగుంటసాలెం అగ్రహారం దారు, రైతులమధ్య గల వివాదాలను విచారించిన జిల్లా రైతు కాంగ్రెసు ఉపసంఘంవారి నివేదికను చదివి ఆమోదించడమైనది. ఈ నివేదికను సిద్ధపరచడంలో అధిక శ్రద్ధ, శ్రమ తీసికొన్న ఉపసంఘ సభ్యులను అభినందిస్తూ తీర్మానం చేశారు.

కైకలూరు తాలూకా పెదలంక ఫీడర్‌చేనల్ యక్స్ సర్వీసు మెన్ కాలనీలలో రైతులు పడుతున్న యిబ్బందులను విచారించి జిల్లా రైతు కాంగ్రెస్ సంఘానికి అందజేసిన ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారి నివేదిక చదివి ఆమోదించడ మైనది.

ఈ జిల్లాలో సి. డివిజను, డి. డివిజను ఇరిగేషన్ మహాసభలు గుడివాడలో ఈ నెల 21 వ తేదీని, కవుతరంలో 24 వ తేదీని, బందరులో 28 వ తేదీని, పులిగడ్డలో డిసెంబరు 1 వ తేదీని జరిపించడానికి తగినఏర్పాట్లు చెయ్యడానికి అధ్యక్ష, కార్యదర్శులకు అధికార మివ్వబడింది.

జనపవిత్తనాల ధరలు పెరగడంచేత రైతులు తమ పరిస్థితినుకోని పశువులను మేపుకోవలసి వచ్చింది. అందుచేత ఉత్పత్తిఅయిన పంటలో 1000 కి 2 వంతులు ఎగుమతిక్రింద వినియోగింప బడుతున్నది. ఈ పరిస్థితులను గమనించి వచ్చే సంవత్సరంలోనైనా జనుము విత్తనాలను రైతులకు సప్లయి చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కాశ్మీర్ రంగంలోని మన వీరసైనికులు

పుస్తకాలు పంపించవలసిందని శ్రీ బాపినీడుగారి విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 14—

శ్రీ మాగంటి బాపినీడుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"కాశ్మీర్ రంగంలో యుద్ధం చేస్తున్న మన భారతసేనల సహాయార్థం, తెలుగు వారపత్రికలు, మాస, పక్ష పత్రికలు, నవలలు, ఇతర గ్రంథాలు పాతవీ, క్రొత్తవీ వారికి చదువుకొనడానికి పత్రికాధిపతులు, గ్రంథకర్తలు, ప్రకటనకర్తలు పంపవలసిందిగా కోరుతున్నాను ఇప్పటికి అనేక తమిళ పత్రికలు, గ్రంథాలు వచ్చినవి. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఇటీవల మన సేనలను యుద్ధరంగంలో సందర్శించి, సైనికులకు ప్రబోధం చేశారు.

"ముఖ్యంగా మన సైనికులను ఉత్సాహపరచడానికి, వారికృషి జయప్రదం కావడానికి, వారి విజ్ఞానికాభివృద్ధికి సత్కాలక్షేపానికి దోహదంచేసే పత్రికలను, గ్రంథాలను పంపి, పత్రికాధిపతులు, ప్రకటన కర్తలేగాక ప్రతివ్యక్తి తోడ్పడగలరని విశ్వసిస్తున్నాను. వాటిని ఈ దిగువ చిరునామాకు పంపిన అందజేయగలను" [శ్రీ మాగంటి బాపినీడుగారు, 168, మౌంటురోడ్డు, మద్రాసు]

చెన్నరాష్ట్రానికి మిల్లుగుడ్డ

కొనుగోలుకు ఏర్పాట్లు

మద్రాసు, నవంబర్ 14—

అహమ్మదాబాద్, బరోడా, బొంబాయి, షోలాపూర్‌లలో చెన్నరాష్ట్రానికి కావలసిన మిల్లుగుడ్డను ఖరీదు చేయడానికి మద్రాసు ప్రభుత్వం తన తరఫున 36 మంది ప్రతినిధులను నియమించింది వీరు అప్పుడే మిల్లుగుడ్డను కొనడం ప్రారంభించారు. మొత్తం సరుకును దిగుమతి చేసుకోడానికి సహకారసంఘాలనుంచి, టోకువర్తకులనుంచి 28 మంది ప్రతినిధులు కూడా ఎన్నుకోబడినారు.

ప్రజలకు వస్త్రాలను సరిగా పంపిణీ చేయడంపై ప్రస్తుత కంట్రోల్ విధానం జయప్రదంగా అమలుపరచడం ఆధారపడి వుంటుంది. దీనిని దృష్టిలో వుంచుకొని గుడ్డ పంపిణీకి కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేస్తారు.

మూడు నెలలకొకసర్యాయం జిల్లాలలో గుడ్డ అమ్మకం లెక్కలు తనిఖీ చేయబడుతవి. ఈ తనిఖీలనుబట్టి మున్ముందు పంపవలసిన సరకు నిర్ణయించబడుతుంది.

కడపజిల్లా హిందూస్థానీ పండితుల కార్యవర్గ సమావేశం 20 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు కడప కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది.

అణ్ణామలైయూనివర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మె

(మన విలేఖరి)

చిదంబరం, నవంబర్ 11—

అవసరమైనంత సాధన సామగ్రిని చేకూర్చి, తగినంతమంది అధ్యాపకులను నియమించవలసిందిగా కోరుతూ అణ్ణామలై యూనివర్సిటీ ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యార్థులు నిన్నటి నుంచి తేదీ నిర్ణయంలేకుండా సమ్మెను ప్రారంభించారు.

నిన్న ఉదయం ఎనిమిది గంటలకు జరిగిన ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యార్థుల సర్వ సభ్య సమావేశంలో సమ్మెకట్టాలనే తీర్మానం జయప్రదమైనది. తమ అవసరమైన సాధన సామగ్రి, అధ్యాపకులనుగురించి ఒక మెమోరాండమును సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

సమ్మె సందర్భంలో నియమించబడిన కార్యాచరణ సంఘం మధ్యాహ్నం 11-30 గంటలకు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని కలుసుకొన్నది. ఆ పిమ్మట ఉపాధ్యక్షులు వివిధశాఖల అధికారులతోను, విద్యార్థి ప్రతినిధులతోను రాత్రి ఎనిమిది గంటల వరకు సెనేట్ హాల్‌లో చర్చలు సాగించారు.

తదనంతరమే కార్యాచరణ సంఘం విద్యార్థులను సమావేశపరచి విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునితో జరిపిన చర్చల వివరాలను తెలియజేశారు. ఏదో విధంగా తప్పించుకొనడానికి విశ్వవిద్యాలయం అధికారులు ప్రయత్నిస్తున్నారని అంచేత సమ్మెను కొనసాగించాలని ఈ సమావేశంలో తీర్మానించ బడింది.

యూనివర్సిటీ ఛాన్సలర్‌కు, ప్రోఛాన్సలర్‌కు మద్రాసు ప్రధానికి సమ్మె నిర్ణయం గురించి ఉదయం వేళ టెలిగ్రాములు పంపబడినవి.

అవసరమైన సాధనసామగ్రిని ఈ సంవత్సరాంతంలోగా చేకూర్చి తగినంత మంది అధ్యాపకులను నియమించవలసిందనీ, యోగ్యతలు కల అధ్యాపకులు కుదిరేవరకు పక్షంలో ఎక్కువ జీతాలు యివ్వడానికి సిద్ధపడి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపవలసిందని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని కోరుతూ తయారుచేసిన మెమోరాండంను విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌కు, ప్రోఛాన్సలర్‌కు, సిండికేట్ సభ్యులకు ఉపాధ్యక్షునికి, మద్రాసుప్రధాని విద్యాశాఖ మంత్రికి విద్యార్థులు నిన్న పంపినట్లు తెలుస్తున్నది.

ఇంజనీరింగ్, టెక్నాలజికల్ ఇన్‌స్టిట్యూట్ కమీషన్‌ను ఆహ్వానించి అణ్ణామలై విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, టెక్నాలజీ డిగ్రీలకు రికగ్నిషన్ సంపాదించ వలసిందిగాకూడా మెమోరాండంలో విద్యార్థులు పేర్కొన్నారు.

క్రొత్త ఉపాధ్యక్షుడు

మద్రాస్, నవంబర్ 13—

మద్రాసు ప్రెసిడెన్సీకాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జి. ఎస్. రామానుజం అణ్ణామలై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమించబడినట్లు తెలుస్తున్నది. డాక్టర్ ఎమ్. రత్నస్వామిగారి పదవీకాలం త్వరలో పూర్తికావస్తున్నది.

విపణి వీధి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 15—

అమ్మకం పన్ను	రూ. అ. పై.
నవరసం తిల్లరకం	76. 0.0
పొట్లా బంగారం	114. 0.0
మూసా బంగారం	112. 0.0
వెండి కడ్డీలు	177. 0.0
వెండి తులం	1.10.0

వేరుశెనగ గింజలు

(661 కాసులు) మెసిన్ కరకు కొట్టిన బజారు ధర	148. 0.0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	806. 0.0

కొబ్బరినూనె

(80 కొట్లు) గం డబ్బ 1 6	98. 0.0

ఆముదం

500 కొట్లు) బాబు	886.0.0

పంచదార

(2 బందరు) "కాన్‌పూర్"	107-8.0	108. 8-0

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస శుద్ధ పౌర్ణమి మంగళవారం నవంబర్ 16-వ తేదీ

పౌర్ణమి రాత్రి 11.56 గంటలవరకు

భరణి నక్షత్రం సాయంత్రం 3-32 గంటలవరకు

వర్జ్యం: తెల 3-51 నుంచి 5-20 గంటలవరకు

మద్రాసు రేడియో

బుధవారం, నవంబర్ 17

211 మీటర్లలో: ఉదయం, 7-10 వి. వి. శఠగోపం, (కీర్తనలు). 7-30 వి. ఆర్. తుక్కాణి, (వీణ, గాత్రం). 8-30 జంత్ర సంపత్, (గాత్రపాట). మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం. 5-30 అబ్దుల్లా ఖాన్, (సారంగి). 6-20 ఎస్. నరసింహులు, (గాత్రపాట). 7-0 గంటలకు వి. శ్యామం, వి. బాలజీ. (గాత్రపాట). 7-15 గుణసుందరి, (కీర్తనలు). "పునరాగమనం" తెలుగునాటిక. రచయిత: బుచ్చిబాబు, 8-30 ఎస్. ఎస్. కృష్ణస్వామి అయ్యంగార్, (కీర్తనలు). 9-40 నుంచి వీణ, వేణుగానం.

41-32 మీటర్లలో: ఉదయం, 7-10 తెలుగులో వార్తలు.

31-28 మీటర్లలో: మధ్యాహ్నం. 3-5 తెలుగులో వార్తలు.

60-98 మీటర్లలో: సాయంత్రం. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 హెచ్. ఆర్. నారాయణ్.

ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 21 వ తేదీని విజయవాడలో రజకజన సేవాసంఘం ఆఫీసులో జరుగుతుంది.

"పాలుడ్రిన్" మిమ్ము మలేరియానుంచి రక్షిస్తుంది. సాధారణంగా ఇతర మలేరియా మందులు సేవిస్తే వికటిస్తాయి. కాని "పాలుడ్రిన్" ఆవిధంగా బాధించదు. దీని వాడుక అతి సూక్ష్మం. మూడురోజుల కొకసారి ఒక "పాలుడ్రిన్" టేబ్లెట్, లేక వారానికి మూడు టేబ్లెట్లు సేవిస్తే చాలు. ఇవి మలేరియా ప్రబలంగావుండేరోజులు. మీకు "పాలుడ్రిన్" రక్షణ నొసగుతుండగా మలేరియా విషయమై మీరు భీతిల్ల నవసరం లేదు.

మలేరియానుంచి రక్షణకు "పాలుడ్రిన్" ఒక్కటే శరణ్యం!

ICI ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

కలకత్తా. బొంబాయి. మద్రాసు. న్యూ ఢిల్లీ. కాన్పూర్. కొచ్చిన్

ఐర్లెండు భావి: క్రిస్టమస్ నాటికి బ్రిటన్‌తో తెగతెంపులు

తమ చర్య ఇండో-బ్రిటిష్ రాయబారాలకు విఘాతం కలిగించ నవసరంలేదని ప్రధాని కాస్టెల్లో వివరణ

డబ్లిన్, నవంబర్ 13—

ఐరిష్ ప్రధాని కాస్టెల్లో నేడు ఒక ప్రకటనచేస్తూ, బ్రిటిష్ రాజరికంతో తుది సంబంధాన్ని తెగత్రెంపులు చేసుకోడానికి ఐర్లెండు చేసుకున్న నిర్ణయంవల్ల కామన్వెల్త్‌లో కొత్త ప్రాతిపదికపై భాగస్వామ్యానికి బ్రిటన్ ఇండియాతో జరుపుతున్న రాయబారాలకు అంతరాయం ఏర్పడవచ్చునని విదేశాలలో చెలరేగిన విమర్శలకు సమాధాన మిచ్చారు.

“ఇండియా తన అభిమతానికి అనుగుణ్యమైన ఏ పనినైనా చేయవచ్చు. తన ప్రజల అవసరాలకు తగు చర్య తీసుకోవడానికి ఇండియాకు తగు స్వేచ్ఛవున్నది” అని ఐరిష్ ప్రధాని కాస్టెల్లో ఈ సందర్భంలో ప్రకటించారు.

కాస్టెల్లో ఇంకా ఇలా అన్నారు:

“ఈ చట్టాన్ని మేము రద్దుచెయ్యడం ఒక నిర్మాణాత్మకమైన ప్రతిపాదనే కాని, కామన్‌వెల్త్‌లోని ఇతర దేశాల సంబంధాలలో ఐక్యం కలిగించుకోవడం మా ఉద్దేశ్యంకాదని స్పష్టం చేయదలచుకున్నాను. ఏదేశమైనా బ్రిటిష్ రాజరికంతో సంబంధం పెట్టుకోవాలంటే పెట్టుకోవచ్చు. తనకు ఇష్టంలేకపోతే మానివేయవచ్చు. ఏపని చెయ్యడానికైనా, వెస్టుమినిస్టర్ శాసనం క్రింద ఆయాదేశాలకు సంపూర్ణమైన స్వాతంత్ర్యం వున్నది. మేము తీసుకున్న ఈచర్యవల్ల, ఇదివరకటినుంచి ఇతర కామన్‌వెల్త్ దేశాలతో మాకువున్న సత్సంబంధాలు పెంపొందగలవనే మేము భావిస్తున్నాము”

వచ్చేక్రిస్టమస్‌నాటికి, ఐర్లండు, బ్రిటన్‌తో తనకుగల అన్ని సంబంధాలను తెగత్రెంపులు చేసుకుని సంపూర్ణంగా స్వతంత్రదేశం కాగలదని మిస్టర్ కాస్టెల్లో సూచించారు.

1798 లో ఐర్లండు ప్రజలు బ్రిటన్‌కు వ్యతిరేకంగా తొలిసారిగా విప్లవం తీసుకువచ్చారు. ఆ విప్లవవార్షికోత్సవాన్ని రేపు డబ్లిన్ ప్రజలు మహోత్సవంగా 'మహా కోలాహలంగా జరుపుకుంటున్నారు.

ఈ సందర్భంలో, ఐరిష్ ప్రధాని కాస్టెల్లో, అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేఖరితో సంభాషిస్తూ, 1936 వ సంవత్సరంనాటి విదేశ వ్యవహారాల చట్టాన్ని రద్దు చెయ్యడంవల్ల; బ్రిటిష్ రాజరికపత్యంక్రింద కామన్‌వెల్తులో ఐర్లండుకు పట్టివుంచే అన్నిశాసనాలు రద్దయిపోవడమే కాకుండా, ఐర్లండు సంపూర్ణంగా స్వాతంత్ర్యాన్ని పొందగలదని అన్నారు.

ఈ చట్టాన్ని రద్దు చెయ్యడంవల్ల ఐరిష్ రాజకీయాలలో ఇంకా కుహకుల ప్రమేయం వుండదని కూడా మిస్టర్ స్పష్టం చేశారు.

ఈ శాసనంవల్ల రిపబ్లిక్‌ప్రభుత్వం ఐర్లండులో ఏర్పడడముతో ఐర్లండుకు సంపూర్ణస్వాతంత్ర్యం కూడా వస్తుంది. ఈ శాసనం ఆమోదించబడిన తరువాత స్వాతంత్ర్యానికి సంబంధించినంత వరకు మేము పాటించవలసినది ఏమీవుండదు. అప్పుడు దమననీతిని అవలంబించడానికి, సైనిక న్యాయస్థానాలను, ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పరచడానికి అవకాశం వుండదు.

అప్పుడు ఐరిష్‌జాతి, తన శక్తి సామర్థ్యాలన్నింటిని కేంద్రీకరించి, ఐర్లండ్ విభజనను అంత మొందించడానికి, ఇప్పటికింకా యునైటెడ్ కింగ్‌డంలో అంతర్భాగంగా వుంటూ, బ్రిటిష్ సైనికుల కావలాలోవున్న ఉత్తర ఐర్లండులో ఆరు జిల్లాలను తిరిగి సంపాదించడానికి పాటుపడవచ్చును.

బ్రిటిష్‌వారిపట్ల విద్వేషంలేదు

వేసవి సెలవుల అనంతరం ఐరిష్‌పార్లమెంటు నవంబర్ 17 వ తేదీని తిరిగి సమావేశమైనప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టబడగలదు.

అయితే ఈ బిల్లుకు వ్యతిరేకంగా వుండేవారు వుంటారని నేను అనుకోవడం లేదు. ఏమైన ప్రతికూలత వుండేటట్టు లేదన్ని అణచివెయ్యడానికి సంసిద్ధులమే. కాని క్రిస్టమస్ నాటికే ఈ బిల్లు పూర్తిగా ఆమోదింపబడవచ్చునని నేను విశ్వసిస్తున్నాను.

బ్రిటిష్ రాజరికంతో గల తుదిసంబంధాన్ని సైతం తెగతెంపులు చేసుకోవడంలో, బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఏట్టి చర్యను ఐర్లెండు తలపెట్టడం లేదని ఐరిష్ ప్రధాని కాస్టెల్లో నొక్కి వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

“ఐర్లండు స్వాతంత్ర్యాన్ని సంపాదించిన 1922 సంవత్సరం నుంచి నేటివరకు, ఐరిష్ ప్రభుత్వం తీసుకున్న ప్రతిచర్య, బ్రిటన్‌తో మాకు గల సత్సంబంధాలను పెంపొందించడానికే తోడ్పడింది.

ఇప్పుడు తలపెట్టిన ఈ చర్యవల్ల కూడా బ్రిటన్‌తో మరింత స్నేహంగా వుండడానికి అవకాశం కలగవచ్చును. ఇప్పుడు ఉభయుల మధ్య ఏర్పడబోయే స్నేహ ప్రాబల్యంవల్ల, సద్భావం వల్ల ఐర్లండు విభజనను రద్దు చేయించే కార్యకలాపంలో మాకు బ్రిటిష్‌వారి సహాయ సహకారాలు కూడా లభ్యం కావచ్చును.”

మిస్టర్ కాస్టెల్లో ఇంకా ఇలాఅన్నారు:

“కామన్‌వెల్త్‌నుంచి మేము ఇప్పుడు విడిపోతున్నా, కామన్‌వెల్త్‌లో సభ్యులుగా వున్న దేశాలవారందరితో మేము స్నేహభావంతోనే వుంటాము. వర్తకసౌకర్యాలు, ఇతరసౌకర్యాలకు సంబంధించి నంతవరకు ఈ చర్యవల్ల ఎలాంటి ఆటంకాలు కలుగకాలవు.

కష్టకాలంలో అమెరికా మా ప్రజలకు అనేక విధాల తోడ్పడినదికనుక, సహజంగానే మాకు ఆదేశం అంటే అభిమానం ఎక్కువ. ఐరిష్ ప్రజలు తమ ప్రేమ విశ్వాసాలలో అమెరికాకే ప్రధానస్థానం ఇస్తూవుంటారు. రెండు మూడు తరాలు గడిచిపోయినా అక్కడి ఐరిష్ ప్రజలలో ఈ సంప్రదాయం ఇంకా నెలకొనివున్నది ఐర్లెండువల్ల వారి ప్రేమ ఏమీ తగ్గిపోలేదు. మా రెండు దేశాల మధ్య సత్సంబంధాన్ని పెంపొందించ చేసుకోవడానికి మేము ఎంతో ఉత్సాహపడుతున్నాము. ఇందువల్ల మాకు అవసరమైన డాలర్లు లభ్యంకాగలవు ప్రస్తుతంలో ఒక వాణిజ్య ఒడంబడికను కుదుర్చుకోడానికి రాయబారాలు జరుపుతున్నాము. బహుశా వచ్చే జనవరిలో ఈ ఒడంబడికపై సంతకాలు చెయ్యడం జరుగవచ్చునని మేము భావిస్తున్నాము

ఇప్పుడు ఈ శాసనాన్ని ప్రతిపాదించడం గత 150 సంవత్సరాలుగా ఐరిష్ ప్రజలు ఏ ఆశయాలకోసం పాటుపడ్డారో, ఆ ఆశయాలకు అనుగుణ్యంగానే వున్నది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపటినప్పటినుంచి దేశంలో నెలకొనివున్న శాంతిభద్రతలు, ఇకముందుకూడా నెలకొనగలవని ఇందువల్ల మనకు ఒక విశ్వాసం కలుగుతున్నది. ఇటీవల చిరకాలంగా దేశంలో శాంతిభద్రతలు ఇంత సుస్థిరంగా నెలకొనలేదని చెప్పవచ్చును. ఇందువల్ల మాకు సంపూర్ణస్వాతంత్ర్యం సిద్ధించనున్నది. కనుక ఐర్లండు దేశపు రాజకీయాలలో అభిప్రాయ భేదాలు చాలవరకు నమసిపోవచ్చును. రాజకీయ విభేదాలు లేకుండా చేసుకొన్ననాడు ప్రజలందరు, ఆర్థిక సమస్యల పరిష్కారంకోసం తమ శక్తిసామర్థ్యాలను కేంద్రీకరించి పాటుపడవచ్చును. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో శాంతి నెలకొన్నది. అందువల్ల ఈ ఏడెనిమిది మాసాలలో ఆర్థిక పరిస్థితి కూడా చాలావరకు చక్కబడింది”

ఐరిష్ ప్రధానిఇంకా ఇలా అన్నారు: “ఇదివరలో మాప్రజలు, ప్రభుత్వము, తమ దృష్టిని ఇక్కడ అమలుజరపవలసిన రాజ్యాంగ స్వరూపాన్నిగురించి, దాని అధికారాలన్ని గురించి కేంద్రీకరించి వాదాలు జరుపుకొంటు కాలక్షేపంచేసేవారు. కాని ఇకనుంచి దేశ విభజనను అంతం చెయ్యడానికి, వారు తగువిధంగా కృషిని ప్రారంభించవచ్చును. నైసర్గికంగా చుట్టూ సముద్రమే సరిహద్దుగాగల ఐర్లండు దేశం ఏకదేశం. ఐర్లండు చరిత్ర అంతా ఏకదేశచరిత్ర. 1920 లో బ్రిటిష్ పార్లమెంటు ఉత్తరభాగంలోవున్న ఆరు జిల్లాలను వేరుచేస్తూ ఒక శాసనాన్ని ఆమోదించి దేశాన్ని రెండుగా విభజించింది.

ఉత్తర దేశంలోకాని, దక్షిణ దేశంలోగాని ఒక్క ఐరిష్ పౌరుడైనా విభజన కావాలనలేదు. విభజనకు అనుకూలంగా ఓటు చెయ్యలేదు. ఈ ఆరు జిల్లాలలోను అధికసంఖ్యాకులైన ప్రజలు విభజనకు అనుకూలంగా వున్నారని చెప్పేవారు. ఈ ఆరుజిల్లాలలో కనీసం నాలుగుజిల్లాల ప్రజలు దక్షిణదేశంతో కలిసిపోవడానికే అనుకూలంగా వున్నారనే సత్యాన్ని గమనించలేదని చెప్పవలసివున్నది. పరిస్థితి ఇప్పటివలెనే యథాతథంగా వుండాలనే ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు బెల్ఫాస్టుకు చుట్టుప్రక్కల 20, 30 మైళ్ళ దూరంలో మాత్రమే ఎక్కువగా నివసిస్తున్నారు.”

చెన్నపురిలో బస్సు ఛార్జీల మార్పు

“స్టేజ్ టిక్కట్” విధానం సోమవారంనుంచి అమలు

మద్రాస్, నవంబర్ 15—

చెన్నపురిలో బస్సుఛార్జీలు నేటినుంచి ఒక క్రమపద్ధతిలో పెట్టబడినవి. ప్రస్తుతం కొత్తగా బస్సుఛార్జీల నిర్ణయంలో మొదటిమైలుకు ఒక అణా చొప్పున, ఆటుపైన ప్రతి అరమైలుకు అర్ధణా చొప్పున ఛార్జీలను లెక్కకడుతున్నారు ఈ కొత్త బస్సుఛార్జీల పట్టికను పరిశీలిస్తే, పారిస్‌కార్నర్ నుంచి, సెంట్రల్‌కు మౌంట్‌రోడ్డుకు గల ఛార్జీలు మారనట్లే స్పష్టంకాగలదు.

ఎక్స్‌ప్రెస్ బస్ నం. 8. (పారిస్ నుంచి మైలాపూరుకు), నం. 11 (త్యాగరాయనగర్ నుంచి పారిస్‌కు), నం. 24 (సెల్లిన్‌నుంచి క్వీన్‌మేరిస్ కాలేజికి): ఇవి ఇదివరకువలె కాక తిరిగు ప్రయాణంలో కూడా ఎక్స్‌ప్రెస్ బస్సులు తిరిగ ఇక నడుస్తాయి. పై మూడు బస్ రూట్లలోను ఎక్స్‌ప్రెస్ బస్సులకు, మామూలు బస్సులకు టిక్కట్టు ఛార్జీలలో తేడా ఒక అణామాత్రమే. ప్రజలు ఎక్స్‌ప్రెస్ బస్‌లను ఇతోధికంగా ఉపయోగించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలనే అధికారుల ఉద్దేశం.

ఇప్పుడు ఈ కొత్తరకం ఛార్జీలపద్ధతిని ప్రవేశపెడుతున్నందుకు ఫలితంగా ట్రాన్స్‌పోర్ట్ అధికారులకు, ప్రయాణీకులు తక్కువగావున్న ప్రాంతాలనుంచి, రద్దీ అధికంగావున్న ప్రాంతాలకు బస్సులను మళ్ళించడానికి సాధ్యపడుతుంది. ఇదివరలో కండక్టర్లకు ఒకే రూట్‌కు సంబంధించిన ముద్రితమైన టిక్కట్టు పుస్తకాలను సరఫరా చేస్తుండేవారు.

ఇకమీద గిండీరేసులకు వెళ్లేవారికి గవర్నమెంటు బస్సులలో ప్రయాణం చేసే సదుపాయం చేయబడుతుంది. ఇందుకై అధికారులు తగిన ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి గిండీరేసులు జరిగే సమయంలో పారిస్ కార్నర్‌నుంచి గిండీకి, మౌంట్‌రోడ్‌నుంచి గిండీకి బస్సులు నడుస్తాయి పీటిలో టిక్కట్టు ఛార్జీ ఎనిమిదణాలు. ఈ బస్సులు వగలు 11-30 గంటలకు 2-30 గంటలకు మధ్య నడుస్తాయి. ఇక తిరుగు ప్రయాణం సందర్భంలో ఏకకాలంలో గిండీనుంచి 20 బస్సులను నడుపుతారు.

ఇదివరలో ముద్రించబడిన టిక్కట్లు ఇంకా ఒక నెలరోజులలో వినియోగం అయిపోతాయి ఆటుపైన స్టేజ్ టిక్కట్ల పద్ధతిని కొత్త టిక్కట్లు అమలులోకి వస్తాయి.

మద్రాస్, నవంబర్ 15—

మద్రాస్ ప్రభుత్వం 1946 లో చేసిన స్వంత అడవుల రక్షణ చట్టం కాలపరిమితి మరొక ఏడాదివరకు పొడిగింపు చేస్తూ మద్రాస్‌ప్రభుత్వ, నేడొక ప్రకటన చేసింది. జమీందారీ, రైత్వారీ ప్రాంతాలలోని స్వంత అడవుల రక్షణ దృష్ట్యా ప్రభుత్వం 3-12-1946 వ తేదీన ఈ శాసనం చేసింది.

నిర్దోషినని కార్కరే వాఙ్మూలం

బాంబు ప్రయోగంతోగాని, హత్యతోగాని తనకు సంబంధం లేదని మూడవ ముద్దాయి ప్రకటన

లాల్‌ఖిల్లా, నవంబర్ 15—

గాంధీజీ హత్యాభియోగంలో మూడవ ముద్దాయి విష్ణు కార్కరే నేడు స్పెషల్ కోర్టులో వాఙ్మూలమిస్తూ తనపై ప్రాసిక్యూషన్‌వారు చేసిన నేరారోపణలన్నీ పూర్తిగా అసత్యములని, తను ఒక్క నేరాన్నికూడా ఆమోదించనని అన్నాడు.

తనపై చేయబడిన నేరారోపణలు సత్యంగా లేవు సరికదా స్పష్టంగాకూడా లేవని వివరిస్తూ న్యాయశాస్త్రం ప్రకారం అవి చెల్లనేరవని వాదించాడు.

ఈ కేసును విచారించేందుకు స్పెషల్‌కోర్టుకు అధికారంలేదని వాదిస్తూ, “ఈ అభియోగంలో చేయబడిన నేరారోపణలను విచారించడానికి న్యాయశాస్త్రరీత్యా ఈ కోర్టువారికి అధికారంలేదు” అని కార్కరే అన్నాడు.

తల్లికి యిచ్చిన వాగ్దానం

బొంబాయిరాష్ట్రం రత్నగిరి జిల్లాలోని ఒక గ్రామంలో గౌరవ మర్యాదలు కలిగివున్న ఒక బ్రాహ్మణ కుటుంబంలో తాను జన్మించినానని, జనితనంనుంచి తనకు హిందూ సంస్కృతి విశిష్టత బోధించబడిందని వివరిస్తూ కార్కరే ఇలా అన్నాడు:-

“మా అమ్మ మరణశయ్యపైనుండగా హిందూ మహోద్ధరణకు, హిందూ సంస్కృతిది, అభివృద్ధికి, హిందూ సోదరుల అభ్యున్నతికి నా జీవితాంతంవరకు కృషిచేయగలనని ప్రమాణం చేశాను నాకు చేతనైనంతవరకు ఈ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడానికే నేను ఇంతవరకు కృషి చేస్తున్నాను.”

తనకు తగిన డబ్బు లేకపోవడంచేత చదువుకు స్వస్తిచెప్పి, ఉదరపోషణ నిమిత్తమై 1935 లో అహమ్మద్ నగర్‌లో టీ దుకాణం పెట్టుకొన్నట్టు వివరించి, రాజకీయాలలో తానెలా ప్రవేశించింది వివరిస్తూ 1937 లో జరిగిన ఎన్నికలలో హిందూమహాసభ అభ్యర్థికి తాను వలంటీరుగా పనిచేసినానని, 1938 లో హిందూమహాసభ సభ్యత్వం తనకు లభించిందని, కొంతకాలానికి పంచదార తగినంత దొరకక పోవడంచేత టీదుకాణాన్ని ఎత్తివేసి, క్రమేపీ సాంఘిక సేవలో పడిపోయినానని కార్కరే అన్నాడు.

1942 లో హిందూమహాసభ అభ్యర్థిగా అహమ్మద్‌నగర్ మునిసిపల్ కౌన్సిలర్స్ ఎన్నికలో పోటీచేసి, గెలిచి, రాజకీయ దృక్పథంలో గాక కేవలం సంఘసేవ దృష్ట్యామాత్రమే తాను కృషి చేస్తూ వచ్చినానని వివరిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

“నవఖాలీలో హత్యాకాండలు జరిగిన సమ్మట అక్కడి హిందువులకు సేవ చేయాలన్న తలంపుతో ఆ ప్రాంతంలో పర్యటన చేయడానికి వెళ్లాను. నేను గాంధీజీ ప్రార్థనసభకు తిరిగివస్తూవుండగా ఒక హిందూబాలుడు హత్య గావించబడినాడు. అప్పుడు ఈ సంగతి వివరిస్తూ నేను గాంధీజీకి ఒక లేఖ వ్రాశాను. కలహాల నివారణకు అందులో నేను సలహాయికూడా యిచ్చాను.

“తదనంతరం పంజాబులో మతకలహాలు ఉద్భవించగా అహమ్మద్‌నగర్‌లోని హిందూ శరణార్థులకు కల్పించవలసిన సౌకర్యాలను వివరిస్తూ, బొంబాయి ప్రధాని బి. జి. ఖేర్‌కు, హోంశాఖ మంత్రి మొరార్జీ దేశాయికి నేను రిజిస్టర్డ్ ఉత్తరాలు వ్రాశాను. ఆ ఉత్తరాలకు నాకు సమాధానం రాకపోవడంచేత కొన్ని పత్రికలలో బహిరంగ లేఖలు వ్రాశాను. శరణార్థులకు సహాయం చేస్తున్న సమయంలోనే మదన్‌లాల్‌తో నాకు పరిచయం కలిగింది.”

“బొంబాయి సమీపంలో నున్న చెంబూర్ శరణార్థుల కేంద్రానికి నేను వెళ్ళగా నన్ను నిర్వహించవలసిందిగా బొంబాయి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.”

మదన్‌లాల్‌తో నా సంబంధం

“చెంబూరు శరణార్థుల కేంద్రంలోనే తనకు మదన్‌లాల్‌తో పరిచయం ఏర్పడినట్టు వివరిస్తూ, తన వివాహాన్ని ఏర్పాటుచేసుకొనే సందర్భంలో తనవెంట ఢిల్లీరావలసిందిగా మదన్‌లాల్ కోరడం వల్లనే తాను ఢిల్లీలో ముస్లిములపట్ల గాంధీజీ చూపుతున్న అభిమానాన్ని నిరసిస్తూ, శాంతియుతంగా ప్రదర్శనాలను జరపాలని అందులో తానుకూడా పాల్గొనాలని తనను మదన్‌లాల్ కోరినట్టుకూడా కార్కరే చెప్పాడు.

“జనవరి 15వ తేదీన బయలుదేరి మేమిద్దరం జనవరి 17 వ తేదీనాటికి ఢిల్లీ చేరాము. జనవరి 19 వ తేదీన మదన్‌లాల్ వివాహాన్ని నిశ్చయించే సందర్భంలో తమ యింట్లో విడిది చేయవలసిందని మదన్‌లాల్ చుట్టం మమ్ము కోరాడు.

“జనవరి 20 వ తేదీ మధ్యాహ్నమే ఆ సాయంత్రం గాంధీజీ ప్రార్థన సభను శాంతియుతంగా హిందూ శరణార్థులు ఒక ప్రదర్శనాన్ని జరపడానికి నిర్ణయించినట్టు మదన్‌లాల్ నాతో చెప్పాడు. నన్ను ఎవరైనా గుర్తుపట్టవచ్చునని, అందుచేత ప్రార్థనసభకు నేను ఒక్కడినే రాగలనని మదన్‌లాల్‌తో అన్నాను. మదన్‌లాల్ వెంటగాని, తదితరుల వెంటగాని వెళ్ళడం నాకు సుతరామూ యిష్టంలేదు.”

“నేను బిర్లాభవనానికి వచ్చేసరికి, ప్రార్థన సభలో బాంబు ప్రయోగించబడిందని, మదన్‌లాల్ అరెస్టు గావించబడినాడని విన్నాను అంతటితో భయంపుట్టి అక్కడినుంచి బయలుదేరి, చీకటి పడిన తరువాత పాతఢిల్లీ స్టేషన్‌కు వెళ్ళి ముత్రాకు రైలు ఎక్కి వెళ్ళాను. ముత్రాలో రెండు రోజులువుండి, తిరిగి చెంబూరు శరణార్థుల కేంద్రానికి వెళ్ళాను.”

గాంధీజీ హత్యా వార్తను పత్రికలలో చదివి మాత్రమే తాను తెలుసుకున్నానని వివరిస్తూ కార్కరే ఇంకా ఇలా అన్నాడు.

“గాంధీజీ హత్యతో నాకు ఎలాంటి సంబంధం లేనేలేదు. 1948 జనవరి 30 వ తేదీన నేను ఢిల్లీలో లేను. నేను కుట్రచేయలేదు. ఏ కుట్రతోనూ నాకు ప్రమేయంలేదు.”

తనపై చేయబడిన నేరారోపణలను సమర్థిస్తూ ప్రాసిక్యూషన్ సాక్షులు చెప్పిన సాక్ష్యాన్ని ఖండిస్తూ అప్రూవర్ బాడ్గే చెప్పిన సాక్ష్యాన్ని గురించి కార్కరే ఇలా అన్నాడు:—

“బాడ్గేవంటి వ్యక్తిని ఎంతగా విమర్శించినా అది సరిపోదు. అతడు వచ్చిఅబద్ధాలు, కట్టుకథలుచెప్పి, తన ప్రాణం దక్కించుకోడానికి అనేకపాట్లు పడ్డాడు. పైగా తాను చెబుతున్న ప్రతిమాటా సత్యమని నమ్మించడానికి ఎంతగానో అభినయించాడు.”

బాడ్గే చెప్పినట్టు గత జులై నెలలోగాని, ఆగస్టులోగాని తాను, ఆప్టే కలిసి అతనిదగ్గర మూడువేల రూపాయలు మందుగుండు, ఆయుధాలు కొనలేదని కోర్టువారికి చెప్పాడు. జనవరి 20 వ తేదీన తాను వారితోకలిసి బిర్లా భవనానికి వెళ్ళలేదని, హిందూమహాసభ వెనక ఆడవిలోకి కూడా రాలేదని బాడ్గే చెప్పాడు కదా అన్నాడు. మెరినా హోటలుకుకూడా తాను వెళ్ళలేదని వివరించాడు.

మేము ఏడుగురం కలిసి ఒక్కసర్యాయంగా హాండ్‌గ్రనేడ్లు విసరాలని తాను మెరీనాహోటల్‌లో చెప్పినట్టుగా బాడ్గే చెప్పిన సాక్ష్యం సర్వాబద్ధం అన్నాడు.

బాడ్గే చెప్పినట్టు తను ఆనాడు దుస్తులు మార్చుకోలేదని, మారుపేరుతో వ్యవహరించలేదని కూడా అన్నాడు. తన సామానులను మెరీనా హోటలుకు చేర్చలేదని బాడ్గే చెప్పిన విషయాన్ని కోర్టువారు గుర్తించాలని కోరాడు.

శ్రీ మొరార్జీ సాక్ష్యం

తనపైన ప్రొఫెసర్ జైన్ చెప్పిన సాక్ష్యాన్ని గురించి ప్రస్తావిస్తూ మదన్‌లాల్‌ను వెంటబెట్టుకొని తాను ఎన్నడూ ప్రొఫెసర్ జైన్ ఇంటికి వెళ్ళలేదని, ఇతరులెవ్వరూ తనను ఆయనకు పరిచయం చేయలేదని కూడా కోర్టువారికి విన్నవించాడు

పిస్తోలు తీసుకొనిరావడానికి తాను, ఆప్టే కలిసి ఎన్నడూ గోస్వామి సోదరుల దగ్గరకు వెళ్ళలేదని, అసలు వారితో తనకు ఏవిధమైన సంబంధంలేదని చెప్పాడు. గోస్వామి సోదరులు, దొంగతనంగా ఆయుధాలు, మందుగుండు రవాణాచేస్తూ, పోలీసులను తృప్తిపరచడానికి తనమీద ఇలా అబద్ధపు సాక్ష్యం చెబుతున్నారని అన్నాడు.

ప్రొఫెసర్ జైన్ సాక్ష్యాన్ని బలపరచడానికి బొంబాయి హోంశాఖా మంత్రి శ్రీమొరార్జీ దేశాయ్ సాక్ష్యంచెప్పాడని, అంతకు మినహా ఆయన సాక్ష్యం చెప్పవలసిన అవసరంలేదని అంటూ ప్రొఫెసర్ జైన్‌తో తనకు ఏవిధమైన సంబంధం లేదని వివరించాడు.

తాను మదన్‌లాల్‌ను వెంటబెట్టుకొని సావర్కార్ ఇంటికి వెళ్ళినట్టు సావర్కార్ చెప్పిన సాక్ష్యం సర్వాబద్ధం అనికూడా అన్నాడు.

తాను సనాతన హిందూ కుటుంబానికి చెందడం వలన హిందువులు కష్టపడుతున్నప్పుడు తాను మానసికంగా బాధపడుతూ వారికి శక్తికొలది సహాయం చేయడానికి తహతహలాడే వాడినని అన్నాడు.

దత్తాత్రా అనే గ్రామంలో తాను స్వయంగా శరణార్థుల కేంద్రాన్ని ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసినట్లు శ్రీమతి సుచేతాదేవిని బలవంతానముస్లింలు తీసుకొనిపోవడానికి ప్రయత్నించిన సందర్భంలో తాను తన సహచరులతో కలిసి ముస్లింల ప్రయత్నాన్ని ఎదుర్కొన్నాం అనికూడా కార్కరే కోర్టువారికి చెప్పుకున్నాడు.

ధర్మవరం కో-ఆపరేటివ్ బ్యాంకి రజతోత్సవం

ధర్మవరం, నవంబర్ 8—

ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకి రజతోత్సవం 6 వ తేదీని జరుపబడింది. ఈ సందర్భంలో నాటి సాయంత్రం 4 గంటలకు బ్యాంకి ఆవరణలో మద్రాసు కో-ఆపరేటివ్ సొసైటీస్ జాయింటు రిజిస్ట్రార్ శ్రీ జి. విశ్వనాథం చెట్టిగారి అధ్యక్షతను సభ జరిగింది.

అధ్యక్షునికి బ్యాంకి కార్యవర్గం తరఫున సన్మానపత్రం సమర్పించబడింది. దానితో సభ్యులకు యిచ్చే ఋణాలు మూడేండ్లలోగాక అయిదేండ్లలో తీర్చడానికి ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరారు.

ప్రముఖులు పంపిన సందేశాలను కార్యదర్శి చదివారు.

గవర్నమెంటు ప్లీడర్ శ్రీ కె. ఎస్. రామచారిగారు (అనంతపురం) గాంధీజీ శిలావిగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీ వప్పూరు రామాచార్యులుగారు, రావుబహదూర్ శ్రీ పి. లక్ష్మయ్యగారు, మరికొందరు ఉపన్యసించారు.

వందనసమర్పణ జరిగిన తర్వాత సభ్యులకు పండ్లు, తాంబూలాలు పంచిపెట్టబడినవి.

రాత్రి అధ్యక్షుడు శ్రీ పొగాల బాలప్పగారు విందుచేశారు బ్యాంకి భవనం బహు సుందరంగా అలంకరించబడింది.

చెన్నపురిలో నానక్ జన్మదినోత్సవం

మద్రాసు, నవంబర్ 14—

శ్రీ గురునానక్ జన్మదినోత్సవ సందర్భంలో, గురునానక్ సాత్ సంఘం సభ్యులు నేటి వుదయం రాజాజీ హాల్‌లో “గ్రంథ్” పఠన ప్రారంభించారు. 48 గంటలపాటు సాగే ఈ పఠన కార్యక్రమం మంగళవారం వుదయం తొమ్మిది గంటలకు సమాప్తమవుతుంది. ఆనాడే శ్రీ నానక్ జన్మదినోత్సవం.

మద్రాసు గవర్నరు, ఆయన సతీమణి మంగళవారంనాడు వుత్సవానికి హాజరవుతారు.

కిర్పాల్ గిల్ (అధ్యక్షుడు), విజయనగరం మహారాణి (పోషకురాలు), సర్దార్ సర్ ముఖ్ సింగ్. (కార్యదర్శి), శ్రీ ఎస్.సి భారతి (కోశాధికారి) ప్రభృతులుగల ఆహ్వానసంఘ సభ్యులు గవర్నర్ దంపతులకు స్వాగతమిస్తారు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

ఏస్. ఏల్. జి. డిపో, తూత్తుకూడి వద్దవున్న ఈ క్రింది స్టోర్సును కొని, తీసుకుపోవడానికి సీలుల్ కవర్లలో సీల్డ్ టెండర్లను పంపవచ్చును:

లాట్ నం.	స్టోర్సు	పరిమాణం	రిజర్వు ధర
1.	శిథిలమైన స్టీల్ పాంటూన్. రెక్టాంగ్యులర్. (సైజు 5'×5'×7' అరు సైపులూ 3/16" మైల్డ్‌స్టీల్ ప్లేట్‌తో చేయబడినవి. కార్నర్సు ఛాంపర్డ్)	దాదాపు 1,700 నంబర్లు	ఒక్కొక్కటి రు. 130.
	షరా: 100 నంబర్లకు తక్కువకానట్టి 500 నంబర్లకు మించనట్టి పరిమాణానికి సాధారణంగా ధరలు తెలియజేయాలి; పరిస్థితి అనుకూలిస్తే అంతకన్న తక్కువ పరిమాణానికి పంపే ఆఫర్లు గురించి ఆలోచించబడుతుంది.		
2.	ఎం. కె. 6. ఆంగిల్స్ కట్ అండ్ షాప్డ్ కెన్ డ్ 2' 9" (1¼"×1¼")	223 ట్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 10,000.
3.	ఎం. కె. 5 ఆంగిల్స్ కట్ షాప్డ్ కెన్ డ్ 4' 9" (1¼"×1¼")	53 ట్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 4,200.
4.	ఎం. కె. 7లు 9 కార్నర్ ప్లేట్స్ గస్సెట్స్ వగైరా.	22 ట్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 1,500.
5.	ఎం. కె. 4 స్టైపనర్స్ 1' 6"	400 ట్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 13,500.

సూపర్‌స్క్రయిబ్ రెఫరెన్స్: టెండర్ నం. ఆర్ సి ఎమ్/29892/ఎం. ఎస్.

టెండర్లు చేరవలసిన కడపటి తేదీ: 14-12-1948 ని మధ్యాహ్నం 3 గంటలు.

టెండర్లను బహిరంగంగా తెరవడం: 14-12-1948ని మధ్యాహ్నం 4 గంటలకు.

13-1-1949ని టెండర్లు ఆమోదించబడుతాయి.

ఎర్నెస్టుమనీ: టెండర్ విలువలో 10% కు తక్కువకాని మొత్తాన్ని ఇంపీరియల్ బ్యాంకులోగాని, లేక, రిజర్వు బ్యాంకులోగాని, లేక గవర్నమెంటు ట్రెజరీలోగాని రీజినల్ కమిషనర్ (డిస్‌పోజల్స్) మద్రాసు పేరట, “రెవిన్యూ డిపోజిట్ సెంట్రల్” అనే శీర్షికకింద డిపోజిట్ చేసి, అప్పుడు పొందిన చెలాన్‌ను, లేక రశీదును టెండర్‌తో చేర్చి పంపాలి. బ్యాంక్ డ్రాఫ్టులను, లేక చెక్కులను స్వీకరించరు.

అమ్మకం ఫారమ్ కాన్, 117 లోని షరతులకు షరతులకు అనుగుణంగా జరుగుతుంది. దీనిని న్యూ ఢిల్లీ/బొంబాయి/కాన్పూర్/కలకత్తా/మద్రాసులలోని అన్ని డిస్‌పోజల్స్ ఆఫీసులలోను చూడవచ్చును.

టెండర్ డాక్యుమెంట్ల పూర్తి సెట్టును రీజినల్ కమిషనర్ (డిస్‌పోజల్స్) మద్రాసుకు రు. 5/- రొక్కరూపంగా చెల్లించి పొందవచ్చును. టెండర్ ఖరీదు వాపస్ చేయబడదు. ఒకరు తెచ్చుకున్న టెండర్ ఫారమును మరొకరు ఉపయోగించకూడదు.

ఈ ఆఫీసుకు దరఖాస్తు చేసుకుని, స్టోర్సును పరిశీలించడానికి పెర్మిట్‌ను పొందవచ్చును.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్),
సదరన్ సర్కిల్,
యునైటెడ్‌ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

AC/RCDM 14

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని మీ సరియైన చర్య గురించిన్ని మీరు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపై మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ మీరు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసితంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము స్త్రీ సుఖము, సంతానము, విధినిశేషములు, లాటరీ, ఆకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేవైన ఉన్న మెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయడమగును వివరముల మా పూలీపై వి పంపబడును. మేము పంపిన రోగటా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు పండిట్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A P.M.) KARTARPUR. (E.P)

మీరు శైశవము నుండే మీలో వ్యాధి వ్యంతకాలు కలిపించాయి: వాటి నిర్మూలనకు జగత్ప్రసిద్ధమైన హాండ్ బ్రాండ్ హెయిర్ డై వాడండి ఇది శిరస్సుమీది చర్మానికి హాని చేయదు

పోర్ట్ లెండ్ సిమెంట్

కరాచీనుంచి తెప్పించినది

ప్రస్తుతం లభించు స్థలం:

మెసర్స్ ఇండో-పాకిస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

110/111, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు

దీనిని తెప్పించుకోదలచినవారు ఈ క్రిందివారినుండి అథరైజేషన్ పొందవలెను

ది ఆనరరీ సిమెంట్ కంట్రోలర్ టు ది గవర్నమెంట్ ఆఫ్ మెడ్రాస్, 9, మౌంట్‌రోడ్డు, మెడ్రాస్ మరియు 33, అవనాశి రోడ్డు, కోయంబుత్తూరు.

మద్రాసులో కంపెనీ గిడ్డంగులవద్ద ధర బస్తా ఒకటికి రు. 144/- వలయువారు ఈ క్రింది విలాసానికి దరఖాస్తు చేసుకోవచ్చును:

ఇండో-పాకిస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

110/111, ఆర్మీనియన్ స్ట్రీట్

పోస్ట్‌బాక్స్ నం. 1887

మద్రాసు

దీనికి కావలసిన అథరైజేషన్లకు తగు ఏర్పాట్లను మేము చేస్తాము

అన్నివిధములయిన దగ్గులకు

'ZEPHROL'

TRADE MARK

'జెఫ్రాల్' దగ్గు సిరప్

యం అండ్ బి వారిచే తయారు చేయబడినది

పిల్లలకు ముఖ్యముగా ఇష్టమయినది



MAY & BAKER

మే అండ్ బేకర్- బొంబాయి . మద్రాసు . కలకత్తా . లక్నో

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపించినారు. మేముఅమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) “లక్ష్మి బ్రాండ్ జామానూనె” (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచునాము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్‌చంద్ శోబాచంద్,

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్

35, నైనియప్ప నాయక్ వీధి మదరాస్ 3.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 272
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
17-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

80613

చాంగ్ పతనం తథ్యమట

న్యూయార్క్, నవంబర్ 16—

చాంగ్-కై-షేక్ ప్రభుత్వ పతన సమయం ఆసన్నమైందని, కమ్యూనిస్టులతో రాజీకి రాయబారాలు ప్రారంభించవలసిన తరుణం వచ్చిందని చాలామంది చైనా ప్రభుత్వాధికారులు అంటున్నారని ఇచ్చటి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు. ఈ పరిస్థితిలో నాన్‌కింగ్‌కు అమెరికా ఎంతగా సహాయం చేసినా నిష్ప్రయోజనమే కాగలదని కూడా అంటున్నారు. (యు. పి. ఐ.)

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణ సమస్యనుగురించి చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 16—

కాంగ్రెసుసంస్థ నిర్మాణాన్ని గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేటి ఉదయం సమావేశంలో తిరిగి చర్చించింది.

మణిపూర్, త్రిపుర, లూషాయిహిల్ సంస్థానాలలోని కాంగ్రెసు సంస్థలు అస్సాం రాష్ట్ర కాంగ్రెస్‌లో చేరిపోవలెనని, కూచ్ బీహార్ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో చేరవలెనని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి సమావేశంలో పూర్వాచల ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ స్థాపనను గురించి కూడా చర్చించినదని తెలుస్తున్నది.

భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణసమస్యను గురించి చర్చించడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి రేపు సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ప్రస్తుతంలో ధరలు విపరీతంగా పెరిగిపోతూ వుండడం దృష్ట్యా దేశంలో ఆర్థిక పరిస్థితినిగురించి కూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చించగలదని తెలుస్తున్నది.

జమీందారీల రద్దునుగురించి, జాతీయ భాషను గురించికూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చర్చించగలదని తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ హాజరు కానందున రేపటికి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 16—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి ఉదయం సర్దార్ వల్లభాయిపటేల్ ఇంటిలో సమావేశమైంది కాని, పండిట్ నెహ్రూ హాజరు కానందున, ఒక గంటసేపు అయిన తరువాత సభ్యులు ఎవరి ఇండ్లకు వారు వెళ్ళిపోయారు. కాని నేటి సమావేశంలో అనేక విషయాలను గురించి చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తిరిగి రేపు ఉదయం సమావేశం కానున్నది.

రష్యాపై మిత్రరాజ్యసమితికి చైనా ఫిర్యాదు చేస్తుందా?

మిత్రత్వ సంధికి వ్యతిరేకంగా నడుస్తున్నదని ఆరోపణ



సుచౌ యుద్ధ ఫలితంపై పరస్పర విరుద్ధ వార్తలు

ఆ నగరం కమ్యూనిస్టుల వశమైనట్టు అమెరికన్ వార్తలు సూచిస్తుండగా, వారు పలాయితులౌతున్నారని ప్రభుత్వ వార్తాసంస్థ ప్రకటన

నాన్‌కింగ్, నవంబర్ 16—

చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం చైనీస్ కమ్యూనిస్టులకు సైనిక సహాయం అందజేసినందుకు రష్యాను నిందిస్తూ, 1945 వ సంవత్సరంలో జరిగిన సినో-సోవియెట్ మిత్రత్వ సంధికి అనేకవిధాల భంగకరంగా ప్రవర్తించిందని ఆరోపిస్తూ త్వరలోనే ఒక ప్రకటనచేయవచ్చునని నిన్నరాత్రి ఇక్కడ తెలుస్తున్నది.

ఈలోగా నాన్‌కింగ్ భవితవ్యమంతా ఆధారపడివున్న సుచౌనగరం నిన్న రాత్రి కమ్యూనిస్టు సేనల వశమైందని, ఇప్పుడింక చైనా ప్రభుత్వాన్ని, విదేశీయ రాయబార కార్యాలయాలను కూడా నాన్‌కింగ్‌నుంచి తప్పించి దక్షిణ దిశగా వున్న మరొక నగరానికి తరలించడం ఏక్షణంలోనైనా సంభవమని షాంఘైలోని అమెరికన్ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

నాన్‌కింగ్ సుచౌకు దక్షిణంగా 200 మైళ్ళ దూరంలో వున్నది.

అమెరికన్ అధికారులు సెంట్రల్ చైనాలోని అన్హై, కియాంగ్సీ, చెకియాంగ్—ఫుకీన్, ఈ నాలుగు చైనీస్ రాష్ట్రాలలోను గల అమెరికన్ పౌరులను ఆ రాష్ట్రాలను విడిచి వెళ్ళిపోవలసిందని ఆజ్ఞాపించారు.

షాంఘైలోను, కమ్యూనిస్టు ముట్టడి ప్రమాదం గల యితర నగరాలలోనూ గల చైనీస్ భాగ్యవంతులు దక్షిణ చైనాలోని కాంటన్, హాంగ్‌కాంగ్ నగరాలకు విమానాలలో తరలి వెళ్ళిపోతున్నారని తెలుస్తున్నది. వచ్చేవారం నాటికి ఈ నగరాలకు ఈ విధంగా పారిపోయివచ్చిన చైనీస్ భాగ్యవంతులు 10,000 మంది వరకు వుండగలరని కూడా తెలుస్తున్నది.

చైనీస్ పౌర విమానయానాల సర్వీసులకు సంబంధించిన సామగ్రిని వేరు షాంఘైనుంచి కాంటన్‌కు సమీపంగాగల ఒక విమానాశ్రయానికి మారుస్తున్నారు.

షాంటుంగ్, హోనాన్ రాష్ట్రాల నుంచి వైదొలగివచ్చే కాందిశీకుల సౌకర్యంకొరకు చైనా ప్రభుత్వం నిర్వహిస్తున్న మర్చెంటుస్టీమ్ నావిగేషన్ కంపెనీ నాన్‌కింగ్‌కు ఏడు నౌకలను పంపించింది.

తూర్పు హోపైలోని నేలబొగ్గుగనుల ప్రాంతంలోని ప్రభుత్వ సేనలలో కొన్నింటిని ప్రభుత్వం టీన్‌ట్సిన్‌కు సుమారు 110 మైళ్ళలోగల లాన్‌సీన్ ప్రాంతానికి ఉపసంహరిస్తున్నదని ఉత్తర రంగం నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

అనేకదిశాలుగా తమకే విజయ పరంపర చేకూరుతున్నదని చైనా ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చిందిగాని, ఇప్పుడు మళ్లీ ఎక్కడమూ చినా కమ్యూనిస్టులదే పైచేయిగా వున్నట్లు తెలుస్తున్నది.

సుచౌకు ఉత్తరంగా 35 మైళ్ళలో రైలు మార్గంపై గల సుసీన్ వద్ద పరిస్థితి మిక్కిలి విషమంగా వున్నదని తెలుస్తున్నది.

ఈ నగరం వద్ద ప్రభుత్వ సేనలను నాలుగు కమ్యూనిస్టు సేనలు జనరల్ చెన్ యీ, జనరల్ చెంగ్ హెంగ్‌ల నాయకత్వంక్రింద సుచౌకు పశ్చిమంగా వున్న క్వాంగ్‌క్యూ ప్రాంతంనుంచి శరవేగంతో పురోగమించి వచ్చి ఉక్కుమ్మడిని ముట్టడిస్తున్నవి.

సుసీన్‌కు కొంచెం ఉత్తరంగా ప్రభుత్వ సేనలకు, కమ్యూనిస్టు సేనలకు మధ్య సంకుల సమరం జరుగుతున్నది. ఈ రైల్వే జంక్షన్‌ను ఎలాగైనా స్వాధీనం చేసుకొనే వుద్దేశంతో ఇక్కడకు ఎడతెరపి లేకుండా కమ్యూనిస్టు సేనలు వచ్చి పడుతున్నవి.

ఇక్కడకు ఇంకా పశ్చిమంగావున్న ప్రభుత్వ సేనలుకూడా విశేష విపత్కర పరిస్థితికి గురియై వున్నవి. కమ్యూనిస్టు సేనానులలో ప్రఖ్యాతిగన్న జనరల్ లియూపో-చెంగ్ (ఈయనకు ఒకకన్ను లేదు.) నాలుగు సేనలను సమాయత్తపరచి వాటిని దక్షిణంగా ఈ ప్రాంతంపైకి అర్ధచంద్రాకారంగా హోనాన్-కియాంగ్సూ ప్రాంతంగుండా పురోగమింప జేశాడు.

ఈ నాలుగు కమ్యూనిస్టు సేనలు ఇప్పుడు ఆగ్నేయదిశగా పురోగమించివచ్చి అక్కడ ప్రభుత్వ సేనాని జనరల్ హ్వాంగ్‌పీక్ నాయకత్వంక్రింద పోరాడుతున్న ప్రభుత్వసేనల వెన్నుపై పొడవడానికి యత్నిస్తున్నవి.

ఈ సేనలలో కొంతభాగం అప్పుడే సుసీన్‌కు పశ్చిమంగా వున్న సుకీక్స్యూను చేరినవి. ఈ కమ్యూనిస్టుల పురోగమనాన్ని ప్రతిఘటించే నిమిత్తం ప్రభుత్వసేనలు మూడు రక్షణ శ్రేణులుగా ఏర్పడినవి. వీటిలో ఒక సైన్యం సుచ్యూకు, యంగ్ చెంగ్‌లకు మధ్యగాను, మరొకటి సుసీన్‌కు తూర్పు దిశనుంచి, దక్షిణ దిశవరకు, వేరొకటి మంచూరియా రంగం నుంచి పెంగ్‌పూ దక్షిణ దిశల మధ్యగాను వ్యాపించివున్నవి.

యాంగ్‌ట్సీనది ఉత్తరపుగట్టుకు సమీపంలో గల చైనీస్‌కు తూర్పుగా 10 మైళ్ళలో వున్న కియాంగ్యాన్ వద్దకూడా భీషణసమరం ప్రజ్వలించింది. ఈ పట్టణం నాన్‌కింగ్‌కు ఈశాన్యంగా సుమారు 50 మైళ్ళదూరంలో వున్నది.

ఆహారధాన్యాలను విశేషంగా ఉత్పత్తిచేసే ఈ కేంద్రాన్ని 10,000 మందికిపైగా సైనికులతో కూడిన దాదాపు 13 కమ్యూనిస్టు పటాలాలు ముట్టడిచేసినవని, అక్కడ బాహాబాహియుద్ధం జరుగుతున్నదని తెలుస్తున్నది.

జనరల్ చూచింగ్-చెన్, జనరల్ హ్వాంగ్ పీ-టావోల నాయకత్వంక్రింద ప్రభుత్వసైన్యాలు సుచౌకు తూర్పునవున్న జాన్‌చువాన్ వద్ద నాలుగు కమ్యూనిస్టు సేనలను చక్రబంధంవేసి చుట్టుముట్టినవని చైనా ప్రభుత్వరక్షణశాఖా కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది. ఈ జాన్‌చువాన్ వద్దనే తన సేనలకు బ్రహ్మాండమైన విజయం చేకూరిందని గతవారం చైనా ప్రభుత్వం ప్రకటించింది.

ప్రభుత్వ తాత్కాలిక సైన్యాలకు చెందిన సుమారు 10 000 మంది సైనికులు షాన్సీరాష్ట్ర రాజధానీనగరం తైయువాన్ వద్ద కమ్యూనిస్టులకు లొంగిపోయారని తెలుస్తున్నది. ఇంతకుముందు ఇక్కడ పరిస్థితి "అత్యంత విషమం"గా వున్నదని వర్ణిస్తూ వచ్చారు.

ఈ వారాంతంలో అధ్యక్షుడు చాంగ్‌కై-షేక్ భవనంలో జరిగిన చైనాప్రభుత్వ నాయకుల సమావేశంలో సినో-సోవియెట్ మిత్రత్వ సంధికి రష్యా భంగకరంగా ప్రవర్తిస్తున్నదన్న విషయాన్ని గురించి చర్చించారు.

చైనా ప్రభుత్వం చేయగల ప్రకటనలో సోవియెట్ రష్యా చైనీస్ కమ్యూనిస్టులకు సహాయం అందజేయడమే కాకుండా మంచూరియాలో కీలక స్థావరాలను ఆక్రమిస్తున్న పోర్ట్ ఆర్థర్, డైరెన్ రేవులలో ప్రవేశించడానికి చైనా ప్రభుత్వ సేనలకు అనుమతిని నిరాకరించిందని కూడా పేర్కొనగలదని తెలుస్తున్నది.

చైనా మాజీ ప్రధాని డాంగ్ సన్‌ను చైనా ప్రభుత్వానికి మరికొంత సైనిక, ఆర్థిక సహాయాన్ని సంపాదించుకువచ్చే నిమిత్తం అమెరికాకు పంపించడం విషయం కూడా ఈ వారాంతంలో జరిగిన చైనా ప్రభుత్వ సమావేశంలో చర్చించారని, ఈ విషయంలో అంతిమ నిర్ణయం చేసే బాధ్యతను అధ్యక్షుడు చాంగ్ కై-షేక్‌కు విడిచిపెట్టారని ఇక్కడ విశ్వసిస్తున్నారు.

టీన్‌ట్సిన్‌లోని అమెరికన్ నౌకాదళాధికారులు ఉత్తర చైనాలో వున్న అమెరికన్‌లను అక్కడ నుంచి అత్యవసరంగా తరలించడానికి ఏర్పాటు చేయించి, వైదొలగి వచ్చే అమెరికన్‌లకు అక్కడనుంచి బుధవారంనాడు ఉదయం బయలుదేరనున్న మూడు టాంకర్‌నౌకలలోను టిసింగ్‌టావో, షాంఘైలకు రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.

ఉత్తరచైనాలోని ప్రభుత్వసర్వసేనాని జనరల్ ఫ్యూటిసోయీ టీన్‌ట్సిన్ నుంచి తన ముద్రాన్ని చేరే చోటగల టాకూ రేవువద్ద తన "అగ్రరంగ ప్రధాన కార్యాలయాన్ని" స్థాపించడానికి ఏర్పాట్లు చేస్తున్నాడు.

ఎరంగానిలబడి కమ్యూనిస్టు పురోగమనాన్ని

(మిగతా 2 వ పేజీలో)


ఇండియాలోని స్వీడిష్ రాయబారి మిస్టర్ గన్నర్‌వాల్ ఫ్రిడ్‌జారింగ్‌తో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఇటీవల సంప్రతించినప్పటి దృశ్యం

కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధం విషయమై తుది నిర్ణయం త్వరలోనే

బొంబాయి, నవంబర్ 16—

ఇండియా విదేశాంగ విధానాన్నిగురించి, కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధబాంధవ్యాలను గురించి త్వరలోనే రాజ్యాంగ పరిషత్తులో ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఒక ముఖ్య ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

ఇటీవల అనాంతికంగా జరిగిన రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సభలోను, కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభలోనుకూడా కామన్‌వెల్త్ పట్ల తాననుసరించవలసిన వైఖరిని త్వరలోనే ఇండియా నిర్ణయించుకోవలసి వుంటుందని పండిట్ నెహ్రూ స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

బ్రిటిష్ ప్రధాని అట్లీతో తాను జరిపిన సమాలోచనలను వివరించిన పిమ్మట సర్వస్వతంత్ర రాజ్యప్రతిపత్తి ననుభవిస్తూ కామన్‌వెల్త్‌తో స్నేహపూర్వక సంబంధబాంధవ్యాలను ఇండియా ఏర్పరుచుకోవచ్చునని కూడా పండిట్ నెహ్రూ వక్కాణించినట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో ఇండియా అనుసరించదలచిన వైఖరిని బ్రిటిష్ రాజకీయ వేత్తలు హర్షించినారని కూడా ఇండియా ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నది.

సర్వస్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యాలు కూడా కామన్‌వెల్త్‌తో స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలను కలిగివుండడానికి దోహదమివ్వగల ఒక మార్గాన్ని రాజ్యాంగశాస్త్రవేత్తలు నిర్ణయించగలరని, లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధుల సమావేశంలో ఈ మార్గాన్ని సూచనగా వివరించబడిందనికూడా అతి విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ విషయంలో పండిట్ నెహ్రూ అభిప్రాయంతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్పష్టం చేసినట్లు కూడా తెలుస్తున్నది.

పశ్చిమ పంజాబ్ మంత్రివర్గ పునర్నిర్మాణం

లాహోర్, నవంబర్ 16—

పశ్చిమపంజాబ్ మంత్రివర్గ పునర్నిర్మాణం నేడు జరిగింది. వెనుకటి మంత్రివర్గంలో విద్యాశాఖ, పారిశ్రామిక శాఖామంత్రిగావున్న మిస్టర్ కరమట్ అలీ స్థానే చౌధురి ఫజల్ ఇలాహీని నియమించారు. మంత్రుల సంఖ్య ఇదివరలోవలె ఇప్పుడుకూడా అయిదే వుంటుంది.

నాగపూర్, నవంబర్ 16—

సుప్రసిద్ధ సంస్కృత మహాకవి భవభూతి భండారా జిల్లాలో పదంపూర్‌లో నివసించాడని ప్రతీతి. అందువలన అక్కడ ఆయన స్మారక చిహ్నాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంలో నాగపూర్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. జె. కేదార్ రు. 1,000 విరాళ మిచ్చారు.

(7 వ కాలం తరువాయి)

యుద్ధం రాగలదనే తలంపుతో చర్యలకు సిద్ధంగా వుంచబడ్డాయి.

"సైన్యములు యుద్ధంరాగలదని ఎంతైనా మాట్లాడివుండవచ్చు. అయితే, ఈ సంవత్సరంలో నోటిమాటలు మినహా మరిదేనినీ ఉద్దేశించి వుండదు. ప్రస్తుతరష్యన్ సైన్యాలను ఈ శిబిరాలకు పంపివెయ్యడానికి ఇది కారణమై వుండవచ్చు"

శ్రీ గోల్వాల్కర్ డిటెన్షన్

నాగపూర్ సెంట్రల్ జెయిలులో

నాగపూర్, నవంబర్ 16—

రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సారసంఘచాలక్ శ్రీ ఎం. ఎస్. గోల్వాల్కర్‌ను 1818 నాటి మూడవ రెగ్యులేషన్ కింద నాగపూర్ సెంట్రల్ జెయిలులో డిటెన్యూగా వుంచారు. డిటెయిన్ చేస్తున్నట్లు ఆయనకు ఢిల్లీలో వుండగానే ఉత్తరువులు జారీ చేశారు.

యు. పి. అసెంబ్లీకి జస్తీ ముస్లిం నియోజక బై-ఎలక్షన్‌లోని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సులేమాన్ ఆజాద్ ఎన్నుకోబడ్డారు.

బెర్లిన్ సమస్య: బ్రిటిష్ మంత్రివర్గం సమాలోచనలు

అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలకు స్టాలిన్ అంగీకరించగలడని మాస్కో ఊహ

లండన్, నవంబర్ 16—

బెర్లిన్ వివాదసమస్యా పరిష్కారానికై అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలు జరపాలనే "ఇవాట్-లీ విజ్ఞాపన"పై నేడు బ్రిటిష్ మంత్రివర్గం చర్చ జరిపింది.

ఈస్ట్‌బోర్న్‌లో విశ్రాంతి తీసుకుంటున్న విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ ఈ సమావేశానికి హాజరుకాలేదు. అందుచేత, స్టేట్‌శాఖామంత్రి హెక్టర్ మెక్‌నీల్ ఆతనికి ప్రాతినిధ్యం వహించాడు.

బెర్లిన్ ప్రతిష్టంభనా పరిష్కార మార్గాల్ని గురించి బ్రిటిష్ మంత్రులు చర్చించారని తెలుస్తున్నది.

తమలో తాము అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలు జరపాలని విదేశాంగ కార్యాలయం వారు భావిస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే బెర్లిన్ బ్లాకేడ్ తొలగిన పిమ్మటనే అవి సాధ్యపడగలవని కూడా ఆదే సమయంలో తలపోస్తున్నారు.

హెర్బర్ట్ ఇవాట్, ట్రిగ్వేలీలతో సంభాషణలు జరపడానికై హెక్టర్ మెక్‌నీల్ నేడు తిరిగి పారిస్‌కు బయలుదేరారు.

"ఇవాట్—లీ విజ్ఞాపన" గురించి యోచించడానికై పాశ్చాత్య రాజ్యత్రయం ప్రతినిధులు రేపు చర్చలు జరపగలరని విశ్వసిస్తున్నారు.

బెర్లిన్ సమస్యపై అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలు జరపడానికి మార్షల్ స్టాలిన్ అంగీకరించవచ్చునని మాస్కో రాయబార వర్గాలవారు తలపోస్తున్నారు.

ఆగ్రాలో శరణార్థుల నివాస సౌకర్యానికై ఆగ్రా మునిసిపాలిటీవారు నిర్మించదలచిన వసతి గృహాలకు యు. పి. ప్రధాని పండిట్ గోవింద వల్లభపంత్ శంకు స్థాపనోత్సవం చేసినట్లు ఆగ్రా వార్త.

జర్మనీలో రష్యన్ సైనిక దళాలు

శీతాకాలపు శిబిరాలకు మరలిపోతున్నవట

అమెరికన్ వర్గాలకు మరొక ఆశ్చర్య కారణం

న్యూయార్క్, నవంబర్ 16—

తూర్పుజర్మనీలో 2,00 000 మందికిపైగా సైనికులుగల రష్యన్ ఆక్రమణదళాలు శీతాకాలపు శిబిరాలకు వెళుతున్నాయని, తద్విధంగా అవి సమకాలికంగానైనా రష్యన్ సైన్యాలు యుద్ధ సన్నద్ధమై వుండడం తప్పినదనీ నేడు న్యూయార్క్ "టైమ్స్" వార్త తెల్పుతున్నది.

"టైమ్స్" పత్రిక బెర్లిన్ విలేఖరి డ్రూ మిడిల్‌టన్ "అత్యంత విశ్వసనీయమైన అమెరికన్‌వర్గం వారు" తెలియజేశారంటూ ఈ క్రిందివిధంగా వ్రాస్తున్నారు:

"సైన్యాలను శీతాకాలపు శిబిరాలకు పంపివేస్తున్న రష్యన్ నిర్ణయం అమెరికన్ అధికారులకు నిస్సందేహంగా అమితాశ్చర్యం కలిగిస్తున్నది.

"గత వేసవి ప్రారంభంలో బెర్లిన్ బ్లాకేడ్‌ను పెట్టినప్పటినుండి రష్యన్ ఆక్రమణ సైన్యాలు,

(మిగతా 5 వ కాలంలో)

భారత రాజ్యాంగ పరిషత్తులో వృథా కాలయాపన నివారణ

ప్రతి రోజూ కాంగ్రెసుపార్టీ చర్చలు

"స్టేట్" ను "ప్రదేశ్" గా మార్చడానికి నిరాకృతి

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 16—

ఇండియా రాజ్యాంగపరిషత్తు సభలో ప్రస్తుతం జరుగుతున్నంత శాఫీగా క్లాజువారీ చర్చలు ఇకముందుకూడా జరుగగలవనుకుంటే, మొత్తం క్లాజులన్నింటిపైన చర్చ పూర్తి అయ్యేనరికి కొన్ని మాసాలైనా పట్టక తప్పదని, రాజ్యాంగపరిషత్తు సభ్యులు భావిస్తున్నారు.

ఈ కారణంగా రాజ్యాంగపరిషత్తు సమావేశం పూర్వాహ్ణంవరకే జరగాలని, ప్రతిరోజూ సాయంత్రం పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సమావేశమై సవరణలను చర్చించి, పరిషత్తులో ఓటింగ్ తీసుకోవలసిన వాటిని నిర్ణయించగలదని తెలుస్తున్నది. ఈ విధానం నేటినుంచియే అమలులోనికి రావచ్చు.

నేటి రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ప్రధాని పండిట్ నెహ్రూ జోక్యం కలిగించుకొని, అసందర్భ పరిస్థితి రాకుండా చేయగలిగారు. హిందీపట్ల గల అభిమానంతో "స్టేట్" అన్న పదానికి మారుగా "ప్రదేశ్" అన్న పదాన్ని వాడాలని పట్టుపట్టవలదని ఆయన సలహానివ్వడం వల్లనే ఈ పరిస్థితి తప్పిపోయింది.

అతి ముఖ్యమైన విషయాలపై చర్చలు అతి సంకుచితవైఖరితో సాగుతూ వుండడం, అవి ఎంతటి ముఖ్యమైన విషయాలయినప్పటికీ అప్రస్తుత సమయంలో వాటినిగురించి సుదీర్ఘ చర్చలు సాగడం రాజ్యాంగ పరిషత్తువర్గాలలో విస్మయం కలిగిస్తున్నది.

కాంగ్రెసుపార్టీ సమావేశంలో స్వేచ్ఛగా, ఇష్టాగోష్ఠిగా చర్చలు జరుగగల పక్షంలో చర్చనీయాంశాల ప్రాధాన్యత విశదమై, రాజ్యాంగపరిషత్తు తనకుతగిన గౌరవ ప్రతిపత్తులతో హుందాతనంతో చర్చలు జరపడానికి అవకాశం ఏర్పడగలదని భావించబడుతున్నది. కాంగ్రెసుపార్టీ సమావేశం ప్రతిరోజూ జరగడంవల్ల ఇక రాజ్యాంగపరిషత్తు సభలో ఎక్కువగా ఉపన్యాసాలు వుండబోవని, కాంగ్రెస్ పార్టీ సభ్యులు కానివారు మాత్రమే ఈ చర్చలలో పాల్గొనడం సంభవించవచ్చునని కూడా తెలుస్తున్నది.

రాజ్యాంగపరిషత్తులో తొలిసారి ఓటింగ్

రాజ్యాంగపరిషత్తులో నేడు ముసాయిదాపై క్లాజువారీ చర్చ ప్రారంభమైనదని, ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించిన తొలి సవరణ వీగిపోయిందని నిన్ననే "ఆంధ్ర ప్రభ" ప్రచురించింది.

తదనంతరం ఒకటవ ఆర్టికల్‌లో "స్టేట్" అన్నమాటకు బదులుగా "ప్రదేశ్" అనే మాటను వాడాలని, ఆ విధంగానే ముసాయిదా అంతటా సవరణ జరగాలని శ్రీ సి. యస్. గుప్తా చేసిన ప్రతిపాదనపై కొంతతడవు చర్చ జరిగిన పిమ్మట చర్చకు పండిట్ నెహ్రూ సమాధానమిచ్చిన తరువాత ఓటింగ్ జరగాలని శ్రీ హెచ్. వి. కామత్ పట్టుపట్టగా ఆ సవరణ అత్యధిక సంఖ్యాకుల ఓట్లతో త్రోసివేయబడింది.

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ఓటింగ్ జరగాలని ఒక సభ్యుడు పట్టుపట్టడం ఇదే తొలిసారి.

ముందు శ్రీ కామత్ ప్రతిపాదించిన సవరణకు శ్రీ గుప్తా కొన్ని సవరణలు ప్రతిపాదించారు. ముసాయిదాలో "స్టేట్" అనేపదం అనేక ప్రాంతాలలో అనేక అర్థాలతో ప్రయోగించబడిందని, వివిధ ప్రాంతాలలో వివిధ అర్థాలను కలిగి వుండడంవల్ల సంభవించగల గందరగోళాన్ని తప్పించడానికై ఈ సవరణను తాను ప్రతిపాదిస్తున్నానని వివరించి, కొత్తగా యూనియన్‌లుగా ఏర్పడిన సంస్థానాల విషయంలో "ప్రదేశ్" అన్నమాట ఉపయోగించబడుతున్నదని శ్రీ గుప్తా అన్నారు.

యూనియన్ సంస్థానాలు లీనంకావడంవల్ల నూతన ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరగవలసి వున్నదని, పాత రాష్ట్రాలకు, కొత్త రాష్ట్రాలకు చాలా భేదం వుండగలదు కనుక, "ప్రదేశ్" అన్నమాట అత్యంత సమంజసంగా వుండగలదని అన్నాడు.

మైసూరు ప్రతినిధి శ్రీ హనుమంతయ్య సవరణను ప్రతిఘటిస్తూ "స్టేట్" అన్న ఇంగ్లీషు మాటకు "ప్రదేశ్" అన్న మాట కేవలం హిందీ తర్జుమా మాత్రమేనని ఇంగ్లీషు భాషలో ఇలాంటి కొత్త పదాలను చేర్చడం సమంజసంకాదని, ఇండియా రాజ్యాంగ చట్టాన్ని వివిధ భాషల కలగూరగంపగా తయారుచేయడం వాంఛనీయం కాదని, రాజ్యాంగ విధానం కేవలం న్యాయశాస్త్రమే కావడంచేత కొత్త మాటలను ప్రయోగించడం మంచిదికాదని కూడా అన్నాడు.

పండిట్ లక్ష్మీకాంత మైత్రా సవరణను బలపరుస్తూ "స్టేట్" అనే పదానికి అనేక అర్థాలు కలవని, "స్టేట్" అనగానే స్వతంత్రమైన ప్రాంతం అని స్ఫురించగలదని, "స్టేట్స్ యూనియన్"గా దేశాన్ని చిత్రించదలచిన పక్షంలో ఇప్పుడు కాకపోతే మరొకనాటికైనా చిక్కులు వాటిల్లక తప్పదని అన్నాడు.

ఇప్పుడు "స్టేట్" అనే పదాన్ని వాడడం జరిగితే, ఒకప్పుడు రాష్ట్రాలలో గాని, లేదా సంస్థానాలలో గాని ఎవరికో ఒకరికి తాము సర్వస్వతంత్రులమనే భావం కలిగి దేశానికి ఉపద్రవం తప్పకపోవచ్చునని, కాగా ఈ అసందిగ్ధ పరిస్థితిని తొలగించడానికై "స్టేట్"కు బదులుగా "ప్రదేశ్" అని వ్యవహరించడం సముచితంగా వుండగలదని అన్నారు.

"స్టేట్‌కు ప్రత్యమ్నాయ పదాలలో "ప్రదేశ్" అన్న మాటకంటె సముచితమైనది మరొకటి

(మిగతా 4 వ పేజీలో)

మా అనుభూతములగు
ఆరోగ్యసుధ—సమస్తమేహవ్యాధులకు
ఆనందసుధ—రక్తవృద్ధికి, రక్తశుద్ధికి
స్త్రీసుధ—స్త్రీల సమస్తవ్యాధులకు
బాలసుధ—బాలుర సమస్తవ్యాధులకు
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి. (M.S.M.RY)

ఏజెంట్లు కావలెను

ది మద్రాసు వనస్పతి లిమిటెడ్

(విల్లుపురం) వారి వనస్పతి, రిఫైన్డు ఆయిలు, టాయిలెట్ మరియు వాషింగు సబ్బులకు వ్యాపారానుభవముగల జిల్లా యేజంట్లుగాని, డివిజన్ యేజెంట్లుగాని కావలెను.

వివరములకు: డి. ఎస్. ప్రకాశరావు, పోస్టుబాక్సు నెం. 1648, మద్రాసు 1.

సైకిల్ పోటీపందెములు

28-10-48 తేదీని మైసూరులో జరిగిన సైకిల్ పోటీ పందెములో విజయనగరందరి కోలాగ(?) గ్రామం కాపురస్తుడు వెంకటరమణయ్యగారి కుమారుడు బావన్నగారి(?)కి మొదటి బహుమతి యివ్వబడినది. వీరి వయస్సు 18 సంవత్సరములు. బహుమతి రు. 250 నగదు; 1½ తులం యెత్తుగల బంగారపు మెడలు. ప్రేక్షకులవల్ల రు. 250 ఖరీదు అయిన వస్తువులు పొందిరి. 160 మైల్లు సైకిలుతోసి 60 మైళ్ళదూరము అతి చురుకుగా చేరుకొనిరి.

మోటార్ సైకిల్ అమ్మకం, అంబాసడర్ 2 హెచ్. పి. ఒక గ్యాలనుతో 100 మైళ్ళ వరకు వుంది 22-8-48 వ పరీక్షించి(?) రు. 1,800/-లు కొన్నది. సరసమైన ఏ ధరకైనా అమ్మబడుతుంది. టి. ఎస్. చంద్రశేఖరన్, 64, గంగురెడ్డి రోడ్డు, ఎగ్మూరు, మద్రాసు.

సవరణ

మంచి ఆర్డరులోవున్న సెకండ్ హాండ్ టూరింగ్ సినిమా సెట్టు అద్దెకుగాని, అమ్మకానికిగాని కావలసివున్నది. ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

శ్రీ విజయ మిల్, అనంతవరం పోస్ట్, (వయా) కొల్లూరు, తెనాలి తాలూకా.

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

స్థానిక కార్యాలయాలు:

ఎక్ప్లనేడ్, ఎగ్మూరు, తిరువల్లిక్కేణి, మౌంట్ రోడ్, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పురశవాకం, రాయపురం.

దక్షిణాపథంలోని(?) అన్ని ముఖ్యకేంద్రాలలోను, కొలంబోలోను, బ్రాంచిలు, పే ఆఫీసులు కలవు

జారీచేయబడిన, చందాచేయబడిన మూలధనం	రు. 72,00,000
వసూలైన మూలధనం	రు. 63,00,000
రిజర్వ్ ఫండ్	రు. 62,00,000

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించబడును.

ఎస్. గోపాల అయ్యర్, కార్యదర్శి.

BD. 2418.

గనోక్స్వాల్ అన్నిసెగలకు గంటలలో గుణము ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

హైదరాబాదు మిలిటరీ గవర్నర్

జిల్లాలలో పర్యటన సమాప్తి

సికిందరాబాదు, నవంబర్ 16—

"ఇప్పటికి నేను హైదరాబాదు సంస్థానంలో అన్నిప్రాంతాలు దర్శించానని చెప్పగలను. ప్రజలందరూ చట్టబద్ధంగా నడుచుకుంటూ, ప్రశాంత జీవనం సాగించడాన్ని నేను చూచాను. దుండగీండ్రు హింసిస్తారనే భీతి ఇప్పుడు వారికి ఎంతమాత్రంలేదు." అని మేజర్ జనరల్ చౌదరి (హైదరాబాదు మిలిటరీ గవర్నర్) హైదరాబాదు సంస్థానంలోని జిల్లాలలో పర్యటన కార్యక్రమం ముగించినసందర్భంలో నేడు తెలిపినారు.

మేజర్ జనరల్ చౌదరి సంస్థానంలో బీదర్, పర్భణీ, ఉస్మానాబాదు, నిజామాబాదు జిల్లాలలో 1,200 మైళ్ళకుపైగా పర్యటన సాగించి నిన్ననే సికిందరాబాదు మరలివచ్చారు.

నల్లగొండ, వరంగల్ జిల్లాలో ఇప్పటికీ కమ్యూనిస్టుల ఉపద్రవం తగ్గలేదు గనుక, ఆ జిల్లాలలో మిలిటరీ-గవర్నర్ వచ్చేనెలలో మరొక పర్యాయం పర్యటన సాగించనున్నాడని తెలుస్తున్నది.

ఈరెండు జిల్లాలలోనుంచి కమ్యూనిస్టు కేంద్రాలను మిలిటరీ అధికారులు సమూలంగా పెకలించదలచినారు.

నిజామాబాదు, మెదక్ జిల్లాలలో శ్రీ డి. ఆర్. ప్రధాన్ పర్యటన

హైదరాబాద్, నవంబర్ 16—

శ్రీ డి. ఆర్. ప్రధాన్ (హైదరాబాదు ప్రధాన సివిల్ పరిపాలకుడు) నిజామాబాదు, మెదక్ జిల్లాలలో నవంబర్ 18 వ తేదీ ఆగాయకు(?) పర్యటన సాగించనున్నారు.

హైదరాబాదు సంస్థాన మజ్దూర్ సంఘసభ

హైదరాబాదు, నవంబర్ 16—

హైదరాబాదు సంస్థాన మజ్దూర్ సంఘ సమావేశాలు డిసెంబర్ 11, 12 తేదీలలో జరుగుతాయి. ఈ సందర్భంలో శ్రీ బి. ఎస్. మహాదేవ్ సింగ్ అధ్యక్షతను ఒక సమ్మానసంఘం ఏర్పాటు చేయబడింది. దీనికి శ్రీ ఎల్. నారాయణన్ గారు ప్రధాన కార్యదర్శిగా వుంటారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 17, బుధవారం

తిరిగి వలస

పశ్చిమ పాకిస్థాన్‌లో పుట్టిన పుండు తూర్పు పాకిస్థాన్‌కుకూడా ప్రాకింది. అక్కడనుంచి జరిగినట్టు ఇక్కడనుంచి కూడా మైనారిటీ సంఘంవారి వలస ప్రారంభమైంది.

ఇల్లు వాకిళ్ళను, దొడ్లు దోవలను, పొలం పుట్రలను విడిచిపుచ్చుకుని, కట్టు గుడ్డలతో కొత్త చోటికి లేచి పోవడం ఎంత శోచనీయమైనా, అది ఉభయత్రా—పాకిస్థాన్‌నుంచి ఇండియాకువలె, ఇండియానుంచి పాకిస్థాన్‌కు కూడా—జరిగితే, దాని దుష్ఫలితాలు భరించరానంతటి ఘోరమైనవికావు.

కాని, ప్రస్తుతం తూర్పు పాకిస్థాన్ నుంచి మహమ్మదీయేతరులు ఇండియాకు వస్తున్నారే కాని, ఇండియానుంచి ముస్లిములు పాకిస్థాన్‌కు వెళ్ళడంలేదు.

ఇంతేకాదు. పాకిస్థాన్‌నుంచి—ముఖ్యంగా పశ్చిమ పాకిస్థాన్‌నుంచి—అది భూలోక స్వర్గం కానున్నదనే ఆశతో వెళ్లగా, కేవలం నరకప్రాయంగా కానవచ్చినందువల్ల కాబోలు—అప్పుడే పెక్కుమంది ముస్లిములు ఇండియాకు తిరిగి వచ్చారు; మరి పెక్కుమంది తిరిగి రావడానికి తాపత్రయ పడుతున్నారు.

ఇది వాస్తవంగా మనం గర్వించదగు విషయమే.

జాతీయత మతానికి అతీతమైనదని మనం ఉద్బోధించాము. వివిధ మతస్థులు ఏకదేశ పౌరులై సఖ్యతతో, సామరస్యంతో, సౌహార్దంతో జీవించవచ్చునని మనం ఉద్ఘోషించాము. మన ప్రభుత్వం జాతి, మత, కుల, వర్గవిభేదాలను అధిగమించి గలిగినది కాగలదని మనం ఉద్ఘాటించాము.

మనోవాక్కాయ కర్మలలో ఈ సూత్రాలనే మనం పాటిస్తున్నా మన దానికి తిరుగులేని తార్కాణం,—పాకిస్థాన్‌కు వలసవెళ్లిన ముస్లిములలో పెక్కుమంది, అక్కడనుంచి స్వస్థానాలకు తిరిగి రాగోరడమే.

కాగా, మహమ్మదీయేతరులైన మైనారిటీ వర్గాల వారిపట్ల తాను న్యాయంగా, ధర్మంగా, ఉదారంగా ప్రవర్తించగలనని పాకిస్థాన్ చేసిన ప్రకటనలను అది గౌరవించడం లేదనడానికి నిదర్శనం,—తూర్పు పాకిస్థాన్ నుంచి నానాటికి అధికంగా సాగుతున్న హిందువుల వలస.

కేవలం అటు పాకిస్థాన్‌నుంచి, ఇటు ఇండియాకు మాత్రమే కొనసాగుతున్న ఈ వలసను ఏదో ఒక విధంగా నిరోధించకపోతే, ఇప్పటికే క్లిష్టంగా నున్న మన దేశ పరిస్థితులు క్లిష్టతరం కాక మానవు.

అఖండ హిందుస్థాన్ విస్తీర్ణంలో నూటికి 73 వంతులు మాత్రమే మనకు మిగలగా, దాని జనాభాలో నూటికి ఇంచుమించు 78 వంతులు మిగిలింది. ఇంతే కాదు. మనకు మిగిలిన జనాభాకంటె, మన వంతుకు వచ్చిన పంటభూములేమి, నీటివనరులేమి తక్కువ కూడా.

విభజన సందర్భంలో జరిగిన ఈ అన్యాయానికి పాకిస్థాన్‌నుంచి అశేష ప్రజ వలసకూడా తోడైతే, ఎట్టి ప్రమాదాలు ఉత్పత్తిల్లగలవో వేరే చెప్పనవసరం లేదుగదా!

మనకు ఇంత ప్రమాదకరంగా తూర్పు బెంగాల్‌నుంచి ఈ విధంగా వలస సాగడానికి పాకిస్థాన్ ప్రభుత్వ దుష్ట విధానాలే కారణమనడం నిర్వివాదం.

ఆర్థికదుస్థితి ఈ వలసకు మూలమని పాకిస్థాన్ ప్రభుత్వం పేర్కొంటున్నది. కాని, ఇది నమ్మశక్యం కాని విషయం.

స్వస్థలాలనుంచి పొట్ట చేత పుచ్చుకుని ఆర్థికదుస్థితికి పేదసాదలు—ముఖ్యంగా పాటకపు జనం—వేరొక చోటికి లేచిపోవడం సహజమే. కాని, ప్రస్తుతం తూర్పు బెంగాల్ నుంచి వస్తున్నవారు మధ్యమ తరగతివారు కారా? విపరీత పరిస్థితులు ఏర్పడనిదే మధ్యమ తరగతివారు స్వస్థలాలను వీడతారా?

తూర్పు బెంగాల్‌లో హత్యాకాండ ప్రారంభమై వుండకపోవచ్చు. కాని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బ్రతకవలసిన తీవ్రపరిస్థితులు అక్కడ కల్పించబడుతున్నాయనడంలో సందేహంలేదు.

హిందూ ప్రముఖులపై—తుదకు గాంధీజీ కార్యదర్శి శ్రీ ప్యారేలాల్‌ను పోలినవానిపై నయితం— విపరీతారోపణలను చేయడం, హిందువుల గృహాలను సోదా చెయ్యడం, హిందువుల ఆయుధాల లైసెన్సులను రద్దు పరచడం—ఇవన్నీ భయోత్పాతాన్ని కలిగించే చర్యలు కావా?

ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఒక రోజు బ్రతకవచ్చు; ఒక వారం బ్రతకవచ్చు; ఒక నెల బ్రతకవచ్చు; కాని, అట్టి భయంతో జీవితకాలాన్ని వెళ్ళబుచ్చడం సాధ్యమా? ఇదే తూర్పు బెంగాల్‌లోని 125 లక్షల మంది హిందువులు ఎంత త్వరగా తాము ఇండియన్ యూనియన్ సరిహద్దులకు చేరుకోగలిగితే అంత క్షేమమనే అభిప్రాయానికి రావడానికి మూలం.

ఏమైనా, తూర్పు పాకిస్థాన్‌నుంచి హిందువుల వలస వెంటనే ఆగిపోవాలి. దీన్ని సాధించడం మన జాతీయ క్షేమానికి ముఖ్యావసరం.

ఇండియా పేరును మార్చరాదని కాంగ్రెసు పార్టీ నిర్ణయం

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 16—

రాజ్యాంగం ముసాయిదా క్లాజులపై ముందుగా కాంగ్రెసుపార్టీ చర్చలు జరపడంవల్ల కొంతవరకు అనవసరమైన చర్చలుతప్పిపోగలవని, రాజ్యాంగ పరిషత్తులో తర్కలు ఉచ్చస్థాయిలో జరగగలవని ఆశించిన ఆశలన్నీ నిరాశలైనవి.

నేడు రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సభలో ముసాయిదాపై చర్చ జరిగిన సందర్భంలో "ఇండియా" పేరును మార్చకుండా యథాతథంగా వుండడానికి అనుకూలంగా 63 మంది, ప్రతికూలంగా 44 మంది ఓటుచేశారని తెలుస్తున్నది.

భారత విభజన సమయంలో "ఇండియా" పేరును ఆక్షేపెట్టరాదని(?), దానిని "హిందూస్థాన్" అని మార్చాలని పాకిస్థాన్ నాయకులు ఎంతగానో పట్టుపట్టినప్పటికీ, ఇండియానుంచి కొన్ని భాగాలు విడివడి పోయినంతమాత్రాన ఇండియా పేరును మార్చవలసిన అవసరంలేదని కాంగ్రెసు నాయకులు వాదించారని, న్యాయశాస్త్రరీత్యాగాని, అంతర్జాతీయ ప్రతిపత్తి దృష్ట్యాగాని ఇండియాలో మార్పు లేవీ సంభవించకపోవడంచేతనే, ఆ దృక్పథంతోనే నేటికికూడా నూతన రాజ్యాంగంలో "ఇండియా" పేరును మార్చరాదని నిర్ణయించబడిందని పండిట్ నెహ్రూ గట్టిగా వాదించినప్పటికీ దాదాపు 45 మంది దాకా అందుకు వ్యతిరేకంగా వోటు చేశారు.

ఈ సందర్భంలోనే నూతన రాజ్యాంగ విధానాన్ని ఆమోదించి, అమలు జరిపినప్పటికీ ఇండియా పేరును "భారత్" అనిగాని, "భారతవర్షం" అనిగాని మార్చడానికి అభ్యంతరమేమీ వుండబోదని కూడా ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ హెచ్చరించినట్లుగా తెలుస్తున్నది.

ఇండియాపేరును మార్చాలన్నవారు అంతర్జాతీయ ప్రతిపత్తిగాని, స్థితిగతిగాని మారదమనే(?) ప్రసక్తిలేకుండా బర్మా, థాయిలాండ్ (సయాం), ఇరాన్ (పర్షియా) దేశాలు తమ దేశంపేర్లను మార్చుకోగా ఇండియా విషయంలో ఇది ఎందుకు సాధ్యపడదని ప్రశ్నించారట.

అయితే, ఇప్పటికీ ఇండియాలో ఇంగ్లీషు మాత్రమే బహుళ ప్రచారంలో వున్నదన్న సంగతి వారు విస్మరిస్తున్నారు. తాము దేశభక్తితోనే ఈ వాదననంతా చేస్తున్నట్టువారు చెబుతుంటున్నారు.

అయితే, దొడ్డిదోవను రాజ్యాంగ విధానంలో హిందీ తొప్పింపబడగలదన్న భావంతో వారిని యెక్కువమంది సమర్థించడంలేదు. ఇండియన్ యూనియన్‌లో కాశ్మీర్ సంస్థానం ప్రవేశసమస్య, తూర్పు బెంగాల్ నుంచి ఇండియాకు హిందువుల వలస మొదలగు వివాదగ్రస్త సమస్యలు కూడా ఇప్పుడు చర్చించబడవలసివున్నది.

అయితే, రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెసు సభ్యులు యథేచ్ఛగా వోటు యివ్వడానికి అవకాశమివ్వబడుతుంది. అయితే, ఆయా సమస్యలను ఆ విధంగానే నిర్ణయించడానికి గల కారణాలను కాంగ్రెస్ సభ్యులు ముందుగా తెలుసుకున్నపుడు పరిషత్తులో చర్చలు ఉద్రిక్త పరిస్థితికి చేరక ప్రశాంతంగా వుండవచ్చు.

4వ పేజీ తరువాయి

గాంధీ హత్యా కేసు

"నన్ను అరెస్టు చేయదలచినప్పుడు పోలీసులకు వ్యతిరేకించి, ప్రార్థన సమావేశం పైపుకు పారిపోవాలని ప్రయత్నించినట్లు ప్రాసిక్యూషన్ చేస్తున్న వాదన అంతా చాలా విడ్డూరంగా వుంది దాన్ని బుజువుచేయడానికి పోలీసులు సచ్చిన(?) వారిలో ఒకరు రైఫిల్ చేతిలో వుండగా ప్రార్థన సమావేశం దగ్గరనుంచి గోడదూకి వెంటనే నేను నిలబడి వున్న చోటికి రాలేక ఎలాగో చేరుకోగలిగానని చెప్పాడు. ఇంగితజ్ఞానంతో ఆలోచిస్తే, నావంటి యువకుడు వాడు తప్పేలోగానే ఆగోడనుదూకి ప్రార్థన సమావేశందగ్గరకు వెళ్ళలేకపోతాడా? అంతేకాదు. నేను అలా పోవడానికి తగిన కాలం(?) వ్యవధి బాంబుప్రేలేలోగా వున్నది కూడా."

"నన్ను అరెస్టుచేసిన తరువాత మహాత్ముని దగ్గరకు నన్ను తీసుకొని వెళ్ళమని పోలీసులను పదే పదే కోరాను. అన్యాయాలను సక్రమంగా పరిష్కరించుకోవడంలో ఆయన చూపినమార్గాన్నే నేను అనుసరించి, ఆయనకు నావాదం చెప్పుకొదలచాను. గాంధీజీ నన్ను అర్థం చేసుకోగలరని అనుకున్నాను."

"నా కష్టాలు తెలియజేయ దలచాను"

"ఎవరికీ నేను హానిచేయదలచలేదు. అందులో నా బాపూజీకి అసలు ప్రమాదం కలిగించాలని నా ఉద్దేశ్యంకాదు. పాకిస్థాన్‌లో మనవారి బాధలు వివరింపదలచాను."

"గాంధీజీ హత్యకు మేస్తు(?) కుట్రచేశామని, అందులో ఒకభాగమే బాంబుప్రయోగంఅని, అందువల్లనే నాదగ్గర చేతిబాంబులుకూడా వున్నదని ప్రాసిక్యూషన్‌వారు మీదగ్గర నేరారోపణ చేశారు. అయితే నేను మొదటిభాగానికి సంబంధించినంతవరకు నేను చెప్పదలచిన సమాధానం చెప్పాను. నేను మొదటిభాగానికి నా అంగీకార తెలియజేసినప్పుడు రెండవభాగానికి సమాధానం చెప్పవలసిన పనిలేదు కదా."

"నేను చెప్పదలచిన ఈ సినెన్ను(?) సంగ్రహంగా ఇది ఒక వేళ కుట్రజరిగినా—జరిగిందని నేను అంగీకరించడంలేదు — ప్రాసిక్యూషన్ వారు చేస్తున్న నేరారోపణలో నాకుకూడా పాలు వున్నదని బుజువుకాలేదు."

గత ఏడాది పంజాబులో జరిగిన దురంతాలు, శరణార్థుల దురవస్థలు కండ్లారా చూసిన తరువాత తనలో కలిగిన వర్తనాన్ని(?) గురించి మదన్‌లాల్ ఈ సందర్భంలోనే కోర్టువారికి వివరించాడు. జనవరి 12 వ తేదీన మహాత్మా గాంధీ ఆమరణ నిరాహారదీక్ష పూనదలచినట్టుగా తాను విన్నానని, ఇండియాలోని తనవంటి శరణార్థులు నానా బాధలు అనుభవిస్తూ వుండగా, ఆ మహానాయకుడు ఇంకా ముస్లిములను తృప్తిపరచడానికి ప్రయత్నించడం తనకు కంటగింపు కలిగించిందని, దేశభక్తి వ్యమే(?) అగమ్యగోచరంగా తనకు కనిపించిందని అన్నాడు.

సంతృప్తిపరచే విధానాలు అవలంబించడంతో ముస్లింతత్వం ముస్లింప్రభుత్వంగా రూపొందిందని, ఇంకా ఆ ముస్లింప్రభుత్వాన్ని సంతృప్తిపరచాలని వ్యవహరిస్తే, మనకుదక్కిన ఇండియాకూడా మనకు లేకుండాపోవు పరిస్థితులు ఏర్పడవచ్చునని తాను తలంచానని అన్నాడు.

"మాస్టర్ తారాసింగ్ చెప్పినట్టు ఇండియాలోని ముస్లిములు పాకిస్థాన్‌నుంచి వచ్చే హిందువులకు స్థానం ఇవ్వడానికి వీలుగా తమ ఇండ్లను వదిలిపేయాలన్న సూచన నాకు సక్రమంగా కనిపించింది. కాని, న్యూఢిల్లీలో మహాత్ముని చుట్టూ ముస్లింలు వుండటం, హిందూ శరణార్థుల గోడు ఆయన వినడానికి అవకాశంలేకుండా పోవడం నేను స్వయంగా చూశాను."

"కనుకనే, మా మొర గాంధీజీకి వినిపించాలని, ఆయన ఆమరణ నిరాహారదీక్షకు నా నిరసన తెలియజేయాలనే అభిప్రాయం నాలో నానాటికి అధికమైనది."

"గాంధీజీ ఆమరణ నిరాహారదీక్షవల్లనే పాకిస్థాన్‌కు ఇండియా ప్రభుత్వం 55 కోట్ల రూపాయలు చెల్లించాలని నిర్ణయించినట్టు జనవరి 15 వ తేదీన తెలిసింది. అప్పటికీ కాశ్మీర్‌పై దండయాత్ర చేస్తున్న దుండగీండ్రకు పాకిస్థాన్ సహాయం చేస్తున్నది. అలాంటప్పుడు ఇంకా 55 కోట్లరూపాయలు చెల్లించడం, సర్దార్ పటేల్ మాటల్లో చెప్పాలంటే, కాశ్మీర్‌లోని ఇండియా సిపాయిలను కాల్చడానికి పాకిస్థాన్‌కు తుపాకిగుండ్లు సరఫరా చేయడం అన్నమాట. అందువలన వెంటనే ఢిల్లీ బయలుదేరాను. మహాత్మునికి శరణార్థుల రాయబారం తీసుకొని వెళ్లాలని నిశ్చయించుకొన్నాను."

"నా వివాహ సందర్భంలో జలందర్‌కు వెంటనే వచ్చి కలుసుకోవలసిందని మా నాన్న అనేక దఫాలు కబురుపంపారు. కాని, ముందు ఢిల్లీ వెళ్లి తరువాత జలందర్ వెళ్లాలని అనుకున్నాను ఈ విషయం కార్కరేకు కూడా చెప్పి, ఆయననుకూడా ఢిల్లీ రమ్మన్నాను."

"అహ్మద్ నగర్‌లో కుట్రజరిగిందని ప్రాసిక్యూషన్‌వారు చెప్పారు. కాని, ఆ కుట్రలో పాల్గొన్నవారెవరో మాత్రం వివరించలేదు. నేను, కార్కరే గాకుండా ఇంకా ఎవరైనా వుంటే వారిని కూడా కేసులో ముద్దాయిలుగా ఎందుకు పెట్టలేదు కనీసం సాక్ష్యం అయినా చెప్పించక పోవడానికి కారణం ఏమిటి?"

"నేను ఆతనితో చెప్పానని డాక్టర్ జైన్ చెప్పిన సాక్ష్యం నిజం అయితే, ఢిల్లీ ప్రయాణానికి ముందు నేను ఆయనను కలుసుకొని, నా ఆలోచనను చెప్పివుంటే, ఆయన ఈ విషయం పోలీసులకు చెప్పడంతో మా ప్రయత్నం విఫలంకాగల ప్రమాదం వున్నదని తెలిసికూడా అలా చేస్తానా?"

"శ్రీ సావర్కార్‌దగ్గరకు వెళ్లానని నేను ప్రొఫెసర్ జైన్‌కు చెప్పలేదు."

"నేను అసలు ఎన్నడూ సావర్కార్ దగ్గరకు వెళ్ళలేదు; మాట్లాడలేదు. నావంటి శరణార్థి వీరసావర్కార్‌దగ్గరకు వెళ్ళి మాట్లాడాలని ఎలా ఆశించగలుగుతాను?"

"అసలుకుట్ర అనేది జరిగితే, డాక్టర్ జైన్‌కు ఆ విషయాలన్నీ చెప్పవలసిన అవసరం ఏమిటి? కుట్రలో ఆయన పాత్రం(?) వహించాలని నేను ఆశిస్తానా? ఇదంతావట్టి కట్టుకథ."

ఈ సందర్భంలోనే బాగ్డే అప్రూవర్‌గా చెప్పిన సాక్ష్యాన్నిగురించి మదన్‌లాల్ ఇలా అన్నాడు:—

"బాగ్డే చెప్పినట్టు జరిగినట్టయితే అనుకున్నటల దానికి కావలసిన ప్రతి చిన్నవిషయం ముందుగానే ప్లానువేయబడిందికదా! అనుకున్నట్టుగా ఒకగంటలో పనిజరిగిపోవలసివుండేది, కాని సమయంతవచ్చేసరికి కుట్ర విఫలమైపోయింది. అసలుకుట్ర విఫలంకావడానికి కారణం, చౌకిదారు గదిలోనించి, తడిక గుండా చేతిబాంబు విసరక పోవడమే అని బాగ్డే స్పష్టంగా తెలుపుతున్నాడు. ఇది అసంబద్ధమైన సమాధానంగా లేదా."

"ఒకవేళ ఏదో ఒక కారణంవల్ల కుట్ర ఫలించక పోతే; నేను చేయదలచిన పని (బాంబు ప్రయోగం) మాత్రం ఎందువలన ఆపు చేయబడలేదు? ఈ ప్రశ్నకు బాగ్డే సమాధానం చెప్పకపోవడానికి కారణం ఏమిటి? కనక బాగ్డే చెప్పిన కుట్ర జరిగిందనే కథలోనే పరస్పరవిరుద్ధం స్పష్టంగా కనిపించడం లేదా?"

"నేను నిర్దోషిని"

స్పెషల్ జడ్జి ప్రశ్నలకు కార్కరే సమాధానం

న్యూఢిల్లీ, నవంబర్ 16—

"నాపై సాక్షులు చెప్పిన విషయాలకు సంబంధించినంతవరకు కోర్టువారికి నేను సమాధానం చెప్పుకోడానికి వీలుగా ప్రశ్నలు అడగాలి" అని నేటి గాంధీజీ హత్యాభియోగ విచారణలో మూడవ ముద్దాయి కార్కరే స్పెషల్ జడ్జికి ఒక అర్జీని దాఖలు చేశారు.

దానిపై స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ మాట్లాడుతూ ప్రాసిక్యూషన్ వారి కేసు సారాంశాన్ని ప్రశ్నల రూపంలో ముద్దాయిలకు తాను తెలియజేస్తున్నానని అన్నాడు.

తరువాత ఆత్మచరణ్ కార్కరేను కొన్ని ప్రశ్నలు అడిగారు.

ప్రశ్న:— 1947 మే 27 వ తేదీన మీరు బాగ్డేకు ఒక లేఖవ్రాస్తూ కొన్నిబాంబులు సరఫరా చేయమని అడిగారు. జూలై-డిసెంబరునెలల మధ్య కనీసం మూడువేల రూపాయల విలువగల మందుగుండును బాగ్డే మీకు ఆప్టేకు సరఫరా చేశాడు. మీకు స్టెన్‌గన్ కూడా సప్లయి చేశాడట?

సమాధానం:— బాగ్డేకు నేను ఎన్నడూ అలాంటి లేఖ వ్రాయలేదు. కోర్టులో దాఖలు చేయబడినలేఖ నాస్వదస్తూరిలో లేదు. బాగ్డే నాకు స్టెన్‌గన్ కూడా సప్లయిచేయలేదు, ఆయుధాల నేరంలో ఆప్టేకు,నాకు సంబంధంలేదు అసలు బాగ్డేతో నాకు పరిచయంలేదు.

ప్రశ్న:— జనవరి 9 వ తేదీన మీరు, మదన్‌లాల్, ఓంప్రకాశ్ చోప్రా కలిసి పూనాలోని బాగ్డే షాపుకువెళ్లి కొన్ని ఆయుధాలు, మందుగుండు చూపించమని అడగగా బాగ్డే చూపించాడటగా?

సమాధానం:— అదంతా అబద్ధం.

ప్రశ్న:— జనవరి మొదటివారంలో మదన్‌లాల్‌తో కలిసి మీరు, ప్రొఫెసర్ జైన్ఇంటికి వెళ్లారు. ప్రొఫెసర్ జైన్‌కు నిన్ను మదన్‌లాల్ ఎరుకపరచాడు. తరువాత ప్రొఫెసర్ జైన్‌కు తాను ఇవ్వవలసిన బాకీ నిన్ను చెల్లించమన్నాడట?

సమాధానం:— ఇదికూడా అబద్ధమే. జనవరి 8 నుంచి 19వరకు అసలు నేను బొంబాయి శరణార్థుల శిబిరంలో వున్నాను.

ప్రశ్న:— జనవరి 15 వ తేదీన మీరు, గోడ్సే, ఆప్టే, మదన్‌లాల్, బాగ్డే కలిసి దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్ళారు. అక్కడ ఒక సంచి నిండి నిండుకున్నారు(?). ఆ సంచిలో వున్న మందుగుండును బాగ్డే మీకు చూపించాడు. ఆ తరువాత ఆ మందుగుండు సంచి మీకు అప్పగించబడింది. మదన్‌లాల్‌తో కలిసి ఆ సాయంకాలమే మీరు ఢిల్లీ వెళ్లాలని అనే అన్నాడట?

సమాధానం:— అదీ అబద్ధమే. నేను దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్ళలేదు. దాదాజీ మహారాజ్, దీక్షిత్ మహారాజ్ ఇద్దరు క్షేత్రియులు(?) కనుకనే వారు తమ ఇంటిలోపలికి నన్ను రానీయరు.

జనవరి 15 వ తేదీన నేను గోడ్సే, ఆప్టే, శంకర్, బాగ్డేలను దాదర్‌లో కలుసుకొనలేదు. నేను, ఆప్టేకలిసి మిస్టర్ జోషితో మాట్లాడలేదు. అసలు మీరు చెప్పినట్లు నేను దీక్షిత్ మహారాజ్ ఇంటికి వెళ్ళలేదు.

ఢిల్లీ ప్రయాణం

జనవరి 15 వ తేదీ రాత్రి నేను, మదన్‌లాల్ కలిసి బొంబాయినుంచి రైలులో ఢిల్లీ బయలుదేరాం. 17 వ తేదీ మధ్యాహ్నానికి ఢిల్లీ చేరాము. రైల్వేస్టేషన్‌లో అప్పుకార్‌ను కలుసుకున్నాను. అప్పుడు టాంగాకోసం మదన్‌లాల్ వెళ్ళాడు. తరువాత నేను, అప్పుకార్ కలిసి టాంగావైపుకు వెళ్లాం, అప్పుడు ఈయన ఎవరు?అని మదన్‌లాల్ అడిగాడు. "నావంటి శరణార్థే. సహాయం కావాలట" అని సమాధానం చెప్పాను. తరువాత అప్పుకార్ వుండే హోటలుకు చేరాం.

అంతేకాని సరాసరి హిందూమహాసభ భవనం దగ్గరకుగాని, బిర్లా మందిరంవైపుకుగాని వెళ్లలేదు, చాందినీచౌక్‌లోని షరీఫ్ హోటలుకు వెళ్లాం. జనవరి 19 వ తేదీన గోడ్సే నన్ను కలుసుకోడానికి ఆ హోటలుకు రాలేదు. అసలు ఆప్టే గోడ్సేలతో నేను హిందూమహాసభ భవనానికి వెళ్ళలేదు అక్కడ శంకర్, గోపాల్, బాగ్డేలను కూడా చూడలేదు.

జనవరి 17 నుంచి 20 వ తేదీలోగా మెరీనా హోటలులో గోడ్సేను కలుసుకోలేదని, వానితో కలిసి టీగాని, సారాయిగాని త్రాగలేదనికూడా చెప్పాడు. జనవరి 20 వ తేదీన అసలు హిందూమహాసభ భవనానికి వెళ్ళలేదనికూడా కోర్టువారికి చెప్పాడు.

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ జనవరి 20 వ తేదీన మెరీనాహోటలులో తాను ఇతర ముద్దాయిలను కలుసుకొనలేదని వివరించాడు. బిర్లాభవనంలో ప్రార్థనసమావేశం దగ్గర గోడ్సే సిగ్నల్ ఇవ్వగానే మదన్‌లాల్ బాంబు ప్రయోగం చేయాలని, మిగతావారు గాంధీజీమీద రివాల్వర్లు, చేతి బాంబులు ప్రేల్చాలని నిర్ణయం జరిగినమాట కూడా వాస్తవంకాదని అన్నాడు. చౌకిదారు గదిలోని తడికగుండా బాగ్డే గాంధీజీమీద రివాల్వరు కాల్చాలనికూడా నిర్ణయం జరగలేదని అన్నాడు.

ప్రశ్న:—జనవరి 20 వ తేదీ సాయంకాలం మీరు, ఆప్టే, బాగ్డే బిర్లాభవనం దగ్గర మాటుడున్న(?) లలో తిరుగుతూ వుండగా కొందరు చూచారు. ఫోటోగ్రాఫరుగా బాగ్డే చౌకిదారుగదిలోకి వెళ్ళాలని ఆప్టే చెప్పాడు. అప్పుడు గోడ్సేకూడా వచ్చాడు. బాగ్డే జంకుతూవుండగా, గోడ్సే అతనిని ప్రోత్సహించాడు. ఆ తరువాత మీరు, శంకర్, బాగ్డేకలిసి ప్రార్థన సమావేశం దగ్గరకు వచ్చారటగా?

సమాధానం:— ఇదికూడా అబద్ధమే.

మూడుసార్లకా(?) నాను, గోపాల్‌గోడ్సే కలిసి జనవరి 20 వ తేదీన ఢిల్లీలోని ఫ్రాంటియర్ హిందూ హోటలులో వుండలేదని చెప్పాడు.

జాతా దగ్గరవున్న మిస్టర్ జోషి ఇంటికి జనవరి 25 వ తేదీన వెళ్ళలేదని అన్నాడు. ఆ రాత్రి గోడ్సే, ఆప్టే, గోపాల్‌లను కలుసుకోలేదనికూడా అన్నాడు.

ఫిబ్రవరి 2 వ తేదీనుంచి, మూడవ తేదీవరకు బొంబాయిలోని గ్రీన్ హోటల్‌లోనూ, మూడవ తేదీనుంచి అయిదవ తేదీవరకు ఎల్ఫిన్‌స్టన్ హోటల్‌లోనూ మారు పేరుతో తాను మకాం వేయలేదని నిరాకరించాడు.

అయిదవతేదీనుంచి, 13 వ తేదీవరకు మిస్టర్ జోషి ఇంటిలో లేనని కూడా ఉద్ఘాటించాడు.

"హత్యజరిగిననాడు ఢిల్లీలో లేను"

ప్రశ్న:—జనవరి 29, 30 తేదీలలో ఢిల్లీరైల్వే స్టేషన్‌లోని రిటైరింగ్ రూంలో గోడ్సే, ఆప్టేలతో కలిసివుండగా కొందరు నిన్ను చూశారు?

సమాధానం:—అప్పుడు నేను బొంబాయిలో వున్నానండి.

ఫిబ్రవరి 13 వ తేదీనుంచి, 14 వరకు ఆప్టేతో కలిసి బొంబాయిలోని ఆపోలో హోటల్‌లో వున్నమాట నిజమేనని అంగీకరించాడు. 14 వ తేదీ రాత్రి 8½ గంటలకు తనను అరెస్టు చేశారని చెప్పాడు.

1938 నుంచి ఆప్టేతో తనకు పరిచయం వున్నదని, 1947 డిసెంబర్‌నుంచి మదన్‌లాల్‌ను ఎరుగున్నాననిచెబుతూ, మిగతా ముద్దాయిలతో తనకు ముఖపరిచయంకూడా ఎక్కువలేదని చెప్పాడు.

తుగ్లక్‌రోడ్డు పోలీసు స్టేషన్‌లోవుండగా ఒక హిందీపత్రికను నాకు ఇవ్వడానికి వచ్చిన జానీ(?) అనే వ్యక్తి ఆతరువాత "పెరేడ్"లో తనను గుర్తుపట్టాడని. తెలియజేశాడు. తనను అనేకమంది పోలీసులకు చూపించారని వివరించాడు.

తరువాత కోర్టుసమావేశం మరునాటికివాయిదా వేయబడింది.

1వ పేజీ తరువాయి

చైనా యుద్ధం

ప్రమాదంగా ప్రతిఘటించేనిమిత్తం ఇతడు హోపే, షెహోల్ రాష్ట్రాల ముఖ్యపట్టణాలైన పావోటింగ్, చెంగ్‌టేకనగరాలను "తనంతటతానే" ఖాళీ చేసివచ్చాడని నేడు ప్రభుత్వ వర్గాలద్వారా వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ చర్య ఫలితంగా ఇతని నాయకత్వంక్రింద పోరాడుతున్న ప్రభుత్వ సేనలు యుద్ధం చేయవలసిన ఉత్తర, దక్షిణ రంగాలవిడివి 50, 60 మైళ్ళవరకు తగ్గి సేనల సాంద్రత హెచ్చడానికి వీలౌతుంది.

చెంగ్‌టేలోని ప్రభుత్వ రక్షక సేనలను పీపింగుకు ఈశాన్యంగా 60 మైళ్ళ లోగల చైనా "మహాప్రాకారం" (గ్రేట్ వాల్) లోని కూపేకౌ కనుమవద్దకు, మియూన్‌నగరానికి ఉపసంహరించుకొన్నారని తెలుస్తున్నది.

షాన్‌సీలో పురోగమనం

మంచూరియాలోని కమ్యూనిస్టు సర్వసేనాని లిన్ సైన్యంలో కొంత భాగాన్ని మూడు శతాబ్దాల(?) క్రిందట మంచూ అనాగరిక జాతులవారు దండెత్తివచ్చి చైనానంతను ఆక్రమించుకొన్న సందర్భంలో అనుసరించిన మార్గంగుండానే పంపగలడని జనరల్ ఫుటిసోయీ ఎదురుచూస్తున్నట్టు విదితమౌతున్నది.

వెనుకతట్టున వున్న ప్రభుత్వ సేనలు పావోటింగ్ పరిసరాలలో ఇంతకుముందు తమ రక్షణ సైనికదళాలు నెలకొల్పుకొన్న రక్షణ స్థావరాలను విధ్వంసం గావించడంలో నిమగ్నమై వున్నవి.

ఈ నగరానికి ఈశాన్యంగా 25 మైళ్ళలో ప్రబలమైన కమ్యూనిస్టు సేనలు నిలిచి వున్నప్పటికీ అవి నగరంలో ప్రవేశించడానికి ఇంకా ఎట్టి ప్రయత్నం చేయడంలేదు.

తూర్పు హోపై రాష్ట్రంలో పెద్ద యుద్ధమేమీ జరగడంలేదు. షాన్సీ రాష్ట్రంలో మాత్రం కమ్యూనిస్టుసేనలు తైయువాన్ నగర ప్రాకారానికి అప్పుడే రెండు మైళ్ళవరకు వచ్చి నిలిచివున్నవి

మిస్టర్ బుల్లిట్ ఆగమనం

వెనుక పారిస్‌లోను,మాస్కోలోను అమెరికన్ రాయబారిగా పనిచేసిన మిస్టర్ విలియం బుల్లిట్ నేడు షాంఘై చేరారు. ఇతడు చైనాలో ఆరు వారాలపాటు వుండి చైనాకు అమెరికా చేస్తున్న సహాయ కార్యక్రమ నిర్వాహణ విధానాన్ని తనిఖీ చేసి, శీఘ్రగతిని విషమస్థితికి దిగిపోతున్న చైనా ఆర్థిక పరిస్థితిని పరిశీలిస్తారు.

చైనాలో నేడు జీవన వ్యయ ప్రమాణం ఆగస్టు 16 వ తేదీ నాటికి వున్న ప్రమాణం కంటె ఎనిమిది రెట్లకు పైగా పెరిగి పోయిందని షాంఘైలోని చైనా ప్రభుత్వోద్యోగులు నేడు అంచనా వేసి చెబుతున్నారు.

చైనా ముఖ్యపట్టణం నాన్‌కింగ్‌కే ఇప్పుడు యుద్ధప్రమాదం అత్యంత సన్నిహితం కావడం వల్ల ఆ నగరంనుంచి పారిపోతున్న వారిలో సుమారు 200 మంది విదేశీయులు నేడు షాంఘై చేరారు. 82 మంది స్త్రీలు, 64 మంది పసిపిల్లలతో కూడిన ఒక విదేశీయ కాందిశీకుల జట్టు అమెరికన్ నౌకాదళానికి చెందిన ఒక నౌకలో షాంఘై వచ్చారు.

సత్వరంగా అమెరికన్ ఆయుధాల రవాణా

వాషింగ్టన్, నవంబర్ 15—

నాన్‌కింగ్ ప్రభుత్వసేనల సహాయార్థం చిన్నరకం ఆయుధాలను, మందు గుండును అమెరికా నౌకాదళానికి చెందిన నౌకలలో అతి త్వరితంగా చైనాకు పంపుతున్నారని నేడిక్కడ సైనికవర్గాలవారి ద్వారా తెలియ వచ్చింది.

చైనాకు ఆయుధాలను గొనిపోతున్న ఒక నౌక బ్రెమెర్టన్‌నుంచి బయలుదేరిందని, తక్కినవౌకలుకూడా దీని వెనువెంటనే బయలుదేరగలవని కూడా వారు తెలుపుతున్నారు.

చైనా ప్రభుత్వం తన సేనలకే విజయం వరించవచ్చనుకుంటున్నదని ప్రకటిస్తున్నప్పటికీ నేడు చైనానుంచి వచ్చిన వార్తలనుబట్టి చూడగా

ప్రభుత్వసేనలపరిస్థితి నానాటికి విషమించిపోతున్నదని. సుచౌవద్ద జరుగుతున్న భీకరయుద్ధంలో కొద్దిరోజులలో కమ్యూనిస్టులదే గెలుపు కావడం తథ్యమని స్పష్టమౌతున్నది. (యు. పి. ఐ)

సెంట్రల్ చైనాయుద్ధంలో ప్రభుత్వసేనల నష్టాలు

నాన్‌కింగ్, నవంబర్ 16—

సెంట్రల్ చైనాలో ఇటీవల జరిగిన యుద్ధంలో కనీసం మూడు ప్రభుత్వసేనలైనా పూర్తిగా ఓడించబడ్డాయని, ఈ సందర్భంలో అనేకమంది ప్రభుత్వ సైనికులు మరణించడమే కాక గాయపడినవారు, ఖైదీలుగా పట్టబడినవారు చాలామంది గలరని నేటిరాత్రి నాన్‌కింగ్ చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

సుచౌలో కమ్యూనిస్టుల తిరోగమనం?

చాంగ్‌కై-షేక్ పత్రిక ప్రకటన

నాన్‌కింగ్, నవంబర్ 16—

చైనా ప్రభుత్వ ముఖ్యపట్టణం నాన్‌కింగ్‌కు 200 మైళ్ళ దూరంలోగల దాని ముఖద్వారమనదగు సుచౌనగరానికి తూర్పు భాగంలో జనరల్ చెన్ యీ నాయకత్వంక్రింద యుద్ధం చేస్తున్న కమ్యూనిస్టు సేనలు నేడు వెన్నిచ్చి పారిపోతున్నవని చాంగ్‌కై-షేక్ పత్రిక "సెంట్రల్ డెయిలీ న్యూస్" నేడొక ప్రత్యేక సంచికను వేసి ప్రకటించింది.

కమ్యూనిస్టు సైనిక శ్రేణులను ప్రభుత్వ విమానాలు బాంబులచేసినపిమ్మట ఈ కమ్యూనిస్టు సేనలు వందలాది మోటారు ట్రక్కులతో మూడుదిశలుగా పారిపోతున్నవనికూడా ఈ పత్రిక ప్రకటించింది.

ఈ విధంగా ముందు సుచౌను ఆక్రమించుకొని, ఆ పిమ్మట రాజధానీనగరంపై దండెత్తి వెళ్లాలని కమ్యూనిస్టులు వేసుకొన్న పథకం భగ్నమైపోయిందని "సెంట్రల్ డెయిలీ న్యూస్" వివరించింది.

షాంఘైలోని అమెరికన్ వర్గాలవారు గతరాత్రి సుచౌ కమ్యూనిస్టుల వశమైపోయిందని, అంతేకాక నాన్‌కింగ్‌కు దాదాపు 150 మైళ్ళలోగల పెంగ్‌పూ నగరం ఒక్కటే చైనాప్రభుత్వానికి ఈ ప్రాంతంలోగల ప్రబల స్థావరమని ప్రకటించిన పిమ్మటనే చాంగ్-కై షేక్ పత్రిక పైవిధంగా ప్రకటించింది.

1948 లో ఇండియాకు రు.110 కోట్లు విలువగల ధాన్యాదుల దిగుమతి

నవంబర్ 26 వ తేదీని కలకత్తాలో ఆహార విషయక మహాసభ

న్యూ ఢిల్లీ, నవంబర్ 16—

అఖిలభారత ఆహారవిషయక మహాసభ నవంబర్ 26, 27 తేదీలలో కలకత్తాలో జరుగుతుంది. అప్పుడు సభవారు రానున్న రెండు నెలలలో దేశంలోని ఆహారపరిస్థితిగురించి చర్చించనున్నారు. వివిధరాష్ట్రీయ ప్రభుత్వాలకు సంస్థానాల ప్రభుత్వాలకు చెందిన ప్రతినిధులు దాదాపు 50 మంది ఈ సమావేశంలో పాల్గొననున్నారు.

ధాన్య సేకరణోద్యమం ప్రారంభమైన ప్రదేశాలలో ఆయత్నం ఎంతవరకు కొనసాగిందో సభవారు పరిశీలిస్తారు. నవంబర్ డిసెంబర్ నెలలలో ధాన్యాదుల దిగుమతి కార్యక్రమాన్ని గురించికూడా సభవారు చర్చిస్తారు. ఈ రెండు నెలలలో 6,50,000 టన్నుల సరకును దిగుమతి చేయవలసి వుంటుందట.

ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఇండియా విదేశాలనుంచి 20 లక్ష 88 వేల టన్నుల ధాన్యాదులను దిగుమతి చేసుకున్నది. వానిలో 9,00,000 టన్నుల గోధుమలు, 7,68,000 టన్నుల బియ్యం. ఇక తక్కినదంతా ఇతర రకాల ధాన్యాలు కలవు. ఈ సంవత్సరాంతానికి ఇండియా రూ. 110 కోట్ల విలువగల ధాన్యాదులను దిగుమతి చేసుకున్నట్లౌతుందని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా వార్త.

మద్రాసు ప్రతినిధులు

మద్రాసు, నవంబర్ 16—

మిస్టర్ వి. ఎస్. హెజ్మాడి (ఐ. సి. ఎస్., సివిల్ సరఫరాలశాఖ కమిషనర్), శ్రీ ఎం. ఎ. కుత్తాలింగంపిళ్లె (ఆహారశాఖ కార్యదర్శి) కలకత్తాలో నవంబర్ 26, 27 తేదీలలో జరగనున్న అఖిలభారత ఆహార విషయక మహాసభకు మద్రాసు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సభలో ప్రభుత్వాలశాఖ కార్యదర్శులే హెచ్చు మంది వుంటారు.

ఈ సభవారు ఆహారపరిస్థితిని గురించి సాధారణ చర్చసాగించడమేకాక, 1949 లో మొదటి మూడు నెలలలో ప్రతిరాష్ట్రానికి, సంస్థానానికి కేటాయించవలసిన ధాన్యాదుల పరిమాణాన్ని కూడా సభవారు నిర్ణయించనున్నారు.

ఈవిధంగా చెన్నరాజధానికి 1949లో మొదటి మూడునెలలకు కావలసిన ధాన్యాదుల పరిమాణం ఎంతో ఇంకా తేలలేదు. 1948లో కేంద్రప్రభుత్వంవారు చెన్నరాజధానికి కేటాయించిన 6,96,000 టన్నుల ఆహార పదార్థాలలో 4,96,000 టన్నుల ధాన్యాదులుమాత్రం చేరినవి. మిగతా లక్ష టన్నులు ఈ సంవత్సరాంతలోపున చేరవలసివున్నది.

జమీందారీ బిల్లు

గురువారంనాటినుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చ

సభ్యులచే 40 సవరణల ప్రతిపాదన

మద్రాసు నవంబర్ 16—

జమీందారీ బిల్లుపై నవంబర్ 18 వ తేదీనుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చ ప్రారంభమౌతుంది. లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు జమీందారీ బిల్లుకు 40 సవరణలను మాత్రమే ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

హిట్లర్ బ్రతికివున్నాడా?

బ్రిటిష్ జర్నలిస్టు విశ్వాసం

ఆత్మహత్యకు సంబంధించిన గాథల విమర్శ

కాన్బెరా, నవంబర్ 15—

నాజీనియంత హిట్లర్ నేటికీ సజీవుడై వుండవచ్చునని నిన్న ఆస్ట్రేలియా చేరుతూ ఇక్కడికి వచ్చిన ప్రఖ్యాత బ్రిటిష్ జర్నలిస్టు మిస్టర్ వార్డ్ ప్రైస్ అన్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కావడానికి పూర్వం నాజీ నియంతతో ఈతడు చాలా దోస్తీగా వుండేవాడు.

పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ "హిట్లర్ చివరిరోజులు" అన్న పుస్తకంలో మిస్టర్ ట్రివార్ రోపర్ వ్రాసిన పుస్తకంలో హిట్లర్ మరణాన్ని గురించి ఆయన వ్రాసినది తాను అంగీకరించజాలననీ వివరిస్తూ మిస్టర్ ప్రైస్ ఇంకా ఇలా అన్నారు:

"నేటికీ హిట్లర్ సజీవుడై వుండడం అసాధారణమూ, అపూర్వమూ అయిన విషయం కాదు. విమానంలోగాని, లేదా జలాంతర్గామిలోగాని ఆయన జర్మనీనుంచి పారిపోయి వుండవచ్చు. ఏ విమానదాడి రక్షణకేంద్రంలో అనేకమంది నాజీ అగ్రనాయకుల ఎదుట హిట్లర్ ఆత్మహత్య చేసుకున్నట్లుగా ప్రచారం కావించబడిందో ఆ విమానదాడి రక్షక కేంద్రం చాలా చిన్నది. నిజానికి హిట్లర్ ఆత్మహత్య చేసుకుంటున్నప్పుడు ఆయన దగ్గరవున్నట్లుగా ప్రచారం గావించబడుతున్న నాజీ నాయకులు అందరు ఆ చిన్న కేంద్రంలో పట్టరు. అంతేకాక, ఆ కేంద్రానికి అవల హిట్లర్ శవం దహనం చేయబడినట్లుగా తగిన సాక్ష్యంకూడా లేదు."

ఆస్ట్రేలియాకు తరలవెళుతున్న బ్రిటిష్ ప్రజల స్థితిగతులను పరిశీలించడానికై మిస్టర్ వార్డ్ ప్రైస్ ఆస్ట్రేలియా వెళుతున్నారు.

అట్లాంటిక్ రాజ్యాల సంయుక్త రక్షణ

లండన్ సమావేశంలో సంధి చిత్తుప్రతి తయారు కాగలదట

వాషింగ్టన్, నవంబర్ 15—

లండన్ సమావేశం జరుపుతున్న పశ్చిమ యూరప్ రాజ్యాల ప్రతినిధులు కొంది రోజులలో అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వసంధి చిత్తుప్రతి తయారు చెయ్యగలరని ఇక్కడి రాయబార కార్యాలయోద్యోగులలో భావించబడుతున్నది. అది తయారైనప్పుడు అమెరికన్ విదేశాంగ కార్యాలయంవారు దానిని పరిశీలించగలరు.

అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి గురించి ఫ్రాన్సు తయారుచేసిందంటూ దానిలోని వివరాలను అమెరికన్ పత్రికలు పేర్కొన్నాయి.

ఇది నిజమని రాయబార వర్గాలవారు తలయూపుతున్నట్లు కానవస్తుంది.

ఫ్రెంచివారు తయారు చేశారంటున్న దానిలోగల వివరాలు ఇవి:

ఒకటి—సంధిలో శాశ్వత సభ్య రాజ్యాల విదేశాంగమంత్రులు అప్పుడు సంప్రతింపులు జరుపుతూ వుండడం;

రెండు—దురాక్రమణ జరిగిన పక్షంలో వెంటనే చర్యలు తీసుకొనడం;

మూడు—యుద్ధం వచ్చినట్లయితే సైనికంగా పరస్పరం సహకరించుకొంటూ, వెంటనే సంప్రతింపులు జరపడం.

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వసంధి జరగగల సందర్భంగా ఈ సంవత్సరం అధికారరీత్యా వెలువడిన ప్రకటనలను నిన్న కెనడియన్ రాయబార కార్యాలయంవారు ప్రకటించారు.

ఎంపైర్ రక్షణ ప్లానులపై చర్చలు

ఆస్ట్రేలియన్ ప్రధానితో బ్రిటిష్ ప్రముఖుని సమావేశం

కాన్బెర్రా, నవంబర్ 16—

ఎంపైర్ రక్షణ సమస్యలగురించి నేడు సర్ హ్యారీ టిజర్డ్, ఆస్ట్రేలియన్ ప్రధాని చిఫ్లీమధ్య చర్చలు జరగగలవని ఇక్కడ తలపోస్తున్నారు.

సర్ హ్యారీ టిజర్డ్, బ్రిటిష్ రక్షణ విధాన సంఘం అధ్యక్షుడు.

ఆస్ట్రేలియన్ పౌరరక్షణ ప్లానులను తయారు చేశారనీ, వీటిని ఒక వారం రోజులలో ఆస్ట్రేలియన్ మంత్రివర్గం యోచించగలదనీ రక్షణ శాఖా మంత్రి డెడ్మన్ ప్రకటించారు.

ఇండో - పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం

కరాచీ, నవంబర్ 16—

న్యూఢిల్లీలో డిసెంబర్ 6 వ తేదీని జరగనున్న ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో పాకిస్తాన్ తరఫున పాల్గొనే రాయబారవర్గానికి పాకిస్తాన్ ఆర్థికశాఖామంత్రి మిస్టర్ గులామ్ మహమ్మద్ నాయకత్వం వహిస్తారు.

గాంధీ స్మారకనిధి కూపన్లు

మద్రాసు, నవంబర్ 16—

చెన్నపురిలోని అన్ని పోస్టాఫీసులలోను నిన్నటినుంచి ఒకరూపాయి, రెండు, ఐదు, పది రూపాయల గాంధీ స్మారకనిధి కూపన్లు అమ్మడానికి ఏర్పాట్లు చెయ్యబడినవి. ఉదయం పది గంటలు మొదలు మధ్యాహ్నం మూడు గంటలవరకు ఇవి అమ్మబడుతవి.

పాలస్తీనా: సత్వర నిర్ణయానికై భద్రతాసంఘం చర్చలు

మధ్యవర్తి నూతన పథకానికి ఇజ్రాయల్ విదేశాంగమంత్రి తీవ్ర ప్రాతికూల్యం

పారిస్, నవంబర్ 16—

పాలస్తీనాలో యుద్ధ విరమణకై సత్వరమే నిర్ణయంచేసే నిమిత్తం మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంవారు నేడు రెండు ప్రతిపాదనల గురించి యోచిస్తున్నారు.

భద్రతాసంఘంవారు తాత్కాలిక మధ్యవర్తి రాల్ఫ్ బంకి చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనపై నిన్న చర్చలు ప్రారంభించారు.

నిన్న కెనేడియన్ ప్రతినిధి మెక్ నాటన్ భద్రతాసంఘంలో, పాలస్తీనాలో వెంటనే యుద్ధ విరమణ జరగాలనీ, దానివెంటనే యూదు, అరబ్ వర్గాలకు సమాధానాన్ని కుదర్చడానికై సంభాషణలు జరగాలనీ, దక్షిణ పాలస్తీనాలో నెగెవ్ రంగంలో యుద్ధవిరమణకు ఉభయసైన్యాల సరిహద్దులను నిర్ణయించడానికి రాల్ఫ్ బంకికి అధికారం కలదనీ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనను ఫ్రెంచి, బెల్జియం ప్రతినిధులు బలపరిచారు.

పాలస్తీనా సమస్య మిత్రరాజ్యసమితి కంట్రోలు నుంచి దాటిపోగల ప్రమాదం యేర్పడ్డదనీ, సత్వరమే చర్య తీసుకోవాలనీ ఫ్రెంచి ప్రతినిధి అలెగ్జాండర్ పారోడి హెచ్చరించారు.

నేడు అల్పాహారానికై లేచేలోగా ఏదో ఒక నిర్ణయానికి రావాలనే తలంపుతో నిన్నటి చర్చల్ని వాయిదా వేశారు.

ఇజ్రాయల్ నిరాకరణ

నిన్న మిత్రరాజ్య సమితి రాజకీయసంఘంలో ఇజ్రాయల్ విదేశాంగశాఖామంత్రి మోషే షెర్టాక్, బెర్నాడోట్ చేసిన విభజన పథకాన్ని మార్పు చెయ్యడంపట్ల అసమ్మతి తెలియచేశారు.

అరబ్బులతో ఇజ్రాయల్ ప్రభుత్వం సంభాషణలు జరపడానికి సిద్ధంగా వున్నదనికూడా మోషే షెర్టాక్ పునశ్చరణ చేశారు.

నెగెవ్ ప్రాంతాన్ని అరబ్బులకు ఇవ్వాలని మధ్యవర్తి రాల్ఫ్ బంకి క్రొత్త ప్రతిపాదన చెయ్యడం యూదులకు ప్రమాదకరమనీ, యూదుల భవిష్యదభివృద్ధికి నెగెవ్ ప్రాంతమే శరణ్యమనీ షెర్టాక్ నివేదించి, నెగెవ్‌నుగాని, దానిలో కొంత భాగాన్నిగాని ఇంకొకరికి ఇవ్వరాదన్నారు.

"ఎన్ని కష్టాలను ఓర్చడానికైనా మేము సిద్ధంగా వున్నాము. అరబ్బులతో సంభాషణలు జరపడానికికూడా సిద్ధంగా వున్నాము" అని షెర్టాక్ పునరుద్ఘాటించారు.

యూదుల కంట్రోలులోగల ప్రాంతాలకు అరబ్ శరణార్థులు వెంటనే తిరిగివెళ్ళాలని మధ్యవర్తి బంకి చేసిన ప్రతిపాదనను షెర్టాక్ నిరాకరిస్తూ యిలా అన్నారు:

"యుద్ధం సాగుతున్నంతకాలం ఈ శరణార్థులు తిరిగి యూదీయ ప్రాంతాలకు ఇజ్రాయల్ రానివ్వడం అసాధ్యం.

"అరబ్ ప్రభుత్వాలు పొగరుబోతై, దుర్మార్గపు అవివేకంతో చేసిన తప్పిదాలకు ఈ ఉపద్రవం వాటిల్లినది. తత్ఫలితంగా కలిగిన కష్టనష్టాలకు ఇప్పుడు వారే బాధ్యులవుతున్నారు.

"యుద్ధాన్ని విరమించవలసిందని దురాక్రమణదారులను (అరబ్బులను) మిత్రరాజ్యసమితివారు ఆదేశించి, వారు శాంతి సంభాషణలు జరపాలని వక్కాణించాలి.

"ఇక మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వసంఘంవారు, యూదు, అరబ్ నాయకులు సంభాషణలు జరుపుకోడానికి సహాయపడాలని మిత్రరాజ్యసమితివారు ఆదేశించాలి."

ఇజ్రాయల్‌కు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వమివ్వాలని కోరుతూ మోషే షెర్టాక్ తన ఉపన్యాసాన్ని ముగించారు.

భద్రతాసంఘంలో రాల్ఫ్ బంకి తన ప్రతిపాదనను చేస్తూ ఇంకా యిలా అన్నారు:

"పాలస్తీనాలో యుద్ధం కేవలం నిష్ప్రయోజనమైంది. ఏ లక్ష్యాలతో ఉభయులు యుద్ధం ప్రారంభించారో అవి నిరర్థకమయాయి.

"అరబ్బుల లక్ష్యం నెరవేరలేదు. యూదుల లక్ష్యం తమ ప్రజానీకాన్ని కాపాడుకోవాలని. ఇప్పుడు యూదు సైన్యాలు బలియంగా వున్నాయి. యూదు సైన్యాల్ని అరబ్బులు ప్రతిఘటించినందున ఎట్టి ఫలితం కలగలేదు."

బంకి ప్రతిపాదనకు ఈజిప్ట్ అంగీకారం

కెయిరో, నవంబర్ 15—

పాలస్తీనాలో మిత్రరాజ్యసమితి మధ్యవర్తి రాల్ఫ్ బంకి ప్రతిపాదించిన ప్రకారం నెగెవ్ రంగంలో యుద్ధవిరమణకై ఎవరికి చెందని భూభాగాన్ని నిర్ణయించడానికి ఈజిప్టు అంగీకరించినదని ఈజిప్షియన్ ప్రధానమంత్రి నొక్రాషీ పాషా నిన్నరాత్రి ప్రకటించారు.

నేడు పాలస్తీనాలోని ఈజిప్షియన్ యుద్ధరంగాలలో ఎట్టి సంఘర్షణలు లేవని ఈజిప్షియన్ యుద్ధశాఖామంత్రి ప్రకటించారు.

కెయిరోలో అరబ్‌లీగ్ పాలస్తీనా సమస్యపై జరిపిన సంభాషణలలో పాల్గొన్న సిరియన్ ప్రధానమంత్రి జమీల్ మర్దమ్ బే డమాస్కస్‌లో ప్రకటన చేస్తూ, "ప్రతిరంగంలోను యూదులను ప్రతిఘటించడానికి అరబ్బులు కృతనిశ్చయులయారు" అని అన్నారు.

ఆచార్య కృపలానీకి కాశీవిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ పదవి?

కాశీ, నవంబర్ 16—

కాశీ హిందూ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ డాక్టర్ అమర్‌నాథ్‌ఝా డిసెంబర్ 6 వ తేదీని ఈ పదవిని వదలిపెట్టి, తిరిగి యు. పి. సర్వీస్ కమిషన్ అధ్యక్షుడుకాబోతున్నారు. ఆయనస్థానే ఆచార్య జె. బి. కృపలానీని వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నుకోనున్నారని తెలుస్తున్నది.

కామన్‌వెల్త్‌తో ఐర్లెండ్ తెగతెంపులు

పారిస్‌లో రౌండ్‌టేబుల్ సభ

పారిస్, నవంబర్ 15—

బ్రిటిష్ సింహాసనంతో తనకుగల తుదిసంబంధాన్నికూడా తెగత్రెంపులు చేసుకోడానికి ఐర్లెండ్ నిర్ణయించడం చేత ఆ విషయాన్ని గురించి చర్చించడానికై పారిస్‌లో నేటిరాత్రికిగాని, లేదా రేపు ఉదయానగాని కామన్వెల్త్ ప్రతినిధుల, ఐర్లెండ్ మిత్రుల రౌండ్ టేబుల్ సమావేశం జరగవచ్చునని తెలుస్తున్నది.

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి అయిన డాక్టర్ ఇవాట్ ఫాల్కన్ రాయబారుల సభలో పాల్గొంటూ వుండడంచేత, ఈ సమావేశం ప్రారంభం కావలసిన టైము ఇంకా నిర్ణయించబడలేదు.

నేటి సాయంత్రమే ఐర్లెండ్ ప్రతినిధులు ఇక్కడికి వచ్చారు.

బ్రిటిష్ కామన్‌వెల్త్ శాఖామంత్రి నోయెల్ బేకర్, లార్డ్ జోవిట్ కూడా నేడే పారిస్‌నుంచి లండన్‌కు తిరిగి వెళ్ళారు. అయితే వారు రేపు తిరిగి పారిస్ రావచ్చు.

కామన్‌వెల్తు నుంచి ఐర్లెండ్ వైదొలగే విషయం అంతిమంగా నిర్ణయించబడినదేనని, బుధవారంనాడు ఈ సమస్యను ఐర్లెండ్ పార్లమెంటు చర్చించగలదని, ఆనాటికి తాను తిరిగి వెళ్ళాలని అనుకుంటున్నానని, ఐర్లెండ్ విదేశాంగమంత్రి అన్నారు.

మయూర్‌భంజ్ సంస్థానం

బీహార్‌లో విలీనం చేయాలని సర్దార్ పటేల్‌కు విజ్ఞప్తి

కటక్, నవంబర్ 16—

మయూర్‌భంజ్ సంస్థాన రాయబారులు ఇండియా ప్రభుత్వం సంస్థానాల శాఖామంత్రి సర్దార్ పటేల్‌ను కలుసుకుని, తమ సంస్థానాన్ని బీహార్ రాష్ట్రంలో విలీనం చేయవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి చెప్పారు. వారు సంస్థానాల శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్‌నుకూడా కలుసుకున్నారు. ఈ విషయంలో సంస్థానాల మంత్రివర్గశాఖ సంస్థానప్రజలకు న్యాయం ఒనగూర్చుతుందని శ్రీ మీనన్ రాయబారులకు హామీ ఇచ్చారట.

ఒరిస్సాలో విలీనంచేయాలని సంస్థాన కాంగ్రెస్ తీర్మానం

మయూర్‌భంజ్ సంస్థాన కాంగ్రెసు సభ్యులు శ్రీ గౌర్ మోహన్ మహాపాత్ర అధ్యక్షతను సమావేశమై, మయూర్‌భంజ్ సంస్థానాన్ని ఒరిస్సా రాష్ట్రంలో విలీనం చేయాలని తీర్మానించారు. ఈ విషయమై చర్య తీసుకోడానికి సభవారు బారిపాదా పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షునికి అధికారమిచ్చారు.

ఉద్యోగుల సహకారానికి శ్రీ రీగే విజ్ఞప్తి

శ్రీ డి. వి. రీగే (మయూర్‌భంజ్ సంస్థానం చీఫ్ కమిషనర్) బారిపాదాలో సంస్థానోద్యోగుల సమావేశంలో ఉపన్యసిస్తూ సంస్థాన పరిపాలన చక్కగా సాగడానికి సంస్థానోద్యోగులు అందరు సహకారం చేయాలనీ, వారు సంస్థానంలోని ఏ రాజకీయ పక్షాలతోను సంబంధం వుంచుకోకూడదనీ విజ్ఞప్తి చేశారు.

జబ్బల్‌పూర్‌లో శ్రీ మోహన్‌లాల్ సక్సేనా

శరణార్థి కేంద్రాల పరిశీలన

జబ్బల్‌పూర్, నవంబర్ 16—

ఇండియా ప్రభుత్వం ఆర్తరక్షణ శాఖా మంత్రి శ్రీ మోహన్‌లాల్ సక్సేనా నిన్న మధ్యాహ్నం జబ్బల్‌పూర్‌కు వచ్చారు.

ఆ తరువాత కాంతిలో వున్న ఆర్తరక్షణ కేంద్రాన్ని పరిశీలించడంకోసం ఇక్కడినుంచి "కాంతి"కి వెళ్లారు. కాంతి, మైహర్‌గానులోని ఆర్తరక్షణ కేంద్రాలను పరిశీలించిన తరువాత ఆయన, వింధ్యప్రదేశ్‌లోని శరణార్థుల స్థితిగతులను తెలుసుకోడానికి సాత్నాకు వెళ్ళగలరని తెలుస్తున్నది.

జబ్బల్‌పూర్‌నుంచి బయలుదేరి వెళ్లేముందు శ్రీ మోహన్‌లాల్ సక్సేనా జబ్బల్‌పూర్ ప్రభుత్వ భవనంలో కాంగ్రెసు సేవకులను కలుసుకొని, తమ విభేదాలను విస్మరించవలసిందని, గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా అనుసరించవలసిందని వారికి విజ్ఞప్తిచేశారు.

అఖిలభారత సర్వసేవాసంఘం

వార్ధా, నవంబర్ 16—

అఖిలభారత సర్వసేవాసంఘం (గాంధీజీ తన నిర్మాణ కార్యక్రమంలో సూచించిన పద్ధతులలో పనిచేస్తున్న వివిధ సంస్థల సమాఖ్య) నేడు వార్ధాలో సమావేశమైనది. ఈ సమావేశానికి డాక్టర్ జకీర్ హుస్సేన్, ఆచార్య కాకా కలేల్కర్, శ్రీ ఆర్యనాయకం, ప్రొఫెసర్ జె. సి. కుమరప్ప ప్రభృతులు హాజరైనారు.

కెనడా కొత్త ప్రధాని ప్రమాణస్వీకరణ

ఇద్దరు కొత్త మంత్రుల నియామకం

అట్టావా, నవంబర్ 15

మెకంజీకింగ్ స్థానే నేడు లూయిస్ సెయింట్ లారెంట్ కెనడా ప్రధానమంత్రిగా ప్రమాణాన్ని స్వీకరించారు.

పిమ్మట, లారెంట్ తన మంత్రివర్గంలో ఇద్దరిని కొత్తవారిని నియమించినట్లు ప్రకటించారు.

ఇంతకుముందు కెనడా గవర్నర్-జనరల్ వైకౌంట్ అలెగ్జాండర్, మెకంజీకింగ్ రాజీనామాను అంగీకరించి, అతనిస్థానే లూయిస్ లారెంట్‌ను ప్రధానమంత్రిగా నియమించారు.

కొత్తగా నియమించబడ్డ మంత్రులు కూడా ప్రమాణ స్వీకరణ చేశారు.

గ్రీక్ నూతన ప్రధాని

సాల్దారిస్ నియామకం

ఏథెన్సు, నవంబర్ 15—

గ్రీక్ కొత్త ప్రభుత్వంలో తను, తనపార్టీవారు పాల్గొనజాలరని పాల్ రాజుకు సొఫోలిస్ తెలియచేశాడనీ, కొత్త ప్రభుత్వాన్ని నిర్మించవలసిందని సాల్దారిస్‌ను పాల్‌రాజు కోరాడనీ ఒక అధికార ప్రకటన తెల్పుతున్నది. (యు. పి. ఐ.)

గ్వాటిమాలా స్వాతంత్ర్యానికి బ్రిటన్ ప్రమాదం తెస్తున్నదా?

విదేశాంగ మంత్రి ఎన్రిక్ మియూనీ ఆరోపణ

పారిస్, నవంబర్ 16—

బ్రిటిష్ హొండురాస్‌కు అదనపు సైనికదళాలను పంపడం ద్వారా బ్రిటన్ తన సర్వస్వాతంత్ర్యానికి భంగం తెస్తున్నదని నేడు గ్వాటిమాలా ఆరోపణ చేసింది.

ఈ ఆరోపణ చెయ్యడంతో, బెలిజ్ ప్రాంతం గురించి బ్రిటన్, గ్వాటిమాలాల మధ్యగల వివాదం మరింత విషమ స్వరూపం దాల్చింది.

గ్వాటిమాలా విదేశాంగమంత్రి డాక్టర్ ఎన్రిక్ మనోజ్ మియూనీ పారిస్‌లో ప్రకటనచేస్తూ, బ్రిటన్ ఈవిధంగా గ్వాటిమాలాకు ఆగ్రహం కలిగించడం ఇది రెండవసారి అని అన్నాడు.

గ్వాటిమాలా విదేశాంగమంత్రి ఈ క్రింది విధంగా ఆరోపించారు:

"గ్వాటిమాలా ప్రభుత్వం 1948 జూలై 15 వ తేదీన బ్రిటిష్ ప్రభుత్వానికి ఒక నోటు పంపిస్తూ, బెలిజ్ ప్రాంతం గురించిన వివాద సమస్యా పరిష్కారానికి అమెరికాను మధ్యవర్తిగా పెట్టవలసిందని కోరింది. ఈ ప్రతిపాదనను 1948 అక్టోబర్ 27 వ తేదీన బ్రిటన్ నిరాకరించింది.

"ఈ ప్రతిపాదనను నిరాకరించడం ద్వారా, బెలిజ్ సమస్యా పరిష్కారాన్ని బ్రిటన్ ఎంతమాత్రం కోరడంలేదని అది రుజువుచేసింది.

"బ్రిటిష్ సైన్యాలుతిరిగి మాతీరాలలో దిగాయని గ్వాటిమాలానుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

"ఇందుమూలంగా గ్వాటిమాలా సర్వస్వాతంత్ర్యానికి క్రొత్త ప్రమాదం ఏర్పడుతున్నది. బెలిజ్‌పై బ్రిటన్‌కు న్యాయంగా హక్కులేనట్లు దానికే తెలుసుననికూడా ఇందువల్ల తేటపడుతున్నది."

"బెలిజ్ ప్రాంతంపై బ్రిటన్‌కు న్యాయంగా హక్కులేదు గనుక అది చట్టబద్ధులైన ప్రజలను భయపెట్టడానికి బలప్రయోగంచెయ్య చూస్తున్నది."

"బెలిజ్ వివాద సమస్య పరిష్కారం కాకుండా వుండడానికి పూర్తి బాధ్యత బ్రిటన్‌దే."

"బెలిజ్‌ను తనకిచ్చేవరకు గ్వాటిమాలా తన కోరికను వీడబోదు."

బ్రిటిష్ వర్గాల విమర్శ

లండన్, నవంబర్ 15—

నేడు పారిస్‌లో గ్వాటిమాలన్ విదేశాంగ మంత్రి బ్రిటన్‌పై చేసిన ఆరోపణకు ఆధారం లేదని బ్రిటిష్ అధికారవర్గాల వారన్నారు.

నేటిరాత్రి ఒక నౌకాకార్యాలయ ప్రతినిధి యిలా అన్నారు:

"బ్రిటిష్ యుద్ధనౌకలు విన్యాసాలు జరపడం సందర్భంగా ఒక క్రూయిజరునౌక, ఒక డిస్ట్రాయరునౌక నవంబర్ 5 నుంచి 9 వరకు బెలిజ్‌లో వుండగలవు. అంతేగాని, బ్రిటిష్ సైన్యాల్ని అక్కడ దింపడానికి అవి వెళ్ళలేదు. బెలిజ్‌లో బ్రిటిష్ సైన్యాలేవీ దిగలేదుకూడా."

ఇండియా వైమానికదళానికి జెట్ విమానాలు

ఎయిర్ మార్షల్ సర్ థామస్ ఆమ్‌హర్స్ట్ వివరణ

బొంబాయి, నవంబర్ 15—

రాయల్ ఇండియన్ వైమానికదళం సర్వసేనాని సర్ థామస్ ఆమ్‌హర్స్ట్, నేడు పత్రికా విలేఖరులతో సంభాషిస్తూ, జెట్ విమానాలదళం ఒకటి త్వరలోనే ఇండియా వైమానిక దళాలలో చేర్చబడగలదని, ఒక రెండు, మూడు సంవత్సరాలలో "టెంపెస్ట్" విమానాలకు బదులుగా ఈ జెట్ విమానాలే ఉపయోగింప బడగలవని అన్నారు.

ఇటీవల బ్రిటన్‌నుంచి ఇండియాకు తీసుకురాబడిన మూడు జెట్ వాంపైర్ విమానాలు ఇండియా అంతటా ప్రదర్శింపబడగలవని కూడా ఈయన అన్నాడు.

విమానాల సరఫరాను సంబంధించినంతవరకు కొన్ని కామన్‌వెల్త్ దేశాలు, యూరోపియన్ దేశాలు ఇండియాకే ముందుగా సరఫరా చేయడానికి అంగీకరించినవని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఆధునిక రకాల విమానాల సరఫరాకోసం ఇండియా బ్రిటిష్ ప్రభుత్వంపై ఆధారపడివున్నది. చిన్న చిన్న విమానాలను ఇండియాలోనే ఉత్పత్తి చేయడానికి ఇండియా ప్రభుత్వం కొన్ని ప్రణాళికలను అమలు జరుపనున్నది. ఇందుకోసం నమూనాలన్నీ తయారుచేయబడినవి. అయినా, ప్రణాళికలను తయారుచెయ్యడానికి, వాటిని అమలుజరిపి ఉత్పత్తి చెయ్యడానికి చాలా దూరమున్నది."

ఇండియా వైమానికదళంలో చేరవలసిందని దృఢగాత్రులైన యువకులందరినీ ఆహ్వానిస్తూ, వైమానికదళంలో చేరినవారికి, బ్రిటన్‌లో సాంకేతిక శిక్షణను ఇవ్వడానికి సంబంధించినంతవరకు ఇండియా, బ్రిటిష్ ప్రభుత్వాలు పరస్పరం సహకరిస్తున్నవని ఆయన అన్నారు.

ఆగ్నేయ ఆసియా సమస్యలు చర్చలకై బ్రిటిష్ ప్రతినిధుల సభ

చైనాలోని రాయబారి కూడా హాజరు కాగలడట

సింగపూర్, నవంబర్ 16—

ఆగ్నేయ ఆసియా ఆర్థిక, రాజకీయ వ్యవహారాలను గురించి చర్చించేందుకు ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్‌గవర్నర్లు, రాయబారులు జొహోర్‌బారూలో గురు, శుక్రవారాలలో సమావేశం కాగలరని ఆగ్నేయ ఆసియా బ్రిటిష్ కమిషనర్ జనరల్ మిస్టర్ మాల్కామ్ మాక్డొనాల్డ్ నేడు ప్రకటించారు.

నాన్‌కింగ్‌లోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్ చైనా వెళుతూ సింగపూర్‌లో దిగి ఈ సమావేశానికి హాజరు కాగలడని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

హాంగ్‌కాంగ్ గవర్నర్ సర్ అలెగ్జాండర్ గ్రాంథమ్, సింగపూర్ గవర్నర్ సర్ ఫ్రాంక్లిన్ గిమ్సన్, సారావాక్ గవర్నర్ సర్ చార్లెస్ ఆర్డెన్ క్లార్క్, ఉత్తర బోర్నియో గవర్నర్ మిస్టర్ ఎడ్వర్డ్ ట్వినింగ్, సయామ్‌లోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ జి. హెచ్. థామ్సన్, బర్మాలోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ ఆర్. జె. బేకర్, ఇండోనేషియాలోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ సర్ ఫ్రాన్సిస్ షెప్‌హర్డ్, సైగాన్‌లోని బ్రిటిష్ కాన్సల్ జనరల్ మిస్టర్ యఫ్. యస్. గిబ్స్ ఈ సమావేశానికి హాజరుకాగలరు.

మలయా పరిస్థితి

చైనాలో జరుగుతున్న సంఘటనల ప్రాబల్యం మలయాలో కానరావడంకూడా సహజమే. అయినప్పటికి మలయాలోని కమ్యూనిస్టుల దౌర్జన్యాలు కొన్ని నెలలలోనే అణచివేయబడగలవనికూడా మిస్టర్ మాక్డొనాల్డ్ ఈ ప్రకటనలో వివరించారు.

బర్మానుంచి మలయాకు బియ్యం దిగుమతులు చాలా తగ్గిపోవడంవల్ల దాని ఫలితాలు మలయాలో గోచరించవచ్చుననికూడా అన్నారు.

కరెన్సీనోట్ల ఫోటోల ప్రచురణ నిషేధం

ఇండియా ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 15—

రూపాయల నోట్ల ఫోటోలను, వాటిఅనుకరణలను ముద్రించి అమ్మడాన్ని చట్టవిరుద్ధంగా ఇండియా ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రివర్గం ప్రకటించింది.

ఇలాంటి పనికి పూనుకోవడం ఇండియన్ పీనల్‌కోడ్ సవరణ చట్టం ప్రకారం నేరంగా పరిగణింపబడగలదని ప్రభుత్వం ఆ ప్రకటనలో ప్రజలందరిని హెచ్చరించింది.

కరెన్సీనోట్లకు ఫోటోలు తీసి, అడ్వర్టయిజ్‌మెంట్లలో ప్రకటించకుండా నిషేధించడానికే ఈ చట్టం ఈవిధంగా సవరించబడింది. ఇలాటి ప్రకటనలవల్ల ఈ దేశంలో నిరక్షరాస్యులైన ప్రజలు మోసపోయే అవకాశం వున్నది. కనుక, చివరకు ఇది కరెన్సీ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించవచ్చును. కనుక ఈ ఏర్పాటును ప్రభుత్వం నిషేధిస్తున్నది.

యు. పి. లో బ్లాక్‌మార్కెట్ల నిర్మూలన కార్యక్రమం

లక్నో, నవంబర్ 15—

యు. పి. లో బ్లాక్‌మార్కెట్ వ్యాపారాన్ని, ఆ రాష్ట్రంనుంచి అన్యరాష్ట్రాలకు రహస్యంగా సరకుల రవాణాను అరికట్టడానికై ప్రముఖ ఉద్యమాన్ని కొనసాగించనున్నారు. ఈ సందర్భంలో వారు సరకులు ఉత్పత్తి అయేచోట, సరకుల వ్యాపారం జరిగే కేంద్రాలలోను, రాష్ట్రం హద్దులవద్దను తణిఖీచేస్తారు.

ఈ విధానాన్ని గురించి యు. పి. సివిల్ సరఫరా శాఖామంత్రి, హోంమంత్రి సివిల్ సరఫరా పోలీసుశాఖాధికారులు ఇటీవల సమావేశమై చర్చించుకున్నారు. ఉత్పత్తి ప్రాంతాలవద్ద తణిఖీకి అయేఖర్చులను పూర్తిగా ఇండియా ప్రభుత్వం భరిస్తుందట.

హరకిరి చేసుకోవాలని హిరోహిటో యోచన?

టోకియో, నవంబర్ 15—

జాపనీస్ యుద్ధనేరస్థులకు గత వారం అంతర్జాతీయ న్యాయస్థానంవారు శిక్షలు విధించగా, హిరోహిటో చక్రవర్తి రాజ్యపరిత్యాగం చెయ్యగలడని వదంతి బయలుదేరింది. అంతేకాక, రాజ్యపరిత్యాగం చెయ్యడంకంటె హిరోహిటో హరకిరి (ఆత్మహత్య) చేసుకోవచ్చునని ఇప్పుడు జాపనీస్ వర్గాలవారు ఊహిస్తున్నారు.

జాపనీస్ యుద్ధనేరస్థులలో హిరోహిటో ముఖ్యుడంటూ న్యాయస్థానం అధ్యక్షుడు సర్ విలియం వెబ్ (ఆస్ట్రేలియా), ఫ్రెంచి జడ్జి జస్టిస్ బెర్నార్డ్‌లు తమతమ తీర్పులలో పేర్కొన్న ఫలితంగా ఈ ఊహలు బయలుదేరాయి.

అయితే, ఈ వదంతులను మెకార్థర్ కార్యాలయోద్యోగులు నమ్మడంలేదు. రాజ్యపరిత్యాగం చేసినా, హరకిరి చేసుకున్నా జాపనీస్ ఆక్రమణాధికారుల ప్రయోజనాలకు భంగకరమని హిరోహిటోకు తెలియునని వీరంటున్నారు.

బొంబాయి రేవు కార్మికుల వివాదం

మధ్యవర్తి సంఘాల కృషిఫలితంగా పరిష్కారం

న్యూఢిల్లీ, నవంబర్ 15—

బొంబాయి రేవు కార్మికుల వివాదాన్ని పరిష్కరించడానికి ఇండియాప్రభుత్వం నియమించిన రెండు మధ్యవర్తిసంఘాల కృషి నేటితో ముగిసినదని కేంద్రప్రభుత్వం, కార్మిక శాఖామంత్రివర్గంవారు నేడు ఒక ప్రకటనచేశారు.

ఈ రెండు సంఘాలు, కేంద్రప్రభుత్వం చీఫ్ లేబర్ కమీషనర్ శ్రీ జగదీశ్వర్‌ప్రసాద్ అధ్యక్షతను అక్టోబర్ 20 వ తేదీని మొదటిసారి సమావేశమై, తమ పనిని ప్రారంభించినవి. నాటినుంచి నేటివరకు అనేక సమావేశాలు జరిపి, అనేక సాక్ష్యాలు జరిపి, తుదకు ఈ వివాదాన్ని పరిష్కరించగా ఈ సందర్భంలో కుదిరిన ఒడంబడికపై ఉభయపక్షాల ప్రతినిధులు నవంబర్ 13 వ తేదీని సంతకాలు పెట్టారు.

రేవులను సక్రమంగా ఉంచడానికి, కార్మికులకు ఎక్కువగా వేతనాలు ముట్టడానికివీలుగా బొంబాయి పోర్టుట్రస్టు అధికారులు తయారుచేసిన బోనస్ ప్రణాళికను తగువిధంగా వీరు సవరించడంవల్లనే ఈ ఒడంబడిక సాధ్యమైంది.

1947 సంవత్సరంలో ఆమోదించబడిన పారిశ్రామిక తగాదాలచట్టంక్రింద మధ్యవర్తిసంఘాలు నియమించబడడం ఇదే మొదటిసారి అని, ఇది కార్మిక వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడంవల్ల కలుగదగు సత్ఫలితాలకు మంచి నిదర్శనమని కూడా ఆప్రకటనలోవివరించబడింది.

సౌరాష్ట్రం రాజ్యాంగపరిషత్తు ఎన్నికల సమాప్తి

రాజకోట, నవంబర్ 15—

సౌరాష్ట్రం రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు నేటితో ముగిసినవి. రేపటినుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కాగలదు. కొన్ని నియోజక వర్గాలలో చాలమంది ప్రజలు ఓటు చేశారని తెలుస్తున్నది.

ఈ ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతలకు భంగం కలుగకుండా, కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మహాబీర్ ఇన్సూరెన్స్ కో., లిమిటెడ్

(స్థాపితం: 1935 లో)

ఇదివరకు బెజవాడలో మా బ్రాంచి మేనేజరుగావున్న శ్రీ కనుమర్తి రామకృష్ణయ్యగారు ప్రస్తుతం మావద్ద పనిచేయడంలేదు. ఆయన స్థానే శ్రీ బి. ఎస్. హెచ్. హెచ్. ప్రసాదరావుగారిని మేము నియమించాము. సామర్థ్యం కలవారు ప్రాతినిధ్యం నిమిత్తం వ్రాయవచ్చును.

వి. యు. పటేల్,
బి. ఎ., బి. కామ్. (లండన్)
జనరల్ మేనేజర్,
హెడ్డాఫీసు: 12 సి. గవర్నమెంట్ ప్లేస్, ఈస్ట్, కలకత్తా.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.

కాంపిలు ప్యాకెట్టు 0-2-6 — డజను పెట్టె 1-8-0
8 తులములడబ్బా 1 1-4-0 — ప్రతి షాపులో దొరకును

మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

కొచ్చిన్, విల్లింగ్డన్ ఐలెండ్‌లో నేవల్‌బేస్‌వద్ద వున్న ఈ క్రింది క్రాఫ్ట్సును కొన్నిటిగాని, అన్నింటినిగాని కొని, తీసుకుపోడానికి డబుల్ కవర్సులో సీల్డ్ టెండర్లను పంపవచ్చును:—

		రిజర్వు ధర
(1)	ఎమ్. ఎల్. వించు	రు. 1,000/-
(2)	,, పెరీనా	4,000/-
(3)	,, సేన్	1,500/-
(4)	,, పెండురుతి నం. 1	2,000/-
(5)	,, పెండురుతి కట్టర్ నం. 2	1,000/-
(6)	,, పెండురుతి కట్టర్ నం. 3	1,000/-

సూపర్‌స్క్రయిబ్ రెఫరెన్సు: టెండర్ నం. ఆర్ సి ఎమ్ / 3228 / ఎం పిం హెచ్ / ఎమ్ డబ్ల్యు - 2.

టెండర్లు చేరవలసిన కడపటి తేదీ 10-12-1948 మధ్యాహ్నం 3 గంటలు.

టెండర్లు 10-12-1948 ని మధ్యాహ్నం 4 గంటలకు బహిరంగంగా తెరువబడుతాయి.

టెండర్లను గురించి 9-1-1949 న నిర్ణయించబడుతుంది.

ఎర్నెస్ట్ మనీ: టెండర్ విలువలో 10% కు తక్కువకాని సొమ్మును ఇంపీరియల్ బ్యాంక్‌లోగాని, రిజర్వు బ్యాంక్‌లోగాని, గవర్నమెంట్ ట్రెజరీలోగాని డిపాజిట్‌చేసి, పొందిన చెలానుకు రశీదును టెండర్‌తో చేర్చిపంపాలి.

అమ్మకం ఫారమ్ కాన్. 117 లోని షరతులు, పద్ధతులకు అనుగుణంగా జరుగుతుంది. దీనిని అన్ని డిస్పోజల్స్ ఆఫీసులలోను చూడవచ్చును.

టెండర్ డాక్యుమెంట్ల పూర్తి సెట్టును రు. 5 రొక్కం రూపంగా రీజనల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసుకు చెల్లించి పొందవచ్చును. టెండర్ ఫీజు వాపస్ చేయబడదు. ఒకరు తెప్పించుకున్న టెండర్ ఫారమ్‌ను మరొకరు ఉపయోగించకూడదు.

ఈ క్రాఫ్ట్సును పరిశీలించడానికి పెర్మిట్లనిమిత్తం ఈ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవచ్చును.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్),
సదరన్ సర్కిల్,
యునైటెడ్ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

AC.RCDM 38

తూర్పు బెంగాల్: హింసే హిందువుల వలసకు కారణం

పాకిస్థాన్ ప్రభుత్వ ప్రకటనలకు, తూర్పు బెంగాల్ చేతలకు పొందికలేదని పండిట్ నెహ్రూ విమర్శ

"సమష్టి కృషి జరిగితేనే సమస్యా పరిష్కారం"

కరాచీ, నవంబర్ 15—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాకిస్థాన్‌లోని ఇండియన్ హైకమిషనర్ శ్రీ శ్రీ ప్రకాశకు ఒక టెలిగ్రాం పంపుతూ, ఇండియా, పాకిస్థాన్‌లు సమష్టిగా కృషిచేసినప్పుడు మాత్రమే తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల వలసను నిలిపివెయ్యడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

దురదృష్టవశాత్తు పాకిస్థాన్ ప్రభుత్వం పలికే పలుకులకు, తూర్పు బెంగాల్ ప్రభుత్వం చేసే చేతలకు పొందిక కనబడడంలేదని పేర్కొంటూ, పండిట్ నెహ్రూ ఈ టెలిగ్రాంలో ఇంకా ఇలా తెలియజేశారు:

"ఇటీవల నాగపూర్‌లో సర్దార్ పటేల్ చేసిన ప్రసంగం అపోహలకు యెడమిచ్చేటట్లు అన్వయించబడింది. ఆ ప్రసంగంలో పాకిస్థాన్‌ను బెదరించడమనే ప్రసక్తే లేదు; పాకిస్థాన్‌పై సైనిక చర్యలు తీసికోవాలనే ప్రసక్తి అంతకంటె లేదు. తూర్పు బెంగాల్‌నుంచి పెద్దపెట్టున హిందువులు తరలివస్తున్నందువల్ల ఎట్టి విషమసమస్య ఉత్పన్నమయిందో ఆయన నొక్కిచెప్పారు—అంతే. తూర్పు బెంగాల్‌నుంచి హిందువులు వలసపోవడం మాకూ యిష్టంలేదు; తూర్పు బెంగాల్ ప్రభుత్వానికికూడా యిష్టంలేదు.

"తూర్పుబెంగాల్‌లో హిందువుల విషయంలో అనుసరించబడుతున్న నిర్బంధపూర్వక విధానాల వల్లనేమి, అక్కడి ఆర్థిక పరిస్థితులు నానాటికి విషమిస్తున్నందువల్లనేమి హిందువులు ఈ విధంగా వలసరావడం ప్రారంభించారనేది విస్పష్టం.

ప్యారీలాల్‌పై చర్య

ఉత్తమోత్తములైన మన కార్యకర్తలు కొందరు తూర్పు బెంగాల్‌లో ఎన్నో అగచాట్లకు గురి అవుతున్నారు. ఉదాహరణకు శ్రీ ప్యారీలాల్‌పై (గాంధీమహాత్ముని కార్యదర్శిగా పనిచేసిన ప్రముఖుడు) విపరీతమైన నేరారోపణలతో

చర్య తీసికొన్నారు. ఇదంతా చాలా విషమంగా పరిణమిస్తున్నది. ఏమైనా, ఇండియా, పాకిస్థాన్‌లు సమష్టిగా పనిచేసినప్పుడు మాత్రమే ఈ సమస్య పరిష్కారం కాగలదని మా అభిప్రాయం. కాని, దురదృష్టవశాత్తు పాకిస్థాన్ ప్రభుత్వం పలికేపలుకులకు, తూర్పు బెంగాల్ ప్రభుత్వం చేతలకు పొందిక కనబడడం లేదు.

మండల్ అభిప్రాయం

పాకిస్థాన్ ప్రభుత్వం న్యాయశాఖామంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ కరాచీలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మానసికమైన కారణాల వల్ల, ఆర్థిక కారణాలవల్ల హిందువులు తూర్పు బెంగాల్‌నుంచి వలస పోతున్నారనీ, అంతకు మినహా దానికి వేరే కారణం కనిపించదనీ వక్కాణించారు.

కాశీలోని తూర్పుబెంగాల్ శరణార్థులసహాయక సంఘంవారు నేడొక ప్రకటనచేస్తూ, తూర్పు బెంగాల్‌నుంచి వలసవచ్చే శరణార్థులకు వసతి సౌకర్యం కల్పించే నిమిత్తం పాకిస్థాన్ ప్రభుత్వం తగినంత భూవసతిని కల్పించాలని ఇటీవల నాగపూర్‌లో సర్దార్ పటేల్ చేసిన ప్రకటనను తాము అక్షరాల బలపరస్తున్నామని పేర్కొన్నట్టు కాశీనుంచి వార్త చేరింది.

పాకిస్థాన్ దుష్ప్రచారం

బొంబాయి, నవంబర్ 15—

ఇండియాకు ప్రతికూలంగా వివిధదేశాలలో పాకిస్థాన్ ప్రభుత్వం సాగిస్తున్న దుష్ప్రచారాన్ని విరోధించవలసిన ఆవశ్యకతనుగురించి బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ ఒక ప్రసంగంలో నొక్కి వక్కాణించారు. త్వరలోనే యూరప్‌లోను, మధ్య ప్రాచ్య దేశాలలోను పర్యటనచేసే నిమిత్తం బయలుదేరబోతున్న మిస్టర్ వై. ఎమ్. సూరికి (బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఉపాధ్యక్షుడు) శుభప్రయాణం కలగాలని కాంక్షించే నిమిత్తం చెయ్యబడిన విందులో శ్రీ ఎస్. కె. పాటిల్ పై విధంగా ప్రసంగించారు.

సర్దార్ పటేల్ ప్రకటన: కాశీ హిందువుల ప్రోద్బలం

కాశీ, నవంబర్ 15—

తూర్పు బెంగాల్‌నుంచి తరలివచ్చిన శరణార్థులకు పునరావాస సౌకర్యాలు చేయడానికి సరిపడునంత ప్రాంతాన్ని తూర్పు బెంగాల్ వదులుకోవాలని ఇటీవల నాగపూర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన ప్రకటనను కాశీలోని శరణార్థుల సంఘంవారు సంపూర్ణంగా బలపరిచారు.

బెంగాల్ శాసనసభ్యుని నిరశన దీక్షా విరమణ

కాల్నా (బర్ద్వాన్)

విషపూరితమైపోతున్న స్థానిక వాతావరణాన్ని బాగుపరచేనిమిత్తం ఆమరణ నిరశనదీక్ష వహించిన శ్రీ ఆనంద ప్రసాదమండల్ (శాసన సభ్యుడు) 72 గంటలు గడచిన పిమ్మట ప్రజల కోర్కెపైని దీక్ష విరమించారు. ఆయన పరిస్థితి నిన్న సాయంత్రానికి కొద్దిగా విషమించింది.

స్థానికప్రజలు నిన్న సాయంత్రం ఒక బహిరంగసభ జరిపి, శ్రీ మండల్ నిరశనదీక్షకు కారణమైన సంఘటనను ఖండించి, దీక్షవిరమణ చెయ్యవలసిందని ఆయనను కోరుతూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేశారు.

హైదరాబాదు బడ్జెట్ ప్రతిపాదనలు

హైదరాబాదు, నవంబర్ 15—

హైదరాబాదు బడ్జెట్ అంచనాలుదాదాపు పూర్తి అయినవనీ, ఇంకా మిలిటరీ గవర్నర్ ఆమోదానికి పంపించబడవలసి వున్నవని తెలుస్తున్నది.

అనేక శాఖల అదనపు ఖర్చును తగ్గించి నిజాం ఆదాయ-వ్యయాన్ని సరిపెట్టడానికి ఆలోచనలు జరిగినవి. సాధనమైనంత త్వరలో నిజాం సైన్యాలను తగ్గించి, సైనిక వ్యయాన్ని సాధ్యమైనంత తక్కువ చేయడానికి ఏర్పాటు జరిగింది. అదే విధంగా పోలీసు శాఖ వ్యయం కూడా తగ్గించబడుతున్నదట. పోలీసు దళాలను పెంచడానికి లాయక్ అలీ మంత్రివర్గం తయారు చేసిన అనేక ప్రణాళికలన్నీ రద్దు చేయబడతవని తెలుస్తున్నది.

"నిజాం రెవిన్యూలో ఇదివరకు అనేక ఎగుడు దిగుడులుండేవి. కాని, సంస్థాన ఆర్థికస్థితి సవ్యంగానేవుంది. ఆదాయ, వ్యయాలకు ఏర్పడ్డ లోటును మిలిటరీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది" అని హైదరాబాదు మిలిటరీ ప్రభుత్వం ఆర్థిక శాఖ సభ్యుడు శ్రీ డి. ఆర్. ప్రధాన్ పత్రికా విలేఖరులకు చెప్పారు.

రవాణాశాఖ కేంద్రసంఘ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 15—

రవాణాశాఖ కేంద్రసంఘ సభ్యులు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ (ఇండియా ప్రభుత్వం రైల్వే, రవాణాశాఖలమంత్రి) అధ్యక్షతను రేపు సమావేశమై, బొగ్గు రవాణా, ఇన్నులు మున్నగువాటిని అతి శీఘ్రంగా ఉపయోగించుకోడం, రైళ్ళలో అత్యవసరంగా ముందు రవాణా చేయవలసిన సరకులు మున్నగు సమస్యలను గురించి చర్చించుకోనున్నారు.

సహజ సౌందర్యం

బెంగాలీ స్త్రీల ప్రతిభ ... కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింప జేసుకుంటున్నారు. అది మంచి చలువగా కేశాల పెరగడానికి తోడ్పడుతుంది. మెదడును చల్లబరుస్తుంది. బుద్ధి స్థైర్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డ్

ఉచిత శాంపిల్ పేసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతోకాల తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత శాంపిల్ పేసాకు 4 అణాలస్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.

సోల్ ఏజెంట్లు:
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

7 నిమిషాలలో చిడుము క్రిముల సంహారం

మీ చర్మములో దాదాపు 6 కోట్ల అతి సూక్ష్మమైన రంధ్రాలున్నాయి. వాటిలో సూక్ష్మక్రిములు దాగివుండి విపరీతమైన తీట, పీటలు, చర్మం వాపు, మంటలు, పొరలు పూడిపోడం, గోకుడుపుండ్లు, తామర, సొరియాసిస్, నల్లకురుపులు, మొటిమలు, పాదాలపై కురుపులు మున్నగునవి బయలుదేరుటకు కారణమౌతాయి. సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారం రోజులలో చర్మం యథారీతిగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీ. అలా అవకపోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది. పూచీగలనిక్సోడర్మ్ (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకొండి

Nixoderm నిక్సోడెర్మ్ చర్మ వ్యాధులకు

Ad No. B.B. 34/3

సి. పి. లో కార్మికుల స్థితిగతులు

నాగపూర్‌లో కార్మిక ప్రతినిధుల సమావేశం

నాగపూర్, నవంబర్ 15—

ఇండియా ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలను గురించి తర్కించడానికిగాను నవంబర్ 27, 28 తేదీలలో బొంబాయిలో జరుగు కార్మిక నాయకుల సమావేశంలో పాల్గొనడానికి రావలసిందని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పంపించిన ఆహ్వానాన్ని నాగపూర్ కార్మిక నాయకుడు శ్రీ ఆర్. ఎస్. రూయికర్ అంగీకరించారు. సి. పి. కార్మికుల తరపున శ్రీ రూయికర్‌తోపాటు మరి ఐదుగురు ప్రతినిధులుకూడా ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఈ లోగానే సి. పి. ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాన్ని గురించి సంప్రతింపులు జరపడానికి గాను సి. పి. లోని వివిధ కేంద్రాలలో వున్న 50 టెక్స్‌టైల్ మిల్లుల ప్రతినిధులను శ్రీ రూయికర్ నాగపూర్‌లో సమావేశపరచి సంప్రతింపులు జరుపుతున్నారు.

జయప్రకాశ్ విధానంపై బొంబాయి కార్మికుల నిరసన

బొంబాయి, నవంబర్ 15—

ఇండియా ప్రభుత్వం ఆర్థికవిధానం మార్పు చేసుకోవాలని కోరడానికిగాను కొన్ని కార్మిక సంఘాలను మినహాయిస్తూ, కొంతమంది కార్మిక నాయకులతో సమావేశం జరపడానికి ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటనను విమర్శిస్తూ బొంబాయి రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 13 వ తేదీన సమావేశమై ఒక తీర్మానంచేస్తూ విమర్శించింది.

శ్రీ జయప్రకాశ్ ప్రకటన పక్షపాతంతోను, కార్మిక సమైక్యతను విచ్ఛిత్తిచేసే విధంగాను వున్నదనికూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది. ఇండియా ప్రభుత్వం ఆర్థికవిధానం కేపిటలిస్టులకు అనుకూలంగా వున్నదని కూడా వివరించారు.

కొల్హాపూర్ సంస్థానం భావి

బొంబాయి రాష్ట్రంలో కలిపివెయ్యడానికి మహారాజా సమ్మతి

న్యూఢిల్లీ, నవంబర్ 15—

కొల్హాపూర్ సంస్థానాన్ని బొంబాయి రాష్ట్రంలో కలిపివెయ్యడానికి నేటి సాయంత్రం సంస్థానాల శాఖ సలహాదారు శ్రీ వి. పి. మీనన్‌తో సంప్రతించిన తరువాత కొల్హాపూర్ మహారాజా అంగీకరించాడని తెలుస్తున్నది. ఈ సంగతినిగురించి మరికొంతకాలంపాటు సంభాషణలు జరగగలవని తెలుస్తున్నది.

మహారాజా ఇందుకు అంగీకరించినా, అది ఎప్పుడు, ఏవిధంగా అమలులోకి వచ్చేదీ నిశ్చయంగా తెలియడంలేదు.

న్యూఢిల్లీ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు.

"కొల్హాపూర్ సంస్థానం భవిష్యత్తునుగురించి చర్చలు జరుగుతున్నవని, బొంబాయిరాష్ట్రంలో చేరిపోయేముందు, ఈ సంస్థానం కొంతకాలంపాటు కేంద్రప్రభుత్వం పరిపాలనలో వుండగలదని, ఇంతవరకు తుదినిర్ణయం జరగలేదని సంస్థానశాఖ ప్రతినిధి ఒకరు వివరించారు."

కలకత్తా అసోసియేటెడ్ వాణిజ్యమండలిలో డాక్టర్ జాన్‌మత్తయ్ ఉపన్యాసం

న్యూఢిల్లీ, నవంబర్ 15—

ఇండియా ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ కలకత్తాలోని అసోసియేటెడ్ ఛేంబర్ ఆఫ్ కామర్సులో డిసెంబరు 13 వ తేదీని ఉపన్యసించగలదని తెలుస్తున్నది.

ఇదివరలో ఇండియాకు రాజప్రతినిధిగా వున్న వ్యక్తిమాత్రమే ఈ సభలో ఉపన్యసిస్తూ వుండేవాడు.

1946-47 సంవత్సరాలలో పండిట్ నెహ్రూ ఉపన్యసించినప్పుడు ఆ సాంప్రదాయానికి స్వస్తి చెప్పబడింది.

జస్టిస్ పాల్

టోక్యో, నవంబర్ 15—

అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇండియా తరపున జడ్జీగా నియమించబడిన జస్టిస్ ఆర్. బి. పాల్ నేటి ఉదయం టోక్యోనుంచి కలకత్తాకు బయలుదేరాడు.

కలకత్తాకు పునరాగమనం

కలకత్తా, నవంబర్ 16—

అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇండియా తరపున జడ్జీగావున్న జస్టిస్ రాధావినోదపాల్ నేటి ఉదయం టోక్యోనుంచి కలకత్తాకు విమానంలో వచ్చారు.

పాకిస్థాన్‌లో ఇండియన్ డిప్యూటీ హైకమీషనర్

న్యూఢిల్లీ, నవంబర్ 16—

తూర్పు పాకిస్థాన్‌లో ఇండియన్ డిప్యూటీ హైకమీషనర్‌గా నియమించబడిన శ్రీ సంతోష్ కుమార్‌బాసు నవంబర్ 13 వ తేదీన పదవీ స్వీకారం చేశారు.

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్‌ను, పార్లమెంటరీ శాఖామంత్రి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీని, రాజ్యాంగపరిషత్తులోని బెంగాల్ సభ్యులను శ్రీ సంతోష్‌కుమార్‌బాసు కలుసుకొని, తూర్పుపాకిస్థాన్‌లోని పరిస్థితినిగురించి—ముఖ్యంగా తూర్పుబెంగాల్‌నుంచి పశ్చిమబెంగాల్‌కు ముస్లిమేతరులు వలసవస్తున్న విషయంగురించి చర్చించాడని తెలుస్తున్నది.

శ్రీ బాసు నవంబర్ 18 వ తేదీ గురువారం నాడు కలకత్తాకు చేరుకొని వచ్చేవారాంతంలో ఢాకాకు వెళ్తారు.

"నేను చేయదలచినదాన్ని బహిరంగంగానే చేశాను"

కుట్ర ప్రసక్తి లేదని మదన్‌లాల్ వాఙ్మూలం

న్యూఢిల్లీ, నవంబర్ 15—

"మామూలు కుట్రదారులు చేసేవిధంగా నే నేమీ రహస్యంగా, పిరికిపందవలె వ్యవహరించలేదు. చేయదలచిన దేదో నిర్భయంగా, బహిరంగంగా చేశాను," అని మదన్‌లాల్ నేటి గాంధీజీ హత్యాభియోగ విచారణ సమయంలో కోర్టువారికి చెప్పారు.

ప్రాసిక్యూషన్‌వారు చెబుతున్నట్లు గాంధీజీ హత్యకు కుట్ర అనేది ఏమీ జరగలేదని మదన్‌లాల్ అన్నారు.

"ఒకవేళ ఏదైనా కుట్రజరిగినా, దానితో నాకు ఏమీ సంబంధంలేదు. కుట్రదారులతో నన్ను కట్టివేయడం అన్యాయం." అనికూడా స్పెషల్ జడ్జి ఆత్మచరణ్‌కు మదన్‌లాల్ విజ్ఞప్తిచేశారు.

గాంధీజీ హత్యాభియోగంలో నాల్గవ ముద్దాయి మదన్‌లాల్ కె. పహ్వా నేడు ఈ క్రింది వాఙ్మూలం ఇచ్చారు:—

"శరణార్థుల కష్టనష్టాలను గురించి గాంధీజీకి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో శరణార్థులను జనవరి 20 వ తేదీన బిర్లాభవనానికి తీసుకొని పోవాలని అనుకున్నాను."

"అరోజునే (అపూర్వర్) రామచంద్ర కార్కరేను నేను కలుసుకోవడం సంభవించింది. అతను నాకు ఒక గన్‌కాటన్ స్లాబ్ ఇచ్చారు."

"దీనిని గాంధీజీ ప్రార్థన సమావేశం దగ్గర పేల్చి, ఎక్కువద్యని వచ్చేటట్లుగా శరణార్థుల తరఫున నేను చేయాలని అనుకున్నాను. కనక ఎక్కువమంది శరణార్థులను బిర్లాభవనానికి తీసుకొని పోవలసిన అవసరం లేదని కూడా నేను తలంచాను. ఈ తలంపు నాకు బాగానచ్చింది."

"ఈవిషయాన్ని కార్కరేకు చెప్పాను. నావంటి శరణార్థుల దుస్థితులను గురించి నేనే జాతికి చెప్పానన్న ఘనతను పొందాలని ఆశపడ్డాను. గాంధీజీ బోధించిన సత్యాగ్రహోద్యమంలో ఇది ఒకరకమైన సత్యాగ్రహంగా నేను భావించాను."

"జనవరి 20 వ తేదీ సాయంకాలం నేను ఒక్కడినే బిర్లా భవనానికి వెళ్ళాను. ప్రార్థన సమావేశ ప్రాంతాన్ని పరిశీలించి గన్ కాటన్ స్లాబ్ పేల్చవలసిన స్థలాన్ని నిర్ణయించుకొన్నాను. ఎవరికి ప్రమాదం జరగదని, కోటీశ్వరుడైన బిర్లా భవనం గోడకు కొంచెం ప్రమాదం జరిగినా ఫరవాలేదని కూడా అనుకున్నాను. నేను బాంబు ప్రేల్చదలచిన ప్రాంతానికి, గాంధీజీ ప్రార్థన సమావేశంలో కూర్చునే స్థలానికి సుమారు రెండువందల గజాల దూరమున్నది.

హానిచేయ దలచలేదు

గాంధీజీకి వ్యక్తిగతంగా హానికలిగించాలనే ఉద్దేశ్యం నాకు ఎన్నడూ కలగలేదు. పరిపూర్ణ గోడకు మినహా మరెవరికి ఏవిధమైన ప్రమాదం, గాయం తగలకుండా వుండాలనికూడా నేను ముందుగా జాగ్రత్తపడ్డాను.

"నేను గోడదగ్గర బాంబును పెట్టి ఫ్యూజ్ అంటించగానే నిప్పు రవ్వలు రావడంచూసి, ఏమిటో చూద్దామని అదుర్దాగా అక్కడకువచ్చిన సులోచనాదేవికి ఏవిధమైన ప్రమాదం రాకుండా వుండటానికిగాను నేనే ఆమెను అవతలికి ఒక్కతోపు తోశాను. బాంబు ప్రేలినప్పుడు నా వెనక నాను నిలబడివున్నట్లు ఆమె కోర్టువారికి సాక్ష్యం చెప్పిందికదా!"

"నేను ఒక సత్యాగ్రహిగానే పోలీసులకు స్వాధీనం అయినసంగతి ప్రాసిక్యూషన్ సాక్షులు కోర్టువారికి చెప్పారుకూడా"

"బాంబువత్తికి నిప్పుపెట్టిన నిముషక్కరకు గాని ప్రేలుడు జరగదని కోర్టువారు రికార్డుచేశారు."

"నాగ్లే చెప్పిన కుట్రకథ ఏమాత్రం నిజం అయినప్పటికి, నేనే స్వయంగా గాంధీజీకి హాని కలగచేయదలిస్తే, బాంబువత్తిని అంటించిన తరువాత వెంటనే నేను ప్రార్థన సమావేశం దగ్గరకు పరుగెత్తుకొని వెళ్ళగలను. కాని, అలాంటిపని నేను చేయలేదని సాక్షులుచెప్పారు. దీన్నిబట్టి గాంధీజీ హత్యకు జరిగిన కుట్రతో నాకు సంబంధంలేదని ద్రువపడుతున్నది.

[మిగతా 2 వ పేజీలో]

1 వ పేజీ తరువాయి

భారత రాజ్యాంగ పరిషత్తు

లేదని వివరిస్తూ, కేంద్రం బలిష్టంగా వుండాలని తాను అదినుంచీ వాదిస్తున్నానని, ఫెడరల్ రాజ్యాంగ విధానంలో కూడా సమైక్యతను సాధించవచ్చుననే ముసాయిదా రచనాసంఘం కృషిచేసిందని, కనక ఈ దృష్ట్యా "ప్రదేశ్" అన్న మాటను ఉపయోగించడం సముచితమని అన్నారు.

సవరణను ప్రతిఘటిస్తూ శ్రీ రోహిణీ కుమార చౌదరి, సవరణకు అనుకూలంగా సేఠ్ గోవిందదాస్ ప్రసంగించారు.

నెహ్రూ సమాధానం

అంతట పండిట్ నెహ్రూ లేచి చర్చకు సమాధానమిస్తూ ఈ విషయాన్ని వివిధ పట్టాలతో ముసాయిదా రచనాసంఘం పరిశీలించిందని, కావున రెండింటిలోను ఒకటి "హౌస్ ఆఫ్ స్టేట్స్" అని వ్యవహరించబడాలని అది ఏకగ్రీవంగా నిర్ణయించిందని అన్నాడు.

ఇప్పుడు రాష్ట్రాలపేరును మార్చి, వాటిని "ప్రదేశ్" అని వ్యవహరించడం అనుచితమని తాను భావిస్తున్నానని, ఇక దాని గుణగణాలను గురించి చర్చించవలసిన అవసరంలేదని అన్నారు.

కొంతకాలంపోయాక పిమ్మట పేర్లన్నీ ఒకే విధంగా వుండవలసిన అవసరం రావచ్చునని, అయితే అంతమాత్రంచేత అక్కడక్కడ ఒక్కొక్కమాటను తీసివేసి దానికి బదులుగా మరొకమాటను ప్రయోగించడం సమంజసం కాదని అన్నాడు.

ముసాయిదాలో అనేకప్రాంతాలలో అనేక అర్థాలలో "స్టేట్" అనేపదం ప్రయోగించబడినదని వాదించడం సమంజసంగా లేదని, ఒక్కొక్క యూనిట్‌కు (ప్రాంతానికి లేదా రాష్ట్రానికి) వుండగల అధికారం రాజ్యాంగ విధానంలో పూర్తిగా వివరించబడిందని, పైగా "ప్రదేశ్" అన్నమాటకు రూఢమైన అర్థంలేదని, దానిసంగతి ఎవరికీ పూర్తిగా తెలియదని, దానిని పూర్తిగా నిర్వచనం చేయగల వారు సభలో ఒక్కరైనా లేరని అన్నాడు.

వివిధ భావాలతో "ప్రదేశ్" అన్న పదం ప్రయోగించబడుతున్నదని, దానికి రూఢియైన అర్థం వచ్చిన పిమ్మట దానిని రాజ్యాంగ విధానంలోగాని, న్యాయశాస్త్రంలోగాని ప్రయోగించ దానికి వీలుండగలదని అన్నారు.

"స్టేట్" అనే పదానికి "ప్రదేశ్" అన్నపదంకంటె రూఢమైన అర్థం కలదని, జాతీయభాషలో ముసాయిదాను తయారుచేసినప్పుడు, దానిలో ప్రయోగించబడగల పదాలన్నీ ఆ భాషకు చెందినవే అయివుండగలవని, ఇంగ్లీషు ముసాయిదా ఎలావుండాలన్న విషయంపైనే ఇప్పుడు చర్చ జరుగుతున్నదని, అందుచేత ఇంగ్లీషు రాజ్యాంగంలో ఇంగ్లీషు మాటను ఉపయోగించడం తప్పిదమా అని ప్రశ్నించాడు.

వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడిస్తున్నట్లు వివరిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాలుగా వ్యవహరించబడుతున్న వాటికి, సంస్థానాలని వ్యవహరించబడుతున్న వాటికి ఎలాంటి భేదం వుండరాదని తాను భావిస్తున్నానని, అందుచేత, అటు సంస్థానాలకు, ఇటు రాష్ట్రాలకు కూడా అనువర్తించే విధంగా "స్టేట్" అన్న మాటను ఉపయోగించవచ్చునని తాను అభిప్రాయపడుతున్నట్లు పండిట్ నెహ్రూ వెల్లడించారు.

స్వల్పవిషయాలపై వివాదాన్ని చెలరేపవలదని సభవారికి విజ్ఞప్తిచేస్తూ, రాజ్యాంగ విధానాన్ని గురించి చర్చిస్తున్నప్పుడు ఇట్టి విషయాలు అత్యంత ప్రధానంగా కనిపించవచ్చునని, తమకు గల కాలాన్ని, శక్తిని వినియోగించి చర్చింపవలసినంతటి ముఖ్యమైనది రాజ్యాంగ విధానమే కావడంచేత, దానితో పోల్చినపుడు ఇట్టి స్వల్ప విషయాలపై కాలాన్ని వ్యర్థపుచ్చడం భావ్యం కాదని వివరిస్తూ ఈ సవరణను ఉపసంహరించుకోవలసిందిగా సభ్యులను కోరాడు.

నేటి సభకు అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు సవరణపై సభాసదుల అభిప్రాయాన్ని ప్రకటించవలసిందిగా కోరగా, అధిక సంఖ్యాకులు దానికి వ్యతిరేకత చూపించారు. కాని, ఓటింగ్ జరగాలని శ్రీ కామత్ పట్టుబట్టడం చేత తిరిగి సవరణపై ఓటింగ్ జరగగా అది వీగిపోయింది. "స్టేట్" అనేపదానికి "ప్రావిన్స్" అనేపదాన్ని వాడాలని శ్రీ కామత్ ప్రతిపాదించిన సవరణకూడా త్రోసిపుచ్చబడింది.

సర్వస్వాతంత్ర్య సమస్య

సర్వస్వతంత్రాధికారం ప్రజలదేనని వివరిస్తున్న ఒక సవరణను శ్రీ మహావీరత్యాగి ప్రతిపాదించగా, ఈ విషయాన్ని ఉపోద్ఘాతంతోపాటు చర్చించవలసివుంటుందని డాక్టర్ అంబేద్కర్ సమాధానమివ్వగా తుదకు తన సవరణను శ్రీ త్యాగి ఉపసంహరించుకున్నాడు.

ఈ సవరణపై జరిగిన చర్చలో ఇండియా బ్రిటిష్ కామన్‌వెల్తులో సభ్యత్వం కలిగివున్నంత కాలం సర్వస్వతంత్రాధికారం బ్రిటిష్ రాజుకే వుండగలదని, ఈ ప్రమాదాన్ని తప్పించడానికి ప్రజలదే సర్వస్వాతంత్ర్యాధికారమని రాజ్యాంగ విధానంలో వివరించబడ్డం అత్యవసరమని అన్నారు.

సంస్థాన ప్రజాపక్షం తరపున శ్రీ గోపాలకృష్ణ విజయవర్గీయ సవరణను సమర్థిస్తూ, రాజప్రముఖులకు, సంస్థానాధిపతులకు సర్వస్వాతంత్ర్యాధికారం ఎన్నటికీ లభించరాదని అన్నాడు.

శ్రీ షిబ్బన్‌లాల్ సక్సేనా సవరణను సమర్థిస్తూ మాట్లాడిన పిమ్మట మౌలానా హజరత్ మొహానీ మాట్లాడుతూ, లక్ష్యనిర్వచన తీర్మానం ప్రకారం ముసాయిదా తయారు చేయబడలేదని, "డెమోక్రాటిక్ రిపబ్లిక్" (ప్రజాస్వామిక ప్రజారాజ్యం) కావాలని లక్ష్యనిర్వచన తీర్మానంలో పేర్కొనబడగా "డెమోక్రాటిక్ స్టేట్" (ప్రజాస్వామిక రాజ్యం)గా మార్చడానికి డాక్టర్ అంబేద్కర్ ప్రయత్నించాడని అన్నాడు.

నజీరుద్దీన్ అహమ్మద్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా" అని ఇండియాకు వ్యవహరించాలని అన్నాడు.

ఈ సవరణను ప్రతిఘటిస్తూ "యూనియన్ ఆఫ్ ఇండియా" అని మాత్రమే అనాలని కామత్ అన్నాడు.

ఈ సవరణలను ప్రతిఘటిస్తూ "యూనియన్ ఆఫ్ ఇండియా" అనిగాని, లేదా "ఇండియన్ యూనియన్" అనిగాని వ్యవహరించడం అవసరమని, పేరుతోనే దాని వ్యవస్థా స్వరూపం ప్రతిబింబించరాదని అన్నాడు. మిత్రరాజ్య సమితిలో ఇండియా కేవలం "ఇండియా" అని మాత్రమే వ్యవహరించబడుతున్నదని, అది చేసుకొన్న ఒడంబడికలు, సంధులు అన్నీ "ఇండియా" అన్న పేరుతోనే జరిగినవని, అందుచేత దాన్ని మార్చవలసిన అవసరం లేదని అన్నాడు. అంతటితో ఈ సవరణను నజీరుద్దీన్ అహమ్మద్ ఉపసంహరించుకున్నాడు.

నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన మరొక సవరణను కూడా త్రోసిపుచ్చిన పిమ్మట నేటి రాజ్యాంగపరిషత్తు సభ విరమించబడింది. తిరిగి బుధవారంనాడు ఉదయం 10 గంటలకు రాజ్యాంగ పరిషత్తు సమావేశం ప్రారంభమౌతుంది.

అస్సాంలో రైల్వే ప్రమాదం

14 మంది మరణం

కలకత్తా, నవంబర్ 15—

అస్సాం రైల్వేలో లండింగ్-టిన్‌సుకియా మార్గంలో ఒక ఇంజన్, అందలి పాసింజర్ పెట్టెలు పట్టాలు తప్పి పడిపోవడంవల్ల 14 మంది మరణించారని, 28 మంది గాయపడ్డారని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కలకత్తాకు 677 మైళ్ళదూరంలో వున్న లకాటింగ్-కామోర్‌బంద్-ఆలీ స్టేషన్ల మధ్య నేటి ఉదయం 9-30 గంటలకు ఈప్రమాదం జరిగింది.

ఈసందర్భంలో మరణించిన వారిలో ఇద్దరు రైల్వే ఉద్యోగులు కూడా వున్నారు. గాయపడినవారిలో 21 మందిని జోర్‌హాట్ సివిల్ ఆస్పత్రిలోను, మరి ఐదుగురిని మేరియాని రైల్వే ఆస్పత్రిలోను చేర్చారు.

ఈ ప్రమాదం జరిగిన ప్రాంతానికి మేరియాని, డాకటింగ్, లకాటింగ్‌లనుంచి కొందరు వైద్యులు హుటాహుటిగా ప్రయాణమై వెళ్లారు. ఉదయం 10-55 గంటలకు లండింగ్‌నుంచి మరొకరైలు ఈ ప్రాంతానికి వెళ్లింది.

ఈ ప్రమాదంవల్ల రాకపోకలకు ఏమీ ఆటంకం కలుగలేదు. మిగతా రైళ్ళన్నింటిని సర్కాటింగ్, మేరియానిల మీదుగా మరొక త్రోవను నడిపిస్తున్నారు.

పాకిస్థాన్ పార్లమెంటు సమావేశాలు

డిసెంబర్ 14 న ప్రారంభం

కరాచీ, నవంబర్ 15—

పాకిస్థాన్ పార్లమెంటు సమావేశాలు డిసెంబర్ 14 వ తేదీ సాయంకాలంనుంచి ప్రారంభం కానున్నవి. మొదటిరోజున సభవారు రాజ్యాంగ పరిషత్తు సమావేశంగా ఏర్పడి ఇదివరకు ఆ సమావేశానికి అధ్యక్షుడుగావుండిన కాయిదే ఆజాం జిన్నా అస్తమయం సందర్భంలో సానుభూతి తీర్మానంచేస్తారు. తరువాత కొత్త అధ్యక్షుని ఎన్నిక విషయమై సభవారు సమాలోచిస్తారు.

గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్, మిస్టర్ తమీజుద్దీన్ (రాజ్యాంగ పరిషత్తు ఉపాధ్యక్షుడు) మున్నగువారిలో ఒకరికి అధ్యక్ష స్థానం లభించవచ్చునని వినికిడి.

డిసెంబర్ 15వ తేదీనుంచి సభ్యులు పాకిస్థాన్ పార్లమెంటుగా ఏర్పడి, మిస్టర్ తమీజుద్దీన్ అధ్యక్షతను 15 రోజులు సభలు సాగిస్తారు.

కలకత్తాలో ప్రశాంతి

కలకత్తా, నవంబర్ 15—

శని, ఆదివారాలలో జరిగిన సంఘటనలకు ప్రేరేపకులని, ఆ సంఘటనలలో పాల్గొన్నారని అనుమానమున్న 34 మందిని కలకత్తా పోలీసులు నేడు అరెస్టుచేశారు.

నేడుమాత్రం కలకత్తాలో ఏవిధమైన సంఘటనలు జరగలేదు. పరిస్థితులు ప్రశాంతంగానే వున్నవి.

అయినా పోలీసులు గస్తీ తిరుగుతూనే వున్నారు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేస్తూ, పరిస్థితులు కొంతవరకు చక్కబడినందువల్ల తిరిగి కొత్తగా కర్ఫ్యూ విధించబడలేదని, పోలీసులు పెక్కుప్రాంతాలపై దాడిచేసి, సోదాలుచేసి, చట్టవిరుద్ధంగా వుంచబడిన ఆయుధాలను పట్టుకొన్నారని పేర్కొన్నది.

తూర్పుపాకిస్థాన్ ముస్లిములకు వినతి

తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ నూరుల్ అమీన్ కలకత్తా సంఘటనలపై నేడొక ప్రకటన చేస్తూ, తూర్పు బెంగాల్ ముస్లిములు నిగ్రహం అలవరచుకోవాలని, ప్రతీకారానికి పూనుకొమ్మని ప్రబోధించే వారి మాటలకు చెవియొగ్గవద్దని విజ్ఞప్తిచేశారు.

ఇండియన్ యూనియన్‌తో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పి, మైనారిటీలకు సుతస్వాతంత్ర్యం కలిగించవలసిందని ఇండియాప్రభుత్వానికి తూర్పు బెంగాల్ ప్రధాని విజ్ఞప్తిచేశారుకూడా.

పాకిస్థాన్ డిప్యూటీ హైకమిషనర్

కలకత్తా, నవంబర్ 15—

మిస్టర్ అబ్దుల్లా-అల్-మహమ్మద్ కలకత్తాలోని పాకిస్థాన్ డిప్యూటీ హైకమిషనర్‌గా నేడు పదవీ స్వీకారంచేశారు. పత్రికా విలేఖరులతో ఈయన మాట్లాడుతూ, ఇండియా-పాకిస్థాన్ ప్రజల సౌహార్దాన్ని సాధించడానికి తాను కృషి చెయ్యగలనని చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ప్రధానిని, తక్కిన మంత్రులను ఈయన కలుసుకొని కలకత్తాలో జరిగిన సంఘటనలను గురించి తర్కించారు.

సంప్రతింపుల నిమిత్తం ఆయన నేటిరాత్రి విమానంలో కరాచీకివెళ్లి, తిరిగి నవంబర్ 18 వ తేదీన కలకత్తా తిరిగివస్తారు.

కాశీ, నవంబర్ 16—

పండిట్ మదనమోహన మాలవ్యా ద్వితీయ వర్ధంత్యుత్సవం నవంబర్ 20 వ తేదీన జరగబోతుంది. రెండురోజులపాటు జరిగే శ్రాద్ధకర్మలకు సి. పి. ప్రధాని పండిట్ రవిశంకర్ శుక్లా, ఇండియాప్రభుత్వం వర్క్సు శాఖామంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్, యు. పి. ప్రధాని పండిట్ గోవింద్ వల్లభ్ పంత్, ఆచార్య కృపలానీ, శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ప్రభృతులు రాగలరని తెలుస్తున్నది.

సినిమా సామగ్రి



ట్రిఫోన్స్
మాగ్నస్
ఇంపెరో
ఆల్సా
ఫ్రాడియా రైక్స్
మొవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులో

XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.

టెలిగ్రాములు: "XACA" బొంబాయి.
ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు:
సైకలెన్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు

తిలక్ మిస్కి

ఇంగువ
గడియారం మార్కు
కర్పూరం - మెంతాల్
వామపువ్వు
పచ్చ కర్పూరం
సెలిసుధరలకు హోల్‌సేల్‌గాను
రిటెయిలుగాను
సప్లయి చేయబడును

గోపాల్‌జీ కంపెనీ ... 80, ... మద్రాసు.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహపుప్పులు, తెగ, సవాలు వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. బి. ఫి రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ఆంధ్రరాష్ట్రవార్తలు

లేఖలు

దేశీయ వైద్యానికి ప్రభుత్వం ఆదరణ

అయ్యా,

కొన్ని వ్యాధులకు ఆధునిక చికిత్సలకంటె ఆయుర్వేద చికిత్సలవల్లనే సంతృప్తికరంగా గుణం కనబడుతున్నది. విరిగిన ఎముకలను అతకడానికి ఆధునిక వైద్య విధానాలకింద ఎంతో కాలం పడుతుంది. 1948 జూన్ నెలలో నా ఎడమ చేతి ఎముకలు (ముంజేతిలోవివి) రెండూ ప్రమాదవశాత్తు విరిగిపోయినప్పుడు దేశీయ వైద్య విధానం ప్రకారం చికిత్సచేయించుకోగా శీఘ్రంగా ఎముకలు తిరిగి అతుకుకుని, నా చేతికి స్వస్థత చేకూరింది. మూలికా ప్రయోగంద్వారా సుప్రసిద్ధ పుత్తూరువైద్యులు శ్రీ చెంగల్‌రాజుగారు (చింతాద్రిపేట, మద్రాసు) సాధించిన ఈ ఘనకార్యం మూలంగా ఆయుర్వేద వైద్యవిధానంపై నాకు దృఢవిశ్వాసమేర్పడింది. ఇట్టి వైద్యులను దేశీయ వైద్య విధానాలను మన ప్రజలు, ప్రభుత్వం ప్రోత్సహించడం సముచితమని నా నమ్మకం.

మద్రాసు, 15-11-48. ఇట్లు, కె. మునిలాల్, (రిటైర్డ్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్.)

పశ్చిమగోదావరిజిల్లాలో పంటల నష్టం

అయ్యా!

ఈ జిల్లాలో మొత్తంమాగాణీ భూమి 8,77,58 యకరాలు. ఇందులో వాళ్లపంటకు అనంగిని ఉన్నాయి. దీనిలోని వసంలమీద వుంచిన వరి అంతో ఈ మధ్య కురిసిన వర్షాలవల్ల గింజలు మొలకెత్తడంకూడా జరిగింది. కొన్ని ప్రాంతాలలో వరిని కొట్టుకొనిపోయినవి.

మెట్టపైరులైన జొన్న, కంది, పెసర, ఉలవ మొదలయినవి వర్షపు ముదుగుచేత దారాలకు కుళ్ళిపోయినవి. ఈ పరిస్థితులలో రైతులకు చాలా నష్టం కలిగింది. అందువల్ల రైతాంగంలో అలజడి హెచ్చుగావున్నది. రెండవ పంటకు ఎరువుగా ఉపయోగించడానికి, తిరిగి ధాన్యాన్ని మామూలుగా పండించడానికి జనుపవిత్తనాలను ప్రభుత్వం రైతులకు సరసంగా సరఫరా చేయవలసివున్నది.

జనుము పనుపులకు నుంచి గ్రాసం, పరిపోశ కవిలేకే సెంటులేదు, సెంటులేదే పంటలేదు, ఈ విషయం గమనించి తగినన్ని ఋణములు రైతులకు ఇచ్చి ఈ మొదటి పంటనష్టాన్ని కూడా తీరుపవలసిన బాధ్యత ప్రభుత్వం వహించాలి. వెంటనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు జరుపవలసినదిగా కోరుతున్నాను.

నిడదవోలు 13-11-48. ఇట్లు, కోడూరి రామనారాయణశర్మ, పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

పోలవరంతాలూకా కాంగ్రెస్ అధ్యక్షుని చర్యపై సభ్యుల నిరసన

పోలవరం, నవంబరు 11—

10 వ తేదీని తిప్పరాయిలపాడు కాంగ్రెస్ ఆఫీసులో పోలవరంతాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిగింది. 26 గురు సభ్యులు హాజరైనారు. అధ్యక్షులు శ్రీ మంత్రిప్రగడ పేరరాజారావుగారు సభ్యుల పంతాలు అయినతరువాత వారివద్ద సభ్యత్వ రుసుములు వసూలుచేసి వారిలో అధికారపక్షం సమయంలో తాను కోశ అభ్యర్థికి మెజారిటీ లేదన్న సాకుతో ఆయన సభను వాయిదావేసినారని చెబుతూ 8 గురు సభ్యులతో వెడలిపోయినారు.

మిగిలిన 17 గురు సభ్యులు శ్రీ పి. వి. రంగారావుగారిని పోలవరంతాలూకాలో ఖాళీపడిన జిల్లా సభ్యత్వస్థానానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సభకు తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, జనాబ్ యిస్మాయిల్ సాహెబ్ అధ్యక్షత వహించారు. ఈ 17 గురు సభ్యులలో రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ పేనుబారి కోదండరామయ్యగారు కొందరు జిల్లా అభ్యర్థులు కూడా కలరు.

అధ్యక్షులు మంత్రిప్రగడ పేరరాజారావుగారి చర్యకు అసంతృప్తిని తెలియజేస్తూ, ఆయనమీద విశ్వాసరాహిత్య తీర్మానం ఉపపాదించడానికి సభను సక్రమంగా ఏర్పాటుచేయవలసిందని కోరుతూ 17 గురు సభ్యులు సంతకాలుచేసి ఒక మెమోరాండం పేరరాజారావుగారికి యిచ్చారు.

శ్రీ బండి తిరుపతయ్యగారు గండం దాటిన వైనం

విజయవాడ, నవంబర్ 11—

పశ్చిమ కృష్ణాజిల్లా రాజకీయ బాధితుల సంఘం సభ్యులు, ప్రముఖ కాంగ్రెస్ సేవకులు శ్రీ బండి తిరుపతయ్యగారు, సర్దార్ మదుపిళ్ల చిట్టిగారు గతరాత్రి కమ్మవారిపాలెంలో ఏర్పాటు చెయ్యబడ్డ కాంగ్రెస్ బహిరంగసభలో ఉపన్యసించడానికి వచ్చారు. రాత్రి 10 గంటలకు చిట్టిగారి ఉపన్యాసానంతరం తిరుపతయ్యగారు ప్రసంగించడానికి వేదిక దగ్గరకు వస్తూ, ప్రమాదవశాత్తు సమీపంలోవున్న బావిలో పడ్డారు. బావిలో నీరు బాగుగా వున్నది. తిరుపతయ్యగారు ఈతలో నేర్పరి అయినందున ప్రమాదం సంభవించలేదు.

1938 వ సంవత్సరంలో తాలూకా కాంగ్రెస్ సమావేశానికి హాజరై రాత్రి 8 గంటలకు స్వగ్రామమైన బందిపాలెం తిరిగి వస్తూవుండగా ముల్లయ్యగట్టువద్ద చిరుతపులి ప్రమాదంనుంచి బయటపడ్డారు.

బహిరంగసభకు వెయ్యిమంది ప్రజలకుపైగా హాజరైనారు. సభానంతరం నవాబుపేట గారికలచే కాంగ్రెస్ బుర్రకథ చెప్పబడింది.

ఆంధ్రరాష్ట్ర రజక సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 21 వ తేదీని పశ్చిమగోదావరి నిడదవోలులో శ్రీ గౌరీశంకర్ సత్రంలో ఆంధ్రరాష్ట్ర రజక సంఘ అధ్యక్షులు శ్రీ ఎగడాల అక్కయ్యగారి అధ్యక్షతను జరుగుతుంది.

ఉపాధ్యాయులకు ప్రభుత్వ సహాయం

విద్యామంత్రి వివరణ

తాడేపల్లిగూడెం, నవంబర్ 14—

పశ్చిమగోదావరి జిల్లా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ నేటిపుదయం 9 గంటలకు సెంటుపాదు యన్. టి. వి. యన్. హిందూహైస్కూలులో మద్రాసు ప్రభుత్వవిద్యామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టియార్ అధ్యక్షతన జరిగింది.

తాలూకా ప్రాథమికోపాధ్యాయుల యితర తాలూకా సంఘాల తరఫున మంత్రికి సన్మాన పత్రం సమర్పించబడింది. తణుకు, భీమవరం, తాడేపల్లి గూడెం పుపాధ్యాయ సంఘాలుకూడా సన్మానపత్రాలు సమర్పించినవి. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. వెంకట్రావు గారు, తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు మంత్రిని పుష్పమాలాలంకృతులను చేశారు.

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్, జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి.యస్. విశ్వనాథ అయ్యర్ సభను ప్రారంభించారు.

మంత్రులు మన దేశానికి సంబంధించిన సమస్యలయందుకంటె శ్రద్ధాసంఘంవారు చేసే పద్ధతులవల్ల ఎక్కువ అనక్తి కలిగివుంటారని ఆయన అన్నారు. తరువాత మంత్రి కొంతసేపు తెలుగులో మాట్లాడి, తరువాత ఇంగ్లీషులో ఉపాధ్యాయుల సన్మానపత్రాలకు సమాధానమిస్తూ యిలా అన్నారు:

"బ్రిటిష్ పరిపాలన అంతరించినప్పటినుంచి మీరు మనదేశ పరిపాలనలో భాగస్థులు అన్న సంగతి గ్రహించాలి. ఉపాధ్యాయుల గౌరవ మర్యాదలను కాపాడడానికి నేను ఒక బి. టి. ను నంపడంకంటె, మీ ప్రవర్తనను మీరు సక్కదిద్దుకోడం మేలు. ప్రభుత్వం ఉపాధ్యాయుల గౌరవాన్ని నిలబెట్టడానికి కొన్నిచోట్ల ఉత్తరువులను జారీచేసింది."

ఉపాధ్యాయుల జీతాలను ఎక్కువ చెయ్యడాన్ని గురించి చెబుతూ ఎప్పటికప్పుడు కరువు భత్తెం పెంచబడుతున్నప్పటికీ, జీవితావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతుండడంవల్ల ప్రయోజనం లేకుండా ఉన్నదని, కేంద్రప్రభుత్వం వారు దీనికి తరుణోపాయం ఆలోచిస్తున్నారని అన్నారు.

ఈ విషయమై శాసనసభ లేకుండా తాను తోడ్పడగలనని ఆయన మాటయిచ్చారు.

ఎలిమెంటరీ స్కూళ్ళ పుపాధ్యాయుల జీతాలను ఎక్కువచెయ్యడం నిమిత్తం 2,82,000 రూపాయలు బడ్జెటులో ప్రత్యేకించబడ్డవని, కాని, ఈ విషయమై యింకా కొన్ని చిక్కులు తొలగింపబడవలసివున్నవని, త్వరలో జరగబోవు రెవిన్యూ బోర్డు, అక్కౌంటెంట్ జనరల్, పోస్టుమాస్టర్ జనరల్ ముఖ్యగుజారి సమావేశంలో కొన్ని నిర్ణయాలు జరగగలవని ఆయన తెలియజేశారు.

వయోజనవిద్య ప్రాముఖ్యాన్నిగూర్చి చెప్పారు.

సెకండరీ గ్రేడ్ ట్రెయినింగ్ పుపాధ్యాయులలో 100 కి 40 మంది జూనియర్ ఇన్‌స్పెక్టర్ పదవులు పొందడానికి చెయ్యబడ్డ ఏర్పాటును గురించి ప్రసంగిస్తూ జూనియర్ ఇన్‌స్పెక్టర్లకు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ పదవులు యివ్వడం విషయమై ఆలోచన జరుగుతున్నదని చెప్పారు.

అనంతరం మంత్రి బస్సులు నెలకొల్పబడిన బేసిక్ ట్రెయినింగ్ సెంటరును దర్శించారు. అచ్చట జరిగిన బహిరంగసభలో పట్టణకాంగ్రెస్, తాలూకా యువజనకాంగ్రెస్‌వారు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు. ఇచ్చటినుంచి మంత్రి భీమవరం వెళ్లారు.

ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శుల పర్యటన

శ్రీ గౌతు లచ్చన్నగారి ప్రకటన

విజయవాడ, నవంబర్ 11—

భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రరాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న గారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆంధ్రరాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారెడ్డి గారు, సహాయకార్యదర్శి శ్రీ ఎస్. తిరుపతిరాయుడుగారు ఈ నెల 16,17,18,19,20 తేదీలలో నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, బళ్ళారిజిల్లాలలో కార్మిక సంఘాల కార్యక్రమ సందర్భంలో పర్యటన చేస్తారు. భారతీయ కార్మికులలో విశ్వాసమైన ప్రతినిధి సంస్థ అయిన నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆశయాలను, కార్యక్రమాన్ని తెలియజేస్తూ వివిధ వృత్తిపరిశ్రమలలో గల కార్మికుల సంఘాలను జాతీయకార్మిక సంస్థకు అనుబంధం చెయ్యవలసిన అవశ్యకతను గురించి చెబుతారు.

"దేశంలో జాతీయకార్మికసంస్థ ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంవత్సరం మాత్రమేఅయినప్పటికీ, సభ్యత్వంలోగాని, ప్రతిష్ఠావిషయాలలోగాని అగ్రస్థానం వహించి, శ్రామికుల యధార్థమైన ప్రతినిధిసంస్థగా విరాజిల్లుచుకోగలిగింది. ఈ విషయం ప్రభుత్వంకూడా గుర్తించినది. కాన, ఆంధ్ర కార్మికసోదరులు విరివిగా, తమసంఘాలను బలపర్చుకుని ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్‌కు అనుబంధం చెయ్యవలసిందని కోరుతున్నాను."

బందరు కాలేజీవిద్యార్థి అరెస్టు

బందరు, నవంబర్ 15—

ఇటీవల కమ్యూనిస్టుపార్టీవారు సాగిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం సందర్భంలో చలసాని వాసుదేవరావు అనే కాలేజీ విద్యార్థిని రాంబరెన్ పోలీసులు 10 వ తేదీని అరెస్టుచేసి రిమాండులో వుంచారు.

బందరు, నవంబర్ 14—

ఆంధ్ర ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు శ్రీ అగ్నిహోత్రం విజయసారథి ఆచార్యులుగారు తమ కుమారుడు ప్రసన్నధన్వంతరికి నేటి పుదయం సర్కల్లిపేట శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వివాహం చేశారు. వధువు చిరంజీవి సౌభాగ్యవతి వక్రపాణిదేవి.

ప్రొద్దుటూరు

ఈపట్టణంలో డిసెంబర్ 1 వ తేదీనుంచి రేషనింగు అమలులోకి వస్తుందని తెలుస్తున్నది. క్రొత్తకార్డులు పంచిపెట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

* * *

12 వ తేదీని స్థానిక విద్యార్థులు సమావేశమై "యువక సోషలిస్టు లీగ్" ను స్థాపించడానికి తీర్మానించేసి, సదరు తీర్మానాన్ని స్థానిక సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. అచ్యుత రామారావుగారికి తెలియజేశారు. లీగ్‌కు శ్రీ కె. వెంకటసుబ్బారెడ్డి, వి. రామసుబ్బారెడ్డి గార్లు కార్యదర్శులుగాను, మిస్టర్ యం. యస్. అబ్దుల్‌సత్తార్ కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిక్కడికివచ్చినప్పుడు ఆయనకు నిధిని బహూకరించడానికి నిధిసేకరణార్థమై తగు ప్రయత్నాలు చెయ్యడానికి తీర్మానాలు చెయ్యబడినవి.

పెద్దాపురం

11 వ తేదీన పెద్దాపురం పట్టణ సోషలిస్టుపార్టీ యాజమాన్యాన అఖిలభారత సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జన్మదినోత్సవం జరుపబడింది. సాయంత్రం సినిమా సెంటరులో శ్రీ మాసెం మల్లికార్జునరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆ సభలో జిల్లా రామారావు, మరిరెడ్డి నరసింగరావు, బూడిద మల్లేశ్వరరావు అధ్యక్షుడు మాసెం మల్లికార్జునరావు గార్లు జయప్రకాశ్ నారాయణ్ జీవితగాథలను వివరిస్తూ ఆయన ఆశయాలను గురించి చెప్పారు. రైతు—కూలీ రాజ్యస్థాపనకు ఆయనతో సహకరించవలసినదిగా ప్రజలకు హెచ్చరిక చేశారు.

స్తంభాలగర్వు

12 వ తేదీన ఈ గ్రామంలో గ్రామ పునరుద్ధరణ సంఘం వారి యాజమాన్యాన "సేవా వీక్" లో బహిరంగసభ జరుపబడింది. రైతు ప్రముఖులు పలువురు సభకు హాజరైనారు. మత సామరస్యం, గ్రామపారిశుద్ధ్యం, విజ్ఞానం, అధికోత్పత్తి మున్నగు విషయాలనుగురించి వక్తలు ప్రసంగించారు. విజ్ఞానాభివృద్ధికై రాత్రిపాఠశాలలు నెలకొల్పడం అవసరమని వారు చెప్పారు. రాష్ట్రపతిగా డాక్టర్ పట్టాభి ఎన్నుకోబడ్డందుకు అభినందన తీర్మానం చెయ్యబడింది.

కొవ్వూరు

18 వ తేదీన శ్రీ దేవగుప్తపు విశ్వేశ్వర శర్మగారి అధ్యక్షతను "ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠ పూర్వ విద్యార్థి సంఘం" స్థాపించబడింది. ఇక్కడ చదివిన విద్యార్థులెల్లరు సంవత్సరానికొకసారి సమావేశమై విద్యాగోష్ఠి జరపడమే ఈసంఘం ప్రధానాశయం. పూర్వవిద్యార్థులను చిరునామాలను, సభ్యత్వ రుసుము ఒకరూపాయి వెంటనే పంపించవలసిందిగా కోరుతూ తాత్కాలిక కార్యవర్గంవారు తీర్మానం చేశారు. ఈ సంఘ ప్రథమ వార్షికోత్సవం జనవరినెలలో జరపడానికి తీర్మానం చేశారు. తాత్కాలిక కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు వేదాల వెంకటనరసింహాచార్యులు (సంస్కృత కళాశాల ప్రధానోపాధ్యాయులు; అధ్యక్షులు). వేదుల సూర్య సత్యనారాయణ, వేదుల వెంకట నరసింహ శాస్త్రి (కార్యదర్శులు)గార్లు ఎన్నుకోబడ్డారు.

కొల్లూరు

తెనాలితాలూకా కొల్లూరులో 14 సంవత్సరాలనుంచి అవిచ్ఛిన్నంగా నడపబడుతున్న పార్వతీ సంస్కృత పాఠశాల వార్షికోత్సవం 7 వ తేదీని విజయవాడ కాలేజి అధ్యాపకులు శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారి అధ్యక్షతను జరిగింది. గుంటూరు హిందూకాలేజి పండితులు శ్రీ జమ్ములమడక మాధవరామశర్మగారు "సంస్కృతం రాష్ట్రభాష కావడానికి తగినది" అనే విషయాన్నిగురించి ప్రసంగించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ప్రధాన హనుమచ్ఛాస్త్రిగారు, పాఠశాల కార్యదర్శి శ్రీ వేమూరి పూర్ణచంద్రరావుగారు ప్రసంగించినపిమ్మట విద్యార్థులు సంస్కృతభాషలో ఉపన్యసించారు.

పేరాల

ఇక్కడి (చీరాల) యూనియన్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ కొత్త గుడువాతంగారి అధ్యక్షతను 19 వ తేదీని సమావేశమై డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు అఖిలభారత కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు. హిందూస్థానీ జాతీయభాషగా ప్రకటించవలసిందని రాజ్యాంగ పరిషత్తును కోరుతూ తీర్మానం చేశారు.

మద్యనిషేధ చట్టంకింద అరెస్టులు, శిక్షలు

మదనపల్లిలో

మదనపల్లి, నవంబర్ 13—

ఈ తాలూకా బంతమీద పల్లిలో 6 వ తేదీన పెద్దతిప్పసముద్రం ప్రొహిబిషన్ ఇన్‌స్పెక్టర్ దొంగతనంగా సారాయి తయారుచేస్తున్న మరి 9 మందిని, ముఠానాయకుణ్ణి అరెస్టుచేసి వారివద్ద వున్న 2 పీపాల దొంగసారాను, 76 గాలన్ల పూటను స్వాధీనం చేసుకొన్నారు.

మదనపల్లి సబ్ మేజిస్ట్రేటు విచారణచేసి 9 మందికి ఒక్కొక్కరికి 50 రూపాయలు జరిమానా విధించారు, ముఠా నాయకునికి 4 నెలల కఠిన శిక్ష విధించబడింది.

7 వ తేదీన సబ్‌ఇన్‌స్పెక్టర్, చిత్తూరు మొబైల్ ఇన్‌స్పెక్టర్ లాల్‌సింగ్ కానిస్టేబిల్‌తో కొత్తకోట గ్రామంలోని బ్రాగులోతుల ముఠాస్థావరంపై దాడి చేసి, 12 మందిని అరెస్టుచేసి, వారి వద్ద వున్న పేకాల కట్టలను, జూదం డబ్బును స్వాధీనపరుచుకున్నారని వార్తవచ్చింది. వీరందరిని మదనపల్లిలో రిమాండులో ఉంచారు.

పాలకొల్లులో

పాలకొల్లు, నవంబర్ 12—

అక్టోబర్ 28 వ తేదీని పాలకొల్లు కాపురస్తుడు కొల్లం నరసింహం వంటసారాయి తయారుచెయ్యడానికి దగ్గర వుంచుకున్న 8 గాలనుల పూటను, 7 డ్రాముల వంటసారాయిని, 2 డ్రాముల బ్రాందీని, పరికరాలను పాలకొల్లు ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ కె. చంద్రన్, ఎ. గంగరాజుగార్లు స్వాధీనం చేసుకుని గంగరాజును అరెస్టుచేసి నర్సాపురం మేజిస్ట్రేటువద్ద కేసు పెట్టారు.

నవంబర్ 4 వ తేదీని పాలకొల్లులో అవరాల వర్తకుడు రెడ్డి అప్పన్న కుమారుడు అప్పలస్వామి అనేతను త్రాగి విశాలపుండగా పాలకొల్లు ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు కె. చంద్రన్, గంగరాజుగార్లు అరెస్టుచేసి అతనిపై కేసుపెట్టారు. నర్సాపురం సబ్‌మేజిస్ట్రేటు అతనికి 30 రూపాయల జరిమానా విధించారు.

రాజంపేటలో 144 సెక్షన్ రద్దు

రాజంపేట, నవంబర్ 12—

మొహరంపండుగ సందర్భంలో రాజంపేటలో స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు జారీచేసిన 144వ సెక్షన్ కడప జిల్లా కలెక్టర్ 10 వ తేదీని రద్దుచేశారు.

12 వ తేదీన శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన ఉత్సవానికి రిజర్వు బందోబస్తు ఏర్పాటు చెయ్యబడింది.

డిప్యూటీకలెక్టర్ మిస్టర్ ఇబ్రహింసాహెబ్, రాజంపేట స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేటు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ అహమ్మద్ హుస్సేన్ సబ్ ఇన్‌స్పెక్టర్ యల్లయ్యగారు కూడా ఉత్సవానికి హాజరై ఏటి అల్లరులు జరగకుండా చూచారు.

నిడదవోలు తాలూకాలో పంటల నష్టం

(మన విలేఖరి)

నిడదవోలు, నవంబర్ 12—

ఇటీవల కురిసిన వర్షాలవల్ల ఇక్కడికి సమీపంలో ఉన్న ఎర్రకాలవ పొంగి ప్రవహించింది. ఇందుమూలంగా కోతలకు సిద్ధంగావున్న 2 వేల యకరాల పంట నాశనమైపోయింది. సింగవరం, రావిమెట్ల, తాడిమళ్ల, మారంపల్లి, కృష్ణంపాలెం, నందమూరు, సమాజుపాలెంగ్రామాల పొలాలకు విశేషనష్టం కలిగింది.

రాయలసీమ మహాజన సభ

కార్యవర్గం ఎన్నికలు

అనంతపురం, నవంబర్ 14—

ఇటీవల అనంతపురంలో జరిగిన రాయలసీమ మహాసభలో దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకొనబడింది: అధ్యక్షుడు: బారిష్టర్ శ్రీ యమ్. కె. వి. రెడ్డిగారు; ఉపాధ్యక్షుడు: శ్రీ కె. వి. వేమారెడ్డి, శ్రీ టి. జి. తిమ్మయ్య శెట్టిగార్లు; ప్రధాన కార్యదర్శి: శ్రీ వై. ఆదినారాయణ రెడ్డిగారు; సంయుక్త కార్యదర్శులు: శ్రీ సి. బాలిరెడ్డి, ఓ. శ్రీ పి. వెంకటరెడ్డిగార్లు; కోశాధికారి: శ్రీ జి. రామిరెడ్డిగారు.

కార్యవర్గ సభ్యులు:— శ్రీ కె. కోటిరెడ్డి (యం. యల్. ఎ.) గారు, శ్రీ కె. ఓబులరెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), శ్రీ పి. తిమ్మారెడ్డి, (రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) గారు, శ్రీ పప్పూరి రామాచార్లు, (అనంతపురం మునిసిపల్ ఛైర్మెన్ గారు), శ్రీ ఎ. వెంకటస్వామిగారు, శ్రీ హెచ్. రామలింగారెడ్డిగారు, శ్రీ ఎస్. రామారెడ్డిగారు, శ్రీ పి. లోకిరెడ్డి, శ్రీ కె. రంగారెడ్డి, శ్రీ యస్. పి. చెంగల్వరాయనాయుడు, శ్రీ పి. రామచంద్రారెడ్డి, శ్రీ యమ్. సీతారామనాయుడు, శ్రీ డి. అశ్వత్థప్ప, శ్రీ బి. అంజనప్ప, శ్రీ యస్. నరసింహారెడ్డి, శ్రీ కె. రామసుబ్బమ్మ, జనాబ్ అబ్దుల్లా సాహెబ్, డి. రామన్నగార్లు.

రాయబారవర్గ నియామకం

రాయలసీమ మహాజనసభ తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో, అందుకు సంబంధించిన ఇతర నాయకులతో సంభాషణలు జరపడానికి దిగువ తెలియజేసినవారు రాయబారవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు:

బారిష్టర్ శ్రీ యమ్. కె. వి. రెడ్డి, అధ్యక్షులు; శ్రీ కె. ఓబులరెడ్డి (రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి). శ్రీ కె. కోటిరెడ్డి (యమ్. యల్. ఎ.), శ్రీ పప్పూరి రామాచారి (అనంతపురం మునిసిపాలిటీ చెయిర్మెన్). శ్రీ జి. వెంకటరెడ్డి (యమ్. యల్. ఎ.), శ్రీ అనంతశయనం అయ్యంగార్ బి. ఎ., (కేంద్ర శాసనసభ డిప్యూటీ స్పీకరు), శ్రీ కె. వి. వేమారెడ్డి, శ్రీ యన్. వి. నాయుడు, (ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి) శ్రీ హెచ్. రామలింగారెడ్డి, శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగార్లు.

శ్రీమతి ఆర్. సుశీలాబాయ్ కాలధర్మం

మదనపల్లి, నవంబర్ 10—

మదనపల్లి మహిళాసమాజం కార్యదర్శిని, మదనపల్లి అదనపు మేజిస్ట్రేటు శ్రీమతి ఆర్. సుశీలాబాయిగారు 30 వ ఏట నేటి పుదయం స్వర్గస్థులైనారు.

ఈమె తల్లి శ్రీ ఆర్. అక్కమాంబ (అడ్వొకేటు థియొసాఫికల్ హైస్కూలు కరస్పాండెంటు) గారు, ఇద్దరు బిడ్డలు, పెక్కుమంది బంధుమిత్రులు శోక నిమగ్నులైవున్నారు.

ఈమె మరణానికి ఈమె చదివిన పాఠశాల థియొసాఫికల్ హైస్కూలులోని విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతాప తీర్మానాలు చేశారు. పాఠశాల నేడు మూసివెయ్యబడింది.

మదనపల్లి మహిళా మండలివారు శ్రీమతి కె. సుందరాబాయిగారి అధ్యక్షతను సమావేశమై సంతాపాన్ని ప్రకటిస్తూ ఆమె సంఘానికి చేసిన సేవను ప్రశంసిస్తూ తీర్మానం చేశారు.

బళ్లారిజిల్లా ఆదోనిలో డిసెంబర్ రెండవ వారంలోగా "భాషాప్రయుక్త ఆంధ్రరాష్ట్ర మహాజనసభ" జరుగుతుంది.

ఏకప్రపంచ నిర్మాణం

గాంధిజీ జీవితమే మార్గదర్శకమని శ్రీ శాంతి రామమూర్తిగారి వివరణ

మద్రాసు, నవంబర్ 15—

"పూర్ణపురుషునకు వుండవలసిన విశిష్ట లక్షణాలు విశేషంగా గల గాంధీజీ జీవితం ఏకప్రపంచ నిర్మాణానికి ఒరవడి కాగలదు. గాంధీజీ అంతే విశ్వశాంతి మధ్యంలో సౌహార్ద్రమనే గర్భగృహంలో, నైతిక, సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలనే వాకిలుగల ప్రాకారాలలో విలసిల్లే మానవ మందిర స్వరూపులని నేను భావిస్తాను. మానవ మందిర స్వరూపులైన గాంధీజీయే మానవత్వ మందిర స్వరూపులై ప్రపంచానికే ఆదర్శప్రాయులై ప్రకాశించగల"రని సర్ శాంతి రామమూర్తిగారు నిన్న సాయంకాలం సెలవిచ్చారు. రానడే హాలులో ఉపన్యసిస్తూ అభిభాషించారు.

ఏటేటా జరిగే "శ్రీ. ఆర్. వెంకటరామమూర్తి ఎండోమెంట్ ఉపన్యాసాల" సందర్భంలో ఈ సంవత్సరం సౌత్ ఇండియన్ నేషనల్ అసోసియేషన్, రానడే లైబ్రరీల వారి యాజమాన్యాన నిన్న సాయంకాలం మైలాపూరు, రానడే హాలులో జరిగిన సభలో సర్ రామమూర్తిగారు ఉపన్యసించారు.

సర్ రామమూర్తిగారు "ఏకప్రపంచం" అనే విషయంపై ఉపన్యసించారు. సభకు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు అధ్యక్షతవహించారు. అనేక మంది ప్రముఖులు హాజరైనారు.

సర్ రామమూర్తిగారు యిలా వుపన్యసించారు:

"యుగయుగాలుగా భారతదేశం ఆధ్యాత్మిక దృక్పథానికి, ఆధ్యాత్మిక చింతనవల్ల ఏర్పడిన ఉత్కృష్ట సూత్రాలను ఆచరణలోనికి గొనితాడానికి ప్రసిద్ధికెక్కింది. అదే దానివిశిష్టత. భారతదేశంలోని ప్రజా సామాన్యంకూడా ఈ ఆధ్యాత్మిక జీవితాన్ని అలవరచుకొన్నది. భారతీయ జీవనసూత్రం ఉత్తమోత్తమంమని ఉన్నప్పటికి వాస్తవంగా అంటే, ఏకప్రపంచ వ్యవస్థానిర్మాణం జరగాలంటే ఈ సూత్రం ఇంకా వృద్ధిపొంది ఇతోధికంగా వ్యక్తం కావలసివున్నది.

భారతదేశ సామర్థ్యం

"వైవిధ్యంలో ఏకత్వాన్ని కనుగొని గడిగిన భారతజాతి, అద్వైత తత్వాన్ని విశ్వ జీవితంలో ఆచరణలోనికి గొనరాగలిగిన భారత జాతి వసుధైక ప్రభుత్వస్థాపనకు, ఏకైక ప్రపంచవ్యవస్థానిర్మాణకృషికి విశేషంగా దోహదం చేయగలదనడానికి ఏ మాత్రం సందేహం లేదు. ఈ విధంగా, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినదినంతో మొత్తం ప్రపంచ స్వాతంత్ర్యమే సుప్రతిష్ఠ కావడానికి ప్రబలమైన దోహదం జరిగిందన్న మాట.

"ఏకప్రపంచ వ్యవస్థా స్థాపన సందర్భంలో భారతదేశం తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించగలగాలంటే దాని ప్రజలందరు ఆ లక్ష్యసిద్ధి కొరకు తమ శక్తిసామర్థ్యాలను పూర్తిగా వినియోగించి అకుంఠిత దీక్షతో కృషిచేయవలసి వున్నది.

"సమైక్య ప్రభుత్వాన్ని సంస్థాపించ గలిగిననాడు ప్రపంచం వాస్తవంగా పునరుజ్జీవితం కాగలదు. అప్పుడు మానవుని ఉజ్జ్వలభవిష్యమే యావత్తు మానవజాతి ఉజ్జ్వలభవిష్యం కాగలదు. భూదేవి నవ సస్యశీల వికాస విలసితమై స్వయం ప్రకాశం కాగలదు. అప్పుడు శూన్యము, గాఢ విశ్వబద్ధము అయిన మన చుట్టూవున్న మహాకాశమే భూలోకంలోని జీవరాసుల సుఖశాంతులతో ప్రతిధ్వనితం కాగలదు. ఇదే సృష్టిపరిణామాన్ని గురించి నేను కంటున్న దివ్యస్వప్నం."

తదనంతరం సోవియెట్ రష్యా తత్వశాస్త్రాన్ని గురించి ముచ్చటిస్తూ ఇండియా అద్వైత సిద్ధాంతానికి రష్యా తత్వశాస్త్రానికి గల సన్నిహితత్వాన్ని వివరించారు. రష్యాలో మతం వల్ల ద్వేషభావం లేదని, భ్రష్టమైన మతంపైనే వారు విప్లవం సాగించారని, ఈ సంగతి తాను కొంతకాలం క్రితం రష్యాలో పర్యటన చేసినపుడు అనుభవపూర్వకంగా గ్రహించగలిగానని శ్రీరామమూర్తిగారు అన్నారు.

తదనంతరం అధ్యక్షుడు శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు ఏకప్రపంచ నిర్మాణానికి ఇండియా యివ్వగల దోహదాన్ని వివరించిన పిమ్మట శ్రీ యస్. నారాయణ్‌గారి అభివందనాలతో సభ ముగిసింది.

స్థానికసంస్థలకు ఇతోధికాధికారాలు

మాయవరంలో మంత్రి శ్రీ చంద్రమౌళిగారి సూచన

మాయవరం, నవంబర్ 14—

మంత్రి శ్రీ కల్లూరు చంద్రమౌళిగారు నవంబర్ 12 వ తేదీని మాయవరంలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రజలందరూ దేశాభ్యున్నతికి యావచ్ఛక్తి వినియోగించి, కృషిచేయవలసిన అవశ్యకతను గురించి నొక్కిచెప్పారు. పరిశ్రమలలోను, వ్యవసాయరంగంలోను ఉత్పత్తిని అధికతరం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మాయవరం మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు మంత్రికి సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో శ్రీ చంద్రమౌళిగారు జవాబిస్తూ, స్థానిక సంస్థలకు ఇతోధికంగా అధికారాలు కలగజేయడానికి, అవి తలపెట్టిన కార్యక్రమాలకు తగినంత సొమ్ము లభింప జేయడానికి అనుగుణంగా స్థానిక సంస్థల చట్టం సవరింప బడుతున్నదని ఆయన సూచించారు.

తరువాత అక్కడి కౌన్సిల్ మందిరంలో పండిట్ నెహ్రూ చిత్రపటాన్ని శ్రీ చంద్రమౌళిగారు ఆవిష్కరించారు.

మదనపల్లి ఖాదీ విక్రయకేంద్రం

మదనపల్లి, నవంబర్ 11—

మదనపల్లి కోఆపరేటివ్ చరఖా సంఘం యాజమాన్యాన నేటి పుదయం, "మదనపల్లి ఖాదీ విక్రయకేంద్రాని"కి శ్రీ సి. నారాయణరెడ్డిగారి అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ వి. కె. రామదాసుగారి అభినందనాలతో సభ ముగిసింది.

ఆదిమవాసులకు ఓటింగ్ హక్కు

గుంటూరుజిల్లా కాంగ్రెస్ తీర్మానం

గుంటూరు, నవంబర్ 7—

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘ కార్యవర్గ సమావేశం 6 వ తేదీని శ్రీ వావిలాల కృష్ణబ్రహ్మంగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి ఒక్కరు తప్ప సభ్యులందరూ హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానంమీద శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు, శ్రీ చింతమనేని వాసయ్య చౌదరిగారు, శ్రీ కరణం రామస్వామి చౌదరిగారు, శ్రీ దేవరకొండ హనుమంతరావుగారు, శ్రీ అక్కల కోటయ్యగారు, శ్రీ కొసరాజు అమ్మయ్యగారు, మరికొందరు ప్రముఖులు హాజరైనారు.

ఆదిమవాసులైన యానాదులు, ఎరుకల, సుగాలీలు, చెంచులు మున్నగు వారి దిమ్మలకు ఓటింగు హక్కు చేకూర్చడానికి, ప్రత్యేక మరొక అవకాశం కల్పించాలని కోరుతూ తీర్మానం చేశారు.

గాంధీజీ స్మారకనిధికి ప్రజలంతా విరివిగా విరాళాలివ్వవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

రైతులకు కావలసిన ఎరువులు, పరికరాలు జనుపవిత్తనాలను ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలద్వారా సరఫరా చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ఆచార్య రంగాగారికి ఆయన 49 వ జన్మదినోత్సవ సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ తీర్మానం చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ సంఘం ఉత్తరువు ప్రకారం జిల్లా కాంగ్రెస్ సంఘంలో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో జరపడానికి, ఆఫీసును గుంటూరు బ్రాంచి ఆఫీసులో వుంచడానికి తీర్మానం చేశారు.

జిల్లా కాంగ్రెసు సంఘం తరఫున కాంగ్రెసు ప్రచారం చేయడానికి శ్రీ మండాల్ని హనుమంతరావుగారు కన్వీనర్‌గా ఒక ప్రచారక సంఘం, శ్రీ కరణం రామస్వామి చౌదరిగారు కన్వీనర్‌గా ఒక రైతాంగ కమిటీ నియమించబడినవి.

శ్రీ కల్లూరి పీరయ్యగారు కన్వీనరుగా ఒక ఆర్థికోన సంఘాన్ని నియమించడానికి తీర్మానం చెయ్యబడింది.

పశ్చిమగోదావరిజిల్లా జాతీయ విద్యార్థిసంఘ మహాసభలు తణుకులో ఈ నెల 27, 28 తేదీలలో జరుగనవి. మహాసభలకు రాగోరు ప్రతినిధులు 20 వ తేదీలోపుగా ఆహ్వానసంఘకార్యదర్శికి తెలియజేయ్యాలని కన్వీనర్ శ్రీ సి. వి. రత్నంగారు కోరుతున్నారు.

భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం

సత్వరమే జరిపించవలసిందిగా నాయకులకు బందరు సభలో విజ్ఞప్తి

(మన విలేఖరి)

బందరు, నవంబర్ 14—

12 వ తేదీని శ్రీ పెనుమత్స లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన జాతీయ సేవాసంఘ సమావేశంలో భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం విషయమై కాంగ్రెసునాయకులు ప్రదర్శిస్తున్న నిరుత్సాహానికి విచారం తెలియజేస్తూ వివిధులు ప్రసంగించారు. అనంతరం దిగువ తీర్మానాలు చెయ్యబడినవి:

ఈ నిర్మాణపని తక్షణమే జరుపుటకు సాధ్యమే. భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణపనిని తాము పూర్తిచేస్తున్నట్లు ఈ తరుణంలో నెహ్రూ, పటేల్, మున్నగు అగ్రనాయకులు భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణానికి ప్రతికూలంగా అభిప్రాయమివ్వడం అనుచితమని భావిస్తూ, రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ముఖ్యంగా ఆంధ్ర సభ్యులు ఈ విషయమై ఏకగ్రీవంగా స్వరాష్ట్రసిద్ధికి కృషి చెయ్యవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూగారు ఆయన 60 వ జన్మదినోత్సవ సందర్భంలో అభినందిస్తూ, తీర్మానం చేశారు.

అధిక పోషకం ఉన్నప్పటికీ ఆంధ్ర జాతీయ కళాశాల విద్యావియోగమైపోయినందుకు విచారిస్తూ, దాని స్థానంలో మామూలు కళాశాలగా నడిపించవలసిందిగా పాలకవర్గాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

సభలు : సమావేశాలు

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 18 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రైతుబాట వారిలోని గోపవరం గ్రామంలో శ్రీ మాగంటి సత్యనారాయణ మూర్తిగారి ఇంటి వద్ద జరుగుతుంది. గోపవరం రైలుకాలువ ఒక మైలు దూరంలో గలదు.

* * *

గుడివాడ సబ్‌డివిజన్ రైతుల, పి. వక్కల, కె. అధికారుల సమష్టిసమావేశం 21 వ తేదీని జరుగుతుంది.

* * *

పాత్యశిక్షరంతాలూకా రైతుకాంగ్రెసు మహాసభ విక్రమపురంలో నవంబర్ 17 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ గౌతు లచ్చన్న (ఎమ్. ఎల్. ఎ.) గారి అధ్యక్షతను జరుగుతుంది.

వార్షికాభివందనములు

నేడు శ్రీ గోకుల్ మహల్ చతుర్థ వార్షికోత్సవ సందర్భమున మమ్ముల నభిమానించుచున్న ఆంధ్ర ప్రజానీకమునకు, తదితరులకును మా హృదయపూర్వకాభి వందనములు

శ్రీ గోకుల్ మహల్

(తెలుగు బోర్డింగు & లాడ్జింగు)

17-11-48, మద్రాసు. 28, దేవరాజుమొదలివీధి, పి. టి. మద్రాసు. ప్రొప్రయిటరు, వి. పూర్ణచంద్రరావు.

N. B. నెం. 750, ట్రిప్లికేను హైరోడ్డు, (పోంటువోర్టుకు సమీపము) నందు మా బ్రాంచి త్వరలోనే ప్రారంభము కానున్నది.

1. "మంచి అవకాశ సమయంలో కృష్ణా జిల్లాకుపోయారు. కౌన్సిల్ రెస్టారంట్ అతని స్థానంలో ఒక అనుభవజ్ఞుని నియమించాలి."

2. "ఒక గుమాస్తాను ప్రమోట్ చేయదలచుకున్నాను" కార్యదర్శి అంటే, అందుకు తగినవాడెవరూ కనబడటం లేదని మేనేజర్ అన్నారు. "నారన్ ఉన్నాడుగా" అన్నారు.

3. [illegible]

4. [illegible]

7 o'clock

SLOTTED BLADES



సెవెన్ ఓ'క్లాక్ బ్లేడులు

6 అణాలు

గ్రంథాలయాలు

168 గ్రామ సంఘాల గ్రంథాలయాలకు విరాళాలు

మద్రాస్ ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, నవంబర్ 15—

మద్యనిషేధం అమలు జరుగుతున్న 16 జిల్లాలలోని 168 గ్రామసంఘాలవారు తమ గ్రంథాలయాలకు గ్రాంటులు కావాలని మద్రాసు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకున్నారు.

ఈ గ్రామసంఘాల ఆధ్వర్యం క్రిందవున్న గ్రంథాలయాలకు రు. 100 లకు మించకుండా విరాళాలు ఇవ్వవచ్చునని ప్రభుత్వం నిర్ణయించినదని తెలుస్తున్నది.

విరాళంకోసం అర్జీ పెట్టుకొనేనాటికి ఆ గ్రంథాలయ స్థాపన జరిగి కనీసం ఒక ఏడాదియైనా జరిగివుండాలనే నిబంధననుకూడా ప్రభుత్వం తొలిగించడానికి నిర్ణయించిందట.

మిల్లు గుడ్డ అమ్మకం

మరి కొందరు టోకు వర్తకులకు లైసెన్సులు యిచ్చే విషయమై యోచన

మద్రాసు, నవంబర్ 16—

లైసెన్సులు కల టోకు, చిల్లర వర్తకులు ప్రతి శనివారం క్రిందటి వారంలో తమవద్ద వున్న నిల్వలను తెలియజేస్తూ ఒక పట్టికను, అన్ని రకాల వస్త్రాల ధరలను ప్రకటించాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయం చేసింది. నూలువర్తకుల విషయంలో కూడా ఇదే విధమైన నిర్ణయం చేయబడింది.

ఇదివరలో టోకు వర్తకం చేసినవారిలో చాలామందికి తిరిగి వ్యాపారం చూపే నిమిత్తం చెన్నరాష్ట్రం టెక్స్‌టైల్ కమిషనర్ ఒక ప్రణాళికను పరిశీలిస్తున్నాడు. ఈ ప్రణాళిక ప్రకారం టోకు, చిల్లరవర్తకాలు చేసే ఒక తరగతి వ్యాపారులు ఏర్పరుచబడతారు. వీరికి నెలకు నాలుగుబేళ్లగుడ్డ ప్రత్యేకించబడుతుంది. టోకు వర్తకులకు ఇప్పుడు 16 బేళ్లగుడ్డపై వచ్చేలాభం వీరికి నాలుగుబేళ్ళకే గిట్టగలదని తెలుస్తున్నది. ఈ తరగతికి చెందిన వర్తకులు మిగులు ప్రాంతాలలో గుడ్డ కొనుగోలు చేసేనిమిత్తం ఒక సంఘంగా లేక సిండికేట్‌గా ఏర్పడవచ్చు. ఆ కోటాలను యొక్కత దిగుమతి చేసుకొనడానికి ఒక ప్రతినిధినికూడా నామినేట్ చేయవచ్చు. జిల్లాలలో కూడా ఈ తరగతివర్తకులు సిండికేట్‌గా ఏర్పడవచ్చు.

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలో 540 మంది టోకువర్తకులకు లైసెన్సులు వున్నాయి కొత్త ప్రణాళికప్రకారం మరి వేయిమందికి లైసెన్సులు లభింపగలవు. మన రాష్ట్రానికి కేటాయించే గుడ్డ చాలా హెచ్చుచేయబడగలదని తెలుస్తున్నది.

హెచ్చుకోటా చేరేవరకులో డిసెంబర్ నెలవర్యంతోగా వెనుకటి టోకువర్తకు లందరికి కొత్త ప్రణాళిక ప్రకారం లైసెన్సులు లభించగలవని తెలుస్తున్నది.

మద్రాస్ కార్పొరేషన్ పరిపాలనా నిర్వహణ

సాధక బాధకాలను గురించి కమిషనర్ వివరణ

మద్రాసు, నవంబర్ 16—

చెన్నపురి మునిసిపల్ పరిపాలనను నిర్వహించడంలో గల కష్టనిష్టూరాలనుగురించి కార్పొరేషన్ కమిషనర్ శ్రీ సి నరసింహంగారు నిన్న ఒక ప్రసంగంలో వివరించారు. సాధనసామగ్రి వెలలు హెచ్చిపోయినవనీ, కార్మికుల వేతనాలు కూడా పెరిగిపోయినవనీ, అందువల్ల ప్రజావసరాలను తీర్చడం కార్పొరేషన్ అధికారులకు దుస్తరమైపోతున్నదనీ ఆయన వక్కాణించారు

వరుసగా రెండు సంవత్సరాలపాటు కనుక వర్షాలు కురవకపోయినట్లయితే, పూండి రిజర్వాయర్‌లో నీరు తగ్గిపోయి, చెన్నపురికి నీటి సరఫరా నిలిచిపోతుందనీ, అయినా దీని నివారణకు ఏదైనా చెయ్యాడలచుకొన్నా ఒక్కరోజులో తెమిలేదికాదనీ చెబుతూ, పన్నులు చెల్లించే ప్రజల పరిస్థితిని గమనించి కార్పొరేషన్ అధికారులతో సహకరించాలని కమీషనరు కార్మిక జనులకు విజ్ఞప్తిచేశారు.

నగరంలోని సినిమా థియేటర్లను స్వాధీనం చేసుకోవాలని కొందరు సూచిస్తున్నారనీ. కాని అది ఫలప్రదం కాగల ప్రతిపాదన కాదని కూడా ఆయన అన్నారు.

అడిసన్ కంపెని లాకౌట్ సమాప్తి

మద్రాసు, నవంబర్ 16—

అడిసన్ వర్కుషాప్, హార్టి టర్ప్స్, అసోసియేటెడ్ ప్రింటర్స్, అడిసన్ ప్రెస్ కార్మికులందరు నేటి ఉదయం పనిలో తిరిగి ప్రవేశించారు.

హెచ్చు వేతనాలు కోరుతూ నవంబర్ 10 వ తేదీని ఆ కంపెనీల కార్మికులు సమ్మె చేయగా కంపెనీ యజమానులు "లాకౌట్" ప్రకటించినట్లు పాఠకులకు విదితమే.

పనికి హాజరుకాని రోజులకు వేతనాలు యివ్వబోమని నోటీసు బోర్డుపై యజమానులు నోటీసు పెట్టినట్లు తెలుస్తున్నది.

త్రిపురా సంస్థానంలో భూవసతికల పాకిస్థాన్ పౌరులు తమ భూములలో పంటలు పండించుకొడానికి ప్రభుత్వంనుంచి అవసరమైన పర్మిట్లు పొందాలని త్రిపురా సంస్థాన ప్రభుత్వం ప్రకటించినట్టు వార్త.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, M...

నెహ్రూకు జోహార్లు

ఆంధ్ర రాష్ట్రంలో జన్మదినోత్సవం

అమలాపురంలో

అమలాపురం, నవంబర్ 14—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం స్థానికోన్నత పాఠశాలా భవనంలో శ్రీ నడింపల్లి రామభద్రరాజు (యం. యల్. సి.) గారి అధ్యక్షతను జరుపబడింది. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కోట పాలయ్యగారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. ఆయన నెహ్రూ పండితుని జీవిత విశేషాన్ని గురించి చెప్పారు.

శ్రీయుతులు పి. సూర్యనారాయణ, పి. సుందర రామయ్య, యం. వెంకటరామ శాస్త్రిగార్లు మరి కొందరు నెహ్రూ పండితుని సందేశాన్ని తెలియజేసి, విద్యార్థులను ఆయన అడుగుజాడలలో నడుచుకోవలసిందిగా హెచ్చరించారు.

విజయవాడలో

14 వ తేదీ సాయంకాలం 5 గంటలకు బాపూజీ సేవామందిర్(శాంతినిలయం)లో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. సభకు ప్రముఖులు పలువురు హాజరైనారు. శ్రీయుతులు ముమ్మనేని వెంకట్రామయ్య, పి. ప్రకాశరావు, శ్రీ హరిగార్లు నెహ్రూ ఆశయాలనుగురించి, రాజనీతి చతురతనుగురించి, కార్యదీక్షనుగురించి ఉపన్యసించారు. నెహ్రూ దీర్ఘాయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ సభను ముగించారు.

పెడనలో

14 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భములో అలంకరించబడ్డ నెహ్రూ చిత్రపటం ఊరేగింపబడింది. సాయంత్రం గాంధిచౌక్‌లో శ్రీ భట్ట కుమారస్వామిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. నెహ్రూ జీవిత విశేషాన్ని గురించి, ఆయన పతిత పీడిత ప్రజానీకానికి చేస్తూన్న సేవను గురించి రాష్ట్రకాంగ్రెస్ సేవాదళ ఆఫీసర్ శ్రీ పామిరెడ్డి సత్యన్నారాయణరెడ్డిగారు మాట్లాడారు.

తాడేపల్లిగూడెంలో

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మ దినోత్సవ సందర్భంలో తాలూకా కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ డి. మాధవరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో పలువురు నెహ్రూ జీవిత విశేషాన్ని గూర్చి ప్రసంగించారు, ఆయనకు భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

నిడదవోలులో

14 వ తేదీని నిడదవోలు విజ్ఞాన కళాశాలలో కళాశాల విద్యార్థులు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో బహిరంగ సభను ఏర్పాటుచేశారు. కళాశాల ప్రిన్సిపాలు శ్రీ కస్తూరి సూర్యప్రకాశరావుగారు, శ్రీ మల్లిమడుగుల జగన్నాథరావుగారు, శ్రీ కాశీపట్నం కొండయ్యగారు ఉపన్యసించారు.

రాజమండ్రిలో

14 వ తేదీని ఇక్కడ "తెండా వంతా యువజన కాంగ్రెస్" ఆధ్వర్యాన పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు శ్రీ ముట్నూరి సోమసుందరంగారు అధ్యక్షతవహించారు. నెహ్రూ గుణగణాలను ప్రశంసిస్తూ పలువురు ఉపన్యసించారు.

పెంటపాడులో

పెంటపాడులో శ్రీ వెలగల వెల్లారెడ్డిగారి అధ్యక్షతను వల్లూరిపల్లి అగ్రహారంలో వేమూరి గోపాలకృష్ణమూర్తిగారి అధ్యక్షతను, జట్లపాలెంలో యస్. వి. ఆర్. హెచ్. శేషావతారంగారి అధ్యక్షతను నెహ్రూ జన్మదినోత్సవ సభలు జరుపబడినవి.

మదనపల్లిలో

మదనపల్లి విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యాన 14వ తేదీ వుదయం, మదనపల్లి పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన, మదనపల్లి కల్చరల్‌క్లబ్ యాజమాన్యాన 14వ తేదీ సాయంకాలం పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం జరుపబడింది.

ప్రొద్దుటూరులో

మొహరంపండుగ సందర్భంలో ఈనెల 2 వ తేదీనుంచి 14 వ తేదీవరకు 144 వ సెక్షన్ అమలులో వుండడంవల్ల ఇచ్చటివారలు స్థానిక సబ్ మేజిస్ట్రేటు అనుమతిపై 14 వ తేదీ సాయంత్రం పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఆయన చిత్రపటాన్ని పట్టణ వీధులగుండా మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. సిమ్మట బస్సుస్టాండు మైదానంలో శ్రీ కె. బాలనారాయణరెడ్డి (యం. యల్. ఎ.) గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో పండిట్ నెహ్రూ నాయకత్వాన్ని ఆయన చేసిన త్యాగాన్ని ప్రశంసిస్తూ అధ్యక్షులు ప్రసంగించారు. శ్రీ వి. కొండారెడ్డిగారు, శ్రీ గాడిచర్ల మధ్వమునిరావుగారు ప్రభృతులు ఉపన్యసిస్తూ నెహ్రూకు భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

చల్లపల్లిలో

14 వ తేదీన పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో యూనియన్‌బోర్డు సత్రం ఆవరణంలో శ్రీ మాలెంపాటి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సాయంత్రం 3 గంటలకు నెహ్రూ చిత్రపటం అలంకరించబడి బ్యాండు మేళంతో ఊరేగించబడింది. 6 గంటలకు జరిగిన బహిరంగ సభలో శ్రీ గొల్లపూడి సత్యనారాయణగారు పండిట్ నెహ్రూ జీవితాన్ని గురించి, ఆయన ఆశయాలను గురించి, ఆయన రాజనీతి గురించి ఉపన్యసించారు. శ్రీ వేములపల్లి నాగయ్యగారుకూడా ప్రసంగించారు. ఈ జన్మదినోత్సవం గ్రామ కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళాల ఆధ్వర్యాన జరిగింది.

బయ్యనగూడెంలో

పోలవరం తాలూకాలో చేరిన బయ్యనగూడెంలో వున్న శ్రీ దత్తాత్రేయ ఆశ్రమం వద్ద యువజనకాంగ్రెసు యాజమాన్యాన పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. గ్రామ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పోతన అప్పారావుగారు మున్నగు పురప్రముఖులు ఉపన్యసించారు.

తుమ్మపూడిలో

14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పండిట్ నెహ్రూ షష్టిపూర్తి ఉత్సవసందర్భంలో గ్రామ కాంగ్రెసుకమిటీ ఆధ్వర్యాన ఊరేగింపు జరుపబడింది. ఊరేగింపుకు ముందు 30 జతల ఎడ్లు కట్టిన బండిలో పండిట్ నెహ్రూ చిత్రపటం ఊరేగించబడింది. గ్రామంలోని ప్రజలందరు అత్యుత్సాహంతో ఉత్సవంలో పాల్గొన్నారు.

తణుకులో

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం 14 వ తేదీని యిక్కడ వైభవంగా జరపబడింది: ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ చెలుకువాడ వేంకట నరసింహం పంతులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ముదిగంటి జగన్నశాస్త్రిగారు నెహ్రూ జీవితాన్నిగూర్చి ఉపన్యసించారు. శ్రీ అయ్యగారి వీరేశ్వరరావుగారు నెహ్రూకు యిక్కడి పౌరుల తరపు అభివందనాలను తెలియజేస్తూ టెలిగ్రామ్ పంపారు.

లక్ష్మీపురంలో

14 వ తేదీరాత్రి 7 గంటలకు శ్రీ మాగంటి రాధాకృష్ణశర్మగారి అధ్యక్షతను లక్ష్మీపురంలో పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సభ జరిగింది. సభలో నెహ్రూను గురించి తాలూకా కాంగ్రెసు కార్యదర్శి కొలిపాక వీరభద్రరావుగారు ఉపన్యసించారు. తదుపరి దాలిపర్తి వెంకటేశ్వరరావు, దాలిపర్తి రామలింగేశ్వరరావు, మొవ్వ రామకోటయ్యగార్లు కూడా మాట్లాడారు. దాలిపర్తి వెంకటేశ్వరరావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

నూకలవారిపాలెంలో

దివితాలూకా లక్ష్మీపురం వారు నూకలవారిపాలెంలో 14 వ తేదీన జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో నూకల వీరరాఘవయ్యగారి అధ్యక్షతను సభ ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు యన్. బసవయ్య, యన్. పాండురంగారావు, యన్. కృష్ణమూర్తి, యమ్. రామారావు, సి. హెచ్. నాగేశ్వరరావు, సి. హెచ్. కాంతారావు, సి. హెచ్. నరసింహారావుగారు మున్నగు విద్యార్థులు నెహ్రూ జీవితాన్ని గురించి, ఆయన ఆశయాలను గురించి, ఆయన శక్తి సామర్థ్యలను గురించి ప్రసంగించారు.

మంగళగిరిలో

ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం శ్రీ మునగాల మంగయ్యగారి అధ్యక్షతను జరుపబడింది. డాక్టర్ ఆరాధ్యగారు పండిట్ నెహ్రూ ఆశయాలనుగురించి మాట్లాడారు

శ్రీ రజని

ఢిల్లీ పౌరుల ప్రశంస

ఢిల్లీ, నవంబర్ 10—

7 వ తేదీ సాయంత్రం 6 గంటలకు న్యూఢిల్లీ ఆంధ్రాక్లబ్ వారి యాజమాన్యాన సంగీత సభ జరిగింది. పాటకులు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు. శ్రీ కొవ్విడి లక్ష్మన్నగారు సభకు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ఆలిండియా రేడియో (మద్రాసు కేంద్రం) ప్రోగ్రాములలో ముఖ్యంగా నాటకాలలో, గ్రామసుల కార్యక్రమాలలో రజనీ ప్రజ్ఞ కనిపిస్తూనే ఉంటుందనీ, ఆయన కవి, పండితుడు, సంగీత విద్వాంసుడు అనీ చెప్పారు

తరువాత శ్రీ మాదిరాజు సీతాపతి రావుగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"1901 సంవత్సరం లగాయతు తెలుగు సారస్వతంలో నవయుగం ఆరంభమైంది. ఆ యుగకర్తలలో ముఖ్యులు వేంకట పార్వతీశ్వరకవులు. "కావ్యకుసుమావళి"లో పేర్చిన పరిమళ వీచికలను "హారావళి" అనే పేరిట అలంకరించిన కంఠముక్తావళులను పరిగ్రహించని సారస్వత పిపాసువు వుండడు. శ్రీ బాలాంత్రపు వేంకట్రావుగారి ద్వితీయపుత్రుడు రజని. అచట బుట్టిన "చివురు కొమ్మైనచేవ" అని పేరే చెప్పాలా?"

తదుపరి శ్రీ రజనీకాంత రావుగారు ఒక గంటసేపు తాను స్వయంగా వ్రాసినవీ, ఇతరులు వ్రాసిన వాటికి తాను "వరుసలు కూర్చినవీ" గీతాలు, గేయాలు పాడారు.

శ్రీ పి. వి. గోపాలంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశం

ఏలూరు, నవంబర్ 15—

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ సమావేశం 14 వ తేదీ సాయంకాలం ఏలూరులోని దివ్యజ్ఞాన సమాజ మందిరంలో శ్రీ త్రిపురనేని శివప్రసాదరావుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి శ్రీయుతులు పసల సూర్యచంద్రరావు, దుక్కిపాటి మధుసూదనరావు, యర్రోజు మాధవాచార్యులు, తాళ్లూరి సుబ్బారావు, మాధవపెద్ది వేంకట్రామయ్య, కోట రామబ్రహ్మం, పులిపాక రామచంద్ర శాస్త్రి, కోడూరు అచ్చయ్య, బందా కనకలింగేశ్వరరావు, కొండముది గోపాలరాయ శర్మ, కాజ వేంకటరామయ్యగార్లు హాజరైనారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు 15 వ మహాసభ 1949 జనవరి 8, 9, 10, 11 తేదీలలో ఏలూరులో జరపడానికి నిశ్చయింపబడింది. మహాసభను ప్రారంభించడానికి న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు అంగీకరించినందుకు సంతృప్తి తెలియజెయ్యబడింది.

మహాసభ సందర్భంలో ఏర్పాటుచెయ్యబడే ప్రదర్శనాల పోటీలలో పాల్గొనడానికి దరఖాస్తులు పెట్టుకొన్న సమాజాల ప్రాథమిక ప్రదర్శనాలను పరిశీలించడానికి ఒక ఉపసంఘం నియమింపబడింది.

మహాసభాధ్యక్షతకు ఒక పానెల్‌ను నిర్ణయిస్తూ, ఆ ప్రకారం తిరిగి కార్యవర్గం సమావేశం జరిగే లోపుగా అధ్యక్షుని నిర్ణయించెయ్యడానికి కార్యదర్శికి అధికారమిస్తూ తీర్మానించారు.

పచ్చయప్ప కళాశాలలో ఆంధ్రాభ్యుదయ మహోత్సవాలు

ఏకాంక నాటికలపోటీ ప్రదర్శనాలు

మద్రాసు, నవంబర్ 16—

మద్రాసు పచ్చయప్ప కళాశాలలో ఆంధ్ర సాహిత్యసమితివారి ఆధ్వర్యాన ఈనెల 11 వ తేదీ గురువారం సాయంత్రం ఆంధ్రాభ్యుదయ మహోత్సవాలు ప్రారంభమైనవి ఆనాటి సాయంత్రం అయిదు గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణమూర్తిగారు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు సంగీత కాలక్షేపం చేశారు.

మరునాడు శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు కళాశాల విద్యార్థులు "గాలివాన" నాటకాన్ని ప్రదర్శించారు.

పదమూడవ తేదీ శనివారం సాయంత్రం ఆరుగంటలకు ఏకాంక నాటికల పోటీ ప్రదర్శనం జరిగింది. ఈ పోటీలో ఇండియన్ మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, లయోలా కళాశాల విద్యార్థులు "చేసిన పాపం" "ఉరిశిక్ష" "నేటి నటుడు" అనే నాటికలను ప్రదర్శించారు ఈ పోటీలో, "ఆంధ్ర ప్రభ" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ గోవిందరాజుల వెంకట సుబ్బారావుగార్లు జడ్జీలుగా వ్యవహరించారు.

ఆదివారం ఉదయం పదిగంటలకు బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారి అధ్యక్షతను సాహిత్యగోష్ఠి జరిగింది. ఇందులో శ్రీ పిలకా గణపతిశాస్త్రి, శ్రీ. శ్రీ., ఆరుద్ర, మాడభూషి వెంకటాచారి ప్రభృతి కవిపండితులు పాల్గొన్నారు సాయంత్రం శ్రీ మూర్తి నృత్య ప్రదర్శనం, ఘంటసాల వెంకటేశ్వరరావుగారి గాన విద్యా ప్రదర్శనం జరిగింది.

సోమవారం సాయంత్రం శ్రీ యం. యస్. రామారావుగారు సంగీత కాలక్షేపం చేశారు.

ఆ తరువాత తిరిగి ఏకాంక నాటికల పోటీ జరిగింది. నేడు జరిగిన పోటీలో పచ్చయప్ప కళాశాల విద్యార్థులు "దొంగాటకాన్ని" ప్రెసిడెన్సీ కళాశాల విద్యార్థులు "దొంకలో షరాబు" నాటికలను ప్రదర్శించారు. ప్రదర్శనల మధ్య బేబీసరోజ నృత్యంచేసి ప్రేక్షకులకు ఆనందాన్ని కలిగించింది,

అనంతరం జడ్జీ లుభయులు ఒకచోట సమావేశమై చల్లపల్లి రాజావారు బహూకరించిన రోలింగ్ కప్పును, "దొంగాటకం" నాటకము ప్రదర్శించిన పచ్చయప్ప కళాశాల విద్యార్థులకు ఇవ్వవలెనని నిర్ణయించారు.

పోటీలో ఉత్తమనటునికి ఇవ్వడానికి శ్రీ చిత్తూరు నాగయ్యగారు బహూకరించిన రోలింగ్ కప్పును ఇండియన్ మెడికల్ కాలేజీ విద్యార్థికి ఇవ్వవలెనని నిశ్చయించారు.

జడ్జీల నిర్ణయాన్ని వారి తరపున డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావుగారు ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

కళాశాలలో ఆంధ్రోపన్యాసకులు శ్రీ రామానుజరావునాయుడుగారు ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను, జడ్జీలుగా వ్యవహరించిన శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు, డాక్టర్ గోవిందరాజుల సుబ్బారావుగారిని అభినందించిన తరువాత నాటి సభా కార్యక్రమం ముగిసింది.

కారణం లేని కంగారు

మద్రాసు, నవంబర్ 15—

బొంబాయి నుంచి నిన్న సాయంకాలం విమానంలో మీనంబాకం చేరిన ఒక అరబ్ చర్యలు అనుమానమూ, ఆశ్చర్యమూ కలిగించినవి. ఒక పత్రికా విలేఖరి అతని వద్దకు పోగా చేతులు విదల్చుకొని ఏమి పలకకుండా తొందర తొందరగా వెళ్ళిపోయారు.

ఇంటెలిజన్స్‌శాఖవారు ప్రయాణీకుల జాబితా చూడగా అతను పాకిస్థాన్ నుంచి వస్తున్నాడనీ, అతని పేరు దీన్‌లి మర్జాక్ అనీ తేలింది పోలీసువారు అతనిని ఇంగ్లీషులో ప్రశ్నించారు కాని, అరబ్ ఒక్కపలుకైనా పలకలేదు. అంతటితో అనుమానం ఎక్కువైపోయింది.

"ఆంధ్రప్రభ" విలేఖరి అతనిని హిందూస్థానీలో ప్రశ్నించగా తనకు ఇంగ్లీషురాకపోవడం చేత ఏ సమాధానాలు చెప్పలేదని, తాను శాంతిప్రియుడని, కువాయిత్ తన స్వగ్రామమని తెలియజేశారు. అతనివద్ద ప్యాస్‌పోర్టు మున్నగునవన్నీ వున్నవి. చికిత్సకోసం కాలికట్ వెళుతున్నాడట.

దయానంద వర్ధంతి

మద్రాసు, నవంబర్ 15—

ఆర్యసమాజ్ ఆధ్వర్యాన తిరువల్లిక్కేణిలోని కార్పొరేషన్ గరల్స్ స్కూల్‌లో నిన్న దయానంద వర్ధంత్యుత్సవం జరిగింది. మిస్టర్ జస్టిస్ పంచాపకేశశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

దయానందుని ఘనత గురించి శ్రీ ఎస్. ఎస్. రాజగోపాలన్, ఎస్. ఎస్. శర్మ, జి. కన్నయ్యగారలు ఉపన్యసించారు.

దయానంద వివరించిన వేదధర్మం ప్రకారం విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని ఆర్యసమాజ్ లక్షిస్తున్నదని మిస్టర్ జస్టిస్ పంచాపకేశశాస్త్రి ఉద్ఘాటించారు.

గ్రంథాలయానికి విరాళం

14 వ తేదీని భారతప్రధాని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో కొవ్వలి పంచాయితీ బోర్డు అధ్యక్షుడు శ్రీ వల్లభనేని సుందర రామయ్యగారు కొవ్వలి తిలక్ గ్రంథాలయానికి 100 రూపాయలు విరాళ మిచ్చారు.

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 16—

	అమ్మకం ఎన్ను	రు. అ. పై.
నవరసం చిల్లరకు		76 4-0
పాల బంగారం		114 4-0
మూపా బంగారం		112 8-0
వెండి పందకులాలు		177 0-0
వెండి తులం		1-13-0

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెసిన్ ఎండు కొత్తది బజారు ధర	150. 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	309. 0-0

కొబ్బరినూనె

(38 సేర్లు) గల తప్ప 1 8	82. 12-0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్"	107-8-0 108. 8.

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 16—

నేటి ఓపెనింగు	31.68
నేటి ముగింపు	31.77

1948 సర్వధారినామ సంవత్సరం కార్తీకమాస బహుళ పాడ్యమి బుధవారం నవంబర్ 17-వ తేదీ

పాడ్యమి రాత్రి 11.42 గంటలవరకు

కృత్తిక నక్షత్రం సాయంత్రం 4-7 గంటలవరకు

వర్జ్యం: లేదు.

మద్రాసు రేడియో

గురువారం, నవంబర్ 18

211 మీటర్లలో: ఉదయం 7-30 ఎన్. రాధాకృష్ణన్ (గాత్రపాట). 8-30 సి. సుబ్రహ్మణ్యం పిళ్లై (ఫిడేలు). మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 6-30 షేక్ హుస్సేన్ సాహెబ్ (నాగస్వరం). 6-20 టి. భాగ్యలక్ష్మి (గాత్రపాట). 7 గంటలకు జంత్ర సమ్మేళనం. 7-45 భారతీయ స్వాతంత్ర్య స్వరూపము: ఆర్థిక విషయాలు. (డాక్టర్ భోగరాజు సీతారామయ్యగారి ప్రసంగం తెలుగులో). 8-15 టి. చౌడాంబ (ఫిడేలు). రాగం తానం, పల్లవి. 9-10 అర్. గణేశన్ (గాత్రపాట).

41-32 మీటర్లలో: ఉదయం, 7-10 తెలుగు వార్తలు. 7-20 ఎన్. జి కిట్టప్ప (రికార్డులు).

31-28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60-98 మీటర్లలో: సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు.



వెల మూడు అణాలకు పది
అసలులో ఉన్నచోట స్థానికపన్ను దీనికి అదనం
జేమ్సు కార్‌ల్‌టన్ లిమిటెడ్, లండన్.

గోలి సోడా సీసాలు

ఇండియా అంతటను పేరు ప్రసిద్ధిపొందిన వజీరు గ్లాస్ వర్క్సు లిమిటెడ్ వారివల్ల తయారుకాబడిన 6, 8, 10, 12 ఔన్సులుగల కాడ్సు గోలి సోడాబుడ్లు రెడీ స్టాకులో యున్నవి.

వివరములకు: సౌత్ ఇండియా ట్రేడ్ ఎక్స్‌పాన్‌షన్ కంపెనీ 8, నెంబుదాన్ వీధి - - - - జి. టి. మద్రాసు

(సోల్ ఏజంట్సు - చెన్నరాజధానికి, సంస్థానములకు)

స్టాకిస్టు డిస్ట్రిబ్యూటర్సు - వైజాగు, తూర్పుగోదావరి, కృష్ణాలకు: శ్రీపాద రామయ్యగారు, బి. ఏ - - పోస్టుబాక్సు నం. 4, కాకినాడ

స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

దేశసంపద నెం.4. రోము

శాసనములను నిర్మించుటకు సెనేటర్లు సమావేశమగుచుండిన బ్రహ్మాండమైన రోమను కాపిటాల్సు, ఖడ్గ యోధుల ద్వంద్వయుద్ధ ప్రదర్శనోత్సవాలు జరుగుచుండిన రోమను కొలోసియము, రోముదేశపు దేవళ్లున్నూ, అమ్మవార్లున్నూ ప్రతిష్ఠితములైన విశాలదేవాలయములు, రోమను సైన్యము తన సంపూర్ణ వైభవముతో విహారముచేసే విశాలములైన బాటలూ, వంతెనలూ - ఇవి అన్నీ ఎన్నో సంవత్సరాల ప్రయత్న, పరిశ్రమల ఫలితంగా సిద్ధించాయి. రోము ప్రజల భాగ్యము జాతీయ ధనము ధారణకు వినియోగింపబడుటచేతనే, రోము భాగ్యవంతమయ్యెను.

ఇండియా దేశ పునరుద్ధారణకు మీరు సేవ చేయవచ్చును. ఇండియాను ఒక గొప్ప భాగ్యవంతమైన దేశముగా చేయుటకు చాలా కొలది మంది ధనికుల భాగ్యమే కాక యావత్ప్రజల అందరిదీన్ని నిల్వపెట్టుబడులుకూడా అవసరము. మీరు నిల్వచేయగలిగినదంతా నిల్వచేసి, దానిని శ్రేయోకరములైన గవర్నమెంటు సెక్యూరిటీలలో వినియోగము వడ్డీకిచ్చేస్తే, దేశాభివృద్ధికర ప్రణాళికలకు కావలసిన యావద్ధనము సమకూరేటందుకు సాయపడినవారౌతారు. ఆయా దేశాల సంపద వాటి వాటి ప్రజలు వివేకముతో వడ్డీకి వేసుకొనే పెట్టుబడుల వలన లభిస్తుందని జ్ఞాపకముంచుకోండి. ఇదువల్ల మీరుకూడా లాభం పొందగల్గుతారు. నేటి ధరవరలు మీ సొమ్ముకు నష్టకరముగా ఉన్నాయి. అనివార్య వ్యయములవల్ల ఈ హెచ్చు ధరలు ఇంకా ఎక్కువ కావచ్చును కాని, మీరు సొమ్మును నిల్వచేసి, మీనిల్వ పెట్టుబడులను వివేకముతో వడ్డీకి వేసుకుంటే, మీరు మంచివడ్డీని ఆర్జించడమే కాకుండా, మీసొమ్ము విలువ ఎక్కువ అయ్యే భవిష్యత్కాలానికి మీ మూలధనమును కూడబెట్టుకోగల్గుతారు.

లాభకరములైన పెట్టుబడుల మూలముగా మీనిల్వపెట్టుబడులను భద్రపరచుకోండి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లమీద మీ సొమ్మును వినియోగించుకోండి.

ట్రెజరీ బిల్లులు 5, 7, 12 సంవత్సరాల తరవాతలో మీరు తీసుకుంటే అవి పరిపక్వమైన పిమ్మట, వరుసగా 3%, 3¾%, 4 1/6% వడ్డీ రాబడిమీద మీకు వస్తుంది.

మీసొమ్మును ఇతర గవర్నమెంటు సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీస్ అండ్ సేవింగ్సు బ్యాంకు అక్కౌంట్లలోను, బీమా కంపెనీలలోను, సహకార సంఘాలలోను కూడా వడ్డీకి వేసుకోండి.

రేపటికిగాను నేడే సొమ్ము నిల్వచేసుకొండి

మీరు నిల్వచేసిన సొమ్ము అంతా భద్రముగా వడ్డీకి వేసుకొండి

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

AC-416 T6

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 273
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు గురువారం
18-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియా ప్రధాని కాలిజోళ్లు గల్లంతు

న్యూ ఢిల్లీ, నవంబర్ 16—

నేటి సాయంత్రం గురునానక్ జయంత్యుత్సవ సభలో ఉపన్యసించడానికి వెళ్లినపుడు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కొత్తజోళ్లు పోయినవి.

"గురు గ్రంథ సాహిబ్" పవిత్ర గ్రంథంపట్ల భక్తిప్రపత్తులకు చిహ్నంగా గురుద్వారం బయట కాలిజోళ్లు విడిచివెళ్లడం అనాది నుంచి వస్తున్న ఆచారం. ఆ ప్రకారమే కొత్తజోళ్లను విడిచి పండిట్ నెహ్రూ లోపలికి వెళ్లారు. తిరిగివచ్చి చూడగా తన జోళ్లకు బదులు పాతజత ఒకటి అక్కడవున్నది. అంతట పాదరక్షలు లేకుండానే వీధి కారువద్దకు వెళ్లి, అందులో ఎక్కి పండిట్ నెహ్రూ వెళ్ళిపోయారు.

మార్షల్ చాంగ్‌తో ప్రెసిడెంట్ ట్రూమన్ ఉత్తరప్రత్యుత్తరాలు

కీవెస్ట్, నవంబర్ 16—

చైనా అధ్యక్షునితో తాను ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు నేడిక్కడ ప్రెసిడెంట్ ట్రూమన్ పత్రికా విలేఖరులతో అన్నాడు. ఆ విషయాన్ని గురించి వివరాలు తెల్పడానికి నిరాకరించాడు.

కాశ్మీర్‌ను శత్రు నిర్ముక్తం చేయడానికి నూతన యత్న ప్రారంభం

జోజిలా కనుమను దాటి, భారత సైనికదళాలచే ద్రాస్ ఆక్రమణ

శత్రు ఆక్రమితప్రాంతంలోనికి దాదాపు 22 మైళ్ల పురోగమనం

న్యూ ఢిల్లీ, నవంబర్ 16—

ఇండియా సైన్య అగ్రగామి దళాలు జోజిలాకు 22 మైళ్ళలోనున్న ప్రబల శత్రు స్థావరం ద్రాస్‌ను నిన్న ఆక్రమించుకొన్నవని ఇండియా రక్షణ శాఖామంత్రి కార్యాలయం నేటి రాత్రి ప్రకటించింది.

ఇండియా సైనికదళాలు శత్రువులను ఈ ప్రాంతంలో ఒక్క పురుగైనా లేకుండా తుడిచిపెట్టివేసే నిమిత్తం నవంబర్ 2 వ తేదీని పెద్దపెట్టున ప్రారంభించి, నవంబర్ 4 వ తేదీని గూమ్రీ మైదానంలోని శత్రురక్షణ స్థావరాలను విధ్వంసం గావించి, మచ్చోయ్ లోయలోను, మాతాయన్ వద్దగల శత్రుసైనిక శ్రేణులను పారద్రోలి ఇంకను ముందుకు పురోగమించి, పింద్రాస్ ప్రాంతంలో తమ కెదురైన తీవ్ర శత్రుప్రతిఘటనను ఛిన్నాభిన్నం గావించి, కడకు నిన్న సాయంకాలం ద్రాస్‌ను ఆక్రమించుకొన్నవి.

జోజిలా శ్రీనగర్‌కు ఈశాన్యంగా 64 మైళ్ళ దూరంలోగలదు. ఇది కాశ్మీర్ లోయకు తూర్పున ముఖద్వారంవంటిది. కాశ్మీర్‌పై దండయాత్ర సాగిస్తున్న దుండగీండ్రు దొడ్డిదారిని కాశ్మీర్ లోయలో ప్రవేశించడానికి అనువుగా ఉత్తరాన గిల్‌గిట్‌వద్దనున్న తమ ప్రబల స్థావరంనుంచి దిగి, జనసంఖ్య మిక్కిలి పల్చగావున్న హిమవంతంగావుండే లాడ్డిస్థాన్‌రాష్ట్రంగుండా వచ్చి ఈ ప్రాంతంలో తూర్పున జోజిలాలోను, ఉత్తరాన గురెజ్‌లోను తిష్టవేసుకొనివున్నారు. వీరిని ఇంకా ముందుకు చొరకుండా ఇంతవరకు మన సేనలు దిగ్బంధం గావించివుంచాయి.

గత పదిహేనురోజులుగా శత్రుసేనాశ్రేణులను భేదించుకుంటూ, తీవ్రప్రతిఘటనను విచ్ఛేదం గావించుకుంటూ మనసేనలు ద్రాస్‌ను ఆక్రమించుకొనడంతో ఈ యుద్ధరంగంలో మూడు మాసాలుగా ఏర్పడివున్న సందిగ్ధస్థితి తొలగిపోయి మన సేనలకు అఖండ విజయం చేకూరిందని, మన శీతకాలపు దండయాత్ర ప్రారంభమైనదనడానికి ఈ విజయపరంపరే తార్కాణమని శ్రీనగర్‌లోని అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ద్రాస్ ఆక్రమణ మనకు అఖండమైన విజయమని, దీనికి మన భూ, వైమానికదళాలు పరస్పర సమన్వయం కలిగి అకుంఠిత దీక్షతో పనిచేసినందుననే మనకిది సాధ్యమైందని, దీని ఫలితంగా ఇండియా సైన్యానికి ముందుకు పురోగమించడానికి అక్కడ ఒక ప్రబలమైన స్థావరం సమకూరిందని ఇచ్చటి సైనికవర్గాలవారు తెలుపుతున్నారు.

ఇండియా రక్షణశాఖ మంత్రి కార్యాలయం నేటిరాత్రి చేసిన ప్రకటనలో ఇలా వున్నది:—

ఇండియా సైనికదళాలు శత్రువులను పూర్తిగా తుడిచిపెట్టివేసే సంకల్పంతో మన శతఘ్నిదళాలు, రాయల్ ఇండియన్ వైమానికదళానికి చెందిన ఫైటర్ విమానాల సహాయంతో నవంబర్ 2 వ తేదీ మధ్యాహ్నం జోజిలాకు చుట్టుపట్లగల శత్రు ప్రబల స్థావరాలను విధ్వంసంచేసి, గుమ్రీ మైదానాన్ని పూర్తిగా శత్రువిముక్తం గావించాయి.

జోజిలాకు ఉత్తరాన, ఈశాన్యదిశను, వాయవ్యదిశను గల మంచుతో నిండిన పర్వత శ్రేణులలో వున్న శత్రురక్షణ దుర్గాలను మనసేనలు విధ్వంసం గావించి అక్కడనుంచి శత్రువులను పారద్రోలినవి.

నవంబర్ 2 వ తేదీని మన సైనికదళాలు పురోగమించి జోజిలాకు ఈశాన్యంగా కొన్ని మైళ్ళదూరంలో వున్న మచ్చోయ్‌వద్ద స్థావరాలను ఏర్పరచుకున్నవి. ఇక్కడ శత్రువులు మొదట మనసేనలను ప్రతిఘటించడానికి ప్రయత్నించారు.

మచ్చోయ్‌నుంచి ఇండియన్ సైనిక దళాలు ఇంకా ఉత్తరంగా పురోగమించి నవంబర్ 4 వ తేదీని మాతాయన్‌వద్ద స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నవి. మాతాయన్ జోజిలాకు ఈశాన్యంగా 8 మైళ్ళలో వున్నది.

ఇండియా సైన్యం శత్రుస్థావరాలపై దాడులను చేసుకొంటూ ద్రాస్‌కు అభిముఖంగా పురోగమించిన సందర్భంలో మాతాయన్‌కు ఉత్తరంగా 4 మైళ్ళ దూరంలోగల పింద్రాస్‌వద్ద శత్రువులు తీవ్రంగా ప్రతిఘటించారు. అప్పటికి అక్కడ శత్రుబలాలు అధికంగానే వున్నవి కూడా. వారు మోర్టార్ ఫిరంగులను, మర ఫిరంగులను ప్రయోగించారు.

పింద్రాస్ ప్రాంతంలో శత్రువులు దీక్షతో సాగించిన ప్రతిఘటనను నిర్మూలించిన పిమ్మట ఇండియన్ సైనిక దళాలు కడకు నిన్నసాయంకాలం ద్రాస్‌ను ఆక్రమించుకొన్నవి.

ఈ జయప్రదమైన దండయాత్రలో ఇండియన్ సైనిక దళాలకు రాయల్ ఇండియన్ వైమానిక దళం జోజిలాకు ఇరువైపులవున్న శత్రు స్థావరాలను బాంబుచేస్తూ వాటి పురోగమనానికి విశేషంగా తోడ్పడింది.

దండయాత్ర

అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి కాశ్మీర్‌లో మచ్చోయ్ సమీపంలోని యుద్ధరంగంనుంచి నవంబర్ 4 వ తేదీని పంపిన వార్తలో ఇలా వున్నది. (ఈ వార్తలు ఇక్కడ చేరడంలో కొంత ఆలస్యం జరిగింది.)

శత్రువులకు విస్మయాశ్చర్యకరంగా ఇండియన్ సైనికదళాలు జోజిలానుంచి బయలుదేరి మార్గంలోని శత్రుస్థావరాలను విధ్వంసం గావించుకుంటూ శరవేగంతో పురోగమించాయి.

ఇండియన్ సేనల అగ్రగామి దళాలకు నాయకత్వం వహించిన ఒక సైన్యాధికారి. "ఈ విధంగా మెరపు దాడులను చేసుకుంటూ పురోగమిస్తామని శత్రువులెవరూ కలలోకూడా భావించివుండరు. మన సైనికదళాలు అతి దక్షతతో శత్రువులను పూర్తిగా నిర్మూలించి వేశా"యని తెలియజేశాడు.

12,000 అడుగుల ఎత్తునవున్న జోజిలా కనుమగుండా మన సేనలు చొరవతో ప్రవేశించాయి. జోజిలా చుట్టూవున్న పర్వతశ్రేణులలో నిర్మించుకున్న శత్రు ప్రబల స్థావరాలను ఇండియన్ సైనికదళాలు పూర్తిగా తుడిచిపెట్టివేసినవి.

గూమ్రీలో మద్రాసు మంత్రి గోపాలరెడ్డిగారి పర్యటన

విక్రమరంగ సేనాని లెఫ్టినెంట్-జనరల్ కరియప్ప, లెఫ్టినెంట్-జనరల్ శ్రీ నాగేశ్ కలిసి నిన్న (నవంబర్ 16 వ తేదీ) గూమ్రీలోవున్న ఇండియన్ సైనికదళాలను సందర్శించి, వారు ప్రదర్శించిన అసమాన ధైర్యసాహసాలకు, వీరోచిత కర్మలకు వారిని శ్లాఘించారు. వీరితో మద్రాసు ఆర్థికశాఖ మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారుకూడా వున్నారు. కాశ్మీర్ ఉప ప్రధాని మిస్టర్ బక్షీ గులాం మహమ్మద్ నేడు గూమ్రీ, మచ్చోయ్‌లకు వెళ్ళి అక్కడ పనిచేస్తున్న ఇండియన్ సైనికదళాలను ప్రధాని షేక్ అబ్దుల్లా తరపున అభినందించి, వారికి సిగరెట్లను పంచిపెట్టాడు.

ఇక్కడవున్న శత్రుసేనా శ్రేణులను భేదించుకొని పురోగమించడం సైనికదర్శులలో అత్యంత క్లిష్టతరమైనది. ఇంతవరకు కాశ్మీర్‌లో జరిగిన యుద్ధమంతా ఒకఎత్తు; ఇప్పుడిక్కడ శత్రు నిర్మూలనం గావించుకుంటూ ఇండియా సైనికదళాలు పురోగమించడం ఒకఎత్తు. ఇంతటి మహత్తర విజయాన్ని సాధించిన ఇండియా సేనలు మిక్కిలి ప్రశంసాపాత్రంగా, వీరోచితంగా పనిచేశాయి.

కర్గిల్, ద్రాస్‌ఆక్రమణ జరిగినప్పటినుంచి పెద్దపెద్ద శత్రుసైనికదళాలు జోజిలాలో ఇండియన్ సేనలు స్థాపించుకొన్న రక్షణ స్థావరాన్ని భేదించి, లోయలోనికి రహస్యంగా చొరవచేసుకు ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్నవి. జోజిలాకనుమ వద్దగల మన సేనలకు ఉత్తర, దక్షిణ పార్శ్వాలలోగల ఉన్నత పర్వతశ్రేణులలోని గుహలలో 500 మంది దుండగీండ్రు మోర్టార్ ఫిరంగులు, మర తుపాకులు మున్నగు పెద్దపెద్ద మారణాయుధాలను పెట్టుకొని మనసేనలపై పడడానికి సిద్ధంగా వున్నారు. రాయల్ ఇండియన్ యుద్ధ విమానాలు ఈ శత్రు స్థావరాలపై బాంబులను వేసినప్పటికీ ఆ దుండగీడ్రను అక్కడనుంచి పూర్తిగా పారద్రోలలేకపోయినవి. శత్రువులు సురక్షితమైన పర్వత గుహలలో దాగివున్నందున ఇండియన్ సైనికులు ఎదురుగావెళ్లి వారిపై దాడి జరపడానికి వీలులేకుండావున్నదికూడా.

[మిగతా 2 వ పేజీలో]

ప్రపంచ ఆహార సంఘంలో ఇజ్రాయల్ సభ్యత్వం

అరబ్, పాకిస్థాన్, బ్రిటిష్ ప్రతినిధుల ఆక్షేపణ

వాషింగ్టన్, నవంబర్ 16—

ప్రపంచ ఆహారసంఘంలో తనకు సభ్యత్వం ఇవ్వవలసిందని కోరుతూ ఇజ్రాయల్ ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తును ఎజెండాలో చేర్చరాదన్న పాకిస్థాన్ ఆక్షేపణను అరబ్‌ప్రతినిధులు, బ్రిటన్ కూడా బలపరిచాయి.

దరఖాస్తు మంజూరు కావడానికి అవసరమైన మూడింట రెండువంతుల మెజారిటీని ఇజ్రాయల్ ప్రభుత్వం రాబట్టడం సందేహాస్పదమని అనేకులు తలపోస్తున్నారు.

ఇజ్రాయల్ ప్రతినిధులను సమావేశానికి పరిశీలకులుగా రానీయడానికి పక్షనాయకులు సమ్మతించారు.

గ్రీస్‌లో తిరిగి మిశ్రమ ప్రభుత్వం

సాల్దిరాస్-సోఫోలిస్ ఒడంబడిక

ఎథెన్స్, నవంబర్ 16—

గత శుక్రవారంనాడు రాజీనామా ఇచ్చిన ముప్యూర్ తెమిస్టోక్లిస్ సోఫోలిస్ లిబరల్ పార్టీ ప్రభుత్వం మిశ్రమ మంత్రివర్గ పునర్నిర్మాణం విషయమై విదేశాంగ మంత్రి, పాప్యులిస్టుపార్టీ నాయకుడు అయిన కాన్‌స్టాంటిన్ సాల్దిరాస్‌తో ఒక ఒడంబడికకు వచ్చాడని తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ

డిసెంబర్ 14 న సమాప్తి

పారిస్, నవంబర్ 14—

పారిస్‌లో సమావేశాలు జరుపుతున్న మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 14 వ తేదీరాత్రి తనచర్చలు ముగించగలదని, ఇంకా ఏవైనా విషయాలు మిగిలితే, ఏప్రిలులో ఇక్క సమావేశానికి అట్టేపెట్టబడగలవనీ అధికార పూర్వకంగా తెలుస్తున్నది.

పర్షియాలో కొత్త మంత్రివర్గం

టెహరాన్, నవంబర్ 16—

కొత్త ప్రధాని మహమ్మద్ సయ్యద్ మరాషీ తన మంత్రివర్గం జాబితాను షాకు నేడు అందజేశాడు. తాను ప్రధాన మంత్రిత్వంతోపాటు దేశీయ మంత్రిత్వాన్ని కూడా నిర్వహిస్తాడు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయనకు శిక్కునాయకుడు బాబా కారక్ సింగ్ కానుకను అందజేస్తున్న దృశ్యం

మలాన్ గుడ్డి బెదిరింపు

నైరుతి ఆఫ్రికా విషయమై తమ పట్టుదల నెగ్గకపోతే, మిత్రరాజ్యసమితినుంచి తాము నిష్క్రమించడం తథ్యమని ప్రకటన

ప్రిటోరియా, నవంబర్ 16—

"మిత్రరాజ్యసమితినుంచి దక్షిణాఫ్రికా వైదొలగిపోడానికైనా సమ్మతిస్తానుగాని, నైరుతి ఆఫ్రికా వ్యవహారాలలో మిత్రరాజ్యసమితి జోక్యం కలిగించుకోడాన్నిగాని, లేదా దానిని ధర్మకర్తృత్వంక్రింద పెట్టడాన్నిగాని అంగీకరించను" అని దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి డి. ఎఫ్. మలాన్ నేడు ట్రాన్స్‌వాల్ నేషనలిస్టుపార్టీ కాంగ్రెస్ సమావేశంలో హెచ్చరించాడు.

యూనియన్ పార్లమెంటులో నైరుతి ఆఫ్రికాకు ప్రాతినిధ్యం యివ్వడానికై ఈసారి జరిగే యూనియన్ పార్లమెంటులో బిల్లు చెయ్యబడగలదనీ, అందువల్ల ఎటువంటి పరిణామాలు వచ్చినా లెఖ్ఖచెయ్యననీ కూడా మలాన్ అన్నాడు.

డాక్టర్ మలాన్ ఉపన్యసిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రతిపక్షంవారికి హుందాతనంలేదు. పార్టీప్రయోజనాలకై జనరల్ స్మట్స్ విదేశాలకు విజ్ఞాపనలు చేయుస్తున్నారు.

"ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్న యునైటెడ్ పార్టీవారి చర్యలు (స్మట్స్‌పార్టీ) దక్షిణాఫ్రికా క్షేమానికి ప్రమాదం తేగలవి. ఏదైనా వీరి చర్యలు వీరికే ముప్పు తేగలవు.

"కొన్ని ఇంగ్లీషు పత్రికలు విదేశాలకు వెళ్ళే వార్తలను బుద్ధిపూర్వకంగా అసంబద్ధంగా ప్రకటిస్తూ, దక్షిణాఫ్రికాకు అపకారం చేస్తున్నాయి.

"నైరుతి ఆఫ్రికా ప్రమాదంలో పడింది. అందుచేత, యూనియన్ ప్రభుత్వం ఆ ప్రమాదాలను గమనించాలి.

'జాతివిభేదసూత్రాన్ని మిత్రరాజ్యాలు ప్రతిఘటిస్తున్నాయి. నైరుతి ఆఫ్రికాలో జాతివిభేదసూత్రాన్ని వినాశనమైతే, ఎటువంటి పరిణామాలు రాగలవో అందరికి విదితమే.

"ఏమైనా సరే, నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్యసమితి చేతిలో పడనివ్వము."

"రాష్ట్రాల పునర్విభజనలో విలంబన తగదు": డాక్టర్ పట్టాభి విస్పష్ట ప్రకటన

న్యూ ఢిల్లీ, నవంబర్ 16—

"హేతుయుక్త ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజనలో మరి కాలయాపన తగదు" అని నూతన రాష్ట్రపతిగా ఎన్నుకొనబడిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నేటి సాయంత్రం ఢిల్లీ ఆంధ్ర సంఘం తనకు సమ్మానంచేసిన సందర్భంలో ఉద్ఘాటించారు.

ఈ సభకు రాజ్యాంగపరిషత్తు సభ్యుడు శ్రీ లాలా దేశబంధుదాస్ గుప్తా అధ్యక్షత వహించాడు. నూతన రాష్ట్రపతికి సభలో సన్మానపత్రం సమర్పించబడింది.

సి. పి. ప్రధాని పండిట్ రవిశంకరశుక్లా, శ్రీమతి అమ్ము స్వామినాథన్, శ్రీమతి రేణుకారే, బేగమ్ ఐజాజ్ రసూల్, రెవరెండ్ ఐ కాలెన్ రే, మిస్టర్ ఫ్రాంక్ ఆంథోనీ, శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్, పండిట్ లక్ష్మీకాంత మైత్రా, శ్రీ ఆర్. కె. సిద్వా, ఆచార్య యన్. జి. రంగా, స్వామీ రామానందతీర్థ ప్రభృతులు దాదాపు 12 మందికి పైగా మాతృదేశానికి డాక్టర్ పట్టాభిగారు చేసిన సేవలకు జోహారులర్పిస్తూ, రాష్ట్రపతిగా ఎన్నుకొనబడినందుకు అభినందనలు తెలుపుతూ ఈ సభలో ఉపన్యసించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు అయిన ఆచార్య యన్. జి. రంగాగారు డాక్టర్‌గారికి జోహారులర్పిస్తూ ఆయన ఆంధ్ర నాయకుడు మాత్రమేకాడని, దాదాపు 40 సంవత్సరాలకు పైగా మాతృదేశానికి నిర్విరామంగా సేవచేస్తున్న అగ్రశ్రేణికి చెందిన సేవకులలో ఒకడని వివరిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"భాషాప్రయుక్త రాష్ట్ర విభాగ సిద్ధాంతకర్త డాక్టర్‌గారే. నాటినుంచి నేటివరకు లక్ష్యసాధనకై ఆయన కృషిచేస్తునేవున్నారు."

ఇండియా గవర్నర్ శ్రీ రాజగోపాలాచారి ఇండియా ప్రభుత్వం రహదారుల శాఖా మంత్రి శ్రీ యన్. గోపాలస్వామి అయ్యంగార్‌లు సభ జయప్రదంగా జరగాలని ఆశిస్తూ సందేశాలు పంపారు.

ఈ సభకు హాజరుకావాలని తాను ఎంతగానో కుతూహలం పడినప్పటికీ ఈ సాయంత్రమే అతి ముఖ్యమైన ఇండియా మంత్రివర్గ సమావేశంలో తాను పాల్గొనవలసి రావడంచేత సభకు హాజరు కావడానికి వీలుపడింది కాదని వివరిస్తూ, సంస్థాన ప్రజల అభ్యున్నతికై డాక్టర్‌గారు చేసిన సేవలకు శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ జోహారు అర్పించారు.

స్టాలిన్, ట్రూమన్ సమావేశానికి ఏ విధమైన ఏర్పాటు జరగలేదట

లండన్, నవంబర్ 16—

మార్షల్ స్టాలిన్‌తో తాను సమావేశం జరపడానికి ఎట్టి ఏర్పాట్లు లేవని నేడు ప్రెసిడెంటు ట్రూమన్ కీవెస్ట్‌లో (ఫ్లారిడా) పత్రికా విలేఖరులతో అన్నాడు. వాషింగ్టన్ నుంచి తాను వెళ్ళబోవడంలేదనీ, వాషింగ్టన్‌కు రావలసిందని స్టాలిన్‌కు పంపిన ఆహ్వానం వుండనే వున్నదనీ కూడా ట్రూమన్ విశదపరిచాడు.

సోవియట్ ప్రధాని మార్షల్ స్టాలిన్‌తో సంభాషణలు జరపడానికై ఒక దూతను పంపాలని తాను అనుకొనడంలేదనికూడా ట్రూమన్ చెప్పాడు.

బెర్లిన్ బ్లాకేడ్‌ను రష్యనులు తొలగించేవరకు జర్మనీ సమస్యగురించి అగ్రరాజ్య చతుష్టయం మధ్య సంభాషణలకు అమెరికా అంగీకరించదని నేడు ట్రూమన్ ఐచ్ఛికంగా ప్రకటించాడు.

"అగ్రరాజ్య నాయకులు స్వయంగా సంభాషణలు జరపడం, పరస్పర విశ్వాసం కలిగివుండడం ముఖ్యం" అంటూ మాస్కో రేడియో జర్మనీ సమస్యా పరిష్కారానికి పునః ప్రయత్నాలు జరగాలనే "ఇవాట్-లీ విజ్ఞాపన"కు సమాధానంగా బ్రాడ్‌కాస్టు చేసింది. ఇది జరిగిన ఒక గంట తరువాత విజ్ఞాపనకు ట్రూమన్ సమాధానం వెలువడింది.

అగ్రరాజ్య చతుష్టయం తిరిగి సంభాషణలు జరపాలని ఒక షరతు, మిత్రరాజ్య సమితి ఈ సమస్యపై ఇంకా చర్చలు సాగించాలని మరొక షరతు గల ఇవాట్-లీ ప్రతిపాదనలను రష్యనులు నిజానికి బలపరుస్తున్నారో లేదో బ్రాడ్‌కాస్టులో విశదంగాలేదు.

ఇందుమించు మాస్కో బ్రాడ్‌కాస్టు జరుగుతున్న సమయంలోనే పాశ్చాత్య రాజ్యత్రయం విదేశాంగ మంత్రులు పారిస్‌లో 45 నిమిషాలసేపు సమావేశమై, "ఇవాట్-లీ విజ్ఞాపన" సందర్భంగా తీసుకోవలసిన చర్యల్ని గురించి అంగీకరించారు.

సోవియట్ ఉప విదేశాంగమంత్రి విషిన్‌స్కీ డాక్టర్ ఇవాట్‌కు ఈ క్రిందివిధంగా సమాధానం పంపినట్లు మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు ఉదహరించింది:

"ప్రస్తుత వివేదాలను తొలగించడానికై మీత

(మిగతా 2 వ పేజీలో)

జావా: మాదియున్ దగ్గర తిరిగి కమ్యూనిస్టు విప్లవ ప్రజ్వలన

నగరంనుంచి ఉపసంహారణకు రిపబ్లికన్‌ల సన్నాహాలు

లండన్, నవంబర్ 16—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల తూర్పు జావాలో విప్లవం సాగిన మాదియన్‌దగ్గర కమ్యూనిస్టులు తిరిగి కొత్త విప్లవం ప్రారంభించారని నేటి ఉదయం డచ్ ప్రభుత్వం ప్రకటించినట్లు హిల్‌వెర్సం రేడియో ప్రకటించింది.

రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాకు ఈశాన్యంగా 100 మైళ్ళ దూరంలోని మాదియన్ దగ్గరవున్న రిపబ్లిక్ బలాలు అక్కడి నుంచి త్వరలోనే వైదొలగగలవని అనుకుంటున్నారు.

మాదియన్‌కు నైరుతిదిశలో రిపబ్లిక్ సేనలతో పోరాడుతున్న కమ్యూనిస్టు సైనికుల సహాయానికి అదనపు దళాలు పెరుగుతున్నవని బటేవియాలోని డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

స్థానిక రిపబ్లికన్ సేనలు ఉపసంహరించబడనున్నవని తెలియడంతో మాదియన్ జిల్లా ప్రజలలో భయాందోళనలు హెచ్చినవి.

కమ్యూనిస్టుబలాలు ఉత్తరదిశగా పురోగమించకుండా వారించడానికి రిపబ్లిక్ సైన్యాధికారులు ప్రబల ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తున్నది.

ఓడల రాకపోకలపై తాము కంట్రోల్ చెయ్యకుండా వారించడానికిగాని డచ్ ఆక్రమితప్రాంతాలలోని రేవులనుంచి వెళ్ళడానికిగాని రిపబ్లిక్ చేసే యత్నాలను తాము ప్రతిఘటిస్తామని బటేవియాలోని డచ్ నౌకా సమాచార శాఖాధికారులు అన్నారు.

రిపబ్లిక్ ప్రతినిధులు విదేశాలలో తమ సాయుధ బలాలకోసం విశేషంగా ఆయుధసామగ్రిని ఖరీదు చేస్తున్నట్లు తమకడ నిదర్శనలు కలవనికూడా వీరు అన్నారు.

డచ్-రిపబ్లిక్ సంభాషణలు

త్వరలోనే తిరిగి ప్రారంభం

డచ్ ప్రభుత్వానికి, ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హాటాకు మధ్య త్వరలోనే సంభాషణలు పునఃప్రారంభం కాగలవని బటేవియాలో విశ్వసనీయులైన డచ్ వర్గాలవారు అన్నారు.

త్రైరాజ్య మధ్యవర్తి సంఘంతో నిమిత్తం లేకుండా రిపబ్లిక్‌తో రాజకీయ సమాలోచనల పునఃప్రారంభానికి డచ్ ప్రభుత్వం కొత్త ఆదేశాలను సిద్ధం చేస్తున్నదట.

తమ "తుది అభిప్రాయాన్ని" వివరించే ఒక మెమొరాండాన్నిగురించి డచ్ మంత్రివర్గం యోచనలు సాగిస్తున్నదనీ, ఈ కొత్తసంభాషణలు అతి సంగ్రహంగా వుండగలవనీ డచ్ అధికార వర్గాలవారు భావిస్తున్నారు.

తమ విదేశాంగమంత్రి రిపబ్లిక్ ప్రధానితో ప్రత్యేకంగా ఒడంబడికకు వచ్చారన్న వార్తలు నిజంకావని వీరు అన్నారు.

పరిస్థితిని సమీక్షించి, సంభాషణల పునరారంభానికి గల అవకాశాలను మాత్రమే హాటా స్టిక్కర్లు పరిశీలించారని వీరు అన్నారు.

తూర్పు పంజాబ్ ప్రభుత్వంవారు కుటీర పరిశ్రమలద్వారా వస్త్రోత్పత్తిని అధికతరం చేయడానికి యత్నిస్తున్నట్లు సిమ్లావార్త.

బెర్లిన్: బ్లాకేడ్ తొలగించే పక్షంలోనే తిరిగి నాలుగురాజ్యాల చర్చలు

బ్రిటన్, యునైటెడ్‌స్టేట్స్‌ల పునరుద్ఘాటన

పారిస్, నవంబర్ 17—

అయిదుమాసాలుగా కొనసాగుతున్న బెర్లిన్ బ్లాకేడ్ ఎప్పుడు తొలగించబడగలదో అప్పుడే బెర్లిన్ వివాదపరిష్కారానికై అగ్రరాజ్య చతుష్టయం సంభాషణలు ప్రారంభం కాగలవని బ్రిటన్, అమెరికాలు లీ-ఇవాట్‌లు చేసిన విజ్ఞాపనకు సమాధాన మీయవచ్చునని అనుకొంటున్నారు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్, మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ ఇరువురు గత శనివారంనాడు చేసిన విజ్ఞాపనకు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు వేరువేరుగా సమాధాన మిస్తాయని అనుకొంటున్నారు.

బెర్లిన్‌సమస్యా పరిష్కారానికి తాము ఎప్పుడు సిద్ధంగానేవున్నామని, అయితే బెర్లిన్ బ్లాకేడ్ ఒక్కటే ఒడంబడికకు ప్రతిబంధకంగావుందనీ, ఈ ప్రతిబంధకం తొలగిన ఉత్తరక్షణంలో సంభాషణలు ప్రారంభిస్తామని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు తెలుపవచ్చునట.

ముఖాముఖి చర్చలు విఫలమై, బ్లాకేడ్ కొనసాగడంతో తాము భద్రతా సంఘానికి ఫిర్యాదు చేశామనీ, భద్రతాసంఘంలో మెజారిటీ అభిప్రాయం తమకే అనుకూలంగా వున్నా, సంఘం తాలూకు ప్రయత్నాన్ని రష్యా వీటో ప్రయోగించి విఫలంచేసిందనీ, ప్రస్తుతానికి తమ ఫిర్యాదు ఎజెండాలో వున్నందున భద్రతాసంఘానికే పరిష్కారాధికారం కలదనీ ఈ రాజ్యాలు చెప్పగలవనుకొంటున్నారు.

ఇటీవల మధ్యవర్తిగా బెర్లిన్ వివాద పరిష్కారానికి విశేషంగా కృషిచేసిన అధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా ఏవైనా కొత్త ప్రతిపాదనలు చేస్తే, వాటిని శ్రద్ధగా పరిశీలించగలమని కూడా ఈ రాజ్యాలు తమ సమాధానంలో సూచిస్తాయని తెలుస్తున్నది.

విదేశ మంత్రుల సమావేశం

"ఇవాట్-లీ" విజ్ఞాపనను గురించి నిన్న ఇక్కడ బ్రిటిష్ విదేశాంగ మంత్రికి బదులుగా దేశీయ మంత్రి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్, అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ మార్షల్, ఫ్రెంచి విదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ షూమన్ సమావేశమైనారు."

జర్మనీలోని అమెరికన్ మిలిటరీ గవర్నర్-జనరల్ లూసియస్ క్లే నేడు పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ బెర్లిన్ నగరంపట్ల రష్యనులు అమలు జరుపుతున్న దిగ్బంధనం వచ్చే సంవత్సరంలో కూడా సాగివచ్చునని వివరిస్తూ ఈ సంవత్సరం ఆఖరులోగా బెర్లిన్ నగరాన్ని చేరడానికి రోడ్లను, రైళ్ళను వినియోగించుకోడానికి అవకాశం లభించగలదని ఆశించడానికి తగు కారణం కనుపించడంలేదని అన్నాడు.

ప్రకటన



కొద్దికాలముక్రితము సాధనఔషధాలయం ఢక్కావారిచే తయారుచేయబడు ఆయుర్వేద ఔషధములమీద తాత్కాలికముగా పెంచబడిన 12½% రేటును తీసివేసినారు గాన మా సాధన ఔషధాలయం మందుల అభిమానస్థులందరూ మా సబ్ ఏజెంట్లవద్ద క్యాటలాగు రేటుకు మాత్రమే ఖరీదు చేసికొన ప్రార్థించుచున్నాము.

శ్రీనివాసా మెడికల్ & ఫ్యాన్సీ మార్టు, రేపల్లె

హోల్ ఏజెంట్లు: సాధన ఔషధాలయము, ఢక్కా

మదరాసు రాజధానికి, దక్షిణ భారత సంస్థానములకు

గొప్ప సాంఘిక నాటకము
18-11-48 జగ్గంపేట
19-11-48 రామచంద్రపురం
20-11-48 కాకినాడ
21-11-48 దుళ్ళలోను

మల్లాది వారి

పేదపిల్ల

రచన అండ్ డైరెక్షన్:
శ్రీ మల్లాది సత్యనారాయణ
నిర్మాణము.
సంస్కార కళాసమితి — పాలకొల్లు
: తారాగణం :
మల్లాది - యజ్ఞనారాయణ - ఎమ్. వి. శాస్త్రి - ఎమ్. వి. సూరి - టి. సాహారావు - ఆర్. కోటేశ్వరమ్మ
ఆర్గనైజరు,
కంకాయల పురుషోత్తం.

ప్రకటన
టెండర్ నోటీసు

కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, పెద్దాపురం, తుని, రామచంద్రపురం, భద్రాచలం (ఏజెన్సీ) వెంకటాపురం (ఏజెన్సీ)లలోని గవర్నమెంట్ హాస్పటల్స్‌కు 1-4-1949 వ తేదీ లగాయతు ఒక సంవత్సరంవరకు కావలసిన హాస్పటల్ సామగ్రి, ఆహారపదార్థాల సరఫరా సందర్భంలో పంపే సీల్డ్ టెండర్లను 1949 జనవరి 3 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలవరకు తూర్పుగోదావరిజిల్లా మెడికల్ ఆఫీసర్ స్వీకరిస్తారు.

టెండరు షరతులు, ఏకరూప షెడ్యూల్ ముద్రిత ఫారములకు ఫారంముల సెట్టు ఒకటికి రు. 1/- చొప్పున జిల్లా మెడికల్ ఆఫీసర్ కార్యాలయంలో చెల్లించి పొందవచ్చును. ఈ ఫీజును "XXVII-మెడికల్ మిస్సలేనియస్" అనే శీర్షికకింద గవర్నమెంట్ ట్రెజరీలో జమ కట్టి, అక్కడ పొందిన చెలాన్‌ను పంపితే ఫారంములు పంపబడుతాయి.

కె. మాధవమీనన్, ఎం. బి. బి. ఎస్.
డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్,
తూర్పుగోదావరి, కాకినాడ.

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

ఎలిఫెంట్‌గేట్ బ్రిడ్జ్, బార్టిటౌన్, మద్రాసువద్ద కార్టి స్టాండ్‌వద్దను, లారీ స్టాండ్‌వద్దను ఫీజు వసూలుచేసే హక్కు, పైన తెలిపిన కార్ట్ స్టాండ్‌కు చేరివున్న ఎనిమిది బజార్లలోను అద్దెలు వసూలుచేసే హక్కు, కాంట్రాక్టును భంగపరిచిన కంట్రాక్టరు రిస్క్‌పైన అతని బాధ్యతపైన రిపన్ బిల్డింగ్స్‌లో రెవిన్యూ ఆఫీసర్ కార్యాలయంలో 24-11-48 న మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగ వేలంలో తిరిగి అమ్మబడుతుంది. ఈ హక్కు కాంట్రాక్టులో ఇక మిగిలివున్న కాలం అనగా 1-12-48 లగాయతు 31-3-1949 వరకు గల హక్కుకు సంబంధించినది. వేలంలో పాల్గొన దలచినవారు, వేలంపాటలో పాల్గొనే అధికారం కలగడం నిమిత్తం ఎర్నెస్ట్‌మనీగా రు. 500/-ను ఈ వేలంజరిపే ఉద్యోగివద్ద డిపోజిట్ చేయాలి. అమ్మకం షరతులను మద్రాసు కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసర్‌నుంచి పొందవచ్చును.

రిపన్ బిల్డింగ్స్, 15-11-1948.
బి. నరసింహం, కమిషనర్.

"సావర్కార్‌ను నేను కలుసుకోలేదు"

మదన్‌లాల్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 16—

మదన్‌లాల్ ప్రాంమూలకమైన వాఙ్మూలాన్ని చదవడం పూర్తికాగానే స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ అతనిని ప్రశ్నలు అడగటం ప్రారంభించారు.

గుప్తా అనేవారు 1949లో తనకు, ప్రొఫెసర్ జైన్‌కు ఎదుట వరదినమాట వాస్తవమేనని, అనేక దఫాలు తాను శ్రీ జైన్‌ను కలుసుకుంటూవుండేవాడినని, కాని అహ్మద్‌నగరులో తనకు ఒకపార్టీ వున్నదని, తాము గాంధీజీని హత్యచేయడానికి ఆయుధాలు, మందు గుండు సేకరిస్తున్నట్లు, సావర్కార్ తన్ను ప్రోత్సహించినట్లు జనవరి మొదటివారంలో తాను ప్రొఫెసర్ జైన్‌కు చెప్పలేదని కోర్టువారికి విజ్ఞప్తిచేశాడు. అసలు ఆ వరనెలలో తాను ప్రొఫెసర్ జైన్‌ను కలుసుకోలేదని, 1947 అక్టోబర్-డిశెంబర్‌లోకూడా ఆయనను చూడలేదనిఅంటూ, హైదరాబాదు స్టేట్‌కాంగ్రెస్‌ను బలపరచడానికి తగినంతమంది వాలంటీర్లు తనదగ్గర వున్నారని కూడా ప్రొఫెసర్ జైన్‌తో తాను చెప్పలేదని అన్నాడు. నిజాం సరిహద్దులలో వున్న అహ్మద్‌నగర్ ప్రజలు, తమ మీద సంస్థానం నుంచి ఎవరు, ఎప్పుడు దండయాత్ర చేస్తారో అన్న ఆందోళనతో వుండేవారని చెప్పాడు.

అసలు తన కోసం సావర్కార్ ఎన్నడూ కబురు పంపించలేదని, ఆయనను తాను ఎన్నడూ కలుసుకోలేదని కూడా అన్నాడు.

మిస్టర్ ఆసఫ్‌అలీ

విశాఖపట్టణానికి ఆగమనం

విశాఖపట్టణం, నవంబర్ 16—

ఒరిస్సా గవర్నర్ మిస్టర్ ఆసఫ్‌అలీ నేడు విశాఖపట్టణం వచ్చారు. జిల్లా అధికారులు ఘనమైన స్వాగతం చెప్పారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 18, గురువారం

వర్తమాన చరిత్ర

వర్తమాన చరిత్ర పాఠ్యవిషయం కావాలని మైసూర్‌లో జరిగిన నిర్ణయం అభినందించ దగినట్టిది.

ఇది యంత్రయుగం. వేగం (స్పీడ్) యంత్రయుగానికి కీలకం. రోజులో జరిగేపని గంటలో జరగాలి; గంటలో జరిగేపని నిమిషంలో జరగాలి; నిమిషంలో జరిగేపని కనురెప్పపాటులో ముగిసిపోవాలి.

"పరుగెత్తి పాలు త్రాగడంకంటె, నిలబడి నీళ్లు త్రాగడం మేలు" అనే మన స్తత్వానికి యంత్రయుగం స్వస్తి చెప్పింది. పరుగు—వడిగా పరుగు—వడివడిగా పరుగు—కాలచక్రంతో కేవలం పోటీ—లేదా మనుగడకే ముప్పు తప్పని పరిస్థితిని యంత్రయుగం కల్పించింది.

సోమరితనాన్ని ప్రశంసిస్తూ, బెర్ట్రెండ్ రస్సెల్‌ను పోలిన ఒక తత్వవేత్త వ్యాసాలు వ్రాయవచ్చు; కడుపులోని చల్ల కదలకుండా బ్రతికిన బ్రతుకే బ్రతుకని సారొయాన్‌ను పోలిన ఒక రచయిత నాటకాలను వ్రాయవచ్చు. కాని, పరుగే ఈ యుగధర్మం.

ఈ పరుగు వ్యక్తిగత జీవిత రంగంలోనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ రంగాలలో సయితం తప్పడంలేదు. "లాయిరి బొమ్మ" మారినంత త్వరగా ప్రపంచ స్వరూపం మారిపోతున్నదనడంలో అత్యుక్తి లేదు.

నిన్న సుస్థిరమైనవిగా తోచిన ప్రభుత్వాలే నేటికి తలక్రిందులై పోతున్నాయి. నిన్న పటిష్ఠమైనవిగా తోచిన ఆర్థిక, సాంఘికాది వ్యవస్థలే నేటికి పటాపంచలై పోతున్నాయి.

ప్రపంచం ఇంతగా పరుగులెత్తిపోతుండగా, మన పాఠశాలలలోను, కళాశాలలలోను బోధించబడుతున్న చరిత్రకు దాదాపు చలనమే లేదు.

ఈ విద్యాసంస్థలలో చెప్పే చరిత్ర సర్వసాధారణంగా ఇరవయ్యో శతాబ్దంలోకి అడుగైనా పెట్టదు.

ఇందువల్లనే కాబోలు నేటి మన విద్యార్థుల ఆధునిక ప్రపంచ జ్ఞానం బహుస్వల్పం.

సహాయ సంపాదక పదవీ కాంక్షతో వచ్చిన పట్టభద్రుని "బాల్కన్ రాజ్యాలేవి?" అని ప్రశ్నించగా ఈజిప్టు, ఇరాక్, ఇరాన్ మొదలైనవని ప్రత్యుత్తరం రావడం మాకు తెలుసు. "ట్రేడ్ యూనియన్" అనగా "వాణిజ్య సంఘ"మని భావించిన పట్టభద్రుడు సయితం మాకు సుపరిచితుడే.

"అబిసీనియా చక్రవర్తి పేరేమిటి?"

"లార్డ్ హాలిఫాక్స్‌కు ఇండియాతో గల సంబంధ మేమిటి?"

"సెక్రటరీ ఆఫ్ స్టేట్ అని యునైటెడ్ స్టేట్స్‌లో ఏ శాఖామంత్రిని పిలుస్తారు?"

"బెల్‌గ్రేడ్ ఏ దేశానికి రాజధాని?"

"వైట్‌హౌస్‌కు, వైట్‌హాల్‌కు భేద మేమిటి?"

"వాల్‌స్ట్రీట్ ఎక్కడిది? డౌనింగ్ స్ట్రీట్ ప్రాధాన్య మేమిటి?"

—ఇట్టి ప్రశ్నలు వేస్తే, వీటిలో సగానికైనా సరైన సమాధానాలు చెప్పే పట్టభద్రులసంఖ్య తక్కువనడం సాహసంకాదు.

సర్వజ్ఞత అసాధ్య విషయమే. కాని, పత్రికలను స్థూలంగానైనా పరికిస్తే తెలియగల విషయాలనుగురించి అజ్ఞానాన్ని ప్రదర్శించడం శోచనీయం కాదా?

ఈ శోచనీయ పరిస్థితిని తొలగించకపోతే, నేటి విద్యార్థులు రేపు తమ పౌర ధర్మాలను ఏ విధంగా నిర్వర్తించగలరు?

ఈ దృష్టినుంచి మైసూరు విద్యాధికారుల నిర్ణయం ఎంతైనా హర్షించదగింది. తక్కిన ప్రాంతాలలోకూడా ఇట్టి నిర్ణయం జరగగలదనే ఆశిస్తున్నాము.

దక్షిణాఫ్రికా నాజీ విధానం

జెయిళ్ళలో నిర్దోషులపై సైనికుల అత్యాచారాలు

బ్రిస్టల్‌లో దాదూ ప్రకటన

బ్రిస్టల్, నవంబర్ 16—

ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ యూసఫ్‌దాదూ నేటిరాత్రి ఉపన్యసిస్తూ, ఈనాడు ప్రపంచంలో ఫాశ్యసాంకారం పటవగ్గాలులేకుండా అమలు జరుగుతున్న దేశానికి దక్షిణాఫ్రికా ప్రబల నిదర్శనమన్నారు.

ఇంకా యిలా అన్నారు:—

"దక్షిణాఫ్రికా జెయిళ్ళలో స్ట్రామ్ ట్రూపర్స్ వున్నారు వీరు జెయిళ్ళలో నిర్భాగ్యులైన ఆఫ్రికన్ ఖైదీలను హింసపెడుతూ వుంటారు.

"ఏ అన్నింటిమూలంగా వర్ణజాతుల వారిలో మితిమీరిన అసంతృప్తి బయలుదేరి, శ్వేతజాతి వారిని నిర్మూలించి వేద్దామని గుసగుసలు బయలుదేరుతున్నాయి.

"శ్వేతజాతి వారి ఆధిక్యతను నిలబెట్టుకోవాలనే తలంపుతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందున, దాని గొయ్యి అదే త్రవ్వుకొంటూ వున్నది.

"శ్వేత, వర్ణజాతుల మధ్యసంఘర్షణ అత్యంత తీవ్రంగా జరగగల అవకాశం వుంది"

హిట్లర్ అనుసరించిన పద్ధతులనే దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్నదని దాదూ విమర్శించారు.

ఎరిక్‌లో చెప్పిన పచ్చి అబద్ధం

పారిస్, నవంబర్ 16—

జనరల్ అసెంబ్లీలోని ఇండియన్ ప్రతినిధి వర్గం పెద్దల వహించిన కారణంగా పండిట్ నెహ్రూ జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఉపన్యసించడం జరిగిందనీ, తన గౌరవార్థం ప్రత్యేకంగా జరిగిన సమావేశంలో దక్షిణాఫ్రికన్ భారతీయుల ప్రసక్తిని తీసుకురావడానికి నెహ్రూ సంకోచించలేదనీ దక్షిణాఫ్రికన్ ప్రతినిధి చేసిన ఆరోపణను శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ ఖండించింది.

ఆమె యీ క్రింది విధంగా ప్రకటించింది:

"దక్షిణాఫ్రికన్ ప్రతినిధికిన ఆరోపణలు పచ్చి అబద్ధాలు జనరల్ అసెంబ్లీ అధ్యక్షుని కోరికమీద మాత్రమే పండిట్ నెహ్రూ ఉపన్యసించారు. ఆయన పారిస్‌కు రాకపూర్వమే ఈ ఆహ్వానం పంపబడింది.

"ప్రవంత సమస్యలపట్ల ఇండియా విధానం పునరుద్ఘాటనే పండిట్ నెహ్రూ ఉపన్యాసం."

గత మూడు సంవత్సరాలనుంచి దక్షిణాఫ్రికాపై ఇండియా కసితీర్చుకోవాలనే విధానాన్ని అనుసరిస్తున్నదనే విమర్శకు ఆమె సమాధానమిస్తూ, "ఎక్కడ ఏ విధంగా అన్యాయం జరుగుతున్నప్పటికీ దానిమీదనే మాకు కసి. అంతకు తప్ప మాకింకేమీలేదు ఈ విషయంలో మమ్మల్ని ఏదీ అడ్డదోదు" అని ప్రకటించింది.

మద్రాస్, నవంబర్ 17—

మలబార్ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ విడుదలకై పెట్టుకోబడిన హెబియస్ కార్పస్ పిటిషన్‌కు అనుమతియిస్తూ నేడు మద్రాస్ హైకోర్టులో మిస్టర్ జస్టిస్ పి. సత్యనారాయణరావుగారు తీర్పు యిచ్చారు. మద్రాస్ ప్రజాశాంతి రక్షణ చట్టంకింద ఇప్పుడితడు వెల్లూరు సెంట్రల్ జెయిల్‌లో నిర్బంధంలో వున్నాడు. ఇతనిని వెంటనే విడుదల చేయవలసిందని న్యాయమూర్తి ఉత్తరువుజారీచేశారు.

తాజా వార్తలు

నాన్‌కింగ్, నవంబర్ 17—

సుచౌనుంచి కమ్యూనిస్టులు పారిపోయారని చైనీస్ ప్రభుత్వవర్గాలు ప్రకటించగా, కమ్యూనిస్టులు తమ బలగాలు సుచౌదాటి 50 మైళ్ళు పురోగమించాయని సుచీన్‌ను స్వాధీనం చేసుకొన్నామనీ, తమ బలాలకు, నాన్‌కింగ్‌కు మధ్య ఒక్క పెంగ్‌పూయే వున్నదనీ ప్రకటిస్తున్నారు.

కమ్యూనిస్టు ఏజంట్లనే అనుమానంపై నాన్‌కింగ్‌లో 82 మంది అరెస్టయినారు వీరిలో ఆరుగురు పత్రికా విలేఖరులు.

లండన్, నవంబర్ 15—

ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ హట్టాతో ముఖాముఖీ చర్చలు కొనసాగించవలసినదిగా ఇండొనీసియాలోని తన ప్రతినిధులను ఆదేశించడానికే డచ్ మంత్రివర్గం నేడు నిశ్చయించిందని హిల్వెర్సం రేడియో ప్రకటించింది.

"హిరోహిటో విచారణ ప్రసక్తి అసందర్భం"

తోటి జడ్జీల ప్రకటనపై జస్టిస్ పాల్ ఖండన

కలకత్తా, నవంబర్ 16—

జాపనీస్ యుద్ధనేరస్థులను విచారించిన అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంలోని ఇండియన్ జడ్జి డాక్టర్ రాధాబినోద్‌పాల్ నేడే టోకియోనుంచి కలకత్తా చేరుకొన్నారు. సైనిక న్యాయస్థానంలో తన కార్యక్రమాన్ని ముగించుకొన్న పిమ్మటనే ఈయన ఇక్కడకు వచ్చారు. పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, జపాన్ చక్రవర్తి హిరోహిటోను కూడా యుద్ధనేరాలకింద విచారించి వుండవలసిందని కొంతమంది జడ్జీలు ప్రకటించిన అభిప్రాయాన్ని ఖండించారు.

ఆయన ఇంకా యిలాఅన్నారు:

"జాపనీస్ యుద్ధనేరస్థులను విచారించిన ఏ జడ్జి అయినా, హిరోహిటో చక్రవర్తిని గురించి అటి అభిప్రాయం ప్రకటించడం మిక్కిలి అనుచితం; అది చాలా అసందర్భం కూడా.

"హిరోహిటో చక్రవర్తిని మేము విచారించనే లేదు. ఆయన దోషో, నిర్దోషో ఇదమిత్థంగా చెప్పడానికి మావద్ద సాక్ష్యాధారమేమీ లేదు."

తక్కిన జడ్జీల అభిప్రాయాలతో తాను ఏకీభవించలేదన్న విషయమై ప్రస్తావిస్తూ డాక్టర్ పాల్ ఇలా అన్నాడు: "ముద్దాయిల శిక్షకు సంబంధించినంతవరకు నేను తక్కిన జడ్జీలతో ఏమాత్రం ఏకీభవించలేదు. ముద్దాయిలలో ఎవరికి విధించబడిన శిక్షనూకూడా నేను సమర్థించలేకపోయాను. తక్కిన జడ్జీల తీర్పులను పరికించడానికి నాకు అవకాశం లేకపోయింది. తీర్పుచెప్పడానికి ఇక వారంరోజులు మాత్రమే వ్యవధివుండగా, ఆ జడ్జీల తీర్పులు పూర్తయినవి. అందువల్లనే వాటిని నేను ముందుగా చూడలేకపోయాను. నా తీర్పు గడచిన జులై నెలాఖరుకే పూర్తయినందువల్ల, తక్కిన జడ్జీలు దానిని చదవడానికి వీలుపడింది.

"జపాను తిరిగి తలయెత్తగలదు"

"అంతర్జాతీయ న్యాయస్థానంలో నియమించబడిన ప్రణాళికప్రకారం, జడ్జీలువిధించిన శిక్ష దూరప్రాచ్యంలోని మిత్రరాజ్య సైనికదళాల సుప్రీం కమాండర్‌కు నివేదింపబడు మాత్రమే. అవలు విజయానికి ఆ తీర్పునుగురించి సుప్రీం కమాండర్ పునర్నిర్ణయం చెయ్యవచ్చుకూడా.

"కోర్టులో ముద్దాయిల ప్రవర్తనమాత్రం చాలా ఆదర్శప్రాయంగావున్నది. మొదటినుంచి చివరివరకు వారు చాలా గౌరవంగా వ్యవహరించారు. తీర్పు వినేటప్పుడుకూడా వారి ముఖాలలో ఎక్కడా అసమ్మతి సూచనలు కానరాలేదు."

జనరల్ మెకార్థర్‌కు తోహోరుల అర్పిస్తూ డాక్టర్ పాల్ ఇలా అన్నాడు:

"ఆశాపీయులపట్ల—వారి ఆశయాలపట్ల, ఆదర్శాలపట్లకూడా జనరల్ మెకార్థర్ నిజానికి చాలా మిత్రభావంతోనే వ్యవహరిస్తున్నాడు."

"స్వదేశంలోవున్నా, విదేశాలలోవున్నా జపానీయులు అద్భుతమైన క్రమశిక్షణతో మెలగుతారు. అందువల్ల వారు తిరిగి తప్పక తలయెత్తగలరనే నా విశ్వాసం. అలా జరగనిపక్షంలో క్రమశిక్షణపట్ల నాకుగల విశ్వాసాన్ని కోల్పోగలను. అయితే, అపారమైన సైనికబలం గల దేశంగా జపాన్‌పునర్నిర్మింపబడకపోవచ్చు. ఇటీవలతమకు కలిగిన పరాజయంవల్ల, యుద్ధంమూలంగా ఎట్టి ప్రయోజనం వుండబోదని జపాన్‌వారు గ్రహించారు. అయితే, ఆర్థిక, పారిశ్రామిక, పునర్నిర్మాణ కార్యక్రమాలలో వారు విజయం పొందవచ్చు.

ఆసియాలో కార్మిక సమస్యలు

అంతర్జాతీయ కార్మిక సభ ఉపసంఘ సమావేశం

కాండీ, నవంబర్ 15—

ఆసియాదేశాలలో కార్మిక సమస్యలకు సంబంధించిన అంతర్జాతీయ కార్మిక మహాసభ నేడిక్కడి క్వీన్స్‌హోటల్‌లో ప్రారంభమైంది. 14 దేశాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు.

ప్రతినిధులకు స్వాగతమిస్తూ ఆసియాలో నిరుద్యోగ, దారిద్ర్య సమస్యల ప్రసక్తితెచ్చి, ఆసియా పురోభివృద్ధికి లంక తన చేతనైనంత సహాయం చేయగలదని లంక ప్రధాని సేనానాయకే అన్నాడు.

కాండీ మేయర్ ప్రతినిధులకు స్వాగతమిస్తూ పారిశ్రామిక యజమానికి, కార్మికునికి ధర్మమైన లాభం, ప్రతిఫలం లభించడానికి తగు మార్గాలను ఈ సభ సూచించి, ఆసియాలో సంఘర్షణలను తప్పించగలదని తాను భావిస్తున్నానని అన్నాడు.

ఆఫ్ఘనిస్తాన్ ప్రతినిధి ఎట్లామ్ మహమ్మద్ ఖాన్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడినాడు.

150 మంది నేపాల్ సత్యాగ్రహుల అరెస్టు

పాట్నా, నవంబర్ 15—

నూతన రాజ్యాంగ విధానంకింద నేపాల్ పౌరులకు ఒసగబడిన హక్కులను అధికారులు నిరాకరించినందుకు అసమ్మతి సూచకంగా నేపాల్ ప్రజా పంచాయత్‌వారు సత్యాగ్రహంచేసిన సందర్భంలో 150 మంది నేపాల్‌లో అరెస్టు చేయబడినట్లు తెలుస్తున్నది.

ఒక నేపాల్ సత్యాగ్రహి నేపాల్ పోలీసుల హింసకు గురియై మరణించినట్లు, సత్యాగ్రహాన్ని గురించిన వార్తలు తీవ్రంగా సెన్సార్ చేయబడుతున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ కమ్యూనిస్టుల విచారణ వాయిదా

న్యూయార్క్, నవంబర్ 15—

నేడు పన్నెండుగురు ప్రముఖ అమెరికన్ కమ్యూనిస్టుల విచారణ జరిగవలసివుంది. కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు విలియం ఫాస్టర్ గుండెజబ్బుతో బాధపడుతున్నాడని డాక్టర్లు ప్రకటించారు. విచారణవల్ల అతడికి ప్రమాదం వాటిల్లగలదని భావించి వాయిదావేశారు.

ఇండియా పేరు మార్పు

సభ్యులలో సమాధానం కుదిరేవరకు సవరణలపై చర్చను వాయిదాకు రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 17

ఇండియా పేరును "భరతవర్ష"మని, "భారత్" అని, "హిందూస్థాన్" అని మార్చవలసిందిగా రాజ్యాంగం ముసాయిదాకు ప్రతిపాదించబడిన అనేక సవరణలపై చర్చను ప్రస్తుతానికి నిలిపివేయడానికి పండిట్ గోవిందవల్లభ పంత్ ప్రతిపాదనపై నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

ముసాయిదాలో మొదటి క్లాజు అనేక సవరణలపై చర్చ పూర్తి అయిన పిమ్మట సభకు అధ్యక్షత వహించిన ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ, శ్రీ లోకనాథమిశ్రాను ఆయన నోటీసు యిచ్చిన సవరణను ప్రతిపాదించవలసిందిగా కోరారు.

ఇండియా పేరును "భరతవర్షం" అని మార్చాలని ఒక సవరణను ప్రతిపాదించడానికి ఈయన నోటీసు యిచ్చారు.

ఇంతలోనే పండిట్ గోవిందవల్లభపంత్ లేచి ఇండియా పేరును మార్చడానికై ప్రతిపాదించబడిన సవరణలన్నింటిపైన ప్రస్తుతానికి చర్చను నిలిపివేయాలని ఒక ప్రతిపాదనచేస్తూ, పేరును ఎలా మార్చాలన్న విషయమై పరిషత్తులో ఏకీభావం లేకపోవడమే ఇందుకు కారణమని, ప్రస్తుతానికి ఈ సవరణలపై చర్చవాయిదా వేయబడినపక్షంలో అందరికి సమ్మతికరం కాగల ఒకపేరును నిర్ణయించుకోడానికి అవకాశం లభించగలదని అన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ లేచి ఎంతకాలంవరకు ఈచర్చను నిలిపివేయవలెనో వివరించవలసిందిగా పండిట్ గోవింద వల్లభ పంత్‌ను కోరుతూ రాజ్యాంగంలోని మొదటిక్లాజుపైనే చర్చను వాయిదావేసినట్లయితే విదేశాలలోను స్వదేశంలోను కూడా రాజ్యాంగ పరిషత్తుపట్ల అలసత్వభావం ఏర్పడగలదని అన్నాడు (ఇంతలోనే సభలో "లేదు," "లేదు" అని నినాదాలు చెలరేగినవి.)

శ్రీ కామత్ వాదనను ఖండిస్తూ చర్చను వాయిదా వేయడంద్వారా ఆ సమస్యపై ఏకీభావానికి రాగలిగితే ప్రపంచమంతా రాజ్యాంగపరిషత్తుపట్ల గౌరవం ఎక్కువకాగలదని వివరిస్తూ పండిట్ గోవిందవల్లభపంత్ ప్రతిపాదనను సమర్థించారు. సేఠ్ గోవిందదాస్ కూడా గోవిందవల్లభపంత్ ప్రతిపాదనను సమర్థిస్తూ ప్రసంగించిన పిమ్మట పేరు మార్పే విషయమై సమాధానం కుదరడానికి తగువ్యవధి లభించేవరకు సవరణలపై చర్చను నిలిపివేస్తున్నట్లు అధ్యక్షుడు ప్రకటించాడు.

శ్రీ షా సవరణ

తదనంతరం ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు. నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చినప్పుడు ఇండియన్ యూనియన్‌కు చెందకుండావున్న భాగాలు, తదనంతరం ప్రవేశవియమావళి వ్యత్యంపై సంతకం చేయడం ద్వారాగాని, లేదా ఒడంబడికద్వారాగాని, లేదా మరొక విధంగాగాని యూనియన్‌లో చేరదలచినట్లయితే రాజ్యాంగవిధానాన్ని సవరించవలసిన అవసరంలేకుండా, ఆ ప్రాంతాలు చేరడానికి అవకాశం కల్పించడమే తన సవరణ ముఖ్యోద్దేశ్యమని ప్రొఫెసర్ షా అన్నారు.

అప్పుడు స్వతంత్రంగావున్న సంస్థానాలు కొంతకాలమైన పిమ్మట యూనియన్‌లో చేరడంద్వారా తమకు లభింపగల ప్రయోజనాలను తెలుసుకొని యూనియన్‌లో చేరడానికి ప్రయత్నించవచ్చునని, అట్టి సందర్భంలో రాజ్యాంగ విధానాన్ని సవరించవలసిన ఆవశ్యకత లేకుండా చేయుటయే తన సవరణ ఆశయమనికూడా అన్నారు.

ఈ సవరణను డాక్టర్ అంబేడ్కర్ ప్రతిఘటించగా, అందుపై జరిగిన ఓటింగ్‌లో సవరణ వీగిపోయింది.

ఇండియన్ యూనియన్‌లోని భాగాలైన రాష్ట్రాలకు, సంస్థానాలకు మధ్య పదేండ్ల అనంతరం ఎలాంటి భేదం వుండరాదని, యూనియన్‌లోని రాష్ట్రాలన్నీ గ్రామపంచాయితీ వ్యవస్థ ప్రాతిపదికగా పునర్నిర్మించబడాలని మరొక సవరణను ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించారు.

యూనియన్ అన్నిభాగాలలోను రాష్ట్రాలలోను, సంస్థానాలలోను కూడా ఆదాయంపన్నులు, న్యాయపరిపాలన, రహదారుల సౌకర్యము మొదలైనవన్నీ కూడా ఒకేవిధంగా వుండేటట్లు చేయవచ్చునని, ఆ పిమ్మట సంస్థానాలకు, రాష్ట్రాలకు మధ్య భేదం చూపడం అనవసరమని శ్రీ షా అన్నాడు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనాలు మాట్లాడుతూ ఆ సవరణలో ప్రొఫెసర్ షా నిరూపించిన అభిప్రాయాలపట్లసానుభూతి తెలుపుతూ ప్రస్తుత సెషన్‌లో అటి సవరణలు ఆమోదించడం అసమంజసమని అన్నారు. తాను కూడా ఇలాంటి సవరణలనే ప్రతిపాదించడానికి నోటీసు యిచ్చివున్నానని. అయితే ఇంతటి మార్పులు పదేండ్లలోగా జరపడం అసంభవమని వివరిస్తూ తన సవరణను ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ షాను శ్రీ అయ్యంగార్ అర్థించాడు.

ప్రొఫెసర్ షా సవరణను సమర్థిస్తూ మౌలానా హజరత్ మోహానీ మాట్లాడుతూ గాంధీజీకి తాను సోవియెట్ రాజ్యాంగ విధానాన్ని చూపించినానని, సోవియెట్ రష్యాలోని గ్రామీణవ్యవస్థ ప్రాతిపదికగా ఇండియా వ్యవస్థనుకూడా పునర్నిర్మించడానికి ఆయన మక్కువ చూపించినాడని వివరిస్తూ, కాంగ్రెస్ సంస్థయే సోవియెట్ గ్రామీణవ్యవస్థ ప్రాతిపదికపై నిర్మించబడిందని అన్నాడు.

ప్రొఫెసర్ షా సవరణను డాక్టర్ అంబేడ్కర్ ప్రతిఘటించడంచేత ఓటింగ్ పెట్టగా సవరణ వీగిపోయింది.

సూరత్ మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం

సూరత్, నవంబర్ 16—

సూరత్ మునిసిపల్ ఎన్నికలలో మొత్తం 50 స్థానాలలో 40 స్థానాలు కాంగ్రెస్‌కు లభించినవి. ఎనమండుగురు స్వతంత్ర ముస్లిం అభ్యర్థులు కాంగ్రెస్‌కు సహకరిస్తున్నందున మునిసిపాలిటీలో కాంగ్రెస్‌కే అత్యధిక మెజారిటీ కలదు. సంయుక్త నియోజకవర్గాల పద్ధతికింద సూరత్‌లో జరిగిన మొదటి ఎన్నికలు ఇవే.

ఫ్రెంచి కమ్యూనిస్టులకు రష్యన్‌బ్యాంకు సహాయం

కమ్యూనిస్టులపై తీవ్రచర్యలకు ప్రభుత్వం యోచన

పారిస్, నవంబర్ 17—

ఫ్రాన్సులో ఒక క్రమబద్ధ విధానాన్ని అనుసరించినట్లుగా చెలరేగుతున్న విధ్వంసక, దౌర్జన్య చర్యలను వారించడంకోసం ఫ్రెంచి ప్రభుత్వం పార్లమెంటు నుంచి అత్యవసరాధికారాలను కోరనున్నదని ఫ్రెంచి ప్రభుత్వ దేశీయ మంత్రి మున్యూర్ జూలెస్ మోష్ నిన్న రాత్రి జరిగిన నేషనల్ అసెంబ్లీ సమావేశంలో సూచించారు.

కమ్యూనిస్టు దేశభక్తుల (మార్క్సిస్) నాయకత్వంలో కొన్ని ముఠాలు "విప్లవ చర్యలకు" పూనుకొన్నవనీ, కమ్యూనిస్టు మార్క్సిస్ ఆదేశాలకు అనుగుణంగా విధ్వంసక చర్యలేమి, బెదరింపులేమి విపరీతంగా సాగుతున్నవనికూడా మున్యూర్ మోష్ అన్నారు.

ఈ విప్లవ చర్యలు నణచివేయడానికి చర్య తీసుకోవాలని దక్షిణ పక్ష పత్రికలు ఆందోళన చేస్తున్నవి.

పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులకు రక్షణ సౌకర్యం తొలగించడమేగాక, విధ్వంసక చర్యలు జరిపేవారికి విధ్వంసక చర్యలను ప్రోత్సహించేవారికి సమ్మెలు పేరేపించేవారికి ఐదు సంవత్సరాలవరకు జైలు శిక్ష విధించడానికి ప్రభుత్వం తలపోస్తున్నట్లు తెలుస్తున్నది.

ఫ్రెంచి, బెల్జియం కమ్యూనిస్టులకు పేరుకు ఫ్రెంచిదైనా రష్యనుల యాజమాన్యంలోని ఒక బ్యాంకుద్వారా రష్యా ధనసహాయం చేస్తున్నదని, బ్యాంకు లక్ష షేర్లలోను 99,700 షేర్లు సోవియెట్ స్టేట్ బ్యాంకులో సోవియెట్ పారిస్ స్టేట్ బ్యాంకులవనీ చెప్పి మున్యూర్ మోష్ ఇంకా ఇలా అన్నారు.

"సమ్మె చేస్తున్న కార్మికులకు విరాళాల రూపంతో వచ్చిన డబ్బు తూర్పు యూరప్‌నుంచి అందజేయబడుతున్న డబ్బులోని భాగమే అని మేము తెలుసుకొన్నాము. ఫ్రెంచి కమ్యూనిస్టు వార్తాపత్రికలు పారిస్‌లోని బ్యాంకుకు 8 కోట్ల ఫ్రాంకులు, కమ్యూనిస్టుపార్టీ, ఇతర కమ్యూనిస్టు సంస్థలు ఆరుకోట్ల ఎనభైలక్షల ఫ్రాంకులు బాకీ వున్నాయి. తూర్పు యూరప్‌నుంచి కమ్యూనిస్టు నాయకులు సమ్మెలకు విరాళాల రూపంలో 2,77,00,000 ఫ్రాంకులు ఫ్రెంచి, బెల్జియం కమ్యూనిస్టులకు అందజేయబడినవి."

శ్రీ దినకర్ దేశాయి రాజీనామా

అలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్‌నుంచి

బొంబాయి, నవంబర్ 16—

శ్రీ దినకర్ దేశాయి (అలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు) ఆ సంఘం జనరల్ కౌన్సిల్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లో కమ్యూనిస్టులు మెజారిటీగా వున్నందున వారు ఆ సంస్థను పార్టీ ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించుకుంటున్నారు. గనుక తాను తప్పనిసరిగా రాజీనామా చేయవలసివచ్చిందని శ్రీ దినకర్ దేశాయి ప్రకటించారు. సోషలిస్టులు స్థాపించిన మజ్దూర్ పంచాయత్‌లో ఆయన త్వరలో చేరనున్నారని తెలుస్తున్నది.

శ్రీ యుతులు ఎన్. ఎం. జోషీ, ఆర్. ఎస్. రూయికర్, మృణాళకాంతి బోస్, ఆర్. ఎ. ఖేడ్గికర్‌గార్లు అలిండియా ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నుంచి రాజీనామా చేసినట్లు ఇదివరకే ప్రకటించివున్నారు.

(1 వ పేజీ తరువాయి)

చేస్తున్న ప్రయత్నాలపట్ల సోవియెట్ ప్రభుత్వం అభినందనలు తెల్పుతున్నది.

"సోవియెట్ ప్రభుత్వం ఇదివరకే—అక్టోబర్ 3 వ తేదీన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులకు సమాధానం పంపుతూ, ఆగష్టు 30 వ తేదీన బెర్లిన్‌లో అగ్రరాజ్య సైన్యాధ్యక్షులుచేసిన నిర్ణయాన్ని గుర్తించాలన్నది. బెర్లిన్ సమస్యా పరిష్కారానికై అగ్రరాజ్యచతుష్టయం దీనినే ఒక ప్రాతిపదికగా భావించాలని చెప్పాము.

"దీనితోపాటే, పోట్స్‌డాం నిర్ణయాలను పురస్కరించుకొని విదేశాంగమంత్రులు బెర్లిన్ సమస్యను చర్చించాలని కూడా సోవియెట్ ప్రభుత్వం ప్రతిపాదించింది.

"సోవియెట్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ అభిప్రాయంతోనే వుంది.

జర్మనీ, ఆస్ట్రియా, జపాన్ మున్నగు వాటి సమస్యల పరిష్కారంకూడా బెర్లిన్ సమస్యా పరిష్కారాన్నిబట్టి వుండగలవనే మీ అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాము.

"అగ్రరాజ్య నాయకులు పరస్పర విశ్వాసం కలిగివుండాలనీ, స్వయంగా సంబంధాల్ని పెట్టుకోవాలనీ మీరు తెల్పిన అభిప్రాయాలతో కూడా మేము ఏకీభవిస్తున్నాము."

1 వ పేజి తరువాయి

కాశ్మీర్ యుద్ధం

కాశ్మీర్‌లో శత్రువులపై శీతకాలపు ముట్టడిని ప్రారంభించడానికి ఆదిలో అక్టోబర్ 20 వ తేదీని ముహూర్తంగా నిర్ణయించారు. కానీ, ఈలోగా విపరీత పరిస్థితులను ఎదుర్కోవలసి వచ్చినందున ఈ ముహూర్తాన్ని రెండుసార్లు వాయిదా వేయవలసి వచ్చింది. కడకు నవంబర్ 2 వ తేదీ ఉదయం 10 గంటలకు శీతకాలపు ముట్టడిని ప్రారంభించడానికి నిశ్చయం జరిగింది. తీరా ఈ ముహూర్తం సమీపిస్తూవుండగా మంచు విపరీతంగా కురవడం, దట్టమైన మేఘాలు క్రమ్ముతుండడం మొదలు పెట్టిమన సేనల కార్యక్రమానికి మరొకసారి అంతరాయం కలిగించాయి. ఎదురుగా నమీపంలోవున్న పసుపులే కనిపించనంత దట్టంగా పొగమంచుక్రమ్మేది. అయితే, ఇక్కడ ఇండియా సేనలకు నాయకత్వం వహిస్తున్న సేనాని ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితిని లక్ష్యపెట్టక ఏమైనా అనుకొన్న ముహూర్తానికి శీతకాలపు ముట్టడి ప్రారంభం కావలసిందే అని పట్టుబట్టి సైనిక కార్యక్రమాన్ని అనుకొన్న ప్రకారం నడిపించారు. పెద్దపెట్టున మొదలు పెట్టదల్చుకున్న ఈ దండయాత్రకు జయప్రదంగా, సమర్థంగా కొనసాగించడానికి అవసరమైన ముందు జాగ్రత్తలన్నిటిని తీసుకొని, సర్వం సమాయత్తంగావించారు. ఇక్కడ పగటివేళకూడా దాదాపు రాత్రివలెనే చీకటిగా వుండడాన్ని అవకాశంగా తీసుకొని మన సైనికదళాలు శత్రు సైనిక స్థావరాల వెనుక తట్టున చేరి దాడి జరిపేవి. అంతట శత్రువులు దిగ్భ్రాంతులై వెన్నిచ్చి పారిపోయేవారు.

ఇండియన్ శావర్ దళాలవారు రాత్రివేళల పనిచేసి శత్రుస్థావరానికి రెండుసందుల గజాల దూరం లోపువరకు ఒకరోడ్డును నిర్మించారు. ఇండియన్ సేనలు ఈ రోడ్డుద్వారా పురోగమించి శత్రువులపై దాడిజరిపి వారిని పారద్రోలారు. మిలిటరీ పోలీసుదళాలు ముందు వెనుకున్న ఇండియన్ సైనికదళాలకు ఈదుర్గమమైన పర్వతశ్రేణులలో శకటాలద్వారా నేమి, గుర్రాలపై నేమి అవసరమైన సప్లయిలను కడు సమర్థతతో అందజేశాయి.

నవంబర్ 2 వ తేదీని ఉదయం సరిగా 10 గంటలకు మన అగ్రగామిదళాలు శరవేగంతో పురోగమించి ఎదురుగావున్న శత్రుదళాల స్థావరాన్ని పూర్తిగా విధ్వంసం గావించాయి. ఈ చర్యలో ఇండియా సైన్యం తలపెట్టిన శీతకాలపు ముట్టడి ప్రారంభమైంది.

లియాకత్ ఆలీఖాన్‌తో అబ్బాస్, ఇబ్రహీంల సమావేశం

కరాచీ, నవంబర్ 16—

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధి నాయకుడు చౌధ్రీ గులాం అబ్బాస్, దాని అధ్యక్షుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రహీం నేడు పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌ను కలుసుకొని ప్రస్తుతం కాశ్మీర్ పరిస్థితిని గురించి ఆయనకు నివేదించారు. మిస్టర్ లియాకత్ అలీఖాన్ లండన్‌లో కాశ్మీర్ సమస్యపై బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీతోను, ఇంకా బ్రిటిష్ కామన్వెల్త్ ప్రధానులతోను జరిపిన సంభాషణలను గురించి ఆజాద్ కాశ్మీర్ నాయకులకు వివరించేవారని తెలుస్తున్నది. సర్దార్ ఇబ్రహీం తాను మరికొంత కాలంపాటు ఇక్కడ వుండి మిస్టర్ లియాకత్‌అలీఖాన్‌తో చర్చలు కొనసాగించ దల్చుకున్నానని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు.

అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభ

జయపూర్‌లో సమావేశపరచడానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 16—

జయపూర్‌లో కాంగ్రెస్ మహాసభ జరగడానికి ఒకరోజు ముందుగా అఖిలభారత యువజన కాంగ్రెస్ సమావేశం జరుగుతుంది.

జాతీయాభిమానం గల యువకులు సంఘటితులవడానికి, కాంగ్రెస్ సంస్థను బలపరచడం, దానితో యువకులు పాల్గొనడానికి అవకాశం కల్పించి కాంగ్రెస్ సంస్థ వ్యవహారాలను పవిత్రమొనర్చడం అనే ఆశయాల సంసిద్ధికై ఈ యువజనకాంగ్రెస్ మహాసభ సమావేశపరచబడుతున్నది.

దేశసేవకు ఉపకరించేవారు యువకులు. వారికి పెద్దలు మార్గదర్శకులై ప్రోత్సాహమిస్తుండాలి. అట్టి ఈ రెండువర్గాలకు మధ్య ఈ సన్నిహిత సంబంధం ఏర్పరచే ఉద్దేశంతో కూడా ఈ మహాసభ తలపెట్టబడినది.

ఈ సందర్భంలో ఇట్టి అఖిలభారత యువజన కాంగ్రెస్ మహాసభను సమావేశపరచడానికై ఇండియా రక్షణశాఖమంత్రి సర్దార్ బల్దేవ్‌సింగ్ అధ్యక్షతను ఒక సంఘాన్ని నియమించారు. ఈ సంఘానికి శ్రీ ఆర్. ఎస్. విద్యార్థి (మీరట్) కార్యదర్శి.

ఒరిస్సా మొత్తానికి మద్యనిషేధం

కేంద్రప్రభుత్వంచే ఇతోధిక ధనసహాయం

(మన విలేఖరి)

కటక్ (టపాద్వారా)

ఒరిస్సారాష్ట్రానికి వచ్చేసంవత్సరంలో ఇతోధికంగా కేంద్రప్రభుత్వం ధనసహాయం విషయమై వాగ్దానం చేసినందున మద్యనిషేధ కార్యక్రమాన్ని రాష్ట్రం మొత్తానికి వర్తింప జేయడానికి ఒరిస్సా ప్రభుత్వం మంత్రులు నిర్ణయించుకున్నారు.

హీరాకుడ్ ఆనకట్ట మున్నగు నిర్మాణాలకయే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నది. రాష్ట్రీయ ప్రభుత్వంవారు క్రొత్తగా ఒక వస్త్రాల మిల్లును స్థాపించనున్నారు. హీరాకుడ్ ఆనకట్ట సమీపంలో ఒక సిమెంటు ఫ్యాక్టరీ స్థాపన సందర్భంలో రాష్ట్రీయ ప్రభుత్వంవారు మెసర్స్ డాల్మియా ఎంటర్ ప్రైజెస్‌తో ఒడంబడిక చేసుకున్నారు.

నాన్‌కింగ్‌కు ఉత్తరంగా చాంగ్‌కై-షేక్ సైనికదళాల ఎదురు ముట్టడి

పాలస్తీనా: "శాశ్వత శాంతిస్థాపనకు తక్షణమే సంభాషణలు"

యూదు, అరబ్ పక్షాలకు భద్రతాసంఘం ఆదేశం

పారిస్, నవంబర్ 16—

పాలస్తీనాలో శాశ్వత శాంతిస్థాపన విషయమై తక్షణమే సంభాషణలను ప్రారంభించవలసినదిగా భద్రతాసంఘం యూదు అరబ్ పక్షాలకు నేడు ఉత్తరువు చేసింది.

ప్రస్తుతంలో అనేక కలహాలకు, సంఘర్షణలకు దారితీస్తున్న తాత్కాలిక యుద్ధవిరమణ సంధి స్థానే శాశ్వత పరిష్కారానికి సంధి సరిహద్దులను నిర్ణయించి, ఉభయ సేనలను ఉపసంహరించు నెగెవ్ రంగంనుంచి కూడా, తగ్గించుకొనడానికి అవకాశమిచ్చే తీర్మానాన్ని కెనడా, బెల్జియం, ఫ్రాన్సులు ప్రతిపాదించగా దానిని భద్రతాసంఘం ఆమోదించింది.

యూదీయులను ఒక ప్రభుత్వంగా తాము గుర్తించనందున వారితో రాయబారాలు జరపజాలమని అరబ్‌రాజ్యాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్‌లు సూచించాయి.

తాత్కాలిక సంధి షరతులను యూదీయులు పాటించి, నెగెవ్‌రంగంలోని తమ పూర్వపు స్థావరాలకు ఇజ్రాయల్ బలాలు ఉపసంహరించబడేవరకు తాము ఈ తీర్మానాన్ని ఆమోదించజాలమని లెబనాన్ ప్రతినిధి అన్నారు.

యూదీయులకు పేరుకుమటుకు రాజ్యం

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఈజిప్టు సూచన

పారిస్, నవంబర్ 18—

నేటి మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో కూడా పాలస్తీనా సమస్యపై చర్చ జరిగింది.

ఈ చర్చలోకూడా ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని గుర్తించకపోవటమే విభజనను అంగీకరించకపోయే అరబ్‌రాజ్యాలు స్పష్టంగా నొక్కిచెప్పాయి.

పాలస్తీనాలో బ్రిటన్ అనుసరించిన విధానం ఫలితం యూదీయుల ప్రత్యేకరాజ్య స్థాపనకు తగిన అవకాశము మిచ్చిందని పాలస్తీనా అరబ్ అగ్రనాయకుల సంఘ ప్రతినిధి అహమ్మద్ షుకేరి నేడు ఆరోపించారు.

అరబ్ అగ్రనాయకుల సంఘప్రతినిధిగా ముఖ్తసేగాక, పాలస్తీనా అరబ్ ప్రభుత్వ ప్రతినిధిగా కూడా మిస్టర్ షుకేరీ ప్రసంగిస్తూ, పాలస్తీనా విభజనకు పీయూనంలో ప్రయత్నాలు జరిగినప్పటికీ అరబ్‌రాజ్యాలు తప్పక ప్రతిఘటించగలవని, పాలస్తీనాలో అధిక సంఖ్యాకుల అభిమతాన్ని ఆమోదించేపక్షంలో, మిత్రరాజ్య సమితిలోని మెజారిటీ నిర్ణయానికి అవి అంగీకరిస్తాయని షుకేరీ అన్నారు.

పాలస్తీనా విభజనకు, ప్రత్యేక యూదురాజ్య స్థాపనకు అరబ్‌లు అంగీకరించారని పునరుద్ఘాటిస్తూ, సర్వస్వతంత్ర రాజ్య ప్రతిపత్తిలేకుండా పేరుకు మటుకు నివసించడానికి రాజ్యం ఇమ్మంటే సానుభూతితో యోచించవచ్చునని ఈజిప్టు విదేశాంగ మంత్రి అహమ్మద్ మహమ్మద్ కచాబా పాషా అన్నారు.

విలియం సిల్వెస్టర్ విడుదల

జెరూసలేం, నవంబర్ 18—

జెరూసలెం ఎలెక్ట్రిక్ కార్పొరేషన్‌లోని బ్రిటిష్ ఉద్యోగి ఫ్రెడరిక్ విలియం సిల్వెస్టర్‌పై ఇజ్రాయల్ అధికారులు శత్రువుకు ఉపకరించే బ్రాడ్‌కాస్ట్‌లు చేశాడన్న నేరానికి విధించిన ఏడేళ్ళ జైలు శిక్షను రద్దుచేస్తూ అతణ్ణి విడుదల చెయ్యవలసినదిగా ఇజ్రాయల్ సుప్రీం కోర్టు ఉత్తరువు చేసింది.

ఇతడు రేపు బ్రిటన్‌కు బయలుదేరి వెళ్లిపోతున్నారు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కార్యకలాపాలు

పని కావడం లేనందున మరొక రాజకీయసంఘం నియామకం

పారిస్, నవంబర్ 18—

అజెండాను పూర్తి చెయ్యలేక చాలా వెనుకబడివున్న జనరల్ అసెంబ్లీకి సహాయంగా మరొక రాజకీయ సమస్యల సంఘాన్ని నెలకొల్పడానికి నిన్న జనరల్ అసెంబ్లీవారు నిర్ణయించారు.

జనరల్ అసెంబ్లీలో ఇప్పటి కింకా నిర్ణయం తేలని సమస్యలు ఇంకా పదకొండు వున్నాయి.

జనరల్ అసెంబ్లీ నిర్ణయంమూలంగా రాజకీయ సంఘంవారి పరిష్కార యత్నాలకు ఇక మిగలగల సమస్యలు ఇవి:

దక్షిణాఫ్రికాలో భారతీయులు; కొరియా; పాలస్తీనా; ఫ్రాన్సు, స్పెయిన్ వివాదం; ఇటాలియన్ కాలనీలు.

ఇవికాక, ఇతర ఆరు సమస్యలు ఇంత ప్రధానమైనవి కావు. స్పెషల్ అడ్‌హాక్ సంఘంవారు వీటిని పరిష్కరించడానికి చర్చలు జరపగలరు.

అడ్‌హాక్ రాజకీయ సంఘాన్ని నియమించినప్పటికీ, గడువు తేదీ డిసెంబరు 15 నాటికి పని పూర్తి అవుతుందో లేదో సందేహమే అని రాజకీయ సంఘం అధ్యక్షుడు స్పాక్ (బెల్జియం) అన్నారు.

సుచౌ రంగంనుంచి కమ్యూనిస్టులు చెల్లాచెదరై దక్షిణ, నైరుతి దిశలకు పారిపోతున్నారట

సుషీన్‌నగరం దగ్గరకూడా వారు తిరోగమిస్తున్నారట

నాన్‌కింగ్, నవంబర్ 17

నాన్‌కింగ్‌కు 200 మైళ్ళ దూరంలోని సుచౌ నగరాన్ని కాపాడుకొంటున్న చాంగ్ కై-షేక్ సేనలు విమానదళాల సహాయంతో ఎదురుముట్టడులకు పూనుకొని, నగరాన్ని చుట్టుముట్టిన కమ్యూనిస్టు బలాలను నేడు తరుముతున్నాయని తెలుస్తున్నది.

ఇంతకుముందు వచ్చిన వార్తలు తెలిపినట్లు నాన్‌కింగ్‌కు 160 మైళ్ళ దూరంలోని సుషీన్‌ను కమ్యూనిస్టులు పట్టుకోలేదనీ, షాంటుంగ్-కియాంగ్సు సరిహద్దుమీదుగా తిరోగమిస్తున్నారనీ కూడా వ్యక్తమౌతున్నది.

ఇక్కడకు చేరిన తాజావర్తమానాలనుబట్టి సుచౌ నగరాన్ని వశపరచుకొన్నామని ముందు ప్రకటించిన కమ్యూనిస్టులు నగరం దక్షిణ, నైరుతి దిశలలో చిందరవందరగా పలాయనం సాగిస్తున్నారని తెలియవస్తున్నది.

సుచౌకు తూర్పున 93,200 మంది కమ్యూనిస్టు సైనికులు నష్టపడ్డారనీ, తాంచువాన్, సైషీ రంగంలో 8,080 మంది కమ్యూనిస్టు సైనికులు లొంగిపోయారనీ చైనీస్ ప్రభుత్వ రక్షణశాఖ మంత్రివర్గం నేడు ప్రకటించింది.

ఈ విజయాలకు ముఖ్యంగా ప్రభుత్వ విమానదళాల చర్యలే కారణమని కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

నవంబర్ ఎనిమిదవతేదీని కమ్యూనిస్టు బలాలు ముట్టడులు ప్రారంభించిన దాదిగా, విమానదళాలు కమ్యూనిస్టు బలాలపై దాడులు జరిపి, అత్యధిక నష్టం కలిగిస్తున్నవి.

ప్రభుత్వవిమానాలు సుచౌకు దక్షిణంగా సాన్‌కావో దగ్గర కమ్యూనిస్టు సేనాని జనరల్ లియో పోచెంగ్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసినవట.

తాన్‌చువాన్ దగ్గర కమ్యూనిస్టుల అదనకైతర ముట్టడిలో చిక్కుపడిన జనరల్ హువాంగ్‌పాయ్-టావో బలాలకు సహాయంగా జనరల్ చియాంగ్ మువాన్ నాయకత్వంలో వెళ్ళిన సైనికదళాలు ఇప్పుడు చెన్‌షాన్‌ను పూర్తిగా తమ ఆధీనం చేసుకొన్నవని విమానదళ కార్యాలయ ప్రకటన ఉదహరిస్తూ "సెంట్రల్ చైనా డెయిలీన్యూస్" పత్రిక తెలుపుతున్నది.

తీవ్రయుద్ధం రేగినప్పుడు సుచౌకు నిర్ద్రొక్కుకొని, నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 160 మైళ్ళ దూరంలోని సుషీన్‌ను కమ్యూనిస్టులు పట్టుకొన్నట్లు తెలియరాగానే నాన్‌కింగ్‌ప్రజలలో నైరాశ్యం హెచ్చింది.

సుచౌ భావినిగురించి ఇంతకుముందు పరస్పర విరుద్ధమైన వార్తలు ఎన్నో వచ్చినవి.

నగరాన్ని నిన్న వశపరచుకొన్నామని కమ్యూనిస్టులు ప్రకటించగా, ఇంకా ప్రభుత్వ బలాలక్రిందనే వుందని చైనీస్ ప్రభుత్వ సమాచార కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ హాలింగ్టన్ టాంగ్ అన్నారు.

చైనా రాజధాని నగరం నాన్‌కింగ్‌ను ఖాళీ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కూడా డాక్టర్ టాంగ్ అన్నారు.

ఫెంగ్‌పూ వైపుగా కమ్యూనిస్టు విజృంభణ

జనరల్ లియూపోచెంగ్‌నాయకత్వాన 80,000 మంది కమ్యూనిస్టు సైనికులు దక్షిణదిశనున్న ఫెంగ్‌పూ వైపుగా విజృంభిస్తున్నారనీ, అప్పుడే హోనాన్, అన్వీ రాష్ట్రాల సరిహద్దులలోని యుంగ్‌చెంగ్‌ను చేరుకొన్నారనీ తెలుస్తున్నది.

సుషీన్ ప్రాంతానికి ప్రభుత్వ సైన్యాధికారులు లక్షమంది సైనికులను పంపిస్తున్నారనీ, ఆ ట్రో ముక్కో ఇక తేలిపోగలదని నాన్‌కింగ్‌లోని మిలిటరీవర్గాలవారు అంటున్నారు.

ఉత్తరచైనా పరిస్థితి

మంచూరియాలోని కమ్యూనిస్టు బలాలు చైనా కుడ్యంమీదుగా ఉత్తర చైనాలోని హ్యూవింగ్ దగ్గరవున్న కమ్యూనిస్టు బలాలతో మిలాకత్ కావడానికి వస్తున్నాయి.

హ్యూవింగ్ పెకింగ్‌కు తూర్పున 180 మైళ్ళ దూరంలో వుంది.

అతిముఖ్యమైన టోంగ్‌షాన్ బొగ్గు గనుల దగ్గర తీవ్రంగా ప్రతిఘటించగలగడం కోసం ప్రభుత్వ బలాలు ఈ రంగంలో యుద్ధాలకు తలపడదలచుకోలేదట.

పెకింగ్ దగ్గర చాంగ్‌కై-షేక్ సేనలు తమ రక్షణ సౌలభ్యంకోసం శ్రేణులను కురుచ చేసుకొంటూ, టీన్‌స్టీన్‌కు ఈశాన్యంగా 110 మైళ్ళ దూరంలోని లూన్‌షీన్‌కు కొన్ని దళాలను తరలిస్తున్నవి.

టోంగ్‌షాన్ బొగ్గుగనులప్రాంతంలో రక్షణకు ప్రభుత్వ మోటారుదళాలు టీన్‌ట్సిన్ రంగంనుంచి వచ్చిపడుతున్నవి.

ప్రభుత్వోద్యోగుల నిస్పృహ

వారాంతంలో ప్రభుత్వసైన్యాల విజయంతో నాన్‌కింగ్‌లో పడిపోయిన ధరలు నేడు తిరిగి పెరిగినప్పటికీ, ఆర్థికంగా సంక్షోభం చాలామటుకు తగ్గిందని చెప్పవచ్చు.

నగరంలో బియ్యం పుష్కలంగా వుండడం వల్ల, ఉత్తరదిశను యుద్ధం ఎంత తీవ్రంగా ప్రజ్వరిల్లుతున్నప్పటికీ, నగరంలోని ప్రజలు శాంతంగా వుంటున్నారు.

"ఏమైనాసరే లొంగిపోరాదు వెనుతిరుగరాదు" అనే లక్ష్యంతోనే వ్యవహరిస్తున్నప్పటికీ, చెక్కుమంది ఉన్నత ప్రభుత్వోద్యోగులు నిస్పృహాక్రాంతులై వున్నారు.

కోమింగ్‌టాంగ్ కేంద్ర రాజకీయ సంఘం కార్యదర్శి చెన్-పులే నిద్రమందును మితిమీర సేవించడం ఫలితంగా మరణించాడని చైనీస్ పత్రికలు వ్రాస్తున్నవి.

లెజిస్లేటివ్ యువాన్ నేటి ఉదయం సమావేశమైనప్పటికీ, సివిల్ ఎజెండాలోని విషయాలపట్ల శ్రద్ధాసక్తులను వెలిబుచ్చనే లేదు.

"ఫ్లయింగ్ టైగర్స్"ను పంపడం లేదు

వాషింగ్టన్, నవంబర్ 15—

ఇదివరకటివలె మేజర్ జనరల్ చెనాల్ట్ అమెరికన్ వలంటీర్ వైమానికులతో ఫ్లయింగ్ టైగర్స్' దళాన్ని నడపనున్నాడంటూ వెలువడిన వార్తలు నిజంకావని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

లోవెట్‌తో బ్రిటిష్ రాయబారి చర్చ

వాషింగ్టన్, నవంబర్ 15—

బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్ చైనా పరిస్థితినిగురించి అమెరికన్ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్‌తో సంభాషించారు.

టీన్‌స్టీన్ నగరరక్షణకు సైనిక సమీకరణ

టీన్‌స్టీన్, నవంబర్ 17—

టీన్‌స్టీన్ నగరరక్షణకు 18 సంవత్సరాలనుంచి 45 ఏళ్ల ప్రాయంలోపు వారిని, ఇతర వయస్సులలోని వారు మరి లక్ష మందిని సమీకరించడానికి చైనీస్ ప్రభుత్వ సేనాని ఉత్తరువు చేశాడు.

ఈ లక్ష మంది నగరరక్షణ కార్యకలాపాలలో పాల్గొంటారట.

పావోటింగ్‌దగ్గర కమ్యూనిస్టు ముట్టడులు

పీపింగ్, నవంబర్ 16—

పీపింగ్ హాంకౌ రైలుమార్గంలోని పావోటింగ్ దగ్గర ప్రభుత్వ సైన్యాలపై కమ్యూనిస్టు బలాలు తీవ్రమైన ముట్టడులు జరిపారని, ఉభయపక్షాల మధ్య భీషణ సమరం రేగుతున్నదనీ తెలుస్తున్నది.

పాకిస్థాన్‌తో వాణిజ్య ఒడంబడిక చేసుకోడానికిగల అవకాశాల పరిశీలన నిమిత్తమై బెల్జియంనుంచి వాణిజ్య రాయబారవర్గం నవంబర్ 25 వ తేదీని కరాచీకి చేరనున్నదని కరాచీవార్త.

"నైరుతి ఆఫ్రికాను మలాన్ కబళించరాదంటే, తక్షణచర్య అత్యవసరం": మిత్రరాజ్యసమితిలో ఇండియా తీర్మానం

పారిస్, నవంబర్ 16—

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంక్రింద పెట్టి, ఏటేటా మిత్రరాజ్యసమితికి నివేదికలు పంపడానికి దక్షిణాఫ్రికా సమ్మతించకపోవడాన్ని నిరసిస్తూ, నైరుతి ఆఫ్రికాకు ఒక విచారణ సంఘాన్ని పంపించాలని ఇండియన్ ప్రతినిధి వర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తాను తయారుచేసిన తీర్మానాన్ని నేడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలో ప్రతిపాదించింది.

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంకింద పెట్టడానికి దక్షిణాఫ్రికాకు ఎట్టి బాధ్యత లేదనే వాదనను దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం నాయకుడు ఎరిక్‌లో పునశ్చరణ చేశారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మాట్లాడుతూ ఇలా అన్నది:

"ప్రపంచ ప్రజాశికలోని ఒక సూత్రాన్ని సంకుచితంగా వ్యాఖ్యానం చేస్తూ, ఈ సమస్య న్యాయమైనదా, కాదా అని ఈ సంఘంవారు తర్జనభర్జన చెయ్యజాలరు. నైరుతిఆఫ్రికా గురించి ధర్మకర్తృత్వం ఒడంబడిక జరిగేవరకు నైరుతి ఆఫ్రికా ప్రజల హక్కులకు ఎంత మాత్రం భంగం కలగనివ్వరాదు.

"ధర్మకర్తృత్వ సంఘం వారు శాశ్వత మాండేటు కమిషన్ స్థానాన్ని వహించడానికేమి, నైరుతి ఆఫ్రికా ప్రజలనుంచి విజ్ఞాపనలు గ్రహించడానికేమి అధికారం కలదు."

ఎరిక్‌లో వాదిస్తూ ఈ క్రింది విధంగా అన్నాడు:

"రద్దు చెయ్యబడ్డ నానాజాతి సమితి మిత్రరాజ్యసమితికి వారసత్వపు హక్కును దఖలుపరచలేదు. "ఇతర ఏర్పాట్లు" జరిగే వరకు మాండేటరీ అధికారం గల రాజ్యాలకు పరిపాలనా నిర్వహణను కొనసాగించే అధికారం యివ్వబడింది. ఈ సందర్భంగా చెయ్యబడ్డ తీర్మానంలో "ఇతర ఏర్పాట్లు." అని పేర్కొన్నారుగాని, "ధర్మకర్తృత్వపు ఏర్పాట్లు" అని పేర్కొనలేదు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ విజయలక్ష్మి పండిట్ ఇంకా యిలా అన్నది:

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టాలనే జనరల్ అసెంబ్లి ఆదేశాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం నిరాకరించడం ఇది మూడవసారి.

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టడానికి దక్షిణాఫ్రికా శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో నిరాకరించినప్పటికీ, ఎప్పటికైనా మిత్రరాజ్యాల అభిప్రాయాన్ని స్వీకరించగలదేమోనని అప్పుడు సభ్యులు దానిని విమర్శించడాన్ని మానుకున్నారు. ఈ సంగతి సభ్యులకు జ్ఞాపకంవుండే వుంటుంది.

"గత మూడుసంవత్సరాలలో జనరల్ అసెంబ్లీ చేసిన నిర్ణయాలను త్రోసిపుచ్చి, ఇప్పుడు ప్రపంచ ప్రజాశికలోని ఒక సూత్రాన్ని పట్టుకొని న్యాయాన్యాయాలపై వ్యాఖ్యానం చెయ్యజాలరు.

"నైరుతి ఆఫ్రికా ప్రజల ప్రస్తుతపు హక్కులేవి? దానిలో మాండేటరీ పరిపాలన పద్ధతి వున్నంత కాలం, అక్కడి పరిపాలన గురించి సాంవత్సరిక నివేదికలను యూనియన్ ప్రభుత్వం శాశ్వత మాండేట్ కమిషన్ పరిశీలనకు పంపించాలి. ఈ హక్కు నైరుతి ఆఫ్రికా ప్రజలకు కలదు."

విజ్ఞాపనలు తీసుకోడానికి మిత్రరాజ్యసమితికి హక్కు

నైరుతి ఆఫ్రికా ప్రజల విజ్ఞాపనలను తీసుకోడానికి మిత్రరాజ్య సమితికి హక్కుకలదని వక్కాణిస్తూ ఆమె ఇంకా యిలా అన్నది:

"నైరుతి ఆఫ్రికాప్రజలకు సంబంధించినంతవరకు ధర్మకర్తృత్వ సంఘంవారు శాశ్వత మాండేట్ కమిషన్‌గానూ వ్యవహరించడానికేమి, ఆ ప్రజలవద్దనుంచి విజ్ఞాపనలు గ్రహించడానికేమి హక్కుకలదు. దక్షిణాఫ్రికా ప్రభుత్వం తనకుతానై చర్య తీసుకున్నంత మాత్రంచేత ఈ హక్కులు పోవు."

"నైరుతి ఆఫ్రికాలో పరిపాలన సాగించడానికి మాత్రమే దక్షిణాఫ్రికాకు హక్కుకలదు. దానిపై మాండేట్‌ప్రకారం సర్వాధికారసంక్రమించదు."

"ఏ రాజ్యాలహక్కులనుగాని, అంతర్జాతీయంగా ఏర్పాట్లుజరిగి, ప్రస్తుతం అమలులో వున్న వాటినిగాని ప్రపంచ ప్రజాశిక మార్చుచెయ్యజాలదు, అవి మిత్రరాజ్యాలకు సంబంధించినవైనప్పటికీ వాటిని మార్చడానికి ప్రపంచ ప్రజాశికలోని ఏ సూత్రానికి అధికారం లేదు.

"అందుచేత మాండేటరీ అధికారం గల దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి నైరుతి ఆఫ్రికాపై సర్వాధికారాలు సంక్రమించవు."

"నైరుతి ఆఫ్రికాతో సన్నిహిత రాజకీయ సంబంధాన్ని పెట్టుకోడానికంటూ దక్షిణాఫ్రికా చర్యలు తీసుకొనబోతున్నందున ఈ విషయాన్ని నొక్కి వక్కాణిస్తున్నాను."

"నైరుతిఆఫ్రికాను కలుపుకోవాలని దక్షిణాఫ్రికా ఉద్దేశించడం లేదంటూ మనకు దక్షిణాఫ్రికన్ ప్రతినిధివర్గ నాయకుడు నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు.

"ఇప్పుడు ప్రభుత్వంలో గల నేషలిస్టుపార్టీవారు తమ విధానాన్ని ఎన్నికలప్రణాళికలో వక్కాణించి వుండగా, మనం ఇటువంటి వాగ్దానాల్ని అంగీకరించగలమా?

"నైరుతిఆఫ్రికాను కలుపుకోడానికి దక్షిణాఫ్రికా తీసుకోదలచిన చర్యల్ని కట్టిపెయ్యడానికే నేను ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

సత్వరచర్య అత్యవసరం

"మనముందుగల విషయాలను బట్టి నైరుతి ఆఫ్రికాను పరిపాలించడానికి ఎటి కొత్త ఏర్పాట్లు జరగగలవో మనకు విస్పష్టంగా తెలియదు. దక్షిణాఫ్రికా ప్రభుత్వంలోని ఆదివాసుల వ్యవహారాల కంట్రోలు శాఖవారు ఇకమీద నైరుతి ఆఫ్రికా ఆదివాసుల వ్యవహారాలను చూస్తారా? ఇదే జరిగేయెడల నైరుతి ఆఫ్రికా ఆదివాసులకు విషమంగా పరిణమించగలదు. ఉదాహరణకు మాత్రమే దీనిని పేర్కొన్నాను.

నైరుతి ఆఫ్రికాను అది కలుపుకోకుండా చెయ్యాలంటే మనం వెంటనే ఫలప్రదమైన చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించదలచాను. తక్షణభావిలో ఏమి జరగగలదో దక్షిణాఫ్రికాలోని నేషనలిస్టు పార్టీ పత్రికలు విస్పష్టం చేస్తూనే వున్నాయి.

"నైరుతి ఆఫ్రికా పరిపాలనా నిర్వహణ గురించి దక్షిణాఫ్రికా పంపిన [illegible]లోని సమాచారాలు ధర్మకర్తృత్వ సంఘ[illegible] కొంతైమైనా సంతృప్తి కలగలేదు.

"నైరుతి ఆఫ్రికాలోని అనేకమంది వ్యక్తులనుంచి, సంస్థలనుంచి మిత్రరాజ్యసమితివారికి విశేషంగా విజ్ఞాపనలు వచ్చాయి. వీటిద్వారా తెలుస్తున్న సంగతులు, దక్షిణాఫ్రికన్ ప్రతినిధి తెలుపుతున్న వాటికి పూర్తిగా విరుద్ధంగా వున్నాయి

"ఏవిధంగా చూచినా, నైరుతి ఆఫ్రికాలో పరిస్థితి అతివిషమంగా వున్నది. [illegible] ఏర్పడుతున్నది. విచారణ సంఘం వారు నైరుతి ఆఫ్రికాకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రజలతో సంభాషణలు జరపడానికి వీలుకాగలదనడంలో సందేహం లేదు. ప్రజానాయకులవద్దనుంచి విచారణసంఘంవారు విజ్ఞాపనలు తీసుకోడానికేమి ప్రభుత్వ ప్రతినిధులనే కాక ఇతర వర్గాల ప్రతినిధులనుకూడా ప్రశ్నించడానికేమి వీలుకాగలదు.

"విచారణ సంఘంవారి నివేదికను పురస్కరించుకొని ధర్మకర్తృత్వ సంఘంవారు తమ నిర్ణయాన్ని చేసి, ఈ సంవత్సరంకంటె ముందు సంవత్సరం సంతృప్తికరమైన చర్యల్ని తీసుకోగలుగుతారు."

ఎరిక్‌లో సమాధానం

చర్చలకు సమాధానమిస్తూ దక్షిణాఫ్రికన్ ప్రతినిధివర్గ నాయకుడు ఎరిక్‌లో యిలా అన్నారు:

"రాజకీయ లక్ష్యసిద్ధికై దక్షిణాఫ్రికాలో కమ్యూనిస్టులు, తదితరులు శ్వేతజాతివారికి, వర్ణజాతివారికి మధ్యవిభేదాలు రెచ్చగొడుతున్నారు.

"ఈవిధంగా ఆందోళన సాగిస్తున్నవారిలో ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ యూసఫ్ దాదూ వొకడు. దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా అతడు అచ్చువేయించిన కరపత్రాలను ఇండియన్ ప్రతినిధి వర్గంవారు పంచిపెడుతున్నారు.

"దక్షిణాఫ్రికాలో గల అనేకజాతులవారి సమస్యలను మేము పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాము. ప్రపంచంలో ఇది విశిష్టమైన ప్రయత్నం. అయితే, వివిధ జాతులవారి మధ్య సహకారం కుదరకుండా పెద్ద ఆటంకం కలిగిస్తున్నవారు కమ్యూనిస్టులు మున్నగువారు.

"దక్షిణాఫ్రికా కమ్యూనిస్టుపార్టీ నాయకులలో దాదూ వొకడు, జాతీయ, అంతర్జాతీయ ఉద్యమాలపై నివేదికను తయారు చెయ్యవలసిందని అమెరికన్ కాంగ్రెసువారు నియమించిన ఉపసంఘంవారు సయితం తమ నివేదికలో దాదూను కమ్యూనిస్టు నాయకుడుగా పేర్కొన్నారు. ప్రపంచంలో గల 500 మంది ప్రముఖ కమ్యూనిస్టులలో ఇతడు వొకడని ఉదహరించబడ్డది.

"దక్షిణాఫ్రికాలో యూరపియన్ వ్యతిరేక వుద్యమం అనేపేరుతో కమ్యూనిస్టు ప్రేరేపణక్రింద వ్యవహరిస్తున్న సంఘానికి ఇతడొక నాయకుడు. శ్వేతజాతివారికి, వర్ణజాతులవారికి మధ్య కలహాల్ని రెచ్చగొట్టడమే ఈ వుద్యమం ప్రధానాశయం.

"ఇండియన్ ప్రతినిధివర్గంవారు ఇతడిని వినియోగించుకోకుండా, ఇతడి కరపత్రాలను పంచిపెట్టకుండా వుంటే నేను ఇతడివిషయమై ఇంతశ్రద్ధగా చెప్పివుండే వాడనుకాను."

నైరుతి ఆఫ్రికాగురించి మాట్లాడుతూ ఎరిక్‌లో యిలా అన్నారు.

"తూర్పు ప్రష్యా, తూర్పు పోలెండ్, ఫిన్లెండులో కొన్ని భాగాలను రష్యన్ ప్రభుత్వం ధర్మకర్తృత్వంకింద పెట్టలేదేమి? లిథువేనియా, ఎస్తోనియా, లాట్వియాల సంగతేమిటి?"

"ప్రపంచ ప్రజాశికలోని 77 వ సూత్రం ప్రకారం దక్షిణాఫ్రికాకు గలహక్కులను అది నిర్వర్తించడానికి నిరాకరిస్తే ఆ దేనూత్రాన్ని మాపైకి ఎందుకు తేవాలి?

"మరొక సందర్భంలో నేను ఇండియన్ ప్రతినిధివర్గానికి చెప్పినట్లుగా ఆ సూత్రాన్ని ఎలాపడితేఅలా ఉపయోగించుకోరాదు."

"దక్షిణాఫ్రికా న్యాయాన్నిబట్టి—ప్రపంచ ప్రజాశిక సూత్రాన్నిబట్టి — వ్యవహరిస్తున్నది. నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టరాదనే దక్షిణాఫ్రికా వాదనలో న్యాయమున్నదని అంటూ, అయితే, నైతికంగా న్యాయంలేదని ఇప్పుడనే వారుకూడా వున్నారు."

చైనీస్ ప్రతినిధి వాదన కర్ర విరగకుండా, పాము చావకుండా వున్నదని ఎరిక్‌లో విమర్శించాడు. నైరుతి ఆఫ్రికా ఆదివాసులు ప్రభుత్వం పట్ల విశ్వాసంగా వున్నారంటూ ఆదివాసుల నాయకుల ప్రకటనలను ఉదహరించారు.

దక్షిణాఫ్రికాపై చెయ్యబడిన విమర్శల ప్రసక్తి తెచ్చి యిలా ప్రశ్నించాడు:

"దక్షిణాఫ్రికాపై నిరంతరం విమర్శలు జరుగుతూవున్న సంస్థలో, అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్న సంస్థలో సభ్యత్వం కలిగివున్నందున మనకు ప్రయోజనమేమిటని గౌరవనీయులైన వివిధ దక్షిణాఫ్రికన్ రాజకీయ నాయకులు ప్రశ్నిస్తున్నారంటే మీకు ఆశ్చర్యం కలగగలదా?"

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై రష్యన్ ప్రతినిధి విమర్శ

రష్యన్ ప్రతినిధి సారక్కిన్ మాట్లాడుతూ యిలా అన్నారు:

"దక్షిణాఫ్రికాపై చెయ్యబడిన విమర్శలను ఎరిక్‌లో అసహ్యించుకొంటూ, యుక్తాయుక్త వివక్షణ లేకుండా ఇతర దేశాలపై, ముఖ్యంగా రష్యాపై విమర్శలను నమకట్టారు.

"ఎరిక్‌లో, దక్షిణాఫ్రికా ప్రధాని మలాన్ చేసిన ప్రకటనలనుబట్టి దక్షిణాఫ్రికా మిత్రరాజ్యసమితి హెచ్చరికను సరకుగొనక తన సామ్రాజ్యవాద విధానాన్ని కొనసాగిస్తూనే వుంటుందని తెల్లమవుతున్నది.

"ధర్మ కర్తృత్వ సంఘంలో విజంగా గల

(మిగతా 4 వ పేజీలో)

ప్రకటన

మద్రాసు ప్రభుత్వం

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

శ్రీ కడప ఎలెక్ట్రిక్ సప్లయి కంపెనీ, కడప పై యాజమాన్యాన్ని ప్రభుత్వంవారు 18-11-1948 నుంచి తీసుకుంటున్నారు. ఆ రోజునుంచి దానిని గవర్నమెంట్ ఎలెక్ట్రిసిటీ సంస్థగా నడుపుతారు. అది సూపరింటెండింగ్ ఇంజనీర్, మద్రాసు ఎలెక్ట్రిసిటీ సిస్టమ్, మద్రాసు, కంట్రోల్‌కింద వుంటుంది. ఈ డిపార్టుమెంటుకు చెందిన ఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను కడపలో నియమించి వున్నారు. ఆయన కార్యాలయం పవర్ స్టేషన్ కాంపౌండ్‌లో వుంటుంది. కడపలో సర్వీసులు, బిల్లులు, కొత్త సర్వీస్ కనెక్షన్లకు దరఖాస్తులు వగైరాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆయన పేరటే జరగాలి.

ఏ. ఆర్. నారాయణరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
మద్రాస్ ఎలెక్ట్రిసిటీ.

పోర్ట్‌లెండ్ సిమెంట్

కరాచీనుంచి తెప్పించినది

ప్రస్తుతం లభించు స్థలం:

మెసర్స్ ఇండో-పాకిస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

110/111, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు

దీనిని తెప్పించుకోదలచినవారు ఈ క్రిందివారినుంచి ఆథరైజేషన్ పొందివుండాలి

ది ఆనరరీ సిమెంట్ కంట్రోలర్ టు ది గవర్నమెంట్ ఆఫ్ మెడ్రాస్, 9, మౌంట్‌రోడ్డు, మెడ్రాస్ మరియు 33, అవనాశి రోడ్డు, కోయంబుత్తూరు.

మద్రాసులో కంపెనీ గిడ్డంగులవద్ద ధర టన్ను ఒకటికి రు. 144/- వలయువారు ఈ క్రింది విలాసానికి దరఖాస్తు చేసుకోవచ్చును:

ఇండో-పాకిస్థాన్ ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

110/111, ఆర్మీనియన్ స్ట్రీట్

పోస్ట్‌బాక్స్ నం. 1367

మద్రాసు

దీనికి కావలసిన ఆథరైజేషన్లకు తగు ఏర్పాట్లను వీరు చేస్తారు

"స్వంతలాభం కొంత మానుకు, పొరుగువాడికి తోడుపడవోయ్" - నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబర్ 18—

నేడు గాంధీ మైదానంలో గురునానక్ జయంత్యుత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ, జాతీయక్షేమానికి మారుగా మత, వర్గ ప్రయోజనాలకు ప్రాధాన్య మివ్వడమేమి, దేశసౌభాగ్యానికి బదులుగా స్వలాభానికి ప్రయత్నించడమేమి కూడదని ప్రధాని పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

ఇండియా దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ ఉపన్యసిస్తూ, శిఖ్ఖులు ప్రత్యేక రాజ్యాన్ని కోరుతున్నారన్న వదంతిని నిశితంగా ఖండించారు.

ఈ సభకు దాదాపు ఒక లక్షమంది దాకా శిఖ్ఖులు హాజరైనారు. ఇండియా ఆహార శాఖా మంత్రి శ్రీ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ కూడా ఈ సభలో ఉపన్యసించారు.

ప్రధాని పండిట్ నెహ్రూ సర్దార్ బలదేవ్‌సింగ్, జయరామ్‌దాస్ దౌలత్‌రామ్‌లకు ఈ సభలో సరోపాలు, కృపాణములు బహూకరించబడినవి.

సంకుచితత్వాన్ని, మతపిపాసను, స్వార్థపరత్వాన్ని ప్రతిఘటించ వలసిందిగా ఉద్బోధిస్తూ పండిట్ నెహ్రూ ఇలా ఉపన్యసించారు:—

"ఈ శక్తులను తక్షణమే ప్రతిఘటించి వాటిని ధ్వంసం చేయకపోయినట్లయితే, దేశం విచ్ఛిత్తికి అవి దోహదం మివ్వగలవు."

"ఇతర వర్గాలకు నష్టంవాటిల్ల జేసి ఒక వర్గానికి కొంతలాభం చేకూరవచ్చు. ఈ విధంగా స్వల్పలాభాన్ని పొందిన వర్గానికి ఆ లాభంఎంతో కాలం నిలువదు సరికదా తుదకు అనర్థం అత్యధిక నష్టానికి గురియై శాశ్వతంగా తప్పదు. కాగా, ఒక వర్గం ప్రేయస్సు, దేశశ్రేయస్సు విభిన్నమైనవి కావాలవు; అవి ఏవర్గమైనా తదితర ప్రజానీకంతో తమకు సంబంధంలేదని భావించడం పూర్తిగా పొరపాటు.

"ప్రస్తుతం ఇండియా అతి క్లిష్టపరిస్థితులలో వున్నది. అందుచేత, మనం చేయదలచిన ప్రతి చర్యను సావధానంగా ఆలోచించి, ఆ చర్యకు గడంగడం అత్యవసరం. ఐకమత్యంతో, దృఢసంకల్పంతో మనం పురోగమించాలి. ఇలా మనం కృషి చేయగలిగినవారం ప్రస్తుతపరిస్థితులు మనకెంత విషమించినప్పటికీ మనల నిరోధించ జాలని అవకాశం లేకపోలేదు."

నవరాజ్యాంగం ముసాయిదా ప్రసక్తి తెచ్చి అది సంతృప్తికరమైనదనడం అసత్యమని వివరిస్తూ పండిట్‌జీ ఇలా అన్నారు:

"విభేదాలను, స్పర్థలను దాటిపోగల శక్తి అర్హంతకి ఎలాంటి ప్రాముఖ్యంలేకుండా చేయడమే అత్యంగా నవరాజ్యాంగాన్ని మనం నిర్మించవలసి వున్నది. ఐకమత్యతతో, ఒక శాస్త్రీయ స్వాతంత్ర్య చేతనాశీలతన్ని భావనతో సర్వతోముఖ్యమైన స్వరూపాన్ని ఇండియాకు చేకూర్చడమే మన ఆశయం. కాని, నూతనరాజ్యాంగం ముసాయిదా ప్రకారం మనగడమో, లేకమో అందరం కలిసి కట్టకట్టుకొని వుంటాము."

గురునానక్ ఉపదేశాలను గురించి పండిత్ నెహ్రూ ముచ్చటిస్తూ, నానక్ గురుదేవుడు ఉపదేశించిన విశాలమనస్కత్వం రాజకీయ రంగంలో ఇండియా స్వాతంత్ర్యాన్ని వరుసాధించడానికి గాంధీ మహాత్ముడు అనుసరించాడని, గురునానక్ ఉపదేశాలను విశ్వసించి వాటి ప్రకారం నడచినట్లయితే ప్రస్తుతం మనకు ఎదుర్కొన్న కొన్ని క్లిష్టసమస్యలైనా పరిష్కారం కాగలవని కూడా అన్నారు.

"ఆజన్మాంతం దేశానికి సేవ చేస్తాను"

తన జీవితంలో వూపిరి వున్నంతవరకు మాతృభూమికి సేవచేయగలనని స్పష్టపరుస్తూ, అయితే దేశం ఎప్పుడైనా వక్రమార్గాన పంచరిస్తున్నట్టు తనకు తోచినపుడు దాన్ని తన శక్తికొలది ప్రతిఘటించగలనని కూడా పండిట్ నెహ్రూ అన్నారు.

ఇండియా దేశరక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ ఉపన్యసిస్తూ, ముస్లిములకు పాకిస్తాన్ ఏర్పాటైనట్లే శిఖ్ఖులకు ప్రత్యేక శిఖ్ఖుస్తాన్ స్థాపించుకోవడంకోసం ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలను ఖండిస్తూ ఇలా అన్నారు:—

"శిఖ్ఖులనుగురించి, వారి చిత్తశుద్దినిగురించి శంకించడం బుద్ధితెలివితక్కువతనం. ఇండియాను విభజించవలసిందిగా మేము ఎన్నడూ కోరలేదు. మాతృదేశరక్షణకై ఎంతటి త్యాగాలను చేయడానికైనా మేము సర్వదా సంసిద్ధులమే. ఇకముందుకూడా అవసరమైతే మాతృదేశరక్షణకు మా ప్రాణాలర్పించడానికి మేము ఎంతమాత్రం వెనుదీయబోము."

నవరాజ్యాంగ విధానంగురించి, శిఖ్ఖులకు గల భయసందేహాలనుగురించి ముచ్చటిస్తూ, మతవిద్వేషాన్ని సమూలంగా నాశనం చేయాలన్న ఉత్సాహంతో తమకు న్యాయమైన హక్కులు కూడా నిరాకరించబడగలవేమోనని శిఖ్ఖులు భయపడుతున్నారని అన్నారు.

శిఖ్ఖుల హక్కుల సమస్య అత్యంత జటిలము, విశ్వాసఘాతకమైనదని. విజ్ఞులు అయిన నాయకుల చేతులలోనే వున్నందువల్ల శిఖ్ఖులు ఎంతమాత్రం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, శిఖ్ఖుజాతి పట్ల వారు తర్కంగా ప్రవర్తించగలరని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

కాశ్మీర్ సమస్య ప్రస్తావన తెచ్చి, అది ఇండియాలో ఒక భాగమని, సర్వదా అది ఇండియాలో ఒక భాగంగా మాత్రమే వుండగలదని వివరిస్తూ దేశరక్షణశాఖామంత్రి ఇంకా ఇలా అన్నారు:—

"కాశ్మీరు జయించగలనన్న ఆశ పాకిస్తాన్‌కు పోయింది. ఇప్పటికీ ఎలాగైనా కాశ్మీరును జయించాలన్న పట్టుదలతో పాకిస్తాన్ యుద్ధాన్ని కొనసాగించినట్టయితే, ఆర్థికంగా అది సర్వనాశనం కావడం తథ్యం."

ఇండో-పాకిస్తాన్ సరిహద్దు సంఘర్షణల ప్రసక్తి తెచ్చి, ఈ సంఘటనల ద్వారా ఇండియాను పాకిస్తాన్ భయపెట్టగలదని ఆశించినవారందరు చాలా తప్పుగా భావించినట్లేనని, ఇట్టి సంఘటనలు తిరిగి సంభవించకుండా చేయడానికి తగిన బందోబస్తును ఇండియా చేసిందని అన్నారు. అంతేకే, ఇరుగుపొరుగు వారితో సామరస్యంగా పాకిస్తాన్ జీవించ దలచినట్లయితే అందుకు ఇండియా ఎలాంటి ప్రతిబంధకాలను కల్పించబోదనికూడా సర్దార్ బలదేవ్‌సింగ్ అన్నారు.

'జిన్నా అడుగుజాడలలో నడవవద్దు సుమా!'

శిఖ్ఖుజాతికి సర్దార్ శార్దూలసింగ్ హెచ్చరిక

లక్నో, నవంబర్ 18—

నేటిదినం గురునానక్ జయంత్యుత్సవ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు సర్దార్ శార్దూల సింగ్ కవిషేర్ ఉపన్యసిస్తూ శాసనసభలో తమకు ప్రత్యేక ప్రాతినిధ్యంకావాలని ప్రారంభించి తుదకు తమకు ప్రత్యేక రాజ్యం కావాలని శిఖ్ఖులు ఆందోళన సాగించినట్లయితే భారత విభజనకు ప్రచారంచేసిన ముస్లిములవలెనే శిఖ్ఖులుకూడా ముమ్ముందు మైనారిటీవర్గంవారు అనుభవించవలసి రాగల కష్టాలకు బాధ్యత వహించవలసి వస్తుందని హెచ్చరించారు.

ముస్లిములకు మెజారిటీగల ప్రాంతాలు కొన్ని అయినా కలవని, శిఖ్ఖులు మెజారిటీగా వున్న ప్రాంతం ఒక్కటైనా లేదని వివరిస్తూ మత పిపాసను శిఖ్ఖులు ప్రేరేపించినటయితేవారు ఇండియా ప్రజల సానుభూతిని కోల్పోవడం తథ్యమనికూడా హెచ్చరించారు.

శిఖ్ఖులకు ప్రత్యేకరాష్ట్రం యివ్వబడినట్లయితే, అటు పాకిస్తాన్‌కు ఇటు ఇండియన్ యూనియన్‌కు మధ్య వారు చిక్కుపడిపోవడం తప్పదని హెచ్చరిస్తూ శార్దూలసింగ్ ఇంకా ఇలా అన్నారు.

"మిత్రరాజ్యసమితి నమునైక ప్రభుత్వాన్ని స్థాపించాలని ప్రపంచమంతా ఆందోళన చేస్తున్న ఈ సమయంలో విభజనలో కోసం తాపత్రయపడ్డంకంటె తెలివి తక్కువతని మరొకటి లేదు."

కలకత్తా అల్లరులపట్ల ఢాకా ముస్లిముల ఆగ్రహం

తూర్పుబెంగాల్ హిందువులపై ప్రతిక్రియ తీసుకోవాలని నినాదాలు

ఢాకా, నవంబర్ 18—

కలకత్తాలో మొహరం పండుగ సందర్భంలో జరిగిన అల్లరుల ఫలితంగా ఢాకాలో పరిస్థితి ఉద్రిక్తమైనది. ఇక్కడ ముస్లిములు అసమ్మతి ప్రదర్శనలు జరిపినారు.

నిన్నరాత్రి ముస్లిములు ఢాకా నగరంలో పెద్ద వీధులలో ఊరేగుతూ కలకత్తాలో మతకలహాలు జరిగినందుకు ప్రతిక్రియ తీసుకోవాలని ఆందోళన చేశారు. వారలా ఊరేగుతూ తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ నూరుల్ అమీన్ ఇంటివద్దకువెళ్ళి "తూర్పు బెంగాల్‌లో హిందువులపై ప్రతిక్రియ తీసుకోవా"లని నినాదాలు చేశారు.

అప్పుడు తూర్పుబెంగాల్ ప్రధాని అస్వస్థతగా వున్నారు, ఆయన వారికి ఇలా జవాబిచ్చారు: 'ముస్లిములు వారి భావోద్రేకాన్ని అణగద్రొక్కుకుని, ప్రశాంతంగా వుండాలని నలహా చెబుతున్నాను, కలకత్తాలో జరిగిన సంఘర్షణల మూలంగా ఏర్పడిన పరిస్థితిని ప్రభుత్వంవారు గుర్తించివున్నారు. ఇకముందు ఎట్టి చర్య తీసుకోవాలన్నా తూర్పుబెంగాల్ ప్రభుత్వంవారు పశ్చిమబెంగాల్ అధికారులతో వ్యవహరించాలి. మత పంఘర్షణలన్ని అణచివేయాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి, ఇండియా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసివున్నాను."

కలకత్తాలో అల్లరుల సందర్భంలో అసమ్మతి సూచకనిమిత్తం జిల్లాలలో అనేకచోట్ల ముస్లిములు సభలు జరిపినట్లు తెలుస్తున్నది. ఢాకాలో కూడా నేటి సాయంకాలం బహిరంగసభ జరగవలసిందే. కాని, అట్టి సభలు సంక్షోభ కారణమౌతాయని ముస్లిమునాయకులు దానిని జరపలేదు.

కలకత్తాలో సంఘటనల ఫలితంగా తూర్పుబెంగాల్‌లోకూడా అల్లరులు బయలుదేరవచ్చునని తూర్పు బెంగాల్ ప్రభుత్వంవారు అనుమానిస్తున్నారు. అందుకై ఢాకాలోగాని, జిల్లాలలోగాని శాంతికి భంగంకలగకుండడానికై అధికారులు చర్య తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది.

బట్టలు, జనపనార, ఉక్కు, బొగ్గు మున్నగు పరిశ్రమలలో క్రమంగా ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 18—

ఇండియాలో పారిశ్రామికోత్పత్తి క్రమక్రమంగా హెచ్చుతున్నట్లు 1948వ సంవత్సరపు ఉత్పత్తి వివరాలవల్ల యిక్కడ తెలియవస్తున్నది. ఇట్టి అధికోత్పత్తివల్ల ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు సాధ్యమౌతుందని ఇండియాప్రభుత్వం ఆశిస్తున్నది.

బట్టల పరిశ్రమలో ఉత్పత్తి క్రమక్రమంగా హెచ్చుతున్నట్లు తెలుస్తున్నది. సెప్టెంబర్ 30వ తేదీతో అంతమయ్యే మూడు నెలలలోను 11,520 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి అయింది. కిందటి సంవత్సరంతో పోల్చిచూస్తే, ఒక్క బొంబాయి మిల్లులలోనే ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో నూటికి 16 వంతులు ఎక్కువ వత్తి వినియోగించబడింది. ఈ సంవత్సరానికి ప్రమాణంగా పెట్టుకొన్న 48,000 లక్షల గజాల గుడ్డ వచ్చే డిసెంబర్ నెలాఖరుకు ఇండియన్ మిల్లులలో వుత్పత్తి చెయ్యబడవచ్చుననే పేర్కొనబడుతున్నది.

జనపనార, ఉక్కు, చక్కెరవంటి ఇతర ముఖ్య పరిశ్రమలలో కూడా వుత్పత్తిలో పెరుగుదల కనబడుతూనే వున్నది సెప్టెంబర్‌లో ఇండియన్ జూట్ మిల్లులు 9000 టన్నుల తయారీ వస్తువులను వుత్పత్తిచేశాయి. చాలా నెలలనుంచీ ఇంత అధికోత్పత్తి జరగనేలేదు. జూలైనుంచి సెప్టెంబర్‌నెలవరకు 2,74,000 టన్నుల జనపనారవస్తువులు వుత్పత్తిచెయ్యబడినాయి. అంటే ఏప్రిల్‌నుంచి జూన్‌నెలవరకు జరిగిన వుత్పత్తికంటె 30,000 టన్నులు అధికమన్నమాట.

జనపనార తర్వాత మనదేశంనుంచి విశేషంగా వుత్పత్తి చెయ్యబడేది, టీ. టీ వుత్పత్తికూడా హెచ్చుతున్నట్లే కనబడుతున్నది. సాలీనా 70 కోట్ల రూపాయల విలువకల టీ ఇండియానుంచి ఎగుమతి చెయ్యబడుతున్నది. ఈ సంవత్సరం 5,500 లక్షల పౌండ్ల టీ వుత్పత్తి చెయ్యబడవచ్చునని అంచనా. ఈ యేడు 10,80,000 టన్నులకుపైగా చక్కెర వుత్పత్తి జరగవచ్చునని కూడా అంచనా వెయ్యబడుతున్నది. అంటే గత సంవత్సరంకంటె 2,00,000 టన్నుల వుత్పత్తి అధికమన్న మాట.

బెంగాల్‌లో ఉక్కు రేకులను తయారుచేసే యంత్రం చెడిపోయినందువల్ల, ఉక్కు పరిశ్రమలో ఉత్పత్తి మొదట్లో కొంతవరకు తగ్గినప్పటికీ తిరిగి పూర్వపు స్థాయిలోనే ఉత్పత్తి జరుగుతున్నది అక్టోబర్ నెలలో జమ్‌షెడ్‌పూర్‌లో 60,000 టన్నుల వుత్పత్తి జరిగింది. గడచిన పదినెలలలోను ఇంత వుత్పత్తి జరగలేదు. ఈ సంవత్సరాంతమునందలి మూడు నెలలలోను ఉక్కు పరిశ్రమలో పూర్తి వుత్పత్తి—2,50,000 టన్నుల వుత్పత్తి జరగవచ్చునని అంచనా.

బొగ్గు ఉత్పత్తిలోకూడా అభివృద్ధి కనబడుతూనే వున్నది. జూలైనుంచి సెప్టెంబర్‌వరకు 67,10,000 టన్నుల వుత్పత్తి మాత్రమే జరిగినప్పటికీ, అక్టోబర్‌నుంచి డిసెంబర్‌వరకు ప్రమాణం ప్రకారం 75 లక్షల టన్నులు వుత్పత్తి కావచ్చు. అంటే, మొత్తం సంవత్సరానికి 300 లక్షల టన్నులు వుత్పత్తి జరుగుతుందన్నమాట.

కడుపుకాలినా, కత్తులు సిద్ధ పరచుకోవాలట: పాకిస్తాన్ ప్రధాని అభిభాషణ

ముస్లింలీగ్ అవసరం నేడు మరింత హెచ్చిందట

కరాచీ, నవంబర్ 18—

నేడు పాకిస్తాన్‌ను ఎదుర్కొంటున్న అన్ని సమస్యలలోనికి పాకిస్తాన్ రక్షణ సమస్య ఒక్కటే అత్యంత ప్రధానమైనదని వివరిస్తూ, "కాలే కడుపులతో నైనా బ్రతకగలముగాని, మన స్వాతంత్ర్యాన్ని మాత్రం కోల్పోవజాలము" అని నేటి రాత్రి ఇచ్చట జరిగిన బహిరంగసభలో పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ ఉద్ఘాటించారు.

పాకిస్తాన్ అభ్యున్నతి పొందడానికి, అది చిరస్థాయిగా వర్ధిల్లడానికి ముస్లింలీగ్‌ను పునర్నిర్మించడం అత్యవసరమని, పాకిస్తాన్ సాధనకై కృషిచేసిన రోజులకంటె ముస్లింలీగ్ అవశ్యకత నేడు అధికంగా కలదని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నారు.

ఈ సందర్భంలోనే లియాకత్ అలీఖాన్ ఇంకా ఇలా అన్నారు:

"ఇండో-పాకిస్తాన్ ఉపఖండంలోని ముస్లిములందరు ముస్లింలీగ్ పతాకంకింద సమైక్యం కావలసిన అవశ్యకతను 1938లో కాయిదే ఆజామ్ వివరించారు. అప్పుడు మనలో కొందరు మనను చూచి పరిహసించారు కూడా."

"మన నాయకుడు మనకు చేసిన బోధనవల్ల, మనలను క్రమశిక్షణతో, సమైక్యంగా ముస్లింలీగ్ పతాకంకింద నడిపించినందువల్ల నేటికి మనం పాకిస్తాన్‌ను సృష్టించుకోగలిగాము. అందుచేతనే నేను సమైక్యత, క్రమశిక్షణ మరింత అవసరం.

"అందుచేత, పాకిస్తాన్ మనుగడకు, అభ్యున్నతికి ముస్లింలీగ్ ఆవశ్యకత మరింత హెచ్చింది. ముస్లింలీగ్‌ను పటిష్టంగా చేయడం ద్వారా మాత్రమే మన ఆశ్యంకు అనుగుణంగా పాకిస్తాన్‌ను సర్వశక్తి సమన్వితంగా చేయగలము కనుక, ముస్లింలీగ్‌తో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

కేపిటలిస్టులకు హెచ్చరిక

కేపిటలిస్టులను దోచుకోడానికి అవకాశమిచ్చినట్లయితే పాకిస్తాన్‌కు పురోభివృద్ధి పూజ్యంగాగలదని తెలుపుతూ లియాకత్ అలీఖాన్ ఇలా అన్నారు:—

"నాన్‌ముస్లిం కేపిటలిస్టులకు, ముస్లిం కేపిటలిస్టులకు మధ్య వ్యత్యాసం కలదని ఎందుకు భావించబడుతున్నదో నాకు అర్థంకావడంలేదు. వారెవరైనా సరే కేపిటలిస్టులకు పాకిస్తాన్‌ను దోచుకోవడానికి అవకాశం యివ్వడానికంటె ప్రధాని పదవినే నేను తేలికగా త్యజించగలను.

"పాకిస్తాన్ ఎన్నటికీ కేపిటలిస్టు రాజ్యంకాదు, కమ్యూనిస్టు రాజ్యంకూడా కాదు-కాబోదు. ఇస్లాం మత సూత్రాల ప్రకారం ప్రభుత్వం వ్యవహరించగల రాజ్యమే పాకిస్తాన్."

సామాన్య ప్రజానీకం సౌఖ్యవంతంగా జీవించజాలకపోతే, ఏదేశమూ తన స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనజాలదని వివరిస్తూ పాకిస్తాన్ అభివృద్ధికి పాకిస్తాన్ ప్రజానీకం దారిద్ర్యంనుంచి విముక్తి పొందడం అత్యవసరమని అన్నారు.

ముస్లింరాజ్యాలతో పాకిస్తాన్ సంబంధాలు

ఇస్లాంరాజ్యాలతో పాకిస్తాన్ సంబంధబాంధవ్యాల ప్రసక్తితెచ్చి, ముస్లింరాజ్యాలలోని ప్రజాసామాన్య మంతటికి పాకిస్తాన్‌పై విశేషంగా సానుభూతి కలదని అన్నారు.

ప్రభుత్వంతో లీగ్ సహకారం

ప్రతివిషయంలోను, ముఖ్యంగా పౌరరక్షణ, అని నీటికి పాల్పడిన ఉద్యోగులసంగతి తెలియజేయడంలోను తన ప్రభుత్వంతో ముస్లింలీగ్ సహకారాన్ని వాంఛిస్తున్నానని కూడా లియాకత్ అలీఖాన్ అన్నారు.

పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తులో పాకిస్తాన్‌కు వచ్చిన శరణార్థులకు ప్రాతినిధ్య విషయం ముచ్చటిస్తూ ఈ సమస్యను పరిశీలించేందుకు నియమింపబడిన ఉపసంఘం పశ్చిమ పంజాబునుంచి మరికొంతమంది ముస్లిం సభ్యులను, సింధునుంచి ఒక ముస్లిం సభ్యుని ఎన్నుకోవలసిందిగా శిఫారసు చేసిందని అన్నారు.

సింధు అసెంబ్లీలో శరణార్థులకు ప్రాతినిధ్యం వుండాలని వివరిస్తూ ఈవిషయాన్ని తాను శ్రద్ధగా ఆలోచించగలనని అన్నారు.

పాకిస్తాన్ జాతీయభాషగా ఉర్దూను నిర్ణయించాలన్న ఆందోళన ప్రసక్తితెచ్చి, ఉర్దూ ప్రభుత్వభాషగాను, జాతీయభాషగాను వుండాలని రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించిన సంగతి గమనించవలసిందిగా కోరారు.

ఉపన్యాసాన్ని ముగింపుచేస్తూ పాకిస్తాన్ రక్షణకై తమ శక్తికొలది ప్రజలు ప్రభుత్వానికి సహాయంచేయాలని లియాకత్ అలీఖాన్ అన్నారు.

అమెరికారేవు కార్మికుల సమ్మె

న్యూయార్కు, నవంబర్ 18—

అమెరికా తూర్పు తీరంలో సమ్మె సాగిస్తున్న 65 వేల మంది రేవు కార్మికుల ప్రతినిధులు ... ... సమ్మె ... ... న్యూయార్కు రేవులు ... ... గత ... ... ప్రారంభమైన ఈ సమ్మె ... ... అధికారపత్రం దృవపడుతుంది.

"క్వైట్ చైనా"

తమ దేశ పౌరులకు అమెరికన్ ఉద్యోగుల హెచ్చరిక

షాంఘై, నవంబర్ 18—

అత్యవసర పరిస్థితులు ఏర్పడే పక్షంలో షాంఘైలో నివసించే విదేశీయులను, వారి ఆస్తులను కాపాడడగు చర్యలను గురించి ఇక్కడి విదేశీయ కాన్సల్ జనరల్స్ అందరు నేడు సమావేశమై చర్చించినట్లు తెలుస్తున్నది.

కియాంగ్సు, అన్వీ, చెకియాంగ్, ఫుకెయిన్ రాష్ట్రాల నాలుగింటిలోనువున్న అమెరికన్ పౌరులను, చిక్కుపరిస్థితులలో వుండడానికి ఇష్టపడని సకుటుంబాలు వెంటనే నురక్షిత స్థానాలకు నిర్గమించవలసినదిగా అమెరికన్ అధికారులు ఇక్కడ, నాన్‌కింగ్‌లోను రెండవసారిగా హెచ్చరించడం ఫలితంగానే ఈ సమావేశం జరిగింది.

షాంఘై, నాన్‌కింగ్‌లు, కియాంగ్సు రాష్ట్రంలోనేవున్నవి.

పరిస్థితులు అతిదారుణ క్లిష్టస్వరూపం ధరిస్తూవుండడంవల్లను, ఆ తర్వాత కాలిచేసి వెళ్ళిపోగల అవకాశాలు తక్కువ కావచ్చుననే ఉద్దేశంతోను ఈ నోటీసు విడ్చామని ఇక్కడి అమెరికన్ అధికారులు అన్నారు.

నాన్‌కింగ్ ప్రాంతంలోని 150 మంది భారతీయులను ఖాళీచెయ్యవలసినదిగా ఎట్టి ఆదేశాలు ఈయలేదని నాన్‌కింగ్‌లోని ఇండియా రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు.

నాన్‌కింగ్ ప్రాంతంలోని బ్రిటిష్‌పౌరులకు ఖాళీ చేయించే విషయంలో కూడా ప్రస్తుతానికి ఎట్టి ఏర్పాట్లు జరగలేదని నాన్‌కింగ్‌లోని బ్రిటిష్ రాయబారి కార్యాలయ ప్రతినిధి అన్నారు.

నాన్‌కింగ్ ప్రాంతంలోని బ్రిటిష్ పౌరులు 100 మందిలోను, స్త్రీలు, పిల్లలు మొత్తం 16 మంది ఖాళీచెయ్యడానికి సిద్ధపడ్డారని ఇతడు అన్నాడు.

ఉద్యోగులు లేనివారు అనారోగ్యంగా వున్నవారు ఖాళీచెయ్యగోరితే హాంగ్‌కాంగ్ వరకు పంపించగలమని, ఏమైనాసరే వుండిపోగలవారికి కూడా సాధ్యమైనంత వరకు రక్షణ ఏర్పాట్లు చేస్తామని ఇక్కడి బ్రిటిష్ కాన్సల్ జనరల్ మిస్టర్ ఉర్కహార్ట్ అన్నారు.

సంపన్నులైన చైనీస్ పౌరులు కమ్యూనిస్టులవల్ల ప్రమాదం ఏర్పడ్డ ప్రాంతాలనుంచి హాంగ్‌కాంగ్, కాంటన్‌లకు విమానాలలో వస్తున్నారు.

షాంటుంగ్, హోనాన్‌లనుంచి శరణార్థులను గొపరావడంకోసం చాంగ్-కై-షేక్ ప్రభుత్వం ఏడు నౌకలను నాన్‌కింగ్‌కు పంపింది.

నీగ్రోవనిత పాటకచ్చేరి రద్దు

రంగువిభేదం ఫలితం

ఆస్టిన్, నవంబర్ 18—

న్యూయార్కు నివాసిని, ప్రఖ్యాత పియానిస్టు అయిన హాజెల్ స్కాట్ నేడు టెక్సాస్ విశ్వవిద్యాలయంలో తన కచేరికి వచ్చిన ప్రేక్షకులలో అమెరికనులు, నీగ్రోలు విడివిడిగా కూర్చున్నందుకు నిరసన తెలుపుతూ కచేరి మానివేసింది.

తాను నీగ్రోవనిత అని తెలిసివుండికూడా తన కచేరికి వచ్చిన పెద్దలు, మరొక నీగ్రో నరసన కూర్చొనడానికి ఎందుకు యిష్టగించరని పోవాలని ఆమె ప్రశ్నించింది.

ఈ కచేరికోసం దాదాపు 7 వేల టిక్కెట్లు అమ్మబడినవి. కొన్నిటికి డబ్బుతిరిగిఇచ్చివేస్తున్నారు.

3వ పేజీ తరువాయి

పరిస్థితులనుగురించి మాట్లాడుతున్నారు గనుక, ఎరిక్‌లో ఆగ్రహం వహిస్తున్నారు.

"దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి నచ్చింతగలదని అతను కార్యాలం చూపించడలచి వల్లంలకే, దక్షిణ, నైరుతి ఆఫ్రికాలలోగల జాతివిభేదాన్ని నిర్మూలించాలి. జాతివిభేదాన్ని పాటించడం ప్రపంచ ప్రజానీక సూత్రాలకు విరుద్ధం గనుక, ఆ విధానాన్ని విడిచిపుచ్చాలి."

"దక్షిణాఫ్రికాలో ప్రజలకు జాతివిభాగాలచేసి పరిపాలన సాగిస్తున్నారు, శ్వేతజాతివారి ఆధిక్యత నిలబెట్టడానికై జాతివిభేద విధానాన్ని అక్కడి ప్రభుత్వం అనుసరిస్తున్నది.

రష్యాలో ఆ విధంగాకాదు. శ్వేతజాతివారైనా, వర్ణజాతివారైనా అక్కడ అందరికి సమాన హక్కులు కలవు.

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టడం ద్వారా మాత్రమే దక్షిణాఫ్రికా తన సద్భావాన్ని ప్రదర్శించుకోగలదు."

డెన్మార్కు తీర్మానం

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రింద పెట్టాలని, పరిపాలనా నిర్వహణపై దక్షిణాఫ్రికా సాలీనా నివేదికలను పంపాలని, మాండేటరీ అధికారంతో దక్షిణాఫ్రికాయే పరిపాలనను సాగించాలని డెన్మార్కు, నార్వే, యురుగ్వేలు సంయుక్తంగా మరొక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

ధర్మకర్తృత్వం ఒడంబడికను మెజారిటీ రాజ్యాలకు అంగీకార యోగ్యంగా దక్షిణాఫ్రికా తయారుచేసి పంపడానికి ఈ తీర్మానంలో అవకాశం యివ్వబడింది.

ఇంతకుముందు జనరల్ అసెంబ్లీ సమావేశంవారు చేసిన సిఫారసును దక్షిణాఫ్రికా పాటించనందుకు విచారం తెలుపుతున్నామని అమెరికన్ ప్రతినిధి ... అన్నారు.

... ప్రతినిధి ప్రతిపాదించిన తీర్మానాన్ని ... ఇండియన్ తీర్మానాన్ని అంగీకరించవలెనని ... అన్నారు.

ఇండియన్ తీర్మానంలో పేర్కొనబడ్డరీతిగా నైరుతి ఆఫ్రికాను ... ... మిత్రరాజ్యసమితికి అధికారం లేదని వాదించారు.

★★★★★

ఫ్లెక్స్ యోరి పర్ఫిటీ బ్రోగ్ షూ

ఈ నక్షత్రాలను అనుసరించండి

★ ఫ్లెక్స్ సౌకర్యం
★ ఫ్లెక్స్ నమ్మదగినది
★ ఫ్లెక్స్ రకాలు
★ ఫ్లెక్స్ స్టయిల్
★ ఫ్లెక్స్ ప్రత్యేకత

FLEX WELTED SHOES

సుకుమారమైన షూ

మీకు కావలసిన ... ... అమ్మకందారుల వద్ద ... ...

EMBROIDERY MACHINE

కొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై పూలు, ... పనులు సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు సూదులతో సహా మిషన్ ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే

Deen Brothers, Aligarh—11

ఉబ్బసం, శ్వాసకాసకు నూతనౌషధ సృష్టి

దగ్గు, గురక, ఊపిరాడకపోవటం, ఉబ్బసం, శ్వాసకాస మీ రోగానికి మీ ప్రాయమై, ఆరోగ్యాన్ని పాడుచేసి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) కొత్తరం ... ... రక్తంలో ద్వారా అంతటా వ్యాపించి, కఫాన్ని కరిగించి బయటకు పంపుతుంది. ... మొదటిరోజునే శ్వాసబాధను ఉపశమనం చేసి ... ... మెండాకో (MENDACO) ... ... ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికీ, ... మెండాకో (MENDACO) ... ... మెండాకో (MENDACO) నుంచి ... ...

Mendaco మెండాకో

Ad. No. B. D. 10/3

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 2-0-0, మధ్యరకమై యుండిన రు. 3-8-0, పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మొదటిది కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

GUPTHA LABORATORIES (F)
4, Commercial Bldgs.
Netaji Subhas Road, Calcutta.



పాపాయి గ్లాక్సో పానానికి ఎప్పుడూ సిద్ధమే.
స్వచ్ఛమైన ఆవు పాలతో, ఐరన్, విటమిన్ "డి" చేర్చబడిన ఆహారం.... ఇది రక్తక్షీణతను, రికెట్స్ వ్యాధిని నిరోధిస్తుంది.... చెయ్యి తగలకుండా తయారైనది.

Glaxo

బిడ్డకు ఆహారం

శిశు పోషణ పద్ధతులు సూచించే "గ్లాక్సో బేబీ బుక్"కై మీ విలాసం స్పష్టంగా వ్రాస్తూ, నాలుగు అణాల స్టాంపులతో హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్, పోస్ట్‌బాక్సు 202, బొంబాయికి వ్రాయండి.

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జె. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు

మద్రాస్ గవర్నర్‌కు డి. లిట్ డిగ్రీ

అణ్ణామలై యూనివర్సిటీ సెనేట్‌కు తీర్మానం

అణ్ణామలైనగర్, నవంబర్ 14— మద్రాస్ గవర్నర్, అణ్ణామలై యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన భావనగర్ మహారాజాకు, ఆయన సతీమణికి డి. లిట్ గౌరవబిరుదును ఇచ్చి సత్కరించాలని ఒక తీర్మానాన్ని డిసెంబర్ రెండవ తేదీన జరిగే అణ్ణామలై యూనివర్సిటీ సెనేట్ సమావేశంలో శ్రీ కె. ఎమ్. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించబోతున్నాడు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ రాజా సర్ ఎమ్. ఏ. ముత్తయ్య చెట్టియార్‌కు, వైస్ ఛాన్సలర్ మిస్టర్ ఎమ్. రత్నస్వామికికూడా డి. లిట్. గౌరవ బిరుదును ప్రసాదించాలని ఆయన ఆ తీర్మానంలో పేర్కొంటారు.

జమీందారీ శాసనం తరువాత....

రాష్ట్రమంతటా రెవిన్యూమంత్రి పర్యటన

మద్రాసు, నవంబర్ 18— ఈ నెల 25 వ తేదీనాటికి మద్రాసు శాసనసభ, కౌన్సిల్‌లో జమీందారీబిల్లుమీద చర్చ పూర్తి అవుతుందని తెలుస్తున్నది.

ఆ తరువాత రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు చెన్నరాష్ట్రం అంతటా పర్యటన చేయాలని నిర్ణయించుకొన్నారు. ఈ పర్యటన ఈ నెల ఆఖరులో చేస్తారు.

రాష్ట్రంలోని మైనర్ ఇరిగేషన్ పనులన్నీ త్వరలో జరిపించడం, రాజకీయ బాధితులకు భూములు కేటాయింపు, సక్రమంగా, సవ్యంగా జరిగేటట్లు చూడటం.

ఈ ఏడాది మైనర్ ఇరిగేషన్ పనులకుగాను 87 లక్షల రూపాయలు కేటాయించబడినవి. ప్రతి సంవత్సరం కంటె ఈ ఏడాది 20 లక్షల రూపాయలు ఎక్కువగా కేటాయింపు జరిగింది. కనుక ఈ అధిక మొత్తం సద్వినియోగం కావాలని రెవిన్యూ మంత్రి అభిప్రాయపడుతున్నారు.

రాజకీయ బాధితులుగా భూముల కొరకు 13,000 మంది అర్జీలు పెట్టుకున్నారట. వీటిలో 3,000 మంది అర్జీలు రాజకీయ బాధితులు కారన్న ప్రాతిపదికతో త్రోసివేయబడ్డాయట. మిగిలినవారిలో 1,000 మందికి ఇదివరకే భూముల కేటాయింపు జరిగింది.

గ్రామాలలో పనిచేస్తున్న డాక్టర్లు

సబ్సిడీ హెచ్చింపు విషయమై మద్రాసు ప్రభుత్వం యోచన

పాలంకోట్టా, నవంబర్ 15— గ్రామాలలో పనిచేస్తున్న డాక్టర్లకు ఇచ్చే సబ్సిడీలను హెచ్చుచేయడానికి, వైద్యసౌకర్యాలకు మరి కొన్ని గ్రాంటులు మంజూరుచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎ. బి. శెట్టి నేడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ సూచించారు.

ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలనికూడా ప్రభుత్వం తలపోస్తున్నదట.

దేశీయ వైద్యంచేసే డాక్టర్లకు ఆంగ్ల వైద్యం కూడాను, భారతీయ వైద్యంలోను శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం తలపోస్తున్నదని ఆయన వెల్లడించారు.

అలంబరాయ్ తీరంలో "లైఫ్ బోట్"

చెంగల్పట్టు, నవంబర్ 18— చెంగల్పట్టు, దక్షిణ ఆర్కాట్ సరిహద్దున అలంబరాయ్ వద్ద ఒక లైఫ్‌బోట్ (నౌకా ప్రమాదం సంభవించినప్పుడు ఉపయోగించే చిన్న నావ) సముద్రతీరానికి నిన్న కొట్టుకువచ్చింది. దీనిపై "కౌకా మెక్లిక్ క్రాఫ్ ఇండియానా— 20 మందికి ప్రవేశం" అని చెక్కబడి వుంది. ఇది చాలా బరువుగా వున్నదని, 25 అడుగుల పొడవు, ఏడు అడుగుల వెడల్పు వున్నదని తెలుస్తున్నది.

మద్రాసు మంత్రులు

మద్రాసు, నవంబర్ 18— మద్రాసు ప్రభుత్వం హరిజనోద్ధరణశాఖ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు విజయవాడనుంచి, విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ కాకినాడనుంచి నేటి వుదయం చెన్నపురికి తిరిగి వచ్చారు.

చెన్నరాష్ట్రం నేషనల్ సేవింగ్స్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఎ. అయ్యాస్వామి చెట్టి కృష్ణ, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ జిల్లాలలో పర్యటనచేసి నిన్న చెన్నపురికి తిరిగి వచ్చారు.

తమిళనాడు కాంగ్రెస్ శాసనసభ్యులపై ఆంక్ష

"కంట్రోల్ వస్తువుల వ్యాపారం చేయరాదు"

మద్రాసు, నవంబర్ 18— కాంగ్రెస్ సంఘాల సభ్యులు, మద్రాస్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టి సభ్యులు కంట్రోల్ వస్తువుల వ్యాపారానికి పర్మిట్లను, లైసెన్సులను కోరరాదని నేడిక్కడ సమావేశమైన తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. ఇప్పుడు అట్టి లైసెన్సులు కలవారు వ్యాపారంచేయరాదనే నిర్ణయించుకొన్నట్లయితే కాంగ్రెసు సంఘాల సభ్యత్వానికి లేదా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సభ్యత్వానికి వెంటనే రాజీనామా యివ్వాలనికూడా కార్యవర్గం తీర్మానించింది. కాంగ్రెస్ పదవులలో వున్న న్యాయవాదులు మద్యనిషేధ చట్టంకింద, బ్లాక్ మార్కెటింగ్ నేరంకింద కేసు పెట్టబడినవారి తరఫున వాదించరాదని నిర్ణయించింది.

తమిళనాడు కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. 18 మంది సభ్యులకు 13 మంది హాజరయినారు.

తిరువాన్కూరులో తమిళులు అధికంగా ఉన్న ప్రాంతాలలో తమిళ కాంగ్రెస్ సంఘం పని చేయడానికి అఖిల భారత కాంగ్రెస్ సంఘం సత్వరచర్యలు తీసుకోవాలని, తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్ కేరళరాష్ట్ర కాంగ్రెస్ సంఘంలో చేరిపోవడానికి నిర్ణయించిన కారణంగా ఇది అత్యవసరమని కార్యవర్గం మరొక తీర్మానం చేసింది.

రైల్వే ఉద్యోగులకు వసతి

క్రొత్తగా 3,000 ఇండ్ల నిర్మాణానికి సన్నాహం

మద్రాసు, నవంబర్ 15— ఎమ్. ఎస్. ఎమ్., ఎస్. ఐ. రైల్వే రైల్వేలలో పెక్కుస్టేషనులవద్ద రైల్వే ఉద్యోగులకుగాను 1949 సంవత్సరాంతంలోగా మొత్తం 3,000 వసతి గృహాలను నిర్మించాలని తలపెట్టబడిందనీ ఇందుకు మొత్తం రూ. 1,20,00,000 లు వ్యయంకాగలవని అంచనా వేయబడిందనీ ఆ రైల్వేల పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ ప్రకటించారు.

నెలకు రూ. 130 కంటె తక్కువ జీతం గల ఉద్యోగులకు ఇవి ప్రత్యేకించబడతవి.

ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యులు

మద్రాసు, నవంబర్ 18— వచ్చే ఏడాదికి ఫిలిం సెన్సార్‌బోర్డులో క్రింది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది:

మద్రాస్ పోలీస్‌కమిషనర్ (అధికారరీత్యా అధ్యక్షుడు), సమాచారశాఖ డైరెక్టర్ (అధికారరీత్యా కన్వీనర్,) స్టేషన్‌స్టాఫ్ ఆఫీసర్, (ఫోర్ట్ సెంట్ జార్జి), మిస్టర్ ఎస్. ఎ. షఫీ మహమ్మద్ సాహెబ్ డాక్టర్ యు. కృష్ణారావు, శ్రీ పి. సంబంధ మొదలియార్, శ్రీ మునిసి సుబ్రహ్మణ్య అయ్యర్, శ్రీ మోటూరి సత్యనారాయణగారు, శ్రీ పి. బాలసుబ్రహ్మణ్య మొదలియార్, శ్రీ వి అయ్యాస్వామి నాయుడు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు, శ్రీ వసల సూర్యచంద్రరావు, శ్రీమతి ఎస్. మంజుభాషిణి, శ్రీ ఎమ్. ఆర్. విఠల్, శ్రీ కె. సుబ్రహ్మణ్యం (ఫిలిం డైరెక్టర్), శ్రీమతి సావిత్రి రాజన్, శ్రీమతి సరోజినీ వరదప్పన్, శ్రీమతి పారిజాతంనాయుడు, శ్రీమతి సి. కె. విజయరాఘవన్, శ్రీ మోహన్‌లాల్ మెహతా, శ్రీ ఎమ్ వరదరాజన్, శ్రీమతి తైలానం, శ్రీమతి కృష్ణారావు, ప్రొఫెసర్ కె. స్వామినాథన్‌గార్లు, వీరు డిసెంబరు ఎనిమిదవ తేదీని పదవీస్వీకారం చేస్తారు.

కుప్పనూర్పిడికి కొత్తరకం యంత్రం

మద్రాసు, నవంబర్ 18— బండ్లపై పెట్టించిన వస్తువులను ఎద్దులను ఉపయోగించకుండా సునాయాసంగా దించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం ఒక డిజైన్‌ను తయారుచేసి దానిప్రకారం కొన్ని సెక్షన్లను తయారు చేసింది.

ప్రభుత్వానికి చెందిన రిసెర్చి ఇంజనీరింగ్ వర్కుషాపువారు క్రొత్తగా కుప్పనూర్పిడి ఒక యంత్రాన్ని కనిపెట్టారు. దీనిని యంత్రశక్తి ద్వారాను, చేతితోకూడా ఉపయోగించవచ్చు. ఇటువంటి యంత్రాలనే విశేషంగా ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం తలపోస్తున్నది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

తెనాలి

15 వ తేదీ ఉదయం 10 గంటలకు ఆదర్శ బాలికా పాఠశాల భవనంలో గుంటూరు జిల్లాబోర్డు హిందుస్తానీ ఉపాధ్యాయుల సమావేశం శ్రీ యలమంచిలి వెంకటప్పయ్య చౌదరిగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని నలుమూలలనుంచి ఉపాధ్యాయులు హాజరై ఉత్సాహంతో సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ మోటూరి సత్యనారాయణ చౌదరిగారు రాజ్యాంగపరిషత్తు సభ్యులుగా, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు రాష్ట్రపతిగా ఎన్నుకొనబడ్డందుకు అభినందిస్తూ, ప్రభుత్వం హిందుస్తానీ ఉపాధ్యాయుల వేతనాలను ఎక్కువ చెయ్యడం విషయంలో జాప్యం చేస్తున్నందుకు నిరుత్సాహం తెలుపుతూ, వేతనాలను ఎక్కువ చేస్తూ ఉత్తరువులను వెంటనే జారీ చేయించవలసిందిగా కోరుతూ తీర్మానాలుచేశారు.

బందరు

ఉమా గోల్డ్ కవరింగు వర్క్సు కంపెనీ యజమాని తోట వెంకటసుబ్బయ్యగారు కొజ్జిలిపేటలో కట్టిన భవనంలో 10 వ తేదీ గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంలో సుబ్బయ్యగారు పండితులు, పురప్రముఖులు, స్నేహితులు, పాటి వ్యాపారస్థులకు సత్కారం చేశారు. సుబ్బయ్యగారిని కంపెనీలోని ఉద్యోగులు స్నేహితులు పుష్పమాలాలంకృతులనుచేశారు. ఈ రోజు గొప్ప సంతర్పణ చేశారు.

తాడేపల్లిగూడెం

11 వ తేదీ సాయంకాలం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పశ్చిమ గోదావరిజిల్లా సమావేశం డాక్టర్ సి. దామోదరావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి సభ్యులు హాజరైనారు. "మత్తుమందు-విధానం" అనే విషయంపై డాక్టర్ సి. ఐయుంబరావుగారు (ఏలూరు) ఒక వ్యాసం చదివారు. దానిపై విపులంగా చర్చ జరిగింది. తాడేపల్లిగూడెం తాలూకా మెడికల్ అసోసియేషన్ తరఫున సభ్యులందరికి తేనీటి విందు ఏర్పాటుచేయబడింది.

కూచిపూడి

ఇక్కడి కోగంటివారి హైస్కూలులోని బీద విద్యార్థుల సహాయార్థం శ్రీమాన్ తుమ్మల భుజంగయ్యగారు తాము జీవించినంతకాలం ప్రతి సంవత్సరం 1,000 రూపాయలు విరాళమివ్వ దానికి వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం ప్రకారం ఈ సంవత్సరం 1,000 రూపాయలు యిచ్చారు. బీదవిద్యార్థి సహాయ నిధి సంఘంవారు ఆయనకు తమ కృతజ్ఞతను తెలియజేశారు.

రాయదుర్గం

రాయదుర్గం ఎలిమెంటరీ పాఠశాల గడియారం దొంగిలించినందుకు గౌడర శరణప్పకు 3 మాసముల కారాగారశిక్ష విధించబడింది.

నెహ్రూకు ఆంధ్రుల జోహార్లు

కడపలో

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో 14 వ తేదీని కడప మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. రామమోహనరావుగారు "నెహ్రూ రీడింగ్ రూమ్‌ను" ప్రారంభోత్సవం చేసి, అందులో నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. కడప మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ పి. శేషయ్యచెట్టిగారు సభ ప్రారంభానికిముందు పతాకోత్సవం జరిపారు. పట్టణం ముఖ్యవీధులలో నెహ్రూ పటం ఊరేగించబడింది. పుంజన సంఘం, పట్టణ తాలూకా కాంగ్రెస్ కమిటీల సంయుక్త యాజమాన్యాన నెహ్రూపటం ఊరేగించబడింది. జిల్లా కాంగ్రెస్ వారుకూడా ఊరేగింపు చేశారు. ముద్దు కృష్ణ థియేటర్‌వద్ద శ్రీ కె. కోటిరెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీ కె. కోటిరెడ్డిగారి సతీమణి, శ్రీ ఎస్. రంగారెడ్డి, (ఎం. ఎల్. ఏ.) గారు, ఎన్. కంఠారెడ్డిగారు, శ్రీ బాపిరెడ్డిగారు తదితరులు ప్రసంగించారు.

మాదవరంలో

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో 14 వ తేదీన నెహ్రూ పటం గ్రామ వీధులలో ఊరేగించబడింది. రాత్రి శ్రీ తమ్మిశెట్టి వీరన్నగారి అధ్యక్షతను హరిజనపేటలో బహిరంగసభ జరిగింది. నెహ్రూ పేర "నెహ్రూ వయోజన పాఠశాల" హరిజనపేటలో స్థాపించబడింది. శ్రీ తల్లా ప్రగడ నారాయణ మూర్తిగారు నెహ్రూజీ జీవితాన్నిగురించి ఉపన్యసించి పాఠశాల ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాలకు శ్రీ వ్రత్తి శేషయ్యగారు శాశ్వత అధ్యాపకులుగా నియమింపబడ్డారు. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ పలువురు గ్రామపెద్దలు ఉపన్యసించారు.

శ్రీరంగపురంలో

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా శ్రీరంగపురంలో గ్రామవిద్యార్థి కాంగ్రెస్ కమిటీవారిచే శ్రీ తిరుమల గుడిమెళ్ల వరదాచార్యులుగారి ఆధ్వర్యాన జరుపబడింది. శ్రీ ఎమ్. వి. ఎల్. ఎన్. అప్పారావుగారు, శ్రీ ఎన్ వి. ఎస్. కుటుంబరావుగారు నెహ్రూ జీవితాన్ని గురించి ఉపన్యసించారు.

విస్సాకోడేరులో

14 వ తేదీ రాత్రి 7 గంటలకు కాంగ్రెసు కార్యాలయంలో నెహ్రూ జన్మదినోత్సవసభ జరుపబడింది. శ్రీ అబ్బయ్యశాస్త్రిగారు సభకు అధ్యక్షతవహించారు. అంసపల్లి సోదరులు వీరగేయాలాపన చేశారు. శ్రీ రాధాకృష్ణశాస్త్రి నెహ్రూ ప్రతిభా వ్యుత్పత్తులనుగూర్చి ప్రసంగించారు. తాలూకా కాంగ్రెస్‌కార్యదర్శి అంత్యోపన్యాసంతో, వందేమాతరంతో సభ సమాప్తమైనది.

విజయవాడలో

రామమోహన గ్రంథాలయహాలులో భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో నేషనల్ ఆర్ట్స్ థియేటర్స్ వారు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారిచే రచించబడిన "శకునపక్షి", శ్రీ కొప్పరపు సుబ్బారావుగారిచే రచించబడ్డ "వేసవి సాయం" నాటికలను విజయవాడ పౌరులసముఖంలో ప్రదర్శించారు.

విజయనగరంలో

ఇండియా ప్రధాని జవహర్‌లాల్ జన్మదినోత్సవ సందర్భంలో స్వరాజ్యమైదానంలో శ్రీ పనుమర్తి వీరభద్రస్వామి (ఎం. ఎల్. సి.) గారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు ఎల్. నారాయణ, పి. వెంకటసుబ్బారావుగార్లు నెహ్రూ జీవితవిశేషాన్ని గురించి ప్రసంగించారు.

కొణకంచిలో

14 వ తేదీని గ్రామకాంగ్రెస్ పక్షాన ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం శ్రీ కొణకంచి భద్రదరరావు పంతులుగారి అధ్యక్షతను గాంధి మైదానంలో జరుపబడినది. శ్రీ ముదిగంట దుర్గాప్రసాద్, శ్రీ కాకుమాను రామకోటీశ్వరరావు గారు, శ్రీ సాతులూరి రాఘవయ్యగారు, శ్రీ కొణకంచి వెంకటేశ్వరరావు, శ్రీ కొణకంచి విశ్వనాధరావుగార్లు నెహ్రూ పండితుని జీవితాన్నిగూర్చి వుపన్యసించారు. గ్రామకాంగ్రెస్ సేవాదళంవారు పూరేగింపు జరిపారు.

ఎమ్మిగనూరులో

స్వతంత్ర భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 జన్మ దినోత్సవ సందర్భంలో 14 వ తేదీ వుదయం పంచాయతీబోర్డు ఆఫీసులో త్రివర్ణ పతాక ప్రతిష్ఠించబడింది. బోర్డు అధ్యక్షులు శ్రీ ఎమ్. సోమప్పగారు పతాకోత్సవం జరిపారు. తరువాత సుందరంగా అలంకరించబడ్డ జీప్‌పై పండిట్ నెహ్రూ పటం మేళతాళాలతో ఊరేగించబడింది. ఊరేగింపులో 5000 మందిప్రజలు పాల్గొన్నారు. మధ్య మధ్య గ్రామస్థులు పటానికి మాలలు వేశారు. కొబ్బరి కాయలు కొట్టారు. డిప్యూటీ తహశీల్దార్ ఆఫీసు ఆవరణలో 1500 మంది బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది సాయంత్రం రిక్రియేషన్‌క్లబ్‌వద్ద స్కూలుప్రధానోపాధ్యాయులు శ్రీ బి. గురురాజ రావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ బి. హనుమంతరావుగారు, మహమ్మద్‌గౌస్, శ్రీ జి ఎం. గంగన్నగారు, డాక్టర్ టి. డి. ప్రసాద్ గారు, శ్రీ డి. వి. శివరావుగారు నెహ్రూను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

భీమవరంలో

పట్టణ కాంగ్రెస్ కార్యదర్శిగా అధ్యక్షతను పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సభ జరుపబడింది శ్రీ అనుముల రామగోపాల శర్మగారు నెహ్రూపండితుని జీవితాన్నిగూర్చి ఉపన్యసించారు స్కూలు ఉపాధ్యాయులు నారాయణరావుగారు ఉపన్యసించిన పిమ్మట సభ ముగింపబడింది.

గొడవర్రులో

గుంటూరు తాలూకా గొడవర్రు గ్రామంలో 14 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదిన మహోత్సవం శ్రీ మద్దినేని రామయ్య చౌదరిగారి అధిపత్యాన జరుపబడింది.

రేణిగుంటలో

14 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో రేణిగుంటలో యువజనసంఘం ఆధ్వర్యాన సభ జరిగింది శ్రీ ఓ. ఆర్ కుప్పస్వామి అయ్యంగార్ సభకు అధ్యక్షతవహించారు. శ్రీ సి. యస్. రాఘవన్‌గారు మాట్లాడుతూ, నెహ్రూ దేశసేవను ప్రశంసించారు. అధ్యక్షులు నెహ్రూ ప్రభుత్వంపై సంపూర్ణ విశ్వాసముంచవలసిందని ఉద్బోధించారు.

తిరుపతిలో

తిరుపతి పురపాలకసంఘం ప్రత్యేక సమావేశం చెయిర్మెన్ శ్రీ సి. యస్. రామయ్యగారి అధ్యక్షతను 15 వ తేదీని జరిగింది. ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో ఆయనను అభినందిస్తూ, తిరుమల కొండపైనున్న శ్రీ వెంకటేశ్వరుడు నెహ్రూకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

చీరాలలో

14 వ తేదీ సాయంకాలం రైల్వే లెవెల్ క్రాసింగ్ సమీపంలోని ఖాళీస్థలంలో చీరాల పౌరులచే నెహ్రూ పండితుని 60 వ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. నెహ్రూ చిత్రపటానికి పూలహారం వేయబడింది. సభకు శ్రీ రావుల హరిప్రసాదరావు పంతులుగారు అధ్యక్షత వహించారు. నెహ్రూ మహాశయునికి జోహారు అర్పిస్తూ, ఆయన జీవిత విశేషాలను తెలియజేస్తూ పలువురు ప్రముఖులు మాట్లాడారు. ఆర్. సీతాపతిరావుగారు బాలబాలికలకు పండ్లు పంచి పెట్టారు. సభ జరిగిన స్థలానికి "నెహ్రూ పార్కు" అని నామకరణం చేశారు. పేరాల శివాలయంవద్ద గొప్ప సభ జరిగింది. దానికి శ్రీ యన్. వెంకటేశ్వర్లుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అక్కల కోటయ్య, ప్రగడ కోటయ్య, ఆర్. డి. నాథం పంతులు, జంజనం నరసింహం, చేబ్రోలు బావన్నారాయణగార్లు నెహ్రూ జీవితాన్ని గురించి మాట్లాడారు.

యలమంచిలిలో

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో 14 వ తేదీ ఉదయం 8 గంటలకు బోర్డు హైస్కూలులో జాతీయ పతాక ప్రతిష్ఠించబడింది. హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పతాక వందనం చేశారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. ఎల్. నారాయణరావుగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ కె. వి. దేశికాచారిగారు నెహ్రూ జీవితాన్నిగురించి ప్రసంగించారు. నెహ్రూ అడుగుజాడలలో నడువవలసిందని ఆయన విద్యార్థులకు హెచ్చరించారు.

రాజంపేటలో

స్థానిక ఉన్నతపాఠశాల భవనంలో 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రాజంపేట విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యాన వినోద ప్రదర్శనాలు, సభలు జరుపబడినవి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సుబ్బయ్యగారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు. బాలబాలికలు నాటకాలు ప్రదర్శించారు. భారత మాత బుర్రకథ చెప్పబడింది సాయంత్రం స్కూలు మైదానంలో శ్రీ బొగ్గరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది పురప్రముఖులు ప్రభుత్వోద్యోగులు సభకు హాజరైనారు. శ్రీ వై. వెంకటయ్యగారు, శ్రీ కె. సీతారామయ్యగారు, శ్రీ చౌదరి నెహ్రూ రాజనీతినిగురించి ఉపన్యసించారు. హైస్కూల్ మున్షి సాహెబ్, హిందీ, ఉర్దూ భాషలలో నెహ్రూను ప్రశంసిస్తూ గీతాలు రచించి చదివారు. రఘుపతి రాఘవ కీర్తనతో భగవంతుడు నెహ్రూకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలన్న ప్రార్థనతో సభ ముగిసింది.

కోవెలకుంట్లలో

కోవెలకుంట్ల తాలూకా రేవనూరు పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్స్‌పెక్టర్ శ్రీ కె. శేషయ్యగారు 9 వ తేదీన అదే తాలూకా గోసిపాడు గ్రామంలో దేవశెట్టి మెంగన్న యింటిపై దాడిచేసి 2 తులాల గంజాయిని స్వాధీనంచేసుకుని అతనిని అగ్రగణ్య సబ్‌మజిస్ట్రేటు వద్ద కేసుపెట్టారు. సబ్ మెజిస్ట్రేటు ముద్దాయికి 2 నెలలు కఠినశిక్ష విధించారు.

కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యస్థాపనకు విద్యార్థుల కర్తవ్యం

గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ మహాసభలో ప్రముఖుల ఉద్బోధ

మాచర్ల, నవంబర్ 16— గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ నాల్గవ మహాసభ శ్రీ కందుల కోటిరెడ్డిగారి అధ్యక్షతను 13, 14 తేదీలలో మాచర్లలో జరిగింది. సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రతినిధులనేకులు హాజరైనారు. మహాసభకు రైతులు, ప్రముఖులు పెక్కుమంది వచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జ. కేశవరెడ్డిగారు ప్రతినిధులకు, యితర సదస్యులకు స్వాగతం చెప్పారు.

శ్రీ మునిరెడ్డిగారు సభను ప్రారంభించారు. ఆయన తన ఉపన్యాసంలో దేశ స్వాతంత్ర్యం కోసం విద్యార్థులు, ముఖ్యంగా ఆంధ్ర విద్యార్థులు చేసిన త్యాగాలను, పడ్డ కష్టాలను జ్ఞాపకంచేశారు. ఆయన ఆంధ్ర విద్యార్థి ఉద్యమచరిత్రను సమీక్షిస్తూ, విద్యార్థులకు మార్గదర్శకులు, ఆంధ్రులకు నాయక ప్రముఖులు అయిన ఆచార్యరంగాగారికి జోహారు లర్పించారు. ఆపిమ్మట, ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణతో జరిగే కాలయాపనను, ఇన్‌ఫ్లేషన్ నిర్మూలించి, పంచాయితీ రాజ్యస్థాపనకు ఇండియా ప్రభుత్వంతోను, జాతీయ నాయకులతోను సంపూర్ణ విశ్వాసంతో సహకరించవలసిందిగా ఆయన ఉద్బోధించారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని శిరసావహించి, ఆచార్య యన్. జి. రంగాగారి నాయకత్వాన నిర్వహింపబడే ఆంధ్ర విద్యార్థి ఉద్యమాలకు తోడ్పడవలసిందని ఆయన విద్యార్థులను హెచ్చరించారు.

తరువాత శ్రీ ఉప్పల నాగేశ్వరరావుగారు ప్రసంగించారు.

అధ్యక్షులు తమ ఉపన్యాసంలో ప్రభుత్వం, ప్రజలు, నాయకులు, విద్యార్థులకు సంబంధించిన ప్రస్తుత సమస్యలను వివరిస్తూ, వాటిని పరిష్కరించడానికై కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య సిద్ధాంతాన్ని ఆమోదించి ప్రపంచ శాంతిస్థాపనకై ఇతర దేశాలవారికి మార్గదర్శకులు కావలసిందిగా ఉద్బోధించారు. ప్రస్తుత పరిస్థితులవంటి క్లిష్ట పరిస్థితులలో విద్యార్థుల కర్తవ్యాన్ని ఆయన విశదీకరించారు.

తీర్మానాలు

అనంతరం కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య స్థాపన సిద్ధాంతాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేశారు.

శ్రీ రవీంద్రవర్మ విద్యార్థుల "నేషనల్ యూనియన్" పేర అభివృద్ధి నిరోధకం, విచ్ఛిన్నకరం అయినసంస్థను నెలకొల్పడంపట్ల తీవ్రంగా నిరసన తెలుపుతూ తీర్మానం చేశారు.

శ్రీ రవీంద్రవర్మ వర్గంతో సంబంధాన్ని పూర్తిగా వదులుకున్న రాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్‌ను అభినందిస్తూ తీర్మానంచేశారు.

విద్యార్థులు అప్పుడప్పుడు తెలియజేసే కోరికలను ప్రభుత్వం మన్నించి, విద్యార్థుల అభివృద్ధికి సహాయ పడుతుండవలసిందిగాను, ప్రతిస్కూలులోను విద్యార్థుల సహకారసంస్థను నెలకొల్పవలసిందిగాను కోరుతూ తీర్మానం చేశారు.

కడప జిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ రాయచోటి తాలూకా చిన్నమండెంలో ఈ నెల 28 వ తేదీని శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డిగారి అధ్యక్షతను జరుగుతుంది.

సర్వజనామోదమును పొందిన రాసాయనిక పదార్థముల పరిశుభ్రత ప్రమాణములు ఒక రాత్రిలో సాధ్యమయ్యేవి కావు.

మా వ్యాపారవృద్ధికి కారణం మాపై కొనుగోలుదారులకు అవిచ్ఛిన్నంగా విశ్వాసం కలిగియుండటంవలనను, సర్వజనామోదాన్ని పొంది, స్థిరపడిన పరిశుభ్రత ప్రమాణములను మేము అనుసరిస్తాము.

నూటయిరువది యేండ్లుగా ఔషధములు, వైద్య వస్తువులను తయారుచేయడములో స్మిత్, స్టాని స్ట్రీట్ అండ్ కో లిమిటెడ్ వారు అత్యధిక శ్రద్ధనువహించి ప్రత్యేకంగా పరిశ్రమచేస్తూ ఉన్నారు. ఇందువల్ల, స్టాని స్ట్రీట్ పరిశుభ్రత ప్రమాణములు లభించడమునకు అవసరమైన అనుభవజ్ఞానములూ, మనుష్య బృందమూ, పరికరములూ వారికి సమకూరినాయి. ప్రతి స్టాని స్ట్రీట్ వస్తువూ శాస్త్రజ్ఞానమునకును, అతిసమగ్రమైన పనివారల అనుభవానికిన్నీ ఎంతవరకు సాధ్యమో అంత పరిశుభ్రంగాను, ఒకేమాదిరిగాను, స్థిరత్వం కలదిగాను ఉండితీరాలి.

కొత్త స్టాని స్ట్రీట్ ధరలపట్టీ ఇప్పుడు పోస్టుద్వారా పంపేటందుకు సిద్ధంగా ఉంది. మీ ప్రతి మీకు ఇంకను అందియుండకపోతే, మాకు వ్రాయండి.

స్మిత్. స్టానిస్ట్రీట్ అండ్ కో లిమిటెడ్.,

1821 నుండి ఇండియాలో

మేలైన కెమికల్సును, ఔషధాలను, మున్నగు వస్తువులను తయారు చేస్తున్నవారు.

కలకత్తా బొంబె కాన్పూర్ మదరాస్

బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపింపినారు. మేమువిక్రయముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మి బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచున్నాము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్‌చంద్ శోభాచంద్,

కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్

95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 1.

అన్నింటికి ఉపయోగపడు సౌందర్యమునిచ్చు క్రీము

కాస్మొలిన్, పోన్ను విడువక క్రమముగా వాడుచున్న యెడల చర్మము మెత్తగాను నిర్మలమైనదిగాను వుండి, ముఖమును ఎండ వేడి, దుమ్మునుండి కాపాడి, ముడుతలు పడకుండా చేయును.

ఇది జిగటలేక, పౌడరు ముఖమునకు అంటియుండునటుల వినియోగపడు క్రీము.

కాస్మొలిన్ స్నో

అర్‌పెన్ కాస్మెటిక్ లేబొరేటరీస్, అన్నాపూర్ణ చాంబర్స్, ఫోర్టు, బొంబాయి.

AA 15.

COME WHAT MAY...


LAKSHMI

Holds the Torch of Security Brighter than ever

పాలసీదారునుగా మీకు అదే సేవయు లాభమును లభించుచున్నదా?

అవును

క్లైములు అతివేగముగా పరిష్కారమగుట వల్లను పాలసీదారులకు నిరంతర అచ్చు సేవచేతను లక్ష్మి తన అభివృద్ధిని నిలుపుకొంటూ సుస్థిరముగా నున్నది.

1947 సంవత్సరంలో క్రొత్త వ్యాపారము 4 కోట్ల 11 లక్షలు. ఆస్తుల మొత్తము దాదాపు 4 కోట్లు. జీవిత నిధి 4 కోట్లు. బోనసు వెయ్యింటికి సంవత్సరమునకు పూర్తి జీవితము రు. 10 ఎన్‌డోమెంటు రు. 8.

లక్ష్మి ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్‌ఆఫీసు: ఢిల్లీ. మద్రాసు: 4/105, ఆర్మీనియన్ స్ట్రీట్, జి. టి. కోయంబత్తూరు: 5/11 బి. ఇంపీరియల్ బ్యాంకు రోడ్, హైదరాబాదు (దక్కన్) ఆబిదురోడ్, జనరల్ మేనేజరు: దేవీచంద్ సాహనే, ఎం. ఏ.



టీ
మీ బడలిక పోగొట్టి
దాహము తీర్చుటయే గాక
మనోవికాసమును
భావ ప్రేరణమును
కుశాగ్రబుద్ధిని కలుగ జేయును
మీకు తెలియునా—
టీ త్రాగుట అలవాటు కాదు...
అది యొక సాధన

మౌంటెయిన్ బూకే
గ్రీన్ స్పాట్ స్టార్ దస్ట్
ఎల్లో స్పాట్ గోల్డ్ దస్ట్
రెడ్ స్పాట్ స్పెషల్ హోటెల్ దస్ట్

ISPAHANIS BLENDERS OF FINE TEA

ఏజంట్లు: కే. టి. షరీఫ్ అండ్ కో., 31, గిడ్డంగి వీధి, జి. టి. మద్రాసు.
గుడ్‌లక్ అండ్ కో., కాకినాడ.

"రజాకార్ల గతి మీకు తప్పదు"

నిజాంలోని అల్లరిమూకలకు జనరల్ చౌధురి హెచ్చరిక

(మన విలేఖరి)

సికింద్రాబాద్, నవంబర్ 16— "నేటి నిజాం మిలిటరీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ సంస్థానంలోని ఇతర వర్గాలలో చేరి అందోళన చేస్తున్నవారంతా శత్రువులుగా పరిగణింపబడరాదు. రజాకార్లను ఎంత తీవ్రంగా అణచి వేశామో, అదేవిధంగా వీరివనికూడా పట్టిస్తాం" అని నిజాం మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి ఉత్తర జిల్లాలలో పర్యటన చేస్తున్న సందర్భంలో అనేకచోట్ల ఉపన్యసిస్తూ చెప్పారు.

ఉత్తర జిల్లాలలో 12 గంటలలో 1200 మైళ్ళు పర్యటనచేసి గతరాత్రి ఆయన ఇక్కడకు చేరుకున్నారు.

ఈ పర్యటన సందర్భంలో బీదర్, పర్భణి, ఉస్మానాబాద్, నందేడ్, నిజామాబాద్ జిల్లాలలో పర్యటనచేశారు. ఈ జిల్లాలన్నీ కలిసి నిజాం సంస్థానంలో శాల్గవవంతువున్నవి.

85,000 చదరపుమైళ్ళ వైశాల్యం కలిగిన నిజాం సంస్థానం అంతటా గత ఆరువారాలలో నాలుగు పర్యాయాలుగా, వివిధ ప్రాంతాలలో పర్యటనచేసి మిలిటరీ గవర్నర్ మొత్తంమీద సంస్థానంలోని పరిస్థితులన్నీ స్వయంగా చూచి వచ్చారని చెప్పవచ్చు.

నవంబర్ 12 వ తేదీరాత్రి బ్రిగేడియర్ వర్మ, ఫైనాన్స్ బిజినెస్, కర్నల్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ఎల్. ఎల్. జైన్, పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్ మేజర్ సదారంగాణి 8 మంది పత్రికా విలేఖరులు వెంటరాగా, మేజర్ జనరల్ చౌధురి హైదరాబాదునుంచి బయలుదేరారు.

వివిధ జిల్లాలలోని మారుమూల ప్రాంతాలలో శాంతి భద్రతలు ఎలావున్నవి, నిత్యజీవితా వసర వస్తువుల సరఫరా జరుగుతున్నదీ లేనిదీ తెలుసుకొనడానికిగాను మిస్టర్ చౌధురి చిన్నచిన్న గ్రామాలకు కూడా వెళ్ళి స్వయంగా పరిస్థితులను తెలుసుకున్నారు. జీప్ కారులో ఆయన ప్రయాణంచేసిన 1100 మైళ్ళ పొడవున గ్రామీణులందరూ ఎంతో ఉత్సాహంతో జయజయ ధ్వానాలుచేస్తూ స్వాగతం చెప్పారు. తైల ప్రయాణంచేస్తున్నప్పుడు కూడా ఇదే పరిస్థితి. రు. 50 విలువగల కానుకలను, పుష్పగుచ్ఛాలు, వెండి, బంగారపు కానుకలు మోసుకొని రావడానికి ప్రత్యేకంగా ఒక బ్రక్కు ఏర్పాటుచేయబడింది. మిస్టర్ చౌధురి ప్రయాణం చేయు రోడ్డు లేక రైల్వేస్టేషన్ ప్రాంతాలను చేరడానికిగాను పీడరైతులందరూ యూనియన్ పతాకాలు పుచ్చుకొని బారులుతీరి "జైహింద్" నినాదాలతో బయలుదేరి వచ్చారు.

పర్భణి జిల్లాలోని పార్లి రైలుస్టేషన్ దగ్గర కొందరు స్థానిక నాయకులు మిలిటరీ గవర్నర్‌ను కలుసుకొని "మీరు మా వెంట మా గ్రామాలకు రాకపోతే, అక్కడ మమ్ములను చంపివేస్తారు" అన్నారు. "అయితే నా సైన్యాలు వున్నవిగా మిమ్ములను రక్షించడానికి" అని మిస్టర్ చౌధురి నవ్వుతూ సమాధానం చెప్పారు.

ఉస్మానాబాద్ సమీపంలోని హంత్వాడ దగ్గర నుంచి కొంతమంది (20 మైళ్ళు) నడిచివచ్చి మిస్టర్ చౌధురి జీపుకారును పోనీయకుండా రోడ్డుమీద అడ్డంగా పడుకుని, తమ గ్రామాలకు వచ్చి...

మెషినరి

బాయిలర్లు

6 మరియు 7 N.H.P. "పెరార్" వర్టికల్ క్రాసు ట్యూబు బాయిలర్లు ఇంజక్టరు పైరింగు ట్యూబ్బు మొదలగున వరికరములతో నహా వున్నవి.

ఆయిలు యింజనులు

రష్టన్, క్రాస్లి, నేషనల్ బ్లాకు స్టోను మొదలయిన ఆయిలు యింజనులు వున్నవి.

ఫిల్టరు ప్రెస్సులు

22"×22" సైజు 24 ప్లేట్లుగలవియు మరియు 25"×25" సైజు 30 ప్లేట్లు గలవియు హైడ్రాలిక్ స్టంబాల పంపు, తదితర ఫిట్టింగులతో సహాయున్నా వున్నవి.

సీడు క్రషర్లు

వేరుశనగ గింజలు ఆడుటకు అనువైన రెండు రోలర్లుగల సీడు క్రషర్లు వున్నవి.

చెరుకు గానుగలు

పవరుతో నడుపబడు మూడు సాలిడ్ స్పెషల్ సెమిస్టీలు రోలర్లుకల 'అమృత్' చెరుకు గానుగలు వున్నవి.

ఇవన్నియు సరికొత్తవి. స్టాకునుంచి సప్లయి చేయబడును. కావలసినవారు యీదిగువ అడ్రసుకు వ్రాయండి.

ఇంటర్‌నేషనల్ ట్రేడింగ్ అండ్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్

23, ఎర్రబాలుచెట్టి వీధి - - మద్రాసు 1

టెలిగ్రాములు: "INTRECOLD"

మధుమేహంతో బాధపడుతున్న వారికి ప్రాణరక్షణకు

"సోమ మహాంతక్" ఒక్కటే శరణ్యం! అన్ని రకాల మధుమేహ వ్యాధుల నివారణకు ఇది దివ్యౌషధం. ఇది మూత్రంలోని పంచదారను తగ్గించి, రోగికి బలాన్ని ఒసగుతుంది. ప్లీహం, యకృత్ సంబంధమైన దోషాలను సరిదిద్దుతుంది. ఇంజక్షన్, ఉపవాసాలు అవసరంలేకుండా శాశ్వతనివృత్తికు "సోమ మహాంతక్" అమోఘమైనది. ఇది వరకే నిరాశచెందిన వారికందరికీ ఈ ఔషధాన్ని మేము సిఫారసుచేస్తున్నాము. వెల రు. 5/8. వి. పి. అణాలు 13/-. ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

KAVIRAJ—M. BHATTACHARYYA (A M)
120/1/1, Upper Circular Road, Calcutta.

నిజాం: శాంతి, భద్రతల పునరుద్ధరణ జరిగిందని స్వామీజీ ప్రకటన

రజాకార్ల బెడద తొలగిందని, కమ్యూనిస్టుల పలుకుబడి సన్నగిలుతున్నదని వివరణ

భూస్వామ్య సంస్కరణ ముఖ్యావసరమని సూచన

న్యూ ఢిల్లీ, నవంబర్ 16— నిజాం సంస్థానానికి రజాకార్ల బెడద తొలగిపోయిందని, కమ్యూనిస్టుల పలుకుబడికూడా నానాటికీ సన్నగిలుతున్నదని స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ నేడు పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

తెలంగాణా రైతు సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, జమీందారీలను రద్దుచేసి, భూమిలేని రైతుకు న్యాయం కలగజేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ, నిజాం పాలకులు ఈ సమస్యకు ప్రాధాన్యమించి, దీన్ని త్వరలో పరిష్కరించగలరనే తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

నిజాంలో రజాకార్ల పీడ, కమ్యూనిస్టు బెడద ఇప్పట్లో పరిష్కారం కాదేమో అన్న సూచనను నిరసిస్తూ "సంస్థానంలో శాంతిభద్రతలు యథారీతిగా నెలకొల్పబడిన"వని అన్నారు.

"కొన్ని ప్రాంతాలలో రజాకార్ల పలుకుబడి వుండవచ్చు. కాని వారి పీడ విరగడ అయింది. తమకు ఎక్కడ బాగా పలుకుబడివున్నదని కమ్యూనిస్టులు చెప్పుకుంటున్నారో, అక్కడే వారి పలుకుబడి నానాటికీ తగ్గిపోతున్న" దని కూడా ఆయన చెప్పారు.

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ ప్రాతినిధ్యాన్ని గురించి మాట్లాడుతూ "స్టేట్ కాంగ్రెసు మీద సంస్థాన ప్రజలందరికీ భక్తి ప్రపత్తులు అధికంగా వున్నవి. మిలిటరీ పరిపాలన సమాప్తం కాగానే ప్రజాప్రభుత్వ స్థాపన జరిగేవరకు, నిజాంలో తాత్కాలిక పరిపాలన బాధ్యత వహించగలిగినది "స్టేట్ కాంగ్రెస్ ఒక్కటే"అని అంటూ స్టేట్ కాంగ్రెస్‌లో ప్రస్తుతం రెండున్నరలక్షల మంది ప్రాథమిక సభ్యులు వున్నారని, మూడు, నాలుగు నెలలలోగా పది లక్షల దాకా అవకాశం వున్నదని కూడా తెలియజేశారు.

హైదరాబాదు భవిష్యత్తును గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ప్రజాస్వామిక ఇండియన్ యూనియన్‌లో హైదరాబాదు ఒక భాగం కాగలదని మాత్రమే తాను చెప్పగలనని, అయితే ఇండియాలోని పరిస్థితులను బట్టి, ఈ విషయంలో అంతిమ నిర్ణయం చేయవలసిన బాధ్యత నిజాం రాజ్యాంగ పరిషత్తుదే నని కూడా స్వామీజీ చెప్పారు.

హైదరాబాదు రాజ్యాంగాన్నిగురించి మాట్లాడుతూ, ఇండియా రాజ్యాంగాన్ని కొద్దిమార్పులతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా హైదరాబాదుకు వర్తింపచేయవచ్చునని అన్నారు. ఇండియాలో అనేక సంస్థానాలకు ఒకే విధంగా వర్తించే రాజ్యాంగంయొక్క ఆవశ్యకతను ఈ సందర్భంలో పేర్కొన్నారు.

నిజాం రాజ్యాంగపరిషత్తు నిర్మాణం జరగడానికి కనీసం ఒకటిరెండు లేక ఎనిమిదినెలలు పట్టవచ్చునని కూడా సూచించారు.

స్టేట్ కాంగ్రెస్ సభ్యులలో 300 మంది, ప్రజా సమరం సందర్భంలో స్టేట్ కాంగ్రెస్ ఉత్తరువును అంగీకరించలేదు. గనక, వారిమీద డిసిప్లినరీ చర్యలు తీసుకుంటామనికూడా అన్నారు. అయితే వీరు కాంగ్రెసు ప్రాథమిక సభ్యులుగా వుండవచ్చునట.

స్టేట్ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సమావేశంలో పాల్గొనడానికిగాను స్వామీజీ రేపు ఇక్కడనుంచి విమానం మీద బయలుదేరుతున్నారు.

నిజాం రాజ్యాంగ పరిషత్తు నిర్మాణాన్ని గురించి సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ, ఇతర కాంగ్రెస్ ప్రముఖులతో స్వామీజీ సంప్రతింపులు జరిపారు.

నిజాంలోని ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా స్టేట్ కాంగ్రెస్ నియమావళిలో కొన్ని మార్పులు నవంబరు 30 వ తేదీన సమావేశంకానున్న హైదరాబాదు కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదిస్తారని తెలుస్తున్నది.

నిమ్నజాతుల సంఘం రద్దు

హైదరాబాద్, నవంబర్ 16— లాయిక్ అలీ మంత్రివర్గంతో చేతులు కలిపి వ్యవహరించి, తన సభ్యులందరూ రజాకార్ల ఉద్యమంలో చేరాలని ప్రచారంచేసిన నిజాం నిమ్నజాతులసంఘం రద్దుచేయబడింది.

సంఘాధ్యక్షుడుగా పనిచేస్తున్న శ్రీ ఎస్. బాలయ్య ఈ విషయాన్ని గురించి నేడొక ప్రకటనచేస్తూ తమ సంఘసభ్యులందరూ డాక్టర్ అంబేద్కర్ నాయకత్వాన్ని అంగీకరించాలని, హైదరాబాదు షెడ్యూల్డ్ తరగతుల ఫెడరేషన్‌లో చేరాలని నిర్ణయించుకొన్నట్టు తెలియజేశారు.

నిజాం నిమ్నజాతుల సంఘం ప్రతినిధి శ్రీ బి. వెంకటరావు లాయిక్ అలీ మంత్రివర్గంలో సభ్యుడుగా వున్నాడు. సంఘాధ్యక్షుడు బి. శ్యాంసుందర్ మిత్రరాజ్య సమితికివెళ్ళిన నిజాంప్రతినిధివర్గంలో సభ్యుడుగా పారిస్ వెళ్ళాడు.

శ్రీ వెంకటరావు ప్రస్తుతం అరెస్టు చేయబడి, తనఇంటిలోనే వుంచబడ్డాడు. మిస్టర్ శ్యాంసుందర్ పాకిస్థాన్‌లో వున్నట్టు విశ్వసించబడుతున్నది.

తీరాలని అన్నారు. ఇంకో రెండువారాలలో తిప్పక వస్తానని ఆయన వాగ్దానం చేసిన తరువాత ఆయన కారు బయలుదేరడానికి వీలుకలిగింది.

హిందువులు, ముస్లింలు, శిఖ్ఖులు, పార్శీలు, క్రిస్టియన్‌లు ఆయనకు అనేక సన్మానాలు ఇచ్చారు. రజాకార్ల దౌర్జన్యాలను ప్రోత్సహించిన మాజీ - నిజాం అధికారులపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రజాకార్ల పీడతమకు లేకుండా పోయినందుకు మహిళలు మరింత ఉత్సాహంగా మిస్టర్ చౌధురికి పుష్పమాలలు వేశారు.

ఈ పర్యటన సందర్భంలో జనరల్ చౌధురి నిజామాబాదులోని పంచదార మిల్లు, నాందేడు జిల్లాలోని బంగారు గోపుర శిక్కు దేవాలయం, నిజాం సాగర్ ప్రాజెక్టులను కూడా ఆయన సందర్శించారు.

ఈ పర్యటన సందర్భంలో మిలిటరీ గవర్నర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, గ్రామాలలోని పరిస్థితులను స్వయంగా చూసిరావలసిందని చెప్పారు; గ్రామాలలో హిందూ, ముస్లింలు కలిసి సమష్టిగా వ్యవసాయపనులు చేసుకోవడం పత్రికా విలేఖరులు చూశారు. ఫ్యాక్టరీలలోకూడా హిందూ, ముస్లింలు ఎంతో సఖ్యంగా తమతమ పనులు చేసుకుంటున్నారు.

ఈ విషయాన్నిగురించి మిలిటరీ గవర్నర్‌కు చెప్పగా "ఇక్కడ ఏదో జాతిహత్యజరుగుతున్న విష ప్రచారానికి మీరు చక్కని సమాధానం చెప్పగల శక్తివంతులే కదా" అని ఆయన అన్నాడు.

రజాకార్ ఖైదీలు రాజకీయ ఖైదీలుగా పరిగణింప బడుతున్నారనికూడా అన్నాడు.

నల్లగొండ జిల్లాలోని కమ్యూనిస్టులపై త్వరలో మిలిటరీ ప్రభుత్వం తీవ్రమైనచర్యలు తీసుకుంటుందని తెలుస్తున్నది. ఈ జిల్లాలో 250 మందికి మించిన కమ్యూనిస్టులులేరని, అజ్ఞాతంలో వుంటున్న కొందరు కమ్యూనిస్టు... వరకే అరెస్టు చేయబడ్డారని...

యూనియన్‌లో చేరిన సంస్థానాలలో శాంతిభద్రతలు

శ్రీ బి. జి. ఖేర్ అభిభాషణ

కాంత్‌రామ్‌పూర్, నవంబర్ 16— గతవిన ఆదివారంనాడు బాలాసినోర్‌లో జరిగిన ఒక బహిరంగసభలో బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ మాట్లాడుతూ, ఇండియన్ డొమినియన్ మతప్రసక్తిలేని ప్రజాస్వామికరాజ్యంగా వర్ధిల్లగలదని చెప్పారు. కర్ణో... ప్రేరేపకులు ... వారు హిందువులైనా, ముస్లిములైనా—తీవ్రమైన హెచ్చరికచేస్తూ, ఇండియన్ యూనియన్‌లో చేరిన సంస్థానాలలో శాంతిభద్రతలను కాపాడడానికి ప్రభుత్వం కృతనిశ్చయు మయిందనీ, శాంతి విద్రోహశక్తులను అది యుక్త ఎంతమాత్రం సహించదనీ చెబుతూ, జనసామాన్యపు స్థితిగతులను తక్కువ చేయనిమిత్తం ప్రభుత్వం సాగిస్తున్న కృషిలో ప్రజలు సహకరించాలని శ్రీ బి. జి. ఖేర్ అన్నారు.

అనంతరం హోమ్ శాఖా మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ, ఇండియన్ యూనియన్‌లో చేరిన సంస్థానాలను తక్కినప్రాంతాల స్థాయికి తీసుకొని రావడానికి కేంద్ర ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తున్నదనీ, అయితే అంతవరకు ప్రజలు ఓపికపట్టాలని హెచ్చరించారు.

రాజస్థాన్ ప్రభుత్వం వారు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రెండుకోట్ల రూపాయలు మంజూరు చేశారని అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ మోహనలాల్ సుఖడ విలేఖరికి తెలిపినట్లు ఉదయపూర్ వార్త.

ప్లెబిసైట్ ద్వారా నిజాం సంస్థానం, నవాబువంశం భావిని తేల్చాలని హైదరాబాదు సోషలిస్టుల తీర్మానం

హైదరాబాదు, నవంబరు 17— హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్‌తో కలిసి ఇంతవరకు పనిచేస్తున్న హైదరాబాదు సోషలిస్టు పార్టీ, కాంగ్రెసుతో ఇక తెగతెంపులు చేసుకోవాలనే అభిప్రాయానికివచ్చినట్టు తెలుస్తున్నది.

గతరాత్రి జరిగిన హైదరాబాదు సోషలిస్టు పార్టీ సర్వసభ్య సమావేశంలో చేయబడిన ప్రధాన రాజకీయ తీర్మానంలో దానికి తగిన సూచనలు కనిపిస్తున్నవి.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పేరుప్రతిష్ఠలను ఉపయోగించుకొని, స్టేట్‌కాంగ్రెస్ "బ్రతుకుతున్నదని," క్రమశిక్షణ దృష్ట్యాగాని, ఉద్యమ నిర్మాణ రీత్యాగాని ఇదివరకేమి, ఇప్పుడు కూడా అది తగినంత "బలాన్ని" కలిగిలేదని, బలహీనమైన మూడురాష్ట్రీయ రాజకీయ సంఘాలకలయికే స్టేట్ కాంగ్రెస్‌గా వున్నదని, సోషలిస్టు పార్టీ చేసిన ప్రధాన రాజకీయ తీర్మానంలో విమర్శన చేయబడింది.

నిజాం సంస్థాన భవిష్యత్తును గురించికూడా ఆ తీర్మానంలో సూచన జరిగింది. ప్రజలు కోరుతున్నవిధంగా బాధ్యతాయుత ప్రభుత్వ నిర్మాణం జరిగి, వెంటనే సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో లీనం చేయాలని, వివరింపబడింది. కాని రాజ్యాంగపరిషత్తు నిర్మాణానికి ఎన్నికలు జరపడాన్ని వ్యతిరేకిస్తూ సోషలిస్టు పార్టీ తీర్మానించింది.

"నిజాం ప్రజాసమరం పూర్తికావడంతో, ఇండియా కోరిను షరతులు సమాప్తం కావడంతో హైదరాబాదు ఇండియన్ యూనియన్‌లో ఒక భాగం అయినది. కనక హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తు నిర్మాణావశ్యకత ఏమాత్రం లేదు." అని కూడా ఆ తీర్మానంలో తెలియజేయబడింది.

ఒకవేళ నిజాం రాజ్యాంగపరిషత్తు నిర్మాణం జరిగినా, ప్రజావ్యతిరేకులను, ఓడిపోయిన అభివృద్ధి నిరోధకులను, ప్రజలకు వ్యతిరేకంగా బలపరచడం కాగలదనికూడా హెచ్చరిక చేయబడింది.

నిజాం నవాబుకు, ఆతని వంశీకులకు హైదరాబాదులో ఏవిధమైన హక్కులేకపోవడమేగాకుండా, ప్రజాకోర్టులో నిజాం నవాబును విచారణకు పెట్టక తప్పని పరిస్థితులను స్వయంగా కోరితెచ్చుకొన్నాడని అంటూ "నిజాం నవాబు భవితవ్యం, ఆతని వంశీకుల భవిష్యత్తును గురించి ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించాలని" తీర్మానం చేయబడింది.

హైదరాబాదు సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించడాన్ని గురించి ఏవిధమైన ఆలస్యం జరగరాదనికూడా హెచ్చరికచేస్తూ "ఇదికూడా ప్లెబిసైట్" ద్వారా నిర్ణయించవలసి వుంటుందని నిర్ణయించారు.

కమ్యూనిస్టులు ఇండియా, హైదరాబాదు శత్రువులని పేర్కొంటూ ఈ తీర్మానంలోనే విమర్శించారు.

స్టేట్‌కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశం

హైదరాబాదు, నవంబర్ 16— హైదరాబాదు సంస్థానానికి సంబంధించిన అనేక సమస్యలను గురించి చర్చించడానికిగాను స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం రేపు జరుగుతున్నది.

నిజాం సంస్థాన భవితవ్యాన్ని గురించి సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలతో జరిపిన సంప్రతింపుల సారాంశాన్ని, వారి అభిప్రాయాలను స్వామీజీ వర్కింగ్ కమిటీకి తెలియజేస్తారు.

ప్రస్తుతం ఢిల్లీలోవున్న స్వామి రామానందతీర్థ, డాక్టర్ మేల్కోటే, మిస్టర్ షరీఫ్‌గార్లు సమావేశ సమయానికి ఢిల్లీనుంచి విమానంలో వస్తారని అనుకుంటున్నారు.

డిసిప్లినరీ చర్యలు తీసుకో... నుండి వచ్చిన సం... నియమి... ...ఏర్పడుతుంది. ...నియమావళి, ప్రాథ...లను చేర్చడం మొదలగు విషయా...

లనుగురించి కూడా కమిటీవారు ఆలోచనలు చేస్తారు.

నిజాం ప్రభుత్వం వ్యయం తగ్గింపుకు ఆలోచన

హైదరాబాద్, నవంబర్ 16— హైదరాబాదు ప్రభుత్వంలోని వివిధ శాఖల పునర్నిర్మాణం, వివిధ శాఖల ఖర్చు తగ్గించడానికి గల అవకాశాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా నియమింపబడిన మిస్టర్ కుస్తుంజోషీ తన పరిశీలనలను ప్రారంభించారు.

నిజాం సెంట్రల్ సెక్రటేరియట్‌లో వున్న ఉద్యోగులు, వారు నిర్వహించవలసిన పనులు, ఆఫీసు వ్యవహారాల క్రమం, ఎలా వున్నదీ ఆయన ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

బర్మాలో భారతీయుల భూముల జప్తు

రాయబారవర్గాన్ని పంపించాలని నెహ్రూ ఆలోచన

మద్రాసు, నవంబర్ 16— భూములను జాతీయం చేసే నిమిత్తం బర్మాలో బిల్లు ప్రవేశ పెట్టబడినందువల్ల ఉత్పన్నమౌతున్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, ఈ విషయంలో సంతృప్తికరమైన పరిష్కార మార్గాన్ని కనుగొనడానికి అధికారులతోను, అనధికారులతోను కూడిన ఇండియన్ రాయబార వర్గమొకటి బర్మా వెళ్ళడానికి అనుమతించవలసిందని ఇండియాప్రధాని పండిట్ నెహ్రూ బర్మా ప్రభుత్వానికి సూచించినట్టు తెలుస్తున్నది.

నేటి సాయంత్రమే న్యూఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చిన మద్రాసుప్రధాని శ్రీ ఓమండూర్ రామస్వామిరెడ్డియార్ "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ, భూములను జాతీయం చేసేనిమిత్తం బర్మా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బిల్లువల్ల ఇండియా ప్రజలు, ఇండియా ప్రభుత్వం ఆత్రుత పడుతున్న విషయం గురించి, తాను కూడా ఈ విషయమై ఆందోళన చెందుతున్న విషయం గురించి ప్రధాని పండిట్ నెహ్రూ బర్మా ప్రధానికి ఓలిగ్రాం పంపించాడని పేర్కొన్నాడు.

ఈ సందర్భంలో రాజనీతివైదుష్యం గల ప్రభుత్వం ఏమేమి చెయ్యడానికి సాధ్యమవుతుందో అదంతా ఇండియా ప్రభుత్వం నిర్వర్తించి, ఇక బర్మాప్రభుత్వం దీనికి ఎటి సమాధానం పంపుతుందో నని నిరీక్షిస్తున్నదనికూడా శ్రీ రెడ్డియార్ చెప్పారు.

మద్రాసులో దిగేసరికి శ్రీ రామస్వామి రెడ్డియార్‌కు జ్వరం తగిలింది. పెంపరేచర్ వున్నదట. బర్మా నాటుకొట్టై చెట్టియార్ల సమితి సలహాసంఘం అధ్యక్షుడు సర్ ఎం. ఎ. ముత్తయ్య చెట్టియార్, సమితి కార్యదర్శి శ్రీ పోలియప్పన్ చెట్టియార్‌లు ప్రధానికి స్వాగత మిచ్చారు. బర్మా బిల్లు పరిస్థితిని గురించి సర్ ముత్తయ్య చెట్టియార్ శ్రీ రెడ్డియార్‌తో విమానాశ్రయంలోనే సంభాషించారు.

అనంతరం రాజా సర్ ముత్తయ్య చెట్టియార్ "ఆంధ్రప్రభ" విలేఖరితో మాట్లాడుతూ, ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం, మద్రాసు ప్రభుత్వంకూడా అన్ని విషయాలను గమనిస్తూనే వున్నదనీ, పొరుగున వున్న దేశంలో భారతీయుల ఆస్తిపాస్తులు నష్టమై పోయుంటే ఇండియా ప్రభుత్వం కళ్లు అప్పగించి మిన్నకుండ జాలదనీ, కాని, బర్మాసీలోని నేటి అంతరంగిక పరిస్థితుల కారణంగా ఈ విషయాన్ని అంత తీవ్రదృష్టితో పరిశీలించకూడదనీ ప్రధాని తనకు తెలియజేరని తెలిపారు.

వినోద వీథి (వాణిజ్య వీథి)

నవరను రేటు

మద్రాసు, నవంబర్ 17—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం దిల్లరధర	76 2-0
పాల్లా బంగారం	113 12-0
మూపా బంగారం	112- 0-0
వెండి పందతులాలు	177 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెషిన్ వరకు కొత్తవి బజారు ధర	149-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	100- 0-0

కొబ్బరినూనె

(80 తూళ్లు) గం తప్పి 1 శ	88- 0-0

ఆముదం

500 తూళ్లు) బాకుక	880-0-0

పంచదార

(2అంతటు) "కాన్‌పూర్"	106-8-0	107- 8-0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 16—

నేటి ఓపెనింగు	31.77
నేటి క్లోజింగు	31.79

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ విదియ గురువారం నవంబర్ 18-వ తేదీ

విదియ రాత్రి 11-7 గంటలవరకు
రోహిణి నక్షత్రం సా॥ 4-17 గంటలవరకు
వర్జ్యం : ఉ॥ 8-15 నుంచి 11-23 గంటలవరకు
తిరిగి రాత్రి 9-49 నుంచి 11-28 గంటలవరకు

మద్రాసు రేడియో

శుక్రవారం, నవంబర్ 19

211 మీటర్లలో: ఉదయం 7-10 అరియకుడి రామానుజ అయ్యంగార్ (రికార్డులు), 7-30 ఎన్ విశాలాక్షి (గాత్రపాట), 8-30 సి. ఆర్. మణి (కాలక్షేపం). సాయంత్రం 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం, "బంతికోట"ను గురించి బొమ్మకంటి సుబ్బారావు గారి ప్రసంగం. 5-30 లలితదత్తు (గాత్రపాట), 6-20 కె. వి. సుబ్రహ్మణ్యం (గాత్రపాట). 7-45 గీతాగాంధి (రికార్డులు). 8-30 టి. ఎన్. దండపాణి (వీణ) 9-40 క్రోడీకరించిన రికార్డులు. 10 గంటలకు విజయభాయర్ దివన (గాత్రపాట).

41-32 మీటర్లలో: ఉదయం, 7-10 తెలుగులో వార్తలు.

31-28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60-98 మీటర్లలో: సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 ప్రసంగ సమీక్ష కె. సత్యనారాయణగారు.

ప్రపంచ ఆహారసంఘం

కొత్త కార్యవర్గం ఎన్నికలకు నామినేషన్ల సంఘం శిఫార్సులు

వాషింగ్టన్, నవంబర్ 15— ప్రపంచ ఆహారవ్యవసాయక సమస్యల సంఘానికి చెందిన నామినేషన్ల సంఘం నేడిక్కడ సమావేశమై ఈ సంస్థకు అధ్యక్షపదవికి అమెరికా వ్యవసాయశాఖామంత్రి మిస్టర్ చార్లెస్ బ్రానన్ పేరును, మొదటి ఉపాధ్యక్ష పదవికి చైనాతాయ వారి డాక్టర్ వి. కె. వెల్లింగ్టన్‌కూ పేరును, రెండవ ఉపాధ్యక్షపదవికి సెనేటర్ జోన్ మాన్యుయల్ కాసనోవా (క్యూబా) పేరును, మూడవ ఉపాధ్యక్షపదవికి ఐర్లెండ్ వ్యవసాయ శాఖామంత్రి జేమ్స్ ఎఫ్. డిల్లాన్ పేరును శిఫార్సు చేయడానికి నిశ్చయించింది.

ఇండియా, పోలెండ్, బ్రెజిల్, న్యూజిలెండ్, ఫ్రాన్సు, ఈజిప్టు, బ్రిటన్‌ల ప్రతినిధివర్గనాయకులు ఈ సంస్థకు కార్యవర్గసభ్యులుగా వుండాలని సూచించడానికి కూడా ఈ సంఘం నిశ్చయించింది.

లంక, కోస్టారికా, అర్జెంటీనా, కెనడా, మెక్సికో, సిరియా, ఐర్లెండ్ ప్రతినిధివర్గ నాయకులను క్రెడెన్షల్స్ సంఘంలో సభ్యులుగా వుండాలని శిఫార్సుచేసింది.

ధాన్య సేకరణ

ఇతోధికంగా జరపడానికి ప్రభుత్వం ఉత్తరువులు

మద్రాసు, నవంబర్ 16— విశేషంగా ధాన్యసేకరణ జరిపే సందర్భంలో ఈ సంవత్సరంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు నవంబర్ 15 వ తేదీనుంచి క్రింద తెల్పబడిన జిల్లాలలో అమలులోకి రాగలదని మద్రాసు ప్రభుత్వం అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది. ఈ ఉత్తరువుల ప్రకారం సేకరించదగు ఆహార ధాన్యాలు కూడా క్రింద పేర్కొనబడినవి.

చిత్తూరు, సేలం—ధాన్యం, బియ్యం, ఎర్రజొన్నలు

దక్షిణ ఆర్కాడు:— చిదంబరం తప్ప తక్కిన తాలూకాలు-ధాన్యాం. బియ్యం

మధుర: పెరియార్ ప్రాంతం—ఎర్ర జొన్నలు; తక్కిన ప్రాంతాలు—ధాన్యం. బియ్యం, ఎర్రజొన్నలు.

ఈ ఉత్తరువు డిసెంబర్ 15 వ తేదీ నుంచి చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాడ్, కోయంబత్తూర్, రామనాథ్, విశాఖజిల్లాలలో అమలులోకి వస్తుంది ధాన్యం, బియ్యం, ఎర్రజొన్నలు ఈ ఉత్తరువు ప్రకారం విశేషంగా సేకరించాలి.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని మీ సరియైన చర్య గురించిన్ని మీకు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైన మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీకు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణిత మూలముగా మేము గుణించి, మీకు కొత్తవ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిక మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, ఏ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విదినిషేధములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మావారిగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేనైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన ఫోగటా మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయంబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దేవదత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఎ. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఈ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR, (E.P)

బ్రాంకైటిస్

రాత్రులలో దగ్గు, శ్వాసకోశం, రొమ్ము సంబంధమైన బాధల నివారణకు మీరు పెప్స్ సేవించాలి

బిగికరంగా వుండే పెప్స్ బిళ్ళను నోటిలో వేసుకోండి. అది కరిగిపోతూ వుంటే, శ్వాసకోశాలు దానిలోని దివ్య ఓషధుల సారం మీ ఊపిరితిత్తులను చేరి బాధ నివృత్తి అవుతుంది. పెప్స్ దగ్గును నిలిపి, కంఠనాళాలను బలపరచి, కఫం వదలించి, నెప్పును నివారిస్తుంది. గొంతు, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులకు అమోఘమైన మందు.

పెప్స్ సారం శ్వాసకోశం చేరు విధం నిరూపించే చిత్రం.

PEPS



పెప్స్ అంటిసెప్టిక్ త్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్స్

గొంతు, రొమ్ము, శ్వాసకోశానికి సంబంధించిన బాధల నివారణకు అమోఘమైన మందు.

హెచ్చరిక

ప్రస్తుతం కర్పూరం అత్యధికంగా కావలసి వస్తున్నందున కర్పూరంలో బాక్ పొడులు, ఎగ్జిమా పొడులు చేర్చి, అసలైన కర్పూరంగా అమ్మివేస్తున్నారు. ఇట్టి కల్తీ కర్పూరాన్ని దేవుళ్లలో వాడితే ఆరోగ్యానికి ఎంతో ప్రమాదం సంభవిస్తుంది.

మా వాచ్ బ్రాండ్ కర్పూరం స్వచ్ఛతకు ఖ్యాతిగాంచినది. ఇది కల్తీ లేదనడానికి దీని బ్రాండే గ్యారంటీ.

మేము మెంథాల్, థైమాల్, ఇంగువ వగైరాలుకూడా సరసమైన ధరలకు అమ్ముతాము.

గోపాల్‌జీ చాంప్షీ అండ్ కో.,

30, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు జి. టి.

హెడ్ ఆఫీసు: బొంబాయి. బ్రాంచ్: మధుర.

స్త్రీల జీవితంలో ప్రతిఘట్టంలోనూ

గర్భాశయంగాని, గర్భకోశంగాని బిన్నగా పని చెయ్యక పోవడంవల్ల కలిగే ప్రతి జబ్బులోనూ, బహిష్టు ఉడిగి పోయిన సందర్భంలో సంభవించే అన్ని బాధల్లోనూ, అలెంబిక్ వారి అలెట్రిన్ ఎలిక్సిర్ వెంటనే పనిచేసి, శాశ్వతమైనగుణమిస్తుంది.



అలెట్రిన్ ఎలిక్సిర్

అలెంబిక్ వారిచే తయారు చేయబడినది

AL. 499 Telugu

రు. 22/8 విలువగల రిస్టువాచీ ఉచితం

దసరా కన్‌సెషన్—15 రోజులు మాత్రమే

ఈ గడియారాలను 10 సంవత్సరాల క్రిందటి ధరలకు ఇస్తును ప్రథమపర్యాయం అమ్ముతున్నాము. అన్ని వాచీలు శ్రేష్ఠమైనవి. కడు నైపుణ్యంతో స్విట్జర్లెండ్‌లో తయారైనవి. ప్లాస్టిక్ బ్యాండ్, వెల్వెట్ కేసుకోనహా. ప్రతిది 3 సంవత్సరాలు గ్యారంటీ



నం. 122 రెక్టాంగ్యులర్ షేప్

5 జ్యువెల్స్ క్రోమ్	32/-	రోల్డ్‌గోల్డ్	38/-
7 " సుపీరియర్	44/-	రోల్డ్‌గోల్డ్	55/-
15 " "	58/-	రోల్డ్‌గోల్డ్	72/-



నం. 121 (టోన్నూ లెక్ కర్వ్)

5 జ్యువెల్స్ క్రోమ్	37/-	రోల్డ్‌గోల్డ్	44/-
7 " క్రోమ్‌సుపీరియర్	46/-	రోల్డ్‌గోల్డ్	58/-
15 " "	60/-	రోల్డ్‌గోల్డ్	76



నం. 123 ఫ్లాట్ షేప్ 4 జ్యువెల్స్ 28/-.

7 జ్యువెల్స్ క్రోమ్	35/-	రోల్డ్‌గోల్డ్	48/-
15 " "	37/-	రోల్డ్‌గోల్డ్	60/-



నం. 124 (13 సైజు)

క్రోమ్ కేస్	18/8	రేడియం 20/-
సెంటర్ సెకండ్	22/8	" 24/-

అలారంటైమ్‌పీసు 16/- సుపీరియర్ 20/- శ్రేష్ఠమైనది 25/-.

పోస్టేజి, ప్యాకింగుకు 12/- అదనం. ఒక్కసారి ఏ మూడురకాల వాచీలనైనా కొనువారికి రు. 22/8 విలువగల ఒక వాచీ ఉచితం.

H. DAVID CO., Post Box No. 11424, Calcutta.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 274
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
19-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు. 86615

మాస్కో పునర్నిర్మాణం

మాస్కో, నవంబర్ 17—

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమయంలో మాస్కో ప్రాంతంలో ధ్వంసం చేయబడిన గృహాలన్నీ పూర్తిగా పునర్నిర్మించబడినవని నేడు మాస్కో రేడియో ప్రకటించింది. ఈ ప్రాంతంలో దాదాపు 43 వేల గృహాలను, గ్రామాలలో దాదాపు 17 వేల వ్యవసాయ కేంద్రాలను జర్మనులు నాశనం చేశారు. ఇప్పుడు మాస్కో ప్రాంతంలో 50 వేల గృహాలు, గ్రామసీమలలో 23 వేల వ్యవసాయ కేంద్రాలు నిర్మించబడినవి. (యు. పి. ఐ.)

ఇక ఒక్క ఏడాదిలో చాంగ్ పతనం

కమ్యూనిస్టునాయకుల విశ్వాసం

ఉత్తర షెన్సీ, నవంబర్ 17—

జనరలిజిమో చాంగ్‌కై-షేక్ ప్రభుత్వాన్ని ఇక ఒక సంవత్సరంలో నిశ్చయంగా కూలద్రోయగలమని కమ్యూనిస్టు నాయకులు ఇప్పుడు విశ్వసిస్తున్నట్లు ఒక కమ్యూనిస్టు ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు.

భారత రాజ్యాంగానికి ప్రస్తుతం తాత్కాలికామోదం మాత్రమే

పరదా నిర్మూలనకు సత్యాగ్రహోద్యమం

మార్వాడీ సంఘ సంస్కర్తల నిర్ణయం

కలకత్తా, నవంబర్ 17—

మార్వాడీ సంఘంలో వివాహాల సమయంలో పరదావిధానాన్ని తొలగించడానికిగాను అట్టి సమయాలలో సత్యాగ్రహం జరపడానికి ఆలిండియా మార్వాడీ ఫెడరేషన్ సంఘ సంస్కరణల శాఖ నిర్ణయించింది.

పదేళ్ల తర్వాత అనుభవాన్నిబట్టి తగు సవరణలు చేసుకుని శాశ్వతామోదాన్నియివ్వవచ్చునని కొందరిముఖ్యులసూచన

సత్వరమే రాజ్యాంగ పరిషత్తులో చర్చలు పూర్తి కావడానికి మార్గం

జనవరి 26 నాటికి నూతన రాజ్యాంగం ఆమోదితం కావాలని నెహ్రూ హెచ్చరిక

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, నవంబర్ 17—

ఇండియా స్వాతంత్ర్య దీక్షదినంనాటికి (జనవరి 26 వ తేదీ నాటికి) నూతన రాజ్యాంగం ఆమోదితంకావాలని ప్రధాని పండిట్ నెహ్రూ నిర్ణయించినట్లుగా తెలుస్తున్నది.

ముందుగా పదేండ్లవరకు మాత్రమే నూతన రాజ్యాంగాన్ని ఆమోదించవలసుననీ, తొలి పదేండ్లలోను దాన్ని అమలు జరపడంలో కలిగిన అనుభవం దృష్ట్యా అవసరమైన మార్పులుచేసి, అప్పటికి హిందీ, హిందూస్థానీ భాషలలో ఏది ఎక్కువ ప్రచారంలోకివస్తే ఆ భాషలో అంతిమంగా రాజ్యాంగాన్ని ఆమోదించవచ్చునని ఈ సందర్భంలో ఒక సూచన చేయబడుతున్నది.

పై సూచనను ఆమోదించవలసిందిగా ప్రచారం చేస్తున్నవారు ఇండియా పేరు మార్పుసమస్య, జాతీయ భాషాసమస్య మొదలగు వివాదగ్రస్త సమస్యలపై ప్రస్తుతం చర్చ జరపక ఇంగ్లీషు ముసాయిదానే ఆమోదించవలసుననీ అంటున్నారు.

నేటి సాయంత్రం రాజ్యాంగం ముసాయిదా రచనాసంఘం, రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసు పార్టీ సలహాసంఘం సమష్టిగా సమావేశమై ముసాయిదాను త్వరితంగా రాజ్యాంగ పరిషత్తు ఆమోదించడానికిగల మార్గాలను గురించి చర్చించినట్లుగా అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

ఇప్పుడు రాజ్యాంగం ముసాయిదాకు ప్రతిపాదించబడుతున్నట్టే ఇక ముందుకూడా సవరణలు ప్రతిపాదించబడగల పక్షంలో అవి నాలుగు వేలకు మించవచ్చునని, ఈ విధంగా జరిగిన పక్షంలో ముసాయిదాను ఆమోదించడానికి కనీసం రెండు సంవత్సరాలైనా పట్టవచ్చునని లాబీ వర్గాలవారు భావిస్తున్నారు. అందుచేతనే, సత్వరంగా ముసాయిదాను ఆమోదించడానికి గల మార్గాలను గురించి చర్చించడానికై నేడీసమావేశం ఏర్పాటు చేయబడింది.

ముసాయిదా రచనా సంఘం, కాంగ్రెసుపార్టీ సలహా సంఘం కలిసి ముసాయిదాకు ప్రతిపాదించబడిన సవరణలన్నింటిని పరిశీలించి, ఒకేరకమైన సవరణలేవో పరిశీలించి, వాటిలో ముఖ్యమైనవేవో నిర్ణయించి, ఆ సవరణలను ప్రతిపాదించినవారిని సభకు ఆహ్వానించి, రాజీవిధానాన్ని నిర్ణయించడానికై వారితో చర్చలు జరపాలని సూచించబడినట్లు తెలుస్తున్నది.

ఈ విధంగా సవరణలన్నీ పరిశీలించబడిన నాడు మొత్తం సవరణల సంఖ్య మూడునాలుగు వందలకు మించబోదని, అప్పుడు దాటిని ముందు కాంగ్రెసుపార్టీ సభలో చర్చించి, తదనంతరం రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించడానికి అవకాశం కల్పించాలని కూడా సూచించబడినట్లు తెలుస్తున్నది.

అంత ముఖ్యమైనవి కాని సవరణలను త్రోసిపుచ్చడానికి రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షునికి అధికార మివ్వాలని, ఈ అధికారాన్ని అధ్యక్షునికి సమకూర్చడానికై ఆవిధంగా రాజ్యాంగ పరిషత్తు ఒక తీర్మానం చేయవచ్చునని మరొక సూచన చేయబడినట్లు తెలుస్తున్నది.

పరిషత్తు చర్చలు

బుధవారంనాడు రాజ్యాంగపరిషత్తు ప్రారంభం కాగానే ప్రొఫెసర్ కె. టి షా ప్రతిపాదించిన రెండు సవరణలపై చర్చ జరిగినపిమ్మట అవి త్రోసి వేయబడినట్లు నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

తదనంతరం రెండవ ఆర్టికల్‌కు నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించిన సవరణను కూడా త్రోసిపుచ్చి, రెండవ ఆర్టికల్ అంతటిని రాజ్యాంగ పరిషత్తు ఆమోదించింది.

ఈ ఆర్టికల్‌లో కొన్ని భాగాలలో పునరుక్తి దోషం కలదని, ఇండియన్ యూనియన్‌లోనికి కొత్త రాష్ట్రాలను చేర్చుకోడానికి, కొత్త రాష్ట్రాలను నిర్మించడానికి పార్లమెంట్‌కు మూడవ ఆర్టికల్ ద్వారా అధికారం సంక్రమించనుండడంచేత, ఆ అధికారాన్నే ఈ క్లాజులోని కొన్ని భాగాలు పార్లమెంట్‌కు చేకూరుస్తున్నవని, అందుచేత ఇవి కేవలం అనవసరమైనవి కాగలవు కనుక, వాటిని ముసాయిదానుంచి తొలగించాలని ఈ సవరణలో నజీరుద్దీన్ అహమ్మద్ ప్రతిపాదించారు.

ఈ సవరణను పరిషత్తు త్రోసిపుచ్చింది. ఈ క్లాజుకే మరికొన్ని సవరణలు ప్రతిపాదించగలమని లోగడ నోటీసులు యిచ్చిన సభ్యులు తమ సవరణలను ప్రతిపాదించకపోవడంచేత మొత్తం రెండవ ఆర్టికల్ యధాతథంగా ఆమోదించబడింది.

రాష్ట్రాల పునర్విభజన

తదనంతరం మూడవ ఆర్టికల్‌పై చర్చ ప్రారంభమైనపుడు సభలో తీవ్రమైన చర్చ జరిగింది.

మూడవ ఆర్టికల్‌లోని (ఇ) క్లాజులో కొత్త రాష్ట్రాలను నిర్మించే అధికారంకూడా పార్లమెంటుకు వుండాలని సూచిస్తూ ప్రొఫెసర్ కె. టి. షా ప్రతిపాదించిన సవరణపై తీవ్రంగా చర్చలు జరిగినవి.

యూనియన్‌లోని ఒకభాగం (రాష్ట్రం లేదా సంస్థానం) వైశాల్యంలో హెచ్చుతగ్గులు, సరిహద్దులమార్పు, పేరుమార్పు మొదలగునవి ఏ సమస్యలైనా ఆ రాష్ట్రం శాసనసభలో ముందు ఆమోదించబడవలెనని ఈ సవరణలో సూచించబడింది. మూడవభాగంలో పేర్కొనబడిన కొన్ని పెద్దసంస్థానాలకు సంబంధించి ఈ క్లాజు తయారు చేయబడింది.

ఈ సవరణను ప్రతిపాదిస్తూ ఇప్పుడు ఇండియన్ ఫెడరేషన్‌లోవున్న భాగాలు (రాష్ట్రాలు, లేదా సంస్థానాలు) సమంగా, న్యాయంగా, సౌఖ్యవంతంగా లేవని, ఆ ప్రాంతాల పురోభివృద్ధికిగాని, లేదా మొత్తందేశం పురోభివృద్ధికిగాని దోహదమిచ్చే విధంగా ప్రస్తుతం ఈ భాగాలు లేనేలేవని ప్రొఫెసర్ షా అన్నారు.

ఈ భాగాలను పునర్నిర్మించవలసిన ఆవశ్యకతను వక్కాణిస్తూ, ఇట్టి చర్య నిర్ణయించినపుడు ఆ భాగాల సరిహద్దులు, కొన్ని సందర్భాలలో పేర్లుకూడా మార్చబడవలసి రాగలదని, ఇట్టి మార్పులు అవసరమని తోచినపుడు ఇది ప్రజలకు సంబంధించిన సమస్యకాబట్టి, ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవడమే న్యాయం కనక, సరాసరి రెఫరెండం జరపడం సంభవంకాని పక్షంలో కనీసం ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని తెలుసుకోడానికైనా అవకాశమివ్వడం అవసరమని అన్నారు.

ఒక రాష్ట్రం సరిహద్దుగాని, పేరుగాని మార్చబడవలసివచ్చినప్పుడు, అది కేవలం ప్రజలకు సంబంధించిన సమస్యయే కాగలదని వివరిస్తూ ప్రొఫెసర్ కె. టి. షా ఇంకా ఇలా అన్నారు:

"ఏ సమస్య ప్రజలకు సంబంధించినదో ఆ సమస్యను గురించి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడం ప్రజాస్వామ్యంలో ప్రధాన సూత్రం. ప్రస్తుతం వున్న క్లాజు ప్రకారం కేంద్రపార్లమెంటులోని ఆ ప్రాంతీయ సభ్యులు కోరడం ద్వారాగాని, లేదా సరాసరి ఇండియా అధ్యక్షునికి అందుకు తగిన విధంగా విన్నపాలురావడంవల్లగాని అవసరమైన మార్పులు జరపడానికి అవకాశం చేకూర్చబడింది. దీన్నిబట్టి ఇది కేవలం కేంద్ర ప్రభుత్వం ఒక్కదానికే అధికారంగల సమస్యగా తేలిపోయింది.

"ఈ విధంగానే అనవసరంగా కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాలిచ్చే ధోరణిలోనే రాజ్యాంగం ముసాయిదా నడిస్తే యూనియన్‌లోవుండగల రాష్ట్రాలకు అవకాశం ఇవ్వడం ఆలావుండగా, ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్టు తేలుతుంది. ప్రజాస్వామ్య రాజ్యాంగాన్నే మనం అభిలషిస్తూ వున్నట్టయితే, ప్రజలే తమను పాలించుకొనడమే మన ఆశయమైతే ఇట్టి క్లాజును సవరించడం అత్యవసరం."

"యూనియన్‌లోని ఒక రాష్ట్రంగాని, లేదా ఒక భాగంగాని మార్చబడవలసిన అవసరం వచ్చినపుడు దాన్ని ఏవిధంగా మార్చవలెనో నిర్ణయించవలసింది, ఆ ప్రాంత ప్రజలేగాని, కేంద్ర ప్రభుత్వంలో ప్రజలకు తగుప్రాతినిధ్యం వున్నప్పటికీ, అది తమ యిష్టప్రకారం ఆ మార్పును నిర్ణయించడం కాదు."

అంబేద్కర్ సవరణ

అంతలో సభాధ్యక్షుడు తోక్కం కలిగించుకొని సరిగా ఇలాంటి సవరణనే ప్రతిపాదించడానికి డాక్టర్ అంబేద్కర్ నోటీసు యిచ్చి వున్నాడని, ఆ సవరణను ప్రతిపాదించడానికి ఆయనకు అవకాశమిస్తున్నానని అన్నారు.

ఈ క్లాజులలో సూచించబడిన ప్రకారం యూనియన్‌లోని భాగాలలో మార్పులు చేయవలసివచ్చినపుడు ఇండియా అధ్యక్షుని సలహాలేనిదేగాని ఒకభాగంపేరునుగాని, లేదా సరిహద్దులను మార్చవలసిన అవసరం వచ్చినపుడు ఆభాగానికి చెందిన అసెంబ్లీ సలహా లేనిదేగాని అందుకు సంబంధించిన బిల్లులు పార్లమెంటులో ప్రతిపాదించడానికి వీలులేదని ఈ సవరణలో వివరించబడింది.

తాను ప్రతిపాదించిన సవరణ ముసాయిదాలో రెండు ముఖ్యమైన మార్పులు సూచిస్తున్నదని, ముసాయిదాలో ఇట్టి బిల్లులను ప్రతిపాదించే అధికారం పూర్తిగా ప్రభుత్వానికే యివ్వబడిందని, పార్లమెంట్ సభ్యులు ఇట్టి బిల్లులను ప్రతిపాదించేందుకు దానిప్రకారం అవకాశం లేదని, ఇది కేవలం పార్లమెంటు సభ్యుల అధికారాన్ని కుంచింపడమే కాగలదని ముసాయిదా రచనా సంఘానికి తెలియజేయగా, ప్రభుత్వానికి మాత్రమే ఈ అధికారాన్ని యిస్తున్న క్లాజు తొలగించబడిందని డాక్టర్ అంబేద్కర్ అన్నారు.

ముసాయిదా ప్రకారం ఇట్టి బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించడానికి రెండు షరతులు విధించబడినవని, ఏ ప్రాంతానికి బిల్లు సంబంధించి వుండగలదో ఆ ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు అట్టి మార్పును అభిలషిస్తూ అధ్యక్షునికి విజ్ఞాపన పంపుకొననిదేగాని, లేదా ఆ సభ్యులు ఒక తీర్మానం చెయనిదేగాని ఇట్టి బిల్లును ప్రభుత్వం కూడా ప్రతిపాదించరాదని ముసాయిదాలో వివరించబడిందని అన్నారు. ఇట్టి మార్పును అభిలషిస్తున్న పార్లమెంటు సభ్యులు కొద్దిమంది వుండవచ్చునని, వారికి అవకాశం లేకుండా చేయడం మంచిది కాదని ముసాయిదాసంఘానికి తెలియజేయగా ఆ క్లాజుకూడా ఉపసంహరించబడిందని అంబేద్కర్ అన్నారు.

రాష్ట్రాలను పునర్విభజించడానికి సలహా మాత్రమే కావాలి గాని, ఆమోదం అవసరం లేదన్న అభిప్రాయమే ఈ క్లాజుల ప్రధానోద్దేశ్యమని, రాష్ట్రాలకు, సంస్థానాలకు భేదంవున్నది కనుక, అందులోనూ మూడవభాగంలో వివరించ

(మిగతా 2 వ పేజీలో)

గంగానదిలో ఘోరప్రమాదం

పాట్నావద్ద స్టీమర్ మునక

500 మంది ప్రయాణీకుల దుర్మరణం: 100 పశువులుకూడా నీళ్లపాలు

పాట్నా, నవంబరు 18—

బీహారులో ఇంతవరకు ఎన్నడూ జరగని స్టీమ్‌బోటు ప్రమాదం నేటి ఉదయం జరిగింది. సోనేపూర్ సంతనుంచి నూరు ఆవులు, ఎడ్లు, బఱ్ఱెలు, గుఱ్ఱాలు, 500 మంది ప్రయాణీకులతో గంగానది మీదుగా వస్తున్న స్టీమ్‌బోటు ఇంజనీరింగ్ కాలేజీ ఘాట్ దగ్గర ఒరగడంతో పూర్తిగా మునిగిపోయింది.

అందులోవున్న ప్రయాణీకులు చనిపోయారని, పశువులన్నీ నీటిలో మునిగిపోయినవని వార్తలు వస్తున్నవి. బోటులో 500 మందికంటె ఇంకా ఎక్కువ ప్రయాణీకులు వున్నారని, కొంతమంది అంటున్నారు.

ఈ ప్రమాదం జరగగానే అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి అక్కడకు వెళ్ళి చూడగా, "అప్పర్‌డెక్" (బోటు పైభాగం) మీదవున్న ముగ్గురుమాత్రం ఒడ్డుకు ఈదుకొని వస్తున్నారట. ఆ ముగ్గురుకూడా చాలా "బేజారు" పడిపోయారని, అసలు ఈ ప్రమాదం జరగడానికి గల కారణం చెప్పలేని స్థితిలో వున్నారని విలేఖరి వ్రాస్తున్నారు.

బోటులోని ప్రయాణీకులు, పశువులు, సామానులు వున్నవని, బోటు ఒడ్డుకు చేరుకొనబోతుండగానే, నది గట్టుపై పుకుపున్న దక్షిణపైపు "డెక్" మీదికి అంతావచ్చారని, అందువల్లనే బోటు ఒరిగిపోయి, వెంటనే మునిగిపోయిందని తెలుస్తున్నది.

"లోవర్ డెక్" (క్రిందిపైపు)లోనివారు, త్వరగా దిగి పోదామని పై "డెక్"నుంచి కిందికివచ్చిన ప్రయాణీకులందరూ మునిగిపోయారు.

"భారతీయులను పురుగైనా లేకుండా తరిమివేయడమే సమస్యా పరిష్కార మార్గం"

—దక్షిణాఫ్రికా మంత్రి ప్రలాపం

ప్రిటోరియా, నవంబర్ 17—

దక్షిణాఫ్రికాలోని భారతీయులను వారి దేశానికి తరిమివేయడమే దక్షిణాఫ్రికా భారతీయ సమస్యకు శాశ్వత పరిష్కారమార్గమని దక్షిణాఫ్రికా దేశీయశాఖ మంత్రి డాక్టర్ టి. ఇ. డాంగెస్ నేడిక్కడ ట్రాన్స్‌వాల్ నేషనలిస్టుపార్టీ కాంగ్రెస్ సమావేశంలో స్పష్టం చేశారు.

ఇది పూర్తికావడానికి కొంతకాలం పట్టగలదని, ఇందుకు ఇండియా ప్రభుత్వంతో ఒడంబడిక జరగవలసివున్నదని, ఈలోగా ఇచ్చట నివసిస్తున్న భారతీయులకు తమకు దక్షిణాఫ్రికాలో శాశ్వత పౌరత్వం కలదనే అభిప్రాయం కలలోనైనా కలగకుండా తగు చర్య తీసుకోవలసివున్నదని కూడా అతడు విశదంచేశాడు.

డాక్టర్ డాంగెస్ ఇంకా యిలా అన్నాడు:

"ఈ జనాభామార్పిడికి ఇండియా, పాకిస్థాన్‌లు సమ్మతించకపోవచ్చు. అయితే, ఇట్టి విధానాన్ని అవలంబించడంలో విపరీతమేమీ లేదు: ఇది మరీ దూరమూ కాదు: ఇదివరలో ఇండియా, పాకిస్థాన్‌లు, యూరప్ ఖండంలోని అనేక దేశాలుకూడా ఈ విధానాన్ని అమలు జరిపివున్నవి.

"దక్షిణాఫ్రికాలో భారతీయుడు ఒక్కడూ కూడా మిగలకుండా వారి దేశానికి పూర్తిగా వెడలిపోయేవరకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం వారిపట్ల జాతి వివక్షణ విధానాన్ని అమలు జరుపుతూనే వుంటుంది.

"తరుణం వచ్చినప్పుడు ఈ సమస్యపై బ్రిటన్‌తో ఇంకా సంప్రతింపులను కొనసాగించడానికి నాప్రభుత్వం సిద్ధంగా వున్నది.

"ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రభుత్వం దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం చేసిన కోర్కెను మన్నించి తన ప్రొటెక్టరేట్ దేశాలలోని ఆదివాసుల ఆయుధధారణకు అనుమతించకుండా వుండడానికి అంగీకరించిందని తెలపడానికి మిక్కిలి సంతసిస్తున్నాను.

"దక్షిణాఫ్రికా యూనియన్‌లోకూడా ఆదివాసులు ఆయుధాలను ధరించకూడదన్నదే నా ప్రభుత్వం అవలంబిస్తున్న విధానం."

"మాలపల్లి" చట్టం అమలుజరిగే విధానం పరిశీలన

"భారతీయుల విమర్శలకు మరింత గురికాగల" "మాలపల్లి" చట్టంలోని ఒకటవ భాగం అమలు జరిగే విధానాన్ని పరిశీలించే నిమిత్తం ఒక విచారణ సంఘాన్ని నియమించాలని కూడా యోచిస్తున్నాను.

పాస్‌పోర్టుల ఉపసంహరణ

"పాస్‌పోర్టులను ఉపసంహరించుకోవడం సందర్భంలో ఈ సమస్యకు సంబంధించిన వ్యక్తుల్ని, విదేశాలలో చేయుగల ప్రచారాన్ని గురించి ప్రభుత్వం ఖాతరు చెయ్యదల్చుకోలేదు. పాస్‌పోర్టులను జారీచేసిన మా ప్రభుత్వం ఆత్మరక్షణార్థం వాటిని ఉపసంహరించుకోవలసి వచ్చింది. ప్రభుత్వంపై అక్రమ నిందారోపణలను చేసే వుద్దేశంతో విదేశాలకు వెళ్ళదల్చుకున్నవారికి ప్రభుత్వం పాస్‌పోర్టులను జారీ చెయ్యకూడదు."

(ఈ సందర్భంలో, మిత్రరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న సమయంలో పారిస్ వెళ్ళదల్చుకున్న దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ వై. యం. దాదూకు, నైరుతి ఆఫ్రికాలోగల 80,000 మంది హెరేరో జాతివారి తరపున వచ్చే ఆయిదుగురు ప్రతినిధుల వాదాన్ని వినవలసిందని మిత్రరాజ్యసమితిని కోరి, ఆ ప్రతినిధులను వెంటపెట్టుకొని పారిస్ వెళ్లదల్చుకున్న ఆఫ్రికన్ ఆదివాసుల అభిమాని రివరెండ్ మైకేల్ స్కాట్‌కు విదేశయానానికి ప్రభుత్వం మొదట పాస్‌పోర్టులనిచ్చి ఆపిమ్మట వాటిని ఉపసంహరించుకొన్న విషయాన్ని మనస్సులో పెట్టుకొని డాక్టర్ డాంగెస్ మాట్లాడుతున్నాడనడం స్పష్టం)

డాక్టర్ దాదూను, రివరెండ్ మిస్టర్ స్కాట్‌ను, దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ జి. యం. నాయకర్‌ను, దుస్తుల తయారీ పనివారి యూనియన్ ప్రధాన కార్యదర్శి మిస్టర్ ఇ. ఎస్. సాక్స్‌ను దేశంనుంచి బహిష్కరించవలసిందనికోరుతూ వచ్చిన తీర్మానానికి సమాధానమిస్తూ డాక్టర్ డాంగెస్ దేశబహిష్కార శిక్షను విధించవలసిన నేరం చేసినవారిపై ప్రభుత్వం తదనుగుణమైన చర్యను తీసుకుంటుందని తెలియజేశాడు.

దక్షిణాఫ్రికా చట్టంలో మైనారిటీవర్గాల హక్కులు

గౌరవించనందుకు మలాన్ ప్రభుత్వంపై స్మట్స్ తీవ్ర విమర్శ

కేప్‌టౌన్, నవంబర్ 17—

దక్షిణాఫ్రికా మాజీ ప్రధాని జనరల్ స్మట్స్ తనదేశం "వక్రమార్గాల నవలంబిస్తూ సర్వనాశనం కొని తెచ్చుకుంటూవుండే తనకు కానట్టు మూగ ప్రేక్షకుండగాలేను"ని నేడిక్కడ ప్రకటించాడు.

నేడిక్కడ యునైటెడ్ పార్టీవారు చేసినవిందు సందర్భంలో డాక్టర్ మలాన్ ప్రభుత్వాన్ని తాను విమర్శిస్తున్న కారణంగా బయటదేరిన ప్రతివిమర్శలకు సమాధానమిస్తూ జనరల్ స్మట్స్ ఇలా అన్నారు:

"గత 50 సంవత్సరాలుగా మనం గావించిన నిర్మాణాత్మక కృషి యావత్తు ఇప్పుడు ఒకసారిగా బూడిదలోపోసిన పన్నీరువలె వృథా అయిపోతున్నందుకు నామనస్సుకు చాలా కష్టంగా వున్నది. ఈ వృద్ధాప్యంలోకూడా నాకిప్పుడు మేఘగంభీరస్వరం వున్నట్లయితే ఈవిషయం నేను ఎలుగెత్తి ఉద్ఘాటించగలను.

"నేను దక్షిణాఫ్రికాకు ఇంతటి ప్రాబల్యాన్ని చేకూర్చిన దాని రాజ్యాంగవిధానానికే ఉపద్రవం కలగబోతున్నదని క్రిందటిసారి జరిగిన ఎన్నికలకుముందు నాతో ఎవరైనా అనివున్నట్లయితే వారికి మతిపోయిందని అనుకొనివుందును.

"అయితే, ఇప్పుడు మన ప్రధాని, ఆతని సహచర మంత్రులుకూడా తాము దక్షిణాఫ్రికా చట్టాన్ని, అది మైనారిటీవర్గాలవారికి ప్రసాదిస్తున్న హక్కులను దూరంగావుంచ దల్చుకున్నామని స్పష్టంగా ప్రకటిస్తున్నారు.

"మనం సర్వ స్వాతంత్ర్యంగల ప్రజలమని, కనుక మనయిష్టం వచ్చినట్లు ప్రవర్తించగలమని నేషనలిస్టులు అంటున్నారు. ఇట్టి వైఖరిని మనం ఎంతమాత్రం హర్షించజాలము. ఇది హిట్లర్ అవలంబించిన వైఖరి. ముస్సోలినీకూడా ఇట్టి వైఖరినే అవలంబించాడు. ప్రజాస్వామ్యపద్ధతి ఇదికాదు; ఇది కేవలం ఫాసిజం."

దక్షిణాఫ్రికా అత్యంతాందోళనకర స్థితిలో వుండగా దానిని నేషనలిస్టుల ఆధ్వర్యానికి తాము అప్పగించామని, నేడు దాని ఆర్థిక వ్యవస్థకే ఉపద్రవం వాటిల్లి, ప్రజలలో అవిశ్వాస విద్వేష భయ సందేహాల ప్రబలే స్థితికి వచ్చిందని ఆయన సాలంకంగా జనరల్ స్మట్స్ హెచ్చరించాడు.

తెల్లవారికి, నల్లవారికి మధ్య అసలే వున్న విభేదాలు పెచ్చుపెరిగిపోవడానికి ప్రస్తుతం విశేషంగా దోహదం జరుగుతున్నదని, దానితో ప్రజల జీవితం మరింత దుర్భరమై పోగలదని, దాని కెట్టి సందేహంలేదనికూడా ఆయన విశదంచేశాడు.

సూరత్‌లో జరీ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు దాదాపు 4,000 మంది నేటి ఉదయం సమ్మెచేశారు. బోనస్, లాభాలు, జీతాల హెచ్చింపు, రోజుకు ఎనిమిది గంటలుకొన్నవ పనిచేయువేళల నిర్ణయం యున్నగు విషయాలలో కార్మికుల వాంఛలను యజమానులు పాటించకపోవడమే ఈ సమ్మెకు కారణమట.

ఫ్రాన్సులో కొత్త సమ్మెల ప్రమాదం

పారిస్, నవంబర్ 18—

ఫ్రెంచి ప్రభుత్వం సమ్మె యుద్ధంలో నేడు కొత్త ఎత్తులను ఎదుర్కొంటున్నది. జీవితవ్యయ ప్రమాణంలోని హెచ్చుదలకు అనుగుణంగా వేతనాలను నిర్ణయించాలన్న ప్రతిపాదనను బలపరచడంకోసం సోమవారంనుంచి కాలనియతిలేకుండా సమ్మె చెయ్యవలసినదిగా రేవు కార్మికులందరకు ఆదేశించడానికి కమ్యూనిస్టుల నాయకత్వంలోని రేవు కార్మికుల ఫెడరేషన్ నిర్ణయించింది.

బ్రిటన్‌తో తుది సంబంధం తెగత్రెంపులు చేసుకోడానికి ఐరిష్ పార్లమెంట్ తొలి సమ్మతి

డబ్లిన్, నవంబర్ 18—

బ్రిటిష్ రాజరికంతో ఐర్లెండుకు గల తుది సంబంధాన్ని సయితం తెగతెంపులు చేస్తున్న బిల్లును ఐరిష్‌పార్లమెంటు నేడు పదిసెకండ్లలో అంగీకరించింది.

ప్రధాని కోస్టెల్లో ప్రతిపాదించిన ఈ బిల్లువచ్చే బుధవారంనాడు రెండవసారి ప్రతిపాదింపబడగలదని తెలుస్తున్నది.

1936 వ సంవత్సరంలో ఆమోదించబడిన విదేశాంగ వ్యవహారాల చట్టాన్ని ఈ బిల్లు రద్దు చేస్తున్నది. ఈ విదేశాంగ వ్యవహారాల చట్టాన్ని అనుసరించి ఐర్లెండు విదేశాంగ శాఖ కుదుర్చుకునే ఒడంబడికలు, చేసే నియామకాలు అన్నింటిని బ్రిటిష్‌రాజు అనుమతితో చేయవలసివున్న దన్న సంగతి పాఠకులకు విదితమే.

విదేశాల వ్యవహారాలకు సంబంధించినంతవరకు ఇప్పటిదాకా, బ్రిటిష్ రాజు చలాయిస్తున్న ఈ అధికారాలన్నీ ఇప్పటినుంచి ఐర్లెండు అధ్యక్షుడే చలాయించడానికి ఈ బిల్లుద్వారా అవకాశం కలుగుతున్నది.

ఈ చట్టాన్ని అనుసరించి ఐర్లెండు రిపబ్లిక్‌గా ప్రకటించ బడుతుంది.

ఐరిష్ రిపబ్లిక్ బిల్లును ప్రధాని జాన్ కాస్టెల్లో నిరాడంబరంగా ప్రతిపాదించినప్పుడు సభ్యులు ఎవ్వరూ ఏమీ ఆట్టహాసం చెయ్యలేదు. బ్రిటిష్ రాజరికంతో తుది సంబంధాన్ని సైతం తెగతెంపులు చేసుకుంటూ విదేశాంగ వ్యవహారాల చట్టాన్ని రద్దుచేసే బిల్లును మొదటిసారి ప్రతిపాదించినప్పుడు సభ్యులలో సంచలనం ఏమీ కలుగలేదు.

ఒక చిరునవ్వుకాని, ఒక్క ప్రశ్నకాని, ఆనంద ప్రదర్శనం కాని, కరతాళ ధ్వనులుకాని ఏమీ లేకుండా ఈ బిల్లు ప్రతిపాదింపబడిన పదిసెకండ్లలోపు పార్లమెంటు సభ్యులందరు అతి నిశ్శబ్దంగావుండి ఈ ప్రతిపాదనను ఆమోదించారు.

వీరు ఇంత నిశ్శబ్దంగావున్నా ఈ బిల్లు ప్రతిపాదించబడుతున్నందుకు వారు సంతోషపడినట్టే వారి ముఖకవళికలనుబట్టి తెలిసింది. సభలో ఒకచోట నిశ్చలంగా కూర్చొనివున్న మాజీప్రధాని మిస్టర్ డీవెలెరా వంక ప్రధాని కాస్టెల్లో ఒక్కసారి ఓరకదృష్టివిసరుతూ తన బిల్లును ప్రతిపాదించడానికి పూనుకున్నారు.

కాస్టెల్లో: "నేను ఈ బిల్లును ప్రతిపాదించ తలచుకున్నాను."

ఇంతలో స్పీకర్ హోగన్ ఎవరైనా ప్రతిఘటించగలరేమో తెలుసుకోవడం కోసం సభనంతా కలయచూచి, ఒక్కరూ లేవకపోవడంతో "ప్రతిపాదించవచ్చు" అని అన్నారు.

"వచ్చే బుధవారం ఈ బిల్లు రెండవసారి ప్రతిపాదించబడగలదు.," అని ప్రధాని ప్రకటించగా అందుకు అంగీకరించడమైనదని అధ్యక్షుడు తిరిగి అన్నాడు. అంతట ఈబిల్లు పూర్తిపాఠాన్ని సభ్యులందరికి అందచేశారు. సరిగ్గా 15 సెకండ్లలో ఇందుకు సంబంధించిన కార్యకలాపం అంతాపూర్తి అయిపోయింది. ఐరిష్ పార్లమెంటు చరిత్రలో ఇంత త్వరగా ముగిసిన కార్యక్రమం ఇదేకాని మరొకటిలేదు.

ఎనిమిది మాటలలో ఈబిల్లు విదేశవ్యవహారాల చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి వెయ్యడమే కాకుండా ఐర్లండు తరఫున ఇదివరలో జార్జిరాజు నిర్వహిస్తున్న విధులను ఆయనకు తప్పించి వాటిని ఇకమీదట ఐరిష్ అధ్యక్షుడే నిర్వహించవలెనని ప్రతిపాదించింది. ఇంతవరకు ఐరిష్ అధ్యక్షుడుగా వున్న సీన్ ఓకెల్లీ ఈ బిల్లుపల్ల సర్వాధికార సమన్వితమైన అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. ఇదివరలో జార్జిరాజు నిర్వహించే బాధ్యతలన్నింటిని ఆయన నిర్వహిస్తూవుంటాడు.

బ్రిటిష్ రాజరికంతో ఐర్లెండు తెగతెంపులు చేసుకోవడంవల్ల ఉత్పన్నంకాగల సమస్యల పరిష్కారాన్ని గురించి, ఐర్లెండ్, బ్రిటిష్ కామన్వెల్తు ప్రభుత్వాలమధ్య ఇంకా సంభాషణలు తిరిగి జరగవలసివున్నదని తెలుస్తున్నది.

ఐరిష్ విదేశాంగమంత్రి మిస్టర్ సేన్ మెక్ బ్రైడ్ గతరాత్రి పారిస్‌నుంచి తిరిగి వచ్చాడు. పారిస్‌లో ఐర్లెండ్, కామన్వెల్తు రాజ్యాల ప్రతినిధులమధ్య జరిగిన సంభాషణల ఫలితంగా ఎలాంటి నిర్ణయాలు జరగలేదని తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఐర్లెండు చర్య, కామన్వెల్తు శ్రేయస్సుకు భంగకరమైనదికాదని అక్కడ సమావేశమైన వారందరు గుర్తించినట్టు తెలుస్తున్నది.

బ్రిటిష్ రాజరికంతో ఐర్లండు అన్ని సంబంధాలను తెగతెంపులు చేసుకోవడాన్ని గురించి, ఐర్లండు ప్రతినిధులు, కామన్‌వెల్తు దేశాల నాయకులమధ్య పారిస్‌లో జరుగుతున్న సంభాషణలు విన్నరాత్రి ముగిసినవి.

ఈ సందర్భంలో గతరాత్రి క్రింది ప్రకటన చేయబడింది:

"ఐరిష్ విదేశాంగ వ్యవహారాల చట్టాన్ని రద్దు చేయడంవల్ల ఉత్పన్నంకాగల అన్ని సమస్యలను గురించి, ఐరిష్ ప్రభుత్వ ప్రతినిధులు; ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలండ్, బ్రిటిష్ ప్రభుత్వాల ప్రతినిధులమధ్య గతరాత్రి చర్చలు జరిగినవి.

ఆయాదేశాల ప్రభుత్వాలలో, ప్రజలలో ఇదివరకటినుంచి నెలకొనివున్న సత్సంబంధాలను కొనసాగించడానికి, సాధ్యమైతే బలపరచడానికి అవలంబించదగు విధానాలను గురించి ఈ సమావేశంలో నిర్మాణాత్మక దృష్టితో, సుహృద్భావపూర్వకంగా చర్చలు జరిగినవి."

AGENTS—TEXTILES—RETAIL

Modern Textiles, Aechoor Post Mowancherry, via Chovva, N. Malabar invites applications for Agency to book retail orders of first class handloom piecegoods (coating, shirting, ladies selections, towels, bed sheets, etc.). Orders can be booked upto a minimum of 3 yards in one pattern. Apply sharp for terms.

MANAGER,
MODERN TEXTILES.

ప్రశస్తమైన రబ్బరు బెలూన్‌లు

గ్రోస్ 1-8 తక్కువధర 0-8-0. వి. పి. ఛార్జీలు ప్రత్యేకం. 25 గ్రోసులకు తక్కువ ఆర్డరు అంగీకరించబడవు ఇంగ్లీషులో ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

SUMANT P. DESAI,
71-2, Nagar Das Road,
Andheri, BOMBAY.

అనంతపురం మునిసిపాలిటీ

టెండర్ నోటీసు

రైల్వే గ్రాసురోడ్డు క్రీ కో టెడ్ చిప్సుతో బిటుమెన్ రోడ్డు వేయుటకుగాను సీలు వేసిన టెండర్లు 30-11-48 తేదీ సాయంత్రము 4గంటల వరకు తీసుకొన బడును.

ఎస్టిమేటు మొత్తము బిటుమెన్‌తో సహా రూ॥ 14, 600/- బిటుమెన్ డిపార్టుమెంటుగా సప్లై చేయబడును. టెండరు షరతులు పని గంటలలో ఆఫీసు పనిచేయురోజులలో పొందవచ్చును.

అనంతపురం, 12-11-48. తమ్మినీడి సత్యనారాయణ, మునిసిపల్ కమిషనర్.

ప్రకటన

ఈ సంవత్సరం మే, జూన్, జులై, సెప్టెంబర్ మాసములలో గ్రామకష్టం, మునసబు పరీక్షల పుస్తకములకు గుంటూరుకు నా పేర ఆర్డర్లు పంపియుండి సదరు ఆర్డర్లకు బాలేమర్తి సుబ్బయ్య, లేక, శేషమ్మగారి పేర్లతో వి. పి. లు వచ్చియున్నయెడల సదరు వి. పి. లు మీకు ఎవరువచ్చినది. మీయొక్క పూర్తి అడ్రసులతో వివరములు వెంటనే తెలుప ప్రార్థించుచున్నాను. ఇకముందు నా పేర ఆర్డర్లు పంపువారు నేరుగా బాలేమర్తికే వ్రాసి తెప్పించుకొనవలయును. గుంటూరుకు ఎంతమాత్రము వ్రాయ నక్కరలేదు.

ఇట్లు,
జాలేమర్తి నాగభూషణరావు,
బాలేమర్రు పోష్టు, గుంటూరు.

ఏజెంట్లు కావలెను

ది మద్రాసు వనస్పతి లిమిటెడ్ (విల్లుపురం) వారి వనస్పతి, రిఫైన్డు ఆయిలు, టాయిలెట్ మరియు వాషింగు సబ్బులకు వ్యాపారానుభవముగల జిల్లా యేజంట్లుగాని, టీజనల్ యేజెంట్లుగాని కావలెను.

వివరములకు: డి. ఎస్. ప్రకాశరావు, పోస్టుబాక్సు నెం. 1648, మద్రాసు 1.

సంస్థానాలకు ప్రత్యేక సౌకర్యం

ప్రమాదకరం కాగలదని కామత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 18—

నేడు రాజ్యాంగపరిషత్తులో విన్న ప్రొఫెసర్ షా, డాక్టర్ అంబేద్కర్‌లు ప్రతిపాదించిన సవరణలపై తిరిగి చర్చ ప్రారంభమైంది.

శ్రీ హెచ్. వి. కామత్ మాట్లాడుతూ ఇండియన్ సంస్థానాలు సర్వస్వతంత్రమైనవనే అభిప్రాయంతో వ్యవహరించడం అత్యంత ప్రమాదకరమని అన్నారు.

అవి ఎంతటి పెద్దపెద్ద సంస్థానాలయినప్పటికీ, అవి ఇండియా సమైక్యతకు ప్రతిబంధం కలిగించడానికి అంతగా అధికారాన్ని కలిగివున్నవని ఆమోదించరాదని, ప్రస్తుతానికి అవి ఇండియన్ యూనియన్ ప్రవేశపత్రంపై సంతకాలు చేసివుండడం ఇందుకు ఒక సాకు కారాదని వివరిస్తూ నూతనరాజ్యాంగం ఆమోదించబడేనాటికి సంస్థానాలుకూడా రాష్ట్రాల పాయీలోనికి రాగలవని ఆశిస్తున్నానని అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ సవరణల సమర్థిస్తూ శ్రీ ఆర్. కె. సిధ్వా ప్రసంగించారు.

పొగాకు మొక్కల రక్షణకు పరిశోధన

మద్రాసు, నవంబర్ 18—

పొగాకు మొక్కలు తెగుళ్ళవల్ల చెడిపోకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకొంటున్నది.

లాపటలోని కొన్ని పొలాలలో కొన్ని రసాయక పదార్థాలను చల్లడంవల్ల మేలురకం మొక్కలు మొలిచినవి. ఈ విధంగా చేయడంవల్ల ఎకరానికి పంటలో రూ 1,500 లు అదనపు లాభం వచ్చింది.

ఆంధ్రప్రభ

అధిక ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 19 శుక్రవారం

భయ సందేహాలు

బెర్లిన్ వివాద పరిష్కారానికి ఇతఃపూర్వపు ప్రయత్నాలన్నీ విఫలమైపోగా, మరొక ప్రయత్నం ప్రారంభం కానున్నదట.

ఈ కొత్త ప్రయత్నమైనా ఇతఃపూర్వపు ప్రయత్నాలకంటె అధిక ఫలప్రదం కాబోదనే భావించవచ్చు.

పెరిగిన పట్టుదలలను, ప్రబలిన సంశయాలను తగ్గించుకోడానికి అగ్రరాజ్య చతుష్టయ నాయకులు స్వయంగా పూనుకొనకపోతే — ఇందు నిమిత్తం ముఖాముఖి చర్చలను ప్రారంభించకపోతే — బెర్లిన్ ప్రతిష్టంభన యథారీతిగా మిగలక తప్పదు.

ఇప్పటి పట్టుదలల కేమి, సంశయాల కేమి బ్రిటన్, ఫ్రాన్సు, యునైటెడ్ స్టేట్సు, సోవియెట్ రష్యాలు బాధ్యతను పంచుకొనక తప్పదుగాని, ప్రస్తుత శోచనీయ పరిస్థితికి ఈ నాల్గింటిలో చివరిదానికంటె మొదటి మూడు రాజ్యాలే శతాధికంగా విమర్శనీయమైన వనడంలో సందేహం లేదు.

ఇది మా అభిప్రాయమే కాదు; విజ్ఞులైన కొందరు అమెరికన్ ప్రముఖుల అభిప్రాయం కూడా.

యునైటెడ్‌స్టేట్స్ సెనేట్‌లో 1946 మార్చి 20 వ తేదీని ప్రసంగిస్తూ, సెనెటర్ క్లాడ్ పెప్పర్ కింది విధంగా హెచ్చరించారు:—

"యాటంబాంబు లేకుండా చేసినందున, అన్ని కాలాలలో వినియోగపడగల ఓడరేవు లేకుండా చేసినందున, తన మిత్రరాజ్యాలలో అగ్రగణ్యమైనది (అమెరికా) తనతో ఆర్థికపు ఒడంబడికకు రాయబారాలను కొనసాగించడానికైనా సమ్మతించనందున, తన జీవితవిధాన కారణంగా కేపిటలిస్టులు, అభివృద్ధి నిరోధకులు, రష్యాను నమిలి మింగాలనేవారు పైచెయ్యిగా నున్న దేశాలు తనను సోదర రాజ్యంగా గుర్తించబోవని విశ్వసించక తప్పనందున, అనేక భయసందేహాలు రష్యాను పీడిస్తున్నవి....

"యుద్ధం అంటే ఏమిటో రష్యాకు తెలుసు. అందువల్ల దాని భయసందేహాలు ఊహాజనితమైనవి కావు. కోటి వ్రయ్యలైపోయినదాని శిథిలప్రాంతాలలో లేస్తున్న పొగలనుంచి, యుద్ధంలో అది బలిపెట్టవలసివచ్చిన 1,50,00,000 మంది — ఈ సంఖ్య మన నష్టాలకు 50 రెట్లు అధికం — సమాధుల నుంచి, యుద్ధకారణంగా తిన తిండిగాని, నిలవ నీడగాని లేకుండా పోయిన 2,50,00,000 మంది జీర్ణదేహాలనుంచి, అతి కిరాతకంగా, మహారాక్షసంగా తనపై దండెత్తి వచ్చిన శత్రువును జయించడంకోసం కూటికి, గుడ్డకు, కొంపకు నోచుకోకుండా యమయాతనలకు పాల్పడవలసి వచ్చిన అశేష ప్రజాకోటి హృదయకుహరాల నుంచి రష్యాకు గల ప్రస్తుత భయ సందేహాలు ఉత్పన్నమౌతున్నాయి....

"రష్యా భయసందేహాలు గతానుభవంవల్ల ఇతోధికమౌతున్నాయి. 1919 వేసవిలో క్రొత్తగా అవతరించిన సోవియెట్ యూనియన్ సరిహద్దులపై బ్రిటన్, ఫ్రాన్సు, చైనా, యునైటెడ్‌స్టేట్సు, జర్మనీ, జపాను బలాలతోపాటు మొత్తం పదిహేను రాజ్యాల సేనలు విరుచుకుపడిన సంగతి దానికి నేటికీ జ్ఞాపకమే....

"బోల్షివిక్కులైన వారిని చీడపురుగులవలె ఏరివేయడానికి జరిగిన ప్రయత్నం రష్యాకు జ్ఞాపకమే. పెద్దవైన కేపిటలిస్ట్ రాజ్యాలలో రహస్యంగానేమి, బహిరంగంగానేమి తనపై కొనసాగిన కుట్రలు దానికి జ్ఞాపకమే. తన సరిహద్దులనుంచి విదేశీయ సైన్యాల ఉపసంహరణ జరిగిన పిమ్మట కూడా ఈ కుట్రలు ఆగలేదనడం దానికి జ్ఞాపకమే. పెక్కు సంవత్సరాలపాటు తన పేరు చెబితేనే భయం, తన ఊసు వస్తేనే విద్వేషం — ఇది కూడా రష్యాకు జ్ఞాపకమే....

"తనపై ప్రయోగించడానికి హిట్లర్ భూతాన్ని పెంచి పెద్దజేయడం రష్యాకు జ్ఞాపకమే. మ్యూనిక్ రాయబారాలకు తనను ఆహ్వానించక పోవడం, హిట్లర్ తనపై దెబ్బతియ్యడం తథ్యమనే పరిస్థితి కల్పించడం — ఇదీ రష్యాకు జ్ఞాపకమే....

"బోల్షివిజం ప్రతిఘటన సాకుతో తనపై జర్మనీ, ఇటలీ, జపానులు తన విధ్వంసనకు కుట్రచేయడం, ఒక్క రాజ్యమైనా ఈ దురాక్రమణేచ్ఛ తగదని పల్లెత్తుమాట అనక పోవడం — ఇదికూడా రష్యాకు జ్ఞాపకమే...."

ఇంత విపులంగా మేమిక్కడ సెనెటర్ పెప్పర్ ప్రసంగాన్ని ఉదాహరించడం దీనిలోని ప్రత్యక్షరం నిజం కావడంవల్లనే.

రష్యాకు సహజంగాగల భయ సందేహాలను తీర్చడానికి మారుగా, వాటిని పెంపొందించడానికే బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు తాపత్రయ పడుతున్నట్లు వాటి ఇటీవల చర్యలను బట్టి అనుకోవలసివస్తున్నది.

స్టాలిన్‌తో ముఖాముఖి చర్చలకు వైముఖ్యాన్ని తెలపడంలో అట్లీ, ట్రూమన్‌లు తమలో తాము పోటీ పడుతున్నారు.

అయినప్పుడు బెర్లిన్ సమస్య గాని, మరొకటిగాని సామరస్యపూర్వకంగా పరిష్కారం కాగలదా?

లాహోర్ సింహం లజపత్‌రాయ్‌కి పటేల్ ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, నవంబర్ 17—

నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో స్వర్గీయ లాలాలజపత్‌రాయ్‌కి జోహారులు అర్పిస్తూ, ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభ పంత్, ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జైరాందాస్ దౌలత్‌రామ్, తూర్పుపంజాబ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు జ్ఞాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్ ప్రభృతులు ప్రసంగించారు. లాలాలజపత్‌రాయ్ వర్ధంత్యుత్సవ సందర్భంలో జరిగిన ఈ బహిరంగసభకు నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు.

జావాలో రిపబ్లికన్ దౌర్జన్యాలు

డచ్‌వారి ఆరోపణ

బటేవియా, నవంబర్ 17—

నవంబర్ 16 వ తేదీతో ముగిసేవారంలో జావాలోని డచ్ ఆక్రమిత ప్రాంతాలలో 50 మంది ఉద్యోగులు, పౌరులు హత్య చెయ్యబడినారనీ, 16 గురిని ఎత్తుకపోయినారనీ, 17 గురు గాయపడ్డారనీ డచ్ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

మొత్తంమీద 233 కర్తవ్య భ్రష్టకార్యాలు జరిగినవనీ, డచ్ గస్తీదళాలపై 46 సందర్భాలలో కాల్పులు, 48 సార్లు డచ్ ఉద్యోగులపైన, ఇండొనీసియన్ పౌరులపైన ముట్టడులు జరిగినవనీ ఈ ప్రకటన తెలుపుతున్నది.

ముట్టడులు జరిగిన ప్రాంతాలలో పౌరులు వలంటీర్ దళాలుగా ఏర్పడి, రిపబ్లికన్ సైనికులను తరిమివేయడమేగాక, కొన్ని ముఖ్యపత్రాలను కూడా స్వాధీనం చేసుకొన్నారని ఈ ప్రకటన పేర్కొంటున్నది.

ఆ పత్రాలను వారు డచ్ వారికి అందజేశారట.

డచ్ నౌకాదళ సైనికుల విచారణ

1947 నవంబర్ నెలలో 46 గురు ఇండొనీసియన్ ఖైదీలను రైలులో బందో వోసోనుంచి సురబాయాకు గొనిపోతూ, వారికి మరణం సంభవించారనే నేరానికి డచ్ నౌకాదళ సైనికులకు రెండు మొదలు ఆరునెలలవరకు ఖైదు విధిందాలని డచ్ మిలిటరీ కోర్టు ప్రాసిక్యూటర్ నేడు అన్నారు.

ఇంతమందిని ఊపిరాడకుండా ఇరుకైనగదిలో బంధించి తీసుకువెళ్ళి, వారికి మృత్యువు సంభవించడంకంటే ఘోరముంకొకటిలేదని, ఇది నెదర్లాండ్స్ సైన్యం చరిత్రకు మాయనిమచ్చకాగలదని, జపానువారికి ఇటి విషయాలలో డచ్ సైన్యం తీసిపోలేదని ఈ అకృత్యం నిరూపిస్తున్నదనికూడా ఆ ప్రాసిక్యూటర్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖామంత్రి శ్రీ మనుభాయ్ ఇండియా రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా ఎన్నుకొనబడినట్లు బుధవారంనాడు భావనగర్‌లో ప్రకటించబడింది.

కాశ్మీర్ యుద్ధగమనంలో మార్పు

మన సేనలచే ద్రాస్ ఆక్రమణ ఫలితాలు

శ్రీనగర్, నవంబర్ 17—

ద్రాస్‌లోయ మనసేనల వశం కావడంతో విశేష విస్తీర్ణంగల భూభాగం శుభకరం కావడమే కాకుండా, జోజీలాకనుమకు, కాశ్మీర్ లోయకు ప్రమాదం పూర్తిగా తప్పిపోయిందని శ్రీనగర్ నుంచి అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు ఇందువల్ల గురెజ్, కార్గిల్ కనుమ, కార్గిల్, స్కార్డు లోయలకుపోయే వివిధ మార్గాలకు కూడలిగావుండే కీలక ప్రాంతంలో మనసేనలు మకాం చేయగలిగినవి. ద్రాస్ మనవశం కావడంతో లెహ్ రంగంలో మనసేనలపై శత్రువుల ఒత్తిడి చాలావరకు తగ్గగలదని, ఇకనుంచి లడక్ నుబ్రాలోయల ప్రాంతంలో శత్రువు ఏమాత్రం ముందంజవేసినా అది అతిప్రమాదకరంగా పరిణమించగలదని విజ్ఞులు భావిస్తున్నారు. త్వరలోనే లెహ్‌తో సంబంధం ఏర్పడవచ్చునని కార్గిల్, స్కార్డులతో సంబంధం ఏర్పడడం అసాధ్యంకాదని తెలుస్తున్నది.

సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటలు ఇరవై నిముసాలకు ఇండియా సేనలు ద్రాస్‌లో ప్రవేశించగానే అక్కడ నివసిస్తున్న వేలకొలది ముస్లిము స్త్రీపురుషులు, పిల్లలు, ఇతర పౌరులు, తమకు స్వేచ్ఛను ప్రసాదించడానికి వస్తున్న ఇండియా సేనలకు స్వాగతమివ్వడానికి వచ్చి ఇండియా సేనలు పురోగమిస్తూవుండగా హర్షధ్వానాలు చేశారు.

ఈ ప్రాంతం దుండగీండ్ర చేతిలో వున్నప్పుడు ఇక్కడి ప్రజలు యమయాతనలు పడ్డారు. స్థానికప్రజలు అనేకమంది దుండగీండ్రకు వెరచి ఇళ్ళువాకిళ్ళు వదలి పరిసరప్రాంతాలలో వున్న కొండగుట్టలలో తలదాచుకుంటూ ప్రవాసజీవితాన్ని అనుభవించారు. వారు అందరూ ఇప్పుడు స్వస్థానాలకు తిరిగి వస్తున్నారు. అమాయకులైన ఈ ప్రజలు తిరిగి స్వస్థానాలలో కుదురుకోవడానికి వీలుగా ఇండియాసేనలు ద్రాస్‌లోయనుంచి శత్రుసైనికులను తుడిచి పెడుతున్నవి.

సింద్రాస్‌నుంచి, ద్రాస్‌వరకు మన సైనికులు జరిపిన తుది పురోగమనంలో 65 మంది శత్రుసైనికులు మరణించారని అనేకమంది గాయపడ్డారని, అనేకమంది శత్రుసైనికులు మనకు ఖైదీలుగా చిక్కినారని తెలుసున్నది వీరిలో శత్రుదళానికి చెందిన ఒక జూనియర్ కమీషన్ ఆఫీసర్ తరువాత గాయాలవల్ల మరణించాడు. ఈ ప్రయత్నంలో మన సైనికులు పదిమందికి లోపుగానే మరణించారని తెలుస్తున్నది.

నవంబర్ 15 వ తేదీని ద్రాస్‌ను ఆక్రమించిన ఇండియా సేనలు ఈ ప్రాంతంలో తమ అగ్రశ్రేణి స్థావరాలను బలపరుచుకుంటూ సింద్రాస్, ద్రాస్‌లమధ్య వున్న ప్రాంతాలలోని శత్రుసైనికులను తుడిచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఇండియా ప్రభుత్వం దేశరక్షణ శాఖా మంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రాంతంలో మన సేనల పురోగమనాన్ని శత్రుసైనికులు తీవ్రంగా ప్రతిఘటించారని తెలుస్తున్నది.

రాయల్ ఇండియన్ వైమానికదళం తోడ్పాటుతో మన సైనికులు శత్రుప్రతిఘటనను విచ్ఛిన్నం చేసి, ద్రాస్‌కు పశ్చిమంగావున్న బటుక్కండి పర్వత స్థావరాన్ని నవంబర్ 16 వ తేదీ ఉదయం స్వాధీనము చేసుకున్నారని, ఈ సంఘర్షణలో 45 మంది శత్రుసైనికులు మరణించారని తెలుస్తున్నది. మన సేనలు పురోగమిస్తూ ద్రాస్‌ను సమీపించగానే, శత్రువు తీవ్రంగా తుపాకులు కాలుస్తూ మన సేనలను గట్టిగా ప్రతిఘటించాడని తెలుస్తున్నది. చివరకు మన సైన్య వివహాలు, శత్రువు తుది ప్రతిఘటనను లెక్క చేయకుండా సాయంత్రం నాలుగు గంటల ఇరవై నిముసాలకు ద్రాస్‌ను పట్టుకోగలిగారు.

ఈ రంగంలో మనసేనల ధాటికి ఆగలేక శత్రువులు ఎక్కడి వక్కడ వదలివేసి చెల్లాచెదరుగా నాలుగు వైపులకు పారిపోయారు. అందువల్ల మన సైనికులకు ఈ విజయంతోబాటు, శత్రువులు వదలిపెట్టిపోయిన అపారమైన ఆయుధసామగ్రి, ఆహారపదార్థాలు, చలికాలపుదుస్తులు పట్టుబడ్డవి.

ఆర్థిక మంత్రుల సమావేశంలో చర్చలు

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి వివరణ

మద్రాసు, నవంబర్ 18—

ఇండియా ప్రభుత్వం ఆదాయం పన్నులో మరికొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించే విషయమై ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆర్థిక మంత్రుల సమావేశం ఎట్టి నిర్ణయంచేయలేదని ఢిల్లీనుంచి నిన్న సాయంకాలం చెన్నపురి తిరిగి వచ్చిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు "ఆంధ్ర పత్రిక" విలేఖరితో ప్రసంగిస్తూ అన్నారు. ఈ విషయంలో తూర్పు వంగాల్, పశ్చిమ బెంగాల్ ప్రధానులు ఎక్కువ పట్టుదల వహించారట.

నేషనల్ సేవింగ్స్‌స్కీమ్ రాష్ట్రప్రభుత్వం అధికారానికి మార్చే విషయమై ఆర్థిక శాఖ మంత్రులు చర్చలు సాగించారని, అయితే ఈ విషయంలో కూడా ఎట్టినిర్ణయం జరగలేదని తెలియజేశారు.

బర్మా భూమి సంస్కరణల బిల్లు విషయంలో బర్మా ప్రభుత్వం వద్దనుంచి తాను ఢిల్లీలో వున్నంతవరకు ప్రమాణం రాలేదని వెల్లడించారు.

హిందీ ఫిలింపై నిషేధం

మద్రాసు, నవంబర్ 17—

"మజ్లాపీ" అనే హిందీ ఫిలింను, "ఇండియాకు నెహ్రూ రక్షణ," "నిజాం శరణాగతి" అనే వార్తా చిత్రాలను చెన్నరాష్ట్రంలో ఎగ్జిబిట్ ప్రదర్శించరాదని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ప్రేమవృష్టి కురిపించిన ప్రజానీకానికి నెహ్రూ ధన్యవాదాలు

న్యూఢిల్లీ, నవంబర్ 17—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడొక ప్రకటనచేస్తూ తన జన్మదినోత్సవ సందర్భంలో అభినందనలు, శుభాకాంక్షలు తెలిపినవారికి ధన్యవాదాలు సమర్పించారు. ఈ ప్రకటనలో పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"నా జన్మ దినోత్సవ సందర్భంలో అనేకమంది సహచరులు, మిత్రులు (తెలిసినవారేకాక పెక్కుమంది అజ్ఞాత మిత్రులుకూడా) శుభసందేశాలను పంపించారు. జన్మదినోత్సవాలను నేను ఆనందించే రోజులు వెళ్ళిపోయినాయి వాటిని నాకు జ్ఞాపకం చేయకపోతేనే, నేను నిజంగా సంతోషిస్తాను కాని, నా ప్రజలు నాపట్ల ప్రదర్శించిన ప్రేమాభిమానాలకు, సుహృద్భావానికి మాత్రం నేను చాలా కృతజ్ఞుడనై వుండగలను. ఈ సందేశాలు పంపినందుకు వారికి నా ధన్యవాదాలు. వారు ఆశించినంత ఆదర్శప్రాయంగా జీవించడం మానవ మాత్రునికి సాధ్యంకాదు. అన్యులకు అసాధ్య విషయం నాకు సాధ్యం కాగలదని భావించడానికి నేనంతటి గర్విష్ఠిని కాదు. ప్రజలు ప్రదర్శించిన ప్రేమాభిమానాలలో తలమున్కలుకాగా నేను వినయవినమ్రుడనై పోయాను. నేను ఆశించగలిగింది— అవసత్యాలు ఉడగనంతవరకు, మానసిక పటుత్వం తగ్గనంతవరకు ప్రజలకు ద్రోహకరంగా ప్రవర్తించబోనని మాత్రమే."

స్టాలిన్‌కు సమాధానం

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో మార్షల్ స్టాలిన్ పంపిన సందేశం కింది విధంగా వున్నది.

"ఇండియా ప్రధానమంత్రికి— మీ జన్మదినోత్సవ సందర్భంలో నా శుభాకాంక్షలను స్వీకరించండి"— జె. స్టాలిన్.

ఈ సందేశం రష్యన్‌భాషలో పంపించబడింది.

ప్రధాని పండిట్ నెహ్రూ హిందీలో కింది విధంగా సమాధానం పంపించారు.

"మీ అభినందనసందేశం స్వీకరించడానికి చాలా సంతోషమయింది మీకు, ఘనతకెక్కిన మీ దేశానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

జావాలో పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 18—

బటేవియాలోని భారతీయులు ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరిపికొన్నట్లు వార్తలు చేరినాయి. ఈ సందర్భంలో జావాలోని ఇండియా రాయబారి జనరల్ అలగప్పన్ భవనమంతా భారతీయులు పండిట్ నెహ్రూపట్ల ఆదరాభిమానాలకు ఇతరదేశీయులు సమర్పించిన పుష్పగుచ్ఛాలతో నిండిపోయిందట.

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం గురించి ఇతర ప్రాంతాలనుండికూడా ఇటువార్తలే చేరుతున్నాయి.

ఫిజీలో

సువా (ఫిజీ), నవంబర్ 16—

ఫిజీ భారతీయులుకూడా నవంబర్ 14 వ తేదీన పండిట్ నెహ్రూ జన్మ దినోత్సవాన్ని జరిపారు. పెక్కుచోట్ల సభలు, సమావేశాలు జరిపి, పండిట్ నెహ్రూ చిరాయువు కావాలని కోరుతూ ప్రార్థనలు చేశారు. ఇండియన్ కమిషనర్ శ్రీ ఎన్. ఎ. మైక్ నెహ్రూ కుటుంబాన్ని ప్రశంసిస్తూ మాట్లాడాడు. వీలైనప్పుడు ఒకసారి ఫిజీవచ్చి వెళ్ళవలసిందిగా పండిట్ నెహ్రూకు తెలియజెయ్యవలసిందని, ఫిజీ భారతీయులు ఇండియన్ కమిషనర్‌ను కోరారు.

మారిషస్‌లో

పోర్టులూయిస్, నవంబర్ 15—

మారిషస్‌లోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధి శ్రీ ధర్మయాష్‌దేవ్ పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో నేడు విందుచేశారు.

మారిషస్ గవర్నర్ సర్ డోనాల్డ్ మెకంజీ కెన్నెడీ, ఇతర వున్నత ప్రభుత్వోద్యోగులు, మారిషస్‌లోని వివిధ మతవర్గాల ప్రతినిధులు ఈ విందుకు హాజరైనారు.

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అనారోగ్యస్థితి

స్థలం మార్పు నిమిత్తం వర్ధా ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబర్ 17—

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కొన్ని రోజులుగా అస్వస్థతగావున్నారు. ఆయన స్థలం మార్పువలన కొంత ఆరోగ్యం బాగుపడవచ్చునని నేటి వుదయం స్వంత వైద్యుడు లెఫ్టినెంట్ కర్నల్ పి. పి. దండాతో వర్ధాకు వెళ్లారు.

నాగపూర్ రాక

నాగపూర్, నవంబర్ 17—

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఢిల్లీనుంచి విమానంలో వర్ధాకువెడుతూ, నేడు నాగపూర్ చేరుకున్నారు. విమానాశ్రయంనుంచి ఆయన మోటారులో వర్ధాకు వెడతారు. ఆయన వర్ధాలో మూడు వారాలు సంపూర్ణంగా విశ్రాంతి గైకొననున్నారు. రాజేంద్రబాబుకు చికిత్సచేయడానికై డాక్టర్ టి. ఎన్. బెనర్జీ (పాట్నా) కలకత్తానుంచి విమానంలో నాగపూర్‌కు వచ్చారు. ఆయన రాజేంద్రబాబు కార్యదర్శి శ్రీ చక్రధర్ సిన్హాతోసహా మోటారులో వర్ధాకు వెళ్లారు.

మద్రాసు, నవంబర్ 17—

నిన్న అస్వస్థతగావున్న మద్రాస్ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్ నేడు కొద్దిగా కోలుకొన్నారు.

కృత్తిక పండుగ సందర్భంలో నేడు ఆయన మౌనం వహించారు.

మద్రాస్ కౌన్సిల్‌లో జమీందారీల రద్దుబిల్లు: సభ్యుల ప్రశ్నలకు రెవిన్యూమంత్రి సమాధానాలు

మద్రాస్, నవంబర్ 18—

నేడు ప్రారంభమైన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో జమీందారీ బిల్లుమీద చర్చ ప్రారంభమైంది.

డిప్యూటీ ప్రెసిడెంటు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

అసెంబ్లీలో ఆమోదింపబడిన జమీందారీ బిల్లును శాసనంగా అంగీకరించాలని కోరుతూ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ప్రతిపాదించారు.

దానిపై శ్రీ బి. వి. నారాయణస్వామినాయుడుగారు మాట్లాడుతూ, సెలక్టు కమిటీ నివేదిక, బిల్లులోని మార్పులకు సంబంధించిన ఇతర సమాచారం తమకు అందలేదని, కనక చర్చలో తాము పాల్గొనలేక పోవచ్చునని అభ్యంతరం చెప్పారు. శ్రీ ఎన్. బి. ఆదిత్యన్, శ్రీ ఆర్. సూర్యనారాయణ రావుగార్లు దీన్ని బలపరచారు. డాక్టర్ సర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్‌గారు మాట్లాడుతూ, సెలక్టుకమిటీ సమావేశాలకు సంబంధించిన రికార్డును లెజిస్లేచర్ లైబ్రరీలో పెట్టాలని అన్నారు. ఇంతలో మంత్రి శ్రీ మాధవమీనన్ మాట్లాడుతూ సెలక్టుకమిటీ ముందు సాక్ష్యంచెప్పిన కొందరు తమ అభిప్రాయాలు ప్రకటింపబడటానికి వీలులేదని తెలియజేశారని అన్నారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ, సెలక్టు కమిటీకి సంబంధించిన రికార్డుప్రకటించడం,కమిటీ అధ్యక్షుని అభిప్రాయం మీద ఆధారపడి వుంటుందని అన్నారు.

పిమ్మట రెవిన్యూమంత్రి మాట్లాడుతూ, సెలక్టు కమిటీ రిపోర్టు గెజెట్‌లో ప్రకటించబడిందని అంటూ బిల్లు శాసనంకాకుండా సభ్యులు ఆలస్యం చేయదలచి ఇలాంటి అభ్యంతరాలు చెబుతున్నారని అన్నారు.

దీనిపై శ్రీ నారాయణ స్వామిగారి అభ్యంతరాన్ని అధ్యక్షుడు త్రోసివేశారు. బిల్లును తర్వాత ప్రతిపాదించమని కోరారు.

తరువాత రెవిన్యూమంత్రి జమీందారీ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ సెలక్టు కమిటీలో జరిగిన మార్పులను వివరంగా తెలియజేశారు. బిల్లుప్రధాన సూత్రాలలో ఏవిధమైన మార్పులు జరగలేదని చెప్పారు. నష్టపరిహార ప్రాతిపదిక నిర్ణయం, 1936 నాటి ఈనాముల మినహాయింపు, స్వంత కమతాల నిర్వచనానికి సంబంధించినంత వరకు కొన్ని మార్పులు జరిగినవని తెలియజేశారు.

1936 నాటి ఈనాముల మినహాయింపును గురించి ప్రస్తావిస్తూ, రైతుకు, ప్రభుత్వానికి మధ్యవున్న దళారులనందరినీ రద్దుచేయాలని ప్రభుత్వం ఉద్దేశ్యమని ఈనాములు అనేక తరగతులుగా గజిబిజిగా వుండటంవలన వాటివిషయం అప్రమత్తతగా పరిశీలించాలని కొందరుకోరారని అసలు ఈ బిల్లునుంచి ఈనాములను మినహాయించాలని పత్రికలలోను బహిరంగ సభలలోనూ ఆందోళన జరిగిందని కనక ఈనాములకు సంబంధించిన ప్రత్యేకపు బిల్లును త్వరలో సిద్ధపరచాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్నదని వివరించారు.

నష్టపరిహార ప్రాతిపదిక స్వంత కమతాల నిర్వచనం విషయంలోకూడా "అందరికీ సవ్యంగా న్యాయం జరగడానికి" ప్రభుత్వం కొన్ని మార్పులు చేయడానికి అంగీకరించిందని ఆదే విధంగా ఎస్టేటుపు గోవర్ధనారులకు కూడా నష్టంకలగకుండా వుండటానికి మరికొన్ని సవరణలుచేసి, "మధ్యేమార్గాన్ని" అవలంబించిందని చెప్పారు.

స్వంతకమతం అన్నపద నిర్వచనం మార్పుతో జమీందారులకు, స్వంతకమతాల పేరుతో ఎక్కువభూములకు రైత్వారీ పట్టాలు ఇస్తారేమో అన్న అనుమానంతో జరుగుతున్న విమర్శనుగురించి మాట్లాడుతూ, ఇది చాలా దురభిప్రాయమని, జమీందారుకు బహుమతిగా, లేక వంశపారంపర్యంగా, లేక స్వంతంగా కొన్ని సందర్భంలో అలాంటి వానికి మాత్రమే జమీందారుకు పటాలు ఇవ్వడానికే సవరణ జరిగిందని తెలియజేశారు.

అతరువాత ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ జాన్ తనకు పంపించిన అనేక ప్రశ్నలకు రెవిన్యూమంత్రి సమాధానం చెప్పారు.

ప్రశ్న:—ఎంత విస్తీర్ణంగల సాగుచేయవలసిన, సాగుచేయబడుతున్న భూమికి ఈ బిల్లు వర్తిస్తుంది?

సమాధానం:— ఎస్టేట్ల సర్వేసక్రమంగా పూర్తిగా ఇంతవరకు జరగలేదు. కనక కచ్చితమైన లెక్కలు ఇంకా ప్రభుత్వం తయారుచేయలేదు. కాని ఇంతవరకు అందిన సమాచారాన్ని బట్టి జమీందారీలలోనూ, 1908 నాటి ఈనాములలోనూ 93 లక్షల పదిసేల ఎకరాలు భూమి సాగులో వుంది. రైత్వారీ భూమి 276 లక్షల 81 వేల ఎకరాలు వుంది. కనక రాష్ట్రంలోని నాల్గవ వంతు వ్యవసాయపు భూమికి ఈ బిల్లు వర్తిస్తుంది. అయితే సాగుకు లాయకీగా వుండి, బంజరుగా వున్నభూమి విస్తీర్ణాన్ని గురించి ఇంకా సమాచారం అందలేదు.

ప్రశ్న:—బిల్లు ప్రకారం ఎంతమంది జమీందారులు, ఈనాందారులు నష్టపరిహారం పుచ్చుకుంటారు?

సమాధానం:—బిల్లు ప్రకారం 2810 ఎస్టేట్ల జమీందారులకు, సుమారు 3,500 ఎస్టేట్ల ఈనాముదారులకు నష్టపరిహారం చెల్లించవలసి వుంటుంది.

ప్రశ్న:— అసలు ఈ బిల్లు వలన "భూమిని దున్నుకొనేవానికి" (రైతు) ఏమైనాలాభం కలుగుతుందా? అయితే అది ఏమిటి"

సమాధానం:—దుక్కిదున్నేవానికి జిరాయితీ హక్కుకూడా వుంటే, జమీందారుకింద గాకుండా, ప్రభుత్వంకింద అతనికి సిద్ధించగల లాభాలన్నీ కలుగుతవి. రైత్వారీ ప్రాంతాలలోని రైతులు పొందే లాభాలన్నీ (జమీన్‌రైతు) పొందగలడు.

అయితే జిరాయితీ హక్కు చట్టరీత్యాలేని జమీన్‌రైతుల విషయంలోనూ, ఆదేవిధంగా రైత్వారీ ప్రాంతాలలో జిరాయితీహక్కు లేకుండా దుక్కిదున్నుకొనే విషయంలోనూ మరొక శాసనం చేయవలసి వుంటుంది.

ఇంతవరకు చేరిన సమాచారాన్నిబట్టి నూటికి 60 మంది రైతులు మనరాష్ట్రంలో స్వంతంగానే వ్యవసాయం చేసుకుంటున్నారు.

ప్రశ్న:— ఈ బిల్లువలన మధ్యదళారులకు కూడా ఏమైనా లాభం కలుగుతుందా? అయితే ఏవిధంగా?"

సమాధానం:— జమీందారు లాభం పొందుతారు. తనకు వున్న మేల్వారం హక్కుకు తగిన నష్టపరిహారం తీసుకుంటారు. స్వయంగా సాగుచేసుకొనే (బిల్లులోని నిర్వచనం ప్రకారం) స్వంతకమతాలకు పట్టాకూడా పొందగలడు.

ప్రశ్న:— ఈ బిల్లు వలన నూటికి ఎంతమంది రైతులు, "మధ్య దళారీలు" లాభం పొందుతారో చెప్పగలరా?

సమాధానం:— పూర్తి సమాచారం ఇంకా రాలేదు. మధ్యదళారి అన్న పదనిర్వచనం కొన్ని సందర్భాలలో అనేక వివాదాలుగా వుండవచ్చు. అయితే ప్రస్తుతానికి "మధ్యదళారి" అంటే రైతుకు ప్రభుత్వానికి మధ్య దళారిగా వుండి, శిస్తు వసూలు చేయు అధికారంమాత్రమే అప్పగింత పెట్టబడిన భూస్వామి". (జమీందారు)

ప్రశ్న:—ఈ బిల్లువలన లాభంపొందేవారు ప్రభుత్వానికి ఏమైనా ముట్టచెప్పాలా?

సమాధానం:—ఏమీ అవసరంలేదు. ఒక కలాల్లుంమంది జమీన్ రైతు అధిక శిస్తుభారంతో సానావాధలు పడ్డారు. కాని రైత్వారీ పట్టాదారు చాలా తక్కువ శిస్తులు చెల్లిస్తారు. కనక ఈనాడు కలుగుతున్న లాభానికి, పొందుతున్న స్వేచ్ఛకు జమీన్ రైతు ఏమీ చెల్లించవలసిన అవసరంలేదు.

బొంబాయిలో గత మాసం విక్టోరియా టెర్మినస్ వద్ద అపహరింపబడిన రు. 10,000 విలువగల బట్టలపెట్టె ఇటీవల బొంబాయి పోలీసులకు చేజిక్కినట్లు తెలుస్తున్నది.

(1 వ పేజీ తరువాయి)

బడిన కొన్ని సంస్థానాలు స్వాతంత్ర్యమైనవిగా గుర్తించబడినవి కనుక రాష్ట్రాలకు అట్టి ప్రతిపత్తిలేదు కనుక వాటి ఆమోదాన్ని పొందటం అవసరమని అన్నారు.

ప్రొఫెసర్ కె. టి. షా సవరణనుగురించి ముచ్చటిస్తూ ఆయన ప్రతిపాదించిన సవరణకు తాను ప్రతిపాదించిన సవరణకు అంతగా భేదం లేదని, ఇట్టి బిల్లును ప్రతిపాదించడానికి ముందు సంస్థానాలకు సంబంధించిన మార్పులను చేయడానికి సంస్థానాలను సలహా చేయాలంటే తన సవరణలో వివరించబడింది. తన సవరణను ఆమోదిస్తే చాలునని అన్నారు.

ఆంధ్రరాష్ట్ర ప్రస్తావన

తదనంతరం శ్రీ సంతానం మాట్లాడుతూ ప్రొఫెసర్ షా సవరణ ఆమోదింప బడినట్లయితే ఒక రాష్ట్రంలో మైనారిటీకి యిష్టంలేనిదే అట్టి మార్పులను జరగడానికి మైనారిటీ వర్గానికి అవకాశం వుండబోదని వివరిస్తూ ఇలా అన్నారు:—

"ఉదాహరణకు ఆంధ్రరాష్ట్రం విషయం తీసుకొనుము. మద్రాసు అసెంబ్లీలో ఆంధ్రరాష్ట్ర విభజనకు మైనారిటీ ఆమోదించక పోయినట్లయితే, ఆంధ్రులు చేయలు ముడుచుకొని కూర్చోనవలసిందేగా. ప్రొఫెసర్ షా సవరణను ఆమోదించినట్లయితే ప్రజాస్వామ్యానికి బదులుగా మైనారిటీ నిరంకుశత్వం వైపు మనం మొగ్గుతున్నామన్న మాట."

డాక్టర్ అంబేద్కర్ సవరణను సమర్థిస్తూ శ్రీ ఆర్. కె. సిధ్వా ప్రసంగిస్తూ ప్రత్యేక రాష్ట్రాన్ని మైనారిటీ వాంఛించినపుడు మైనారిటీ వర్గంవారు ఆధిక్యతని వద్దకుపోయి విభజనకోరడం మంచిది కాదని అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ సవరణకు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ ఒకసవరణను ప్రతిపాదిస్తూ సరిహద్దులమార్పు విషయంలో రాష్ట్రాలను, సంస్థానాలను సమానంగా ఎంచాలని అన్నారు.

షెడ్యూలులోని మూడవభాగంలో పేర్కొనబడిన సంస్థానాలు స్వతంత్రమైనవని వాటికి రాష్ట్రాలకంటె ఎక్కువ ప్రతిపత్తి నివ్వాలని సూచించబడిందని, ఈ సూత్రంపైన తయారు చేయబడిన క్లాజులఅనేకం ముసాయిదాలో కలవని ఆ క్లాజులలో రాష్ట్రాలకు, సంస్థానాలకు మధ్య ఎలాంటి వ్యత్యాసం చూపించనే లేదని, ఈ ఒక్క క్లాజులో ఈ వ్యత్యాసాన్ని చూపించ వలసిన ఆగత్యం తనకు కనుపించడం లేదని అన్నారు. యూనియన్‌లోని భాగాల పునర్విభజన విషయంలో సంస్థానాలకు వీటో అధికార మివ్వవలసిన ఆగత్యం లేదని వక్కాణిస్తూ, ఈ విషయంలో ప్రభుత్వమే సర్వాధికారాన్ని స్వీకరించి రాష్ట్రాల, సంస్థానాల పునర్విభజన విషయంలో అవసరమైన మార్పులను ప్రభుత్వమే చేయాలని అన్నారు. శ్రీ శ్యామసుందర సాహూ మాట్లాడుతూ సంస్థానాల అభిప్రాయాన్ని తెలుసుకోడానికి రాష్ట్రాల అభిప్రాయాన్ని తెలుసుకోడానికి వ్యత్యాసాన్ని చూపించాలని డాక్టర్ అంబేద్కర్ కోరడం సమంజసం కాదని అన్నారు.

పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా మాట్లాడుతూ సంస్థాన సరిహద్దులనుగాని, రాష్ట్రాల సరిహద్దులనుగాని మార్చవలసి వచ్చినపుడు ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవడం అవసరమని అన్నారు.

శ్రీ రోహిణీకుమార్ చౌధురి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సవరణను సమర్థించారు.

శ్రీ గోపాలకృష్ణ విజయవర్గీయ మాట్లాడుతూ రాష్ట్రాలకు, సంస్థానాలకు వ్యత్యాసం చూపడం సంస్థాన ప్రజలకు యిష్టంలేదని, రాష్ట్రాలతో సమానంగా సంస్థానాలుకూడా పరిగణించబడడమే వారి వాంఛయని అన్నారు.

తదనంతరం మరికొందరు సభ్యులు కూడా ఈసవరణలపై ప్రసంగించిన పిమ్మట నేటికి వాటిమీదచర్చ పూర్తికాకుండా పరిషత్తు రేపటివరకు వాయిదా వేయబడింది.

మధ్యచైనాలో కమ్యూనిస్టుల ద్విముఖ విజృంభణకు నిరోధం

చాంగ్‌కై-షేక్ సేనల తీవ్రప్రతిఘటన ఫలితంగా సుచౌ రంగంలో ఉభయపార్శ్వాలనుంచి సేనల తరలింపు

తిరిగి బ్రహ్మాండమైన కొత్త ముట్టడిని కొనసాగించడానికి నగరం వాయవ్యదిశను 3,00,000 మంది సైనికుల సమాయత్తత

నాన్‌కింగ్, నవంబర్ 17—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు నాన్‌కింగ్‌కు ఉత్తరదిశను 200 మైళ్లదూరంలో ప్రభుత్వబలాలకు కీలకనగరమైన సుచౌపై తమ సర్వశక్తిని కేంద్రీకరించి, అటో ఇటో తేలిపోగల బ్రహ్మాండమైన ముట్టడి జరపడానికి పునస్సమాయత్తమౌతున్నవని తెలుస్తున్నది.

చాంగ్‌కై-షేక్ సేనల ప్రచండ ప్రతిఘటన ఫలితంగా, మధ్యచైనాలో పెద్దపెట్టున ప్రారంభించిన అరకత్తెర ముట్టడులనుంచి తమ బలాలను ఉపసంహరించుకుతీరవలసిన పరిస్థితి ఏర్పడినపిమ్మటనే కమ్యూనిస్టులు కొత్తముట్టడులకోసం సుచౌకు వాయవ్యంగా మూడులక్షలమంది సైనికులను కేంద్రీకరిస్తున్నారట.

అప్పుడే కమ్యూనిస్టు సైనికులు ప్రభుత్వరక్షణశ్రేణులలో దుర్బల స్థానాలను కనిపెట్టడంకోసం చిన్న చిన్న ముట్టడులను ప్రారంభించారని, ప్రభుత్వ సైనికదళాలు ఆముట్టడులను చెదరగొట్టినవని అర్ధాధికార వార్తలు తెలుపుతున్నవి.

సుచౌ దగ్గర వారంరోజులుగా కొనసాగిన భీషణ సమరాలలో తూర్పు దిక్కునుంచి విజృంభించిన కమ్యూనిస్టు సేనలనే ప్రభుత్వసేనలు ఓడించినట్లు కనిపిస్తుందని సైనిక పరిశీలకులు అన్నారు. దీనితో సుచౌను విడద్రొక్కుకుని పశ్చిమ దిశనుంచి పురోగమించిన సైన్యాలు కూడా వెనుకకువచ్చినవనీ, నగరానికి వాయవ్యంగా రెండు సేనలు ఇప్పుడు పునస్సమాయత్తమౌతున్నవనీ వ్యక్తమౌతున్నది.

షాంఘైలో నిరీక్షణ

షాంఘైలోని విదేశాల రాయబారులందరు తమదేశపు ప్రజలను ఖాళీచెయ్యవలసినదిగా ఉత్తరువు చెయ్యడానికి ముందు ముమ్ముందు ఏర్పడగల పరిణామాలను వీక్షించడానికే నిశ్చయించారు.

షాంఘైలో ఎట్టి అవసర పరిస్థితులు ఏర్పడ్డా, వాటి నెదుర్కొనడానికి బ్రిటిష్ అధికారులు సిద్ధంగా వున్నారనీ, ప్రస్తుతం నగరంలో తమకున్న వాణిజ్య వ్యాపారాలను అలా వదిలివేసి దక్కపోయే తలంపేదీ లేదనీ బ్రిటిష్ కాన్సల్ జనరల్ ఉర్క్‌హార్ట్ అన్నారు.

"మా ప్రజల ఆస్తిపాసులను, ప్రాణాలను కాపాడుకొనడానికి అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకొంటూ పరిస్థితులు ఎప్పుడు ఎలా పరిణమించేదీ చూస్తూవుండడమే మా విధానం" అని కూడా ఆయన అన్నారు.

పెద్దపెద్ద కంపెనీలు తమ ఉద్యోగులు వెళ్ళిపోవడానికి తగిన ఏర్పాట్లుచేస్తున్నప్పటికీ 4,000 మంది బ్రిటిష్‌వారుమటుకు షాంఘైలో వుండిపోవడానికే నిశ్చయించారు.

టీన్‌ట్సిన్‌లోని 450 మంది విదేశీయులు నేడు టాంకులనుదింపే ఓడలలో నగరంనుంచి షాంఘై టిసింగ్ టావోలకు వెళ్ళిపోయారు.

అమెరికన్ పౌరుల నిర్గమనానికి ఏర్పాటు

వాషింగ్టన్, నవంబర్ 17—

చైనాలోని అమెరికన్ పౌరులను ఖాళీచేయించడానికి ఒక్క అమెరికన్ ట్రాన్స్‌పోర్ట్ నౌక నేడు షాంఘై చేరుతున్నదని, మరొకనౌక రేపు వేరొక రేవుకు చేరనున్నదని, ఈ నెల 28 వ తేదీని మరొక నౌకకూడా ఈ సందర్భంలోనే చైనాలోని ఒక రేవుకు వెళ్ళగలదని, నౌకాశాఖ ఉద్యోగులు అన్నారు.

ట్రూమన్-చాంగ్ ఉత్తరప్రత్యుత్తరాలు

వాషింగ్టన్, నవంబర్ 17—

చైనాలో విషమకర పరిస్థితుల్ని గురించి ప్రెసిడెంట్ ట్రూమన్, జనరలిస్మో చాంగ్‌కై-షేక్‌తో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్న మాట నిజమేనని అమెరికన్ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ నేడు అన్నారు.'

జనరలిస్మో చాంగ్‌కై-షేక్‌నుంచి ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అందిన సందేశం వివరాలు తెలియజేయవలసినదని ప్రశ్నించగా అది విదేశాంగ శాఖద్వారాగాక సరాసరిగా ప్రెసిడెంట్ ట్రూమన్‌కు పంపిన అంతరంగిక లేఖఅని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టులతో యుద్ధం సాగిస్తున్న ప్రభుత్వ సైనికులకేమి, ప్రజలకేమి ప్రోత్సాహం, ధైర్యం కలగడానికి చైనాపట్ల అమెరికా అనుసరించే విధానాన్ని గురించి ఒక ప్రకటన చెయ్యవలసినదిగా జనరలిస్మో చాంగ్-కై-షేక్ తనలేఖలో ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కోరినట్లు ఆ తర్వాత తెలియవచ్చినది.

మాజీ వైమానికదళ సేనాని బ్రాక్లే మరణం

రయోడిజనీరో, నవంబర్ 15—

గత సంవత్సరం ఇండియానుంచి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్‌నుంచి ఇండియాకు శరణార్థులను చేరవేయడంలో వైమానికదళాలకు నాయకత్వం వహించిన వైమానికదళ సేనాని బ్రాక్లే నేడిక్కడ స్నానంచేస్తూ మునిగిపోయి మరణించాడు. ఈయనకు 64 సంవత్సరాలు. బ్రిటిష్ దక్షిణ అమెరికా వైమానిక మార్గాల కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా పనిచేశాడు.

ఇండియాకు బ్రిటిష్‌ప్రభుత్వం అధికారాన్ని సమర్పించినపిమ్మట వలసవెళుతున్న దాదాపు 40 వేల మంది ప్రజలను ఇండియానుంచి పాకిస్తాన్‌కు, పాకిస్తాన్‌నుంచి ఇండియాకు ఈయన చేరవేశాడు, తొలి ప్రపంచసంగ్రామంలో మొదటి బాంబర్‌దళానికి సేనానిగా పనిచేశాడు.

యుద్ధ నివారణ

ఐరిష్ వ్యవసాయశాఖా మంత్రి ప్రణాళిక

వాషింగ్టన్, నవంబర్ 16—

ఐరిష్ వ్యవసాయశాఖామంత్రి మిస్టర్ జేమ్స్ డిలియన్ గతరాత్రి రాయిటర్ విలేఖరికి ఒక ప్రణాళికను వివరిస్తూ, దీనిని అనుసరించిననాడు యుద్ధం అసంభవమనే సంగతి రెండు రోజులలో తేలిపోగలదని, అమెరికాలో నూరు సంవత్సరాల వరకు ఆర్థిక మాంద్యం రాబోదని, ఇంగ్లండు తన జవసత్వాలను తిరిగి సంపాదించగలదని ఉద్ఘాటించాడు.

అమెరికా, బ్రిటన్, కామన్వెల్త్ దేశాలమధ్య వస్తువుల, ఎగుమతి దిగుమతులు, డబ్బు మారకం, మనుష్యుల రాకపోకలు 10 లేక 20 సంవత్సరాలపాటు స్వేచ్ఛగా జరుపదగు ఆర్థిక ఒడంబడిక జరగాలని ఈయన సూచించాడు. తన ప్రణాళిక రష్యాను ప్రతిఘటించడానికి ఉద్దేశించబడిందని వివరిస్తూ ఆయన ఇలా అన్నాడు:

"భవిష్యత్తులో మన జీవితవిధానం క్రైస్తవ సాంప్రదాయాలను అనుసరించి వుండవలెనా, లేక లౌకిక సిద్ధాంతాలపై ఆధారపడివుండవలెనా అన్న సమస్యను నేటి ప్రపంచం పరిష్కరించవలసి వున్నది.

యూరోప్‌పై ప్రాబల్యం సంపాదించడానికి రష్యా చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా ఈ సమస్య పరిష్కరింపబడగలదు. యూరోపు ఖండంఅంతా రష్యా హస్తగతంకాకుండా నివారించగల పటిష్ఠమైన ఏకైక రాజ్యం యునైటెడ్‌స్టేట్స్ మాత్రమే.

యూరోపు సమీపంలో అమెరికాకు కొన్ని విలువైన స్థావరాలు అత్యంతావశ్యకం. యూరోపు పరిస్థితులపై అమెరికా తన పలుకుబడిని ఉపయోగించడానికి, ఒకవేళ రష్యా బలప్రయోగానికి తలపడే పట్టయితే దానిని ఎదుర్కొనడానికి తన శక్తిసామర్థ్యాలను కేంద్రీకరించడానికి అమెరికాకు వీలుకాగలదు."

ధర్మకర్తృత్వ సంఘంలో నైరుతి ఆఫ్రికా సమస్య

వోటింగ్‌కు ముందు దక్షిణాఫ్రికా ఒక ప్రకటన చేయగలదట

పారిస్, నవంబర్ 18—

నేడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో నైరుతి ఆఫ్రికా భవిష్య సమస్యపై వోటింగు జరగడానికి ముందు ఈ సమస్యపై దక్షిణాఫ్రికా ప్రతినిధి ఆఖరుమాటగా తనప్రభుత్వ వైఖరిని గురించి ఒక ప్రకటన చేయగలదని తెలుస్తున్నది.

నిన్న దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ ఎరిక్‌లో, "దక్షిణాఫ్రికాను దోషులో నిలబెట్టిన ముద్దాయివలె పరిగణిస్తున్నారని" తెలుపుతూ వోటింగ్ జరగడానికి ముందు ఒక ప్రకటనను చేయడానికి దక్షిణాఫ్రికాకు అనుమతి ఈయవలసిందని కోరినందున ఈ ప్రకటనకూడా అలాగే చేయగలదని భావిస్తున్నారు.

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వానికి అప్పగించడానికి అంగీకరించవలసిందని దక్షిణాఫ్రికాను కోరుతూ ఇండియా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వానికి అప్పగించడానికి అంగీకరించి, నైరుతి ఆఫ్రికా పరిపాలనా క్రమంపై దక్షిణాఫ్రికా ఏటేటా నివేదికలను సమర్పించాలని ప్రతిపాదిస్తూ డెన్మార్క్, నార్వే, యురుగ్వేలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమన్వయ పరచడానికి నేడు కృషిచేస్తున్నారు.

మిత్రరాజ్యసమితికి అడ్డదారి

జోహాన్స్‌బర్గ్, నవంబర్ 18—

ఫ్రాన్స్‌లో దిగడానికి పాస్‌పోర్ట్‌ను సంపాదించడం డాక్టర్ యూసఫ్ దాదూకు కష్టసాధ్యమౌతున్నందున నేడు ట్రాన్స్‌వాల్ యువజన సంఘంవారు ఆయనకు ఒక కేబుల్ పంపిస్తూ లండన్‌లో ఒక హెలికాప్టర్‌ను (మామూలు పెద్ద విమానాలవలె కాక ఎంతచిన్న స్థలంలోనైనా, ఏ పెద్ద మేడ డాబామీద అయినా దిగడానికి వీలైన విమానం) అద్దెకు తీసుకొని తిన్నగా పారిస్‌లో మిత్రరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న భవనాలవద్ద దిగినట్టయితే, ఆ ప్రాంతం మిత్రరాజ్యసమితి సొంత భూభాగం గనక ఫ్రెంచి ప్రభుత్వం అభ్యంతర పెట్టజాలదని సూచించారు.

ప్రస్తుతం 'పారిస్'లో మిత్రరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న ప్రాంతానికి ఫ్రెంచి ప్రభుత్వ శాసనాలు వర్తించవు.

ఈ విధంగానే డాక్టర్ దాదూ బ్రిటన్‌కు నిరభ్యంతరంగా తిరిగి రావచ్చునని కూడా వారు సూచించారు.

వాసిలెవస్కీ ఉత్తరచైనాకు వెళ్లినాడని ఊహ

ప్రముఖ రష్యన్ సేనాని

లండన్, నవంబర్ 17—

రష్యన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్ష పదవినుంచి మార్షల్ వాసిలెవస్కీ అకస్మాత్తుగా విరమించడం గురించి కొన్ని వర్గాలవారు యిలా అంటున్నారు:

'విరమించిన పదవితో సమానంగా ప్రాముఖ్యంగల మరొక బాధ్యత స్వీకరించి వుంటాడు.'

'దూరప్రాచ్యానికి ఒక ప్రత్యేక కార్యనిర్వహణకై వాసిలెవస్కీ వెళ్ళినట్లు తెలుస్తున్నది. ఇంచుమించు ఉత్తర చైనానంతను ఆక్రమించుకొనబోతున్న కమ్యూనిస్టు సైన్యాలకు సలహాలు ఇవ్వడానికై వెళ్ళి వుంటాడు.

'దూరప్రాచ్య సమస్యలలో వాసిలెవస్కీ కూలంకషజ్ఞానం కలవాడు. 1945 లో జపాను సైన్యాలపై రష్యన్‌దళాలను మెరుపులా నడిపించినవాడు. అతడు దూరప్రాచ్యానికి వెళ్లివుంటాడనడానికి వీటినిబట్టి కూడా ఊహించవచ్చు."

బర్మాలో కమ్యూనిస్టు విప్లవకారుల చర్యలు

ప్రభుత్వ బలాలతో సంఘర్షణలో ఏడుగురి మృతి: 14 గురికి గాయాలు

రంగూన్, నవంబర్ 17—

బర్మాలో కమ్యూనిస్టు విప్లవకారులు జరుపుతున్న చర్యలను గురించి ఇక్కడకు ఈ దిగువవిధంగా వార్తలు వస్తున్నవి.

కొన్ని రోజుల క్రితం ప్యాకోన్ జిల్లాలో మ్యుంగగాన్ గ్రామంలోని ప్రభుత్వ సైనికులపై విప్లవకారులు ముట్టడి జరపగా, అరగంట సేపులో ప్రభుత్వ సైనికులు వారిని తరిమివేశారని తెలుస్తున్నది.

మెగ్యాంగ్, ఎగాన్ టాంగ్ గ్రామాలలో కూడా ప్రభుత్వసైనికులు కమ్యూనిస్టు దళాలను తరిమివేశారని, ఈ సందర్భంలో జరిగిన సంఘర్షణలలో ఏడుగురు విప్లవకారులు మరణించారనీ, 14 గురు గాయపడ్డారనీ తెలుస్తున్నది.

బర్మా కమ్యూనిస్టు నాయకుని నిరశన దీక్ష

అయాపేకు మరణదండన విధించడంపట్ల ఆక్షేపణగా

రంగూన్, నవంబర్ 17—

ఆరవ బర్మీస్ రైఫిల్ దళ నాయకుడు లెఫ్టినెంట్ జనరల్ అయాపే ప్రభుత్వసేనలను వదిలి, కమ్యూనిస్టులతో కలిసిన నేరానికి ఇక్కడి జైలులోని రాజకీయ ఖైదీలు, రెడ్‌ఫ్లాగ్ కమ్యూనిస్టు నాయకుడు థాకిన్‌సో మూడు రోజులపాటు నిరశన దీక్ష ప్రారంభించారని తెలుస్తున్నది.

పత్రికల టెలిగ్రాములపై సెన్సార్ నిర్బంధాల రద్దు

రంగూన్, నవంబర్ 18—

రంగూన్‌నుంచి ఇతరదేశాలలోని పత్రికలకు పంపే టెలిగ్రాములపై సెన్సార్ నిర్బంధాలను నేటినుంచి రద్దుచేశామని బర్మీస్ ప్రభుత్వం ప్రకటించింది.

చైనాకు అమెరికన్ మెరైన్ దళాలు

టిసింగ్ టావోకు త్వరలోనే ప్రయాణం

రక్షణ మంత్రి ఫారెస్టాల్ ప్రకటన

లండన్, నవంబర్ 18—

జనరలిస్మో చాంగ్‌కై-షేక్‌నుంచి ప్రత్యేకంగా ఒక విజ్ఞాపన సందేశాన్ని అందుకొన్న ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు చైనా పరిస్థితిని గురించి తన రక్షణశాఖామంత్రి మిస్టర్ జేమ్స్ ఫారెస్టాల్‌తో చర్చిస్తాడని తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొనడంకోసం మిస్టర్ ఫారెస్టాల్ నేడు ఫ్లారిడాకు విమానంలో వెడుతున్నాడు.

చైనారేవు పట్టణం టిసింగ్‌టావో దగ్గరవున్న 3,000 మంది నౌకాదళ సైనికులకు తోడ్పడడం కోసం మరి వెయ్యిమంది నౌకాదళ సైనికులను త్వరలోనే పంపిస్తున్నామని మిస్టర్ ఫారెస్టాల్ నిన్న ప్రకటించారు.

వచ్చేసంవత్సరపు మిలిటరీ బడ్జెట్‌ను గురించే తాను ప్రెసిడెంట్ ట్రూమన్ చర్చించనున్నానని ఆయన అన్నాడు.

- చైనాలో పరిస్థితి అనిశ్చితంగావుందని. బడ్జెట్ విషయంలో చైనా విషయమై ఇంకా తర్జనభర్జనలు జరుగుతునేవున్నవని మిస్టర్ ఫారెస్టాల్ అన్నారు.

సుచౌదగ్గర కొత్త ముట్టడులకు సిద్ధపడుతున్న కమ్యూనిస్టు సేనలు టిసింగ్‌టావోను ఆక్రమించుకొనేపక్షంలో - అమెరికన్ సైనికులు కమ్యూనిస్టులతో పోరాడతారా అన్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి మిస్టర్ ఫారెస్టాల్ నిరాకరించాడు.

టిసింగ్‌టావోను ఖాళీచేయడం అవసరమైతే, అక్కడి నౌకాదళ సైనికులకు తోడ్పడడంకోసమే పంపిస్తున్నామని ఆయన అన్నాడు.

హిరో హిటో

రాజ్యాధికారాన్ని పరిత్యజించడట

టోకియో, నవంబర్ 17—

జపాన్ చక్రవర్తి హిరో హిటో, రాజ్యాన్ని పరిత్యజించే అవకాశంలేదని దర్బారుకి అత్యంత సన్నిహిత వర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

ఆయనయే ప్రస్తుతం రాజ్యాధికారాన్ని నిర్వహించాలని జపాన్ ఆక్రమణ ప్రభుత్వాల వారు కోరుతున్నమాట నిజమేనని కూడా ఈ వర్గాలవారు ధృవపరిచారు.

ఇటీవల బ్రిటనుకు వెళ్లిన బరోడా మహారాజు లండన్ నుండి విమానంలో బయలుదేరి బుధవారం ఉదయానికి బొంబాయికి మరలి వచ్చునట్లు బొంబాయి వార్త.

కామన్వెల్తుతో భావి సంబంధాలు

లండన్ ప్రతిపాదనను ఇండియా అంగీకరించవచ్చునని ఢిల్లీలో అభిజ్ఞుల ఊహలు

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 17—

సర్వస్వతంత్రమైన ఇండియా రిపబ్లిక్‌ను కామన్వెల్త్‌లో వుంచడానికి, బ్రిటిష్ రాజ్యాంగ నిపుణులు, న్యాయశాస్త్ర వేత్తలు కలిసి తయారు చేసిన లండన్ ప్రణాళికలో, ఇదివరలో సూచించబడినట్లు, ద్వంద్వ పౌరసత్వమేకాకుండా, కామన్వెల్తు పౌరులుగా బ్రిటిష్‌వారికి, ఇండియా పౌరులతో సమానంగా ఆర్థిక, వాణిజ్య హక్కులు కూడా సంక్రమించగలవని భారతీయులకు సంబంధించినంతవరకు ఇట్టి ఏర్పాటు చేయబడగలదని లాబీవర్గాలనుంచి తెలుస్తున్నది.

ఇందువల్ల 1947 ఆగస్టు 15 వ తేదీకి పూర్వం బ్రిటిష్‌వారు అనుభవిస్తూవుండే టారిఫ్‌వగైరా వాణిజ్యసౌకర్యాలన్నీ తిరిగి వారికి లభ్యంకాగలవని తెలుస్తున్నది. ఇదివరలో వాణిజ్యరక్షణలు పేరుతో బ్రిటిష్‌వారిపట్ల ప్రదర్శింపబడిన పక్షపాతవైఖరిని ఇండియా ప్రజలు తీవ్రంగా విమర్శించిన సంగతి పాఠకులకు విదితమే. ఉదాహరణకు ఒక్కసంగతి ఇదివరలో, ఇండియాలోను, ఇంగ్లండులోను బ్రిటిష్ దిగుమతులకు ప్రత్యేకంగా అనేక టారిఫ్ సౌకర్యాలు కల్పించబడినవి.

ఈ కొత్త ఏర్పాటు ప్రకారం ద్వంద్వ పౌరసత్వాన్ని అనుసరించి ఇండియాలోని బ్రిటిష్ పౌరులకు కామన్వెల్తు పౌరసత్వం కూడా సంక్రమించగలదు. అందువల్ల బ్రిటన్‌లో ఇండియా పౌరులకు ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలువున్నవో, అలాంటి ప్రత్యేక సౌకర్యాలే ఇండియాలోవున్న బ్రిటిష్ పౌరులకుకూడా లభించగలవు.

ఇండియా పౌరులకు, ఇండియా పౌరసత్వంతో బాటు కామన్వెల్తు పౌరసత్వాన్నికూడా కల్పిస్తూ బ్రిటిష్ నేషనాలిటీ చట్టం రూపొందించిన ఒక చట్టాన్ని ఇండియా ప్రభుత్వంకూడా ఆమోదించగలదని తెలుస్తున్నది. అందువల్ల మన రాజ్యాంగాన్ని అనుసరించి, మన దేశం సర్వస్వతంత్ర రిపబ్లిక్ అవుతుంది. అదే సమయంలో బ్రిటిష్‌రాజుతో ఏమీ సంబంధం లేకుండానే మనకు కామన్వెల్తు పౌరసత్వంకూడా సంక్రమించగలదు. ఈకామన్వెల్తులో జార్జిరాజు ప్రథమ పౌరుడుగా వుంటాడు.

ఇండియాలో వున్న బ్రిటిష్ పౌరులకు సంబంధించినంతవరకు, మన అధ్యక్షుడే బ్రిటిష్ రాజ తరపున వ్యవహరిస్తాడు. బ్రిటన్‌లోను లేక, బ్రిటిష్ రాణీకాన్ని అంగీకరించిన కామన్వెల్తు దేశాలలోవున్న ఇండియా పౌరులకు సంబంధించినంతవరకు, జార్జిరాజు మన అధ్యక్షుని తరపున వ్యవహరించగలడని తెలుస్తున్నది.

ఒకవేళ ఇండియా ఈ మాదిరి ప్రతిపాదనను ఆమోదించినట్టయితే, ఇందువల్ల, ఇతర డొమినియన్లు అన్నింటివలెనే కామన్వెల్తులో వున్నట్టే పరిగణించబడగలదని లండన్‌నుంచి వస్తున్న సమాచారాలనుబట్టి తెలుస్తున్నది, బహుశా ఇండియా ఈ ప్రతిపాదనలను అంగీకరించవచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

పాట్నా, నవంబర్ 18—

అఖిలిండియా సోషలిస్టు పార్టీ మహాసభ 1949 ఫిబ్రవరి నెలలో కడపటి వారంలో పాట్నాలో జరగనున్నది. ఈ మహాసభ ఏర్పాట్ల విషయమై చర్చించడం నిమిత్తం శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

బెర్లిన్: పరిష్కారానికి తిరిగి భద్రతాసంఘం అధ్యక్షుడు బ్రాముగ్లియా మధ్యవర్తిత్వం

పారిస్, నవంబర్ 17—

అయిదు మాసాలుగా కొనసాగుతున్న బెర్లిన్ ప్రతిష్టంభనను భద్రతా సంఘాధ్యక్షుడు, డాక్టర్ జువాన్ బ్రాముగ్లియాయే పరిష్కరించగలడని అంతా తిరిగి ఆశపడుతున్నారు.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్, మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీ ఇరువురు తమ విజ్ఞాపనకు సమాధానాలు రావడంతో నేటి మధ్యాహ్నం అగ్రరాజ్య చతుష్టయానికి కొత్తగా సందేశం అందజేస్తూ, అర్జెంటినా విదేశాంగమంత్రి డాక్టర్ బ్రాముగ్లియా మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు పూర్తిగా తోడ్పడి సహకరించవలసిందని కోరారు.

నవంబర్ మూడవ తేదీనాటి జనరల్ అసెంబ్లీ తీర్మానం దృష్ట్యా బెర్లిన్ విషయంలో సమాధాన పడడంపట్ల నాలుగురాజ్యాలు ఏదో ఒక రూపంలో వ్యక్తీకరించిన అభిలాష తమకు సంతృప్తికలిగించిందన్నారు.

పశ్చిమ యూరప్‌రాజ్యాల సమాధానం

పశ్చిమ యూరోపియన్‌రాజ్యాలు మూడుకూడా ఇవాట్—లీ విజ్ఞాపనకు తమ సమాధానాలను నేడు అందజేసినవి.

సంప్రతింపుల పునఃప్రారంభానికి ప్రతిబంధకంగా వున్నది. సోవియట్ అధికారులు విధించిన "దిగ్బంధనే" అని మూడు రాజ్యాలు స్పష్టీకరించాయి.

బ్రిటన్ తన సమాధానంలో వివరించినట్లు ఈ వివాదంలో సంతృప్తికరమైన పరిష్కారమార్గాన్ని, శీఘ్రంగా నిర్ణయించవలెనంటే ఆ భారాన్ని భద్రతా సంఘానికి వదిలి పెట్టడమే అత్యంత సముచిత కార్యం కాగల"దని అవి సూచించాయి.

రష్యా ఏ విధంగాను నోరుజారినట్లు కాకుండా ఇచ్చిన సమాధానంలో వేర్వేరు రాజ్యాల నాయకుల మధ్య పరస్పర సాన్నిహిత్య విశ్వాసాలు పెంపొందడం ఎంతైనా అవసరమని అన్నది.

బ్రిటన్ తన సమాధానంలో ముఖాముఖి చర్చల ద్వారా బెర్లిన్ వివాద పరిష్కారానికి తాము సర్వవిధాల యత్నించామని మాస్కో సంభాషణలలో అంగీకరించిన నిర్ణయాలకు అనుగుణంగా బెర్లిన్‌లోని తమ మిలిటరీ గవర్నర్లకు ఆదేశాలు ఏయకుండా రష్యన్ అధికారులు ఊరుకోవడంవల్లనే తమ ప్రయత్నాలన్నీ విఫలమైపోయినవని అన్నది.

దీనితో 'పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు భద్రతాసంఘానికి ఫిర్యాదుచెయ్యగా రష్యా భద్రతాసంఘానికి ఈ వివాదాన్ని నివారించే అధికారం ఎక్కడినుంచి వచ్చిందని సవాల్‌చేసింది. ఈ సందర్భంలో రష్యా వీటో ప్రయోగంవల్ల కొత్తప్రయత్నాలు ఏవి చెయ్యడానికి వీలులేకపోతున్నదని బ్రిటన్ తన సమాధానంలో తెలియజేసింది.

బ్రిటన్ ఇంకా ఈ విధంగా అన్నది:

"బెర్లిన్‌కు, పశ్చిమ జర్మనీకి మధ్యగల రాకపోకలు, వాణిజ్యం మొదలైనవాటిపై నిషేధాలను తొలగిస్తే బెర్లిన్‌నుగురించి జర్మనీకిసంబంధించిన సమస్యలను గురించి అగ్రరాజ్య చతుష్టయం సమావేశమై సంభాషణలు జరపడానికి బ్రిటిష్ ప్రభుత్వం సర్వసంసిద్ధంగావుంది. ఈ విషయాన్ని పెక్కుసార్లు స్పష్టీకరించిందికూడా."

యునైటెడ్‌స్టేట్స్ తన సమాధానంలో ఈ విధంగా తెలియజేసింది:

"బెర్లిన్ వివాదంలో అతిముఖ్యమైన విషయం ఒక్కటేవుంది. కరెన్సీ విషయంలోగాని, రాకపోకలు, రవాణా, వాణిజ్యం విషయంలోగాని ఆంక్షలు విధించడం ద్వారా గాని, బ్లాకేడ్ మూలంగాగాని, బలప్రయోగానికి దొరకొని బెర్లిన్ పాలన పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు పాల్గొనకుండా నిరోధించడానికి రష్యాకు ఎంతవరకు అవకాశమివ్వవచ్చునన్నదే ఆ విషయం."

ఇండియాపై పార్లమెంటు సభ్యుని దుష్ప్రచారం

మిస్టర్ హొరేస్ అలెగ్జాండర్ ఖండన

లండన్, నవంబర్ 17—

"హిందువులు అత్యధిక సంఖ్యాకులుగా వున్న హైదరాబాద్, జునాగడ్‌లలో ప్లెబిసైట్ జరపాలని వాదిస్తూ వచ్చిన ఇండియా ప్రభుత్వం కాశ్మీర్ విషయంలో కూడా ప్లెబిసైట్ జరపాలనే సూత్రంపట్ల అంతగా అనురక్తి ప్రదర్శించడంలేద"ని ఆరోపిస్తూ ఒక బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు "మాంచెస్టర్ గార్డియన్" పత్రికలో ప్రకటించిన ఒక వ్యాసంద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ నేడు మిస్టర్ హొరేస్ అలెగ్జాండర్, "కాశ్మీర్‌పై దండయాత్ర సాగిస్తున్న దుండగీండ్రు ఆ సంస్థానం నుంచి పూర్తిగా వైదొలగిపోయి, అక్కడ శాంతిభద్రతలు పునస్థాపితమైన ఉత్తరక్షణంలో కాశ్మీర్ భవితవ్యాన్ని ప్రజాస్వామిక సూత్రానుగుణమైన ప్లెబిసైట్ ద్వారా నిర్ణయించుకొనే స్వేచ్ఛను దాని ప్రజలకే విడిచిపెట్టాలని ఇండియా ప్రభుత్వం బాహాటంగా ప్రకటించిందని, ఈ ప్లెబిసైట్ నిష్పాక్షికంగా జరిపించడానికి ఆ కార్యక్రమంపై ఒక అంతర్జాతీయ సంస్థ అధ్వర్యం వహించడం అత్యంత వాంఛనీయమ"ని లోగడ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రకటనను పేర్కొన్నారు.

బ్రిటిష్‌పార్లమెంటు సభ్యుడు మిస్టర్ ఫిలిప్స్ ప్రైస్ ఇండియా ప్రభుత్వంపై అక్రమారోపణలను చేస్తూ, అపోహలను కలిగించడానికి వీలైనవిధంగా ప్రకటించిన ఆ వ్యాసానికి మిస్టర్ అలెగ్జాండర్ పైవిధంగా సమాధానమిచ్చాడు.

మిస్టర్ అలెగ్జాండర్ ఇంకా యిలా అన్నాడు:

"కాశ్మీర్ మహారాజా తన సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరాలని నిశ్చయించుకోవడానికి పూంచీలో జరిగిన తిరుగుబాటే కారణమని మిస్టర్ ప్రైస్ వ్రాశాడు. కాని, అది సరికాదు, సరిహద్దు కొండజాతులవారు అమానుషమైన దారుణకృత్యాలను ఆచరిస్తూ కాశ్మీర్‌లోయపై దండయాత్రను ప్రారంభించిన ఫలితంగానే ఆయన ఆ విధంగా నిశ్చయించాడు. కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో చేరితేతప్ప ఇండియా సైన్యం దానికి సహాయం చేయజాలదు. అందుచేతనే కాశ్మీర్ మహారాజా ఇండియాలో చేరినట్లు ప్రకటించగానే ఇండియన్ సైనికదళాలు సమయానికివెళ్ళి బారాములాలో జరిగిన ఘోరమారణకాండవంటివి శ్రీనగర్‌లోకూడా జరగకుండా రక్షించాయి.

"షేక్ అబ్దుల్లా ఇండియాపట్ల విశేషాభిమానంతో పనిచేసే "ముస్లిం కాన్ఫరెన్స్"కు అధ్యక్షుడని మిస్టర్ ప్రైస్ తన వ్యాసంలో పేర్కొన్నాడు. ఇది శుద్ధ అసత్యం. నిజానికి షేక్ అబ్దుల్లా పోషించింది, ప్రజాస్వామిక సూత్రాలను ఆచరణలోనికిరావాలని ఆందోళన సాగిస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్ సంస్థకు 14 సంవత్సరాలుగా నాయకుడుగా పనిచేస్తున్నారు.

"కాశ్మీర్‌సమస్యను నిష్పాక్షికదృష్టితో పరిశీలించడమే మిస్టర్ ప్రైస్ అవ్యాసాన్ని వ్రాయడంలో ప్రధానోద్దేశమైనప్పటికీ కాశ్మీర్ సమస్యకు సంబంధించిన అనేక ముఖ్యవిషయాలు ఆతనికి తెలియవని ఈ వ్యాసంవల్ల స్పష్టమౌతున్నది."



నేపుడు పునర్నవనేత్రాను

జమ్మినావారి లివర్ క్యూరే ప్రాణదానంచేసింది
అమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు మద్రాసు 1 (ఫోన్ నం 8139)
బ్రాంచీలు..బొంబాయి 4, కలకత్తా, ఢిల్లీ, బెజవాడ విజయనగరం.

జీర్ణకోశం, లివర్ సంబంధమైన వ్యాధుల నివారణకు

బైల్ బీన్స్ ను సేవించండి
జగత్ప్రసిద్ధమైన టానిక్ విరేచన సాధనం
అన్నిచోట్లా మెడికల్ స్టోర్సులో లభిస్తుంది.

సాధించిన కార్యం చెప్పుకోదగ్గది
ఆంధ్ర ముందుకి సాగుతుంది
ది ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్. మచిలీపట్నం.
మద్రాసు బ్రాంచి: ఆంధ్రా ఇన్సూరెన్సు బిల్డింగ్స్, 387, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు. గుంటూరు, బెజవాడ, అనంతపురం, ఏలూరు, సికింద్రాబాద్ (దక్కన్) లలో కూడా గలవు.

రజ్ మక్
కజ్జి, అబ్బులకు, గోరుచుట్టు, రాచపుండ్లు, నారికురుపులు, నోటిలో ముక్కులో అమ్మోడి పుండ్లకును రజమక్ కంటె మంచిమందు లేదు. అన్నిచోట్ల దొరకును. రజమక్ లిమిటెడ్, బెజవాడ

గాంధీజీ హత్యాభియోగం:

"నాకు బాంబు యిచ్చినవాడు రామచంద్రబాగ్డే": మదనలాల్ వాఙ్మూలం

న్యూ ఢిల్లీ, నవంబర్ 17— నేడు జరిగిన గాంధీజీ హత్యాభియోగ విచారణలో మదన్‌లాల్‌ను స్పెషల్ జడ్జి ఆత్మచరణ్ మరి కొన్ని ప్రశ్నలు అడిగిన సందర్భంలో, ప్రొఫెసర్. జైన్. ప్రాసిక్యూషన్ తరఫున తన మీద చెప్పిన సాక్ష్యం అంతా వట్టి అబద్ధమని అన్నాడు.

ప్రొఫెసర్ జైన్‌తో వివాహ సందర్భంలో ఢిల్లీ వెడుతున్నానని మాత్రమే చెప్పానని అంగీకరించాడు.

"జనవరి 12 వ తేదీన నేను, ఓం ప్రకాశ్, తాను కలిసి అహ్మద్ నగర్‌నుంచి బొంబాయి వచ్చానని పోలీసులు జోగింద్రసింగ్ చోప్రా వాఙ్మూలం ఇచ్చారు: ప్రొఫెసర్. జైన్ చెప్పిన సాక్ష్యం నిజం అయితే ఆయననుకూడా సాక్షిగా కోర్టుకు ఎందుకు పిలిపించలేదండి" అని కూడా అన్నాడు.

ప్రశ్న:—జనవరి తొమ్మిదవ తేదీ రాత్రి నీవు, కార్కరే, ఓంప్రకాశ్, చోప్రా, కలిసి బాగ్డే శస్త్ర భాండాగారానికి వెళ్ళారట. మిమ్ములను బాగ్డేకు కార్కరే పరిచయంచేశాడట. అప్పుడు మాకు కొన్ని ఆయుధాలు, మందుగుండు చూపించమని కార్కరే, బాగ్డేను అడిగాడని, శంకర్ వాటిని మీకు తెచ్చిచూపించాడని, అప్పుడు వాటిలోని బాంబులను ప్రయోగించడం ఎలాగో తెలుసునని నీవు చెప్పావా?

సమాధానం:— ఇదీ అబద్ధమే. ఆ నాడు నేను, మరికొందరు కలిసి నిజాం సరిహద్దులలోని కల్లా అనే గ్రామంలో వున్నాము.

"అక్కడి కొందరు స్టేట్ కాంగ్రెస్ ప్రముఖులతో ఆలోచనలు జరిపాను. నిజాంనుంచి యూనియన్ ప్రాంతానికి రావడానికి వీలైన నాలుగు వంతెనలను, పేల్చివేస్తే, నిజాం దండయాత్ర భయంవుండదని మా అభిప్రాయం."

ప్రశ్న:— బొంబాయిలోని హిందూ మహాసభ ఆఫీసుదగ్గర జనవరి 14 వ తేదీన నీవు బాగ్డేను కలుసుకున్నావని. "నీవు ఎప్పుడువచ్చావు? అని ప్రశ్నించావని. "నిన్ను గుర్తించలేదని" అతను అనగా "పలానప్పుడు నీ షాపుకు వచ్చానని" జ్ఞప్తి చేశావని, సాక్ష్యం వచ్చింది?

సమాధానం:— ఇది కూడా అబద్ధమేనండి. జనవరి 12 నుంచి 15 వరకు నేను చెంబూరు శరణార్థుల శిబిరంలోవున్నాను. 12 వ తేదీన గాంధీజీ ఉపవాసాన్ని ప్రారంభించాడని, పాకిస్థాన్‌కు 55 కోట్లు చెల్లించాలని, ఢిల్లీ ముస్లిములకు వసతులు కలగజేయాలనే ఉద్దేశ్యంతో ఆ ఉపవాసం ప్రారంభించబడిందని రేడియోలో విన్నతరువాత నేను చాలా చికాకుపడ్డాను. 13 వ తేదీన ఆశిబిరంలోనే కొందరు శరణార్థులను నేను కలుసుకున్నాను. మహాత్మా గాంధీజీదగ్గర వ్యతిరేక ప్రదర్శనాలు జరపాలని తమకు ఎవరో చెప్పారని వారు తెలియజేశారు. గాంధీజీ దగ్గరకు రాయబారం పెడితే బాగుంటుందని నేను అనుకున్నాను. ఈ విషయాన్నికూడా కార్కరేకు చెప్పాను. ఆలోచిద్దాం అని ఆయన అన్నాడు.

నా వివాహాన్నిగురించి, ఇతర కార్యక్రమాన్ని గురించి తానుకూడా నావెంట ఢిల్లీ రాదలచినట్టు 15 వ తేదీన కార్కరే నాకు చెప్పారు. ప్రతినిధి వర్గంతో తాను రానని, కాగా ప్రేక్షకుడుగా రాదలచాననికూడా చెప్పాడు.

ప్రశ్న:—జనవరి 15 వ తేదీన బాగ్డే, ఆప్టే, గోడ్సే, కార్కరే, శంకర్ కలిసి బొంబాయి హిందూమహాసభ ఆఫీసుకు వచ్చారని, తన బెడ్డింగ్ తీసుకొని ముందు వెళ్ళమని కార్కరే నాతో చెప్పాడని, శంకర్ మినహా, మిగిలిన వారందరూ ఆప్టే తెచ్చిన టాక్సీలో ఎక్కి, దాదా మహారాజ్ ఇంటికి వెళ్ళారని, నాదగ్గరవున్న బెడ్డింగ్‌ను హాలులో పెట్టావని, ఆతరువాత అంతా దీక్షిత్ మహారాజ్ గదిపైవుకు వెళ్ళారట కదా?

సమాధానం:— ఇదీ అబద్ధమే. అసలు గోడ్సే, ఆప్టే శంకర్‌లను ప్రథమంగా ఫిబ్రవరి 14 వ తేదీన బొంబాయి సి. ఐ. డి. భవనంలో కలుసుకున్నాను.

ఆనాడు దీక్షిత్ మహారాజ్, బాగ్డే కలిసి, బాంబుల ప్రయోగం ఎలాగో తమకు చెప్పలేదని, ఆ బాంబుల సంచిని కార్కరేకు ఇస్తూ, తనతో కలిసి ఆ సాయంకాలమే ఢిల్లీ వెళ్ళమని ఆప్టే చెప్పలేదని కూడా ఈ సందర్భంలో మదన్‌లాల్ అన్నాడు.

ప్రొఫెసర్ జైన్ పుస్తకాలు అమ్మిన సందర్భంలో 1947 నవంబరులో దీక్షిత్ మహారాజ్‌ను కలుసుకున్నట్లు, పంజాబు దురంతాలను గురించి వివరించమని ఆయన అడిగాడని, చెంబూరు శరణార్థులకు ఆయన కొన్ని వస్త్రాలను యిచ్చాడని, 1948 జనవరి నెలలో అసలు ఆయనను కలుసుకోలేదని కూడా వివరించాడు.

తాను కార్కరే కలిసి జనవరి 15 వ తేదీన బొంబాయినుంచి ఢిల్లీ బయలుదేరి, 17 వ తేదీకి అక్కడకు చేరుకున్నామని, తమతోపాటు శాంతారాం అమ్మకర్‌కూడా ప్రయాణం చేసినట్టు తనకు తెలియదని అంటూ ఢిల్లీలోని షెరిఫ్ హోటల్‌లో కార్కరే తనకు ఎదురుపడాడని చెప్పాడు.

ఆనాడు ఢిల్లీలోని బిర్లామందిరానికిగాని, హిందూమహాసభ భవనందగ్గరకుగాని వెళ్ళకుండా పరావరి స్టేషన్‌నుంచి షెరిఫ్ హోటలుకు వెళ్లామని 19 వ తేదీవరకు అక్కడే వున్నామని, ఆతరువాత తనబంధువుల ఇంటిదగ్గర 20 వ తేదీవరకు తాను వున్నాననికూడా మదన్‌లాల్ కోర్టువారికి చెప్పుతున్నాడు.

"బాంబు ప్రయోగంనాడు"

ప్రశ్న:— జనవరి 20 వ తేదీ ఉదయం హిందూమహాసభ భవనందగ్గర ఆప్టే, కార్కరేలు నిన్ను కలుసుకున్నారని, మెరీనా హోటలుకు వదమని ఆప్టే అన్నాడని, అక్కడనుంచి నీవు ఆప్టే కలిసి మెరీనా హోటలుకు వెళ్ళారని, అక్కడ 40 నెంబరు గదిలో నీవు, గోడ్సే, ఆప్టే, కార్కరే, గోపాల్, శంకర్, బాగ్డేలు సమావేశమయ్యారని గోపాల్‌గోడ్సే ఒక రివాల్వరును బాగుచేశాడని, నీవు, ఆప్టే, కార్కరేలుకలిసి బాంబుల వ్యూహాలు సరిచేశారని, అప్పుడే గోడ్సే మాట్లాడుతూ ఇది మన ఆఖరు ప్రయత్నం అని చెప్పాడని, ఆ తరువాత మందు గుండు, ఆయుధాలు, ఎవరెవరు ఏవిధంగా పంచుకోవాలో మీరు చర్చించుకొన్నారని సాక్ష్యం చెప్పారు. ప్రార్థన సమావేశం దగ్గర గోడ్సే, ఆప్టే "సిగ్నల్" ఇవ్వగానే నీవు బాంబు ప్రేల్చాలని, మిగిలిన వారంతా రివాల్వరు పేల్చి గాంధీజీమీద చేతి బాంబులు విసరాలని నిర్ణయించుకొన్నారని, బాగ్డే మాత్రం చోటూరాం గదిలోని తడికసందులగుండా రివాల్వరు కాల్చి, చేతి బాంబుకూడా విసరాలని తీర్మానించుకొన్నారటగా?

సమాధానం:— ఇదంతా సర్వబద్ధం.

"జనవరి 18 వ తేదీ మధ్యాహ్నం గాంధీజీ ఉపవాసాన్ని విరమించారని, ఆయన షరతులన్నీ ప్రభుత్వం అంగీకరించిందని నాకు తెలిసింది. నాకు చాలా కోపం వచ్చింది".

"అక్కడనుంచి నేను ఉర్దూ పార్కుకు వెళ్ళి మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్ ఉపన్యాసం విన్నాను. సుబజీన్ మందిర్‌లో పండిట్ నెహ్రూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసిస్తారని అక్కడ నాకు తెలిసింది. అమ్మకర్‌తో కలిసి నేను అక్కడకువెళ్లాను. జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యాసానికి నా వ్యతిరేకతను తెలియజేశాను తరువాత పండిట్‌జీ ఉపన్యాసం ప్రారంభించారు. ఆయన ఉపన్యాసానికి కూడా నా వ్యతిరేకతను తెలియజేశాను. అప్పుడు మామూలు దుస్తులలో వున్న కొందరు పోలీసులు నన్ను చుట్టుముట్టారు."

"గాంధీజీ నాటి సాయంకాలం ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తారని నాకు తరువాత తెలిసింది."

"అక్కడనుంచి నేను శరణార్థుల శిబిరానికి వెళ్లాను. అక్కడ బాగ్డే కనిపించాడు. శరణార్థులకు ఆయుధాలు, మందుగుండు అమ్మడానికి వచ్చానని చెప్పాడు. అక్కడనుంచి తాను మకాంచేసిన చోటికి తీసుకొని వెళ్లాడు. తనపెట్టె తీసి ఆయుధాలు చూపించాడు. అందులో అనేక పిస్తోళ్లు, రివాల్వర్లు, చేతి బాంబులు, గన్ కాటన్ స్లాబులు, కత్తులు, చిన్న బాకులు, ఇతిసెలు వున్నవి. నాకు ఒక గన్‌కాటన్ స్లాబ్, చేతిబాంబు ఇచ్చి, సాంపిల్‌గా శరణార్థులకు చూపించి, బేరాలు కుదర్చమని చెప్పాడు. ఈ సందర్భంలోనే నాతో మాట్లాడుతూ తాను, మరి కొందరు కలిసి గాంధీజీకి వ్యతిరేకంగా ప్రదర్శనం జరపాలని అనుకున్నట్టు తెలియజేశాడు. తన అనుచరులు కొందరు మెరీనా హోటలులో వున్నారని చెప్పాడు."

"అక్కడనుంచి నేను వుండేచోటికి బయలుదేరాను. ప్రార్థన సమావేశందగ్గర నా దగ్గరవున్న బాంబును పేల్చి, అరెస్టుఅయి, గాంధీజీదగ్గరకు వెళ్ళి శరణార్థుల ఇక్కట్లు తెలియజేయడం సులభం అనుకున్నాను."

ప్రశ్న:—నీవు, కార్కరే కలిసి మెరీనా హోటలునుంచి బయలుదేరి బిర్లాభవనం దగ్గరకు వచ్చారట. నీకోటులో చేతిబాంబు, గన్‌కాటన్ స్లాబ్ వున్నవట?

సమాధానం:—ఇది అబద్ధమే. నేను బిర్లాభవనానికి వెళ్ళలేదు. బాగ్డే ఇచ్చినబాంబు నాదగ్గరే వుంది. అయితే కోర్టుతో దాఖలు చేయబడిన కోటు జనవరి 20 వ తేదీన నేను ధరించినది కాదు.

బిర్లాభవనం వెనక వైపున నాడు ఆప్టే, గోడ్సే, గోపాల్, శంకర్‌లను నేను కలుసుకోలేదు. ఆప్టే సిగ్నల్ ఇవ్వగానే నేను బాంబును పేల్చలేదుకూడా.

"బాగ్డే ఇచ్చిన బాంబును నేను పేల్చాను. అక్కడే అరెస్టుచేయబడ్డాను. మహాత్మాగాంధీకి, ప్రార్థన సమావేశంలో పాల్గొన్నవారికి దూరంగా వున్న ప్రదేశాన్ని నేనే నిర్ణయించుకొని బాంబు పేల్చాను."

"పోలీసులు నన్నుఅరెస్టు చేయగానే నా దగ్గర చేతిబాంబు వున్నదని చెప్పాను. మిలిటరీ వానివలె వున్న ఒకరు ఆ బాంబునుతీసి, ప్యూజ్‌ను తప్పించాడు. నన్ను గాంధీజీదగ్గరకు తీసుకొని వెళ్ళమని పోలీసువారిని కోరాను. వారు దానికి అంగీకరించలేదు."

అరెస్టు తరువాత

"అక్కడనుంచి నన్ను పార్లమెంటు స్ట్రీట్ పోలీసుస్టేషన్‌కు తీసుకొనివెళ్లారు. పోలీసులు నన్ను అనేక ప్రశ్నలు అడిగారు. కొట్టారు. బాగ్డే నాకు బాంబు ఇచ్చాడని పోలీసులకు చెప్పాను. మెరీనాహోటలులో బాగ్డే స్నేహితులు వున్నారని, బాగ్డేమాత్రం శరణార్థుల శిబిరంలో వున్నాడని పోలీసులకు చెప్పాను."

"పోలీసులు ఆ రాత్రి నన్ను మెరీనాహోటలుకు తీసుకొనివెళ్లారు. మూడువున్న గదిని సోదా చేశారు. ఎవరో ఆ గదిలో వున్నారు. మరొక మూలవున్న గది ఖాళీగా వుంది. ఆ గదిలో ఎవరు వున్నారని హోటలు మేనేజరును పోలీసులు అడిగారు. ఇద్దరు వున్నారు. నేటి సాయంకాలమే వెళ్ళిపోయారని హోటలు మేనేజరు చెప్పాడు."

"అక్కడనుంచి తిప్పి పోలీసుస్టేషన్‌కు తీసుకు వచ్చారు. హోటల్‌లో మకాంవేసిన బాగ్డే అనుచరులపేర్లు చెప్పమని పోలీసులు అడిగారు వారి పేర్లు నాకు తెలియవని అన్నాను"

తరువాత తనమీద సాక్ష్యంచెప్పినవారినిగురించి తానేమీ చెప్పదలచలేదని, తనను నిర్బంధించిన చోటికి అనేకమంది రావడానికి, చూడడానికి వీలున్నదని అన్నాడు. తనను, తనతోటి ముద్దాయిలను "విచిత్రవస్తువులవలె" వైటుప్రదర్శన శాలలో పెట్టి చూపించారని చెప్పాడు.

ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యంచెప్పిన బాగ్డే, ప్రొఫెసర్ జైన్, దీక్షిత్ మహారాజ్ తమను తాము రక్షించుకోడానికే వారు పోలీసుల కోరినట్టు చెప్పారని అన్నాడు.

ఇంకా ఏమైనా చెప్పదలచావా? అని స్పెషల్ జడ్జి అడగగా ఇలా అన్నాడు:—

"జనవరి 20 నుంచి ఫిబ్రవరి మూడవతేదీ వరకు నన్ను ఢిల్లీలోని సివిల్‌లైన్సు పోలీసు స్టేషన్‌లో వుంచారని చెప్పదలచాను. అమృత్‌సర్, జలంధర్‌లలోని కొంతమంది ఆర్. ఎస్. ఎస్. వర్కర్లతో కలిసి గాంధీజీ హత్యకు కుట్రచేశానని ఇన్‌స్పెక్టర్ బలరామకృష్ణ నాకు కొన్ని పత్రాలు చూపిస్తూవచ్చాడు."

"గాంధీజీ హత్య జరిగిన తరువాత పృథ్వీరాజ్ కపూర్ (సినిమా యాక్టరు) బొంబాయిలోని పంజాబు హోటలు యజమాని సర్దార్ అవతార్ సింగ్ గాంధీజీ హత్యకు కుట్రచేశారని, దానిలో నాకు కూడా పాత్వున్నదని చెప్పారు."

"ఫిబ్రవరి నాల్గవ తేదీన బొంబాయి సి. ఐ. డి. ఆఫీసులో బాగ్డేను చూశాను. అతనిని పోలీసులు నానాబాధలు పెట్టారు. అతనే నాకు ఢిల్లీలో బాంబు ఇచ్చిందని పోలీసులకు చెప్పాను. ఈ సంగతి మాకు తెలుసులే అని పోలీసులు అన్నారు. తరువాత బాగ్డేను పూనా తీసుకొనివెళ్ళారు."

"తరువాత బొంబాయిలోని ఇన్‌స్పెక్టర్ ఖాన్ సాహెబ్ ఉమర్‌ఖాన్ నాతో మాట్లాడుతూ, సావర్కర్, గోడ్సే, ఆప్టేలతో తనకు పరిచయం వున్నదని, గాంధీజీహత్యకు జరిగిన కుట్రలో నేనుకూడా వున్నానని చెప్పారు. నేను దీనికి అంగీకరించలేదు. అప్పుడు అవుమానపు ముక్కలు చూపిస్తూ, ఇది తిను లేదా కుట్రకు అంగీకరించు అన్నాడు. అప్పుడు ఏది చెప్పమన్నా చెబుతానని అన్నాను. నా వాఙ్మూలాన్ని మెజిస్ట్రేట్ ద్వారా రికార్డు చేయిస్తానని చెప్పాడు. నాయబ్ తమటి కూడా బలవంతం చూశాను. ఈ విషయాన్ని శ్రీ నగర్వాలాకు చెబితే తాను సాక్షిగా వుంటానని అతను అన్నాడు. అప్పుడు ఉమర్‌ఖాన్ నాయక్ తమటిను సస్పెండుచేసి ఉత్తర్లైలకు పంపించాడు, శ్రీ నగర్వాలా పూనాలో వుండగా ఇదంతా జరిగింది. పూనానుంచి ఆయన రాగానే నేను శ్రీ నగర్వాలాను కలుసుకోడానికి ఉమర్‌ఖాన్ అవకాశం ఇవ్వలేదు."

బ్రిటన్‌లోని ఇనుము, ఉక్కు పరిశ్రమలు

జాతీయం చేయాలనే సూత్రానికి ఆమోదం

లండన్, నవంబర్ 17— దేశంలో ఇనుము, ఉక్కు పరిశ్రమ లన్నింటిని జాతీయం చేయాలన్న బ్రిటిష్ ప్రభుత్వం బిలులోనిసూత్రాన్ని నేటి రాత్రి కామన్సుసభ ఆమోదించింది.

హౌరా పోలీసులు మంగళవారంనాడు 20 మందిని అరెస్టుచేసి పశ్చిమ బెంగాల్ శాంతి రక్షణ చట్టంకింద వారిని డిటెయిన్ చేసినట్లు కలకత్తా వార్త.

నిజాం సంస్థానం భవిష్యత్తు

స్టేట్ కాంగ్రెస్‌తో మరాఠ్వాడా వారి విభిన్నాభిప్రాయం

హైదరాబాద్, నవంబర్ 17— నిజాం సంస్థానాన్ని భాషలరీత్యా విభజించి, ప్రాంతీయ రాష్ట్రాలలో విలీనం చేయడానికి హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అంగీకరించని పక్షంలో తాము స్టేట్ కాంగ్రెస్‌నుంచి విడిపోయి, మరొక సంస్థను ఏర్పాటు చేసుకోగలమని స్టేట్‌కాంగ్రెస్ లోని మహారాష్ట్ర నాయకులు బెదిరిస్తున్నారని తెలుస్తున్నది. వీరిలో ఎక్కువమంది ఔరంగాబాద్ ప్రాంతీయులట.

నిజాం నవాబును వెంటనే పదభ్రష్టుణ్ణి చేయాలని, మరాట్వాడా కాంగ్రెస్ వాదులలో కొందరి వ్యవహారాలను గురించి ప్రత్యేక కమిటీద్వారా పరిశీలన జరిపించాలని, హైదరాబాద్ సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విభజించి, ప్రాంతీయ రాష్ట్రాలలో విలీనం చేయాలనికూడా వీరు కోరుతున్నారు.

ఇండియా-హైదరాబాద్ యధారీతి ఒడంబడిక

కాలపరిమితి పొడిగించడం దేనికి?

సికిందరాబాద్, నవంబర్ 17— "నవంబర్ 29 వ తేదీతో రద్దుఅగు ఇండియా-హైదరాబాద్ యధారీతి ఒడంబడిక కాలపరిమితి మరి ఆరునెలలపాటు పొడిగించబడుతుందని నాకు తెలియదు" అని పత్రికలలో ప్రచురించబడిన వార్తలను గురించి విలేఖరులు ప్రశ్నించగా జనరల్ చౌధురి అన్నాడు.

ఆ ఒడంబడికను అసలు నిజాం పూర్తిగా వ్యతిరేకించి వ్యవహరించాడని, అదీగాకఇండియా ప్రభుత్వం పోలీసు చర్యలను అమలుపరచిన తరువాత ఇంకా యధారీతి ఒడంబడిక పొడిగించబడుతుంది. అనడంలో అర్థంలేదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు

జనరల్ చౌధురి కలకత్తా ప్రయాణం

హైదరాబాద్, నవంబర్ 17— హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి ఈ నెల ఆఖరువారంలో ఇక్కడనుంచి బయలుదేరి కలకత్తా వెడతాడని, అక్కడ రెండు రోజులు వుంటాడని తెలుస్తున్నది.

కాశ్మీర్ రంగానికి నిజాం సైనికులు

హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచన

సికిందరాబాద్, నవంబర్ 17— కాశ్మీర్ దండగింద్రను పారద్రోలడానికి నిజాం సైనికులను ఉపయోగించవచ్చునా? అనే విషయాన్నిగురించి హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

దీనికిగాను ఇదివరకే అనేకమంది నిజాం ఆఫీసర్లు పిలిపించబడ్డారని తెలుస్తున్నది.

కాశిం రజ్వీ ఎక్కడ?

పుకార్లను గురించి జనరల్ చౌదురి ఖండన

హైదరాబాద్, నవంబర్ 17— "రజాకార్ నియంత కాశిం రజ్వీ అక్కడున్నాడు, ఇక్కడున్నాడనిప్రచురింపబడుతున్న వార్తలన్నీ కేవలం ఊహలు మాత్రమే. అయితే, ఒకకేసును గురించి జరిగే విచారణలో రజ్వీని ఇక్కడకు తీసుకొని రావాలా, లేదా అనే విషయం ఆలోచనలో వున్నది" అని నిజాంమిలిటరీ గవర్నర్ నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

లూటీ చేయబడిన ఆస్తులు

సికిందరాబాద్, నవంబర్ 17— రజాకార్లు లూటీచేసిన ఆస్తులు, సంస్థానం అంతటా ఎవరివివారికి తిరిగి అప్పగింత పెట్టబడుతున్నవని ఒక ప్రభుత్వప్రతినిధి యునైటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పాడు.

జిల్లా అధికారులు 'అప్రమత్తతతో' వ్యవహరించడంవలన, స్థానిక ప్రజా సహకారం విరివిగా లభించడంవలన ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతున్నదని తెలుస్తున్నది.

లూటీ చేయబడిన ఆస్తులను ఎవరివివారికి వెంటనే అప్పగింత పెడితే, ప్రభుత్వం ఏవిధమైన శిక్ష విధించదని గ్రామాలన్నింటిలోనూ అధికారులు టముకు వేయిస్తున్నారు.

నిజాం పాఠశాలలలో రాజకీయాల చర్చ

ఇంక స్వస్తి జరగాలని నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 17— ప్రభుత్వసహాయం పొందుతున్న పాఠశాలలలో తాత్కాలికంగా రాజకీయసమస్యలను గురించి చర్చలు జరపరాదని నిజాం ప్రభుత్వం సర్క్యులర్లు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలలలో పార్టీ రాజకీయాలకు తావులేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ సర్క్యులర్లు పంపించారట.

దక్కన్ తిరుపతి దేవాలయంలో హరిజన ప్రవేశం

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 17— దక్కన్ తిరుపతి దేవాలయంగా ప్రసిద్ధిచెందిన అల్వార్ వెంకటేశ్వర దేవాలయంలో నేడు హరిజన ప్రవేశం జరిగింది. స్థానికకాంగ్రెస్ నాయకుడు డాక్టర్ లక్ష్మీనరసయ్యగారు కొందరు హరిజనులతో దేవాలయంలో ప్రవేశించారు.

స్టేట్ కాంగ్రెస్ భవితవ్యం

స్వామీజీ వివరణ

హైదరాబాద్, నవంబర్ 17— "నిజాం సంస్థాన భవితవ్యానికి సంబంధించినంతవరకు, రాజ్యాంగ పరిషత్తు నిర్మాణం, సంస్థానంలో శాంతిభద్రతలు మొదలగు అన్ని సమస్యలను గురించి ఢిల్లీ మకాంలో కాంగ్రెస్ అగ్రనాయకులతో సంప్రతింపులు జరిపాను" అని స్టేట్‌కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ యునైటెడ్ ప్రెస్ విలేఖరి నేడు ఇంటర్వ్యూ జరిపిన సందర్భంలో చెప్పారు.

స్టేట్‌కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ అత్యవసర సమావేశం నేడు ఇక్కడ జరిగింది స్వామి రామానంద తీర్థ సమావేశానికి అధ్యక్షతవహించారు. తాను ఢిల్లీలో వుండగా పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి గార్లతో నిజాం సంస్థాన భవిష్యత్తునుగురించి తాను జరిపిన సంప్రతింపులను స్వామీజీ వర్కింగ్ కమిటీవారికి వివరంగా తెలియజేశారు. కమిటీ సమావేశం తిరిగి రేపటికి వాయిదావేయబడింది.

డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ గోవిందదాస్ ష్రాఫ్ గార్లతో కలిసి స్వామీజీ నేడు ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు. 12 మంది సభ్యులు కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్‌ను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు అనుబంధం చేయుటను గురించి ఢిల్లీలో చర్చించారా? అని విలేఖరి అడిగిన ప్రశ్నకు స్వామీజీ సమాధానం చెబుతూ, నిజాం సంస్థానం ఇంకా ఇండియన్ యూనియన్‌లో లీనం కాలేదు. గనక, స్టేట్‌కాంగ్రెస్‌ను ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌కు అనుబంధం చేయాలాఅన్న విషయం ఉత్పన్నంకాదనిఅన్నారు.

నిజాం రాజ్యాంగపరిషత్తు సమావేశమై సముచిత నిర్ణయాలు చేసేవరకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వంకింద స్టేట్‌కాంగ్రెస్ వ్యవహరిస్తున్నప్పటికీ, శాస్త్రరీత్యా అది సర్వస్వతంత్రంగా వుంటుందని కూడా తెలియజేశారు.

గడువు ముగియకముందే పదవీ విరమణకు యూరోపియన్ ఉద్యోగులకు అనుమతి - ఢిల్లీ నిర్ణయం

న్యూ ఢిల్లీ, నవంబర్ 17— ఇండియాలోని సివిల్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న యూరోపియన్ ఉద్యోగులకు (లోగడ ఇండియా మంత్రి ఆధ్వర్యంకిందగల శాఖలకు చెందినవారు) గడువు ముగియకపూర్వమే ఉద్యోగవిరమణ చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం అవకాశం కల్పించింది. పని చాలించుకొన్నపిమ్మట ఇట్టి ఉద్యోగులందరికీ దామాయిషాన పెన్షన్ కాని, భరణంకాని, ప్రావిడెంట్ ఫండ్ కాని యివ్వబడుతుంది.

ఈ వుద్యోగులందరికి ఇట్టి సౌకర్యం కల్పించడంవల్ల, ఇండియా ప్రభుత్వానికి కలుగగల అదనపు వ్యయాన్ని భరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం హోంశాఖ కిందివిధంగా ఒక ప్రకటన చేసింది:

"1947 వ సంవత్సరం ఆగస్ట్ 15 వ తేదీన ఇండియాలో కలిగిన రాజ్యాంగ పరిణామాలను గమనించడంవల్లనేమి, పెక్కుమంది చేసిన విన్నపాల దృష్ట్యానేమి ప్రస్తుతం ఇండియాలోని సివిల్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న యూరోపియన్ ఉద్యోగులకు—పెన్షన్ కాని, వుద్యోగ విరమణచేసేటప్పుడు లభించగల ఇతర ప్రయోజనాలను కాని పొందడానికి అవసరమైన కాలపరిమితి ముగియక పూర్వమే—ఉద్యోగ విరమణ చెయ్యడానికి అవకాశం కల్పించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే లోగడఇండియామంత్రి ఆధ్వర్యంకిందగల శాఖలకు చెందిన యూరోపియన్ వుద్యోగులకు మాత్రమే ఈ సౌకర్యం కల్పించబడుతున్నది.

"ఈ నిర్ణయం ప్రకారం, పైన పేర్కొనబడిన యూరోపియన్ వుద్యోగులు గడువు ముగియకపూర్వమే పదవీ విరమణ చేసే పక్షంలో—అసలా వుద్యోగాలను రద్దుచేసి, ఇతరత్రా వుద్యోగాలను చూపించకుండా పదవిలోనుంచి తొలగించినప్పుడు, మామూలు ఉద్యోగ నిబంధనల ప్రకారం వారికి యే సౌకర్యాలు కల్పించవలసి వుంటుందో—ఆ సౌకర్యాలన్నీ వారికి కల్పించబడుతవి. ఉద్యోగ విరమణచేసే పూర్వం లభించగల సెలవుకూడా ఈ సందర్భంలో వారికి మంజూరు చెయ్యబడుతుంది. ఇండియాలో స్థిరనివాసంలేక, ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న పర్మనెంటు యూరోపియన్ వుద్యోగులకు మాత్రమే ఈ సౌకర్యాలు కల్పించబడుతవి.

ప్రయాణపు ఖర్చులు

"ఈ వుద్యోగులకు ఇట్టి సౌకర్యంకల్పించడంవల్ల, ఇండియా ప్రభుత్వానికి కలుగగల అదనపు వ్యయాన్ని భరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది.

"గడువు పూర్తికాకపూర్వమే ఉద్యోగ విరమణ చెయ్యకోరే ఉద్యోగులకు, వారికుటుంబాలకు—మామూలు వుద్యోగ నిబంధనల ప్రకారం, ప్రయాణపుఖర్చులు తీసికోడానికి వారికి అర్హతలేని పక్షంలో— ప్రయాణపుఖర్చులు మంజూరు చెయ్యడంవల్ల కలుగగల వ్యయాన్ని భరించడానికికూడా బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించింది. ఉద్యోగ విరమణ చేసేటప్పుడు ఇండియాలో ఏ ప్రాంతంలోవుంటే ఆ ప్రాంతంనుంచి, ఓడయెక్కే నౌకాశ్రయంవరకు రైలు ఛార్జీలు, తర్వాత స్వదేశంలో ఓడదిగిన రేవునుంచి స్వీయ స్థలం వరకు రైలుఛార్జీలుకూడా యివ్వబడుతవి.

ఈ ప్రణాళిక ప్రకారం పనిచాలించు కొనగోరే ఉద్యోగులను సాధ్యమైనంత త్వరగా విముడల చెయ్యడానికి అన్నివిధాల ప్రయత్నం జరుగుతుంది. కాని, వుద్యోగులు అవసరమైన సందర్భాలలో కొద్దిగా విలంబన జరగవచ్చు. ఏమైనా ఉద్యోగ విరమణ చెయ్యకోరే వారిని విముడల చెయ్యడానికి అటుతిరిగి ఇటు తిరిగి 12 నెలలకు మించదు."

నిజాంలో మరిద్దరు పోలీసు అధికారులు

హైదరాబాద్, నవంబర్ 17— హైదరాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి. పాత్రోగారికి సహాయంగా ఇద్దరు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్సు నియమింపబడతారని, అందులో ఒకరు మద్రాసునుంచి, రెండవవారు బొంబాయినుంచి వస్తారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

గాంధీజీ హత్యాభియోగానికి సంబంధించిన కుట్రను దర్యాప్తుచేసిన బొంబాయి పోలీసు ఆఫీసర్ మిస్టర్ నగర్వాలాను బహుశా నిజాం సంస్థానానికి పంపిస్తారని అనుకుంటున్నారు

మద్రాసునుంచివస్తే ఆఫీసరు నిజాం సి. ఐ. డి స్పెషల్‌బ్రాంచి ప్రధానోద్యోగిగా పనిచేస్తాడట.

నిజాంలో ఉర్దూ పత్రికలపై నిషేధం

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 17— నిజాంలో ప్రచురింపబడుతున్న "జిన్నా" అనే ఉర్దూ దినపత్రిక నేడు నిషేధింపబడింది. ఈ మధ్యనే "ఇంక్విలాబ్" అనే పత్రికనుకూడా నిషేధిస్తూ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తరువులు జారీచేశారు.

స్థానిక పత్రికలకు సంబంధించి సంతవరకు సర్వాధికారాలు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మిస్టర్ పాత్రోకు ఇవ్వబడినవని తెలుస్తున్నది.

నిజాంపోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ అనుమతి ముందుగా తీసుకోనిదే, నిజాంప్రెస్ ఆక్టులోని 15 వ సెక్షన్ ప్రకారం, పూచీకత్తుమీద సంతకం చేయకుండా నూతనంగా పత్రికలను ఎవరూ ప్రచురించరాదని ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

ధరలలో విపరీతమైన తగ్గింపు

స్విస్‌లివర్ గడియారాలు సరికొత్త సరకు ఇప్పుడే చేరింది. వాటిని ఈ కిందిరీతిగా ఎంతో తగ్గింపు ధరలకు ఒసగుతున్నాము. ఈ తగ్గింపు ధరల సదుపాయం 1948 నవంబర్ 30 వ తేదీ వరకు మాత్రమే వుంటుంది.

ఈ గడియారాలు అన్నిటికీ మూడు సంవత్సరాల గ్యారంటీకలదు. ప్రతి గడియారంతో గ్యారంటీ సర్టిఫికేటును ఒసగుతాము. గడియారాలను వి. పి. పి. ద్వారా పోస్టేజి ఉచితంగా పంపుతాము.

నం. 1. రౌండ్ (సైజు 10½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 18-8. రేడియం రు. 20-0
15 జ్యూ॥ క్రోమ్ రు. 33-8. రేడియం రు. 35-0
15 జ్యూ॥ రోల్డ్‌గోల్డ్ ఫాన్సీ డయల్ రు. 50-8
5 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 39-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 55-8



నం. 2. సెంటర్ సెకండ్ (సైజు 10½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 20-8. రేడియం రు. 22-0
15 జ్యూ॥ క్రోమ్ రు. 38-8. రేడియం రు. 40-0
15 జ్యూ॥ రోల్డ్‌గోల్డ్ ఫాన్సీ డయల్ రు. 54-8
5 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 48-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్ రు. 59-8
7 జ్యూ॥ క్రోమ్-స్టీల్ (లేడీస్ సైజు) రు. 39-0



నం. 3. టోనూ (సైజు 6¾)
5 జ్యూ॥ క్రోమ్ రు. 34-8. రోల్డ్‌గోల్డ్ రు. 38-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-8. రోల్డ్‌గోల్డ్ రు. 65-8



నం. 4. కర్వెక్స్ (సైజు 7¾)
5 జ్యూ॥ క్రోమ్ రు. 34-8. రోల్డ్‌గోల్డ్ రు. 39-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-8. రోల్డ్‌గోల్డ్ రు. 66-8
15 జ్యూ॥ క్రోమ్-స్టీల్ వాటర్‌ప్రూఫ్, ఆర్‌ప్రూఫ్ రు. 105-0



నం. 5. స్క్వేర్ (సైజు 8¾)
4 జ్యూ॥ క్రోమ్ రు. 32-0. రోల్డ్‌గోల్డ్ రు. 37-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 38-8. రోల్డ్‌గోల్డ్ రు. 58-8

నం. 6. లేడీస్ (సైజు 5½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 35-8. రోల్డ్‌గోల్డ్ రు. 45-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 59-0. రోల్డ్‌గోల్డ్ రు. 64-8
15 జ్యూ॥ 18 క్యా. సాలిడ్ గోల్డ్ కేస్, ఫాన్సీ డయల్ రు. 115-0

నం. 7. లేడీస్ (సైజు 5½)
5 జ్యూ॥ క్రోమ్ రు. 40-0. రోల్డ్‌గోల్డ్ రు. 49-8
15 జ్యూ॥ క్రోమ్ రు. 64-0. రోల్డ్‌గోల్డ్ రు. 69-8
17 జ్యూ॥ 20 Micron తో గోల్డ్ కేస్ రు. 80-0



నం. 8. అలారమ్ టేబిల్‌క్లాక్ (డయల్ సైజు 4½)
అమెరికన్ బేస్ మోడల్ ప్లెయిన్‌డయల్ రు. 22-8
అమెరికన్ బేస్ మోడల్ రేడియండయల్ రు. 25-0



నం. 9. అలారమ్ టేబిల్‌క్లాక్ (సైజు 4½)
ఇంగ్లీష్, ఎనామల్ డాకెట్‌తో రు. 25-8



ఉచితం: ఏ రెండు గడియారాలకైనా ఒకేసారి ఆర్డర్ ఇచ్చేవారికి గోల్డ్ టాప్‌గల "వాలో మాటిక్" అమెరికన్ ఫౌంటెన్ పెన్ ఒకటి ఉచితం.

American Novelty Stores,
(Department 5) Post Box No. 3552,
BOMBAY—4.

సుకుమార రసాయనం.
మలబద్ధకమును [illegible] చేయును. మరియు, బోదజ్వరములు పరిబేషు. శారీరమానసికానందము కలుగును.
శాంపిలు ప్యాకెట్టు 0-2-6 డజను పెట్టె 1-8-0
8 [illegible] 1-4-0 ప్రతి షాపులో దొరకును.
మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

చెరకు ఉత్పత్తిదార్ల సమస్యలు

"ఫ్యాక్టరీల లాభాలలో వాటా, రైతు వ్యయ ప్రయాసలప్రకారం ధరల నిర్ణయం"

అనకాపల్లిలో జరిగిన రాష్ట్రసభలో తీర్మానాలు

అనకాపల్లి, నవంబర్ 18—

ద్వితీయ ఆంధ్రరాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల మహాసభ విశాఖ జిల్లా అనకాపల్లిలో 12 తేదీ సాయంత్రం 4 గంటలకు అఖిలభారత వాణిజ్య ఉత్పత్తిదార్ల సంఘాధ్యక్షులు శ్రీ గోగినేని రంగనాయకులుగారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో చెరకు పండే అన్ని ప్రాంతాలనుంచి, ముఖ్యంగా చిత్తూరు, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల నుంచి సుమారు 5,000 మంది చెరకు ఉత్పత్తిదార్లు మహాసభకు హాజరైనారు.

మహాసభలో పాల్గొన్న ముఖ్యనాయకులలో కిసాన్ నాయకులు, శ్రీ ఏ. రాజగోపాలనాయుడు గారు, ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గోరెపాటి వెంకట సుబ్బయ్యగారు, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్న (యం. ఎల్. ఏ.) గారు, తూర్పుగోదావరి కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ సి. హెచ్. రామారావుగారు కూడా వున్నారు.

అనేక జతల ఎడ్లుకట్టిన బండీమీద కిసాన్ నాయకులను వూరేగింపులో ఈ రేగింపు సాయంత్రం 5 గంటలకు గాంధీచౌకులో బహిరంగ సభజరిగింది.

అధ్యక్షోపన్యాసం

సభకు అధ్యక్షతవహించిన శ్రీ గోగినేని రంగనాయకులుగారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"మన దేశ స్వాతంత్ర్యానికి విశేషంగా కృషి చేసినది రైతులే. ఇందుకు వారు మహత్తరమైన త్యాగాలు చేశారు.

"ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించి, రైతు కూలీ ప్రజారాజ్యం స్థాపించినప్పుడే రైతాంగానికి కష్టాలు తీరగలవు.

"గత కంట్రోల్సు విధించబడ్డప్పుడు అంత కొంత ఉద్యోగులు, బ్లాకుమార్కెట్టు దారులైన వర్తకులు, ఇన్స్పెక్టరులు బాగుపడ్డారు. రైతులు కూలీలు నాశనాలపడ్డారు.

"కంట్రోల్సు విధించి ప్రభుత్వం ధాన్యం ధర బస్తాకు 14 రూపాయలు యిస్తున్నప్పుడు యకరం పండించటకు 140 రూపాయలు వస్తుంది. సుమారు 170 రూపాయలు ఖర్చు అవుతుంది అనుభవంవల్ల తేలిన నిక్కమైన లెక్కలు యివి. ఇందువల్ల ధాన్యం పండించే రైతు బాగా నష్టపడుతున్నారు. ధాన్యం ఉత్పత్తి చెయ్యడానికి రైతు ఎలా ఉత్సాహించగలడు? బస్తాకు 18 రూపాయలు అయినా ఇవ్వాలి. రైతుకు గిట్టుబాటు కాదని రుజువైంది. గిట్టుబాటుకాని ధరలు కంట్రోల్సుకు రైతులు కుతరామూ సమ్మతించరు."

చెరకు ఉత్పత్తిదార్లకు ఫ్యాక్టరీ లాభాలలో వాటాలు

చెరకు ఉత్పత్తిదార్లనుగూర్చి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పరిశ్రమాభివృద్ధికి పెట్టుబడి, కార్మికుల శ్రమ ఎంత అవసరమో, రైతులు పండించే ముడి సరుకులుగూడా అంత అవసరమే. పరిశ్రమలలో వచ్చే లాభాలను నేడు పెట్టుబడిదారులే అనుభవిస్తున్నారు. ఇది అన్యాయం. లాభాలలో కూలీలకు, ఉత్పత్తిదార్లకుగూడా వాటా వుండితీరాలి. అప్పుడే రైతులకు పంచదార వగైరా పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలనే ఉత్సాహం కలుగుతుంది."

మహాసభను ప్రారంభిస్తూ చిత్తూరుజిల్లా కిసాన్ నాయకులు శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారు ఇలా అన్నారు:

"ప్రస్తుతం ఫ్యాక్టరీ యజమానుల లాభాలను పురస్కరించుకొని చెరకుధర నిర్ణయించబడుతున్నది.

చెరకు ఉత్పత్తిదార్ల ఖర్చులను వారు పడే శ్రమను జీవన ప్రమాణాన్ని అనుసరించి. చెరకు ధరలను నిర్ణయించడం న్యాయం, బెల్లం ధర చాలా తక్కువగా వున్నది కాబట్టి, రైతులు చెరకు అమ్ముకోడంలో పోటీకి దిగి బ్రోకర్లవలలోపడిపోతున్నారు. లోగడ కంట్రోల్సువల్లనే బెల్లం ధరలు పెరిగాయి. హెచ్చు ధరలకు బెల్లం అమ్మగూడదని. రైతులకు అర్థంగాగిన ప్రభుత్వం బెల్లం ధరలు పూర్తిగా పడిపోయి రైతులు నష్టపడ్డప్పుడు భద్రతవున్నదలా లేకుండా పూరుకున్నది. కొనుగోలుదార్లపై వున్న అభిమానం ఉత్పత్తిదార్లమీద లేదు. ప్రభుత్వంలోని షుగర్ సిండికేట్‌లో ఉత్పత్తిదార్లకు రైతులకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడమే యిందుకు కారణం.

"చెరకు గడలనమ్మితే ఎంత ఆదాయం వస్తుందో, బెల్లం తయారుచేసి అమ్మినా అంత ఆదాయం రైతుకువచ్చేలాగ బెల్లం ధరలను నిర్ణయించి, ఆ ధరలు తగ్గకుండా వుండేటట్లు ప్రభుత్వం రక్షణలు కల్పించాలి. రవాణాంపై ఆంక్షలన్నీ తొలగించాలి. బెల్లంరవాణాకు స్పెషల్ రేట్లు యిప్పించాలి. బెల్లం తయారుచెయ్యడానికి. కావలసిన పెనములేకులు, బండికట్లు, గానుగలు విరివిగా సప్లయిచెయ్యాలి.

"బ్రోకర్లద్వారా ముదరాయిస్తే వారు రైతుల్ని మోసగిస్తారు. కాబట్టి, ఆ ముదరాదబ్బు తహసీల్దార్ల అజమాయిషీక్రింద రైతులకు డైరక్టుగా యిప్పించి దళారీవిధానాన్ని నిర్మూలించాలి. ఉత్పత్తిదార్ల సహకారసంఘాల మూలంగానే ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా అయ్యేటట్టుచూడాలి కాబట్టి. ధరలను సరిచూడడానికి రైతులు, మిల్లుయజమానులు, ఉద్యోగులతో ఒక మార్కెటింగ్ బోర్డును నెలకొల్పాలి.

తర్వాత రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి, శ్రీ గౌతు లచ్చన్నగారు ప్రసంగిస్తూ, ధాన్యం ధరలను హెచ్చించకుండా వ్యాపార పంటల విషయం బిల్లును ప్రవేశపెట్టరాదన్నారు.

అధికారహోదాకొప్పి తిక్కి నీటివసతులను కల్పించాలి. ఎరువులను విరివిగా సప్లయి చేయించాలని, కౌలుదారులను పీడలకు యిప్పించాలని ఆయన చెప్పారు.

నిమ్మల ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోరెపాటి వెంకట సుబ్బయ్యగారు రైతు కాంగ్రెసును బలపరచుకోవలసిన అవసరాన్ని గూర్చి చెప్పారు.

అనంతరం శ్రీ వి. వి. రమణ (దక్షిణ విశాఖ జిల్లా రైతుకాంగ్రెసు అధ్యక్షులు) గారు శ్రీ సెట్టి అప్పారావు (దక్షిణ విశాఖ జిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి) గారు డాక్టర్ కోరుకొండ సుబ్బరాజు (అనకాపల్లి తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు) గారు శ్రీ అన్నపూర్ణయ్య (కో-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ కార్యదర్శి) గారు, శ్రీ సింహాచలం (దక్షిణ విశాఖ జిల్లా రైతుకాంగ్రెసు ఉపాధ్యక్షులు గారు మాట్లాడారు.

ఆంధ్రరాష్ట్ర చెరకు ఉత్పత్తిదార్ల సంఘానికి శ్రీ వి. వి. రమణగారు (అనకాపల్లి) అధ్యక్షులు గాను, శ్రీ కె. శ్రీరాములురెడ్డిగారు (తవనంపల్లె, చిత్తూరు) కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. మరి ఏడుగురు సభ్యులతో కార్యవర్గం ఎన్నుకొనబడింది.

తీర్మానాలు

మహాసభలో దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

ఆహారధాన్యాలకు తగిన ధరల నిర్ణయం చెయ్యకుండా వ్యాపారపంటల పరిమితిచేసే బిల్లుకు ఈ సభవారు పూర్తిగా వ్యతిరేకిస్తూ అట్టి బిల్లుకు విఘటించి చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

కంట్రోల్సును తిరిగి విధించడానికి ఈ సభవారు తీవ్ర అసమ్మతి తెలియచేస్తూ తీర్మానంచేశారు.

ఒక్క ఫ్యాక్టరీ యజమానుల లాభాలను పురస్కరించుకొని గాక చెరకు ఉత్పత్తిదార్లు ఫ్యాక్టరీకి చెరకును ఇచ్చినప్పటికి బెల్లం అడుకొని అమ్ముకొన్నప్పటికి వారికి అయిన పెట్టుబడి ఖర్చులు గాక సంవత్సరం పొడుగునా కష్టపడినందుకు కుటుంబపోషణ నిమిత్తం కావలసిన పారితోషకాన్ని చెల్లి ధరలను నిర్ణయించవలసిందని ప్రభుత్వాన్ని ఈ సభవారు కోరుతూ తీర్మానం చేశారు.

ప్రభుత్వం బెల్లమునకు కనీస ధరలు నిర్ణయించి ఆ ధరలు పడిపోకుండా ప్రభుత్వమే సరాసరి ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచెయ్యడానికి మార్కెటింగ్ బోర్డులను ఏర్పాటుచేసి తద్వారా బెల్లం ఎగుమతి కనీస ధరలను నిర్ణయిస్తూ దూరికలలో వర్తకులు రైతులకు చేస్తున్న అన్యాయాలను తొలగించవలసిందిగా ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 48-49 సంవత్సరానికి ప్రభుత్వం చెరకు ధర టన్నుకు 60 రూపాయలు నిర్ణయించింది. దీనివిబట్టి బెల్లం స్థానిక ధర ఇంపీరియల్ మౌండ్‌కు 17-8-0 లు కనీస ధరగా నిర్ణయించవలసిందిగాను, ప్రతి మార్కెట్టులోను ఒక మార్కెటింగు ఉద్యోగిని నియమించవలసినదిగాను ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆహారధాన్యాలకు రెండు మణుగుల బస్తా 18 రూపాయలకు కనీస ధర నిర్ణయించడమే అధికాహారోత్పత్తిని ప్రోత్సహించడం కాగలదని ఈ సభవారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

ఈ దళారీ వ్యాపారాన్ని నిర్మూలనంచేసి, ఉత్పత్తిదార్ల సహకార సంఘాలద్వారా, చెరకు పంపిణాచేయబడేటట్లు ఏర్పాటు చేయ్యవలసిందిగా ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

తయారైన బెల్లం వెంటనే రవాణాచెయ్యడానికి వీలుగా వేగన్లను అధికంగా సప్లైచేయించవలసిందిగా ఈ సభవారు ప్రభుత్వాన్ని, రైల్వే శాఖవారిని కోరుతున్నారు.

బెంగాల్ నాగపూర్ రైల్వే లైనులో, రాయగడ పంచదార కర్మాగారానికి, చెరకు రవాణా చెయ్యడానికి కోమటిపల్లెనుంచి, గుమడాస్టేషన్లవరకు గల రైల్వేస్టేషన్లునుంచి రవాణా చెయ్యబడుతున్న చెరకునకు 1945 నుంచి బి. ఎన్. రైల్వే వారు తక్కువరేట్లతో చేసిన సదుపాయాన్ని నిలిపిపెయ్యవలదని కేంద్రప్రభుత్వాన్ని, బి. యన్. రైల్వేశాఖవారిని ఈ సభవారు కోరుతూ తీర్మానం చేశారు.

పంచదార పరిశ్రమలో వచ్చేలాభాలలో చెరకు సప్లయిదార్లకుగూడా కొంతవాటాను ప్రత్యేకించి బోనస్ రూపంగా అవకాశాన్ని కలుగజేస్తూ ఒక చట్టాన్ని చెయ్యవలసిందిగా ఈ సభవారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉత్పత్తిదారులకు యిచ్చేవాటా ఫ్యాక్టరీకి సరఫరా చెయ్యబడి ప్రతి నూరురూపాయల విలువగల చెరకుపై కనీసం, 2 రూపాయల చొప్పునగాని, లేదా ఫ్యాక్టరీకి వచ్చిన నికర లాభంలో 10 వ వంతుకు తక్కువగాని మొత్తంగా దామాషా ప్రకారంగాగాని పంచిపెట్టబడవలెనని ఈ సభవారు ప్రభుత్వానికి సూచన చేస్తున్నారు.

పేరుకొనగపిందిపై కంట్రోల్సును తొలగించాలని అంతవరకు బండికట్లు, పెనములేకులు, ఇనుప గానుగలు మున్నగు పనిముట్లు సహకారసంఘాల ద్వారా విరివిగా సప్లయి చేయించవలెనని ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వర్షాకాలంలో బెల్లం నిలవచేసుకోడానికి వీలుగా ఉత్పత్తి కేంద్రాలలో గిడ్డంగులను కట్టించి, విద్యుచ్ఛక్తి ప్రసరణ మొదలైన వసతులను కల్పించాలని ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

1947-48 సంవత్సరానికి సరఫరా చెయ్యబడిన చెరకునకు నవంబరు ఆఖరులోగా ఫ్యాక్టరీలవారు సరఫరా దారులకు చెల్లించవలసిన 11 రూపాయల వాపస్ సైకాన్ని దళారీలద్వారాకాక స్థానిక ప్రభుత్వోద్యోగులద్వారా సరాసరి రైతులకు యిప్పించవలసిందని ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చిత్తూరు జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించవలసిందిగా ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

(మిగతా 6 వ కాలంలో)

ఆంధ్రరాష్ట్రవార్తలు

రాజోలు

రాజోలు తాలూకా యువజన కాంగ్రెస్ కార్యవర్గసమావేశం, రాజోలు సత్రంలో శ్రీ ముప్పర్తి మహాలక్ష్మి ప్రసాద్‌గారి అధ్యక్షతను జరిగింది రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం ఏర్పాట్లనుగురించి, గాంధీజీ జాతీయస్మారకనిధి వసూళ్ళను గురించి చర్చ జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ మహాసభకు పదిమంది ప్రతినిధులపేర్లు సూచించబడినవి. హరిజనోద్ధరణ మంత్రి శ్రీ కూర్మయ్యగారు ఫిబ్రవరినెలలో జరుగనున్న అంతర్వేది నరసింహస్వామి కళ్యాణానికి దయచేసి, లక్షలాది తీర్థప్రజల సమక్షంలో హరిజనులకు ఆలయప్రవేశ మహోత్సవం జరుపవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

నిడుబ్రోలు

నిడుబ్రోలు ఉత్పత్తి వినియోగదారుల కో-ఆపరేటివ్ సొసైటీలో మిల్లుగుడ్డల అమ్మకానికి ప్రారంభోత్సవం 11 వ తేదీన సొసైటీ అధ్యక్షుడు శ్రీ పాములపాటి బుచ్చినాయుడుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఏ. ఏ. రావు (యం. యల్. ఏ.) గారు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సొసైటీ ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మంగళగిరి

మంగళగిరి పట్టణ యువజనసంఘం యాజమాన్యాన 14 వ తేదీని గ్రంథాలయమువద్ద నేతాజీ సుభాస్‌చంద్రబోస్ శిలావిగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శ్రీ ప్రగడ నాగలింగంగారిచే జరుపబడింది. ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ఎలక్షన్ ట్రిబ్యునల్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. శ్రీకంఠంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ పూరే మల్లారావుగారు నేతాజీ జీవితచరిత్రను గురించి ఉపన్యసించారు.

కోవెలకుంట్ల

కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెస్ సంఘం సమావేశం 13 వ తేదీన శ్రీ కె. అంకిరెడ్డి (కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి) గారి అధ్యక్షతను జరిగింది. కోవెలకుంట్ల తాలూకా గాంధీ జాతీయ స్మారకనిధి సంఘం ఏర్పాటు చెయ్యబడింది. దానికి శ్రీ డి. పి. సుబ్బారెడ్డిగారు అధ్యక్షులుగా శ్రీ యం. యస్. రాఘవాచార్లు కార్యదర్శిగా, 15 మంది కార్యదర్శి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. నిధికి విరాళాలను శీఘ్రంగా వసూలు చెయ్యడానికి తీర్మానం చెయ్యబడింది.

భారతప్రధానికి ఆంధ్రజాతి శుభాశీస్సులు: గ్రామగ్రామంలో నెహ్రూ జన్మదినం

భీమునిపట్నంలో

14 వ తేదీని పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో గంటస్తంభం వద్ద శ్రీ కలిగొట్ల సూర్యనారాయణ నాయుడు (మునిసిపల్ చెయిర్మెన్)గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది శ్రీ డంకన్ గ్రిన్‌బీను దొర పండిట్ నెహ్రూ దేశంకోసం చేసినసేవను గురించి ప్రసంగించారు. శ్రీ యమ్. నాగేశ్వరరావుగారు ఉపన్యాసాన్ని తెనుగులోకి తర్జుమాచేశారు. శ్రీ చింతలపాటి కృష్ణంరాజుగారు కూడా పండిట్ గుణాలను గురించి మాట్లాడారు. భగవంతుడు నెహ్రూకు చిరాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా ప్రార్థిస్తూ సభను ముగించారు.

నూజండ్లలో

14 వ తేదీ సాయంత్రం 5 గంటలకు గ్రామ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ చిత్రపటం ఊరేగించబడింది. సాయంత్రం 7 గంటలకు రామాలయంవద్ద గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యండ్లూరి వెంకయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో బోర్డు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కోటపల్లి కోటేశ్వరరావుగారు నెహ్రూను ప్రశంసిస్తూ రచించబడ్డ పద్యాలు చదివారు. గీతాలు పాడారు. తాలూకా కాంగ్రెస్ కమిటీ సభ్యులు శ్రీ యడవల్లి రామారావుగారు నెహ్రూ కక్తిసామర్థ్యాలను ప్రశంసిస్తూ, ఆయన ఆశయాలను వివరిస్తూ మాట్లాడారు. గ్రామ మునసబు శ్రీ యండ్లూరి వెంకటేశ్వర్లుగారు కూడా ఉపన్యసించారు.

పమిడిపాడులో

14 వ తేదీని వినుకొండతాలూకా పమిడిపాడు గ్రామంలో పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం, గ్రామ కిసాన్ కాంగ్రెస్ కమిటీ అధ్వర్యాన అతి వైభవంగా జరుపబడింది. సాయంత్రం 7 గంటలకు రామాలయంవద్ద బహిరంగసభ జరిగింది. తాలూకా కాంగ్రెస్ ఆర్గనైజర్, శ్రీ గుట్లపల్లి వెంకట సుబ్బారావుగారు, గ్రామ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఒంటేరు శేషయ్యగారు. కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పుల్లగంటి ఆదినారాయణరావుగారు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రామిశెట్టి శౌరయ్యగారు నెహ్రూ జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు. నెహ్రూకు భగవంతుడు చిరాయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తూ సభను ముగించారు.

మోపర్రులో

నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో తెనాలి తాలూకా మోపర్రు గ్రామంలో గాంధీజీ విగ్రహం తెనాలి డిప్యూటీ కలెక్టర్ శ్రీ సి. గోవిందరాజులు చేతను, నెహ్రూ విగ్రహం తహసీల్దార్ శ్రీమేళ్ళచెర్వు సత్యనారాయణగారిచేతను కస్తూరిబా విగ్రహం శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిచేతను సుభాష్‌బాబు విగ్రహం శ్రీ ఎనుపులేటి కృష్ణమూర్తిగారిచేతను ఆవిష్కరించబడినవి. శ్రీ మంతెన వెంకట్రాజు (యం. యల్. ఏ.) గారు మోపర్రులో నూతనంగా నిర్మింపబడిన స్వరాజ్య భవనానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వల్లమూడి కోటయ్యచౌదరిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో నెహ్రూ జీవితవిశేషాలనుగూర్చి పలువురు ప్రముఖులు ఉపన్యసించారు.

బరంపురంలో

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం ఆంధ్ర బ్లాక్ కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన జరుపబడింది సాయంత్రం 6 గంటలకు శ్రీ నాళి జగన్నాథరావుగారి అధ్యక్షతను ఆంధ్రభాషాభి వర్ధనీ సమాజంలో బహిరంగసభ జరిగింది. నెహ్రూ ప్రజ్ఞావిశేషాలు గురించి పెక్కుమంది ప్రసంగించిన తర్వాత మానవ సౌభాగ్యం నిమిత్తం ఆయనకు భగవంతుడు చిరాయురారోగ్యాలు ప్రసాదించవలసిందని ప్రార్థిస్తూ తీర్మానం చేశారు.

పచ్చలతాడిపర్రులో

పచ్చల తాడిపర్రు కాంగ్రెస్‌వారు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం వైభవంగా జరిపారు. ఈ సందర్భంలో 14 వ తేదీ సాయంకాలం గొప్ప బహిరంగసభ జరుపబడింది. మునుపల్లె, దొప్పలపూడి, చింతలపూడి, ములుకూరు, కిసుక్కురు, మున్నవ గ్రామాలలో కూడా నెహ్రూ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడ్డట్టు వార్తలు వచ్చినవి.

ద్రాక్షారామంలో

14 వ తేదీ ఉదయం ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో తూర్పుగోదావరిజిల్లా అర్చకసంఘంవారు శ్రీ భీమేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ కె. వీరరాజుగారి అధ్వర్యాన సమావేశమై నెహ్రూ చిరాయురారోగ్యాలతో వర్ధిల్లేటట్లు చెయ్యవలసినదిగా శ్రీ భీమేశ్వరస్వామికి, మాణిక్యాంబకు అర్చనాదికములు జరపి ప్రార్థనలు చేశారు. సంఘకార్యదర్శి కె. రామమూర్తిగారు, బి. వెంకటాద్రిగారు, ఎన్. వెంకటాచార్యులుగారు నెహ్రూను ప్రశంసిస్తూ మాట్లాడారు. తరువాత శ్రీ అల్లవరపు కామేశ్వర గురుకుల్ అభినందనాలతో సభ ముగిసింది.

కొల్లూరులో

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో 14 వ తేదీన కొల్లూరు గ్రామంలో నెహ్రూ చిత్రపటం ఊరేగించబడింది. సాయంకాలం 6 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు పెద్ద బహిరంగసభ జరిగింది. డాక్టర్ ఆంధ్రిక బ్రహ్మయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కంఠంపాటి సుబ్రహ్మణ్యంగారు నెహ్రూ జీవితాన్ని గురించి ఉపన్యసించారు. అధ్యక్షులవారి అంత్యోపన్యాసం అయిన తర్వాత నెహ్రూకు దీర్ఘాయురారోగ్యాలను ప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థిస్తూ కర్పూర నీరాజనంతో సభను ముగించారు సదస్యులకు ప్రసాదాలు పంచిపెట్టబడినవి.

బారువలో

14 వ తేదీని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం బారువ జాతీయకూలీ కాంగ్రెస్ యాజమాన్యాన వైభవోపేతంగా జరుపబడింది. మధ్యాహ్నం 3 గంటలకు ఊరేగింపు జరిగింది తరువాత పట్టణ కాంగ్రెస అధ్యక్షులు శ్రీ అప్పన్న పాణిగ్రాహిగారి అధ్యక్షతను తిలక్ భవనంలో బహిరంగసభ జరుపబడింది. శ్రీ యల్. యన్. పాణిగ్రాహిగారు సభను ప్రారంభించారు. శ్రీ టి. పున్నయ్య నాయుడుగారు, వి. కామరాజుగారు నెహ్రూ జీవితాన్నిగూర్చి ఉపన్యసించారు.

తెనాలిలో

గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్‌బ్యాంకివారు 14వ తేదీని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం తెనాలి బ్యాంకి భవనంలో జరిపారు. నెహ్రూ చిత్రపటం ఆవిష్కరించబడింది. భజనలు చెయ్యబడినవి. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడింది. బ్యాంకి భవనం రాత్రిఅంతా విద్యుద్దీపాలతో ప్రకాశించింది.

చినపాలెంలో

తెనాలి తాలూకా చినపాలెం గ్రామంలో శ్రీ పురాణ శ్రీరాములుగారి అధ్యక్షతను నెహ్రూ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ శరణు రామస్వామి చౌదరిగారు, శ్రీ చింతమనేని భావయ్యగారు నెహ్రూ జీవితాన్ని గూర్చి ఉపన్యసించారు

ఉరవకొండలో

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవసందర్భంలో 14 వ తేదీన పంచాయితీబోర్డుపార్కులో శ్రీ శిరుమాళ్ళరామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది పంచాయితీబోర్డు అధ్యక్షులు, యితర సభ్యులు, పుర ప్రముఖులు నెహ్రూ ప్రతిభను, ఆయన దేశసేవను ప్రశంసిస్తూమాట్లాడారు, ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ సభను ముగించారు.

చిలకలూరిపేటలో

14 వ తేదీని నెహ్రూ 60 వ జన్మదినోత్సవం వైభవంగా జరపబడింది. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళంవారు నగర సంకీర్తన చేశారు. తరువాత జరిగిన బహిరంగసభకు శ్రీ మైలవరపు గుండయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ శాస్త్రి వెంకట నరసయ్యగారు, శ్రీ దూళిపాళ వెంకట సుబ్రహ్మణ్యంగారు నెహ్రూ జీవితాన్నిగురించి ఉపన్యసించారు.

బందరులో

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారి అధ్యక్షతను జరిగిన బందరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో నెహ్రూ చేసిన దేశసేవను అభినందిస్తూ, ఆయన మానవకోటికి ఇంకా ఎక్కువ సేవచెయ్యడం నిమిత్తం చిరాయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానం చేశారు.

ప్రయివేటు విద్యాసంస్థలపట్ల ప్రభుత్వ వైఖరి

విద్యాశాఖ డైరెక్టర్ వివరణ

బళ్లారి, నవంబర్ 18—

ప్రయివేటు మేనేజిమెంట్లకింద నిర్వహింపబడుతున్న విద్యాసంస్థలు అన్నింటిపట్ల ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించక ఒక్కొక్క సంస్థపట్ల ఒక్కొక్క తీరుగా వ్యవహరిస్తున్నదని చెయ్యబడ్డ ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి. ఎస్. రెడ్డిగారు తనకు వీరశైవ కాలేజీ కమిటీ అధ్యక్షులు శ్రీ వై. మహాబలేశ్వరప్పగారు తేనీటివిందు చేసిన సందర్భంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

సక్రమంగా నిర్వహింపబడని సంస్థలను స్వాధీనం చేసుకోడంలో ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుం దనుకోడం పట్ట భ్రాంతి అనికూడా ఆయన అన్నారు. ఈసందర్భంలో ఆయన ఇంకా ఈవిధంగా తెలియజేశారు:

"ప్రభుత్వానికి ఒక మేనేజిమెంటు ఎక్కువ కాదు. మరొక మేనేజిమెంటు తక్కువకాదు. పచ్చయ్యప్ప ట్రస్టు, రామకృష్ణ మిషన్‌వారి సంస్థలు, క్రైస్తవ మిషన్ సంస్థలపట్ల ఒకే తీరుగా వ్యవహరించదలేదని ప్రభుత్వంపై కొందరు తలుగా చేసే ఆరోపణ కేవలం సత్యవిదూరమైనవి. పచ్చయ్యప్ప ట్రస్టు వారికి, రామకృష్ణ మిషన్‌వారికి స్కూళ్ళతోపాటు యితర సంస్థలుకూడా ఉన్నవి. అయితే, అన్ని సంస్థలు ఒకేట్రస్టువారిచే నిర్వహింపబడుతున్నవి ఒక్కొక్కసంస్థకు ఒక్కొక్కట్రస్టును ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వంవారికి తెలియజేసింది. క్రైస్తవమిషన్ సంస్థలకు కలుగజేసే సౌకర్యాలు వారికి కూడా చెయ్యబడుతవనికూడా ప్రభుత్వం వారికి చెప్పింది. ఈ విషయాలలో క్రైస్తవేతరులను ప్రత్యేకంగా మినహాయిందాలని ప్రభుత్వం ఎన్నడూ అనుకోలేదు. అట్టిదెన్నడూ జరగలేదు.

"ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రజాక్షేమం దృష్ట్యా అవలంబించవలసి వచ్చింది. మెనేజిమెంటువారు తమకు తోచినట్లెల్లా ప్రవర్తించడం వల్ల అధికసంఖ్యాకులైన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కలుగుతున్న కష్టనష్టాలనుచూచి తనకేమీ సంబంధం లేనట్టుగా ఏ ప్రభుత్వం తటస్థంగా ఉండలేదు. ప్రభుత్వం ఈ నూతనాధికారాలను ప్రజాక్షేమం నిమిత్తం, అనివార్య పరిస్థితులలో మాత్రమే వినియోగించగలదు.

"విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పటికీ ఆ పని తాత్కాలికంగా మాత్రమే జరుగుతుంది. సంస్థ భవనాలను శాశ్వతంగా తన ఆధీనంలో ఉంచుకోవాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. భవనాలు తన ఆధీనంలో ఉన్నంతకాలం వాటికి సక్రమమైన రేటుప్రకారం అద్దె చెల్లించబడుతుంది. సంస్థను స్వాధీనం చేసుకునే సందర్భంలో కూడా ఒక జడ్జీ అధ్యక్షుడుగా ట్రిబ్యూనల్‌ను నియమించి తీసుకోడానికి ముందు దాని అభిప్రాయం కూడా తెలుసుకోవచ్చు. ఒక్కొక్క సంస్థకు ఒక్కొక్క ట్రస్టును నియమించాలని నిర్ణయం చెయ్యడంతోగల అభిప్రాయం సంస్థకు ఆర్థిక సోమతు విషయమై లోటు లేకుండా చెయ్యడమే. అప్పుడు నిర్వహణ కూడా సక్రమంగా జరగ గలదు. సంస్థలకు నష్టం కలుగ చెయ్యడం కోసమే ప్రభుత్వం ఈనూతన విధానమవలంబించలేదు.

" రాయలసీమ జిల్లాలలో సాపించబడ్డ అనేక స్కూళ్ళకు, కాలేజీలకు యూనివర్శిటీవారు కోరిన యోగ్యతలు పూర్తిగాలేవు. రాయలసీమ జిల్లాల పౌరులు విద్యాసంస్థలపట్ల అధిక శ్రద్ధవహించి వాటికి భవన సౌకర్యం కలుగజెయ్యవలసిందిగా కోరుతున్నాను."

శ్రీ డి. ఎస్. రెడ్డిగారు వీరశైవ కాలేజీకి కొత్తగా తీసుకోబడుతున్న స్థలాన్ని పరిశీలించారు.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు మహాసభ

నూతనకార్యవర్గం ఎన్నిక

మాచర్ల, నవంబర్ 15—

13, 14 తేదీలలో మాచర్లలో జరిగిన గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు నాల్గవ మహాసభలో శ్రీ కొడాలి వీరయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ బి. కేశవరెడ్డిగారు కార్యదర్శిగా, మరి 14 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

జిల్లాలోని విద్యార్థి కాంగ్రెసు సంఘాలవారు యికముందు ఉత్తరప్రత్యుత్తరాలను నూతన కార్యవర్గంతో జరపవలసిందిగా కార్యదర్శి కోరుతున్నారు.

సభలు : సమావేశాలు

మద్రాసు ప్రభుత్వ ఆంధ్ర గ్రామసేవక్ విద్యాలయం ప్రారంభోత్సవం పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు ఫిర్కా గోపన్నపాలెంలో ఈ నెల 19 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి శ్రీ గురుపాదంగారు చేస్తారు. దెందులూరు ఫిర్కా అదర్శ గ్రామాభివృద్ధి కేంద్ర ప్రారంభోత్సవం గోపన్నపాలెం గ్రామంలో 4 గంటలకు శ్రీ యెర్నేని సుబ్రహ్మణ్యంగారు చేస్తారు.

(2 వ కాలం తరువాయి)

షుగర్ కమిటీలలో ఉత్పత్తిదారులకు, ఎక్కువ ప్రాతినిధ్యం యిప్పించవలసిందని ఈ సభవారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పంచదార ఉత్పత్తిపై సాలీనా ప్రభుత్వానికి వచ్చే ఎక్సైజు డ్యూటీలోనుంచి చెరకుపండం దార్ల ఉపయోగార్థం కొంత నిధిని ప్రత్యేకించనున్నట్లు తెలియవస్తున్నది. సదరు నిధిని పంచదార కర్మాగారాలకు అనుబంధంగా పనిచేస్తున్న చెరకు ఉత్పత్తిదార్ల సహకార సంఘాల పోషణార్థం విరాళాలిచ్చి, సదరు సంఘాలను నడిపించడానికి వేతనంపైన ప్రత్యేక ఉన్నతోద్యోగిని నియమించి, అభివృద్ధి చేయించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని ఈ సభవారు కోరుతున్నారు.

లిప్టన్ ఉత్సాహులు: 6



క్లబ్బు సెక్రిటరీ

టెనిస్ ఆట తిర్యాతినూ, పాయంత్రమంతా మా క్లబ్బులో టీ తప్పకుండా ఉండితీరాలి. క్లబ్బులో యిచ్చే టీ మంచి రకముది కాదని చాలాకాలంనుంచీ సభ్యులు చేసే ఫిర్యాదులతో నేను విసిగి పోయినాను. ఈవిషయమై నేను చాలా చికాకుపడ్డాను. అయితే అప్పుడు ఒకరు నాకు లిప్టన్స్ హిమాలయన్ బ్లెండ్ పరిచయం కలిగించారు. ఇక అది మొదలుకొని మేము వెనక్కు తిరిగి ఎన్నడూ ఆలోచించలేదు. ఇప్పుడు మా క్లబ్బులో హిమాలయన్ బ్లెండ్ ఉపయోగించడంవల్ల, మాకు ప్రశంసల చిరునవ్వులు తప్ప, ఇంకేమీ రావటం లేదు. దాని శ్రేష్ఠతా, బాధుకలో దాని పొదుపుదనమూ, దానిని సార్థకమైనదిగా చేయుచున్నవి.

లిప్టన్స్

హిమాలయన్ బ్లెండ్

కోరిన డార్జిలింగ్ టీ

LIK 1027-6



రేడియో సిరా వాడితే

కలము బాధలేవీ వుండవు

విలువగల ఫౌంటెన్ కలముల వాడుకరు

క్షేమకరమైనదని పూచీనివ్వగలము

సులభంగా వ్రాయును

ముద్దకట్టదు వ్రాతకు ఆటంకము కలుగచేయదు

పాళీలను కొరకదు తుప్పుపట్టనీయదు

విక్రయపు ఏజంట్లు:-

బెస్ట్ అండు కో., లిమిటెడ్, మదరాసు.

బ్రాంచీలు: విశాఖపట్నం - కాకినాడ - పాండిచేరి - బులిటిన్ బిల్డింగ్ - సికింద్రాబాద్.

చర్మ సంబంధమైన బాధలకు

సత్వర నివారణ సాధనం

Antiseptic Cuticura Ointment క్రిమి విధ్వంసక శక్తిగల క్యూటికురా మలామా సత్వరం చర్మానికి ఆరోగ్యం చేకూర్చుతుంది. ఇది చర్మం మీది చిన్న చిన్న గాయాల సలుపును తగ్గిస్తుంది. గాయాలను మాన్పే సమయంలో వాటిని పరిశుభ్రంగా వుంచుతుంది.

క్యూటికూరా ఆయింట్‌మెంట్

CUTICURA OINTMENT

ఎక్జిమాకు

శీఘ్రనివారిణి

చర్మవ్యాధులను శీఘ్రంగా నివారణచేసి త్వరగా పోగొట్టుకొనుటకు, వ్యాధిగలచోట ఐబాల్ పూయండి. ఇది వ్యాధి తిరిగిఅంటుకుండా అరికట్టి చర్మమును కుదురపరుగుండి. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు మొదలైనవాటిని కుదర్చడములో ఇది అద్భుతంగా పనిచేస్తుంది.

ఐబాల్

తయారీదారు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్, కో.,

మధురై.

ఏజెంట్లు: మెసర్స్ సీతారామ జనరల్ స్టోర్స్ ఏజెన్సీస్, బెజవాడ. శ్రీ గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ. మెసర్సు రాజన్ డ్రగ్ స్టోర్సు, మద్రాసు.

100 సంవత్సరములనుంచి సరియైన టైమునుచూపుచున్న జనిత్

100 సంవత్సరములకు పైగా మొదట జనిత్ గడియారము స్విట్జర్లండులోని లిలొస్లేలో తయారుచేయబడినది. అప్పటినుంచి జనిత్‌ను తయారుచేయువారు సరియైన టైముచూపుగడియారముల కు అగ్రగణ్యులుగానేయున్నారు. ఇప్పుడు అత్యుత్తమమైన రెండు నూతనగడియారములను మీకు పరిచయముచేయుటకు మేము సంతసిల్లుచున్నాము.



నెం. 1234 నైనలము. 15 జ్యూయల్సు గల జనిత్ క్రోమ్‌కేసు, వెనుక ఉక్కు ప్లేటు గలది. తెలుపుడయలు నల్లనిరోమన్ అంకెల మీద ఎత్తైన గిల్టు చుక్కలు. పరిమాణం రూపినరకము. రు. 170.

నెం. 1244 త్రిందివలము. 1234.పోలెను కలదే ఉండునుగాని కేసులోమార్పుగలదు. డయలుచుట్టు అరబిక్ అంకెలు ఎత్తైనా గిల్టులేక బ్లూరంగులోగలవు. పరిమాణం రూపినరకము. రు. 170.

FAVRE LEUBA

ఫేవర్ - లూబా అండ్ కంపెని లిమిటెడ్ బొంబాయి మరియు కలకత్తా.

ఈనాం రైతుల యిక్కట్లు

టెక్కలి మహాసభలో వివిధ ప్రముఖుల వివరణ

1949 జులైనాటికైనా ఈనాముల రద్దు శాసనం తప్పక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

(మన విలేఖరి)

టెక్కలి, నవంబర్ 16—

"సాగు హక్కుతో సహా భూమిమీద అన్ని హక్కులూ రైతువే. దున్నేవానిదే భూమి అని మనవాదం. రైతుకు-ప్రభుత్వానికి మధ్యవున్న దళారీలందరూ తొలగింపబడాలని మనం కోరుతున్నాం. జమీందారులు పోతున్నప్పుడు ఈనాందారును మాత్రం ఎందుకు తొలగింపరని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. చెమటోడ్చి కాయకష్టం చేసుకొనే రైతాంగంలో ఈనాము రైతు, జమీన్ రైతు అనే భేదంలేదని హెచ్చరిక చేస్తున్నాం." అని శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు టెక్కలిలో జరిగిన తొమ్మిదవ ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతు మహాసభకు అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు.

ఆంధ్రావనిలో గల వివిధ మండలాలనుండి అనేకమంది ఈనాం రైతాంగ ప్రతినిధులు, కాంగ్రెసు, కిసానుకాంగ్రెసు ప్రతినిధులు మహాసభకు వచ్చారు. మైదానములో నిర్మించబడిన విశాలమగు పందిరిలో సుమారు రెండువేలమంది ప్రజలు హాజరయ్యారు.

ఆంధ్రరాష్ట్ర ఈనాము రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అరికెపూడి రామనాథం చౌదరిగారు మహాసభను ప్రారంభించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించారు.

సేవాదళ స్వచ్ఛంద సైనికులతో సహా, నేటి ఉదయం ప్రభాతఫేరీ, ఊరేగింపు జరిగినపిమ్మట విషయనిర్ణయ సభ జరిగింది. మహాసభలో ప్రతిపాదింపవలసిన తీర్మానములపై మూడు గంటలు చర్చ జరిగింది. ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు సర్దారు లచ్చన్న (యం. యల్. ఏ) శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, శ్రీ అరికపూడి రామనాథం, శ్రీ హరికృష్ణ మున్నగువారు చర్చలలో పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనారాయణగారు అధ్యక్షతవహించారు.

శ్రీరామనాథంచౌదరి, (బి. ఏ. బి. ఎల్.)గారు ప్రారంభోపన్యాసంచేస్తూ ఇలా అన్నారు:—

'అగ్రహారముల సమస్య సుమారు 7000 గ్రామములకు, 30 లక్షల యకరములకు, లక్షల కొలది రైతులకు సంబంధించిన సమస్య. 1908 వ సంవత్సరమునుండి మనకనేక విధముల క్షోభ కల్గించుచున్న సమస్య."

సంపూర్ణ అగ్రహారాలు

ప్రథమములో కొన్ని కుటుంబములు సేద్యముగా భూమిని దున్నుకొని, యిండ్లు కట్టుకొని జీవించుచూ ప్రదేశమునకు ఒక నామము నిచ్చుటయు, ఆ పేరుతోడనే అది గ్రామముగా పరిగణింపబడుటయు అందరికి తెలిసినవిషయమే. రైతు దరిమిలా వచ్చినవారలే అగ్రహారికులు. ముందు రైతు; తరువాత అగ్రహారికుడు

1793 లో బ్రిటిష్ ప్రభుత్వం 11, 19 రెగ్యులేషనులలో భూమియందు హక్కు రాజులదేనని సూచించియున్నారు. 1802 లోని 30, 31 వ రెగ్యులేషనులలో భూమియందు హక్కు రాజుదే నని సంశయమును కలుగజేసిరి. కాని, 1 మూర్చు యిండియన్ అప్పీలులో ప్రీవీ కౌన్సిలువారు భూమియందు రైతులకుగల స్వంత హక్కులను నిర్ణయించి, రైతుహక్కులను కాపాడినారు. 1822 సంవత్సరము 4 వ రెగ్యులేషనులోగూడా భూమి యందు హక్కు రైతుదేననిన్నీ, పూర్వము రెగ్యులేషనులు అట్టి హక్కులను తీసివేయలేదనిన్నీ, స్పష్టీకరించబడినది.

1802, 1866 సంవత్సరముల ఈనాముల అక్టులలోగూడ రాజులకు భూమియందు హక్కు కలదనే పదములను వాడియున్నారు. ఇట్టి అనుమానములను, సంశయములను తీసివేయుటకు 1869 లో తిరిగి ఈనాము అక్టును చేసియున్నారు.

1908 వ సంవత్సరంలో తిరిగి శిస్తు వసూలు చేసుకొను హక్కుమాత్రం యివ్వబడిన గ్రామములన్నియు ఎస్టేట్సుక్రింద పరిగణింపబడినవి. (వీటినే మన రెవిన్యూమంత్రి యిప్పుడు చర్చించుచున్న బిల్లులో రద్దుచేయనున్నది.) 1908 వ సంవత్సరము లగాయతు 1931 వ సంవత్సరము వరకు యీనాము గ్రామమందు అగ్రహారికునకు కుడివరం, మేలువరం హక్కులు ఉన్నవా? లేవా? రైతుకు జిరాయితీ హక్కు ఉన్నదా? లేదా? అను విషయములను గురించి భిన్న భిన్న తీర్పులు యివ్వబడినవి

1933 సంవత్సరములో తిరిగి రైతుయొక్క హక్కును గుర్తించుటకు జస్టిసు పక్షము వారు ప్రయత్నించిరి. మేలువరం హక్కుమాత్రమే యివ్వబడినను, కుడివరం, మేలువరం హక్కులు యివ్వబడినను అన్ని అగ్రహారములు యెస్టేట్సు అని నిర్వచించి 1000 గ్రామములలోని 30 లక్షల యెకరములకు జిరాయితీ హక్కును రక్షించియున్నారు. 1934 లగాయతు 1936 వరకు తిరిగి యీ చట్టమునకు అనేక అవాంతరములు కల్గినవి."

తుదకు 1936 వ సంవత్సరములో 30 లక్షల యకరముల భూమియందు రైతునకు గల జిరాయితీ హక్కులు శాసనము రూపేణా గుర్తింపబడినవి. ఇటి గొప్ప శాసనము ఆరోజులలో హిందూదేశములో నెరటను చేయబడియుండలేదు. 1936 నుంచి రైతు కాలు నిలద్రొక్కుకొని, భూమిపై వేలకొలది ధనమును వెచ్చించి బాగు పడుచుండగా 1942, 1948 లో హైకోర్టువారు కొన్ని తీర్పులను యిచ్చియున్నారు. ఆ తీర్పుల ననుసరించి తిరిగి రైతులు తమ జిరాయితీ హక్కులను కోల్పోవనున్న తరుణములో, యుద్ధకాలములో సహితం, అద్వైతులు రైతుయొక్క దీన స్థితిని గమనించి 1945 లో ఎస్టేట్సులాండు అక్టును సవరించి హైకోర్టు తీర్పుల వలన కలుగనున్న ముప్పును తప్పించిరి.

ఈనాము గ్రామ భూములను రైతులు, అగ్రహారికులు చెరిసగంగా పంచుకొనవలెనని హైకోర్టువారు ఇచ్చిన సలహా, విశేషములను సాకల్యముగా చర్చించి యిచ్చిన సలహా కాదు. ఆ సలహా రైతునకు అనేకవిధముల నష్టం.

ఏవేని సంపూర్ణ అగ్రహారములో ఇంతవరకు మన గవర్నమెంటు వారి యొద్ద ఎట్టి లిస్టులేదు. జమీందారీ రద్దుబిల్లును తయారుచేసినప్పటికి అట్టి లిస్టును తయారుచేయకపోవుటచే విపరీతమైన దావాలకు దారితీయును కావున, అట్టి లిస్టు యీ జమీందారీ రద్దుబిల్లు అమలులోనికి రాక పూర్వమే నిర్ణయమగుట శ్రేయస్కరము."

దావాల నిలుపుదల

1934లో ఈనాములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించునపుడు కోర్టులలోఉన్న అన్నిచర్యలను శాసనరూపేణా నిలుపుచేసి యున్నారు. 1936 సం॥లో ఎస్టేట్సుగా పరిగణింపబడిన యీనాము గ్రామములనుగురించి ప్రభుత్వం వారు త్వరలో బిల్లును తయారుచేసి ప్రవేశపెట్టెదమని తెల్పియున్నారు. ఆ బిల్లు వచ్చులోపల ఈనాము రైతులు, అగ్రహారికులు కోర్టులలో అనవసరముగా సొమ్మును వెచ్చింప నవసరము లేకుండా ప్రస్తుతము అమలులోవున్న అన్ని ఈనాముగ్రామముల దావాలను, యితరచర్యలను నిలుపుచేయుచూ ఒక బిల్లును ప్రవేశపెట్టుట మంచిది.

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు తమ అధ్యక్షోపన్యాసంలో వరకట్నోపజీవులుగావున్న జమీందారీ-ఈనాందారీ తత్వములను ఒక్కసారిగ రద్దు చేయాలని భూమి దున్నే రైతునకు ప్రభుత్వానికి మధ్యగల దళారీలందరు రద్దుకావాలని కాంగ్రెస్ సంస్థ నిర్దుష్టముగా ఎన్నికలలోను విశదపర్చి, రైతులకు హామీ యిచ్చెనని, రైతాంగముయొక్క ఓట్లచే శాసనసభ ఎన్నికలలో విజయం పొందినవారు ఆ రైతాంగమునకు శ్రేయము చేయకపోవుట కాలయాపనచేయుట మోసపుచ్చుటే కాగలదని అన్నారు.

సభలో పాల్గొన్న రైతునాయకులకు, రైతు ప్రతినిధులకు స్వాగతం చెబుతూ ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కొర్ల హరికృష్ణచౌదరిగారు ఇలా అన్నారు:

"ప్రస్తుత భూశిస్తువిధానము, భూస్వామ్య విధానము లోపభూయిష్టమైనది. ఇవి సంస్కరించబడుటకు మధ్యదళారుల నిర్మూలన తక్షణం జరగాలి. కావున వెంటనే ఈనాముల రద్దుబిల్లు శాసనసభలో ప్రవేశపెట్టుటకు క్రమబద్ధమైన ఆందోళన జరుపుటకు ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెసువారి ఉత్తరువు ప్రకారం ఉత్తరవిశాఖ జిల్లా రైతుకాంగ్రెసు యాజమాన్యమున యీ తొమ్మిదవ ఆంధ్రరాష్ట్ర ఈనాం రైతుమహాసభ యేర్పరచబడింది."

ఆంధ్రరాష్ట్ర ఈనాంరైతు నూతన కార్యవర్గము శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగా, నెల్లూరు వెంకట్రామానాయుడు, శ్రీ బోయిన అప్పలస్వామి, శ్రీ పి. రాజగోపాల నాయుడు, అరికపూడి రామనాథం, శ్రీ యల్. యల్. దాను మరి కొందరు సభ్యులతో ఎన్నుకోబడింది.

"శ్రీ గౌతు లచ్చన్నగారు ఈ దిగువ తీర్మానములను ప్రవేశ పెట్టిరి.

"స్వర్గీయ కళాప్రపూర్ణ శ్రీ త్రిపురాన ప్రసాదరావు కవిగారి కృతికి సానుభూతి తీర్మానం. అగ్రహారీకులు, శిస్తుసూళ్లదారులు మాత్రమే అని ప్రభుత్వము గుర్తించాలని తీర్మానము. 1949 జూలైలోగా ఈనాంరద్దు శాసనం విధిగా చేయాలి రైతాంగముపైగల దావాలను ప్రస్తుతం యీ సమస్య తేలేవరకు ఆపు చేయించాలి ఈనాం శిస్తుతగ్గింపుకై స్పెషలు ఆఫీసర్లను నియోగించవలెను. 1908 సంవత్సరపు ఫసలీ ఈనాములు 1936 సంవత్సరపు దరిమిలా ఈనాంలు ప్రభుత్వం విశదముగా వివరించాలి. అనే తీర్మానాలు"

ఈ తీర్మానములపై శ్రీయుతులు త్రిపురాన రాఘవదాసు (జిల్లాకాంగ్రెసు కార్యదర్శి) హరిహరరావు, కొత్తపల్లి నర్సయ్య, రామచంద్రరావు, చిత్తూరు, పి. రాజగోపాలనాయుడు, బోయిన అప్పలస్వామి, బి. యం. రెడ్డి, యల్. యల్. దాను, హరికృష్ణగారలు ప్రసంగించారు.

ఆహ్వానసంఘం తరపున కార్యదర్శి, శ్రీబెండి కూర్మన్నగారి అభివందనాలతో సభ ముగిసింది.

వ్యవసాయ సంస్కరణాల సంఘం సభ్యులు

ఆదివారం చెన్నపురికి ఆగమనం

మద్రాస్, నవంబర్ 17—

వ్యవసాయ సంస్కరణల సంఘం సభ్యులు నవంబర్ 21 వ తేదీన చెన్నపురి వస్తున్నారు వీరు చెన్నపురిలో ఐదురోజులవుండి వ్యవసాయ సంస్కరణలు గురించి 36 మంది అభిప్రాయాలను తీసుకొంటారు. ఈ విషయంలో మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాలను ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్ ఇదివరలోనే ఒక మెమొరాండంలో అందజేశారు. ఈ సంఘంలో శ్రీ రామస్వామిరెడ్డియార్ సభ్యుడని పాఠకులకు విదితమే. శ్రీ జె సి. కుమరప్ప దీనికి అధ్యక్షుడు

ఈ సంఘంవారు చెంగల్పట్టుజిల్లాలోని కొన్ని గ్రామాలను సందర్శించి నవంబర్ 25 వ తేదీ సాయంకాలం కాలికట్‌కు బయలుదేరి వెళ్లతారు. నవంబర్ 29 వ తేదీని చెన్నపురికి తిరిగివస్తారు. ఆ రోజున ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి, వ్యవసాయశాఖ డైరెక్టర్ మున్నగు అధికారుల అభిప్రాయాలను సేకరిస్తారు. ఆరోజు సాయంకాలమే విజయవాడకు బయలుదేరి వెడతారు.

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభ ఈ నెల 21 వ తేదీని మాచవరంలో జరుగుతుందని మహాసభ ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అలపర్తి వెంకయ్య చౌదరిగారు తెలియ జేస్తున్నారు.

పారిశ్రామిక వివాదాల విచారణ సంఘం అధికారాలు

మద్రాను హైకోర్టు నిర్ణయం

మద్రాస్, నవంబర్ 17—

ప్రభుత్వం నియమించే పారిశ్రామిక వివాదాల విచారణసంఘం తమకు పంపబడే వివాదాలకు సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి పూర్తి అధికారం పొందగలదని నేడు మద్రాను హైకోర్టులో మిస్టర్ జస్టిస్ పి. గోవిందమీనన్, సర్ లయనల్ హార్విల్ ఒక కేసులో తీర్పు యిచ్చారు.

కేసు వివరాలిలా తెలుస్తున్నవి.

క్రోమ్ లెదర్ కంపెనీ యజమానులకు, కార్మికులకు వివాదంరాగా ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది. ఉత్తరవు చేయబడిన కార్మికులకు తిరిగి ఆకంపెనీలో పనిచూపే సమస్య గురించి, బోనస్, వసతి మున్నగు సౌకర్యాలు కల్పించే సమస్యగురించి విచారణ సంఘం పరిశీలన ప్రారంభించగానే కంపెనీ యజమానులు హైకోర్టులో ఒక పిటీషన్ పెట్టి విచారణసంఘం తమ కార్యక్రమాన్ని నిర్వహించకుండా ఆపు చేయవలసిందిగా అభ్యర్థించారు.

ఆ పిటీషన్‌ను మిస్టర్ జస్టిస్ సుబ్బారావుగారు అనుమతించి కంపెనీ ఉద్యోగ నిబంధనలను విచారణ సంఘం మార్పుచేయలేదని యజమానుల కార్మికులమధ్య కంట్రాక్టులేని విషయాలలో అది జోక్యం కలుగజేసుకోలేదని తీర్పు యిచ్చారు

ఈ తీర్పుపై ప్రభుత్వంవారు హైకోర్టులో తిరిగి పిటీషన్ పెట్టుకోగా జస్టిస్ సుబ్బారావుగారి తీర్పును రద్దుచేస్తూ మిస్టర్ జస్టిస్ పి. గోవిందమీనన్, సర్ లయనల్‌హార్విల్ పై విధమైన నిర్ణయం చేశారు.

మద్రాస్ మేయర్ పదవి

పోటీ జరిగే సూచన

మద్రాస్, నవంబర్ 18—

మద్రాస్ మేయర్ పదవికి సిటీ కౌన్సిల్‌లోని మునిసిపల్ జాతీయపక్షంవారు శ్రీ ఎస్. రామస్వామినాయుడుగారిని, మునిసిపల్ అభ్యుదయ పక్షంవారు శ్రీ గుంటూరు నరసింహారావుగారిని తమ అభ్యర్థులుగా ప్రతిపాదించగలరని తెలుస్తున్నది. మునిసిపల్ జాతీయపక్షంవారు డిప్యూటీ మేయర్ పదవికి శ్రీమతి టి. ఎల్. త్రిపురసుందరి అమ్మాళ్‌ను ప్రతిపాదించ దలచినారట. అభ్యుదయపక్షంవారు ఇంకా ఎట్టి నిర్ణయం చేయలేదు.

ఒకరిద్దరు స్వతంత్ర సభ్యులు కూడా మేయర్ పదవికి పోటీచేయగలరని తెలుస్తున్నది.

కార్పొరేషన్ సాంప్రదాయం ప్రకారం ఈ యేడాది బ్రాహ్మణేతరుని మేయర్‌గా ఎన్నుకోవాలి. సిటీకౌన్సిల్‌లో బ్రాహ్మణేతరులైన సభ్యులందరు నవంబర్ 19 వ తేదీ సాయంకాలం సమావేశమౌతున్నారు. సిటీకౌన్సిల్ సాధారణ సమావేశం నవంబర్ 23 వ తేదీని జరుగుతుంది.

ఫార్మసీ కోర్సు కాలపరిమితి

మూడేండ్లకు పెంచే విషయమై ప్రభుత్వం యోచన

మద్రాను, నవంబర్ 18—

ఫార్మసీకోర్సు (ఔషధ తయారు చేయడంలో శిక్షణ) కాలపరిమితి రెండేండ్లనుంచి మూడేళ్ళ వరకు పెంచే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని మద్రాసుప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. బి. చెట్టి నిన్న సాయంకాలం మద్రాస్ మెడికల్ కాలేజీలో ఫార్మసీ విద్యార్థుల సంఘం వార్షికోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ ప్రతిపాదనను పాఠ్యగ్రంథ నిర్ణాయక సంఘంవారు ఇదివరలోనే ఆమోదించినారట.

ఈ కోర్సులో ఉత్తీర్ణులైన కొందరిని విదేశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ చదువులకు పంపడానికి తగు సౌకర్యం చూపడం అవసరమని ఈ సందర్భంలో ఆయన సూచించారు.

ఆచార్య రంగా

చెన్నపురికి 19 వ తేదీని ఆగమనం

విజయవాడ, నవంబర్ 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు 19 వ తేదీని ఢిల్లీలో విమానంలో బయలుదేరి నాటి సాయంత్రమే చెన్నపురికి వస్తారని, అక్కడినుంచి విడిబ్రోలుకు సమీపంలో ఉన్న మాచవరంలో 21 వ తేదీని జరగనున్న ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభకు ప్రారంభోత్సవం చెయ్యడానికి వెడతారని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబుల రెడ్డిగారు తెలియజేస్తున్నారు.

పంటల తెగుళ్లు

నివారణకు కృషి

మద్రాస్, నవంబర్ 17—

పంటల తెగుళ్ళ నివారణకు ప్రస్తుతం అదరణలోవున్న ప్రణాళికను 1948-49 సంవత్సరాలలో కూడా అమలులో పెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు 1,00,866 రూపాయలను వ్యయపరచడానికికూడా ప్రభుత్వం సమ్మతించింది.

తిరుపతి దేవస్థానం కమిటీ

మద్రాను, నవంబర్ 1—

స్వర్గీయులైన గోపతి నారాయణస్వామిచెట్టి స్థానంలో తిరుపతి దేవస్థానం కమిటీ అధ్యక్షుడుగా శ్రీ వి. వెంకటస్వామి నాయుడుగారు (మద్రాను లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు) ఎన్నుకోబడినారు.

మార్కెట్ వార్తలు

నవరను రేటు

మద్రాను, నవంబర్ 18—

అమ్మకం సరుకు	రు. అ. పై.
నవరం బిల్లరధర	76 2-0
పొట్లా బంగారం	114 0-0
మూసా బంగారం	112. 0-0
వెండి పందతులాలు	177- 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు కొత్తది బజారు ధర	150- 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	312- 0-0

కొబ్బరినూనె

(39 పౌన్లు) గల దబ్బి 1 కి	33- 0-0

ఆముదం

500 పౌన్లు) బారువ	350-0-0	355- 0-0

పంచదార

(2అందరు) "కాన్‌పూర్"	105-8-0	107- 0.0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 17—

నేటి ఓపెనింగు	31.79
నేటి క్లోజింగు	31.86

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ తదియ శుక్రవారం నవంబర్ 19-వ తేదీ

తదియ రాత్రి 10-8 గంటలవరకు
మృగశిర నక్షత్రం సా॥ 3-35 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 12-13 నుంచి 1-47 గంటలవరకు

మద్రాసు రేడియో

శనివారం, నవంబర్ 20

211 మీటర్లలో: ఉదయం 7-30 ఎం. జయలక్ష్మి (గాత్రపాట). 8-30 బాలానందం మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. సాయంత్రం 5-30 రామవరపు సుబ్బారావు (వీణ). 6-20 సి. ఎన్. రాజరత్నం (గాత్రపాట). 7 గంటలకు ఆర్. జయలక్ష్మి (గాత్రపాట). 7-45 టి. చౌడయ్య (ఫిడేలు). 9-40 విలయ విధ్వంసుల ఆర్కెస్ట్రా, అనసూయా సీతాదేవీల పాటలు.

41-32 మీటర్లలో: ఉదయం, 7-10 తెలుగులో వార్తలు.

31-28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులోవార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 "మన స్వదేశ సంస్థానములు." 1. భారతీయ సంయుక్త రాజ్యములో ఐక్యత. ప్రొఫెసర్ మామిడిపూడి వెంకటరంగయ్యగారి ప్రసంగం.

చెన్నపురిలో కుంభవృష్టి

ఒక్కరోజులో ఆరుముక్కులు

మద్రాస్, నవంబర్ 18—

చెన్నపురిలో మంగళవారం అర్ధరాత్రినుంచి కుంభపోతగా వర్షం కురుస్తున్నది. నిన్న ఉదయం వర్షం మరీ హెచ్చింది. కొద్ది నిమిషాలసేపు మధ్య ఆగినా: రోజల్లా కుంభవృష్టిగా వర్షం కురుస్తూనే వున్నది.

నిన్న, మొన్న కూడా వర్షం విరళకుండా కురుస్తూనే వున్నది.

వర్షాల మూలంగా కొన్ని పల్లపు ప్రాంతాలలో మోకాటిలోతున నీరు నిలచింది. ఈ సమాచారం చేరగానే కార్పొరేషన్ కమిషనర్, మేయర్, స్పెషల్ వర్క్సుశాఖ ఆఫీసర్లు పెక్కుప్రాంతాలను చూచివచ్చారు.

పల్లపు ప్రాంతాలలో నీరు బైటకు పంపివేయడానికి స్పెషల్ వర్క్సు శాఖవారు కృషిచేస్తున్నారు.

నిన్నఉదయం ఎనిమిదిగంటలనుంచి నేటితెల్లవారుజాము రెండుగంటలవరకు ఆరుముక్కుల పైన వర్షం కురిసినట్లు మీనంబాకం అబ్జర్వేటరీలో విచారించగా తెలియవచ్చింది.

వేపేరిలో నిన్న తెల్లవారుజామున ఒక ఇల్లు కూలిపోయి ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ మూడు రోజుల వర్షాల మూలంగా రెడ్‌హిల్స్ చెరువులలో నీటిమట్టం దాదాపు నాలుగు అడుగులు పెరగగలదని భావించబడుతున్నది. ఈ నీరు చెన్నపురి పౌరులకు దాదాపు నాలుగు నెలలవరకు సరిపోతుంది.

వరదల మూలంగా నష్టం సంభవించకుండా శాశ్వతంగా కొన్ని ఏర్పాట్లు చేసే నిమిత్తం కార్పొరేషన్ ప్రభుత్వాన్ని 65,000 రూపాయల ఋణం కోరింది. బకింగ్‌హామ్ కాలువ పొంగిపోయి కొన్ని ప్రాంతాలను నష్టపరచకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఉద్దేశిస్తున్నది. ఇందు కయ్యే ఖర్చులో కొంతభాగం మాత్రమే ఋణరూపంలో తీసుకోదలచింది. 20 ఏళ్ళలో వడ్డీతో సహా అప్పు చెల్లించివేస్తుందట.

వైగైనది వరదలు

మధుర, నవంబర్ 17—

నిన్న నేడు కుంభవృష్టి కురిసిన కారణంగా వైగైనదికి వరదలు వచ్చినవి.

శ్రీ వడ్లమూడి సత్యనారాయణగారి అరెస్టు

కపుతరం, నవంబర్ 18—

శ్రీ వడ్లమూడి సత్యనారాయణగారిని నిన్న సాయంత్రం గుడ్లవల్లేరు లాకువద్ద ప్రజాశాంతి రక్షణ చట్టం కింద అరెస్టు చేశారు. కొంతకాలం పాటు ఈయన "ప్రజాశక్తి"లో సబ్ ఎడిటర్‌గా పనిచేయడమే అరెస్టుకు కారణమని తెలుస్తున్నది.

—: స్టాకిస్టులు :—
స్టాండర్డ్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
130-31, నైనియప్పనాయక వీధి.
పి. టి. మద్రాను

ధరించండి
SAMSONS DRESSES

నకళ్ళను చూచి మోసపోకండి!
ఎర్రలేబిలు కాఫీని కొనునప్పుడు

Stanes

"స్టేన్సు" అను పేరుకై చూడండి

3, 7, 14, మరియూ 20 పౌనుల డబ్బాలలో దొరకును



మా కాఫీ అంత ప్రఖ్యాతి కెందుట వలన మా "ఎర్రలేబిలు"అనే పేరును ఇతర ఉత్పత్తిదారులు వాడుచుండవచ్చును. అందుచే అతిజాగరూకతతో నకళ్ళుగాయున్న హీనపు రకములను పరిశీలించి చూడండి. "స్టేన్సు" అనే పేరును డబ్బామీద చూచినపుడే మీరు మంచిరకపు సరుకును కొనుచున్నారని దృఢపరుచుకోండి.

ఎప్పుడైనా మీ దుకాణదారుడు "స్టాకు లేదు"ని చెప్పినయెడల, స్టేన్సువారి సరుకు విలువలోనున్నూ, వాసనలోనున్నూ శ్రేష్ఠమగుటవలన ఆపేక్ష చేయదగిన వివ గుర్తుంచుకొనండి.

ది యునైటెడ్ కాఫీ సప్లయ్ కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.
మేనేజింగ్ ఏజెంట్లు:
టి. స్టేన్సు అండ్ కో, లిమిటెడ్, కోయంబత్తూరు.

THE PICK OF THE SOUTH

'ZEPHROL'
'జెఫ్రాల్' దగ్గు సిరప్

గుణమునిచ్చును...
ఇష్టమైన వాసనగలది
డాక్టర్లు సిఫార్సుచేస్తు న్నారు
ఇది యం అండ్ బి వారిచే తయారు చేయబడినది
MAY & BAKER
మే అండ్ బేకర్ - బొంబాయి · మద్రాసు · కలకత్తా · లక్నో

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

డిస్పోజల్స్

టెండర్ నోటీసు

ఎన్. ఎల్. జి. డిపో, తూత్తుకూడి వద్దవున్న ఈ క్రింది స్టోర్సును కొని, తీసుకుపోవడానికి డబుల్ కవర్లలో సీల్డ్ టెండర్లను పంపవచ్చును:

లాట్ నం.	స్టోర్సు	పరిమాణం	రిజర్వు ధర
1.	రిట్రీవ్డ్ స్టీల్ పాంటూన్, రెక్టాంగ్యులర్. (సైజు 5'×5'×7' ఆరు వైపులూ 3/16" మైల్డుస్టీల్ ప్లేటుతో చేయబడినవి. కార్నర్సు రౌండర్డ్)	దాదాపు 1,700 నంబర్లు	ఒక్కొక్కటి రు. 130.
	షరా: 100 నంబర్లకు తక్కువకానట్టి 500 నంబర్లకు మించనట్టి పరిమాణాలలో సాధారణంగా ధరలు తెలియజేయాలి; పరిస్థితి అనుకూలిస్తే అంతకన్న తక్కువ పరిమాణానికి సంపే ఆఫర్లు గురించి ఆలోచించబడుతుంది.		
2.	ఎం. ఎస్. 8. ఏంగిల్సు కట్ అండ్ ఫ్రాబ్రికేటెడ్ 2' 9" (1¼"×1¼")	223 డ్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 10,000.
3.	ఎం. ఎస్. 5 ఏంగిల్సు కట్ ఫ్రాబ్రికేటెడ్ 4' 9" (1¼"×1¼")	58 డ్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 4,200.
4.	ఎం. ఎస్. 7టు 9 కార్నర్ ప్లేట్సు గస్సెట్సు వగైరా.	22 డ్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 1,500.
5.	ఎం. ఎస్. 4 స్టిఫనర్సు 1' 6"	400 డ్రమ్ములలో	లాట్ ఒకటికి రు. 13,500.

హూపర్ (స్క్యూట్ రెఫరెన్స్:	టెండర్ నం. ఆర్ సి ఎమ్/29992/ఎం. ఎస్.
టెండర్లు చేరవలసిన కడపటి తేదీ:	14-12-1948 ని మధ్యాహ్నం 3 గంటలు.
టెండర్లను బహిరంగంగా తెరవడం:	14-12-1948ని మధ్యాహ్నం 4 గంటలకు.
13-1-1949ని	టెండర్లు ఆమోదించబడుతాయి.

ఎర్నెస్ట్‌మనీ: టెండర్ విలువలో 10%కు తక్కువకాని మొత్తాన్ని ఇంపీరియల్ బ్యాంకులోగాని, లేక, రిజర్వు బ్యాంకులోగాని, లేక గవర్నమెంటు ట్రెజరీలోగాని రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాను పేరట, "రెవిన్యూ డిపోజిట్ సెంట్రల్" అనే శీర్షికకింద డిపోజిట్‌చేసి, అప్పుడు పొందిన చెలాన్‌ను, లేక రశీదును టెండర్‌తో చేర్చి పంపాలి. బ్యాంక్ డ్రాఫ్టులను, లేక చెక్కులను స్వీకరించరు.

అమ్మకం ఫారమ్ కాన్. 117 లోని షరతులకు పద్ధతులకు అనుగుణంగా జరుగుతుంది. వీటిని న్యూ ఢిల్లీ/బొంబాయి/కాన్పూర్/కలకత్తా/మద్రాసులలోని అన్ని డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును.

టెండర్ డాక్యుమెంట్ల పూర్తి సెట్టును రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్) మద్రాసునుండి రు. 5/- రొక్కరూపంగా చెల్లించి పొందవచ్చును. టెండర్ ఖరీదు వాపస్ చేయబడదు. కొనుక్కొని తెచ్చుకున్న టెండర్ ఫారమును మరొకరు ఉపయోగించకూడదు.

ఈ ఆఫీసుకు దరఖాస్తు చేసుకుని, స్టోర్సును పరిశీలించడానికి పెర్మిట్‌ను పొందవచ్చును.

రీజినల్ కమిషనర్ (డిస్పోజల్స్), సదరన్ సర్కిల్,
యునైటెడ్ఇండియా లైఫ్ బిల్డింగ్, ఎస్ప్లనేడ్, మద్రాను.

AC RCDM 14

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 275
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
20-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806616

కామన్‌వెల్త్‌లో ఇండియా స్థానం

ఢిల్లీనుంచి వచ్చిన కొత్త ప్రతిపాదనపై పారిస్‌లో చర్చ

చర్చ పిమ్మట ఇవాట్, జోవిట్ ప్రభృతులు స్వీయాభిప్రాయాన్ని ఢిల్లీకి తెలియజేశారట

(మన ప్రత్యేక విలేఖరి)

లండన్, నవంబర్ 18—

న్యూఢిల్లీనుంచి ఒక ముఖ్యసందేశం చేరినందున నిన్నరాత్రి పారిస్‌లో డాక్టర్ ఇవాట్ గదిలో కామన్‌వెల్త్ రాజ్యాల నాయకులు సమావేశం జరిపినట్టు నాకు తెలియవచ్చింది.

ఈ సమావేశంలో బ్రిటిష్ ప్రతినిధి వైకౌంట్ జోవిట్, ఆస్ట్రేలియన్ ప్రతినిధి డాక్టర్ ఇవాట్, భారత ప్రతినిధి సర్ జి. ఎస్. బాజ్‌పాయ్, కెనేడియన్ ప్రతినిధి మిస్టర్ పియర్సన్ పాల్గొన్నారు.

సర్వస్వతంత్రమైన రిపబ్లిక్‌గా ఇండియా కామన్‌వెల్త్‌తో కలిసివుండ గలదనే విషయమై కొత్తగా జరిగిన ప్రతిపాదనను వీరు యోచించి, తమ అభిప్రాయాన్ని న్యూ ఢిల్లీకి తంతిద్వారా తెలియజేశారు.

మిత్రరాజ్య ఉపసమితి స్థాపనకు రష్యా అసమ్మతి

ఉప రాజకీయ సంఘంలో అమెరికన్ వాదనపై విమర్శ

పారిస్, నవంబర్ 18—

మిత్రరాజ్య ఉపసమితిలో పాలస్తీనా, గ్రీస్, జెరూసలేం, కొరియా సమస్యలపై చర్చలు జరగాలని అమెరికా ప్రతిపాదించడం ద్వారా భద్రతాసంఘం వీటో అధికారాన్ని విదల్చుకోవాలని అమెరికా తలంపు అంటూ నిన్న రాత్రి రష్యన్ ప్రతినిధి మాలిక్ ఉపరాజకీయ సంఘంలో విమర్శించాడు.

భద్రతాసంఘానికి పోటీగా మిత్రరాజ్య ఉపసమితిని స్థాపించడం న్యాయ విరుద్ధమనీ, మిత్రరాజ్యాల మధ్య ఇందుమూలంగా చీలికలు రాగలవనీ మాలిక్ అన్నాడు.

నిన్న వుదయం ఉపరాజకీయ సంఘంలో ఈ సమస్యపై చర్చ ప్రారంభమైనప్పుడు, మిత్రరాజ్య ఉపసమితి భద్రతా సంఘానికి పోటీకాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలెననీ, భద్రతా సంఘం ఎజెండాలోని విషయాలను అది చర్చించరాదనీ అమెరికన్ ప్రతినిధి డ్యూల్స్ అన్నాడు.

అమెరికన్ ప్రతినిధి వాదనను తెగనాడుతూ, భద్రతాసంఘంతో సమానం కాగలదేకాక, అంతకంటెకూడా శక్తివంతమైన సంఘాన్ని ఏర్పాటు చెయ్యడం పాశ్చాత్యరాజ్యాల తలంపని రష్యన్ ప్రతినిధి మాలిక్ అన్నాడు.

పండిట్ నెహ్రూపై డచ్ పత్రిక విమర్శ

బటేవియా, నవంబర్ 18—

"డచ్‌వారిని రాజకీయంగా బెదిరిస్తున్నాడు" అని డచ్ వార్తా పత్రిక "నూట్‌లాగ్‌బ్లాడ్" నేడు పండిట్ నెహ్రూను విమర్శించాడు.

ఇంకా ఈ క్రింది విధంగా విమర్శించింది:

"ఇండోనీసియాలో తిరిగి పోలీసు చర్యలు ప్రారంభమయ్యే పక్షంలో రాగల పరిణామాల గురించి పండిట్ నెహ్రూ తన అభిప్రాయం చెప్పాడు.

"ఒక మిత్రరాజ్యం మరొక మిత్రరాజ్యం గురించి అనవలసిన తగు మాటలు కావని ఈ అభిప్రాయాలు రాజకీయ వేత్తకు అధికారదర్పాన్ని చెప్పవలసిన సమయం మేతెంచింది.

"పండిట్ నెహ్రూ ఫ్రెంచి ఇండో-చైనా గురించిగాని, బ్రిటిషు మలయా గురించిగాని ఎన్నడూ ఒక్కమాటైనా అనక నెదర్‌లాండ్సు మీద విరుచుకుపడుతున్నాడు. ఆసియాలో పాశ్చాత్యరాజ్యాల ఇంపీరియలిజం అంటూ నెదర్‌లాండ్సును విమర్శిస్తున్నాడు."

వాషింగ్టన్ నవంబర్ 17—

ధరవరాలు మితిమీరిపోతున్నవన్న అభిప్రాయంతో ఉత్పత్తిని తగ్గించమని ప్రచారం చేయడంకంటె ఆహారపదార్థాల ధరలను మిగులు దేశాలు తగ్గించి ఆహారపదార్థాలు కొరతగావున్న దేశాలకు తోడుపడడం సమంజసమని ప్రపంచ ఆహార వ్యవసాయక సంఘానికి చెందిన కమిషన్‌సభలో బొంబాయిఆహారశాఖమంత్రి శ్రీదినకర దేశాయ్ ఉద్బోధించాడు.

పాలస్తీనా: "యూదు, అరబ్ పక్షాల ముఖాముఖి చర్చ నిష్ఫలం"

పరిష్కారానికి బెర్నాడోట్ పథకమే సముచిత మార్గమని బ్రిటిష్ ప్రతినిధి సూచన

పారిస్, నవంబర్ 18—

పాలస్తీనాలో యూదు అరబ్ పక్షాలతో బ్రిటన్‌కు గల చిరకాలానుభవాన్ని సరకుగొనకుండా, ఉభయపక్షాలు ముఖాముఖీ చర్చలు జరుపుకొని సమాధాన పడవలెనని ఆశించడం పూర్తిగా అడియాసే కాగలదని బ్రిటిష్ దేశీయ మంత్రి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘ సమావేశంలో హెచ్చరించాడు.

"పాలస్తీనాలో శాశ్వత శాంతిస్థాపనకు యూదు అరబ్‌పక్షాలు తిరస్కరించిన బెర్నాడోట్ ప్రణాళికే ఉత్తమమార్గమని మిస్టర్ మెక్‌నీల్ సమర్థించాడు.

"ఏడాదిక్రితం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏ ప్రతిపాదనలనైతే సూచించిందో, వాటిని అక్షరాల అమలు జరపడమే బెర్నాడోట్ ప్రణాళికలోని లక్ష్యం. కనుకనే యూదు అరబ్ పక్షాలు రెండూ దానిని తిరస్కరించినవి." అని మిస్టర్ మెక్‌నీల్ అన్నాడు.

ఉభయపక్షాలు ఒడంబడికకు వచ్చి, సహకరించడంపైనే శాంతి ప్రతిపాదించబడిన విభజన పథకం ఆధారపడివుందనీ, అదే దానిలోని లోపమనీ ఆయన అన్నాడు.

"బెర్నాడోట్ ప్రణాళిక ప్రకారం తమకు తృప్తికరమైన భాగం జరగదని యూదీయులు తలపోస్తున్నారు. అది నిజంకాదు. పాలస్తీనాలోని సారవంతమైన భూమిలో చాలభాగం యూదీయులకే దక్కుతుంది. సారహీనమైన భూమి నూటికి నూరుశాతము అరబ్‌లకు లభిస్తుంది. ఈ విషయాన్ని నిరూపించే ఒక పటాన్ని నేను ప్రతినిధుల కందరకు అందజేస్తున్నాను" అని కూడా మిస్టర్ మెక్‌నీల్ అన్నాడు.

సిరియా విమర్శ

సిరియా ప్రతినిధి ఫారిస్ బే ఎల్‌ఖూరీ మాట్లాడుతూ మిస్టర్ మెక్‌నీల్ ప్రకటనకు ఎవరు మోసపోరాదన్నాడు. ఇంతకాలం యూదు అరబ్ పక్షాలు రెంటికి సమ్మతంకాని ఏ పథకాన్నైనా బ్రిటన్ ఆచరణలో పెట్టబోదని చెబుతూ, ఇప్పుడు ఉభయపక్షాలు ఆమోదించని బెర్నాడోట్ పథకాన్ని అమలుజరిపించవలసినదిగా సిఫారసు చెయ్యడం అక్రమమన్నాడు.

(మిగతా 2 వ పేజీలో)

గ్రీస్‌లో కొత్తప్రభుత్వ సంస్థాపన

తిరిగి సోఫోలిస్ ప్రధానిగా

ఏథెన్స్, నవంబర్ 18—

గత శుక్రవారంనాడు రాజీనామా ఇచ్చిన లిబరల్‌పక్ష నాయకుడు ముష్యూర్ థెమిస్టోక్లిస్ సోఫోలిస్ తిరిగి లిబరల్ పాప్యులిస్టు పార్టీల మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడంద్వారా ప్రభుత్వంలో ఏర్పడిన విషమస్థితిని తొలగించాడు.

అయితే లిబరల్‌పార్టీలో విభేదాల మూలంగా సోఫోలిస్ 58 వోట్లను నష్టపడ్డాడు.

పాప్యులిస్టు పార్టీనాయకుడు సాల్డారిస్ కొత్త మంత్రివర్గనిర్మాణ ప్రయత్నాలలో విఫలుడైన పిమ్మటనే సోఫోలిస్‌ను అధికారం స్వీకరించవలసినదిగా రాజు నిన్నరాత్రి ఆదేశించాడు.

కొత్త మిశ్రమ మంత్రివర్గంలో 12 గురు లిబరల్‌పార్టీ సభ్యులు 16 గురు పాప్యులిస్టుపార్టీ సభ్యులు వున్నారు. పాల్‌రాజు సమక్షంలో వీరు నేడు ప్రమాణం స్వీకరించారు.

354 గురు డిప్యూటీలున్న పార్లమెంటులో 162 వోట్లమాత్రమే ఈ కొత్తమంత్రి వర్గానికి తప్పకుండా పడగలవనుకొంటున్నారు.

ఏడాది క్రితం పాప్యులిస్టు పార్టీనుంచి విడిపోయి ముష్యూర్ మార్కెజినిస్ నాయకత్వంలో కొత్తపార్టీ స్థాపించుకొన్న 19 మంది పార్లమెంటు సభ్యులు కూడా ఈ మిశ్రమ ప్రభుత్వాన్ని బలపరుస్తారనుకొంటున్నారు.

కొత్త ప్రభుత్వం పార్లమెంటు విశ్వాసాన్ని కోరవచ్చు

కొత్త మంత్రివర్గం నిన్న తొలిసారిగా సమావేశమైందని రేపుపార్లమెంటును తమఎడ్ల విశ్వాసం ప్రకటించవలసినదిగా కోరవచ్చునని ఏథెన్స్ న్యూస్ ఏజన్సీ ప్రకటించింది.

నైరుతి ఆఫ్రికా కబళింపుకు మలాన్ నాల్క అప్పళింపు:

శ్రీ శివరావు హెచ్చరిక

పారిస్, నవంబర్ 18—

నేడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వాధికారంక్రింద పెట్టడానికి దక్షిణాఫ్రికా నిరాకరించిన విషయమై తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు ఇండియా ప్రతినిధి ఈ సమస్యకు సంబంధించి తమకు క్రొత్తగా అందిన "అత్యంత ముఖ్యమైన సమాచారం" దృష్ట్యా ప్రస్తుతం చర్చ జరుగుతున్న తీర్మానాలలో మార్పులుచేయవలసిన అగత్య మేర్పడిందని విశదం చేశాడు.

ఇండియా ప్రతినిధి శ్రీ శివరావు దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్, "నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో కలిపి వేసుకోరానికే మేము కృత నిశ్చయులమై వున్నాము మేము మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం వదులుకొని వైదొలగి అయినా పోరాముగాని, నైరుతి ఆఫ్రికాను ఎట్టి పరిస్థితులలోను అంతర్జాతీయ ధర్మకర్తృత్వానికి అప్పగించడానికి మాత్రం అంగీకరించబోము" అని గత మంగళవారంనాడు ప్రిటోరియాలో ప్రకటించినట్లు తెలుపుతూ తనకు తాజాగా అధికార రీత్యా ఒక కేబుల్ వచ్చిందని విశదంచేశాడు.

దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ ఎరిక్‌లౌ తనకు దక్షిణాఫ్రికానుంచి ఈవిషయమై ఇంకా ఎట్టి సమాచారం రానందున ఈవార్త నిజమో, కాదో తాను చెప్పజాలననీ, తనకు తెలిసినంతవరకు, డాక్టర్ మలాన్ ఒకప్రకటన చేసినట్లు, ఆ ప్రకటనలో డాక్టర్ మలాన్ నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వాధికారానికి అప్పగించవలసిందని దక్షిణాఫ్రికాను నిర్బంధపెట్టే మాటవుంటే దక్షిణాఫ్రికా మిత్రరాజ్య సమితినుంచి వైదొలగవలసి వుంటుందని అన్నాడని తాను ఒక పారిస్ వార్తాపత్రికలో చూసినట్లు జ్ఞాపకమని తెలియజేశాడు.

ధర్మకర్తృత్వాధికార సంఘంలో నైరుతి ఆఫ్రికా సమస్యకు సంబంధించి రెండు ప్రధానమైన తీర్మానాలపై ఇంకా చర్చ కొనసాగుతున్నది వీటిలో ఒకటి ఇండియా ప్రతిపాదించిన తీర్మానం; రెండవది నార్వే, డెన్మార్క్, యురుగ్వేలు కలిసి సమష్టిగా ప్రతిపాదించినది వీటిపై ఎట్టి నిశ్చయం తీసుకోకుండానే నేటి రాత్రి సమావేశాన్ని వాయిదావేశారు.

శ్రీ శివరావు ఇలా అన్నాడు:

"ఇప్పుడు మాకు అందిన సమాచారాన్నిబట్టి చూడగా మిస్టర్‌లౌ నవంబర్ 9 వ తేదీని చేసిన ప్రకటనకు కాలదోషం పట్టిందని, దానికిప్పుడు ఏ విధమైన విలువలేదని చెప్పవలసివున్నది."

"గత మంగళవారంనాడు డాక్టర్ మలాన్ చేసిన ప్రకటన దృష్ట్యా మా ప్రతినిధివర్గం తీర్మానానికి రెండు సవరణలను ప్రతిపాదిస్తున్నది."

శ్రీ శివరావు ఇండియా ప్రతినిధివర్గం ప్రతిపాదించదల్చుకొన్న సవరణలనుగురించి వివరించడానికి ప్రారంభించగా అధ్యక్షుడు అడ్డువచ్చి ఇలా అన్నాడు:

"నేటికి ఇంతటితో ఆగవలసిందని ఇండియా ప్రతినిధిని కోరుతున్నాను ఇండియా ప్రతినిధివర్గానికి అందిన సమాచారం నిజమైనది అవునో కాదో, తెలుపవలసిందని ఇప్పుడు దక్షిణాఫ్రికా ప్రతినిధిని అడుగుదాము. అది నిజమైనదే అని ఆయన ధ్రువపరచినట్లయితే అప్పుడు తన సవరణలను ప్రతిపాదించవలసిందని ఇండియా ప్రతినిధిని కోరతాను."

ఇండియా ప్రతినిధివర్గానికి సమాధానమిస్తూ మిస్టర్ లౌ ఇలాఅన్నాడు:—

ఇండియా ప్రతినిధి మాప్రధాని చేశాడని చెబుతున్నప్రకటన సత్యమని చెప్పడానికి నాకెట్టి సమాచారం అందలేదు. అయినా, ఇండియా ప్రతినిధివర్గానికి అందినవార్తలో సత్యంవున్నదని నేను విశ్వసించజాలను నైరుతి ఆఫ్రికా రాజకీయ పక్షాలవారితో సమావేశంజరిపినపిమ్మట మాప్రధాని మామూలుగా ఒక ప్రకటనచేస్తూ దక్షిణాఫ్రికా పార్లమెంటులో నైరుతి ఆఫ్రికాకుప్రాతినిధ్యమివ్వదల్చుకున్నామని ప్రకటించినంతమాత్రాన నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో కలిపివేసుకోడానికి నిశ్చయించామని ఎక్కడా అర్థంలేదని విశదం చేశాడు.

"అంతేగాని, డాక్టర్ మలాన్ ఏదో అన్నాడంటూ ఇండియా ప్రతినిధివర్గానికి ఏదో సమాచారం అందినదంటే దానిని నేను ఆమోదించజాలను. ఈవిధంగా తనకేదో సమాచారం అందినదంటూ ఇండియా ప్రతినిధివర్గం అసత్యాలను ప్రచారం చేయడం ఇదివరలో చాలాసార్లు చూశాము. వారు ప్రకటించే శ్వేతపత్రాలను ఒకసారి పరిశీలిస్తే వాటిలో ఎన్ని పచ్చి అబద్ధాలు వున్నవో మనకు చక్కగా తెలుస్తుంది.

"కనుక, ఇట్టి పుక్కిటిపురాణాలకు ప్రాధాన్యమివ్వక, "నైరుతి ఆఫ్రికాకు యూనియన్ పార్లమెంటులో ప్రాతినిధ్య మివ్వదల్చుకొన్నామని ప్రకటించినంతమాత్రాన దానిని దక్షిణాఫ్రికా యూనియన్‌లో కలిపివేసుకోడానికి నిశ్చయించుకున్నట్టు కాదు"ని మా ప్రధాని చేసిన లిఖితపూర్వకమైన ప్రకటనను గురించిమాత్రమే ఈ సంఘంవారు చర్చించవలసి వున్నది.

"దక్షిణాఫ్రికాలోని ఇతర స్థానిక శాసనసభలకున్న అధికారాలకంటె స్థానికంగా నైరుతి ఆఫ్రికాకే ప్రస్తుతం ఎక్కువ అధికారాలున్నవి. అయినప్పుడు నైరుతి ఆఫ్రికాను యూనియన్‌లో కలిపివేసుకున్నట్లు ఎలా అవుతుంది?"

అంతట అధ్యక్షుడు ఇండియా ప్రతినిధివర్గానికి అందిన సమాచారం సత్యమైనదే అని నిరూపితమైన పిమ్మట ఇండియా తన సవరణలను ప్రతిపాదించవచ్చునని, ఇంకా [illegible] జనరల్ అసెంబ్లి సమావేశంలోనే ఈ సమస్య చర్చకు రాగలదు గనక, ఈ సవరణలను ఇండియా జనరల్ అసెంబ్లీలోనే ప్రతిపాదించవచ్చునని తెలియజేశాడు.

ఇండియా వాదం

పిమ్మట ఇండియా ప్రతినిధి శ్రీ శివరావు ఇలా అన్నాడు:

"దక్షిణాఫ్రికా ప్రతినిధి ఇంతదీర్ఘంగా సంజాయిషీ యిచ్చినందున అధ్యక్షుని అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. అయితే, నే నింకా కొన్ని సంగతులు చెప్పవలసివున్నది:

"నే నిప్పుడు సభవారికి చదివి వినిపించిన ప్రకటనను డాక్టర్ మలాన్ ట్రాన్స్‌వాల్ నేషనలిస్టుపార్టీ కాంగ్రెస్ సమావేశంలో చేశాడు.

"లండన్ టైమ్సు" పత్రిక జోహాన్స్‌బర్గ్ విలేఖరి పంపిన వార్త ప్రకటితమైన "టైమ్సు" ప్రతి నా వద్ద వున్నది. ఆ వార్తలో "టైమ్సు" విలేఖరి, "దక్షిణాఫ్రికా మిత్రరాజ్య సమితినుంచి వైదొలగిపోవడానికైనా అంగీకరిస్తుంది. గాని నైరుతి

(మిగతా 3 వ పేజీలో)

అమెరికన్ కాంగ్రెస్ చిత్తశుద్ధికి పరీక్ష

న్యూయార్క్, నవంబర్ 18—

అమెరికన్ కాంగ్రెస్‌లోని "సారథ్య సంఘం" అధ్యక్షపదవికి అమెరికన్ నీగ్రో ప్రతినిధి పోటీ చేస్తున్నాడు. ఇట్టి పదవికి నీగ్రోలు పోటీ చెయ్యడం ఇదే ప్రథమం. నీగ్రోలను శ్వేతజాతివారితో సమానంగా చూడగలమని కంకణం కట్టుకున్న ప్రస్తుతపు కాంగ్రెస్ చిత్తశుద్ధికి ఈ పోటీ గీటురాయి కాగలదు.

"మరొక కమ్యూనిస్టు రాజ్యానికి దాసోహం అనజాలము"

—మార్షల్ టిటో

బెల్‌గ్రేడ్, నవంబర్ 18—

యూగోస్లావ్ ప్రధాని మార్షల్ టిటో, ఒక కమ్యూనిస్టు రాజ్యం ఇంకొక కమ్యూనిస్టు రాజ్యానికి దాసోహం చెయ్యరాదని నిన్న ఉద్ఘాటించాడు. అయితే, కమ్యూనిస్టు రాజ్యాలు చివరకు ఏకీకరణ కావడానికై పరస్పరం సన్నిహితత్వాన్ని పోషించు కోవాలన్నాడు.

మార్షల్ టిటో ఇంకా యిలా అన్నాడు:

"చివరకు కమ్యూనిస్టు రాజ్యాల ఏకీకరణ కావడం చాలా చిక్కులతో కూడిన విషయం. ఆయాదేశాల ప్రజల జాతీయ, అంతర్జాతీయ సమస్యల దృష్ట్యా యోచించుకోవాలి.

"ఏకీకరణ జరిగేవరకు కమ్యూనిస్టు రాజ్యాల మధ్య ఆర్థిక సంబంధబాంధవ్యాలు ప్రధాన పాత్ర వహిస్తూ వుండగలవు"

యూగోస్లావియా ఎడ్ల తూర్పు యూరప్ రాజ్యాలు వహిస్తున్న ధోరణి, అవి కాపిటలిస్టు రాజ్యాల పట్ల వహిస్తున్న దానికంటె కూడా హేయంగా వున్నదని మార్షల్ టిటో విమర్శించాడు.

వియట్నాంకు సాయం చెయ్యరాదని సయాం నిర్ణయం

బాంగ్‌కాక్, నవంబర్ 17—

ఇండో-చైనాలోని వియట్‌నామీస్‌కుగాని, ఇతర ఫ్రెంచి వ్యతిరేకులకుగాని తాము ఎట్టి సహాయం చెయ్యబోమని సయాం ప్రభుత్వం ప్రకటించింది.

ఇదివరలోని ప్రెడిషనోమ్యాంగ్ ప్రభుత్వం వియట్‌నాం [illegible]. ఇప్పటి సోంగ్‌క్రాం ప్రభుత్వం ఆ విధానాన్ని తారుమారు చేసింది.

సయాం, సెంట్రల్ సెక్యూరిటీ కౌన్సిల్ నేడు ఒక ప్రకటనచేస్తూ ఇండోచైనాలోని స్వాతంత్ర్యోద్యమాలతో ఏవిధంగాను సహకరించవలదని, స్వతంత్ర థాయ్ రాష్ట్రోద్యమాల మాటలను నమ్మి తప్పుదారి త్రొక్కవద్దని, ఆగ్నేయ ఆసియా యూనియన్ భ్రమలో చిక్కుకొనవలదనీ సయామీస్ ప్రజలను హెచ్చరించింది.

న్యూ ఢిల్లీ, నవంబర్ 17—

డ్రాస్ రంగంలో ఇండియన్ సైనికులు ఘన విజయం సాధించిన సందర్భంలో కాశ్మీర్ మహారాజా మేజర్-జనరల్ తిమ్మయ్యకు అభినందన సందేశం పంపుతూ, ఆయన ఆధ్వర్యం క్రిందగల ఇండియన్ సైనికులకు, ఆఫీసర్లకు తన అభినందనాలను తెలుపవలసిందని కోరాడు. శీతకాలపు ముట్టడి జయప్రదం కాగలదని తాను ఆశిస్తున్నట్లు కూడా మహారాజా తెలియజేశాడు.

మహారాణి కూడా ఇలాగే ఒక సందేశం పంపించింది.

బెర్లిన్: ఏకకాలంలోనే బ్లాకేడ్ తొలగింపు రష్యన్ కరెన్సీ వినియోగం

భద్రతా సంఘాధ్యక్షుడు చేస్తున్న యోచన

పారిస్, నవంబర్ 18—

భద్రతాసంఘం అధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా సంఘంలోని ఆరుగురు తటస్థ రాజ్యాల ప్రతినిధులతోను కలిసి బెర్లిన్ వివాద పరిష్కారానికి కొత్త ప్రయత్నాలు చేస్తున్నాడని తెలుస్తున్నది.

ఇంతవరకు నిర్దిష్టంగా ఏపథకం రూపొందకపోయినప్పటికీ, డాక్టర్ బ్రాముగ్లియా ఎప్పటికప్పుడు తన యత్నాలను గురించి పశ్చిమ యూరోపియన్ రాజ్యాల ప్రతినిధులకు తెలియజేస్తున్నాడట.

బెర్లిన్ బ్లాకేడ్‌ను తొలగించడం—బెర్లిన్ అంతటా రష్యన్ మండలపు కరెన్సీ ప్రవేశపెట్టడం— ఏకకాలంలో జరగాలనే డాక్టర్ బ్రాముగ్లియా తన కొత్త పథకంలో ప్రతిపాదించవచ్చునని కొందరు తలపోస్తున్నారు. ఈవిధంగా చెయ్యడంవల్ల రష్యాతో ఎట్టి ఒత్తిడికిగాని లోనై సంభాషణలు జరపబోమన్న పశ్చిమ యూరోపియన్‌రాజ్యాల నిర్ణయానికి పోటీవుండదని వీరు సూచిస్తున్నారు.

విల్హెల్మ్‌షావెన్ రేవు విధ్వంసన

విల్హెల్మ్‌షావెన్, నవంబర్ 19—

బ్రిటిష్ నౌకాశాఖాధికారులు నవంబర్ 25, 26 తేదీలలో విల్హెల్మ్‌షావెన్ రేవును ప్రేల్చి వేయకుండా వారించవలసిందని జర్మన్ సిటీ కౌన్సిల్ నేడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్‌కు, జర్మనీలోని మిలిటరీ గవర్నర్ జనరల్ బ్రియాన్ రాబర్ట్‌సన్‌కు, మిస్టర్ చర్చిల్‌కు, మిస్టర్ విక్టర్ గొలాంజ్‌కు విజ్ఞాపనలు చేశారు.

రేవులు 86 ప్రేలుడులతో ధ్వంసంకావలసివున్నందున, రేవు ప్రాంతంలోని పేదల ప్రజలు ఖాళీచెయ్యవలసినదిగా నౌకాశాఖాధికారులు ఉత్తరువు చేశారట.

ఈ రేవులో 60 000 టన్నులవరకు యుద్ధ నౌకలు నిలవవచ్చుననీ రేవు బలమైన పునాదులతో కట్టబడినందున వాటిని ప్రేల్చివేయడానికి మందు గుండు సామగ్రి చాలాకావలసి వుంటుందనీ కూడా అధికారులు అన్నారు.

సరఫరా విమానానికి ప్రమాదం

బెర్లిన్, నవంబర్ 18—

ఇంగ్లండ్‌నుంచి జర్మనీకి ఆహార సరఫరాలు గావించడానికి నియోగించబడిన బ్రిటిష్ విమానాలలో ఒకటి టోర్మెయిన్ దేర్గ దగ్గర కూలిపోయింది, వైమానికుల జాడ ఇంకా తెలియలేదు.

చాంగ్‌కు మరొక విజయం

సుచౌ దక్షిణాన 20,000 మంది కమ్యూనిస్టుల పరాభూతి

నాన్‌కింగ్, నవంబర్ 18—

సుచౌకు దక్షిణంగా ప్రజ్వరిల్లిన యుద్ధంలో తమ సేనలు మరొక ఘన విజయాన్ని సాధించినవని చాంగ్ కై-షేక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ యుద్ధంలో విమానదళాల సహాయంతో, తమ కాల్బల దళాలు తీవ్రమైన ముట్టడులు జరిపి, 20,000 మందికి పైగా కమ్యూనిస్టు సైనికులను హతమార్చినవని కూడా అన్నది.

సుచౌదగ్గరవున్న చైనీస్‌ప్రభుత్వ సైనికప్రధాన కార్యాలయం నేటిఉదయం వెలువరించిన ప్రత్యేక ప్రకటనను పేర్కొంటూ "సెంట్రల్‌న్యూస్" పత్రిక ఈవిధంగా తెలుపుతున్నది.

"సుమారు లక్షమంది సైనికులు గత మూడు రోజులలోను సుచౌకు దక్షిణంగా ఏడుమైళ్ళ దూరంవరకు చొరబడి. నగర బాహ్యరక్షణ శ్రేణులలో దుర్భేద్య స్థానాలకోసం ముట్టడులు ప్రారంభించిన తర్వాత ప్రభుత్వ సేనలు వరుసను సాధించిన విజయాలలో ఇది మూడవది

"నిన్నరాత్రి మిన్నుముట్టిన ఈ యుద్ధంలో చైనీస్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై తన సర్వ వైమానిక, శతఘ్ని, కవచ శకటదళాలను ప్రయోగించింది. 20 000 మందికి పైగా కమ్యూనిస్టులు నష్టపడ్డారు. తండోపతండాలుగా లొంగిపోయారు కూడా."

సుచౌ, పెంగ్‌పూల్‌లకు మధ్యనున్న పచీన్ రంగంలోని కమ్యూనిస్టులపై ముట్టడులకోసం ప్రభుత్వ సైనికదళాలు ఉత్తర దక్షిణ దిశలలో పురోగమిస్తున్నవి. ఈ రెండు దళాలు నేటిరాత్రి కలుసుకోగలవనుకొంటున్నారు.

ఉత్తర కియాంగ్సు కోస్తాపై దిగిన ప్రభుత్వ సైనికదళాలు లూంహాయ్ రైలుమార్గంలోని తూర్పు భాగంనుంచి పశ్చిమదిశగా పురోగమనం సాగిస్తున్నవట.

గత 48 గంటలలోను సుచౌకు తూర్పు, దక్షిణ దిశలలో ప్రభుత్వ సైన్యాలు సాధించిన విజయాలు నాన్‌కింగ్‌లోని ప్రభుత్వోద్యోగులలో ఉత్సాహాన్ని కలిగించినప్పటికీ, యుద్ధపరిస్థితిని గమనిస్తున్న విదేశ పరిశీలకులుమాత్రం ఎట్టి ఆశాభావాన్ని వెలిబుచ్చడంలేదు.

తుది విజయాన్ని గురించి ఇప్పుడే కొందరవి జోస్యం చెప్పడానికి వీలులేదని. జనరల్ చెన్‌యీ. జనరల్ లియూ పోచెంగ్‌ల నాయకత్వంలో ఇంకా ఓటమి ఎరుగని అనేక కమ్యూనిస్టు సేనలు మిగిలివున్నవనీ పరిశీలకులు అంటున్నారు.

వచ్చే 24 గంటలు గడ్డుగావుండవచ్చునని వీరు సూచిస్తున్నారు.

నాన్‌కింగ్, టిసింగ్‌టావో, హాంకౌ, పీపింగ్‌ల నుంచి వెళ్ళే ఆహారశకటాలు దాడులు జరుగుతున్నా

(మిగతా 3 వ పేజీలో)

పెండ్లియా? ఆరోగ్యమా? ఉద్యోగమా? ఆస్తి పాస్తులా? దేనిని గురించి మీ ఆలోచన? 2 ప్రశ్నలకు రూ. 3/– ఫీజు. సమయము వ్రాయుడు. 16 సంవత్సరాల పరిణతమైన అనుభవము.
KRISHNAM RAJ,
Astrological Consultant,
31, Sowrashtranagar, MADRAS-24.

ప్రకటన

విశాఖపట్టణం జిల్లా మద్రిర తాలూకా శిరిపురం గ్రామ కాపురస్తుడు మన్నేపల్లి రమణయ్య తను స్టేటు కమ్యూనిస్టుపార్టీ ఆంధ్ర మహాసభల సభ్యత్వాలకు రాజీనామా యిస్తున్నానని ప్రకటిస్తున్నారు. ఇట్లు,
8-11-48. మన్నేపల్లి రమణయ్య.

ప్రకటన

"మాకు దేవన్‌గిరిలో యంత్ర సామగ్రి ఇటీవలే చేరినట్లు మా డైరెక్టర్లకు, షేర్‌హోల్డర్లకు, అభిమానులకు ఎల్లరికి మేము ఆత్యానందంగా తెలియజేస్తున్నాము.

"త్వరలోనే మా మిల్లు పనులు ప్రారంభించ గలదనికూడా అత్యంతానందంగా మీ కందరకు తెలియజేస్తున్నాము.

మానేజింగు ఏజెంట్లు,
శ్రీ గణేశ్వర్ టెక్స్‌టైల్ మిల్సు.

మద్రాసు కార్పొరేషన్ నోటీసు

కాంట్రాక్ట్ ఎం. అండ్ ఎం. నం. 151–600 నంబర్లు 18"×18" కాస్ట్ ఐరన్ లైట్ సీస్డ్ కవర్స్, మరియు ఫ్రేమ్సు సరఫరా.

పైన తెలిపిన కాంట్రాక్టు సందర్భంలో టెండర్లు 1948 డిసెంబర్ 8 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవరకు కమిషనర్ స్వీకరిస్తారు. టెండర్లకు నిర్ణీతమైన ఫారములను ఉపయోగించాలి. వీటిని ఫారము ఒకటికి రు. 1/- చొప్పున స్పెషల్ ఇంజనీరుకు చెల్లించి పొంద వచ్చును. టెండర్ డిపాజిట్టుగా రు. 200/-ను కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించినట్లు ఒక రశీదును కూడా టెండర్‌తో చేర్చి పంపాలి.

మద్రాసు, 17 నవంబర్ 1948. — సి. నరసింహమ్, కమిషనర్.

కుష్ఠు ★ బొల్లి

శస్త్రైవా మేహవవ్రణ, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి అండ్ కో, (రిజస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

విదేశాలలోని భారతీయ విద్యార్థులు

స్వదేశాగమనం

బొంబాయి, నవంబర్ 18—

ఇండియా ప్రభుత్వం స్కాలర్‌షిప్పులమీద విదేశాలలో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకొని 45 మంది భారతీయ విద్యార్థులు ప్రత్యేక విమానంలో నేడు ఇక్కడకు వచ్చారు. సముద్ర ప్రయాణం చేయడానికి తగినపని లభించకపోవడంవలన అనేకమంది భారతీయ విద్యార్థులు ఇండియాకు రావడానికి సిద్ధమైకూడా స్టీమర్ టిక్కెట్లు దొరకక కొన్ని నెలలుగా లండన్‌లో ఆగిపోయారు. లండన్‌లోని ఇండియా హైకమిషనర్ ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన విమానంలో ఈ 45 మంది నేడు బొంబాయి చేరారు.

ఇండియాకు రావలసిన భారతీయ విద్యార్థులు ఇంకా 150 మంది లండన్‌లో వున్నారని, డిశంబరు 6 వ తేదీలోగా వీరందరిని ఇండియాకు పంపించడానికి ఏర్పాటు జరుగుతున్నవని, ఒక్కొక్క విద్యార్థికి రు 1200/ ప్రయాణపు ఖర్చుఅవుతున్నదని తెలుస్తున్నది.

బ్రిటన్ అమెరికాల గొప్ప తప్పు

డిగోల్ విమర్శ

పారిస్, నవంబర్ 18—

జర్మనీలో తిరిగి నేషనల్ సోషలిస్టుపార్టీ అధికారంలో వున్న రోజులు రావాలనే బ్రిటన్, అమెరికాలు అభిలషిస్తున్నట్లు కనిపిస్తుందని జనరల్ డిగోల్ నిన్న పత్రికా విలేఖరులతో అన్నాడు.

రర్ బొగ్గుగనులను తిరిగి జర్మనులకు ఇచ్చివేయడానికై జరిగిన ఆంగ్లో-అమెరికన్ నిర్ణయం విషయమై మీ అభిప్రాయమేమని ప్రశ్నించగా "ఈ శతాబ్దంలో బ్రిటన్, అమెరికాలు చేస్తున్న ఘోరమైన తప్పిదం ఇదే"నని ఆయన అన్నాడు.

"జర్మనీని సమైక్యంచేసి,రష్యాకు వ్యతిరేకంగా ఒక కోటవలె నిలబెట్టవచ్చునని బ్రిటన్, అమెరికాలు తలపోస్తున్నట్లున్నది. రష్యాతో ఒడంబడిక చేసుకొనడంలో హిట్లర్ ఏమీ కష్టపడలేదు. జర్మనీసమైక్యత, రష్యా ఒడంబడికకు రావడం—ఈ రెండింటిలో ప్రమాదం వుంది" అనికూడా జనరల్ డిగోల్ అన్నాడు.

కాశ్మీర్‌నుంచి ఇండియాకు పండ్ల ఎగుమతి

శ్రీనగర్, నవంబర్ 16—

గడచిన కొద్ది నెలలలోను కాశ్మీర్‌నుంచి ఇండియాకు 60 లక్షలరూపాయల విలువగల ఫలవిశేషాలు (తాజావి) ఎగుమతి చెయ్యబడిన వని, కాశ్మీర్ ప్రభుత్వం సరఫరాశాఖామంత్రి శ్రీ శ్యామ్‌లాల్ సరప్ వుద్ఘాటించాడు.

ఇంకా ఇండియాకు పళ్ళు ఎగుమతి జరుగుతూనే వున్నదనికూడా ఆయన అన్నాడు.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 20, శనివారం

ఐర్లెండు పాటిగానైనా....

బ్రిటన్‌తో తుది సంబంధాన్ని సయితం తెగత్రెంపులు చేసుకోవాలనే ప్రతిపాదనకు తొలి సమ్మతిని తెలపడానికి ఐరిష్ పార్లమెంట్‌కు అరనిముసమైనా పట్టలేదు.

అయినప్పుడు ఇట్టి నిర్ణయానికే రావడానికి ఇండియా ఎందుకు సంకోచించాలో దురూహ్యం.

ఇంగ్లండు, ఐర్లెండులు విభిన్న ద్వీపాలైనా, అవి ఇరుగు పొరుగు దేశాలు.

ఇంగ్లండు ప్రొటెస్టంట్ రాజ్యమైతే, ఐర్లెండ్ కేథలిక్ రాజ్యం కావచ్చు. కాని, అవి ఏక క్రైస్తవ మతానికి చెందినవే.

వాటి భాషలే కాక, వాటి సంస్కృతులు సయితం విభిన్నమైనవి కావచ్చు. అయినా, అవి ఏక పాశ్చాత్య నాగరికతా ప్రభావానికి లోనైనవే.

ఈ ప్రబల కారణాలవల్ల ఐర్లెండ్ బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో నిలిచినా తప్పులేదు; బ్రిటిష్ రాజును పేరుకు పెద్దగా ఒప్పుకున్నా తప్పులేదు.

ఇక, ఇండియా బ్రిటన్‌తో తనకు ఏమి సన్నిహితత్వం కలదని కామన్‌వెల్త్‌లో నిలుస్తుంది? రిపబ్లిక్‌గానైనా బ్రిటన్‌తో ఇండియా సంబంధం పెట్టుకోవలసిన ప్రాణావసరమేమిటి?

మొన్నటి యుద్ధంలో "చావు తప్పి, కన్ను లొట్టపోయిన" బ్రిటన్‌తో పొత్తువల్ల ఇండియాకు వారిగేదేమిటి? "జోగి, జోగి రాసుకుంటే, బూడిద రాలుతుంది" అని సామెత లేదా?

ఐర్లెండు పాటిగానైనా ఇండియా కరకుతనాన్ని చూపలేదా? దాని పాటిగానైనా తన కాళ్ళపైనే నిలబడలేదా?

"నిజాంలో తాత్కాలిక ప్రజాప్రభుత్వం సత్వరమే ఏర్పడాలి": స్వామి రామానంద విస్పష్ట ప్రకటన

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 18—

హైదరాబాదులో సైనిక పరిపాలనకు బదులుగా సాధ్యమైనంత త్వరలో తాత్కాలిక ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పరచడాన్ని గురించి హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు నాయకులు, న్యూఢిల్లీలో ఇండియా ప్రభుత్వ మంత్రులతోను, కాంగ్రెసు నాయకులతోను చర్చించారని నేడు ఇక్కడ తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానంద తీర్థ, సర్దార్ వల్లభభాయిపటేల్‌తో సంప్రతించిన తరువాత, నిన్న సాయంత్రం ఇక్కడికి తిరిగి వచ్చాడు. ఆయన "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ, రాజకీయంగా ఇప్పుడు ఏర్పడివున్న శూన్య పరిస్థితిని తొలగించి, దానికిబదులుగా నూతన వ్యవస్థను సత్వరమే ఏర్పరచవలసి వున్నదని అన్నాడు:

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"సంస్థానంలో శాంతి భద్రతలను నెలకొల్పే కార్యక్రమం చాలవరకు పూర్తిఅయింది. ఇక రెండుమూడు నెలలలో మిలిటరీ ప్రభుత్వం రద్దు కావచ్చును. మిలిటరీ ప్రభుత్వాన్ని రద్దుచేసినవాడే దానికి బదులుగా ఎలాంటి ప్రభుత్వం నెలకొనాలి అన్నదానిని గురించి తగు నిర్ణయం చేయవలసి వున్నది. ప్రస్తుత పరిస్థితి వింతకడగా వున్నదని చెప్పడానికి లేదు."

హైదరాబాదు రాజ్యాంగం ముసాయిదా రచనను గురించి ప్రస్తావించి, ఇండియాలో అంతర్భాగాలుగావుండే రాష్ట్రాలన్నింటికి ఒకే రకమైన రాజ్యాంగం వుండడం మంచిదని అందరూ అభిప్రాయపడుతున్నారని స్వామీజీ అన్నాడు. ఇంత మాత్రాన హైదరాబాదుకు ప్రత్యేకంగా రాజ్యాంగ పరిషత్తు ఉండనవసరం లేదనడం తన అభిమతంకాదని స్వామీజీ వివరించాడు. హైదరాబాదుకు రాజ్యాంగం ఏర్పడడం చాలా అవసరమని, ఇండియాతో సంస్థానం సమ్మేళనం కావడంవంటి ముఖ్య సమస్యలను ఈ రాజ్యాంగపరిషత్తు పరిష్కరించవలసి వున్నదని స్వామీజీ వివరించాడు.

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన జరగాలని, ఒక్క హైదరాబాదులోనే కాక, సకల భారతదేశంలోని ప్రజలు మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నారని స్వామీజీ అంగీకరించాడు.

హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తు ఏర్పడి, అసలు పని ప్రారంభమయ్యేసరికి కనీసం ఒక ఏడాదిఅయినా పట్టవచ్చునని స్వామీ రామానంద్ అన్నాడు. ప్రత్యేక ప్రయోజకవర్గాలు కావాలన్న కోరికను స్టేట్‌కాంగ్రెస్ బలపరచజాలదని వివరిస్తూ, ఇలాంటి సమస్యలన్నింటిని ప్రజలే ఎన్నుకునే రాజ్యాంగపరిషత్తు పరిష్కారానికి వదలిపెట్టడం మంచిదని స్వామీ రామానందతీర్థ అన్నాడు:

స్టేట్ కాంగ్రెస్

క్రమశిక్షణ గలిగి, ఒక్క త్రాటిపై గడవగల సభ్యులతో స్టేట్ కాంగ్రెసు సంస్థ పటిష్టం కావలసివున్నదని రామానందతీర్థ అన్నాడు.

కొంతమంది స్టేట్‌కాంగ్రెస్ సభ్యులమీద, ప్రతినిధులమీద క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయాన్నిగురించి ప్రస్తావించిస్వామీజీ ఇలా అన్నాడు: స్టేట్ కాంగ్రెసు ఆదేశాన్ని శిరసావహించి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించనివారిపైననే ఈ చర్య తీసుకొనబడుతున్నది. ఇది కాంగ్రెస్ సంస్థనుంచి వారిని పూర్తిగా తొలగించివెయ్యడంకాదు: కొంతకాలంవరకు ఏ పదవులకూ ఎన్నికలలో నిలబడకూడదని వారిపై ఆంక్ష విధించడంమాత్రమే. అందువల్ల వారిమీద తీసుకున్నచర్య చట్టబద్ధమూ సక్రమమూ అయినది.

స్వామీజీ ఇంకా ఇలా అన్నాడు. అభిప్రాయభేదాలు వుంటే వుండవచ్చు కాని, ఎవ్వరూ వినాశాత్మకమైన విమర్శలకు పూనుకోకూడదు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో తమపై పడిన గురుతర బాధ్యతను గుర్తించి ప్రతివారు తాము ప్రసంగించబోయేముందు నిగ్రహాన్ని ప్రదర్శించవలసిందని స్వామీజీ విజ్ఞప్తి చేశాడు.

అఖిల హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సమావేశం నవంబర్ 30 వ తేదీని జరుగనున్నది. ఈ సభకు మొత్తం 332 మందిలో ఆరవవంతు సభ్యులు హాజరు కారని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెసు పోరాటంలో పాల్గొనకుండా వున్నారనీ క్రమశిక్షణచర్య గైకొనబడిన 60 మంది సభ్యులకు ఎట్టి ఆహ్వానములను పంపించ లేదని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

రజాకార్ వంస్థలో కార్యకర్తలుగా పనిచేసిన వారిని, ఆర్. యస్. యస్. సభ్యులను ప్రభుత్వోద్యోగులను, పెన్షన్‌దారులను, బిరుదులు పదవులు కొననివారిని, స్టేట్‌కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులుగా చేర్చుకొనకుండ వుండడానికి స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నేడు నిశ్చయించింది. సభ్యులను చేర్పించడానికి ఇతర విషయాలను గురించి తగు నియమావళిని రచించడానికి శ్రీ డి. డి. బిందు, మాడపాటి రామచంద్రరావు, గోవిందప్రసాద్ గార్లతో స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నేడు ఒక ఉపసంఘాన్ని నియమించింది.

సంస్థానంలో ఖద్దరు ప్రచారం చెయ్యడంకోసం శ్రీ కృష్ణమాచారి జోషీ అధ్యక్షతను, మరి ఐదుగురు సభ్యులతో ఖాదీసమితి ఉపసంఘాన్ని కూడా స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ నేడు నియమించింది.

డైరీలు వ్రాయడం ఘోర ప్రమాదం

జపాను యుద్ధ నేరస్థుని ఉదంతం

టోకియో, (టపాద్వారా) నవంబర్ 16—

హిడేకి టోజో మున్నగు 25 మంది జాపనీస్ యుద్ధ నేరస్థులు శిక్షలు పడ్డ సందర్భంలో, ఎవరైనా తమ స్వంత డైరీని వ్రాసుకొనడంలో కూడా జాగ్రత్తగా వుండాలనే విషయం రుజువైంది.

నేరస్థులలో ఒకడైన చక్రవర్తి సంహాదారుడు మార్క్విస్ కోయిచి కిడో స్వంత డైరీయే అతడి కొంప ముంచిందని విచారణ సమయంలో కోర్టులోవున్న పరిశీలకులు భావించారు.

ప్రతిరోజు రాత్రిపూట శ్రద్ధవహించి ఆడైరీని వ్రాసుకొని వుండకపోతే బాగుండిపోవని ఇప్పుడు కిడో విచారిస్తూ వుండాలంటున్నారు.

ఈ డైరీలో పేర్కొనబడ్డ చాలా విషయాలను కోర్టులో సాక్ష్యంగా తీసుకున్నారు.

డైరీలోని విషయాలనుబట్టి, హిరోహిటో చక్రవర్తికి ఇతడు కొన్ని విషయాలను చెప్పదానవైనా దాని వుండాలనీ, లేదా అప్పుడు సమాధానమైనా చెప్పి వుండాలనీ న్యాయస్థానంవారు కిడోపై ఆరోపణ చేశారు. టోజోను ప్రధాన మంత్రి పదవికి సిఫారసు చేసినవాడుకూడా కిడో అని ఈడైరీనిబట్టి తెలుస్తున్నది.

పోతే, కిడోను గురించి ఒక మంచిమాట మాత్రం అంటున్నారు—అతడి డైరీ సాక్ష్యానికి అత్యుత్తమంగా ఉపకరించింది.

చెన్నపురిలోని పరిశ్రమలకు సరఫరా చేసే విద్యుచ్ఛక్తి రేటు నూటికి పదిపాళ్ళు పెంచేవిషయమై ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

జమీందారీలలో శిస్తులు

కొన్ని ఎస్టేట్లలో రైత్వారీ రేట్లమేరకు హెచ్చించడం అన్యాయమని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో విమర్శ

మద్రాసు, నవంబర్ 19—

జమీన్ రైతుల శిస్తుభారం తగ్గించడానికి జమీలలో శిస్తు తగ్గింపుచట్టాన్ని తయారుచేసిన ప్రభుత్వం, ప్రాంతీయ రైత్వారీ రేట్లమేరకు, కొన్ని ఎస్టేట్లలోని శిస్తులను పెంచడానికి వీలుగా జమీందారీ బిల్లులో అవకాశం కలిగించడం పరమ అన్యాయం అని శ్రీ బి. వి. నారాయణస్వామినాయుడు గారు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జమీందారీ బిల్లుపై చర్చ సందర్భంలో హెచ్చరిక చేశారు.

జమీందారీబిల్లుపై మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే రెండవ రోజు చర్చనేడు ప్రారంభమైంది. శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు, ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ మాట్లాడిన తరువాత సభ్యులు ఫలహారాలకు లేచారు.

చర్చ ప్రారంభంలోనే అధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు మాట్లాడుతూ నేటి సాయంకాలం నాలుగున్నరవరకు కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, రేపు మధ్యాహ్నం 12 గంటలనుంచి మాత్రమే జరుగుతుందని ప్రకటించారు.

నేటి చర్చను శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రారంభించారు. జమీందారీ బిల్లు ప్రతిపాదింపబడిన నాటినుండి, సెలక్టుకమిటీ నివేదిక తయారగులోగా కొందరు ఒత్తిడికి రెవిన్యూ మంత్రి లొంగిపోవడంవల్ల బిల్లులో అనేక మార్పులు 1936 నాటి ఈనాముల మినహాయింపు ఇందులో ముఖ్యమైనదని అన్నారు.

జమీందారీల రద్దుబిల్లుగాకుండా ఈనాముల రద్దుబిల్లు ప్రత్యేకంగా తయారుచేయడం మరింత క్లిష్టతరం కావచ్చునని అన్నారు. ప్రభుత్వం ఈవిధంగా చేయడం మధ్యదళారీలను బలపరచడమేగాని, రైతులకు మేలు కలగజేయడంకాదని చెప్పారు.

జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహార మొత్తాన్ని నగదురూపంలోనే చెల్లించాలని, బాండు రూపంలో చెల్లించరాదని, ఆదాయ ప్రభుత్వ రెవిన్యూనుంచి చెల్లించాలిగాని, పురోభివృద్ధి కార్యక్రమాలకు కూడబెట్టిన రిజర్వునిధినుండి ముట్టచెప్పకూడదని ఇండియా ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ అభిప్రాయపడుతున్నట్టు కలకత్తా పత్రికలో ప్రకటింపబడిందని, కనక "ఈశాసనంకోసం ఎంత కష్టపడినా చివరకు అమలు జరగని స్థితి ఏర్పడవచ్చునని" హెచ్చరిక చేశారు.

తరువాత ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలోని ప్రధానోద్దేశానికి, మద్రాసు ప్రభుత్వం చేయతలపెట్టిన భూస్వామ్య సంస్కరణలకు ఎక్కడా పోలికలేదని అన్నారు; ఇలాంటి వానివలన మధ్యదళారులు మరొక రూపంలో తమ హోదాను నిలబెట్టుకోగలరని హెచ్చరికచేశారు.

ఇలాంటి బిల్లులవలన జమీందారులు ఈనాందారులే గాకుండా వేలకొలది మీదరైతులు కూడా అనేక కష్టనష్టాలకు గురికాగలరని అన్నారు. అనేక వైజ్ఞానిక, ధర్మసంస్థలు నామరూపాలు లేకుండా పోవుస్థితి వస్తుందని చెప్పారు.

ఇలాంటి శాసనాలవలన వేలకొలది ఎకరాల బంజరుభూములు ప్రభుత్వం స్వాధీనం కాగలవని, వాటిని ప్రభుత్వం తమ అనుయాయులకు, స్నేహితులకు, అభిమానులకు ఇవ్వడానికి వీలు కలగడం మినహా మరొక ప్రయోజనం కూన్య మన్నారు.

1802 లో భూస్వామ్యాలకు సంబంధించిన శాసనాలు చేసినప్పుడు దేశంలో ఎలాంటి అలజడి కలిగిందో, ఈ బిల్లు శాసనం అయిన వెంటనే అంతకు మించిన అలజడి రాగలదని హెచ్చరించారు.

కుండా నవ్యమైన, సర్వజన శ్రేయస్కరమైన సాంఘిక వ్యవస్థ నెలకొల్పడమే మా ఉద్దేశ్యం" అనికూడా ఈ సందర్భంలో మంత్రి కళా వెంకటావుగారు అన్నారు.

డాక్టర్ జాన్ ప్రశ్నలు అడగడం పూర్తికాగానే చర్చను ప్రారంభించవలసిందని సభ్యులను అధ్యక్షుడు కోరాడు.

దీనిపై శ్రీ బి. వి. నారాయణస్వామినాయుడుగారు జమీందారీ బిల్లుపై చర్చ ప్రారంభించాడు. జమీన్ రైతుల జిరాయితీ హక్కులు ఎస్టేటులాండు ఆక్టుద్వారా కాపాడబడినవని, ఈ మధ్యను చేయబడిన జమీలలో శిస్తుతగ్గింపు చట్టంప్రకారం జమీలలో రైత్వారీ రేట్లకు శిస్తులు వసూలు జరుగుతున్నదని, అలాంటప్పుడు ఇంకా జమీందారీబిల్లు వలన రైతులకు కలిగేలాభం ఏమిటో తనకు అర్థంకావడంలేదని అన్నారు. బిల్లులోని క్లాజులను జాగ్రత్తగా పరిశీలిస్తే, రైతుకు లాభంకలిగే సూచనలు ఎక్కడా లేవని చెప్పారు. అంతేగాకుండా జమీందార్ల కింద రైతులు అనుభవిస్తోంచే హక్కులను ప్రభుత్వం ఈ బిల్లుద్వారా లేకుండా చేస్తున్నదని అంటూ రైత్వారీ రేట్లకంటె తక్కువగా వున్న జమీశిస్తులను రైత్వారీ రేట్ల మేరకు పెంచడానికి జమీలలో శిస్తు తగ్గింపుచట్టం ప్రకారం అధికారం లేదని, కాగా జమీందారీ బిల్లు ప్రకారం ఆ హక్కునుకూడా పొందబూస్తున్నదని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో జమీందారీ బిల్లువలన జమీన్ రైతులకు ప్రయోజనం ఏమిటి? అని ప్రశ్నించారు.

శిస్తుల హెచ్చింపు

దీనిపై రెవిన్యూమంత్రి కలగజేసుకొని నిర్దిష్ట సూత్రాల ప్రకారం రైత్వారీ సెటిల్‌మెంటులు జరిగినవని, వాటినే జమీలలోకూడా అమలు పరచాలని ప్రభుత్వం ఉద్దేశించిందని, తక్కువ రైత్వారీరేటును అన్ని ప్రాంతాలలోనూ ఒకేవిధంగా అమలు జరపాలనే ప్రభుత్వ లక్ష్యమని, కొన్ని సందర్భాలలో జమీశిస్తురేట్లు హెచ్చినా మొత్తంమీద రైతుకు లాభదాయకమేనని అన్నారు.

దానిపై శ్రీ నారాయణస్వామినాయుడుగారు మాట్లాడుతూ రెవిన్యూమంత్రి ఎంత చెప్పినప్పటికీ, కొన్ని ఎస్టేట్లలో జమీశిస్తులకంటె ఎక్కువగావున్న రైత్వారీ శిస్తులు వసూలు చేస్తున్నారని, కనక ఏవిధంగా సూచినా అది జమీన్ రైతుకు అన్యాయమని పేర్కొన్నారు.

ఇంతలో శ్రీ సి. ఎస్. ముత్తురంగమొదలియార్ కలగజేసుకొని జమీందారులు శిస్తులను విపరీతంగా పెంచుతున్నారనే నెపంతో జమీన్ రైతు క్షేమానికి ఈ బిల్లు తయారుచేసినా కొన్ని ఎస్టేట్లలో శిస్తురేట్లు ఏమాత్రం పెంచడం జరగలేదని చెప్పారు.

పిమ్మట శ్రీ నారాయణస్వామి నాయుడుగారు మాటాడుతూ, జమీలలో శిస్తు తగ్గింపు చట్టంలో ప్రభుత్వం అనుసరించిన ప్రధాన సూత్రానికి, జమీందారీ బిల్లులో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పరస్పర విరుద్ధంగావున్నదన్నారు. కేవలం "యజమానుల" మార్పిడికి మాత్రమే ఈ బిల్లు ఉపయోగపడుతుందని అన్నారు.

జమీందారులకు చెల్లించే నష్టపరిహారాన్ని గురించి మాట్లాడుతూ జమీందారుల తొలగింపుకు మద్రాసు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, పద్ధతులను, బర్మా ప్రభుత్వం అవలంబిస్తున్నదని ఉద్ఘాటించారు.

నష్టపరిహార మొత్తాల నిర్ణయంలో జమీందారు ఈనాందారు అభేదాన్ని ప్రభుత్వం పాటిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. జమీందారు సాలుసరి నికరదాయానికి 25 రెట్లు నష్టపరిహారంగా యిస్తూ, ఈనాందారుకు 30 రెట్లు యివ్వడంలో గల గూఢార్థం ఏమిటని అన్నారు. అధికారాలలో వుండి, మేధావంతులైన ఒక వర్గంయొక్క ప్రచార ఫలితమే ఇది అన్నారు. ఈనాముదారుల వాదనలకు ప్రభుత్వం తలఒగ్గకుండావుంటే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం తీసుకొనే చర్యలను హృదయపూర్వకంగా ఆమోదించి వుండేవాడినని కూడా చెప్పారు.

శ్రీ బి. శ్రీరామారావుగారు మాట్లాడుతూ ఈనాముదారు, జమీందారు బేధాన్ని పరిగణిస్తూ నష్టపరిహారం చెల్లించడం న్యాయమేనని, వీరిద్దరికి ఏ విధంగానూ పోలికలేదని చెప్పారు. అసలు జమీందారీలు, ఈనాములను రద్దుచేయడానికి రెవిన్యూమంత్రి ఒకే బిల్లును తయారుచేయకుండా వున్నట్లయితే ఇప్పటికి అసలు జమీందారులు తొలగింపబడేవారని చెప్పారు.

శ్రీ సి. ఎస్. ముత్తురంగ మొదలియార్ ఒక రకమైన ఈనాముదారుగా మాట్లాడుతున్నానని అంటూ పెన్షన్‌దారులకు, ప్రభుత్వం పెన్షన్ ఇవ్వకుండావుంటే, ఈనాందారులనుకూడా ఈనాములనుంచి తొలగించవచ్చునని అన్నారు.

తరువాత జమీందారీ బిల్లుపై చర్చ నేటికి వాయిదా వెయబడింది.

గురువారంనాటి చర్చ

మరికొన్ని వివరాలు

మద్రాసు నవంబరు 20—

నిన్నటి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో జమీందారీబిల్లుపై చర్చ ప్రారంభమైనప్పుడు ప్రతిపక్షనాయకుడు డాక్టర్ జాన్ అడిగిన ప్రశ్నలకు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు చెప్పిన సమాధానాలను అందినంతవరకు ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

మిగతా ప్రశ్నలను నేడు ప్రకటిస్తున్నాం —ఎడిటర్.

ప్రశ్న:— బిల్లు ప్రకారం జమీందారులకు ప్రభుత్వం చెల్లిస్తున్న నష్టపరిహారం, మార్కెట్ విలువప్రకారం చెల్లించవలసిన మొత్తానికి గల నిష్పత్తి ఎంతో చెప్పుతారా?

సమాధానం:— ప్రస్తుతం చెప్పతగిన ఆధారాలు ఏమీ లభించలేదు.

ప్రశ్న:— ఈబిల్లు శాసనంఅయితే ప్రభుత్వం చెల్లించవలసిన నష్ట పరిహార మొత్తం ఎంత వుంటుందండీ?

సమాధానం:— ప్రభుత్వం దగ్గరవున్న లెక్కల ప్రకారం కొంచెం అటూ ఇటుగా, అంచనా వేయగా జమీందారులకు పన్నెండుకోట్లు, ఈనాము ఎస్టేటుదార్లకు అయిదుకోట్ల రూపాయలు చెల్లించవలసి వుంటుందని తేలింది.

శ్రీ రామనాథ చెట్టియార్:— ఈ మొత్తం నగదుగా ఇస్తారా లేక నోట్ల వ్రాసి ఇస్తారా?

సమాధానం:— బిల్లులో పేర్కొన్న ప్రకారం ప్రభుత్వం తయారుచేసిన రూల్సునుబట్టి చెల్లిస్తాం.

జమీలలోని శిస్తులను రైత్వారీరేట్ల మేరకు తగ్గించి వసూలుచేసే మొత్తంలో నూటికి పదివంతులకు తక్కువగానే ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే ఎస్టేట్లలోని శిస్తువసూలుకు ఖర్చు అవుతుందనికూడా అంచనా జరిగిందని ఈ సందర్భంలో రెవిన్యూ మంత్రి వివరించారు.

ఇండియాలో నేడు జరుగుతున్న భూస్వామ్య సంస్కరణలను బలపరుస్తాడని కలకత్తాలో అనుకొని "మిస్టర్ చర్చిల్" జమీందారీల రద్దును బలపరుస్తున్నాడనికూడా చెప్పారు.

"ఏవిధంగాను హింసాయుతమైన విప్లవంజరగకూడదు

886 సానుల బరువుగల సొరచేప

మద్రాస్, నవంబర్ 18—

నిన్న అడియాంపట్నంవద్ద 18 అడుగుల నాలుగు అంగుళాల పొడవు, తొమ్మిది అడుగుల రెండు అంగుళాల చుట్టు కొలతగల ఒక పెద్ద సొరచేప వలలో చిక్కుకొన్నది. ఇది 886 సానుల బరువు వున్నది. దీనినుంచి 280 సానుల నూనె తీశారు

"సర్దోషిని"

అన్నతో తనకు సంబంధం లేదని గోపాల్ గాడ్సే వాఙ్మూలం

న్యూఢిల్లీ, నవంబర్ 18—

"నాకు ఏ పాపం తెలియదు. ప్రాసిక్యూషన్ చెబుతున్నట్టు కుట్రతో నాకు సంబంధం లేదు." అని గాంధీజీ హత్యాభియోగంలో ఆరవ ముద్దాయి గోపాల్ వినాయక్ గోడ్సే నేడు వాఙ్మూలం చెప్పారు.

"నా అన్న నాథూరాం గోడ్సేతో నేను ఏవిధో సంబంధం వదులుకున్నాను. నాకు భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు వున్నారు. ఏడు సంవత్సరాలు ప్రభుత్వంమీద భక్తి ప్రపత్తులు కలిగి యుద్ధంలో పనిచేశాను. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో విదేశాలకుకూడా వెళ్ళాను" అని కూడ గోపాల్ గోడ్సే చెప్పారు.

నన్ను మోసపుచ్చి, బొంబాయి పోలీసులు అన్యాయంగా అరెస్టుచేసి లేనిపోని కుట్రలను ఆరోపించారు."

"జనవరి 26 వ తేదీన కిర్కీలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో నా డ్యూటీలో మామూలుగా చేరాను. ఫిబ్రవరి నాల్గవతేదీవరకు ఆఫీసుకు వెడుతూనే వున్నాను. ప్రజలు గుంపులుగుంపులుగా దౌర్జన్యాలు చేయడం ప్రారంభించినప్పుడు కిర్కీ పోలీసుల సహాయం నేను కోరాను. బ్రాహ్మణ వ్యతిరేకవర్గాల దౌర్జన్యాలనుండి కాపాడతామనే నెపంతో ఆ పోలీసులు అయిదవ తేదీన నన్ను బొంబాయి తీసికొని వెళ్లారు. రెండవరోజున నన్ను డిటెన్ చేశామని చెప్పారు. గాంధీజీ హత్యాభియోగ సందర్భంలో అరెస్టు చేశామన్నారు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది."

ఇన్‌ఫ్లేషన్ నివారణకు ఇండియా ప్రభుత్వం కృషి

విఫలంకాకతప్పదని జయప్రకాశ్ విమర్శ

కాశీ, నవంబర్ 18—

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ, సమ్మెలకు దిగవద్దని తాను దేశంలో కార్మికులందరికి ఇప్పటివరకు సలహా చెబుతూ వుండేవాడినని, కార్మికులపట్ల ఇండియా ప్రభుత్వం వైఖరిలో పెద్ద మార్పు కానవచ్చినందున, కార్మికులందరికి, ఇప్పుడుకూడా అదే సలహా చెప్పలేనని అన్నారు.

తూర్పు ఇండియా రైల్వే కార్మికుల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా ఇలా అన్నారు: "కార్మికుల శ్రేయస్సుకు భంగకరంగా ఇండియాప్రభుత్వం ఏమీ చేయబోదనే గాఢవిశ్వాసం నెలకొనివుండేది కాని, ఇన్‌ఫ్లేషన్ నానాటికి పెరిగిపోతూవుండడం వల్ల కార్మికుల కడగండ్లు ఇనుమడిస్తున్నవి."

"కార్మికులకు, తమ జీవన భృతికోసం పోరాడే హక్కు వున్నది. సమ్మెలు చెయ్యడంకూడా గాంధీజీకి అత్యంతప్రియతమమైన అహింసావిధానాన్ని అనుసరించడమే. కాని, ఇప్పుడు కాంగ్రెసుప్రభుత్వం కార్మికుల జన్మహక్కులకు భంగకరంగా వుండే శాసనాలను ఆమోదిస్తున్నది కనుక, కార్మికులు ఈ సమయంలో నిస్సహాయులుగా వున్నారంటే, వారు చిరకాలం దాస్యంలో పడివుండకతప్పదు.

ఈ సమస్యనుగురించి తగు సమాలోచనలు జరపడంకోసం దేశంలో వివిధ కార్మికసంస్థల నాయకుల సమావేశం ఒకటి నవంబర్ 27, 28 తేదీలలో బొంబాయిలో ఏర్పాటుచేయబడింది.

చాలాకాలం గడచిన తరువాత ఇండియా ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌ఫ్లేషన్ వ్యతిరేక విధానాన్ని పరిశీలిస్తే, కార్మికుల ఆశ్మరక్షణ కోసం సమాయత్తం కావలసిన తరుణం ఆసన్నమైంది. ఇప్పుడు తాము ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి అనుసరించదలచుకున్న విధానం విఫలమైపోక తప్పదని ఇండియా ప్రభుత్వానికి నేను హెచ్చరించ దలచుకున్నాను. తమ స్థితిగతులను అభివృద్ధి చేసుకోవడం కార్మికుల ఏ ఆందోళనను ప్రారంభించకుండా వారి చేతులను కట్టివేయడం మనకు సాధ్యం కాదు. దేశంలో కార్మికుల స్థితిగతులను అభివృద్ధి చెయ్యడానికి తమ దగ్గిర డబ్బు లేదని ఇండియా ప్రభుత్వం అంటున్నది కాని, అదే సమయంలో గవర్నర్ జనరల్‌కు తదితర ఉద్యోగులకు అనేక వేల రూపాయలను జీతాలుగా ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం సంకోచించడంలేదు దేశం గౌరవ మర్యాదలను కాపాడడంకోసం గవర్నర్ జనరల్ వెనుకటి సాంప్రదాయాలనే అనుసరించవలసి వున్నదని ఇండియా ప్రభుత్వం వాదిస్తున్నది అయితే దేశంలో కార్మికులందరు నగం మాడిన పొట్టలతో మలమలమాడుతూ వుంటే ప్రభుత్వానికి ఆ పరిస్థితి ఎట్లు గౌరవప్రదం కాగలదు."

మద్రాస్ సిటీ సివిల్ కోర్టు

కేసుల విచారణ విషయంలో ప్రభుత్వం కొత్త నిర్ణయం

మద్రాస్, నవంబర్ 17—

పదివేల రూపాయలకు మించని ఆస్తిపాస్తుల విషయంలో ఏర్పడిన వివాదాలను మద్రాస్ సిటీ సివిల్ కోర్టు డిసెంబర్ ఒకటవ తేదీనుంచి విచారించవచ్చునని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

మద్రాస్, నవంబర్ 17—

నాన్-పవర్ ఫ్యాక్టరీస్ ఆక్టు (1947) 1949 జనవరి ఒకటవతేదీనుంచి చెన్నరాష్ట్రమంతటా అమలులోకి రాగలదని ప్రభుత్వం ప్రకటించింది.

1వ పేజీ తరువాయి

పాలస్తీనా

రాజకీయ సమస్యలసంఘం డెన్మార్క్, నార్వే, ఉరుగ్వేలు ప్రతిపాదించిన తీర్మానంపై ఓటింగు ప్రారంభించినవి. ఉపోద్ఘాతంపై వోటింగ్ పూర్తి కాకుండానే, జనరల్ అసెంబ్లీ సమావేశంలో రాజకీయ సమన్వయసంఘం అంతర్జాతీయ సంకాస నివేదికపై చర్చ జరగనున్నందున, సమావేశం రేపు సాయంకాలానికి వాయిదా వేయబడింది.

రేపు సాయంకాలం తిరిగి సిటింగ్ కొనసాగుతుంది.

"చర్చలు వెంటనే ప్రారంభించండి"

యూదు అరబ్ పక్షాలకు మధ్యవర్తి బంఛ్ లేఖ

పారిస్ నవంబర్ 18—

పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంఛ్ ఇజ్రాయల్ ప్రభుత్వానికి, ఏడు అరబ్ రాజ్యాలకు ప్రత్యేకంగా లేఖ వ్రాస్తూ, భద్రతా సంఘం చేసిన ఉత్తరువు ప్రకారం పాలస్తీనా శాశ్వత శాంతిస్థాపనకై సంభాషణలు ప్రారంభించవలసినదిగా ఆదేశించాడు.

ముఖాముఖీ చర్చలవల్ల ఉభయపక్షాల కోరికలు నెరవేరగల వన్నాడు.

పాలస్తీనాలో శీఘ్రంగా శాశ్వతంగా యుద్ధ చర్యలు విరమింపజేయడానికి చేరతీయాలని భద్రతా సంఘం తన ఉత్తరువులో సూచించిన ఈ చర్చలు ప్రారంభం కావడానికి తాను మధ్యవర్తిగా వ్యవహరించగలనని డాక్టర్ బంఛ్ తెలియజేశాడు.

సంభాషణలు సక్రమంగా ప్రారంభం కాగల విధానంపై తమ అభిప్రాయాలను తెలియజేయవలసినదిగా ఇజ్రాయల్, ఈజిప్టు, సిరియా, లెబనాన్, ఇరాక్, ట్రాన్స్‌జోర్డాన్, ఎమెన్, సౌది అరేబియా రాజ్యాలను కోరాడు.

నెగెవ్‌నుంచి సేనల ఉపసంహరణకు పెట్టిన గడువు రేపు ముగుస్తుంది. కాగా ఇజ్రాయల్ సంభాషణల ప్రారంభానికి సమ్మతిని నెగెవ్ నుంచి తన సేనల ఉపసంహరణకు తిరస్కృతిని వెంటనే తెలియజేయగలదని అనేకులు భావిస్తున్నారు.

ఎనిమిది రాజ్యాల విదేశాంగమంత్రులకు డాక్టర్ బంఛ్ తన లేఖలో ఈ విధంగా తెలియజేశాడు:

"పాలస్తీనాలో యుద్ధం వెంటనే విరమింపజేయాలని భద్రతాసంఘం తన తీర్మానంలో సూచించింది.

"ఈ తీర్మానాన్ని అమలుజరపడానికి అన్ని రాజ్యాలుకూడా ఏలాటి విధానాన్ని సందర్భంలో అనుసరించడం యుక్తమని పొసగున్నవో తెలుసుకోవడం అవసరం. యుద్ధవిరమణను సాధించడం వల్ల మీ యూలను త్వరలో తెలియజేయవలసినదిగా కున్నాను."

ఇజ్రాయిల్ రక్షణకు బిడోయిన్ నాయకుల వినతి

15,000 మంది అరబ్ ప్రజల ప్రాతినిధ్యం వహించే ముగ్గురు బిడోయిన్ నాయకులు, 16 గురు షేక్‌లు తమకు రక్షణ వీయవలసినదిగా ఇజ్రాయల్ ప్రభుత్వాన్ని కోరారు.

ఈజిప్షియన్ శ్రేణులనుంచి వీరు పారిపోయి వచ్చి, బెర్‌సీబానుంచి గజావరకు వున్న భూమిని వ్యవసాయం చేసుకొనడానికి, అయూదా దరించి పోలీసు విధులు నిర్వర్తించడానికి, తమకు అనుమతివిమ్మనికోరి కొన్ని పత్రాలపై సంతకాలు చేశారు.

బ్రిటన్ జోక్యం లేకుంటే-

అమెరికా, స్పెయిన్‌లకు ఏనాడో సమాధానం కుదిరివుండేది

జనరల్ ఫ్రాంకో ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 17—

"బ్రిటన్ జోక్యం కలిగించుకోకుండా వున్నట్లయితే, స్పెయిన్, అమెరికాల మధ్య సమాధానం ఏనాడో కుదిరివుండేది" అని జనరల్ ఫ్రాంకో తను విలేఖరితో ఇంటర్వ్యూ సందర్భాన అన్న మాటలు "న్యూస్ వీక్" పత్రిక రేపటి సంచికలో ప్రకటించనున్నది.

సైనికంగా అమెరికా, స్పెయిన్‌లో సంబంధ బాంధవ్యాలకు యత్నించాలన్న సూచనలపై జనరల్ ఫ్రాంకో ఈ విధంగా అన్నాడట:

"స్పెయిన్ తన ప్రజాభిమతానికి అనుగుణంగా అంతర్జాతీయపుఒడంబడికలను మాత్రమే చేసుకోగలదు. ద్వితీయ ప్రపంచసంగ్రామం ముగిసినప్పటినుంచీ, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు స్పెయిన్‌పట్ల అలక్ష్యభావంతోనే వున్నవి. అమెరికా స్పెయిన్‌లమధ్య సమాధానం సంభవమనే నా విశ్వాసం."

"పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్ ద్వారా గాక, అమెరికాతో స్వయంగా సంప్రతింపులు జరపడం స్పెయిన్‌కు ఇష్టమేనా" అని అడుగగా జనరల్ ఫ్రాంకో ఈ విధంగా అన్నాడట:

"తప్పకుండా. ఇంగ్లండు తప్పితే పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌లో ఏమి వుంది?"

"రవీంద్రకవి" కంచు విగ్రహం

వాల్తేరులో శ్రీ గోపాలరెడ్డిగారిచే ఆవిష్కరణ

వాల్తేర్, నవంబర్ 15—

ఆంధ్రా యూనివర్సిటీ పట్టప్రదానోత్సవం ఈసారి డిసెంబర్ 11 వ తేదీని జరుగుతున్నది. ఈ సందర్భంలో యూనివర్సిటీ ఆర్ట్సు కాలేజీలో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు రవీంద్రకవి కంచు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

జపానులో తిరిగి ప్రతిష్టంభన?

అక్రమబాధికారులపై ప్రధాన మంత్రి విమర్శ

టోకియో, నవంబర్ 18—

జపనీస్ ప్రధాని షిగేరు యోషిదా ఒక ప్రకటనచేస్తూ, మిత్రరాజ్య ప్రధాన కార్యాలయంలో జపాను ప్రభుత్వం తరపున ప్రధాన ప్రతినిధి జనరల్ విట్నీ ప్రకటనలను తన పార్టీ సభ్యులు సరకు గొనవద్దని హెచ్చరించారు.

అందుమూలంగా కొత్త రాజకీయ విషమ సమస్య ఏర్పడగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

"దైనిచి సింబున్" దిన పత్రికలో డెమోక్రాటిక్ లిబరల్‌పార్టీ నాయకుడు యోషిదా చేసిన ప్రకటన ఇది:

"జనరల్ మెకార్థర్‌ను విశ్వసించి మన రాలిటిక్స్ సాధనకై సభ్యులు కృషి చేస్తారని నమ్ముతున్నాను.

"సమ్మెలను నిషేధిస్తూ జనరల్ మెకార్థర్ ప్రతిపాదించిన పబ్లిక్ సర్వీస్ బిల్లు మున్నుగునవి ఆమోదించబడ్డ తరువాత పార్లమెంటును రద్దు చెయ్యాలనే ప్రభుత్వ విధానం మార్పుచెందలేదు."

ప్రధానమంత్రి ప్రకటనను డెమొక్రాటిక్ లిబరల్ పార్టీవారు ధ్రువపరచారనీ, ఈ ప్రకటన తమకు అపకారం చెయ్యగలదని, అక్రమబాధికారులు భావించడం తర్కమనీ అమెరికన్ పరిశీలకులన్నారు.

జనరల్ మెకార్థర్‌కు సన్నిహిత సంబంధాలు గలవారు జనరల్ విట్నీ, యోషిదాతో తనకు ఏవిధాలు కలవనే సంగతిని దాచలేదు.

ప్రస్తుతం మంత్రివర్గంలో గలవారికి పార్లమెంటులో మెజారిటీలేనందున, ఈ పార్లమెంటు రద్దు చెయ్యబడగలదనీ, న్యాయానికి ఈ పార్లమెంటు అధికారంలో వుండదానికి తగదనీ, ఈ మంత్రివర్గం అక్రమబాధికారులచే ఏర్పాటు చెయ్యబడ్డదనీ విదేశాలలో విమర్శలు జరుగుతున్నాయి.

అమెరికా బెదిరింపు

పశ్చిమ యూరప్ కలిసిరాకపోతే తిరిగి అలగగలదట

పారిస్, నవంబర్ 18—

అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ విదేశ వ్యవహారాల నిపుణుడు జాన్ ఫాస్టర్‌డ్యూల్స్ నేడు పారిస్‌లోని అమెరికన్ క్లబ్‌లో ఉపన్యసిస్తూ, యూరపియన్ రాజ్యాలు తమలో తాము ఐకమత్యాన్ని సాధింపలేకపోతే, అమెరికా తిరిగి "ఎవరెలా తగలబడితే నాకు దేనికి?" అనే వైఖరిని (ఐసోలేషనిజం) అవలంబించడం జరగవచ్చునని హెచ్చరించారు.

యూరపియన్ రాజ్యాలు ఐకమత్యాన్ని సాధించాలని ఉద్బోధిస్తూ ఇంకా యిలా అన్నారు:

"స్వాతంత్ర్య రక్షణకు బలియై, విశేష సహాయపడగల పశ్చిమ యూరప్‌లో అమెరికా సన్నిహితత్వాన్ని ఇతోధికంగా పెంపొందించుకోవడం అవసరమని అమెరికా గ్రహించింది. అయితే, నిరంతరం యుద్ధ ప్రమాదాన్ని కలిగించేటట్టుగా పశ్చిమ యూరప్‌రాజ్యాలు తమలోతాము విభేదాలు కలిగివుంటే, జాతితో పాటే అమెరికాకూడా ప్రమాదంలో పడేటట్లు సంబంధబాంధవ్యాలను పెట్టుకోరాదు."

గత 38 సంవత్సరాల అనుభవంబట్టి, యూరపియన్ రాజ్యాల అనైకమత్యం వల్లనే నిరంకుశ పరిపాలకులైన దురాక్రమణదారులకు అవకాశం కలిగినట్లు రుజువైనదనీ, మార్షల్ ప్రణాళిక మూలంగా యూరపియన్ రాజ్యాలలో ఐకమత్యం పొందగల అవకాశం కలదనీ అన్నారు.

లక్నో, నవంబర్ 18—

మిస్టర్ సాదిక్ అలీ పది సంవత్సరాలు అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో ఆయన సేవలను ప్రశంసిస్తూ, ఆయనకు వెయ్యిరూపాయలు ఖరీదు గల రేడియో సెట్టును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారు బహూకరించారు.

1 వ పేజీ తరువాయి

చైనా యుద్ధం

విమానదళాలే ఈ విజయాలకు కారణమని తెలుపుతున్నారు.

నాన్‌కింగ్‌లో యుద్ధమంత్రివర్గం

నాన్‌కింగ్‌లో ఒక విధమైన యుద్ధ మంత్రివర్గం ఏర్పాటుచెయ్యబడుతూవుంది.

కోమింగ్‌టాంగ్ పార్టీ అధ్యక్షుడు, సెక్రటరీ జనరల్ ఇరువురి కృషి ఫలితంగాను ఏర్పడ్డ ఈ మంత్రివర్గమే ఇక అంతిమయుద్ధాన్ని నడుపుతుంది.

ఇప్పటికే వేలకువేలుగా నాన్‌కింగ్ నుంచి ప్రజలు ఖాళీచేస్తూనే యున్నారు.

ఫ్లయింగ్ టైగర్స్ విమానదళం

చైనీస్ ప్రభుత్వ సైన్యాల సహాయం కోసం మేజర్ జనరల్ చెనాల్ట్ నాయకత్వంలో ఏర్పడనున్న "న్యూఫ్లయింగ్ టైగర్స్ విమానదళం"లో పనిచెయ్యడానికి అనేక వందలమంది అమెరికనులు ముందుకు వచ్చారని తెలుస్తున్నది.

షాంఘై మునిసిపాలిటీ మూడు రోజులక్రితం ప్రకటించిన జీవన ప్రమాణం లెఖ్ఖలపట్ల నగరంలోని పదిలక్షలమంది కార్మికులలోను విముఖత్వం హెచ్చినందున, సమ్మెలు విస్తృతంగా జరగవచ్చునను కొంటున్నారు.

ఇక్కడి విదేశాలలో బహు కొలదిమంది మాత్రమే వెళ్ళిపోవడానికి తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

1949 లోపుగా చాంగ్‌కై-షేక్ పతనం విధి విహితం

కమ్యూనిస్టుల అంచనాలు

("ఆంధ్ర ప్రభ" ప్రత్యేకవిలేఖరి)

లండన్, నవంబర్ 17—

జనరలిస్సిమో చాంగ్-కై-షేక్ సేనలు ఉత్తర దక్షిణ చైనాలలో ఎదుర్కొంటున్న పరాజయాలకు రాజధాని నగరం నాన్‌కింగ్‌కు సన్నిహితమైన ప్రమాదాన్నిబట్టి 1951 లో గాని సాధ్యపడదనుకొన్న చాంగ్-కై-షేక్ పతనం 1949 వ సంవత్సరాంతానికే సంభవించవచ్చునని చైనీస్ కమ్యూనిస్టుల అంచనాలు వేస్తున్నట్లు ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

చైనీస్ కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఒకఉద్యోగి ప్రభుత్వ కమ్యూనిస్టు బలాలను గురించి వివరిస్తూ, జూన్ నెలలో 36,00,000 మంది చైనీస్ కుమింటాంగ్ ప్రభుత్వ సైన్యం సంఖ్య ఇప్పుడు 29,00,000 మాత్రమేనని 1946 జూన్ లో 12,00,000 వున్న కమ్యూనిస్టుసైన్యం 1948 జూన్ నాటికి 28,00,000 లకు పెరిగిందనీ అన్నారు.

లండన్—"డెయిలీ గ్రాఫిక్" పెకింగ్ విలేఖరి చెబుతున్న దానినిబట్టి, రెండేళ్లగా ముట్టడి సాగుతూవున్న షాన్సీ రాజధాని తైయువాన్‌లోని 10,000 మంది ప్రభుత్వ సైనికులు కమ్యూనిస్టులతో చేరారని తెలుస్తున్నది.

లండన్‌లోని చైనీస్ రాయబార కార్యాలయ ప్రతినిధి నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ, చైనానుంచి వస్తున్నవి దుర్వార్తలే అయినప్పటికీ, శోస్యాలను తారుమారు చెయ్యడం చైనాకు ఒక విలక్షణమనీ, ఒక నగరం పతనం రాజ్యం వినాశాన్నే నిరూపించదనీ అన్నారు.

ఆరు చైనీస్ నగరాలకు ఆహార సరఫరాలు

అమెరికన్ ఆర్థిక సహకార సంఘంవారి నిర్ణయం

వాషింగ్టన్, నవంబర్ 18—

ఉత్తర, మధ్య చైనాలలోని ఆరు నగరాలకు ఆహారధాన్యాలు సరఫరాచేసే విషయమై తాము తక్షణమే చర్యలు తీసుకొంటున్నామని అమెరికన్ ఆర్థిక సహకార సంఘం నేడు ప్రకటించింది.

సంఘం ప్రతినిధిగా చైనాకు వెళ్ళిన మిస్టర్ రోజర్ లాప్‌హం, చైనీస్ ప్రభుత్వాల సిఫారసు పైనే మార్షల్ ప్రణాళిక వ్యవహర్త మిస్టర్ పాల్ హాఫ్‌మన్ పై విధంగా నిర్ణయించాడట.



భావిలో సరిహద్దుల మార్పు

ఆయాప్రాంతాల అభిమతాలను తెలుసుకొన్న మీదటనే జరగాలని డాక్టర్ అంబేద్కర్ తెచ్చిన సవరణకు భారత రాజ్యాంగ పరిషత్తు సమ్మతి

న్యూఢిల్లీ, నవంబర్ 18—

యూనియన్ రాజ్యాంగపరిషత్తు నేడు నవ భారత రాజ్యాంగ విధానం ముసాయిదాలోని మూడవ, నాల్గవ సూత్రాలను ఆమోదించినది. ఈ రెండు సూత్రాలు నూతన రాష్ట్రాల నిర్మాణం సరిహద్దులమార్పు మొదలైన విషయాలకు సంబంధించినవి.

రాజ్యాంగ విధానం ముసాయిదాపై నేటి ఉదయం రాజ్యాంగ పరిషత్తులో తిరిగి చర్చ సాగినప్పుడు, సభవారు ఇండియన్ యూనియన్‌లో ఒక భాగానికి చెందిన సరిహద్దుల మార్పు విషయంలో డాక్టర్ అంబేద్కర్ తెలియజేసిన సవరణను సభవారు ఆమోదించారు. ఈ సవరణ ప్రకారం రాష్ట్రాల విషయంలో, ఇండియన్ యూనియన్ పార్లమెంటులో ఏదైనా ఒక తీర్మానాన్ని అధ్యక్షుడు ఆమోదించేముందు, ఆయన ఆయా రాష్ట్రాలలోని శాసనసభల అభిప్రాయాలను తెలుసుకోవలసివుంటుంది. ఇక భారత సంస్థానాల విషయంలో ఆయా సంస్థానాల సమ్మతిని అధ్యక్షుడు పొందాలని డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణ సూచిస్తున్నది.

సరిహద్దుల మార్పు సందర్భంలో సంస్థానాల విషయంలోను, రాష్ట్రాల విషయంలోను గల ఆటి విభజనను తొలగించడానికై పండిట్ హృదయనాథ్ కుంజ్రూ ప్రతిపాదించిన సవరణను సభవారు తోసివేశారు. డాక్టర్ అంబేద్కర్ సవరణను ఆమోదించడంతో ఇక ఈ విషయమై ఇతర సభ్యులు ప్రతిపాదించిన అనేక సవరణలు తోసివేయబడినవి.

ఈ మూడవ సూత్రాన్ని నాల్గవ సూత్రాన్ని నేడు ఆమోదించడంతో రాజ్యాంగ విధానం ముసాయిదాలో మొదటిభాగంపై చర్చ పూర్తి అయింది. తదనంతరం ఉపాధ్యక్షుడు ప్రభుత్వ విధానాల ముఖ్యసూత్రాలకు సంబంధించిన నాల్గవ భాగంపై సభవారు ముందుగా చర్చించడం మంచిదని ప్రకటించారు. రాజ్యాంగ విధానం ముసాయిదాలోని రెండవభాగం, మూడవభాగం పౌరసత్వాలు, ప్రాథమిక హక్కులకు సంబంధించినవనీ, వాటిలోని విషయాలు వివాదగ్రస్తమైనవనీ ఉపాధ్యక్షుడు సూచించారు. వీటిని గురించి అనేక సవరణలు తెలియజేయబడినవనీ, ఈ సవరణల విషయంలో సభ్యులకు ఏకాభిప్రాయం కుదర్చడానికి యత్నాలు జరుగుతున్నవనీ ఆయన తెలిపినారు. కాలం వ్యర్థం కాకుండడానికై ముందు నాల్గవ భాగం గురించి సభ్యులు చర్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొందరు సభ్యులు తాము నేడు నాల్గవ భాగాన్ని గురించి చర్చించడానికి సిద్ధపడిరాలేదు. గనుక, సమావేశాన్ని వాయిదా వేయాలని తెలియజేశారు.

అంతట సమావేశం రేపటికి వాయిదా పడింది.

మైనారిటీల అభ్యంతరం

డాక్టర్ అంబేద్కర్ సవరణను ఆమోదించడానికి పూర్వం, దానిపై జరిగిన చర్చసందర్భంలో చౌదరి రణబీర్‌సింగ్ ఇలా అన్నారు:

"ఈ సవరణను ఆమోదిస్తే, వివిధప్రాంతాలలోని మైనారిటీలు శక్తిహీనులై పోతారు, ఉదాహరణకు యు. పి. లో కొన్ని ప్రాంతాలు కలవు, వాటిలోని మైనారిటీలు పంజాబ్‌లోని హరియానాలోనో, లేక ఢిల్లీలోనో తమ ప్రదేశం చేరాలని కుతూహలపడుతున్నారు. కాని, ఈ ఉద్దేశాన్ని వెల్లడించినవారిని ఈవిషయంలో యు. పి. రాష్ట్రీ కాంగ్రెస్ సంఘం ఎట్టి చర్యను తీసుకోనివ్వడంలేదు."

శ్రీ హెచ్. వి. కామత్:— భారత సంస్థానాలకు సర్వస్వతంత్రాధికారాలు గలవన్న సిద్ధాంతాన్ని సభవారు అనుసరించకూడదని హెచ్చరిస్తున్నాను. రాష్ట్రాలలో విలీనమైన చిన్నచిన్న సంస్థానాలకు సర్వస్వతంత్రాధికారాలు వున్నట్లు భావించవలసిందేనా? సంస్థానాల యూనియన్‌ను ఏర్పరిచేటప్పుడు ఇట్టి చిన్నచిన్న సంస్థానాల సమ్మతినికూడా పొందవలసిందేనా? ఈ సందర్భంలో పెద్ద సంస్థానాలకు కూడా గల సర్వస్వతంత్రాధికారాలను గురించి ఆలోచించాలి. ఈ సంస్థానాలతో గల సంబంధం యూనియన్ ప్రవేశనియమావళికింద నిర్ణయించబడవున్నదిగనుక, దీనికి సంబంధించినంతవరకు ఈ సంస్థాల సమ్మతిని పొందవలసివుంటుందని డాక్టర్. అంబేద్కర్ వాదిస్తే నాకు అర్థం అయేది. మూడు, నాలుగునెలలలో పున, అనగా ఈ రాజ్యాంగవిధానం ముసాయిదాను సభవారు ఆమోదించేసరికి, అన్ని భారత సంస్థానాలు అన్ని విషయాలలోను రాష్ట్రాలతో తుల్యస్థితి ఏర్పడగలదు. ఈ సందర్భంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ దీక్షతో సాగిస్తున్న యత్నం ఫలించగలదన్న విషయంలో నాకు ఎంతమాత్రం అనుమానంలేదు. రాజ్యాంగ విధానం అమలులోకి వచ్చే సమయానికి రాష్ట్రాలకు, భారత సంస్థానాలకు అన్ని విషయాలలోను తుల్యస్థితి ఏర్పడిన పక్షంలో, అప్పుడు మనం సంస్థానాల సర్వస్వతంత్రాధికారాలకు అనవసరంగా అంత ప్రాముఖ్యం ఇవ్వడం ఎందుకనే విషయాన్ని గురించి ఆలోచించుకోవచ్చు."

మిస్టర్ ఆర్. కె. సిధ్వా, డాక్టర్ అంబేద్కర్ సవరణను బలపరుస్తూ ఇలా అన్నారు:

"ఏ రాష్ట్రపు సరిహద్దులనైనా మార్చే విషయమై కేంద్ర పార్లమెంట్‌లో తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అధ్యక్షుని అనుమతి కావాలనడంవల్ల నిజానికి తీర్మాన ప్రతిపాదకులనే బలపరచినట్టవుతుంది అధ్యక్షు డిప్పుడూ ఇండియా ప్రభుత్వంతో సంప్రతించినమీదటనే వ్యవహరించడం దీనికి కారణం. ఈ సవరణను గనుక ఆమోదించినట్టయితే, రాష్ట్రంనుండి వేరుపడి పోగోరే మైనారిటీ వర్గాలకు అలా విడిపోవడానికి స్వేచ్ఛ వుండదని కొందరు వాదిస్తున్నారు. అయితే, ఒక ప్రాంతాన్ని విభజించకూడదని మెజారిటీ నిర్ణయించినపుడు, ఆ నిర్ణయాన్ని త్రోసివేసే అధికారాన్ని మైనారిటీకి కట్టబెట్టడంలో ఏమి సామంజస్యమున్నది? ప్రజాస్వామ్యమంటే అధిక సంఖ్యాకులమాట చెల్లుబడి కావడమేగా? ఇక సంస్థానాల విషయంలో కనుక అయితే, ఆ సంస్థానపు సమ్మతి పొందాలని పేర్కొనబడింది. సంస్థానపు సమ్మతి అంటే సంస్థాన శాసనసభ సమ్మతిగాని, సంస్థాన పాలకుని సమ్మతికాదు."

డాక్టర్ అంబేద్కర్ చర్చకు సమాధానమిస్తూ ఇలా అన్నారు:

"పండిట్ కుంజ్రూ ప్రతిపాదించిన సవరణ నాకుకూడా చాలా యిష్టమే, కాని, ప్రస్తుత పరిస్థితులలో దీనిని నేనామోదించజాలను. రాష్ట్రాలకూ, సంస్థానాలకూ కొంతభేదముండడం సమర్థనీయమే నని, నేను చేసినవాదం సరికాదని పండిట్ కుంజ్రూ విమర్శించారు. "ప్రొవిన్షియల్ లిస్టు"లో పేర్కొనబడిన విషయాలనుగురించి శాసననిర్మాణం చెయ్యడానికి 226 వ నిబంధనవల్ల కేంద్ర పార్లమెంట్‌కు అధికారం కలుగుతున్నది. రెండవ శాసనసభలో మూడింట రెండువంతుల మెజారిటీ ఆమోదించగల తీర్మానం ప్రకారం పార్లమెంట్ ఈ అధికారాన్ని చెలాయిస్తుంది. రెండవ శాసనసభలో రాష్ట్రాల ప్రతినిధులు, సంస్థానప్రతినిధులు వుండనేవుంటారు. ఆ తీర్మానానికి సంబంధించిన చర్చలో వారెలాగూ పాల్గొంటారు.

"ఇక, 230 వ నిబంధనకు సంబంధించిన విషయం, మూడు శాఖల విషయంలో సంస్థానాలు ఇండియన్ యూనియన్‌లో చేరాయి. వీటిలో విదేశాంగ శాఖ ఒకటి. అంటే, విదేశాలతో ఒడంబడికలు చేసుకొనే అధికారంకూడా కేంద్ర ప్రభుత్వానికే సంక్రమితమయిందన్న మాట. ఇందువల్ల సంస్థానాల సర్వస్వతంత్రాధికారాలకు భంగం కలుగదు. అలాగే, సంస్థాన శాసనసభలో మైనారిటీలకు కొన్ని స్థానాలను ప్రత్యేకించే విషయమై పొందుపరచబడిన 294 వ నిబంధనవల్లకూడా వాటి స్వతంత్రతకు భంగం కలుగదు.

"ఇండియన్ యూనియన్‌లో చేరకోరే సంస్థానాలకు, ఇది కేంద్రప్రభుత్వం చెయ్యగల ప్రతిపాదనలు మాత్రమే.

"ఇక, రాష్ట్రాలకు, సంస్థానాలకు పాటించబడిన విభజననుగురించి చాలామంది ప్రసంగించారు. రాజ్యాంగవిధానంలో చెయ్యబడుతున్న ఈ విభేదాన్ని చూచి సభ్యులు ఆందోళన చెందుతున్నారని గ్రహించాను. ఈ సందర్భంలో ముఖ్యంగా రెండు విషయాలను గురించి చెబుతాను. బ్రిటిష్ రాష్ట్రాల ప్రతినిధులతో యేర్పడిన రాజ్యాంగ పరిషత్తు ప్రతినిధులు, ఇండియా సంస్థానాల ప్రతినిధులు చేసుకొన్న ఒడంబడికకు ప్రస్తుతం మనం బద్ధులమై వున్నాము. రాష్ట్రాలకు, సంస్థానాలకుకూడా కలిపి ఒకేఒక రాజ్యాంగ విధానాన్ని రూపొందించే నిమిత్తం ఈ ఒడంబడిక చెయ్యబడింది. సంస్థానాల హక్కులను భగించడానికి ఇండియన్ యూనియన్‌కు ఎవ్విధమైన అధికారంలేదని ఈ ఒడంబడికలో నిర్దిష్టంగా పేర్కొనబడింది. సభ్యులు ఈ విషయాన్ని జ్ఞాపకముంచుకొనడం అవసరం.

"ఈపద్ధతి మాత్రమేకాక, సంస్థానపాలకుడు యిచ్చగించే పక్షంలో అతని సంస్థానాన్ని పూర్తిగా ఇండియన్ యూనియన్‌లో లీనంచేసే పద్ధతికూడా వున్నది. అంటే, ఆ సంస్థానపు సర్వస్వతంత్రాధికారాలు ఇండియన్ యూనియన్ కే సంక్రమిస్తవన్న మాట. అందువల్ల ఈ విషయమై అనవసరంగా గందరగోళ పడవలసిన పనిలేదు. సంస్థానాలవిషయంలో ఇంతవరకు అత్యద్భుత కృషిచేసిన స్టేట్ శాఖ మంత్రి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించగలడనడానికి ఎట్టి సందేహంలేదు. అందువల్ల ఓపికపట్టి, ప్రస్తుతానికి ఈ ఒడంబడికను పాటించవలసిందని సభ్యులకు నా విజ్ఞప్తి."

డాక్టర్ అంబేద్కర్ సవరణ ఆమోదించబడింది.

శ్రీ బ్రజేశ్వర ప్రసాద్ మూడవసూత్రం గురించి ప్రసంగిస్తూ, ఇప్పటిరాష్ట్రాల సరిహద్దులను పూర్తిగా మార్చివెయ్యడానికి, సర్దార్ పటేల్‌ను బలపరచడానికి ఈ సూత్రం వుద్దిష్టమయిందని వక్కాణించారు. ఈ విషయాన్ని గురించి వ్రాసుకొనివచ్చిన దీర్ఘ ప్రకటనను ఆయన చదువుతుండగా ఉపాధ్యక్షుడు అడ్డుతగిలి త్వరగా ముగించవలసిందని ఆయనను కోరారు.

మూడవ సూత్రం ఆమోదించబడిన పిమ్మట మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్ పదప్రయోగాలకు సంబంధించిన పెక్కు సవరణలు సూచించారు.

శ్రీ కామత్ మాట్లాడుతూ సభ్యులు చేసిన సూచనలన్నింటినీ ప్రతిఘటించకుండా డాక్టర్ అంబేద్కర్ వాటికి బదులుచెప్పడం సముచితమని పేర్కొన్నారు.

శ్రీ సిబ్బన్‌లాల్ సక్సేనా మాట్లాడుతూ, పార్లమెంట్‌లోని అధిక సంఖ్యాకులు కోరినపక్షంలో సరిహద్దుల మార్పు సాధ్యమౌతున్నదనీ, ఇందువల్ల పార్లమెంట్ సభ్యులు మారినప్పుడల్లా రాష్ట్రాల సరిహద్దులు మారే ప్రమాదమున్నదనీ అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ నజీరుద్దీన్ అహమ్మద్ సూచనకు బదులుచెబుతూ, పదప్రయోగం విషయంలో 1935 వ సంవత్సరపుచట్టం అనుసరించబడిందనీ, బ్రిటిష్ రాజ్యాంగ విధానంకూడా కొంతవరకు అనుసరించబడిందనీ పేర్కొన్నారు.

మూడు, నాలుగు సూత్రాలు ఆమోదించబడినవి.

మద్రాసు, నవంబర్ 18—

మద్రాసు ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖమంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం నవంబర్ 19 వ తేదీ రాత్రి కలకత్తా మెయిల్‌లో బయలుదేరి కొవ్వూరు వెడతారు. ధవళేశ్వరం, కూనవరం సందర్శించి నవంబర్ 23 వ తేదీని చెన్నపురికి తిరిగి వస్తారు.

1 వ పేజి తరువాయి

నైరుతి ఆఫ్రికా

ఆఫ్రికాను ధర్మకర్తృత్వానికి అప్పగించడానికి మాత్రం ఎట్టి పరిస్థితులలోను సమ్మతించబోద"ని డాక్టర్ మలాన్ ప్రకటించాడని వ్రాశారు.

"ఆ వార్తలో, నైరుతి ఆఫ్రికా ఇప్పుడు దక్షిణాఫ్రికా పరిపాలనకు అంగీకరించడమూ, లేక కమ్యూనిస్టు పలుకుబడి విశేషంగాగల మిత్రరాజ్య సమితి పరిపాలనకు అంగీకరించడమూ అనే విషయం తేల్చుకోవలసి వున్నదని డాక్టర్ మలాన్ అన్నాడనికూడా వున్నది."

ఇండియాప్రతినిధి మాట్లాడుతూవుండగా దక్షిణాఫ్రికాప్రతినిధి అనేకసార్లు చికాకుతో అభ్యంతర సూచకంగా బల్ల గుద్దుతూ వచ్చాడు.

అంతట అధ్యక్షుడు దక్షిణాఫ్రికా ప్రతినిధి ఆ విధంగా పదేపదే బల్లగుద్దుతూ "ఆర్డర్"ను కోరుతున్నట్టయితే అతని చర్య "ఆర్డర్"కు భంగకరం కాగలదని వివరించేస్తూ, డాక్టర్ మలాన్ నిజంగా, ప్రకటించిన సంగతులు లభించినట్టయితే వాటిని అచ్చువేయించి సభ్యులపరిశీలనార్థం పంచిపెట్టడానికి తాను సిద్ధంగా వున్నానని, మిస్టర్ లో డాక్టర్ మలాన్‌చేసిన ప్రకటన ప్రతులను తెప్పించి సభ్యులకు అందజేసినట్టయితే బాగుంటుందని సూచించారు.

అంతట మిస్టర్ లో, ఈ లోగా ఇండియా ప్రతినిధివర్గం తక్కిన సభ్యులను తనకు అనుకూలంగా త్రిప్పివేసుకోవచ్చునని, తాను డాక్టర్ మలాన్ ప్రకటన పాఠం తెప్పించేసరికి ఈ సమస్యపై వోటింగుకూడా పూర్తి అయిపోవచ్చునని సందేహం ప్రకటించారు.

మిస్టర్ లో పారిస్ పత్రికలో ప్రకటితమైన డాక్టర్ మలాన్ ప్రకటన పాఠాంతరాన్ని సభ్యులకు చదివి వినిపించడానికి యత్నించగా అధ్యక్షుడు వారించి, ఆ ప్రకటనను చదువవలదని, సభవారు దక్షిణాఫ్రికా అభిమతానికి వ్యతిరేకమైన అభిప్రాయాన్ని కలిగివున్నందుకు తాను బాధ్యుడనుకానని, దక్షిణాఫ్రికా మేలుకోరే తాను ఆ ఫ్రెంచి పత్రికలోని పాఠాంతరాన్ని చదివి వినిపించవలదని కోరుతున్నానని స్పష్టం గావించారు.

అయినా మిస్టర్‌లో పారిస్ పత్రికలోని మలాన్ ప్రకటన పాఠాన్ని చదివి వినిపించడం మానలేదు. ఆ ప్రకటనలో దక్షిణాఫ్రికా పార్లమెంటులో నైరుతి ఆఫ్రికాకు ప్రాతినిధ్యాన్ని యిచ్చే వుద్దేశంతో రానోవు బిల్లును ప్రవేశపెట్టదల్చుకున్నామనీ, నైరుతి ఆఫ్రికా సమస్యవిషయంలో మిత్రరాజ్య సమితి సౌఖ్యం కలిగించుకోవడానికి అంగీకరించడం కంటె దక్షిణాఫ్రికా మిత్రరాజ్య సమితి నుంచి వైదొలగడానికే నిశ్చయించగలమని డాక్టర్ మలాన్ చెప్పినట్లు వున్నది.

మిస్టర్ లో దానిపై వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు:

"ఇది ఈ పత్రిక ప్రకటించిన పాఠం. ఇది సరియైనదే అని నేను చెప్పజాలను.

దక్షిణాఫ్రికాలో సమైక్యభావం

"ఈ సందర్భంలో దక్షిణాఫ్రికా అవలంబించే విధానాన్ని మొదట 1946 లో జనరల్ స్మట్స్, పిమ్మట 1947 లో మిస్టర్ లారెన్స్, ఇప్పుడు నేను స్పష్టపరిచే వున్నాము.

"దక్షిణాఫ్రికాలో రాజకీయ విభేదాలు వున్నప్పటికీ ఈ నైరుతి ఆఫ్రికా సమస్య విషయంలో మాత్రం అన్ని పక్షాలవారు ఏకవిధాభిప్రాయులై వున్నారనిమాత్రం నేను హామీ యివ్వగలను.

"డెన్మార్క్, నార్వే, యురుగ్వేలు సమష్టిగా ప్రవేశపెట్టిన తీర్మానంలోనుసమస్యపై, ప్రత్యామ్నాయమైన ఏర్పాటులు జరిగేవరకు నైరుతి ఆఫ్రికాపై మాండేటరీ పరిపాలన కొనసాగుతూ వుండాలని నానాజాతి సమితి ఆమోదించిన కడపటి తీర్మానానికి అనుగుణమైన ఏర్పాట్లను గావించడానికి అత్యంత లకరంగా వున్నది.

"సమష్టితీర్మానం నైతికంగా, న్యాయశాస్త్రరీత్యా దక్షిణాఫ్రికాపై కొన్ని బాధ్యతలు గలవని పేర్కొంటున్నది. నిజానికి మాపై అట్టి బాధ్యతలేమీ లేవు. పైగా, ఈ తీర్మానం దక్షిణాఫ్రికా ప్రతిపత్తిని, దాని హక్కులను విస్మరిస్తున్నదికూడా.

"బ్రిటన్, ఫ్రాన్సుల ప్రతినిధులు పాత మాండేటరీ విధానానికి, కొత్త ధర్మకర్తృత్వ విధానానికి గల వ్యత్యాసాలను వివరించారు.

"ఇది కాక, ఇండియా, క్యూబాలు నైరుతి ఆఫ్రికాకు ఒక విచారణ సంఘాన్ని పంపించాలని సూచించాయి. ఇది మిత్రరాజ్యసమితి ప్రణాళిక సూత్రాలకు కేవలం విరుద్ధమైన సూచన."

అంతట ధర్మ కర్తృత్వాధికార సంఘం డెన్మార్క్, నార్వే, యురుగ్వేల సమష్టి తీర్మానంపై వోటింగు ప్రారంభించింది. కాని, ఈ సంఘంఇంతవరకు చేసిన కృషినివేదికపై చర్చించే నిమిత్తం జనరల్ అసెంబ్లీ సమావేశం కావలసిన సమయం సమీపించినందున వోటింగు పూర్తికాకముందే ఈ సమావేశాన్ని వాయిదా వేయవలసివచ్చింది.

రేపు సాయంకాలం ధర్మకర్తృత్వాధికార సంఘం తిరిగిసమావేశమైనప్పుడు ఈవోటింగును కొనసాగిస్తారు.

దక్షిణాఫ్రికాలో మరొక జాతివిచక్షణ చర్య

శ్వేతేతరజాతుల సంఖ్యలను తేల్చే నిమిత్తం జనాభా లెక్కలకు ఏర్పాటు

ప్రిటోరియా, నవంబర్ 17—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన జాతివిచక్షణా విధానానికి అనుగుణంగా యూనియన్‌లో గల యావత్తు జనాభా (దాదాపు ఒకకోటి 20 లక్షలు) తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఒక నిర్బంధ విధానాన్ని అమలు జరుపుతున్నదని తెలుస్తున్నది. ఈ జనాభా లెక్కలను బట్టి నూటికి నూరు పాళ్లు యూరోపియన్ శ్వేతజాతులకు చెందని వారెవరో తేల్చి, వారిని శ్వేతజాతులనుంచి బహిష్కరించే వుద్దేశంతోనే ఈ ఏర్పాటుజరుగుతున్నదనికూడా తెలుస్తున్నది.

(యు. పి. ఐ.)

మై కాఫీ
ఇదియే తమది! అన్నిచోట్ల అమ్మబడును

మంచి కాఫీతాగితే ఎంతో ఆనందంగా వుంటుంది. "మై కాఫీ"ని కొనేటప్పుడు మీకు శ్రేష్ఠమైన మంచి కాఫీ లభిస్తుంది. రుచి తెలిసినవారు "మై కాఫీ" నే ఎంచుకుంటారు. ఇది ఎల్లప్పుడూ శ్రేష్ఠంగానే వుంటుంది. ఉత్పత్తిదారులు:
ఓట్లే బౌడెన్ అండ్ కో. (మద్రాసు) లిమిటెడ్,
11-12 ఫస్ట్‌లైన్ బీచ్ - - మద్రాసు-1.



మీకు నీరసంగావున్నా, రాత్రంతా నిద్రపోయి లేచినా, తగిన విశ్రాంతి పొందకపోయినా, బలహీనంగా వున్నా, అలసిపోయినట్టువున్నా, రక్తోజ్ సేవించండి. ఆహారానికి, ఆయుర్వేదంలో ప్రసిద్ధి చెందిన వస్తువులు, దీనిలో వాడబడ్డాయి. రక్తోజ్, మీ అవయవాలకు పుష్టినిచ్చి, నీరసాన్ని నిర్మూలించి, జీవితం మీకు ఆనందకరంగా చేస్తుంది.

రక్తోజ్

దక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ, లిమిటెడ్
హైదరాబాద్-దక్కన్.

SISTA'S DAY-535 TL.

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 3-0-0. మధ్యరకమై యుండిన రు. 5-8-0. పూర్తిగా యుండిన రు. 6.
గమనించు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణనిచ్చు ఔషధము.
KESH RANJAN AUSHADHALAYA,
P. O. RANIGANJ (Burdwan).



పంజాబ్ కేసరి

ఢిల్లీలో లాలాలజపత్ రాయ్ వర్ధంతి

పటేల్ ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, నవంబర్ 17—

నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో స్వర్గీయ లాలాలజపత్‌రాయ్‌కి జోహారులు అర్పిస్తూ, ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్. యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభ పంత్, ఇండియా ప్రభుత్వం ఆహారశాఖామంత్రి శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్, తూర్పుపంజాబ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షులు జ్ఞాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్ ప్రభృతులు ప్రసంగించారు. లాలాలజపత్‌రాయ్ వర్ధంత్యుత్సవ సందర్భంలో జరిగిన ఈ బహిరంగసభకు నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షత వహించారు. (ఇంతవరకు చిన్నకూడా ప్రకటించాము—ఎడిటర్)

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"నిర్భీక ప్రవర్తనను, చిత్తశుద్ధిని అలవరచుకొనడం ద్వారానే స్వర్గీయ లాలా లజపత్‌రాయ్‌కి మనం సముచితరీతిని జోహారు అర్పించగలం. ఆయన నేడు సజీవుడై వున్నట్టయితే, పంజాబ్‌కు ఇన్ని దురవస్థలు దాపురించేవి కావు.

"పంజాబ్‌కు తగిలిన దెబ్బ యావత్తు దేశానికి తగిలినట్టే. స్వాతంత్ర్య సముపార్జనకై లజపత్‌రాయ్ చేసినకృషి అత్యద్భుతం. ఆయన నిజంగా నేడు సజీవుడై వున్నట్టయితే, ప్రస్తుతం దేశాన్ని యెదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఎంతో ఉపకరించేవాడు. అంతరంగిక కల్లోలం నేడు క్రమక్రమంగా తగ్గిపోతున్నది కాని, అది పూర్తిగా సమసిపోయినప్పుడు కాని, చిత్తశుద్ధితో లజపత్‌రాయ్‌కి జోహారులు అర్పించడం ఇండియా ప్రజలకు సాధ్యంకాదు. మాతృదేశంపట్ల స్వార్థరహితమైన ప్రేమాభిమానాలను పెంపొందించుకో గలిగితే, ఇండియాకు మీదు [illegible]. దేశవిభజన జరిగిన పిమ్మటకూడా ఇండియా సువిశాలమైనదేశమే. అపారమైన గర్వకారణం కలదేశమే. వేరుపడిపోయిన ప్రాంతాలను గురించే ఆలోచిస్తూ కూర్చోక, పంజాబ్‌కు ఇండియాకు ప్రపంచంలో గౌరవనీయమైన స్థానాన్ని మీరు చేకూర్చాలి. మనలను విడనాడిచనిన ఆ మహా నాయకుని పట్ల మీకుగల ప్రేమాభిమానాలకు అదే చిహ్నం."

అనంతరం పండిట్ గోవిందవల్లభ పంత్ మాట్లాడుతూ పీడిత భారత ప్రజలలో లాలా లజపత్ రాయ్ ఆత్మవిశ్వాసాన్ని పూరించాడని, భారతీయుల జీవిత విధానంతోగల విశిష్టతను తెలియజేసి ప్రజలు దానిని అనుసరించేటట్లు చేశాడని వుద్ఘాటించారు.

పంజాబ్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం మాజీ అధ్యక్షుడు మిస్టర్ సయపుద్దీన్ కిచ్లూ ప్రసంగిస్తూ లాలా లజపత్‌రాయ్ ప్రబోధించిన జాతీయతను ప్రజలు అలవరచుకోవాలని, పాకిస్తాన్ అనుసరించిన విధానాలనే ఇండియా ప్రభుత్వం కూడా అనుసరించడమంటే, లజపత్‌రాయ్‌వంటి మహా నాయకులను విస్మరించడమే కాగలదని వక్కాణించారు.

శ్రీ జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ప్రసంగిస్తూ స్వార్థాలకు, సంకుచిత తత్వాలకు ప్రాబల్యం కలుగుతున్న ఈ రోజులలో ప్రజలు లాలాజీవంటి ఉత్తమ నాయకుని అడుగుజాడలలో నడవడం ఎంతైనా అభిలషణీయమని వుద్ఘాటించారు.

ఇప్పటికీ బ్రతుకు తెరవుకానకుండా లక్షలాది శరణార్థులు ఇండియాలో అల్లాడుతుండగా లాలా లజపత్‌రాయ్ వర్ధంత్యుత్సవం జరపడం సముచితం కాదని, శరణార్థుల సమస్యకే కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమం ప్రాధాన్యమివ్వాలని శ్రీ చోయిత్‌రామ్ గిద్వానీ అన్నారు.

అనంతరం యు. పి. లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ప్రసంగిస్తూ తమకు ప్రత్యేక సంస్కృతికలదని భావించే వారికి ఈ దేశంలో తావులేదనీ, ఈ ప్రత్యేక సంస్కృతియేమిటో ఇప్పటికీగా తెలిసివచ్చిందనీ ఇకముందు ఇండియా అట్టి వాంఛలకు తలవొగ్గజాలదనీ వక్కాణించారు. ప్రత్యేక నియోజక వర్గాలకొరకుగాని, తమకు ప్రత్యేకంగా మాతృభూమి వుండాలనిగాని ఆందోళన చెయ్యవద్దని ఆయన శిఖ్ఖులకు విజ్ఞప్తి చేశారు.

సర్వలక్షణ లక్షితుడు

సభాధ్యక్షత వహించిన డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులు గారు లాలా లజపత్‌రాయ్‌కి జోహారులు అర్పిస్తూఇలా అన్నారు:

"లాలా లజపత్‌రాయ్ సర్వలక్షణ లక్షితుడు. పండితుడు, నాయకుడు, రాజకీయవేత్త, రాజనీతి ధురంధరుడు—అహింసాపూర్వకమైన సహాయ నిరాకరణోద్యమ సూత్రాన్ని ఆయనవద్దనే గాంధి మహాత్ముడు స్వీకరించారు.

"శిఖ్ఖు నాయకులలో కొంతమందికి రాజకీయ దూరదృష్టి లోపిస్తున్నందుకు విచారంగావున్నది శిఖ్ఖులకి ప్రత్యేక సంస్కృతి కనుక, వారికి ప్రత్యేక నియోజకవర్గాలువుండాలని వీరే ఆందోళన చేశారు. హిందువుల సంస్కృతి, శిఖ్ఖుల సంస్కృతి వేరు వేరనే వాదాన్ని నేను అంగీకరించజాలను. ప్రత్యేకంగా నివసించాలనే కోర్కెను విడనాడవలసిందని శిఖ్ఖులకు నా విజ్ఞప్తి."

పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులకు వసతి సౌకర్యం కల్పించే సమస్యను ఒక మానవత్వ కృత్యంతో పరిశీలించవలసివున్నదని కూడా డాక్టర్ పట్టాభిగారు సూచించారు.

డాక్టర్ అష్రాఫ్

కరాచీ, నవంబర్ 18—

ఇటీవల పెరోల్‌మీద విడుదల చేయబడిన ఇండియన్ కమ్యూనిస్టు నాయకుడు డాక్టర్ కె. యమ్. అష్రాఫ్ నేడు పూర్తిగా విడుదల గావించబడినాడు.

—విడుదల గావించబడినవెంటనే డాక్టర్ అష్రాఫ్ ట్రాపికల్ మెడికల్ స్కూల్‌లో చికిత్స పొందటానికి లండన్ వెళ్లాడు.

అస్సాంరాష్ట్ర కాంగ్రెస్ సంఘం జూరిస్‌డిక్షన్

వర్కింగ్ కమిటీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 17—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఆమోదించిన క్రింది తీర్మానాలను అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ నేడు అధికారికంగా ప్రకటించింది:

(1) అస్సాం రాష్ట్రకాంగ్రెస్ సంఘం జూరిస్‌డిక్షన్‌లో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలు వుండాలి, అస్సాం (కచార్, కరీంగంజ్‌లతో సహా) త్రిపుర, మణిపూర్, లూషాయ్

కచార్, కరీంగంజ్ ప్రాంతాలు తమ వ్యవహారాలను బెంగాలీలోనే నిర్వహించుకోడానికి స్వేచ్ఛ వుండాలి.

శాసన సభలకు, స్థానిక సంస్థలకు ఎన్నికలు మున్నగు పార్లమెంటరీ కార్యక్రమాలను నిర్వర్తించుకోడానికి పైన పేర్కొనబడిన ప్రాంతాలకు స్వేచ్ఛ వుండాలి. అయితే. కేంద్ర పార్లమెంటరీ బోర్డు, కేంద్ర ఎన్నికల సంఘం మున్నగువాటి అజమాయిషీకి ఇవి లోబడివుంటవి. తమ వ్యవహారాలన్నింటినీ తమతమ భాషలలో నిర్వర్తించుకోడానికికూడా ఈ ప్రాంతాలకు స్వేచ్ఛ వుండాలి.

(2) పూర్వాచల్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని ప్రత్యేకంగా నిర్మించడానికి అనుమతిస్తూ, 1948 సెప్టెంబర్ 8 వ తేదీన వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానం ఇందుతో రద్దుచెయ్యబడింది.

(3) కూచ్ బీహార్ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ జూరిస్ డిక్షన్‌లో వుంటుంది.

భాషారాష్ట్ర నిర్మాణ సమస్యపై చర్చ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేటి వుదయం తిరిగి సమావేశమై, దేశంలోని ఆర్థిక పరిస్థితిని గురించి, భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన సమస్యను గురించి చర్చించింది.

వర్కింగ్ కమిటీ తిరిగి రేపు సమావేశమౌతుంది.

యూనియన్‌లో కొల్హాపూర్ లీనీకరణ

ఇంకా ఒడంబడిక కుదరలేదట

న్యూఢిల్లీ, నవంబర్ 18—

కొల్హాపూర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో లీనమయే విషయమై ఇండియా ప్రభుత్వం స్టేట్ శాఖలో దర్యాప్తు చెయ్యగా లీనీకరణ సూత్రం ఆమోదించబడినా, సంస్థానాన్ని యూనియన్ ప్రాంతంలో లీనం చేసి వెయ్యడానికి కొల్హాపూర్ మహారాజా అంగీకరించాడనే వార్త మాత్రం సరికాదని తెలియ వచ్చింది.

ఇంతవరకు ఈ విషయమై నిర్దిష్టమైన ఒడంబడిక జరగలేదట. కాని, ఇంకా మంతనాలు కొనసాగించబడవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం గ్వాలియర్‌లో వున్న కొల్హాపూర్ మహారాజా తనకొక టెలిగ్రామ్ పంపిస్తూ సంస్థాన లీనీకరణ విషయమై ఇంకా ఎట్టినిర్ణయం జరగలేదని పేర్కొన్నట్లు ప్రధానమంత్రి శ్రీ ఎ. బి. లాతే నేడు కొల్హాపూర్‌లో ప్రకటించారు.

అల్లాహాబాద్‌లో ఇప్పటికీ ఇక్ష్వాకులనాటి ఆచారం

అల్లాహాబాద్, నవంబర్ 17—

అల్లాహాబాద్‌లో ఎద్దుబళ్ళవాళ్ళ అధికవేతనాలు కోరుతూ సమ్మెచేసినందువల్ల దాదాపు 1000 మంది బాలికలు పాఠశాలలకు వెళ్ళకుండా ఇంటిదగ్గరనే వుండిపోవలసి వచ్చింది.

ఈ బళ్ళను వినియోగించిన పాఠశాలల అధికారులు సమ్మెదారుల కోర్కెలను మన్నించక, రెండురోజులు పాఠశాలకు సెలవిచ్చారు.

అల్లాహాబాద్‌లో ఇప్పటికీ యెద్దుబళ్ళలోనే పిల్లలను స్కూల్స్‌కు పంపుతూ వుంటారు. ఈ పద్ధతి మానివేసి, మోటార్ల రవాణా సౌకర్యం కలిగించడం సముచితమని పిల్లల తలిదండ్రుల అభిప్రాయం.

లంకణాలంలోట్లవలె ప్రయాణించే ఈ "ఎద్దుబళ్ళ ఎక్స్‌ప్రెస్‌లలో" వుదయం 7 గంటలకు ఎక్కితే, స్కూల్‌కు చేరేసరికి 9 గంటలవుతుంది. చక్కగా చదువుకోడానికి వినియోగపడగల సందువంటి కాలం వృథా, అవుతున్నది.

ఇండియాలో పౌరవిమానయాన సౌకర్యాలు

శ్రీ ఎస్. సి. ఘోష్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 16—

శ్రీ ఎస్. సి. ఘోష్ (ఇండియా పౌర విమానయానశాఖ డైరెక్టర్ జనరల్) నేటి సాయంకాలం పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియాలో పౌర విమానయానం సౌకర్యాలు రెండు సంవత్సరాలలో ఎంతగానో అభివృద్ధిచెందిన వన్నారు. విమాన ప్రయాణం చేసేవారిసంఖ్య. విమానాలలో రవాణాచేసే వార్తాపత్రికల కట్టల ప్రమాణం రానురాను విశేషంగా పెరిగిపోతున్నట్లు కూడా ఆయన తెలిపినారు.

అస్సాం రైలు ప్రమాదంలో 14 మంది మరణం

కలకత్తా, నవంబర్ 16—

అస్సాం రైల్వేలో బండింగ్-టిన్‌సుకియా సెక్షన్‌లో కమరబంద్రా, - అలీ రైల్వేస్టేషనుల మధ్య జరిగిన రైలు ప్రమాదం సందర్భంలో 14 మంది మరణించారు. కొన్ని బోగీలు ముక్కచెక్కలై పోయినందున ఇంకా ఎందరు మరణించారో లెక్క తేలలేదు. బోగీలను పెల్లగిస్తే వాటికింద మరికొన్ని శవాలు కనిపించవచ్చునని అనుమానించవలసి వస్తుంది. మరణించిన వారిలో హెచ్చుమంది మూడవ తరగతి ప్రయాణీకులేనట. ఇతర తరగతులలోని ప్రయాణీకులు స్వల్పంగా గాయపడ్డారు.

రాష్ట్రాలమధ్య ఆదాయంపన్ను పంపకం: తాత్కాలిక సవరణలకు కేంద్రప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, నవంబర్ 18—

ఆదాయం పన్ను వసూళ్లలోనుంచి కొంతభాగాన్ని రాష్ట్రాలకు పంచిపెట్టడానికి ఇప్పటివరకు అమలులోనున్న నీమియర్ నిర్ణయాన్ని తాత్కాలికంగా సవరించడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఈ ఏర్పాటు ఒక ఏడాదిపాటు అమలులో వుండగలదని, ఇండియా నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పుడు ఇందుకు సంబంధించినంతవరకు శాశ్వతమైన మరొక ఏర్పాటు అమలులోకి రాగలదని కూడా తెలుస్తున్నది.

ఈ నీమియర్ నిర్ణయాన్ని అనుసరించి. ఆదాయం పన్ను వసూళ్ళలోనుంచి మద్రాసు రాష్ట్రానికి పదిహేనువంతులు, బొంబాయికి ఇరవై వంతులు, బెంగాల్‌కు ఇరవై వంతులు, యు. పి.కి, పదిహేనువంతులు, సి. పి.కి, ఐదువంతులు. పంజాబుకు 8 వంతులు, బీహారుకు పదివంతులు, అస్సాముకు రెండువంతులు, సరిహద్దు రాష్ట్రానికి 1 వంతు, ఒరిస్సాకు రెండువంతులు, సింధుకు రెండువంతులు పంచిపెట్టడానికి ఏర్పాట్లు జరిగినవి

ఇప్పుడు పాకిస్తాన్ ఏర్పడి ఇండియా నుంచి రెండు రాష్ట్రాలు వేరుపడి పోవడం, మిగత రెండు రాష్ట్రాల విస్తీర్ణం చాలావరకు తగ్గిపోవడంచేత ఇదివరలో అమలులోవున్న ఈ ఏర్పాటును మార్చవలసివచ్చింది. అందువల్ల వివిధ పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట ఈ ఏర్పాటును మార్చడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ కొత్త ఏర్పాటును అనుసరించి, మొత్తం ఆదాయంలో నూటికి, మద్రాసు రాష్ట్రానికి 18 వంతులు, బొంబాయికి 21 వంతులు, పశ్చిమ బెంగాలుకు 12 వంతులు యు. పి. కి 18 వంతులు ఇవ్వబడుతుంది.

ఇటీవల ఢిల్లీలో జరిగిన ఆర్థికమంత్రుల సమావేశంలో ఈ కొత్త ఏర్పాటు చర్చకు వచ్చిందని, ఆ సమావేశానికి హాజరై తిరిగివచ్చిన మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ అన్నారు.

ఈ నీమియర్ నిర్ణయం కేవలం జనాభాను బట్టే కాకుండా, ఆయా రాష్ట్రాలలో జరిగే వసూళ్ళనుబట్టికూడా నిర్ణయమైందని, బెంగాలు విభజన జరిగినా పశ్చిమ బెంగాల్‌లో ఆదాయం పన్ను వసూళ్ళు ఏమీ అంత విశేషంగా తగ్గిపోలేదని అందువల్ల ఈ మొత్తాన్ని తగ్గించరాదని ఢిల్లీ సమావేశంలో పశ్చిమ బెంగాల్ ప్రతినిధి గట్టిగా వాదించినట్టు తెలుస్తున్నది. ఇదివరలో ఈ ఏర్పాటు చెయ్యడానికి జనాభాను ప్రాతిపదికగా గ్రహించి వున్నట్లయితే, బెంగాలుకన్న తక్కువ జనసంఖ్యవున్న బొంబాయికి, ఇదివరలో ఇరవై వంతులు రావనక్కరలేదని, బెంగాల్‌తో తుల్యంగా వుండే యు. పి. కి ఇంతతక్కువ రావనక్కర లేదని కూడా బెంగాలు ప్రతినిధి వాదించినట్లు తెలుస్తున్నది. తనకు ఇంతకన్నా ఎక్కువ మొత్తాన్ని ప్రత్యేకించవలసిందని బొంబాయి ప్రతినిధి సమావేశంలో గట్టిగా వాదించినట్టు తెలుస్తున్నది. ఆదాయపన్ను వసూళ్లు ప్రాతిపదికగా, ఈ మొత్తాలను ప్రత్యేకిస్తూ వుండడంవల్ల బొంబాయిరాష్ట్రంనుంచి మొత్తం ఆదాయంలో నూటికి 40 వంతులు వసూలు అవుతున్నందున, నలభై వంతులు తనకు ప్రత్యేకించవలెనని బొంబాయి ప్రతినిధి గట్టిగా వాదించినట్టు తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రానికి ప్రత్యేకించే మొత్తం, యు. పి. కి ఇచ్చేదానికన్న తక్కువ వుండకూడదని, ప్రస్తుతంలో యు. పి. కి మద్రాసురాష్ట్రంకన్న ఒకవంతు ఎక్కువ ఇచ్చారని, మద్రాసు నుంచి వసూలు అవుతున్న ఆదాయం పన్ను యు. పి. లో కన్న ఎక్కువేనని, అందువల్ల కనీసం యు. పి. తో సమానంగా నన్నా ఈ మొత్తాన్ని ప్రత్యేకించడం అవసరమని, మద్రాసు ఆర్థిక మంత్రి ఈ సమావేశంలో గట్టిగా వాదించినట్టు తెలుస్తున్నది.

ఈ కొత్త ఏర్పాట్లను ఇండియా ప్రభుత్వం మూడు మాసాలక్రితమే నిర్ణయించినదని, తమ తమ రాష్ట్రాలకు తక్కువగా ఇస్తున్నదని బెంగాలు, బొంబాయిరాష్ట్రాలు తమ అసమ్మతి తెలియపరచినవని తెలుస్తున్నది.

ఈ సంగతి ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో చర్చించబడినట్టు తెలుస్తున్నది.

ఇండియా నూతన రాజ్యాంగం త్వరలో అమలులోకి రానున్నందున, ఈ కొత్త ఏర్పాటు, శాశ్వతమైన నిర్ణయం చేసేవరకు అమలులో వుండగలదని తెలుస్తున్నది.

సింధు రాజధానీ నగరం

కరాచీనుంచి హైదరాబాద్‌కు మార్చాలని లీగ్ అసెంబ్లీ పార్టీ నిర్ణయం

హైదరాబాద్ (సింధు) నవంబర్ 18—

సింధు రాష్ట్ర రాజధాని నగరాన్ని తక్షణమే కరాచీ నుంచి హైదరాబాద్ (సింధు) కు మార్చాలని సింధు లీగ్ అసెంబ్లీపార్టీ నేడు ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ప్రస్తుతమున్న సింధుమంత్రివర్గాన్ని తొలగించే వుద్దేశంతో కట్టుకథలతోకూడిన వ్యాసాలను ప్రకటిస్తున్న పత్రికలను ఖండిస్తూ లీగ్ అసెంబ్లీ పార్టీ మరొక తీర్మానం చేసింది. కొన్ని పత్రికలు ఈ విధంగా మంత్రివర్గ ప్రతికూల ప్రచారం చెయ్యడంవల్ల పరిపాలనా సౌష్ఠవం కుంటుపడుతున్నదని కూడా లీగ్ అసెంబ్లీ పార్టీ తీర్మానంలో పేర్కొనబడింది.

వింధ్యప్రదేశ్ మంత్రివర్గ పతనం?

జబల్‌పూర్, నవంబర్ 18—

వింధ్యప్రదేశ్ మంత్రులలో విభేదాలు ఎక్కువైనావడంచేత త్వరలోనే మంత్రివర్గం పతనం కావచ్చునని. ఈ విభేదాలవల్లనే న్యాయశాఖా మంత్రి లాల్‌గోపాల్ శరణ్‌సింగ్ ఇటీవల రాజీనామా చేసినాడని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

ఆర్థరక్షణ సమస్య

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 18—

కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులు నేటి సమావేశంలో శరణార్థులరక్షణ సమస్యనుగురించి విపులంగా చర్చించుకున్నారు.

డాక్టర్ చోయిత్రామ్ గిద్వానీ, శ్రీ మెహర్‌చంద్ ఖన్నా గార్లు శరణార్థుల కష్టనష్టాలను గురించి వర్కింగ్ కమిటీ సభ్యులకు వివరిస్తూ, వారి పునరుజ్జీవన సౌకర్యాలకు అవలంబించవలసిన పద్ధతులను సూచించారు.

శ్రీ మోహన్‌లాల్ సక్సేనాను నేటి సమావేశానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆర్థరక్షణ సందర్భంలో ఇండియా ప్రభుత్వం ఆర్థరక్షణ శాఖవారు ఇదివరకు తీసుకున్న చర్యలను, ఇకముందు తీసుకోబోయే చర్యలను ఆయన వివరించారు.

నేటికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాలు సమాప్తిచెందవలసినవే కాని, ఆ విధంగా జరగలేదు. ఈ సమావేశాలను డిసెంబర్ మొదటివారం వరకు వాయిదా వేయమున్నారని తెలుస్తున్నది.

"కార్మిక శాసనాలపట్ల ప్రజలకు ఆసక్తి కలిగించాలి"

కార్మిక సమస్యల విచారణ సంఘం తీర్మానం

కాండీ, నవంబర్ 17—

అంతర్జాతీయ కార్మిక మహాసభకు చెందిన ఆసియాదేశాల కార్మిక సమస్యల విచారణసంఘం నేడు సమావేశమై కార్మిక శాసనాల పాలనపట్ల ప్రజలు ఆసక్తి చూపేటట్టుకృషిచెయ్యవలసిందిగా మహాసభలో సభ్యత్వం వహించిన ఆయాదేశాల ప్రభుత్వాలను మహాసభ కార్యవర్గం కోరాలని తీర్మానించింది. శ్రీ కె. కె. వాడియా (ఇండియా) సూచనపై ఈ తీర్మానం చెయ్యబడింది.

దూరానవున్న ప్రాంతాలలో పనిచేసే ఇన్‌స్పెక్టర్లు కొత్త విషయాలనుగురించి తెలుసుకొంటూవుండే నిమిత్తం ఆగ్నేయాసియాలో ఎక్కడో ఒకచోట ఒక పరిశోధక కేంద్రాన్ని నెలకొల్పాలని శ్రీరాజనాయగమ్ (సింహళం) సూచించారు.

బోసు వీరులకు ఉద్యోగాలు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రస్తావన

మద్రాసు, నవంబర్ 18—

ప్రభుత్వోద్యోగాలివ్వబడిన బోసు వీరులు, రాజకీయ బాధితులు, మాజీ సైనికుల సంఖ్యావివరాలను నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ తెలియజేశారు. శ్రీ ఎ. గోవిందాచార్యులుగారి ప్రశ్నపై గణాంక వివరాలు తెల్పుతూ 1948, జూలై 31 వ తేదీవరకు 38,730 మంది మాజీ సైనికులకు, 80 మంది బోసు వీరులకు ప్రభుత్వోద్యోగా లివ్వబడినవని, రాజకీయ బాధితులవిషయంలో తమకు సమాచారం తెలియదని అన్నారు.

మాజీ సైనికులకు ప్రత్యేకించి ఇంకా అట్టిట్టి ఉద్యోగాలలో నూటికి పది, స్పెషల్ పోలీసుదళాలలో అయితే నూటికి ఐదు, బోసు వీరులకు ప్రత్యేకించవలసిందిగా గడచిన జనవరి నెలలో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు విదితంచేశారు.

పరిశ్రమలకు ప్రభుత్వంచే ధనసహాయం

సవరణ బిల్లు సిద్ధపరచబడుతున్నదట

మద్రాసు, నవంబర్ 18—

పరిశ్రమలకు ప్రభుత్వ సహాయపడటం, సవరించడానికి ఒకబిల్లు సిద్ధపరచబడుతున్నదని నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారికి పారిశ్రామికశాఖ మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు బదులు చెప్పారు.

ఏయే పరిశ్రమలకు ప్రభుత్వం ధనసహాయం చేసిందీ తెల్పుతూ ఒకపట్టిక అందజేశారు. కుటీరపరిశ్రమలకోసం పరిశ్రమదారులు పెట్టుకొన్న దరఖాస్తులను బోర్డ్ ఆఫ్ ఇండస్ట్రీస్‌వారు ముందుగా పరిశీలించారని తెలియచేశారు. ఈ బుణాలపై నూటికి ఐదు లేక ఏడు రూపాయలవరకు వడ్డీ వసూలు చేయబడుతుందని వివరించారు. వడ్డీ తగ్గించే విషయమై ప్రభుత్వం ఆలోచించలేదని ఇకముందు ఆ విషయాన్ని పరిశీలించవచ్చునని సూచించారు.

మద్రాసు, నవంబర్ 18—

నిజాం గూఢచారులనే నేరంపై చెన్నరాష్ట్రంలో మొత్తం 48 మంది అరెస్టు చేయబడినారని నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ ప్రకటించారు.

ఇండియా, పాకిస్తాన్‌ల విభేదాల తొలగింపు

తగు కృషిచేస్తున్నానని శ్రీప్రకాశ్ ప్రకటన

కరాచీ, నవంబర్ 18—

పాకిస్తాన్‌లోని ఇండియన్ హైకమిషనర్ శ్రీ శ్రీప్రకాశ్ నేటి సాయంకాలం ఇక్కడ విలేఖరులగోష్ఠిలో ప్రసంగిస్తూ, ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఏర్పడివున్న విభేదాలను తొలగించడానికి తాను కృషి చేస్తున్నానని, ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలకు, వాటి ప్రజలకు మధ్య ఇతోధిక సుహృద్భావపూర్వక సంబంధ బాంధవ్యాలు నెలకొనాలని ప్రబలంగా వాంఛిస్తున్నానని వివరం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"అశాంతి, ఆందోళన, కల్లోలాలు సంభవించిన దేశవిభజన జరగకపూర్వం గడిచిన "సుదినాలు" తిరిగి రావాలని నేను ఆశిస్తున్నాను. ప్రతి సామాన్య పౌరునకుకూడా యథేచ్ఛగా ఎక్కడికి సరికే అక్కడకు వెళ్ళడానికి సంపూర్ణమైన స్వాతంత్ర్యం విధించాలి.

"ఇక్కడ, అక్కడ కూడా సమస్తవర్గాల ప్రజలుకాంతినే ప్రబలంగాకాంక్షిస్తున్నారు. కనుక, ఈ రెండు ఇరుగుపొరుగు రాజ్యాలమధ్య సుహృద్భావపూర్వక సంబంధబాంధవ్యాలు చెడిపోకుండా చూడవలసిన బాధ్యత మన ప్రభుత్వాలపైన, పత్రికలపైన వున్నది."

సర్దార్ పటేల్ నాగపూర్‌లో చేసిన ఉపన్యాసం ఇతరులను రెచ్చగొట్టే వుద్దేశంతో చేసినదెంతమాత్రం కాదని కూడా శ్రీ శ్రీప్రకాశ్ వివరం చేస్తూ ఇలా అన్నారు:

"పశ్చిమ పాకిస్తాన్ ముస్లిములు అనేక మంది ఇండియాలో స్థిరనివాసాలేర్పరచుకోవడానికి శాశ్వతమైన పర్మిట్లు యివ్వవలసిందని దరఖాస్తు చేశారు. అట్టి పర్మిట్లు లభించనందున తాత్కాలిక పర్మిట్లనైనా యిప్పించవలసిందని వారుకోరుతున్నారు. నేను ఇండియా మంత్రివర్గంవారి విశ్వాసాన్ని పాకిస్తాన్ మంత్రివర్గంవారి విశ్వాసాన్ని కూడా చూరగొనగలిగాను, ఇండియా, పాకిస్తాన్‌లమధ్య ఏర్పడివున్న విభేదాలను పూర్తిగా తొలగించడానికి నేను కృషిచేస్తున్నాను."

సోమవారంనాడు తాను పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌ను కలుసుకొని సంభాషించానని, సంభాషణలు మిక్కిలి సుహృద్భావపూర్వకంగా కొనసాగాయని కూడా శ్రీ శ్రీప్రకాశ్ తెలియజేశారు.

కరాచీలో హిందువులపై దౌర్జన్యం

పోలీసు అధికారి మద్దత్తు

కరాచీ, నవంబర్ 17—

పెద్రీరోడ్డు బందిపోటు కేసుగా వ్యవహరించబడుతున్న కేసులలో సంబంధం వున్నదనే ఆరోపణపై నిన్న అరెస్టు గావించబడిన డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు మీర్‌సాద్‌అహమ్మద్ బెయిల్‌ను మేజిస్ట్రేటు నిరాకరించారు.

ఈ కేసులోని ముద్దాయీలలో ఒకరు అప్రూవర్‌గా మారి డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు మీర్‌సాద్ తమ్ము ప్రోత్సహించి, తమకు అన్ని విధాలా తోడ్పడడంచేతనే 8 నెలల క్రితం ఒక హిందువును నడిరోడ్డుమీద నిలవేసి, 35 వేల రూపాయలు లాక్కొనగలిగామని చెప్పారు. అంతటితో డిప్యూటీపోలీసు సూపరింటెండెంటు అరెస్టు గావించబడినారు.

పండిట్ నెహ్రూ కాశ్మీర్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబర్ 18—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, కాశ్మీర్‌లో పరిస్థితిని పరిశీలించడానికై నవంబర్ 28 వ తేదీని కాశ్మీర్ వెళ్ళనున్నారు. కాశ్మీర్ సమస్య విషయంలో పండిట్ నెహ్రూ లండన్‌లో పాకిస్తాన్ ప్రధానితో చర్చించిన అంశాలను కూడా ఈ సందర్భంలో ఆయన కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లాకు తెలియజేయడానికే బహుశా కాశ్మీర్ వెడుతున్నాడనుకోవచ్చు.

కలకత్తా ప్రయాణం వాయిదా

కలకత్తా, నవంబర్ 17—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, లోగడ నిర్ణయించుకున్నప్రకారం డిసెంబరు నెలలో కలకత్తాకు అనివార్యమైన ఆటంకాలవల్ల రావడంలేదని తెలుస్తున్నది.

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ బుద్ధదేవుని ప్రథమ శిష్యులైన శ్రీ పుత్రుడు, మొగ్గలాన అర్హతుల అస్థికలను ఇండియా ప్రభుత్వం తరపున స్వీకరించడానికి, ఈ ప్రయాణంలో ఏర్పాటు చేయబడింది కాని ఇది వాయిదా వేయబడడంచేత, పండిట్ నెహ్రూకు సౌకర్యంగా వుండడంకోసం, ఈ అస్థికలను ఇదివరలో వలె పూర్ణిమనాడే స్వీకరించ నవసరం లేదని, ఆహ్వాన సంఘంవారు నిర్ణయించారు. పండిట్ నెహ్రూను కలుసుకొని ఇందుకు సంబంధించిన ఏర్పాట్లుచేయడంకోసం ఆహ్వాన సంఘం తరపున ఒక రాయబారవర్గం త్వరలో ఢిల్లీకి వెళ్ళగలదని తెలుస్తున్నది.

కమ్యూనిస్టుల అరెస్టు

మంత్రి మాధవమీనన్ వద్దకు ఆంధ్ర మహిళల రాయబారం

మద్రాసు, నవంబర్ 18—

డిటెన్షన్‌లోవున్న ఆంధ్ర కమ్యూనిస్టుల తరపున రాష్ట్ర ఆంధ్ర మహిళా సంఘంవారు (విజయవాడ) నిన్న మధ్యాహ్నం మద్రాసు ప్రభుత్వం జైళ్ళశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ వద్దకు రాయబారం వెళ్లారు. డిటెన్యూల సంపాదనపై ఆధారపడిన కుటుంబాలకు అలవెన్సులు త్వరగా మంజూరు చేయవలసిందని మంత్రిని వారు అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

వార్తావాహిని

అత్యవసరమైన ప్రభుత్వ భవనాల నిర్మాణానికి గృహ నిర్మాణ సామగ్రి దొరకక పని ఆగిపోతూ వుండగా రాష్ట్రంలో భవన నిర్మాణ సామగ్రిలో చాలా భాగం, కొత్త సినిమా ప్రదర్శన శాలలను కట్టడానికి వినియోగించబడుతున్నందున రెండు సంవత్సరాలవరకు కొత్త సినిమా ప్రదర్శనశాలల నిర్మాణానికి అనుమతించరాదని బీహార్ ప్రభుత్వం జిల్లా అధికారులకు ఉత్తరువులు జారీచేసిందని పాట్నా వార్త.

• • •

ఇండియాలోని బాలికల సంఘాలను గర్ల్ గైడ్స్‌ను అఖిలిండియా హిందుస్థాన్ బాలికల సంఘంలో విలీనం చెయ్యడం విషయమై బొంబాయిలో నవంబర్ 22, 23, 24 తేదీలలో జరిగే అఖిలిండియా గర్ల్ గైడ్స్ సంఘాల మహాసభలో ముఖ్యంగా చర్చింప నున్నారని న్యూఢిల్లీ వార్త.

• • •

ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారికి డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదు సమర్పణ నిమిత్తం కలకత్తా యూనివర్శిటీ ప్రత్యేకం పట్ట ప్రదానోత్సవ సభను నవంబర్ 30 వ తేదీని సెనేట్‌హాల్‌లో జరపనున్నది.

• • •

వడ్లకు, బియ్యానికి కంట్రోల్ ధరలను నిర్ణయించడానికి అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి ఒకటవ తేదీనుంచి ఈ ధరలు అమలులోనికి రాగలవని షిల్లాంగ్‌లో బుధవారంనాడు ప్రకటించబడింది.

• • •

సి. పి. లోని శరణార్థుల పునరుజ్జీవన కార్యక్రమాలకు గాను ఖర్చు పెట్టడానికి సి.పి. ప్రభుత్వానికి కోటి రూపాయల నివ్వడానికి ఇండియా అర్థరక్షణ శాఖ నిర్ణయించినట్లుగా బుధవారంనాడు నాగపూర్‌లో ప్రకటించబడింది.

"వర్గప్రయోజనాలకు తావీయకండి"

బరోడా ప్రజలకు శ్రీ బి. జి. ఖేర్ విజ్ఞప్తి

బరోడా, నవంబర్ 18—

బొంబాయిలోచేరిన గుజరాత్ సంస్థానాలలో పర్యటనచేస్తున్న బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ యిక్కడకువచ్చి, నేటి సాయంత్రం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, ఇండియన్ యూనియన్ పౌరులుగా తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే అవస్థలో వ్యక్తిగత ప్రయోజనాలకు, వర్గ ప్రయోజనాలకు అవకాశమివ్వవద్దని బరోడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. జి. ఖేర్‌తోపాటు బొంబాయి ప్రభుత్వం హోంశాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌కూడా సంస్థానాలలో పర్యటన చేస్తూ యిక్కడకు వచ్చారు.

గుజరాత్ సంస్థానాలలోని వెనుకబడ్డ ప్రాంతాలను గురించి శ్రీ బి. జి. ఖేర్ ప్రస్తావించి, దాదాపు 20 లక్షల మంది ప్రజలు అడవులలో నివసిస్తున్నారని, ధనికవర్గంవారు వారిచేత పని చేయించుకొంటున్నారని, వారిస్థితిగతులను చక్కబరచడానికి వారికి విద్యాది సౌకర్యాలను కల్గించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని శ్రీ బి. జి. ఖేర్ వక్కాణించారు.

బరోడా ప్రధాని డాక్టర్ జీవరాజ్ మెహతా శ్రీ బి. జి. ఖేర్‌కు, శ్రీ మొరార్జీదేశాయికి స్వాగతమిస్తూ, బొంబాయి రాష్ట్రానికి, బరోడాకు గల సాన్నిహిత్యాన్ని వివరించారు.

గంగానదిలో ఘోరమైన నౌకా ప్రమాదం

మరికొన్ని వివరాలు

పాట్నా, నవంబర్ 18—

గంగానదిలో "నారాయణి" స్టీమర్ మునిగిపోయిన సందర్భంలో ప్రమాదానికి గురియైన వారిశవాలను రక్షించడాలు రాత్రివరకు ఎంత పాటుపడినా ఎవ్వరూ దొరకలేదు.

ఈ ప్రమాదాన్నిగురించి ఒక ప్రత్యక్ష సాక్షి ఇలా తెలుపుతున్నారు: "ఈ స్టీమరును నది వొడ్డున లంగరు వేయబోతుండగా అది అకస్మాత్తుగా ఒరిగి, మూడునిమిషాలలోపున మునిగిపోయింది. స్టీమర్ పైభాగంలో వున్నవారు నీటిలోనికి దూకి, ఈదుకుంటూవెళ్లి ఒడ్డు చేరుకున్నారు. ఇట్టి వారి సంఖ్య 200 కు మించదు.

ఈ స్టీమర్‌లో 300 మందిని మాత్రమే తీసుకువెళ్లాలట. కాని, ఆ రోజున మరి 500 మంది ప్రయాణీకులను. అంతేకాక వంద పశువులను అదనంగా స్టీమర్‌లో ఎక్కించారట అందువలన స్టీమరులో జనం కిటకిటలాడి పోతున్నారు.

స్టీమరులో నీరు ప్రవేశించేసరికి ప్రయాణీకులు అందరూ ఒక వైపుకు ఒరిగేసరికి స్టీమరుఅటువారి మునిగిపోయింది. ఇంత ఘోరప్రమాదం ఇటీవల ఎన్నడూ సంభవించలేదు. 18 సంవత్సరాలకు పూర్వం బొంబాయి సమీపంలో, అరేబియా సముద్రంలో "రామదాస్" నౌక మునిగినప్పుడు 500 మంది ప్రయాణీకులు మునిగిపోయారు. అది వాతావరణ పరిస్థితి అనుకూలంగా లేనందున గాలి మూలంగా మునిగిపోయింది. 1927 లో బొంబాయికి 45 మైళ్ళ దూరాన జంజీరావద్ద "తుకారామ్" నౌక మునిగినప్పుడు 800 మంది మరణించారు.

ఆ సంవత్సరంలోనే బొంబాయి సమీపంలో "జయంతి" మునిగినప్పుడు 250 మందికి ప్రాణ నష్టం సంభవించింది.

సోనేపూర్‌లో కార్తిక పౌర్ణమి ఉత్సవ సందర్భంలో ఈ సంవత్సరం 2,00,000 మంది యాత్రికులు అక్కడ చేరివున్నారు ఈ ఓడ ప్రమాదంలో మునిగిపోయిన 500 మందిలో పలువురు నిన్న కడసారి హరిహరనాథ్ దేవాలయంలో పూజచేసి వచ్చినవారే.

ఆ ఓడలోని ప్రయాణీకులు దరిదాపుగా 500 మంది మరణించినట్లు ఇక్కడికి వార్తచేరింది. కాని, వాస్తవంగా ఆ ఓడలో ప్రయాణీకులు ఎందరు ఉన్నారో తెలుసుకోడానికి ఆధారాలేవీ లేవని తెలుస్తున్నది.

మోటార్

అగ్ని
ఇంకా
సాధారణ
భీమాలకు
నేషనల్
ఫైర్ అండ్ జనరల్
యిన్సూరెన్స్ కం., లిమిటెడ్
7 కౌన్సిల్ హౌస్ స్ట్రీట్,
కలకత్తా
బి. ఇ. ఇండస్ట్రీస్ గ్రూప్
బ్రాంచి ఆఫీసు : నేషనల్ ఇన్సూరెన్స్ బిల్డింగ్స్, నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్, ఎస్‌ప్లనేడ్, మద్రాసు.

సేల్సుమన్‌కు
కఠిన పరీక్ష
పెద్ద పారిశ్రామిక యంత్రములను నష్టములేని ప్రజ్ఞావంతులగు సేల్సుమన్‌కు ఒక పెద్ద ఆర్డరు దొరికితే, తక్కువ కమీషన్ వారికి లభించినట్లే. పోటీగల ఒక పెద్ద కాంట్రాక్టు పైనలా కాబోతోంది. ఆ రోజున గొంతునొప్పి కలిగి ఆకాశే కంపెనీ డైరెక్టర్ల ఎదుటికిపోయి మాట్లాడలేకపోయినట్టి ఇంజనీరింగ్ పరికరాల సేల్సుమన్ యొక్క అవస్థను ఊహించండి. డాక్టరువద్దకు పోయే వ్యవధిలేక అతడు ఫాంటిసెప్టిక్స్‌ను తెప్పించి వాడాడు. గొంతునొప్పి తగ్గి అతడు మామూలుగా మాట్లాడి ఆ కాంట్రాక్టు సంపాదించాడంటే నమ్మండి. మీకుకూడా ఫాంటిసెప్టిక్స్ యే మేరకైనా గొంతునొప్పిని తగ్గించగలవు. ధనికకరమగు ఈ మందు విల్సన్ కెమిస్ట్రీ అండ్ కంపెనీ లిమిటెడ్, యార్క్, ఇంగ్లండువారిచే తయారు చేయబడినవి. గొంతునొప్పి, గొంతు బొంగురు, దగ్గు, జలుబులకు వాడుటలో ఇవి ప్రశంస ప్రఖ్యాతి సంపాదించినవి. అన్ని మందు దుకాణములలో దొరుకును.
టిన్ను 1 కి రు. 1.

24 గంటలలో
పునర్యౌవనప్రాప్తి
శక్తిహీనత, బలహీనత, బుద్ధిమాంద్యం, నరాల దౌర్బల్యం, నిద్రలేమి, పోయినశక్తి కలుగవు మున్నగు వాటిమూలంగా ఇక బాధపడ నవసరము లేదు. ఈ బాధల సత్వర నివారణకు ముందుగా ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టాడు. ఈ నూతన సాధనం బహు రహస్యమైనది. టేబ్లెట్ రూపంలో వున్నందున సులభంగా సేవించవచ్చు. ఇది సంపూర్ణంగా నిరపాయమైనది. దీనిని వాడితే గ్రంథుల ఆపరేషన్ అనవసరం. దీని మూలంగా వేలకొలది ప్రజలకు నూతన కమ్మక్ర్యాహాలు చేకూరినవి. ఇది నూటిగా నరాలమీద, గ్రంథులమీద పనిచేసి. పటుత్వమైన శక్తి రక్తాన్ని పట్టిస్తుంది. మీ కెంతో శక్తి చేకూరుతుంది. 24 గంటలలోపున మీలో ఎంతటి మార్పు వస్తున్నదో మీరే స్వయంగా గుర్తించుకోవచ్చు. మీ నేత్రాలు ప్రకాశవంతంగా వుంటాయి. మీలో నూతన చైతన్యం ప్రవేశించినట్లు మీకు కళ్ళకు కట్టినట్లు స్పష్టంగా స్ఫురిస్తుంది.
గ్రంథులకు చురుకునిచ్చే నూతన కమ్మక్ర్యాహాలు కలిగించే ఈ వైటాబ్స్ (VI—T A B S) అతి అద్భుతమైన ఔషధం. గ్యారంటీ కలది. అమెరికాలో అనేకవేలమంది దీని మహిమను పరీక్షించి అంగీకరించినారు. [illegible] గ్యారంటీతో ప్రస్తుతం ఈ మందు ఇండియాకు సరఫరా చేయబడుతున్నది. వై-టాబ్స్ (VI—T A B S) ను మీరు సేవిస్తే, మీకు సంపూర్ణంగా కమ్మక్ర్యాహాలు చేకూరినట్లు మీరు అసలు వయసుకన్నా 10 సంవత్సరాలు తక్కువ వయస్సులో వున్నట్లు మీకు భావం కలగాలి. లేదంటే ఖాళీప్యాకేజీని పంపితే, మీరు చెల్లించిన సొమ్ము వాపసుచేయబడుతుంది. ద్విగిణీకృత కమ్మక్ర్యాహాలొసగే 48 వై-టాబ్స్ (VI—T A B S) సీసా వెల కొంచెం అధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగుతుంది.
Vi-Tabs
వై-టాబ్స్
కమ్మక్ర్యాహాలను కలిగి చేకూర్చుతుంది.

వార్తలు

రిలీఫ్ షాపులలో బియ్యం

అర్యా!

ఈ గ్రామంలో ఈవారం ప్రభుత్వం రిలీఫ్ షాపులలో యిస్తున్న బియ్యం ఇంతకుముందెన్నడు కనివిని ఎరుగము. నలుపురంగుబియ్యం, దంచితే మెదగవు. పాకమునకు రాదవు. అన్నం చెడ్డ వాసన, ఎంతమాత్రం భోజనార్హంకాదు. ఈరకం బియ్యం నెలరోజులకు సరిపొయ్యే స్టాకువున్నది. రేషనింగును రద్దుచేసి, బియ్యంరవాణానిబంధనలను వెంటనే రద్దుపరచినయెడల ప్రజలకు యిట్టి కష్టాలు ఉండవు ఈ విషయమై అధికారులకు అర్జీలు పంపబడినవి. వాటి ఫలితమునకై నిరీక్షిస్తున్నాము.

కందుకూరు 13-11-48 ఇట్లు, యస్. యం. శర్మ.

కడపలో 'పురజనసంఘం' స్థాపన

కడప, నవంబర్ 15—

గత శుక్రవారం స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరంలో శ్రీ కె. సీతారామయ్యగారి అధ్యక్షతను జరిగిన పౌరమహాసభలో "పురజన సంఘం" స్థాపించబడింది. పౌరుల యోగక్షేమాలను సాధించడం నిమిత్తం యిట్టి సంఘం అవసరమని అధ్యక్షులు నొక్కిచెప్పారు. ఈ సంఘాన్ని రిజిష్టర్ చేయించవలసిన అవశ్యకతనుకూడా ఆయన వివరించారు.

ఈ సంఘానికి నిబంధనావళిని తయారు చెయ్యడం నిమిత్తం ఒక కమిటీ నియమించబడింది. శ్రీయుతులు కె. సీతారామయ్య, ఎస్. కృష్ణస్వామి, టి. రాధాకృష్ణయ్య చెట్టి, ఎస్. శ్రీనివాసాచారి, వై. ఆదినారాయణ రెడ్డి, ఎస్. కంటురెడ్డిగార్లు దీని సభ్యులు.

పురజన సంఘానికి అనుబంధంగా వలంటీర్ దళాలను ఏర్పాటు చెయ్యడానికి అధికారమిస్తూ ఒక కమిటీని నియమించారు.

కరేగాను కూరల మార్కెట్టును దూరంగా ఏర్పాటు చెయ్యవలసిందని, రెంటికిమధ్య గోడ కట్టించవలసిందని గోవధను నిషేధించవలసిందని మునిసిపల్ కౌన్సిల్ను కోరుతూ తీర్మానాలు చేశారు.

ఈసంఘానికి విరాళాలివ్వవలసిందిగా పౌరులకు విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానంచేశారు.

నాలుగునెలలవరకు ఊరి వెలుపల నాలుగు పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేయించవలసిందని, ముండగింద్ర ఉండ్లను రోడా చేయించవలసిందని లైసెన్సులేని ఆయుధాలను స్వాధీనం చేసుకోవలసిందని అధికారులను కోరుతూ తీర్మానాలుచేశారు.

ఆహార ధాన్యంపై కంట్రోల్సును విధించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

మద్యనిషేధం

నేరస్థులను అప్పగించినవారికి రక్షణ అవసరమని చిత్తూరుసభలో సూచన

చిత్తూరు, నవంబర్ 15—

14 వ తేదీని పోలీసు సమీపంలో చిత్తూరు జిల్లాలో మద్యనిషేధ కార్యక్రమంలో సంబంధం గల పోలీసుఅధికారుల అనధికారుల సంయుక్త సమావేశం జరిగింది. జిల్లా కాంగ్రెస్కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆర్. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.) గారు సమావేశానికి అధ్యక్షత వహించారు. మద్యనిషేధ ప్రచారకులు, నేరస్థులనుపట్టే అధికారులను అప్పగించేవారు, తదితరులుకూడా సభకు హాజరైనారు. ఈ సమావేశాన్ని ఏర్పాటుచేసిన చిత్తూరు పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎస్. కామేశ్వరరావుగారు ప్రభుత్వోద్యోగులతో ప్రజలు యింకా ఎక్కువగా సహకరించవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు. నేరాలను గురించిన వార్తలను తెలియజేసేవారి రక్షణ విషయమై తగినంతగా శ్రద్ధచూపబడడం లేదని కూడా ఆయన అన్నారు.

సాక్ష్యబలం చాలకగాని, మంది పలుకుబడి వుండడంచేతగాని శిక్షపడకుండా తప్పించుకుపోతున్న నేరస్థుల విషయమై చర్యతీసుకోవాలని చెప్పారు.

చిత్తూరు జిల్లాలో మద్యనిషేధ చట్టంకింద 3,000 నేరాలు

మదనపల్లి, నవంబర్ 13—

ఇటీవల జరిగిన చిత్తూరుజిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశానికి ప్రత్యేకాహ్వానంపై హాజరైన జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ కామేశ్వరరావుగారు ఈసంవత్సరారంభంనుంచి ఇంతవరకు ఈజిల్లాలో మద్యనిషేధ చట్టంక్రింద 3,000 నేరాలు పట్టబడినవి తెలియజేశారు.

ఈ జిల్లాలో 65 పోలీసుస్టేషనులు ఉన్నవనీ, వాటిలోను 15 మంది ఇన్స్పెక్టర్లు, 51 మంది హెడ్కానిస్టేబిల్సు, 105 మంది కానిస్టేబిల్సు పని చేస్తున్నారనికూడా ఆయన తెలియజేశారు.

రాయదుర్గంలో శిక్షలు

రాయదుర్గం, నవంబర్ 16—

స్థానిక సబ్మేజిస్ట్రేటు శ్రీ యస్. సత్యనారాయణమూర్తిగారు పులకుంట పూజారి రేవనగారు అనుసనకికి 6 మాసములు, ఆదిగానపల్లె కరెన్నకు 4 మాసములు ప్రొహిబిషన్ నేరంకింద కఠినశిక్ష విధించారు.

ప్రొహిబిషన్ సబ్ఇన్స్పెక్టర్ సుబ్బరామరెడ్డిగారు మొన్న కలుగోడుగ్రామంపై దాడిచేసి అంజినమ్మవద్ద 80 గ్యాలన్ల వాష్ను స్వాధీనంచేసుకొని ఆమెను అరెస్టుచేశారు.

తణుకు, నవంబర్ 14—

తణుకుతాలూకాలో పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్లో ఖాళీపడిన స్థానానికి ముదిగంటి పద్దన్నశాస్త్రిగారు ఎన్నుకోబడారు.

జయపూర్ కు స్పెషల్ రైళ్లు

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి వివరణ

మద్రాసు, నవంబర్ 18—

మద్రాసు ప్రభుత్వ రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"జయపూర్ కాంగ్రెస్ మహాసభకు ఆంధ్రదేశం నుంచి రెండు స్పెషల్ రైళ్లు నడుపబడతవి. ఈ రైళ్ళు ఆగ్రా మీదుగా జయపూర్ వెళ్ళతవి ఆగ్రానుంచి చిన్నబండ్లు (స్పెషల్ రైళ్ళు) నడుపబడుతవి. ప్రయాణీకులు అక్కడ మారాలి బండిలో భోజన, వంటకాల వసతులు ఏర్పాటు చెయ్యబడుతవి. జయపూర్ వెళ్లడానికి మాత్రమే ఈ రైళ్ళకు టిక్కెట్లు ఇవ్వబడుతవి. తిరిగి వచ్చేటప్పుడుకూడా స్పెషల్ రైలు వుంటుంది. కాని జయపూర్లో ఏర్పాట్లు చేసుకోవాలి ఈ స్పెషల్ రైళ్ళు దారిలో ఎచటను ఎక్కువ కాలం ఆగవు. మద్రాసునుంచి బయలుదేరే బండి నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి విజయవాడలలో ఆగి టిక్కెట్లు రిజర్వు చేసుకున్న వారిని ఎక్కించుకుంటుంది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలవారు విజయవాడలో ఎక్కవచ్చును.

"మద్రాసు నుంచి జయపూర్ వెళ్ళడానికి ఛార్జీలు:—

3 వ క్లాసు	రు. 36-5-0
ఇంటర్	రు. 65-5-0
2 వ క్లాసు	రు. 116-4-0
1 వ క్లాసు	రు. 217-12-0

"స్పెషల్ బండిలో 1 వ తరగతి 2 వ తరగతులు దొరకడం దుర్లభం.

"జయపూర్లో వసతికి రు. 5-0-0.

"కాంగ్రెసు చూడడానికి టిక్కెట్లు 2 రోజులకు 10 రూపాయలు లేక 25 రూపాయలు.

"సబ్జెక్టు కమిటీ సభ చూడడానికి 2 రోజులకు 25 రూపాయలు. ఒక రోజుకి 15/ రూపాయలు.

"భోజనవసతులు ఎవరివి వారే భరించుకోవాలి. 3 వ క్లాసు టిక్కెట్టుతో మద్రాసునుంచి ప్రయాణం చేసేవారికి రు. మొత్తం రు. 76-5-0 లు పంపాలి తిరుగు రైలు టిక్కెట్లు ఎవరికి వారే అక్కడనే కొనుక్కోవాలి.

"ఇంటర్ టిక్కెట్లు కొనదలచినవారు పంపవలసిన మొత్తం 105-5-0.

"2 వ తరగతి టిక్కెట్టుతో ప్రయాణం చేసేవారు పంపవలసిన మొత్తం రు. 156-4-0.

"సబ్జెక్టుకమిటీ ప్రేక్షక టిక్కెట్లు 25 రూపాయిలది కావలసివుంటే పై రేట్లకు మరి ఇరువది రూపాయలు అధికంగా పంపాలి.

"స్పెషల్ రైలు బయలుదేరుచేళ, తేదీ తరువాత తెలియజెయ్యబడుతవి.

"ఈ నెల 25 వ తేదీ లోపుగా డబ్బు పంపని వారికి టిక్కెట్లు దొరకవు. ప్రతినిధి కాంగ్రెసు ప్రేక్షక టిక్కెట్లు అనేక దొరకవు గాన వెళ్ళదలచిన ప్రేక్షకులు వెంటనే డబ్బును ఈ క్రింది అడ్రసుకు పంపాలి.

కళా వెంకటరావుగారు,
మద్రాస్ ప్రభుత్వం రెవిన్యూ మంత్రి
ఫోర్టుసెంటు జార్జి, మద్రాస్

"జయపూర్లో చలి ఎక్కువ. ఉన్నిదుస్తులు తెచ్చుకోడం అవసరం. ప్రేక్షకులు తమను డిసెంబర్ 15 వ తేదీలోపల రిజర్వు చేసుకోకపోతే ఇబ్బందులు పడవలసివస్తుంది. డబ్బు పంపిన వారికి ఎప్పుడు బయలుదేరవలసినదీ వివరాలు తెలుపబడుతవి."

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, నవంబర్ 16—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు చెన్నపురి నుంచి బయలుదేరే స్పెషల్రైలులో ప్రయాణం చెయ్యదలచుకొన్నవారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ కార్యాలయానికి నవంబర్ మాసాంతంలోగా, 100 రూపాయలు అడ్వాన్సు పంపాలని రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు తెలియజేస్తున్నారు.

ప్రచురణ శాఖాధికారి ప్రకటన

విజయవాడ, నవంబర్ 16—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం ప్రచురణ శాఖాధికారి శ్రీ పి. శ్రీనివాసరావుగారు దిగువ ప్రకటన చేస్తున్నారు:

"జయపూర్ కాంగ్రెస్ మహాసభ వివరాలను గూర్చి రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రకటనలో (నవంబర్ 14 వ తేదీ ఆదివారం "ఆంధ్రపత్రిక"లో ప్రకటితమైనది) దిగువ సవరణను పాఠకులు గమనించవలసిందిగా కోరుతున్నాను.

"విషయనిర్ణయ సభకు మాత్రమే ఒకరోజు సమావేశం టికెట్లు 15 రూపాయలకు ఇవ్వబడునవి బహిరంగసభకు ఒకరోజు సమావేశం టికెట్లు అమ్మబడవు ఇదివరకు చేసిన మా ప్రకటనలో "మహాసభ సమావేశానికి ఒక్కరోజు మాత్రమే టిక్కెట్టులేకుండా అందరికి ప్రవేశముండగలదని తెలియజెయ్యబడింది."

రేపల్లె తాలూకా రాజకీయ బాధితులకు భూముల మంజూరు

రేపల్లె, నవంబర్ 17—

రేపల్లె తాలూకా రాజకీయ బాధితుల సంఘం కన్వీనర్ శ్రీ వల్లమూడి కామేశ్వరరావుగారిలా తెలియజేస్తున్నారు:

"గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల సలహా సంఘంవారు 170 మంది రాజకీయ బాధితులకు భూములను మంజూరు చెయ్యవలసిందిగా డిప్యూటీ కలెక్టర్ ఆఫీసర్కు సిఫారుసు చేశారు. ఈ తాలూకాలో భూముల మంజూరుకు సిఫారుసు చెయ్యబడని రాజకీయ బాధితులు 80 మంది వున్నారు. వారి దరఖాస్తులు సలహా సంఘంవారికి చేరలేదు. రాజకీయ బాధితులకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించడం నిమిత్తం తాలూకా కాంగ్రెస్ భవనంలో ఈనెల 28 వ తేదీని రాజకీయ బాధితుల సంఘ సమావేశం జరుగుతుంది.

ఆంధ్రరాష్ట్రవార్తలు

అనకాపల్లి

12 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అనకాపల్లిలో దక్షిణవిశాఖజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు వర్కర్ల సమావేశం శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ లచ్చన్నగారు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిర్మాణావశ్యకతను గురించి మాట్లాడుతూ కమ్యూనిస్టుల సోషలిస్టులు, కార్మికులలోని ఐక్యతనూ, జాతీయతనూ ఏ విధంగా నాశనం చేస్తున్నదీ తెలియజేశారు. రాష్ట్రజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ కాకాని కామేశ్వరరావుగారు కార్మిక సంఘాలను జాతీయదృక్పథంతో స్థాపించి రాష్ట్రజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును బలపర్చాలని చెప్పారు. హాజరైన వర్కర్లు డిసెంబర్ 4, 5 తేదీలలో ఏలూరులో జరుగబోయే రాష్ట్రసభకు 32 రూపాయలు విరాళ మిచ్చారు.

టెక్కలి

ఉత్తరవిశాఖ యువజన కాంగ్రెసు కార్యవర్గం సమావేశం రాష్ట్రయువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ త్రిపురాన రామచంద్రనుగారి అధ్యక్షతను 14 వ తేదీని జరిగింది. రాష్ట్ర సేవాదళబోర్డు సూచనలను నరించి త్వరలో జిల్లాలో సేవాదళాలను నిర్మించడానికి తీర్మానం చెయ్యబడింది. మద్యనిషేధ కార్యక్రమంలో అధికారులకు సాయపడవలసిందని యువజన కాంగ్రెసు సేవకులకు విజ్ఞప్తి చెయ్యబడింది శ్రీయుతులు టి. యల్. నాయుడు, నుగుళానుమూర్తి, కర్షిక బైరాగిదాసుగార్లు మున్నగువారితో నూతనకార్యవర్గం ఎన్నుకోబడింది

టెక్కలి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడుగా బదిలీ చెయ్యబడ్డ శ్రీ మర్రెయాల సాంబశివరావుగారికి ఉపాధ్యాయులు స్వాగతమిచ్చి తేనీటి విందుచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో శ్రీ పి. సుబ్బారావుగారు ఉపన్యసించారు.

రామాపురం

ఇటీవల రామాపురంలో శ్రీ ఎం. కృష్ణరావుగారి అధ్యక్షతను గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరిగింది. శ్రీ డి. జంగారు విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ రాజిరెడ్డిగారు పతాకోత్సవం జరిపారు. రంగా గారు గాంధీజీ జీవితాన్నిగూర్చి ప్రసంగించారు. సభలో సుమారు 300 ప్రజలు పాల్గొన్నారు. సమావేశానంతరం బుర్రకథ చెప్పబడింది.

ఏలూరు

14 వ తేదీన ఏలూరు పట్టణ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంఘ సభ్యులు శ్రీ అమరా అప్పలస్వామిగారి అధ్యక్షతను సమావేశమై ఏలూరు జాతీయ టానరీ కార్మికులు ప్రస్తుతం నివసిస్తున్న శ్రీ వెంకటగిరిరాజాగారి స్థలం విషయమై ప్రభుత్వం జారీచేసిన 144 వ సెక్షన్ ఉపసంహరించుకుని బీదలైన హరిజన కార్మికులకు నదరుస్థలాన్ని ఇప్పించి సహకార గృహనిర్మాణ స్కీముప్రకారం సహాయపడవలసిందిగా మద్రాస్ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

చీరాల

చీరాల పేరాల పట్టణ రజకజన సేవాసంఘ వార్షికోత్సవం శ్రీ అంగలకుదురు అంకమ్మగారి అధ్యక్షతను చీరాల పురమందిరంలో 16 వ తేదీని జరిగింది. ఆతరువాత ఆంధ్రరాష్ట్ర రజకజన సేవా సంఘ అధ్యక్షులు శ్రీ వగరాల లక్ష్మయ్యగారు రజకసంఘాల అవశ్యకతను గురించి ప్రసంగించారు. డిసెంబర్ నెల ఆఖరులో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రజకమహాసభ చీరాలలో జరపడానికి తీర్మానం చెయ్యబడింది. దిగువసభ్యులతో ఆహ్వానసంఘం ఎన్నుకోబడింది. శ్రీయుతులు తగిళ్ళమూడి మునలయ్య, నాగూరు పాపయ్య, అంగలకుదురు వెంకయ్య, గోనుగంట నరసింహారావు, అమృతలూరు అంకమ్మగార్లు.

శ్రీకాకుళం

కృష్ణాజిల్లా శ్రీకాకుళం గ్రామంలో 14 వ తేదీని శ్రీ రాచకొండ నరసింహమూర్తిగారి ఆచార్యత్వాన నటరాజ్ విద్యామందిరం స్థాపించబడింది. ఇందు హిందీరాష్ట్రభాషా ప్రవీణ, విశారద తరగతులు నడుపబడుతున్నవి. అన్యగ్రామ విద్యార్థులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యబడినవి.

చెర్ల

తూర్పుగోదావరి ఏజెన్సీజిల్లా కోర్టు సమావేశం లోగల మూడుసార్లు "కోరం" లేక వాయిదా వెయ్యబడి, చివరకు 10 వ తేదీ మధ్యాహ్నం శ్రీ పి. రావిరాజుగారి అధ్యక్షతను చెర్లగ్రామంలో జరుపబడింది. ఉపాధ్యాయులకు హెచ్చువేతనాలు, కరువుభత్యం యివ్వవలసిందన్న తీర్మానాన్ని శ్రీ కె. జనార్దనరావు (ఉపాధ్యక్షులు) గారు ప్రవేశపెట్టగా సొమ్ము యిచ్చుటకు లేదన్న కారణం చూపి కొందరు సభ్యులు త్రోసిపుచ్చి ఆ విషయం మరొకనాడు చూడవచ్చునన్నారు.

సమభారతంలో పత్రికా రచయితల బాధ్యతలు

గుంటూరుజిల్లా జర్నలిస్టుల సభలో ప్రసంగాలు

(మన విలేఖరి)

నిడుబ్రోలు, నవంబర్ 14—

నేడు గుంటూరుజిల్లా పత్రికారచయితల వార్షిక సాంవత్సరిక సభ యిచ్చట హైస్కూలులో శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి (యం. ఎ. యల్. యల్. బి.) గారి అధ్యక్షతను జరుపబడింది. శ్రీ గాదిచర్ల హరిసర్వోత్తమరావుగారు సభను ప్రారంభించారు. జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరైనారు.

ఊరేగింపుతో, అధ్యక్ష, ప్రారంభకులు, సభాప్రాంగణమునకు గొనిరాబడ్డారు. శ్రీ చింతలపూడి శేషగిరిరావుగారు సంఘ సభ్యులకు, అధ్యక్షులకు, సభా ప్రారంభకులకు స్వాగతం చెప్పారు.

సభను ప్రారంభిస్తూ, శ్రీ హరిసర్వోత్తమ రావుగారు ఈ విధంగా తెలియజేశారు:

"పత్రికారచయితల పరిస్థితులలో మునుపటికి, యిప్పటికి భేదమున్నది. బ్రిటిష్ నిరంకుశత్వాన్ని నిలబెట్టదలచిన పత్రికలలో పనిచేసేవారు ఆ పత్రికల నీతికి అనుగుణంగా వ్యవహరించవలసి వచ్చేది. కాంగ్రెస్ పత్రికల వారిని గూడ కొంతవరకు ఈ స్థితి సంభవించక పోలేదు.

"ఇక మనం ప్రశాంతంగా దేశ పురోభివృద్ధికి కావలసిన నిర్మాణ కార్యక్రమాన్ని సాగించవలసి వున్నది దానికి పత్రికలు ఎంతో సేవ చెయ్యవలసివున్నది. చీనాలో జరుగుతున్న యుద్ధంవల్ల భారతభూమిలో ఏర్పడే సమస్యలను వార్తల మూలకంగాను, వివరణ మూలకంగాను ప్రజానీకానికి బోధపడవలసిన తరుణం ఆసన్నమైనది అభిప్రాయభేదాలు వుండకపోవు. వాటినిగురించిన వ్యాఖ్యానాలను, పత్రికలు ప్రకటింపకపోవడంగాని, వాటికే ప్రాధాన్యమివ్వడంగాని యుక్తము పొసగదు పొసగరాదు. ఈ సత్యాన్ని పత్రికా రచయితలమైన మనం గ్రహించాలి. పత్రికల యజమానులు, సంపాదకులు, గ్రహించాలి. అంతేకాదు. ప్రపంచం దృష్టిలో గూడా దౌర్జన్య విధానంవల్ల విశ్వాసం తగ్గిపోతున్నది. సామరస్యం, సఖ్యతల మీద దృష్టి నిలుస్తున్నది. కాబట్టి యిక మన దేశంలో పత్రికలు, పత్రికలకు పత్రికా రచయితలు ప్రాపేగాండాలో తప్పించచ్చవలసినదిగాని, మార్చి వ్రాయవలసినదిగాని వుండ నక్కరలేదు. సత్యాన్ని, ధర్మాన్ని అనుసరిస్తేనే మనకు ప్రయోజనం కలుగుతుంది. అప్పుడే పత్రికలు సమగ్రంగా జాతి పురోభివృద్ధికి తగిన అన్ని విషయాలను గురించిన విజ్ఞానాన్ని సక్రమంగా ప్రజలకు అందివ్వగలుగుతవి. నేటి దినం ప్రజలే రాజులు గాబట్టి, విషయాలను కప్పిపుచ్చి, తారుమారుచేసి, పత్రికలు రచించడం నిజంగా రాజద్రోహం.

"పత్రికలు ప్రజలకు చేయగల మహోపకారం యెంతైనా వున్నది. దాన్ని గ్రహించి రచయితలయిన మనం ప్రవర్తిస్తే చక్కగా స్వధర్మం నెరవేర్చినవార మవుతాము. స్వధర్మనిర్వహణం జేస్తూ, పత్రికా రచయితలు తమ హక్కులను సంపాదించుకోడానికి ప్రయత్నించడంలో దోషమేమీ లేదు. పత్రికా రచయితలందరు గలిసి సహకార పద్ధతులమీద పత్రికలను స్థాపించుకోవడం అత్యవసరమని నా అభిప్రాయం.

అధ్యక్షోపన్యాసం

తర్వాత సభాధ్యక్షులు శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:

"ప్రభుత్వం చేసే చర్యలలోని లోటుపాటులను విమర్శించి, మోమోటంలేకుండా బయటపెట్టడం, ప్రజలకు ఆ విషయాన్ని బోధపరచడం ప్రజలయిబ్బందులను, ఈ బాధలను ప్రభుత్వానికి విశదపరచి, ఆయిబ్బందులు తీరేటట్టు చెయ్యడం పత్రికా రచయితల కర్తవ్యం. ఈ ధర్మాన్ని నిర్వహించడంలో ఆత్మవిశ్వాసాన్నిగాని, స్వాతంత్ర్యాన్నిగాని పోగొట్టుకోకూడదు.

"దేశం మనదైన తర్వాత, ప్రభుత్వం మనదైనతర్వాత పత్రికా రచయితలు. ఆరెంటికి భాషా మార్పు రాయిస్తుగా వ్యవహరించడం తగదు. జీవితానికి విమర్శ వెలుగు. పత్రికా రచయితలు విమర్శకులు. స్వరాజ్యం తెచ్చిండి గనుక, జరిగే మాయాజాలాను కప్పిపుచ్చి, ప్రజల భవితవ్యానికి, తమ్ములంగా మన భవితవ్యానికి పునాదులు మనకుగాను మనమే తయారుచేసుకోవాలము. సత్యాన్వేషణ, స్వాతంత్ర్య పిపాస, సర్వసమానత్వం—ఈ మూడు ఆశయాలు మనకు నవ్యతారకమంత్రం కావాలి.

"మనం కనీసవేతనాన్ని యిదివరకే నిర్ణయించి, నివేదికలు పంపినా, పత్రికాధిపతులు కదల్చటం లేదు. మన ఆందోళన తీవ్రతరం చేయక తప్పదు. నివేదికలు నిష్ప్రయోజనమైతే రాయబారాలు. అవి కూడా నిరుపయోగమైతే సహాయ నిరాకరణ లేకపోతే సత్యాగ్రహం లోకి దిగవలసివస్తుంది.

"ఆంధ్రప్రభ మున్నగు పత్రికలను హైదరాబాద్లో నిషేధించడం ఎంత నిరంకుశమో. నిజాంలోని పత్రికను మనం నిషేధించినా అంత నిరంకుశమే".

తరువాత రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు, స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు, హరిజనోద్ధరణ మంత్రి శ్రీ కూర్మయ్యగారు, "నవజీవన" పత్రికా సంపాదకులు శ్రీ వి. యస్. మూర్తి (యం. ఎల్. ఎ.) గారు, ఆహ్వాన సంఘానికి పంపిన సందేశములను కార్యదర్శి చదివారు.

తీర్మానాలు

అనంతరం దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి శ్రీ దల్లా జగన్నాథం, కోటంరాజు పున్నయ్యగార్ల మరణానికి తమ సంతాపం తెలియజేస్తూ తీర్మానంచేశారు.

పండిట్ జవాహర్లాల్ నెహ్రూకు ఆయన 60 వ జన్మదినోత్సవ సందర్భంలోను, డాక్టర్ భోగరాజు పట్టాభిగారికి ఆయన రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ సందర్భంలోను అభినందనలు అందజేస్తూ తీర్మానంచేశారు.

సహకార పద్ధతులమీద "వారపత్రిక" ను నడపడానికి తీర్మానిస్తూ యిందుకు పని ప్రారంభించడానికి శ్రీయుతులు జి. వి. పున్నయ్యశాస్త్రి, యం. వి. రామమూర్తి, పి. హనుమంతరావు, ఎ. జి. కె. మూర్తిగార్లతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమిస్తూ తీర్మానంచేశారు,

పౌరసత్వ హక్కులలో రక్షించడానికి, ఆంధ్రరాష్ట్రపత్రికా రచయితల మహాసభను గుంటూరులో జరపడానికి, హైదరాబాద్ భూభాగాన్ని భాషాప్రయుక్త రాష్ట్రంలో చేర్చడం విషయమై ఆలోచించడానికి వార్తాప్రసార సంస్థలోను, ప్రచార శాఖలలోను ఆంధ్ర ప్రభ. పురుషులకు తగిన స్థానాలు యివ్వ నిరాకరించిన విషయాన్ని గురించి పరిశీలన చెయ్యడానికి ఆమోదిస్తూ తీర్మానాలు చేశారు.

"వార్తాపత్రికల అధిపతులు తమ రచయితల కోర్కెలను అంగీకరించవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గం

అనంతరం నూతన సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు అధ్యక్షులు, శ్రీయుతులు కె. సీతారామయ్య, చింతలపాటి వెంకటేశ్వర్లుగార్లు ఉపాధ్యక్షులు, శ్రీ జి. సోమయాజులుగారు కార్యదర్శి. శ్రీ ఎ. రామకృష్ణమూర్తిగారు-సహాయకార్యదర్శి, శ్రీయుతులు జి. వి. పున్నయ్యశాస్త్రి, యస్. శివస్వామి, నమ్మాళ్వార్, బి. వి. సుబ్బారావు, కె. వెంకటేశ్వర్లు, యం. వి. రామమూర్తి. కె. వీరయ్య, వి. వి. సుబ్బారావు, స్వామినాయుడు, ఎ. శ్రీనివాసరావుగార్లు సభ్యులు.

రైల్వేకంపెనీపై శ్రీ దేవప్పగారి దావా

సుమారు రు 2,000 నష్టపరిహార యివ్వాలని కర్నూలు జిల్లా జడ్జి తీర్పు

కర్నూలు, నవంబర్ 18—

ఎం. ఎస్. ఎం. రైల్వేకంపెనీపై శ్రీ దేవప్పగారు (తుగ్గలి) చేసిన దావాలో కిందికోర్టువారు యిచ్చిన తీర్పును జిల్లా జడ్జి శ్రీ ఎం. రామానుజాచారిగారు రద్దుచేశారు.

శ్రీ దేవప్పగారు తుగ్గలినుంచి హిందూపురానికి ఆరుబేళ్ళ బట్టలను బుక్ చెయ్యగా హిందూపురంలో మూడుబేళ్ళు మాత్రమే ఉన్నవని చెప్పబడుతున్నది. దావా సకాలంలో చెయ్యని కారణంచేత జిల్లా మునసబు కొట్టివేశారు.

కిందికోర్టు నిర్ణయాన్ని రద్దుచేస్తూ జిల్లా జడ్జి యిలా అన్నారు:

"రైల్వే అధికారుల ఆధీనంలో ఉండగా బేళ్లు మాయమైపోయినమాట స్పష్టం. ఏ స్టేషన్లోనో రైలు ఆగిన సమయంలో ఈ దొంగతనం జరిగివుండవచ్చు రైల్వే నౌకరులకు తెలియకుండా ఈ పని జరగడం అసంభవం. దొంగతనంలో రైల్వే నౌకర్లకు సంబంధం లేదనుకున్నప్పటికీ వారింత నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదు."

శ్రీ దేవప్పగారికి రైల్వే కంపెనీవారు రు. 1,964-13-0 నష్టపరిహార మివ్వాలని జడ్జి తీర్పు చెప్పారు.

బనగానపల్లితాలూకాలో ఆహారపరిస్థితి

(మన విలేఖరి)

సంజాముల, నవంబర్ 14—

బనగానపల్లె సేట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కెండేకంటి వెంకటసుబ్బయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"బనగానపల్లితాలూకాలో ముఖ్యంగా దక్షిణ ఫిర్కాలో వర్షాలులేక పైరులు ఎండిపోతున్నవి. గత సంవత్సరం అతివృష్టిచేతను, ఈ సంవత్సరం అనావృష్టిచేతను, వరుసగా ఈప్రాంతంలో కరువు సంభవిస్తున్నది. గ్రామాలలో ప్రజలు ధాన్యంలేక పశువులకు మేతలేక అల్లాడి పోతున్నారు. ప్రభుత్వంవారు తగు శ్రద్ధవహించి ప్రజలకు చాలినంతగా ధాన్యం సరఫరాచేయాలి. వచ్చేసంవత్సరం శిస్తు రెమిషన్ యిప్పించి, పశువులకు గడ్డిని పంపే ఏర్పాట్లు చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

"కుమార్" సర్వీసు పంపులు

మీకు శాశ్వతంగా ఏ చిక్కులేని రీతిగా సర్వీసు చేస్తాయి. విడిభాగాలుకూడా లభిస్తాయి

వ్యాపార వివరాలకు: కుమార్ ఇండస్ట్రీస్,

ఎరవాడా పోస్ట్ ఆఫీస్ : : దక్షిణ మంజూర్

గుమాస్తా ఉద్యోగానికి తగిన యోగ్యత

బాలన్కు షిప్పింగ్ క్లర్కు పని దొరికిన విధం

1. ఒక కార్యాలయంలో గుమాస్తా పనికై ముగ్గురు దరఖాస్తుదారులువచ్చి నిలుచున్నారు. అందులో బాలన్ వచ్చారు. బాలన్ ఈ పనికి తగడని వా రనుకున్నారు.

2. బాలన్ అందరికన్న వెనుకవెళ్ళి మేనేజర్తో మాట్లాడాడు. అతని వద్దనుంచి యోగ్యతాపత్రం లేకపోయినా, అతని ముఖవర్చస్సు మేనేజరును ఆకర్షించింది.



3. బాలన్నే మేనేజరు నియమించినట్లు కార్యదర్శిని తెలిపింది. "ఏమి కారణం" అన్నారు. తక్కినవారు "ముఖవర్చస్సే అన్నిటికి మించిన యోగ్యతాపత్రం" అని ఆమె అన్నది.

4. "రోజూ ఏసెలా క్షౌరం చేసుకోగలవు" అని వారు బాలన్నుఅడిగారు. "నేను సెవెన్ ఓ'క్లాక్ బ్లేడు వాడుతూ, ఒక ప్యాకెట్టుతో అనేక వారాలు నిత్యం స్వయంగా క్షౌరం చేసుకుంటా" నన్నాడు బాలన్.

● బాలన్ బుద్ధిమంతుడు. స్వయంగా క్షౌరం చేసుకుంటే శుభ్రంగా వుంటుందని, ఖర్చు తక్కువ అని అతనికి తెలుసు. సెవెన్ ఓ'క్లాక్ బ్లేడ్లు బజారులో దొరికే అన్ని బ్లేడ్లకన్న వాడియైనవి. శ్రేష్ఠమైన ఉక్కుతో తయారై మూడుసార్లు పదును పట్టబడినవి.

నిత్యం క్షౌరం చేసుకోడానికి

7 o'clock

SLOTTED BLADES

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు



ఈ బ్లేడ్లు ఖరీదు తక్కువ. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు

10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

యూనివర్సల్

జాయింటు ఫైలింగ్...



వ్యవసాయము, విద్యుచ్ఛక్తి, నీటి పరిశ్రమలకై

జలశక్తిని వినియోగించుటకు "యూనివర్సల్ జాయింటు ఫైలింగ్"లయొక్క భాగములను మే మిపుడు సప్లయ్ జేయుచున్నాము. యిది నీటిని జొరనియ్యదు. సులువుగా పాత వచ్చును. వెల స్వల్పము. అధికమైన ఒత్తిడి దాటికి ఓర్వగలదు. ప్రతి ఒక అడుగు స్తంభమునకును అంత బలమేగాక పార్శ్వ బలముగూడ కలిగియున్నది.

TATA STEEL

తాతా ఉక్కు

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్, హెడ్ సేల్సు ఆఫీసు: 23 బి, నేతాజీ సుభాస్ రోడ్డు, కలకత్తా

లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం పొడిగింపు యత్నం

మద్రాసు, నవంబరు 18—

1949 లో కౌన్సిల్ సభ్యత్వాన్ని విడనాడవలసిన సభ్యులకు పదవీకాలం మరి కొంతకాలం పొడిగిస్తూ గవర్నర్లు ఉత్తరువును జారీచేయడానికి వీలుగా ఇండియా ప్రభుత్వచట్టం 61వ సెక్షన్ (3)ను సవరించడానికి ఇండియాప్రభుత్వం సమ్మతించినట్టుగా తెలుస్తున్నది.

లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులలో దాదాపు మూడవవంతు సభ్యుల పదవీకాలం పరిమితి మూడేండ్లు మాత్రమే. ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ సవరణ ద్వారా 1949 లో పదవినుంచి విరమించవలసి వున్న దాదాపు 15 మంది సభ్యులు, ఆ పదవులను విరమించవలసిన అవసరం లేకుండాపోతుంది.

ఈ సవరణ ప్రకారం కౌన్సిల్లో ఈ క్రింది సభ్యులకు సభ్యత్వం పెరుగుతుంది:—

(1) శ్రీ కె. మాధవమీనన్ (మంత్రి) (2) కె. వెంకటస్వామినాయుడు (కౌన్సిల్ డిప్యూటీ ప్రెసిడెంట్) (3) యన్. వెంకటాచలంజీ, (4) యన్. రామచంద్రరాజు, (5) డాక్టర్ బి. ఎ. నారాయణస్వామి నాయుడు, (6) యల్. సుబ్బరామరెడ్డి, (7) బి. భీమారావు, (8) సి. పెరుమాళ్ స్వామిరెడ్డి, (9) యస్. వి. యస్. ఆర్. యన్. రామనాథన్ చెట్టియార్, (10) ఎ. కె. ఎ. రామచంద్రారెడ్డి, (11) యం. వి. పి. కుమారస్వామి మొదలియార్, (12) బి. వంజియూసెట్, (13) హమీద్ సుల్తాన్ (14) కె. ఉత్తిరాహెబ్, (15) రొదరిక్స్.

నామినేటెడ్ సభ్యులు (1) సర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ (2) ఆర్. కె. శర్మ (3) ఎ. ఆర్. యల్. పతి.

గండికోట ప్రాజెక్టు

నిర్మాణానికి జరుగుతున్న విలంబన గురించి లెజిస్లేటివ్‌కౌన్సిల్లో వివరణ

మద్రాసు, నవంబర్ 18—

గండికోట ప్రాజెక్టు ప్రసాదింపగల వరాలను మంత్రి భక్తవత్సలం నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానంచెప్పిన సందర్భంలో వివరించారు

ప్రాజెక్టుకు సంబంధించిన విషయాల పరిశీలన పూర్తికానప్పటికీ, ఈ ప్రాజెక్టుమూలంగా గండికోట రిజర్వాయర్కు ఏటా 84,000 మెట్రిక్ టనుల నీరు రాగలదని, కడప, నెల్లూరు జిల్లాలలో దాదాపు 2,50,000 ఎకరాల భూమి సాగుకురాగలదని అంచనా వేయబడిందని అన్నారు. ప్రత్యేక సిబ్బంది 1946 లో పరిశీలన పూర్తిచేసినారని, అయితే మరికొంత పరిశీలన అవసరమైవున్నదని అన్నారు. ఇప్పుడీ పరిశీలన చురుకుగా సాగుతున్నదని చెప్పిరిడారు.

ఈ ప్రాజెక్టుకయ్యే ఖర్చు 1946 వ సంవత్సరపు అంచనాప్రకారం 2,11,50,000 రూపాయలని అన్నారు. తరువాత—అనగా సెప్టెంబర్ 1945 లో వేసిన అంచనా ప్రకారం 5,15,00,000 రూపాయలు వ్యయం కాగలదని తేలినట్లుగా తెలియపరిచారు.

ప్రాజెక్టు నిర్మాణానికి జరుగుతున్న విలంబన గురించి ప్రస్తావిస్తూ, కృష్ణాపెన్నార్ ప్రాజెక్టు పరిశీలన పూర్తి కాకపోవడమే దీనికి తగు కారణంకాదన్నారు. గండికోట ప్రాజెక్టు అనకట్ట నిర్మించడానికి అనువైన స్థలం ఉన్నప్పటికీ విద్యుంత జలకట్టడం, ఏవిధమైన పునాదులు వేయవలసింది నిర్ణయించలేకపోవడం ఈ విలంబనకు మూలకారణాలని వివరించారు. కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టు నిర్మించే కృష్ణా రిజర్వాయరు నుంచి గండికోట రిజర్వాయర్కు ఒక కాలువ త్రవ్వడం సాధ్యమేనా అనే విషయంపై పరిశీలన జరుగుతూవుండడంచేత గండికోట ప్రాజెక్టు విషయంలో తుది నిర్ణయాలు చేయడం ఆలస్యమవుతున్నదనికూడా వివరించారు.

గండికోట ప్రాజెక్టుకు సంబంధించిన విషయాల పరిశీలన పూర్తికాగానే ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించే విషయమై ప్రభుత్వం యోచించగలదని అన్నారు. కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టుకోసం వేచి వుండక ఈ ప్రాజెక్టును ప్రారంభించడం సాధ్యంకాగలదా అనే విషయంకూడా పరిశీలించబడగలదని అనుబంధప్రశ్నకు సమాధానం చెప్పారు.

రాయలసీమ అభివృద్ధి

రాయలసీమ అభివృద్ధికి డెవలప్‌మెంట్ కమిషనర్ అందజేసిన నివేదికను ప్రభుత్వం యిప్పుడు పరిశీలిస్తున్నదని ప్రభుత్వ నిర్ణయాలతో పాటు అది ప్రకటించబడగలదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ హాలాహర్వి సీతారామరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

తుంగభద్ర ప్రాజెక్టు

కాలువల ఉపయోగం గురించి మంత్రి భక్తవత్సలం వివరణ

మద్రాసు, నవంబర్ 18—

తుంగభద్ర ప్రాజెక్టునుంచి కాలువలకు వెళ్ళే నీరు సద్వినియోగపరచడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నదని, పల్లపు ప్రాంతాలలో ప్రవహించే కాలువనీటిని స్థానికంగా వ్యవసాయ అవసరాలకే ఉపయోగించే నిమిత్తం తగు ఏర్పాట్లు చేయడంకోసం రెవిన్యూ, వ్యవసాయ పబ్లిక్‌వర్క్సు శాఖలకుచెందిన కొందరు ఆఫీసర్లు నియమించబడినారని నేడు జరిగిన లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో పబ్లిక్‌వర్క్సుశాఖామంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో నియమించబడిన స్పెషల్ ఆఫీసర్ అందజేసిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆయన సిఫారసులను అమలు జరపేముందు ప్రాజెక్టువల్ల దెబ్బతినే ప్రాంతాల సభ్యులతో ప్రభుత్వం సంప్రదించగలదని కొన్ని అనుబంధప్రశ్నలకు ఈ సందర్భంలోనే సమాధానం చెప్పారు.

గాంధీజీ హత్యాభియోగం:

శంకర కిష్టయ్య వాఙ్మూలం

గోడ్సే వగైరాలకు బాంబులు సప్లయి చేయబడిన వైనం వివరణ

లాల్ ఖిల్లా, నవంబర్ 18—

గాంధీజీ హత్యాభియోగంలో అయిదవ ముద్దాయి శంకరకిష్టయ్యను స్పెషల్ జడ్జి నేడు కొన్ని ప్రశ్నలు అడిగాడు. శంకరకిష్టయ్యకు తెలుగుతప్ప మరొకభాష తెలియకపోవడంచేత ఒక దుబాసిద్వారా ఈ క్రాసు ఎగ్జామినేషన్ జరుపబడింది.

ముద్దాయిని జడ్జి ప్రశ్న లడగడానికి పూర్వం డిఫెన్సు న్యాయవాది బెనర్జీ మాట్లాడుతూ కోర్టులో నుంచి అప్రూవర్ బాడ్గేను, జైలు అధికారులను అవతలికి పంపివేయాలని కోర్టువారిని కోరారు.

ఆ ప్రకారమే అప్రూవర్ బాడ్గేను, జైలు అధికారులను కోర్టునుంచి బయటికి జడ్జి పంపించారు

తాను షోలాపూర్ నివాసినని, అప్రూవర్ బాడ్గే ఇంట్లో నౌకరు నని జడ్జి ప్రశ్నలకు శంకర సమాధాన మిచ్చాడు.

జడ్జి:—1946 లో నిన్ను నౌకరుగా బాడ్గే పెట్టుకున్నట్లు సాక్ష్యం వున్నది. కత్తులకు పిడులు తయారు చేయడమే నీ పని అని తెలుస్తున్నది. ఆయుధాలు, మందుగుండు సామగ్రి ప్రేలుడు వస్తువులు కూడా బాడ్గే చెప్పినట్లు మోసుకొని వెళుతూ వుండేవాడివా?

శంకర్:—అవునండి; నేను బాడ్గే నౌకరును కత్తులకు పిడులు తయారుచేయడం నా పని. బాడ్గేకోసం బొంబాయిలోని దీక్షిత్ మహరాజ్ యింటికి మందుగుండు సామగ్రి ఆయుధాలు నేను మోసుకొని వెళుతూ వుండేవాడిని. బాడ్గే బట్టలు వుతుకుతూ వుండేవాడిని. ఇంట్లో పను లన్నీ చేస్తూవుండేవాడినికూడా.

ప్రశ్న:—1947 జులై నుంచి డిసెంబరు నెలాఖరువరకు ఆప్టే, కార్కరేలకు బాడ్గే మందుగుండు సప్లయిచేసేవాడు, పూనాలోవున్న మీ యజమాని శస్త్ర భాండాగారానికి కార్కరే, ఆప్టే, వస్తూవుండేవారా?

సమాధానం:— ప్రతిరోజూ వస్తూవుండేవారు కాదు. మందుగుండు తీసుకోవడానికి అప్పుడప్పుడు వస్తూవుండేవారు.

ప్రశ్న:—జనవరి 9 వ తేదీ రాత్రి కార్కరే, మదన్‌లాల్, చోప్రా, ఓంప్రకాశ్, బాడ్గే షాపుకు వచ్చారు. లోపలవున్న మందుగుండును తీసుకొని రమ్మని బాడ్గే నాకు చెప్పారు. నీ ముందరే కార్కరే మొదలగువారు వాటిని చూశారా?

సమాధానం:—ఒకరోజున కార్కరే, మదన్‌లాల్, మరి ఇద్దరు కలిసి వచ్చారు. వారిపేరు నాకు తెలియదు. లోపలవున్న మందుగుండును తీసుకొనిరమ్మని బాడ్గే నాకుచెప్పారు. లోపలినుంచి రెండు సంచులు తెచ్చి బాడ్గేకు ఇచ్చాను. మందుగుండును మామూలుగా దొడ్లో దాస్తూ వుంటాం. సంచులు ఇచ్చిన తరువాత నేను మరొక గదిలోకి వెళ్లాను. నా ముందు ఆ సంచులను వారు తెరవలేదు. అసలు ఆ సంచులలో ఏమి వున్నదీ నాకు తెలియదు.

ప్రశ్న:—జనవరి 13 తేదీ కొన్ని బాంబులు వగైరాలను ఒక సంచిలో పెట్టమని బాడ్గే నాకు చెప్పారు, 14 వ తేదీ సాయంకాలం వీటిని బొంబాయిలో గోడ్సే, ఆప్టేలకు అందచేయాలని అన్నారు. ఆ సంచిలో వాటిని తీసుకొని, నీవు, బాడ్గే కలిసి 14 వ తేదీన పూనానుంచి బయలుదేరి నాటిరాత్రి బొంబాయి చేరుకున్నారా?

గోడ్సేకు బాంబులు

సమాధానం:— కార్కరే అతని స్నేహితులు వెళ్ళిపోయినతరువాత అనాడే బాడ్గే చాలిస్‌గాన్ వెళ్ళి, మరి రెండురోజులకు తిరిగి వచ్చారు. మూడవరోజు ఉదయానికి రెండుసంచులలో మందుగుండు పెట్టివుంచమని చెప్పారు. ఆరోజు మధ్యాహ్నం రైలులో మేము బొంబాయి బయలుదేరాం. నన్ను దాదర్ స్టేషన్‌లో దిగమని బాడ్గే చెప్పారు. అక్కడవున్న గోడ్సే, బాడ్గేలకు మేము తెచ్చిన మందుగుండు సంచి ఇవ్వాలని నాతో అన్నారు.

దాదర్ రైలుస్టేషన్‌నుంచి మేము హిందూ మహాసభ ఆఫీసుకు వెళ్లాం, కొంతసేపు అక్కడ వున్నాం. ఇంతలో గోడ్సే, ఆప్టేలు వచ్చారు. ఆప్టేతో కొంతసేపు బాడ్గే మాట్లాడారు. నా దగ్గరవున్న సంచి తీసుకొని వారు ముగ్గురూ కలిసి బయలుదేరారు. నన్ను మాత్రం అక్కడే వుండమన్నారు. రాత్రి పదిన్నరకు తిరిగి కారులో వచ్చి నన్ను కూడా కారులో ఎక్కించుకొని దీక్షిత్ మహరాజ్ ఇంటికి తీసుకొని వెళ్లారు. నన్ను హాలులో వుండమని, వారు ఆ సంచిని తీసుకొని పైకివెళ్లారు. కొంతసేపటికి వారు తిరిగివచ్చారు. వారిదగ్గర సంచిలేదు.

"ఆ కారులోనే దీక్షిత్ మహరాజ్ ఇంటిదగ్గర నుంచి హిందూ మహాసభ ఆఫీసుకువచ్చాం. మేము కారునుంచి దిగుతూవుండగానే ఒకరు బాడ్గేకు కొంతడబ్బు ఇస్తుండగా నేను చూశాను. అతనెవరో, ఎంత సొమ్ము ఇచ్చారో నేను చెప్పలేను."

"ఆఫీసులోకి పోగానే మాకు మదన్‌లాల్ కనిపించారు. మదన్‌లాల్‌తో బాడ్గే కొంతసేపు మాట్లాడారు. మాదగ్గర ఒకదుప్పటి వుంది మదన్‌లాల్ నాకు ఒక కంబళి ఇచ్చారు. వాటిమీద నేను, బాడ్గే, మదన్‌లాల్ ఆ రాత్రి ఆ ఆఫీసులో నిద్రపోయాం."

"ఉదయాన గోడ్సే, ఆప్టేలు అక్కడకువచ్చారు. నేను, బాడ్గే కలిసి వారివెంట శివాజీ ప్రింటింగ్ ప్రెస్‌కు వెళ్లాం. అక్కడే కార్కరేను కలుసుకున్నాం. నన్ను అక్కడే వుండమని వారంతా ప్రెస్ లోపలికి వెళ్ళారు. తిరిగి మేమంతా హిందూ మహాసభ ఆఫీసుకు వచ్చాం. నన్ను అక్కడ వుండి పొమ్మన్నారు."

"15 వ తేదీ రాత్రి నేను, బాడ్గే కలిసి పూనా బయలుదేరాం. సమయానికి రైలుటిక్కెట్లు దొరకకపోవడంవలన టిక్కెట్లు లేకుండానే ప్రయాణం చేశాం. 16 వ తేదీన బాడ్గేను చూడ్డానికి గోడ్సే రెండుసార్లు వచ్చారు. కాని బాడ్గే ఇంటిదగ్గర లేడు. కలుసుకోవాలని వచ్చాడని చెప్పు. వెంటనే వచ్చి కలుసుకోమను. "అని బాడ్గేకు చెప్పమని గోడ్సే నాకు చెప్పారు."

"సాయంకాలం నాలుగు గంటలకు మందుగుండుతో రెండు సంచులను తీసుకొని బాడ్గే ఎక్కడికో వెళ్ళారు. రాత్రి తొమ్మిది గంటలకు తిరిగివచ్చారు కాని సంచులు తీసుకొని రాలేదు"

"ఆరాత్రి నేను, బాడ్గే కలిసి బొంబాయి బయలుదేరాము. అప్పుడు నా దగ్గర వుంచమని నాలుగు చేతిబాంబులు, ఒక పిస్తోలు బాడ్గే ఇచ్చాడు."

ప్రశ్న:— జనవరి 17వ తేది ఉదయం గోడ్సే, ఆప్టే, బాడ్గేలు కలిసి దాదర్‌లోని హిందూమహాసభ ఆఫీసుకు వచ్చి, నిన్ను కారులో ఎక్కించుకొన్నారు కాని. అప్పుడే "మనం తాతారావు సావర్కార్ అంతిమ దర్శనం" తీసుకోవాలని గోడ్సే అన్నాడు. అప్పుడు మీరు సావర్కార్ సదన్‌కు వెళ్లారు. నిన్ను ఇంటి బయట వుండమని, మిగిలినవారంతా సావర్కార్ సదన్ లోపలికి వెళ్ళి, కొంత సేపటికి తిరిగి వచ్చారట గా?

సమాధానం:—వారు వచ్చి నన్ను కారులో ఎక్కించుకొన్న మాట నిజమే కాయితే వారు ఏదో మరాఠీలో మాట్లాడుకున్నారు. నాకు అర్థం కాలేదు, మేము శివాజీ పార్కుకు వెళ్లాం. నేను కారులోనే వున్నాను మిగతావారంతా కారుదిగి నడిచివెళ్లారు. వారు ఎక్కడికి వెళ్లిందీ నాకు తెలియదు కొంతసేపటికి తిరిగి వచ్చారు. అంతవరకు అసలు తాత్యారావు సావర్కార్ ఎవరో నాకు తెలియదు?

ప్రశ్న: గాంధీజీకి మూరేళ్లు నిండినవని తాత్యారావు చెప్పాడని ఆప్టే అంటూ మన కార్యం జయప్రదం అవుతుందని అన్నాడా?

సమాధానం:—వారు మరాఠీలో ఏదో మాట్లాడుకొన్నారు. నాకు ఆ భాష అర్థం కాదు.

"అక్కడనుంచి మేము మాటుంగ వెళ్లాం. అక్కడనుంచి కుర్లా, లాల్‌బాగ్‌కూడా వెళ్లాం. అయితే మేము ఎవరి ఇంటికి వెళ్ళిందీ నాకు తెలియదు."

"లాల్‌బాగ్‌దగ్గర మాత్రం కారులోవున్న తన బెడ్డింగ్ తీయమని ఆప్టే నాతో చెప్పారు. నేను అలాగే చేశాను."

"తరువాత ఆప్టే అక్కడుండమని కారులో ఎక్కడికో వెళ్ళి, కొంతసేపటికి తిరిగి వచ్చారు తరువాత మేమంతాకలిసి గోడ్సే మినహా, దీక్షిత్ మహరాజ్ ఇంటికి వెళ్లాం, అక్కడనుంచి తిరిగి ఆప్టే ఎక్కడకోవెళ్ళి తిరిగి వచ్చారు. అక్కడనుంచి నేను, ఆప్టే, బాడ్గే కలిసి ముందుగా ఒక విమానాశ్రయానికి, తరువాత మరొక విమానాశ్రయానికి వెళ్లాం. అక్కడ ఆప్టే దిగిపోయారు. బాడ్గేకు కొంతడబ్బు ఇచ్చారు. తరువాత నేను, బాడ్గే కలిసి ఆ టాక్సీలోనే తిర్గావచ్చాం. డ్రైవరుకు డబ్బుఇచ్చి బాడ్గే చీటి తీసుకున్నారు. ఆ తరువాత దాదర్ వచ్చి ఒక హోటలులో మకాంచేశాం."

ఢిల్లీ ప్రయాణం

"ఆ రాత్రి ఆహోటలులోనే వున్నాం. మరునాటి ఉదయం బాడ్గే కొన్ని వస్తువులు కొన్నారు. నేను ఈ నాడు పెట్టుకొన్న టోపీ కూడా అప్పుడు కొన్నదే. తరువాత నేను, బాడ్గే కలిసి దీక్షిత్ మహరాజ్ ఇంటికి వెళ్లాం. అక్కడనుంచి హోటలుకు వచ్చి మా సామానులు సర్దుకున్నాం దాదర్‌నుంచి ఎక్స్‌ప్రెస్ రైలులో విక్టోరియా టెర్మినస్ చేరాం. అక్కడనుంచి పంజాబు మెయిల్ బయలుదేరి మరునాటి ఉదయానికి ఢిల్లీ చేరాం."

"ఢిల్లీ రైలుస్టేషన్‌నుంచి టోంగాలో హిందూ మహాసభ భవనానికి వెళ్లాం. కాని గేటు మూసి వుంది. తరువాత తలుపు కొట్టగా, ఎవరో వచ్చి తలుపుతీశారు. మేము మేడపైకి వెళ్లాం. అక్కడ వున్న ఒకరు మాకు ఒకగది చూపించారు అక్కడ ఇదివరకే ముగ్గురు వున్నారు, వారిలో మదన్‌లాల్, గోపాల్ గోడ్సే వున్నారు. వారితో బాడ్గే మాట్లాడుతాడు; అప్పుడే వారిని నాకు బాడ్గే పరిచయం చేశారు. మూడవ వ్యక్తికి బారుగెడ్డం, పెద్దజుట్టు(బాడ్గేనువలెనే) వుంది ఆయన నిదురపోతున్నారు. కొంత సేపటికి గోడ్సే, ఆప్టే, కార్కరే, అక్కడకు వచ్చారు బాడ్గేను బయటకు తీసుకొని వెళ్లారు. ఆ రాత్రి నేను, గోపాల్, బాడ్గే కలిసి అక్కడే నిద్రపోయాం. మేము తెచ్చిన మిఠాయికూడా అంతా కలిసి తిన్నాం."

"మరునాటి ఉదయం చాలా చలిగా వుంది. ఆప్టే, కార్కరేలుకూడా వచ్చారు, నీకు చలివేస్తున్నదా? అని కార్కరే నన్ను అడిగారు. అవునన్నాను. మదన్‌లాల్‌కు డబ్బు ఇచ్చి పంపించారు. పుల్లలు రాగానే వేడినీటి స్నానం చేయవచ్చునే అన్నారు. తరువాత ఆప్టే కార్కరే కలిసి వెళ్ళిపోయారు."

"కొంత సేపటికి వారు తిరిగి మా గదికి వచ్చారు, నేను, ఆప్టే, బాడ్గే కలిసి కారులో బిర్లా భవనందగ్గరకు వెళ్లాం. కార్కరే మాత్రం రాలేదు."

బిర్లా భవనంలో

"బిర్లా ఇంటి గేటుదగ్గర మా కారును ఎవరో ఆపివేశారు. అతనొక కానిస్టేబుల్ వలె వున్నాడు. మీరు ఎక్కడికివెళ్ళాలి? ఎవరిని చూడాలి? అని అతను ఆప్టేను అడిగాడు ఆప్టే ఒక కాగితంమీద ఏదో వ్రాసిఇచ్చాడు. అది తీసుకొని అతను లోపలికి వెళ్ళాడు. ఇంతలో బిర్లాభవనంలోకి వెళుతున్న ఇద్దరిని బాడ్గేకు ఆప్టే చూపించాడు."

"తరువాత మేము మువ్వురం ప్రార్థన సమావేశ ప్రాంతానికి వెళ్లాం. అక్కడ వున్న తలుపులను ఆప్టే కొలిచాడు. తరువాత వారు ఏదో మాట్లాడుకున్నారు. తరువాత మేము ఒకగదిని చూశాం. అప్పుడుకూడా ఆప్టే, బాడ్గేలు మాట్లాడుకొన్నారు. తరువాత మేము హిందూమహాసభ భవనందగ్గరకు వచ్చాం. అక్కడకూడా ఆప్టే, బాడ్గేలు మాట్లాడుకున్నారు."

"చేతిబాంబులు, పిస్తోలు దాచివుంచబడిన నా కోటును వేసుకురమ్మని బాడ్గే చెప్పారు. నేను, గోపాల్, ఆప్టే, బాడ్గే కలిసి, హిందూమహాసభ భవనం వెనుకవున్న అడవిలోకి వెళ్లాం. నా పిస్తోలును ప్రేల్చమని ఆప్టే చెప్పారు. నేను ఎన్నడూ పిస్తోలు కాల్చలేదని సమాధానం చెప్పాను. "ట్రిగ్గర్ నొక్కు అంతే" అన్నారు. ఆప్టే ఇంతలో "నా పిస్తోలు కాల్చు" అన్నాడు గోపాల్. కాని అది పనిచేయలేదు అప్పుడు కొంచెంనూనె, ఒక బాకు ఆఫీసునుంచి పట్టుకురమ్మని గోపాల్ చెప్పాడు. నేను ఆఫీసు లోపలికి వెళ్ళాను. అక్కడవున్న మదన్‌లాల్ నేను అడిగినవి ఇచ్చాడు. వాటిని తీసుకొని వెళ్ళాను వాటిని తీసుకొని, గోపాల్ తన పిస్తోలు బాగుచేయడం ప్రారంభించాడు."

"ఇంతలో ఎవరో ముగ్గురు అటువచ్చారు. ఆప్టే తన పిస్తోలు, గుండ్లు, తౌడుకిందదాచాడు; ఆ కొబ్బరినూనెను తనకాళ్ళకు వ్రాసుకుంటుమని బాడ్గే నాతో అన్నాడు, నేను అలాగే చేశాను వచ్చిన వారితో పంజాబీలో గోపాల్ ఏదోమాట్లాడాడు. అక్కడనుంచి మేము తిరిగి ఆఫీసులో ప్రవేశించాం."

"ఆ బెడ్డింగ్ తీసుకొని నాతోరా" అని మదన్‌లాల్‌తో కార్కరే అన్నాడు. వారిద్దరూ కలిసి అక్కడ నుంచి వెళ్ళిపోయారు."

"తరువాత గోపాల్ ఒక తెల్ల సంచిని బయటకు తీశాడు. ఆప్టే, గోపాల్, బాడ్గే నేను కలిసి, టోంగాలో బిర్లా హౌసుకు వెళ్లాం. ఆ సంచి గోపాల్ దగ్గరే వుంచుకొన్నాడు."

తరువాత ప్రార్థనసమావేశం పేటికి వాయిదా పడింది.

కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం

నిబంధనలను గురించి కేంద్రప్రభుత్వం వాకబు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ప్రశ్నలు

మద్రాస్, నవంబర్ 18—

"చెన్నరాష్ట్రంలోని కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం యిచ్చేసందర్భంలో అనుసరించబడుతున్న నిబంధనలు గురించి ఇండియా ప్రభుత్వం వాకబుచేయగా మద్రాసు ప్రభుత్వం దానికి సమాధానాలు పంపిందని విద్యాశాఖామంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ నేడు కౌన్సిల్ సమావేశంలో శ్రీ బి. భీమారావుగారడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. "వాకబువివరాలు ప్రకటిస్తారా?" అన్న ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పలేదు.

"కులాలవారీ విద్యార్థులకు సీట్లు ప్రత్యేకించే విధానాన్ని పునర్నిర్ణయిస్తారా?" అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ "అసలా ప్రసక్తే రాలేదు"ని అన్నారు.

శ్రీ భీమారావుగా రడిగిన మరికొన్ని ప్రశ్నలను సమాధానమిస్తూ, ఈ యేడాది ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రవేశంకొరకు మొత్తం 2456 మంది దరఖాస్తులు పంపుకొన్నారని తెలియజేశారు.

వివిధ కులాలవారు పంపుకొన్న దరఖాస్తుల సంఖ్య వివరాలను యిలా తెల్పారు

బ్రాహ్మణులు — 1153; బ్రాహ్మణేతరులు — 944; హరిజనులు — 18; ముస్లిములు — 75; క్రైస్తవులు, ఆంగ్లో ఇండియన్లు — 130; ఇతరులు — 136.

ప్రవేశం యివ్వబడిన అభ్యర్థులు:

బ్రాహ్మణులు: 66; బ్రాహ్మణేతరులు—237; హరిజనులు— 18; ముస్లిములు— 22; ఆంగ్లో ఇండియన్లు, క్రైస్తవులు—31; ఇతరులు—6.

నిర్బంధప్రాథమిక విద్య

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ఒకప్రశ్నకు సమాధానం చెబుతూ, చెన్నరాష్ట్రంలో మొత్తం 1816 నిర్బంధ ప్రాథమిక విద్యా కేంద్రాలు వున్నవని అన్నారు.

అన్ని జిల్లాలలోకన్నా గుంటూరులో ఎక్కువగా ఈ కేంద్రాలున్నవని అన్నారు. ఆ జిల్లాలో 188 కేంద్రాలున్నవట.

1947-48 సంవత్సరాలలో ఈ ప్రణాళికకింద 33,04,644 రూపాయలు వ్యయపరచబడినవని తెలియజేశారు.

1946 డిసెంబర్ 31 వ తేదీవరకు 1,69,000 మందికి ఈ ప్రణాళిక ననుసరించి విద్య గరుపబడింది.

శ్రీ సూర్యనారాయణరావుగారు కొద్ది గడువు యిచ్చి అడిగిన ఒక ప్రశ్నకు బదులుచెబుతూ స్థానిక సంస్థలవారు, ప్రయివేట్ మేనేజిమెంట్లవారు తమ ఉపాధ్యాయులకు కరువుభత్యం యివ్వడానికి ప్రభుత్వం గ్రాంట్లురూపంలో ఏ విధంగా ధనసహాయం చేసింది వివరించారు, మూడు నెలల కొకపర్యాయంకాక ఇకమీదట నెల కొకసారి ఈ గ్రాంట్లు మంజూరుచేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయగలదని సూచించారు.

ప్రెసిడెన్సీ కాలేజీకి కొత్తప్రిన్సిపాల్

మద్రాసు, నవంబర్ 18—

ప్రెసిడెన్సీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సుబ్బారామానుజంగారు అణ్ణామలై విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా నియమించబడినందున, ఆయన స్థానే మద్రాసు మహమ్మదీయ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ హక్‌ను, ప్రెసిడెన్సీ కాలేజి ప్రిన్సిపాల్‌గా మద్రాసు ప్రభుత్వం నియమించింది.

ఏకపాత్రాభినయం

మద్రాసు, నవంబర్ 19—

నాగపూర్ వాస్తవ్యులు శ్రీ వేమూరి సూర్యనారాయణగారు చెన్నపురి ఆంధ్ర మహాసభలో రేపు సాయంత్రం ఆరుగంటలకు ఏకపాత్రాభినయం చేస్తారు: ఈ ప్రదర్శనానికి "ఆంధ్రప్రభ" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు.

మార్కెట్ వీధి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 18—

అమ్మకం ధరలు	రు. అ. పై.
నవరసు బిల్లరకం	76 0-0
పాల్లా బంగారం	113 8-0
మూషా బంగారం	111. 8-0
వెండి వరహాలు	176. 0-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(531 సేరులు) మెషిన్ వరకు కొత్తది బజారు ధర		150-0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	308-8-0	310-0-0

కొబ్బరినూనె

(33 సేర్లు) గల డబ్బి 1 కి 33-0-0

ఆముదం

500 సేర్లు) జాడన 855-0-0

పంచదార

(2 అందరు) "కాన్‌పూర్" 108-8-0 107-8-0

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 18—

నేటి ఓపెనింగు	31.82
నేటి క్లోజింగు	31.70

1948 సర్వధారినామ సంవత్సరం

కార్తీకమాస బహుళ చవితి

శనివారం నవంబర్ 20-వ తేదీ

చవితి రాత్రి 8.50 గంటలవరకు

ఆర్ద్ర నక్షత్రం సా. 3.34 గంటలవరకు

వర్జ్యం: తె. 3.10 నుంచి 4.43 గంటలవరకు

మద్రాసు రేడియో

ఆదివారం, నవంబర్ 21

211 మీటర్లలో: ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 (గ్రామఫోన్ రికార్డులు). మధ్యాహ్నం 1 గంటకు శ్రోతలుకోరిన రికార్డులు, 2-5 వీణ (విలయ విద్వాంసులు). 2-15 ఆటవిడుపు. 3 గంటలకు ఎం. బాలమురళీకృష్ణ (గాత్రపాట). సాయంత్రం 5-30 వి. సోమసుందరం (గాత్రపాట). 6-20 ఎం. ఎస్. కాంతిమతి (గాత్రపాట). 6.45 వి. హరిహర అయ్యర్ (గాత్రపాట). 7-15 అమీర్‌ఖాయ్ కర్నాటకి (రికార్డులు). 7.45 ఎ. ఆర్. సుందరం (గాత్రపాట). 8-30 వి. కె. వెంకటరామానుజం (ఫిడేలు).

41-32 మీటర్లలో: ఉదయం, 7-10 తెలుగులో వార్తలు.

31-28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులోవార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం, "దత్తయజ్ఞము" బుర్రకథ పి. కోటయ్య అండ్ పార్టీ, 7.15 తెలుగులో వార్తలు, 7-30 వాదవి, 9.30 అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు). 9.40 వి. అవ్వతరామన్ (గాత్రపాట).

చెన్నపురి ఆంధ్రమహాసభలో సంగీతగోష్ఠి

మద్రాసు, నవంబర్ 18—

చెన్నపురి ఆంధ్రమహాసభ లలితకళలశాఖవారి యాజమాన్యాన నిన్న సాయంకాలం విక్టోరియా పబ్లిక్‌హాలులో జరిగిన సమావేశంలో శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు "సంగీత సాంప్రదాయాలు" గురించి ఉపన్యసించారు. ఈ సమావేశానికి మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు అధ్యక్షతవహించారు. శ్రీ పీఠంరాజు వెంకటశేషయ్యగారు సభికులకు స్వాగత మొసగినారు.

సంగీతశాస్త్రం, దీనికి సంబంధించిన పురాతన గ్రంథాలు, వాటి లక్షణాలు, వాటిపరిణామం నేటి సంగీతకళ స్థితిగురించి శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు గత 16 సంవత్సరాలుగా కృషిచేసి సేకరించిన సమాచారాన్ని క్లుప్తంగా ఈ సమావేశంలో వివరించారు.

శ్రీ రాజమన్నార్‌గారు మాట్లాడుతూ భారత పురాతన శాస్త్ర పరిశోధకులకు ప్రోత్సాహం ఇవ్వవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు.

సర్ సాంతి రామమూర్తిపంతులుగారు మాట్లాడుతూ సంస్కృత గ్రంథ పరిశోధనలవల్ల ఆశియాలో నవయుగోదయం కాగల అవకాశం వున్నదని అన్నారు.

ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు పెద్ద ఉద్యోగాలు

కుల ప్రాతినిధ్యం పాటించబడలేదట

మద్రాసు, నవంబర్ 18—

ఎక్సైజుశాఖ సబ్‌ఇన్‌స్పెక్టర్లకు, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్లకు ప్రమోషన్ యిచ్చినప్పుడు కులాలవారి ఉద్యోగాలు ప్రత్యేకించే విధానం అనుసరించబడలేదని, యోగ్యతలే ప్రధానంగా తీసుకోబడినవని ఎక్సైజ్ అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ గురుపాదం శ్రీ భీమారావుగారికి సమాధానం చెప్పారు.

ఈ పెద్దఉద్యోగాలకు ప్రమోషన్లకు కులాలవారీస్థానాల ప్రత్యేకింపువిధానం అనువర్తించదని తెలియజేశారు.

మునిసిపల్ కమిషనర్ల నియామకం

మునిసిపల్ కమిషనర్లను ఎన్నుకోవడంలో రాయలసీమకు అన్యాయం జరుగుతున్నదని శ్రీ బి. భీమారావుగారు పేర్కొనగా, ఈ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎన్నిక జిల్లాలవారీగా జరగదనీ యోగ్యతలనుబట్టి జరుగుతుందనీ స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి ఇమలు చెప్పారు.



బహుమానము

మాతో వ్యాపారము చేయువారు కొందరు మాకు ఇట్లు తెలిపించినారు. మేముఅమ్మకముచేయు మాలాటి (ఇమిటేషన్) "లక్ష్మి బ్రాండ్ జామానూనె" (ఆయిల్) అంగళ్ళయందు మా గురుతు తోటి తెచ్చి అమ్ముచున్నారు. అవి మాదిగావు. ఈలాటి మార్పులతో చేసిన నూనెను అమ్మువారిని కనిపెట్టుటకు యత్నించుచునామ్ము. వీరిని కనిపెట్టి మాకు తెలియజేయువారికి ఎక్కువగా బహుమానము చేయుదుము గాన వారిని తెలియజేయము. ఎవ్వరు మా మార్కుతోటి ఈ నూనెను ఎవ్వరికి అమ్ముచున్నారని వినగోరెదము.

నూనె కావలసినవారు మాతో నేరుగా తీయవచ్చును.

అమర్ చంద్ శోభాచంద్,
కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్
95, నైనియప్ప నాయక్ వీధి - మదరాస్ 3.

వాపులనీ, రక్తం గూడుకట్టినప్పుడు ఉపశమింపచేస్తుంది



కాప్రియ వర్ధతిని, తయారు చేయబడినందువల్ల, న్యుమోనియా, ఇన్‌ఫ్లుయెన్జా, వాపులు పుళ్లు, ఉపశమింప చేయుటకు అమోఘంగా పని చేస్తుంది.

ఒక టిన్ను ఎప్పుడూ దగ్గిర ఉంచు కోండి. ఆల్కోఫ్లాజిస్టిన్

AL. 801 Telugu అలెంబిక్ వారిచే తయారుచేయ బడినది.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras   THE LARGEST CIRCULATED TELUGU DAILY   Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 45
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
21-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806617

హిందీ, హిందుస్థానీ

వర్కింగ్‌కమిటీ ఏ నిర్ణయం చేయలేదట

న్యూ ఢిల్లీ, నవంబర్ 19—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభలు నేటితో సమాప్తిచెందినవి. నేడు సభవారు భాషా సమస్యను గురించి చర్చించారు. ఈ విషయమై సభవారి నిర్ణయం ప్రకటనకు విడుదల చేయబడలేదు. సభవారు వ్యవసాయ సంబంధమైన సంస్కరణలను గురించికూడా చర్చించారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు తిరిగి డిసెంబర్ 10, 11 తేదీలలో సమావేశమై, జయపూర్ కాంగ్రెస్ మహాసభలో ప్రవేశపెట్టవలసిన అధికార తీర్మానాన్ని ముసాయిదా వ్రాస్తారు.

ఇండియాలో అమెరికన్ రాయబారి

పదవీ స్వీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 19—

ఇండియాలో అమెరికన్ రాయబారిగా నియమించబడిన మిస్టర్ లాయ్ హెండర్సన్ నేడు ఇండియా గవర్నర్-జనరల్‌కు తన నియామక పత్రాలను అందజేశారు. అనంతరం మిస్టర్ హెండర్సన్, ఆయన సతీమణి, అమెరికన్ రాయబారి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, వారి సతీమణులు, ఇండియా ప్రభుత్వం విదేశాంగ శాఖ ఉద్యోగులు గవర్నర్ జనరల్-భవనంలో విందు కుడిచారు.

గాంధీజీ హత్యతో తనకు సంబంధం లేదని సావర్కార్ వాఙ్మూలం

"మహాత్మునిపై, పండిట్ నెహ్రూపై నాకు భక్తి విశ్వాసాలు కలవు"

వెన్నెముకలేని మిత్రరాజ్య సమితి: నైరుతి ఆఫ్రికా విషయమై ఇండియా తీర్మానం త్రోసివేత

పారిస్, నవంబర్ 19—

నైరుతి ఆఫ్రికా భావి గురించిన తీర్మానానికి ఇండియా ప్రతిపాదించిన సవరణ నేటి రాత్రి ధర్మకర్తృత్వ సంఘంలో వీగిపోయింది.

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టాలనే ఇండియన్ ప్రతిపాదనపట్ల ముస్లిం దేశాలవారు అంటీ అంటని ధోరణి వహించడమే ప్రతిపాదన వీగిపోవడానికి కారణంగా భావించబడుతున్నది.

ఇండియన్ ప్రతిపాదనలో నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కిందపెట్టాలనీ, దానిని ధర్మకర్తృత్వం కిందపెట్టేవరకు దానిలో పరిపాలనా నిర్వహణ గురించి దక్షిణాఫ్రికా ఏటేట మిత్రరాజ్యసమితికి నివేదికలు పంపాలనీ, నైరుతి ఆఫ్రికా స్థితిగతుల విచారణకై ఒక సంఘాన్ని పంపాలనీ మున్నగునవి సిఫారసు చెయ్యబడ్డాయి.

ఇండియన్ ప్రతిపాదనకు 22 మంది వ్యతిరేకంగాను, 21 మంది అనుకూలంగాను వోటు చేశారు. పదకొండుగురు సభ్యులు తటస్థంగా వున్నారు.

నేటిరాత్రి ధర్మకర్తృత్వ సంఘంవారు ఆమోదించి, జనరల్ అసెంబ్లీకి పంపిన తీర్మానం పాఠం యిది:

"నైరుతి ఆఫ్రికాగురించి ధర్మకర్తృత్వ సంఘంవారు పంపిన నివేదికలోని అంశాలను జనరల్ అసెంబ్లీవారు గమనించారు. ఈ అంశాలను దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి పంపవలసిందని ప్రధాన కార్యదర్శిని జనరల్ అసెంబ్లీవారు కోరుతున్నారు.

"జనరల్ అసెంబ్లీవారు 1946 డిసెంబరు 14 వ తేదీన, 1947 నవంబరు 1 వ తేదీన, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం కింద పెట్టాలని చేసిన సిఫారసులను జనరల్ అసెంబ్లీవారు తిరిగి దక్షిణాఫ్రికాకు తెల్పుతున్నారు. ఈ సిఫారసులను దక్షిణాఫ్రికా అమలుజరపలేదు. నైరుతి ఆఫ్రికాను మాండేటరీప్రాంతంగా పరిపాలించడం దక్షిణాఫ్రికా ప్రభుత్వం తలంపని దానిప్రతినిధివర్గ నాయకుడుచేసిన ప్రకటనను జనరల్ అసెంబ్లీవారు గమనించారు. నైరుతి ఆఫ్రికా విషయంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు, దానితో సన్నిహిత రాజకీయ సంబంధ బాంధవ్యాలను పెంపొందించుకోడానికేగాని, దానిని కలుపుకోడానికి కాదంటూ దక్షిణాఫ్రికా ప్రతినిధి యిచ్చిన వాగ్దానాన్నికూడా ఈ సభవారు గమనించారు.

"ఇదివరకు జనరల్ అసెంబ్లీవారు రెండుసార్లు చేసిన తీర్మానానికి భంగం కలగనీకుండా, ఇప్పుడు ఈ క్రింది సిఫారసును చేస్తున్నారు—

"నైరుతి ఆఫ్రికా భావి విషయమై మిత్రరాజ్య సమితితో దక్షిణాఫ్రికాకు ఒడంబడిక కుదిరేవరకు, అది నైరుతి ఆఫ్రికాలో పరిపాలనా నిర్వహణ గురించిన వార్షిక నివేదికలను పంపుతూ వుండాలి, ధర్మకర్తృత్వ సంఘంవారు వాటిని పరిశీలిస్తూ వుండా అందుపై ధర్మకర్తృత్వ సంఘంవారు జనరల్ అసెంబ్లీవారికి సిఫారసులను పంపాలి."

ఈ తీర్మానాన్ని 36 మంది బలపరచగా, ఒకరు ప్రతిఘటించారు.

ఆరబ్ రాజ్యాల విపరీతధోరణి

పిమ్మట ఒక ఇండియన్ ప్రతినిధి యిలా అన్నాడు:

"ఇండియా, క్యూబాకలిసి చేసిన సంయుక్త ప్రతిపాదనపట్ల అరబ్ రాజ్యాలు, పాకిస్థాన్ ఆఫ్ఘనిస్థాన్‌ల ధోరణి ఆకస్మాత్తుగా గత వారం మారిపోయింది.

ఫిలిప్పీన్స్, బర్మా, ముఖ్యమైన దక్షిణ అమెరికన్ రాజ్యాలు, మెక్సికో ఇవిఇండియన్ తీర్మానాన్ని గట్టిగా బలపరుస్తున్నాయి.

"ధర్మకర్తృత్వ సంఘంలో నైరుతి ఆఫ్రికా సమస్యపై రెండువార్లు ఇదివరలో వోటింగు జరిగినప్పుడు పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ తటస్థంగా వుండి ఇండియాను బలపరచలేదు.

"ముస్లిం రాజ్యాలలో ఒక్క ఇరాన్ మాత్రమే ఇండియా చేసిన సవరణలను బలపరుస్తున్నది."

వోట్ల వివరాలు

ఇండియన్ ప్రతిపాదనను బలపరిచిన రాజ్యాలు ఇవి:

బ్రెజిల్, బర్మా, బైలో రష్యా, చైనా, కొలంబియా, కోస్టారికా, క్యూబా, చెకోస్లొవాకియా, ఇక్వడార్, హైటి, ఇరాన్, లైబీరియా, మెక్సికో, పెరగ్వే, ఫిలిప్పీన్స్, పోలెండ్, యూక్రెయిన్, రష్యా, వెనిజులా, యూగోస్లావియా.

వ్యతిరేకంగా వోటు చేసిన రాజ్యాలు ఇవి:

ఆస్ట్రేలియా, బెల్జియం, కెనడా, చైల్, డెన్మార్కు, డొమినికన్ రిపబ్లిక్, ఎల్ సాల్వెడార్, ఫ్రాన్సు, గ్రీస్, ఐస్లెండ్, లగ్జెంబర్గు, నెదర్లెండ్స్, న్యూజీలెండ్, నికరాగ్వా, నార్వే, పెనామా స్వీడన్, టర్కీ, దక్షిణాఫ్రికా, బ్రిటన్, అమెరికా, యురుగ్వే.

తటస్థంగా వున్నరాజ్యాలు యివి:

ఆఫ్ఘనిస్థాన్, బొలీవియా, ఈజిప్ట్, అబిసీనియా, ఇరాక్, లెబనాన్, పాకిస్థాన్, పెరు, సౌదీ అరేబియా సయాం, సిరియా.

న్యూ ఢిల్లీ, నవంబర్ 20—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి శ్రీనగర్ వెళ్లారు. నేటి రాత్రికిగాని, లేదా రేపు ఉదయానగాని ఆయన తిరిగి ఢిల్లీ చేరుకుంటాడు

బాపూజీ హత్యను తాను ఇప్పటికీ, ఎప్పటికీ నిరసించేవాడినేనని ప్రకటన

"నేను కూడా దేశ స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసినవాడినే" అని పేర్కొంటూ కన్నీరు

న్యూ ఢిల్లీ, నవంబర్ 20—

"నాపై ప్రాసిక్యూషన్‌వారు మోపిన నేరాలను నేను చేయనేలేదు. అంతే కాదు. అట్టి నేరాలను చేయవలసిన అగత్యం కూడా లేనేలేదు. ప్రాసిక్యూషన్ వారు ఆరోపిస్తున్న కుట్రతో గాని, లేదా ఒడంబడికతో గాని నాకు ఎలాంటి జోక్యం లేదు సరిగదా, ఇట్టి ఘోర దురంతాన్ని చేయడానికి ఆలోచన జరుగుతున్నట్టు కూడా నాకు తెలియదు" అంటూ గాంధీజీ హత్యాభియోగంలో ఏడవ ముద్దాయి వినాయక్ దామోదర సావర్కార్ నేడు స్పెషల్ కోర్టులో 57 పేజీలు గల తన వాఙ్మూలాన్ని చదివాడు.

ఈ వాఙ్మూలాన్ని చదవడానికి సావర్కార్‌కు రెండున్నరగంటలు పట్టింది.

భారతస్వాతంత్ర్య సముపార్జనకై జరిగిన సంగ్రామంలో తానుకూడా పాల్గొన్నాననీ, తాను స్వాతంత్ర్య యుద్ధ సైనికుడనేనని వివరిస్తూ, తనతోటి భారతీయ నాయకులలో తదితరులెవ్వరికీ తీసిపోకుండా, దాదాపు 50 సంవత్సరాలకుపైగా దేశ స్వాతంత్ర్యాన్ని వాంఛిస్తూ, తానూ యమయాతనలు అనుభవించాననీ, నేతాజీ తన మాతృభూమికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వాఙ్మూలంలోని భాగాన్ని చదువుతూవుండగా సావర్కార్ కళ్ళవెంట జలజల నీళ్ల కారినవి. వాటిని మెల్లగా చేతి రుమాలుతో తుడుచుకుంటూ తిరిగి వాఙ్మూలాన్ని చదవడం ప్రారంభించాడు.

"తాను అనేక సందర్భాలలో తాను చేసిన అనేక ప్రకటనలను వివరిస్తూ గాంధీమహాత్మునిపైన, పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూపైన వారు మాతృదేశానికి చేసిన సేవకు తనకు అత్యధిక గౌరవంకలదనీ, గాంధీజీ దీర్ఘాయుష్మంతుడు కావాలని తాను ప్రార్థిస్తూ వుండేవాడిననీ, ఆయన హత్యావార్తను విన్నప్పుడు తన హృదయం చలించిపోయిందనీ, అప్పుడే ఆ చర్యను ఖండిస్తూ తానొక ప్రకటన చేసినాననీ, ఈనాటికికూడా గాంధీజీ హత్యను తాను నిరసిస్తూనే వున్నాననికూడా ఈ సందర్భంలో సావర్కార్ వివరించాడు.

తనకు క్షేమంకలుగకుండా తనను నిర్దోషిగ నిర్ణయించి, తక్షణం విడుదల చేయాలని వాఙ్మూలం ఆఖరున స్పెషల్ జడ్జీ ఆత్మచరణ్‌ను సావర్కార్ అర్థించాడు.

తన వాదనను బలపరచుకోడానికిగాను తన చరిత్రను వివరిస్తు సావర్కార్ ఇలా అన్నాడు:—

"1905 లో బొంబాయి యూనివర్సిటీలో నేను పట్టభద్రుడనై, లండన్ వెళ్లి "లా" చదవడానికి గ్రేస్‌ఇన్‌లో చేరి 1909 లో బారిస్టర్ పట్టాన్ని పొందాను.

"సారస్వతానికి నేను చేసిన సేవకు హర్షిస్తూ ఇటీవలనే నాగపూర్ విశ్వవిద్యాలయం నాకు డాక్టర్ బిరుదు యిచ్చింది.

"అస్సాంనుంచి సింధువరకు, కాశ్మీర్‌నుంచి కన్యాకుమారిఅగ్రంవరకు అఖిలరాష్ట్రాలలో రాజకీయ సాంఘిక, సాంస్కృతిక, సారస్వత, మతసమావేశాలు అనేకమైనవాటికి నేను అధ్యక్షత వహించడం జరిగింది."

దాదర్ (బొంబాయి) లోని తన భవనమైన "సావర్కార్ సదన్"ను దానిలో నివసించేవారిని వర్ణిస్తూ సావర్కార్ ఇలాఅన్నాడు:

"ఏకోటంగా చేయబడిన కొన్ని ఆరోపణల వల్ల నా కిష్టం లేకపోయినా ఇందును గురించి కొంచెంగా నేను చెప్పక తప్పదు ఇండియా నూరుమూలలనుంచి, కొన్ని సమయాలలో విదేశాలనుంచి వేలాదిగా సావర్కార్ సదన్‌కు వస్తూవుంటున్నారు.

"రాజాధిరాజులు మొదలుకొని కడు బీదరైత్తు వరకు, వివిధ రాజకీయపక్షాలకు చెందిన అఖిలభారత నాయకులు మొదలుకొని సనాతనవాదులు, సోషలిస్టులు, హిందూమహాసభ వాదులు, కాంగ్రెసువాదులు మాత్రమేగాక కాలేజీ విద్యార్థుల వరకు వివిధరకాలవారు పగలనక, రాత్రి అనక సావర్కార్ సదన్‌కు వస్తూ వుంటారు: అమెరికా, ఇంగ్లండు, రష్యా, ఆఫ్రికా దేశాలుగాగల అనేక దేశాలనుంచి నాతో ఇంటర్వ్యూ చేయడానికి పత్రికా విలేఖరులు, రాజకీయవేత్తలు అనేకమంది సావర్కార్ సదన్‌కు వస్తూ వుంటారు"

హిందూమహాసభ వైఖరినివివరిస్తూ సావర్కార్ ఇలా అన్నాడు:—

"లాలా లజపత్‌రాయ్, పండిట్ మదనమోహన మాలవ్యావంటి ప్రఖ్యాతనాయకులు హిందూమహాసభ నిర్మాతలు వీరిలో చాలామంది కాంగ్రెసుకో దేశానికి అపారంగాసేవచేశారు, సాంఘిక,రాజకీయ రంగాలలో హిందువులను సమైక్యపరచి హిందువు అందరికీ నైతికశిక్షణకు అవకాశం కల్పించడమే హిందూమహాసభ ప్రధాన లక్ష్యం. ఇండియా మతంతో సంబంధంలేని రాజ్యంగా వర్థిల్లకతప్పదు. దేశంపట్ల భక్తిగల ప్రతిపౌరుడు మత, వర్గ, వర్ణ విచక్షణలు లేకుండా సమానాధికారాలను అనుభవించ తీరాలి. కాని, ముస్లిములకు న్యాయంగా రావలసిన దానికంటె. వారికి కేవలం ముస్లిములైనందుకు మాత్రమే ఎక్కువ హిందువుల హక్కులను పూడబెరికి, వాటినికూడా ముస్లిములకు యిచ్చి వారిని దేశంపట్ల భక్తిప్రపూర్ణులుగా చేయడానికి జరిగిన ప్రయత్నాలను ప్రతిఘటించాలి."

పండిట్ గోడ్సేతో నా పరిచయం

"గోడ్సే, ఆప్టేలతోను, ఈ అభియోగంలోని తదితర ముద్దాయిలతోను తనకుగల పరిచయాన్ని వివరిస్తూ సావర్కార్ ఇలా అన్నాడు:

"వేలాది హిందూ మహాసభ సేవకులు,

(మిగతా 2 వ పేజీలో)

'ప్రపంచపౌరుడు' మిత్రరాజ్యసమితిలో పిలవని పేరంటంగా ప్రసంగం

పారిస్, నవంబర్ 19—

నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రేక్షకుల స్థానంలో కూర్చునివున్న "ప్రపంచ పౌరుడు" గారీ డేవీస్ చర్చ జరుగుతూవుండగా చటుక్కున లేచి ఉపన్యసించడం మొదలుపెట్టి చర్చకు అంతరాయం కలిగించాడు.

అంతట అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ (ఆస్ట్రేలియా) సభను 30 నిమిషాలసేపు వాయిదా వేశాడు.

పారిస్‌లో జరుగుతున్న ఈ మిత్రరాజ్యసమితి సమావేశానికి అంతరాయం కలిగించే వుద్దేశంతో తొలిసారిగా ఈ విధమైన ప్రదర్శనం చేయదల్చుకున్న డేవీస్ సభలోలేచి, "ప్రపంచ పౌరులమైన మాకుకూడా మాట్లాడడానికి హక్కువున్నద"ని బిగ్గరగా అరిచాడు

అతడింకా ఏదో చెప్పబోతూవుండగా ఇంతలో పోలీసులువచ్చి అతనిని అక్కడనుంచి బయటికి ఈడ్చుకుపోయారు.

పోలీసులు అతనిని పట్టుకొన్నప్పుడు అతనికి మద్దతునిస్తున్న వారు కొంతమంది వారిపై తిరగబడ్డారు. కడకు పోలీసులు డేవీస్‌ను బయటికి తీసుకుపోవడమేకాక, అతని మిత్రులను అయిదుగురిని తరవాతఅరెస్టు చేశారుకూడా.

వీరిలో ఒకడు డేవీస్ ప్రారంభించిన ఉపన్యాసాన్ని అందుకొని చెప్పచెప్పడానికి ప్రయత్నించడాన్నిబట్టి చూడగా వీరందరు కలిసి ఒకే ఉపన్యాసాన్నిబట్టీ పట్టుకువచ్చినట్టు కనబడుతుంది.

వీరందరను పోలీసులు అరెస్టుచేసి మిత్రరాజ్యసమితి సభా భవన ప్రాంగణంలోగల పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు. సంఘర్షణలో కొంతమంది కొద్దిగా గాయపడ్డారు.

విశాఖపట్నం రేవులో "జలప్రభ" జలప్రవేశం

న్యూఢిల్లీలోనేవుండి సర్దార్ పటేల్ అధ్వర్యం

విశాఖపట్నం, నవంబర్ 20—

నేటి ఉదయం 10-45 గంటలకు ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ "జలప్రభ" జల ప్రవేశోత్సవాన్ని జరిపాడు. ఇది ఇండియాలో నిర్మించబడిన రెండవ నౌక.

సింధియా కంపెనీవారు నిర్మించిన ఈ నౌకను ఇండియాలో అపూర్వమైన విధంగా న్యూఢిల్లీలో నుండియే వైర్‌లెస్‌ద్వారా సర్దార్ పటేల్ ఈ జలప్రవేశ మహోత్సవాన్ని జరిపాడు.

న్యూ ఢిల్లీలో ఆ సమయంలో గవర్నర్ జనరల్ రాజగోపాలాచారి, దేశరక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్. తదితర మంత్రులు, కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, సైనిక యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షులు, చాలా మంది సైనికాధికారులు, ప్రభుత్వోద్యోగుల సమక్షంలో సర్దార్ పటేల్ ఈ ఉత్సవాన్ని జరిపాడు.

విశాఖపట్నంలో వైర్‌లెస్ సిగ్నల్ చూడగానే సర్దార్ పటేల్ మనుమడు బిపిన్‌దయాభాయ్ పటేల్ "జలప్రభ" జలాన్ని ప్రవేశించుతుండగా కొబ్బరికాయ కొట్టాడు.

న్యూఢిల్లీలో సర్దార్‌పటేల్ మీట నొక్కగానే విశాఖపట్నంలో రేవులోవున్న "జలప్రభ" మెల్లగ జలాన్ని ప్రవేశించింది

ఈ సందర్భంలో ఈ నౌకకు "జలప్రభ" అని నామకరణం చేస్తూ, తనకు ఈ అవకాశం కల్పించినందుకు సింధియా నౌకా కంపెనీ డైరెక్టర్ వాల్చంద్ హీరాచంద్‌కు ధన్యవాదాలు సమర్పిస్తూ సర్దార్ పటేల్ ఇలా ఉపన్యసించాడు:—

"జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమంలో నౌకా పరిశ్రమకు ప్రాధాన్యతను ప్రత్యేకంగా ఇప్పుడు వివరించ బూనడం అనవసరం. నౌకా ప్రపంచంలో ఇండియాకు తగిన ప్రతిపత్తిని పొందేందుకై ఇండియా ప్రజలు, ప్రత్యేకంగా సింధియా నౌకాకంపెనీ చేసిన ప్రయత్నాలలో వారు ఎదుర్కొనవలసిన కష్టనష్టాలు అందరికీ విదితమే. అనేక సంవత్సరాలక్రితం కుటీకోరన్ నౌక కాల నిర్మాణానికై ప్రయత్నం త్రయాగా శ్రీ చిదంబరంపిళ్లైను అప్పటి అధికార ములలోవున్న విదేశ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టిందీ ఇప్పటికీ మనకు జ్ఞాపకం వున్నది."

గత మార్చినెలలో విశాఖపట్నంలో తొలి భారతనౌకకు జలప్రవేశమహోత్సవం జరగడమే ప్రతికూల శక్తులపై, నిరాశపై, నిస్పృహపై మన విజయానికి తార్కాణం, మళ్ళీ ఇంతలోనే, హీరాచంద్ సాధించిన తొలి విజయస్మృతి మటుమాయం కాకపూర్వమే మరొకనౌకను వారు తయారు చేయుటంవల్ల సింధియా కంపెనీ ఎంత అభివృద్ధి గాంచింది విశదం కాగలదు.

"ఇండియా నౌకా పరిశ్రమలో సింధియా కంపెనీ విశేష ఖ్యాతిపొందింది. వారి ఉత్సాహం, కార్యదక్షత, సాహసం ప్రతివారి మన్నన పొందకపోవదు. విశాఖపట్నంలోసింధియాకంపెనీ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. 1941 లో ఆ పిమ్మట ద్వితీయ ప్రపంచ సంగ్రామంవల్ల ఆ నౌకానిర్మాణ కర్మాగార నిర్మాణం నిలిచిపోయింది. 1947 నాటికిగాని ఈ నౌకానిర్మాణ కర్మాగారం తయారుకాలేదు. ఇప్పటికప్పుడే 8 వేల టన్నుల నౌకలను మూడింటిని ఏకకాలంలో ఇది నిర్మించగలదు."

ఇంతవరకు ఇండియానౌకా వాణిజ్యం,సింధియా కంపెనీవారి బాగు ఓగులతో ముడిపెట్టబడివున్నదని, ఇకముందికూడా ఆ కంపెనీవారు పూర్వపు ప్రతిభతోనే భారత నౌకా పరిశ్రమను అభివృద్ధికి తీగలరని తనకు నమ్మకం వున్నదని అంటూ, ఇండియా ప్రధాని గత మార్చినెలలో విశాఖపట్టణంలో వివరించిన ఆశయాల ప్రకారం, నిర్మాణం చేయబడుతున్న ప్రథమ భారతీయ నౌకా పరిశ్రమ కార్పొరేషన్ మేనేజింగు ఏజెంట్లుగా సింధియా కంపెనీవారు నియమింపబడుతున్నారని అన్నాడు. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోగా, అనేక విపరీత విపత్కర పరిస్థితులకులోనై ఇంతవరకు ఇండియా నౌకా పరిశ్రమను అవిచ్ఛిన్నంగా అభివృద్ధికి తెచ్చినందుకు, సింధియా కంపెనీవారిని సర్దార్ పటేల్ ప్రోత్సహించాడు.

ఆదాయం పన్ను ఎగవేత

రాజీ పడి కేసులు ఎత్తివేయించుకొనగోరితే తేలికగా ఆ పని జరిగిపోవడానికి వీలుగా గవర్నర్-జనరల్ చే ఆర్డినెన్స్ ప్రకటన

న్యూ ఢిల్లీ, నవంబర్ 19—

ఆదాయపు పన్ను విచారణ సంఘం చేసిన కొన్ని ముఖ్యమైన సిఫారసులను సత్వరమే అమలుపరచే నిమిత్తం 1947 వ సంవత్సరపు ఆదాయపు పన్ను (విచారణ సంఘం) చట్టాన్ని సవరిస్తూ ఇండియా గవర్నర్—జనరల్ నేడొక ఆర్డినెన్స్‌ను జారీ చేశాడు.

ఆదాయపు పన్నును ఎగవేసేవారి విషయమై తనకు కావలసిన భోగట్టా నంతను తెలియజెయ్యవలసిందని బ్యాంకులను నిర్దేశించడానికి ఈ ఆర్డినెన్స్ మూలంగా ఆదాయపు పన్ను విచారణ సంఘానికి సర్వాధికారాలు కలుగుతున్నవి. ఇంతేకాక, ఆదాయపు పన్నును చెల్లించవలసి వున్నవారు రాజీపడి తమ కేసులను ఎత్తివేయించు కొన గోరేపక్షంలో వారు తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సులభంగా తెలియజెయ్యడానికి ఈ ఆర్డినెన్స్ అవకాశం కల్పిస్తున్నది కూడా.

1941 నుంచి 1947 వ సంవత్సరం వరకు, నిర్దిష్టమైన పరిమితికి మించిన మొత్తంగల కరెంటు అక్కౌంట్లను గురించీ, డిపాజిటు అక్కౌంట్లను గురించీ భోగట్టాను తెలియజెయ్యవలసిందని (కొన్ని తరగతులకు చెందిన అక్కౌంట్లకు సంబంధించిన సమాచారంతప్ప) ఆదాయపు పన్ను విచారణ సంఘం పెక్కు బ్యాంకులను కోరింది కాని, వ్యవధి చాలనందున ఈ భోగట్టానంతను తెలియజెయ్యడం సాధ్యంకాదనీ, కేవలం కొద్దిమంది వ్యక్తుల అక్కౌంట్లకు సంబంధించిన సమాచారాలు తెలియజెయ్యగలమనీ, ఖాతాదారులందరి అక్కౌంట్లకు సంబంధించిన సమాచారాన్ని విశదపరచవలసిందని కోరడానికి విచారణ సంఘానికి అధికారం కలదో లేదో తెలియనందువల్ల తమ పరిస్థితి క్లిష్టంగా పరిణమించకూడదనీ కొన్ని బ్యాంకులు అభ్యంతరం తెలిపినాయి.

దానిమీదట తనకు వలసిన భోగట్టాను బ్యాంకులు అందజెయ్యడానికి అనుసరించతగు ఆచరణయోగ్యమైన విధాన మొకదానిని విచారణ సంఘం సూచించింది. కొన్ని ముఖ్యమైన బ్యాంకుల ప్రతినిధులతో సంప్రతించిన మీదటనే ఈవిధానం సూచించబడింది. ఇక, బ్యాంకులు తెలిపిన రెండవ అభ్యంతరానికి సమాధానంగా, తనకు వలసిన భోగట్టానంతను కోరడానికి విచారణ సంఘానికి సర్వాధికారాలను కలుగజేస్తూ గవర్నర్-జనరల్ ఆర్డినెన్స్‌ను జారీచేశాడు.

ఆదాయపుపన్నును చెల్లించవలసివున్న వారు కొంతమంది ఏదో విధంగా తమకేసులను పరిష్కరించుకోవాలని తలపోస్తున్నట్లు తాము భావిస్తున్నామనీ, కాని, ఈ విషయంలో అనుసరించతగువిధానం స్పష్టంగా తెలియనందువల్ల ఇట్టి పరిష్కార విధానం సాధ్యంకాకుండా వున్నదనికూడా విచారణ సంఘం ప్రభుత్వానికి తెలియజేసింది. ఇకముందు కొద్దినెలలలో ఆదాయపుపన్నును చెల్లించవలసిన వారందరి విషయంలోను ఈ విధానమే ప్రాధాన్యత వహించవచ్చుననికూడా విచారణ సంఘం సూచించింది. ప్రస్తుత మున్న ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, 1948 ఆగస్ట్ 31 వ తేదీ గడచిన పిమ్మట, విచారణ సంఘం ఆమోదించినప్పటికీ, కేసును ఉపసంహరించే అధికారం ప్రభుత్వానికి లేదు. ఇతరవిధాల పరిష్కారానికి చట్టరీత్యా అవకాశం లేనప్పుడు, యథావిధిగా కర్మకలాపమంతా జరిగితేనే కాని అమీ తుమీ తేలని పరిస్థితి యేర్పడుతున్నది. అందువల్ల, ప్రభుత్వానికి, విచారణ సంఘానికి అంగీకారయోగ్యం కల ప్రతిపాదనలను పన్నులు చెల్లించవలసినవారు చేసే పక్షంలో, ఆ ప్రతిపాదన ప్రకారం ఆయా కేసులను పరిష్కరించి వెయ్యడానికి వీలుగా ఆదాయపు పన్ను చట్టంలో ఒక నిబంధనను పొందుపరచ వలసిందని విచారణ సంఘం సూచించింది. ఈ సిఫారసులు అమలు పరచే నిమిత్తమే ఆర్డినెన్స్ జారీ చెయ్యబడింది. ప్రభుత్వంతో రాజీపడి తమ కేసులను ఎత్తివేయించుకొనగోరేవారు తమప్రతిపాదనలను సులభంగా అందజెయ్యడానికి ఈ ఆర్డినెన్సు అవకాశం కలిగిస్తున్నది.

ఢిల్లీకి మిలిటరీ గవర్నర్ చౌధురి ప్రయాణం

(మన విలేఖరి)

సికిందరాబాదు, నవంబర్ 19—

హైదరాబాదు మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌధురి, చీఫ్ సివిల్ అడ్మినిస్ట్రేటర్ మిస్టర్ డి. ఎస్. బాక్లే, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. వి. శాస్త్రి నేడు మధ్యాహ్నం న్యూ ఢిల్లీకి బయలుదేరారు.

కలకత్తాకు వెళ్లతలచివున్న మిలిటరీ గవర్నర్ చౌధురి హఠాత్తుగా ఆ ప్రయాణాన్ని మానుకుని న్యూఢిల్లీ వెళ్ళడానికి ఇక్కడి విజ్ఞులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. నిజాం సంస్థానంలో నూతన వ్యవస్థను సత్వరమే ఏర్పరచవలసి వున్నదని "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ స్వామీ రామానంద ప్రకటించడంవల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించడానికే ఈయన ఢిల్లీ వెళ్ళినట్టు తెలుస్తున్నది.

స్త్రీ సుధ, స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు



డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి

మా క్రీమ్ (బ్రిటిష్ మేక్) ఎలెక్ట్రిక్ బల్బులు, మరికొన్ని ఎలెక్ట్రికల్ ఆక్సెసరీలు, బ్రూక్స్, హాప్కిన్స్ ఎలెక్ట్రిక్ మోటార్స్ స్టాకులు విశేషంగా మాకు త్వరలో చేరనున్నవని తెలియజేస్తున్నాము.

వివరాలకై ఇంపోర్టర్లకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

సి. ఏ. దాస్ (డైరెక్టర్)

ది ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రయిజెస్ లిమిటెడ్,

దాసు వీధి - - , గొడుగుపేట - - , మచిలీపట్టణము (ఇండియా)

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: మచిలీపట్టణము

స్థాపితం: 1923

రజితోత్సవ సర్టిఫికేట్ల విడుదల

బ్యాంకుయొక్క రజితోత్సవ సందర్భమున బ్యాంకువారు మూడు సంవత్సరముల సర్టిఫికేట్లను యీ క్రింది రెండు తరగతుల వారిగా 20-11-48 వ తేదీనుండి 20-5-49 వరకు జారీచేయుటకు నిశ్చయించినారు.

ప్రస్తుతము చెల్లించవలసిన మొత్తము	మూడు సంవత్సరముల అనంతరము తీసుకొను మొత్తము
రు. 450	రు. 500
రు. 900	రు. 1,000

తదితర వివరములకై ఆఫీసులందైనను తెలుసుకొనవచ్చును.

త్యాగరాయనగర్ ఆఫీసు: 81/82, పాండీ బజారు. మద్రాసు బ్రాంచి: 378, ఎస్ప్లనేడ్. హైదరాబాదు ఆఫీసు: 49, కచేరీ రోడ్డు.

ఉత్తర సర్కారులందంతటను, ఒరిస్సారాష్ట్రములోను మా ఆఫీసులు కలవు.

వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఏ. బి. కాం., ఎఫ్. ఆర్. ఇ. ఎస్., ఏ. ఏ. ఐ. ఐ. బి. జనరల్ మేనేజర్.

అమృతాంజనం

1949 ఆంధ్రప్రభ క్యాలెండర్

28 భారత నాయకాగ్రేసరుల చిత్రాలతో 10"x15" సైజు ఆర్టుపేపరు మీద అత్యంత ఆకర్షణీయంగా మూడు రంగులతో వెల 0-8-0 మాత్రమే.

కాంత స్వల్పవెలవల్ల అప్పుడే అనుకొన్న దానికంటె ఎక్కువగా ఆర్డర్లు వచ్చినందువల్ల, ఇంక వరకు ఆర్డర్లు ఇవ్వనివారు, తక్షణమే వ్రాసి యొక్కవమ్ముడించి సప్లయిచేయుటకు వీలుంటుంది. దొరకదేమోనని నిరాశ జూనవద్దు. 25% కమీషన్ పోను పగం సొమ్ము ఆర్డరుతో పంపవలెను.

కార్యదర్శి. ఎం. వెంకటకృష్ణ. ఏజంటు, ఆంధ్రప్రభ.

చలన చిత్రకళ

వెల రు. 2/- పోస్టేజి రు. 0-6-0

అప్పుడే వెయ్యి పుస్తకాలు అయిపోవచ్చినవి. మీ కాపీకి నేడే రు. 2-6-0 M. O. పంపండి. ది మోడరన్ న్యూస్ ఏజన్సీ, గవర్నర్‌పేట, బెజవాడ.

కావలెను

ఒక సెకండరీగ్రేడు ఉపాధ్యాయుడు, క్వాలిఫైడ్ హిందీపండితుడు, క్వాలిఫైడ్ అగ్రికల్చరల్ అసిస్టెంటు కావలెను. లోకల్‌బోర్డు స్కేలు జీతములున్ను, రివైజి గవర్నమెంటు ఆర్డరు ప్రకారము కరువుభత్యము ఈయబడును. వెంటనే దరఖాస్తులు పంపుకొనుడు. కరెస్పాండెంటు, శ్రీ కృష్ణ విద్యానంద సెకండరీ పాఠశాల, ఓలేరు పోస్టు (వయా) రేపల్లె, గుంటూరు జిల్లా.

తెల్ల రబ్బరు బెలూన్లు అమ్మబడును. గ్రోసు ఎనిమిది అణాలు. కనీసం 25 గ్రోసులకు ఆర్డరు ఇవ్వాలి. తపాలాఖర్చు అదనం. డి. మోతీవాలా, 3 వ భోయివాడా 38, బొంబాయి 2. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

ఏజెంటులు కావలెను—వైద్యశాల సామగ్రి, ఫౌంటెన్ పెన్లు, రోల్డుగోల్డు ఆభరణాల విక్రయానికి ఏజెంటులు కావలెను. వేతనం రు. 180-15-300. మరియు రోజుకు రు. 4/- టి.ఏ. లభించే పద్ధతిని, కమిషన్ పద్ధతినికూడా ఏజెంటు కావలెను. గ్రీన్ ఇండియా ఇండస్ట్రీస్, సాదర్ బజార్, ఢిల్లీ.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

గంగానదిలో మునిగిన నౌకను పగలగొట్టడానికి యత్నాలు

మరణించినవారి కుటుంబాలకు గవర్నర్, గవర్నర్-జనరల్ సానుభూతి సందేశాలు

పాట్నా, నవంబరు 19—

గంగానదిలో ఇటీవల దాదాపు 800 మంది ప్రయాణీకులతో మునిగిపోయిన స్టీమరును తెల్పడానికి యత్నాలు జరుగుతున్నవి. ఈ పని "పీనస్" "కిద్దర్‌పూర్" నౌకలకు అప్పగించారు. ప్రస్తుతం వున్న పరికరాలతో ఆ నౌకను తెల్పడం కష్టం కావచ్చు. మునిగిపోయిన నౌకను ముక్కముక్కలు చేసి; దానిలో చిక్కుకున్న శవాలను బైటికి తీయడానికి అధికారులు ప్రయత్నించుతున్నారు.

తీరానికి వడ్డున ఒక ఆవు కళేబరం తేలింది. మునిగిన నౌకలో చూరు భాగాన్ని తీసివేయడంతో శవాలు కుళ్లుతున్న దుర్గంధంతో వాతావరణం నిండిపోయింది.

ఈ నౌకా ప్రమాదం సంభవించిన స్థలాన్ని బీహార్ గవర్నర్ శ్రీ ఎం. ఎస్. అణే నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు దర్శించారు.

ఈ నౌకా ప్రమాదం సందర్భంలో మరణించిన వారి కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేయ వలసినదిగా గవర్నర్ జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు బీహార్ గవర్నర్‌కు తంతివార్త పంపినారు. మున్ముందు తిరిగి ప్రమాదాలు సంభవించకుండా చేస్తున్నట్లుకూడా ఈ తంతివార్తలో గవర్నర్ జనరల్ సూచించారు.

బీహార్ గవర్నర్ శ్రీ ఎం. ఎస్. అణే, ప్రధాని శ్రీ కృష్ణసిన్హాగార్లు కూడా ఈ ప్రమాదం సందర్భంలో మరణించినవారి కుటుంబాలకు సానుభూతి సందేశాలను పంపించారు. ఈ ప్రమాదానికి బాధ్యులెవరో కనిపెట్టి, ఇట్టి ప్రమాదాలు నివారించడానికి తాము తగు చర్య తీసుకుంటున్నట్లుకూడా వారు సూచించారు.

నౌక మునిగిపోతుండగా చూచిన ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనచేస్తూ 200 మంది ప్రయాణీకులను తన ఉద్యోగులు కాపాడినట్లు సూచించారు.

మద్రాసు షాపుకారు గుమాస్తాల చట్టం

మద్రాసు, నవంబరు 17—

1934, ఫ్యాక్టరీల చట్టం ప్రకారం నిర్వహించబడుతున్న ఫ్యాక్టరీలలో పనిచేసే గుమాస్తాలకు కూడాను, షాపుకారు గుమాస్తాల చట్టం (1947) నిబంధనలు వర్తించవని ప్రభుత్వం ప్రకటించింది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబరు 21, ఆదివారం

"చచ్చు" సమితి

ప్రపంచ ప్రజలలో ఆశలు కొలుపుతూ ప్రభవించినా, ప్రపంచ ప్రముఖుల ఆశీర్వాదాలను పొందుతూ పరిఢవిల్లినా, మిత్రరాజ్య సమితికి కూడా నానాజాతిసమితికి పట్టిన దుర్గతి తప్పదన్నట్టే తోస్తున్నది.

ఫాసిస్టుతత్వ విజృంభణను సహించ నారంభించిననాడే నానాజాతి సమితి తన చేతులతో తన గోతినే త్రవ్వుకొన్నదని చెప్పవచ్చు.

ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామం ప్రారంభమైన తర్వాత నానాజాతి సమితి నామరూప రహితమైనప్పటికీ, అంతకు చాలా సంవత్సరాలు ముందుగానే — మంచూరియాపై జపాన్ దండయాత్రను చూచి చూడనట్టు మిన్నకున్ననాడే— వాస్తవానికి అది పతనమైపోయింది.

నానాజాతి సమితి స్థానంలో తల యెత్తిన మిత్రరాజ్యసమితి మరి కొన్ని సంవత్సరాలపాటు కాలక్షేపం చేస్తే చెయ్యవచ్చు. కాని, ఇప్పటికే దాని పతనం ప్రారంభమైందని చెప్పక తప్పదేమో!

నైరుతి ఆఫ్రికా విషయమై మిత్రరాజ్యసమితికి చెందిన ధర్మకర్తృత్వ సంఘంలో నిన్న జరిగిన నిర్ణయం దృష్ట్యా ఈ విమర్శ కఠినమైనది కానేకాదు.

న్యాయంగా పరిపాలిస్తానని దక్షిణాఫ్రికా నానాజాతి సమితినుంచి నైరుతి ఆఫ్రికాను అప్పగించుకున్నది. తన పరిపాలన తాత్కాలికమైనదే కాగలదని అది చెప్పింది. వీలైనంత త్వరగా స్థానిక ప్రజలే స్వపరిపాలనా బాధ్యతను స్వీకరించగల విధంగా వర్తించగలనని అది వాగ్దానం చేసింది.

చెప్పిన ఈ మాటలలో ఒక్కదాన్ని కూడా అది నిలుపుకోలేదు. పైపెచ్చు, పరిపాలన విషయంలో ఇతోధిక సన్నిహితత్వాన్ని కూర్చుకొన గోరుతున్నాననే బొంకుతో— వంచనతో— నైరుతి ఆఫ్రికాను కబళించి వేయడానికి సన్నద్ధ పడుతున్నది.

దక్షిణాఫ్రికా పరిపాలకులు శ్వేతజాతివారు; నైరుతి ఆఫ్రికా వాసులలో అధిక సంఖ్యాకులు శ్వేతేతరులు. జాత్యహంకారంకొద్దీ తన సరిహద్దుల లోపలనే శ్వేతేతరులను దక్షిణాఫ్రికా ప్రభుత్వం అతి నీచంగా చూస్తున్నది; మహా క్రూరంగా హింసిస్తున్నది.

ఇంతగా శ్వేతజాత్యహంకారాన్ని ప్రదర్శిస్తున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి శ్వేతేతరులే అత్యధిక సంఖ్యాకులుగా గల నైరుతి ఆఫ్రికాను శాశ్వతంగా కట్టబెట్టడం తగునా? ఎవరేమన్నా, ఆ ప్రాంతాన్ని తాను స్వాహా చేయడం తప్పదని ప్రపంచాన్ని అది ధిక్కరిస్తుండగా మిన్నకుండడం తగునా?

ఇది ఎంతమాత్రం తగదు గనకనే, నైరుతి ఆఫ్రికాను మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వం కింద పెట్టాలని, ఇది జరగగల లోపున వార్షిక పరిపాలనా నివేదికను, ధర్మకర్తృత్వ సంఘానికి దక్షిణాఫ్రికా సమర్పించాలని, పరిపాలన విషయాలలో ఇతోధిక సన్నిహితత్వం పేరుతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీసుకొననున్న చర్యలను ఆపివేయాలని, నైరుతి ఆఫ్రికాలోని ప్రస్తుత పరిస్థితుల పరిశీలనకు అక్కడికి ఒక ప్రత్యేక సంఘాన్ని పంపించాలని ఇండియా ప్రతిపాదించింది.

ఈ తీర్మానం ఎంత న్యాయమైనదైతేనేమి: దీన్ని ఆమోదించడానికి ధర్మకర్తృత్వ సంఘానికి గుండెలు లేకపోయాయి!

ఈ భీరుత్వాన్ని కప్పిపుచ్చుకోడానికి కాబోలు "కన్నీళ్ల తుడుపును" పోలిన ఒక వెర్రి మొర్రి తీర్మానాన్ని అది చేసింది.

ఈ చర్య తర్వాత మిత్రరాజ్య సమితి బ్రతికినా, జీవచ్ఛవంగా మాత్రమే కాదా?

బెర్లిన్ ప్రతిష్టంభన

పరిష్కారం అసాధ్యం కాదని బ్రాముగ్లియా

పారిస్, నవంబర్ 20—

భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ జువాన్ బ్రాముగ్లియా నేడు ఇక్కడ రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేస్తూ బెర్లిన్ వివాదం పరిష్కారం కాగలదనే తాను విశ్వసిస్తున్నానన్నాడు.

రష్యాకు, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు మధ్య బెర్లిన్ విషయంలో ఏర్పడిన వివాద పరిష్కార మార్గాన్ని అన్వేషించడంకోసమై కొనసాగుతున్న ఇష్టాగోష్ఠి సంభాషణలలో డాక్టర్ బ్రాముగ్లియా విపుల బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు.

మిత్రరాజ్యసమితి రేడియోలో బ్రాడ్‌కాస్ట్ చేస్తూ డాక్టర్ బ్రాముగ్లియా ఈ విధంగా అన్నాడు:

"భద్రతాసంఘంలోని ఆరు తటస్థరాజ్యాలు ఇదివరలో సాగించిన సంభాషణలు ఇంకా కొనసాగించివుండే పక్షంలోను, పరిష్కారమార్గాన్వేషణ యత్నాలను తీవ్రంచేసివుండేపక్షంలోను ఈ పేచీ తీరిపోగలదనే ఆశ కలిగినది.

"పరిష్కార మార్గాన్ని అన్వేషించడానికి కృషిజరగాలి. అది ఏ పక్షంపొందాలు. యోగక్షేమాలకు భంగకరమైనట్టిది, కాగూడదు. ఏకకాలంలో బెర్లిన్ బ్లాకేడ్‌తొలగిస్తూ నగర అంతటిలోను సోవియట్ కరెన్సీని ప్రవేశపెట్టడానికి అవకాశ మీయగలిగినదిగా వుండాలి."

బెల్జియం మంత్రివర్గం రాజీనామా

కొత్త ప్రధాని నియామకానికై నాయకులతో రీజెంటు సంభాషణలు

బ్రస్సెల్స్, నవంబర్ 20—

నిన్న పాల్ హెన్రీస్పాక్ మంత్రివర్గం రాజీనామా యిచ్చిన కారణంగా ప్రధానమంత్రి నియామకానికై, బెల్జియం రీజెంటు ప్రిన్స్ ఛార్లెస్ నేడు రాజకీయ నాయకులతో సంభాషణలు జరిపారు.

మొన్నరాత్రి బెల్జియం పార్లమెంటు సభ్యులు న్యాయశాఖామంత్రి పాల్ స్ట్రూయివ్‌ని తీవ్రంగా విమర్శించారు. యుద్ధనేరాలకు ఉరిశిక్ష విధించబడ్డ ఇద్దరు నేరస్థుల శిక్షలను రద్దు చేశాడని అతడిపై సభ్యులు ఆరోపణలు చేశారు.

ఆకారణంచేత న్యాయశాఖామంత్రితో పాటు ఇతరమంత్రులు కూడా రాజీనామా యిచ్చారు.

స్పాక్ నాయకత్వాన సోషలిస్టు— కాథలిక్ మిశ్రమ మంత్రివర్గం యేర్పడి 21 నెలలయింది.

రాజీనామాయిచ్చిన మంత్రివర్గమే తాత్కాలిక ప్రభుత్వంగా వ్యవహరించగలదనీ, ఈ రాజకీయ విషమపరిస్థితి కొన్ని వారాలవరకు తొలగబోదనీ నేటి పుదయం పరిశీలకులన్నారు.

ప్రధానమంత్రి స్పాక్ బహుశా సోమవారం నాడు పారిస్‌కు వెళ్ళడంటున్నారు. ఇతడు మిత్రరాజ్యసమితి రాజకీయసంఘం అధ్యక్షుడు.

నెగెవ్ ప్రాంతంనుంచి వైదొలగడానికి ఇజ్రాయల్ సమ్మతి

లండన్, నవంబర్ 19—

ఇజ్రాయల్ కదనదళాలతో కొన్ని దళాలు అపైతన సేనలను అవి అక్టోబర్ 14 వ తేదీ నాటికి నిలిచివున్న స్థానాలకు ఉపసంహరించడంతో నేడు 60 మంది మిత్రరాజ్యసమితి పరిశీలకులు దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ ప్రాంతంలో సైనికదళాల తరలింపును తనిఖీ చేయడం ప్రారంభించారు. ఇజ్రాయల్ అంగీకారంతో అక్కడి రాజకీయ వాతావరణంలో ఉద్రిక్తత తగ్గి శాంతి తలంపుగా ఆశాజనకంగా మారింది.

అక్టోబర్‌లో యుద్ధం ప్రజ్వరిల్లడానికి పూర్వం తాము ఆక్రమించుకొనివున్న స్థానాలకు వైదొలగిపోవలసిందని యూదులకు ఆజ్ఞాపించిన తాత్కాలిక మధ్యవర్తి బంచ్ ఇజ్రాయల్ చేసిన నిశ్చయం "సంతృప్తికరంగా" వున్నదని, దీనినిబట్టి మిత్రరాజ్యసమితి సూచించిన యుద్ధవిరమణపు షరతులను యూదులు సూత్రప్రాయంగా ఆమోదించినట్టే అని తెలియజేశాడని పారిస్‌నుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

నెగెవ్ ప్రాంతంలోని ముఖ్యమైన రహదార్ల మొగ అయిన బీర్‌షీబానుంచి యూదులు వైదొలగిపోవాలని డాక్టర్ బంచ్ ఉత్తరువు చేశాడు. కాని, ఇజ్రాయల్ తన సమాధానంలో పేర్కొన్న ముఖ్యమైన షరతులలో బీర్‌షీబాలో తన రక్షణ సేనలను నిలుపుకొనడానికి అనుమతించాలన్నది ఒకటి.

అరబ్ ముఖ్యనాయకులకు, తమ నాయకులకు మధ్య ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లయితే పాలస్తీనాలో శాంతి స్థాపనకు సంబంధించి ముఖాముఖి సంభాషణలు జరగడానికి అవకాశం కలగగలదని ఆశిస్తున్నామనికూడా యూదులు తెలియజేశారు.

ఈజిప్టు, పర్షియాలు: రాజదంపతుల విడాకులు

కెయిరో, నవంబర్ 19—

ఈజిప్టు రాజదంపతులు ఫరూక్, ఫరీదాలు విడాకులు పుచ్చుకున్నారని నేడు ప్రకటించబడింది.

ఫరూక్‌రాజు సోదరి, ఆమె భర్త పర్షియాషాకూడా విడాకులు పుచ్చుకున్నట్లు దీనితోపాటే ప్రకటించబడింది.

1 వ పేజీ తరువాయి

సావర్కార్ వాఙ్మూలం

ముద్దాయిలలో ఒకడుగా పండిట్ నాథూరామ్ గోడ్సే నాతో పరిచయంచేసుకున్నాడు. అహమ్మద్‌నగర్‌లో హిందూ మహాసభ సేవకుడుగాను, జిల్లా కలెక్టర్ అనుమతితో రైఫిల్ క్లబ్‌ను ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నట్టు తనను గురించిన ఒక లేఖను ఆప్టే నాదగ్గరికి తీసుకువచ్చి, నన్ను మొదట్లో చూశాడు. గ్వాలియర్ హిందూ మహాసభ నాయకుడుగా డాక్టర్ పరచూరే నాతో పరిచయం కల్పించుకున్నాడు. కార్కరే అహమ్మద్‌నగర్‌లో హిందూ మహాసభ టిక్కెట్టుపై అహమ్మద్‌నగర్ మునిసిపాలిటీ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడినాడని విన్నాను.

"తాను హిందూ సంఘానికి సేవకుడనీ, న్యాయశాస్త్రప్రకారం లైసెన్సులేకుండా ఆయుధాలను అమ్ముతున్నానని నాకు బాడ్గే లేఖవ్రాసినపుడు ఆయననుగురించి విన్నాను.

"మిగతా ముద్దాయిలు శంకర్, మదన్‌లాల్, గోపాల్‌గోడ్సేలను నేను ఎన్నడూ చూడలేదు. వారి పేర్లువినలేదు కూడా. ఆ ముగ్గురుగురించి నాకేమీ తెలియదు. అహమ్మద్‌నగర్, పూనాలలో తాము హిందూమహాసభ సేవకులమని చెప్పుకొంటూ, ముందు ఆ పండిట్ గోడ్సే, ఆప్టేలు నాతో పరిచయం చేసుకొన్నారు. క్రమేపీ వారితో పరిచయం ఎక్కువైంది.

"గోడ్సే, ఆప్టేలతో నేను జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలను కొన్నింటిని ప్రాసిక్యూషన్ వారు కోర్టులో దాఖలుచేసి, అది నాకు విరుద్ధంగావున్న సాక్ష్యమని తెల్పారు." "అగ్రణి" పత్రికను గురించి, నాపర్యటనను గురించి ఆ లేఖలలో వివరించబడిన అంశాలను తీసుకొని వారిరువురితో నాకు సన్నిహితత్వం ఉందని నిరూపించడానికి యత్నించారు.

ముద్దాయితో తన సాంగత్యం చట్టబద్ధమైనది సక్రమమైనదనీ వివరిస్తూ తన వాదాన్ని బలపరచుకోవడంకోసం శ్రీ సావర్కార్, ప్రాసిక్యూషన్ దాఖలుచేసిన లేఖలనే ఉల్లేఖించి ఇలా అన్నాడు:

"ఇంతవరకు ప్రాసిక్యూషన్ దాఖలుచేసిన లేఖలను బట్టిచూస్తే, గోడ్సే, ఆప్టేలు ఇద్దరికీ, మహాసభ కార్యకలాపాలకు సంబంధించినంతవరకే నాతో సాంగత్యం వుండేదని, నిర్వివాదంగా రుజువవుతున్నది. అంతేకాదు. హిందూ సంఘటన కార్యక్రమంలో నాతో సహకరించిన అనేకవేలమంది ప్రజలలో నాయకులలో గోడ్సే ఆప్టేలు ఇద్దరూకూడా వున్నారు అంతే. వారిని ప్రత్యేకంగా పేర్కొనవలసినదీ లేదు. వారిని అందరికన్న మిన్నగా విశ్వసించినదీ లేదు. అఖిలభారత దేశంలోను వున్న అనేకవేలమంది ప్రజలు, నాయకులు నాపట్ల ప్రదర్శించిన గౌరవాభిమానాలనే వారు ప్రదర్శించారు. ఇప్పుడు గోడ్సే ఆప్టేలు వ్రాసిన లేఖలని కోర్టులో ప్రదర్శించబడినవాటినిబట్టి చూచినా, మహాసభ కార్యకలాపాలకు సంబంధించి తప్ప ఇతరత్రా నాకు వీరితో ఏమీ సంబంధంలేదని రుజువవుతున్నది. ఇంతకీ మహాసభకు సంబంధించిన కార్యకలాపమంతా దేశభక్తి ప్రేరితమైనది, ప్రజాహితకరమైనది, సక్రమమైనది చట్టబద్ధమైనదికూడా. అలాంటప్పుడు వీరిద్దరితో నాకుగల సక్రమమైన, చట్టబద్ధమైన సాంగత్యాన్ని ప్రాసిక్యూషన్‌వారు, నేను తరువాత ప్రస్తావించబోయే క్రిమినల్ కేసులో నాకు వ్యతిరేకంగా సాక్ష్యంగా ఉపయోగించడానికి పూనుకోవడం ఎంత అసంగతం, ఎంత అన్యాయం, ఎంత అక్రమం!"

ప్రాసిక్యూషన్ వారు తనకు వ్యతిరేకంగా కూర్చిన సాక్ష్యాన్నిగురించి ప్రస్తావించి, అప్రూవర్ బాడ్గే సాక్ష్యాన్ని పేర్కొని సావర్కార్ ఇలా అన్నాడు:- "నాకుసంబంధించినంత వరకు బాడ్గే సాక్ష్యానికి ఏమీవిలువ లేదు."

గాంధీజీని, నెహ్రూను, సుహ్రావర్దిని తుదముట్టించ వలసిందని ఆప్టే తనతో చెప్పినట్టు బాడ్గే చెప్పిన మాటలను గురించి ప్రస్తావించి శ్రీ సావర్కార్ ఇలా అన్నాడు:"

"ఇంతకీ ఇది బాడ్గే ఎవ్వరో చెప్పగా విన్నది కాని, నేను చెప్పగా స్వయంగా విన్నదికాదు. లేక నేను ఆప్టేకు కాని, మరి ఇతరులు ఎవ్వరితో కైనాగాని గాంధీ, నెహ్రూ, సుహ్రావర్దీలను తుదముట్టించవలసిందనీ నేను చెబుతున్నప్పుడు కాని వినలేదు. నేను ఈ మాటలు తనతో చెప్పా నన్నట్టుగా అతనితో చెప్పినది ఆప్టేకదా!"

"రెండవది, ఈ మాటలు ఆప్టే తనకుచెప్పినాడని బాడ్గే చెప్పినమాట నిజమే అనుకుందాము. అప్పుడైనా ఆప్టే చెప్పినది నిజమో, అబద్ధమో తేలవలసివున్నదికదా? గాంధీ, నెహ్రూ, సుహ్రావర్దీలను తుదముట్టించవలసిందని ఆప్టేతో నేను చెప్పాననడానికి సాక్ష్యం లేనే లేదు,

ఆప్టే కేవలం, తన స్వప్రయోజనాలను సాధించడంకోసం, హిందూ సంఘటనవాదులపై నాకుగల పలుకుబడిని నైతికంగా ఉపయోగించడం కోసమే అతడు ఈ కల్పితపు అబద్ధాన్ని సృష్టించి వుండకూడదా? ప్రాసిక్యూషన్ సాక్షుల కథనాన్ని బట్టి చూచినా, ఇలాంటి కథలు అల్లి పాపభీతిలేకుండా ప్రచారం చెయ్యడం ఆప్టేకు అలవాటేనని స్పష్టమవుతున్నది.

ఒక్క ఉదాహరణ చూపండి. హోటలు యజమానులకు, ఇతరులకు, ఆప్టే తప్పుడుపేరు చెప్పి, మాయ ఇచ్చాడు. ఆయుధాలను మందుగుండు సామాగ్రిని దొంగతనంగా, చట్టవిరుద్ధంగా సేకరించి, వెన్నులు లేకుండా దగ్గర వుంచుకోవడమే కాకుండా, ఇతరులకుకూడా అమ్మేవాడు.

మూడవది: నన్నుగురించి ఇలాంటి అబద్ధాలు, తాము బాడ్గేతో ఎన్నడూ చెప్పలేదని ఆప్టే, గోడ్సే ఉభయులూ తమ వాఙ్మూలంలో ఖండితంగా చెప్పారు. బాడ్గే కేవలం ఆత్మరక్షణకోసం పోలీసుల ప్రాపకాన్ని సంపాదించడంకోసం, నన్నుకూడా పోలీసుల వరం చెయ్యడంకోసం, లేక ఏదోవిధంగా ఉన్నా లేకపోయినా తప్పుడు సాక్ష్యం చూపించి నన్నుకూడా ఈ కేసులో ఇరికించడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నసంగతి బాడ్గేకు తెలియడంచేత, వారి దయను సంపాదించడంకోసం బాడ్గే ఈ అబద్ధాలు చెప్పి వుండవచ్చు."

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ప్రజలలో నాకు వున్న పలుకుబడిని తమ కుట్రను కొనసాగించడంకోసం గోడ్సే, ఆప్టేలు, లేదా బాడ్గే కాని ఇలాగా అబద్ధం చెప్పి వుండవచ్చు. కాని నాకు ఈ కుట్రసంగతి తెలుసునని కాని, ఈకుట్రలో నేను పాల్గొన్నానని కాని విశ్వసించగలిగినంత సవ్యమైన, స్వతంత్రమైన, సాక్ష్యం ఏమీలేనంతకాలం, వీరు చెప్పిన అబద్ధాలసాక్ష్యం పురస్కరించుకొని ఈ కుట్రలో నన్ను ఇరికించడంలో న్యాయం లేదు.

"విజయులై తిరిగి రండి" అని తాను గోడ్సే ఆప్టే ఢిల్లీకి బయలుదేరే ముందు; తనతో సావర్కార్ అన్నట్టు బాడ్గే చెప్పిన మాటలను తీవ్రంగా నిరసిస్తూ, శ్రీ సావర్కార్ ఇలా అన్నాడు.

"బాడ్గేకే కనుక నిజంగా నామాటమీద, తన ప్రాణాలను సైతం లెక్కచెయ్యనంత గౌరవం వుంటే సరాసరిగా ఢిల్లీకి వెళ్ళి, గాంధీజీని ఎదుర్కొంటాననే తన వాగ్దానాన్ని నిలబెట్టుకోకుండా పట్టి పిరికిపందవలె దాగుకొని ఎందుకు పారిపోయాడు? అదిఒక్కటే తన ప్రాణాలను కాపాడుకోవడానికి ఒక్కటే మార్గమని అతడే అంగీకరించాడు కదా?"

బాడ్గే ఉద్దేశ్యాలను, స్వభావాన్ని వివరిస్తూ సావర్కార్ ఇలా అన్నాడు: బాడ్గే సాక్ష్యంలో నాకు సంబంధించినంతవరకు చాలాభాగం పటిఅద్భుతకల్పనలు. మిగిలిన దానిలో నాకు వ్యతిరేకమైన సాక్ష్యం ఏమీలేదు. నాకు వ్యతిరేకంగా కూట సాక్ష్యం చెప్పడంలో బాడ్గే ఉద్దేశమేమిటో సువిదితమే. ఏదోవిధంగా నన్ను ఈ కేసులో ఇరికించాలనే ఉద్దేశ్యంతో పోలీసులు ప్రయత్నిస్తూ వుండడం, నన్ను అనుమానిస్తూ వుండడం బాడ్గే చూచాడు. ఈ కేసులో ఎవరో ఒక పెద్ద నాయకుణ్ణి పోలీసులు తప్పకుండా ఇరికించగలరని కూడా బాడ్గే తెలుసుకొనివుండాలి. అంతే కాకుండా ఇతరత్రా తమకు సాధ్యంకానందున, దేశంమొత్తంలో తమపేరు ప్రజలలో కలవరం కలిగించే విధంగా ప్రచారంకావచ్చుననికూడా వీరు అనించివుండవచ్చును. అదీకాకుండా తాను అతివికృష్ట పరిస్థితులలో బాధపడుతున్నందున, ఇంతటి తీవ్రమైన నేరారోపణలు తనపై చెయ్యబడ్డప్పుడు, బాడ్గే వంటి మనిషి, తన ఆత్మరక్షణ చేసుకోడానికి, ఏకైకమార్గం, నాకు వ్యతిరేకంగా సాక్ష్యం చెబుతాననే ఒప్పందంతో పోలీసుల తరపున అప్రూవర్‌గా మారడమేనని భావించి వుండవచ్చును. ఈ షరతును నెరవేర్చి, అతను తన్ను రక్షించుకున్నాడు. కోర్టులో బాడ్గే మొదటినుంచి ఇచ్చిన సాక్ష్యాన్ని పూర్తిగా పరిశీలిస్తే, అబద్ధాలాడడానికి, నిందలు మోపడానికి ఏమీ జంకుగొంకులేనివాడని స్పష్టమవుతున్నది."

గాంధీజీని, నెహ్రూను, సుహ్రావర్దిని, తుదముట్టించి తీరాలని నేను నిర్ణయించినట్టుగా రుజువు చెయ్యడానికి కొంచెమైనా సాక్ష్యంలేదు.

న్యాయశాస్త్రాధారాలనుబట్టి అప్రూవర్ బాడ్గే విధానాన్ని పూర్తి తిరస్కరించవలసివున్నది అంటూ, తన వాదాన్ని బలపరచుకోవడంకోసం శ్రీ సావర్కార్ సర్కార్ ఎవిడేన్స్ చట్టాన్నుంచి, ఒక అంశాన్ని చదివి వినిపించాడు:

మిస్. మోడక్ సాక్ష్యాన్ని గురించి ప్రస్తావించి, "గోడ్సే, ఆప్టేలు సావర్కార్ సదన్‌లోకివెళుతున్నట్టు నేను స్వయంగా చూడలేదని ఆమె చెప్పిన మాటలను సావర్కార్ పేర్కొన్నాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"గోడ్సే ఆప్టేలు విడివిడిగా కాని, ఇద్దరూ కాని ఆరోజులలో మాఇంటికి వచ్చినట్లు చూడలేదు వినలేదు. ఆరోజులలో మావారు ఇద్దరిని విడివిడిగా కాని, కలిసి వున్నప్పుడుకాని నేను చూడలేదు."

మదన్‌లాల్ చెప్పినకథ

తననుగురించి డాక్టర్ జైన్‌కు మదన్‌లాల్ చెప్పిన విషయాలనుగురించి సావర్కార్ ఇలా అన్నాడు:—

"మదన్‌లాల్ పేరుకూడా నేను ఎన్నడూ వినలేదు. అతను ఎప్పుడూ నా దగ్గరకు రాలేదు. తన ధైర్యసాహసాలనుగురించి ఎన్నడూ నాకు చెప్పలేదు. అతనివీపు తట్టుతూ ఎన్నడూ హుషారు చేయలేదు.

"గాంధీజీకి వ్యతిరేకంగా కుట్ర జరుగుతున్నదని మదన్‌లాల్ నాకు చెప్పినట్టుగాని, ఆ విషయం నాకు తెలుసుననిగాని డాక్టర్ జైన్ తన సాక్ష్యంలో ఒక్క ముక్కకూడా చెప్పలేదు. అంతేకాదు మదన్‌లాల్ పార్టీకి చెందినవారి పేరు ఇంకా ఇతర విషయాలు తనకు ఏమీ తెలియదని డాక్టర్ జైన్ చెప్పాడు. ఒకవేళ మదన్‌లాల్ ఈ సంగతి చెప్పినప్పుడు డాక్టర్ జైన్ ఆ విషయాన్ని అధికారులకు ఎందుకు చెప్పలేదు. అయితే మదన్‌లాల్ చెప్పిన విషయం అంతగా నమ్మదగినదికాదని, తాను తలంచానని అంటున్నాడు. అయితే జయప్రకాశ్‌తోకూడా చెప్పడానికి ప్రయత్నించానని కూడా డాక్టర్ జైన్ చెప్పాడు. ఆ విషయం బొంబాయి ప్రభుత్వానికి ఎందుకుచెప్పలేదు, బొంబాయి పోలీసులకు చెప్పడానికి భయపడ్డానని అంటున్నాడు. అయితే బాంబుప్రయోగం జరిగినతరువాత బొంబాయి ప్రధానిని కలుసుకోగలిగిన ధైర్యం వచ్చిందన్నాడు. కనక డాక్టర్ జైన్ చెప్పిన సాక్ష్యం చాలా తికమకగాలేదా? అసలు మదన్‌లాల్ ఆయనకు ఏ విషయం చెప్పలేదనీ, కాగా అంతరువాత అల్లబడిన సంగతని తేలుతున్నదికదా?"

తరువాత మిస్టర్ అంగదసింగ్, బొంబాయి హోంశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పిన సాక్ష్యాన్నిగురించి ఇలా అన్నాడు.

"వీరు చెప్పిన సాక్ష్యంలో ఒకరు వినగా చెప్పిన విషయాలు చెప్పారు. న్యాయశాస్త్రప్రకారం అవి గుర్తించడానికి వీలులేదు. మదన్‌లాల్ చెప్పినట్టు డాక్టర్ జైన్ చెప్పిన కథను వీరు విని కోర్టువారికి చెప్పారు. అసలు ఆ కథను తాను చెప్పలేదని మదన్‌లాల్ కోర్టువారికి చెప్పుకున్నాడుకదా!"

"కనక నాకు సంబంధించినంతవరకు మదన్‌లాల్ నన్ను కలుసుకున్నాడన్న విషయాన్ని ధృవపరచాలనే ఉద్దేశ్యంతో డాక్టర్ జైన్, అంగదసింగ్, శ్రీ మొరార్జీ దేశాయిల సాక్ష్యాన్ని కోర్టువారు గుర్తించరాదని కోరుతున్నాను.

జనవరి 19 వ తేదీన ఢిల్లీ హిందూ మహాసభ ఆఫీసునుంచి బొంబాయిలోని సావర్కార్ సదన్‌కు బుక్ చేయబడిన టెలిఫోన్ ట్రంక్ కాల్ గురించి, ప్రాసిక్యూషన్‌వారు అయిదుగురిచేత చెప్పించిన సాక్ష్యాన్ని గురించి ఆయన ఇలా అన్నాడు:

"ట్రంక్ కాల్ బుక్‌చేయడంలో "నా పేరు" ఎక్కడా లేనప్పుడు అయిదుగురు సాక్షులచేత సాక్ష్యం చెప్పించి, చివరకు ఏమీలేదని మాత్రం రుజువు చేయగలిగారు."

తనదగ్గర దోషారోపణకు సంబంధించిన పేపర్లు అధికారులకు పట్టుబడలేదని అంటూ ఆయన ఇలా అన్నాడు;

"గోడ్సే ఆప్టేలకు నాతో సంబంధమున్నదనీ, వారికి నేను గురువునవీ కనక నా సలహా సంప్రదింపు, ఆజ్ఞ ఏదీలేకుండా వారు ఒక్కపనికూడా చేయరని రుజువుచేయడానికి కావలసిన రికార్డు తమ దగ్గరవున్నదని ప్రాసిక్యూషన్‌వారు కేసు విచారణ ప్రారంభంలో చెప్పారు. ఇప్పుడు ఆ రికార్డు కోర్టులోవుంది. నామీద కోర్టువారికి అనుమానం కలిగించడానికి మినహా మరెందుకూ అది ఉపయోగపడదని కోర్టువారికి చెప్పదలచాను.

తన ఇంటినుంచి పోలీసులు తెచ్చిన పదివేల ఉత్తరాలను చూపిస్తూ, "నామీద ఆరోపణలకు అనుకూలంగా ఒక్కమాట, ఒకవాక్యం, వీటిలో పట్టుబడకపోగా, నానిర్దోషిత్వాన్ని అవి రుజువు చేస్తున్నవి."

గోడ్సే, ఆప్టేలతో తాను సంబంధం తెగతెంపు చేసుకొని దాదాపు ఒక సంవత్సరం అయిందని చెప్పాడు.

1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఈ సందర్భంలో పేర్కొంటూ ప్రజలు అప్పుడు చేసిన దౌర్జన్యాలు, విధ్వంసక కార్యక్రమాలను "గాంధీజీ అందించాడనీ, అయితే ప్రజలంతా ఆయన అనుచరులు గనక గాంధీజీపై వాటిభారం వేయడం ఉచితమా? అని ప్రశ్నించాడు.

బాడ్గేచెప్పిన రెండు వాక్యాలను ఆధారంగా తీసుకొని ప్రాసిక్యూషన్‌వారు తనమీద కొందరిచేత సాక్ష్యం చెప్పించారని అంటూఇలా అన్నాడు.—

"గాంధీ, నెహ్రూ, సుహ్రావర్దీలను సఫాచేయాలని నేను ఆప్టేతో అన్నట్టు తనకు చెప్పాడని బాడ్గే తన సాక్ష్యంలో చెప్పిన మొదటి వాక్యం. ఆ తరువాత గోడ్సే, ఆప్టేలు మా ఇంటినుంచి వెడుతూవుండగా "జయంపొంది తిరిగిరండి" అని నేను తాను వింటూవుండగా చెప్పానని బాడ్గే చెప్పిన రెండవ వాక్యం."

"ఈ రెండు వాక్యాలమీద ఆధారపడి, ప్రాసిక్యూషన్ చెప్పించిన సాక్ష్యం నా ఉత్తరప్రత్యుత్తరాల ఫైల్ను కోర్టులో దాఖలు చేయడం మంత్రి మొదలుకొని ఫిల్ము నటీమణివరకు మహారాష్ట్ర మొదలు టాక్సీడ్రైవర్‌కు సాక్ష్యంచెప్పడం అంతా నామీద జరిగిన ఆరోపణలకు రంగుపూయడం మాత్రమే. ఇవన్నీ నిష్ప్రయోజనాలని కోర్టువారు గమనించాలి."

తన డిఫెన్సుకు సంబంధించినంతవరకు ప్రాసిక్యూషన్ చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, తన నిర్దోషిత్వాన్ని తెలియజేస్తూ సావర్కార్ ఇలా అన్నాడు:

"రెండు ఆధారాల మీద ఆధారపడి నామీద కేసుపెట్టబడింది. ఒకటి ఒకరిద్వారా విన్నట్టు అప్రూవర్ చెప్పిన సాక్ష్యం. రెండు అప్రూవర్ చెప్పుకున్న అంతరార్థం. ఇవి రెండు న్యాయశాస్త్రరీత్యా రుజువుపరచడానికి వీలులేని విషయాలు. కనక నామీద పెట్టబడిన కేసులు సర్వాబద్ధాలని, నేను నిర్దోషినని ఇవి రుజువు చేస్తున్నవి."

నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోడానికి వ్యక్తిగతంగా ఈ క్రింది విషయాలను కూడా చెప్పదలచాను:—

"గాంధీజీ హత్య పండిట్‌జీ హత్యకు ప్రోత్సాహం అనే మహాపరాధమైన కేసులలో నామీద ఆరోపణ జరిగింది. గాంధీజీ, పండిట్‌జీలయెడల వ్యక్తిగతంగా నాకు గల అభిమానాన్ని కోర్టువారికి తెలియజేయడం భావ్యంగావుంటుందని అభిప్రాయపడుతున్నాను."

"1908 లో పండిట్ శ్యామజీ కృష్ణవర్మగారికి చెందిన, నాచేతనడపబడుతున్న ఇండియా హౌస్‌కు నేను, గాంధీజీకలిసి స్నేహితులుగా నివసించాం. సమిష్టి పనిచేశాం, ఆతరువాత గాంధీజీ పరిషమేతంగా మా ఇంటికివచ్చి నాతోను నా కుటుంబంతోను భార్యవు మా పరిచయాన్నిగురించి ఎంతో ఆనందంగా మాటాడుకుంటూ అనేకగంటలు తరబడి కాలాన్ని వెళ్ళబుచ్చేవాళ్ళం; అప్పుడప్పుడు గాంధీజీ నన్నుగురించి "యంగ్ ఇండియా" పత్రికలో కూడా ప్రస్తావించేవారు. ఈ కేసుకు సంబంధించినంతవరకు ఇవన్నీ పాతవిషయాలైనప్పటికీ, మా ఇద్దరికి అభిప్రాయాలలో భేదాలు వున్నా పరస్పరం చాలా సుహృద్భావంగా వుండేవారం."

ఈ సందర్భంలోనే 1940 తరువాత (1) పండిట్ నెహ్రూకు (1940) నాలుగు సంవత్సరాల శిక్ష విధించబడినప్పుడు, (2) 1942 లో గాంధీజీ మొదలుగు కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేయబడినప్పుడు, (3) 1943 లో డిటెన్షన్‌లో వుండగా గాంధీజీ నిరాహారదీక్ష పూనినప్పుడు, (4) 1943 లో జిన్నా హత్యా ప్రయత్నం సందర్భంలో (5) గాంధీజీ ఏ జన్మదినోత్సవంలో (6) 1944 కస్తూరీబా మరణించిన సందర్భంలో (7) ఆగాఖాన్ మందిరంనుంచి గాంధీజీ విడుదలచేయబడినప్పుడు తాను చేసిన ప్రకటనలనువిధాలను సావర్కార్ కోర్టువారికి చదివి వినిపించాడు.

కేంద్రప్రభుత్వం యెడల తన వైఖరిని వివరిస్తూ ఇలా అన్నాడు:—

"భారత దేశ విభజనను వ్యతిరేకించిన వారిలో నేను మొదటి వాడిని. 1947 లో భారత విభజన జరిగింది. పాకిస్థాన్ నిర్మాణం జరిగినా, భారత దేశానికి పరిపూర్ణ స్వరాజ్యం లభించింది. సమకాలిక రాజకీయ వాదులతో ఏవిధంగాను తీసిపోకుండా గత 50 సంవత్సరాలుగా సర్వత్యాగాలు చేసిన నేను నా మాతృభూమి స్వాతంత్ర్య కీర్తిని చూశాను. స్వతంత్ర ఇండియా నెలకొల్పబడింది.

"మనం చేయదగినది, సాధించదగినది ఇంకా వున్నప్పటికీ ఏ పార్టీ ప్రాబల్యంలోవున్నా మనకు కేంద్రప్రభుత్వం పటిష్ఠంగా వుండాలని నేను ప్రజలకు చెబుతూవచ్చాను. నాయకత్వం మార్పు రాజ్యాంగరీత్యా జరగాలని వాదించాను. హింసాకాండను పూనుకోవడం లేదా కల్లోలం కలిపెట్టడం మన ప్రభుత్వాన్ని బలహీనపరచడం కాగలదని చెప్పాను. అందుకనే కాంగ్రెస్, హిందూమహాసభ కలిసి పనిచేయాలని, కేంద్రాన్ని బలపరచాలని వాదించాను.

"హిందూమహాసభ వర్కింగ్‌కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించడానికి న్యూఢిల్లీ వెళ్లాను. కాంగ్రెసు నాయకులతో అధిక సంఖ్యాకులు, మహాసభవాదులు నా అభిప్రాయంతో ఏకీభవించారు. కేంద్రాన్ని బలపరుస్తూ తీర్మానం చేశాం. హిందూమహాసభ నాయకులు డాక్టర్ ఎస్. పి. ముఖర్జీ కేంద్ర మంత్రివర్గంలో సభ్యులుగా చేరుతున్నారు. దానికి మేము ఆశీర్వాదం పలికాము."

హిందూసంఘటన వాదులతో, అతివాదులతో ఆర్.ఎస్.ఎస్. గోష్ఠీలు చేయటం కలిసి హిందూ మహాసభను ఏవిధంగా వ్యతిరేకించారో, ఏవిధంగా క్రోధోద్రేకాలతో సావర్కార్ ఈ సందర్భంలో వివరించారు. పండిట్ గోడ్సే, ఆప్టేలకు కొన్ని గట్టినమ్మకాలు వున్నప్పటికీ, హిందూమహాసభ వారికి ప్రాబల్యం వని, తమ క్రమశాంతప్రకారం ఇతర వ్యక్తులను, వారి పక్షాలను వీరు నిరసిస్తారని, తమకు వీలుగా వున్నప్పుడే లభించిన అవకాశాలను వినియోగించుకొని స్వతంత్రంగా వ్యవహరిస్తారని కూడా అన్నాడు.

1948 జనవరి నెల అంతా తాను జ్వరంతో మంచంపట్టివున్నాననీ, 30 వ తేదీన గాంధీజీహత్య చేయబడ్డదనే విచారకరమైన వార్తను తాను పత్రికలలో చదివి పత్రికలకు ఒక ప్రకటన చేశానని కూడా చెప్పాడు.

ప్రాసిక్యూషన్ వాదం, తాను తనపైకపెట్టిన కేసులకు సంబంధించిన ఈ కింది ముఖ్య విషయాలను గమనించవలసి వుంటుందని కోర్టువారిని కోరాడు.

(1) హత్యకు కుట్ర. దానికి సంబంధించిన కార్యక్రమంతో వ్యక్తిగతంగా సంబంధంవున్నట్టు నిరూపించే ప్రత్యక్షసాక్ష్యం ఏదీలేదు.

(2) నా దగ్గరగాని, మా ఇంటిలోగాని నిషిద్ధకరమైన ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఏమీ పట్టుబడలేదు."

(3) పది సంవత్సరాలనుంచివున్న నా సెక్రెటరీ పదివేల కాగితాలలో, నేను దోషినని నిరూపించగల ఉత్తరంగాని, వాక్యంగాని, మాటగాని లేదు.

(4) తనకు ఒకరుచెప్పగా విన్నాననీ, అంగీకరిస్తూ సాక్ష్యంచెప్పిన అప్రూవర్ చెప్పిన మూడు నాలుగు వాక్యాలమీద ఆధారపడి, నాపై మోపబడిన ఆరోపణలకు నమ్మదగినంత సాక్ష్యం ఏదీలేదు.

(5) గాంధీజీ, పండిట్‌జీలు, నాకు మధ్య సంబంధించిన విశేషాలు వున్నాయనికి, నాకు వున్న పరస్పర సుహృద్భావ సంబంధాలు ఎలా వుండేవో 1940 నుంచి నేను చేసిన ప్రకటనల వల్ల స్పష్టమవుతున్నది. అందువల్ల నేను గాంధీజీ హత్యా ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించాను. నేను కూడా ఖండించాను."

"కనక, నాచేసిన ఈ వాఙ్మూలాన్నిబట్టి, ఏదో అవకాశవాదంతో నన్ను కేసులో ఇరికించారని ప్రాసిక్యూషన్‌వారే నమ్మగలరని అనుకుంటాను."

"నా వాఙ్మూలాన్ని ముగించేముందు నాకు ఏపాపం తెలియదని ప్రమాణపూర్వకంగా చెబుతున్నాను. నామీద మోపబడిన ఆరోపణలతో నాకు ఏమాత్రం సంబంధంలేదు. అసలు అలా చేయవలసిన అవసరం ఏదీలేదు. నామీద ఆరోపించబడినట్టు నేను కుట్రపన్నలేదు. కుట్రతో నాకు సంబంధంలేదు. కేసులో పేర్కొన్నట్టు నేను ప్రోత్సహించలేదు కూడా. కనక, నా జీవితానికి, ఖ్యాతికి కళంకం కలగకుండా వెంటనే నన్ను విడుదలచేయాలని కోర్టువారిని విజ్ఞప్తిచేస్తున్నాను."

జమీందార్లకు నష్టపరిహారం చెల్లింపు

అగ్రనాయకుల ఆదేశాన్ని అనుసరిస్తాము రెవిన్యూమంత్రి ప్రకటన

మద్రాసు, నవంబర్ 20—

శ్రీ కళా వెంకటరావుగారు (మద్రాసు ప్రభుత్వం రెవిన్యూమంత్రి) "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ ఇలా అన్నారు:

"జమీందారీల రద్దు సందర్భంలో జమీందార్లకు నష్టపరిహారాన్ని కాంగ్రెస్ అగ్రనాయకులు ఏరీతిగా చెల్లించాలనిసూచిస్తే ఆరీతిగా చెయ్యడానికి మేము సిద్ధంగా వున్నాము. అగ్రనాయకుల ఆదేశం మేరకు నష్టపరిహారాన్ని నగదుగా చెల్లించాలంటే అలాగే చేస్తాము లేదా, బాండ్ల రూపంగా చెల్లించాలన్నా అందుకు మేము సిద్ధంగా వున్నాము. నష్టపరిహారాన్ని పూర్తిగా రొక్కంగా చెల్లించడం అసాధ్యం. అసంభవం కానేరదు. నష్టపరిహారాన్ని ఏకమొత్తంలో ఇప్పుడంతా సొమ్ము చెల్లింపు ఒక ఏడాదిలో పూర్తి అయ్యేను. ఇతర రాష్ట్రాలలోని పరిస్థితిని బట్టిచూస్తే, బాండ్ల రూపంలో నష్టపరిహారం చెల్లింపు సాధ్యమవుతుందని ఇండియా ప్రభుత్వసభాపం నిర్ణయించబడుతుందని తెలుస్తున్నది."

ఇండొనీసియాలో శాంతిస్థాపన

అమెరికా కొత్త పథకం

1949 ఫిబ్రవరిలో ఫెడరల్ ప్రభుత్వ స్థాపనకు సూచనలు

బెటేవియా, నవంబర్ 18—

డచ్‌వారికి ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు మధ్య సంభాషణలను పునఃప్రారంభింపచేసే విషయంలో యునైటెడ్ స్టేట్స్ త్రైరాజ్య మధ్యవర్తిత్వ సంఘానికి ఒక పథకాన్ని సూచించిందని సంఘం ప్రతినిధి నేడు ధ్రువపరిచారు.

ఈ పథకం డచ్‌వారికి, రిపబ్లికనులకు అందజేయబడినదనీ, సంప్రతింపుల పునఃప్రారంభానికి గడువేదీ ఇంకా నిర్ణయం కాలేదనీ ఆయన అన్నారు.

గత సెప్టెంబరులో త్రైరాజ్య మధ్యవర్తి సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మెర్లి హెచ్. క్రొక్రాన్ ఉభయపక్షాలకు అందజేసిన ప్రతిపాదనలనే అమెరికా కొత్త ప్రతిపాదనలు కూడా పోలి వున్నవనీ, ఉభయపక్షాల సంభాషణల పునరారంభానికి ఈ ప్రతిపాదనలను ప్రాతిపదికగా గ్రహింప సంగీకరించినవని తెలుస్తున్నది.

వీటికి కొన్ని సవరణలుకూడా ప్రతిపాదించబడినవనీ, డచ్ విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్ రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్‌కార్తకు వెళ్లినప్పుడు వీటిని గురించి సంప్రతించాడని వ్యక్తమౌతున్నది.

ఇండొనీసియన్ రాజ్యాంగ పరిషత్తుకు, తాత్కాలిక ఫెడరల్ పార్లమెంటుకు జనవరిలో ఎన్నికలు జరగాలని, ఫిబ్రవరిలో తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వం స్థాపించాలనీ అమెరికా ప్రతిపాదించినట్లు విశ్వసనీయవర్గాలవారు అన్నారు.

కొత్త ఫెడరల్ ప్రభుత్వమే ఇండొనీసియా యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగవిధానాన్ని సిద్ధంచేసి నెదర్లెండ్స్ ఇండొనీసియన్ యూనియన్‌కు ఒక పత్రం ఆమోదించాలనీ, 1949 జులై ప్రాంతంలో ఇది జరగగానే నెదర్లెండ్స్ ప్రభుత్వం తన సర్వస్వతంత్రాధికారాలను ఇండొనీసియనులకు వశపరచాలనీ ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నవట.

పాకిస్థానీల స్వదేశ ప్రయాణం

జపాన్ ఓటమికి పిమ్మట బ్రిటిష్ ఆక్రమణ సైన్యంలోవుంటూ అక్కడవుండిపోయిన 200 మంది పాకిస్థాన్ పౌరులను తిరిగి పంపివేయడానికి ఇండొనీసియన్ రిపబ్లిక్ అంగీకరించినట్లు "అంటారా" ప్రకటించింది.

రిపబ్లిక్‌కు అరబ్‌రాజ్యాల ఆమోదం

కెయిరో, నవంబర్ 18—

అరబ్ రాజ్యాలకు, ఇండొనీసియన్ రిపబ్లిక్‌కు మధ్య రాజకీయ సంబంధ బాంధవ్యాల ఏర్పాటు చెయ్యవలసినదిగా అరబ్‌లీగ్ కౌన్సిల్ అరబ్ రాజ్యాలకు నేటి సమావేశంలో సిఫారసుచేసింది.

అమెరికాకు జర్మనీ పేటెంటు వస్తువులు

500 కోట్ల డాలర్లకుపైగా పారిశ్రామికవేత్తలు కొన్నారట

న్యూయార్కు, నవంబర్ 18—

అమెరికన్ పారిశ్రామిక వేత్తలు నిమిత్తం వారి ప్రతినిధులు జర్మనీలో ఇంతవరకు 500 కోట్ల డాలర్ల విలువగల పేటెంటులను సంపాదించారు.

ప్రతి జర్మన్ పేటెంటు వస్తువును వందల కొలది జర్మన్ శాస్త్రవేత్తలు చిన్న పైజాఫిల్ములుగా తీసి, ప్రతినెల 30,000 అడుగుల ఫిల్మును అమెరికాకు పంపుతున్నారు.

రష్యా, అమెరికా ఐకమత్యావశ్యకత

సఖ్యత కుదరకపోతే యుద్ధప్రమాదం కలదని ఐసెన్ హోవర్ హెచ్చరిక

న్యూయార్కు, నవంబరు 18—

ద్వితీయ ప్రపంచ యుద్ధాన్నిగురించి జనరల్ ఐసెన్ హోవర్ నేడు ఒక వ్యాసంవ్రాస్తూ, ఏ దేశ స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా అంతర్జాతీయ ఐకమత్యాన్ని పొసగించుకోడానికి అవకాశం కలదని యుద్ధంలో తెలిసిన గుణపాఠాన్ని పటువడంగా ఆచరణలో పెట్టడంపై ప్రజాస్వామ్యం మనుగడ ఆధారపడ్డదని వక్కాణించారు.

రష్యా, అమెరికాలు ప్రపంచ రక్షణకు భాగస్వాములు కాకపోతే, మరొక ప్రపంచ యుద్ధ ప్రమాదం కలదనికూడా ఐసెన్‌హోవరు హెచ్చరించారు.

జొహోర్‌లో తుపాకియుద్ధం

సింగపూర్, నవంబర్ 19—

జొహోర్ జిల్లలోని మువార్‌దగ్గర కమ్యూనిస్టు విప్లవకారులకు, ప్రభుత్వ సైనికులకు మధ్య నిన్న జరిగిన యుద్ధంలో ఒక బ్రిటిష్ ఉద్యోగి విహతుడైనాడని, ఒకరు గాయపడ్డాడని తెలుస్తున్నది.

మార్షల్ చాంగ్‌కు ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యుత్తరం

న్యూయార్కు, నవంబర్ 19—

చైనీస్ ప్రభుత్వానికి యుద్ధపరికరాలనేమి, ఆర్థికంగానేమి 40 కోట్లడాలర్లవరకు సహాయం చెయ్యగలమని అమెరికన్ ప్రభుత్వంయిచ్చిన వాగ్దానాన్ని మాత్రమే ప్రెసిడెంటు ట్రూమన్ చాంగ్‌కై షేక్ లేఖకు సమాధానమిస్తూ పేర్కొన్నాడనీ, అంతకుమినహా ఎటి వాగ్దానాన్ని చెయ్యలేదనీ నమ్మబడుతున్నట్లు న్యూయార్క్ "టైమ్స్" నాన్‌కింగ్ విలేఖరి తెల్పుతున్నాడు.

చైనాకు అత్యధికంగా సహాయం చెయ్యవలసిందని ట్రూమన్‌కు వ్రాసిన లేఖలో చాంగ్-కై-షేక్ విజ్ఞాపనచేశారు.

ట్రూమన్ తనప్రత్యుత్తరంలో ఇంకా ఈక్రింది విధంగా తెలియజేశాడట.

"చైనాకు ఆర్థిక సహాయం ప్రణాళిక క్రింద అమెరికా చెయ్యదలచిన మిలిటరీ సహాయాన్ని త్వరితంగా పంపగలదు."

జనరలిజ్మో చాంగ్ కై-షేక్ తన లేఖలో ట్రూమన్‌కు ఈ క్రింది విధంగా వాగ్దానంచేశాడట:

"చైనీస్ ప్రభుత్వం తన రాజకీయ కార్యకలాపాలను కేంద్రీకరణచేసి, అత్యధిక సామర్థ్యంతో వ్యవహరించడానికి ప్రయత్నించగలదు."

టోజోకు జపాన్ యువకుల అభినందన

టోకియో, నవంబర్ 19—

యుద్ధనేరస్థులుగా శిక్షించబడ్డ మాజీ జపనీస్ ప్రధానమంత్రి టోజో మున్నగు 25 మంది యుద్ధ యుల జపనీస్ యుద్ధనేరం తమదేనని అంగీకరించినందుకు అభినందిస్తూ నేడు జపాను పత్రికలలో అడ్వర్టయిజమెంటు ప్రచురించబడ్డది.

కుడిపక్షానికి చెందిన అఖండ జపనీస్ యువజన మండలివారు దీనిని ప్రకటించారు. యుద్ధనేరస్థులపట్ల దాక్షిణ్యం చూపాలంటూ నేడు, రేపు జరిగే ప్రదర్శనలలో ప్రజలు పాల్గొనాలని కూడా ఈ సంఘంవారు కోరారు.

చాంగ్ సేనల పురోగతి

సుచౌకు వాయువ్యంగా కమ్యూనిస్టుబలాల పార్శ్వభంగం సాధనకు పెద్దప్రయత్నం

షాంఘై, నవంబర్ 19—

నాన్‌కింగ్‌కు సింహద్వార మనదగిన సుచౌ నగరానికి వాయవ్యంగా కేంద్రీకరించబడుతున్న కమ్యూనిస్టు సేనలకు పార్శ్వభంగ ప్రమాదం కలిగించడంకోసం జనరలిజ్మో చాంగ్ కై-షేక్ సైన్యానికి చెందిన రెండు బలిష్ఠమైన దళాలు ఉత్తరదిశగా సత్వర పురోగమనం సాగిస్తున్నవని తెలుస్తున్నది.

పదిరోజులుగా సుచౌనగరంచుట్టూ తీవ్రయుద్ధాలు చేసినపిమ్మట, బ్రహ్మాండమైన విజయాలు సాధించినట్లు చైనీస్ ప్రభుత్వ సేనలు ప్రకటించినప్పటికీ, కమ్యూనిస్టు సేనానులు జనరల్ లియూపోచెంగ్, చెన్ కెంగ్‌ల నాయకత్వంలోని సైన్యాలు నేడు కొత్త ముట్టడులకు సన్నద్ధమైవున్నవని తెలుస్తున్నది

సుచౌ ప్రాంతానికి రెండు ప్రభుత్వ సైనికదళాలు హుటాహుటిగా వెడుతున్నది జనరల్ లియూపోచెంగ్, చెన్‌కింగ్‌ల సేనల వెనుకతట్టున రవాణ సరఫరా సౌకర్యాల విచ్ఛేదనకే నట.

ఒక దళం దక్షిణ హోనాన్‌లోని సిన్‌యాంగ్ నుంచి పెకింగ్-హాంకౌ రైలుమార్గం మీదుగా పురోగమించగా, మరొకటి అన్వీ రాష్ట్రం వాయవ్య భాగంలోని ఫౌయాంగ్‌నుంచి చొచ్చుకుపోతున్నది.

సుచౌకు ఉభయ పార్శ్వాలలోను ప్రభుత్వ సేనలు పురోగమిస్తున్నవనీ, 25,000 మంది కమ్యూనిస్టు సైనికులు నష్టపడడంతో సుషీన్‌పై ముట్టడికూడా తొలగిపోయిందనీ చైనీస్ ప్రభుత్వ వర్గాలవారు అంటున్నారు.

టీన్‌ట్సిన్ కిపోర్టలో చైనీస్ ప్రభుత్వాధికారులు కొత్తగా ఒక విమానాశ్రయాన్ని నిర్మిస్తూవుండడంవల్ల, ఈ నగరాన్ని ఉత్తర చైనాలో ప్రభుత్వ సైన్యాల తుది దుర్గమస్థానంగా చెయ్యడానికే జనరల్‌పు టిసోయీ ఉద్దేశించినట్లు వ్యక్తమౌతున్నది.

టీన్‌ట్సిన్ దగ్గర ఇప్పుడున్న విమానాశ్రయం నగరమధ్యభాగాన 10 మైళ్ళ దూరంలోవుంది. కమ్యూనిస్టు సైన్యాలు తూర్పు హోపే గుండా పశ్చిమదిశగా పురోగమిస్తున్నవని టీన్‌ట్సిన్‌నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఉత్తర చైనా కోస్తాప్రాంతానికి కీలకస్థానమనదగిన తకూ రంగంలో ప్రభుత్వసైన్యాలు తమ రక్షణలను బలపరచుకొంటున్నవి.

అధికారులు అంచనాలను పేర్కొంటూ సుచౌ రంగంలో 2,00,000 మందికిపైగా కమ్యూనిస్టులు నష్టపడ్డారని "సెంట్రల్ డెయిలీ న్యూస్" పత్రిక ప్రకటించింది.

నాన్‌కింగ్, షాంఘై నగరాలపై విజృంభించడానికి కమ్యూనిస్టులువేసిన ఎత్తులు తారుమారైనవన్నది.

సుచౌ యుద్ధంలో 6,00,000 మంది కమ్యూనిస్టు సైనికులు పాల్గొంటున్నారనీ, కమ్యూనిస్టు నాయకులు జనరల్ మోచిటుంగ్, చుతేల్ స్వయంగా యుద్ధచర్యలను ఆదేశిస్తున్నారనీ చైనీస్ పత్రికలు ప్రకటించినవి.

"ఇదే తుది విజయం కాదు"

నాన్‌కింగ్, నవంబర్ 19—

పది రోజులపాటు భీషణయుద్ధం చేసినపిమ్మట నాన్‌కింగ్‌కు ఉత్తరంగా 200 మైళ్ళ దూరంలోని సుచౌదగ్గర ప్రభుత్వ సేనలు కమ్యూనిస్టులపై సాధించిన ఘనవిజయంవల్ల నాన్‌కింగ్, షాంఘైలకు ప్రమాదం గొనిరావడానికి కమ్యూనిస్టులుచేసిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమై పోయినట్లేనని చైనీస్ ప్రభుత్వ వర్గాలవారు అంటున్నారు.

"సుచౌ తూర్పు రంగంలో విజయం సాధించిన జనరల్ చియుసంగ్ వాన్‌కు చాంగ్ కై షేకు బ్లూస్కై అండ్ వైట్‌సన్ పతకాన్ని, 200,000 గోల్డ్ యువాన్ ద్రవ్యాన్నిఇచ్చి బహూకరించారు.

ఈ యుద్ధంలో పాల్గొన్న ఉద్యోగులకు, సైనికులకు పదిలక్షల గోల్డ్‌యువాన్ బహూమానంగా కేటాయించారు కూడా.

చైనాలోని బ్రిటిష్ పౌరుల రక్షణ

అవసర పరిస్థితులు ఏర్పడేపక్షంలో చైనాలోని బ్రిటిష్, అమెరికన్ పౌరుల రక్షణకు తగు చర్యలను గైకొనడం విషయమై బ్రిటిష్ ప్రభుత్వం యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ క్రిస్టోఫర్ మేహ్యూ నేడు కామన్సుసభలో ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నాడు.

శాన్ ఫ్రాన్సిస్కోకు అమెరికన్ పౌరుల ప్రయాణం

చైనాలోని అమెరికన్ పౌరులను గొనిపోవడంకోసం మొదటి అమెరికన్ నౌక షాంఘైకు సోమవారం వస్తున్నదనీ, అమెరికన్ పౌరులతో శాన్‌ఫ్రాన్సిస్కోకు బయలుదేరి వెళుతుందనీ షాంఘైలోని యునైటెడ్ స్టేట్స్ కాన్సల్ జనరల్ కార్యాలయం నిన్నరాత్రి ప్రకటించింది.

హాంకౌ నుంచి అమెరికన్ పౌరులను తను ట్రాన్స్‌పోర్ట్ విమానాలు నేటినుంచి గొనిపోగలవనికూడా కాన్సలేట్ కార్యలయం తెలుపుతున్నది.

షాంఘైనుంచి సంపన్నులైన చైనీయులు ఓడలమీద, విమానాలమీద హాంగ్‌కాంగ్, తైవాన్‌లకు పోవడాన్ని నగరంలోని చైనీస్ సేనాని గర్హిస్తు కమ్యూనిస్టులకు అన్యాపదేశంగా లొంగిపోవడం ఇదే" నన్నారు.

పేద చైనీస్ ప్రజలు రైలుమీద పల్లెటూళ్లకు పోతున్నారు.

గాంధీజీ కంచు విగ్రహాలు

వర్ధా, నవంబర్ 18—

విఖ్యాత డచ్ శిల్పకళాజ్ఞురాలు క్లారాక్వైన్ 1947లో తయారుచేసిన గాంధీజీ కంచు విగ్రహాలు (బస్ట్‌లు) అఖిలిండియా విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (వర్ధా) వారివద్ద లభించగలవని జె. సి. కుమారప్పగారు ప్రకటిస్తున్నారు. విగ్రహాల ధర ఇంకా నిర్ణయంకాలేదనీ, అవి కావలసినవారు ముందుగా 1500 రూపాయలు పంపాలనీ, అవి గాంధీజీ ప్రథమ వర్ధంతిలోగా ఇటలీనుంచి రాగలవనికూడా ఆయన తెల్పుతున్నారు.

పాలస్తీనా: ట్రాన్స్ జోర్డాన్‌కు అరబ్ భాగ మివ్వదగునని బ్రిటన్ సూచన

పారిస్, నవంబర్ 19—

అరబ్‌ల ఆధీనంలోవున్న పాలస్తీనా భాగాన్ని ట్రాన్స్‌జోర్డాన్‌తో కలిపివేయాలని మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో నిన్న బ్రిటన్ ప్రతిపాదించడంతో పాలస్తీనా సమస్యపై నేడు కూడా ఇంకా తీవ్రవాదోపవాదాలు కొనసాగుతూనే వున్నవి.

పాలస్తీనాలో నెగెవ్ ప్రాంతాన్ని అరబ్‌లకు, పశ్చిమ గెలిలీని యూదులకు యిస్తూ, జెరూసలెం నగరాన్ని మాత్రం అంతర్జాతీయ ఆధ్వర్యంక్రింద వుంచాలని ప్రతిపాదిస్తున్న బెర్నాడోట్ ప్రణాళికను మిత్రరాజ్యసమితి ఆమోదించాలని కోరుతూ బ్రిటన్ ఒక దీర్ఘమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టింది కూడా.

బ్రిటిష్ తీర్మానంలో క్రిందిసూచనలు గలవు:—

(1) బెర్నాడోట్ ప్రణాళికను అమలుజరపడానికేమి, మిత్రరాజ్యసమితి మధ్యవర్తి నిర్వహించవలసిన విధులను ఆచరణలోనికి తీసుకురావడానికేమి మూడు రాజ్యాల ప్రతినిధులతో కూడిన ఒక రాజీ సంఘాన్ని నియమించాలి.

(2) పాలస్తీనాలోని ఉభయరాజ్యాల సరిహద్దులను బెర్నాడోట్ ప్రణాళికలోని సూచనలకు అనుగుణంగా నిర్ణయించడానికి తోడ్పడగల ఒక సరిహద్దు నిర్ణాయక నిపుణులసంఘాన్ని నియమించాలి.

(3) స్థానిక అరబ్, యూదువర్గాలకు సాధ్యమైనంత అధికంగా స్వపరిపాలనాధికారాన్ని ప్రసాదిస్తూ, పాలస్తీనా వాసులందరకు కూడా ప్రవేశాధికారం వుండేవిధంగా జెరూసలెంపై మిత్రరాజ్యసమితి సమర్థంగా కంట్రోల్‌ను వహించాలి.

(4) సాధ్యమైనంత శీఘ్రంగా అరబ్ కాందిశీకులు తమ ఆవాసాలకు తిరిగి వెళ్ళడానికి, దోపిడులు, విధ్వంసాదికాండల ఫలితంగా వారు నష్టపడిన ఆస్తిపాస్తులకు పరిహారమిప్పించడానికి తగు ఏర్పాటులను గావించాలి.

(5) సరిహద్దులను ఒకసారి నిర్ణయించిన పిమ్మట దౌర్జన్య ప్రయోగంద్వారా వాటిని మార్చడానికి ఎవరైనా ప్రయత్నించినట్లయితే అట్టి ప్రయత్నాలను "దురాక్రమణోద్దేశంగాను, శాంతికి ఉపద్రవకరంగాను" భద్రతాసంఘం పరిగణించి తగు చర్య తీసుకోవాలి.

34,750 చదరపుమైళ్ల వైశాల్యం, 3,40,000 మంది జనాభాగల ట్రాన్స్‌జోర్డాన్‌ను బ్రిటన్ 1923లో ప్రత్యేక రాజ్యంగా స్థాపించి, దాని పరిపాలనకు ఎమీర్ అబ్దుల్లాను నియోగించింది. ఈ అబ్దుల్లాయే ప్రస్తుతం ట్రాన్స్‌జోర్డాన్‌కు రాజు.

ఇజ్రాయల్ విదేశాంగమంత్రి మిస్టర్ మోషె షెర్టాక్ బెర్నాడోట్ ప్రణాళికప్రకారం పాలస్తీనా మొత్తం వైశాల్యం 9,000 చదరపు మైళ్ళలోను యూదులకు ఇంచుమించుగా 2,000 చదరపుమైళ్లు మాత్రమే లభించగలదని అంచనా వేశారు.

అమెరికన్, ఫ్రెంచి ప్రతినిధి వర్గాలతో జాగ్రత్తగా సంప్రతించినమీదటనే బ్రిటన్ తన తీర్మానాన్ని రూపొందించిందని ఒక బ్రిటిష్ ప్రతినిధి వక్కాణించాడు.

బెర్నాడోట్ ప్రణాళిక విషయంలో అమెరికా అవలంబించగల వైఖరి ఏవిధంగా వుంటుందో ఎవరికి స్పష్టంగా తెలియకపోయినప్పటికి అది నెగెవ్ ప్రాంతం విషయంలో ఈజిప్టు తెచ్చిన సవరణలను కూడా పొందుపరిచే మాటలవుంటే ఆ ప్రణాళికను బలపరచగలదని పారిస్‌లోని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ వచ్చే సోమవారంనాడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొని చర్చించేవరకు ఈ విషయమై అమెరికా అవలంబించే వైఖరిని గురించి నిర్ధారణగా ఎవరికి తెలియదని ఇక్కడ రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కొన్నివారాల క్రిందట మిస్టర్ మార్షల్ బెర్నాడోట్ ప్రణాళికకు తాను పూర్తిగా అంగీకరిస్తున్నట్లు స్పష్టం గావించాడు. కాని, ఎన్నికలకు పూర్వం చేసిన ఉపన్యాసాలలో ప్రెసిడెంట్ ట్రూమన్ మాత్రం ఆదిలో మిత్రరాజ్యసమితి ఆమోదించిన విభజన ప్రణాళికనే తాను బలపరచగలనని ప్రకటిస్తూవచ్చారు. విభజన ప్రణాళికననుసరించి నెగెవ్ ప్రాంతం యూదులకు సంక్రమిస్తుంది.

డాక్టర్ పట్టాభికి సంస్థాన ప్రజల విందు

న్యూ ఢిల్లీ, నవంబర్ 19—

నూతనరాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి గౌరవార్థం సంస్థాన ప్రజలు నేడు కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో తేనీటి విందు చేశారు.

ఆచార్య జె. బి. కృపలాని, శ్రీ పురుషోత్తందాస్ టాండన్, మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్ (ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్) డాక్టర్ లోధియాయిన్ (చైనా రాయబారి), నేపాల్ రాయబారి, బొంబాయి ప్రధాని శ్రీ బి. జి. ఖేర్ మరి కొందరు ముఖ్యులు విందుకు హాజరయినారు.

శ్రీ కె. యం. మున్షీ

న్యూఢిల్లి, నవంబర్ 19—

ఇటీవల వరకు నిజాంలో ఇండియా ఏజెంట్ జనరల్‌గా వున్న శ్రీ కె. యం. మున్షీ ఇండియా రాజ్యాంగ పరిషత్తుకు నేడు హాజరయ్యాడు.

ఆయన సభకు వస్తూండగా స్వాగత సూచకంగా సభ్యులు హస్తధ్వానాలు చేశారు.

ఆయుధ విసర్జన సమస్య

మిత్రరాజ్యసమితిలో సోవియెట్ రష్యా ప్రణాళిక త్రోసివేత: పశ్చిమరాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానానికి సమ్మతి

పారిస్, నవంబర్ 19—

మిత్రరాజ్యాలు తమతమ సాయుధబలాల పూర్తి వివరాలను బయట పెట్టాలనే పాశ్చాత్య రాజ్యాల తీర్మానాన్ని నేడు జనరల్ అసెంబ్లీ సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు ఆమోదించారు.

ఈ ప్రతిపాదనను రష్యన్ కూటమిలోని ఆరు రాజ్యాలు ప్రతిఘటించగా, 43 రాజ్యాలు బలపరిచాయి.

ఏడాదిలోగా అగ్రరాజ్య పంచకం తమ సాయుధబలాలలో మూడవ వంతును తగ్గించాలనీ, యాటంబాంబును నిషేధించాలనీ రష్యా చేసిన ప్రతిపాదనను జనరల్ అసెంబ్లీవారు త్రోసివేశారు.

రష్యన్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 39 మంది, అనుకూలంగా ఆరుగురు వోటు చేశారు.

అగ్రరాజ్య పంచకం తమ ఆయుధబలాల వివరాలను భద్రతాసంఘం వీటో అధికారానికి లోబడగల ఒక అంతర్జాతీయ సంస్థకు తెల్పాలని కూడా రష్యన్ ప్రతిపాదనలో ఒక భాగం.

మిత్రరాజ్యాలు తమ తమ సాయుధబలాలను గురించి పంపగల సంపూర్ణ వివరాలను స్వీకరించడానికేమి, పరిశీలించడానికేమి, వాటిని ప్రకటించడానికేమి హక్కుగల ఒక అంతర్జాతీయ కంట్రోల్ సంఘాన్ని నియమించాలని ఈ తీర్మానంలోని ప్రధాన విషయం.

ఈ ప్లానును అమలు జరపగల విధానం, ఆయారాజ్యాల సాంప్రదాయానుగుణంగా సాయుధబలాల నిర్ణయాన్ని భద్రతాసంఘంవారు చెయ్యవలసివుంటుంది.

తీర్మానాన్ని ఆమోదించడానికి పూర్వం సోవియెట్ ప్రతినిధి విషిన్‌స్కీ బ్రిటన్, అమెరికాలను విమర్శిస్తూ, ఈ రెండు ప్రభుత్వాల యుద్ధ మంత్రివర్గ కార్యాలయోద్యోగులు ఊపిరి సల్పకుండా యుద్ధ సన్నాహాలు చేస్తున్నారన్నాడు.

సాయుధబలాలను తగ్గించామని రష్యా ప్రకటించిన వివరాలు కేవలం దురుద్దేశపూర్వకమైన ప్రచారం మాత్రమేనని పేర్కొన్న బ్రిటిష్ ప్రతినిధి హెక్టర్ మెక్‌నీల్‌ను తీవ్రంగా విమర్శించి తమదేశంలో సాయుధబలాల తగింపు వాస్తవంగా సాగుతున్నదని విషిన్‌స్కీ ఉద్ఘాటించాడు.

సాయుధబలాల వివరాలను తెల్పాలనే తీర్మానాన్ని ఫ్రాన్సు, బెల్జియములు సంయుక్తంగా ప్రతిపాదించాయి. సాయుధబలాలను మిత్రరాజ్యాలు తగ్గించడానికై జరుగుతున్న ప్రయత్నాలలో ఈ ప్రతిపాదన తొలిచర్య అనీ, అందుచేత దానిని అసాధ్యం చెయ్యవలదనీ మెక్‌నీల్ రష్యన్ ప్రభుత్వాన్ని కోరాడు.

విషిన్‌స్కీ ఈ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ ఇంకా యిలా అన్నాడు:

"సాయుధబలాల తగ్గింపు సమస్యతోపాటు యాటంబాంబు నిషేధాన్నికూడా యోచించితీరాలి కాని, యాటంబాంబు నిషేధానికై ఈ ప్రతిపాదన ఏమీ ఉపకరించబోదు."

బ్రిటిష్ సాయుధబలాలు వీలైనంతవరకు తగ్గించబడ్డాయనీ, అంతకంటె తగ్గించడం ఇక సాధ్యపడదనీ మెక్‌నీల్ అన్నాడు.

ఇంకా యిలా చెప్పాడు:

"ప్రపంచ భద్రతకు ఎట్టి పద్ధతి సాధ్యపడదని సోవియెట్ ప్రభుత్వం విశ్వయించుకున్నట్లు కానవస్తున్నది. అయితే, అది ఎందుకు సాధ్యపడదో రష్యా తన కారణాలను బహిరంగ పరచలేదు.

"తత్ఫలితంగా మాతో సహకరించేవారితో కలిసి సంయుక్తరక్షణకు ఏర్పాట్లు కావించుకోవడం విధివిహిత మవుతున్నది."

పశ్చిమ యూరోప్ రక్షణకంటూ జరుగుతున్న ప్రయత్నాలు రష్యాకు వ్యతిరేకంగా ఉద్దేశించబడ్డాయనీ, అమెరికా, బ్రిటన్ మొదలైనవి వెర్రి ఆవేశంతో ఆయుధాలను నిర్మించుకుంటున్నాయనీ విషిన్‌స్కీ విమర్శించాడు.

కామన్‌వెల్త్‌లో ఇండియాస్థానం

పారిస్‌లో చర్చ జరిగినమాట వాస్తవంకాదట

పారిస్, నవంబర్ 19—

సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్, లార్డ్ జోవిట్, మిస్టర్ పియర్సన్ (కెనడా)లు గత బుధవారం నాడు డాక్టర్ ఇవాట్‌ను కలుసుకొని జరిపిన చర్చలపై వ్యాఖ్యానిస్తూ, ఆ చర్చలు కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధబాంధవ్యాల విషయమై జరిగాయని వెలువడుతున్నవార్తలు అసత్యములని గిరిజాశంకర్ నేటి రాత్రి ఖండించాడు.

డాక్టర్ ఇవాట్‌తో సర్ గిరిజాశంకర్ ప్రభృతులు చర్చించి వెళ్ళిపోగానే విలేఖరులు "ఇప్పుడు మీరు చర్చించినది కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాలను గురించేనా?" అని ప్రశ్నించగా, డాక్టర్ ఇవాట్ సమాధానం చెప్పడానికి నిరాకరించాడు.

కాశ్మీర్ కమిషన్ ఇంకా రెండుమూడురోజులలో తన నివేదికను సమర్పించనున్నది గనుక, బహుశా దానిలోని వివరాలను ముందుగా తెలుసుకొనే వుద్దేశంతోనే సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ ఇంకా పారిస్‌లో వుండివుంటాడని ఇక్కడి భారతీయ వర్గాలలో విశ్వసిస్తున్నారు.

సర్ గిరిజాశంకర్ ఇండియాకు తిరిగి వెళ్లేముందు ఈ వారాంతంలో మరొకసారి లండన్ వెళతాడని తెలుస్తున్నది.

ప్రపంచ ఆహార సంఘానికి ఇతోధికంగా అమెరికా విరాళం

వాషింగ్టన్, నవంబర 18—

ప్రపంచ ఆహార సంఘానికి అమెరికా ఇంకా ఎక్కువ విరాళం యివ్వాలని నేడు ప్రపంచ ఆహారసంఘ సమావేశంలో ఇండియన్ ప్రతినిధి పి. ఎస్. దేశ్‌ముఖ్ విజ్ఞాపన చేశారు.

నేడు ఆర్థిక విషయాలపై, సంఘ నిర్వహణ విషయాలపై జరిగిన చర్చలో ఇండియన్ ప్రతినిధి ఇంకా యిలా అన్నారు:

"ప్రపంచ ఆహారసంఘానికి అమెరికా యిస్తున్నవిరాళం ఇతర రాజ్యాలతో పోల్చినట్లయితే చాలా తక్కువ. ఇది యిలా వుండగా ఇండియా యిస్తున్నవిరాళం దాని శక్తికి మించినట్టిది."

ఈ సంఘానికి ధనం తక్కువగా వుప్పందున, సాలీనా 50 లక్షల డాలర్లుకూడా లేదు. ఈ సంఘం కృషి అతి పరిమితంగా జరగవలసివస్తున్నదని సభ్యులన్నారు.

మిగిలిన దేశాలపాటి అయినా అభివృద్ధికాకుండా వున్న ప్రాంతాల విషయమై శ్రద్ధవహించాలని ఇప్పుడు జరుగుతున్న చతుర్థ సాంవత్సరిక సమావేశంలో ఇండియన్, చైనీస్ ప్రతినిధులు ఉద్బోధించారు.

మిల్ జిన్ స్టోర్ మర్చెంట్

ఈ క్రింది సరకులకు:—

★ డబ్ల్యు. బి. స్ప్లిట్ పుల్లీస్, పెడస్ట్రల్ కప్లింగ్.
★ హార్డ్‌వేర్, మిల్ జిన్ స్టోర్.
★ ఆస్‌బెస్టాస్ గుడ్స్, బెల్టింగ్స్, టూల్స్ వగైరా. వివరాలకు వ్రాయండి.

పి. రతిలాల్ అండ్ కో. — 43, ధన్‌జీ స్ట్రీట్, మోతీ మహల్, బొంబాయి 3

టెలిగ్రాములు: ఎటర్నల్ (ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే) ఫోన్: 32700

ఇంటర్‌నేషనల్ అడ్వర్‌టైజ్‌మెంట్, బొంబాయి 2

యంత్ర సహాయంతో వ్యవసాయ కృషి సాగించడానికి ఇండియాకో సమయం ఇప్పుడే పరిపక్వమైనది. కాని, దీనికంతటికీ నీటి సమస్యయే ముఖ్యమైనది. మా "వరుణా" సెంట్రిఫ్యూగల్ పంపులను స్థాపించుకుంటే నీటి సమస్య పరిష్కారం కాగలదు

ఎఫ్. బి. పైప్ పంప్ బెల్ట్ డ్రివెన్





హాండ్ బ్లోయర్‌లు

కొనేముందు గీర్ బ్రాండ్ ట్రేడ్‌మార్కు కలది కావాలని నిర్దిష్టంగా సూచించండి. మా ఇతర ప్రసిద్ధ సాధనాలు హాండ్‌అండ్ పవర్ బ్లోయర్స్.

డబుల్ గీర్ హాండ్ బ్లోయర్ ★ హాండ్ అండ్ పవర్ డ్రిల్లింగ్ మెషీన్స్ ★ ఎస్. క్యూ. పైప్ పంప్ ★ ఎఫ్. బి. పైప్ పంప్ ★ ఇ. ఎస్. పైప్ పంప్ ★ అన్ని సైజులలోను లభిస్తాయి. రేట్లకు, వివరాలకు మా కొత్త కేటలాగుకూ, ధరల పట్టీలకూ వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

FORGE & BLOWER COMPANY,
Anathashram Building, Outside Raipurgate, AHMEDABAD.
(Advance No 149|P B)

మార్కెట్‌లో ప్రస్తుతం వున్నవాటిలో శ్రేష్ఠమైన ఇంజన్ స్టాక్ సిద్ధంగా వుంది

ఇంగ్లీష్ మేక్

"ఇంపీరియల్ కెయిలీ"

(IMPERIAL KEIGHLEY)
21-23, H.P. 350-400 R.P.M.

హారిజాంటల్, తక్కువ విలువ

క్రూడ్ ఆయిల్ ఇంజన్



ఈ క్రింది ఏజెంట్లకు వ్రాయండి:—

మోటార్స్ అండ్ మెషీన్ టూల్స్	188-బి, మౌంట్ రోడ్డు, మద్రాసు. ఫోన్: 86606.
తెయమ్స్ ఇంజినీరింగ్ కంపెనీ	14/246, ఒప్పణక్కార వీధి, కోయంబత్తూరు. 37/38, సిల్వర్ జూబిలీ పార్కు రోడ్, బెంగుళూరు సిటీ.

దిసౌత్ ఇండియా కోఆపరేటివ్ ఇన్సురెన్స్ సొసైటీ లిమిటెడ్

పోస్ట్ బాక్సు నం. 182: మద్రాసు.

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, నెల్లూరు జిల్లాలతో మంచి కమిషన్ రేట్లు లభించే పద్ధతిని మాతరపున ప్రాతినిధ్యం వహించడానికి పలుకుబడిగల సమర్థులు కావలెను. వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

శ్రీ పి. ఎస్. గురునా రెడ్డి,

డివిజనల్ ఇన్స్పెక్టర్, ది సౌత్ ఇండియా కోఆపరేటివ్ ఇన్సురెన్స్ సొసైటీ లిమిటెడ్, తిరుపతి. కర్నూలు ప్రాంతానికి దరఖాస్తు చేసుకునేవారు ఈ క్రింది విలాసానికి కూడా వ్రాయవచ్చును:

శ్రీ డి. లక్ష్మీనారాయణ,

డిస్ట్రిక్ట్ ఆర్గనైజర్, నం. 269/3, నంద్యాల.

మీకు తెలుసా?



మేము వీటిని పెద్ద యెత్తున తయారు చేసి, చౌక ధరలకు మీ అవసరాలను తీర్చు తాము.



వ్యాపార వివరములకు:

కుమార్ ఇండస్ట్రీస్

ఎడతోరా పోస్ట్ ఆఫీసు | దక్షిణ మలబార్

వైబ్రా

గర్భాశయరోగ నివారిణి

శ్రీలకు సర్వశ్రేష్ఠము

సర్వగర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టును. అన్ని షాపులలో దొరకును.

వెల రు. 2/8. తపాలాఖర్చు రు. 1/- అదనం.

కృష్ణావేబరేటరి, బెజవాడ

నారసింహ లేహ్యము

(బంగారు చేరినది)



మేహములు, విక్కాక, విస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమాలిక మొద లగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు చాలును. 20 తులములు డబ్బీ రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం. పి. సి. ఏ. అండ్ కంపెనీ. ఆయుర్వేద సమాజం, పెరిదేపి. నెల్లూరు జిల్లా. మద్రాసు బ్రాంచి: 7. సీమ మొదటి వీధి. (నెలెస్టు సినిమావద్ద) జి. టి.

లక్ష్మి బ్రాండ్

LUXMI BRAND GUARANTEED PURE

అల్యూమినియం పాత్రసామానులు (మిషన్ పనుకు) అన్ని రకములు దొరకును.

మహాలక్ష్మి మెటల్ వర్క్సు, బెజవాడ

జ్యావెల్స్ అమర్పుగల లివర్ వాచీలు



అన్ని వాచీలు స్విట్జర్లెండ్‌లో తయారయినవి. సరియైన వేళను చూపిస్తాయి. దృఢమైన నిర్మాణం. నాణ్యమైనవి. కడు రమ్యమైనవి. ప్రతిది 7 సంవత్సరాలు గ్యారంటీ. క్రోమియం కేస్, నలుపలకలు, లేక చదరం రు. 16/- శ్రేష్ఠమైనది రు. 18/- 5 జ్యావెల్స్ ప్లాట్-షేప్ క్రోమియం కేస్ రు. 20-8. శ్రేష్ఠమైనది రు. 23/- 7 జ్యావెల్స్ రెక్టాంగ్యులర్ బ్రియిట్ క్రోమియం కేస్ రు. 32/- శ్రేష్ఠమైనది. రు. 36/- 15 జ్యావెల్స్ క్రోమియం కేస్ రు. 35/- 7 జ్యావెల్స్ రోల్డ్‌గోల్డ్ 10 సంవత్సరాల గ్యారంటీ గలది రు. 46/- శ్రేష్ఠమయినది రు. 50/- ఫ్రీల సైజు రు. 54/- 15 జ్యావెల్స్ రోల్డ్‌గోల్డ్ రు. 80/- బ్యాండ్ ఉచితం. అలారం టైమ్‌పీస్ రు. 17/- శ్రేష్ఠమయినది రు. 19/- తపాలా వ్యయం అణాలు 12. రెండు వాచీలకు తపాలాఖర్చు ఉచితం. రెండు వాచీలు కొన్నవారికి ఒక పెన్ ఉచితం. క్యాటలాగులు అయిపోయినవి.

IMPERIAL WATCH CO.,
Post Box No. 12220, Calcutta-5.

రోమ నిర్మూలనకు వాడండి

రిజిష్టర్డ్ నం. 790



రాజార్షి పెట్టె

వెంట్రుకలు గల పెట్టె వెల ఒక రూపాయి

టి. వి. లాల్ & కో, బొంబాయి. 2

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "చుంబకి రేచని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసిఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు. 5-0-0.

"దంపత్-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 4-4-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 2-0-0.

వి. పి. ఖర్చు 12 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్యనష్టతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని ఆశ్చర్యకరంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 2-8-0.

KAVIRAJ M. KABYATIRTHA,
70, Cornwallis Street, Calcutta 6.

విల్లుగుడ్డ అమ్మకానికి లైసెన్సులు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనకు అనుమతి నిరాకరణ

మద్రాసు, నవంబర్ 19—

మిలుగుడ్డ అమ్మకానికి లైసెన్సులు మంజూరు చేసే విషయంలో శాసనసభ్యుల సూచనలను ప్రభుత్వం త్రోసివేసిందనే విషయంపై నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ పేశంసమాలో శ్రీ టి. పురుషోత్తంగారు ప్రతిపాదించిన అడ్జర్న్‌మెంట్ తీర్మానానికి కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు అనుమతించలేదు.

కౌన్సిల్ సమావేశానికి బయలుదేరుతున్న సమయంలో పై తీర్మానానికి సంబంధించిన నోటీసు తనకు అందజేయబడిందని, అందేత ఈ నాటికి తీర్మానం ప్రతిపాదనకు అనుసరించజాలనని శ్రీ కె. వెంకటస్వామినాయుడుగారు తెలియజేశారు.

సభానాయకుడు తనకు అనుమతి యివ్వని కారణంగా నోటీసు ఇంతకన్నా ముందు అందజేయలేకపోయినానని శ్రీ పురుషోత్తంగారు తెలిపారు.

అంతట సభానాయకుడు డాక్టర్ రాజన్ జోక్యం కల్పించుకొని తీర్మానం విషయమై పారిశ్రామిక మంత్రికి తెల్పినానని, ఆ తీర్మానం ప్రతిపాదించడానికి తగు కారణంలేదని ఆయన చెప్పగా ఆ విషయాన్ని సభ్యునికి తెలియజేసినానని అన్నారు.

చెన్నరాష్ట్రంలో టెక్నికల్ సంస్థ

మద్రాసు, నవంబర్ 19—

"దక్షిణ భారతంలో ఉన్నత విద్యాపీయగం టెక్నికల్ సంస్థను నెలకొల్పడానికి ఇండియా ప్రభుత్వం ఒక ప్రణాళికను తలపెట్టింది. చెన్నరాష్ట్రంలో దానిని స్థాపించడానికి గల ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వివరించింది. ఈ విషయమై యింకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవ"ని నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హాలాహర్వి సీతారామరెడ్డిగారు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానం చెప్పారు.

విద్యాశాఖమంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ మరొక సభ్యుని ప్రశ్నకు బదులు పలుకుతూ టెక్నికల్ కోర్సులు ప్రవేశపెట్టడంవల్ల సెకండరీ స్కూల్సులో ఏర్పడిన యిబ్బందులను తొలగించి తగువిధంగా సహాయంచేసే నిమిత్తం టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నియమించబడినాడని తెలియజేశారు.

చెన్నరాష్ట్రంలోని ఎనిమిది పాలీ టెక్నిక్ కాలేజీలలో మొత్తం వేయిమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ఆదికవి నన్నయ

'కవి మాత్రమేకాక ఋషిపుంగవుడు'

రాజమహేంద్రవరంలో జయంత్యుత్సవం

రాజమండ్రి, నవంబర్ 17—

లాక్షివర్తనీ పరిషత్తు యాజమాన్యాన నిన్న యిక్కడ నన్నయభట్టారక జయంత్యుత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారికి నూటపదహార్లతోను, నూతన వస్త్రాలతోను సన్మానంచెయ్యబడింది. సాయంత్రం శ్రీ కృష్ణశాస్త్రిగారిని ఊరేగిస్తూ, హిందూ సమాజానికి తీసుకువచ్చారు. అచ్చట జరిగిన బహిరంగ సభకు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు అధ్యక్షతవహించారు.

మొదట శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ప్రసంగిస్తూ నన్నయ జననమరణకాలాలు తెలియక పోవడంవల్ల ఆయన ఆఖరుపద్యాన్ని శరద్రాత్రి వర్ణనతో ముగించడంవల్ల కార్తీక పౌర్ణమినాడే జయంతి జరపడం ఉచితమని నిర్ణయం చెయ్యబడ్డ దన్నారు.

తరువాత ఆయన నన్నయను సంబోధిస్తూ ఆంధ్ర సారస్వతానికి ఆయన చేసినసేవను శ్రీశాస్త్రిగారు ఉగ్గడించారు. ప్రశంసించారు. నన్నయపేర ఏటా ఒక ఆధునిక మహాకవిని నూటపదార్లతోను, నూతన వస్త్రాలతోను సత్కరించడానికి చేసుకున్న నిర్ణయాన్ని తెలియజేశారు.

అనంతరం అధ్యక్షులు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి నాయుడుగారు కృష్ణశాస్త్రిగారికి నూటపదహార్లు, నూతనవస్త్రాలు సమర్పించారు.

శ్రీ చల్లా వెంకట అన్నపూర్ణయ్యగారు నూటపదహార్లు విరాళ మిచ్చారు. ఇతరఖర్చులకు కొందరుపౌరులు సహాయంచేశారు.

సన్మానానంతరం శ్రీ కృష్ణశాస్త్రిగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

"నన్నయ జయంతి జరుపుతున్నందుకు, ఈ సందర్భంలో నన్ను సన్మానించినందుకు శ్రీయుతులు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, భమిడిపాటి కామేశ్వరావుగార్లకు నేను కృతజ్ఞుణ్ణి. సుమారు 950 సంవత్సరాల నాటి నన్నయ జన్మదినోత్సవం ఈ స్థలంలో జరగడం సంతసింపదగినది. లోకోత్తరుడైనకవి ఋషిఅని పెద్దలంటారు. నిశ్చయంగా నన్నయ లోకోత్తరుడైన కవి అతడు తన పద్యాలలో వాడిన పదమే మళ్లీ మళ్లీ వాడుతూ వచ్చాడని కొందరి విమర్శ. ఏవదం. ఎక్కడ అవసరమో సందర్భానుసారంగా ఆ పదాన్ని అక్కడ ప్రయోగించారు నన్నయ్య. తిక్కనలలో ఎవ రెక్కువ, ఎవరు తక్కువ అని కొందరు పోలుస్తారు. అది పెద్దతప్పు. ఒక్కొక్కరి పద్ధతి ఒక విధంగా వుంటుంది. తిక్కన శబ్దాన్ని నిండు ప్రాణంతో ఉన్న మనిషి వలె తయారుచేసి పలికించారు. నన్నయ్య ఆ శబ్దానికి రెక్కలు కల్పించి పైకి ఎగురవేసి దూరాన వున్నవాటిని దగ్గరకు చేర్చారు. అతని చేతిలో శబ్దం పలికింది. పలికించింది. కనుకనే ఆయన వాగనుశాసనుడు. రాజరాజనరేంద్రుని రాజ్యం క్లిష్ట పరిస్థితిలో వుండగా భారతాన్ని తెనిగించి శాంతి నెలకొల్పాడు నన్నయ. ఈ నాడుకూడా దేశం అలాగేవున్నది. కాని, ఈ నాడు నన్నయ్య వంటివారు లేరు. అధముం కవులందరు కలసి అయినా ఒక్క నన్నయ్యలాగ తయారై దేశాన్ని ఉద్ధరించాలి. ప్రతివారు ఆయన భారతాన్ని తప్పక చదివి అర్థం నేసుకోవడం మన విజ్ఞానార్జనకు అత్యావశ్యకమని గుర్తించాలి."

పిమ్మట శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు మాట్లాడుతూ సాధారణంగా మనుష్యులు చనిపోయే వరకే బ్రతుకుతారని, కవులు చనిపోయాక బ్రతుకుతారని చెప్పి నన్నయ్య జయంతిలాగే పెద్ద కవులందరి జయంతి ఏటా జరపాలన్నారు.

శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

కవులకు ప్రజాదరణ

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి వివరణ

రాజమండ్రి, నవంబర్ 18—

నిన్న యిక్కడ ట్రెయినింగుకాలేజీ ఆవరణలో కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యస్. రామచంద్రన్ గారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు తెలుగు కవిత్వం భవిష్యత్తునుగురించి మాట్లాడుతూ సమాజాన్ని, దాని స్థితిగతులను బట్టి అవసరమైనరీతిగా కవి సాహిత్యాన్ని సృష్టించాలనీ, ప్రజలకు అందు బాటులో లేని కవిత్వం రాణించదని తెలియజేశారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ప్రజా సముద్రంలో ఒక కెరటమే కవి. అందుచేత ప్రజలలో వున్న చెడుగును తుడిచి వెయ్యడానికి కవి ఎన్నో పాట్లుపడాలి. ఒకప్పుడు కాలానికి ఎదురీదవలసివస్తుందికూడా. సాధారణంగా కొందరు కవులు యిటు సమాజానికి, అటు పూర్వమహా కవులకుకూడా సన్నిహితంగాలేని సాహిత్యాన్ని సృష్టిస్తున్నారు. కొంతదూరం వెళ్ళగానే వారు సాహిత్య ప్రపంచానికి చుట్టు ఒక గోడ కట్టుకుంటున్నారు. ప్రజలకు, కవికి మధ్య ఉన్న ఆ గోడను తీసివెయ్యాలి. ఇప్పుడు కొందరు సమాజాన్ని దృష్టిలో వుంచుకొని రచనలు చేస్తున్నారు. అటువంటి వారిని తగురీతిని ఆదరించవలసిన భారం ప్రజలది. ఇంతవరకు రాజకీయ నాయకులు, సినీమాతారలు మున్నగువారు గౌరవించబడ్డట్లు కవులు ఈ తరంలో గౌరవించబడలేదు."

శ్రీ కృష్ణశాస్త్రిగారు ఉపన్యసించడానికి ముందు శ్రీ దామెర్ల వెంకట్రావుగారు కృష్ణశాస్త్రిగారిని సభికులకు పరిచేయం చేశారు. తర్వాత కాలేజి విద్యార్థులు కృష్ణశాస్త్రిగారిని దుశ్శాలువలతో సత్కరించారు.

మద్రాస్ మేయర్ పదవి

ఐదుగురి పోటీ

మద్రాస్, నవంబర్ 20—

మద్రాస్ మేయర్ పదవినుంచి విరమిస్తున్న డాక్టర్ యు. కృష్ణారావుగారు. కొత్త మేయర్ ఎన్నిక సందర్భంలో బ్రాహ్మణేతరులైన కౌన్సిలర్లను నిన్న సాయంకాలం రిప్పన్ బిల్డింగ్సులో సమావేశపరచారు.

ఐదుగురు కౌన్సిలర్లు మేయర్ పదవికి పోటీచెయ్యదలచామని ప్రకటించారు. ఈ సమావేశంలోనే బ్యాలట్ తీసుకోడానికి డాక్టర్ కృష్ణరావుగారు చేసిన సూచనకు వారు అంగీకరించలేదు.

మేయర్ పదవికి పోటీ అని వార్యమయ్యే పక్షంలో ఆపదవినుంచి విరమిస్తున్న వ్యక్తి కౌన్సిల్ సభ్యులనందరిని సమావేశపరచి బ్యాలట్ ద్వారా ఎన్నిక జరిపించాలనే నిబంధన వున్నది. ఆ నిబంధన ప్రకారం నవంబర్ 23వ తేదీ మధ్యాహ్నం 2-45 గంటలకు కొత్త కౌన్సిలర్లను సమావేశపరుస్తున్నట్లు డాక్టర్ కృష్ణారావుగారు ప్రకటించారు. ఆనాడు జరిగే ఇష్టాగోష్టి సమావేశంలో క్రింది సభ్యులు పోటీచేస్తారు:

శ్రీ గుంటూరు నరసింహారావుగారు, శ్రీ ఎస్. రామస్వామి నాయుడుగారు, డాక్టర్ ఎ. కృష్ణస్వామి డాక్టర్ పి. మార్తాండంపిళ్లె, శ్రీ జి. రాజమన్నార్ చెట్టి.

చెన్నపురిలో బస్సు రేట్లు

హెచ్చింపుపట్ల నిరసన

మద్రాసు, నవంబర్ 18—

చెన్నపురిలో స్టేట్ బస్సురేట్లను హెచ్చించినందుకు నిరసన తెలుపుతూ, పూర్వపు రేట్లనే తిరిగి అమలులో వుంచవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మొన్న సాయంకాలం మహాజనసభ హాలులో జరిగిన మద్రాసు బస్సు ప్రయాణీకుల సంఘ సమావేశంలో తీర్మానించబడింది. సభకు శ్రీ ఆర్. ఆర్. దళవాయ్ (బస్సు ప్రయాణీకుల సంఘం అధ్యక్షుడు) అధ్యక్షత వహించాడు.

రవాణా అధికారులు ముందుగా ప్రకటించకుండా ఒక్కమారుగా బస్సు రేట్లను విపరీతంగా పెంచినారని. రవాణా శాఖామంత్రి చెన్నపురి తిరిగి వచ్చేవరకు ఆగినట్లయితే తాము ఆయనతో తమ కష్టనష్టాలను చెప్పుకోగలమని విన్నవించుకొన్నప్పటికీ లెక్కచేయక ఇట్టి చర్యను తీసుకొనడం అక్రమమని నిశితంగా విమర్శిస్తూ శ్రీ దళవాయ్ నేడొక ప్రకటన చేశారు.

స్టేన్సు కంపెనీవారి తేయాకులయొక్క ఆహ్లాదకరమైన పరిమళమే వాటిని అన్నిచోట్లనూ అభిమాన పాత్రములుగా చేయుచున్నది

Stanes TEAS



బేబీ బ్రాండ్ పొడి 1/8, ¼, ½ పౌనుల ప్యాకెట్లలో దొరకును

స్టేన్సువారి తేయాకు 1/8, ¼, ½, 1 పౌనుల ప్యాకెట్లలో దొరకును

స్టేన్సు కంపెనీవారు పైన ఉదహరింపబడినవియే గాక ఎత్తయిన నీలగిరి శిఖరములలో పెంచిన తేయాకున్నూ, జి. ఓ. పి. యున్నూ, పెకో సౌషాంగ్ తేయాకుయున్నూ, తేయాకు పొడియున్నూ చిల్లరగా 20, 40, 50 పౌనుల పొట్లములలో సప్లయిచేయగలరు.

పూర్తి వివరములకై దయచేసి యీ క్రిందివారికి వ్రాయుడు

ది యునైటెడ్ కాఫీ సప్లయ్ కంపెనీ లిమిటెడ్

(మేనేజింగ్ ఏజెంట్లు: టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్, కోయంబత్తూరు)

1. శ్రీ కరణం హనుమంతరావుగారు, వర్తకులు, కాకినాడ.
2. ఎన్. పి. హెచ్. మల్లప్పరాజుగారు, మ్యానుఫాక్చరర్సు రిప్రెజెంటేటివ్. బెజవాడ.

రేడియో



విజయవాడ A. I. R. స్టేషను డిశంబరు 1-వ తేదిన తెరువుచున్నారు.

మీకు రేడియో సెట్టు యున్నదా? లేక త్వరలో కొనదలచుకొన్నారా? అయితే ఈ "రేడియో" (260 పేజీలు, అనేక చిత్రములు, ఫోటోలు) తెలుగులో సులభశైలిలో రేడియో ఇంజినీరుచే రచింపబడిన పుస్తకమును చదవండి.

ఆ సెటకు అనేకరెట్లు ప్రతిఫలం పొందెదరు. ఎటువంటి రేడియోను కొనవలెను; ఆరేడియో సెట్టును ఎట్లు జాగ్రత్తగ వాడుకోవలెను. ఎప్పుడు ఏస్టేషన్‌కును TUNE చేయవలెను. మొదలగు అనేక విషయములు సూక్ష్మముగా తెలుసుకొనవచ్చును.

వెల రూ 3/8 మాత్రమే. త్వరపడుడు.

వలయువారు ఈ దిగువ ఎడ్రసుకు వ్రాయండి:—

శ్రీ చింతా సూర్యనారాయణమూర్తి, బి. ఏ.

ఏలూరు. (W. GODAVARI DT.)

గ్రహస్థితి:

తారాబలం—చంద్రబలం

[నవంబర్ 21 వ తేదీ ఆదివారంనుంచి నవంబర్ 27 వ తేదీ శనివారంవరకు]

మేషంలో రాహువు, సింహంలో శని, తులలో బుధ, శుక్ర, కేతువులు. వృశ్చికంలో సూర్యుడు, ధనుస్సులో కుజ గురువులు, కటక, సింహ, కన్యలలో చంద్రుడు.

ఈవారం ప్రారంభంలో కొంచెం తేజీ కనుపించినా 23, 24 లలో మందివచ్చే అవకాశాలున్నవి.

వేరుశనగనూనె, పప్పు ధరలు గత వారం కన్నా కొంచెం పెరుగుతవి.

పసుపు ధర గత వారంకన్నా కొంచెం పెరుగుతుంది.

మేషం [అశ్విని, భరణి, కృత్తిక, 1 వ పాదం]

గడచినవారంకన్నా ఈ వారం మనస్సుకు విశేషంగా తృప్తికరంగా ఉంటుంది. మీ చుట్టూ యిదివరకు ఆవరించివున్న నిరుత్సాహపు లక్షణాలు తొలగిపోతవి; మనస్సుకు ధైర్యంవస్తుంది. మీరు యెక్కువగా ప్రయత్నించకుండా, కోరకుండా ఒకరిద్దరు పెద్దమనుష్యులు మాటసాయము, ధన సహాయమూకూడా చేస్తారు. అధికారులవల్ల అనుకూల ఫలితాలు కలుగుతవి. సంఘ-వ్యవహారాలలో గౌరవం పెరుగుతుంది. అయితే, దేహసౌఖ్యం పూర్తిగా అమరదు; డబ్బు యెక్కువగా ఖర్చు అయిపోతుంది. దానిలో దుబారా యెక్కువ కుటుంబంలో తప్పని సరి శుభ, పుణ్యకార్యాలు కొన్ని నెరవేరుతవి. కాని కలతలు, కార్య ఆలస్యం యెక్కువ. స్త్రీలమూలంగా అశాంతి. వృత్తి వ్యాపారాలలో ప్రస్తుతం శ్రమయెక్కువ, ప్రయోజనం తక్కువ. 32, 24 లలో బంధుమిత్రుల మూలంగా సంతోషం, అకాలభోజనం, శ్రమ.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి. మృగశిర 1, 2 పా.]

ఈ వారం యోగదాయకమయినదే. అయితే, ప్రారంభించిన పనులు అనుకొన్నంత శీఘ్రంగా నెరవేరవు; ఆలస్యం యెక్కువ. దీనికితోడు శ్రమ, త్రిప్పట. అసౌఖ్యం—వీటికి అంతుండదు. డబ్బును గురించి శ్రమయెక్కువ అవుతుంది. వ్యవహారపు యత్నాలలో విరోధులవల్ల ఆటంకములు యేర్పడి. ఫలితము తొందరగా తేలదు. ప్రయాణములు అనుకొన్న క్రమములో జరగవు. దేహారోగ్యము సరిగా ఉండదు. దొంగతనం పోయేసూచన లున్నవి. గనుక, మీరు తగినంత జాగ్రత్తలో ఉండటంమంచిది. వృత్తి ఉద్యోగాలలో లాభకరంగా ఉంటుంది. ధనాదాయంలో పెద్ద వృద్ధి కనబడకపోయినా, హోదా పెరుగుతుంది. 26, 27 లలో మనస్సుకు విజ్ఞానకరత్వకువ; సంచారం, అనారోగ్యం.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

ప్రతివారూ ప్రోత్సాహకరంగా మాట్లాడుతారు. వ్యవహార కలాపాలలో ఉత్సాహం పట్టుదల పెరుగుతవి. కాని, తీరా మీరు రంగంలో దిగిన తరువాత వెనుక తిరిగిచూస్తే, ఒక్కరూ కనబడరు; మీ అదృష్టం ఎట్లా ఉందో వెదుకుకో వలసి వస్తుంది. గనుక మీరు యే పనిలోనైనా ప్రవేశించబోయేముందు మీశక్తి సామర్థ్యాలు చూచుకొని, ధైర్యం ఉంటేనే అందుకు పూనుకొనండి. ఉమ్మడిగా యితరులతోచేరి చేసే పనులలో కలహాలు వస్తవి, అయితే శుభగ్రహబలం బాగుంది గనుక, ఆ కలహాలు సమసిపోయి పనులు విఘ్నంకాకుండా నెరవేరుతవి. దేహారోగ్యం బాగుండదు; పిల్లల ఆరోగ్యంకూడా సరిగా ఉండదు. శుభ కార్యాలు నెరవేరుతవి. 25, 26 లలో బంధువులవద్దనుంచి విషాదకర వార్తలు. ప్రయాణాలు, భోజనానికి చిక్కు.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి ఆశ్లేష.]

కాలం ఎక్కువగా బాగున్నట్లు కనబడదు. అన్ని చిక్కులూ అన్ని దిక్కులా చెలరేగుతవి. కుటుంబంలో పీసమంతయినా శాంతి కనబడదు. బయటికి బయలుదేరితే, అన్నీ తగాదాలే. మీ యింటవుండి, మీవల్ల ఉపకారం పొందినవారే మీతో విరోధంపూని, మీకురాగల ఫలితాన్ని చెడగొట్టటానికి ప్రయత్నిస్తారు. గౌరవ పదవులకై తాపత్రయపడవద్దు. ఈ వారం ఇతరులకు అప్పు లీయవద్దు, మీరు యితరులవద్ద అప్పులు తేవద్దు. వ్యాపార, ఉద్యోగాలలో ఆదాయభంగం కావటానికి వీలయిన కలహాలు వస్తవి. ప్రయాణాలు పెట్టుకొనకుండా ఉండటం మంచిది. బంగారు, పెద్దమొత్తాలుగా డబ్బు—వీటికి దొంగలవల్ల ఉపద్రవంరాగల అవకాశాలున్నవి. జాగ్రత్తగా ఉండండి. 21, 22 లలో పట్టుదలకుపోయి పెద్దవారితో విరోధాలు. ధనవ్యయం, అనారోగ్యం.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ప్రారంభంలో ప్రతిపనీ చాలా సులభంగా కనుపిస్తుంది. కాని కొంతముందుకు పోయిన తరువాత స్వల్ప సందేహాలువచ్చి అనుకున్న ప్రకారం జరగనేమోనని అనుకోవలసివస్తుంది. ధనవ్యయం కూడా అధికంగానే ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ఉత్తమ కాలం. సంఘ కార్యాలు సుఖంగా జరుగుతవి. తలవని తలంపుగా ఆందోళనకరమయిన వార్తలు వింటారు. ఈ వారంలో మీకు సహాయంచేస్తామన్న మిత్రుల రాకపోకలు అధికం, పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా యుండండి. ఇతరుల సలహాలను నమ్మి క్రొత్త పనులలో ప్రవేశించవద్దు. 22, 23, లలో త్రిప్పట, ఇతరుల నిమిత్తం కలహాలు, స్వల్పలాభం.

కన్య (ఉత్తర 2, 3, 4, పా. హస్త, చిత్ర 1, 2, పా.)

ఈవారం విశేషమయిన ఉత్తమకాలం కాదుకాని మొత్తంమీద మీ స్థితికి అనుకూలమయిన అవకాశాలు కనుపిస్తవి. ఇంతకు ముందు కలిగిన చిక్కులనుంచి తప్పుకోగలుగుతారు. ఆదాయం మామూలుగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహకరమయిన కాలమే. కాని, ఎక్కువ ధనవ్యయంతోకూడిన పనులు ప్రారంభించటం, ఇతరులకు ధనం అప్పుగా ఇవ్వటం మొదలయిన సందర్భాలలో కొందరపడకుండా ఆలోచించి దిగటం అవసరం. అధికారులవలన జరుగతగిన పనులలో అనుకూలత ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు. కుటుంబంలో ఆనందం లభిస్తుంది. వారాంతంలో కలహ సూచనలున్నవి. 23, 24 లలో ఖర్చులు ఎక్కువ. సంచారం, అధికారులతో స్నేహం.

తుల (చిత్ర 3, 4 పా. స్వాతి, విశాఖ. 1, 2, 3 పా.)

ప్రస్తుతం మీవల్ల ఏలోపము లేకపోయినా మీరు చేయుపనులు మీ ఆప్తులకు ఇష్టం లేకపోవటం వలన మధ్య మధ్య మీ ఉత్సాహానికి భంగం కలుగుతూ ఉంటుంది. మీ స్థితికి భంగం కలుగదు కాని, మొత్తంమీద ఆలాటి సూచనలు మాత్రం తప్పవు. వృత్తి వ్యాపారాలలో ప్రతికూలత ఉండదు. కాని, సకాలంలో ఫలితం అందకపోవచ్చు. కుటుంబసౌఖ్యం తక్కువ. ఇంతకుముందుకన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు జరుగుతవి. వ్యవహారకార్యాలలో అనుకూలత ఉంటుంది. అధికారులు మొదలయిన వారితో పేచీలు ఏర్పడగల అవకాశాలు ఉన్నవి. బంధువులలో కలహాలు వచ్చే సూచనలు కనబడుతవి. కాని సమయానుకూలంగా వ్యవహరించి తప్పుకుంటారు. 26, 27. లలో వృత్తిలో శ్రమ. ఆదాయ భంగం, త్రిప్పట.

వృశ్చికం (విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ.)

ఈ వారంలో మీస్థితి బాగుంటుంది. సుఖంగా ప్రయత్నాలు అనుకూలించి మిత్రుల సహాయంతో ఉన్నత స్థానాన్ని పొందగలుగుతారు. ఖర్చులు విశేషంగా ఉన్నా భగవంతుని దయవల్ల ఏవిధమయిన లోపంలేకుండా జరుపగలుగుతారు. ప్రయాణాలుచేస్తారు. శుభపుణ్యకార్య ప్రయత్నాలు అనుకూలంగాజరుగుతవి. క్రొత్తవ్యక్తులలో పరిచయం లభిస్తుంది. ఒక సందర్భంలో తలవని తలంపుగా కొన్ని క్రొత్త బాధ్యతలు మైనపెట్టుకో వలసివస్తుంది. వారాంతంలో అప్పులలో కలహాలు రాగలవు. బంధు మిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. 21, 22 లలో ఇష్టవస్తుప్రాప్తి. బంధు దర్శనం, కార్యసిద్ధి.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రస్తుతం విశేషమయిన ఉత్తమకాలం అని అనుకొన తగిన సమయంకాదు. ప్రతిసందర్భంలో ముందు ఏమి చిక్కు వస్తుందోననేభయం మాత్రం తప్పదు. అయితే ప్రత్యక్షంలో మిమ్ము లను ఎవ్వరు ఏమీ చెయ్యకపోయినా మీ వృత్తి ఉద్యోగాలలోను, వ్యవహార విషయాలలోను శ్రమ పెట్టటానికి ప్రయత్నిస్తుంటారు. ఆదాయం కూడా సాధారణంగా ఉంటుంది. కుటుంబంలో తలపెట్టిన పనులు సక్రమంగా జరగటంవల్ల కొంతవరకు మనశ్శాంతి లభిస్తుంది. విలువగలవస్తువులుకొంటారు. ప్రయాణాలు సుఖంగా జరుగవు. మీవల్ల ఉపకారంపొందిన వ్యక్తులే మీకు చిక్కులను కలిగించటానికి యత్నిస్తారు. జాగ్రత్తగా ఉండండి. 21, 23 లలో ఆందోళన, ఇతరుల నిమిత్తం శ్రమ, స్వల్పలాభం.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2, పా.]

కంటిముందర అన్నివిధములయిన సౌకర్యాలు ఉండికూడా అనుభవించటానికి ఎదురుచూస్తూ ఉండవలసివస్తుంది. మరొక విషయం, ఏమంటే శ్రమ మీరు చేస్తుంటే ఫలితం అనుభవించటానికి మరొకరు సిద్ధమవుతారు. ఏది ఎలా జరిగినా మొత్తంమీద మీ ఆలోచనలు కొంతవరకు కార్యరూపం పొందగలవు. ఆదాయం పెరుగుతుంది. ఇంతకుముందు ఇతరులకు సహాయం చేస్తామని చెప్పిన మాటను సకాలంలో నెరవేర్చుకోగలుగుతారు. గత వారంకన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది. వారాంతంలో మనశ్శాంతికి భంగంకలిగే పరిస్థితులు ఏర్పడుతవి. మిత్రుల మూలంగా ధనవ్యయం, 24, 25 లలో వ్యవహారపు పేచీలు. వృత్తి వ్యాపారాలలో, శ్రమ ఎక్కువ.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

ఈవారం మీకు శుభకాలం. ముఖ్యంగా కుటుంబ ధన విషయాలలో తృప్తికరంగా ఉంటుంది పుణ్య కథాకాలక్షేపాలు, మంచివారితో మైత్రి, శాస్త్ర విమర్శనము మొదలయినవాటితో కాలం జరుగుతుంది. మనస్సుకు ప్రశాంతి లభిస్తుంది. బంధుమిత్రులు సహాయంచేస్తారనే ఆశతో మీ పనులలో అశ్రద్ధగా యుండవద్దు. శ్రమకున్నా శ్రమకు తగిన ఫలితం పొందగలుగుతారు. పుణ్యకార్యాలు సుఖంగా జరుగుతవి అన్నికొనే ప్రయత్నాలు అనుకున్నంత త్వరలో జరగకపోవచ్చు. ఉద్యోగస్తులలో స్నేహం లభిస్తుంది. వ్యవహార పరిష్కార సందర్భాలలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. 21, 22 లలో సంఘగౌరవం, నూతన ప్రయత్నాలు, వాటిని గురించిన ఆలోచనలు.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.]

పైకి మంచిగా కనుపించినా సమయం వస్తే మిమ్ములను శ్రమకరమయిన పనుల దించటానికి యత్నించే మనుష్యులు దగ్గరకు చేరుతారు సావధానమయినంతవరకు జాగ్రత్తగా ఉండండి. వృత్తి ఉద్యోగాలలో గౌరవప్రదమయిన కాలం. శ్రమ ఫలిస్తుంది. గత రెండు, మూడు వారాలలో మీరు చేసిన పనులు ఈ వారంలో అనుకూలిస్తవి సుఖవంతమయిన ప్రయాణాలు చేస్తారు. ఇతరులకు ఉపకారంచేయటం మంచిదేకాని, సమయానుకూలంగా ఉండి చివరకు మీపైకి ఆపవాదు రాకుండా చూచుకొనండి. స్త్రీలతో కలహాలు రాగల అవకాశాలున్నవి. 23, 24 లలో అనారోగ్యభయం, కలహ సూచనలు.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి.

నెం. 147. మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.

రవి ప్రొడక్ట్సు వారి

రవి గ్లిసరిన్ సోపు

అందమునకు, వర్చస్సునకు రవి గ్లిసరిన్ సబ్బు అన్ని కాలములలోను వాడతగినది.

బ్రహ్మోల్ (బ్రహ్మీఆకు హెయిర్‌ఆయిల్)



చక్కని సువాసన గలది. శిరోజములను పెంపొందించి మెదడును చల్లగా మంచును అనేక వనమూలికలు మొదలైనవాటితో తయారు చేయబడినవి.

సోల్ డిస్ట్రిబ్యూటరులు:— ది న్యూ స్టార్ అండ్ కో,

నం. 6. బస్సులనిలుచు స్థలమునకు దగ్గర, తండయార్‌పేట, మద్రాసు - 21.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.

చింతలూరు

ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు

"ఆర్థిక ప్రజాస్వామ్యమే నవభారత రాజ్యాంగం ప్రధాన లక్ష్యం" - డాక్టర్ అంబేడ్కర్

న్యూ ఢిల్లీ, నవంబర్ 19—

భావి స్వతంత్ర భారత ప్రభుత్వ విధానాల స్వరూప నిర్ణయ సూత్రాలపై (నాల్గవ అధ్యాయంపై) నేడు రాజ్యాంగపరిషత్తులో చర్చ ప్రారంభమైంది. ఈ సూత్రాలను విధిగా అనుసరించి తీరాలని వివరిస్తూ ప్రతిపాదించబడిన కొన్ని సవరణలను పరిషత్తు త్రోసిపుచ్చింది.

సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రతిపౌరునికీ న్యాయం సమకూరే విధంగా తన శక్తిసామర్థ్యాల కొలదీ జాతీయ సాంఘిక వ్యవస్థా నిర్మాణానికి, దాని రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని వివరిస్తున్న 30 వ సూత్రాన్ని కొంత తడవు తీవ్రంగా చర్చించిన పిమ్మట పరిషత్తు ఆమోదించింది.

ఈ సూత్రంపై జరిగిన చర్చకు డాక్టర్ అంబేడ్కర్ సమాధానమిస్తూ, ప్రాతిపదికసూత్రాలను గురించి చాలా అపోహ ప్రబలిందని, ఈ సమస్యను గురించి రాజ్యాంగ పరిషత్తు చర్చ ప్రారంభంలో తాను వివరించక పోవడమే దీనికి కారణమని తాను భావిస్తున్నానని అన్నారు.

రాజ్యాంగ విధానాన్ని తయారు చేయడంతో ప్రాతిపదికగా భావించబడిన ముఖ్య సూత్రాలను వివరిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఇంకా ఇలా అన్నారు:

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనే యంత్రంలో మన రాజ్యాంగం ఒక భాగం. పార్లమెంటరీ ప్రజా స్వామ్యం అంటే మనిషికి ఒక 'వోటు' అన్నదే మన భావం..

"దైనందిన పరిపాలనా కార్యక్రమ నిర్వహణ గోసు గడువు ప్రకారం కొంత కాలానికొకసారి ప్రభుత్వం కృషిని గురించి తమ అభిప్రాయాన్ని తెలియజేసే అవకాశం ఓటర్లకు ప్రతి ప్రభుత్వం ఇవ్వాలని మన ఆశయం.

"ఏ విధంగానైనా వానరే ఏదో ఒకవర్గం నిరంకుశంగా పరిపాలన సాగించడం మనకెంతమాత్రం వాంఛనీయంకాదు. కనుకనే ఈ రాజ్యాంగ విధానంలో రాజకీయప్రజాస్వామ్యం పొందుపరుపబడింది. రాజకీయ ప్రజాస్వామ్యాన్ని స్థిరపరచుకుంటున్నప్పుడే ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని గురించి మన లక్ష్యాన్నికూడా నిర్ణయించుకోడం మన విధి. "ఏదో ఒకవర్గం అధికారాన్ని హస్తగతం చేసుకొనకుండా తగు కట్టుదిట్టాలు చేయడం మన లక్ష్యంకాదు. కాని, ప్రభుత్వాన్ని నిర్వహించేవారు గమనించవలసిన లక్ష్యాన్ని రాజ్యాంగం నిర్వచిస్తుంది. ఆ లక్ష్యమే ఆర్థిక ప్రజాస్వామ్యం. అంటే, నాయులకు నా అభిప్రాయం కలిమిలేములు ప్రజలందరు సమానంగా అనుభవించవలసిందేనని."

ఆర్థిక ప్రజాస్వామ్యసాధనకు నిర్దిష్టమైన అభిప్రాయమేదీలేదని వివరిస్తూ డాక్టర్ అంబేడ్కర్ ఇంకా ఇలా అన్నారు:

ఇండివిడ్యువలిజమ్, సోషలిజమ్ కమ్యూనిజమ్ మొదలైన విధానాలద్వారా ఈ ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించవచ్చునని ఎవరికి తోచిన తెరుగునవారు ఆశిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని సాధించగలవనుకొన్న విధానాలు అనేకం వున్నవన్నమాట. ఈ సత్యాన్ని గుర్తించి, ఈ సూత్రాన్ని కావాలని ఈవిధంగా ముసాయిదా రచనా సంఘం తయారు చేసింది.

"ప్రభుత్వ విధానాలకు ప్రాతిపదిక సూత్రాలను తయారు చేయడంలో వినియోగించబడిన భాష పరిమితమూ, సంకుచితమూ అయినది కానే కాదు. ఈ సూత్రాల ప్రకారం విభిన్న దృక్పథాలు, వివిధ సాధనాలను గురించిన విశ్వాసాలు గలవారు సూత్రాల ప్రకారం ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని తమకు విశ్వాసంగల సాధించడానికి ఇందులో అవకాశం వున్నది. తాము విశ్వసిస్తున్న సాధనాలు సమంజసమైనవని, ఆర్థిక ప్రజాస్వామ్య లక్ష్యాన్ని ఆ సాధనాల ద్వారా సాధించడానికి తమకు అవకాశమివ్వవలసిందని ఓటర్లలో ప్రచారం చేసుకొని, వారి ఆమోదం పొందగల పక్షంలో ప్రభుత్వాధికారాన్ని స్వీకరించి, తమ ఆశయాల ప్రకారం వ్యవహరించడానికి వివిధ దృక్పథములు గలవారికి ఈ ప్రాతిపదిక సూత్రాలు అవకాశమిస్తున్నవి.

"విస్తృతమై, నిత్య పరిణామం పొందుతూ కాలానుగతికి, పరిస్థితులకు అనుగుణంగా పరివర్తనం చెందుతూ వుండవలసిన ఆర్థిక ప్రజాస్వామ్యలక్ష్యానికి ఆత్మప్రాయమైన, సంకుచిత వ్యత్యాసాన్ని చేకూర్చడం అసమంజసం.

"ఆర్థిక ప్రజాస్వామ్య లక్ష్యాన్నిగురించిన మన ఆశయాలు పొందుపరుచ బడ్డందుకే ప్రాతిపదిక సూత్రాలు అమూల్యమైనవి.

"నవభారత రాజ్యాంగ విధానాన్ని రూపొందించడంలో మనలక్ష్యంలో రెండు ప్రధానాశయాలు ఇమిడివున్నవి. ఒకటి రాజకీయ ప్రజాస్వామ్య స్వరూపచిత్రణ: రెండు అది కేంద్ర ప్రభుత్వమైనా, రాష్ట్రీయ ప్రభుత్వమైనా ఆర్థిక ప్రజాస్వామ్య లక్ష్య సిద్ధికి విధిగా కృషిచేసేందుకు దోహదమివ్వడం.

ఈ సూత్రం పేరును మారుస్తూ మిస్టర్ కరీముద్దీన్, శ్రీ హెచ్. వి. కామత్‌లు ప్రతిపాదించిన రెండు సవరణలను పరిషత్తు త్రోసిపుచ్చింది.

ఈ సూత్రాలను న్యాయస్థానాలలో విచారించగల హక్కులను వివరించాలని ఈ సవరణలో పేరిపువురు సూచించారు.

తదనంతరం 28వ సూత్రాన్ని, భావి స్వతంత్ర భారతప్రభుత్వ విధానాల స్వరూప నిర్ణయసూత్రాలను అమలుజరపవలసిన విధానాన్ని వివరిస్తున్న 29 వ సూత్రాన్నికూడా కొంత తడవు చర్చించిన పిమ్మట పరిషత్తు ఆమోదించింది.

ఈ సూత్రాలకు మీర్ నజీరుద్దీన్, ప్రొఫెసర్ కె. టి. షా చెరీ తకసవరణను ప్రతిపాదించారు. వాటిని అంబేడ్కర్ ప్రతిఘటించిన పిమ్మట పరిషత్తు త్రోసి పుచ్చింది.

తదనంతరం సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రతిపౌరునికి న్యాయం సమకూర్చ గల జాతీయ సాంఘిక వ్యవస్థా నిర్మాణానికి, దాని రక్షణకు ప్రభుత్వం కృషిచేయాలని 30 వ సూత్రంపై చర్చ ప్రారంభమైంది.

ఈ సూత్రానికి సోషలిస్టుపార్టీ సభ్యుడు ప్రొ. దామోదర్ స్వరూప్ ఒక సవరణను, మోహన్ లాల్ గౌతమ మరొక సవరణను ప్రతిపాదించారు. ఈ రెండు సవరణలుకూడా వీగిపోయినవి. తదనంతరం ఈ సూత్రం యథాతథంగా ఆమోదించబడింది.

["ఈ సవరణలను ప్రతిఘటిస్తూ డాక్టర్ అంబేడ్కర్ చేసిన ప్రసంగాన్ని సంగ్రహంగా పైన ప్రకటించాము. —ఎడిటర్."]

పిమ్మట ఈ సూత్రాలలో మద్యపాన నిషేధాన్ని ప్రభుత్వం నిషేధించాలని ఒక క్లాజును చేర్చాలని కాజీ సయ్యద్ కరీముద్దీన్ చేసిన ప్రతిపాదనపై చర్చ జరుగుతూవుండగా అది పూర్తికాకుండానే నేటిసభ విరమించబడింది.

సోమవారంనాడు తిరిగి చర్చ ప్రారంభమౌతుంది.

పరిషత్తు చర్చ విధానం

నేడు పరిషత్తులో ముసాయిదాపై చర్చ ప్రారంభంకాక పూర్వం పరిషత్తు చర్చవిధానం గురించి కొంతతడవు తీవ్రంగా చర్చజరిగింది.

ఒక సూత్రం ప్రతిపాదించబడినపుడు దానిపై సభ్యులు ప్రతిపాదించదలచిన సవరణలన్నింటిని ముసాయిదా రచనాసంఘాధ్యక్షుడు డాక్టర్ అంబేడ్కర్ సమాధానం యివ్వక పూర్వమే ప్రతిపాదించాలని నిన్న రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు రూలింగ్ యిచ్చారు.

దానిపైనే నేడు కొంతతడవు సభ్యులు చర్చించిన పిమ్మట చర్చను ఏలిపివేస్తూ తాను నిన్న యిచ్చిన రూలింగ్ అంతిమ నిర్ణయమని అధ్యక్షుడు అన్నాడు.

భారతదేశ సౌభాగ్యసాధనకు కార్మికలోకం ప్రదర్శిస్తున్న త్యాగబుద్ధి: శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రశంస

లక్నో, నవంబర్ 19—

ఇండియా కార్మిక శాఖామంత్రి శ్రీ జగ్జీవనరాం, కార్మిక సమస్యల కేంద్ర సలహాసంఘం ప్రథమ సమావేశంలో ప్రసంగిస్తూ పారిశ్రామిక శాంతిని కాపాడడంకోసం కార్మికులు 1948 లో చేస్తున్న త్యాగాన్ని, చూపుతున్న సహకారాన్ని విశేషంగా ప్రశంసించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"1948 వ సంవత్సరం మొదటి ఎనిమిది మాసాలలో లక్షలమంది కార్మికులకు సంబంధించి 70 లక్షలరోజులపని నష్టం కాగా, 1947 లో 20 లక్షలమంది కార్మికులకు సంబంధించి 165 లక్షల రోజుల పని నష్టం అయింది.

ఈ వివరాలనుబట్టి చూస్తే సమస్త దేశ శ్రేయస్సును అభిలషించి, పారిశ్రామిక శాంతిని కాపాడడంకోసం, కార్మికులు గట్టిగా కృషి చెయ్యడమేకాకుండా ఎంతో త్యాగం చేస్తున్నారని కూడా స్పష్టమవుతున్నది. ఇందుకోసం నేను కార్మికులందరిని అభినందిస్తున్నాను."

ఈసలహా సంఘానికి ఇండియా కార్మికమంత్రి అధ్యక్షుడు. గత ఏప్రిల్‌మాసంలో పార్లమెంటు ఆమోదించిన కార్మిక విధానాన్ని అనుసరించి ఇండియా ప్రభుత్వం ఈకేంద్ర సలహాసంఘాన్ని నియమించింది.

ఈ కార్మిక సలహా సంఘాన్ని ఏపరిస్థితులలో నియమించవలసివచ్చిందో వివరిస్తూ శ్రీ జగ్జీవనరాం ఇలా అన్నారు:

"కార్మికులకు సరసమైన వేతనాలు, పెట్టుబడిదారులకు సరసమైన లాభాలు, ఏ సంస్థకైనా వుండవలసిన సహేతుకమైన నిలవలు, అదనపు లాభాలలో కార్మికులకు రావలసిన వాటాలు వగైరా మున్నగు విషయాలన్నింటిని గురించి ఇండియా ప్రభుత్వానికి తగు సలహా చెప్పడమే ఈ కేంద్ర సలహాసంఘం మొదటివిధి. ఇవిఅన్నీ విడివిగి చాలా క్లిష్టమైన సమస్యలు. ఇందులో మొదటిదతప్ప మిగతా అన్నింటిని లాభాలలో వాటాల మొత్తాన్ని నిర్ణయించే ఒక నిపుణుల సంఘం పరిశీలించింది. వీరు తయారుచేసిన నివేదిక సభ్యులందరికి అందచేయబడింది. కాని, ఒకప్పుడు నేను ఆశించినట్టుగా ఈ నివేదికను గురించి సభ్యులందరు ఏకాభిప్రాయాన్ని కలిగివుండకపోవడం శోచనీయం. అయినప్పటికీ, ప్రధాన సమస్యకు సంబంధించి వంతవరకు చాలవరకు ఏకాభిప్రాయం కుదరగలదనే నేను ఆశిస్తున్నాను.

సరసమైన వేతనాలు

కార్మికులకు సరసమైన వేతనాలను నిర్ణయించడానికి అనుసరించవలసిన నియమాలనుగురించి ప్రస్తావించి శ్రీ జగ్జీవనరాం ఇలా అన్నారు:

"సభ్యులు ఈ సందర్భంలో తగు నిర్ణయాలు చెయ్యడానికి వీలుగా, ఒక మెమోరాండం తయారు చేయడానికి ప్రయత్నించాము. ఈమెమోరాండంలో ఈ విషయాలను గురించి ప్రమాణపూర్వకంగా మాట్లాడగలవారి అభిప్రాయాలు, అన్నింటికన్న ముఖ్యంగా మధ్యవర్తులు, కార్మిక న్యాయస్థానాలు, పారిశ్రామిక న్యాయస్థానాలవారు చెప్పిన ముఖ్యమైన తీర్పుల వివరాలు పొందుపరచబడివున్నవి. ఈ క్లిష్టసమస్యనుగురించి నిష్పక్షపాతంగా పరిశీలించడానికి ఇది ఉపకరించగలదని నేను ఆశిస్తున్నాను."

పారిశ్రామిక శాంతిని కాపాడవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణిస్తూ శ్రీ జగ్జీవనరాం ఇలా అన్నారు:" కేంద్ర సలహాసంఘం ఇప్పుడు సమావేశమవుతున్నది. కొన్ని రాష్ట్రాలలో రాష్ట్రీ సలహాసంఘాలుకూడా ఏర్పరచబడినవి. వర్క్సు కమిటీలు ప్రతిచోట స్థాపించబడుతున్నవి. ఉత్పత్తి కమిటీలను, పారిశ్రామిక కమిటీలను స్థాపించవలసిన దాన్నిగురించి మనం ఇప్పుడు చర్చించవలసివున్నది. సభ్యులు ఏమి నిర్ణయంచేసినా అది సత్వరమే అమలులోకి రావడానికి వీలుగా వుండాలి. దేశంలో కార్మికశక్తి పొదుపరితనం, ఈ రెండింటిని మనం అలక్ష్యం చెయ్యకూడదు.

పారిశ్రామిక శాంతి తీర్మానం ఆమోదించినప్పటినుంచి, దేశంలో ఆర్థికపరిస్థితి నానాటికి విషమించింది. ఇప్పుడు మనదేశంలో ఇన్‌ఫ్లేషన్ సమస్య అతివిపత్కరంగా పరిణమించింది. ఇందువల్ల రోజు కూలి సంపాదించుకునేవారు, స్వల్ప ఆదాయం వచ్చేవారు ఎక్కువగా బాధపడుతున్నారు. ఈ పరిస్థితి ఇలావున్నా, పారిశ్రామిక వివాదాలు చాలవరకు సంతృప్తికరంగా తగ్గిపోయాయి. దీనినిబట్టి సమస్తదేశ శ్రేయస్సును అభిలషించి కార్మికులు పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని అమలుజరపడానికి ఎంతో పాటుపడడమే కాకుండా విశేష త్యాగం చేస్తున్నారనికూడా స్పష్టమవుతున్నది. ఇందుకోసం నేను కార్మికులందరిని అభినందిస్తున్నాను. ఇప్పుడు వారు చేస్తున్న కృషి చిరస్మరణీయమైనది. ధరలు క్రమక్రమంగా పెరుగుతూ వుండడంచేత, ఎక్కువ జీతాలు, ఎక్కువ కరువు భత్యం కావాలని అడగడానికి కార్మికులకు హక్కువున్నది. కాని అధిక ధరలు: ఎక్కువ జీతాలు అనే విషవలయంలో మనం చుట్టుకుపోవడం సహజం కనుక ఇది మనకు అంత ఉపయోగకారి కాజాలదు. ధరలు తగ్గించడానికి మనం యథాశక్తి పాటుపడవలసివున్నది. ఇందుకోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నది. కాని వాటి ఫలితం తక్షణమే కానరావడంలేదు. ప్రభుత్వం విధానం, ముఖ్యంగా ఆహార పదార్థాలు, బట్టలపై తిరిగి కంట్రోల్సు అమలుజరపడంవల్ల కలుగగల ఫలితాలు తెలుసుకోవడానికి కొంతకాలం పట్టవచ్చు.

"దేశంలో ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడానికి మనం అందరంఅనుసరించదగిన ఏకైక మార్గం, ఉత్పత్తిని అత్యధికం చెయ్యడం, మనం సంపాదించిన దానిలో ఎక్కువభాగాన్ని నిలవచెయ్యడం మాత్రమే, పారిశ్రామిక శాంతి తీర్మానాన్ని ఆమోదించినప్పుడు మనం ఆశించినంతగా, మన దేశంలో ఉత్పత్తి పెరగలేదు. ఇందుకు కార్మిక వివాదాలే ప్రధాన కారణమని కొందరు వాదిస్తూవుంటారు కాని, ఈ వాదం పరీక్షకు ఆగలేదు. కార్మికులు నెమ్మదిగా పని చేద్దామనే వైఖరిలో వున్నారని కొందరు, రైల్వేలు, ముడి పదార్థాలను ఇతర వస్తువులను చురుకుగా రవాణా చెయ్యలేక పోతున్నవని మరికొందరు వాదిస్తున్నారు

"అసలు సంగతి ఏమిటో పూర్తిగా తెలుసుకోకుండా, తెలుసుకోడానికి ప్రయత్నించకుండా ఇతరులపై నిందమోపే స్వభావాన్ని నేను ఎప్పుడూ నిరసిస్తూనే వున్నాను. ఐనాగా, సాధారణంగా పేర్కొనబడని ఇతర వర్గాలవారిలోకూడా లోపం వుండవచ్చు. ఇప్పుడు మనం స్థాపించనున్న ఉత్పత్తికమిటీలవల్ల మనకు ఎందుచేత ఉత్పత్తి కొరవడుతున్నదో ఆ వివరాలన్నీ సరిగా తెలియవచ్చు.

"దేశంలో ఆర్థిక పరిస్థితి ఎంత విషమంగా వున్నదీ గమనించి తదనుగుణ్యంగా వ్యవహరించవలసిందని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ శ్రీ జగ్జీవన్‌రాం ఇలా అన్నారు:

"ఇండియాకు సముజ్జ్వల భవిష్యత్తుకలదని మన ప్రధాని ఇటీవల చెప్పినమాట అక్షరాలా నిజం. ఇప్పటి గండాన్ని గడచి గట్టెక్కగలిగితే మనకు ముందు ముందు మహదవకాశాలు ఎన్నోకలవు.

"ఈ క్లిష్టసమయంలో దేశంపట్ల మనం కర్తవ్య నిర్వహణలో వెనుకంజ వెయ్యకూడదు. అందువల్ల మన దేశానికి సముజ్జ్వల భవిష్యత్తును నిర్మించుకొడంకోసం మనం శక్తి సామర్థ్యాలను కేంద్రీకరించి పాటుపడవలసివున్నది."

తూర్పు బెంగాల్‌లో పాకిస్థాన్ ప్రధాని పర్యటన

ఢాకా, నవంబర్ 18—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ తూర్పు బెంగాల్‌లో 12 రోజులపాటు గడపవచ్చునని. అయితే కరాచీలో గల పని తొందరలనుబట్టి ఇంకా త్వరగానే ఇక్కడనుంచి వెళ్లిపోవచ్చునని తెలుస్తున్నది. రెండురోజులు ఢాకాలో గడిపిన పిమ్మట ఆయన తూర్పుబెంగాల్‌లోని కొన్ని జిల్లాలలో పర్యటన చేస్తారట.

బరోడాలో పారిశ్రామిక వివాదాల పరిష్కారం నిమిత్తం బరోడా హైకోర్టుకు చెందిన జస్టిస్ స్టాలీతో ఒక పారిశ్రామిక విచారణ స్థానాన్ని బరోడా ప్రభుత్వం నియమించినది.

దక్షిణాఫ్రికాలో ఫాసిస్టువ్యతిరేకోద్యమం

"మలాన్ దుష్ట విధానాలకు విరుగుడుగా ప్రబలుతున్నది"

డాక్టర్ దాదూ హెచ్చరిక

లండన్, నవంబర్ 18—

దక్షిణాఫ్రికాలో మలాన్ ప్రభుత్వం అవలంబిస్తున్న భారతీయ ప్రతికూల విధానం ఫలితంగా అచ్చటి నాన్-యూరోపియన్ జాతులవారు, ప్రజాస్వామిక దృక్పథంగల యూరోపియన్లు సమైక్యమై ప్రారంభించిన ఫాసిస్టు వ్యతిరేకోద్యమం మరింత శీఘ్రగతిని తీవ్ర రూపం ధరించగలదని దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ యూసఫ్ దాదూ నేడిక్కడ స్పష్టం గావించారు.

మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘంలో దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ లో దక్షిణాఫ్రికాలో శ్వేత జాతులవారికి, శ్వేతేతర జాతులవారికి మధ్య సంఘర్షణలను బయలుదేరదీయడమే లక్ష్యంగా నాన్-యూరోపియన్ల సమైక్య ప్రతిఘటనోద్యమం ప్రారంభం కావడానికి డాక్టర్ దాదూ, ఆయన సహచరవర్గంవారే బాధ్యులని చేసిన ఆరోపణలకు సమాధానామిస్తూ డాక్టర్ దాదూ ఇలా అన్నాడు:

"దక్షిణాఫ్రికా ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న దాదాపు సమస్త శ్వేతేతరజాతులవారిపట్ల అవలంబిస్తున్న జాతి వర్ణ వివక్షణ విధానమే ఆ నికృష్ట విధానాన్ని సమిష్టిగా ప్రతిఘటించే నిమిత్తం ఆ జాతులవారందరు సమైక్యం కావడానికి ప్రధాన హేతువైన దన్నసంగతి సర్వవిదితమైనదే.

"దక్షిణాఫ్రికాలోని నాన్-యూరోపియన్ జాతులవారికి ప్రస్తుతం గల కొద్దిపాటి హక్కులకుకూడా వ్యతిరేకపుదానికి ఇప్పుడు మలాన్ ప్రభుత్వం ప్రబలమైన చర్యను తీసుకుంటున్నందున ఈ సమైక్య ప్రతిఘటనోద్యమం శీఘ్రగతిని తీవ్రాతితీవ్రరూపం ధరించబోతున్న దనడంలో వైపరీత్య మేమీ లేదు.

"అయితే, ఒక్క జాతివివక్షణ విధానాన్ని మాత్రమేకాక, దక్షిణాఫ్రికా ప్రభుత్వం తీసుకొంటున్న ఫాసిస్టు చర్యలను నయితం ప్రతిఘటించవలసివున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ ప్రతిఘటనోద్యమంలో కేవలం నాన్-యూరోపియన్ జాతులవారు మాత్రమేకాక, ప్రజాస్వామిక దృక్పథంగల యూరోపియన్లుకూడా పాల్గొంటున్నారు.

అక్రమారోపణలు

తనను ఒక ఆందోళకర్తగా చిత్రిస్తూ, తాను దక్షిణాఫ్రికాకు వ్యతిరేకంగా ప్రకటించిన కరపత్రాలను ఇండియా ప్రతినిధివర్గం ఇతర ప్రతినిధులకు పంచిపెడుతున్నదని ఆరోపిస్తూ మిస్టర్ లో చేసిన ప్రకటనలకు సమాధానంగా డాక్టర్ దాదూ ఇలాఅన్నారు:—

"దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ ప్రతినిధిహోదాలో నేను "ఫాసిజం మార్గంలో దక్షిణాఫ్రికా" అనే శీర్షికలో ఒక కరపత్రాన్ని ప్రకటించి దాని మిత్రరాజ్యసమితి ప్రతినిధివర్గాలకు పంపించాను.

"మిస్టర్ లో చేస్తున్న విషపూరితమైన ఆరోపణలనుబట్టి డాక్టర్ మలాన్, ఆతని ప్రభుత్వం దక్షిణాఫ్రికాలో అవలంబిస్తున్న జాతి వివక్షణాది నికృష్ట విధానాలను విమర్శిస్తూ నేను ప్రకటించిన కరపత్రానికి సమాధానం చెప్పలేక ఇట్టి చర్యలకు పూనుకున్నాడని స్పష్టమౌతున్నది.

"ఆ కరపత్రంలో నేను అక్రమంగా ఎట్టి విమర్శలను చేయలేదు. ప్రస్తుతం అధికారంలోవున్న మలాన్ ప్రభుత్వం దక్షిణాఫ్రికాలో అమలుజరుపుతున్న విధానాలు, అనేక వార్తాపత్రికల సంపాదకీయాలలో వివరించిన దేశపరిస్థితులు, వాటికి సంబంధించిన లెక్కలను పొందుపరిచి నట్టు వివరం చేశాను. ఆ కరపత్రంలోనే దక్షిణాఫ్రికాలో జాతిసంఘర్షణ ప్రారంభమై అది అంతర్జాతీయ జాతియుద్ధంగా పరిణమించకుండా తక్షణం తగుచర్యలను తీసుకోవలసిందని మిత్రరాజ్యసమితికి విజ్ఞప్తి చేశానుకూడా.

"మిస్టర్ లో చేసినఉపన్యాసంలో నేను తెల్పిన విషయాలను ఖండించడానికి ఎక్కడా ప్రయత్నం కనబడదు. ఆ విషయాలు ఖండించడానికి వలను పడని పరమసత్యాలు గనుకనే ఆతడు మిన్నకుండవలసి వచ్చింది."

డాక్టర్ దాదూకు ఫ్రెంచి పాస్‌పోర్టు సమస్య

పారిస్, నవంబర్ 18—

దక్షిణాఫ్రికా భారతీయ నాయకుడు డాక్టర్ యూసఫ్ దాదూకు ఫ్రెంచి పాస్‌పోర్టు జారీ చేయడం విషయమై ఇంకా యోచన జరుగుతున్నదని నేడు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంవారు ప్రకటించారు.

డాక్టర్ దాదూ అక్టోబర్ 8 వ తేదీని పాస్‌పోర్టు లేకుండానే బ్రిటన్‌లో దిగారు.

గత మాసారంభంనుంచి ఆయనకు ఒక ఫ్రెంచి పాస్‌పోర్టును సంపాదించే నిమిత్తం ప్రయత్నాలు జరుగుతున్నవి.

మలాన్ పాటకు నేషనలిస్టు పత్రిక తాళం

జాతి వివక్షణావిధాన సమర్థన

కేప్‌టౌన్, నవంబర్ 18—

దక్షిణాఫ్రికాలో జాతివారీ జనాభా లెక్కలను తయారుచేయించాలని ప్రధాని డాక్టర్ మలాన్ ప్రకటించిన పథకాన్ని సమర్థిస్తూ నేషనలిస్టు వార్తాపత్రిక "డైబర్గర్" నేడు ఇలా వ్రాసింది:

"ఈ సమస్య విషయంలో ఎంత అశ్రద్ధ జరిగితే అది పోను పోను అంతక్లిష్టతరంగా పరిణమించడమేకాక, శ్వేతజాతుల నాగరికత తన జాతి పరిశుద్ధతాన్ని నిలుపుకొనడం దుర్లభమై పోగలదు.

"ఈ జాతి వివక్షణావిధానం రాజకీయాలలో ఒక భాగంగా వుంటూ, శ్వేతజాతులను జాతిసంకర ప్రమాదంనుండి సంరక్షించాలంటే వివిధ జాతులను ఒకదానితో ఒకదానికి ఎట్టి సంపర్కంలేకుండా ఒకేసారిగా వేటాయించవలసి వుంటుంది.

"దురదృష్టవశాత్తుచేత శ్వేత, శ్వేతేతరజాతుల మధ్య జాతిసాంకర్యం అధికమైపోతున్న మాట నిజమే. ఇది ఇంకా ఇలా కొనసాగిననాడు ఇది శ్వేతజాతి, ఇది శ్వేతేతరజాతి అని నిర్ణయించి చెప్పగలగడం దుర్లభమైపోయే పరిస్థితి ఏర్పడక తప్పదు."

బర్మాలో బ్రిటిష్‌వారి ఆస్తిపాస్తులు

కామన్సులో క్రిప్స్ ప్రకటన

లండన్, నవంబర్ 18—

తాను వశపరచుకున్న బ్రిటిష్ కంపెనీలకు న్యాయమైన పరిహారం ఇవ్వవలసిందని, 1947 అక్టోబర్ 17 వ తేదీనాడు కుదిరిన ఆంగ్లో-బర్మా ఒడంబడిక ననుసరించి తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిందని బ్రిటిష్ ప్రభుత్వం, బర్మా ప్రభుత్వాన్ని ఎప్పుడూ ఒత్తిడిచేస్తూనే వున్నదని బ్రిటిష్ ఎక్స్‌చెకర్ ఛాన్సలర్ సర్ స్టాఫర్డ్ క్రిప్సు నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. ఇకముందు కూడా బ్రిటిష్ ప్రభుత్వం ఇదే పద్ధతిని అనుసరించగలదని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ వివరించారు.

ఇప్పుడు బర్మాలోని బ్రిటిష్ కంపెనీల యజమానుల ప్రతినిధులు, బర్మా ప్రభుత్వంతో జరుపుతున్న సంభాషణలలో బ్రిటిష్ ప్రభుత్వం ఇంతకన్న ఎక్కువ జోక్యం తీసుకోజాలదని కూడా సర్ స్టాఫర్డ్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంలో ప్రభుత్వం గోడమీది పిల్లి వైఖరిని అనుసరిస్తున్నదని కన్సర్వేటివ్ సభ్యుడు మిస్టర్ ఆలివర్ క్రాఫ్ట్ వైట్ విమర్శించాడు. ఈయన ప్రశ్నకు జవాబుచెబుతూ, వీరికి సరియైన పరిహారం చెల్లించగలమన్న పూర్వవాగ్దానాన్ని నిలబెట్టుకోవలసిందని బ్రిటిష్ ప్రభుత్వం బర్మా ప్రభుత్వాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే వున్నదని అన్నాడు.

ఇంతలో కన్సర్వేటివ్ పార్టీ సభ్యుడు ఎరల్ వింటర్‌టన్ లేచి బర్మా స్వాతంత్ర్య ప్రదానపత్రం ప్రతిపాదింపబడుతూ వుండగానే, ఇలాంటిది జరగగలదని నేను, విన్‌స్టన్ చర్చిల్ ఇదివరలో నే హెచ్చరించలేదా? దానికి జవాబుగా, "సాధ్యమైనంత త్వరలోనే సొమ్ము చెల్లించబడగలదని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్టు మీరు జవాబు చెప్పలేదా" అని ప్రశ్నించారు. ఇంతకి ప్రభుత్వం అందనాలు ఎందుకు సఫలం కాలేదనికూడా ఆయన అడిగాడు.

సర్ స్టాఫర్డ్: "ఇప్పటికీ ఇంకా రాయబారాలు జరుగుతున్నవి."

మిస్టర్ క్రాఫ్ట్‌వైట్: "ఇంతవరకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది?"

జవాబు: "సక్రమ పద్ధతిలో బర్మా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది."

మద్రాసు, నవంబర్ 19—

13 వ తేదీతో అంతరగు గతవారం రోజులలోను చెన్నరాష్ట్రంమొత్తంమీద 16,289 టన్నుల ఆహారధాన్యాలుసేకరింపబడినవి. గతవారంకంటె 7,967 టన్నులు తక్కువగా ధాన్యసేకరణ జరిగిందట.

LUCAS

లూకాస్ ఆల్ ఇండియన్ సర్వీస్



దీనిలో చేరినవి...

లూకాస్ బ్యాటరీస్ మరియు ఆటోమొబైల్ ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ సి. ఎ. వి. ఫ్యూయెల్ ఇంజక్షన్ సిస్టమ్స్. రోటాక్స్ ఎయిర్‌క్రాఫ్ట్ ఎక్విప్‌మెంట్. క్రిప్టన్ ఎలెక్ట్రికల్ గరాజ్ ఎక్విప్‌మెంట్. లువాక్స్ షాక్ అబ్జార్బర్స్, డాంపర్స్.

బొంబాయి 15, న్యూ క్వీన్స్ రోడ్. ఫోన్: 28801
కలకత్తా 46, వెల్లెస్లీ స్ట్రీట్. ఫోన్: కల్. 5ౌ. 2576-7
మదరాసు పాతుల్లాస్ రోడ్డు, మౌంట్ రోడ్డు. ఫోన్: 86941

Bombay
Calcutta
Madras
MOUNT ROAD. PHONE. 86941

ఇండియన్ సర్వీస్ లిమిటెడ్ LUCAS

రు. 1000 లు బహుమానము

అసాధ్య కుష్ఠు రోగ సంహారిణి

గుణములేదని ఋజువు చేయువారికి

18 మందులు, కాళ్లి మొదలగు సమస్త సేతు, జర్మ, సుఖ వ్యాధులు గ్యారంటీగా బాగుచేయబడును. వివరములకు కేట్లాగుకు వ్రాయుడు.

జయరామ్ అండ్ కో., (రిజిష్టర్డు)
పసలపూడి - - - రామచంద్రపురం తాలూకా - - - తూర్పు గోదావరిజిల్లా.



దేశసంపద సెం.వ. అమెరికా

1783 లో అమెరికా సంయుక్త రాష్ట్రములు విభక్తపరచబడిన ఒక స్వతంత్రదేశముగా ఏర్పడినవి. ఒక కొత్తదేశముగ్నారకు కొంతకాలము వెనుకబడిన స్వల్పకాలములోగా, అమెరికా బలియమైన ఒక భాగ్యదేశముగా అభివృద్ధి పొందినది. ఈదేశము లెక్కలేనన్ని రైల్వేలను, రోడ్లను, టెలిఫోనులను, టెలిగ్రాఫులను కలిగియున్నది. ఇక ఆకాశహర్మ్య భవనములతో నిండిన దీని నగరములలో, కవిసామ్రాజ్యవికాసమును, మానవబుద్ధి కౌశలమున్ను పరిపూర్ణముగా ప్రతిఫలిస్తూ తొణుకుతుంది. అనతికాలములోనే అమెరికాదేశము వైజ్ఞానిక ప్రజ్ఞాసాధనసంపత్తులను మానవసేవానుకూలంగా వినియోగించు కొనడమే దాని సౌభాగ్యరహస్యము. అభివృద్ధిలోనికి తీసుకొని రావలసిన ద్రవ్యమును ఇండియాకూడా తీసుకొనగలదు. కాని, ఒక దేశవిజ్ఞానానికి సొమ్ము అవసరము. మీ దేశ రాబడినంతా నిల్వచేసుకొని, దానిని వివేకముతో గవర్నమెంటు సెక్యూరిటీలలో వడ్డీకివేయుట ద్వారా మీ దేశ సౌభాగ్యము నిమిత్తము ఈ సొమ్ము పనిచేస్తుంది. అమెరికాదేశము సంపద బాటి ప్రజలు వివేకముతో వడ్డీకి వేసుకొనే నిల్వపెట్టుబడుల వలన లభించింది అనే సంగతిని జ్ఞాపకముంచుకోవలెను. మీ సొమ్మును దుర్వ్యయము చేయక, నిల్వచేసుకొని వడ్డీకి వేసుకొనండి.

వాస్తవికరముగా పెట్టుబడులు పెట్టుటకు గవర్నమెంటు సెక్యూరిటీలు భద్రమైనవి.

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లను కొనుక్కోండి.

ఈసర్టిఫికెట్లు 5, 7, 12 సంవత్సరాల తరవాత మీకు తిరిగి ఇవ్వబడును. వడ్డీ 3%, 3½%, 4 1/8% లభించును.

మీ సొమ్మును ఇతర గవర్నమెంటు సెక్యూరిటీలలో, పోస్టు ఆఫీస్ సేవింగ్సు బ్యాంకు అక్కౌంటులలో, బీమా కంపెనీలలో, సహకార సంఘాలలో కూడా వడ్డీకి వేసుకోవచ్చు.

రేపటికిగాను నేడే సొమ్ము నిల్వచేసుకోండి

మీరు నిల్వచేసిన సొమ్మంతా భద్రముగా వడ్డీకి వేసుకోండి

ఇండియా గవర్నమెంటు ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన!

12½% ధరల తగ్గింపు



1, 2 3, 4 5, 6

(1) రౌండ్ 15 జ్యూ క్రోమియం రు. 43
(2) ఆర్. గోల్డ్, 15 జ్యూవెల్ లివర్ మూవ్‌మెంట్ 70
(3) రెక్టాంగ్యులర్ 15జ్యూ క్రోమియం 56
(4) రెక్టాంగ్యులర్ ఆర్. గోల్డ్, లివర్ మూవ్‌మెంట్ 90
(5) లేడీస్, క్రోమియమ్, జ్యూవెల్డ్ 61
(6) లేడీస్, ఆర్. గోల్డ్, 15 జ్యూవెల్ 84
(7) మోడర్న్ అలారమ్ టైమ్‌పీస్ 28

పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం

EASTERN SALES (INDIA)
D. P. B. 3607
23, SADASHIV LANE, BOMBAY. 4.

సారూప్యోపదేశ శాస్త్రము

హోసూరు కృష్ణమూర్తిచే రచింపబడినది. హోమియోపతి వైద్యమునుగూర్చి తెలుపు గ్రంథరాజము. ఈ పుస్తకము యింటిలోనున్న వైద్యుని దగ్గరకు పోవనవసరముండదు. డెమీ సైజున మూడువందల పుటలు గలిగి మేలైన కాలికో బైండు పుస్తకము. వెల రూ. 6-8-0

కుసుమా ఔషధాలయము, బాస్టియన్ రోడ్డు, కర్నూలు.

పుస్తకం

ఎంబ్రాయిడరి పుస్తకాలు. కొత్త డిజైనులు కలవి. ఆరు వేర్వేరు ప్రతుల పెట్టుబడికి తపాలా ఖర్చుతో సహా రు. 6-8-0.

Mysore Needle Craft Factory,
20, 19th Cross, Cubbonpet,
Bangalore City.

రజ్ మక్

గజ్జి, పల్లికలు, మొటిమలు, సర్పి, రణములు, కీటకదెబ్బలు, కాళ్లపగుళ్లు, విస్ఫు గాయములు, గడ్డలు, తామర, సవాయి వ్యాధులకు అమోఘమైన మందు. అన్నిచోట్లను దొరకును.

రజ్‌మక్ లిమిటెడ్ - బెజవాడ

జ్వరమునకు జండు మలేరియా మిక్స్చర్ ఉపయోగించండి

ఈ క్రిందివారివద్ద దొరుకును :

(1) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి.
(2) S. S. మెడికల్ స్టోర్సు - సింగరాయకొండ.
(3) తాతా జాలయ్య శెట్టి - ఒంగోలు.
(4) నారాయణ మెడికల్ స్టోర్సు - చీరాల.
(5) ప్రభాత్ మెడికల్ స్టోర్సు - పొన్నూరు.

ZANDU

Sole Distributors for Andhra & Ceded Districts
DAMODER & CO.,
African Shop Buildings, Bezwada.

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.

హెచ్చరిక:—అశాస్త్రీయమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-నియోమోని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 6 మాసములుగా నిలిచిపోయినను, 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. ఆ. 0—13—0 లు. రోధక్: సంతాన విగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు కడుపులోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికము రు. 2-8. వి. పి. ఆ. 13. జాబు ఇంగ్లీషులో వ్రాయుడు. KAVIRAJ—M BHATTACHARYA (A.M.), KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120|1|1, Upper Circular Road, Calcutta, 9.

మహావక్త శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం పంతులు

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

కొందరకు విప్లవ కార్యక్రమమందు అభిమానం, మరికొందరకు పార్లమెంటరీ కార్యక్రమమందు మక్కువ ఎక్కువ.

కొందరకు సేవచేయాలనే తత్పరత, కొందరకు అధికారపదవులు పొందాలనే అభిలాష.

కొందరు ఇతరులకు పెంపుకలిగించాలనే సదా కృషిచేస్తూవుంటారు. కొందరు ఇతరులను పడద్రోసి వారి శవాలపై పాకి పైకిపోవాలనే ప్రాకులాడుతూవుంటారు.

కాని ప్రథమ వర్గంవారు ప్రజాదృష్టిని ఆకర్షించరు అధికంగా. ప్రజాగౌరవాన్ని కొందరు ఎక్కువగా. ఆకర్షించారు.

ద్వితీయ వర్గం అధికంగా ఆదరింపబడతారని వేరే చెప్పనక్కరలేదు. అధికారం గలవారి అడుగులకు మడుగులొత్తుట లోకానికి పరిపాటి. తళుకుబెళుకులకు ఆకర్షింపబడడం సహజం.

కాని న్యాయంగా గౌరవార్హులే కారు. పూజార్హులు కూడా. ప్రథమ శ్రేణికి చెందినవారే, అట్టి ప్రథమవర్గానికి చెందినవారే మన చెరుకువాడవారు.

పంతులుగారు 1887 మార్చి నెలలో చరిత్రప్రసిద్ధమైన ఘంటసాలలో తన మాతామహుల యింట జన్మించారు. అనంతవారి స్వగ్రామం దివితాలూకా మోపిదేవిప్రక్కనున్న చిరువోలులంక. బందరు హిందూ హైస్కూలులో 1906 సం॥న మెట్రిక్యులేషను చదివారు. 1907 న దేశాభిమాని పత్రికలో చేరి పని జేశారు. ఆటుపిమ్మట 1908 సం॥న ఆంధ్రభాషాభివర్ధని సంఘంలో ఉండి అప్పుడే విద్యాసాగరుని చరిత్ర రచించారు. 1909 లో హిందూహైస్కూలు బ్రాంచీలో ఉపాధ్యాయులుగా వున్నారు. 1910 నుండి 1918 వరకు కొతవరంలో జాతీయపాఠశాల ఉపాధ్యాయులు. 1920 లో బందరు జాతీయ కళాశాలలో ప్రవేశించారు. ఆనాటినుండి కాంగ్రెసు ప్రచారమే తమ వృత్తిగా పెట్టుకొని పనిచేస్తున్నారు. బ్రిటిషు ప్రభుత్వం పంతులుగారి ప్రచండ ప్రచారాన్ని అరికట్టడానికి 1922, 30, 32 సం॥లో చెరసాలలో బంధించారు.

అమాయకత్వాన్ని సూచించే ముఖము, పవిత్రతను ప్రకటించే స్వచ్ఛమైన నేత్రాలు, పట్టుదలను సూచించేముక్కు, హృదయ వైశాల్యాన్ని ప్రకటించే వక్షస్థలము, లోక శ్రేయాన్ని వినకోరే చెవులు, త్యాగాన్ని సూచించే ముండనము, జన్మచేతనే సమత్వాన్ని సూచించే దేహాకారము, వస్త్రధారణకలవారు మన చెరుకువాడవారు.

వారు చదివింది స్వల్పం. తెలుసుకొన్నది అధికం. తెలిసినదో అంతకంటె ఎక్కువ. గొప్ప వయోజన విద్యాప్రచారకులు. వారి ఉపన్యాసాలు పల్లెప్రజలలో అధిక చైతన్యం కలిగించినవి.

ఆయనవంటి కాంగ్రెసు ప్రచారకుడు ఆంధ్రదేశంలో అరుదంటే అత్యుక్తికాదు. ఆనాడు బౌద్ధమత ప్రచారానికై బౌద్ధభిక్షువులు బయలుదేరినట్లే, నరసింహంగారు నడుముకట్టి కాంగ్రెసు మతాన్ని లోకానికి వంటబట్టేటట్లు బోధించారు. కాళ్ల బలపాలు కట్టేటట్లు పాదచారియై ప్రచారం చేశారు. ఆ పరివ్రాజకుడు.

ఆంధ్రదేశంలో అనేక వక్తలున్నారు. కాని, ఆయన వంటి వక్త ఏడీ? .... ఆయన ఆంధ్రదెమాస్తనీస్—ఉపన్యాస కేసరి.

ఆయన తన వక్తృత్వ మహత్వాన్ని చూపెట్టి లోకాన్ని దిగ్భ్రమ కలిగించటానికిగాక, లోకానికి ఉపయోగకరంగా వుండటానికి ఉపయోగించారు.

ఊరూరు తిరిగి తన ఉపన్యాసాలద్వారా ఆంధ్రదేశాన్నంతా ఉర్రూతలూగించారు. పల్లెటూరివారికి తెలిసేభాషలో, పిట్టకథలతో, ఉపమానాలతో, వారిలో ఒకడై ఉపన్యసించిన ఉపన్యాసకుడు పంతులుగారు. చెరుకువాడవారి వాక్కు చెరుకు రసం కదా! ఆంధ్రదేశంలో ఆయన పాదం పెట్టని గ్రామంగాని, ఆ చెరుకురసం గ్రోలనివారుగాని లేరని నిస్సంశయంగా చెప్పవచ్చు.

హాస్యరసంలో ఆయన అందెవేసిన చెయ్యి. అందుచేత వారి ఉపన్యాసాలు గంటల తరబడి అయినప్పటికీ, విసుగుపుట్టించక ఇంకా వినాలనే అనిపిస్తూవుంటుంది.

ఆయనవంటి ప్రచారకుడు, సేవాతపస్వి, ధర్మతత్పరుడు అరుదు. బౌద్ధుల ప్రచారకళ, జైనుల సేవావ్రతము, పేదవిధుల ధర్మతత్పరత, దీప్తిగాంచినవి మన చెరుకువాడవారిలో.

ఆయనభీమాకంపెనీలలో కొంతకాలంపనిచేసి దారితత్వాన్ని బోధించి, "భీమా ఢిండిమ" అని బిరుదు గాంచారు. భీమాకంపెనీల తిరుగుళ్లు తెలిపి లోకానికి కనువిప్పు కలిగించారు. లోకవంచనకరమైన అనేక కంపెనీల అనుపానులు చెప్పి అందులో పడి మోసపోకుండా హెచ్చరించారు.

ఆయన వక్తేగాక, మంచి రచయిత. చెరుకువాడ చతురతను, చురుకుతనాన్ని గమనించినవారెందరున్నారు?

"కృష్ణాపత్రిక" చతురతకు, చమత్కారానికి, వాడుకమాటలకు సొగసైన పోకడలకు, హాస్యరస ప్రవాహమునకు, ఆనంద మొసగుచుండెను కేవలమైన కోటి ప్రాణం చెరుకువాడ పని" అంటారు మన ఆచార్య రంగాగారు. (చిత్రగుప్త 15-10-1939.)

కృష్ణా పత్రికలో అధికవ్యాసాలువారివే అందులో హాస్యరసము అద్భుతము! వారు గొప్ప సిద్ధాంతులు! ప్రతి సంవత్సరము మళ్లీ పత్రికలో హాస్యరసముతో ప్రకటింపబడే వారి పంచాంగాలు ఒకసారి స్మరించుకోండి! వారి హాస్యరస వైఖరి బోధపడకలదు.

వారి మల్లుతానుల సభావృత్తాంతమా! వారి లేఖిని హాస్యరసంగోకూడ సత్యాన్ని వెలిబుచ్చటానికే, కాంగ్రెసుకు సహాయకరంగా వుండటానికే ఉపయోగపడిందిగాని, కొందరి వ్యక్తులను, సంస్థలను మనస్సులో పెట్టుకొని వారిని అవహేళన చేయటానికి కాదు.

పంతులుగారు వ్యాసరచయితేకాదు. కవికూడ. వారి గద్యరచనా ప్రావీణ్యం వారి కవితాశక్తికి నిదర్శనం.

గద్యములో గడుగడుసరితనాన్ని ప్రకటించుచెంగాక గేయములోవారి కవితా పోకడ గాంచనగును. తుమ్మెదపదాలు, బుజబుక్కలు మాటలు "కృష్ణా" పత్రికలో చదివినవారికి వేరుగా వాటి చమత్కారము చెప్పనక్కరలేదు.

వారు ఎందులో కృషిచేసినా, చేయకపోయినా వారు ఉపాధ్యాయులు.

పంతులుగారు కొతవరంలోని విద్యాలయంలో వున్న సంగతి, ఆంధ్ర జాతీయ కళాశాలలో అధ్యాపకులుగావున్న సంగతి ఆంధ్రలోకానికి పరిచయమే. అందుచేతనేకాదు వారు గురువుగా గుర్తింపబడినది. వారి నిరంతరప్రచార ప్రబోధాల వల్లకూడా ఆంధ్రయువజన లోకానికి వారుగురుతుల్యులుగా—గురువులుగా పరిగణింపబడ్డారు.

ఆంధ్రదేశంలో పంతులుగారికి వేలాది శిష్యగణంకలదు. వారి శిష్యగణంలో ప్రహ్లాదునివంటి భక్తులు, విశ్వామిత్రునివంటి ధర్మనిర్ణయవేత్తలు, అభిమన్యునివంటి వీర యువకులు, అర్జునునివంటి సవ్యసాచులుకలరు. అతిరథులు మహారథులు, ఏకలవ్యులు వేలాదికలరు. ఆ గురువునకు, ఈనాటి ద్రోణాచార్యుడు మన చెరుకువాడ వారు.

చేత త్రిమూర్తులుగా ఖ్యాతిగాంచారు.

పట్టాభిగారు పలికినట్లు. వారు ఒంటరిగా సాధించిందిలేదు. ఆంధ్ర భాషాభివర్ధని సంఘంలో ఆంధ్ర జాతీయ కళాశాలలో కృష్ణా పత్రికలో, చివరకు ఇన్సూరెన్సు కంపెనీలలో కూడా అంతే.

కాని పంతులుగారి ప్రకృతివేరు. వారేకాదు కృష్ణారావు, పట్టాభిగార్ల ప్రకృతికూడ పదవీ వ్యామోహం లేనిదే.

బ్రహ్మర్షి వెంకటరత్నంగారి శిష్యత్వం బ్రహ్మసమాజ ప్రభావం, వారిని ఆస్తికవారినిగా చేసినవి.

అందుతో ఆదర్శప్రాయులైన కృష్ణారావుగారి ప్రభావం వారిపై అధికంగా వున్నది. ఆంధ్రదేశ యువజన వర్గానికి గురుప్రాయులైన నరసింహంగారికి, తమ పవిత్రమైన పత్రికచేతను, ప్రవర్తనవల్లను ఆంధ్రలోకానికి గురునాథులయిన కృష్ణారావుగారు గురుపాదులు తనకు కృష్ణారావుగారుగురునాథులైతే. పట్టాభిగారు పితృతుల్యులని భావిస్తారు నరసింహంగారు. నరసింహంగార్ల నమ్రత అట్టిది.

నరసింహంగారు పైప్రభావాలవల్లనేగాక సహజంగాకూడ వారు అధికార పదవీ వాంఛారహితులు.

"ఆదర్శమైన ఉపాధ్యాయ ధర్మాన్ని నెరపిన ఈనాటి బృహస్పతే మన చెరుకువాడ వారు ఆయన వృత్తం, త్యాగం అవితరం.

చెరుకువాడ ఎందరకో పెంపు కలగచేశారు. ఆంధ్రదేశానికి చైతన్యం కలగచేశారు." అని ఆచార్య రంగాగారు అన్నమాట అక్షరాల యథార్థమని నేననడం, దీపంతో దినకరుని చూపించడమే.

ఆయన అధికారానికి ఆర్రులు చాచలేదు. పదవులకై ప్రాకులాడలేదు. ఎందరెందరనో కాంగ్రెస్ సేవకులుగా చేశారు. ప్రముఖులుగా పరిగణింపబడేటట్లు చేశారు. ఎందరెందరనో, చిన్న బోర్డు సభ్యులుగా, శాసనసభా సభ్యులుగా చేశారు. ఎందరెందరకో ఎన్నో విధాల పెంపుకలగచేసిన సర్వశ్రేయోభిలాషి పంతులుగారు ఆదర్శమూర్తి.

వారు కోరిన పెంపు, పదవులు పెరవారికే ఇట్టి వారెందరున్నారు?

ముట్నూరి కృష్ణరావుగారు, డాక్టర్ పట్టాభిగారు, కోపల్లె హనుమంతరావుగారు కలసి ఒక కూటంగా పనిచేశారు. హనుమంతరావుగారు స్వర్గస్థులైన తర్వాత నరసింహంగారు ఆకూటంలో

సేవావ్రతులు. ముఖ్యంగా ఆచార్యులు. పంతులుగారు గాంధిమహాత్ముడు ప్రకటించిన స్వేచ్ఛాదారిద్ర్యాన్ని వరించి, పదవీ వ్యామోహం లేకుండా, జీవితకాలమంతా అక్షరాలా ఆచార్యుడుగావుంటూ, శిష్యుల ఉన్నతి చూచి ఉప్పొంగుతూ, వారి నమస్కారాలు స్వీకరిస్తూ, అభివృద్ధిరస్తుఅని ఆశీర్వదిస్తూ, ఆనందంలో వుంటారు.

పెక్కువిధాల ఆంధ్రదేశపు పెంపుకు కృషి చేసిన పంతులుగారు పూజనీయులు, దేశధర్మాన్ని తమలో అంతర్నిహితము చేసుకొని మానవుల వేదనలన్ని తమలో ఇముడ్చుకొని వారికోసము దివ్యతేజస్సుతో బాధపడేమహామహులను గుర్తించలేని పరిస్థితుల్లో మనము ఉన్నాము.

పంతులుగారు అనారోగ్యంతో వృద్ధాప్యంలోవున్న స్థితి మనం గ్రహించి వారి సేవకు ప్రతిఫలంగాగాక, మనము మన కృతజ్ఞతకు సూచనగా, వారికి తగు సన్మానంచేసి, తగు విధినికూడా ఇచ్చి తరింతుము గాక.

పాకిస్థాన్‌కు నూలుబట్టల ఎగుమతి

ఇండియాతో జరిగిన ఒడంబడిక వివరాలు

న్యూఢిల్లీ, నవంబర్ 19—

నూలుకు, నూలుబట్టలకు సంబంధించినంతవరకు కరాచీ ఒడంబడికను అమలుపరచే నిమిత్తం ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు మరొక ఒడంబడికను చేసుకొన్నవి. ఇండియా ప్రభుత్వం తరపున శ్రీ సి. సి. దేశాయ్, పాకిస్థాన్ ప్రభుత్వం తరపున మిస్టర్ జి. ఫరూకీలు బొంబాయిలో ఈ ఒడంబడికపై నవంబర్ 10 వ తేదీన సంతకం చేశారు. ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలు ఆమోదించాయి.

తమకు పంపబడగలనూలుకు మిలువద్ద పలికే కంట్రోల్ ధరను, ఎగుమతి దారులకు లాభంగా, పైన నూటికి పది వంతులను చెల్లించడానికి పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించింది. నూలుపై కనుక ఎగుమతిపన్నును విధించాలని ఇండియాప్రభుత్వం నిర్ణయించగల పక్షంలో, ఎగుమతిదారులకు లాభంకింద చెల్లించవలసిన మొత్తాన్ని హెచ్చించే విషయమై ఉభయ ప్రభుత్వాలు తిరిగి సంప్రతించుకోవలసి వుంటుంది.

ఇండియాలో వినియోగపడే గుడ్డలపై ధరలను ముద్రించిన విధంగానే తమకు ఎగుమతి చేసే గుడ్డలపైకూడా ధరలను ముద్రించాలని పాకిస్థాన్ ప్రభుత్వం కోరింది. దీనికి ఇండియా ప్రభుత్వం సమ్మతించింది.

1948 డిసెంబర్ 31 వ తేదీ లోపల 75,000 బేళ్ళ గుడ్డను, 25,000 బేళ్ళ నూలును పాకిస్థాన్ ప్రభుత్వం కొనడానికి ప్రయత్నిందాలనీ, 1949 వ సంవత్సరం జనవరి, జూన్ నెలలమధ్య సరాసరి నెలకు 37,500 బేళ్ళ బట్టలను, 12,500 బేళ్ళ నూలును పాకిస్థాన్ ప్రభుత్వం కొనవచ్చునని అంగీకరించబడింది. అయితే, తడవకు 45,000 బేళ్ళ గుడ్డలకు, 15,000 బేళ్ళ నూలుకు మించి కొనకూడదు. ముందు నెలకు కావలసిన కోటాను గురించి నడుస్తున్న నెల ముగియక ముందే పాకిస్థాన్ టెక్స్‌టైల్ కమిషనర్ ఇండియన్ టెక్స్‌టైల్ కమిషనర్‌కు తెలియజేస్తాడు.

సివిల్ సర్వీసెస్‌లోని యూరోపియను ఉద్యోగుల పదవీ విరమణ

బ్రిటిష్ పార్లమెంట్‌లో నోయెల్ బేకర్ ప్రకటన

లండన్, నవంబర్ 16—

నేడు జరిగిన బ్రిటిష్ పార్లమెంట్ సమావేశంలో కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖా మంత్రి మిస్టర్ ఫిలిప్ నోయెల్‌బేకర్ ప్రసంగిస్తూ, ఇండియా, పాకిస్థాన్‌లలో స్థిరనివాసం లేకుండా, ఆదేశాలలోని సివిల్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న యూరోపియన్ ఉద్యోగులకు (ఇండియా మంత్రి ఆధ్వర్యంకిందగల శాఖలకు చెందినవారు) గడువు ముగియకముందే పదవీ విరమణ చెయ్యటానికి అనుమతించ ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు నిర్ణయించినవని వక్కాణించాడు.

అయితే, ప్రజావసరాలనుబట్టి సంవత్సరం వరకు ఈ ఉద్యోగులను నిలిపివుంచడానికి ఇండియాప్రభుత్వం, సాంకేతిక విషయజ్ఞులైన ఉద్యోగులను రెండు సంవత్సరాలవరకు నిలిపివుంచడానికి పాకిస్థాన్‌ప్రభుత్వం నిర్ణయించినవని కూడా మిస్టర్ నోయెల్ బేకర్ ఉద్ఘాటించాడు.

ఇండియా రాయబారవర్గం బర్మా ప్రయాణం

'భూములను జాతీయంచేసే' బిల్లు విషయంలో చర్చ నిమిత్తం

మద్రాసు, నవంబర్ 19—

బర్మాలో భూములకు జాతీయంచేసే బిల్లు సందర్భంలో, బర్మా భారతీయుల యోగక్షేమానికి సంబంధించినంతవరకు, ఈ బిల్లులోని సమస్యలను గురించి బర్మా ప్రభుత్వంవారు ఇండియా ప్రభుత్వ రాయబారులతో చర్చించవచ్చునని ఇండియా ప్రభుత్వంవారు సూచించారు. ఈ సూచనను ఆమోదిస్తున్నట్లు బర్మా ప్రభుత్వంవారు ఇండియా ప్రభుత్వానికి జవాబు వ్రాశారు.

ఇండియా ప్రభుత్వంవారు ఈ విషయాన్ని మద్రాసు ప్రభుత్వానికి తెలియజేస్తూ, ఈ రాయబారవర్గంలో వుండవలసిన వారిపేర్లను తెలియజేయవలసిందని కోరినారు. మద్రాసు ప్రభుత్వం వారు సూచించిన వ్యక్తుల నెందరిని ఇండియా ప్రభుత్వ రాయబారవర్గంతో పంపుతారా అనే సంగతి ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

శ్రీ ఎం. భక్తవత్సలంగారు (పబ్లిక్‌వర్క్సు శాఖా మంత్రి) ఈ రాయబారవర్గంలో బహుశా వుంటారని తెలుస్తున్నది.

ప్రస్తుతపు ఏర్పాట్లప్రకారం ఈ రాయబారవర్గం 1948 డిసెంబర్‌లో మొదటిపక్షంలో, అనగా జయపూర్ కాంగ్రెస్ మహాసభ ప్రారంభంకాకపూర్వమే బర్మాకు వెళ్ళనున్నారని తెలుస్తున్నది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు

రు. 25,000 వరకు కొనవచ్చునట

మద్రాసు, నవంబర్ 20—

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ల రూపంలో 25,000 రూపాయలవరకు డబ్బు కూడబెట్టుకొనవచ్చునని ఇండియాప్రభుత్వం ఒక నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది. ఇప్పటివరకు 15,000 రూపాయలకు మించి ఈ సర్టిఫికేట్లను కొనరాదనే నిబంధన వున్నది.

ఈ మార్పువల్ల ఎక్కువమొత్తం నిల్వచేసుకో దానికి అవకాశం లభిస్తుంది.

వినుకొండ తాలూకా కాంగ్రెస్ వివాదం

జిల్లా కమిటీ నిర్ణయం

గుంటూరు, నవంబర్ 18—

6 వ తేదీని జరిగిన గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశంలో వినుకొండ తాలూకా కాంగ్రెస్ ఎన్నికలను గురించి చెయ్యబడ్డ తీర్మానాన్ని అనుసరించి కమిటీ అధ్యక్షుడు దిగువ ప్రకటన చేస్తున్నాడు!

"శ్రీ కూచిపూడి నినకోటయ్యగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ వినుకొండ తాలూకా కాంగ్రెస్ కమిటీ సక్రమమైనదిగా గుర్తించబడింది. శ్రీ ముక్తినేని కోటయ్యగారిని అధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘం అక్రమమైనది, కనుక దానిని వెంటనే రద్దు చెయ్యవలసిందిగా ఆ సభ్యులను కోరుతున్నాను."

విపణి వీథి

నవరసు రేటు

మద్రాసు, నవంబర్ 20—

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం చిల్లరధర	76 0-0
పాన్లా బంగారం	113 8-0
సూపా బంగారం	111-8-0
వెండి పందకులాలు	176-8-0
వెండి తులం	1-13-0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెసిన్ నకపు కొత్తవి బజారు ధర	156-0-0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	310-0-0	311-8-0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 19—

నేటి ఓపెనింగు	31.75
నేటి క్లోజింగు	31.81

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ పంచమి ఆదివారం నవంబర్ 21-వ తేదీ

పంచమి రాత్రి 7.22 గంటలవరకు
పునర్వసు నక్షత్రం పగలు 2-45 గంటలవరకు
వర్జ్యం: రాత్రి 10-25 నుంచి 11-57 గంటలవరకు

మద్రాసు రేడియో

సోమవారం, నవంబర్ 22

211 మీటర్లలో: ఉదయం 7-10 ఎస్. వి. సుబ్బయ్య భాగవతార్ (రికార్డులు). 7-30 ఎస్. జానకి (గాత్రపాట), 8-30 ఎస్. రామయ్య (గాత్రపాట). మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 ఎస్. వేద (గాత్రపాట), 6-20 వి. శ్రీనివాస అయ్యంగార్ (గోటువాయిద్యం). 7-45 జంత్ర సమ్మేళనం, 8 గంటలకు కె. వి. జానకి (గాత్రపాట), 9.15 కళారాధకులు తెలుగు నాటిక, రచన: కె నరసింహారావు, 9.40 ఎ. సుబ్బయ్య (పిడేలు).

41.32 మీటర్లలో: ఉదయం, 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో: మధ్యాహ్నం 2-5 తెలుగులోవార్తలు.

60.98 మీటర్లతో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు. 7.30 ఓంకారనాథఠాకూర్ (రికార్డులు).



రోజురోజుకిని మీ చర్మము ఇంక ఎక్కువ మనోహరముగా నగును

రెక్సోనామాత్రమే కేడిల్ అనే ఓషధితో గూడిన సబ్బు. ఇది చర్మమునకు క్రొత్త ఆరోగ్యమును, క్రొత్త నిర్మలత్వమును మరియు క్రొత్త మనోహరత్వమును నిచ్చును.

ఈ దినమునుండి రెక్సోనాను వాడుటకు మొదలుపెట్టండి. మీ చర్మములోనికి నురుగును మెల్లగా రుద్దండి. తరువాత దానిని కడిగివేయండి. శుభ్రపరచేటటువంటియు, మెత్తగాజేయునటువంటియు, చర్మముమీద టానిక్‌వలె పనిచేయునటువంటియునైన నూనెలను విజ్ఞానరీతిగా కలియబెట్టగా నేర్పడిన కేడిల్ అనే మిశ్రమము మీ చర్మమును ఇంత ఆరోగ్యకరముగను, స్వచ్ఛముగను మరియు దృఢముగను జేయుటకు సహాయపడి చాలకాలముండునొక క్రొత్త మనోహరత్వమును దానికి జేకూర్చును.

వీటిని జేసేది కేడిల్‌తో గూడిన రెక్సోనాయే!

రెక్సోనా సబ్బు

RP 42 206 TL

ప్రకటన

మద్రాసు కార్పొరేషన్

1933 మద్రాసు టౌన్ ప్లానింగ్ రూల్స్ లోని 49 వ నిబంధనకింద 12 వ సెక్షన్‌కింద చేసిన ప్రకటన

స్థానిక ప్రభుత్వంవారు 1948 అక్టోబర్ 19 వ తేదీ మంగళవారంనాటి ఫోర్ట్ సెంట్‌జార్జి గెజెట్లో ఈ క్రింది ప్రకటనను ముద్రించారు.

"1920 మద్రాసు టౌన్ ప్లానింగ్ చట్టం (1920లో మద్రాసు చట్టం VII) ప్రకారం, కలుగుతున్న అధికారాలను పురస్కరించుకొని ఈ కింద సూచించిన ప్రాంతాల విషయంలో డ్రాఫ్ట్ టౌన్ ప్లానింగ్ స్కీములను 1949 డిసెంబర్ 31 వ తేదీ లోపున సిద్ధపరచి, వాటిని ముద్రించి, రాష్ట్రీయ ప్రభుత్వంవారి ఆమోదం నిమిత్తం అందజేయ వలసిందని మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్‌కు హిజ్ ఎక్సెలెన్సీ మద్రాసు గవర్నర్ ఇందు మూలంగా కోరుతున్నారు.

సెక్ మూలంబళం నదర్న్ ఏరియా టౌన్ ప్లానింగ్ స్కీము.
పరిహద్దులు: ఉత్తరాన: పుళియాంథోప్ ఆంబత్తూరు;
తూర్పున: సౌత్ ఇండియన్ రైల్వేలైన్, బేసిన్ బ్రిడ్జిరోడ్డు;
దక్షిణాన: బేసిన్ బ్రిడ్జిరోడ్డు;
పశ్చిమాన: ఆర్కాట్ రోడ్డువరకు వెళ్లే కాలువ.
సెక్ మూలంబళం సౌత్ ఏరియా టౌన్ ప్లానింగ్ స్కీము.
పరిహద్దులు:
ఉత్తరాన: ఆర్కాట్ రోడ్డు;
తూర్పున: సౌత్ ఇండియా రైల్వేలైన్;
దక్షిణాన: పుళియూరు ఆంబత్తూరు, తేక సెక్ మూలంబళం.
వదర్న్ ఏరియా టౌన్ ప్లానింగ్ స్కీము;
పశ్చిమాన: సెక్ మూలంబళం సౌత్ స్కీముకు ఉత్తర దిక్కుగా కోడంబాకం, ఆర్కాట్ రోడ్డువరకు ఒక గీత.

2. 1920 మద్రాసుటౌన్ ప్లానింగ్ చట్టంలోని 17 వ సెక్షన్ ప్రకారం ఈ స్కీము కిందికివచ్చే భూమి విషయంలో ఎవ్వరూ మునిసిపల్ కౌన్సిల్ నుంచిగాని, బాధ్యతగల అధికారుల నుంచిగాని అనుమతి పొందనిదే ఏ భవనాన్ని నిర్మించకూడదు. నిర్మాణం సాగించ కూడదు. కాంట్రాక్టు చేయకూడదు. విక్రయించ కూడదు.

3. 1920 మద్రాసు టౌన్ ప్లానింగ్ చట్టంలో 25 వ సెక్షన్‌కింద టౌన్ ప్లానింగ్ స్కీము మూలంగా ఏ ఆస్తి విలువ అయినా హెచ్చిన పక్షంలో తేక, హెచ్చనున్న పక్షంలో, ఆ ఆస్తి యజమానినుంచి (సెక్షన్ 14 ప్రకారం స్కీమును ఆమోదించినట్లు ప్రభుత్వం నోటిఫికేషనును ప్రకటించిన అనంతరం) కొన్ని సంవత్సరాల వరకు ఈ స్కీముకింద నిర్ణయించబడిన యూనిఫారమ్ రేట్లప్రకారం పార్షియల్ బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్‌ను వసూలు చేయడానికి మునిసిపల్ కౌన్సిల్‌కు అధికారం కలుగుతుంది. 25 వ సెక్షన్‌లో సబ్ సెక్షన్‌కింద ఈ ఆస్తిపై ప్రభుత్వం బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్‌ను చెల్లించాలి.దీనికి షరతు: అంతకుముందుగానే ఆ భూమి విషయంలో ప్రభుత్వానికి భూమిశిస్తు చెల్లించవలసి వుంటే,దానిని చెల్లించాలి. ఈ బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్‌ను సాలుసరి ఎంతచెల్లించాలో నిర్ణయించబడుతుంది. ఆమొత్తంలో సగాన్ని అర్ధసంవత్సరకు వాయిదాప్రకారం చెల్లించాలి.

4. మద్రాస్ టౌన్‌ప్లానింగ్ రూల్సులో 44 వ రూల్ కింద

(1) ఒక భవనం విషయంలోగాని, కొన్ని భవనాల విషయంలోగాని, బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్ చెల్లించవలసిన ప్రధాన బాధ్యతగల వ్యక్తి తాలూకు హక్కు ట్రాన్స్‌ఫర్ చేయబడే పక్షంలో, తనహక్కును ట్రాన్స్‌ఫర్ చేస్తున్న వ్యక్తి, ఆ హక్కు ట్రాన్స్‌ఫర్ పొందుతున్న వ్యక్తి ట్రాన్స్‌ఫర్ పత్రం ఎగ్జిక్యూట్ చేయబడిన మీదట, లేక అది రిజిష్టర్ అయినచో, రిజిష్ట్రేషన్ జరిగినమీదట, లేక ట్రాన్స్‌ఫర్ పత్రం ఎగ్జిక్యూట్ కానప్పుడు ట్రాన్స్‌ఫర్ జరిగిన మీదట మూడు నెలలలోపున, ఈ విధంగా ట్రాన్స్‌ఫర్ జరిగినట్లు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌కు నోటీసు ఇవ్వాలి;

(2) పైన సూచించిన రీతిగా సొమ్ము చెల్లించవలసిన ప్రధాన బాధ్యతగల వ్యక్తి మరణించిన పక్షంలో ఆ సొమ్ము చెల్లించే హక్కు వారసుడు అయినందునగాని, మరొక విధంగాగాని, మరొకనికి ట్రాన్స్‌ఫర్ చేయబడి నప్పుడు, అతడు ఈ విధంగా తనకు హక్కు ట్రాన్స్‌ఫర్ చేయబడినట్లు, పై వ్యక్తి మరణించిన ఒక సంవత్సరంలోపున మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌కు లిఖితరూపంగా నోటీసు ఇవ్వవలసి వుంటుంది;

(3) ఈ రూల్‌కింద ఈ విధంగా ఇచ్చే నోటీసు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ సూచించిన పద్ధతి ప్రకారం వుండాలి. హక్కును ట్రాన్స్‌ఫర్ చేసుకునే వ్యక్తి, లేక, హక్కును స్వీకరించిన వ్యక్తి అవసరమైన పక్షంలో ఈ విధంగా ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ట్రాన్సెషనల్ జరిగినందుకు నిదర్శనంగా అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు వున్న చో వాటిని మద్రాసు కార్పొరేషన్ కమిషనర్ ఎదుట విధిగా దాఖలు చేయవలసివస్తుంది. మరియు,

4. ఏ వ్యక్తి అయినా పైన సూచించిన రీతిగా మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌కు నోటీసు ఇవ్వకుండా హక్కును ట్రాన్స్‌ఫర్ చేసినపక్షంలో ఆవిధంగా అశ్రద్ధ చేసినందుకు ఫలితంగా అయ్యే ఖర్చులను భరించుకోవలసి వుంటుంది అంతేకాక అతడు ట్రాన్స్‌ఫర్ నోటీసు ఇచ్చేవరకు. లేక, ఆ ట్రాన్స్‌ఫర్ విషయమై మునిసిపల్ రిజిష్టర్‌లో రికార్డు చేయబడేవరకు, ట్రాన్స్‌ఫర్ చేయబడిన భవనాలపై విధించే బెటర్‌మెంట్ కాంట్రిబ్యూషన్‌ను చెల్లించే బాధ్యత అతనిమీదనే వుంటుంది కాని, ఈ నిబంధనలోని ఏదీ ఏర్పాటు ప్రకారం.

(ఎ) పై కాంట్రిబ్యూషన్ విషయంలో ట్రాన్స్‌ఫరీకి గల బాధ్యత తొలగిపోదు. లేక, (బి) 25 వ సెక్షన్‌లో (1) సబ్ - సెక్షన్‌కింద కౌన్సిల్‌కు ముందుగా గల క్లెయిమ్కు భంగపాటు వాటిల్లదు.

మద్రాసు కార్పొరేషన్.　(సం) సి. నరసింహం,
రిప్పన్ బిల్డింగ్స్,　16-11-48,
మద్రాసు.　కమీషనర్,
16 నవంబర్ 1948.　మద్రాసు కార్పొరేషన్.

ప్రభుత్వం మంజూరుచేసిన బోనస్ కూపన్లు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో డాక్టర్ రాజన్ వివరణ

మద్రాసు, నవంబర్ 18—

1948 డిసెంబర్ ఒకటవ తేదీనుంచి 1948 డిసెంబర్ ఆరవ తేదీవరకు రైతులవద్దనుంచి సేకరించిన ధాన్యానికి. బియ్యానికి ప్రభుత్వం మొత్తం 65,34,318 బోనస్ కూపన్లు యిచ్చిందని, వీటి విలువ 2,52,78,801 రూపాయలని నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆహార శాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు. నేటి సమావేశానికి శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు (కౌన్సిల్ ఉపాధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

ఈ కూపన్లలో సగభాగం నగదురూపంలో, మిగతాభాగం వస్తురూపంలో చెల్లించబడుతుందని డాక్టర్ రాజన్ తెలియజేశారు. వస్తురూపంలో చెల్లించే బోనస్ క్రింది ఎరువులకు వర్తిస్తుంది:

. వేరుశెనగపిండి. అమ్మోనియం సల్ఫేట్, అమ్మోనియం ఫాస్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్, ఎముకలపొడి, పచ్చి ఎరువు విత్తనాలు:

ఆహారశాఖా మంత్రి క్రిందివిషయాలుకూడా తెల్పారు. బోనస్ విధానంప్రకారం ప్రభుత్వం రూ. 34,00,00 రూపాయల విలువచేసే ఎరువులు రైతులకు సరఫరా చేయవలసి వుంటుంది. అన్ని ఎరువులకింద ఒక్క వేరుశెనగపిండి మాత్రమే సరఫరా చేయవలసివస్తే మొత్తం. 2,28,000 టన్నులు అవసరమై వుంటుంది. అయితే రైతులు కేవలం వేరుశెనగ పిండిమాత్రమే కాక రసాయనిక ఎరువులు, పచ్చి ఎరువు విత్తనాలుకూడా కూపన్లకు తీసుకొంటున్నారు.

శ్రీ సూర్యనారాయణరావుగారు: ఎరువు తగినంతగా లభ్యంకానిపక్షంలో నగదు ఇచ్చి వేయరా?

మంత్రి: ఆ పరిస్థితిలో రాష్ట్రం ఆలోచించవలసివుంది. రైతుల అవసరాలకుమించి ఎరువులు కాని, నగదు కాని ముట్టచెప్పాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుతగిన ఉత్తర్వులుకూడా జారీచేసింది.

బోనస్ చెల్లింపు గురించి క్రింది వివరాలను పట్టికను అందజేశారు.

బోనస్ చెల్లింపు

(1) బోనస్ చెల్లింపు ప్రారంభమైనప్పటినుంచి 1948 జులై 31 వ తేదీవరకు మంజూరుచేసిన బోనస్ దరఖాస్తులు—7,82,383.

(2) అదినుంచి గడచిన జులై 31 వ తేదీ వరకు బోనస్ కూపన్లకు యిచ్చిన నగదు మొత్తం—రూ 1,86,58,401 లు.

(3) ఎరువు నిమిత్తం యిచ్చిన కూపన్ల విలువ—రూ. 1,78,93,318 లు.

రైతులు తీసుకొన్న ఎరువుల విలువ

ప్రణాళిక అమలుజరిగినప్పటినుంచి 1948 మే నెలాఖరువరకు రైతులు కూపన్లుయిచ్చి, మొత్తం 77,17,965 రూపాయల విలువచేసే ఎరువులు తీసుకొన్నారు.

కూపన్లకుబదులు ఇవ్వడం నిమిత్తం ప్రభుత్వంవద్ద నిల్వవున్న ఎరువులు.

	అమ్మినవి	ఎరువుల విలువ	దాదాపు
వేరుశెనగపిండి	31,262	రూ. 28 60,000	లు
అమ్మోనియం సల్ఫేట్	3,365	రూ. 24,03,650	లు
అమ్మోనియం ఫాస్ఫేట్	1,224	రూ. 3,76,992	లు
ఎముకల పొడి	1,489	రూ. 3,08,600	లు
సూపర్ ఫాస్ఫేట్	74	రూ. 17,020	లు
పచ్చి ఎరువుల విత్తనాలు	2,177	రూ. 7,61,950	లు
ఎరువుల విలువ		రూ 67,34,212	లు

ఈ యేడాదిలో లభ్యంకాగల ఎరువులు, వాటి విలువ.

	టన్నులు	దాదాపు
వేరుశెనగపిండి	40,000	రూ. 54 లక్షలు
రసాయనిక ఎరువులు	24,318	రూ. 80 లక్షలు

కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానంచెబుతూ లోగడ సేకరించిన ధాన్యానికి ఇప్పటివరకు కూపన్లు యివ్వని సందర్భాలు లేకపోలేదని అన్నారు. రైతులు ఆలస్యంగా దరఖాస్తులు పెట్టుకొనడం, ప్రభుత్వం ఎప్పటికప్పుడు దరఖాస్తులకు గడువు పొడిగిస్తూవుండడం "ఇ" ఫారం రశీదులు లేకపోవడం, మున్నగునవన్నీ ఈ ఆలస్యానికి కారణాలని అన్నారు.

ప్రశ్న: ధాన్యసేకరణ విరివిగా జరగడానికి గాను రైతులకు తిరిగి బోనస్ యివ్వాలని ప్రభుత్వం యిప్పుడు ఆలోచిస్తున్నదా?

సమాధానం: ప్రస్తుతం అట్టి ఆలోచన యేమీ లేదు.

అంతట శ్రీ కె. పురుషోత్తంగారు తెలుగులో కొన్ని ప్రశ్నలు వేశారు. సభ్యునిబాష తనకు అర్థం కావడంలేదని ఇంగ్లీషులో ప్రశ్నించవలసిందని మంత్రికోరారు. అప్పుడు మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు సభ్యుని ప్రశ్నలను ఇంగ్లీషులోకి తర్జుమా చేశారు.

మంత్రి ఆ ప్రశ్నలకు జవాబు చెబుతూ కూపన్లకు డబ్బు ఇచ్చివేయవలసిందిగా జిల్లా అధికారులకు ఆదేశించబడిందని, కూపన్లనునగదులోకి మార్చుకొనడంలో చిక్కులు యేర్పడినదయితే ప్రభుత్వానికి ఫిర్యాదుచేయాలని విశదంచేశారు.

శ్రీ సూర్యనారాయణరావుగారు: కూపన్‌దారులకు నగదు ముట్టచెప్పడంవల్ల రాష్ట్రప్రభుత్వానికి కయ్యే వ్యయం కేంద్రియా ప్రభుత్వం భరించగలదా?

సమాధానం: కేంద్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతాము.

నంద్యాల, నవంబర్ 14—

నందికొటుకూరు తాలూకా వెలగోడు గ్రామం బాల్నూరి పుల్లయ్యగారు కామ్యూనిస్టుపార్టీతో సంబంధం పూర్తిగా వదలుకొని, కాంగ్రెస్ సంస్థలో చేరినట్లు తెలియజేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

బాపట్ల

ఒంగోలు. బాపట్ల తాలూకాల రైసుమిలు యజమానుల సభ శ్రీ కొల్లా శ్రీరాములు చౌదరిగారి అధ్యక్షతను జరిగింది బాపట్ల ఒంగోలు తాలూకాల రైసు మిల్లు యజమానుల సంఘం స్థాపించబడింది. సంఘానికి శ్రీ కొప్పాక లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగా, శ్రీ కొల్లా శ్రీరాములు చౌదరిగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ కోలా శేషయ్యగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. అనేక తీర్మానాలు చెయ్యబడినవి. డాక్టర్ పట్టాభిగారిని రాష్ట్రపతిగా ఎన్నుకొన్నందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు.

పెదపులివర్రు

పెదపులివర్రులో శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు పంతులుగారి అధిపత్యాన 27 వ శ్రీ బాలగంగాధరతిలక్ గ్రంథాలయ వార్షికోత్సవం జరుపబడింది. శ్రీ నేతి వెంకటబలపతిరావుగారు, శ్రీ పరుచూరి వెంకయ్య చౌదరిగారు,మరికొందరు గ్రంథాలయోద్యమాన్ని గురించి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులనుగురించి ప్రసంగించారు. శ్రీ అంబుల విశ్వనాథదాసు భాగవతార్‌గారు శ్రీ కృష్ణ రాయబారం హరికథ చెప్పారు.

నరసన్నపేట

శ్రీకోల నారాయణనాయుడుగారు 14 వ తేదీని నరసన్నపేటలో "బోలభవన్" గృహప్రవేశ మహోత్సవం వైభవంగా చేశారు అనాధ పేదలకు అన్నదానం చెయ్యబడింది. తెలంగ విప్లవకవి శ్రీ తిల్లారాజుల రెడ్డిగారికి సన్మానం చెయ్యబడింది. ప్రజాహిత సంస్థలైన ఉత్తరవిశాఖజిల్లా వంట ఉత్పత్తిదార్ల సంఘకార్యాలయానికి, ఉత్తర విశాఖజిల్లా కాలేజి వ్యవస్థాపక కమిటీ కార్యాలయానికి ప్రారంభోత్సవాలు జరిగినవి.. జిల్లా కాంగ్రెస్ నాయకులు, స్థానికోద్యోగులు, జిల్లా బోర్డు పెద్దలు ఉత్సవంలో పాల్గొన్నారు.

నర్సారావుపేట

శ్రీ గొండెన్నె రామకోటేశ్వరరావు పంతులు (త్రివేణి పత్రికా సంపాదకులు) గారు అందరకు "కృష్ణాపత్రిక" ఉపసంపాదకుడుగా పనిచేస్తున్న సందర్భంలో ఆయనకు యిక్కడి మిత్రులు అల్పాహారవిందుచేశారు. పురప్రముఖులు కాంగ్రెస్ సేవకులు పలువురు విందులో పాల్గొన్నారు.

చర్మకారులకు ప్రభుత్వ సహాయం

రాష్ట్ర మహాసభలో సూచనలు

పెనుగంచిప్రోలు, నవంబర్ 16—

ఆంధ్ర రాష్ట్ర జాతీయ చర్మకారక ద్వితీయ వార్షికోత్సవ మహాసభ కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా, మూడికొండ గ్రామంలో పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్‌సంఘాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగింది. సభకు దాదాపు 5,000 మంది హాజరైనారు.

ఉదయం 10 గంటలనుంచి 12 గంటలవరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. 3 గంటలకు ఊరేగింపుతో శ్రీ కాకాని వెంకటరత్నంగారిని ఆహ్వానించారు.

అఖిలభారత కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణ సంఘసభ్యులు శ్రీ టి. వి. రాఘవులుగారు సభను ప్రారంభించారు. చర్మ పరిశ్రమంతటిని పెట్టుబడిదారులు అధికలాభాలను పొందుతున్నారనీ, అందు పనిచేస్తున్న టానరీ పనివారు అధిక బాధలు పడుతున్నారనీ ఆయన చెబుతూ, చర్మకారులు సహకార పద్ధతులద్వారా చర్మ పరిశ్రమను పెంపొందించి తమ ఆర్థికాభివృద్ధికి, దేశకళ్యాణానికి పాటుపడవలసిందని హెచ్చరించారు.

తరువాత అధ్యక్షులు శ్రీ వెంకటరత్నంగారు తమ ఉపన్యాసంలో అగ్రజాతులవారు నిమ్నజాతులకు చాలాకాలంనుంచి అన్యాయం చేస్తున్నారని, స్వతంత్ర భారతదేశంలో మానవులందరికి సమాన హక్కులు గలవనీ,యిక్కడైనా అగ్రజాతులు నిమ్నజాతుల పట్ల ఆదరాభిమానాలతో వ్యవహరించాలని చెప్పారు. నిమ్నజాతులలో మిక్కిలి వెనుకబడి వున్న చర్మకారులకు ప్రభుత్వం, కాంగ్రెస్‌వారు కూడా సహాయపడి, వారికి అన్ని రంగాలలోను తగు ప్రాతినిధ్యం ఇప్పించాలన్నారు. చర్మకార సంస్థను వెంటనే అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా చేర్చి కాంగ్రెసుపార్టీ, సహకారంతో తమసంఘాభివృద్ధికి కృషి చెయ్యవలసిందని ఆయనహెచ్చరించారు.

తరువాత ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. రాజేశ్వరరావుగారు సంఘనివేదికను చదివారు. దానిలో ఆయన సంఘ స్థాపనోద్దేశాలను తెలియజేశారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు అప్పికట్ల జోసఫ్‌గారు, డాక్టర్ కె సీతయ్య, వి. జ్ఞానానందంగార్లు మాట్లాడారు. సంఘాధ్యక్షులు వి. వందనంగారు భవిష్యత్కార్యక్రమాన్ని వివరిస్తూ మాట్లాడినతర్వాత దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

తీర్మానాలు

ఇదివరలో "ఆంధ్రరాష్ట్ర చర్మకారక సంఘం" అని వ్యవహరింపబడుతున్న సంఘానికి 'జాతీయ' అనే పదాన్ని కలిపి ఇకమీదట "ఆంధ్రరాష్ట్ర జాతీయ చర్మకారక సంఘం" అని వ్యవహరించడానికి ఈసంఘాన్ని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు అనుబంధ సంస్థగా చెయ్యడానికి తీర్మానం చెయ్యబడింది.

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ, తీర్మానం చేశారు. ఏలూరులోను, విజయవాడలోను, నిరుద్యోగులైన చర్మకారులకు పనిచూపించి వారికి వెంటనే గృహవసతి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

మద్రాసు ప్రభుత్వంవారు హరిజనోద్ధరణకై ప్రత్యేకించిన. కోటిరూపాయలనుంచి పదిలక్షల రూపాయలు చర్మ పరిశ్రమకు ప్రత్యేకించినందుకు సంతోషం తెలియజేస్తూ అందులో ఎక్కువమొత్తాన్ని, చర్మ పరిశ్రమను సహకార పద్ధతులద్వారా ప్రతితాలూకాలోను, వెంటనే నెలకొల్పడంకోసం వినియోగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ. తీర్మానం చేశారు.

జిల్లా, రాష్ట్ర హరిజన, వెల్‌ఫేర్ కమిటీలలో చర్మకారులకు, జనాభాప్రకారం, సరి అయిన ప్రాతినిధ్యం కలుగజేసి, పునర్నిర్మాణం చెయ్యవలసిందిగా, ప్రభుత్వాన్ని కోరుతూ. తీర్మానం చేశారు.

జమీందారీ రద్దును అమలుపరచిన తర్వాత ఎస్టేటు భూములను నిమ్నజాతులన్నిటిలో మిక్కిలి వెనుకబడివున్న చర్మకారులకు మంజూరుచేయించవలసిందిగా, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

చర్మకారులచేత కొత్తగా స్థాపించబడిన హరిజన హాస్టల్సును, వెంటనే రికగ్నిషన్ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానం చేశారు.

కార్యవర్గం ఎన్నిక

దిగువ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. శ్రీ బందార్ వందనం అధ్యక్షులు. శ్రీ భోంగుది జోసువకవి. శ్రీ మల్లెషాడి రాజేశ్వరరావుగార్లు ఉపాధ్యక్షులు, మిస్టర్ ఆర్. వ.

పశ్చిమ గోదావరిలో దాళ్వా పంట

జిల్లా కలెక్టర్ ప్రకటన

ఏలూరు, నవంబర్ 17—

గోదావరి పశ్చిమ డెల్టాలోను, కృష్ణా తూర్పు డెల్టాలోను ఉన్న భూములకు 1858 వ సంవత్సరం దాళ్వా పంటకొరకై రైతులు దరఖాస్తులను నవంబర్ 25 వ తేదీనిగాని, ఆలోపుగాగాని వేరేట్లు జిల్లా కలెక్టర్ కుగాని, ఎగ్జిక్యూటివు ఇంజనీరుకుగాని, రెవిన్యూ డివిజనల్ లేక సబ్ డివిజనల్ ఆఫీసర్ కుగాని తహసీల్‌దార్‌కుగాని పెట్టుకోవాలి. గడువుదాటిన తర్వాత పెట్టుకొన్న దరఖాస్తులు, పూర్తి వంటాయనిలేని దరఖాస్తులు నిరాకరింపబడగలవనీ, పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్ శ్రీ సి. యస్. విశ్వనాథ అయ్యర్ ఒక ప్రకటన చేసినట్లు రూఢిగా తెలుస్తున్నది.

దరఖాస్తులో తెలియజేయ్యవలసిన సంగతులివి.
(1) ఊరుపేరు (2) రి. స. నెం. (3) విస్తీర్ణం (4) ఖాతా నెంబరు (5) కాల్వపేరు (6) ఖాతాదారు పేరు, సమ్మతి, ఇబ్బందులు మొదలగునవి.
చెమాయింపు, ఊటబడగలకుండా ఆవుకొద్దులు వున్నవా? అగుచోవి? (7) మొదటి సంవత్సరం సాగుకాబడినదా? అగు చో ఎన్ని ఇస్తారు? వండినవి? (8) ఇదివరలో అదనపు దాళ్వాయి బ్బారా? అగు చో ఎన్ని దెబ్బ దు? (9) ఖాతాకు చెందిన భూమి ఉవిటేళ్లియా? (10) దరఖాస్తు చేసుకొన్న ఖాతాకు ముంపు నష్టమున్నదా? ఎట్లు? (11) దాళ్వా దరఖాస్తుకు కారణాలు.

కోవెలకుంట్ల ప్రాంతంలో క్షామ సూచనలు

కర్నూలుజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

కోవెలకుంట్ల, నవంబర్ 14—

కర్నూలు జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. ఆంజిరెడ్డిగారు కోవెలకుంట్ల, బనగానపల్లె తాలూకాల పైరులనుపరిశీలించి ఈ విధంగా తెలియజేస్తున్నారు.

"కోవెలకుంట్ల, బనగానపల్లె తాలూకాలలో ఈమేరు వర్షం చాలాతక్కువ. అందువల్ల ఈ తాలూకాలలోని గ్రామాలలో ముఖ్యంగా ముక్కమల్ల, ఆవుకొండ, నందవరం, కొత్తూరు, జిల్లెల గ్రామాలలో యిప్పటికిని జొన్న విత్తనం పడక భూములన్నీ బీళ్ళుగా వున్నవి. ఈ తాలూకాలలో కొన్ని ప్రాంతాలలో కొద్దిపాటి వర్షం కురియడంవల్ల జొన్నవిత్తనం వేశారు వర్షం చాలనందున, మల్లె అనే ఒక తెగులు వల్ల జొన్నపైరు చాలాహీనంగా వున్నది. కొన్ని స్థలాలలో పైరు వాడిపోయి బొందుపోతున్నది. ఈ ప్రాంతాలలో ముఖ్య ఆహారపదార్థం జొన్న. సగటు 100 కి 75 యకరాలు జొన్న వేశారు ఈ పంట పలించే సూచనలు కనపడటం లేదు ఈశాన్య ఋతుపవనం వల్ల వర్షం కురిసే ఆశ వున్నదికాని ఇప్పటివరకు వర్షం కురియనందున ఈ తాలూకాలలోని ప్రజలు నిరాశ చెంది ఉన్నారు. ఈ సంవత్సరం క్షామం రాగలదని యిక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

"గత సంవత్సరంకూడా పంటలు సరిగా పండకపోవడంవల్ల పశువులకు మేతకావలసినంత పండనందున ప్రస్తుతం ఈప్రాంతాల రైతులకు పశుగ్రాసం యిప్పటికే కొరతగా ఉన్నది. రైతులు మేతనిమిత్తం చిక్కులు పడుతున్నారు. మేత ధర విపరీతంగా పెరిగినందున రైతులు కొనలేకపోవడంవల్ల తమ తమ పశువులనుకూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సంవత్సరం మేత చాలినంతగా లభించగలదని యింతవరకు ఆశతో వున్నారు. అట్టి ఆశకూడా యిప్పుడు నన్నగిల్లుతున్నది. పశువులను ఏవిధంగా పోషించడమో తెలియక రైతాంగం కలవరం చెందుతున్నది.

"ప్రభుత్వోద్యోగులు పైరులు అంచనాలు వేసేటప్పుడు న్యాయదృష్టితో, సమదృష్టితో పరిశీలించి తక్కువ తయారు చెయ్య కోరుతున్నాను."

గుంటూరు జిల్లా కాంగ్రెస్ కార్యకర్త సమావేశం చిలకలూరిపేట శ్రీ మద్దులూరి రామారావుగారి హాలులో 24 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు జరుగుతుంది.

ముట్టా డేనియల్ ప్రధాన కార్యదర్శి, శ్రీ యస్ రాయల్ సంయుక్త కార్యదర్శి, మిస్టర్ బి బెంజమిన్ కోశాధిపతి, నిబంధనావళిని తయారు చెయ్యడానికి, పత్రికకు చందాలు వసూలు చెయ్యడానికి, సంఘు అర్థికాభివృద్ధికి కృషిచెయ్యడానికి ప్రత్యేక ఉపసంఘాలు నియమింపబడ్డవి.

రాత్రి శ్రీ రత్నం భాగవతరుగారు "అయ్యప్రత" అనే హరికథాకాలక్షేపం చేశారు.

బహుభార్యాత్వ నిషేధశాసనం

వెంటనే అమలు పరచవలసిందిగా రాజోలు తాలూకా మహిళాసంఘం తీర్మానం

(మన విలేఖరి)

రాజోలు, నవంబర్ 15—

శ్రీమతి కవల రామేశ్వరమ్మగారి అధ్యక్షతను తాలూకా మహిళా సంఘ సర్వసభ్య సమావేశం నేడు మోరిగ్రామంలోని బాలికా పాఠశాలలో జరిగింది తాలూకా పలుతావులనుంచి 30 మంది ప్రతినిధులు, ప్రత్యేకాహ్వానంపై మరి కొందరు సమావేశానికి హాజరైనారు.

శ్రీమతి సహదేవ శారాదేవి మహిళాసంఘ నిర్మాణావశ్యకత, మహిళా సమస్యలను గురించి కొంతసేపు ముచ్చటించారు.

తరువాత నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. శ్రీమతి కవల రామేశ్వరమ్మగారు అధ్యక్షురాలుగా, శ్రీమతి ఎర్రా ప్రగడ లక్ష్మీదేవిగారు ఉపాధ్యక్షురాలుగా, శ్రీమతి గోపరాజు సత్యవతీదేవిగారు కోశాధికారిణిగా, మరి పదిమంది కార్యవర్గ సభ్యురాండ్రుగా ఎన్నుకోబడ్డారు.

నిమ్నజాతి పేదవిద్యార్థినులకు జీతాలు యిప్పించవలసిందిగాను, బహుభార్యాత్వ నిషేధ శాసనాన్ని వెంటనే అమలు జరపవలసిందిగాను, స్త్రీలకు పురుషులతో సమానంగా హక్కులను కలుగజేసే శాసనాన్ని జారుచేయుటకు అమలుజరపవలసిందిగాను, ప్రభుత్వంయాజమాన్యాన, చరఖా సంఘం యాజమాన్యాన ఖద్దరు ఉత్పత్తి వృద్ధిచేయించ వలసిందిగాను, హిందీ పరీక్షలకు యీ నగరంలో శాశ్వత పరీక్షాకేంద్రాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

స్వతంత్ర భారతంలో తొలి రాష్ట్రపతిగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఎన్నుకొన్నందులకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ తీర్మానం చేశారు.

తాలూకా మహిళాసంఘ కార్యాలయం మోరినుంచి మలికిపురం మార్చడానికి తీర్మానం చెయ్యబడింది.

విజయవాడ పట్టణకాంగ్రెస్ ఎన్నికలు

విజయవాడ, నవంబర్ 16—

నిన్న జరిగిన విజయవాడ పట్టణకాంగ్రెస్ సంఘం సర్వసభ్య సమావేశంలో శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎం. వెంకటేశ్వరరావుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ ఎస్. కోటేశ్వరరావుగారు, కార్యదర్శిగా, మిస్టర్ ఎ. జోనస్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ప్రొద్దుటూరు, నవంబర్ 14—

విజయవాడ తాలూకా కాంగ్రెస్ నాయకులు ప్రొద్దుటూరు గ్రామ కాంగ్రెస్ స్థాపకులు శ్రీ అప్పను సుబ్బారెడ్డిగారు విజయవాడలో 12వ తేదీన మిలిటరీ లారీ క్రిందపడి మరణించారు. ప్రొద్దుటూరు గ్రామకాంగ్రెస్ కార్యవర్గంవారు 14 వ తేదీన సమావేశమై ఆయన మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానంచేశారు.

నరాలబాధమూలంగా నిద్రలేనిచో

నిద్రలేకలోకి ఆరోగ్యం త్వరలో జారిపోతుంది. రాత్రి హాయిగా నిద్రపట్టాలంటే నరాలకు విశ్రాంతికావాలి.

శరీరానికి, మెదడుకు శక్తినే నరాలకుకూడా, సరియైన ఆహారం కావాలి. నిద్రించేముందు రుచ్యమైన ఒక కప్పు "ఓవల్‌టిన్" తాగితే మీకు హాయిగా నిద్రపట్టుతుంది. ఉదయాన మీరు ఉత్సాహంతో లేస్తారు.

"ఓవల్‌టిన్" మంచి బార్లీమాల్టుతో, శుభ్రమైన మీగడతేరిన పాలతో, ఆరోగ్యాభివృద్ధికి ముఖ్యమైన ప్రకృతి సిద్ధమైన విటమినులతో తయారుచేయబడినది. దీనితప్ప ఇతర పానీయాలు లేవు.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రాహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా)లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నం. 1205, మద్రాసు, బొంబాయి, కరాచీ, కలకత్తాలలో కూడా. మరియు ది ఇంగ్లీష్ అండ్ స్కాటిష్ జాయింట్ కో ఆపరేటివ్ హోల్‌సేల్ సొసైటీ లిమిటెడ్, కొచిన్ (మలబార్ కోస్టు).



కన్నికా బ్యాంక్ లిమిటెడ్

(పూర్వం "సిండికేట్ శ్రీ కన్నికాపరమేశ్వరి బ్యాంక్ లిమిటెడ్" పేరుతో వ్యవహరించిన సంస్థ)

హెడ్ ఆఫీసు: కోడంబాకం - మద్రాసు　　స్థాపన: 1930 లో
చెల్లింపబడిన మూలధనం　రూ. 4,50,000
రిజర్వు నిధి, ఇతర నిధులు　రూ. 2,05,500

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహిస్తారు. ఈ బ్యాంకుశాఖలు అన్ని శాఖలలోను ఈ క్రింది వడ్డీరేట్ల ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లు స్వీకరించబడుతాయి:

6 నెలలు, సంవత్సరానికి తక్కువ కానిచో	3½%
1 సంవత్సరం, రెండు సంవత్సరాలకు తక్కువకానిచో	4%
2 సంవత్సరాలు, మూడు సంవత్సరాలకు తక్కువ కానిచో	4½%

రూ. 5,000 అంతకు పైబడిన మొత్తాలకు, హెచ్చుకాలానికి ఫిక్సెడ్ డిపాజిట్లకు ప్రత్యేకపు రేట్లు.

ఎమ్. ఎస్. రామన్న, బి. కామ్. (ఆనర్సు)　కె. వి. సుబ్రహ్మణ్య చెట్టియార్,
అసిస్టెంట్ సెక్రటరీ.　మేనేజింగ్ డైరెక్టర్.

28-11-48 ఆదివారం సాయంత్రం గం॥ 6 లకు

రసికరంజని సభ

మైలాపూరు

శ్రీ పి. వి. రాజమన్నారువారి అధ్యక్షతమున

శ్రీ కృష్ణ తులాభారము

శ్రీ స్థానం నరసింహారావు.
రఘురామయ్య (ఈలపాట)
రామకృష్ణశాస్త్రి.
వంగర వెంకటసుబ్బయ్య,
శ్రీమతి విజయలక్ష్మి, గిరిజ, ఇందిర, అనసూయ

రేట్లు, పోషకులు.
టిక్కెట్టుకు రు. 10/-, 5/-, 3/-, 1/-
టిక్కట్లు ముందుగా:—
"నటన" ఆఫీసు,
1/62 శ్రీనివాస పెరుమాళ్ సన్నిధివీధి, రాయపేట
నాటకంరోజున హాలువద్ద దొరకును

అందానికి, మీ సహజ శిరోజ సంపదకు
"సుధాంశు"
కేశవర్ధనిని ఎల్లప్పుడు వాడుడు
ఆంధ్ర సోల్ ఏజంట్లు:—
స్వతంత్ర ఏజన్సీస్,
గవర్నరుపేట, విజయవాడ.

స్వదేశీ ఆభరణములు
10సం॥ గ్యారంటీ

మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ, నేతాజీ ఉంగరం. 3-2-0
రాళ్లఉంగరం. 2-12-0
600 ఆభరణముల తెలుగు పుస్తకము పార్సిలుఖర్చు 0-14-0 మాత్రం.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు
పోస్టుబాక్సు నెం 1.
చిలకలపూడి పోస్టు, మచిలీపట్టణం.

సపత్ అండ్ కో

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టుఖర్చులు అ 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 29 బీటు, మద్రాసు.

దివ్యసిందూరం తు 1కి రు. 8

సుఖవ్యాధులు, చర్మరోగములను నిర్మూలించి కొత్త రక్తమును పుట్టించును. రాజవైద్య: దుర్గు రాజయ్యగారి 226 రకముల ఆయుర్వేద ఔషధములు లభించును.
పెద్ద మొత్తం ఆర్డర్లకు కమీషన్ యివ్వబడును. ఏజంటు కావలెను - కేటలాగు ఉచితము

శ్రీధన్వంతరిఆయుర్వేదసదనము
ఇంజరం కాకినాడతాలూకా తూ.గో.జిల్లా

ఉబ్బసము

జర్మన్ కెమిస్టు డాక్టర్ కే. గోల్డుస్టీన్ చే తయారైన
పల్మోడాల్ విత్ ఎఫిడ్రిన్

ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు చెంచాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును. అన్ని మందుషాపులలోను దొరుకును 6 ఔన్సుల సీసా 1కి రు. 3-12-0.

ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్, సూర్యారావుపేట - బెజవాడ (సోల్ ఏజంట్లు)

రూపవాణి

ఫిల్ము పరిశ్రమాభివృద్ధి

శ్రీ రామ్ ఎల్. గర్గే ముఖ్యసూచన

ఇండియాలో చలనచిత్ర పరిశ్రమ ప్రారంభమై ఇప్పటికి 35 సంవత్సరాలు గడిచింది. ఈ 35 ఏళ్ళలోను పరిశ్రమ అభివృద్ధి చిత్రాల సంఖ్యలోనేకాని. "క్వాలిటీ"లో విశేషంగా కనిపించలేదని నిశ్చయంగా చెప్పవచ్చు.

సాలీనా తయారయ్యే చిత్రాలసంఖ్య దృష్ట్యా, మనదేశం ప్రపంచంలో హాలీవుడ్ కు తరువాతి స్థానాన్ని ఆక్రమించుకొంటుంది. యుద్ధానికి పూర్వం మనదేశంలో చలనచిత్రాల రాబడి సుమారు మూడుకోట్ల రూపాయలు.

1945-46 లలో ఈ రాబడి 11 కోట్ల రూపాయలకు హెచ్చింది. ఆ తర్వాత దేశంలో కల్లోలిత పరిస్థితిమూలంగా ఎనిమిది కోట్ల రూపాయలకు దిగిపోయింది.

1946-47 లలో రేగిన మతకలహాల మూలంగా పరిశ్రమ గట్టిదెబ్బ తిన్నది. అనేకమంది నిర్మాతలు చిత్రనిర్మాణ వ్యాపారాన్ని విరమించుకొన్నారు. పరిశ్రమలో ఏళ్ళ తరబడినవున్న నిర్మాతలుకూడా భారీగా కార్యకలాపాలు సాగించడానికి వెనుకాడుతూవచ్చారు. దీనిఫలితంగా పాడించే పాటలా అన్నట్లు ఒకేపద్ధతిలోని కథలు-ఒక దారి తెన్ను; విశిష్టత లేకుండా తయారౌతూ వచ్చాయి, చిత్రపరిశ్రమ జీవనాధారంగాగలవారు అనేకులు నిరుద్యోగులైనారు.

ఈ విధంగా ఒకప్రక్క పునాదులు కట్టుదిట్టంగా లేనప్పటికీ, పరిశ్రమ ప్రతినిధులు ఇది దేశంలోని పరిశ్రమలలో ఆరవస్థానమో, ఎనిమిదవ స్థానమో ఆక్రమించుకొంటున్నదని చెబుతారు.

కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలు శైశవావస్థలోని పరిశ్రమపట్ల సవతితల్లి ప్రేమ చూపుతున్నవని ఆరోపిస్తారు.

35 ఏళ్ళుగా వున్న పరిశ్రమ శైశవావస్థలో వున్నదనడం గాని, స్వయంపోషకంగా వుంటూ, తన చిక్కులను తాను సవరించుకొనలేని పరిశ్రమను ప్రధాన పరిశ్రమలలో ఆరవదనడం గాని సబబు కాదనే వారు కూడా కొందరు లేకపోలేదు.

దేశంలోని ప్రధాన పరిశ్రమలలో మొదటి స్థానం వ్యవసాయ పరిశ్రమది, దేశం ప్రజలలో నూరింట 78 మంది సంవత్సరంలో ఎనిమిది మాసాలపాటు దీనిలో పాల్గొంటారు, వ్యవసాయోపకరణాల నిర్మాణం, ప్రత్తి, చెరకు, వేరుశనగ, నువ్వులు, వాటి నూనెలు తయారుచెయ్యడం— ఇదంతా వ్యవసాయ పరిశ్రమ క్రిందే గణనకు వస్తుంది.

రెండవది రైల్వేలు; యుద్ధకాలంలో ఇవి తమ లాభాలలో కేంద్ర ప్రభుత్వానికి పది కోట్ల రూపాయల వరకు ఇచ్చినవి.

ఆ తరువాత వచ్చేవి బస్సు, మోటరు కార్ల మొదలైన "ట్రాన్స్‌పోర్ట్" పరిశ్రమ, గుడ్డలు, జనపనార, ఇనుము, ఉక్కు, బొగ్గు, లోహాలు, విద్యుచ్ఛక్తి, ఇంజనీరింగు, పొగాకు, తేయాకు, పంచదార, కాఫీ, లక్క, తోళ్ళు-ఇవిగాక ఓడలు, విమానాలు, కాగితం, సిమెంటు-పరిశ్రమలు ఇవి అన్నీ కూడా ఫిలిం పరిశ్రమలోవున్న వారికంటె ఎక్కువమందిని పోషిస్తున్నవి. ఇవి అన్నీకూడా ఫిలిం పరిశ్రమకంటె ఎక్కువ ఆదాయాన్ని సంపాదిస్తున్నవి.

కాగా ప్రధాన పరిశ్రమలలో ఒకటిగా అభివృద్ధి చెయ్యడానికి వీలున్నపరిశ్రమ అని మాత్రమే దీనిని పేర్కొనవచ్చు.

పునర్నిర్మాణం అవసరం

నిర్విచారంగా, నిర్భయంగా ప్రజలు పెట్టుబడి వాకర్షించదగు విధానాలపై ఈ పరిశ్రమను అభివృద్ధిచేసే పక్షంలో ఇది దేశంలోని ప్రధాన పరిశ్రమలలో ఒకటి కాగలదు.

అలా చెయ్యడానికి ముందుగా దేశంలోని నిర్మాతల సంఖ్యను 200 నుంచి పదికి తగ్గించడం యుక్తం. 200 మంది నిర్మాతలుకలిసి పది లిమిటెడ్ కంపెనీలుగా ఏర్పాటుకావచ్చు. ఒక్కొక్క కంపెనీ 50 లక్షలకు తక్కువకాకుండా మూలధనం పెట్టుకోవచ్చు.

దీనికిపిమ్మట ఈ కంపెనీలు "డిస్ట్రిబ్యూషన్" వ్యాపారాన్ని తమంతతామే సాగించాలి.

నిజానికి దేశంలో సాలీనా రమారమి 160 చిత్రాలు తయారవుతూవున్నాయి. ఇదేం చిత్రమోగాని, ఒక్క బొంబాయిలోనే 150 డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలున్నాయి. ఇవి తలొక చిత్రాన్ని పంచుకొంటాయి.

ప్రొడ్యూసర్లను నిలబెడుతున్నది మేమే అని ఈ డిస్ట్రిబ్యూటర్లు అంటారు. బాగానే వుంది కాని వీరి సాయంవల్ల ఒక ప్రొడ్యూసరుకూడా పైకి వచ్చి, స్వతంత్రంగా చిత్రనిర్మాణం సాగించగల పరిస్థితిలో పడకపోవడానికి కారణం?

ఏ ప్రొడ్యూసరైనా ఒకసారి డిస్ట్రిబ్యూటరుతో లావాదేవీలకు దిగితే— ఇక కలకాలం ఆ లావాదేవీలలో మునుగుతూ వుండవలసిందే.

ప్రొడ్యూసర్లంతా ఏకమై, పది పెద్ద కంపెనీలుగా ఏర్పడి, డిస్ట్రిబ్యూషన్ కూడా తామే సాగిస్తే ఎంతైనా లాభంవుంటుంది. అనేకనగరాల్లో అమలున వున్న దురలవాట్లు—విడుదల సౌలభ్యం కోసం అదనంగా రహస్యంగా డబ్బు (బ్లాక్‌మనీ) చెల్లించే బాధలు తొలగుతాయి.

ఇష్టమైతే డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీలకు కూడా ఈ కంపెనీలలో తమ డబ్బును పెట్టుబడి పెట్టడానికి అవకాశమీయవచ్చు. వారి వ్యాపారానుభవ సౌకర్యాల ననుభవించవచ్చు.

ఈవిధంగా "కంబైన్"లు గా ఏర్పరచడం సాధ్యపడని పక్షంలో, ఎక్కువగా థియేటర్లున్న ఎగ్జిబిటర్ల కంపెనీ దేనితోనైనా ఒక ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.

ఉదాహరణకు బొంబాయిలో వెస్టర్న్ ఇండియా థియేటర్స్ లిమిటెడ్ వున్నది. కంపెనీ క్రింద అనేక థియేటర్లున్నవి. కొత్తథియేటర్లను కట్టించరాదని ప్రభుత్వం ఇప్పుడు ఉత్తరువు చెయ్యడం వల్ల ఇటువంటి కంపెనీ ఉత్తమ చిత్రాలను తయారుచేసే నిర్మాతలకు పెట్టుబడి పెట్టవచ్చు.

బ్రిటన్‌లో అలెగ్జాండర్ కోర్డా, ఆర్థర్ రాంక్ లు పరిశ్రమను అభివృద్ధిచేసిన తీరుచూస్తే, ఈ రెండు మార్గాలలోను ఏదైనా పరిశ్రమను సరియైనదారిలో పెట్టగలదని నిశ్చయంగా చెప్పవచ్చు.

ప్రొజెక్టరులు : ముడిఫిల్ము

చిత్రనిర్మాణానికిముందు పునాదులు బలపడ్డ పిదప, ప్రొజెక్టరుల నిర్మాణంపట్ల దృష్టిని కేంద్రీకరించవలసివుంది.

35 మిలిమీటర్ చిత్రాలు, 16 మిలిమీటర్ చిత్రాలను ప్రదర్శించే ప్రొజెక్టరులు—ఏవో కొన్ని భాగాలు తెప్పిస్తే ఇండియాలోనే తయారుచెయ్యవచ్చు.

గత యుద్ధకాలంలో ప్రొజెక్టరులను తాము ఇక్కడనే తయారుచెయ్యగలమని కొన్ని కంపెనీలు ప్రభుత్వానికి వాగ్దానంచేశాయి కూడా. అయితే నాటి వాగ్దానం యుద్ధానంతరం విస్మృతమై పోయినట్లుంది.

ప్రభుత్వం కొంత వ్యవధితో గడువుపెట్టి, ప్రొజెక్టరుల దిగుమతి నిషేధిస్తేనేకాని ఈ ప్రయత్నం తిరిగి జరగదేమో.

ప్రొజెక్టరుల నిర్మాణం ఇక్కడనే కొనసాగి దేశంలోని సినిమా థియేటర్ల సంఖ్య 5,000 కు హెచ్చినపుడు ఫిల్ము పరిశ్రమ ప్రధాన పరిశ్రమలలో ఒకటి కావడానికి దగ్గరపడుతున్నదని చెప్పవచ్చు.

ముడిఫిల్మును మనదేశంలో ఉత్పత్తి చెయ్యడానికి అవకాశాలున్నవని ప్రభుత్వం గుర్తించింది. అయితే దేశంలో వాడకమయ్యే ముడిఫిల్ము—ఫిలింఫ్యాక్టరీ నిర్మాణానికి ఉత్పత్తి కావలసిన ముడి ఫిల్ము వరుసలో నూరింట 26 వ వంతులు మాత్రమే అయినందున, ఫ్యాక్టరీ నిర్మాణాన్ని గురించి ఇంకా వెనుకాడుతున్నట్లున్నది.

పరిశ్రమ ఖాళీ-నిర్మాతల చేతిలోనేవుంది. నిర్మాతలు స్వతంత్రంగా, చెదురుగా సాలుకు ఏ ఒకటి రెండు చిత్రాల నిర్మాణంతోనే తృప్తిపడి, లాభం వస్తే, ఆనందించి, నష్టం సంభవిస్తే క్రుంగిపోకుండా-వదిసుంది ఏకమై, ఒక క్రమబద్ధమైన విధానాన్ని అనుసరించి, ప్రజాభిరుచులను ఉన్నత స్థాయికి గొనిపోగల చక్కని చిత్రాలను నిర్మించడంవల్లనే, పునాదులు బలపడి, పరిశ్రమ సుస్థిరం కాగలదు. ప్రధాన పరిశ్రమలలో ఒకటని పించుకోగలదుకూడా,

("భారత్‌జ్యోతి"నుంచి)

జెమినీవారి "చక్రధారి" చిత్రంలో శ్రీమతి సూర్యప్రభ

చిత్రజగతి

బొంబాయి ఫేమస్ పిక్చర్స్‌వారు "మురళీవాలా" అనే చిత్రం తయారుచేస్తున్నారు.

బొంబాయి శ్రీ విజయ పిక్చర్స్‌వారు "సీతాస్వయంవరం" విడుదలచేశారు. ఈ చిత్రంలో దుర్గాఖోటే, అనంతమరాఠే, బేబీ శకుంతల నటించారు.

ప్రకాష్ పిక్చర్స్‌వారు శోభనసమర్థ, ప్రేమ అదీబ్, చంద్రమోహన్, అమీర్ కర్నాటకి మొదలైనవారితో తయారుచేసిన "రామబాణ్" చిత్రం త్వరలోనే విడుదల కాబోతున్నది.

డన్‌లప్‌కంపెనీ డాక్యుమెంటరీ చిత్రాలు

టైర్ల నిర్మాణంలో ప్రసిద్ధిపొందిన సంస్థ చిత్ర చరిత్ర

డన్‌లప్ మోటార్ టైరు కంపెనీవారు తమ కంపెనీ వజ్రోత్సవాల సందర్భాన రెండు డాక్యుమెంటరీ చిత్రాలను మొన్న మంగళవారందునా "న్యూగ్లోబ్" థియేటర్‌లో పత్రికా ప్రతినిధులకు ప్రదర్శించారు.

వీటిలో మొదటిది లండన్ వెరైటీ ఫిలిమ్స్ వారు తయారు చేసినట్టిది. దీనిపేరు "ఫార్ హార్సెస్."

ఈ చిత్రంలో డన్‌లప్ కంపెనీ ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామానికి ఏ విధంగా తోడ్పడినదీ చూపబడింది.

విమానాల ఇంజన్‌లకు టైర్ల అమరిక, వైమానికులకోసం ప్రత్యేకంగా రబ్బర్ డింగీల నిర్మాణం ఏవిధంగా కొనసాగినదీ, కంపెనీ ఏవిధంగా ముడిపదార్థాలకోసం క్రొత్త క్రొత్త ప్రయత్నాలు చేసినదీ ఈ చిత్రంలో మనంచూస్తాం.

రెండవ చిత్రం పేరుపొందిన ఎడ్వర్టైజింగ్ ఏజన్సీ డి. జె. కీమర్ అండ్ కంపెనీవారు తయారుచేసినట్టిది. దీనిలో సాగంజ్‌లోని కంపెనీ ఫ్యాక్టరీ, అక్కడ సాగుతున్న టైర్ల ఉత్పత్తి విధానాలు కనిపిస్తాయి.

ఫ్యాక్టరీలో 4,000 మంది భారతీయులు పనిచేస్తున్నారు. పెట్టుబడి-భారతీయులదే.

మధురనుంచి ప్రత్తినూలును, తిరువాన్కూర్ నుంచి రబ్బరును తెప్పించుకొని వాటితో ఎలా టైర్లు తయారుచేసేది చక్కగా చూపించారు.

ఇండియాకు ఏ విధంగా ఇదివరలోవలెనే ఇకను పైనకూడా కంపెనీ సాయం చెయ్యగలదో వివరిస్తూ, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ ఎఫ్. ఒక్. ఎం. పెర్గుసన్ యిచ్చిన సందేశంలో "జూబిలీ" చిత్రం సమాప్తిచెందుతున్నది.

డన్‌లప్ కంపెనీ బహు పురాతనమైనది. జె. బి. డన్‌లప్ (ఆయన వెటర్నరీ డాక్టర్) కంపెనీని 1888 లో స్థాపించారు.

అప్పటిలో సైకిళ్ళటైర్లు గట్టిగా వుండేవి. రోడ్డు మీద పోతుంటే కుదుపు ఎక్కువగా వుండి, సైకిలు త్రొక్కేవారికి ఎంతో కష్టంగా వుండేది.

ఆయన అది గమనించి గాలిని నింపుకొనే "న్యూ మాటిక్" టైర్లను కనిపెట్టారు. దీనితో కుదుపులేకుండా, సుఖంగా సైకిలు త్రొక్కడానికి వీలైంది

సైకిల్ ప్రయాణంపట్ల, ఉపయోగంపట్ల ప్రజలలో ఆసక్తి హెచ్చింది.

ఈ కొత్త రకం టైర్లను ఆయన పేటెంట్ చేశారు. ఆ తర్వాత కంపెనీ మోటారు కార్లకు టైర్లుకూడా తయారుచెయ్య సాగింది. ఇది ఈనాడు బ్రహ్మాండమైన పరిశ్రమగా వృద్ధిపొందింది.

కంపెనీ స్థాపించి ఇప్పటికి 60 సంవత్సరాలైనందున బ్రిటన్‌లో వజ్రోత్సవం, ఇండియాలో స్థాపించి 50 సంవత్సరాలైనందున స్వర్ణోత్సవం కంపెనీ జరుపుకొంటున్నది.

ఈ స్వర్ణోత్సవ సందర్భంలోనే సంస్థ అపూర్వాభివృద్ధిని, పారిశ్రామిక రంగంలో చేసిన అసాధారణమైన కృషిని ఎంతో ఆకర్షణీయంగా చూపిన డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శన జరిగింది.

సాయంకాలం కంపెనీ మానేజరు మిస్టర్ ఒక్‌హాం పత్రికా ప్రతినిధులకు కన్నిమరా హోటల్‌లో చేసిన విందుతో నాటి కార్యక్రమం ముగిసినవి.

చక్రధారి

జెమినీవారు తయారుచేసిన "చక్రధారి" చిత్రం డిసెంబర్ మూడవతేదీని విడుదల కానున్నది.

"భక్త గోరాకుంభర్" జీవిత చరిత్ర ఇతివృత్తంగా తయారైన ఈ చిత్రంలో నాగయ్య, పుష్పవల్లి, నారాయణరావు నటించారు.

మద్రాస్, నవంబర్ 19—

మద్రాస్ ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామి రెడ్డియార్, మంత్రులు శ్రీ కళా వెంకట్రావుగారు, బెజవాడ గోపాలరెడ్డిగారు జయపూర్‌లో జరిగే కాంగ్రెసు మహాసభకు హాజరవుతారు.

కల్లుగీత గీసేవారికి వసతి సౌకర్యాలు

తాంబరంలో ఏర్పాటు చెయ్యదలచామని మంత్రి గురుపాదం వివరణ

మద్రాస్, నవంబర్ 18—

పనిపాటలు పోయిన కల్లుగీత గీసేవారికి (చెన్నపురిలో వసించెవారు) తాంబరంలోని ఒక విశాలమైన ప్రాంతంలో ప్రభుత్వం వసతి సౌకర్యాలు చూపదలచిందని నేడు మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో మద్యనిషేధ శాఖామంత్రి డాక్టర్ గురుపాదం, డాక్టర్ వి. కె. జాన్ ప్రతిపాదించిన అడ్జర్నుమెంట్ తీర్మానంపై ప్రసంగించిన సందర్భంలో వెల్లడించారు.

నేటి సమావేశానికి కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు అధ్యక్షత వహించారు.

మద్యనిషేధం అమలుపరచడంవల్ల పనులు పోయిన కల్లుగీత గీసేవారికి ప్రభుత్వం ఉద్యోగాలు చూపకపోవడంవల్ల ఆవర్గంవారు అర్థికంగాపడుతున్న యిబ్బందులపై చర్చ జరపాలని డాక్టర్ జాన్ ఒక అడ్జర్నుమెంట్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానిపై కొంత చర్చ జరిగింది. చర్చకు మంత్రి గురుపాదం సమాధానమిస్తూ చెన్నపురిలోని కల్లుగీత గీసేవారికి పనులు చూపడం ఎంత క్లిష్ట సమస్యగా పరిణమిల్లిందో వివరించి, కాయకష్టం చేయవలసిన పనులకు వారు అంగీకరించడంలేదనీ, నిపుణులు కానివారనే కారణంచేత పరిశ్రమదారులు వారికి పనులివ్వడంలేదని అన్నారు. అందేత బుట్టలల్లడం, జున్నుపేనడం, నేత నేయడం మున్నగు చిన్న పరిశ్రమలలో వారిని నియమించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు.

మద్యనిషేధం మూలంగా పనిపాటలు పోయినవారు రాష్ట్రం మొత్తంలో దాదాపు 80,000 మంది వుంటారని, చెన్నపురిలో వీరి సంఖ్య నాలుగు వేలని విదితం చేశారు

పనిపాటలు పోయినవారందరికీ తిరిగి పనులు చూపడానికిప్రభుత్వం తమశాఖలద్వారా, అనధికారవర్గాలద్వారా కృషిచేస్తున్నదని హామీయిచ్చారు.

అడ్జర్నుమెంట్ ప్రతిపాదనపై చర్చ జరిగిందికాని, ఎట్టి నిర్ణయాలు చేయబడలేదు.

మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ

జనవరి మూడవ వారంలో సమావేశం

మద్రాస్, నవంబర్ 19—

మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ వచ్చే జనవరి మూడవ వారంలో సమావేశం కావచ్చునని తెలుస్తున్నది. డిసెంబర్‌లో అసెంబ్లీ సమావేశం జరగదట.

తుంగభద్ర ప్రాజెక్టుమూలంగా భూముల ముంపు

నష్టపరిహార విషయమై మద్రాసు ప్రభుత్వం వివరణ

మద్రాసు, నవంబర్ 19—

మద్రాసుప్రభుత్వం పబ్లిక్‌వర్క్సు శాఖవారు ఈ క్రిందిప్రకటన చేశారు:

తుంగభద్ర ప్రాజెక్టును నిర్మించినప్పుడు మునిగిపోయే భూములవిషయంలో చెల్లించే నష్టపరిహారం ఎంతమాత్రం సరిపోదని తుంగభద్ర ప్రాజెక్టు రిలీఫ్ కమిటీవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసివున్నారు.

వారి విజ్ఞప్తిని గురించి జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఆభూములకు 1941 లో వున్న ధర (మార్కెటురేటు) ప్రాతిపదికపై నష్టపరిహారం చెల్లించాలని ఉత్తరువు జారీచేశారు. అదీకాక వారికి ఈ విధంగా నష్టం కలుగుతున్నందుకు పైధరలో నూటికి 75 వంతులను (విచారణకు 15% చొప్పున అయ్యే వ్యయంతోకలిపి) అదనంగా చెల్లించాలనికూడా ప్రభుత్వంవారు సూచించారు.

"ఇక భవనాలు, వృక్షాల విషయంలో నష్టపరిహారం చెల్లింపు విషయంలోకూడా ఇదే సూత్రం అనుసరించబడుతుంది.

ఈ రీతిగా ఉత్తరువులు జారీచేయబడిన మీదట పై రిలీఫ్ కమిటీవారు వారికి అదనంగా ఇచ్చే నష్టపరిహారం సరిపోదనీ, దానిని మరికొంత హెచ్చించవలసిందనీ, ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. అంతట ప్రభుత్వంవారు ఈ విషయాన్ని పునరాలోచించి, నష్టపడినవారికి భూముల విలువలో నూటికి 75 వంతుల చొప్పున అదనంగాఇచ్చే పరిహారాన్ని 85 వంతుల చొప్పున చెల్లించాలని ఉత్తరువులు జారీచేశారు. అయినా, మునిగిపోనున్న ప్రాంతంలోని రైతులకై తలపెట్టబడిన కాలనైజేషన్ ప్రణాళిక స్థిరపడేవరకు, ఇలా అదనంగా నష్టపరిహారం చెల్లింపును భవనాల విషయంలో మాత్రం నిలిపివుంచవలసిందని ప్రభుత్వంవారు సూచించారు. తుంగభద్ర ప్రాజెక్టు నిమిత్తం భూముల స్వాధీనపు చట్టంలో 4 (1) వ సెక్షన్ కింద 1941—1942 లో కొన్ని భూములను స్వాధీనపరచు కుంటున్నట్లు ప్రకటించబడినది. ప్రస్తుతం ఆ భూములు మునిగిపోయే ప్రాంతాల కిందికి, వస్తాయా, రావా అనే సమస్యతో నిమిత్తం లేకుండా, ఆ ప్రకటన కిందికి వచ్చే అన్నిభూముల విషయంలోను ఇలా ప్రస్తుతం హెచ్చుచేసిన రేటు ప్రకారం అదనంగా సొమ్ము చెల్లించవలసిందని ప్రభుత్వం ఉత్తరువు జారీచేశారు.

డీసెల్ బస్సుల నిమిత్తం 8 లక్షల వ్యయం

మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి వివరణ

మద్రాసు, నవంబర్ 19—

ఇటాలియన్ కంపెనీవద్ద కొన్న 25 డీసెల్ బస్సులకు ప్రభుత్వం రూ. 8,67, 104-6-4 లు చెల్లించిందనీ, ఈ మొత్తంలో కస్టమ్సుడ్యూటీ చేర్చబడలేదనీ నేటి కౌన్సిల్ సమావేశంలో రవాణా శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాల్ రెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానం చెప్పిన సందర్భంలో వివరించారు.

ఇప్పు డీబస్సులు చెన్నపురిలో ప్రజల సౌకర్యార్థం వినియోగించబడుతున్నవి.

మరొక ప్రశ్నకు బదులు పలుకుతూ డీసెల్ బస్సుల మరమ్మత్తుకు ఒక ఇంజనీరును చెన్నపురిలో వుంచవలసిందిగా ఆ కంపెనీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని తెలియజేశారు.

సొండూరు పరిపాలన

"సొండూరులోని మాజీ ప్రభుత్వోద్యోగులు అడ్మినిస్ట్రేటర్ వుత్తరువులను పాలించలేదా? అందుకు గల కారణాలు. వాటిపై తీసుకొన్న చర్యలు తెల్పగలరా?" అని శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ ప్రశ్నించారు. ఈ విషయమై తమకెట్టి వార్తలు రాలేదని ప్రధాని రామస్వామి రెడ్డియార్ తరపున ఆహారశాఖామంత్రి డాక్టర్ రాజన్ సమాధానం చెప్పారు.

భవిష్యద్వాణి

మీ విషయమై 1948-49 సం॥లో ఏమి జరుగబోవును?

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని మీ సరియైన దశ్య గురించిన్ని మీకు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని మీ కిష్టమగు ఒక పుష్పము పేరున్ను మీవు వ్రాయు తేదీ వేళ వివరమున్ను మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసివంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితి మూలముగా మేము గుణింతి. మీవు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, మీ ఉద్యోగము విషయముకో మంచి చెడ్డలు మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్మానములు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాత్తైనిన్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4- లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి పి ఖర్చులు ప్రత్యేకము). దుష్టగ్రహము లేపైన ఉన్న యెడల శాంతిచేయు విధానము కూడా తెలుపుదుచేయుదమగును వివరములు మా పూవిపైని పంపబడును మేము పంపిన ఫోగట మీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయుదుము. ఒకసారి పరీక్షించి చూడుడు. పండిట్ దే. దత్‌శాస్త్రి, రాజజ్యోతిషి, (ఏ. పి. ఎం.) కర్తర్‌పూర్ (ఇ. పి)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A.P.M.) KARTARPUR. (E.P)

For Freshness For Fragrance

ఉత్సాహానికి - ఊరటకానికీ, యశ్వంత శాండల్ సబ్బులోని స్వచ్ఛమైన చందన తైల పరిమళం మీకు ఆనందం కలిగించగలదు చల్లదనాన్ని, హాయిని, సంతృప్తిని కలిగించే యశ్వంత శాండల్ మీకు తగిన టాయిలెట్ సబ్బు.

యష్వంత్ చందన సబ్బు

A PRODUCT OF YESHVANT SOAPS & CHEMICALS LTD.
SOLE DISTRIBUTORS:- A.R.CASIKAR & CO., 35, THAMBU CHETTY STREET, MADRAS. 1.

ఆంధ్రదేశంలో డీలర్లు: ది హింద్ ట్రేడ్స్ అండ్ ఏజెన్సీస్, 10, సుంకువార్ అగ్రహారం, మద్రాసు-2
తిరుచినాపల్లి మధుర జిల్లాలకు: ది మైసూరు మెర్కంటైల్ ఏజెన్సీ, ఫోర్ట్ స్టేషన్‌రోడ్, తిరుచినాపల్లి.

సుకుమార రసాయనం.

మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, బోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.

కాంపిలు ప్యాకెట్టు 0-2-6
8 తులములడబ్బా 1కి 1-4-0
డజను పెట్టె 1-8-0
ప్రతి షాపులో దొరకును.

మార్తాండ ఆయుర్వేద ఫార్మసీ-రాజమండ్రి.

ఈ నెల 19 వ తేదీనుండి విజయవంతముగ ★ **4 వ వారము**

బ్రాడ్వేలోను - గెయిటీలోను

వాహినివారి **యోగి వేమన** (తెలుగు)

రోజుకు 3 ఆటలు: మ. 2-30; సా. 6-0; రాత్రి 9-30.
ప్రతివారపు స్పెషల్ దినము:
గెయిటీలో - మంగళవారము — బ్రాడ్వేలో - బుధవారము
ఇది రత్నా పిక్చరు వారి విడుదల

An Elegant WRIST WATCH

దీపావళి బహుమతి: స్విస్ రిస్టువాచీలు. నరసమైన ధర. బ్రైట్ క్రోమియం కేసు రు. 16. సెకండుతో రు. 18. సెకండ్ రేడియంతో రు. 20. సెంటర్ సెకండ్ రు. 22. రేడియం డయల్ రు. 24. ప్యాకింగ్ పోస్టేజి ఉచితం. ఎతిదీ 2 సం॥ గ్యారంటీ. (ApM)

A Wonderful Bargain **PREM SHANKAR & CO.**
WATCHES & CLOCKS SPECIALISTS, AISHBAGH, LUCKNOW

క్రిష్టమస్‌కి బహుమతులు! గ్యారంటీ కంపెనీ!!

రూ. 26,000 గెలవండి!

గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 1291 పోటీ నెం. A

దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచబడినది. సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు. 6,000 లు రెండవ బహుమతి. మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు. 2,500 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతిన్నీ, ఎచ్చు చతురములు పంపినవారికి రు. 500 ఐదవ బహుమతిన్నీ యివ్వబడును.

50

పోస్టుచేయుటకు ఆఖరు దినము **4-12-48** ఫలితములు **14-12-48**

ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0
6 చతురములకు రు. 5-0-0

ఈ చతురములో 5 మొదలు 20 వరకు గల సంఖ్యలు వాటి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 50 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డర్‌ద్వారాగాని పంపి, తెల్ల కాగితంపైని యెన్నిచతురములైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను. ఫలితములకు 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను. ప్రవేశ రుసుములనుబట్టి పై బహుమతుల సొమ్ము మార్చబడును ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 4-12-48 తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు, సొమ్ము కట్టవచ్చును.

మొత్తం 46

11	12	5	18
6	17	8	15
16	7	14	9
13	10	19	4

మనియార్డర్లు, చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను:

THE NATIONAL TRADING COMPANY (A.P.).
Shop No. 4, 80, Sembudoss Street, MADRAS 1.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 276
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
22-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

హిందీ సంతకం: తొలిసారిగా ఇండియా చర్య

పారిస్, నవంబర్ 20— యుద్ధానంతరం డ్రగ్ కంట్రోల్ (మందుల కంట్రోల్) ఒడంబడికపై ఇండియా ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ హిందీలో సంతకం చేసింది. అంతర్జాతీయ ఒడంబడికలపై ఇండియా ప్రతినిధి జాతీయభాషలో సంతకం చేయడమేమి, ఇండియాతరఫున ఇట్టి ఒడంబడికలపై ఒక మహిళ సంతకం చేయడమేమి ఇదే తొలిసారి.

అమెరికన్ సైనిక సహాయానికి మార్షల్ చాంగ్ విజ్ఞాపన

చైనాను కమ్యూనిస్టుల బారినుంచి రక్షించడానికి ఇతోధిక సహాయం కావాలని మొర

అట్లీతో నెహ్రూ సమాలోచనలు

కామన్ వెల్త్ తో ఇండియా సంబంధం విషయమై చర్చలు సాగుతున్నవట

న్యూఢిల్లీ, నవంబరు 20— లండన్ నుంచి తిరిగివచ్చిన అనంతరం(?) పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ సభ్యులతోను, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులతోను, మంత్రివర్గంలోని తన సహచరులతోను కామన్ వెల్త్ తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాల సమస్యను గురించి ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ సమాలోచనలు జరుపుతున్నారు.

వీరితో మాత్రమే కాక, ఈ విషయమై ఇతర డొమినియన్ల నాయకులతో ఆయన సంప్రదించడానికి వీలుగా బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీతోకూడా పండిట్ నెహ్రూ సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

కామన్ వెల్త్ తో ఇండియన్ రిపబ్లిక్ చేసుకొనగల స్నేహపూర్వక ఒడంబడికలు ఇంతవరకు ఊహించబడుతున్న కామన్ వెల్త్ స్వరూపాన్ని పూర్తిగా మార్పు చేయగలవు కనుక బ్రిటిష్ ప్రధాని తదితర డొమినియనుల నాయకులతో సమాలోచనలు జరపడం అత్యవసరమని భావించబడుతున్నది.

భావిలో కామన్ వెల్త్ తో ఇండియా వుండవలసిన సంబంధ బాంధవ్యాలనుగురించి ఒక ప్రణాళిక ముసాయిదా సిద్ధమైవున్నట్లు నేడు ఇక్కడ తెలిసింది. ఈ ప్రణాళికనుగురించి ఢిల్లీలో నెహ్రూగారు చర్చించుతుంటూ, లండన్ లోని ఉన్నతవర్గాలతో కూడా చర్చలు జరుపుతుండడంచేత దానిని తుదిరూపంలో(?) ఇంకా నిర్ణయించలేదు. అయితే, ఇది కేవలం ముసాయిదా మాత్రమేనని, అందులో ఒక్క అక్షరంకూడా తుది నిర్ణయంగా పరిగణించడానికి వీలులేదని అధికారవర్గాలవారు అంటున్నారు.

లండన్ లో బ్రిటిష్ ప్రధాని అట్లీతోను, సర్ స్టాఫర్డ్ క్రిప్సుతోను, మరికొందరు డొమినియనుల నాయకులతోను ప్రధాని నెహ్రూగారు జరిపిన సమాలోచనలదృష్ట్యా ఈ ముసాయిదా తయారు చేయబడినట్లు తెలుస్తున్నది.

కామన్ వెల్త్ తో ఇండియన్ రిపబ్లిక్ స్థానాన్ని నిర్ణయిస్తూ ఒక్క ఫార్ములా ఈ ప్రణాళికలో లేదని, కామన్ వెల్త్ తో ఇండియా సన్నిహిత సంబంధాలకు దోహదం చెయ్యదగు వివిధ మార్గాలు ఇందులో సూచింపబడినవని తెలుస్తున్నది.

ఇండియా అంతరంగిక, విదేశాంగ విధానాలకు ఎలాంటి అంతరాయం సంభవించకుండా కామన్ వెల్త్ లో అది సభ్యత్వాన్ని కలిగివుండడానికి ఇందులో కొన్ని మార్గాలు సూచించబడి వుంటాయని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. వివిధ మార్గాలను గురించి విస్తారంగా చర్చలు జరుగుతున్నవని, అవి అంతిమ స్వరూపానికి వచ్చేసరికి మరి కొంతకాలం పట్టవచ్చుననికూడా అభిజ్ఞవర్గాల అభిప్రాయం.

బ్రిటన్ తో ఇండియా పరస్పర సన్నిహిత సంబంధ బాంధవ్యాలకు తగు ఒడంబడిక చేసుకోవడం, కామన్ వెల్త్ తో సంబంధం తెగిపోకుండా చేయడానికిగాను "ద్వంద్వపౌరసత్వ" విధానాన్ని ఆమోదించడం ప్రణాళికలో సూచించబడిన మార్గాలలో కలవని తెలుస్తున్నది.

బ్రిటన్ తో సంధి చేసుకోవడమే సంభవిస్తే అంతర్జాతీయ రంగంలో అది ఇండియాకు ప్రతిబంధకంగా పరిణమించగల అవకాశం లేకపోలేదన్న అనుమానంపై మొదటిమార్గంవల్ల అంతగా సుముఖత్వం గోచరించడంలేదట.

ఇకపోతే, ప్రస్తుతానికి "ద్వంద్వ పౌరసత్వ" విధానాన్ని ఆమోదించవచ్చునని, ఇందుమూలంగా కామన్ వెల్త్ తో మాత్రమేకాక కామన్ వెల్త్ దేశాలలోను, కాలనీలలోను వున్న భారతీయులతో కూడా ఇండియా సంబంధం వుండవచ్చునన్న అవకాశమే ఇందుకు కారణమని తెలుస్తున్నది.

కామన్ వెల్త్ లోని స్వతంత్రదేశాల పౌరులకు ఆ దేశంలో పౌరసత్వం మాత్రమేకాక, కామన్ వెల్త్ దేశాలన్నింటిలోను కూడా పౌరసత్వం "ద్వంద్వ పౌరసత్వ" విధానం ద్వారా సిద్ధించగలదని, ఈ సంవత్సరం ప్రారంభంలో బ్రిటన్ లో ఆమోదించబడిన "బ్రిటిష్ జాతీయ పౌరసత్వం" బిల్లుకు ఈ విధానమే ప్రాతిపదిక యని తెలుస్తున్నది. ఇట్టి బిల్లునే ఇండియాకూడా ఆమోదించడం ద్వారా ద్వంద్వ పౌరసత్వ విధానాన్ని అది అనుసరించ వచ్చునట.

ప్రస్తుతం ఇంగ్లండు సింహాసనంతో ఇండియాకు గల సంబంధ బాంధవ్యాలు ఇండియా రిపబ్లిక్ ప్రతిపత్తిని పొందగనే తెగిపోగలవు. కాగా అప్పటినుంచి విదేశాలలో ఇండియా రాయబారుల నియామకాన్ని ఇంగ్లండురాజు ఆమోదించవలసిన అవసరం వుండదు. అప్పటినుంచి వారు ఇంగ్లండు రాజు ప్రతినిధులుగా పరిగణింపబడరు కూడా. అయితే ఇంగ్లండురాజు కామన్ వెల్త్ ప్రథమపౌరుడు కావడంచేత కామన్ వెల్త్ లో సభ్యత్వంగల అన్ని దేశాలలోను ఆయనే తొలి పౌరుడుగా పరిగణింపబడగలడు.

ఇండియాలోని కామన్ వెల్త్ దేశాల పౌరులకు సంబంధించిన విషయాలలో ఇండియా రిపబ్లిక్ అధ్యక్షుడే ఇంగ్లండు రాజు ప్రతినిధిగా పరిగణించడానికి గల అవకాశాలు పరిశీలించబడుతున్నవి. బహుశా ఈ విషయాన్ని గురించి ఇంగ్లండు రాజు ఒక ప్రకటన చేయవచ్చు.

డిసెంబర్ 1 వ తేదీన పాకిస్థాన్ ప్రధాని కరాచీ ప్రయాణం

ఢాకా, నవంబర్ 19— పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ డిసెంబర్ 1 వ తేదీన కాకుండా డిసెంబర్ 2 వ తేదీన బయలుదేరి కరాచీ వెళ్ళగలడని తెలుస్తున్నది. కరాచీ వెళ్లేముందు పాకిస్థాన్ ప్రధాని ఢాకా రేడియోలో ప్రసంగించగలడట.

సుచౌ రంగంలో తమసేనలు గెలుస్తున్నట్లు నాన్ కింగ్ ప్రకటన

వాషింగ్టన్, నవంబర్ 20— కమ్యూనిస్టులకు వశమైపోకుండా చైనాను రక్షించడానికి యునైటెడ్ స్టేట్స్ ఇతోధికమైన ఔదార్యంతో ఇతఃపూర్వంవలె పరోక్షంగాగాక, ప్రత్యక్షంగా సంపూర్ణ సైనిక సహాయం చెయ్యడం—ఏ ఒడుదుడుకులు లేకుండా తమ కరెన్సీని నిలకడచేసుకొనే నిమిత్తం ఇంకా మరి కొంత ద్రవ్యాన్ని ఋణంగా ఇచ్చి సహాయపడడం అత్యవసర మని జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ తమతో చెప్పినట్లు అక్కడి పరిస్థితిని పరిశీలించడానికి వెళ్ళి తిరిగి వచ్చిన ఉపసంఘం వారు అమెరికన్ సెనేట్ కేటాయింపుల సంఘానికి నేడు నివేదించారు.

"అక్కరకు అందకుండా పోకకు(?) పొందకుండా ఏదో కొంత ద్రవ్యాన్ని-కొంత యుద్ధ సామగ్రిని అడపా, దడపా యిచ్చి, కమ్యూనిజానికి బలికాకుండా చైనాను రక్షించడం అసంభవం. చేయదలచుకొంటే సంపూర్ణ సహాయం చెయ్యాలి. లేదా అసలే మానివేయాలి. ఇంతకుమించి వేరొక మార్గం లేనేలేదు," అని కూడా వీరు అన్నారు.

ఈ రోజున నాన్ కింగ్ లోని చైనీస్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం నేడు ఒక ప్రకటన చేస్తూ, తమ సైన్యాలు తీవ్రంగా పోరాడుతూ సుచౌ చుట్టూ మరికొంతదూరం కొత్తగా పురోగమించినవన్నది. సుచౌదగ్గరనే ఈ వారారంభంలో కమ్యూనిస్టులు జరిపిన ముట్టడులను ప్రభుత్వ బలాలు చెదరగొట్టినవి.

ఫిరంగి(?), వైమానిక, కవచరథ దళాల సన్నిహిత సహకారంతోనే, తమ బలాలు సుచౌదగ్గర కొత్త విజయాలను సాధించినవని చైనీస్ ప్రభుత్వ సైనిక ప్రధాన కార్యాలయం తన ప్రకటనలో పేర్కొన్నది.

నగరానికి తూర్పుగావున్న కొన్ని ముఖ్యమైన మిట్టలను చాంగ్ కై-షేక్ సైనికదళాలు పునరాక్రమించుకొన్నవని ప్రభుత్వవర్గాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. ఉభయపక్షాల సేనలమధ్య సుచౌ చుట్టూ ఇప్పటికీ భయంకర యుద్ధాలు జరుగుతున్నవి.

సుచౌకు ఉత్తరంగా 15 మైళ్ళ దూరంలోని సాన్ పాపో(?) రైల్వేస్టేషన్ ను ప్రభుత్వ సైనికదళాలు వశపరచుకొని కమ్యూనిస్టులపై గట్టిదెబ్బ తీసినవి. ఈ రంగంలోని కమ్యూనిస్టుబలాలు పూర్తిగా విచ్ఛిన్నమైనవనికూడా ఈ వర్తమానాలు తెలుపుతున్నవి.

యుద్ధగమనం ఇక మారినట్లే

మాజీ ప్రధాని, ప్రస్తుతంలో క్వాంగటుంగ్ రాజధాని నగరం గవర్నర్ అయిన డాక్టర్ టి. వి. సూంగ్, నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ, సుచౌ యుద్ధాలలో సంభవించిన విజయాలు అంతర్యుద్ధ గమనాన్ని మార్చివేసినవన్నారు.

గత 15 రోజులలోను చైనీస్ కమ్యూనిస్టు సైనికులు నిహతులైన వారేమి, ఖైదీలుగా పట్టబడిన వారేమి 7,000 మందికి తక్కువకాకుండా వున్నారని డాక్టర్ సూంగ్ అన్నారు.

నాన్ కింగ్ ను ఖాళీచేసే పక్షాన చైనా ప్రభుత్వం కాంటన్ ను తమ రాజధానిగా చేసుకోవడానికి యోచిస్తున్నట్లు వెలువడిన వార్తలు సత్యం(?) కావన్నారు.

డాక్టర్ సూంగ్ జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ తో వరుసగా కొన్ని సమావేశాలు జరిపి నిన్ననే ఇక్కడకు తిరిగివచ్చారు. డాక్టర్ సూంగ్ జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ బావమరిది.

అతిముఖ్యమైన కోస్తాప్రాంతాన్ని రక్షించడానికి ప్రభుత్వబలాలు తమప్రాణాలను ధారపోయగలవని ఉత్తరచైనాలోని హోపేప్రాంత్యం గవర్నర్ చుచియన్(?) నేడు ప్రకటించాడు.

టీన్ స్టీన్ లో విశేషభాగం కోస్తాప్రాంతంలోనే వున్నది.

టోంగ్ షాన్ లోని బొగ్గుగనుల ప్రాంతం కమ్యూనిస్టుల వశం కాకుండా కాపాడు కొనడంకోసం పీపింగ్—టీన్ సీన్ల మధ్య రైలుమార్గం పొడుగున ప్రభుత్వ సేనలు కేంద్రీకరించబడుతున్నవి.

షాంఘైలో ముందు జాగ్రత

కమ్యూనిస్టులు ఏ విప్లవాన్నైనా రేపకుండా ఇక్కడి ప్రభుత్వాధికారులు ముందుగానే జాగ్రత పడుతున్నారు. నగరంలోను, వెలుపల కూడా రక్షణ చర్యలను తీసుకున్నారు.

రైలు స్టేషనులు, రేవులు, రోడ్లుకూడా కమ్యూనిస్టులు చొరబడకుండా వారించడానికి ప్రభుత్వ దళాల కావలిలో వుంచబడుతున్నవి.

ప్రభుత్వ సైన్యంవున్న బారకాసుల ప్రాంతంలో కమ్యూనిస్టు ఏజంట్లు ఎవరైనావున్నారేమో అని ప్రభుత్వాధికారులు తీవ్రంగా సోదా చర్యలు సాగిస్తున్నారు.

ఆస్ట్రేలియన్, కెనెడియన్ రాయబార కార్యాలయోద్యోగుల భార్యలు పిల్లలతో నేడు నాన్ కింగ్ నుంచి టోకియో నుంచివచ్చిన ఒక విమానంలో వెళ్ళిపోతున్నారు.

ఉత్తర చైనాలోని నగరాలనుంచి హాంగ్ కాంగ్ కు వచ్చిన బ్రిటిష్ పౌరులు ఇళ్లు లేక అవస్థ పడుతున్నారు.

పెక్కుమందికి డేరాలు ఏర్పాటు చెయ్యబడుతున్నవి.

మెకార్దర్-చాంగ్ ల సమావేశం జరగదట

టోకియో, నవంబర్ 20— జపాన్ లోని మిత్రరాజ్య సర్వసేనాని జనరల్ మెకార్దర్ జనరలిస్సిమో చాంగ్ కై-షేక్ ను కలుసుకొనే నిమిత్తం షాంఘైకు వెడతారన్న వార్తలు నిజం కావని నేడు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

మిలిటరీ స్టోర్సు: ఇండియా భాగాన్ని పాకిస్థాన్ పంపలేదట

నవంబర్ 22 వ తేదీన మంతనాలు సాగించడానికి ఢిల్లీలో ఉభయ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 20— ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులసమావేశం నవంబర్ 22 వ తేదీ సోమవారంనాడు న్యూఢిల్లీలో జరుగబోతున్నదని, అటుపిమ్మట ఉభయ ప్రభుత్వాల దేశరక్షణశాఖా కార్యదర్శులు కరాచీలో నవంబర్ 26 వ తేదీన సమావేశం కాగలరని తెలుస్తున్నది.

దేశ విభజన జరిగినపిమ్మట రెండు డొమినియన్ల మధ్య అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యలను—ముఖ్యంగా మిలిటరీ స్టోర్సు రవాణాకు సంబంధించిన సమస్యలను, ఆర్థిక సమస్యలను పరిష్కారసాధ్యం చేసే నిమిత్తం ఈ సమావేశాలు తలపెట్టబడినవి.

ఇండియా ప్రభుత్వం దేశరక్షణశాఖా కార్యదర్శి శ్రీ హెచ్. ఎమ్. పటేల్, శ్రీ వి. జగన్నాథన్, శ్రీ ఎన్. వి. రంగాచారి, శ్రీ భట్నాగర్, శ్రీ వి. కె. ఆర్. మీనన్, శ్రీ కె. ఆర్. కె. మీనన్ లు ఇండియా ప్రతినిధివర్గంలో సభ్యత్వం వహిస్తారు.

మిలిటరీ స్టోర్సుకు సంబంధించిన విషయాలను గురించే వీరు ప్రధానంగా చర్చిస్తారని తెలుస్తున్నది. ఇండియాయే పాకిస్థాన్ కు మిలిటరీ స్టోర్సును పంపించవలసి వున్నదని పాకిస్థాన్ పత్రికలలో అధికార ప్రకటనలు, అనధికార ప్రకటనలు కూడా వెలువడుతున్నవి కాని, వాస్తవం ఇందుకు పూర్తిగా విరుద్ధం. పాకిస్థాన్ ప్రభుత్వమే ఇండియాకు విశేషంగా మిలిటరీ స్టోర్సును పంపించవలసి వున్నది. అసలు ఇన్ని నెలలనుంచి పాకిస్థాన్ నుంచి ఇండియాకు ఏమీ పంపించబడనే లేదట.

సైకిళ్ళ విడి భాగాలు, వైద్య పరికరాలు, సర్వే సామగ్రి మున్నగు వస్తువులు—అంత అవసరమైనవి కానివి—మాత్రమే పాకిస్థాన్ నుంచి ఇండియాకు పంపబడినవని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. అవైనా చాలా స్వల్పంగానే పంపించ బడుతున్నవట. 6000 సైకిళ్ళ విడిభాగాలు ఇండియాకు రావలసివుంటే 100 మాత్రమే పాకిస్థాన్ నుంచి ఇండియాకు చేరినవట. అసలు ఇంతకంటె ప్రధానమైన—అవసరమైన వస్తువులు పాకిస్థాన్ నుంచి పంపబడలేదనే చెప్పాలి. 12000 టన్నుల ఆర్డినెన్సు స్టోర్సు ఇండియాకు పంపబడవలసివుంటే 100 టన్నులు మాత్రమే ఇంతవరకు పంపించబడినవి. 16000 టన్నుల ఇంజనీరింగ్ స్టోర్సుకు 500 టన్నులు, 6600 మోటారుబండ్లకు 70 మాత్రమే పాకిస్థాన్ నుంచి పంపబడినవి.

కాని, ఇండియా మాత్రం అనేక వస్తువులను-తాను పంపించవలసిన కోటా నంతను పంపించివేసింది. తక్కిన వస్తువులలోకూడా సగానికిపైగా పంపించివేసిందట.

ఇండియాలోను, పాకిస్థాన్ లోను గల బ్రిటిష్ వారి యంత్రసామగ్రికి చెల్లించవలసిన మొత్తానికి సంబంధించిన విషయాలను గురించి కూడా ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధులు చర్చిస్తారు.

స్టర్లింగ్ నిల్వల విషయమై బ్రిటిష్ ప్రభుత్వంతో ఇండియా ఒడంబడిక చేసుకొన్న పిమ్మట ఇండియా, పాకిస్థాన్ లలోగల యంత్ర సామగ్రికి, స్టోర్సుకు చెల్లించవలసిన మొత్తాన్ని ఇండియా బ్రిటిష్ ప్రభుత్వానికి చెల్లించివేసింది. 1947 ఆగష్టు 15 వ తేదీనాటికి పాకిస్థాన్ లో గల యంత్రసామగ్రికి, స్టోర్సుకు, అనంతరం 1948 జూన్ 30 వ తేదీ వరకు ఇండియా పంపించిన స్టోర్సుకు ఒడంబడిక జరిగిన 30 రోజులలోగా పాకిస్థాన్ చెల్లించవలసి వుంటుందని అంగీకరించబడింది. కాని, పాకిస్థాన్ ఇంతవరకు దమ్మిడీ కూడా చెల్లించలేదని తెలుస్తున్నది.

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం అనేక విషయాలను చర్చించవలసి వుంటుంది. ఇండియా, పాకిస్థాన్ లు చేసుకొన్న ఒడంబడికలను అమలుపరచడంలో వుత్పన్నమవుతున్న సమస్యలనుగురించి కూడా ముఖ్యంగా ఈ సమావేశం చర్చించవలసివున్నది. ఉదాహరణకు, వెనుకచేసుకొన్న ఒడంబడిక ప్రకారం, పాకిస్థాన్ తరఫున ఇండియాయే డబ్బుచెల్లిస్తూ వుండడం, తర్వాత ఆ మొత్తాన్ని పాకిస్థాన్ చెల్లించకపోవడం జరుగుతూవచ్చింది. ఇందువల్ల ఇండియా ప్రభుత్వానికి ఎంతోనష్టం కలిగింది. పాకిస్థాన్ తరఫున లండన్ లోని ఇండియన్ స్టోర్సు డిపార్టుమెంటు వారు చేసిన ఆర్డర్లనుగురించి కూడా ఈ సమావేశంలో చర్చించబడుతుంది. పాకిస్థాన్ తరఫున లండన్ లో ఆర్డరుచేసిన స్టోర్సు విడుదలకు సిద్ధంగా వున్నవట. కాని, పాకిస్థాన్ ఇంతవరకు ఈ ఆర్డర్లక్రింద చెల్లించవలసివున్న కోటిన్నర రూపాయలను చెల్లించలేదట.

వర్ధాగంజ్(?), నవంబర్ 19— డాక్టర్ పి. సి. దండా(?) (ఢిల్లీ) నేడు ఆచార్య వినోబాభావేను పరీక్షించి, ఆయన ఆరోగ్యం చెడిపోయినందున, ప్రస్తుత రక్తక్షీణత మూలంగా ఆయన బాధపడుతున్నందున, ఆయన కొంత కాలం సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ పరిస్థితిలో ఏ సంస్థలూ కొంత కాలంవరకు ఉపన్యాసాలనిమిత్తంగాని, పర్యటన కార్యక్రమం సందర్భంగాగాని ఆచార్య వినోబాభావేను బాధించకూడదని శ్రీ పి. సి. దండా విజ్ఞప్తి చేశారు.

పారిశ్రామిక వివాదాల తీర్పు

పునఃపరిశీలించడానికిగాను ప్రత్యేకంగా కేంద్రసంస్థ నిర్మాణం

బడ్జెట్ సమావేశంలో కొత్త బిల్లు ప్రతిపాదన జరగగలదని కార్మిక మంత్రి జగ్ జీవన్ రామ్ ప్రకటన

ఆగ్రా, నవంబర్ 19— పారిశ్రామిక వివాదాల విచారణ సంఘాలిచ్చిన తీర్పుల పునఃపరిశీలనకు లేదా సమన్వయపరచడానికి కేంద్రసంఘ మొకదానిని నియమించే నిమిత్తం వచ్చే బడ్జెట్టు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టబడగలదని ఇండియా ప్రభుత్వం కార్మిక శాఖామంత్రి శ్రీ జగ్ జీవన్ రామ్ నేడు సూచించారు.

పారిశ్రామిక రంగంలో ప్రశాంతిని నెలకొల్పే విషయం గురించి కేంద్ర సలహాసంఘం జరుపుతున్న చర్చలలో పాల్గొంటూ శ్రీ జగ్ జీవన్ రామ్ ఇలా అన్నారు:

దేశ శ్రేయస్సు దృష్ట్యా కార్మికులు విశేషంగా కృషిచేస్తున్నారని, అందుకు కార్మికులను అభినందించక తప్పదని, కొన్ని రాజకీయపక్షాలు వారిని పెడదారులు త్రొక్కించడానికి ప్రయత్నించినా, కార్మికులు మోసపోక, దేశాభివృద్ధికి విశేషంగా కృషిచేశారని నా విశ్వాసాభిప్రాయం. అందువల్ల ఈ అవకాశం తీసికొని కార్మికులను మరొక్కమారు అభినందిస్తున్నాను.

"ఆర్థిక కారణాలవల్లనే కాకుండా రాజకీయ కారణాలవల్లకూడా చాలా సమ్మెలు జరిగినాయి. ఈ విధమైన సమ్మెలద్వారా ప్రభుత్వాన్ని బలహీనపర్చడం(?) సంభవించినపుడు ప్రభుత్వం తెలివిగా(?) తగు చర్య తీసుకోక తప్పదు. ఇటువంటి సందర్భాలలో ప్రభుత్వం సత్వరమే కఠినంగా చర్య తీసుకొంటుందని విస్పష్టం చేస్తున్నాను.

"ఇటువంటి విషయాలలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూకూడా అభ్యుదయకర విధానాన్నే అనుసరిస్తున్నవి. ఉభయపక్షాలవారు ప్రభుత్వాన్ని విమర్శిస్తూనేవున్నారు. అంటే, ఉభయపక్షాలను సంతృప్తి పరచడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నమాట. అందువల్లనే ఎవరినీకూడా ప్రభుత్వం తృప్తిపరచలేక పోతున్నది. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది."

కమ్యూనిస్టు పార్టీ విధానం విమర్శ

నలుగురు ఆంధ్ర డిటెన్యూల ప్రకటన

పార్టీనుంచి రాజీనామా కూడా

మద్రాసు, నవంబర్ 21— ప్రస్తుతం డిటెన్యూలుగా వున్న నలుగురు ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులు, ప్రస్తుతంలో ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ, కమ్యూనిస్టు పార్టీనుంచి రాజీనామా ఇస్తూ మద్రాసు ప్రభుత్వానికి తెలియచేశారు.

ఈ ప్రకటన చేసినవారు—శ్రీయుత డాక్టర్ అచ్చమాంబ; వెంకట్రామశాస్త్రి; నాళిలా(?) గోపాల కృష్ణయ్య; సత్యనారాయణగార్లు.

భావిలో ఏమి చెయ్యడమా అని ఎదురు చూస్తున్న తమ అనుచరులకు ఈ చర్య మార్గదర్శకంగా వుండగలదని ఆశిస్తున్నామని వీరు దీనిలో పేర్కొన్నారు.

మలయానుంచి వచ్చినవారి అరెస్టు

కమ్యూనిస్టు చర్యలతో సంబంధంగలదని అనుమానంపై చర్య

మద్రాసు, నవంబర్ 20— మలయానుంచి "యస్. యస్. వాస్నా"(?) నౌకలో నిన్న మద్రాసు హార్బరుకు వచ్చిన 30 మందిని మలయాలో జరుగుతున్న కమ్యూనిస్టు చర్యలతో సంబంధంవున్నదనే అనుమానంతో పోలీసులు అరెస్టు చేశారు. వీరందరిని పరీక్షించే నిమిత్తం ప్రస్తుతం నిర్బంధంలో వుంచారు.

వీరందరు తంజావూరు జిల్లావారుకే(?). అనేక సంవత్సరాలక్రితం వీరందరు కమ్యూనిస్టుపార్టీని స్థాపించేందుకై(?) వీరు సింగపూర్ వెళ్ళారు.

హిరో హిటోపై అగ్రరాజ్యాల నిర్ణయం

టోకియో, నవంబర్ 20— జపాన్ చక్రవర్తి హిరో హిటోను యుద్ధాపరాధిగా విచారించరాదని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి, రష్యన్ ప్రభుత్వాల నాయకులు 1946 నవంబర్ నెలలోనే నిర్ణయించినట్లు ఇక్కడి అంతర్జాతీయ సైనిక న్యాయస్థానం చీఫ్ ప్రాసిక్యూటర్ మిస్టర్ జోసెఫ్ కీనన్ నేడు వెల్లడించారు.

కాశ్మీర్ లో ఇండియాపై ఎదురు దండయాత్ర

తామిక ప్రారంభించక తప్పదని పాకిస్థాన్ ప్రతినిధి బెదరింపు

ఇండియా దురాక్రమణకు ఒడిగట్టిందని భద్రతా సంఘానికి ఫిర్యాదు కూడా సంభవమట

లండన్, నవంబర్ 20— కాశ్మీర్ పరిస్థితిని చక్కబరచడానికై కొద్ది రోజులలోనే పాకిస్థాన్ మిలిటరీ చర్యలను ప్రారంభించక తప్పని పరిస్థితి ఏర్పడిందని కరాచీలోని పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి చెప్పినట్టు బి. బి. సి. నేడు బ్రాడ్ కాస్టు చేసింది.

జమ్మూ ప్రాంతంలోను, కాశ్మీర్ నైరుతి ప్రాంతంలోను ఇండియా దండయాత్ర ప్రారంభించిందని, ఇది దురాక్రమణకు ఒడిగట్టడమని పాకిస్థాన్ కు ఇండియా ఇచ్చిన హామీకి యిది విరుద్ధమనికూడా పాకిస్థాన్ ప్రతినిధి ఆరోపించాడు.

కాశ్మీర్ కమిషన్ నివేదికను భద్రతాసంఘం పరిశీలించక పూర్వమే తన సైనికబలం సంతతితో(?) కాశ్మీర్ అంతటినీ ఆక్రమించుకోడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదనికూడా ఇతడు అన్నాడట.

కాశ్మీర్ లో ఇండియా సైనికచర్యలనుగురించి పాకిస్థాన్ నివేదికను భద్రతాసంఘానికి సమర్పించవలసిందిగా పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఆదేశించబడినాడని వివరిస్తూ, గత రెండు మాసాలలోను కాశ్మీర్ కు ఇండియా రెండు మిలిటరీ డివిజనులను పంపి, యథాస్థితి ఒడంబడికను భగ్నపరిచిందనికూడా ఈ ప్రతినిధి ఆరోపించాడట.

పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్ భద్రతా సంఘానికి ఇంకా ఇండియాపై ఎలాంటి ఫిర్యాదును దాఖలుచేయలేదని పారిస్ లో పాకిస్థాన్ ప్రతినిధివర్గ ప్రతినిధి అన్నట్టుకూడా బి. బి. సి. వివరించింది.

ప్రస్తుత విషమస్థితికి కారణం

మాంచెస్టర్, నవంబరు 20— బ్రిటిష్ కోశాంగమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సు నేడు ఇక్కడ ప్రసంగిస్తూ బ్రిటన్ తనఎగుమతులను మరింత 15 వంతులు హెచ్చించుకోవాలని, తన జాతీయాదాయంలో మరింత 20 వంతులు పెట్టుబడులక్రింద పొందాలనిఅన్నారు.

అంతర్జాతీయ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తూ నేటి వర్తమానంలో(?) పెంచడమే ప్రపంచంలో కలుగుతున్న సంక్షోభానికిముఖ్య కారణమని, క్రీస్తు ప్రబోధించిన ధర్మాచరణానికి(?) ప్రతివారు పూనుకోవడమే నేటిఅవశ్య కర్తవ్యమని ఆయన అన్నారు.

'పాకిస్థాన్ ను పటుతరం చెయ్యడం మీ కర్తవ్యం'

పాకిస్థాన్ సైనిక దళాలకు ప్రధాని లియాకత్ ఉద్బోధ

ఢాకా, నవంబర్ 20— నేడిక్కడ జరిగిన ఒక సైనిక విన్యాసంలో పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రసంగిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం దేశరక్షణకు విశేషప్రాధాన్యమిస్తున్నదని వుద్ఘాటించాడు.

తూర్పు పాకిస్థాన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్, తూర్పు బెంగాల్ గవర్నర్, బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ప్రభృతులు పాకిస్థాన్ ప్రధానికి స్వాగతమిచ్చారు. సైనిక విన్యాసం జరిగినపిమ్మట పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"రక్తప్రవాహంలో ఈదులాడిన పిమ్మట కాని పాకిస్థాన్ లక్ష్యం మనకు సిద్ధించలేదు. పది లక్షలకుపైగా స్త్రీలు, పురుషులు, పిల్లలు అసువులు బాశారు. 70 లక్షలకుపైగా ప్రజలు తమ ఇళ్లు వాకిళ్ళను కోల్పోవలసి వచ్చింది. ఇలా ఎన్నో త్యాగాలు చేసినపిమ్మటకాని మన లక్ష్యం సిద్ధించలేదు. పాకిస్థాన్ సంసిద్ధికే మనం ఎంతో మూల్యం చెల్లించామని, దాని రక్షణకుకూడా మనం విశేషంగా మూల్యం చెల్లించవలసి వుంటుందని మీరు గ్రహించగలిగితే అంతేచాలు.

"పాకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని మనం అన్నివిధాల రక్షించితీరాలి. ఈ బాధ్యత మీమీదనే వున్నది. పాకిస్థాన్ స్వాతంత్ర్యరక్షణకై మీరేత్యాగాన్నైనా(?) చెయ్యగలరనే నా విశ్వాసం. పాకిస్థాన్ స్వాతంత్ర్యానికి భంగం కలిగినట్టయితే, పాకిస్థాన్ ముస్లిములకేగాక, ప్రపంచంలోని ముస్లిములందరికికూడా ప్రమాదకరం. ప్రపంచంలో ఎట్టి బలవత్తరమైన శక్తులైనా పాకిస్థాన్ పై కన్ను వెయ్యలేనంతశక్తిమంతంగా పాకిస్థాన్ ను నిర్మించాలి."

శ్రీనగర్ లో పండిట్ నెహ్రూ

కాశ్మీర యుద్ధరంగ పరిస్థితి సమాలోచన

శ్రీనగర్, నవంబర్ 20— ఇండియా ప్రధాని పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ నేడిక్కడికి వచ్చారు.

అయిదు వారాలక్రితం ఇండియాలోనే కాశ్మీర్ శాశ్వతంగా వుండిపోవాలని నిర్ణయించబడిన పిమ్మట పండిట్ నెహ్రూ ఇక్కడికి రావడం ఇదే ప్రథమం కనుక కాశ్మీర్ ప్రభుత్వం బ్రహ్మాండమైన స్వాగతాన్ని ఏర్పాటుచేసింది.

గవర్నర్ జనరల్ సొంతవిమానంలో పండిట్ నెహ్రూ ఇక్కడికి వచ్చారు. విమానంనుంచి ఆయన దిగుతూవుండగా, ఆయనకు కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా వందనంచేసి, కిందకు దిగిన పిమ్మట గాఢంగా ఆలింగనం చేసుకున్నారు. తరువాత కాశ్మీర్ మంత్రులు, తదితర అధికారులు వరుసగా ఒక్కొక్కరికే పండిట్ జీకి పూలహారాలు వేశారు.

తదనంతరం విమానాశ్రయం ప్రక్కనే నిర్మింపబడిన ఒక వేదికపైకి పండిట్ నెహ్రూను తీసుకొని వెళ్ళినపిమ్మట ఆయనకు సంస్థానాధికారులు పరిచయం గావించబడినారు.

వేళ్ళు కొంకర్లుపోతున్న(?) చలిలో కూడా వేలాది యువకులు బజార్లలోనికివచ్చి, విమానాశ్రయంనుంచి శ్రీ నగరమునకువచ్చే మార్గానికి ఇరుపైపుల నిలబడి "పండిట్ నెహ్రూ జిందాబాద్", "షేర్-ఇ-కాశ్మీర్ (కాశ్మీర్ సింహం) జిందాబాద్" అంటూ దశదిశలు పిక్కటిల్లేటట్లుగా నినాదాలుచేస్తూ ఇండియా ప్రధానికి స్వాగతమిచ్చారు.

ఇప్పాళ్ళ(?) ఒకరోజు మాత్రమే పండిట్ జీ ఇక్కడ వుంటారు.

కాశ్మీర్ ప్రభుత్వంతో చర్చలుజరిపి, ఇండియా సేనాపతులు మేజర్ జనరల్ తిమ్మయ్య, లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప, మేజర్ జనరల్ కుల్వంత్ సింగ్ మున్నగువారితో కాశ్మీర్ యుద్ధరంగ పరిస్థితిని గురించి సమాలోచనలు జరుపుతారు.

బారామూలాగిరోవున్న(?) మిలిటరీ ఆసుపత్రిని, కొన్ని మిలిటరీదళాలనుకూడా నేడు పండిట్ నెహ్రూ సందర్శిస్తారు.

పండిట్ నెహ్రూ జన్మదినోత్సవసభలో పాల్గొనడానికై ఢిల్లీవచ్చిన కాశ్మీర్ డిప్యూటీప్రధాని బక్షీగులామ్ మహమ్మద్, భారత సేనా సేవక సమితి అధ్యక్షురాలు అమ్ముస్వామినాథన్ కూడా పండిట్ నెహ్రూతోపాటు శ్రీ నగర్ వచ్చారు.

ఎం. అండ్ ఎస్. ఎమ్. రైల్వే

నువ్వులనూనె సప్లయి చెయ్యడానికి

టెండర్లు

ఈ క్రింద ఉదహరించిన ప్రకారం కనబడునైన వుదహరిస్తూ, ఎం. ఎస్. ఎం. రైల్వే (గ్రెయిన్ షాపులకు నువ్వుల నూనె సప్లయి చెయ్యడానికి సీలువేసిన కవర్లలో టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. ఈ టెండర్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ (గ్రెయిన్ షాప్స్)చే 2-12-48 తేదీ మధ్యాహ్నం మూడు గంటలవరకు స్వీకరించబడును.

వరకు: సీలు కవర్లపై వ్రాయవలసిన మార్కు.

నువ్వుల నూనె GS|OR|86|XXII— నువ్వుల నూనెకు టెండరు.

నిర్ణీతమైన ఫారములమీదనే టెండర్లు పంపవలెను. ఫారములో మద్రాసు, పార్కుటవున్ లోని ఈ రైల్వే కాషియర్ కుగాని, పే మాస్టర్ కు గాని, మనియార్డరు ద్వారానో లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపి, ఫారం ఒకటికి ఒక రూపాయ చొప్పున (రీఫండ్ చెయ్యబడదు) పంపి పొందవచ్చును.

ఈ మొత్తం పే మాస్టర్ కుగాని, కాషియర్ కుగాని చేరగానే సప్లయి విషయమై వరతులతో సహా టెండర్ ఫారం పంపబడును.

మద్రాసు, 19-11-1948. డిప్యూటీ జనరల్ మేనేజర్, (గ్రెయిన్ షాప్స్).

అమెరికన్ వాషింగ్ సోడా

98% స్టాక్ సిద్ధంగా వున్నది. దిగుమతి చేసిన ధరకు మద్రాసులో లేక బెజవాడలో సరఫరా.
వివరాలకు:— ఎస్. వెన్కట్ర అండ్ సన్, మెయిన్ బజార్, బెజవాడ.

మహారాజశ్రీ శ్రీకాకుళం సబార్డినేటు జడ్జీ కోర్టులో

O. S. 23|47 I. A. 347|48
జంగాల జలరామస్వామి—పిటిషనరు,
అమ్మంశెట్టి ప్రసాదరావు—రెస్పాండెంటు పిటిషనరు

అమ్మంశెట్టి ప్రసాదరావుగారికి, యీ కేసులో 2-7-48 తేదీన పై కోర్టువారు జారీచేయించిన డిక్రీని అర్జరు రద్దుచేయించవలెనని పిటిషనరు పై తెలిపిన పిటిషను దాఖలు చేసినారు. సదరు పిటిషనుతో యిదివరకు మీకు టెండు నర్సాయిదు నోటీసులు చేయించవలెనని. పై టెండరు పిటిషను తే 16-12-48 దీకి వాయిదా అయియున్నది. గాన ఆ రోజున మీ రేమయినా ఉన్న యెడల ఆ రోజున 11 గంటలకు మీరు పై కోర్టుకు హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకు వేసుకోవలెను.

నమునూరి వెంకటసుబ్బారావు, పిటిషనరుతరపు వకీలు. 18-11-48

టెండర్ నోటీసు

1948-49 సంవత్సరం కడప జిల్లాబోర్డులోని పెబిసెంటర్ స్కూల్ కు కావలసిన కొయ్య సామాను సప్లయి టెండర్లు 6-12-1948 సాయంకాలం 5 గంటలవరకు స్వీకరించబడును. టెండరు ఫారములు షరతులతోసహా రు. 1 చెల్లించి తెప్పించుకోవచ్చును.

కడప డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసు, తేది 18-11-48. స్పెషల్ ఆఫీసరు.

ప్రకటన

"మాకు దేవన్ గిరిలో యంత్ర సామగ్రి ఇటీవల చేరినట్లు మా డైరెక్టర్లకు, షేర్ హోల్డర్లకు, అభిమానులకు ఎల్లరికి మేము ఆత్మానందంగా తెలియచేస్తున్నాము.

"త్వరలోనే మా మిల్లు పనులు ప్రారంభించగలదనికూడా అత్యంతానందంగా మీ కందరకు తెలియచేస్తున్నాము.

మానేజింగు ఏజెంట్లు, శ్రీ గణేశ్వర టెక్స్‌టైల్ మిల్సు.

కార్మికులకు 10 లక్షల వసతిగృహాలు

ఇండియా ప్రభుత్వ నిర్ణయంగురించి మంత్రి సీతారామరెడ్డిగారి వివరణ

మద్రాసు, నవంబర్ 20—

"కార్మికుల వినియోగార్థం 10 లక్షల వసతిగృహాలను నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకయ్యేఖర్చు గురించి కొన్ని వివరాలను తయారు చేస్తున్నది. వీటికై మేము ఎదురు చూస్తున్నాము" అని మద్రాసు ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు నేటి కౌన్సిల్ సమావేశంలో ప్రకటించారు.

కనీస వేతనాలచట్టం ప్రకారం కార్మికుల కనీసవేతనాలను నిర్ణయించడానికి కొన్ని సంఘాలను నియమించే విషయమైకూడా ప్రభుత్వం యోచిస్తున్నదని అన్నారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబుచెబుతూ, పారిశ్రామిక వివాదాల విచారణ సంఘం యిచ్చిన తీర్పులను అమలుపెట్టని యజమానులపై ప్రభుత్వం తగుచర్య తీసుకొన్నదని వివరించారు.

చెన్నరాష్ట్రంలోని చౌకడిపోలు

లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాసు, నవంబర్ 20—

నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నోత్తరాలకాలంలో చెన్నరాష్ట్రంలోని చౌకడిపోల గురించి ప్రస్తావించబడింది.

శ్రీ కె. ఎమ్. దేశికన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్.ఎస్. రాజన్ కొన్ని జిల్లాలలోని చౌకడిపోల సంఖ్యా వివరాలు అందజేశారు.

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, రేషన్ కార్డులున్న వారికి చౌకడిపోలద్వారా ఆహారధాన్యాలు సరఫరా చేయబడుతున్నవని అన్నారు. వారానికి ఆరురోజులు వీనిలో బియ్యం అమ్మబడుతున్నదని ఒకరోజు మాత్రమే సెలవు తీసుకొంటున్నవని వివరించారు.

శ్రీ ఎన్. శంకరరెడ్డిగారు అడిగిన ఒక ప్రశ్నకు రవాణాశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ, కర్నూలు జిల్లా రోడ్ ట్రాఫిక్ బోర్డువారు ఇటీవలవరకు కొత్త బస్సు రూట్లకు అనుమతి యివ్వని మాట వాస్తవమేనని అన్నారు. అనుమతి యివ్వబడిన ఏడు రూట్లలోను బొగ్గుబస్సులను నడపవలసిందిగా బస్సు యజమానులు ఆదేశించబడినమాటకూడా వాస్తవమేనని అన్నారు.

మోటారుబండ్ల సవరణబిల్లుకు గవర్నర్ జనరల్ తన ఆమోదం తెల్పిన వెంటనే బస్సురవాణాలో చక్కటి మార్పులు తేగలమని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి అనుబంధ ప్రశ్నకు జవాబు చెప్పారు.

చెన్నపురిలో ఇండ్లకొరత

లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నలు

మద్రాసు నవంబర్ 20—

చెన్నపురిలో జనాభా పెరుగుదల గురించి, ఇండ్లకొరత నివారణకు ప్రభుత్వంచేస్తున్న కృషి గురించి నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో గృహనిర్మాణ శాఖామంత్రి డాక్టర్ ఎన్. గురుపాదం కొన్ని వివరాలు తెల్పారు.

శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ ప్రశ్నకు సమాధానమిస్తూ, 1941 వ సంవత్సరంలోకన్నా ఇప్పుడు జనాభా దాదాపు నాలుగు లక్షలు పెరిగిందని, ఆ సంవత్సరంనుంచి 1948 మార్చి 31 వ తేదీ వరకు కొత్తగా, 2,488 యిండ్లు నిర్మించబడినవని, 2,854 యిండ్లకు మరమ్మతులు చేయబడినవని వివరించారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ, కొన్ని గృహనిర్మాణ ప్రణాళికలను అమలులో పెటడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని. అయితే గృహనిర్మాణ సామగ్రి తగినంతగా లభించక పోవడంచేత విపరీతమైన ధరలవల్ల ప్రభుత్వం చాలా చిక్కులను ఎదుర్కొనవలసివస్తున్నదని అన్నారు. అయినప్పటికీ ఇండ్ల సమస్యను తీర్చడానికి శాయశక్తులా కృషిచేస్తున్నదని హామీ యిచ్చారు.

హోంగార్డ్సు ఆవశ్యకత

డాక్టర్ రాజన్ వివరణ

మద్రాసు, నవంబర్ 20—

నేడుజరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రంలోని హోంగార్డ్సు శిక్షణ కేంద్రాలగురించి ప్రస్తావించబడింది.

ఈ కేంద్రాలు చెన్నపురిలోను, తూర్పు గోదావరి జిల్లాలలోను, కృష్ణా, గుంటూరు కర్నూలు, బళ్ళారి, అనంతపురం, కడప, నెల్లూరు, ఉత్తర ఆర్కాట్, చెంగల్పట్టు, కోయంబత్తూర్, మలబార్, దక్షిణ కనరా, సేలం జిల్లాలలోను వున్నవని సభానాయకుడు డాక్టర్ రాజన్ తెలియచేశారు. బళ్ళారి జిల్లాలో 2000 మంది, తక్కిన జిల్లాలలో వేయేసిమంది అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారని తెలియపరిచారు.

"నిజాంపీడ విరగడయిన పిమ్మట కూడా హోంగార్డ్సు అవసరమైవున్నదా?" అన్న ప్రశ్నకు డాక్టర్ రాజన్ సమాధానం చెబుతూ శాంతికి ప్రమాదకారకులు వున్నంతవరకు ప్రభుత్వం తగు జాగ్రత్త వహించడం అవసరమని అన్నారు.

కమ్యూనిస్టు యం. యల్. ఎ. అరెస్టు

స్పీకర్ కు ప్రభుత్వం అధికారరీత్యా తెలియపరిచిందట

మద్రాసు, నవంబర్ 19—

కమ్యూనిస్టు యం. యల్. ఎ. శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం కింద అరెస్టు చేయబడి, డిటెన్షన్ లో వుంచబడినారని మద్రాసు ప్రభుత్వం అసెంబ్లీ స్పీకర్ శ్రీ జె. శివషణ్ముఖం పిళ్ళెకు అధికారరీత్యా తెలియపరిచింది.

సికిందరాబాదులో బియ్యం దొంగనిల్వల జప్తు

సికిందరాబాదు, నవంబర్ 18—

సికిందరాబాదు నగరంలో, రేషన్ డిపార్టుమెంటు ఉద్యోగులు జరిపిన సోదాల ఫలితంగా నగరంలో రేషన్ కార్డుల సంఖ్యను 250 వేల నుంచి 170 వేలకు ప్రభుత్వం తగ్గించి వేసింది.

ఈ సోదాల సందర్భంలో వర్తకులు, ఇతర పౌరులు దొంగతనంగా నిలవచేసిన అనేక వందల బస్తాల బియ్యాన్ని రేషన్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంలో ఒక వర్తకుని దగ్గర 163 బస్తాలు స్వాధీనపరచుకున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వోద్యోగులు స్వాధీనపరచుకున్న ఆహారపదార్థాలు 35 వేల ప్రజలకు ఒక వారం రోజులకు సరిపోగలవని తెలుస్తున్నది.

గాంధీజీ హత్యాభియోగం:

ముద్దాయీలవాఙ్మూలం పూర్తి

తనను విచారించే అధికారం ఇండియా కోర్టుకు లేనేలేదని తుదిముద్దాయి పర్చూరే వాదన

మదన్ లాల్ ను తాను లోగడ చూడనేలేదని స్పెషల్ జడ్జి ప్రశ్నలకు సావర్కార్ సమాధానం

న్యూఢిల్లీ, నవంబర్ 20—

గాంధీజీ హత్యాభియోగంలో చివరి ముద్దాయి దత్తాత్రేయ సదాశివపర్చూరే నేడు స్పెషల్ కోర్టులో వాఙ్మూలమిస్తూ, గాంధీజీ హత్యతో తన కెట్టి సంబంధం లేదని, అసలు తనపై మోపబడిన నేరాలను విచారించడానికి స్పెషల్ కోర్టుకు అధికారం లేదని వక్కాణించారు.

19 వ శతాబ్దంలో తన తండ్రి పూనాలోనే నివసించేవాడని, కాని తానుమాత్రం 1902 లో గ్వాలియర్ లోనే జన్మించానని, తాను గ్వాలియర్ సంస్థాన పౌరుడనని, ఇండియన్ లా ప్రకారం తనను విచారించడానికి కోర్టుకు అధికారం లేదని కూడా డాక్టర్ పర్చూరే చెప్పారు.

గాంధీజీ హత్యతో తన కెట్టిసంబంధంలేదని వివరిస్తూ జనవరి 28 వ తేదీన గోడ్సే, ఆప్టేలు తనవద్దకు వచ్చినమాట వాస్తవమేనని, కొంతమంది వలంటీర్లను పంపించవలసిందని మాత్రమే వారు తనను కోరారని, గాంధీజీని హత్యచేసే ప్రణాళికను గురించివారు తనకేమీ చెప్పలేదని, జనవరి 30 వ తేదీన గాంధీజీ హత్య జరిగినందుకు పంచిపెట్టే నిమిత్తం తాను మిఠాయిని తెప్పించలేదనీ చెప్పారు.

ఫిబ్రవరి 18 వ తేదీన తాను సంతకం చేసిన ప్రకటనలో ఒక్క అంశం కూడా నిజంకాదని, తనకుటుంబీకులందరినీ అరెస్టు చేశామని పోలీసులు చెప్పి, తనను బెదరించి, బలవంతంచేసి ఆ ప్రకటనపై తనచేత సంతకం చేయించారని, ఆ ప్రకటన తన రాజకీయ ప్రతిపక్షులు, పోలీసులు తన శత్రువులు కలిసి అల్లిన కట్టుకథమాత్రమేనని గాంధీజీని హత్యచేసే నిమిత్తం కాని, మరి యితర ప్రయోజనార్థం కాని తాను గోడ్సే, ఆప్టేలకు పిస్తోలు యివ్వలేదని కూడా పర్చూరే నొక్కి చెప్పారు.

అనంతరం కోర్టు సోమవారం నాటికి వాయిదా పడింది.

జడ్జి ప్రశ్నలకు సావర్కార్ జవాబులు

న్యూఢిల్లీ, నవంబర్ 20—

గాంధీజీ హత్యాప్రయత్నంతో తన కెటి సంబంధమూ లేదని శ్రీ వినాయక్ దామోదర సావర్కార్ నేడు స్పెషల్ కోర్టులో వాఙ్మూలమిచ్చిన పిమ్మట జడ్జి కొన్ని ప్రశ్నలు అడిగి ఆయనను పరీక్షించారు.

జడ్జి:—జనవరినెల మొదటివారం గడచినపిమ్మట రెండు మూడు రోజులకు మదన్ లాల్ డాక్టర్ జైన్ తో మాటాడుతూ, అహమ్మద్ నగర్ లో తాను కావించిన వీరకృత్యాలకు సావర్కార్ పిలిచి తనను ప్రశంసించాడని, రెండు గంటలసేపు మాట్లాడి, చివరకు వీపుతట్టి ఆ కార్యక్రమాన్ని కొనసాగించవలసిందిగా ప్రోత్సాహించాడని చెప్పినట్టు సాక్ష్యమున్నది. మీరేమి చెబుతారు?

సావర్కార్:— అదంతా అబద్ధం.

జడ్జి:— జనవరి 14 వ తేదీ సాయంత్రం 7-30 గంటలకు నాథూరాం గోడ్సే, ఆప్టేలను మిస్ శాంతా మోదక్ మీ యింటి వద్ద దిగవిడిచినట్టు సాక్షమున్నది. మీరేమైనా చెబుతారా?

సావర్కార్:— అవిషయం నాకేమీ తెలియదు.

జడ్జి:— జనవరి 14 వ తేదీన పుదయం తొమ్మిది గంటలకు గోడ్సే, ఆప్టేలు ప్రేలుడు పదార్థాలుకల సంచి నొకదానిని తీసికొని మీ ఇంటికి వచ్చారు.

సావర్కార్:— అబద్ధం.

జడ్జి:— గాంధీ మహాత్ముని, పండిట్ నెహ్రూను మిస్టర్ సుహ్రవర్దీని అంత మొందించా అని మీరు నిర్ణయించినట్లు ఆప్టే తనతో చెప్పాడని బాడ్గే సాక్ష్యమిచ్చాడు.

సావర్కార్:— అదంతా అబద్ధం. ఆప్టేకుకాని గోడ్సేకు కాని నేను అలా ఎన్నడూ చెప్పలేదు.

జడ్జి:— జనవరి 17 వ తేదీన గోడ్సే, ఆప్టేలు మీ యింటికివచ్చి, మేడనుంచి కిందకు దిగివస్తుండగా "విజయం పొందండి" అని మీరు, చెప్పినమాట వాస్తవమేనా?

సావర్కార్:— అబద్ధం.

మరి కొన్ని ప్రశ్నలకు సావర్కార్ జవాబు చెబుతూ, గాంధీజీకి నూరేళ్లు నిండిపోయాయని కానెన్నడు చెప్పలేదని ఢిల్లీనుంచి జనవరి 19 వ తేదీన తనకు వచ్చిన టెలిఫోన్ కాల్ తన భవనానికి బుక్ చెయ్యబడ్డదికాని, తన స్వంతానికి కాదనీ పుద్ఘాటించారు. గోడ్సే, ఆప్టేలు హిందూమహాసభ కార్యకర్తలుగా తనకు పరిచితులని, కార్కరే, పర్చూరే, బాడ్గేల పేర్లనుమాత్రం తాను విన్నాననీ, మదన్ లాల్ ను గురించి తానెన్నడు వినలేదనీకూడా సావర్కార్ చెప్పారు.

తాజా వార్తలు

జెరుసలెం నవంబర్ 21—

పాలస్తీనా విషయంలో న్యాయసమ్మతమైన పరిష్కారానికి ఇప్పుడు అంగీకరించడమే యుక్తమని, ఆ తర్వాత పరిష్కారావకాశాలు సన్నగిలవచ్చునని ట్రాన్స్ జోర్డాన్ అధీనంలోని రామల్లారేడియో అరబ్బుల నుద్దేశించి నేడు ఒక ప్రకటనను బ్రాడ్ కాస్ట్ చేసింది.

చైనాపట్ల అమెరికా కొత్త విధానం

త్వరలోనే నిర్ణయం కావచ్చునట

వాషింగ్టన్, నవంబర్ 20—

చైనాకు, చైనా మీదుగా ఆగ్నేయ ఆసియాకు కమ్యూనిస్టులనుంచి ప్రమాదం ఆరోజు కారోజు అధికం కావడంతో అంతర్జాతీయ పరిస్థితి తారుమారైందని పరిశీలకులు భావిస్తున్నట్లు రాయిటర్ రాజకీయవిలేఖరి సిల్వేయన్ మాంగియోట్ వ్రాస్తున్నారు:

వాషింగ్టన్ లో అమెరికన్ ఉపవిదేశాంగమంత్రి మిస్టర్ రాబర్ట్ లోవెట్ బ్రిటిష్ రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్ తో నిన్న సమావేశం జరిపి, వేర్వేరుసమస్యలపట్ల అమెరికా అనుసరించనున్న విధానాన్ని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

వీరి ఇంటర్వ్యూ వివరాలు తెలియకపోయినప్పటికీ, ఇదివరలో ఆమోదించబడిన తీర్మానాలకు లోబడి, సైనికోద్యోగుల సలహాల ప్రకారం ఎవరికి ఎంతెంత సహాయాన్ని అమెరికా అందజేయనున్నదో, ఆ వైనాన్ని, మొత్తంమీద చైనాలోని సైనిక పరిస్థితిని గురించే మిస్టర్ లోవెట్ సర్ ఆలివర్ ఫ్రాంక్స్ తో చెప్పివుంటారని పరిశీలకులు అంటున్నారు.

ఈ వారాంతంలో అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ వాషింగ్టన్ కు తిరిగి రాగానే దూరప్రాచ్య దేశాలకు చెయ్యవలసిన సహాయం విషయమై ప్రెసిడెంట్ ట్రూమన్ తో అత్యవసర చర్చలు జరిపి, అమెరికా విధానాన్ని నిర్ణయించక తీరని పరిస్థితి నెదుర్కొనగలరు.

అంతవరకు యూరప్ సమస్యలపట్ల నేటున్న దృష్టిని అమెరికా ఇటుపైన దూరప్రాచ్య సమస్యలపట్ల కేంద్రీకరించ జాలగలదని వీటికి అనుగుణంగా యూరోపియన్ సమస్యల సత్వర పరిష్కారానికై అమెరికా యత్నించగలదనీ కూడా వీరు తెలుపుతున్నారు.

కొత్త గ్రీక్ ప్రభుత్వం

పార్లమెంటులో ఒక్క వోటు మెజారిటీతో విశ్వాస ప్రకటన

ఏథెన్స్, నవంబర్ 21—

మిస్టర్ థెమిస్టోక్లిస్ సోఫోలిస్ ఏర్పాటు చేసిన కొత్త మిశ్రమమంత్రివర్గంపట్ల గ్రీక్ పార్లమెంటు ఒక్క వోటు మెజారిటీతో తన విశ్వాసాన్ని ప్రకటించింది.

ప్రభుత్వానికి అనుకూలంగా 188 వోట్లు వ్యతిరేకంగా 187 వోట్లు వచ్చాయి. ప్రధాని కోరిక ప్రకారం పార్లమెంటు నవ ప్రవరికి వాయిదా వేయబడింది.

కొత్తప్రభుత్వంలోని ఉపప్రధాని, విదేశాంగమంత్రి అయిన కాన్ స్టాంటిన్ సాల్దారిస్ ఇక త్వరలోనే పారిస్ కువెళ్ళి, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో గ్రీస్ విషయమై జరగదగు చర్చలలో పాల్గొంటాడని తెలియవస్తున్నది.

కార్మికులపని గంటలు

బొంబాయి జెయిలు ప్రసక్తితెచ్చి బ్రిటన్ పై రష్యా ఆరోపణ

పారిస్, నవంబర్ 20—

"మానవస్వత్వ ప్రణాళిక" చిత్తుప్రతిపై నేడు మిత్రరాజ్యసమితి సాంఘిక సమస్యల సంఘంలో చర్చల సందర్భంగా రష్యన్ ప్రతినిధి పావ్ లోవ్ మాట్లాడుతూ బ్రిటన్ పై ఆరోపణచేస్తూ ఇలా అన్నారు:

"బ్రిటిష్ వారు ఇండియాలో వున్నప్పుడు బొంబాయి జెయిలులో యువకులు, పిల్లలు, ఖైదీలు యమయాతనలు పడ్డారు. దుర్భరపరిస్థితులలో వారి శక్తికి మించిన పనులను వారిచేత చేయించేవారు."

"విశ్రాంతి, వినోదం" గురించిన అంశంపై చర్చ జరుగుతూ వుండగా అతడు పై విధంగా అన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి మిసెస్ ప్రెజా కార్బెట్ సమాధానమిస్తూ యిలా అన్నది:

"ఇండియా కార్మికులు ఎన్నడూ ప్రభుత్వం కంట్రోలులో లేరు. సోవియట్ యూనియన్ లో కార్మికులు నిర్బంధంతోపై పనులుచేస్తున్న శిబిరాలలో వారు పనులుచేసే గంటలకు ఒక నియమం వున్నదా?

"సోవియట్ యూనియన్ లో కార్మికులు సమ్మె చెయ్యడానికి అధికారమే లేదు"

హైదరాబాదుకు కొత్తబస్సులు

హైదరాబాదు, నవంబర్ 18—

నగరంలో ప్రయాణీకుల రవాణా ఇబ్బందులను తీర్చడానికిగాను 180 కొత్తబస్సులను నడపజగలరని తెలుస్తున్నది.

నవంబరు 21 వ తేదీనుంచి ప్రభుత్వం నడిపే బస్సులలో రేట్లను మూడవవంతు తగ్గించబడతాయని మిలిటరీ ప్రభుత్వం ప్రకటించింది.

వచ్చే రెండు సంవత్సరాలలో మరి రెండు వందల కొత్త బస్సులు దిగుమతిచేయబడగలవని ప్రభుత్వప్రతినిధి ఒకరు వివరించారు.

ఇండియా నౌకా నిర్మాణం

అభివృద్ధికాగలదని పటేల్ వాగ్దానం

న్యూఢిల్లీ, నవంబర్ 21—

"జలప్రభ" నౌక జలప్రవేశోత్సవం సందర్భంగా ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ ఇక్కడ ఉపన్యసిస్తూ ఇంకా ఈ క్రింది విధంగా అన్నారు:

(తొలి భాగాన్ని "ఆంధ్ర ప్రభ" నిన్న నే ప్రకటించింది.)

"ఇంతవరకు ఇండియన్ నౌకావాణిజ్యం సింధియా కంపెనీవారి అభివృద్ధిని బట్టి జరుగుతూ వచ్చింది. మొట్టమొదటి షిప్పింగ్ కార్పొరేషన్ కు సింధియా కంపెనీవారే మేనేజింగ్ ఏజంట్లుగా వుండాలని ప్రభుత్వం నిశ్చయించింది. అందుచేత, ఇకముందుకూడా ఈ కంపెనీవారు పూర్వంవలెనే తమ ప్రధాన పాత్రను నిర్వహించగలరని చెప్పడానికి సంతసపడుతున్నాను."

ఇటీవల ఇండియన్ నౌకా వాణిజ్యాన్ని విధ్వంసపరచడానికి విదేశీయులు పెట్టబడిదారుల ప్రయత్నాలకు మరొకరికైతే వెన్నెముక విరిగిపోయివుండేదని. అంటువంటి పరిస్థితులలో కూడా ఇండియన్ నౌకా వాణిజ్యాభివృద్ధికై సింధియా కంపెనీవారు సేవచేస్తున్నందుకు అభినందిస్తున్నానని సర్దార్ పటేల్ అన్నారు.

భౌగోళిక పరిస్థితులనుబట్టి ఇండియా విశేషంగా వాణిజ్యనౌకలనేమి, యుద్ధనౌకలనేమి నిర్మించుకొనక తప్పదని, నౌకలలో ఎగుమతి దిగుమతులకై ఇండియా కోట్లకొలది రూపాయలను ఖర్చు చేసి వేస్తున్నదని, ఇండియాకు తగినన్ని నౌకలు లేనికారణంచేత విదేశాలనుంచి సరుకులు సకాలంలో రావడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని అంటూ ఇండియాకు తగినన్ని నౌకలు లేనికారణం చేతనే పెట్రోలు సరిగా దిగుమతి కావడంలేదన్నారు.

భావిలో సుక్షేమం

సర్దార్ పటేల్ ఇంకా యిలా అన్నారు:

"ఈ కారణాలచేతనే భారత పరిశ్రమలలో నౌకానిర్మాణం కూడా అత్యంత ప్రధానమైనదని ప్రభుత్వం గుర్తించింది. గత ఏప్రిల్ లో ప్రకటించబడిన విధానం ప్రకారం ఇండియా ప్రభుత్వమే నౌకా నిర్మాణం తలపెట్టదలచింది. ఇదే సమయంలో, ప్రస్తుతం నౌకా నిర్మాణాలను తలపెట్టినవారికి సహాయపడ దలచిందికూడా.

"నౌకా నిర్మాణ కర్మాగారాన్ని వృద్ధిచెయ్యడానికై సింధియావారు తయారు చేసుకున్న ప్లానుకుకూడా ఇండియా ప్రభుత్వం గమనించింది. సింధియావారు తమ ప్లానులను అమలులో పెట్టడానికి ప్రభుత్వసహాయం అవసరమని ప్రభుత్వం గుర్తించగలదని, ఈ దృష్ట్యా సింధియావారి ప్రతిపాదనను ప్రభుత్వం యోచించగలదని వాల్ చంద్ కు వాగ్దానం యిస్తున్నాను.

"ప్రస్తుతానికి ఈ వాగ్దానం సరిపోగలదనుకుంటాను. భావిలో నౌకా వాణిజ్యం క్షేమంగా వుండగలదనికూడా ఆశిస్తున్నాను."

ఈ సందర్భంలో కార్మికుల ప్రతినిధులు యిచ్చిన సన్మానపత్రాలకు సర్దార్ పటేల్ సమాధానమిస్తూ, కార్మికులు చిత్తశుద్ధితో, శ్రద్ధగా తమ పనులు చెయ్యాలని ఉద్బోధించారు.

ఇంకా యిలా అన్నారు:

"అయితే, కార్మికులకు న్యాయమైన వేతనాలు వుండాలి. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు కంటె వారిక్షేమాన్ని చూచే వారెవరు వుండరు.

"ఇండియా స్వాతంత్ర్యసమరంలో కార్మికులు వహించిన పాత్రను విస్మరించరాదు. ఏమైనా కార్మికుల స్థితిగతులనేమి, ప్రజారోగ్యం స్థితిగతులనేమి అభివృద్ధిచెయ్యడానికే మనం స్వాతంత్ర్యాన్ని సాధించాము. అందుచేత, కార్మికుల ప్రయోజనాలను గురించి కాంగ్రెస్ ప్రభుత్వాలు సహజంగా అతిశ్రద్ధ వహించగలవు."

అహమ్మదాబాదు కార్మికులకు గాంధీజీ యిచ్చిన సలహాను కార్మికులందరు అనుసరించాలని, వివాదాలను మధ్యవర్తిత్వంద్వారా పరిష్కరించుకొంటూ వుండాలనీ సర్దార్ పటేల్ కార్మికులను ఉద్బోధించారు.

పిమ్మట వాల్ చంద్ హీరాచంద్ ను అభినందించారు.

ఇంతకుముందు, "జలప్రభ" జలప్రవేశోత్సవాన్ని జరుపవలసిందని సింధియాకంపెనీ అధ్యక్షుడు వాల్ చంద్ హీరాచంద్ సర్దార్ పటేల్ ను కోరుతూ, ఇండియాలో నౌకా నిర్మాణం కుంటుపడకుండా, ఎట్టి పరిస్థితులనైనా నిరాటంకంగా జరగగలదన్నారు.

ఇండియా ప్రభుత్వం తమకు సహాయపడుతూ, ఆదరణ చూపుతున్నందుకు కృతజ్ఞత తెల్పారు.

అపహృత స్త్రీల సముద్ధరణ కార్యక్రమం

తూర్పు, పశ్చిమ పంజాబ్ రాష్ట్రాలలో నిలిచిపోయిందట

సిమ్లా, నవంబర్ 20—

పశ్చిమపంజాబ్ లోను, తూర్పు పంజాబ్ లోను కూడా అపహృత స్త్రీల సముద్ధరణ కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయిందనే చెప్పవచ్చు.

ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న ముస్లిం సేవికలను జలంధర్ జిల్లానుంచి తప్ప తక్కిన జిల్లాలలోని శిబిరాలన్నిటినుంచి సెప్టెంబరు నెలలో విరమింపచేస్తూ పశ్చిమ పంజాబ్ ప్రభుత్వం వుత్తరువువేసింది. కనుక ముస్లింస్త్రీల నిమిత్తం నెలకొల్పబడిన శిబిరాలు దీని పర్యవసానంగా మూసివెయ్య బడినాయి. అపహృత స్త్రీల సముద్ధరణ కార్యక్రమాన్ని వెంటనే పునఃప్రారంభించాలని ఇండియాలో ప్రభుత్వోద్యోగులు సంఘసేవా తత్పరులు కూడా ఆసక్తి చూపుతున్నారు.

శ్రీ తిరుమల శ్రీవిశాల త్రిలింగ మహావిద్యాపీఠ స్థాపకులు శ్రీ మదమృతానందనాథుల జయంత్యుత్సవాలు ఈనెల 25 వ తేదీనుంచి 30 వ తేదీవరకు విజయవాడలో జరుగుతవి.

నవంబర్ 24 వ తేదీన డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం

ఊరూరా జరపాలని ఆచార్యరంగా హెచ్చరిక

నిడుబ్రోలు, నవంబర్ 21—

నవంబర్ 24 వ తేదీన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవాన్ని ఊరూరా జరపవలసిందని ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు నాయకుడు ఆచార్య యన్. జి. రంగా నేడొక ప్రకటన చేశారు.

తన కర్తవ్య నిర్వహణలో రాష్ట్రపతి పట్టాభికి విజయం చేకూరాలని మాతృదేశానికి సేవచేయడానికిగాను ఆయన దీర్ఘాయుష్మంతుడు కావాలని ఊరూరా ప్రార్థనలు జరపాలనికూడా ఈ ప్రకటనలో ఆచార్య రంగా హెచ్చరించారు.

కాంగ్రెస్ కు, సంస్థాన ప్రజానీకానికి డాక్టర్ గారు అవిరళంగా సేవచేసి గాంధీ తత్వాన్ని ప్రజలకు సుబోధకం చేశారని, భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సిద్ధాంతకర్తగా ఆయన యువకులకు మార్గదర్శి కనుక అటి నాయకుని వట్ల సముచితభక్తి ప్రపత్తులు వెల్లడించడం ఆంధ్ర ప్రజానీకం ధర్మమని ఈ ప్రకటనలో ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు వివరించారు.

విజయవాడలో విపుల సన్నాహాలు

విజయవాడ, నవంబర్ 18—

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం జరపడానికి పట్టణమంతటా అన్ని ప్రజాసంస్థలు యత్నాలు జరుపుతున్నాయి.

విజయవాడ పట్టణ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో కేంద్ర కమిటీ ఆధ్వర్యాన, డివిజనల్ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యాన డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం జరపాలని తీర్మానం చెయ్యబడింది.

డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం ఘనంగా జరపడానికి విజయవాడ పౌరుల తరఫున శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు అధ్యక్షులుగాను శ్రీ ఇనగూరి కోటీశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శిగాను ఒక కమిటీ ఏర్పడింది. జన్మదినోత్సవాలకు అధ్యక్షత వహించడానికి మద్రాసు రెవిన్యూ మంత్రిని ఆహ్వానించడానికి తీర్మానం చెయ్యబడింది.

కంచు విగ్రహస్థాపనకు ఏర్పాట్లు

డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డ సందర్భంలో ఆంధ్రప్రజానీకానికి ఆయనపట్లగల అభిమానాన్ని వెల్లడించడం నిమిత్తం కంచు విగ్రహాన్ని స్థాపించడానికి. ఇందుకు కావలసిన నిధిని సేకరించడానికి ఒక కమిటీ నియమించబడింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ దోనేపూడి ఈశ్వర వెంకటేశ్వర్లుగారు ఎన్నుకోబడ్డారు. ఉయ్యూరు కుమార రాజాగారు, మద్రాసు ఆంధ్ర మంత్రులు, ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారు, కాన సభ్యులు. ఇతర ఆంధ్ర ప్రముఖులు సభ్యులు ఉన్నారు.

డాక్టర్ పట్టాభి గ్రంథాలయంవారు జన్మదినోత్సవాన్ని, గ్రంథాలయ వార్షికోత్సవాన్ని కలిపి జరపడానికి నిర్ణయించారు. ఈ సందర్భంలోగాన సభలు ఏర్పాటు చెయ్యబడుతవి.

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యదర్శి విజ్ఞప్తి

మాచర్ల, నవంబర్ 18—

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవం ఈ నెల 24 వ తేదీని విద్యార్థి కాంగ్రెస్ సంఘాలు వైభవంగా జరుపవలసిందని గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిస్టర్ జి. ఎ. కరీం విజ్ఞప్తి చేస్తున్నారు.

డాక్టర్ పట్టాభికి డి. లిట్ బిరుదుప్రదానం

ఆంధ్రా యూనివర్శిటీ సిండికేట్ నిర్ణయం

విశాఖపట్నం, నవంబర్ 20—

డిశంబర్ 11 వ తేదీన జరుగనున్న స్నాతకోత్సవ సందర్భంలో కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారికి "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డిలిట్) బిరుదును బహూకరించడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ నిర్ణయించినట్టుగా తెలుస్తున్నది.

స్నాతకోత్సవ సభకు డాక్టర్ పట్టాభిగారు రావడానికి వసతుపడకపోయినట్టయితే, ఆయన సభకు హాజరు కాకుండానే బిరుదును సమర్పించక మరొకసారి ఆ బిరుదును ప్రత్యక్షంగా యివ్వాలని కూడా సిండికేట్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

స్త్రీ ఆత్మహత్య

(మా విలేఖరి)

నంద్యాల, నవంబర్ 18—

పత్తికొండ నూలు వ్యాపారస్థులు బండపల్లి రంగప్పగారి సతీమణి లక్ష్మీదేవమ్మ (18) గురువారం మధ్యాహ్నం 12 గంటలకు ఉరి పోసుకొని మరణించింది. పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ. యస్. రామమూర్తిగారు పంచాయితీ చేశారు. కుటుంబ కలహాల మూలంగా ఆమె ఉరి పోసుకొని మరణించినదని పంచాయితీలో తీర్పు చెప్పబడింది.

మండపేట, నవంబర్ 18—

18 వ తేదీని, మండపేట పంచాయితీబోర్డు సభ్యులు, బోర్డు అధ్యక్షులు శ్రీ మెట్ల వెంకట్రాజుగారి అధ్యక్షతను సమావేశమై పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ చిర్రావూరి నాగభూషణాచార్యులుగారి సలహానుసరించి గాంధీ జాతీయ స్మారకనిధికి 516 రూపాయలు విరాళమివ్వడానికి తీర్మానంచేశారు.

కాశ్మీర్ రంగంలో మద్రాసు సైనికుల ప్రతాపం

మంత్రి గోపాలరెడ్డిగారి ప్రశంస

మద్రాసు, నవంబర్ 17—

మద్రాసు సైనికులు సాహసికావున్నా, రణరంగంలో అగ్రగామిగా నిలబడిపోరాడుతున్నా, గస్తీసైనికులుగా కావలాకాస్తున్నా కాశ్మీర్ లో తన ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూనే వున్నారని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి గత సాయంత్రం తాను ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తరువాత ఒక ఇంటర్వ్యూలో వివరించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు తాను ఉత్తర దేశంలో వున్న ఆరవై రోజులలోను కొన్ని రోజులపాటు కాశ్మీర్ రంగంలో పర్యటన చేశారు. కాశ్మీర్ యుద్ధాన్ని గురించి తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ అక్కడ మన సైనికులు సుశిక్షితులైన పాకిస్తాన్ సైనికులతో పోరాడుతున్నారని, ఇప్పుడు కాశ్మీర్ యుద్ధంలోని దండయాత్రను కాశ్మీర్ నుంచి తరిమి వెయ్యడంకాక, పాకిస్తాన్ సేనలను కాశ్మీర్ హస్తగతంనుంచి సంస్థానాలకు తరిమివెయ్యవలసినవని శ్రీ గోపాలరెడ్డిగారు వివరించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇండియా సైన్యాలకు సరఫరాలు 400 మైళ్ళ దూరం నుంచి రావలసి వుండగా శత్రువుకు సరఫరా మార్గాలు అతి సన్నిహితంగా వున్నవని, పాకిస్తాన్ తన విమానాలన్నిటిని సరఫరాలు చేరవెయ్యడానికి ఉపయోగిస్తున్నది కాని, యుద్ధరంగంలోకి తీసుకురావడం లేదని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

యుద్ధరంగ విశేషాలను వివరిస్తూ, శత్రువు ఎప్పుడు ఎత్తుమీద అనుకూలమైన స్థావరాలలో వుండి మన సేనలపై కాల్పులు కాలుస్తున్నాడని, సాధ్యమైనంత తక్కువ నష్టంతో ముందుకు సాగించడం మన అభిమతం కనుక మన పురోగమనం అంత వేగంగా సాగడంలేదని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

బ్రిటిష్ సైనిక నిపుణులు దుర్భేద్యమని పేర్కొంటూ శిఖరాలలో, సాధించిన విజయాలను సుస్థిరం చేసుకోవడమే కాని. పెద్ద ఎత్తున దాడి జరపడానికి వీలులేదని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

కాశ్మీర్ ప్రభుత్వమూ, ప్రజలూ ముక్తకంఠంతో సైనికుల కార్యసాహసాలను అభినందిస్తున్నారని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నారు.

ధనాపహరణకై గ్రామస్థులకు విషప్రయోగం

గజదొంగ దుర్బుద్ధి

జబల్పూర్, నవంబర్ 19—

జబల్పూర్ సమీపంలో నలుగురు గ్రామస్థులు ధాన్యం అమ్మకానికి జబల్పూరు చేరవేసి, రు. 400 లు అమ్మి ఆ సొమ్ముతో ఒక బండిలో ఇళ్ళకు మరలివెళుతుండగా ఒక దొంగ వారికి విషప్రయోగంచేసి వారి సొమ్మును అపహరించాడు.

వారితో ఆ గజదొంగ తనుకూడా కలసి సాగిస్తూ ఒక నూతిదగ్గర రాగానే తన దగ్గర దీని విరమణ సందర్భంలో "పూజ" కోసం వారి నందరినీ ఆపినాడు. తరవాత అతడు వారికి విషంకలిపిన తీపి సంతుటు పెట్టి, వారికి అనుమానం తీర్చడానికై తానుకూడా కొంచెం తిన్నాడు. వెంటనే వారు నలుగురూ స్పృహతప్పి పడిపోయారు, గజదొంగ వారివద్దనున్న సొమ్మును తీసుకొని పారిపోయాడు.

విషప్రయోగం మూలంగా వారిలో ఒకరు మరణించారు. తక్కినవారు స్పృహరాగానే ఈ సంగతిని పోలీసులకు తెలియచేశారు.

మైనారిటీలపట్ల ఔదార్యం

పాకిస్థాన్ ప్రధాని ఉద్బోధ

ఢాకా, నవంబర్ 18—

నేటి సాయంత్రం యిక్కడ జరిగిన పాకిస్థాన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమావేశంలో ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రసంగిస్తూ మైనారిటీలపట్ల న్యాయంగా ప్రవర్తించడమే కాక, మరొక మెట్టు ముందుకువెళ్ళి వారిపట్ల ఔదార్యం కూడా చూపాలని ఉద్ఘాటించారు.

ఖాయిదే అజం చెప్పిన మాటలను జ్ఞాపకం చేస్తూ పాకిస్తాన్ ప్రధాని ఇంకా ఇలా అన్నారు,

"మైనారిటీలపట్ల న్యాయంగా, ఉదారంగా ప్రవర్తించగలమని ఖాయిదే అజం హామీ యిచ్చారు, ప్రభుత్వోద్యోగులందరు ఆ మాట ప్రకారం నడుచుకోవాలి. కాని, మత విచక్షణలేకుండా దేశంలో అందరికీ న్యాయం జరగాలనడం ఇస్లాం ధర్మసూత్రం. ప్రజలతో సంబంధముండే ప్రభుత్వోద్యోగులు ఈ ధర్మాలను పూనుకోవలసివుంటుంది. అంతే గతంలో ప్రభుత్వోద్యోగులు ఈ ధర్మం తప్పిచరించారని కాదు, నా అభిప్రాయం, మైనారిటీలను మనుషులనేకంటె ఎక్కువ ఆదరంతో చూడవలసిందనే నా తాత్పర్యం. పాకిస్తాన్ ఆదర్శ ప్రాయమైన రాజ్యాంగా వుండాలి. ఇతర దేశాలు నిరంకుశ విధానాలను అది ఎన్నటికి అనుసరించకూడదు."

దేశరక్షణనుగురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"పాకిస్తాన్ లో అనుకున్నరీతిగా ఆర్థికాభివృద్ధి జరగకపోవడంవల్ల, ఎక్కువమంది ప్రజలు కష్టాలకు లోనవుతున్నారని నాకు తెలుసు. కాని, ఆర్థికాభివృద్ధి జరగాలంటే కొంతకాలంపడుతుంది. అందుకు వేచివుండడానికి నేనుసిద్ధంగానేవున్నాను. కాని, దేశరక్షణకు జరగవలసిన యేర్పాట్లుమాత్రం దానికిటూహాటిని జరిగిపోవలసిందే. అన్నంలేకుండా ఆకలితో ఒకరోజంతా గడపగలమేమోకాని, హానప్రజలతో ఒకటి నిముషంకూడా గడపలేము."

కోర్ఫు అఖాతంలో మందుగనులు

బ్రిటన్ ఆరోపణపై అల్బేనియా తీవ్ర విమర్శ

హేగ్, నవంబరు 21—

కోర్ఫు అఖాతంలో మందుగనులుంచిన దీనికి తన రెండు డిస్ట్రాయర్ నౌకలు నాశనమైపోయినందుకు అల్బేనియానుండి పరిహారం కావాలంటూ బ్రిటన్ చేసిన దావాకు అల్బేనియా తరఫున ప్రొఫెసర్ పియరీకోట్ అంతర్జాతీయ న్యాయస్థానంలో నేడు ఇలా అన్నారు:

"నవంబరు 12 వ తేదీని ఈ డిస్ట్రాయరులు కొకలు కోర్ఫు అఖాతంలో మందుగనులను తొలగించడంకోసం బ్రిటన్ జరిపినది దారుణ దురాక్రమణ చర్య అనక తీరదు.

"ఈ చర్యను సెంట్రల్ మైనస్వీపర్స్ బోర్డు వారి సంపూర్ణ వ్యతిరేకంగానే బ్రిటన్ సాగించింది. ఈ బోర్డులో సభ్యులుగావున్న ఫ్రాన్సు ప్రతినిధులుకూడా చర్యలను వారించారు. ఏదో రాజకీయప్రయోజనం మనస్సులో వుంచుకొనే బ్రిటన్ ఆలాచేసింది. ఈ మందుగనులనుగురించి అల్బేనియాకుగాని, యూగోస్లావియాకుగాని ఏమీ తెలియదు.

"ఆయుధాలు ఈ విషయంలో ఎట్టి సూచనలను చెయ్యలేదు."

విచారణ తిరిగి సోమవారంనాటికి వాయిదా పడింది.

అమెరికా నుంచి ఇండియాకు యంత్రాలు

ఇంతకు ముందుకంటె త్వరగా రాగల అవకాశం కలదట

వాషింగ్‌టన్, నవంబరు 20—

ప్రపంచ ఆహార సంఘానికిచేసిన సిఫారసులను అది అలక్ష్యం చేస్తున్నందున నేడు ఈ సంఘ సమావేశంలో ఇండియన్ ప్రతినిధి వల్లూరి, జాల తీవ్రంగా విమర్శించారు.

దిక్కుల దేశాలలో ఆహారకొరత తీవ్రమౌతుండగా, ఆహార సంఘం విధానం ముఖ్యంగా వివిధ దేశాల అవసరాలపై అలక్ష్యం చేస్తున్నారని అన్నారు.

సుస్థిర ధాన్య ఇండియా ప్రత్యేకతను గుర్తించారు.

మరికొన్ని దేశాలలో ఆహారపు దిగుమతులను ఎక్కువగా పంపవలెనని అన్నారు.

ఇండియాకు యంత్రాలు మున్నగునవి అమెరికానుంచి సత్వరంగా రావడానికై ఇండియన్ ప్రతినిధి వర్గం ఇండియాకు ప్రతినిధులు అమెరికన్ విదేశాంగ కార్యాలయంవారితో సంభాషణలు జరుపుతున్నారని మరొక ఇండియన్ ప్రతినిధి డిక్లరేషన్ చేశారు. రాబర్ట్ జాలి అన్నారు.

ఈ సంభాషణలు ఫలితంగా అమెరికా నుంచి ఇండియాకు వ్యవసాయపు పరికరాలు మున్నగునవి ఇంతకు పూర్వంకంటె త్వరితంగా వెళ్ళగల అవకాశం కలదని ఆయన అన్నారు.

లంక భారతీయుల పౌరస్వత్వాలు

లంకపార్లమెంటులో నవంబర్ 25 వ తేదీని చర్చకు రానున్న బిల్లు

కొలంబో, నవంబర్ 19—

లంక భారతీయుల పౌరసత్వ హక్కుల బిల్లు విషయమై గురించి నిన్న సింహళ మంత్రులు చర్చించారు. ఈ బిల్లును లంక పార్లమెంటులో నవంబర్ 25 వ తేదీని ప్రవేశపెట్టనున్నారని తెలుస్తున్నది.

లంక మంత్రులు ఈ బిల్లునుగురించి చర్చించడంలో దానిలో పెద్దమార్పులేవీ చేయలేదని తెలుస్తున్నది.

లంక భారతీయుల పౌరసత్వాలను గురించి ఇండియా, లంక ప్రభుత్వాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు నవంబర్ 27 వ తేదీని కొలంబో, న్యూఢిల్లీలో ఏకకాలంలో ప్రకటనకు విడుదల చేయబడుతాయని తెలుస్తున్నది.

లంక ప్రభుత్వం తలపెట్టిన ఈ బిల్లు ముసాయిదాలో పౌరులు (1) అనువంశికంగా పౌరసత్వకక్షి కలవారు. (2) రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వమొందినవారు, అనే రెండు తరగతులుగా విభజింపబడినారు.

సర్ సి. వి. రామన్ విదేశ పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 19—

సర్ సి. వి. రామన్ (సుప్రసిద్ధ భారతీయ భౌతిక శాస్త్రజ్ఞుడు) యూరప్, అమెరికాలలో ఇటీవల పర్యటనసాగించి ఇండియాకు మరలివచ్చారు.

ఆయన "రామన్ ఎఫెక్ట్" కనిపెట్టి 20 సంవత్సరాలైన సందర్భంలో బోర్డోలో శాస్త్రజ్ఞుల విజ్ఞానశాస్త్ర పరిశోధకసంఘం వారు సర్ సి. వి. రామన్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంలో సర్ సి. వి. రామన్ వజ్రాలలో కాంతి ప్రసారం; ద్రవాలపై ఎక్స్‌రే ప్రయోగం" అను రెండు విషయాలుగురించిన వ్యాసాలను అందజేశారు.

బ్రిటన్, అమెరికాలలో పర్యటనసందర్భంలో ప్రొఫెసర్ డిహో, సర్ చార్లెస్ డార్విన్, ప్రొఫెసర్ చార్లెస్ మిన్నిజెల్ ఎన్నదగు ప్రసిద్ధశాస్త్రజ్ఞులను సర్ సి. వి. రామన్ కలుసుకున్నారు.

ఆయా దేశాలలో శాస్త్రజ్ఞులు ఆయనకు గౌరవసభ్య హక్కులు సంప్రాప్తించినవారు. ఆవే దేశపు వర్గాలుగా విభజించబడినారు. రిజిస్ట్రేషన్ మూలంగా హక్కులు సంప్రాప్తించేవారికి ఈ

పాలస్తీనా: బెర్నాడోట్ ప్లాను ఆమోదానికి అమెరికా పెట్టిన షరతు

"కొన్ని ప్రాంతాల మార్పు అవసరం"

పారిస్, నవంబర్ 20—

పాలస్తీనా సమస్య పరిష్కారానికై బెర్నాడోట్ తయారుచేసిన ప్లానును నేడు అమెరికా ఒక షరతుతో బలపరుస్తూ, పాలస్తీనా విభజనలో మార్పులు జరగాలని చెప్పింది.

బెర్నాడోట్ ప్లానును బ్రిటన్ ఇదివరకే ఆమోదించింది.

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో అమెరికన్ ప్రతినిధి డాక్టర్ జెసప్ మాట్లాడుతూ, బెర్నాడోట్ ప్లానుపై అమెరికా అభిప్రాయాలను సమీక్షించారు.

సోమవారంనాడు ఫ్లారిడాలో ప్రెసిడెంటు ట్రూమన్, మార్షల్‌లు సంభాషణలు జరిపే వరకు తాత్కాలికంగా తాను పైవిధంగా ప్రకటించినట్లు డాక్టర్ జెసప్ చెప్పారు.

ఇంకా ఇలా అన్నారు:

"మిత్రరాజ్య సమితి పాలస్తీనా ప్లానులో పేర్కొనబడ్డ సరిహద్దులను అల్లాగే వుంచాలి. అయితే విభాగంలో వచ్చిన కొన్ని ప్రాంతాలను ఇతర ప్రాంతాలకు బదులుగా మార్చుకోడానికి యూదులు అంగీకరించడానికి సిద్ధపడాలి."

జనరల్ రిలే సంభాషణలు ఫలించగలవని ఆశ

హైఫా, నవంబర్ 20—

పాలస్తీనాలో మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘ కార్యాలయాధ్యక్షుడు జనరల్ విలియమ్ రిలే నేడు ఇజ్రాయెల్, ఈజిప్షియన్ సైనిక కార్యాలయాల ప్రతినిధులతో వాస్తవికంగా యుద్ధరంగంలో ఉభయపక్షాల స్థానాల నిర్ణయంగురించి సమాలోచనలు జరిపారు.

సంభాషణల ఫలితం జనరల్ రిలే "సమాధానం కుదరగలదని ఆశిస్తున్నాను" అని అన్నారు.

ఇండోనీసియాకు అమాత్య రాయబారవర్గం: డచ్ ప్రభుత్వ నిర్ణయం

త్వరలో ఒడంబడిక కుదరగల అవకాశంకలదని ప్రకటన

హేగ్, నవంబర్ 20—

ఇండోనీసియన్ రిపబ్లిక్‌తో మూడు సంవత్సరాలనుంచి గల వివాదం "నిశ్చిత పరిష్కారార్థం" డచ్ ప్రభుత్వం ముఖ్యమైన మంత్రులతో కూడిన రాయబారవర్గాన్ని నెదర్‌లెండ్స్ ఈస్టిండీస్‌కు పంపుతున్నదని నేడు అధికార ప్రకటన వెలువడింది.

త్వరలో హేగ్ నుంచి వెళ్ళగల ఈ రాయబార వర్గంలో విదేశాంగమంత్రి స్టిక్కర్, వలసరాజ్యాల శాఖ మంత్రి, ఇంకా యితరులు వుండగలరు.

విదేశాంగమంత్రి స్టిక్కర్ ఇండోనీసియాలో పదిరోజులు సంభాషణలు జరిపి ఈమధ్యనే హాలెండ్‌కు తిరిగి వచ్చారు.

నేటి పురతము వెలువడిన మంత్రివర్గ ప్రకటనలో ఇంకా ఈ క్రింది విధంగా తెల్పబడింది:

"త్వరలో ఇండోనీసియన్ రిపబ్లిక్‌తో ఒడంబడిక కుదుర్చుకోడానికై ఇప్పటికీ అవకాశం కలదంటూ విదేశాంగమంత్రి తయారుచేసిన నివేదికను మంత్రివర్గంవారు కూలంకషంగా పరిశీలించారు."

ప్రభుత్వం నిర్ణయించిన ప్రాతిపదికపై ఇండోనీసియాతో సంభాషణలు జరుపవలెన్యాలా ఒడంబడిక కుదరగల అవకాశం కలదని స్టిక్కర్ తన నివేదికలో పేర్కొన్నారు.

జావా, సుమత్రాల భావిరాజ్యాంగ నిర్మాణం గురించి 1948 ఆగస్టు నుంచి జాలాసార్థ సంభాషణలు జరిగాయి. తర్వాతిరంగా తిరుగుబాటు ఒడంబడిక జరిగి, డచ్-రిపబ్లికన్ యుద్ధం విచ్ఛిన్నం పోయింది.

పోతే, 1947 మధ్య ప్రాంతంలో కొత్తగా ప్రారంభమైన సంఘర్షణలు రెన్విల్ ఒడంబడిక వలకంగా సమాప్తమయాయి. కాని, ఈ నెల మొదటి ప్రాంతంలో విదేశాంగమంత్రి స్టిక్కర్ జావాకు వెళ్ళేవరకు రాజకీయ సంభాషణలలో ప్రతిష్టంభన యేర్పడింది.

తిరిగి సంభాషణలు జరపాలనే సూత్రాన్ని అంగీకరించామని నవంబరు 11 వ తేదీన రిపబ్లికన్ రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

జావా వాయిదాలు సమావేశమై, డూర్చుజావా ప్రభుత్వాన్ని స్థాపించాలని నిర్ణయించుకున్నారని బటేవియానుంచి డచ్ వార్తాసంస్థ "అంటారా" తెల్పుతున్నది. వీరి నిర్ణయంప్రకారం తూర్పు జావా రాజ్యంలో జావా, మధుర ప్రజలు సుమారు 80 లక్షలమంది వుండగలరు.

ఒక డచ్ సైనిక కార్యాలయ ప్రకటన ఈ క్రింది విధంగా తెల్పుతున్నది:

"జావా ఉత్తరాన్యదిశలో రిపబ్లికన్ సైనికులు చక్రబంధం చేసిన ప్రాంతంలో కమ్యూనిస్టులు దానిని విధ్వంసంచేసి, ఉత్తర జావా మధ్య ప్రాంతంలో గల గ్రొబోగన్ దిశగా పురోగమిస్తున్నట్లు కానవస్తుంది.

"పదక్ సమీపంలో కమ్యూనిస్టులు జలాశయాన్ని విధ్వంసంచేసి, ముఖ్యమైన ఒనెగోరో పట్టణాన్ని ముంచివెయ్యడానికి ఏర్పాట్లు చేసుకున్నారు."

"జావాలో రిపబ్లిక్ దేశీయులు ఒకే వాక్ స్వేచ్ఛలుగలిగి గల ప్రాంతం తేల్చలో కమ్యూనిస్టులు దూరదృష్టి విధానాన్ని అనుసరించగలరని రిపబ్లికన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు హెచ్చరిక చేశారు. అందుచేత, రిపబ్లికన్ సైనికులు శీఘ్రగతిని చర్యలు తీసుకోవాలని ఆయన ఉత్తరువు చేశారు."

అయితే, ఈ డచ్ వార్తను ఇండోనీసియాలోని రిపబ్లికన్ వర్గాల ద్వారా ధ్రువపడలేదు.

ఇండోనీసియన్ రిపబ్లికన్ సేనల స్వామిద్రోహం?

బటేవియా, నవంబర్ 19—

రిపబ్లికన్‌ల ఆధీనంలో వున్న ఈ కాన్యజావాలోని సూలూర్ సరిహద్దువద్దగల అరు ఇండోనీసియన్ రిపబ్లికన్ సైనికదళాలు కమ్యూనిస్టువిప్లవకారులతో చేరిపోయినవని నేటి క్కడ డచ్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

అయితే ఈ వార్తను రిపబ్లికన్ అధికారులు ధ్రువపరచలేదు.

రిపబ్లికన్‌లకు, కమ్యూనిస్టులకు మధ్య నాలుగు సార్లు పోరాటం జరిగిందని కూడా డచ్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

బిల్లులో ఒక క్లాజు ప్రకారం కొన్ని పౌరకత్వాలు నిరాకరించబడినవి.

ఈ క్లాజుకే ఇండియా ప్రభుత్వంవారు అభ్యంతరాలు తెలిపినట్లు తెలుస్తున్నది.

ప్రపంచ శాంతిస్థాపన మిత్రరాజ్యసమితికి సుసాధ్యమే

పారిస్‌నుంచి శ్రీ సెతల్వాడ్ రేడియో ప్రసంగం

పారిస్, నవంబర్ 19—

శ్రీ ఎం. సి. సెతల్వాడ్ (మిత్రరాజ్యసమితి సమావేశాలలో పాల్గొన్న ఇండియా రాయబారవర్గ సభ్యుడు) పారిస్‌నుంచి ఇండియా ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగించారు. ఆ ప్రసంగాన్ని ఆలిండియారేడియో ఢిల్లీ కేంద్రం రిలే చేసింది. ఆ ప్రసంగంలోని విషయాలివి:—

"ప్రపంచ రాజ్యాలలో శాశ్వతంగా శాంతిస్థాపన చేయ మిత్రరాజ్యసమితి తోడ్పడగలదా? శాంతి స్థాపనకు తోడ్పడడానికి ఇండియా చేస్తున్న కృషి ఉత్తమమైనదా? అది దాని సమస్యల పరిష్కారానికి మిత్రరాజ్యసమితిని ఆశ్రయించడం సముచితమేనా?

"మిత్రరాజ్యసమితికి తెలియజేయబడిన కొన్ని సమస్యల విషయంలో యుక్తమైన వల్కాలు కలిపించినప్పటికీ, అది ప్రపంచశాంతి చేకూర్చగలదనే గట్టిగా చెప్పవచ్చు.

"ఇట్టి సంస్థ కొనసాగించే యున్నాలకు ప్రారంభంలో ఎట్టి పరిస్థితిని ఎదుర్కొనవలసివుంటుందో మనం జ్ఞాపకం వుంచుకోవాలి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం సోవియట్ సిద్ధాంతాలు తూర్పు యూరప్ భాగాలకీ, ఆసియాలో కొన్ని భాగాలకీ వ్యాప్తి చెందినవి. దీనిఫలితంగా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు, సోవియట్ రష్యా, దాని వలయంలో కిందవున్న రాజ్యాలకు మధ్యన సంఘర్షణ పెచ్చు పెరిగింది. దీని మూలంగా ప్రపంచరాజ్యాలన్నీ రెండు పక్షాలుగా విడిపోయివున్నవి. కొన్ని దేశాలుమాత్రం ఏ పక్షంలోను చేరకుండా విడిగా వున్నవి.

"ఇంత తీవ్రంగా అభ్య విభేదాలు ప్రబలివున్నప్పుడు, శాంతి స్థాపనకై మిత్రరాజ్య సమితివంటి సంస్థ పూనుకునేటప్పుడు అది ఎన్నో అశాంత రాలను ఎదుర్కోవలసి వుంటుంది.

"అయినా, భావిస్థితి ఆశాజనకంగానే కనిపిస్తున్నది. సమస్త రాజ్యాల ప్రతినిధులు ఒకచోట కలుసుకోడానికి ఈ సంస్థ మూలంగా సాధ్యపడుతున్నది. కనుక ప్రపంచంలో బయలుదేరిన ప్రతి సమస్యను గురించి చర్చించడానికి ఈ మిత్రరాజ్యసమితి ఒక సాధన మౌతున్నది. ఒక సమస్య విషయంలో రెండు దేశాల మధ్యన, లేక, రాజ్యాల, వర్గాల రెండింటి మధ్యన గల అభిప్రాయ భేదాలు ఎంత తీవ్రతరంగా వున్నప్పటికీ, ఉభయపక్షాలూ వాటివాటి వాదాలను అసెంబ్లీలో ప్రకటించేటప్పుడు అవి క్లిష్టత విఘాతిని గురించి తరచుగుణంగా వ్యాటిపై జరిపి సవరించుకోక తప్పదు.

"అంతేకాక ఒక ప్రపంచసంస్థ చేసే నిర్ణయాలు నైతికంగా ప్రపంచ ప్రజలపై ప్రభావం ప్రసరింపజేస్తాయి.

"ఒక రాజ్యం ఎంతటి శక్తివంతమైనప్పటికీ అది ఇతర సోదరరాజ్యాలన్నీ ముక్త కంఠంతో ప్రకటిస్తున్న అభిప్రాయాన్ని నిరసించలేదు."

ఉత్తర, దక్షిణ ఐర్లెండుల సమైక్యత

అవకాశం పూర్తిగా పోయిందని ఉత్తర ఐర్లెండు ప్రధాని వివరణ

యార్క్‌షైర్, నవంబర్ 19—

ఉత్తర ఐర్లెండు ప్రధానమంత్రి సర్ బేసిల్ బ్రూక్ ఇక్కడ ఉపన్యసిస్తూ, బ్రిటన్‌తో దక్షిణ ఐర్లెండు సంబంధ, బాంధవ్యాలను తెగతెంపులు చేసుకొనడంచేత ఐర్లెండు సమైక్యానికి ఇంక ఎంతమాత్రం అవకాశం లేదన్నారు. ఏమాత్రమైనా అవకాశం వున్నదంటే అది కాస్తకూడా ఈ నిర్ణయంవల్ల గతించిపోయిందన్నారు.

చిత్తశుద్ధిలేని మిత్రరాజ్యాలు

విజయలక్ష్మి విమర్శ

"ఇండియన్ తీర్మానాన్ని బలపరచి వోట్లు వెయ్యకపోవడం శోచనీయం"

పారిస్, నవంబర్ 20—

దక్షిణ ఆఫ్రికా భారతీయులపై తర్కవిత్తర్కాల సంఘంలో వోటింగు జరిగిన పిమ్మట రాయిటర్ విలేఖరితో శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యిలా అన్నారు:

"ఇండియన్ తీర్మానాన్ని బలపరుస్తామన్న సభ్యులలో కొందరు వోటింగుకు హాజరు కాకపోవడం, దక్షిణ ఆఫ్రికా భారతీయుల మాట శ్రద్ధగా వారని మాకు తెలిసిన కొందరు వోటింగుకు రాకపోవడం—వీటికి మేము బాధపడుతున్నంతగా తీర్మానం వోడిపోయినందుకు బాధపడడంలేదు.

"పక్షపాతం వారి-ముఖ్యంగా ఈ సభలో ప్రాతినిధ్యం లేక, న్యాయం పొందడానికి మరోమార్గం లేనివారి—స్వాతంత్ర్య రక్షణకోసం కట్టుబడ్డ మిత్రరాజ్యాలకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం."

రెవరెండ్ మైకేల్‌స్కాట్ పారిస్ ఆగమనం

ఆఫ్రికా ఆదివాసుల మిత్రుడు

పారిస్, నవంబర్ 20—

ఆఫ్రికన్ ఆదివాసుల మిత్రుడు రెవరెండ్ మైకేల్ స్కాట్ పారిస్ చేరారు.

ఆయన పారిస్‌కు రావడానికై ఇంతకుముందు దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం నిరాకరించింది.

జోహాన్స్‌బర్గ్‌నుండి బయలుదేరబోతుండగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన పాస్‌పోర్టును తిరిగి తీసుకున్నారని చెప్పారు. దానిని ఇవ్వడానికి నిరాకరించారని మైకేల్‌స్కాట్ చెప్పారు. ఇంకా యిలా అన్నారు:

"జోహాన్స్‌బర్గ్‌లో ప్రయాణిక విమానాలు నన్ను ఎక్కించుకోలేదు. అందుచేత రొడీసియా వరకు మోటారులోవచ్చి, అక్కడనుంచి బెల్జియన్ కాంగోవరకు ఒక విమానాన్ని ఏర్పాటు చేసుకున్నాను. అక్కడ మరొక విమానంలో చోటు సంపాదించ గలిగాను."

"నిన్నరాత్రి పారిస్ చేరాను, సరిగా అప్పటికే తర్కవిత్తర్క సంఘంలో దక్షిణ ఆఫ్రికా గురించిన తీర్మానంపై వోటింగు జరిగిపోయింది."

"ఇండియా వాంఛ జాతి సమత్వం"

ప్రపంచ విజ్ఞాన సమితిలో సర్ రాధాకృష్ణన్ ఉద్ఘాటన

బీరూట్, నవంబర్ 19—

ప్రొఫెసర్ సర్ ఎస్. రాధాకృష్ణన్ నేడు మిత్రరాజ్యసమితికి చెందిన ప్రపంచ విజ్ఞాన సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియా ప్రపంచ జాతి సమత్వం కోరుతున్నట్లు తెలిపినారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"విద్యా విషయాలలో నుకకబడివున్న ప్రజలు ఉద్ధరించబడు ఒక సమగ్రమైన ఆర్థిక ప్రణాళికను తయారుచేయవలసిందని, దీనికై అభివృద్ధికంత దేశాలనుండి విరాళాలు సేకరించాలని ఇండియా సూచిస్తున్నది.

"సాంస్కృతి, భౌగోళికవ్యక్తులలో అంత సమాన ప్రాతినిధ్యం ఒకగానే మా విజ్ఞప్తి. ఆసియా, ఆఫ్రికాలు, అరబిక్, భారతీయ చైనా సంస్కృతులకు ప్రాతినిధ్యంవహించే ఇండియా, ఆఫ్రికా దేశాలే, మిత్రరాజ్యసమితిలోని ఏ ప్రత్యేక సంస్థలోను ఈ రెండు ప్రాంతాలకు ఎంతమాత్రం ప్రాతినిధ్యం కనిపించదు."

జపాన్ యుద్ధ నేరస్థులు

శిక్షలు అతి కఠినంగా వున్నవని మెకార్థర్ తలపోస్తున్నాడట

టోకియో, నవంబర్ 20—

అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారు జపనీస్ యుద్ధనేరస్థులు 25 మందిపై విధించిన శిక్షలు "అతి కఠినం"గావున్నాయని మిత్రరాజ్య సైన్యాధ్యక్షుడు జనరల్ మెకార్థర్ తలపోస్తున్నాడని, అయితే శిక్షలను తగ్గించడం గురించి ఆయన ఎట్టి సూచనలను చెయ్యలేదని నేడు అభిజ్ఞ వర్గాలవారు అన్నారు.

సైనిక న్యాయస్థానంవారు యుద్ధకాలంలో జపనీస్ ప్రధానమంత్రి టోజోకు, ఇంకా ఆరు గురికి ఉరిశిక్ష, 16 గురికి యావజ్జీవం, ఒకరికి 20 సంవత్సరాలు, ఇంకొకరికి 7 సంవత్సరాలు జైలుశిక్షలు విధించారు.

జనరల్ మెకార్థర్‌కు ఈదికరణ్యంగా అప్పీళ్ళు పంపబడుతున్నాయి. అందుచేత ఉరికంబం ఎక్కడాన్ని తప్పించుకోడానికై ఆత్మహత్య చేసుకొనాలనే ప్రయత్నం చెయ్యరాదని జనరల్ టోజో వాగ్దానం చేశారు.

జనరల్ టోజో తన లాయరుతో మాటలాడి సంతోషించారు.

ఇర్గున్ మాజీనాయకుని అమెరికా ప్రయాణం

హైఫా, నవంబర్ 19—

ఇర్గున్-జ్వై-ల్యూమి (పాలస్తీనా యూదు విప్లవకారుల సంస్థ) మాజీ నాయకుడు మెనాకెం బిగిన్ నేటిక్కడినుంచి అమెరికాకు బయలుదేరి వెళ్ళారు.

తాను కొత్తగా ఇర్గున్ స్థానే స్థాపించిన "స్వతంత్ర పక్షానికి" అమెరికా సహాయాన్ని అర్థించే నిమిత్తం వెడుతున్నారు.

ఇర్గున్ యూదు విప్లవసంస్థను గత సెప్టెంబర్ 22 వ తేదీని రద్దుగావించారు.

రర్ పరిశ్రమల యాజమాన్యం

బ్రిటన్, అమెరికాల నిర్ణయం గొప్ప తప్పిదమే కాగలదని ఫ్రాన్సు విమర్శ

భావి జర్మన్ ప్రభుత్వం స్వరూప స్వభావాలు తెలుసుకొనేవరకు నిరీక్షణ యుక్తమని సూచన

పారిస్, నవంబర్ 20—

కొత్త జర్మన్ ప్రభుత్వం భావి స్వరూప స్వభావాలు తేలేవరకు రెండు యుద్ధాలకు సరిపడ జర్మనీకి ఆయుధసామగ్రి సమకూర్చిన రర్ పరిశ్రమల విషయంలో ఏ నిర్ణయానైనా తొందరపడి చెయ్యడం చాలా గొప్ప తప్పిదమే కాగలదని ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలకు నచ్చే వారం తెలియజేయవచ్చు ననుకొంటున్నారు.

ఈ సందర్భాన ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలకు ఒక మెమోరాండం అందజేస్తూ, పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు ఇదివరలో ఒప్పందం వదట్లుగా రర్ పరిశ్రమల విషయంలో తగిన కంట్రోలు ఏర్పాటు చెప్పవలెనని, కంట్రోలు కమిషనునుంచి, గనులపైన, ఉక్కు పరిశ్రమలపైన యాజమాన్యం నమస్యను వేరుచెయ్యరాదని పేలుకోవలని తెలియజేస్తుంటది.

రర్ పరిశ్రమలపై తర్మాకర్త్వాన్ని తిరిగి జర్మనులకే ఇచ్చివేయడానికి చేసుకొంటున్న నిర్ణయం తమకు తాలిసారిగా బెర్లిన్‌లో ఎట్టి వ్యవధిగాని లేకుండా చెప్పడం వల్లకూడా ఫ్రాన్సు ఆక్షేపణచెప్పగల దనుకొంటున్నారు.

నవంబర్ 10 న్యూయార్క్ తేదీన ఈ విషయం బెర్లిన్‌లో ఫ్రెంచి మిలిటరీ గవర్నర్ జనరల్ పియరీ కోనిగ్‌కు చెప్పబడిందని, అందులో సుమారు నాడే ఆ నిర్ణయం అమలు జరపబడగలదనే సూచన జరిగిందని ఫ్రాన్సు తన మెమోరాండంలో తెలియ జేస్తుంది.

ఈ మెమోరాండం రోము, ఋగులకాయాలకు ముందు పంపబడిందని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయంలో నేడు తెలియవచ్చింది.

బ్రిటన్, అమెరికాల నిర్ణయం—రర్ పరిశ్రమల యాజమాన్యాన్ని నిర్ణయించే బాధ్యత భావి జర్మన్ ప్రభుత్వంపైన పెట్టడంతోనే సమానము కాగలదని, ఇది చాలా అక్రమవిషయమని కూడా ఫ్రాన్సు పేర్కొంటుందట.

బెర్లిన్ చర్చల వైఫల్యం

రష్యా ప్రకటనపై బ్రిటన్ విమర్శ

బెర్లిన్, నవంబర్ 20—

ఆగస్టు 30 వ తేదీని మాస్కోలో అగ్రరాజ్యాల ప్రతినిధులు బెర్లిన్ వివాదం సందర్భాన చేసుకొన్న ఒడంబడిక షరతులను బెర్లిన్‌లోని నాలుగు మిలిటరీ గవర్నర్లకు అందజేయలేకపోవడానికి రష్యాయులు చేసిన ఆరోపణ పూర్తిగా అసత్యమని ఇక్కడి బ్రిటిష్ మిలిటరీ ప్రభుత్వం నేటిరాత్రి ప్రకటించింది.

"ఈ సందర్భంలో రష్యాయులుచేసిన ప్రకటన వాస్తవాలతో చేసిన అసత్యప్రకటన అనడానికి సందేహించేము. బెర్లిన్ సంభాషణల వైఫల్యం విషయమై ఇదివరలో రష్యాచేసిన అసత్య ప్రకటనే తిరిగి చెయ్యబడింది." అని ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ ప్రకటనను బెర్లిన్‌లోని సోవియట్ పత్రిక మార్చిలో విస్కో, విస్మరించి చేశారు.

ఫ్రెంచి ఇండియా అసెంబ్లీ ప్రారంభం

ఇండియా పతాకం లేకుండా సభా భవనం అలంకరణ

సాంప్రదాయ విరుద్ధంగా గవర్నర్ బారన్ ఉపన్యాస సమాప్తి

(మన విలేఖరి)

పుదుచ్చేరి, నవంబర్ 20—

ఫ్రెంచి-ఇండియా అసెంబ్లీ సాధారణ సమావేశానికి నేటి సాయంత్రం గవర్నరు బారన్ ప్రారంభోత్సవం జరుపుతూ, ఇండో-ఫ్రెంచి మైత్రిపట్ల తన విశ్వాసాన్ని ప్రకటించారు. "ఉభయ దేశాల మైత్రికి ఫ్రెంచి-ఇండియా అత్యంత ప్రధానమైన విధమైనం కావాలి" అని అన్నారు.

ఇయటినుంచి ఒత్తిడి లేకుండా ఫ్రెంచి-ఇండియా ప్రజలే వారి భావి నిర్ణయాన్ని నిర్ణయించడానికి ఉభయ దేశాలు అంగీకరించినవని చెప్పి ఈ ఉత్తమ మార్గాన్ని సదా అనుసరించకపోవడం శోచనీయమని, ఫ్రెంచి ప్రాంతాలలో రాజకీయాల మూలంగా ఏర్పడుతున్న వాతావరణం కలుషితమవుతున్నదనీ అన్నారు.

ప్రజాస్వామిక మార్గాన్ని అనుసరిస్తున్న ఫ్రాన్సు ప్రజల హక్కులను కాపాడగలదని అన్నారు.

ఇండియా, ఫ్రాన్సుల మధ్య మైత్రిని పుదుచ్చేరి కాపాడ గలుగుతుందని ఆశిస్తున్నాననీ, ఫ్రెంచి-ఇండియా ప్రజల సౌభాగ్యం తప్ప ఫ్రాన్సు మరేకాంక్షా లేదనీ చెప్పారు.

ఇండియా జాతీయపతాకం లేకుండా భవనం అలంకరణ

అసెంబ్లీ సభాభవనం, దారివరసలగల మార్గం ఫ్రెంచి జెండాలతో అలంకరించబడ్డది. కేవలం ఫ్రెంచి జెండాలతో మాత్రమే ఈ అలంకరణ చెయ్యడానికి ఇదే ప్రథమం.

ఇంతకుముందు అసెంబ్లీ సమావేశాలు జరిగిన ప్రతిసారి ఫ్రెంచి పతాకంతోపాటు ఇండియన్ పతాకంకూడా సభాభవనంపై ఎగురుతూ వుండేది.

ఈ సారి ఫ్రెంచి గవర్నర్ తన ఉపన్యాసాన్ని "ఫ్రాన్సుకు జై" అంటూ ముగించారు. ఇంతకు పూర్వం "ఫ్రాన్సుకు జై; జైహింద్" అంటూ ఉపన్యాసం ముగించేవారు.

అసెంబ్లీ అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం అస్వస్థతగా వుండడంచేత ఉపాధ్యక్షుడు ఆధ్యక్షత వహించారు.

అసెంబ్లీ ప్రతినిధులు 44 మందిలో 30 మంది మాత్రమే హాజరయారు, చంద్రనగరం ప్రతినిధులు ఒకరుకూడా హాజరు కాలేదు.

ఇండియన్ కాన్సల్ జనరల్, బ్రిటిష్ కాన్సల్ జనరల్ మున్నగు ప్రముఖులు సమావేశానికి ప్రేక్షకులుగా హాజరయారు.

ఫ్రెంచి రేవుకార్మికుల సమ్మె

పారిస్, నవంబరు 20—

సోమవారంనుంచి ప్రారంభించ తలపెట్టిన కమ్యూనిస్టు ప్రాబల్యంగల ఫెడరేషన్‌వారు ఆదేశించిన రేవుకార్మికుల సమ్మె, ప్రభుత్వంతో రాయబారాల పర్యవసానం తేలేవరకు వాయిదా వేయబడినట్లు ఫెడరేషన్ ప్రధాన కార్యాలయం దగ్గర నేడు తెలియవచ్చింది.

డంకర్క్‌రేవు ప్రక్క ఓడలలో సరకు దింపకుండా సమ్మెదారులు ఏర్పాటు చేసిన అవరోధాలను తొలగించి, సమ్మెదారుల ప్రధాన కార్యాలయ భవనాన్ని 3,000 మంది సెక్యూరిటీ సైనికులు ఆక్రమించుకొనడంతో సోమవారం నాడు డంకర్క్ రేవు కార్మికులు సందరు అను స్మృతి సూచనగా సమ్మె చెయ్యవలసిందని కమ్యూనిస్టు కాన్ఫెడరేషన్ ఆదేశించింది.

EMBROIDERY MACHINE

కొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పుష్పాలు, పేర్లు అతి సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. ధర రూ. 1-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

Deen Brothers, Aligarh—12.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఈ ఔషధి (గవర్నమెంటు రిజిష్టరు) సేవించినతో పెక రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పట్టును. రూ. 3. సంతాన నిరోధమునకు పద్ధతి తాత్కాలికము రూ. 2. ఎల్లకాలము రూ. 4-8-0. వి. పి. అణాలు 12.

(ఒబువిజయము) పిత్తులాయనాపు. జ్వరములు, ఒబువీజము, వాతరోగము, వి. హెచ్. అంటుకలో వెంటనే నివారింపబడును. మొద్దువారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోపికి మందు రూ. 2. వి. పి. అణాలు 0-13-0.

RAVIRAJ B. N. CHAKRAVARTY (A.P.), Bhowanipore : : CALCUTTA 25
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

ది మద్రాసు క్లాతు కంట్రోలు ఆర్డరు 1948

రాష్ట్రీయ కమిషనరు గెజెట్టులో నిర్ణయించిన విధమున బోర్డు, ధిల్లర్ డైరెక్టర్లు డిసెంబరు 1 నుంచి అను రకములైన రిజిష్టర్లు విధిగా వ్రాయవలెను. అను రూపాయలు మునిసిపాలిటీ ద్వారా పంపిన కంట్రోలు ఆర్డరు తెలుగు కాపీ, లెక్కలు వ్రాయవలసిన పద్ధతితో కూడిన రిజిష్టర్లు రిజిష్టరు పోస్టులో పంపబడును. మూడు రిజిష్టర్లు వారికి కావలసిన రిజిష్టర్లుకూడా పంపగలము.

ప్రకాశకులు:
కృష్ణమూర్తి వెంకటసుబ్బారావు,
బ్రాడీపేట - గుంటూరు.

CALCHEMICO TOILET Specialities



మార్గో సబ్బు

మనోజ్ఞ పరిమళముగలిగి, అచ్చమైన వేపనూనెతో చేయబడినది.

'నీమ్' టూత్ పేస్టు

ఇది అదర్శమైనో దంత శుభ్రకారిణి. వేపచెక్కయొక్క క్రియా కారక గుణములు కలిగియున్నది.

కాస్టరల్

విటమిన్ 'ఎఫ్'తో శుద్ధి చేయబడిన కాస్టర్ ఆయిల్. చక్కని సుగంధం కలది. శిరోజములను విరివిగా వృద్ధిపొందించును.

CALCUTTA CHEMICAL

CC.1/48-49

సేటికరువు సమస్య ఏర్పడినప్పుడు కుమార్‌ను జ్ఞాపకం వుంచుకోండి

కుమార్ వారి ఆరువి పంపులు

మీ చిక్కులను విడగొట్టగలవు



డైరెక్ట్‌కప్లింగ్ కలది. లేక బెల్టుద్వారానూ పనిచేస్తుంది. అన్నిసైజులతో వెంటనే అందిస్తాం.

కుమార్ ఇండస్ట్రీస్

ఎడతారా పోస్టు ఆఫీసు, దక్షిణమలబార్.

కాశీం రజ్వీ

విచారణ జరపడానికి ఢిల్లీలో ఆలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 20—

హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరి, ప్రధాన సివిల్ పరిపాలనాధికారి మిస్టర్ డి. యస్. బాక్లే కలిసి నేడు ఇండియా ప్రభుత్వం సేక్రెటరీల సలహాదారు శ్రీ వి. పి. మీనన్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

సాయంత్రం విరిధువులు కలిసి స్టేట్ మంత్రి సర్దార్ పటేల్‌తో కూడా సమాలోచనలు జరిపారు.

ఈ చర్చలలో హైదరాబాద్ పరిపాలనకు సంబంధించిన అనేక సమస్యలు చర్చించబడినవని, రజాకార్ నాయకుడు కాశిం రజ్వీని విచారించే విషయంకూడా చర్చించబడిందని తెలుస్తున్నది.

రేపు ఉదయాన జనరల్ చౌదరి, మిస్టర్ బాక్లే హైదరాబాద్ వెళతారు.

హైదరాబాద్ ప్రభుత్వోద్యోగులలో విద్రోహులను తుడిచిపెట్టే కార్యక్రమం ఎంతవరకు ఫలప్రదమైనదో మిస్టర్ బాక్లే, శాంతి భద్రతల రక్షణ కార్యక్రమం ఎంతవరకు ఫలప్రదమైనదో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వ కార్యక్రమాన్ని మిలిటరీ గవర్నర్ వివరించ చేసివుంటారని "ఆంధ్ర ప్రభ" విలేఖరి వ్రాస్తున్నారు.

హైదరాబాద్‌కు యు. పి. పోలీసుదళం

హైదరాబాద్, నవంబర్ 19—

దాదాపు 600 మంది గల యు. పి. స్పెషల్ పోలీసుదళం నేడు లక్నోనుంచి స్పెషల్ ట్రెయినులో హైదరాబాద్ చేరింది.

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ నిపుణునికి స్వస్తి

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ నిపుణుడు దేశ్‌మండ్ షిక్ ఉద్యోగానికి సంబంధించిన కంట్రాక్టుగడువు ఇంకా చాలాకాలం వున్నప్పటికీ, నవంబరు 18 వ తేదీన ఆ కంట్రాక్టు రద్దు అయినట్లుగా భావించవలసిందిగా అతనికి మిలిటరీ ప్రభుత్వం నోటీసు ఇచ్చింది. బ్రాడ్‌కాస్టింగ్ స్పెషల్ ఆఫీసరుగా ఇతనిని వాంబక్ అలీ తీసుకొనివచ్చాడు.

రజాకార్ల విడుదల

ఇప్పటికి 5,000 మంది

హైదరాబాద్, నవంబర్ 17—

అరెస్టులో వున్న రజాకార్ల విడుదల నిర్దిష్టప్రణాళికప్రకారం సాగుతున్నదని, 16జిల్లాలలోని జైళ్ళలో అనుమానంమీద నిర్బంధించబడివున్న రజాకార్లు అందరూ విడుదలచేయబడ్డారని తెలుస్తున్నది.

ఇంతవరకు నిజాం అంతటా ఐదువేల మంది రజాకార్లు విడుదల అయినారు.

దౌర్జన్యాలు, క్రూరకృత్యాలు చేసినవారిని, నాయకులుగా వున్నవారిని మాత్రమే నిర్బంధంలో వుంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మిగిలిన వారందరూ విడుదలచేయబడుతున్నారని తెలుస్తున్నది.

నిజాంలో ధాన్యసేకరణ

హైదరాబాదు, నవంబర్ 17—

నిజాంలోని లెవీ పద్ధతిలో (ఆహార ధాన్యాల సేకరణ) మార్పులు జరగాలని సూచిస్తూ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ తరఫున ఒక నివేదిక మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ చౌదరికి అందచేయబడుతుందని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ ఈ మధ్య మిలిటరీ గవర్నర్‌తో ఇంటర్వ్యూ జరిపినప్పుడు లెవీపద్ధతిలో జరగవలసిన మార్పులనుగురించి జనరల్ చౌదరికి చెప్పారని తెలుస్తున్నది.

లెవీపద్ధతిలో అనేక లోపాలు వుండటంవల్లనే నిజాంరైతులు చాలా అసంతృప్తిగా వున్నారని, దీన్ని అవకాశంగా తీసుకొని కమ్యూనిస్టులు తమ కల్లోల కార్యక్రమాలను అమలు జరపడంలో జయం పొందుతున్నారని కాంగ్రెస్‌వర్గాలు భావిస్తున్నవి.

హైదరాబాదులో ప్లేగువ్యాధి

హైదరాబాద్, నవంబర్ 17—

1948 సెప్టెంబర్ ఏడవతేదీనుంచి హైదరాబాద్ మునిసిపాలిటీలో 381 మందికి ప్లేగ్‌వ్యాధి వచ్చిందని, వారిలో 79 మందికి ప్రమాదం సంభవించిందని నిజాం ప్రభుత్వం ప్రకటించింది. నవంబర్ 18 వ తేదీతో అంతగు వారంరోజులలోనూ 76 మందికి ప్లేగు వచ్చింది. వారిలో 10 మందికి ప్రమాదం సంభవించింది.

మిలిటరీ గవర్నరుకు ముస్లిం మహిళల వినతి

హైదరాబాదు, నవంబర్ 19—

"మీరు హైదరాబాదులో పురుషులందరికీ వాక్స్వాతంత్ర్యం, సంచార స్వాతంత్ర్యంతోబాటు సర్వస్వాతంత్ర్యాలను సమకూర్చారు. ఇక మేము కూడా, పురుషుల నిరంకుశత్వంనుంచి ఆత్మరక్షణ చేసుకోవడానికి తగు స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో మాకు తోడ్పడవలసిందని అర్థిస్తున్నాము" అంటూ హైదరాబాదులోని ముస్లిం మహిళలు, సంస్థానంలోవున్న పర్దా పద్ధతిని నిర్మూలించవలసిందని మిలిటరీ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తి పత్రంపై 500 మంది ముస్లిం వనితలు సంతకాలు చేశారు. అందులో ఇంకా ఇలావున్నది.

"మమ్ములను అందరిని ఇండ్లలో నిర్బంధించి వేస్తున్న ఉక్కుపరదా వెనకాల మేము జీవితంగా పడివుండవలసివస్తున్నది. అతి కిరాతకమైన ఈపరదాపద్ధతివల్ల మాఆరోగ్యం నశించిపోతున్నది మేము అజ్ఞానాంధకారంలో మ్రగ్గిపోతున్నాము.

"పురుషుల నిరంకుశత్వంనుంచి మేము బయటపడవలసి వున్నది. ఇందుకోసం మీసహాయాన్నై ఎదురుచూస్తున్నాము."

నిజాం స్టేట్ కాంగ్రెస్ ప్రతినిధులపై క్రమశిక్షణ చర్యల రద్దు: స్వామి రామానందతీర్థ నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 20—

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం గత సమావేశంలో తీర్మానించిన ప్రకారం క్రమశిక్షణ చర్యకు పాత్రులైన స్టేట్‌కాంగ్రెస్ వాదులు దాదాపు మూడు, నాలుగువందల మందిపై ఆ చర్యను తాను రద్దు చేస్తున్నట్టు నేడు అధ్యక్షుడు స్వామీ రామానందతీర్థ ప్రకటించారు.

స్వాతంత్ర్య సమరంలో పాల్గొనకుండా ఒక ఏడాదివరకు వీరు కాంగ్రెసులో ఎలాంటి పదవులు స్వీకరించకుండా క్రమశిక్షణచర్య తీసుకోవలసిందిగా స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం లోగడ తీర్మానించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

అయితే, అఖిల హైదరాబాద్ కాంగ్రెసుకమిటీ సభ్యులైన దాదాపు 60 మందిపైన ఈ క్రమశిక్షణ చర్య రద్దుకాలేదు.

స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయాన్ని సమర్థిస్తూ స్వామీజీ నేడు చేసిన ప్రకటనలో ఇలా వివరించారు:—

స్టేట్ కాంగ్రెసు అత్యంత క్లిష్టపరిస్థితులలో వున్న సమయంలో తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడానికి వెనుదీసినవారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం సమంజసమే. కాంగ్రెసు సంస్థ క్రమశిక్షణ లోనై, భవిష్యత్తు దానిపై పడగల బాధ్యతలను నిర్వహించగల శక్తిసామర్థ్యాలు దానికి చేకూరడానికి ఇట్టిది అత్యవసరంకూడా.

"అయితే, నియమావళి ప్రకారం కాంగ్రెసు కార్యవర్గం చేసిన నిర్ణయాన్ని సక్రమంగా అర్థం చేసుకొనక కొన్ని వర్గాలవారు అమిత ఆందోళన సాగించడం మొదలు పెట్టారు

"అందుచేత, అధ్యక్షుని హోదాతో నేను స్వాతంత్ర్య సమరంలో పాల్గొనని కాంగ్రెసు ప్రతినిధుల చర్యలను ఖండిస్తూ కాంగ్రెసు కార్యవర్గంచేసిన నిర్ణయం అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీ సభ్యులకు మాత్రమే అనువర్తించే విధంగా సవరించదలిచాను. వీరుకూడా స్వాతంత్ర సమరంలో పాల్గొననివారే; కొత్త ఎన్నికలు జరిగేవరకు కాంగ్రెసులో వీరికిగల ప్రాథమిక సభ్యత్వం, ప్రతినిధులహోదాకూడా రద్దుకాగలవు అయితే, కొత్త ఎన్నికలలో వీరుకూడా పోటీ చేయవచ్చు."

సోషలిస్టుల వైఖరిపట్ల

కాంగ్రెసు వర్గాల ఆందోళన

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 20—

ఇటీవల హైదరాబాద్ సోషలిస్టుల సమావేశంలో సోషలిస్టుపార్టీ సైతంగా నిర్ణయిస్తూ చేయబడిన తీర్మానాలు స్టేట్ కాంగ్రెసువర్గాలలో అమిత ఆందోళన కలిగిస్తున్నది.

భారత జాతీయ కాంగ్రెస్ పేరు ప్రఖ్యాతులను ఉపయోగా పెట్టుకొని ప్రతికక్షానికి స్టేట్ కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, దానిలో క్రమశిక్షణగాని, దానికి వుండవలసినంత శక్తి సామర్థ్యాలుగాని లేవని, హైగా భాషాప్రయుక్తరాష్ట్రాలు మూడింటికింద అది విభజింపబడివున్నదని సోషలిస్టు మహాసభ రాజకీయ తీర్మానంలో వివరించబడింది.

ఈ తీర్మానం స్టేట్ కాంగ్రెస్‌ను బహిరంగంగా ధిక్కరించడమే కాగలదని, అందుచేత స్టేట్ కాంగ్రెసుతో సోషలిస్టుపార్టీ సంబంధ బాంధవ్యాలను తక్షణం నిర్ణయించుకోవడం అత్యవసరమని వారు భావిస్తున్నట్టు కాంగ్రెసు ప్రతినిధులు అంటున్నారు.

అఖిల హైదరాబాద్ కాంగ్రెసు కమిటీలో ప్రస్తుతం సోషలిస్టుపార్టీ సభ్యులు 26 మంది వున్నారు. వీరిపట్ల స్టేట్ కాంగ్రెసు అనుసరించవలసిన విధానాన్ని నిర్ణయించడానికై కాంగ్రెసు కార్యవర్గం ఒక్క ఉపసంఘాన్ని నియమించగలదని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెసునుంచి తక్షణమే సోషలిస్టుపార్టీ వైదొలగక పోయినా అది ఏ నాటికైనా జరగవలసిందేనని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు అన్నాడు.

నవంబరు 30 వ తేదీన జరుగనున్న అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ సమావేశంకొరకు సోషలిస్టులు ఎదురు చూస్తున్నారని, ఆ సమావేశానంతరం సోషలిస్టులు నిర్దిష్టమైనచర్య గైకొనగలరనికూడా అన్నారు.

నిజాం రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు

ప్రజాప్రభుత్వం అధ్వర్యాన జరగాలని డాక్టర్ మేల్కోటే

హైదరాబాద్, నవంబర్ 19—

"నిజమైన ప్రజా ప్రతినిధులతోకూడిన ప్రజాప్రభుత్వం అధ్వర్యంక్రిందనే త్వరలో ఏర్పడనున్న హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు జరగడం వాంఛనీయమని స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జి. యస్. మేల్కోటే నేడు ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"సంస్థానంలో మిలిటరీ ప్రభుత్వం రద్దయిపోయిన తరువాత ఏర్పడగల గురుతరబాధ్యతను వహించగల శక్తిసామర్థ్యాలు స్టేట్ కాంగ్రెస్‌కు కలవు."

న్యూఢిల్లీలో ఇటీవల కాంగ్రెస్ నాయకులతో స్వామి రామానంద్ జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా వున్నవని డాక్టర్ మేల్కోటే అన్నారు.

సంస్థానంలో కమ్యూనిస్టుల చర్యలనుగురించి ప్రస్తావించి, సంస్థానంలో వ్యవసాయ సమస్యలను పరిష్కరించిన నాడు వారిచర్యలు వాటంతటవే ఆగిపోగలవని డాక్టర్ మేల్కోటే అన్నారు.

సంస్థానం భవిష్యత్తును గురించి, ఇండియన్ యూనియన్‌తో సంబంధాలను గురించి ప్రశ్నించగా, వయోజన వియోజకవర్గ ప్రాతిపదికగా ఏర్పడే సంస్థాన రాజ్యాంగ పరిషత్తు ఒక్కటే ఇందుకు గురించి తగు నిర్ణయం చేయవలసి వున్నదని డాక్టర్ మేల్కోటే అన్నారు.

స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయాలు

స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం సమావేశాలు నేటితో ముగిసినవి.

ఈ సమావేశాలలో స్టేట్ కాంగ్రెసు పునర్నిర్మాణానికి సంబంధించిన సమస్యలను గురించి, త్వరలో ఏర్పడనున్న హైదరాబాదు రాజ్యాంగ పరిషత్తుకు జరుగవలసిన ఎన్నికలను గురించి, కొంతమంది కాంగ్రెసువాదులపై తీసుకోదలచిన క్రమశిక్షణ చర్యలనుగురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ సమస్యలన్నింటిని గురించి స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం ఇంకా ఎట్టి నిర్ణయాలు చెయ్యలేదని యు. పి. ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు.

స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం నవంబర్ 30 వ తేదీని అఖిల హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు సమావేశం జరగడానికి ముందుగా మరొకసారి సమావేశం కావాలని, స్వామీ రామానంద్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది. కార్యవర్గం ఆ సమావేశంలో వివిధ సమస్యలను గురించి తుది నిర్ణయాలుచేసి కాంగ్రెసు ఆమోదంకోసం మహాసభలో తీర్మానంగా ప్రతిపాదించగలదని తెలుస్తున్నది.

హైదరాబాదు పరిస్థితులలో వచ్చిన ప్రధానమైన మార్పుల దృష్ట్యా, సంస్థ ఆశయ నిబంధనావళిని మార్పు చేయవలసిన అవసరాన్ని గురించి కార్యవర్గం చర్చించిందని స్టేట్ కాంగ్రెసు కార్యాలయంనుంచి వెలువడిన ఒక ప్రకటనలో వివరించబడింది. అయితే ఈ మార్పు స్టేట్ కాంగ్రెసు ఆశయాలలో దేనికి సంబంధించివుండగలదో ఆ వివరాలేమీ పేర్కొనబడలేదు. కాని, ఇండియాలో చేరిపోతేనన్న ప్రజాభీష్టానికి అనుగుణ్యంగా, ప్రజలకు ప్రజాస్వామిక జీవనంలోనూ ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాన్ని సమకూర్చడానికి వీలుగా ఈ మార్పు జరుగవచ్చునని ఆ ప్రకటనలో సూచించబడింది.

ఇండియా విధానాలకు అనుగుణ్యంగా హైదరాబాదు ప్రజలు తమ విధానాన్ని కూడా నిర్ణయించుకోవలసివున్నదని వివరిస్తూ, ఇందుకోసం పదవులకు సంబంధించిన మార్పులన్నింటిని హైదరాబాదు స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం నవంబర్ 27 వ తేదీ సమావేశంలో సూచించగలదని, ఈ మార్పులను ఆమోదించవలసిందని హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ మహాసభను కార్యవర్గం సిఫారసు చేయగలదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

బ్యాంకులలోని కొందరి ఖాతాలు

పరిశీలనకై మిలిటరీ గవర్నర్ నిర్ణయం

సికిందరాబాద్, నవంబర్ 20—

నిజాం సంస్థానవాసులు కొందరికి వివిధ బ్యాంకులలోవున్న ఖాతాలను పరీక్షించడానికి అర్థికశాఖా కార్యదర్శికి మిలిటరీ ప్రభుత్వం అధికారమిచ్చింది.

ఇట్టి వ్యక్తుల ఖాతాలవిషయమై అర్థిక శాఖా కార్యదర్శి సూచనలు అందనిదే బ్యాంకులు ఎలాంటి మార్పులు చేయడానికి వీలులేదని హెచ్చరించబడింది.

హైదరాబాదులో రెండువేలమంది పఠానులు

హైదరాబాద్, నవంబర్ 18—

హైదరాబాదు నగరంలో ఇప్పటికప్పుడే రెండు వేలమంది పఠానులు తమ పేరులను రిజిస్టరు చేయించుకున్నారు జిల్లాలలో ఎంతమంది రిజిస్టరు చేయించుకున్నారో ఆ వివరాలు యింకా తెలియవలసి వున్నది.

సంస్థానంలో మొత్తం ఎంతమంది అరబ్బులు వున్నారో ఆ వివరాలు తెలియనందున, వారందరిని సంస్థానంనుంచి పంపించి వెయ్యడానికి ప్రభుత్వం ఏమి ఏర్పాట్లు చేయగలదో అప్పుడే చెప్పడం కష్టమని ఒక పోలీసు ఉద్యోగి అన్నారు. హైదరాబాదు స్త్రీలను వివాహం చేసుకొని సంస్థానంలో స్థిరనివాసం ఏర్పరచుకున్న పఠానుల సంగతిని గురించి ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నది. ఏమైనా, ఇటీవల సంస్థానానికి వచ్చిన పఠానులందరు వెళ్ళిపోవలసే వుంటుందని తెలుస్తున్నది.

హైదరాబాదులో పది దేశభాషా పత్రికల ప్రచురణ నిషేధం

హైదరాబాద్, నవంబర్ 19—

హైదరాబాదు రక్షణ చట్టంక్రింద పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పది దేశభాషా పత్రికల ప్రచురణను నిషేధించారు. ఆ పత్రికల పేరులివి: "హిందూస్థాన్, అందే జహీద్, నయా సంసార్, ఇక్తదమహూర్, అప్టక్, డక్కన్ న్యూస్‌పేపర్, ముబర్‌హింద్, వతన్‌న్యూస్, ఆఫాక్.

రాయచూర్ జిల్లాలో స్వామి రామానంద సంచారం

హైదరాబాద్, నవంబర్ 19—

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థ, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జనార్దనరావు దేశాయ్, కార్యవర్గ సభ్యుడు శ్రీ కృష్ణమాచార జోషీతో సహా రాయచూరు జిల్లాలో ఆరు రోజులపాటు పర్యటన చెయ్యడానికి హైదరాబాదునుంచి నేడు బయలుదేరి వెళ్ళారు. స్వామీజీ నవంబర్ 25 వ తేదీకి హైదరాబాదుకు తిరిగి వస్తారు.

మాతృభాషలోనే రాష్ట్రాలపరిపాలన

శ్రీ కొండా వెంకటప్పయ్యగారి నిరూపణ

శ్రీ మున్షీ ప్రకటనపై నిశిత విమర్శ

గుంటూరు, నవంబర్ 18—

భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకై జరుగుతున్న ఆందోళన జాతీయ ప్రయోజనములకు భంగకరమని, దానిని వెంటనే అణచివెయ్యకపోతే దేశానికి పెద్దప్రమాదం తప్పదని శ్రీ కె. ఎమ్. మున్షీ వంటి ప్రముఖ నాయకుడు ప్రకటించడం అత్యంత శోచనీయమని నిశితంగా విమర్శిస్తూ, సత్వరమే పరిష్కృతం కావలసివున్న ఈ సమస్యను వాయిదావేసి, తద్మూలంగా జరుగుతున్న ఆందోళనను అణచివెయ్యడానికి ప్రభుత్వం నిర్ణయించుకుంటే, దేశానికి ముప్పు తప్పదని హెచ్చరిస్తూ, శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో శ్రీ వెంకటప్పయ్యగారు ఇలా అన్నారు:

"శ్రీ కె. ఎమ్. మున్షీ ఇటీవల కొంచాయిలో ప్రసంగిస్తూ భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకై జరుగుతున్న ఆందోళనను తీవ్రంగా విమర్శించినట్టు తెలుస్తున్నది. అటువంటి ప్రముఖనాయకుడు భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణోద్యమంపై దాడిచెయ్యడం, భాషా దురభిమానమనే పేరుతో దీనిని ఏకగ్రీవంగా ఖండించడం, హేళనకాన్ని, పాశకాన్ని, జాతి దురభిమానాన్ని ఎలా నిర్మూలించడానికి ప్రయత్నిస్తారో అలాగే దీనినికూడా నిర్మూలించాలనడం అత్యంత శోచనీయమని చెప్పాలి. జాతీయతకు, జాతీయ భాషకు రాష్ట్రభాషలను పోటీగా పెట్టడమే భాషా దురభిమానమనికూడా ఆయన వుద్ఘాటించెను. రాష్ట్రంలోనిఆర్థికవ్యవస్థతో, రాష్ట్రప్రజాజీవనంలో ఇండియా జాతీయభాషకు వుండగల స్థానంగురించి అపోహపడడమే ఆయన యిట్టి ప్రకటన చెయ్యడానికి కారణం. రాష్ట్రభాషలకుగల ప్రాధాన్యాన్ని విజ్ఞానుకూడా ఆయన గమనించలేదు. ఇండియా అంతటికి ఒక జాతీయభాష వుండాలనే అంశాన్ని అందరికి అంగీకరించినా రాష్ట్రభాష స్థానాన్ని జాతీయభాష ఆక్రమించాలనిగాని, రాష్ట్రభాషాభివృద్ధికి అది ప్రతిబంధకం కావాలనిగాని ఎవరూ— జాతీయభాషాసూత్రాన్ని ప్రతిపాదించిన వారు కూడా—తలంచలేదు.

"వివిధ రాష్ట్రాలమధ్య వ్యవహారాలకు జరుపుకొనే నిమిత్తమే జాతీయభాష వుద్దేశించబడింది. ఆ పరిమిత ప్రయోజనార్థ మున్నంతవరకు, దీనికి రాష్ట్రభాషకూ పోటీ ప్రసక్తి లేనేలేదు.

ప్రజాస్వామ్యానికి విరుద్ధం

"జాతీయభాషను గురించి శ్రీ మున్షీ అంతగా నొక్కిచెప్పడంలో, రాష్ట్రాలలోకూడా ఆ భాషలోనే పరిపాలన జరగాలని ఆయన అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది.

"ఇండియాప్రభుత్వం న్యాయశాఖామంత్రి డాక్టర్ అంబేడ్కర్ భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణ విచారణ సంఘానికి ఒక మెమోరాండం అందచేస్తూ, రాష్ట్రాల పరిపాలనకూడా హిందీభాషలోనే జరగాలనే షరతు ఆమోదించబడేదేవరకంతో భాషారాష్ట్ర నిర్మాణం జరగవచ్చునని సూచించినట్టు తెలిసింది. ఇది ప్రజాస్వామిక సూత్రాలకే విరుద్ధమనీ, భాషా, సంస్కృతుల ప్రాతిపదికపై రాష్ట్ర పునర్విభజన జరగాలనే లక్ష్యానికి భంగకరమనీ వేరుగా చెప్పనక్కరలేదు.

"జనసామాన్యమంతా తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రభుత్వ పరిపాలనతో పాల్గొంటూ, ప్రభుత్వానికి చేదోడు వాదోడు కావడం ప్రజాస్వామికధర్మం. రాష్ట్రభాషలో పరిపాలన జరిగినప్పుడే ఇది సుసాధ్యమవుతుంది. కాని, హిందీలో పరిపాలనా వ్యవహారాలు జరగడమంటే ఇప్పటి ఇంగ్లీష్ స్థానాన్ని హిందీ ఆక్రమించడమన్నమాట. అప్పుడు రాష్ట్ర భాషవల్ల ప్రజలకు మనుకారంతగ్గి, జాతీయభాష కొరకే వెంపరలాడడం, రాష్ట్రభాషలు అవిరంగా ఎదుగుబొదుగులేకుండా పడివుండడం జరుగుతుంది."

"హిందీలో విశేష జ్ఞానార్జన చెయ్యలేని జనసామాన్యం ఇందువల్ల వెనుకపడిపోతుంది. పరిపాలనా నిర్వహణలో వారికి పాలుండదు. ప్రజాస్వామిక సంస్థలు అభివృద్ధివుండదు. రాష్ట్ర భాషలకు న్యాయతః వుండవలసిన గౌరవం వాటికి లేకుండాచేసి, ప్రజలనెత్తిన జాతీయభాషనే రుద్దడం చాలా అనుచితం.

"భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు వాయిదావెయ్యడానికి ప్రజలు సమ్మతించరు. ఇండియా స్వాతంత్ర్యోద్యమంకంటె, భాషాప్రయుక్తరాష్ట్రం కొరకు ఆందోళన ముందుగా ప్రారంభమయింది. స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఈకోర్కె సునాయాసంగా ఈడేరుతుందని ప్రజలు భావించారు. ఇది సత్వరం పరిష్కృతం కావలసిన సమస్య. దీనికొరకు జరుగుతున్న ఆందోళనను అణచివేస్తే దేశానికి ముప్పు తప్పదు."

మసీదులలో హిందువుల ప్రార్థనలు

వినస్నూకమం (కాపూరు), నవంబర్ 18—

మొహరం పండుగ సందర్భంలో వందవోటు మునిసింఘ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వినస్నూకమ పాఠకులు శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారిని, ఆశ్రమవాసులను, ప్రభుత్వ పనివాసులను, విద్యార్థులను ఆహ్వానించారు. సభకు శ్రీ సీతారామశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. ఇస్లాం మత ప్రాశస్త్యాన్ని గురించి, తన్మత సిద్ధాంతాలను గురించి ప్రసంగించారు.

తరువాత సభా సదులందరు మసీదులోకి ఆహ్వానించబడ్డారు. అక్కడ భగవద్గీత, బైబిల్ గ్రంథాలు పఠింపబడినవి. భజనలు చెయ్యబడినవి. వివిధ మత సాంప్రదాయల ప్రకారం జరుపబడ్డ ప్రార్థనలలో ముస్లిములు పాల్గొన్నారు; రాత్రి విందు చెయ్యబడింది. విందులో హిందువులు, ముస్లింలు క్రైస్తవులు వివిధ ఖస్తులు పాల్గొన్నారు.

తిరుపూరు తాలూకా గ్రామోద్యోగుల సంఘ తృతీయ వార్షిక మహాసభ తిరుపూరులో డిసెంబర్ 10 వ తేదీన జరుగుతుంది.

"జమీందారులకు నష్టపరిహారం పూర్తిగా నగదు రూపంలో చెల్లించడం కష్టంకాదు" -శ్రీ కళా వెంకటరావుగారి ప్రకటన

మద్రాసు, నవంబర్ 20—

మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహారాన్ని గురించి "ఆంధ్ర ప్రభ" విలేఖరితో సంభాషిస్తూ, ఈ సందర్భంలో కాంగ్రెస్ హైకమాండ్ ఏ సూచన చేస్తే, ఆ సూచనలను అమలు జరపడానికి సంసిద్ధంగా వున్నామని అన్నారు.

"జమీందారులకు బాండులరూపంగా పరిహారం చెల్లించమంటే అలానే చేస్తాము, అలాకాకుండా, ఇవ్వదలచుకున్న పరిహారం మొత్తంఅంతానగదు చెల్లించమంటే రొక్కమే చెల్లిస్తాము. అంత డబ్బును చెల్లించాలంటే అదేమంత కష్టం కాదు" అని కూడా శ్రీ కళా వెంకటరావుగారు అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"జమీందారులకు పరిహారాన్ని ఏ రూపంతో చెల్లించవలసివచ్చినా, ఒక ఏడాదివరకు ఈ పరిహారాన్ని చెల్లించే ప్రశ్నే ఉదయించదు. ఈ చట్టం వర్తించే ప్రాంతాలన్నింటిని ముందుగా సర్వే చెయ్యవలసివున్నది. ఈ పరిహారం మొత్తాన్ని అంతటినీ డబ్బు రూపంలో చెల్లించవలసివచ్చినా అప్పుడే, వాయిదాల మొత్తంమీద చెల్లించడం ప్రారంభించవచ్చు."

జమీందారీల రద్దుకు సంబంధించి సంతవరకు అన్నిరాష్ట్రాలలోను కూడా పరిహారాన్ని బాండుల రూపంలో చెల్లించడానికి వీలుగా కేంద్రశాసనసభ ఇండియా ప్రభుత్వ చట్టాన్ని సవరించవచ్చునని శ్రీ కళా వెంకటరావుగారు తాను భావిస్తున్నట్టు వివరించారు.

నష్టపరిహారాన్ని చెల్లించవలసిన విషయాన్ని గురించి తిరిగి శాసనసభ నిర్ణయించవలసి వున్నదని రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నొక్కి వక్కాణించారు.

ఈనాముల సంగతిప్రస్తావించి శ్రీ వెంకటరావుగారు ఇలా అన్నారు: ఈ శాసనం నుంచి ఈనాములను మినహాయించడానికి హైకమాండ్ అనుకూలంగా వుండడమనుకోవడం పొరపాటు. ఈనాములుకూడా ఈ బిల్లులో చేరవలసిందేననే భావనతోనే కాంగ్రెసు హైకమాండ్ ఎల్లప్పుడూ వ్యవహరించింది. ప్రస్తుతం ఈ బిల్లులో ఈనాములను చేర్చడానికి విరసిస్తూ తమ పక్షాన వచ్చిన రాయబారుల వాదాన్ని గురించికూడా హైకమాండ్ ఆలోచించింది. జమీందారీ రైతులకు లాభం చెయ్యడంకోసం ప్రజలపై ఎక్కువ పన్నులు వెయ్యడం పొరపాటని శాసనసభ్యులువాదించారు.

కాని, ఒక్క సంగతి సూచించదలచుకున్నాను. జమీందారులకు నష్టపరిహారం ఇచ్చి, ఆ భూమి వంతటినీ రైత్వారీగా మార్చినప్పుడు వచ్చేఆదాయం, ఇచ్చిన పరిహారంకన్న ఎక్కువగానే వుండక తప్పదు. అందువల్ల పన్నులు చెల్లించేవారికి భారం ఏమీ వుండదు.

జమీందారీల రద్దు: భూమి సంస్కరణలు

మద్రాస్, నవంబర్ 21—

వివిధ రాష్ట్రాలలో ఇప్పుడు ప్రతిపాదింపబడుతున్న జమీందారీల రద్దు బిల్లులతో వ్యవసాయ సంస్కరణల సంఘానికి ఏమీ ప్రత్యక్ష సంబంధంలేకపోయినా, ఈ సంఘం జమీందారులకు చెల్లించవలసిన నష్ట పరిహారంవంటి కొన్ని సమస్యలను పరిశీలించవచ్చును, ఈ సంఘం కార్యదర్శి శ్రీ మైత్రా నిన్న సాయంత్రం చెన్నపురికి వచ్చిన వెంటనే "ఆంధ్రప్రభ" విలేఖరితో సంభాషిస్తూ యిలా అన్నారు:

"ఈ సంఘం సిఫారసులు రెండు భాగాలుగా వుండవచ్చును. ఒకటి అన్నిరాష్ట్రాలకుసమానంగా వర్తించేది రెండవది వివిధరాష్ట్రాలలో ఆయా రాష్ట్రాలకు మాత్రమే సంబంధించిన ప్రత్యేక సమస్యలకు సంబంధించినవి." అని శ్రీ మైత్రా వివరించారు ఆయన ఇంకా ఇలా అన్నారు:

"జమీందారీలు రద్దుఅయిపోయిన తరువాత అమలు జరగవలసిన సంస్కరణలను గురించి తగు సిఫారసులు చేయడమే ఈ కమిటీ ప్రధాన కర్తవ్యం. కేవలం జమీందారీలను రద్దుచెయ్యడం వల్లనే అధికాహారోత్పత్తి జరగదు. భూమిని దున్నే రైతుకు లాభం జరగదు. ఇండియాలో వ్యవసాయ సంస్కరణలు ఒక్కపద్ధతిలోనే అమలు జరగడం మంచిది. ఈ సంస్కరణలన్నింటిలో సహేతుకమైన సమైక్యత వుండడం అవసరం."

బ్రిటిష్‌వారి పరిపాలనలో పన్నువసూలు సుకరంగా జరిగిపోవడంకోసం అప్పటి అధికారులు తగు చిత్తం వచ్చినట్టు భూమి సంస్కరణలు అమలు జరిపారు. స్వతంత్ర భారతదేశంలో భూస్వామిక విధానానికి స్వస్తిచెప్పి, నూతన సంస్కరణలను అమలు జరపవలసివున్నది వ్యవసాయం కిట్టుబాటు చెయ్యడానికి, పంటపండించే వారందరికి భూమిసంతకం సక్రమంగా జరిగేటట్టు చూడడం, వ్యవసాయదారుల ఋణాలను చాలవరకు తగ్గించివెయ్యడం ముందుగా జరుగవలసి వున్నది. ఈ విషయాలన్నింటిగురించి ఈ కమిటీ తగు సాక్ష్యాన్ని సేకరిస్తున్నది.

ముఖ్య నగరాలలో వున్న అధికారులు, అధికారేతరుల దగ్గరనుంచి తగు సాక్ష్యాన్ని సేకరించడమే కాకుండా, పల్లెటూళ్ళకువెళ్ళి, ఈ సంస్కరణలవల్ల రైతుల పరిస్థితిలో కూడా తెలుసుకోడానికి ఈ సంఘం ప్రయత్నించగలదు. ఇందుకోసం ఈ సంఘంవారు గ్రామీణులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. భాష ఇబ్బంది ఏమీలేకుండా ఈ కమిటీవారు తమ పర్యటనలలో ఆయాప్రభుత్వాలు పంపించిన దుబాసులను కూడా వెంట తీసుకువెళుతున్నది.

గ్రామీణులు చెప్పిన సాక్ష్యాన్ని తప్పకుండా గ్రంథస్థం చెయ్యడానికి ఏర్పాట్లు జరిగినవి. ఈ సందర్భంలో గ్రామసులు ఇచ్చిన సాక్ష్యం వివరాలు కూడా ప్రచురింపబడగలవు.

ప్రస్తుతంలో ఈ సంఘానికి పూనుకున్న ఈ సంఘం ఇదివరకటి లార్డ్ లిన్లిత్‌గో అధ్యక్షతను నియమించబడిన రాయల్ కమిషన్ కన్న భిన్నమైనది.

ఈ కమిటీ భూమి విధానాన్ని గురించి తగు సిఫారసులు చెయ్యవలసివున్నది. గ్రామసీమలకు వెళ్ళి, అక్కడి రైతుల పరిస్థితులను గురించి, వారి అభిప్రాయాలను ఈ కమిటీ తెలుసుకోనున్నందున కమిటీ సిఫారసులు చాలవరకు సేకరించబడిన సాక్ష్యంపై ఆధారపడివుండగలవు. కాని, అనేక దశాబ్దాల క్రిందట తయారుచేయబడిన ప్రభుత్వం రికార్డులపై ఆధారపడివుండగలవు. జమీందారీల రద్దుకు వివిధరాష్ట్రాలలో ప్రతిపాదింపబడుతున్న బిల్లులకు, ఈ కమిటీకి ప్రత్యక్షంగా ఏమీ సంబంధంలేదు. కాని, ఈ వ్యవసాయ సంస్కరణలు, ఆ రాష్ట్రాల శాసనాలు ఆమోదింపబడిన తరువాత అమలుజరగవలసివున్న విశేషాలు, వాటి ఫలితాలు ఈ సంస్కరణలలో కనుపించకపోవు. ఈ సంఘం జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహారం వంటి సమస్యలనుగురించి పరిశీలించవచ్చును. మాటవరుసకు ఒకసంగతి. జమీందారులకు చెల్లించవలసిన నష్టపరిహారం మొత్తం ఎక్కువవగావుంటే ఈ వ్యవసాయ సంస్కరణలను అమలు జరపడాన్ని మరికొంతకాలం పాటు వాయిదా వెయ్యవలసివున్నది. అంతే ఈ వ్యవసాయ సంస్కరణలు వెంటనే అమలుజరుపకపోతే జమీందారీల రద్దుబిల్లులను ఆమోదించడం వ్యర్థమేకాగలదు. అంతక జమీందారీలను రద్దుచెయ్యడమంటే భూమి దున్నేవాడికి న్యాయాన్ని చేకూర్చడంలో మధ్యగల ఒక ఆటంకాన్ని తొలగించడమే కదా. వీటిని రద్దుచెయ్యడంవల్ల ప్రభుత్వ కోశాగారం ఖాళీ అయిపోయిందంటే ఇందువల్ల కలుగు ప్రయోజనాలు చాలాకాలంవరకు సమకూరవన్నమాట.

శ్రీ మైత్రా అఖిలభారత కాంగ్రెస్ సంఘం అర్థిక, రాజకీయ శాఖల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ జె. సి. కుమరప్ప, మరొక సభ్యుడు మిస్టర్ అమీర్ రెజా ఇద్దరూ నేటి సాయంత్రం చెన్నపురికి వస్తున్నారు.

ఈ సంఘంలో ఆచార్య రంగా, ఆచార్య దాంతేవాలా, శ్రీ టి. వి. రాఘవులుగార్లు కూడా సభ్యులు. వీరు సోమవారం ఉదయం ఇక్కడికి వస్తున్నారు. మద్రాసు ప్రధాని రామస్వామి రెడ్డియార్‌తోకూడా కలిసి ఈ సంఘంలో ఏడుగురు సభ్యులున్నారు.

సోమవారం ఉదయం అయ్యేసరికి ఈ సంఘ సభ్యులు ఏడుగురు నగరానికి చేరుకుంటారన్నమాట. మొత్తం తొమ్మిదిమంది సభ్యులతో మద్రాసు రాష్ట్రంలో ఈ ఏడుగురు సభ్యులు విచారణ సాగిస్తారు.

ఈ సంఘంలో శ్రీ యస్. దాస్‌గుప్త, శ్రీ పి. ఓ. వర్మ ఉభయులుకూడా సభ్యులు. కాని, వారు మద్రాసు రాష్ట్రంలో విచారణకు హాజరుకారు.

ఇంజన్ డ్రైవర్ల జీతభత్యాలు

న్యూఢిల్లీ, నవంబర్ 18—

ఇండియా ప్రభుత్వం రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ కె. సంతానం నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ఇంజన్ డ్రైవర్లు, ఫైర్‌మెన్‌మున్నగు రైల్వేపనివారల జీతభత్యాలను గురించిన ప్రభుత్వ నిర్ణయాన్ని వచ్చే మంగళవారంనాడు ప్రకటించగలనని తాను ఆశిస్తున్నట్లు ఉద్ఘాటించారు.

విపణి వీథి

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 20—

నేటి ఓపెనింగు	31.70
నేటి క్లోజింగు	31.92

1948 సర్వధారినామ సంవత్సర

కార్తీకమాస బహుళ షష్ఠి

సోమవారం నవంబర్ 22-వ తేదీ

షష్ఠి సాయంత్రం 5.35 గంటలవరకు

పుష్యమి నక్షత్రం పగలు 1.48 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 2-11 నుంచి 3.48 గంటలవరకు

మద్రాసు రేడియో

మంగళవారం, నవంబర్ 23

211 మీటర్లలో ఉదయం 7.30 ఆర్. ఎవి నవర్తప్ప (గాత్రపాట). 8.30 వి. సి. పార్థసారథి (గాత్రపాట). మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం. సాయంత్రం 5.30 మద్రాసు బాలకృష్ణ అయ్యర్ (ఫిడేలు). 6.20 ఆర్. రాజగోపాలన్ (గాత్రపాట). 9.40 ఎన్. నరసింహులు (గాత్రపాట). 10 గంటలకు జి. ఎస్. రాజరత్నంపిళ్లై (నాగస్వరం).

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు. 7.20 వి. ఎన్. బాలయ్యంగార్ (రికార్డులు).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు. 7.30 "ఇన్‌ఫ్లేషన్ అరికట్టడానికి తీసుకోదగు చర్యలు" శ్రీ కె. ఎస్. శాస్త్రిగారి ప్రసంగం. 9.40 ఎం. ఆర్. గణపతి (గాత్రపాట).

పశ్చిమ గోదావరిజిల్లాలో భాషాప్రయుక్త రాష్ట్ర సమితి

తాడేపల్లిగూడెం, నవంబర్ 17—

పశ్చిమ గోదావరిజిల్లా భాషాప్రయుక్త రాష్ట్ర సమితి, డాక్టర్ తేతలి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను ఆదివారం జరిగిన సభలో స్థాపించబడింది. అందు జరిగిన సభ్యులలో కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షులు: శ్రీమతి ముంజూరు కృష్ణమ్మ జమీందారిణిగారు (ఏలూరు), ఉపాధ్యక్షులు: చిన్నంపల్లి వీరభద్రరావుగారు (పిన్నర). కార్యదర్శి: దర్భాల లక్ష్మీనరసింహ నారాయణయ్య (నడమనేరు, తాడేపల్లి). 8 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

ఏలూరులో అరెస్టులు

ఏలూరు, నవంబర్ 18—

స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ టి.టి. పాల్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీయుతులు జి. రామచంద్రరావు, కె. రామానుజాచారి గార్లతో జూదం జరుగుతున్న ఒక ఇంటిపై దాడిచేసి, జూదమాడుతున్న ఏడుగురిని అరెస్టుచేసి, వారివద్దవున్న పేకలు, 112 రూపాయలరొక్కం స్వాధీనం చేసుకున్నారు.

ఈపోలీసు అధికారులే మేకలగరటాలు అనే వానిని దగ్గర సారాయి వుండుటవల్ల వాడిని అరెస్టుచేశారు.

నేటి పోలీసువర్గం 33 వ సెక్షన్‌క్రింద ఆయువును అరెస్టు చెయ్యబడ్డాడు.

రు. 22/8 విలువగల రిస్టువాచీ ఉచితం

ఒక నెల రోజులవరకు ఇంకా తగ్గింపు ధరలు

ఈ గడియారాలను 10 సంవత్సరాల క్రిందటి ధరలకు ఇవ్వడం ప్రథమపర్యాయం అమ్ముతున్నాము. అన్ని వాచీలు శ్రేష్ఠమైనవి. కడు నైపుణ్యంతో స్విట్జర్లెండ్‌లో తయారైనవి. ప్లాస్టిక్ బ్యాండ్, వెల్వెట్ కేసుతోసహా, ప్రతిది 5 సంవత్సరాల గ్యారంటీ.



నెం. 122 రెక్టాంగ్యులర్ షేప్

6 జ్యువెల్స్ క్రోమ్ 32/- రోల్డ్‌గోల్డ్ 38/-
7 " సుపీరియర్ 44/- రోల్డ్‌గోల్డ్ 55/-
15 " 55/- రోల్డ్‌గోల్డ్ 65/-



నెం. 121 (టోన్యూ శేప్ కర్వ్)

6 జ్యువెల్స్ క్రోమ్ 37/- రోల్డ్‌గోల్డ్ 44/-
7 " క్రోమ్‌సుపీరియర్ 46/- రోల్డ్‌గోల్డ్ 56/-
15 " " 56/- రోల్డ్‌గోల్డ్ 66/-



నెం. 123 ఫ్లాట్ షేప్ 4 జ్యువెల్స్ 24/-
7 జ్యువెల్స్ క్రోమ్ 32/- రోల్డ్‌గోల్డ్ 42/-
15 " " 37/- రోల్డ్‌గోల్డ్ 55/-



నెం. 124 (13 సైజు)
క్రోమ్ కేస్ 18/8 రేడియం 20/-
సెంటర్ సెకండ్ 22/8 " 24/-

అలారం టైమ్‌పీసు 18/- సుపీరియర్ 20/- శ్రేష్ఠమైనది 25/-.

పోస్టేజి, ప్యాకింగుకు -12/- అదనం. ఒక్కసారి ఏ మూడురకాల వాచీలనైనా కొనువారికి రు. 22/8 విలువగల ఒక వాచీ ఉచితం.

PIONEER WATCH CO., POST BOX NO. 11428, CALCUTTA

ప్రకటన

గుంటూరుజిల్లా పొగాకు ఉత్పత్తిదార్లు, వ్యాపార పొగ్గు వినియోగదారుల ఫెడరేషన్ లిమిటెడ్ కంపెనీ తరఫున రైతులవద్ద పొగ్గుకు అడ్వాన్సు తీసుకొనుటకుగాను రసీదు పుస్తకము అచ్చువేయించబడినవి. యిందులో 11, 12, 13, నెంబర్లుగల రసీదు పుస్తకములు ప్రమాదవశాత్తు రైలులో పోయినవి గాన యీ నెంబర్లుగల రసీదుపుస్తకములు ఎవరికైన దొరికినయడల వారు వెంటనే ఒంగోలు హెడ్ ఆఫీసుకు పంప ప్రార్థన. అట్టివారికి తగిన రూపాయలు బహుమాన మివ్వబడును.

ఈ నెంబర్లుగల రసీదు పుస్తకములలో రసీదులద్వారా డబ్బు వసూలు చేయబడిన యడల ఆ రసీదులకు యీ ఫెడరేషన్ బాధ్యత వహించదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

డి. రామయ్య,
మేనేజర్, 18-11-48.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha. Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 277
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
23-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

806619

జార్జి మార్షల్: వాషింగ్టన్ ప్రయాణం

పారిస్, నవంబర్ 21—

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్, సతీసమేతంగా నేడు ఇక్కడనుంచి వాషింగ్టన్‌కు విమానంలో బయలుదేరారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కూడా ఫ్లారిడాలో రెండు వారాలపాటు విశ్రాంతి తీసుకొని సొంతవిమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరారు.

చైనాకు అమెరికా సైనిక సహాయం జరగకపోవచ్చు

మార్షల్ చాంగ్ కై-షేక్ విజ్ఞాపనను ప్రెసిడెంట్ ట్రూమన్ నిరాకరించడం అత్యంత సంభవమని అభిజ్ఞుల సూచన

వాషింగ్టన్, నవంబర్ 21—

ప్రెసిడెంట్ ట్రూమన్ ఫ్లారిడానుంచి నేడు వాషింగ్టన్‌కు తిరిగి రాగానే చైనా విషయమై విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌తో అత్యవసరంగా చర్చలు జరుపుతారని, తమకు ఇంకా ఎక్కువగా సైనిక సహాయం చెయ్యవలసిందంటూ చైనా చేస్తున్న విజ్ఞాపనలను అమెరికా ప్రెసిడెంట్ మన్నించక పోవచ్చుననీ తెలియవస్తున్నది.

ఫ్లారిడాలో విశ్రాంతి తీసుకుని, వాషింగ్టన్‌కు తిరిగి రాగానే ప్రెసిడెంట్ ట్రూమన్ ఎదుర్కొనవలసిన సమస్యలలో అతి ముఖ్యమైనది చైనా సమస్య అని చెప్పవచ్చు.

ఈ అంతర్యుద్ధంలో తమకు ప్రత్యక్షంగా సైనిక సహాయం చెయ్యమనీ, మరింతగా జోక్యం కలిగించుకోమనీ చైనా ఎన్ని విజ్ఞాపనలను చేస్తున్నప్పటికీ విదేశాంగ మంత్రి మిస్టర్ జార్జి మార్షల్ సలహాపై ప్రెసిడెంట్ ట్రూమన్ వాటికి ఆమోదించి ప్రత్యేక ప్రమేయం పెట్టుకోడనే సర్వవిశాల సూచన అవుతున్నది.

ఈ వారాంతం లోపుగానే చైనా విషయంలో తన అభిప్రాయాన్ని ప్రెసిడెంట్ ట్రూమన్ వెల్లడించడం సంభవమని పెక్కుచోట్ల సూచిస్తున్నారు.

ఈ వారంలోనే ఇంకా ఇతర ముఖ్యసమస్యలపై ప్రెసిడెంట్ ట్రూమన్ మిస్టర్ జార్జి మార్షల్‌తోను, యూరప్ ఆర్థిక సౌష్ఠవ కార్యక్రమకర్త మిస్టర్ అవెరిల్ హారిమన్‌తోను కూడా సమావేశం జరపనున్నారు.

ఇటీవల యునైటెడ్ స్టేట్స్ సైనిక సలహాదారుల సంఘనాయకుడు జనరల్ డేవిడ్ బార్, మెకార్థర్ సేనానితో సంభాషణలకోసం టోకియో రావడానికి ప్రాధాన్యమిస్తూ, చైనీస్ పత్రికలు నేడు చైనావల్ల అనుసరించదలచుకొన్న విధానాన్ని స్పష్టీకరించవలసినదిగా యునైటెడ్ స్టేట్స్‌ను కోరాయి.

తాను చైనాకు ఉద్యోగధర్మంపై వెళ్ళడం లేదని జనరల్ బార్ అన్నప్పటికీ మెకార్థర్ సేనాని స్వయంగా చైనా వెళ్ళలేని పరిస్థితిలో ఈ సమావేశమే అత్యంత ముఖ్యమైనదని పరిశీలకులు అంటున్నారు.

షాంఘై, నాన్‌కింగ్‌లలోని అధికారవర్గాలు ప్రెసిడెంట్ ట్రూమన్, జార్జి మార్షల్‌ల సమావేశానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయి.

తక్షణ సహాయానికి ఉపసంఘం సూచన

చైనా విషయంలో అతి ముఖ్యమైన నిర్ణయాలు జరగనున్న సమయంలోనే అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లి తిరిగివచ్చిన ఉపసంఘం సెనేట్ కేటాయింపుల సంఘానికి అందజేసిన నివేదికలో ఈ విధంగా సిఫారసులు చేసింది:

మొదటిది: తుపాకులు, ఫిరంగులు, విమానాలు, మందుగుండు సామగ్రి మొదలైనవాటి రూపంలో తక్షణమే, అత్యధికంగా, ప్రత్యక్షంగా అమెరికా చైనాకు సైనిక సహాయం చెయ్యాలి. దీనివల్ల చైనా బడ్జెట్‌లో యుద్ధవ్యయం చేయవలసిన అవసరం తప్పుతుంది.

రెండవది: ప్రస్తుత నాయకత్వంలోని లోపాలను సవరించడంకోసం యుద్ధతంత్ర నిర్ణయంలోనేమి, యుద్ధనిర్వహణలోనేమి సలహాలీయడానికి మిలిటరీ ఓఫీసర్లను పంపాలి.

మూడవది: చైనా కరెన్సీని ఏ ఒడుదుడుకులు లేకుండా నిలకడ చెయ్యడానికి వీలుగా తన వర్తకశాలలోనే ఖర్చుపెట్టే ఏర్పాటుతో 20 కోట్ల డాలర్ల మొత్తాని ఋణంగా ఇవ్వాలి.

నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ లైటన్ స్టువార్ట్‌తోను, ఇతర అమెరికన్, చైనీస్ ఉద్యోగులతోను జరిపిన ఇంటర్వ్యూలు ఆధారంగా గొన్నే ఈ ఉపసంఘం పైసూచనలు చేసింది. జనరలిజ్మో చాంగ్‌కై-షేక్ సేనల సరఫరా పరిస్థితి మరీ నిరాశావహంగా వుందని కూడా ఉపసంఘం అన్నది.

"ఉన్నత పదవులలో వున్న సైన్యాధికారులు అసమర్థులనీ, రాజకీయ పరమైన కారణాంతరాలచే వారిని పదవీ పరిత్యాగులను చెయ్యడానికి వీలులేదనీ అంగీకరిస్తూ, ఉపసంఘం తన నివేదికలో ఇంకా ఈ విధంగా తెలియజేసింది:

"ఉన్నతోద్యోగ వర్గాలలో ప్రబల వున్న అంచగొండితనంకూడా యుద్ధంవల్ల సైనికులకు నిరుత్సాహం కలిగించడానికి కొంతవరకు కారణం కాకపోదు. సైనికుల జీతాలను సేనానులకే అందజేయడం చైనా మిలిటరీ విధానంలోని ఒక సంప్రదాయం. దీనిననుసరించి సేనానులు కొందరు సైనికుల వేతనాలను తామే కాజేస్తూ వుండడం కూడా కద్దు.

"సేనానుల అసమర్థత్వం కారణంగా సంభవిస్తున్న పరాజయాలను వారించాలంటే అమెరికన్ మిలిటరీ సలహాదారులను కొందరిని పంపడం అత్యవసరం. అమెరికన్ మిలిటరీ సలహాదారులు వెళ్లినప్పుడేగాని ప్రభుత్వపక్ష యుద్ధతంత్రం లోపరహితంగా, నిర్దుష్టంగా కొనసాగనేరదు.

"సైనిక సలహాదారులను పంపిస్తే, వారి నిర్ణయాలకు అనుగుణంగా నడుచుకొనడానికి చైనీస్ ప్రభుత్వం అంగీకరించకమానదు.

కమ్యూనిస్టుల యుద్ధతంత్రం

"ప్రభుత్వ సేనానుల అసమర్థతను కమ్యూనిస్టులు తమ లాభానికి యుక్తియుక్తంగా వినియోగించుకొంటున్నారని తెలుస్తున్నది.

ప్రజాసీకంలో భయసందేహాలు తొలగడానికి, లొంగుబాటుకు ప్రభుత్వ సైనికులలో సుముఖత్వం కలగడానికి, ప్రభుత్వ సైనికుల సరఫరా పరిస్థితిని మరింత క్లిష్టం చెయ్యడానికి కమ్యూనిస్టులు అనేకమార్గాలను అనుసరిస్తున్నారు.

"ప్రజలపట్ల అత్యంతమైన మైత్రిని ప్రదర్శిస్తున్నారు. ఖైదీలుగా చిక్కిన సైనికులను కొన్ని కష్టాలకి నిర్బంధింపక, తమ తుపాకులు విచ్చివేసే వదిలివేస్తున్నారు.

"తాము చుట్టుముట్టిన నగరాలలో ఒక్క తుపాకి పేలకుండ ఆరుగురు సైనికులు స్వేచ్ఛగా వెళ్లిపోవడానికి కమ్యూనిస్టులు అవకాశమిస్తున్నారు.

"ఈ అవకాశానికి ప్రభుత్వ సైనికులు అసంఖ్యాకంగా కమ్యూనిస్టులకు లొంగిపోతున్నారని నాన్‌కింగ్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ లైటన్ స్టువార్ట్ అన్నారు.

"ఎక్కడకు వెళ్ళినా ఈ యుద్ధంలో అమెరికా దిగని పక్షంలో చైనా పతనం, దానితో దూరప్రాచ్య పతనం తప్పదనే మేము విశ్వసిస్తున్నాము."

ద్వంద్వ పౌరసత్వసూత్రం: ఇండియా యూనియన్ మంత్రివర్గం ఆమోదం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి)

న్యూ ఢిల్లీ, నవంబర్ 21—

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధబాంధవ్యాలకు సంబంధించిన ప్రణాళికపై ఇండియన్ యూనియన్ మంత్రివర్గంలో చర్చలు పూర్తి అయినవనీ, దాని అంతిమ స్వరూపం నిర్ణయించబడిందని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

లండన్‌నుంచి ప్రధాని పండిట్ నెహ్రూ గొనివచ్చిన ప్రణాళికను ఇండియా మంత్రివర్గం ఆమోదించిందనీ, ఇప్పటికింకా ప్రణాళికను చర్చించడానికి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభలో గాని, రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్‌పార్టీ సభలో గాని ప్రతిపాదించడం జరగనేలేదనికూడా తెలుస్తున్నది.

కామన్‌వెల్త్‌తో ఇండియాకు సన్నిహితసంబంధబాంధవ్యం వుండాలని, స్వాతంత్ర్యాతుంగా కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ ఆమోదించింది. పండిట్ నెహ్రూ గొనివచ్చిన ప్రణాళిక ముఖ్యసూత్రం అదే.

ద్వంద్వ పౌరసత్వానికి సంబంధించిన బిల్లును ప్రతిపాదించకపోయే ముందు ఈ ప్రణాళికను ఆమోదించడానికి రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించబడగలదని తెలుస్తున్నది.

ఈ ప్రణాళికలో ద్వంద్వ పౌరసత్వం మాత్రమే కామన్‌వెల్త్ దేశాలకు ఇండియాకుమధ్య వాణిజ్యశాకల్యాలకు సంబంధించిన ఒడంబడికకూడా వుందని, ఇండియాను స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా కామన్‌వెల్త్ గుర్తించడానికి అనువైన ఒక షరతుకూడా వున్నదని తెలుస్తున్నది.

ఈ ప్రణాళికలోని షరతులను ఇండియా ఆమోదించి, బ్రిటిష్ జాతీయ పౌరసత్వం బిల్లును పోలిన ఒక బిల్లును ఇండియా పార్లమెంటు ఆమోదించిన పిమ్మటనే, ఇండియా రిపబ్లిక్ ప్రతిపత్తిని అనుభవిస్తూ, కామన్‌వెల్త్‌లోనే, వుండగలదని ఇండియా, బ్రిటిష్ ప్రభుత్వాలు సమష్టిగా ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

యన్ నాయకులు నిన్న ద్వంద్వ పౌరసత్వానికి సంబంధించిన ప్రణాళికను చర్చించినట్లు కూడా అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

"అంతే, ఈ సమస్యను నిర్ణయించడానికి తమకుతోచిన వివిధ మార్గాలను గురించి మాత్రమేవారు చర్చించినట్లుగా తెలుస్తున్నది."

"కామన్‌వెల్త్ నుంచి ఇండియా నిష్క్రమణ ఉత్తమచర్య కాగలదు"

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అభిభాషణ

పారిస్, నవంబర్ 20—

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను నేడు యునైటెడ్ ప్రెస్ అఫ్ అమెరికా విలేఖరి ఇంటర్వ్యూచేయగా, బ్రిటిష్ కామన్‌వెల్త్‌నుంచి ఇండియా వైదొలగడమే సమంజసమని తాను భావిస్తున్నట్లు వివరించింది.

ముఖ్యమైన ఈ సమస్యపై రెండు నెలలలోగా ఇండియా పార్లమెంటు అంతిమ నిర్ణయం చేయగలదని విశదీకరిస్తూ, భవిష్యత్తులో ఇండియా, బ్రిటన్‌ల మధ్య యుతేచ్ఛ, స్వాతంత్ర్యాలే ప్రాతిపదికగా సంబంధ బాంధవ్యాలు ఏర్పడగలవని, అయితే కామన్‌వెల్త్‌నుంచి ఇండియా వైదొలగగలదని తాను అభిప్రాయపడుతున్నట్లు కూడా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

క్రిస్టమస్‌లోగా కామన్‌వెల్త్‌నుంచి ఐర్లండ్ వైదొలగగలదని దాని ప్రధాని కాస్టెల్లో చేసిన ప్రకటనను తాను హర్షిస్తున్నాననీ కూడా అన్నది.

మాస్కో వార్తా సంస్థ వివరణ

మాస్కో, నవంబర్ 21—

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాలను గురించి టాస్ వార్తా సంస్థ న్యూఢిల్లీ విలేఖరి పంపిన ఒక వార్తను సోవియెట్ ప్రభుత్వపత్రిక "ఇజ్వెస్తియా" ఇలా ప్రకటించింది:

"ఇండియాలోను, బ్రిటన్‌లోనుకూడా ఇండియా పౌరులకు పౌరసత్వం అనగా ద్వంద్వ పౌరసత్వం సూత్రాన్ని ఇండియన్ కాంగ్రెసు కార్యవర్గం రహస్య సమావేశంలో ఆమోదించినట్లు ఢిల్లీలో తెలుస్తున్నది.

"కామన్‌వెల్త్‌తో ఇండియా భావిసంబంధబాంధవ్యాల సమస్యను గురించి చర్చిస్తున్న ఇండి

ఆసియా సర్వతోముఖాభివృద్ధి ప్రపంచ శాంతికి అత్యవసరం: ఆస్ట్రేలియా ప్రధాని హెచ్చరిక

కాన్‌బెర్రా, నవంబర్ 21—

ప్రతిచోట శాంతికి ప్రమాదకరమైన రాజకీయ సంఘర్షణలను నివారించాలంటే ఆసియా ఆర్థికాభివృద్ధి కీలకమైనదనీ, అందుకై సాధ్యమైన సమస్త ప్రయత్నాలను చెయ్యాలనీ నేడు ఆస్ట్రేలియన్ ప్రధాని జోసెఫ్ చీఫ్లీ ఉద్ఘాటించారు.

చీఫ్లీ ఈ ప్రకటనలో ఇంకా ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు:

"ప్రపంచ ప్రజలకు తగినంత తిండి, కట్టు బట్టలు, ఉండడానికి ఇక్కట్లులేకుండా వుండనంతకాలం, భావిలో తమ జీవన పరిస్థితులు అభివృద్ధి కాగలవని ఆశించలేనంతకాలం ప్రపంచ శాంతి యేర్పడగలదని అనుకోలేము.

"ఆసియాలో జనసమ్మర్దమైన రాజ్యాలు ఎడతెరపిలేక సాంఘిక, రాజకీయ కల్లోలాలతో కొట్టుమిట్టాడుతూవుంటే చూస్తూ మిన్నకుండజాలము. ఈ దుస్థితిని తొలగించగల కీలకం ఆర్థికాభివృద్ధి మాత్రమే.

"ఆసియా, దూరప్రాచ్యరాజ్యాల సాంఘిక, ఆర్థిక పునర్నిర్మాణానికై మానవ సాధ్యమైన ప్రయత్నాలన్నీ చెయ్యాలి. తద్విధంగా, ప్రజాజీవన ప్రమాణాన్ని వృద్ధిపరచడానికేమి జనసమ్మర్దాన్ని తొలగించే నిమిత్తమేమి ప్రయత్నాలు చెయ్యాలి."

ఆసియా రాజ్యాలలో జాతీయాభిమానం తీవ్రతరమై ఇంచుమించు రోజురోజుకి మార్పులు తెస్తున్నదనీ, యుద్ధంలో ఆసియా, దూరప్రాచ్య దేశాలు విశేషంగా నష్టపోయాయనీ, యుద్ధానికి పూర్వం ఈదేశాల జీవన ప్రమాణం అతి తక్కువగావుంటే ఇప్పుడు ఇంకా తక్కువై పోయిందనీ చీఫ్లీ అన్నాడు.

ఆస్ట్రేలియా ప్రధాని వారం వారం చేసే బ్రాడ్‌కాస్టు సందర్భంలో ఈ ప్రకటన చేశాడు.

నవంబరు 29 వ తేదీన న్యూ సౌత్‌వేల్స్ రాష్ట్రం లాన్‌స్టోన్‌లో జరిగే ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థికసంఘం చతుర్థ సమావేశాన్ని ఉద్దేశించి ఈ ప్రకటన చేశాడు.

ఆస్ట్రేలియాలో జరిగిన అంతర్జాతీయ సమావేశాలన్నింటిలో ఇది అపూర్వమైనది కాగలదనికూడా చీఫ్లీ అన్నాడు.

ఈ సమావేశం వారు చర్చించగల విషయాలలో ఆసియాలో పారిశ్రామికాభివృద్ధి, పంటల అభివృద్ధి, మిగిలిన ఆసియారాజ్యాల దృష్ట్యా ఆర్థికరంగంలో జపాను స్థానం మున్నగునవి వుండగలవు.

బ్రస్సెల్స్, నవంబర్ 21—

కొత్త బెల్జియం ప్రభుత్వాన్ని స్థాపించవలసిందన్న రీజెంట్ ఛార్లెస్ కోరికను నిన్నరాత్రి అంగీకరించిన పాల్ హెన్రీ స్పాక్ రేపు మధ్యాహ్నంలో మంత్రివర్గాన్ని నిర్ణయించగలనని ఆశిస్తున్నానని నేడు ప్రకటించాడు.

వెనిజులా అధ్యక్షునకు ఇంటిలోనే నిర్బంధం

సైనికోద్యోగుల తిరుగుబాటు ఫలితంగా

విల్లెంస్టాడ్ (క్యురకావో), నవంబర్ 21—

వెనిజులాలోని ఉన్నత సైనికోద్యోగులు ప్రెసిడెంట్ రోములో గాలిగోస్‌ను తన పదవికి రాజీనామా యీయవలసినదిగా ప్రతిపాదించినమీదట ఇంటిలోనే నిర్బంధాన వుంచారని వెనిజులా కోస్తాకు చేరువనున్న ఈడచ్‌దీవికి చేరిన అనధికార వార్తలు తెలుపుతున్నవి.

వెనిజులాలో సెన్సారు నిర్బంధాలు పూర్తిగా అమలు జరపబడినవనీ, అక్కడి పరిస్థితి ఆందోళనకారంగా వుందనీ తెలుస్తున్నది.

సైనికోద్యోగులు, కేథలిక్ కన్సర్వేటివ్ పక్షం వారు చేస్తున్న ప్రతిపాదనలకు అధ్యక్షుడు సమ్మతించని పక్షంలో విప్లవం తప్పదనుకొంటున్నారు.

ప్రెసిడెంట్ గాలిగోస్ తన అధికారాలనుంచి తాత్కాలికంగా తప్పించబడ్డాడని, సైనికోద్యోగులు కోపే (కాథలిక్ కన్సర్వేటివ్) పార్టీ పట్ల ఎక్కువ సుముఖత్వం కలిగివున్నారనీ తెలుస్తున్నది.

ప్రభుత్వంలో తమ ప్రతినిధులను నలుగురిని, లిబరల్ పార్టీ ప్రతినిధిని ఒకరిని, ఒక కమ్యూనిస్టును ప్రభుత్వంలో చేర్చాలని కోపే పార్టీ సూచిస్తున్నది.

ఇప్పటి మంత్రివర్గం సభ్యులు తొమ్మండుగురు లిబరల్ పార్టీవారు. ఇదే అధ్యక్షునిపార్టీ.

వెనిజులాలో ఎవరు ఎక్కడా ఉపన్యసించరాదనీ, సమావేశాలు జరపరాదనీ ఉత్తరువుచేస్తూ నేడు ఒక అధికార ప్రకటన వెలువడింది.

అలహాబాద్, నవంబర్ 21—

నవంబరు 27 వ తేదీన జరుగనున్న అలహాబాదు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించేనిమిత్తమై యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీ నాయుడు రేపు ఇక్కడికి వస్తున్నది. ఈ స్నాతకోత్సవంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ ఉపన్యసిస్తాడు. నవంబరు 26 వ తేదీ సాయంత్రానికి ఆయన ఇక్కడికి వస్తాడు.

ఇండొనేసియా: డచ్ ప్రభుత్వ వైఖరిలో మార్పు

చైనాలో కమ్యూనిస్టుల విజయ పరంపరనుచూచి అమెరికా పెడుతున్న ఒత్తిడి ఫలితం

బటేవియా, నవంబర్ 21—

అమెరికా వొత్తిడిమూలంగా ఇండొనేసియన్ రిపబ్లిక్‌పట్ల డచ్ ప్రభుత్వ విధానంలో సంపూర్ణంగా మార్పు వచ్చినదని జోగ్జకార్టా రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది.

రిపబ్లికన్ బ్రాడ్‌కాస్టు చేసిన వ్యాఖ్యాత ఇంకా యిలా అన్నారు:

"చైనాలో కమ్యూనిస్టులు విజయాన్ని సాధిస్తూవున్నందున ఇండొనేసియన్ సమస్యను సత్వరమే పరిష్కరించి తీరాలని అమెరికా వొత్తిడి చెయ్యవలసివచ్చింది.

"ఇండొనేసియాకు పంపబడుతున్న కొత్త డచ్ రాయబారవర్గంవారు రిపబ్లికన్ ప్రతినిధులతో సంభాషణలు జరిపినప్పుడు సమాధానం కుదరగలదని రిపబ్లిక్ ప్రభుత్వం ఆశిస్తున్నది."

డచ్ రాయబారవర్గం ప్రయాణం

ఆమ్‌స్టర్‌డామ్, నవంబర్ 21—

ఇండొనేసియా సమస్యలో ప్రస్తుతం యేర్పడ్డ ప్రతిష్టంభనను ముఖాముఖి సంభాషణలద్వారా "నిశ్చయంగా తొలగించితీరాలి" అనే ఉత్తరువులతో డచ్ అమాత్య రాయబారవర్గంవారు నేటి రాత్రి ఇక్కడనుంచి విమానంలో బయలుదేరారు.

మిత్రరాజ్యసమితి మధ్యవర్తిత్వ సంఘం వారితో నిమిత్తంలేకుండా సంభాషణలు జరుపవలసిందని ఈ రాయబారవర్గం వారికి ఉత్తరువులు యివ్వబడ్డాయి.

రాయబారవర్గంలో ఈక్రింది వారున్నారు:

విదేశాంగమంత్రి డి. యు. స్టిక్కర్; వలసరాజ్యాల శాఖామంత్రి జే. ఏ. సస్సెన్, ఇండొనేసియాలో డచ్ ప్రభుత్వ ప్రతినిధి ఎల్. నెహెర్. వీరితోపాటు ఆరుగురు సలహాదారులుకూడా వెడుతున్నారు.

నెదర్‌లెండ్సులో అమెరికన్ రాయబారి డాక్టర్ హెర్మన్ బరూచ్, బ్రిటిష్ రాయబారి సర్ ఫిలిప్ నికొల్సన్‌లు వీరిని విమానాశ్రయంలో సాగనంపారు.

పన్నెండుగురు కమ్యూనిస్టులు రిపబ్లికన్ సైనికులవశం

బటేవియా, నవంబర్ 21—

మాజీ రిపబ్లికన్ సోషలిస్టుప్రధాని డాక్టర్ అమీర్ షరిఫుద్దీన్ నాయకత్వాన గల 800 మంది కమ్యూనిస్టులపై జావా తూర్పున్యంలో రిపబ్లికన్ సైనికులు ముట్టడి జరపగా 12 మంది కమ్యూనిస్టులు వశమయ్యారని రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" ప్రకటించింది.

ఈ కమ్యూనిస్టులు [illegible] సౌకర్యాలను విధ్వంసం చేశారు.

తిరిగి కంట్రోల్స్: "గ్రామీణాలలో తీవ్ర అసంతృప్తి"

సత్యాగ్రహం చేయడానికైనా వారు సన్నద్ధపడుతున్నారని ఆచార్య రంగా హెచ్చరిక

మద్రాసు, నవంబరు 22—

"పరిశ్రమల, పట్టణాల శ్రేయస్సుదృష్ట్యా, వాటిపట్ల అభిమానంతో, అందుకు సంబంధించినవారి ఆదేశం ప్రకారం కంట్రోల్సును తిరిగి అమలు జరపడానికి ప్రభుత్వం నిర్ణయించినందువల్ల, అందువల్ల సంభవించగల దుష్ఫలితాలను ప్రతిఘటించడానికి అవసరమైతే సత్యాగ్రహోద్యమాన్ని జరపడానికైనా గ్రామీణులు సంసిద్ధంగా వున్నారు" అంటూ కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యుడు, ఆంధ్రరాష్ట్రీ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన ఆచార్య రంగా గారు నేడొక ప్రకటన చేశారు.

అసోసియేటెడ్ ప్రెస్ అఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూచేయగా, కంట్రోల్సును తిరిగి అమలు జరపడానికి ప్రభుత్వం నిర్ణయించడంచేత, దానివల్ల సంభవించగల కష్టనష్టాలను వివరిస్తూ రాయలసీమ, సర్కారుజిల్లాలలో ఇటీవల జరిగిన రైతుమహాసభలలో కంట్రోల్సు అమలు విధానం పూర్తిగా నిరసించబడినట్లు తనకు కిసాన్‌సంస్థలనుంచి వార్తలు చేరినట్లు వివరిస్తూ ఆచార్య రంగాగారు ఇంకా ఇలా అన్నారు:—

"మిగులుజిల్లాలలో బస్తాకు 18 రూపాయలు, లోటుజిల్లాలలో బస్తాకు 20 రూపాయలు కంట్రోల్ ధరను ప్రభుత్వం నిర్ణయించే షరతుపై కంట్రోల్సును తిరిగి అమలు జరపడానికి, ప్రభుత్వమే ఆహారపదార్థాలను సేకరించడానికి ఆమోదించాలని నేనుచేసిన రాజీ సూచనలు రాయలసీమ రైతులు ఆమోదించలేదు. రైతు కుటుంబ ధాన్యంలో సొంత ఉపయోగానికి రైతు నిలవవుంచుకొనే ధాన్యంకాక నూటికి 15 నుంచి 20 పాళ్ళవరకు తన యిష్టంవచ్చినచోట అమ్ముకోడానికి రైతుకు ప్రభుత్వం అవకాశమివ్వాలని, మేలురకం వడ్లకు ఎక్కువ ధర నిర్ణయించాలనికూడా ఈ రాజీ సూచనలో నేను పేర్కొన్నాను. అయినా వారు ఈ ప్రతిపాదనకు సుముఖత్వం చూపనేలేదు.

"కంట్రోలు ధరలకు వ్యవసాయక పనిముట్లను, నిత్యజీవితావసర వస్తువులను ప్రభుత్వం తమకు సరఫరా చేయగలదన్న నమ్మకం రైతులకు లేకపోవడం, ఉత్పత్తిదారులకు, వస్తువులు కావలసినవారికి కూడా ఎంతమాత్రం లాభం లేకుండా మధ్యదళారీలకే లాభం చేకూరుస్తున్న బ్లాక్‌మార్కెటింగ్ నేడు సాంఘిక జీవనంలో ఒక అనివార్యమైన సాధనంగా పరిణమించడం ఇందుకు ముఖ్యకారణాలని తోస్తున్నది. ఈ అసంతృప్తివల్లనే నారాజీ ప్రతిపాదనను ఆమోదించడానికి రైతులు ఎంత

(మిగతా 2 వ పేజీలో)

పాలస్తీనా:

ఈజిప్టుపై ఇజ్రాయల్ ఆరోపణలు

టెల్‌అవీవ్, నవంబర్ 21—

దక్షిణ నెగెవ్‌లో ఈజిప్షియన్ సైనికదళాలు "ఇజ్రాయెలీ ఆక్రమిత ప్రాంతంపై" దాడి జరిపి, రాఫక్‌కు తూర్పుగా ఈజిప్టు-పాలస్తీనా సరిహద్దుపైగల మూడు స్థానాలను ఆక్రమించుకొన్నవని నేడిక్కడ ఒక ఇజ్రాయెలీ ప్రతినిధి ప్రకటించాడు.

ఈజిప్షియన్లు జరిపిన ఈ దాడివల్ల ఇజ్రాయెలీ అధికారులు తీవ్రవైఖరిని అవలంబిస్తున్నారని, గత రెండురోజులు సాగించిన సైనిక చర్యల ఫలితంగా ఈజిప్షియన్లు టెల్ ఎల్ ఫారా, టెల్ ఎల్ జమ్మా, హర్బెత్ కాబిన్‌లను ఆక్రమించుకొన్నారని ఈ ప్రతినిధి వివరించాడు.

అనేక యూదు ఆవాసాలకు మంచినీటిని సప్లయిచేసే పైప్ లైన్‌ను ఈజిప్షియన్లు ధ్వంసం గావించారని, దీనికి తోడు నేడు ఈజిప్షియన్లు ఇమారా, మిష్‌మార్‌హెం యూదు ఆవాసాలపై ఫిరంగిగుండ్లను ప్రయోగించారని కూడా ఇతడు వెల్లడించాడు.

నిన్న ఉత్తరనెగెవ్ ప్రాంతంలో ఫలూజా సమీపంలో ఒక ఇజ్రాయెలీ స్పిట్‌ఫైర్ విమానం ఒక ఈజిప్షియన్ విమానాన్ని ఎదిరించి నేలకు కూల్చిందని ఇక్కడ ఒక పత్రిక ప్రకటించింది.

నెగెవ్ ప్రాంతంలో సరిహద్దుల నిర్ణయం

మిత్రరాజ్యసమితి పరిశీలక వర్గం కృషి

హైఫా, నవంబర్ 20—

మిత్రరాజ్యసమితి ఆదేశం ప్రకారం నెగెవ్ ప్రాంతంలో అరబ్, యూదు ప్రదేశాలను కేటాయించి, సరిహద్దులను నెలకొల్పే నిమిత్తం మిత్రరాజ్యసమితి ప్రతినిధులు తొలిసారిగా తగు చర్యలు తీసుకోవడం ప్రారంభించడంతో నేడు నెగెవ్ ప్రాంతంలోనికి విమానాలు, మోటారు ట్రక్కులు, జీప్ కారులు ఒక్కుమ్మడిని వచ్చిపడుతున్నవి.

పాలస్తీనాలో యుద్ధవిరమణను సక్రమంగా అమలు జరిపించే నిమిత్తం మిత్రరాజ్యసమితి పంపిన పరిశీలక వర్గనాయకుడు జనరల్ రైలీ టెల్-అవీవ్, గాజాలలో ఇజ్రాయెలీ, ఈజిప్షియన్ అధికారులతో వేరువేరుగా సంప్రతింపులను జరిపి నేటిరాత్రి తన ప్రధాన కార్యాలయానికి తిరిగివచ్చారు.

ఆయనతో కూడావుండే అంగరక్షకుడు కూడా నేడిక్కడకు ఒక ప్రత్యేక విమానంలో వచ్చాడు. అతడు నెగెవ్‌లో అరబ్, యూదు ప్రాంతాల సరిహద్దు నిర్ణయానికి ఎటి ప్రాతికూల్యం లేకుండావే ఆమోదించగలమని ఉభయపక్షాలవారు సూచించినట్లు తెలియజేశారు.

"చైనా పతనమైతే, ఆసియాకు ప్రమాదం"

మదాం చాంగ్‌కై-షేక్ హెచ్చరిక

నాన్‌కింగ్, నవంబర్ 21—

మదాంచాంగ్ కై-షేక్ అమెరికన్ ప్రజనుద్దేశించి రేడియోలో ఒక విజ్ఞాపనను నేడు బ్రాడ్‌కాస్టుచేస్తూ చైనాలో పరిస్థితి అత్యంత క్లిష్టంగా వుందని అన్నది.

ఇటీవల ఎన్నో పరాజయాలు సంభవించడం ఫలితంగా చైనీస్ ప్రజలు ఆశాభంగమే పొందినప్పటికీ, కమ్యూనిస్టులతో యుద్ధం కొనసాగించడానికే సంకల్పించుకొన్నారని ఆమె అన్నది.

కమ్యూనిస్టుల విజృంభణను అరికట్టవలెనంటే అమెరికానుంచి తమకు తక్షణమే సహాయం అందాలని ఆమె ఉద్ఘాటించినది. చైనా పతనంతో ఆసియాకూడా పూర్తిగా కమ్యూనిస్టుల అధీనం కాగలదని, ప్రపంచ శాంతిసంస్థాపన కృషితో యూరప్ వలెనే ఆసియాకు కూడా సమాన ప్రాముఖ్యం లేకపోలేదని మదాం చాంగ్‌కై-షేక్ హెచ్చరించింది.

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్
హెడ్డాఫీసు: మచిలీపట్టణము
స్థాపితం: 1923
రజితోత్సవ సర్టిఫికేట్ల విడుదల

బ్యాంకుయొక్క రజితోత్సవ సందర్భమున బ్యాంకువారు మూడు సంవత్సరముల సర్టిఫికేట్లను యీ క్రింది రెండు తరగతుల వారీగా 20-11-48 వ తేదీనుండి 20-5-49 వరకు జారీచేయుటకు నిశ్చయించినారు.

ప్రస్తుతము చెల్లించవలసిన మొత్తము	మూడు సంవత్సరముల అనంతరం తీసుకొను మొత్తము
రు. 450	రు. 500
రు. 900	రు. 1,000

తదితర వివరములే ఆఫీసునందైననూ తెలుసుకొనవచ్చును.

త్యాగరాయనగర్ ఆఫీసు: 81/82, పాండీ బజారు. మద్రాసు బ్రాంచి: 378, ఎస్ప్లనేడ్. మైలాపూరు ఆఫీసు: 49, కచేరీ రోడ్డు.

ఉత్తర సర్కారులందంతటనూ, ఒరిస్సారాష్ట్రములోను మా ఆఫీసులు కలవు.

వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఏ. బి. కాం., యఫ్. యస్. ఎ., జనరల్ మేనేజర్.

ప్రకటన

వై. కె. ఆర్. యమ్.

చెడుగుడు టోర్నమెంటు

పామర్రు — కృష్ణాజిల్లా

పామర్రుగ్రామంలో 18-11-48 వ తేదీని ఆరంభమగుటలో ఆగిపోయినది. తెనాలి—కూచిపూడి ▲ జట్టుకు ఆట తిరిగి 25-11-48 వ తేదీ సాయంత్రము 3 గంటలకు జరిగిన పోటీకు అందరూ ఆహ్వానితులు. కావున రోగరు తక్కిన్ని కొన్నవారందరు తప్పక దయచేయ కోర్తాను.

ఏ. లక్ష్మీపతిరావు,
సెక్రటరీ.

కావలెను

బ్రాహ్మణ వైదికశాఖకుచెందిన, సాంప్రదాయమైన కుటుంబములోని V ఫారం చదువుచున్న 14 సంవత్సరముల బాల వితంతువునకు బ్రాహ్మణులలో తగిన వరుడు కావలెను. వివరాలకు: బాక్సు నెం. 358, c/o ఆంధ్రప్రభ, మదరాసు.

కావలెను

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠము, కొవ్వూరు (ప. గో.) శ్రీ శా. తో. సంస్కృత కళాశాల అర్హత, అను భవముగల తెలుగు పండితుడు వెంటనే కావలెను. వేతనము అలవెన్సుతో రు. 68 లు. ఉచిత గృహవసతి. కే. వెం. వృ. అప్పారావు, ప్రిన్సిపాల్.

కుష్ఠు, బొల్లి రోగులకు మనవి

కుష్ఠు, బొల్లి, సర్వ చర్మ దర్మరోగములు ఏ స్థితియందున్నను సుమారు 60 రోజులలో ఏ నక్కమూలేని తయ్యవిమందుతో గ్యారంటీగా బాగుచేయబడును (వివరముకు మందు ధర్మము) ఒక నెల మందు (ఖరీదు రు. 18/- (తపాలాసాధులు)+ పోస్టేజి— డాక్టరు యం రామమూర్తి, 122 గోపుకంభీ, రంగనాయకులపేట, నెల్లూరు

ఆంధ్రా యూనివర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ వాల్తేరులో తెలుగు లెక్చరర ఉద్యోగానికి దరఖాస్తులు పంపవచ్చును. గ్రేడ్ రు. 150-10/2-200.

కావలసిన యోగ్యతలు: దరఖాస్తుదారులు తెలుగులో ఫస్ట్‌క్లాస్ లేక, సెకండ్‌క్లాస్ బి. ఏ. (ఆనర్సు) లేక ఎం. ఏ. గాని, అయివుండాలి. వారు లింగ్విస్టిక్స్‌లోను, ముఖ్యంగా కంపారటివ్ ద్రావిడలోను ప్రావీణ్యం కలవారై వుండాలి. విద్యా శోధనానుభవం, పరిశోధనానుభవంగల దరఖాస్తుదారులకే ఈ పదవి లభించడానికి అధికావకాశం వుంటుంది.

అభ్యర్థులను ఇంటర్‌వ్యూకు పిలిచినప్పుడు వారు నిర్ణీతమైనతేదీన, జరిగ్గా ఆ వేళకు స్వంత ఖర్చుపై వాల్తేరుకు వచ్చే ఏర్పాటు చేసుకోవాలి.

ఈ ఉద్యోగానికై ఏవిధంగాను కాన్వాసింగ్ చేసినట్లు, అన్నర్హతి యుద్యోగ నియామకం సందర్భంలో అనర్హతగానే పరిగణింపబడుతుంది.

దరఖాస్తు ఫారముతో నిర్ణీతమైన ఇతర వివరాలకు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వ్రాయండి. నిర్ణీతమైన ఫారములద్వారా 15-12-1948వ గాని, అంతకు ముందుగాగాని రిజిస్ట్రారుకు చేరునట్లు దరఖాస్తు లను పంపాలి.

ఆంధ్రా యూనివర్సిటీ

డిగ్రీలు, సెటిఫ్స్ సమర్పణనిమిత్తం జరిపే వటి పట్టప్రదానోత్సవం వాల్తేరులో యూనివర్సిటీ ఆవరణలో 1948 డిసెంబర్ 11 వ తేదీ శని వారం సాయంకాలం 5 గంటలకు జరుగుతుంది. ఈసారి పట్టప్రదానోత్సవంలో డిగ్రీలను, సైటిఫ్సును స్వయంగా హాజరైగాని, పరోక్షంగా గాని పొందదలచినవారు నిర్ణీతమైన ఫారమును ఉపయోగించి, వారి దరఖాస్తులను నిర్ణీతమైన ఫీజును చెల్లించిన చెలాన్‌తోసహా ఈనెల 25 వ తేదీలోపున రిజిస్ట్రారుకు అందజేయాలి ఇందునిమిత్తం ముద్రితమైన దరఖాస్తు ఫారములను యూనివర్సిటీ ఆఫీసునుంచి తెప్పించుకోవచ్చును.

(బై ఆర్డర్)

యూనివర్సిటీ ఆఫీసు, కె. వి. గోపాలస్వామి,
వాల్తేరు, రిజిస్ట్రార్.
17 నవంబర్ '48.

కీ సొల్యూషన్ నం. 16

మొత్తం 34

3	15	6	10
4	16	9	5
13	1	8	12
14	2	11	7

ది ప్రభాత్ ట్రేడింగ్ కంపెనీ

16, మంగళరామచెట్టి స్ట్రీట్, మద్రాసు 1

రజ్ మక్

సమస్త చర్మవ్యాధులకు దివ్యౌషధము మూలశంకకు అమోఘమైన మందు. అన్ని చోట్ల దొరకును.

రజమక్ లిమిటెడ్ - బెజవాడ

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 23, మంగళవారం

ప్రభుత్వ ధర్మం

"ఏదో సాకు కనబడ్డమే పాపం: అది కుంటిసాకు కావచ్చు; గుడ్డిసాకు కావచ్చు; వెర్రిసాకు కావచ్చు; మొర్రిసాకు కావచ్చు. అయినా, దాహం పెరగవలసిందే; దోపిడి జరగవలసిందే.

"కంట్రోల్ పెడితే, ధర పెరుగుదల, దాన్ని యెత్తివేస్తే, మరి కొంత పెరుగుదల, తిరిగి దాన్ని పెడితే, మరింత పెరుగుదల:

"ఎగుమతి, దిగుమతి సుంకాలలో మార్పుల ఫలిత మింతే: ఎక్సయిజ్ డ్యూటీలలో హెచ్చు తగ్గుల ఫలితం నయిత మింతే::"

—ఇవి ఈ నెల 14 వ తేదీని "దాహం, దోపిడి" అనే శీర్షికకింద మేము వ్రాసిన సంపాదకీయంలోని వాక్యాలు.

అకారణంగా, అన్యాయంగా సిగరెట్ల ధర పెంచివేయబడిన సందర్భంలో మేము ఈ సంపాదకీయాన్ని వ్రాశాము.

దీనిలో ఈ కింది విషయాన్ని కూడా మేము పేర్కొన్నాము.

"సిగరెట్లు లేకపోతే ప్రాణాలు పోవు. అగ్గిపెట్టెలు లేకపోతే బ్రతుకు వెళ్ళమారకపోదు. కాని, అన్నవస్త్రాల విషయంలో కూడా ఈ దాహం తప్పడం లేదుగదా? ఈ దోపిడి కొనసాగుతున్నది గదా?"

మేము వ్రాసినదానిలో అత్యుక్తి అణుమాత్రమైనా లేదనడానికి ప్రస్తుతం మరొక నిదర్శనం కానవస్తున్నది.

వస్త్రాలపై కంట్రోలను తిరిగి ప్రవేశ పెడుతూ, కంట్రోలకు పూర్వపు స్టాకులను అమ్మివేసుకోడానికి ప్రభుత్వం రెండు నెలల గడువిచ్చింది.

"ఏ పరిస్థితిలోను ఈ గడువు పెంచబడదో"దని అప్పటిలో ప్రభుత్వం స్పష్టంగా హెచ్చరించింది కూడా.

ఈ హెచ్చరిక ప్రకారమే ప్రభుత్వం నడిస్తే, బహుశా చిక్కే లేకపోయేది.

కాని, "కంట్రోలకు పూర్వపు స్టాకులు విడుదలే కాలేదు. గడువును మరికొంత పెంచకపోతే, మేము హతమారిపోతాము. మాపట్ల కొంచెం ఔదార్యాన్ని ప్రకటించండి" అని వస్త్ర వ్యాపారస్థులు మొత్తుకునేసరికి అక్టోబర్ 31 వ తేదీతో అంతం కావలసిన గడువు నవంబర్ 30 వ తేదీవరకు పెంచబడింది.

ప్రభుత్వం ప్రదర్శించిన ఈ ఔదార్య ఫలితమేమిటి?

వస్త్రాలధరలు—ముఖ్యంగా చీరలు, ధోవతులు మొదలైనవాటి ధరలు—నూటికి 25 వంతుల మొదలు, 30 వంతులవరకు పెరిగిపోవడం.

ఇది "పుణ్యానికిపోతే పాపం ఎదురు కావడం" కాదా?

ఇది "పాలు పోస్తే, విషం కావడం" కాదా?

మేము పదేపదే హెచ్చరిస్తున్నట్టు దేశంలో ధనాకాంక్ష పెరిగింది; పాపభీతి చచ్చింది.

న్యాయమో, అన్యాయమో నాలుగు డబ్బులు గడించినవాడే ఘనుడన్న చిత్తవృత్తి ప్రబలింది.

ఇన్‌ఫ్లేషన్ నివారణకు ఏమి చేసినా—ఎంత చేసినా—అది నిష్ఫలం కావడానికి కారణ మిదే.

వస్త్రాల ధరలను తగ్గించబోతున్నానని పోయిన జులైలో ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన జరిగి అప్పుడే నాలుగు నెలలైనా వస్త్రాల ధరలు తగ్గనేలేదు.

ఈ నాలుగు నెలలలో వస్త్రోత్పత్తి తగ్గిపోయివుంటే, ధరలు తగ్గకపోవడం సహజమే. కాని, ఇటీవల ఉత్పత్తి పెరిగింది.

అయినా, ధరలు తగ్గకపోవడం—పైపెచ్చు, అవి పెరగడం—కేవలం విపరీతం కాదా?

ఈ విపరీత పరిస్థితిని ఎదుర్కొనడానికి ఒక్కటే మార్గం. అది,— ప్రజాబాహుళ్యాన్ని అన్నవస్త్రాలకు నకనక పెట్టి అన్యాయార్జనకు యత్నిస్తున్న వారిపట్ల అతి కఠిన చర్యలకు గడంగడమే.

అవసరమైన కఠిన చర్యలకు సంకోచించనని ప్రభుత్వం చెప్పకపోవడం లేదు. కాని, కార్యాచరణలో మాత్రం—పాత స్టాకుల విడుదలకు అక్టోబర్‌తో ముగిసిపోవలసిన గడువు నవంబర్ వరకు పొడిగించడంవలె— కాఠిన్యానికి మారుగా ఔదార్యాన్ని ప్రదర్శించడం జరుగుతున్నది.

ఇకముందు కూడా ఇంతే జరిగితే ప్రభుత్వ ప్రకటనల చిత్తశుద్ధిని ప్రజాసామాన్యం శంకించ నారంభిస్తుంది కూడా.

నిజానికి ఇప్పటికే ఈ విధమైన శంక ప్రారంభమైనదేమో కూడా. అందువల్ల ఉత్తమాటలతో సరిపుచ్చక, గట్టిచేతలద్వారా ధరల తగ్గింపును సాధించడంలో ప్రభుత్వం మరి విలంబన చెయ్యరాదు.

ధరావతు చెల్లించిన పత్రికలు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాస్, నవంబర్ 22—

మద్రాసు ప్రభుత్వం కొన్ని వార్తాపత్రికలనుంచి కోరిన ధరావతు గురించి, అవి చెల్లించిన మొత్తాలు ముక్కగు విషయాలు గురించి మద్రాస్ ప్రభావ తరపున మంత్రి డాక్టర్ రాజన్ నేటి కౌన్సిల్ సమావేశంలో క్రింది వివరాలు తెలియ జరచారు: శ్రీ ఎన్. వి. అదిశ్వన్ ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు తెల్పబడినవి:

పత్రిక పేరు	కోరిన ధరావతు మొత్తం	ధరావతు చెల్లించిన తేదీ
జనశక్తి (మద్రాస్)	రు. 1,000	10-1-48
పోరాటం (మద్రాస్)	రు. 1,000	27-2-48
చంద్రిక (కాలికట్)	రు. 2,000	30-3-48
విడుదలై (మద్రాస్)	రు. 2,000	21-6-48
తుకైముడి తొలితె (మద్రాస్)	రు. 1,000	ధరావతు కట్టలేదు డిక్లరేషన్ రద్దుచేయబడింది అతర్వాత ప్రచురణ లేదు
తొయిలాలి (మద్రాస్)	రు. 1,000	,,
ఢిల్లీ తలో (మద్రాస్)	రు. 1,000	,,

రాష్ట్రంలోని ముద్రణాలయాలు

ఆ సభ్యుడే అడిగిన ఒక ప్రశ్నకు పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు సమాధానం చెబుతూ ముద్రణాలయాలు చెన్నపురిలో 339, జిల్లాలలో 980 వున్నవని తెలియపరిచారు.

డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమోడిటీస్ (మద్రాసు) అనుమతిలేనిదే ముద్రణాలయాలను ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు మార్చకూడదని తెలియజేశారు.

తెల్లకాగితంకొరత ఏర్పడిన కారణంచేత కరికొంత దక్కిందేవరకు కొత్తగా ముద్రణాలయాలు నెలకొల్పుకోడానికి ఆను మతియవ్వని గతంలో, జారైతో ప్రభుత్వం ఉత్తరువు చేసిందని, ఆతర్వాత కొంత పరిశీలన జరిపి కొత్త యంత్రాలను భవనాలను ఇదివరకేతొనే దబ్బు ఖర్చుపెట్టిన వారికి మాత్రం డైరెక్టర్ ఆఫ్ కంట్రోల్డ్ కమొడిటీస్ అనుమతి ఇవ్వవచ్చునని ప్రభుత్వం తిరిగి ఒక నిర్ణయం చేసిందని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

కమ్యూనిస్టుల రాజీనామాలు

కమ్యూనిస్టుపార్టీనుంచి 20 మంది వీటెన్యూలు రాజీనామా యిచ్చినవిషయమై శ్రీ భీమారావుగారు అడిగిన ఒక ప్రశ్నకు ప్రభావ తరపున డాక్టర్ రాజన్ సమాధానమిస్తూ వారిపిటీషన్ లను నలహా సంఘం పరిశీలించాలని, ఆ పిమ్మట ఆ సంఘం చేసే సిఫారసులపై తేదీ నిర్ణయాలపై ప్రభుత్వం అగునివిధంగా ఉత్తరువులు జారీచేయగలదని వివరించారు. వారి పిటీషన్‌లను యిప్పుడు నలహా సంఘం పరిశీలిస్తూ వుండవచ్చునని అన్నారు.

"పెక్కుమంది కమ్యూనిస్టులు తమ పార్టీనుంచి రాజీనామాచేసి కాంగ్రెసులో చేరాలని నిర్ణయించుకొన్నందున వారి విషయమై పరిశీలన జరపడానికి మరొక నలహా సంఘాన్ని నియమింతగలరా?" అని శ్రీ భీమారావుగారు ప్రశ్నించగా మంత్రి యిలా బదులు చెప్పారు:

"వై బయటపడాలనే ఆతురతతో వారే నిర్ణయానికైనా వస్తారు ప్రభుత్వం ప్రతి దీటెన్యూ విషయం పరిశీలించాలి. వారు చెప్పే విషయాలలో సత్యాసత్యాలను సహానంతుంతం తెలుసుకోవాలి. అందేత ప్రభుత్వం ఏ చర్య తీసుకొనడానికైనా కొంత వ్యవధి అవసరమై వుంటుంది."

రైతులకు ధనసహాయం

కాయంసీమలోని గ్రామ ప్రాథమిక సంఘాల పునర్నిర్మాణం గురించి, రైతులకు ధనసహాయం చేయడం గురించి విచారణ సంఘం చేసిన సిఫారసులను ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నదని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు సావిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు బదులు చెప్పారు. తక్కిన విషయాలలో ఈ సంఘం చేసిన సిఫారసులపై ప్రభుత్వం తగు విధంగా ఉత్తరువులు జారీ చేసిందని అన్నారు.

పర్షియన్ పార్లమెంటు సభలో అల్లరి

టెహరాన్, నవంబర్ 21—

కొత్తప్రధాని మహమ్మద్ సయ్యద్ మరాహ తన మంత్రివర్గం సభ్యులను పరిచయపరచగానే పర్షియన్ పార్లమెంటుసభలో పెద్ద కలత ప్రారంభమయింది.

కొత్త మంత్రి నిర్మాణంవల్ల ఆశేవబగా పార్లమెంటు సభ్యుడు అబ్బాస్ ఎస్కండరీ సభాస్థలి నుంచి వెళ్ళిపోయాడు.

కొత్తప్రధాని ప్రభుత్వ కార్యక్రమం వివరించే కరపత్రాలు సభ్యులకు పంచిపెట్టాడు.

పెట్రోల్ విషయంలో పర్షియా హక్కులను ఈ కరపత్రాలలో అతడు సమర్థించాడు.

---

1 వ పేజీ తరువాయి

మాత్రం సుముఖత్వం కనబరచలేదు.

"తమ న్యాయమైనకోర్కెలను తీర్చవలసిందిగా ఆందోళన సాగిస్తున్న రైతులను ఒకవైపున సంతృప్తిపరచడానికి ప్రయత్నిస్తూ, మరొకవైపున గ్రామసీమలలో బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలనకు కిసాన్ కాంగ్రెసు కార్యకర్తలు కృషిచేయవలసి వస్తున్నది.

"మన జాతీయ నాయకులకు, కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ మంత్రికి, వివిధరాష్ట్రాల ప్రధాన మంత్రులకు గ్రామీణుల తీవ్ర అసమ్మతిని నేను వివరించాను.

"నిన్న గుంటూరు జిల్లాలో జరిగిన ఆంధ్ర రాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల సభకు నేను హాజరైనాను.

కంట్రోల్సు తిరిగి అమలుజరపడంవల్ల తను విరసనను వెలిబుచ్చుతూ, కంట్రోల్సును రద్దుచేసేవరకు నా రాజీ ప్రతిపాదనను ప్రభుత్వం అమలు జరపడానికి బ్రహ్మప్రయత్నంమీద ఆ సభవారిచేత ఆమోదింపజేయగలిగాను.

"అయితే, వడ్లధర నిర్ణయం దగ్గరికి వచ్చేసరికి ప్రస్తుతం వ్యవసాయ ఖర్చులు మించిపోతూ వుండడంచేత, అవి ఆహారపదార్థాల ధరలకంటె శరవేగంతో ప్రతినిత్యమూ పెరిగిపోతూవుండడం చేత బస్తాకు 20 రూపాయలకు తక్కువను నిర్ణయించడానికి వీలులేదని వారు పట్టుపట్టారు. 20 రూపాయలైనా లేకపోతే తమకు గిట్టుబాటుకాదని వారు వాదించారు బస్తాకు 18 రూపాయలకు మించిపోవడం న్యాయంకాదని ఎంతోసేపు నేను వారికి చెప్పిన మీదటగాని, వారు అందుకు సమ్మతించలేదు.

"పార్లమెంటరీ కార్యదర్శులు, బ్లాక్ మార్కెట్ ఆదాయం సెక్రటేరియట్ లెక్కలు వేస్తున్న మీరు కంట్రోల్సును అమలుజరపడానికై ప్రభుత్వం నిర్ణయించడంచేత అందుమూలంగా తమకు సంభవించగల కష్టనష్టాలను ఎదుర్కొనడానికై అవసరమైతే సత్యాగ్రహోద్యమాన్ని నిర్వహించడానికైనా వెనుదీయనంతటి పట్టుదలను గ్రామీణులు ప్రదర్శిస్తున్నారు.

"రైతులలో ప్రబలిపోతున్న ఈ అసంతృప్తిని కిసాన్ కాంగ్రెసు కార్యకర్తలు ఎంతప్రయత్నించినా అరికట్టలేక పోతున్నారు.

"అందుచేత ఉత్పత్తి కొనుగోలు సహకార సంఘాల సహకారంతోను, కిసాన్ కాంగ్రెసు ప్రతినిధుల సహకారంతోను, కొనుగోలుదార్ల సహకారంతోను కంట్రోల్సువల్ల సంభవించగల అరిష్టాలను సాధ్యమైనంతవరకు తగ్గించడానికి కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రయత్నించకపోయినట్లయితే గ్రామీణుల విప్లవాన్ని ఎదుర్కొనవలసి రాగలదని కాంగ్రెసు మంత్రులను హెచ్చరించడం నా ధర్మం."

"హిందువులను విశ్వసించండి"

ఇండియన్ ముస్లిములకు డాక్టర్ సయ్యద్ మహమ్మద్ ఉద్బోధ

భాగల్పూర్, నవంబర్ 19—

బీహార్ ప్రభుత్వం అభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ నేడిక్కడ జరిగిన ముస్లిముల సమావేశంలో ప్రసంగిస్తూ, హిందువులను ఏవిధంగాను శంకించవద్దని, హిందువులను కనుక విశ్వసించేటట్లయితే, ఈ ప్రపంచంలో వారంత ప్రేమపాత్రులు మరెక్కడా కనబడరని పురోద్బోధించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"బ్రిటిష్‌వారు భారతదేశంనుంచి తొలగిపోయారని, మీ రిప్పుడు స్వతంత్ర పౌరులమని మీరు గ్రహించాలి. లోగడచేసిన పొరపాట్లను ఇప్పటినుంచైనా సత్ప్రవర్తనంతో సరిదిద్దుకోవాలి. మీరు స్వతంత్ర భారత పౌరులని

భారత జనులు ప్రబోధించిన సత్యపథాన్ని అనుగమించి, దేశాన్ని మహత్తరం చెయ్యడానికి మీరు కృషిచెయ్యాలి. యుద్ధం అవ్వడమువుతున్న ప్రపంచంలో గాంధిమహాత్ముడు వివరించిన సందేశాన్ని స్వీకరించి మీరు శాంతి స్థాపనకు పూనుకోవాలి.

"హిందూ ముస్లిం విభేదాలు పెరిగిపోవడానికి ప్రత్యేక నియోజకవర్గాలే ముఖ్యకారణం. నూతన రాజ్యాంగ విధానంలో వాటికి స్వస్తిచెప్పబడ్డవి ఈ వివి జరిగిపోయినపిమ్మట హిందూ ముస్లిముల ఎకనృరం ఆధారపడికలప్పుడు."

వ్యవసాయ సంస్కరణలు

మద్రాస్‌లో కుమరప్ప కమిటీచే విచారణ ప్రారంభం

మద్రాస్, నవంబర్ 22—

వ్యవసాయ సంస్కరణల పరిశీలక సంఘం నేటిఉదయం ప్రభుత్వ భవనంలో సమావేశమై ప్రొఫెసర్ టి. కె. దొరైస్వామి అయ్యర్, శ్రీ కె. గోవిందరాజులు నాయుడు, శ్రీ కె ఎస్. రామమూర్తి అయ్యర్‌లు తెలిపిన విషయాలను పరిశీలించింది.

మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూర్ పెదరామస్వామి రెడ్డియార్, ఆచార్య ఎన్. జి. రంగా మినర్ అమీర్ రజా (యం. సి.) శ్రీ కె. మిత్రా (కార్యదర్శి) ప్రొఫెసర్ ఎస్. ఎల్. దంత్వాలా శ్రీ హెచ్. డి. మాలవ్యా (సహాయ కార్యదర్శి) ఈ సమావేశానికి హాజరైనారు. శ్రీ జె సి. కుమారప్ప సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ బి. వి. రామస్వామి నాయుడుగారు నేటి సమావేశానికి హాజరుకాగలరనే ఆశింపబడింది. కాని, సమావేశం నేటిఉదయం సమాప్తమయ్యే వరకు ఆయన రాలేదు.

మొటమొదటగా ప్రొఫెసర్ టి. కె. దొరైస్వామి అయ్యర్ వ్యవసాయ సంస్కరణలను గురించి తన అభిప్రాయం తెలియజేస్తూ ఒక మెమోరాండం అందజేశారు. ఆ మెమోరాండంలో ఇలా పేర్కొనబడింది.

"దేశంలోకల సాధన సంపత్తి యావత్తు పూర్తిగా వినియోగపడడానికి, భూమిపై జీవించే వారందరికీ సాంఘికంగా న్యాయం కలుగడానికి, మనం సూచించే వ్యవసాయ సంస్కరణలు విశేషంగా పువకరించాలి ఈ సంస్కరణల మూలంగా మన గ్రామసీమలన్నీ శక్తివంతమై, భాగ్యవంతమై విలసిల్లాలి ఈ సమస్యను పరిశీలించేటప్పుడు పెక్కు విషయాలను గమనించవలసివున్నది. ఆటువంటిది, తొందరపడి, తెలిసీ తెలియని దండాన ఏదైనా చెయ్యటోతే ప్రస్తుతం వ్యవసాయోత్పత్తి జరుగుతున్న విధానమంతా తగ్గమైపోతుంది. పైన పేర్కొన్న ఆశయాలేవీ సిద్ధించవు. వ్యవసాయ పరిశ్రమ చాలా అసంతృప్తికరంగావున్నదని ఎవరుచెప్పి ప్రయోజనం లేదు. ఇతర రంగాలలోని పరిస్థితికూడా ఇలాగే శోచనీయంగావున్నది."

సుస్థిరమైన, తృప్తికరమైన ప్రాతిపదికపైన వ్యవసాయ పరిశ్రమను నిర్మించడానికి అమలు పరింతగు సాధనవిధానాలను గురించి ఈ మెమోరాండంలో ఇలా పేర్కొనబడింది.

"భూమిలేని విధానాలకు మార్పులనతమాత్రంచేత అంతా చక్కబడిపోతుందని ఆశించడం పొరపాటు విదేశీయపాలనలో విద్యాలేదమూలంగా విశ్వాసంతుందరు వ్యవసాయాన్ని చిన్నచూపు చూడడం మొదలు పెట్టారు. న్యాయవాది వృత్తి, ప్రభుత్వోద్యోగాలు ఇతర రంగాల మేధావంతులందరినీ ఆకర్షించాయి. వ్యవసాయంలో కృషి చేసేందుకు తీరాయిక మరి కరువయ్యారు.

వ్యవసాయ పరిశ్రమపై పన్నుల భారం అధికమైపోయింది. ప్రభుత్వపాలనవ్యయం దట్టమిమిత్తం గ్రామాలను పిండడం జరిగింది. గ్రామసీమలలోని రోడ్లను గురించి, రాకపోకల సౌకర్యాలను గురించి ఎవరూ లక్ష్యపెట్టలేదు; నీటి వసతులను గురించి తలపోసినవారులేరు ఈ విధంగా గ్రామజీవనానికి సొగసుపోయింది.

"గాసనాలు చేసినంతమాత్రంచేత సంస్కరణలు సాగిపోవు; వాటి లక్ష్యాలు సిద్ధించవు. సహకార సంఘాలద్వారా గ్రామస్థులకు బుణాలిప్పించే విధానం విఫలమైన తర్వాతనైనా అధికారులకు కనువిప్పు కలిగివుండాలి

"చెన్నరాష్ట్రంలో జమీందారీ విధానం రద్దు చెయ్యబడుతున్న పిమ్మట, ఇక రైత్వారీవిధానం మాత్రమే అమలులో వుంటుంది. భూమిపై యాజమాన్యం వహించేవారి సంఖ్య అపారంగా వుంటుంది. కనుక, రైత్వారీ విధానం అనేకవిధాల శ్రేయస్కరమనే చెప్పవలసి వుంటుంది.

"కొన్ని పెద్ద ఎస్టేట్లను విచ్ఛిన్నం చేసినంత మాత్రంచేత, ప్రయోజనం వుండబోదు. అయితే, సవ్యంగా సేద్యం సాగేటట్లు చూడడానికి సరిగా సాగుగాని భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని తగినవారికి అప్పగించడం సముచితమని చెప్పవచ్చు."

శ్రీ దొరైస్వామిఅయ్యర్ తన మెమోరాండంను ముగిస్తూ. విస్తృతదేశంలో, వివిధరీతుల వ్యవసాయం జరుగుతున్న దేశం కనుక ఇండియాలో వ్యవసాయ కూలీలకు కనీసపు వేతనాలను నిర్ణయించడం ప్రమాదకరమని పేర్కొన్నారు.

వ్యయంగా వ్యవసాయం చెయ్యక పోయినా, భూములపైయాజమాన్యం వహించే పద్ధతినిగురించి ప్రశ్నించగా శ్రీ దొరైస్వామిఅయ్యర్ బదులు చెబుతూ, ఆర్థిక వ్యవస్థలో శోషణం లేదని చెప్పడానికి అది విఘ్నమనీ, కాని ఇందువల్ల వ్యవసాయం అభివృద్ధిచెందిందనీ, నూతన వ్యవసాయ గ్రామీణుల ప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వబడగలదని తాను ఆశిస్తున్నాననీ వక్కాణించారు.

అనంతరం శ్రీ కె. ఎస్. రామమూర్తి అయ్యర్, శ్రీ కె. గోవిందరాజులు నాయుడుగార్లు తెలిపిన విషయాలను సంఘం పరిశీలించింది. వ్యవసాయంలోని వారం, పన్నుల పద్ధతులనుగురించి వీరు వివరించారు. తంజావూరు జిల్లాలోని వ్యవసాయ వివాదాలకు కారణమేమిటని ఒక సభ్యుడు ప్రశ్నించగా, అవి కేవలం కమ్యూనిస్టులు ప్రేరేపించిన తగాదాలని శ్రీ రామమూర్తి అయ్యర్ బదులు చెప్పారు. అంతటితో నేటి వుదయపు సమావేశం వాయిదాపడింది.

గ్రీస్ ప్రభుత్వంపై పార్లమెంటు విశ్వాసం

చట్టసమ్మతం కాదని ప్రతిపక్షం ఆక్షేపణ

ఏథెన్సు, నవంబర్ 21—

గ్రీస్ పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుడు ముష్యూర్ జార్జి పాపంద్రూ రేపు పాల్ రాజును కలుసుకొని, ఒక్కవోటు మెజారిటీతో సోఫోలిస్ ప్రభుత్వంపట్ల పార్లమెంటు ప్రకటించిన ఆమోదం రాజ్యాంగవిధాన సమ్మతమైనదికాదనీ, దానిని రద్దుచెయ్యవలసినదనీ కోరుతారట.

రాజు నియమించదగు ఏ ప్రధాని నాయకత్వంలోనైనా ప్రతిపక్షంగా వున్న రెండుపార్టీలు మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యగలవని కూడా ఇతడు చెబుతాడట.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్:

జమీందార్లకు నష్టపరిహారం

తక్షణమే పూర్తిగా రొక్కరూపంలో చెల్లించకపోతే, బిల్లును వాయిదా వేయాలని కొందరి వాదం

మద్రాసు, నవంబర్ 22—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జమీందారీల రద్దు బిల్లుపై నేటి ఉదయం తిరిగి చర్చ సాగినది శ్రీ కె వెంకటస్వామి నాయుడుగారు (ఉపాధ్యక్షుడు) నేటి కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ కె. నటరాజన్‌గారు తిరిగి నేడు తమ ప్రసంగాన్ని సాగిస్తూ ఇలా అన్నారు:

"ఇండియా ప్రభుత్వ చట్టంలో సెక్షన్ 299 2) కింద ప్రస్తుతంవున్న ఏర్పాటుప్రకారం నష్టపరిహారాన్ని రొక్కంరూపంలోనే చెల్లించాలి. లేదో చట్టాన్ని సవరించవలసి వస్తుంది. నేటి ఉదయం వార్తాపత్రికలు ప్రకటించిన వార్తలను బట్టి కొన్ని ముఖ్యవిషయాలసందర్భంలో ఇండియా ప్రభుత్వ చట్టంలో కొన్నిఏర్పాటును సర్దార్ పటేల్ సవరించదలచినట్లు తెలుస్తున్నది. కాబట్టి ఈ సందర్భంలో ఆయన సెక్షన్ 299 (2) ను కూడా సవరించవచ్చు. అయినా ఇందుకు చట్టాన్ని సవరించడం వలన ప్రయోజనంలేదని నేను అనక తప్పదు ఎందుకంటే, ఆ చట్టం ప్రకారం వివిధ పార్టీలకు న్యాయయుక్తంగా సముచితంగా లభించవలసిన నష్టపరిహారాన్ని చేకూర్చకుండా చేయడం సముచితంకాదు. నేడు ప్రజలందరూ జమీందారీలు రద్దు కావాలనే కోరుతున్నారు కాబట్టి ఈ వాంఛను మితంగా కాదని నేను పేచీపెట్టడం లేదు. ఈ పని జమీందారులకు ఎంతమాత్రం నష్టం కలగని పద్ధతిని జరగాలనే నేను కోరుతున్నాను ఆనాముడు ఈ పెద్దింకెండికి వచ్చేవి కాదని, వాటి విషయంలో ఒక ప్రత్యేక శాసనాన్ని తలపెట్టవలసి వుంటుందనీ నేను నాభిప్రాయ పడుతున్నాను."

మిస్టర్ షేక్ దావూద్:— "ఎన్నికల సందర్భంలో చేసిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ అమలు జరిపితీరాలని భావించడం చాలా పొరపాటు: దేశానికి స్వాతంత్ర్యం లభించడంతో ఇదివరకు అప్రధానంగా వున్న కొన్ని అంశాలకు ప్రాధాన్యం వస్తుంది. ఆదనుగుణ్యంగా కాంగ్రెస్ దాని వైఖరిని మార్చుకోవలసివుంటుంది.

"ఉత్పత్తిని అధికతరం చేయడం, ఇన్‌ఫ్లేషన్‌ను నివారించడం ముఖ్యతమం. దీనిని సాధించడానికి జమీందారులకే రయ్యతువారీ పట్టాలను యిస్తే సరిపోయేది. దాని మూలంగా ఉత్పత్తి అధికతరం అయేది.

ఇప్పుడు ఈ భూములను చిన్నచిన్న రైతులకు ఇవ్వదలచుకున్నారు. ఆ రైతులకు ఉత్పత్తిని అధికతరం చేయగల శక్తిసామర్థ్యాలుగాని, అందుకు తగినంత పెట్టుబడిగాని వుండవు. నష్టపరిహారాన్ని చెల్లించడానికి కొంతకాలం వరకు ప్రభుత్వానికి సొమ్ము లభించదు గనుక, ఈ బిల్లును ప్రభుత్వం కొన్ని సంవత్సరాలు వాయిదావేసి వుంచితే బాగుండేది.

శ్రీ మోతే నారాయణరావుగారు: "జమీందార్లకు చెల్లించే నష్టపరిహారంతో హెచ్చుభాగాన్ని సాధ్యమైనంత త్వరలో చెల్లించాలి. ఈ విషయంలో ఏమాత్రం ఆలస్యంచేసినా, ప్రభుత్వంపట్ల ప్రజలకుగల విశ్వాసానికి దెబ్బతగులుతుంది. దాని మూలంగా జమీందార్లు అనేక ఇక్కట్లకు గురి కాగారు."

శ్రీ ఎస్. రామనాథన్ చెట్టియార్:— పూర్వకాలంలో ఈ భూములను బహుమతులుగా ఇవ్వడం జరిగింది. కాలక్రమంలో అవి తరతరాలుగా ఎందరి చేతులో మారి తుదకు వాటి ప్రస్తుత యజమానులకు సంప్రాప్తించినవి. వీటిని వారు ఎంతో హెచ్చు సొమ్ము చెల్లించి సంపాదించుకున్నారు ఈనాము భూముల విషయంలో ఈరీతిగా వ్యవహరించాలని కాంగ్రెస్ అగ్రనాయకులు ఎన్నడూ తలపెట్టలేదు. అంతేకాక, ప్రస్తుతం ఈ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని బల పరచడానికి కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఎట్టి ఆధారం కనిపించదు. అందువలన ఈ బిల్లులో ఈనాములను చేర్చడం సబబుకాదు.

"నష్టపరిహారాన్ని తక్షణం చెల్లించాలి. ఇది సాధ్యపడకని తోచినచో, ప్రభుత్వం వారు ఈ బిల్లును వెనుకకుపెట్టి వుంచాలి."

మిస్టర్ కె. టి. ఎమ్. అహ్మద్ ఇబ్రహీం సాహెబ్:— "ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత నాకు ఎంతమాత్రం కనిపించడం లేదు. ఈ బిల్లులోని కొన్నిఏర్పాట్లు ఆశ్చర్యకరంగా వున్నవి ఒకప్పుడు రెవిన్యూబోర్డును రద్దు చేయాలని మొరపెట్టినవారు ఇప్పుడు దానికి పరిపూర్ణంగా అధికారాలను ఎందుకు ఒసగుతున్నారో నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది."

అంతట కౌన్సిల్ సభ్యులు ఫలహారాలకు లేచారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ధాన్యం ధరలు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాసు నవంబర్ 22—

పశ్చిమగోదావరి జిల్లాలో ధాన్యం ధరల పెరుగుదల గురించి నేడు జరిగిన మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించబడింది. నేటి సమావేశానికి శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు (లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు) అధ్యక్షత వహించారు.

బియ్యం, ధాన్యం ధరల పెరుగుదల గురించి శ్రీ మోతే నారాయణరావుగారు అడిగిన ప్రశ్నకు ఆహారశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ సమాధానం చెబుతూ ఏలూరు పట్టణంలోను, పశ్చిమ గోదావరిజిల్లాలోను వాటి ధరలు కొంత వరకు పెరిగినవనీ, అయితే ధరలు విపరీతంగా మాత్రం పెరగలేదని అన్నారు.

ధాన్యాన్ని విశేషంగా ఎగ్మవేసి ధరలు పెరిగిపోవడానికి దోహదమియ్యగల విధానాలకు స్వస్తి చెప్పాలనే వుద్దేశంతో ఆ జిల్లా కలెక్టర్ గడచిన జూన్ 28 వ తేదీనుంచి జులై 14 వ తేదీవరకు ధ్యాంకులనుంచి, మిల్లు యజమానుల, వర్తకులనుంచి 27,309 టన్నుల ధాన్యం, 5,235 టన్నుల బియ్యం స్వాధీనం చేసుకొన్నాడని వివరించారు.

మార్కెటులో కంట్రోల్ ధరలకు 'ధాన్యం' దొరకడం అసంభవమా అన్న ప్రశ్నకు కాదని మంత్రి సమాధాన మిచ్చారు.

ఆగను 21 వ తేదీన వున్న ధరల పట్టికను మంత్రి అందజేశారు ఆ పట్టిక ప్రకారం కంట్రోల్ వున్ననాటి ధరలకన్న ఆగస్టు 21 వ తేదీన వున్న ధరలు నూటికి ఎన్నిపాళ్లు ఎక్కువగా వున్నవీ క్రింద తెల్పబడింది.

మొదటిరకం ధాన్యం

ఊరు	ధర నూటికి ఎన్నిపాళ్లు పెరిగింది
తణుకు	51
తాడేపల్లిగూడెం	22

రెండవరకం ధాన్యం

ఊరు	ధర నూటికి ఎన్నిపాళ్లు పెరిగింది
తణుకు	50
తాడేపల్లిగూడెం	28

రెండవరకం బియ్యం

ఊరు	ధర నూటికి ఎన్నిపాళ్లు పెరిగింది
నరసాపురం	10
తణుకు	24
భీమవరం	8
ఏలూరు	10
తాడేపల్లిగూడెం	15

"సహకారసంఘాలద్వారా పశ్చిమ గోదావరిలో ధాన్యసేకరణ జరిపించడం సాధ్యంకాదా?" అని శ్రీ బి. పురుషోత్తంగారు తెలుగులో ప్రశ్నించారు.

సభ్యులికి ఇంగ్లీషు తెలిసికూడా తెలుగులో ప్రసంగించడ మేమిటని మిస్టర్ అబ్దుల్ ఇబ్రహీం అభ్యంతరం తెల్పారు. తెలుగులో ప్రసంగించడానికి సభ్యుడు నిర్ణయించుకొన్నాడని సభాధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు సమాధానం చెప్పారు. పురుషోత్తంగారి ప్రశ్నను ఇంగ్లీషులో అనువదించారు.

ఆహారధాన్యం సేకరణకు పూనుకొనే సహకార సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహించగలదని డాక్టర్ రాజన్ తెలియజేశారు.

కంట్రోల్ ఆవశ్యకత

శ్రీ కె. ఎమ్. శేఖర్ అడిగిన ఒక ప్రశ్నకు బదులు చెబుతూ, కంట్రోల్ లేకపోవటంలో అత్యవసరమైనంతవరకు ఆహారధాన్యాలు ప్రజలకు సక్రమంగా సరఫరా చేయబడినవని ప్రభుత్వం భావిస్తున్నట్లు వివరించారు. న్యాయమైన ధరలకు ఆహారధాన్యాలను సరఫరా చేయటం విమి శ్రమకూడా కంట్రోలుకు తిరిగి విధించవలసి వచ్చిందని అన్నారు.

విడాకులు పుచ్చుకున్న ఈజిప్ట్ రాజదంపతులు

కుమార్తెల పెంపకానికై సంపకం

కెయిరో, నవంబర్ 20—

ఫరీదాకు విడాకులిచ్చిన ఫరూక్‌రాజు తమ ముగ్గురు కుమార్తెలలో పెద్దవారిద్దరిని పెంచడానికి, మూడవ కుమార్తెను ఫరీదా తనతో అట్టేపెట్టుకోడానికి ఒప్పందం చేసుకున్నారు.

పెద్దకూతురు ఫేరియల్ వయస్సు పదకొండు సంవత్సరాలు. మూడవ కుమార్తె ఫాదియా వయస్సు అయిదు సంవత్సరాలు.

మాజీ రాణి ఫరీదాను ఇకమీద మహాంసాహిబ్ ఆల్ ఆలియా అని పిలుస్తారు, వివాహానికి పూర్వం ఇది ఆమె పేరు.

ఈమె గురువారంనాడు ఫరూక్‌రాజు భవనం అబిదీన్‌నుంచి పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆమె కోసం కెయిరోలో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటుచేసేవరకు ఆమె పుట్టింటనే వుంటుంది

ఫరూక్‌రాజు ఆమెకు చాలాభూమి, ఆభరణాలు మనువర్తికింద యిచ్చారు.

ఆమె ఈజిప్టులోనైనా సరే, ఇతర దేశంలోనైనా సరే వుండడానికి అనుమతించబడ్డది. ప్రస్తుతానికి ఈజిప్టులోనే వుండగలదని తెలుస్తున్నది.

తూర్పు బెంగాల్‌లో జాతీయ ముస్లిం నాయకుని అరెస్టు

కలకత్తా, నవంబర్ 20—

కలకత్తానుంచి ప్రకటితమయ్యే బెంగాలీ దినపత్రిక "నవయుగ" మాజీ సంపాదకుడు, ప్రసిద్ధ జాతీయ ముస్లిం నాయకుడు మౌలానా అహమ్మద్ అలీ ఖాన్ జిల్లాలోని స్వగ్రామంలో (తూర్పు పాకిస్తాన్) నవంబర్ 16 వ తేదీన అరెస్టు చెయ్యబడినట్లు నేడిక్కడకుచేరిన ఒక టెలిగ్రాంవల్ల తెలుస్తున్నది.

మౌలానా పుత్రునితో పాటు, మరి కొందరు ముస్లిం కార్యకర్తలుకూడా అనాడే అరెస్టు చేయబడ్డారు. అయితే అరెస్టుచెయ్యబడిన వారందరిని బెయిల్‌మీద విడుదల చెయ్యబడ్డారట. ఇంతకంటె వివరాలు తెలియలేదు.

అంతర్యుద్ధం:

జాన్ చువాన్‌పై కమ్యూనిస్టు సేనల కొత్త ముట్టడి

5 తూర్పున గల రైల్వే కేంద్రం

షాంఘై, నవంబర్ 21—

షాంటుంగ్‌నుంచి వచ్చిన అదనపు బలాలతో చెన్‌యీ కమ్యూనిస్టు బలాలు ... నగరానికి తూర్పున 35 మైళ్ళ ... జాన్‌చువాన్ రైల్వే కేంద్రంపై తీవ్ర ... దాడులను జరుపుతున్నవి.

... వారం తొలి ముట్టడిలో నష్టపడిన ... తిరిగి వశపరచుకొనడంకోసం కమ్యూనిస్టు ... కొత్త సైన్యాలను యుద్ధరంగంలోకి ... నాన్‌కింగ్ చేరుతున్న ప్రభుత్వ ... తెలుపుతున్నవి.

... సైన్యాన్ని, నాలుగవ సైన్యాన్ని, ... సైన్యాన్ని, ఏడవ, ఎనిమిదవ సైన్యాలను ... క్యాంగ్‌టుంగ్ క్యాన్సీ దళాలనుకూడా ... ఈ సమరంలో ప్రవేశ పెట్టారని, ... వాయవ్య దిశలలోకూడా తీవ్ర ... చెలరేగుతున్నదనీ తెలుస్తున్నది.

4 గంటలలోను విమానదళాల తోడ్పాటుతో ప్రభుత్వసేనలు జాన్ చువాన్ రంగంలో ... కమ్యూనిస్టు సైనికులతో నష్టపరిచినట్లు ... ప్రభుత్వరక్షణ మంత్రివర్గ కార్యాలయం ప్రకటించింది.

... నుండి 31 మంది సైనికులతో ఒక ... నౌక నేడు బయలుదేరింది. ఈ నౌక ... లేవు మీదుగా అమెరికాకు వెళు...

... ప్రభుత్వం బహూకృతి

నాన్‌కింగ్, నవంబర్ 21—

... రంగంలోని తమ సేనలతో ఉన్నా... పొందడానికి చైనా ప్రభుత్వం నేడు గోల్డ్‌యువాన్ (1,25,000 స్టర్లింగ్) వేసింది.

యిరో అరెస్టులు

... ప్రభుత్వ సందర్భంలో వలఖంరం కలదని

... నవంబర్ 20—

... ల కర్మాగారాలలోను, నాంకింగ్‌లోను ... జరిగిన ఒక సమ్మెకారు నవంబర్ ... వ తేదీని ... ప్రభుత్వానికి చెందిన పెక్కుమంది ... పోలీసులు నేడు అరెస్టుచేశారని ఈ ... రక్షణ ... వర్గం నేడు ప్రక...

... సంఘటనలు, ఇటుపైన ... సంభవాలను గురించి చెల్లడించే ... ఆ చేపకారుతో ...

... కట్టె ఎన్నో ... చెయ్యబడుతున్నట్లు ... న్నది.

...పై రుమేనియా ప్రతీకారచర్య

... ఒడంబడిక రద్దు

... నవంబర్ 20—

... లో రుమేనియన్ పౌరులకు వ్యతిరేకంగా ... ఫ్రెంచి ప్రభుత్వం తీసుకొన్న చర్యకు ... రుమేనియా ప్రభుత్వం 1939 ... వ తేదీని రుమేనియా ఫ్రాన్సుల మధ్య ... సంస్కృతి సంబంధమైన ఒడంబడికను ... విందని వేడిక్కడ తెలియవచ్చింది.

... ఫలితంగా బుఖారెస్టులోని ... విద్యామందిరాన్ని రద్దు గావించారు. ... రుమేనియా ప్రతినిధులను ఫ్రెంచి ... ఫ్రాన్సునుంచి బహిష్కరించడమో, ... జరిగిందని పేర్కొంటూ ... ఫ్రాన్సుకు తన ఆక్షేపణను తెలియజేసినట్లు గత వారం పారిస్‌లో ప్రకటించారు.

... ఫ్రెంచివారు పారిస్‌లోని ... రాయబారి కార్యాలయంలో పని ... ఫ్రెంచివనితను, ఇద్దరు రుమేని... అరెస్టు గావించారని, సోమవారంనాడు ... ఫ్రాన్సు మిత్రులసంస్థ" ప్రధాన ... పై దాడిగావించారని రుమేనియా ...

...ఫాండ్‌లెండ్ భావి

...లో విలీనం కావడానికి ప్రజల అసమ్మతి

లండన్, నవంబర్ 21—

... ఫౌండ్ మాజీ ఆర్థికమంత్రి మేజర్ ... ఈ క్రింది విధంగా ప్రకటన ...

... కాలనీలో అతి పురాతనమైన ... ఫౌండ్‌ను కెనడాతో విలీనం చెయ్య... ... 50,000 మంది ... ఫౌండ్ ప్రజలు ఓట్లు గలవారితో ... మంది—సంతకాలు చేసిన ... పత్రాన్ని ముందువారం సమావేశం... ... పార్లమెంటువారికి అంద...

... కృతి పత్రాన్ని సమర్పించడానికి ... న్యూఫౌండ్‌లెండ్ ప్రముఖులు ... బయలుదేరారు.

... అనే స్వపరిపాలనాధికారం యివ్వా... తమదీవిని విలీనం చెయ్యడానికై ... జరపరాదని వీరు కోరగలరు.

బెర్లిన్: అగ్రరాజ్యాలకు భద్రతాసంఘాధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా కొత్త ప్రశ్నలు

రష్యానుంచి ప్రోత్సాహకరమైన సమాధానం

సోవియెట్ కరెన్సీని అమలు జరపడానికి ఒప్పుకొన్న వెన్వెంటనే బ్లాకెడ్ తొలగగలదని సూచన

పారిస్, నవంబర్ 21—

బెర్లిన్ ప్రతిష్టంభనపై భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ జువాన్ బ్రాముగ్లియా అగ్రరాజ్య చతుష్టయానికి పంపిన ప్రశ్నలకు రష్యా నేడు పంపిన సమాధానం ప్రోత్సాహకరంగా వుందని తెలుస్తున్నది.

బెర్లిన్ ప్రతిష్టంభన పరిష్కారవైఫల్యాలకు సమాసావకాశాలు ఏర్పడ్డ ముఖ్యమైన ఘట్టం ఈ వారంలో ప్రారంభమైనదని ఇక్కడి రాజకీయనాయకులు సూచిస్తున్నారు. బ్లాకెడ్ తొలగించడం విషయమై తన సమాధానంలో రష్యా కొన్ని కొత్త ప్రతిపాదనలనుకూడా చేసిందట.

తన ప్రశ్నలకు డాక్టర్ బ్రాముగ్లియా ఇంకా పశ్చిమ యూరోపియన్ రాజ్యాలనుంచి సమాధానం కోసం నిరీక్షిస్తున్నారు.

ఆయన పంపిన ప్రశ్నపత్రంలో ఇవి కూడా వున్నాయి:

మొదటిది: బెర్లిన్ కరెన్సీ విషయంలో నాలుగు రాజ్యాల పర్యవేక్షణ ఏరూపంలో వుండాలని అభిలషిస్తారు?

రెండవది: ఎట్టి కంట్రోల్ విధానం ఆచరణకు సులభం కాగలదని అభిప్రాయపడుతున్నారు?

మూడవది: కరెన్సీ సంస్కరణలు నాచరణలో పెట్టడానికి అగ్రరాజ్య చతుష్టయం చెయ్యగోరే ఏర్పాటు లేవి?

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల నుంచి సమాధానం మంగళవారం నాటికి అందవచ్చునని, ఆ తర్వాత డాక్టర్ బ్రాముగ్లియా మిత్రరాజ్య సమితికి చెందిన నిపుణులతో కలిసి, మరికొన్ని ప్రశ్నలను సిద్ధం చేస్తారనీ తెలుస్తున్నది.

ఈ రెండవ ప్రశ్నావళికి అగ్రరాజ్యాలు ... సమాధానాలుకూడా కరెన్సీ పరిష్కారానికి నిర్దేశింపబడిన ఒక పథకంతో డాక్టర్ బ్రాముగ్లియా చేరుస్తారట.

రష్యా కొత్తసూచనలు

జర్మనీ సమస్యా పరిష్కారానికి, బెర్లిన్ బ్లాకెడ్ తొలగింపడానికి రష్యా నేడు కొన్ని కొత్త ప్రతిపాదనలు చేసిందని అమెరికా యునైటెడ్‌ప్రెస్ తెలుపుతున్నది.

బెర్లిన్ నగరంలో సోవియెట్ మార్కునే చెలామణీ చెయ్యడానికి పశ్చిమయూరోపియన్ రాజ్యాలు మూడూ సమ్మతించిన ఉత్తరక్షణంలోనే బ్లాకెడ్ తొలగిస్తామని రష్యా ఈ కొత్త ప్రతిపాదనలో తెలియజేసిందట.

బెర్లిన్‌లోని సోవియెట్ మిలిటరీ ప్రభుత్వపు అధికార పత్రిక "బ్రిటిష్ రుండ్‌షా" ఇదివరలో చేసిన ప్రకటన తోరణిని కొంత మార్చి, రష్యా తన సమాధానంలో జర్మనీ సమస్యా పరిష్కారానికి మూడు సూచనలు చేసింది.

జర్మనీతో శాంతి సంధి చేసుకోవడం, కేంద్ర జర్మన్ ప్రభుత్వాన్ని స్థాపించడం, జర్మనీలోని ఆక్రమణ సైన్యాలను ఉపసంహరించడం—ఇవే రష్యా చేసిన సూచనలు.

బెర్లిన్ వాణిజ్యం అంతటిపైన తనకే పూర్తిగా కంట్రోల్ అధికారం వుండాలని వాదిస్తూ, కరెన్సీ ఒడంబడికకు అవకాశం లేకుండా చేస్తున్నదని బ్రిటన్ నిన్న రాత్రి తనపై చేసిన విమర్శకు రష్యా ఈ ప్రతిపాదనలతో పేర్కొనలేదు.

వాతావరణం తెరిపిన పడడంతో బ్రిటిష్, అమెరికన్ విమానాలు పశ్చిమ బెర్లిన్‌కు తిరిగి సరకులు సరఫరాచేయసాగాయి.

డాక్టర్ ఇవాట్ ఆశాభావం

పారిస్, నవంబర్ 22—

వచ్చే మూడువారాలలోను బెర్లిన్ వివాదం పరిష్కారం కావడానికి విశేషమైన అవకాశాలు కలవని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేడు రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్‌చేసిన సందర్భాన అన్నారు.

బెర్లిన్ వివాద పరిష్కారంతో జర్మనీ, జపాన్‌ల శాంతిసంధుల పరిష్కారం కూడా దగ్గర పడగలదని ఆయన అన్నారు.

మీరు మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిష్టర్ ట్రిగ్వీలీతో కలిసి అగ్రరాజ్య చతుష్టయానికి చేసిన విజ్ఞాపన విఫలమైపోయినట్లే భావిస్తారా అన్న ప్రశ్నకు డాక్టర్ ఇవాట్ సమాధానమిస్తూ, నాలుగు అగ్రరాజ్యాలు తమ విజ్ఞాపనకు ఇచ్చిన సమాధానం కొంత సందిగ్ధంగావున్నా, సంపూర్ణ తిరస్కారంగా భావించడానికి వీలులేదని అన్నారు.

"పరిష్కారం ఈ ఏడు అసంభవం"

విజయలక్ష్మి పండిట్ ఉద్ఘాటన

పారిస్, నవంబర్ 20—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సభలలో పాల్గొంటున్న ఇండియా ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అమెరికా యునైటెడ్‌ప్రెస్ విలేఖరితో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన బెర్లిన్ ప్రతిష్టంభనవివాదం ఏడాదిలోపుగా పరిష్కారం కాజాలదని జోస్యం చెప్పింది.

అగ్రరాజ్యాలకు ఇటీవల మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ ఇవాట్, సెక్రెటరీ జనరల్ మిష్టర్ ట్రిగ్వీలీ ఇద్దరు చేసిన విజ్ఞాపన నిష్ప్రయోజక మన్నది.

ఆమె ఇంకా ఈవిధంగా అన్నది:

"వివాదపడుతున్న పక్షాలు ఏకమైనపుడుగాని, ఇతరులు చేసే సమాధాన పూర్వక ప్రయత్నాలు ఏమీ ఫలించనేరవు. ప్రస్తుతంలో అగ్రరాజ్యాలకు ఏకీభావం కుదరడం లేదు. కుదుర్చుకోవాలనే తాపత్రయం వారికి వుండనికూడా లేదు."

ఇండియా రాయబారిగానన్ను "వాషింగ్టన్‌కు పంపిస్తారన్న వార్తలనుగురించి తనకేమీ తెలియదని, జనరల్ అసెంబ్లీ సమావేశం పూర్తికాగానే ...

తాను మాస్కోకు పోదలచుకొన్నాననీ ఆమె అన్నది.

"ఇండియా విదేశ రాయబారుల కాలంలో వున్నందున నన్నెక్కడకైనా పంపవచ్చు" నని ఆమె అన్నది.

హైదరాబాద్ విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఆ పేచీ ఇక ముగిసినట్లే అనీ, ఆ సెంబ్లీ ప్రస్తుత సమావేశాలలో ఇక ఆ ప్రస్తావన రాదనే తన విశ్వాసమనీ ఆమె అన్నది.

పాలస్తీనా, కొరియా, దక్షిణాఫ్రికా-ఇండియాల వివాదంవిషయంలో మిత్రరాజ్యసమితి సాధించినది స్వల్పమన్నది.

మిత్రరాజ్యసమితిపై తన అభిప్రాయాన్ని వివరిస్తూ సమితికి పోలీస్‌బలంకూడా వుండడం అవసరమని ఆమె అన్నది.

"అటువంటి ఏర్పాటులేనిదే సమితి తన నిర్ణయాలను అమలుజరపడం కష్టం. మిత్రరాజ్య ప్రణాళిక వివాదపరిష్కారానికేమి, మన అతను ... ఆమోదించక, అభ్యాసగుణంగా సూత్రాలను ... సమితి పరిష్కార ప్రయత్నాలు సక్రమంగా నెరవేరడంలేదు. ఇష్టమైనా, కాకున్నా ప్రణాళిక సూత్రాలను అందరు అంగీకరించడం అవసరం." అనికూడా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అన్నది.

"ఇవాట్, లి, బ్రాముగ్లియాలు బెర్లిన్ సందర్శించాలి"

బెర్లిన్, నవంబర్ 21—

ఇవాట్, ట్రిగ్వీలి, బ్రాముగ్లియాలు ముగ్గురు బెర్లిన్ రావాలి. అప్పుడుగాని, రష్యాతో అన్ని సమస్యలు రాయబారాలవల్లనే తక్కెడవనీ స్పష్టం కాగలదు" అని బెర్లిన్ లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఎరల్ స్వెనిక్ నేడు అన్నారు.

బెర్లిన్ మునిసిపాలిటీకి చెందిన పత్రాలను తూర్పు బెర్లిన్‌లోని కౌన్సిల్ కార్యాలయంనుంచి పశ్చిమ బెర్లిన్‌కు తరలించరాదని సోవియెట్ అధికారులు బెర్లిన్ మేయర్‌కు వుత్తరువు చేశారు.

అమెరికన్ మండలంలోని ఫైర్ బ్రిగేడ్ యంత్రాలను తూర్పు బెర్లిన్‌కు, రష్యన్ మండలానికి గొనిపోకుండా, బ్రిగేడ్ కార్యాలయందగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పరచబడింది.

బ్రిటిష్ హొండూరాస్ భవితవ్య సమస్య

బ్రిటన్‌కు గ్వాటిమాలా ఆక్షేపణ

గ్వాటిమాలా సిటీ, నవంబర్ 19—

గ్వాటిమాలా, బ్రిటిష్ హోండూరాస్ భవితవ్య సమస్యపై జరిగిన సంప్రతింపులలో ప్రతిష్టంభనను కలిగించినందుకు బ్రిటన్‌ను నిందిస్తూ, ఈ సమస్యను న్యాయ కాప్రక్రియా పరిష్కారం నిమిత్తం అంతర్జాతీయ న్యాయస్థానానికి ప్రతిపాదించాలని బ్రిటన్ చేసిన సూచనలను త్రోసిపుచ్చింది.

బ్రిటిష్ హోండూరాస్ తనకు చెందవలసిన భూభాగమని వాదిస్తూ పైన వివరించిన ఆక్షేపణను గ్వాటిమాలా విదేశాంగ కార్యాలయం ఏదు వుటంగల ఒక లేఖద్వారా ఇక్కడవున్న బ్రిటిష్ ప్రతినిధి డబ్ల్యు. హెచ్. గెల్లిమెన్‌కు అందజేసింది.

యుద్ధకాలపు ఫిన్నిష్ నాయకుల విడుదల

హెల్సింకి, నవంబర్ 21—

యుద్ధకాలంలో ఫిన్లెండు ప్రధాన మంత్రి ఎడ్విన్ లింకోమీస్, యుద్ధకాలంలో విదేశాంగ మంత్రి వేన్సటన్నర్‌లు నేడు జైలునుంచి విడుదల చెయ్యబడ్డారు. వీరి శిక్షాల పరిధిలలో సగం మాత్రమే ఇంతవరకు అయింది. అయిదు సంవత్సరాల ... ... శిక్ష ... విధించబడ్డది.

బ్రిటన్, రష్యాలకు వ్యతిరేకంగా వీరు ఫిన్లెండును యుద్ధంలో దింపారని 1946 ఫిబ్రవరిలో వీరికి శిక్ష విధించబడ్డది.

జైలులో వుండగా స్వస్థతత కలిగివున్నట్లు యుకే శిక్షకాలాన్ని ఫిన్నిష్ చట్టం ప్రకారం సగానికి తగ్గించ వచ్చు.

వీరితో పాటు 1946 లో ప్రెసిడెంటు రైటి మున్నగు వారికి కూడా శిక్షలు విధించబడ్డాయి.

పాకిస్తాన్ సైనికుల తగ్గింపు జరగబోదట

రావల్పిండి, నవంబర్ 21—

పాకిస్తాన్‌లో ఎ. ఆర్. పి. సంస్థను, ఐటీయ మైన పౌరరక్షణశాఖను నిర్మించవలసిన అవశ్యకత ను గురించి పాకిస్తాన్ సర్వసేనాని జనరల్ సర్ డొగ్లాస్ గ్రేసీ నిన్న నొక్కి వక్కాణించారు.

పాకిస్తాన్ సాయుధదళాలనుంచి తగ్గించబడిన వారిని ఎక్కువ వ్యవధిలేకుండా తిరిగి పిలిపించడం సాధ్యంకాదని జనరల్ డొగ్లాస్ వుద్ఘాటించారు.

ఢిల్లీ సంఘసేవకుల సమావేశం

పండిట్ నెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 21—

న్యూఢిల్లీలో 1948, నవంబర్ 27 వ తేదీని జరగనున్న ఢిల్లీ సంఘసేవకుల సమావేశానికి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది. ప్రభుత్వంలో సాంఘిక వ్యవహారాల శాఖను స్థాపించి, దానికొక మంత్రిని నియమించవలసిన అగత్యంగురించి, సాంఘిక శాసనాలను చేయవలసిన అగత్యం, సంఘంలో నిష్ప్రయోజకులుగావున్న వారికి, పైకి రావడానికి తగు అవకాశాలు లభించనివారికి తగు శిక్షణనిచ్చి వృద్ధిలోనికి తీసుకురావడానికి చేయవలసినకృషి, పేదసాదలు నివసించే పేటల అభివృద్ధి, గ్రామసీమలలోను, పట్టణాలలోను గల కాందిశీకుల, అనప్యాత్ర స్త్రీల ఆర్థిక పునరుద్ధరణ, గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన ఆర్థిక సమస్యలు, గ్రామీణసాంఘికాభివృద్ధి, ... విచారణ. ఆహార సమృద్ధికి చేయవలసిన కృషి మున్నగు సమస్యలనుగురించి చర్చిస్తారు.

భారత సాంఘిక సేవకుల మహాసభ ఢిల్లీశాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ కె. హెచ్. కామ్ ఈ విషయాన్ని ప్రకటిస్తూ వ్యక్తిగతంగా కృషి చేస్తున్న సాంఘిక సేవకులను, వివిధ సాంఘిక సంస్థల ప్రతినిధులను, మంత్రులను ఈ సమావేశానికి హాజరై దీనిని జయప్రదంగావించవలసిందని ఆహ్వానిస్తున్నారు.

చంద్రనగర్ భవితవ్యం

పండిట్ నెహ్రూతో మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుని చర్చ

చంద్రనగర్, నవంబర్ 20—

ఇండియన్ యూనియన్‌లో చంద్రనగర్ విలీనం కావలసిన సమస్యనుగురించి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో చర్చించడం నిమిత్తం శ్రీ డి. దాస్, శ్రీ ఏ. దక్, (చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు) న్యూఢిల్లీకి వెళ్లారు. ఈ సంగతిని మునిసిపల్ కౌన్సిల్ కార్యనిర్వాహకుడు శ్రీ డి. చటర్జీగారు తెలియజేశారు.

ఫ్రెంచ్ ఇండియా గవర్నర్‌తో చంద్రనగర్ అధ్యక్షుని చర్చ

పుదుచ్చేరి, నవంబర్ 20—

శ్రీ దేవేంద్రనాథ్‌దాస్ (చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు) నిన్న ఫ్రెంచ్ ఇండియా గవర్నర్‌తో చంద్రనగర ప్రస్తుత పరిస్థితిని గురించి, ముఖ్యంగా కమ్యూనిస్టుల కార్యకలాపాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

నేను చంద్రనగర్ వదలిందరూ మాత్రం కంటతో తమ ప్రాంతం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావాలనే కోరుతున్నందున, ఇక ఈ విషయమై రెఫరెండం తీయడం అనవసరమని గవర్నర్‌కు శ్రీ దాస్ తెలియజేశారట. అందువల్ల ఎవ్వరికి మనస్పర్థలు కలుగకుండా చంద్రనగర్‌ను ఇండియన్‌యూనియన్‌కు అప్పగించడమే ఎల్లరకు శ్రేయస్కరమని కూడా ఆయన గవర్నర్‌కు తెలిపినాడట.

ఇండియన్‌యూనియన్‌లో చంద్రనగర్ విలీనం అంశాన్ని గురించి చంద్రనగర్ మునిసిపల్ కౌన్సిల్ డిసెంబర్ 4 వ తేదీని సమావేశమై వ్యరు అంత్య నిర్ణయం చేస్తుందని తెలుస్తున్నది.

మా హే మహాజనసభ కార్యాలయంపై దాడి

(మన విలేఖరి)

తలచ్చేరి, నవంబర్ 19—

ఫ్రెంచి-ఇండియా మిలిటరీ పోలీసులు నేటి ఉదయం మాహే మహాజనసభ కార్యాలయంపై దాడిచేశారు. ఆ కార్యాలయంలోవున్న గాంధీజీ, పండిట్ నెహ్రూ మున్నగు జాతీయ నాయకుల చిత్రపటాలను ఫ్రెంచి పోలీసులు ధ్వంసంచేశారు. వారు ఆ కార్యాలయం బోర్డునుకూడా తీసివేశారు. వారు కొన్ని వస్తువులను తీసుకుపోయి అనేక పత్రాలను రోడ్డుమీద పారవేసి ధ్వంసంచేశారు.

లాంబర్ట్ సరవనీ పారిస్ ప్రయాణం

ప్రొఫెసర్ లాంబర్ట్ సరవనీ (ఫ్రెంచ్ పార్లమెంటులో ఫ్రెంచి ఇండియా ప్రతినిధి), పార్లమెంటు సమావేశాలలో పాల్గొనడం నిమిత్తం నేడు పారిస్‌కు వెళ్ళారు. అక్కడ ఫ్రెంచి ఇండియా సమస్యను గురించి జరగనున్న చర్చలలో ఆయన పాల్గొననున్నారు.

తగ్గించబడిన ఇండియన్ సైనికులు

తమపేర్లను రిజిస్టర్ చేసుకోవాలని ఇండియా ప్రభుత్వం ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 20—

1946 వ సంవత్సరం జనవరి 1 వ తేదీ నిమ్మట ఇండియన్ సైనిక బలాలనుంచి తగ్గించబడ్డవారిలో కొన్ని తరగతులకు చెందినవారు తమ తమ కిలాఖ ఆఫీసులకు పోస్టుద్వారా తెలియపరచిగాని, లేక జిల్లా సైనిక సహాయక సంఘాలకో, రిక్రూటింగ్ ఆఫీసుకో స్వయంగా వెళ్లికానీ తమ పేర్లను రిజిస్టర్ చేయించుకోవాలని ఇండియా ప్రభుత్వం నిర్దేశిస్తున్నది. దీనికి సంబంధించిన వివరాలను 1948 నవంబర్ 6 వ తేదీన ప్రకటించబడిన ఇండియా ప్రభుత్వపు అసాధారణ గెజెట్లో కానవచ్చు.

న్యూఢిల్లీ, నవంబర్ 22—

నేటి ఉదయం ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, దేశరక్షణ శాఖామంత్రి సర్దార్ బల్‌దేవ్‌సింగ్, మరికొందరు ఇండియా మంత్రులు సమక్షంలో విమానాల ప్రదర్శనం జరిగింది. పెద్ద లిబరేటర్ విమానాలు, వామ్‌పైర్ విమానాలు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నవి.

ప్రపంచ ఆహార సమస్య

కొరతను నివారించాలంటే పంటలను వృద్ధిచేసి, సరుకులు వృధాకాకుండా శ్రద్ధ వహించాలని

పారిస్‌లో జరిగిన సభ సూచనలు

పారిస్, నవంబర్ 21—

మిత్రరాజ్యసమితి ఆర్థిక సంఘంవారు ప్రపంచంలో ఆహారపదార్థాల కొరతగురించి ఇష్టాగోష్ఠి చర్చలు జరుపుతూ, కొరతను తగ్గించడానికి తీసుకోదగు చర్యలను గురించి మొత్తంమీద ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చారు.

పంటలను అభివృద్ధి చెయ్యడానికి, ఆహారపదార్థాలు వృధా కాకుండా చెయ్యడానికి, వాటిని సరిగా మార్కెట్లకు అందించి, పంపిణీ చెయ్యడానికి, దళారులు పొందగల లాభాల్ని తగ్గించడానికి, వెనుకబడ్డదేశాలకేమి, యుద్ధపీడిత ప్రాంతాలకేమి టెక్నికల్, ఆర్థిక సహాయం చెయ్యడానికి చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో సిఫారసులు చేశారు.

ప్రపంచంలో ఆహారపదార్థాలకొరతను తీర్చడానికి తీసుకోదగు చర్యల్నిగురించి ఒకే తీర్మానం చెయ్యాలని ఇండియన్ ప్రతినిధి బి. ఓ. ఆదార్కర్, మరికొందరు వాదించారు. ప్రస్తుతం దానిని తయారుచేస్తే, సోమవారంనాడు సరిదిద్దుకో వచ్చునని వీరన్నారు.

వెంటనే శ్రద్ధవహించి చర్యలు తీసుకోవలసిన విషయాలలో ఆహారపదార్థాలకొరత వొకటి అనీ, వస్త్రాల సమస్య, ఇళ్ళ సమస్యకూడా దీనితో పాటివేననీ బర్మా ప్రతినిధి యుటిన్‌టిన్ అన్నారు.

ఆసియాలో అధిక సంఖ్యాకుల ముఖ్యాహారమైన బియ్యాన్ని గురించిన ప్రధాన సమస్య దానిని నిలవచెయ్యగల సౌకర్యాలు లేకపోవడమని నెదర్‌లెండ్స్ ప్రతినిధి సి. ఎల్. వటలన్ అన్నారు.

మద్రాసు, కలకత్తా, బెంగుళూరు, కూనూరులకు వెళ్ళి, ఇండియాలో పుష్టికర ఆహారపదార్థాలను గురించి స్వయంగా పరిశీలించగలరు.

వ్యవసాయ సౌకర్యాలు అతి ప్రధానం

వాషింగ్టన్, నవంబర్ 20—

నేడు ప్రపంచ ఆహార సంఘ సమావేశంలో ఇండియన్ ప్రతినిధి సర్ దతార్‌సింగ్ ఉపన్యసిస్తూ, నిర్మాణాత్మకం కాగల సత్ఫలితాలను సాధిస్తే తప్ప ప్రపంచ ఆహార సంఘంలోని రాజ్యాలు చిక్కుపడగలవన్నారు.

ఈ సంఘంవారు 1949 లో ఆచరించవలసిన కార్యకలాపాలను గురించి నేడు చర్చించారు.

ప్రపంచ ఆహారసంఘంలోని వ్యవసాయరాజ్యాల కృషికై ధనాన్ని తక్కువగా కేటాయించడం వల్ల సర్ దతార్ ముఖ్యంగా ఫిర్యాదు చేశారు.

ఇంకా యిలా అన్నారు:

"ప్రపంచఆహారసంఘం వ్యవసాయాభివృద్ధికై జరగవలసిన ప్రయత్నాలు అతి ముఖ్యమైనవి. లేదంటే గుర్రాన్ని బండివెనకకట్టినట్లే కాగలదు.

"పశు సంపదాభి వృద్ధి నిమిత్తమై చాలా తక్కువ ధనాన్ని కేటాయించారు. ప్రజల ఆరోగ్యానికేమి, క్షేమానికి పశుసంపద ప్రధానమైనది. అయినప్పటికీ, వ్యవసాయంకొరకు కేటాయించబడ్డ ధనంలో దానికి మూడవ వంతు మాత్రమే కేటాయించారు. పైగా, ప్రపంచ ఆహారసంఘం విధిలో ఏడవ వంతుమాత్రమే వ్యవసాయానికి కేటాయించారు."

పశు సంపదను ప్రశక్తిలో సర్ దతార్ ఇంకా యిలా అన్నారు:

"మధ్యప్రాచ్యం, దూరప్రాచ్యం దేశాలలో పప్పులు, ధాన్యాలు, నూనెవిత్తులు మొదలైనవాటి పొటును ఏవిధంగా సంపూర్ణ సద్వినియోగం చేసు కొనడమా అనేది ఒక సమస్య."

అటవి ప్రాంతాలనుకూడా అభివృద్ధిచెయ్యాలని, వాటవల్ల వ్యవసాయాలకు కలిగినవచ్చే లాభాలు నిరుపయోగంకాకుండా శ్రద్ధవహించాలనీ ఆయన హెచ్చరించారు.

ఇండియన్ ప్రతినిధివర్గంలో మరొక సభ్యుడు డి. యన్. సిన్హా, గ్రామాల క్షేమాన్ని గురించి శ్రద్ధ వహించడం ఈ సంఘం కార్యకలాపాలలోముఖ్యమైనదిగా వుండాలని వక్కాణించారు. ఈ సందర్భంలో ఇండియా ప్రసక్తితెచ్చి, ఇండియాలో అధిక సంఖ్యాకులు గ్రామస్థులే నన్నారు.

గ్రామస్థుల కార్యక్రమం సందర్భంగా కాలం, ధనం, సరుకులు వృథాకాకుండా చర్యలు తీసుకొనడం, గ్రామాలలో సాధారణ జీవన సౌకర్యాల్ని కలిగించడం, ఆరోగ్యందృష్ట్యా గ్రామాల పునర్నిర్మాణం, సహకార పద్ధతులపై కుటీరపరిశ్రమలను స్థాపించడం, గ్రామాల సంపదలను పంటలను ఇతోధికం చెయ్యడానికి వినియోగించడం—ఇవన్నీ ప్రధానమైనవని ఆయన వక్కాణించారు.

ఇంకా యిలా అన్నారు:

"గ్రామ సేవను వ్యక్తులు, కొన్ని సంస్థలు చేస్తున్నప్పటికీ అందుకు అనుకూలమైనవి సహకార సంఘాలు మాత్రమేనని ఇండియాలో అనుభవైకవేద్యం."

ప్రపంచ ఆహారసంఘంలోని రాజ్యాలు వేటికవి గ్రామాలలో సహకార సంఘాలను నెలకొల్పి గ్రామాలను అభివృద్ధిపరచవలసిన సూచిస్తున్నన్నారు.

ఇండియా రాష్ట్ర ఆహార శాఖల అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 21—

వివిధరాష్ట్రాల, సంస్థానాల, యూనియన్‌ల ఆహార శాఖ అధికారులు ఈనెల 26, 27 తేదీలలో ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా కార్యదర్శి ఆర్. ఎల్. గుప్త అధ్యక్షత క్రింద కలకత్తాలో సమావేశం జరుపుతారు.

వివిధ రాష్ట్రాలలో పంటల పరిస్థితి, ధాన్యాదుల సేకరణపరిస్థితి మున్నగు విషయాలను గురించి వీరు చర్చించగలరు.

ఇండియాకు ప్రపంచ ఆహార సంఘం నిపుణుని ఆగమనం

న్యూఢిల్లీ, నవంబర్ 20—

ప్రపంచ ఆహార సంఘం కార్యాలయంలో పుష్టికర పదార్థాల శాస్త్రజ్ఞుడు డాక్టర్ పెంగ్ చెంగ్-షు నిన్న యిక్కడకువచ్చారు. ఇండియాకు రావడానికి ముందు దూరప్రాచ్యదేశాలలో, బర్మా, ఫిలిప్పీన్స్‌లలో పర్యటన చేశారు.

ఇండియాలో వుండగా ఈయన ...

ఎరిక్‌లో విమర్శకు దాదూ సమాధానం

మలాన్ ప్రభుత్వంపై పోరాటంలో డెమోక్రాట్సుకూడావున్నారని వివరణ

లండన్, నవంబర్ 20—

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గ నాయకుడు ఎరిక్‌లో, దానూ కరపత్రాలలో ఒకదానిని గురించి చేసిన విమర్శ "విషపూరితమైనట్టిది" అని దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ యూసఫ్ దాదూ నేడు ప్రకటించారు.

డాక్టర్ దాదూ తన ప్రకటనలో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"ధర్మకర్తృత్వ సంఘంలో ఎరిక్‌లో నేను ప్రచురించిన కరపత్రంపై చేసిన విమర్శలనుబట్టి, మలాన్‌ప్రభుత్వంపై నేను చేసిన విమర్శకు సమాధానం ఇవ్వజాలరనీ, మలాన్‌ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివిభేదవిధానం న్యాయమైనదని సమర్థించజాలరనీ స్పష్టమైంది.

"దక్షిణాఫ్రికాలో శ్వేతజాతివారికి, వర్ణజాతికి మలాన్‌ప్రభుత్వం విద్వేషాన్ని కలిగిస్తున్నదని జనరల్ స్మట్స్ సంఘం పేరుపెట్టి విమర్శించారు.

"ఇప్పుడు దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై పోరాటం జరుపుతున్నవారిలో యూరపియన్ డెమోక్రాట్సు కూడా వున్నారు. ఎందుకంటే, ఇప్పుడు జరుగుతున్న పోరాటం నాశ్యహంకారంమీదనేకాక, యూనియన్ ప్రభుత్వం పాసిస్టు ధర్మంల్నింటి మీద జరుగుతున్నది.

"మిత్రరాజ్యసమితినుంచి నిరసించిననాడు దక్షిణాఫ్రికా ప్రభుత్వం బెదరిస్తున్నంత మాత్రంచేత, నైరుతి ఆఫ్రికా సమస్యపట్లనేమి, దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యపట్లనేమి ఇతర మిత్రరాజ్యాలు న్యాయమైన నిర్ణయాలు చెయ్యకపోవు."

ఎరిక్‌లోకు బహిరంగ లేఖ

పారిస్, నవంబర్ 20—

"ఎరిక్‌లోకు బహిరంగలేఖ" అనే పేరుతో పారిస్‌లోని దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ ప్రతినిధి కాసిమ్ జద్వట్ ఒక కరపత్రాన్ని అచ్చువేయించి నేటి వుదయం మిత్రరాజ్య ప్రతినిధులకు, పత్రికా విలేఖరులకు పంచిపెట్టించారు.

"జనరల్ అసెంబ్లీలో మిమ్ము సమర్థించేవారు లేక ఏకాకిదైపోవడం శోచనీయం. మీ ప్రతినిధి వర్గం అసమ్మతినేమి, విజ్ఞానమునేమి, హెచ్చరికలనేమి 50 రాజ్యాలకుపైగా ప్రతినిధులు ఎందుకు నరకుగొనడంలేదో మీకు అర్థంకావడం లేదు" అని దీనిలో పేర్కొనబడ్డది.

యు. పి. లో జమీందారీల రద్దు

డాక్టర్ లోహియా విమర్శ

లక్నో, నవంబర్ 20—

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా నే డిక్కడజరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ జమీందారీలు రద్దు చెయ్యబడిన పిమ్మట అయినా ఆ విధానంలోని లోపాలు తీరిపోవనీ, వాటిని సరిదిద్దడానికి, ఆ విధానంవల్ల కలుగుతున్న చెరుగును నిర్మూలించడానికి యు. పి. ప్రభుత్వం నియమించిన జమీందారీల రద్దు పరిశీలక సంఘం ఏమీ ప్రయత్నించలేదనీ వక్కాణించారు.

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం

ఆచార్య రంగా విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 20—

ఆచార్య ఎన్. జి. రంగాగారు (ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ప్రజలందరు నవంబర్ 24 వ తేదీని డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారి జన్మదినోత్సవాన్ని జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డాక్టర్ పట్టాభి రాష్ట్రపతిగా తమ విధులను జయప్రదంగా నిర్వహించాలని, కాంగ్రెసుకు, దేశానికి చిరకాలం సేవచేస్తుండడానికై ఆయనకు చిరాయురారోగ్యైశ్వర్యాభివృద్ధులు చేకూర్చవలసినదిగా ఎల్లరూ ప్రార్థించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"డాక్టర్ పట్టాభి సంస్థానప్రజలకు మహత్తరమైన సేవచేసి ఖ్యాతి గడించారు. ఆయన గాంధీజీ ఉపదేశాలను వ్యాప్తంచేశారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల విభజన సూత్రానికి ఆయన జీవంపోశారు. ఆయన నలభై సంవత్సరాలు దేశసేవచేసి, యువకులకు ఉత్తమాదర్శాన్ని కనపరిచారు."

నూతన రాష్ట్రపతి

అభినందన సందేశాలు పంపినవారికి డాక్టర్ పట్టాభిగారి కృతజ్ఞత

న్యూఢిల్లీ, నవంబర్ 20—

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారు తాము జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన సందర్భంలో అభినందన సందేశాలు పంపిన మిత్రులకు కృతజ్ఞతా సూచకంగా ఈ క్రింది ప్రకటన చేశారు:

"నేను అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన సందర్భంలో నన్ను అభినందిస్తూ సందేశాలు పంపిన పలువురు మిత్రులకు, శ్రేయోభిలాషులకు నేను కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను. మొదట వారి కందరికీ నా కృతజ్ఞతను తెలియజేస్తూ స్వయంగా నేను జవాబు వ్రాద్దామనుకున్నాను. కాని, వారు చేసిన అంతులేని కృషి ... తెలుపుకోవడం ఆ ... స్వయంగా సమాధానాలు వ్రాయడం అసాధ్యమని పించింది. ఈ అభినందన సందేశాలు ప్రేరణ ఎప్పటికి మాయమాయని ఎదురుచూస్తుండగా, ఇప్పటికి అది వస్తూనే వున్నది.

"ఇప్పటికి నా జాబు ఒక లేఖ ... కావస్తున్నది. పలువురు మిత్రులు నాకు సంతోషాన్ని సంపుతూ. నాతో ఆ మూల్యమైన సూచనలు తెలియజేస్తున్నారు. అట్టివారి కందరికీ ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."

వర్ధాలో విశ్రాంతి మహాలంగా రాజేంద్రబాబుకు స్వస్థత

నాగపూర్, నవంబర్ 21—

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు వర్ధా లోని ... ఆరోగ్యం కొంతవరకు చక్కబడినట్లు ఇక్కడికిచేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఆయన ఢిల్లీలో వుండగా అస్వస్థులైనందున ఎంతో బాధ పడ్డారు. వర్ధా చేరుకుని నేటికి ఆయన రోజులు సంపూర్ణంగా విశ్రాంతి తీసుకోవడంతో ఆయనకు కొంత స్వస్థత చేకూరింది. రాజేంద్రబాబుకు పాట్నానివాసి డాక్టర్ టి. ఎన్. బెనర్జీ చికిత్సచేస్తూ వర్ధాలో ఆయనతోనే వుంటున్నారు.

కలకత్తా కాంగ్రెస్ వీరునికి స్మారకచిహ్నం

కలకత్తా, నవంబర్ 21—

శ్రీ స్ఫూర్తి బెనర్జీ అను కాంగ్రెస్ ప్రజా రకుడు 1947 సెప్టెంబర్‌లో నగరంలో ఒకచోట శాంతిస్థాపనకు సాగిస్తున్న యత్నం సందర్భంలో ప్రాణాలు అర్పించారు. ఆతని సంస్మృతినిమిత్తం డాక్టర్ కైలాసనాథ్ కట్జూ (పశ్చిమబెంగాల్ గవర్నర్) నేటి సాయంకాలం ఒక స్మారకచిహ్నాన్ని ఆవిష్కరించారు.

ఉదకమండలం, నవంబర్ 20—

శ్రీ ఎస్. రాజగోపాల అయ్యంగార్ (నీలగిరి జిల్లా కలెక్టర్) నవంబర్ 18 వ తేదీని కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా ఆహార సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ ముదుమలై కీజర్వ్ అడవి ప్రాంతంలో 1,200 ఎకరాల ప్రదేశంలో ఆనుమును పండించవలసినదిగా మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినట్లు సూచించాడు. ఆనుము పంటకు ఆ భూమి ఎంతో అనువుగావున్నదని ఆయన తెలిపినారు. అందుమూలంగా అక్కడ నివసించే కొండజాతులకు వ్యవసాయపు పనులు లభించగలవని ఆయన అన్నారు.

"కుమార్" సర్వీసు పంపులు



మీకు శాశ్వతంగా ఏ చిక్కులేని రీతిగా సర్వీసు చేస్తాయి. విడిభాగాలుకూడా లభిస్తాయి

వ్యాపార వివరాలకు: కుమార్ ఇండస్ట్రీస్,

ఎడతారా పోస్టు ఆఫీస్ : దక్షిణ మలబార్

బస్తాకు 18 రూపాయలు

రైతుల కనీసపు కోర్కె

ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల సభ తీర్మానం

ఇన్‌ఫ్లేషన్ నివారణకు ఆచార్య రంగా సూచనలు

మాచవరం, నవంబర్ 22 —

ధాన్యం ధరను బస్తా ఒకటికి 18 రూపాయలుగా నిర్ణయించాలని నిన్న మాచవరంలో శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగిన ద్వితీయ ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదార్ల మహాసభలో తీర్మానించబడింది. సభను ఆచార్య యన్. జి. రంగాగారు ప్రారంభిస్తూ ఇన్‌ఫ్లేషన్‌కు గల కారణాలను, వాటిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం అనుసరించదగు విధానాలను వివరించారు.

సభకు సుమారు ఏడువేలమంది హాజరైనారు. వారిలో ఆంధ్రరాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, శ్రీ చేగిరెడ్డిబాలిరెడ్డిగారు, శ్రీ చావలి కృష్ణబ్రహ్మంగారు, శ్రీ పి. వీరయ్యగారు, శ్రీ రాజగోపాల్ నాయుడుగారు, శ్రీ పాకాల వెంకట్రామానాయుడుగారు మున్నగు ప్రముఖులుకూడా ఉన్నారు.

ఆచార్య రంగాగారి ప్రారంభోపన్యాసంలోని ముఖ్య భాగాలివి:—

"యుద్ధం అంతమై ఎంతోకాలమైనా, దేశంలో వివిధవస్తువుల వుత్పత్తి పడిపోయినా, యుద్ధకాలంలో కలిగిన అధికనోట్ల చలామణివి, తత్ఫలితంగా పెట్టుబడిదార్ల బ్యాంకులనిల్వల విపరీత పెరుగుదలను అరికట్టుటకు తగుచర్యలు ప్రభుత్వం తీసుకొనకపోవడం పెద్దపొరపాటు, గ్రామాలలో ద్రవ్యచలామణి తక్కువయై, బస్తీలలో హెచ్చుగా వున్నసంగతి, వస్తు ఉత్పత్తిదారులైన మధ్యతరగతి వర్గం చేతులలో ధనం విపరీతంగా నిల్వవున్న సంగతి, తత్ఫలితంగా సామాన్య ప్రజానీకం కష్టములపాలైనసంగతి మన ఆర్థికవేత్తలు గుర్తించకపోవటం మన దౌర్భాగ్యం.

"తాము పండించిన పంటలను నష్టదాయకమైన ధరలకు తీసుకొనిపోయినపుడు, తమ వ్యవసాయమునకు, నిత్యజీవితమున కవసరమైన వస్తువులు (ఎడ్లు, వ్యవసాయ పనిముట్లు, గుడ్డ, కిరసనాయిలు, పంచదార మొదలగునవి) అత్యధిక ధరలకు తమకు అమ్ముతున్నపుడు, తాము వ్యవసాయకూలీలకు చెల్లించవలసిన కూలి 4 లేక 5 రెట్లు పెరిగి తన ఆదాయం తక్కువైనపుడు, రైతాంగం ఈ కంట్రోలు విధానం పాక్షికతత్వమును, అన్యాయమును గుర్తించింది. ఇంతేకాక ఉద్యోగస్తులలో తీవ్రంగా ప్రబలివున్న లంచగొండితనము, అక్రమ ప్రవర్తన, వాళ్ల బెదురుపాటులవలన రైతాంగంపై జరుగుతున్న అత్యాచారాలు, చూపుతున్న అలక్ష్యం తత్ఫలితంగా ఏర్పడిన కంట్రోళ్ళ అక్రమపాలన రైతాంగానికి, గ్రామీణప్రజలకు కంట్రోళ్ళంటే తీవ్రవిముఖత కారణములైనవి.

"పైగా ఈ కంట్రోళ్ళవల్ల కలుగు లాభం కొద్దిగా కొలది వర్గములపై అధికంగా కలవారు కొద్దిమందిగా వుంది. ధనశక్తి, పలుకుబడి గలిగి, వ్యక్తులను చేతిలోవుంచుకొని, లంచగొండులైన ప్రభుత్వ అధికార్లను కూడగట్టుకొని వ్యవసాయదార్లకు బాధచేయు ఏకొద్ది సహాయములైనా విపరీతంగా తమ ఇష్టమైన ధరలను వసూలుచేస్తూ వుండుట కలనిస్తున్నది. రైతాంగం నష్టపోవుగాని, బియ్యం రూపేణాగాని ధాన్యం నిర్ణీత ధరలకు ఇస్తామంటే మద్రాసు ప్రభుత్వం నిరాకరించుట; 2 లేక 3 బియ్యంమిల్లులు తీసుకొని ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకార సంఘాలవరం చేయ నిరాకరించుట; కొత్త సి. సి. సి. సొసైటీలను ఏర్పాటు చేయకపోవుట; సహకారసంఘాలనుంచి ధాన్యసేకరణ హక్కును తొలగించుట; మిల్లు ఏజంట్లను ధాన్యసేకరణ ఏజంట్లుగా నియమించుట; రవాణాపవరమైన వాగెన్లు సప్లయి చేయకపోవుట మొదలగు మద్రాసు ప్రభుత్వ చర్యలవల్ల రైతులు మరింత బలహీనపడడం; మధ్యవర్తులు లాభపడడం జరిగింది. లోగడ రైతాంగమును పీల్చిపిప్పిచేసినవారే తిరిగి ఈక్రొత్త కంట్రోలు యంత్రాధిపతులుగా నియమింపబడ్డారు. అందువల్ల ఈకంట్రోళ్ళు రైతాంగమును బలహీనపరచి, బస్తీప్రజలను, వ్యాపారస్తులను బలపరుస్తున్నదని, తమను దోపిడీ చేయుటకు వ్యాపారస్తులకు అవకాశం యిచ్చిందని, ఈ కంట్రోళ్ళవల్ల లాభం పొందుచున్నది తమను దోపిడీ చేయుచున్నవారేనని రైతాంగం గుర్తించింది. అందుచేతనే వాళ్ళు కంట్రోళ్ళంటే తీవ్రవిముఖత చూపుతున్నారు.

కంట్రోల్స్ తప్పనిసరి

"ఏమైనా ప్రస్తుత పరిస్థితులలో కంట్రోళ్ళు తిరిగి అమలులోనికి రానున్నవి కనుక, వాటినుండి తప్పించుకొనుట యిప్పుడు సాధ్యం కాదన్న సంగతి రైతాంగం గుర్తుంచుకోవాలి. ప్రస్తుత ద్రవ్యోల్బణము వరకట్టే, దేశంలో వుత్పత్తి నధికపరచి, జాతీయ స్వయంసమృద్ధిని సంపాదించేవరకు భారతప్రభుత్వం ఈ కంట్రోళ్ళను వదలించునట్లు లేదు. దేశంలో వుత్పత్తి నధికం చేయవలెనంటే, మన పరిశ్రమల నభివృద్ధి చేయాలి. అహార విషయంలో స్వయంసమృద్ధిని సాధించాలంటే వ్యవసాయమును అభివృద్ధిచేయాలి. ఈ రెంటికి విదేశములనుంచి భారీయంత్ర పరిశ్రమలకు అవసరమైన పనిముట్లు తెప్పించుట అవసరం. వీటిని ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో అమెరికా, ఇంగ్లండులు చాలినంతగా యిచ్చు అవకాశంలేదు. అందుచేత మన రైతాంగం, గ్రామీణ ప్రజలు రాబోవు పది సంవత్సరములు కంట్రోల్ చేయబడిన ఆర్థిక వాతావరణంలో నివసించుటకు సిద్ధంకావాలి.

"అట్టి పరిస్థితులలో ఈ కంట్రోళ్ళనుండి ఎంత లాభం పొంద వీలున్నదో ఆలోచిద్దాము.

"ప్రథమంగా 1929-35 సంవత్సరములలో ఆర్థిక మాంద్యవల్ల ధాన్యం ధరలు విపరీతంగా పడిపోయి అహారపదార్థాల ఉత్పత్తి అధికంగా వున్నట్లు కనుపించింది. భూముల ధరలుకూడ పడిపోవ నారంభించసరికి, ధాన్యమునకు కనీసధర నిర్ణయించమని ప్రభుత్వమును రైతాంగం కోరవలసి వచ్చింది. భూములధరలు, ధాన్యంధరలు తగ్గిపోవుటచేత, బ్యాంకులు భూములమీద అప్పులు యిచ్చుటను మానివేయ సిద్ధపడినవి. రైతాంగం దురదృష్టకొద్ది బస్తీవాసులపై ఎటికంట్రోల్లు విధిస్తే రైతాంగమునకు న్యాయం జరుగుతుందో, అటి కంట్రోళ్ళను ఈ దేశంలోనేకాక ఇతరతర ప్రపంచరాజ్యాలు వేటిలోనూ అమలులోనికి రాలేదు.

"రాబోవు ఐదు సంవత్సరములలో ఆర్థికమాంద్యం కలుగనున్నదేమో ఎవరికి తెలుసు? అట్టి పరిస్థితులలో వెనుక కోరిన సౌకర్యాలుగాక యింకా అదనంగా సౌకర్యాలు అడుగవలసి వచ్చునేమో? ఇప్పుడు మనం కంట్రోళ్లవద్దని వాటిని తీసివేయించుకుంటే (అది యసాధ్యమైనపని) 1929-35 లో వచ్చిన ఆర్థిక మాంద్యంలాంటిది సంభవిస్తే ప్రభుత్వాన్ని వెనుక కలిగించిన సౌకర్యాలు ఏవిధంగా అడుగగలము? ప్రభుత్వమునకు అప్పటికప్పుడు కంట్రోళ్ళను అమలు జరుపుటకు కావలసిన డిపార్టుమెంటును సృష్టించి, దానిని సక్రమమార్గంలో వుంచి, రైతులకు సౌకర్యములు కలిగించుట కష్టముకాదా? అందుచేత ప్రస్తుతం తిరిగి అమలులోనికి తేబడుచున్న కంట్రోళ్ళకు అలవాటుపడి, మన సంఘాలను స్థాపించుకొని, ప్రభుత్వములోను, ఇతర బలపడి మనకు కావలసిన రక్షణలను కల్గించుకోవలెను.

జాతీయ ప్రణాళికలు

"రైతాంగం పురోభివృద్ధి నొందవలెనంటే వారి ప్రస్తుత ఆర్థిక విధానంలో సంపూర్ణమైన మార్పులు రావలెను. అట్టిమార్పు నిర్ణీత జాతీయ ప్రణాళికద్వారా జరుగవలెను. రైతు గృహజీవనం విషయంలోతప్ప మిగత వ్యవసాయిక పనులన్నీ సాధ్యమైనంతవరకు సహకార సంఘాలద్వారానే జరుగవలెను. తమ పంటలనమ్ముటగాని, తమ నిత్యజీవితావసరములను పొందుటగాని సహకార సంఘాలద్వారానే జరుగవలెను.

"ఆర్థిక మాంద్యమునుండి రైతాంగమునకు రక్షణనిచ్చుటకు ప్రభుత్వం ధాన్యపు కనీసధరను నిర్ణయించవలెను. రైతులు పండించే ఏ ఒక్కపంట అత్యధికంగా వుండకుండా పంట ప్రణాళికల తయారుచేయవలెను. వరదలనుంచి పంటలు పాడై రైతు నష్టపడకుండా పంటల భీమాను ఏర్పాటుచేయవలెను. అవిధంగానే పశువులు వ్యాధులవల్ల మరణించినపుడు రైతులు నష్టపడకుండా పశువులభీమాను ఏర్పాటుచేయవలెను.

"వ్యవసాయ కూలీలకు, నిరుద్యోగ, ఆరోగ్య, మున్నగువాటిపై భీమాల నేర్పాటుచేయవలెను. రైతులమధ్య, వ్యవసాయ కూలీలమధ్య సామరస్యము నెలకొల్పుటకు, వ్యవసాయకూలీ నిర్ణయ సంఘాల నిర్మాణం జరుగనున్నది. భూస్వాములకు రైతులు యివ్వవలసిన మక్తాను నిర్ణయించుటకు మక్తా నిర్ణయసంఘముల నిర్మాణం జరుగవలెను. ధాన్యం ధరల నిర్ణయించుటకు ధాన్యం ధరల నిర్ణయ కమిటీలనుగూడ ఏర్పాట్లు చేయవలెను.

"అవిరళంగా రైతాంగం తన క్షేమంకోసం తన కార్యక్రమములను సక్రమంగా కొనసాగించుకొనుటకు వివిధ కమిటీలను నిర్మాణం చేసుకొని, వాటిద్వారా వ్యవహరించి, నూతన ఆర్థిక వాతావరణంలో తన హక్కులను కాపాడుకొనుటకు కృషి సలుపవలెను.

"ఈ కంట్రోళ్ళవల్ల కలుగుతున్న బాధలనుంచి విముక్తి పొందవలెనంటే అసలు అటువంటి బాధలు కలుగుటకుగల కారణముల మనం విచారించవలెను.

(1) ధాన్యసేకరణ సహకార సంఘాల వరం చేయకుండా ఏకొద్దిమంది వ్యక్తులచేతులలోనో వుంచుట; తద్వారా వ్యాపారంలో పోటీలేకుండ పోయి, అధికార్లు, సేకరణచేయు వ్యక్తులు లంచగొండులుగా తయారయినారు.

(2) కొన్ని సహకార సంఘాలను నడుపుతున్నవారు కొందరు అత్యధిక లాభాలను పొందు నాశతో సహకార సంఘములలో తమకుగల స్థానమును పలుకుబడిని వినియోగించి అవినీతికి దిగుట.

(3) సప్లయి డిపార్టుమెంటునుంచి వ్యవసాయ శాఖవరకు, చిన్న పెద్ద తారతమ్యంలేకుండా ప్రభుత్వోద్యోగులు వ్యాపారస్తులతో భాగంకూడి అమాయక రైతాంగమును దోపిడీచేయ ప్రారంభించారు. వ్యాపారస్తులు ఈ లంచగొండి అధికార్లకు తాము యిచ్చు లంచములను సరిచేసుకొనుటకు, ధాన్యం రకమును తగ్గించుట, వాటిలో మన్ను మొదలగునవి కలిపి అమ్ముట మొదలగు పనులకు గడంగారు.

(4) రవాణా సౌకర్యములు కలిగించుచున్న రైల్వే వుద్యోగులు, లారీయజమానులు, రవాణాలపై కలనిషేధమును అదనుగా తీసుకొని, అన్యాయంగా ధనమునార్జించు వుద్దేశ్యముతో ధాన్యం రవాణా చేయునపుడు అధికధర్మాలు పుచ్చుకొని, లంచములు తీసుకొన ప్రారంభించారు. ఈ విధంగా తాము కోల్పోవుచున్న లాభమును సరిచేసుకొనుటకు వ్యాపారస్తులు ధాన్యమును కల్తీచేసి వాటిలో అదనంగా మట్టికలిపి, అప్పటికి దాలక దొంగమార్కెట్టులోకి కొంత తీసుకొనివెళ్ళి హెచ్చుధరలకు అమ్మి తమ లాభాలు తాము వృద్ధిచేసుకుంటున్నారు.

"ధాన్యసేకరణలో రెవిన్యూ ఉద్యోగులు, సప్లయి అధికార్లు, పెద్దపెద్ద భూస్వాములవద్ద అంతయు తిని, వారివద్ద న్యాయంగా తీసుకొనవలసిన ధాన్యమును తీసుకొనకుండా వదలి ఆ కొరతను భర్తీ చేయుటకు చిన్న రైతాంగమును అక్రమంగా హింసించి, వారు న్యాయతః యివ్వవలసిన దానికి అదనంగా వారి కుటుంబ వ్యయమునకుగాను వుంచుకున్న ధాన్యమును గూడ బలవంతముగా తీసుకొనిపో నారంభించారు. తత్ఫలితంగా చిన్న రైతాంగం తమ కుటుంబపోషణకు కావలసిన ధాన్యం తామే తిరిగి దొంగమార్కెట్టులో కొనుక్కోవలసినగతి ఏర్పడినది.

(5) బస్తీలలోగల రేషన్ అధికార్లు పెద్దపెద్ద హోటలు యజమానులవద్ద లంచములుతిని వారికి న్యాయంగా యివ్వవలసిన రేషన్‌కంటె అదనంగా దొంగతనంగా యివ్వ మొదలు పెట్టారు. తత్ఫలితంగా నోచులేని పేదప్రజానీకపు రేషనులో తగ్గుదల ఏర్పడినది.

"కోస్తా ప్రాంతంలోను, మెట్ట ప్రాంతాలను ధాన్యం సప్లయి అతి తక్కువగా వున్నందున "బి" కారుగల పేదప్రజానీకానికి రేషను షాపులద్వారా, రిలీఫ్ షాపులద్వారా వారమునకు సరిపడు రేషన్ దొరకక, వారములో 2,3 రోజులు అన్నంలేకుండా వుండవలసివస్తున్నది. ఈ బాధను తాళలేక, వాళ్లు దొంగమార్కెట్టులో ధాన్యం కొనుక్కొనవలసిన అవసరం పట్టుచున్నది. అందుచే దొంగమార్కెట్టుదారు వాళ్ళ దృష్టిలో అన్నదాతలుగా కనుపించుతున్నారు. ఆకారణంగా, దొంగమార్కెట్టుదారులు, లంచగొండి అధికార్లు దుండగాలు నిరాఘాటంగా సాగిపోతున్నాయి.

(6) సప్లయి కేంద్రములలోగల భూస్వాములు, అధికార్లను చేతిలోవేసికొని తమ ధాన్యమును కంట్రోలు ధరకు అమ్ముతున్నందువల్ల అప్పటి మిల్లుదార్లు, వ్యాపారస్తులు అధిక ధరలకు ధాన్యంకొని వాటిని దొంగతనంగా హెచ్చుధరలకు రవాణా చేయసాగినారు. లంచములకు అలవాటుపడిన సప్లయి అధికార్లు ఈ అక్రమాన్ని సహించి వూరుకున్నారు.

(7) ధాన్యం కొనుగోలులో, రవాణాలో, అమ్మకంలో యిన్ని విధములైన యిబ్బంది లుండుటచే వీటిని అతిక్రమించి ధాన్యమును దొంగతనముగా రవాణాచేసికొను వ్యాపారస్తులదగ్గర పోలీసు అధికారులుగూడ లంచములను తీసుకొన మరిగినారు. తమ వ్యాపారము నిరంతరాయంగా కొనసాగించుకొనుటకు వ్యాపారస్తులు పోలీసు వుద్యోగస్తులతో లోపాయికారీ కాంట్రాక్టులను ఏర్పరచుకున్నారు.

(8) ఇన్ని యిబ్బందులుండుటచేత తమకు కావలసిన అహారధాన్యం పొందవలసివుండుటచే ప్రజలు దొంగమార్కెట్టులను విధిగా ఒప్పుకున్నారు. అందువల్ల దొంగమార్కెటుదార్లను, లంచగొండి అధికార్లను పట్టియిచ్చుటకు ప్రజలెవ్వరు ముందుకు వచ్చుటలేదు.

"ఈ అమితతమములనుండి మల్లీ అమలులోనికి వస్తున్న కంట్రోళ్ల సక్రమంగా ఎదిరించుటకు, ప్రజలకు బాధలు కలుగకుండుటకు మనం తీసుకొనవలసిన జాగ్రత్తలను గూర్చి విచారించుకొనవలెను.

"ధరల నిర్ణయాలవిషయంలో మేమెందుకింత పట్టుదలతో వున్నామంటే యీ ధరలనిర్ణయ విధానంద్వారానే మన జాతీయ సంపద వివిధ వర్గాలమధ్య పంపకం జరగడం, వొక వృత్తినుంచి మరొకవృత్తికి, ఒక స్థలంనుంచి మరొక స్థలానికి ప్రజలుమార్పిడి జరగడం, వివిధ వృత్తులవారి కొనుగోలు శక్తిని నిర్ణయించడం సాగాలి.

"బెంగాల్ క్షామకమిషన్‌వారిచ్చు సాక్ష్యంగా, రైతాంగానికి వ్యతిరేకంగా, బస్తీలవారికి లాభదాయకంగా కన్పిస్తుంది. యుద్ధానికిపూర్వం వున్న బస్తీల గ్రామాలవారి లాభాల సమానత్వం, పారిశ్రామిక, వ్యావసాయిక ధరల సమానత్వం, న్యాయసమ్మతంకాదని ఆ కమిషన్‌వారు వాదించడం సబబుగాదు. యథార్థం చెప్పాలంటే ఆ ధరల స్థాయి రైతాంగానికి నష్టదాయకంగా వుందని చెప్పాలి. కృష్ణమాచారి కమిటీవారు 1929లో పారిశ్రామిక, వ్యావసాయిక ధరలను న్యాయసమ్మతంగా అంగీకరించాలనడంకూడా మేము ఒప్పుకొనడం యెందువల్లనంటే, ఆ ధరలు రైతాంగానికి తీవ్రనష్టం కలిగించాయి. యుద్ధానంతరం వ్యావసాయిక ధరలు పారిశ్రామికవ్యాపార వస్తువుల ధర లంతగా పెరగలేదు.

"రైతులు వ్యవసాయకూలీలకు రోజుకు 12 అణాలనుంచి రూపాయవరకు కూలీయిచ్చి, వారు తమజీవితాలను కొనసాగించుకోడానికి తోడ్పడే పక్షంలో యిప్పటి అహారధాన్యాల ధరలను నూటికి 12½ వంతులు పెంచాలని, మద్రాసు రాష్ట్రంలోని డెల్టా ప్రదేశాలకు సంబంధించినంత వరకు, మిగులు ప్రాంతాల్లో ధాన్యం కనీసపు ధర 18-8-0 రూపాయిలనుంచి 18 రూపాయలకు పెంచాలని మావాదం.

"ఇప్పుడు అహారధాన్యాల వుత్పత్తిదారులకు సంబంధించినంతవరకూ, మనవల్ల ప్రజల రక్షణార్థం ఒక కార్యక్రమాన్ని తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాలి. ఈ విషయమై 24-10-48 తేదీన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశం చేసిన సూచనలు, పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీచే నియమితమైన 25 మంది సభ్యుల కమిషన్‌వారి రిపోర్టులోని అవసర భాగాలు అనుబంధంలో చేర్చినాను.

(1) అహారవిషయంలో భారతదేశం స్వయంపోషకశక్తిని చేకూర్చుకోవాలి. అందుకే ధాన్యసేకరణ, ధరలు, పంపిణీ విధానం, రైతులు అధికంగా ఉత్పత్తి చేయటానికి ప్రోత్సాహకరంగాలేవు. మన ప్రభుత్వ అహారవిధానంలో యీలోటును సరిదిద్దాలంటే అహారధాన్యేతరపంటలతో సరితూగగల లాభదాయకమైన ధరలు రైతులకివ్వబడాలి.

(2) ఆర్గానిక్, కృత్రిమ, ఎరువుల ఉత్పత్తిని పెంపొందించేదుకై, శాస్త్రీయమైన, నిర్మాణాత్మకమైనవిధానం ప్రభుత్వం అవలంబించాలి. సింద్రీ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రభుత్వం యింతవరకు పూర్తిచేయకపోవడం విచారకరం.

(3) రాష్ట్రంలో ఒకచోటనుండి మరొకచోటికి తెలిపిందని తీసుకువెళ్ళడంపై నిషేధం అనర్థదాయకం. కాబట్టి దానిని తొలగించాలి. జనాభా నిష్పత్తి మొత్తము సప్లయినంతా వరకు తమ అధీనం చేసుకున్నారు. యీలోటునుకూడా వేగిరంగా సరిదిద్దాలి.

(4) ఢిల్లీలోవున్న అగ్రికల్చరల్ యిన్‌స్టిట్యూట్‌లోని అవుపేడ గ్యాస్‌ప్లాంట్‌ను పెద్దయెత్తున వినియోగించినట్లయితే, అవుపేడలోని యెరువు లక్షణాలు నశించకుండానే, దాని వంటచెరకు వుపయోగాన్ని మన రైతులు పొందగలరు. అప్పుడు యెరువుల విషయంలో మనకేలాంటి యిబ్బందులు వుండవు.

(5) మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే, మన జాతీయాహారోత్పత్తిని ఎన్నోరెట్లు పెంచవచ్చు. రైతుల సహకారం ప్రభుత్వం నిజాయితీతో అభిలషించినట్లయితే తమ శ్రమద్వారా, ఐదు సాంవత్సరిక వాయిదాల ప్రకారం ధనం చెల్లించడం ద్వారా నూటికి 50 వంతుల యిరిగేషన్ స్కీములఖర్చు భరించడానికి రైతులు సిద్ధంగా వున్నారు.

(6) కేంద్రప్రభుత్వం అధికచలామణి నరికట్టే వుద్దేశంతో సంగమేశ్వర, రామపాదసాగర్, మహానది, తపతి, నర్మద, గంగా ప్రాజెక్టుల నమలుపరచడాన్ని వాయిదావేస్తే, భారతదేశము శీఘ్రంగా స్వయంపోషకత్వ దేశం కాజాలదు. ప్రభుత్వం 1941 సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టుల నమలు పరచివుండినట్లయితే ఈ సమయానికి అవి దాదాపు పూర్తియై అహారోత్పత్తి యెంతో అభివృద్ధి చెందివుండేది. కాబట్టి ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను అమలుపరచడకి వాయిదా వేయక యింకా యిటువంటి స్కీములను తయారుచేయాలి.

అహారధాన్యాల ధరల నిర్ణయంలోను, వుత్పత్తి కొనుగోలుదార్ల వస్తుసముదాయాన్ని క్రమంగా పంపకంచేయడంలోను, ప్రభుత్వం యిన్నదూ రైతులతో సంప్రదించనందువల్లనే ఈ విధానం ఫలవంతం కాలేదు.

(8) నవుక అహారధాన్య విధానం మూలాన మనం నూరుకోట్ల రూపాయలకుపైగా విలువగల అహారధాన్యాన్ని దిగుమతిచేసాము. దీనిమూలంగా మన విదేశీయ మారకం బలహీనమగుటేగాక, మన స్టెర్లింగు నిల్వలు తరిగిపోతున్నాయి. ఇదిగాక యితరదేశాల అహారధాన్యాల ధరలను, మనదేశంలోని ధరలతో సమానంగా వుండేట్లు చేయడానికి దాదాపు 18 లేక 20 కోట్ల రూపాయలు వెచ్చించవలసి వచ్చింది. దీనికి బదులు మనదేశంలోని అహారధాన్యపు ధరలను పెంచడానికై ఈ 18 కోట్ల వెచ్చించివుంటే బాగుండేదిగదా? మన దేశంలోని రైతుల అహారధాన్యాలకు లాభదాయకమైన ధరలిచ్చి, నెలకు 30 రూపాయలకు తక్కువగా వేతనం వున్నంతే బస్తీ, పల్లెప్రజలకు సులభంగా అహారధాన్యాలు అందుబాటులో వుండేట్లున్ను విద్యార్థులకు, రోజుకూలీలకు వుచితంగా భోజనం పెట్టించేటట్లున్ను, నెలకు 30 నుంచి 100 రూపాయల వరకు వేతనం పొందేవారికి అహారధాన్యాలు రిలీఫ్ షాపులు, సహకార సంఘాలద్వారా లభించేట్లున్ను, ఇతరతర వర్గాలకు కావలసిన అహారధాన్యాలను బహిరంగ మార్కెట్టు ధరలకు క్రయం చేసేట్లున్ను, అటువంటి అహారధాన్యాల క్రయం, పంపకాల విధానాన్ని ప్రభుత్వం అమలుపరచ గూడదా?

"గత ఆరు వత్సరాల్లో సేకరించబడిన ధాన్యం లెక్కల సహాయంతో, ప్రతి వుత్పత్తిదారుని వద్ద వుండే అదనపు ధాన్యం అంచనా తయారుచేయవచ్చును. యిన్ని రకాల్లోకి రానున్న అహార కొన్ని యీ అంచనాను నూటికి 12 1/2 వంతుకు మించకుండా వుండేట్లు మార్పు చేసే హక్కు నివ్వాలి. యీ అంచనాలు తయారు చేయడంలో ఈ విషయాలను గుర్తించుకోవాలి.

(1) 5 యకరాల మాగాణిగాని, 10 యకరాల మెట్టభూమి కలిగిన వుత్పత్తిదారులు మిగులు వుత్పత్తిదారుగా పరిగణించబడరాదు.

(2) రైతులు వ్యవసాయ కూలీలకు కనీసం గ్రామ పారిశ్రామికులకివ్వవలసిన అహారధాన్యం అంచనా తయారుచేసి ఆ ధాన్యాన్ని రైతులనుంచి సేకరించి, గ్రామాల్లోని సహకార సంఘాలకుగాని, సి. సి. సి. సొసైటీలకుగాని, అప్పగించాలి.

(3) వుత్పత్తి దారులు గానివారలకు సంవత్సరం పొడుగునా తగినంత రేషన్ ధాన్యాన్ని అందచేసేందుకై మిగులు వుత్పత్తి దారులనుంచి సేకరించబడిన ధాన్యంలో కొంతభాగం స్థానిక ధాన్యం స్టోర్స్‌లో నిలవ వుంచాలి. ఆ ధాన్యం సహకార సంఘంగాని, సి. సి. సి. సొసైటీగాని పంపకం చేయాలి.

"బహిరంగమార్కెట్లలో అమ్మడానికై అహారధాన్యాలను వాటనిల్వలనుండి మరోకటల్లాకు తీసుకొనిపోవటంపై విషేధాజ్ఞను విధించరాదు, పోలీసు జులుంను తగ్గించుటకిదే మార్గం.

"సేకరించబడిన ధాన్యం ఏ ధరకు కొనబడుతుందో ఆ ధరకే దిగుమతి చేయబడిన ధాన్యం కొరత ప్రదేశాల్లో బస్తీల్లో అమ్మబడవలెను.

"దిగుమతి చేయబడిన ధాన్యంధరలతో సమానంగా వుండేందుకు, స్థానిక ధాన్యం ధరల పెంచవలసినవసరంలేకపోతే, యీ ధరల వ్యత్యాసాన్ని సరిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ధనం వెచ్చించాలి.

"ధాన్యసేకరణ ధరల నిర్ణయంలో ప్రభుత్వం, రైతులతోను, వ్యవసాయ కూలీలతోను సంప్రదించాలి.

"ధాన్యరూపకంగా, ధనరూపకంగా నగదు కూలీ నిర్ణయించబడాలి.

పంపకం కౌన్సిళ్లు

"ప్రెసకత మద్రాసు అహారకౌన్సిళ్ళ తరహాలోనే పంపకంకౌన్సిళ్లు ఏర్పాటుకావాలి.

"ఈ కౌన్సిళ్లు ధాన్యసేకరణ విషయంలో, గ్రామ ప్రజలకు కొనుగోలుదార్ల అవసరాలను పంపకం చేయడంలో సి. సి. సి. సొసైటీలు, కో-ఆపరేటివ్ స్టోర్స్‌కు సహాయివ్వాలి, స్థానిక సి. సి. సి. సొసైటీలు, కోఆపరేటివ్ స్టోర్సుల కార్యకలాపాలపై అజమాయిషీ చేస్తూ, ఈ కౌన్సిళ్లు, సహకార సంఘాలు, ధాన్యసేకరణ, పంపకాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలి. వివిధ గ్రామాలు, బస్తీలవారికి కొనుగోలుదార్ల అవసరాల కేటాయింపు విషయంలో తాలూకా, జిల్లా కౌన్సిళ్ళు కలెక్టర్లకు, సప్లయి అధికార్లకు తగినసలహా లివ్వడమేగాక, అహార ధాన్యాల ధరలలోను, పారిశ్రామికుల కూలీ విషయంలోను ప్రభుత్వానికి సలహాలివ్వాలి.

"సి.సి.సి. సొసైటీలలోను, పంపకం కౌన్సిళ్లలోను ఉండే లంచగొండితనాన్ని అరికట్టడానికి రెవిన్యూ అధికార్లు, జిల్లాకౌన్సిళ్లు, సప్లయి అధికార్లు, కలిసి ప్రజలకు పేదలకు అరికట్టడానికి, ప్రత్యేక జుడిషియల్ ట్రిబ్యునలు నొకదాన్ని స్థాపించవలెను. హైకోర్టుజడ్జి దానికి చెయిర్మెన్‌గా యుండవలెను. సహకారసంఘాలు, జిల్లా కౌన్సిళ్లు, ఉత్పత్తి కొనుగోలుదార్ల ప్రతినిధులు ఈ ట్రిబ్యునలులో అసెసర్లుగా వుండవలెయును.

"ఈ ట్రిబ్యునలు తగినంత స్వాతంత్ర్యము కలిగియుండి, అనుకూలమయిన అసెసర్ల సహాయంతో, లంచగొండితనము, అధికార దుర్వినియోగము, మొదలుగాగల విషయములలో తగిన చర్య తీసుకునే అధికారము కలిగియుండవలెను."

నేతాజీ విగ్రహం

లాల్‌ఖిల్లా ఎదుట స్థాపించాలని అభ్యర్థన

బోసు వీరుల సలహా సంఘం తీర్మానాలు

న్యూఢిల్లీ, నవంబర్ 21—

లాల్‌ఖిల్లా సింహద్వారానికి ఎదురుగా నేతాజీ సుభాస్‌చంద్రబోసు విగ్రహాన్ని స్థాపించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, ఆదివారంలో ఇక్కడ సమావేశమైన బోసు వీరుల సలహా సంఘం తీర్మానించింది.

ఈ సలహా సంఘాధ్యక్షుడు మేజర్ జనరల్ జె. కె. భాన్‌స్లే అనివార్యకారణాలవల్ల సభకు హాజరుకాలేకపోయినందున మేజర్ జనరల్ ఎ. సి. ఛటర్జీ ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఎనిమిది మాసాలక్రితం ఈ సంఘసమావేశం జరిగింది మొదలు నేటివరకు బోసువీరులకు, అజాద్ హింద్ ఫౌజ్ అధికారులకు సంబంధించిన వివిధ విషయాలను సమీక్షచేసి, వాటిని గురించి అనేక తీర్మానాలు చేసింది. ఇందులో లాల్‌ఖిల్లా సింహద్వారానికి ఎదురుగా నిలువెత్తు నేతాజీ విగ్రహాన్ని స్థాపించాలని ఇండియా ప్రభుత్వాన్ని అర్థిస్తున్న తీర్మానం మొదటిది.

బోసు వీరులకు తగిన స్మృతిచిహ్నాన్ని నెలకొల్పడానికై విరాళాలు ప్రోగుచేసేందుకుగాను ఒక ఉపసంఘాన్ని నియమించాలని, ఈ చిహ్నాన్ని నెలకొల్పడానికి తగిన ప్రదేశాన్ని లాల్‌ఖిల్లాలోగాని, ఢిల్లీగాని, వీటికంతెకూడా దివాన్-ఇ-ఆమ్ ముందువున్న ఖాళీస్థలంలోగాని నిర్ణయించాలని కూడా ఈ ఉపసంఘం ఆదేశించబడింది.

బోసువీరులపట్ల ఇండియా ప్రభుత్వవిధానాన్ని విశదిస్తూ గత మార్చి 29వ తేదీన ప్రధాని ప్రకటన చేసినప్పటినుంచి నేటివరకు ప్రభుత్వంచే ప్రకటించిన వివిధపత్రికాప్రకటనలను సమీక్షచేసి, బోసువీరులపట్ల ప్రదర్శించబడినదౌదార్యానికి ప్రభుత్వానికి ధన్యవాదాలు సమర్పిస్తూ, బోసు వీరుల ముఖ్యకోరిక ఇప్పటికీ నెరవేర్చబడలేదని, దేశస్వాతంత్ర్యంకొరకు పోరాడినందుకు వారిపై బ్రిటిష్ ప్రభుత్వం విధించిన అంశాలు ఇప్పటికి తొలగించబడలేదని, వెంటనే వీటిని ప్రభుత్వం తొలగించాలని మరొక తీర్మానం చేయబడింది.

మాతృదేశస్వాతంత్ర్యం కొరకు పోరాడుతూ మరణించిన బోసువీరుల కుటుంబాలకు పెన్షను ఇవ్వబడ్డం లేదని, అంగవికలురైనవారికి భత్యం కూడా యివ్వబడంలేదని, శారీరకంగా సైన్యంలో చేరదానికి తగిన బోసువీరులకు, అధికారులకు తిరిగి సైనిక దళాలలో ఉద్యోగాలివ్వబడలేదని, యూనియన్ రాణి దళంలో పనిచేసిన సివిలియనుల పట్ల విరోధాత్మక వైఖరి ప్రదర్శించబడుతున్నదని కూడా ఈ తీర్మానంలో ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ బోసువీరుల న్యాయమైన ఈ కోర్కెలను తక్షణం నెరవేర్చాలని అర్థించబడింది.

హైదరాబాద్‌లో పోలీసు చర్య జయప్రదంగా సమాప్తి గావించబడినందుకు ఇండియా ప్రభుత్వాన్ని, ఇండియన్ సైనిక దళాలను సంస్థానాల సమైక్యకరణ ద్వారా ఇండియాను సమైక్యం చేస్తున్నందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను అభినందిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

బోసువీరుల సహాయక సంఘాలు కలిసి మరొక ఏకాదివరకైనా కొడుతూ, 1949 ఏప్రిల్ నాటికి ఢిల్లీలో బోసువీరుల మహాసభను జరపడానికి తీర్మానించబడింది.

బోసువీరులపట్ల బొంబాయి ప్రభుత్వం చూపిన సానుభూతికి ధన్యవాదాలసమర్పిస్తూ అంతర్జాతీయ మిలిటరీ ట్రిబ్యూనల్‌లో ఇండియా ప్రతినిధియైన జస్టిస్ రాధావినోదపాల్ తీర్పును అభినందిస్తూ మరొక తీర్మానం ఆమోదించబడింది.

'గాంధి స్మారక నిధి ట్రస్ట్ డీడ్'

ముసాయిదాపై ఉపసంఘం చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 21—

గాంధి జాతీయ స్మారకనిధి ట్రస్ట్‌డీడ్ ముసాయిదాను పరిశీలించే నిమిత్తం ఈ నిధి కేంద్రసంఘం నియమించిన ఉపసంఘంవారు నేటి సాయంకాలం ఆచార్య జె. బి. కృపలానీ ఇంటలో సమావేశమై రెండు గంటలసేపు చర్చ జరిపారు.

ఈ ఉపసంఘంవారు ట్రస్ట్‌డీడ్ నియమావళిని, దాని ముసాయిదాను గురించి చర్చించారని, ఈ ఉపసంఘ నివేదికను గాంధి జాతీయ స్మారకనిధి కేంద్ర సంఘంవారు వచ్చేవారి జరిపే సమావేశంలో సమర్పిస్తారని తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

గాంధి జాతీయ స్మారకనిధికి సుమారు 25 మంది ధర్మకర్తలను నియమిస్తారని కూడా తెలుస్తున్నది. (యు. పి. ఐ)

1935 నాటి రాజ్యాంగ చట్టం

కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాల నిమిత్తం సర్దార్ పటేల్ కొన్ని సవరణలు ప్రతిపాదించగలడట

న్యూఢిల్లీ, నవంబర్ 21—

1935వ సంవత్సరపు ఇండియా ప్రభుత్వ చట్టాన్ని సవరించే నిమిత్తం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ వారం రాజ్యాంగ పరిషత్తులో ఒక బిల్లును ప్రవేశపెట్టగలడని తెలుస్తున్నది. వర్తమాన రాజ్యాంగ విధానాన్ని ఇండియా శాసనసభ సవరించబూనడం ఇదే మొదటిసారి.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను గల పారిశ్రామిక వివాద విచారణ సంఘాల తీర్పులపై చెయ్యబడే అప్పీళ్లను విచారించే నిమిత్తం పంచాయతీ సంఘ మొకదానిని నియమించడానికి ఈ బిల్లువల్ల కేంద్ర ప్రభుత్వానికి అధికారం కలుగుతుందని లాబీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మద్రాసు, బొంబాయి, బీహారు రాష్ట్రాలలో పదవీవిరమణ చెయ్యవలసివున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలాన్ని, నూతనరాజ్యాంగ విధానం అమలు జరిగేవరకు పొడుగించడానికి ఈ బిల్లువల్ల రాష్ట్ర గవర్నర్లకు అధికారం సంక్రమిస్తుందికూడా.

ఇండియన్ యూనియన్‌లో లీనమైన సంస్థానాలను గవర్నర్ రాష్ట్రాలలోని అంతర్భాగాలుగా కానీ, చీఫ్ కమిషనర్ రాష్ట్రాలలోని అంతర్భాగాలుగాకాని 1935వ సంవత్సరపు చట్టంప్రకారం పరిపాలించడానికి ఈబిల్లు అవకాశం కల్పిస్తుందట.

లోగడ ఆమోదించిన పారిశ్రామిక విధానాన్ని సఫలప్రదమయ్యేరీతిగా అమలుజరపడానికి ఇండియా పార్లమెంటుకు ఈ బిల్లువల్ల తగు అధికారాలు సిద్ధిస్తవి.

1935వ సంవత్సరపు చట్టంలోని 126—ఎ సెక్షన్‌కు బదులుగా మరొక క్రొత్త సెక్షన్ పొందుపరచబడగలదనికూడా తెలుస్తున్నది. యుద్ధ ప్రమాదంవల్ల ఇండియా భద్రతకు భంగం కలుగనున్నదని, దేశంలో విపరీత నివత్కర పరిస్థితులు యేర్పడినవని, గవర్నర్-జనరల్ ప్రకటించినపుడు, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా వ్యవహరించాలో ఆదేశించడానికికూడా ఈ సెక్షన్ వల్ల కేంద్ర ప్రభుత్వానికి అధికారం కలుగుతుంది.

పారిశ్రామిక విధానానికి ఈ బిల్లు చెయ్యగల సవరణ మూలంగా, కొన్నికొన్ని పరిశ్రమలను వివిధరీతుల కంట్రోల్ చెయ్యడానికేమి సక్రమపరచడానికేమి, కేంద్ర ప్రభుత్వానికి వీలుకలుగుతుంది.

ప్రస్తుతం 1946వ సంవత్సరపు తీవ్రావసరాల (శాశ్వతాధికారాలు) చట్టం ప్రకారం నూలుబట్టలు, పూలుబట్టలు, కాగితం, అహారపదార్థాలు, పెట్రోల్, యంత్రాల విడిభాగాలు, బొగ్గు, ఇనుము, ఉక్కు, అభ్రకం మున్నగు వస్తువుల వుత్పత్తి, పంపకం, సరాఫరాలను, వాణిజ్య వ్యాపారాలను సక్రమపరచడానికి మాత్రమే కేంద్రప్రభుత్వానికి అధికారమున్నది.

అయితే, కొన్నికొన్ని పరిశ్రమలను కంట్రోల్ చెయ్యడానికి, సక్రమపరచడానికి, అభివృద్ధి చెయ్యడానికి, అట్టి పరిశ్రమలలో తయారయ్యే వస్తువుల ఉత్పత్తి, సరఫరా, పంపకాలను, వాణిజ్య వ్యాపారాలను సక్రమపరచడానికి కూడా ఇండియా పార్లమెంటుకు సంపూర్ణాధికారాలు వుండాలని పారిశ్రామిక విధానం నిర్దేశిస్తున్నది. అందువల్ల 1935 సంవత్సరపు ఇండియా ప్రభుత్వచట్టంలోని 7వ షెడ్యూల్, ఒకటవ లిస్ట్‌లోని 34వ అంశాన్ని సవరించడానికి ఈ బిల్లులో ఒక నిబంధన పొందుపరచబడింది.

ఇక, ఇండియన్ యూనియన్‌లో లీనమైన సంస్థానాల పరిపాలనకు సంబంధించిన సవరణ క్రింది విధంగా వుంటుంది:

"కొంతమంది సంస్థానాధిపతులు తమ పరిపాలనాధికారాలను, ఇతర విశేషాధికారాలను, జూరిస్‌డిక్షన్‌ను ఇండియా ప్రభుత్వానికి దారాదత్తం చెయ్యగా, వాటి సంస్థానాలు ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంకాని, దాని తరఫున రాష్ట్ర ప్రభుత్వాలుకాని 1947వ సంవత్సరపు ఎక్స్‌ట్రా ప్రొవిన్షియల్ జూరిస్‌డిక్షన్ చట్టం ప్రకారం నిర్వహిస్తున్నవి. అట్టి సంస్థానాలను ఇకముందు గవర్నర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగా కానీ, చీఫ్ కమిషనర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగా కాని 1935వ సంవత్సరపు చట్టం ప్రకారం పరిపాలించేటట్టు వుత్తరువు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వానికి అధికారం కలుగుతున్నది."

1948వ సంవత్సరం జనవరి—జులై నెలల లోపల ఈ సంస్థానాల పరిపాలనను ఇండియా ప్రభుత్వం స్వీకరించింది. 1947వ సంవత్సరపు ఎక్స్‌ట్రా ప్రొవిన్షియల్ జూరిస్‌డిక్షన్ చట్టం ప్రకారం ఈ సంస్థానాల పరిపాలన సాగించడంలో కొన్ని చిక్కులు కలిగాయి. అందువల్ల ఈ సవరణ అవసరపెట్టబడింది.

ఇక కేంద్రంలోను రాష్ట్రంలోను పారిశ్రామిక వివాద విచారణ సంఘాలు చెప్పే తీర్పులలో ఏకవాక్యతను సాధించే నిమిత్తం, అప్పీలు చేసుకోడానికి తిరిగి పంచాయితీ సంఘ మొకదానిని నియమించవలసివచ్చింది. రాజ్యాంగపు ముసాయిదా ప్రకారం ఇది సాధ్యమే అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులలో ఇట్టి పంచాయితీ సంఘ నిర్మాణం అసాధ్యమైన విషయం. 1935వ సంవత్సరపు చట్టం, 5వ సెక్షన్‌లోని నిబంధనల ప్రకారం, ఏయే విషయాలలో శాసననిర్మాణం చెయ్యడానికి రాష్ట్ర శాసనసభలకు అధికారమున్నదో, ఆ విషయాలలో కేంద్ర ప్రభుత్వం ఎంతమాత్రం అధికారం చెలాయించరాదు.

అట్టి పంచాయితీ సంఘ నిర్మాణం, ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగానే వుంటుందట.

లేఖలు

కైకలూరు తాలూకాలో పోస్టల్ సౌకర్యాలు

అయ్యా!

కైకలూరు తాలూకాలోని కొన్ని గ్రామాలకు తపాలా బట్వాడా చెయ్యడంలో ప్రస్తుతం అవలంబించబడుతున్న విధానం చాలా అసంతృప్తికరంగా ఉన్నది. తపాలాఫీసులుగల గుడివాడ తాలూకాలోని ముదినేపల్లి, గురజ మున్నగు గ్రామాలు, కైకలూరు తాలూకాలోని పెంగొన్నూరు, వాడపల్లి, పెదతొమ్మిడి మున్నగు గ్రామాలు గుడివాడనుంచి బంటుమిల్లి వరకు గల కంకరరోడ్డుపైగాని, దాని సమీపంలోగాని ఉన్నవి. గుడివాడనుంచి బంటుమిల్లికి ప్రయాణీకుల సౌకర్యానికిగాను ఎనిమిది బస్సులు నడుపబడుతున్నవి. వీటిలో కొన్ని పెట్రోలు బస్సులుకూడా ఉన్నవి. ఈ గ్రామాలలోని తపాలాఫీసులకు గుడివాడనుంచి బస్సు సర్వీసుద్వారా త్వరితంగా తపాలా బట్వాడా చెయ్యడానికి వీలుఉండగా, గుడ్లవల్లేరునుంచి సుమారు 20 మైళ్ళు దూరం కాలినడకను రన్నర్ సర్వీసు ద్వారా బట్వాడా చెయ్యడం అనవసరం. ముఖ్యంగా పత్రికలద్వారా వార్తలను తెలుసుకోడానికి గ్రామీణులు ఎదురుచూస్తుండే ఈ రోజులలో సాధ్యమైనంత శీఘ్రంగా తపాలు అందజెయ్యడం అవసరం. పోస్టల్ అధికారులు ఈ గ్రామాలకు బస్సు సర్వీసుద్వారా తపాలులందే ఏర్పాటు చెయ్యవలసిందని కోరుతున్నాను.

వడుదుర్రు, 19-11-1948 — ఇట్లు, వాడపల్లి లక్ష్మణరావు, పంచాయతీబోర్డు అధ్యక్షుడు.

గుంటూరు మండల వెనుకబడిన జాతుల సంయుక్త సమావేశం

గుంటూరు, నవంబర్ 12—

గుంటూరు జిల్లా కులాల సంఘాధ్యక్షుడు శ్రీ ఉరిటి రామయ్యగారు, గుంటూరు జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘాధ్యక్షుడు శ్రీ వలకలూరు నారాయణగారు, గుంటూరు పట్టణ రజక జనసంఘ కార్యదర్శి శ్రీ వీరవల్లి వెంకయ్యగారు ఈక్రింది సంయుక్త ప్రకటన చేస్తున్నారు:

"గుంటూరు మండల వెనుకబడిన జాతుల సంయుక్త సమావేశం 1949 జనవరిలో గుంటూరు పట్టణంలో జరపడానికి సంకల్పించాము. అనేకుల జాతీయ, సాంఘిక ప్రముఖులను ఆహ్వానించి, జాతీయ, సాంఘిక, ఆర్థిక, విద్యా విషయాలలో అభివృద్ధి పొందడానికి తగు సహాయంపొంది, కృషి చెయ్యడానికి నిశ్చయించాము.

"కాంట్రి 1, శెట్టి, 2 కొండిలి, 3. బోయ, 4. తెలుగు, 5. దాసరి, 6. దేవాంగ, 7. దొమ్మర, 8. మాదిగ, 9. యానాది, 10. గౌడ, 11. గవర, 12 యాదిగ, 13 జక్కుల, 14. జాంగ్ర 15 జంగాలు, 16 కాసాయిలు, 17 విశ్వబ్రాహ్మణ 18 కోయ, 19 కులాల, 20 బంజారి, 21 మేదర 22 నాయీ బ్రాహ్మణ, 23 మొండిబండ, 24 ముట్రాజ, 25 నగరం, 26 వడ్డెర, 27 పాముల, 28 పెరిక, 29 పిచ్చిగుంట, 30 గంజాం రెడ్డి, 31 పాల్, 32 రజక, 33 తెలికుల, 34 తొగట, 35 పుష్పర, 36 వాడబలిజ, 37 అగ్నికుల క్షత్రియ, 38 యాదవ, 39 ఎరుకల, 40 సాతాని మున్నగు వెనుకబడిన జాతులవారును, ఆయా జాతులకు చెందిన సంఘ పెద్దలును, శ్రీ ఉరిటి రామయ్య (పిచ్చిరెడ్డిపాలెం, పగళంపాలెం గుంటూరు) గారితో స్వయంగాగాని, ఉత్తరప్రత్యుత్తరాల ద్వారాగాని సంప్రతించి, సభను జయప్రదంగా జరపడానికి, మనజాతుల అభివృద్ధి పొందడానికి మాకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాము."

విజయవాడ డివిజనల్ కాంగ్రెసు సంఘాల ఎన్నికలు

విజయవాడ, నవంబర్ 16—

విజయవాడ నగరంలోగల ఎనిమిది డివిజనల్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షకార్యదర్శుల ఎన్నికలు శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను 16 వ తేదీన ఆంధ్రరత్న భవనంలో జరిగినవి.

శివాలయం డివిజన్:—అధ్యక్షుడు శ్రీ ఆలపాటి రాధాకృష్ణమూర్తిగారు, కార్యదర్శి శ్రీ డాక్టర్ లింగినేని నారాయణస్వామిగారు. పాతబస్తీ డివిజన్: అధ్యక్షుడు శ్రీ అన్నవరపు సుబ్బారావు గుప్తగారు, కార్యదర్శి శ్రీ జనపా సత్యనారాయణగారు. కొత్తపేట డివిజన్: అధ్యక్షుడు శ్రీ పొట్నూరి పర్వేశ్వరరావుగారు, కార్యదర్శి శ్రీ పైడిముక్కల కనకయ్యగారు. వించిపేట డివిజన్: అధ్యక్షుడు శ్రీ తకవాయి సుబ్బరామయ్యగారు, కార్యదర్శి శ్రీ కిలారు వెంకటరమణరావు. తిలక్‌నగరు డివిజన్: అధ్యక్షుడు శ్రీ వంక సూరిగాఫ్రుగారు. కార్యదర్శి డాక్టర్ మంత్రవాది విశ్వపతిరావుగారు. కాశేశ్వరావు డివిజన్. అధ్యక్షుడు శ్రీ డి. వి. యల్. నరసింహారావుగారు, కార్యదర్శి జనాబ్ మహమ్మద్ ననురుల్లాఖాను సాహెబ్. గాంధీనగరం డివిజన్: అధ్యక్షుడు శ్రీ ప్రతం వెంకట్రామయ్యగారు, కార్యదర్శి శ్రీ రాయి వెంకటేశ్వర్లుగారు, కోశాధికారి. శ్రీ శృంగవరపు జగ్గారావుగారు. సత్యనారాయణపురం డివిజన్: అధ్యక్షురాలు శ్రీమతి పాడర్తి సుందరమ్మగారు. కార్యదర్శి శ్రీ గొర్రెల రాముడుగారు. కోశాధికారి వమ్మలపాటి రాఘవరావుగారు.

పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ విద్యార్థి సంఘ మహాసభలు

తణుకు, నవంబర్ 17—

పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ విద్యార్థి సంఘ మహాసభలు నవంబర్ 27, 28 తేదీలలో తణుకులో జరుగుతవి. పాక్షిక రాజకీయాలలో సంబంధం లేకుండా నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అఖిలభారత విద్యార్థి కాంగ్రెస్, అఖిలభారత జాతీయ విద్యార్థి సంఘంగా మార్చబడింది. ప్రస్తుత సమావేశం జాతీయ విద్యార్థి సంఘానికి అనుబంధ సంస్థగా ఏర్పాటు చెయబడుతున్నది సభలకు డాక్టర్ శ్రీ బంద సుందరరామిగారు, మారేమండ రామారావుగారు, శ్రీ నాళ్ల వెంకటేశ్వరరావుగారు, శ్రీ ఖాసా సుబ్బారావుగారు ఆహ్వానించబడ్డారు. ప్రతినిధులు విరివిగా వచ్చుటకు ఆహ్వాన సంఘంవారు ఏర్పాట్లు చేస్తున్నారు.

నూతన విద్యావిధానం

ఫలప్రదం చెయ్యవలసిందిగా ఉపాధ్యాయులకు విద్యామంత్రి హెచ్చరిక

ఏలూరు, నవంబర్ 21—

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి శ్రీ అవినాశిలింగం చెట్టియార్ 19 వ తేదీని ఇక్కడికి వచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ టి. ఎస్. విశ్వనాథ అయ్యర్, జిల్లాబోర్డు సూపరింటెండెంటు శ్రీ కె. రామచంద్రరెడ్డిగారు, శ్రీ మోతే నారాయణరావు (ఎం. ఎల్. సి.)గారు, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు మునిసిపల్ చెయిర్మెన్ శ్రీ ఎస్. బ్రహ్మయ్యగారు యింకా పలువురు ఉద్యోగులు, కాంగ్రెస్ సేవకులు తదితర ప్రముఖులు మంత్రికి రైలుస్టేషన్‌వద్ద స్వాగతమిచ్చారు.

మంత్రి శ్రీమతి ఈతకసుబ్బమ్మ దేవి మునిసిపల్ హైస్కూల్‌ను చూచారు. అక్కడ జరిగిన జిల్లా సెకండరీ ఉపాధ్యాయుల సమావేశంలో సెకండరీ విద్యా సంస్కరణలను గురించి ఆయన ఉపన్యసించారు. అంతకుముందు మంత్రికి మునిసిపల్ సెకండరీ ఉపాధ్యాయులు జిల్లా టీచర్స్ గిల్డ్‌వారు సన్మానపత్రాలు, మెమోరాండాలు సమర్పించారు.

వాటికి మంత్రి సమాధానం చెబుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల హోదాను, వేతనాలను ఎక్కువ చెయడానికి యిప్పటికే శక్తివంచనలేకుండా సహాయం చేసిందనీ, వీలుకలిగినప్పుడు ఈ విషయాన్ని గురించి తిరిగి ఆలోచించగలదని తెలియజేశారు.

స్కూలు-ఫైనల్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థి ఏదైనా వృత్తిచేసుకోడానికిగాని, కాలేజీలో ప్రవేశించి ఉన్నతవిద్య నభ్యసించడానికిగాని యోగ్యత కలగడానికి వీలుగా విద్యావిధానం సంస్కరించబడిందని ఆయన తెలియజేశారు. నూతన విద్యావిధానంలో జీవనోపాధికి ఉపకరించే వృత్తిని నేర్పడంవల్ల విద్యార్థి చదువు పూర్తికాగానే గౌరవప్రదంగా స్వతంత్రంగా జీవనంచేసుకుంటూ దేశానికికూడా సహాయపడగలుగుతాడని ఆయన చెప్పారు. మునుపటి విద్యావిధానం విద్యార్థులకు కుటుంబంతోగాని, సంఘంతోగాని సాన్నిహిత్యాన్ని కలిగించలేక పోయిందనీ నూతన విద్యావిధానంలో విద్యార్థులకు కుటుంబం మొదలుగొని ప్రపంచంవరకు ఎవరెవరితో ఏయే సంబంధాలు పెట్టుకోవాలో నేర్పబడుతుందనీ, ఈ విధంగా తయారయ్యే విద్యార్థులు దేశానికి సంబంధించిన అన్ని సమస్యలపట్ల శ్రద్ధాసక్తులు కలిగి తమ పాత్రను సముచితంగా నిర్వహించగలరని ఆయన చెప్పారు.

బాలికలకు డొమెస్టిక్ సైన్సుకూడా నేర్పడంచేత వారు గృహకృత్యాలను సక్రమంగా నిర్వహించగలుగుతారన్నారు.

ఈ ప్రణాళికవల్ల ఉత్తమ ప్రయోజనం కలగడమనేది ఉపాధ్యాయులమీదనే ఉంటుందని చెబుతూ నూతన విద్యావిధానం విషయమై ఉపాధ్యాయులు సంపూర్ణంగా సహకరించవలసిందని ఆయన హెచ్చరించారు.

సాయంత్రం మంత్రి శ్రీ అవినాశిలింగంచెట్టియార్ జిల్లా కలెక్టర్, డివిజనల్ ఇన్‌స్పెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి మున్నగువారితో కలిసి రామలింగారెడ్డి కాలేజీని, మునిసిపల్ హైస్కూలును, గవర్నమెంటు గరల్స్ హైస్కూలును ట్రెయినింగ్ స్కూలును, సెయింటు థెరిసా గరల్స్ హైస్కూలును సందర్శించారు.

మంత్రి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులు కావడంతో సంతృప్తిచెందక సత్యదృష్టిని అలవరుచుకోవాలని, రుజువర్తనంగలిగి వ్యవహరించాలని, దేశసేవచెయ్యాలని ఉద్బోధించారు. రాత్రి గాంధీ జాతీయ విద్యాలయంలో జరిగిన ఆంధ్ర కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో పాల్గొన్న తర్వాత మంత్రి తాడేపల్లిగూడెం వెళ్ళారు.

పరారీలో ఉన్న ముస్లిం అరెస్టు జామీనుపై విడుదల

కర్నూలు, నవంబర్ 18—

నవంబర్ 10 వ తేదీని తానుగా పోలీసులకు స్వాధీనమైన కర్నూలు మునిసిపల్ కౌన్సిలర్ మిస్టర్ ఎం. మహమ్మద్ గౌస్‌ను జిల్లా మేజిస్ట్రేటు మిస్టర్ ఎస్. జోసఫ్ రెడ్డి విడుదల చేశారు. ఇందుకు మిస్టర్ మహమ్మద్ గౌస్ 1,000 రూపాయలు, అతని తరఫున పూచీపడుతూ మరి యిద్దరు చెరి 1,000 రూపాయలు జామీను చెల్లించవలసివచ్చింది. అతడు రాజకీయ కార్యక్రమాలతో ఏటి సంబంధం పెట్టుకోకూడదనీ, కర్నూలు పట్టణం విడిచిపెట్టి పోకూడదనీకూడా ఉత్తరువు చెయ్యబడింది.

కొంతకాలం క్రిందట పోలీసువారు మిస్టర్ మహమ్మద్‌గౌస్‌కు వారంటు జారీచెయ్యగా అతడు నిజాం సంస్థానానికి పారిపోయి అచ్చట రైల్వే సర్వీసులో ప్రవేశించాడు.

ఒక కాంగ్రెసువాది మరణం

సాలాకపూర్‌లో కమ్యూనిస్టులు వంగరాగయ్య అనే కాంగ్రెసువాదిని చంపివేసినట్లు ఇక్కడికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. నల్లగొండ జిల్లాలో, తమ గొరిల్లా దళాలలో చేరవలసిందని కమ్యూనిస్టులు సామాన్య పౌరులను ఒత్తిడి చేస్తున్నారని తెలుస్తున్నది.

బరంపురం, నవంబర్ 19—

ఆంధ్రరాష్ట్ర జాతీయ లోక్ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ ఏ. ఏ. ఆర్. మూర్తిగారు గాంధీజీ జాతీయ స్మారక నిధికి విరాళాలను వసూలు చెయ్యడం సందర్భంలో ఆంధ్రదేశంలో ఈ నెల 26 వ తేదీనుంచి 30 వ తేదీవరకు దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తారు:

26 వ తేదీ బరంపురం, 27 వ తేదీ విజయనగరం, 28 వ తేదీ సామర్లకోట, రాజమండ్రి, 29 వ తేదీ ఏలూరు, 30 వ తేదీ విజయవాడ.

పోలవరం, నవంబర్ 17—

శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు, పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా సంఘ సమావేశానికి 10 వ తేదీని దివ్యకాయలపాడు వెళ్లారు 16 వ తేదీ వరకు కొయ్యలగూడెం, అంకాలగూడెం, గౌరవరం వగయిరా గ్రామాలలో ఆయన పర్యటనచేసి 16 వ తేదీకి పోలవరం చేసుకొని 17 వ తేదీని గూటాల మున్నగు గ్రామాలలో పర్యటన చెయ్యడానికి వెళ్ళారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

విజయవాడ

జాతీయ కవులైన నెహ్రూ గ్రంథాలయభవనానికి విజయవాడ మునిసిపల్ చెయిర్మెన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు శంకుస్థాపన చేశారు. మ్యునిసిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ కాకరపర్తి భావనారాయణగారు, కౌన్సిలర్ నిరిపురపు కోటేశ్వరరావుగారు ఈ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ బట్లంకి బుల్లి అబ్బాయిగారు అధ్యక్షత వహించారు. డాక్టర్ చలపతిరావుగారు ఉపన్యసిస్తూ పట్టణపురోభివృద్ధికి మునిసిపాలిటీ చేస్తున్న కృషిని తెలియజేశారు. గ్రంథాలయ స్థాపనకు ప్రోత్సాహకులైన శ్రీ గొర్రెల రాముడుగారిని, సీతన్నపేట పెద్దలను ప్రశంసించారు. కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసింది.

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉద్యోగుల రిక్రియేషన్‌క్లబ్ ప్రారంభోత్సవం బ్యాంకి ఆవరణలో 14 వ తేదీని విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ పేట బాపయ్యగారి అధ్యక్షతను జరిగింది ఈ సందర్భంలో జాతీయ పతాక ఎగురవెయ్యబడింది, గాంధీజీ, పండిట్ నెహ్రూల చిత్రపటాలు క్లబ్ భవనంలో ఆవిష్కరించబడ్డవి తరువాత తేనీటి విందు జరిగింది. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు (ఎం. ఎల్. ఎ.) గారు, డాక్టర్ జి. ఎస్ శర్మగారు, స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎస్. రామారావునాయుడుగారు, శ్రీ వంకా సూర్యనారాయణగారు మున్నగు ప్రముఖులు విందులో పాల్గొన్నారు.

విశాఖపట్నం

శ్రీ విజయ త్యాగరాజ సంగీతసభవారు జరిపిన సంగీతపోటీలలో 100 రూపాయల విలువగల త్యాగరాజస్వామి సువర్ణపతకం శ్రీ నూకల సత్యనారాయణగారికి యివ్వబడింది. రెండవ బహుమానంగా శ్రీ కవిరాయని జోగారావుగారు శ్రీ పోలేటి వెంకటేశ్వర్లుగారికి (కాకినాడ) యిచ్చారు: ప్రిలకు ఏర్పాటు చెయ్యబడ్డ పోటీలో 50 రూపాయల విలువగల జాగర్లమూడి జానికమ్మ సువర్ణపతకాన్ని శ్రీ ఓ. ప్రసన్నవేణిగారు (రాజమండ్రి) గెలుపొందారు. రెండవ బహుమానంగా సంగీత సభవారు ఒక సంగీత పుస్తకాన్ని శ్రీమతి వి. శకుంతలగారికి (రాజమండ్రి) యిచ్చారు. విశాఖపట్నం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు గెలుపొందిన వారికి బహుమతులను యిస్తున్న సందర్భంలో కర్ణాటక సంగీత కళాపోషణకై కృషిచేస్తున్న శ్రీ విజయ త్యాగరాజ సంగీతసభకు ప్రోత్సహించవలసినదనియు, సంగీతసభకు ప్రత్యేకసభ భవన నిర్మాణంకొరకు సంగీత కళాభిమానులు, ధనికులు విరాళాలియ్యవలసిందని విజ్ఞప్తిచేశారు.

విజయనగరం

16 వ తేదీని కస్తూరిబా పఠన మందిరంలో జరిగిన సభలో "సివిల్ అసోసియేషన్"పేర ఒక సంఘం స్థాపించబడింది. ఈ సంఘం పౌరులకు సంబంధించిన మంచిచెడ్డలను పరిశీలిస్తూ, పురోభివృద్ధికి కృషిచేస్తుంది. ఈ సంఘ కార్యకలాపాలను నిర్వహించడం నిమిత్తం దిగువ సభ్యులతో కార్యవర్గం, రెండు ఉపసంఘాలూ ఎన్నుకోబడ్డవి. కార్యవర్గం: శ్రీ గురుజాడ సూర్యనారాయణమూర్తిగారు కార్యదర్శి, శ్రీ గుండాల బదరీ నారాయణమూర్తిగారు, శ్రీ వరదయ్యగారు, శ్రీ వి. బ్రహ్మజీరావుగారు, శ్రీ ఉపాధ్యాయుల సూర్యనారాయణరావుగారు. శ్రీ మద్దిల దిన్నాగారు, శ్రీ అక్కరాజు వెంకటరావుగారు, జనాబ్ మహమ్మద్ కాసిమ్ సాహెబ్. సభ్యులు అద్యయిజరీ కమిటీ: శ్రీ ఏనుమూర్తి వీరభద్రస్వామి (ఎం.ఎల్.సి.) గారు, శ్రీ వెదురుమూడి వెంకటరావుగారు. శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణగారు, పల్లిసిటీకమిటీ శ్రీ ఎస్. ఆర్. శర్మగారు, "తెలుగుతల్లి"పత్రికా సంపాదకులు, శ్రీ పి. వి. సుబ్బారావుగారు, "మాతృసేవ"ఉపసంపాదకులు, శ్రీ దాగంటి సోమయాజులుగారు. ప్రతి మునిసిపల్ వార్డులోను "వార్డు కమిటీలు" ఏర్పాటుచేసి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించడమైంది.

బద్వేలు

14-వ తేదీ సాయంత్రం 5 గంటలకు తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాల సంయుక్తయాజమాన్యాన హైస్కూలు మైదానంలో తాలూకా వ్యవసాయదారుల సమావేశం జరిగింది. సభకు శ్రీ వి. రామారెడ్డిగారు అధ్యక్షత వహించారు. కంట్రోల్ తిరిగి విధించకూడదనీ, రేషనింగును అమలుపరచకూడదనీ, వడ్లధరను హెచ్చించాలనీ, రాగులు, జొన్నలు వగైరా గట్టి ధాన్యాలకు రవాణా సౌకర్యాలు కలిగించాలనీ. రైతులకు కావలసిన వ్యవసాయపు పనిముట్లు, ఎరువులను క్రమమైన ధరలకు అందజేయించవలసిందనీ ఏకగ్రీవంగా కోరుతూ తీర్మానం చేశారు. తాలూకా వ్యవసాయదారుల యిక్కట్లను ప్రభుత్వంవారికి తెలియజేయడానికి రైతు ప్రతినిధిసంఘం నియమించబడింది.

శ్రీకాకుళం

16వ తేదీని శ్రీకాకుళం పురమందిర విద్యావిషయక సంఘసర్వసభ్య సమావేశం డాక్టర్ ఏ. వెంకటాద్రిగారి అధ్యక్షతనుజరిగింది శ్రీకాకుళంలో ప్రభుత్వం స్థాపించబోయే సెకండరీగ్రేడ్ కాలేజీకి పురమందిరాన్ని యివ్వవలసిందని జిల్లా విద్యాశాఖాధికారి వ్రాసిన జాబునుగురించి చర్చ జరిగింది. తరువాత మందిరాన్ని కాలేజీకి 5 సంవత్సరాలవరకు యివ్వడానికి సభ్యులు అంగీకరిస్తూ తీర్మానం చేశారు తీర్మానానికి నలుగురు సభ్యులు వ్యతిరేకంగా వోటు చేశారు.

రాజమండ్రి

"సేవావాణి పరిషత్తు" రాష్ట్ర సంఘం సమావేశం 18 వ తేదీని "మోడర్న్ ట్యుటోరియల్ కాలేజీ" ఆవరణలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కె. ఎమ్. నరసింహారావుగారి అధ్యక్షతను జరిగింది. డిసెంబర్ 2 వ తేదీని పరిషత్తు ప్రారంభోత్సవం చెయ్యడానికి, శ్రీ కె. రఘురామయ్యగారు రచించిన "కీచక" అనే నాటకాన్ని ప్రదర్శించడానికి తీర్మానం చెయ్యబడింది. శ్రీ చిత్తూరు నాగయ్యగారు (రేణుకా పిక్చర్స్, మద్రాసు) ప్రారంభోత్సవం చేస్తారు.

పలాసపురం

సోంపేట తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం పలాసపురం గ్రామంలో శ్రీ సిందిరి రామస్వామిగారి అధ్యక్షతను జరిగింది ప్రధాన కార్యదర్శి శ్రీ డి దానన్నగారు రెంటు రిడక్షన్ చట్టాన్ని తాలూకాలోని అన్ని గ్రామాలలో అమలుపరపవలసిందనీ, జమీందారీల రద్దు బిల్లుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టవలసిందనీ గ్రామాలలో పాఠశాలలను పెట్టించవలసిందనీ కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

అనకాపల్లి

శ్రీ గురుకావ్య యాజ్ఞవల్క్య జయంత్యుత్సవం 8 వ తేదీని ఇక్కడ యజుర్వేద సంస్కృత పాఠశాల భవనంలో వైభవంగా జరుపబడింది. కార్యక్రమం శ్రీ గురుపూజతో ఆరంభమైంది. స్వస్తి వాచకాలు చదువబడినవి, ఉపన్యాసాలు యివ్వబడినవి, సమారాధనలు, పండిత సత్కారాలు చెయ్యబడినవి. విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడినవి.

భోగాపురం

విశాఖ జిల్లా వింపిల్లి తాలూకా భోగాపురం గ్రామం హరిజనవాడలో 18 వ తేదీ పుదయం 10 గంటలకు రాష్ట్ర కాంగ్రెసు సంఘ సభ్యులు శ్రీ బోదంకి గంగయ్య నాయుడుగారిచే హరిజన గ్రంథాలయభవనానికి శంకుస్థాపన చెయ్యబడింది భవన నిర్మాణానికి సానిక కాంగ్రెసు నాయకులు శ్రీ ఆదారి అప్పలనాయుడుగారు, తదితర రయతు నాయకులు సహాయంచెయ్యడానికి అంగీకరించారు. హరిజన బాలబాలికలకు పండ్లు పంచిపెట్టబడినవి.

కంభం

స్థానిక దివ్యజ్ఞాన సమాజ వార్షికోత్సవం 17 వ తేదీని. శ్రీ కె. శరభారెడ్డిగారి అధ్యక్షతన జరుపబడింది. సమాజసభ్యులు శ్రీ పరదన్. దివ్యజ్ఞాన సమాజ ఆశయాలను గురించి ఉపన్యసించారు. శ్రీ శరభారెడ్డిగారు సభికులకు అల్పాహారవిందుచేశారు.

డిటెన్యూల కుటుంబాలకు భృతి

మంత్రి మాధవమీనన్ వద్దకు ఆంధ్ర మహిళల రాయబారం

మద్రాసు, నవంబర్ 19—

ఆంధ్రరాష్ట్రమహిళాసంఘం సంయుక్త కార్యదర్శిని శ్రీమతి మోటూరి ఉదయం శ్రీకాకుళ మంత్రి శ్రీ మాధవమీనన్‌ను సందర్శించి డిటెన్యూల కుటుంబాల తరఫున ఒక విజ్ఞప్తిని అందచేశారు.

చెన్నరాష్ట్రంలో వెల్లూరు, రాజమండ్రి, విశాఖపట్టణం సెంట్రల్ జెయిళ్లలో నాలుగు వందల మంది డిటెన్యూలు వున్నారనీ, వారిలో చాలామందిని 1948 పిబ్రవరి ఏప్రిల్ నెలల మధ్య అరెస్టు చేశారనీ వీరిపై ఆధారపడివున్న కుటుంబాలన్నీ, వీరు నిర్బంధంలో వుండడంవల్ల అత్యంతంగా ఎన్నో చిక్కులపాలవుతున్నారనీ, ప్రస్తుత విపరీత పరిస్థితులలో వారి మనుగడ దుర్భరంగా వున్నదని బంధుమిత్రుల ఇండ్లలో సైతం తలదాచుకోడానికి ప్రజాశాంతి రక్షణచట్టం అటంకంగా పరిణమిస్తున్నదని ఆ విజ్ఞప్తిలో వివరించారు.

డిటెన్యూల కుటుంబాలు ఎలాంటి కడగండ్లపాలౌతున్నదీ సోదాహరణంగా వివరించిన తరువాత, డిటెన్యూల కుటుంబాలకు క్రింది సౌకర్యాలను కలిగించాలని మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డిటెన్యూల కుటుంబంలో ప్రతిమనిషికి నెలకు కనీసం 30 రూపాయల భృతి ఇవ్వడం, అలస్యంలేకుండా ఇంటర్వ్యూలు జరిగే సౌకర్యం కలిగించడం, డిటెన్యూలకు వారి ఉత్తరాలను వెంటవెంటనే అందజెయ్యడం, ఆంధ్రజిల్లాలలోని డిటెన్యూలందరిని ఆంధ్రదేశంలోని జెయిళ్ళకు మార్చడం, వెంటనే చెయ్యాలని మద్రాసు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

గుంటూరు తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం 29 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు రైలుపేటలో తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుంది.

గ్రామసీమ పునరుద్ధరణ

సహకారపద్ధతులపై కార్యక్రమం కొనసాగిననాడే ఫిర్కా అభివృద్ధిశాఖ కృషి ఫలప్రదం కాగలదని మంత్రి డాక్టర్ గురుపాదం హెచ్చరిక

(మన విలేఖరి)

ఏలూరు, నవంబర్ 20—

పశ్చిమ గోదావరిజిల్లా దెందులూరు ఫిర్కా గోపన్నపాలెంలో మద్రాసు ప్రభుత్వ ఆంధ్ర గ్రామసేవక విద్యాలయానికి నిన్న సాయంకాలం మద్రాసుప్రభుత్వ ఫిర్కా "అభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ ఎస్. గురుపాదం ప్రారంభోత్సవం చేశారు.

మంత్రి శ్రీగురుపాదంగారు నిన్న ఉదయం మెయిలులో ప్రభుత్వ ఖాదీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ యస్. కనకసుందరం, రాష్ట్రఫిర్కా అభివృద్ధి ఆఫీసర్ శ్రీ జి వెంకటాచలపతిగారలతో కలిసి ఏలూరుకు వచ్చారు. ఏలూరు స్టేషన్‌వద్ద కాంగ్రెస్ వర్కర్లు, ఉద్యోగులు అనేకులు ఆయనకు స్వాగతమిచ్చారు.

పలహారానంతరం మంత్రి గోపన్నపాలెం గ్రామానికి మోటారుకారులో బయలుదేరివెళ్ళారు అచ్చట ఆయన సోమవరపుపాడు గ్రామస్థులు శ్రీ చలసాని అంజనేయులుగారిచేత ఉచితంగా బహూకరించబడిన 65 యకరాల స్థలంలో నిర్మించబడిన ఆంధ్ర గ్రామ సేవక విద్యాలయ పర్ణశాలలను సందర్శించారు. శ్రీ జి. ఏ. రాఘవరావు, (రీజనల్ ఫిర్కా డెవలప్‌మెంట్ ఆఫీసర్) గారు విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీ రామాశాస్త్రిగారు గ్రామ సేవకులను, విద్యాలయ ఉపాధ్యాయవర్గాన్ని మంత్రికి ఎరుకపరచారు.

తరువాత గ్రామసేవకుల ఇష్టాగోష్ఠి సమావేశం జరిగింది. గ్రామసేవక శిక్షణకై ఆంధ్రదేశం పలుతావులనుంచి వచ్చిన సేవకులు తమ్ము తాము మంత్రికి పరిచయం చేసుకొన్నారు.

మంత్రి ఫిర్కా అభివృద్ధి కార్యక్రమంలో వ్యవసాయానికి ముఖ్యస్థాన మివ్వాలని, గ్రామసేవకులు తమ సతీమణులను కూడా తీసుకొని వచ్చి శిక్షణ గరపించాలని హితబోధ చేశారు.

రాష్ట్ర ఫిర్కా అభివృద్ధిశాఖ ఆఫీసర్ జాతీయ పతాకను ప్రతిష్ఠించారు.

మధ్యాహ్నం ఫిర్కాలోనే పండిన పదార్థాలతో విందు చెయ్యబడింది.

ఖాదీ సూత్రయజ్ఞం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి సమావేశానికి హాజరైన కాంగ్రెస్‌వర్కర్లు, గ్రామ సేవకులు పాల్గొన్నారు.

సాయంకాలం ఆంధ్రగ్రామసేవక విద్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ మంత్రి శ్రీ గురుపాదంగారు ఈ విధంగా తెలియజేశారు.

"ఈ ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక బంగుటూరి ప్రకాశంగారిచే ప్రవేశపెట్టబడింది. మూడు సంవత్సరాలనుంచి ఈ కార్యక్రమం జరుగుతున్న ప్పటికీ అనుకొన్నంత ఫలితం కనబడ్డంలేదు ప్రజలలో నిరుత్సాహం కలుగుతున్నది విజమే ప్రజలు ఇంకా దానినలమనే భావంలోనే వ్యవహరిస్తున్నారు. మనకు బహు నాయకత్వం లభించింది. సలహాదారు పెక్కుమంది అయినారు. ఒక్క పద్ధతిమీద ఈ ఫిర్కా అభివృద్ధి కార్యక్రమం జరగడంలేదు నాయకుల అభిరుచులను బట్టి వివిధ ఫిర్కాలలో పనులు జరుగుతున్నవి. రకరకాలయిన సలహాల నివ్వడానికి నేనుమహాత్ముడను కాను. అందుచేత మనకు ఏమి చెయ్యడానికి తోచడంలేదు. ఈ కారణాలవల్లనే అభివృద్ధి అంతగా కనబడ్డంలేదు.

"ఈ గ్రామాభివృద్ధి ప్రణాళికలో నాకు సంపూర్ణ విశ్వాసం ఉన్నది సక్రమంగా ఈ ప్రణాళికను అమలుజరిపినయెడల మంచిఫలితాలు కలుగగలవు అయితే, కొంతకాలం పడుతుంది అన్ని ఫిర్కాలలో ఒక విధంగా పని జరగాలంటే ఒకే విధమైన ప్రణాళికను అమలు జరుపాలి ఆ విధంగా జరుగడానికి ఇట్టి విద్యాలయాలు ఎంతో అవసరం, ఇట్టి విద్యాలయాలలో శిక్షణబడసిన గ్రామసేవకులు గ్రామాలలో దక్షతతో పనిని చేయడానికి అవకాశ ముంటుంది.

"గ్రామస్థులు నేడు అన్ని విధాలా దుస్థితిలో ఉన్నారు. వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, బట్ట మున్నగు జీవితావసరాలు దొరకక బాధపడుతున్నారు. సహకార పద్ధతులమీద ఈ ఫిర్కా అభివృద్ధిశాఖ పనిచేసినచో గ్రామస్థులకు ఎంతయినా సహాయం చెయ్యవచ్చును, గ్రామసేవకులు ఇచ్చట శిక్షణబడసి, ప్రజల, అధికారుల దృక్పథాన్ని మార్చాలి, గ్రామ సేవకులు సంపూర్ణ విశ్వాసంతో పనిచేసినచో తప్పక ఫలితం కలుగగలదు.

"అందుచేత, సత్యనిష్ఠతో, ఆత్మవిశ్వాసంతో గ్రామసేవకులు అంతా పనిచేసినచో ప్రణాళికలు మహత్తర ప్రయోజనాలను సాధించవచ్చు.

"ఈ మహావిద్యాలయం ప్రారంభోత్సవం జరపడాని. ముందు ఈ గ్రామసేవక విద్యాలయానికి, ఫిర్కా అభివృద్ధిశాఖకు కావలసిన స్థలం 65 యకరాలు దానమొసర్చిన శ్రీచలసాని అంజనేయులు చౌదరిగారిని నేను అభినందిస్తున్నాను. ఆయన రాజకీయవేత్తకాడు. పరిపరసేవతో ప్రజాసేవయే ఆదర్శంగా గొని ఈ భూరివిరాళమిచ్చారు. ఇటి ఆయా పతభూరి విరాళాలు ఎక్కువగా లభించిననాడే మన కార్యక్రమం జయప్రదంగా ముందుకు సాగగలదు. భగవంతునిపేర ఈ విద్యాలయానికి నేను ఆనందంగా ప్రారంభోత్సవం చేస్తున్నాను."

జిల్లా కలెక్టర్ శ్రీ టి యస్. విశ్వనాథ అయ్యర్, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శ్రీ యం. కృష్ణమూర్తిగారు, శ్రీ యుఱు మాగంటి బాపినీడు, శ్రీ మోతే నారాయణరావు, సి. ఎల్. కాఫ్రి. ఆర్. యస్. ప్రకాశరావు నాయుడు, డాక్టర్ యం. రంగయ్య కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావు, టి. వి. రాఘవరావు, జే. అప్పల రామమూర్తి టి. టి. పాణి గోపరాజు రామచంద్రరావు, నరసింహదేవర సత్యనారాయణగార్లు, శ్రీమతి యం. చుక్కమ్మగారు, వ్యవసాయశాఖ ఆఫీసర్లు పెక్కుమంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

అనంతరం మంత్రి దెందులూరుఫిర్కా ఆదర్శ గ్రామాభివృద్ధి కేంద్రసాన భవనానికి శంకుస్థాపన చేశారు.

సాయంకాలం బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు యెర్నేని సుబ్రహ్మణ్యం, నరసింహదేవర సత్యనారాయణగారుకూడా ఉపన్యసించారు రాత్రి మెయిలులో మంత్రి మద్రాసుకు వెళ్ళారు.

సభలు: సమావేశాలు

తూర్పు గోదావరిజిల్లా పుగాకు పుత్పత్తిదారుల మహాజనసభ ఈ నెల 25 వ తేదీని రాజమండ్రి నాళంవారి సత్రంలో శ్రీ మారిన సర్వన్నగారి అధ్యక్షతను జరుగుతుంది. శ్రీ బులుసు గంగారాయుడుగారు సభను ప్రారంభిస్తారు.

రాయలసీమ విద్యార్థి మహాసభ అనంతపురంలో ఈ నెల 27, 28 తేదీలలో అఖిలభారత సోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. మీనన్ అధ్యక్షతను జరుగుతుంది. రాయలసీమ జిల్లాలలోని విద్యార్థి సంఘాలు తమ ప్రతినిధులను మహాసభకు పంపవలసిందనీ మహాసభలో ప్రవేశపెట్టదలచుకున్న తీర్మానాలను మహాసభ కార్యదర్శికి (అనంతపురానికి) అందచెయ్యవలసిందనీ శ్రీధర శేఖరన్నగారు (కర్నూలు) కోరుతున్నారు. మహాసభా కార్యక్రమ వివరాలు జిల్లా సంఘాలను తెలియజెయ్యబడుతవి.

మద్యనిషేధ చట్టం కింద అరెస్టులు, శిక్షలు

గుంటూరులో

గుడివాడ, నవంబర్ 17—

మోపర్రు హరిదాసు అని కాంగ్రెస్ వర్గాలలో పిలువబడు సింహాద్రి జనవలింగాచారిగారిని, మరి ఇద్దరిని ప్రాగిన నేరానికి గుడివాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యల్. కె. జగ్గారావుగారు, సబ్ ఇన్‌స్పెక్టరు మిస్టర్ జె. జె. హాలెస్, పోలీసుల సహాయంతో మోపర్రు గ్రామంలో అరెస్టుచేశారు, ఆ గ్రామంలో కాంగ్రెస్‌వారు కమ్యూనిస్టులు కొట్టుకొన్నారని వార్త రాగా పోలీసువారు అచ్చటికి వెళ్ళినప్పుడు ఈ అరెస్టు జరిగింది. గ్రామస్థులు కొంతా రామకోటయ్యగారి ఇంటివద్ద పారాయణాకి కనబడగా ఆయనను కూడా పోలీసులు అరెస్టుచేశారు అరెస్టు చేయబడ్డ నలుగురిని చార్జిషీటులతో పోలీసువారు మేజిస్ట్రేటుయెద్ద హాజరు పరచగా ఆయన విచారణ వాయిదావేసి వారిని రిమాండులో ఉంచారు.

ఒంగోలులో

ఒంగోలు, నవంబర్ 18—

శ్రీ యస్. అయ్యన్న నాయుడు (ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్)గారు పోలీసు సిబ్బందితో. పడమట తిక్కిరెడ్డిపాలెం గ్రామంపై దాడిచేసి శక్తిగలసుల సారాయిని, సారాయిని తయారుచేసే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంలో 5 గురు అరెస్టు చెయ్యబడ్డారు

జనాబ్ యం. ఎ. వహబ్ సాహెబ్ (స్పెషల్ సబ్ మేజిస్ట్రేటు) మద్రాసు ప్రొహిబిషన్ చట్టం క్రింద యం. జోసెఫ్‌కు 70 రూపాయలు జరిమానా విధించారు.

భద్రాచలంలో

భద్రాచలం, నవంబర్ 18—

శ్రీ జి. రంగారావునాయుడు (ఎక్సైజు సబ్ ఇన్‌స్పెక్టర్)గారు, శ్రీ దిల్లి. సీతారామయ్య పంతులు (అసిస్టెంటు ఇన్‌స్పెక్టర్) గారు 7 వ తేదీని భద్రాచలం ఏజన్సీ కోయగ్రామాలు కల్లూరుగూడెం, మారాయిగూడెంపై దాడిజరిపి 14 గాలన్ల విప్పసారాయి (తయారులోనిది) 18 గ్రాములు సారాయిని స్వాధీనంచేసుకొని అయిదుగురిని అరెస్టుచేశారు, 9 వ తేదీని కమ్మరిగూడెంపై దాడి జరిపి 20 గాలన్ల విప్పసారాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టుచేశారు.

మరికొన్ని గ్రామాలలో పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం

మద్రాస్, నవంబర్ 18—

14 వ తేదీని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ 60 వ జన్మదినోత్సవం ఆంధ్రరాష్ట్రంలో దిగువ తెలియజేసిన గ్రామాలలో వేడుకమానంగా జరుగనట్లు మా కార్యాలయానికి వార్తలు వచ్చినవి —(ఎడిటర్)

నరసాపురం, అనురవరం, బోయంపల్లి, దల్లపల్లి, వత్సవాయి, కోసూరు, గొమ్ముగూడెం, రాజమండ్రి, కాళహస్తి, నారాయణపేట (నిజాం సంస్థానం), నిజామాబాద్ (నిజాం సంస్థానం). నరసన్నపేట, మోపర్రు, పిప్పర, కాగులంపాడు, గుంటూరు, సిరిపురం (నిజాం సంస్థానం) ఆకోని, రామసముద్రం, రేపల్లె, రాయవోటి, హోస్పేట గ్రామం, రేలంగి, సుమెర్లబండిపాలెం, వరంగల్ (నిజాం సంస్థానం) మునిలిపూడలను, కురుపాం కుముదవల్లి, పెదప్రోలు, దారువ, జగ్గయ్యపేట, శ్రీకాకుళం, విజయముక్కలం, కొల్లాపురం.

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, నవంబర్ 22—

అమ్మకం వస్తు	రు. అ. పై.	
నవరం దిల్లరధర	75 14.0	
పాట్ల బంగారం	118 4.0	
మూసా బంగారం	111. 8.0	
వెండి పండరులాలు	178. 8.0	
వెండి తులం	1-12.0	

వేరుశెనగ గింజలు

(561 పౌనులు, మొదిన్ వరకు గొత్తక		
బజారు ధర	150. 0.0	
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటి)	310-0.0	311. 0.0

కొబ్బరినూనె

(80 పౌన్లు) గల డబ్బి 1 కి	32-12.0	33. 4.0

ఆముదం

500 పౌన్లు), జారువ	355-0.0	360. 0.0

పంచదార

(2 బందరు) "కాన్‌పూర్"	105-8.0	106. 8.0

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస బహుళ సప్తమి మంగళవారం నవంబర్ 23-వ తేదీ

సప్తమి సాయంత్రం 3.57 గంటలవరకు ఆశ్లేష నక్షత్రం పగలు 12-37 గంటలవరకు వర్జ్యం: రాత్రి 12-3 నుండి 1-34 గంటలవరకు

మద్రాసు రేడియో

బుధవారం, నవంబర్ 24

211 మీటర్లలో ఉదయం 7-10 కొత్తమంగళం శ్రీనివాసన్ (రికార్డులు). 7-30 కోకా పత్యవతి (పట). 8-30 కె వి. జయం (గాత్రపాట), మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 జి వి. బ్లాకె (గాత్రపాట), 6.20 శారద రాజభూషణం (గాత్రపాట), 7 గంటలకు ఎస్. పి. రాము, కారత (గాత్రపాట), 7-15 సతీ విజయ (రికార్డులు), 8 గంటలకు "ఆకాశదీపము" తెలుగు నాటిక. రచన: శ్రీ బలపూర్తం రుక్మిణీనాథశాస్త్రి, 8.40 ఎస్. రామసుబ్రహ్మణ్యం (గాత్రపాట). 9.40 పిరేబు వాయిద్యం.

41.182 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు.

తణుకు పట్టణకాంగ్రెస్ సంఘం

తణుకు, నవంబర్ 17—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు తణుకు పట్టణంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులనుబట్టి దిగువ సభ్యులతో పట్టణకాంగ్రెసును ఏర్పాటు చేశారు: శ్రీ ముళ్ళపూడి జగన్నాథంగారు. శ్రీ సత్తిరాజు రామమూర్తిగారు, శ్రీ సంక్రాంతి సుబ్బారావుగారు, శ్రీ గాది బాలకృష్ణమూర్తిగారు, శ్రీ ముంగపాటి నారాయణరావుగారు. శ్రీమతి మంత్రిప్రగడ వరలక్ష్మమ్మగారు, డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావు (కన్వీనర్) గారు.

కాళ్ళు పుళ్ళుపడి బొబ్బలెక్కి బాధిస్తున్నవా?

జగత్ప్రసిద్ధమైన జామ్-బక్ వాడండి

జామ్-బక్ మూలికలతో తయారైన అత్యద్భుతమైన ఈ తైలాము - బాధను నివారిస్తుంది. దద్దురులను, వాపులను, తీటలను నివారించి మీ పాదాలను ఆరోగ్యవంతంగా వుంచుతుంది. కాళ్లమీద లేచే బొబ్బలను, గజ్జి చర్మాన్ని మెత్తబరిచి, వాటిని తొలగించడానికి వీలుకలిగేలా చేస్తుంది. దీనితో బాటు నలుగురు కొత్త కణజాలం వీలు. చర్మవ్యాధులు, గాయాలు, క్రిములు కాటు, మంటను పుండ్లు, కందిరిగ పాములకు వంటికి జామ్-బక్ తప్పకవాడండి.

జాం - బక్ ... శ్రీమహా ...

ఏజంట్లు:— మెసర్సు దాదా అండ్ కో., నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

సుప్రసిద్ధాయుర్వేద కాయకల్ప సాధనం

(రసాయన)

మకరధ్వజరస

నశించిన అణువులస్థానే కొత్త అణువులు పుట్టిస్తుంది
జీవాణువులకు ఆహారమొసగుతుంది
శరీరానికంతటికి నూతన శక్త్యుత్సాహాలు చేకూర్చుతుంది
శాస్త్రీయ పద్ధతులలో ఉత్పత్తిచేసినవారు:
ది జామ్‌నగర్ సారంగధర్ లేబరేటరీ లిమిటెడ్
జామ్‌నగర్, (సౌరాష్ట్ర)

మిలిటరీ గవర్నర్

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన 24 గంటలలోగా తిరిగి ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబర్ 21—

నేడే ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి తిరిగివచ్చిన హైదరాబాద్ మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె. యన్. చౌధురి తిరిగి ఇండియా ప్రభుత్వంతో సమాలోచనలు జరిపే నిమిత్తం రేపు ఉదయాన్నే ఢిల్లీ వెడుతున్నారు.

1947 ఆగస్టు తరువాత రాజీనామాచేసినవారికి, కాజాలి అప్పటి మంత్రివర్గంచే బర్తరఫ్ చేయబడినవారికి, గ్రామోద్యోగులందరికి తిరిగి వారి ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం నిర్ణయించినట్లుగా నేడు ప్రకటించబడింది.

ఈ విధంగా తిరిగి తమ ఉద్యోగాలు స్వీకరించతలచినవారందరు జనవరి ఒకటవ తేదీలోపుగా ప్రభుత్వానికి దరఖాస్తులు పంపుకోవాలని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

సుబేదార్ల సస్పెన్షన్

నలుగురు సుబేదార్లు (గవర్నర్లు), ఏడుగురు తాలూక్‌దార్లు (జిల్లా కలెక్టర్లు) తొమ్మిదిమంది తహశీల్‌దార్లు మిలిటరీ ప్రభుత్వంచే సస్పెండు చేయబడినట్లు నేడు మరొక ప్రకటన వెలువడింది.

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్ డైరెక్టర్ల బోర్డులో మార్పులు సంభవించడంచేత, పరిశ్రమలలో ప్రభుత్వం పెట్టుబడి విధానంకూడా మారే సూచనలు కనిపిస్తున్నవి.

లోగడ ఈ బోర్డుకు లాయక్ అలీ అధ్యక్షులుగాను, మెహిదీ నవాజ్ జంగ్, పింగళి వెంకటరామారెడ్డి సభ్యులుగాను వుండేవారు. ఇప్పుడు మిలిటరీ ప్రభుత్వంలోని అర్థశాఖా సభ్యుడు ఆర్. ప్రసాద్ ఈ బోర్డుకు అధ్యక్షుడు.

1939 లో ఈ నిధి దాదాపు ఒక కోటిరూపాయలతో ప్రారంభింపబడింది. అనేక పరిశ్రమలలో షేర్లు కొనడంద్వారాను, అప్పు ఇవ్వడంద్వారాను ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి సహాయం చేయడమే ఈ నిధి లక్ష్యం. ఇంతవరకు దాదాపు 33 పారిశ్రామిక సంస్థలకు ఇది పెట్టుబడిపెట్టింది.

శ్రీ కె. ఎం. మున్షీ రాజీనామా ఆమోదం

నిజాంలో ఇండియా ఏజెంట్-జనరల్

న్యూఢిల్లీ, నవంబర్ 21—

శ్రీ కె. ఎం. మున్షీ హైదరాబాదులో నిర్వహిస్తున్న ఇండియన్ ఏజెంట్-జనరల్ పదవికి రాజీనామా ఇచ్చారు. హైదరాబాదులో ప్రస్తుతం పరిస్థితి మార్పు చెందినది గనుక శ్రీ మున్షీ రాజీనామాను ఇండియా ప్రభుత్వంవారు ఆమోదించారు.

1948 నవంబర్ 15 వ తేదీనుంచి శ్రీ మున్షీ రాజీనామాచేసినట్లు లెక్కలోకివస్తుందని ఇండియా ప్రభుత్వంవారు నేడు ప్రకటించారు.

ఇండియా, హైదరాబాదులమధ్య సంబంధబాంధవ్యాలు మిక్కిలి విషమించిన సమయంలో శ్రీ కె. ఎం. మున్షీ హైదరాబాదులో ఇండియా ప్రభుత్వం తరఫున ఏజెంట్-జనరల్‌గా గౌరవపదవి నిర్వహించడానికి సమ్మతించారు. తదనంతరం ఆయన హైదరాబాదు సమస్యా పరిష్కారానికి ఎంతో కృషిచేసి, ఎంతో త్యాగం చేసి చివరికి విజయం సాధించారు. అందువలన ఈ పదవిని స్వీకరించి ఎంతో బాధ్యతతో, దక్షతతో ఉద్యోగవిధులను నిర్వహించిన శ్రీ మున్షీ సేవలను ఇండియా ప్రభుత్వంవారు ప్రశంసిస్తున్నారు.

నల్లగొండజిల్లాలో కమ్యూనిస్టు చర్యలు

(మన విలేఖరి)

సికింద్రాబాద్, నవంబర్ 19—

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుల విధ్వంసక చర్యలను వివరిస్తూ, నేడే ఆ జిల్లాలో పర్యటనచేసి వచ్చిన స్థానిక నాయకులు ఒక కరపత్రం నాకు యిచ్చారు.

పర్యటన చేసివచ్చిన వారిలో యు. పి. గవర్నర్ శ్రీమతి సరోజినీదేవి కుమారుడు డాక్టర్ యన్. యమ్. జయసూర్య, ఉస్మానియా యూనివర్సిటీ లెక్చరర్లు ఇద్దరు, పత్రికా విలేఖరులు ఇద్దరు వున్నారు.

తాము పర్యటనచేసిన గ్రామాలలో ముస్లిముల యిండ్లన్నీ నిర్మానుష్యంగా వున్నవని, మొగవారందరు హడావిడిగా పారిపోవడమే దీనికి కారణమని పర్యటనచేసివచ్చినవారిలో ఒకరు అన్నారు.

అనేక ప్రాంతాలలో కాంగ్రెసువాదులు హింసించబడుతున్నారని, ఒక కాంగ్రెసువాది హత్య గావించబడినట్లు కూడా తమకు తెలిసిందని వీరు అన్నారు.

కొన్ని ప్రాంతాలలో కమ్యూనిస్టులు అత్యధిక ప్రాబల్యం సంపాదించి, దాదాపు ఒక పోటీ ప్రభుత్వాన్ని వారు స్థాపించినట్టు కూడా తమకు తెలిసిందని, వారివద్ద చాలా ఆయుధాలుకలవని, పైగా రజాకార్ల ఆయుధాలన్నింటిని కమ్యూనిస్టులే వశపరచుకున్నారని, మిలిటరీ ప్రభుత్వం తరఫున తాము ఆయుధాలు సేకరిస్తున్నట్టుచెప్పి, ఆయుధాలు వున్నవారందరివద్దనుండి ఆయుధాలు కాజేసినారని, వారికి ప్రతి ప్రాంతంలోను గూఢచారులువున్నట్టు కూడా తెలుస్తున్నదని వీరు అన్నారు.

ప్రస్తుతం ఒక ప్రాంతంలోని గ్రామీణులను వల్ల నరసింహులు అనే కమ్యూనిస్టు భయభ్రాంతులుగా చేస్తున్నాడని అతనిని "పులి" అని పిలుస్తారని, సంస్థాన ప్రభుత్వంతో సహకరించనందుకు ఆ గ్రామీణులకు శివరెడ్డి అనే కమ్యూనిస్టు ఉత్తరువు చేశాడనికూడా వారు చెబుతున్నారు.

కమ్యూనిస్టుల ఘోరకృత్యాలను గురించి చెప్పడానికే గ్రామస్థులు భయపడుతున్నారు.

నిజాం సంస్థాన భవితవ్యం

పరిసర రాష్ట్రాలలో విలీనానికే ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సుముఖంగా నున్నారని నిమ్న జాతి నాయకుని ప్రకటన

బొంబాయి, నవంబర్ 21—

"హైదరాబాద్ రాజ్యాంగపరిషత్తు ఎన్నికల నిమిత్తమై దాదాపు 50 లక్షల రూపాయలను ఖర్చు పెట్టేకంటే, సంస్థాన పరిసరాలలోని భాషా ప్రయుక్త రాష్ట్రాలలో సంస్థానం విలీన సమస్యను గురించి రిఫరెండం తీసుకోవడం అత్యంత సమంజసం" అని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చేయగా నుంచి నేడిక్కడికి వచ్చి హైదరాబాద్ షెడ్యూల్డు తరగతుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జె. హెచ్. సుబ్బయ్య ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలో శ్రీ సుబ్బయ్య ఇంకా ఇలా అన్నారు:—

"పరిసర రాష్ట్రాలలో సంస్థానం లీనం కావడానికే ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సుముఖంగా వున్నారనే విషయమై ఎలాంటి సందేహానికి అస్కారమేలేదు. అయినప్పుడు సంస్థానం విలీనానికి ప్రజలు సుముఖత చూపినపుడు, నిజాం నవాబు భవితవ్యం, ఇండియన్ యూనియన్‌లో సంస్థానప్రవేశం మొదలగు సమస్యలే ఉద్భవించవు. హైదరాబాద్ సంస్థానం యథాపూర్వకంగా ప్రత్యేకంగా వుండిపోవాలన్నపుడే ఈ సమస్య ఉద్భవింపగలవు."

రాజ్యాంగపరిషత్తులోని కాంగ్రెసుపార్టీ హైదరాబాద్ సంస్థానం పరిసర భాషా ప్రయుక్త రాష్ట్రాలలో లీనం కావడానికి సుముఖంగా ఓటు చేయగలరని ఆశించుకున్నవారు పొరబడుతున్నారని వివరిస్తూ శ్రీ సుబ్బయ్య ఇంకా ఇలా అన్నారు:—

"బైట కొంతకాలం తాము నివసించినందుకు ప్రతిఫలంగా నిజాం నవాబు అధ్వర్యాన ప్రభుత్వ పరిపాలనాధికారాన్ని తాము దఖలుపరచడానికిగాను హైదరాబాద్ సంస్థానం యథాతథంగావుండాలన్నది మాత్రమే స్టేట్ కాంగ్రెస్‌వారల ఏకైక లక్ష్యం."

ఒక్క స్టేట్ కాంగ్రెసు తప్ప సంస్థానంలోని అన్ని రాజకీయ పక్షాలు సంస్థానం పరిసర రాష్ట్రాలలో లీనం కావాలని వాంఛిస్తున్నవని కూడా శ్రీ సుబ్బయ్య అన్నారు.

ఆంక్ష విధించబడిన కాంగ్రెసు సభ్యుల వైఖరి

(మన విలేఖరి)

హైదరాబాద్, నవంబర్ 21—

హైదరాబాదులో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన లక్ష్యంగా స్టేట్ కాంగ్రెసు నిర్వహించిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నందుకు తమపై క్రమశిక్షణ చర్యను ఎందుకు తీసుకొనరాదో వివరించవలసిందిగా గత మాసంలో కార్యవర్గం పంపిన నోటీసులను అందుకొన్న 300 మంది కాంగ్రెసు ప్రతినిధులు నేడిక్కడ సమావేశమైనారు. క్రమశిక్షణ చర్యను అమలు జరుపుతున్నట్లు కార్యవర్గం అధికార పూర్వకంగా ప్రకటించక పూర్వమే ఆ చర్య గైకొనబడుతున్నదని వివరిస్తూ ఒక తీర్మానం చేశారు.

స్టేట్ కాంగ్రెసు కార్యవర్గం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా తీసుకొనదలచిన చర్యను ప్రతిఘటించడానికై "ఆంక్ష విధించబడిన కాంగ్రెసు సభ్యుల సంఘం" అన్న పేరుతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడింది.

కార్యవర్గ నిర్ణయం కాంగ్రెసు నియమావళికి విరుద్ధమైనదని, కాంగ్రెసు ప్రతిష్ఠను అది భగ్నం చేయగలదని వివరిస్తూ తన నిర్ణయాన్ని మార్చుకోవలసిందిగా కార్యవర్గాన్ని హెచ్చరిస్తూ ఒక తీర్మానం చేయబడింది.

కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయం ప్రకారం స్వాతంత్ర్యోద్యమం నిర్వహించబడలేదని, అసలు ఈ ఉద్యమాన్ని సంస్థానంలోవుండి కార్యవర్గం నిర్వహించలేదని అట్టి పక్షంలో తాము ఉద్యమంలో పాల్గొనలేదనడం అన్యాయమనికూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సభ

నవంబరు 19 వ తేదీన హైదరాబాద్ విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సభలో విద్యార్థి కాంగ్రెసు భావి కార్యక్రమాన్ని గురించి చర్చ జరిగింది.

గాంధిమహాత్ముని నిర్యాణానికి, బోయె ఖల్లాఖాన్ హత్యకు, విద్యార్థి కాంగ్రెసువాదుడు కృష్ణన్ మృతికి సానుభూతిని వెల్లడిస్తూ తీర్మానాలు చేయబడినవి.

శరణార్థులకు బ్రతుకుతెరువు

డాక్టర్ జి. యస్. మెల్కోటే అధ్యక్షతన ఆర్తరక్షణసంఘం సమావేశమై, లాయక్ అలీ హయాములో సంస్థానాన్ని విడిచిపెట్టిన సంస్థానవాసులకు బ్రతుకుతెరువు సమస్యలను గురించి చర్చించింది.

సి. పి., బొంబాయి, మద్రాసురాష్ట్రాలలో సంస్థానానికి చెందిన శరణార్థులు ఇప్పటికింకా దాదాపు ఒక లక్షమంది వున్నారని, సంస్థానానికి తిరిగి వచ్చినవారు శిథిలమైన తమ ఇండ్లలో నివసించలేక చాలా బాధపడుతున్నారని తెలుస్తున్నది.

ఈ సమస్య అన్నింటిని చర్చించిన పిమ్మట శరణార్థులు ప్రయాణం చేయడానికి ఉచితంగా వసతులు కల్పించడంమాత్రమేగాక వారికి బ్రతుకుతెరువు లభించేవరకు ఉచితంగా రేషన్లు యివ్వాలనికూడా తీర్మానించింది.

ఒక గడువును నిర్ణయించి ఆ గడువులోగా [illegible] అప్పగించినవారు శిక్షించబడరని, ఆ గడువుదాటిన పిమ్మట [illegible] దాచిపెట్టినవారు దారుణంగా శిక్షించబడగలరని ప్రభుత్వం ప్రకటించాలనికూడా మరొక తీర్మానం చేయబడింది.

కాంగ్రెస్ ప్రచారకుల మహాసభ

మద్రాస్, నవంబర్ 21—

చెన్నపురిలోని, జిల్లాలలోని కాంగ్రెస్ ప్రచారకులు నేటి ఉదయం యిక్కడ మహాజన సభ హాలులో సమావేశమై రాష్ట్ర కాంగ్రెస్ ప్రచారకుల మహాసభను చెన్నపురిలో జనవరి చివరివారంలో జరపడానికి నిర్ణయించారు.

నేపాల్‌లో ప్రజోద్యమం

వాక్, సభ, పత్రికా స్వాతంత్ర్యంకోసం ప్రదర్శనాల ప్రారంభం

పాట్నా, నవంబర్ 20—

నేపాల్‌లో వాక్, సభ, పత్రికా స్వాతంత్ర్యాలను అర్థిస్తూ, ఖాట్‌మాండ్‌లో పదివేలమంది ప్రజలు ప్రదర్శనం జరిపినట్లు నేపాల్‌జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు దిల్లీరామన్ రెగ్మివద్దనుంచి ఇక్కడికి చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

నేపాల్‌లోని తదితర ప్రాంతాలలో కూడా ఇట్టి ప్రదర్శనాలు జరుగుతున్నవట. ఈ ప్రదర్శనల ఫలితంగా అనేకమంది యువకులు అరెస్టు గావించబడుతున్నట్టుగా కూడా ఈ వార్తవల్ల తెలుస్తున్నది.

కార్మికులకు సరసమైన వేతనాలు: కార్మిక సమస్యల కేంద్ర సంఘంచే ఉపసంఘ నియామకం

ఢిల్లీ, నవంబర్ 21—

కార్మిక వ్యవహారాల కేంద్ర సలహాసంఘం నిన్న సమావేశమై కార్మికులకు సరసమైన వేతనాలు లభ్యంకావడానికి అవసరమైన సూత్రాలను రూపొందించి, వాటిని సక్రమంగా అమలుపరచడానికి తగు పద్ధతులను సూచించే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించింది.

వచ్చే జనవరి 15 వ తేదీనాటికి ఈ సంఘం తన నివేదికను సమర్పించవలసివున్నది. దీనిలో పారిశ్రామిక యజమానుల ప్రతినిధులుగా సర్ హోమీమోడీ, సర్ శ్రీరామ్, సర్ పదంపత్ సింఘానియా, సర్ బీరేన్ ముఖర్జీ, కార్మికుల తరఫున శ్రీ అశోక్ మెహతాగారు, శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గారు, శ్రీ వి. వి. కార్నిక్, శ్రీ వి. అంబన్న, ప్రభుత్వ అర్థిక, పారిశ్రామిక, కార్మికశాఖల తరఫున ఒక్కొక్క ప్రతినిధి సభ్యులుగా వుంటారు.

కార్మికులకు సరసమైన వేతనాలు లభించజేయడానికి అవసరమైన సూత్రాలను రూపొందించడం విషయమై కేంద్ర సలహా సంఘంలో జరిగిన చర్చ సందర్భంలో కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ ఈ సమస్యకు సంబంధించిన వివిధ సూత్రాలను పరిశీలించి, వాటిలో ఉత్తమమైనవేవో నిర్ణయించి, వాటిని సక్రమంగా అమలు జరిపే నిమిత్తం తగువిధానాలను సూచించడానికి ఒక కేంద్ర ఉపసంఘాన్ని నియమించాలని సూచించారు. ఈ పనికై రాష్ట్రీయ సంఘాలను నియమించినట్లైతే అనవసరంగా జాగుజరగక తప్పదు గనుక, అట్టి సంఘాలను నియమించడానికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమ్మతించలేదు. ఈ సమస్యకు సంబంధించిన చట్టం అమలులోనికి వచ్చినపిమ్మట ఇంక జాగు జరగకుండా వేతనాల సంఘాలను స్థాపించడానికి అవసరమైన ప్రాథమిక కృషినంతను తొందరగా పూర్తిగావించాలని రాష్ట్రీయ ప్రభుత్వాలకు ఉత్తరువు చేయాలని శ్రీ అశోక్ మెహతా చేసిన సూచనను కార్మిక మంత్రి ఆమోదించారు.

సర్ హోమీమోడీ ప్రసంగిస్తూ, కార్మికులకు సరసమైన వేతనాలు లభించాలనే కాకుండా, అవి క్రమక్రమంగా మరింత హెచ్చాలనికూడా తాను కోరుతున్నానని, అయితే కార్మికులుకూడా ఉభయమైన సహృదయతతోనే పారిశ్రామికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడవలసివున్నదని వివరించారు.

"పారిశ్రామిక యజమానులు, కార్మికులుకూడా మనకందరకు యజమానియైన కొనుగోలుదారుకు సేవకులు మనేసంగతిని గుర్తుంచుకోవాలి" అని సర్ శ్రీరామ్ స్పష్టం గావించారు.

శ్రీ అశోక్ మెహతా మనం ఇంతకాలంగా కలలుకంటున్న సకలైశ్వర్యసంపన్నమైన నవ నవోజ్జ్వల భారత దేశాన్ని రూపొందించుకొన

బరోడా రాజ్యాంగ పరిషత్తుకు ఎన్నికలు

ఏ వర్గానికి స్థానాల ప్రత్యేకింపు లేదు

బరోడా, నవంబర్ 21—

బరోడా ఎన్నికలను నడపవలసిన పద్ధతులను నిర్ణయించడానికి బరోడా ప్రభుత్వం నియమించిన సంఘంవారి సిఫారసులు నేడు ప్రకటించబడినవి.

ఈ సిఫారసులప్రకారం నూతన రాజ్యాంగ విధానాన్ని అనుసరించి ఎన్నుకోవలసిన బరోడా రాజ్యాంగపరిషత్తులో, సంస్థానంలో అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధులు 50 మందికి మించకుండా వుండాలి.

వారిని వయోజనులంతా వోటింగు హక్కుల ప్రాతిపదికపై ఎన్నుకుంటారు. జనాభాలో సగటున ప్రతి 65,000 మందికి ఒక ప్రతినిధిని ఎన్నుకుంటారు. ఏ సంఘానికి, ఏ వర్గానికి స్థానాలను కేటాయించకూడదని ఈ సంఘంవారు సిఫారసు చేశారు.

యూనియన్ రాజ్యాంగపరిషత్తు ప్రతినిధులను ఎన్నుకునే సందర్భంలోకూడా ఈ సంఘంవారు నిబంధనలు చేశారు.

సొండూరు సంస్థానం ప్రతిపత్తి

మద్రాసు, నవంబర్ 21—

సొండూరు సంస్థానం పొలిటికల్ మెంబర్ యిలా వ్రాస్తున్నారు:

"సొండూరు సంస్థానం చెన్నరాష్ట్రంలో విలీనమైనదని మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఇటీవల చేసిన ప్రకటన సత్యదూరం. ఇండియా భావి రాజ్యాంగ వ్యవస్థలో సొండూరు సంస్థానానికి వుండదగు స్థానంగురించి స్టేట్ శాఖతో యిప్పుడింకా రాయబారాలు జరుగుతున్నవి."

ఇండియన్ ముస్లిములు స్వతంత్రపౌరులు

బ్రిటిష్ పత్రికల విమర్శలపై హొరేస్ అలెగ్జాండర్ ఖండన

ఇండియా ప్రభుత్వ ప్రశంస

లండన్, నవంబర్ 20—

ఈ వారం "న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్" పత్రికలో హొరేస్ అలెగ్జాండర్ ఒక వ్యాసం వ్రాస్తూ, హైదరాబాదులో ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యమూలంగా ఇండియాలో మతసామరస్యం యేర్పడ్డదనీ, నేడు ఇండియాలో ముస్లిములు తిరిగి స్వతంత్ర పౌరు లయారనీ పేర్కొన్నారు.

హైదరాబాదు సంఘటనలన్నింటినీ ఉదహరించి, ఇండియా ప్రభుత్వం పోలీసు చర్యను సమర్థిస్తూ ఇంకా ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

"సెప్టెంబరు 26 వ తేదీన ఢిల్లీలోని జుమ్మా మసీదులో 20,000 మంది ప్రజలు—అత్యధిక సంఖ్యాకులు ముస్లిములే—హైదరాబాదు విముక్తి అయినందుకు జరిపిన ప్రార్థనలలో పాల్గొనడం అత్యంత సంతోషకరమైన విషయం. వీరిలో హిందూసోదరులు కొద్దిమందిమాత్రమే వున్నారు దీనినిబట్టి ముస్లిములు ఎంత సంతోషం చెందారో తేలు తెల్లంకాగలదు.

"సంవత్సరం క్రిందట ఏ ముస్లిము అయినా ఢిల్లీ వీధులలో ముఖం ఎత్తుకు తిరగడానికిగాని, టోపీపెట్టుకుని బయటకు రావడానికిగాని జంకేవారు. ఈనాడు వారు స్వతంత్ర పౌరులయారు.

"మతప్రసక్తిలేని ప్రభుత్వాన్ని స్థాపించడానికై పండిట్ నెహ్రూ, ఆయన మిత్రులు తీవ్రతరంగా పోరాటం జరిపారు. అందుకై గాంధీజీ తన ప్రాణాన్ని త్యాగం చేశారు. ఈనాటికి ఇండియన్ నాయకులు ఈ పోరాటంలో ఇంచుమించు సంపూర్ణవిజయం సాధించారు."

హైదరాబాదు పరిస్థితులను సరిగా తెలుసుకోకుండా బ్రిటిష్ పత్రికలు ఇండియాపై విమర్శలు చెయ్యడం గర్హనీయమనికూడా అలెగ్జాండర్ అన్నారు.

ఫ్రెంచి ఇండో-చైనా కొత్త హైకమిషనర్

సైగాన్, నవంబర్ 21—

ఫ్రెంచి ఇండో-చైనాకు కొత్త హైకమిషనర్ మున్సూర్ లియోన్ పిగాన్ పారిస్‌నుంచి విమానంలో నేడిక్కడ చేరారు.

కాశ్మీర్: అన్నిరంగాలలో పెద్ద దండయాత్ర ప్రారంభంమాట అబద్ధమట

న్యూ ఢిల్లీ, నవంబర్ 21—

ఇండియన్ యూనియన్ సేనలు కాశ్మీర్ రంగం మొత్తంలో పెద్దయెత్తున దండయాత్ర ప్రారంభించినట్లు ఇటీవల ఒక పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి చేసిన ప్రకటనను న్యూ ఢిల్లీలోని అధికారవర్గాలు నేడు ఖండించినవి.

ఈ సందర్భంలో అధికారవర్గాలద్వారా ఈ క్రింది సంగతులు తెలుస్తున్నవి: ఇటీవల జోజీలా, రాజౌరీ ప్రాంతాలలో ఇండియన్ యూనియన్ సైనికులు సాగించిన యుద్ధచర్యలను దృష్టిలో వుంచుకుని పాకిస్థాన్ ప్రతినిధి అట్టి ప్రకటన చేసివుండవచ్చు. ఈశాన్యదిశనుంచి కాశ్మీర్ లోయకు ఎట్టి ఉపద్రవం సంభవించకుండా చేయడానికి, లెహ్‌వద్ద వున్న ఇండియన్ యూనియన్ సైనికదళాలకు శత్రువులమూలంగా ఒత్తిడిలేకుండా చేయడానికి జోజీలావద్ద ఇండియన్ యూనియన్ సైనికులు అట్టి యుద్ధచర్యలు కొనసాగించవలసి వచ్చింది. ఇటీవల శత్రువులు కార్గిల్, డ్రాస్, స్కార్డు మున్నగు ప్రదేశాలను ఆక్రమించుకున్నమీదట గత రెండు మాసాలుగా ఈ లెహ్‌వద్ద సైనికబలం వృద్ధిచేయబడింది.

లెహ్‌లో పరిస్థితి ఇండియన్ యూనియన్ సైనికదళాలకే కాక, అక్కడి బౌద్ధ ప్రజలకు కూడా ఉపద్రవకరంగా పరిణమిల్లినది. అందువలన అక్కడి పరిస్థితిని చక్కబరచడం నిమిత్తం యూనియన్ సైనికులు సత్వరం చర్య తీసుకోవలసి వచ్చింది.

పూంఛ్ వద్దవున్న ఇండియన్ యూనియన్ సైనికులు శత్రువుల ముట్టడికి గురియైనందున వారికి శత్రుబాధ తొలగించడానికై పూంఛ్-రాజౌరీ ప్రాంతంలో యూనియన్ సైనికులు యుద్ధచర్యలను కొనసాగించవలసివచ్చింది. గత మాసంలో శత్రువులు అన్నివైపులనుంచి పూంఛ్ వైపు పురోగమనం సాగించి పూంఛ్‌ను ముట్టడించి వున్నందున, పూంఛ్‌కు సరఫరాలు చేరడమే బ్రహ్మాండంగా వున్నది. శత్రువులు నిరంతరం శతఘ్నులను ప్రయోగించడం మూలంగా సరకులను విమానాలలో దింపడానికి కూడా సాధ్యపడకున్నది. పైగా అక్కడి యూనియన్ సైనికులకు బైటి ప్రాంతాలతో సంబంధం తెగిపోయి, అక్కడ వారు దిక్కుబడిపోయే పరిస్థితి ఏర్పడింది. అందువలన వారి రక్షణకై ఆ ప్రాంతంలో ఇండియన్ యూనియన్ సేనలు యుద్ధచర్యలు సాగించవలసి వచ్చింది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

సుహృద్భావపూర్వకంగా జరగాలని పాకిస్థాన్ గవర్నర్-జనరల్ విజ్ఞప్తి

పెషావర్, నవంబర్ 21—

"ఇండియాతో మేము సుహృద్భావపూర్వకమైన సంబంధ బాంధవ్యాలనే కలిగివుండదలచినాము, అనేక సంబంధాలు మమ్ము ఇండియాతో బంధిస్తున్నప్పుడు, ప్రస్తుతం ఇండియా-పాకిస్థాన్‌ల మధ్యగల పొరపొచ్చలను ఇంకా అలాగేవుంచడం సమంజసంకాదు" అని పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఖ్వాజా నజీముద్దీన్ నిన్నరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

సరిహద్దురాష్ట్రంలోని పఠానులు, కొండజాతి వారు పరిసర ప్రాంతాలపై దండయాత్ర సాగిస్తున్నారని జరుగుతున్న దుష్ప్రచారాన్ని గవర్నర్-జనరల్ తీవ్రంగా ఖండించారు.

కాశ్మీర్ సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరుతూ పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ఇలా అన్నారు:

"ఇండియా-పాకిస్థాన్‌ల రెండింటి సంక్షేమాన్ని ఆలోచించి, మనం సుహృద్భావ సంబంధ బాంధవ్యాలు కలిగివుండాలి. ఇలా ఉభయపక్షాలు కలహించుకుంటూవుంటే ఆ వైఖరి ఉభయదేశాలకు అనర్థకరంగానే పరిణమిల్లుతుంది."

"రెండు వాదాలు"

(మన ప్రత్యేక విలేఖరి)

కాశ్మీర్ సమస్య విషయమై పాకిస్థాన్ ప్రతినిధులనుంచి రెండురకాల వాదాలు వినవస్తున్నందుకు ఎంతనో అంతరార్థం వుంటుందనే ఇక్కడి రాజకీయవర్గాలు భావిస్తున్నవి. ఒకవైపునుంచి పాకిస్థాన్ గవర్నర్-జనరల్ ప్రభృతులు ఇండియా-పాకిస్థాన్‌లమధ్య ఇలా యుద్ధం సాగుతుండడం నిష్ప్రయోజనమని గుర్తించుకుని శాంతి సౌహార్దాలకై విజ్ఞప్తిచేస్తున్నారు. మరొకవైపునుంచి సరిహద్దురాష్ట్ర ప్రధాని అబ్దుల్ కయూం ఖాన్ ప్రభృతులు కయ్యానికి కాలుదువ్వుతున్నారు. కొందరు ఒకవైపు శాంతిప్రచారం చేస్తుండగా మరొకవైపున పాకిస్థాన్ రాజ్యాంగ వేత్తలు కొందరు ఇండియాప్రభుత్వం కాశ్మీర్‌లో సైనికబలాన్ని బ్రహ్మాండంగావృద్ధిచేసుకుంటున్నట్లు అతిశయోక్తిపూర్వకమైన వార్తలను కల్పించి, ఆ వార్తలన్నిటినీ మిత్రరాజ్యసమితికి నూరిపోయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. కాశ్మీర్ కమిషన్ నివేదికను గురించి భద్రతాసంఘం తిరిగి చర్చించనున్న సమయం కనిపెట్టి పాకిస్థాన్ రాజ్యాంగవేత్తలు ఇట్టి ప్రచారం సాగిస్తున్నారు. వారు ఇలా "గోబెల్స్ యుక్తులు" పన్నుతున్నారేగాని, వారు మొదట లేక్‌సక్సెస్‌లో ఇచ్చిన మాటకు వ్యతిరేకంగా భద్రతాసంఘానికి తెలియజేయకుండా యుద్ధరంగంలో పాకిస్థాన్ సేనలను ప్రవేశపెట్టిన సంగతిని మరిచిపోతున్నారు.

కాశ్మీర్ రంగంలో వరుసగా ఇండియన్ యూనియన్ సైనికులకు విజయ పరంపర చేకూరడంతో, కొండజాతి దుండగీండ్ర చిత్తస్థైర్యం చెదిరిపోయింది. (వారికి శ్రీనగర్ లోయను ఒసగుతున్నట్టు అబ్దుల్ కయూంఖాన్ వాగ్దానంచేశారు.) అంతేకాక పాకిస్థాన్ పౌరులకు, ఆజాద్ కాశ్మీర్ వర్గాలకు కూడా చిత్తస్థైర్యం చెదిరిపోయింది. అంతట పాకిస్థాన్ ఇక శాంతిపద్ధతులను, ప్రచారక పద్ధతులను అవలంబించింది. దానిఫలితాలు అప్పుడే కనిపిస్తూనేవున్నవి.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగవలసిన పద్ధతులను గురించి పారిస్‌లోని ఇండియాప్రభుత్వప్రతినిధులతో రాయబారాలు సాగించడానికై అధికార మొసగవలసిందని కాశ్మీర్ కమిషన్‌వారు ఇండియా ప్రభుత్వాన్ని కోరిన సంగతి ఎవ్వరికీ సాధారణంగా జ్ఞాపకంవున్నట్లు కనిపించదు కాని, ప్లెబిసైట్ విషయమై చర్చించడానికి పూర్వం యుద్ధవిరమణకు పాకిస్థాన్ ఒడంబడాలన్న కారణాన్ని పురస్కరించుకుని, పాకిస్థాన్ మిత్రుల విజ్ఞప్తిని పాటించడానికి న్యూ ఢిల్లీ అధికారులు నిరాకరించడం సహజమే.





Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 278
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు బుధవారం
24-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

భారత స్వాతంత్ర్య జ్యోతి

మీరట్, నవంబర్ 22—

క్రిందటిసారి కాంగ్రెస్ మహాసభ మీరట్‌లో జరిగినందున (ఒలింపిక్ జ్యోతి సంప్రదాయాన్ని అనుసరించి) భారత స్వాతంత్ర్య జ్యోతిని ఇక్కడ వెలిగించి, జయపూర్‌కు కొనిపోతున్నారు. యు. పి. కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ జ్యోతిని నేడిక్కడ వెలిగించారు.

సిడ్నీ సమావేశానికి ఇండియా ప్రతినిధి

సి. సి. దేశాయ్ ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబర్ 23—

ఇండియా, పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి సి. సి. దేశాయ్ నేడు విమానంలో, ముందు వారం సిడ్నీలో (ఆస్ట్రేలియా) జరగగల ఆసియా, దూర ప్రాచ్య రాజ్యాల ఆర్థిక సంఘ సమావేశానికి హాజరు కావడానికి బయలుదేరారు.

బొంబాయికి కని విని యెరగని తుపాను దెబ్బ

నగర జీవితం పూర్తిగా స్తంభించిపోయిందట

చుట్టుపక్కల డెబ్భయి మైళ్ల ప్రాంతానికి సయితం విపరీతనష్టం

విశేష ప్రాణనష్టం జరిగివుండవచ్చు

ట్రాములు, బస్సులు, రైళ్లు, ఓడలు, విమానాలు ఎక్కడివి అక్కడనే నిలిచిపోయినట్లుగా వార్తలు

మంగళవారం ఉదయానికి తుపాన్ పూర్తి తగ్గుదల

బొంబాయి, నవంబర్ 23—

నిన్న ప్రాతఃకాలంనుంచి మహోధృతంగా తుపాను వీస్తున్నందున బొంబాయి నగరానికి, దాని పరిసర ప్రాంతానికి తక్కిన ప్రపంచంతో ఎట్టి సంబంధం లేకుండాపోయింది. నగరజీవితం పూర్తిగా స్తంభించిపోయిందికూడా. ట్రాములు, బస్సులు, రైళ్లు, ఓడలు, విమానాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలకు విఘాతం కలిగింది. ఎలక్ట్రిసిటీ సప్లయికి అవాంతరం వచ్చినందున 35,00,000 మంది బొంబాయి పౌరులు కటికచీకటిలో మునిగిపోవలసి వచ్చింది.

ప్రాణనష్టం కూడా అధికంగానే జరిగి వుండవచ్చు. నిన్నటి దెబ్బకు ఒక్క బొంబాయిలోనే ఏడుగురు మరణించినట్లు గతరాత్రి అధికార ప్రకటన వెలువడింది.

అనేక ప్రాంతాలలో ఎలక్ట్రిక్ తీగెలు తెగిపోవడంచేత నగరం గాఢాంధకారంలో మునిగిపోయింది. టెలిఫోన్ తీగెలుకూడా అక్కడక్కడ తెగిపోయినవి. హార్బర్‌లో ప్రమాదాన్ని సూచించే దీపాలు ప్రదర్శింపబడుతున్నవి. తీరప్రాంతంలో తిరిగే పడవలన్నీ నిలిపివేయబడినవి.

రోడ్లమీద చెట్లన్నీ దారికి అడ్డంగా పడివున్నవి. నగరంలోని ట్రాములు, బస్సులు, మాత్రమేగాకుండా పరిసరప్రాంతాలకు వెళ్లే రైళ్లుకూడా నడవడంలేదు.

ఇండ్లలోనుంచి బయటికిరావడమే దుర్లభంగా వుండడంచేత ఆఫీసులు, దుకాణాలు మొదలైనవన్నీ నేడు అసలు తెరవబడనేలేదు.

తెల్లవారుజామున-గంటకు దాదాపు 80 మైళ్ల వేగంతో గాలి వీచడం, దానితోపాటు కుంభవృష్టిగా వర్షం ప్రారంభమైంది. ఉదయం 9.30 గంటలకు గాలివేగం గంటకు 80 మైళ్లకు చేరింది. ఆ పిమ్మట గంటకు 94 మైళ్ల వేగంవరకుకూడా పోయింది. ఇంత ఉధృతంగా ఇంతకుముందెన్నడు తుపాను రాలేదు. సాయంకాలానికి గాలి జోరు కొంచెం తగ్గింది. 1940 అక్టోబరులో మూడు గంటలసేపు తుపాను వీచినపుడు గాలివేగం 75 మైళ్లు మాత్రమేవున్నది. సాధారణంగా గాలివేగం గంటకు రెండుమైళ్లనుంచి అయిదు మైళ్లవరకు వుంటుంది.

కొంకణతీరమంతటికీ ఈ తుపాను దెబ్బ తగిలింది. బొంబాయి నగరానికి, దాని చుట్టుపక్కలలో 70 మైళ్ల ప్రాంతానికి నేడు తదితర ప్రపంచంతో సంబంధంలేకుండా వున్నదని చెప్పవచ్చు.

సోమవారం, మంగళవారం బయలుదేరవలసిన విమానాలన్నీ ఆపివేయబడినవి. శాంతాక్రుజ్ విమానాశ్రయంలో విమానాలు వుండే భవనం కప్పుదెబ్బ తినడంచేత, వివిధ కంపెనీలకు చెందిన ఆరు విమానాలకు నష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నది.

ఈ విమానాశ్రయంలోని తదితర భవనాలకు కూడా నష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నది.

బొంబాయి నగరానికి విద్యుత్ శక్తి సరఫరా కేంద్రమైన టాటా పవర్ స్టేషన్ చెడిపోవడంచేత ఉదయం 6.45 గంటలకే నగరమంతా విద్యుత్ శక్తి సరఫరా నిలచిపోయింది. అంతటితో ట్రాములు, రైళ్లు ఆగిపోయినవి.

ఆ పిమ్మట బొంబాయి వచ్చే రైళ్లు, బొంబాయి నుంచి పోయే రైళ్లు కూడా నిలిపివేయబడినవి.

ఉదయంమాత్రం అన్ని పత్రికలు మామూలుగానే వెలువడినవి. సాయంత్రం "ఈవెనింగ్ న్యూస్ ఆఫ్ ఇండియా" మాత్రం ఒక్క పేజీని హ్యాండ్ ప్రెస్ యంత్రంమీద ప్రచురించింది. దీనికి "సైక్లోన్ ఎడిషన్" (తుపాను సంపుటి) అని పేరు పెట్టి, బొంబాయి చరిత్రలో అపూర్వమైన తుపాను గురించిన వార్తావిశేషాలను దానిలో ప్రచురించారు.

టెలిగ్రాఫ్ తీగెలు, ఎలెక్ట్రిక్ తీగెలు తెగిపోయి రైళ్లు, బస్సులు, ట్రాములు ఎక్కడివి అక్కడే నిలిచిపోయి, రోడ్లన్నీ పడిపోయిన చెట్లతో నిండివుండగా, జీవితం స్తంభించిపోయి, బొంబాయి గాఢాంధకారంలో మునిగివున్నదని ఈ పత్రిక వివరించబడింది. ఈ ఒక్క పత్రిక తప్ప మిగతా పత్రికలేవీ వెలువడలేదు.

పలు చోట్లలో చెట్లు, ఎలక్ట్రిక్ స్తంభాలు టెలిగ్రాఫ్ స్తంభాలు గుట్టలుగుట్టలుగా పడివుండడంచేత, వీటన్నింటిని తొలగించి, రోడ్లను, ఎలక్ట్రిక్ తీగెలను బాగుచేసేవరకు కనీసం 48 గంటలైనా పట్టవచ్చు. తీగెలు కిందపడివుండగా విద్యుత్ శక్తి ప్రవహించడంచేత అది ప్రమాదానికి దారితీయవచ్చు కనుక తీగెలన్నింటిని బాగుచేసేవరకు విద్యుత్ శక్తి ప్రవహింపబడదు.

సోమవారం బొంబాయి ప్రభుత్వం పెలువ ప్రకటించింది.

చాలామంది మరణించివుండవచ్చు

ప్రస్తుతం టెలిఫోనుతీగెలు తెగిపోయివుండడంచేత తుపాను ప్రమాదానికి ఎంతమంది బలి అయిపోయిందీ ఖచ్చితంగా తెలియలేదుగాని, చాలా ఇండ్లు కూలిపోవడంచేత, ముఖ్యంగా నగరం మధ్య ప్రాంతాలలోనే ఇండ్లు కూలిపోవడంచేత, పెక్కుమంది మరణించివుండవచ్చునని భావించబడుతున్నది.

మలబార్ హిల్ ప్రాంతంలోని గవర్నమెంట్ హౌస్‌కు ఎదురుగావుండే పోలీస్ చౌకీ కూలిపోగా, అక్కడ డ్యూటీలోవున్న పోలీస్ మరణించాడు. మరొక పోలీస్ చౌకీ కూడా కూలిపోయింది.

ఉక్లీలో బొంబాయి స్పెషల్ పోలీసు బారకాసులు కప్పులు కూలిపోయినవి. ఈ బారకాసులలో కొన్నివేలమంది నివసిస్తున్నారు. ఇక్కడ ఎంతమందికి ప్రమాదం సంభవించిందో తెలియలేదు.

శరణార్థుల దుర్గతి

సాయంత్రం బొంబాయి ప్రభుత్వం ఉన్నతోద్యోగులు, మంత్రులు నగరంలో పర్యటనచేసి ఉత్తర ప్రాంతంలో నెలకొల్పిన గుడిసెలలోను, గూడారాలలోను, బారకాసులలోను నివసిస్తున్న పాకిస్తాన్ శరణార్థుల స్థితిగతులను పరిశీలించారు.

విద్యుత్ శక్తి సరఫరా నిలిచిపోవడంచేత నగర జీవితం పూర్తిగా స్తంభించిపోయింది. ఉదయం 6.45 గంటలనుంచి బొంబాయినుంచి బయటి ప్రపంచ వార్తా ప్రసారంకూడా ఆగిపోయింది.

బొంబాయి 35 లక్షల జనాభా చీకటిలో మునిగిపోయింది. ఈ విధంగా ఎలక్ట్రిసిటీ సప్లయి నిలిచిపోవడం బొంబాయి చరిత్రలో ఇదే ప్రథమం. బొంబాయికి 80 మైళ్లదూరంలో ఉన్న కనుమలలోవున్న టాటా ఎలెక్ట్రిక్ కంపెనీ తుపాను తాకిడి దెబ్బకే దెబ్బతిన్నది.

హార్బర్‌లో వున్న చిన్నపడవలు కొన్ని మునిగిపోయినవి. ఒక చిన్నసామాను నౌక మునిగిపోయింది. ఒక చిన్న ప్రయాణీకుల నౌక గాలి వేగానికి సముద్రంలో అయిదుమైళ్లదూరం వరకు కొట్టుకొని వెళ్ళి, అక్కడ దీపిని పట్టింది. ఈ రెండింటిలోను మనుషులులేరు.

బొంబాయినుంచి కొలంబోకు సోమవారం బయలుదేరవలసిన విమానాలు బయలుదేరలేదు. సోమవారం ఉదయాన మద్రాసునుంచి బొంబాయికి బయలుదేరిన విమానం హైదరాబాదులో నిలిపివేయబడినవి. తదితర మార్గాలలో విమానాలు మామూలుగా నడుస్తున్నవి.

బొంబాయి నగరం కటిక చీకటిలో మునిగివుండడంచేత, ఆ అవకాశాన్ని దొంగలకు తలంచే వారిని కాల్చివేయడం జరగగలదని సోమవారం సాయంత్రం పోలీసులు ఒక ప్రకటన చేశారు.

(మిగతా 2 వ పేజీలో)

నైజాం సమస్య: భద్రతాసంఘంలో తిరిగి చర్చకు పాకిస్తాన్ పట్టు

పారిస్, నవంబర్ 22—

వీలైనంత త్వరలో హైదరాబాదు సమస్యపై తిరిగి చర్చలు జరపాలని పాకిస్తాన్ మిత్రరాజ్యసమితి భద్రతాసంఘంవారిని కోరింది. రెండునెలలక్రిందట హైదరాబాదులో పోలీసుచర్య నిలిచిపోయినప్పుడు ఈ చర్చ చాలించబడింది.

భద్రతాసంఘానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ లేఖ వ్రాస్తూ, హైదరాబాదులో పరిస్థితి అక్టోబర్ తరువాత మరింత విషమించినదనీ, భద్రతాసంఘం సత్వరమే చర్యతీసుకొనడం అత్యవసరమనీ పేర్కొన్నారు.

పాలస్తీనా: బెర్నాడోట్ పథకానికి రష్యా ప్రాతికూల్యం

నిరుటి మిత్రరాజ్యసమితి నిర్ణయానికి అనుగుణంగానే యూదు, అరబ్ రాజ్యాలు ఏర్పడాలని సూచన

పారిస్, నవంబర్ 22—

పాలస్తీనా విభజన విషయంలో కౌంట్ బెర్నాడోట్ చేసిన ప్రతిపాదనలను సోవియట్ ప్రతినిధి ముష్యూర్ సిమియోన్ జారాప్కిన్ నేడు తిరస్కరిస్తూ, బ్రిటిష్, అమెరికన్ గుత్తవ్యాపారస్థుల ప్రయోజనాలను మనస్సులో పెట్టుకొనే అవి సిద్ధం చెయ్యబడినవని విమర్శించారు.

మిత్రరాజ్యసమితి రాజకీయ సమ్మేళన సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, యూదు, అరబ్ ప్రజల మధ్య శాంతిని సంస్థాపించడంకోసం ఉపయోగపడగలవనే ఉద్దేశంతోనే రష్యా బెర్నాడోట్ ప్రతిపాదనలను సమర్థించడని. అయితే యూదు, అరబ్ రాజ్యాలనుంచి విదేశీ సేనలన్నింటిని ఉపసంహరించడం ఆవశ్యకమైనదని తాము భావిస్తున్నామని ముష్యూర్ జారాప్కిన్ అన్నారు.

యూదు, అరబ్ రాజ్యాలు రెండూ కూడా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గత సంవత్సరం చేసిన నిర్ణయానికి అనుగుణంగానే స్థాపించబడాలన్నారు.

పెరాదిక్రితం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యూదు, అరబ్ రాజ్యాల సరిహద్దుల విషయంలో చేసిన సూచనలను తిరిగి మార్చేపక్షంలో, యూదురాజ్యానికి ఒక స్వరూపమంటూ ఏర్పడడమే దుర్లభం కాగలదని కూడా సోవియట్ ప్రతినిధి అన్నారు.

నెగెవ్ రంగంలో ఇప్పటికీ పోరాటం

పాలస్తీనానుంచి ఇక్కడకు నేడు చేరిన వార్తలనుబట్టి నెగెవ్ రంగంలో ఇప్పటికీ పోరాటం జరుగుతూనేవుంది అని తెలుస్తున్నది.

పాలస్తీనాలో యూదుల విధ్వంసక చర్యలు

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో అరబ్ ప్రతినిధి వివరణ

పారిస్, నవంబర్ 22—

నేటి మధ్యాహ్నం మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో పాలస్తీనా సమస్యపై తిరిగి చర్చ ప్రారంభమైనప్పుడు పాలస్తీనా అరబ్ ప్రతినిధి మిస్టర్ హెన్రీ కటాన్ "పాలస్తీనాలో యూదులు కొనసాగిస్తున్న విధ్వంసక చర్యలను" గురించి పూర్తిగా వివరించవలసిన అగత్యమెంతైనా వున్నదని స్పష్టంచేస్తూ, దాదాపు ప్రపంచంలోని ప్రభుత్వాలన్నీ యూదులు చేతులలోనే వున్నందున ప్రపంచానికి పాలస్తీనా వాస్తవ పరిస్థితులు సమగ్రంగా తెలియడానికి అవకాశం లేకుండా పోతున్నదని ఆరోపించారు.

మిస్టర్ కటాన్ ఇంకా ఇలా అన్నారు: "పాలస్తీనాలో యూదులు సాగిస్తున్న దారుణ విధ్వంసక చర్యల పరిణామంగా ప్రస్తుతం ఏడు, ఎనిమిది లక్షలమంది అరబ్బులు నిరాశ్రయులై అల్లాడుతున్నారు.

"పాలస్తీనా విభజనను అప్పటి అరబ్బులకు అర్థికంగా విపరీతమైన అన్యాయం జరిగిపోయింది.

"పైగా, పాలస్తీనాలో ఇప్పటికే విశేష భూభాగం యూదుల ఆధీనంలో వున్నప్పటికి, అరబ్బులకు చెందిన అత్యంత సారవంతమైన భూములలోను, పెక్కుచోటలను సూరింట 68 పాళ్ళను ఇంకా యూదులకే అదనంగా ఇవ్వాలని సూచనలు చేయడం మిక్కిలి శోచనీయం.

"ఇంక అరబ్బులకు మిగిలే ప్రాంతాలు కేవలం నిస్సారమైన భూములే. వారికి మిగిలే భూములలో ఏమీ పండదు. ఎగుమతి వ్యాపారం చేసుకోడానికి ఏమీ వుండదు. వారికి జీవనోపాధి పూర్తిగా పోతుంది.

"యూదు విప్లవకారులు తాము ఏ శక్తం నుంచి వచ్చారో అక్కడకు ముందు తిరిగి వెళ్ళిపోవలసివున్నది. వారికి ఆదినుంచిగల పౌరత్వం యథాప్రకారంగానే వున్నందున వారిని స్వదేశాలకు పంపివేయడానికి తగు ఏర్పాట్లను గావించడం అంత కష్టమైన పనికాదు."

పిమ్మట పోలెండ్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ ఆస్కార్ లాంగే మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1947లో ఆమోదించిన విభజన ప్రణాళిక ఆధారాల అమలుజరగాలనే రష్యన్ వాదాన్ని సమర్థించారు.

బ్రిటిష్, అమెరికాలు వచ్చిన తంత్రాల ఫలితంగా అరబ్‌రాజ్యాలు మోసపోయి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని ధిక్కరించడానికి తగు సైనికసహాయం వాటివల్ల తమకు లభించగలదనే విశ్వాసంతో ఆతీర్మానాన్ని ప్రతిఘటించాయని కూడా డాక్టర్ లాంగే వివరించారు.

అంతట రాజకీయసంఘ సమావేశం రేపటికి వాయిదా వేశారు.

జెరూసలేంలో యుద్ధ విరమణ

యూదు, అరబ్ సేనానుల మధ్య సంప్రతింపులు జరిగిగలవట

జెరూసలేం, నవంబర్ 23—

జెరూసలేంలో యూదుసేనాని కర్నల్ మోషే దాయాన్ త్వరలోనే అరబ్‌సేనాని కర్నల్ అబ్దుల్లా ఎల్ టెల్‌ను కలుసుకొని జెరూసలేం నగరంలో యుద్ధవిరమణ ఒడంబడికను సమగ్రంగా అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చిస్తారని ఇజ్రాయిల్ సైనిక సీనియర్ లియాజన్ అధికారి నేటిరాత్రి ఇక్కడ తెలియజేశారు.

లండన్, నవంబర్ 23—

ఆసియా, దూరప్రాచ్య రాజ్యాల ఆర్థిక సంఘం నాలుగవ సమావేశానికి హాజరుకావడానికై వెడుతున్న పదమూడుగురు రష్యన్ ప్రతినిధులు నిన్న రాత్రి ఇక్కడనుంచి సిడ్నీకి విమానంలో బయలుదేరారు. వీరు పారిస్‌నుంచి లండన్ వచ్చారు.

ట్రూమన్, మార్షల్ సమావేశం

వాషింగ్టన్, నవంబర్ 22—

అమెరికా విదేశ విధానంగురించి —ముఖ్యంగా చైనా విషయమై— ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగ మంత్రి జార్జి మార్షల్‌తో సమాలోచించారు. ప్రెసిడెంట్ ఎన్నిక పిమ్మట వీరిరువురు చర్చలు జరపడానికి ఇదే ప్రథమం.

ప్రపంచ శాంతి స్థాపన

పండిట్ నెహ్రూపై ప్రపంచం ఆశపెట్టుకున్నదని డాక్టర్ పట్టాభి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 21—

"ప్రపంచ శాంతి స్థాపన నిమిత్తం పండిట్ నెహ్రూపై ప్రపంచం ఆశపెట్టుకున్నది. స్వతంత్ర భారతం ప్రపంచ శాంతికి పెట్టనికోట. ప్రపంచ శాంతి స్థాపనలో ఇండియా సహకారాన్ని అనేక మంది ప్రపంచ రాజకీయవేత్తలు లండన్‌లో పండిట్ నెహ్రూను అర్థించారు" అని కాంగ్రెస్ కానున్న అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు రాంలీలా మైదానంలో తన గౌరవార్థం జరిగిన బహిరంగసభలో ఉద్ఘాటించారు.

ఢిల్లీరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లాలా దేశబంధు గుప్త ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఇండియా రాజ్యాంగవిధానం ముసాయిదాలోని ముఖ్యమైన భాగాల్ని ఉదహరిస్తూ, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు క్రిందివిధంగా పేర్కొన్నారు:

"ఈ విధం యావన్మందికి సమాన హక్కులను, అవకాశాలను యిస్తున్నది. దేశ సంపద సమానంగా అందరికీ సంపించే కాగలదు. ఒకేవిధమైన పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు యివ్వ వలసివుంది."

"ఆవు ప్రభుత్వ సంరక్షణను పొందడం న్యాయబద్ధంగా ప్రకటించడం జరిగింది. కాని, ప్రస్తుత జాతీయ ప్రభుత్వంలో సహకరించడం ప్రథమ విధి."

పరిపాలనా వ్యవహారాల ప్రసక్తి తెచ్చి ఆయన యిలా అన్నారు:

"ప్రభుత్వోద్యోగులు ఇప్పటికీ పూర్వంవలె పెత్తనం చేలాయిస్తున్నామనుకుంటున్నారు గాని, వారిలో దేశభక్తి అభివృద్ధిచెందినట్లు కానరాదు. దేశసేవాసక్తితో ఆ ఉద్యోగులు తమ విధి నిర్వర్తించడం అవసరం."

ఇండియన్ సంస్థానాల సమస్యా పరిష్కారానికై డాక్టర్ పట్టాభి సర్దార్ పటేల్ కృషిని ప్రశంసించారు.

బెర్లిన్ కరెన్సీ సమస్య

బ్రాముగ్లియా ప్రశ్నలపై పాశ్చాత్య రాజ్యాల యోచన

పారిస్, నవంబర్ 22—

బెర్లిన్ కరెన్సీ విషయమై భద్రతాసంఘాధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా అడిగిన ప్రశ్నలకు ఈయదగు సమాధానాన్నిగురించి యోచించడం కోసం భద్రతా సంఘంలోని బ్రిటిష్, అమెరికన్ ఫ్రెంచి ప్రతినిధులు నేడు సమావేశమైనారు. వీరు తిరిగి రేపుకూడా సమావేశమౌతారు.

బెర్లిన్ కరెన్సీని కంట్రోల్ చెయ్యడం ఎలా అన్నది వీరు యోచిస్తున్న ప్రశ్నలలో ఒకటి.

అజాపజా తెలియని సరఫరా విమానాలు

బ్రిటిష్, అమెరికన్ ఉద్యోగుల ఆందోళన

బెర్లిన్, నవంబర్ 21—

అజాపజా తెలియని రెండు విమానాలను గురించి బెర్లిన్‌లోని బ్రిటిష్, అమెరికన్ రాజ్యాల అధికారులు కొంత ఆందోళనపడ్డారు.

నాలుగురోజుల క్రితం ఏదున్నర టన్నుల గ్రోబ్ వాయువులతో బయలుదేరిన ఒక బ్రిటిష్ డకోటా విమానం ప్రాగ్ చేరిందని, ఆ గ్రోబ్ వ్యాయువులను అమ్మివేయడానికి యత్నించిన వైమానికులను చెక్ అధికారులు అరెస్టుచేశారని సోవియట్ జోన్ చెప్పు పొందిన నేషనల్ జీటింగ్ పత్రిక ప్రకటించింది; ఏ డకోటా విమానంపైనా మూడుటన్నుల మించిన దిగుమతి వేయరని బ్రిటిష్ అధికారులు అన్నారు.

ఇక రెండవ విమానాన్ని గురించి, బెర్లిన్ విమాన కేంద్రంలోని అమెరికన్ ఉద్యోగిని ఎవరో టెలిఫోన్‌లో పిలిచి, ఒక్క అమెరికన్ విమానం నగరం వెలుపల సోవియట్ సరిహద్దులోని గాటో దగ్గర దిగిందని చెప్పారు.

ఈ వార్తను నమ్మి పత్రికలకిచ్చినపిదప విమాన కేంద్రంలోని సోవియట్ అధికారితో మాట్లాడిన అమెరికన్ ఉద్యోగులు "ఇది దొంగవార్త" అన్నారు.

కాశ్మీర్ మాజీ ప్రధాని కాక్ విడుదల

శ్రీనగర్, నవంబర్ 22—

రెండు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించబడ్డ కాశ్మీర్ మాజీ ప్రధానమంత్రి రామచంద్ర కాక్‌ను నేటి సాయంత్రం విడుదలచేశారు.

ఈయనపైగల కేసును పునర్విచారణ చేసి, శిక్ష తగ్గించడానికి నిశ్చయించామని ఒక అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

కాశ్మీర్ కమిషన్ తొలి నివేదిక

పాకిస్థాన్ కపటనాటక ఖండన

"యుద్ధ విరమణకు అదే అవరోధం కల్పించింది"

ప్లెబిసైట్ నిర్వహణకుగల సాధకబాధకాల వివరణ

పారిస్, నవంబర్ 22—

నేడిక్కడ కాశ్మీర్ కమిషన్ ప్రకటించిన నివేదిక ప్రథమ భాగంలో కాశ్మీర్ సంస్థానంలో ప్లెబిసైట్‌ను ఏర్పాటు చేయాలంటే అనేకవిధములైన చిక్కులు కలవని స్పష్టం చేయబడింది.

కాశ్మీర్ కమిషన్ నేడు ప్రకటించింది తాత్కాలిక నివేదిక మాత్రమే. దీనిలో కాశ్మీర్ సమస్యకు సంబంధించి ఎట్టి అంతిమ నిశ్చయాలు లేవు. భద్రతాసంఘం ముమ్ముందు తీసుకోవలసిన చర్యలను గురించిన సూచనలుకూడా లేవు.

కాశ్మీర్‌లో పరిస్థితులను స్వయంగా పరిశీలించి, ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులతో జరిపిన సంప్రతింపులను గురించి కమిషన్ తన నివేదికలో ఇలా వివరించింది:—

పాకిస్థాన్ సేనలు కాశ్మీర్ సరిహద్దులను అతిక్రమించి వచ్చి ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొంటున్నందున కాశ్మీర్ కమిషన్‌వారు సంస్థానంలో ప్రవేశించేసరికి అప్పటి పరిస్థితి భద్రతాసంఘం ఈ సమస్యకు సంబంధించిన తీర్మానాలను గావించిన నాటి పరిస్థితికి పూర్తిగా భిన్నంగా మారిపోయి వున్నది.

ఈ నూతన పరిస్థితులదృష్ట్యా గత ఏప్రిల్ 21 వ తేదీన భద్రతాసంఘం కాశ్మీర్ సమస్య విషయమై ఆమోదించిన తీర్మానాన్ని అమలు జరపడం సందర్భంలో కాశ్మీర్ కమిషన్ ఆదిలో అవలంబించదల్చుకొన్న కార్యక్రమంలో మార్పులను చేసుకోవలసివచ్చింది. కాశ్మీర్ సమస్యను పూర్తిగా పరిష్కారం గావించాలంటే కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు సంబంధించిన షరతులకు ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలచేత అంగీకరింపజేయ్యడం ప్రథమ కర్తవ్యమైంది.

యుద్ధ విరమణకు పాకిస్థాన్ ప్రాతికూల్యం

వివాదగ్రస్తమైన ప్రాంతంలో ముందు యుద్ధ విరమణకు ఏర్పాటు జరగవలసి వున్నది. ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం భద్రతాసంఘ తీర్మానాన్ని యథాతథంగా ఆమోదించినట్లు ప్రకటించింది.

పాకిస్థాన్ ప్రభుత్వం మాత్రం భద్రతాసంఘ తీర్మానాన్ని ఆమోదించడానికి కొన్ని షరతులను విధించింది. ఆ షరతులు తీర్మానానికి విరుద్ధంగా వున్నందున కాశ్మీర్‌లో వెంటనే యుద్ధవిరమణను అమలు జరిపించడానికిగాని, ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించే నిమిత్తం శాంతియుతంగా ఫలప్రదమైన సంప్రతింపులను ప్రారంభించడానికి గాని అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది.

అక్కడికి, కాశ్మీర్ కమిషన్ ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులతోనేమి, ఆజాద్ కాశ్మీర్ ఉద్యమ ప్రతినిధులతోనేమి అనేకసార్లు సంప్రతింపులు జరిపింది.

కాశ్మీర్‌లో పోరాడుతున్న సరిహద్దు కొండజాతులవారిని, పాకిస్థాన్ పౌరులను ఉపసంహరించుకొనేటట్లు పాకిస్తాన్‌చేత అంగీకరింపజేయగలనని కమిషన్ ఆశించింది.

ఇందుకు పాకిస్థాన్ సమ్మతించినట్లయితే, ఆ పిమ్మట కాశ్మీర్‌లో శాంతిభద్రతల రక్షణకు అవసరమైన ఇండియా సైనికదళాలను మాత్రమే వుంచి తక్కిన తన సేనలనన్నిటిని ఉపసంహరించుకోడానికి, భద్రతాసంఘ తీర్మానానికి అనుగుణంగా కాశ్మీర్‌లో ప్లెబిసైట్‌ను జరిపించడానికి ఇండియా ప్రభుత్వపు ఆమోదాన్ని పొందడానికి కమిషన్ ప్రయత్నించాలనుకొన్నది.

ఆజాద్ కాశ్మీర్‌కు పాకిస్థాన్ మద్దత్తు

కాశ్మీర్ సంస్థానంలో పనిచేస్తున్న ఆజాద్ కాశ్మీర్ ఉద్యమం అక్కడ ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వాన్ని ప్రతిఘటించేనిమిత్తం ఏర్పడిన సమగ్రమైన రాజకీయ, సైనిక సంస్థ అని కమిషన్‌వారికి వారు ఇండియా చేరేసరకు తెలియదన్న సంగతి ఈ సందర్భంలో గమనించతగ్గది. దీనికి ఈ ఆజాద్ సంస్థ తరఫున యుద్ధం కొనసాగిస్తున్న సేనలన్నీ కూడా పూర్తిగా పాకిస్తాన్ అధ్వర్యంక్రింద పాకిస్థాన్ సైన్యం నిర్మించిన యుద్ధవ్యూహ ప్రకారం పోరాడుతున్నవే. ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వమే అంగీకరించిందికూడా. ఈ ఆజాద్ కాశ్మీర్ ఉద్యమం 1947, అక్టోబర్‌నుంచికూడా కాశ్మీర్‌పై దండయాత్ర సాగిస్తున్న కొండజాతులవారితోను, వ్యక్తిగతంగా యుద్ధంలో పాల్గొనడానికి వస్తున్న పాకిస్తాన్ పౌరులతోనుకూడా సహకరిస్తూనే వున్నది.

జమ్మూ-కాశ్మీర్ సంస్థానాలలో విస్తృతమైన చాలా ప్రాంతాలు, ముఖ్యంగా పూంచ్, ముజఫరాబాద్, మీర్పూర్ జిల్లాలలో అధికభాగాలు ఆజాద్ కాశ్మీర్ ఉద్యమం ఆధ్వర్యంక్రింద వున్నవి. సంస్థానంలో ఆజాద్ కాశ్మీర్ కంట్రోల్‌క్రింద వున్న ప్రాంతాలలో జనాభా పదిమొదలు ఇరవై లక్షల మందివరకు వుంటారని అంచనా వేయబడింది. దీనితో కమిషన్ అలవనికలంపుగా పూర్తిగా ఒక నూతన పరిస్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది.

కమిషన్‌వారు ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రతినిధులతో జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఈ క్రింది విషయాలు తేలినవి.

(1) కాశ్మీర్ సరిహద్దులలో పాకిస్తాన్ సేనలు ఉనికిని ఇండియా మాత్రము దర్యాగా పరిగణిస్తూ, ఈ సమస్య పూర్తిగా పరిష్కారం కావడానికి, సంప్రతింపులు ప్రారంభం కావడానికి పాకిస్తాన్ తన సేనలను ముందు సంస్థానంనుంచి ఉపసంహరించుకోవాలని పట్టుపడుతున్నది.

(2) పాకిస్తాన్ సేనలతోపాటు తన సేనలను కూడా ఏకకాలమందే ఒక నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఉపసంహరించుకోవాలని ఇండియాకూడా అంగీకరిస్తే తప్ప తన సేనలను ఉపసంహరించుకోజాలనని పాకిస్తాన్ స్పష్టంచేసింది. యుద్ధవిరమణ సమస్య సందర్భంలో తనతోపాటు ఆజాద్ కాశ్మీర్ సంస్థతోకూడా సంప్రతింపులు జరగాలని కూడా పాకిస్థాన్ పట్టుబట్టింది.

భద్రతాసంఘ తీర్మానానికి అనుగుణంగా కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి తొలిచర్యగా కాశ్మీర్ సంస్థానం నుంచి తన సేనలను ఉపసంహరించుకోవలసిందని ముందు పాకిస్తాన్‌ను కోరాలని, ఆ పిమ్మట ఇండియా ప్రభుత్వం తనంతట తానే తన సేనలను ఉపసంహరించుకోగలదని కమిషన్ అనుకొన్నది.

కాశ్మీర్‌లో యుద్ధవిరమణకు సంబంధించి తాను ప్రతిపాదించిన సూచనలను ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలు రెండూకూడా ఆమోదించగలవని కమిషన్ ఆశించింది.

అంతట ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఈ సమస్యపై ఇండియా ఆదినుంచి అవలంబిస్తున్న వైఖరిలో ఎట్టి మార్పు రాలేదని, ఈ విషయమై ఇండియా ప్రభుత్వం ఎట్టి చర్యనైనా తీసుకోడానికిముందు కాశ్మీర్‌నుంచి పాకిస్తాన్ తన సేనలను ఉపసంహరించుకోవలసివుంటుందని కమిషన్‌కు స్పష్టంగా తెలియజేశారు.

ప్లెబిసైట్ సమస్య

ఇంక ప్లెబిసైట్ విషయం: కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడానికి ముందు అక్కడ పూర్తిగా యుద్ధవిరమణ జరగవలసివున్నదని ఇండియా పట్టుపడుతున్నది.

ఈ సందర్భంలో పాకిస్తాన్ ఏ చర్య తీసుకొనేదైనా కాశ్మీర్‌నుంచి ఇండియా సైనిక దళాలతోసహా పైదేశాలవారందరు ముందు వైదొలగిపోవలసివున్నదని, ఆ ప్రాంతంలోని ముస్లిం జనాభాకు అంతటికీ తగు ఆశ్రయాది వసతులు కల్పించి, అక్కడ ఒక "నిష్పాక్షికమైన స్వతంత్ర ప్రభుత్వాన్ని" నెలకొల్పవలసివున్నదని వాదిస్తున్నది.

ఏమైనా, ఈ సంవత్సరం కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడం సాధ్యముయే పని కాదని ఉభయ పక్షాలవారుకూడా అంగీకరిస్తున్నారు. కాశ్మీర్ ప్రభుత్వం, ఆజాద్ కాశ్మీర్ ప్రతినిధికూడా ఈ అభిప్రాయాన్ని ప్రకటించారు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపడానికి సంబం

(మిగతా 4 వ పేజీలో)

ప్రశస్తమైన మా
సిద్ధమకరధ్వజము
కంఠపుష్టికి, అధికముగు బలమునకు
వసంతకుసుమాకరము
అతిమూత్రమునకు నమ్మదగిన ప్రత్యేకౌషధము
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి & సన్స్
రాజమండ్రి (M.S.M.RY)

69 వ జన్మదినోత్సవ కానుక

రాష్ట్రపతి డాక్టరు పట్టాభి

ఆంధ్రుల చాన్నాళ్ళకు కొనర్చిన సర్వతోముఖ కృషి (వచనం) వెల రు. 0-4-0.

ప్రకాశకులు:—
ప్రయాగ నరసింహశాస్త్రి, బి. ఏ.
4, మణియప్పిళ్ళె వీధి.
గోపురేశ్వరపేట, మద్రాసు-2.

"విరిగిన ఎముకలను అతికే సిసలైన పుత్తూరు వైద్యుడు ఎవరు?"

దీనికి సంఘనాయకులు తెలిపిన సమాధానాలనే విని వ్యాధిపీడిత మానవ కోటి నిర్ణయించుకోవచ్చు:

డాక్టర్ వెంగళ్‌రాజు విరిగిన ఎముకలు అతికే ప్రవీణుడు. హానరరీ సర్జన్ కాలేజ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్, 31, సింగన్నచెట్టివీధి, చింతాద్రిపేట, మద్రాసు ఈ వైద్య విధానంలో ఆరితేరిన విపులుడు. జస్టిస్ వి. సోమయ్య (రిటైర్డ్).

"ఆయన సామర్థ్యం విషయమై యోగ్యతాపత్రమొసగడానికి మిక్కిలి ఆనందిస్తున్నాను."
సర్ అల్లాడి కృష్ణస్వామి

"విరిగిన ఎముకలను ఆయన అద్భుతంగా అతుకుతారు"
డాక్టర్ ఎన్. ఎమ్. చౌదరి (కలకత్తా)

"ఆయన కౌశలం అపూర్వమైనది."
శ్రీ కె. ఆర్. రామ అయ్యర్, ఐ. ఏ. ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్.

"ఆయన వైద్యులలో ప్రముఖస్థానాన్ని అలంకరించే సమయానికి వీక్షిస్తున్నాను."
శ్రీ టి. రాజగోపాలాచార్య, (రిటైర్డ్ సబ్ జడ్జి)

"శల్యశాస్త్రం, విరిగిన ఎముకలు అతకడంలో, విశేషానుభవంగల విపులుడు."
శ్రీ ఎస్. ఆర్. దాస్ (డిప్యూటీ కలెక్టర్)

"విరిగిన ఎముకలను అత్యద్భుతంగా అతుకుతారు, చికిత్స అతిశీఘ్రకాలంలో పూర్తి యౌతుంది. శాశ్వతగుణం కనబడుతుంది."
శ్రీ ఎ. పామన్, అడ్వొకేట్.

"ప్రజాకోటికి ఆయన వైద్యుల్లం సర్వదా వాంఛనీయం."
శ్రీ ఎస్. కె. దవేల్, ఇంజనీర్ అండ్ కంట్రాక్టర్

"పీడిత మానవకోటికి సేవచేయడం నిమిత్తం పరమేశ్వరుడు పంపిన దూత అని నిశ్చయంగా చెప్పగలను." శ్రీ శేషుమల్ సౌకార్, మద్రాసు

"ఆయన చికిత్స అత్యద్భుతమైనది, అమోఘమైనది" లాఫ్టినెంటు మెవార్ వి. మునిలాల్, రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు.

డాక్టర్ వెంగళ్‌రాజుగారికి చేరిన అనేకానేకమైన యోగ్యతాపత్రాలలో ఇవి కొన్ని మాత్రమే.

ఎముకల సంబంధమైన ఎట్టి బాధ సంభవించినా, సంఘ నాయకుల సలహాను జ్ఞాపకం వుంచుకోండి.

ఆర్. వెంగళ్‌రాజు,
హానరరీ సర్జన్, కాలేజ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్, 31, సింగన్నచెట్టి వీధి, చింతాద్రిపేట మద్రాసు.

మీ భవిష్యత్తు గురించి జోస్యం ఉచితం

ఈ అద్భుత మహిమను పరిశోధించండి

12 నెలలవరకు మీ భవిష్యత్తును గురించి జోస్యం ఉచితం. అంతేకాక మీ బాధల నివారణకు ఆశయసిద్ధికి తోడ్పడే "గుడ్ లక్ రింగ్" తగ్గింపు ధరకు పంపబడుతుంది. ఒక్క పుప్పొడి పేరు, లేక మీరు లేఖ్వాసిన వేళను ఈ క్రింది విలాసానికి తెలియజేస్తే చాలు:—

ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.
Prof. COMAR, 74, G. B. Road, DELHI.

ఎక్సైడ్ బ్యాటరీలకు, రేడియోలకు

అన్నివిధములైన యింగ్లీషు బల్బులకు, పరిమ్ప్లు, మిషనరీలకు, వెయిటింగ్సుగలు (Scientific Motor Drive) మోటారులకు, మరియు అన్ని విధములైన ఎలెక్ట్రిక్ సామానులు ఫిటింగులు, యింకా అనేకమైన తదితర యింజనీరింగు సామానులకు:—

ది ఆంధ్రా రేడియో అండ్ ఎలెక్ట్రికల్ మర్చంట్స్
ఇంజనీయర్లు అండ్ కంట్రాక్టర్లు
కాకినాడ

ప్రకటన

కొంతకాలము క్రితమే కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమునుండి తొలగించినది కాబట్టి కమ్యూనిస్టువార్తతోగాని, పార్టీ రాజకీయాలతోగాని నాకు ఎట్టి సంబంధము లేదు.

జిన్నూరు. జిల్లా,
15-11-48. [illegible] మాణిక్యాలరావు.

అమ్మకమునకు

6 అ. హెవీ షైప్ యింగ్లీషు లేదు మిషను కంప్లీటు సామానులతో, 5 అంగుళముల దప్పను వెంటనప్పుగర్ వాటరు పంపుసెట్టు కంప్లీటు 5 హెచ్. ఆర్. దప్పను వాటరు టాక్సెట్లు. టెలిగ్రాం: "మెషీన్సు". వివరములకు:- రామిరెడ్డి వెంకటేశ్వర్లు, పాక్కా రోడ్డు, విజయవాడ

ఆంధ్రప్రభ

... ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1948 నవంబర్ 24, బుధవారం

వాషింగ్టన్ చర్చ

"లావొక్కింతయు లేదు, ధైర్యము విలోలంబయ్యె, ప్రాణంబులున్ ఠావుల్ దప్పెను, నీవె తప్ప యితఃపరం బెరుగ...." అని యునైటెడ్ స్టేట్సుకు మార్షల్ చాంగ్‌కై-షేక్ మొర పెట్టుకొంటున్నాడు.

ప్రమాదం అధికమౌతున్నకొలదీ, పతనం సమీపిస్తున్న కొలదీ ఈ మొరలో తొందర హెచ్చుతున్నది; దైన్యం హెచ్చుతున్నది.

మార్షల్ చాంగ్ నేడు యునైటెడ్ స్టేట్స్ నుంచి కోరుతున్నది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు; ఆయుధ సహాయం మాత్రమే కాదు; సైనిక సహాయం కూడా.

ఈ మొరను యునైటెడ్ స్టేట్సు ఆలకించబోతున్నదా?

ఈ ప్రశ్ననే వేరొక రూపంలో కూడా వేయవచ్చు.

మార్షల్ చాంగ్ ఆహ్వానాన్ని అందుకొని, చైనాను అమెరికా జయించుకొనున్నదా?

ఈ ప్రశ్నకు రేపో మాపో జవాబు రాగలదు.

అమెరికా విదేశాంగ విధానాన్ని గురించి—ముఖ్యంగా మార్షల్ చాంగ్ విజ్ఞప్తిని గురించి—ప్రెసిడెంట్ ట్రూమన్ నేడే వాషింగ్టన్‌లో మిస్టర్ జార్జి మార్షల్‌తో సమాలోచనలను ప్రారంభించాడు.

ఈ సమాలోచనలు సమాప్తి చెందేలోగా చైనా భవితవ్యం దృష్టి నుంచే కాకుండా, మొత్తం ప్రాచ్య ఖండం భవిష్యత్తు దృష్టినుంచి కూడా ముఖ్యాతి ముఖ్యమైన నిర్ణయం జరగగలదనడంలో అతిశయోక్తి లేదు.

మార్షల్ చాంగ్ చైనా ప్రజా సామాన్యం విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాడు. ఈ స్థితిలో ఆయన ప్రభుత్వాన్ని కాపాడాలంటే, అమెరికన్ సేనలు చైనాపై బ్రహ్మాండమైన దండయాత్రను ప్రారంభించక తప్పదు.

అమెరికన్ సేనల దండయాత్ర వినా చాంగ్ ప్రభుత్వ రక్షణ అసాధ్యమని గడచిన 28 నెలల చరిత్ర వేనోళ్ళ ఉద్ఘోషిస్తున్నది.

ఈ 28 నెలలలో అమెరికా చాంగ్ సైన్యాలకు శిక్షణ నిచ్చింది; ఆయుధాల నిచ్చింది. ఈ సైన్యాలలో అత్యధికభాగం ఈనదికే నష్టపడిపోయింది. గాయపడినందువల్లనో, ప్రాణాలు పోయినందువల్లనో జరిగిన నష్టం కంటె, యుద్ధం చేస్తున్నట్టు నటనచేసి—ఒక్కొక్కప్పుడు ఆ నటన సయితం లేకుండా—ప్రతిపక్షంలో చేరిపోవడంద్వారా కలిగిన సైనికనష్టమే ఎన్నోరెట్లు ఎక్కువ కూడా. గడిచిన 28 నెలలో ఏ రూపంలో నైతేనేమి మార్షల్ చాంగ్ కోల్పోయిన సైనికుల సంఖ్య 35,00,000.

కాగా, ఈ 28 నెలల్లో అమెరికా పంపించిన ఆర్థిక సహాయం—500 కోట్ల డాలర్లు; ఇంచుమించు 1750 కోట్ల రూపాయలు—పెనుగాలికి పేలపిండివలె ఎగిరిపోయింది కూడా. ఈ మొత్తంలో అత్యధికభాగం చైనా ప్రభుత్వాధికారుల, సైన్యాధికారుల జేబులలోకే పోయింది.

అమెరికానుంచి గడిచిన 28 నెలలలో ఇంత సహాయం జరిగినా, చాంగ్‌కై-షేక్‌కు నేటి విషమ పరిస్థితి తప్పలేదంటే, ఇక ఆయన ప్రభుత్వ రక్షణ—కాదు, ఆయన నియంతృత్వ రక్షణ—అమెరికన్ సైన్యాలు చైనాపై దండెత్తి, దాన్ని ఒక మూలనుంచి మరొకమూలవరకు అంగుళం అంగుళం మేర చొప్పున జయిస్తేనే తప్ప సాధ్యపడగలదా?

సైనికబలంతో చైనాను జయించడమే సరిపోదుకూడా; దాన్ని సైనిక బలంతోనే అమెరికా పరిపాలించవలసివస్తుంది కూడా.

ఈ విధంగా చైనా అమెరికాకు కేవలం వలసరాజ్యమైననాడు ఆసియా ఖండంలో ఏ రాజ్యం స్వాతంత్ర్యానికైనా రక్షణ కలదా?

చైనీస్ కమ్యూనిస్టులపై మనకు సానుభూతి లేకపోవచ్చు. అయినా, వారిని అణచివేసి, చాంగ్‌కై-షేక్ నియంతృత్వాన్ని రక్షించడంకోసం అమెరికన్ సైన్యాలు చైనాపై దండయాత్ర చేయడం ఏ ఆసియన్ రాజ్యం సహించవలసిన విషయం కాదు.

ఇండోనీసియాపై తిరిగి సంభాషణలు

రిపబ్లిక్‌కు అభ్యంతరం లేదట

బటేవియా, నవంబర్ 23—

ఇండొనీసియాకు వస్తున్న కొత్త డచ్ రాయబారవర్గంతో సంభాషణలు జరుపడానికి రిపబ్లికన్ ప్రభుత్వం అభ్యంతరం చెప్పబోదని రిపబ్లికన్ వార్తాసంస్థ "అంటారా" నేడు ప్రకటించింది.

డచ్ రాయబారవర్గంవారు బటేవియాకు వస్తున్నారు.

ఇండొనీసియాలో ఏర్పడ్డ నూతన పరిస్థితి గురించి చర్చించడానికి నిన్న రాత్రి రిపబ్లికన్ మంత్రివర్గం సమావేశం జరిపింది.

సంభాషణలను గురించి మరిమరి ఆలోచించడం తగదని, కోర్టుకార్టామీద డచ్‌వారు మరటి జరపగల అవకాశం పోవేదని ప్రభుత్వం తరఫున రాజకీయ వర్గాలు అన్నారు.

సుమత్రాలో పర్యటన చాలించుకొని తిరిగి రావలసిందని మహమ్మద్ హట్టాకు రిపబ్లికన్ నాయకులు తెలియపరచినట్లు పరిశీలకులు నేడు అన్నారు.

మద్రాసు, నవంబర్ 23—

[illegible] అభివృద్ధి చేసే విషయంలో పరిశీలకసంఘం అందజేసిన నివేదికను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని, ఈ సందర్భంలో ఇది ఉత్తరువు లేవీ జారీచేయబడలేదని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి, శ్రీ సూర్యనారాయణరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

"ప్రజారోగ్యానికి సంబంధించిన ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్ట దలచారా?" అన్న ప్రశ్నకు జవాబుచెబుతూ ఈ విషయమైకూడా ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నదని అన్నారు.

(8 వ కాలం తరువాయి)

(7,60,000) రూపాయలనేమెషన్ యిచ్చింది దీంట్లో ఒక్కదమ్మిడీకూడా సేద్యంచేసే రైతుకు వెళ్ళదు. ఆహారధాన్యాల ధరలను హెచ్చించే విధానాన్ని మాత్రం మద్రాసుప్రభుత్వం అనుసరిస్తున్నది. అదనపు సరకులుగల కొద్దిమందికి మాత్రమే ఈ విధానం లాభిస్తుంది.

"రైతులను, వ్యవసాయ కూలీలను ట్రేడ్ యూనియన్ పద్ధతులప్రకారం సుసంఘటితులను చేసేవారిని ప్రజాశాంతికి భంగకారులుగాపరిగణించి ప్రభుత్వం డిటెయిన్ చేస్తున్నది. కాని, ట్రేడ్ యూనియన్ పద్ధతులప్రకారం పనిచేసినప్పుడే సేద్యంచేసే రైతులకు భద్రత యేర్పడుతుందని బాధ్యతకల కార్యకర్తలు నేడు అభిప్రాయపడుతున్నారు."

వ్యవసాయ సంస్కరణల పరిశీలకసంఘం కార్యదర్శి శ్రీ కె. మిత్రా క్రిందివిధంగా నేటొక ప్రకటన చేశారు:—

"కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల పరిశీలకసంఘం నేటి ఉదయం తొమ్మిదిగంటలకు మద్రాసు ప్రభుత్వ భవనంలో సమావేశమై శ్రీ టి. కె. దొరైస్వామిఅయ్యర్, శ్రీ కె. ఆర్. రామమూర్తి అయ్యర్, శ్రీ కె. గోవిందరాజులు నాయుడు, శ్రీ కె. జి. శివస్వామి, శ్రీ ఎస్. ఎస్. అయ్యర్లు తెలిపిన అభిప్రాయాలను పరిశీలించింది.

క్రింద పేర్కొనబడిన విషయాలు నేటి సమావేశంలో పరిశీలింపబడినవి.

(1) పట్టాదారులు, భూమిని కౌలుకు తీసుకొనే రైతులు వుండవలసిన సంబంధం; (2) బొంబాయి ప్రభుత్వం చేసిన చట్టాన్ని అనుసరించి రైతులు కొన్ని హక్కులు కల్పించడం; (3) వ్యవసాయంపై జీవించేవారికి సమానంగా ఫలసాయం ముట్టేటట్లు, ఎన్నుల విధానాన్ని వినియోగించుకోవడం. (4) వ్యవసాయ కూలీలకు కనీసపు వేతనాలను నిర్ణయించే నిమిత్తం మూడు సంవత్సరాలకొకసారి ఒక శాసనం చెయ్యడం; (5) రైతుల ఋణాలను రద్దుచెయ్యడం; (6) ప్రభుత్వ శాఖలలో పనిచేసేవారికి నూతన దృక్పథాన్ని అలవరచడం.

క్రింద పేర్కొనబడిన సభ్యులు సమావేశానికి హాజరైనారు.

శ్రీ జె. సి. కుమరప్ప (అధ్యక్షుడు) శ్రీ ఓమందూరు పెరుమాళ్ళస్వామిరెడ్డియార్, మిస్టర్ అమీర్ అలి, ఆచార్య ఎన్. జి. రంగా, శ్రీ ఎమ్. ఎల్. దంత్వాలా, శ్రీ కె. మిత్రా (కార్యదర్శి)

మాతృభాషలో విద్యాబోధ

ఇండియా ప్రభుత్వం సర్క్యులర్‌పై మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాసు, నవంబర్ 23—

విద్యాబోధ జరపవలసిన భాషగురించి తమ విధానాన్ని వివరిస్తూ ఇండియా ప్రభుత్వం పంపిన సర్క్యులర్‌పై నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు కొన్ని ప్రశ్నలవర్షం కురిపించారు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారి అధ్యక్షతను నేటిఉదయం సమావేశమయింది.

ఎనిమిదోతేదీ అంశాలపై చర్చ ప్రారంభించకపూర్వం శ్రీ రామకృష్ణరాజుగారు తాలిక్కడ లేని కాలంలో కౌన్సిల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించబడినందుకు సభ్యులను అభినందించారు.

కౌన్సిల్ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామి నాయుడుగారు దర్పణను సక్రమంగా జరిపించినందుకు డాక్టర్ వి. కె. జాన్ తన కృతజ్ఞత్వం ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు కూడా తన సంతోషాన్ని ప్రకటించడం తనకెంతో ఆహ్లాదకరంగా వున్నదని మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ వక్కాణించారు.

తదనంతరం ప్రశ్నోత్తరాలు ప్రారంభమైనవి.

"విద్యాబోధ జరపవలసిన భాష గురించి ఇండియా ప్రభుత్వం తమ తీర్మానాన్ని మద్రాసు ప్రభుత్వానికి పంపిందా?" అని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రశ్నించగా పంపినమాట వాస్తవమేనని విద్యాశాఖామంత్రి సమాధానం చెప్పారు.

"పిల్లలకు ప్రాథమికవిద్య వారి మాతృభాషలో జరగాలని ఇండియా ప్రభుత్వం సూచించలేదా?" అని ఆ సభ్యుడే తిరిగి ప్రశ్నించగా కేంద్రప్రభుత్వం ఆ సూచన చేసిందని, పరిపాలనరీత్యా సాధ్యమైనట్టైతే అట్టి సౌకర్యం చూపాలనికూడా సూచించబడిందని మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ వివరించారు.

"మద్రాసు ప్రభుత్వం తమ సూచనల్లో "ప్రాంతీయ భాష" అని ఉపయోగించినదొకటి 'మాతృభాష' అనిమార్చగలరా?" అన్న ప్రశ్నకు జవాబుచెబుతూ ఆవిషయమై ప్రభుత్వం యోచిస్తున్నదని అన్నారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు: కుమారా, కేంద్రప్రభుత్వం చేసిన సూచనల దృష్ట్యా "ప్రాంతీయ భాష"కు బదులు "మాతృభాష" అనే పదాలు ఉపయోగించే విషయమై జరిగిన తరవగలరా?

మంత్రి: ప్రాథమికపాఠశాలలలో పరిపాలనరీత్యా సాధ్యమైనట్లయితే మాతృభాషలోనే విద్య గరపవలసిందిగా ఇండియా ప్రభుత్వం సూచించింది. సెకండరీ స్కూళ్ళ గురించి ప్రస్తావించిన సభ్యులు "మాతృభాష"అని కాకుండా "ప్రాంతీయ భాష" అనే పదం పేర్కొన్నారు.

శ్రీ సూర్యనారాయణరావుగారు: ఇండియా ప్రభుత్వం పంపిన సర్క్యులర్‌ను ప్రకటించగలరా?

మంత్రి: పత్రికలు ఇదివరకలోనే ప్రచురించాయి కదా.

డాక్టర్ వి. కె. జాన్: చెన్నపురిలో ప్రాంతీయ భాష ఏది?

మంత్రి: ఇదివరకలోనే జవాబు చెప్పాను.

శ్రీ వి. భీమారావు: [illegible]

మంత్రి: ఆ ప్రశ్నే లేదు.

శ్రీ ఎస్. బి. ఆదిత్యన్: 12 ఏండ్లలోపు పిల్లలు రెండుభాషలను నేర్చుకోవాలనే సిద్ధాంతం వుండకూడదని ఇండియా ప్రభుత్వం నొక్కిచెప్పలేదా?

మంత్రి: దీనికి ప్రత్యేకంగా ప్రశ్నవేయాలి.

ట్యూషన్‌లు

ప్రైవేట్ ట్యూషన్లు గురించి శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి అవినాశిలింగంచెట్టియార్ జవాబుచెబుతూ ట్యూషన్ పద్ధతిని సంస్కరించాలనే ప్రభుత్వం యోచిస్తున్నదని అన్నారు. కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఉపాధ్యాయులు ట్యూషన్ చెప్పడంపై నిషేధం వుండదని, ట్యూషన్ పద్ధతిని దుర్వినియోగం చేయడం మాత్రం నిర్మూలించబడుతుందని వివరించారు.

అద్దెకంట్రోల్ చట్టం

ఏలూరులో అద్దెకంట్రోల్ చట్టం, ఆ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు పెట్టుకొన్న పెటిషన్ల విషయంలో ఉభయపక్షాలవారు చాలా యిబ్బందులకు గురిఅవుతున్నవిషయం ప్రభుత్వానికి తెలుసునా? అని శ్రీ మోతీ నారాయణరావుగారు ప్రశ్నించగా లేదని గృహనిర్మాణ శాఖామంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం సమాధానం చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు జవాబుచెబుతూ ఈ చట్టం క్రింద 1946 నాలుగు కేసులు, 1947 లో 94, 1948 లో జూన్ 30 వ తేదీ వరకు 48 కేసులు దాఖలుచేయబడినవని తెలియజేశారు.

లెజిస్లేచర్ సమావేశానికైన వ్యయం

శ్రీ ఎన్. ముత్తురంగ మొదలియార్ అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి డాక్టర్ రాజన్ బదులుచెబుతూ మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ, కౌన్సిల్ సంయుక్త సమావేశం ఏర్పాటు చేసినందుకుప్రభుత్వానికి రూ 2,84[illegible] లు వ్యయమైనవి అన్నారు.

సర్ ఆర్చిబాల్డ్ నై మద్రాస్ గవర్నర్ పదవి నుంచి విరమిస్తున్న సందర్భంలో రెండు సభల వారిని ఒకేమారు ఉద్దేశించి ఉపన్యసించడానికి పై సమావేశం ఏర్పాటు చేయబడిందని వివరించారు.

గడచిన ఆగస్టు 21 వ తేదీన కౌన్సిల్ సమావేశం జరిపినందుకు ప్రభుత్వం రూ 2,817-11-0 లు వ్యయపరచవలసి వచ్చిందని పేర్కొన్నారు.

కోఆపరేటివ్ సహకార, గృహనిర్మాణ సంఘంవారిచే నిర్మించబడుతున్న "గాంధీనగర్"కు ఈ నెల 28 వ తేదీన మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు శంకుస్థాపన చేస్తారు.

సహకార పద్ధతులపై వ్యవసాయం: రెండవ రోజున కుమరప్పకమిటీ విచారణ

భూమిపై యాజమాన్యంపోతే, సేద్యంపట్ల భారత కర్షకునికి మమకారం తగ్గుతుందని కొందరి వివరణ

మద్రాసు, నవంబర్ 23—

నేటి వుదయం ప్రభుత్వ భవనంలో తిరిగి సమావేశమైన కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల పరిశీలక సంఘం సభ్యులు ప్రముఖులు తెల్పిన విషయాలను పరిశీలించింది. కోయంబత్తూర్ వ్యవసాయ కళాశాలలో లోగడ ప్రొఫెసర్‌గా పనిచేసిన శ్రీ కె. సి. రామకృష్ణన్, శ్రీ సి. ఎస్. శ్రీనివాస మొదలియార్ (పయొనీర్ సిమెంటువారు), మద్రాసు వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ వి. రామచంద్రారెడ్డిగారు, డాక్టర్ జి. నాగన్నగౌడ్ (హోస్పేట) నేటి సమావేశంలో తమ అభిప్రాయాలను ప్రకటించారు.

ప్రొఫెసర్ రామకృష్ణన్ పరిశీలక సంఘానికి ఒక మెమోరాండం అందజేస్తూ క్రిందివిషయాలను పేర్కొన్నారు.

"భూమి మంచి, పెడుగులనుబట్టి, నీటి వరద రానుబట్టి, చివరకు పండించే పంటలనుబట్టికూడా వ్యవసాయవ్యయం మారుతూ వుంటుంది. అందువల్ల, వ్యవసాయ వ్యయాన్నిబట్టి పెద్దైనా విస్తీర్ణాన్ని నిర్ణయించేటప్పుడు, ఒకేరేటును గణనకు తీసుకొనకూడదు. ఈ సందర్భంలో మొత్తం వుత్పత్తి చెయ్యబడిన సరుకునుబట్టి, నికరాదాయాన్నే దృష్టిలో వుంచుకోవడం సముచితం.

"భూములకు సంబంధించిన సమస్యలను పరిశీలించే విచారణ సంఘాలలో వివిధవర్గాలకు ప్రాతినిధ్యముండడం అభిలషణీయమే కాని, కొద్దిమంది పెద్ద భూస్వాములు ప్రాబల్యం వహించే ప్రాంతాలలో ఈ సంఘాలు ప్రజాస్వామిక విధానాల ప్రకారం వ్యవహరించలేవు. ఆ పెద్ద భూస్వాముల దయాదాక్షిణ్యములపైన చిక్కినవారు ఆధారపడివుండడమే దానికి కారణం. మొత్తంమీద బంటీ బలవంతంమీటికాక, నికరాదాయానికి అనుగుణంగా సరసమైన శిస్తును నిర్ణయించడానికి విచారణ సంఘం అనుసరించదగిన నిష్పాక్షిక విచారణసంఘాలద్వారా వ్యవసాయ వ్యయాన్నికూడా లెక్క కట్టించాలి.

"సహకార పద్ధతులపై వ్యవసాయం ఒక్క పాలస్తీనాలో తప్ప మరెక్కడా ఫలప్రదమైనట్టు కనిపించదు. పాలస్తీనాలో స్థిరపడబోవాలనే అతికాంక్షతో ఎన్నికష్టాలైనా తెగించి ఎదుర్కొన్నా రక్కడి యూదులు ఆ విధానాన్ని అనుసరించి, చివరకు విజయం పొందారు. భారత దేశంలోని రైతులకు, యూదులకు చాలా భేదమున్నది. అందువల్ల ఆ పద్ధతి యిక్కడ అమలుజరపడం అనవసరం.

"భూములన్నీ చిన్న చిన్న గడ్డలుగా విభక్తములై వున్నవి కనుక, పెద్దయెత్తున సహకార పద్ధతుల ప్రకారం వ్యవసాయం ప్రారంభించడమే దీనికి నివారణోపాయమని వాదించనక్కరలేదు. ఇతరదేశాలలో వలెనే ఈదేశంలోకూడా నిర్బంధ పూర్వకంగా ఈ గడ్డలన్నిటిని ఏకం చెయ్యడం యుక్తంగాని, సహకార పద్ధతిని పెట్టుకుని కూర్చుంటే [illegible] తర్వాత, సహకార సంఘాలద్వారా [illegible] పద్ధతిని వ్యాప్తిచెయ్యడానికి కొంతకాలం ఎక్కువ సమయం పడుతుంది. మంచి విత్తనాలను కూడా సహకార సంఘాలద్వారానే పంపకం చెయ్యవచ్చు. ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి. [illegible] ధరంగా పరిగణించాలి.

"ఎరువుల దిగుమతులను ప్రభుత్వమే కంట్రోల్ చెయ్యాలి. అలా దిగుమతిచేసిన ఎరువులను కనీస ధరలకు అమ్మించాలి. దేశంలో వుత్పత్తి చెయ్యబడే తాళ్ళన్నీ ప్రభుత్వం ఎక్కువ ధర పెట్టి కొనాలి."

ప్రొఫెసర్ రామకృష్ణన్ క్రింది సంస్కరణలను సూచించారు.

(1) మొత్తం ఆదాయంలో కొంతభాగమును శిస్తు, నికరాదాయాన్నిబట్టి వసూలు విధించాలి.

(2) 30 సంవత్సరాల దీర్ఘకాలానికంతకు ఒకే ఒక రేటు వుండనవసరంలేదు.

(3) భూములపై మామూలుగా విధించేపన్ను మూటికి 12½ సంటులకు మించకూడదు.

(4) వ్యవసాయంపై 3,000 రూపాయలకు పైగా నికరాదాయం వచ్చేవారిపై మామూలు పన్నుమాత్రమేకాక, రేటువారీగా ఆదాయపు పన్నుకూడా విధించవచ్చు.

"త్వరపడి తీవ్ర సంస్కరణలకు పూనుకొన కూడదు"

అనంతరం శ్రీ సి. ఎస్. శ్రీనివాస మొదలియార్ తన అభిప్రాయం ప్రకటిస్తూ త్వరపడి తీవ్రమైన సంస్కరణలకు పూనుకొనకూడదని వక్కాణించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"జమీందారీలను రద్దు చెయ్యడంవల్ల, ఆహారోత్పత్తికి జమీందార్లు చేస్తున్న కృషి నష్టమైపోతుంది. ఆహారోత్పత్తికి విశేషించి ప్రయత్నించవలసిన సమయమిది. ఈ విషయంలో సంతృప్తికరమైన ఫలితాలను సాధించాలంటే, ప్రస్తుత జమీందారులకు, రైత్వారీ మిరాశీదారులకున్న హక్కులను యథాతథంగావుండాలి. భూమిని సాగుచేసే రైతులను ఫ్యాక్టరీలలోపనిచేసే కూలీలుగా పరిగణించకూడదు. నీటి వనరుల ప్రణాళికలను, మురుగు కాల్వల ప్రణాళికలను సత్వరమే అమలుపరచాలి. వ్యవసాయపరికరాలను రైతులకు సరసమైన ధరలకు అందజెయ్యాలి. వ్యవసాయ ఆదాయంపై వేరే పన్ను విధించకుండా, ఎకరానికి ఒక రూపాయ చొప్పున భూమిశిస్తు పెంచి, దాన్నివల్ల వచ్చే ఆదాయంపై అమ్మకం పన్ను విధిస్తే, రైతుల ఆదాయం హెచ్చుతుంది.

"ఇక, రైత్వారీయజమాని, భూమిని కవులుకు తీసుకొనే రైతు ఏదోవిధంగా ఒక ఒడంబడికకు వచ్చి, పంటను పంచుకోడం యుక్తం. రైతు ఏ విధంగాను నష్టపోకుండా వుండేటట్టు చూడాలి."

తనకు చాలా భూములున్నప్పటికీ రోజూ వెళ్ళి వాటిని తనిఖీచేస్తూ వుండడం తనకుఅలవాటుగావున్నదని శ్రీ మొదలియార్ వక్కాణించారు. వ్యవసాయవిధానంలోమార్పులను తప్పకుండావుండాలని కూడా ఆయన చెప్పారు.

"సహకారపద్ధతి ఆచరణీయంకాదు"

అనంతరం శ్రీ వి రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, ఇండియాలో సహకారపద్ధతులపై వ్యవసాయం విఫలంకాగలదని, భూములు లేనివారికి బంజరుభూముల విచ్చి సహకారవిధానాలప్రకారం సాగుచేయించడం అభిలషణీయమని, ప్రభుత్వ యాజమాన్యాన వ్యవసాయం చేయించడం కూడా తనికిష్టంలేదని, ఉద్యోగుల అంతగొందితనమే దానికి కారణమని ఉద్ఘాటించారు.

విచారణసంఘం అడిగిన ప్రశ్నలకు శ్రీ రెడ్డిగారు బదులు చెబుతూ, ఆహార పదార్థాలపై కంట్రోల్సు విధించినా యింకా యెక్కువగా మార్కెట్ వ్యాపారం జరిగినప్పుడే. కోటీశ్వరులైన కొందరు ఉద్యోగులు లాభిస్తున్నారని అన్నారు. గత విన కొద్ది సంవత్సరాలలో వ్యవసాయోత్పత్తి పెరిగిపోతుందని, పశువుల పరిస్థితికూడా హీనమైపోతున్నదని, సాగుచెయ్యడానికి వీలుగావున్న 20 లక్షల ఎకరాల బంజరు భూములను, జమీందారీల రద్దు మూలంగా లభించగల భూములను భూములులేని వారికిచ్చుటం తనకు సమ్మతమేననికూడా శ్రీ రెడ్డిగారు మరికొన్ని ప్రశ్నలకు సమాధానంగా అన్నారు.

శ్రీ ఆర్. నగన్నగౌడ్ ఒక మెమోరాండం అందజేస్తూ, భూమిని దున్నేవారే భూమిపై యాజమాన్యం వహించేటట్లు చెయ్యాలని, ప్రభుత్వ యాజమాన్యం కింద సమష్టి వ్యవసాయం జరిగేటట్లయితే, రైతుభాతుకులు యంత్రంలోని చక్రం కిందకు దిగుతుందని, భూమిపై యాజమాన్యం పోగానే, సేద్యంపట్ల భారత కర్షకునికి మమకారం, ఉత్సాహం తగ్గిపోతవని పేర్కొన్నారు. రైతులకు ఋణాలిచ్చిన వారికి ప్రభుత్వం బాండులిచ్చి, తర్వాత రైతులవద్దనుంచి ఆ డబ్బును ప్రభుత్వంవసూలు చేసుకోవాలని, వ్యవసాయదారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం పూనుకోవాలని కూడా ఆయన చెప్పారు.

అంతటితో నేటిప్రకటనం సమావేశం సమాప్తమయింది.

"ట్రేడ్ యూనియన్ పద్ధతులపై వ్యవసాయ కూలీల సంఘటన ఆవశ్యకత

కుమరప్ప కమిటీకి శ్రీ కె. జి. శివస్వామి మెమోరాండం

మద్రాసు, నవంబర్ 23—

వ్యవసాయ సంస్కరణల పరిశీలక సంఘం నేటి సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ భవనంలో సమావేశమై శ్రీ కె. జి. శివస్వామి, శ్రీ ఎన్. ఎన్. అయ్యర్‌లు తెలిపిన విషయాలను పరిశీలించింది.

కాత్తివాక్ వ్యవసాయదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. అయ్యర్ ఒక మెమోరాండం అందజేస్తూ యిలా పేర్కొన్నారు.

"వ్యవసాయ సంస్కరణలకు తలపెట్టడానికి ఇది అనువుకాదు; పైన ఈ సంస్కరణలను ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత కూడా నేడులేదు. ఆహారపదార్థాల కొరతమూలంగా నేడు దేశంలో తీవ్రమైన పరిస్థితి యేర్పడింది. అయినప్పటికీ శాసనవిర్మాణం జరిగితీరాలనే నిర్ణయం చేసేటట్లయితే, కనీసం మామూలు పరిస్థితులు నెలకొనేవరకైనా వేచి వుండడం అవసరం. భూమిని కవులుకు తీసుకొనే రైతుకు భూమిపట్ల ఎట్టిరమైన హక్కులు క్రమములు వుండకూడదని నా అభిప్రాయం. అతడు యజమానికింద పనిచేసే కూలి వంటివాడు మాత్రమే. కాకపోతే అతడు రావలసిన వేతనాన్ని ఒక్కొమారుగా తీసికొంటాడు."

అనంతరం దక్షిణభారత వ్యవసాయ కూలీల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. జి. శివస్వామి దీర్ఘమైన ఒక మెమోరాండమునందజేస్తూ, భూమిపై యాజమాన్యం వహించే పట్టాదారుకు, సేద్యంచేసే కృషీవలుడు సమానంగా ఫలసాయం ముట్టాలని మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూరు రామస్వామిరెడ్డియార్ సూచిస్తున్న విధానాన్ని నిశితంగా విమర్శించారు; ఆయన ఇలా పేర్కొన్నారు.

"ఏదో ఒక రూపంలో పెట్టుబడిపెట్టి, దానిమీద వచ్చే వడ్డీతోను లాభాలతోను పరాన్నభుక్కులవలె జీవించే వర్గప్రతినిధులే నేడు కాంగ్రెస్ సంస్థను నిర్వహిస్తున్నారు. శాసన సభలలోకూడా వీరికి పీఠాలు ముడుపు కట్టబడ్డాయి. వ్యవసాయదాయంపై పన్ను విధించేనిమిత్తం రెండు సంవత్సరాలక్రింద తయారు చెయ్యబడిన బిల్లును కాంగ్రెస్‌పార్టీ సమావేశం మూలన పడవేసిన విషయం విదితమే కదా. లోగడ రెవిన్యూ వ్యవసాయ శాఖలమంత్రిగా పనిచేసిన ప్రముఖుడు చాలా ఆశలు కొల్పాటు ఇక్కనలాలనుంచికూలీలను వెళ్ళగొట్టడానికా ఉపనిమిత్తం రెవిన్యూ మంత్రి చేయుతలపెటిన శాసనంకూడా నిషిపియ్యబడింది. వ్యవసాయాభివృద్ధి పేరుతో, భూమిపై యాజమాన్యంకహించే పర్రాసాయలు.—నిజంగా వ్యవసాయంతో ఎట్టిరమైన సంబంధం లేనివారికి ప్రభుత్వం దోసన్ను లిస్తున్నది వీరికే ప్రభుత్వం

(మిగతా 3 వ కాలంలో)

డాక్టర్ పట్టాభి 69 వ జన్మదినోత్సవం

చెన్నపురి 'రాజాజీ హాల్'లో

మద్రాసు, నవంబర్ 23—

జయపూర్ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారి 69 వ జన్మదినోత్సవం చెన్నపురిలో "రాజాజీ హాల్"లో నవంబర్ 24 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు ఆచార్య ఎన్. జి. రంగా (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు) అధ్యక్షతను జరుగుతుంది.

ఈ సందర్భంలో సభలో శ్రీయుతులు కామరాజ నాడార్, కె. మాధవమీనన్, కళా వెంకటరావు, బెజవాడ గోపాలరెడ్డి, మాగంటి బాపినీడు, ఎం. కె. ఏ. రెడ్డి, యు. వెంకటరావుగార్లు, మద్రాస్ షెరీఫ్ ప్రభృతులు ఉపన్యసించనున్నారు.

లయోలా కాలేజిలో

మద్రాసు, నవంబర్ 23—

లయోలా కాలేజి ఆంధ్ర విద్యార్థులు కాలేజీ హాస్టల్‌లో బుధవారంనాడు (నవంబర్ 24 వ తేదీ మధ్యాహ్నం 3-15 గంటలకు) డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం జరుపుతారు. ఈ సందర్భంలో జరిగే సభలో ఆచార్య రంగా ఉపన్యసిస్తారు.

టాపీ హాల్‌లో సాయంకాలం 4-15 గంటలకు లయోలా కాలేజీ హాస్టల్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగే సమావేశంలోకూడా ఆచార్య రంగా ప్రసంగిస్తారు.

విజయవాడలో

విజయవాడ, నవంబర్ 22—

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీ అనుటూరి కోటేశ్వరరావుగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"డాక్టర్ పట్టాభి గ్రంథాలయం యాజమాన్యాన మద్రాసు మంత్రి [illegible] గారి అధ్యక్షతను విజయవాడలో ఈ నెల 24 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం దిగువ కార్యక్రమం ప్రకారం జరుపబడుతుంది. 24 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఊరేగింపు జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు మునిసిపల్ హైస్కూలులో బహిరంగసభ జరుగుతుంది. రామగోపాల సత్రం వీధిలో 24 వ తేదీనుంచి 28 వ తేదీవరకు గానసభలు జరుగుతవి."

శ్రీ సీతారామ ఆశ్రమ మందిరం 12 వ ఆధ్యాత్మిక సభ శ్రీ శంకరానందస్వాములవారి అధ్యక్షతను ఈనెల 28 వ తేదీన గుళ్ళమూర్తిలో జరుగుతుంది.

1 వ పేజీ తరువాయి

[illegible] సాయుధ పోలీసుదళాలు నగరంలో గస్తీ తిరుగుతున్నారు.

రోడ్లకు అడ్డంగా పడివున్న చెట్లను, టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఎలెక్ట్రిక్ స్తంభాలను తొలగించవలసిందిగా సైనికదళాలకు ఉత్తరువు జారీచేయబడింది. మత కల్లోలం సమయంలో నిర్మాణం గావించబడిన హోంగార్డ్సు దళాలకు తోడుపడవలసిందిగా ఆదేశించబడింది.

తుపాను తగ్గుదల

బొంబాయి, నవంబర్ 23—

నిన్న కని విని ఎరుగనంతటి ఉద్ధృతమైన తుపానులో చిక్కిన బొంబాయి, నేటి ఉదయాన పూర్తిగా తుపాన్ తగ్గిపోవడంచేత ప్రశాంతి చేకూర్చుకుంటున్నది.

బొంబాయిలో వాతావరణ పరిశోధక కేంద్రం ఏర్పాటబడి ఇప్పటికి 110 సంవత్సరాలయింది. ఇంతకాలంలోనూ నిన్నటంత ఉధృతంగా గాలి ఎన్నడూ వీయలేదని, అనగా గంటకు దాదాపు 84 మైళ్ళవేగంతో గాలి వీచగలదని బొంబాయి ప్రజానీకానికి నిన్నటివరకు తెలియదనిచెప్పవచ్చు.

టెలిగ్రాఫ్, టెలిఫోన్, ఎలెక్ట్రిక్ తీగలన్నీ తెగిపోవడంచేత, ఇండియా అంతటిలోనికి అమిత సంచలనం కలిగిస్తున్న బొంబాయినగరం నిన్నటి దెబ్బకు దాదాపు ఒక శతాబ్దంక్రిందటిదానివలె వున్నది.

సైనిక దళాలను రావించి, నేటి ఉదయంనుంచి సైనిక దళాలలోని ఇంజనీరింగ్ దళాల సహాయంతో ముందు రోడ్లకు అడ్డంగా పడివున్న చెట్లను, స్తంభాలను బొంబాయి ప్రభుత్వం తీసివేయిస్తున్నది.

నిన్న ఉదయం 11 గంటలకు [illegible] రావలసిన ఫ్రాంటియర్ మెయిల్ నేటి ఉదయం 6.30 గంటలకు వచ్చింది.

లండన్‌లో నవంబర్ 21 వ తేదీన బయలుదేరి నిన్న ఇక్కడికి చేరవలసిన ఎయిర్ ఇండియా విమానం నిన్న ఇక్కడికి రావడానికి వీలులేనందున కరాచీ వెళ్ళింది. అక్కడినుంచి అది ఎప్పుడు ఇక్కడికి రాగలదో చెప్పడం కష్టం.

నేటి ఉదయం వెలువడిన "టైమ్సు ఆఫ్ ఇండియా" పత్రిక తుపాన్‌నుగురించివ్యాఖ్యానిస్తూ, ఇంతగా బొంబాయినగరం స్తంభించి పోవడం ఇంతకు ముందెన్నడూ కని విని యెరుగమని వివరించింది.

ఫ్యాక్టరీలు, రైలు మార్గాలు మాత్రమేగాక తుదకు బొంబాయిలోని ఆల్ ఇండియా రేడియో కేంద్రంకూడా స్తంభించిపోయింది.

ఆస్తిపాస్తులకు విశేషంగా నష్టం సంభవించి వుండవచ్చు. ఇంతవరకు చేరిన సమాచారాన్ని బట్టి ఇండ్లు కూలిపోవడంచేత ఏడుగురు మరణించినట్లు, 100 మందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

మరణించినవారిలో ఒక స్త్రీ వున్నది. గవర్నమెంట్ హౌస్‌లోని ఒక బంగళా కప్పుకూడా ఎగిరిపోయింది.

ట్రాములు, ఎలెక్ట్రిక్ రైళ్ళు, బస్సులు నేడు కూడా నడవడంలేదు.

టాటా ఎలెక్ట్రిక్ కేంద్రంనుండి తిరిగి సరఫరా చేయబడినదే ట్రాములు ఎలెక్ట్రిక్ రైళ్ళు నడవడం జరుగదని, విద్యుత్ తిరిగి సాగుచేసేందుకు అనేకమంది ఇంజనీర్లు రావించబడినారని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

మలయా కల్లోలం:

ఇపోకు దక్షిణంగా కమ్యూనిస్టుల కాల్పులు

అయిదుగురికి గాయాలు

సింగపూర్, నవంబర్ 22—

ఇపోకు దక్షిణంగా 10 మైళ్ళ దూరంలోని గోపెంగ్ దగ్గర ఒక క్రైస్తవ కోసం ఫోటోగ్రాపులు తీయించుకొంటున్న సామూహం పై కొంతమంది చైనీస్ కమ్యూనిస్టు విప్లవకారులు కాల్పులు జరపడం ఫలితంగా ముగ్గురు మలయా పిల్లలు, ఒక చైనీస్ స్త్రీ, ఒక భారతీయుడు, ఒక భారతీయ స్త్రీ గాయపడ్డారని తెలుస్తున్నది.

కాల్పులు జరిపినపిమ్మట విప్లవకారులు పారిపోయారు.

ఇపోకు దక్షిణంగా తొమ్మిది మైళ్ళ దూరంలోని ఫోటోగ్రాఫర్ స్టూడియో పైన విప్లవకారులు ఒక బాంబు వేశారు. అయితే ఎవరూ గాయపడలేదు.

డన్‌కర్క్‌లో ఫ్రెంచి రేవు కార్మికుల సమ్మె

కార్యదర్శి అరెస్టు మూలంగా విరమణ నిర్ణయంలో మార్పు

పారిస్, నవంబరు 22—

సమ్మె విరమించి, తిరిగి పనిలో ప్రవేశించడానికి నిన్న రాత్రి నిర్ణయించుకొన్న 800 మంది డన్‌కర్క్ రేవు కార్మికులు నేడు తమస్థానిక కార్యదర్శిని పోలీసులు అరెస్టుచెయ్యడంవల్ల ఆకస్మికంగా నేడు కూడా సమ్మెను కొనసాగించడానికి నిశ్చయించారు.

పనిచేసే విషయంలో కార్మికులకుగల హక్కులో జోక్యం కలిగించుకొన్నారనే నేరం అతనిపై ఆరోపించబడింది.

ట్యునీషియానుంచి ప్రత్తి, ధాన్యరాసిన్ని గొని వచ్చిన బెల్జియం నౌకనుంచి ఫ్రెంచి ఉత్తరాఫ్రికా సైనికులు సరుకును రేవులో దింపారు.

రేవులోను, పట్టణంలోనుకూడా ఫ్రెంచి పోలీసులు గస్తీ తిరుగుట్లు జరిపారు.

కోర్ఫు అఖాతంలో బ్రిటిష్ నౌకల నష్టం

ఆల్బేనియా వాదంపై హేగ్ న్యాయస్థానంలో నౌకాదళాధిపతి విచారణ

హేగ్, నవంబర్ 22—

కోర్ఫు అఖాతంలో బ్రిటిష్ నౌకలు మందుగుండు తగిలి శైథిల్యంకావడం ఫలితంగా ఆల్బేనియా బ్రిటన్‌ల మధ్య రేగిన వివాదాన్ని విచారిస్తూన్న అంతర్జాతీయ న్యాయస్థానంలో నౌకాదళాధిపతి ఇ. ఆర్. డి. స్పోర్డర్ నేడు సాక్ష్యమిస్తూ గనులు కుదిరివేసిన అఖాతంలో ఇట్టిప్రమాదం సంభవించడానికి ఇదే తొలిసారి అన్నారు.

ఆ గనులలైనా నీటిలో కొట్టుకువచ్చి వుండవచ్చునన్న ఆల్బేనియావాదం అసంబద్ధమైనదన్నారు. కేవల గనులవల్ల ప్రమాదం అసంభవమనికూడా అతడు అన్నారు.

ప్రబోధక చిత్రాలద్వారా విద్యాబోధ

శ్రీ కపిల కాశీపతిగారి సూచన

మద్రాసు, నవంబర్ 20—

బ్రిటిష్ ప్రజల ఐహికజీవనాభివృద్ధికి ఇంగ్లండులో విద్యాప్రబోధక చిత్రాలు ఏ విధంగా వినియోగించబడుతున్నవీ వివరిస్తూ, శ్రీ కాశీపతిగారు (మద్రాసు ప్రభుత్వం బ్రాడ్‌కాస్టింగ్ శాఖలో స్పెషల్ ఆఫీసర్) గడచిన బుధవారం సాయంకాలం దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలి కార్యాలయంలో ప్రసంగించారు. మద్రాసు ప్రభుత్వం కోరికపై శ్రీ కాశీపతిగారు విదేశాలలో పర్యటనచేసి అక్కడ విద్యాప్రబోధక చిత్రాల నిర్మాణానికి సంబంధించిన విషయాలను పరిశీలించి ఇటీవలనే చెన్నపురి తిరిగి వచ్చారు.

శ్రీ కాశీపతిగారు తమ ప్రసంగ క్రమంలో బ్రిటిష్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్ మున్నగు ముఖ్య సంస్థలవారితో తాను జరిపిన సంభాషణలను వివరించారు. ఇంగ్లండులో ప్రబోధక చిత్రాలవల్ల కలుగుతున్న విశేష ప్రయోజనాలను వివరించి, ప్రచారానికేకాకుండా ఐహికజీవనాభివృద్ధికికూడా అవి ఉపయోగపడుతున్నవని ఉద్ఘాటించారు.

ఇండియా ప్రస్తుతలెక్కల్లో నూటికి 88 మంది నిరక్షరాస్యులైన ఈ దేశంలో ఆకర్షణీయమైన చిత్రాలద్వారా ప్రజల విజ్ఞానాభివృద్ధికి కృషి సాగించవచ్చునని అన్నారు. పెద్ద అఖిల గ్రామాలలో నివసిస్తున్నప్రజలకు పౌరధర్మాలు, జీవన ప్రమాణాభివృద్ధికి తాము నిర్వహించవలసివున్న విధులు వివరించడానికి మొబైల్ యూనిట్‌లను (ఏ గ్రామానికయినా వెళ్ళి చిత్రప్రదర్శనలుజరపగల సిబ్బంది) ఏర్పరచాలని సూచించారు. విద్యాభివృద్ధికి, సాంస్కృతికాభివృద్ధికి కృషిచేసే నిమిత్తం ఒక ఫిలిం సంస్థను నెలకొల్పడంకూడా అవసరమని అన్నారు.

ఈ సమావేశానికి శ్రీ కె. సుబ్రహ్మణ్యం (ఫిలిం డైరెక్టర్) అధ్యక్షత వహించారు.

చెన్నరాజధానిలో గోధుమల నిల్వపరిస్థితి

మద్రాసు, నవంబర్ 22—

చెన్నరాజధానిలో ప్రస్తుతం 10,913 టన్నుల గోధుమలు నిల్వవున్నవి. ఇవి రెండునెలల వాడుకకు సరిపోగలవు. త్వరలో ఉత్తరదేశం నుంచి గోధుమలు చేరనున్నవి. అందువలన వరియన్నానికి అలవాటుపడినవారికి ఇప్పటి రేషన్ ఏర్పాట్ల ప్రకారం గోధుమలు ఇస్తూనేవుంటారు.

చైనీస్ కమ్యూనిస్ట్ సేనల పునర్విజృంభణ

పీపింగ్‌కు సింహద్వారమైన హోపే రాజధాని పావోటింగ్ ఆక్రమణ

వక్రబంధాన్ని తప్పించుకోడానికి సుచౌలో ప్రభుత్వ సైనికదళాల తుది యత్నం

షాంఘై, నవంబర్ 22—

చైనా గ్రేట్‌వాల్‌గుండా దక్షిణదిశగా విజృంభించడానికి కమ్యూనిస్టు సేనలు బ్రహ్మాండమైన సన్నాహాలు చెయ్యటంతో ఉత్తర చైనా యుద్ధంలో కొత్త ఘట్టం ప్రారంభం కాగలదని టీన్‌స్టీన్‌నుంచి ఇక్కడకు నేడు చేరిన వార్తలు సూచిస్తున్నవి.

చైనీస్ కమ్యూనిస్టు బలాలు హోపే రాజధానీ నగరం పావోటింగ్‌ను వశపరచుకొన్నవని శాన్‌ఫ్రాన్సిస్కోలో వినిపించిన ఒక కమ్యూనిస్టు రేడియోవార్త తెలుపుతున్నది. పావోటింగ్, టీన్‌స్టీన్ ప్రాంతంలోని పీపింగ్‌కు సింహద్వారమని చెప్పవచ్చు.

పావోటింగ్, పీపింగ్‌కు నైరుతిదిశను రమారమి 90 మైళ్ళదూరంలోవుంది. ఈ నగరాన్ని ఖాళీచేసినట్లు చాంగ్‌కై - షేక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

చైనీస్ ప్రభుత్వసేనలు టుంగ్‌కౌకు తూర్పున జనరల్ లిన్‌పియావో నాయకత్వంలోని కమ్యూనిస్టు సైన్యాలపై ముట్టడి జరిపి, చైనా గ్రేట్‌వాల్ (కుడ్యం) ప్రక్కనున్న సాన్‌హౌకు తిరోగమించ చేసినవని టీన్‌స్టీన్ చేరిన వార్తలు తెలుపుతున్నవి.

టుంగ్‌కౌ, పీకింగ్‌కు 18 మైళ్ళదూరంలో వుంది.

చాంగ్‌కై - షేక్ సేనలు పెద్దపెట్టున ముట్టడి జరపడానికి ఈ ముట్టడులే నాందికాగలవని చైనీస్ పరిశీలకులు అంటున్నారు.

సుచౌ రంగంలో భీషణ సమరం

నాన్‌కింగ్‌కు వాయవ్యంగా 200 మైళ్ళ దూరంలోని సుచౌకు తూర్పు, దక్షిణ దిశలలో ప్రభుత్వ కమ్యూనిస్టు సైనిక దళాలమధ్య అతి భీషణమైన సమరం రేగుతున్నది.

జనరల్ హువాంగ్ పోటావో నాయకత్వాన ప్రభుత్వబలాలు సుచౌకు తూర్పున కమ్యూనిస్టులపై ఎదురుముట్టడి జరుపుతున్నవి. వీటి సహాయానికి మరి రెండు దళాలను ప్రభుత్వ సైన్యాధికారులు పంపారు.

ఈ దళాలు కమ్యూనిస్టులనుంచి అతితీవ్రమైన ప్రతిఘటన నెదుర్కొంటున్నవని, సుచౌకు తూర్పున కమ్యూనిస్టు సేనలు ప్రతిఘటిస్తున్న ప్రభుత్వ బలాలకు వక్రబంధ ప్రమాదం తప్పదని నాన్‌కింగ్‌లోని పరిశీలకులు అంటున్నారు.

గత 24 గంటలలోను సుచౌకు తూర్పు, దక్షిణ దిశలలో రేగుతున్న యుద్ధం తిరిగి క్షిప్రత్వరూపం ధరించినదని చైనీస్ ప్రభుత్వ రక్షణశాఖా మంత్రివర్గం ప్రకటిస్తున్నది.

కమ్యూనిస్టులు సుచౌకు తూర్పున 38 మైళ్ళ దూరంలో విన్‌చువాంగ్ దగ్గర ప్రభుత్వ బలాలపై సాగిస్తున్న ముట్టడిలో మరి ఆరుదళాలను ప్రవేశపెట్టారని చైనీస్ ప్రభుత్వరక్షణశాఖా మంత్రివర్గం నేడు ప్రకటించింది.

విన్‌చువాంగ్‌కు పడమట 12 మైళ్ళదూరంలోని టసుచియా, చాంగ్‌చియాలో, పెంగ్‌చియాలో పట్టణాలను ప్రభుత్వబలాలు తిరిగి వశపరచుకొన్నవని చైనీస్ ప్రభుత్వ రక్షణ మంత్రివర్గం చేసిన మరొక ప్రకటన తెలుపుతున్నది.

అయితే, ఈ ప్రకటననుబట్టి విన్‌చువాంగ్ చుట్టూ కమ్యూనిస్టులు ఇంకా వున్నారనీ, ప్రభుత్వ సైన్యాధికారులు రెండురోజుల క్రితం ప్రకటించినట్లు ఉత్తరదిశగా పారిపోలేదనీ తెలుస్తున్నది.

ఉత్తర మంచూరియాలో ఇప్పటివరకున్నదనీ టీన్‌స్టీన్‌లోని చైనీస్ ప్రభుత్వసేనాని జనరల్ చియా చుంగ్‌టింగ్ నేడు అన్నారు.

కమ్యూనిస్టులతో రాజీ సంభాషణలు

ప్రభుత్వోద్యోగులలో ఇద్దరు ముఖ్యుల సూచన

నాన్‌కింగ్, నవంబర్ 21—

చైనీస్ కమ్యూనిస్టులతో సమాధానపడడానికి రాయబారాలు ప్రారంభించడం సముచితమని చాంగ్‌కై-షేక్ ప్రభుత్వంలోని అతి ముఖ్యమైన ఉద్యోగులు ఇద్దరు అన్నారు.

వీరిలో ఒకరు జనరల్ చాంగ్ చిచుంగ్ (వాయవ్య చైనాలోని చైనీస్ సర్వ సేనాని). మరొకరు కోమింగ్‌టాంగ్ కేంద్రకార్యవర్గ సభ్యుడు షావోలిజీ.

సుచౌ యుద్ధంలో విజయం తిరిగి కమ్యూనిస్టు బలాల వైపు మొగ్గడంతోనే—కమ్యూనిస్టులతో రాజీ సంభాషణలు పునఃప్రారంభించడం సముచితమని వీరు అన్నారు.

1946 లో మిస్టర్ జార్జిమార్షల్ మధ్యవర్తిత్వం నెరపడానికి యత్నించినపుడు కమ్యూనిస్టులతో రాయబారాలు నడిపిన ప్రభుత్వ ప్రతినిధివర్గంలో వీరు ఇద్దరు వున్నారు.

అమెరికానుంచి తక్షణ సహాయం అందే సూచనలు ఏమీలేనందువల్లను, ఆ సహాయం లేని పరిస్థితిలో ప్రభుత్వసేనలకు గెలుపు అసంభవమని భావిస్తున్నందువల్లను వీరు ఈ విధంగా ప్రతిపాదించారని తెలుస్తున్నది.

అయితే, కమ్యూనిస్టులతో ఎట్టి సమాధాన ప్రసక్తిలేకుండా పోరాటం సాగించడానికే జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ నిశ్చయించుకొన్నాడని విశ్వసనీయ వర్గాలవారు అంటున్నారు.

ప్రభుత్వోద్యోగులలో రాజీ తాపత్రయాన్నిబట్టి చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి పరాజయం తప్పదనే భావం అనేకులలో వ్యాపించివున్నట్లు సూచన అవుతున్నది.

చైనీస్ కమ్యూనిస్టులకు 300 విమానాలు కలవనీ, వీటికి అవసరమైన వైమానికుల శిక్ష

వాషింగ్టన్‌కు మార్షల్ రాక

విదేశాంగ విధానాన్నిగురించి ట్రూమన్‌తో చర్చ

వాషింగ్టన్, నవంబర్ 22—

పారిస్‌నుంచి నేడు ఇక్కడకు విమానంలో వచ్చిన అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో అమెరికా విదేశాంగ విధానాన్ని గురించి సమీక్షిస్తారని తెలుస్తున్నది.

అమెరికా ప్రెసిడెంటుగా తిరిగి ఎన్నుకోబడిన పిదప ప్రెసిడెంట్ ట్రూమన్‌తో మిస్టర్ మార్షల్ దర్శించడానికి ఇదే మొదటిసారి.

ఫ్లారిడానుంచి తిరిగి వచ్చిన ప్రెసిడెంట్ ట్రూమన్, మిస్టర్ మార్షల్‌ను విమానాశ్రయం దగ్గర కలుసుకున్నారు.

పారిస్‌లో జరుగుతున్న మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలను గురించి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ఇంతవరకు తర్జన భర్జనలు జరిగిన పెక్కు సమస్యలపై చాలమటుకు సమాధానం కుదిరిందనే నేను తలపోస్తున్నా" నని మిస్టర్ మార్షల్ అన్నారు.

మిత్రరాజ్యసమితి సమావేశాలకు తిరిగి వెడతారా అని ప్రశ్నించగా తనకు తెలియదన్నారు.

'ఆదర్శప్రాయుడైన హిందువు'

చెన్నపురిసభలో మాలవ్యాజీకి ప్రముఖుల జోహార్లు

మద్రాసు, నవంబర్ 20—

నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో స్వర్గీయ పండిత మదనమోహన మాలవ్యాకు జోహార్లు అర్పిస్తూ, శ్రీ ఎమ్. వి. గణపతి, కె. ఎస్. రామస్వామి, ఎస్. భాష్యం ప్రభృతులు ప్రసంగించారు. మదనమోహన మాలవ్యా వర్ధంత్యుత్సవసందర్భంలో జరిగిన ఈ సభకు శ్రీ ఎస్. శ్రీనివాస అయ్యర్ అధ్యక్షత వహించారు.

ఆదర్శప్రాయుడైన హిందువుగా జీవించాడని మాలవ్యాజీకి శ్రీ శ్రీనివాస అయ్యర్ జోహారులు అర్పించారు. గాంధిమహాత్ముడు రాజకీయాలలో ప్రవేశించకపూర్వం నుంచి కూడా మాలవ్యాజీ స్వాతంత్ర్య పోరాటంలో నాయకత్వం వహించాడని, మహానాయకుడని అందరిచేత ఆయన మన్ననలు పొందినవాడని ఉద్ఘాటించారు.

విద్యావ్యాప్తికి మాలవ్యాజీ చేసిన మహత్తర కృషి గురించి శ్రీ ఎమ్. వి. గణపతిగారు, ఆయన సాధించిన మన విజయాలు గురించి శ్రీ కె. ఎస్. రామస్వామిశాస్త్రి శ్రీ ఎస్. భాష్యం ప్రసంగించి ఆ మహానాయకుని అడుగుజాడలలో నడవవలసిందిగా భారత ప్రజానీకానికి విజ్ఞప్తిచేశారు.

కాశీ హిందూ విశ్వవిద్యాలయం పేరును కాశీ విశ్వవిద్యాలయంగా మార్చరాదని ఒక తీర్మానం చేశారు.

ప్రాథమిక విద్య

మద్రాసు, నవంబర్ 21—

మద్రాస్ కార్పొరేషన్ వసూలుచేస్తున్న విద్యా పన్నుతో పరిసమానమైన మొత్తాన్ని తమకు విరాళంగా మంజూరు చేయవలసిందని కార్పొరేషన్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

ప్రస్తుతం ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నది. చెన్నపురిలో పిల్లలకు ప్రాథమిక విద్య గరిపే బాధ్యతను పూర్తిగా స్వీకరించవలసిందని, లేనిపక్షంలో విద్యాపన్ను క్రింద వసూలయ్యే మొత్తానికి సరిపోను గ్రాంటు మంజూరు చేయవలసిందని కార్పొరేషన్ ఇదివరలో ప్రభుత్వాన్ని కోరిన సంగతి పాఠకులకు విదితమే.

మద్రాస్, నవంబర్ 22—

శ్రీ వేముల కూర్మయ్యగారు (గ్రామోద్ధరణ శాఖామంత్రి) నవంబర్ 28 వ తేదీ రాత్రి 7-40 గంటలకు కుర్దారోడ్ ప్యాసింజర్‌లో మద్రాసు నుంచి బయలుదేరి 24 వ తేదీ ఉదయం 5-58 గంటలకు ఏలూరు చేరుకుంటారు. అక్కడ జరిగే డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవ సభకు శ్రీ కూర్మయ్యగారు అధ్యక్షత వహిస్తారు. తరవాత 25 వ తేదీ ఉదయం 8.05 గంటలకు ఆయన చెన్నపురి చేరుకుంటారు.

"మిత్రదేశాలను సాయుధం చెయ్యాలి"

కమ్యూనిజం నిరోధానికి అమెరికన్ కార్మికుల సూచన

వాషింగ్టన్, నవంబర్ 22—

కమ్యూనిస్టుల దురాక్రమణోద్ధతిని ప్రతిఘటించే నిమిత్తం యూరప్, ఆసియాలలోని మిత్రదేశాలను యునైటెడ్ స్టేట్స్ సాయుధం చెయ్యాలని అమెరికన్ కార్మికుల ఫెడరేషన్ కమిటీ నేడు ప్రకటించింది.

యూరప్, ఆసియాలలో సంభవిస్తున్న సంఘటనల పరిణామాన్ని అమెరికా చూస్తూ ఊరుకోరాదని, బెర్లిన్ దిగ్బంధం తొలగేవరకు రష్యాతో వాణిజ్యం నిలిపివేయాలనీ కూడా ఈ కమిటీ తన ప్రకటనలో అన్నది.

జాపనీస్ యుద్ధనేరస్థులు

శిక్షలకు మిత్రరాజ్యాలకంట్రోలు సంఘంవారి ఆమోదం

ఇండియన్ ప్రతినిధి అసమ్మతి

టోకియో, నవంబర్ 22—

జపానులోని మిత్రరాజ్య కంట్రోలు సంఘం ప్రతినిధులలో ఇండియన్ ప్రతినిధితప్ప మిగిలిన వారందరు జాపనీస్ యుద్ధనేరస్థులపై అంతర్జాతీయ సైనిక న్యాయస్థానంవారు విధించిన శిక్షలను ధ్రువపరిచారు.

సైనిక న్యాయస్థానంలోని ఇండియన్ జస్టిస్ ఆర్. బి. పాల్ జాపనీస్ యుద్ధనేరస్థులు నిర్దోషులనీ, వారిని విడుదలచెయ్యాలనీ ఇచ్చిన తీర్పును ఈ సంఘంలోని ఇండియన్ ప్రతినిధి బలపరిచారు.

ఈ శిక్షలలో ఏవైనా మార్పులువుంటే జనరల్ మెకార్థర్ ముందువారంలో ప్రకటించగలరు.

సాయుధ బలాభివృద్ధికి పాకిస్థాన్ తాపత్రయం

రావల్పిండి, నవంబర్, 22—

పాకిస్థాన్ గవర్నర్ జనరల్ క్వాజా నజీముద్దీన్ నేడిక్కడ పెద్ద బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, అన్నింటికంటె దేశరక్షణ కార్యాలకు పాకిస్థాన్ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధవహిస్తున్నదని చెప్పి, ప్రజలు విరివిగా సాయుధ బలాలలో చేరాలని ఉద్బోధించారు.

ఇంకా యిలా అన్నారు:

"పాకిస్థాన్‌కు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాశ్మీరు మాత్రమే. సంవత్సరం క్రిందట ఆ సమస్య ఎలా వున్నదో ఇప్పటికీ అలాగే వుంది.

"ప్రపంచ శాంతిదృష్ట్యా, కాశ్మీరులో ప్లెబిసైట్‌ను స్వేచ్ఛగా, నిష్పక్షికోణం లేకుండా జరపడం మంచిది. ఈ విధంగా చెయ్యవలసిందని ఇండియన్ నాయకులకు నా హితవు:"

నేడు నజీముద్దీన్, ఆజాద్ కాశ్మీరు ప్రభుత్వ నాయకుడు చౌద్రీ గులామ్ అబ్బాస్‌కు దర్శనమిచ్చాడు. కాశ్మీర్ యుద్ధరంగంలో తాజాపరిస్థితిని, సంవత్సరం క్రిందనుంచి పూంఛ్ రంగంలోగల వక్రబంధాన్ని ఇండియన్ సైనికులు విధ్వంసం చేసిన సంగతిని ఇతడు గవర్నర్ జనరల్‌కు తెలియ చేశాడని అంటున్నారు.

పారిశ్రామిక ప్రజాస్వామ్యం

లాభాల పంపకం సూత్రానికి అన్నివర్గాల సమ్మతి శుభసూచకమని జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటన

లక్నో, నవంబర్ 22—

కార్మిక సమస్యల కేంద్రసలహాసంఘం మూడు రోజులుగా జరుపుతున్న సమావేశాలు నిన్నటితో పూర్తి అయినవి.

లాభాల పంపకం సమస్యను పరిశీలించవలసిందిగా నరసమైన వేతన నిర్ణయ సంఘాన్ని కోరడానికి తీర్మానించబడింది.

సలహా సంఘం చర్చలలో జీవన వ్యయ ప్రమాణానికి అనుగుణంగా వేతనాలను నిర్ణయించవలసిన ఆవశ్యకతను కార్మిక ప్రతినిధులు పదే పదే హెచ్చరించారు.

సలహాసంఘ సమావేశాన్ని ముగింపుచేస్తూ అత్యంతవివాదగ్రస్తమైన లాభాల పంపకం సమస్యపై సలహాసంఘం అంతిమనిర్ణయానికి రాజాలకపోయినప్పటికీ, ఉభయప్రతినిధివర్గాల మధ్య స్వేచ్ఛగా జరిగిన చర్చలవల్ల కొంత ప్రయోజనం కలుగకపోలేదని ఇండియా కార్మిక మంత్రి శ్రీ జగజీవనరామ్ అన్నారు.

ఈ సందర్భంలో కార్మిక ప్రతినిధులను సంబోధిస్తూ శ్రీ జగజీవనరామ్ ఇంకా ఇలా అన్నారు:-

"ప్రభుత్వం ఎంతమాత్రం ఒత్తిడి పెట్టకుండానే లాభాల పంపకం సూత్రాన్ని మీరు ఆమోదించారు, నా మటుకు నాకు ఇది పారిశ్రామిక ప్రజాస్వామ్య మహోదయ చిహ్నంగా కానవస్తున్నది. మనలక్ష్యమైన కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్ సంస్థాపనకు పారిశ్రామిక ప్రజాస్వామ్యం ద్వారా మన మందరం కృషి చేయవలసి వుంటుంది.

"సమస్త దేశ సౌభాగ్యందృష్ట్యా, ప్రజా శ్రేయస్సుదృష్ట్యా మాత్రమేగాకుండా మీసౌభాగ్యం దృష్ట్యాకూడా మీ సహకారమే అత్యంత ముఖ్యమైనదని నేను ఆదినుంచి విశ్వసిస్తున్నాను. కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్ లక్ష్యసాధనకు సాధనమైన పారిశ్రామిక ప్రజాస్వామ్యాన్ని పరిణతి పొందించడంలో మీ సహకారాన్ని గురించిన నా ఆశలన్నీ ఫలప్రదం కాగలవని నేను విశ్వసిస్తున్నాను."

ఇండియా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధి, కందూభాయ్‌దేశాయ్ మాట్లాడుతూ ఆహారపదార్థాల ధరలు పెరగడం ద్వారా ఏర్పడుతున్న పరిస్థితిని ఎదుర్కోడానికిగాను ఆహారపదార్థాల ఖరీదులో కొంత భరించడంద్వారా చౌకగా కార్మికులకు ధాన్యాదులు దొరికేటట్లు చూడాలని సూచించారు.

ఈ విషయమై తాను గట్టిగా ఇప్పుడు హామీ నివ్వలేకపోయినప్పటికీ, ఈ సూచనపట్ల యజమానుల ప్రతినిధులవైఖరిని, కార్మిక ప్రతినిధుల వైఖరిని తెలుసుకోవాలని కుతూహలపడుతున్నానని అన్నాడు.

ఇది సమంజసమైన సూచనయని, ఇన్‌ఫ్లేషన్ నివారణకు చాలావరకు ఇది తోడుపడగలదని వారు అన్నారు.

తదనంతరం గత మే మాసంలో నియమించబడిన లాభాల పంపకం సమస్య విచారణసంఘ నివేదికపై చర్చ జరిగింది. ఈ నివేదికపై తమ తమ అభిప్రాయాలను నిన్ననే యజమానుల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు వెల్లడించారు.

కొంత తడవు చర్చ జరిపినప్పటికీ ఈ సమస్యలపై సభ్యులందరు ఏకాభిప్రాయానికి రాజాలకపోయినందున ఈ సమస్యను నిన్న నియమించబడిన నరసమైన నిర్ణాయక సంఘానికి ప్రతిపాదించాలని తుదకు తీర్మానించబడింది.

అన్నివర్గాలకు, మతాలకు వర్తించే నియమ నిబంధనలు

రాజ్యాంగ విధానం ముసాయిదాలో చేర్చిన కొత్త క్లాజు

న్యూఢిల్లీ, నవంబర్ 23—

దేశంలో అన్నివర్గాలకు మతాలకు వర్తించే రీతిగా నియమనిబంధనలను ఏర్పరచాలనే క్లాజును నవభారత రాజ్యాంగ విధానం ముసాయిదాలో చేర్చడానికి యూనియన్ రాజ్యాంగ పరిషత్తు సభ్యులు నేడు ఆమోదించారు.

ఈ క్లాజును మిస్టర్ మహబూబ్ ఆలీ బేగ్, మిస్టర్ పోకర్ సాహెబ్, మిస్టర్ హుస్సేన్ ఇమాం ప్రతిఘటిస్తూ కొన్ని సవరణలను ప్రవేశపెట్టారు. వివిధ మతాలకుచెందిన ప్రజలకు, వారివారి మత సూత్రాల ప్రకారం నడచుకోడానికిగల హక్కుకు భంగపాటు కలగకూడదనే భావమే ఈ సవరణలలో కలదు.

మిస్టర్ బేగ్ ఇలా అన్నారు:—

"మత ప్రాతిపదికతో సంబంధంలేని వ్యవస్థను అనుసరిస్తున్నామని చెప్పుకుంటూ ప్రజలలో అన్ని సంఘాలకు వర్తించేలాంటి నియమ నిబంధనల ఏర్పాటు విషయమై శాసనం చేయడానికి పూనుకోడం సముచితంకాదు. పైగా ఇట్టి వ్యవస్థలో అన్ని సంఘాలవారికి వారివారి మత ధర్మాలను అనుసరించడానికి స్వాతంత్ర్యం వుండాలి.

శ్రీ కె. ఎం. మున్షీ:—ఇండియాను వ్యక్తపరచాలని, దానివలనకలిగే సౌకర్యాలను కొన్ని వర్గాలుకాక దేశం అంతా అనుభవించాలని మనం ఆశిస్తే, ఆ ధ్యేయ సిద్ధికి ఇట్టి క్లాజును చేర్చడం అత్యవసరం. మన సంఘం నానాటికి అభ్యున్నతి చెందుతున్నప్పుడు జాతిని దృఢపరచడానికి, జాతిలో ఐకమత్యం చేకూర్చడానికి మనం యత్నించాలి అందువలన దేశం మొత్తానికి వర్తించే రీతిగా నియమ నిబంధనలు చేయకూడదని వాదించడానికి వీలులేదు."

అంతట డాక్టర్ అంబేద్కర్ చర్చలకు జవాబిస్తూ ఇలా అన్నారు: దేశంలో వివిధ మతాలకు చెందిన ధర్మసూత్రాలు వుండటమే దేశంలో కొంతవరకు విభేదాలకు కారణమైనది.

బ్రిటిషువారు దేశమంతటా క్రిమినల్ నిబంధనలను ప్రవేశపెట్టారు. అదేరీతిగా మనం అన్ని మతాలను వర్గాలను వర్తించే రీతిగా నియమ నిబంధనలు ప్రవేశ పెట్టడంలో తప్పులేదు. "ముస్లిం ధర్మసూత్రాలు శాశ్వతమైనవని, వాటిని సవరించడానికి వీలులేదని వాదిస్తే ప్రయోజనం లేదు."

అంతట ఈ క్లాజును ఏ సవరణలు లేకుండా రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఆమోదించారు.

మిత్రరాజ్యసమితిలో కొత్త రాజ్యాలకు సభ్యత్వం

పరతులు పెట్టరాదని ఆస్ట్రేలియా సూచన

పారిస్, నవంబర్ 22—

మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘ సమావేశంలో కొత్తగా సభ్యత్వం కోరుతూ ట్రాన్స్‌జోర్డాన్, పోర్చుగల్, ఫిన్లాండ్, ఇటలీల దరఖాస్తులపై చర్చ జరుగుతున్నపుడు పలానా రాజ్యానికి సభ్యత్వమిస్తేనే, మరొక రాజ్యం సభ్యత్వానికి ఆమోదిస్తామని, సమితి సభ్యత్వంగల ఏ రాజ్యం షరతు పెట్టరాదని ఆస్ట్రేలియన్ ప్రతినిధి కర్నల్ హడ్జిన్, ఆర్. హాగ్సన్ నిన్న ఒక ప్రతిపాదన చేశారు.

ఈ రాజ్యాల సభ్యత్వం దరఖాస్తులను భద్రతా సంఘంలో రష్యా వీటో చేసింది. రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఆల్బేనియాల సభ్యత్వానికి పశ్చిమ యూరోపియన్‌రాజ్యాలు ఆక్షేపణ చెప్పడం వల్లనే రష్యా వీటో అధికారాన్ని ప్రయోగించింది.

లంక, ఆస్ట్రియా, మంగోలియాలు సభ్యత్వం కోసం పెట్టుకున్న దరఖాస్తులనుకూడా రాజకీయ సమస్యలసంఘం పరిశీలిస్తున్నది.

బెల్జియన్ మంత్రివర్గం

ప్రధాని హెన్రీ స్పాక్ నిర్మాణ యత్నం

బ్రసెల్స్, నవంబరు 22—

బెల్జియం మంత్రివర్గ నిర్మాణానికై ప్రయత్నిస్తున్న ప్రధాని పాల్ హెన్రీ స్పాక్, కొత్తమంత్రుల పేర్లను క్రిస్టియన్ కాథలిక్‌పార్టీ నాయకులకు, సోషలిస్టుపార్టీ నాయకులకు పంపించాననీ, వారి సమాధానాలు రేపు తెలియగలవనీ నేటిరాత్రి ప్రకటించారు.

హెన్రీస్పాక్, న్యాయశాఖ మంత్రిగా నియమించే వారిపై యుద్ధనేరస్థులుగా దోషం ఆరోపించబడ్డ 800 మంది బెల్జియన్ పౌరుల భవిష్యత్తు ఆధారపడివుంది.

ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశం

విభజనవల్ల ఏర్పడిన ఆర్థిక విషయాలపై చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 22—

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధుల సంభాషణలు నేడు ప్రారంభమయాయి.

ఇండియా తరపున రక్షణ శాఖా కార్యదర్శి హెచ్. ఎం. పటేల్, ఆర్థిక శాఖా కార్యదర్శి కె. ఆర్. కె. మీనన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ఎజెండాలోని 16 విషయాలలో అయిదింటిపై నేడు చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఇండియా విభజన మూలంగా [illegible] ఒకరి కొకరు చెల్లించుకోవలసిన ధనం గురించిన విషయాలపై ఈ చర్చలు జరిగాయనీ, ఇవి ముఖ్యంగా రైల్వేలు, సర్వీసులకు చెందినవనీ అంటున్నారు.

రేపుకూడా ఈ సమావేశం జరిగి, బుధవారం నాడు ముగియగలదని భావిస్తున్నారు.

విమానాలద్వారా టపా బట్వాడా

రాత్రిపూటకూడా జరిపించడానికి ఏర్పాట్లు

మద్రాసు, నవంబర్ 22—

ఇండియాలోని ముఖ్యపట్టణాలకు రాత్రిపూట విమానాలద్వారా టపా బట్వాడా చేయడానికి త్వరలో తగు ఏర్పాట్లు చేయబడగలవని తెలుస్తున్నది. ఈ విమానాలలో కేవలం టపాలేకాక కొద్దిమంది ప్రయాణికులనుకూడా గొనిపోవడానికి ఏర్పాటు చేయబడుతుందట.

ఈ ఏర్పాట్లు జరిగినతరువాత దక్షిణభారతంలో ఎయిర్ మెయిల్ సదుపాయం వున్న పట్టణంలో సాయంకాలంకాని, రాత్రికాని పోస్టుచేసే ఉత్తరాలు ఢిల్లీ, బొంబాయి, కలకత్తావంటి దూరప్రదేశాలలో ఆ మరునాటి ఉదయమే బట్వాడా చేయబడుతవి. నాగపూర్‌ను ప్రధాన కేంద్రంగా తీసుకొని ఈ విమానమార్గాలు నిర్ణయించబడుతవట.

రాత్రిపూట టపా బట్వాడాచేసే నిమిత్తం కేంద్రప్రభుత్వం కొన్ని విమానాలు కొనదలంచినట్లుకూడా తెలుస్తున్నది.



వెల
మూడు అణాలు పది
అణాలలో ఉన్నచోట స్థానికపన్ను దీనికి అదనం
జేమ్సు కార్‌ల్‌టన్ లిమిటెడ్, లండన్.
JWT 170

మీకు తెలుసా?

మేము వీనిని పెద్ద యెత్తున తయారు చేసి, చౌక ధరలకు మీ అవసరాలను తీర్చుతాము.

వ్యాపార వివరములకు:
కుమార్ ఇండస్ట్రీస్
ఎడతారా పోస్ట్ ఆఫీసు — దక్షిణ మలబార్

సహజ సౌందర్యం

నేడు గొప్పింటి స్త్రీలు ప్రతిదినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింపజేసుకుంటున్నారు. అది శిరోజాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్

రిజిస్టర్డ్

ఉచిత సాంపిల్ సీసాకు ఒక అణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్

రిజిస్టర్డ్

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాల స్టాంపు పంపండి. అందరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

ది ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: మద్రాసు

స్థానిక కార్యాలయాలు:

ఎస్ప్లనేడ్, ఎగ్మూరు, తిరువల్లిక్కేణి, మౌంట్ రోడ్, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పురశవాకం, రాయపురం.

చెన్నరాజధానిలోను, అన్ని ముఖ్యకేంద్రాలలోను, బొంబాయిలోను, బ్రాంచిలు, సబ్ ఆఫీసులు కలవు.

జారీచేయబడిన, చందాచేయబడిన మూలధనం రు. 72 00,000
కాల్డ్ అప్ మూలధనం రు. 63,00 000
రిజర్వ్ ఫండ్ రు. 62,00,000

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహింపబడుతాయి.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి

ఆరోగ్య మందిరము

వత్సను మైదానము, గవర్నరుపేట, బెజవాడ

అన్నిరకాల రోగులు విచారింపబడుటకు చక్కని సదవకాశము. శ్రీ శివగణ్ణ డాక్టరు అడుసుమల్లి లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. అండ్ సి. యం. గారు మద్రాసు నుండివచ్చి ఈ నెల 26 వ తేదీ శుక్రవారము మొదలు నెలాఖరువరకు బెజవాడలోనుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.

గవర్నరుపేట, మేనేజర్,
బెజవాడ, 16.11.48. ఆరోగ్యమందిరము

ప్రకటన

"మాకు దేవనగిరిలో యంత్ర సామగ్రి ఇటీవలే చేరినట్లు మా డైరెక్టర్లకు, షేర్‌హోల్డర్లకు, అభిమానులకు ఎల్లరికి మేము అత్యానందంగా తెలియజేస్తున్నాము.

"త్వరలోనే మా మిల్లు పనులు ప్రారంభింపగలదనికూడా అత్యంతానందంగా మీ కందరకు తెలియజేస్తున్నాము.

మానేజింగు ఏజెంట్లు,
శ్రీ గణేశ్వర టెక్స్‌టైల్ మిల్సు.

టెండరు

బిక్కవోలు శ్రీ లక్ష్మీనారాయణస్వామివారి దేవాలయములో మండపము రు. 4,500 లకు తయారుచేయుటకు సీల్డు టెండర్లు యీ దిగువ చిరునామావారిపలన ది 30-11-48 వరకు తీసుకోబడును. టెండరుదారులు ఎస్టిమేట్లు, ప్లానులు వగైరాలు దేవస్థానము ఆఫీసులో చూసుకోవచ్చును.

కె. వి. సూర్యారావు, బి. ఏ.,
పెద్దు ట్రస్టీ.
శ్రీ లక్ష్మీనారాయణస్వామివారి దేవస్థానము,
బిక్కవోలు.

టెండర్ నోటీసు

1948-49 సంవత్సరం కడప జిల్లాబోర్డులోని ఎలిమెంటరీ స్కూళ్లకు కావలసిన కొయ్య సామానులకు సీల్డు టెండర్లు 6-12-1948 సాయంకాలం 5 గంటలవరకు స్వీకరింపబడును. టెండరు ఫారము షరతులతోసహా రు. 1 చెల్లించి తెప్పించుకోవచ్చును.

కడప డిస్ట్రిక్టు బోర్డు స్పెషల్ ఆఫీసరు.
ఆఫీసు, తేది 18-11-48.

భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం

ఉత్తరాదిలోవలె దక్షిణ భారతంలో చిక్కులు లేవని ఆచార్యరంగా వివరణ

మద్రాస్, నవంబర్ 22—

కేరళ, కర్ణాటకవంటి రాష్ట్రాలను భాషాప్రయుక్తప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించడంలో చాలా చిక్కులు వున్నకారణంచేతనే భారత దేశంమొత్తాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా పునర్నిర్మించాలనే ప్రతిపాదనను వాయిదా వేయాలని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ భావిస్తున్నారని ఆచార్యరంగా నేడిక్కడ ఒక ప్రకటనలో అన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరయి తిరిగివచ్చిన ఆచార్య రంగాగారు చెన్నపురి వచ్చారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

సాంఘికంగా నేమి, మత విషయికంగా నేమి ఏవిధమైన చిక్కులు లేని కారణంచేత చెన్న రాష్ట్రాన్ని భాషాప్రయుక్త రాష్ట్రాలుగా పునర్నిర్మించడానికి పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ఏవిధంగాను అభ్యంతరం పెట్టబోరని నేను విశ్వసిస్తున్నాను.

భాషాప్రయుక్త ప్రాంతాల పునర్విభజన సూత్రాన్ని చెన్నరాష్ట్ర ప్రజలందరూ ఆమోదించారు. ఆవిభజన సుసాధ్యమని, న్యాయమైనదని అందుమూలంగా ఇండియా పటుతరంకాగలదని వారు దృఢంగా విశ్వసిస్తున్నారు.

ఎట్టి విలంబనలేకుండా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం జరగాలనే గాంధీజీవాంఛను మన్నించాలని కాంగ్రెస్ నాయకులు కుతూహల పడుతున్నారనే నేను భావిస్తున్నాను అయితే ఒకటి ఐకమత్యద్వారాగాని పరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పును శిరసావహించడం ద్వారాగాని పరిహద్దుల సమస్యను పరిష్కరించుకోడానికి ప్రజలు సంసిద్ధులైనప్పుడే భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం సాధ్యమౌతుంది."

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికై జరుగుతున్న ఆందోళన ప్రసక్తితెచ్చి యిలా అన్నారు:

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఏవిధమైన చిక్కులులేవనే తలుస్తాను. చెన్నపురినిగూర్చి తక్కిన అన్ని విషయాలలోను తమిళులకు ఆంధ్రులకు ఏకాభిప్రాయం వున్నది. చెన్నపురి మరికొన్ని ప్రాంతాల విషయంలో పరిహద్దు నిర్ణాయక సంఘం తీర్పుకు వదలిపెట్టడానికి ఉభయ వర్గాలవారు తీర్మానించుకొన్నారు.

"ఒరిస్సా వైపు పరిహద్దుల నిర్ణయంలో కొంతకాలంలోకూడా పరిష్కారం కావలసిన సమస్య లేమీ వుండకూడదు."

ఆంధ్రరాష్ట్రం ఆర్థిక స్థిరత్వం ప్రసక్తితెచ్చి యిలా అన్నారు:

ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు దాని ఆర్థిక పరిస్థితి ఇప్పటికన్నా చాలా మెరుగ్గా వుంటుంది. కేంద్ర ప్రభుత్వం చేయవలసిన ధనసహాయం లెక్కకు తీసుకోకుండా ఏ రాష్ట్రపు ఆర్థికస్థితి గురించి తుది అంచనాలు వేయడం తగదు.

అంతేక, భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ విచారణసంఘంవారు ఇండియా ప్రధాని, ఉపప్రధాని ఇటీవలచేసిన ప్రకటనవల్ల తమ నిర్ణయాలను మార్చుకోనక 30 ఏండ్లనుంచి దాక్షిణాత్యులు కోరుకొంటున్న విడి విడి రాష్ట్రాలను ఏర్పాటు చేయడంలో తగు విధమైన సిఫారసులు చేయగలరనే ఆశిస్తున్నాను.

స. పి. కాంగ్రెసు నాయకులలో ముఠాలు

కొందరిపై క్రమశిక్షణ చర్యలు

(మన విలేఖరి)

నాగపూర్, నవంబర్ 18—

సి. పి. కాంగ్రెసు కార్యవర్గం నిన్న సమావేశమై మూడు సంవత్సరాలవరకు కాంగ్రెసునుంచి సదాశివరావు కానోర్కర్‌ను బహిష్కరించడానికి నిర్ణయించింది.

ఈయన బహిరంగంగా కాంగ్రెసు నాయకుల విమర్శించి, కాంగ్రెసు ప్రతిష్ఠను మంటగలపడానికి కాంగ్రెసుకు వ్యతిరేక చర్యలకు ఒడిగట్టినాడని ఆరోపింపబడింది.

సి. పి. అసెంబ్లీ సభ్యుడు ఆర్. వి. ఖండేకర్ చర్యలనుగురించి విచారణ ఇంకా సాగుతూనే వున్నది. క్రమశిక్షణకు విరుద్ధంగా సంచరించాడని, రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాన్ని అనవసరంగా దుమ్మెత్తిపోసినాడని ఆరోపింపబడింది.

కాంగ్రెసు వర్గాలలో విభేదాలను కల్పించినందుకుగాను తనపై క్రమశిక్షణచర్య ఎందువల్ల తీసుకొనరాదో వివరించవలసిందిగా వి. వై. దేశపాండేకు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం నోటీసు జారీ చేసింది.

సి. పి. కాంగ్రెసులో రెండు ముఠాలున్నవి. ఒక ముఠా చేతిలో రాష్ట్రీయ కాంగ్రెసు సంఘం, మరొక ముఠా చేతిలో మంత్రివర్గం వున్నవి. త్వరలో ఎన్నికలు జరగనుండడంచేత ఒకదాని ప్రాబల్యాన్ని దెబ్బగొట్టడానికి మరొకటి ప్రయత్నిస్తున్నది.

డాక్టర్ ఖరే

(మన విలేఖరి)

నాగపూర్, నవంబర్ 18—

సి. పి. మాజీ ప్రధాని డాక్టర్ యన్. బి. ఖరేపై ఇప్పటికీ విశేషాజ్ఞలు అమలులోవున్నవి. నాగపూర్ మునిసిపల్ పరిహద్దులుదాటి జిల్లా మేజిస్ట్రేటు అనుమతి పొందనిదే వెళ్ళడానికి వీలులేదని ఆయనపై గాంధీజీ హత్యానంతరం ఆంక్ష విధింపబడింది.

న్యూఢిల్లీ, నవంబర్ 20—

ఢిల్లీ, న్యూఢిల్లీ, షహదారాలోని మ్యునిసిపాలిటీల జూరిస్‌డిక్షన్‌లోను, కంటోన్‌మెంట్‌లోను, సివిల్‌లైన్సులోను బహిరంగ సభలను, ప్రదర్శనలను, ఊరేగింపులను జరపకూడదని లోగడ జారీచెయ్యబడిన వుత్తరువును ఢిల్లీ మేజిస్ట్రేట్ డిసెంబర్ 22 వ తేదీవరకు పొడిగించాడు.

మారణాయుధాలను తీసికొనిపోవడం కూడా ఈ వుత్తరువులో నిషేధింపబడింది.

గ్రామ పంచాయితీలు

స్వపరిపాలక ప్రాంతాలుగా పల్లెపట్టుల వికాసానికి నూతన రాజ్యాంగ విధానంలో కొత్త నిబంధన

వస్తూత్పత్తిలో, వర్తకంలో గుత్తదారుల దోపిడికి స్వస్తి

న్యూఢిల్లీ, నవంబర్ 22—

ప్రభుత్వం గ్రామపంచాయితీలను నిర్మించి, స్వయంపరిపాలనాధికారం కల ప్రాంతాలుగా వ్యవహరించడానికి వాటికి అవసరమైన అధికారాల నివ్వాలని రాజ్యాంగపు ముసాయిదాకు శ్రీ కె. సంతానం ప్రతిపాదించిన సవరణ నేడు జరిగిన రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ఆమోదింపబడింది.

ప్రభుత్వ విధాన వ్యవహార నిర్దేశ సూత్రాలను వివరించే నిబంధనలకు కూడా రాజ్యాంగ పరిషత్తు నేడు ఆమోదించింది. ఈ నిబంధనలు ఇలా నిర్దేశిస్తున్నవి:

"తగిన జీవనోపాధి కలిగి వుండడానికి పౌరులు అందరికీ — స్త్రీ. పురుషులకు సమానంగా హక్కు కలదు. దేశంలో కల సాధనసంపత్తి యావత్తు సమష్టి శ్రేయస్సు దృష్ట్యా పంపకం చెయ్యబడాలి. ఉత్పత్తి సాధనాలు, భాగ్యభోగ్యాలు కొద్దిమంది చేతులలోనే నిగినిపోయేటట్లుగా అర్థనీతి పరిణమించకూడదు. సమానమైన పని చేసే స్త్రీ. పురుషుల వేతనాలలో హెచ్చుతగ్గులు వుండకూడదు. కార్మికుల బలారోగ్య సంపత్తి దుర్వినియోగం కాకూడదు. అల్ప వయస్కులచే పని చేయించకూడదు. తగిన వయస్సు, అవసరాలు లేకపోయినా, ఆర్థిక కారణాలమూలంగా పౌరులెవ్వరూ పనిచెయ్యవలసిరావడం సంభవించకూడదు."

ఈ నిబంధనలకు పెక్కు సవరణలు ప్రతిపాదింపబడినాయి. కాని, పదప్రయోగాన్ని మారుస్తూ, శ్రీ ఎన్. వి. కృష్ణమూర్తిగారు ప్రతిపాదించిన సవరణ తప్ప తక్కినవన్నీ వీగిపోయినాయి.

గనులు, అడవులు, నదులు మున్నగు స్వాభావిక సాధన సంపత్తి, ప్రజల సమష్టి యాజమాన్యంకింద వుండాలని, వాటి అభివృద్ధి కూడా సమష్టి కృషిద్వారానే కొనసాగాలని ప్రొఫెసర్ కె. టి. షా ఒక సవరణ ప్రతిపాదించారు. ఆయన ఇలా అన్నారు:

"అసలు శ్లాఘ ఎటువంటిదైతే అటు అన్వయించుకోడానికి వీలుగావున్నది. దేశంలో కల స్వాభావిక సాధనసంపత్తిపై ప్రజల సమష్టి యాజమాన్యముండాలి. ప్రజల తరపున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాసననిర్మాణం ద్వారా కొన్ని సంస్థలను నిర్మించగలవు, ఇతర విధాలగానీ వాటి అభివృద్ధిని సాధించాలి. గనులవంటి దేశసంపత్తిపై ప్రైవేటు వ్యక్తుల యాజమాన్య ముండడం దేశ శ్రేయస్సుకు భంగకరమని నా అభిప్రాయం."

ప్రొఫెసర్ షా ప్రతిపాదించిన మరొక సవరణ కింది విధంగా వున్నది:

"దేశంలో కల సాధనసంపత్తిపై ఏ రూపంలోనూ గుత్తదారుల యాజమాన్యం కానీ, అజమాయిషీగానీ వుండకూడదు. ఉత్పత్తి, పంపకాల సాధనాలేవీ ప్రైవేటు వ్యక్తుల చేతులలో నిగిని పోకూడదు."

డాక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ షా తెల్పిన విషయాలను ముసాయిదాలోని పద ప్రయోగం ప్రకారం అర్థంచేయడం సాధ్యం కాదని చెప్పారు. ఈ సవరణలు వీగిపోయాయి.

మిస్టర్ నజీరుద్దీన్ అహమ్మద్, సయ్యద్ అజ్హర్ రాకీలు ప్రతిపాదించిన సవరణలు కూడా వీగిపోయాయి.

గ్రామ పంచాయతీల నిర్మాణం

అనంతరం నూతన రాజ్యాంగ విధానంలో గ్రామ పంచాయతీలకు వుండతగు స్థానంగురించి రాజ్యాంగపరిషత్తు చర్చించింది. ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిర్మించి స్వయం పరిపాలనాధికారంకల ప్రాంతాలుగా వ్యవహరింపడానికి వాటికి అధికారమివ్వాలని శ్రీ కె. సంతానం ఒక కొత్త నిబంధనను ప్రతిపాదించాడు. సభ్యులందరు అంగీకరించే సూత్రం ప్రకారమే ఈ సవరణ ప్రతిపాదింపబడిందనీ, భావిభారత సాంఘిక వ్యవస్థకు గ్రామమే పునాదికావాలనీ ప్రొఫెసర్ షా పేర్కొన్నారు.

శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు శ్రీ కె. సంతానం సవరణకు బలపరుస్తూ, గ్రామ రిపబ్లిక్‌లను సముచిత రీతిని మనం నిర్మిస్తే, స్వయం సంపూర్ణమై, స్వయం పరిపాలనాధికారం కల ప్రాంతాలుగా అవి వ్యవహరిస్తే ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు తోడ్పడినట్లు కాగలదనీ, బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని నిరోధించినట్లు కాగలదనీ వక్కాణించారు.

భారతసమైక్యాన్ని పూర్వం గ్రామాలే పరిరక్షించినవని శ్రీ సురేంద్రమోహన్ ఘోష్ వక్కాణించారు.

సేఠ్ గోవిందదాస్ మాట్లాడుతూ, బ్రిటిష్ పరిపాలన కాలంలోనే గ్రామాలకు ప్రాధాన్యం తగ్గిపోయిందనీ, గ్రామపంచాయతీల నిర్మాణానికి ముందుగా సి. పి. ప్రభుత్వం పూనుకున్నదనీ చెప్పారు.

ఇటువంటి నిబంధన రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడుతున్నందుకు శ్రీ మునిస్వామిపిళ్ళె, డాక్టర్ సుబ్రహ్మణ్యం, శ్రీ కృష్ణస్వామి భారతి హర్షం ప్రకటించారు.

డాక్టర్ అంబేద్కర్ ఈ సవరణకు తన సమ్మతి తెలిపారు. రాజ్యాంగ పరిషత్తు సవరణను ఆమోదించింది.

(1 వ పేజీ తరువాయి)

రించి ఉభయ ప్రభుత్వాలకు ఆమోదయోగ్యంగా, ప్రజాభీష్టానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ సూచనలను చేయడానికి అవకాశం కల్పించాలని వాంఛిస్తున్నందున కాశ్మీర్ కమిషన్ తన తాత్కాలిక నివేదికలో ప్లెబిసైట్ విషయమై ఎట్టి ప్రణాళికను సూచించలేదు.

ఈ నివేదికపైన, దీని అనుబంధాలపైన అర్జెంటీనా, బెల్జియం, కొలంబియా, చెకొస్లొవాకియా, అమెరికాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

మాహేలో ఫ్రెంచి పోలీసుల దురాగతాలు

(మన విలేఖరి)

తలిచ్చేరి, నవంబరు 22—

జాతీయాభిమానం కలిగివున్నాడనే కారణం చేత మాహే రేషనింగు ఆఫీసులోని ఒక గుమాస్తా వి. ముకుందన్‌ను ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం ఉద్యోగమునుండి డిస్‌మిస్ చేశారు.

ఒక ఫ్రెంచి ఇండియన్ మిలిటరీ పోలీసు దళం నాయుడువైద్యర్ ఇంటిపై దాడిచేసి, దాడి చేసిన తరువాత నగలుగోటి విలువగల సామానులన్నింటినీ విధ్వంసంచేశారు.

నాయుడువైద్యర్, మహాజన సభాధ్యక్షుడు ఐ. కె. కుమారన్ పోరాడుదు. మాహేను ఫ్రెంచివారు తిరిగి ఆక్రమించుకున్న తరువాత ఈ యింటికి తాళం వేశారు.

ఫ్రాంచ్‌లోని మన బలాలతో జమ్ము దళం మిలాఖత్

శత్రు సైన్యాల ప్రతిఘటన వైఫల్యం

న్యూఢిల్లీ, నవంబర్ 22—

కాశ్మీరులోని ఇండియన్ సైనికదళాలు జమ్మురాష్ట్రం స్థావరాలనుంచి పురోగమిస్తూ, హాఫ్పరీడ్జ్ దగ్గర పూంచ్ దళాలతో కలిశాయి. మన సైనికదళాల మిలాఖత్ శనివారంనాడు జరిగిందని రక్షణశాఖా మంత్రివర్గం నేడు ప్రకటించింది.

రక్షణశాఖామంత్రివర్గం ప్రకటన ఇంకా ఈ క్రిందివిధంగా తెల్పుతున్నది:

"మన సైనికదళాలు నవంబరు 7 వ తేదీన పూంచ్‌దిశగా పురోగమనం ప్రారంభించినప్పుడు, శత్రువులు కొన్ని ప్రాంతాలలో తీవ్ర ప్రతిఘటన చేశారు.

"శత్రువులు తెరపిలేకుండా అదనపు సైనిక దళాలను యుద్ధరంగానికి పంపించారు. రాయల్ ఇండియన్ విమానదళాలు మన సైనికులకు విశేషంగా తోడ్పడి, శత్రువులకు ముఖ్యమైన స్థావరాలపై బాంబులవర్షం కురిపించాయి."

పూంచ్ దళాలతో జమ్మునుంచి పురోగమించిన దళాలు మిలాఖత్ కావలసిన అవసరాన్ని వివరిస్తూ ఈ క్రిందివిధంగా తెల్పబడింది:

"పూంచ్ రంగంలో గత రెండు నెలలుగా శత్రువులు తీవ్రంగా ముట్టడించి వుండడంచేత, మన సైనికులకు విమానాలద్వారా సన్నాహాలను అందచెయ్యడం అనివార్యమౌతూ వచ్చింది.

"పూంచ్ చుట్టుపట్ల శత్రువులు ముట్టడించి ఆరుపుతూ, అక్కడి విమానాశ్రయంపై నిరంతరంగా అగ్నివర్షం కురిపిస్తూ వున్నందువల్ల, ఈ రంగంలోని మన సైనిక దళాలపై ముట్టడిని విధ్వంసం చెయ్యవలసిన అవసరం ఏర్పడ్డది.

"నవంబరు 8 వ తేదీమొదలు 14 వ తేదీవరకు కాశ్మీరులోని మన సైనికుల చర్యల మూలంగా 170 మంది శత్రువులకు గాయాలు తగిలాయి. ఇంకా 170 మంది మరణించడమో, గాయపడ్డమో జరిగివుండాలి.

"శత్రువులకు చెందిన అనేక యుద్ధసాధనాలు మందుగుండు సామగ్రికూడా మన సైనికులకు పట్టుబడింది."

పాకిస్థాన్ బెదిరింపు

యుద్ధవిమానాల్ని ఉపయోగిస్తుందట

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 22—

కాశ్మీరు యుద్ధంలో యుద్ధవిమానాలను ఉపయోగించగలమంటూ పాకిస్థాన్ ప్రతినిధివాకడు చెప్పాలని, పాకిస్థాన్ సైన్యాలు, యుద్ధ విమానాలు పశ్చిమ కాశ్మీరుకు పంపబడగలవని బి. బి. సి. బ్రాడ్‌కాస్టు చెయ్యడం, ఆ విధంగా ఇండియాను పాకిస్థాన్ బెదిరించడం ఇది మొదటిసారి కాదు.

కాశ్మీరు వివాదాన్ని మిత్రరాజ్యసమితివారు పరిష్కరించకపోతే ఈ చర్యతీసుకోగలమని అనడం ద్వారా, పాకిస్థాన్ తన దుష్ప్రచారంలో మరొక అడుగు ముందుకువేసింది.

ప్రస్తుతం పాకిస్థాన్ విమానాలు కాశ్మీరు రంగంలోని తమ సైనికులకు ఆహార పదార్థాలను ఆయుధాలను సప్లయి చేస్తూనే వున్నాయి.

యుద్ధ విమానాలను ఉపయోగించగలమంటూ కొన్ని నెలల క్రిందటనే పాకిస్థాన్ బెదిరించింది.

యుద్ధ విమానాలను ఉపయోగించే పక్షంలో మాపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్టే భావించగలమని ఇండియా ప్రభుత్వం హెచ్చరించడంతో, పాకిస్థాన్ అధికారులు ఆ ప్రయత్నం మానుకున్నారు.

పాకిస్థాన్ తిరిగి ఇదే విధంగా బెదిరిస్తూ వుండడంచేత, మరొకసారి బుకాయించాలని దాని వుద్దేశమై వుంటుంది. లేదా, కాశ్మీరు, జమ్ము లలో మాత్రమేకాక ఇతరచోట్లకూడా పోరాటం జరపాలని దానివుద్దేశమై వుంటుంది.

పాకిస్థాన్ సర్వ సైన్యాధ్యక్షుడైన బ్రిటిష్ వ్యక్తి అన్నదే విమానదాడి రక్షణచర్యల్ని గురించి ప్రస్తావిస్తున్నాడు.

ఇండియాతో యుద్ధమే సంభవిస్తే పాకిస్థాన్‌కు లాభమేమీలేదు. ఈ సంగతి వారి నాయకులకు బాగా తెలును.

పాకిస్థాన్ ఎట్టి దురాక్రమణకు పూనుకున్నప్పటికీ అది దానికే చేటుతేగలదు. ఇకమీద ఇండియాను రెచ్చగొట్టడానికి పాకిస్థాన్ ప్రయత్నించగలదని ఢిల్లీలోని అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కాశ్మీర్ మంత్రివర్గానికి ముగ్గురు డిప్యూటీ మంత్రులు

శ్రీనగర్, నవంబర్ 22—

జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం కార్యభారం ఎక్కువైనందున ముగ్గురు డిప్యూటీ మంత్రులను నియమించడానికి కాశ్మీర్ ప్రభుత్వం నిశ్చయించింది. వీరు రేపు ప్రమాణాన్ని స్వీకరించగలరు.

"సాయుధ సంఘర్షణ బహుశా జరగబోదు"

ఘజ్నఫర్ అలీఖాన్ ప్రకటన

కరాచీ, నవంబర్ 20—

ఇరాన్‌కు పాకిస్థాన్ రాయబారి ఘజ్నఫర్ అలీఖాన్ పాకిస్థాన్ యువజనమండలి ద్వితీయ సమావేశంలో ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్థాన్‌లకు సాయుధ సంఘర్షణ రాగల అవకాశం లేదన్నారు.

"ఈ విధంగా సంఘర్షణ తప్పినట్లయితే, ఇద్దరు టైఫాయిడ్ రోగులు దెబ్బలాడుకున్నట్లు అవుతుంది" అని అన్నారు.

వాతావరణ సమాచారాలు

ఢిల్లీలో బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రం నిర్మాణం

ఆసియా ప్రాంతీయ సంఘ సమావేశం పూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 21—

అంతర్జాతీయ వాతావరణ పరిశోధక సంస్థ ఆసియా ప్రాంతీయ సంఘ సమావేశం గత 11 రోజులనుంచి జరుగుతూవున్నది. 44 తీర్మానాలు ఆమోదించిన పిమ్మట శనివారంనాడు ఈ సంఘ సమావేశం పూర్తి అయింది.

ఆసియాలోని అన్నిదేశాలు ఆధునిక సహకారంతో వాతావరణ పరిశోధకసంస్థ కృషిని సద్వినియోగం చేసుకోవాలన్నది ఇందులో ముఖ్యమైన తీర్మానం. 14 దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

న్యూఢిల్లీ, టోకియో, తాష్కెంట్ (రష్యా)లలో ప్రత్యేకంగా బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రాలను స్థాపించి ఎప్పటి వాతావరణ విశేషాలను అప్పుడు ఒక దేశం మరొక దేశానికి సాంకేతికభాషలో తెలియపరుచుకుంటూ వుండాలని కూడా తీర్మానించబడింది. ఆసియా ప్రాంతంలోని అన్నిదేశాలలో ఇదేవిధంగా తమతమ దేశాలలో బ్రాడ్‌కాస్టింగ్ కేంద్రాలను నిర్మించుకోవాలనికూడా ఈ తీర్మానంలో హెచ్చరించబడింది.

ఈ సమావేశంలో పాల్గొన్న వివిధదేశాల ప్రతినిధులు నేడు ఆగ్రా వెళ్ళిరావడానికి ఇండియా ప్రభుత్వం తగుఏర్పాటును చేసింది.

నైఋతి ఆఫ్రికా పరిపాలన

తమ నివేదికకు ధర్మకర్తృత్వాధికార సంఘం ఆమోదం

పారిస్, నవంబర్ 22—

నైఋతి ఆఫ్రికాలో మలాన్ ప్రభుత్వం సాగించిన పరిపాలనపై తమకుమటుకు తాము జనరల్ అసెంబ్లీకి అందజేయడంకోసం సిద్ధంచేసిన నివేదికను మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సమస్యల సంఘం నేడు ఆమోదించిందని, ఈ నివేదికపై శుక్రవారంనాడు చర్చ ప్రారంభిస్తుందని తెలుస్తున్నది.

(7 వ కాలం తరువాయి)

గంగా వుండడానికి తగుతీరిని యూనివర్సిటీ చూపించాలనికూడా యార్‌జంగ్ అన్నారు.

నవాబ్ అలీయార్జంగ్ నియామకాన్ని వివరిస్తూ నిన్న నిజాం నవాబు ఒక ఫర్మానా ప్రకటించాడు.

హైదరాబాద్ ఆర్తరక్షణసంఘం

మిస్టర్ నజీర్ యార్‌జంగ్ అధ్యక్షుడుగా, మౌలానా అబ్దుల్ బసిత్ కార్యదర్శిగా సంస్థానంలోని వివిధ ప్రాంతాలనుంచి హైదరాబాద్ నగరానికి వచ్చిన శరణార్థులకు సహాయం చేసేందుకై ఒక ఆర్తరక్షణ సంఘం ఏర్పాటు చేయబడింది.

యథాతీతి ఒడంబడిక పొడిగింపుకు ఇండియాకు నిజాం నవాబు విజ్ఞాపన

న్యూఢిల్లీ, నవంబర్ 22—

ఇండియా, హైదరాబాద్ ప్రభుత్వాల మధ్య ప్రస్తుతం అమలులో నున్న యథాతీతి ఒడంబడిక గడువు నవంబర్ 29 వ తేదీన పూర్తికానుండడం చేత దేశరక్షణ, రహదారుల శాఖల విషయంలో ప్రస్తుతపు ఏర్పాటునే కొనసాగించవలసిందిగా కోరుతూ ఇండియా ప్రభుత్వానికి నిజాం నవాబు ఒక లేఖ వ్రాసినట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

విదేశ వ్యవహారాల శాఖ సంగతిని పేర్కొంటూ, 1947 ఆగస్టు 15 వ తేదీకి పూర్వంగాని, ఆటుపిమ్మటగాని విదేశాంగవ్యవహారాలపై హైదరాబాద్‌కు ఎలాంటి పెత్తనం లేనేలేదని, ఈ శాఖ విషయంలో పూర్తి బాధ్యతను ఇండియా ప్రభుత్వమే స్వీకరించవలెనని ఈ లేఖలో నిజాం నవాబు వివరించినట్టు కూడా తెలుస్తున్నది.

యథాతీతి ఒడంబడిక ప్రకారం హైదరాబాద్ సంస్థానం విదేశ వ్యవహారాలు, దేశరక్షణ, రహదారుల శాఖలపై కంట్రోలు ఇండియా ప్రభుత్వానికి అప్పగింపబడినదన్న విషయం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

కార్మికులకు కనీస వేతనం

నిజాంలో కొత్త చట్టం అమలుజరపడానికి ఆలోచన

హైదరాబాద్, నవంబర్ 22—

ఇటీవల ఇండియా పార్లమెంటు ఆమోదించిన "కనీసపు వేతనం" బిల్లును పోలిన ఒక బిల్లును హైదరాబాద్ ప్రభుత్వం తయారుచేసిందని, త్వరలోనే అది ఒక శాసనరూపంలో అమలులోనికి రాగలదని తెలుస్తున్నది.

ప్రస్తుతం హైదరాబాద్ సంస్థానంలో అమలులోవున్న పారిశ్రామిక వివాదాల ఆర్డర్‌కు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక వివాదాల చట్టం అమలులోనికి రాగలదని కూడా తెలుస్తున్నది.

పైన వివరించబడిన రెండు శాసనాలతో హైదరాబాద్ ప్రభుత్వం కార్మిక విధానం, ఇండియా ప్రభుత్వ కార్మిక విధానాన్ని పోలి వుండగలదు.

హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభ

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రాణేశాచార్య ఇలా నేడొక ప్రకటన చేశారు:—

"త్వరలో జరుగనున్న అఖిల హైదరాబాద్ కాంగ్రెసు సంఘసభకు హాజరు కావడానికి అనుమతులకై నేటు కాంగ్రెసువాదులు, ప్రజలుకూడా విరివిగా వస్తున్నారు. ఈ సమావేశాన్ని విశాలమైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని ఆహ్వాన సంఘంవారు ఎంతగా ప్రయత్నించినా అట్టిస్థలం దొరకనేలేదు. అవసరానికి తగినంత మందికి ఆహ్వానాలు పంపబడినవి. అందుచేత ఆహ్వానాలు అందినవారుమాత్రమే సభకు రావాలని కోరుతున్నాము."

నిషేధించబడిన పత్రికల సంపాదకుల విజ్ఞప్తి

ఇటీవల హైదరాబాద్ మిలిటరీ ప్రభుత్వంచే నిషేధించబడిన మాతృభాషా పత్రికా సంపాదకులు తమ కడగండ్లను వివరిస్తూ మిలిటరీ గవర్నర్‌కు ఒక మెమొరాండం సమర్పించడానికి నిర్ణయించుకున్నారు. ముఖ్యముగా నిషేధించబడిన "మీజాన్", "ఖుర్షీద్" పత్రికలు మాత్రమేగాక మాతృభాషాపత్రికలు మరొక కొన్నిటికూడా నిషేధించబడినసంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

మౌలానా ఆజాద్‌కు ఆహ్వానం

జమైత్-ఉల్-ఉలేమా హైదరాబాద్‌శాఖవారు నిజాం సంస్థానానికి రావలసిందిగా ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను, అఖిలభారత జమైత్-ఉల్-ఉలేమా కార్యదర్శిని ఆహ్వానించారు.

జమైత్ నాయకులతో నిజాం సంస్థానంలో జమైత్ మహాసభ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికై స్థానిక జమైత్ ప్రతినిధి ఒకరు ఢిల్లీ వెళ్లారు.

జమైత్ మహాసభ హైదరాబాద్ శాఖలో ఇంతవరకు వేయిమంది సభ్యులు చేరారు. సంస్థానంలోని ప్రతిజిల్లాలోను ఒక శాఖను నిర్మించడానికి సన్నాహాలు జరుగుతున్నవి. సంస్థానంలోని ముస్లిములకు సముచితమైనమార్గాన్ని సూచించడమే జమైత్ మహాసభ శాఖల నిర్మాణం ప్రధానోద్దేశ్యం.

తమకు ప్రపంచంలోని ముస్లింరాజ్యాలన్నీ అండగా వున్నవని అసత్యప్రచారాన్ని సాగిస్తూ సంస్థాన ముస్లిం ప్రజానీకాన్నంతటినీ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకులు వక్రమార్గాన నడిపించారని నేడిచ్చట జరిగిన జమైత్ సర్వసభ్య సమావేశంలో తీర్మానించబడింది.

శాంతిస్థాపనకై మిలిటరీ గవర్నర్ తీసుకొన్న చర్యలన్నింటినీ హర్షిస్తూ గ్రామసీమలలో ఇన్నాళ్ళు విధ్వంసక శక్తులు స్వైరవిహారం చేస్తున్నందుకు తీవ్ర చింతను వెలిబుచ్చింది.

పెట్రోలు కొరత

పెట్రోలు, డీసెల్ ఆయిల్ కొరత విశేషంగా వున్నదని ఇండియా ప్రభుత్వం తెలియజేసిందని, అందుచేత పెట్రోలు కోటాలు పెంచే ప్రసక్తివుండబోదని వివరిస్తూ హైదరాబాద్ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

పెట్రోలుతో నడిచే మోటార్లను విశేషంగా ఖరీదుచేసేముందు ఒక వాణిజ్య సంస్థగాని, ప్రజలుగాని, మునిసిపల్ సంఘాలుగాని, సంస్థానం రేషనింగ్ ఆఫీసరుని ఆలోచించి, తమకు ఎంత పెట్రోలు అవసరమో తెలుసుకొన్న పిమ్మటనే నాటిని ఖరీదుచేయడం మంచిదనికూడా ఈ ప్రకటనలో వివరింపబడింది.

ఎన్నికల సన్నాహాలు

ఇండ్లకు నెంబర్లు వేయించవలసిందిగా ఆజ్ఞ

తమతమ ప్రాంతాలలో ఇండ్లకు నెంబర్లువేసే కార్యక్రమాన్ని తక్షణం ప్రారంభించవలసిందిగా జిల్లా సివిల్ అధికారులందరికి ఎలెక్షన్ కమిషనర్ శ్రీ శేషాద్రి ఆజ్ఞలు పంపారు. కొన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం అప్పుడే ప్రారంభమైంది.

త్వరలో జరుగనున్న రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలలో వయోజనులందరికి ఓటింగ్ అధికారం వుండగలదు కనుక 1948 జనవరి ఒకటవ తేదీ నాటికి 21 సంవత్సరాల వయస్సు వుండగల స్త్రీ పురుషులందరు వయోజనులుగా పరిగణింపబడగలరు.

నియోజక వర్గాలను నిర్ణయించడం, ఓటర్ల జాబితాలను తయారుచేయడం మున్నగు కార్యక్రమాలను ఎలెక్షన్ కమీషనర్ పరిశీలిస్తున్నారు.

ఆకస్మికంగా ఢిల్లీకి చౌధురి ప్రయాణం

వివిధవర్గాల అభిప్రాయాలు

సికింద్రాబాద్, నవంబర్ 21—

ఢిల్లీనుంచి వచ్చిన 24 గంటలలోనే తిరిగి మిలిటరీ గవర్నర్ మేజర్‌జనరల్ చౌధురి ఢిల్లీ వెళ్ళడాన్ని గురించి వివిధవర్గాలవారు వివిధరీతులుగా వ్యాఖ్యానిస్తున్నారు.

అకస్మాత్తుగా మిలిటరీ గవర్నర్ తిరిగి ఢిల్లీ వెళ్ళడం అంత విశేషమైనదికాదని అధికారవర్గాలవారు అంటున్నప్పటికీ, హైదరాబాద్ సంస్థానం భవిష్యత్, రాజ్యాంగవిషయాలకు సంబంధించిన చర్చలు ఢిల్లీలో జరుగుతూ వుండడంచేతనే ఇంత ఆకస్మికంగా చౌధురి తిరిగి ఢిల్లీ వెళ్ళవలసివచ్చిందని అక్కడి అధికారవర్గాలవారు అంటున్నారు.

సంస్థాన పరిస్థితులను జనసామాన్యానికి విశదీకరించాలనే మిలిటరీ గవర్నర్ ఢిల్లీ వెళ్లాడని ఒక ప్రభుత్వోద్యోగి అన్నారు. (యు. పి. ఐ.)

చారిత్రక విశేషాలు

ఆసఫ్‌జాహీ వంశపు హైదరాబాద్‌కు తీసుకొనివచ్చినట్టుగా ప్రచారంలో వున్న ఒక చిత్రాన్ని, 18 వ శతాబ్దపు హైదరాబాద్, మహారాష్ట్రాలకు సంబంధించిన వార్తలు గల ఒక నివేదికను రెండు, మూడు సంపుటాలుగా ప్రచురించడానికి హైదరాబాద్ ప్రభుత్వానికి చెందిన రెకార్డ్స్ ఆఫీసు నిర్ణయించింది.

ఉస్మానియా యూనివర్శిటీకి కొత్త వైస్‌ఛాన్సలర్

హైదరాబాద్, నవంబర్ 21—

నేడు నవాబ్ అలీ యార్‌జంగ్ ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పదవిని స్వీకరించారు.

ఈ సందర్భంలో యూనివర్శిటీ అధ్యాపకులు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఉస్మానియా యూనివర్శిటీ కొత్తరూపంలో ఇండియాలో సమైక్యతను పెంపొందించడానికి కృషి చేయగలదని అన్నారు.

తన ఉద్యోగానికి రాజకీయాలకు ఎలాంటి సంబంధంలేదని, అందువల్ల తాను రాజకీయాలను గురించి ప్రసంగింపబోవడంలేదని వివరిస్తూ, ఇండియాలో హైదరాబాద్ ఒక అంతర్భాగంగా అది, రాజకీయంగాగాక, సాంఘికంగా, సాంస్కృతికంగా ఎదగాలని సంబంధంగల ఒక అంతర్భా

(మిగతా 5 వ కాలంలో)

FREE LODGE & SCHOLARSHIP

Wanted candidates to be trained as Telegraphists, Signallers, Wireless Operators etc, with free lodging & scholarship *Apply with stamps to:—Superintendent* 'V' Telegraph & Wireless School (Regd.) H O Quilon or Branches:—Trichur, Calicut, Karaikudi, & Tuticorin.

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

మేము కమ్యూనిస్టుపార్టి సభ్యులము. కమ్యూనిస్టుపార్టీవారి విధానము దేశమునకు నష్టదాయకమని విశ్వసించుచూ, ఆ పార్టీకి మాకు గల అన్ని సంబంధములను వదలుకొని మా సభ్యత్వములకు రాజీనామా యిచ్చుచున్నాము. జాతీయప్రభుత్వమును మేము హృదయపూర్వకముగా బలపరచుచున్నాము. ఇట్లు, (1) యలమంచిలి వరదామయ్య, (2) అనంతనేని వెంకటేశ్వరరావు, (3) అనంతనేని రాఘవయ్య, కోలవెన్ను, బెజవాడ తాలూకా, 21-11-48.

నా వ్యవహారములన్నియు ది 21.11.48 తేదీ నుండి వ్రాయతో జరుపబడును. గాన, అప్పటి నుండి నిశాలీలు చెల్లనేరవు. ఇట్లు,
మేడికొండూరు, వంగా వీరయ్య.
12-11-48. [illegible]

పేరాలలో నలుగురు చేనేత పారిశ్రామికుల ఆకలి మరణం

జిల్లా కలెక్టర్ విచారణ

(మన విలేఖరి)

చీరాల, నవంబర్ 20—

పేరాలలో 8వ వార్డులో 193వ నెంబరుయింటిలో శ్రీ గోలి పెద్దమ్మ, ఆయన చెల్లెలు గోలి సుబ్బమ్మగారు, అనుభవం సుబ్బమ్మగారు, రామనాథం బాలయ్యగారు (చేనేత పారిశ్రామికులు) ఈ నెల మొదట పదిహేను నాలుగు మాసాలనుంచి లేనందున తిండిలేక అక్కడంది ఈనెల మొదటివారంలో మరణించారని, గోలి పెద్దమ్మగారి పదినెగారు శివుదుగడినాలినంతగా ఆహారంలేక మరణించినట్లు కొంతమంది చేనేత పారిశ్రామికులవల్ల తెలుస్తున్నది.

ఈ సంఘటనను గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారు మద్రాసు ప్రభుత్వంవారికి తెలియజేసి, విచారణ చేయించి తగు చర్య తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ నెల 16వ తారీఖున గుంటూరుజిల్లా కలెక్టర్, గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రార్, స్థానిక డిప్యూటీ తహసీల్దార్ పేరాలకు వెళ్ళి విషాద సంఘటన జరిగిన యింటికి వెళ్ళి, మరణించినవారిని గురించి శ్రీ గోలి కోటయ్యగారిని విచారించారు.

గోలి కోటయ్యగారుకూడా ఆకలి మంటవల్ల కృశించి మంచంలో ఉన్నారని తెలుస్తున్నది. కొందరు చేనేత పారిశ్రామికులు కలెక్టర్‌కు చేనేత పారిశ్రామికుల దుస్థితి తెలియజేసి సత్వరమే నూలు సరఫరా చేయించవలసిందని మొరపెట్టుకొన్నారు. ఆకలి మరణాల సంఘటనలను గూర్చి బాగా విచారించి రిపోర్టును పంపవలసిందిగా కలెక్టర్ డిప్యూటి తహశీల్దారుకు చెప్పారు. చీరాల డిప్యూటి తహశీల్దార్ శ్రీ అక్కల్కి వెంకట్రామయ్యగారు విచారణలు చేస్తున్నారు.

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారు మరణించిన వారి కుటుంబాలకు చెందిన 87 గురు గ్రామ చేనేత పారిశ్రామికులకన్నట్లు స్టేట్‌మెంట్లు రికార్డు చేశారని తెలుస్తున్నది.

కలెక్టర్ ఈ పూట రాష్ట్రీయ నూలు ఎంపోరియమునకు వెళ్ళి నూలునరుకును గురించి, గ్రామంలో చేనేత పారిశ్రామికుల పరిస్థితి గురించి, వారికి కావలసిన నూలు సరఫరాను గురించి విచారణలు చేశారు.

ఆకలి మంటలచేత మరణించిన కుటుంబాల సహాయార్థం పేరాల యువజన కాంగ్రెస్‌వారు ఇంటింటికి వెళ్ళి విరాళాలు వసూలు చేస్తున్నారు.

కాంగ్రెస్ ఎన్నికలు

సత్తెనపల్లి తాలూకాలో

సత్తెనపల్లి, నవంబర్ 21—

నిన్న జరిగిన సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన కార్యవర్గానికి శ్రీ వీరారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ బోగాని వెంకటేశ్వరరావుగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ వి. రాములుగారు సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

నరసన్నపేట తాలూకాలో

నరసన్నపేట, నవంబర్ 22—

నరసన్నపేట తాలూకా కాంగ్రెస్ కమిటీ క్రొత్త ఎన్నికలు డిసెంబర్ 5వ తేదీన కాంగ్రెస్ కార్యాలయంలో జరుగునని అధ్యక్షులు శ్రీ కిల్లి రామారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

ఆంధ్రకేసరి కంచువిగ్రహ ప్రతిష్ఠాపన

ఆచార్య రంగాగారి విజ్ఞప్తి

విజయవాడ, నవంబర్ 20—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"విజయవాడలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి కంచువిగ్రహ ప్రతిష్ఠాపన చేయడం నిమిత్తం ఇప్పటికి సంవత్సరంనుంచి నిధి వసూళ్ళు జరుగుతున్నసంగతి అందరికీ తెలిసిన విషయమే. ఇందుకు 18,000 రూపాయలు కావలసివున్నది. ఇప్పటికి 7,000 రూపాయలు మాత్రం వసూలుకావడంచూస్తే నాకు చాలా విచారమే కలుగుతున్నది. ఆంధ్రమహాజనులకు ఆంధ్రకేసరిపైగల భక్తిప్రపత్తులకు ఈ స్వల్పమొత్తం ఏ విధంగాను తార్కాణంకాదని నా విశ్వాసం. కాంగ్రెస్ వర్కర్లు, తదితరులు తగినంతగా శ్రద్ధ తీసుకొని పనిచేస్తే ఈ లోటును భర్తీచేయ్యడం అసాధ్యంకాదు. మునిసిపల్ కౌన్సిళ్లు, యూనియన్ బోర్డులు, కాంగ్రెస్ కమిటీలు, పుర ప్రముఖులు కక్షిరహితంగా విరాళాలిచ్చి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవకార్యాన్ని జయప్రదం చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

"విజయవాడ మన ఆంధ్రదేశానికి ప్రధాన నగరం కాబోతున్నది. అటువంటి ఈ కంచు విగ్రహ ప్రతిష్ఠాపన ఈ నగరంలో, చేయ్యడం సముచితమైనది. ఆంధ్రదేశంలో మిగిలిన పట్టణాలన్నిటిలోకూడా యిటువంటివి జరగవలసి వున్నది. కాని, ఈ ప్రయత్నాలన్నిటికి భక్తి లోపమే ఆటంకమైపోతున్నది. ఆంధ్రదేశంలో దేశ సేవకులు, ఉద్యోగులు, వణిజులు పెక్కుమంది వున్నారు ఆంధ్రకేసరియందు వారికి గల అభిమానాన్ని, నిష్కల్మషమైన ప్రేమను గత అర్ధశతాబ్దిలో ఆంధ్రకేసరి చేసిన దేశసేవకు ప్రతిఫలం చూపించడానికి ఇది మంచి సమయం.

"ఈ పవిత్ర కార్యానికి శక్తివంచనలేక సాయపడినవారందరికి నా అభినందనలు, కృతజ్ఞతలు అర్పిస్తున్నాను. ఆంధ్ర ప్రజానాయకుడు ఆంధ్రకేసరి సేవా ప్రతిభను తరతరాలవరకు జాతికి దిక్సూచిగా వెలిగించుకోవడానికి ఇంతకంటె ఉత్తమ సాధనలేదు. కనుక ఆంధ్రమహాజనులు, ముఖ్యంగా ఈ సంఘ కార్యకర్తలు ఈ విషయమై కృషిచేసి పనిచేసి, శీఘ్రంగా ఈ ప్రతిష్ఠాపన పూర్తిచెయ్యగలరని విశ్వసిస్తున్నాను."

కల్తీ సరుకులను అమ్మినందుకు జరిమానాలు

మదనపల్లి, నవంబర్ 22—

కాఫీపొడితో ఈతగింజలపొడిని మిశ్రమించి అమ్మిన నేరానికి స్థానిక సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ ఆర్. వి. ఆచార్యగారు పళ్ళాతం శెట్టిగారికి రు. 150/- జరిమానా విధించారు.

గార్లె రామకృష్ణయ్య శెట్టిగారికి నెయ్యి కల్తీ చేసినందుకు 100 రూపాయలు జరిమానా విధించబడింది.

యస్. వెంకటసుబ్బమూర్తి శెట్టిగారికి కొవ్వు కలిపిన నూనె కల్తీ చేసినందుకు 50 రూపాయల జరిమానా మేజిస్ట్రేటు విధించారు.

ఈ మూడు కేసులను స్థానిక శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి. వెంకటరమణగారు పట్టుకున్నారు.

లజపతిరాయ వర్ధంతి

పాలకొల్లు, నవంబర్ 20—

ఈ గ్రామంలో లాలా లజపతిరాయ గ్రంథాలయం యాజమాన్యాన 17వ తేదీని లజపతిరాయ వర్ధంత్యుత్సవం జరుపబడింది.

ఆతడు టాక్సీ డ్రయివరు
నేడతడనేక టాక్సీల యజమాని



1. రామదాస్ టాక్సీ డ్రయివరు. అతనికి రాబడి అతి స్వల్పం. కాబట్టి వారానికి మూడు క్షౌరాలకు అతడు 6 అణాలు ఖర్చు చేసేవాడు



2. మరొక డ్రయివరు చక్కగా క్షౌరం చేసుకునేవాడు. వానికి రోజు బాగా లాభించేది. "నీవు రోజు ఎలా క్షౌరం చేసుకోగలవు?" అని అతనిని రామ్ అడిగాడు.



3. "నేను సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్స్ వాడుతున్నాను. అణాతో అయిదు బ్లేడ్ల ప్యాకెట్ వస్తుంది. దానితో ఎన్నోసార్లు క్షౌరం చేసుకుంటా" అని అతడన్నాడు.



4. అంతట రామ్ ఒక రేజరు, సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్ల ప్యాకెట్ కొని నిత్యం క్షౌరం చేసుకుంటున్నాడు. అతని ముఖవర్చస్సునుబట్టి బాగా లాభంవచ్చింది. నేడతడు అనేక టాక్సీల యజమాని అయాడు.

★ విజయానికి ముఖవర్చస్సే ప్రధానం. అట్టి వర్చస్సును సెవెన్ ఓ' క్లాక్ బ్లేడ్స్ ఒసగుతాయి. ప్రతి బ్లేడ్ శ్రేష్ఠమయిన ఉక్కుతో తయారై మూడుసార్లు పదును పట్టబడింది. ఇంతకన్న మంచి బ్లేడ్ మరేదీ దొరకదు.

నిత్యం క్షౌరం చేసుకోడానికి



7 o'clock
SLOTTED BLADES
సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు
ఈ బ్లేడు ఖరీదు తక్కువ. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు.
5 బ్లేడ్ల ప్యాకెట్ 6 అణాలు



ఆంధ్రరాష్ట్రవార్తలు

ముక్కామల

19వ తేదీని పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా ముక్కామల గ్రామంలోని సరస్వతీ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవం జరుపబడింది. మూర్తేరు వాస్తవ్యులు రైస్‌మిల్స్ కంట్రాక్టర్లు శ్రీ కరి అచ్చిరెడ్డిగారు సభకు అధ్యక్షతవహించారు. ఆయన బాలబాలికలకు పుస్తకాలను బహూకరించారు. గ్రంథాలయానికి 116 రూపాయలు విరాళమిచ్చారు. జాతీయపతాక ప్రతిష్ఠించబడింది. నూతనరాష్ట్రపతి శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి చిత్రపటం ఆవిష్కరించబడింది. శ్రీ అచ్చిరెడ్డిగారి చిత్రపటాన్ని గ్రంథాలయంలో శ్రీ తెలుగురాజుగారు ఆవిష్కరించారు. శ్రీవాద్యి లక్ష్మయ్యనాయుడు జమీందారుగారు సభను ప్రారంభించారు. తెలుగురాజుగారు గ్రంథాలయోద్యమాన్ని గురించి ఉపన్యసించారు. రాజకీయ వేత్తలు శ్రీ ముదుగంటి జగన్నాథ్రావుగారు, దివ్యజ్ఞాన ప్రచారకార్యదర్శులు శ్రీ కాకరపర్తి సత్యనారాయణగారు, తదితరులు కూడా ఉపన్యసించారు. గ్రామం పెద్దలు శ్రీ కోడూరి శ్రీరాములుగారు ముక్కపూడి రమున్నగారు మున్నగువారు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.

యలమంచిలి

నర్సాపురం తాలూకా హరిజన సంఘకార్యకర్తల సభ్యులు యలమంచిలి రహదారి బంగళాలో శ్రీ ఎద్దు పాండవులుగారి అధ్యక్షతను 17వ తేదీన సమావేశమైనారు. హరిజనాభ్యుదయాన్ని గురించి శ్రీ కరి సత్యనారాయణమూర్తిగారు, శ్రీ కిల్లి కన్నయ్యనాయుడుగారు ప్రసంగించారు. ఈ తాలూకాలో హరిజనోద్ధరణకు ప్రభుత్వం అమలు పరచిన పట్టాల తగినంత ప్రయోజనం కలుగనందున జిల్లా అధికారులు ఈ కమిటీవారికి చట్టప్రయోజనం పొందడంలో సహాయపడవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు. పిర్కా సంఘాలను స్థాపించడం నిమిత్తం దిగువ సభ్యులతో ఒక కమిటి నియమించబడింది: శ్రీ పీస అప్పన్నగారు, శ్రీ పూటాడ పైడియ్యగారు, శ్రీ ఎద్దు పాండవులుగారు, శ్రీ గాదం ఏకిరిగారు, శ్రీ కాసి కాకటరెడ్డిగారు.

టెక్కలి

డాక్టర్ మామిడిన్న లాబిగారు తమ "సీతాపతి నర్సింగ్ క్లినిక్"ను నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న సందర్భంలో బుధ్యట పెద్దలకు విందు, బీదలకు అన్నదానం చేయ్యబడినది.

రైతుల హక్కుల రక్షణ

ఈనాందారుల, జమీందార్ల ఒత్తిడినుంచి కాపాడవలసిందిగా పశ్చిమ గోదావరిజిల్లా మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

(మన విలేఖరి)

నిడదవోలు, నవంబర్ 19—

పశ్చిమ గోదావరిజిల్లా ఈనాం జమీన్ రైతుల మహాసభ నిన్నమధ్యాహ్నం నిడదవోలుసమీపంలో వున్న తిమ్మరాజపాలెంలో శ్రీమల్లిపూడిపళ్ళంరాజు (ఎమ్. ఎల్. ఏ.) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ బి. ఎస్. మూర్తి (ఎమ్. ఎల్. ఏ.) గారు సభాకోత్సవం జరిపారు. ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు సభను ప్రారంభించారు.

సభకు పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తిగారు శ్రీ కోడూరి పేరరాజుగారు, గొట్టుముక్కల వెంకన్నగారు, పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీఇందుకూరి సత్యనారాయణ రాజుగారు, కార్యదర్శి శ్రీ కోడూరి రామరాయ వర్మగారు, ఆంధ్రరాష్ట్ర ఈనాం జమీను రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నాగినేని వెంకయ్యగారు, పశ్చిమ గోదావరిజిల్లా హరిజనసేవకసంఘ కార్యదర్శి శ్రీ కాదిమేటి సూర్యకుటుంబరావుగారు మున్నగు ప్రముఖులు సభలో పాల్గొన్నారు. చుట్టుపట్ల గ్రామాలనుంచి అనేకమంది రైతులు హాజరైనారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు జనాబ్ అహమదుల్లాఖాన్ సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీ బి. ఎస్. మూర్తిగారు సభాకోత్సవం చేస్తూ కింది విధంగా పేర్కొన్నారు:

"ఏ దేశంలో ఎక్కువ అధర్మం వుంటుందో, ఆ దేశానికి పతనం తప్పదు. రైతులు చేసేది ధర్మయుద్ధం. జమీందారులు, అగ్రహారీకులు, పెట్టుబడిదారులు, బ్లాక్‌మార్కెట్‌దార్లు అంత కూడదనుకుంటే ఒక్క రైతాంగం చేసేకృషి చాలు. వారు ఈ పీడనుకూడా కూడగట్టుకోవాలి. మీరు జీవితాన్ని మరచిపోతున్నారు. వారిని కూడా చేరదీస్తేనేగాని, ఆచార్య రంగాగారు కోరే "రైతు కూలీ ప్రజారాజ్య స్థాపన" జరుగదు."

పిమ్మట ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారు సభను ప్రారంభిస్తూ ఈ విధంగా తెలియజేశారు:

"నేడు మనం అనుభవిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సంపాదించడానికి 60 ఏండ్లు కృషి చేశాము. కాంగ్రెసువారు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో జమీందారీల రద్దు చెయ్యబడుతున్నదని చెప్పబడింది.

"భూమిపై హక్కు రైతుదే" అన్న న్యాయం పూర్వంనుంచి ఆమోదించబడ్డదే. ఇటీవల రైతుల హక్కులకు భంగం కలిగేటట్లు అనేక చట్టాలు వచ్చాయి. ముందు భూమిని దున్నే రైతు, తరువాత రాజు ఏర్పడ్డారు.

"జమీందారీ రద్దు బిల్లుకు, ఈనాందారీ రద్దు బిల్లుకు చాలా తేడావున్నది. ఇప్పుడు జమీందారీ రద్దు బిల్లే తయారవుతున్నది. జమీలు, ఈనాములు రెండూ ఒకేసారి రద్దు కావాలని మేమనేకసార్లు ప్రభుత్వానికి మెమోరాండాలు సమర్పించాము కాని, ప్రభుత్వం పెడచెవిని పెట్టింది. ప్రజాప్రభుత్వం ఈ విషయమై నిర్లక్ష్యంచెయ్యడం ఆశ్చర్యకరమే. ఒకమూల బిల్లులు ప్యాసవుతున్నా, మరొకమూల, జమీందారులు, ఈనాందార్లు రైతులను పీడించి, జాగ్రత్తపడుతూనే వున్నారు. దీనికంతకు మన రైతు సంఘాలు దుర్బలంగా ఉండడమే కారణమని తోస్తున్నది.

'జమీందార్లకు పరిహారం యివ్వడానికికూడా మేము అంగీకరించము. ఒకవేళ యిచ్చినా నామమాత్రంగానే ఉండాలి. బ్రిటిషు ప్రభుత్వంకంటే కూడా వీరే ఎక్కువగా ప్రజలను పీడిస్తున్నారు పరిహారమివ్వడానికి ఇది ఎవరిసొమ్ము? పరిహారమివ్వవలసింది పేదరైతులకే, సాముదాయిక భూములపై వారికి హక్కులేదు. అసలు "యివన్నీ ప్రజల సొత్తు" అని ప్రకాశం రిపోర్టులో చెప్పబడింది. ఈ ప్రభుత్వ చట్టంలో ఇదేమీ లేదు. శిస్తులు చెల్లించలేని రైతుల భూములన్నీ జమీందారులు వేలంవేయిస్తూ లాగివేశారు. అడవులకు రక్షణ లేకపోబట్టి, జమీందారులు వీటిని దుర్వినియోగం చేశారు. ఈ విషయం ప్రభుత్వానికి మేమనేకసార్లు చెప్పాము. ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానాలు వేరు, తీరాచేస్తున్నది వేరు 20 యకరాలపైగల భూమి వారికే ఈ బిల్లు వర్తించాలని శ్రీ వైద్యనాథయ్యార్ చేసిన సవరణతో చట్ట స్వరూపమంతా మారిపోయింది.

నిర్వాహకులేకుండా సంచరించే కాశీనపుల్యులు స్వంతకమతాల వారికిస్తాం పచ్చినట్లు పెట్టుకున్నారు. పెంపక కమిటీ వున్నదానిని అపచేశాన్నంచేసింది. ఏరోరకంగా చాలని రెవిన్యూమంత్రి శ్రీ వెంకట్రావుగారు సంతృప్తి పడుతున్నారు. మనమంతా కానిపోటం మనంచేస్తే కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఎదిరించే వారం కాగలము. చెయ్యకపోతే రైతుహక్కు పోతుంది. ఇప్పుడు జమీందారులు, ఈనాందార్లు రైతులదగ్గరనుంచి తీసుకొన్న శిస్తుకు రసీదులు యివ్వడంలేదు. ఇవన్నీ మనపెద్దలు గ్రహించక పోతే ఏడువేల గ్రామాలకు సంబంధించిన 70 యకరాల రైతాంగానికి నోట మన్ను పడుతుంది.

"మంత్రి వెంకట్రావుగారికి ఈ విషయాన్ని గురించి కొన్ని ఉత్తరాలు వ్రాశాను. రైతులంతటి ఈనాందారులకే ఎక్కువ కష్టాలున్నట్లుగా ఆయన సమాధానమిచ్చారు. ఈనాందారులకు రసీదులు యివ్వకలేగాని శిస్తులు యివ్వవద్దు రసీదు యివ్వక పోతే మస్తు యివ్వకండి. రైతులంతా సంఘటితంతో మెలగి రైతు కాంగ్రెసు సంఘాల క్రమశిక్షణతో పోరాడండి అప్పుడు మన హక్కులు రక్షింపబడగలవు."

సభకు అధ్యక్షతవహించిన శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు (ఎం. ఎల్. ఏ.)గారు తమ ఉపన్యాసంలో ఈ విధంగా తెలియజేశారు:

"భూమిహక్కు గ్రామానిదే, బ్రిటిష్ ప్రభుత్వం వచ్చినప్పుడు వారికి మన గ్రామాలలో పరిపాలన తెలియనందున, వారే ఈ జమీందారులను కల్పించారు. ఏవిపైకవచ్చే ఆదాయంలో ఒకవంతు ప్రభుత్వానిది రెండు వంతులు జమీందారులవి. ఈ ఈనాములలో "భక్తిమిఠా ఈనాములు—పూర్వపు ఈనాములు" అని రెండురకాలు. మేలనం భూమి తోను మాత్రమే జమీందారు హక్కు ఉందు.

"ప్రస్తుత ప్రభుత్వం ప్రకాశం ప్రభుత్వంకంటే ఏదో మిన్నగా చేయాలనుకున్నది. చివరకు హైకమాండు కూడా ప్రస్తుతం ఈనామురద్దును నిలిపివెయ్యానున్నది.

"ఈ జమీందారీ రద్దుబిల్లును గురించి మన వారికి స్వరాజ్యానికి ముందున్న దృక్పథం లేదు. ఇప్పటి దృక్పథం వేరు. పూర్వం జమీందారులకు కోరలున్నాయి. ఇప్పుడు కోరలు పోయాయి.

"శ్రీమాన్ రాజగోపాలాచారిగారు "అమ్మకం పన్ను" విధానాన్ని ప్రవేశపెట్టారు. అయితే, భూమికి పన్ను అక్కరలేదని మా అభిప్రాయం, భూమి ఆదాయంపై పన్ను వేసుకోవచ్చు. ఈ మార్పును తీసుకురావడంకోసమే రాష్ట్రమంతటా ఒకే పన్ను విధానం అమలుపరచాలని ప్రభుత్వం ముందుగా ఈ జమీందారీ రద్దుబిల్లును ప్రవేశపెట్టింది. తాను పండించిన పంట తానుభవించకుండాచేసిన రోజున రైతుకువచ్చే కోపం చెప్పనలవికాదు. ఈనాందారులు రైతులు పరస్పరం సుహృద్భావంతో వ్యవహరించాలి. కోర్టును తమ ఆయుధంగా పెట్టుకోవద్దని ఈనాందారులను నేను కోరుతున్నాను. రైతాంగంకూడా తమ హక్కులను సంపాదించుకొనడానికి ఏ వర్గానికి ఆ వర్గం లోగడ కాంగ్రెసవారివలె సత్యాగ్రహం చేయడానికి సిద్ధంగా వుండాలి.

"రైతు వెన్నెముక పాలేరు. పాలేరుకు తక్కువ ప్రతిఫలంయిచ్చి వానిని అసంతృప్తిపరుస్తున్నాము. పాలేరు, రైతు కలిసిననాడే, రైతుకూలీ ప్రజారాజ్యమేర్పడగలదు."

పిమ్మట శ్రీ నాగినేని వెంకయ్యగారు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు, శ్రీ కోడూరి పేరరాజుగారు, గొట్టుముక్కల వెంకన్న (ఎం. ఎల్. ఏ) గారు ఉపన్యసించారు. అనంతరం దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డవి.

తీర్మానాలు

రామపాదసాగర్ ప్రాజెక్టు పనులన్నీ వెంటనే ప్రారంభించాలనీ, ప్రభుత్వాన్నీ కోరుతూ జమీందారీ రద్దు బిల్లునుంచి ఈనాం రద్దుబిల్లు మినహాయించినందుకు మద్రాసు ప్రభుత్వ చర్యను ఖండిస్తూ తీర్మానం చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో మురుగు కాల్వలు సరిగా లేనందున, వాటిని ప్రభుత్వం వెంటనే మరమ్మతు చేయించాలని మాగాణి పంటలకు విపరీత నష్టం కలుగజేస్తున్న ఎర్రకాల్వ, తమ్మిలేరు మైనర్ ప్రాజెక్టులను నిర్మించాలనీ, ఈనాం రైతుల వద్దనుంచి పాత బకాయి శిస్తు ద్విగుణ వసూలు చెయ్యకుండా ఏర్పాటు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ప్రతి ఫిర్కాలోను పశువుల ఆసుపత్రిని నిర్మించాలనీ, జమీందారీ ఈనాం చెరువులను మరమ్మతు చేయించాలనీ, శిస్తుతగ్గింపు బిల్లు వెంటనే అమలుపరచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

రైసుమిలువారు కంట్రోలురేటుకంటె రైతు వద్దనుండి తక్కువకుకొని పేద ప్రజలకు ఎక్కువధరలకు అమ్మడాన్ని నిరసిస్తూ, ధాన్య సేకరణ, కో ఆపరేటివ్ సొసైటీలకు అప్పగించవలసిందనీ, ఎరువులు, ఇనుపవస్తువుల సరఫరా రైతుకాంగ్రెస్ సంఘాలద్వారా జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

ఈనాంబిల్లు వచ్చేలోగా ఈనాందార్లు, భూములను స్వాధీనపరచుకోడానికి రైతులపై క్రిమినల్, సివిల్ దావాలను జరుపుతున్నారు కాపున భూములలో వున్న రైతాంగాన్ని భూములు వదలరాదని, ఈనాందారులను ఎదిరించి తమ హక్కులను నిలుపుకొనవలసిందనీ, ఇచ్చిన శిస్తుకు రసీదు తీసుకోవలసిందనీ, రసీదు యివ్వనిచో శిస్తు యివ్వరాదనీ రైతులను హెచ్చరిస్తూ తీర్మానంచేశారు.

పిమ్మట ఆహ్వానసంఘం తరపున జనాబ్ అహమదుల్లాఖాను వందన సమర్పణతో సభ ముగిసింది.

నూతన కార్యవర్గం

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా మిస్టర్ అహమదుల్లాఖాన్, కార్యదర్శిగా శ్రీ గద్దె విష్ణుమూర్తిగారు, మరి 12 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

జమీందారీ బిల్లునుంచి ఈనాముల మినహాయింపు

పార్వతీపురం తాలూకా రైతుకాంగ్రెస్ మహాసభ నిరసన

విక్రమపురం, నవంబర్ 17—

పార్వతీపురం తాలూకా విక్రమపురంలో 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తాలూకా రైతు కాంగ్రెస్ మహాసభ జరిగింది. సభకు ఉత్తర విశాఖజిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కోళ్ల హరికృష్ణ చౌదరిగారు అధ్యక్షత వహించారు. సభను తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యమ్. వి. రామమూర్తి పంతులుగారు ప్రారంభించారు. సభలో శ్రీ త్రిపురాన హరిహరరావుగారు, శ్రీ వందాన బుచ్చినాయుడుగారు రైతాంగ దుస్థితిని గూర్చి ప్రసంగించారు. తాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్లె సూర్యనారాయణగారు నాయకులను ఎతుకపడుస్తూ రైతు సంఘాలను బలియ మొనర్చవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. ఉత్తర విశాఖజిల్లా రైతుకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ దాసు పరాంకుశంగారు ప్రస్తుత పరిపాలనలో రైతాంగానికి జరుగుతున్న అన్యాయాలనువిశదీకరించారు. రైతాంగసంఘటితపడాలని, ఈనామ్ రద్దునుగురించి ఆందోళన చేయ్యాలని ఆయన రైతులను హెచ్చరించారు.

పిమ్మట ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలనాయుడుగారు మాట్లాడారు.

తీర్మానాలు

పిమ్మట దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి:

జమీందారీ రద్దు బిల్లునుంచి తాత్కాలికంగా రైతుల ఈనాములను తొలగించినందుకు ఈ సభ వారు మద్రాసు ప్రభుత్వంపట్ల తీవ్రమైన అసమ్మతిని తెలియజేస్తూ 1949 సంవత్సరం జూలైలోగా రైతు ఈనాములను అంద్రికలనుకూడా చేర్చి జమీను రద్దుబిల్లును ప్రవేశపెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

తాత్కాలికంగా జమీందారిరద్దు బిల్లునుంచి 1936 సంవత్సరం ఈనాములను తొలగించిన అవకాశాన్ని పురస్కరించుకొని అనాదిగా భూములమీద హక్కులు గలిగివున్న రైతులను అనేకమంది ఈనాందార్లు బెదిరించి వారిని అక్రమంగా భూములనుంచి తొలగిస్తున్నందుకు, వారి దౌర్జన్య చర్యలను ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తూ భూములనుంచి రైతులను తొలగించడానికి ఈనాందార్లకు అవకాశాలు గలుగకుండా త్వరలో ఈనామ్ రైతులరక్షణచట్టం చేయ్యడం అత్యవసరమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

పార్వతీపురం తాలూకాలో బంజరుపడినటికి అనకట్టు కట్టించి ఇర్రిగేషన్ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభించవలసిందిగా కోరుతూ తీర్మానంచేశారు.

వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విరివిగా ప్రభుత్వ వ్యవసాయశాఖ ద్వారా రైతులకు సప్లయిచేయించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

మద్యనిషేధచట్టాన్ని ఏజెన్సీ ఏరియాలో కూడా వెంటనే అమలుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

కంట్రోల్సును తిరిగి విధించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

రాష్ట్రంలోని ఏ యే ఈనాములు జమీందారీ రద్దు బిల్లులో చేర్చబడినవో వాటి జాబితాను ప్రకటించి, జాబితాను బిల్లులో ఒక షెడ్యూలుగా చేర్చవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

1936వ చట్టాన్ని అనుసరించి ఏ యే ఈనాము గ్రామాలలో రైతులకు నాగుహక్కు యున్నదో ప్రభుత్వం ప్రకటనచేసి అనవసరమైన కోర్టుదావాలను తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

విక్రమపురంలో ఒక కో ఆపరేటివ్ సొసైటీని స్థాపించి దానిద్వారా నూలును సప్లయిచేయించాలని ఈ సభవారు జిల్లా రిజిస్ట్రార్‌ను కోరుతూ తీర్మానం చేశారు.

బందరు పి. డబ్ల్యు డి. సబ్‌డివిజన్ రైతు మహాసభ 28వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు యిదివరలో ప్రకటింపబడ్డట్లు పెడనలో గాక బందరు సరస్వతీ సినిమాహాలులో జరుగుతుందని తూర్పు కృష్ణాజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు తెలియజేస్తున్నారు.

విజయవాడకు కుమారప్ప కమిటీ రాక

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

విజయవాడ, నవంబర్ 20—

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు:

"కాంగ్రెస్ వ్యవసాయ సంస్కరణల సంఘం వారు నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో విజయవాడకు వస్తున్నారు. వారు కాంగ్రెస్ వ్యవసాయ విధానం ఏవిధంగా వుండాలి అనే విషయాన్ని గురించి ప్రముఖుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

"కమిటీవారి యెదుట గ్రామీణ ప్రజల, ముఖ్యంగా రైతుల, వ్యవసాయకూలీల, తదితర ప్రజల దృక్పథాన్ని తెలియజేసి, కాంగ్రెస్ వ్యవసాయ విధానాన్ని రైతు, కూలీలకు అనుకూలంగా నిర్ణయించేటట్లు చూచుకోవలసి వున్నది."

'కాబట్టి కమిటీవారి ప్రశ్నావళికి జవాబులను సమాధానాలను నిర్ణయించుకోడానికిగాను ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్, వ్యవసాయకూలీ కాంగ్రెస్, ధాన్యం, నూనెగింజలు, పొగాకు, చెరకు ఉత్పత్తిదారు సంఘములు, జమీన్ ఈనాము రైతు సంఘముల కార్యవర్గాల సంయుక్త సమావేశం ఈనెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు విజయవాడలోని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో జరుపబడుతుంది. సభ్యులందరు తప్పక హాజరు కావలసిందిగా కోరుతున్నాను."

ఉత్తరవిశాఖజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వర్కర్ల సమావేశం

నౌపడ, నవంబర్ 14—

ఉత్తర విశాఖజిల్లా జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వర్కర్ల సమావేశం నేటి మధ్యాహ్నం 3 గంటలకు, రాష్ట్ర జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతన జరిగింది. నేడే నూతనంగా ప్రారంభోత్సవం చెయ్యబడ్డ తాలూకా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి అన్ని తాలూకాలనుంచి 300 మంది వర్కర్లు హాజరైనారు. కార్మికోద్యమ చరిత్ర, జాతీయ విప్లవకోశంలో నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కొనసాగిస్తున్న కార్యక్రమాలు, చేస్తున్న అవిరళ కృషిని వివరిస్తూ, అర్థజీవుల శ్రామిక వర్గంలో చీలికలు కల్పిస్తున్న కమ్యూనిస్టుల రాజకీయ ధోరణికి లొంగిపోకూడదని, కార్మికులంతా ఒక్క త్రాటిమీద నిలిచి, సంఘటితశక్తితో పోరాడినప్పుడే వారికి తనిక దోపిడిదార్లనుంచి, పెట్టుబడిదారు, ఫ్యాక్టరీ పెత్తనదారులనుంచి తగు రక్షణ కలుగగలదని, తమ ఆశయాలు నెరవేరాలంటే జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌క్రింద సంఘటితపడాలని ఉద్బోధించారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. కామేశ్వరరావుగారు మాట్లాడుతూ ఏలూరు మహాసభలకు విరివిగా విరాళాలు యివ్వవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

ఉత్తర విశాఖజిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. యం. రెడ్డిగారు జిల్లాలో కార్మికరంగంలో సాగించిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశానికి ముందు తాలూకా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తాలూకా కాంగ్రెస్ కార్యాలయ నూతనభవనానికి శ్రీ గొగినేని లక్ష్మీనారాయణగారు ప్రారంభోత్సవం చేశారు.

తాడిపత్రి మునిసిపల్ చెయిర్మన్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం

తాడిపత్రి, నవంబర్ 21—

తాడిపత్రి మునిసిపల్ చెయిర్మెన్ జనాబ్ అల్లాబక్ష్ పైన్ అబ్దుల్‌ఖాదర్‌సాహెబ్‌పై విశ్వాసరాహిత్య తీర్మానం ప్రవేశపెట్టబడ సందర్భంలో 8వ తేదీని గుత్తి డిప్యూటీ కలెక్టర్ అధ్యక్షతను జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానం ఓటుకు పెట్టబడింది. మునిసిపల్ చట్టంప్రకారం మూడింట రెండవ వంతుల ఓట్లు అనగా 11 ఓట్లు తీర్మానానికి అనుకూలంగా రానందున విశ్వాసరాహిత్య తీర్మానం ఓడిపోయినట్లు తెలుస్తున్నది.

హనుమకొండలో హిందీ ప్రేమీమండలి స్థాపన

హనుమకొండ, నవంబర్ 18—

12వ తేదీ ఉదయం "హిందీ ప్రేమీమండలి" పునఃప్రారంభ మహోత్సవం హిందీరత్న శ్రీ పాములపర్తి నరసింహారావుగారి ఆధ్వర్యాన జరపబడింది. కార్యక్రమం ఝండా వందనంతో ప్రారంభింపబడింది.

కార్యదర్శి శ్రీ ఐ. వి. మూర్తిగారు నివేదికను చదివారు. ఈ మండలి 1943వ సంవత్సరంలో స్థాపింపబడ్డదనీ, హిందీ విరోధక రాజకీయవల ఈ ఉద్యమం ఆగిపోవలసి వచ్చినదనీ, ఇప్పుడు ఆటంకాలు లేకపోవడంచేత ఈ మండలి పునఃప్రారంభింపబడ్డదనీ యిందులో కేవలం హిందీ పుస్తకాలయమే గాక, విద్యార్థుల సౌకర్యార్థమై పాఠశాలా ఏర్పాటు చెయ్యబడుతున్నదనీ ఆయన తెలియజేస్తూ, ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షులు మండలికి ప్రారంభోత్సవం చేశారు. పిదప సుప్రసిద్ధ స్థానిక కాంగ్రెసు నాయకులు శ్రీ బందారు చంద్రమౌళీశ్వరరావు, మధుసూదనరావుగార్లు ప్రసంగించారు. హిందీ-హిందుస్థానీ సమస్యను గురించి ఆయన చెబుతూ, సాహిత్య సంకరానికై సమ్మతించినప్పటికీ భారతవర్షం విభజింపబడినందున "హిందీ" యే రాష్ట్రభాషగా వుండవలెనని అన్నారు.

శ్రీ అయితా రామనాథం, శేషగిరిరావు, మునీర్, మొయినుద్దీన్ అహమ్మద్‌గార్లుకూడా ఉపన్యసించారు.

సంస్థ పక్షాన సభాసదులకు ధన్యవాదార్పణం జరిగినది. "వందేమాతరం" తో సభ సమాప్తి జరిగింది.

సినిమా సామగ్రి



ప్రొజెక్టర్
మాగ్నస్
ఆంపెరో
ఆల్బా
స్టూడియో లైట్స్
మోవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి
ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే
XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.
టెలిగ్రాములు: "XACA" ఫోను:
ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు:
వైశాలి పేర్స్ అండ్ సర్వీస్, గుంటూరు

గనోక్వీన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

తిలక్ విస్కి
ఇంగువ
గడియారం మార్కు
కర్పూరం - మెంతాలీ
పోమపువ్వు
పచ్చ కర్పూరం
సరిసుధరలకు హోల్‌సేల్‌గాను
రిటెయిలుగాను
సప్లయి చేయబడును



మొటిమల నివారణ
3 రోజులలో క్రిమి వినాశనం

నిక్సోడర్మ్‌ను (NIXODERM) మొదటిసారి ఉపయోగించేసరికే, మొటిమలన్నీ అద్భుతంగా మాయమైపోతాయి. నేటినుంచి నిక్సోడర్మ్‌ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. క్రొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీద పనిచేసి, మొటిమలు, కురుపులు, పుండ్లు, తీట, తామర, వాపు మున్నగువాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది. మీ చర్మంలో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మక్రిములను మీరు పారద్రోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తి కలుగుతుంది. కాబట్టి, నేడే మీ కెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM)ను సంపాదించండి. నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న హామీపై అమ్మబడుతుంది. గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని త్రిప్పిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm నిక్సోడెర్మ్ చర్మవ్యాధులకు

N 24/4

కుష్ఠు ★ బొల్లి
ఎగ్జిమా సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి అండ్ కో, (బిల్డర్స్) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

ముస్లిం డిటెన్యూల విడుదల సమస్య

నిజాం ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదట

మద్రాసు, నవంబర్ 22—

నిజాంపై పోలీసు చర్య తీసుకొనకపూర్వం ఆ సంస్థానంతో వాణిజ్య సంబంధాలువున్నకనే కారణంచేత నిర్బంధంలో వుంచబడిన వర్తకులను విడుదలచేసే విషయమై ఇప్పటి సంస్థాన ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

పోలీసుచర్య తీసుకొన్న సందర్భంలో నిజాం గూఢచారు లనే అనుమానంపై అరెస్టు చేయబడిన వారి కేసులను పరిశీలించి, వారిని విడుదల చేసే విషయమై తమ అభిప్రాయం తెలుపవలసిందిగా సరిహద్దు ప్రాంతాలలోని జిల్లా మేజిస్ట్రేట్‌లను మద్రాసు ప్రభుత్వం ఆదేశించినట్లుకూడా తెలుస్తున్నది.

బోనస్ కూపన్లు

డిసెంబర్ 31 వ తేదీలోపునే మార్చుకొనవలెనట

మద్రాసు, నవంబర్ 22—

బోనస్ కూపన్‌లను వస్తురూపంలోకాని, ధనరూపంలోకాని మార్చుకోడానికి 1948 డిసెంబర్ 31 వ తేదీ తర్వాత ఎంతమాత్రం గడువు యివ్వబడదని విశదంచేస్తూ మద్రాసు ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

సాధ్యమైనంత త్వరలో బోనస్ చెల్లింపు పద్ధతి రద్దుచేయాలని ప్రభుత్వం తలపోస్తున్నదట.

ఆహారపరిస్థితి సమీక్ష

మద్రాసు, నవంబర్ 22—

అక్టోబర్ 31 వ తేదీతో అంతమయిన పక్షం రోజులలో చెన్నరాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి 61, 24 టన్నుల బియ్యం 5,000 టన్నుల గోధుమలు ఆస్ట్రేలియానుంచి 1,000 టన్నుల ఎర్రజొన్నలు దిగుమతి చేయబడినవని అక్టోబర్ రెండవ పక్షంలో రాష్ట్రంలోని ఆహార పరిస్థితిని సమీక్షిస్తూ ప్రభుత్వంచేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

ఆ ప్రకటనలో ఇంకా యిలా వుంది:

అక్టోబర్ 22 వ తేదీ వరకు రేషన్ అమలులో లేని ప్రాంతాలలో మొత్తం 9,493 చౌక డిపోలు పని చేస్తున్నవి.

అక్టోబర్ 28 వ తేదీని చెన్నరాష్ట్రంలో 1,95,182 టన్నుల బియ్యం, 8,674 టన్నుల గోధుమలు, 3,501 టన్నుల గోధుమపదార్థాలు నిల్వవున్నవి.

ఏకపాత్రాభినయం

శ్రీ వి. సూర్యనారాయణగారి కళావైదగ్ధ్య ప్రదర్శనం

మద్రాసు, నవంబర్ 23—

నాగపూర్ వాస్తవ్యులు శ్రీ వేమూరి సూర్యనారాయణగారు గత శనివారం సాయంత్రం చెన్నపురి ఆంధ్రమహాసభలో ఏకపాత్రాభినయం చేశారు.

ఈ ప్రదర్శనం "ఆంధ్రప్రభ" సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది.

వేషధారణ లేకుండానే చిత్రవేషం, రామదాసు, కన్యాశుల్కం మున్నగు నాటకాలనుంచి కొన్ని దృశ్యాలను శ్రీ సూర్యనారాయణగారు అభినయించారు.

"నవోదయ" పత్రికా సంపాదకుడు శ్రీ నీలంరాజు వేంకటశేషయ్యగారు శ్రీ సూర్యనారాయణగారిని సభికులకు పరిచయం చేశారు.

ప్రదర్శనానంతరం డాక్టర్ గిడుగు వేంకట సీతాపతిగారు, శ్రీ సూర్యనారాయణగారి నటనా వైదగ్ధ్యాన్ని ప్రశంసిస్తూ, ఏకపాత్రాభినయమే అతి కష్టమైనపుడు, ఆహార్యం కూడా లేకుండా విభిన్నపాత్రలను అభినయించి, ప్రేక్షకుల మన్ననలను పొందడం విశేషమని పేర్కొన్నారు.

అధ్యక్షుడు శ్రీ నార్ల వెంకటేశ్వర రావుగారు మాట్లాడుతూ, శ్రీ సూర్యనారాయణగారు దాదాపు 20 సంవత్సరాలనుంచి నాటకరంగ సేవచేస్తున్నారని, మహారాష్ట్ర నాటకరంగాన్ని గురించి విశేషంగా తెలుసుకొన్నారని పేర్కొన్నారు. స్వయంగా నాటకప్రదర్శనాలను నిర్వహించడమేకాక, వాటిలో నటించడంద్వారా, నాటకరచన కొనసాగించడంద్వారా శ్రీ సూర్యనారాయణగారు సర్వదా నాటకకళనే ఆరాధిస్తూ వుంటారని, ఇటీవల పిపాసి ఉద్యోగవిరమణానంతరం ఆంధ్రదేశానికి తిరిగివచ్చి ఆంధ్రనాటక కళోద్ధరణకై కృషిచేస్తే బాగుండునని అన్నారు.

శ్రీ సూర్యనారాయణగారు నిన్న సాయంత్రం యిండియన్ మెడికల్ కాలేజీలో ఆంధ్రసంఘం యాజమాన్యాన మరొకసారి ఏకపాత్రాభినయనం చేశారు. విద్యార్థుల తరఫున ఒక రజతపాత్ర వారికి బహూకరించబడింది.

మద్రాస్ గవర్నర్

హైకోర్టు సందర్శన

మద్రాసు, నవంబర్ 22—

మద్రాస్ గవర్నర్ నేడు హైకోర్టు సందర్శించి సెషన్స్‌కోర్టులో మిస్టర్ జస్టిస్ కె. సుబ్బారావుగారు జరుపుతున్న ఒక కేసు విచారణను గంటసేపైగా విన్నారు. హైకోర్టువద్ద గవర్నర్‌కు చీఫ్ జస్టిస్ శ్రీ పాకాల వెంకటరాజమన్నార్‌గారు స్వాగతం యిచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సంఘానికి అధ్యక్షుని ఎన్నుకోడం నిమిత్తం సంఘ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 2 వ తేదీని తాడేపల్లిగూడెంలోగాని, తణుకులోగాని జరుగుతుంది.

"జమీందారీల విలుప్తి శీఘ్రంగాను, సంపూర్తిగాను జరుగగలదు": రెవిన్యూమంత్రి హామీ

మద్రాసు, నవంబరు 23—

జమీందారీల రద్దుబిల్లుపై మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తొలిచర్చ నాలుగు రోజులు సాగినమీదట నిన్న సభవారు దానికి తొలి ఆమోదం తెలిపినారు. నేడు కౌన్సిల్‌లో ఈ బిల్లుపై క్లాజువారీగా చర్చలు ప్రారంభమైనవి.

శ్రీ కళా వెంకటరావుగారు (రెవిన్యూమంత్రి) చర్చలకు జవాబిస్తూ ఇలా అన్నారు: 1939 అనంతరం సాగుకిందికి తీసుకురాబడిన భూములు విషయంలో రయత్వారీ పట్టా లిచ్చే సందర్భంలో, జమీందారుకు భూవసతి స్వల్పంగా మాత్రమేవుంటే, అన్య భూవసతి లేకపోతే, కొంతభాగానికి మాత్రం పట్టా యివ్వబడుతుంది. ఇక రయత్వారీ ప్రాంతాల సందర్భంలో ప్రభుత్వంవారు అవలంబించే విధానమిది: ఈ భూములను పేదలకే పంచడానికి ప్రభుత్వంవారు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంలో హరిజనులకు ప్రథమావకాశం కలిగిస్తారు. తరవాత వెనుకబడిన తరగతులకు, వారి తరవాత భూములులేని పేదలకు ఈ భూముల నిస్తారు. ఈ భూముల నివ్వడం సందర్భంలో ఈ వరుసక్రమం అనుసరించబడుతుంది. ఈ భూములను స్థానిక ప్రజలకే యివ్వడానికి యత్నం జరుగుతుంది.

తరవాత సర్వే సెటిల్మెంటు సమస్యలను గురించి మంత్రి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "అనేక సర్వే పార్టీలను తరఫీదు చేసివున్నాము. ఈ బిల్లు శాసనం అయిన తక్షణం ఈ సర్వే పార్టీలు పని ప్రారంభిస్తాయి. ఈ జమీందారీ భూముల సర్వే అయిదు సంవత్సరాల లోపున పూర్తయేలాగ చూస్తాము."

చర్చ వివరాలు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు నిన్న మధ్యాహ్నం ఫలహారాల అనంతరం తిరిగి సమావేశమైనప్పుడు జమీందారీల రద్దు బిల్లుపై చర్చ సాగింది. శ్రీ సుబ్బరామిరెడ్డిగారు బిల్లును బలపరుస్తూ ప్రసంగించారు. జమీందారీలను రద్దుచేసినప్పుడు తప్ప, జమీందారీ రైతులకు ఆనంద సౌఖ్యాలు దుర్లభమన్నారు.

శ్రీ ఎం. డి. టి. కె. మొదలియార్ ఇలా అన్నారు: "జమీందారీల రద్దు అనంతరం జమీందార్లకు న్యాయంగా రావలసిన సొమ్మును లభింపచేయాలి.

నష్టపరిహారం చెల్లింపు విషయంలో ఎంతమాత్రం ఆలస్యం చేయకూడదు. ప్రభుత్వంవారు ఇలా ఆర్థిక భారాన్ని మీద వేసుకోడంకన్న లోపాలను సవరించడానికి పూనుకోడమే సమంజసమై వుండేది."

శ్రీ టి పురుషోత్తమ్:—జమీందారీ రైతులకు సంక్షేమకరమైన ఈ బిల్లును ప్రవేశపెట్ట గలిగినందుకు రెవిన్యూమంత్రిని అభినందిస్తున్నాను. తమిళనాడులోకన్న ఆంధ్ర దేశంలోనే ఇట్టి సంస్కరణ అత్యవసరం."

శ్రీ కె. మాధవమీనన్ (న్యాయశాఖ మంత్రి) చర్చలకు అడ్డువచ్చి ఇలా అన్నారు:

"ఈ బిల్లులో న్యాయసంబంధమైన అంశాలను గురించి ప్రతిపక్ష నాయకుడు చేసినవిమర్శనకు నాకు ఆగ్రహకారణమైనది. ప్రతిపక్షనాయకుడేగాక ఇతర సభ్యులుకూడా శాపనార్థాలు ప్రారంభించారు "వా రేమిచేస్తున్నారో వారికే తెలియదు. కనుక వారిని క్షమించు తండ్రీ" అని మాత్రమే ఈ విషయంలో నేనంటాను. (నవ్వు). ఈ బిల్లును వారు దూషించడంగాని, దుర్భాషలాడడంగాని సముచితంకాదు. సత్ సంకల్పంతో ఈ బిల్లును మేము తలపెట్టాము. అందువలన ఈ బిల్లు దేశానికి మేలు చేకూర్చాలనే మనం ఆశించాలి.

"ప్రజలు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను లక్ష్యపెట్టడంలేదనీ, ముస్లిం సభ్యులు కేవలం పాకిస్థాన్ సమస్యనే పురస్కరించుకుని ఎన్నికలలో పోటీచేశారనీ మిస్టర్ అహ్మద్ ఇబ్రహీం సూచించారు. కాంగ్రెస్‌కు వోటుచేసిన ప్రజలు వారెందుకు వోటుచేశారో ఎరుగుదురు. అందుకే మేము ఇక్కడకువచ్చివున్నాము. మాకు వోటుచేసిన ప్రజలకు మేము క్షేమం ఒనగూర్చదలంచినాము ప్రజలకు మేలుచేసే కార్యక్రమాన్ని మేము విడనాడలేము"

"ప్రభుత్వానికి నష్టం లేదు"

శ్రీ మాధవమీనన్ (న్యాయ శాఖ మంత్రి) ఇంకా ఇలాఅన్నారు:-ఈ రాజధానిలో రయత్వారీ ప్రాంతాలనుంచి రు 4½ కోట్లు మొత్తం శిస్తులు వసూలుచేయబడుతున్నవి. జమీందారులు రు 47 లక్షలు మాత్రమే పేష్కష్ చెల్లిస్తున్నారు. జమీందారీలను రయత్వారీ ప్రాంతాలుగా మార్చేటప్పుడు, ప్రభుత్వానికి ఒక కోటి రూపాయలు శిస్తులు లభిస్తాయి, రయత్వారీ ప్రాంతాలనుంచి నాలుగు కోట్ల రూపాయలు లభిస్తున్నప్పుడు, దానిలో మూడవవంతు వైశాల్యంగల జమీందారీ భూములనుంచి కోటిరూపాయలు లభించడం సమంజసమే. ఈ పరిస్థితిలో ప్రభుత్వంవారు రైతుల క్షేమానికై నష్టానికి పాల్పడి ప్రజల సొమ్మును వ్యర్థపరుస్తున్నారని ఎవ్వరూ వాదించలేరు; రయత్వారీ ప్రాంతాలలో రైతులు తక్కువ శిస్తులు చెల్లిస్తున్నప్పుడు, జమీందారీ భూములలో రైతులకు పైవర్గంతో తుల్యంగానే శిస్తుల భారాన్ని వుంచడం సమంజసం, ప్రజా సంక్షేమం నిమిత్తం జమీందార్ల కుగల హక్కులను తొలగించడానికే ఈ బిల్లు ఏర్పడినది. కనుక ప్రభుత్వం పెద్దపొరపాటేదీ చేయలేదు ఈ బిల్లు న్యాయయుక్తమైనదే.

అపీళ్ల విషయం

కోర్టులకు అప్పీలుచేసుకోడం సందర్భంలో గల నిర్బంధాలనుగురించి డాక్టర్ జాన్‌కు మంత్రి ఇలా తెలిపినారు: ఇట్టి బిల్లును అమలుజరపడం సందర్భంలో కాలం అతి ముఖ్యమైనది. అన్ని రకాల కోర్టువ్యవహారాలకు అవకాశమిస్తే, రైతులకు కలగవలసిన సౌకర్యం దుర్లభమౌతుంది హైకోర్టుజడ్జీలు ఇద్దరు గల డివిజన్ బెంచియెదుట అప్పీలు చేసుకోడానికి ఏర్పాటుకలదు. ఈ బిల్లు ఉద్దేశాలను పురస్కరించుకుని ఈ విషయంలో ఇంతకన్న అధికసౌకర్యం చేయడానికి వీలుపడదు.

బిల్లులో 61వ సెక్షన్ కిందకూడా ఈ బిల్లు సందర్భంలో అధికారులచర్యలను ఎవ్వరూ సవాలు చేయకుండా చూడడమే ప్రభుత్వోద్దేశం. దీనినిబట్టి దురుద్దేశంతో ఏదైనా జరిగితే కోర్టుల ద్వారా న్యాయం లభించదని భావించరాదు.

"భూమినిదున్నే వ్యక్తివిషయమై కచ్చితంగా నిర్వచనంచేయడం సాధ్యపడదు. ప్రస్తుత పరిస్థితిలో పట్టాదారు కార్మికుల సహాయంతో వ్యవసాయంచేసినా, పట్టాదారునే భూమిని దున్నునట్టి వ్యక్తిగా పరిగణించాలి.

"నష్టపరిహారం చెల్లింపు విషయంలో చిన్న జమీందారు, పెద్ద జమీందారు అనే విభక్షణ అవసరమని డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ విమర్శించారు. తక్కువ ఆదాయం కలవారికి అధిక సౌకర్యంచేసే ఉద్దేశంతోనే "స్లైడింగ్ స్కేల్" పద్ధతి తలపెట్టబడినది. తర్కశాస్త్రం దృష్ట్యా ఇది సమంజసంగా కనిపించకపోయినా, ఈ చర్య న్యాయయుక్తమైనదే."

శ్రీ ఎస్. జయరామరెడ్డిగారు శ్రీ కళా వెంకటరావుగారిని ఇట్టి బిల్లును ప్రవేశపెట్టినందుకు అభినందిస్తూ ఇలా అన్నారు:—ఈ బిల్లు ప్రజలకు క్షేమకరమైనదిగనుక, ఇట్టి ప్రయోజనం నిమిత్తం ప్రభుత్వంవారు రిజర్వు నిధినుంచి సొమ్ము తీసుకున్నా తప్పులేదు. ఉదాహరణకు రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం రు-120 కోట్లు వ్యయపరిస్తే అది ఆంధ్రదేశానికి మాత్రమే ఉపకరిస్తుందని, ఇతర ప్రాంతాలకు ఉపయోగించదనే కారణంమీద ఎవరైనా అడ్డుచెబుతారా? జమీందారీల రద్దు విషయంలోకూడా ఈ సూత్రం వర్తిస్తుంది."

మిస్టర్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ:—ఒక్కసారిగా అస్తులు పోతాయనే భావాన్ని ప్రజలకు కలగనివ్వకూడదు. అందుకే రెవిన్యూమంత్రి కొన్ని సవరణలను ఆమోదించి ప్రజాభిప్రాయానికి లోబడాలని సూచిస్తున్నాను."

శ్రీ డి. కృష్ణమూర్తిగారు బిల్లును బలపరుస్తూ ఇలా అన్నారు: నష్టపరిహారం చెల్లింపు విషయంలో జమీందార్లపట్ల సానుభూతి కనపరచాలి. వారుకూడా ప్రజాసేవ సందర్భంలో వారి విధ్యుక్తధర్మాలను నిర్వహించి వున్నారు. నష్టపరిహారాన్ని ఉదారంగా సకాలంలో చెల్లించాలి. శిస్తు వసూళ్ళ బాకీలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలి."

రెవిన్యూమంత్రి జవాబు

శ్రీ కళావెంకటరావు గారు (రెవిన్యూమంత్రి) చర్చలకు ఇలా జవాబిచ్చారు: "ఈ బిల్లును గురించి చక్కగా చర్చించి అనేక అమూల్యమైన సలహాలనొసగినందుకు సభ్యులకు నా ధన్యవాదాలు. అనేక విషయాలలో ముఖ్యంగా ఇట్టి-సాంఘిక సంస్కరణల విషయంలో పలువురికి అభిప్రాయభేదాలు వుండడం సహజమే. ఈ బిల్లును అమలుజరిపేటప్పుడు సభ్యులు తెలిపిన సూచనలను జ్ఞాపకం వుంచుకుంటాను.

"శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు తీవ్రంగా విమర్శిస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టిన మీదట దాని ముఖ్యసూత్రాలలోనే ఎంతో మార్పులు జరిగిందని సూచించారు. ఈ విషయంలో మార్పులు అనే ఊహానచనం సరికాదు. ముఖ్య సూత్రాల విషయంలో ఒక్కటే మార్పు జరిగింది ఈ మార్పు ప్రకారం ఈ బిల్లు 1936 ఈనాములకు వర్తించకుండా చేశాము. ఈ విషయాన్ని మొదటే నేను సూచించాను. సాలీనా కవీ సవు ఆదాయంపై నష్టపరిహారాన్ని నూటికి 20 వంతుల చొప్పున కాక 25 వంతుల చొప్పున లెక్కకట్టడానికి చేసిన మార్పు ముఖ్య సూత్రాలకు సంబంధించినదనలేము. ఈ బిల్లును గురించి లెజిసేటివ్ అసెంబ్లీలో చర్చల ఫలితంగాను సెలెక్ట్‌కమిటీ సమాలోచన ఫలితంగాను బిల్లు అసలు స్వరూపంలో కొన్నిమార్పులు జరిగితే, బిల్లు మూలసూత్రాలు మార్చబడినట్లు ఎవ్వరూ అనలేరు 1936 ఈనాముల విషయంలో కూడా ప్రస్తుతానికి సమాలోచన వాయిదా వేయబడినదనీ, వాటివిషయమై మరొకశాసనం తలపెట్టబడుతుందని మొదట నేను స్పష్టంగా సూచించివున్నాను. అట్టిశాసనం చర్చకువచ్చేటప్పుడు వాటివిషయమై సభ్యులు వారి సలహాలను తెలియజేయవచ్చు.

భూమిపై హక్కు

"భూమిపై హక్కు ఎవరికి వుంటుందన్న సమస్య ఎంతోకాలం కిందటే పరిష్కరింపబడింది. కాని ఈవిషయమై జమీందార్లకు అనుకూలంగా డాక్టర్ జాన్ వాదించారు. ప్రకాశం కమిటీవారు విపులంగా విచారణలు సాగించి ఆ హక్కు రైతుకే వుంటుందిగాని జమీందారుకు వుండదని స్పష్టపరచి వున్నారు. అనాదిగా ఇండియాలో భూమిపై హక్కు దున్నుకునేవానికే ఉన్నది. ఇక అభూమిమీద వస్తురూపంగానో, ధనరూపంగానో శిస్తు వసూలు చేసే హక్కు మాత్రమే రాజుకు వుండేది. అందువలన ఆ కాలంలో రాజులకు లేనిహక్కు ఈస్ట్ ఇండియా కంపెనీకి సంప్రాప్తించేదికాదు. అట్టి స్థితిలో ఆ కంపెనీవారు తమకేలేని హక్కును, తాము సృష్టించిన జమీందార్లకు ఒసగివుండడం కూడా అసంభవమే ఈ జమీందార్లనందరినీ ఈస్ట్ ఇండియా కంపెనీ సృష్టించలేదనీ, కొందరు జమీందార్లు దేశపరిపాలకులుగా వుండేవారని ఒక వాదం బయలుదేరింది. ఈ రాజుల నందరినీ జయించి, వారిని ఒక సెటిల్మెంటుకిందికి తీసుకువచ్చినప్పుడు, ఇక వారికి స్వాతంత్ర్య హక్కులు ఎక్కడివి?

కొత్తరకపు మధ్యవర్తులను కల్పిస్తున్నారనే ఆక్షేపణకూడా నిరాధారమైనదే. ఈ రాజధానిలో రెండురకాల భూస్వామ్యపద్ధతులు కలవు. రయత్వారీ ప్రాంతాలలో ప్రభుత్వంవారు. రైతులువుంటారు. ఇక జమీందారీప్రాంతాలలో జమీందారులు, ఆ ప్రాంతాలలో జిరాయితీ హక్కుగల రైతులు వుంటారు. ఈ బిల్లు గుణదోషాలను చర్చించదలచినవారు దీనితోపాటు శిస్తుల తగ్గింపు చట్టం, గ్రామకంఠాలు మున్నగు భూములను ఆక్రాంతం చేయడాన్ని నివారించే చట్టం మున్నగు వాటినన్నిటినీ దృష్టిలో వుంచుకోవాలి జమీందారీ ప్రాంతాలలో వైపరీత్యాలను తొలగించి రయత్వారీ ప్రాతిపదికపై సర్వత్ర ఒకే విధమైన భూస్వామ్య విధానాన్ని ప్రవేశపెట్టడానికి పైచట్టాల దృష్ట్యా సమగ్రమైన సంస్కరణ తలపెట్టబడినది. రయత్వారీ ప్రాంతంలోని పట్టాదారును జమీందారీ ప్రాంతంలో జిరాయితీ హక్కుగల రైతును మధ్యవర్తులుగా పరిగణిస్తే ఎరిగవచ్చు. కాని, ఈ బిల్లుకు అరకం మధ్యవర్తులతో నిమిత్తంలేదు.

భూమిపైహక్కు భూమిని దున్నేవానికే కలగజేసే సంస్కరణను ఒక్క కలంపోటుతో ప్రవేశపెడుతున్నట్లు కాంగ్రెస్ ఎన్నడూ ప్రకటించి వుండలేదు. ఇట్టి బ్రహ్మాండమైన సంస్కరణను క్రమక్రమంగా ప్రవేశపెట్టాలి, యు. పి. లో రైతులపై 17 రకాల మధ్యవర్తులున్నారు. ఉత్తర మలబార్‌లోకూడా అట్టి పద్ధతికలదు. ఈ మధ్యవర్తుల సమస్యను పరిష్కరించడం బహుకష్టం గనుక, దానినిగురించి మున్ముందు సమాలోచించవలసి వుంటుంది. అందుకే ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు భూస్వామ్యానికి [illegible] నేను స్పష్టపరచి వున్నాను. ఇట్టి భూస్వామ్య సంస్కరణ విషయమై బిల్లు ప్రవేశపెట్టబడుతుంది. అప్పుడు దానినిబలపరచడానికి సభ్యులకు అవకాశం లభిస్తుంది. వ్యవసాయ సంస్కరణల సంఘంవారు ఈ సమస్యను గురించి, దాని పరిష్కార మార్గాలనుగురించి ప్రస్తుతం సమాలోచిస్తున్నారు. ఈ సంఘంవారు నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పిస్తారు. అటుపైన దీనిని గురించి ఒక శాసనాన్ని ప్రభుత్వంవారు తలపెట్టవలసి వుంటుంది. అంతవరకు సభ్యులు ఓపికవహించి వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అప్పుడు ఈవిషయమై సభ్యులు ప్రభుత్వానికి సలహాలు తెలియజేయవచ్చు. ప్రభుత్వం ఈ సంస్కరణను క్రమక్రమంగా ప్రవేశపెట్టాలి. ఈ రాష్ట్రంలో ఎల్లెడలా ఒకే విధమైన రయత్వారీ విధానం ఏర్పడినప్పుడు భూస్వామ్య సంస్కరణను సులభంగా పరిష్కరించవచ్చునని నానమ్మకం. నేడు దేశంలో మధ్యతరగతి ప్రజలు, వారివారి భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ పద్ధతిని మార్చుచేసే విధానం భూవసతులను పరిమితంచేసే పద్ధతులు మున్నగు విషయాలనుగురించి మున్ముందు సమాలోచించవలసి వుంటుంది.

"ఈనాముల సమస్య విషయంలో సంయుక్త డిమోక్రాటిక్ పార్టీవారు చాలావరకు ఏకాభిప్రాయం కలిగివుంటాలని ఆశిస్తున్నాను.

డాక్టర్ వి. కె. జాన్:—"కాంగ్రెస్‌లో వలెగాక, మాపార్టీ సభ్యులకు మేము వోటింగు విషయంలో స్వేచ్ఛాధికారాలొసగుతాము."

శ్రీ కళా వెంకటరావుగారు:—సభ్యులు వివేకంగా స్వేచ్ఛాధికారా లొసగే పార్టీ ఎంతోకాలం నిలవడం కష్టమనుకుంటాను. అనుకూలం పాటీలు మారుతుండే మిస్టర్ ఫరూకీ వంటివారు సభ్యులుగావున్నప్పుడు పార్టీ విలక్షణగావుండడం కష్టమే. ఏపార్టీ అయినా అభ్యుదయకరమైన దృక్పథం కలిగివుండి, క్రమశిక్షణ నియమాలను పాటించాలి. ప్రజాస్వామి విధానం జయప్రదం కావడానికి క్రమశిక్షణ అతిముఖ్యం.

మిస్టర్ ఫరూకీ:—"శ్రీ ప్రకాశంగారి పక్షంనుంచి మారడంలో రెవిన్యూమంత్రి నేర్పిన గుణపాఠాన్నే నేను నేర్చుకుంటున్నాను.

శ్రీ కళా వెంకటరావుగారు:—"నేడు శ్రీ ప్రకాశంగారూ నేనూ ఒకేపార్టీలో వున్నాము. మా పార్టీని బలపరిచే ప్రముఖులలో శ్రీ ప్రకాశంగారు ఒకరు. శ్రీ ప్రకాశంగారి విషయంలో మాత్రం ఎవ్వరూ చులకనభావంతో ప్రసంగించడానికి వీలులేదు.

"ఈనాము భూములు మొట్టమొదట అనుభవించినవారి కిందగాని, వారి కుటుంబీకులకిందగాని లేవనీ ఈనాముల రద్దుకు అనుకూలంగాను, ప్రతికూలంగాను వాదించే ఉభయవర్గాలు గుర్తించుకోవాలి. ఈ ఈనాముల పూర్వోత్తరాలు తవ్విచెప్పడానికి పూనుకుంటే ప్రయోజనంలేదు.

"ప్రభుత్వంవద్ద ఈనాములకు సంబంధించి వున్నట్టి రికార్డుల నన్నిటినీ సెటిల్మెంటు ఉద్యోగికి, విచారణసంఘానికి అందజేస్తామని సభవారికి హామీ యిస్తున్నాను. అప్పుడు వాటిని గురించి వారు సరియైన నిర్ణయం చేసుకోగలుగుతారు ఎక్కడైనా అన్యాయం జరిగితే, సమయంవచ్చినప్పుడు ప్రభుత్వంవారు ఆదోషాన్ని సరిచేస్తారు.

నష్టపరిహారం చెల్లింపు

"నష్టపరిహారంగా చెల్లించవలసిన సొమ్ము అధికమే ఇప్పుడు ఇవ్వదలచుకున్న నష్టపరిహారం, అసలు చెల్లించవలసిన దానికన్న అధికంగానే వున్నదని కొందరు అభిప్రాయపడుతున్నారు. న్యాయసమత్వాలను ఆలోచించి మా సంతృప్తినిమిత్తమే రు 12 కోట్ల సంఖ్యను మేము నిర్ణయించాము.

"నష్టపరిహారాన్ని బాండ్లరూపంలో చెల్లించాలా, లేక రొక్కంరూపంగా చెల్లించాలా అనే విషయాన్ని కేంద్రప్రభుత్వమే నిర్ణయించాలి. ఎందుకంటే, ఇందుకై మేము ఋణం చేయాలంటే కేంద్ర ప్రభుత్వానుమతి లేకుండా అప్పుచేయడానికి వీలుపడదు.

"ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు రు. 12½ కోట్లు చెల్లించడానికి నేను సిద్ధపడి వున్నాను. దీనిని మేము చెల్లించగలము. ఈ విషయంలో మాకే లాభంవస్తుంది. దీనిమూలంగా పన్ను చెల్లించేవారిమీద భారంపడదని. చివరికి ప్రభుత్వానికే లాభం వస్తుందని నేను రుజువు చేయగలను.

"బహుశా ఈ విషయాన్ని ఫెడరల్‌కోర్టుకు తెలియపరచడం జరగవచ్చు. వారు రొక్కంరూపంలో నష్టపరిహారం చెల్లించాలంటే అందుకు తగిన ఏర్పాటు చేస్తాము. ఇట్టి పద్ధతి అవసరం లేకపోతే, అందుకు తగిన మరొక ఏర్పాటు చేస్తాము. ఈ విషయంలో ఎవ్వరినీ దగాచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. మేము ఇస్తామని వాగ్దానంచేసిన సొమ్మును సాధ్యమైనంత త్వరలో చెల్లిస్తాము.

"రెవిన్యూబోర్డుకు ఒసగిన అధికారాలను గురించి కొందరు విమర్శించారు. భూములను గురించిన రికార్డులు, సెటిల్మెంట్లు ప్రత్యేకంగా ఈ సంస్థకు అప్పగించబడినవన్న సంగతిని మరువరాదు. ఈ రెవిన్యూబోర్డుకే అప్పీళ్ల విచారణ చేసే అధికారమివ్వాలని సెలెక్ట్‌కమిటీ సభ్యులు కొందరు సూచించారు ప్రభుత్వంకన్న ఈరెవిన్యూబోర్డు ఎక్కువన్యాయం చేయగలదనే మానమ్మకం ఇప్పుడైనా రెవిన్యూబోర్డువారు ఈ బిల్లులో సూచించిన పద్ధతిప్రకారం లెక్కలు వేయడంతప్ప, మరెంతమాత్రం స్వతంత్రించడానికి వారికి వీలుపడదు పార్టీలకు వాటి లాయర్ల ద్వారా రెవిన్యూబోర్డుతో వ్యవహరించే సౌకర్యాన్ని సభ్యులు కోరితే, ఆ విషయమై చేసే నిబంధనలను అట్టి ఏర్పాటును చేర్చుతాము. ఇట్టి నిబంధనలలో చేసినప్పుడు, అవసరమైతే వాటిని సభ్యులకు తెలియజేస్తాము.

"ఇతర దేశాలలో వ్యవసాయ రంగంలోని అభివృద్ధులను పరిశీలించవలసిందని నాకు సూచించిన డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రభృతులకు నా ధన్యవాదాలు.

"రైతులు వేర్వేరుగా వుండి సాగుచేసుకోడమూ, లేక సమష్టి వ్యవసాయం సాగించడమూ అనే విషయాన్నిగురించి ప్రత్యేకంగా మరొక శాసనాన్ని తలపెట్టాలి, అట్టి శాసనాన్ని తలపెట్టినప్పుడు, ఆవిషయంలో సభ్యులు తెలియజేసిన సలహాలను పాటిస్తాను.

"న్యాయస్థానంలో సవాలు చేయదగిన అంశాలేవీ ఈ బిల్లులో లేవని సభ్యులకు హామీయిస్తున్నాను. ప్రభుత్వంవారు ఈ బిల్లును సాధ్యమైనంత త్వరలో అత్యుత్తమరీతిగా అమలుజరుపుతారు. ఈ దేశంలో శాంతియుతంగా ప్రథమంగా కాంగ్రెస్ ఇట్టి సంస్కరణను ప్రవేశపెట్టదలచినది. ఈ బిల్లును అమలుజరపడంలో ఎక్కడైనా చిక్కువస్తే ప్రభుత్వంవారు, అప్రతిష్ఠ కలుగుతుందని ఎంతమాత్రం జంకక, వెంటనే ఆ లోపాలను సవరిస్తారు."

అంతట సభవారు ఈ బిల్లుపై తొలిసారి చర్చ పూర్తిచేశారు. ఈ బిల్లునుగురించి చర్చించాలన్న ప్రతిపాదనను సభవారు ఆమోదించారు.

క్లాజువారీగా చర్చ

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు జమీందారీల రద్దుబిల్లుపై క్లాజువారీగా చర్చప్రారంభమైనది. నిన్ననే ఢిల్లీనుంచి మద్రాసుకు మరలి వచ్చిన శ్రీ ఆర్. రామకృష్ణరాజుగారు నేటి కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మొదట డాక్టర్ వి. కె. జాన్ ఈ బిల్లులోనుంచి అన్ని ఈనాములను తొలగించడానికి ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ బిల్లులో ఈనాము, ఈనాము ఎస్టేటు ఈనాము గ్రామం అనే పదాలను వదలివేయాలని ఆయన ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రెవిన్యూ మంత్రి ప్రతిఘటించినమీదట వోటింగులో ఆ సవరణ వీగిపోయింది.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు నిర్వచనలకు సంబంధించిన రెండవక్లాజులో రెండవ సబ్ క్లాజును చేర్చాలని సూచిస్తూ ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ చట్టంకింద ప్రభుత్వం ఏ నిబంధనలనుచేసినా, వాటిని రాష్ట్రీయ శాసనసభలు ఆమోదించాలని ఆయన తెలిపినారు.

ఈ సవరణ ప్రతిపాదనను డాక్టర్ సయ్యద్ తామీజుద్దీన్ బలపరిచారు.

రెవిన్యూమంత్రి జవాబిస్తూ ప్రతిపాదిత విషయంలోను శాసన సభ్యుల ఆమోదాన్ని పొందాలంటే సంవత్సరం పొడుగునా శాసనసభ సమావేశాలను సాగించవలసివస్తుందన్నారు. సొమ్ము చెల్లింపు మొదలైన ముఖ్య సమస్యల విషయంలో అన్ని సంగతులను శాసనసభలకు తెలియజేస్తామని తాము స్పష్టపరిచినట్లు మంత్రి తెలిపినారు. అంతట ఆ సవరణ వోటింగులో వీగిపోయింది.

తరువాత మూడవ క్లాజుపై చర్చజరిగిన సందర్భంలో డాక్టర్ బి. నారాయణస్వామి నాయుడుగారు ప్రతిపాదించిన మూడు సవరణలు వోటింగులో వీగిపోయినవి.

అంతటితో కౌన్సిల్ సభ్యులు ఫలహారాలకు లేచారు.

'నార్‌ఫోక్' యుద్ధనౌక

శనివారంనాడు చెన్నపురి ఆగమనం

మద్రాసు నవంబర్ 22—

రాయల్ నేవీ యుద్ధ నౌక హెచ్. ఎమ్. ఎస్. "నార్‌ఫోక్" నవంబర్ 27 వ తేదీని (శనివారం) మద్రాస్ హార్బర్‌కు రానున్నది. కలకత్తానుంచి బయలుదేరి ట్రింకోమలై వెళుతున్న సందర్భంలో ఇది ఇక్కడకు రాగలదు. మద్రాస్ హార్బర్‌లో ఈ నౌక ఐదు రోజులపాటు వుంటుంది.

ఈ నౌకను ప్రజలందరూ చూచిరావడానికి వీలుండదట. ప్రత్యేక ఆహ్వానంపై ఆదివారం నాడు (నవంబర్ 28 వ తేదీ) కొందరు విద్యార్థులు, సోమవారంనాడు పురప్రముఖులు, మంగళవారంనాడు ప్రభుత్వోద్యోగులు సందర్శిస్తారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో జర్మన్ యుద్ధనౌక "బిస్మార్క్"ను అట్లాంటిక్ సముద్రంలో ముంచిన బ్రిటిష్ యుద్ధనౌక "నార్‌ఫోక్". ఇది 633 అడుగుల పొడవు వుంది. గంటకు 31 మైళ్ళ వేగంతో పోతుంది. ఈనౌకకు అధిపతి కెప్టెన్ జి. ఏ. ఫ్రెంచి.

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 23—

అమ్మకం వస్తు	రు. అ. పై.
సవరం దిల్లరధర	75 14.0
పొల్లా బంగారం	113 6.0
మూపా బంగారం	111.12.0
వెండి పందకులాలు	175. 8.0
వెండి తులం	1.13.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెసీన్ పరకు కొత్తది బజారు ధర 150-0-0 151. 8.0

వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ) 312.0.0 314. 0.0

కొబ్బరినూనె

(80 పౌన్లు) గం డబ్బి 1 కి 33. 8.0

ఆముదం

500 పౌన్లు) జాతుల 360. 0.0

పంచదార

(2 అంతరు) "కాన్‌పూర్" 105.8.0 106. 8.0

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ అష్టమి బుధవారం నవంబర్ 24-వ తేదీ

అష్టమి పగలు 2.8 గంటలవరకు

మఖ నక్షత్రం పగలు 11-39 గంటలవరకు

వర్జ్యం: రాత్రి 6.59 నుంచి 8.29 గంటలవరకు

మద్రాసు రేడియో

గురువారం, నవంబర్ 25

211 మీటర్లలో ఉదయం 7-10 వి. సరస్వతి (కీర్తనలు), 7.30 టి. వి. వెంకటఅయ్యర్ (గాత్రపాట), 8.30 వై. రాజగోపాలన్ (వీణ). మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం, 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 పి. ఎస్. గోవిందస్వామిపిళ్లె (గాత్రపాట), 6.20 ఎస్. పి. సీతాలక్ష్మి (గాత్రపాట), 7.45 "శాస్త్రీ పరిపాలన విషయాలు" తెలుగులో ప్రసంగం, 8 గంటలకు ఆంధ్రదేశంలోని జానపద గేయాలు, 8.15 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి రాగం, తానం, పల్లవి; టి. చౌడయ్య ఫిడేలు, ఎ. రామనాథం మృదంగం, టి. ఎస్. విశ్వనాథ అయ్యర్ (ఘటం), 9.40 కె. వి. కృష్ణన్ (గాత్రపాట).

41.132 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్థుల కార్యక్రమం, 7.15 తెలుగులో వార్తలు.



Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 280
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు శుక్రవారం
26-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

రాజస్థాన్: ప్రజోద్యమ నిర్వహణకు సోషలిస్టుపార్టీ సన్నాహం

న్యూఢిల్లీ, నవంబర్ 24—

జోధపూర్, జయపూర్, బికనీర్‌లతోసహా సమైక్య రాజస్థాన్ సంస్థాపనకుగాను త్వరలో ప్రజాఉద్యమం ప్రారంభించబడగలదని వివరిస్తూ ప్రముఖ సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా నేడొక ప్రకటన చేశారు. ఉద్యమాన్ని క్రమబద్ధంగా నిర్వహించేందుకు 14 మందితో ఒక సంఘం నియమించబడినట్లు ఉద్యమ కార్యక్రమాన్ని తయారుచేసే నిమిత్తమై డిశెంబరు ఒకటవతేదీన ఈ సంఘం సమావేశం కానున్నట్టు కూడా ఈ ప్రకటనలో డాక్టర్ లోహియా వెల్లడించారు.

బర్మా ఆయిల్ కంపెనీ భావి

జాతీయంచేసే విషయమై తుదినిర్ణయానికి రాలేదని బర్మామంత్రి వివరణ

రంగూన్, నవంబర్ 23—

బ్రిటిష్‌వారి బర్మా ఆయిల్ కంపెనీని జాతీయం చేసే విషయమై బర్మా ప్రభుత్వం ఇంకా అంతిమ నిర్ణయానికి రాలేదని, బర్మా ప్రభుత్వ సమాచార శాఖామంత్రి యు టిన్ పి నేడు వెల్లడించారు.

బర్మా ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని, ఆర్థిక విధానాన్ని పరిశీలించి, సలహా లిచ్చేవిషయమై ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించిందని, ఆ సంఘం నివేదిక ఇంకా చేరలేదనికూడా ఈ సందర్భంలో బర్మా సమాచార శాఖామంత్రి వెల్లడించారు.

ఇండియాతో కయ్యానికి పాకిస్థాన్ కాలుదువ్వుతున్నది

కాశ్మీర్ రంగంలో పెద్దపెట్టున ముట్టడి ప్రారంభించబోతున్నదట

తమపక్షాన మిత్రరాజ్యసమితి తక్షణ జోక్యానికి సర్. మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ విజ్ఞాపన

పారిస్, నవంబర్ 24—

కాశ్మీర్‌లో ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య మహా భయంకరంగా పరిణమించగల సాయుధ సంఘర్షణను నివారించడానికై తక్షణమే తగు గట్టి చర్యను తీసుకోవలసిందిగా కోరుతూ, కాశ్మీర్ కమిషన్‌ద్వారా భద్రతా సంఘానికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ గత వారంలో వ్రాసిన లేఖను నేడు భద్రతాసంఘం ప్రకటించింది.

పాకిస్థాన్ సవాల్

ఎదుర్కొనడమే ఇండియా కర్తవ్యమని ఢిల్లీవర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబర్ 24—

సకలసాధన సంపత్తితోను పాకిస్థాన్ ఎదురుముట్టడులు ప్రారంభించగలదని, విస్తృత రంగంలో సాయుధ సంఘర్షణ అనివార్యం కాగలదని చెబుతూ కాశ్మీర్ సమస్యను గురించి భద్రతాసంఘానికి పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ వ్రాసిన లేఖపై అనవసరమైన ప్రాముఖ్యాన్ని యివ్వవలసిన అవసరం లేదని లేఖ వంగతి తెలియగానే ఢిల్లీ అధికార వర్గాలవారు వ్యాఖ్యానించారు.

సైనిక చర్యలకు ఒడిగట గలమని ఇకప్రక్క బెదిరిస్తూ వుంటే రాజీ కుదిరే అవకాశమే వుండబోదని, అసిగాక ఎదురుముట్టడులు సాగించగలమని ఇప్పుడు బెదిరించడంలో ప్రధానోద్దేశ్యం ఇప్పటికి ఎంతో కాలంనుంచి జరుగుతున్న ఎదురుముట్టడులను "అధికారపూర్వకంగా" చేస్తున్నవనిగా అందరికీ అభిప్రాయం కలిగించడమేనని కూడా అధికార వర్గాలవారు సూచిస్తున్నారు.

ఈ సవాల్‌ను ఎదుర్కొనడానికి సన్నిద్ధంకావడం కంటె ఈ పరిస్థితులలో ఇండియా ప్రభుత్వం చేయగలిగినపని మరొకటి లేదనికూడా విభిన్నవర్గాలవారు అంటున్నారు.

కాశ్మీర్‌లో ఇటీవల ఇండియాసేనలు దండయాత్రను ప్రారంభించినవని పాకిస్థాన్ ప్రతినిధిచేసిన ఆరోపణపై వ్యాఖ్యానిస్తూ కాశ్మీర్‌సంస్థానంలో ఒక్క దుండగీడుగాని, ఒక పాకిస్థాన్ సైనికుడుగాని లేకుండా అందరిని తరిమివేయడమే తన విధానంగా ఇండియా ఆదినుంచి స్పష్టపరుస్తున్నదని, ఈ లక్ష్యసాధనయత్నంలో జాగు చేయడం అసంభవమని, కూడా వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

పాకిస్థాన్ ప్రతిపాదనపై నిజాం, కాశ్మీర్ సమస్యలను చర్చించడానికి అర్జెంటీనా ప్రతినిధి డాక్టర్ జోసి ఆర్కే అధ్యక్షతన గురువారంనాడు భద్రతాసంఘం సమావేశం కానున్నది.

ఇండియాపై పాకిస్థాన్ ఆరోపణలు

పశ్చిమ కాశ్మీర్‌ను ఆక్రమించుకోడానికై సర్వతోముఖ దండయాత్రను ఇండియా సైనికదళాలు ప్రారంభించినవని వివరిస్తూ ఈ లేఖలో సర్ జఫ్రుల్లాఖాన్ ఇలా వ్రాశారు:—

"ఇండియన్ సైనిక దళాల దండయాత్రను తక్షణం నిరోధించడానికి తగు గట్టి చర్యలను భద్రతాసంఘం తీసుకొనక పోయినట్లయితే, కాశ్మీర్‌లో ఇంతవరకు సాధ్యమైనంత తక్కువ సైనికబలాన్ని వినియోగించే విధానాన్ని మార్చుకొని, పూంచ్, మీర్పూర్ జిల్లాలను ఇండియన్ సేనలు ఆక్రమించుకొనకుండా అవరోధించడానికిగాను తన కుగల సర్వసాధన సంపత్తితో పాకిస్థాన్ ఎదురుముట్టడులు ప్రారంభించక తప్పదని స్పష్టీకరించడమైంది. ప్రస్తుత విషమస్థితిని పాకిస్థాన్ ప్రభుత్వం భద్రతా సంఘానికి నివేదించగల మార్గం మరొకటిలేదు.

"పై విధంగా పాకిస్థాన్ ఎదురుముట్టడులను ప్రారంభించడమే సంభవిస్తే, అప్పుడు సుశిక్షితులైన పాకిస్థాన్ సైనికదళాలకు, ఇండియన్ సైనికదళాలకు మధ్య మహాభయంకరమైన యుద్ధం జరగడం తథ్యం. ఇంతవరకు ఈపరిస్థితిని నివారించాలన్న అభిప్రాయంతోనే పాకిస్థాన్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది.

"అందుచేత, సాయుధ సంఘర్షణ విస్తృత రంగంలో ప్రారంభం కాగల ప్రమాదం ప్రస్తుతం కానవస్తున్నది."

భద్రతాసంఘానికి పంపవలసిందిగా కోరుతూ కాశ్మీర్ కమిషన్‌కు ఈ లేఖను పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ పంపారు.

కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి అవకాశం కల్పించే నిమిత్తమై, అక్కడి పరిస్థితి విషమించకుండా చూడగలమని కాశ్మీర్ కమిషన్‌కు యిచ్చిన హామీని తు.చ తప్పకుండా పాకిస్థాన్ పాటిస్తున్నదని వివరిస్తూ ఈ లేఖలో ఇంకా ఇలా సర్ జఫ్రుల్లాఖాన్ పేర్కొన్నారు:—

"పాకిస్థాన్ తన హామీని పాటిస్తూ వుంటే, తన సైనిక బలసంపత్తితో కాశ్మీర్‌సమస్యను తక్షణం తేల్చివేయడానికి ఇండియా ప్రయత్నిస్తున్నది.

"జమ్మూ ప్రాంతంలోనికి ఇటీవలనే మూడు పదాతిదళాలను, నాలుగు పటాలాలను, ఒక భారీ ఫిరంగిదళాన్ని, ఒక పాదాఫిరంగిదళాన్ని అదనంగా ఇండియా పంపింది.

"రాయసీ, పూంచ్ జిల్లాలలో ముట్టడులు సాగిస్తున్న మూడు పదాతి డివిజనులను, ఒక వైమానికదళాన్ని కంట్రోలు చేయడానికి నౌషీరాలో సైనిక కార్యాలయం స్థాపించబడింది.

"శ్రీనగర్ రంగానికి రెండు పదాతిదళాలను, మూడు పటాలాలను, ఒక భారీ ఫిరంగిదళాన్ని అదనంగా పంపించింది.

"కాశ్మీరులో వున్న ఇండియా వైమానికదళాలకు కూడా ధాలా ఎక్కువగా అదనపుదళాలు పంపబడినవి."

గత సెప్టెంబర్ మాసంలో జోజీలా కనుమపై ఇండియన్ సైనికదళాలు దండయాత్ర సాగించగా వాటిని తిప్పికొట్టడం జరిగిందని, అక్టోబరులో యూంగర్‌నుంచి కొట్లీపైపు పురోగమిస్తున్న ఇండియన్ సైనికదళం యూంగర్‌కు 15 మైళ్ళ దూరంలో ప్రతిఘటించబడిందని వివరిస్తూ సర్ జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఇప్పుడు రాజౌరి నుంచి కొట్లీకి అభిముఖంగా ఇండియన్ సైనికదళం పెద్దయెత్తున దండయాత్ర ప్రారంభించింది. ఈ దండయాత్రలో సాయుధ శకటాలదళం సహాయంతో ఒక డివిజను

(మిగతా 4 వ పేజీలో)

డచ్‌వారిచే యుద్ధ విరమణ సంధి ఉల్లంఘన

రిపబ్లిక్ ప్రకటన

పారిస్, నవంబర్ 24—

నెదర్లెండ్స్‌తో రాజకీయ పరిష్కారానికై సంప్రతింపులు జరపడంపట్ల తాము మనస్ఫూర్తిగా అభిలషిస్తున్నామని చెబుతూ, డచ్‌వారు గత ఏడాదిలో నాలుగు పందర్భాలలో యుద్ధవిరమణ సంధిని అతిక్రమించారని రిపబ్లిక్ ప్రతినిధులు నేడు ఇక్కడ ప్రకటించారు.

తాము యుద్ధవిరమణ సంధిని ఉల్లంఘించినట్లు పదేపదే డచ్‌వారు చేస్తున్నప్రకటన అసత్యమని, ఈ ఆరోపణలు సంభాషణల పునః ప్రారంభానికి అంతరాయాలు కలిగిస్తున్నవని అన్నది.

రాజకీయ పరిష్కారంలోనేగాని ఇతర్రతా భవితవ్యం నిర్ణయించ రాదనుకొన్న జావా, మధుర, తూర్పు సుమత్రాలలో ప్రత్యేక రాష్ట్రాలు నెలకొల్పడం, తూర్పు జావాలో ప్రత్యేక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయ్యడం, రిపబ్లిక్ వాణిజ్యంపై నిర్బంధాలను కొనసాగించడం, అంతర్జాతీయ పోలీసు ప్రకటనలు వెలువరించడం— ఇవి అన్నీ యుద్ధవిరమణ సంధి షరతులకు వ్యతిరేకమే అనికూడా రిపబ్లిక్ ప్రతినిధులు అన్నారు.

తమ ప్రకటన ప్రతులను ఆ సెంబ్లీ సభ్యుల మధ్య వారు పంచిపెట్టారు.



విశాఖపట్టణంలోని "జలప్రభ"ను న్యూఢిల్లీనుంచి గవర్నర్—జనరల్ రాజాజీ, డాక్టర్ పట్టాభి సీతారామయ్య ప్రభృతుల సమక్షంలో ఎలెక్ట్రిక్ మీటను నొక్కడంద్వారా జలప్రవేశం చేయిస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్

జమీందారీలకు స్వస్తివాచకం

శ్రీ కళా వెంకటరావుగారి బిల్లుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

శాసనం కావడానికి కొన్ని లాంఛనాలే తరువాయి

మద్రాసు, నవంబర్ 25—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జమీందారీల రద్దు బిల్లు నేడు తుది ఆమోదాన్ని పొందినది. తుదిపర్యాయం ఈ బిల్లుపై నేడు సభ్యులు చర్చించిన సందర్భంలో చర్చలలో సంయుక్త డెమోక్రాటిక్ పార్టీ సభ్యులు పాల్గొనలేదు.

నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో జమీందారీల రద్దుబిల్లును తుది పర్యాయం ఆమోదించే ముందు దానిపై చర్చతిరిగి సాగినప్పుడు మొదట మిస్టర్ అబ్దుల్‌లతీఫ్ ఫరూకీలేచి, నిన్నటిదినం తమ నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ చేసిన ప్రకటనను అనుసరించి సంయుక్త డెమోక్రాటిక్ పక్ష సభ్యులెవరూ నేటి చర్చలో పాల్గొనబోవడం లేదని ప్రకటించారు.

అంతట కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు ఈ విషయమై సభ్యులు పర్షణపడడం సముచితం కాదనీ, ప్రభుత్వ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఉభయులూచేరి ఒక అంగీకారం కుదుర్చుకొని, సామరస్యంగా వ్యవహరించాలనీ సూచించారు.

తరువాత చర్చలలో సంయుక్త డెమోక్రాటిక్ పక్షంవారు పాల్గొనలేదు.

చర్చ వివరాలు

నేటి చర్చల సందర్భంలో శ్రీయుతులు వీరభద్రస్వామి, ఎస్. బి. ఆదిత్యన్, ఎస్. రామనాథన్‌చెట్టియార్‌గార్లు ఇట్టి చరిత్రాత్మకమైన శాసనాన్ని చేసినందుకు రెవిన్యూమంత్రిని, మద్రాసు ప్రభుత్వాన్ని అభినందించారు.

చర్చలకు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు జవాబిస్తూ బిల్లుపై చర్చలు సాగుతుండగా సభ్యులు అనేక సూచనలు చేసినందుకు వారికి కృతజ్ఞత తెలిపినారు. తరువాత ఆయన ఇలా అన్నారు: "ఈబిల్లుపై సాగే చర్చలలో ఇక పాల్గొనడం లేదని నిన్న ప్రతిపక్ష నాయకుడు ప్రకటించినందుకు ఆశ్చర్యపడ్డాను.

"ఆయన వైఖరి మర్యాదకరంగా వుంటే ఎంతో బాగుండేది. ఆయన ఆగ్రహించుకోదలుచుకుంటే తుదిదశలో నేను బిల్లులో 40 వ క్లాజు విషయంలో ఆయన సూచించిన అంశం విషయమై స్పష్టపరిచి, పూర్తి వహించాను, అప్పటికి ఆయనకు సంతృప్తి కలగక పోయిందంటే అందుకు మరేదో కారణం వుండితీరాలి. ఈ ఒక్క బిల్లు విషయంలోనే సవరణలను నేటివరకు ఆమోదించకపోవడం జరగలేదు. ఈ విధంగా సవరణలను ఆమోదించకుండా అనేక శాసనాలు చేయబడినవి.

"జాయింట్ సెలెక్ట్ కమిటీ సమావేశంలో ఈ అంశాలన్నిటినీ గురించి సవిస్తరంగా చర్చించడం జరిగింది గనుక ఇక వీటికి ప్రస్తుతం సవరణలను ఆమోదించ నవసరంలేదు. శ్రీ ఆదిత్యన్ ప్రస్తావించిన అంశాలకు ప్రభుత్వం ఈ సభలో ప్రకటించిన అంశాలకు బద్ధమై వుంటుందని నేను మాట ఇచ్చివున్నాను."

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ సూచించిన అంశాలకు రెవిన్యూమంత్రి జవాబిస్తూ ఇలా అన్నారు:

సాంఘిక న్యాయం గురించిన సూత్రాల ఎలకాలం నిశ్చలంగా వుండవు. సాధారణ కుటుంబీకుని అవసరాలను తనిపెట్టడమే ప్రభుత్వానికి ముఖ్యవిధి, కనుక అతని సదుపాయం నిమిత్తం ఈ బిల్లును ఆలపెట్టినప్పుడు ప్రభుత్వం న్యాయసూత్రాలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నదని ఆరోపించడానికి వీలులేదు. ప్రపంచ చరిత్రలో ఇసాంఘిక న్యాయసూత్రాలవిషయంలో అందరికన్న ఎక్కువ పట్టింపుగల వ్యక్తి గాంధి మహాత్ముడే. నైతిక, మత ఆర్థిక, సాంఘిక విషయాలలో న్యాయం విషయమై ఇండియాలో అన్ని పార్టీలకన్న కాంగ్రెస్ హెచ్చుశ్రద్ధ వహిస్తున్నది. అందువలన ఈ విషయమై శ్రీ లక్ష్మణస్వామి మొదలియార్ ఆందోళన చెందనవసరంలేదు.

"బిల్లులోని షరతులను గురించిన సంవత్సరాలకు పరిరింపజేసే ఏర్పాటును గురించి డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ ఉదహరించారు. ఇట్టి ఏర్పాటు ఈ ఒక్కబిల్లులోనే వున్నదనలేము. ఇట్టి ఏర్పాటుగల శాసనాలు ఇదివరకు అనేకం ప్యాసు చేయబడినవి. ఇట్టి బిల్లులో ఆట్టి ఏర్పాటును ప్రవేశపెట్టక తప్పలేదు. ప్రభుత్వం ఇట్టి బిల్లును ప్రకటించగానే కొందరు "దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకుందా"మని మాజీవారున్నారు. అటివారి చర్యలను అరికట్టడానికి ఇట్టి ఏర్పాటు అవసరమే. కాంగ్రెస్‌ఎన్నికల ప్రణాళిక 1945 నవంబర్‌లో ప్రకటించబడినది. ఆ సంవత్సరంలో జులై 1 వ తేదీనుంచి జరిగిన వ్యవహారాలకు ఈ బిల్లు వర్తించేలాగ చేశాము. అదయినా యీ బిల్లులోని ఏర్పాట్లనుంచి తప్పించుకోడానికి జరిగిన వ్యవహారాలను చెల్లుచేయడమే ఇందలి ఉద్దేశం.

(శ్రీయుతులు భీమరావు, రామనాథన్ చెట్టియార్‌గార్లు ఈనామ్దారుల తరఫున వాదించివున్నారు. ప్రభుత్వం ఎల్లరకూ న్యాయంచేసి, ఎల్లరకు న్యాయంగా లభించవలసిన సొమ్మును అందజేస్తుందని పునరుద్ఘాటిస్తున్నాను.

"ప్రభుత్వంవారు ఎల్లప్పుడు రైతునే దృష్టిలో వుంచుకుని అతని స్థితిగతుల అభివృద్ధికై పాటుపడుతారు. "కమ్యూనిస్టులు అధికారంలోకివస్తే ఈ శాసనాలన్నీ ఏమౌతాయని ఒకరన్నారు. కమ్యూనిస్టులకు శాసనాలపై నమ్మకంలేదు. వారు ఆజ్ఞలద్వారానే అన్ని కార్యాలు నిర్వహిస్తారు. అందువలన ఇట్టి అనుమానాలను పురస్కరించుకుని మనం ప్రజలకు న్యాయం చేయడానికి వెనుదీయరాదు. మన నాయకుడు తన ముఖ్య సూత్రాలవిషయం నిమిత్తం ధనిక వర్గాలతో అను

[మిగతా 2 వ పేజీలో]

"నా జన్మదినోత్సవం"

ఇల్లాలికే పబ్బమని డాక్టర్ పట్టాభి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 24—

"సాధారణంగా జన్మదినోత్సవాన్ని గురించి ఇల్లాలు అంతగా పట్టించుకోంటుంది, లోకమైనా పట్టించుకొంటుంది. నా విషయంలోమాత్రం ఇల్లాలే" అని నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు, ఆయన 69 వ జన్మదినోత్సవ సందర్భంలో యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి ఇంటర్వ్యూ చెయ్యగా ఎకసక్కెమాడారు. పెక్కుమంది మిత్రులు డాక్టర్‌గారికి తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ అభినందన సందేశాలను పంపించారు.

రామపాదసాగర్ ప్రాజెక్టు స్కీము

దీనిపై ఇండియా ప్రభుత్వం పునఃపరిశీలన

మద్రాసు, నవంబర్ 24—

నిన్న ఢిల్లీనుంచి తిరిగివచ్చిన సర్ కౌంటి రామమూర్తి పంతులుగారు నేడు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో యిలా అన్నారు:

"రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికై ఇండియా ప్రభుత్వం ఆర్థిక సహాయ సందర్భంగా ప్రధానమంత్రిని, ఉపప్రధానమంత్రిని, ఆర్థికశాఖ మంత్రిని, ఇతర మంత్రులను ఇంటర్‌వ్యూ చేశాను. నేను చెప్పిన విషయాలను వారు ఆదరణపూర్వకంగా విన్నారు.

"ఏమైనా, రామపాదసాగర ప్రాజెక్టు స్కీము చాలా పెద్దది. కనుక, టెక్నికల్ విషయాలలో లోపరహితమైన దవునోకాదో నిస్సందేహంగా తెల్సుకోడానికై ఇండియా ప్రభుత్వం ఇంకా ఈ స్కీమును పరిశీలించదలచింది. ఈ పరిశీలన జరిపిన పిమ్మట ఈ స్కీము విశిష్టమైనదని ధ్రువపడినట్లయితే, ఇండియా ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి ధనసహాయం చెయ్యగలదని నేను నమ్మగలను."

లక్నో, నవంబర్ 24—

డిశెంబరు 10 వ తేదీన ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ప్రారంభం కాగలదని నేడు ప్రకటించబడింది.

కాంగ్రెసు మహాసభ జెనరల్ సెక్రెటరీలు, ఆలిండియా కాంగ్రెసు కమిటీ సభ్యులు తాము ప్రతిపాదించదలచిన తీర్మానాలను డిసెంబరు 5 వ తేదీలోగా చేరేటట్టు న్యూఢిల్లీలోని ఆలిండియా కాంగ్రెసు కమిటీ కార్యాలయానికి పంపాలని వివరిస్తూ, కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య జుగల్ కిశోర్ నేడొక సర్క్యులర్‌ను అన్ని రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాలకు పంపారు.

మహాత్ముని భాష్యకారునికి సమభారత నాయకత్వం

నూతన రాష్ట్రపతి 69 వ జన్మదినోత్సవ సందర్భాన చెన్నపురి మహాసభలో ప్రముఖుల జోహార్లు

మద్రాసు, నవంబర్ 25—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి 69 వ జన్మదినోత్సవాన్ని జరిపే నిమిత్తం నిన్న సాయంత్రం రాజాజీ హాల్‌లో జరిగిన బహిరంగసభలో పెక్కుమంది ప్రముఖులు ప్రసంగిస్తూ, అత్యంతవిషమ సమస్యా తరంగితమైన మహోదధినుంచి స్వతంత్రభారత నౌకను దరిచేర్చగల సమర్థుడైన కర్ణధారి డాక్టర్ పట్టాభిగారొక్కరేనని జోహారులు అర్పించారు.

సభకు ఆచార్య రంగాగారు అధ్యక్షత వహించారు.

డాక్టర్ పట్టాభిగారి మేధాశక్తిని, పరిణతమతిత్వాన్ని, అవిచ్ఛిన్నమైన ప్రజాసేవను, పదవీవ్యామోహంలేని దేశభక్తిని, అనేక మంది పురప్రముఖులు, మద్రాసు ప్రభుత్వమంత్రులు, ఆంధ్ర తమిళకాంగ్రెస్ నాయకులు ఉగ్గడించారు.

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవ నిర్వాహక సంఘంవారి ఆధ్వర్యాన ఈ బహిరంగసభ జరుపబడింది. క్రిక్కిరిసిన జనంతో రాజాజీ హాల్ కిటకిట లాడిపోయింది.

సభాధ్యక్షతవహించిన ఆచార్య రంగాగారు డాక్టర్ పట్టాభిగారికి జోహారులు అర్పిస్తూ ఇలా అన్నారు:

"డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు, శ్రీ సి. రాజగోపాలాచారిగారు—వీరుభయులే దేశానికి మహామేధానిధులని గాంధిమహాత్ముడు 20 సంవత్సరాల కిందటనే గ్రహించారు. వీరి శక్తి దేశసేవలో వినియోగపడుతున్నంత కాలం, ప్రజాశ్రేయస్సునిక శంకించ పనిలేదని ఆయన విశ్వసించారు. ఈ ఉద్దేశంతోనే, గాంధీజీ వారిరువురిని అగ్రగాములనుచేసి, దేశనాయకత్వంలోని మార్గదర్శకత్వంలో వారికి ప్రముఖస్థానాలను కల్పించారు. కాంగ్రెస్ రాజకీయ రంగంలో వారికి వున్నతమైన అంతస్థులను కల్పించారు. నేడు వారిరువురు దేశానికంతకు శిఖర ప్రాయులై, అత్యున్నత సానాలనాక్రమించి ప్రజలకు మార్గదర్శకులు కావడం ఎంతో సంతోషం కలిగిస్తున్నది. స్వతంత్ర భారతంలో రాజాజీగవర్నర్-జనరల్ పదవిని నిర్వహిస్తున్నారు. స్వతంత్ర భారతంలో, మొటమొదటి రాష్ట్రపతిగా డాక్టర్ పట్టాభిగారు వరించబడ్డారు. ప్రభుత్వ వ్యవస్థకు రాజాజీ ఆధిపత్యం, ప్రజావ్యవస్థకు పట్టాభి ఆధ్వర్యం—హర్షనీయమైన సమ్మేళనమిది.

"డాక్టర్ పట్టాభిగారు బహుముఖ ప్రతిభగల మహా విద్వాంసులేకాదు. సమర్థుడైన నిర్మాణకర్త కూడా. తెలుగునాడులో ఆయన నెలకొల్పినసంస్థలు అనేకం. ఆంధ్రదేశంలో ఆయన ప్రారంభించిన వుద్యమాలుకూడా లెక్కకు మించినవే. యావద్భారతవర్షంమాట అటుంచి, ఒక్క ఆంధ్రదేశానికి ఆయన చేసిన సేవచూస్తేనే ఆశ్చర్యం కలుగుతుంది. కో-ఆపరేటివ్ కామన్‌వెల్త్ సంస్థాపనమే ఆయన కళ్లలో ఎప్పుడూ మెదలుతూ వుంటుంది. అదే ఆయనసదా ఆరాధించే ఆదర్శం. ఆర్థిక వ్యవస్థానిర్మాణంలోకూడా ఆయన మధ్యమమార్గాన్నే వరిస్తారు. అదే ఆయన లక్ష్యం.

"దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరచడం కాంగ్రెసుకు యిష్టంలేదని చాలామంది అపోహపడుతూ వుంటారు. కాని, పారిశ్రామికాభివృద్ధిని కాంగ్రెసుసంస్థ ఎన్నడూ ప్రతికూలించదు. పైగా, దేశమంతా పరిశ్రమలతో విల్లసిల్లుతూ, సత్వరాభివృద్ధిగాంచాలనే కాంగ్రెసు అభిలాష. వాణిజ్యవ్యాపార, సంస్థలను నిర్వహించడంలో డాక్టర్ పట్టాభిగారు గొప్ప విన్నాణి. స్వతంత్ర భారత పారిశ్రామికాభివృద్ధికి ఆయన అనుభవం విశేషంగా వుపకరించగలదనడంలో సందేహం లేదు.

" స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట నేడు దేశంలో అత్యంత క్లిష్టపరిస్థితులు యేర్పడినవి. అన్నీ విషమ సమస్యలే. కాంగ్రెస్ సంస్థ చరిత్రలో ఇది వ్యాకరణ ఘట్టమని చెప్పవచ్చు. ఈ తరుణంలో మహాప్రతిభాశాలి

(మిగతా 2 వ పేజీలో)

"గాంధీమహాత్ముని ఉత్తమ అనుచరుడు"

మంత్రి చంద్రమౌళిగారి ఉద్ఘాటన

మద్రాసు, నవంబర్ 25—

స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను ఆంధ్ర విజ్ఞానసమితి వారి యాజమాన్యానకూడా నిన్న సాయంత్రం డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారి జన్మదినోత్సవం జరిగింది.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు, నార్ల వెంకటేశ్వరరావుగారు, డాక్టర్ గిడుగు వెంకటసీతాపతిగారు, శ్రీ సి. వి. హనుమంతరావుగారు మొదలైనవారు ఈ సభలో ప్రసంగించారు.

మంత్రి శ్రీ చంద్రమౌళిగారు డాక్టర్ పట్టాభిగారి సర్వతోముఖ ప్రతిభను ప్రశంసిస్తూ, డాక్టరుగారు అఖిలాంధ్రానికే కాకుండా నిఖిల భారతానికి నాయకులని పేర్కొన్నారు. శ్రీ చంద్రమౌళిగారి ప్రసంగంలోని ముఖ్యాంశా లివి:—

"పట్టాభిగారు నిష్కర్షగా మాట్లాడుతారు, నిర్భీకంగా వ్యవహరిస్తారు. కడుపులోని మాటను దాచుకోవాలన్నా, ఆయన దాచుకోలేరు. చెప్పదలచినదాన్ని కుండ బ్రద్దలుగొట్టినట్టు చెప్పితీరవలసిందే, అది ఇతరులకు కష్టం కలిగించవచ్చు, తమకు నష్టం కలిగించవచ్చు. అయినా, ఆయన సంకోచించరు. అనగోరినమాటను ముఖంమీద అనివేస్తారు గనక, ఆయన కుత్సిత మెరుగరు, కార్పణ్య మెరుగరు, నిజానికి ఆయనది నవనీత హృదయం.

"పట్టాభిగారిలో మరొక విశేషం ఒక లక్ష్యం నిమిత్తం అవసరమైతే స్వీయ పురోభివృద్ధిని సయితం సంతోషంగా బలిపెట్టడం. గాంధీజీ సిద్ధాంతాలలో, నాయకత్వంలో ఆయనకు భక్తివిశ్వాసాలు కేవలం అపారమైనవి. ఏమి చెప్పినా, ఏమి చేసినా అది గాంధీజీ సిద్ధాంతాలకు అనుగుణమైనదా, కాదా అని ఆయన ప్రశ్నించుకొంటారు. "ఔను" అని ప్రత్యుత్తరం వస్తేనేగాని ఆయన ముందుకు సాగరు. పదవిని కోరితే ఆయన పొందలేనిదే వుండేదికాదు. కాని, గాంధీజీ అనుమతిలేనిది— ఆశీర్వాదం లేనిదే— ఏ పదవిని స్వీకరించని ఆయన నియమంపెట్టుకున్నారు. "నిర్మాణ కార్యక్రమానికి నీవు నాకు కావాలి." అని గాంధీజీ చెప్పగా, ఆయన వందన్న పదవులు అసంఖ్యాకం. లోకానికి తెలియకపోయివున్న నేమోగాని, ఆయన ఈ రూపంలో చేసిన త్యాగం ఇంతంత కాదు.

"పట్టాభిగారి నిశిత దృష్టితో, వారి మేధాశక్తితో, వారి కార్యదక్షతతో నేడు యావద్భారతానికి అవసరమున్నది. అందువల్ల ఆంధ్రులైనవారు ఆయనను కేవలం ఆంధ్ర నాయకునిగా పరిగణించరాదు; ఆంధ్రదేశానికే ఆయనను పరిమితం చేయరాదు.

"పట్టాభిగారి నాయకత్వంలో ఆదినుంచీ విశ్వాసంగలవారిలో నేనొకడిని. ఆయన అడుగుజాడలలో నడవడానికి చిరకాలంగా ప్రయత్నిస్తున్నవారిలో నేనొకడిని ఆయన నాయకత్వభాగ్యం దేశానికి అవిచ్ఛిన్నంగా లభించాలని పరమేశ్వరుని ప్రార్థిస్తా. ఈ జన్మదినోత్సవంలో పాల్గొనడానికి నాకు అవకాశమిచ్చిన ఆంధ్ర విజ్ఞానసమితివారికి కృతజ్ఞత తెలుపుకుంటున్నాను."

బాయిలర్ల మరమ్మత్తుకు
ఈ క్రిందివారికి వ్రాయండి:
ది మహాలక్ష్మి మెటల్ వర్క్స్,
(గవర్నమెంట్ లైసెన్స్‌డ్ బాయిలర్ స్మిత్స్)
బెజవాడ
4, 6, 8 హెచ్. పి. కొత్త, శ్రేష్ఠమయిన ఇంగ్లీష్ మేక్ వర్టికల్ క్రాస్ ట్యూబ్ బాయిలర్స్‌కూడా స్టాక్‌నుంచి సరసమైన ధరలకు లభిస్తాయి.

కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా

నేను ఆ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమునకు బదులుమాసాల క్రిందటనే రాజీనామా యిచ్చినాను: నాకూ ఆపార్టీకి ఏవిధమయిన సంబంధంలేదు ఆ పార్టీ పాలసీలను నేను పూర్తిగా వ్యతిరేకిస్తా.

వీతులపాడు. వాసిరెడ్డి సత్యనారాయణ.

నోటీసు

కృష్ణాజిల్లాబోర్డు మెనేజిమెంటు క్రిందవున్న కొన్ని బోర్డు సెకండరీ స్కూల్సుకు ఒల్ల సామగ్రి సరఫరా సందర్భంలో పంపే టెండర్లను 6-12-48 వ సాయంకాలం 4 గంటలవరకు జిల్లాబోర్డు ఆఫీసు కార్యదర్శి స్వీకరిస్తారు ఇతర వివరాలకు ఈ క్రింద సంతకం చేసినవారికి వ్రాయవచ్చును:

కృష్ణాజిల్లా బోర్డు ఆఫీసు, వి. వి. రమణయ్య
చిలకలపూడి, 18-11-1948. కృష్ణాజిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరు తరపున.

ఆరోగ్యమందిరము

సత్కాను మైదానము, గవర్నరుపేట, బెజవాడ

ఇచ్చట రోగులు విసనించుటకు చక్కని వసతి గలదు. శ్రీ శివగణ్ణ డాక్టరు ఆచంట లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. అండ్ సి. యం. గారు మద్రాసు నుండివచ్చి ఈ నెల 26 వ తేదీ శుక్రవారము మొదలు నెలాఖరువరకు బెజవాడలోనుండి రోగులను పరీక్షించి సలహా ఇచ్చెదరు.

గవర్నరుపేట, మేనేజర్.
బెజవాడ, 18-11-48. ఆరోగ్యమందిరము



—: స్టాకిస్టులు :—
స్టాండర్డు డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, 180-81, నైనియప్పనాయక వీధి, జి. టి. మద్రాసు.

రజ్ మక్

కండ్ల జబ్బులకు, గోరుచుట్టు, రాచపుండ్లు, నారికురుపులు, నోటిలో ముక్కులో అన్యోరి పుండ్లకును రజమక్‌కంటె మంచిమందు లేదు. అన్నిచోట్ల దొరకును. రజమక్ లిమిటెడ్, బెజవాడ

నెరిసిన వెంట్రుకల ఔషదము

రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలను నలుపు చేయును. గుణం కావిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 2-8-0. సర్వత్రమై యుండిన రు. 3-8-0. పూర్తిగా యుండిన రు. 5.

గమనింపు:— ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు టానికము.

Jai Hind Pharmacy (A.P.)
P.O. Manoharpur (Singhbhum)

ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశం

ఎజెండాలో 18 అంశాలకు 13 అంశాలపై ఒడంబడిక కుదిరిందట

న్యూఢిల్లీ నవంబర్ 24—

మూడురోజులనుంచీ యిక్కడ జరుగుతూ నేటితో సమాప్తమైన ఇండియా పాకిస్తాన్ ప్రతినిధుల సమావేశపు ఎజెండాలోని 18 అంశాలలో 13 అంశాలపై ఒడంబడిక కుదిరినదని ఉభయ ప్రతినిధి వర్గాల తరఫున నేడొక సంయుక్త ప్రకటన చెయ్యబడింది.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:

"ఎజెండాలోని ఒక అంశం గురించి, నవంబరు 26, 27 తేదీలలో కరాచీలో ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వ దేశరక్షణశాఖ కార్యదర్శులు సమావేశమైనపుడు చర్చించవచ్చునని నిర్ణయించబడింది. ఒడంబడిక కుదిరిన ఒక అంశం గురించి డిసెంబర్ నెలాఖరున లాహోరులో జరుగగల సమావేశంలో తిరిగి చర్చించబడడానికూడా నిర్ణయం జరిగింది. నాలుగు అంశాలను గురించి మాత్రం అసలు ఒడంబడిక కుదరనేలేదు కొన్ని విషయాలలో మాత్రమే ఉభయ ప్రతినిధులమధ్య ఒడంబడిక కుదిరినప్పటికీ, విభజన సమస్యను పరిశీలన సంబంధించిన ఒడంబడికలను అమలుపరచడంలో ఇవి విశేషంగా వుపకరించగలవు.

ఇండియా, పాకిస్తాన్‌లలో గల బ్రిటిష్‌వారి యంత్ర సామగ్రికి, ఉభయ ప్రభుత్వాలు చెల్లించవలసిన మొత్తాల విషయమై కూడా చర్చ జరిగింది. మిలిటరీ స్టోర్సు రవాణాకు సంబంధించిన సమస్యలను గురించికూడా ఈసమావేశం చర్చించింది

న్యూఢిల్లీ, నవంబర్ 25—

రాష్ట్ర ప్రభుత్వాలలోను సంస్థాన ప్రభుత్వాలలోను న్యాయ, కార్యనిర్వాహక శాఖలను విభజించుటకు కేంద్రప్రభుత్వం ప్రయత్నించాలన్న సూత్రాన్ని భావి స్వతంత్రభారత ప్రభుత్వ విధానాల స్వరూప నిర్ణయసూత్రాలలో చేర్చాలని నేడు ఇండియా రాజ్యాంగ పరిషత్తు నిర్ణయించింది.

ఆంధ్రపత్రిక

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

194 నవంబర్ 26 శుక్రవారం

వీటో ఆవశ్యకత

"వీటోను వదులుకోడానికి రష్యా తెలివితక్కువ దద్దమ్మ కాదు"— ఇది సోవియెట్ ఉప విదేశాంగ మంత్రి మున్యూర్ ఆంద్రీ విషిన్స్కీ సుభాషితం.

విషిన్స్కీ నిన్న మిత్రరాజ్య సమితి ఉప రాజకీయ సంఘానికి వేరుగా చెప్పవలసిన పని లేదని చెప్పలేదు గాని, వీటోను రద్దుపరచిన ఉత్తర క్షణంలో రష్యా మిత్రరాజ్య సమితినుంచి నిష్క్రమించడం తథ్యం.

రష్యా మిత్రరాజ్యసమితి నిశ్చయాలను నిష్ఫలమైనవిగా చేసివెయ్యడానికి పదే పదే వీటో ప్రయోగాన్ని చేసిన మాట నిజమే. కాని, పదే పదే రష్యా అభిప్రాయాలనేమి, అభిమతాలనేమి తమ సంఖ్యాబలంచే తృణప్రాయమైనవిగా త్రోసిపుచ్చడానికి తక్కిన రాజ్యాలు (ముఖ్యంగా ఆంగ్లో-అమెరికన్ రాజ్యాలు) ప్రయత్నించకపోలేదు. కూడా.

తమ సంఖ్యాబలాన్ని అన్యరాజ్యాలు దుర్వినియోగం చేస్తున్నంత వరకు రష్యాచే వీటో దుర్వినియోగం కూడా తప్పదు. ఇంతే కాదు. సంఖ్యాబల దుర్వినియోగం మరి జరగబోదనేది నమ్మకం కుదరనంతవరకు ఐర్లెండు, సింహళం మొదలైన దేశాలకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వ మివ్వడం పట్ల రష్యా ప్రాతికూల్యం సయితం తప్పదు.

ఈ విషయాలను కుండ బ్రద్దలు కొట్టినట్టు విషిన్స్కీ నిన్న చెప్పనే చెప్పాడు కూడా.

"మాకు వోట్లు ఎంత తక్కువైతే, అంత ఎక్కువగా మేము వీటోను ప్రయోగిస్తాము" అని ఆయన ఉద్ఘాటించాడు.

"ఆల్బేనియా, బల్గేరియా, మంగోలియాలను మీరు మిత్రరాజ్యసమితిలో ప్రవేశించ నియ్యకపోయినప్పుడు మీరు కోరుతున్న రాజ్యాలకు మేము ప్రాతికూల్యాన్ని తెలపమా?" అని ఆయన ప్రశ్నించాడు.

ఈ పరిస్థితిలో వీటోను రద్దుపరచడానికి చేసే ప్రతి ప్రయత్నం కూడా రష్యాను మరింత రెచ్చగొట్టడమే కాగలదు; ప్రపంచశాంతికి మరింత ప్రమాదాన్ని కల్పించడమే కాగలదు.

ఇంతే కాదు. వీటో రద్దుకావలెననడం అది ప్రవేశపెట్టబడిన కారణాన్ని కానకపోవడమే.

అగ్రరాజ్యాలు కలిస్తే, ప్రపంచ శాంతి; అవి కలహిస్తే ప్రపంచ యుద్ధం.

అందువల్ల, వాటి మధ్య ప్రతి ముఖ్య సమస్యపై ఏకాభిప్రాయం కుదిరినప్పుడే—లేదా, కొన్ని అగ్రరాజ్యాలు మరి కొన్నింటిని త్రోసిపుచ్చి, అవి తమ దారిని తాము పోకుండ నిరోధించగలిగినప్పుడే — మిత్రరాజ్యసమితి, భద్రతాసంఘం మొదలైన అంతర్జాతీయ సంస్థలు మనగలగడం.

నానాజాతి సమితినుంచి జపాను, ఇటలీ, జర్మనీలు లేచిపోయినపిదప అది నామమాత్రావశిష్టమైపోలేదా?

ఇట్టి ప్రమాదాన్ని నివారించడానికే అగ్రరాజ్యాలకు వీటో ప్రసాదించబడింది.

వీటో తన చేతిలో కలదు గనకనే రష్యా నేటికీ మిత్రరాజ్య సమితిలో నిలిచివున్నది: అందువల్లనే నేడు కాకపోతే, రేపటికైనా ప్రస్తుతపు అంతర్జాతీయ వివాదాలు సామరస్యపూర్వకంగా పరిష్కారం కావచ్చునేమోనన్న ఆశ మిగిలివున్నది.

ఈ విషయాన్ని గుర్తించలేక వీటో రద్దును కోరడం శుద్ధ తెలివి తక్కువ.

1 వ పేజీ తరువాయి

డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం

డాక్టర్ పట్టాభిగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడడం ఎంతో ముదావహమైన విషయం. కాని, ఇందు మూలంగా ఆయనమీద విశేషమైన బాధ్యతలు పడినవి. అన్నిటికీమించి, గాంధి మహాత్ముడు మన మధ్యనుంచి తిరోహితుడయ్యాడు. అన్ని వేళల అన్ని విషయాలలోను సలహాలిచ్చేవార్లు దర్శకుడు లేకుండా పోయారు. అందువల్ల డాక్టర్ పట్టాభిగారు నిర్వర్తించవలసిన కార్యభారం యినుమడించిందని చెప్పాలి.

"కాబట్టి, మన నూతనరాష్ట్రపతి ఏటికి, అన్నివిధాల తోడ్పడుతూ, దేశసమస్యలను సముచిత రీతిని పరిష్కరించడంలో ఆయనకు చేదోడువాదోడు కావడం మనందరి ముఖ్యకర్తవ్యం."

కోమటి సూత్రకారునికి బ్రాహ్మణ భాష్యకారుడు

అనంతరం మద్రాసు ప్రభుత్వం రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ప్రసంగిస్తూ, ఇలా వుద్ఘాటించారు.

"రాజకీయాలలో పట్టాభిగారు నాకు గురువులు. 1921 వ సంవత్సరంలో నేనింకా కాలేజీ విద్యార్థిని. గాంధిమహాత్ముడు ప్రారంభించిన సత్యాగ్రహోద్యమం ముమ్మరంగా సాగుతున్నది. కోర్టులు, కాలేజీలు మున్నగువాటిని బహిష్కరించవలసిందని గాంధీజీ ఆదేశించారు. ఆ సందేశాన్ని డాక్టర్ పట్టాభిగారు ఆంధ్రదేశానికి వివరిస్తున్నారు.

"ఆ సందర్భంలోనే విద్యార్థి సమావేశంలో ఆయన ఉపన్యసిస్తూ, తక్షణం కాలేజీలను బహిష్కరించి వచ్చెయ్యవలసిందని విద్యార్థులను ప్రబోధించారు. నేనుకూడా అప్పుడు ఆ సమావేశానికి హాజరైనాను. పట్టాభిగారి ఆదేశం వినిపించింది. ఇక ఆలోచించడానికి వ్యవధిలేదు అదో, యిదో తక్షణమే తేల్చివేసుకోవలసి వచ్చింది. సెలవుకి వస్తున్న స్వాతంత్ర్యోద్యమ ప్రవాహంలో చేరిపోవడానికే కృతనిశ్చయుడనైనాను.

"కాంగ్రెస్ చరిత్రలోని విషమఘట్టాలలో కాంగ్రెస్‌సంస్థకు డాక్టర్ పట్టాభిగారు చేసినసేవ, నిర్వహించిన మార్గదర్శకత్వం అమూల్యములైనవి. ఇక, ఆంధ్రులకు ఆయన బహువిధాల సేవ చేశారు తెలుగుసీమ అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారు.

"గాంధీజీ ప్రబోధించిన సిద్ధాంతాలను అన్వయించి చెప్పడంలో, వాటికిగల వ్యాప్తిని వివరించడంలో పట్టాభిగారికి గల ప్రతిభ అనన్యమైనది వాటిపట్ల ఆయనకు గల విశ్వాసంకూడా అంత సుదృఢమైనదే. నిజంగా గాంధిమహాత్మునికి పట్టాభిగారు తగిన భాష్యకారుడు. అందువల్లనే, 'కోమటినైన నేను సూత్రకారుణ్ణి అయితే, బ్రాహ్మణుడైన పట్టాభి నాకు భాష్యకారుడు" అని మహాత్ముడు ఒకసారి వక్కాణించాడు ఆయన సూచించిన సత్యపథంలో దేశాన్ని నడిపించడానికి పట్టాభిగారే అన్నివిధాల అర్హులు."

పిమ్మట శ్రీ మాగంటి బాపినీడుగారు మాట్లాడుతూ, రచయితగా డాక్టర్ పట్టాభిగారి రచనా సామర్థ్యాన్ని, ఉపన్యాసకుడుగా ఆయన వాక్పటిమను, రాజకీయ కార్యకర్తగా ఆయన నిర్మాణశక్తిని ప్రశంసించారు.

"కంటక మకుట ధారణ . . . .

తిర్వాత తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజనాడార్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

"డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు రాష్ట్రపతి గద్దెను ఏనాడో అధిష్ఠించవలసింది కాని, అలా జరగలేదు అయినా దానికి మనం చింతించవలసిన పనిలేదు స్వతంత్ర భారతంలో ప్రప్రథమంగా రాష్ట్రపతిగా ఎంపికవడానికే గౌరవం, పునీత ఆయనకు దక్కినాయి. అయితే, ఈ సందర్భంలో మీరొక విషయాన్ని గమనించవలసివున్నది స్వతంత్ర భారతంలో రాష్ట్రపతి పదవిని నిర్వహించడం సులభమేమీ కాబోదు. మీరు పొరబడుతున్నా రన్నమాట కాంగ్రెస్ అధ్యక్షుడు నేడు నిర్వర్తించవలసిన కార్యభారం సామాన్యమైనదికాదు స్వాతంత్ర్యప్రాప్తికి పూర్వం కాంగ్రెస్‌సంస్థకు అధ్యక్షత వహించడం వేరు; ఇప్పటి పరిస్థితి వేరు. పరాయి ప్రభుత్వంతో పోరు సల్పడానికి దేశాన్ని సమాయత్తపరచడం ముఖ్యపు ఆనాడు కాంగ్రెస్ నిర్వహించిన మహత్కార్యం. పైన ఈ కార్యక్రమ నిర్వహణలో ఎప్పటికప్పుడు గాంధిమహాత్ముని సలహాలను, పువకౌశలాన్ని పొందే మహద్భాగ్యంకూడా వారికి అప్పుడు కాని, ఇప్పటి పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. ఈనాడు మనం నిర్వర్తించవలసిన కార్యకలాపం విభిన్నమైన ప్రాతిపదికపై ఆధారపడి వున్నది స్వాతంత్ర్యం సిద్ధించినది. సిద్ధించినస్వాతంత్ర్యం తమ కష్టాలు గట్టెక్కుతాయనీ, తమ కోర్కెలు ఈ దేశం తీర్చగలదనీ, తమ కలలు ఫలిస్తాయనీ, తమకు మంచి రోజులు వస్తవని ప్రజలు పరిపరివిధాల ఆశలు పెట్టుకొన్నారు కాని, వారు ఆశించినవాటిలో ఇంతవరకు ఒక్కటికూడా సిద్ధించలేదు. ఇక సామాన్యునికి ఆశాభంగం కలిగింది. స్వాతంత్ర్యసంసిద్ధి ఏమ్మటకూడా ప్రజల కష్టాలు తగ్గలేదు. ఇంకా పెరిగినాయేమో!

"అవి తీరిపోతాయన్న ఆశకూడా కనిపించడం లేదు అందువల్ల, స్వాతంత్ర్యంపట్ల వారికి కొంతవరకు వుత్సాహం తగ్గిపోయింది. పూర్వమున్న హుషారు కనబడడంలేదు.

"అందువల్ల, ప్రజలలో తిరిగి ఆ వుత్సాహాన్ని పూరించడం—కాంగ్రెస్ సంస్థపట్ల నష్టమైపోతున్న ఆ భక్తిని తిరిగి వారికి కలిగించడం కాంగ్రెస్‌వాదుల పరమధర్మం. దేశమంతటా నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలే పాలన సాగిస్తున్నవి. అందువల్ల పై చెప్పిన కాంగ్రెస్‌వాదుల కర్తవ్యం ఇతోధికమయింది.

"అధికారంలోకి, పాలనాలోకి వచ్చినవారు—పూర్వం ప్రజలతో ఎంతసాన్నిహిత్య మున్నవారైనప్పటికీ—పదవీ స్వీకరణ జరిగిన వెంటనే ప్రజాసంబంధాలు తెగిపోవడం, ప్రజలకు దూరమైపోవడం సంభవిస్తూ వుంటుంది. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వాలపద్ధతినుంచి ప్రజలు ఏమి ఆశిస్తున్నారో, ప్రజాభీష్టం ఎలా వుంటున్నదో అధికారంలో వున్నవారికి- వారికెంత యుక్తం ఎప్పటికప్పుడు విదితపరుస్తూ వుండడం కాంగ్రెస్‌వాదుల అవశ్యకర్తవ్యం. ఇటువంటి పరిస్థితులలో డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడినందుకు నాకు చాలా సంతోషంగా వున్నది.

"సర్వోకంగా ప్రజాభీష్టాన్ని దాటిపోయే గురుతర బాధ్యత నేడు పట్టాభిగారిమీద పడింది. ప్రజలలో ఆయన విశ్వాసాన్ని పూరించగలడనీ, వారి సమస్యలను చాకచక్యంతో పరిష్కరించగలడనీ ఆశిస్తున్నాను ఈ మహత్కార్య నిర్వహణలో ఆయనకు అన్నివిధాల సహాయపడడం ప్రజల కర్తవ్యం."

పిమ్మట మద్రాసుప్రభుత్వం వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ ప్రసంగిస్తూ, పెక్కుసంవత్సరాల క్రిందట డాక్టర్ పట్టాభిగారితో తాను మొట్టమొదటిసారిగా సమావేశమైనఘట్టాన్ని పేర్కొని సహజసిద్ధమైన ఆయన ఔదార్యాన్ని చూచి తాను ఆ క్షణంలో ముగ్ధుడనైపోయానని వక్కాణించాడు. బహుముఖాల దక్షుడుగా పేరెన్నికగన్న డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతి పదవీ నిర్వహణలో జయం కలగాలనీ, దీర్ఘాయుష్మంతుడు కావాలనీ తాను ఆశిస్తున్నట్లుకూడా ఉద్ఘాటించారు.

అనంతరం శ్రీ ఆర్. వి. రామకృష్ణరావుగారు ఇలా ప్రసంగించారు:

"రాష్ట్రపతి ఎన్నికలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యపంతులుగారికే బలపరచినందుకు తమిళనాడు కాంగ్రెస్ సంఘానికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన సమస్యా పరిష్కార సందర్భంలోను, సరిహద్దుల నిర్ణయంలోను కూడా ఆంధ్ర, తమిళులమధ్య ఈ సౌహృదమే పొంగగలదని ఆశిస్తున్నాను. నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారు ఇలాగే దేశసేవచేస్తూ పదికాలాలపాటు వర్ధిల్లగలరని ఆశిస్తున్నాను."

శ్రీ బులుసు సాంబమూర్తిగారు మాట్లాడుతూ డాక్టర్ పట్టాభిగారు మేధాసంపన్నుడనీ, దేశసేవకులలో విశిష్టస్థానాన్ని ఆక్రమించిన ప్రముఖుడనీ, ప్రశంసించి, ఆయన చిరాయువు కావడానికి ప్రార్థిస్తున్నానని వుద్ఘాటించారు.

సంస్థానాల సేవలో తలమునకలైన పట్టాభిగారు జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించడంలో ఎంతో సామంజస్య మున్నదనీ, స్వతంత్ర భారతంలో నూతన రాష్ట్రపతిగా తన బాధ్యతలను ఆయన అద్భుతంగా నిర్వహించగలడనే తన విశ్వాసమనీ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అన్నారు.

అనంతరం మద్రాసు ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డిగారు వుపన్యసిస్తూ నూతన రాష్ట్రపతిగా ఎంపికబడిన డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్ సంస్థ కృషిని కాంగ్రెస్ మంత్రివర్గాల కార్యకలాపాన్ని సమన్వయపరచగలరనీ, హిందూ, ముస్లిములమధ్య సుహృద్భావాన్ని పొంపగించగలరనీ, వివిధ రాష్ట్రాలమధ్య సామరస్యాన్ని సాధించగలరనీ తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ ఎం. కె. వి. రెడ్డిగారు డాక్టర్ యు కృష్ణరావు, మిస్టర్ పకీ అహమ్మద్‌లుకూడా డాక్టర్ పట్టాభిగారికి జోహారులు అర్పించారు.

సభ ప్రారంభం కాగానే, డాక్టర్ పట్టాభిగారిని కీర్తిస్తూ రచించిన గేయాలను శ్రీమతి బాలసరస్వతి గానంచేసి సభ్యులను తన్మయపరచింది ఉపరకు నృత్య ప్రదర్శన కూడా జరిగింది

డాక్టర్ పట్టాభిగారికి అభినందన-సందేశ పరంపర

న్యూఢిల్లీ, నవంబరు 24—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన డాక్టర్ పట్టాభిసీతారామయ్య పంతులుగారి 69 వ జన్మదినోత్సవ సందర్భాన, పెక్కుమంది ఆయనకు అభినందన సందేశాలు పంపించారు.

అనేకమంది మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రేమికులు, ఆయన జన్మదినమప్పు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

తుపాను దెబ్బనుంచి క్రమంగా గుక్క తిప్పుకుంటున్న బొంబాయి నగరం

—మొత్తం 83 మంది మరణం

బొంబాయి, నవంబర్ 24—

తుపానుదెబ్బనుంచి గుక్కతిప్పుకొని, బొంబాయి తిరిగి మామూలు దారిని పడింది.

తుపాను నష్టాలనుగురించిన తాజావివరాలివి:—నీట మునిగిపోయి మరణించినవారు 60 మంది; చెట్లు విరిగి, ఇండ్లుకూలి మీదపడి మరణించినవారు 23 మంది; ఇంతవరకు కనపడనివారు ఇద్దరు (పోలీసు కానిస్టేబుల్స్); గాయపడినవారి సంఖ్య 58; కూలిపోయిన గృహాలు 31; పైకప్పులు ధ్వంసమైన గృహాలు 13; సముద్రంలో మునిగిపోయిన నౌకలు 6; స్టీమ్ లాంచీలు 4; నాటునౌకలు 5; చేపలను పట్టేపడవలు 59.

విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాట్లు

బొంబాయి నగరంలో విద్యుచ్ఛక్తిని యథాప్రకారం సరఫరా చేయడానికి ఏర్పాట్లు కొంతవరకు అప్పుడే పూర్తిఅయినవి. బస్సులు, ట్రాములుకూడా మామూలుగా తిరుగుతున్నవి. వీటితో నగరం తిరిగి శీఘ్రగతిని యథాపూర్వస్థితికివస్తున్నది.

పశ్చిమ కనుమలలోని టాటా హైడ్రో ఎలక్ట్రిక్ కంపెనీ అయిదు పెద్ద పెద్ద కేబుల్సు ద్వారా బొంబాయికి విద్యుచ్ఛక్తిని సరఫరాచేసేది. వీటిలో మూడు కేబుల్సు మరమ్మతు అప్పుడే పూర్తి కావడంతో ఇప్పుడు నగరానికి మామూలుగా అవసరమయే విద్యుచ్ఛక్తిలో సగం దానికిపైగా తిరిగి సరఫరాఅవుతున్నది దీనితో నేటి ఉదయం నుంచి ఎలెక్ట్రిక్ ట్రెయిన్‌లు, ట్రాములు మున్నగు ముఖ్యావసరములైన రవాణా సర్వీసులు యథాప్రకారం పనిచేస్తున్నవి.

ప్రస్తుతం బొంబాయిలోని మిల్లులకు ఫ్యాక్టరీలకు కూడా వాటికి అవసరమైన విద్యుచ్ఛక్తిని పూర్తిగా సప్లయి చేయడానికి తక్కిన కేబుల్సును కూడా కొందరగా మరామత్తు చేయిస్తున్నారని ఒక టాటా కంపెనీ ప్రతినిధి తెలియజేశారు.

తుపాను కారణంగా బొంబాయిలోగల మొత్తం 68 టెక్స్‌టైల్ మిల్లును మూసివేయవలసివచ్చినందున దినం ఒక కోటిగజాలగుడ్డ ఉత్పత్తి కావలసింది కాలేదని అంచనా వేశారు. వీటిలో కొన్ని మిల్లులు నేడు తిరిగి పని ప్రారంభించాయి విద్యుచ్ఛక్తి పూర్తిగా సరఫరా అయి తక్కిన మిల్లులన్నీ కూడా యథాప్రకారం పనిచేసేసరికి ఇంకా రెండు మూడు రోజులు పట్టవచ్చు.

విమానాల సర్వీసుల పునస్థాపన

ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమానాల సర్వీసుకు చెందిన అన్ని విమానాలు కూడా రేపటినుంచి కాంటాక్ట్ విమానాశ్రయంనుంచి యథాప్రకారం ప్రయాణాలు కొనసాగించగలవని నేడు ప్రకటించారు.

నేడు విమానాశ్రయంనుంచి మద్రాసు, ఢిల్లీ, కలకత్తా కరాచీలకు నాలుగు ఎయిర్ ఇండియా కంపెనీ విమానాలు బయలుదేరివెళ్ళాయి. ఇవి నేటి సాయంకాలానికి కాంటాక్టకు తిరిగిరాగలవని తెలుస్తున్నది.

జుహూ విమానాశ్రయంనుంచి ప్రయాణాలు సాగించే ఇండియా ఎయిర్ సర్వీసెస్ విమానాలు నేటి ఉదయం యథాప్రకారం కరాచీ భవనగర్, ఢిల్లీలకు బయలుదేరి వెళ్ళాయి అంబికా ఎయిర్‌లైన్స్‌కు చెందిన డకోటా విమానం నేడు మామూలుగా జుహూ విమానాశ్రయంనుంచి అహమ్మదాబాద్, భావనగర్‌లకు బయలుదేరి వెళ్ళింది.

కలకత్తాకు ఇండియన్ ఓవర్‌సీస్ (స్టార్ లైన్) ఎయిర్‌లైన్స్ విమానం నేటి ఉదయం కాంటాక్ట్ నుంచి బయలుదేరి వెళ్ళింది.

హార్బర్‌లో నౌకలస్థితి

బొంబాయి ప్రభుత్వశాఖ డైరెక్టు చేసిన ప్రకటన "దీవంతి" "సత్యవతి" పాంట్ నౌక "లేడీ విల్సన్" బొంబాయి హార్బరుకు అయిదుమైళ్ళలో వున్న బుచ్చర్ ఐలెండ్ హార్బరులో మునిగిపోయినవని, ప్రిన్సెస్ డాక్సులోని "హాషీమ్" నౌక మునిగిపోయినదని తెలుస్తున్నది.

శరణార్థులకు సహాయం

తుపాను దెబ్బవల్ల నష్టపడిన శరణార్థులకు తగుసహాయం అందజేసే నిమిత్తం సత్వర చర్య తీసుకొన్నామని నేడు బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది.

"మంచుకోసం హిమగిరిదెప్పుతాడు"

తుపానుమూలంగా రిజర్వుబ్యాంకికి పట్టినఅవస్థ

బొంబాయి నవంబర్ 24—

మొన్న తుపాను కారణంగా సోమవారంనాడు ఉదయం బొంబాయినగరానికి విద్యుచ్ఛక్తి సరఫరా ఆకస్మాత్తుగా నిలిచిపోయినందున బొంబాయి రిజర్వు బ్యాంకిలో విద్యుచ్ఛక్తి సహాయంతో మూసి, తెరిచే రొక్కం వుండే పెద్ద ఇనుపపెట్టె హఠాత్తుగా మూతపడిపోయిందని నేడు తెలియవచ్చింది.

స్థానికంగా వున్న బ్యాంకులకు, కాతాదారులకు బట్వాడా చెయ్యవలసిన సైకం తీసుకోవడంకోసం బ్యాంకి అధికార్లు, ఉద్యోగులు విశ్వప్రయత్నం చేసినా ఆ పెట్టె తలుపులను తెరవలేక పోయారు. అంతట రిజర్వు బ్యాంకి తన అవసరాల నిమిత్తం ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సొమ్ముకొరకు అర్థించవలసి వచ్చిందట.

పూర్తిగా మద్యనిషేధం: గోసంపద సంరక్షణ

స్వతంత్ర భారత ప్రభుత్వ విధానాలు కావాలని రాజ్యాంగ పరిషత్తు ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 24—

మందుగాగాక, అన్యవిధాల ఆరోగ్యానికి భంగకరంకాగల మత్తు పదార్థాల వాడకాన్ని నిషేధించడానికి, గోవులు మొదలైన మానవులకు ఉపయోగకరమైన జంతువులను సంరక్షించడానికి అవకాశమిచ్చే సూత్రాలను భావి స్వతంత్రభారత ప్రభుత్వ విధానాల స్వరూపనిర్ణయ సూత్రాలలో చేర్చడానికి నేడు రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

1 వ పేజీ తరువాయి

జమీందారీలకు స్వస్తివాచకం

కటం పోగడవలసి వచ్చిందన్న సంగతిని మనం జ్ఞాపకం వుంచుకోవాలి ఇక్కడ ధనికవర్గాల ప్రతిఘటనను ఎవ్వరూ లక్ష్యపెట్టకూడదు దానిని మనం లక్ష్యంచేసే అసలు మనం వృద్ధిలోకి రాలేము. మనం న్యాయమనుకున్న చర్యను నిర్భయంగా కొనసాగించి తీరాలన్న మహోత్కృష్టమైన పాఠాన్ని గాంధీజీ మనకు నేర్పినారు నాగలి పుచ్చుకుని దున్నుకునే రైతులు అన్నివైపులనుంచి అందరూ పీడిస్తుండగా, ప్రభుత్వం చేయులుముడుచుకుని ఎలా కూర్చోగలదు? ప్రభుత్వం అట్టి వైఖరిని అవలంబిస్తే, దేశ ప్రజలకేగాక, మనకు మార్గదర్శకుడైన మహాత్మునికి ద్రోహాపచారం చేసినట్లౌతుంది. పరిస్థితిని సంపూర్ణంగా మార్పుచేయడం చాలా కష్టం అయినా, రాష్ట్రంలో భూమిలేని సామాన్య కుటుంబాలకి న్యాయం ఒనగూర్చడానికి యావచ్ఛక్తిని వినియోగించి పాటుపడుతుంది."

అంతట ఒకరు ఎస్టేట్లలో శిస్తుకాయిలు గురించి ఒక ప్రశ్నను లిఖితరూపంగా మంత్రికి అందజేశారు. దానికి మంత్రి ఇలా జవాబిచ్చారు

"ఇతర రాష్ట్రాలలో దీనికి అవలంబిస్తున్న పద్ధతి కొంత భిన్నంగా వున్నప్పటికీ అది సరియైంది కాదని మాకు కొందరు సలహాచెప్పారు. అందువలన ఆ విషయమై జాగ్రత్తగా సమాలోచించినమీదట శిస్తుల బాకీలను ఇతర బాకీల స్థాయికి తగ్గించడానికి, 1356, 1357 ఫసలీలకు తగినప్రకారం శిస్తులను వసూలు చేయడానికి, మిగిలిన బకాయిలను తీసుమానం చేయడానికి నిశ్చయించుకున్నాము దీనికై బిల్లులో ఇట్టి ఏర్పాటు చేశాము.

"అయినా ఒక రైతు ఎస్టేట్ విషయమై ప్రకటించబడిన రెండు సంవత్సరాల లోపున మిగిలిన బకాయిలను అన్నిటిని చెల్లించడానికి దీనిలో అవకాశం కలదు అందువలన ఈ బిల్లును తుది పఠనం ఆమోదించవలసిందని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

అంతట జమీందారీల రద్దుబిల్లు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుల తుది ఆమోదాన్ని పొందినది.

బుధవారంనాటి చర్చలకు రెవిన్యూమంత్రి జవాబు

మద్రాసు, నవంబర్ 24—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేడు సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ అనధికార వ్యవహారాలను గురించి చర్చ సాగకూడదనీ, జమీందారీల రద్దుబిల్లు మీదనే చర్చసాగాలని ప్రతిపాదించగా అందుకు సభవారు సమ్మతించారు అనధికార బిల్లులపై శుక్రవారం చర్చ సాగుతుంది కనుక నేడు జమీందారీల రద్దు బిల్లుపై తిరిగి క్లాజువారీగా చర్చ సాగింది.

ఈ బిల్లుకు పదవ క్లాజును చర్చ లేకుండానే సభవారు ఆమోదించారు.

డాక్టర్ ఖాన్ 11, 12, 13, 14 క్లాజులను వదలివేయాలని ప్రతిపాదించారు ప్రకటించిన ఒక తేదీ లోగా ఎస్టేటులో వాస్తవంగా వ్యవసాయం చేస్తున్న భూస్వాములకిగాని, రైతులకుగాని, మరెవరికైనాగాని, ఆ భూమి విషయంలో రయిత్వారీ పట్టాలు పొందడానికి హక్కువుండాలని ఒక క్లాజును పై క్లాజుల స్థానే వుంచాలని సూచించారు

మిస్టర్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ, శ్రీ ఆర్. సూర్యనారాయణగారు ఈ సవరణను బలపరిచారు

రెవిన్యూమంత్రి ఈ సవరణను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు:—"ప్రస్తుతంవున్న పట్టాదారపద్ధతిని నేటి ప్రభుత్వం రద్దు చేయడంలేదు పట్టాదార్లను వారి భవిష్యత్తు విషయమై అనవసరంగా ఆందోళనపరిస్తే ప్రయోజనం లేదు. ఎస్టేట్లను రయిత్వారీ ప్రాంతాలుగా చేయడమే ఈ బిల్లు ఉద్దేశం. దీనికి డాక్టర్ ఖాన్ సవరణ పొసగదు.

అంతట ఈ సవరణ వోటింగులో వీగిపోయింది.

శ్రీ బి. నారాయణస్వామినాయుడుగారు 11 వ క్లాజుకు ఒక సవరణను తెలియజేస్తూ కొన్నిలంకభూములు జమీందారులకుగాని, రైతులకుగాని చెందవలెనని మాపై ప్రభుత్వాధీనం కావచ్చు గనుక లంకభూములలోని భీడురైతులకు న్యాయం జరగవలెనని తమ సవరణ ఆంతర్యమన్నారు. పైగా ఈ లంకభూములను అన్నిరకాల రాజకీయ బాధితులకు ప్రభుత్వం అప్పగించే ప్రమాదం కూడా సంభవించవచ్చునని ఆయన అన్నారు.

రాజకీయ బాధితులనుగురించి ఇలా పరిహాసకంగా శ్రీ నాయుడుగారు ప్రసంగించినందుకు రెవిన్యూమంత్రి ఆక్షేపిస్తూ ఇలా అన్నారు: సభ్యుడు తన గ్రామాన్ని వదలి, మంచి వుద్యోగం చేయుటని న్యాయవాదివృత్తి సాగిస్తాడు. కాని, రాజకీయ బాధితులు వ్యవసాయదారులు వారు గ్రామాలలోపుట్టి, అక్కడే పెరిగి, వాటిని ఎన్నడూ వదలలేదు. వారుచేసిన సేవలకు వారికి ఉచితంగా పట్టాలివ్వడం సముచితమే. వారిని విమర్శించే సభ్యుల కన్న రాజకీయ బాధితులు వెయ్యిరెట్లు ఎక్కువ పూజనీయులని గుర్తించాలి"

అంతట శ్రీ నారాయణస్వామినాయుడు రాజకీయ బాధితులను గురించి ఇలా వుదహరించినందుకు తమ సంతాపాన్ని తెలియజేశారు.

పై సవరణను డాక్టర్ ఖాన్ బలపరిచారు.

రెవిన్యూమంత్రి ఈ సవరణను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు: "ఇట్టి లంకభూములు దేనికుందని తెలుసుకుని పలువురు జమీందారులు అనేకవేల ఎకరాల భూమిని తమ కుటుంబాలకు, బంధువులకు ట్రాన్స్‌ఫర్ చేసివున్నారు ఇట్టి బేనామీ వ్యవహారాలను చెల్లుచేసి, భూములను దున్నుతున్న భీదరైతులకు క్షేమం ఒనగూర్చడానికి ప్రభుత్వానికి ఇట్టి అధికారాలు అవసరం.

అంతట ఆ సవరణను సభవారు త్రోసివేశారు.

తరవాత 11 మొదలు 15 వరకు గల క్లాజులను చర్చ అవసరంలేకుండా సభవారు ఆమోదించారు.

16 వ క్లాజు సందర్భంలో శ్రీ బి. నారాయణస్వామి నాయుడుగారి సవరణను మంత్రి ప్రతిఘటిస్తూ శాశ్వతమైన పద్ధతులలో భూముల విలువలను కట్టి శిస్తు లెక్కకట్టబడుతుందనీ. ఎవ్వరికి అన్యాయం జరగదనీ తెలిపినారు అంతట ఆ సవరణ వీగిపోయింది.

అంతట 16 వ క్లాజు, సభవారు ఆమోదించారు. 17 వ క్లాజుకూడా చర్చలేకుండా ఆమోదించబడినది.

రయిత్వారీ పట్టా ఒసగబడిన ఎస్టేట్ భూమిపై భవనాల సందర్భంలో నష్టపరిహారం చెల్లింపు విషయమై 18 వ క్లాజు ప్రత్యామ్నాయంగా డాక్టర్ ఖాన్ తెలిపిన సవరణ కూడా త్రోసివేయబడినది.

జీరాయితీ హక్కుల విక్రయానికి సంబంధించిన 19, 20 క్లాజులను చర్చ లేకుండానే సభవారు ఆమోదించారు. ఎస్టేట్లలోని చెర్వు మున్నగు విషయాలకు చెందిన 21, 22, 23 క్లాజులను కూడా చర్చలేకుండా సభవారు ఆమోదించారు.

నష్టపరిహారం చెల్లింపు గురించిన 24 వ క్లాజు సందర్భంలో డాక్టర్ వి. కె. జాన్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ ఎస్టేట్ల మార్కెట్ విలువ ప్రాతిపదికపై నష్టపరిహారాన్ని చెల్లించాలని సూచించారు.

రెవిన్యూమంత్రి జవాబిస్తూ ఇది ఆచరణ సాధ్యంకాదని, ప్రభుత్వం ఎంతో ఉదారంగా నష్టపరిహారాన్ని చెల్లిస్తున్నదని అన్నారు.

అంతట ఆ సవరణ వోటింగులో వీగిపోయింది తరవాత ఆ క్లాజును సభవారు ఆమోదించారు 25 వ క్లాజునుకూడా సభవారు ఆమోదించిన మీదట సభ్యులు ఫలహారాలకు లేచారు.

ఫలహారాల అనంతరం నేటి మధ్యాహ్నం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు తిరిగి సమావేశమై జమీందారీల రద్దు బిల్లుపై క్లాజువారీగా చర్చ సాగించారు అప్పుడు సభవారు 26 వ క్లాజు లగాయతు 30 వ క్లాజువరకు అన్నిటిని చర్చలేకుండా ఆమోదించారు. 31 వ క్లాజుపై మాత్రం ఒక సవరణను గురించి కొంత చర్చ సాగినమీదట ఆ సవరణ త్రోసివేయబడింది. తరవాత 32 వ క్లాజునుంచి 36 వ క్లాజువరకు అన్ని క్లాజులను చర్చలేకుండా సభవారు ఆమోదించారు. 37, 38, 39 క్లాజుల విషయంలో సవరణలు వీగిపోగా, ఆ క్లాజులు ఆమోదింపబడినవి.

40 వ క్లాజు ప్రకారం నష్టపరిహారం చెల్లింపు పద్ధతి సందర్భంలో నిబంధనలను రాష్ట్రీయ అసెంబ్లీ ఆమోదించాలి. ఈ సందర్భంలో రాష్ట్రీయ లెజిస్లేటివ్ కౌన్సిలును నిర్లక్ష్యం చేయకూడదు కనుక "రాష్ట్రీయ అసెంబ్లీ" అనే పదం స్థానే "రాష్ట్రీయ శాసనసభ" అనే పదాన్ని ప్రయోగించాలని డాక్టర్ ఖాన్ ఒక సవరణను ప్రతిపాదించారు.

రెవిన్యూమంత్రి:—"ఈ నష్టపరిహారం చెల్లింపు సందర్భంలో నిబంధనలను కౌన్సిల్ ఎదుట పెట్టడానికికూడా ప్రభుత్వంవారు సిద్ధపడివున్నారు. ఈ సవరణను ఆమోదిస్తే, ఈ బిల్లును ప్యాసు చేయడం ఆలస్యమౌతుంది అందువలన ఈ సవరణను ఆమోదించలేము"

ఇందుకు డాక్టర్ ఖాన్ అసమ్మతి తెలియజేశారు. అంతట వోటింగులో ఆ సవరణ వీగిపోగా, 40 వ క్లాజును కౌన్సిల్ ఆమోదించింది

అంతట ప్రతిపక్షనాయకుడు డాక్టర్ వి. కె. జాన్ తానుగాని, తమ పార్టీ సభ్యులుగాని ఇక ఏ సవరణలను ప్రతిపాదించబోవడం లేదన్నారు. తమ సవరణలు త్రోసివేయడం మూలంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ దాని కార్యతలను విడనాడినట్లే ఔతుందని ఆయన అన్నారు

అంతట 41 వ క్లాజునుంచి 68 వ క్లాజువరకు, షెడ్యూలు మొదలైన వన్నిటితో సహా అన్నిటిని సభవారు వెంటనే ఆమోదించారు

బిల్లుపై క్లాజువారీగా చర్చ అంతటితో పూర్తి కాగా ఈ బిల్లుమొత్తాన్ని ఆమోదించాలని రెవిన్యూ మంత్రి ప్రతిపాదించారు.

బెర్లిన్ వివాదం

బ్రాముగ్లియాకు సందిగ్ధ స్థితి

పారిస్, నవంబర్ 24—

బెర్లిన్ వివాద పరిష్కారానికి రెండు నెలలుగా చేస్తున్న ప్రయత్నాలను విరమించడమా, రష్యాకు పాశ్చాత్య రాజ్యాలకు మధ్య సమాధానం కుదర్చడానికి ఇంకా కొత్త ప్రయత్నాలు చెయ్యడమా అనే పరిస్థితిని భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా నేడు ఎదుర్కొంటున్నాడని తెలుస్తున్నది.

బెర్లిన్ కరెన్సీ విషయంలో డాక్టర్ బ్రాముగ్లియా అడిగిన ప్రశ్నలకు అగ్రరాజ్యాలు పంపిన సమాధానాలను పరిశీలించడంకోసం, సంఘంలోని ఆరు తటస్థరాజ్యాల ప్రతినిధులు నేడు సమావేశమౌతున్నారు.

కరెన్సీ సమస్యాపరిష్కారానికి ఒక నిర్దిష్ట పథకాన్ని దేనినైనా సూచించడానికి ముందు డాక్టర్ బ్రాముగ్లియా ఉభయపక్షాలనుంచి కొత్త లోగట్టాను సేకరించడం అవసరంకాగలదని, రష్యా యిచ్చిన జవాబుకు పాశ్చాత్యరాజ్యాల వైఖర్యం వృద్ధిపొందుతుందని ఒక బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

కరెన్సీ సమస్యాపరిష్కారానికి రెండు నెలల శ్రమే అవశేషాలు కనిపించినవని, ఇప్పుడు బెర్లిన్ విషయంలో కొత్తచిక్కులు అనేకం పుట్టుతున్నాయని అమెరికన్ అధికారవర్గాలవారు అన్నారు.

ఇంతకు బెర్లిన్ బ్లాకేడ్ విషయంలో తన అభిప్రాయమేమో రష్యా సూచించనేలేదనీ, నిర్బంధానికి లోనై రాయబారాలు జరపరాదన్న తమ నిర్ణయాన్ని మార్చుకొనేటందుకు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు ఎంతమాత్రం లేదని కూడా ఈ వర్గాలవారు అన్నారు.

రష్యాకు పశ్చిమరాజ్యాల ఆక్షేపణ

బెర్లిన్, నవంబర్ 24—

పశ్చిమ బెర్లిన్‌లో ఫ్రెంచివారుండలాన టెగెల్‌కు వాయవ్యంగా 10 మైళ్ళ దూరంలో విమాన విన్యాసాలకు రష్యనులు సాగిస్తామని రష్యనులు తెలియజెయ్యడంతో బెర్లిన్ విమాన కేంద్రంలోని సోవియట్ ప్రతినిధికి బ్రిటిష్ అమెరికన్ ఫ్రెంచి ప్రతినిధులు తమ ఆక్షేపణనందజేశారు.

టెగెల్ దగ్గరనే పశ్చిమ బెర్లిన్‌కు విమానాల ద్వారా సరఫరా నందజేయడంకోసం పాశ్చాత్య అధికారుల కొత్తగా విమానాశ్రయం నిర్మించుకొన్నారు.

గ్రీక్‌ప్రధాని అస్వస్థత

ఏథెన్స్, నవంబర్ 25—

నిన్నరాత్రి తన కార్యకలాపాలు చూచుకొంటూ పడిపోయిన గ్రీక్ ప్రధాని ముష్యూర్ తెమిస్టోక్లిస్ సోఫోలిస్‌కు వైద్యులు చికిత్సచేసిన పిమ్మట కొంత స్వాస్థ్యం చిక్కినదని తెలుస్తున్నది.

ప్రధాని బాధ్యతలను నిర్వహించడానికి ఇద్దరు పాపులిస్టులు, ఇద్దరు లిబరల్ పక్షం ప్రతినిధులుగల ఒక ఉపసంఘం నియమించబడింది.

ఫ్రెంచి గనుల కార్మికులకు రష్యా సహాయం

లండన్, నవంబర్ 22—

సోవియట్ యూనియన్‌లోని గనుల కార్మికులు సమ్మెచేస్తున్న ఫ్రెంచి గనుల కార్మికులకు సహాయంగా 5,55,00,000 ఫ్రాంకులు—అంటే సుమారు 50,000 పౌనులు పంపారని మాస్కో రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

సుచౌ యుద్ధంలో చాంగ్ సేనల విజయం

జాన్ చువాన్ దగ్గర కమ్యూనిస్టుల చక్రబంధాన్ని ఛేదించి, నగరం తూర్పు దక్షిణ దిశలలో విజృంభణ

నాన్‌కింగ్, నవంబర్ 25—

సుచౌ రంగంలో ఏడవ ప్రభుత్వ సైన్యదళంపై కమ్యూనిస్టులు పన్నిన చక్రబంధాన్ని బలిష్ఠమైన శకటదళాల సహాయంతో విచ్ఛిన్నం చేసిన పిమ్మట, నగరం తూర్పు, దక్షిణ దిశలలో చాంగ్‌కై-షేక్ సేనలు వర్తులాకారంలో విజృంభిస్తున్నవని తెలుస్తున్నది.

సుచౌకు తూర్పున జాన్‌చువాన్ దగ్గర 14 రోజుల క్రితం కమ్యూనిస్టు సేనలచే చుట్టుముట్టబడిన ప్రభుత్వ సప్తమ సైన్యదళాలు కొత్తగా తమ సహాయానికి వచ్చిన దళాలతో టానుచియాకు ఎగువను మిలాఖత్ అయినవి చెదిన, సురక్షిత ప్రాంతాలకు రాగలిగినవని చైనీస్ ప్రభుత్వ రక్షణశాఖామంత్రివర్గం నేడు ఒక ప్రకటన చేసింది.

టానుచియా, సుచౌకు తూర్పున 31 మైళ్ళ దూరంలో వుంది.

టానుచియాదగ్గర ఏడవ సైన్యదళాలతో మిలాఖత్ అయిన రెండు ప్రభుత్వ సైనికదళాలు నదీపిత జనరల్ లిపీ, జనరల్ చియు చియాంగ్ చువాన్‌లు కత్తిన్నీ, వైమానిక, కవచ శకటదళాల సహాయంతో అత్యావశ్యకమైన రక్షణలను అధిగమించవలసి వచ్చింది.

సుచౌ చుట్టూ ఇంకా రేగుతున్న యుద్ధాలలో జనరలిస్మో చాంగ్‌కై-షేక్ అమెరికనుల శిక్షణపొంది ఇంకా యుద్ధరంగాలకు రావలసివున్న సైనికదళాలను ప్రవేశపెట్టవచ్చునని షాంఘైలోని చైనీస్ వర్గాలవారు తలపోస్తున్నారు.

కొన్ని ప్రభుత్వ సైనికదళాలు సుచౌకు దక్షిణంగా, నాన్‌కు పోయే రైలుమార్గంలో సుక్సీన్ రైతుపట్టణానికి కనుచూపుదూరంలోకి వచ్చినవని, ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు బలాలు వాయవ్యదిశగా పురోగమిస్తున్నవనీ తెలుస్తున్నది.

సుచౌకు తూర్పున 25 మైళ్ళదూరంలో రైలుమార్గానికి ఇరువైపుల తీవ్రపోరాటం జరుగుతున్నదని నిన్నరాత్రి వెలువడిన చైనీస్ ప్రభుత్వ రక్షణశాఖ మంత్రివర్గ ప్రకటన సూచిస్తున్నది.

ఉత్తర చైనాలో ప్రభుత్వ సేనలకు మిగిలివున్న టీన్‌ట్సీన్, పీపింగ్‌లపై ముట్టడికి సిద్ధంగా వున్న 50,000 మంది కమ్యూనిస్టు సైనికులకు గ్రేట్‌వాల్ గుండా ఆయుధసామగ్రి వచ్చినదున్నది.

ఇద్దరు చైనీస్ వైమానికుల మృతి

షాంఘై, నవంబర్ 25—

అమెరికా తయారుచేసియిచ్చిన పి. 51 తరగతి విమానాలు నేడు సుచౌ విమానాశ్రయంనుంచి బయలుదేరగానే, ఒక విమానంలోని బాంబు ప్రేలి ఇద్దరు చైనీస్ వైమానికులు మరణించారని తెలుస్తున్నది.

చాంగ్ సేనలకు అమెరికన్ సలహాదారు?

ప్రస్తుతంలో అవసరచర్యగా ట్రూమన్ చెయ్యగల సహాయం

వాషింగ్టన్, నవంబర్ 25—

యుద్ధతంత్రరీత్యా చాంగ్‌కై-షేక్ సేనలకు అవసరమైన సలహాల నీయడంకోసం అమెరికన్ ఉన్నత సైనికోద్యోగులలో ఒక్కడు నాన్‌కింగ్‌కు పంపబడవచ్చునని ఇక్కడ నేడు కొన్ని వార్తలు వ్యాపించినవి.

ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశాంగమంత్రి జార్జి మార్షల్ నిరువురు సాగించిన సంభాషణల సందర్భాన చర్చించిన సూచనలలో ఇది ఒకటి అని తెలుస్తున్నది. ఇది చైనావట్ల అమెరికా అనుసరించదగు విధానంపై అంతిమనిర్ణయం జరిగేలోపున ప్రభుత్వ పక్షానికి సహాయంచేసే అత్యవసర చర్య కాగలదని కొందరు భావిస్తున్నారు.

ఇంకా అధిక సహాయంచేసే విషయమై వచ్చే జనవరిలో సమావేశమైనపుడు కాంగ్రెస్ నిర్ణయించగలదనుకొంటున్నారు.

చైనాకు అమెరికా ఎంతవరకు సహాయం చెయ్యగలదనే విషయాన్ని ఇక్కడి రాజకీయ వర్గాలవారు పెక్కుమంది ఇంకా నిశ్చయంగా చెప్పలేకున్నారు.

ప్రభుత్వసేనల సమర్థతమాట ఎలావున్నప్పటికి పెద్దపెట్టున - సమగ్రంగా, సంపూర్ణంగా సహాయం చెయ్యనిదే ఈ మట్టంలో ఉపకరించదని అనేకులు తలపోస్తున్నారు.

ఈ విషయాన్ని జనరలిస్మో చాంగ్‌కై-షేక్ ఇటీవల ప్రెసిడెంట్ ట్రూమన్‌కు చేసిన విజ్ఞానపనలోనే పేర్కొన్నారు.

పెద్దపెట్టున సహాయం చెయ్యడమంటే, విశేషంగా బాధ్యతను వహించడమే కాగలదు కనుక కాంగ్రెస్సే దీనిని నిర్ణయించవలసి వుంటుంది.

(యు. పి. ఐ)

ట్రూమన్‌కు చైనా రాయబారి మొర

జార్జి మార్షల్‌తోకూడా త్వరలోనే సమావేశం

వాషింగ్టన్, నవంబర్ 25—

అమెరికాలోని చైనీస్ రాయబారి డాక్టర్ వెలింగ్టన్ కూ, నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకొని, చాంగ్-కై-షేక్ ప్రభుత్వానికి అధికంగా సహాయపడవలసినదని విజ్ఞాపన చేశాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో ఇంటర్వ్యూ ఐన పిమ్మట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, చైనాలో కమ్యూనిస్టు పురోగమనాల ఫలితంగా ఏర్పడ్డ అతిక్లిష్ట పరిస్థితిని గురించి తాను ప్రెసిడెంట్ ట్రూమన్‌కు వివరించానని డాక్టర్ కూ అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ సమాధానం తనకు ప్రోత్సాహాన్ని కలిగించిందనీ త్వరలోనే విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌ను తాను కలుసుకోబోతున్నాననీ కూడా డాక్టర్ కూ అన్నాడు.

కమ్యూనిస్టుల పురోగమనం ఫలితంగా చైనాలో క్లిష్ట పరిస్థితి ఏర్పడినమాట నిజమేనని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగమంత్రి మిస్టర్ జార్జి మార్షల్ అన్నాడు.

గత రెండు వారాలలోను చైనా 25,00,000 డాలర్ల విలువగల ఆయుధ సామగ్రిని కొన్నదని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

బెర్లిన్‌దగ్గర విమాన ప్రమాదం

లండన్, నవంబర్ 24—

బెర్లిన్‌కు సరఫరాలు గొనిపస్తున్న ఒక విమానం చుక్తే దగ్గర కూలిపోవడం మూలంగా తొమ్మండుగురు మరణించారనీ, ఒకడు బ్రతికి బయటపడ్డాడని తెలుస్తున్నది.

విల్హెల్మ్‌షావెన్ రేవు విధ్వంసన

హాంబర్గ్, నవంబర్ 24—

గురు, శుక్రవారాలలో రాయల్ నౌకలు విల్హెల్మ్ షావెన్ రేవును ప్రేల్చివేసే సందర్భాన మొత్తం రేవు ప్రాంతంనుంచి 8,000 మంది కార్మికులు ఖాళీ చేయించబడతారట.

మిత్రరాజ్యసమితిలో కొత్త రాజ్యాలకు సభ్యత్వం: సింహళం, ఐర్లెండులకు సుముఖంగా ఇండియా ప్రతినిధివాదం

పారిస్, నవంబర్ 25—

"పరస్పరసహకారేచ్ఛతో శాంత్యపేక్షగలరాజ్యాలు మిత్రరాజ్యసమితిలోనన్ని హితం కాగలిగినప్పుడే వివిధ రాజ్యాల మధ్య మైత్రి యేర్పడి, శాంతి నెలకొనగలదు" అని నేడు మిత్రరాజ్యసమితి ఉపరాజకీయ సంఘంలో ఇండియన్ ప్రతినిధి ఎం.సి. సెతల్వాడ్ ఉద్ఘాటించి, సింహళానికి, ఐర్లెండుకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వాలని వక్కాణించాడు.

కొత్త రాజ్యాలకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం యివ్వడం గురించిన సమస్యపై చర్చలు జరుగుతున్న ఉపరాజకీయ సంఘంలో సెతల్వాడ్ ఇంకా యిలా అన్నాడు:

"అగ్రరాజ్య వంచకం పరస్పర సుహృద్భావాన్ని పొసగించుకొనేవరకు నూతన సభ్యత్వాల్ని యివ్వడం సమస్యపై భద్రతాసంఘం ప్రతిష్టంభన పరిష్కారం కాకుండా వుంటుంది.

"ఐర్లెండుకు సభ్యత్వం యివ్వరాదనే అభ్యంతరానికి కారణంలేదు. సభ్యత్వానికై లంక పెట్టుకున్న దరఖాస్తుమాట, అది సర్వ స్వాతంత్ర్యాన్ని పొంది నట్లు తేటతెల్లమవుతూ నేవుంది.

"ప్రపంచ ప్రజాశికలోని షరతుల నన్నింటినీ లంక ప్రభుత్వం పాటించిందని ఇండియన్ ప్రతినిధి వర్గంవారి అభిప్రాయం."

పాకిస్థాన్ ప్రతినిధి హసేన్ యిలాఅన్నాడు:

"మిత్రరాజ్య సమితివారు తమ విధిని సంపూర్ణంగా నిర్వర్తించగలిగే నిమిత్తం, సభ్యత్వపు షరతులను పూర్తిగా పాటించిన రాజ్యాల నన్నింటినీ సమితిలోకి రానివ్వాలి.

"అందుచేత, అట్టి రాజ్యాల కన్నింటికీ సభ్యత్వము యివ్వడాన్ని పాకిస్థాన్ బలపరుస్తుంది."

రష్యా వీటో చేసిన లంకసభ్యత్వాన్ని బలపరుస్తూ న్యూజీలెండ్ ప్రతినిధి తీవ్రంగా వాదించాడు. న్యూజీలెండ్ ప్రతినిధి విల్సన్ ఆవేశపూరితుడై యిలా అన్నాడు:

"కొత్త రాజ్యాలకు సభ్యత్వం యివ్వకపోవడం శోచనీయమని మాదేశం తలపోస్తున్నది. లంక ప్రభుత్వం సభ్యత్వపు షరతుల నన్నింటినీ పాలించిన విషయం స్పష్టంగా తెలుస్తున్నదే అది శాంతిని కోరుతున్నదనీ, ఎవరికీ ఉపద్రవకారి కాదనీకూడా విదితమే.

"మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం పొందిన పిమ్మట అది తన విధిని నిర్వర్తించగల సామర్థ్యం వున్నదోలేదో అని అనుమానించడానికి తావులేదు, లంక స్వాతంత్ర్య చట్టంప్రకారం అది బ్రిటిష్ కామన్‌వెల్త్‌లో చేరి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని పొందిన విషయం సభ్యులకు తెలిసినదే."

లంకకు సభ్యత్వం యివ్వాలన్న న్యూజీలెండ్

(మిగతా 6 వ కాలంలో)

పాలస్తీనా: పరిష్కారం సంభవమని ఆస్ట్రేలియా ప్రధాని సూచన

కాన్‌బెరా, నవంబర్ 24—

పాలస్తీనా సమస్యను పరిష్కరించదగు మార్గాన్ని అన్వేషించడానికి విశేషావకాశాలున్నట్లు తన ప్రభుత్వానికి తెలియవచ్చిందని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ చీఫ్లీ నేడు అన్నాడు.

పరిష్కారానికి పాకిస్థాన్ పథకం

సరిహద్దుల నిర్ణయం ఆ తర్వాత ఎలా జరిగినప్పటికీ, ముందు అరబ్బులకు నిలవనీడచూపడం అవసరమని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ పారిస్‌లో జరుగుతున్న మిత్రరాజ్యసమితి రాజకీయసంఘ సమావేశంలో ఒక సూచనచేశారు.

పాలస్తీనా అరబ్ యూదీయ రాజ్యాల సరిహద్దులను నిర్ణయించి ఆ తర్వాత ఏవిధంగా జరిపినప్పటికీ, పాలస్తీనాలోని అరబ్బులను తమ కాళ్ళపై తాము నిలబడేటట్లుముందుగా వారిని వర్గీకరించవలసిందని మిత్రరాజ్యసమితి రాజకీయసమస్యలసంఘ సమావేశంలో నేడు పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఒక ప్రతిపాదన చేశాడు.

విభజన విషయంలో తాను ఆదినుంచీ చేస్తున్న వాదాన్ని పునరుద్ఘాటిస్తూ, అవసరమైన సందర్భాలలో యూదీయులతో భూములు మార్చునకు ఒడంబడి అరబ్బుల పరిస్థితిని బలపరచడంవల్ల, దేశంలోని ఆయుధులతలమంది అరబ్ శరణార్థుల దుస్థితి చాలమట్టుకు తగ్గిపోగలదని ఆయన అన్నాడు.

బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియాలు ప్రతిపాదిస్తున్న రాజీసంఘం ప్రధానకర్తవ్యభారం ఇదే కావాలని, రాజీ సంఘానికి యిది సాధ్యపడని పక్షంలో, దానికి ఒక సమీకరణ సంఘాన్ని నియమించడం అవసరమనీ సర్ జఫ్రుల్లాఖాన్ సూచించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"అరబ్బుల రక్షణకు, భద్రతకు ప్రమాదం రాకుండా కాపాడవలెనంటే యూదు భూఖామందులతో మార్పు ప్రాతిపదికపై అరబ్ ప్రాంతాలను ఏకం చెయ్యడం అత్యవసరం.

"ఆ తర్వాత సరిహద్దుల విషయంలో జరగదగు నిర్ణయాలతో నిమిత్తంలేకుండా ఇది జరగాలి. విభజనకు అరబ్ ప్రజలను ప్రత్యేక వర్గాలుగా ఏర్పాటు చెయ్యాలి.

"విభజనకు అరబ్ రాజ్యాలు ఎప్పటికి ఆమోదించవు. పాలస్తీనా పొరుగు అరబ్ రాజ్యాలు

"వీటోను వదులుకోడానికి రష్యా దద్దమ్మ కాదు"

—ముష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీ

పారిస్, నవంబర్ 24—

సోవియెట్ ఉప విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ నేటిరాత్రి మిత్రరాజ్య సమితి ఉప రాజకీయ సంఘంలో మాట్లాడుతూ, వీటో అధికారం అత్యంత శక్తివంతమైన ఆయుధమనీ, ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమరంలో తెలివితక్కువ దద్దమ్మ సయితం దానిని వదులుకొనజాలదనీ హెచ్చరించాడు.

ఆంద్రీ విషిన్‌స్కీ ఇంకా యిలా అన్నాడు:

"మాతరపున వోట్లు ఎంత తక్కువగావుంటే మేము వీటో అధికారాన్ని అంత ఎక్కువగా ఉపయోగిస్తాము. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమరంలో అది రెండు వైపుల శక్తులసమర్థత తుల్యంగా వుండడానికి ఉపకరిస్తుంది

"మేము మెజారిటీలోవుంటే, వీటో అధికారాన్ని ఎత్తివెయ్యాలని గంభీరోపన్యాసం చెయ్యగలము. కాని, మాకు మెజారిటీలేదు. దానిని సంపాదించలేముకూడా.

"వీటో అధికారం మైనారిటీ వర్గానికి పెట్టని కోట. దానిని మించిన రక్షణలేదు."

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికై పన్నెండు రాజ్యాలు దరఖాస్తులుపెట్టినసందర్భంగా విషిన్‌స్కీ మాట్లాడుతూ పైవిధంగా అన్నాడు. ఈ పన్నెండు రాజ్యాలకు సభ్యత్వం యివ్వరాదని రష్యా వీటో వెయ్యడం జరిగింది.

విషిన్‌స్కీ ఇంకా యిలాఅన్నాడు:

"వీటో అధికారాన్ని రష్యా మాత్రమే ఉపయోగిస్తుందని అనుకొనడం దేనికి?

"అల్బేనియా, బల్గేరియా, మంగోలియన్ రిపబ్లిక్‌లకు సభ్యత్వం యివ్వరాదని బ్రిటన్, అమెరికాలు వీటో చేశాయి.

"ఒక విధానాన్ని అవరించడానికి చట్టం ఒక ఉపకరణ మాత్రమే. మీకు రాజకీయ లక్ష్యాలు వున్నట్లే మాకుకూడా వున్నాయి. అయితే, మీ లక్ష్యం వంటిదే మా లక్ష్యంకాదు. అంతేగాని, ఇద్దరికి వున్నవి రాజకీయ లక్ష్యాలే.

"మిత్రరాజ్యసమితిలో మేము మైనారిటీలో వున్నాము. మిత్రరాజ్యసమితిలో ఒక్క స్లావ్ దేశానికి కూడా ప్రముఖస్థానం లేదు.

"ఉపసంఘాల అధ్యక్షపదవులు స్లావ్‌రాజ్యాల ప్రతినిధులకు రాకుండా మీరు వీటో చేస్తారు బ్రిటన్, అమెరికాల నాయకత్వాన ఇక్కడ హాజరైనమీద మెజారిటీరాజ్యాలుఏకమైవున్నాయి"

ఇంతకుముందు దక్షిణాఫ్రికన్ ప్రతినిధి రష్యాకు విజ్ఞాపనచేస్తూ, వీటో అధికారాన్ని ఎత్తివెయ్యడానికి బ్రిటన్ చేసిన సూచనను రష్యా తనంతట తానే అంగీకరించవలసిందనీ, సభ్యత్వం దరఖాస్తులను యోచించవలసిందనీ అన్నాడు.

సభ్యత్వానికి వియెట్‌నామ్ దరఖాస్తు

పారిస్, నవంబరు 24—

మిత్రరాజ్యసమితిలో "వియెత్‌నామ్ డెమొక్రాటిక్ రిపబ్లిక్"కు సభ్యత్వం యివ్వవలసిందని ప్రధాన కార్యదర్శి ట్రిగ్వేలీకి వియెత్‌నామ్ అధ్యక్షుడు దరఖాస్తు పంపించాడు. దరఖాస్తులుపెట్టిన రాజ్యాలు దీనితో 23 అయాయి.

మిత్రరాజ్య ప్రజాశిక పరంగా తమ బాధ్యతలకు కట్టుబడి వ్యవహరించ గలవని మాత్రమే మనం ఆశించవచ్చు.

"అరబ్ రాజ్యంలో యూదీయులు శాశ్వతంగా మైనారిటీగా వుండరాదనే మిషమీదనే ఇప్పుడు ప్రత్యేక యూదురాజ్యస్థాపన ప్రతిపాదనలను కొన్ని రాజ్యాలు బలపరుస్తున్నవి.

"1947 లో జరిగిన విభజన ప్రతిపాదనలు బెర్నాడోట్ పథకంకూడా 4,00 00 ల లేక 5,00,000 మంది అరబ్‌లను కూడా యూదు రాజ్యంలో చేర్చాలని సూచించాయి.

"అటువంటప్పుడు యూదురాజ్యాలలో అరబ్బులు మైనారిటీగా కలకాలం నివసించవలసిందేనా అనే ప్రశ్నమాత్రం ఉదయించదా?"

సిరియా హెచ్చరిక

పాలస్తీనా విభజన పథకానికి అనుకూలంగా ఓటు వేసే పక్షంలో మధ్య ప్రాచ్యపు పెట్రోల్ సరఫరాలకు ఆశ వదులుకో వచ్చునని సిరియన్ ప్రతినిధి పారిస్ బే ఎల్ ఖోరీ హెచ్చరించాడు.

మార్షల్ పథకం కింద సహాయాన్ని ఆశిస్తున్న రాజ్యాలన్నీ కూడా అరబ్‌రాజ్యాల పెట్రోల్ సరఫరాల ఆవశ్యకతను గుర్తించాలన్నాడు.

మధ్య ప్రాచ్యంనుంచి జరగగల పెట్రోల్ సరఫరాలపైనే మార్షల్ పథకం విజయం ఆధారపడి వున్నట్లు మిలిటరీ ప్రవీణులు చేసిన సూచనను విస్మరించరాదన్నాడు.

"పెట్రోల్ సరఫరాలను మేము నిరమిస్తే, మీ దేశాలలోని సాంఘికజీవిత పరిస్థితులు ఎలా తారుమారు కాగలవో యోచించుకోండి.

అరబ్ రాజ్యాలతో విరోధం ఇంపీరియలిస్టులకు క్షేమం కాగలదా?" అని సిరియన్ ప్రతినిధి ప్రశ్నించాడు.

ఈ విషయాన్ని బ్రిటన్ జాగ్రతగా యోచించాలని, తన భూభాగాలలో రెండుకోట్లమంది ముస్లిములుగల ఫ్రాన్సుకూడా ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించాలని పారిస్ బే ఎల్ ఖోరీ అన్నాడు.

అరబ్ రాజ్యాలు బ్రిటన్ చేతి కీలుబొమ్మలన్న తూర్పు యూరప్ రాజ్యాల విమర్శను ఖండిస్తూ, "30 ఏళ్లగా పాలస్తీనాలో మేము బ్రిటన్ చర్యలను, వైఖరిని పరిఘటిస్తున్నా" మన్నాడు.

బ్రిటన్ మరి నాలుగురాజ్యాలు ప్రసంగించవలసి వున్నందున రాజకీయ సమస్యల సంఘం సమావేశాన్ని రేపటికి వాయిదా వేసింది.

(7 వ కాలం తరువాయి)

ప్రతినిధి వాదనను బలపరుస్తున్నామని దక్షిణాఫ్రికా ప్రతినిధి లూవెలెండ్ అన్నాడు.

ఇజ్రాయల్‌కు మిత్రరాజ్యసమితిలోసభ్యత్వం యివ్వడాన్ని ప్రతిఘటిస్తున్నామని లెబనీస్ ప్రతినిధివర్గనాయకుడు విక్టర్ ఖోరీ అన్నాడు. ఇంకా యిలా అన్నాడు:

"ఇజ్రాయల్‌కు సభ్యత్వం యివ్వాలంటున్న ప్రతినిధులు విజ్ఞానవిలసితమై ఇటలీకేమి, పోర్చుగల్, ఐర్లెండ్‌లకేమి సభ్యత్వం యివ్వరాదని అనడం వింటున్నాము.

"ట్రాన్స్‌జోర్డాన్‌కు సభ్యత్వం యివ్వడాన్ని మేము బలపరుస్తున్నాము."

3 వ వారం ప్రారంభం! నృత్యగాన వినోదములతో కూడిన అపూర్వ తమిళ చిత్రం!

3 వ వారం
విజయవాడ — మారుతి
విశాఖపట్టణం — మినర్వా
కాకినాడ — మినర్వా
ఏలూరు — పాండురంగా

2 వ వారం
గుంటూరు — రాధాకృష్ణ
తెనాలి — కన్నా
రాజమండ్రి — మినర్వా
కర్నూలు — దాండ్

AVM ప్రొడక్షన్స్ వారి
భేతాళ లోకం
DEMONLAND
★ ★ కనిచూడని నాట్యములు - వినిచూడని పాటలు ★ ★
Distributors for Andhra Ceded and Nizams:
CHAMRIA TALKIE DISTRIBUTORS,
MADRAS — VIJIAWADA — GUNTAKAL — SECUNDERABAD

RAJA
(TRADE MARK)
హెచ్చరిక

మా సరకులకు (రాజా సోప్, రాజా సోప్స్, రాజా హెయిర్ ఆయిల్, రాజా బ్రిలియంటైన్, రాజా అగరువత్తి, రాజా టూత్‌పేస్ట్, రాజా షేవింగ్ స్టిక్ మొదలగువాటికి) గల ప్రజాప్రసిద్ధిని, వ్యాప్తిని, ప్రశంసాన్ని చూచి, కొందరు జాతి చౌకరకం సరకులను మా సరకులరీతిగానే పేరుపెట్టి, ప్యాక్‌చేసి అమ్ముకోడానికి ప్రయత్నిస్తున్నారు. అలాచేస్తే బుద్ధిపూర్వకంగా మా ట్రేడ్‌మార్కును ఇన్‌ఫ్రింజ్ చేసినట్లే వొతుంది. అట్టివారిపై కోర్టుద్వారా సివిల్, క్రిమినల్ చర్య తీసుకోబడుతుంది.

మేము (మన్యం అండ్ కో) తయారుచేసే టాయిలెట్, పెర్‌ఫ్యూమరీ వస్తువులకు రాజా అనే పేరును ముందు చేర్చుతుంటాము. చాలాకాలంనుంచి ఈ పేరు మాకు ప్రత్యేక ట్రేడ్ మార్కు అయి, మా సరకులను ప్రజలు గుర్తించడానికి సాధనమౌతున్నది. మా లేబిలింగ్, ప్యాకింగ్‌లలోని ప్రత్యేకతకూడా ప్రజలకు చిరపరిచితమైనది. వీటిని అనుకరించేవారిని అట్టి వస్తువులు విరుద్ధమైన వస్తువులు మానవలసిందని హెచ్చరిస్తున్నాము. ఇదివరకు కొందరు ఇలా అక్రమంగా ప్రవర్తించినట్లు మాకు తెలియగా వారిపై తగు చర్య తీసుకుంటున్నాము. ఇప్పటికీ అట్టి (చట్ట విరుద్ధ) చర్యలను ఇకను మానకపోతే వారిపైకూడా చర్య తీసుకోబడుతుందని హెచ్చరిస్తున్నాము.

MANYAM & CO.,
MANUFACTURERS OF RAJA PRODUCTS,
BANGALORE. 3.



పిల్లల నిమిత్తం మన్నికగల వస్త్రాలు



మీ పిల్లలకు ఆకర్షణీయమైన దుస్తులను ఎంచుకొండి. పిల్లల దుస్తులు చూడ ముచ్చటగా వుండాలి. అట్టి మన్నికగల, రాటు పోట్లకు అనువైన అనేకరకాల వస్త్రాలు మీకు మద్రాసు కోఆపరేటివ్ హాండ్‌లూమ్సువద్ద లభిస్తాయి. మీపిల్లలను ఎం.సి.హెచ్. సేల్సుడిపోకు తీసుకువెళ్లి, వారికి నచ్చిన రకాలను, రంగులను స్వయంగా ఎంచుకో నివ్వండి.

ఎమ్. సి. హెచ్. వస్త్రాలు మీకు చెన్నపురిలోను, జిల్లాలలోను మా సేల్స్ ఎంపోరియములద్వారా లభిస్తాయి.

మద్రాసు హేండ్‌లూమ్ వీవర్స్ ప్రావిన్షియల్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
"హాలోవేస్ గార్డెన్స్", 34, పాంథియన్ రోడ్, ఎగ్మూరు, మద్రాసు

లడక్‌లోయలో వాతావరణ పరిశోధన

యల్ ఇండియన్ వైమానిక దళంవారి ప్రయత్నాలు

న్యూఢిల్లీ, నవంబర్ 23—
రాయల్ ఇండియన్ వైమానికదళంవారి అధ్యక్షాన వాతావరణ పరిశోధనకు నియోగింపబడ్డ నిపుణులు లడక్ ప్రాంతంలోని హిమాలయ పర్వతాలలో పర్యటన చేస్తున్నారు.

కాశ్మీరు సంస్థానంలోని ఈ మూలమూల ప్రాంతంలో శీతాకాలంలో సయితం విమానాలు సురక్షితంగా ఎగరగల పద్ధతులను అన్వేషించాలని ఈ నిపుణులు పరిశోధనలు చేస్తున్నారు.

ఈ పరిశోధనల సందర్భంగా ఒక విలేఖరి ఈ క్రిందివిధంగా వ్రాస్తున్నాడు:

"ప్రస్తుతం పరిశోధనలు జరుపుతున్న సంఘం నాయకుడు ఫ్లయింగ్ ఆఫీసరు చంద్ర. లడక్ లోయలోను హిమాలయ ప్రాంతాలలోను విమానాలు ఎగరడానికి శీతాకాలంలో ఏ ఆటంకాలు కలవో ఇతడు ముఖ్యంగా పరిశీలిస్తాడు. సముద్ర మట్టానికి 18,000 అడుగులు మొదలు 20,000 అడుగుల ఎత్తువరకు గల వాతావరణ పరిస్థితులను పరిశోధిస్తాడు.

"ఈ ప్రయత్నాలు ఫలించినటయితే, ఇండియా లడక్‌లమధ్య విమాన ప్రయాణాలద్వారా శాశ్వత సంబంధం ఏర్పడగలదు.

"ఈ పరిశోధనసంఘంవారితో ఒక వైద్య పరిశోధన వర్గంకూడా వున్నది. చాలా ఎత్తున ఎగిరేటప్పుడు వైమానికుల ఆరోగ్యానికి భంగం కలగగల విషయాలను, వాటి నివారణోపాయాలను పరిశోధించడం వైద్య సంఘంవారి వుద్దేశం.'

1935 నాటి భారతరాజ్యాంగ చట్టం సవరణ: సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 24—
1935 వ సంవత్సరపు ఇండియా ప్రభుత్వచట్టాన్ని సవరించే నిమిత్తం నేడు జరిగిన రాజ్యాంగపరిషత్తు సమావేశంలో ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక బిల్లును ప్రవేశపెట్టాడు. వారం రోజులలోగా ఈ బిల్లుపై చర్చ ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

ఈ బిల్లు లక్ష్యాలు, దీనిని ప్రవేశపెట్టడానికిగల కారణాలు క్రింది విధంగా వివరించబడినవి:—

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన పారిశ్రామిక వివాదవిచారణసంఘాల తీర్పుల పునఃపరిశీలన ఒకే విధమైన సూత్రాల ప్రకారం జరిగేటట్టు చెయ్యడానికి కేంద్ర పంచాయతీసంఘం మొకదానిని నియమించాలని తలపెట్టబడింది. వివాద విచారణ సంఘాలివ్వగల తీర్పులపై ఎవరైనా అప్పీల్ చేసుకొనేటట్టయితే, ఈ పంచాయతీ సంఘం వాటిని విచారిస్తుంది. ప్రస్తుతం అటువంటి సంఘం లేనందువల్ల కేంద్ర, రాష్ట్ర పారిశ్రామిక వివాద విచారణసంఘాలిచ్చిన తీర్పులలో ఏకవాక్యత లేకుండా పోతున్నది. రాజ్యాంగపు ముసాయిదాలోని నిబంధనల ప్రకారం సాధ్యమే అయినా, ప్రస్తుత పరిస్థితులలో మాత్రం ఇట్టి పంచాయతీ సంఘాన్ని నియమించడం వలను పడడం లేదు.

"ఇక, 1935 వ సంవత్సరపు ఇండియా ప్రభుత్వ చట్టంలోని 11 వ సెక్షన్, 3 వ షెడ్యూల్ ప్రకారం, మద్రాసు, బొంబాయి, బీహార్‌రాష్ట్రాల లెజిస్లేటివ్‌కౌన్సిల్సులోని మూడవవంతు స్థానాలకు 1948 మార్చి, ఏప్రిల్ నెలలలో ఎన్నికలు జరగవలసివున్నది. వచ్చే సంవత్సరారంభంలో ఈ స్థానాలకు ఎన్నికలు జరపడానికి కొన్ని చిక్కులున్నవని, అందువల్ల నూతన రాజ్యాంగ విధానం అమలు జరిగేవరకు ఈ ఎన్నికలను రద్దుచెయ్యవలసిందని మద్రాసు, బీహార్‌రాష్ట్ర ప్రభుత్వాలు సిఫారసు చేశాయి.

నూతన రాజ్యాంగ విధానం అమలు జరిగినప్పుడు, అనాటికి శాసనసభ్యులుగావున్న వారు తిరిగి కొత్త శాసనసభల నిర్మాణం జరిగేవరకు తమ పదవులను నిర్వహించడానికి 312 (1) వ సూత్రం ప్రకారం అవకాశం కలుగుతుంది. అందువల్ల వచ్చేసంవత్సరారంభంలోనే పదవీ విరమణ చేయవలసివున్న శాసన సభ్యుల పదవీకాలాన్ని పొడుగించడానికి ఈ బిల్లులోని 3 వ క్లాజు రాష్ట్ర గవర్నర్లకు అధికారమిస్తున్నది.

కొంతమంది సంస్థానాధిపతులు తమ పరిపాలనాధికారాలను, విశేషాధికారాలను, జూరిస్‌డిక్షన్‌ను ఇండియా ప్రభుత్వానికి ధారాదత్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కాని, దాని తరఫున రాష్ట్ర ప్రభుత్వాలు కాని, 1947 వ సంవత్సరపు ఎక్స్‌ట్రా ప్రొవిన్షియల్ జూరిస్‌డిక్షన్ చట్టం ప్రకారం ఈ సంస్థానాల పరిపాలనను నిర్వహిస్తున్నవి. ఇకముందు ఈ సంస్థానాలను గవర్నర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగానో, చీఫ్ కమిషనర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగానో 1935 వ సంవత్సరపు భారత ప్రభుత్వచట్టం ప్రకారం పరిపాలించడానికి ఈ బిల్లులోని ఆరవ క్లాజు ఇండియా ప్రభుత్వానికి అధికారమిస్తున్నది. 1948 వ సంవత్సరం జనవరి, జూన్ నెలల మధ్య ఈ సంస్థానాల పరిపాలనను కేంద్ర ప్రభుత్వం స్వీకరించింది. కాని, 1947 వ సంవత్సరపు ఎక్స్‌ట్రా ప్రొవిన్షియల్ జూరిస్‌డిక్షన్ చట్టం ప్రకారం వీటి పరిపాలనను సాగించడంలో కొన్ని చిక్కులు కలిగినాయి. అందువల్ల ఈ సంస్థానాలను గవర్నర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగానో, చీఫ్ కమిషనర్ రాష్ట్రంలోని అంతర్భాగాలుగానో పరిపాలించాలని తలపెట్టబడింది. రాష్ట్రప్రభుత్వాలను ఈ విషయంలో సంప్రతించడం, ఇట్టి యేర్పాటును అవి ఆమోదించడం జరిగింది. పరిపాలనా సంబంధమైన కొన్ని కారణాలవల్ల, రాష్ట్రంలోని కొన్ని చిన్న చిన్న ప్రాంతాలను కలిపి పొరుగునవున్న సంస్థానంలోని అంతర్భాగంగా పరిపాలించడానికి తగు విధానము పొందుపరచడంకూడా అవసరమని తోచింది. ఈ విధానం ఈ బిల్లులోని ఆరవక్లాజులో పొందుపరచబడింది. ఏ తత్పర్యవసానంగా 1935 ఇండియా ప్రభుత్వచట్టంలోని 101 వ సెక్షన్ తగు రీతిని సవరించబడింది.

ఇక, రోగల ఆమోదించబడిన పారిశ్రామిక విధానాన్ని ఫలప్రదమయ్యేటట్టు అమలు జరపడానికి బిల్లులోని 7 వ క్లాజువల్ల ఇండియా పార్లమెంటుకు తగు అధికారాలు కలుగుతవి. ఇందుమూలాన కొన్నికొన్ని పరిశ్రమలను వివిధ రీతుల కంట్రోల్ చెయ్యడానికి, పక్రమ పరచడానికి కేంద్ర ప్రభుత్వానికి వలనుపడుతుంది. ప్రస్తుతం, 1946 వ సంవత్సరపు శీఘ్రావసర వస్తువుల తాత్కాలిక ప్రకారం, నూలుబట్టలు, పూలుబట్టలు, కాగితం, ఆహారపదార్థాలు, పెట్రోల్, యంత్రాల విడిభాగాలు, బొగ్గు, ఇనుము, ఉక్కు, అభ్రగం మొదలగు వస్తువుల ఉత్పత్తి, సరఫరా, పంపకాలను పక్రమపరచడానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి అధికారమున్నది. మరికొన్ని పరిశ్రమలను అభివృద్ధి చెయ్యడానికి పక్రమపరచడానికీ, కంట్రోలు చెయ్యడానికీ, అట్టి పరిశ్రమలలో జరిగే ఉత్పత్తిని, అలా ఉత్పత్తిచెయ్యబడ్డ వస్తువుల సరఫరా పంపకాలను, శ్రీ వాణిజ్య వ్యాపారాలను పక్రమ పరచడానికికూడా ఇండియా పార్లమెంటుకు పూర్తిగా అధికార మివ్వాలని పారిశ్రామిక విధానం నిర్దేశిస్తున్నది.

కాశ్మీర్: కీలక రహదారుల కేంద్రం కర్గిల్ మన సేన కైవసం

న్యూఢిల్లీ, నవంబర్ 24—
శ్రీనగర్‌కు ఈశాన్యంగా 85 మైళ్ళదూరంలో వాణిజ్యానికి, రహదారులకు కేంద్రమైన కర్గిల్‌ను మనసైనికులు వశపరచుకున్నారని నేడు రక్షణశాఖ మంత్రివర్గ కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

దీనితో ఇంకా ఈ క్రింది విధంగా ప్రకటించబడింది:

"ఇండియన్ సైనికులు ద్రాస్‌నుంచి పురోగమిస్తూ శత్రువుల స్థానాలను నిర్మూలించి, నవంబర్ 23 వ తేదీన కర్గిల్‌లో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు కర్గిల్ పూర్తిగా శత్రువిముక్తమైంది.

"వాణిజ్యానికి, రహదారులకు కర్గిల్ ముఖ్యమైన కేంద్రం. ఉత్తరాన స్కార్డీకి, పశ్చిమాన ద్రాస్, శ్రీనగర్‌లకు, ఎత్తైన లేహ్‌కు వెళ్ళే రోడ్లు దీనిమీదుగా కలవు.

"కర్గిల్ రంగంలో 1948 మే నుంచి శత్రువుల ముట్టడులు జరుపుతున్నారు. ఈ సమయంలోనే దుండగీండ్రు గిల్గిట్—స్కార్డీ—కర్గిల్ రహదారిమీదుగా లడక్‌లోయలోనికి, జోజిలా లోయ ప్రాంతాలకు దాటుమాటున వెళ్ళి, లడక్, కాశ్మీర్ లోయల ప్రాంతాలకు ప్రమాదం తేవాలని చూచారు.

"జూన్ నెల ప్రారంభంలో ద్రాస్, కర్గిల్‌లలోని కాశ్మీర్ సంస్థాన సైనికదళాలు ఈ దుండగీండ్రు విధ్వంసకాండలో జరిపిన ముట్టడుల ఫలితంగా వెన్నుతిన్నాయి.

"టిత్వాల్, పూంచ్, ఝూంగర్ రంగాలలో మన సైనికులకు, శత్రువులకు మధ్య ఫిరంగి కాల్పులు జరుగుతున్నాయి.

మిరాన్ సాహిబ్‌కు ఆగ్నేయంగా 11 మైళ్ళ దూరంలో జమ్మూరక్ష దాటుమాటున ప్రవేశించిన దుండగీళ్ళతో మన సైనికులు తలపడ్డారు. దానితో దుండగీళ్ళు పాకిస్తాన్‌లోకి పలాయనమయారు. దుండగీళ్ళలో మరణించినవారు, గాయపడ్డవారు కలిసి 20 మంది.

"మన సైనికులకు రాయల్ ఇండియన్ విమానాలు విశేషంగా సహాయపడుతూనే అధికంగా వస్త్రములను కూడా అందజేశాయి."

అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఈ క్రింది విధంగా తెల్పుతున్నాడు:

"ఇండియన్ సైనికులు కర్గిల్‌ను వశపరచుకొనడంవలన లడక్ లోయ ద్వారా వెడుతున్న మధ్య ఆసియా రహదారులకు ప్రమాదం తొలగిపోయింది. ఇందుమూలంగా, ఇండియా, హిమాలయా పర్వత ప్రాంతాలు యార్కండ్, టిబెట్ మున్నగువాటి మధ్య వ్యాపారం తిరిగి త్వరలోనే ప్రారంభం కావడానికి సాధ్యపడగలదు.

"విలువగల వస్తువులతో లే ప్రాంతంలో చిక్కుపడ్డ సందలకొంది యార్కండ్ వర్తకులు ఇప్పుడిక దుండగీళ్ళ ముట్టడులు జరిగే భయం లేక తమ దేశానికి తిరిగి వెళ్ళిపోగలరు."

లే రంగంనుంచి ముప్పేట ముట్టడి

శ్రీనగర్, నవంబర్ 24—
ఇండియన్ సైనికులు ద్రాస్‌నుంచి కర్గిల్‌కు ముట్టడి జరిపిన సమయంలోనే లే రంగంనుంచి ముప్పేటముట్టడి జరిపి, ఉన్నతశిఖరాలనుంచి శత్రువులను తరిమికొట్టారు.

ఈ ముట్టడిలో ఇండియన్ సైనికులు 50 మైళ్ళ వరకు వెళ్ళి, ఖలాట్సీ వంతెనను పట్టుకున్నారు. యూలాకా, సింధునదుల సంగమస్థానం ఖల్సిని కూడా వశపరచుకున్నారు.

పీటిలో లే ప్రాంతం దక్షిణదిశగా ముట్టడి జరిపిన మన సైనికులు చిల్లింగ్‌నుండి శత్రువులను తరిమివేశారు. ఇది జన్స్కర్, సింధు లోయల సరిహద్దు.

ఈ ముప్పేట ముట్టడిలో 50 మందికి పైగా శత్రువులు చెప్పబడ్డారు. మనసైనికులకు ఎక్కువగా శత్రువుల యుద్ధసామగ్రి పట్టుబడింది.

శీతాకాలంలోకూడా యుద్ధకార్యాలకు అనువైనది గనుక లడక్ లోయను ఏమైనా సరే పట్టుకోవాలని శత్రువులు తాపత్రయపడ్డారు.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సుహృద్భావం

మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌తో, డాక్టర్ ప్రఫుల్ల చంద్ర ఘోష్ సంప్రతింపులు

కలకత్తా, నవంబర్ 23—
పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్‌ను కలుసుకోడం నిమిత్తం నేటి వుదయం ఎస్సోర్‌కు విమానంలో వెళ్ళిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్ మధ్యాహ్నం కలకత్తాకు తిరిగి వచ్చారు. ఆయన అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో మాట్లాడుతూ, తనతో పాకిస్తాన్ ప్రధాని మనసిచ్చి మాట్లాడాడని తెలియజేశాడు.

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య స్నేహభావం వృద్ధి కావాలని, లేకపోతే ఉభయ రాజ్యాలకు నష్టం కలగగలదని మిస్టర్ లియాకత్ చెప్పాడని కూడా ఆయన అన్నాడు.

యు. పి. ప్రభుత్వంవారు అలహాబాదుకు 38 మైళ్ళదూరంలో కారాపద్ద ఒక హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టును తలపెట్టారు. గంగానది నీటిని ఎత్తునవున్న ఒక రిజర్వాయర్‌లోకి పంప్ చేసి, అక్కడినుంచి కృత్రిమంగా ఒక జలపాతాన్ని ఏర్పరిచి, దాని సహాయంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే జనరేటర్లను నడపనున్నారని అలహాబాదు వార్త.

ప్రభుత్వ ఆర్థిక విధానంపై శ్రీ జయప్రకాశ్ విమర్శ

కార్మికులకు అనర్థదాయకంగా పరిణమిస్తున్నదని ఆక్షేపణ

నాగపూర్, నవంబర్ 24—
ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాన్ని చూడగా దానిని ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన విధానమనడం కంటే కార్మిక వ్యతిరేక విధానమంటేనే ఎక్కువ సముచితంగా వుంటుందని నేటి మధ్యాహ్నం ఇక్కడ 250 మంది రైల్వే పనివారి సంఘాల సమాఖ్య సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విశదపరిచాడు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ ఇంకా యిలా అన్నాడు:

"కార్మికులందరు ఏకమై కార్యాచరణకు పూనుకుంటేతప్ప మన ప్రభుత్వం వాస్తవపరిస్థితులను గుర్తించేటట్టు కనపడదు. ఇప్పుడు ప్రభుత్వం అవలంబిస్తున్న ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన విధానం ఫలితంగా కార్మికులకు న్యాయంగా లభించవలసిన వేతనాలే క్రమక్రమంగా తగ్గిపోవడమే జరుగుతున్నప్పుడు ఆ విధానాన్ని ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన విధాన మనడంకంటే కార్మిక వ్యతిరేక విధానమని పేర్కొనడమే మిక్కిలి సముచితంగా వుంటుంది.

"మన సమాఖ్య వల్ల అవలంబిస్తున్న వైఖరిని ప్రభుత్వం మాద్యుకున్నట్టు రైల్వేపనివారి కోరికలకు రవాణా శాఖామంత్రి యిచ్చిన సమాధానాన్ని బట్టి తోస్తున్నది. రైల్వే శాఖామంత్రికార్యాలయం మన సమాఖ్యను ఖాతరు చెయ్యకుండా ఎలాగైనా దానిని నామరూపాలులేకుండా చెయ్యడానికి యత్నిస్తున్నదని నేను ఘంటాపథంగా చెప్పగలను.

"సాధక బాధకాలన్నిటిని జాగ్రత్తగా ఆలోచించుకొని ఒక మహత్తరమైన నిర్ణయాన్ని చేసేనిమిత్తం ఇప్పుడు మన సమాఖ్య సర్వసభ్య సమావేశం జరుగుతున్నది. ఈ సమాఖ్యకు చెందిన లేబర్ యూనియన్లు మొత్తం 28 వున్నవి. ఈ సందర్భంలో ఒక్కొక్క యూనియన్ తరఫున ఒక్కొక్క ప్రతినిధి మాత్రమే సమాఖ్య ఎదుర్కొనవలసిన సమస్యలకు, అది చేయవలసిన నిర్ణయాలకు సంబంధించి తన యూనియన్ అభిప్రాయాలను తెలియచెయ్యాలని కార్యవర్గం నిర్ణయించింది.

"మనలో మనకు రాజకీయంగా అభిప్రాయభేదాలెన్నివున్నప్పటికీ, ఇండియాలోని మొత్తం రైల్వే పనివారికి అందరకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ ఏకైక సమాఖ్య గౌరవప్రతిష్ఠలకు భంగకరంగా ప్రవర్తించకూడదన్న ముఖ్యసూత్రాన్ని మనమందరంకూడా గుర్తుంచుకుంటూ కాని పని చేయవలసివున్నది. జాగ్రత్తగా సమాలోచించిన పిమ్మట మన సమాఖ్య తీసుకొనబోయే నిర్ణయాలను ఆచరణలోనికి గొనిరావడానికి మనలో ప్రతివొక్కరుకూడా సంసిద్ధులమై వుండాలి.

"నేను రైల్వేకార్మికుడను కాకపోయినప్పటికీ, తమ వాంఛిత ఫలసిద్ధికోసం రైల్వేకార్మికులు సాగిస్తున్న పోరాటంలో పాలొంటూ, వారిసేవకై నేను సర్వదా సంసిద్ధుడనై వున్నాను.

"కలకత్తాలో జరిగిన మహాసభలో రైల్వే పనివారు కోరిన కోరికల విషయమై రైల్వేశాఖామంత్రి కార్యాలయంవారు ప్రకటించిన సమాచారాన్నిగురించి సావధానంగా, శ్రద్ధగా సమాలోచించి తమ అభిప్రాయాలను నిర్ణయంగా ప్రకటించాలని సమాఖ్య సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను."

యు. పి. లో 1948 నవంబర్‌లో మునిసిపల్ బోర్డుల ఎన్నికలు జరగవలసివున్నవి. కాని, ఆ సంస్థలు పనిచేయు కాలపరిమితిని 1949 మే 15 వ తేదీవరకు యు. పి. గవర్నర్ పొడుగించినట్లు అలహాబాదు వార్త.

(1 వ పేజీ తరువాయి)

పాల్గొంటుందని, దీనికి పోషీరాఖుంచి అవసరపు దళాల సహాయం లభిస్తున్నదని తెలుస్తున్నది.

"మీర్పూర్, పూంచ్ జిల్లాలు సమేతంగా పశ్చిమ కాశ్మీరం సంతా స్వాధీనపరచుకోవడమే ఈ దండయాత్రను ప్రారంభించడంలో ఇండియా లక్ష్యం.

"ప్రస్తుతం ఈ రంగంలో అతిభీషణంగా పోరాటం జరుగుతున్నది. అందుచేత, అనగా ఇండియన్ సైనికదళాల దండయాత్ర కారణంగా పశ్చిమ పాకిస్తాన్‌కు తిరిగి శరణార్థుల వలస ప్రారంభమైంది.

"కోటి లా కనుమ ప్రాంతంలో కూడా అదనంగా ఒక సైనికదళ సహాయంతో ఇండియన్ సేన దండయాత్ర ప్రారంభించింది. ద్రాస్ రక్షణ శ్రేణిని ఛేదించుకొని, చొచ్చుకొని పోయింది.

"ఈ విధంగా రెండు రంగాలలో ప్రారంభమైన ముట్టడులకు వైమానికదళాలు సాధ్యమైనంత ఎక్కువగా సహాయపడుతున్నవి.

"తక్షణం తన సైనిక సంపత్తిద్వారా కాశ్మీర సమస్యను తేల్చివేసి, అనగా కాశ్మీర అంతటినీ స్వాధీన పరచుకొని, అంతా పూర్తియైనట్టు మిత్రరాజ్యసమితికి తెలియజేయడమే ఈ దండయాత్రలో ఇండియాలక్ష్యమనడం నిస్సందేహం.

"ఇంతవరకు పాకిస్తాన్ అత్యంత పరిమితంగా చేస్తున్న సహాయంతో ఆజాద్ కాశ్మీర్ దళాలు దెబ్బ కాచుకుంటూ, ఇండియా దురాక్రమణను నిరోధించగలిగినవి.

"ఇంతవరకు పాకిస్తాన్ వైమానికదళం దంపుత్వాలలో వినియోగింపబడ లేదు.

ఇండియా దండయాత్రను తక్షణం తప్పక దంపుం అరికట్టజాలకపోయిన పక్షంలో, పెద్ద ఎత్తున ఎదురు దండయాత్రను ప్రారంభించడానికి పాకిస్తాన్ సమాయత్తం కాకతప్పదని తప్పకసంపూర్ణ హెచ్చరిస్తూ సర్ జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా వ్రాశారు:

"కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి తగు మార్గం కాశ్మీర్ కమిషన్ కు గోచరిస్తూవున్న సమయంలో ఆ వివాదానికి సంబంధించిన ఒక పక్షం తన సైనికబలసంపత్తితో ఆ సమస్యను పరిష్కరించడమే సంభవిస్తే, అది ఎంతటి ప్రమాదకర పరిస్థితులకు దారితీయగలదో కమిషన్ గ్రహించగలదని, అట్టి విషమ స్థితిని నివారించడానికై తగు గట్టిచర్య తీసుకోగలదని ఆశిస్తున్నాను."

శ్రీ వి. జి. దేశ్‌పాండే విడుదల

ఢిల్లీలో ఆయనపై చీఫ్ కమిషనర్ నిర్బంధాజ్ఞలు

న్యూఢిల్లీ, నవంబర్ 25—
గత శీతాకాలంలో అరెస్టు చేయబడిన అఖిలభారత హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జి. దేశ్‌పాండేను నేటి ఉదయం ఢిల్లీ సెంట్రల్ జెయిలునుంచి విడుదలచేశారు.

శ్రీ దేశ్‌పాండే స్థానిక హిందూమహాసభ భవనాన్ని వదలి కదలకూడదనీ, మూడునెలల వరకు ప్రజావ్యవహారాలలో పాల్గొనకూడదనీ ఢిల్లీ చీఫ్ కమిషనర్ ఉత్తరువుజారీచేశాడు.

శ్రీ దేశ్‌పాండే తమ విడుదల అనంతరం మహాసభాధ్యక్షుడు శ్రీ ఎల్. బి. భోపత్కర్‌ను దర్శించాడు.

సర్దార్ పటేల్

న్యూఢిల్లీ, నవంబర్ 25—
సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఇండియా ఉపప్రధాని) విమానంలో నేటి ఉదయం కాశీ వెళ్ళాడు. అక్కడినుంచి ఆయన అలహాబాదుకు వెళ్ళి, అలహాబాదు యూనివర్సిటీలో స్నాతకోపన్యాసం చేస్తాడు.

సర్దార్ పటేల్‌తో ఆయన కుమార్తె మిస్ మణిబెన్ పటేల్, ఆయన అంతరంగిక కార్యదర్శి శ్రీ శంకర్‌కూడా కాశీ బయలుదేరారు.

సమ్మె తగునా, తగదా? రైల్వే కార్మికుల కార్యవర్గంలో చర్చ

నాగపూర్, నవంబర్ 24—
అఖిలభారత రైల్వేపనివారి సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యులు నేటిరాత్రి ఇక్కడ సమావేశమై రెండుగంటలసేపు చర్చలు జరిపారు. సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

ఈ సమావేశంలో ఇటీవల ఢిల్లీనుంచి అధికారరీత్యా వెలువడిన ప్రకటనలద్వారా సమాఖ్యవారి కోరికలపట్ల వ్యక్తమైన ప్రభుత్వ వైఖరిని గురించి చర్చించారని తెలుస్తున్నది.

స్వతంత్ర భారతంలో జాతీయం చేయబడిన రైల్వేల నిర్వహణకు అణుమాత్రం కూడా అంతరాయం కలుగకుండా వుండేవిధంగా ప్రజాప్రభుత్వ జాతీయప్రభుత్వంతో హృదయపూర్వకంగా సహకరించడమే రైల్వే పనివారి విద్యుక్తధర్మమని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వమంత్రులు శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, శ్రీ కె. సంతానంగారు ఇటీవలనే చేసిన ప్రకటనలపై వివిధరైల్వేపనివారి యూనియన్‌లు తెలిపిన అభిప్రాయాలను గురించి కార్యవర్గసభ్యులు చర్చించారని కూడా తెలుస్తున్నది.

ఈ సందర్భంలో బెంగాల్-నాగపూర్ రైల్వే పనివారి యూనియన్ అధ్యక్షుడు శ్రీ వి. వి. రామలింగం సమాఖ్యఅధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు పంపిన ఒక దీర్ఘమైన లేఖలో ప్రస్తుత పరిస్థితులలో రైల్వే పనివారు సమ్మెకు పూనుకోడానికి తాను ఎంతమాత్రం ఆమోదించజాలనని స్పష్టం గావించాడు.

ఆహారపదార్థాలు ఇతర అవసరవస్తువుల రవాణాకు తాత్కాలికంగా భంగం కలిగించి నప్పటికీ ప్రభుత్వ సక్రమ నిర్వహణానికి ఇబ్బంది కలుగుతుందికనుక అట్టి అవరోధాలను కల్పించకుండా వుండడమే రైల్వే పనివారి విద్యుక్తధర్మమని, అయితే, తమకు న్యాయసమ్మతంగా చేకూరవలసిన సదుపాయాలను కోరుతూ చట్టసమ్మతమైన మార్గాలద్వారా ఆందోళనను కొనసాగించడం మాత్రం రైల్వేపనివారు మానరాదనికూడా ఆయన విశదం చేశాడని తెలుస్తున్నది.

వివిధ యూనియన్‌ల తరఫున కార్మికప్రతినిధులు తెలియజేసే అభిప్రాయాలను వినడానికి ఈ కార్యవర్గం వారు నేటి మధ్యాహ్నం తిరిగి సమావేశమౌతున్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడకు రాగానే ముందు అఖిలభారత రైల్వే పనివారి సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామితోను సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీ టి. వి. రాఘవన్‌తోను ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపాడు.

వివిధ లేబర్ యూనియన్‌ల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తం సమాఖ్య సర్వసభ్య సమావేశం నేటి మధ్యాహ్నం ప్రారంభమౌతుంది. ఈ సమావేశం రెండురోజులపాటు జరుగుతుంది. సమాఖ్యలో సభ్యత్వంగల వివిధ యూనియన్‌ల ప్రతినిధులు మొత్తం 300 మంది లో ఇప్పటికి 200 మందికిపైగా నాగపూర్ చేరారు.

కమ్యూనిస్టుల నాయకత్వంక్రింద పనిచేస్తున్న రైల్వేపనివారి యూనియన్‌ల ప్రతినిధి సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ప్రేక్షకులను కూడా రానివ్వడానికి అనుమతి నివ్వవలసిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు విజ్ఞప్తిచేశారు.

శ్రీ గురుస్వామితోను, మరికొందరు సమాఖ్య కార్యవర్గ సభ్యులతోను సంప్రతించిన పిదప శ్రీ జయప్రకాశ్ మహాసభకు ప్రేక్షకులను రానివ్వకూడదని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ సభలకు పత్రికల ప్రతినిధులను రానివ్వడం ఆచారం కాకపోయినప్పటికీ, ప్రస్తుతం దేశంలోని పరిస్థితుల దృష్ట్యా నేమి, మహాసభను గురించి వాస్తవ పరిస్థితులకు భిన్నంగా, అపోహలు కలిగించగల వార్తలు, సమాచారాలు అనధికారరీత్యా పత్రికలలో ప్రకటితం కావడానికి అవకాశం లేకుండా చేసేవుద్దేశంతో నైతేనేమి ఈ మహాసభ బహిరంగ సమావేశాలకు మాత్రం పత్రికా ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు.

గత రెండు రోజులలోను కమ్యూనిస్టుల ఆధ్వర్యంక్రింద పనిచేస్తున్న రైల్వేపనివారి యూనియన్‌ల ప్రతినిధులు సమాఖ్య సర్వసభ్య సమావేశ చర్చలలో తాము అవలంబించవలసిన వైఖరిని నిర్ణయించుకొనే నిమిత్తం వేరే సమావేశం జరుపుకొన్నారు.

ఇండియన్ రైల్వేలలోని పనివారు యావన్మంది వెంటనే సమ్మెను ప్రకటించాలనే తమ అభిప్రాయానికి అనుకూలంగా సమాఖ్య సభ్యులలో మెజారిటీని త్రిప్పివేసుకోవడానికి వీరు ప్రయత్నించవచ్చునని తెలుస్తున్నది.

సమాఖ్య మొత్తం సభ్యులు 300 మందిలోను 50 మంది మాత్రమే కమ్యూనిస్టులు వున్నారు.

జార్జిరాజు అస్వస్థత

కుడిపాదం అమితంగా నొప్పి పెడుతున్నదట

ఇకమీద బహిరంగసభలకు హాజరు కాజాలదనివివర

లండన్, నవంబర్ 2[illegible]
ఇకమీదట జార్జిరాజు తన జీవితాంతం తన శక్తికి మించిన శ్రమపడకుండా ఎక్కువ జాగ్రత్తగా వుండవలసివుంటుందని నేటి బకింగ్‌హాం భవనంలోని వారిద్వారా తెలిసింది.

వారు ఇంకా ఈ క్రిందివిధంగా అన్నారు:

"వైద్యులు ప్రకటించినట్లు కుడిపాద రక్తప్రసారం సరిగా జరగగల అవకాశమున్నప్పటికీ, ఆయన అస్వస్థత ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లకు వెళ్ళి చాలా శ్రమతో పర్యటన చెయ్యడానికి వీలుకానిది.

"అయితే ఒక సంవత్సరం పిమ్మట ఆదేశాలకు వెళ్ళి కొంత రోజులపాటు పర్యటనచేసి రాగలుగుతాడేమో.

"మంగళవారం సాయంత్రం ఆయన కుడిపాదానికి ఎలక్ట్రిసిటీ యంత్రంతో కాపడం పెట్టారు. అప్పుడు ప్రధాని అట్లీ మాటూ ప్రభుత్వ వ్యవహారాల సందర్భంగా వచ్చి రాజును చూచాడు.

"జార్జిరాజుకు కుడిపాదం బాగా నొప్పికలిగిస్తున్నది. చాలా నెలలపాటు విశ్రాంతి అవసరమవుతుంది."

ఇది మొదలుకొని జార్జిరాజు విధి నిర్వహణ భారం రాణిమీద, ఎలిజబెత్ రాకుమారి ఆమె భర్త ఫిలిప్‌మీద పడగలవు. కాని మంచముపై జార్జిరాజు చూస్తుంటూ వుంటాడు. ఇక, సన్మానాలకు వెళ్ళడం ఇంటర్‌వ్యూలు యివ్వడం మొదలైనవి [illegible]హించవలసి వుంటుంది.

జావా: ఒక వైపున రాజీ బేరానికి దిగుతూ మరొక వైపున డచ్‌వారి చిత్ర చర్య

రిపబ్లిక్ అధికారంలోగల ప్రాంతాలకు విదేశ పత్రికా విలేఖరులు వెళ్లరాదని ఉత్తరువు

బటేవియా, నవంబర్ 24—
మూడేళ్లగా కొనసాగుతున్న వివాదపరిష్కారాన్ని లక్షించి ఇండోనేసియ రిపబ్లిక్‌తో చర్చలు పునఃప్రారంభించడానికై నెదర్లెండ్స్ మంత్రివర్గ ప్రతినిధులు వచ్చిన సమయంలోనే, విదేశ పత్రికావిలేఖరులు రిపబ్లిక్ ప్రాంతాలకు వెళ్ళడాన్ని నిషేధిస్తూ డచ్ దూర ప్రాచ్య ప్రభుత్వ కార్యాలయం నేడు ఒక ఉత్తరువును ప్రకటించింది.

నెదర్లెండ్స్ రాజ్యంతో కలిసివుండగల సర్వస్వతంత్ర ఫెడరల్ రాజ్యంగా ఇండోనేసియా యునైటెడ్ స్టేట్స్‌ను నిర్మించదగు కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించడానికి తాము కృషి చేస్తామని డచ్ విదేశ వ్యవహార శాఖామంత్రి డచ్ ప్రతినిధివర్గ నాయకుడు అయిన మిస్టర్ సి. జె. సాస్సెన్ అన్నాడు:

"ఇండోనేసియాలో ప్రజాసీకంలో అధిక సంఖ్యాకులకు నెదర్లెండ్స్‌కు ఈ కార్యక్రమం కష్టమే ఆదరణలో పెట్టడం సాధ్యపడగలదని కూడా ఆయన అన్నాడు:

మిస్టర్ సాస్సెన్, విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్, మిస్టర్ ఎల్. నెహెర్‌లు ముగ్గురు రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్జకార్తాకు శుక్రవారంనాడు విమానంలో వెళ్ళి, రిపబ్లిక్ అధికారులతో సంప్రతిస్తారని తెలుస్తున్నది.

వీరు ఇండోనేసియన్ ఫెడరలిస్టు నాయకులను కూడా కలుసుకొన్న పిమ్మటనే నెదర్లెండ్స్ ప్రభుత్వానికి తమ చర్యల పర్యవసానాల నివేదించడంకోసం తిరిగి వస్తారట.

ఈ అమాత్యవర్గాన్ని బటేవియా విమానం దగ్గర త్రిరాజ్య మధ్యవర్తి సంఘ సభ్యులు కలుసుకొన్నారు.

ఇండోనేసియన్ పిల్లలకు అమెరికా సహాయం

బటేవియా, నవంబర్ 2[illegible]
ఇండోనేసియన్ బాలబాలికల సహాయ మిత్రరాజ్యసమితి చేసిననిర్ణయానికి అనుగుణంగా పొడిపాలు 67 టన్నులు పాలడబ్బాలు డిసెంబర్ 15 వ తేదీనాటికి రాగలవని మిత్రరాజ్యసమితి బాలబాలికల సహాయకనిధి ప్రతినిధి డాక్టర్ విక్టర్ జి. హర్విన్ అన్నాడు.

మద్రాసు ప్రభుత్వం

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

రాజమండ్రి సబ్-స్టేషన్ కాంపౌండ్‌లో ఈ క్రింది పనుల నిర్మాణం సందర్భంలో 30.12.48 వ మధ్యాహ్నం 3 గంటలలోపున ఈ కార్యాలయం చేరునట్లు పంపే సీల్డ్ టెండర్లను ఈ క్రింద సంతకం చేసినవారు స్వీకరిస్తారు.

టెండర్ సెట్లు, పరిమాణాల షెడ్యూల్ పొందడానికి ప్రతి పని విషయంలోను చెల్లించవలసిన సొమ్ము, ఆయా పనుల ఎదుట ఈ క్రింద సూచింపబడినది. వాటిని ఈ క్రింది వ్యక్తుల కార్యాలయం నుంచి పొందవచ్చును. (ఎ) ఈ క్రింద సంతకంచేసినవారు. (బి) సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆంధ్రా పవర్ సిస్టమ్, బెజవాడ. (సి) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్‌లైన్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఏలూరు.

పని పేరు	స్పెసిఫికేషన్ నంబరు	టెండర్ సెట్టు ధర రు.	పరిమాణాల షెడ్యూలు రు.
కంట్రోల్ అండ్ రిపేర్ హౌస్	397	4-0-0	1-8-0
స్టోర్ షెడ్	398	3-8-0	-

డిపార్టుమెంటల్ ఫారములు ఉపయోగించకపోయినా, టెండర్లు సకాలంలో చేరకపోయినా, వాటినిగురించి ఆలోచించబడదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమ్,
వాల్టేర్ అప్‌లెండ్స్ పోస్ట్ ఆఫీసు.

టెలిగ్రాములు: "DUDUMENGER"
,, వాల్తేరు.

టొమేటోలను మాత్రమే తిని మీరు జీవించియుండగలరా?

టొమేటోలలో ఆరోగ్యమునిచ్చే విటమినులు సమృద్ధిగానున్నవి. అయితే టొమేటోలను మాత్రమే తిని మీరు జీవించియుండలేరు. సహజమైన ఆరోగ్యమునకు, వస్త్రవకు, పళ్లలోను, కూరగాయలలోను, ధాన్యములలోను, పప్పులలోను, జున్నులోను, పాలలోను, గ్రుడ్లలోను, చేపలలోను, మరియు మాంసములోను అగుపడు కార్బో హైడ్రేట్స్, లోహములు, ప్రోటైనులుకూడ చేరియుండు సరియైన ఆహారము మీకు అవసరము. ఆహారములో క్రొవ్వు పదార్థములు కూడ చేరియుండవలెను. మీరు ఎంచుకొనుటకు చాల సురక్షితమైన క్రొవ్వు పదార్థములలో పరిశుద్ధ శాకనూనెలనుండి మాత్రమే తయారుచేయబడిన డాల్డా ఒక్కటి. డాల్డా పుష్టికరమైనది. సీలుచేయబడిన డబ్బాలలో అమ్మబడి ఎల్లప్పుడు అది మీవద్ద చేరునపుడు క్రొత్తగానుండును. సరియైన ఆహారములు, ఆహారగుణములు, ఆహారగుణములు నాశనమువెందకుండ ఎలాగువండాలి, అపరిచితమైన ధాన్యములనుండి పుష్టికరమైన ఆహారములను ఎట్లు తయారుచేయాలి, వంటగృహ శుభ్రత లేక వీటికి సంబంధించిన ఇతర విషయములగురించి పూర్తి వివరములు మీకు కావలయునంటే మేము సంతోషముతో మీ ప్రత్యేక ప్రశ్నకు జవాబు ఇవ్వగలము.



"శివ నృత్యము"
అందమైన 6 రంగులలో 1949వ సంవత్సరపు కేలండరు
కొంచెముగానే యున్నవి. తపాలా ఖర్చుకు 4 అణాల తపాలా బిళ్లలను పంపుతూ ఇప్పుడే వ్రాయండి.
(ది డాల్డా అడ్వైసరీ సర్వీస్)
పోస్టుబాక్సు నంబరు 353, బొంబాయి 1

HVM. 68A-193 TL

చెన్నపురిలో బస్సురేట్ల హెచ్చింపు

ప్రభుత్వ చర్యపై నిశిత విమర్శ

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనపై చర్చ

మద్రాసు, నవంబర్ 24—

చెన్నపురిలో నేటి బస్సు రేట్లు హెచ్చు చేయడంపై నేటి సాయంకాలం జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగింది. అబ్దుల్ లతీఫ్ ఫరూకీ చేసిన అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనపై ఈ చర్చ ప్రారంభమయింది.

సభ సమావేశమయ్యేలోపల ఆ ప్రతిపాదనపై ఎటీ వివరాలు చేయబడలేదు.

బస్సు రేట్లను పెంచడంవల్ల పేదలు మధ్యతరగతి ప్రజలు బాగా దెబ్బతిన్నారని, బస్సుసర్వీసు ప్రభుత్వాధీనం కిందకు వచ్చిన పిమ్మట రేట్లు తగ్గించబడగలవని ఆశించిన ప్రజలు యిప్పుడు హెచ్చురేట్లను చెల్లించవలసి వుండడమే కాక, బస్సులకోసం పడిగాపులుపడి, రద్దీతగ్గక బాలా యిబ్బందులకు గురియౌతున్నారని విమర్శిస్తూ పెక్కుమంది సభ్యులు ప్రసంగించారు.

మిస్టర్ ఫరూకీ చర్చను ప్రారంభిస్తూ బస్సు రేట్లు పెంచడంపట్ల ప్రజల ఆందోళనను వివరించారు. బస్సురేట్లు పెంచవలసిన ఆవశ్యకతను ప్రభుత్వం చెప్పలేకపోయిందని విమర్శించారు. కంపెనీ బస్సులు వున్నప్పుడే ప్రయాణీకుల సౌకర్యాలకు ఎక్కువ శ్రద్ధచూపబడిందని ఉద్ఘాటిస్తూ పెక్కు ఉదాహరణలు పేర్కొన్నారు. కండక్టర్ల, డ్రైవర్ల అవినీతి గురించి కూడా ప్రస్తావించారు. రద్దీ తగ్గించే విషయమై ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించాలని సూచించారు.

అనంతరం డాక్టర్ వి. కె. జాన్ ప్రసంగిస్తూ మోటారు రవాణాను జాతీయం చేసినపిమ్మట న్యాయమైన పద్ధతిలో రేట్లను పునర్నిర్ణయించడం సమంజసమే కాని అనితరంగా రేట్లను పెంచడం మాత్రం శాంతియుతం కాదని అన్నారు. నెలకు 50రూపాయలు తెచ్చుకొనే ఉద్యోగి బస్సులకోసం 15 రూపాయలు ఖర్చుపెట్టవలసివస్తే దీర్ఘంగా ఆలోచించవలసిన విషయమని అన్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులలో అతకంతకెక్కువ వియమితకం గురించి ప్రస్తావిస్తూ "పేదప్రజలకు కావలసింది సంగీతం నాట్యం కాదని" అన్నారు.

పూర్వపురేట్లనే అమలులో వుంచుతూ తగు ఉత్తరువులు జారీచేయవలసిందని అభ్యర్థించారు.

ప్రజలకు ఒక ప్రకటన ద్వారా ముందుగా తెల్పకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండా బస్సురేట్లను హెచ్చుచేసినారని శ్రీ అడిక్కన్ విమర్శించారు.

రేట్ల హెచ్చింపును సమర్థిస్తూ మిస్టర్ అహమ్మద్ ఇబ్రహీం శ్రీ బి శివరావు, శ్రీ ఆర్ సూర్యనారాయణ రావు గారలు ప్రసంగించారు.

3.లక్షలకుపైగా ఆదనపు ఆదాయం

చర్చకు రవాణా శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానమిస్తూ, ప్రభుత్వంలోగడ జారీచేసిన ఉత్తరువు ననుసరించి చెన్నపురిలో బస్సురేట్లు హెచ్చింపబడినవని అన్నారు. ఈ ఉత్తరువులో పేర్కొన్నరేట్లు జిల్లాలలో ఇదివరలోనే అమలులో వున్నవని, యిప్పుడు చెన్నపురిలో కూడా ఆ రేట్లను అమలుపరచడం న్యాయమేనని సూచించారు. ఈవిధంగా కొద్దిపాటి పన్ను విధించడమే అవుతుందని ఒప్పుకుంటూ వని అన్నారు.

ఈ హెచ్చింపు మూలంగా ప్రభుత్వాదాయం సాలుకు, రూ. 3,60 000 లు పెరుగగలదని ఋజువుచేశారు. అయితే, 10 లక్షలమంది ప్రజలు ఈ మొత్తం చెల్లించడం పెద్ద యిబ్బందిలో చేరింది కాదని అన్నారు. రద్దీప్రసక్తి తెచ్చి ఇప్పుడు నేటి బస్సులు 310 వున్నవని, వీటిలో 236 ప్రయాణీకులకై వినియోగించబడుతవని అన్నారు. ఇదివరలో— రవాణాను జాతీయం చేయకపూర్వం— 190 మాత్రమే వుండేవని అన్నారు.

ఏమైనా ధామైన బస్సు స్టాపులను నిర్ణయించుటలో సభ్యులు తగు సూచనలు చేసినటుయితే వాటిని తప్పక పరిశీలించగలనని హామీయిచ్చారు.

అంతట సభవారు ఎట్టి నిర్ణయాలు చేయకుండానే రేపటికి (గురువారం నాటికి) సభ వాయిదా వేయబడింది.

స్టాన్లీ మెడికల్ కాలేజి హాస్టల్ విద్యార్థులు

స్వాతంత్ర్యదినోత్సవంనాటి విందు గురించి కౌన్సిల్‌లో ప్రశ్నలు

మద్రాస్, నవంబర్ 24—

నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రశ్నోత్తర కాలంలో బి శివరావుగారడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆరోగ్యశాఖమంత్రి ఏ. బి. శెట్టిగారు యిలా అన్నారు:

"భారత స్వాతంత్ర్య దినోత్సవంనాడు స్టాన్లీ మెడికల్ కాలేజి హాస్టల్ విద్యార్థులు విందుచేసుకున్నారు. విందులో మద్యపానీయాలు అంగీకరించడానికి అనుమతించబడలేదు. వాటిని విద్యార్థులకు యివ్వలేదు. కాలేజి ప్రిన్సిపాల్, లెక్చరర్లు తమ కుటుంబాలతో ఈ విందులో పాల్గొన్నారు. అల్లరి చిల్లర పనులేవీ జరగలేదు."

శివరావు: పానీయాలను—మత్తుకలిగించి, తందనాలాడించేవాటిని—విద్యార్థులు తాగలేదా? (నవ్వు).

మంత్రి: ఈ ప్రశ్నకు సమాధానం చెప్పనే చెప్పాను.

శివరావు: ఆ సమయంలో మద్యపానీయాలను ఎవరూ తాగలేదా?

మంత్రి: విద్యార్థులను వైద్యపరీక్ష చెయ్యలేదు. అల్లరి చిల్లరిపనులు జరిగినట్లు ఫిర్యాదు లేమీ రాలేదు.

యథాతథ ఒడంబడిక పొడిగింపు: నిజాం నవాబ్ వినతికి ఇండియా సమ్మతి

సంస్థానంలో భారత సేనలు నిలవడానికి వీలుగా పాత ఒడంబడికలో తగు సవరణలు

("ఆంధ్ర ప్రభ" విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 24—

ఇండియన్ యూనియన్, హైదరాబాద్‌ల మధ్య యథాతథ ఒడంబడిక గడువు పొడుగించవలసిందిగా నిజాం నవాబు కోరగా, ఒడంబడికలో కొన్ని మార్పులతో గడువు పొడిగించడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించినట్లు తెలుస్తున్నది.

నిజాం సంస్థానంలో ఇండియన్ సైనికదళాల వునికికి అనువుగా ఒడంబడికలో ఒక ముఖ్యమైన మార్పు చేయబడిందట. అసలు ఒడంబడికలో ఈ షరతు లేకపోవడంచేత అనేక చిక్కు సమస్యలు ఉద్భవించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

లాయిక్ ఆలీ వర్గం ఆస్తుల జప్తు

హైదరాబాద్, నవంబర్ 24—

లాయిక్‌ఆలీ మంత్రివర్గంతో సంబంధం కలిగివున్న 76 మంది ఆస్తిపాస్తులను అన్యాక్రాంతం చేయకుండా స్తంభింపజేస్తూ నేడు మిలిటరీ ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీచేసింది.

వీరిలో లాయిక్ అలీ, ఆయన మంత్రివర్గ సభ్యులు, మిత్రరాజ్యసమితి సభకు వెళ్ళి హైదరాబాదు ప్రతినిధివర్గ నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్, రాయబారవర్గంలోని సభ్యులు, లండన్‌లోని నిజాం ఏజెంట్ జనరల్ నవాబ్ మీర్ నవాజ్ జంగ్, కరాచీలోని నిజాం ఏజెంట్ జనరల్ ముస్తాక్ అహమ్మద్, పోలీసు డైరెక్టర్ జనరల్ నవాబ్ దీన్‌యార్ జంగ్ ప్రభృతులు, అనేకమంది అనధికారులుకూడా వున్నారు.

1947 ఆగస్టు 15 వ తేదీనుంచి ఈ జాబితాలో వున్నవారి ఆస్తిపాస్తుల విషయమై జరిగిన అన్ని లావాదేవీలను రద్దుచేస్తూ, ఇకముందు వీరిఆస్తిపాస్తుల విషయంలో ఎలాంటి లావాదేవీలు జరుగరాదని ఈ ఉత్తరువులో వివరించబడింది.

ఈ జాబితాలో వున్నవారి స్థిరచరాస్తులకు, వారికి దగ్గర బంధువులు, నన్నిహితుల స్థిరచరాస్తులకూడా ఈ ఉత్తరువు వర్తించగలదు.

ఒక ఉత్తరువును జారీచేయడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. మొత్తం ఇండియాలో ఉత్పత్తి అయ్యే ముడిపత్తిలో దాదాపు నాలిగోవంతు హైదరాబాద్ సంస్థానంలోనే పండుతుంది. ఇండియా అంతటా ప్రస్తుతం అమలులోవున్న ముడిపత్తి ధరలతో సమానంగా హైదరాబాద్ ముడిపత్తి ధరలను కూడా వుంచేటట్లు చూడ్డమే ఈ కంట్రోల్ ప్రవేశపెట్టడంలో ప్రధానాశయం.

నిజాం ప్రభుత్వం వ్యవసాయశాఖ నాందేడ్ జిల్లాలో ముడిపత్తి పండే 40 వేల యకరాలను తీసుకొని మేలురకం పత్తిని ఉత్పత్తిచేస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

కార్మిక శాసనాలు

హైదరాబాద్ కార్మికనాయకుని మెమొరాండం

హైదరాబాద్, నవంబర్ 24—

బొంబాయిరాష్ట్రంలో ప్రస్తుతం అమలులోవున్న కార్మిక శాసనాలతో సరిసమానంగా వుండగల శాసనాలను హైదరాబాద్‌లో ప్రవేశపెట్టవలసిందిగా కోరుతూ అఖిలభారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ హైదరాబాద్ శాఖ అధ్యక్షుడు మిస్టర్ హెచ్. వి. హెచ్ మిలిటరీ ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఇప్పటివరకు జరుగుతూవచ్చిన దోపిడీకి గురి అవుతున్నవారిలో కార్మికులకంటె ఆర్థికంగా వున్న వారెవరూ లేరని లోగడ, రజాకార్ల యజమానులు కూడా వారిని పీడించుకొని తిన్నారని, ఇక వారియెడల ఔదార్యం చూపడం సమంజసమని ఈ మెమొరాండంలో వివరించబడింది. (యు. పి. ఐ.)

లాయిక్ ఆలీ కొన్న బాంబర్ దళం

పాకిస్తాన్ కాజేసిందా?

హైదరాబాద్, నవంబర్ 24—

హైదరాబాద్ సంస్థాన రక్షణకుగాను లాయిక్ అలీ మంత్రివర్గం ఖరీదుచేసిన బాంబర్ దళం ఒకటి, నిజాం శరణాగతినాటికి కరాచీ చేరిందని వ్యాపించిన వదంతి ఇక్కడ ధృవపడలేదు.

ఓదేశంనుంచి కరాచీకి నిజాం శరణాగతి రోజున ఆ బాంబర్‌దళం చేరగా, వాటిని పాకిస్తాన్ ప్రభుత్వం కాజేసినట్లుకూడా ఆ వదంతివల్ల తెలుస్తున్నది. (యు పి. ఐ.)

నిజాం సంస్థానంలో మునిసిపల్ ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 24—

హైదరాబాద్ రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు పూర్తికాగానే సంస్థానంలో మునిసిపల్ ఎన్నికలుకూడా జరగవచ్చునని తెలుస్తున్నది.

ప్రజాస్వామ్య సూత్రాలపై నిర్మించబడుతున్న నవ హైదరాబాద్‌కు నామినేటెడ్ స్థానిక సంస్థలు, పురపాలక సంఘాలు, జిల్లాబోర్డులు తగవన్న అభిప్రాయమే ఇందుకు కారణం.

పురపాలక సంఘాలేమి, జిల్లాబోర్డులేమి ప్రస్తుతం సంస్థానమంతటా రెండువందలదాకా వున్నవి. ఇవిగాక, సంస్థాన మంతటా కలిసి 450 పంచాయితీ లున్నవి.

ఇంతవరకు జనాభా 2,500 నుండి 5 వేలకు ఎక్కువగావున్న ప్రాంతాలలో పంచాయితీబోర్డులు 5 వేలకు మించి 15 వేలకు లోపుగా వున్న నగరాలలో నగరసంఘాలు, 15 వేలకుపైగా జనాభా వున్న నగరాలలో మునిసిపల్ సంఘాలు స్థాపించబడుతున్నవి. ఇవిగాక హైదరాబాద్, సికిందరాబాద్‌లకు ప్రత్యేకంగా మునిసిపల్ సంఘాలు వున్నవి. హైదరాబాద్ రెవిన్యూబోర్డు సభ్యుడు అమీర్ అలీఖాన్ హైదరాబాద్ మునిసిపల్ ఛెయిర్మన్‌గాను, హైదరాబాద్ ప్రభుత్వ రెవిన్యూశాఖకార్యదర్శి రామచంద్రరావు సికిందరాబాద్ మునిసిపల్ ఛెయిర్మన్‌గాను వున్నారు.

ఈ స్థానిక సంస్థలన్నీ నామినేటెడ్ సభ్యులతో స్థాపించబడినవే కాని, సాధారణంగా స్థానికంగా అన్నివర్గాలకు ప్రాతినిధ్యం లభించే విధంగా సభ్యులను నామినేట్ చెయ్యడం జరుగుతున్నది. వాటి బడ్జెట్‌లను ప్రభుత్వం ఆమోదించవలసి వుంటుంది.

మునిసిపల్ సంఘాలు పౌరుల ఆస్తిమీద ఒకటినుంచి రెండుశాతంవరకు పన్ను వేస్తున్నవి. మంచినీటి సరఫరాయున్నచోట నీటి పన్నుకూడా అమలులో వున్నది. ఈ విధంగా స్థానికసంస్థలు వసూలు చేసే పన్నులలో నూటికి ఎన్నెంబదిన్నర వంతులు సంస్థానం జానిటరీ శాఖకు జమకట్టబడుతుంది. ఈ శాఖ మొత్తం సంస్థాన మంతటికీ సేవచేస్తుంది.

సర్వసాధారణంగా రోడ్లను మరమ్మత్తు చేసేందుకు, ఆరోగ్యాభివృద్ధికి అవసరమైన పనులకు స్థానిక సంస్థలు తమవంతును ఖర్చుపెడుతూ వుంటవి. (యు పి. ఐ.)

పత్తి ధరల కంట్రోల్

మిలిటరీ ప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, నవంబర్ 24—

పత్తి ధరలను కంట్రోల్‌చేస్తూ వచ్చేమాసంలో

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం వాయిదాపడితే...

భాషాప్రయుక్తరాష్ట్ర విభజనసంఘం హెచ్చరిక

బందరు, నవంబర్ 2[illegible]—

అఖిలభారత భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సంఘం (ఆంధ్రశాఖ) కార్యవర్గసభ విజయవాడలో శ్రీ కె వి. సుబ్బారావుగారి అధ్యక్షతను నవంబర్ 21 వ తేదీన జరిగింది. భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని కాంగ్రెస్ ఆమోదించింది గనుకను, రాష్ట్ర నిర్మాణావశ్యకత విషయమై చెన్నపురిలోని అఖిలపక్షాలవారును ఏకాభిప్రాయం ప్రకటించియున్నారు గనుకను, రాష్ట్రాలను భాషాప్రాతిపదికపై పునర్విభజించడం విషయంలో, ముఖ్యంగ తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాల నిర్మాణం విషయమై రాజ్యాంగ పరిషత్తు త్వరలో నిర్ణయిస్తుందని ఆశిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు.

యూనియన్ పార్లమెంటుకూడా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ సూత్రాన్ని, ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతను ఆమోదించినట్లు ఈ తీర్మానం సూచిస్తున్నది.

ఒకవేళ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను తిరిగి వాయిదా వేయడానికి యత్నం జరిగితే, రాజ్యాంగ పరిషత్తులోని ఆంధ్ర సభ్యులు రాజీనామా చేయాలని ఈ సభవారు కోరుతున్నట్లు ఈ తీర్మానం సూచిస్తున్నది.

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు.

రాయలసీమ అభివృద్ధి, ఆంధ్ర రాష్ట్రంగురించి ఇటీవల అనంతపురంలో రాయలసీమ మహాజనసభవారు ఆమోదించిన తీర్మానాన్ని బలపరుస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు. రెవిన్యూ రిజర్వు నిధినుంచి రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వం 10 కోట్లు రూపాయలు వెంటనే కేటాయించాలని సభవారు కోరారు.

శ్రీ పి కె. వి. సుబ్బారావుగారి నివేదికలోని సిఫారసులను సత్వరం అమలుజరపవలసినదని, రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక అమలుజరుపవలెనని సభవారు కోరారు.

పుదుచ్చేరి, నవంబర్ 25—

శ్రీ అరవిందయోగి సిద్ధిపొందిన 12 వ వార్షికోత్సవ సందర్భంలో మాతృశ్రీ నేడు 1,500 మందికి దర్శనమిచ్చారు. శ్రీ ఆర్ షణ్ముఖంచెట్టి (ఇండియా ప్రభుత్వం మాజీ ఆర్థికశాఖమంత్రి), ఫ్రెంచి ఇండియా గవర్నర్, శ్రీ ముఖర్జీ (మద్రాసు పోస్ట్ మాస్టర్ జనరల్) ప్రభృతులుకూడా నేడు మాతృశ్రీని దర్శించారు.

రాయలసీమలోని గ్రామపరపతి సంఘాలు

పునర్నిర్మాణంగురించి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాస్, నవంబర్ 24—

రాయలసీమలోని సహకార పరపతి పరిశీలక సంఘంవారు ప్రైమరీ భూమితనఖా బ్యాంకులను, జిల్లా సెంట్రల్ బ్యాంకులను రద్దుచేయాలని చేసిన సిఫారసును శ్రీ పి వి దయాకర్ కోఆపరేటివ్ బ్యాంకివారు, సెంట్రల్ భూమితనఖా బ్యాంకివారు అనుమతి తెల్పిన మాట వాస్తవమేనని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ సి. ఎస్. ముత్తురంగమొదలియార్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు లిఖిత పూర్వకంగా సమాధానం యిచ్చారు.

ఆ సభ్యుడే అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ రైతులకు ధనసహాయం చెయ్యడం గురించి, గ్రామపరపతి సంఘాలను పునర్నిర్మించడం గురించి పరిశీలకసంఘంవారుచేసిన సిఫారసులను ప్రభుత్వం యింకా పరిశీలిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆమోదించిన సిఫారసులను, వాటిపై జారీచేసిన ఉత్తరువులను తెల్పే ఒక పట్టికను సభ్యులకు అందజేశారు.

యోగ్యతబట్టి కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం

ప్రభుత్వం జోక్యం కల్పించుకోదని వివరణ

మద్రాసు, నవంబర్ 24—

"చెన్నపురిలోని కొన్నికాలేజీలలో విద్యార్థులను కేవలం యోగ్యతనుబట్టి చేర్చుకొంటున్నమాట వాస్తవమేనా? ఈ విషయంలో ప్రభుత్వం ఏటి జోక్యం కల్పించుకోదా?" అని నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఒక సభ్యుడు ప్రశ్నించగా "ప్రభుత్వం జోక్యం కల్పించుకోద"ని విద్యాశాఖమంత్రి శ్రీ టి ఎస్. అవినాశిలింగం చెట్టియారు విన్నవం చేశారు.

ఒక కాలేజీలో 200 మంది విద్యార్థులకుగాను 180 మంది ఒకే వర్గానికి చెందినవారున్నారని వక్కాణించారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోలేదని, నూటికి 10 సీట్లు మాత్రం హరిజనులకు ప్రత్యేకించవలసిందని ఆదేశించినదని వెల్లడించారు.

మాచవరంలో గాంధీ, నెహ్రూ విగ్రహాల ప్రతిష్ఠాపన

మాచవరం, నవంబర్ 21—

ఇచ్చట ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తి దారుల ద్వితీయ మహాసభ జరిగిన సందర్భంలో నేటి ఉదయం గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూల విగ్రహాలు ప్రతిష్ఠించబడినవి. ముందుగా విగ్రహాలు గ్రామమంతటా ఊరేగించబడినవి. జాపూడి బిచ్చల తాడిపర్రు కాంగ్రెస్ సేవాదళాల వలంటీర్లు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్యరంగా గారికి సైనికవందనం చేశారు.

ఆహ్వానసంఘం తరపున శ్రీ యెండ్లూరి శ్రీరాములు చౌదరిగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

జాతీయ పతాకను ప్రతిష్ఠిస్తూ ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి గారు ఈ విధంగా ఉద్బోధించారు:

"ఏ ధ్వజంక్రింద మనం స్వాతంత్ర్యాన్ని సాధించామో ఆ ధ్వజంక్రిందనే సంఘటితమై మన కష్టాలను నివారించుకోడానికి కృషి చెయ్యాలి.

"ఏ పథకాన్ని అయినా అమలుపరచడానికి ముందు ప్రజాభిప్రాయం తెలుసుకోవడం, ప్రజాభిప్రాయాన్ని మన్నించడం ప్రజా ప్రభుత్వ కనీస ధర్మం"."

పండిట్ నెహ్రూ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు నెహ్రూ రాజనీతిని, శక్తి సామర్థ్యాలను ఆయన చేసిన దేశసేవను ప్రశంసించారు.

గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఆచార్య రంగాగారు ఇలా చెప్పారు:

"గాంధీజీ ఆశించిన కిసాన్ మజ్దూర్ ప్రజా రాజ్యాన్ని స్థాపించడమే మన కర్తవ్యం. రైతుదేశానికి వెన్నెముకవంటివాడన్న సంగతి మీకు జ్ఞాపకంచేస్తున్నాను. మహాత్ముని ఆదేశాన్ని అనుసరించవలసిందని మిమ్ము హెచ్చరిస్తున్నాను. ఇండియా జనాభాలో రైతులు 20 కోట్లమంది అయినప్పటికీ ప్రభుత్వసలహా సంఘాలలో మనకు తగు ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరం. మీరందరు కిసాన్ కాంగ్రెస్ సంఘాలను విరివిగా స్థాపించి యింతో కృషి చెయ్యవలసి వున్నది.

ఆచార్య రంగా, కందుల ఓబులరెడ్డిగార్లు గాంధీ జాతీయ స్మారకనిధికి విరివిగా రైతులందరూ విరాళాలివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ విద్యార్థిసంఘ మహాసభ వాయిదా

రేలంగి, నవంబర్ 23—

తణుకులో ఈ నెల 27, 28 తేదీలలో జరుగుతవని యిదివరలో ప్రకటించబడ్డ పశ్చిమ గోదావరిజిల్లా జాతీయ విద్యార్థిసంఘ మహాసభ కారణాంతరాలవల్ల వాయిదా వెయ్యబడ్డదని, అది ఎప్పుడెక్కడ జరిగేదీ తరువాత తెలియజెయ్యబడుతుందని కన్వీనర్ శ్రీ పి. వి. రత్నంగారు (రేలంగి) తెలియజేస్తున్నారు.

అనంతపురం, నవంబర్ 24—

నవంబర్ 27, 28 తేదీలలో అనంతపురంలో జరుగునుందని ఇదివరలో ప్రకటింపబడ్డ రాయలసీమ విద్యార్థుల మహాసభ కారణాంతరాలవల్ల డిసెంబర్ 4, 5 తేదీలకు వాయిదాపడ్డదని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీధర శేషగిరిగారు తెలియజేస్తున్నారు.

మార్కెట్ వీథి

నవరసు రేటు

మద్రాసు నవంబర్ 25-

అమ్మకం పన్ను	రూ. అ. పై.
నవరం బిల్లకడం	75 12 0
పాత బంగారం	113 12 0
మూసా బంగారం	112 0.
వెండి కడ్డీలు	177. 0.0
వెండి తులం	1.13.

వేరుశెనగ గింజలు

(581 వీసెలు) మెసిన్ పరకు కొత్తది		
బజారు ధర	149-0-0	150. 0.0
వేరుశెనగనూనె బజారు ధర		
(గ్యారంటీ)	312.0.0	314. 0.0

కొబ్బరి నూనె

(30 వీసెలు) గల పప్పు 1 0	33. 0.0	34.0.0

ఆముదం

(500 వీసెలు) బజారు	365. 0.0

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 24—

నేటి ఓపెనింగు	31.90
నేటి ముగింపు	31.87

1948 సర్వధారినామ సంవత్సర కార్తీకమాస బహుళ దశమి శుక్రవారం నవంబర్ 26-వ తేదీ

దశమి పగలు 9.44 గంటలవరకు

ఉత్తర నక్షత్రం పగలు 8.47 గంటలవరకు

వర్జ్యం: సా॥ 4-37 నుండి 6.6 గంటలవరకు

మద్రాసు రేడియో

శనివారం, నవంబర్ 27

211 మీటర్లలో ఉదయం 8-30 బాలానందం, మధ్యాహ్నం 1 గంటకు మహిళామండలి కార్యక్రమం. సాయంత్రం 5-30 మాయవరం కె వి. వేణుగోపాల అయ్యర్ (గాత్రపాట). 6.20 వి ఎస్. రాజలక్ష్మి (గాత్రపాట), 7 గంటలకు టి కె. కన్యాకుమారి (గాత్రపాట). 7.15 జ్యోతిక రాయ్ (రికార్డులు). 7.45 ఎస్. వి. పార్థసారథి (గాత్రపాట). 9.40 రేడియో ఆర్కెస్ట్రా: కె కమలాదండరజాబు పాటలతో.

41 32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.- తెలుగులో వార్తలు.

60 98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామసుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు 7.30 "బంగారమునకు మెరుగు" శ్రీనాథుని శృంగార నైషధం: శ్రీ వి. శేషగిరిగారి ప్రసంగం. 10 గంటలకు కర్ణాటక సంగీతం (రికార్డులు).

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ అధ్యక్షపదవి

శ్రీ గౌతు లచ్చన్న ఎన్నిక

విజయవాడ, నవంబర్ 23—

ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఎ.) గారు అధ్యక్షులుగా ఆంధ్రదేశంలోని కార్మికసంఘాలచే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. నరసింహారెడ్డిగారు తెలియజేస్తున్నారు.

మహాసభ వాయిదా

విజయవాడ, నవంబర్ 24—

"డిసెంబర్ 4, 5 తేదీలలో ఏలూరులో జరుగవలసివున్న ప్రథమ ఆంధ్రరాష్ట్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ కారణాంతరాలచే వాయిదా వెయ్యబడిందనీ, తిరిగి ఎప్పుడు ఎక్కడ జరిగేదీ తరువాత తెలియజెయ్యబడుతుందనీ భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర శాఖాధ్యక్షులు గౌతు లచ్చన్న (యం ఎల్. ఏ.) గారు ప్రకటిస్తున్నారు.

స్థానిక సంస్థలకు చెందిన రిటైర్డు ఉద్యోగస్థులు

మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు

మద్రాసు, నవంబర్ 24—

స్థానిక సంస్థలు తమక్రింద పనిచేసే ఉద్యోగాలనుండి విరమించినవారిని ముందుగా ప్రభుత్వం వద్ద అనుమతి పొందనిదే తిరిగి నియమించరాదని, 60 ఏండ్లుదాటిన ఉద్యోగుల విషయంలో అట్టి అనుమతి అవసరం యివ్వబడదని మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇల్లు కూలిపోగా నలుగురి దుర్మరణం

కర్నూలు, నవంబర్ 24—

నిన్న యిక్కడ కురిసిన కుంభవృష్టివల్ల కొత్తపేటలోని ఒక యిల్లు కొంతభాగం కూలిపోగా అందులో నివసిస్తున్న వారందరు తల్లి, తండ్రి యిద్దరు బిడ్డలు మరణించారు. జనమయ్య అనే ఆయన భార్యను బిడ్డలను తీసుకుపోదామని సికింద్రాబాదునుంచి నిన్ననే అత్తగారింటికి వచ్చాడు. పడక గది వాలి పాలిపై పడ్డది.

విజయవాడ పేటలో నిర్వహింపబడుతున్న ద్వితీయ సేవాదళ శిక్షణ కేంద్రానికి స్నాతకోత్సవం డిసెంబర్ 4 వ తేదీన జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు స్నాతకోపన్యాసం చేస్తారు.



పాడి పరిశ్రమ గృహములు

పాలు, పెరుగు ఆహారమునకు మూలాధారము. అందువలన పరిశుద్ధమైన పాలు వసమయు, దేశీయప్రజల ఆరోగ్యరక్షణకు, చాలముఖ్యమైయుండి జాగాపాలు సంపూర్ణమైనటువంటి ఆహారము. అపరిశుద్ధమైనపాలు రోగములవ్యాప్తికి కారణమగుచున్నది. పురాతనమైన, అనారోగ్యకరమైనటువంటి గోశాలలు, పాడిపరిశ్రమగృహములు, ఆవులలోక్షయవ్యాధినిక్షీణించడానికి తోడ్పడుతున్నాయి. వాటి పాలద్వారా పిల్లలకు, పెద్దలకు ఒకేరీతిని యీ ఉపద్రవమువ్యాపిస్తోంది. అందువలన పాడిపరిశ్రమగృహాలు, శుభ్రంగాను, పొడిగాను, ఆరోగ్యశాస్త్ర ప్రకారంగానుయుండాలి. "సిమెంట్ కాంక్రీట్" కంటె ఏ ఉత్తరపదార్థం, సులభంగా మురికిలేకుండాను, తడిలేకుండాను యుండగలదు: కాంక్రీట్, నేల పైభాగాన్ని నున్నగాయుంచి, పురుగులుచేరటానికి వీలుగాలేటలనుయివ్వదు. మరియుద్రవపదార్థములను పీల్చి చెమ్మగిలదు. "సిమెంట్ కాంక్రీట్" కు మొత్తం ఖర్చుతక్కువవుతుంది. అయినప్పటికి, కాంక్రీట్ పాడి పరిశ్రమగృహాలు శాశ్వతంగాయుండి మంచిలాభకారమునుంచుస్తాయి. మంచిరకంపాలు ఎక్కువ అవసరంఅవుతుందని, ఋణముతోఆరోగ్యమైన, అనుకూలమైన నటువంటి పాడి పరిశ్రమగృహాలు ఎల్లప్పుడు లాభదాయకమనిజ్ఞాపకముంచుకోండి: ఇతరవివరములకు. ది కాంక్రీట్ ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా, 9 మ్యాన్ లోన్, పోస్టు బాక్సు నెం. 312, మద్రాసు అనివ్రాయండి.

ది సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ ఇండియా లి.
డిస్ట్రిబ్యూటర్సు ఫర్
ది అస్సోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్

చర్మబాధల కన్నిటికీ

CIBOL

సైబాల్



గజ్జి మొదలగు చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా పనిచెయ్యుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, కాలిన, కోసినపుళ్ళు, వ్రణములు మొదలైనవాటిని నివర్తించుటలో అద్భుతంగా పనిచేస్తుంది.

తయారీదార్లు:

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కొ., మధుర.

ఏజెంట్లు: మెసర్స్ సికాగాను జనరల్ స్టోర్సు ఏజెన్సిస్, బెజవాడ. శ్రీ గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ. మెసర్సు రాజన్ డ్రగ్ స్టోర్సు, మద్రాసు.



చీడ పట్టిన సొమ్ము,

అవివేకుడైన అవధరేశ్వర రాజుకు ఒకనాడు అతని అధికారులు ఇట్లు మొరపెట్టుకున్నారు. "అయ్యా! మీ ధనాగారములోని సొమ్మును చీడపట్టింది, మీ అనుమతితో దానిని ఎండలో గాలికి ఆరబెట్టుతాము." అని చెప్పారు. రాజు అంగీకరించేవాడు; సొమ్ము ఎండలో ఉంచబడేది. దానిని తిరిగి ధనాగారములోనికి తెచ్చినప్పుడు, సగము మాత్రమే మిగిలియుండేది. రాజు ఇందుకు కారణమడిగితే, "అయ్యా! చీడపట్టిన నాణెములలో కొన్ని ఎండలో ఎగిరిపోవడముచేత, పట్టిపోయి నశించినవి" అని అధికారులు సమాధానము చెప్పేవారు.

మీరు ప్రతిరోజూ మీ సొమ్మును ఈ గతి పట్టనీయడము లేదా? హెచ్చుధరలకు భోగ్యవస్తువులకొని, త్వరలో చెడిపోయే ఆధరలు తగ్గినవని గ్రహిస్తారు. మీ సొమ్ము విలువ తగ్గిపోతుంది. మీరు నిజమైన పొదుపుదారులైతే, మీ కొనుగోళ్ళను, కొంతకాలమువరకు ఆపివేసి, అంతవరకు మీ సొమ్మును ధరలు తగ్గేటందుకు తోడ్పడగలవారు. మీరిప్పుడు పొదుపుచేసినది భవిష్యత్తులో అవసరమునకు తోడ్పడుటకేగాక మీకు వడ్డీ తెచ్చుకొనండి.

> నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో మీ సొమ్మును పెట్టండి. మీరు వీటిని ఐదు, పది, పన్నెండు సంవత్సరాల తరువాతలో తీసుకుంటే ఇవి పన్నుకట్టనక్కరలేని వడ్డీతో వరుసగా 3%, 3½%; 4 1/6% వడ్డీ మీకు వస్తుంది.
>
> ఇతర గవర్నమెంటు సెక్యూరిటీలలోను, పోస్టు ఆఫీస్ అండ్ సేవింగ్సు బ్యాంకు అక్కౌంట్లలోను, భీమాకంపెనీలలోను సహకార సంఘాలలోనూ కూడా మీ సొమ్మును వడ్డీకి వేసుకోండి.

రేపటికిగాను నేడే సొమ్ము నిల్వచేసుకోండి
నిల్వచేసినదంతా వివేకముతో వడ్డీకివేసుకోండి

ఇండియా గవర్నమెంటు, ఫైనాన్సు మినిస్ట్రీవారి ప్రకటన.

తుపాను దెబ్బతిన్న బొంబాయి దృశ్యాలు

చెట్లతోపాటుగా ఎలెక్ట్రిక్ స్తంభాలుకూడా పడిపోవడంవల్ల రాంపార్ట్‌రోలో ట్రాములకు అవరోధం కలిగిన దృశ్యం

ప్రఖ్యాతమైన "గేట్ వే ఆఫ్ ఇండియా" వద్ద పిట్టగోడ పడిపోగా, 20 అడుగుల దూరం దొర్లుకొనివచ్చి రోడ్డుమీద పడివున్న ఆ గోడరాళ్లు

సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసు సమీపంలోని మేయోరోడ్డుకు పట్టిన దుర్గతి

రాత్రింబగళ్లు అత్యంత సంచలనంవుండే క్రాయిస్ ఛాంక్‌రోడ్ దుర్గమారణ్యంగామారిన దృశ్యం

"లార్డ్ మౌంట్‌బాటెన్ విధానమే కాశ్మీర్ సమస్యకు కారణం"

మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి నిశ్చితాభిప్రాయం

నెల్లూరు, నవంబర్ 23—

21 వ తేదీ సాయంత్రం యిక్కడి పుర మందిరంలో జరిగిన బహిరంగసభలో మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు తన కాశ్మీర్ పర్యటనను గురించి ప్రసంగించారు. కాశ్మీర్‌లో ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం పాకిస్తాన్ సైన్యాలతోనేనని, కాశ్మీర్‌దేశం కేవలం కొండప్రదేశమని, శత్రుసైన్యాలు మన సైన్యాల కంటె ఎత్తైన కొండప్రదేశాలను ఆక్రమించుకొని వుండడంచేత వారిని ఓడించడం ఆలస్య మవుతున్నదని ఆయనచెప్పారు. కాశ్మీర్ ప్రజలు మన సైనికులకు చేస్తున్న సహాయాన్ని ఆయన ప్రశంసించారు

మద్రాసు సైనికులను గురించి మాట్లాడుతూ, వారు ఏవిషయంలోను ఇతరులకు తీసిపోరనీ, వారు కాశ్మీరీయుల మన్ననలకు పాత్రులైనారనీ తెలియజేశారు.

ప్రారంభమునుంచి లార్డ్ మౌంట్‌బాటెన్ కాశ్మీర్ సమస్య విషయమై అనుకూలంగా వ్యవహరించలేదని, ఆయన అవలంబించిన వైఖరియే ప్రస్తుత విషమ పరిస్థితులకు కారణమని వక్కాణించారు.

హైదరాబాద్ విషయంలో అంతిమనిర్ణయం ప్రజలదేనని, ఇతరుల జోక్యం ప్రశంసనీయం కాదని అన్నారు

పేరాలలో గాంధీజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు కమిషనర్ అభ్యంతరం

(మన విలేఖరి)

చీరాల, నవంబర్ 23—

"పేరాల మార్కెట్టు సమీపంలో గాంధీజీ శిలా విగ్రహం రోడ్డుమార్జిన్‌లో మీ యాజమాన్యాన నిర్మింపబడుతున్నది. అది ఆక్షేపణీయం. అక్రమం. దానిని మీరు వారంరోజులలో తీసివెయ్యాలి. లేనిచో మా సిబ్బందితో దానిని తొలగించగలము. ఖర్చులుమీవద్ద వసూలు చెయ్యబడుతవి" అని మునిసిపల్ కమీషనరుఅండ్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఆర్. గణపతిరావుగారు పేరాలలోని శ్రీ కార్నెపాటి సీతారామయ్యగారికి యిటీవల ఒక నోటీసును జారీచేశారు.

ఆ నోటీసుకు సమాధానంగా కట్టడం తన స్వంతంకాదని, గ్రామస్థుల చందావల్ల, వారి ప్రేరేపణవల్ల నిర్మింపబడుతున్నదనీ, అందుకు గ్రామస్థులందరికి నోటీసులు జారీచేసి వారి సమాధానం పొందవలసిందనీ, ఆ కట్టడం ఎంతమాత్రం ఆక్షేపణీయం కాదనీ శ్రీ సీతారామయ్యగారు తెలియజేశారు.

గాంధీజీ శిలావిగ్రహం మామూలుగా అన్ని గ్రామాలలో స్థాపించబడ్డట్లే ఈ గ్రామంలో కూడా స్థాపింపబడ్డదనీ, దానిని తొలగించవలసిందిగా మునిసిపల్ కమీషనర్ నోటీసు జారీచేశారనీ, కమీషనరి నోటీసును రద్దు చేయించి ఆ విగ్రహాన్ని అక్కడే ఉంచడానికి అనుమతించవలసిందనీ ఆ విగ్రహం అక్కడ వుండడం ఆక్షేపణీయం కాదని మంత్రి శ్రీ కల్లూరు చంద్రమౌళిగారికి, గుంటూరుజిల్లా కలెక్టర్‌కు ఒంగోలు సబ్ కలెక్టర్‌కు పేరాల గ్రామస్థులు మహజర్లు పంపించారు.

ప్రభుత్వం వద్దనుంచి యింతవరకు ఎట్టి సమాధానం రాలేదు. గుంటూరుజిల్లా కలెక్టర్ శ్రీ సీతారామయ్యగారికి, కట్టడంపని వెంటనే నిలుపుదల చెయ్యవలసిందనీ, వెంటనే మునిసిపల్ కమిషనర్ ఎద్దనుంచి పెన్ను పొందవలసిందని ఉత్తరువు జారీచేశారు.

నిన్న ఒంగోలు సబ్ కలెక్టర్ వచ్చి విగ్రహం నిర్మింపబడుతున్న స్థలాన్ని చూచారు

బియ్యం ధరల హెచ్చింపు

శేరుకు పది పైసలు పైచిలుకు

మద్రాస్, నవంబర్ 24—

బియ్యం ధరలు పెంచిన కారణంగా రేషన్ కార్డులపై తెచ్చుకొనే బియ్యం ధర పడికి (ఒకటిన్నరశేరు) ఒక అణా నాలుగుపైసల వంతున పెరగగలదని మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. ఏ. కుత్తాళ లింగంపిళ్లై నేడుపత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు. పదిరోజులలో ఈ హెచ్చురధర అమలులోకి రావచ్చునని చూచించారు.

ధాన్యం, బియ్యం ధరలు పెంచే విషయమై ఇండియా ప్రభుత్వంతో వమూలో చించినామనీ, ప్రస్తుత జీవన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు బియ్యం ధర మణుగుకు మునుపటికన్న రెండురూపాయలు పెంచ వచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఆ నిర్ణయ మేరకు మద్రాసు ప్రభుత్వం ధాన్యం, బియ్యం ధరలను పెంచిందనీ తెలియజేశారు.

1947 నవంబరులోవున్న ధరలకన్న ఈ ధరలు 100కి 50 పాళ్లు ఎక్కువగా వుండగలవని పేర్కొన్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కోడూరు

20 వ తేదీని వీరవల్లి తాలూకా కోడూరు గ్రామంలో శ్రీ పాటూరి తాతానాయుడుగారి అధ్యక్షతను రైతుల సమావేశమై రైతుకాంగ్రెస్ సంఘాన్ని స్థాపించుకున్నారు. దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది: కైచర్ల జగన్నాధంగారు అధ్యక్షుడు, లెక్కల శ్రీరాములుగారు ఉపాధ్యక్షుడు, శ్రీయుత కల్లి సింహాచలం, బొజ్జరామమూర్తిగార్లు, సంయుక్త కార్యదర్శులు, మరి 10 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నుకోబడ్డారు.

పత్తికొండ

స్థానిక ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వడం నిమిత్తం నెలకొల్పబడ్డ చరఖా శిక్షణ తరగతి కేంద్రానికి 18 వ తేదీని పత్తికొండ రేంజి స్కూళ్ళ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. వెంకట్రామయ్యగారు ప్రారంభోత్సవం చేశారు.

నర్సాపురం

పాలకొల్లుతాలూకా కాంగ్రెస్‌ఆఫీసులో పశ్చిమ గోదావరిజిల్లా యువజనకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కమ్మెల సుబ్బయ్యగారి అధ్యక్షతను నర్సాపురం పట్టణ యువజనకాంగ్రెస్ వర్కర్లు 6 వ తేదీని సమావేశమైనారు. దిగువ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు శ్రీ కొమానిపల్లి కృపానందంగారు, ఉపాధ్యక్షులు శ్రీ చెరుకూరి కామేశ్వరరావుగారు, కారదర్శి శ్రీ అడ్డి వాసుదేవరావుగారు, సహాయకార్యదర్శి శ్రీవేముడు బంగారయ్యగారు, కోశాధికారి శ్రీ బుద్దిగ నరసింహ స్వామిగారు, మరి 6 గురు కార్యవర్గ సభ్యులు.

• • •

పాలకొల్లులో తాలూకా కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ టి. సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను నర్సాపురంతాలూకా యువజనకాంగ్రెసు వర్కర్ల సమావేశం జరిగింది. దిగువ సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది: అధ్యక్షులు శ్రీ చెన్నాప్రగడ కేశవరావుగారు, కార్యదర్శి శ్రీ చెరుకూరి కామేశ్వరరావుగారు. కార్యవర్గసభ్యులు శ్రీయుతులు కొమానిపల్లి కృపానందం, అడ్డి వాసుదేవరావు, అల్లు వెంకట్రావు, పెండపాటి సత్యారావు, బళ్ళ బనవసత్యనారాయణమూర్తి, చేగొండి సత్యనారాయణమూర్తి, వేగేశ్న సోమరాజు, నెక్కంటి రామారావుగార్లు.

తాడేపల్లిగూడెం

గాంధీమందిరంవద్ద, శ్రీ చిట్యాల ఆంజనేయులుగారు వారంరోజులనుంచి రామాయణం హరికథ చెబుతున్నారు. హరికథలు పట్టణ సేవాసంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చెయ్యబడినవి

• • •

ఇటీవల యిచ్చటి సిగరెట్టు కోటావర్తకులకు, దుకాణదారులకు మధ్య పంపిణీ విషయంలోను, ధరల విషయంలోను, అభిప్రాయభేదాలు వచ్చిన సందర్భంలో ఒకపూట సిగరెట్టు దుకాణాలు మూసివెయ్యబడినవి.

• • •

"భాషాప్రయుక్త రాష్ట్రసమితి" ఆంధ్రశాఖ వారి ఆదేశానుసారం యిచ్చటి గాంధీమందిరం వద్ద శ్రీ దద్దనాల లక్ష్మీ సత్యనారాయణయ్యగారు డాక్టర్ తేతలి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను సమావేశం ఏర్పాటుచేశారు. థార్ కమిటీ వారు భాషాప్రయుక్త రాష్ట్రవిభజన విషయమై నివేదిక సమర్పించనున్నసమయంలో దేశ నాయకులు, హైకమాండ్‌వారు రాష్ట్రవిభజనకు ప్రతికూలంగా ప్రకటనలు చెయ్యడంవల్ల నిరసన తెల్పుతూ తీర్మానంచేశారు. శ్రీ డి. సత్యనారాయణగారికి కార్యవర్గాన్ని నియమించుకోడానికి అధికార మివ్వబడింది.

• • •

23 వ తేదీ మధ్యాహ్నం తాడేపల్లిగూడెం పంచాయతీబోర్డు సభ్యుల సమావేశం శ్రీ దామోజీపురపు మాధవరావు (పట్టణకాంగ్రెసు అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగింది. పంచాయతీ బోర్డు అధ్యక్షుడుగా శ్రీ బుద్దన వెంకటస్వామిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

• • •

ఇటీవల పట్టణంలో దొమ్మన్య చర్యలు చేశారనే నేరంపై పోలీసులు అరెస్టు చేసిన 16 మంది ముద్దాయీలను, ఆడిషనల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు నిర్దోషులని నిర్ణయంచేసి విడుదల చేశారు.

దుర్గి

ఈ గ్రామంలో గాంధీజీ శిలా విగ్రహం ప్రతిష్ఠించబడ్డచోట ఒక గ్రంథాలయాన్ని కట్టించడానికి గ్రామస్థుల సహాయంతో శ్రీయుతులు గుంటూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిదుమామిళ్ళ నారాయణ, కపిలవాయి చినబాపనయ్య, కటికం పెద్దనరసింహంగార్లు కృషిచేస్తున్నారు. 21 వ తేదీని భవన నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యబడింది.

హనుమకొండ

వరంగల్ తాలూకా కాంగ్రెస్ ఆర్థిక సంఘ సమితి సమావేశం 18 వ తేదీని హనుమకొండలో జరిగింది. ఇందు వివిధ ప్రాంతాలనుంచి 18 మంది సభ్యులు వచ్చారు. తాలూకాసమితి ఆర్థికపరిస్థితిని గూర్చి చర్చించింది. 19 వ తేదీన తాలూకా కాంగ్రెసు సమితి కార్యకర్తల సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి 56 మంది కార్యకర్తలు హాజరైనారు. లెవీ సేకరణ, భూముల తగాదా, హరిజన సమస్య, కమ్యూనిస్టులు పెడుతున్న బాధలు, చేనేత పారిశ్రామిక సమస్య, గ్రామాభివృద్ధి సహకార సంఘాలు మున్నగు సమస్యలనుగురించి చర్చలు జరిగినవి.

విజయవాడ

శ్రీ విజయవాడ భవననిర్మాణం శాపీ, వడ్రంగి, కమ్మరం, రంగు పనివారల సంఘ కార్యవర్గ సమావేశం 21 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సంఘ కార్యాలయంలో జరిగింది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు. జమీందారీలను రద్దుచెయ్యడానికి విశేషంగా కృషిచేస్తున్న మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని అభినందిస్తూ తీర్మానంచేశారు. కొత్తపేట 7 వ వార్డులోని పోతిన రాములుపార్కులో త్వరలో రేడియోను ఏర్పాటుచెయ్యవలసిందిగా మునిసిపల్ అధికారులను కోరుతూ తీర్మానంచేశారు.

విజయనగరం

ఇటీవల ఇక్కడి నేషనల్ స్టడీసర్కిల్, యాజమాన్యాన సరస్వతీభవనమందిరంలో బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది. శ్రీ ననంతరావు వెంకట్రావుగారు (ఎం. ఎస్. సి) "పరమాణుశక్తి"ని గురించి మాజిక్ లాంతరన్ సహాయంతో ఉపన్యసించారు. "మాతృసేవ" సంపాదకులు శ్రీ పి. వెంకట సుబ్బారావుగారు వక్తను సదస్యులకు పరిచయం చేశారు. శ్రీ జి వి. చిదంబరరావుగారు (బి. ఎస్‌సి) సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. వెంకటసుబ్బారావుగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

• • •

శ్రీ పి. వెంకటసుబ్బారావు ("మాతృసేవ" పత్రికా సంపాదకులు) గారి అధ్యక్షతను ఇటీవల ఈ పట్టణంలో జరిగిన బహిరంగ సభలో "కొనగొండదార్ల సంఘం స్థాపించబడింది. శ్రీ ఎస్. ఎల్. నరసయ్యగారు (అడ్వొకేటు) సంఘం ఆశయాలను వివరిస్తూ మాట్లాడారు.

నిడదవోలు

21 వ తేదీ నిడదవోలు బోర్డు హైస్కూలులో ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ కార్యవర్గ సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ పగడాల లక్ష్మయ్య (తెనాలి మునిసిపల్ కౌన్సిలర్) గారి అధ్యక్షతను జరిగింది. ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ వార్షికోత్సవం చీరాలలో 1948 జనవరి మొదటి వారంలో జరుపడానికి, వార్షికోత్సవానికి స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని ఆహ్వానించడానికి, ఉత్సవానికి రెండు వేల రూపాయలు ఖర్చుచెయ్యడానికి ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యబడింది. మరికొన్ని తీర్మానాలు చెయ్యబడినవి

టెక్కలి

ఇటీవల శ్రీ కప్పగంతుల సుబ్బారావుగారి అధ్యక్షతను యిచట తాలూకా వ్యవసాయకూలీ మహాసభ జరిగింది. ఆహారధాన్యాల ధరలకు అనుగుణంగా వ్యవసాయకూలీల వేతనంకూడా ఎక్కువచేయాలని, జమీందార్లు ఈ సాంవత్సరంతో పాటు పెద్ద రైతాంగమునుకూడా రద్దుచెయ్యాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు. వ్యవసాయకూలీల స్థితిగతులనుగురించి శ్రీయుతులు శివల సుబ్బారావు, రెడ్డి చంద్రయ్య (జిల్లా హరిజన వెర్పేరు సంఘసభ్యుడు)గార్లు ప్రసంగించారు.

కొవ్వూరు

కొవ్వూరు తాలూకా రజకజన సేవాసంఘ వార్షికోత్సవం 20 వ తేదీని ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ అధ్యక్షులు శ్రీ పగడాల లక్ష్మయ్య (తెనాలి మునిసిపల్ కౌన్సిలర్)గారి అధ్యక్షతను జరిగింది ఈ సందర్భంలో నూతన కార్యవర్గం ఎన్నుకొనబడింది. శ్రీ దాటవర్తి రామమూర్తిగారు అధ్యక్షులు, శ్రీ నల్లిపాల వీరాస్వామిగారు కార్యదర్శి, మధ్యాహ్నం 2 గంటలకు పెద్ద ఊరేగింపు జరిగింది. సాయంకాలం 4 గంటలకు శ్రీ పి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ కె. సుబ్బారావుగారు మద్యనిషేధాన్ని గురించి, శ్రీ సురటి దుర్గారావుగారు బీద రజకవిద్యార్థిస్కూలును గురించి ఉపన్యసించారు. మరికొంతమంది వక్తలుకూడా ప్రసంగించారు.

చౌడువాడ

వీరవల్లి తాలూకా చౌడువాడ ఫిర్కా రైతు కాంగ్రెస్ మహాసభ 21వ తేదీని డాక్టర్ శ్రీ కోరుకొండ సుబ్బరాజుగారి అధ్యక్షతను జరిగింది. సభకు సుమారు రెండువేలమంది రైతులుహాజరైనారు. సభలో శ్రీ వీసెట్టి అప్పారావు (దక్షిణ విశాఖ జిల్లా రైతుకాంగ్రెసు కార్యదర్శి) శ్రీ యల్. వి. సింహాచలం (దక్షిణ విశాఖజిల్లా రైతు కాంగ్రెస్ సంఘ ఉపాధ్యక్షుడు)గారు సభాధ్యక్షులు రైతుసంఘాలనుగురించి రైతుల కర్తవ్యాన్నిగూర్చి ఉపన్యసించారు. అధ్యక్షులవారు చెఱుకుధరతో సమానంగా బెల్లం ధర ఇంపీరియల్ మణుగు 17 రూపాయల 8 అణాలు ఉండాలని తీర్మానం చేశారు. తరువాత ఫిర్కా రైతు కాంగ్రెస్‌సంఘ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి శ్రీ తనకల బలరామస్వామిగారు, అధ్యక్షులు శ్రీ రాజీ శ్రీరాములుగారు, ఉపాధ్యక్షులు శ్రీ శిలపరశెట్టి భోగినాయుడుగారు, ప్రధాన కార్యదర్శి.

పాటంగిపల్లి

21 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు రామచంద్రపురం తాలూకా పాటంగిపల్లి గ్రామంలో బాలగణపతి హిందూస్థానీ పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు తాలూకా హిందీ ప్రచారకులుకూడా హాజరైనారు. ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యవర్గ సభ్యులు విద్వాన్ శ్రీ దువ్వూరి కామేశ్వరరావుగారు సభకు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు హిందీ ప్రచారావశ్యకతనుగురించి ప్రసంగించారు. హిందీ ప్రచారసభలలో సభ్యులుగా చేరవలసిందని ఆయన హెచ్చరించారు స్థానిక హిందీ ప్రచారకులు శ్రీ కృత్తివెంటి శ్రీరామచంద్రమూర్తిగారు, తదితర ప్రచారకులు హిందీభాషనుగురించి ఉపన్యసించారు. ఆల్పాహారవిందు జరిగినపిమ్మట సభ ముగిసింది.

నవగాం

జంపరకోటనుంచి పాలకొండ తాలూకా నవగాం సంతవరకు రోడ్డు వెయ్యవలసిన ఆవశ్యకతను గురించి చర్చించడం నిమిత్తం ఈ గ్రామంపి డబ్ల్యు డి బంగాళా ఆవరణలో 13 వ తేదీని బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది సభకు సుమారు 30 గ్రామాలనుంచి 500 మంది హాజరైనారు. విశాఖ జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ పర్సనల్ అసిస్టెంటు శ్రీ పి ఎస్ వాయిదేవన్ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పాలవలస సంగమనాయుడు (ఎం. ఎల్. ఎ) గారు, ఉత్తర విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొల్లి హరికృష్ణ చౌదరిగారు, డివిజనల్ ఇంజనీర్, శ్రీ పరాంకుశంనాయుడుగారు, శ్రీ గొర్లె సూర్యనారాయణగారు మున్నగు ప్రముఖులు సభలో పాల్గొన్నారు. పలువురు ప్రసంగించిన తర్వాత జంపరకోటనుంచి నవగాంవరకు సాధ్యమైనంత త్వరలో రోడ్డు వెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ విషయమై కృషిచెయ్యడానికి శ్రీ పాలవలస సంగమనాయుడు (ఎం. ఎల్. ఎ) గారికి అధికారమిస్తూ తీర్మానం చేశారు.

చెన్నపురిలో రోడ్ల, వంతెనల అభివృద్ధికి కృషి

కార్పొరేషన్ కమిషనర్‌కు ప్రభుత్వం సూచనలు

మద్రాసు, నవంబర్ 24—

చెన్నపురిలో కొన్నికొన్ని రోడ్లను, వంతెనలను విశాలం చేయించే నిమిత్తం ప్రభుత్వంవారు మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌కు కొన్ని సూచనలను పంపుతూ రోడ్లవిషయంలో రహదార్ల శాఖ చీఫ్ ఇంజనీరుతోను వంతెనల విషయంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరుతోను సంప్రతించి తగు ప్రణాళికలను, ఈ కార్యక్రమం నిర్వహించడానికి అయే ఖర్చు అంచనాలను పంపించవలసిందని ఆయనను కోరారు

ఇందునిమిత్తం అంచనా వేసిన ఖర్చులో సగం ఎంతను ప్రభుత్వం గ్రాంటుగా యివ్వవచ్చునని కూడా కమిషనర్‌కు తెలియజేశారు

పెరియమెట్ లెవెల్ క్రాసింగుకు సమీపంలో గల లాన్ వంతెనను, కోమలేశ్వరన్ పేటలోని హారిస్ వంతెనను విశాలం చేయించాలని, గవర్నమెంట్ హౌస్ గేటుకెదురుగానుంచి రౌండ్‌తానా వరకు మౌంట్‌రోడ్డును విశాలంగావించాలని ప్రభుత్వంవారు ఈ సందర్భంలో కమిషనర్‌కు సూచించారు.

ZEPHROL TRADE MARK
జెఫ్రాల్ దగ్గు సిరప్
గుణమునిచ్చును...
ఇష్టమైన వాసనగలది
డాక్టర్లు సిఫార్సుచేస్తున్నారు
ఇది యం అండ్ బి వారిచే తయారు చేయబడినది
MAY & M&B BAKER
మే అండ్ బేకర్ - బొంబాయి • మద్రాసు • కలకత్తా • లక్నో

వజ్రాలు అండ్ నగలు
వజ్రము విలువను నిర్ణయించేది కరిమాణము మాత్రమేకాదు. ఈ విషయములో రంగున్ను, చెక్కడపు కాంతిమంతమున్ను, స్వచ్ఛతయున్ను సమాన ప్రాముఖ్యాన్ని వహిస్తాయి. వజ్రాలను, వజ్రాలుపొదిగిన నగలను కొనేటప్పుడు, నమ్మ తగినట్టిన్ని, అనుభవజ్ఞులైనట్టిన్ని నగలవర్తకుని సలహాను మీరు తీసుకొనవలెను.
వుమ్మిడి రామయ్యచెట్టి గురుస్వామిచెట్టి అండ్ కో.,
23/25, నైనాజార్ రోడ్డు, మద్రాసు.

నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్
కీ॥ శే॥ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ., వారివల్ల స్థాపించినది.
ప్రాస్పెక్టస్, లేక ఏజెన్సీ కావలసిన, యీ దిగువ అడ్రసుకు వ్రాయుడు:
మేనేజరు,
8 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా.
స్థాపన 1906
బెజవాడ ఆఫీసు: బిసెంట్ రోడ్, బెజవాడ. మద్రాసు ఆఫీసు: 34, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
టుటికొరిన్ ఆఫీసు: 233, గ్రేట్ కాటన్ రోడ్, టుటికొరిన్.
హైదరాబాద్ ఆఫీసు: 1101, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)
మధుర ఆఫీసు: వెస్ట్ అవని వీధి, మధుర.

మీ పసి బిడ్డకు ఆయురభివృద్ధి కలిగించండి
పిల్లల లివర్, స్ప్లీను వ్యాధులందు, వ్యాధినుండి కుదురుట కష్టము అని నిరాశయైన అవస్థలోకూడ, కుదుర్చుటలో పేరెన్నిక గన్నది జమ్మివారి "లివర్ క్యూర్" మాత్రమే. ఈ వైద్యం సంపూర్ణ నమ్మకము పొందియున్నది.
జమ్మివారి లివర్ క్యూర్
పసిపిల్లలలివర్, స్ప్లీను వ్యాధినివారణకు జగద్విఖ్యాతమైనది.
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
మైలాపూరు, మద్రాసు. (ఫోన్ నం 8130)
సాండ్‌హర్స్టు రోడ్డు, బొంబాయి 4. (ఫోన్ నం. 41593)
ఇతర బ్రాంచీలు: లక్నో, బెంగుళూరు, తిరుచినాపల్లి.
ADARTS I. 337 Telugu.

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express," Press, 100, Wallajah Road, Mount Road, Madras

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 281
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు శనివారం
27-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

అమెరికా: ఒక శుభసూచన

న్యూయార్క్, నవంబర్ 25 —

జాతి వర్ణ వివక్షణ ప్రసక్తిలేకుండా కొందరు తెల్లవారు, నీగ్రోలు కలిసి భాగస్వాములుగా తొలిసారిగా ఒక వ్యాపారసంస్థను స్థాపించారని నేడు న్యూయార్క్‌లో ప్రకటించబడింది. ఈ కొత్త వ్యాపార సంస్థకు డిసెంబర్ 1 వ తేదీని ప్రారంభోత్సవం జరుగుతుందని తెలియజేశారు.

ఇండియాకు 20,000 టన్నుల గోధుమలు

చిలీ వాగ్దానం

శాంటియాగో, నవంబర్ 25 —

చిలీ శాసనసభలో కంట్రోలర్ చేసే వ్యవసాయ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఇండియాకు 20,000 టన్నుల గోధుమలను చిలీ వాగ్దానం చేసినమాట నిజమేనని అన్నది.

ఐరిష్ రిపబ్లిక్‌తో ఇండియా భావి సంబంధాలు: పండిట్ నెహ్రూ ప్రకటన

"సమానాధికారాల, సమానావకాశాల ప్రాతిపదికపై సన్నిహితత్వమే లక్ష్యం"

"ఇండియా, ఐరిష్ ప్రజానీకాల సౌభ్రాతృత్వాన్ని దృఢతరం చేయడమే మా ఆశయం"

న్యూఢిల్లీ, నవంబర్ 26 —

"పౌరసత్వాలు, ప్రత్యేక సౌకర్యాలు, సదుపాయాలు ఒక దేశవాసులకు మరొక దేశంలో సమానంగా లభించే విధానంపై ఐరిష్ రిపబ్లిక్‌తో స్నేహపూర్వక సంబంధాలు కలిగివుండడానికి ఇండియా సంసిద్ధంగా వున్నది" అంటూ ఇండియా రాజ్యాంగపరిషత్తులో ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడొక దీర్ఘమైన ప్రకటన చేశారు.

ఐర్లెండ్ డయిల్ (పార్లమెంట్) రిపబ్లిక్ బిల్లును ఆమోదించడంవల్ల ఏర్పడిన పరిస్థితి గురించి ముచ్చటిస్తూ ఆసందర్భంలో ఐరిష్ ప్రధాని ఐర్లెండు పార్లమెంటులోను, బ్రిటిష్ ప్రధాని బ్రిటిష్ పార్లమెంటులోను చేసిన ప్రకటనలను ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పండిట్ నెహ్రూ అన్నారు.

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాల సమస్యనుగురించి ఇప్పుడు సమాలోచనలు జరుగుతున్న సంగతి ఈ సభవారికి తెలుసునని వివరిస్తూ, త్వరలోనే అందరికీ సంతృప్తికరం కాగల ఒక పరిష్కారమార్గం గోచరించగలదని తాను విశ్వసిస్తున్నట్టు పండిట్ నెహ్రూ విశదీకరించారు.

ఐరిష్ పార్లమెంటు రిపబ్లిక్ బిల్లును ఆమోదించినందువల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి మాత్రమే తాను ముచ్చటించ దలచినట్టు వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"ఐర్లెండుకు, ఐరిష్ ప్రజలకు ఇండియా యివ్వదలచిన సౌకర్యాలు, హక్కులు ఇండియాకు ఇండియా పౌరులకు ఐర్లెండు ఇవ్వదలచిన పక్షంలో ఐర్లెండ్‌ను విదేశ రాజ్యంగాను, ఐరిష్ ప్రజలను విదేశీయులుగాను మనం పరిగణించబోమని స్పష్టం చేస్తున్నాను.

"ఐర్లెండ్, ఇండియాల మధ్య చాలాకాలం నుంచి అత్యంత సన్నిహితత్వం, స్నేహ సౌభ్రాతృత్వాలు అవినాభావంగా నెలకొనివున్నవి. వెనుకటివలెనే ఇకముందుకూడా ఈ సన్నిహిత స్నేహపూర్వక సంబంధ బాంధవ్యాలు ఐర్లెండ్, ఇండియా ప్రజలమధ్య వృద్ధిగాంచగలవని ఇండియా ప్రభుత్వం విశ్వసిస్తున్నది."

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రకటన చేస్తూవుండగా రాజ్యాంగ పరిషత్తులోని అన్నివర్గాలవారు విపరీతంగా హర్షధ్వనులు చేశారు.

ఈ ప్రకటనచేస్తూ కొన్ని సందర్భాలలో ఐరిష్ ప్రధాని కాస్టెల్లో, బ్రిటిష్ ప్రధాని అట్లీ ఈ సమస్యనుగురించి చేసిన ప్రకటనలకు సంబంధించిన ఒక డాక్యుమెంట్‌నుంచి కొన్ని భాగాలను పండిట్ నెహ్రూ చదివారు. ఆయన ప్రకటన పూర్తికాగానే, శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదనపై తన ఉపన్యాస పాఠాన్ని సభ్యులందరికి పంచిపెట్టించడానికి పండిట్ నెహ్రూ సమ్మతించారు. ఐర్లెండు రిపబ్లిక్ చట్టం నకళ్లు అందగానే వాటినికూడా పరిషత్తు సభ్యులకు పంచిపెట్టించగలమనికూడా వాగ్దానం చేశారు.

ఐర్లెండుతో యధారీతి సంబంధ బాంధవ్యాలు

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రభుత్వాల నిర్ణయం

ఐరిష్ రిపబ్లిక్‌ను గుర్తించగలనని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించింది.

ఐరిష్ రిపబ్లిక్ యేర్పడ్డ తరువాత, పరస్పర ప్రాతిపదికపై పౌరసత్వాలను గుర్తించగలనని కూడా ప్రకటించింది.

బ్రిటన్‌తో ఐర్లెండు తన తుది రాజకీయ సంబంధాన్ని త్రెంచుకున్నప్పటికీ, ఆస్ట్రేలియా, ఐర్లెండు పౌరుల మధ్య ప్రస్తుత సంబంధ బాంధవ్యాలలో ఎటి మార్పు వుండదని కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి ప్రకటించాడు.

కెనడా వాంఛ

ఐరిష్ రిపబ్లిక్‌తో సన్నిహిత సంబంధ బాంధవ్యాలను కలిగివుండడం కెనడా కోరిక అని, ఇందుకై చర్యలను గురించి యోచిస్తున్నామని కెనెడియన్ ప్రధాని లారెంట్ అట్టావాలో ప్రకటించాడు.

"ఐర్లెండు కామన్‌వెల్త్‌లో నిలవరాదు": బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటన

బ్రిటన్‌తో తుది సంబంధం త్రెంచుకున్న ఫలితం

"అయితే, దాన్ని విదేశంగా పరిగణించబోము"

లండన్, నవంబర్ 26 —

బ్రిటన్‌తో తన తుదిరాజకీయ సంబంధబాంధవ్యాన్ని రద్దు పరుచుకోడానికి ఐర్లెండు నిర్ణయించుకున్నప్పటికీ బ్రిటన్ దాన్ని విదేశంగా భావించబోదని నిన్నపార్లమెంటులో ప్రధాని అట్లీ ప్రకటించాడు. ఐరిష్‌ప్రజలను విదేశస్థులుగా పరిగణించమనికూడా ఆయన పేర్కొన్నాడు.

ప్రధాని అట్లీ పార్లమెంటులో ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నాడు:

"కామన్‌వెల్త్ రాజ్యాల చట్టాలను పోలిన రీతిగా తన చట్టాన్ని సవరించుకొనగోరుతున్నట్లు ఐరిష్ ప్రభుత్వం ప్రకటించింది. ఇతర కామన్‌వెల్త్ రాజ్యాల ప్రజలకు ఐర్లెండులో పౌరసత్వాలు వుండేరీతిగా ఈ ప్రకారం చేస్తున్నామని కూడా ఐరిష్ ప్రభుత్వం ప్రకటించింది.

"ఐర్లెండ్ రిపబ్లిక్ బిల్లు అమలులోకి వచ్చిన పిమ్మట అది ఇకపై కామన్‌వెల్త్‌లో సభ్యత్వం కలిగివుండజాలదందుకు విచారపడుతున్నాను.

"ఏమైనా, ఐర్లెండుకు, కామన్‌వెల్త్ రాజ్యాలకు మధ్య ప్రత్యేక సన్నిహిత సంబంధం కలదనీ, దానికి భంగంరాకూడదని తను గుర్తిస్తున్నట్లుగా ఐరిష్ ప్రభుత్వం ప్రకటించింది."

బ్రిటిష్‌రాజు ప్రసక్తి లేకుండా కొత్త ఐరిష్ చట్టం చెయ్యబడ్డ 1937 నుంచి జరిగిన సంఘటనలను సమీక్షిస్తూ ప్రధాని అట్లీ తన ఉపన్యాసాన్ని ప్రారంభించి యిలా అన్నాడు:

"అయితే, విదేశాలతో ఐర్లెండుకు వుండగల సంబంధబాంధవ్యాలలోని కొన్ని అంశాలలో ఐర్లెండుతరఫున బ్రిటిష్‌రాజు వ్యవహరించే అధికారంగల 1936 నాటి చట్టం అమలుజరుగుతూ వుండడానికి 1937 చట్టంలో అవకాశం కల్పించబడింది.

"ఐర్లెండు చేసిన 1937 చట్టం తరువాత బ్రిటిష్ ప్రభుత్వం కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలెండ్, దక్షిణాఫ్రికాలతో సంప్రతింపులు జరిపింది. కామన్‌వెల్త్‌లో ఐర్లెండు సభ్యత్వానికి దాని మూలంగా ప్రధాన మార్పునేదీ వుండబోదని భావించగలమని అవి ప్రకటించాయి. ఆ విధంగానే బ్రిటన్‌కూడా 1937 డిశెంబర్‌లో ప్రకటించింది.

"బ్రిటన్‌తో తమ తుది రాజకీయ సంబంధాన్ని త్రెంచుకోగలమని ఐరిష్ ప్రధాని కాస్టెల్లో ప్రకటించిన తరువాత అక్టోబర్‌లో లండన్‌లో గల ఇతర కామన్‌వెల్త్ రాజ్యాల ప్రధానులతో నేను సంప్రతించాను. ఐర్లెండు తన తుది సంబంధాన్ని త్రెంచుకోవడంవల్ల రాగల పరిణామాలను గురించి వీరితో యోచించాను.

"అప్పటినుంచికూడా ఈ సమస్యను బ్రిటిష్ ప్రభుత్వం యోచిస్తూవుంది."

గతివారం పారిస్‌లో కామన్‌వెల్త్ ప్రతినిధులకు, ఐరిష్ మంత్రులకు మధ్య జరిగిన చర్చల ప్రసక్తితెచ్చి అట్లీ యిలా అన్నాడు:

"ఈ చర్చలలో కామన్‌వెల్త్ రాజ్యాల ప్రతినిధులు వహించిన నిర్మాణాత్మక పాత్రకు ఈ అవకాశం తీసుకొని ధన్యవాదాలు అర్పిస్తున్నాను"

"ఈ విషయాన్ని గురించి నేను స్వయంగా ఉత్తర ఐర్లెండు ప్రధానమంత్రితోకూడా చర్చించాను అతడికి ప్రస్తుత పరిస్థితినంతను విశదపరిచాను"

ఐరిష్ రిపబ్లిక్ బిల్లు అమలులోకి వచ్చిన పిమ్మట ఉభయ రాజ్యాలకు మధ్య ఏర్పడగల సంబంధాన్నిగురించి ఈ చర్చల ఫలితంగా బ్రిటన్ అతి శ్రద్ధతో యోచించగలిగింది."

"బ్రిటన్‌తో ఐర్లెండ్ తన తుది సంబంధాన్ని త్రెంచుకొన్నపిదప అది కామన్‌వెల్త్‌లో వుండజాలదని ప్రకటించడానికి విచారిస్తున్నాను.

అయితే, కామన్‌వెల్త్ రాజ్యాలతో తనకు ప్రత్యేక సంబంధంకలదనీ, ఆ సంబంధం యధావిధిగా వుండగలదని ఐరిష్ ప్రభుత్వం ప్రకటించింది.

"కామన్‌వెల్త్ రాజ్యాలతో ఐర్లెండుకు సన్నిహిత సంబంధ బాంధవ్యాలు కామన్‌వెల్త్ ప్రజలు బంధువులు కావడంవల్లనేమి, పూర్వం నుంచి గల ఆర్థిక, సాంఘిక, వాణిజ్య సంబంధాలవల్లనేమి ఏర్పడ్డవి.

బ్రిటన్, ఐర్లెండులకు చాలాకాలం నుంచి సన్నిహిత సంబంధబాంధవ్యాలు కలవన్న సంగతి బ్రిటిష్ ప్రభుత్వంకూడా గుర్తించి మైత్రీపూర్వక సంబంధాలు దృఢతరం కావాలని వాంఛిస్తున్నది.

అందుచేత, బ్రిటన్‌తో తుది సంబంధాన్ని త్రెంచుకోడానికి ఐర్లెండు నిశ్చయించుకొనడాన్నిబట్టి బ్రిటన్ దాన్ని విదేశంగా పరిగణించజాలదు ఐరిష్ ప్రజలను విదేశీయులుగా భావించజాలదు.

"ఇతర కామన్‌వెల్త్ రాజ్యాలుకూడా ఐర్లెండు

[మిగతా 2 వ పేజీలో]

సుచౌపై కమ్యూనిస్టుల చక్రబంధం

నగరంచుట్టు గ్రామాల ఆక్రమణ

షాంఘై, నవంబర్ 26 —

నాన్‌కింగ్ సింహద్వారం సుచౌను చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు నేడు పూర్తిగా చుట్టుముట్టినవనీ, చాంగ్‌కై-షేక్ సైన్యంలోని 14 డివిజనులను హతమార్చినవనీ; నేడు పాన్-ప్రావిన్స్‌లో వినిపించిన కమ్యూనిస్టు రేడియో ప్రకటన తెలుపుతున్నది.

సుచౌ నగరానికి తూర్పు, దక్షిణ, పశ్చిమ దిశలలోని 29 గ్రామాలను ఆక్రమించుకొన్నామని కమ్యూనిస్టులు ప్రకటిస్తున్నారు.

సుచౌకు దక్షిణంగా నూరు మైళ్ళ దూరంలోని పెంగ్‌పూ దగ్గర చైనీస్‌ప్రభుత్వ సేనలు తుది రక్షణశ్రేణులను నిర్మించుకొంటున్నవని తెలుస్తున్నది.

పెంగ్‌పూపై ముట్టడికికూడా కమ్యూనిస్టు బలాలు సన్నద్ధమౌతున్నవి.

(తొలివార్తలు 3 వ పేజీలో)

కాశీ, నవంబర్ 26 —

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గౌరవార్థం సర్ విజయా విజయనగర రాజప్రాసాదంలో నేడు విందు చేశారు.

కాశీ సంస్థానపు మహారాజా సర్దార్ పటేల్‌కు నేటి సాయంత్రం తోటలో విందుచేశారు.

"నైజాం సమస్యపై చర్చను భద్రతా సంఘం జరిపితే, దానితో పాల్గొనము" ఇండియా - హెచ్చరిక

పారిస్ నవంబర్ 25 —

"గత సెప్టెంబరులో ఇండియా ఆక్రమించిన నైజాం సంస్థానంలో పరిస్థితి ఇంకనూ విషమిస్తూవున్నది" అంటూ గతివారం పాకిస్తాన్ చేసిన ఆరోపణ గురించి చర్చించడానికి సమ్మతించమని నేడు ఇండియా భద్రతాసంఘం వారికి తెలియజేసింది.

భద్రతాసంఘం ఎజెండాలో హైదరాబాదు సమస్య చర్చకు వచ్చినప్పుడు ఇండియన్ ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ కౌన్సిల్ హాలునుంచి లేచి వెళ్ళిపోయారు కాశ్మీరుపై చర్చ సమయంలో వుండి, హైదరాబాదు సమస్యను చర్చించడంపట్ల అసమ్మతి చూపడానికై వెళ్ళిపోయారు.

హైదరాబాదు సమస్యపట్ల ఇండియా వైఖరిని పునరుద్ఘాటిస్తూ ఇండియన్ ప్రతినిధివర్గం నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మీపండిట్ భద్రతా సంఘం అధ్యక్షుడికి ఒకలేఖ వ్రాసింది. అయితే, హైదరాబాదు సమస్యను అతడు స్పష్టంగా అర్థం చేసుకున్నట్లు కానరాదు

పిమ్మట, శ్రీమతి విజయలక్ష్మీపండిట్ గతంలో అధ్యక్షుడు వున్న వేదికదగ్గరకు వెళ్ళి "హైదరాబాదు సమస్యపై చర్చలో పాల్గొనడానికి ఇండియా తన ప్రతినిధి నెవరినీ పంపజాలదు" అని చెప్పింది.

ఆ తరువాత భద్రతాసంఘంవారు కొలదిసేపు సమావేశం జరిపి, ఈ సమస్య గురించి పాకిస్తాన్ వాదనను వినడమా మానడమా అనే కార్యవిధానంపై చర్చ జరిపారు.

సిరియన్ ప్రతినిధి ఫారిస్ బే ఎల్ ఖౌరి ఇలా అన్నాడు:

"ఈ పరిస్థితిలో హైదరాబాదు సమస్య గురించి చర్చించవచ్చునా లేదా అని యోచించేటప్పుడు భద్రతాసంఘంలో పాకిస్తాన్ ప్రతినిధి హాజరై వుండకూడదు."

చర్చల్ని వాయిదా వెయ్యవలసిందని ఇంతకుముందు కొలంబియన్ ప్రతినిధి ప్రతిపాదించి వుండడంచేత, ఆ విధంగా చేశారు. అయితే తేదీని నిర్ణయించలేదు.

కామన్‌వెల్త్ రాజ్యాలకు ఐర్లెండులో పౌరసత్వం

ప్రధాని కాస్టెల్లో ప్రతిపాదన

డబ్లిన్, నవంబర్ 25 —

ప్రధాని జాన్ కాస్టెల్లో నిన్నరాత్రి ఐర్ పార్లమెంటులో ప్రకటనచేస్తూ విదేశ సంబంధాల చట్టాన్ని రద్దుచేసుకొంటూ వుండడం వల్ల కామన్‌వెల్త్ రాజ్యాలు విదేశాలుగా భావించబడగలవని అర్థంకాదన్నాడు.

ఈ చట్టాన్ని పార్లమెంటులో మరి ఆమోదానికి ప్రవేశపెడుతూ, కామన్‌వెల్త్ రాజ్యాలకు ఐర్లెండులో పౌరసత్వాల్ని యివ్వాలని, ఇది ఎంతో అవసరం యివ్వబడాలని అన్నాడు.

ప్రధాని కాస్టెల్లో ఇంకా యిలా అన్నాడు:

"ఉద్రేకంగా కలిగిన ఆవేశపూరిత దేశభక్తితో గాని, తీవ్ర జాతీయాభిమానంతోగాని, ఇతరులు ఏలాపోతే మనకేం అనే బాధ్యతారాహిత్యంతోగాని ఈ బిల్లును వెయ్యలేదు అంతేకాదు సున్నితమైన కామన్‌వెల్త్ రాజ్యాల ప్రజాభిప్రాయానికి అభిమానాలకు భంగం కలిగించాలనే తలంపుతో దీనిని వెయ్యలేదు.

"మన రాజ్యాంగం బ్రిటన్‌తో జాతీయైక్యతకుగాని, సన్నిహిత మైత్రికిగాని ఈ బిల్లును రద్దుచెయ్యడంవల్ల ఎటువంటి ఆటంకం కలుగబోదు."

జార్జిరాజుకు సత్వరమే స్వస్థత కలగాలని ఆశిస్తున్నానని ప్రధాని కాస్టెల్లో అంటూ, జార్జిరాజును ప్రశంసించాడు. ఐర్లెండు పార్లమెంటు చరిత్రలో జార్జిరాజును ప్రశంసించడమే అపూర్వ విషయం.

రాష్ట్రాలు: సంస్థానాలు

"విచక్షణను తొలగించాలి"

రాజ్యాంగ పరిషత్తులోని సంస్థాన ప్రతినిధుల తీర్మానం

న్యూఢిల్లీ, నవంబర్ 25 —

యూనియన్ రాజ్యాంగ పరిషత్తులో భారత సంస్థానాలకు చెందిన ప్రతినిధులు నవంబర్ 18 వ తేదీ లగాయతు ఇప్పటికి నాలుగు పర్యాయాలు సమావేశమై, రాష్ట్రాలు సంస్థానాలనే విచక్షణ సంపూర్ణంగా రద్దు కావాలని తీర్మానించారు.

భారత సంస్థానాలకు రాష్ట్రాలతో సమాన రాజ్యాంగ ప్రతిపత్తి వుండాలని సభవారు ఈ తీర్మానంలో సూచించారు. ఈ విధానాన్ని అమలుజరపడానికి ఇండియా ప్రభుత్వం సంస్థానాలతో సత్వరం చర్య తీసుకోవాలని సభవారు కోరారు

ఇండియన్ యూనియన్‌లో లీనమైన భారత సంస్థానాల విషయంలో, ఆ యా సంస్థానాల ప్రజలకు సంస్థాన పరిపాలనలో పాల్గొనడానికి అవకాశం యివ్వాలని సభవారు విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశానికి శ్రీ రామసహాయ్ అధ్యక్షత వహించారు. ఈ తీర్మానాలను అమలుజరపడం నిమిత్తం సభవారు [illegible]

శ్రీ వై. ఎస్. పరమార్ (సమావేశం కార్యదర్శి) సభా నిర్ణయాలను గురించి ఈ క్రింది ప్రకటన చేశారు:—

"సంస్థానాల యూనియన్ ఏర్పాటు విషయంలో సంస్థానాల మంత్రివర్గంవారి వైఖరిని సభవారు హర్షిస్తున్నారు దాని పర్యవసానంగా సంస్థానాలు, రాష్ట్రాలు అనే విచక్షణ సంపూర్ణంగా రద్దుకావాలని సభవారు అభిప్రాయపడుతున్నారు. అందువలన రాష్ట్రాలు, సంస్థానాలు సమాన రాజ్యాంగ ప్రతిపత్తి కలిగివుండాలి. ఈ సందర్భంలో కొన్నిరాష్ట్రాల సరిహద్దుల మార్పు, కొన్ని కొత్తరాష్ట్రాల నిర్మాణం అవసరమౌతుంది."

బెల్జియంలో కొత్త మంత్రివర్గం

ఐస్కెన్స్ ప్రయత్నాలు ఇంకా ఫలించ లేదట

బ్రస్సెల్స్, నవంబర్ 26 —

కేథలిక్ పార్టీ నాయకుడు మున్యూర్ ఐస్కెన్స్ కొత్త మంత్రివర్గ నిర్మాణం సందర్భంలో ఇంకా ప్రయత్నాలు చేస్తూనే వున్నాడు.

నిన్న రాత్రి రీజెంట్ చార్లెస్ యువరాజును కలుసుకొని, తన ప్రయత్నాల [illegible] గురించి నివేదించాడు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిమిత్తం కొత్త సూచన

ఇండియన్‌యూనియన్‌ప్రభుత్వానికి పంపించబడినట్టు సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ వివరణ

భద్రతాసంఘంచే కాశ్మీర్ కమిషన్ కృషి ఆమోదం: ఇరువర్గాల మధ్య రాజీ సాధనకు కృషిచేయుమని ఆదేశం: వచ్చేవారానికి చర్చ వాయిదా

పారిస్, నవంబర్ 26 —

నేడు భద్రతా సంఘ సమావేశంలో కాశ్మీర్ సమస్యపై చర్చ జరిగిన సందర్భంలో కాశ్మీర్‌లో సైనిక చర్యలను తక్షణం నిలిపివేయడానికై భద్రతా సంఘం తగు గట్టి చర్య తీసుకొనకపోయినట్టయితే, తన సర్వసాధన సంపత్తితోను ఇండియా సేనలను పాకిస్థాన్ ప్రతిఘటించక తప్పదని సర్ జఫ్రుల్లాఖాన్ హెచ్చరించాడు.

ఇండియా ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ సమాధాన మిస్తూ, దెబ్బ కాచుకోడానికే కాశ్మీర్‌లో ఇండియా సైనిక చర్యలు ప్రారంభించబడినవని, పెద్ద యెత్తున దండయాత్ర ప్రారంభించబడలేదని, అట్టి దండయాత్రను ప్రారంభించాలన్న తలంపే లేదనికూడా స్పష్టపరిచాడు.

కాశ్మీర్‌లో ఆత్మరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోడానికి, ఇండియా భూభాగంలో నిలవడానికి ఎంతమాత్రం అధికారం లేనివారిని తరిమివేయడానికి అవసరమైన చర్యలు తీసుకోడానికి తగు అధికారం తమకు గలదని ఇండియా అనేకసార్లు స్పష్టం చేసిందని, అందుకు అనుగుణంగానే ఇప్పటికీ ఇండియా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని కూడా సర్ గిరిజాశంకర్ అన్నాడు.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ విషయమై కమిషన్ కొత్త సూచన చేసిందని కూడా ఈ సందర్భంలో ఇండియా ప్రతినిధి వెల్లడించాడు.

కాశ్మీర్‌లో తక్షణం పోరాటాన్ని నిలిపివేయవలసిందని, పరిస్థితి విషమించడానికి దోహద మివ్వగల చర్యలకు ఒడిగట్టవద్దని ఇండియా, పాకిస్థాన్‌లకు వినతిచేస్తూ చర్చల అనంతరం భద్రతాసంఘం ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది.

ఈవిధంగానే లోగడ కాశ్మీర్ కమిషన్ చేసిన విజ్ఞాపనను పూర్తిగా భద్రతాసంఘం సమర్థించింది.

నేటి సమావేశానికి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నాయకత్వాన ఇండియా ప్రతినిధివర్గం హాజరైనారు.

భద్రతాసంఘ సమావేశంలో కాశ్మీర్ సమస్య చర్చకు రాగానే, కాశ్మీర్ కమిషన్ సభ్యుడు సీనార్ అల్ఫ్రెడో లొజానో (కొలంబియా ప్రతినిధి) పదకొండు పేజీలుగల కమిషన్ తాత్కాలిక నివేదికను ప్రతిపాదిస్తూ ఇంతవరకు కమిషన్ చేసిన కృషిని సమీక్షచేశాడు.

కమిషన్ ఇండియా ఉపఖండానికి వెళ్ళేసరికి అదిలో అనుకున్నదానికి అక్కడి పరిస్థితులు విరుద్ధంగా వున్నవని, కాశ్మీర్‌రంగంలో పాకిస్థాన్ సైనికదళాలు పోరాడుతూ వున్నవని వివరిస్తూ సీనార్ అల్ఫ్రెడో లొజానో ఇంకా ఇలా అన్నాడు:

"కాశ్మీర్ రంగంలో పాకిస్థాన్ సేనలుకూడా పోరాడుతూ వుండడంచేత, నిర్దిష్టమైన గమ్యం వరకు యుద్ధవిరమణ సంధిని ముందు అమలు జరపడం అత్యవసరమని కమిషన్ భావించింది శాంతియుత వాతావరణం ఏర్పడినదే ఇరు ప్రభుత్వాలతోను సమాలోచనలు జరపడం కష్టతరం కాగలదన్న అభిప్రాయమే దీనికి కారణం

"ఈవిషయమై ఒక సమాధానాన్ని చేకూర్చడానికిగాను గల అవకాశాలన్నింటిద్వారా ప్రయత్నించినపిమ్మట, కాశ్మీర్ సంఘటనలను గురించి చారిత్రాత్మక వివరాలతో భద్రతా సంఘానికి తాత్కాలిక నివేదికను సమర్పించడానికి కమిషన్ యూరోప్‌కు తిరిగి వచ్చింది. పారిస్‌లో వున్న ఇండియా, పాకిస్థాన్ ప్రతినిధి వర్గాలను కాశ్మీర్ కమిషన్ కలుసుకున్నప్పుడు సుహృద్భావపూరిత వాతావరణం దానికి గోచరించింది.

"రాయబారాలను జరపడంలో ఇరుపక్షాలవారు ప్రదర్శించిన స్నేహపూర్వక వైఖరికి కమిషన్ చాలా సంతసించింది.

(మిగతా 6 వ పేజీలో)

చైనా కొత్త ప్రధాని

సన్‌ఫో నియామకం

నాన్‌కింగ్, నవంబర్ 26 —

ఇటీవల రాజీనామా చేసిన వాంగ్‌వెన్‌హావో స్థానే జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ సన్‌ఫోను చైనా కొత్త ప్రధానిగా నియమించాడు.

సన్‌ఫో చైనా లెజిస్లేటివ్ యువాన్ అధ్యక్షుడు

ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: మచిలీపట్టణము

స్థాపితం: 1923

రజితోత్సవ సర్టిఫికేట్ల విడుదల

బ్యాంకుయొక్క రజితోత్సవ సందర్భమున బ్యాంకువారు మూడు సంవత్సరముల సర్టిఫికేట్లను యీ క్రింది రెండు తరగతుల వారీగా 20-11-48 వ తేదీనుండి 20-5-49 వరకు జారీచేయుటకు నిశ్చయించినారు.

ప్రస్తుతము చెల్లించవలసిన మొత్తము	మూడు సంవత్సరముల అనంతరం తీసుకొను మొత్తము
రు. 450	రు. 500
రు. 900	రు. 1,000

తదితర వివరములే ఆఫీసునందైననూ తెలుసుకొనవచ్చును.

త్యాగరాయనగర్ ఆఫీసు: 81/82, పాండీ బజారు. మద్రాసు బ్రాంచి: 378, ఎస్ప్లనేడ్. మైలాపూరు ఆఫీసు: 49, కచేరీ రోడ్డు.

ఉత్తర సర్కారులందంతటనూ, ఒరిస్సా రాష్ట్రములోను మా ఆఫీసులు కలవు.

వారణాశి కృష్ణమూర్తి,
ఎం. ఏ. బి. కాం., యఫ్. ఆర్. ఇ. ఎస్. ఎ. ఐ. ఐ. బి. జనరల్ మేనేజర్.

నికార్సైనట్టియు, మితవ్యయకారియైన కారు

వెంటనే విడుదలకు ఆర్డర్లు "బుక్" చేయుచున్నాము



ఈ క్రింది వారిని కలుసుకొనుడు:

ది యూనియన్ కంపెనీ (మోటార్సు) లిమిటెడ్

బ్రాంచీలు:—బెంగుళూరు, ఉదకమండలము :: మౌంట్‌రోడ్డు, మద్రాసు.

తెలుగు సినిమా
డిశంబరు సంచిక
5 వ తేదీలోగా వెలువడుతుంది

ఎస్. వరలక్ష్మి జీవిత కథ. నాటకం (ప్రశ్న జవాబు). హెచ్. ఎం. రెడ్డిగారి జవాబులు. "ద్రోహి" చిత్రం సమీక్ష. కపిలం కాశీపతి, ముంటూరి వెంకటేశ్వరరావుగార్ల వ్యాసాలు. ఇంకా వివిధ విషయాలు. దక్షిణాది (తారల) ముఖచిత్రం. ఆర్టు ప్లేట్సుతో డిశంబరు సంచిక 5 వ తేదీలోగా వెలువడుతుంది.

ఆర్టు కాగితం దొరకనందున కొన్ని ఫారాలు తక్కువరకం కాగితంమీద ప్రింటు చేయక తప్పింది కాదు. అందుకుగాను పేజీలు 48 నుంచి 60 కి పెంచాము.

విడిప్రతి 0-9-0. సం|| చందా రు. 6-0-0. అర్ధ సం|| చందా రు. 3-8-0

మేనేజరు:
తెలుగు సినిమా,
బ్రాడీపేట . . . మద్రాసు.

"జీవనచిత్ర ఆత్మకథలు" - నర్సీపట్నం - వి. జిల్లా
"నాకు నర్సీపట్నంలో మెయిను రోడ్డులో గల రెండు అంతస్థుల భవనము, కాళీస్థలము, నూతితోసహా అమ్ముటకు సిద్ధముగా యున్నాను. ఎవరయినా కొనదలచినవారు ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకోవచ్చును."
యం. కృష్ణమూర్తి, నర్సీపట్నం.

దేశగౌరి వనితా జీవక్ గర్భాశయ క్షయరోగ నివారిణి
అన్ని మందుల షాపులలోను విక్రయించబడును
ధర బుడ్డి 1 కి రు. 1-12-0
దేశాయి బ్రదర్సు, మద్రాసు-3

కుష్ఠు ★ బొల్లి
వస్తైతా మేహవ్రణం, తెగ, నవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స; క్యాటలాగు ఉచితం. వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

నెరసిన వెంట్రుకల ఔషధము
తలకు పూయుటకు మాత్రమే. నెరసిన వెంట్రుకలను మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచెమై యుండిన రు. 2-8-0 మిక్కుటమై యుండిన రు. 3-8-0 పూర్తిగా యుండిన రు. 5.
గమనించుడు:— ఇది మెదడుకు, కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.
KESH RANJAN AUSHADHALAYA,
P. O. [illegible] (Burdwan).

చలన చిత్రాల విడిది
మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావన

మద్రాసు, నవంబర్ 26—
చలన చిత్రాల విడిది విషయంలో ప్రభుత్వం తెలియచేసుకొన్న నిర్ణయం గురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించబడింది. శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. వి. ఆదిత్యన్ ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి శ్రీ టి. ఎస్. అవినాశిలింగంచెట్టియార్ సమాధానం చెబుతూ, ప్రస్తుతం ఫిలిం విడివిపై ఎట్టినిశ్చయాలు తేలవు. కొన్నింటిని విడించే విషయమై ఇప్పుడు ఆలోచన జరుగుతున్నదని అన్నారు. తాను చెప్పదలచుకొన్న నిర్ణయాలకు దక్షిణభారత ఫిలిం వాణిజ్యమండలివారు అంగీకరించారని వెల్లడించారు.

శ్రీ ఆదిత్యన్: ఈ విషయంలో మీరు ఇండియా ప్రభుత్వంతో సంప్రదించారా?

మంత్రి: లేదు

అనుబంధ ప్రశ్నలకు జవాబులిస్తూ ఫిలిం సెన్సారు బోర్డువారితో సమాలోచించామని తెలియజేశారు. మూడు లేక మూడున్నర గంటలకన్నా ప్రదర్శించబడే చిత్రాలను చూపించడం కంటికి శ్రమ ఎక్కువవుతుందని, ప్రజారోగ్య దృష్ట్యా అంత నిడివిలేకుండా చేసే విషయమై యోచిస్తున్నామని వివరించారు. ఫిలింపడిని దాదాపు 13,000 లేక 14,000 అడుగులవరకు ఉంచవచ్చునని ప్రభుత్వం భావిస్తున్నదని వెల్లడించారు.

అంతకు పూర్వం శ్రీ టి. పురుషోత్తం అడిగిన ప్రశ్నకు సమాధానంగా తూర్పుగోదావరి జిల్లాలో [illegible] పెర్లు [illegible] పరిశ్రమల మంత్రి సీతారామరెడ్డిగారు అందజేశారు.

రాజాజీ జన్మదినోత్సవం
శ్రీ కామరాజనాడార్ విజ్ఞప్తి

మద్రాసు, నవంబర్ 25—
శ్రీ కె. కామరాజనాడార్ అధ్యక్షతన తేనాంపేట కాంగ్రెస్‌హౌస్ మైదానంలో "రాజాజీ జన్మదినోత్సవ సంఘం" సభ్యులు సమావేశమై రాజాజీ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా 1948 డిసెంబర్ 8 వ తేదీని సభలు జరపాలని, ఆలయాలలో ప్రార్థనలు జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో దేశ ప్రజలందరూ అత్యంత ఉత్సాహంగా ఈ జన్మదినోత్సవాన్ని జరపాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 27, శనివారం

ఆదేశత్రయం

గడచిన మూడు రోజులలో సర్వస్వతంత్ర భారత ప్రజాస్వామిక ప్రభుత్వ విధానాలు ధరించదగు రూపాలను గురించి రాజ్యాంగ పరిషత్తు కింది మూడు ముఖ్యాదేశాల నిచ్చింది.

ఒకటి: దేశం మొత్తంలో సంపూర్ణంగా మద్యనిషేధాన్ని సాధించాలి.

రెండు: గోసంపదను కాపాడాలి.

మూడు: న్యాయ విచారణను, కార్యనిర్వాహకశాఖనుంచి రాష్ట్రాలలో నేమి, సంస్థానాలలో నేమి పూర్తిగా విభజించాలి.

మద్యపాన నిషేధం యావద్భారత ప్రజానీకం చిరలక్ష్య మనడం నిర్వివాదం.

హిందూమతంవలె ఇస్లాం కూడా మద్యపానాన్ని నిరసిస్తుంది. హిందూ సంఘంవలె ముస్లిం సంఘంకూడా మద్యపానాన్ని ఏవగించుకుంటుంది.

బ్రిటిష్‌వారి పరిపాలనకు పూర్వం భారతదేశంలో మద్యపానం లేకపోలేదు గాని, అప్పటిలో దాని వ్యాప్తి పరిమితం. అది బహుళ వ్యాప్తి గాంచింది బ్రిటిష్‌వారి చల్లని పరిపాలనలోనే.

అంతకు ముందుకంటె విద్య తగ్గింది; విజ్ఞానం తగ్గింది; ఆరోగ్యం తగ్గింది; ఆయుస్సు తగ్గింది. ఇవన్నీ తగ్గినా, త్రాగుడు పెరిగింది. బ్రిటిష్ పరిపాలన ఎంత క్రూరమైనదో, ఎంత హేయమైనదో ఈ ఒక్క విషయమే నిరూపించడం లేదా?

మద్యపానాన్ని ప్రోత్సహించడంలో బ్రిటిష్‌వారి ఉద్దేశం కేవలం అబ్కారీ ఆదాయంతో ప్రభుత్వం బొక్కసాన్ని నింపుకొనడమే కాదు; శారీరకంగా, మానసికంగా, నైతికంగా భారతజాతి పతనాన్ని సాధించి, కలకాలం దాన్ని బానిసజాతిగా మిగల్చడం కూడా.

ఈ విషయాన్ని గాంధీజీ గుర్తించగలిగినందునే, స్వాతంత్ర్య సాధన కృషిలోనేమి, జాతీయ పునర్నిర్మాణ కార్యప్రణాళికలోనేమి ఆయన మద్యపాన నిషేధాన్ని ఒక ప్రముఖ విషయంగా చేశారు.

అందుచేత పూర్తి మద్యనిషేధం సర్వస్వతంత్ర భారత ప్రజాస్వామిక ప్రభుత్వ విధానం కావలెననడంలో ద్వివిధాభిప్రాయాలకు తావేలేదు.

కాగా, గోసంపద రక్షణ జరగవలెనని ఆదేశించడం కూడా హర్షించవలసిన విషయమే.

వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా గల భారతదేశానికి గోసంపద రక్షణ ముఖ్యావసరమని వేరుగా చెప్పవలసిన పని లేదు.

కాని, నూతన రాజ్యాంగ విధానంలో ఒక ఆదేశంగా పేర్కొనడానికి మారుగా, అన్యవిధాల దీన్ని సాధించడం ఉత్తమమైవుండేదేమో!

హిందువులు గోవును "మాత"గా భావిస్తారు. దానిపట్ల అట్టి భక్తిభావం మహమ్మదీయులకు లేదు. ఈ దృష్టిభేదం ఉభయ సంఘాలకు కొన్ని సందర్భాలలో సంఘర్షణ కారణ మౌతున్నదికూడా.

అందువల్ల మతవిభేదాలతో తనకు ప్రసక్తి లేదని ఉద్ఘాటిస్తున్న భారత రాజ్యాంగవిధానంలో హిందూ దృక్పథానికి స్థాన మివ్వబడినదనే విమర్శకు అవకాశ మివ్వడం తగునా?

"హిందువులకు గోవధ బాధాకరమైతే, దాన్ని మనమే స్వచ్ఛందంగా ఎందుకు మానివెయ్యరాదు?" అని ఈమధ్యనే ఒక ముస్లిం నాయకుడు ప్రశ్నించాడు. ఈ వైఖరిని ప్రబల నిష్పక్షంద్వారా మన లక్ష్యాన్ని సాధించడం అధిక వాంఛనీయమా? లేక, నిర్బంధంద్వారా దాన్ని సాధించడం అధిక వాంఛనీయమా?

పోతే, న్యాయవిచారణ, కార్యనిర్వాహక విభాగాలను విడదియ్యడం భారతజాతికి ఈనాటి లక్ష్యం కాదు. జాతీయ స్వాతంత్ర్య లక్ష్యంకంటె ఇదే పురాతనమైనది; జాతీయ సంస్థ (కాంగ్రెస్) కంటె కూడా ఇదే పురాతనమైనది. అందువల్ల జాతీయ స్వాతంత్ర్య లక్ష్య సంసిద్ధి తర్వాతనైనా దీన్ని సాధించకపోయినా, లేక, దీన్ని సాధించడంలో విలంబన చేసినా, అది క్షంతవ్యం కాదు.

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం లోకి వచ్చిన పిదప, న్యాయవిచారణ శాఖపై ప్రభుత్వ నిర్వాహకులు అధికారాన్ని ఎందుకు కోల్పోవాలనే భావం కొందరు కాంగ్రెస్‌వారిలోనే పొడసూపక పోలేదు. (మద్రాస్ ప్రధానిగా శ్రీ రాజగోపాలాచారిగారు చేసిన ప్రకటన ఇందుకు ఒక తార్కాణం).

కార్యనిర్వాహక వర్గమే న్యాయ విచారణ శాఖపై అధికారాన్ని చెలాయిస్తే, అది పౌరస్వత్వాలకు గొడ్డలిపెట్టు కాదా?

ఏమైనా, ఈ న్యాయవిచారణ శాఖపై కార్యవర్గం పెత్తనాన్ని సహించరాదని రాజ్యాంగ పరిషత్తు స్పష్టం చేయడం ముదావహం కాదా?

1 వ పేజీ తరువాయి

అట్లీ వివరణ

మరి తమ విధానాన్ని త్వరితో స్పష్టపరచగలవని మనకు తెలియవస్తున్నది."

చర్చిల్ విమర్శ

ప్రతిపక్ష నాయకుడు చర్చిల్ యిలా అన్నారు:

"ప్రభుత్వ చర్యతో ప్రతిపక్షంవారు ఏవిధంగా కూడా ఏకీభవించడంలేదు. కామన్‌వెల్తులో వుంటే రాగల ప్రయోజనాలను దక్షిణ ఐర్లెండు అనుభవిస్తూ వుండడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతిస్తూ, అది తన విధిని నిర్వర్తించకపోవడానికి అంగీకరిస్తూవుంది.

"ప్రస్తుత ప్రభుత్వంగాని, మరొక ప్రభుత్వంగాని ఐర్లెండు సందర్భంలో చెయ్యగల ఏర్పాట్లకు ఎట్టి సూత్రం వుండదు. ఏ యితర దేశం విషయంలోను ఇదివరలో ఈ విధంగా జరిగిన ఉదాహరణ అయినా కానరాదు."

"ఇప్పుడు దక్షిణ ఐర్లెండు బ్రిటన్‌తో తన తుది సంబంధాన్ని త్రెంచుకొనడం చేత, ఉత్తర ఐర్లెండు పరిస్థితిని కాపాడే పూచీ మనపై ఎక్కువగా వుంది" అని చర్చిల్ అంటూవుంటే ప్రతిపక్షంవారు హర్షధ్వానాలు చేశారు.

చర్చిల్ ఇంకా యిలా అన్నారు:

"బ్రిటన్‌తో, కామన్వెల్తుతో ఉత్తర ఐర్లెండు సంబంధబాంధవ్యాలు ఏవిధంగానైనా బలహీనపరిచే ప్రభుత్వపు నియమం మార్పు చెయ్యగలదని నేను అనుకోలేను.

"బ్రిటిష్ పార్లమెంటులో దక్షిణ ఐర్లెండు సందర్భంగా ప్రతిపాదించబడగల బిల్లుపట్ల మేము స్వతంత్రంగా వ్యవహరించగల హక్కు అట్టే పెట్టుకుంటున్నాము"

ప్రధాని అట్లీ సమాధానమిస్తూ యిలా అన్నారు:

"ఉత్తర ఐర్లెండుతోగల సంబంధబాంధవ్యాలలో చట్టరీత్యా ఎట్టిమార్పులు లేవు. ఒకటి, రెండు వ్యత్యాస విషయాలను స్పష్టం చేసుకోవలసిన అవసరం వున్నప్పటికీ, ఉత్తర ఐర్లెండు సందర్భంగా వెంటనే శాసనం చెయ్యవలసిన అవసరం వున్నదని అనుకోను.

"ఇతర కామన్వెల్తు రాజ్యాలతోకూడా సంప్రదించిన పిమ్మట దక్షిణ ఐర్లెండు సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వం ఈ పరిస్థితులలో ఉత్తమమని తోచిన విధానాన్ని ప్రకటించింది. ఇంతకంటె ఉత్తమమైనదాన్ని మిస్టర్ చర్చిల్ సూచిస్తే తప్ప దీనిని ఆయన అంగీకరిస్తూ హుందాతనాన్ని ప్రదర్శించవలసింది."

ప్రభువుల సభలో విమర్శ

ప్రభువుల సభలో ప్రతిపక్ష నాయకుడు శాలిస్బరీ ప్రభువు, దక్షిణ ఐర్లెండు సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

దక్షిణఐర్లెండు సందర్భంగా ప్రధాని అట్లీ ప్రకటించిన బ్రిటిష్ విధానం ఫలితంగా, రాజ్యాంగంలో ఇదివరకులేని ఒక కొత్త పరిస్థితి యేర్పడినట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేంకర్ వైకెన్ వ్రాస్తున్నారు.

కామన్వెల్తులో లేకుండా ఐర్లెండువలెనే ప్రయోజనాలను పొందాలని మరొకరాజ్యం కోరిన పక్షంలో అది ఒక సమస్య కాగలదని ఈ క్రింది విధంగా వ్రాశారు:

"త్వరలో రిపబ్లిక్‌గా ప్రకటించవలసివచ్చిన ఇండియా కూడా ఈ మార్గాన్ని అనుసరిస్తుందని, దానికి అవకాశం యేర్పడ్డదని చాలామంది భావిస్తున్నారు. అయితే, ఆంతరంగికంగా, ఆర్థికంగా ఇండియా పరిస్థితి వేరు."

న్యాయ, కార్యవర్గశాఖల విభజన:
రాష్ట్రాలలో, సంస్థానాలలో విధిగా జరగాలని రాజ్యాంగపరిషత్తు ఆదేశం

న్యూఢిల్లీ, నవంబర్ 25....
రాష్ట్రీ, సంస్థాన ప్రభుత్వాలలోని న్యాయ, కార్యనిర్వాహక శాఖలను విభజించడానికి తగు చర్యలు తీసికోవాలని నిర్దేశించె కొత్త నిబంధనను ప్రభుత్వ విధాన స్వరూప నిర్ణయసూత్రాలలో పొందుపరచడానికి నేడు జరిగిన రాజ్యాంగ పరిషత్తు సమావేశం ఆమోదించింది.

మొదమొదట డాక్టర్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదనలో, ఈ సంస్కరణ 3 సంవత్సరాలలోగా జరగాలని నిర్దేశించబడింది. కాని, ఈ సంస్కరణను వేగంగా అమలు జరిపే నిమిత్తం, కాలపరిమితిని విధించకుండా వుండడం సముచితమని చెబుతూ డాక్టర్ అంబేద్కర్ తన ప్రతిపాదనకు నేడు తనే ఒక సవరణ ప్రతిపాదించారు.

ఆయన ఇలా వాదించారు:

"ఈ సంస్కరణ ఇన్ని సంవత్సరాలలోగా జరగాలని కాలపరిమితిని విధించినట్టయితే, దక్షిణం దానిని అమలుపరచడానికి ప్రభుత్వాలు చర్య తీసికోకపోవచ్చు. కొన్నికొన్ని రాష్ట్రాల విషయంలో ఈ వ్యవధి చాలకపోవచ్చు కూడా. సమస్యమైన పరిపాలనా వ్యవస్థఉన్న రాష్ట్రాలలో అయితే ఈ వ్యవధి సరిపోతుంది కాని, మూడు సంవత్సరాలలోగా ఈ సంస్కరణను అమలుపరచడం సంస్థాన ప్రభుత్వాలకు మాత్రం సాధ్యం కాకపోవచ్చు. అందువల్ల, సాధ్యమైనంత త్వరలో ఈ సంస్కరణను అమలుపరచాలని నిర్దేశించే ఒక నిబంధన నమూనా రాజ్యాంగపు ముసాయిదాలో పొందుపరచబడితే వీలైనట్లు సంస్కరణ త్వరగా అమలు జరుగుతుంది. లేనిచోట కొద్దిగా విలంబన జరగవచ్చు కాని, ఆ న్యాయమైనవిబంధన రాజ్యాంగంలో వున్నంతవరకు సంస్కరణవిషయంలో అనవసరంగా విలంబన జరగడానికి ఆస్కారంవుండదు."

డాక్టర్ అంబేద్కర్‌ను మిస్టర్ సిధ్వా బలపరుస్తూ, న్యాయ కార్యనిర్వాహక శాఖల విభజన జరిగి తీరాలనే ప్రాథమికసూత్రం ఈ సవరణ మూలంగా మారబోవడంలేదని వక్కాణించారు.

పండిట్ కుంజ్రూ సవరణను ప్రతిఘటిస్తూ ఇలా అన్నారు."

"సాధ్యమైనంత త్వరలో ఈ సంస్కరణ అమలు జరగాలని ఇండియా ప్రభుత్వం కాంక్షిస్తున్నట్టు తోచదు. తీరా ఈవిషయమై రాజ్యాంగ పరిషత్తు చర్చించి పూనుకొన్నప్పుడు, [illegible] విషయంపై అధికారాన్ని రాష్ట్రసంస్థాన ప్రభుత్వాలకు ఇస్తూ డాక్టర్ అంబేద్కర్ ఒక సవరణను ప్రతిపాదించడం [illegible]. ఈ సంస్కరణ విషయంలో ప్రభుత్వానికి అంత పట్టుదల లేదేమోనని అనిపిస్తున్నది.

ఇటువంటి సవరణను ఆమోదించినట్టయితే, ఈ సంస్కరణ అంత ఆవశ్యకమైనది కాదు కాబోలని అధికారి, అనధికారి వర్గాలవారు తలపోయ్యడం సహజం'.

పండిట్ కుంజ్రూకు నెహ్రూ సమాధానం

అంతట పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ పండిట్ కుంజ్రూ ప్రస్తావించిన కొన్ని విషయాలకు తాను సమాధాన మివ్వవలసి వున్నదని అన్నారు. ఆయన ఇలా చెప్పారు:

"రాజ్యాంగ పరిషత్తులో ప్రతివిషయాన్ని ఇండియా ప్రభుత్వమే ప్రతిపాదించేస్తున్నదని, ఎవరూ భ్రమపడకూడదు. రాజ్యాంగపరిషత్తు వ్యవహారాలలో ప్రభుత్వ సభ్యులు విశేషంగా శ్రద్ధ కనబరచేమాట నిజం. సాధ్యమైనంతవరకు తన అభిప్రాయాలను ప్రభుత్వం రాజ్యాంగ పరిషత్తుకు తెలియజేస్తూనేవుంటుంది. కొన్ని విషయాలను వాటి ప్రాముఖ్యాన్నిబట్టి తెలియజెయ్యకపోనూ వచ్చు.

"కాలపరిమితి నిబంధనను సవరించినందుకు, పండిట్ కుంజ్రూ ప్రభుత్వానికి దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారు. ఇది సరికాదు. కొంతమంది ప్రభుత్వ సభ్యులు, ఈ సవరణ అనవసరమని భావించవచ్చును. కాని, ఇండియా ప్రభుత్వం మాత్రం ఈ సవరణను తక్షణమే అమలుపరచాలనే కాంక్షిస్తున్నది. వ్యక్తిగతంగా ప్రశ్నిస్తే అసలు ఈ సంస్కరణకు మూడు సంవత్సరాల వ్యవధికూడా అవసరం లేదని నా అభిప్రాయం. కాని, రాష్ట్రీ సంస్థాన ప్రభుత్వాల వీలు బాధ్యను పరిశీలించి, తగునిబంధనలను పొందుపరచడం యుక్తం. కాలపరిమితిని విధించకుండా వున్నట్లయితే, రాష్ట్రాలలో శీఘ్రంగాను, సంస్థానాలలో కొద్దిగా ఆలస్యంగాను ఈ సంస్కరణ అమలు జరుగగలదని నా విశ్వాసం."

శ్రీ బక్షీ టేక్ చంద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ సంస్థ నెలకొల్పబడక పూర్వమే—1861 లోనే న్యాయ, కార్య నిర్వాహకశాఖల విభజన జరగాలని, ఇంతవరకు ఈ సంస్కరణ జరగకపోవడం శోచనీయమనీ చెప్పారు.

శ్రీ యుధిష్ఠిరమిశ్రకూడా మాట్లాడిన పిమ్మట, డాక్టర్ అంబేద్కర్ సవరణను రాజ్యాంగపరిషత్తు ఆమోదించింది.

పర్వతాలు, మసీదులను, దేవాలయాలను, ఆయా మతవర్గాలకు చెందిన శ్మశానాలను ప్రభుత్వము రక్షించాలని కోరుతూ మిస్టర్ మహమ్మద్ తమీర్ రాజ్యాంగపు ముసాయిదాకు ఒక సవరణ ప్రతిపాదించారు. కాని, అది వీగిపోయింది.

అనంతరం, ప్రపంచ శాంతిస్థాపనకు, వివిధ దేశాలమధ్య సుహృద్భావ సంబంధబాంధవ్యాలను నెలకొల్పడానికి ఇండియా కృషి చెయ్యగలదన్న నిబంధన నొకదానిని డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించారు. దీనిపై కొంత చర్చ జరిగింది.

వసుధైక ప్రభుత్వం

అంబేద్కర్ ప్రతిపాదనకు హెచ్. వి. కామత్ చేసిన కొన్ని సవరణలు ఆమోదించబడ్డాయి. తీర్మానం ఇంకా [illegible] ఈయన ఈ సవరణలను చేశారు.

వసుధైక ప్రభుత్వ స్థాపనకు ఇండియా ముఖ్యమైన పాత్ర వహించగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

ఈ ప్రతిపాదన జరుగుతూ మరొకదానిని ఆమోదించాలంటూ ప్రొఫెసర్ కె. టి. షా చేసిన సవరణ వీగిపోయింది.

కార్మికుల ప్రతిపత్తి

కార్మికుల ప్రతిపత్తి గురించిన సూత్రానికి మరొక క్లాజు చేర్చాలని సేఠ్ దామోదర్ స్వరూప్ చేసిన ప్రతిపాదన ఆమోదించబడలేదు. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులు పాల్గొను వృద్ధికి ప్రభుత్వం పాటుపడాలని, కార్మికులకు కనీసపు సాంఘిక హక్కులు గుర్తించబడాలనే అంతర్జాతీయ సూత్రాన్ని ప్రభుత్వం ఆదరించాలని దామోదర్ స్వరూప్ ఈ క్లాజులో పేర్కొన్నారు.

దామోదర్ స్వరూప్ ప్రతిపాదనను [illegible] విమర్శించారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వాన్ని ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నించాలని బి. ఎమ్. గుప్త సూచించగా, దానిని అనంతశయనం అయ్యంగారు ఒక సవరణ ప్రతిపాదనలో చేర్చారు. ఇది తీర్మానంలో చేర్చబడింది.

ప్రపంచ ప్రజాశక్తి ప్రసక్తి తెచ్చి, దానిలో ఒకటి, రెండు ముఖ్యసూత్రాలు లేవని అయ్యంగార్ అన్నారు. ఇవి లేనికారణంచేతనే పెద్ద రాజులవారు పీడించబడుతున్నారని విమర్శించి మొండితేట్లు ఒకరాజ్యంనుంచి ఇంకొక రాజ్యానికి అప్పగించబడుతున్నాయనీ, అందువల్లనే హాలెండ్ ఇండొనీసియాను, ఫ్రాన్సు ఆఫ్రికా ఆసియాలలోని భాగాలను గుప్పిటలో పెట్టుకొగలిగాయని ఉదహరించారు.

అంతర్జాతీయ వివాదాలు మధ్యవర్తిత్వంద్వారా పరిష్కారం కాకపోతే బలప్రయోగం చెయ్యవలసిందేనని మహవీర్ త్యాగి అన్నారు.

ఇంకా యిలా అన్నారు:

"ప్రపంచశాంతి నెలకొనాలని ఇండియాకోరిక. అయితే, ఆయుధ బలంకలిగి, బల ప్రయోగం చెయ్యగల పరిస్థితిలో వున్నప్పుడే దాని మాటను వినడం జరుగుతుంది"

అయ్యంగార్, కామత్, సుబ్బరాయన్‌లు ఏదొలను మార్చాలని చేసిన సవరణ, ప్రతిపాదనలతో అంబేద్కర్ తీర్మానం ఆమోదించబడింది.

పిమ్మట ప్రాథమిక హక్కుల సూత్రంగురించి చర్చ జరిగింది. "స్టేట్" అంటే ఇండియా ప్రభుత్వం, పార్లమెంటు అనే అర్థం స్ఫురించేలాగ దానికి ముందు చేర్చాలని డాక్టర్ అంబేద్కర్ ప్రతిపాదించారు.

ప్రభుత్వం జాతి, మత, కుల వివక్షతతో ఎట్టి దమనం చెయ్యరాదనే ఒక క్లాజును చేర్చాలని లోకనాథమిశ్రా అన్నారు.

పిమ్మట, సభ రేపటికి వాయిదా వెయ్యబడింది

కాంగ్రెస్ సేవాదళం రజతోత్సవం
డిసెంబర్ 27 వ తేదీని

న్యూఢిల్లీ, నవంబర్ 26—
కాంగ్రెస్ సేవాదళం రజతోత్సవం డిసెంబర్ 28 వ తేదీని జరుగుతుంది. ఈ సందర్భంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శంకరరావుదేవ్ ఒక ప్రకటనచేస్తూ కాకినాడలో కాంగ్రెస్ మహాసభ జరిగిన సమయంలో 1923 డిసెంబర్ 27 వ తేదీని పండిట్ నెహ్రూ అధ్యక్షతను జరిగిన ప్రథమ అఖిలభారత వాలంటీర్ల మహాసభలో ఈ సేవాదళం ప్రారంభించ బడినది. వచ్చే నెలకు ఈ దళం ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తి కొంటుంది. కనుక సేవాదళంతో పాటు సర్వులందరూ ఈ ఉత్సవాన్ని జరపాలి."

మద్రాసు హైకోర్టు కొత్త జడ్జి
శ్రీ విశ్వనాథశాస్త్రిగారిచే ప్రమాణస్వీకరణ

మద్రాస్, నవంబర్ 26—
మద్రాసు హైకోర్టు జడ్జీగా నియమించబడిన శ్రీ ఎ. ఎ. విశ్వనాథశాస్త్రిగారిచే, నేడు ప్రధాన న్యాయమూర్తి తమ ఛేంబర్‌లో ప్రమాణం చేయించారు. తరవాత శ్రీ శాస్త్రిగారు, ఎనిమిదవ కోర్టుకు హాజరై కొన్ని సివిల్ రివిజన్ పిటిషన్లను కొన్ని అపీళ్ళను పరిష్కారం చేశారు.

మూసీ నది పొంగు
హైదరాబాదులో ఆస్తి నష్టం

హైదరాబాద్, నవంబర్ 25—
గడచిన రెండురోజులలోను కుండపోత వర్షం కురిసిన కారణంగా హైదరాబాద్ నగరంలోని మూసీనది పొంగింది. నదికి అనుకొని గ్రామాలు నివసిస్తున్న పెక్కుగుడిసెలు కూలి పోయినవి.

ఉదయపూర్, నవంబర్ 25—
శ్రీ వి. పి. మీనన్ (ఇండియా ప్రభుత్వం సంస్థానాలశాఖ కార్యదర్శి) నవంబర్ 28 వ తేదీని ఉదయపూరుకు రానున్నారు. ఆయన రాజస్థాన్ యూనియన్ రాజప్రముఖునితోను [illegible] కమిషనర్‌తోను అఖండ రాజస్థాన్ నిర్మాణం విషయమై చర్చించనున్నారు.

బహుభార్యాత్వ నిషేధం బిల్లు
మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో శ్రీ రంగారెడ్డిగారి ప్రతిపాదన

మద్రాసు, నవంబర్ 26 —
హిందూ బహుభార్యాత్వ నిషేధ బిల్లును శ్రీ ఎన్. రంగారెడ్డిగారు నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. (ఈ బిల్లును శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా, దానిని అసెంబ్లీ ఆమోదించిన సంగతి పాఠకులకు తెలిసినదే). నేటి కౌన్సిల్ సమావేశానికి శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎన్. రంగారెడ్డిగారు ఈ బిల్లును గురించి సభ్యులు చర్చించాలని ప్రతిపాదిస్తూ, ఈ బిల్లులో బహుభార్యాత్వ నిషేధం, వివాహవిచ్ఛేదానికి హక్కులు సంబంధించిన ఏర్పాట్లను వివరిస్తూ ఇలా అన్నారు:

"కాలం మారిపోయింది. కాబట్టి, ప్రస్తుత ప్రాయానికి అనుగుణంగా న్యాయ సిద్ధాంతాలు కూడా మార్పు చెందుతుంటాయి. వివాహవిచ్ఛేదమనే దురాచారం విషయంలో మనం పాశ్చాత్యులను అనుకరించినట్లౌతుందని కొందరు వాదించవచ్చు. మన దేశంలో ప్రాచీన కాలంలోకూడా విడాకులు ఇచ్చే సాంప్రదాయం వుండేదని చెప్పగలను. హిందువులలో ఎనిమిదిరకాల వివాహ పద్ధతులు కలవు. వాటిలో నాలుగు పద్ధతులు ఆమోదింపబడినవి. ఈ నాలుగు పద్ధతులలో విడాకులివ్వడానికి ఏర్పాటు కలదు.

"హిందూ ధర్మశాస్త్రంలో విడాకులిచ్చే సూత్రాన్ని చేర్చడానికి సభవారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. విడాకులిచ్చే ఏర్పాటుచేస్తే, ఇక అందరూ అదేపనిగా అవలంబిస్తారని, దానిమూలంగా కుటుంబ సౌఖ్యం ధ్వంసమైపోతుందని, [illegible] తగ్గిపోతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇస్లాము ధర్మశాస్త్రంలో కూడా విడాకులివ్వడానికి ఏర్పాటు కలదు. అయితే ముస్లిములలో ఎంతమంది విడాకులిచ్చారు? నాకు తెలిసినంతవరకు చాలా తక్కువమంది విడాకులిచ్చినట్లు కనిపించదు. విడాకులివ్వడానికి ఏర్పాటు వున్నంతమాత్రాన అందరూ విడాకులిచ్చుకొని అనేకమైపోతారని భావించడం తప్పు. తరతరాలనుంచి కొంతమంది విడాకులిచ్చే వీలు పెట్టబడినది. భార్యవేరుగా జీవించడానికి భరణం ఇచ్చే సూత్రాన్ని ఆమోదించవచ్చును. ఇక విడాకులిచ్చే సూత్రాన్ని ఆమోదించడానికి అభ్యంతరమేమిటి? విధవా పునర్వివాహచట్టం వున్నది. ఇది హిందూస్త్రీల క్షేమాన్ని పురస్కరించుకొని సదుద్దేశంతో చేయబడినది. [illegible] యువతులను వృద్ధులకిచ్చి వివాహాలు చేయుటం జరిగినప్పుడు, భర్త అనారోగ్యానికి మూలంగానో, ఇతరకారణాల మూలంగానో భార్యలు వివాహం చేసుకున్న సౌఖ్యం అనుభవించ లేకపోయినప్పుడు, అట్టివారికి ఈ బిల్లు సదుపాయం చేస్తుంది. స్త్రీలు వివాహ సౌఖ్యాన్ని అనుభవించడానికి వారికి ఇలాగ విడాకులిచ్చే హక్కు వుండడం అత్యవసరం. విడాకులిచ్చే సాంప్రదాయం పూర్వ కాలంలోకూడా వున్నప్పటికీ, ఆ హక్కును ఎవరూ ఆచరణలో పెట్టివుండలేదు

"ఇదివరకు [illegible] పూర్వం వారికి వివాహాలు చేయుటకపోయిన తల్లిదండ్రులు 'శారదాచట్టాన్ని' వరప్రసాదంగా భావించారు. అవిధంగానే ఈ బహుభార్యాత్వ నిషేధం బిల్లును కూడా ప్రజలు కృతజ్ఞతతో హర్షిస్తారు.

"ఈ బిల్లు అమలులోకి (2) వ క్లాజు ప్రకారం అమలులోకి రాబడానికి పూర్వం భర్త పునర్వివాహం చేసుకున్నట్లయితే, ఆ భార్య తన వివాహాన్ని రద్దు చేసుకోవడానికి హక్కు కలుగుతుంది. ఈ బిల్లును అమలుపరిచేవారుకూడా బిల్లు అమలుజరగడానికి పూర్వం జరిగిన సంబంధాలకు దీనిని వర్తింపచేయడం వాంఛనీయం కాదంటున్నారు. పరిస్థితి, ఉత్తరోత్తరం గావి భార్య ఎన్నడూ విడాకులివ్వడానికి పూనుకోదు కాని, ఎవరికైనా వాస్తవంగా ఈ విషయంలో చిక్కు వచ్చినప్పుడు, సౌకర్యం పొందడానికి బిల్లులో ఏర్పాటు వుండాలి. కాబట్టి, సభవారు ఈ బిల్లును ఏకగ్రీవంగా బలపరుస్తారని ఆశిస్తున్నాను."

మిసెస్ మోనా హెన్స్‌మన్:—ఇలా న్యాయంతో స్త్రీ పురుషుల, పిల్లల క్షేమానికి సంబంధించిన ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడానికి ఒక ప్రయివేటు సభ్యునికి అవకాశ మివ్వబడినది గనుక ఇది చరిత్రాత్మకమైన విషయమే.

ఈ బిల్లు ప్రజలు, శాసనసభ్యులు తలపెట్టినంత విస్తృతంగా వుండకపోవచ్చు కాని, ప్రజల ముఖోద్దేశం ఈ బిల్లులో సూచింపబడివున్నది. ఈ బిల్లు మూలంగా కుటుంబసౌఖ్యం ధ్వంసమౌతుందని భీతిల్లనవసరంలేదు. హిందువులు ఏకపత్నీవ్రతంద్వారా వివాహసంబంధాన్ని సంపూర్ణంగా అనుభవించవచ్చు. ఈ బిల్లులో స్త్రీపురుషుల ఉభయుల విషయంలోను సమాన న్యాయం ఒనగూర్చబడినది. ఈ బిల్లును పురుషు లెవరైనా ప్రతిఘటిస్తే, వారికి మొదటి భార్య జీవితకాలంలోనే తిరిగి వివాహం చేసుకోవాలన్న వాంఛకలదని విరూపితమౌతుంది."

డాక్టర్ సయ్యద్ నాజుద్దీన్:—"ఈ బిల్లును తలపెట్టినవారు కొన్ని ముఖ్యాంశాలను గుర్తించనట్లు కనిపించదు. ఒక పురుషునికి భార్య వున్నప్పుడు అతనిని వివాహంచేసుకోవడానికి మరే స్త్రీ ఇష్టపడదు. అలా చేస్తేనే బహుభార్యాత్వం రద్దు అవుతుంది. ఒక తర్వాతిస్త్రీని మరొకరు వివాహంచేసుకోవడానికి ఇష్టపడలేదు. అందువలన ప్రస్తుతం బహుభార్యాత్వ నిషేధం సందర్భంలో స్త్రీలే దృఢవైఖరి అవలంబిస్తే ఏ అనర్థం సంభవించదు.

ఈ బిల్లును శ్రీ ముత్తురంగ మొదలియార్ ప్రతిఘటించారు.

డాక్టర్ ఖాన్ ప్రసంగిస్తూ ఏకపత్నీత్వం విషయంలో ఈ బిల్లులోని ముఖ్యసూత్రాన్ని బలపరిచారు. కాని, ఏకపత్నీత్వానికి సంబంధించిన శాసనాన్ని కేంద్రప్రభుత్వమే చేయవలసి వుంటుందని ఆయన వాదించారు. ఈ బిల్లులో ముస్లిం హిందువులనే [illegible] ఆయన విమర్శించారు. ఆయన ప్రసంగం పూర్తికాకముందే సభ్యులు ఫలహారాలకు లేచారు.

డచ్‌వారిపై రిపబ్లిక్ ఆరోపణలు
ఆధారం లేనివని డచ్ ప్రభుత్వవర్గాల విమర్శ

హేగ్, నవంబర్ 25—
ఇండొనీసియాలో డచ్‌వారు యుద్ధ విరమణ సంధి షరతులను ఉల్లంఘిస్తున్నారంటూ ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధులు చేసిన ఆరోపణలు ఆధారంలేనివని డచ్ ప్రభుత్వ వర్గాలు అంటున్నారు.

ఈ ఆరోపణలు రిపబ్లిక్ ప్రతినిధులు భద్రతా సంఘానికి అందజేసిన ప్రకటనలో ఆధారించారు. ఈ ప్రకటనలు మిత్రరాజ్య ప్రతినిధులకు పంచిపెట్టబడ్డాయి.

ఇండొనీసియాలో డచ్‌వారు బ్లాకేడ్ పెట్టనే లేదని, [illegible] వ్యాపారం జరుగుతుండా దర్యాప్తు తెలుపుతున్నారని డచ్ ప్రభుత్వవర్గాల సన్నిహిత వర్గాలు అంటున్నారు.

రిపబ్లికన్ల ఆశయం

ఇండొనీసియన్ సమాచార శాఖామంత్రి మహమ్మద్ నాట్సిర్, రిపబ్లికన్ వార్తాపత్రిక "మెర్డేకా" ప్రతినిధికి ఇంటర్వ్యూ చేస్తూ ఇలా అన్నారు:

రిపబ్లిక్ సర్వస్వతంత్రానికి సూత్రమే కాక, ఇండొనీసియా యావత్తు స్వాతంత్ర్యం సంపాదించాలి. రిపబ్లికన్ల పోరాటం జరపడంలో ఉద్దేశం."

బ్రిటిష్ పత్రిక హెచ్చరిక

ఇండొనీసియాను కమ్యూనిజం బారినుంచి తప్పించాలంటే ఇండొనీషియన్ రిపబ్లిక్‌ను బలపరచాలి. డచ్‌వారి ఆయుధబలాన్ని కాదని "న్యూ స్టేట్స్‌మన్" వార పత్రిక నేడు హెచ్చరించింది.

ఇండొనీసియాలో డచ్‌వారి విధానాన్ని, వారు బ్లాకేడ్ పెట్టడాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, రిపబ్లిక్ అంటే కొందరినుంచి వ్యక్తులనికాక, ఒక జాతి మొత్తమనుకొని మిత్రరాజ్యాలు గుర్తించవలసిన విషయమని కూడా ఈ పత్రిక హెచ్చరించింది.

"పరిష్కారం సంభవం"
రిపబ్లిక్ ప్రతినిధి ప్రకటన

రంగూన్, నవంబర్ 25—
ఇండియాలో ఇండొనీసియన్ రిపబ్లిక్ ప్రతినిధిగా నియమించబడిన డాక్టర్ సోదర్సనో నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ, డచ్ ప్రధానమంత్రి డాక్టర్ డ్రీస్ రాక ఫలితంగా డచ్ రిపబ్లిక్ వివాదం పరిష్కారం కాగలదనే ఆశ తనకు పూర్తిగా కలదని అన్నారు.

కమ్యూనిస్టులను పూర్తిగా అణచివేసే శక్తి రిపబ్లిక్‌కు కలదని, ఈ వివాదానికి కమ్యూనిజం సంబంధం వున్నట్లు సందేహించడానికి అవకాశం లేదనీ ఇతడు అన్నారు.

డాక్టర్ సోదర్సనో ఇప్పుడు న్యూఢిల్లీ వెళుతున్నారు

టోజో ఉరితీతవేళ జపానువారు వుండరట

టోకియో, నవంబర్ 25—
ఈ నెలలో అంతర్జాతీయ న్యాయస్థానంవారు మాజీ జపానీస్ ప్రధాని జనరల్ హిడెకీటోజో, ఇంకా ఆరుగురు యుద్ధనేరస్తులకు విధించిన ఉరిశిక్ష అమలు జరిగేటప్పుడు జపానువా రెవరూ వుండరు.

ఉరితీత సమయంలో అంతర్జాతీయ కౌన్సిల్ అధికారులు మాత్రం వుంటారు. వారు, అమెరికన్ సైన్యాధ్యక్షుడు, సుగామో జైలు కమాండెంట్ ఒక వైద్యుడు, ఇంకా యుంటారు.

సర్దార్ మహిపిల్లచిట్టి

విజయవాడ, నవంబర్ 25—
సర్దార్ మహిపిల్లచిట్టి 50 వ జన్మదినోత్సవం ఈ నెల 27 వ తేదీని వైభవంగా జరపడానికి విజయవాడలో విపులసన్నాహాలు జరుగుతున్నవి. ఈనెల 27 వ తేదీనుంచి డిసెంబర్ 6 వ తేదీ వరకు పేదలకు అన్నదానం జరుగుతుంది. 27 వ తేదీ ఉదయం తెల్లవారుజామున ఉదయభేరీ. ఉదయం 9 గంటలకు పూజ, మధ్యాహ్నం 12 గంటలకు విందు, 3 గంటలకు తేనీటివిందు జరుగుతాయి. తరువాత శ్రీ చిట్టిగారి యింటివద్దనుంచి విజయవాడలోని ముఖ్యమైన వీధులలో ఊరేగింపు చెయ్యబడుతుంది.

సాయంత్రం 6 గంటలకు కొత్తపేట చౌకులో మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరుగుతుంది. 27 వ తేదీనుంచి డిసెంబర్ 6 వ తేదీ వరకు కొత్తపేటలో నాటకాలు, హరికథలు, బుర్రకథలు ఏర్పాటు చెయ్యబడినవి.

విల్‌హెల్మ్‌షావెన్, నవంబర్ 25—
విల్‌హెల్మ్‌షావెన్ రేవులో నేడు బ్రిటిష్‌వారు [illegible] ప్రేల్చివేయ నారంభించడంతో నగరం దద్దరిల్లిపోయింది. రేవులో నీరు 250 అడుగుల పైకి లేచిందని, రేవుకు రెండుమైళ్ళలోని సిటీహాల్ గోపురం [illegible] సంభవించినట్లు తెలుస్తున్నది.

యూరోపులోని రేవులన్నింటిలోను ఇది పెద్దది. ప్రేలుడు జరుగుటకు ముందు రేవుప్రాంతంలోని వారు 12 000 మంది తమ యిండ్లవదలి వెళ్ళిపోయారు.

లండన్, నవంబర్ 25—
ఇంతవరకు బ్రిటన్, అమెరికాలే నిర్వహిస్తున్న జర్మనీ బొగ్గు, ఉక్కు కంట్రోల్ సంఘంలో వెంటనే సభ్యత్వం పొందవలసినదిగా ఫ్రాన్సును, బ్రిటన్, అమెరికాలు నేడు ఆహ్వానించాయి.

ఆంగ్లో-అమెరికన్ ఒడంబడికలో [illegible] ఈ సభ్యత్వాన్ని [illegible] విశ్లేషించబడింది.

పాలస్తీనా: అరబ్ సేనల ఉపసంహరణ అవసరమని రష్యా పట్టుదల

యూదీయులతో ముఖాముఖీ చర్చలకు తాము సమ్మతించడం అసంభవమని అరబ్‌ల స్పష్టీకరణ

పారిస్, నవంబర్ 25—

పాలస్తీనాలోని అరబ్‌లీగ్ సైన్యాల నన్నిటిని ఉపసంహరించ వలసినదని మిత్రరాజ్యసమితి రాజకీయ సమస్యల సంఘ సమావేశంలో రష్యా నేడొక ప్రతిపాదన చేసింది.

యూదు రాజ్య స్థాపనకుగాని, యూదీయులతో ముఖాముఖి చర్చలకు గాని తాము సమ్మతించక, నామరూపాలు లేకుండా యూదు రాజ్యాన్ని నాశం చెయ్యడానికి ఎంతకాలమైనా యుద్ధం చేసితీరతామని అరబ్ రాజ్యాలు హెచ్చరించాయి.

సమస్యాపరిష్కారానికై జరిగిన కొత్త ప్రతిపాదనలను గురించి రాజకీయ సమస్యలసంఘం చర్చను ప్రారంభించింది.

రాజీసంఘానికి ఇతోధికమైన స్వేచ్ఛవుండాలనే అమెరికా సూచనతో తాము ఏకీభవిస్తామని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ హెక్టర్ మెక్‌నీల్ అన్నారు.

యూదీయులకు, అరబ్ రాజ్యాలకు మధ్య ఒడంబడిక సంఘటించడం అంత సులభసాధ్యం కాదన్నారు.

అమెరికా తీర్మానంతో మరింత ఎక్కువగా సమన్వయం కుదిరేటట్లు మిస్టర్ మెక్‌నీల్ తన తీర్మానానికి కొన్ని సవరణలను సూచించారు కూడా.

వివాద పరిష్కారం సందర్భాన యూదు, అరబ్ పక్షాలకు సాయపడడంకోసం పాలస్తీనాకు రాజీ సంఘాన్ని పంపాలన్న ఆస్ట్రేలియా తీర్మానాన్ని విమర్శిస్తూ, మిస్టర్ మెక్‌నీల్ ఇంకా ఈ విధంగా అన్నారు.

"ముఖాముఖీ చర్చల ద్వారా యూదీయులు, అరబ్‌లు ఒక ఒడంబడికకు రాగలగడంకంటె నాకు సంతోషకరమైన విషయం మరొకటి వుండబోదు. అయితే అద్యతనకాలంలో అటి పరిష్కారం సంభవంకాదనే నా ప్రభుత్వం విశ్వాసం."

రష్యా సూచన

పాలస్తీనాలో యూదీయులకు, అరబ్‌లకు మధ్య పొత్తు కుదరడానికి, 1947 నవంబర్‌లో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా యూదు, అరబ్‌రాజ్యాల సంస్థాపనకు వీలుకలిగించడానికి ప్రతిబంధకంగా వున్న అరబ్ లీగ్‌రాజ్యాలను ఉపసంహరించాలని సోవియట్ ప్రతినిధి ముష్యూర్ సిమ్యోన్ జారాప్కిన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పాలస్తీనాలో కొత్తగా ఎట్టి సంఘర్షణలు జరగకుండా నివారించడానికి భద్రతాసంఘం తగిన చర్యలు గైకొనాలన్నారు.

అరబ్‌ల ప్రాతికూల్యం

సిరియా ప్రతినిధి రియాద్ ఎల్ సోల్‌హ్ ఈ విధంగా అన్నారు:

"అరబ్‌లకు మీ పెద్ద పుత్తరువు నైనా చెయ్యవచ్చు కాని, యూదురాజ్య స్థాపన విషయంలో మటుకు వారి అంగీకారం పొందలేరు."

తుర్క్యాన్యాం సమావేశ పునఃప్రారంభమైన తరువు ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్, అరబ్ అగ్రనాయకుల సంఘ ప్రతినిధుల ప్రసంగాలతో అరబ్‌ల వాదం పూర్తి అయింది.

ట్రాన్స్‌జోర్డాన్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ ఇలా అన్నారు:

"ట్రాన్స్‌జోర్డాన్‌కు, ఇతర అరబ్ రాజ్యాలకు మధ్య విభేదాలులేవని నేను స్పష్టం చెయ్యదలచుకొన్నాను."

"ఇతర దురాక్రమణ చర్యలకు పాలస్తీనాలోని తమ ప్రాంతాన్ని స్థావరంగా ఉపయోగించుకోవాలనే యూదీయుల ఆశలు ఎప్పటికీ మురియగలవని ఇరాక్ ప్రతినిధి అడిగారు.

"ఇటీవల యూదీయులు ఏవో కొన్ని విజయాలను సాధించినా కూడకు వనాజయం పొందకపోవచ్చు. కొంత విదేశాల యూదీయులు వచ్చి నాలుగు కోట్లమంది అరబ్‌లపై అధికారం చెలాయించడానికి అంగీకరించడం అసంభవం" అనికూడా ఇరాక్ ప్రతినిధి అన్నారు.

అరబ్ అగ్రనాయకుల సంఘం ప్రతినిధి మిస్టర్ హెన్రీ కట్టాన్ ప్రసంగిస్తూ, ప్రజాస్వామిక సూత్రానుగుణము, నిష్పాక్షికము అయిన రెండు షరతులద్వారానే యూదు అరబ్ పక్షాల మధ్య రాజీ కుదరగల దన్నారు.

మొదటిది: ఇతఃపూర్వం జరిగిన ఎట్టి తీర్మానాలతోగాని, నిర్ణయాలతోగాని నిమిత్తం లేకుండా మొత్తంమీద సమస్యలోని మంచి చెడ్డలనే ఆధారంగా తీసికొని యూదు అరబ్ పక్షాలమధ్య సమాధానం కుదరాలి.

రెండవది: శాంతి ప్రియులు, చట్టసమ్మతంగా వలసవచ్చిన యూదీయులకు అరబ్‌లకు మాత్రమే ఈ రాజీ జరగాలి.

బంకీ హెచ్చరిక

యూదీయులతో అసలు ముఖాముఖీ చర్చలకే అరబ్‌లు నిరాకరించే పరిస్థితిని రాజకీయసమస్యల సంఘం ఎదుర్కోవలసివస్తుందేమోనని మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్ బంకి హెచ్చరించారు.

శాంతిపూర్వక పరిష్కారానికి ఉభయపక్షాల సంపూర్ణామోదం అవసరంకాదని డాక్టర్ బంకి అన్నారు.

ముఖాముఖీ చర్చలకు సమ్మతించవలసినదిగా డాక్టర్ బంకి అరబ్‌లకు మరొక విజ్ఞాపనచేశారు.

అరబ్‌లు తన విజ్ఞాపనకు సమ్మతించగలరని ఆశించడం అనుచితం కానేర దన్నారు.

దక్షిణ పొడుగున అరబ్ రాజ్యాలు ప్రత్యేక యూదురాజ్య స్థాపనపట్ల ప్రాతికూల్యాన్ని వెలిబుచ్చుతునే వున్నవి. నామరూపాలు లేకుండా యూదురాజ్యాన్ని నాశనం చెయ్యడానికి దీర్ఘకాలిక యుద్ధం సాగిస్తామన్నవి.

ఇజ్రాయెల్ వైఖరి

ఇటీవల తాను సాధించిన సైనిక విజయాలను పేర్కొంటూ, పరిహద్దుల విషయమై అరబ్ రాజ్యాలతో సంప్రదించడానికి తాను సర్వసిద్ధంగా వున్నామని ఇజ్రాయెల్ ప్రతినిధులు అన్నారు.

డాక్టర్ బంకి ప్రసంగానంతరం పరిష్కారానికై జరిగిన కొత్త ప్రతిపాదనలను వివరంగా చర్చించ నారంభించినది.

ఆ ప్రతిపాదన లివి:

మొదటిది: అంజురుగుల సభ్యులతో కూడిన రాజీ సంఘం 1947 నాటి విభజన పథకాన్నే ప్రాతిపదికగా పరిగ్రహించి వ్యవహరించాలి.

రెండవది: ప్రత్యేకంగా ఒక అరబ్ రాజ్యాన్ని ఏర్పాటుచెయ్యాలి.

మూడవది: అరబ్, ఇజ్రాయెల్ రాజ్యాల మధ్య ఆర్థిక సమైక్యత సంఘటించాలి.

నాలుగవది: జెరూసలెం నగరానికి అంతర్జాతీయ ప్రతిపత్తినిచ్చి దానిని ధర్మకర్తృత్వాధికార సంఘం అధికారంక్రింద పెట్టాలి.

ఐదవది: పాలస్తీనానుంచి విదేశ సేనలను (అరబ్ లీగ్ సభ్యత్వంగల రాజ్యాల సేనలను) ఉపసంహరించాలి.

రాజకీయ సమస్యల సంఘం చర్చను రేపటికి వాయిదావేసింది.

పాకిస్థాన్ రాయబారి ప్రకటన

బాగ్దాద్, నవంబర్ 25—

ఇరాక్‌లో పాకిస్థాన్ రాయబారిగా నియమింపబడిన గజ్నఫర్ ఆలీఖాన్ నేడు ఇరాక్ రీజెంట్ అబ్దుల్లాకు తన అధికారపత్రాలను సమర్పించారు.

ఆ తర్వాత ఒక ప్రకటనచేస్తూ ప్రపంచంలోని

(మిగతా 7 వ కాలంలో)

బెర్లిన్ విషయంలో పాశ్చాత్యరాజ్యాల మధ్య విభేదాలు

ఫ్రాన్సు ప్రకటన

పారిస్, నవంబర్ 24—

బెర్లిన్ విషయంలో ఇంతవరకు రష్యాకు వ్యతిరేకంగా ఏకాభిప్రాయం కలిగివున్న పశ్చిమ యూరోపియన్ రాజ్యాల మధ్య తొలిసారిగా విభేదం ఏర్పడినట్లు ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం నేడు వెల్లడించింది.

ఈ విభేదం గత సెప్టెంబర్‌లో రష్యాతో రాయబారాలు విఫలమైపోయినప్పటినుంచీ వుంటూనే వున్నదని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయం తన ప్రకటనలో తెలియజేసినది.

బెర్లిన్ ప్రతిష్ఠంభనలో ఏర్పడ్డ సమస్యను ఎలా పరిష్కరించాలనే విషయమై పశ్చిమ యూరోపియన్ రాజ్యాలమధ్య విభేదాలు వున్నమైనట్లు వెలువడిన ఫ్రెంచి అధికార ప్రకటనలమూలంగా ఆందోళన పొందిన అమెరికన్ ప్రతినిధులు డాక్టర్ బ్రాముగ్లియాకు పాశ్చాత్యరాజ్యాలు అందజేసిన సమాధానాన్ని వెంటనే ప్రకటించవలసినదిగా ప్రతిపాదించారు. దానిని బహిరంగం చెయ్యడంవల్ల ఫ్రెంచివారు చేస్తున్న ప్రకటనల ఫలితంగా ఏర్పడే ఆందోళన చాలమట్టుకు తగ్గగలదని వీరు అన్నారు.

ఆగస్టు 30 వ తేదీకి పిమ్మట బెర్లిన్ విభజన విషయమై రష్యా తీసుకొన్న చర్యల ఫలితంగా మాస్కో నిర్ణయం ప్రకారం బెర్లిన్ వివాదం పరిష్కారం కావడానికి అవకాశం లేదనే అమెరికా విశ్వాసాన్ని ఈ కొత్త సంఘటన బలపరుస్తున్నదని కొందరు తలపోస్తున్నారు.

అయితే మాస్కో నిర్ణయాన్ని ఇప్పటికీ కొత్త చర్చలకు ప్రాతిపదికగా గ్రహించడానికి తాము సిద్ధంగా వున్నామని ఒక యునైటెడ్ స్టేట్స్ ప్రతినిధి అన్నారు.

సయాంపై చైనీస్ కమ్యూనిస్టుల ముట్టడి

జరగగలదని రక్షణశాఖ అధికారుల తలంపు

బ్యాంకాక్, నవంబర్ 24—

సయాంపై చైనానుంచి కమ్యూనిస్టులు ముట్టడి జరపవచ్చునని, ఆ దేశములో సయామీస్ విప్లవకారులు విజృంభించగలరనీ రక్షణ శాఖాధికారులు తలపోస్తున్నట్లు సీనియర్ సైనికోద్యోగులు అన్నారు. ఈ విషయాన్ని సయాం జాతీయ దినపత్రిక "లిబర్టీ" (ఇంగ్లీషు) ప్రకటించింది.

సయాం ఉత్తర సరిహద్దుల మీదుగా చైనీస్ కమ్యూనిస్టులు దండయాత్ర జరిపితే, ప్రతిఘటించడానికి తగిన ఏర్పాట్లను సేనానులు పూర్తిచేశారని కూడా "లిబర్టీ" పత్రిక వ్రాస్తున్నది.

సయాం-మలయా సరిహద్దులోని పరిస్థితి ఇప్పుడు పూర్తిగా తమ అదుపులోవున్నట్లు సయాం సైన్యాధికారులు భావిస్తున్నారని, అయితే ఉత్తర, వాయవ్యదిశలనుంచి కమ్యూనిస్టు ముట్టడి జరగవచ్చునేమో అనే వారు భయపడుతున్నారనీ కూడా ఈ పత్రిక తెలియజేస్తున్నది.

సయాం ఈశాన్యభాగంలోని ఖోంకియాన్ జిల్లాలో చైనీస్ కమ్యూనిస్టులపట్ల అభిమానం కలవారు ఒక విమానాశ్రయాన్ని రహస్యంగా నిర్మించినట్లు వార్తలు వచ్చినవనీ, ఆ వార్తల నిజానిజాలను పరిశీలించడానికి ప్రభుత్వాధికారులు పోలీసులను, సైనికులను పంపించారని పెక్కు సయామీస్ పత్రికలు నేడు వ్రాసినవి.

బుధవారంనాడు ఒక మోటారుకారులో ఎక్సైజ్ సిబ్బందివారు రూ. 88,000 విలువచేసే నల్లమందును పట్టుకొని ఇద్దరిని అరెస్టు చేసినట్లు కలకత్తా వార్త.

చైనా: టీన్‌ట్సిన్, పీపింగ్‌లపై కమ్యూనిస్టు సైన్యాల ముట్టడి

రెండు నగరాలకు 30 మైళ్లదూరంలోపుగా పోరాటం

తూర్పు హోపేపై మార్షల్ చాంగ్ విమానాల దాడి

నాన్‌కింగ్, నవంబర్ 25—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యం అగ్రగామిదళాలు ఉత్తర చైనాలోని కీలక నగరాలైన పీపింగ్‌కు 20 మైళ్ళదూరంలోను, టీన్‌ట్సిన్‌కు 30 మైళ్ళదూరంలోను పోరాడుతున్నాయి.

చాంగ్‌కై-షేక్ విమానాలు నేడు తూర్పు హోపేలోని కమ్యూనిస్టు బలాలపై దాడి జరిపాయి.

గ్రేట్‌వాల్‌గుండా వస్తున్న సైన్యాలకు, యుద్ధసామగ్రిని, షాన్‌హైక్వాన్‌కు ఉత్తరదిశను మరి 150 మైళ్ళ దూరంలోని చిన్‌వాంగ్‌టావో రేవు పట్టణానికి గొనిపోవడంకోసం టీన్‌ట్సిన్ రేవులోని నౌకల నన్నిటిని చాంగ్‌కై-షేక్ ప్రభుత్వం నేడు "రిక్విజిషన్" చేసింది.

కమ్యూనిస్టు సేనల పురోగమనం మూలంగా ఇటీవల కొన్ని వారాలనుంచి పీపింగ్, టీన్‌ట్సిన్ నగరాలకు బయటిప్రాంతాలలో రవాణా, రాకపోకల సౌకర్యాలు తెగిపోయినవి.

టీన్‌ట్సిన్‌కు 30 మైళ్లదూరంలోని పెన్‌ఫింగ్‌ను కమ్యూనిస్టులు వశపరుచుకొన్నారు.

గత 48 గంటలనుంచీ పీపింగ్ టీన్‌ట్సిన్ రైలు మార్గంలో ప్రభుత్వ సైనికుల కదలిక ఎక్కువగా కానవొస్తున్నది.

ఇదివరకు చైనా రాజధానీ నగరంగావున్న పీపింగ్‌నుంచి ప్రభుత్వ విమానాలు వెళ్ళి తూర్పు హోపేలోని కమ్యూనిస్టుబలాలపై దాడిజరపగా, నగరానికి తూర్పున 20 మైళ్ళదూరంలో ప్రభుత్వ ఆశ్విక దళాలు కమ్యూనిస్టు బలాలను ప్రతిఘటిస్తున్నవని తెలుస్తున్నది.

మధ్య చైనాలో నాన్‌కింగ్‌కు సింహద్వారమనదగిన పెంగ్‌పూపై కొత్త ముట్టడికి జనరల్ చెన్‌యీ, జనరల్ లిన్‌పో చెంగ్‌లు తమ సైన్యాలను సమాయత్తం చేస్తున్నారనీ తెలుస్తున్నది.

బ్రిటిష్ అధికారులు జాగ్రతగా ఒకకంట కనిపెడుతూనే వున్నారని బ్రిటిష్ వలస శాఖామంత్రి మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్స్ నేడు కామన్స్‌సభలో ఒక ప్రకటన చేశారు.

యుద్ధఫలితంపట్ల చాంగ్‌కై-షేక్ ఆశాభావం

నాన్‌కింగ్, నవంబర్ 24—

షాంఘైనుంచి వచ్చిన కొంతమంది పార్లమెంటు సభ్యులతో, ఉపాధ్యాయులతోను ప్రసంగిస్తూ చైనా భావి మహోజ్జ్వలంగా కనిపిస్తున్నదని జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ నేడు అన్నారు.

చైనాలో శీఘ్రమే రాజకీయ సంస్కరణలను ప్రవేశపెడతాననికూడా ఆయన వారికి వాగ్దానం చేశారు.

చైనాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ లైటన్ స్టువార్టును కొంతమంది షాంఘై ప్రముఖులు కలుసుకుని, చాంగ్‌కై-షేక్ ప్రభుత్వానికి తక్షణమే సహాయం అందజేయవలసిందన్న తమ విజ్ఞాపనను ప్రెసిడెంట్ ట్రూమన్‌కు అందజేయవలసినదిగా కోరగా ఆ వినతిని వాషింగ్టన్‌లోని చైనీస్ రాయబారి ద్వారా అందజేయవలసిందని ఆయన వారికి సూచించారు.

హాంకౌ నుంచి బ్రిటిష్ స్త్రీల నిర్గమనం

షాంఘై నగరానికి పశ్చిమంగా 660 మైళ్ళ దూరంలోని హాంకౌ నుంచి నేడు 21 మంది బ్రిటిష్ స్త్రీలు, పిల్లలు ఇక్కడకువచ్చారు.

చైనాకు అమెరికా తోడ్పాటు

పశ్చిమ యూరప్‌కు గట్టిదెబ్బ కాకమానదు

క్రిస్టోఫర్ బక్లీ సూచన

లండన్, నవంబర్ 26—

చైనాకు అమెరికా పూర్తిగా సహాయం చెయ్యడానికే పూనుకొన్నపక్షంలో మార్షల్ ప్రణాళికకు, పశ్చిమ యూరప్‌కు అమెరికా సహాయానికి స్వస్తిచెప్పవలసిందే అని ప్రఖ్యాత పత్రికా రచయిత మిస్టర్ క్రిస్టోఫర్ బక్లీ "టైంఅండ్ టైడ్" అనే వారపత్రికలో వ్రాశారు.

బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండ్, లక్సెంబర్గ్‌లు తమ స్వశక్తిపైన, స్వీయసంపదలపైన, ఆయువ పునర్నిర్మాణ ప్రయత్నాలపైన మాత్రమే ఆధారపడవలసి వుంటుందని అతడు అన్నాడు.

చైనాను కమ్యూనిస్టులకు పూర్తిగా వశపడనిస్తే మొత్తంమీద ఆగ్నేయ ఆసియాకే ప్రమాదం సంభవించి, ప్రజాస్వామిక రాజ్యాల ప్రతిష్ఠకు భంగంవాటిల్లడం తథ్యమనీ, కొన్ని రాజ్యాలు సోవియట్ రష్యాతోనే ఏదో ఒకవిధంగా మైత్రి నెరపుకోవడానికి ప్రయత్నించవచ్చుననికూడా ఇతడు వ్రాస్తున్నాడు.

హాంగ్‌కాంగ్‌లో కమ్యూనిస్టు చర్యలు

లండన్, నవంబర్ 25—

హాంగ్‌కాంగ్‌లో చైనీస్ కమ్యూనిస్టు చర్యలను

మిత్రరాజ్యసమితిలో లంకకు స్థానం: "కాలనియతిలేకుండా ఉపేక్ష మొత్తం ఆసియాకే అవమానం"

విస్పష్టంగా ఆస్ట్రేలియా హెచ్చరిక

పారిస్, నవంబర్ 25—

మిత్రరాజ్యసమితిలో లంక సభ్యత్వం విషయమై ఆదేవనిగా ప్రతిబంధకాలను కల్పించి, విలంబన చెయ్యడం ఒక్క లంకకేగాక, మొత్తం ఆసియాకంతటికీకూడా ఘోరమైన అన్యాయం చెయ్యడమే కాగలదని ఆస్ట్రేలియన్ ప్రతినిధి లెఫ్టినెంట్ కర్నల్ డబ్ల్యు. ఆర్. హాగ్‌సన్ నేడు అన్నారు.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కోరి 12 రాజ్యాలు పెట్టుకొన్న దరఖాస్తులను పరిశీలిస్తున్న మిత్రరాజ్యసమితి రాజకీయసమస్యల ఉపసంఘ సమావేశంలో కర్నల్ హాగ్‌సన్ ప్రసంగిస్తూ లంక దరఖాస్తు విషయంలో ఇంకా ఎక్కువ భోగట్టా కావాలనే మిషపై రష్యా, యుక్రెయిన్‌లు వీటో చేసినవనీ, నిజంగా ఏ భోగట్టా యైనా కావలసివుంటే లండన్‌లో లంక హైకమీషనరుగా వున్న సర్ ఆలివర్ గూణతిలక్ కొన్ని రోజులనుంచి పారిస్‌లోనే వున్నప్పుడు ఆయన నడిగి తెలుసుకోదగు అవకాశాలు లేకపోలేదనీ అన్నారు.

"వారికి నిజానికి ఏలాటి భోగట్టా కూడా అవసరం లేనట్టే కనిపిస్తున్నది కావాలంటే వారికి ఏ విషయమై సందేహాలున్నా నేను జవాబు చెప్పగలను. గత 600 సంవత్సరాలనుంచి లంక చరిత్రను సూచించే సమాచారం నావద్ద వుంది. లంక పార్లమెంటుకున్న అధికారాలు యుక్రెయిన్ పార్లమెంటుకున్నవా అనేనా సందేహం" అని కూడా కర్నల్ హాగ్‌సన్ అన్నారు.

లంకలో రాజకీయ పరిణామాలను, సర్వతో ముఖాభివృద్ధిని వివరించారు.

విషిన్‌స్కీ వివరణ

తాము లంక విషయంలో కోరిన భోగట్టా ఆస్ట్రేలియన్ ప్రతినిధిగాక, భద్రతాసంఘం తెలుపవలెనని సోవియట్ ప్రతినిధి ముష్యూర్ ఆంద్రీ విషిన్‌స్కీ అన్నారు.

శతాబ్దాలకాలమువిన లంక బ్రిటన్ ఆధిపత్యంలో వున్నందున అక్కడి ప్రస్తుత పరిస్థితులను మిత్రరాజ్యసమితి తెలుసుకోవడం ముఖ్యమన్నారు.

ఈ ఏటాది ప్రారంభంలో లంక స్వాతంత్ర్య ప్రతిపత్తినిగురించి తాను ఇంకా కొన్నివిషయాలు తెలుసుకోవాలని సోవియట్ ప్రతినిధి భద్రతా సంఘంలో అన్నప్పుడు అనవసరంగా వీటో ప్రయోగించారని విమర్శించారని చెప్పి, ముష్యూర్ విషిన్‌స్కీ బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధుల నుద్దేశించి ఈ విధంగా అన్నారు:

"మాపై మీ అభియోగాన్ని నిర్వంధించబూనికే. దానికి ఎంతమాత్రం సమ్మతించం. స్వతంత్ర రాజ్యం అనే పదంలో స్వాతంత్ర్యం ప్రతిపత్తి నిర్ణయంకాకుండా లంక సభ్యత్వానికి అనుకూలంగా మేము వోటు చెయ్యలేము."

"జువాన్ ప్రభుత్వాన్నే నేను గుర్తిస్తాను"

ఇండో-చైనా కొత్త ఫ్రెంచి హైకమిషనర్ ప్రకటన

హో చి మిన్ పార్టీ సాగిస్తున్నది విద్రోహమట

సైగాన్, నవంబర్ 24—

తనకుముందు హైకమీషనర్‌గా వున్న ఎమిలీ బోలార్ట్‌కు మాజీ అన్నాం చక్రవర్తి బావోడైకి మధ్య జరిగిన ఆలోంగ్ అఖాతం ఒడంబడికే ఇటుపైన కొత్తగా జరుగదగు రాయబారాలకు ప్రాతిపదిక కాగలదని కొత్త హైకమీషనర్ ముష్యూర్ లియోన్ పిగ్నాన్ నేడు అన్నారు.

జనరల్ మగ్యేన్‌వాన్ జువాన్ ప్రభుత్వాన్నే తాను గుర్తిస్తున్నానని ఇతడు అన్నారు.

వియత్‌నమిన్ పక్షం చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో నిమగ్నమైవున్నదని, తాను ఇండో-చైనా పరిస్థితిని పూర్తిగా తెలుసుకున్నమీదట, కేంద్ర వియత్‌నాం అధికారులతో పరిచయం కలిగించుకొన్నమీదట డిసెంబర్ నెలలో పారిస్‌కు వెళతానని కూడా ముష్యూర్ పిగ్నాన్ అన్నారు.

ఆసియా రాజ్యాలకు ప్రత్యేక ధరలు

ప్రపంచ ఆహారసంఘంలో ఇండియా సూచన

ఆహారం విషయంలోనైనా సహకరించమని రష్యాకు ట్రూమన్ వినతి

వాషింగ్టన్, నవంబర్ 24—

ప్రపంచ ఆహార వ్యవసాయసంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ దినకరరావు దేశాయ్ ప్రసంగిస్తూ అంతర్జాతీయ వాణిజ్య ఒడంబడికను పునర్వ్యవస్థీకరించుకొని, ప్రపంచ రాజ్యాలన్నిటికీ ఒకే ఒకధరను నిర్ణయిస్తే, అది జీవన వ్యయ ప్రమాణం తక్కువగా గల ప్రజలున్న దేశాలకు—ముఖ్యంగా ఆసియా దేశాలకు శిక్షించిన విషయమే కాగలదన్నారు.

ఎగుమతి వ్యాపారంచేసే రాజ్యాలుతమ ఉత్పత్తులను పెంచడం, తక్కువ అభివృద్ధి పొందిన దేశాలకు ప్రత్యేక ధరలకు విక్రయించడం అవసరమని ఆయన అన్నారు.

కొన్ని ప్రాంతాలలో వుండే కొన్ని రాజ్యాలు అత్యవసర పరిస్థితులలోని ప్రజలకు ప్రత్యేక ధరలకే అందజేసే రోజులు త్వరలోనే రాగలవని అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తిదారుల సంఘ కార్యదర్శి మిసర్ ఆండ్రూ కెయిర్న్స్ అన్నారు.

రష్యాకు ట్రూమన్ విజ్ఞప్తి

అమెరికాకు ప్రెసిడెంట్‌గా తిరిగి ఎన్నుకోబడిన

(మిగతా 4 వ కాలంలో)

(2 వ కాలం తరువాయి)

ముస్లిం రాజ్యాల స్వాతంత్ర్యాభ్యుదయ సమైక్యతల కోసమే పాకిస్థాన్ పాటుపడుతుంది. అదే దాని లక్ష్యం" అన్నారు.

"పాలస్తీనా మన సమష్టి సమస్య ప్రస్తుతంలో పాకిస్థాన్, కాశ్మీర్ సమస్యతో సతమతమౌతున్నప్పటికి, పాలస్తీనాపట్లకూడా మేము అంతో కన్ను కడకపోవడంలేదు. పాలస్తీనాలో అరబ్‌ల వాదం సహేతుకమైనది. ఇది నెగ్గడానికి యావచ్ఛక్తినీ వినియోగిస్తాం" అనికూడా ఆయన అన్నారు

(7 వ కాలం తరువాయి)

ప్రెసిడెంట్ ట్రూమన్ తొలిసారిగా ప్రపంచ ఆహార వ్యవసాయసంఘ సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"వ్యవసాయం విషయంలోనైనా రష్యాతో మనం ఏకీభావం, సామరస్యం పెంపొందించుకోలేకపోయినట్లయితే, ఇతర విషయాలలో విభేదాలను పరిష్కరించుకోవడం కష్టసాధ్యం. ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘంలో పెక్కు తూర్పు యూరోప్‌రాజ్యాలు సభ్యత్వం కలిగివుండడం ముదావహమైన విషయం.

"ప్రతిరాజ్యం ఈ సంఘంలో సభ్యత్వం కలిగి వుండగలదనీ, అర్జెంటీనా, రష్యాలుకూడా ఈ సంఘంలో చేరాలని నేను కోరుకున్నాను.

"ఆయుదేశ్యపాటు ధరను విలకడ చెయ్యడానికి, ఉత్పత్తులను సుస్థిరం చెయ్యడానికి అవకాశమిచ్చే అంతర్జాతీయ గోధుమల ఒడంబడికను కాంగ్రెస్ ధ్రువపరచకపోవడం విచారకరం.

"మరొక కొత్త ఒడంబడికను సిద్ధంచేసేపక్షంలో దీనిని నేను కొత్త కాంగ్రెస్ సమావేశంలో ప్రవేశపెడతాను. గోధుమల ఒడంబడిక జరిగితే, ఇతర ధాన్యాల విషయంలోకూడా అటి ఒడంబడికలే జరగడానికి అది మార్గదర్శకం కాగలదనే నేను ఆశిస్తున్నాను.

"ప్రపంచంలోని అన్ని రాజ్యాలకు ఆహారం పుష్కలంగా లభించాలనే మన లక్ష్యం నెరవేరితే వాణిజ్యం సర్వతోముఖాభివృద్ధి నొందగలదు.

"ఆహారధాన్యాలు ఎక్కువగా లభ్యమైననాడు వాణిజ్యం విషయంలో ఏర్పడిన కృత్రిమ నిర్బంధాలు పూర్తిగా విచ్ఛిన్నమైపోగలవు. తక్కువ ధరల నిర్ణయానికి ప్రతిరేకులైనవారే ఈ నిర్బంధాలను కల్పించారు. ఇది స్వార్థపూరితమైన సంకుచితదృష్టి. దీనివల్ల క్రమేపీ వాణిజ్యం అభివృద్ధికి బదులు తగ్గిపోతున్నది."

5 వ జయప్రదమైన వారము ★ బ్రాడ్వే టాకీసులో
వాహినివారి
యోగి వేమన (తెలుగు)
26 నవంబర్ 1948 శుక్రవారంనుంచి
రోజూ 3 ప్రదర్శనలు: 2.30; 6; 9.30 గం. (ప్రతి ఆదివారం ప్రదర్శనలు లేదు)

సికిందరాబాదు - పారమౌంట్ | విశాఖపట్టణం - సెలెక్ట్
కాకినాడ - క్రౌన్ | నంద్యాల - గోల్డెన్
అనంతపురం - ఎక్సెల్షర్ | అమలాపురం - గోపాలకృష్ణ

ప్రస్తుతం ఈ క్రింది కేంద్రాలలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి చూస్తున్నారు:

మద్రాసు — సన్ — 62 వ వారము
బెజవాడ — లక్ష్మి — 5 వ వారము
కంబం — క్రిసెంట్ — 5 వ వారము

ఈ క్రింది కేంద్రాలలో త్వరలో విడుదల:

నెల్లూరు - వినాయక | గుంటూరు - న్యూసిటీ
మచిలీపట్టణం - బృందావన్ | రాజమండ్రి - జయా
ఏలూరు - కేసరి | ఆదోని - ప్రభాకర
బళ్ళారి - రాయల్ | కర్నూలు - చాంద్
హొస్‌పేట - అజామ్ | చీరాల - గోపాలకృష్ణ

బొంబాయిలో కూడా

JAYALAKSHMI PICTURES, AMJIKARAI, MADRAS 10.
BRANCH: 18/168 A GANDHINAGAR BEZWADA.

మీరు మలబద్ధకము లేక హెచ్చుగాపులితేపులవల్ల బాధపడుతోంటే మీకు

అలెంబిక్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

ప్రశస్తమైన ఔషధము

దానియొక్క పులుపును విరిచేగుణములు జీర్ణాశయమునకు సంబంధించిన వ్యాధుల నన్నింటిని త్వరితముగా నివారణ చేస్తాయి. దానియొక్క నెమ్మదైన విరోచన కారిక్రియ ఎక్కువ విశ్రాంతినియిస్తుంది.

అలెంబిక్ మిల్క్‌ఆఫ్‌మెగ్నీషియా ఎటువంటి హానికరమైన గుణాల్ని కలిగిలేదు. ఇది రుచిలేకుండాను, వాసన లేకుండాను యుంటుంది.

A L 667. Telugu. అలెంబిక్ వారిచే తయారుచేయబడినది.

కాశ్మీర్ రంగంలో భారత సైనికుల పురోగమనం

కర్గిల్ దళాలతో మిలాఖత్

1200 చదరపుమైళ్ళు శత్రునిర్ముక్తం

న్యూఢిల్లీ, నవంబర్ 26—

బాల్టిస్థాన్ రంగంలో హిమాచ్ఛాదిత దుర్గమ పర్వత ప్రాంతాలలో ఇండియన్ సైనికులు కాల్బేపుంచి 45 మైళ్ళు పురోగమించి, అగ్రరంగంలోని కర్గిల్ దళాలను నిన్న ఉదయం 6.30 నిమిషాలకు కలుసుకున్నారని నేడు రక్షణశాఖ మంత్రివర్గ కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

ఈ ప్రాంతంలో స్థావరాన్ని ఏర్పరచుకున్న శత్రువులను ఏరివేయడానికి కర్గిల్, జోజిలాలోని ఇండియన్ సైనికులు చర్యలు తీసుకుంటున్నారు.

పూంచ్ రంగంలో ఉభయపక్షాలమధ్య ఫిరంగి కాల్పులు జరిగాయి. మనవారు వెయ్యిమంది సైనికులుగల ఒక శత్రుశిబిరం యూరీ-పూంచ్ రోడ్డు ద్వారా వెడుతూ నవంబర్ 23 వ తేదీన సాయంత్రం ఇండియన్ దళాల కంటపడింది. ఈ సంఘర్షణలలో 60 మందికి పైగా శత్రువులు మరణించడమో గాయపడడమో జరిగింది.

మెంధర్ రంగంలో దాదాపుంచి దుండగీళ్ళు మూడంగుళాల మోర్టారు ఫిరంగులతో నవంబర్ 21 వ తేదీన మన సైనిక స్థానాలపై మూడు సార్లు ఎదురుముట్టడులు జరిపారు. వీటిలో శత్రువులు తరిమివెయ్యబడ్డాయి. శత్రువులకు విశేషంగా నష్టాలు కలిగాయి.

చెదురుగా తిరుగుతున్న శత్రువులకు, మన సైనికులకు పీర్‌పంజాల్ కనుమలోను, అర్జియా ఖార్ వెళ్లైలోను, రైసీ లోయలోను అప్పుడప్పుడు సంఘర్షణలు జరుగుతున్నాయి. గత జూన్ నెలలో పూంచ్, జమ్మూల మధ్యనుంచి ఇండియన్ దళాలను తప్పించుకొని, ఈ ప్రాంతంలోకి దుండగీళ్ళు చాటుమాటునవచ్చి గ్రామస్థులను బెదరగొడుతున్న సంగతి ఈ సందర్భంగా గుర్తుతెచ్చుకోవాలి.

నవంబరు 23 వ తేదీన పూంచ్, జమ్మూలలోని ఇండియన్ దళాలు తిరిగి కలుసుకోవడంతో, ఈ రంగంలోని శత్రువులు నిర్మూలించబడుతున్నారు.

రైసీకి 20 మైళ్ళ దూరంలో జరిగిన సంఘర్షణలో 20 మంది శత్రువులు మరణించారు. వీరు కాక ఇంకా 24 మంది గాయపడ్డారు. ఇండియన్ సైనికులకు విశేషంగా శత్రువుల యుద్ధ సామగ్రి, రేషనులు కూడా పట్టుబడ్డాయి.

మెంధర్‌లోయ శత్రునిర్ముక్తం

అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఈ క్రింది విధంగా తెల్పుతున్నారు:

"శత్రువుల దుర్గమస్థానం మెంధర్ సార్వంతో అగ్రశేణిలోని ఇండియన్ సైనికులు పర్వత శిఖరాలను ఆక్రమించుకొన్న ఫలితంగా మెంధర్ లోయ యావత్తు ఇప్పుడు శత్రునిర్ముక్తం చేయబడింది."

పూంచ్ దళాలను కలుసుకొని, మెంధర్ లోయను పూర్తిగా శత్రునిర్ముక్తం చేసినఫలితంగా ఇండియన్ సైనికులు సుమారు 1200 చదరపు మైళ్ళను వశపరచుకొన్నట్లు అయింది.

న్యూయార్కులో ఇండియా కొనిన భవనం

పదిలక్షల రూపాయల విలువ

ఇండియన్ ప్రభుత్వ కార్యాలయాలు ఫిబ్రవరినాటికి దీనిలోకి రాగలవట

వాషింగ్టన్, నవంబర్ 24—

న్యూయార్కులో ఇండియా ప్రభుత్వం తన ప్రధాన కార్యాలయం నిమిత్తం 3,50,100 డాలర్లు (పదిలక్షల రూపాయలకుపైగా) విలువగల పురాతనమైన ప్రఖ్యాత భవనాన్ని కొన్నది.

ఈ అయిదు అంతస్తుల భవనం ధనవంతులైన ప్రసిద్ధి చెందిన యాస్టర్ కుటుంబంవారిది.

ప్రస్తుతం నగరంలో ఇండియా ప్రభుత్వానికి చెందిన ఆఫీసులు చెదురుగా వుండి, అద్దెరూపంగా చాలా డబ్బు వ్యయమైపోతూవుంది. ఈ భవనాన్ని కొనడంమూలంగా అద్దెరూపంగా యిచ్చేధనం వృధాకావడం పోతుంది.

న్యూయార్కులో "అంతర్జాతీయ ప్రాముఖ్యం" గల సెంట్రల్ పార్కుకు ఇది సమీపంగా వుంది. ఈ భవనం ధర మున్ముందు ఇంకా ఎక్కువ కాగలదని భావించబడుతున్నది.

మిత్రరాజ్య సమితిలో ఇండియన్ ప్రతినిధి వర్గంవారి ఆఫీసు, కాన్సల్ జనరల్ ఆఫీసు, ఇండియన్ సమాచార కార్యాలయం ఈభవనంలో వుండగలవు. వీటిని పై అంతస్తులలో పెడతారు.

పెద్దహాలును సభలకు, సమావేశాలకు, ప్రదర్శనలకు ఉపయోగిస్తారు.

ఒకగదిలో పురాతన, ఆధునిక భారతీయ గ్రంథాలనుపెట్టి గ్రంథాలయాన్ని ఏర్పాటుచేస్తారు. దీనిని అమెరికనులు, ఇండియనులు ఉపయోగించుకోవచ్చు.

ఫిబ్రవరినాటికి ఇండియన్ కార్యాలయాలు దీనిలోకి రాగలవని భావించబడుతున్నది.

బర్మీస్ కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

రంగూన్, నవంబర్ 24—

బర్మాలోని వైట్‌ఫ్లాగ్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు థాకిన్ థాన్ టున్‌ను, మధ్య బర్మాలోని యమెథిన్ గ్రామంలో ప్రభుత్వపు పోలీసులు అరెస్టు చేశారని తెలుస్తున్నది.

ఇతడు గత మార్చినెలనుంచి అరెస్టుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడట.

వైట్‌ఫ్లాగ్ కమ్యూనిస్టుపార్టీ బర్మాలో చట్టసమ్మతమైనది రెడ్‌ఫ్లాగ్ పార్టీనే ప్రభుత్వం నిషేధించింది.

రైల్వే సమ్మె: తగునో, తగదో బ్యాలెట్‌ద్వారా నిర్ణయించాలని అఖిలభారత రైల్వేపనివారిసంఘకార్యవర్గంలో నిర్ణయం

రాయితీగా ధాన్యం అమ్మకం సౌకర్యాన్ని రద్దుపరిచినందుకు తీవ్ర నిరసన

నాగపూర్, నవంబర్ 26—

నేటి సాయంకాలం జరిగిన అఖిలభారత రైల్వే పనివారి సంఘాల సమాఖ్య సర్వసభ్య సమావేశంలో సమ్మె జరపడం విషయమై వెంటనే బాలెట్ తీసుకోడానికి తగు ఏర్పాట్లను చెయ్యవలసిందని సమాఖ్యలో సభ్యత్వంగల సంఘాల నన్నింటిని ఆదేశించడానికి అత్యధిక సంఖ్యాక సభ్యుల వోట్లతో నిశ్చయించారు.

ఈ నిశ్చయం ప్రకారం రైల్వే యూనియన్లు సమ్మె బాలెట్లను పూర్తిచేసి వాటి ఫలితాలను 1949 జనవరి 20 వ తేదీనాటి సమాఖ్య కార్యవర్గానికి నివేదించవలసివున్నది.

ప్రభుత్వం రైల్వేపనివారికి ఆహార ధాన్యాదులను చౌకగా అమ్మించే డిపో సౌకర్యాలను తగ్గించినందుకు అసమ్మతి సూచకంగా 1949 జనవరి 1 వ తేదీన నిరసన ప్రదర్శనాలను జరపవలసిందని ఇండియా అంతటాగల రైల్వే కార్మికుల నందరను ఆదేశించడానికి కూడా సర్వసభ్య సమావేశంలో నిశ్చయించారు.

సర్వసభ్య సమావేశానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షత వహించారు. సమాఖ్యకు చెందిన వివిధ రైల్వేపనివారి యూనియన్ల ప్రతినిధులు 250 మంది ఈ సమావేశానికి హాజరైనారు.

తీర్మానానికి వలుగురుప్రతినిధులు మాత్రమే వ్యతిరేకంగా వోటు చేశారు.

సర్వసభ్య సమావేశంవారు ఆమోదించిన ముఖ్యతీర్మానం పూర్తిపాఠం ఇది:—

"అఖిల భారత రైల్వే పనివారి సమాఖ్య సర్వసభ్య సమావేశంవారు సమాఖ్య తన బిల్లావా మహాసభ తీర్మానం ద్వారా చాలకాలంనుంచి కోరుతున్న కోర్కెలను ఇండియా ప్రభుత్వం నిర్లక్ష్యంగా త్రోసిపుచ్చినందుకు తమ తీవ్రమైన అసమ్మతిని తెలుపుతున్నారు. సమాఖ్యవారి న్యాయ సమ్మతమైన కోర్కెలను చెల్లింపకపోగా ప్రభుత్వం రైల్వే పనివారి సర్వీసు నిబంధనలను కఠినతరం చేయడంద్వారానేమి, ఇంతకుముందు జరిగిన ఒడంబడికలకు పూర్తిగా భంగకరంగా ప్రవర్తించడంద్వారానేమి పరిస్థితిని మరింత విషమస్థితికి తెచ్చింది. ఇది చాలక ప్రభుత్వం ఇటీవల రైల్వే పనివారి కరువుభత్యాలను కూడా తగ్గించింది కూడా. సమాఖ్య కోర్కెలు ఎంత న్యాయసమ్మతమైనవో ప్రజాభిప్రాయాన్నిబట్టి గ్రహించడానికైనా ప్రభుత్వం ప్రయత్నించలేదు, పైపెచ్చు ట్రేడ్ యూనియన్ ప్రతినిధులను విచారణ జరపకుండా నిర్బంధంలో వుంచడంద్వారానేమి, రైల్వే సర్వీసు నుంచి వారిని మంచి, చెడ్డ తెలుసుకోకుండానే తొలగించివేయడంద్వారానేమి ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్నే అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి కూడా.

"సమాఖ్యతన బిల్లావా మహాసభ తీర్మానం ద్వారా కోరిన కోర్కెలను ప్రభుత్వం దాదాపు త్రోసిపుచ్చినందుకునేమి, లోగడ చేసుకొన్న ఒడంబడికలను, యిచ్చిన హామీలను పాటించకుండా వున్నందునేమి, అనేక మాసాల క్రిందట చేసిన విజ్ఞాపనలకు ఇంతవరకు ఎట్టి సమాధానం పంపనందునేమి రైల్వే కార్మికుల సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించడానికి జరిగిన ప్రయత్నాలు విఫలమైపోయినందున బిల్లావా మహాసభలో ఆమోదించిన మూడు ముఖ్య తీర్మానాలను గురించి పునరుద్ఘాటిస్తూ ఈ క్రింది నిశ్చయాలను చేయడమైనది:

(1) ప్రస్తుత అవసరాల దృష్ట్యా రైల్వేపనివారి అందరి ప్రాథమిక వేతనాలను హెచ్చించాలని మనం కోరడం న్యాయసమ్మతమేగనక, బిల్లావా మహాసభ తీర్మానాలలో పేర్కొన్న కారణాల ననుసరించి సమ్మె జరపడం విషయమై వెంటనే బాలెట్ తీసుకోడానికి ఏర్పాట్లు చేయవలసిందని సమాఖ్యలో సభ్యత్వంగల యూనియన్ల నన్నింటిని ఆదేశించడానికి నిశ్చయించడమైనది.

(2) సమాఖ్యకు చెందిన రైల్వేపనివారి యూనియను లన్నీకూడా సమ్మె బాలెట్‌లను తీసుకోవడం పూర్తిగావించి వాటి ఫలితాలను 1949 జనవరి 20 వ తేదీనాటికి సమాఖ్యకు అందజేయాలి.

(3) అఖిల భారత రైల్వేపనివారి సంఘాల సమాఖ్య నియమావళిలోని 19 వ ఆర్టికల్‌కు అనుగుణంగా బాలెట్ ఫలితాలపై తీసుకోవలసిన చర్యను గురించి సమాలోచించే నిమిత్తం సమాఖ్య కార్యవర్గం 1949, జనవరి 21 వ తేదీన సమావేశమౌతుంది. బాలెట్ ఫలితాలు సమ్మెజరపడానికే అనుకూలంగా వుండే పక్షంలో 1949, ఫిబ్రవరి 15 వ తేదీ ప్రాంతంలో సమ్మె ప్రారంభించడానికి నిశ్చయించుకున్నామని రైల్వే బోర్డువారికి నోటీసు యివ్వడానికి, వివిధ రైల్వే కంపెనీల పనివారి యూనియన్లనుకూడా ఇట్టి నోటీసులనే రైల్వే బోర్డుకు అందజేయవలసిందని ఆదేశించడానికి సమాఖ్య కార్యవర్గానికి అధికార మివ్వడమైనది.

(4) సమ్మె జరుపుతున్నామని నోటీసును అందజేసినపిమ్మట కార్యవర్గం సమ్మె కార్యాచరణ సంఘంగా పనిచేస్తుంది. సమ్మెను కొనసాగించడం విషయంలో యథేచ్ఛగా నిశ్చయాలను చేయడానికేమి, సమ్మె పరిష్కారం విషయంలో సంప్రతింపులు జరపడానికేమి కార్యవర్గానికి సంపూర్ణమైన అధికారం వుంటుంది.

(5) సమ్మెను కొనసాగించడం విషయంలో ఒకేవిధమైన సమష్టి కార్యక్రమాన్ని అవలంబించమని, కార్యవర్గ ఆదేశాలను ఎప్పటికప్పుడు అక్షరాల పరిపాలించమని సమాఖ్యలో సభ్యత్వంగల యూనియన్ లన్నింటికి సలహాయిస్తున్నాము.

(6) దౌర్జన్య ప్రేరేపణల మాటలు నమ్మి మోసపోవలదని, సమ్మె జరిగేపక్షంలో కేవలం శాంతియుతమైన మార్గాలద్వారానే సమ్మెను కొనసాగించవలసిందని రైల్వేపనివారిని ఇప్పుడే గట్టిగా హెచ్చరిస్తున్నాము. తమకు పూర్వం అధికారంలో వున్నవారు చేసినట్లు బెదిరింపుద్వారా, దౌర్జన్యమార్గాలద్వారా, బలవత్కారంగా జరగనున్న ఈ సమ్మెలను భగ్నం గావించడానికి యత్నించవలదని ప్రభుత్వాన్ని కూడా హెచ్చరిస్తున్నాము.

(7) గౌరవప్రదమైన పరిష్కారమార్గానికి కట్టుబడడానికి సమాఖ్య సర్వదా సంసిద్ధంగా వున్నదని, ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిమూలంగానే ఇంక సమ్మెకు పూనడం తప్పనిసరి అయిందని ప్రజలకు, ప్రభుత్వానికికూడా తేటతెల్లం గావించడానికి తగుచర్యలను తీసుకోవలసి వున్నది.

"ప్రభుత్వం ఇట్టి అత్యంత క్లిష్టతర పరిస్థితిని కల్పించినందున అఖిలభారత రైల్వే పనివారి సంఘాల సమాఖ్యకుచెందిన సభ్యులు యావన్మంది తమతమ విభేదాలను విస్మరించి, తమ సమైక్యతను భగ్నం గావించడానికి ప్రత్యర్థి సంస్థలుగాని, అధికారుల ప్రోద్బలంతో బయలుదేరే ఇతర సంస్థలుగాని చేసే కుతంత్రాలకు లొంగక, చట్టసమ్మతమైన ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి గల ప్రాథమిక స్వత్వాల సంరక్షణకై, రైల్వే పనివారందరకు గౌరవప్రద జీవనాన్ని సంతరించే నిమిత్తం సమాఖ్యపట్ల అచంచల భక్తివిశ్వాసాలుకలిగి ఏకదీక్షతో ఒక్క మనిషివలె కృషి గావించాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి విన్నటి సమావేశంలో అధ్యక్షోపన్యాసం అయిన పిదప ప్రసంగిస్తూ ఇండియా ప్రభుత్వ రైల్వే శాఖామంత్రి కార్యాలయాన్ని, దాని పరిపాలకవర్గం అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. రైల్వేపనివారి పరిస్థితి ఎట్టి అభివృద్ధి లేక ఇప్పటికికూడా ఎప్పటివలె శోచనీయంగా వుండడమేకాక, లక్నౌలో జరిగిన సమాఖ్యసమావేశంలో కోరిన కోర్కెలను ఇండియా ప్రభుత్వం త్రోసిపుచ్చడంతో రైల్వే పనివారి సర్వీసు నిబంధనలు మరింత కఠినంగా పరిణమించాయనికూడా ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ వైఖరిపై జయప్రకాశ్ విమర్శ

విన్నటి సమావేశంలో అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"కలకత్తా సమీపంలోగల బిల్లావాలో జరిగిన మన సమాఖ్య సమావేశంలో ఓటింగు వహించాలని, సమ్మెకు పూనవద్దని రైల్వే కార్మికులకు నేను సలహా యిచ్చాను. అయితే, అప్పుడు ఇండియాలో పరిస్థితులు అత్యంత విషమరూపం ధరించి అమితాందోళనకరంగా వున్నవి. ఇప్పుడు దేశంలో పరిస్థితి చక్కబడింది. మనకిప్పుడు హైదరాబాద్ సమస్య లేదు; పాకిస్తాన్‌తో యుద్ధానికి దిగవలసి రావచ్చుననే భయంకూడాలేదు కనుక, ఇంక కార్మికులుగాని, ఇతర వర్గాల ప్రజలుగాని తమ హక్కుల కోసం ప్రారంభించిన ఉద్యమాలను విరమింపవలసిన అగత్యమేమీలేదు.

"మన ప్రభుత్వం ఇన్ని మాసాలుగా ధర్మపన్నాలను చెబుతున్నదేగాని ఇండియాలోని కార్మికుల పరిస్థితి అభివృద్ధికై ఆవంతైనా కృషి చేయలేదు. వస్తువుల ధరలు నానాటికి పెరిగిపోతున్నవి. కార్మికులకు ప్రస్తుతం లభిస్తున్న ప్రాథమిక వేతనాలు వారి అవసరాలకు బొత్తిగా సరిపోవడంలేదు. రైల్వే పనివారు ఇంతవరకు దేశభక్తితో, నిగ్రహంతో ప్రవర్తించారు. ఇది మిక్కిలి ముదావహం. అయితే, ఇన్‌ఫ్లేషన్ నిర్మూలన భారాన్ని ఒక్క కార్మికవర్గాలే భరించాలనడం న్యాయంకాదు. ప్రభుత్వం ఏదో దర్పంతో, సమాలోచనలతో కాలక్షేపం చేస్తున్నదేగాని ఈ సమస్య విషయంలో మనస్ఫూర్తిగా తగు చర్యను తీసుకోవడంలేదు. పైగా, ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గాలకే ఎన్నో సదుపాయాలను సమకూర్చాలని చూస్తున్నదేగాని కార్మికవర్గాల దుస్థితిని, వారి మొరను గురించి ఆలోచిస్తున్నట్లే లేదు. ప్రజల జీవన వ్యయప్రమాణాన్ని హెచ్చించడానికి తన ప్రభుత్వం యోచిస్తున్నదని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ అన్నారు. ఈ సమస్యను గురించి ప్రభుత్వం యోచించడం మొదలుపెట్టి సంవత్సరంపైగా అయింది. అయితే, ఫలితంమాత్రం శూన్యం. అందుచేతనే కార్మికవర్గాలు ఇప్పుడు మేల్కొని, సమైక్యతతో తగు సమగ్రమైన చర్యను పూనుకొని ప్రస్తుత ప్రభుత్వ విధానం మారేటట్లు చేయవలసివున్నదని నేను స్పష్టం చేస్తున్నాను.

"ప్రస్తుత ప్రభుత్వం, దానిని బలపరుస్తున్నవారు కూడా కార్మిక వర్గాలను పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. ఇటీవల వచ్చిన పరిణామాలను పరిశీలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఇంతటి పక్షపాతబుద్ధి, స్వపక్ష లాభాపేక్షగల ప్రభుత్వం మరొకటి ఎక్కడా వుండబోదని చెప్పడం కాదు."

గాంధి స్మారకనిధికి విరాళాలు

ఆదాయంపన్ను విధించబడదట

బొంబాయి, నవంబర్ 24—

గాంధి జాతీయస్మారకనిధికి యిచ్చే విరాళాలపై ఆదాయం పన్ను విధించకూడదని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది.

జాతీయ రైల్వే కార్మికుల సంఘ సమావేశం

నవంబర్ 29 ని జరగగలదట

బొంబాయి, నవంబర్ 25—

అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే వుద్దేశంతో నాలుగుమాసాలక్రిందట స్థాపితమైన ఇండియా జాతీయ రైల్వే కార్మికుల సంఘం తొలి సర్వసభ్య సమావేశం బొంబాయిలో నవంబర్ 29, 30 తేదీలలో జరుగుతుంది.

బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

భారతజనకునికి స్వాతంత్ర్యజ్యోతి నీరాజనం

న్యూఢిల్లీ, నవంబర్ 26—

నేడు అరుణోదయకాంతులు ప్రసరిస్తూ వుండగా, కాంగ్రెసు సేవాదళ వలంటీరులు, ఢిల్లీ రాష్ట్రీయకాంగ్రెసు సంఘసభ్యులు కలిసి మీరట్‌నుంచి జయపూర్‌కు గొనిపోబడుతున్న భారత స్వాతంత్ర్య జ్యోతిని రాజఘాట్‌లోని గాంధీజీ సమాధివద్దకు ఊరేగింపులో తీసుకొని వెళ్ళారు.

గాంధీజీకి అత్యంత ప్రియతమమైన "రామధున్" గానంచేస్తూ "మహాత్మా గాంధీ కి జై" "అఖండ జ్యోతికి జై" అని నినాదాలు చేస్తుండగా కోలాహలంగా స్వాతంత్ర్య జ్యోతిని గాంధీజీ సమాధివద్దకు తీసుకొనివెళ్ళి, దానిని సమాధియొద్ద ప్రదక్షిణం చేయించారు.

తదనంతరం జ్యోతిని సమాధిముందుంచి, గాంధీజీ సంస్మరణార్థమై బౌద్ధశ్లోకాలతో ప్రార్థన చేసి, ఒక నిమిషంసేపు మౌనం వహించారు.

తదనంతరం జ్యోతికి ప్రేలాడుతూవున్న పూలమాలలను కొన్నింటిని తీసి వాటిని సమాధిపై ఢిల్లీ కాంగ్రెసు కార్యదర్శి భక్తిప్రపత్తులతో వుంచారు.

తదనంతరం "అమర్‌జ్యోతి అమర్ రహే", "గాంధీజీకి జై" అనే నినాదాలతో రాజఘాట్ నుంచి బయలుదేరదీసి స్వాతంత్ర్యజ్యోతిని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇంటివైపుగా తీసుకొనివెళ్లారు. అక్కడనుంచి జయపూర్‌కు ఈ జ్యోతి గొనిపోబడుతుంది. (యు. పి. ఐ)

అస్పృశ్యతా నివారణలో ఆర్యసమాజం కృషి

డాక్టర్ పట్టాభిగారి ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 24—

అఖిలభారత ఆర్యకుమార పరిషత్తువారు తన గౌరవార్థం నేడిక్కడ స్వాగతమిచ్చిన సందర్భంలో నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు ప్రసంగిస్తూ, ప్రజలందరు తమ మతస్థులకు, తమ దేశీయులకు—వివిధ మానవకోటికంతకు కూడా సేవచెయ్యాలని పురోధించారు.

అస్పృశ్యతను నివారించడంలోనేమి, సాంఘికోద్ధరణరంగంలోనేమి ఆర్యసమాజం చేసిన కృషిని డాక్టర్ పట్టాభిగారు ప్రశంసించారు. హిందువులు, శిక్కులు తాము విభిన్నవర్గాలకు చెందువారమనే భావాన్ని విడనాడాలని కూడా పట్టాభిగారు ప్రబోధించారు.

ఇండియాలో పనిచేసిన బ్రిటిషర్ల పెన్షన్ల సమస్య

లార్డ్సుసభలో వేవెల్ ఆందోళన

లండన్, నవంబర్ 25—

ఇండియాలో బ్రిటిషర్ల సర్వీసులు సంతరించిన బాధ్యత యావత్తు ఇండియా ప్రభుత్వానికే వుంటుందని, పదవులనుంచి విరమించిన బ్రిటిషర్లకు వారు సత్ప్రవర్తనతో వర్తించిన కాలానికి, ఇండియాపట్ల వారు భక్తివిశ్వాసాలు కలిగివుంటూ వున్నంతకాలం మాత్రమే వారికి పెన్షన్లు చెల్లిస్తామని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి గత ఆగస్టు 12 వ తేదీని చేసిన ప్రకటనను బ్రిటిష్ ప్రభుత్వం గమనించిందా? అని ఇండియా మాజీ వైస్రాయ్ లార్డ్ వేవెల్ నిన్న లార్డ్సుసభలో ప్రశ్నించారు.

ఇండియాలో పనిచేసి పెన్షనును పుచ్చుకుంటున్న అనేకమంది బ్రిటిష్ సివిలియన్, సైనికోద్యోగులకు ఈ ప్రకటన మిక్కిలి ఆందోళన కలిగిస్తున్నదని తెలుపుతూ, లార్డ్ వేవెల్ గత సంవత్సరం జులై 8 వ తేదీని అట్టి బ్రిటిష్ ఉద్యోగులకు వారిపెన్షన్లు యథాప్రకారము ముట్టేటట్లు చూస్తామని బ్రిటిష్‌ప్రధాని యిచ్చిన హామీని ప్రభుత్వం మరొకసారి ధ్రువపరచగలదా అని అడిగారు.

లార్డ్సు సభనాయకుడు వైకౌంట్ ఎడిసన్ సమాధానమిస్తూ, శ్రీ షణ్ముఖంచెట్టి చేసిన ప్రకటనలో అంతగా ఆందోళన చెందవలసిన అంతరార్థాలేమీ వుండక పోవచ్చునని, ఇండియా ప్రభుత్వం ఇండియాలో పనిచేసి పదవులనుంచి విరమించిన బ్రిటిషర్ల పెన్షన్లను ఇండియా తరపున సాలీనా ఇంతమొత్తం చొప్పున పౌనులలో బ్రిటనే చెల్లించడానికి జులై 15 వ తేదీని ఒడంబడిక జరిగిందని వివరం చేశారు.

"బ్రిటిషువారుల భక్తివిశ్వాసాలను గురించి నిర్ణయించవలసినది బ్రిటిష్ ప్రభుత్వమేగాని ఇండియా ప్రభుత్వంకాదు గనక" లార్డ్ వేవెల్ కోరినట్లు ఈ విషయమై తానిప్పుడు ఏవిధమైన ప్రకటనను చేయబోవడంలేదని కూడా లార్డ్ ఎడిసన్ తెలియజేశారు.

గొడ్డెకడుపులో మృగశిశువు?

(మన విలేఖరి) మదనపల్లి, నవంబర్ 23—

ఒక గొడ్డె యీనలేక చనిపోతే దాని కడుపు కోసేసరికి దానిలో తల, కాళ్ళ, చేతులు, గల ఒక మానవ శిశువు కనిపించింది. బిడ్డ చనిపోయి వున్నది.

ఈ విచిత్ర సంఘటన ఈ తాలూకా పెద్దతిప్ప సముద్రం ఫిర్కా విరుమువారి పల్లెలో పూనువాండ్ల వెంకటప్ప యింటిలో ఈ నెల 20 వ తేదీన జరిగిందని ఫిర్కా ఎలెక్షన్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఎస్. ఆర్. రెడ్డిగారు "ఆంధ్రప్రభ" విలేఖరికి లేఖ వ్రాశారు.

అనేకమంది ఈ విచిత్ర సంఘటనను ఆశ్చర్యచకితులై చూచిన పిమ్మట, యింటి యజమాను తన కది అశుభసూచకమని తలచి శిశువును పాతిపెట్టినాడట.

"విద్యాభ్యాసం తప్ప ఇతర ధ్యాస కూడదు": విద్యార్థులకు సర్దార్ పటేల్ ఉద్బోధ

స్వతంత్రభారత పౌరులుగా లబ్ధప్రతిష్ఠులై, దేశానికికూడా ప్రతిష్ఠను ఆర్జించమని ఉపదేశం

కాశీ, నవంబర్ 25—

నేడిక్కడ జరిగిన కాశీ విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగిస్తూ, విద్యాభ్యాసం తప్ప ఇతర వ్యాపకాలు పెట్టుకోవద్దనీ, స్వతంత్రభారత పౌరులవలె మెలగుతూ, దేశానికి ప్రతిష్ఠను ఆర్జించవలసిందనీ విద్యార్థులను ఉద్బోధించారు.

నేటి సాయంత్రం సర్దార్ పటేల్‌కు "డాక్టర్ ఆఫ్ లా" పట్టం ప్రసాదించబడింది. తనకి గౌరవం చేసినందుకు సర్దార్ పటేల్ విశ్వవిద్యాలయానికి కృతజ్ఞత తెలిపారు.

సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఇంకా ఇలా అన్నారు:

"మన స్వాతంత్ర్యోద్యమానికంతకు గాంధి మహాత్ముడే ఏకైక నాయకుడని మీ వైస్ ఛాన్సెల్లర్ చెప్పిన మాటలతో నేను ఏకీభవిస్తాను. ఆయన చేసిన తపస్సువల్లనే మనకి స్వాతంత్ర్యం సిద్ధించింది. నేనుమాత్రం ఆయన ఆజ్ఞలను విధేయతతో శిరసావహించిన ఒక సామాన్య సైనికుణ్ణిమాత్రమే. గాంధీజీని గుడ్డిగా అనుసరించే అనుచరుడని నన్నుగురించి ఒకప్పుడు అందరు తలపోసేవారు. కాని, గాంధీజీ నమ్మకాలతో నేను ఏకీభవించినందువల్లనే ఆయన అడుగుజాడలలో నడుస్తున్నానని ఆయనకూ తెలుసు, నాకూ తెలుసు. తర్కంలన్నా, వాగ్యుద్ధాలన్నా నాకు గిట్టదు. దీర్ఘ చర్చలంటే నాకు కంటగింపు. అనేక సంవత్సరాలపాటు గాంధీజీ, నేను ఏకాభిప్రాయులమై వున్నాము. కాని భారతస్వాతంత్ర్య ప్రాప్తి విషయంలో మాత్రమే మా అభిప్రాయాలు భేదించాయి. అప్పటికప్పుడే స్వాతంత్ర్యాన్ని పొందితీరాలని నేను అభిప్రాయపడ్డాను. ఎంతో హృదయ సంక్షోభం చేసుకొన్నపిమ్మట కాని, ఎంతో తర్జనభర్జన పిమ్మట కాని నేనీనిర్ణయానికి రాలేదు. దేశవిభజనకు కనుక అంగీకరించకపోయినపక్షంలో భారతదేశమంతా ఛిన్నాభిన్నమై సమూలంగా నశించిపోతుందని నాకు తోచింది. సంవత్సరంపాటు ప్రభుత్వ పాలనలో పాలు పంచుకొని, అనుభవం గడించిన పిమ్మట మేము అప్పటివరకు అనుసరిస్తున్న పంథా హోరవిపత్తులకు దారి తీస్తున్నదని గ్రహించాము. దేశ విభజనకు అంగీకరించకపోయినట్టయితే, ఒక పాకిస్తాన్‌కు బదులు దేశమంతటా పెక్కు పాకిస్తానులు నెలకొని వుండేవి. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోను పాకిస్తాన్ అరలు యేర్పడివుండేవి. కాని, గాంధీజీ ఈ నిర్ణయంతో ఏకీభవించలేదు. కాని, ఈ నిర్ణయం సరైనదేననీ, దోషరహితమైనదనీ నా మనస్సుకు విశ్వాసం కలిగినట్టయితే, అలాగే వ్యవహరించవలసిందని గాంధీజీ నాకు చెప్పారు. తన వారసుగా గాంధీజీ నియమించి పోయిన మహాపురుషుని సాహచర్యం నాకువుండనేవున్నది. మానిర్ణయాన్ని గాంధీజీ ప్రతిఘటించలేదు. అయితే దానిని ఆయన ఆమోదించనూలేదు. ఆనాడు మేము అట్టి నిర్ణయం చేసినందుకు ఈనాడుకూడా నేనేమీ పశ్చాత్తపించడంలేదు. కాని మన సహోదరులు కొంతమంది మననుంచి వేరుపడిపోతున్నందుకు మనం చాలా చింతిల్లాము. సజీవమైన శరీరం నుంచి ఒక అంగాన్ని త్రుంచివేసినందువల్ల దానారక్తం నష్టమైపోయింది.

"మేము కొన్ని పొరపాట్లుచేసినమాటవాస్తవం. అందులో ఏమీ సందేహం లేదు. ఈ విషయంలో కొందరికి బాధ్యత లేకపోలేదు. కాని, ఆ వివరాలను గురించి నేనిప్పుడు ప్రస్తావించను. మేము చేసిన నిర్ణయాలన్నిటినీ ప్రజాశ్రేయస్సు దృష్ట్యానే చేశాము. దేశవిభజనకు మేము అంగీకరించకపోయినట్టయితే, ఎట్టి పరిణామాలు కలిగేవో ప్రజలకు తెలియదు. అయితే, బ్రిటిష్‌వారు తమంతటతామే దేశంనుంచి వైదొలగే పక్షంలో దేశవిభజనకు అంగీకరించడం సమంజసమే కాగలదని మేము భావించాము. అందువల్ల బ్రిటిష్‌వారు కనుక రెండునెలలలోపుగా తరలిపోయే పక్షంలో, దేశవిభజనకు మేము అంగీకరించ గలమని చెప్పాము. భారత స్వాతంత్ర్యప్రదానచట్టం అంత శీఘ్రంగా పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదించబడడం బ్రిటిష్ చరిత్రలో మహత్సంఘటనయని చెప్పక తప్పదు."

"మేము చేసిన పొరబాట్లు"

దేశవిభజన జరిగిన పిమ్మట తాముచేసిన పొరబాట్లవల్ల కలిగిన ఫలితాలను గురించి ప్రస్తావిస్తూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ ఇలాఅన్నారు:

"మనం చేసిన తప్పులవల్ల పాఠం నేర్చుకొని, తిరిగి ఆ పొరబాట్లు చెయ్యకుండా జాగ్రత్తపడడం మన కర్తవ్యం. మనం చేసిన తప్పులవల్ల లోకం ముందు సిగ్గిలవలసి వస్తున్నది. ఈ పొరపాట్లవల్ల కలిగిన ప్రత్యక్ష ఫలితమే గాంధీజీ హత్య.

"పెడదోవత్రొక్కిన మన యువకుడే ఒకడు ఈ ఘోరకృత్యానికి ఒడిగట్టాడనే విషయాన్ని మనం ఎన్నటికీ విస్మరించలేము. ఈ సందర్భంలో మనమే మనలను ఎన్నటికి క్షమించుకోలేము. ఇహలోకంనుంచి [illegible] ఒకసారి విశ్రమించగలమని నేను, గాంధీజీ తలపోస్తూవుండేవాళ్ళము. కాని, మా ఆశయానికి విరుద్ధంగా, నా కళ్ళ ముందర ఆ మహాత్ముడు తిరోహితుడు కావడం చూచి, విషాదం పట్టలేకపోయాను. ఆ విషాదంతో నేనుకూడా అప్పుడే ఇహలోక నిష్క్రమణం చెయ్యవలసినవాడనే. కాని, గాంధీజీ నన్ను విడిచినట్టు తోస్తుంది. మరికొన్ని సంవత్సరాలు ఈ పుడమిపై జీవించి, మీకు కొంత సేవ చెయ్యడానికి ఆయన నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోయారు. అప్పటినుంచి నేనేమిచేసింది జగద్విదితమే.

"భారతదేశం విశాలమైనప్పటికీ అది చాలా గొప్ప దేశమే. ప్రజా శ్రేయస్సును సాధించడానికి, ప్రజాసేవ చెయ్యడానికి ఇక్కడ ఎన్నో అవకాశాలు వున్నవి. ఇండియాను నేడు మనం అఖండమైన దేశంగా పరిగణించవచ్చు. మన దేశపు సరిహద్దులపై శత్రుస్థావరా లేమీలేవు. కాని, నేనిప్పుడు యూనివర్సిటీకి వస్తున్న సమయంలో కాశీ సంస్థానపు విలీనీకరణంగురించి కొంతమంది నినాదాలు చెయ్యడం విన్నాను. ఇట్టి స్వల్ప విషయాలనుగురించి ప్రజలు ఏమి ఆందోళన చెందుతారో నాకు బోధపడడంలేదు. ఇవాళన్నది రేపు కావచ్చునేమోగాని అసలు సమస్యను వాయిదా వెయ్యడం ఎప్పుడూ జరగదు. దీనిని గురించి ప్రచారం, నినాదాలు చెయ్యడం అనవసరం. ఇలా అనవసరంగా లేనిపోని గొడవచేసేవారు నిజాం సమస్యను మేము పరిష్కరించిన విధాన్ని చూచి అయినా తమ అవివేకాన్ని తెలిసికొని వుండవలసింది.

"కాశీ సంస్థానపు మహారాజా మనవాడు కాడు. సంస్థాన విలీనీకరణ ప్రాముఖ్యాన్ని గురించి మనకంటె ఆయనకు తెలియకపోలేదు. మన మార్గానికి ఆయన అడ్డు తగలడని నా విశ్వాసం. స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట, వారు మహారాజులైనా, వారందరు భారతీయులే, వారు దేశభక్తులు కారనే విషయాన్ని నేనెన్నడూ ఆమోదించలేదు. మన వలెనే వారుకూడా విదేశీయుల ఆధిపత్యంక్రింద వున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే వారుకూడా మనతో ఏకమైపోయినారు. నవభారత చరిత్రను ఒక్కతూరి పరికించండి. గాంధీజీ విధానాలను అవలంబించినందువల్లనే ఇదంతా సాధ్యపడింది. వైరుధ్యంవల్లకాక, ప్రేమవల్ల—ఈ మహత్కార్యం చక్కబడింది.

"స్వతంత్ర పౌరులవలె ప్రవర్తించండి"

"ఇండియా సమైక్యమై, అఖండమైనంత మాత్రంతో సరిపోదు. ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించిందికాని, ఇండియా పౌరులుమాత్రం స్వతంత్ర పౌరులైనట్లు కనబడడంలేదు. ఇది చూచి నాకు విచారం కలుగుతూవుంటుంది. అందువల్ల, విద్యార్థులైన మీకు, మీద్వారా దేశానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. మే మందరము వృద్ధాప్యం లోపడిపోయాము. మారోజులు సమీపిస్తున్నాయి. ఇక, శేషించిన కాలాన్ని దేశసేవకే మేము వినియోగిస్తాము. యథార్థ పరిస్థితిని కనుక మీరు గ్రహించేటట్టయితే ఇక ఇబ్బంది వుండదు. లేని పక్షంలో మనకు ప్రమాదం తప్పదు. మన పొరుగునవున్న దేశాలను చూడండి. శాంతియుతంగాను, సమృద్ధంగాను ఏ దేశమైనా విలసిల్లుతున్నదా? ఆసియా యావత్తు నేడు కల్లోలితమై వున్నది. ఈ కల్లోలం నుంచి మనం బయటపడగలమా? ఈ విపత్తును మనం తప్పించుకొనగలమా? వర్గప్రయోజనాలను, వర్గవిశ్వాసాలను విడనాడి, దేశశ్రేయస్సును పునరంకించినప్పుడే మనకది సాధ్యమవుతుంది. ఈ స్వల్ప విషయాన్ని ప్రజలు గ్రహించేటట్లు చెయ్యాలనే నా ప్రయత్నం. ఇందు నిమిత్తం ఒక్కొక్కప్పుడు నేను కఠినంగా మాట్లాడవలసి వస్తుంది కూడా. వ్యక్తప్రసంగాలకు, నిష్ప్రయోజనమైన దర్పాలకు ఇది అదనుకాదు.

"భారత స్వాతంత్ర్య శిశువుకు ఇంకా రెండేళ్ళయినా నిండలేదు. ఆ శిశుపోషణకు, సంరక్షణకు మనం ఎంతో జాగ్రత్త వహించాలి. ఆ శిశువుకు అయిదేళ్ళ ప్రాయమైనవచ్చి, తన కాళ్ళమీద తను నిలబడగలిగేవరకైనా మనం జాగ్రత్తగా వ్యవహరిస్తే, ఆ తర్వాత ఇతర స్వల్ప విషయాలను గురించి మనం తలపట్టుకోవచ్చు.

"ఇండియాలో శాంతి భద్రతలు నెలకొన్న పిమ్మట, దేశం సమృద్ధమై ప్రపంచంలో అగ్ర

(మిగతా 6 వ పేజీలో)

ఆంధ్రా యూనివర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ వాల్తేరులో తెలుగు లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తులు పంపవచ్చును, గ్రేడ్ రు. 150-10/2-200.

కనీసపు యోగ్యతలు: దరఖాస్తుదారులు తెలుగులో ఫస్ట్‌క్లాసు లేక, సెకండ్‌క్లాస్ బి. ఏ. (ఆనర్స్) లేక ఎం. ఏ. గాని, అయివుండాలి. నాటి లింగ్విస్టిక్సులోను, ముఖ్యంగా కంపారటివ్ ఫైలాలజీలోను ప్రావీణ్యం కలవారై వుండాలి. విద్యాబోధనానుభవం, పరిశోధనానుభవంగల దరఖాస్తుదారులకే ఈ పదవి లభించడానికి అవకాశాలుంటాయి.

అభ్యర్థులకు ఇంటర్వ్యూకు పిలిచినప్పుడు వారు నిర్ణీతమైనరోజున, సరిగ్గా ఆ వేళకు స్వంత ఖర్చుపై వాల్తేరుకు వచ్చే ఏర్పాట్లు చేసుకోవాలి.

ఈ ఉద్యోగానికై ఎన్నికైనవారు ప్రొబేషనరీగా పనిచేస్తారు. ఆపైనవారి ఉద్యోగ నియామకం శాశ్వతంగా తర్వాతనే పరిగణించబడుతుంది.

దరఖాస్తు ఫారములకు సర్వీసు షరతులకు ఇతర వివరాలకు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరుకు వ్రాయండి. నిర్ణీతమైన ఫారంలో 15-12-1948వ తేదీ గాని, అంతకు ముందుగాగాని రిజిస్ట్రారుకు చేరునట్లు దరఖాస్తులను పంపాలి.

మీ రక్తం పలచనయిందా?



రక్తపలచన, లేక రక్తహీనత అనేక కారణాలవల్ల కలుగుతుంది. రక్తహీనతవల్ల, మీకు నీరసం, జీవితంలో ఉత్సాహమే లేకపోవడం సంభవిస్తాయి. శరీరానికి అవసరమయిన శక్తి, ఆహారమూ, యిచ్చే అనేక వస్తువుల సారమున్నందువల్ల రక్తోజ్, ఆహారాల్లో మేటిమిన్న. ఈ టానిక్, రక్తహీనతని నిర్మూలించి, తిరిగి ఆరోగ్యం ప్రసాదిస్తుంది. పిల్లలకు, తల్లులకు, ఇది అమోఘమైన టానిక్.



రక్తోజ్

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ్ ఫార్మసీ లిమిటెడ్ హైదరాబాదు-దక్కన్.

SISTA'S DAY 536 TL.

24 గంటలలో శక్త్యుత్సాహాలొసగే దివ్యౌషధ సృష్టి

రక్తహీనత, నరదౌర్బల్యం, నరాల దౌర్బల్యం, జబ్బురక్తం, బుద్ధి మాంద్యంమూలంగా బాధపడుతూ కృశించినవారు ఒక అమెరికన్ వైద్యుడు కనిపెట్టిన నూతన గ్రంథి సంబంధమైన ఔషధం గురించిన వార్తను విని మిక్కిలి ఆనందిస్తారు.

ఈ నూతన సృష్టిమూలంగా మీ శరీరానికి, అంతటి గ్రంథులకు అతి సులభంగా నూతనశక్తి చేకూర్చడానికి, శుభ్రమైన రక్తం పట్టడానికి, మెదడుకు బలం కలగడానికి, జ్ఞానశక్తి హెచ్చడానికి వీలుపడుతుంది. 8 రోజులలోనే మీ శరీర తత్వం పూర్తిగా మారిపోయి, మీరు నూతన జీవితానందాన్ని అనుభవించగలుగుతారు. ప్రతి ఇంట్లో వుండవలసిన ఈ నూతనౌషధం రుచ్యమైన సులభంగా సేవించదగిన బిళ్లల రూపంలో వున్నది. ఇక గ్రంథుల ఆపరేషన్ అవసరం లేకుండానే, ఇది 24 గంటలలోపున నూతన శక్త్యుత్సాహాలను ప్రసాదిస్తుంది. ఇది నిరపాయమై ప్రకృతి సిద్ధపద్ధతులతో పనిచేస్తుంది.

ఈ వై-టాబ్స్ (VI-TABS) అనే నూతనౌషధం అమెరికాలో అత్యంత జయప్రదంగా అద్భుతఫలితాలను కనపరిచివున్నది గనుక అది ప్రస్తుతం ఈ దేశంలో సంపూర్ణంగా సంతృప్తి కలగనిపక్షంలో మూల్యం వాపస్ చేయబడేదన్న షరతుమీదనే అమ్మబడుతున్నది. మరొక విధంగా చెప్పాలంటే ఈ వై-టాబ్స్ (VI-TABS) మూలంగా మీకు తప్పక సంపూర్ణంగా నూతన శక్త్యుత్సాహాలు చేకూరాలి. అసలు వయసుకన్న ఎన్నో ఏండ్లు తక్కువ వయసులో వున్నామనే భావం మీకు కలగాలి. లేనిచో మీరు ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపండి. అప్పుడు దానికి మీరు చెల్లించిన మూల్యం వాపస్ చేయబడుతుంది. మీకు ద్విగుణీకృత బలం కలిగించే స్పెషల్ సీసా 48 వై-టాబ్స్ (VI-TABS) గలదానిలో కొంచెం అధికంగా వుంటుంది. ఈ గ్యారంటీ మీకు సంరక్షణ నొసగగలదు. నూతన శక్త్యుత్సాహాలు కలిగిస్తుంది.

Vi-Tabs

వై-టాబ్స్

4 వ పేజీ తరువాయి

పటేల్ ఉద్బోధ

పాలాన్ని అతిక్రమించిన విమ్మట ఇతరవిషయాలను గురించి మనం ఆలోచించుకోవచ్చు. విదేశీయులతో మనం పోరు సాగించవలసివచ్చినప్పుడు, మనం ఎన్నోత్యాగాలు చెయ్యవలసివచ్చింది నేటి పరిస్థితులు అంతకంటె మనం ఎక్కువ త్యాగాలు చెయ్యవలసివున్నది.

"ఈ బాధ్యతను స్వీకరించవలసినదొకరం మీరు పదిరిలి మీకు మేము స్వాతంత్ర్యం సంపాదించి పెట్టాము ఇక మీరు అనుసరించవలసినమార్గం స్పష్టంగా కనబడుతూనే వున్నది. మీరేమిచేసినా, ఏమి ఏయ్యదలుచుకొన్నా ఇండియాను బలపరచ చెయ్యడమే మీ లక్ష్యంకావాలి. ఈ విధంగా మీరు దేశ(శ్రేయస్సుకొరకు కృషిచేసేసమయంలో మీ కర్తవ్యాన్ని మీరు నెరవేర్చినవా రవుతారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ప్రభుత్వంతో సహాకరిస్తూ సహాయపడవలసిందని విజ్ఞప్తి చేస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ప్రభుత్వం ఇది చెయ్యలేదు, అది చెయ్యలేదని ప్రజలు విమర్శిస్తూవుంటారు. ప్రభుత్వం చేసిన పొరపాట్లను చూపెట్టి వారు దుయ్యబట్టుకొంటారు. విమర్శలనుంచి తప్పించుకోవాలని ప్రభుత్వం ఎన్ని యత్నాలు చేసినా కాని ప్రజలు కేవలం విమర్శలు చేసి సంతృప్తిచెంద వలంలేదు. ప్రతివ్యక్తి తనం తనబాధ్యత ఆలోచించుకొని, తన కర్తవ్యాన్ని నెరవేర్చుకొంటేనే వుంటుంది. ప్రతివ్యక్తి తనకు తానే సహాయుడవుతూ వుండాలి. ప్రభుత్వ అన్నీ మీకు ప్రాతినిధ్యంవహించేదే. మీకు అసంతృప్తి కలిగినట్లయితే ప్రభుత్వాన్ని మార్చడం మీకు తేలికే. కాని మీ కర్తవ్యం మీరు నెరవేర్చకుండా, కేవలం ప్రభుత్వాన్ని మాత్రం విమర్శించడం భావ్యమా!"

"చదువు సంధ్యలు తప్ప ఇతర వివాదాలతో మీకు ప్రసక్తి కూడదు"

విద్యార్థులను ఉద్బోధిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

చదువు సంధ్యలనుగురించి మాత్రమే మీరు శ్రద్ధవహించాలి కాని ఇతర వివాదాల జోలికి మీరు పోరాదు. చదువుతో విద్యార్థులు ఇతర వ్యాసంగాలలో ప్రవేశించడం ఎక్కువకాదు. విద్యార్థుల విద్యాభ్యాసం వారి జ్ఞానాభివృద్ధికి ఉపయోగపడాలి. అవకాశం ఉన్నంతవరకు మీరు విజ్ఞానాన్ని సంపాదించడానికి వినియోగించుకోవాలి. ఇక్కడ అవసరమైన విద్యాసౌకర్యాలు లేకపోతే విదేశాలకు వెళ్ళి విజ్ఞానం సంపాదించవచ్చు. విదేశాలనుంచి తిరిగివచ్చిన విద్యార్థులు ఇండియాలోనే తమ యెడ తగిన ఉద్యోగాలు లభించడం లేదని అనుకుంటారు.

"ప్రస్తుతం మనదేశంలో క్రొత్త క్రొత్త పారిశ్రామిక వ్యవస్థలేమీ నెలకొల్పబడడంలేదు. కావలసినవారు చదువుకొని పనిచెయ్యడంలేదు. అభివృద్ధి జరగాలని అందరూ అంగీకరిస్తున్నా తక్కువ త్యాగం చేసి అధిక ఫలితాలను అనుభవించాలని కార్మికులు ప్రవేశించేవారు కూడా లేకపోతున్నారు. పరిస్థితులు ఇలాగేవుంటే మనం పొందిన స్వాతంత్ర్యం అంతరించి పోతుంది. ఏమిచేసినా ప్రభుత్వమే చెయ్యాలని ప్రజలు తలపోస్తున్నారు. ఇది అసంబద్ధవిధానం కాదు. ప్రతివారూ తన కర్తవ్యం నిర్వర్తించాలి.

మీ రందరు శీలాన్ని అలవరచుకోవడమే తరువాయిదే. శీలంలేకుండా ఎంతనేర్చుకొన్నా నిష్ప్రయోజనమే. మీ రందరు స్వతంత్ర భారత పౌరులుగా వ్యవహరించి, దేశానికి ప్రతిష్ఠతేవాలి కావాలి."

"పాకిస్తాన్ ఏమార్గాన్ని అనుసరించినప్పటికి

పార్వతీపురంలో విద్యుచ్ఛక్తి సరఫరా

మంత్రి శ్రీ భక్తవత్సలంగారి వద్దకు గ్రామస్థుల రాయబారం

మద్రాసు, నవంబర్ 26—

పార్వతీపురంలో విద్యుచ్ఛక్తి సరఫరా విషయమై ప్రజలకు కలుగుతున్న యిబ్బందులను తెలియజెయ్యడం నిమిత్తం శ్రీయుతులు ఏ. ఆదినారాయణరావు, గోపాలరావుగార్లు శ్రీ ఏ. వీరభద్రస్వామి (ఎం. ఎల్. ఏ. విజయనగరం) గారి నాయకత్వాన మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ భక్తవత్సలంగారివద్దకు రాయబారం వెళ్ళారు. విద్యుచ్ఛక్తిని రోజుకు కొన్ని గంటలు మాత్రమే సప్లయి చెయ్యడంవల్ల, ఆ పరిమితకాలం చేసేసరఫరాకూడా చాలక పోవడంచేత ప్రజలకు కలుగుతున్న యిబ్బందులను వారు మంత్రికి వివరించారు. వారు చెప్పిన దంతా మంత్రి సావకాశంగా విని తగ్గ ఈ యిబ్బందులను తొలగించడానికి తగుచర్య తీసుకుంటానని తెలియజేశారు.

పాలూరు - పార్వతీపురం విద్యుచ్ఛక్తి సరఫరా కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లు తమ మేనేజింగ్ ఏజన్సీని వదులుకుంటూ కంపెనీని ప్రభుత్వానికి అప్పగిస్తే, వాటాదారులు కంపెనీ వాటాలు హక్కులకుగాను నుదవటుకోవాలికి సమ్మతిస్తే కంపెనీని స్వాధీనం చేసుకోవాలికి, మరొక ఇంజన్ ఏర్పాటుచేసి చాలినంతగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించడానికి మంత్రి అంగీకరించారు. మేనేజింగ్ ఏజెంట్లు తమ మేనేజింగ్ ఏజన్సీని వదలుకోడానికి అంగీకరించారు.

బోల్షివిక్ లెనినిస్టు పార్టీ రద్దు

సోషలిస్టు పార్టీలో చేరిక

మద్రాస్, నవంబర్ 26—

ఇండియాలోని బోల్షివిక్—లెనినిస్ట్ పార్టీ (ఫోర్త్ ఇంటర్నేషనల్) రద్దు కావించబడిందని ఆ పార్టీ సభ్యులు సోషలిస్టు పార్టీలో చేరడానికి నిర్ణయించుకొన్నారని మిస్టర్ ఎస్. సి. సి. ఆంటోని పిళ్ళై ప్రకటించారు. ఇండియా కార్మికులకు ప్రాతినిధ్యం వహించే పార్టీగా సోషలిస్టుపార్టీ రూపొందుతున్నదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రాలయసమితి చెందిన అనేకులు, నూతన ప్రాక్ష కాబ్యాం అక్టోబర్ వ్యవహారాల మహాసభ నవంబర్ 28 వ తేదీని అఫ్ఘానిస్థాన్ లాన్ హోటల్ వద్ద జరుగుతుంది. ఈ సభలో సార్వ సున్న పాకిస్తాన్ వాయువారకర్తకు మిస్టర్ హుసేన్ షహీద్ సుహ్రవర్దీ (తూర్పు బెంగాల్ ఆర్థికశాఖా మంత్రి) అధ్యక్షత వహిస్తారని కలకత్తా...

మనందర్భం మనస్ఫూర్తిగా ప్రశాంతాన్ని కాంక్షిస్తున్నాము. అన్ని సమస్యలను మనం సక్రమంగా గౌరవించాము. వినాశన పథమార్గం కంటే, మానవద్వేషాలతో విరగడలబోయింది."

ప్రారంభంలో చరిత్ర "జార్జ్ ఆఫ్ లాన్" పట్టాన్ని ప్రదానం చేసినందుకు కాశీ విశ్వవిద్యాలయానికి కృతజ్ఞత తెలుపుతూ, ఆ విద్యాలయ స్థాపకులైన పండిత్ మదనమోహన మాలవ్యా చేసిన కృషిని సర్దార్ పటేల్ ప్రశంసించారు. వివిధ సమస్యలను పరిష్కరించే సందర్భంలో ప్రభుత్వం అవలంబించిన విధానం సత్ఫలితాలు ఇచ్చిందని చెబుతూ, ఈ సమస్యలన్నింటినీ విద్యార్థులు పరిష్కరించలేకపోయినా, అనవసర వివాదాలలో జోక్యం కలిగించుకోవద్దని కోరారు. వాళ్ళు తమకుతాము పెట్టుకోవలసిన ఆశయాల గురించి కూడా చెప్పారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో మహాత్ముని నాయకత్వం వహించిన సర్దార్ పటేల్ ప్రశంసించారు.

విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సర్దార్ పటేల్ కు స్వాగతమిస్తూ, స్వాతంత్ర్యోద్యమానికి గాంధీ మహాత్ముడు ఏకైకనాయకుడని, అంతే ఆయన తర్వాత సర్దార్ పటేల్ అగ్రగామిగా గణనకు వస్తాడని వుద్ఘాటించారు.

MORTON

క్రీమ్ టాఫీస్, బాయిల్డ్ స్వీట్స్, బార్లీ షుగర్, లాలీస్, బాటిల్ కన్ఫెక్షనరీ, పెప్పర్ మింట్లో జెంటిల్ వగైరా శ్రేష్ఠమయిన కన్ఫెక్షనరీలు తప్ప తినేయినారు

C. & E. MORTON (INDIA) LTD.
8, ROYAL EXCHANGE PLACE, CALCUTTA

ఏజెంట్లు: హైదరాబాదు, మైసూరు, చెన్నరాజధాని (కొంత భాగం):— మెసర్స్ సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, తంబుచెట్టి స్ట్రీట్, మద్రాసు చెన్నపురి:- మెసర్స్ టి. ఎస్. ఆర్. ఏజెన్సీస్, 187, మౌంట్ రోడ్, మద్రాసు. తిరుచినాపల్లి, తంజావూరు, కుంభకోణం, కార్తికడి:- మెసర్స్ విన్సెంట్ అండ్ కో, లిమిటెడ్, తిరుచినాపల్లి.

ఇటీవల మాచవరంలో జరిగిన ద్వితీయ ఆంధ్రరాష్ట్ర ధాన్యం ఉత్పత్తిదారుల మహాసభలో శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు అధ్యక్షోపన్యాసం చేస్తున్న దృశ్యం. సభాప్రారంభకులు ఆచార్య ఎన్. జి. రంగాగారిని కూడా పటంలో చూడవచ్చు.

నూతన రాష్ట్రపతికి జోహార్లు

ఊరూర, వాడవాడ పట్టాభిగారి జన్మదినోత్సవం

చెన్నపురిలో

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో నిన్న సాయంత్రం 5 గంటలకు ఉమోలాకాలేజీలో చెన్నపురి ఆంధ్ర విద్యార్థి సంఘం యాజమాన్యాన సభ జరిగింది. హాదరి టార్క్ సభకు అధ్యక్షత వహించారు. సభకు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరైనారు.

కేరీబీవింకు జరిగిన తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య రంగాగారు సభను ప్రారంభించారు. కాంగ్రెస్ సంస్థ పుట్టుపూర్వోత్తరాలను వివరిస్తూ, డాక్టర్ పట్టాభిగారు చదువుకునే రోజులలోనే జాతీయ కాంగ్రెసు సభ్యులుగా చేరారని, తరువాత ఆయన అకుంఠిత దీక్షతో కాంగ్రెస్ ద్వారా దేశసేవ చేస్తూవున్నారని ఆయన తెలియజేశారు. రంగాగారు కాంగ్రెస్ కు, ఇతర పార్టీలకు గల భేదాలను గురించి చేసులూ సోషలిస్టులు, కమ్యూనిస్టులు చెప్పేమాటలు వినిపోరాదని విద్యార్థులను హెచ్చరించారు.

అనంతరం ఆర్యానిసంఘం కార్యదర్శి శ్రీ కోనదారు రామారావుగారు ప్రతిపాదించిన దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారికి చిరాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు.

దాక్షిణ అత్యున్నత ప్రజాస్వామ్యమైన భారతదేశ రాష్ట్రపతిగా కాంగ్రెస్ పక్షాన డాక్టర్ పట్టాభిగారు కృషిచెయ్యగలరని ఈ సభ ఆశిస్తున్నారు.

నవ్యాంధ్ర రాష్ట్ర ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తక్షణం డాక్టర్ గారు కృషిచేస్తారని ఈ సభవారు నమ్ముతున్నారు.

ఆదరణాత్యం, రంగులారా అధికార స్వాతంత్ర్యాన్ని ఈనాడు భారతజాతీయ కాంగ్రెస్ రక్షించగల శక్తి దేశంలో పాలనవిధానంలో కృషిచెయ్యవలసిందని డాక్టర్ సీతారామయ్యగారిని ఈ సభవారు కోరుతున్నారు.

శ్రీ కొనదారు రామారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

బందరులో

నూతనరాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీ సాయంత్రం బందరు పురమందిరంలో శ్రీ వి. లక్ష్మీపతిరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఉత్సవ కార్యక్రమంలో సంగీత కచ్చేరీకూడా ఏర్పాటుచెయ్యబడినది. శ్రీయుతులు చిన్నకోట వెంకటస్వామినాయుడు, డాక్టర్ ఎస్. హనుమంతరావు, ఎం. రాజేశ్వరరావు, టి. రామచంద్రరావు, హరిజనభూషణంగార్లు మరికొందరు డాక్టర్ పట్టాభిగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు. డాక్టర్ పట్టాభిగారి చిత్రపటం ఊరేగించబడింది. తరువాత మునిసిపల్ పార్కులో డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య (మునిసిపల్ చెయిర్మెన్) గారి అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ, భారతదేశాన్ని ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో డాక్టర్ పట్టాభిగారొక్కరే రాష్ట్రపతి పదవిని స్వీకరించి దేశాన్ని సక్రమ మార్గంలో నడిపించ గలసమర్థులని ఉద్ఘాటించారు. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు ప్రసంగిస్తూ, డాక్టర్ పట్టాభిగారు కాంగ్రెస్ ను నూతనపంథాలో నడిపించి యింట, బయట మనలను కలవరపరుస్తూన్న సమస్యలను పరిష్కరించడానికి దారిచూపగలరని ఆశిస్తున్నామన్నారు. శ్రీయుతులు గురజాడ రాఘవశర్మ గుడిసేవ సుబ్బయ్యగార్లు, తదితరులు మాట్లాడారు.

టెక్కలిలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం యిక్కడ 24 వ తేదీని తాలూకా కాంగ్రెస్, హరిజనసేవక సంఘాల యాజమాన్యాన వైభవంగా జరుపబడింది ఈ సందర్భంలో జరిగిన సభకు స్థానిక హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ ఎం. సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు. డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతిగా యిదివరకు చేసే కృషివల్ల ప్రస్తుత ఆహారసమస్య సముచితంగా పరిష్కరించబడగలదని, ఆయన సూచించే విధానాలవల్ల దేశంలో అందరికీ తిండి, గుడ్డ, తలదాచుకోడానికి యిల్లు లభించగలవని తా నాశిస్తున్నానని అధ్యక్షులు చెప్పారు. శ్రీయుతులు శివల సుబ్బారావు, బెండి కూర్మన్న, చంద్రయ్య, శివం రామమూర్తి, బి. ఎస్. శాస్త్రి, తులసీదాసు, డి. ఎన్. శర్మగార్లు పట్టాభిగారిని ప్రశంసిస్తూ మాట్లాడారు.

కొడపలివారిపాలెంలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో బాపట తాలూకా కొడపలివారిపాలెంలో దేశసౌభాగ్యంకోసం డాక్టర్ గారికి చిరాయురారోగ్యాలు చేకూర్చవలసిందిగా గ్రామస్థులు ప్రార్థనలు చేశారు.

శ్రీకాకుళంలో

నూతనరాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీని శ్రీ బెండి అప్పలస్వామిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభకు పురప్రముఖులనేకులు హాజరైనారు. "ఆ భరాంధ్ర" పత్రికాసంపాదకులు శ్రీ శ్రీపాద వెంకటేశ్వర్లుగారు పట్టాభిగారి గుణగణాలను, శక్తి సామర్థ్యాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. పట్టాభిగారికి చిరాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థిస్తూ సభ్యులు కొన్ని నిమిషాలసేపు నిశ్శబ్దంగా నిలుచున్నారు.

రేలంగిలో

నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీని శ్రీ యమ్. వి. వెంకట్రావుగారు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ వి. సర్వేశరాజు సభ్యులను వేదిక వింద చేశారు. శ్రీ ఏ. వి. కన్నంరాజు పట్టాభిగారిని గురించి ప్రశంసించారు. భగవంతుడు పట్టాభిగారికి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా ప్రార్థించారు.

వినుకొండలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య గారి 69 వ జన్మదినోత్సవం 24 వ తేదీని తాలూకా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యాన జరుపబడింది. డాక్టర్ పట్టాభిగారి చిత్రపటం మేళతాళాలతో ఊరేగించబడింది. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూచిపూడి చిరకోటయ్యగారి అధ్యక్షతను వేదిక హాలులో బహిరంగసభ జరిగింది. తాలూకా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోనుగుంట్ల బ్రహ్మయ్యగారు, పట్టణ వైశ్యసంఘాధ్యక్షులు శ్రీ దేవకి ఆదినారాయణగారు, తాలూకా కాంగ్రెస్ అగ్రనాయకులు శ్రీ గుత్తి వెంకటసుబ్బారావుగారు, శ్రీ నారపరాజు వెంకట మల్లయ్యగారు కాంగ్రెస్ కార్యకర్త ఆలూరి పట్టాభిగారి దేశసేవ ప్రశంసిస్తూ, దేశానికి చిరకాలం సేవచెయ్యడం నిమిత్తం ఆయనకు చిరాయురారోగ్యాలు చేకూర్చవలసిందిగా భగవంతుని ప్రార్థించారు. సభకు సుమారు 2,000 మంది హాజరైనారు.

విస్సాకోడేరులో

24 వ తేదీ రాత్రి 8 గంటలకు భీమవరం తాలూకా విస్సాకోడేరు గ్రామ రైతు కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ దాసాక కనకరాజుగారు అధ్యక్షత వహించారు. 69 దీపాలు వెలిగించబడినవి. పట్టాభిగారి చిత్రపటాన్ని శ్రీ కలిదిండి సీతారామరాజు (తాలూకా రైతు కాంగ్రెసు సభ్యులు)గారు ఆవిష్కరించారు. పట్టాభిగారు చేసిన దేశసేవను గురించి తరువాత ప్రసంగించారు. ఆయనకు దీర్ఘాయురారోగ్యాలను ప్రసాదించుగాక అని భగవంతుని ప్రార్థించారు. సదస్యులకు, బాలబాలికలకు - మిఠాయి పంచిపెట్టబడింది.

దుర్గసముద్రంలో

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవసభ చంద్రగిరితాలూకా దుర్గసముద్రంలో రైతు కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు శ్రీ యం. పట్టాభి రామిరెడ్డి అధ్యక్షతను జరిగింది శ్రీయుతులు యం. ఉమామహేశ్వరరెడ్డి, మున్యాలరెడ్డి, చంద్రయ్యగార్లు, డాక్టర్ గారి దేశసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు.

(7 వ కాలం తరువాయి)

ఖాన్ ముగించారు.

కెనడా, కొలంబో, అమెరికా, బ్రిటన్ ప్రతినిధులలో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు బెల్జియం, సిరియా ప్రతినిధులు వెల్లడించారు.

అంతట భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ జువాన్ బ్రాముగ్లియా (అర్జెంటయినా ప్రతినిధి) ఇండియా, పాకిస్తాన్ల విభేదాలను శాంతియుతంగా పరిష్కరించడానికి కమిషన్ తన కృషిని కొనసాగించాలని, ఇరుపక్షాలవారు పరిస్థితి విషమించకుండా ఎటువంటి చర్యలు తీసుకోరాదని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగా సభ్యులందరు దానికి ఏకగ్రీవంగా ఆమోదించారు

తిరిగి వచ్చేవారంలో సమావేశమై అప్పటికి జరిగిన విషయాలను గురించి చర్చించడానికి భద్రతాసంఘ సభ్యులు ఆమోదించారు

ఆ విమ్మట హైదరాబాద్ సమస్యను భద్రతా సంఘం చర్చించవలసిన లేదా అన్న విషయమై చర్చ జరిగింది [ఇందుకు సంబంధించిన వివరాలు వేరుగా ప్రకటిస్తున్నాము — ఎడిటర్]

1 వ పేజీ తరువాయి

"పాకిస్థాన్ కయ్యానికి కాలుదువ్వితే ఇండియా సంసిద్ధమే" —సర్ బాజ్‌పాయ్

"విషమైన పరిస్థితేమీ లేకుండా తన అభిప్రాయాన్ని ఇండియా, పాకిస్థాన్లకు కమిషన్ తెలియజేసింది.

"మా సలహాలను విపులంగా చర్చించినవిమ్మట అందుపై తమ తమ అభిప్రాయాలను రెండు ప్రభుత్వాలు మాకు పంపవచ్చు

"ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకొన్న విమ్మట వివాదాన్ని శాంతియుతంగా, తుదిసారిగా పరిష్కరించడానికి ఒక మార్గాన్ని బహుశా కమిషన్ సాధించవచ్చు.

"కాశ్మీర్, జమ్మూలలో జరుగుతున్న కొన్ని విషయాలను తాను తెలుసుకొన్నట్లుగా పాకిస్థాన్ తెలిపిన విషయాలను గురించి సమాచారాన్ని పంపవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరాము.

"అయితే, ఇండియా ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌తో జరిగిన సమావేశ సమయంలో ఏ విషయాన్ని గురించి పాకిస్థాన్ కు కొంత తోలగా తెలిపిందో, ఆ తోలగా వాస్తవమైనది కాదని ఆయన అన్నారు.

"అక్టోబరు, పూంచ్ రంగాలలో పరిస్థితి తక్కువలో తక్కువ సైనికంగా కొన్ని చర్యలను ఇండియా ప్రభుత్వం తీసికొనవలసి వచ్చిందని కూడా సర్ గిరిజాశంకర్ బాజ్ అన్నారు. శత్రు సేనలచర్యలవల్ల ఈ చర్యలను తీసుకోక ఇండియా సైనికదళాలకు తప్పింది కాదనికూడా ఆయన అన్నారు.

"తదనంతరం తాను పెద్దఎత్తున దండయాత్ర ప్రారంభించబోగని, ఏ పనిచేసినా బహిరంగంగానే చేయగలనని ఇండియా ప్రభుత్వం నాకు హామీనిచ్చింది."

కమిషన్ ద్వారా రాయబారాలు కొనసాగించడానికి ఇరుపక్షాలవారు సుముఖంగా వున్నారని వివరిస్తూ కొలంబియా ప్రతినిధి ఇంకా ఇలా అన్నారు:—

"తన ఆశయాన్ని వివరించి, ప్రస్తుతం కాన వస్తున్న సుహృద్భావవాతావరణంలోనే రాయబారాలు కొనసాగించి, సంతృప్తికరమైన సమాధానాన్ని సాధించవలసిందిగా భద్రతాసంఘం కోరడమే ప్రస్తుతం సముచితమైన చర్యగాగలదని నేను భావిస్తున్నాను.

"అందుచేత, ఈ ఉద్దేశానికై ఇతరపక్షాల కాక రాయబారాలు సాగించవలసిందిగా భద్రతాసంఘం కోరాలని సూచిస్తున్నాను."

చైనా వైఖరి

తదనంతరం కొలంబియా ప్రతినిధి సూచనను సమర్థిస్తూ చైనా ప్రతినిధి నియాంగ్ ప్రసంగించారు.

రాయబారాలు సఫలమవ్వ గాక అనాలని ప్రస్తుతం గోచరిస్తూ వున్నందున ఈ సమస్యపై ఉద్రేకపూరితమైన చర్చ జరగడం, అటు పాకిస్థాన్ కు కాని, ఇటు ఇండియాకుగాని శ్రేయస్కరంకాదని వివరిస్తూ కాశ్మీర్ కమిషన్ ను నైతికంగా సమర్థించి, తిరిగి తన కార్యక్రమాన్ని కొనసాగించేందుకై దానికి కాశ్మీర్ కు భద్రతాసంఘం తరఫున సముచితమని కూడా చైనా ప్రతినిధి అన్నారు.

అమెరికా వైఖరి

అమెరికా ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెసప్ మాట్లాడుతూ అమితజాగ్రత్తతో కూడిన పనిని చెప్పగిస్తున్న పుడు కమిషన్ కు అత్యధిక అధికారాన్ని కూడా భద్రతాసంఘం యిస్తున్నదని, ఇది ఉచితమైన విధానమని కాశ్మీర్ కమిషన్ స్పష్టంచేసిందని వివరిస్తూ, పరిస్థితి విషమించడానికి, అందుమూలంగా రాయబారాలు వైఫల్యంకావడానికి దోహదమిచ్చేగల చర్యలు ఒడిగట్టకుండా తగు ఓర్పుతో వ్యవహరించవలసిందని ఇండియా పాకిస్థాన్లకు కమిషన్ చేసిన వినతిని సమర్థించారు.

బ్రిటన్ సూచన

బ్రిటన్ ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కడోగన్ మాట్లాడుతూ కమిషన్ త్వరలో ఈ సమస్యను పరిష్కరించగలదేమో తెలుసుకోడానికి మరి కొంతకాలం భద్రతా సంఘం వేచి వుండడం న్యాయమని వివరిస్తూ, రెండు పక్షాల మధ్య జరుగుతున్న రాయబారాలు ఎంతవరకు సఫలమైనవో తెలుసుకోడానికి, లేదా అనాటికి మరొక నివేదిక కమిషన్ సమర్పించడానికిగాను వచ్చేవారంలో ఒకసారి భద్రతాసంఘం నిర్ణయించడం మంచిదని అన్నారు.

కమిషన్ తో సహకరించవలసిందిగా ఇరుపక్షాలవారికి వినతిచేస్తూ, ఈ రాగ కమిషన్ కృషికి భంగకరం కాగల పరిస్థితులు ఏర్పడ్డానికి దోహదమిచ్చేగల చర్యలను ఇరుపక్షాలు తీసుకోరాదని భద్రతాసంఘం హెచ్చరించడం సముచితమని కూడా కడోగన్ సూచించారు

పాకిస్థాన్ బెదిరింపు

తదితర కాశ్మీర్లో విశేషంగా యుద్ధంజరుగుతున్నపుడు జరుగుతున్న ప్రాంతాన్ని సెయ్యిమైళ్ళకు పైగా గొట్టలోతులతో ఇండియా ఆక్రమించుకొన్నదని ఆరోపణచేస్తూ పాకిస్థాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఇలా అన్నారు:—

"ఈ ప్రాంతంనుంచి లక్షలాదిగా శరణార్థులు వలసవస్తున్నారు. ఈ పరిస్థితి నిరోధించడానికై తక్షణం తగు చర్యలు తీసికొనబడకపోయిన పక్షంలో ఇండియా ప్రభుత్వం ఏ విధంగా సైనిక చర్యలను సాగిస్తున్నదో ఆ విధంగా దాన్ని ఎదిరించేందుకు సన్నాహాలు ప్రయోగించి పాకిస్థాన్ కృషిచేయవలసివస్తుంది."

కమిషన్ కృషికి ఆటంకం కాగల విధంగా గాని, లేదా కమిషన్ కృషిని నిరుపయోగం చేసే విధంగాగాని ఎట్టి చర్యలను తీసుకొనబోవడం లేదని హామీనిస్తూ, కమిషన్ యాత్రకున్న నష్టం లేకుండా. చివరకు పాకిస్థాన్ ప్రతినిధి తోపాటు ఆర్పించారు.

అయితే, ప్రస్తుతపరిస్థితి విచారించే మరి తక్షణం ఏదో ఒక చర్య తీసుకోవలసి వస్తుందో ఇప్పుడు కమిషన్ సాధిస్తున్న రాయబారాలు వరించడాలని పరిస్థితి ఇప్పుడేర్పడిందని అన్నారు:

ఈ ఉద్రిక్త పరిస్థితిని వివరిస్తూ గతవారంలో తాను భద్రతా సంఘాధ్యక్షునికి లేఖ వ్రాసిన అనాయకు తనకు అనేకతంతులు వస్తున్నవని, కొన్ని నిమిషాలక్రితమే ఇటీ తంతి ఒకటి అందచేసిందని, కాశ్మీర్లో జరుగుతున్న సైనిక చర్యల ఫలితంగా తమ ప్రాణాలు రక్షించుకోడానికి పాకిస్థాన్ కు లక్షలాదిగా శరణార్థులు వస్తున్నారని ఈ తంతులన్నీ స్పష్టపరుస్తున్నవని అన్నారు.

ఈ సందర్భంలో జఫ్రుల్లాఖాన్ ఇంకా ఇలా అన్నారు:—

"ఇండియా ప్రతినిధి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్ చెప్పినదాన్నిబట్టి కాశ్మీర్లో ఇండియా సైనికదళాల చర్యలు సాధారణమైనవేనని భద్రతా సంఘానికి కాశ్మీర్ కమిషన్ వివరించింది. ఇది పూర్తిగా తప్పు. కాశ్మీర్ దక్షిణప్రాంతంలో రెండు రంగాలలో ఇండియన్ సైనికదళాలు దండయాత్ర ప్రారంభించి, గొడ్డిలోయలో ఎంతలేదన్నా 60 మైళ్ళదూరంవరకు పురోగమించినవి.

"ఈ దండయాత్ర ఫలితంగా కనీసం 50 వేల మంది అయినా శరణార్థులు పాకిస్థాన్ కు వచ్చి వుంటారు. ఇంకొక 50 వేలమంది అయినా ఇండియన్ సేనల పురోగమనంవల్ల బయటపడలేకపోయి వుంటారు.

"కాశ్మీర్ ఉత్తరభాగంలో కూడా ఇండియన్ సేనలు ఎంతలేదన్నా 50 మైళ్ళదూరంవరకు పురోగమించి వుంటవి.

మరి ఈ చర్యలన్నింటి ఫలితంగా తక్కువలో తక్కువ కనీసం కాశ్మీర్ దానికి సర్వసాధారణంగా తీసుకొనే చర్యలని భావించగలమా?

"అంతవరకు కాశ్మీర్లో ఒక సాయుధ దళాన్ని అయినా పాకిస్థాన్ ఉపయోగించలేదు. అంతవరకు వైమానికదళాలనుకూడా మేము ఉపయోగించలేదు. దెబ్బ కాచుకోడానికి తగు ఏర్పాట్లు చేసుకుంటే, కాబట్టి ఆరోపణ ఇంతవరకు పాకిస్థాన్ కొండదళాలను నిరాకరించివున్నది. ఇక ఓర్పుని వహించడానికి గల మార్గాలు మీరిపోయినవి.

"కాశ్మీర్ కమిషన్ తో పాకిస్థాన్ సంపూర్ణంగా సహకరిస్తున్నది. అది ఇంతవరకు సాగించిన రాయబారాలు విఫలం కాదగు పరిస్థితి ఉద్భవించడానికి అవకాశం వున్నది. అంతే, ఈలోగా ఇండియా, పాకిస్థాన్ లమధ్య పెద్దఎత్తున సంగ్రామం ప్రారంభం కాదగు విధంగా సైనిక చర్యలు విషమించినప్పుడు కూడా శాంతియుత పరిష్కారానికి అవకాశం ఎలా వుండగలదో భద్రతాసంఘం గ్రహించగలదా?

"పెద్దఎత్తున ఎదురు యుద్ధాలు సాగించడం వల్లనే, దెబ్బకాచుకుంటూ వుండడమే పాకిస్థాన్ అనుసరించదగు మరొకమార్గం. అయితే, దెబ్బ కాచుకోవడంతో తృప్తిచెంది వుండడానికి పాకిస్థాన్ ఆమోదించినపుడు, శాంతియుత పరిష్కారం జరిగితీరాలి.

"అదినుంచీ తన సైనికబలసంపత్తితో కాశ్మీర్ సంకటస్థితి పరిష్కరించుకోడానికి ఇండియా ఆతురత పడుతున్నది. ఒక్కసారి కాశ్మీరంతటి అది వశపరచుకోవడం సంభవిస్తే, ఇక ఆ సమస్యను గురించి రాయబారాలు జరపడానికి అవకాశం వుండదు. అట్టి సందర్భంలో రాయబారాలద్వారా పరిష్కారం ఎలా సాధ్యమౌతుంది?

"అందుచేత, సైనిక పరిస్థితిని అదుపులో పెట్టడం తీసుకోవలసిన చర్యలను గురించి భద్రతాసంఘం ఆలోచించడం అత్యవసరం."

ఇప్పటికే పాకిస్థాన్ ఆర్థికపరిస్థితి సొమ్ముగా లేదని, ఇంకా పాకిస్థాన్ కు శరణార్థులు రావడం సంభవించిన పక్షంలో ఆ పరిస్థితి మరింత విషమించగలదని వివరిస్తూ, కమిషన్ ప్రతిపాదనపై శాంతియుతంగా పరిష్కారం పూర్తి అయ్యేవరకు ఇప్పుడు వున్నవాటిని వున్నట్లుగా వుండడానికి ఏదో ఒకచర్య ఎందుకు తీసుకొనరాదని ప్రశ్నించారు.

ఏ క్షణంలోనైనా భగ్గుమని మండడానికి వీలుగా ప్రస్తుతం సైనిక పరిస్థితి వున్నదని అంటూ సర్ జఫ్రుల్లా ప్రసంగం చాలించారు.

ఇండియా సమాధానం

ఇండియా తరఫున సర్ గిరిజా శంకర్ బాజ్‌పాయ్ సమాధానమిస్తూ కాశ్మీర్లో ఇండియా తీసుకొంటున్న సైనిక చర్యలు సాధారణమైనవేనని అసాధారణమైనవి కావని తాను లోగడ చెప్పానని అన్నారు.

అప్పుడు తాను చెప్పినదే, ఇప్పుడు చెబుతున్నదీ ఒక్కటేనని, ఏదిరినా దెబ్బ కాచుకోడానికి ఇండియా సేనలు తగు చర్యలు తీసుకొంటున్నవి కాని, పెద్దఎత్తున దండయాత్రలు ప్రారంభించడంలేదని, అలా అట్టి దండయాత్రను ప్రారంభించాలన్న తలంపే లేదని అన్నారు.

ఈ సందర్భంలోనే సర్ గిరిజాశంకర్ ఇంకా ఇలా అన్నారు:—

"శాంతియుత పరిష్కారానికి అపకారకరంగా పరిణమించే ఒక్కమాటనైనా అనడం పాకిస్థాన్ ప్రతినిధిపలె నాకూ సుతరామూ యిష్టంలేదు.

"పాకిస్థాన్ వారిలాగానే ఇండియా వారము మేమూకూడా శాంతినే ఆశిస్తున్నాము. అందుచేతనే కమిషన్ కృషికి ప్రతిబంధకం కాగల విధంగా మాట్లాడటంకూడా నాకు యిష్టం లేదు."

ఇండియన్ సేనలు దురాక్రమణ చర్యలకు ఒడిగట్టినవన్న ఆరోపణను ఖండిస్తూ, ఇండియా తన భూభాగంగా పరిగణిస్తున్న జమ్మూ కాశ్మీరంలో ఏనాడో పాకిస్తాన్ సేనలు ప్రవేశించింది. నేటికి అవి అక్కడ వున్నవనే సంగతి భద్రతాసంఘం గుర్తించాలని హెచ్చరిస్తూ సర్ గిరిజాశంకర ఇలా అన్నారు:—

"అత్యవసరమైన ఆవసరమైన చర్యలను తీసుకోవడానికి, ఇండియా భూభాగంపై ఆకురమించడానికి అధికారంలేనివారిని ఇండియా భూభాగంనుంచి కదిలించేయడానికి తగు చర్యలు తీసుకోడానికి ఇండియాకు అధికారం లేదని భద్రతాసంఘంలో ఆదినుండి ఇండియా ప్రభుత్వం స్పష్టంచేస్తూవచ్చింది.

"దెబ్బ కాచుకుంటూ ఆదినుండి ఎక్కడ వున్నామో అక్కడే ఇప్పటికీ ఇండియన్ సేనలు వున్నవని అనేకమార్గాలనుండి వచ్చిన పాకిస్థాన్ వార్తలు స్పష్టపరుస్తున్నవి. అది నిజమైనపక్షంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఆజాద్ కాశ్మీరు సేనలతో పాటుగా ఉత్తర పర్వతాలు, దక్షిణ రంగాలలో ఎక్కడో వున్న ఇండియన్ సేనలపై పాకిస్థాన్ సేనలు దాడిచెయ్యడం సంభవించేదా?

"కాశ్మీర్ లోయనుంచి శత్రువులను తరిమివేసి, అక్కడక్కడ చెదురుగా వున్న మూకలను అక్కడినుంచి వెళ్ళగొట్టి, సంతరా మార్గాలను సురక్షితంగా వుంచుకోవడం కోసమే ఇండియా ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నది.

"కాశ్మీర్లోని సుదీర్ఘ, ధైర్యాదిక దళాలకు అవసరమైన దళాలు సంపాదించుకోవడం అవసరమని అనుకొంటున్నప్పటికీ, ఆవశ్యకమైనవేవో అవన్నీ ఇప్పుడే ఉపయోగించలేదని, నేటి వరకు ఇండియా ప్రభుత్వం నాశక చేతులతో గ్రామ సంరక్షణ సంస్థ కూడా.

"కాశ్మీర్లో వున్న సైనిక దళాలకు సహజంగా కొత్తదళాలను అక్కడికి వుంచడానికిగాను రెండు నెలల క్రితమే నిలువరించి సైనికులు పంపించడం జరిగింది. వీటికై తగు అత్యవసరమైన చర్యలను పంపవలసి వచ్చినది. అంతేకాని బ్రిగేడ్లు దివిజన్లు కాశ్మీర్ కు సంపించడం జరుగలేదు. ఇండియా సైనికదళ స్థావరాలను మార్చుకుంటూ సైనిక దళాలను తీసుకుపోవడానికి జరుగుతున్న చర్యలను అపార్థం చేసుకొని ఈ ఆరోపణలను చేయడం జరిగివుండవచ్చు."

ప్లెబిసైట్ ప్రతిపాదన

కాశ్మీర్లో ప్లెబిసైట్ కు సంబంధించిన ఒక ఒక ప్రతిపాదన ఇటీవల కమిషన్ సమావేశంలో చర్చకు వచ్చిందని, ఆ ప్రతిపాదనను తాను ఇండియా ప్రభుత్వానికి అందజేస్తానని చెప్పి, అందును గురించి తనకింకా మాచారం అందలేదని, ఈ విషయమై ప్రత్యేకంగా రాయబారాలు జరగడానికి తాను చేయగలిగినదంతా చేయగలనని కూడా సర్ గిరిజా అన్నారు.

ఆదినుండి సైనిక బలసంపత్తితో కాశ్మీర్ ను ఆక్రమించుకోవడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని సర్ జఫ్రుల్లా చేసిన ఆరోపణకు సమాధానమిస్తూ సర్ గిరిజాశంకర్ ఇలా అన్నారు:—

"కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడంలో సహాయం చేయవలసిందిగా భద్రతాసంఘాన్ని కోరింది ఇండియాయే. శక్తితో ఈ సమస్యను పరిష్కరించ దలచుకుంటే మేమలా ఎందుకు చేస్తాము.

"అదే కాదు. ఈనాడుకూడా మాకా అభిప్రాయం లేదు.

"ఇప్పటికీ మాకు మంత్రాలయ సమితిపై అపారమైన విశ్వాసం వున్నది. శాంతియుతంగా ఒక సమాధానానికి రాగలమని మా విశ్వాసం."

"పాకిస్థాన్ కాలుదువ్వితే మేముకూడా సిద్ధమే"

"అయితే, ఇండియా ప్రభుత్వం దండయాత్రను ప్రారంభించినట్లుగా భావిస్తూ కఠినమైన క్రమముదోఈ పాకిస్థాన్ కూడా పెద్దఎత్తున ఎదురు దాడులను ప్రారంభించగలదని బెదిరించినపుడు ఈ భద్రతాసంఘంలో సభ్యత్వంగల అన్ని దేశాలవలెనే ఇండియా కూడా ఆత్మరక్షణకు అనువైన విధానాన్ని అవలంబించడం సహజం."

యుద్ధవిరమణకై కాశ్మీర్ కమిషన్ చేసిన ప్రతిపాదనను తోసిపుచ్చినది పాకిస్థాన్ గాని ఇండియా కాదని గుర్తించవలసిందిగా భద్రతాసంఘాన్ని హెచ్చరిస్తూ, ఈ సంగతిని మరొకసారి ఆలోచించుకోవలసిందని పాకిస్థాన్ ప్రతినిధికై సర్ గిరిజాశంకర్ అన్నారు.

జఫ్రుల్లా సమాధానం

ఇందుకు సమాధానమిస్తూ ఆగస్టు 13 వ తేదీన కాశ్మీర్ కమిషన్ చేసిన యుద్ధవిరమణ ప్రతిపాదనలోని ముఖ్యసూత్రాన్ని తాను ఆమోదిస్తున్నానని, అయితే ఆ తర్వాతరం ఏమి జరగగలదో దానికి వివరించబడలేదని, కాగా అట్టి ప్రతిపాదనను తా నామోదించ జాలనని అన్నారు.

యుద్ధవిరమణను పాకిస్థాన్ అర్థిస్తూ వుండగా అది దురాక్రమణ జరుగుతుందని ఇండియా ప్రతినిధి ఆరోపించడం అసమంజసమని వివరిస్తూ, కాశ్మీర్లో ఏర్పాటుచేసిన పోరాటం ప్రారంభమైనప్పటినుండి ఆ ఆరోపణ చేస్తూనే వున్నారు.

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో వున్న అధికారాల సంగతి న్యాయశాస్త్రానికి సంబంధించిన విషయమని ఎవరికి ఎటి అధికారాలున్నప్పటికీ భద్రతా సంఘానికి కమిషన్ ప్రతిపాదించిన యోచనపై అది నిర్ణయించేవరకు హద్దులను నిరోధించడం అత్యవసరమని అన్నారు.

దురాక్రమణ వాంఛ తనకు లేదని ఇండియా చెప్పినంతమాత్రాన లాభంలేదని, 'ఇండియా తరఫునుంచి ఇదివరలేకపుడు కమిషన్ కు చర్చలో చేసిన విజ్ఞప్తిని ఇండియా నిరాకరించినదని కొక్కుమని' వివరిస్తూ, దురాక్రమణ వాంఛ లేకపోయినట్లయితే అది పోరాటాన్ని ఎందుకు విరమించుకోవాలదని ప్రశ్నించారు.

యుద్ధవిరమణ సూచన ప్రవక్తించి, కాశ్మీర్ నుండి సేనలను ఉపసంహరించుకోడానికి పాకిస్థాన్ కు అభ్యంతరం లేదని వివరిస్తూ ఇంకా యిలా అన్నారు:

"ఎట్టి షరతులు లేకుండా యుద్ధ విరమణకు నేను ఇప్పుడు కూడా సమ్మతిస్తాను. ఈ విషయమై సమాధానం కుదిరితే మిగతా సమస్యలన్నీ వాటంతటవే పరిష్కారం కాగలవు

తక్షణం సైనికచర్యలు విరమించడానికి శాంతియుతంగా సమాధానం కుదరడం అవసరమని తిరిగి చెబుతూ సమాధానాన్ని సర్ జఫ్రుల్లా

(మిగతా 4 వ కాలంలో)

రైతు ఋణబాధ: పాత చట్టం సవరణ

మరికొన్ని బిల్లులకు కూడ మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

మద్రాసు, నవంబర్ 25—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు నేడు జమీందారీల రద్దుబిల్లును ఆమోదించినమీదట, మద్రాసు రైతు ఋణనివారణ (సవరణ) బిల్లును, మద్రాసు గ్రంథాలయాల బిల్లును, మద్రాసు అలియసంతాన బిల్లునుకూడా ఆమోదించారు. మద్రాసు భవనాలు (అద్దెకంట్రోల్ వగైరా) చట్ట సవరణ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీ పరిశీలనకు సభవారు పంపించారు.

గృహ నిర్మాణశాఖా మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం మద్రాసు భవనాల (కౌలు, అద్దెకంట్రోల్) చట్ట సవరణ బిల్లును జాయింట్ సెలెక్ట్ కమిటీకి తెలియపరచాలని ప్రతిపాదించగా, అందుకు సభ్యులు ఆమోదించి, ఈ క్రింది సభ్యులతో జాయింట్ సెలెక్ట్ కమిటీని నియమించారు:

డాక్టర్ ఎస్. గురుపాదం, శ్రీ కె. మాధవమీనన్, శ్రీ ఎస్. బి. ఆదిత్యన్, శ్రీ కె. నటరాజన్, శ్రీ ఎస్. జయరామ రెడ్డియార్, డాక్టర్ సయ్యద్ జాఫర్దీన్, డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియారిగార్లు.

భూముల స్వాధీన చట్ట సవరణ బిల్లు

భూముల స్వాధీన (1894) చట్టాన్ని సవరించడానికై రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు ఒక బిల్లును నేడు ప్రవేశపెట్టారు. ప్రజోపయోగం సందర్భంలో కొన్ని నిర్దిష్ట ప్రయోజనాల నిమిత్తం అత్యవసర పరిస్థితిలో భూములను సంపాదించడం నిమిత్తం ప్రభుత్వానికి ఈ బిల్లు కింద అధికారాలు అవసరమని మంత్రి అన్నారు. అసలు చట్టంకింద చర్య తీసుకోడంకే ఎంతో కాలం విలంబన జరుగుతుందనికూడా ఆయన అన్నారు.

అంతట సభవారు ఈ బిల్లునుగురించి తొలిసారి మలిసారి, తుదిసారి త్వరలోనే చర్చముగించి బిల్లును ఆమోదించారు.

మద్యనిషేధం రెండవ సవరణబిల్లు

డాక్టర్ ఎస్. గురుపాదం (మద్యనిషేధశాఖా మంత్రి) 1948 మద్యనిషేధం (రెండవ సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. పారిశ్రామిక ప్రయోజనాలకు, ఇతర ప్రయోజనాలకై దిగుమతిచేసే స్పిరిట్ పై ఎక్సైజు విధించడానికి ఈ బిల్లు తలపెట్టబడినది. మత ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించే ద్రాక్షరసానికి ఈ బిల్లు వర్తించదు. చర్చ అవసరంలేకుండా ఈ బిల్లును కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.

పత్తి ఫ్యాక్టరీల బిల్లు

మద్రాసు పత్తి (జిన్నింగ్, ప్రెస్సింగ్ ఫ్యాక్టరీల) బిల్లును అసెంబ్లి ఆమోదించిన స్వరూపంలో కౌన్సిల్లో శ్రీ కె. మాధవమీనన్ నేడు ప్రవేశపెట్టారు. చర్చ అవసరం లేకుండానే ఈ బిల్లును సభవారు ఆమోదించారు.

రైతు ఋణనివారణ సవరణ బిల్లు

శ్రీ కె. మాధవమీనన్‌గారు రైతు ఋణ నివారణ సవరణబిల్లును ప్రవేశపెడుతూ ఇలా అన్నారు: 1937 లో అసలు చట్టాన్ని ప్రవేశపెట్టిన మీదట, దానిని అమలుజరపడంలో అనేక చిక్కులు వస్తున్నట్లు హైకోర్టువారు సూచించివున్నారు. ఒకప్పుడు హైకోర్టువారే కొన్ని సవరణలను తెలియజేసి వున్నారు.

శ్రీ కె. నటరాజన్:—"జమీందారీల రద్దు కారణంగా ఈ బిల్లులో మరికొన్ని సవరణలు అవసరం కావచ్చు. కనుక ఆ విషయాన్నిగురించి కూడా మంత్రి ఆలోచించాలి."

ఈ బిల్లును శ్రీ ఎం. నారాయణ మీనన్ బలపరిచారు.

డాక్టర్ జాన్ విమర్శ

డాక్టర్ వి. కె. జాన్:—సవరణలను పేటిపీ ఆమోదించకూడదని ప్రభుత్వంవారు నిశ్చయించుకున్నారు. కాబట్టి బిల్లును గురించి చర్చించడం వలన ప్రయోజనం లేదనుకుంటాను. ప్రతిపక్ష సభ్యులు రైతులక్షేమాన్ని అపేక్షిస్తున్నారు కాబట్టి, రాష్ట్రంమొత్తాన ప్రభుత్వంవారు సహకార సంఘాలను స్థాపించి, రైతులు వాటిలో ఋణాలు తీసుకునే పద్ధతిని ప్రోత్సహించాలి.

"ఈ బిల్లు అనాలోచితంగా తలపెట్టబడినట్లున్నది. దీనిమూలంగా రైతులు వడ్డీవ్యాపారస్థులను ఆశ్రయించవలసి వస్తుంది. దీనిమూలంగా వడ్డీవ్యాపారులే బాగుపడుతారు. సభ్యుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి ఒక బిల్లును ప్రవేశపెట్టే వరకు ప్రతిపక్ష సభ్యులు సవరణలను ప్రవేశపెట్టలేరు."

డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ (సభా నాయకుడు):— "సవరణలను ప్రభుత్వం ఎల్లప్పుడు ఆమోదించి తీరాలనే ప్రతిపక్ష నాయకుని అభిప్రాయమా? శాసనసభలు మెజారిటీ వోటు ప్రకారం నడుచుకుంటాయి. నిన్న జరిగినదైనా దీనికి భిన్నంకాదు ప్రతిపక్షాన్ని మెప్పించడానికై ఒక బిల్లును ప్రవేశపెట్టడంచెప్పడం కూడా మంత్రి వాగ్దానమొనగినారు. దీనిని బట్టి విమర్శలను రాబట్టడానికి మంత్రికిగల అభిలాష స్పష్టమౌతున్నది."

శ్రీ మాధవమీనన్ జవాబు

శ్రీ మాధవమీనన్:— "ప్రతిపక్ష నాయకుడు జమీందారీల రద్దుబిల్లు సందర్భంలో నిన్న ప్రతిపాదించిన సవరణవిషయంలో ప్రభుత్వమై జరిగి అపార్థం చేసుకున్నారు."

అధ్యక్షుడు:— "నిన్నటి సంఘటనను గురించి తిరిగి ఉదహరించకపోతేనే బాగుంటుంది."

శ్రీ మాధవమీనన్:—"దీనిని తిరిగి ఉదహరించడానికి నేను సరదాపడడంలేదు. ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు గనుక దానికి నేను జవాబు చెప్పవలసివచ్చింది. ఆవిషయాన్ని డాక్టర్ జాన్ తిరిగి కదపకపోతే, ఆ ప్రసక్తిని నేను తెచ్చేవాడనుకాను.

బిల్లుల సవరణ విషయంలో వచ్చే చిక్కు

రెవిన్యూమంత్రి:—జమీందారీల రద్దు బిల్లు విషయంలో అసెంబ్లీలో చేసిన నిబంధనలను అమలు జరిపే ముందు, వాటిని కౌన్సిల్‌కు కూడా తెలియజేయాలన్న ఏర్పాటు బిల్లులో లేకపోయినప్పటికీ, వాటిని కౌన్సిల్‌లో ప్రవేశపెట్టనిదే అమలు జరపనని నేను హామీపడుతున్నాను. ఇటిసవరణను ఆమోదిస్తే బిల్లును తిరిగి అసెంబ్లీకి తెలియపరచవలసి వస్తుంది, అదంతా విలంబనకు కారణమౌతుంది. అందువలన ప్రతిపక్ష నాయకుని సవరణను ఆమోదించలేకపోయాను. అంతేగాని, సభవారిని అగౌరవపరిచే ఉద్దేశం నాకెంతమాత్రం లేదు.

"మొదటి చట్టంమూలంగానే రైతులకు అప్పు పుట్టడంలేదని. రెండవచట్టంవస్తే వారు మరీ చితికిపోతారన్న వాదం నిరాధారమైనది. అసలు చట్టం ఏవిధంగా పనిచేసిందో పరిశీలించిన డాక్టర్ బి. వి. నారాయణస్వామి నాయుడుగారు గత పదిసంవత్సరాలలో రైతుల ఋణాలుచేయడం అధికమైనట్లు తమ నివేదికలో సూచించివున్నారు. ఋణదాతలు రైతులపట్ల దయతలచి ఋణాలిచ్చారుగనుక ఋణదాతల విషయంలో ప్రభుత్వం దయదలవాలన్న వాదాన్ని నేను ఆమోదించలేను.

"తీర్చుకోలేనివారు అప్పుచేయకూడదన్న సూత్రం మంచిదే, కాని, అట్టి విపరీత పరిస్థితిలో రైతులను రక్షించడానికే ఈ చట్టం తలపెట్టబడినది. రైతులు తమ సంక్షేమాన్నిగురించి న్యాయవాదులకన్న బాగా ఎరుగుదురు. అందుకే రెండు మూడు సంవత్సరాలుగా ఇట్టి సవరణ బిల్లుకై వారు ఆందోళన చేశారు ఈ సందర్భంలో సహాయాన్ని అపేక్షించేవారి కోర్కెలకు అనుగుణంగాను, కోర్టుల నిర్ణయాలకు అనుగుణంగాను, ఈ బిల్లులో ఏర్పాట్లు కలవు"

అంతటితో ఈ బిల్లుపై తొలిసారి చర్చ పూర్తి అయింది. ఈ బిల్లుపై క్లాజువారీ చర్చకూడా సాగినమీదట దీనినిగురించి తుదిపర్యాయం సభవారు చర్చించారు. అప్పుడు శ్రీ నారాయణస్వామి నాయుడుగారు ఇలా అన్నారు:

"ఇక ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటే ప్రయోజనం వుంటుందన్న ఆశలను వదలుకున్నాను. సవరణలను ఆమోదించకపోవడంమూలంగా ప్రతిపక్షసభ్యులకు ప్రభుత్వం సదుపాయమే చేస్తున్నది. ఇప్పుడు మేము ప్రజలపక్షాన చెప్పదలంచిన విషయాన్ని దేనినీ ప్రభుత్వం ఆమోదించడంలేదని చెప్పగలుగుతాము. అప్పుడు ప్రభుత్వంవారికి మేము చెప్పినదే యుక్తమని సమాధానం చెప్పగల ధైర్యం వుండే. వారలా చేయాలి."

అంతట ఈ బిల్లునుకూడా తుది పర్యాయం సభ్యులు ఆమోదించారు.

గ్రంథాలయాల బిల్లు

శ్రీ టి. ఎస్. అవినాశిలింగం చెట్టియార్ (విద్యాశాఖామంత్రి) మద్రాసు అసెంబ్లి ఆమోదించిన స్వరూపంలో వున్న గ్రంథాలయాల బిల్లును కౌన్సిల్‌లో ప్రవేశపెట్టారు. గ్రంథాలయోద్యమం మన రాజధానిలో వ్యక్రమంగా సాగడంలేదని, ఈ బిల్లుమూలంగా ఈ ఉద్యమంలో ఒక నూతన శకం ప్రారంభంకాగలదని మంత్రి అన్నారు. ఇట్టి బిల్లును ప్రవేశపెట్టినందుకు మంత్రిని డాక్టర్ వి. కె. జాన్ అభినందించారు.

శ్రీ ఎస్. రంగారెడ్డిగారు బిల్లును బలపరుస్తూ వెనుకబడిన జిల్లాల విషయంలో ప్రభుత్వం ఉదారంగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు కూడా ఈ బిల్లును బలపరిచారు. గ్రంథాలయోద్యమం సందర్భంలో స్థాపించే సంఘాలలో మహిళలకు కూడా స్థానమివ్వాలని మిసెస్ మోనా హెన్స్‌మెన్ సూచించారు తరవాత బిల్లుపై మలిసారి, తుదిసారి చర్చ జరిగినమీదట బిల్లును కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.

ప్రభుత్వ తీర్మానాలు

మద్రాసు కో ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్టిగేజి బ్యాంకు జారీచేసే డిబెంచర్ల విషయంలో ప్రభుత్వం హామీపడగల మొత్తం గరిష్టపరిమాణాన్ని రు. 450 లక్షలకు పెంచడానికి సహకార శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రవేశపెటిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు

1923 ప్రత్తి రవాణా చట్టంకింద ప్రత్తి దూది, రద్దు ప్రత్తిరకాల జనీకీకి ఫీజు నిర్ణయిస్తూ జారీచేసిన ప్రకటనను ఆమోదిస్తూ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు.

ఇంజనీరింగ్ కాలేజీలలో విద్యార్థులకు ప్రవేశం

నిబంధనలు గురించి కౌన్సిల్ సమావేశంలో ప్రశ్న పరంపర

మద్రాసు, నవంబర్ 25—

వైద్య కళాశాలలలోను, ఇంజనీరింగ్ కాలేజీలలోను విద్యార్థులను చేర్చుకోడానికి అనుసరించబడుతున్న నిబంధనలనుగురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నిబంధనల విషయమై ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని తనంతట తానే సంజాయిషీ కోరిందా? లేక ఎవరయినా రాయబారం వెళ్ళగా ఈ సంజాయిషీ కోరిందా? అని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రశ్నించారు.

అంతట, విద్యాశాఖామంత్రి టి. ఎస్. అవినాశిలింగం చెట్టియారు యిలా సమాధానం చెప్పారు:

"కేంద్ర శాసనసభలో శ్రీమతి దుర్గాబాయమ్మ కొన్ని ఆరోపణలు చేసిన కారణంగా ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని కొన్ని వివరాలు కోరింది. ఇంజనీరింగ్ కాలేజీలకు విద్యార్థులను ఎన్నుకొనడానికి అనుసరించబడుతున్న విధానాన్ని వివరిస్తూ మద్రాసుప్రభుత్వం సమాధానం పంపింది."

కేంద్రప్రభుత్వం పంపిన జాబీదును బహిరంగ పరుస్తారా అని ప్రశ్నించగా బహిరంగ పరచబోమని మంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ శీమారావుగారు: ఫలానా వారి సీట్లు ప్రత్యేకించడంవిషయమై బ్రాహ్మణులే ఎక్కువగా ఫిర్యాదు చేస్తున్నారని కేంద్రప్రభుత్వానికి తెలియ చేశారా?

మంత్రి: తెలియచేశాము.

శ్రీ శీమారావుగారు: 1938 లో రాజాజీ మద్రాస్ ప్రధానిగా వున్నప్పుడు చేసిన ఆదేశాలనే అనుసరిస్తున్నామని మద్రాసుప్రభుత్వం తెలియపరచిందా?

మంత్రి: టెక్నికల్ కాలేజీలలో విద్యార్థులను చేర్చుకోడానికిమాత్రం 1938 నాటి ఆదేశాలను పాటిస్తున్నాము. ఆర్ట్సు కాలేజీల విషయంలో 1939 లో ప్రభుత్వం చేసిన నిబంధనలు ఇప్పుడు అనుసరించబడుతున్నవి.

శ్రీ రామనాథన్ చెట్టియార్: ఇదివరలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఎంతమంది బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులు చేర్చుకొనబడేవారో తెలియపర్చగలరా?

మంత్రి: ఇప్పటికిప్పుడు ఈ వివరాలను తెల్పడం నాకు సాధ్యంకాదు.

శ్రీ శీమారావుగారు: ఆగస్టు 24 వ తేదీని అసెంబ్లి సమావేశంలో నాకు 1943, 44, 45 సంవత్సరాలకు సంబంధించిన వివరాలను తెలియజేశారే?

మంత్రి: దానికి ఈ ప్రశ్నకు సంబంధమేమిటి? నేను ఎన్నో ప్రశ్నలకు జవాబు చెప్పివుండవచ్చు.

చౌక ధరలకు ఎరువుల సరఫరా

ఇండియా ప్రభుత్వంచేసే ధన సహాయం గురించి డాక్టర్ రాజన్ వివరణ

మద్రాసు, నవంబరు 25—

ఇండియా ప్రభుత్వం బోనస్ రూపంలో మద్రాసు ప్రభుత్వానికి మంజూరుచేసిన మొత్తం గురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించ బడింది

శ్రీ కె. ఎమ్. దేశగర్ అడిగిన ఒక ప్రశ్నకు ఆహారశాఖామంత్రి సమాధానం చెబుతూ ధాన్యం వంపిణీలోనేమి, రైతులకు ఎరువులను తక్కువ ధరలకు సరఫరాచేయడంలోనేమి కలుగగల నష్టాన్ని భర్తీచేసుకోడానికి ఈ బోనస్ మొత్తం ఉద్దేశించబడిందని అన్నారు.

ఇండియా ప్రభుత్వాన్ని కోరవలసిన మొత్తం గురించి, ఆ మొత్తాన్ని వినియోగించవలసిన పద్ధతి గురించి మద్రాసు ప్రభుత్వం రెవిన్యూబోర్డు (సివిల్ సప్లయిస్) తోను, వ్యవసాయశాఖ డైరెక్టరుతోను యింకా సంప్రతిస్తున్నదని వెల్లడించారు.

మరి కొన్ని ప్రశ్నలకు బదులువచ్చుతూ ఇతోధిక ఆహారోత్పత్తికే బోనస్ ఉద్దేశించబడిందనడంలో సందేహంలేదని అన్నారు. ఇప్పటి వరకు ఎరువులు తక్కువ ధరకే సరఫరా చేయబడుతున్నవని అయితే ప్రభుత్వం వద్ద ఈనిల్వలు తగినంతగా లేవని అన్నారు. ఎరువులు సరఫరా చేయలేని పక్షంలో రొక్కం చెల్లించగలమని ప్రభుత్వం ప్రకటించిందని తెలియపరిచారు.

ఇండియా ప్రభుత్వంనుంచి బోనస్ రూపంలో తమకెంత చేరగలదో తెలియదని వక్కాణించారు.

డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్ల నియామకం

కౌన్సిల్ సమావేశంలో మంత్రి వివరణ

మద్రాసు, నవంబర్ 25—

అసిస్టెంట్ పంచాయితీ ఆఫీసర్ల హోదా మార్చబడిందనడం సత్యదూరమని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు బదులు చెప్పారు.

అసిస్టెంట్ పంచాయితీ ఆఫీసర్ పదవులను రద్దుచేసి డిప్యూటీ పంచాయితీ ఆఫీసర్ పదవులను కొత్తగా ఏర్పాటుచేసినామని వివరం చేశారు.

పంచాయతీలను అతిసామర్థ్యంతో తనిఖీచేసే నిమిత్తం ఎక్కువ జీతాలిచ్చి ఈ పదవులను ఏర్పరచినామని వెల్లడించారు.

చిత్తూరుజిల్లా యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశం జిల్లా రైతు కాంగ్రెస్ కార్యాలయంలో డిశెంబర్ 4 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది

మద్యనిషేధ చట్టంకింద శిక్షలు

పెంచడానికి సవరణ బిల్లు

మద్రాసు మంత్రివర్గం ఆమోదం

మద్రాస్, నవంబర్ 26—

మద్యనిషేధ నేరస్థులకు ఎక్కువ శిక్ష విధించడానికి అవకాశంకల్పిస్తూ మద్యనిషేధచట్టాన్ని సవరించే నిమిత్తం సిద్ధపరచబడిన ఒక బిల్లును మద్రాస్ మంత్రివర్గం నిన్న సాయంకాలం సెక్రటేరియట్‌లో సమావేశమైన సందర్భంలో ఆమోదించింది. ఈ బిల్లు ప్రకారం 12 నెలల వరకు జైలు శిక్ష, 2,000 రూపాయలవరకు జరిమానా విధించడానికి అవకాశం వున్నది

మద్యనిషేధచట్టం ప్రకారం ఆరు నెలల జైలు, వేయిరూపాయల జరిమానావరకుమాత్రమే విధించడానికి వీలున్నది.

కొన్ని సందర్భాలలో సాముదాయక జరిమానాలు విధించడానికి సవరణ బిల్లులో కొన్ని నిబంధనలు పొందుపరచబడినవి

పిల్లలు పొగత్రాగడంపై నిషేధం

12 ఏళ్ళలోపు పిల్లలు పొగత్రాగకుండా నిరోధించే నిమిత్తం తయారుచేయబడిన ఒక బిల్లునుకూడా మంత్రివర్గం ఆమోదించింది. ప్రజాభిప్రాయ సేకరణకు ఈ బిల్లు త్వరలో ప్రకటించబడుతుంది.

12 ఏళ్ళలోపు పిల్లలకు పొగాకు అమ్మినవారికి యిచ్చినవారికి జరిమానా విధించడానికి ఈ బిల్లు అధికారమిస్తున్నది అయితే, పిల్లలకు మాత్రం ఏ విధమైన శిక్ష విధించబడదు

పంచదార ఫ్యాక్టరీల కంట్రోల్ బిల్లు

పంచదార ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా చేయడానికి, ఆ చెరకుకు చెల్లించవలసిన మూల్యాన్ని నిర్ణయించడానికి రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సు యిచ్చేపద్ధతిని ప్రవేశపెట్టాలనే వుద్దేశంతో ప్రభుత్వం ఒక బిల్లును తలపెట్టింది. "మద్రాసు పంచదార ఫ్యాక్టరీల కంట్రోల్ బిల్లు"గా ఇది వ్యవహరించబడుతుంది. ఫ్యాక్టరీలలో చెరకు గడనుంచి రసం తీయడానికి అధునాతన పద్ధతులను అవలంబించాలనే నిబంధనలు వుండగలవట.

ఈ బిల్లునుకూడా మంత్రివర్గం ఆమోదించింది.

పంట చెరువుల మరమ్మతు

పంట చెరువులలో ఎక్కువ నీరు నిల్వ చేయడానికి, పొలాలకు ఎక్కువ నీరు త్వరగా పంపడానికి వీలుగా పంట చెరువులను మరమ్మతుచేసే సందర్భంలో ఒక బిల్లు తయారుచేయబడింది ఈ బిల్లునుకూడా మంత్రివర్గం ఆమోదించింది.

చెరువుల మరమ్మతు సందర్భంలో నష్టపడే భూస్వాములకు నష్టపరిహారం యివ్వడానికి ఈ బిల్లులో తగు నిబంధనలు చేర్చబడినవి.

రైతు ఋణవిమోచన చట్టాన్ని సవరించే ఒక బిల్లును నిన్నటి సమావేశంలోనే మంత్రివర్గం ఆమోదించింది.

గానుగ పరిశ్రమ

గానుగ పరిశ్రమపై అమ్మకం పన్ను విధించకూడదనికూడా నిన్నటి సమావేశంలో మంత్రివర్గం నిర్ణయించింది. ఈ పరిశ్రమదారులు లైసెన్సు కింద కొంత రుసుం చెల్లించవలసి వుంటుంది.

ఈ నిర్ణయాలకు అనుగుణంగా అమ్మకం పన్ను చట్టం సవరించబడుతుంది.

జంతుబలి నిషేధం

మద్రాసు కార్పొరేషన్ కౌన్సిల్లో అనధికార బిల్లు ప్రతిపాదించబడుతుందట

మద్రాసు, నవంబర్ 25—

దేవాలయాలలో జంతుబలిని నిషేధించే నిమిత్తం అనధికారికంగా ఒక బిల్లును ప్రవేశపెట్టడానికి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ నోటీసు యిచ్చారు.

జంతుబలిని నిషేధించాలని రాష్ట్ర ప్రజలందరు వాంఛిస్తున్నారని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా చట్టంకూడా అమలులో వుండాలని బిల్లు లక్ష్యాలను వివరించిన సందర్భంలో శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ పేర్కొన్నారు.

జంతువును బలియివ్వడానికి మొక్కుకొనేవారికి 300 రూపాయలవరకు జరిమానా విధించాలని, దేవాలయంవద్ద బలియివ్వడానికి అనుమతి యిచ్చేవారికి మూడు నెలల విడిజైదు లేక జరిమానా లేక రెండూ విధించాలని బిల్లులో వివరించబడింది.

ఈ బిల్లులో పిట్టలనుకూడా చేర్చాలని మంత్రి మాధవమీనన్ ప్రతిపాదిస్తాడట.

అన్నామలై యూనివర్సిటీ విద్యార్థులచే సమ్మె విరమణ

అన్నామలై నగర్, నవంబర్ 25—

నవంబర్ 10 వ తేదీనుంచి సమ్మె చేస్తున్న అన్నామలై యూనివర్శిటీ ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యార్థులు నిన్న రాత్రి సమ్మెను విరమించారు ఇప్పుడు పరిస్థితులన్నీ ప్రశాంతంగా వున్నాయి.

డాక్టర్ ఎస్. జి. మనవాల రామానుజంగారు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని ఇటీవలనే స్వీకరించిన సంగతి పాఠకులకు విదితమే!

హిందూస్థానీ పరీక్షలు

మద్రాసు, నవంబర్ 25—

నవంబర్ 27 వ తేదీన హిందూస్థానీ పరీక్షలు ఇదివరలో ప్రకటించినట్లుగా ఇవ్వాప్ప స్కూల్లో కాక లేడీ ఎమ్ సి టి ముత్తయ్యచెట్టియార్ హైస్కూలులో జరగగలవని దక్షిణ భారత హిందూస్థానీ ప్రచారసభవారు ప్రకటిస్తున్నారు.

మద్రాస్, నవంబర్ 26—

80 మంది ఖైదీలను ప్రత్యేకంగా నిన్నరాత్రి చెన్నపురినుంచి విజయవాడకు ఇర్ధారోప్ ప్యాసింజరులో తీసుకుపోబడినారు. మిలిటరీ కాపలాకింద ఈ ఖైదీలు విజయవాడకు పంపబడినారు. వీరిలో రజాకార్లుకూడా కలరు.

గుంటూరుజిల్లా పత్రికా రచయితలకు గవర్నర్-జనరల్ శుభాశీస్సులు

నిడుబ్రోలు, నవంబర్ 23—

నిడుబ్రోలులో జరిగిన గుంటూరుజిల్లా పత్రికా రచయితల నాలుగవ సాంవత్సరిక మహాసభకు ఇండియా గవర్నర్-జనరల్ శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచార్యులుగారు శుభాశీస్సులను పంపారు.

ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యవర్గ అత్యవసర సమావేశం ఈనెల 28 వ తేదీ సాయంత్రం 3 గంటలకు విజయవాడ గాంధీనగర్‌లోని "ఫేమస్ ఫిలిమ్స్ సర్క్యూట్" ఆఫీసులో జరుగుతుంది. కార్యవర్గ, సహాయసంఘసభ్యులందరు తప్పక హాజరుకావలసిందిగా ప్రధానకార్యదర్శి శ్రీ యర్రోజు మాధవాచార్యులుగారు కోరుచున్నారు.

పుంగనూరు తాలూకా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30 వ తేదీని ముత్తుకూరు గ్రామంలో జరుగుతుంది.

మార్కెట్ వీధి

సవరను రేటు

మద్రాసు నవంబర్ 26—

అమ్మకం పన్ను	రు. అ. పై	
నవరం చిల్లరధర	75 14 0	
పాళా బంగారం	113 8.1	
మూసా బంగారం	111. 8.1	
వెండి పందతులాలు	177. 8.0	
వెండి తులం	1-13.	
వేరుశెనగ గింజలు		
(681 పౌనులు) మెనిన్ సరకు కొత్తది బజారు ధర	149-0-0	150-8-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	312-0-0	315-0-0
కొబ్బరినూనె		
(39 పౌన్లు) గింజట్ని 1 కి	34-8-0	35-0-0
ఆముదం		
500 పౌన్లు) బారుప	355-0-0	365-0-0
పంచదార		
2అందరు) "కాన్‌పూర్"	105-8-0	106-8-0

1948 సర్వధారినామ సంవత్సరం
కార్తికమాస బహుళ ఏకాదశి
శనివారం నవంబర్ 27-వ తేదీ
ఏకాదశి ఉదయం 7-29 గంటలవరకు
హస్త నక్షత్రం ఉదయం 7-6 గంటలవరకు
ద్వాదశి తె॥ 5-8 గంటలవరకు
చిత్త తె॥ 5-28 గంటలవరకు
వర్జ్యం: పగలు 2-35 నుంచి 4-5 గంటలవరకు

మద్రాసు రేడియో

ఆదివారం, నవంబర్ 28

211 మీటర్లలో ఉదయం 7 గంటలకు స్వాగతం, 7-10 రికార్డులు, 7-30 రికార్డులు, 8-15 రికార్డులు, 9 గంటలకు రికార్డులు, మధ్యాహ్నం 1 గంటకు ఆర్కెస్ట్రా, (విజయవిద్యాంసులు), ఎస్. రాజం పాటలు. 1-45 శ్రోతలు కోరిన రికార్డులు, 2-5 పీజు (విజయవిద్యాంసులు). 2-15 ఆటవిడుపు, 3 గంటలకు సినిమా (సినిమా రికార్డులు), 4 గంటలకు జి ఎస్. బాలసుబ్రహ్మణ్యం (రికార్డులు), సాయంత్రం 6-30 ఎ. ఎస్. అనంతగోపాలన్ (గాత్రపాట), 6-20 పి. సుందరి కృష్ణన్ (గాత్రపాట), 7-15 రికార్డులు, 7-45 ఎస్. పంజాబం (గాత్రపాట), 8-30 దరబారు సుబ్బయ్య (గాత్రపాట).

41 82 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు. 7-20 ఎస్. పి. కనకం (గాత్రపాట).

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-15 తెలుగులో వార్తలు. 7-30 శ్రోతల దర్బారు, 9-30 హిందూస్తానీ ఇరోదేహర్ (రికార్డులు.)

మంత్రి చంద్రమౌళిగారు

మద్రాసు, నవంబర్ 26—

మద్రాసు ప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నవంబర్ 27 వ తేదీని చెన్నపురినుంచి బయలుదేరి పర్యటనం చేస్తారు. కోటవురట్ల, యలమంచిలి, అనకాపల్లి, తట్టబండ, చోడవరం, విజయనగరం, మాచ్‌ఖండ్, జయపూర్, సాలూరు బొబ్బిలి, పాలకొండ, శ్రీకాకుళం, టెక్కలి, పలాసా, బారువ, ఇచ్ఛాపురం సందర్శించి డిసెంబర్ మూడవతేదీని చెన్నపురి తిరిగి వస్తారు.

వర్క్ రూమ్‌లోనుంచి షో రూమ్‌లోకి

—ఆలీబక్ష్ దారితీసిన విధం





1 "ఫిట్టింగ్‌రూమ్‌లో నే నొక్కడినే అన్ని పనులూ చేసుకోలేను నాకొక అసిస్టెంటు కావాలి" అని హెడ్ టెయిలర్ ఫిర్యాదు చేశాడు.

2. దానికి అడ్వర్‌టైజ్ చెయ్యమన్నారు మేనేజర్. నాదగ్గరవున్న ఆలీబక్ష్ ను తీసుకోరాదా అతడు శుభ్రంగా క్షౌరంచేసుకునివుంటా"డన్నాడు హెడ్ టెయిలర్.

3 ఆలిబక్ష్‌కు పెద్ద పని దొరికినందుకు పాతదర్జీలు ఫిర్యాదుచేశారు. "షోరూమ్‌లో వుండేవారు ముఖవర్చస్సు ఆకర్షణకలిగి వుండాలి ఆలీబక్ష్ అలాటివాడని మీరూ ఒప్పుకుంటారుగదా అన్నాడు టెయిలర్.

4 "రోజూ ఏవేళా క్షౌరంచేసుకోగలుగుతున్నా"రనివారు ఆలీబక్ష్‌నుప్రశ్నించారు. నేను సెవెన్‌ఓ'క్లాక్‌బ్లేడ్లతో స్వయంగా క్షౌరం చేసుకుంటా. ఒక ప్యాకెట్ ఎన్నో నాళ్లు వస్తుందని అతడు జవాబిచ్చాడు.

★ ఆలీబక్ష్ ఆకర్షణ విజయను కనిపెట్టారు. మీరు కూడా నిత్యం సెవెన్‌ఓ'క్లాక్ బ్లేడ్లతో క్షౌరం చేసుకుని విజయమార్గం తొక్కవచ్చు. ఈ బ్లేడ్లు అతిశ్రేష్ఠమైన ఉక్కుకో మూడుసార్లు సానపట్టి తయారుచేయబడినవి. ఇవి అతిశ్రేష్ఠమైనవి.

నిత్యం క్షౌరం చేసుకోడానికి

7 o'clock
SLOTTED BLADES

సెవెన్ ఓ' క్లాక్ బ్లేడులు

ఈ బ్లేడ్లు ఖరీదు తక్కువ. ఎక్కువసార్లు క్షౌరం చేసుకోవచ్చు

10 బ్లేడ్ల ప్యాకెట్ 12 అణాలు

గ్లుకొనేట్ - డి

(డి విటమినుగల కాల్షియం గ్లుకొనేట్)

గ్లుకొనేట్ డి బిళ్లలలో, చాలా రుచిగా ఉండే చాకొలెట్‌తో పొదుగబడి, డి విటమినుతోకూడిన అతిశుద్ధమైన కాల్సియం గ్లుకొనేట్ కలదు. ఇందువల్ల, పిల్లలు, పెద్దవారు కూడా దీనిని సులభంగా తీసుకుంటారు. కాల్సియం లోపముగల అన్ని సందర్భాలలోను దీనిని వాడవలెను.

బెంగుళూరు, మల్లేశ్వరంలోని మైసూరు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగ్ లెబొరేటరీ, లిమిటెడ్ వారిచే చేయబడింది. ఒక ITL తయారీ

విక్రయించే ఏజెంట్లు:
బెస్ట్ అండ్ కంపెనీ, లిమిటెడ్.,
పోష్టు బాక్సు నెం. 63, మదరాసు

DJK 78



విల్సు సిజరు

ఎంతో హాయిగొలిపే సిగరెట్లు

10 సిగరెట్ల ప్యాకెట్ 1.8 0.5.3

అమలులోనున్న చోట స్థానికపన్ను అదనము

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

ఆదివారం

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. M. 4475.

సంపుటి 10 సంచిక 46
8 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు ఆదివారం
28-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఇండియాకు మరికొన్ని బ్రిటిష్ యుద్ధనౌకలు

లండన్, నవంబర్ 28—

ఇండియా తిరిగి ఇటీవల ఖరీదుచేసిన మూడు బ్రిటిష్ యుద్ధ నౌకలను "రిడౌట్", "రైడర్", "రోథర్‌హామ్"లను ఇండియాకు తీసుకొని వెళ్లడానికి బొంబాయినుంచి లెఫ్టినెంట్ కమాండర్ యస్. జె. లాల్‌కాకా నాయకత్వంకింద ఒక ఇండియన్ నౌకాదళం ఇక్కడికి వచ్చింది.

నిర్మాణ కార్యక్రమ కేంద్రాలు

అక్నో(?), నవంబర్ 25—

నిర్మాణ కార్యక్రమం కేంద్రాలను ఏర్పాటు చేసి, తదితర నిర్మాణకార్యక్రమ ప్రచారకాలకు సహాయంకూడా చేయవలసిందని కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య జుగల్ కిషోర్ రాష్ట్రీ(?) కాంగ్రెస్ సంఘాలకు విజ్ఞప్తి చేశారు.

నిర్మాణ కార్యక్రమంలో తమ కర్తవ్యాన్ని నిర్వహించిన కాంగ్రెసువాదులే కాంగ్రెసు సంస్థలలో అధికారపదవులు నిర్వహించడానికి అర్హులని నూతన కాంగ్రెస్ నియమావళిలో నిర్వచించబడింది. (ఎ. పి. ఐ.)

"తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదరవు" - పాకిస్థాన్‌కు సర్దార్ పటేల్ హెచ్చరిక

కాశ్మీర్ రక్షణకు కృతనిశ్చయులమై వున్నామని విస్పష్ట ప్రకటన

ఇండియా సరిహద్దులకు ప్రమాదాన్ని సహించబోమని సింహగర్జన

కాశీ, నవంబర్ 28—

కాశ్మీర్ విషయంలో ఇతరుల బెదరింపులను ఇండియా ఎంతమాత్రం ఖాతరు చేయబోదని నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌కు ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ సమాధాన మిచ్చారు.

ఈ సందర్భంలో సర్దార్ పటేల్ అన్నది ఇది:—

"కష్టమో సుఖమో, నష్టమో, లాభమో మనతో కలిసి మనతో సమానంగా అనుభవించడానికి కాశ్మీర్ ప్రజలు నిర్ణయించుకున్నట్టయితే, వారిని ఎలాంటిపరిస్థితులలోను వారిగతికివిడిచిపెట్టబోమని మనం స్పష్టపరిచాము. కాశ్మీర్‌కు అదనపు సైనిక దళాలను పంపి, అక్కడనుంచి పాకిస్థాన్‌ను తరిమివేయడానికై ప్రయత్నిస్తున్నామని విలపిస్తూ, తాము కూడా అదనపు సేనలను పంపవలసి వస్తుందని, వైమానిక దళాలనుకూడా తాము వినియోగించక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నదని పాకిస్థాన్ విదేశాంగమంత్రి (సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్) బెదరిస్తున్నారు. ఇట్టి బెదరింపులకు మనం లొంగడం కల్ల."

"మన భూభాగాన్ని దురాక్రమణలనుంచి, ఘాతకచర్యలనుంచి రక్షించుకోడానికి సైనికులను, సాధన సామగ్రిని పంపవలసిన పరిస్థితి ఏర్పడితే, ఆ విధంగా చేయడానికి మనకు పూర్తిగా హక్కు కలదు. మన సరిహద్దులను అతిక్రమించినవారిని, అతిక్రమించ గలమని బెదరించినవారిని తుది వరకు ప్రతిఘటించగలమని ముందుగానే హెచ్చరించాము కూడా. అందుచేత అతడు (జఫ్రుల్లాఖాన్) ఫిర్యాదు చేయడానికి కారణమే కనుపించదు."

ఈ సభకు 50 వేల మందికిపైగా ప్రజలు హాజరైనారు.

సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ బెదరింపులను "విచారకమైన ప్రసంగం" అని వర్ణిస్తూ, కాశ్మీర్ నుంచి తుది దుండగీడునుకూడా తరిమేసేవరకు ఇండియా తన కృషిని విడనాడబోదని ఉద్ఘాటిస్తూ, ఇందుమూలంగా ఇండియాలోని ఇతర ప్రాంతాలకు ఎలాంటి ప్రమాదం సంభవించ బోదనికూడా సర్దార్ పటేల్ అన్నారు.

ప్రజలు, సంస్థానాధిపతి కలసి, సమష్టిగా కోరడంవల్లనే కాశ్మీర్‌కు ఇండియన్ సైనిక దళాలు పంపబడినవని, అప్పటికి దాడావు ఎవాడి(?) పైగా అక్కడ పోరాటంసాగుతున్నదని, ప్రస్తుతం ఈ సమస్యను మిత్రరాజ్యసమితి పరిశీలిస్తున్నదని వివరించి సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:

"కష్టమో, సుఖమో మనతోనే కలిసి వుండగలమని కాశ్మీర్ ప్రజలు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితులు తటస్థించినా, ఎంతటి వ్యయ ప్రయాసలను, కష్టనష్టాలను ఎదుర్కొనవలసివచ్చినా కాశ్మీర్ ప్రజాభీష్టాన్ని గంగలోదించి తన దారిన తాను పోవని ఇండియా ప్రభుత్వం స్పష్టంగా తిరిగి హామీ ఇచ్చింది".

"ముందున్నవి గడ్డురోజులు"

ఇండియా అంతరంగిక పరిస్థితినిగురించి ముచ్చటిస్తూ, స్వాతంత్ర్యాన్ని సుస్థిరం చేయడంలో రాబోయే(?) అయిదు సంవత్సరాలు అత్యంత కష్టమైనవిగావచ్చునని ప్రజానీకాన్ని హెచ్చరిస్తూ సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:—

"మనదేశంపట్ల దురాక్రమణ వాంఛగల వారెవ్వరైనా విజయంపొందడం కల్ల. ఇండియాపై కత్తి దూయగల దేశం ప్రపంచంలో లేనేలేదు. ఆత్మరక్షణకు అవసరమైన శక్తిసామర్థ్యాలను మనం సాధించగలిగాము. అంతరంగికంగా కల్లోలాన్ని చెలరేపగల శక్తులను [illegible]. నేడు ఇండియా సాధించిన సమైక్యత ప్రపంచచరిత్రలోనే అపూర్వం.

"స్వాతంత్ర్యం సిద్ధించినవెంటనే ఇండియా ముక్కలై పోగలదని చాలా మంది అనుకున్నారు. ఇలా తలపోసిన వారిలో బ్రిటిష్ వారు ఎక్కువ. ఇండియాలోవున్న మతవిభేదాలు, జాతివిభేదాలు, 562 సంస్థానాలు, అరాజకానికి కల్లోలానికి దారితీయగలవనివారు భావించారు. కాని, ఇండియాలో ప్రేమ, సౌశీల్యాలు ఎంతగాపాదు(?)

[మిగతా 2 వ పేజీలో]

పాకిస్థాన్‌లో విమాన ప్రమాదం

లాహోర్ సమీపంలో 21 మంది మరణం

లాహోరు, నవంబర్ 28—

లాహోరుకు 184 మైళ్ళ దూరంలో నేటి మధ్యాహ్నం జరిగిన పాకిస్థాన్ ఏర్వేస్ కాలూకు విమాన ప్రమాదంలో 21 మంది, (16 ప్రయాణీకులు, 5 గురు విమాన ఉద్యోగులు) చనిపోయారు.

పశ్చిమ పంజాబులోని ముల్తాన్ జిల్లాలోని శెర్షాహీ దగ్గర విమాన ప్రమాదం జరిగింది. కరాచీ లాహోరులకు మధ్య ప్రయాణీకులను చేరవేస్తున్న విమానానికి ఇక్కడ ప్రమాదం సంభవించింది. ఈ విమానం కరాచీనుంచి నేటి ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరింది.

ముల్తాన్—మాంట్‌గోమరీలమధ్య ప్రయాణం చేస్తున్నంతవరకు లాహోర్‌లోని పాకిస్థాన్ ఏర్‌వేస్ ఆఫీసుతో దీని వైమానికులు మాట్లాడుతూ వున్నారని, ఆ తరువాత శెర్షాహీ సమీపానికి వచ్చేటప్పటికి ప్రమాదం సంభవించిందని ఆ ఆఫీసు అధికారులు ప్రకటించారు. ప్రమాద కారణం ఏమిటో ఇంకా తెలియడంలేదు. చనిపోయిన 16 మంది ప్రయాణీకులకు సంబంధించిన వివరాలను గురించికూడా ఇంకా వార్తలు రావడంలేదు.

ఈ ప్రమాదంలో మరణించిన ఐదుగురు వైమానికులు (1) కాప్టెన్ అగా, (2) కాప్టెన్ ఇ. ఇస్మాయిల్ (పాకిస్థాన్ విమానాల సర్వీసు డిప్యూటీ డైరెక్టరు) (3) కాప్టెన్ గైజర్ (అమెరికన్) (4) ఎయిర్ హోస్టెస్ మిస్ టిప్లేర్ (5) రేడియో ఆఫీసర్ ఆఫెన్ (అమెరికన్).

ప్రమాదకారణాలను తెలిసికొని శిథిలగాత్రులైన వారిని, చనిపోయినవారి శవాలను తీసుకొని రావడానికిగాను లాహోర్‌లోని పాకిస్థాన్ ఏర్‌వేస్ ఆఫీసునుంచి విమానంలో కొంతమంది [illegible] వెంటనే బయలుదేరి వెళ్లారు.

రాజపుటానా కార్మిక నాయకునిపై నిషేధాజ్ఞ

ఉదయపూర్, నవంబర్ 25—

రాజపుటానా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, సెంట్రల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామీ కుమారానంద మొన్నను ఇక్కడకు వచ్చారు. పంజాబు శాంతిరక్షణ చట్టంప్రకారం వెంటనే అజ్మీర్-మేర్వార్‌లనుంచి వెళ్ళిపోవలసిందని జిల్లా మేజస్ట్రేటు ఈయనమీద నిషేధాజ్ఞ జారీచేశారు.

నెహ్రూ లేకపోతే...

ఇండియా ప్రభుత్వం గ్రహణంపట్టిన చంద్రుడే కాగలదని సర్దార్ పటేల్ ప్రకటన

కాశీ, నవంబర్ 28—

అధికార వ్యామోహం దేశానికి అరిష్టదాయకమని కాంగ్రెస్ వర్కర్ల సభలో హెచ్చరిస్తూ ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ ఇలా అన్నారు:—

"ఇండియా ప్రభుత్వంనుంచి పండిట్ నెహ్రూ వైదొలగితే ఏమి సంభవిస్తుందో మీరు గ్రహించాలి. అప్పుడు గ్రహణంపట్టిన చంద్రునివలె ఇండియా ప్రభుత్వం వుంటుంది; తన పున్నమ కాంతులతో జగత్తును ప్రకాశవంతం చేసేది చంద్రుడుకాని, నక్షత్రాలుకావు. నక్షత్రాలను పోలిన మేము మిణుక్కు, మిణుక్కుమని మెరుస్తూ వుంటాము. కాని, ధాత్రిని దేదీప్యమానం చేయగలిగింది చంద్రుడొక్కడే సుమా!"

అధికార వ్యామోహపీడితులకు సర్దార్ పటేల్ హెచ్చరిక

"కాంగ్రెసు పతనానికి కారకులు మీరే"

కాశీ, నవంబర్ 28—

కాంగ్రెసు తన లక్ష్యాలను విస్మరించి, పతనమవుతున్నదని నేడిచ్చట జరిగిన కాంగ్రెసు వర్కర్ల సభలో ఉపన్యసిస్తూ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉద్ఘాటించారు.

తూర్పు యునైటెడ్ ప్రావిన్సెస్‌కు చెందిన 800 మంది కాంగ్రెసు వర్కర్లు ఈ సభకు హాజరైనారు.

జాతిజనకుడు(?) గాంధీజీ సూచించిన ఉత్తమ

(మిగతా 2 వ పేజీలో)

"స్వాతంత్ర్య సమరంనాటి లక్ష్యశుద్ధి, త్యాగబుద్ధి నేడు కానరావు" - సర్దార్ పటేల్ సంతాపం

అల్లాహాబాద్, నవంబర్ 27—

స్వాతంత్ర్య సమరకాలంలో సాగిన ధర్మాచరణ స్వాతంత్ర్య సంసిద్ధి పిమ్మట సన్నగిలిందనీ, అందువల్లనే పెక్కు విషమ సమస్యలు నేడు దేశాన్ని చీకాకు పరుస్తున్నవనీ, ప్రజలందరు తిరిగి వెనుకటి కఠిన దీక్షను వహించి, స్వాతంత్ర్య రక్షణకు పూనుకోక, ద్రోహానికి ఒడికడితే భావితరాలవారు ఎన్నటికీ మన్నించబోరనీ ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అల్లాహాబాద్ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమిస్తూ హెచ్చరించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు అల్లాహాబాద్ విశ్వవిద్యాలయంవారు నేటి సాయంత్రం "డాక్టర్ ఆఫ్ లాస్" పట్టాన్ని ప్రసాదించారు.

పెక్కుమంది పురప్రముఖులు, విద్యావేత్తలు, హైకోర్టు జడ్జీలు, ఉత్సవానికి హాజరైనారు.

విశ్వవిద్యాలయ విద్యార్థులను ఉద్బోధిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు.

"సత్యాహింసలనే స్వాతంత్ర్యసమర కాలంలో అనుసరించాము. స్వార్థత్యాగం చేశాము. లక్ష్యసిద్ధి కొరకు కష్టనష్టాలను సహించాము. సహనాన్ని, సామరస్యాన్ని, సమైక్యాన్ని మనం ఎన్నడు కోల్పోలేదు. అవిరళ సేవతోనే అహోరాత్రాలు గడిపాము. సంకుచిత తత్వాలకు, వర్గ ప్రయోజనాలకు చోటిమివ్వలేదు. అధికార వ్యామోహం మనలను వశంచేసుకోలేక పోయింది. ఇదంతా గొప్పలు చెప్పుకోవడంకాదు. ఆనాటి మన కృషినిగురించి చరిత్రలో లిఖితమైన అధ్యాయాన్ని చూచి గర్విస్తున్నాను.

"కాని, ఈనాడు పరిస్థితులు ఎంత భిన్నంగా వున్నవి! స్వాతంత్ర్య సమరకాలంలో మనం అనుసరించిన ఉత్తమ ధర్మాలనుంచి భ్రష్టులం కావడానికి ఒక్క సంవత్సరంకూడా పట్టలేదు. మన కీనాడు పదవీ వ్యామోహం ఎక్కువైపోయింది. అధికారంకోసం కొట్లాడు కొంటున్నాము.

"సత్యాహింసలను గురించి ధర్మపన్నాలను చెబుతున్నమేకాని, మన హృదయాలలో మాత్రం హింసా ప్రవృత్తే రాజ్యంచేస్తున్నది. మనలో పూర్వమున్న క్రమశిక్షణ లోపించిపోయింది. ఇదంతా అత్యుక్తిగాను, అతిశయోక్తిగాను చెబుతున్నానని భావించకండి. ఈ సంవత్సరకాలంలోనూ కలిగిన మార్పును గురించి నొక్కి వక్కాణించాలనే నా అభిప్రాయం. తిరిగి మనందరము వెనుకటి కఠినదీక్ష వహించి ఉత్తమధర్మాచరణకు పూనుకొంటేనే నేడు మనలను యెదుర్కొంటున్న విపత్తులనుంచి తప్పించుకో గలుగుతాము.

ఈ కార్యభారనిర్వహణలో వెనుకడడి, ద్రోహానికి ఒడికడితే, చరిత్రకారీ, భావితరాలవారు కాని మనలను ఎన్నటికీ మన్నించబోరు.

"అయినప్పుడు మన దేశాన్ని పటుతరం చెయ్యడానికి సమైక్యం చెయ్యడానికి విశేషంగా కృషి చెయ్యవలసిన బాధ్యత నేడు మన మీద లేదా? కాని మనం ఏమి చేస్తున్నాము? ఏ భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సమస్యనో పట్టుకు ప్రాకులాడుతూ, స్వల్పవిషయాలతో అధిక ప్రాముఖ్యమిచ్చి మనశక్తి సంతా వ్యర్థంచేసి వేస్తున్నాము. మనకీయ లాటలన్ని ఆదర్శ భేదంవల్ల కలుగుతున్నవి కావు. నాయకత్వంకోసం పోటీచెయ్యడమే మనకు క్రీడ అయిపోయింది.

"ఇదంతా చెబుతున్నానంటే నేను పట్టి నిరాశావాదినని భావించకండి. మనవల్ల పొరపాట్లను తెలిసికోవడం చాలా అవసరం. స్వాతంత్ర్యం సంపాదించగానే మన బాధ్యత తీరిపోలేదు.

"ఆ పునాదిపై జరగవలసిన సౌధనిర్మాణం ఇంకా వుండనే వున్నది దాస్యానికి స్వతంత్రతకు గల భేదాన్ని ప్రజాసామాన్యం గ్రహించినపుడే మన కృషికి సార్థక్యం.

"విశాలదృష్టి, జాతీయలక్ష్యాలు లోపించి స్పర్ధలు, సంకుచితత్వాలు వృద్ధిపొందినందువల్లనే పూర్వం భారత స్వాతంత్ర్యం నష్టమయిందని చరిత్ర చెబుతున్న పాఠం. ఆ పాఠాన్ని మనం నేర్చుకోకపోతే నష్టపోయేది మనమే.

సంస్థానాల పరిపాలన

సంస్థానాల సమస్యను గురించి ప్రస్తావిస్తూ సర్దార్ పటేల్ ఇలాఅన్నారు.

"సంస్థానాల సమస్యను నేను అద్భుతంగా పరిష్కరించానని నన్ను అనేకమంది అభినందిస్తున్నారు. కాని, జరగవలసిఉన్నదాన్ని పరిశీలిస్తే జరిగింది చాలా తక్కువ, సంస్థానాలలోని పరిపాలనా నిర్వహణసమస్య అతిక్లిష్టమైనది. పెక్కుసంస్థానాలలో ప్రాథమిక వ్యవస్థ అనేది లేదు. ప్రజాస్వామికపద్ధతులపై సంస్థానాలలో పరిపాలన సాగేట్లు చెయ్యడం చాలా కష్టంతోకూడుకొన్నపని, దీనికి ఎంతో వ్యవధి అవసరం, అప్పుడు కాని ప్రజాస్వామిక పరిపాలన విషయంలో భారత సంస్థానాలు తక్కిన ప్రాంతాలతో పోటీకొలవు(?). తొందరపడితే సాగే పనికాదిది. నన్ను అభినందించేవారు, విమర్శించేవారుకూడా ఈ యదార్థాన్ని గమనించడం అవసరం."

"మాతృదేశ స్వాతంత్ర్యాన్నే మీరుకూడా సదా ఆరాధించండి, ఏదేశమేగినా, ఎందుకాలిడినా, ఎవ్వరిని స్వీకరించినా, స్వదేశ శ్రేయస్సును, స్వదేశ గౌరవాన్ని మాత్రం విస్మరించకండి. దేశస్వాతంత్ర్యానికి భంగించే ఏ దర్పానికి ఒడికట్టకండి. దేశస్వాతంత్ర్య రక్షణకు—అవసరమైతే మీ ప్రాణాలను అర్పించుకొండి."

పాలస్తీనా: "అరబ్‌లకు, యూదులకు ఒకే ఒక రాజ్య నిర్మాణం

మిత్రరాజ్యసమితికి అరబ్ రాజ్యాల కొత్త సూచన

తన తీర్మానాన్ని కొంత సవరించవలసిందిగా బ్రిటన్‌కు యునైటెడ్‌స్టేట్స్ హితబోధ

పారిస్ నవంబర్ 27—

పాలస్తీనా విభజనకై కౌంట్ బెర్నాడోట్ సూచించిన పథకాన్ని సమర్థిస్తూ ప్రతిపాదించిన తీర్మానాన్ని మరికొంచెం మార్చవలసినదిగా అమెరికన్ ప్రతినిధి కోరగా, సిరియా ప్రతినిధి పాలస్తీనాలో ఒకే ఒక అరబ్, యూదు రాజ్యాన్ని స్థాపించవలసిందని ప్రతిపాదించారు.

పాలస్తీనా వివాదపరిష్కారం సందర్భాన కౌంట్ బెర్నాడోట్ పథకాన్ని సమర్థిస్తూ ప్రతిపాదించిన తీర్మానంలో మరికొంత మార్పుచెయ్యవలసిందని యునైటెడ్‌స్టేట్స్ నేడు బ్రిటన్‌ను కోరింది.

అమెరికా అభిప్రాయంతో ఏకీభవించే ఉద్దేశంతో నిన్న మిత్రరాజ్యసమితి రాజకీయసంఘ సమావేశంలో బ్రిటన్ తన తీర్మానానికి ప్రతిపాదించిన సవరణలను సమర్థిస్తూ యునైటెడ్‌స్టేట్స్ ప్రతినిధి డాక్టర్ ఫిలిప్ జెస్సప్ నేడు ప్రసంగిస్తూ, తాను ఇంకా మూడు మార్పులు ఆ తీర్మానంలో జరగవలెనని కోరుతున్నా నన్నారు.

వాటిని ఈవిధంగా వివరించారు:

"బెర్నాడోట్ పథకాన్ని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిర్దిష్టంగా ఆమోదించాలనే నిబంధన తొలగించాలి.

జనరల్ అసెంబ్లీ ఆదిలో ప్రతిపాదించిన విభజన పథకంలో ఈ కొత్త ప్రణాళికను [illegible] సరిచి, వివరాలను నిర్ణయించుకోవలసినదిగా రాజీ సంఘానికి ఆదేశించాలి.

స్వస్థానాలకు రా నిరాకరించిన అరబ్ శరణార్థులకు ఇచ్చే పరిహారాల చెల్లింపుల బాధ్యత రాజీసంఘంపై పెట్టరాదు.

పాలస్తీనా భావిని గురించి అరబ్‌లు కొత్త తీర్మానాన్ని ప్రతిపాదించారు.

మైనారిటీలకు తగు రక్షణతో పాలస్తీనాను ఒకే ఒక అరబ్ యూదు రాజ్యంగా నిర్మించాలని సిరియా ప్రతినిధి ఫారిస్ ఎల్‌ఖౌరీ అన్నారు. ఫెడరల్ విధానం ప్రాతిపదికగా ఒకే ఒక రాజ్య స్థాపనకుగల అవకాశాల పరిశీలనకు ఐదుగురు రాజ్యాల రాజీసంఘాన్ని పంపించాలన్నారు కూడా.

జనరల్ అసెంబ్లీ యూదీయులను విదేశ శత్రువులుగా ప్రకటించాలని, పాలస్తీనా ప్రజల కోరికలకు వ్యతిరేకంగా దేశంలోని కొంతభాగాన్ని ఆక్రమించుకొనడానికి వారికి అధికారం లేదని అరబ్ ప్రతినిధులు తమ తీర్మానంలో సూచించారు.

తన ఎదటనున్న ప్రతిపాదనలను [illegible] సమన్వయపరచడమా అన్న చర్చలోనే ఉదయం గడచిపోయింది.

ప్రత్యేక తీర్మానాల వార్తలకు ఒకే ఒక తీర్మానంగా రూపొందించవలసిందని కోరి, రాజకీయ సంఘం సమావేశాన్ని రేపటికి వాయిదా వేసింది.

ఇస్రాయెల్‌కు బల్గేరియా ఆమోదం

లండన్, నవంబర్ 27—

ఇస్రాయెల్ ప్రభుత్వాన్ని ఆమోదించడానికి, కొరియాతో రాజకీయ సంబంధ దౌత్యాల పునస్థాపనకు బల్గేరియన్ మంత్రివర్గం నిర్ణయించుకొన్నదని సోఫియా రేడియో నేడు ప్రకటించింది.

పురుగైనా లేకుండా భారతీయులందరిని తరిమివెయ్యడం

—మలాన్ ప్రభుత్వ నీతి

ప్రిటోరియా, నవంబర్ 26—

దక్షిణాఫ్రికాలో ఇండియన్ పురుగైనా లేకుండా చెయ్యడం యూనియన్ ప్రభుత్వం అంతిమ లక్ష్యమని దక్షిణాఫ్రికా ప్రభుత్వం దేశీయ వ్యవహారమంత్రి డాక్టర్ టి. ఇ. డోంగెస్ నేడిక్కడ ప్రకటించారు.

దక్షిణాఫ్రికాలోని ఇండియన్ సంస్థల రాయబారవర్గంవారు ఇంటర్వ్యూ చెయ్యగా ఆయ నిలా అన్నారు:

"ఇతర ప్రభుత్వాల సహాయంతో మైత్రిపూర్వకంగా ఇండియనులను దక్షిణాఫ్రికానుంచి పంపివేయాలని, తద్వారా గొడవ తగ్గించుకోవాలనీ దక్షిణాఫ్రికా ప్రభుత్వ విధానం.

"ఇది జరిగేలోగా, జాతి వైరుధ్య నివారణకై ఉద్దేశించబడిన జాతివిభేద విధానాన్ని అనుసరించగలదు."

మద్రాసు, నవంబర్ 28—

విశ్వవిద్యాలయ పట్టానికి ప్రతిపాదించబడిన సవరణలను అకడమిక్ కౌన్సిల్ పరిశీలనకు పంపడానికి మద్రాసు యూనివర్సిటి సెనేట్‌వారు నిర్ణయించారు. ఈ సవరణలను ప్రభుత్వం ఇటీవలనే మద్రాసు యూనివర్సిటీకి పంపింది.

శ్రీ రామకోటి భద్రాచల యాత్ర

హరికథలు — భజనలు — మంగళవాయిద్యాలతో

రాజమండ్రి మార్కండేశ్వరాలయ రేవునుండి 12-12-48 మధ్యాహ్నం 12½ గంటలకు లాంచీలపైన బయలుదేరి, తిరిగి 20-12-48 రాజమండ్రి చేరును. 16-12-48 ఉదయం నుండి 24 గంటలవరకు శ్రీరాము ఆలయంలో ఏకాహం జరుగును. భోజనం, ఫలహారం, లాంచి టిక్కెట్లతో సహా పెద్దలకు రు. 16-1-0, పిల్లలకు 8-1-0. టిక్కెట్లు 7-12-48 వరకే అమ్మబడును.

శ్రీ రామభక్త సమాజం, గోదావరిఒడ్డున రాజమండ్రి

పినిశెట్టి ఆదినారాయణరావు, కార్యదర్శి.

స్త్రీసుధ, స్త్రీలసమస్త గర్భాశయవ్యాధులకు

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి అండ్ సన్సు. రాజమండ్రి

బ్రిటన్‌లో తయారైన వాల్కర్ సినిమా ఎక్విప్‌మెంటుకు సౌత్ ఇండియాలో, సౌత్ ఇండియాలోని భారత సంస్థానాలలో సహా మేము సోల్ ఏజెన్సీ తీసుకున్నట్లు ఆనందంగా ప్రకటిస్తున్నాము:—

చిత్రపటాలుగల కరపత్రంకోసం, ఏజెన్సీ షరతులకోసం ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

సి. ఏ. దాస్ (డైరెక్టర్)

ది ఆంధ్రా ఇండస్ట్రియల్ ఎంటర్‌ప్రయిజెస్ లిమిటెడ్,

దాసు వీధి : : గొడుగుపేట : : మచిలీపట్టణము (ఇండియా)

టెలిగ్రాములు: "CADAS" ఫోన్: 80.

అన్నిముఖ్యకేంద్రములలో

మోహిని

26—11—48 నుంచి

మద్రాసు : సాగర్ : గెయిటీ : లక్ష్మి (పెరంబూర్ బారక్స్)లో

రోజూ 3 ప్రదర్శనలు — మ. 1-45; సా. 5-45; రా. 9-45 గం.

ది పృథ్వీ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్

(హెడ్ ఆఫీసు : మద్రాసు)

అల్లూరునివాసి డాక్టర్ ఉదయగిరి వెంకటశేషాచార్యులుగారు కొవ్వూరు తాలూకాకు మా ఆర్గనైజర్‌గా నియమించబడినట్లు ఆనందంగా ప్రకటిస్తున్నాము. ఈ కంపెనీలో ప్రాతినిధ్యం వహించదలచిన వ్యక్తులు ఆయనకుగాని, బ్రాంచి ఆఫీసుకుగాని దరఖాస్తు చేసుకోవచ్చు.

బ్రాంచి మేనేజరు,
ది పృథ్వీ ఇన్సురెన్స్ కో., లిమిటెడ్.
టౌనుహాలు(?) గార్డెన్స్.
పోస్టుబాక్సు నం. 17, నెల్లూరు.

కావలెను

నూనె, నీరు తగలడం మూలంగా చెడిపోయిన క్రింది రకాల తునకలు కావలెను: గోనె, హెస్సియన్, జనియన్ కట్టింగ్స్ తెల్లవి, తెల్లకాకి వస్త్రాల కట్టింగ్స్, చేనేతవస్త్రాలలో రద్దుపోయిన రంగు ముక్కలు వగైరా. పరుపులు, దిండ్లు వగైరా కుట్టడానికి కావలసిన బూరుగుదూదిని, రద్దు ప్రతిని కూడా సరఫరా చేస్తాము. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో, లేక తమిళభాషలో జరగాలి. పురుషోత్తమ్ ముత్తాజీ,

6 శేషాద్రి అయ్యర్ వీధి, మద్రాసు. 3

1949 ఆంధ్రప్రభ క్యాలెండర్

28 ప్రాంత నాయకుల బొమ్మలతో ఆకర్షణీయంగా మూడు రంగులలో 15"×20" సైజు

వెల 0-8-0 మాత్రమే

వెంటనే వ్రాస్తేనే మీకు సప్లయి చేయగలుగుతాము తరువాత నన్ను నిష్టూర పరుపవద్దు. 25% కమిషన్ ఏజంటు తమ ఆర్డరుతో కూడా పంపండి.

రాజమండ్రి, యం. వెంకటకృష్ణ,
25-11-48, "ఆంధ్రప్రభ" ఏజంటు.

అమృతాంజనం

శ్రీ త్యాగరాజ గానసభ, తెనాలి
4 వ ప్రోగ్రాము

గానసరస్వతి శ్రీమతి డి. కె. పట్టమ్మాళ్ అండ్ పార్టీ 30-11-48 సాయంత్రము 5-30 కు సంగీత కచ్చేరి జరుపబడును. శ్రీ వెంకటేశ్వర టాకీసు హాలులో రు. 10-0-0, 5-0-0, 2-8-0, 1-4-0.
రు. 10-0-0 అ టిక్కెట్లకున్నూ, మెంబర్లకున్నూ రిజర్వేషను.
P. S. Sastry, B.A.L.L.B., organiser.

మద్రాసు స్మాల్‌కాజు కోర్టులో

దావా నెం. 5824/1948
వాది—ఎన్. గురవయ్య శెట్టి.
vs
ప్రతివాదులు:— మురికి వీరయ్య అండ్ మురికి వెంకటసుబ్బయ్యశెట్టి.

వాదిచే రు. 1329-11-0 రాబట్టుకొనుటకుగాను వేయబడిన పై దావా హెచ్. హెచ్. బిక్ జడ్జి గారియెదుట విచారణకుగాను 7-12-1948 తేదీకి వాయిదా వేయబడినదని తెలుసుకొనవలెను.

మద్రాసు, ఎ. వాసుదేవన్,
22-11-1948. వాది తరపు న్యాయవాది.

ప్రకటన

నా తాలూకు బందరులో వున్నటువంటి శ్రీ పాండురంగా రైసుమిల్లును ది 5-12-48 నుంచి 15-11-1950 సం|| వరకు వర్కుచేసుకొనుటకుగాను సుమారు రెండు సంవత్సరములకు అద్దెకు యివ్వుటకు ది 1-12-48 తేదిన సాయంత్రం 4 గంటల లగాయతు మిల్లుఆవరణలో బహిరంగముగా పాటపాడి అద్దెకు యివ్వబడును. అద్దెకు కావలసినవారు 1-12-48 తేదిలోగా వచ్చి మిల్లును చూచుకోవచ్చును. పాట షరతుల ప్రకటన కాగితము కావలసినవారికి ఉచితముగా యివ్వబడును.

ఇట్లు,
కూటూరి రామచంద్రయ్య,
26-11-48.

ప్రకటన

కమ్మంమెట్టతాలూకా మూటాపురం గ్రామ కాపురస్థుడు దాస నాగయ్యగారి కుమారుడు పట్టాభిరామయ్య ఎల్లరకు తెలియజేయునది యేమనగా నేను గత మూడు మాసముల క్రిందటనే కమ్యూనిస్టుపార్టీనుంచి వైదొలగినాను. నాకు పార్టీకి యేవిధమైన సంబంధంలేదు. మనస్ఫూర్తిగా నేను రాజీనామా యిచ్చియున్నాను.

ఇట్లు,
దాస పట్టాభిరామయ్య,
23-11-48

అమ్మకమునకు

కొత్త శిమ్మెంటు ఇటుకలు తయారైయున్నవి. సైజు 16×8×8. అనేక రకములుగల శిమ్మెంటు ఇటుకలు తయారగు మిషను అమ్మబడును.

వెల్లంకి నరసింహరావు
8/166, న్యాపతివారి వీధి,
ఇన్నిస్ పేట, రాజమండ్రి.

ఏజెంటు కావలెను—స్టేషనరీ సామగ్రి, ఫౌంటెన్ పెన్నులు, రోల్డ్‌గోల్డ్ ఆభరణముల విక్రయానికి ఏజెంటు కావలెను. వేతనం రు. 180-15-300. మరియు రోజూ రు. 4/- టి.ఏ. లభించే పద్ధతిని, కమిషన్ పద్ధతిపైకూడా ఏజెంటు కావలెను. గ్రీన్ ఇండియా ఇండస్ట్రీస్, సాహుకార్ బజార్, ఢిల్లీ.

చౌక రబ్బర్ బెలూన్లు అమ్మండి. గ్రోసు ఎనిమిది అణాలు. కనీసం 25 గ్రోసులకు ఆర్డర్ ఇవ్వాలి తపాలాఖర్చు అదనం డి. మోతీవాలా, 3 వ భోయివాడా 38, బొంబాయి 2. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1948 నవంబర్ 28 ఆదివారం

"అతుకుల బొంత"

రాజకీయ చైతన్యం మనలో తక్కువా? లేక, సంస్థానాలలో తక్కువా?

రాజకీయ విజ్ఞత మనలో కొరవడుతున్నదా? లేక సంస్థానాలలోనా?

భారత రాజ్యాంగ పరిషత్తులోని సంస్థానాల ప్రతినిధులు నిన్న న్యూ ఢిల్లీలో సమావేశమై చేసిన తీర్మానం తర్వాత "మనలోనే" అని తప్ప పైన పేర్కొనబడిన రెండు ప్రశ్నలకు మరొక సమాధానం రావడానికి వీలే లేదు.

బ్రిటిష్ ఇండియా; భారత సంస్థానాలు—ఇది అతిక్రమమైన విభాగం. ఇది కేవలం బ్రిటిష్‌వారి కుటిల రాజనీతి ఫలితం.

1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో కొన్ని సంస్థానాలు—ముఖ్యంగా దేశం ఉత్తర దిశలో సిఖ్ఖుసంస్థానాలు, దక్షిణాదిలో నైజాం, మైసూర్ వగైరాలు—తమకు చేసిన అశేష సహాయాన్ని చూచిన పిదప, ఏకాధిపత్యం కింది కేమి, ఏక పతాకంకింది కేమి మొత్తం దేశాన్ని తీసుకురాకుండా, సంస్థానాలను యథాతథంగా మిగల్చడం తమకు అత్యంత ప్రయోజనకరం కాగలదని బ్రిటిష్‌వారు తీర్మానించుకున్నారు.

బ్రిటిష్‌వారు వైదొలగి పోయిన తర్వాత కూడా వారు స్వప్రయోజనం కోసం కల్పించిన ఈ కృత్రిమ విభాగం మనకు దేనికి?

నూతన భారత రాజ్యాంగం మొత్తం దేశం ఒకే ఇండియన్ యూనియన్ ప్రభుత్వాధిపత్యం కిందికి రావాలని ఉద్దేశించక పోవడం లేదు. అయినా, దానిలో రాష్ట్రాలకు, సంస్థానాలకు భేదం పూర్తిగా తొలగిపోవడం లేదు. నూతన రాజ్యాంగ చట్టంలో సంస్థానాలకు రాష్ట్రాలతో సరిసమానమైన స్థానం, ప్రతిపత్తి లభించడం లేదు. ఇవి అవసరమనే నిన్నటి న్యూ ఢిల్లీ సమావేశంలో తీర్మానించ బడింది.

ఇందుకు ప్రస్తుతపు రాష్ట్రాల సరిహద్దులను సవరించవలసి రావచ్చు; కొత్త రాష్ట్రాలను సృష్టించవలసి రావచ్చు. ఇది కష్టసాధ్యమైన కార్యక్రమమే కావచ్చు. కాని, బ్రిటిష్ కుటిల రాజనీతిజ్ఞత దేశంలో సృష్టించిన ఒక కృత్రిమ విభేదాన్ని పూర్తిగా రూపుమాపగలిగితే, ఏ కష్టమైనా సహ్యమైనదే కాదా? ఏ నష్టమైనా భరించదగిందే కాదా? ఏ త్యాగమైనా సంసిద్ధపడవలసినట్టిదే కాదా?

నిజానికి ఈ కార్యక్రమ సాధనలో పెద్ద కష్టనష్టాలు లేవు. భోగలాలసతకు, ప్రజాపీడనకు పేరందిన సంస్థానాధీశుల విషయంలో తప్ప త్యాగం ప్రసక్తి రానవసరం లేదు కూడా.

ఉదాహరణగా నిజాం సంస్థానాన్నే తీసుకోవచ్చు. దీనిలో అధికభాగం ఆంధ్ర ప్రాంతం; మిగిలిన దానిలో మహారాష్ట్రులున్నారు; కర్ణాటకులున్నారు. ఈ విభిన్న భాషలవారికి, వారిలో ఎవ్వరికీ చెందని ఉర్దూ భాషలో, ఒక ప్రత్యేక ప్రభుత్వం విపరీతం కాదా? వీరిని ఆయా భాషా ప్రాంతాలలో కలిపివేస్తే, నిజాం సంస్థానం అనే పేరు పోవడం తప్ప—నిజాం నవాబు పోవడం తప్ప—ఏమి కష్టం వస్తుంది? ఏమి నష్టం కలుగుతుంది?

ఇదేరీతిని మైసూర్ సంస్థానాన్ని రద్దుచేస్తే, సంయుక్త కర్ణాటకరాష్ట్రం ఏర్పడదా? కొచ్చిన్, తిరువాన్కూర్ సంస్థానాలకు స్వస్తి చెప్పివేస్తే, అఖిల కేరళరాష్ట్రం నెలకొనదా?

ఈ పద్ధతిపై కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డమే సంభవిస్తే, రాజధానీ నగరాలను (ప్రస్తుతం ఒరిస్సాలో జరుగుతున్నట్టు) కట్టుకోవలసిన శ్రమ తప్పడం సయితం జరగదా? మహాంధ్రకు హైదరాబాద్ రాజధాని కావచ్చు; సంయుక్త కర్ణాటకానికి మైసూర్ రాజధాని కావచ్చు; అఖిల కేరళానికి ఎర్నాకులం, త్రివేంద్రం నగరాలలో ఏదైనా రాజధాని కావచ్చు.

సంస్థానాలను రాష్ట్రాలలో విలీనం చేయాలనే సిద్ధాంతానికే మనం ప్రతికూలురమైతే, ప్రస్తుత వైఖరిని (అది సమర్థనీయమైనా, కాకపోయినా) అర్థం చేసుకోవచ్చు. కాని, అది కూడా లేదుగదా? చిన్న సంస్థానాలను పెక్కింటిని పరిసర రాష్ట్రాలలో విలీనం చెయ్యనే చేశాము. ఆ యినప్పుడు పెద్దవాటి విషయంలో సంకోచం దేనికి?

పెద్ద సంస్థానాల విషయంలో తొందర తగదా? అయితే, ఇప్పటి ఈ "అతుకుల బొంత" కేవలం దుస్సహమైనదికాదా?

అయినా, నిజాం సంస్థానాన్ని విభజిస్తే, దక్షిణ భారతం అల్లకల్లోలితమై పోగలదు." అని ప్రధాని నెహ్రూ హెచ్చరించడం శోచనీయమే కాక, ఆశ్చర్యకరం కూడా కాదా?

సంస్థానాల ప్రజలే తమకు ప్రస్తుతపు కృత్రిమ విభేదం వలదని ఉద్ఘోషిస్తుండగా, దాన్ని మనం కాపాడ గోరడం—ఔను—ఆశ్చర్యకరమే!

మదాం చాంగ్ కై-షేక్
త్వరలోనే అమెరికాకు ఆగమనం

వాషింగ్టన్, నవంబర్ 26—

చైనా అధ్యక్షుడు చాంగ్ కై-షేక్ సతి మదాం చాంగ్ కై-షేక్ త్వరలోనే యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించబోతున్నదని ఏ తేదీకి రానున్నదో ఇంకా తెలియదని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

తన ప్రభుత్వ పరిస్థితిని వివరించడంకోసం అనధికారికంగా చాంగ్ కై-షేక్‌నే ఆహ్వానించవలసిందిగా ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తానుసూచించానని సెనేటర్ సోల్‌బ్లూం అన్నారు.

ఈ పరిస్థితిలో ఆయన చైనా నుంచి రావడం సంభవమా అని ప్రెసిడెంట్ ట్రూమన్ అడిగాడని కూడా మిస్టర్ బ్లూం అన్నాడు.

"అక్కడకు కొందరిని కొన్నివారాలపాటు పంపగడానికి పంపినంతమాత్రానచాలదు. అక్కడి వాస్తవిక పరిస్థితిని తెలుపగలవారెవరైనా ఇక్కడకు రావాలి" అని కూడా బ్లూం అన్నారు.

యూరప్‌కు అమెరికా ఆర్థిక సహాయనిధి
సత్వర వ్యయానికి ట్రూమన్ నిర్ణయం
ఏప్రిల్ 2 వ తేదీలోగా ఖర్చుపెట్టాలని ఉత్తరువు

వాషింగ్టన్, నవంబర్ 26—

యూరప్ పునర్నిర్మాణానికై అమెరికా కేటాయించిన 400 కోట్ల డాలర్లను ఏప్రిల్ 2 వ తేదీలోగా త్వరితంగా వినియోగపరచవలసిందని ప్రెసిడెంటు ట్రూమన్, మార్షల్ ప్రణాళిక వ్యవహర్త పాల్ హాఫ్‌మన్‌కు తెలిపారు.

అమెరికన్ కాంగ్రెస్ వారు ఈ ధనాన్ని మంజూరు చేసినప్పుడు 1949 జూలై 1 వతేదీ వరకు దీనిని వినియోగపరుస్తూ వుండాలని, ప్రెసిడెంటు అభిప్రాయంలో అవసరమని తోస్తే ఏప్రిల్ 2 వ తేదీ లోగా ఖర్చుచెయ్యవచ్చుననీ నిర్ణయించారు.

సత్వరమే అమెరికన్ ఆర్థిక సహాయాన్ని చెయ్యవలసిందన్న ఈ నిర్ణయం చైనాకు వర్తించగలదో లేదో చెప్పలేనని ట్రూమన్ కార్యదర్శి చార్లెస్ రాస్ విలేఖరులతో అన్నారు.

చెన్నపురిలో సభలపై నిషేధం పొడిగింపు

మద్రాసు, నవంబరు 27—

చెన్నపురిలో పోలీసు కమిషనర్ అనుమతిలేందే సభలు, ఊరేగింపులు, ప్రదర్శనలు జరపరాదని ఏప్రిల్ మూడవ తేదీన జారీ చేయబడిన ఉత్తరువు 1949, ఫిబ్రవరి 28 వ తేదీవరకు పొడిగించబడింది.

1 వ పేజీ తరువాయి

పాకిస్థాన్‌కు హెచ్చరిక

కానివున్నాపోవారు గ్రహించలేకపోయారు. నీటి సహాయంతోనే సంస్థానాల సమైక్యతను సంస్థానాలలో ప్రజాస్వామ్యాన్ని కూడా సాధించగలిగాము. విదేశ ప్రభుత్వమే స్వాతంత్ర్య మిచ్చినప్పుడు ప్రజలకు అవరోధంగా మీరెందుకు నిలుస్తారని సంస్థానాధిపతులకు హితవు చెప్పాము, వారు మా మాటవిన్నారు. ప్రజాభిప్రాయానికి తలవొగ్గారు

"మా మాట పెడచెవిని పెట్టినవారు ఇద్దరు సంస్థానాధిపతులుమాత్రమే. అందులో మొదటివారు జునాగడ్ సంస్థానాధిపతి, అతనికి ఎలాంటి గతి పట్టిందో అందరికీ తెలుసు. ఇప్పుడు పాకిస్థాన్‌లో కూర్చుని తన దుర్గతికి అతడు విలపిస్తున్నాడు.

"ఇక రెండవవారు హైదరాబాద్ నిజామ్ మా మాటను వినకపోతే జునాగడ్‌కు పట్టినగతే నిజాముకు పట్టవచ్చని స్పష్టంగా చెప్పాము. దుష్టసలహాలను విని తాను మోసపోయినానని ఆయన ఇప్పుడు అంటున్నాడు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ సంస్థానం ప్రవేశించాలని ఇప్పుడు ఆయన అదుర్దాపడుతున్నాడు. మమ్ము ప్రతిఘటించకుండా వైదొలిగాడు. సకాలంలో కి, పరిస్థితులు విషమించకముందే ఆయన ఇలా నడిచివుంటే గత సంవత్సరంలో జరిగిన అనేక దారుణ సంఘటనలను అతడు తప్పించగలిగేవాడు."

అన్న, వస్త్రాల కొరత

ప్రస్తుతం అన్న, వస్త్రాల కొరతను ఎదుర్కొనవలసిన అవసరాన్ని వివరిస్తూ మనకు తగినంత ఆహారాన్ని ఉత్పత్తిచేయడానికై పీకలు అన్ని మార్గాలద్వారా కృషిచేయవలసివుంటుందని తగినంత ఆహారాన్ని ఉత్పత్తిచేయనంత కాలం ఇండియాకు శాంతివుండదని హెచ్చరిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు:—

"విదేశాలనుండి ఆహార పదార్థాలను దిగుమతి చేయించుకునేందుకుగాను ఎక్కువగా వస్తున్న ఖర్చు విధించవలసివస్తున్నది. ఇండియాలో వలె ప్రపంచంలో మరొక దేశంలో ఎక్కడా ఇంత ఎక్కువగా పన్నులు లేవు. ఈ పన్నుల భారాన్ని ప్రస్తుతం భరిస్తున్నవారు భాగ్యవంతులే. వారయినా భారాన్ని కొంతవరకు మాత్రమే మోయగలరు.

"అయితే, వచ్చే అయిదు సంవత్సరాలవరకు లాభాలను ఆశించవలదని కేపిటలిస్టులకు చెబుతున్నాము. బ్లాక్ మార్కెటింగ్ వల్ల కేపిటలిస్టులకు తేలికగా లాభాలు చేకూరవచ్చు. కాని, ఇండియా సర్వనాశనమైపోతే, దాని స్వాతంత్ర్యం ఏమ్మయిపోతే, ఎంతధనమున్నా అది కేపిటలిస్టులను రక్షించలేదని వారు గ్రహించాలి.

"ఈ క్లిష్ట సమయంలో తమ విధ్యుక్తధర్మాన్ని గుర్తించవలసిందిగా నగరవాసులకు ప్రత్యేకంగా వినతి చేస్తున్నాను. ఇతరదేశాలవారివలె మనం ఆహారాన్ని పొదుపుగా వాడుకోలేక పోతున్నాము. అన్నం పారవేయడం మనకు అలవాటు. ప్రస్తుత పరిస్థితులలో, ఒక్క మెతుకు పారవేసినా ఘోరమైన తప్పిదాన్ని చేస్తున్నట్టు మనం గుర్తించాలి."

ఆర్థిక పరిస్థితి

ఆర్థిక పరిస్థితిని గురించి ముచ్చటిస్తూ ప్రస్తుతం వున్న పరిస్థితినుంచి కోలుకొనజాలకపోతే అత్యంత విషమపరిస్థితికి అది దారితీయగలదని హెచ్చరించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు.

"ఇతరదేశాలకూడా, ప్రస్తుతం మనదేశం వలెనే ఆర్థికక్లిష్టపరిస్థితిలో వున్నవి. గత ప్రపంచ మహాయుద్ధం ప్రతిదేశాన్ని పంకిలిత పరిచింది. అయితే, ఇతరదేశాలవారు తేరుకొని అధికంగా ఉత్పత్తి సాగిస్తున్నారు. సరగా వున్న బాటిని మనకు పంపుతున్నారు. అయితే, అసలు ధరకంటె మనం చాలా ఎక్కువ చెల్లించవలసి వస్తున్నది.

"వస్త్రాల కొరతను ఎదుర్కొనడానికి గాంధీజీ అతి సులభమైన సాధనాన్ని చూపించాడు. చరఖా ద్వారా స్వరాజ్యాన్ని సాధించగలమని ఆయన పదే పదే ఉపదేశించాడు. తుదకు మహాత్ముడు స్వరాజ్యాన్ని సాధించి పెట్టాడు. కాని, మీరు మాత్రం మీ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చడంలేదు ఇందు చేతనే మనమిప్పుడు చాలాబాధపడుతున్నాము.

"కార్మికులు సహకరించరిదే వాణిజ్యవేత్తలు వస్త్రాలను ఉత్పత్తిచేయలేరు. సాధ్యమైనంతవరకు కాలయాపన చేయవలసిందని, సాధ్యమైనంత తక్కువగా ఉత్పత్తి జరిగేటట్టు చూడమని, కేపిటలిస్టులను చేతనైనంతవరకు యిబ్బంది పెట్టమని కార్మికులబోధ చేస్తున్నారు. ఇట్టి బోధలు చేస్తున్నవారు చాలామంది వున్నారు. వారిలో కొందరిని కమ్యూనిస్టులని, సోషలిస్టులని, తుదకు కాంగ్రెసువాదులనికూడా మీరు అంటూ వుంటారు. కాని, ఇవంతా దేశనాయకత్వాన్ని సాధించేందుకు వేస్తున్న ఎత్తులే. తగినంత ఉత్పత్తి లేకపోతే నాయకత్వం వహించడానికి అవకాశం వుండబోదన్న సత్యాన్ని వారు గ్రహించడం లేదు.

"త్వరలోనే విదేశాలు తమ సరకులను కుప్పలుగా మార్కెట్టుకు దింపబోతున్నవి. అప్పుడు వాణిజ్యరంగంలో అనేక విషఫలితాలను మనం ఎదుర్కొనవలసివస్తుంది. అందుచేతనే అందరి క్షేమం దృష్ట్యా అందరు తమ శక్తినంతటినీ వినియోగించి కృషి చేయవలసిన సమయం ఇదే. విభేదాలతో, తగవులతో వ్యర్థపుచ్చవలసిన సమయం కాదిది.

"అయితే, పదవులకోసం అనేకమంది ప్రాకులాడుతున్నారు. కొందరు మంత్రులు కావాలని, మరికొందరు పార్లమెంటరీ కార్యదర్శులు కావాలని, కాంగ్రెసులోనే పదవులు అధిష్ఠించాలని తాపత్రయ పడుతున్నారు. ఇప్పుడు తిరిగి కంట్రోల్స్ అమలులోనికి రావడంచేత లైసెన్సుల కోసం కాంగ్రెసువాదులే ఎగబడుతున్నారు కాంగ్రెసు వాదులే ఇట్టి మమకారంతో వ్యవహరిస్తే మన సర్వనాశనం తప్పదు. కాంగ్రెసు అంటే ఏ కొద్దమందికో సంబంధించిన సంస్థకాదు. ఇండియాలోని కోటానుకోట్ల ప్రజానీకానికి సంబంధించిన సంస్థ అది. అందుచేత, స్వార్థపరత్వాన్ని, స్వీయలాభాన్ని విడనాడి సమస్త దేశానికి సేవచేయడానికై సత్యాహింసలను ఆరాధించడానికి ప్రతి కాంగ్రెసువాది త్యాగనిరతితో వ్యవహరించాలి. ఇట్టి ఉద్దేశంతో, ఆసక్తితో, పట్టుదలతో మనం కనీసం అయిదు సంవత్సరాలయినా కృషి చేసినట్టయితే, ఇప్పటి

బొంబాయి తుపాను దెబ్బకు ఆస్తిపాస్తులకు కలిగిన నష్టం అయిదు కోట్ల రూపాయలు

బొంబాయి, నవంబర్ 26—

బొంబాయిలో ఇటీవల తుపాను మూలంగా రాష్ట్రీయ ప్రభుత్వానికి, ప్రజలకు మొత్తం దాదాపు అయిదు కోట్ల రూపాయలు ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

ఈ తుపాను సందర్భంలో హార్బరులో కొన్ని నౌకలు మునిగిపోవడంవలన విశేషనష్టం సంభవించింది. అంతేకాక, విమానాలు 30 కి పైగా చెడిపోయినవి.

తుపాను మూలంగా అధికనష్టం సంభవించిన బొంబాయినగరం. ఉత్తరభాగంలో టెలిగ్రాఫ్ స్తంభాలు, టెలిఫోన్ స్తంభాలన్నీ పీవుకువులం రీతిగా పెళపెళ విరిగిపోవడమో. లేక అనేక వంకరలుగా వంగిపోవడమో. కూలిపోవడమో సంభవించింది. అలా వంగిపోయినచోటనే కొత్త స్తంభాలను వేయవలసివుంటుందట.

అనేక ఫ్యాక్టరీల చిమ్నీలు (పొగ గొట్టాలు) కూలిపోయినవి. ఇక కప్పులు ఎగిరిపోయిన కుటీరాలు, బారకాసులు, భవనాలు అసంఖ్యాకంగా వున్నాయి.

శరణార్థుల దురవస్థ

పాకిస్థాన్‌నుంచి తరలి వచ్చి బొంబాయిలో ఇటీవలే ప్రత్యేకంగా నిర్మించబడిన బారకాసులను, కుటీరాలలోను నివసిస్తున్న శరణార్థులకు ఈ తుపానుమూలంగా గట్టిదెబ్బ తగిలింది బొంబాయికి 15 మైళ్ళ దూరంలో చేంబర్ అర్థరక్షణ కేంద్రం వద్ద 15,000 మంది శరణార్థులకు కేంద్రపర్యాయం తలదాచుకోడానికి చోటులేకపోయింది. అక్కడ ఎన్నెంటో బారకాసులు నేలమట్టానికి కూలిపోయినవి.

సోమవారంనాటి తుపాను తీవ్రత్వం సందర్భంలో జిల్లాలనుంచి వైర్‌లెస్ ద్వారా నిన్న వార్తలు తేలినవి. జనక్‌పంజా, మహీకాంతా, అహ్మదాబాదు వైరా, బ్రోచ్ జిల్లాలకు ఈ తుపాను మూలంగా పెద్ద అనర్థమేమీ సంభవించలేదని తెలుస్తున్నది.

ఈ జిల్లాలో గిడ్డంగులకు, షెడ్లకు, ఉద్యానాలలోని వృక్షాలకు కుంభవృష్టి మూలంగా గట్టి దెబ్బతగిలినదట. పూనాలో భవనాలకు నష్టం సంభవించిందట, కొల్హాపూర్‌లో పరిచేలు నష్టమైనవట.

బొంబాయిలో తుపాను మూలంగా 29 మంది మరణించినట్లు అధికారికంగా తెలుస్తున్నది. సముద్రంలో మునిగిపోయిన 14 మందికూడా పై సంఖ్యలో చేరివున్నారు. 64 మంది వారిపై చెట్లు కూలడం మూలంగానో, లేక ఇళ్లు కూలిన సందర్భంలోనో గాయపడ్డారు.

సోమవారంనాటి తుపాను సందర్భంలో సముద్రంమీదికి పడవలలో బయలుదేరిన 96 మంది కనిపించడం లేదనుకున్నారు. వారిలో 90 మంది సురక్షితంగా నేడు బొంబాయి చేరుకున్నారు. వారి పడవలు హార్బర్‌లోనో, లేక ఒడ్డుకు కొన్ని మైళ్ళదూరాన సముద్రంలోనో మునిగిపోయినవట.

బైటి ప్రపంచంతో తిరిగి సంబంధం

న్యూఢిల్లీ, నవంబర్ 26—

విదేశాలకు వార్త పంపడానికి, లేక విదేశాలనుంచి వార్తలు చేరడానికి గల వార్తా ప్రసార సౌకర్యాలు బొంబాయి నగరానికి తిరిగి సమకూర్చబడినవి. ఇందు నిమిత్తం నాగపూర్ సెంట్రల్ సర్కిల్‌నుంచి ఉద్యోగులను మరమ్మతు సామగ్రితో సహా బొంబాయికి పంపినారు. అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో తప్ప టెలిగ్రాఫ్, టెలిఫోన్ సౌకర్యాలు చాలావరకు తిరిగి సమకూర్చబడినవి.

100 లక్షల గజాల వస్త్రోత్పత్తి నష్టం

బొంబాయి, నవంబర్ 26—

తుపానుమూలంగా అకస్మాత్తుగా 48 గంటలసేపు బొంబాయిలో బట్టలమిల్లులు నడవకపోవడం చేత 100 లక్షలగజాల వస్త్రాల ఉత్పత్తి నష్టమైనదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి వ్రాస్తున్నారు.

శరణార్థుల తలదాచుకొనేందుకు నెలపుమాపించేందుకు బొంబాయి ప్రభుత్వానికి వెయ్యి గుడారాలను మిలిటరీ అధికారులయిచ్చినారని బొంబాయి అర్థరక్షణశాఖ డైరెక్టర్ వెల్లడించారు.

వరకు జరిగిన కాలయాపన దుష్ఫలితాలనుకూడా మనం అతిక్రమించగలము;

ఒక్క వినతి

"వినమ్రుడనై మీకు చేస్తున్న వినతి ఒక్కటే స్వార్థపరత్వాన్ని విడనాడండి. ఒండొరులపై ఆరోపణలు చేసుకోవడంతోనే కాలాన్ని వ్యర్థపుచ్చక మీ విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించండి అప్పుడే ఇండియా ప్రపంచంలో తలెత్తుకు తిరగడానికి మీకు అధికారం సిద్ధిస్తుంది. ఈ విధంగా మీరు వ్యవహరించిననాడు వాతావరణం పూర్తిగా మారిపోయిందని, ఇప్పుడు పతనమైన నైతిక సిద్ధాంతాలు తిరిగి ఉన్నత సోపానాన్ని పొందినవని అందరూ గ్రహించగలరు. అయినా మనకు కావలసినదైనా అంత విశేషంగా ఏదీలేదు.

"ప్రపంచమంతటా ప్రతి రంగంలో నూ అత్యంత ఖ్యాతి నార్జించి, శక్తిసంపత్తులు కలిగి వున్న సైనికదళాలు మనకు వున్నవి. ఇతర సాధన సంపత్తి కూడా మనకు కలదు. మన విధ్యుక్త ధర్మాన్ని మనం గుర్తించిననాడు ఈ సాధన సంపత్తిని వినియోగించుకొని భవిష్యత్తును సుభద్రపరచుకోగలము. వీటన్నింటికంటె మనకు విశేషలాభాన్ని చేకూర్చిన అత్యంత శక్తివంతమైన ప్రేమఆయుధం మనకు కలదు.

పరస్పరం సన్నిహితత్వంతో ప్రేమ విశ్వాసాలతో మనం జీవించాలి. పాకిస్థాన్ సంగతి గమనించండి. దానికి అంతరంగిక సమస్యలేవీ లేవు. ఇక కల్లోలం అసలేలేదు. శరణార్థుల సమస్యను అది పరిష్కరించగలిగింది.

కాశ్మీర్‌కోసం, శరణార్థులకోసం, సైనిక దళాలకోసం ప్రభుత్వోద్యోగులకు భత్యాలకింద మనం కోటానుకోట్ల ధనాన్ని ఖర్చుపెట్టవలసివస్తున్నది. అందుచేత మనమందరం కలిసి మెలిసి సమైక్యతతో కృషిచేయకపోతే ఇండియా ఈ భారాన్ని మోయలేదు. అందుచేత వివాదాలతో పొద్దుపుచ్చక అధికోత్పత్తికి కృషిచేయడం మీ విధి.

ప్రతిపక్షం అనవసరం

"కొందరు ప్రభుత్వానికి ప్రతిపక్షం అవసరమని అంటున్నారు. మనకింకా నడచినిమైనా శేకగాని ఈ సమయంలోనే ప్రతిపక్షం అవసరమా? ప్రజల సహకారంలేనిదే ఏ ప్రభుత్వమూ వ్యవహరించలేదు. ఒక ప్రభుత్వాన్ని ప్రజలు మార్పదలచుకుంటే ఏక్షణంలోనైనా వారాపనిచేయగలరు. కాని, ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నంతకాలం, అది క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్నంతకాలం ప్రతి పౌరుడు దానితో సహకరించవలసిందే. మీరు చేయదలచిందేదో చేయండి ఎక్కడనుంచి అయినాసరే మాకు కావలసినది మాకివ్వండని ప్రజలు అంటున్నారంటె వారు తమ బాధ్యతను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారన్నమాట.

"అందుచేత, సంకుచితమైన రాష్ట్రీయాభిమానాన్ని, పక్షాభిమానాన్ని విడనాడి మొత్తం ఇండియా శ్రేయస్సును గమనించి వ్యవహరించవలసిందిగా వినతిచేస్తున్నాను.

అత్యంత ప్రాచీనమైన ఈ నాగరికతాన్ని సమస్తభారతదేశానికి మార్గదర్శిగా చేయగల శక్తి మీకువున్నది. మీ విధ్యుక్త ధర్మాన్ని మీరు నెరవేర్చజాలక, మమ్ము (ప్రభుత్వాన్ని) వేధించుకొని తింటూవుంటె ఇంకొకచోట మాత్రం మేము చేయగలిగిందేమిటి? ఇప్పటి విధంగా ఇక ఒకనిమిషమైనా మేము వ్యవహరించలేము.

"కాశీవాసులందరు దైవభక్తి గలవారు. కాని, కాలేకుతున్ కి వీధులలో మరణిస్తున్నవారిని కళ్ళారా చూస్తూ, దైవాన్ని పూజించినంతమాత్రాన ముక్తి కలుగుతుందా? ఆయనా ఆ ముప్పదిమూడు కోట్ల దేవతల సేవయేనాడు ఇండియాలో ప్రతిపురుష, బాలబాలికలు కాదా? ఆకలిబాధతో కూలిపోతున్న తన ఇరుగుపొరుగువారికి సహాయంచేయడం ప్రతి భారతీయుని ధర్మం. ఈ సలహాను మీరు పాటించజాలకపోతే మీకు ఉజ్జ్వలాన్ని కలిగించి, సముచితమైన మార్గాన్ని చూపించవలసిందిగా దైవాన్ని ప్రార్థించడం తప్ప నేను మాత్రమేమి చేయగలను!"

1 వ పేజీ తరువాయి

కాంగ్రెసువారిలో పదవీవ్యామోహం

మార్గాన్ని కాంగ్రెసువాదులు విడనాడినారని, ప్రతిద్వంద్వశక్తిని ప్రతిఘటించవలసిందని, సత్యమార్గాన్ని విడనాడవలదని మన గురుదేవుడు పదే పదే చేసిన ఉపదేశాలను విస్మరించి, కాంగ్రెసువాదులు తమ స్వార్థాలను పోట్లాడుకుంటున్నారని, ఇందుమూలంగా కాంగ్రెసుపేరుప్రతిష్ఠలు మంటకలిసిపోతున్నవని వివరిస్తూ సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:—

"కాంగ్రెసువాదుల విధ్యుక్త ధర్మం సుస్పష్టం. నేడు ప్రజలు అన్నవస్త్రాల కొరతతో అలమటిస్తున్నారు. కాంగ్రెసువాదులు రైతులవద్దకు వెళ్ళి వారికి పండిన ప్రతిగింజను వారు పదిలపరిచేటట్టు చూడాలి. వారి కుటుంబాలకు పోను, రైతులకు మిగిలిన ధాన్యమంతటినీ, కరువు కాటకాలతో అలమటిస్తున్న ఇరుగు పొరుగు రాష్ట్రాలకు పంపించవలసిందిగా వారికి చెప్పాలి.

"ప్రజలలో సౌభ్రాతృత్వాన్ని వారు పెంపొందించాలి. కాలుతున్న కడుపులతో అతిదైన్య పరిస్థితిలో వున్నవారికి సహాయం చేయడం కాంగ్రెసువాదుల విధి."

దొంగవ్యాపారం చేసే వారి ప్రసక్తి తెచ్చి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:—

"దొంగతనంగా వ్యాపారం చేసుకొనడంవల్ల ప్రస్తుతానికి వారికి లాభం చేకూరవచ్చు. కాని తుదకు దేశమే నాశనమైపోయినప్పుడు ఇప్పుడు దొంగవ్యాపారం చేసుకొని లాభం పొందినవారు కూడా నాశనంకారా?"

వస్త్రాల కొరత సమస్యను గురించి ముచ్చటిస్తూ ఇండియా ఉపప్రధాని యిలా అన్నారు:—

వస్త్రాలకోసం మిల్లు యజమానులమీద ఆధారపడరాదని, ఎవరికి కావలసిన వస్త్రాలను వారే తయారుచేసుకోవాలని గాంధీమహాత్ముడు మనకు బోధించాడు. అయితే, ఇప్పటి విధంగా ఎంతకు నడుస్తున్నారు?

"తాము ఉత్పత్తి చేయవలసినంత ఉత్పత్తి చేయకుండానే అధికవేతనాలను కార్మికులు కోరుతున్నారు. విదేశాలలో వస్త్రాల మిల్లులకు కావలసిన యంత్రసామగ్రి దొరకడంలేదు. వస్త్రాల ఉత్పత్తి తగ్గింది. ఇదేవిధంగా జరుగుతూవుంటే, విదేశాలనుంచి వస్త్రాల దిగుమతిపై ఇండియా ఆధారపడి వుండవలసిందే."

"అందుచేత, సమ్మెలు ప్రమాదకరమని, దేశ సౌభాగ్యం పెంపొందినప్పుడే సౌభాగ్యం తమకు కూడా అబ్బగలదని కార్మికులకు కాంగ్రెసువాదులు నచ్చచెప్పాలి.'

కాంగ్రెసు సంస్థను గురించి ముచ్చటిస్తూ కాంగ్రెసులో పావలా సభ్యులు చేర్చబడుతున్నారని, కాంగ్రెసుసభ్యులుగా చేరినంతమాత్రంచేతనే వారి హృదయాలు పరివర్తనంచెందడంలేదని, గాంధీజీ లక్ష్యాలను అనుసరించినప్పుడే ఇట్టి పరివర్తనం సంభవమని సర్దార్ పటేల్ అన్నారు.

సంస్థానాల పరిస్థితిని గురించి ముచ్చటిస్తూ సంస్థాన ప్రజలందరికి బాధ్యతాయుత ప్రభుత్వాలు లభించినవని, ఈ కొత్త ప్రభుత్వాలు సంస్థానాధిపతుల ఆధ్వర్యంకింద పనిచేసిన ప్రభుత్వాలకంటె సామర్థ్యంతో పరిపాలనను సాగించకపోయినట్టయితే, ప్రజలకు వీటివల్ల ఒనగూరే లాభమేమీ వుండబోదని, వారి దృష్టిలో పాత ప్రభుత్వాలకు, కొత్త ప్రభుత్వాలకు భేదం కనుపించదని అన్నారు.

జాతీయభాష

ఇండియా జాతీయభాషను గురించి ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సమస్యను నిర్ణయించవలసింది ఇండియా రాజ్యాంగ పరిషత్తే. అది త్వరగానే దీనిని తేల్చివేయగలదని, అది ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వుండగలదని తాను చెప్పగలనని సర్దార్ పటేల్ అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కాంగ్రెసువాదులు పరస్పరం సహాయం చేసుకోవలసిందేనని వివరిస్తూ, అయితే అందరు తలకొకదారి తీయడం సంభవిస్తే దేశానికి అభ్యుదయం వుండబోదని, పార్లమెంటరీవర్గానికి, కాంగ్రెసు సంస్థకు సంపూర్ణసమైక్యత అత్యవసరమని అన్నారు.

పార్లమెంటరీ కార్యక్రమంలో పాల్గొనకుండా వున్నప్పుడు కాంగ్రెసువాదులు చేయవలసిన కృషికి సంబంధించిన ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రభుత్వానికి సహాయం చేయడం కాంగ్రెసు వాదుల విధ్యుక్తధర్మమని వివరిస్తూ సర్దార్ పటేల్ ఇంకా ఇలా అన్నారు:—

"అధికారంకోసం ప్రాకులాట తగదు సరిగదా అది దేశానికి అరిష్టదాయకంకూడా. మీరు ఒక్క సంగతి గుర్తించండి. నేను పండిట్ నెహ్రూ ఇండియా ప్రభుత్వంనుంచి వైదొలగితే ఏమి జరుగుతుందో ఆలోచించండి."

(ఈ సందర్భంలో సర్దార్ పటేల్ అన్నమాటలను పేరాలవారీగా ప్రకటిస్తున్నాము.—ఎడిటర్)

ఈ సమావేశానంతరం సర్దార్ పటేల్ కారులో వెళుతూవుంటే వేలాది హిందువులు, ముస్లిములు ఒకరి వరుసగ ఒకరు వెలుపలికి వచ్చి ఆయనపై పూలవర్షం కురిపించారు.

చెన్నరాష్ట్ర ఆహారపరిస్థితి
లెజిస్లేటివ్ కౌన్సిల్ చర్చ

మద్రాస్, నవంబర్ 27.

నేటి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నోత్తరాలు పూర్తికాగానే రాష్ట్ర ఆహార పరిస్థితినిగురించి చర్చ ప్రారంభమైంది. శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు, సమావేశానికి అధ్యక్షత వహించారు చెన్నరాష్ట్ర ఆహార పరిస్థితినిగురించి చర్చించాలని మంత్రి డాక్టర్ రాజన్ ప్రతిపాదన చేయడంతో ప్రతి పక్షనాయకుడు డాక్టర్ పి. వి. ఖాన్ చర్చను ప్రారంభించారు.

శ్రీ కె. శేషాచలంగారు
కేంద్ర చర్మపరిశోధక కేంద్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియామకం

మద్రాసు, నవంబర్ 27—

శ్రీ కె. శేషాచలంగారు కేంద్రప్రభుత్వం యాజమాన్యాన మద్రాసులో ప్రారంభించబడిన చర్మ పరిశోధక కేంద్రానికి (సెంట్రల్ లెదర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) అసిస్టెంట్ డైరెక్టర్‌గా నిన్న నియమితులయ్యారు.

శ్రీ శేషాచలంగారు ఇంతవరకు మద్రాసు ప్రభుత్వంవారి "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ"కి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. ఈ స్థానానికి ప్రస్తుతం శ్రీ పర్వతనేని శివయ్యచౌదరిగారు నియమించబడ్డారు.

శ్రీ శేషాచలంగారు చర్మ పరిశోధనలో విదేశాలకు వెళ్లి, ప్రత్యేక శిక్షణ పొందివచ్చిన కొద్దిమంది భారతీయులలో అగ్రగణ్యులు.

ఇండియా ప్రభుత్వంవారి "ఇండస్ట్రియల్, సైంటిఫిక్ రిసెర్చి కౌన్సిల్"లో ఒక ముఖ్యస్థానానికి ప్రథమంగా నియమితులైన ఆంధ్రులు వీరే నేమో.

ప్రకటన

మాది వస్తువుల ధరలు, ప్యాకింగ్ సామగ్రి ధరలు నానాటాను విశేషంగా పెరిగిపోతున్నందున, మేము తప్పనిసరిగా, ఈ క్రింది రీతిగా మా ఇంగువ ధరలను మార్చవలసి వచ్చింది:—

1-12-1948 నుండి అమలులోకి వచ్చేధరలు

బెస్ట్ మిక్స్	పౌను		రు. 3-0-0
దక్కన్ క్వీన్ మార్కు			
	½ పౌను	ప్యాకెట్లకు రు.	1-12-0
	¼ పౌను	"	0-15-0
	1 సేరు	"	2-2-0
	½ సేరు	"	1-2-0
దక్కన్ క్వీన్	¼ సేరు	"	0-8-0
"	1 పలము	"	0-4-0

నారాయన్‌దాస్ కేసుర్‌దాస్ అండ్ సన్స్
జి. టి. మద్రాసు. బొంబాయి-3 కుంభకోణం.

ప్రకటన

చెరుకుపల్లి (గుంటూరు జిల్లా) లో మా దినపత్రికల విక్రయానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్,
"ఆంధ్రప్రభ"

హోం ప్రింటింగు పాకెట్ ప్రెస్సు



పేర్లు, అడ్రెసులు, వుత్తరాలు, కరపత్రాలు, ప్రోగ్రాములు దీని సహాయంతో అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లో వుండవలెను జరీదు నెం 11 రు 2/- ఖు: నెం 12 రు. 3-0 ఖు: స్పెషల్ రు 5-8 శ్రేష్టమైనది రు. 5/- ఖు: ప్యాకింగు పోస్టేజి 14 అణాలు.

FRENCH COMMERCIAL STORE (M.B.)
Post Box No. 12216, Calcutta (5).

జఫ్రుల్లాఖాన్ బెదరింపులు

ఇండియా ప్రభుత్వం ఆవంతైనా చలించబోదు

(మన ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబర్ 25—

ఇండియా దండయాత్ర సాగిస్తున్నదనే సాకుతో పాకిస్థాన్ తిరుగు దండయాత్రను ప్రారంభించ మన్నదని తెలుపుతూ సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా సంఘానికి లేఖ వ్రాశాడన్న విషయం న్యూఢిల్లీలో ఎవరికీ ఆశ్చర్యం కలిగించ లేదు. పాకిస్థాన్ అగ్రనాయకులు, ఇతర ప్రముఖులు చేస్తున్న ప్రకటనలు ఇండియాను గురించి వారు ప్రారంభించిన దుష్ప్రచారంలో ఒక భాగమేనని, ప్రస్తుతం జఫ్రుల్లాఖాన్ చర్య వాటి పర్యవసానమే అని అందరికీ స్పష్టంగా తెలిసిన సంగతే.

పాకిస్థాన్ విదేశాంగమంత్రి కాశ్మీర్ సమస్యతో పాటు హైదరాబాద్‌నుకూడా ఉటంకిస్తూ ప్రకటనలు చేస్తూ వుండడంలోని ఆంతర్యం న్యూఢిల్లీ వర్గాలవారు ఏనాడో గుర్తించారు. హైదరాబాద్ సమస్య ధర్మమా అని పాకిస్థాన్ మంత్రులలో ముఖ్యులు అమిత భాగ్యవంతులై బాగుపడ్డారన్న విషయంకూడా సర్వ విదితమైందే.

కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్ "ముందు దెబ్బతీయడమే ఉత్తమ రక్షణోపాయము"నే నాజీ సూత్రాన్ని అవలంబిస్తున్నదని ఇక్కడి వారు అంటున్నారు. కాశ్మీర్ దండయాత్రతో తనకెట్టి సంబంధంలేదని లేక్‌సక్సెస్‌లో ఒక వైపున చెబుతూనే భద్రతాసంఘానికి తెలియకుండా పాకిస్థాన్ తన సేనలను కాశ్మీర్‌లో యుద్ధానికి తరలించడం కేవలం అక్రమమని కాశ్మీర్ కమిషన్ స్పష్టంగా పేర్కొనడంతో పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఆ నేరారోపణకు సమాధాన మీయకుండా తప్పించుకొనే నిమిత్తమే ఇండియా దండయాత్ర సాగిస్తున్నదనే కుంటిసాకుచెప్పి పాకిస్థాన్ కాశ్మీర్‌లో యుద్ధంచేయడం తప్పనిసరి అయిందని వితండవాదం మొదలు పెట్టారు. ఈ వంకతోనే అతడు కాశ్మీర్ రంగం నుంచి వెన్నిచ్చి పారిపోయి వస్తున్న కొండజాతి దుండగీండ్ర అల్లరులను విలవిలించి వారిచే యుద్ధం కొనసాగింపజేసే నిమిత్తం పాకిస్థాన్ వైమానిక దళాన్ని మద్దతుగా పంపించడానికి ఈ ఎత్తువేశాడు.

ఇండియా ప్రభుత్వం ఇప్పుడు పాకిస్థాన్ కపట నాటకాన్ని బయటపెట్టడానికి సిద్ధంగావున్నది. నిన్న సాయంకాలం ఇండియా మంత్రివర్గం సమావేశమై చాలాసేపు చర్చలను కొనసాగించడాన్ని బట్టిచూడగా వారు పారిస్‌లో భద్రతాసంఘంలో జఫ్రుల్లాఖాన్ వాదాన్ని పూర్తిగా ఖండించే నిమిత్తం అచ్చటి ఇండియా ప్రతినిధికి పంపించ వలసిన సూచనలను రూపొందించేవుంటారని విశ్వసించవచ్చు.

ఈ సందర్భంలో రేపు భద్రతాసంఘంలో బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు ఎటి వైఖరి అవలంబిస్తారా అనే విషయమై ఇప్పటి లాబీవర్గాలవారు చర్చిస్తున్నారు. లేక్‌సక్సెస్ సమావేశంలో పాకిస్థాన్ చెప్పినదన్నీ వట్టి అబద్ధాలైనప్పటికీ బ్రిటన్, అమెరికాలు పాకిస్థాన్‌నే సమర్థించాయి.

ఇండియా ఇప్పుడింక కామన్‌వెల్త్‌తో సన్నిహిత సంబంధబాంధవ్యాలను యథాప్రకారం కొనసాగించడానికే నిశ్చయించడం సంభవం గనక ఈసారైనా భద్రతాసంఘంలో బ్రిటిష్ ప్రతినిధులు తమ పక్షపాత బుద్ధిని విడిచి, న్యాయంగా ప్రవర్తిస్తారో, లేదో చూడవలసివున్నది.

పారిస్‌లో భద్రతాసంఘ సమావేశంలో జరిగే చర్చలను ఇండియా అమిత శ్రద్ధాసక్తులతో గమనిస్తుండవచ్చునని చెప్ప సందేహం లేదు. ఏమైనా, ఇండియా కాశ్మీర్‌ను శత్రువిముక్తం చేయడానికి చేసుకొన్న దృఢనిశ్చయాన్ని మాత్రం ఎన్నటికీ మార్చుకోబోదు.

హైదరాబాదులో కర్ఫ్యూ ఉత్తరువు

మత సంఘర్షణ ఫలితం

హైదరాబాదు, నవంబర్ 26—

హైదరాబాదు నగరంలో ధూల్పేట ప్రాంతంలో నేటి ఉదయం తిరిగి మతకల్లోలంవల్ల ఒకరు చనిపోయారు. 32 మంది గాయపడ్డారు. ఉద్రేకపూరితులైన ప్రజలు గుంపులు గుంపులుగా చేరి ఒకరిమీద ఒకరు విచ్చలవిడిగా రాళ్లు రువ్వుకొన్నారు. కొంతమంది దగ్గర లాఠీలు, కత్తులు, బల్లాలుకూడా వున్నవని తెలుస్తున్నది.

వెంటనే పోలీసులు, మిలిటరీ అక్కడకు వచ్చారు. ఈ ప్రాంతంలో శాంతిపరిస్థితులు నెలకొల్పడానికిగాను 20 మంది స్థానిక స్టేట్ కాంగ్రెస్ నాయకులు వాలంటీర్ల సహాయంతో తీవ్రంగా కృషిచేస్తున్నారు.

నేటిమధ్యాహ్నం డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, శ్రీ మాడపాటి రామచంద్రరావు, శ్రీ రామకృష్ణ దూత్ మొదలగు స్టేట్ కాంగ్రెసు నాయకులు కూడా ఈ ప్రాంతానికి వచ్చారు.

బేగంబజారు ప్రాంతంలో చిన్నతగాదా ఫలితంగా రౌడీలు విజృంభించి అక్కడున్న కొన్ని దెబ్బలాటలు, దుకాణం దోపిడీలు జరగడంతో ఈ ప్రాంతంలో కర్ఫ్యూ అమలుపరచబడింది. పది మంది గాయపడ్డారు. పరిస్థితులు శాంతంగానే వున్నవి.

ముందు జాగ్రత్తకోసం నేటిరాత్రి తొమ్మిది గంటలనుంచి ఉదయం అయిదుగంటలవరకు కర్ఫ్యూ అమలులో వుంటుంది.

చిన్న సంఘర్షణలు, తగాదాలవలన ధూల్పేట ప్రాంతంలోని రెండు మూడు చోట్ల కొద్దిపాటి మత సంఘర్షణలు జరిగినట్టుకూడా తెలుస్తున్నది. (యు. పి. ఐ)

స్వామి రామానంద తీర్థ

హైదరాబాదు, నవంబర్ 26—

స్వామి రామానందతీర్థ (హైదరాబాదు సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు) రాయచూరు, నారాయణపేట జిల్లాలలో ఆరురోజులు పర్యటనసాగించి నేటి ఉదయానికి హైదరాబాదు చేరుకున్నారు.

నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వాధికారం కింద పెట్టితీరాలని మిత్రరాజ్యసమితి పునరుద్ఘాటన

మలాన్ ప్రభుత్వ వైఖరి నిరసన

దక్షిణాఫ్రికా దురుద్దేశాలనుగురించి విజయలక్ష్మి పండిట్ హెచ్చరిక

పారిస్, నవంబర్ 26—

నైరుతి ఆఫ్రికాను కేవలం దక్షిణాఫ్రికా పరిపాలనకు అప్పగించి వెయ్యకుండా, దానిని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వంక్రింద వుంచాలని ధర్మకర్తృత్వాధికార సంఘం చేసిన సిఫారసును మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేడు ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 44 వోట్లు, వ్యతిరేకంగా 2 వోట్లు వచ్చాయి. అయిదుగురు ప్రతినిధులు ఎటూ వోటు చెయ్యకుండా తటస్థంగా వూరుకొన్నారు.

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రింద వుంచాలని జనరల్ అసెంబ్లీ 1946 డిసెంబర్ 14 వ తేదీని, 1947 నవంబర్ 1 వ తేదీని చేసిన తీర్మానాలను పునరుద్ఘాటిస్తూ, ఆ సిఫార్సులను ఆచరణలోనికి గొనిరానందుకు జనరల్ అసెంబ్లీ తన నిరసనను తెలుపుతున్న" దని పేర్కొంటున్న ప్రస్తుత తీర్మానంలోని ప్రధానమైన క్లాజును ప్రత్యేకంగా వోటింగుకుపెట్టి, దాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించింది. ఈ క్లాజును దక్షిణాఫ్రికా ప్రతిఘటించింది. వోటింగులో ఈ క్లాజుకు అనుకూలంగా 32 వోట్లు, ప్రతికూలంగా 14 వోట్లు వచ్చాయి. అయిదుగురు ప్రతినిధులు తటస్థంగా వున్నారు.

ఈ క్లాజుకు వ్యతిరేకంగా వోటుచేస్తూ బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, టర్కీ, బెల్జియం, కొలంబియా, ఫ్రాన్సు, గ్రీస్, న్యూజిలెండ్, అర్జెంటీనా, లగ్జెంబర్గ్, నెదర్లెండ్సు, పెరూలు దక్షిణాఫ్రికా వాదాన్ని సమర్థించాయి.

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంక్రింద వుంచడానికి దక్షిణాఫ్రికా నిరాకృతికి సంబంధించి ప్రస్తుతం వోటింగుకు ప్రతిపాదిస్తున్న తీర్మానాన్ని ఇండియా "ఎంతమాత్రం ఆమోదించజాల"దని నేడు జనరల్ అసెంబ్లీలో స్పష్టంగావించింది.

దక్షిణాఫ్రికా ప్రతినిధి, దక్షిణాఫ్రికా ప్రధాని ఈ సందర్భంలో చేస్తున్న ప్రకటనలన్నీ "నైరుతి ఆఫ్రికాను కబళించడానికే దక్షిణాఫ్రికా సంసిద్ధంగా వున్న"దని ప్రబలంగా నిరూపిస్తున్న వనికూడా ఆమె విశదంచేసింది.

నేడు జనరల్ అసెంబ్లీలో వోటింగుకు ప్రతిపాదించిన తీర్మానం నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రిందే వుంచితీరాలని, ఈ విషయమై తాను ఇంతకుముందు చేసిన సిఫార్సులు ఇంకా ఆచరణలోనికి రాకపోవడం మిక్కిలి శోచనీయమని మరొకసారి సుస్పష్టం గావిస్తున్నది.

జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానంలో ఇలా వున్నది:

"నైరుతి ఆఫ్రికా సమస్యకు సంబంధించి ధర్మకర్తృత్వాధికార సంఘం సమర్పించిన నివేదికలోని సిఫార్సులను జనరల్ అసెంబ్లీ శ్రద్ధగా పరిశీలించి, ఈ సిఫార్సులను దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వానికి అందజేయ వలసిందని సెక్రటరీ - జనరల్‌ను కోరుతున్నది.

"నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వంక్రింద వుంచాలని 1946 డిసెంబర్ 14 వ తేదీని, 1947 నవంబర్ 1 వ తేదీని తాను చేసిన సిఫార్సులను పునరుద్ఘాటిస్తూ, ఆ సిఫార్సులు ఇంతవరకు ఇంకా ఆచరణలోనికి రాకపోవడం మిక్కిలి శోచనీయమని జనరల్ అసెంబ్లీ అభిప్రాయపడుతున్నది.

"నైరుతి ఆఫ్రికాను తన మాండేటరీ అధికారంక్రింద వుంచుకోవాలన్నదే దక్షిణాఫ్రికా వాంఛయనీ, నైరుతి ఆఫ్రికాతో తన సన్నిహిత సంబంధబాంధవ్యాలను ఇతోధికం గావించుకోదల్చుకున్నాననీ దక్షిణాఫ్రికా చెప్పినంతమాత్రంచేత నైరుతి ఆఫ్రికాను కబళించడం దక్షిణాఫ్రికా ఉద్దేశం ఎంతమాత్రంకాదని దక్షిణాఫ్రికా ప్రతినిధి ఇచ్చిన హామీని జనరల్ అసెంబ్లీ గుర్తించింది.

"అందుచేత 1946 డిసెంబర్ 14 వ తేదీని, 1947 నవంబర్ 1 వ తేదీని తాను ఆమోదించిన తీర్మానాలకు భంగం లేని పద్ధతిని నైరుతి ఆఫ్రికా భవితవ్యానికి సంబంధించి దక్షిణాఫ్రికా, మిత్రరాజ్యసమితుల మధ్య ఒక ఒడంబడిక జరిగే వరకు నైరుతి ఆఫ్రికా పరిపాలనను గురించి మిత్రరాజ్య సమితికి వార్షిక నివేదికలను సమర్పించవలసిందని జనరల్ అసెంబ్లీ దక్షిణాఫ్రికాను కోరుతున్నది.

"దక్షిణాఫ్రికా పంపించే వార్షిక నివేదికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటిపై జనరల్ అసెంబ్లీకి తన అభిప్రాయాలను తెలియజేస్తూ వుండవలసిందని ధర్మకర్తృత్వాధికార సంఘాన్ని కోరడమైనది."

దక్షిణాఫ్రికా దురాక్రమణ వాంఛ

విజయలక్ష్మి పండిట్ వివరణ

నైరుతి ఆఫ్రికా భవితవ్యానికి సంబంధించి జనరల్ అసెంబ్లీ ధర్మకర్తృత్వాధికార సంఘం చేసిన సిఫార్సులను గురించి మాట్లాడుతూ ఇండియా ప్రతినిధివర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది:

"మిత్రరాజ్యసమితి ఎదుర్కొనవలసిన అత్యంత ముఖ్యమైన సమస్యలలో ఒకటైన ఒకానొక దేశపు దురాక్రమణ వాంఛను గురించి మన మిప్పుడు చర్చిస్తున్నాము.

"కనుక, నా వాదాన్ని అంత సులువుగా కొట్టి పారవేయడానికి వీలు లేదు. నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్‌లో విలీనం గావించుకోదల్చుకున్నానని 1946 లో దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన ప్రతిపాదన సభ్యులకు గుర్తునందు వుండే వుంటుంది. అప్పుడు జనరల్ అసెంబ్లీ ఆ ప్రతిపాదనను పూర్తిగా త్రోసిపుచ్చింది. అప్పట్నుంచి దక్షిణాఫ్రికా తన ఉద్దేశాన్ని మార్చుకొన్నట్టు మిత్రరాజ్యసమితికి తెలియజేసింది.

"అయినప్పటికీ నైరుతి ఆఫ్రికాను కబళించడానికి అవసరమైన చర్యలను దక్షిణాఫ్రికా క్రమక్రమంగా అమలుపరుస్తూనే వున్నది.

"ఈ సమస్య మిత్రరాజ్యసమితి ప్రణాళికకు అనుగుణంగా ధర్మకర్తృత్వాధికార సంఘాన్ని స్థాపించడంలోగల ముఖ్యసూత్రాలకే ముప్పు తెచ్చిపెట్టే విధంగా పరిణమిస్తున్నది. నానాజాతి సమితి ఏర్పాటు చేసిన పాత మాండేటరీ విధానానికి, మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘ ఆశయాలకు మధ్య విపరీతమైన వ్యత్యాసం వున్నది. ధర్మకర్తృత్వాధికారసంఘం ఏకాల దృష్టితో ధర్మకర్తృత్వం క్రింద వుండిగల దేశాలకు సాధ్యమైనంత శీఘ్రంగా స్వపరిపాలనాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాలనే ఉద్దేశంతో స్థాపించాము. నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వం క్రింద వుంచే నిమిత్తం ఒక ఒడంబడికను చేసుకోవలసిందని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని ఇప్పటికి అప్పుడే మూడుసార్లు కోరడమైంది. మూడుసార్లుకూడా దక్షిణాఫ్రికా నిరాకరించింది.

"వెనుకబడి వున్న జాతుల శ్రేయస్సుకేమి వారి రాజకీయాభ్యుదయానికేమి కృషి చేయవలసిన తన బాధ్యతను నిర్వర్తించగలిగే నిమిత్తమే మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వాధికార సంఘాన్ని నెలకొల్పింది.

"ఇప్పుడు దక్షిణాఫ్రికా మిత్రరాజ్య సమితి ఆదేశాన్ని పాలించడానికి నిరాకరిస్తున్నందున ఆఫ్రికాలోని వెనుకబడివున్న జాతులకు చెందిన లక్షలాది ప్రజల స్వాతంత్ర్య వాంఛ కలలోని వార్తగా విరిగిపోవలసి వుంటుంది.

ఆదివాసుల హక్కుల నిరాకృతి

'నైరుతి ఆఫ్రికాకు దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో ప్రాతినిధ్య మివ్వడం ద్వారా దానితో సన్నిహిత సంబంధాన్ని ఇతోధికం గావించుకోదల్చుకున్నాన'ని, దక్షిణాఫ్రికా చేసిన ప్రతిపాదనను పరిశీలిస్తే దానిలో 'ఆఫ్రికన్‌లకు ప్రాతినిధ్యం పూజ్యమని స్పష్టంకాగలదు.

"నైరుతి ఆఫ్రికా పరిపాలన అసంతృప్తికరంగా వున్నదని ధర్మకర్తృత్వాధికార సంఘం చేసిన సిఫార్సులను గమనించి వూరుకొనకుండా ఆ సిఫార్సులను ధ్రువపరుస్తూ తగు చర్యలను జనరల్ అసెంబ్లీ తీసుకోవాలని ఇండియా చేసిన సూచనను కొద్దిపాటి మెజారిటీ వోట్లతో త్రోసిపుచ్చడం మిక్కిలి శోచనీయం.

"మిత్రరాజ్యసమితి తరుణంలో తగు చర్యలు పూనుకొనక పోయినట్టయితే నైరుతి ఆఫ్రికా ప్రజలహక్కులకు రక్షణ అనేదే లేకుండా పోతుందని ఈ సందర్భంలో నేను స్పష్టం గావించదల్చుకున్నాను.

"మనమిప్పుడు చర్చిస్తున్న తీర్మానంలో నైరుతి ఆఫ్రికాలోని ఆదివాసులకు తమ కష్టసుఖాలను నివేదించుకోడానికి గల హక్కును గురించి ఎట్టి ప్రసక్తి లేకపోవడం అన్యాయం. మిత్రరాజ్యసమితి ప్రణాళికలో 'ఏ దేశపు ప్రజలైనప్పటికీ వారి హక్కులలో ఏ విధమైన మార్పులను చేయడానికి వీలులేద'ని విధిస్తున్న 80 వ ఆర్టికల్‌కు ఇది పూర్తిగా విరుద్ధంగా వున్నది.

"ఏమైనా, నైరుతి ఆఫ్రికాకు ధర్మకర్తృత్వాధికార సంఘంలోగాను, జనరల్ అసెంబ్లీలోను ప్రత్యక్ష ప్రాతినిధ్యం కలగడానికి తగు అవకాశం కల్పించకుండా ఆదేశానికి సంబంధించి మహత్తరమైన రాజకీయ పరిణామాలను రూపొందించడానికి యత్నించడం కేవలం అక్రమం.

"నైరుతి ఆఫ్రికా ఆదిమవాసులకు నేడు స్థానికంగాగాని, యూనియన్ పార్లమెంటులోగాని ఎట్టి రాజకీయాధికారాలుగాని, రాజకీయ ప్రాతినిధ్యంగాని లేవు.

"ఈ పరిస్థితులలో నైరుతి ఆఫ్రికా ఆదివాసుల ప్రతినిధులకు తమ దేశభవితవ్యాన్ని గురించి విన్నపం చేసుకోడానికి తగు అవకాశాలను కల్పించడం జనరల్ అసెంబ్లీకి కనీసధర్మం.

ఆదివాసుల వాదం కూడా వినాలి

"పాలస్తీనా సమస్య సందర్భంలో మిత్రరాజ్య సమితి యూదు, అరబ్ ప్రతినిధుల వాదాన్ని విన్నది.

"కనుక, నైరుతి ఆఫ్రికా భవితవ్యం విషయమై దక్షిణాఫ్రికా ఇంకా తిరుగులేని చర్యను తీసుకోకుండానే నైరుతి ఆఫ్రికా ఆదివాసుల వాదాన్ని కూడా మిత్రరాజ్యసమితి వినడం సముచితమని ఇండియా సూచించ దల్చుకున్నది.

"నైరుతి ఆఫ్రికాకు ఒక విచారణ సంఘాన్ని పంపాలని ఇండియా చేసిన సూచనను మిత్రరాజ్యసమితి తిరస్కరించినప్పటికీ, అచ్చటి ఆదివాసుల కష్టసుఖాలను గురించి వినడానికి నిశ్చయించడమే జనరల్ అసెంబ్లీకి కనీసధర్మమని ఇండియా విశ్వసిస్తున్నది.

'తనకు మాండేటరీ అధికారాన్ని ప్రసాదించిన నానాజాతిసమితి నశించింది గనక తాను యథేచ్ఛగా నైరుతి ఆఫ్రికా ఆదివాసుల కెంతమైన హక్కులు లేకుండ చేసి పూర్తి పరిపాలనాధికారాన్ని చలాయించవచ్చునని దక్షిణాఫ్రికా చూస్తున్నది."

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఉపన్యసిస్తూవుండగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ లేచి సోవియట్ ప్రతినిధివర్గంవారు కూర్చున్న చోటుకు వెళ్లారు. మిస్టర్ విషిన్‌స్కీ లేచి ఆయనతో హృదయపూర్వకంగా కరచాలనం చేసి, తన స్థానానికి వెనుక వున్న స్థానంలో ఆయనను కూర్చోపెట్టారు. వారు ఉభయులు ఒక రష్యన్ దుబాసి సహాయంతో కొన్ని నిమిషాలసేపు సంభాషించుకొన్నారు. అంతట శ్రీమతి విజయలక్ష్మి ఉపన్యాసం ముగియకముందే పాకిస్థాన్ ప్రతినిధి వర్గనాయకుడు హాలునుంచి బయటికి వెళ్లిపోయారు.

మలాన్ బెదరింపు

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇంకా యిలా అన్నది.

"నైరుతి ఆఫ్రికా దక్షిణాఫ్రికా యూనియన్‌లో విలీనమై తీరాలని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్ ప్రకటించాడని మాకు విశ్వసనీయంగా తెలిసింది.

'తమ ప్రధాని అటి ప్రకటనను చేసివుండలేదని దక్షిణాఫ్రికా ప్రతినిధి నిరాకరించారు. డాక్టర్ మలాన్ చేసిన ప్రకటనగల జోహాన్స్‌బర్గ్ పత్రిక "రాండ్ డెయిలీ మెయిల్" మార్చి 17 వ తేదీ ప్రతికూడా ఇప్పుడు నా వద్ద వున్నది. ఆ పత్రికలో డాక్టర్ మలాన్ "నైరుతి ఆఫ్రికాను దక్షిణాఫ్రికా యూనియన్ కలుపుకోడానికి నిశ్చయించుకున్నాము. మిత్రరాజ్యసమితిలో సభ్యత్వానికైనా వదులుకుంటామునని, నైరుతి ఆఫ్రికాను అంతర్జాతీయ ధర్మకర్తృత్వాధికారానికి అప్పగించడానికిమాత్రం అంగీకరించబోమని ప్రకటించాడని వున్నది.

"వార్తాపత్రికలలో అవకతవకలు వుండవని నేను చెప్పబోవడంలేదు. దక్షిణాఫ్రికా దురాక్రమణ వాంఛను వివరించడానికే నేనీవిషయాన్ని పేర్కొంటున్నాను.

స్వాతంత్ర్య ప్రియత్వం

"నైరుతి ఆఫ్రికాపై ఇండియాకు వ్యక్తిగతంగా ఎట్టి ప్రత్యేకాభిమానం లేదు, నిన్న మొన్నటివరకు విదేశీయ పరిపాలన క్రిందవున్న మాకు పరపాలనవల్ల కలిగే కష్టనష్టాలసంగతి చక్కగా తెలుసును గనక ప్రపంచ ప్రజలందరు స్వాతంత్ర్యాన్ని అనుభవించాలని మేముకోరడం సహజం. మానవులందరు సమానులు; అందరకు సమాన స్వాతంత్ర్య స్వత్వాలు వుండాలనే సూత్రంలో మాకు ప్రబలవిశ్వాసం కలదు.

"ఇట్టి మహత్తర సంస్థగా సభ్యత్వం పొందే అదృష్టం కలిగినందుకు నేను మేము గర్విస్తున్నాము. అయితే, ఈ సంస్థలో ప్రాతినిధ్యంలేని స్వాతంత్ర్య ప్రియజాతుల విషయం మేమెన్నటికీ విస్మరించజాలము.

"అందుచేతనే మాకంటె హీనస్థితిలోవున్న ప్రజలపట్ల సానుభూతితో వారి తరపున మేము వాదించడానికి పూనుకొన్నాము.

"ఈ సందర్భంలో ఆసియా వాసులమైన మేము కొన్ని ముఖ్యసూత్రాలను, ఆశయాలను ఆచరణలోనికి గొనిరావడానికి కృషి చేస్తున్నామని ఇక్కడ స్పష్టం గావించవలసి వున్నది. వీటిలో ముఖ్యమైనవి కలోనియలిజంకు సామ్రాజ్యతత్వానికి పూర్తిగా స్వస్తిచెప్పడం. ప్రపంచంలోని సమస్త జాతుల ప్రజలమధ్య మానవత్వాన్ని సాధించడం.

"ఈ సమస్యపై ఆసియా దేశాలవారి విధాభిప్రాయం ప్రకటించనందుకు నేను మాప్రతినిధివర్గం వారుకూడా మిక్కిలి విచారిస్తున్నాము."

"అనేక శతాబ్దాలుగా మేము పరపాలనక్రింద వుంటూ వచ్చినందున శీఘ్రగతిని మా ప్రజల జీవన స్థాయి ప్రమాణాన్ని హెచ్చించుకోవడానికిగాని, మా దేశాలను సర్వతోముఖంగా అభివృద్ధిపరచుకోవడానికిగాని సాధ్యపడకుండా వున్నది. ఈ విషయంలో మాకు తూర్పుదిశనుగల పొరుగు రాజ్యాలవలెనే మాకంటె ప్రబలతరములైన రాజ్యాల సహాయం మిక్కిలి అవసరం.

"ఇది యిలావుండగా మన జనరల్ అసెంబ్లీని, దీని ఉపసంఘాలనుకూడా సామాన్య న్యాయస్థానాల స్థాయికి దింపుతున్నాము. మానవాభ్యుదయానికి సంబంధించిన మహత్తర సమస్యలను సకలమానవ శ్రేయస్సు దృష్టితో అంతఃకరణ శుద్ధితో చర్చించి పరిష్కరించవలెగాని, వాటిని న్యాయస్థానంలోని వ్యాజ్యాలవలె పరిగణిస్తున్నంతకాలం ఈ సమస్యలు పరిష్కారంకావు. కనుక మిత్రరాజ్యసమితి తన దృక్పథాన్ని మార్చుకొనకపోతే అసలు దాని ఉనికికే మోసం రావచ్చుకూడా.

"ఇదే ఈ సందర్భంలో నేను కడసారి జనరల్ అసెంబ్లీకి చేయదల్చుకొన్న హెచ్చరిక."

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఉపన్యాసం ముగియగానే సభ్యులు మిన్నుముట్టేలాగ హర్షధ్వనులు గావించారు. ఆమెను ముఖ్యంగా అభినందించిన ప్రముఖులలో సోవియట్ ప్రతినిధి ఆంద్రీ విషిన్‌స్కీ ఒకరు.

ఎరికలో సమాధానం

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చేసిన ఆరోపణలను పూర్తిగా నిరాకరిస్తూ దక్షిణాఫ్రికా ప్రతినిధి మిస్టర్ ఎరిక్‌లో ఇలా అన్నారు:

"నైరుతి ఆఫ్రికాను స్వాహా చెయ్యడం దక్షిణాఫ్రికా ఉద్దేశం ఎంతమాత్రంకాదు.

"ఇండియా ప్రతినిధులకు దక్షిణాఫ్రికాపై ఇట్టి అక్రమారోపణలను చేయడం పరిపాటి అయిపోయింది. ఇదివరలో ఇట్టి ఆరోపణలను నేను తప్పని మూడుసార్లు ఖండించాను.

"నైరుతి ఆఫ్రికాను యూనియన్‌లో కలుపుకొనే వుద్దేశం తమకులేదని జనరల్ స్మట్స్ మిత్రరాజ్య సమితిలో హామీ యిచ్చారని, ఏమైనా ఒక యేడాదైనా గడవకుండా దక్షిణాఫ్రికాలో అధికారంలోనికి వచ్చిన నూతన ప్రభుత్వం దానికి పూర్తిగా భిన్నమైన విధానాన్ని అవలంబించడం మొదలు పెట్టిందని ఇండియా ఆరోపిస్తున్నది. ఈ ఆరోపణ కేవలం నిరాధారమైనదని నేను మరొకసారి ఉద్ఘాటిస్తున్నాను.

"నైరుతి ఆఫ్రికాను యూనియన్‌లో కలిపివేసుకోడానికే నిశ్చయించుకొన్నామని మా ప్రధాని డాక్టర్ మలాన్ బాహాటంగా ప్రకటించాడని ఇండియా మరొక ఆరోపణ చేసింది. నేను వెంటనే మా ప్రధానికి తంతి చేసి దానికి ఆయన సమాధానాన్ని తెప్పించి సభవారికి సమర్పించాను కూడా. ఆ ప్రకటనలో డాక్టర్ మలాన్ నైరుతి ఆఫ్రికాపై తనకుగల మాండేటరీ అధికారాన్ని మాత్రమే దక్షిణాఫ్రికా వినియోగిస్తున్నదని అన్నాడు. వార్తాపత్రికలలో ఏదే ప్రతివిషయాన్ని నమ్మడం ప్రారంభించినట్టయితే మనకు అనేక విధములైన చిక్కులు తప్పవు.

"నైరుతి ఆఫ్రికాను కబళించే వుద్దేశం దక్షిణాఫ్రికాకు ఎంతమాత్రం లేదని ఈ సభలో మరొకసారి స్పష్టంగా ప్రకటిస్తున్నాము. ఇంతకంటె ఏమి చెయ్యాలి?

'మిత్రరాజ్యసమితితో సహకరిస్తూ దాన్ని ప్రబలతర సంస్థగా రూపొందించడానికి తోడ్పడాలనే దక్షిణాఫ్రికా ప్రబలంగా వాంఛిస్తున్నది.

"నైరుతి ఆఫ్రికాకు ఆర్థిక, భౌగోళిక, యుద్ధ వ్యూహాత్మకంగా దక్షిణాఫ్రికాలో చేరడమే లాభదాయకం. దక్షిణాఫ్రికా యూనియన్ నుంచి వేరుపడి నైరుతి ఆఫ్రికా ఏకాకిగా మనజాలదు. అది అనేక విషయాలలో దక్షిణాఫ్రికాపై ఆధారపడవలసివున్నది.

"నేను ఇక్కడి సభ్యులకు హామీ యిస్తున్నప్పటికీ ఇండియా ప్రతినిధి నమ్మడంలేదు. ఇందుకు నేను చింతిస్తున్నాను.

"అయితే, అదృష్టవశాత్తు మామాటను నమ్మే వారుకూడా కొందరు లేకపోలేదు.

"దక్షిణాఫ్రికా గౌరవ ప్రతిష్ఠలకు ఇప్పుడు అగ్నిపరీక్ష జరుగుతున్నది. ఇతర రాజ్యాలవారికి అసంతృప్తి కలిగేవిధంగా మేము ఏ విధమైన చర్యను తీసుకొనబోమని ఈ సందర్భంలో విశదం చేస్తున్నాను.

"ఈ సమస్యా పరిష్కారం విషయంలో ఇంకా సంప్రతింపులు కొనసాగడానికి అవకాశం వుంచవలసిందని మాత్రం కోరుతున్నాను."

అంతట సభాధ్యక్షుడు డాక్టర్ ఇవాట్ ధర్మకర్తృత్వాధికార సంఘం ప్రతిపాదించిన తీర్మానంపైన, దానిలో పైన పేర్కొన్న ప్రత్యేకమైన క్లాజుపైన వేరువేరుగా వోటింగు తీసుకొన్నారు.

డొమినికన్ రిపబ్లిక్, అబిసీనియా, హోండురాస్, న్యూజిలెండ్, పెనామాలు వోటింగులో పాల్గొనకుండా తాటస్థ్యం వహించి వూరుకున్నవి.

బొమ్మల రామాయణం

ఆఫ్రికా ఆదివాస నాయకునికి బహూకృతి

న్యూఢిల్లీ, నవంబర్ 27—

తూర్పు ఆఫ్రికాలో ఆదివాసుల పెద్ద సంస్థానం యుగాండారాజు వివాహోత్సవ సందర్భంలో ఆయనకు తూర్పు ఆఫ్రికాలో ఇండియన్ కమిషనర్ అప్పారావు పంత్ ఒక బొమ్మల రామాయణాన్ని, ప్రాచీన భారతీయ చిత్రాన్ని బహూకరించారు. విదేశ ప్రభుత్వాల ప్రతినిధులలో ఈయన వొకడే వివాహానికి ఆహ్వానించబడ్డారు.

శ్రీ పి. ఎస్. బెనర్జీ

ప్రపంచ విజ్ఞానసమితి వ్యవహర్తల సంఘానికి ఉపాధ్యక్షుడుగా ఎన్నిక

కలకత్తా, నవంబర్ 25—

ప్రస్తుతం బేరూట్‌లో జరుగుతున్న ప్రపంచ విజ్ఞానసమితి సమావేశాలలో పాల్గొంటున్న ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు, కలకత్తా యూనివర్శిటీ వైస్—ఛాన్సెలర్ శ్రీ పి. ఎస్. బెనర్జీ ప్రపంచ విజ్ఞాన సమితికి చెందిన వ్యవహర్తల సంఘానికి ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డట్టు కలకత్తాకు నేడు చేరిన వార్తవల్ల తెలుస్తున్నది.

ప్రపంచ విజ్ఞానసమితికి కార్యనిర్వాహకోద్యోగులను చేర్చుకోవడం, సమితి నిర్వహణ ఈ సంఘం నిర్వర్తించవలసిన విధులు.

సింగపూరు, నవంబర్ 26—

మలయానుంచి రబ్బరు ఎగుమతిచేసే వర్తకులు రష్యాను దగా చేస్తున్నారని అది అనుమానించి, మలయా రబ్బరును కొనడం ఇంచుమించు పూర్తిగా మానివేసినదని రబ్బరు వర్తకుల వర్గాలవారు అన్నారు.

త్వరలో రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాల సమాప్తికి అధ్యక్షునికి కొత్త అధికారాలు

న్యూఢిల్లీ, నవంబర్ 26—

రాజ్యాంగ పరిషత్తు కార్యక్రమాన్ని సత్వరంగా ముగించే ఉద్దేశంతో సవరణలను వెంటవెంటనే పరిష్కారం చేయడానికి అధ్యక్షునికి ప్రత్యేకాధికారాలిచ్చే నిమిత్తం శ్రీమతి దుర్గాబాయమ్మగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజ్యాంగపరిషత్తు నేడు ఆమోదించింది.

ఈ ప్రతిపాదనను గురించి సభవారు చాలాసేపు చర్చించి, 17 సవరణలను తోసివేసి, తుదకు అసలు ప్రతిపాదనను ఆమోదించారు.

నేటివుదయం శ్రీమతి గుమ్మిడితల దుర్గాబాయమ్మగారు పండిట్ నెహ్రూ ఉపన్యాసం పిమ్మట, కొన్ని పదాలను మార్చాలనే సవరణ ప్రతిపాదనలను అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు త్రోసివెయ్యడానికి, ముఖ్యమైన సవరణలనే అంగీకరించడానికి అధికారం వుండాలని ఒక ప్రతిపాదన చేశారు.

ఈ ప్రతిపాదనకు నజీరుద్దీన్ అహమ్మద్ కొన్ని సవరణలను ప్రతిపాదిస్తూ, శ్రీమతి దుర్గాబాయమ్మగారి ప్రతిపాదన చాలా లోపభూయిష్ఠంగా వున్నదని అన్నారు.

పిమ్మట, కార్యనిర్వహణంలో అధ్యక్షుడు తన అధికారాలను ఉపాధ్యక్షునికి యివ్వవచ్చునుకూడా అధ్యక్షుడు వ్రాసినలేఖను ఉపాధ్యక్షుడు హెచ్. సి. ముఖర్జీ సభవారికి చదివి వినిపించారు.

రాజ్యాంగపరిషత్తు కార్యక్రమం త్వరగా ముగియడానికై శ్రీమతి దుర్గాబాయమ్మగారు చేసిన ప్రతిపాదనను అలగేశశాస్త్రి బలపరిచారు.

హెచ్. వి. కామత్ ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ, సభవారి అధికారాలను అధ్యక్షునికి ధారాదత్తం చెయ్యడానికి ఉద్దేశించబడ్డ దన్నారు.

ప్రొఫెసర్ కె. టి. షా ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ సభా కార్యక్రమం త్వరలో పూర్తి అవాలని సభ్యులు ఒత్తిడిచేస్తే, ఆవిధంగా వ్యవహారాలను పరిష్కరించడానికి అధ్యక్షునికి ప్రస్తుతపు నిబంధనల ప్రకారంవుండే అధికారాలే చాలు నన్నారు.

ఈతీర్మానాన్ని ఆమోదించినంతమాత్రాన వ్యవహారాలు చురుకుగా పరిష్కారంకావని శ్రీ కిషన్‌లాల్ సక్సేనా అన్నారు.

మౌలానా హస్రత్ మొహానీ:— "సవరణల ప్రతిపాదన విషయంలో మెజారిటీవారు అవలంబించిన వైఖరే కాంగ్రెసేతరసభ్యులలో అపోహలు ప్రబలడానికి కారణమైనది. అధ్యక్షునికి ఇట్టి కొత్త అధికారాన్ని ఇస్తే ఇక రాజ్యాంగ పరిషత్తే ఉండనవసరంలేదు."

శ్రీ అలగేశశాస్త్రిగారు శ్రీమతి దుర్గాబాయమ్మగారి తీర్మానాన్ని బలపరుస్తూ ఇలా అన్నారు:

"రాజ్యాంగ విధానాన్ని ఎంతో శ్రద్ధవహించి తయారు చేశారు. దానిపై రెండు సంవత్సరాలకుపైగా సమాలోచనలు జరగలేదా! రాజ్యాంగ పరిషత్తు సాగుతున్నంతకాలం దానికై ప్రజాధనం విశేషంగా వ్యయపరచవలసి వస్తుంది. ఇంకా మరికొంతకాలం ఈ వ్యయభారానికి ప్రజలను గురిచేయడం న్యాయంకాదు. సవరణలలో ఏది ముఖ్యం, ఏది ముఖ్యంకాదనే విషయంలో అధ్యక్షుని నిర్ణయంపై మనం ఆధారపడవచ్చు.

శ్రీ బి. ఎన్. మునవల్లిగారు ఈ తీర్మానాన్ని ఖండిస్తూ, ప్రస్తుతం సభవారు త్వరపడవలసిన అవసరంలేదన్నారు.

ఇది కొత్త పద్ధతికాదు

శ్రీ అనంతశయనం అయ్యంగార్ శ్రీమతి దుర్గాబాయమ్మగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ ఇది మనం కొత్తగా అవలంబిస్తున్న పద్ధతికాదని, బ్రిటిష్ పార్లమెంటుకూడా ఇట్టి పద్ధతిని అవలంబించినదనీ అన్నారు. వారీ రాజ్యాంగ విధానాన్ని గురించి చర్చించినప్పుడుకూడా ఈ పద్ధతి అనుసరించబడినదని ఆయన అన్నారు.

శ్రీమతి దుర్గాబాయమ్మగారు కూడా సభ్యుల విమర్శలకు జవాబిస్తూ, ఇది అసాధారణమైన విధానం కాదని వివరించారు. అంతట శ్రీమతి దుర్గాబాయమ్మగారు ప్రతిపాదించిన తీర్మానంపై బయలుదేరిన 17 సవరణలను సభవారు తోసివేసి, అసలు తీర్మానాన్ని ఆమోదించారు.

శిఖ్ఖుల వాంఛలు గురించి సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 25—

రాజ్యాంగపరిషత్తుకు చెందిన మైనారిటీల ఉపసంఘ సభ్యులు నిన్నటినుంచి సమావేశమై శిఖ్ఖుల వాంఛలనుగురించి చర్చిస్తున్నారు. శిఖ్ఖులవాంఛలను గురించి, తూర్పు పంజాబ్‌లోని రాజకీయ సమస్యలనుగురించి రక్షణశాఖామంత్రి సర్దార్ బల్దేవసింగ్ ఒక మెమోరాండమును సభవారికి సమర్పించారట. దీనిని గురించి సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూ, డాక్టర్ అంబేద్కర్, శ్రీ కె. ఎం. మున్షీలు సభ్యులుగా వున్న ఉపసంఘం సమాలోచిస్తున్నారు.

బహుశా ఈ సందర్భంలో చర్చ నిమిత్తం సంఘ సభ్యులు శిఖ్ఖునాయకులను ఆహ్వానించవచ్చు.

సర్దార్ పటేల్

కాశీ, నవంబర్ 28.

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ నేటి సాయంత్రం యిక్కడినుంచి అలహాబాదు వెళ్ళారు. ఆయనవెంట శ్రీమతి మణిబెన్ పటేలు పరివారంకూడా వెళ్లారు.

Announcing
THE OPENING OF THE
MADRAS BRANCH OF
Allwyn
ALLWYNS LIMITED
SALEH MANSION, TUCKER'S LANE, BROADWAY, MADRAS.
ON THE 28th NOVEMBER 1948
Henceforth all trade enquiries for the entire range of the famous Allwyn Products including Allwyn Hair oils, Toilet Soaps, Shampoos, Hair Pomades, Face Powders, Face Creams, Depilatories, Perfumes and Stationery Articles from Madras Province should be directed to Allwyns Ltd., at the above address.
ALLWYNS LTD., P. O. BOX 3579, BOMBAY 4.

రు. 22/8 విలువగల రిస్ట్‌వాచీ ఉచితం

ఒక నెల రోజులవరకు ఇంకా తగ్గింపు ధరలు

ఈ గడియారాలను 10 సంవత్సరాల క్రిందటి ధరలకు ఇప్పుడు ప్రథమపర్యాయం అమ్ముతున్నాము. అన్ని వాచీలు శ్రేష్ఠమైనవి. కడు నైపుణ్యంతో స్విట్జర్లెండ్‌లో తయారైనవి. ప్లాస్టిక్ బ్యాండ్, వెల్వెట్ కేసుతోసహా. ప్రతిది 3 సంవత్సరాలు గ్యారంటీ.



నెం. 122 రెక్టాంగ్యులర్ షేప్
5 జ్యూవెల్స్ క్రోమ్ 32/- రోల్డుగోల్డ్ 38/-
7 " సుపీరియర్ 44/- రోల్డుగోల్డ్ 55/-
15 " 55/- రోల్డుగోల్డ్ 65/-



నెం. 121 (టోన్నూ షేప్ కర్వ్)
5 జ్యూవెల్స్ క్రోమ్ 37/- రోల్డుగోల్డ్ 44/-
7 " క్రోమ్ సుపీరియర్ 46/- రోల్డుగోల్డ్ 58/-
15 " " 56/- రోల్డుగోల్డ్ 68/-



నెం. 123 ఫ్లాట్ షేప్ 4 జ్యూవెల్స్
7 జ్యూవెల్స్ క్రోమ్ 32/- రోల్డుగోల్డ్ 42/-
15 " " 37/- రోల్డుగోల్డ్ 51/-



నెం. 124 (13 సైజు)
క్రోమ్ కేస్ 18/8 రేడియం 20/-
సింపుల్ పకెట్ 22/8 " 24/-
అలారం టైంపీసు 18/- ... 20/- శ్రేష్ఠమైనది 25/-

పోస్టేజీ, ప్యాకింగుకు 1/- అదనం. ఒక్కొక్కరి ఏ మోడలుకాలం వాచీలనైనా కొనువారికి రు. 22/8 విలువగల ఒక వాచీ ఉచితం.

PIONEER WATCH CO., POST BOX NO. 11428, CALCUTTA.

స్వదేశీ ఆభరణములు
10సం|| గ్యారంటీ



మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ.
నేతాజీ వుంగరం. 3-2-0
రాళ్లవుంగరం. 2-12-0
600 ఆభరణముల కేటలాగు వుచితము పార్సిలుచార్జి 0-14-0 మాత్రం.
స్వదేశీ గోల్డు కవరింగు వర్క్సు
పోస్టుబాక్సు నెం 1.
చిలకలపూడి పోస్టు. మచిలీపట్టణం.

12½% ధరల తగ్గింపు

WATCHES OF REPUTE



1 2 3, 4 5, 6
(1) రౌండ్ 15 జ్యూ|| క్రోమియం రు. 43
(2) ఆర్. గోల్డ్. 15 జ్యూవెల్ లివర్ మూవ్‌మెంట్ 70
(3) రెక్టాంగ్యులర్ 15జ్యూ|| క్రోమియం 58.
(4) రెక్టాంగ్యులర్ ఆర్. గోల్డ్. లివర్ మూవ్‌మెంట్ 90
(5) లేడీస్. క్రోమియమ్, జ్యూవెల్డ్ 61
(6) లేడీస్. ఆర్. గోల్డ్. 15 జ్యూవెల్ 84
(7) మోడర్న్ అలారమ్ టైమ్‌పీస్ 28
పోస్టేజి, ప్యాకింగ్ ఉచితం

EASTERN SALES (INDIA)
... BOMBAY 4

ఉబ్బసము
ఆస్మాస్ కెమిస్టు
డాక్టర్ కె. గోల్డ్‌స్మిత్ చే తయారైన
పల్మోకాల్ విత్ ఎఫిడ్రిన్
ఉబ్బసమునకు దివ్యౌషధము. రెండు చెంచాల మందును సేవించిన వెంటనే ఆయాసము ఉపశమించును అన్ని మందుషాపులలోను దొరుకును 6 ఔన్సుల సీసా 1కి రు. 3-12-0
ది బెజవాడ కమ్మర్షియల్ కార్పొరేషన్, సూర్యారావుపేట - బెజవాడ (సోల్ ఏజంట్లు)

లక్ష్మీ బ్రాండ్
LUXMI BRAND GUARANTEED PURE
అల్యూమినియం పాత్రసామానులు (మిషన్ సరుకు) అన్ని రకములు దొరకును.
మహాలక్ష్మి మెటల్ వర్క్సు, బెజవాడ

దివ్యసిందూరం తు 1కి రు. 8
సుఖవ్యాధులు చర్మరోగములను నిర్మూలించి క్రొత్త రక్తమును పుట్టించును. రాజవైద్య ధుర్య రాజయోగిగారి 228 రకముల ఆయుర్వేద ఔషధములు లభించును.
పెద్ద మొత్తం ఆర్డర్లకు కమీషన్ యివ్వబడును. ఏజంట్లు కావలెను కేటలాగు ఉచితము
శ్రీధన్వంతరీ ఆయుర్వేద సదనము

బహిష్టు ఆగినదా? విచారింపవద్దు.
హెచ్చరిక:-ఆశ్చర్యమైన మందులను వాడవద్దు. పేరొందిన వైద్యుని (గవర్నమెంటు రిజిష్టర్డు) "రజో-విమోచిని" తీసికొనుడు. నిరపాయమైనది. ఎటువంటి పరిస్థితులలోను, 4, 5 మాసములుగా నిలిచిపోయినను. 24 గంటలలో తిరిగి క్రమస్రావము ప్రారంభమగును. గ్యారంటీ యివ్వబడును. ఖరీదు రు. 3—8—0. వి. పి. అ. 0—13—0 అ. రోధకి : సంతాన నిగ్రహమునకు శ్రేష్ఠమైన మందు. ఒక మారు వాడుకలోనికి తీసికొనవలెను. ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును. వైద్యులచేతను, ప్రజలచేతను పొగడబడినది. గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు. 5/- తాత్కాలికమునకు రు. 2-8 వి. పి. అ 13 అణాలు. ఇంగ్లీషులో వ్రాయుడు
KAVIRAJ—M BHATTACHARYA (A.M.) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA, 120|1,1, Upper Circular Road, Calcutta, 9.

ఇండియా నూతన రాజ్యాంగం

రాజ్యాంగపరిషత్తు తుది సమ్మతి జనవరి 26 వ తేదీన

కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 28—

రాజ్యాంగపరిషత్తులో ఇండియన్ యూనియన్ నూతన రాజ్యాంగం తుది ఆమోదం జనవరి 26 (1949) వ తేదీన జరగాలని ఇండియా రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశంలో నేడు నిర్ణయించబడింది

కాంగ్రెసుపార్టీ ఆఫీసునుంచి ఈ సందర్భంలోనే ఈ క్రింది ప్రకటన చేయబడింది:—

"రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ సమావేశం నేటి మధ్యాహ్నం కౌన్సిల్ భవనంలో జరిగింది. కామన్‌వెల్త్‌తోను, ఇతర దేశాలతోను ఇండియా పెట్టుకోవలసిన సంబంధాలను గురించి, అంతర్జాతీయ వ్యవహారాలను గురించి ప్రధాన మంత్రి ఈ సమావేశంలో ఉపన్యసించారు."

"రాజ్యాంగపరిషత్తుకు సంబంధించినంతవరకు ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించబడింది."

"డిసెంబరు 18 (సోమవారం) నుంచి రాజ్యాంగపరిషత్తు సమావేశాలు కొన్ని రోజులు వాయిదా. డిసెంబరు 22 (బుధవారం) తిరిగి రాజ్యాంగపరిషత్తు సమావేశం. జనవరి 26 వ తేదీన ఇండియా నూతన రాజ్యాంగానికి తుది సమ్మతి.

నవంబరు 30 (మంగళవారం)నుంచి రాజ్యాంగ పరిషత్తు సభావేశాలు, ఇదివరలోవలె గాకుండా సాయంకాలం మూడుగంటలనుంచి రాత్రివిమిది గంటలవరకు జరగాలనికూడా నిర్ణయించబడింది

ప్రస్తుతం రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు ఉదయం పదిగంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకు జరుగుతున్న సంగతి పాఠకులకు విదితమే. (ఏ. పి. ఐ)

'నా జన్మదినోత్సవం తలపెట్టవద్దు'

శ్రీ కామరాజనాడార్‌కు రాజాజీ తంతి

న్యూఢిల్లీ, నవంబరు 28—

ఇండియా గవర్నర్ జనరల్ శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు తన జన్మదినోత్సవం జరిపే ప్రయత్నాన్ని విరమించుకోవలసిందిగా కోరుతూ, శ్రీ కె. కామరాజనాడార్‌కు ("రాజాజీ జన్మదినోత్సవ సంఘం" అధ్యక్షుడు) ఒక తంతి పంపారు

ఇండియా, ఐర్లెండుల భావి సంబంధాలు:

ప్రధాని పండిట్ నెహ్రూ ప్రకటన పూర్తి వివరాలు

మద్రాసు, నవంబరు 27—

[ఐరిష్ రిపబ్లిక్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాలను గురించి, ఇండియా రాజ్యాంగపరిషత్తులో ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ప్రకటన సారం నిన్ననే "ఆంధ్రపత్రిక" సంగ్రహంగా ప్రకటించింది. ఆ ప్రకటన పాఠాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

నిన్న రాజ్యాంగపరిషత్తులో ప్రధాని పండిట్ నెహ్రూ ఇలా ఒక ప్రకటన చేశారు:—

"కామన్‌వెల్తు రాజ్యాలతో ఐర్లెండ్ సంబంధ బాంధవ్యాలకు సంబంధించి ఐర్లెండ్ ఒక ముఖ్య నిర్ణయం జరిగినసంగతి ఈ సభాసభ్యులకు విశదమే. నవంబరు 17 వ తేదీన ఐర్లెండ్ రిపబ్లిక్ బిల్లును ఐరిష్ పార్లమెంటు తొలిసారి ఆమోదించింది. నవంబరు 24 వ తేదీన మలిసారికూడా ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించింది.

"ఐర్లెండుకు, కామన్‌వెల్తు రాజ్యాలకు మధ్య వున్న సన్నిహిత సంబంధబాంధవ్యాల దృష్ట్యా, ఆ బిల్లును ఐరిష్ పార్లమెంట్ ఆమోదించడంవల్ల సంభవించగల ఫలితాలను వివరించడం మంచిదని భావించబడింది ఈ విషయమై ఐర్లెండ్, బ్రిటిష్ ప్రభుత్వాలతో ఇండియా ప్రభుత్వం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది ప్రస్తుత పరిస్థితిని, ఈ బిల్లును ఐరిష్ పార్లమెంటు ఆమోదించడంవల్ల ఎలాంటి పరిణామాలు సంభవించగలవని వారు భావిస్తున్నారో వాటినికూడా ఐర్లెండ్ బ్రిటిష్ ప్రభుత్వాలు రెండూ ఇండియాకు తెలియజేసినవి ఈ విషయాన్ని గురించి తమ పార్లమెంటులో వివిధ సభ్యుల ప్రసంగాల పాఠాన్నికూడా ఈ రెండు ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వానికి పంపినవి.

ఈ బిల్లును ఐర్లెండు పార్లమెంట్ తుది సారి ఆమోదించడంతో ఐర్లెండ్‌లోని ఇండియా పౌరుల ప్రతిపత్తి, ఇండియాలోని ఐర్లెండ్ పౌరుల ప్రతిపత్తి కూడా మారిపోగలదు కనుక, ఈ విషయాన్ని వివరంగా తెలుసుకోవాలని ఇండియా ప్రభుత్వం వాంఛించడం సహజం."

అంతట నవంబరు 24 వ తేదీన ఐరిష్ రిపబ్లిక్ బిల్లుపై ఐర్లెండ్ పార్లమెంటులో క్లాజువారీ చర్చ జరుగుతున్నప్పుడు ఐరిష్ ప్రధాని కాస్టెల్లో చేసిన ప్రసంగంలోని ఈ దిగువ భాగాలను పండిట్ నెహ్రూ చదివారు.

"........ప్రస్తుతం కామన్‌వెల్తు సంబంధం ద్వారా కామన్‌వెల్తు ప్రజలకు ఐర్లెండులోవున్న అధికారాలతో సమానంగా వుండగల అధికారాలు వారికి లభించేవిధంగా బిల్లులో కొత్తక్లాజు చేర్చబడుతుంది. బ్రిటన్‌లోను, కామన్‌వెల్తు దేశాలలోను వున్న మన స్నేహితులకు ఒక్క సంగతి చెప్పదలిచాను. ఈ బిల్లు ఆమోదించబడిన పిమ్మట వారు కోరినట్లయితే, పౌరసత్వాలు, సౌకర్యాల మార్పు: (ఐరిష్ ప్రజలకు కామన్‌వెల్తు దేశాలతోను, కామన్వెల్తు దేశాల ప్రజలకు ఐర్లెండులోను సమానాధికారాలు) మేము సంసిద్ధంగావున్నాము విదేశవ్యవహారాల చట్టం రద్దుకాగానే కామన్‌వెల్తు దేశాలను విదేశాలుగానూ వాటి పౌరులను విదేశీయులుగాను భావించాలని ఐర్లెండ్ ప్రస్తుతం భావించడంలేదు. బ్రిటిష్ కామన్‌వెల్తులో ఐర్లెండ్ సభ్యత్వం కలిగి వుండకపోయినప్పటికీ చిరకాలంగా వస్తున్న సంబంధబాంధవ్యాలవల్ల మాత్రమేగాక, అనాదినుంచి సాంస్కృతిక, వాణిజ్య సంబంధ బాంధవ్యాలద్వారా బ్రిటిష్ కామన్‌వెల్తు దేశాల ప్రజలతో ఏర్పడివున్న స్నేహపూర్వక సంబంధాలను అదినుంచి ఐర్లెండ్ ప్రభుత్వం గుర్తిస్తునే వున్నది.

"పౌరసత్వాలను, సౌకర్యాలను కామన్‌వెల్తు దేశాలతోను మార్చుకోవడం, వాటితో సన్నిహిత సంబంధాలను వృద్ధి చేసుకోవడం ఐర్లెండ్ లక్ష్యం. ఐర్లెండును బ్రిటన్, కామన్‌వెల్తు దేశాలు విదేశ రాజ్యంగా పరిగణించాలన్న వాదనను త్రోసిపుచ్చి రాజ్యాంగ చట్టరీత్యా ఈ దేశాలతో సన్నిహిత సంబంధాలను కల్పించుకోవడమే మా ఆశయం.

"ఈ బిల్లును ఐర్లెండ్ పార్లమెంటు ఆమోదించినంత మాత్రంచేత, కామన్‌వెల్తు దేశాలు ఐర్లెండ్‌ను విదేశంగా పరిగణించరాదని మేము మందరం—అనగా కామన్‌వెల్తు దేశాలు, ఐర్లెండు కూడా—నిర్ణయించుకున్నాము అంతేకాదు పౌరస్వత్వాలను వాణిజ్య హక్కులను ఒక దేశంతో మరొక దేశం ఎలాగ కామన్‌వెల్తు దేశాలతో ఐర్లెండ్ మార్చుకోవాలనికూడా నిర్ణయించుకున్నాము అందుచేత ఇంతవరకు కామన్‌వెల్తు దేశాల పౌరులు అనుభవిస్తున్న హక్కులు లవలేశంగానైనా మారబోవు సరికదా వివాదానికి అవకాశమిచ్చే అనేక చిక్కులుకూడా తొలగిపోగలవు.

"ఈ సంబంధ బాంధవ్యాలు సుహృద్భావం, పరస్పరసహకారాలతో మరింత దృఢతరం కాగలవని మనం ఆశించవచ్చు........"

తదనంతరం నవంబరు 25 వ తేదీన బ్రిటిష్ పార్లమెంటులో ఐరిష్ రిపబ్లిక్ బిల్లును గురించి మాట్లాడుతూ ప్రధాని అట్లీ చేసిన ఉపన్యాసం నుంచి ఈ దిగువ భాగాన్ని పండిట్ నెహ్రూ చదివారు:

"....1937 లో ఐర్లెండు కొత్త రాజ్యాంగాన్ని తయారుచేసుకున్నది దానిలో బ్రిటిష్ రాజుకు ఎలాంటి ప్రమేయంలేదు 1936 లో ఐర్లెండు విదేశవ్యవహారాల చట్టాన్ని ఒకదాన్ని తయారుచేసుకున్నది. దానిలో ఐర్లెండు విదేశ వ్యవహారాలకు సంబంధించిన కొన్ని విషయాలలో ఐర్లెండు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సలహాకు అనుగుణంగా వ్యవహరించేందుకు బ్రిటిష్ రాజుకు కొంత అధికారమివ్వబడింది. కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలెండు, దక్షిణాఫ్రికా ప్రభుత్వాలతో సంప్రదించిన పిమ్మట కొత్తరాజ్యాంగ చట్టంవల్ల కామన్‌వెల్తు సభ్యత్వం దానికి తొలగిపోయినట్లు బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లు 1937 డిసెంబర్‌లో ఐర్లెండ్ ప్రభుత్వానికి బ్రిటిష్ ప్రభుత్వం తెలియజేసింది. గత సెప్టెంబరు 17 వ తేదీన ఐర్లెండ్ విదేశ వ్యవహారాల చట్టాన్ని రద్దుచేయడానికి ఐరిష్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు ఐరిష్ ప్రధాని కాస్టెల్లో ప్రకటించారు. తరువాత తన అభిప్రాయాన్ని ఆయన ధృవపరిచారు.

"ఈ చట్టాన్ని రద్దుచేయడంవల్ల సంభవించగల పరిణామాలను గురించి ఐరిష్ మంత్రులతో తాను జరిపిన చర్చలను వివరిస్తూ మిస్టర్ అట్లీ ఇంకా ఇలా అన్నారు:

"....ఈ చర్చల ఫలితంగా ఐరిష్ రిపబ్లిక్ ఏర్పాటుచేసినపుడు దానితో బ్రిటన్‌కు వుండదగు సంబంధ బాంధవ్యాలను గురించి బ్రిటిష్ ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించగలిగింది

"ఐరిష్ ప్రధాని చెప్పినట్లుగా అప్పుడు కామన్‌వెల్తులో ఐర్లెండుకు సభ్యత్వం వుండబోదని బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించింది. అయితే, ఐర్లెండుకు, కామన్‌వెల్తు దేశాలకు ప్రత్యేకమయిన సన్నిహిత సంబంధం కలదని ఐర్లెండ్ ప్రభుత్వం గుర్తించింది దాన్ని దృఢతరం చేసుకోవాలని ఆశిస్తున్నది. అందరికీ లాభకరం కాగల విధంగా అనాదినుంచి కామన్‌వెల్తు దేశాలమధ్య పాతుకొనిపోయివున్న పరస్పర, వాణిజ్య, సాంస్కృతిక సంబంధ బాంధవ్యాలతో ఈ ప్రత్యేక సన్నిహితత్వం ఇంత కాలంగా వృద్ధిపొందింది. ఈ సన్నిహితత్వాన్ని దృఢతరం చేసుకోవాలని ఐరిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లే బ్రిటన్‌కూడా భావిస్తున్నది

"అందుచేత, ఐరిష్ రిపబ్లిక్ బిల్లును ఐరిష్ పార్లమెంట్ ఆమోదించినంత మాత్రంచేత ఐర్లెండ్‌ను విదేశరాజ్యంగా, ఐరిష్‌ప్రజలను విదేశీయులుగా బ్రిటిష్ ప్రభుత్వం పరిగణించబోదు. కామన్‌వెల్తులోని ఇతరరాజ్యాలు కూడా ఈ విషయమై తమ విధానాన్ని వివరిస్తూ త్వరలోనే ప్రకటన చేయగలవని తెలుస్తున్నది. బ్రిటన్‌లోని ఐరిష్ ప్రజలకు సంబంధించినంతవరకు వారి పౌరసత్వం 1948 నాటి బ్రిటిష్ జాతీయ పౌరసత్వ శాసనంపైనే ఆధారపడివుంటుంది. ఐర్లెండ్‌లో వుండే కామన్‌వెల్తు దేశాల పౌరులకు వుండగల అధికారాలను పేర్కొంటూ తదితర కామన్‌వెల్తు దేశాలతోపాటుగా ఐర్లెండ్ కూడా ఒక ఒప్పందాన్ని ప్రతిపాదించగలదు.."

తదనంతరం పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:—

"ఐరిష్ పార్లమెంట్‌లో ఐరిష్ ప్రధాని

(మిగతా 5 వ పేజీలో)

తారాబలం-చంద్రబలం

[నవంబరు 28 వ తేదీ ఆదివారంనుంచి డిసెంబర్ 4 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి:

మేషంలో రాహువు, సింహంలో శని, తులలో శుక్ర కేతువులు. వృశ్చికంలో సూర్య బుధులు. ధనుస్సులో కుజ గురువులు. తులా వృశ్చిక ధను స్మకరాలలో చంద్రుడు.

బంగారుధర ఈ వారం ఆరంభంలో కన్యా క్రమంగా 80.1 లలో మందకొడిగా కనుపిస్తుంది. ఈ వారంలో తిరిగి పెద్దరేటు అయ్యే అవకాశాలు లేవు.

వేరుశనగనూనె, నువ్వుల ధరలు రేటులో నిలకడ.

పసుపు కొంచెం గిరాకీ అయి తిరిగి తగ్గుతుంది.

మేషం [అశ్వని, భరణి, కృత్తిక. 1 వ పాదం]

ఈ వారంలో వ్యవహారపు చిక్కులు యెక్కువగా కనబడుతవి. శరీరారోగ్యం సరిగా ఉండదు. ఇంతకుముందు ఒకవిధంగా పరిష్కారానికి వచ్చేటట్లు కనబడిన పనులుకూడా తిరిగి పేచీలలో పడుతవి. ఈ సమయంలో మీ వృత్తి, వ్యాపారాలలో క్రొత్త మనుష్యులు వచ్చి చేరే సూచన ఉన్నా, నెరవేరటం కష్టం. మీ ప్రయాణాలు సుఖంగా నెరవేరవు వెళ్ళిన పనులు నెరవేరవు. స్త్రీలవల్ల సుఖం ఉండదు సరికదా, ఆ మూలంగా కలిగే చికాకులవల్ల మీరు యే పనులనున్ను ఉత్సాహంతో చేయలేకుండా ఉంటారు. మీకు రావలసిన డబ్బుకోసం కలతలు పడవలసి వస్తుంది. సాంఘిక కార్యాలలో కలహాలు రేగుతవి. గౌరవ స్థానాల కోసం పెనుగులాడటానికి యిది కాలంకాదు. 2, 3 లలో ధనలాభం, వృత్తిలో శుభవార్త, విజయం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి. మృగశిర 1, 2 పా.]

ఈ వారం మీ వృత్తి. ఉద్యోగ కార్యాలలో అంత ఉత్సాహకరంగా కనబడకపోవచ్చు. కాని, అంతమాత్రంచేత నిరుత్సాహపడి ఊరుకోనవసరం లేదు. త్రిప్పట యెక్కువ. దానితో పాటు వృథా ధనవ్యయమున్ను అయి తీరుతుంది దేహసౌఖ్యం సరిగా ఉండదు. పెద్ద అనారోగ్యాలు రావు. ఆరోగ్యం స్వల్పంగా చెడుతుంది. ఇతర గ్రహాలనుంచి ధనలాభం వస్తుంది. సాధ్యమయినంతవరకు మనస్సుకు యెక్కువభారం కలిగించే పనులు పైపెట్టుకోనవద్దు డబ్బు విషయములో కష్టం యెక్కువ. వివాహాది శుభకార్య ప్రయత్నాలు ఒక విఘ్నయూనికనవని అయ్యేవే. స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలు. ఇంకపైగైరా శక్తి. లేక కొనే ఆలోచనలు కొనసాగవు. ఒక అప్పునితో ఎడబాటు కలుగుతుంది 28, 29 లలో పోకర్యం. గుండెలలో అనారోగ్యం. మొండితగాదా.

మిథునం [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

మీరు పట్టుదల విడువకుండా వ్యవహారాలను. ఉద్యోగవ్యాపార కార్యకలాపాలను ముందుకు సాగించండి; లాభించి తీరుతుంది. మధ్యలో మీకోటివారు కొందరు మీకు హాయంతక విఘ్నాలు కలిగించవచ్చు. అయినా మీరు శాంతంతో మీ పనులను సాగించండి. బంధుమిత్రుల మూలంగా యీ వారంలో విశేషంగా డబ్బుఖర్చు తగులుతుంది. అధికారులవద్ద మీకు సాగించే వృత్తి ప్రయత్నాలకు యీవారం అంత ప్రోత్సాహకరంగా కనబడదు; కాని, పై 1, 2 వారాలు మందివే, పిల్లల ఆరోగ్యం బాగుండదు. గనుక జాగ్రత్త! ఇతరులతో వాయిదాగా సాగించే ధనాదాయ ప్రయత్నాలలో కలహాలు రేగుతవి. అయితే, మీ స్థితికి భంగంరాదు. గౌరవప్రదం దొరుకుతుంది 3, 4 లలో కుటుంబంలో శుభ సంతోషాలు; స్వల్ప అనారోగ్యం, దొంగతనం జరిగే సూచనఉంది. హుషారుగా ఉంటండి.

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష.]

మనుష్యుడు చేసే ప్రయత్నాలకు దైవ సహాయంకూడా ఉండేనే అవి నెరవేరుతవన్న మాట ఈవారం మీకు అనుభవపూర్వకంగా తెలుస్తుంది. ఎంతశ్రమపడినా డబ్బుకష్టం తొలగదు. ఇంతేగాకుండా, చేసే ప్రయత్నాలు అందివచ్చినట్లే కనబడుతవి. ఎక్కడికానానికి ఊరికే తేలిపోతవి యింపువల్ల మరి బేజారుగా ఉంటుంది. స్నేహితులవల్ల న్యాయం కలుగుతుందని యెవరు మాతవర్గు సహాయం చేస్తారని చెబుతారేకాని వారివలన యేమి మీరు చూడుకొంటారు. మీకు కొంచెమైనా సహాయపడరు నగలు, వస్త్రాలు కొనే టప్పుడు వీలయినంత హుషారుగా చూడుకొనండి. వృత్తి ఉద్యోగాలలో ప్రతికూలత యెక్కువ. రావలసిన వృద్ధికి భంగం 30, 1 లలో అధికారులవద్దనుంచి అనుకూలవార్త, బంధుగౌరవం.

సింహం [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

మనుష్యుడు విశ్రాంతిలేకుండా ఆలోచనా భరంగాలు పరిశ్రమించి అలసిపోతాడు కాని, ఏ పనీ కార్యరూపం పొందదు దీనికి కారణం అస్థైర్యమే. అందువల్లనే యీవారం వ్యాపార ఉద్యోగాలు ఎడుగూ పొడుగూ లేకుండా సాగటం జరుగుతుంది. రావలసిన డబ్బు ఏకాలంలో దొరకదు. ఈ సమయంలోనే కొన్ని అప్పుచేసిన ఋణ. సంతోష కార్యాలు కూడిరావటంవల్ల చెల్లుబాటుకి వీలు లేనంత శ్రమగా ఉంటుంది. ఆడంబరాలకోసం విశేషంగా డబ్బుఖర్చుపుతుంది స్థిరాస్తి. విలువైన వస్తువుల కొనటం జరుగుతుంది. భార్య ఆరోగ్యం బాగుండదు. వారం మొదట విలాసానందాలు యెక్కువ. 29, 30 లలో బంధువులయిండ్లకు ప్రయాణాలు, అకాలభోజనం, అశాంతి.

కన్య [ఉత్తర 2, 3, 4, పా. హస్త. చిత్త 1, 2, పా.]

ప్రస్తుతం గ్రహబలం చాలా ప్రతికూలంగా ఉన్నదనే చెప్పవచ్చు. లోగడ లాభిస్తవనే ఆశతో, ఉత్సాహంతో చేసిన పనులలో ప్రతికూలత యెక్కువగా కనబడుతుంది. పోనీ, కొత్త ప్రయత్నాలేవయినా సాగిద్దామంటే అదీ ముందుకు సాగదు ఒక స్నేహితుడు మీకు సహాయుండేటట్లు కనబడినా, మీ వంచిన్నందుకోసం ఒకరు ఆ మిత్రుని సహాయం మీకు అందకుండా చేస్తారు. ఈ వారంలో మీరు మీ ఆరోగ్యం జాగ్రత్తగా చూడుకొనండి. శ్రమకరమయిన ప్రయాణాలు చేస్తారు. తద్వారా వ్యాపారంతంటి పనులు యీవారం పైన పెట్టకోవద్దు. జరిగ టానికి సిద్ధమయిన శుభకార్య ప్రయత్నాలలో తిరిగి ఆలస్యం యేర్పడుతుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత ఉండదు. 2, 3, 4 లలో ధనలాభం, భోజనసౌఖ్యం, మిత్రులతో కలహాలు.

తుల [చిత్త 3, 4 పా. స్వాతి. విశాఖ. 1, 2, 3 పా.]

ఈ వారం యోగదాయకంగా కనబడుతుంది మీ ఆరోగ్యం సరిగా కాపాడుకొనండి. వృత్తి, ఉద్యోగాలలో మిత్రుల సహాయంవల్ల తగినంత ప్రోత్సాహకరంగా ఉంటుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకొన్నదానికన్నా యెక్కువ లాభకరంగా ఉంటుంది. స్థిరాస్తికాని విలువయిన వస్తువులుకాని కొనటానికి యీవారం చాలా అనుకూలంగా ఉంది. మాంప్రయాణాలు ప్రస్తుతం జరక్కపోయినా, యీ ప్రయత్నాలు రాబోయే 10, 15 రోజులలో నెరవేరుతవి. కుటుంబ శుభ కార్యాలు నెరవేరే అవకాశాలు బాగా ఉన్నవి అధికారుల అనుకూలత కలుగుతుంది. ఉత్తమ స్థితిలో ఉన్న ఒక సద్గుణమనుష్యుని సహాయం లభిస్తుంది దానితో మీ జీవితంలో ముఖ్యమయిన మంచి మార్పు వస్తుంది. 1, 2, 3 లలో ప్రయాణాలు, ధనలాభం, అధికారులవల్ల కార్యసిద్ధి.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ. జ్యేష్ఠ.]

గతించిపోయిన దానిని గురించి విచారించి లాభం లేదు. కాని, ఇకముందు చేయవలసిన కార్యకలాపాలు గురించి యోచించండి డబ్బు విషయంలో కావలసిన ఆత్మీయులలోనే కలహాలు యేర్పడుతవి. మీ ప్రయత్నాలలో కూడా ఉన్నవారే మీకు చెడ్డపేరు తేవటానికి ప్రయత్నించేస్తారు. ఈ సందర్భంలో మీ చేతినుంచి మితిమీరి డబ్బు ఖర్చు కాకుండా చూడుకొనండి. శత్రుబాధ యెక్కువ. కోపం పెరుగుతుంది. కాని, తొందరపడి ఎవరితోనూ అనవద్దు స్త్రీల ఆరోగ్యం బాగుండదు ఈ వారంలో మీ ఆరోగ్యమున్నూ మధ్యమంగా ఉంటుంది శుభకార్య ప్రయత్నాలు ఎటూ తేలవు ఉపకారమునే పేరున పెట్టినాకేరీ యెక్కువ 2, 3, 4 లలో కష్టంతో ధనలాభం; కలహప్రసంగాలు; అనారోగ్యం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.]

మీరు కొంచెం స్థిమితంగా ఉండటం చూచి మిత్రులు మీ అండకు చేరుతారు తీరికలేని పనులు, స్థిమితంలేని ఆలోచనలు, మిమ్ములను ఇంతకు ముందు వేధిస్తున్న సమస్యలు తీరిపోయిన అనుకుంటున్న ఈసమయంలో క్రొత్తచిక్కు తలవస్తుంది ఇంతేకాక బంధువులవలన సృష్టరాలు వస్తవి. వృత్తి వ్యాపారాలలో అనుకూలత ఉంటుంది. ఆదాయం పెద్దగా పెరగదు. కాని ప్రతిబంధకాలు తొలగుతవి. కుటుంబంలో ఆనందం అభివృద్ధి అవుతుంది. సాధ్యమయినంతవరకు రాజకీయ వ్యవహారాలలో పొరపాట్లు రాకుండా చూడుకోవటండి. బంధుమిత్రులలో కొందరు మిమ్ములను గౌరవిస్తారు. వస్త్రాలంకార ప్రాప్తి. వారాంతంలో కార్యసిద్ధి. అకస్మాత్తుగా ఆశ్చర్యకరమయిన సంఘటనలు జరుగుతవి 2, 3 లలో వాద్యశబ్ద శ్రమ అధికం, కార్యసిద్ధి, ధనప్రాప్తి

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం ధనిష్ఠ 1, 2, పా.]

వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన ఆలోచనలు మిమ్ములను కలవరపెట్టగల అవకాశాలున్నవి. అయితే యధార్థమయిన కారణం మాత్రం కనుపించదు. మీ ఆదాయం లోపంకాదు. త్రిప్పట. సంచారం అధికం. పెద్దపనులు ఈ వారంలో సాగవు కాని.అంతమాత్రాన నిరుత్సాహపడవద్దు కొంచెం విరామంగా పరిస్తవి. గృహసంబంధమయిన కల్లోలాలు తగ్గిపోతవి భార్య ఆరోగ్యం అంతగా బాగుండదు. మాతృవర్గమునకు సంబంధించిన బంధువులకు ఇబ్బందులు వచ్చినట్లు తెలుస్తుంది ధనం ఇతరులకు ఇవ్వటం, పుస్తకాలు కొనటం మొదలయిన విషయాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. 28 29 లలో అపవాదులు, దేహశ్రమ, కళత్ర అనారోగ్యం.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

గ్రహస్థితి అనుకూలంగా ఉంది. కుటుంబంలో ఉత్తమకాలం. ఆదాయం పెరగడం. దాని మూలంగా అనేక పనులలో ప్రవేశించి గౌరవప్రదంగా కార్యం జరిగించడం మొదలయిన శుభసూచనలు ఉన్నవి. ఇతరులకు సలహాలు చెప్పడంవల్ల మీకీర్తి పెరుగుతుంది. ధనవిషయంలో ఇంతకుముందున్న చిక్కులు తొలగిపోతవి. ధర్మకార్యాలు చేస్తారు కాని, అవసరంగా జరుగుతవి ప్రయాణాలు సుఖంగా జరగవు. సోదరులు మొదలయినవారితో కలహాలు వసవి, దూరగ్రామంనుంచి తెలియవాల్సలమూలంగా పెద్ద మార్పులు ఏమీ ఉండవు. అగ్ని కార్యప్రయత్నాలు జరుగగలవు పిల్లల ఆరోగ్యంగురించి జాగ్రత్తగా ఉండండి. 30, 1 లలో స్వల్ప కలహాలు, అనారోగ్యం, వ్యాపారంలో లాభం.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర. రేవతి.]

గౌరవం ప్రధానంగా పెట్టుకుని వ్యవహరించకపోవడంవల్ల అనవసరమయిన ఇబ్బందులు కొన్ని పైన పెట్టుకోవలసివస్తుంది. ఉద్దేశ్యపూర్వకంగా వ్యక్తులు మిమ్ములను గురించి దెబ్బప్రచారం చేయటానికి యత్నించినా గ్రహస్థితి అనుకూలంగా ఉండటంవలన మీస్థితికి భంగంరాదు. ధనవిషయంలో సాధారణం; వృత్తిలో అనుకూలత, సాటివారివలన ఆదాయం లభిస్తుంది. కార్యభారం చాలావరకు తగ్గించుకుంటారు. వినోదాలు మొదలయిన విషయాలలో ఖర్చులు అధికం, మిత్రులాభం. ముందుముందు లాభించగల క్రొత్తపనులు ఆరంభిస్తారు. గణితం, యంత్రాలు మొదలయినవాటికి సంబంధించినపనులు చేయువారు సాహసాన్ని రాకుండా మానుకొనటం మంచిది సాహసం పనికిరాదు. 2 3 4 లలో గౌరవప్రాప్తి, అధికారులతో పరిచయం, వృత్తి వ్యాపారములందు ప్రోత్సాహం.

—నామాని సుబ్బరాయశాస్త్రి.
నెం. 147, మింట్‌స్ట్రీట్, మద్రాసు 1.

For Freshness-For Fragrance !!
ఉత్సాహానికి, పరిమళానికి యెన్నదగిన గంధపు సబ్బులోని స్వచ్ఛమైన చందన తైలం పరిమళం మీకు ఆనందం కలిగించగలదు చర్మ దనాన్ని, హాయిని, వర్చస్సు ప్రసాదించే యెశ్వంత్ శాండల్ మీకు తగిన టాయిలెట్ సబ్బు.

Yeshvant SANDAL SOAP
YESHVANT SOAPS & CHEMICALS LIMITED BANGALORE CITY.
A.R.CASIKAR & COMPANY
39, THAMBU CHETTY STREET
MADRAS. 1.

ఈ క్రింది రకాల కాగితాలను ఒసగగలుగుతున్నందుకు మేము ఆనందిస్తున్నాము:

1. నార్వేజియన్ వైట్ మాసిఫోర్డ్: 23×36"
2. మెకానికల్ ప్రింటింగ్: 30×40×48 పౌనులు; 26×40×42 ,,
3. స్వీడిష్ వైట్ బ్యాంక్: 18×23×13 ,,
4. యు. ఎస్. ఎ. మేప్ కలర్డ్ కార్డ్: 22½×28½×90 ,, 500 షీట్లు
5. నార్వేజియన్ బ్యాంక్ పేపర్: 17×27×13½ పౌనులు
6. ఎం. ఎఫ్. పుల్లీ బ్లీచ్డ్ వైట్ టిస్యూ: 20×30×8 ,,
7. న్యూస్ ప్రింట్ అన్ని సైజులలో.
8. లెడ్జర్ పేపర్ అన్ని సైజులలో.
9. ఎం. జి. వైట్ పోస్టర్ అండ్ టీ పోస్టర్ పేపర్సు!

మీకు ఏ ఇతర రకాలు కావలసివచ్చినా మాకు వ్రాయవచ్చును
మద్రాసు పేపర్ మార్కెటింగ్ కంపెనీ,
281, లింగచెట్టి స్ట్రీట్ — మద్రాసు 1.
టెలిగ్రాములు: "ASSETS" టెలిఫోన్: 3672.

Lovely Jewels at Low Cost!



ARGO Jewellery
19, INDIAN LIFE BLDG, CARNAC ROAD., BOMBAY 2.

సుకుమార రసాయనం.
మలబద్ధమునురూపుమాపిసుఖవిరేచనమును చేయును. మలేరియా, చోదజ్వరములు దరిజేరవు. శారీరమానసికానందము కలుగును.
శాంపిలు ప్యాకెట్టు 0-2-6 డజను సీసా 1-8-0
8 తులములసీసా 1కి 1 4 0 ప్రతిషాపులో దొరకును.
మార్తాండ ఆయుర్వేద ఫార్మసి-రాజమండ్రి.

రు. 1000 లు బహుమానము
అసాధ్య కుష్ఠు రోగ సంహారిణి
గుణములేదని ఋజువు చేయువారికి
18 కష్టములు, బొల్లి మొదలగు సమస్త మేహ, చర్మ, ఎలర్జీ వ్యాధులు గ్యారంటీగా బాగుచేయబడును. వివరములకు కేటలాగుకు వ్రాయుడు.
జయరామ్ అండ్ కో., (రిజిష్టర్డు)
పసలపూడి - - - రామచంద్రపురం తాలూకా - - - తూర్పు గోదావరిజిల్లా.

ఆ దగ్గుని అరికట్టండి
గ్లైకోడిన్ టెర్ప్-వసాకా వాడి



... తయారుచేయబడినది.

నాన్‌కింగ్‌పై పురోగతికి కమ్యూనిస్టుల కొత్తయత్నం

మార్షల్ చాంగ్ రాజధానికి 100 మైళ్లలోని పెంగ్‌పూపట్టణానికిముప్పు

అంతిమప్రతిఘటనకు వీలుగా నాన్‌కింగ్ నలుగడల ప్రభుత్వ సేనలచే రక్షణశ్రేణుల నిర్మాణం

నాన్‌కింగ్, నవంబర్ 27—

మూడు వారాలపాటు ఎటూ తేలని యుద్ధాలకు కేంద్రమైన సుచౌ నగరాన్ని ఉభయ పార్శ్వాలలోను విదర్చుకొని చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు నేడు నాన్‌కింగ్‌కు ఉత్తరదిశను 100 మైళ్ళ దూరంలోని పెంగ్‌పూ పట్టణానికి ప్రమాదం సంఘటిస్తున్నాయి.

నాన్‌కింగ్‌కు పోయే మార్గంలోగల ప్రభుత్వ స్థావరాలపై కమ్యూనిస్టు బలాలు తమ ముట్టడులను తీవ్రం చెయ్యడంతో, మధ్య చైనాయుద్ధం వచ్చే కొలది రోజులలోను మిన్నుముట్టగలదని చెప్పవచ్చు.

కమ్యూనిస్టు సైన్యాలు యాంగ్‌ట్సీనదిమీదుగా దక్షిణదిశనుండి నాన్‌కింగ్‌పై విరుచుకుపడేటంతలో తుదివరకు ప్రతిఘటించడంకోసం జనరల్ లిటీన్ హిసియా నాయకత్వంలో రెండు ప్రభుత్వసైన్యాలు నాన్‌కింగ్‌చుట్టూ రక్షణలను ఏర్పాటు చేసుకొంటున్నవని తెలుస్తున్నది.

పెంగ్‌పూ పట్టణానికి ఉత్తరంగా మరి నూరు మైళ్ళదూరంలోనే సుచౌ వున్నది.

సుచౌ, పెంగ్‌పూల మధ్యనున్న సుషీన్‌లింగ్ పీఠదగ్గర 40 మైళ్ళ రంగంలో తీవ్రపోరాటం జరుగుతున్నదని చైనీస్ ప్రభుత్వవర్గాలవారు అనగా కమ్యూనిస్టు సేనాని జనరల్ చెన్‌యీ నాయకత్వంలో ప్రధాన కమ్యూనిస్టు సైన్యం సుషీన్‌దాటి ఉత్తర అన్వీరాష్ట్రంలో ప్రవేశిస్తున్నదని స్వతంత్రవర్గాలవారు అన్నారు.

రాజధానీ నగరం నాన్‌కింగ్‌పై దగ్గరత్రోవను విరుచుకుపడుతున్న జనరల్ చెన్‌యీ బలాలకు సహాయంగా సుచౌకు తూర్పున గ్రాండ్‌కెనాల్ రంగంనుండి ఒక కమ్యూనిస్టు సైన్యదళం దక్షిణదిశనున్న హ్యూవింగ్ వైపుగా పురోగమించింది.

హ్యూవింగ్, లింగ్‌పికి వాయవ్యంగా 80 మైళ్ళ దూరంలో వుంది.

సుచౌకు పశ్చిమంగావున్న టాంగ్‌షాన్‌కు, సుషీన్‌కు మధ్య మరొక చైనీస్ కమ్యూనిస్టుదళం ముందుకు నడుస్తున్నది.

సుచౌ రంగంలో కమ్యూనిస్టుల నష్టం

సుచౌదగ్గర కమ్యూనిస్టులచే చుట్టుముట్టబడిన ప్రభుత్వ సైన్యాలకోసంజావున్న రాయిటర్ విలేఖరి విలియం వారకొ నేడు ఒక వార్తనుపంపిస్తూ, చాంగ్‌కై-షేక్ సేనాను ఇప్పటికీ విజయం తమదే కాగలదని విశ్వసిస్తున్నారన్నాడు.

చైనీస్ ప్రభుత్వ సైనికశాఖ ప్రధానోద్యోగి మేజర్ జనరల్ చాంగ్ యూపిన్ నేడు ఒక ప్రకటనచేస్తూ, సుచౌదగ్గర జరిగిన భీషణ యుద్ధాలలో 2,38,000 మంది కమ్యూనిస్టులు హతులైగాని, గాయపడిగాని వుండవచ్చునని ప్రభుత్వ సైనికులు 96,000 మంది నష్టపడ్డారనీ అన్నాడు.

ఒకేసారి ఉవ్వెత్తుగావచ్చి విజృంభించే ఎత్తులనే తమ ముట్టడులలో అనుసరిస్తూ, కమ్యూనిస్టులు వందలు, వేలుగా నష్టపడుతున్నారని, ఇప్పటికి సుచౌ వెలుపల యుద్ధం రేగుతూనేవున్నదని ఇతడు అన్నాడు.

చైనా ఈశాన్య భాగంలోని షాంటుంగ్ కోస్తాలో ప్రభుత్వం నౌకలు కమ్యూనిస్టులకు చెందిన 80 నావలను ధ్వంసం చేసినవని షాంఘైనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

ఉత్తర చైనా నుంచి నేడు మరి 232 మంది విదేశీయులు ఒక అమెరికన్ నౌకపై నేటి ఉదయం షాంఘైకు బయలుదేరి వెళ్లారు. వీరిలో ఏడుగురు బ్రిటిషువారు.

టోజో ఉరితీత

ముందు వారంవరకు వాయిదాపడిందట

అస్థికలను ముద్దాయిల కుటుంబాలకు ఇప్పించవలసిందని ప్రజల విజ్ఞాపన

టోకియో, నవంబర్ 28—

యుద్ధకాలంలో జపాను ప్రధాని హిడేకి టోజో మున్నగు ఏడుగురు యుద్ధనేరస్తుల ఉరితీత నేటి రాత్రి జరగవలసివున్నదిగాని, బహుశా ముందు వారంవరకు ఇది జరగదని ఇక్కడి సుగామో జెయిలు అధికారులు నేడన్నారు.

ఉరితీతలను మిత్రరాజ్య సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ డగ్లస్ మెకార్థర్ ధ్రువపరచిన సంగతి యుద్ధఖైదీలలో కొందరికి తెల్పబడలేదు. అంతేకాక, ఉరితీతగురించి 24 గంటల ముందే శిక్షితులకు తెల్పడం ఆచారం. ఇదికూడా జరగలేదు.

ఉరితీతలనుగురించి అమెరికన్ అధికారవర్గాలవారు ఏ సమాధానాల్ని తెల్పక ఉరితీతలు ముగిసేవరకు ఎట్టి ప్రకటన వెలువడదన్నారు.

చితాభస్మానికి విజ్ఞాపన

ఉరితీయబడిన టోజో మున్నగువారి చితాభస్మాన్ని వారి కుటుంబాలకు యివ్వవలసిందని ఒక విజ్ఞాపన పత్రంపై సంతకాలు చేసేనిమిత్తం వేల కొలది జపానువారు నేడు టోకియో మధ్య పేటలో చేరారు.

విజ్ఞాపన పత్రంలో ఈ క్రిందివిధంగా తెల్పబడింది:

"ఉరితీతలతో నేరసులను శిక్షించడం పూర్తి కావలసిందేగాని, చితాభస్మాన్ని యివ్వకుండా వారి కుటుంబాలను కూడా శిక్షించరాదు."

టోజో భార్య తన భర్త చితాభస్మాన్ని తన కిప్పించాలసిందని స్వయంగా కోరింది. ఆమె కోర్కెపై టోజో ప్లీడరు జార్జి బ్లెవెట్ నేడు జనరల్ మెకార్థర్‌ను కలుసుకున్నాడు.

జపాన్‌లో అష్టమ అమెరికన్ సైన్యాధ్యక్షుడు మేజర్ జనరల్ వాల్టన్ హెచ్. వాల్కర్ ఉరితీతలు రహస్యంగా జరుగగలవని అన్నాడు.

బెల్జియంలో కొత్త మంత్రివర్గ నిర్మాణం

హెన్రీ స్పాక్ ప్రధానమంత్రిగా ఇంచుమించు పాత మంత్రులే

బ్రస్సెల్స్, నవంబరు 26—

పాల్ హెన్రీ స్పాక్ నేడు కొత్తగా సోషలిస్టు, కాథలిక్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు.

ఈ కొత్తమంత్రివర్గంలో చాలామంది ఇదివరలో స్పాక్ మంత్రివర్గంలోనివారే. అయితే కొద్దిమార్పులు జరిగినవి. మాజీ న్యాయశాఖ మంత్రి పాల్‌స్ట్రూయి ఇద్దరు యుద్ధనేరస్తుల శిక్షలను రద్దుచేసిన ఫలితంగా పార్లమెంటు పక్షాలు తీవ్రంగా విమర్శించడంచేత గత శుక్రవారం మాజీ మంత్రివర్గం రాజీనామా యివ్వడం జరిగింది.

నూతన మంత్రివర్గంలో హెన్రీ స్పాక్ తిరిగి విదేశాంగమంత్రిత్వాన్ని ఆక్రమించుకున్నాడు.

సయాం మంత్రివర్గంలో కొందరి రాజీనామా

మంత్రివర్గం పునర్నిర్మాణ యత్నాలు

బ్యాంకాక్, నవంబర్ 28—

మంత్రివర్గం పునర్నిర్మాణానికి సౌకర్యం చెయ్యడానికై సయాం మంత్రివర్గానికి చెందిన 15 మంది రాజీనామా ఇచ్చారని నేడు ప్రధానమంత్రి పిబుల్ సోంగ్రాం ప్రకటించాడు.

ఈ పదిహేను మందిలో రక్షణశాఖమంత్రి లెఫ్టినెంట్ జనరల్ బహంగ్ పల్కకోర్ వాకు ప్రముఖ అమెరికాలో వున్న విదేశాంగమంత్రి మేజర్ జనరల్ ప్రిదీదేబ్ వోంగ్స్, ఆర్థిక డిప్యూటీ మంత్రి థోర్ సావనీన్‌లు, ఇంకా ఏడుగురు రాజీనామా యివ్వలేదు.

నూతన మంత్రివర్గం పేర్లను ముందువారంలో ప్రకటించగలవని ప్రధాని సోంగ్రాం అన్నాడు.

రాజపుత్రస్థాన్, సెంట్రల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యుడు స్వామి కుమారానంద్ గురువారంనాడు ఉదయపూర్ చేరగా ఆయనను అజ్మీర్ మేర్వారాను వదిలి పోవలసిందని సెంట్రల్ గవర్నమెంటు ఆజ్ఞాపించినందున అజ్మీర్ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీచేసినట్లు ఉదయపూర్ వార్త.

చైనా కొత్త ప్రధాని సన్‌ఫో

రిపబ్లిక్ స్థాపకుడు సన్‌యెట్‌సేన్ కుమారుడు

నాన్‌కింగ్, నవంబర్ 26—

చైనీస్ రిపబ్లిక్ సంస్థాపకుడు డాక్టర్ సన్‌యెట్‌సేన్ కుమారుడు డాక్టర్ సన్‌ఫో చైనా కొత్త ప్రధానమంత్రిగా నియమింపబడ్డాడు. చైనీస్ లెజిస్లేటివ్ యువాన్ నేటి మధ్యాహ్నం ధ్రువపరిచింది.

డాక్టర్ సన్‌ఫో 1927 లో క్వాంగ్‌టుంగ్ రాష్ట్రీయ ప్రభుత్వానికి అధ్యక్షుడుగా వున్నాడు.

1927 లో చైనా ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా పనిచేశాడు.

1932 లో లెజిస్లేటివ్ బోర్డుకు అధ్యక్షత వహించాడు.

1937 లో జపాన్ చైనాపై దండయాత్ర జరిపినపుడు, విదేశాలకు రాయబారిగా వెళ్ళి నాటి సహాయాన్ని సాధించాడు.

1947 లో చైనా ఉపాధ్యక్షపదవి ఎన్నికలలో ఓడిపోయాడు. లెజిస్లేటివ్‌లో యువాన్ మే నెలలో అధ్యక్షుడుగా నియమింపబడ్డాడు. ఈ పదవికి రాజీనామా ఇచ్చాడన్న వార్తలు ఆ మధ్య వెలువడినవి.

ప్రాగ్‌లో అమెరికన్ గూఢచారికి ఉరిశిక్ష

ప్రాగ్, నవంబర్ 26—

ప్రాగ్‌లో అమెరికన్ గూఢచారిగా పనిచేస్తున్నాడనే నేరాన్ని ఆరోపించి ప్రాగ్ కోర్టువారు మిరోస్లెవ్ చోక్‌కు నేడు ఉరిశిక్ష విధించారు. అమెరికన్ గూఢచారులు కమ్యూనిస్టు మేయరు ఆగస్టిన్ ప్రాముస్‌ను గత మే నెలలో హత్య చేశారని ఆరోపింపబడింది.

కోర్టువారు ఈ కేసు సందర్భంగా మొత్తం ఏనమండుగురికి శిక్ష విధించారు. వీరిలో ఆరుగురు పట్టుబడలేదు.

సింహళంలో భారతీయులకు పౌరసత్వం: నెహ్రూ సూచనలకు సేనానాయకే నిరాకృతి

ఉభయుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రచురణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 26—

సింహళంలోని భారతీయుల పౌరసత్వాలను గురించి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సింహళం ప్రధాని శ్రీ డి. ఎస్. సేనానాయకేకు ఒక లేఖ వ్రాస్తూ, 1947 వ సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీ నాటికి ఏడు సంవత్సరాలకు పూర్వంనుంచీ సింహళంలో నివసించిన భారతీయులకు పౌరసత్వ మివ్వవలసిందని సూచించాడు.

సింహళంలోని భారతీయులు రిజిస్ట్రేషన్‌ద్వారా పౌరసత్వాన్ని పొందడానికి ఆవసరమగు అర్హతల విషయమై పండిట్ నెహ్రూ చేసిన సూచనలన్నింటినీ తాను ఆమోదించజాలనని సింహళం ప్రధాని సమాధాన మిచ్చాడు.

అవివాహితులగు భారతీయులైన పక్షంలో 1946 జనవరి 1 వ తేదీకి 10 సంవత్సరాలకు పూర్వం నుంచీ సింహళంలో నివసించి వుండాలి, వివాహితులైన పక్షంలో ఆ తేదీకి ఏడు సంవత్సరాలకు పూర్వంనుంచీ సింహళంలో నివసించాలని, సింహళ భారతీయుల పౌరసత్వాల బిల్లు నిర్దేశిస్తున్నది.

ఆనువంశికంగా పౌరసత్వం సంక్రమించిన వారికి, రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం పొందిన వారికి — వోటింగ్ హక్కులు, పదవీ నిర్వహణకు వలయు అర్హతల విషయంలో పరిపాలనారీత్యాగానీ, శాసనరీత్యాగానీ ఎట్టి విచక్షణ చెయ్యబడబోదని హామీ నివ్వవలసిందిగా పండిట్ నెహ్రూ సింహళం ప్రభుత్వాన్ని కోరాడు.

రిజిస్ట్రేషన్‌ద్వారా పౌరసత్వం పొందగల కొన్నివర్గాలకు ప్రతికూలమైన కొన్ని అడ్డంకులు అట్టి వర్గాలకుగల ప్రతిబంధకాలను తొలగించాలని సింహళం ప్రభుత్వం తలపోయడం లేదని సింహళ ప్రధాని సమాధానమిచ్చాడు. ఇతర విధాలమాత్రం పౌరులమధ్య ఏ విధమైన విచక్షణ ప్రదర్శింపబడదు.

సింహళంలోని భారతీయుల పౌరసత్వాలను గురించి తనకు, సింహళ ప్రభుత్వానికి జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

సింహళం ప్రధాని గత సంవత్సరం డిసెంబర్ నెలలో న్యూ ఢిల్లీ వచ్చినప్పుడు ఈ విషయమై ఇండియా ప్రధానితో జరిపిన చర్చల వివరాలు కూడా ఈ ఉత్తరప్రత్యుత్తరాలలో పొందుపరచబడ్డాయి.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, సింహళం ప్రధాని శ్రీ డి. ఎస్. సేనానాయకేకు ఒక లేఖ వ్రాస్తూ, ఎదిరిని తృప్తిపరచే నిమిత్తం కొన్ని మెట్లు దిగివచ్చే కష్టానికివెనుదీయనని, ఎట్టుకేత భారతీయుడైనప్పటికీ సింహళం అభ్యుదయానికి కృషిచేసిన వర్గానికి న్యాయం కలుగజేసే నిమిత్తం ఉభయ ప్రభుత్వాలు సమష్టికృషికి పూనుకోవాలనే తలంపుతోనే తాని సమస్యను పరిశీలిస్తున్నాననీ తెలియజేశాడు. ఉభయ దేశాల రాజకీయ పరిస్థితులలోను తీవ్రంగా మార్పు వచ్చిందని, ఇందువల్ల సమస్యా పరిష్కారం సులభసాధ్యం కాగలదని తాను పూర్తిగా గ్రహించినట్టుకూడా పండిట్ నెహ్రూ విదితపరచాడు.

పండిట్ నెహ్రూ లేఖలో క్రింది ముఖ్య విషయాలు వున్నవి:—

1947 డిసెంబర్ 31 వ తేదీకి ఏడు సంవత్సరాలకు పూర్వం సింహళంలో నివసించిన భారతీయులకు పౌరసత్వమివ్వాలి. (సింహళ పౌరసత్వాల బిల్లు ప్రకారమైతే, వివాహితులైన పక్షంలో 8½ సంవత్సరాలనుంచి 11½ సంవత్సరాలవరకున్ను, ఒక్కినవారైతే 1-½ సంవత్సరాలనుంచి 14½ సంవత్సరాలవరకున్ను సింహళంలో వరుసగా నివసించినవారికే పౌరసత్వ మివ్వబడుతుంది.)

పనిచెయ్యడం చాలించుకొని, సింహళంలోనే నివసిస్తూవుండే కార్మికులకు కూడా ఈ బిల్లు ప్రకారం పౌరసత్వం సిద్ధిస్తుంది.

అన్ని కఠినపరీక్షలు గడచినప్పటికీ సింహళ పౌరసత్వ మివ్వబడేవారికి, ఆనువంశికంగా పౌరసత్వం పొందేవారికి, వుండగల సర్వ హక్కులు వుండాలి.

పండిట్ నెహ్రూ చేసిన సూచనలన్నింటినీ తాను ఆమోదించజాలనని సింహళ ప్రధాని శ్రీ సేనానాయకే సమాధానమిచ్చాడు.

1948 సెప్టెంబర్ 8 వ తేదీన పండిట్ నెహ్రూ సింహళం ప్రధానికి వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నాడు:

"సింహళంలోని భారతీయులు పౌరసత్వాలను పొందడానికి యేర్పాటు జరగడంలో ఇక ఏమాత్రం విలంబన జరుగకూడదని నేను ఆతురతగా వున్నందువల్ల, సింహళ పౌరసత్వాల బిల్లులోని నిబంధనలను గురించి ఇంకా ఎడతెగని చర్చించడం నా కిష్టంలేదు. ఇండియాతో సౌహార్దం నెరపుకోవాలని మీరు కాంక్షిస్తున్నందువల్ల, ఏదేకంతో విలయవిర్ణయం చేసి క్రింది విషయాలను ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను:—

(1) భారతీయులు రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వాలను పొందడానికి వలయు అర్హతలను గురించి నేను చేసిన సూచనలను ఆమోదించడం ఇప్పుడైనా మీకు సాధ్యమైతే, వాటిని బిల్లులో పొందుపరచండి. (2) రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వాన్నిపొందే భారతీయులకైతే శాసనరీత్యాగానీ, పరిపాలనారీత్యాగానీ ఎట్టి విచక్షణ చెయ్యబడదని మీరు హామీ నివ్వాలి. కేవలం వాదప్రతివాదాలు చెయ్యడంద్వారా మనమీ సమస్యను పరిష్కరించగలమని నాకు తోచడంలేదు. మన ఉభయులము మన అభిప్రాయాలను పరస్పరం విదితపరచుకొన్నాము. కనుక, సింహళంలోని భారతీయుల విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకొని, వారి సందేహాలను తొలగించడం అవసరం. అందువల్ల సింహళంలోని భారతీయులు పౌరసత్వం పొందడానికి వీలుగా శాసన నిర్మాణం చెయ్యడానికి త్వరలోనే మీరు చర్య తీసుకోగలరని ఆశిస్తున్నాను."

1948 సెప్టెంబర్ 21 వ తేదీన సింహళ ప్రధాని ఇలా సమాధాన మిచ్చాడు:

"సింహళ భారతీయులు రిజిస్ట్రేషన్‌ద్వారా పౌరసత్వాలను పొందడానికి వలయు అర్హతలను గురించి మీరు చేసిన సూచనలన్నింటినీ ఆమోదించజాలక పోయినందుకు నేను విచారిస్తున్నాను. అయినప్పటికీ, ఇదివరకే నేను అంగీకరించిన మార్పులతోను, తత్సర్వసమానంగా అవసరమైన సవరణలతోను బిల్లు ముసాయిదా సవరించబడుతుంది, ఈ బిల్లు ప్రతి మీకు సాధ్యమైనంత త్వరలో పంపించబడుతుంది.

"ఇండియాతో సుహృద్భావ సంబంధ బాంధవ్యాలు కలిగివుండాలనే అభికాంక్షతోనే, సాధ్యమైనంతవరకు మీ వాంఛితాలను మన్నించడానికి ప్రయత్నించానని మీకు హామీనిస్తున్నాను. శాసన నిర్మాణంజరిగినప్పటికీ, సింహళ భారతీయుల సందేహం తొలగిపోయినప్పటికీ తాను ఆశించిన వచ్చి లభించలేదని కొందరు పొందే నిరాశ కూడా క్రమంగా అంతరించిపోగలదని నా విశ్వాసం. ఈ వివాదానికి పూర్వం మన ఉభయదేశాల మధ్య పొసగిన సుహృద్భావమే ఇకముందుకూడా వర్ధిల్లగలదని నా నమ్మిక.

"ప్రస్తుతం అమలులోవున్న కొన్ని అడ్డంకులవల్ల, సింహళవాసులు కానివారికి కలుగుతున్న ప్రతిబంధకాలను గురించి కొద్దిగా వివరించవలసివున్నది. సాధారణంగా గ్రామాలలో నివసించే పేదసాదలైన సింహళవాసుల సముద్ధరణ నిమిత్తం ఈ అడ్డంకులు జారీచెయ్యబడినవి. జీవనోపాధి అర్థించుకున్న భారతీయులకు ఇందువల్ల నష్టమయ్యేదేమీ లేదు. పైన రిజిస్ట్రేషన్‌ద్వారా పౌరసత్వం పొందినవారికి కూడా ప్రత్యేక ప్రతిపత్తి వుండబోవడంలేదు. భవిష్యత్తులో వారిపట్ల ఎట్టి విచక్షణ ప్రదర్శింపబడదని మీకు హామీ నిస్తున్నాను. ఈ సమాధానంతో మీ అనుమానాలు తీరిపోగలవని ఆశిస్తున్నాను."

పండిట్ నెహ్రూ 1948 అక్టోబర్ 4 వ తేదీన క్రింది విధంగా బదులు చెప్పాడు:

"రిజిస్ట్రేషన్ ద్వారా పౌరసత్వం పొందే భారతీయులకు ఎట్టి ప్రత్యేక దశాలు వుండగలవో క్రిందటి లేఖలో వివరించాను కనుక తిరిగి ఆ విషయమై వివరంగా నేను చర్చించదలచుకోలేదు. సెప్టెంబర్ 8 వ తేదీన వ్రాసిన లేఖలో నేను చేసిన సూచనలను మీరు ఆమోదించలేకపోయారే అని విచారించడం తప్ప ఇకనేను చెయ్యగలిగిందేమీ లేదు."

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక సంధి

త్వరలో జరగగలదని కెనెడియన్ ప్రముఖుని జోస్యం

పారిస్, నవంబర్ 26—

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధికై ప్లానులు త్వరలో పూర్తికాగలవని మిత్రరాజ్యసమితిలో కెనెడియన్ ప్రతినిధి వర్గ నాయకుడు జనరల్ మెక్‌నాటన్ తమమధ్య కొందరు ఫ్రెంచి ప్రముఖుల రహస్య సమావేశంలో చెప్పినట్లు నేడిక్కడ తెలుస్తున్నది.

మెక్‌నాటన్ ఇంకా యిలా అన్నాడట:

"యూరప్, ఆసియాలలోని కొన్ని రాజ్యాలు కలిసి తూర్పు, పశ్చిమ, ఉత్తర సముద్రాలపరంగా తమ ప్రాబల్యాన్ని విస్తరింపచేశాయి. ఉత్తర అమెరికా ఖండానికి ఎప్పుడైనా ప్రమాదం వస్తే వీటిపట్లనే రావాలి, అయితే ఇప్పటికింకా ఈ ప్రమాదంలేదు కాని, సోవియెట్ యూనియన్ వాటితో సంబంధంగల రాజ్యాలు ఈ ఆలోచనలో వున్నాయి.

"ఈ ప్రయత్నాల్ని అరికట్టడానికి తగినంతగా ప్రయత్నాలు చెయ్యగల రాజ్యాలలో యునైటెడ్ స్టేట్స్, కెనడా, యూరప్ వాయవ్య భాగంలోని రాజ్యాలు వుండగలవు.

"అమెరికన్, కెనడియన్ ప్రతినిధులతో కూడిన ఒక సంఘం ఈ పరిస్థితిని నిరంతరం యోచిస్తూనేవుంది".

ఐరిష్ రిపబ్లిక్ బిల్లు

పార్లమెంటులో ఏకగ్రీవంగా మరి ఆమోదం

డబ్లిన్, నవంబర్ 26—

బ్రిటన్‌తో ఐర్లెండు తన తుది రాజకీయ సంబంధాన్ని త్రెంచుకోవడానికి వుద్దేశించబడ్డ ఐరిష్ రిపబ్లిక్ బిల్లును నేడు రాత్రి ఐరిష్ పార్లమెంటు వారు ఏకగ్రీవంగా మరి ఆమోదం తెల్పారు.

జనవరి 21 వ తేదీకి ఈ బిల్లు అమలులోకి రాగలదని ఆశిస్తున్నానని విదేశాంగ మంత్రి ప్రకటించాడు.

బెర్లిన్ సమస్య పరిష్కారం ఆశ మరిలేనట్టే!

పారిస్, నవంబర్ 26—

బెర్లిన్ కరెన్సీసమస్యా పరిష్కారానికై తటస్థరాజ్యం అధ్యక్షుడు జువాన్ బ్రాముగ్లియా చేసిన ప్రయత్నాలు నిష్ప్రయోజనకరమైనవని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అతనితో చెప్పివేశాయని నేడు అభిజ్ఞవర్గాలవారన్నారు.

బెర్లిన్ సమస్యగురించి బ్రాముగ్లియా అగ్రరాజ్య చతుష్టయం పంపిన సమాధానాలను ప్రకటించవలసిందని పాశ్చాత్య రాజ్యాలు గట్టిగా కోరినప్పటికీ అతడు నిరాకరించాడు.

బెర్లిన్‌లోపల పరిస్థితి ఇటీవలి వారాలలో ఇంకా విషమించినదనీ, నగరాన్ని విభజించి వుంచడానికై రష్యనులు తీసుకున్న చర్యల ఫలితంగా కరెన్సీని గురించి ఒక ప్లాను తయారుచెయ్యడం అతికష్టమనీ పాశ్చాత్య రాజ్యాల సమాధానంలో వక్కాణించబడిందని తెలుస్తున్నది. (యు. పి. ఐ)

పశ్చిమ యూనియన్ అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వ సంధి

ముందువారంలో సంభాషణలు

వాషింగ్టన్, నవంబర్ 26—

పశ్చిమ యూనియన్ అట్లాంటిక్ రాజ్యాల సైనిక మిత్రత్వసంధికై ఏడు రాజ్యాలమధ్య సంభాషణలు ఇక్కడ ముందువారం ప్రారంభం కాగలవని నేడిక్కడ తెలుస్తున్నది.

అమెరికన్ ప్రతినిధులు కెనడా, బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, నెదర్లెండ్స్, లగ్జెంబర్గ్ ప్రతినిధులను కలుసుకోగలరని ఇక్కడ భావిస్తున్నారు.

ఈ సంధి సూత్రాలపై సెనేటు అంగీకారం కుదిరినట్లయితే, విశిష్టమైన అంతర్జాతీయ ఒడంబడిక జరుపుకోగల నిమిత్తం వీటి ఇతర రాజ్యాలను కూడా ఆహ్వానించగలరని భావించబడుతున్నది.

చెకోస్లావేకియాలో ఇండియన్ రాయబారి

ప్రాగ్‌కు రాఘవన్ ఆగమనం

ప్రాగ్, నవంబర్ 26—

చెకోస్లావేకియాలో ఇండియా ప్రథమ రాయబారి ఎన్. రాఘవన్ సతీసుత సమేతుడై నేడు విమానంలో ప్రాగ్ చేరాడు.

విమానాశ్రయంలో ఆయనకు చెక్ ప్రభుత్వ ప్రతినిధి, ఇండియన్ రాయబారి కార్యాలయోద్యోగులు, ప్రాగ్‌లోని భారతీయులు స్వాగతం యిచ్చారు.

ఇండియా, చెకోస్లావేకియాలమధ్య సహృదయ సహకారం వుండగలదని ఆశిస్తున్నాననీ, చెకోస్లావేకియాలో తాను ప్రథమ రాయబారిగా నియమింపబడినందుకు సంతసిస్తున్నాననీ రాఘవన్ అన్నాడు.

ప్రపంచం ఉపద్రవ పరిస్థితిలో పడిందట

జనరల్ ఫ్రాంకో హెచ్చరిక

మాడ్రిడ్, నవంబర్ 26—

ప్రస్తుతంలో ప్రపంచం కనివిని యెరుగని వినాశక విపత్కర పరిస్థితిలో వున్నదని నేడు జనరల్ ఫ్రాంకో కోర్టెసులో ఉపన్యసిస్తూ యిలా అన్నాడు:

"నేడు మనం అనుసరించవలసినవి రెండు మార్గాలు మాత్రమే కలవు. సాంఘిక న్యాయానికి అవధులులేని ప్రాచీన సంప్రదాయాలనైనా అనుసరించాలి, లేదా భయోత్పాదకరమైన రష్యన్ మార్గాన్ని మనం అనుసరించవలసివస్తుంది."

4 వ పేజీ తరువాయి

బ్రిటిష్ పార్లమెంటులో బ్రిటిష్ ప్రధాని చేసిన ప్రకటనలను ఇండియా ప్రభుత్వం పూర్తిగా ఆమోదిస్తున్నది.

"ఐర్లెండులో ఇండియా పౌరులకు ఎలాంటి పౌరస్వత్వాలు, ఎలాంటి అవకాశాలు లభించగలవో అటి హక్కులు, అవకాశాలు ఇండియాలో ఐరిష్ ప్రజలకు సంక్రమింపజేసే ప్రాతిపదికపై అనాదినుంచి ఇండియా ఐర్లెండుల మధ్యవున్న సంబంధాలను దృఢతరం చేసుకోడానికి ఇండియా సంసిద్ధంగా వున్నది.

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధం

"కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాల సమస్య ఇప్పుడు జాగ్రత్తగా పరిశీలించబడుతున్నదన్న విషయం ఈ సభవారందరికి తెలుసు. ఈ సమస్యాపరిష్కారానికి సంతృప్తికరమైన మార్గం గోచరించగలదని నేను విశ్వసిస్తున్నాను. ప్రస్తుతానికి మనం ఏ స్థితిలో వున్నామో ఆ స్థితికి అనుగుణంగానే ఈ సమస్యను పరిశీలించాలి.

"ఐరిష్ రిపబ్లిక్ బిల్లును ఐర్లెండు పార్లమెంటు తుదిసారి ఆమోదించిన పిమ్మట కూడా ఇండియాను విదేశ రాజ్యంగాను, ఇండియా ప్రజలను విదేశ ప్రజలుగాను ఐర్లెండు భావించదు. అలేవిధంగా ఐర్లెండును విదేశరాజ్యంగా మనం భావించబోము. ఇండియా పౌరులతో సమాన హక్కులను ఐరిష్ ప్రజలు ఇక్కడ అనుభవిస్తారు.

"అనేక సంవత్సరాలనుంచి ఇండియా, ఇంగ్లండులమధ్య ఏర్పడిన సాంప్రదాయికంగా సన్నిహితమైన స్నేహభావమున్నది. ఈ సౌహార్ద్రత్వం ఇకముందు మరింత దృఢతరం కాగలదని ఇండియా ప్రభుత్వం విశ్వసిస్తున్నది." (హర్షధ్వానాలు)

బి. ఎస్. సరోజా మనోహరమైనటువంటియు, మృదువైనటువంటియునైన ఆమె చర్మమును లక్సు టాయిలెట్ సబ్బుతో రక్షించుకొనుచున్నది

LTS. 101-111 TL

సినీతారలకు సౌందర్యపు సబ్బు!

ఇప్పుడు మేము...

ప్రమాద భీమాశాఖను

ప్రారంభించాము. ఈ నాటి

22 నవంబర్ 1948

లగాయతు మోటారు, కార్మిక నష్టపరిహారక భీమా వ్యవహారాలను నిర్వహిస్తున్నది.

...ఇదివరలో

మా ఖాతాదారులను ఎంతో ఆదరించి, వారి వ్యవహారాలను సత్వరం పరిష్కరించి, అత్యుదారంగా వ్యవహరించి ఖ్యాతిగాంచిన మా జీవితభీమా, అగ్ని, నౌకా భీమా శాఖల వలెనే ఈ కొత్త శాఖకూడా వారిని ఆదరించగలదు.

ది యూనియన్ లైఫ్ అండ్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ ఆఫీసు: గార్‌హౌస్, చర్చ్‌గేట్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి.

బ్రాంచి ఆఫీసు: 79, కంబుదార్ స్ట్రీట్, మద్రాసు.

జె. ఎమ్. అఖానీ, మేనేజింగ్ డైరెక్టర్.

ASTHMA నివారణ

ఉబ్బసం

ప్రతి మాత్రలోను గుణం కనిపిస్తుంది



ఇఫాజోన్ మాత్ర అత్యద్భుతంగా ఉబ్బసాన్ని సత్వరం నివారిస్తుంది. ఇది కఫంతో పడిన కఫం గుణం కనిపిస్తుంది. శ్వాసనాళాలను అడ్డుకునే క్రిమిదరిత పదార్థాలు వెడలగొట్టబడుతాయి. బాధ ఎంత తీవ్రమైనా ఇఫాజోన్‌ను వాడవచ్చు. ఇంజక్షన్‌గాని, పీల్చడంగాని అనవసరం. ఉబ్బసం, బ్రాంకైటిస్, బ్రాంకియల్ కటారాల విషయంలో సత్వరం బాధోపశమనం కలిగించడంలో ఇఫాజోన్ సాటిలేనిది. ఈ దివ్యౌషధాన్ని ఒకసారి వాడిచూడండి.



రిజిస్టర్డ్ కెమిస్టులవద్ద దొరకును. ఎక్కడైనా దొరకనిచో ఈ క్రింది విలాసానికి దేనికైనా వ్రాయుండి: జె. ఎల్. మారిసన్ సన్ అండ్ జోన్స్ (ఇండియా) లిమిటెడ్. బొంబాయి-పి. ఓ. బాక్సు 258, కలకత్తా-పి. ఓ. బాక్సు 387, మద్రాసు-పి. ఓ. బాక్సు 1370.

EPHAZONE

మద్రాసు ప్రభుత్వం

ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

రాజమండ్రి సబ్-స్టేషన్ కాంపౌండ్‌లో ఈ కింది పనుల నిర్మాణం సందర్భంలో 30-12-48 తేది మధ్యాహ్నం 3 గంటలలోపున ఈ కార్యాలయం చేరునట్లు పంపే సీల్డ్ టెండర్లను ఈ క్రింద సంతకం చేసినవారు స్వీకరిస్తారు

టెండర్ ఫారాలు, పరిమాణాల షెడ్యూల్ పొందడానికి ప్రతి పని విషయంలోను చెల్లించవలసిన సొమ్ము, ఆయా పనుల ఎదుట ఈ క్రింద సూచింపబడినది. వాటిని ఈ క్రింది వ్యక్తుల కార్యాలయం నుంచి పొందవచ్చును. (ఎ) ఈ క్రింద సంతకంచేసినవారు. (బి) సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆంధ్రా పవర్ సిస్టమ్, బెజవాడ. (సి) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఏలూరు.

పని పేరు	స్పెసిఫికేషన్ నంబరు	టెండర్ ఫారాల ధర రు.	పరిమాణాల షెడ్యూలు రు.
కంట్రోల్ అండ్ రిపేర్ హౌస్	397	4-0-0	1-8-0
స్టోర్ షెడ్	398	3-8-0	

డిపార్టుమెంటల్ ఫారమును ఉపయోగించకపోయినా, టెండర్లు సకాలంలో చేరకపోయినా, వాటినిగురించి ఆలోచించబడదు.

సూపరింటెండింగ్ ఇంజనీర్

టెలిగ్రాములు: "DUDUMENGER"

మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము,

వాల్తేరు.

వాల్తేర్ అప్‌లెండ్సు పోస్ట్ ఆఫీసు.

అంకుశం
అద్భుతమైన వారపత్రిక
ఎడిటర్:
అన్నాప్రగడ కామేశ్వరరావు, ఎం.ఎల్.ఎ.
కార్యాలయం గుంటూరునుంచి మద్రాసుకు మార్చబడినది.
నారీలోకం, బాలజగత్ మొదలగు శీర్షికలకు కథలు రచనలను, ప్రజాసంస్థల వార్తలను, యువజన విద్యార్థిబృందాలు వారి సమస్యలను వ్రాసి పంపండి.
పత్రిక 1/4 డబుల్ క్రౌను సైజులో మంచి అందమైన గెటప్‌తో 16 పేజీలతో కమ్మని కథలతో, కరుతైన వ్యాఖ్యలతో, మంచి కార్టూనులతో, ఫోటోలతో, వెలువడుచున్నది.
అన్నిచోట్ల డిపాజిట్ చేయగల ఏజెంట్లు కావాలె.
సంవత్సరం చందా— రు. 10-0-0.
విడిప్రతి 0-3-0
వివరములకు: మేనేజరు, అంకుశం, 33, జోన్సు స్ట్రీటు, మద్రాసు. 1

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

మేహములు, నిశ్శక్తి, చిన్నప్రత, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమాలిక మొదలగువాని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుము. 20 తులముల డబ్బీ రు. 3-4-0. వి. పి. ఛార్జి ప్రత్యేకం.
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

పీపిల్స్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్
స్థాపన 1926 లో. హెడ్ ఆఫీసు:
పీపిల్స్ బిల్డింగ్, ఫోర్ట్ బొంబాయి
ఈ సంస్థకు ఆంధ్ర దేశంలో ప్రతి జిల్లాలోను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఏజెన్సీస్‌గా పని చేయదలచిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆకర్షణీయమైన వేతనం, టి.ఎ. లభిస్తుంది. అభ్యర్థులు వారుచేయగల వ్యాపారం విషయమై సూచించడం ముఖ్యం.
కింది విలాసానికి వ్రాయండి:—
బ్రాంచి మేనేజర్, 30, మూర్ స్ట్రీట్, మద్రాసు. 1.

ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్— రు. 2-8-0
స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్— రు. 2-8-0
మెకానిక్స్ గైడ్— రు. 2-8-0
ప్రద్యుమ్నాభ్యుదయము— 1-4-0
మొదటి మూడు పుస్తకముల వలన గవర్నమెంటు పరీక్షలు సులభముగా గెలుపొందవచ్చు. క్యాటలాగు పుచితము. నాలుగవది తెలుగు నాటకము. కోట యజ్ఞనారాయణశర్మ, యం ఇ., చింతగుంట పాలెం. బందరు. (కృష్ణా జిల్లా)

పుస్తకం

ఎంబ్రాయిడరీ పుస్తకాలు ... కలవి. ఆరు వేర్వేరు ప్రతుల పెట్టె ఒకటికి తపాలా ఖర్చుతో సహా రు 6-8-0.
**Mysore Needle Craft Factory,
20, 19th Cross, Cubbonpet,
Bangalore City.**

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

మద్రాసు వార్తలు

క్రిందటి గురువారం రాత్రి వాషర్‌మన్ పేటలోని ఒక రేషన్‌దుకాణంలో దొంగతనం చేసినారనే నేరానికి ఎనిమిదిమంది కల్లుగీసేవారు అరెస్టు చేయబడినారు.

శ్రీమతి టి. ఎల్. త్రిపురసుందరి అమ్మాళ్ (సిటీ కౌన్సిలర్) మునిసిపల్ జాతీయ పక్షంనుంచి రాజీనామా చేసింది. ఇటీవల డిప్యూటీ మేయర్ పదవికి ఆమె పోటీచేయగా జాతీయపక్షం సభ్యులు 34 మందిలోను 15 మంది మాత్రమే ఆమెకు వోటు చేశారట. ఈ కారణంగానే ఆమె జాతీయ పక్షం సభ్యత్వానికి రాజీనామా యిచ్చింది.

చెన్నపురిలోని బస్సు ప్రయాణీకులకు అధిక సౌకర్యాలు కలుగజేసే సందర్భంలో తగు సూచనలు చేసే నిమిత్తం రవాణా సలహా సంఘాన్ని పునర్నిర్మించడానికి మద్రాస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంఘంలో పత్రికల ప్రతినిధులు, కార్మికులు, మహిళలు, ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు, కార్పొరేషన్ ప్రతినిధులు వుండగలరట.

పెట్రోల్ ధర హెచ్చినందువల్లనేమి, పనివాలకు హెచ్చు జీతాలివ్వడంవల్లనేమి స్టేట్ బస్సుల నిర్వహణ కయ్యే వ్యయం 50,000 రూపాయలు పెరిగిందని రవాణాశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గురువారంనాడు వెల్లడించారు.

క్రొత్తపత్రికలు

కిన్నెర

శ్రీ పందిరి మల్లికార్జునరావుగారి సంపాదకత్వాన ప్రారంభమైన క్రొత్త మాస పత్రిక కిన్నెర. శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, తమిరిపాటి కామేశ్వరరావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభృతుల రచనలతో, చక్కని త్రివర్ణ ముఖచిత్రంతో కాంతిసాపికి గాక విజ్ఞానాభివృద్ధికి ఈ పత్రిక కృషిచేయగలదని తొలి సంచిక ఆశలు గొలుపుతున్నది. తెలుగు భాషకు, సంస్కృతికి యథోచితంగా సేవచేయాలన్న పత్రిక ఆశయానికి తగురీతి అది నడిచే అవకాశంవున్నట్లు తొలిసంచిక విశ్వాసాన్ని చేకూరుస్తున్నది. విడిపత్రిక ఎనిమిది అణాలు. చిరునామా: కిన్నెర కార్యాలయం, 16 జోన్స్ వీధి, మద్రాసు

కాంగ్రెస్ సేవాదళ్

ఆచార్య యన్. జి. రంగా జన్మదినోత్సవం నాడు వెలువడిన "ఆంధ్ర కాంగ్రెస్ సేవాదళ్" మాసపత్రిక సేవాదళ నిర్మాణావశ్యకతను వివరి..., సేవాదళ సేవను ప్రచారం చేయడం ఈ పత్రికలక్ష్యం. విడి పత్రిక అరణా. చిరునామా: కాంగ్రెస్ సేవాదళ్ కార్యాలయం, ఆంధ్రరత్న భవనం, విజయవాడ.

ఆంధ్రప్రతిభ

శ్రీ బాలాంత్రపు సత్యనారాయణరావుగారి సంపాదకత్వాన అక్టోబర్ నుంచి కాకినాడలో ప్రకటింపబడుతున్న వారపత్రిక. వార్తలపై వ్యాఖ్యానాలతోపాటు, వ్యంగ్యరచనలు ఈ పత్రిక విశిష్టత. విడిప్రతి రెండణాలు. సాలు చందా ఆరు రూపాయలు; చిరునామా: ఆంధ్రప్రతిభ కార్యాలయం, సూర్యారావుపేట, కాకినాడ.

సెంటర్

శ్రీ కె. యన్. రామచంద్రన్ సంపాదకత్వాన వెలువడుతున్న ఇంగ్లీషు మాసపత్రిక. కథలు, వ్యాసాలు, సినిమా వార్తలు వున్నవి. తమకొక ప్రత్యేక లక్ష్యంగాని ఆశయంగాని లేదని సంపాదకుడు పేర్కొన్నాడు.

ప్రత్యేక విశిష్టత లేకుండా అప్పరికాల పాఠకులను సంతృప్తి పరచాలన్న భావంతో కాబోలు పత్రికను కిలగా పులగంగా తయారుచేశారు. విడిప్రతి నాలుగణాలు; చిరునామా: సెంటర్ కార్యాలయం, 70 బెల్సరోడ్, ట్రిప్లికేన్, మద్రాస్.

"—శాస్త్రి"

చెన్నరాష్ట్ర బాలభట సంఘం రజతోత్సవ సంచిక

చెన్నరాష్ట్ర బాలభట సంఘంవారు (పోస్ట్ బీచ్ రోడ్, పోస్టుబాక్సు 421, ట్రిప్లికేన్, మద్రాస్ 5) తమ సంఘం స్థాపించి 25 ఏండ్లు నిండిన సందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచిక "ఆంధ్రపత్రిక" కార్యాలయానికి చేరింది. గడచిన జనవరి 24,25 తేదీలలో జరిగిన జతోత్సవాలలో ప్రముఖులు చేసిన ప్రసంగాలు, బాలభటోద్యమంపై మిస్టర్ జె ఎస్ విల్సన్, శ్రీ కె. సంజీవకామత్ ప్రభృతుల వ్యాసాలు. జిల్లాలలోని బాలభట సంఘం నిర్వర్తించిన కార్యకలాపాల సమీక్ష, బాలభటోద్యమంలో అవిరళ కృషి జరుపుతున్న ప్రముఖుల చిత్రాలతో సంచిక చాలా ఆకర్షణీయంగా వున్నది. వెల రెండురూపాయలు.

★ గ్రంథ సమీక్షలు ★

తెలంగాణా వీరగాథలు

సారథి కార్యాలయంవారి ప్రచురణ. ప్రతులకు సారథికార్యాలయం, గవర్నర్ పేట. విజయవాడ అనే చిరునామాకు వ్రాయాలి. వెల: అర్ధరూపాయి ఇందులో (1) తెలంగాణమధ్య (దాశరధి కృష్ణమాచార్యులు) (2) అపరమోహిని (ఉటుకూరి సత్యనారాయణరావు) (3) సత్యాగ్రహిడైరీ (శ్రీ పొట్లపల్లి రామారావు) (4) ఊరుమిగిలింది రామం రేడు (మాడపాటి వినయకుమార్) (5) మత్తు చెట్టు కాలింది (ఇలికాల నీలకంఠరావు) (6) 26 ఫిబ్రవరి, అన్న ఆరు కథ లున్నవి. తెలంగాణాలో జరిగిన ప్రజాపోరాటంలో వాస్తవ పరిస్థితులను అద్భుతంగా చిత్రిస్తున్నవి వీరగాథలు

కాంగ్రెస్ సేవాదళం బులెటిన్

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు విజయవాడనుంచి శ్రీ దరువీరి వీరయ్యగారి సంపాదకత్వాన ప్రచురిస్తున్న కాంగ్రెసు సేవాదళం బులెటిన్ మొదటి సంపుటి, వెల ఆరు అణాలు. కాంగ్రెస్ సేవాదళ కార్యక్రమ వివరాలన్నీ ఈ సంచికలో చక్కగా పొందుపరచబడి వున్నవి.

గ్రామతత్వము
(మొదటి భాగము)

రచయిత: శ్రీ ఉప్పులూరి వెంకటకృష్ణయ్య. ప్రకాశకులు గ్రామ స్వరాజ్యపీఠము., జోగన్న పాలెము, పశ్చిమ గోదావరిజిల్లా. వెల 1 అణా. స్వావలంబులకు రెండు చిలపల వడుకుసూదులకు ఈ పుస్తకం లభించగలదు. ఈ పుస్తకం కోరిన గృహపరిశ్రమల సంఘంవారి బ్రాంచీలయందు, గ్రామ స్వరాజ్యపీఠం బ్రాంచి-ఖద్దరు సంస్థానం బెజవాడలోను లభ్యం కాగలదు.

ఇందులో మూలసిద్ధాంతము, మానవసంఘనిర్మాణము, వనరులక్షణము, వృత్తులు, వస్తుమార్పిడివిధానము, పంచాయితీ విధానము, మానవుని చిక్కుదలలు, ఆత, మగ భేదములు, చింతనకర్తులు, శిక్షణ, వికేంద్రీకరణము గ్రామతత్వ అంతర్వాహిని, గ్రామ స్వరాజ్యశిక్షణ కేంద్రీకరణ విధానము, భవిష్యత్ కార్యక్రమము మున్నగు అధ్యాయాలలో గ్రామతత్వము సంపూర్ణంగా వివరించబడింది.

జయ్‌హింద్ జాతీయగీతాలు

రచయిత: శ్రీ సూరిసెట్టి సాంబశివరావు శాస్త్రి. ప్రకాశకులు: కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు రాజమండ్రి. వెల: 0-4-0.

ఇందులో వివిధ విషయాలమీద ప్రజలలో ప్రచారం చెయ్యడానికి రచించబడ్డ 22 జాతీయ గీతములున్నవి. ఇందులో చాలాభాగం హిందీ, తెలుగు సినిమాల పాటల వరుసలో వ్రాయబడినవి.

బహుభార్యాత్వ నిషేధం

బిల్లుపై మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో తీవ్రంగా చర్చ

మద్రాసు, నవంబర్ 26—

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిచే తయారు చేయబడి అసెంబ్లీ ఆమోదాన్ని పొందిన బహుభార్యాత్వ నిషేధ బిల్లును నిన్నటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఎన్. రంగారెడ్డిగారు ప్రతిపాదించారు. మిస్. మోనా హెన్స్‌మన్, డాక్టర్ వి. కె. జాన్, డాక్టర్ టి ఎస్. ఎస్ రాజన్, శ్రీ ముత్తురంగ మొదలియార్ మొదలగు ప్రముఖులు ఉపన్యసించిన తరువాత చర్చ మరొకనాటికి వాయిదా వేయబడింది.

(బహుభార్యాత్వ నిషేధం బిల్లుపై నిన్నటి కౌన్సిల్ సమావేశంలో జరిగిన చర్చను అందినంత వరకు "ఆంధ్రపత్రిక" నిన్ననే ప్రకటించింది. మిగతా వివరాలను ఇక్కడ ప్రచురిస్తున్నాం—ఎడిటర్)

ఫలహారాల అనంతరం జరిగిన సమావేశంలో ప్రతిపక్షనాయకుడు డాక్టర్ వి. కె జాన్ మాట్లాడుతూ 'లాయర్ అనుభవంతో' తాను ఈ బిల్లుపైన తన అభిప్రాయాలను తెలియజేస్తున్నానని అన్నారు. ఏకపత్నీవ్రత సిద్ధాంతాన్ని తాను అంగీకరిస్తానని, కొన్ని పరిస్థితులలో ద్వితీయ వివాహానికి అవకాశాలు వుండటం అవసరమని చెప్పారు. ఏకపత్నీ ప్రశాసనానికి సంబంధించిన ఏకాసనమైన కేంద్ర ప్రభుత్వం చేయవలసి వుంటుందని చెప్పారు. బిల్లుకు సంబంధించిన విభాగంలో రాష్ట్రేతర, రాష్ట్రాంతర అనే భేదాలు పాటించడం ఎబ్బెట్టుగా వుందని, పుట్టిన నాటినుంచి గిటేవరకు ఇండియాలో జన్మించినవారంతా భారతీయులే నని, కనక ఆ ప్రాతిపదికపై శాసనాలు చేయడం అవసరమని చెప్పారు. హిందువులకు సంబంధించిన క్లాజులను పేర్కొంటూ, అసలు సూత్రాన్ని అర్థం చేసుకోకుండా ఈ క్లాజులు తయారు చేయబడినవని వివరించారు. మాతృత్వ సంబంధం అనేది భార్యాభర్తలకు సంబంధించిందే గాకుండా సమాజానికి కూడా దీని సంబంధం వున్నదని అంటూ, ఇంగ్లీషు సంప్రదాయాన్ని ఉదహరించారు. న్యాయశాస్త్ర సిద్ధాంతాలను అనుసరించి ఈ బిల్లు తయారుచేయబడింది గనక, తన వ్యతిరేకతను తెలియజేస్తున్నానని చెప్పారు.

శ్రీ ఎస్. వి. అదిక్యన్ మాట్లాడుతూ, బిల్లులోని కొన్ని లోపాలను పేర్కొన్నారు. స్త్రీలు ఏకారణాలు చూపకుండానే భర్త రెండవ వివాహం చేసుకొన్నాడనే మిషతో విడాకులు ఇవ్వడానికి అవకాశం కలిగించడంవలన గత 30, 40 సంవత్సరాలుగా ఇద్దరు భార్యలతో సుఖంగా నివసిస్తున్న కుటుంబాలలో వైషమ్యాలు పెరగడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు మాట్లాడుతూ, ఈ బిల్లులోని కొన్ని క్లాజులు హిందూ ధర్మశాస్త్రం ముసాయిదాలోని క్లాజులకంటె చాలా కటుతరంగా వున్నవని అన్నారు. కాని, హిందూ ధర్మశాస్త్రం ముసాయిదా ప్రకటింపబడినతరువాత ఈ బిల్లు తయారుచేయడం జరిగితే ఆ లోపాలు కూడా వుండేవికావని చెప్పారు. కుష్ఠు, సుఖరోగాలు, మతిభ్రాంతత్వం వున్న సందర్భంలో ఒక సంవత్సరంలోగా భర్త విడాకు లిచ్చుకోవచ్చునని హిందూ ధర్మశాస్త్రం ముసాయిదాలో వుంటే, అయిదుసంవత్సరాల కాలపరిమితి ఈ బిల్లులో వున్నదని ఉదాహరణ పూర్వకంగా వివరించారు. అయినా, హిందూధర్మశాస్త్రం ముసాయిదాను కేంద్రశాసనసభ ఆమోదించేవరకు శ్రీ కాళేశ్వరరావుగారి బిల్లు రద్దుకాగలదు గనక, తాత్కాలిక ఏర్పాటులో కొన్ని లోపాలున్నా ఫలితం సమష్టి క్షేమదాయకం అన్నారు.

శ్రీ కె. నటరాజన్ మాట్లాడుతూ బహుభార్యాత్వ నిషేధానికి సంబంధించినంతవరకు తన ఆమోదాన్ని తెలియజేశారు. కాని, విడాకులకు సంబంధించిన భాగాలలో తన వ్యతిరేకతను వివరిస్తూ వివాహసంబంధాన్ని నైతికదృక్పథంతో ఆలోచించవలసి వుంటుందని అన్నారు.

సభానాయకుడు మంత్రి డాక్టర్ రాజన్ 'వైద్యుని అనుభవంతో" మాట్లాడుతూ, సంతానం లేకపోవడం విషయంలో స్త్రీకి ఎంతబాధ్యత వుంటుందో పురుషునికికూడా అంతే బాధ్యత వుంటుందని, అయితే పునర్వివాహానికి పురుషునికి మాత్రమే అవకాశం ఇచ్చి స్త్రీకి ఆ అవకాశం లేకుండా చేయడం అన్యాయమని అన్నారు

సుఖరోగాలు వున్న సందర్భంలో విడాకులకు అవకాశం కలిగించడాన్ని గురించి వివరిస్తూ, సుఖరోగాలను కొద్దివారాలలో నయం చేయడానికి తగిన వైద్యపద్ధతులు, మందులు తయారు జరిగిందని అంటూ, ఈ కారణంగా విడాకులకు అవశ్యకత లేదన్నారు. అలాగే కుష్టువ్యాధి నయంకావడానికి 40 సంవత్సరాలు పడుతుంది. అయితే కుష్టువ్యాధి వున్నవాని కుమారుడుకూడా కుష్టువ్యాధిగ్రస్తుడుకాడని తెలియచేస్తూ బిల్లుకు తన ఆమోదాన్ని ప్రకటించారు.

శ్రీ అక్కుకూరి గోవిందాచారిగారు బిల్లును వ్యతిరేకించారు. కాలేజీ విద్యార్థినులకు వివాహ సమస్య కంటక ప్రాయం కాగలదని హెచ్చరిక చేశారు, నేటి విద్యార్థులకు వివాహాలు అవుతున్నప్పటికీ, విద్యార్థినులకు వివాహాలు కాక ద్వితీయ భార్యలు కావలసిన స్థితి ఏర్పడిందని, ఇలాంటివారికి ఈ బిల్లు మరింత కష్ట నష్టదాయకం కాగలదని, కనకనే బిల్లును ప్రస్తుతం శాసనం చేయరాదని అన్నారు.

తరువాత సమావేశం మరునాటికి వాయిదా వేస్తూ బిల్లుపై చర్చ మరొకనాటికి వాయిదా వేశారు.

రైస్‌మిల్స్ లైసెన్సింగ్ ఉత్తరువు

మద్రాసు, నవంబర్ 26—

నవంబర్ 20 వ తేదీనుంచి క్రిందతెల్పిన జిల్లాలలో మద్రాసు రైస్‌మిల్స్ లైసెన్సింగ్ ఉత్తరువును (1947) అమలు పరుస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

అనంతపురం, కడప, కర్నూలు, బళ్లారి, చెంగల్పట్టు, విశాఖ, చిత్తూరు, దక్షిణకనరా, తిరునల్వేలి, తిరుచునాపల్లి, దక్షిణఆర్కాట్, మధుర, ఉత్తరఆర్కాట్. కోయంబత్తూర్, రామనాడ్, సేలం.

గుంటూరు జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం డిసెంబర్ 6 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కార్యాలయంలో జరుగుతుంది.

బియ్యం కొరత

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా కార్యదర్శి సమీక్ష

రాష్ట్రాలు తక్కువకోటాలు కోరవలసిన ఆవశ్యకత వివరణ

కలకత్తా, నవంబర్ 26—

రానున్న కొద్ది నెలలలో ఆహారపరిస్థితి గురించి సమగ్రంగా పరిశీలించే నిమిత్తం ఇండియాప్రభుత్వం రాష్ట్ర సంస్థాన ప్రభుత్వాల ఆహారశాఖ ఉద్యోగులు 60 మందికిపైగా నేడిక్కడ సమావేశమైనారు. శ్రీ ఆర్. ఎల్. గుప్తా (ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి) సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ గుప్తా తనప్రసంగ క్రమంలో 1949 లో జూన్ నెలవరకు ఇండియాలో దిగుమతికాగల ఆహారధాన్యాల కోటాలనుసమీక్షించి బియ్యంతప్ప తక్కిన ఆహారధాన్యాల దిగుమతి సంతృప్తికరంగా వుండగలదనే ఆశయాన్ని ప్రకటించారు చిత్తు అంచనాల ప్రకారం ఆ ఆరునెలలలోను విదేశాలనుంచి దాదాపు 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలు దిగుమతి కావచ్చునని, అయితే జూన్, డిసెంబర్ నెలలమధ్య ఇదివరలో చేరినంత త్వరగా దిగుమతులు రావాలని స్పష్టంచేశారు. అంచేత జూన్‌వరకు వచ్చిన కోటాలను తరువాత నెలలకు కూడా పర్యాణుచేయడం అవసరమై వుంటుందని పేర్కొన్నారు.

బియ్యం కొరత ఏర్పడవచ్చునని సూచిస్తూ యిలా అన్నారు:

"ఇండియాకు బియ్యం ఎగుమతి చేసే దేశాలలో ప్రధానమైనవి బర్మా, సయాం. వచ్చే ఏడాదికి సయాంనుంచి దిగుమతులుసరిగా రావచ్చు. అయితే బర్మానుంచి రాగల కోటాల గురించి యిప్పటికి ఇదమిత్థంగా ఏమీ తెలీదు. అంచేత ఇండియా తన శాఖపైనే ఆధారపడవలసి వుంటుంది. ఈ పరిస్థితి దృష్ట్యా రాష్ట్రాలు, సంస్థానాలు వచ్చే ఏడాదిలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరే కోటాల గురించి పునఃపరిశీలన జరపక తప్పదు"

కరిన్ పంటగురించి, కేంద్రప్రభుత్వం పునర్నిర్ణయించిన ఆహార విధానాన్ని అమలుపరచడం గురించి నేటి సమావేశంలో చర్చించబడింది.

చెన్నరాష్ట్రం అవసరాలు

మద్రాసు, నవంబర్ 26—

ఆహారధాన్యాలపై కంట్రోల్ విధించడంతో మద్రాసు ప్రభుత్వం అనుసరించదగిన విధానం, ప్రస్తుత ఆహార పరిస్థితి వివరిస్తూ, ఒక ప్రకటన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులకు నేడు అందజేయబడింది. ఆ ప్రకటనలో ఆహార పరిస్థితిగురించి క్రింది వివరాలు తెల్పబడినవి:

ఈ యేడాదికి సంబంధించినంతవరకు ఆహార పరిస్థితి:

1948 నవంబర్ 13 వ తేదీన వున్న నిల్వలు:

	టన్నులు.
బియ్యం	1,98,959
తక్కిన ఆహార ధాన్యాలు	32,062
	2,31,021
డిసెంబర్ నెలాఖరులోగా సేకరించగల ఆహారధాన్యాలు	1,03,435
ఇండియాప్రభుత్వం నుంచిరాగల దిగుమతులు	61,164
మొత్తం	3 95,620

ఈ కోటా దాదాపు 18 వారాలకు సరిపోతుంది.

మరికొన్ని ఏరియాలలో రేషనింగ్ అమలు పరచుతున్నకొద్దీ ప్రభుత్వం సరఫరా చేయవలసిన కోటాలు పెరగగలవని ఈ లెక్కప్రకారం నవంబర్, డిసెంబర్ నెలలలో చెన్నరాష్ట్రానికి 2,74 000 టన్నులు అవసరమై వుంటుందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

పై అంచనాల ప్రకారం డిసెంబర్ మాసాంతానికి ప్రభుత్వంవద్ద నిల్వలు చాలా తక్కువ కాగలవని విదితమౌతున్నది. డిసెంబర్ నెలలోగా మరి కొన్ని కోటాలు పంపవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని రాష్ట్రప్రభుత్వం అభ్యర్థిస్తున్నదట.

పనిపాటలు పోయిన కల్లుగీతగిసేవారు

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో వివరణ

మద్రాసు, నవంబర్ 26—

మద్యనిషేధం అమలుపరచడంవల్ల పనిపాటలు పోయిన కల్లుగీతగిసేవారి సంఖ్య వివరాలను నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి డాక్టర్ ఎస్. గురుపాదం యిలా తెల్పారు:

గుంటూరు	2930
నీలగిరి	—
నెల్లూరు	2465
కర్నూలు	2462
బళ్ళారి	440
చిత్తూరు	398
అనంతపురం	693
కడప	355

దక్షిణాదికి సంబంధించిన వివరాలు కూడా తెలియజేశారు.

వీరికి పనులు చూపేనిమిత్తం బెల్లం ఉత్పత్తి సహకార సంఘాలు, పాలసరఫరా సహకార సంఘాలు, చేనేత పారిశ్రామికుల సహకార సంఘాలు నెలకొల్పబడుతున్నవని వివరించారు.

మద్రాసు గవర్నర్ శ్రీ కృష్ణకుమార్ సిన్హ్‌జీ ... భావనగర్‌లో తన వద్ద వుండే కొన్ని వింత జంతువులను, పక్షులను ఈ ప్రదర్శనశాలకు పంపగలనని హామీ యిచ్చారు.

రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం

ఇండియా ప్రభుత్వం ఉత్తరువులకు లోబడి పనిచెయ్యవలసి వస్తున్నదని మంత్రి శ్రీ భక్తవత్సలంగారి వివరణ

కొవ్వూరు, నవంబర్ 25—

మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు రామపాదసాగర్ ప్రాజెక్టును పరిశీలించడం నిమిత్తం ధవళేశ్వరం, పోలవరం ప్రాంతాలకు వెళ్ళి నిన్న యిక్కడికి తిరిగి వచ్చారు.

శ్రీయుతులు కోడూరి అప్పారావు, కోడూరి కృష్ణారావుగార్లు మంత్రి గౌరవార్థం విందు చేశారు తరువాత వారు, మరికొందరు, మంత్రిని పుష్పమాలాలంకృతులను చేశారు.

రహదారి బంగాళాలో శ్రీ కోడూరి అప్పారావుగారు ఏర్పాటుచేసిన సభలో శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు ప్రాజెక్టు 'పిసిల్స్ కమిటీ' తరఫు ఒక విన్నపత్రాన్ని మంత్రికి సమర్పించారు. ఈ సందర్భంలో శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగబోయే రోజులలో శ్రీ భక్తవత్సలంగారు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రిగా ఉండడం ఆంధ్రుల అదృష్టమన్నారు. శ్రీ కొండ రామమూర్తిగారు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన ఈ సంవత్సరం లోపుగా జరుగగలదని చెప్పారని, కాని, నిరీక్షణవల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో జరుగబోదని తెలిసి ఆంధ్రులు భయాందోళనలు చెందుతున్నారని, ఆయన తెలియజేస్తూ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో ప్రారంభం కాగలదని హామీ యివ్వాలని మంత్రిని కోరారు. ఇందుకు అంతగా అవసరమైతే ప్రజలవద్దనుంచి రెండు మూడు కోట్ల రూపాయలను సమీకరించి సహాయం చెయ్యగలమని కూడా ఆయన చెప్పారు. ప్రజల సహాయానికి కొరత ఉండదని చెబుతూ ఏపాటి సాకులు చెప్పక ప్రాజెక్టును వెంటనే ప్రారంభించే ఏర్పాటు చెయ్యవలసిందిగా ఆయన మంత్రిని కోరారు.

శ్రీ యం. భక్తవత్సలంగారు సమాధానంలో తనకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతను తెలియజేస్తూ ఇలా అన్నారు:

"నేను ఈ పోర్టుఫోలియోను తీసుకున్న తర్వాత ఏయేజిల్లాలలో ఏఏపనులు చేయించవలసినదీ తెలియజేస్తూ వెంటనే ప్లానులను తయారుచేసి పంపవలసిందిగా జిల్లా అధికారులకు ఉత్తరువులు జారీచేశాను. అవి నాకు చేరగానే ప్రతి జిల్లాలోను ముఖ్యంగా రైతులకు, తగు సదుపాయాలు తప్పక చేస్తాను. ప్రాజెక్టు విషయంలో, అన్ని ఉత్తరువులను, ఇండియా ప్రభుత్వం జారీ చెయ్యవలసి ఉన్నది. ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని తనకు కావలసిన లోగట్టా అడుగుతున్నది. మేము ఆలస్యంలేకుండా తగురీతిని ఈ లోగట్టా యిస్తున్నాము ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన ధనం మున్నగు విషయాలను గురించి పరిశీలించడానికి యిదివరకే ఒక సబ్-కమిటీ ఏర్పాటు చెయ్యబడింది. ఆ కమిటీవారు శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నారు. ఎస్టిమేట్లు వేస్తున్నారు. యంత్రాలు మునుపటిలాగ ఇతర దేశాలనుంచి వేగంగా దిగుమతి కావడంలేదు. రెండు సంవత్సరాలక్రితం ఇచ్చిన ఆర్డర్లకుకూడా ఇంతవరకు ఈ యంత్రాలు రానేలేదు. మద్రాసు ప్రభుత్వం అప్పు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం అనుమతి కావాలి, ఏ పని గాని ఇండియా ప్రభుత్వం ద్వారానే జరగవలసి వున్నది ఇప్పటికి మద్రాసు ప్రభుత్వం "టోకెన్ గ్రాంటు" క్రింద పందరూపాయలు మంజూరు చేసింది.

"మీరు ఇచ్చిన సలహాను నేను ఆమోదించగలను. కావలసినధనం కొద్దిమంది జమీందార్లవద్దనుంచి కాక ప్రజాసామాన్యంవద్దనుంచి వసూలు చెయ్యాలి ఇన్‌ఫ్లేషన్ అరికట్టడానికి కూడా ఈ విధానం ఉపయోగకరమని నా అభిప్రాయం. ఈ విషయమై నేను మంత్రివర్గంతో చర్చించి మీకు సలహా యిస్తాను."

నర్సాపురం తాలూకా వెంపగ్రామంలో 400 యకరాలకు మొదటిపంట లేదనీ, రెండవ పంట 18 సంవత్సరాలనుంచి వున్నదని తెలియజేస్తూ, యికముందుకూడా రెండవ పంట ఉండే ఏర్పాటు చెయ్యవలసిందని కోరుతూ రైతుల తరఫున శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (యం. ఎల్. ఏ.) గారు ఒక వినతిపత్రం మంత్రికి సమర్పించారు.

కొవ్వూరునుంచి తాళ్ళపూడివరకు గోదావరి గట్టు మీదుగా రాకపోకల సౌకర్యం నిమిత్తం బండ్లను పోనివ్వవలసిందని శ్రీ బొడ్డువల్లి లక్ష్మీనారాయణ వరసింహంగారు కోరగా, కొవ్వూరునుంచి పోయే బండ్లకు అనుమతి యివ్వవలసిందని, వచ్చేటప్పుడు రోడ్డు ద్వారా వచ్చే, ఏర్పాటు చెయ్యవలసిందని మంత్రి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో చెప్పారు.

శ్రీయుతులు దంతులూరి నారాయణరాజు, పునులూరి కోదండరామయ్య, డాక్టర్ పాలకోడేటి గురుమూర్తి, ఇనుమూరి నాగభూషణం, నడింపల్లి తిరుపతిరాజు, కె. వి ఏకాంబర అయ్యర్, పి. వి. రాజుగారు, తదితర ప్రముఖులు ఎందరో విందులోను పాల్గొన్నారు.

స్వీకారం

ఉదయతార

శ్రీ వేదుకూరి వెంకటేశ్వరరావుగారి సంపాదకత్వాన వెలువడిన క్రొత్త సినిమా మాసపత్రిక. శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీశ్రీ మున్నగువారి కథలు, గేయాలు, చలన చిత్రాలకు సంబంధించిన వ్యాసాలు వున్నవి. డబుల్ క్రౌన్ 1/8 సైజు 44 పుటలు, సంచిక వెల ఎనిమిదణాలు. ప్రాప్తిస్థానం 28 సారంగపాణి వీధి, త్యాగరాయనగర్, మదరాసు.

గ్రామ పునర్నిర్మాణ ప్రణాళిక

శ్రీ కరణం శేషగిరిరావుగారు రచించినది. గ్రామాభివృద్ధి విషయంలో అతి ముఖ్యమైనసూచనలున్న చిన్న పొత్తం. అందరు ముఖ్యంగా గ్రామ నివాసులు తప్పక చదువదగినది. ప్రాప్తిస్థానం ప్రకాశకులు: శ్రీ ఆ వెంకటస్వామి ఎం ఏ బి. ఎల్. అధ్యక్షులు జిల్లా రైతు కాంగ్రెస్ సంఘం, అనంతపురం. వెల నాలుగణాలు

—భానుజీ

501 సబ్బుతో
ఉతకబడినది
టాటా ఆయిల్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్

మొల్లలవ్యాధికి మారణసూత్రం
"పైలోక్యూర" సమస్తమైన మొల్లలను గ్యారంటీగా నివారించును. నెప్పిని తగ్గించి, సాఫీ విరోచనమును కల్గించి, ఆరోగ్యమునుగూర్చును. ఆంధ్ర సోల్ ఏజంట్లు:—
స్వతంత్ర ఏజన్సీస్,
గవర్నరుపేట, విజయవాడ.

తిరుమల ప్రాడక్ట్సు వారి
మీ ఆరోగ్యమునకు కావలసినది
హెరాయిల్స్
సువాసన తైలములు, పామేడ్
పల్లుపొడి, షేవింగ్ పౌడర్
వక్కపొడి, బీడామసాలా
ఉపయోగింపుడు.
T.P.M. CO, TIRUMALAI P.O.
ఏజెంట్లు కావలెను

కొక్కోకము
24 చిత్రపటములతో 180 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0. పోస్టుఖర్చులు అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జైహింద్ బుక్ డిపో, అరుణాచలం మొదలివీధి, 28 నెం. మద్రాసు.

జ్వరమునకు
జండు
మలేరియా
మిక్స్చర్
ఉపయోగించండి
ఈ క్రిందివారివద్ద దొరుకును:
(1) దుర్గా మెడికల్ స్టోర్సు - కావలి.
(2) S. S. మెడికల్ స్టోర్సు - సింగరాయకొండ.
(3) తాతా జాలయ్య శెట్టి - ఒంగోలు.
(4) నారాయణ మెడికల్ స్టోర్సు - చీరాల.
(5) ప్రభాత్ మెడికల్ స్టోర్సు - పొన్నూరు.
ZANDU
Sole Distributors for Andhra & Ceded Districts
DAMODER & CO.,
African Shop Buildings, Bezwada.

రోమ నిర్మూలనకు వాడండి
రిజిష్టర్డ్ నం.790
పెనబ్బులుగల పెట్టె వెల ఒక రూపాయి
టి. పి. లాల్ & కో., బొంబాయి. 2

జ్యూవెల్స్ అమర్పుగల లివర్ వాచీలు

అన్ని వాచీలు స్విట్జర్లెండ్‌లో తయారయినవి. సరియైన వేళను చూపిస్తాయి. దృఢమైన నిర్మాణం. శాశ్వతమైనవి. కడు రమ్యమైనవి. ప్రతిదీ 7 సంవత్సరాలు గ్యారంటీ. క్రోమియం కేస్, నలుపలకలు, రేక చదరం రు. 16/-. శ్రేష్ఠమైనది రు 18/- 5 జ్యూవెల్స్ ప్లాట్ షేప్ క్రోమియం కేస్ రు. 20-8. శ్రేష్ఠమైనది రు. 23/- 7 జ్యూవెల్స్ రెక్టాంగ్యులర్ బ్రయిట్ క్రోమియంకేస్ రు. 32/- శ్రేష్ఠమైనది. రు. 36/- 15 జ్యూవెల్స్ క్రోమియం కేస్ రు. 35/- 7 జ్యూవెల్స్ రోల్డ్‌గోల్డ్ 10 సంవత్సరాల గ్యారంటీ గలది రు. 46/- శ్రేష్ఠమయినది రు. 50/- ఫుల్ సైజు రు. 54/- 15 జ్యూవెల్స్ రోల్డ్‌గోల్డ్ రు. 80/- బ్యాండ్ ఉచితం. అలారం టైమ్‌పీస్ రు 17/- శ్రేష్ఠమయినది రు. 19/- తపాలా వ్యయం అదనం 12. రెండు వాచీలకు తపాలాఖర్చు ఉచితం. రెండు వాచీలు కొన్నవారికి ఒక పెన్ ఉచితం. క్యాటలాగు ఉచితము
IMPERIAL WATCH CO,
Post Box No. 12220, Calcutta-5.

క్రిస్టమస్‌కు ప్రత్యేక కానుకలు! గ్యారంటి కంపెనీ!!
రూ. 26,000 గెలవండి!
గవర్నమెంటు రిజిష్టర్డు నెం. 642 పోటీ నెం. 18
దీనియొక్క సీలు అన్సరు మద్రాసు ప్రీమియరు బ్యాంకు ఆఫ్ యిండియా లిమిటెడ్ వారివద్ద సీలుచేసి వుంచబడినది. సీలు అన్సరుతో అంతా రైటుగా పంపినవారికి రు. 16,000 లు మొదటి బహుమతి. మొదటి రెండు వరుసలు రైటుగా పంపినవారికి రు 6,000 లు రెండవ బహుమతి. మొదటి ఒక వరుస రైటుగా పంపినవారికి రు. 2,500 లు మూడవ బహుమతి. మొదటి రెండు సంఖ్యలు రైటుగా పంపినవారికి రు. 1,000 నాలుగవ బహుమతిన్నీ, హెచ్చుచతురములు పంపినవారికి రు. 500 లు ఐదవ బహుమతిన్నీ యివ్వబడును.
42
పోస్టుచేయుటకు ఆఖరు దినము **11-12-48** ఫలితములు **21-12 48**
ప్రవేశరుసుము 1 చతురముకు రు. 1-0-0
6 చతురములకు రు. 5-0-0
ఈ చతురములో 3 మొదలు 18 వరకు గల సంఖ్యలు వాడి అడ్డము, నిలువు, మూలగాగాని వేసి కూడినచో 42 మొత్తం రావలెను. ప్రతి చతురములోను ఒకసంఖ్య ఒకసారి మాత్రమే వాడవలెను. ప్రవేశరుసుము మనియార్డరుద్వారా గాని, పోస్టల్ ఆర్డర్‌ద్వారాగాని పంపి. తెల్ల కాగితంపైని యెన్నిచతురములైనా వేసి 6 చతురములకు రు. 5/- లు చొప్పున పంపవలెను మనియార్డరు కట్టిన రశీదు చతురములతోపాటు పంపవలెను ఫలితములకు 0-1-6 కవరుపై మీ అడ్రసు వ్రాసి పంపవలెను ప్రవేశరుసుమునుబట్టి పై బహుమతుల సొమ్ము మార్చబడును ఈ పోటీ విషయములో మేనేజరుగారి తీర్పు ఖాయముగా నుండును. మద్రాసులో వున్నవారు మా ఆఫీసుకు 11-12-48 వ తేదీ సాయంకాలం 5 గంటలవరకు వచ్చి చతురములు, సొమ్ము కట్టవచ్చును

నెం. 16 సీలు అన్సరు

3	15	6	10
4	16	9	5
13	1	8	12
14	2	11	7

మనియార్డర్లు, చతురములు యీ క్రింది అడ్రసుకు పంపవలెను:
**THE PRABHAT TRADING CO., (A.P.)
16, Sunkurama Chetty St., Madras. 1.**

లేఖలు

సత్తెనపల్లికి టపా బట్వాడా

ఆర్యా :

ఇప్పటి వరకు పోస్టాఫీసుకు టపా ఒక రోజు ఆలస్యంగా వస్తున్నది. ఈ ఆలస్యానికి కారణమేమిటని ఇప్పటి పోస్టలు అధికారులను విచారించగా మద్రాసు మెయిలు విజయవాడ చేరక ముందే మాచర్లబండి బయలుదేరుతున్నదని వారు చెబుతున్నారు.

ఒక్క ఈ ఊరికిమాత్రమేగాక మాచర్ల రైలులో టపా బట్వాడా కావలసిన అన్ని ఊళ్ళకు ఈ ఆలస్యం జరుగుతూనే వున్నది. కొన్ని బ్రాంచిపోస్టాఫీసులకు మూడవనాడు, మరికొన్నింటికి నాల్గవనాడు అందుతున్నవి. ఇందువల్ల ఈ ప్రాంత ప్రజలకు అనేక యిబ్బందులు కలుగుతున్నవి. పోస్టల్ అధికారులు ఈ విషయాన్ని గమనించి ఏ రోజుటపా ఆరోజు గుంటూరునుంచి బస్సుద్వారా బట్వాడాచేసే ఏర్పాటు చెయ్యవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పటి పోస్టాఫీసులో కొన్నాళ్ళనుంచి మనిఆర్డర్ ఫారాలు దొరకడంలేదు. అప్పుడప్పుడు కార్డుల కొరతకూడా ఏర్పడుతున్నది. ఈవిషయం గూడా అధికారులు గమనించవలసిందిగా కోరుతున్నాను.

సత్తెనపల్లి, 25-11-48 — ఇట్లు, కె. వీరయ్య చౌదరి.

శ్రీ గురజాడ అప్పారావుగారి వర్ధంతి
నవంబర్ 30 వ తేదీని

విజయవాడ, నవంబర్ 24 — మహాకవి శ్రీ గురజాడ అప్పారావుగారి వర్ధంతి ఉత్సవం ప్రతిపట్నంలోను, పల్లెలోను నవంబర్ 30 వ తేదీని జరపవలసిందని, సభలద్వారా, కవిజా గోష్ఠులద్వారా, నాటక ప్రదర్శనాలద్వారా నూతన కళాభిరుచిని వ్యక్తం చెయ్యవలసిందనీ, అన్ని ప్రాంతాలలోని అభ్యుదయ రచయితలకు, సోదర సాహితీపరులకు, కళాకారులకు ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ప్రయాగ కోదండ రామశాస్త్రిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

గోనవీడులో హిందీమహా విద్యాలయం

గోనవీడు, నవంబర్ 20 — శ్రీ ఊటుకూరి నరసింహారావుగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు :

'కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా నిజాం సరిహద్దు గ్రామమగు గోనవీడులోని ఆచార్య ... విద్యాలయం ... పద్ధతి విధానాన్ని అనుసరించి డిసెంబర్ ఆఖరువారంలో ప్రారంభింపబడుతుంది. ఆచార్య వినోబాభావే ఈ విద్యాలయానికి ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా ఆహ్వానింపబడ్డారు. విద్యాలయంలో చేరదలచుకున్న మధ్యమ, రాష్ట్రభాష, ప్రవేశిక, విశారద, విశేష యోగ్యత పరీక్షల విద్యార్థులు డిసెంబర్ 15 వ తేదీలోగా దిగువ చిరునామాకు దరఖాస్తులను పూర్తి వివరాలతో పంపాలి

"ప్రతి విద్యార్థి భోజన, వసతి, బోధన ఖర్చుల కింద 30 రూపాయలు ప్రతినెల ముందుగా చెల్లించాలి." చిరునామా : ఊటుకూరి నరసింహారావు, గోనవీడు, గంపలగూడెంపోస్టు కృష్ణాజిల్లా.

సప్తమ అఖిలభారత ఏజన్సీ మహాసభ

పోలవరం, నవంబర్ 22 — శ్రీ పునులూరు కోదండరామయ్యగారు ఈ విధంగా తెలియజేస్తున్నారు :

"రాజ్యాంగ ప్రణాళిక 6 వ షెడ్యూలులోని ఏజన్సీ ప్రదేశాలు, కొండజాతులకు సంబంధించిన సూచనలను గురించి చర్చించడానికి సప్తమ అఖిలభారత ఏజెన్సీ మహాసభ కాంగ్రెస్‌తోపాటు జయపూర్‌లో డిసెంబర్ 16 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు విషయ నిర్ణాయక సభామండపంలో జరపడానికి నిశ్చయించబడింది. రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు సభకు ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా కోరబడ్డారు.

చెంగతనంగా ధాన్యంరవాణా

రాయచోటి, నవంబర్ 23 — 21 వ తేదీరాత్రి 11 గంటలకు ఒక లారీలో జొన్నలు, రాగులు, సజ్జలు మొత్తం 58 మూటలు వేసుకొని తీసుకొని పోతుండగా రాయచోటి సిద్ధి తాలూకా సప్లయి ఆఫీసరు, ఫిర్కా సప్లయి ఆఫీసర్, ఫిర్కా సప్లయి గుమాస్తాలు కలిసి, తాలూకా ప్రధాన కార్యదర్శి టి చంద్రశేఖరరెడ్డి, డెకూజాలగాని సహాయంతో పట్టుకొన్నారు. ధాన్యాన్ని తాలూకాఆఫీసర్ ఆధీనంలో వుంచారు.

గోదావరిలో ఇద్దరు యువతుల మరణం

(మన విలేఖరి)

రాజమండ్రి, నవంబర్ 25 — ఈ నెల 19 వ తేదీన రంపచోడవరం తాలూకా రామచంద్రపురం వాస్తవ్యులు గెడ్డం పేరయ్య, దండే అర్జమ్మ అనే యిరువురు హరిజనులు ఉమామార్తుల లంకలోకి కూలికి వెళ్ళి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగిపోయి వెంటనే మరణించారు.

గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో నడవబోతున్న సేవాదళం ఆఫీసర్ల శిక్షణకేంద్రాన్ని ముగించడం విషయమై చర్చించడం నిమిత్తం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళంబోర్డు అత్యవసర సమావేశం డిసెంబరు 2 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చిలకలూరిపేటలో జరుగుతుందని శ్రీ గొర్రు అప్పన్నగారు తెలియజేస్తున్నారు.

మద్యనిషేధ చట్టం ఉల్లంఘన
మదనపల్లి తాలూకాలో 10 మంది అరెస్టు

మదనపల్లి, నవంబర్ 25 — మదనపల్లి తాలూకా వేములేటికోట, బండమీదిపల్లె గ్రామాలలో కొందరు సారాయి తయారు చేస్తున్నారని విని మదనపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పురుషోత్తము నాయుడుగారు, పెద్దతిప్పసముద్రం ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ నబీ సాహేబ్, పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యంగారు, కానిస్టేబుల్స్ సహాయంతో దాడిచేసి దొంగతనంగా తయారుచెయ్యబడుతున్న 136 గ్యాలన్ల సారాయిపూటను, 10 డ్రాముల బట్టీ సారాయిని పట్టుకొన్నారు. ఈ సందర్భంలో 10 మందిని అరెస్టుచేశారు. తరువాత వారు జామీనుపై విడుదల చెయ్యబడ్డారు. ఇదివరకు పెద్దతిప్పసముద్రం స్టేషన్ ప్రాంతంలో 157 దొంగ సారాయి కేసులు పట్టుకోబడినవి

ఆంధ్రరాష్ట్రవార్తలు

చెన్నూరు

గూడూరుతాలూకా చెన్నూరు గ్రామంలో 14 వ తేదీని యువజన గ్రంథాలయ ద్వితీయమహాసభ జరిగింది. సభకు పరిసర గ్రామాలనుంచి కూడా దాదాపు 500 మంది హాజరైనారు. మధ్యాహ్నం 3 గంటలనుంచి 5 గంటలవరకు సాధారణ సభ్యుల సమావేశం జరిగింది శ్రీ పులగం పుల్లారెడ్డిగారు అధ్యక్షులుగా, శ్రీ మదిర శ్రీరాములుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ అల్లి కృష్ణయ్యగారు ప్రధాన కార్యదర్శిగా మరి ఎనిమిదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరిగింది. ప్రధానోపన్యాసకులు శ్రీ పెళ్ళకూరు గోపాలకృష్ణారెడ్డిగారు గ్రంథాలయాల ఆవశ్యకతను, అవి నిర్వహించవలసిన కార్యక్రమాన్ని గురించి ఉపన్యసించారు తర్వాత శ్రీ ఏ. రాఘవయ్యగారు మాట్లాడారు. గూడూరు బలరామయ్యదళంవారి బుర్రకథతో సభ ముగిసింది.

కడప

20 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ వై. సిద్దన్నగారి అధ్యక్షతను, కడపజిల్లా హిందుస్థానీ ప్రచారక సభ కార్యవర్గ సమావేశం జరిగింది. దక్షిణ భారత హిందుస్థానీ ప్రచారసభ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరు సత్యనారాయణగారు రాజ్యాంగ పరిషత్తు సభ్యులైనందుకు, శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు రాష్ట్రపతిగా ఎన్నుకోనబడినందుకు అభినందిస్తూ తీర్మానం చేశారు. ప్రతి కార్యవర్గసభ్యుడు తన తాలూకాలోని హిందుస్థానీ ప్రచారకుల ప్రచారం రిపోర్టును ప్రతినెల ప్రధాన కార్యదర్శికి పంపవలసిందని తీర్మానం చెయ్యబడింది. హైస్కూళ్ళలోవున్న హిందుస్థానీ పండితులందరు వారాని కొకపర్యాయం పుచిత హిందీ తరగతులు నడిపి ప్రచారం వృద్ధి చేయవలసిందనీ, దక్షిణభారత హిందుస్థానీ పరీక్షా కేంద్రాల అనుమతి విషయమై ఆంధ్రరాష్ట్ర హిందుస్థానీ ప్రచారసంఘం ముందుగా ఈ మండలితో సంప్రదింపులు జరుపవలసిందనీ, ప్రతి పరీక్షా కేంద్రానికి తప్పనిసరిగా పరీక్షకుల పంపునట్లును, వారే ప్రత్యేకమైన మొహరు వేసి ఉత్తర పుస్తకాలను పంపునట్లు ఏర్పాటు చెయ్యవలసినదిగా ఆంధ్రరాష్ట్ర హిందుస్థానీ ప్రచారసంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రతి సభ్యుడు "హిందుస్థానీ" హస్తలిఖిత పత్రికకు వ్యాసములు పంపవలసిందనీ, అట్లు పంపినవారి వ్యాసాలలో ఉత్తమమైన వాటికి మహాసభలో బహుమానాలు యివ్వవలసిందని తీర్మానం చెయ్యబడింది.

రాజంపేట

రాజంపేటతాలూకా హరిజనసంఘ కార్యవర్గ సమావేశం రాజంపేట తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి బుడ్డయ్యనాయుడుగారి అధ్యక్షతను 22 వ తేదీన జరిగింది. ఈ తాలూకాలోని ప్రతిఫిర్కాలో కనీసం 250 మంది సభ్యులను ఈ సంఘంలో చేర్పించడానికి నిర్ణయించేశారు. బీద హరిజనులకు ప్రభుత్వం యిచ్చే బంజరు భూములను వారివారిగ్రామాలలోనే యివ్వవలసిందిగా కడపజిల్లా కలెక్టర్ కోరారు. గ్రామాలలో హెడ్ టీచర్ లేదా హరిజనులను నియమించవలసిందనీ, హరిజన విద్యాభివృద్ధికై ఈ తాలూకాలో పాఠశాలలను ఎక్కువగా స్థాపించవలసిందనీ, రాజంపేట తాలూకాలోని వాసులకు హాస్టల్‌కు లేబర్ ఆఫీసర్ సిఫార్సుచేసిన రీతిగా ధనం సహాయం చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని అర్థించారు. హరిజనాభివృద్ధికై లేబర్ ఆఫీసర్ చేస్తున్నకృషికి అభినందించారు ఈసారి సమావేశం డిసెంబర్ 22 వ తేదీని రాజంపేటలో రామస్వామిశెట్టి పార్కులో జరపడానికి తీర్మానించారు.

రాజమండ్రి

24 వ తేదీని శ్రీ యన్. వి. యల్. నరసింహారావుగారి అధ్యక్షతను బ యార్. టి. డి. కోఆపరేటివ్ అసోసియేషన్ ద్వితీయ ప్రాంతీయ మహాసభ గౌతమీ గ్రంథాలయంలో జరిగింది. శ్రీ వి. యస్. మల్లిఖార్జునరావుగారు సభను ప్రారంభించారు. ప్రభుత్వం జీవితావసర వస్తువుల ప్రస్తుత ధరల కనుగుణంగా రాష్ట్రమంతటా పారిశ్రామిక కార్మికులకు కరువు భత్యం ఒకే విధంగా ఖండితంగా నిర్ణయించాలని సభ తీర్మానించారు. అధ్యక్షులు ఇట్టి సంఘాల ఆవశ్యకతను గూర్చి చెప్పారు. ఇన్‌స్ట్రక్టరు మాటలు విని కార్మికులు వారి విధానాలను అవలంబించకూడదని హెచ్చరించారు. శ్రీయుతులు ఎం. ఎ. రామారావు, యం. అప్పాజీ రావుగార్లు కూడా మాట్లాడారు. ఈ సభకు యితర జిల్లాలనుంచి శ్రీయుతులు ఎ. సుబ్బరాజు, వై. సత్యనారాయణ, కె. సుబ్బారావుగార్లు సౌహార్ద్ర (ప్రతినిధులుగా) వచ్చారు. శ్రీ ఎం. ఎ. రామారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

బోరువ

నేటి ధరవరలను అనుసరించి వ్యవసాయ కూలీలకు కూలీ హెచ్చుచేయించడానికి స్థానిక కూలీ కాంగ్రెస్ ఆధ్వర్యాన రైతు, కూలీల సంయుక్త సమావేశం 19 వ తేదీని ఏర్పాటు చెయ్యబడింది. సమావేశానికి 1000 మంది రైతులు, కూలీలు హాజరయ్యారు. రైతు, కూలీ కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు తెప్పల పున్నయ్య, ఆణంగి దానయ్య, గొరకల సూర్యనారాయణ, దుర్గబోసాహు, దున్న యెర్రయ్య, కాళ్ళ యాదవయ్య, కొత్తపల్లి పున్నయ్య, కామరాజు, గనగళ్ళ సూర్యనారాయణ, వెదుకోటి ఆదినారాయణ, శ్రీరామమూర్తి, నాయనవల్లభరావు, గుడియా నారాయణ, కొరగాన సూరిగార్లు ఈసమావేశంలో పాల్గొన్నారు. రైతుల తరపున శ్రీయుతులు తెప్పల పున్నయ్య, దుర్గబో సాహుగార్లు, కూలీల తరపున శ్రీయుతులు కొత్తపల్లి పున్నయ్య, శ్రీరామమూర్తిగార్లు కూలీ నిర్ణయాన్నిగురించి, రైతు, కూలీల సామరస్య ఆవశ్యకతను గురించి హితవుచెప్పారు దీర్ఘంగా చర్చలు జరిపినపిదప స్థానిక జీవన ప్రమాణాన్ని అనుసరించి రైతులకు, కూలీలకు పరస్పర స్థిరంగా కూలీనిర్ణయింపబడింది. కూలీల కోరికను మన్నించినందులకు రైతులను కూలీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి పున్నయ్యగారు అభినందించారు. రైతులకు, కూలీలకు, ఈ విధంగా సఖ్యతకుదిరినందుకు పుర జనులు సంతోషించారు.

శలపాడు

శలపాడు గ్రామంలో 21 వ తేదీని 15 అడుగుల ఎత్తు కట్టిన బండ్లమీద గాంధీజీ శిలా విగ్రహం ఊరేగించబడింది. పెద్ద బజారులో, బాపూజీ భవనం ఎదుట శ్రీ అలపాటి వెంకట్రామయ్యగారు విగ్రహాన్ని ఆవిష్కరించారు. శ్రీ వాకా రెడ్డి వెంకయ్యగారు పతాకోత్సవం చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ శేకూరు వెంకట కృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో, శ్రీయుతులు నాగుమోతు పిచ్చయ్య చౌదరి, శేకూరు లింగమూర్తి శర్మగార్లు, గాంధీజీ జీవిత విశేషాలనుగురించి ప్రసంగించారు. శ్రీ (నాగుమోతు వెంకటప్పయ్యగారి అభివందనాలతో) సభముగిసింది. రాత్రి 7 గంటలకు సంగీతగోష్ఠి జరిగింది. 9 గంటలకు, హరిజనులకు, బీదలకు అన్నదానం చెయ్యబడింది.

డాక్టర్ పట్టాభి: వైభవోపేతంగా జన్మదినోత్సవం

చిగురువాడలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం 24 వ తేదీని వైభవంగా జరుపబడింది. మధ్యాహ్నం 2 గంటలకు చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. ఉమామహేశ్వరరెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. అధ్యక్షులు ప్రసంగిస్తూ డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతి కావడం ఆంధ్రులకేగాక యావద్భారతీయులకు గొప్ప అదృష్టమన్నారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగూర్చి యిక ఎట్టి సందేహాలు ఉండవలసిన అవసరంలేదని చెప్పారు పిదప శ్రీ పట్టాభిరెడ్డిగారు, తదితరులు మాట్లాడారు.

ద్రాక్షారామంలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో తూర్పు గోదావరిజిల్లా ఆర్యవైశ్య సంఘం వారు శ్రీ భీమేశ్వరాలయంలో శ్రీ అంగర వెంకటాచార్యులుగారి అధ్యక్షతను సమావేశమైనారు. దేశక్షేమం నిమిత్తం డాక్టర్ పట్టాభిగారికి చిరాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా ప్రార్థిస్తూ భీమేశ్వరస్వామికి, మాణిక్యాంబకు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంలో శ్రీయుతులు కల్లేపల్లి రామమూర్తి (కార్యదర్శి), వి. రాజగోపాలాచారిగార్లు పట్టాభిగారి గుణగణాలను ప్రశంసిస్తూ మాట్లాడారు. శ్రీ శైలపతల్లి సూర్యనారాయణమూర్తిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

విజయనగరంలో

హరిజన సేవాసమితి యాజమాన్యాన నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం జరపబడింది. 24 వ తేదీ వుదయం శ్రీరామా ఆది ఆంధ్రస్కూలులో విశాఖజిల్లా హరిజనసంఘ కార్యదర్శి శ్రీ గోళా తమ్మయ్య నాయుడుగారి అధ్యక్షతను సభజరిగింది. డాక్టర్ పట్టాభిగారు సంస్థానప్రజలకు, భారతదేశానికి చేసిన సేవను ప్రశంసిస్తూ శ్రీయుతులు ఎ ఆదినారాయణమూర్తి, జి. ఎ. స్వామి, నేతం అప్పలస్వామిగార్లు మాట్లాడారు. సాయంకాలం 5 గంటలకు హరిజనవాడ రామమందిరంలో పట్టాభిగారి చిత్రపటం శ్రీ ఎ. వి. ఆర్. మూర్తిగారిచే ఆవిష్కరించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు పురప్రముఖులు, హరిజననాయకులు పెక్కుమంది హాజరైనారు

మలికిపురంలో

రాజోలు తాలూకా యువజన కాంగ్రెస్ యాజమాన్యాన మలికిపురంలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం జరుపబడింది. మలికిపురం హైస్కూలు ఆవరణలో విద్యార్థులచే ఆటపోటీలు, ఉపన్యాస పోటీలు జరుపబడి, బహుమతులు ఈయబడినవి. మధ్యాహ్నం బహిరంగసభ జరుపబడింది. శ్రీ జానకిరామరాజు ప్రభృతులు డాక్టర్‌గారిజీవితచరిత్రను గురించిప్రసంగించారు. రాత్రి రాజోలు పట్టణ విద్యార్థికాంగ్రెస్ బృందంవారిచే "నేతాజీ" బుర్రకథ చెప్పబడింది. ఆహ్వానసంఘంవారు బుర్రకథ బృందంవారికి రజితపాత్ర బహూకరించారు. వందనసమర్పణతో కార్యక్రమం పరిసమాప్తి అయింది.

నెల్లూరులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి జన్మదినమహోత్సవ సందర్భంలో 24 వ తేదీ సాయంత్రం తిప్పరాజు సత్రంవద్ద బహిరంగసభజరిగింది. శ్రీ బొమ్మ శేషురెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య (యం. యల్. ఎ) గారు మాట్లాడుతూ పట్టాభిగారి నాయకత్వాన దేశానికి వాటిల్లనున్న కమ్యూనిస్టు ప్రమాదం తప్పక తొలగిపోగలదని ఆశించారు. శ్రీయుతులు ఇక్కా చెంచయ్య, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యంగారు కూడా పట్టాభిగారి అమూల్యదేశసేవను కొనియాడారు. శ్రీ హనుమంతరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

గూటాలలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి జన్మదినమహోత్సవం శ్రీ పునులూరి కోదండరామయ్యగారి ఆదేశానుసారం జయప్రదంగా జరుపబడింది. పట్టాభిగారికి దేశసేవ చెయ్యడం నిమిత్తం భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించుగాక అని భగవంతునికి ప్రార్థనలు చెయ్యబడినవి.

శలపాడులో

24 వ తేదీని నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం శ్రీ చంద్రశేఖర గ్రంథాలయం యాజమాన్యాన వైభవంగా జరుపబడింది. సాయంత్రం 5 గంటలకు శ్రీ తాళ్ళూరు సుబ్బయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ సీతారామయ్యగారి జీవితాన్నిగురించి శ్రీ వెలగపూడి సీతారామయ్యగారు ఉపన్యసించారు.

పల్లగిరిలో

డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినమహోత్సవ సందర్భంలో ఈ గ్రామంలోని హిందూ, ముస్లిం ప్రజలు పట్టాభి చిత్రపటాన్ని 15 జతల ఎడ్లుకట్టిన బండిపై ఊరేగించారు. రాత్రి భీమిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షతను సభ జరిగింది. డాక్టరుగారి ప్రజాసేవను గురించి, ఆయన జీవితాన్ని గురించి శ్రీ చిక్కా కోటయ్యగారు ఉపన్యసించారు.

నిడదవోలులో

24 వ తేదీ సాయంత్రం నిడదవోలు విజ్ఞాన కళాశాల విద్యార్థులచే డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవం జయప్రదంగా జరుపబడింది. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కస్తూరి సూర్యప్రకాశరావుగారు, శ్రీ గోపరాజు వెంకటానందంగారు, శ్రీ మల్లిమడుగుల జగన్నాథశాస్త్రిగారు శ్రీకిల్లా ప్రగడ నారాయణమూర్తిగారు పట్టాభిగారి జీవితవిశేషాలనుగురించి, ఆయన మేధాశక్తిని గురించి ... గురించి ఉపన్యసించారు. పిమ్మట శ్రీ కస్తూరి సూర్యప్రకాశరావుగారి వందన సమర్పణతో సభముగిసింది. తరవాత ఫలహారాలు పంచిపెట్టబడినవి.

ఎమ్మిగనూరులో

ఆంధ్రసంఘం ఆధ్వర్యాన నూతన రాష్ట్రపతి "పట్టాభి"గారి జన్మదినోత్సవం రామాలయంలో జరిగింది. సాయంత్రం 6 గంటలకు సభ జరిగింది. పురప్రముఖులు శ్రీ మాదావి సోమప్పగారు సభకు అగ్రాసనాధిపత్యం వహించారు. విద్వాన్ వి. హనుమంతరావుగారు, జి. యం. గంగప్పగారు, శివరావుగారు పట్టాభిగారి జీవితాన్ని గురించి ముచ్చటించారు, ఆంధ్రసంఘ కార్యదర్శి సత్యనారాయణ సెట్టిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

యలమంచిలిలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో హైస్కూలు ఆవరణలో 24 వ తేదీ సాయంత్రం విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఏ. ఎల్. నారాయణరావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. శ్రీ కె. వి. దేశికాచారిగారు, శ్రీ అప్పల వీరభద్రంగారు పట్టాభిగారి జీవితవిశేషాన్ని, ఆయన దేశసేవను ప్రశంసిస్తూ మాట్లాడారు. ఇకోదిక దేశసేవచెయ్యడానికిగాను భగవంతుడు పట్టాభిగారికి ఆయురారోగ్యాలు అధికంగా ప్రసాదించాలని ప్రార్థన చేశారు.

చిలకలూరిపేటలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ శిక్షణాశిబిరం వారి ఆధ్వర్యాన సేవాదళ సైనికులు పెద్దవూరేగింపు చేశారు. స్వరాజ్య మైదానంలో శ్రీ కల్లూరి వీరయ్యగారి అధ్యక్షతన జరిగినసభలో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి, బాలిరెడ్డిగారు పట్టాభిగారు ఆంధ్రదేశానికి, యావద్భారతానికి చేసిన సేవను ప్రశంసిస్తూ మాట్లాడారు. తరువాత శ్రీ ఉడతా వెంకటేశ్వర్లుగారు, శ్రీ నాగినేని వెంకయ్యగారు, శ్రీ జాస్తి వెంకట నర్సయ్యగారు, శ్రీ దరువూరి వీరయ్యగారు డాక్టరుగారిని గురించి ప్రసంగించారు.

బందరులో డాక్టర్ పట్టాభి కంచు విగ్రహ ప్రతిష్ఠాపన
మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

డాక్టర్ ఆర్. అచ్యుతరామయ్య (బందరు మునిసిపల్ చెయిర్మెన్) గారి అధ్యక్షతను 24 వ తేదీ వుదయంజరిగిన బందరు మునిసిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశంలో నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని "ఫ్రీమెన్ ఆఫ్ ది సిటీ" ద్వారా సన్మానించడానికి, రజితపేటికను బహూకరించడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇందుకు 300 రూపాయలు మంజూరు చేశారు. కౌన్సిల్‌హాలులో డాక్టర్‌పట్టాభిగారి తైలవర్ణ చిత్రపటాన్ని పెట్టడానికి మరొక తీర్మానం చేశారు. ఇందు నిమిత్తం 500 రూపాయలు మంజూరు చేశారు.

బందరు మునిసిపల్ పార్కులో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి కంచువిగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి డాక్టర్ కోకా నరసింహారావు నాయుడుగారు ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఇందుకు విరివి వసూలు చెయ్యడానికి అయిదుగురు కౌన్సిలర్లతో ఒక కమిటీ నియమించబడింది. పౌరులలోనుంచి కొంతవిరి కోఅప్పుచేసుకోడానికి ఈ కమిటీకి అధికారమివ్వబడింది.

తుని, నవంబరు 24 — తుని పంచాయతీబోర్డుసభ్యులు శ్రీ వాడ్రేపల్లి కృష్ణరాజుగారి అధ్యక్షతను సమావేశమై గాంధి జాతీయ స్మారకనిధికి 2116 రూపాయలు విరాళమివ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

విపణి వీథి

నవరను రేటు

మద్రాసు, నవంబర్ 27 —

అమ్మకం వస్తు	రు. అ. పై.
నవరం దిల్లరకం	75 14.0
పాల్లా బంగారం	113 8.0
మూసా బంగారం	111. 6.0
వెండి ఫందరులాలు	177. 8.0
వెండి తులం	1-18.0

కొబ్బరినూనె

(39 వీసెల్లు) గం ఇన్నీ 1 8	85. 0.0

ఆముదం

500 వీసెల్లు) బాణు	365. 0.0

పంచదార

(2 అంకెలు) "కాన్‌పూర్"	105.12.0	108. 8.6

న్యూయార్కు ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్కు, నవంబర్ 26 —

నేటి ఓపెనింగు	31.90
నేటి క్లోజింగు	31.87

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ త్రయోదశి ఆదివారం నవంబర్ 28-వ తేదీ

త్రయోదశి తెల్లవారి 3.4 గంటలవరకు

స్వాతి నక్షత్రం తెల్లవారి 4.3 గంటలవరకు

వర్జ్యం: పగలు 10.46 నుంచి 12.16 గంటలవరకు

మద్రాసు రేడియో

సోమవారం, నవంబర్ 29

211 మీటర్లలో, ఉదయం 7-10 ఎం. ఎం. దండపాణి దేశికర్ (రికార్డులు). 7.30 ఆర్. జయలక్ష్మి (గాత్రపాట). 8.30 కె. ఆర్. జయరామ అయ్యర్ (గాత్ర పాట). మధ్యాహ్నం 2.15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం 5.30 ఎస్. చెంగల్వరాయన్ (గాత్ర పాట). 4.20 డి. కిట్టప్ప (గోటు వాయిద్యం). 7.45 జంత్ర సమ్మేళనం 8 గంటలకు సుందరి తంబి (గాత్ర పాట). 8.30 ఆర్. కె. శ్రీ కాంతన్ (గాత్ర పాట). 9.15 "ఇక్కడ కాలు-చెప్పు దెబ్బ" తెలుగు నాటిక. రచయిత: పి. వి. రామచంద్ర మూర్తి 9.40 ఎస్. కోదండపాణి (వేణుగానం).

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 4.30 గ్రామస్తుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు. 7.30 అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు).

మంగళవారం, నవంబర్ 30

211 మీటర్లలో ఉదయం 7.30 కె. గోపాలకృష్ణన్ (గాత్రపాట). 8.30 ని ఎస్. సరోజిని (గాత్రపాట). మధ్యాహ్నం 1 గంటకు మహిళా మండలి కార్యక్రమం. 2.15 హైస్కూలు విద్యార్థులకు కార్యక్రమం. 4 గంటలకు ఎలిమెంటరీ స్కూలు విద్యార్థుల కార్యక్రమం. 5.40 ఎ. ఎస్. చెంగల్వరాయన్ (ఫిడేలు). 8.30 హెచ్. శరకర ... (గాత్రపాట). 9.40 ఆర్. ఆర్. మూర్తి (గాత్రపాట). 10 గంటలకు నాగస్వరం.

41.32 మీటర్లలో ఉదయం 7.10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2.5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 గ్రామస్తుల కార్యక్రమం. 7.15 తెలుగులో వార్తలు 7.30 నానాదేశ సందేశము : "యునైటెడ్ కింగ్‌డం" జి. ఎ. నరసింహారావుగారు ప్రసంగం

విజయవాడ రేడియో

బుధవారం, డిసెంబర్ 1

357.1 మీటర్లలో (840 కె. సై) సాయంత్రం, 5.30 ఉపక్రమణిక, 5.31 భారత ఉపప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ సందేశం, 5.40 మద్రాసు ప్రధాని శ్రీ ఓమండూరు పెరమాళ్ళ స్వామి రెడ్డియారి ప్రసంగం, 5.50 మద్రాసు గవర్నర్ సందేశం, 5.58 జనగణమన 6.0 ఇంగ్లీషులో వార్తలు, 6.10 స్థానిక వార్తలు, 6.20 అంజలి, శ్రీమతి బంగుటూరి సూర్యకుమారి. 6.30 శ్రీ దాలిపర్తి పిచ్చహరి నాగస్వరం, 7.0 శ్రీ చిత్తూరు నాగయ్య "ఆంధ్ర ప్రశస్తి" 7.15 తెలుగులో వార్తలు. 7.30 ఆంధ్ర దేశ జానపదగీతాలు, సమర్పణ: డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు గాయకులు: కమలాచంద్రబాబు, వింజమూరి సీతాదేవి వింజమూరి అనసూయాదేవి, ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎం. ఎస్. రామారావు. 7.45 జాతీయ ఐక్యత ప్రసంగం: డాక్టర్ పట్టాభి. 8.0 శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు ఫిడేలు, శ్రీ కోలంక వెంకటరాజు మృదంగం, 8.30 శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులు గానం, శ్రీ నరిదే సుబ్బారావు ఫిడేలు, శ్రీ కె. హనుమంతరావు మృదంగం, 9.0 ఇంగ్లీషులో వార్తలు, 9.15 ఫిడేలు త్రయం-జానపద గీతాలు-నిర్వహణ-శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, 9.30 "ఆంధ్ర శ్రీ" యుగయుగముల ఆంధ్ర వైభవము చిత్రించు చారిత్రక రూపకము. రచన: శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ. పాత్రధారులు: ఎస్. వరలక్ష్మి, కమలాచంద్రబాబు, కొమ్మూరి పద్మావతీదేవి, సి. హెచ్. నారాయణరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, 10.0 కవి సమ్మేళనం తెలుగు తల్లికి పుష్పాంజలి. ఆంధ్ర కవీశ్వరుల సమావేశం. విశ్వనాథ సత్యనారాయణ, కాటూరి వెంకటేశ్వరరావు, నాయని సుబ్బారావు, వేదుల సత్యనారాయణశాస్త్రి. దేవులపల్లి కృష్ణశాస్త్రి. తుమ్మలపల్లి సీతారామమూర్తి చౌదరి, పుట్టపర్తి నారాయణాచార్యులు, జి. జాషువా శ్రీ శ్రీ. 11.0 ముగింపు.

తగ్గింపు ధరలు



టి.వి.యస్ ప్రొడ్యూసర్ గ్యాస్ ప్లాంట్

ప్రొడ్యూసర్ గ్యాస్ తయారీ విధానమందును, పనితనమందును టి. వి. యస్ వారివి అతినవీనమైనవి. అవి నమ్మకమైనవి, ప్రయోజనకరమైనవి, పని విషయములో ఖర్చులు తగ్గించేవి.

టి.వి.సుందరమ్ అయ్యంగార్ అండ్ సన్స్, లిమిటెడ్
మధుర, తిరుచిరపల్లి, తిరునల్వేలి అండ్ పుదుక్కోటై.
సుందరమ్ మోటార్స్ లిమిటెడ్., మద్రాసు
మద్రాస్ ఆటో సర్వీస్ కో. లిమిటెడ్., బెంగుళూరు సిటీ
TVS
TVS-2176

బీమాకు సంబంధించిన అన్ని విషయములకు

హిందుస్థాన్ ఐడియల్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
మచిలీపట్టణము

వారిని విచారించండి

ఆదర్శమైన పద్ధతులమీద ప్రజా సేవయే ప్రధానంగా పనిచేస్తున్న

తెలుగు కంపెనీ

అగ్ని, మోటారు, వగైరా బీమాలకు కూడా రిజిస్ట్రేషను పూర్తిఅయి, పని ప్రారంభించుటకు చురుకుగా ఏర్పాట్లు సాగుచున్నవి.

సంవత్సరాంతమునకు కొత్త అభివృద్ధి కనపరుచుటకు ఏజెంటు సోదరు లెల్లరకు హెచ్చరించడమయినది.

భల్లపెనుమర్తి రామకృష్ణారావు, జనరల్ మేనేజర్.

అన్నింటికి ఉపయోగపడు సౌందర్యమునిచ్చు క్రీము

కాష్మోలిన్ స్నో ను విడువక వరుసముగా వాడుచున్న యెడల చర్మము మెత్తగాను నిక్కగానున్నగాను వుండి, ముఖమును ఎండ వేడి, దుమ్ము మొండి కాపాడి, మడుతలు పడకుండా చేయును.

ఇది జిగటలేక, పౌడరు ముందు వరు అంటియుండునటుల వినియోగపడు క్రీము.

కాష్మోలిన్ స్నో

ఆల్పైన్ కాస్మెటిక్ లేబొరేటరీస్; జిన్నాబాయి ఛాంబర్స్, ఫోర్టు, బొంబాయి.

AA 15.

కన్నికా బ్యాంక్ లిమిటెడ్

(పూర్వం "డిండిగల్ శ్రీ కన్నికాపరమేశ్వరి బ్యాంక్ లిమిటెడ్" పేరుతో వ్యవహరించిన సంస్థ)

హెడ్ ఆఫీసు : కోడంబాకం - మద్రాసు	స్థాపన : 1930 లో
చెల్లించబడిన మూలధనం	రు. 4,50,000
రిజర్వు నిధి, ఇతర నిధులు	రు. 2,05,500

అన్నిరకాల బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహిస్తారు. ఈ బ్యాంకుశాఖలు అన్నిటిలోను ఈ క్రింది వడ్డీరేటు ప్రకారం ఫిక్సెడ్ డిపాజిట్లు స్వీకరించబడుతాయి :

6 నెలలు, సంవత్సరానికి తక్కువ కానిచో	3½%
1 సంవత్సరం, రెండు సంవత్సరాలకు తక్కువకానిచో	4 %
2 సంవత్సరా-, మూడు సంవత్సరాలకు తక్కువ కానిచో	4½%

రు. 5,000 అంతకు పైబడిన మొత్తాలకు, హెచ్చుకాలానికి ఫిక్సెడ్ డిపాజిట్లకు ప్రత్యేకపు రేట్లు.

ఎస్. ఎస్. రామన్న, బి. కామ్. (బొంబాయి) అసిస్టెంట్ సెక్రటరీ. — కె. వి. ముత్తుకృష్ణ చెట్టియార్, మేనేజింగ్ డైరెక్టర్.

An Elegant WRIST WATCH

దీపావళి బహుమతి: స్విస్ రిస్ట్‌వాచీలు. సరసమైన ధర. బ్రైట్ క్రోమియం కేసు రు. 16. సెకండుతో రు. 18. సెకండ్ రేడియంతో రు. 20. సెంటర్ సెకండ్ రు. 22. రేడియం డయల్ రు. 24. ప్యాకింగ్ పోస్టేజి ఉచితం ప్రతిదీ 2 సం॥ గ్యారంటీ. (ApM)

PREM SHANKAR & CO.
WATCHES & CLOCKS SPECIALISTS, AISHBAGH, LUCKNOW

మద్రాసు బడ్జెట్

లోటు రాబోదని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ఆశాభావం

మద్రాసు, నవంబర్ 27—

చెన్నరాష్ట్రం అంతటా మద్యనిషేధం అమలు జరుపుతున్నందున "ఎక్సైజు రెవిన్యూ" లేకపోయినప్పటికీ, దేశంలో ఇన్‌ఫ్లేషన్ ప్రమాదనివారణకు గాను పురోభివృద్ధి ప్రణాళికలను ప్రస్తుతానికి ఆపివేయవలసిందని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది గనక, రాష్ట్ర శాసనసభ్యులు ప్రభుత్వంతో కొంతవరకైనా సహకరించిన పక్షంలో 1949-50 లో ఆదాయ వ్యయాలు సరిపోయేట్లుగా బడ్జెట్ తయారుచేయాలని మద్రాసు ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వకులవైద్యకళాశాల హోస్టలు ఉత్సవాల సందర్భంలో నిన్నసాయంకాలం మాట్లాడుతూ చెప్పారు.

మద్రాసు ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌ను గురించి మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావిస్తూ, గత ఏడాది ఫిబ్రవరినెలలో తాను బడ్జెట్ ప్రతిపాదన చేసినప్పుడు అయిదుకోట్ల రూపాయలు లోటు తప్పక రాగలదని, ఈ మొత్తాన్ని రిజర్వు ఫండునుంచి వెచ్చించాలని తాము అంచనా వేసినట్లూ, కాని ఇప్పటికి తయారుచేయబడిన గత ఏడాది ఆదాయవ్యయాల అంతిమ వివరాలను బట్టి అసలు ఏమాత్రం బడ్జెట్‌లోటు గత ఏడాది ఏర్పడలేదని తాము చెప్పగలనని అన్నారు; కనక ఈ ఏడాది బడ్జెట్‌లోటును పూర్తిచేయడానికి రిజర్వు ఫండునుంచి కొంతసొమ్ము తీసుకోవలసిన ఆవశ్యకత అంటూ ఏమీ వుండదనికూడా వివరించారు.

పోయినఏడాది అనుకున్నటుగా బడ్జెట్‌లో లోటు ఏర్పడక పోవడానికి కారణాలను వివరిస్తూ, అక్టోబరు రెండవతేదీవరకు చెన్నపురితోసహా కొన్ని జిల్లాలలో మద్యనిషేధం అమలు జరపక పోవడంవల్ల ఎక్సైజ్ కింద కొంత ఆదాయం వచ్చిందని, రెడ్డిగారు చెప్పారు. ఇంతేగాకుండా చెన్నరాష్ట్రఆర్థిక పరిస్థితి స్వాభావంగా వుండటానికి అమ్మకంపన్ను మొదలగు వానివలన రాబడి ఒకే విధంగావుండకుండా, నానాటికి పెరగడానికి వీలున్నదని పేర్కొన్నారు.

గత వత్సరం బడ్జెట్ ప్రతిపాదనలో కొన్ని కొన్ని విషయాలకు ప్రత్యేకించబడిన మొత్తాలు ఖర్చుగాకుండా మిగిలిపోవడం కూడా తమ ఆశాభావానికి ఒక కారణంగా పేర్కొంటూ ఇరిగేషన్ ప్రణాళికలనుగురించి ముచ్చటిస్తూ, ప్రభుత్వం ఆమోదించిన కొన్ని ఇరిగేషన్ ప్రణాళికలు అమలు జరగకపోవడం, అమలు జరుగుతున్న వానిలో పని చురుకుగా జరగకపోవడం సంభవిస్తున్నదని చెప్పారు.

చెన్నరాష్ట్రంలో మద్యనిషేధాన్ని గురించి ప్రసంగిస్తూ ఎక్సైజ్ రెవిన్యూకింద ప్రభుత్వ ఆదాయంలో 17 కోట్లు లోటు రావడమేగాకుండా, మద్య నిషేధ కార్యక్రమం అమలుపరచడానికి దాదాపు కోటిరూపాయలు వెచ్చించవలసివుంటుందనికూడా పేర్కొన్నారు.

ఇన్‌ఫ్లేషన్ ప్రమాద నివారణలో ఒక భాగంగా పెద్ద పెద్ద అభివృద్ధి ప్రణాళికలను తాత్కాలికంగా అమలుపరచకుండా వుండాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఇరిగేషన్ ప్రణాళికలు, అధికాహారోత్పత్తి కార్యక్రమాల సందర్భంలో ప్రభుత్వం ఏవిధంగాను పిసినిగొట్టుతనం చూపించదని కూడా ఆయన చెప్పారు.

అయినప్పటికీ బడ్జెట్‌లోని ఆదాయవ్యయాలను సరిపెట్టడం చాలా కష్టమని, మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని సామాన్యమానవుని ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా అన్వయింప చేయడంలో ప్రభుత్వానికి ప్రజల సహకారం అత్యవసరమని అన్నారు.

ఈ సందర్భంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను గురించి పేర్కొంటూ ఈ మధ్యను కాశ్మీర్‌లో తాను పర్యటనచేసినపుడు మన సైన్యాలు వీరోచితంగా పోరాడుతున్న పరిస్థితులను వివరించారు. నిజాం సవాలుపై ఇండియా అమలు జరిపిన పోలీసు చర్యలు దిగ్విజయంగా కొద్దిరోజులలోనే ముగింపు కావడానికి, కాశ్మీర్ రంగంలో ఇంకా పోరాటం జరుగుతూ వుండటానికి గల కారణాలను వివరించారు.

ఈ సమావేశానికి కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్. వి. మొదలియార్ అధ్యక్షత వహించారు.

క్షయవ్యాధి నివారణకృషి

చెన్నపురిలో ప్రధాన కార్యాలయం నెలకొల్పబడుతుందట

ఆస్లో, నవంబర్ 26—

క్షయ రాకుండా పిల్లలకు టీకాలువేసే సందర్భంలో మిత్రరాజ్యసమితి జరుపుతున్న కృషి ఇండియాలోకూడా ప్రారంభించబడగలదని తెలుస్తున్నది.

ఈ విషయంలో ఇండియా ఆరోగ్యశాఖకు తగువిధంగా తోడ్పడే నిమిత్తం స్కాండినేవియా దేశాలు, అనుగుణ డాక్టర్లు, 12,మంది నర్సులతో ఒక రాయబారవర్గాన్ని ఇండియాకు పంపుతున్నవని నేడు ప్రకటించబడింది.

క్షయవ్యాధి నివారణ కృషికి ప్రధాన కార్యాలయం చెన్నపురిలో నెలకొల్పబడుతుంది. ఈకృషి సాగించడానికి డాక్టర్లు, నర్సులు తగువిధంగా శిక్షణ పొందుతారు.

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘం పాలకవర్గ సమావేశం డిసెంబర్ 5 వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నగరంలోని గౌలీగూడలోని శ్రీ బాలసరస్వతీ గ్రంథాలయంలో జరుగుతుంది.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 5 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరులో శ్రీ గాంధీ ఆంధ్రజాతీయ మహావిద్యాలయంలో జరుగుతుంది.

రూపవాణి

చెన్నరాష్ట్రానికి ఫిలింకోడ్

మద్రాసు ప్రభుత్వం ఫిలింకోడ్‌ను ప్రకటించింది. ఫిలిం సెన్సార్‌బోర్డ్‌వారికి మార్గదర్శకంగా వుండడం, రాష్ట్రంలో ప్రదర్శించబడే చిత్రాలు నైతికంగా ఉన్నత ప్రమాణంలోవుండేటట్లు చూడడం, చట్టాన్ని, మతాన్ని గౌరవిస్తూ, అసభ్యతకు, అవినీతికి అవకాశంలేని చిత్రాలకే అనుమతించడం—ఇవే కోడ్ లక్ష్యాలు.

ప్రధాన సూత్రాలు

మొదటిది: నైతికంగా ప్రేక్షకుల అభిరుచిని తగ్గించదగు ఏ చిత్రాన్ని సెన్సార్లు ఆమోదించరాదు. పాపకార్యాలపట్ల, తప్పులపట్ల ప్రేక్షకులలో సానుభూతి కలుగదగు ఘట్టాలు, సంఘటనలు ఏమీ వుండరాదు.

రెండవది: వినోదానికి అవసరమైనంతవరకే జీవిత విధానాలను, పరిస్థితులను చూపాలి.

మూడవది: ప్రభుత్వ చట్టాలనుగాని, వీటిని గాని అవహసించే పద్ధతికి పోటీవ్వరాదు.

వివరాలు

(1) న్యాయోల్లంఘనః చట్టానికి విరుద్ధంగా వ్యవహరించాలనే కోరిక పుట్టేటట్లుగాని, అనుకరణ చేస్తే ఆవిందేటట్లుగాని ఈ క్రింది అంగాలు చూపరాదు:

(ఏ) హత్య, చిత్రవధ, ప్రతీకారం, చిత్రవధను విపులీకరించి చూపరాదు, ప్రతీకారం నేటి పరిస్థితులకు కూడనిపని.

(బి) తప్పుచేసే విధానాలను విపులీకరించరాదు. (1) తాళం దొంగతనాలు, చౌర్యం, ఇనప్పెట్టెలు తెరవడం, రైళ్లను, వంతెనలను, భవనాలను డైనమైట్‌తో ప్రేల్చివేయడం, గృహదహనాలు—వాటి పద్ధతులను వివరిస్తూ ప్రదర్శించరాదు. అత్యవసరమైన ఘట్టాలలోనే తుపాకులు, రివాల్వర్లు మొదలైన వాటిని ప్రదర్శించాలి. ఆయుధాలను రహస్యంగా చేరవేయడం, సారాను తయారు చేయడం, పరిశుద్ధంచెయ్యడం మొదలైన వాటిని గాని చూపకూడదు.

(సి) మద్యపాన దృశ్యాలు తొలగించాలి.

(1) ఏవిధమైన మత్తుపదార్థ సేవనానికి చిత్రంలో అనుమతించరాదు.

(2) ఇదివరలో సర్టిఫికేట్ పొందివున్న చిత్రాలనుంచికూడా అట్టి దృశ్యాలను తొలగించాలి.

(3) విదేశ చిత్రాలను దిగుమతిచేసేవారు ఈ విషయాన్ని నిర్మాతలకు సూచించాలి.

(4) త్రాగుడు తప్పు అని నిరూపించదగు దృశ్యాలకే అనుమతించాలి.

(ఏ) మద్యపానాన్ని నిరసించినట్లు నిరూపణ చేసే దృశ్యాలను తొలగించ నగత్యంలేదు.

(బి) మద్యపానాన్ని అవహేళనచేస్తూ, అది నిషిద్ధమని, అమర్యాద లక్షణమని, సంఘ క్షేమానికి విరుద్ధమని నిరూపించే దృశ్యాలు వుండవచ్చు.

మద్యనిషేధాన్ని అవహేళనచేస్తూ, ఆ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వాన్ని అపహసిస్తూ, దీనివల్ల ప్రజలలో అత్యంతాగాన్ని రేపే దృశ్యాలకు, త్రాగుడు విలాసమని సూచించే దృశ్యాలకు, అది గౌరవప్రదమని నిరూపించే ఘట్టాలకు స్వస్తిచెప్పాలి. ఇతరరాష్ట్రాల సెన్సార్ బోర్డులు ఆమోదించినవైనా మదరాసు సెన్సార్ బోర్డు పరిశీలించి, మత్తు పదార్థ సేవనం విషయంలో ప్రోత్సాహకారంగా వుండే దృశ్యాలను తొలగించివెయ్యాలి.

స్త్రీ పురుషుల సంబంధం

వివాహం, గృహస్థజీవనం. వీటిపవిత్రతకు భంగంగా చూపరాదు. స్త్రీ పురుషుల మధ్య అవశ్య సంబంధాలు సర్వసామాన్య విషయంగా నిరూపించరాదు.

(ఏ) వ్యభిచారాన్ని ఆకర్షణీయమైన కోణంలో ప్రదర్శించరాదు.

(బి) మోహప్రదర్శన.

(1) కథావిధానానికి అత్యవసరమైతేతప్ప. కామానికి, మోహానికి చిత్రంలో తావుండరాదు, అవసరమైన పరిస్థితిలో కూడా భారతీయ దాంపత్య సంప్రదాయాలను, సంఘనియమాలను దృష్టిలో వుంచుకోవాలి.

(2) కామం వికారిపులను, ఉద్రేకాన్ని రేపదగు విధంగా చూపరాదు.

(సి) లేవదీసుకుపోవడం, బలాత్కారం.

(1) వీటి విషయమై సూచనప్రాయంగానైనా ఏ ఘట్టాలను కథావిధానానికి అత్యవసరమైనంత వరకు తప్ప ప్రదర్శించరాదు అవి సాగించే పద్ధతులను ఎప్పటికి చూపరాదు.

(2) సుఖాంత చిత్రానికైనా అవికథా వస్తువు కారాదు.

(డి) (1) మనోన్మాదం ప్రదర్శనను ఏ రూపంలోనైనాసరే నిషేధించాలి.

(2) కథ ట్రీట్‌మెంట్‌కు అవసరమైనంతవరకుతప్ప కొరడాలతో కొట్టడం మొదలైన హింసావిధానాలను కేవలం సూచనగా తప్పితే విపులీకరించి చూపరాదు.

(ఇ) వ్యభిచారానికి స్త్రీలను, యువతులను, బాలికలను విక్రయించడం ఏ చిత్రానికి కథావస్తువు కాకూడదు.

(ఎఫ్) సుఖవ్యాధులు. స్త్రీ పురుష సంబంధాలు, గర్భనిరోధం మొదలైనవి—విద్యా ప్రబోధాత్మక చిత్రాలు కాని వాటికి కథావస్తువు కారాదు.

(జి) పిల్లల పుట్టుక యథార్థంగాగాని, నీడగాని ఎన్నడూ చూపించరాదు.

(హెచ్) పిల్లల మర్మావయవాలనుకూడా బహిర్గతం చెయ్యకూడదు.

అసభ్యత: అవినీతి

పీడాభిరుచికి సంబంధించిన [illegible] కథలో "ట్రీట్‌మెంట్" ఇచ్చినప్పుడు [illegible] లకు ఏవగింపు కలగనివిధంగానే [illegible] చూపాలి. మాటలలో, అభినయ[illegible]సంలో గాని, ప్రేక్షకులలో ఏ తరగతివారికైనా అర్థంకాగలవిధంగాగాని అశ్లీలానికి తావీయరాదు

దుస్తులు

(ఏ) నగ్నంగా వ్యక్తులను చూపరాదు. నీడలా (సిల్హౌట్)కూడా చూపరాదు.

(బి) దుస్తుల విసర్జనను కూడా మర్యాదకు మించిన పద్ధతిలో చూపరాదు,

(సి) సాధారణంగా అచ్ఛాదన చేసుకొనే శరీరభాగాలను అనవశ్యంగా బహిర్గతం చెయ్యడాన్ని నిషేధించాలి.

(డి) నృత్యంచేసేటప్పుడు ధరించే దుస్తులు కూడా శరీరంలోని అవయవాల పరిపుష్టికి ప్రాధాన్యం ఇచ్చి చూపేటట్లు వుండకూడదు నాట్యంచేస్తున్నపుడు అనవశ్యంగా అవయవాల కదలికనుకూడా అనుమతించరాదు.

(ఇ) పాత్రల వేషధారణకూడా ఆదిలోవున్న వ్యాహాపాల అనుసరణకోసం యత్నించేటప్పుడు ఏ జాతి, మత, వర్గాలకు అగౌరవం కలిగించని విధంగానే వారి విశ్వాసాలకు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వుండని పద్ధతులనే ఆమోదించాలి.

లక్ష్మి, పార్వతి, సీత, ద్రౌపది, మీనాక్షి, త్రిమూర్తులు మొదలైనవారిని చూపవలసినపుడు వారిపట్ల గౌరవం తగ్గేపద్ధతిని ఆ పాత్రల ఉన్నిలనకు పూనుకోరాదు

నాట్యాలు

ఉద్రేకం కలిగించే అసభ్య నృత్యాలకు అనుమతించరాదు.

మతం

(ఏ) ఏ చిత్రంగాని, చిత్రంలోని ఘట్టంగాని ఏ మతాన్ని అవమానించే పద్ధతిలో వుండరాదు.

(బి) మత గురువులను దుష్టులుగాగాని, హాస్యపాత్రలుగాగాని చూపరాదు.

(సి) ఏ మతానికి చెందిన కార్యకలాపాలనైనా ప్రదర్శించడంలో మిక్కిలి జాగ్రత్త వహించాలి.

(డి) ఏ పురాణాన్నిగాని, మతాన్నిగాని అవహేళనచేసి, వివాదాలకు దారితీసే విధానాలకు అనుమతించరాదు

(ఇ) న్యాయం, పాతివ్రత్యం, ధర్మం, సత్యం మొదలైన ఉన్నతాదర్శాలను అపహసించడానికి అనుమతించరాదు.

స్థలాలు

వ్యభిచార గృహాలు, కల్లుసారా దుకాణాలు, నల్లమందు గృహాలు, మద్యశాలలు ఏవీకూడా కథకు అనివార్యమైతే తప్ప, ప్రదర్శించరాదు. అప్పుడైనా అవి అభిలాషను రేకెత్తించగలిగినవిగా, ఆకర్షణీయమైనవిగా వుండరాదు.

జాతీయ పతాకం

ఏదేశపు జాతీయ పతాకాన్నైనా, పార్టీచిహ్నాలనైనా, మత లాంఛనాలనైనా గౌరవ భావనంగా ప్రదర్శించాలి

టైటిల్స్

అశ్లీల అసభ్యత స్ఫురించే టైటిల్స్ ఉపయోగించరాదు.

అభిరుచి

ఈ క్రింది విషయాలను చూపేటప్పుడు సభ్యతను మించి ప్రవర్తించరాదు.

ఉరితీత, హింస, భయోత్పాదాంగాలగల పటకృత్యాలు, మనుష్యులనుగాని, జంతువులనుగాని వాతలుపెట్టడం, స్త్రీల విక్రయం, లేదా వ్యభిచారం, శస్త్రచికిత్స.

జపాన్ యంత్ర సామగ్రి

చెన్నరాష్ట్రానికి ఇండియా ప్రభుత్వం ఇంకా ప్రత్యేకించలేదని కౌన్సిల్ సమావేశంలో వివరణ

మద్రాసు, నవంబర్ 26—

పరిశ్రమలకు ఉపయోగించే జపాన్ సాధన సామగ్రిని నష్టపరిహారంకింద మద్రాసు ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం యింకా ప్రత్యేకించలేదని నేటి కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నోత్తరకాలంలో శ్రీ ఎస్. వి. ఆదిత్యన్‌కు మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ సమాధానం చెప్పారు.

గత యుద్ధంలో జపాన్‌వారి చర్యల మూలంగా కలిగిన ఆస్తినష్టాలను తెల్పవలసిందిగా 1945 అక్టోబర్‌లో ఇండియా ప్రభుత్వం కోరిందని, అంతట మద్రాసు ప్రభుత్వం 5,50,00 000 ల మేరకు ఆస్తి నష్టం కలిగిందని సమాధానం చెప్పిందని వెల్లడించారు. ధనరూపంలో ఈ మొత్తాన్ని చెల్లించలేని పక్షంలో టెక్స్‌టైల్ పరిశ్రమకు, ఇతర పరిశ్రమలకు పనికివచ్చే యంత్ర సామగ్రినైనా పంపవచ్చునని మద్రాసు ప్రభుత్వం సూచించిందట.

అయితే, యిప్పటివరకు సాధన సామగ్రి గాని, రొక్కంగాని ప్రత్యేకించినట్లుగా ఇండియా ప్రభుత్వంనుంచి సమాధానం చేరలేదని వివరించారు.

16 వ శతాబ్దంనాటి తాళపత్ర గ్రంథాలు

లక్నో, నవంబర్ 24—

అతి పురాతనమైన సంస్కృత వ్రాతప్రతులను ప్రొఫెసర్ కె. ఎ. ఎస్. అయ్యర్ (లక్నో యూనివర్సిటీ) ఇటీవల ప్రోగుచేశారు 16 వ శతాబ్దంలో వ్రాయబడిన విష్ణుపురాణం వ్రాతప్రతితో సహా దాదాపు 20 తాళపత్ర గ్రంథాలను వీరు ప్రోగుచేసినట్లు తెలుస్తున్నది.

యూనివర్సిటీ గ్రంథాలయంలో ఇవి పెట్టబడతవి.

జెమినివారి "చక్రధారి" చిత్రంలో శ్రీమతి పుష్పవల్లి

చిత్రజగతి

వాహినివారు తమ సొంత స్టుడియోలో "గుణసుందరి" జానపద కథను చిత్రంగా తయారు చేస్తున్నారు

శ్రీ శోభనాచలవారు తమ "కీలుగుఱ్ఱం" చిత్రాన్ని డిసెంబర్‌లో విడుదల చెయ్యవచ్చు.

శ్రీ పద్మనాభ పిక్చర్స్‌వారి "చంద్రవంక" చిత్రం పూర్తి అయి, విడుదలను నిరీక్షిస్తూవుంది

"అవర్ ఇండియా"

ప్రసిద్ధ నాట్యకళాకోవిదుడు రామగోపాల్ నృత్యచిత్రం

(మా ప్రత్యేక విలేఖరి)

లండన్, (విమాన టపాద్వారా)

ప్రఖ్యాత నాట్యకళా కోవిదుడు రామగోపాల్ న్యూయార్క్‌లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పాల్గొన్న పిదప, లండన్ వచ్చి "అవర్ ఇండియా" అనే డాక్యుమెంటరీ చిత్రంలో తన నాట్యాన్ని ప్రదర్శించారు.

వెంబిల్డన్‌లోని మెర్టన్ స్టుడియోస్‌లో ఈ చిత్రాన్ని పాల్ జిల్సన్ తయారుచేశారు. శివతాండవం, రాధాకృష్ణ నృత్యాలను ఈ డాక్యుమెంటరీ చిత్రంలో రామగోపాల్ అపూర్వంగా ప్రదర్శించాడని తెలుస్తున్నది.

సినిమాలలో జాతీయపతాక ప్రదర్శన

మద్రాసు ప్రభుత్వం సూచన

మద్రాసు, నవంబర్ 26—

లాల్‌ఖిల్లాపై జాతీయ పతాకం ఎగురుతున్న దృశ్యం గల చిత్రాన్ని తాము నష్టాయి చేయదలచుకోలేదని ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వానికి ఇటీవల తెలియజేసింది. అందేత రాష్ట్రంలోని సినిమా ప్రదర్శకులు చలనచిత్ర ప్రదర్శన పూర్తికాగానే తమ వద్దవున్న జాతీయ పతాక చిత్రాన్ని ప్రదర్శించవచ్చునని మద్రాసు ప్రభుత్వం సూచించింది.

సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు

గుంటూరు, నవంబర్ 24—

గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దాసరాల కృష్ణబ్రహ్మంగారు యిలా తెలియజేస్తున్నారు:

"గుంటూరు జిల్లా కాంగ్రెస్‌చే నియమింపబడ్డ ఎలెక్షన్ ఆఫీసర్ శ్రీ వానిరెడ్డి వెంకయ్యగారి అధ్యక్షతను ఈనెల 20 వ తేదీన సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ ఎన్నికలు జరిగినవి. శ్రీ బత్తుల రామదాసుగారు అధ్యక్షులుగా, శ్రీ కృష్ణుడు బ్రహ్మానందరెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ దిగాల నాగభూషణరాజుగారు సహాయకార్యదర్శిగా ఎన్నుకొన్నారు. సభకు 38 మందిసభ్యులు హాజరైనారు

వేరుశనగ పంట

10 జిల్లాలలో తెగుళ్ళు

మద్రాసు, నవంబర్ 28—

బళ్ళారి, అనంతపురం జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలోను, పశ్చిమ గోదావరి, అనంతపురం, కడప, ఉత్తర ఆర్కాట్, సేలం, తిరుచునాపల్లి, మధుర, రామనాడ్ జిల్లాలలోను తెగుళ్ళవల్ల వేరుశనగ పంటలు దెబ్బతిన్నవని ప్రభుత్వం ప్రకటించింది. తక్కిన జిల్లాలలో పంట సరిగానే వున్నదట.

ఇంటికప్పు కూలిపోగా బాలుని మరణం

హిందూపురం, నవంబర్ 25—

నేటి ఉదయం హిందూపురం ఆజాద్‌పేటలో ఒక యింటికప్పు కూలిపోయింది. ఆ సమయానికి భోజనంచేస్తున్న అయిదుగురు అందులో చిక్కుకున్నారు. వెంటనే యిరుగుపొరుగువారు వచ్చి మట్టిని తీసివేసి, వారిని స్థానిక ఆస్పత్రిలో చేర్పడానికి గొనిపోతుండగా దారిలో ఒకడు (బాలుడు) మరణించాడు.

ఎమ్మిగనూరు ఉచిత పఠన మందిరం (శ్రీ టీకింగ్ యూమ్) ద్వితీయ వార్షికోత్సవం డిసెంబర్ 25 వ తేదీని శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారి అధ్యక్షతను జరుగుతుందని కార్యదర్శి శ్రీ జి. ఎం. గంగప్పగారు తెలియజేస్తున్నారు.

"ద్రోహి"

చిత్ర సమీక్ష

స్వతంత్ర పిక్చర్స్‌వారి "ద్రోహి" చిత్రం ఈనెల 21 వ తేదీ ఆదివారం మద్రాస్, న్యూగ్లోబ్ థియేటర్‌లో పత్రికా రచయితలకు, ఇతరులకు ప్రివ్యూ యివ్వబడింది.

సంగ్రహంగా చిత్రంలోని కథ యిది: గంగాధర్ పేరు పలుకుబడి కల జమీందారు ప్రజాసేవ పేరుతో నిధులు వసూలుచేసి, కాజేసి లోకాన్ని వంచిస్తువుంటాడు. అతనికి సరోజ అనే కుమార్తెవుంది. ప్రకాష్ మేనల్లుడు. అతడు డాక్టర్.

కూతురును మేనల్లునకిచ్చి పెళ్ళిచెయ్యాలని గంగాధర్ సంకల్పం.

ఒకనాడు తను, సరోజ కారులో వెళుతుండగా, ఒక బిచ్చగాడు కారుక్రింద పడతాడు. ఆ బిచ్చగాని మనుమరాలు సీత ఏడుస్తూ వున్న సమయంలోనే డాక్టరు అక్కడకు వస్తాడు. తల్లి లేనివాడు రోడ్డుమీదికి రావడమేమని నిర్దాక్షిణ్యంగా కసురుకొని చక్కాపోయిన గంగాధరను చూచి, డాక్టర్ చాలా బాధపడతాడు.

బిచ్చగాణ్ణి తన యింటికి తీసుకువెళతాడు. అతడు మరణించగా, ఆమెను తన యింటనే పరిచారికగా నియోగిస్తాడు.

సరోజకు, డాక్టరుకు పెళ్ళి అవుతుంది. సరోజను ప్రేమిస్తున్న గంగాధరి గుమాస్తా రాజాకు ఆశాభంగం కలగగా క్రుద్ధుడై, ద్వేషంతో సరోజని ఏ విధంగానైనా చేపట్టడానికి తంత్రాలు పన్నుతూ, తరచు ఆమెను మార్గానికి వెళ్ళి వనుపుగా మసలుతూ వుంటాడు.

అంతరాయ తగదని మందలించిన అత్తగారి మీద సరోజ తిరగబడగా, ఆమె స్వగ్రామానికి చక్కాపోతుంది. డాక్టరు నిత్యం రోగులసేవలోనే కాలం గడపడం మూలాన ఒంటరిపాటు భరించలేక ముగ్గురోజుకు తను రాజాతో పరియాచకాలాడగా మాన్లం, తనే తన తండ్రిని చంపిందని నిందితడం, తన పైన భర్తతో చాడీలు చెప్పడం చూచి, తన నగలు సీతే అపహరించిందని తండ్రికి కబురంపి, అనేక విధాల హింసింపజేస్తుంది.

డాక్టరువచ్చి, మామగారిని మందలించి సీతను తిరిగి ఇంటికరమ్మని బ్రతిమాలినా వెళ్ళక, గూడెముకు వెళ్ళి, తన బంధువైన రాముని ఆశ్రయాన్నే అర్థిస్తుంది.

డాక్టర్, మామగారి బ్రతుకు మర్మాన్ని ఒక బహిరంగసభలో వెల్లడించగా, అతడు కుపితుడై, డాక్టరును కొట్టి, గూడెమును తగులబెట్టి సీతను చేరమ్మని నౌకరులను పంపిస్తాడు.

గూడెంలో కలరా వ్యాపించగా, రోగపీడితులకు సేవచేసి, తనే రోగానపడ్డ సీతకు మందియ్యవచ్చిన డాక్టరును, రాముణ్ణి నౌకరులు కొట్టి గూడెం తగలబెడతారు.

ఇదంతా గంగాధర్ కుట్రేఅని తెలుసుకొని, కోపోద్రిక్తుడై డాక్టర్, రాముడు, గూడెంలోని ఇతరులు వెంటరాగా సీత ప్రార్థించినా వినక, గంగాధర్ యింటిపై దాడికి నడుస్తారు. పోలీసులకు ఫోన్‌చేసి, రివాల్వరుతో గంగాధర్ ప్రేల్చగా, ఈ రచ్చ మితిమీరకుండా వారించడానికి నడుమ పరుగున వచ్చిన సీతకు రివాల్వర్ దెబ్బ తగిలి, క్రింద కూలుతుంది.

అదే సమయానికి తన్ను చెరపట్టడానికివచ్చిన రాజాకు బుద్ధిచెప్పి, అతనినుంచి తప్పించుకొని వచ్చిన సరోజ సీతపట్ల తానుచేసిన అకృత్యానికి పశ్చాత్తాపపడుతుంది. తండ్రిని "ద్రోహి"గా నిరూపించి, నిందిస్తుంది.

పోలీసులు గంగాధర్‌ను, రాజాను జైలుఖానాకు గొనిపోగా, సేవాధర్మానికి ఆత్మదానమిచ్చిన సీత సంస్మరణకై శిలావిగ్రహాన్ని నిర్మించి, సరోజ, డాక్టరులు ప్రజాసేవకే బద్ధకంకణులౌతారు.

సరోజగా వరలక్ష్మి అపూర్వంగా నటించింది. ప్రతి ఘట్టంలోను ఆమె అభినయం రసస్ఫూర్తికి అనంతంగా దోహదమిచ్చింది. బాగా పాడింది.

సీతగా లక్ష్మీరాజ్యం ఇదివరకటి చిత్రాలన్నింటికంటె మిన్నగా నటించింది. ప్రకాశరావు, ప్రసాద్‌లను గురించి ప్రత్యేకంగా వ్రాయడం అవసరం కాదేమో. ఉభయులు ఫిల్మురంగంలో పేరుపొందిన వారే. రాముని భూమిక నిర్వహించడంలోనేమి, దర్శకత్వంలోనేమి ప్రసాద్ ఎంతో ప్రతిభ ప్రదర్శించాడో, డాక్టర పాత్రలో నిర్మాత ప్రకాశరావు అంత ప్రతిభ చూపించాడు.

దెబ్బతిన్న "ధర్మపత్ని" చిత్రంతో మరుగున పడిపోయిన రాళ్ళబండివారికి "విలన్" భూమికా నిర్వహణలో తన పస చూపించడానికి ఈ చిత్రం విశేషావకాశమిచ్చింది. ఆంధ్రవిశారద తాపీ ధర్మారావునాయుడుగారి పాటలు, మాటలు బాగున్నవి. శివరావు హాస్యం, ఎం. ఎస్. రామారావు పాడిన "ధన్యహో" "ఇదియేనా న్యాయం" అన్న పాటలు, మిగిలినవారి నటన, సంగీతం, ఛాయాగ్రహణాలు చిత్రానికి వన్నెతెచ్చాయి.

కొద్ది లోపాలు లేకపోలేదు. అయితే విపరీతమైన "టెంపో"లో ప్రేక్షకులకు ఊపిరాడనీక ఆ వేగాన్ని కలిగిస్తూ నడిచిన చిత్రంలో స్వల్పలోపాలు పరిగణనీయంకావు.

ఇటీవల ఈమాత్రం ఉత్తమ సాంఘిక చిత్రాన్ని ఎవరూ తయారుచెయ్యలేదని చెప్పవచ్చు సాంఘిక చిత్రాలను తయారుచెయ్యడం అసాధ్యమనే మిషమీద పురాణ చిత్రాలతోనే బాధపడి, బాధపెట్టేవారి కిది చక్కని గుణపాఠం కాకమానదు.

—రాధాకృష్ణ.

మద్రాసులో కొత్త సినిమాహాలు

మదరాసు, నవంబర్ 28—

మదరాసులోని వాషర్‌మన్‌పేటలో నేటి ఉదయం మహారాణీ టాకీస్ థియేటర్ ప్రారంభోత్సవంచేస్తూ, మామూలు వినోదచిత్రాలతోపాటు విద్యాచిత్రాలను కూడా ప్రదర్శించడం సముచితం కాగలదని మదరాసు గవర్నర్ సర్ కృష్ణకుమార్ సింహజీ అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి శ్రీమతి సి అమ్మన్న రాజాగారు (అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్) అధ్యక్షత వహించారు.

ప్రారంభోత్సవానికి పిమ్మట "మహాత్మవిదుర్" అనే హిందీ చిత్రం చూపబడింది.

RAJA (TRADE MARK) విజ్ఞప్తి: హెచ్చరిక

మేము మా శ్రేష్ఠమైన టాయిలెట్ అండ్ పెర్‌ఫ్యూమరీ సామగ్రి (రాజా సోప్, రాజా పట్టులు, రాజా హెయిర్ ఆయిల్, బ్రిలియంటైన్, రాజా అగరువత్తి, రాజా టూత్ పేస్ట్, రాజా టూత్ పౌడర్ వగైరా) ద్వారా అనేక ఏండ్లుగా ప్రజాసేవచేశాము. అందుమూలంగా మా సరకులకు కూడా కీర్తి ప్రతిష్ఠలు చేకూరినవి. మా సరకులు విశేషంగా అమ్ముడౌతున్నవిగనుక, కొందరు వ్యాపారులు మేలిమి లేనివారి సరకులనుకూడా మా సరకుల రీతిగానే పేరు పెట్టి, మా ప్యాకింగ్‌ను అనుకరించి అవికూడా మా సరకులే అనే భ్రమ కలిగించి, వాటిని అమ్ముకోడానికి యత్నిస్తూ, మా ట్రేడ్‌మార్క్‌ను ఇన్‌ఫ్రింజ్ చేస్తున్నారు. మేము పైన తెలిపిన సరకుల ఉత్పత్తిదారులు మన్యం అండ్ కో., అలా మా ట్రేడ్‌మార్క్‌ను ఇన్‌ఫ్రింజ్ చేసినవారిపై మేము కోర్టుద్వారా చర్య తీసుకుంటున్నాము. ఈలోపున మా ఖాతాదారులు, అభిమానులు అసలైన మా సరకులను కొనేముందు మన్యం అండ్ కో అనేపేరును చూడాలని, వారికి చిరపరిచితమైన రాజా ప్రాడక్ట్స్ ప్యాకింగ్‌ను కూడా గుర్తించాలని విజ్ఞప్తిచేస్తున్నాము.

MANYAM & CO., Manufacturers of Raja Products, Bangalore-3.

పేపర్లు, బోర్డులు ఉపయోగించువారికి విజ్ఞప్తి

మీకు నెలకు ఏ రకంకాగితాలు ఎంతెంత పరిమాణం కావాలో ఆ వివరాలను మాకు తెలియజేస్తే,
(1) క్రమంగా సరకుల సరఫరా
(2) సరకుల శ్రేష్ఠత
(3) సరసమైన ధరలు
విషయమై మీకు మేము హామీయివ్వగలము.

ఈ విధంగా మీకు ఎంతో సామర్థ్యంతో ఎప్పటి కప్పుడు సరకులను అందజేసి సేవ చేయుటకేగాక, మేము అన్నిరకాల పేపర్లను, బోర్డులను న్యూస్ ప్రింట్‌తో సహా నేరుగా దిగుమతి చేస్తాము. కాబట్టి మీకు ఎట్టి నాణ్యంగల సరకునైనా, ఎంత పరిమాణమైనా మేము సరఫరా చేయగలము.

మద్రాసు పేపర్ మార్కెటింగ్ కంపెనీ
291, లింగచెట్టి స్ట్రీట్, మద్రాసు-1
టెలిగ్రాములు: "ASSETS" టెలిఫోన్: 3872.

గైడర్ పెన్ (రిజష్టర్డు) Guider Pen (REGD)

14 CT బంగారపు పాళీతో అమర్చబడినది.
ఏజన్సీ, ట్రేడ్ ఇంక్వయిరీలకు:- సోల్ ఏజంట్సు:- దుర్గా & కో. రాజమండ్రి

ఈస్ట్ ఇండియా రబ్బర్ వర్క్సు లిమిటెడ్ కలకత్తా
ఈ క్రింది సరకుల ఉత్పత్తిదారులు:
★ అన్నిరకాల రైల్వే ఫిట్టింగ్స్, టాంగా, రిక్షా టైర్స్, ట్రాలీ వీల్స్, ఇండస్ట్రియల్ బిల్డింగ్స్, షీటింగ్స్, అన్నిరకాల హోసెస్, ఎబొనైట్ షీట్స్, రాడ్స్ వగైరా. మోటార్ల, సైకిళ్ళ ఆక్సెసరీలు, లేబరేటరీలకు, ఆసుపత్రులకు కావలసిన సామగ్రి. ఫుట్‌వేర్, ఇంకా అనేక రకాల ఇతర వస్తువులు, రబ్బర్ అండ్ ఎబొనైట్ మౌల్డెడ్ గూడ్స్.
సౌత్ ఇండియాకు సోల్ ఏజెంట్లు:
ది అట్లాస్ ట్రేడింగ్ కో., (రిజిష్టర్డ్) మల్లేశ్వరం పోస్టు ఆఫీసు, బెంగుళూరు—యు. ఎస్. ఏ. లో తయారైన హార్డ్‌వేర్ గూడ్స్‌ను సరసమైన ధరలకు సరఫరా చేస్తారు యు. ఎస్. ఏ. లో తయారైన ఇన్‌సెక్టిసైడ్ స్ప్రేయర్స్ విషయమై వివరాలకు వ్రాయవచ్చును

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము. చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు

రు. 25,000 గెలుచుకోండి
గెలుచుకోడం సులభం పోటీ నం. H
ఆల్ కరెక్ట్ ఆన్సర్లకు మొదటి బహుమతి రు. 16,000. మొదటి 3 అంకెలు సరియైనచో 2 వ బహుమతి రు. 8,000. హెచ్చు కూపన్లు పంపువారికి రు. 1,000.
ముగింపు తేదీ 11-12-48 ఫలితం ప్రకటన 21-12-48
ప్రవేశరుసుము — ఒక కూపన్‌కు రు. 0-8-0. మూడు కూపన్లకు రు. 1-0-0.
దీనిలో అయిదు చదరపు గళ్లు కలవు. వాటిలో 1 మొదలు 6 వరకుగల సంఖ్యలను పూర్తి చేసి వాటిని అన్నిటినీ కూడితే మొత్తం 20 వచ్చేలాగ చూడండి. ఒక్కొక్క అంకెను ఒక్కసారి మాత్రమే వేయాలి. కరెక్ట్ సొల్యూషన్ పుదుకోట్టై యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారివద్ద డిపాజిట్ చేయబడివున్నది. పోటీ నిబంధనల ననుసరించి మామూలు కాగితంమీద వ్రాసి పేజీకెన్నైనా ఎన్ని కూపన్లనైనా పంపవచ్చును. ప్రవేశరుసుమును మనియార్డర్ద్వారా, లేక పోస్టల్ ఆర్డర్ద్వారా పంపాలి. మనియార్డర్ పంపితే మనియార్డర్ రసీదును కూడా కూపన్లతోసహా పంపాలి. ఈ మనియార్డర్ రసీదు లేకుండా పంపే కూపన్లు స్వీకరించబడవు. నిబంధనల ప్రకారం బహుమతుల నివ్వడంలో మేనేజర్ నిర్ణయమే ఖాయం. పోటీ విషయమై ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు సరియైన మొత్తాన్నిబట్టి బహుమతి మొత్తం పంచబడుతుంది. కరెక్ట్ ఆన్సరు, బహుమతుల పట్టిక కోరువారు కూపన్లతోకూడా 0-1-6 తపాలా బిళ్ళ పంపాలి. ఇతర నిబంధనలు మామూలే. కూపన్‌లో మీ విలాసాన్ని ఇంగ్లీషులోనే వ్రాయాలి.

20

SAIBABA CONCERNS (A.M.)
SANTHANAPURAM, PUDUKKOTTAI, S.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపటి 11 సంచిక 282
4 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు సోమవారం
29-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

బొంబాయి పోలీసులకు హోంమంత్రి హితవు

బొంబాయి, నవంబరు 28—
నేడు బొంబాయి పోలీసుప్రధానకార్యాలయంలో గాంధిమహాత్ముని చిత్రాన్ని ఆవిష్కరిస్తూ బొంబాయి హోంశాఖామంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ భారత జనకుని ఉపదేశాల అంతరార్థాన్ని గ్రహించి, క్షమ, దయ, ప్రేమ, సత్యాలను అవలంబించి, ఆయన చూపించిన మార్గాలను పోలీసులు అనుసరించాలని ఉద్బోధించారు.

భోపాల్ నవాబు: డిటెయిన్ చేయడానికి ఢిల్లీ నిర్ణయం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేఖరి) భోపాల్, నవంబరు 27—
శేవ సంస్థానాధిపతినివలెనే భోపాల్ నవాబునుకూడా డిటెయిన్ చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. ఇండియాకు వ్యతిరేకంగా ఆయన చేస్తున్న కుట్రలను నిరూపించడానికి తగు సాక్ష్యం ఇండియా ప్రభుత్వానికి లభించినదట. ఈ వార్త విని సంస్థాన ప్రజలు పరమానందభరితులయినారు.

అన్ని సంస్థానాలకు ఒకేవిధమైన రాజ్యాంగం

ప్రవీణుల సంఘాన్ని నెలకొల్పడానికి భారత రాజ్యాంగ పరిషత్తు నిర్ణయం

ఈలోగా కార్యకలాపాలను నిలపాలని మైసూర్ పరిషత్తుకు ఆదేశం

("ఆంధ్రప్రభ"ప్రత్యేక విలేఖరి) బెంగుళూరు, నవంబరు 27—
అన్ని సంస్థానాలకు ఒకేవిధమైన రాజ్యాంగ విధానాన్ని సమకూర్చేందుకు ఒక నమూనాను తయారుచుడానికిగాను ప్రవీణుల సంఘాన్ని భారత రాజ్యాంగపరిషత్తు నియమించి, డిశెంబర్ నెలాఖరులోగా నమూనాను తయారుచేయవలసిందిగా ఆ సంఘాన్ని ఆదేశించగలదని తెలుస్తున్నది.

సంస్థానాల రాజ్యాంగవిధాన(నమూనాను ప్రవీణులసంఘం తయారుచేసేవరకు సభా కార్యక్రమాన్ని నిలిపివేయవలసిందిగా మైసూరు రాజ్యాంగ పరిషత్తుకు ఢిల్లీనుండి ఉత్తరువులనకూడా తెలుస్తున్నది.

ఈ విషయమై సమాలోచన జరపడానికి డిశెంబర్ 2 వ తేదీన మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి వెళుతున్నారు.

గౌతమబుద్ధుని ముఖ్యశిష్యుల శరీరావశేషాలు

జనవరి 14 వ తేదీన పండిట్ నెహ్రూ కలకత్తాలో స్వీకరించగలడట

న్యూఢిల్లీ, నవంబర్ 27—
గౌతమబుద్ధుని ముఖ్యశిష్యులైన శ్రీ పారేపుట్టు, శ్రీ మొగలాయనుల శరీరావశేషాలను ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ జనవరి 14 వ తేదీన కలకత్తాలో స్వీకరించగలరని తెలుస్తున్నది. కొలంబోనుంచి ఇవి కలకత్తాకు కొని రాబడుతున్నవి. వాటిని ఊరేగింపుగా తీసుకొనివెళ్ళి మహాబోధి సంఘానికి అప్పగిస్తారట.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఈ సంఘానికి అధ్యక్షులు. సింహళం, బర్మా, సయాం, చైనా, కంబోడియా, సిక్కిం మున్నగు దేశాల ప్రతినిధులను స్వీకరణ మహోత్సవానికి ఆహ్వానించారు.

శిఖ్ఖులకు ప్రత్యేకస్థానాలు

పటేల్‌కు బలదేవ్‌సింగ్ మెమోరాండం

(మన విలేఖరి) న్యూఢిల్లీ, నవంబరు 28—
నవభారత రాజ్యాంగంలో ఏ మతవర్గానికి అసెంబ్లీలోను, ఇతర సంస్థలలోను కొన్ని స్థానాలను కేటాయించడం జరగకపోతే తమకు ప్రత్యేకస్థానాలను కేటాయించవలసిన అవసరం లేదని, ఒకవేళ ఏ వర్గానికయినా స్థానాలు కేటాయించడం జరిగితే, తమకు స్థానాలు కేటాయించవలసిందని వివరిస్తూ, మైనారిటీ హక్కుల పరిశీలన సంఘాధ్యక్షుడు సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు శిఖ్ఖుల తరఫున సర్దార్ బలదేవ్‌సింగ్ ఒక మెమోరాండం సమర్పించారు.

అత్యంత వివాదగ్రస్తమైన ఈ సమస్యను వచ్చేవారం రాజ్యాంగ పరిషత్తు పరిశీలిస్తుంది.

కార్మికులందరు సంఘటితులై సమష్టి చర్యకు పూనుకోవాలని

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధ

బొంబాయి, నవంబర్ 27—
సోషలిస్టుల ఆధ్వర్యాన ఇచ్చట నేడు ప్రారంభమైన కార్మిక నాయకుల సమావేశంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసిస్తూ, కార్మికులకంటె పెట్టుబడిదారులకే ఎక్కువ అనుకూలమైన ప్రస్తుత విధానాన్ని ఇండియా ప్రభుత్వం మార్చుకొనేటట్టు చెయ్యడానికి దేశమంతటా గల కార్మికులందరు సునంఘటితులై సమష్టిగా చర్య తీసుకోక తప్పదని వుద్ఘాటించారు.

అట్టి కార్మికుల సంఘటనకు ఈ సమావేశం నాందివాచకం కావాలికూడా ఆయన అన్నారు.

విఖ్యాతుడైన ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ ఎన్. ఎమ్. జోషీ సమావేశానికి అధ్యక్షత వహించారు. తమకుగల ఏకైక యుద్ధమైన "సమ్మె" ను కార్మికులు వినియోగించకూడదనడం అనుచితమని ఆయన నొక్కిచెప్పారు.

కార్మికులకు, యజమానులకు సమాధానం కుదర్చడానికి, ఉభయులమధ్య యేర్పడగల వివాదాలలో తీర్పులు చెప్పడానికి ప్రభుత్వం నియమించిన సంస్థలను గురించి ప్రస్తావిస్తూ, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా మున్నగు ప్రజావసరాలకు సంబంధించిన వ్యవస్థల విషయంలోతప్ప ఇతర సంస్థలకు ఉభయపక్షాలు ఇచ్ఛికంగా వినియోగించుకోడానికి అనుమతించాలికాని, నిర్బంధ విధానాలను మాత్రం పూనుకోకూడదని శ్రీ జోషి చెప్పారు.

కమ్యూనిస్టులను, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించలేదు. సోషలిస్టుపార్టీ, ఇండియన్ లేబర్ ఫెడరేషన్‌లకు చెందిన ట్రేడ్ యూనియన్ నాయకులకు, ఇటీవలనే అలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు రాజీనామా యిచ్చిన ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులకు మాత్రం ఆహ్వానాలు పంపబడ్డవి.

శ్రీమతి మణిబెన్‌కారా, శ్రీ ఆర్. ఎస్. రూయికర్, శ్రీ ఆర్. ఎ. ఖేడ్గికర్, శ్రీ వి. వి. ద్రావిడ్, శ్రీ ఎన్. జి. గోరే, శ్రీ అశోకమెహతా, మిస్టర్ పీటర్ అల్వారిస్, శ్రీ శిబనాథ్ బెనర్జీ, శ్రీ ఎస్. గురుస్వామి, శ్రీ అంతోనిపిళ్లె ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీ ఎన్. ఎమ్. జోషీ వుపన్యసిస్తూ ఇలా అన్నారు:

"సమ్మె చెయ్యడం న్యాయబద్ధమైన సత్యాగ్రహ విధానమే ననడానికి ఏమాత్రం సందేహం లేదు. సమ్మె చెయ్యడం చట్టవిరుద్ధమని శాసించినంతమాత్రంచేత ఉత్పత్తి అధికం కాలేదు. కార్మికులు ఇచ్ఛికంగా కృషి చేసినప్పుడు మాత్రమే అధికోత్పత్తి సాధ్యమవుతుంది.

"గుర్రాన్ని నీళ్ళతొట్టె దగ్గరకు తీసికొనివెళ్ళడంవరకు మనకు చేతనవుతుంది. కాని, దానిచేత నీళ్ళు త్రాగించడంమాత్రం మనకు సాధ్యం కాదు. అలాగే, జీతంమీద సెలవులివ్వకుండా సమ్మెచేసినందుకు వాళ్ళ యూనియన్‌ను రిజిస్టర్ చెయ్యకుండా కార్మికులను పనిచెయ్యమంటే చేస్తారా? పైనఇది చాలా అన్యాయంకూడా.

"పారిశ్రామిక వివాదాలను పరిష్కరించడానికి, నిరాటంకంగా అధికోత్పత్తి జరగడానికి, సమ్మెలను చట్టవిరుద్ధం చెయ్యాలనీ, మధ్యవర్తిత్వం చేసి సమాధానం కుదర్చడానికి నియమించబడిన సంఘం తీర్పును నిర్బంధంగా అమలు జరపాలనీ ప్రస్తుత ప్రభుత్వాలు, కాంగ్రెస్ సంస్థ తలపోస్తున్నట్టు కనబడుతుంది. కాని, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా మున్నగు ప్రజావసరాలకు సంబంధించిన వ్యవస్థల విషయంలో తప్ప, మధ్యవర్తి సంఘాలను ఇచ్ఛికంగా వినియోగించుకోడానికి ఉభయపక్షాలకు అనుమతివ్వదగునే కాని, ఇతర నిర్బంధాలు కూడదని నా అభిప్రాయం.

"వివాదాన్ని పరిష్కరించుకోవలసిన బాధ్యతను ప్రభుత్వం వారికే వదిలిపెట్టాలి; లేక ఎవరు అనుసరిస్తున్న విధానం సక్రమంగా లేదో మధ్యవర్తి సంఘం సూచించినప్పుడు, ఏదో విధంగా రాజీ పడవలసిందని ప్రజలే ఉభయులను ఒత్తిడిపెట్టేటట్టు చెయ్యాలి. ఏదో తీర్పును నిర్బంధపూర్వకంగా అమలు పరచి, వైమనస్యాలను సృష్టించడానికి మారుగా, ఇటువంటి పరిష్కార విధానమే ఎక్కువ అభిలషణీయమని నా అభిప్రాయం.

"పారిశ్రామికరంగంలో ప్రశాంతపరిస్థితులను నెలకొల్పాలని సంవత్సరం కిందట పారిశ్రామిక సమావేశం చేసిన తీర్మానానికి ప్రభుత్వ ప్రతినిధులు కొన్ని పత్రికలు తప్పుగా టీకచెప్పి, తమ వాదాలను బలపరచుకొంటున్నారు. ఇది చాలా అన్యాయం.

"పారిశ్రామిక శాంతితో ప్రశాంతి తుల్యదే నిమిత్తం. అనువైన పరిస్థితులు నెలకొనడానికి తీర్మానం అవకాశమివ్వడంలేదు. పోనీ ఆ తీర్మానాన్ని వున్నదివున్నట్టు అమోదించినా, దానిలో పేర్కొనబడిన పరిస్థితులు నెలకొనక పూర్వమే పారిశ్రామిక ప్రశాంతి యేర్పడనందుకు కార్మికులను నిందించడంతగునా? ఈ తీర్మానం ప్రకారం ప్రభుత్వం మీదపడిన బాధ్యతలను అది నిర్వహించలేదు.

ఆర్థిక పునర్నిర్మాణం

"ప్రస్తుతం దేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. అంతే, ఇదే మొట్టమొదటి సంక్షోభమూకాదు, చివరిదీకాదు. మనదేశం చాలా పెద్దదే, కాని వెనుకబడివున్న దేశం. మనలను యెదుర్కొంటున్న సమస్యలుకూడా లెక్కకు మించినవే. మనదేశంలో ప్రస్తుతం పునర్నిర్మాణావశ్యకత విశేషంగా కనిపిస్తున్నది. ప్రజాశిక్షణమైన ఆర్థిక విధానం వల్ల మన

(మిగతా 3 వ పేజీలో)

ద్వంద్వ పౌరసత్వ సూత్రం

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధానికి ప్రాతిపదిక కానని రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

(మన విలేఖరి) న్యూఢిల్లీ, నవంబ...
కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధాలను గురించి గత రెండు రోజులు చర్చిస్తున్న రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీ, కామన్‌వెల్త్ దేశాల పౌరులందరికి కామన్‌వెల్త్‌లో తొలిపౌరుడు వ్యత్వం కామన్‌వెల్త్‌లో తొలిపౌరుడు రాజును గుర్తించే ప్రాతిపదికపై (ద్వంద్వ పౌరసత్వ సూత్రం) కామన్‌వెల్త్ దేశాలతో బాంధవ్యం జరపడానికి వేదు నమ్మతించిన్నట్టున్నది.

ఈ విషయమై ఒక తీర్మానాన్ని చేయడంగాని, లేదా ఓటింగ్ తీసుకోవడంగాని జరగలేదనీ, అంతేకాక పండిట్ నెహ్రూ ప్రతిపాదించిన షరతులకు పార్టీలో అత్యధిక సంఖ్యాకులు సుముఖంగా వున్నారనీ తెలుస్తున్నది.

కామన్‌వెల్త్‌దేశాల పౌరులందరికీ ఒకే పౌరసత్వం అనే సూత్రంతో, కామన్‌వెల్త్‌దేశాలవారందరికి ఇండియాలో స్వేచ్ఛగా వ్యాపారంచేసుకొనే అధికారంకూడా లభించగలదేమోనని కొందరు సందేహాలను వెలిబుచ్చినారట. అయితే, సమాన పౌరసత్వంవల్ల ఇట్టి చిక్కులేమీ సంభవించబోవనీ, ఈ సూత్రానికి ఆమోదించినంతమాత్రంచేత ఇతర షరతులకు ఇండియా సమ్మతించినట్టుకాదని పండిట్ నెహ్రూ వారికి హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది.

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాలను గురించిన చర్చలను ఇలా సమీక్షించవచ్చు:—

రాజ్యాంగ పరిషత్తు లక్ష్యనిర్ణయ తీర్మానం ప్రకారం ప్రస్తుతం చర్చించబడుతున్న రాజ్యాంగం ముసాయిదా ప్రకారం ఇండియా రిపబ్లిక్ కావలసిందే. ఈ లక్ష్య సాధనకు ఎలాంటి పరిబంధకాలు సంభవించకుండా జాతీయ, అంతర్జాతీయ శ్రేయస్సు దృష్ట్యా ప్రస్తుతం ఇతర దేశాలతో వున్న సంబంధాలు తెగిపోకుండా అవి ఈ విధంగానే వృద్ధిపొందేటట్టు చూడాలి.

జాతీయ క్షేమం దృష్ట్యా భద్రత, ఆర్థిక పురోభివృద్ధి అతిముఖ్యం. అంతర్జాతీయ క్షేమం దృష్ట్యా వ్యవస్థనం చెందుతున్న ప్రపంచం సుస్థిరత్వాన్ని చెందడం ముఖ్యం.

ఇండియా తుదకు ఎలా నిర్ణయించినప్పటికీ, అందువల్ల కొన్ని షరతులకు ఆమోదించినట్టుబోదని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు. స్వతంత్ర దేశంగా యథేచ్ఛగా ఇండియా వ్యవహరించడానికి పూర్తిగా హక్కు వుండగలదనికూడా అంటున్నారు.

డిశెంబరులో జరుగనున్న కాంగ్రెసు మహాసభలో కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధబాంధవ్యాల సమస్య చర్చకు రాగలదో లేదో ఇంకా తెలుపలేదు. బహుశా అప్పటికి ఈ సమస్యపై తీవ్రసంజాతికము న్యాయశాస్త్ర ధురీణులు తయారు చేయడం సాధ్యం కాకపోవచ్చు. అయినప్పటికీ ఈ సమస్యను గురించి విషయనిర్ణయ సభలోను, యూగోస్లావియా, బల్గేరియా, ఆల్బేనియనసభలోను కూడా ప్రధాని పండిట్ నెహ్రూ బ్రిటిష్, ఆస్ట్రేలియన్ ప్రతినిధులు విమర్శించగలరేమో చేయవచ్చు.

గ్రీస్: విదేశ సైన్యాలు నిర్గమించాలనే రష్యన్ ప్రతిపాదన వోటమి

బాల్కన్ రాజ్యాలు పరస్పర రాజకీయ సంబంధాల ఏర్పాటు చేసుకోవాలని జనరల్ అసెంబ్లీ హితవు

పారిస్, నవంబర్ 27—
గ్రీస్‌కు ఉత్తరానగల సరిహద్దు రాజ్యాలు గ్రీక్ గొరిల్లా నాయకుడు జనరల్ మార్కోస్‌కు సహాయపడుతున్నాయని నేటిరాత్రి జనరల్ అసెంబ్లీవారు విరసించి, అతనికి అవి సహాయం చెయ్యడం మానివెయ్యాలని ఆదేశించారు.

పాశ్చాత్య రాజ్యాలు పైవిధంగా చేసిన ప్రతిపాదనకు జనరల్ అసెంబ్లీ ప్రతినిధులలో 4½ మంది బలపరచగా, ఆరుగురు ప్రతిఘటించారు.

యూగోస్లావియా, అల్బేనియా, బల్గేరియాలు గ్రీస్‌తో రాజకీయ సంబంధాలను పెట్టుకోవాలనీ, ఇక పూర్వంవలె వాటిమధ్య సరిహద్దుల ద్వారా రాకపోకలు మున్నగునవి ఏర్పాటుచేసుకోవాలని కూడా జనరల్ అసెంబ్లీవారు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రష్యా చేసిన ప్రతిపాదనను పురస్కరించుకొని ఈ తీర్మానం చెయ్యబడింది.

ఈ నిర్ణయములను ఎంతవరకు అమలులో పెట్టారో ఈ నాలుగు ప్రభుత్వాలు ఆరు నెలలలో మిత్రరాజ్యసమితికి తెలియజెయ్యవలసిందని కూడా పై తీర్మానంలో పేర్కొనబడ్డది.

గ్రీక్ బాలబాలికలను వెంటనే గ్రీస్‌లోని వారి తల్లి దండ్రులకో, దగ్గర బంధువులకో అప్పగించాలని ఏకగ్రీవంగా మరొక తీర్మానాన్ని ఆమోదించారు.

గ్రీసునుంచి విదేశీయ సైన్యాలన్నీ నిర్గమించాలనే రష్యన్ ప్రతిపాదన వీగిపోయింది. ఆ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 47 మంది, అనుకూలంగా ఆరుగురు వోటు చేశారు. వోటింగులో పాల్గొన్నారు.

ఇంతకుముందు సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి విషిన్‌స్కీ మాట్లాడుతూ, మిత్రమండలి సమితి "బాల్కన్ రాజ్యాల విచారణసంఘం అసమర్థులు, పక్షపాత బుద్ధిగలవాళ్ళు" విమర్శించారు.

ఇంకా యిలా అన్నారు:

"గ్రీస్‌కు ఉత్తరానగల రాజ్యాలు గొరిల్లాలకు సహాయపడు తున్నాయని ఆరోపించడం, అమెరికా, బ్రిటన్‌ల తాక్యాన్ని సమర్థించడానికి మాత్రమే.

"తప్పుడు సాక్ష్యాలను ఆధారంగా ఈ రాజ్యాలపై నిందారోపణచేస్తూ చెయ్యరాదు."

పాకిస్థాన్ రాజధాని పత్రికలపై ధుమ నిషేధం

కరాచీ, నవంబర్ 27—
పాకిస్తాన్ రాజధాని కారాచీనుంచి వెలువడుతున్న ఆయిదు దినపత్రికలను సింధు ప్రజాశాంతి రక్షణ చట్టంకింద నేడు సింధు ప్రభుత్వం నిషేధించింది. ఈ నిషేధం నవంబరు 25 వ తేదీనుంచి అమలులోనికివచ్చినట్టు, అప్పటినుంచి ఆరు నెలల వరకు అమలులో వుండగలదని ఈ ఉత్తరువులో ప్రకటించబడింది.

(1) ముస్లింలీగ్ పత్రిక "డాన్", (2) "సింధు అబ్జర్వర్" (ఇంగ్లీషు దినపత్రికలు), (3) "జంగ్" (4) "అంజామ్" (ఉర్దూ దినపత్రికలు), (5) "సింధ్" (సింధీ దినపత్రిక) లకు ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

లీగ్‌నాయకుని విమర్శ

అఖిల పాకిస్తాన్ ముస్లింలీగ్ అర్గనైజింగ్ కార్యదర్శి జమాన్ సింధు ప్రభుత్వచర్యను విమర్శిస్తూ నేడొక ప్రకటన చేశారు.

కరాచీనుంచి వెలువడుతున్న ఆయిదు ప్రముఖ పత్రికలు సింధురాష్ట్రంలోనికి రాకుండా నిషేధించడం, సింధు ప్రభుత్వం బహిష్కరించడంవల్ల అసహ్యకరమైన సింధు గవర్నర్ సముచితమైనచర్య తీసుకోవాలని ఈ ప్రకటనలో జమాన్ పేర్కొన్నారు.

పత్రికలను నిషేధించడం "అత్యంత హేయ చర్య" కాగలదని వివరిస్తూ ప్రజాభిప్రాయ దృష్ట్యా, పత్రికా స్వాతంత్ర్య సంరక్షణభావ స్వాతంత్ర్యపు దృష్ట్యా సింధు ప్రభుత్వం తలబిరుసు చర్యను గవర్నర్ రద్దుచేయాలని కోరుతున్నట్టు వివరిస్తూ, సింధు రాష్ట్రం ప్రజాసంస్థ రాష్ట్ర ప్రభుత్వ చర్యను ప్రతిఘటించడానికి తగు కార్యక్రమాన్ని ప్రారంభించక ముందే తక్షణం సింధు గవర్నర్ జోక్యం కలిగించుకొని వివారించేందుకు తాను ఆశిస్తున్నట్టుకూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ధాన్య సేకరణ: ఉద్యోగులకు ప్రభుత్వంవారి హెచ్చరిక

మద్రాసు, నవంబర్ 28—
గత పైరాడి పంటలు సరిగా పండకపోవడం వల్ల, సకాలానికి వర్షాలు లేకపోవడంవల్ల చిన్న రైతులదగ్గర చాలా తక్కువగా ధాన్యాలు నిల్వ వున్నవని, కనుక పది ఎకరాలకు పైన సాగుచేసే రైతులదగ్గర మాత్రమే నిర్బంధంగా ధాన్యం సేకరణ జరపాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

దీనికి సంబంధించిన ఉత్తరువులు జిల్లా కలెక్టర్లకు పంపించబడినవి. ఈ ఉత్తరువులు మెట్ట ప్రాంతాలకు మాత్రమే ఒక ఏడాదివరకు వర్తిస్తుంది.

రామచంద్రపురం, కాకినాడ తాలూకాలలో ధాన్య సేకరణ

మద్రాసు, నవంబర్ 27—
రామచంద్రాపురం, కాకినాడ తాలూకాలలో (తూర్పుగోదావరి జిల్లా) ఉత్పత్తి కొనుగోలుదార్ల సహకారసంఘాలద్వారా ధాన్యసేకరణ జరిపించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఈ సహకార సంఘాలకు మూలధనం కింద 25 లక్షల రూపాయలను మంజూరుచేసే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నదట.

కొరత ప్రాంతాలకు 3,81,000 టన్నుల ఆహారధాన్యాల కేటాయింపు

కలకత్తా, నవంబర్ 27—
1949 సంవత్సరం జనవరి నెలకు, కొరత ప్రాంతాలకు 3,81,000 టన్నుల ఆహార ధాన్యాలను కేంద్రప్రభుత్వం కేటాయించిందని నేడిక్కడ జరిగిన అఖిలభారత ఆహార ఉద్యోగుల సమావేశంలో ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎల్. గుప్తా ప్రకటించారు. వీటిలో 2,00,000 టన్నులు గోధుమలు, 78,000 టన్నులు బియ్యం వున్నవి. ఈ సమావేశానికి వివిధరాష్ట్ర, సంస్థాన ప్రభుత్వాల తరఫున 60 మంది ఆహారశాఖ వుద్యోగులు హాజరైనారు.

పరిపాలనా వ్యవస్థ, కాంగ్రెస్ సంస్థ

రెండింటి కార్యకలాపాలు సమన్వితం కావాలని శ్రీ బియానీ సలహా

అమరావతి, నవంబర్ 27—
నాగపూర్, బేరార్ రాష్ట్రకాంగ్రెస్ సంఘం కార్యకర్తల సమావేశానికి రాజ్యాంగ పరిషత్తు సభ్యుడు శ్రీ బ్రిజలాల్‌జీ బియానీ ప్రారంభోత్సవం చేస్తూ పరిపాలనాధికారులకు, కాంగ్రెస్ సంస్థలకు మధ్య సహకారం వ్యగ్రమై పోతున్నదనీ, అధికారంలోవున్న వారికి, వారి సహచరులైన కార్యకర్తలకు సంబంధం తెగిపోయిన పక్షంలో కాంగ్రెస్‌సంస్థ, ప్రభుత్వముకూడా ప్రజల ప్రేమాభిమానాలను కోల్పోగలవనీ, ఈ ఉభయుల కార్యక్రమాలకు సమన్వయ పరచడంలో ఇక ఏమాత్రం విలంబన జరగకూడదనీ హెచ్చరించారు.

అధికారంలో వున్నవారు గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడంలేదనీ, జరుగుతువున్న కాంగ్రెస్ కార్యకర్తలు స్వార్థంతో సతమవుతున్నారనీ కూడా ఆయన వుద్ఘాటించారు, ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టే విధంగా ప్రవర్తించవద్దనికూడా ఆయన కార్యకర్తలకు హెచ్చరించారు.

స్వాతంత్ర్యయోధులకు మరొక సౌకర్యం

న్యూఢిల్లీ, నవంబర్ 27—
స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్నందుకు వల్ల అరెస్టుచెయ్యబడినవారో, డిటెయిన్ చెయ్యబడినవారో, ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌వారిచే నిర్వహించబడుతున్న పరీక్షలకు, ప్రభుత్వశాఖలలో రిక్రూట్ చేసుకొనే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన గల ఇతర సంస్థలు నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరు కావడానికి అర్హతలు కోల్పోయినవారి విషయంలో వయః ప్రమాణ నిషేధం సడలించబడగలదనీ, ఇట్టివారు మరొకసారి పరీక్షకు హాజరు కావడానికి అనుమతించబడగలరనీ నేడొక ప్రకటన చెయ్యబడింది.

బెర్లిన్: తూర్పు మండలం పరిపాలనకు ప్రత్యేకంగా రష్యనుల సన్నాహాలు

ప్రతిష్టంభన తొలగించడానికి బ్రాముగ్లియా తుదియత్నం

లండన్, నవంబర్ 27—
బెర్లిన్ సమస్యపై ఏర్పడ్డ ప్రతిష్టంభనా పరిష్కారానికై భద్రతా సంఘం అధ్యక్షుడు జాన్ బ్రాముగ్లియా ఈ వారాంతంలో తుది ప్రయత్నం చేస్తూవుండగా, తూర్పు బెర్లిన్‌లో ప్రత్యేక పరిపాలన నిమిత్తం రష్యనులు సన్నాహాలు చేసుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి.

భద్రతాసంఘం అధ్యక్షుడుగా జాన్ బ్రాముగ్లియా ఇక మూడురోజులు మాత్రమే వుండగలరు.

బ్రాముగ్లియా నేడు తూర్పు, పశ్చిమ రాజ్యాల ప్రతినిధులతో సంభాషణలు జరిపారు. బెర్లిన్ సమస్యపై సమాధానం కుదరగల అవకాశాలు ఇంతమించు గణించినట్లేనని నమ్ముతున్న పారిస్‌లోని విశ్వసనీయ వర్గాలవారు బెర్లిన్ భావి వల్ల నిరాశాపూరితులవుతున్నారు.

ఇది యిలా వుండగా, బెర్లిన్‌లోని రష్యన్ సైనికపరిపాలనాధికారుల సన్నిహితులు ఈక్రింది విధంగా అంటున్నారు:

"బెర్లిన్‌లోని సోవియెట్ భాగంలో ప్రత్యేక పరిపాలనను యేర్పాటుచేసి, సిటీ అసెంబ్లీని నెలకొల్పాలనే ఒక ప్లానును సోవియెట్ మిలిటరీ గవర్నరు మార్షల్ వాసిలీ సొకొలోవస్కీ నేడు ఆమోదించారు. బహుశా ముందు ఆదివారంనాడు మునిసిపల్ ఎన్నికలు జరిగేలోగా ఇవి యేర్పాటు కావచ్చు."

బ్రాముగ్లియాకు పంపిన ప్రత్యుత్తరాల ప్రకటన

పారిస్, నవంబర్ 27—
భద్రతాసంఘం అధ్యక్షుడు బ్రాముగ్లియా ప్రశ్నావళికి అగ్రరాజ్యచతుష్టయం పంపిన ప్రత్యుత్తరాలు నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించబడ్డాయి. అగ్రరాజ్యాల మధ్య సంభాషణలకు ఇంకా అవకాశం విడిచిపెట్టబడ్డట్లు వీటి ద్వారా తెలుస్తున్నది.

బెర్లిన్ కరెన్సీ విషయమై బెర్లిన్‌లో అగ్రరాజ్య చతుష్టయంమధ్య సంభాషణలు విఫలమైన తరువాత రష్యాచేసిన ప్రకటననే తన సమాధానంలో పునరుద్ఘాటించింది.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు తమ సమాధానాన్ని ఉమ్మడిగా పంపించాయి. అయితే, బ్రిటన్, ఫ్రాన్సులు ప్రత్యేకంగా ఒక మెమొరాండమునుకూడా పంపించి, ఇది అమెరికాకు వర్తించదని పేర్కొన్నాయి.

బెర్లిన్‌లో అగ్రరాజ్యాల కరెన్సీని ప్రవేశపెట్టడం గురించి బ్రిటన్, ఫ్రాన్సులు వేర్వేరుగా ప్రతిపాదనలను చేశాయి.

అప్పుడే బ్రిటన్, ఫ్రాన్సులకు విభిన్న అభిప్రాయాలు

పశ్చిమ యూరపియన్ రాజ్యాల చర్చల ప్రారంభం

పారిస్, నవంబర్ 27—
పశ్చిమ యూరపియన్ రాజ్యాలకూటమి స్థాపన గురించిన రహస్య సంభాషణలలో బ్రిటన్, ఫ్రాన్సులకు అభిప్రాయభేదం వచ్చినట్లు తెలుస్తున్నది.

యూరపియన్ అసెంబ్లీనిగాని, పార్లమెంటునుగాని త్వరలో ఏర్పాటుచెయ్యాలని ఫ్రాన్సు అభిమతం.

ఈ ప్రతిపాదనపట్ల బ్రిటన్ ప్రతిపటన కొంత తగ్గినప్పటికీ, డాక్టర్ హ్యూడాల్టన్ నాయకత్వాన బ్రిటిష్ ప్రతినిధులు మెలకువ కలిగి వర్తించగలరని భావించబడుతున్నది.

జార్జిరాజు కాలికి ఆపరేషన్?

అవసరం కావచ్చునని అమెరికాలో వదంతులు

లండన్, నవంబర్ 28—
జార్జిరాజు పరిస్థితి తీవ్రంగావున్నదనీ, తుదికాలుకు ఆపరేషన్ జరగవచ్చుననీ అమెరికాలో బయలుదేరిన వదంతులు గురించి బకింగ్‌హాం అధికారవర్గాలవారు తమ మామూలు ధోరణి అవలంబిస్తూ, ఎట్టి వ్యాఖ్యానం చెయ్యడంలేదు.

అయితే, ఇప్పట్లో ఆపరేషన్ ఆలోచన లేదనీ, ఆపరేషన్ అవసరంవున్నట్లు సోమవారంనాడు వెలువడగల ప్రకటనలో పేర్కొనబడదనీ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఇండియా, వెస్టిండీస్ నౌకా ప్రయాణం

సరాసరిగా జరగాలని నౌకా ప్రయాణాలసంఘం సిఫారసు

లండన్, నవంబర్ 28—
ఇండియా, వెస్టిండీస్‌ల మధ్య సూటిగా ప్రయాణీక నౌకాయానాలు జరగాలని సోమవారంనాడు వెస్టిండియన్ షిప్పింగ్ సర్వీసులపై ఒక అధికార ప్రకటనలో సిఫారసు చెయ్యబడ్డది.

ఈ ప్రకటన బ్రిటిష్ రవాణా శాఖామంత్రి వర్గం ద్వారా వెలువడింది.

ఇండియానుంచి వెస్టిండీస్‌కు ఎగుమతులు ఎక్కువ కావడంవల్లను, వెస్టిండీస్‌లో సుమారు 3 60 000 మంది ఇండియనులు వుండడం వల్లను రాకపోకల సౌకర్యాన్ని ఎక్కువ చెయ్యవలసి వున్నదని దీనిలో పేర్కొనబడ్డది.

ఈ ప్రకటనను చేసిన కమిటీలో లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ వి. కె. కృష్ణమీనన్, ఇతర కామన్‌వెల్త్ రాజ్యాల హైకమిషనర్లు వున్నారు.

ఇండియాకు జపాను నౌక ప్రయాణం

టోకియో, నవంబర్ 27—
యుద్ధం ముగిసినపిమ్మట జపానునుంచి ఇండియాకు మొట్టమొదటిసారి ప్రయాణం కానున్న జపానీస్ నౌక 5000 టన్నుల సిమెంటుతో డిసెంబర్ 6 వ తేదీన బయలుదేరగలదు.

ఏడువేల టన్నుల బరువుగల ఈ ఫ్రైటర్ నౌక పేరు "టట్సువిని మారు". ఇండియానుంచి ఇది బొగ్గువేసుకొని తిరిగివస్తుంది.

అమెరికానుంచి ఆయుధాలకోసం సయాం యత్నం

వాషింగ్టన్, నవంబర్ 27—
సయాం మలయా సరిహద్దు పొడుగున రేగదగు కమ్యూనిస్టు విప్లవాల నణచివేయడంకోసం వినియోగించనెంచిన ఆయుధలాలకు నరిపడే ఆయుధాలను సప్లయి చెయ్యవలసినదిగా సయామీస్ ప్రభుత్వం అమెరికాను కోరినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు సూచిస్తున్నారు.

CENTRAL MERCANTILE ASSURANCE COMPANY LTD. BOMBAY

మా

డైరెక్ట్ ఏజెంట్

కాంట్రాక్ట్

ఆకర్షణీయంగా

తయారైనది.

"వివరాలకు

వ్రాయండి"

CENTRAL MERCANTILE ASSURANCE CO. LTD.
10, CHURCHGATE STREET,
FORT, BOMBAY.

శాఖలు: 1. 32/33, ఆర్మేనియన్ స్ట్రీట్, మద్రాసు. 2. పోస్టుబాక్సు నం. 40, రాజమండ్రి. 3. 125, వెస్ట్‌మాసి, మధుర.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరసాయమైన ఋతు ప్రవృత్తిని (గవర్నమెంటు రిజిష్టరు) సేవించినచో పెక రోజులో తిరిగి యథాప్రకారము మొదలవును. రూ. 3. సంతాన విరోధమునకు వర్తిని తాత్కాలికము రూ. 2. ఎల్లకాలము రూ. 4-8-0 వి. పి. అదనం 13.

(ఒఱుబిజమును) విప్పుకాయవాపు, బారకాయ, ఒఱుబీజము, వాతరోగము, వి. పాట్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2. వి. పి. అదనం 0-13-0.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.P.),
Bhowanipore : : CALCUTTA 25.
Stockists: APPAH & CO., 286, China Bazar Road or Esplanade, MADRAS.

EMBROIDERY MACHINE

క్రొత్తగా కనిపెట్టబడినది. దీనితో దారంతో వస్త్రాలపై నగిషీలు, పువ్వులు, పేనరీలు అతి సులభంగా కుట్టవచ్చును. స్త్రీలకు, బాలికలకు మిక్కిలి ఉపయోగకరమైనది. నాలుగు సూదులతో సహా మిషన్ ఖరీదు రు. 3-8. తపాలా ఖర్చు 12 అణాలు.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.
Deen Brothers, Aligarh—17.

టెండర్ నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

సుమారు రు. 1,580 విలువగల పర్ణిచరు కమూతను రు. 11,000 విలువగల రోడ్లు వేయుటకు ఈ దిగువ సంతకం చేసినవారిచే సీలు టెండర్లు ది 6-12-48 వ తేది సాయంత్రం 4 గంటలలోపుగా దాఖలు చేసుకొనబడును. టెండరు పెట్టేకోరువారు ది 4-12-48వ తేది సాయంత్రము 4 గంటలలోపుగా ఒక్కొక్క పనికి ఒక రూపాయి మునిసిపల్ ట్రెజరీలో కట్టిన ఫారములు పొందగలరు. పనులు, వివరములు కగ్గిరా ఈ టెండరుకు సంబంధించిన యావత్తు వివరములు ఆఫీసు కాలంలో ఆఫీసునుంచి తెలుసుకొనవచ్చును. టెండర్లు ది 6-12-48 సాయంకాలము 4.30 గంటలకు తెరువబడును.

(సం) వి. సుబ్రహ్మణ్యం,
కమీషనర్.

ప్రకటన

చెరుకుపల్లి (గుంటూరు జిల్లా) లో మా దిన పత్రికల విక్రయానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్.
"ఆంధ్రప్రభ"

మునిసిపాలిటీల పేరు మార్పు

కౌన్సిల్ సమావేశంలో మంత్రి చంద్రమౌళి వివరణ

మద్రాసు, నవంబర్ 27—

ఇటీవల పేరు మార్చబడిన పంచాయితీలు, మునిసిపాలిటీలు గురించి కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించబడింది.

శ్రీ ఎస్. బి. ఆదిత్యన్ అడిగిన ఒకప్రశ్నకు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు జవాబునిస్తూ, మొత్తం ఏడు మునిసిపాలిటీల, 12 పంచాయితీల పేర్లు మార్చబడినవని తెలియజేశారు.

వీటిలో కొన్నిటిపేర్లు క్రింద తెల్పబడినవి.

మునిసిపాలిటీలు	క్రొత్తపేరు
నాగపటామ్	నాగపట్టణం
కంజీవరం	కంజీపురం
తిరుచునాపల్లి	తిరుచిరపల్లి
బెజవాడ	విజయవాడ
కాకినాడ	కాకినాడ
ఎల్లూర్	ఏలూరు

వ్యవహారంలోకి వచ్చిన గ్రామాల, పట్టణాల తప్పుపేర్లను సరిదిద్దేనిమిత్తం ఈ మార్పులు చేయబడినవని కొన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

విద్యుచ్ఛక్తి

మద్రాసు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక వివరాలు

1952 నాటికి 24 కోట్ల రూపాయలు వ్యయం

మద్రాసు, నవంబర్ 28—

చెన్నరాష్ట్రం అంతటా విద్యుచ్ఛక్తి సరఫరాకు 24 కోట్ల రూపాయల వ్యయంతో మద్రాసు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక తయారుచేసింది. ఈ ప్రణాళిక 1952 నాటికి పూర్తిగా అమలు జరపబడుతుంది.

మద్రాసు ప్రభుత్వ విద్యుచ్ఛక్తి సరఫరాశాఖ చీఫ్ ఇంజనీర్ రావుబహదూర్ వి సుందరం ఈ విషయాన్నిగురించి గతరాత్రి ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి ఉపన్యసిస్తూ వివరించారు.

ప్రభుత్వం తయారుచేసిన పంచవర్ష ప్రణాళిక ప్రకారం, రాష్ట్రం అంతటికీ "గ్రిడ్ సిస్టమ్" ప్రకారం విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది. రాష్ట్రంలోని అనేక విద్యుత్ ఉత్పత్తి, ప్రసార కేంద్రాలను కలుపుతూ ఏర్పాటు చేయబడు "లైన్లు" (గ్రిడ్‌సిస్టమ్ అంటారు. దాని ప్రకారం గ్రామాలకు, పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుంది.

ఈ పద్ధతి ఇదివరలోనే అమలు జరుపుతున్న వృటికి అది మూడు భాగాలుగా, (దక్షిణాది జిల్లాలకు, చెన్నపురికి, ఆంధ్రదేశానికి) వుండేది.

పంచవర్ష ప్రణాళిక ప్రకారం అదనంగా నాలుగు పవర్ హౌసుల నిర్మాణం జరుగుతుంది 1,200 మైళ్ళలో నూతనంగా లైన్లు వేస్తారు. ప్రస్తుతం వున్న మూడు పవర్‌హౌసులను ఇంకా అభివృద్ధి చేస్తారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉత్పత్తి చేయబడుతున్న విద్యుచ్ఛక్తిని రెట్టింపుచేయడానికి ఏర్పాట్లు జరుగుతవి.

ఈ ప్రణాళికకు 24 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. అప్పుడే కొన్ని పనులు ప్రారంభింపబడినవి. 1952 నాటికి ప్రణాళిక పూర్తిగా అమలు జరుగుతుంది.

ప్రస్తుతం ఈ క్రింది మేజర్ ప్రాజెక్టులు (ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకు) నిర్మాణంలో వున్నవి.

విశాఖపట్టణంజిల్లాలో మాచికండ్ హైడ్రో విద్యుచ్ఛక్తి ప్రణాళిక. 1,00,000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి. ఇది మద్రాసు—ఒరిస్సాలసమష్టి నిర్వాహణ.

నెల్లూరు థర్మల్‌స్టేషన్ 5000 కిలోవాట్లు ఉత్పత్తి.

రాయలసీమ విద్యుచ్ఛక్తి ప్రణాళిక 4,000 కిలోవాట్లు ఉత్పత్తి.

కడప, కర్నూలులో థర్మల్ స్టేషన్ల నిర్మాణం. 6,000 లు, 10,000 కిలోవాట్లు ఉత్పత్తి.

పాపనాశం దగ్గర అదనంగా 7,000 కిలోవాట్ల ఉత్పత్తికి ఏర్పాటు.

చెన్నపురిలో పెంబ నే 16,000 కిలోవాట్లు అదనపు ఉత్పత్తికి ఏర్పాట్లు. ఇదేమేరకు ఇంకా అదనపు ఉత్పత్తికి ఆలోచన. బేసిన్‌బ్రిడ్జి ప్లాంటు నుండి 2,5,000 కిలోవాట్లు ఉత్పత్తికి ఏర్పాట్లు.

చెన్నపురి థర్మల్‌ప్లాంటును 200 మైళ్ళ దూరంలోవున్న మెట్టూరు హైడ్రోప్లాంటుకు అనుసంధం చేయడం.

గ్రామీణులు విద్యుచ్ఛక్తి కావాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నారని, రాష్ట్రం మొత్తం మీద ప్రజలందరూ విద్యుచ్ఛక్తి ఆవశ్యకతను గుర్తిస్తున్నారని, వర్షాలు పడకపోవడానికి జరపని సందర్భంలో ఎలక్ట్రిక్ పంపుల ఉపయోగాన్ని రైతులు కూడా గుర్తించారని అంటూ పరిశ్రమల అభివృద్ధికి, ఎలక్ట్రిక్ రైళ్ళ ఏర్పాటుకుకూడా అలోచనలు చేయవలసివున్నదని ఆయన ఈ సందర్భంలో వివరించారు.

రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణంతో ఆంధ్రదేశానికి విరివిగా విద్యుచ్ఛక్తి సరఫరా జరుగుతుందని, ఇతరప్రాంతాలకు కూడా సరఫరా చేయడానికి అవకాశాలు వుంటవని ఉద్ఘాటించారు.

కావేరినదిలో పడుతున్న మేటుడత్తు జలపాతానికి సంబంధించిన సమస్యను గురించి, జోగ్ హైడ్రో విద్యుచ్ఛక్తి ప్రణాళికనుగురించికూడా మైసూరు ప్రభుత్వంతో జరగవలసిన సంప్రతింపులను ఆయన వివరించారు. అలాగే పెరియార్ నది జలాన్ని ఉపయోగించి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి తిరువాన్కూరు ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడాన్ని కూడా తెలియజేశారు.

చెన్నరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరాను జాతీయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించి, తగిన ఏర్పాట్లు చేస్తున్నదని కూడా శ్రీ సుందరం తన ఉపన్యాసంలో తెలియజేశారు.

నార్‌ఫోక్ యుద్ధనౌక

చెన్నపురి ఆగమనం

మద్రాస్, నవంబర్ 27—

హెచ్. ఎమ్. ఎస్. "నార్ ఫోక్" (రాయల్ నేవీ యుద్ధనౌక) కలకత్తానుండి బయలుదేరి ట్రింకోమలై వెళుతున్న సందర్భంలో నేటి పుదయం మద్రాస హార్బర్ చేరుకొన్నది. ఈ నౌక ఇక్కడ ఐదురోజులపాటు వుంటుంది.

నార్‌ఫోక్ కమాండింగ్ ఆఫీసర్ అయిన కెప్టెన్ ప్రెంచి నేడు మద్రాసు గవర్నరును గిండీలోని గవర్నమెంట్‌హౌస్‌లోను, ప్రధాని శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డియార్‌ను పెక్రటెరియట్‌లోను కలుసుకొన్నారు.

విజయవాడ రేడియో

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రం డిసెంబర్ ఒకటవ తేదీ సాయంకాలం అయిదు గంటలనుంచి ప్రారంభింప బడుతుంది. 1947 ఆగస్టు 15 తరువాత ఇండియన్ యూనియన్‌లో ఏర్పాటు చేయబడిన రేడియో కేంద్రాలలో విజయవాడ కేంద్రం ఎనవది.

12 ఔన్సుల రేషన్: "పది లక్షల టన్నుల ధాన్యాదులను ఢిల్లీ పంపితేనే సాధ్యంకాగలదు"

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మంత్రి డాక్టర్ రాజన్ ప్రకటన

మద్రాసు, నవంబరు 27—

చెన్నరాష్ట్రంలో పన్నెండు ఔన్సులరేషన్ ఇవ్వడానికి వీలుగా అదనంగా పది లక్షల టన్నుల ఆహారధాన్యాలు కేటాయించాలన్న మద్రాసు ప్రభుత్వం విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని నిన్నటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రి ఆహార పరిస్థితిని గురించి చర్చ జరిగినప్పుడు మంత్రి డాక్టర్ రాజన్ తెలియజేశారు.

రాష్ట్రి ఆహారపరిస్థితిని గురించి సభ్యులు చేయు సూచనలు, విమర్శనలకు సమాధానచెప్పు సందర్భంలో వివరంగా తన అభిప్రాయాలను తెలియజేసానని మాత్రమే మంత్రి డాక్టర్ రాజన్ చర్చ ప్రారంభంలో సభ్యులకు తెలియజేశారు.

"ఈ ఏడాది రాష్ట్రంలో ఏర్పడిన ఆహారక్లిష్టతను పరిష్కరించడానికి మనిషికి రోజుకు పన్నెండు ఔన్సుల రేషన్ సరఫరాకు వీలుగా, ఇదివరకు కేటాయింపబడిన ఆహార ధాన్యాలు గాకుండా అదనంగా పదిలక్షల టన్నులు కేటాయించాలి అని ప్రతిపక్షనాయకుడు డాక్టర్ పి. వి. జాన్ ప్రభుత్వ ప్రతిపాదనకు ఒక సవరణ ప్రతిపాదించారు.

తన సవరణపై డాక్టర్ జాన్ మాట్లాడుతూ రాష్ట్రి ఆహారపరిస్థితి చాలా క్లిష్టంగా వున్నదని, వచ్చేఏడాది కేంద్రంగనక పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలు కేటాయించనియెడల పన్నెండు ఔన్సుల లేకపోగా ఎనిమిది ఔన్సుల రేషన్ కూడా ప్రభుత్వం ఇవ్వలేకపోవచ్చునని ఆహారశాఖామంత్రి ప్రకటనలో స్పష్టంగా పేర్కొనబడింది అంటూ, ఉత్పత్తిదారుకు ధర నిర్ణయించడంలో రెండు రూపాయలకుపైన నిర్ణయం కాకపోవడానికి కారణం, కొనుగోలుదారు ఎక్కువ నష్టపడకుండా వుండటానికే అన్న విషయంకూడా ప్రభుత్వ ప్రకటనలో వున్నదని చెబుతూ రైతుకు న్యాయమైన ధర చెల్లించని సందర్భంలో రైతు భూమిని నాగుచేయని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరికచేశారు.

వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాట్లు చేయడంలో వ్యక్తిగత వ్యాపారానికి ప్రోత్సాహం ఇవ్వాలని చౌక ధరలకు విద్యుచ్ఛక్తి, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు సరఫరా కావాలని అన్నారు. ప్రభుత్వం ఉత్పత్తి ప్రణాళికలను గురించి ఆలోచించకుండా "ధాన్య సేకరణ—ఆహార ధాన్యాల పంపిణీ"ని గురించి మాత్రమే అంతలో ఆలోచించడం భావ్యంకాదని చెప్పారు.

మిస్టర్ కె. టి. అహ్మద్ మాట్లాడుతూ డాక్టర్ జాన్ సవరణను బలపరచారు. శ్రీ డి. కృష్ణమూర్తిగారు మాట్లాడుతూ కంట్రోల్సును తాను వ్యతిరేకినని కంట్రోల్సువలన ప్రజలు అనేక కష్టనష్టాలకు గురిఅవుతున్నారని అనుభవ పూర్వంగా తేలుతున్నదని, ఇదివరలో ప్రభుత్వం కంట్రోల్సును, రేషనింగును దిగ్విజయంగా అమలు పరచ లేకపోయిందనిఅన్నారు.

శ్రీ సి. ఎస్. ముత్తరంగా మొదలియార్ మాట్లాడుతూ ఆహార సమస్యనుగురించి ప్రభుత్వ తీర్మానాన్ని తాను బలపరచడంగాని వ్యతిరేకించడంగాని చేయడంతలేదని, కాగా, ఆహారపదార్థాల అధికోత్పత్తికి ప్రభుత్వం అప్రమత్తతో వ్యవహరించాలని మాత్రం చెప్పదలచానని అన్నారు. మిస్టర్ అబ్దుల్ అజీజ్ ఫరూకీ మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్‌ను అణచివేయాలని, చౌక డిపోల ద్వారా ప్రభుత్వం మేలురకం బియ్యం సరఫరా చేయాలని చెప్పారు.

శ్రీ డి. టి. కె. మొదలియార్, మిస్ మోనా హెన్సమన్ కూడా మాట్లాడారు.

శ్రీ మోతే నారాయణరావుగారు మాట్లాడుతూ గుంటూరుజిల్లాలో రేషనింగ్ అమలు జరపవలసిన అవసరం లేదని అంటూ కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో ఉత్పత్తి చేయబడిన బియ్యం నెల్లూరి జిల్లా బియ్యంకంటే మేలురకానికి చెందినదేనని, కనక మంచి ధర నిర్ణయించాలని వివరించారు.

డాక్టర్ రాజన్ సమాధానం

తరువాత మంత్రి డాక్టర్ రాజన్ చర్చకు సమాధానం చెప్పడం ప్రారంభించారు.

చెన్నరాష్ట్రం మొత్తంమీద ఆహారధాన్యాలు తక్కువగా వున్నవని ప్రజలు, శాసనసభ్యులు గుర్తించాలని, సాధ్యమైనంతవరకు ఆహార ధాన్యాల విషయంలో చెన్నరాష్ట్రం "మిగులు రాష్ట్రం"గా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని విజ్ఞప్తి చేశారు.

ఆహార పదార్థాల కంట్రోలు లేనిచో రాష్ట్రం అంతటా ఆహారం సక్రమంగాను, సమంగాను పంపిణీ జరగదని, ఆహార ఉత్పత్తిని గురించి అంచనా వేయడం చాలా కష్టమనికూడా తెలియజేశారు.

ఆహార సమస్య విషయంలో కేంద్రప్రభుత్వ సహాయం లేనిదే ఆహారసమస్య సవ్యంగా పరిష్కారంకావడం బహు కష్టమని చెప్పారు. ఆహార ధాన్యాలను దిగుమతి చేయడమే గాకుండా దేశం అంతటికీ వర్తించేటట్టు ఆహారవిధానం, ధరలనుగురించి నిర్దుష్టమైన నిర్ణయాలను కేంద్రం చేయవలసి వుంటుందని, కనకనే ధరల నిర్ణయాన్నిగురించి ప్రతిసర్యాయం ఢిల్లీ అనుమతి పొందవలసిన అవసరం వస్తున్నదని అన్నారు.

ఆహారసమస్య విషయంలో కేంద్రానికి, రాష్ట్రాలకు గల సంబంధాలను వివరిస్తూ, ఆహారధాన్యాల ఉత్పత్తి—అమ్మకం విషయంలో కూడా ఇండియా సకుషి క్షేమందృష్ట్యా కేంద్రంతో సహకరించి వ్యవహరించవలసి వుంటుందని, కేంద్ర రెవిన్యూలో చాలావరకు విదేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుమతి చేయడం జరుగుతున్నదని వివరించారు.

"ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యాలనుబట్టి వీధ ప్రజానీకానికి సప్లయి చేయగలిగినమేరకు ప్రభుత్వం ఆహారం సరఫరా చేస్తున్నదని, కంట్రోల్సు తిరిగి విధించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినప్పుడు మనిషికి రోజుకు ఆరు, లేక ఎనిమిది ఔన్సుల రేషన్ ఇవ్వడం తమకు సాధ్యంకాదని తాము తెలియజేశామని, ఇప్పుడు పన్నెండు ఔన్సులవరకు కనీసం రేషన్ ఇవ్వడానికి అవకాశం ఇస్తేనే కంట్రోల్సు తిరిగి అమలుజరపాలని కూడా తాము వాదించామని, దానికి ఢిల్లీ అంగీకరించిందనికూడా చెప్పారు.

"ఇన్ని సంవత్సరాలుగా మనం కేంద్రంనుంచి ఏటా నాలుగు లేక అయిదులక్షల టన్నుల ఆహార ధాన్యాలు తెచ్చుకుంటున్నాం. ఈ ఏడాది అదు లక్షలవరకు తీసుకున్నాం. పన్నెండుఔన్సుల రేషన్ లెక్కప్రకారం పదిలక్షలటన్నుల ఆహార ధాన్యాలు కావాలని ఈ ఏడాది కోరుతున్నాం. దీనికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది అయితే వాగ్దానం చేసినట్లుగా పదిలక్షల టన్నులు ఢిల్లీ ఇస్తుందా, లేదా అన్నది భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. పరిస్థితులు సుముఖంగా లేకపోతే వారు వాగ్దానం నిలబెట్టుకొనలేక పోవచ్చును" అనికూడా అన్నారు.

రేషన్‌ను హెచ్చించిన సందర్భంలో ప్రభుత్వం ఆహారధాన్యాలు సరఫరా చేస్తున్న దీగాని, బియ్యం, రాగి, జొన్నలు వగైరాలు ప్రత్యేకించి సరఫరా చేయడంలేదని అంటూ రాష్ట్రి జనాభాలో ఎక్కువమంది బియ్యపుఆహారం తీసుకోవడం వలన కూడా కొన్ని చిక్కులు సంభవించినవని, గోధుమల వాడకానికి ప్రజలను ప్రోత్సహించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు.

"అకలిగొన్నవారి అవసరాన్ని పాటిసున్నాం కనకనే, జొన్న, లేదా జొన్నలు సరఫరా చేస్తున్నాం. ఇది కరువు సమయం గనక ఏది రుచిగల పదార్థం అన్న ప్రశ్న అప్రస్తుతం. ప్రభుత్వం సేకరించగలిగిన ఆహారాన్ని ప్రజలకు సప్లయి చేస్తున్నదిగనుక, అంతటిలో తృప్తిపడాలి. మా శక్తికొలది అధిక ధాన్యసేకరణకు మేము కృషిచేస్తున్నాం." అనికూడా మంత్రి రాజన్ అన్నారు.

తరువాత సభ్యులు ఫలహారాలకు లేచారు.

ఫలహారాల అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ రాజన్ మాట్లాడుతూ చెన్నరాష్ట్రానికి కేంద్రం కేటాయించిన ఆహార ధాన్యాలు (1948 నుంచి) నల్లిరీల కింద ప్రభుత్వం వ్యయంచేసిన సొమ్మును గురించి ప్రతిపక్షనాయకుడు కోరిన సమాచారాన్ని తెలియజేశారు.

అధికంగా ఆహార పదార్థాలు కావాలని కోరుతున్నవారు ప్రభుత్వం ఎంత సొమ్మును వెచ్చించవలసి వుంటుందనీ, ఆహార పదార్థాలకింద కేంద్ర రాష్ట్రి (మద్రాసు) ప్రభుత్వాలకిని దాదాపు పదిహేనుకోట్ల రూపాయలు వరకు వ్యయంచేసినవనీ, దీన్నంబట్టి బ్లాక్‌మార్కెట్టవలన ప్రజలకు ఎంత అన్యాయం కలుగుతున్నదీ తేలుతెల్లంకాగలదనీ, ఈనాడు ఇంకా అదనంగా పదిలక్షల టన్నుల ఆహారధాన్యాలు కావాలంటే రాష్ట్రి ప్రభుత్వం ఎంత సొమ్ము వెచ్చింపవలసి వుంటుందో కూడా సభ్యులు పరిగణించాలని కోరారు.

"ఆహార ధాన్యాలదిగుమతికి కేంద్రప్రభుత్వం చేస్తున్న వ్యయంలో నాల్గవవంతు రాష్ట్రాలు పెట్టుకోవాలి ఈ సొమ్ము ఎన్నుఅద్వారా సేకరించవలసివున్నదీకదా కనకనే అధికాహారోత్పత్తి ప్రయత్నిస్తూ, వచ్చే కొన్ని సంవత్సరాలలోను దాదాపు అయిదుకోట్ల రూపాయలు దానికి వ్యయం చేయాలని నిర్ణయించింది. వచ్చే నాలుగు సంవత్సరాలలోను 10 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అధికంగా ఉత్పత్తి కాగలవని అనుకుంటున్నాం," అని అన్నారు.

ధాన్యసేకరణలో రైతులకు అన్యాయం కలగకుండా, అందగొండితనం నిర్మూలనకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు, జిల్లా అధికారులకు చేసిన హెచ్చరికలను వివరించారు.

రైతులకు ఈ ఏడాది బోనస్ ఇవ్వకపోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ, కేంద్రం బోనస్‌గా ఇచ్చే అర్ధరూపాయి, అధికాహారోత్పత్తి ప్రణాళికలు అమలుజరపడానికి వినియోగించాలని ఢిల్లీ ఆదేశించిందని అంటూ, ఏకొద్దిమందో ఆహార పదార్థాలకు అధికధరలు చెల్లించవలసిన అవసరం ఏర్పడడంతో తిరిగి బెంగాల్ కరువు పరిస్థితి ఏర్పడుతున్నదని అనడం సబబుకాదని చెప్పారు.

ధాన్యం ధరల పెంపుదల విషయంలో, ప్రభుత్వ ప్రకటన వెలువడేనాటికే ధాన్యం అప్పగించని పెట్టిన కొన్ని ప్రాంతాలవారికి తీవ్రనష్టం కలిగిందనే విమర్శను పేర్కొంటూ ఇలా అనడం చాలా అన్యాయమనీ, ధరల పెంపుదలను గురించి తాము కేంద్రంతో ఎన్నో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన మీదట ధరల పెంపుదలకు ఆమోదం వచ్చిందని అన్నారు.

ఆహార విధానాలుగాని, ధరల నిర్ణయాలను అమలు జరపడంగాని, ఖరీఫ్ సంవత్సరాన్నిబట్టి గాకుండా పసలీ సంవత్సరాన్నిబట్టి జరగాలన్న సూచనను గురించి కేంద్రంతో మద్రాసు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని అన్నారు.

ఎరువు కూపనుల సమస్యను గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం దగ్గర అధికంగా ఎరువులేకపోవడమే ఆ కూపనులకు కావలసిన ఎరువులు ఇవ్వలేకపోవడానికి కారణం అని, అందువల్లనే నగదు రూపంలో ఆ మొత్తం ముట్టజెపుతున్నామనీ, అవసరాన్నిబట్టి ఆ కూపనులను చౌకధరలకు అమ్ముకోవడాన్ని గురించి ప్రభుత్వం చేయవలసింది ఏమీ లేదని అన్నారు.

వేరుశెనగపిండిపై కంట్రోలు తొలగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వివరించారు తరువాత డాక్టర్ జాన్ సవరణతో మంత్రి డాక్టర్ రాజన్ తీర్మానం ఆమోదింపబడింది.

జిల్లా ఆహారసంఘాల పునర్నిర్మాణం

మద్రాసు, నవంబర్ 27—

ఆహార ధాన్యాలమీద, ఇతర జీవితావసర ఆహారపదార్థాలమీద తిరిగి కంట్రోల్సు పెట్టాలని నిర్ణయం చేయడంవలన జిల్లా ఆహార సంఘాలను పునర్నిర్మాణం చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే కాపపరిశ్యా రేషనింగ్ అమలుపరుస్తున్న ప్రాంతాలలో రేషనింగ్ సలహాసంఘాలనిర్మాణం కూడా చేయాలని నిర్ణయించింది.

జిల్లా ఆహార సలహాసంఘంలో జిల్లా కలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు, జిల్లా రేషనింగ్ ఆఫీసరు, జిల్లా వ్యవసాయాధికారి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు, జిల్లా రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు, జిల్లాలోని కేంద్రరాష్ట్రి శాసనసభ్యులు, ఇరిగేషన్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా ఆరోగ్య శాఖాధికారి, జిల్లా వైద్యశాఖాధికారి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు సభ్యులుగా వుంటారు. అనధికార సభ్యులుగా పెద్ద భూస్వాముల ప్రతినిధి, చిన్న భూస్వాముల ప్రతినిధి, వ్యవసాయ కూలీలప్రతినిధి, వర్తకసంఘాల ప్రతినిధి, హరిజన ప్రతినిధి, మహిళల ప్రతినిధి, టోకువ్యాపార సహకారసంస్థ ప్రతినిధి, బియ్యపుమిలు యజమానుల ప్రతినిధి (మిగులుజిల్లాలలో) వుంటారు. వీరిని కలెక్టరు నియమిస్తాడని తెలుస్తున్నది.

రేషనింగ్ సలహాసంఘంలో రేషనింగ్ ఆఫీసర్, టోకు వర్తకుల ప్రతినిధి, చిల్లర వర్తకుల ప్రతినిధి, షాపుల ప్రతినిధి, మునిసిపాలిటీ లేక పంచాయతీబోర్డు కొక ప్రతినిధి వుంటారు. మునిసిపల్ కమీషనర్ లేక పంచాయతీ ఆఫీసర్ ఎక్సఅఫీషియో సభ్యులుగా వుంటారు.

ఆంధ్రదేశంలో విమానాశ్రయాలు

కడప, బరంపురంలలో కూడా

విమానయాన సౌకర్యాలకు ఢిల్లీ దశవర్ష ప్రణాళిక

న్యూఢిల్లీ, నవంబర్ 27—

ఇండియాలో విమాన ప్రయాణ సౌకర్యాలు అధికం చేయడానికి కేంద్ర ప్రభుత్వం దశవర్ష ప్రణాళికను తయారు చేసింది. ఈ ప్రణాళిక ప్రకారం 54 కోట్ల రూపాయలతో నూతనంగా 21 విమానాశ్రయాల నిర్మాణం జరుగుతుంది. కలకత్తా, బొంబాయి ఢిల్లీ విమానాశ్రయాల అభివృద్ధికికూడా అదనంగా అయిదుకోట్ల రూపాయలు కేటాయించబడింది.

నూతన విమానాశ్రయాలు బరంపురం, నెల్లూరులలో కూడా నిర్మాణం జరుగుతవి.

మేజర్ విమానాశ్రయాలుగా వున్న మద్రాసు (మీనంబాకమ్ పౌంట్) విశాఖపట్నం విమానాశ్రయాలు కూడా అభివృద్ధి చేయబడుతవి.

మధ్యరకం విమానాశ్రయాలుగా విజయవాడ విమానాశ్రయం నిర్మింపబడుతుంది.

మైనర్ విమానాశ్రయంగా కడప విమానాశ్రయం అత్యవసరమైన సందర్భాలలో వినియోగింపబడుతుంది. ఇటువంటివి ఇండియా మొత్తంమీద 18 వున్నవి.

భారతదేశవిభజన జరిగిన తరువాత ఇండియన్ యూనియన్‌లోనూ, లీనం అయిన సంస్థానాలలోనూ మొత్తం 27 విమానాశ్రయాలు వున్నవి ఈ ఏడాది అదనంగా 14 విమానాశ్రయాలు ప్రారంభించబడినవి.

"గ్రామోద్ధరణయే సంఘసేవ పరమార్థం"

ఢిల్లీ సభలో డాక్టర్ పట్టాభిగారి ప్రసంగం

ప్రభుత్వ సహకారాన్ని గురించి పండిట్ నెహ్రూ వాగ్దానం

న్యూఢిల్లీ, నవంబర్ 27—

"తాము అధికులమని, పతితజనోద్ధరణకై కృషి చేస్తున్నామన్న భావంతో సాంఘిక సేవకు పూనడంకంటె అత్యాచారంలేదు అని, నేటికృషక నాయకుల డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి అధ్యక్షతను జరుగుతున్న ఢిల్లీ రాష్ట్రీయ సంఘసేవకుల మహాసభను ప్రారంభిస్తూ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఈ సందర్భంలోనే పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"సాంఘిక సేవ అత్యంత ప్రధానమైనది. అందరిలోనూ అనేక కారణాలవల్ల పతనమైన వర్గాలకు సేవచేయడం ప్రతివ్యక్తికి విధి. అందుచేత సంఘసేవకులు తమను తాము ఉద్ధర్తలుగా తలచుకొని, తాము అధికులమనే భావంతో చూడ్డం సరికాదు. తమను ఇతరులు కించపరచడం ఏ వ్యక్తి సహించలేడు. తాము అధికులమన్న భావంతో సాంఘిక సేవకు పూనడంకంటె అవమానం కలిగించడం అనేది ఏ సంఘటన కలపెట్టకుండా వుండడమే క్షేమం.

"సాంఘిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించడమేమి, సంఘసేవ జరుగవలసిన విధానమేమి మానసిక తత్వానికి అనుగుణంగా వుండాలి. అప్పుడే ఎవరికైతే సేవచేసి, ఎవరినయితే ఉద్ధరించదలిచారో వారి ప్రేమాభిమానాలను చూరగొనగలరు.

"సంఘ సేవలో ఆరితేరిన మీకు సాంఘిక సమస్యలనుగురించి చెప్పబూనడం బహు సాహసమే కావచ్చు. ఏమైనప్పటికీ ఇవి ప్రాథమిక సూత్రాలు. ఎవరికి సేవ చేయబోతున్నారో వారికంటె తాము అధికులమని భావించడం మానవ సహజం."

సాంఘికసేవపట్ల ప్రభుత్వం అత్యధిక శ్రద్ధ చూపి, ఎక్కువ సహకారాన్ని ప్రదర్శించగలదని వివరిస్తూ, ఇది అతి తేలికయిన పనికాకపోయినా, ఇటువంటి సాంఘికసేవయే ప్రభుత్వం పరమావధి కాగలదన్నారు.

సంఘసేవ చేస్తున్నవారికి సాంఘికసమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్న వారికి ప్రభుత్వం అండగా నిలవడం అత్యవసరమని వివరిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఒక యంత్రంవలె పనిచేస్తున్నది. అందుకుగల కారణమేదైనప్పటికీ, ఒక యంత్రంతో పనిపోయినప్పుడు మానవునిలో గల మానవత్వం క్రమేపి అదృశ్యమౌతుంది. సాంఘిక సేవకు పూర్తిగా మానవసేవయే. మానవత్వమే దీనికి ప్రాతిపదిక. అందుచేత, ఇట్టి అనధికార సంస్థలను సర్వవిధాలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. ప్రభుత్వంకూడా దాదాపు ఈ సంస్థలు అనుసరిస్తున్న విధానాన్నే అనుసరించాలి."

"ఢిల్లీ ఒకరకంగా ఇండియాకంతటికీ కేంద్రప్రాంతం. ఢిల్లీలో జరిగిన ప్రతి పని పరిణామం ఇండియాలో మరెక్కడో ప్రజలలో గానవస్తవి. అందుచేతనే ఇట్టి సమావేశాలు ఢిల్లీలో జరుగుతున్నందుకు నేను మరింత ఆనందిస్తున్నాను.

సభాధ్యక్షుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు మాట్లాడుతూ గ్రామాల సుద్ధరించి, వాటిని సౌభాగ్య సంపన్నాలుగా, ఆరోగ్య కేంద్రాలుగా చేయవలసిన ఆవశ్యకతను వివరించారు.

ఏ ప్రభుత్వానికైనా, తుదకు ప్రజా ప్రభుత్వమైనా కొంతవరకే కృషి చేయగలదని వివరిస్తూ అందులోనూ ప్రతి గ్రామంలోను తగినంత మంది ఉద్యోగులు లేకుండా ఎలాగో తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న ఇండియాప్రభుత్వమే అన్నిపనులు చేయడం అసాధ్యమని, అందుచేత ప్రజలే సంఘసేవకు కంకణం ధరించాలని అన్నారు.

చెన్నరాష్ట్రానికి ఇతోధికంగా మిల్లువస్త్రాల దిగుమతి

ఇక కొరత వుండబోదని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారి ప్రకటన

మద్రాస్, నవంబర్ 28—

వస్త్రాల సప్లయి నానాటికి హెచ్చుతున్నదని, బట్టల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం మొదలగు సమస్యలు నేడు లేవని, నెలసరి దిగుమతి కోటా ఎక్కువకాగలదని ఆశిస్తున్నామని మద్రాసు ప్రభుత్వం పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు నిన్నటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించారు.

నిన్నటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో మద్రాసు ప్రభుత్వం టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్నిగురించి చర్చ జరిగినప్పుడు మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు పై ప్రకటన చేశారు.

దేశంలోని మిగులు ప్రాంతాలనుంచి మిల్లుబట్ట సప్లయి చెన్నరాష్ట్రానికి అధికంగా అవుతున్నదని కూడా తెలియజేశారు.

పూర్వంనుంచి వస్త్రవ్యాపారం చేస్తున్న వారికి, చిల్లర వ్యాపారస్తులకు ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వలేదన్న విమర్శకు సమాధానం చెబుతూ, నెలకు ఇప్పుడు ఇస్తున్న వస్త్రాల కోటాను 21,000 బేళ్ళ నుంచి 30,000 కు హెచ్చించాలని ఢిల్లీని మద్రాసు ప్రభుత్వం కోరిందని, ఈ విజ్ఞప్తిని కేంద్రం ఆమోదిస్తే, అదనంగా మరికొంత మంది టోకు, చిల్లర వ్యాపారస్తులకు లైసెన్సులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

చెన్నరాష్ట్ర చేనేత పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గుర్తించి వివరిస్తూ, రాష్ట్రంలో ఉత్పత్తి అయిన చేనేత బట్టలో నూటికి 50 వంతులు ఇతర ప్రాంతాలకు ఎగుమతిచేయడానికి అనుమతి ఇచ్చి, అదే విలువగల మిల్లుబట్టల దిగుమతికి అంగీకరించాలని కేంద్రానికి సూచించిందనికూడా ప్రకటించారు.

సన్నపూలు సప్లయికిగల ఆటంకాలనుగురించి మాట్లాడుతూ, చెన్నరాష్ట్రానికి ఇంకా నూతన నెలసరి నూలు ఇంకా కేటాయించబడలేదని అన్నారు.

సన్నపూలు అధికోత్పత్తిని అరికట్టడానికి కేంద్రం ఆలోచిస్తున్నదని 80 నెంబర్ క్రింది కౌంటుల నూలుమాత్రమే ఉత్పత్తి చేయడానికి త్వరలోనే తీర్మానం జరగనున్నదని తెలియజేశారు.

కనక ఈ విషయాన్ని రాష్ట్రి చేనేతపారిశ్రామికులు గుర్తించి, ముతకవస్త్రాల ఉత్పత్తికి పూనిక వహించవలసివుంటుందని హెచ్చరికచేశారు.

మద్రాసు ప్రభుత్వం టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్ని గురించి చర్చించాలని శ్రీ సీతారామరెడ్డిగారు చేసిన ప్రతిపాదనమీద చర్చమాత్రమే జరిగింది. టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్నిగురించి వివరిస్తూ, క్లుప్తంగా పారిశ్రామిక శాఖామంత్రి తయారుచేసిన ప్రకటన కాపీలు సభ్యులకు అందజేశారు.

చర్చ ప్రారంభంలోనే ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ వి. కె. జాన్ అడిగిన అనేక ప్రశ్నలకు పారిశ్రామిక శాఖామంత్రి సమాధానం చెప్పారు.

మనిషికి పన్నెండుగజాల చొప్పున చెన్నరాష్ట్రానికి ప్రతి ఏటా 3,84,000 బేళ్ళ వస్త్రాలు కావాలి.

చెన్నరాష్ట్రంలోని బట్టలమిల్లులలో 79,700 బేళ్ళ గుడ్డ మాత్రమే ఉత్పత్తిచేయబడుతున్నది.

చేనేత మగ్గాలద్వారా 2,88,000 బేళ్ళ వస్త్రాలు తయారుచేయబడుతున్నవి.

పాలీనా చెన్నరాష్ట్రంలో ఎంత బట్టల వస్త్రోత్పత్తి జరుగుతున్నది. ఇంకా వివరంగా తెలియదు.

ఇతరరాష్ట్రాలనుంచి ప్రతి ఏటా చెన్నరాష్ట్రానికి 80,000 బేళ్ళ వస్త్రాలు దిగుమతి జరుగుతున్నది.

విదేశవస్త్రాల దిగుమతికి సంబంధించిన వివరాలు ఇంకా అందలేదు.

ఈమధ్యనుంచి 4,000 బేళ్ళ వస్త్రాలు మాత్రమే చెన్నరాష్ట్రంనుంచి ఎగుమతి చేయబడుతున్నవి.

పారిశ్రామికశాఖామంత్రి సభ్యులకు అందజేసిన ప్రకటనలో ఈ క్రింది మరికొన్ని వివరాలు కూడా వున్నవి.

ఇదివరకు 2094 వస్త్రాల టోకువ్యాపారస్తులు వుండేవారు. ఇప్పుడు వీరిలో 601 మంది పున్నారు 146 గురునూతనంగా ప్రారంభించారు. 22,177 వస్త్రాల చిల్లర వ్యాపారస్తులు వుండేవారు వీరిలో 12,446 మంది మాత్రమే వెంట్ర చేయబడ్డారు. నూతనంగా 1,542 గురు వ్యాపారం ప్రారంభించారు. వీరు గాక వస్త్రాల చిల్లర అమ్మకానికి 2,558 ప్రాథమిక సహకార సంఘాలుకూడా వున్నవి.

మద్రాసు టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్నిగురించి జరిగిన చర్చలో డాక్టర్ వి. కె. జాన్ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం, వస్త్రాలు, నూలు ఉత్పత్తికి ప్రోత్సాహం ఇస్తున్నదని అంటూ, ప్రకాశం మంత్రివర్గం మిల్లులమీద దాడిజరిపిందని అన్నారు రాష్ట్రంలో అధికంగా బట్టల ఉత్పత్తి జరిగితే, దానితో నగరంకూడా అమ్ముడుపోలేదని అంటూ, మిల్లుబట్టలు, చేనేతవస్త్రాల ధరలతో ఇద్దరుపోటీ చేయలేదని అందరూ అంగీకరిస్తున్నారని చెప్పారు. ఎక్కువ మిల్లుల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వాలని గ్రామాలలో సహకార సంఘాలు ఏర్పరచాలని తెలియజేశారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు మాట్లాడుతూ మిగులు ప్రాంతాలనుంచి వస్త్రాలరవాణా త్వరగా జరగడంలేదని, వస్త్రాలు, నూలు సప్లయి సహకార సంఘాలద్వారా మాత్రమే జరగాలని ఉద్ఘాటించారు.

మిస్టర్ కె. టి. ఎమ్. అహ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ చేనేతవారికి తగినంతనూలు సప్లయి చేయాలని అన్నారు.

శ్రీ ఎస్. కె. సుందరం అయ్యర్, శ్రీ బి. వెంకటాచలంశెట్టి, అబ్దుల్ అజీజ్ ఫరూకీ, శ్రీ రామస్వామి చెట్టియార్, శ్రీ కుమారస్వామి మొదలియారు గార్లు కూడా మాట్లాడారు.

శ్రీ ఎస్. శంకరరెడ్డిగారు మాట్లాడుతూ మిల్లుబట్టలమీద మోజుతగ్గాలని అన్నారు. శ్రీ డి. కృష్ణమూర్తి మాట్లాడుతూ టెక్స్‌టైల్ కంట్రోలు కొనుగోలుదారుల రక్షణకు భంగకరం అన్నారు.

మంత్రి సమాధానం

తరువాత పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు చర్చకు సమాధానం చెప్పారు.

టెక్స్‌టైల్ వ్యాపారం అటుసహకారసంఘాల ద్వారాను, ఇటు వ్యాపారస్తులద్వారాను జరగడానికివీలుగా, రాష్ట్రంలోనిఅన్ని వర్గాలకు సంతృప్తికరంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వివరించారు.

కేంద్రప్రభుత్వం కొద్దినెలలలోనే ఎక్కువ కోటాలు మద్రాసుకు నిర్ణయిస్తుందని, అప్పుడు మరికొంతమంది టోకు, చిల్లర వ్యాపారస్తులకు లైసెన్సులు ఇవ్వడంసాధ్యంకాగలదని అన్నారు.

చెన్నరాష్ట్రంలో వస్త్రాలు, నూలు, అధికోత్పత్తికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరిస్తూ నూలు ఉత్పత్తిచేస్తున్న మిల్లులలో ప్రభుత్వ సూచనలమీద మూడవ షిఫ్టు ప్రవేశపెట్టబడిందని అన్నారు.

చెన్నరాష్ట్రానికి 21,000 బేళ్ళ నూలుకోటాను కేంద్రం కేటాయించిందని, ఈ కోటాను 30,000 బేళ్ళవరకు పెంచాలని ప్రభుత్వం కోరుతున్నదని చెబుతూ, దీనికి కేంద్రం ఆమోదించిన వెంటనే నూలు కొరత తగ్గగలదని వివరించారు.

తరుతునూలు పుపయోగాన్ని గురించి వివరిస్తూ దీనివలన తక్కువ ఆదాయం, ఎక్కువ శరీరకష్టం చేయవలసి వుంటుంది గనక చేనేత పారిశ్రామికులు దీని వాడకానికి తటపటాయిస్తున్నారని. గత కంట్రోలు కాలంలో కొన్ని ప్రాంతాలవారు పరుకునూలు మాత్రం ఉపయోగించాలని నిర్బంధం చేయబడిందని తెలియజేశారు. ఆ పద్ధతినే తిరిగి అమలుపరచడానికి అవకాశం కలగవచ్చునేమోకాని ఇప్పుడే తెలియదని అన్నారు అలాంటి అవసరంవస్తే చేనేత పారిశ్రామికునికి నష్టం కలిగించే విధంగా ఆ ప్రణాళిక అమలుజరుగుతుందని సూచించారు. వస్త్రాలు మొదలగువాని విషయంలో, రాష్ట్రాలు స్వయంపోషకత్వం అనే దృష్టితో ఆలోచించరాదని, చేనేత పరిశ్రమకు రాష్ట్రంలో తగిన స్థానం వున్నదని తెలియజేశారు.

బస్తీలలో నివసించేవారికి 18 గజాల చొప్పున, పల్లెలలోనివారికి 12 గజాల చొప్పున కేంద్ర ప్రభుత్వం వస్త్రాల కోటాలను కేటాయిస్తున్నదని, ఆ అంచనాప్రకారం చెన్నరాష్ట్రానికి ఇంకా వస్త్రాలు అధికంగా రాగలవని, బొంబాయి మొదలగు ప్రాంతాలనుంచి రావలసిన కోటాలు త్వరితంగా వస్తున్నవని, అసలు వినివిగా వస్త్రాలుకొనాలని సీమావళివంటి పండగ రోజులలోనూ ప్రజలు ఎరగలేదు అలా లేదని చెప్పారు.

తరువాత మద్రాసు ప్రభుత్వం టెక్స్‌టైల్ కంట్రోల్ విధానాన్ని గురించి చర్చ పూర్తి అయిందని అధ్యక్షుడు ప్రకటించారు.

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం

తేదీ నిర్ణయంలేకుండా వాయిదా

మద్రాసు, నవంబర్ 27—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదా వేస్తూ అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు నేటి సమావేశంలో ప్రకటించారు.

దక్షిణాఫ్రికా పట్టుదల

తనపై ఇండియా చేసిన ఫిర్యాదుల చర్చలను వాయిదా వెయ్యరాదట

ప్రస్తుత జనరల్ అసెంబ్లీలో తేల్చివెయ్యాలని వాదన

పారిస్, నవంబర్ 27—

దక్షిణాఫ్రికాపై ఇండియా చేసిన ఫిర్యాదులను మరుసటి సంవత్సరం జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చలకు వాయిదా వెయ్యక, ఈ సమావేశంలోనే చర్చించవలసిందని దక్షిణాఫ్రికా కోరగలదని తెలుస్తున్నది.

జనరల్ అసెంబ్లీ ఎజెండా చాలా వెనకబడి వుంది. రాజకీయ సంఘం ఎజెండాలో "దక్షిణాఫ్రికాపై ఇండియా ఫిర్యాదులు" అట్టడుగున వున్నాయి.

రాజకీయ సంఘం ఎజెండాలో వరుసక్రమంలో వున్నవి ఇవి:

పరిష్కారం కాగల అవకాశం కనిపించకుండా వున్న పాలస్తీనా సమస్య, కొరియా సమస్య, ఇటాలియన్ కాలనీల సమస్య, స్పెయిన్ సమస్య, ఆ తరువాత దక్షిణాఫ్రికాలో ఇండియనులపై హింసాకాండ సమస్య.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశం మరికొన్ని రోజులలోగా — ప్రస్తుతం నిర్ణయించిన తేదీ డిసెంబర్ 11— ముగియనుండడంవల్ల ఎజెండాలోని వివాదాంశం చర్చకు రాగల అవకాశం చాలా తక్కువ. కొరియా, ఇటాలియన్ కాలనీల సమస్యలను దాటించి దక్షిణాఫ్రికా ఇండియనుల సమస్యను ఎజెండాలో పైకి తెస్తే తప్ప ఇది చర్చకు రాగల అవకాశం కానరాదు.

తనపై ఇండియా చేసిన ఫిర్యాదులను పారిస్ సమావేశంలోనే తేల్చివేయాలనడానికి దక్షిణాఫ్రికా చేస్తున్న వాదన ఇది:

"ఇండియా చేసిన ఆరోపణలకు సమాధానమివ్వడానికై తగినంత వ్యయప్రయాసలతో దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన నిపుణులను, ప్రతినిధులను పారిస్‌కు పంపించింది. అందుచేత, ఈ సమస్యపై చర్చలను మరొక జనరల్ అసెంబ్లీ సమావేశానికి వాయిదా వెయ్యడాన్ని దక్షిణాఫ్రికా ప్రతిఘటించగలదు."

ముందువారం ప్రారంభంలో జనరల్ అసెంబ్లీ సార్వత్రికసంఘ సమావేశం జరుగుతుంది. దీనిలో, ఇంతవరకు జరిగిన పనిని పరిశీలించి, ఏయే అంశాలను దిగవిడవడమో నిర్ణయించగలరు.

దక్షిణాఫ్రికాపై ఇండియాచేసిన ఫిర్యాదులను ప్రస్తుత జనరల్ అసెంబ్లీ సమావేశంలో చర్చించడానికి, లేదా, అసలే మాని వెయ్యడానికి పట్టుపట్టగలరు.

దక్షిణాఫ్రికా మంత్రికి భారతీయులవిజ్ఞాపన

ప్రిటోరియా, నవంబర్ 27—

దక్షిణాఫ్రికాలో భారతీయుల సంఖ్యను కనిష్ఠ ప్రమాణానికి తగ్గించడం యూనియన్ ప్రభుత్వ విధానమని నిన్న తెల్పిన దేశీయవ్యవహారాలమంత్రినికలుసుకున్న ఇండియన్ సంస్థల రాయబారవర్గంవారు, దక్షిణాఫ్రికానుంచి భారతీయులను పంపివెయ్యడం పట్ల తీవ్రఅసమ్మతి తెల్పి, ఈచర్య పూర్తిగా న్యాయవిరుద్ధమైనదనీ, ధర్మ విరుద్ధమైనదనీ అన్నారు.

ఇండియన్ రాయబార వర్గంవారి కోరికలను మలాన్ ప్రభుత్వం వినడానికి ఇదే ప్రథమం.

ఇండియన్ రాయబార వర్గంవారు ఇంకా యిలా అన్నారు:

"యూనియన్ ప్రభుత్వం దక్షిణాఫ్రికా పౌరులను దేశంనుంచి పంపివెయ్యజాలదు. దక్షిణాఫ్రికానుంచి పంపివెయ్యబడే ఇండియనులను ప్రపంచంలో ఏదేశం రానివ్వదు. ఇండియా అసలు రానివ్వదు.

"జాతివిభేద విధానం దక్షిణాఫ్రికాకు చెప్పరానన్ని కష్టాలు కలిగించగలదు. దానివల్ల స్వతహాగా రాగల ఫలితం, యూరపియనులు, యూరపియనేతరులు పరస్పరం ఆధారపడ్డ ఆర్థికవ్యవస్థకుత్తు వియలు కావడం మాత్రమే. జాతివిభేద విధానంవల్ల పక్షపాతం రాగలదు గనుక సామరస్యం పొసగదు.

"ప్రపంచ ప్రణాళికలోని మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలకు ప్రాతిపదికయైన మానవ శ్రాస్యేమి, మానవ ప్రయోజనాల్నేమి, అలక్ష్యం చేస్తున్న జాతి విభేదవిధానం వీరి బాహ్యమైనటిది."

ట్రాన్స్‌వాల్‌లో ఇండియనులు కొన్ని దరిద్రముగల బస్తీప్రదేశాలలో నివసిస్తున్నారనీ, డర్బన్‌లోని ఇండియనులలో నూటికి 70 మంది అయినా అతి దరిద్రావస్థలో వున్నారనీ ఇండియన్ రాయబారవర్గంవారు పేర్కొన్నారు.

ఇంకా ఈ క్రింది విషయాలను ఉదహరించారు:

"వేలకొలది దక్షిణాఫ్రికన్ ఇండియన్ బాలబాలికలు విద్యాసౌకర్యాలు లేని కారణాన నిరక్షరకుక్షులై వున్నారు. 1940 లో విద్యార్థానికి నోచుకోని వారిసంఖ్య 23,000. 1943 నాటికి వీరిసంఖ్య 25,100 కు పెరిగింది."

"నేటాల్‌లో నిరుద్యోగులైవున్న 7000 మంది భారతీయులలో అధికసంఖ్యాకులు, జాతివిభేదంతో ఉద్యోగాలనుంచి పంపివెయ్యబడ్డవారు."

"దక్షిణాఫ్రికా భారతీయ కార్మికులు స్వేచ్ఛగా తమ తమ పనులు చేసుకోడానికి అనుమతి లేదు. భారతీయులకు రైల్వేలలో, పోస్టల్ శాఖలలో, పోలీసు దళాలలో, ఇంకా ఇతర ప్రభుత్వం సర్వీసులలో విస్తృతావకాశాలను కలిగించాలి."

ఇండియన్ కుటుంబాలకు ఆలవెన్సులను రద్దు చెయ్యడంపట్ల రాయబారవర్గంవారు అసమ్మతి తెల్పి, సాంఘికక్షేమం దృష్ట్యా జాతివిభేదం పాటించరాదన్నారు.

ఇండియనులు పుష్టికరమైన ఆహారంలేక, ఆరోగ్యవంతమైన ఇళ్లులేక, క్షయమున్నగు రోగాలతో బాధపడుతున్నారని రాయబారవర్గం వారు తెలియజేశారు.

ఉత్తర చైనాలో ముఖ్యనగరాలనుంచి చాంగ్ సేనల నిర్గమనం

మంచూరియా సరిహద్దులనుంచి పూర్తిగా ఉపసంహరించునట్టే

నాన్‌కింగ్‌లోని మరొకపట్టణం కమ్యూనిస్టుల వశం

టీన్‌స్టిన్, నవంబర్ 28—

చైనా ఉత్తరభాగంలోని చిన్‌వాంగ్‌టావో రేవు పట్టణానికి గ్రేట్‌వాల్‌లోని షాన్ హైక్వాన్‌కు మధ్య రేడియో వార్తా సౌకర్యం విచ్ఛిన్నమైపోవడంతో మంచూరియా సరిహద్దుకు దక్షిణంగా వున్న ప్రాంతాన్ని చాంగ్‌కై-షేక్ సేనలు పూర్తిగా ఖాళీ చేసినట్లే భావించవచ్చునని పరిశీలకులు నేడు సూచిస్తున్నారు.

పెంగ్‌పూ, సుచౌల మధ్య నిన్న తీవ్రపోరాటం రేగిన లింపీని ఆక్రమించుకొన్నామని కమ్యూనిస్టు రేడియో నేడు ప్రకటించింది.

ఒకవంక నాన్‌కింగ్‌చుట్టూ రక్షణలను నిర్మించుకొంటూ చాంగ్‌కై-షేక్ సేనలు మరొకవంక నాన్‌కింగ్ వైపుగాను, పంకెన నదుపాయంలేని యాంగ్‌ట్సీ నదివైపుగాను కమ్యూనిస్టులు విజృంభించి సాగిస్తున్న పురోగమనాన్ని అవరోధించడానికై తీవ్రంగా పోరాడుతున్నాయి.

కొన్ని ప్రభుత్వ సైనికదళాలు లింపీ దగ్గర కమ్యూనిస్టు బలాలను ప్రతిఘటిస్తున్నాయి. సూచిన్‌కు దక్షిణంగాకూడా ఉభయసైన్యాలు తీవ్రంగా పోరాడుతున్నాయని ఆ రంగంలో పర్యాలోకన చర్యలు జరిపివచ్చిన ప్రభుత్వ సైనానికులు తెలుపుతున్నారు.

సుచౌదగ్గర యుద్ధం పునఃప్రారంభించిందనీ, కమ్యూనిస్టులను ఉచ్చులో బిగించడానికి ప్రభుత్వ సైన్యాలు ఎత్తులు వేస్తున్నవనీ సేనానులనుంచి వచ్చిన వార్తలు సూచిస్తున్నవి.

చైనా ఉత్తర భాగంలోని చిన్‌వాంగ్‌టావోకు గ్రేట్‌వాల్ తూర్పువున్న షాన్ హైక్వాన్‌కు మధ్య వార్తాసౌకర్యాలు విచ్ఛిన్నం కావడంతో ఈ ప్రాంతంనుంచి ప్రభుత్వసేనలు ఉపసంహరించుకొన్నట్లే భావించవచ్చునని పరిశీలకులు అంటున్నారు. ఈ రెండు పట్టణాలమధ్య నిన్నటి నుంచి రేడియోవార్తా సౌకర్యాలు తెగిపోయాయి.

చిన్‌వాంగ్‌టావో రేవునుంచి నిన్న చైనీస్ ప్రభుత్వనౌకలకి చెందిన 14 ఓడలు బయలుదేరాయి.

ప్రతిపక్షాలకు విముక్తం చేసంగానే యుద్ధసామగ్రిని, సైనికులను అతిముఖ్య యుద్ధాంతాలకు "పెట్టుకొనే ఉద్దేశంతో జనరల్ ఫుటిసోయి ఖాళీచేసిన పట్టణాలలో ఇది మూడవది, కాలగపడిని.

ప్రవాస ప్రభుత్వాలు

కెహోలో రాష్ట్రప్రభుత్వం ఇపుడు హోపీ లోని ముయాయాన్‌లోను, హోపీ ప్రభుత్వం పీకింగ్‌లోను ప్రవాసానవుండి తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి.

పీపింగ్‌లో సమావేశం

పీపింగ్‌లో ఏడు రాష్ట్రీయ నగర సంఘాల సమావేశమై శీఘ్రంగా సహాయం అందజేసి, చైనాను కాపాడవలసినదిగా కోరుతూ అమెరికాకు ఒక విజ్ఞాపనను పంపించాయి. ద్వితీయ ప్రపంచ యుద్ధానికి ముందు ఫ్లయింగ్‌టైగర్స్ విమానదళం నాయకుడుగా జాపనీస్ సేనలను కలగుండుపరచిన మేజర్‌జనరల్ చెనాల్ట్‌ను తిరిగి తమ సహాయానికి రావలసినదిగా ఆహ్వానించడానికికూడా నిర్ణయించారు.

ప్రభుత్వ సైన్యంలో ఇప్పుడు ప్రబలంగా వ్యాపించివున్న నిరాశా నిస్పృహలను తొలగిస్తేనేగాని అమెరికా ఎంతసహాయం చేసినప్పటికీ లాభం వుండదని పరిశీలకులు తలపోస్తున్నారు.

మంచూరియాను ఖాళీచేసినప్పుడు టీన్‌స్టిన్‌కు వచ్చిన ప్రభుత్వ సైనికులు ఒక సైనికుని మృతకళేబరాన్ని రోడ్డు ప్రక్కగా పెట్టి, చికిత్సాసౌకర్యం లేకనే అతడు మరణించాడని దారిన పోయే ప్రజలతో చెబుతూవచ్చారు.

సుచౌ రంగంలో 1,50,000 మంది కమ్యూనిస్టుల నష్టం

నాన్‌కింగ్, నవంబర్ 27—

మధ్య చైనాలోని ప్రభుత్వపక్ష సేనాని లెఫ్టినెంట్ జనరల్ చింగ్ చువాన్ నేడు ఒక ప్రకటన చేస్తూ సుచౌదగ్గర మూడు వారాలుగా రేగిన యుద్ధంలో తన బలాలు 1,50 000 మంది కమ్యూనిస్టు సైనికదళాలను నష్టపరిచినవని అన్నాడు.

తన సైన్యం నష్టాలను వివరించడానికి నిరాకరిస్తూ, గాయపడిన ప్రభుత్వ సైనికులతో సుచౌలోని ఎనిమిది ఆసుపత్రులు నిండిపోయినవని, తన బలాలకు, రాజధాని నగరానికి సంబంధాన్ని ఛేదించడానికి కమ్యూనిస్టులు యత్నించవచ్చునని కూడా జనరల్ చింగ్‌చువాన్ అన్నాడు.

లెజిస్లేటివ్ యువాన్ వినతి

చైనా లెజిస్లేటివ్ యువాన్ పార్లమెంటు నేడు అమెరికాకు ఒక విజ్ఞాపన చేస్తూ, అంతర్యుద్ధంలో ప్రభుత్వ బలాలు ఓటమి పొందకుండా వెంటనే సహాయం చేసి కాపాడడం అమెరికాకే క్షేమకరమని అన్నది.

ఒక అంతర్జాతీయ వర్గం కీలుబొమ్మలుగా వర్తిస్తున్న చైనీస్ కమ్యూనిస్టులకు చైనా వశపడడం అమెరికా భద్రతకే ముప్పు కావడమేగాక, ప్రపంచశాంతికి ప్రమాదకరమని కూడా లెజిస్లేటివ్ యువాన్ తన విజ్ఞాపనలో తెలిపినది.

చైనా కొత్త మంత్రివర్గ నిర్మాణం

సన్‌ఫో ప్రకటన

షాంఘై నవంబర్ 27—

చిన్న శస్త్రచికిత్సకోసం ఇక్కడకు వచ్చిన కొత్త చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు ఒక ప్రకటనచేస్తూ, తన మంత్రివర్గంలోని సభ్యుల సంఖ్య పరిమితంగా వుండగలదనీ, ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ అనుమతులతో నిమిత్తంలేకుండానే పెక్కువిషయాలలో తన మంత్రివర్గం నిర్ణయాలను చెయ్యగలుగుతుందనీ అన్నాడు.

తన మంత్రుల పేర్లు సోమవారంనాడు ప్రకటించగలనన్నాడు.

కోమింగ్‌టాంగ్ పార్టీలోని వేర్వేరువర్గాలకు మంత్రివర్గంలో స్థానమిస్తాననీ, డెమోక్రాటిక్ సోషలిస్టు, యంగ్ చైనాపార్టీల ప్రాతినిధ్యం విషయమై యోచనలు జరుగుతున్నవని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రిత్వానికి తాను సిద్ధపడివుండలేదనీ, ప్రెసిడెంట్ చాంగ్‌కై-షేక్ తనపై ఆ బాధ్యతను విధించారనీ డాక్టర్ సన్‌ఫో అన్నాడు.

చైనీస్ కరెన్సీనుంచి తాత్కాలికంగా ఆస్ట్రేలియాకుగాని, జపాన్‌కుగాని చేర్చడానికి రెండు నౌకలు నేడు షెల్‌బోర్న్‌నుంచి ఉత్తర చైనాకు బయలుదేరి వెళుతున్నవి.

బర్మా: విప్లవాన్ని నిలిపివేయాలని కమ్యూనిస్టులలో ఒకవర్గం నిర్ణయం

రంగూన్, నవంబర్ 27—

ఆర్మీన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు విప్లవకారులకు సాయపడుతున్న వైట్ బాండ్ కమ్యూనిస్టు సభ్యులను వెంటనే యుద్ధచర్యలు విరమించవలసినదిగా పీపుల్స్ వలంటీర్ దళం సుప్రీం కౌన్సిల్ నేడు ఉత్తరువుచేసింది.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలి నుంచి వలంటీర్ దళాల సభ్యులలో పెక్కుమందిని గత ఆగస్టు నెలలో వెళ్ళగొట్టడంతో, తన విద్యామంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన బోపోకున్ ఈ ఉత్తరువుపై సంతకం చేశాడు.

ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలినుంచి వెళ్ళిపోయినవారిలో అధిక సంఖ్యాకులు వైట్‌బాండ్ వలంటీర్ దళంగా ఏర్పడి, థాకిన్ నూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వైట్‌బాండ్ కమ్యూనిస్టులకు సాయపడసాగారు. అల్పసంఖ్యాకులు ఎల్లోబాండ్ కమ్యూనిస్టు దళంగా ఏర్పడి ప్రభుత్వానికి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజామండలికి విశ్వాసంగా వుంటున్నారు.

16 విప్లవకారుల మరణం

రంగూన్, నవంబర్ 27—

రంగూన్‌కు వాయువ్యంగా 200 మైళ్ళదూరంలోని థాయెట్‌మెయో జిల్లాలో ఒక కమ్యూనిస్టు ప్రధాన కార్యాలయంపై దాడిజరిపిన సందర్భంలో 16 గురు విప్లవకారులు నిహతులైనారని నేడు వెలువడిన ఆర్మీన్ ప్రభుత్వ సైనికప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

రంగూన్‌కు దక్షిణంగా హంతావాడిజిల్లాలో పరిపాలనను కాపాడుతున్న ప్రభుత్వ సైనికులు వంటకోయకుండా ప్రతిబంధకాలు కల్పిస్తున్న విప్లవకారులను తొమ్మండుగురిని చంపారట.

లంక పొందినట్టిది సంపూర్ణ స్వాతంత్ర్యం

ఉపరాజకీయ సంఘంలో రష్యాకు బ్రిటన్ సమాధానం

పారిస్, నవంబర్ 27—

"సింహళం సర్వస్వాతంత్ర్యంగల దేశం ఎలాగ అయింది?" అనే రష్యన్ ప్రశ్నకు నిన్నరాత్రి ఉపరాజకీయ సంఘంలో బ్రిటిష్ ప్రతినిధి గార్డన్ వాకర్ సమాధానమిస్తూ "సింహళం సంపూర్ణ స్వాతంత్ర్యం పొందిన దేశమే" అంటూ సమాధానమిచ్చారు.

నిన్న పగలంతా సభ్యత్వాలకై దరఖాస్తు పెట్టుకున్న పన్నెండు రాజ్యాలగురించి ఏవిధంగా కార్యక్రమాన్ని సాగించడమా అని మాత్రమే చర్చలు జరిగాయి.

రష్యాకు సింహళ ప్రభుత్వం సంపూర్ణ సమాచారాలను అందచేసిందనీ, రష్యాకు ఇంకా కావలసిన సమాచారాలేమిటో అర్థంకావడంలేదనీ బ్రిటిష్ ప్రతినిధి అన్నాడు.

కామన్‌వెల్త్ రాజ్యాలు వేర్వేరు దళాల్ని కలిగివున్నాయనీ, రష్యన్ చట్టంలోని 14 వ సూత్రంవంటిది కామన్‌వెల్తురాజ్యాలలో ఏదీలేదనీ అన్నాడు.

రష్యన్ చట్టంలోని 14 వ సూత్రం ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమైన అధికారాలు కలవు.

సిమ్సులు, సింహళం గవర్నర్ జనరల్ బ్రిటిష్ వ్యక్తికావడంవల్లను, అతడు సింహళం దరఖాస్తును మిత్రరాజ్యసమితికి పంపడంవల్లను విషిన్స్కీ "సింహళం స్వాతంత్ర్యం పొందినట్లు ఎలాగవుతుంది" అని సందేహం కల్పి వుంటుందనీ అన్నాడు.

ఇంకా ఇలా అన్నాడు:

"ఒక కామన్‌వెల్త్ రాజ్యంలో గవర్నర్ జనరల్ ఆ ప్రభుత్వ ప్రతినిధిమాత్రమే. అతడు మంత్రివర్గం సలహాలనుబట్టిమాత్రమే వ్యవహరిస్తాడు. గవర్నర్ జనరల్ బ్రిటిష్ వ్యక్తి కానక్కరలేదు. కెనడా ప్రస్తుత గవర్నర్ జనరల్ కూడా బ్రిటిష్‌వ్యక్తే. అంతే, కెనడా స్వాతంత్ర్యాన్ని పొందలేదని ఎవరూ అనడంలేదే?"

జాపనీస్ యుద్ధ నేరస్థుల ఉరి

పత్రికా విలేఖరులకు ప్రవేశం నాస్తి

టోకియో, నవంబర్ 27—

జపాన్ యుద్ధనేరస్థుల ఉరితీతను చూడడానికి పత్రికా విలేఖరులు అనుమతి కోరగా మెకార్థర్ సేనాని నిరాకరించారు.

ఈ శిక్షలు కొద్దిరోజులపాటు నిలిపివేస్తుంటారని తెలుస్తున్నది.

1వ పేజీ తరువాయి

ప్రజానికి విశ్వాస మెక్కువ. కాంగ్రెస్ నియమించిన జాతీయ పునర్నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా ఆయన చేసిన కృషి చాలా ప్రయోజనకరమైనది. అందువల్ల, ఇండియా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికికూడా ఒక ప్రణాళిక వుంటుందని అంచనడం సహజం. కాని, దురదృష్టవశాత్తు ప్రభుత్వానికి అట్టి ప్రణాళిక ఒకటివున్నా, ప్రజలకుమాత్రం అది కనబడడంలేదు.

"ధరలను స్థిరీకరించడానికి, తగ్గించడానికి ప్రభుత్వం తీసికొనే చర్యలుకూడా కఠినంగాలేవు. అనవసరమైన భయసందేహాలతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు తోస్తున్నది."

ప్రారంభంలో సోషలిస్టుపార్టీ కార్యదర్శి, సమావేశానికి కన్వీనర్ అయిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు.

"మనందరం ఇష్టాగోష్ఠిగా సంప్రతింపులు జరుపుకొనే నిమిత్తం ఏర్పాటు చెయ్యబడిన సమావేశమిది. కార్మికుల బ్రతుకు నానాటికి దుర్భరమైపోతున్నందువల్ల, వారి ప్రతినిధులమైన మనం— ఇండియా పౌరులం—వారికి న్యాయం కలుగజెయ్యడానికి తీసుకోదగు చర్యలను ఆలోచించే నిమిత్తం యిక్కడ సమావేశమైనాము.

"కార్మికుల ప్రయోజనాలు యజమానుల ప్రయోజనాలకంటె భిన్నమైనవి. కాని, స్వతంత్రభారతంలో దేశప్రయోజనాలకు, కార్మిక ప్రయోజనాలకు భేదంలేదు. కాని యజమానుల ప్రయోజనాలు మాత్రం దేశప్రయోజనాలకు విరుద్ధమైనవే. కార్మికుల శ్రేయస్సుపైనే దేశశ్రేయస్సు కూడా ఆధారపడుతుంది. ఈ విశ్వాసంతోనే కార్మికులకు సేవచెయ్యడం ద్వారా, దేశసేవ చెయ్యాలని మా సంకల్పం."

"కార్మికులకంటె పెట్టుబడిదారులకే ఎక్కువ అనుకూలంగా వున్న ప్రస్తుత విధానాన్ని ఇండియా ప్రభుత్వం మార్చుకొనేటట్టు చెయ్యాలంటే, బెదరువాటుగా చర్య తీసికొని ప్రయోజనం లేదు. దేశమంతటా కల కార్మికులందరు సుసంఘటితులై సమష్టి చర్యకు పూనుకొన్నప్పుడే అయ్యది సాధ్యం కాగలదు. అట్టి కార్మికుల సంఘటనలకు ఇది నాంది వాచకం కావాలి.

"సమ్మె చెయ్యాలో, చెయ్యకూడదో నిర్ణయించుకొనే నిమిత్తం బాలెట్ తీసికోవాలని రైల్వే పోస్ట్, టెలిగ్రాఫ్ పనివారలు నిర్ణయించారు. కాని, ప్రభుత్వం కింద పనిచేస్తున్నవారు కానీ, ఇతర కార్మికులు కానీ ఇంకా ఎక్కువమంది కలిసి సుసంఘటితులై పురోగమించడం అవసరం. అలా జరిగితే వారు సమ్మె చెయ్యకుండానే వారి వాంఛితాలు ఈడేరవచ్చు. కాని, తుది చర్య తీసికోడం అనివార్యమే అయిన పక్షంలో అప్పుడు ఏవిధమైన చర్య తీసికోవాలనే విషయమై మనమిక్కడ తర్కించడం అవసరం."

ఇండొనీసియా: రిపబ్లిక్‌తో రాయబారాలకు డచ్ ప్రతినిధుల రాక

తాత్కాలిక ఫెడరల్ ప్రభుత్వ స్థాపనావకాశాలు

బటేవియా, నవంబర్ 27—

మూడుసంవత్సరాలుగా ఎటూ తెగకుండా కొనసాగుతున్న డచ్ ఇండొనీసియన్ వివాదాన్ని ఏదో ఒక విధంగా పరిష్కరించదగు మార్గాన్ని అన్వేషించడానికిగా నెదర్లెండ్స్ ప్రభుత్వంచే ఆదేశం పొంది, బటేవియా వచ్చిన డచ్ అమాత్య రాయబారవర్గం నేడు రిపబ్లిక్ రాజధాని నగరం జోగ్యకార్తాకు వచ్చింది.

రిపబ్లిక్ అధికారులతో సమాలోచనలు జరిపి, తాత్కాలిక ఫెడరల్ ఇండొనీసియన్ ప్రభుత్వ సంస్థాపన విషయమై ఒకఅంగీకారానికి రావడం కోసమే తాము హాలెండ్‌నుంచి వచ్చామని నెదర్లెండ్స్ ప్రభుత్వ విదేశాంగమంత్రి డాక్టర్ స్టిక్కర్ అన్నారు.

ఆసియా పునర్నిర్మాణం

ఆస్ట్రేలియాసభలో ఇండియా, చైనా, ఫిలిప్పీన్సులు ప్రతిపాదించనున్న పంచవర్ష ప్రణాళిక వివరాలు

లాక్‌స్టోన్ (న్యూసౌత్‌వేల్స్) నవంబర్ 27—

ఆసియా, దూరప్రాచ్యాల ఆర్థిక సమస్యల సంఘం ఆస్ట్రేలియన్ భూభాగంపై తొలిసారిగా తన నాలుగవ బహిరంగసమావేశాన్ని రేపు ప్రారంభించనున్నది.

ఈ సమావేశాన్ని న్యూసౌత్‌వేల్స్ గవర్నర్ జనరల్ మిస్టర్ విలియం జాన్ మెక్‌కెల్ ప్రారంభిస్తారు.

ఈ సమావేశానికి సంఘంలో సభ్యత్వంగల 13 రాజ్యాలనుంచి ఆరు అసోసియేట్ రాజ్యాలనుంచి సుమారు 150 మంది ప్రతినిధులు వస్తారు.

ఈ సమావేశంలో జరగదగు నిర్ణయాలపై ప్రపంచం జనాభాలో సగంమంది సుమారు 1,900 కోట్ల ప్రజల పరిస్థితి ఆధారపడివుందని అనేకులు తలపోస్తున్నారు.

సమావేశం డిసెంబర్ ఆయిదవ తేదీవరకు జరుగుతుంది.

ఇదివరలో సంఘం మూడు సమావేశాలు షాంఘై, ఫిలిప్పీన్, ఇండియాలలో జరిగినవి.

ఈ సమావేశంలో ప్రతినిధులు ఆసియా పునర్నిర్మాణంలో అద్భుత ఫలితాలను సాధించగల ఒక పంచవర్ష ప్రణాళికనుగురించి యోచిస్తారని తెలుస్తున్నది.

ఈ ప్రణాళికను పారిశ్రామిక అభివృద్ధి శాఖకు చెందిన ఉపసంఘం సిద్ధంచేసింది.

ఈ ఉపసంఘంలో చైనా, ఫిలిప్పీన్స్, ఇండియాలు వున్నవి.

యూరప్ ఆర్థిక స్వాస్థ్యానికై తలపెట్టబడిన కార్యక్రమాన్ని పోలిన ఈ ప్రణాళికను బట్టి ఆసియా పునర్నిర్మాణానికి 1,360 కోట్ల డాలర్లు వినియోగించాలని, వీటిలో 582 కోట్ల డాలర్లు రవాణా సౌకర్యాలకోసం, 1,82 కోట్ల డాలర్లు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కోసమున్ను, 188 కోట్ల 50 లక్షల డాలర్లు గుడ్డల మిల్లులకోసమున్ను, 68 కోట్ల 50 లక్షల డాలర్లు, ఉక్కు, ఇనుము కర్మాగారాల కోసమున్ను వ్యయపరచడానికి ఏర్పాటు జరుగుతుందట.

ఈ ఏర్పాట్లు ముఖ్యంగా ఇండియా, చైనాలలోనే జరగాలనీ ఆసియాలోని ఇతర రాజ్యాలలో వాగ్గునుల విస్తరణకు ఇతర లోహ పరిశ్రమల విస్తరణకు 27 కోట్ల 30 లక్షల డాలర్లు వ్యయపరచాలనీ ఈ ప్రణాళిక సూచిస్తున్నది.

ఈ ప్రణాళికను సిద్ధం చెయ్యడంలో 15 గురు ప్రవీణులు యూరప్ ఆర్థిక సమస్యల సంఘానికి, ప్రపంచపు బ్యాంకుకు సంబంధించిన పెక్కుమంది ఉద్యోగులు ఇండియా, చైనా ఫిలిప్పీన్సుల ప్రతినిధులకు సాయపడ్డారు.

మొత్తం ఆసియా అంతటికీ ఇట్టి ప్రణాళిక సిద్ధంకావడానికి ఇదే ప్రథమం.

అసోసియేట్ సభ్యత్వంకోసం ఇండొనీసియా పెట్టుకొన్న దరఖాస్తునుగురించి, తాత్కాలికంగా సంఘం కార్యాలయాన్ని ఎక్కడ స్థాపించాలనే విషయాన్ని గురించికూడా ఈ సంఘం యోచిస్తుంది.

ఇంతవరకు ఈ సంఘం షాంఘైలో వ్యవహరిస్తున్నది. చైనాపరిస్థితుల దృష్ట్యా ఇది ఇప్పుడు మరొకచోటుకు మారవచ్చు.

సూడాన్‌లో "విదేశీయులు"

ఈజిప్టు లాయర్ల ప్రవేశానికి నిరాకరణ

ఖార్టూమ్, నవంబర్ 26—

నైల్ నదీతీరంలోని అట్బారాదగ్గర ఇటీవల రేగిన అల్లరులకు బాధ్యులని నేరం ఆరోపించబడిన సూడానీస్ తరపున వాదించడం కోసం కెయిరోనుంచి నిన్నరాత్రి ఒక ప్రత్యేక విమానంలో బయలుదేరిన తొమ్మండుగురు ప్రముఖ లాయర్లు, వాడి హాల్ఫాదగ్గర విమానంనుంచి దిగగానే జిల్లా కమీషనర్ కలుసుకొని తిరిగి ఈజిప్టుకు వెళ్ళిపోవలసిందని ఉత్తరువు చేశాడు.

ఈజిప్టు లాయర్లకు సూడాన్ కోర్టులలో వాదించడానికి అధికారం వుందనీ, సూడాన్ ప్రభుత్వ కార్యదర్శి లాయర్ల ప్రవేశానికి అనుమతి నిరాకరిస్తూ చేసిన ఉత్తరువును రద్దు చెయ్యమనీ ఈజిప్షియన్ ప్రధాని నొక్రాషిపాషా సూడాన్ గవర్నర్ జనరల్ సర్ రాబర్ట్ హోయీకి ఫోన్ చేశాడు.

కార్యదర్శి నిర్ణయం ఈసందర్భంలో మిక్కిలి సమంజసంగా నేవుందనీ, ఒక దేశం లాయర్లకు మరొకదేశం న్యాయస్థానాలలో వాదించేఅధికారం లేదనీ సర్ రాబర్ట్ హోయీ సమాధానమిచ్చాడు.

దీనినిబట్టి సూడాన్‌లో ఈజిప్షియనులు విదేశీయులుగా పరిగణించబడతారనే సూచన అవుతున్నదని, అఖిల రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

ఈజిప్టు పత్రికలు ఈ సందర్భంలో తుపాను రేపగలవనికూడా వీరు అంటున్నారు.

చర్చిల్‌కు ఆస్ట్రేలియా ఆహ్వానం

కాన్‌బెరా, నవంబర్ 25—

ఆస్ట్రేలియాకు ఒకసారి రావలసిందిగా కోరుతూ ఇదివరలో తాము పంపిన ఆహ్వానాన్ని ఇప్పుడైనా మిస్టర్ చర్చిల్ అంగీకరించి, వచ్చే పక్షంలో ఆయనకు స్వాగత మివ్వడానికి తన ప్రభుత్వం ఎంతో సంతోషిస్తుందని ఆస్ట్రేలియన్ ప్రధాని మిస్టర్ జోసెఫ్ చిఫ్లీ నేడు ప్రతినిధుల సభలో అన్నాడు.

ది సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సురెన్స్ సొసైటీ లిమిటెడ్

పోస్ట్ బాక్స్ నం. 182; మద్రాసు.

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం, నెల్లూరు జిల్లాలలో నుంచి కమిషన్ ఏజెంట్లు అధికంగా పని చేయగల ప్రాతినిధ్యం వహించడానికి సమర్థులైన వారు కావలెను. వివరాలకు ఈ క్రింది విలాసానికి వ్రాయండి:

శ్రీ పి. ఎస్. గురువా రెడ్డి,

డివిజనల్ ఇన్‌స్పెక్టర్, ది సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్సురెన్స్ సొసైటీ లిమిటెడ్, కడప. కర్నూలు ప్రాంతానికి దరఖాస్తు చేసుకునేవారు ఈ క్రింది విలాసానికి కూడా వ్రాయవచ్చును:

శ్రీ డి. లక్ష్మీనారాయణ,

డిస్ట్రిక్ట్ ఆర్గనైజర్, నం. 389/2, కర్నూలు.



ఏజెంట్లు: మెసర్స్ సీతారాము జనరల్ స్టోర్స్ ఏజెన్సీస్, బెజవాడ, సికిందరాబాదు, అనంతపురము. శ్రీ గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటీ. మెసర్సు లాజన్ డ్రగ్ స్టోర్సు, మద్రాసు.

డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్

దెవలప్‌మెంటు డివిజన్ (మెకానికల్) షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ.

ప్రకటన

ఫౌండరీలకు 1949 లోని II, III, IV/- పీరియడ్లలో పిగ్ ఐరన్ కేటాయింపు

తమ తమ రాష్ట్రీయ ప్రభుత్వాలద్వారా 1949 లో మిగిలివున్న ఈ క్రింది పీరియడ్లకు పిగ్ ఐరన్ కేటాయింపు కోసం ఫౌండరీలు దరఖాస్తులను పంపుకోవచ్చునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

పీరియడ్ II/1949	15 జనవరి 1949
పీరియడ్ III/1949	15 ఏప్రిల్ 1949
పీరియడ్ IV/1949	15 జూలై 1949

డైరెక్టొరేట్ జనరల్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్‌వారి జాబితాలోవున్న ఫౌండరీలు ఈ పీరియడ్‌లలో పిగ్ ఐరన్‌ను పొందగోరితే, తమ దరఖాస్తులు డెవలప్‌మెంట్ ఆఫీసర్ (మెకానికల్) పిగ్ ఐరన్ సెక్షన్, డి. జి., ఐ అండ్ ఎస్., షాజహాన్ రోడ్, న్యూఢిల్లీవారికి, పైన ఉదహరించిన తేదీలు దాటకుండా చేరేటట్లు పంపించాలి.

జాబితాలో లేని కొత్త ఫౌండ్రీలు IV/1948, III వ పీరియడ్ కోసం జరిగిన ప్రకటనలో సూచించిన ప్రకారం పూర్తి వివరాలను తెలియజేయనిదే వాటి దరఖాస్తులు పరిశీలించబడవు.

[సం] జె. సి. ఘోష్,
డైరెక్టర్ జనరల్ ఇండస్ట్రీస్ అండ్ సప్లయిస్.

No: C. D. I. (F. 2) /331/48.

“ఆసియా అభివృద్ధికి తోడ్పడండి”

ప్రపంచ ఆహార సంఘానికి ఇండియా సూచన

ప్రాంతీయ కార్యాలయాల ఏర్పాటులో విచక్షణ కూడదని హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 28—

తనదృష్టిని ఆసియా, దూరప్రాచ్యరాజ్యాలపై కంటె యూరప్‌పట్లనే విశేషంగా కేంద్రీకరిస్తున్నందుకు వేర్వేరు ప్రాంతాలలోని సంఘ కార్యాలయాలలోని వ్యవహర్తల, ఇతర ఉద్యోగుల నియామకంలో విచక్షణ చూపుతున్నందులకు ఇండియా ప్రతినిధి శ్రీ డబ్ల్యు. ఆర్. నటూ ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘానికి తన ఆక్షేపణను తెలియజేశారు.

ప్రధానోద్యోగిని, ఇతర ఉద్యోగులను ఆసియా, దూరప్రాచ్య దేశాలకుచెందని వారిని నియమించడం కేవలం అక్రమకార్యం కాగలదన్నారు.

ప్రాంతీయ కార్యాలయ కార్యకలాపాలనుబట్టి, ఆసియారాజ్యాలు సంఘం ప్రయోజనాన్ని నిర్ణయించగలవన్నారు.

ఆసియారాజ్యాలే ముఖ్యంగా ఆహారంవిషయంలో విశేషంగా అటమటిస్తున్నవనీ, ఈ రాజ్యాలపట్లనే ప్రపంచ ఆహార వ్యవసాయసంఘం తనదృష్టిని కేంద్రీకరించాలనీ ఆయన అన్నారు.

ఆసియా రాజ్యాలవల్ల దృష్టిని కేంద్రీకరించడంవల్ల, ఆహారసంఘం ఆరాజ్యాలకు సాయపడడమే గాక వాటి ఆర్థిక వ్యవస్థ ఏ ఒడుదుడుకులు లేకుండా సుస్థిరం కాగలదన్నారు.

ఆసియా దూరప్రాచ్య రాజ్యాలకోసం బాంగ్‌కాక్‌లో ఒక ప్రాంతీయ ప్రధాన కార్యాలయాన్ని స్థాపించబూనడం హర్షించదగ్గ కార్యమే అనీ, ఈ కార్యాలయంలో స్థానిక పరిస్థితులఎడల్ల విశేష పరిజ్ఞానముకలవారినే నియమించడం ఉపయుక్తం కాగలదనీ శ్రీ నటూ అన్నారు.

యూరప్ సమీప ప్రాచ్యాల కార్యాలయాల విషయంలో ఈ సూత్రాన్ని అనువర్తించి, దూరప్రాచ్య కార్యాలయం విషయంలో అనువర్తించక పోవడం శోచనీయమే కాగలదని, దూరప్రాచ్య కార్యాలయ నాయకత్వం ఆ ప్రాంతానికి చెందిన వారికే ఇవ్వాలని ఆయన అన్నారు.

ఆసియా దూరప్రాచ్యదేశాల అభివృద్ధికార్యక్రమం త్వరలోనే ఆచరణలో పెట్టవలసిందనీ, ఈ దేశాలలోని సారవంతమైన భూమి తరబడిని బీడుపడివున్నందున తీవ్రమైన వ్యవసాయ కృషి చెయ్యవలసివుందనీకూడా ఇండియా ప్రతినిధి అన్నారు.

యూరప్, సమీప ప్రాచ్య కార్యాలయాలకు వలెనే, దూరప్రాచ్య కార్యాలయానికికూడా విస్తృతమైన ప్రణాళిక వుండాలనీ, ఇండియా ఇప్పటికే తన ప్రాంతపు సమస్యల పరిష్కారంలో ప్రపంచ ఆహార వ్యవసాయసంఘం విపుల సాధ్యతను నిర్ణయించగలదనే ఆశను పెట్టుకొన్నదనీ కూడా ఇండియాప్రతినిధి అన్నారు.

తమ ఆర విధాలగా పరిణమించకయున్నే సంఘం సత్వరంగా వ్యవహరించడం అత్యవసరమనికూడా శ్రీ నటూ అన్నారు.

పాకిస్థాన్ హెచ్చరిక

వాషింగ్టన్, నవంబర్ 28—

ఆసియా రాజ్యాలలోని కోటానుకోట్ల ప్రజలకు సహాయం చెయ్యనిపక్షంలో వారు కమ్యూనిజాన్నే అవలంబించవచ్చునని పాకిస్తాన్ ప్రతినిధి మిస్టర్ హెచ్. ఎస్. మిషాకీ నేటి ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘ సమావేశంలో అన్నారు.

“సర్వతోముఖాభివృద్ధి పొందిన దేశాలు తక్కువ అభివృద్ధిపొందిన రాజ్యాలపట్ల మహౌదార్యాన్ని ప్రకటించనిపక్షంలో ప్రపంచ సౌభాగ్యాన్ని, ఒడుదుడుకులులేని ఆర్థిక వ్యవస్థను సాధించడం దుర్లభ మన్నారు.

చిన్నరాజ్యాలు తమ కాళ్ళపై తాము నిలబడగలగడానికి అగ్రరాజ్యాలు నిష్కపటంగా, సర్వప్రపంచ యోగక్షేమాన్నే దృష్టిలోవుంచుకొని, గట్టి ప్రయత్నం చెయ్యాలని, అట్టి యత్నంచేస్తేనే ఇంకా అభివృద్ధి పొందని రాజ్యాలు స్వయంపోషకములై, పెద్దరాజ్యాల వుత్పత్తులకు డబ్బు చెల్లించగలస్థితిలో వుండగలవన్నారు.

పెద్దరాజ్యాలు అట్టి పైఋణిని ప్రదర్శించనిపక్షంలో చిన్నరాజ్యాల ప్రజలు తీవ్రాదర్శాలను సులభంగా ఆకర్షించే ఆర్థిక వ్యవస్థకు బలికాక మానవని కూడా మిస్టర్ మిషాకీ హెచ్చరించారు.

దిగుమతులు చేసుకొనే రాజ్యాలు ఉత్పత్తి అధికం చేసుకొని, తమ దిగుమతుల మూల్యాన్ని ఎగుమతులద్వారా చెల్లించడంవల్లనే ప్రస్తుతపు విషమస్థితి తొలగగలదన్నారు.

ప్రపంచపుబ్యాంకు స్థాపించారన్న మాటేగాని దారిద్ర్యం వెనకబడివున్న దేశాలు భారీ యంత్ర సామగ్రిని తెప్పించుకొనడానికి లభ్యంకావడం లేదని లంక ప్రతినిధి తి. సి. ఎస్. కొరియా అన్నారు.

తిరిగి ఆరు రాజ్యాల ఎన్నిక

వాషింగ్టన్, నవంబర్ 27—

తమ సభ్యత్వ కాలపరిమితి ముగిసిన ఆరు రాజ్యాలు ప్రపంచ ఆహార సంఘానికి నేడు తిరిగి ఎన్నుకోబడినవి. అలా ఎన్నుకోబడిన రాజ్యాలు ఆస్ట్రేలియా, డెన్మార్క్, ఈజిప్టు, ఫ్రాన్సు, ఇండియా, మెక్సికోలు.

సంఘానికి అధ్యక్షుడుగా వైకౌంట్ బ్రూస్ (ఆస్ట్రేలియా) తిరిగి ఒక ఏడాదిపాటు అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

రాజ్యాలు వరుసను సభ్యత్వం వహించే పద్ధతికి భిన్నంగా తిరిగి ఎన్నుకోబడాలని జనరల్ కమిటీ చేసిన సూచనను పెక్కుమంది ప్రతినిధులు ఆక్షేపించారు.

ఈ ఎన్నిక ఫలితంగా ఎన్నుకోబడిన రాజ్యాలు మూడేళ్ళపాటు సభ్యత్వం కలిగివుంటాయి.

పాకిస్థాన్ ప్రతినిధి ఈ ఎన్నిక విధానం సంఘం లక్ష్యాలకు వ్యతిరేకమన్నారు.

ఎన్నికలో 40 వోట్లను ఈజిప్టుకు 39, ఆస్ట్రేలియాకు 37, మెక్సికోకు 36, ఇండియాకు 34 వోట్లు, ఫ్రాన్సుకు 31 వోట్లు వచ్చాయి.

ఇండియన్ యూనియన్‌లో నిజాం సంస్థానం లీనం: స్టేట్ కాంగ్రెసు మహాసభకు తీర్మానం

సికిందరాబాదు, నవంబర్ 27—

నిజాం సంస్థానం వెంటనే ఇండియన్ యూనియన్‌లో లీనం కావాలని త్వరలో సమావేశం కానున్న హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ సమావేశంలో తీర్మానం జరుగుతుంది. దీనికి సంబంధించిన ప్రధాన రాజకీయ తీర్మానం మీదనే ఆ సమావేశంలో చర్చ జరుగుతుంది.

ఈ నిర్ణయాన్నే నిజాం రాజ్యాంగ పరిషత్తు అధికారరీత్యా బలపరుస్తుందని తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నేటి సాయంకాలం సమావేశమై అనేక ఉపసంఘాల నివేదికలను పరిశీలిస్తున్నది. స్టేట్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం "ఎజెండాను" గురించికూడా కమిటీవారు ఆలోచనలుచేస్తున్నారు.

"హైదరాబాదు ప్రజలు కష్టమో, సుఖమో, లాభమో, నష్టమో ఇండియాతో కలిసి ఇండియా ప్రజలతో సరిసమానంగా అనుభవించాలని నిర్ణయించుకొన్నారు" అని స్వామీ రామానంద తీర్థ నేడు చెప్పారు.

భద్రతాసంఘంలో హైదరాబాదు సమస్యను గురించి జరిగిన చర్చ మీద నేడొక ప్రకటన చేస్తూ "హైదరాబాదు సమస్యలతో ఏ విదేశం కలగజేసుకోడానికి వీలులేదు" అన్నారు. మిత్రరాజ్యసమితి ఎజెండానుండి నిజాం సమస్యను అసలు ఎత్తివేయాలనికూడా విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదులో మంత్రి శ్రీ గోపాలరెడ్డి

హైదరాబాదు, నవంబర్ 27—

మద్రాసు ప్రభుత్వం ఆర్థికశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఢిల్లీ వెడుతూ హైదరాబాదులో ఒక రోజు మకాంచేశారు. స్టేట్ కాంగ్రెస్ నాయకులతోనూ, స్వామీ రామానంద తీర్థతోను ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపారు.

గత రెండురోజులుగా చెదురుమదురుగా మతకల్లోలాలు జరగడంతో కర్ఫ్యూ ఉత్తరువులు జారీచేయబడిన బేగంబజార్ ప్రాంతాలలో సాయుధ పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. ఎక్కడా ఏవిధమైన సంఘర్షణలు జరగలేదు. మరి మూడురోజులవరకు కర్ఫ్యూ ఉత్తరువులు పొడిగిస్తూ చీఫ్ మేజిస్ట్రేట్ ఉత్తరువులు జారీచేశారు.

రాయచూర్, మహబూబ్ నగర్ జిల్లాలలో పర్యటనచేసి స్వామీ రామానందతీర్థ 26 వ తేదీన సికిందరాబాదు వచ్చారు. జిల్లా లన్నింటిలోనూ శాంతపరిస్థితులు నెలకొల్పబడినవని తన పర్యటనలో స్వయంగా చూచినట్లు స్వామీజీ పత్రికా విలేఖరులతో చెప్పారు.

యథాతథ ఒడంబడిక కాలపరిమితి

పొడిగించడం అనవసరమని స్వామీజీ అభిప్రాయం

ఇండియా, హైదరాబాదుల యథాతథఒడంబడిక కాలపరిమితి పొడిగింపును గురించి పత్రికా విలేఖరులు తెలియజేసిన సందర్భంలో "కాలపరిమితి పొడిగింపు అవసరం లేదు. ఏవోకొన్ని ఏర్పాట్లు మాత్రం జరిగితే సరిపోతుంది. సంస్థానభవితవ్యాన్ని నిర్ణయించగల నిజాం రాజ్యాంగపరిషత్తును గురించి మాత్రమే మేము పూనికవహించి కృషి చేస్తున్నాం." అని అన్నారు.

కాంగ్రెసువాదులపై క్రమశిక్షణ చర్యలు రద్దు చేయడాన్ని గురించి ప్రసంగిస్తూ వచ్చే కాంగ్రెస్ ఎన్నికలలో 35, 40 మంది పోటీ చేయవచ్చునని వివరించారు.

నిజాం కార్మికుల పురోభివృద్ధి

నూతనంగా ఏర్పాటు చేయబడిన నిజాం ప్రభుత్వం కార్మికశాఖవారు త్వరలోనే ఫ్యాక్టరీ కార్మికులతో మద్యనిషేధ ప్రచారానికి పూనుకుంటారని తెలుస్తున్నది.

పారిశ్రామిక వివాదాలబిల్లు ప్రభుత్వ పరిశీలనకు పంపించబడింది. దీనివలన కార్మికులకు అనేక సౌకర్యాలు కలగడమే కాకుండా కార్మిక తగాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్స్ నియామకం కూడా జరుగుతుంది. 200 మందికిపైగా కార్మికులు వున్న ఫ్యాక్టరీలలో ఫలహారశాలల ఏర్పాట్లు జరుగుతవి; ఫ్యాక్టరీ కార్మికులు కాలనీలు ఏర్పాటు చేసుకోడానికి అవకాశాలు, చౌకగా ఆహార ధాన్యాల సరఫరాలను గురించి కూడా అనేక ప్రణాళికలు తయారుచేయబడినవి.

లాయిక్ ఆలీ హయాంలో దుబారా

అడ్డమైనవారికి గుడ్డితనంగా డబ్బు వెదజల్లాడట

బొంబాయి, నవంబర్ 20—

హైదరాబాద్ సంస్థానం తరపున విదేశాలలో ప్రచారం చేస్తామని చెప్పి, పెక్కుమంది మోసకాళ్ళు, సాహసికులు లాయిక్ అలీ మంత్రివర్గం వద్దనుంచి ఎంతో డబ్బు తీసికొనిపోయారని ఇటీవలనే అమెరికానుంచి తిరిగివచ్చిన నిజాంసంస్థాన ప్రభుత్వోద్యోగి ఒకరు యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరికి తెలియజేశారు. తనపేరును బహిరంగపరచడానికి ఈ వుద్యోగి నిరాకరించారు. ఆయన తెలిపిన వివరాలివి:

"నేను న్యూయార్కులో వుండగా, ఒక అమెరికన్ పౌరుని కలిసికొనడం తటస్థించింది. తానుకూడా హైదరాబాద్ సంస్థానం తరపునే పనిచేస్తున్నానని ఆయన తెలిపేసరికి నాకు ఆశ్చర్యం కలిగింది. మీహోదా ఏమిటని ప్రశ్నించాను. హైదరాబాద్ తరపున అమెరికన్ పత్రికలలో ప్రచారం చేస్తున్నానని ఆయన చెప్పాడు. తానొక మాజీ సైనికుడననీ, ప్రచారం గురించి తనకేమీ తెలియదనీ, ఆయన చెప్పి, 60,000 డాలర్లకు సంస్థాన ప్రభుత్వంతో తాను కంట్రాక్టు చేసుకొన్నాననీ, అందులో 15,000 డాలర్లు అడ్వాన్సుగా తీసికొన్నాననీ పేర్కొన్నాడు.

హైదరాబాద్ ప్రభుత్వంతో ఈ రాయబారం ఎలా జరిగిందని ప్రశ్నించగా, మిత్రుల సలహాపై ఏదైనా వ్యాపారం చెయ్యాలనే వుద్దేశంతో నిజాం సంస్థానానికి తాను వెళ్ళగా, కొంతమంది సంస్థాన ప్రభుత్వోద్యోగులు తనను కలుసుకొని, అమెరికన్ పత్రికలలో నిజాం తరపున ప్రచారం చెయ్యవలసిందని కోరారని ఆయన తెలిపాడు.

"నిజాం సమస్యపై తాను ఒకేఒక వ్యాసాన్ని కొన్ని పత్రికలకు పంపాననీ, కాని, ఒక పత్రికైనా దానిని ప్రచురించలేదనికూడా ఆయన తెలియజేశాడు."

లడఖ్ లోయలో సివిల్ పరిపాలన పునరుద్ధరణ

శ్రీనగర్, నవంబర్ 27—

లడఖ్‌లోయలోని కార్గిల్, ద్రాస్ ప్రాంతాలలో ఆరుమాసాలక్రితం చిన్నాభిన్నమైపోయిన సివిల్ పరిపాలనను తిరిగి షేక్ అబ్దుల్లా మంత్రివర్గం ప్రస్తుతం పునరుద్ధరించింది.

ప్రభుత్వానికి సంతృప్తికరంగా ప్రజల శ్రేయస్సును లక్షించి, కృషిచేయగలిగిన పరిపాలక యంత్రాన్ని పునరుద్ధరిస్తూ కాశ్మీర్ ప్రభుత్వం హోంశాఖ డిప్యూటీ కార్యదర్శి ఈ ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు.

పూంఛ్‌లో శత్రువుల ప్రతిఘటన మందగింపు

న్యూఢిల్లీ, నవంబర్ 27—

పూంఛ్, జమ్మూలలోని ఇండియన్ దళాలు మిలాఖత్ అయినందున పూంఛ్ రంగంలోను, లడఖ్ లోయలోను శత్రువుల ప్రతిఘటన మందగించినదని ఇండియా ప్రభుత్వం దేశరక్షణశాఖ నేడొక ప్రకటనచేసింది.

అగ్రస్థానాలలోవున్న ఇండియన్ సేనలకు పంపబడుతున్న సరఫరాలకు ఎట్టి ప్రమాదం వాటిల్లకుండా ఈ రంగంలో మన సేనలు గస్తీ చర్యలు సాగిస్తున్నవి.

అయితే, శత్రుసేనలు మన సైనికదళాల స్థావరాలపై దాడులుచేస్తూ టిత్వాల్, చాకోతి, బాగ్ రంగాలలోని తమ బలాలను పెంచుకుంటున్నారు.

ఇండో-పాకిస్థాన్ సరిహద్దులలో సంఘర్షణ

ఇద్దరు పాకిస్థాన్ సైనికుల మృతి

అమృతసర్, నవంబర్ 28—

అమృతసర్ సమీపంలోని ఇండో-పాకిస్థాన్ సరిహద్దు గ్రామమైన దాల్‌వద్ద పాకిస్థాన్ సైనికులకు ఇండియన్ పోలీసులకు మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు సైనికులు మరణించినట్లు తెలుస్తున్నది.

దాల్ గ్రామీణులు పొలంలోపనిచేసుకుంటున్న రైతుల మీదికి 200 మంది పాకిస్థాన్ సైనికులు వచ్చి దాడిచేసినారని, ఆ సంగతి తెలిసి ఇండియన్ పోలీసులు వెళ్ళి వారిని ప్రతిఘటించినారని, అయితే పాకిస్థాన్ సైనికులు ఎక్కువగావుండడంవల్ల ముందు ఇండియన్ పోలీసులు తిప్పి కొట్టబడినారని, ఇంతలోనే వారికి అదనపు పోలీసుదళం సహాయం వెళ్ళి పాకిస్థాన్ సైనికులను తరిమివేసిందని తెలుస్తున్నది. మొత్తంమీద దాదాపు ఏడుగంటలసేపు సంఘర్షణ జరిగిన పిమ్మట మరణించిన ఇద్దరు సైనికుల శవాలతో పాకిస్థాన్ సైనికులు పారిపోయారు.

జయపూర్ కాంగ్రెస్ మహాసభ

నాలుగు రోజులు సెలవని సంస్థాన ప్రభుత్వం ప్రకటన

జయపూర్, నవంబర్ 28—

జయపూర్ కాంగ్రెస్ మహాసభ డిసెంబర్ 16 వ తేదీ లగాయతు 19 వ తేదీ వరకు జరుగుతాయి. కాబట్టి జయపూర్ ప్రభుత్వంవారు ఆ నాలుగురోజులను సెలవురోజులుగా ప్రకటించారు.

డాక్టర్ కట్జూకు డాక్టర్ పట్టాభి ఆహ్వానం

కలకత్తా, నవంబర్ 28—

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ కట్జూ ఈరాతి జరగనున్న జయపూర్ కాంగ్రెస్ మహాసభకు హాజరు కానున్నారని తెలుస్తున్నది.

ఆయనను బహిరంగ సమావేశంలోను, విషయనిర్ణయ సభలలోను పాల్గొనడానికై డాక్టర్ పట్టాభి సీతారామయ్య పంతులుగారు (జయపూర్ కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు) ఆహ్వానించారట.

మైసూరులో పండిట్ నెహ్రూ పర్యటన

(మన విలేఖరి)

బెంగుళూరు, నవంబర్ 27—

డిసెంబర్ 2 వ తేదీన మైసూరు ప్రధాని శ్రీ కె. సి. రెడ్డి ఢిల్లీ వెళ్ళగలడని, అప్పుడు డిసెంబర్ నెలాఖరులో మైసూరు సంస్థానంలో ఇండియా ప్రధాని పర్యటన కార్యక్రమాన్ని గురించి సమాలోచనలు జరపగలడని తెలుస్తున్నది.

నేడు కార్మికుడు; రేపు రాజు

వైస్బాడెన్, నవంబర్ 27—

"రాజును కాబోతున్నాను గనుక లారీక్లీనరు పని మానివేస్తున్నాను" అని జర్మన్—సీగో ఆర్థర్ నెమాను జర్మన్ అధికారులకు తెలియచేశాడు. ఇతని వయస్సు 28 సంవత్సరాలు. ఫ్రెంచి వెస్ట్ ఆఫ్రికాలో టోగోలెండ్‌లోని తెగవారికి రాణి అయిన ఇతని నాయనమ్మ, వెంటనే వచ్చి సింహాసనాన్ని స్వీకరించవలసిందనీ, తన పది లక్షలమంది ప్రజలను పరిపాలించగల ఓపికపోయిందనీ ఇతనికి లేఖ వ్రాసింది. నెమాను తండ్రి చిన్నతనంలోనే జర్మనీకివచ్చి ఒక జర్మన్ స్త్రీని వివాహమాడాడు. యుద్ధకాలంలో తండ్రి మరణించడంచేత ఇప్పటివరకు టోగోలెండ్ సింహాసనానికి వారసు డయాడు.

“సర్దార్ పటేల్ నా గురూత్తముడు”

శ్రీమతి సరోజినీదేవి ఉద్ఘాటన

అలహాబాద్, నవంబర్ 27—

ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అలహాబాద్ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం ఇచ్చిన పిమ్మట, చాన్సెల్లర్ శ్రీమతి సరోజినీ నాయుడు ప్రసంగిస్తూ, విద్యార్థులకు సదుపదేశం చేసినందుకు పటేల్‌కు కృతజ్ఞత తెల్పింది. ఈ సందర్భంలో ఆమె ఇంకా ఇలా అన్నది:

సర్దార్ పటేల్, నేను చాలాకాలంనుంచీ సహచరులము. ఆయనను నా జ్యేష్ఠ సోదరునివలె మాత్రమేకాక, గురూత్తమునివలెకూడా భావిస్తూ వచ్చానని ప్రకటించడానికి నాకేమీ సంకోచంలేదు. భారతజనకుడైన గాంధిమహాత్ముని ఉపదేశాలను జీర్ణించుకొన్న అంతేవాసి సర్దార్ పటేల్. ఆయన బోధలను అనుసరించి మీ రందరు మాతృదేశానికి కీర్తిప్రతిష్ఠలను ఆర్జించండి.

యు. పి. విద్యాశాఖ మంత్రి శ్రీ సంపూర్ణానంద్, ఆక్నో యూనివర్సిటీ వైస్‌ఛాన్సెల్లర్ ఆచార్య నరేంద్రదేవ్‌లకు "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" గౌరవ పట్టాలు ప్రసాదించబడినాయి.

“అభినందన గ్రంథం”

సర్దార్ పటేల్‌కు జన్మదినోత్సవ బహూకరణ

అల్లాబాద్, నవంబర్ 27—

నేటిపుదయం ప్రభుత్వ భవనంలో జరిగిన సమావేశంలో యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ "పటేల్ అభినందన గ్రంథ" మనే సంపుటాన్ని ఇండియా ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఉపాయనంగా సమర్పించారు.

సర్దార్ పటేల్ జన్మదినోత్సవ సందర్భంలో ఈ బహూకరణ జరిగింది. పెక్కుమంది ప్రముఖుల రచనలతో అలరారుతున్న ఈ సంపుటానికి శ్రీ జ్యోతి ప్రసాద్ నిర్మల్ సంపాదకుడు. శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ పీఠిక వ్రాశారు. ఆయన ఇలా పేర్కొన్నారు:

"దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థా నిర్మాణంలో సర్దార్ పటేల్ చాలా ప్రముఖమైన పాత్రను వహించారు. 1947 ఆగస్ట్ 15 వ తేదీనుంచీ—అంతకు పూర్వం కొంతకాలంనుంచీ కూడా—సంస్థానాల విషమ సమస్యను ఆయన పరిష్కరించిన విధానం అత్యద్భుతమైనది.

"ఇండియానుంచి వైదొలగిపోతున్నామని బ్రిటిషువారు ప్రకటించిన పిమ్మట ఇండియాను బలహీనపరచే వుద్దేశంతో సంస్థానాలకు స్వేచ్ఛ ఇచ్చారు. ఈ విధానంవల్ల దేశంలో 560 స్వతంత్ర ప్రాంతాలు యేర్పడి, దేశాన్ని కుంగదీసేవి.

"కార్యంతో, కౌటిల్యంతో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన ఈ విధానాన్ని సర్దార్ పటేల్ తారుమారుచేసి, సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో ఏకం చేశారు."

సర్దార్ పటేల్‌కు గల నిర్మాణశక్తిని, ప్రజ్ఞావిశేషాన్ని, పరిపాలనా సామర్థ్యాన్ని, ధైర్యసాహసాలను బాబు టాండన్ ప్రశంసించారు.

ఈ గ్రంథాన్ని పండిట్ పంత్ సర్దార్ పటేల్‌కు బహూకరిస్తూ ఈ పుస్తకాల అమ్మకంవల్ల కలిగే లాభం గాంధీజీ జాతీయ స్మారకనిధికి చెల్లించబడుతుందని చెప్పారు. ఈ గ్రంథ ప్రచురణకర్త గాంధీ స్మారకనిధికి అప్పుడే 1001 రూపాయలను చెల్లించారుకూడా.

వజ్రోత్సవ సంపుటం

వచ్చే జన్మదినోత్సవానికి పండిట్ నెహ్రూకు కానుక

న్యూఢిల్లీ, నవంబర్ 27—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు ఆయన 61 వ జన్మదినోత్సవ సందర్భంలో వజ్రోత్సవపు (డైమండ్ జూబ్లీ) ఉపహారంగా బహూకరించవలసిన సంపుటాన్ని సంపాదిస్తున్నవారు నేడు న్యూఢిల్లీలో సమావేశమైనారు.

బాబు పురుషోత్తమదాస్ టాండన్, శ్రీ కె. ఎమ్. మున్షీ, సేఠ్ గోవిందదాస్, శ్రీ విశ్వనాథ్ మోర్, శ్రీ ఎస్. హెచ్. వాత్స్యాయన్, డాక్టర్ లంకసుందరంగార్లు హాజరైనారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీ నందలాల్ బోస్‌లుకూడా సంపాదక వర్గంలో సభ్యులు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌నుకూడా సంపాదక వర్గంలో చేరవలసిందని కోరబడింది.

హిందీ, ఇంగ్లీష్ భాషలలో తయారుకాగల ఈ సంపుటం 1949 నవంబర్ 14 వ తేదీన పండిట్ నెహ్రూకు సమర్పించబడుతుంది. జాతీయ అంతర్జాతీయ నాయకుల ప్రశంసలు ఈ సంపుటంలో పొందుపరచబడుతవి.

మద్రాసు, నవంబర్ 27—

మద్రాసు ప్రభుత్వం వ్యవసాయశాఖమంత్రి శ్రీ మాధవమేనన్‌గారు మద్రాసునుంచి నవంబరు 30 వ తేదీన బయలుదేరి బాపట్ల వెళతారు. నిజాంపట్నం, రేపల్లె, గుంటూరు, తెనాలి సందర్శించి డిసెంబరు నాల్గవతేదీకి చెన్నపురి వస్తారు.

ఢాకాలో విద్యార్థుల ఊరేగింపుకు పోలీసుల నిరోధం

ఢాకా, నవంబర్ 27—

యూనివర్సిటీ విద్యార్థులు, వివిధ కళాశాలలకు పాఠశాలలకు చెందిన విద్యార్థులు నేడు బయలుదేర తీసిన ఊరేగింపును పోలీసులు మూడున్నర గంటలపాటు నిలిపివేశారు.

నవంబర్ 15, 24 తేదీలనుంచి సమ్మె చేస్తున్న కొన్ని పాఠశాలల విద్యార్థులవల్ల సానుభూతి సూచకంగా నేటిపుదయం వీరంతా తమతమ పాఠశాలలనుంచి బయటికి వచ్చి ఈ వూరేగింపు జరిపారు. పెక్కుమంది విద్యార్థినులు కూడా ఈ వూరేగింపులో పాల్గొన్నారు.

టెలిగ్రాఫ్ ఆఫీసువద్దకు వచ్చేసరికి పోలీసులు విద్యార్థులను నిలిపివేశారు. విద్యార్థులు కూడా వెనుకకు మరలిపోకుండా అక్కడనే తిష్ఠవేసుకొని కూర్చున్నారు. మూడున్నర గంటలు గడిచిన పిమ్మట పోలీసులు వూరేగింపును పోనిచ్చారు.

ప్రాక్, పశ్చిమాల సమ్మేళనకర్త

ఇండియా భవిష్యత్తును గురించి రాజాజీ అభిభాషణ

న్యూఢిల్లీ, నవంబర్ 27—

నేడు ఢిల్లీలో బెల్జియన్ కళాప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రాక్, పశ్చిమ కళావిశిష్టతల సమ్మేళనకర్తగా ఇండియా వెలుగొందగల ఉద్యమ ప్రారంభానికి ఈ చిత్రకళాప్రదర్శనమే నాంది కాగలదని గవర్నర్-జనరల్ రాజాజీ అన్నారు.

ఈ ప్రదర్శనాన్ని ఇక్కడ ప్రారంభించి ఇండియాకు ఎనలేని అవకాశాన్ని చేకూర్చినందుకు బెల్జియం రాయబారిని శ్రీ రాజాజీ అభినందించారు.

పోలీసు శాఖలో ఉన్నతోద్యోగాలు

ఆంధ్రులకు తక్కువ ఇవ్వబడినవని ఆరోపణ

కౌన్సిల్ సమావేశంలో శ్రీ మోతే నారాయణరావుగారి ప్రశ్నలు

మద్రాసు, నవంబర్ 27—

1947 ఆగస్టు 15 వ తేదీతర్వాత పోలీసు శాఖలోని ఉన్నతోద్యోగాలకు సరాసరిగ తీసుకోబడిన ఆఫీసర్లు గురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో సభానాయకుడు డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ కొన్ని వివరాలు తెలియచేశారు. శ్రీ మోతే నారాయణరావుగారి ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు తెల్పబడినవి. నేటి సమావేశానికి శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించారు.

ప్రధాని తరపున మంత్రి డాక్టర్ రాజన్ ఈ వివరాలు తెల్పారు: డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటులు ఐదుగురిలోకి ఇద్దరు ఆంధ్రులు. అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటులు ఏడుగురిలోకి ఒకడే ఆంధ్రుడు. జిల్లా పోలీసు సూపరింటెండెంటులు సరాసరి తీసుకొనే పద్ధతిలేదు. పైపదవులకు ప్రమోట్ చెయ్యబడిన ఆఫీసర్లు: పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్లు 49 మందికి 12 మంది ఆంధ్రులు. పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్లు ఈ పదవికి ప్రమోషన్ లేదు. జిల్లాపోలీసు సూపరింటెండెంట్లు 25 మందిలో ఆరుగురు ఆంధ్రులు.

"పై ఉద్యోగాలకు అధికంగా అంధ్రేతరులు తీసుకోబడినమాట వాస్తవమేనా?" అని శ్రీ నారాయణరావుగారు ప్రశ్నించగా "లేదు"అని మంత్రి సమాధానం చెప్పారు.

అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ పదవులకు సరాసరి తీసుకోబడిన ఏడుగురిలోను ఒక్క ఆంధ్రుడే వున్నాడేమని, శ్రీ నారాయణరావుగారు తిరిగి ప్రశ్నించారు.

శాసనమండలి ఆ ఉద్యోగాలిచ్చేదని మంత్రి తెలియజేశారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఉద్యోగాలు తక్కిన ఉన్నతోద్యోగాలు ఇండియా ప్రభుత్వం అధీనంలో వున్నవని తెలియజేశారు. కాకే ఈ ఉద్యోగాలకు కొందరిని ఎన్నుకొని రాష్ట్రప్రభుత్వానికి సిఫారసుచేస్తారని వెల్లడించారు. ఫెడరల్ పబ్లిక్ సర్వీస్ కమిషనువారు కొందరిపేర్లను సూచించగా మద్రాసు ప్రభుత్వం వారిలో కొందరిని ఎన్నుకొన్నదని వివరం చేశారు.

శ్రీ వెంకటకంతారావుగారు అడిగిన ఒకప్రశ్నకు బదులు పలుకుతూ పైచెప్పిన ఉద్యోగాలలో ఆంధ్రులు వినా తక్కినవారంతా తమిళులేనని వాక్రుచ్చారు.

విపణి వీధి

న్యూయార్క్ ప్రత్తి [డిసెంబర్]

న్యూయార్క్, నవంబర్ 27—

నేటి ఓపెనింగు	31.16
నేటి క్లోజింగు	31.24

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ చతుర్దశి సోమవారం నవంబర్ 29-వ తేదీ

చతుర్దశి రాత్రి 1-7 గంటలవరకు

విశాఖ నక్షత్రం రాత్రి 2.58 గంటలవరకు

వర్జ్యం: పగలు 2-58 నుండి 9.24 గంటలవరకు

వివిధ ప్రాంతాలలో ఇంజనీర్ల పర్యటనకు యేర్పాట్లు

ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 27—

ఒక ప్రాంతంలోని ఇంజనీర్లు దేశంలోని ఇతర ప్రాంతాలలోని ఇంజనీరింగ్ సమస్యలను వాటి పరిష్కారానికి అక్కడ అనుసరించబడుతున్న విధానాలను పరిశీలించి, తద్వారా విశేషానుభవాన్ని గడించి, దేశ పునర్నిర్మాణంలో సముచితపాత్రను వహించ గలగడానికి, వివిధ ప్రాంతాలలోగల ఇంజనీర్లు కలిసి యేటా దేశంలో పర్యటించే టట్లు యేర్పాటు చెయ్యవలెనని ఇండియా ప్రభుత్వం వర్క్సు శాఖ కేంద్ర ఇరిగేషన్ బోర్డు నిర్ణయించింది. ఇరిగేషన్ హైడ్రో—ఎలక్ట్రిక్ వర్క్సులోను, ప్రాజెక్టుల నిర్మాణంలోను నియుక్తులైన ఇంజనీర్లను కొంతమందిని యేటా ఇలా పంపుతూ వుండవలసిందని ఇండియాలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను, కొన్నికొన్ని సంస్థాన ప్రభుత్వాలను ఈ బోర్డు కోరగలదు.

రాజమండ్రి, నవంబర్ 27—

రాజమండ్రి డిస్ట్రిక్ట్ కేంద్రంలోని లంబర్ ఇంజన్ చెడిపోవడంవలన ఎలక్ట్రిసిటీ సరఫరా కాకపోవడంతో గత మూడు రోజులనుంచి ఊర్లన్నీ చీకటిలోనే వున్నవి. కొన్ని ప్రాంతాలలో దొంగతనాలుకూడా జరిగినట్లు వార్తలు వస్తున్నవి.

గుంటూరుజిల్లా సూర్యభాను సమ్మేళనంకు కార్యవర్గ సమావేశం చిలకలూరిపేటలో బాబూ షేక్ చినపీరుసాహెబ్ భవనంలో ఈ నెల 30 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది.



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road. Madras.

Andhra Prabha, Madras. THE LARGEST CIRCULATED TELUGU DAILY * Regd. No. M. 3938

సంపుటి 11 సంచిక 283
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు మంగళవారం
30-11-1948

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నాన్‌కింగ్‌కు 35 మైళ్లలో కమ్యూనిస్టు సేనలు

పెంగ్‌పూ పట్టణంకోసం హోరాహోరీగా యుద్ధం

ఉభయపక్షాలచే యుద్ధానికి మూడులక్షల సైనికుల వినియోగం

సమరజ్వాలలు షాంఘైని కూడా సమీపిస్తున్నవట

షాంఘై, నవంబర్ 28

జెనరల్ లియూ పో-చెన్ నాయకత్వంలో కొన్ని చైనీస్ కమ్యూనిస్టు సైనిక దళాలు చైనా రాజధానీ నగరం నాన్‌కింగ్‌కు 35 మైళ్ళ దూరంలోని చిన్ పాలింగ్ దగ్గర ప్రత్యక్షమైనాయి.

నాన్‌కింగ్ మార్గంలో చైనీస్ ప్రభుత్వపు కడపటి కీలకస్థానం పెంగ్‌పూ కోసం నేడు ఉభయపక్షాల సైనికులు మూడు లక్షలమంది మహాభయంకరంగా యుద్ధం చేస్తున్నారు.

ఈ యుద్ధం ఇప్పుడు కమ్యూనిస్టుల స్వాధీనంలో వున్న సుచౌకు దక్షిణంగా 30 మైళ్ళ దూరంలో—నాన్‌కింగ్‌కు సరిగా 170 మైళ్ళలో వెలరేగుతున్నది.



చిన్‌పాలింగ్ దగ్గర కనబడ్డవనిన 10,000 మంది కమ్యూనిస్టు సైనికులను ప్రభుత్వ బలాలు తరిమివేసినట్లు ఆ తర్వాత వచ్చిన మరొక వార్త తెలుపుతున్నది.

ఉలవకితలంపుగా దక్షిణదిశకు పోరుతున్న ఈ కమ్యూనిస్టు సైనికదళాలమూలంగా నాన్‌కింగ్ సుచౌ రైలుమార్గానికి మరొక ఉపద్రవం సంభవించిందని, చిన్‌పాలింగ్‌లో పరిస్థితి అగమ్యంగా వుందని అక్కడ్నుంచి వచ్చిన ప్రభుత్వవర్గాల వార్తలు సూచిస్తున్నవి.

టింగ్‌పాలింగ్-ఉంగ్యువాన్‌ల మధ్య నున్న రైలుమార్గం పొడుగున కమ్యూనిస్టు సైనికులను ప్రతిఘటిస్తున్నవారికి సాయపడడం కోసం ప్రభుత్వ సైన్యాధికారులు పెంగ్‌పూనుంచి దక్షిణంగాను, పశ్చిమంనుంచి ఉత్తరంగాను అదనపు బలాలను పంపిస్తున్నారు.

ఈ రంగంలో కమ్యూనిస్టు సైనికుల సంఖ్య 20,000 లకు మించలేదని, ఈ బలంనుంచి నాన్‌కింగ్‌కు తీవ్రప్రమాదమేమీ సన్నిహితం కాదని ప్రభుత్వవర్గాలవారు అంటున్నారు. (యు. పి. ఏ.)

పెంగ్‌పూ యుద్ధం

ఒకవంక-కొత్త చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో అవసర కార్యనిర్వహణాధికారంతో వర్తించదగు మంత్రివర్గాన్ని నిర్మించడానికి షాంఘైలో యత్నిస్తున్న సమయంలో-మరొకవంక పెంగ్‌పూ నగరంలో కమ్యూనిస్టు ఫిరంగుల కాల్పులు వినిపించినట్లు ఇక్కడకు వార్తలు వచ్చినవి.

పెంగ్‌పూ కోసం సుచౌకు దక్షిణంగా 80 మైళ్ళ దూరంలో ఉభయపక్షాలకు చెందినవారు సుమారు మూడులక్షలమంది సైనికులు అతిభయంకరంగా యుద్ధం చేస్తున్నారు.

పెంగ్‌పూ పట్టణానికి పశ్చిమ దిశనుంచే ఫిరంగి కాల్పులు వినవచ్చినవని అక్కడనుంచి నేడు షాంఘైకు వచ్చిన కరణార్థులు చెబుతున్నారు.

పశ్చిమ దిశనుంచి పెంగ్‌పూలో పొరబడలేక పోయిన పక్షంలో, కమ్యూనిస్టు సేనలు తూర్పు దిశగా మళ్ళి, ఉత్తర కియాంగ్సుగుండా నాన్‌కింగ్‌కుగాని, షాంఘైకుగాని ప్రమాదం సంభవించవచ్చునని ఇక్కడ పలువురు భావిస్తున్నారు.

పెంగ్‌పూ పట్టణానికి ఎగువనున్న సూసీన్ పట్టణం కమ్యూనిస్టుల అధీనంలోవుంది. ఈ పట్టణం దగ్గరవున్న కమ్యూనిస్టు సైనికులపై ప్రభుత్వ విమానాలు చిన్న బాంబులువేసి కొంత నష్టం కలిగించాయి. కొన్ని ప్రభుత్వ సైనికదళాలు సూసీన్‌పైపుగా పురోగమిస్తున్నాయి.

ఉత్తర చైనారంగంలో తూర్పు దిశనుంచి పీపింగ్‌కు ప్రమాదకరంగా విరుచుకుపడుతున్న కమ్యూనిస్టు బలాలను జనరల్ ఫు టిసోయీ బలాలు వెనుకకు నెట్టినవనీ, ప్రభుత్వ సైన్యాలు పీపింగ్‌కు ఆగ్నేయంగా 45 మైళ్ళ దూరంలోని రెండు పట్టణాలను వశపరచుకొన్నాయని టీన్‌ట్సీన్ చేరిన వర్తమానాలు సూచిస్తున్నాయి.

ఇది మరికొంతదూరం పురోగమిస్తే కమ్యూనిస్టు దళాలను చుట్టుముట్టగల స్థితిలో పడగలవని వరిశీలకులు అంటున్నారు.

తూర్పు హోపేలోని కొగ్సు రైలు కేంద్రం లోంగ్‌షాన్ దగ్గరవున్న ప్రభుత్వ సేనాని ప్రజలనుద్దేశించి ఒక ప్రకటనచేస్తూ, పరిస్థితి ఏ క్షణంలో ఎటుమారుతుందో చెప్పలేమనీ, అవసరమైతే నగరాన్ని కాళీచేసి వెళ్ళిపోవడానికి సిద్ధంగా వుండవలసిందని హెచ్చరించాడు.

టీన్‌ట్సీన్‌కు ఉత్తరంగా 150 మైళ్ళదూరంలోని చిన్‌వాంగ్‌టావో రేవునుంచి సైనికులను, యుద్ధ పరికరాలను గొనిపోవడానికి వచ్చిన ప్రభుత్వ నౌకల ప్రయాణంలో వాతావరణ ప్రాతికూల్యం మూలంగాను, నావికులు వ్యాధిగ్రస్తులైవుండడం వల్లను విలంబన ఏర్పడినట్లు చిన్‌వాంగ్‌టావోలోని ఒక కంపెనీ ఏజంటు రేడియో ద్వారా పంపిన వార్త తెలుపుతున్నది.

ఈ రేవుకు, ఇతర ప్రాంతాలకు భూతల మార్గాలను కొన్ని వారాలక్రితమే కమ్యూనిస్టులు ఛేదించారు.

రెండు మతప్రచార కార్యాలయానికి చెందిన ఇద్దరు మతగురువులు చిన్‌వాంగ్‌టావోనుంచి నేడు సుచౌకు తప్పించుకు వచ్చారు.

సుచౌకు తూర్పున 25 మైళ్ళదూరంలోని టాపువాన్ హ్సైలోని తమ కార్యాలయంపై కమ్యూనిస్టులు ప్రేల్చిన ఫిరంగిగుళ్లు ఆయుధ పడినవనీ, ఇద్దరు విద్యార్థులు వాటి మూలంగా మరణించారనీ ఈ అరువురు రోమన్ కేథలిక్ మతగురువులు అన్నారు.

షాంఘైకు మరొక అమెరికన్ నౌక

యుద్ధమేఘాలు షాంఘైను సమీపిస్తున్న కొలదీ, రేవు విదేశ నౌకలతో కిటకిటలాడుతున్నది.

నేడు షాంఘై ప్రక్కనున్న వాంగ్‌పూనదిలో ఒక అమెరికన్ క్రూయిజర్ నౌక లంగరు వేసుకొన్నది బ్రిటిష్ క్రూయిజర్ "ససెక్స్"తో సహా ఇప్పటికి 40,000 టన్నుల బరువుగల నౌకలు షాంఘై రేవులో వున్నవన్నమాట

"ఇకనైనా లొంగిపొండి"

చాంగ్‌కై-షేక్ సైన్యానికి కమ్యూనిస్టుల సందేశం

షాంఘై, నవంబర్ 27—

సూచౌకు పశ్చిమంగా చుట్టుముట్టబడిన జనరల్ హువాంగ్ వెయ్ సైనికదళాన్నుద్దేశించి "లొంగిపోవలసిందిగా" కమ్యూనిస్టులు రేడియోలో చేసిన అభ్యర్థన నేడు ఇక్కడ వినిపించింది.

"లొంగిపోని ఎడల ఒకటి రెండు రోజులలో మీదళానికి సర్వనాశనం తప్పదు సుమీ" అని కమ్యూనిస్టులు హెచ్చరించారు.

యాల్టా సభలో జరిగిన పొరపాట్లు

"యునైటెడ్ స్టేట్సు ఇప్పుడు దిద్దుకోవాలి"

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు మార్షల్ చాంగ్ చేసిన సూచన

వాషింగ్టన్, నవంబర్ 27—

యాల్టా సమావేశంలో చేసిన పొరబాట్లమూలకంగా చైనా కమ్యూనిస్టులనుంచి చైనాను కాపాడవలసిన బాధ్యత యునైటెడ్ స్టేట్స్‌పైనకలదని జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తెలియజేశాడని ఇక్కడి రాజకీయవర్గాలవారు నేడు వెల్లడించారు.

చైనాకు అర్థవసరంగా శీఘ్రతరమైన సహాయం చేయవలసిందని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వాన్ని కోరడంకోసం మదాం చాంగ్‌కై-షేక్ షాంఘైనుంచి బయలుదేరనున్న సమయంలోనే ఈ సూచన చేశారు.

జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ అరోపణల పట్లను, మదాం చాంగ్‌కై-షేక్ కార్యకలాపాలపట్లను కూడా అమెరికనులు ముభావంగానే వుంటారని తోస్తున్నది.

చైనాపట్ల అమెరికా పాటింపవలసిన విధానాన్ని తెలియచేస్తూ ఒక ప్రకటన చెయ్యవలసివచ్చినా, ఇటీవల ప్రెసిడెంట్ ట్రూమన్‌కు జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ చేసిన విజ్ఞాపనలో మంచూరియా కమ్యూనిస్టుల వశమైపోవడానికి కారణం యాల్టా సమావేశంలో జరిగిన అమెరికన్ రాజనీతిజ్ఞుల పొరపాటే నని ఆరోపించినట్లు ఈ విధంగా అన్నారు.

జనరలిస్సిమో చాంగ్‌కై-షేక్ చేసిన విజ్ఞాపన అందిందని మాత్రమే ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యుత్తర మిచ్చారట.

అమెరికాకు మదాం చాంగ్‌కై-షేక్ పయనం

షాంఘై, నవంబర్ 28—

మదాం చాంగ్‌కై-షేక్ నేడు ఇక్కడనుంచి ఒక అమెరికన్ సైన్యం విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరింది. ఈమె బుధవారానికి వాషింగ్టన్ చేరవచ్చునట.

"మాకు మెకార్థర్‌వంటి సేనాని కావాలి"

సన్‌ఫో ప్రకటన

షాంఘై, నవంబర్ 28—

కమ్యూనిస్టులతో సాగుతున్న యుద్ధంలో తమకు సహాయం చేయడానికి ఉద్దేశించిన అమెరికన్ సేనానులలో ఒకరు—జనరల్ మెకార్థర్‌వంటివారు అవసరమని కొత్త చైనీస్ ప్రధాని డాక్టర్ సన్‌ఫో నేడు ఇక్కడ అన్నారు.

చెన్నరాష్ట్రానికి ఆహారధాన్యాలు: డిసెంబర్, జనవరి నెలలకు 58,500 టన్నుల కేటాయింపు

మద్రాస్, నవంబర్ 28—

డిసెంబర్, జనవరి, నెలలకు చెన్నరాష్ట్రానికి 58,5000 టన్నుల ఆహార ధాన్యాలు కేటాయించబడినవి. వీనిలో అధికభాగం గోధుమలు. అనేక రకాల జొన్నలువున్నవి. ఈ కోటాలో 31,500 టన్నులు డిసెంబరు నెలలోనే దిగుమతి కాగలవు.

మద్రాస్ ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి శ్రీ అక్కారలింగంపిళ్లె కలకత్తాలో జరిగిన ఆహార శాఖాధికారుల సమావేశంలో పాల్గొని నిన్న సాయంకాలం విమానంమీద ఇక్కడకు వచ్చినప్పుడు "ఆంధ్రప్రభ" విలేఖరి వారిని కలుసుకొనగా పై సమాచారాన్ని తెలియజేశారు.

దేశ ఆహారపరిస్థితిని గురించి కలకత్తా సమావేశంలో చర్చ జరిగిందని, ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్రాల, సంస్థానాల ప్రతినిధులు తమ తమ ప్రాంతాల ఆహారపరిస్థితిని గురించి వివరించి, వచ్చే కరీఫ్ సంవత్సరానికి తమ అవసరాలను స్పష్టపరచారనికూడా శ్రీ పిళ్లె ఈ సందర్భంలో చెప్పారు:

వచ్చే కరీఫ్ సంవత్సరానికి పదకొండు లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావాలని మద్రాసు కోరిందని, వీనిలో సగం అయిదులక్షల టన్నులు చైనా బియ్యం వుండాలని, మిగిలినవి గోధుమలు, జొన్నలుగా ఇచ్చినప్పటికీ ఫరవాలేదని తెలియజేసిందనికూడా చెప్పారు.

ఇతర రాష్ట్రాలు, సంస్థానాలకంటె మద్రాసు, బొంబాయి రాష్ట్రాలు తమకు ఎక్కువ ఆహారధాన్యాలు కావాలని విజ్ఞప్తి చేసినవట.

ఇండియాలోని రాష్ట్రాలు, సంస్థానాలన్నీ కలిసి కలకత్తా సమావేశంలో వచ్చే ఏడాదికి కనీసంగా 80 లక్షల టన్నుల ఆహారధాన్యాలు కావలసివుంటవని వివరించినట్లుకూడా ఈయన చెప్పారు. ఈ మేరకు ఆహారధాన్యాలను ఏ విధంగా సేకరించాలో, అందులోనే చాలావరకు విదేశాలనుంచి దిగుమతి చేయవలసిన అవసరంవున్నది. గనుక, ఆలోచించడానికి అవకాశం ఇవ్వవలసిందని కేంద్ర ప్రభుత్వోద్యోగులు రాష్ట్ర సంస్థాన ప్రతినిధులను కోరారు.

ఈలోగా వచ్చే రెండు నెలలకు (డిసెంబర్, జనవరి) చెన్నరాష్ట్రానికి 58,500 టన్నుల ఆహారధాన్యాలు కేటాయించబడినవి.

పన్నెండు టన్నుల రేషన్ ప్రకారం, వచ్చే కరీఫ్ సంవత్సరానికి చెన్నరాష్ట్రానికి పదకొండు లక్షల ఆహారధాన్యాలు కనీసంగా కావలసివుంటవని తాను వివరించానని చెప్పారు.

మద్రాసు కోరిన మేరకు కేంద్రం ఆహారం సప్లయి చేయగలదా? అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ విదేశాలనుంచి దిగుమతి చేయబడు ఆహారపదార్థాలమీదనే ఆ విషయం ఆధారపడి వుంటుందని అన్నారు.

కలకత్తా సమావేశంలో పాల్గొన్న సివిల్ సప్లయిల కమీషనర్ మిస్టర్ హీత్ మన్ కూడా నిన్న సాయంకాలం విమానంమీద మద్రాసు చేరారు.

ప్రెసిడెంట్ ట్రూమన్

యూరప్ ప్రయాణవార్త అసత్యమట

వాషింగ్టన్, నవంబర్ 28—

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ప్రచురణశాఖ కార్యదర్శి మిస్టర్ చార్లెస్ జి. రాస్ ప్రెసిడెంట్ ట్రూమన్ యూరప్‌కు ప్రయాణమై వెళ్ళదలుస్తున్నారని పత్రికలలో వెలువడిన ప్రకటనలు నిరాధారములని నేడు ఖండించారు.

"పాకిస్థాన్ దండెత్తితే బుద్ధి చెప్పడానికి ఒక్క తూర్పు పంజాబ్ రాష్ట్రమే చాలు"

—సర్దార్ బలదేవ్‌సింగ్

జలంధర్, నవంబర్ 28—

పాకిస్థాన్ వాసులందరు కలసి ఒక్కుమ్మడిగా ఇండియాపై దాడి చేసినప్పటికీ, వారిని తిప్పికొట్టడానికి తగిన అంగబలసంపత్తి ఒక తూర్పు పంజాబ్‌లోనే ఇండియాకు కలదని హోషియార్‌పూర్ జిల్లా మహిల్‌పూర్‌లో నేడు జరిగిన రెక్రూటింగ్ సభలో ఉపన్యసిస్తూ ఇండియా దేశరక్షణశాఖా మంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్ ఉద్ఘాటించారు.

కాశ్మీర్‌పై దూకడానికి 50 వేల మంది పఠానులు సంసిద్ధంగా నున్నారని ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ, వారిని ప్రతిఘటించడానికి తగినంత మంది గురుదాస్‌పూర్, అమృతసర్, ఫిరోజ్‌పూర్ జిల్లాలలోనే కలరని, పాకిస్థాన్ వాసులందరు ఒక్కుమ్మడిగా ఇండియాపై దాడి చేసినా వారిని ఒక్క తూర్పుపంజాబ్ రాష్ట్రవాసులే తిప్పికొట్టగలరని సర్దార్ బలదేవ్‌సింగ్ హెచ్చరించాడు.

పాకిస్థాన్‌పట్ల ఇండియాకు దురాక్రమణ వాంఛగాని, దురాలోచనలుగాని లేనేలేవని వివరిస్తూ, ఇండియాపట్ల దుర్బుద్ధితో ఆదినుంచి పాకిస్థాన్ వ్యవహరిస్తున్నదని, ఈ మార్గాన్నే మరికొంతకాలం పాకిస్థాన్ అనుసరించినట్టయితే ఆత్మవిధ్వంసనకు దారితీసే చిక్కు సమస్యలను అదిదానంతటే కోరితెచ్చుకోగలదనికూడా ఈ సందర్భంలో సర్దార్ బలదేవ్‌సింగ్ అన్నారు.

తూర్పు పంజాబ్‌లోని వివిధపక్షాల మధ్య వున్న విభేదాల ప్రసక్తితెచ్చి సర్దార్ బలదేవ్‌సింగ్ ఇలా అన్నారు:

"1946 లో జరిగిన ఎన్నికలలో తూర్పు పంజాబ్‌లో కాంగ్రెసుపై పాంథిక్ పార్టీ పోటీ చేసినప్పటికీ, కాంగ్రెసుకు విరుద్ధంగాగాని, లేదా జాతీయతకు వ్యతిరేకంగాగాని అది ఒక్క పనిచేయలేదు. ఆదినుంచి కాంగ్రెసుతో మనం సహకరిస్తున్నాము. ఇకముందుకూడా కాంగ్రెసుతో సహకరిస్తాము."

తూర్పు పంజాబు ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ, ఇతర మంత్రులు, లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప మున్నగువారు ఈ సభకు వచ్చారు.

తూర్పు పంజాబ్ ప్రధాని డాక్టర్ గోపీచంద్ భార్గవ ఉపన్యసిస్తూ, పశ్చిమ పాకిస్థాన్‌నుంచి పలవచ్చిన శరణార్థులకు బ్రతుకు తెరువు చూపించి, వారు తిరిగి అభివృద్ధి పొందడానికి తగు మార్గాన్ని చూపించడమే రాష్ట్రీయ ప్రభుత్వం లక్ష్యమని హామీ ఇచ్చారు.

లెఫ్టినెంట్ జనరల్ కరియప్ప మాట్లాడుతూ ఇండియాలోని అన్నిరాష్ట్రాలకూ చెందిన సైనికులు కాశ్మీర్ రణరంగంలో పోరాడుతున్నారని, దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించడమే వారి లక్ష్యమని అన్నాడు.

హోషియార్‌పూర్ జిల్లా ప్రజలు తరఫున 1,25,000 రూపాయలు ఈ సభలో సర్దార్ బలదేవ్‌సింగ్‌కు బహూకరించబడినవి.

కాశ్మీర్ రణరంగంలో మరణించినవారి బంధువులకు సర్దార్ బలదేవ్‌సింగ్ బహుమతులు, ధనము కూడా పంచిపెట్టారు.

హిందూ-శిఖ్కు సమైక్యత

ఈ సభకు పూర్వం ఖాల్సా కాలేజీ భవనానికి బలదేవ్‌సింగ్ శంకుస్థాపనోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో ఉపన్యసిస్తూ హిందువులు, శిఖ్కులు సోదరులవలె కలిసిమెలిసి జీవించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ సర్దార్ బలదేవ్‌సింగ్ ఇలా అన్నారు:—

ఈ రాష్ట్రంలో తమకు న్యాయం జరగలేదని చాలామంది శిఖ్కులు అనుకుంటున్నారు. నూతన రాజ్యాంగ విధానంలో శిఖ్కుల పరిస్థితి ఎలా వుండగలదో నేను చెప్పజాలను. కాని, మనం అనుమానాలను రేకెత్తించడం సమంజసం కాదు. శిఖ్కుల వాంఛలను హర్షించగలిగిన అగ్రనాయకుల ఆధ్వర్యాన ఇండియా ప్రభుత్వం పరిపాలనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. శిఖ్కుల వాంఛితాలను గురించి అయిదారు వారాలలో చర్చలు జరుగగలవు. అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది. కాని, మెజారిటీవర్గం మైనారిటీ వర్గంగా మార్చబడగలదని మీరు భావించరాదు. కొందరు శిఖ్కులు ఖాలిస్తాన్ సంస్థాపించబడాలని అంటున్నారు. తుదకు మాస్టర్ తారాసింగ్‌కూడా ఇట్టి కోరికను వెలిబుచ్చలేదు. కొన్ని పత్రికలు ఆయన ఈ ఉద్యమాన్ని ప్రారంభించినట్లుగా ప్రకటిస్తున్నవి. ఇప్పటికి ఈ వార్తా పత్రికలు తమ బాధ్యతలను గుర్తించలేదు."

5,400 మంది పౌరులకు సైనిక శిక్షణ

అంబాలా కేంద్రంలో

అంబాలా, నవంబర్ 28—

జాతీయ వాలంటీర్ దళాల ప్రణాళిక క్రింద శిక్షణ పొందినవారి పెరేడులో అంబాలా సబ్-ఏరియా కమాండరు బ్రిగేడియర్ బి. ఎన్. రాయ్ పాల్గొని సాల్యూట్ అందుకున్నారు. ఈ ప్రణాళిక క్రింద శిక్షణపొందిన 200 మందిలోను 75 మంది బాలికలు వున్నారు. గత మూడు నెలలుగా ఈ ప్రణాళిక క్రింద 5,400 మంది పౌరులు ఆయుధాలు ఉపయోగించడంలో తర్ఫీదు పొందారు.

సర్దార్ పటేల్

న్యూఢిల్లీ, నవంబర్ 28—

నేటిఉదయం అలహాబాదునుంచి ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయనవెంట యు. పి. ప్రధాని పండిట్ గోవిందవల్లభపంత్ కూడా వచ్చారు.

మిస్టర్ అట్లీకి పండిట్ నెహ్రూ లేఖ

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధం గురించిన ప్రణాళిక పట్ల సందేహాలను వివరించాలని కోరిక

న్యూఢిల్లీ, నవంబర్ 28—

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెస్ పార్టీకూడా ఆమోదించిన పిమ్మట కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధ బాంధవ్యాల సమస్యను గురించి కొన్ని రోజులుగా ఇక్కడ జరుగుతున్న చర్చలలో పొడసూపిన అనుమానాలను గురించి వివరణ కోరుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఒక లేఖ వ్రాసినటు తెలుస్తున్నది.

కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధం గురించి స్పష్టమైన ప్రతిపాదన లేకపోవడంచేత రాజ్యాంగ పరిషత్తు కాంగ్రెసుపార్టీ ఒక నిర్ణయానికి రాజాలక పోయిందని, అందుచేత రిపబ్లిక్ ప్రతిపత్తికి అనుగుణంగా వుండగల ఒక ప్రతిపాదనను తయారు చేయవలసిగాను ప్రధాని పండిట్ నెహ్రూకు అధికారమిచ్చిందని తెలుస్తున్నది.

ఈ సమస్యపై కాంగ్రెసు పార్టీ సభ్యులలో విభిన్నాభిప్రాయాలు కలవని లాబీ వర్గాలవారు అంటున్నారు.

కామన్‌వెల్త్‌తో ఇండియన్ రిపబ్లిక్ సన్నిహిత సంబంధం కలిగివుండాలని పార్టీ సభ్యులలో మెజారిటీవారు భావిస్తున్నారని, తదితరులు కామన్‌వెల్త్‌తో సంబంధం లేకుండావుంటేనే ఇండియాను అంతర్జాతీయరంగంలో అత్యధిక ప్రాబల్యం వుండగలదని అంటున్నారు. కామన్‌వెల్త్‌తో ఎలాంటి సంబంధంవున్నప్పటికీ ఇండియాను రష్యావర్గం అనుమానించగలదని, అందుచేత కామన్‌వెల్త్‌తో ఎలాంటి సంబంధంలేకుండా చేసుకొని, బ్రిటన్‌తోను, అమెరికా తదితర దేశాలతోను పరస్పర సన్నిహితత్వాన్ని వృద్ధిచేసుకోవడం మంచిదని వీరు అంటున్నారు.

ఇంగ్లండు రాజు కామన్‌వెల్త్ కౌంటీ పాదుకు కావడాన్ని సభ్యులందరు విరసిస్తున్నారని చెప్పవచ్చు.

నూతనరాజ్యాంగం అమలులోనికి రాకపూర్వమే కామన్‌వెల్త్‌తో ఇండియా సంబంధం అంతిమంగా నిర్ణయించబడాలని సభ్యులందరు అంటున్నారు.

ఇండియా రిపబ్లిక్ ప్రతిపత్తిని పొందినటుగా ప్రకటించబడినవెంటనే కామన్‌వెల్త్‌తో దాని సంబంధబాంధవ్యాలు తెగిపోగలవని, కామన్‌వెల్త్‌తో అప్పుడు సన్నిహిత సంబంధం ఏర్పరుచుకోవడం ఇండియాకు దుర్లభంకావడం సంగతి అటుండగా అప్పుడు అట్టి సంబంధాన్ని కల్పించుకోవడమే సంభవిస్తే, అది ఇండియా జనహితకు విరుద్ధమని కొందరు ప్రదానంచేసుటకు అవకాశమిచ్చినట్టు కాగలదనికూడా వీరు అంటున్నారు.

కామన్‌వెల్త్‌తో భావి సంబంధబాంధవ్యాలను గురించిన బిల్లు రాజ్యాంగపరిషత్తులో ప్రత్యేకంగా ప్రతిపాదించబడవచ్చు.

బ్రిటన్ భవిష్యత్తు

"ఇండియా వైఖరిపైనే ఆధారపడివున్నది"

అమెరికన్ పత్రిక వివరణ

న్యూయార్క్, నవంబర్ 28—

కామన్‌వెల్త్‌లో ఇండియా ప్రతిపత్తిపైనే బ్రిటన్, బ్రిటిష్‌దేశాల భవిష్యత్తు ఆధారపడివున్నదని కామన్‌వెల్త్‌తో ఇండియా భావి సంబంధాలను గురించి విరుసగా వ్యాసాలను ప్రకటించదలచిన బాల్టిమోర్ సన్ పత్రిక నేడు ప్రకటించిన తొలి వ్యాసంలో పేర్కొన్నది.

అమెరికాలో అనన్యప్రచారం గల దినపత్రికలలో ఇది ఒకటి.

బ్రిటిష్ కామన్‌వెల్త్‌పైన, బ్రిటిష్ సామ్రాజ్యంపైన ఈ శతాబ్ది భావిచరిత్ర చాలా వరకు ఆధారపడివున్నదన్న విశ్వాసంతో కామన్‌వెల్త్ సంబంధ బాంధవ్యాల సమస్యలను సమగ్రంగా చర్చించడానికి ఈ పత్రిక నిర్ణయించింది.

ఈ పత్రిక ఇండియా స్పెషల్ రిపోర్టర్ మిస్టర్ ప్రైస్ డే తొలి వ్యాసాన్ని వ్రాస్తూ అందులో ఇలా పేర్కొన్నారు:—

"స్వాతంత్ర్యం సముపార్జించుకొని ఏడాదిన్నర అయినా కాకపోయినప్పటికీ బ్రిటిష్ కామన్‌వెల్త్ సంబంధ బాంధవ్యాల భవిష్యత్తు ఇప్పుడు ప్రధానంగా ఇండియాపైనే ఆధారపడి వున్నది.

"కామన్‌వెల్త్‌నుంచి ఇండియా వైదొలగినట్లయితే స్వల్పమార్పులతో ఇంతకాలంనుంచి వున్నట్లే ఇక ముందుకూడా బ్రిటిష్ కామన్‌వెల్త్ వుంటుంది. అంటే, అందరికి సమానంగా ఆర్థిక సమస్యలు వుండడంచేత, అన్ని దేశాలకు ఒక్కటే చరిత్ర కావడంచేత కలిసివున్న కొన్ని బ్రిటిష్‌దేశాల కూటమిగా మాత్రమే వుంటుందన్నమాట.

"కామన్‌వెల్త్‌లోనే వుండడానికి ఇండియా నిర్ణయించుకొన్నపక్షంలో బ్రిటిష్ కామన్‌వెల్త్ పేరు మారి కామన్‌వెల్త్ అయినట్టే దానికి బ్రిటిష్ జాతికిగల సన్నిహితత్వంకూడా పూర్తిగా అదృశ్యమౌతుంది.

"అయితే, అప్పుడు అదిస్వతంత్రదేశాలతో సన్నిహిత సహకారంతో వ్యవహరించడానికి అనువైన సంస్థగా మారి, ఇంతవరకు బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎన్నడూలేని శక్తితో ఈ సంస్థగా విలసిల్లుతుంది.

"ఇండియాలో స్టెర్లింగ్‌నిల్వ మించిన జనాభా వుండడమే దానికి తిరిగి సమున్నతంగా వరిణమించింది. అయితే, మానవబల సంపత్తిని పరిశీలించినపుడు సమస్త ప్రపంచంలోను శక్తివంత

[మిగతా 2 వ పేజీలో]

పాకిస్థాన్ ప్రధాని

ఆకస్మికంగా కరాచీ తిరుగు ప్రయాణం

ఢాకా, నవంబర్ 28—

అదిలో అనుకున్నట్లు ఢాకానుంచి తిరిగి కరాచీ వెళ్ళటప్పుడు పాకిస్థాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ కలకత్తాలో దిగబోడని తెలుస్తున్నది.

"ఆకస్మికంగా సంభవించిన పరిస్థితులవల్ల అనుకున్నదానికంటె ముందుగా మిస్టర్ లియాకత్ అలీఖాన్ పాకిస్థాన్ రాజధానికి వెళ్ళవలసివచ్చిందని, అందుచేతనే తూర్పు బెంగాల్‌లో మొదట నిర్ణయించబడిన తన పర్యటనలో రెండురోజులు తగ్గించుకున్నారని ప్రకటించబడింది.

జయపూర్ కాంగ్రెస్ కార్యక్రమం

డిసెంబర్ 15 వ తేదీన రాష్ట్రపతి ఊరేగింపు

జయపూర్, నవంబర్ 27—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు ఇప్పటికి నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారం డిసెంబర్ 18, 19 తేదీలలో సాయంకాలం మూడుగంటలనుంచి రాత్రి తొమ్మిదిగంటలవరకు బహిరంగ సభ జరుగుతుంది.

నూతనరాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు 15 వ తేదీన జయపూర్ వస్తారు. ఆరోజునే అధ్యక్షుని ఊరేగింపు జరుగుతుంది.

16 వ తేదీ ఉదయం పతాకోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం అఖిలయిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం అవుతుంది. విషయనిర్ణయ సభకూడా అప్పుడే జరుగుతుంది. ఈ సమావేశం అవసరాన్నిబట్టి మరునాడుకూడా జరగవచ్చు.

16 వ తేదీ ఉదయం వర్కింగ్‌కమిటీ సమావేశంకూడా జరగవచ్చునని తెలుస్తున్నది.

సర్వోదయ ప్రదర్శనోత్సవం 14 వ తేదీన జరుగుతుంది.

ప్రదర్శనోత్సవ కమిటీ విజ్ఞప్తి

జయపూర్‌లో జరుగనున్న 55 వ కాంగ్రెస్ మహాసభ ఆహ్వానసంఘం శాఖాకు ఎగ్జిబిషన్ కమిటీ కార్యదర్శి నేడొక ప్రకటనచేస్తూ "సర్వోదయ ప్రదర్శనశాలలో" ప్రధానంగా "బాపు మండపం" ఏర్పాటు చేయబడుతుందని, దీనిలో గాంధీజీకి సంబంధించిన అనేక చిత్రపటాలు ప్రదర్శింప బడతవని, మహాత్ముని దైనందిన కార్యక్రమానికి సంబంధించిన అనేక చిత్రాలను దీనిలో ఏర్పాటుచేస్తారని వివరిస్తూ, ఎవరివద్దనైనా గాంధీజీకి సంబంధించిన చిత్రపటాలు వున్నచో వెంటనే పంపించవలసిందని, వాని కాపీలు తీసిన తరువాత తిరిగి పంపించివేస్తామని తెలియజేశారు.

గాంధీజీకి సంబంధించిన అనేక భాషలలో అనేకదేశాలలో ప్రచురింపబడిన సాహిత్య గ్రంథాలనుకూడా పంపించవలసిందని కోరారు.

ఈ విధంగా సేకరింపబడిన గ్రంథాలు, చిత్రపటాలు అన్ని కాంగ్రెస్ మహాసభ అనంతరం గాంధీ మెమోరియల్ ట్రస్టుకు చెందిన గాంధీ మెమోరియల్ మ్యూజియంకు బహూకరిస్తారు. ఇతర వివరాలకు "కార్యదర్శి, సర్వోదయ ప్రదర్శన్, గాంధీనగర్, జయపూర్." (ఎ పి ఐ.)

డాక్టర్ రాజేంద్రప్రసాద్

జయపూర్ కాంగ్రెస్‌కు బహుశా వెళ్లకపోవచ్చు

వార్దా, నవంబర్ 27—

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ బహుశా జయపూర్‌లో జరగనున్న కాంగ్రెస్ మహాసభలో బహుశా పాల్గొనక పోవచ్చునని తెలుస్తున్నది. ఆయన రాజ్యాంగ పరిషత్ నిర్మాణం సందర్భంలో ఢిల్లీలోనే వుంటాడట. ప్రస్తుతం రాజేంద్రబాబు ఆరోగ్యస్థితి కొంతవరకు కుదుటపడింది. సంపూర్ణ ఆరోగ్యం చేకూరగానే ఆయన ఢిల్లీకి వెళతారని తెలుస్తున్నది.

శ్రీ వి. జి. దేశ్‌పాండే

బుల్ఢానాజిల్లాకు వెళ్ళడానికి ఢిల్లీ జిల్లామేజిస్ట్రేటు అనుమతి

న్యూఢిల్లీ, నవంబర్ 28—

శ్రీ వి. జి. దేశ్‌పాండే (అఖిలభారత హిందూ మహాసభకార్యదర్శి) మూడువారాలపాటు బేరార్‌లోని బుల్ఢానా జిల్లాకువెళ్ళి అక్కడి బంధువులను కలుసుకోడానికి ఢిల్లీ జిల్లామేజిస్ట్రేటు అనుమతి ఒసగినారు. శ్రీ దేశ్‌పాండే న్యూఢిల్లీలోని హిందూ మహాసభాభవనం నుంచి కదలకూడదని జిల్లా మేజిస్ట్రేటు ఇదివరకు ఉత్తరువులు జారీచేసిన సంగతి పాఠకులకు తెలిసినదే.

కిలాయ్యాషన్ నెం. ౦ - మొత్తం 57

28	8	21
12	19	26
17	30	10

ది లియో ట్రేడింగ్ కంపెనీ
9, సింగన్న నాయకన్ స్ట్రీట్, మద్రాసు 1

ప్రకటన

తెరుకుపల్లి (గుంటూరు జిల్లా) లో మా దిన పత్రికల విక్రయానికి ఒక ఏజెంటు కావలెను.

మేనేజర్.
"ఆంధ్రప్రభ"

తిరుచినాపల్లిలో కళాశాల విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీ

తిరుచినాపల్లి, నవంబర్ 29—

డిసెంబరునెలలో ప్రారంభం కానున్న సెలక్షన్ పరీక్షలను రద్దు చేయవలసిందని గత గురువారం నుండి సమ్మె చేస్తున్న నేషనల్ కాలేజీ విద్యార్థులపై, నేటి ఉదయం ప్రిన్సిపాలు గదిముందర ప్రదర్శనలు జరిపారని పోలీసులు లాఠీచార్జీ చేశారు.

లాఠీచార్జీ జరిగిన తరువాత కూడా విద్యార్థులు కదలిపోకుండా, తమ కోరికలు మన్నించబడే వరకు కాలేజీ ఆవరణ దాటిపోమని భీష్మించుకు కూర్చున్నారు. అంత పోలీసులు ఆ విద్యార్థు లందరిని బలాత్కారంగా లారీలలోవేసి కంటో న్మెంటు పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళారు.

ఏలూరులో బియ్యం కరువు

కార్మికవర్గాల తహతహ

ఏలూరు, నవంబర్ 28—

కొన్నాళ్ళ నుంచి ఈ పూరిలో బియ్యం దొరకక పేదలు—ముఖ్యంగా కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు.

సరుకులేదని వర్తకులు చెబుతున్నట్లు తెలుస్తుంది.

ఇటీవల ప్రభుత్వం ధాన్యం ధరలను ఎక్కువ చెయ్యడంవల్ల నే ఈ పరిస్థితి ఏర్పడ్డట్లు కొందరు భావిస్తున్నారు. పెద్ద ధరలు పెరిగిన తర్వాత వర్తకులు సరుకును దాచిపుంచుకొని ధరలు ఇంకా పెరుగుతవని ఆశతో ఎదురు చూస్తున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు 400 రూపాయలు పెట్టి బియ్యాన్ని ఖరీదుచేసి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ద్వారా గతరాత్రి కార్మికులకు అమ్మించారు.

డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్

బీరూట్‌నుంచి కలకత్తాకు ఆగమనం

కలకత్తా, నవంబర్ 28—

బీరూట్‌లో జరిగిన ప్రపంచ విజ్ఞాన సమితి తృతీయ సమావేశంలో ఇండియా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ గారు నేడు విమానంలో కలకత్తాకు తిరిగివచ్చారు. ఈయన ఇక్కడనుంచి నవంబర్ 30 వ తేదీన బయలుదేరి మద్రాసువెళ్లి అక్కడనుంచి డిసెంబర్ 3 వ తేదీని ఉత్కళ విశ్వ విద్యాలయ పట్ట ప్రదానోత్సవంలో స్నాతకోపన్యాస మిచ్చే నిమిత్తం కటక్ వెడతారు. ఆసిమ్మట ఈయన ఢిల్లీలో యూనివర్సిటీ కమిషన్ అధ్యక్షులుగా పనిచేస్తారు.

1వ పేజీ తరువాయి

మైన దేశం ఇండియా మాత్రమే.

"ఇప్పుడుకూడా రెండవ శ్రేణికి చెందిన అగ్రరాజ్యంగ ఇండియాను పరిగణించవచ్చు నానికి ఎన్ని లోపాలు వున్నప్పటికీ, సకల ప్రపంచాన్ని ఆశ్చర్య చకితం చేయగల శక్తిని అది ప్రదర్శించింది.

ఇండియానుంచి బ్రిటిష్ ప్రభుత్వం వైదొలగ గానే అది రక్తనవంతులలో మునిగిపోగలదని బ్రిటిష్ ఇంపీరియలిస్టులు చెప్పిన జోస్యాలన్నింటిని అది అపహసించగలిగింది. ఆసియా ఖండానికంతటికీ నైతికంగా తమదేశం నాయకత్వం వహించుచున్నదని, ఆన్నిరంగాలలో ఆసియా రాజ్యా లన్నింటికి నాయకత్వం వహించ నున్నదని ఇండియన్ నాయకులు విశ్వసిస్తున్నారు.

"ఇంగ్లండు సింహాసనంతో, ఎలాంటి సంబంధం వుండరాదని ఇండియా నిశ్చయించగా వచ్చుపటవచ్చు. ఇట్టి సంబంధాలను త్రెంచి వేసుకోదానికి తన జీవిత పర్యంతం గాంధీ మహాత్ముడు కృషిచేశారు. ఇందునిమిత్తమే వేలాది భారతీయులు జైళ్ళలో నివసించారు. మరణించారుకూడా."

ఆంధ్రప్రభ

ఆంధ్ర ప్రజల అభిమాన దినపత్రిక

1949 నవంబర్ 30, మంగళవారం

రాజాజీ సూచన

గవర్నర్—జనరల్‌గా తన జీతభత్యాల కింద నెలకు 20,000 రూపాయలకు పైగా వెచ్చించటం తనకు బాధాకరంగా నున్నదని, ఈ వ్యయాన్ని తగ్గించవలసిందని శ్రీ రాజగోపాలాచారిగారు ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి లేఖ వ్రాసినట్టుగా తెలుస్తున్నది.

నిజానికి ఈ పని ఏనాడో జరిగి వుండవలసింది.

దేశం స్థితిగతులకు గమనించకుండా బ్రిటిష్‌వారు ఏ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో తెలపడానికి గవర్నర్—జనరల్ జీతాన్ని ఇదివరలో మనం తార్కాణంగా పేర్కొనడం తరచు సంభవిస్తుండేది.

ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించడానికి పూర్వం గాంధీజీ నాటి వైస్రాయి లార్డ్ ఇర్విన్‌పేర ఒక లేఖ వ్రాస్తూ, బ్రిటిష్ రాజుకంటె, బ్రిటిష్ ప్రధాని కంటె—అమెరికా ప్రెసిడెంట్‌కంటె—ఒక్క మాటలో—ప్రపంచంలోని ప్రతి ప్రభుత్వాధికారి కంటె ఇండియా వైస్రాయికి అధికవేతన మివ్వబడుతున్నదని పేర్కొన్నాడు.

స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత కూడా ఈ విపరీత వేతనంలో తగ్గింపు జరగక పోవడం అందరికీ విపరీతంగా తోచింది.

రాజాజీ ఇకనైనా ఈ వైపరీత్యాన్ని తొలగింప జేయడానికి స్వయంగా పూనుకొనడం ముదావహం.

రాజ్యాంగ పరిషత్తు

కోరం తగినంతగా లేనందున 15 నిమిషాలు సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 29—

యూనియన్ రాజ్యాంగపరిషత్తు నేటి ఉదయం సమావేశమైనప్పుడు, నవభారత రాజ్యాంగ విధానం ముసాయిదాపై తిరిగి చర్చ సాగించడానికి తగినంతగా కోరంలేకపోయినందున సభ పేనువిమిషాలు సమావేశాన్ని వాయిదా వేయవలసివచ్చింది.

సమావేశం కొన్ని నిమిషాలు సాగినమీదట పండిట్ హృదయనాథ్ కుంజ్రూలేచి సభలో కోరం సరిపోయినప్పటికీ సభ ఇంత పలచగా పున్నప్పుడు రాజ్యాంగ విధానాన్నిగురించి చర్చించడం వలన ప్రయోజనం లేదన్నారు.

అంతట ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సి. ముఖర్జీ "బెల్" వాయించవలసిందని ఆజ్ఞాపించారు. అప్పటికి సభ్యులెవరూ సభామందిరంలోనికి రానందున ఆయన సభను 15 నిమిషాలసేపు వాయిదా వేయవలసి వచ్చింది.

శ్రీ ముఖర్జీ ఇంతకు పూర్వం ప్రసంగిస్తూ, రేపటినుంచి రాజ్యాంగ పరిషత్తు ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.30 గంటలవరకూ. అనగా నాలుగంటలసేపు సభలు సాగిస్తుందని ప్రకటించారు.

రోజూ సభలు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమై అయిదుగంటలసేపు జరపడానికి సభవారు ఒక విధంగా ఒప్పుకున్నా, ఈ సందర్భంలో సభ్యులు సభాపతు వారికి గల ఇబ్బందులను తనకు తెలియజేసినట్లు ఉపాధ్యక్షుడు సూచించారు.

రాజ్యాంగపరిషత్తు సమావేశాలు డిసెంబర్ 18 వ తేదీవరకు సాగి, ఆటుపైన 15 రోజులు వాయిదాపడి తిరిగి డిసెంబర్ 27 వ తేదీనుంచి సాగుతాయని శ్రీ ముఖర్జీ ప్రకటించారు.

"లా" అనే పదం నిర్వచనం

న్యూఢిల్లీ, నవంబర్ 29—

రాజ్యాంగపరిషత్తు తిరిగి సమావేశమైనప్పుడు డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగవిధానం ముసాయిదాలో ఎనిమిదవసూత్రంలో "లా" అనే పదానికి గల నిర్వచనాన్ని స్పష్టపరచటం నిమిత్తం కొన్ని మాటలు మార్చుతూ ఒక సవరణను ప్రతిపాదించారు. "లా" అనగా ఇండియాలో, లేక దానిలో ఒకభాగంలో అమలులోవున్న ఒక ఆర్డినెన్సు, ఉపనిబంధన, నిబంధన ప్రకటన, సాంప్రదాయంగా భావించాలనే ఈ సవరణ ఉద్దేశం. సభవారు ఈ సవరణను తొసిపేసి అసలు సూత్రాన్నే ఆమోదించారు.

శ్రీ ఎల్. మిశ్రా వయోజనులకు వోటింగు హక్కుల ప్రాతిపదికపై. ఒక సూత్రాన్ని ప్రతిపాదించారు. కాని, ఎన్నికలలో పరోక్షంగా గ్రామ పంచాయతుల ద్వారా జరగాలని ఆయన అన్నారు.

గ్రామ పంచాయతులేక కొన్ని గ్రామాలు చేరి ప్రాథమిక సభ్యులను ఎంచుకోవాలనీ, ఆ ప్రాథమిక సభ్యులు యూనియన్ పార్లమెంటుకు, అసెంబ్లీకి ప్రతినిధులను ఎన్నుకోవాలని శ్రీ మిశ్రా సూచించారు. ఎన్నికలకు అయే వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలని ఆయన సూచించారు.

శ్రీ అలగిరిస్వామిగారు ఈ సవరణను ప్రతిఘటిస్తూ ఇట్టిసవరణ ప్రతిపాదనకు ఇది సమయం కాదన్నారు. ఈ సవరణ వయోజనుల వోటింగ్ హక్కులకు, ఎన్నికల నిబంధనలకు సంబంధించినది గనుక దీనిని గురించి చర్చించడానికి ఇది సమయం కాదని ఆయనఅన్నారు. ఎన్నికల వ్యయాన్ని ప్రభుత్వమే భరిస్తే ప్రతి వోటరు ఎన్నికలకు పోటీచేయడం జరుగుతుందని అందువలన నష్టపడేది ప్రభుత్వమే అని ఆయన అన్నారు.

అంతట ఆ సవరణ వీగిపోయింది.

సర్వ సమత్వం

తరవాత సభవారు కొద్ది సవరణలతో సర్వ సమత్వం గురించిన ప్రాథమిక సూత్రాలను ఆమోదించారు. ఈ సూత్రాల ప్రకారం ప్రజలలో జాతి, మత, కుల, వర్గ, లింగ, భేదాలనుగాని, జన్మ స్థానాన్ని పురస్కరించుకుని ఎవ్వరి విషయంలోను ప్రభుత్వం విచక్షణలను చూపకూడదు.

పై కారణాలను పురస్కరించుకుని ప్రజలలో ఎవ్వరికి (1) దుకాణాలకు, హోటళ్ళకు, వినోద స్థలాలకు వెళ్ళడం విషయంలోగాని. (స్నానశాలలు,) బావులు, చెరువులు, ప్రభుత్వ నిధులనుండి నిర్మించబడిన నూతులు, తటాకాలు, స్నానాలరేవులు, రోడ్లు, వినోద స్థలాల ఉపయోగం విషయంలోగాని ఎట్టి అనర్హతలు, నిర్బంధాలు, షరతులు వుండకూడదు.

స్త్రీలు, పిల్లల విషయంలో ప్రత్యేక సౌకర్యాలను ప్రభుత్వం చేయదలచినప్పుడు, అందుకు ఈ సూత్రం లోని అంశాలేవీ అడ్డిరావు.

ఈ సూత్రంలో "జన్మ స్థలం" అనే పదాన్ని చేర్చాలని మిస్టర్ అజురొంఖూషు ప్రవేశపెట్టిన సవరణను డాక్టర్ అంబేద్కర్ ఆమోదించారు.

ప్రజలు ఉపయోగించే బహిరంగ స్థలాల నిర్వచనాన్ని విశదపరచడానికి శ్రీ కె. టి. షా ప్రవేశపెట్టిన సవరణను సభవారు త్రోసివేశారు.

బ్రిటన్‌లో 1950 లో సాధారణ ఎన్నికలు

బ్రిటిష్ లేబర్‌పార్టీ సన్నాహం

లండన్, నవంబర్ 28—

1950 జూన్‌లో బ్రిటన్ అంతటా జరగగల సాధారణ ఎన్నికల సందర్భంలో నేమి వచ్చే వసంత కాలంలో జరగగల స్థానిక ప్రభుత్వపు ఎన్నికలలోనేమి లేబరుపార్టీ తరపున ప్రబలమైన ప్రచారం సాగించే నిమిత్తం బ్రిటిష్ లేబర్ పార్టీ జాతీయ కార్యవర్గం అప్పుడే సర్వ సన్నాహాలను ప్రారంభించిందని వేదిక్కడ తెలుస్తున్నది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సాధించిన అభివృద్ధి

విజయనగరంలో డాక్టర్ రెడ్డిగారి అభిభాషణ

విజయనగరం, నవంబర్ 29—

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు విజయనగరం మహారాజావారి కళాశాలలో జరిగిన విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో క్రొత్త పాఠ్య విషయాలలో శిక్షణ నివ్వడానికి తాను కొన్ని నూతన ప్రణాళికలను తయారుచేశానని అన్నారు. గృహనిర్వహణ శాస్త్రంలో పేసర్లు తరగతికి శిక్షణ గరిపే ఒక కళాశాలను స్థాపించడానికి తాను ఆలోచిస్తున్నానని సి. ఆర్. రెడ్డిగారు అన్నారు.

డాక్టర్ రెడ్డిగారు విన్న ఈ కళాశాలను సందర్శించడానికి వచ్చినప్పుడు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. యల్. నారాయణగారు కళాశాల నంతా చూపించారు. కళాశాలయూనియన్ తరఫున డాక్టర్ రెడ్డిగారికి దంతపుపెట్టెలో పెట్టి ఒక సన్మాన పత్రం సమర్పించబడింది.

ఈ సన్మాన పత్రానికి జవాబు చెబుతూ, వైజ్ఞానిక పరిశోధనలో ఆంధ్ర విశ్వవిద్యాలయం విశిష్టత ఐని, అనేకమంది ప్రతిభాశాలురు ఇప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంతో ఉత్సాహపూరితంగా కృషి చేస్తున్నారని వివరిస్తూ డాక్టర్ రామలింగారెడ్డిగారు వారి కృషిని ఉగ్గడించారు.

డాక్టర్ రెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు:

"స్వాతంత్ర్యం రావడంతోనే కేంద్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలపట్ల ఎంతో సానుభూతిని, గౌరవాన్ని చూపుతున్నది. అందువల్ల అవి కేవలం ప్రాంతీయ సంస్థలుగామాత్రమే కాకుండా అఖిలభారత వైజ్ఞానిక పరిశోధక కేంద్రాలుగా పరిణమించినవి."

ఆంధ్ర విశ్వవిద్యాలయాలలో జరుగుతున్న పరిశోధన వివరాలను పరిశీలించడంకోసం కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల సంఘాన్ని పంపించింది. కేంద్రప్రభుత్వం ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఏటేటా కొంత విరాళమిస్తున్నది ముందుముందు కూడా కేంద్ర ప్రభుత్వం ఇదే ఆదరాన్నే ఆంధ్ర విశ్వవిద్యాలయంపట్ల ప్రదర్శించగలదని ఆశిస్తున్నాను.

శ్రీ కె. ఎమ్. మున్షీ

న్యూఢిల్లీ, నవంబర్ 29—

గుజరాతీ సాహిత్యపరిషత్తుకు శ్రీ కె. ఎమ్. మున్షీ తిరిగి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. పరిషత్తు వార్షికసమావేశం త్వరలోనే జునాగఢ్‌లో జరుగుతుందట.

రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం

శ్రీ మనుసుబేదార్ హెచ్చరిక

బొంబాయి, నవంబర్ 28—

ఇండియాలో నానాటికి విషమిస్తున్న ఇన్‌ఫ్లేషన్ ప్రమాదాల నివారణకు ఇండియా ప్రభుత్వం అమలు పరుస్తున్న విధానాలవలన ఫలితం లేకపోగా రాష్ట్రాలవ్యయం నానాటికి పెరిగిపోతూ దేశ ఆర్థిక పరిస్థితి విపరీత విపత్కర పరిస్థితికి వస్తున్నదని శ్రీ మనుసుబేదార్ బొంబాయిలో నిప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త నేడు ఒక ప్రకటన చేశారు.

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని మించి వ్యయం చేస్తున్నవని, ఇండియన్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాలన్నీ ఇప్పటికి దాదాపు 250 కోట్ల రూపాయలు వ్యయం చేసినవని, కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు దాదాపు 30 కోట్ల రూపాయల గ్రాంటులు ఇచ్చిరా, నూతనంగా కెందురకాల పన్నులు విధించాలని ఢిల్లీ ఆలోచిస్తున్నా, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరికొన్ని పన్నులు ప్రజల వద్ద వసూలుచేయాలని ప్రయత్నిస్తున్నవని విమర్శించారు.

వచ్చే అయిదుసంవత్సరాలలోనూ రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ ప్రతిపాదనలప్రకారం ఇండియా మొత్తంమీద 400 కోట్ల రూపాయల వరకు వ్యయంకాగల అవకాశంవున్నదని కేంద్ర వ్యయం నానాటికి హెచ్చుతున్న సందర్భంలో ఇంత మొత్తాన్ని వ్యయం చేయడం ప్రజలకు నష్టదాయకమనికూడా అన్నాడు.

"విదేశీయుల దోపిడీ లాగ, వియంతల పరిపాలనలోనలె, మనదేశంలోని పన్నులవిధానం కూడా నానాటికి కఠిన రూపం దాలుస్తున్నది" అని కూడా విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం తగ్గించడానికి కొన్ని సూచనలు చేస్తూ, రాష్ట్ర శాసనసభలను రద్దుచేయాలని, శాసనాధికారాలు,పన్నుల విధింపు కేంద్ర పార్లమెంటుకు అప్పగింత పెట్టాలని అంటూ, ఆ తీర్మాన కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వేరొక పద్ధతిలో పన్నులు వసూలు చేయడంవలన తీరని నష్టం సంభవిస్తున్నదనికూడా హెచ్చరిక చేశారు.

పరిశ్రమలకు పెట్టుబడి

ప్రొఫెసర్ సి. ఎన్. వకీల్ వివరణ

బొంబాయి, నవంబర్ 28—

ఇండియా పారిశ్రామిక అభివృద్ధికి కావలసిన పెట్టుబడి దేశంలో అధికంగా లభించక పోవడానికి గల నాలుగు కారణాలను బొంబాయి ఆర్థిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ సి. ఎన్. వకీల్ నేడు తెలియజేశారు.

(1) పెట్టుబడిదారుల భయాందోళనలు — ఇండియాలోని విదేశీయులలోను రాజకీయ, ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంవలన నూతన పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి చాలామంది జంకుతున్నారు. ఆర్థిక విధానాన్ని గురించి ప్రభుత్వం ఎన్నిప్రకటనలు చేసినప్పటికీ, కార్యరూపంలో వ్యక్తిగత వ్యాపారానికి ఎంతవరకు అవకాశంవున్నదనే విషయం పెట్టుబడిదారుకు ఇంకా దృఢపడలేదు.

(2) మారిన పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించడానికి కేపిటలిస్టులు విముఖత్వం చూపడం—డివిడెండ్ల విషయంలో ప్రభుత్వం నిర్బంధాలు విధించినా, పెట్టుబడికి తగినలాభం పొందడానికి అవకాశా లున్నప్పటికీ, ప్రభుత్వంతో ఏదో ప్రత్యేక వ్యవహారం చేయాలనే ఉద్దేశ్యంతో ఏదో ప్రత్యేక వ్యవహారాల వ్యాపారాభివృద్ధికి రక్షణ పొందాలని అభిలషించడం జరుగుతున్నది. కనక ప్రభుత్వ రక్షణకు సంబంధించినంతవరకు కల్పితమైన నిబంధనలతో వివరణగా ప్రకటనజరగాలి. ఇంకో గమనార్హమైన సంగతి, కంట్రోలువుపట్ల పెట్టుబడిదారుల దృక్పథం, ఇందువల్లనే వస్త్రాల కంట్రోలును అమలు పరచడానికి ప్రభుత్వం విపరీతమైన ప్రయత్నాలు చేయవలసి వస్తున్నది.

(3) ఆదాయపు ఎగవేత విచారణ సంఘం నియామకంతో బయలుదేరిన కలవరపాటు—ఏదోతప్పుచేసినవారి విషయంలో ఈ కలవరపాటు న్యాయమే. అయితే ఇలాంటివారు చాలామంది వున్నారు. గనక దీని ఫలితంగా మార్కెట్ పరిస్థితిలో తీవ్ర పరిణామాలు చెందగలవు గనక, వీటిని గురించి సత్వరపరిశీలన, బడంబడిక, తీర్పు ఏ మాత్రం ఆలస్యంకాకుండా జరగడం అవసరం.

(4) కొన్ని వర్గాలకు చెందిన పెట్టుబడిదారులు రద్దు కావడం—మార్కెట్‌లో విపరీతంగా పెట్టుబడులు పెట్టడానికి సర్వదా సిద్ధంగావుండే సంస్థానాధీశ్వరుల దగ్గర ఇదివరకువలె ధనం విరివిగా లేకపోవడం, ఇన్‌ఫ్లేషన్ తో మధ్య తరగతి ప్రజలు నానా చిక్కులలోను కావడంతో పూర్వపు పెట్టుబడులను నేటి అవసరాలకు హెచ్చిస్తూ, నూతనంగా పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా లేకపోవడం జరిగింది.

(ఎ. పి. ఐ)

హైదరాబాద్‌లో ఉర్దూకు స్వస్తి

ప్రాంతీయ భాషలలో అర్జీలు పెట్టుకోడానికి అవకాశం

హైదరాబాద్, నవంబర్ 28—

ప్రజలు ఇంగ్లీషులోగాని లేదా ప్రాంతీయ భాషలలోగాని ప్రభుత్వానికి పంపుకొన్న అర్జీలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు స్వీకరించి, తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వోద్యోగులకు హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారి ఒక సర్క్యులర్ పంపారు.

సంస్థానం రాజభాష ఉర్దూయే అయినప్పటికీ, ప్రాంతీయ భాషలలో అర్జీలు పెట్టుకొనకుండా ఆ అర్జీలు ఎక్కువ కావడానికి ప్రోత్సాహమివ్వలేకపోతూ ఈ సర్క్యులర్‌లో వున్నది.

ఇంతవరకు ఉర్దూలో లేని అర్జీలను ప్రభుత్వోద్యోగులు తిప్పికొడుతూ వుండేవారు.

కార్మికలోక సమస్యలపై ప్రధాని నెహ్రూకు నివేదిక: శ్రీ జయప్రకాశ్ ప్రకటన

బొంబాయి, నవంబర్ 28—

కార్మిక నాయకుల సమావేశంలో జరిగిన నిర్ణయాలను గురించి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు త్వరలోనే ఒక నివేదిక అందజేయబడగలదనీ, ఆ నివేదికకు ఆయన యివ్వగల సమాధానాన్నిబట్టి భవిష్య ద్విధానం నిర్ణయించబడగలదనీ సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంత్రం యిక్కడ జరిగిన కార్మికుల సమావేశంలో పేర్కొన్నారు.

కార్మిక నాయకుల సమావేశంలో జరిగిన చర్చల ఫలితంగా కార్మికవర్గం ఇప్పటికంటె ఎక్కువ సుసంఘటితం కావచ్చునని, ఇలా సమైక్యమైన కార్మికవర్గం ఇకమీదట శక్తివంతమై తన అభిప్రాయాలకు చెవి యొగ్గేటట్లు ప్రభుత్వాన్ని ఒత్తిడి చెయ్యగలిగి వుంటుందని కూడా శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంస్థవంటి నూతన కార్మికసంస్థ నొకదానిని నెలకొల్పే విషయమై కార్మికనాయకులు చర్చించారనీ, కలకత్తాలో డిసెంబర్ 24, 25, 26 తేదీలలో జరుగగల మరొక సమావేశంలో ఈ విషయం నిర్ణయించబడగలదని అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరి తెల్పుతున్నారు.

ఇండియా ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా పొసిస్తు విధానాన్ని అనుసరిస్తున్నదని విమర్శిస్తూ శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఇలా అన్నాడు:

"కార్మికుల వాంఛితాలనుగురించి విచారించక పోవడమేకాక, సమ్మె చెయ్యడానికి వారికిగల న్యాయమైన హక్కునుకూడా నిరాకరిస్తూ, స్వతంత్ర భారత జాతీయప్రభుత్వం వారిని అణచివేస్తున్నది. ఇదే సమయంలో క్రొత్త కార్మికసంస్థలను నెలకొల్పించవలసి, ప్రభుత్వం కార్మికోద్యమాన్ని విచ్ఛిన్నంచేస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచీ కార్మికుల పరిస్థితులు ఏ మాత్రం బాగుపడలేదు. బాగుపడిందల్లా ప్రభుత్వోద్యోగులు, బ్లాక్‌మార్కెట్ దార్లు మాత్రమే."

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎన్. ఎమ్. జోషీ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"కార్మికుడు పనిచేసి తన పొట్టపోసుకోవడమే కాక, సంఘ శ్రేయస్సుకుకూడా పుపకరిస్తాడు. అంతేకాని, పెట్టుబడిదార్లు స్వప్రయోజనార్థం కార్మికులను దోచుకొనడంమాత్రం సమర్థనీయం కాదు. పెట్టుబడిదారీ విధానంవల్ల సాంఘికంగా కలుగుతున్న అన్యాయాలను తొలగించాలంటే, పరిశ్రమ లన్నింటినీ జాతీయం చెయ్యడంతప్ప మార్గాంతరం లేదు."

శ్రీ ఆర్. ఎస్. రూయికర్ మాట్లాడుతూ ప్రజాశాంతి రక్షణ చట్టాలు నిజానికి పెట్టుబడిదారులరక్షణ చట్టాలనీ, ఈ చట్టాలను వినియోగించడంలో, ప్రేమ, అహింస మున్నగు ఆదర్శాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు విస్మరిస్తున్నవని వక్కాణించారు.

తీర్మానాలు

దేశాన్ని పీడిస్తున్న ఆర్థిక సమస్య లన్నిటికీ సోషలిస్టు విధానమే పరిష్కారమార్గమని, శ్రీ ఎన్. ఎమ్. జోషీ అధ్యక్షతన రెండు రోజుల పాటు జరిగిన కార్మిక నాయకుల సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఇన్‌ఫ్లేషన్ సమస్యపై చెయ్యబడిన ముఖ్య తీర్మానంలో, అధికోత్పత్తి, న్యాయమైన పంపకం జరగాలనీ,కఠినమైన పన్నులవిధానం అనుసరించబడాలనీ అప్పుడే ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు సాధ్యపడగలదనీ పేర్కొనబడింది.

పారిశ్రామికోత్పత్తి వ్యవసాయోత్పత్తి అధికంగా జరగాలంటే భూమిపై రైతు చెల్లించవలసిన సిస్తులో సగానికి సగం తగ్గించాలనీ, ప్రభుత్వ యాజమాన్యాన ప్రభుత్వపు కంట్రోల్‌కింద క్రొత్త పరిశ్రమలు అభివృద్ధి పరచబడాలనీ, ముందు బ్యాంకులతోను, ప్రధాన పరిశ్రమలతోను ప్రారంభించి, పరిశ్రమ లన్నింటినీ జాతీయం చెయ్యాలనీ తీర్మానంలో పేర్కొనబడింది. ఇండియాలో బ్రిటిష్‌వారికిగల పారిశ్రామిక, వ్యాపారసంస్థలను, స్వాధీనం చేసుకోవాలనికూడా సమావేశం తీర్మానించింది. జీవితావసర వస్తువుల సరఫరా ఓహరిసాహరిగా జరిగేట్లు చెయ్యడానికి, వాటిని తగినంతగా విదేశాలనుంచి దిగుమతి చేసుకోవాలనీ, అయితే, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలను ప్రభుత్వమే పూర్తిగా నిర్వహించాలని ఈ తీర్మానం పేర్కొంటున్నది.

అధికంగా ఉత్పత్తి చెయ్యబడే వస్తువులు సరసమైన ధరలకు ప్రజలకు లభ్యమయ్యేటట్లు చెయ్యడానికి జీవితావసర వస్తువులను నిర్బంధంగా సేకరించాలనీ, ధరల కంట్రోల్‌ను విస్తృతపరచాలనీ, పప్పులు, నూనెలు, పంచదార మున్నగు వస్తువుల రేషనింగ్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని కూడా ఈ తీర్మానం పేర్కొంటున్నది.

కఠినమైన పన్నుల విధానాన్ని అనుసరించాలని వివరిస్తూ ఆదాయాన్నిబట్టి, ఆస్తిపాస్తులను బట్టి ఆదాయపు పన్నును, మరణసుంకాలను విధించాలనీ, వ్యవసాయాదాయంపైకూడా పన్నును విధించాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

జనసామాన్యపు వుపయోగార్థం ప్రభుత్వం గృహనిర్మాణ కార్యక్రమాన్ని తలపెట్టాలనీ, ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు చర్యగాకూడా ఇది వుపకరించగలదనీ, ఇలాచేస్తే అద్దెల రూపంలో ప్రజల ఆదాయంకూడా కొంతవరకు వినియోగం కాగలదనీ వివరించబడింది.

పారిశ్రామిక వివాదాలను పరిష్కరిస్తున్న ప్రస్తుత సంస్థలను రద్దుచేసి, ఉభయపక్షాలు బిక్కరంగా సమాధానపడడానికి, తమ వివాదాలను పరిష్కరించుకోడానికి కృషి చెయ్యగల విచారణ సంఘాలను నియమించాలని సమావేశం మరొక తీర్మానం చేసింది. సంచాయితీ సంఘాల తీర్పులను నిర్బంధ పూర్వకంగా అమలుజరపడానికి, సమ్మెలను చట్టవిరుద్ధం చెయ్యడానికి గాక నిర్మాణం జరగకూడదని ఈ తీర్మానం పేర్కొన్నది.

పారిశ్రామిక రంగంలో ప్రశాంత పరిస్థితులను నెలకొల్పాలని గత సంవత్సరం పారిశ్రామిక సమావేశం చేసిన తీర్మానంప్రకారం కార్మికులు వ్యవహరించడంలేదని విమర్శించే ముందు ఆ తీర్మానంలోని షరతులను ప్రభుత్వం అమలు పరచాలని కూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

వర్క్సు కమిటీల నిర్మాణంలోను, ఉత్పత్తి పరిశీలక సంఘాల నిర్మాణంలోను కార్మికులకు హక్కులేకుండా చెయ్యబడినవనీ, ఈ సంఘాలు స్వతంత్రమైన ట్రేడ్ యూనియన్‌లకు ప్రతిగా పనిచెయ్యడం జరుగుతున్నదని ఈ తీర్మానం వివరించింది.

కరువు భత్యం విషయంలో వేతన నిర్ణాయక సంఘంచేసిన సిఫారసులను అమలుపరచనందుకు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సమావేశం మరొక తీర్మానంచేసింది.

జీవన వ్యయప్రమాణాన్నిబట్టి కరువుభత్యాలిచ్చే సూత్రాన్ని పరిశ్రమంలో పనిచేసేవారికి, ఇతర వృత్తులవారికి కూడా వర్తింపచెయ్యాలనీ, ప్రైవేటు యజమానులు తమ పనివారలకు కరువు భత్య మిచ్చేటప్పుడు ఈ సూత్రాన్ని పాటించాలని ప్రభుత్వం నిర్బంధించాలనీ ఈ తీర్మానం పేర్కొన్నది.

"సాయుధ దళాల తగ్గింపు కూడదు"

ప్రధాన తీర్మానాన్ని గురించి ప్రసంగిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇలా అన్నారు:

"పెట్టుబడిదారీ వ్యవస్థలో ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు సాధ్యపడదని కొందరు సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అంటే, ఆ వ్యవస్థలో ఎల్లప్పుడు ఇన్‌ఫ్లేషన్ వుంటూనేవుంటుందని వారి అభిప్రాయమై వుంటుంది. కాని ఇది పొరపాటు. బ్రిటన్, అమెరికాలవంటి పెట్టుబడిదారీ దేశాలు ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు జరిపిన కృషి ఫలప్రదమైనది. ఇండియా ప్రభుత్వంకూడా సరైన విధానం అనుసరిస్తే, ఇక్కడకూడా ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు సాధ్యమవుతుంది.

"సైనిక వ్యయం తగ్గితేనేగాని, పరిస్థితి చక్కబడదని కొందరు తలపోస్తున్నారు. నాకు ఆహారంవుంటే చాలు, ఇక దేశానికి సాయుధ బలాలు లేకపోయినా ఫర్వాలేదని నే నెన్నడూ చెప్పజాలను. ఆహారాది ముఖ్య పదార్థాలతోపాటు, దేశరక్షణకు అవసరమైన సాయుధబలాలు కూడా వుండితీరవలసిందే. అయితే, బడ్జెట్‌లోని తక్కిన అంశాలకు సైనిక వ్యయం అనుగుణంగా వుండాలి."

సమావేశాన్ని ముగిస్తూ శ్రీ ఎన్. ఎమ్. జోషీ ఇలా అన్నారు:

"ఇన్‌ఫ్లేషన్ తగ్గింపు కృషిలో ప్రభుత్వానికి తోడ్పడుదామనే సంకల్పంతోనే వివిధ సూచనలు చేస్తూ మనమిన్ని తీర్మానాలు చేశాము. ప్రభుత్వంతో సహకరించగలమని మనం స్పష్టపరిచాము. మన సహకారాన్ని ప్రభుత్వం స్వీకరించగలదని ఆశిస్తున్నాము."

"ప్రభుత్వానికి నేను మరొక విషయంకూడా చెప్పదలచుకొన్నాను. ఇన్‌ఫ్లేషన్ తగ్గింపుకు దేశంలో ఎవరైనా కృషిచేస్తే,అది కార్మికవర్గమేనని ప్రభుత్వం గ్రహించడం అవసరం. ఇన్‌ఫ్లేషన్‌పల్ల విశేషంగా నష్టపోతున్నది వారే.

"ఈ సమావేశాన్ని యేర్పాటుచేసినందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను, పెక్కు విషయాలపై ఒడంబడిక కుదిరినందుకు సమావేశానికి హాజరైనవారిని అభినందిస్తున్నాను. వివిధవర్గాలకు చెందిన ట్రేడ్ యూనియన్ కార్యకర్త లందరు సమైక్యం కావాలని నా విజ్ఞప్తి. మనందరం ఏకమైతే మనలక్ష్యం సిద్ధిస్తుంది. దేశ ప్రజలందరి లక్ష్యమే మన లక్ష్యంకూడా."

సూయజ్ కాలువ కంపెనీలో పోప్‌కు గల షేర్లు

అమెరికా ప్రభుత్వానికి అమ్మివేశాడట

లండన్, నవంబర్ 27—

వాటికన్‌లో క్రైస్తవమత పీఠాధిపతి పోప్ సూయజ్‌కాలవ కంపెనీలో తనకుగల 1,000 షేర్లను అమెరికా ప్రభుత్వానికి అమ్మివేశాడని రోమ్‌నుంచి "టాన్" వార్తాసంస్థ విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ షేర్లను 1869 లో మూడవ నెపోలియన్ చక్రవర్తి నాటి పోప్‌కు కానుకగా సమర్పించింది.

మధిరతాలూకా అన్నపురెడ్డిపల్లిలో 20 వ తేదీని గ్రామస్థుల సమ్మతితో తాలూకా కాంగ్రెసునాయకులు మిరో వెంకటరావుగారి ఆధ్వర్యాన హరిజన దేవాలయప్రవేశమహోత్సవం జరిగింది. దాదాపు మూడుమంది హరిజనులు 2,000 మంది సవర్ణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

"సమ్మె తగదు"

రైల్వే పనివారల నేషనల్ ఫెడరేషన్ అధ్యక్షుని ఉద్ఘాటన

"ప్రభుత్వంతో సహకరించడమే మన ప్రస్తుత కర్తవ్యం"

బొంబాయి, నవంబర్ 29—

నేడిక్కడ జరిగిన ఇండియా రైల్వే పనివారల జాతీయ సమాఖ్య (ఇండియన్ నేషనల్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్) సర్వసభ్య సమావేశానికి డాక్టర్ సురేష్‌చంద్ర బెనర్జీ అధ్యక్షత వహిస్తూ, రైల్వేపనివారలు సమ్మెచేసే విషయమై తలపోయ్యడానికి ఇది అదనుకాదని, రైల్వేరవాణాలో కలుగుతున్న ప్రతిబంధకాలను సాధ్యమైనంత త్వరలో తొలగించడమే వారి ప్రస్తుత కర్తవ్యమని ఉద్ఘాటించారు.

సమ్మె చేసే విషయమై బ్యాలట్ తీసికోడానికి సత్వరమే తగు చర్య తీసికోవాలని నాగపూర్‌లో ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ సర్వసభ్య సమావేశం చేసిన నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా అన్నారు:

"రైల్వే పనివారలకు చవుకగా ఆహార ధాన్యాలను సరఫరాచేసే సౌకర్యాలను ఇక ముందు తగ్గించడానికి ప్రభుత్వం నిర్ణయిస్తున్నందుకుఅసమ్మతి తెలిపేనిమిత్తం జనవరి 1వ తేదీని నిరసన దినంగా పరిగణించాలనికూడా ఆలిండియా రైల్వే పనివారలసంఘం నిర్ణయించింది. ధాన్యపు దుకాణాల విచారణసంఘం చేసిన సిఫారసులను గురించి మీరు పర్యాలోచించకుండా నేనే ఏదో ఒక నిర్ణయం చేసివెయ్యడం నా అభిమతంకాదు. కాని, ఆ విచారణ సంఘంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఖండూభాయ్ దేశాయ్ కూడా సభ్యుడు. విజంగా కార్మిక ప్రయోజనాలకు భంగకరమైన పక్షంలో ఆయన ఆ సిఫారసులను ఆమోదించేవారా?

"ఆ విచారణసంఘం చేసిన సిఫారసుల మాట ఎలావున్నా, సమ్మె ప్రసక్తిమాత్రం కూడదు. దేశంలో అన్నీ విపరీత విపత్కర పరిస్థితులు యేర్పడివున్నవి. ఈ తరుణంలో, వస్తువులను ఓహరి సాహరిగా సరఫరా చెయ్యడానికి రైల్వే పనివారలు కృషిచేస్తే, తత్ఫలితంగా ఉత్పత్తి అధికమవుతుంది; ధరలు తగ్గిపోతవి. అందరికీ లభిస్తుంది.

"ఇక మన యిబ్బందుల విషయం ఇప్పుడు ప్రభుత్వం మనది. మనపట్ల మన ప్రభుత్వానికి సానుభూతి లేనటుకోడానికి కారణం కన్పించదు. కార్మికులపట్ల మన ప్రధానికి, ఉపప్రధానికి ఎంత అభిమానమో మనకు తెలుసు. అందువల్ల ప్రత్యక్ష చర్యకు పూనుకోకుండా మన వాంఛితాలను గురించి ప్రభుత్వానికి తెలియజెయ్యటం సముచితం.

"ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ ఒకటివుండగా, తిరిగి ఈ ఫెడరేషన్ను ఏల నెలకొల్పవలసివచ్చిందని కొందరిప్రశ్న. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను నెలకొల్పినప్పుడు కూడా ఈ ప్రశ్నే ఉదయించింది. కార్మికుల శ్రేయస్సును పురస్కరించకుండా కేవలం తమ రాజకీయ ఆశ్యాలను సాధించుకొనే నిమిత్తం, ఆ ఫెడరేషన్‌లోని రాజకీయపక్షాలు కృషిచేస్తూ వచ్చినందువల్లనేమి, కాంగ్రెస్ భావాలకల కార్మికులకు సరైన నాయకత్వం లేకపోవడంవల్లనేమి ఈ ఫెడరేషన్‌ను నెలకొల్పవలసి వచ్చింది. కాని, ఈ ఫెడరేషన్ను ప్రభుత్వం ఇంకవరకు గుర్తించలేదు. శత్రువల్ల అనుకూల వైఖరి, మిత్రులపట్ల ప్రతికూల వైఖరి అవలంబిస్తున్న ప్రభుత్వాన్ని ఏమనాలో తోచడం లేదు. ఈ పొరబాటును ప్రభుత్వం సరిదిద్దుకోగలదని ఆశిస్తున్నాను.

యూరప్ సమైక్యత

పశ్చిమ యూరప్ యూనియన్ చర్చ

పారిస్, నవంబర్ 28—

పశ్చిమ యూరోపియన్ రాజ్యాల యూనియన్‌లోని అయిదు రాజ్యాల ప్రతినిధులు యూరప్ సమైక్యతపై జరిగిన ప్రతిపాదనల సత్వర పరిశీలనకోసం రెండుసార్లు సమావేశమౌతున్నారు.

యూరప్ పార్లమెంటు విషయమై చెయ్యదలచుకున్న ప్రతిపాదనలను ఫ్రాన్సు ఒక మెమోరాండం రూపంలో ఈ సమావేశానికి వారాంతంలో అందజేయవచ్చునట.

యూరోప్ యునైటెడ్ స్టేట్స్ వ్యవస్థా స్థాపనపై ఇంతవరకు బ్రిటన్ ఫ్రాన్సుల మధ్య ఏర్పడ్డ విభేదాలు చాలమటుకు తగ్గిపోయినవని తెలియ వస్తున్నది.

యూరోప్‌కు ఒక మంత్రివర్గాన్ని నిర్మించవలసిన అవశ్యకత ఎంతైనాఉందని బ్రిటిష్ ప్రతినిధి వర్గనాయకుడు డాక్టర్ హ్యూడాల్టన్ నొక్కి వివరించాడు.

ఫ్రాన్సు సూచించిన అసెంబ్లీ స్థాపనలో పుర్తణ ఏర్పడకుండా,మంత్రివర్గం నెలపాలనియ్యడానికే విరోధించబడిందనీ, యూరోపియన్ రాజ్యాల ఆర్థిక సహకారసంఘంవంటి సంస్థల కార్యకలాపాలకు ఎట్ల అభ్యంతరం కలిగింప బోదనికూడా ఆయన అన్నారు.

తాజా వార్తలు

టిన్‌స్టిన్, నవంబర్ 29—

చిన్‌వాంగ్‌టావో రేవు కమ్యూనిస్టులకు ఉపకరించకుండా చేయడంకోసం చైనీస్ ప్రభుత్వ యుద్ధనౌకలు హార్బర్ స్థావరాలపై విరంగులను ప్రయోగించి, నష్టపరిచినవని తెలుస్తునది.

సయాం రాజధానికి మాల్కొం మాక్డొనాల్డ్ ప్రయాణం

ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ హైకమిషనర్

సింగపూర్, నవంబర్ 29—

ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ హైకమిషనర్ జనరల్ మిస్టర్ మాల్కొం మాక్డొనాల్డ్ నేడు సయాంలోని బ్రిటిష్ రాయబారి మిస్టర్ జి. హెచ్. థాంసన్ ను కలుసుకొనడానికి బాంగ్ కాగ్ కు బయలుదేరి వెళ్లారు.

ఆగ్నేయ ఆసియాలోని నాయకులు అందరితోను వ్యక్తిగతంగా పరిచయం కలిగించుకోవడమే ఈ ప్రయాణం అంతర్యమని, వారాంతానికి ఆయన తిరిగి సింగపూర్ వస్తారని తెలుస్తున్నది.

సోవియెట్ రష్యాలో జరుగుతున్న కృషి

అద్భుతానందాలను కలిగించిందని శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 27—

మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ అమెరికా ప్రజలను ఉద్దేశించి పారిస్ నుంచి రేడియోద్వారా ఉపన్యసిస్తూ మాస్కోలో ఇండియా రాయబారి హోదాలో వుంటూ తాను రష్యాలోని విశేషాలను ఎక్కువగా చూడడానికి వండింది కాదని, కాని తాను చూచిన విషయాలుమాత్రం తనకు నిజంగా "అద్భుతానందాలను" కలిగించాయని విశదం చేసింది.

అమెరికన్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ తరఫున మిసెస్ ఎలియనార్ రూజ్ వెల్ట్ ఇంటర్వ్యూ చేయగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా అన్నది:

"రష్యాలో జరుగుతున్న విషయాలను, విశేషాలను తెలుసుకోవడానికి మనకుగల అవకాశాలు చాలా స్వల్పం. అందుచేత రష్యానుగురించి మాట్లాడడం అంత సులువుకాదు. అయితే, రష్యాలో జరుగుతున్న కృషి నాకుఅమిత అద్భుతానందాలను కలగజేసింది.

"ముఖ్యంగా పసిపిల్లల పోషణ విషయంలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధా సక్తులు, పురుషులతో పూర్తిగా సమానమైన హక్కులుగల రష్యన్ మహిళాలోకం అన్నిరంగాలలోను సాగిస్తున్న అద్భుత కృషి నాకు అమితానందం చేకూర్చాయి. ఇండియాలో మా స్త్రీలకుకూడా పురుషులతో సంపూర్ణ సమానత్వాన్ని చేకూర్చడమే మా ఆశయం. గనక రష్యన్ మహిళాలోకం పరిస్థితిని నేను అత్యంతాసక్తితో పరిశీలించాను.

"రష్యాలో స్త్రీలు అన్ని రంగాలలోను పురుషులతో సమానంగా పనిచేస్తారు. ఉదాహరణకు, ...లోని విద్యుచ్ఛక్తి సరఫరా కేంద్ర నిర్వహణాధికారి ఒక రష్యన్ వనిత. అమెరికంటె ఇంకా అనేకరెట్లు ఎక్కువమంది పనిచేస్తున్నారు. ఆమెను చూస్తే ఈ అబల ఇంతటి బ్రహ్మాండమైన కార్యభారాన్ని నిర్వహించగలదా అని సందేహం కలుగుతుంది. కాని, ఆమె కడు సమర్థురాలు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గత 25 సంవత్సరాలలోను భారత నారీమణులు సాధించిన విజయాలను గురించి రూజ్ వెల్ట్ సతికి తెలుపుతూ "స్వతంత్ర ఇండియాలో, అమెరికాలో కంటె కూడా ఎక్కువమంది స్త్రీలు రాజకీయరంగంలో పనిచేస్తున్నారు"అని విశదం చేసింది.

బెర్లిన్: పరిష్కారానికి భద్రతాసంఘాధ్యక్షుడు బ్రాముగ్లియా అంతిమ ప్రయత్నం

బ్లాకేడ్ తొలగింపు, రష్యన్ కరెన్సీ చెలామణీ కొన్నిఘట్టాలలో కొనసాగనగునని సూచన

పారిస్, నవంబర్ 28—

బెర్లిన్ ప్రతిష్టంభన పరిష్కారానికి భద్రతా సంఘాధ్యక్షుడు డాక్టర్ బ్రాముగ్లియా తన తుది ప్రతిపాదనలను బ్రిటన్, అమెరికా, రష్యా, ఫ్రాన్సులకు రేపు అందజేస్తున్నాడు.

బెర్లిన్ లో రష్యనులు విధించిన బ్లాకేడ్ ను కొన్నిఘట్టాలలో తొలగించడానికి, అదేవిధంగా రష్యన్ కరెన్సీవిధానాన్నికూడా కొన్ని ఘట్టాలలోనే ప్రవేశపెట్టడానికి డాక్టర్ బ్రాముగ్లియా తన కొత్త ప్రతిపాదనలలో ప్రయత్నించాడని తెలుస్తున్నది.

ఈ రెండుకూడా ఒకే సమయంలో కొనసాగుతవి.

బెర్లిన్ సమస్య ఇప్పటికీ భద్రతాసంఘంద్వారా పరిష్కారం కాగలదనే తాను విశ్వసిస్తున్నానని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ అన్నాడు.

రష్యనుల కొత్త చర్య

పారిస్, నవంబర్ 27—

తూర్పు జర్మనీలో ఇంచుమించుగా ప్రత్యేక ప్రభుత్వాన్ని స్థాపించడంతో సమానం కాగల చర్యను తీసుకొని జర్మనీలోని సోవియెట్ మిలిటరీ ప్రభుత్వం పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు ఆశ్చర్య విభ్రాంతులను కలిగించింది.

జర్మనీలోని రష్యన్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సొకోలోవస్కీ నేడు చేసిన ప్రకటనను బట్టి రష్యన్ మండలంలోని ఆర్థికసంఘం ఉద్యోగుల సంఖ్య 36 నుంచి 100 కు హెచ్చించబడిందనీ, ఇంతవరకు ఆర్థికసంఘంగా వుంటున్నదానికి ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్య మీయబడిందనీ తెలుస్తున్నది.

ఈ సంఘం ఇటుపైన ఈ ఆర్థిక సంఘం తూర్పు జర్మనీ ఆర్థిక వ్యవస్థను అదుపులోవుంచుకోవడమేగాక, సోవియెట్ మిలిటరీ ప్రభుత్వం ఉత్తరువులకు లోబడి రష్యన్ మండలంలోని అయిదు రాష్ట్రాలనుకూడా పరిపాలిస్తుందని వ్యక్తమౌతున్నది.

'ఇండియా న్యూస్'

లండన్ లో ఇండియా హైకమిషనర్ కార్యాలయం ప్రచురించే వారపత్రిక

లండన్, నవంబర్ 27—

లండన్ లో ఇండియా హైకమిషనర్ కార్యాలయం పబ్లిక్ రిలేషన్సు, శాఖవారు వచ్చే జనవరి నుంచి "ఇండియా న్యూస్" అనేక వారపత్రికను లండన్ లో ముద్రించి ప్రకటించడానికి నిశ్చయించినట్టు తెలుస్తున్నది. ఈ వార్తాపత్రిక వెల రెండు పెన్నీలు.

పారిస్, నవంబర్ 29—

ఎనిమిది వారాలుగా సాగుతున్న గనులకార్మికుల సమ్మె నేడు అధికార పూర్వకంగా ముగిసినదని చెప్పవచ్చు. కార్మికుల ఫెడరేషన్ శనివారం నాడు చేసిన వుత్తరువు ననుసరించి పెక్కుమంది కార్మికులు నేడు పనిలో చేరారు.

జపాన్ మాజీ ప్రధానిపై బ్లాక్ మార్కెట్ నేరారోపణ

అరెస్టుకు వారంటు

టోకియో, నవంబర్ 28—

జాపనీస్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు, మాజీ ప్రధాని డాక్టర్ హిటోషి ఆషీదాను, అతని పార్టీకి చెందిన మరొకయిద్దరు సభ్యులను అరెస్టు చేయడానికి నేరొకవారెంటును జారీచేశారు. షోవాడెంకో ఎరువుల కంపెనీతో లాలూచీపడి బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగించాడని డాక్టర్ ఆషీదాపై నేరం ఆరోపించారు.

ఈ నేరం బయటపడినప్పుడే గత అక్టోబర్ 7 వ తేదీని ఆషీదా ప్రభుత్వం పతనమైంది. జపాన్ ప్రభుత్వ పునర్నిర్మాణ శాఖ బ్యాంకికి చెందిన 270 కోట్ల యన్ లు ఈ బ్లాక్ మార్కెట్ వ్యాపారం సందర్భంలో వ్యయమై పోయినవని తెలుస్తున్నది.

జపాన్ యుద్ధనేరస్థుల శిక్షలపట్ల మాస్కో హర్షం

మాస్కో, నవంబర్ 28—

జాపానును యుద్ధంలోనికిదింపిన జాపనీస్ అగ్రనాయకులు 25 మందిపైన విచారణజరిపి, వారిలో హిదెకి టోజో ప్రభృతులు ఏడుగురికి మరణ దండన విధించడం "జపాన్ యుద్ధనేరస్థులను శిక్షించడంలో ప్రథమ ఘట్టం మాత్రమే"నని సోవియెట్ ప్రభుత్వ పక్షపత్రిక "ఇజ్వెస్తియా" నేడు ప్రకటించింది.

అంతర్జాతీయ సైనికన్యాయస్థానం ఈ విచారణ సందర్భంలో అనవసర "ఔదార్యాన్ని" ప్రదర్శించిందని విమర్శిస్తూ "ఇజ్వెస్తియా" ఈ తీర్పులో దోషాలు వున్నప్పటికీ శిక్షలు ప్రపంచంలో శాశ్వత శాంతి నెలకొనాలని కాంక్షించే వారందరకు సంతృప్తి నొసగగలవని వ్యాఖ్యానించింది.

"ఇజ్వెస్తియా" ఇంకా ఇలా వ్రాసింది:

"తగినంత కారణంలేకుండానే ఈ విచారణను అనవసరంగా రెండున్నర సంవత్సరాలపాటు కొనసాగించడంమాట అలా వుంచినా, న్యాయస్థానాన్ని మానవద్వేష ప్రతీకారేచ్ఛాప్రచారాలకు వినియోగించుకొన్న ముద్దాయిల విషయంలో అంతర్జాతీయ సైనికన్యాయస్థానం తగని ఔదార్యం ప్రదర్శించింది. ఏమైనా, నేరస్థులకు విధించిన శిక్షలు అందరకు సంతృప్తికరంగానే వున్నవని చెప్పవచ్చు.

పూర్వార్ధగోళ పునర్నిర్మాణం

న్యూ సౌత్ వేల్స్ లో ఆసియా, ఆస్ట్రేలియా ఖండాల ప్రతినిధులతో ఆర్థిక మహాసభ ప్రారంభం

లాప్స్టన్ (న్యూ సౌత్ వేల్స్), నవంబర్ 28—

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న ఆసియా, దూర ప్రాచ్యదేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం చతుర్థ సమావేశానికి వివిధదేశాలనుంచి అప్పుడే చాలామంది ప్రతినిధులు వచ్చి, ఇచ్చటి బ్లూ పర్వత శిఖరాలపైగల లాప్స్టన్ హోటేల్ లో బసచేస్తున్నారు.

ఈ సంఘం ఉపాధ్యక్షుడు, ఖర్మీస్ ప్రతినిధి వర్గనాయకుడు మాన్ కిట్ సాటా సావోకెన్ కియో ఇంతకుముందు జరిగిన సమావేశాలలో ప్రాథమిక చర్చలు మాత్రమే జరిగాయని, "ఈ సారి విశిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించగలమని ఆశిస్తున్నా"మని తెలియజేశాడు.

ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక పునరుద్ధరణ కార్యక్రమానికి సంబంధించిన పంచవర్ష ప్రణాళికను అమలుపరచడానికి అవసరమైన ధనం కోసం అంతర్జాతీయ బ్యాంకికి ఇప్పుడు ముఖ్యంగా దరఖాస్తు పెట్టవలసి వున్నదని, అమెరికా, ఇతర అగ్రరాజ్యాలు ఈ సందర్భంలో మిక్కిలి సానుభూతితో తోడ్పడుతున్నవనికూడా ఆయన విశదం చేశాడు.

ఈ సంఘానికి 1948 వ సంవత్సరానికి అధ్యక్షుడైన ఇండియా ఆర్థికశాఖామంత్రి డాక్టర్ జాన్ మత్తయ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించవలసి వున్నదిగాని ఆయన రానందున ఉపాధ్యక్షుడు మిస్టర్ సావో కెన్ కియో అధ్యక్షత వహిస్తారు.

రేపు ఇక్కడ టూకీగాజరిగే మిత్రరాజ్య సమితి పతాక ప్రతిష్ఠాపనోత్సవానికి ఆస్ట్రేలియా గవర్నర్-జనరల్ మిస్టర్ మెక్కెల్ ఆధ్వర్యం వహిస్తారు. ఈ సమావేశానికి ఆస్ట్రేలియా ప్రధాని తరఫున రక్షణ, పునర్నిర్మాణ శాఖల మంత్రి మిస్టర్ జాన్ జె. డెడ్మన్ హాజరౌతారు.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల 13 రాజ్యాల ప్రతినిధులు, అసోసియేట్ సభ్యత్వంగల మరొక అయిదు రాజ్యాల ప్రతినిధులు సమావేశానికి హాజరుకావలసివున్నది.

ఫ్రెంచి, డచ్, కాంబోడియన్ ప్రతినిధివర్గాలు నేటివరకు ఇంకా రాలేదు గాని సమావేశప్రారంభోత్సవానికి ముందుగానే వీరు రాగలరని తెలుస్తున్నది. సోవియెట్ ప్రతినిధివర్గం బయలుదేరడంలో కొంత ఆలస్యమైంది. వీరు మంగళవారం నాటికి ఇక్కడ చేరవలసివున్నది.

ఆసియా, పసిఫిక్ మహాసముద్రతీర ప్రాంత రాజ్యాల ఆర్థిక పునరుద్ధరణకు దోహదంచేసే నిమిత్తం ఈ సంఘాన్ని స్థాపించారు. ఇంతకుముందు సమావేశం గత జూన్ లో ఉటకమండలంలో జరిగింది. ఈ సంఘం బ్రిటిష్ నార్త్ బోర్నియో, బ్రూనై, సారావాక్, బర్మా, లంక, చైనా, ఇండియా, ఇండో-చైనీస్ ఫెడరేషన్, హాంగ్ కాంగ్, మలయన్ ఫెడరేషన్, సింగపూర్, నెదర్లెండ్స్ ఈస్ట్ ఇండీస్, పాకిస్థాన్, ఫిలిప్పీన్ రిపబ్లిక్, సయాం దేశాలకు చెందిన 100 కోట్లమంది ప్రజలకు—అంటే మొత్తం ప్రపంచం జనాభాలో సగంమందికి—ప్రాతినిధ్యం వహిస్తున్నది.

అమెరికా కళాశాలలలో జాతివర్ణ విచక్షణ

జాతీయ సంఘంచే సమస్యా పరిష్కారం వాయిదా

న్యూయార్క్, నవంబర్ 28—

మెసాచుసెట్స్ లోని అమ్ హెర్స్ట్ కళాశాలలో ఇటీవల ఒక నీగ్రో విద్యార్థిని చేర్చుకొనడంతో తిరిగి రేకెత్తిన అమెరికన్ విశ్వవిద్యాలయ కళాశాలలలో జాతిమత విచక్షణ సమస్యను వచ్చేసంవత్సరం పరిష్కరించడానికి వాయిదా వేశారు.

కళాశాలలో ఎవరిని చేర్చుకోవాలి, ఎవరిని చేర్చుకోకూడదు అనే విషయాన్ని నిర్ణయించుకునే అధికారం ఆయా కళాశాలాధికారులకే వదిలిపెట్టాలని తన ఉపసంఘం ప్రతిపాదించిన తీర్మానంపై తన నిశ్చయాన్ని వచ్చే సంవత్సరం ప్రకటించడానికి జాతీయ అంతర్విశ్వ విద్యాలయ సంఘం నిశ్చయించుకొన్నది.

మిత్రరాజ్యసమితిలో లంక సభ్యత్వం

దరఖాస్తు పరిశీలనకు వాయిదా

ఆరు రాజ్యాల దరఖాస్తుల పునఃపరిశీలనకు ఆదేశం

పారిస్, నవంబర్ 27—

మిత్రరాజ్య సమితి సభ్యత్వాన్ని కోరుతూ 12 రాజ్యాలు పెట్టిన దరఖాస్తులలో ఆరింటిని పునఃపరిశీలించవలసినదిగా సమితి రాజకీయ సమస్యల ఉపసంఘం భద్రతాసంఘాన్ని కోరింది. ఆ ఆరు రాజ్యాలు ఇవి: ఇటలీ, ఫిన్లాండ్, పోర్చుగల్, ట్రాన్స్ జోర్డాన్, ఐరెండ్, ఆస్ట్రియా. ఆస్ట్రేలియా ప్రతిపాదించిన లంక దరఖాస్తు విషయం బుధవారంనాటివరకు వాయిదా వేయబడింది.

బ్రిటన్ లోని లంక హైకమిషనర్ సర్ ఆలివర్ గూంటిలేక్, లంక స్వాతంత్ర్య ప్రతిపత్తి విషయంలో సందేహాలు వెలిబుచ్చిన తూర్పు యూరప్ రాజ్యాల ప్రతినిధులకు మధ్య సంభాషణలు జరుగుతూ వుండడమే దీనికి కారణం.

ఇంతకుముందు హాలెండు ప్రతినిధి డాక్టర్ కాప్ సుఫీ మాట్లాడుతూ లంక దరఖాస్తుకు తీరని అపకృతి జరిగిందన్నాడు.

కొన్ని రాజ్యాల సభ్యత్వం విషయంలో బ్రిటన్-అమెరికాల ప్రయత్నాలను నిరోధించడానికై కొనసాగుతున్న కక్షలకు, స్పర్థలకు లంక దరఖాస్తు బలికావడం శోచనీయమన్నాడు.

లంక దరఖాస్తును గురించి పరిశీలించడానికి భద్రతా సంఘంలో రష్యా, యుక్రెయిన్ లు కొంత వ్యవధిని కోరినవేగాని, వ్యతిరేకించ లేదనికూడా పోలెండ్ ప్రతినిధి అన్నాడు.

అతడు ఇంకా ఇలా అన్నాడు:

"లంకకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం లభించడం మా అభిలాష. అయితే అంతర్జాతీయ న్యాయసూత్రం ద్రోహాన్ని సైతం పాటిస్తున్న ఆస్ట్రేలియా తీర్మానాన్ని మేము బలపరచజాలము."

రష్యా ప్రకటన

లంక సభ్యత్వం దరఖాస్తును భద్రతాసంఘం పరిశీలిస్తున్నప్పుడు దానికి ఇంకా సంపూర్ణ స్వాతంత్ర్యం సమకూడలేదనీ, అది ఇంకా బ్రిటిష్ కాలనీయే అనీ సూచించే వార్తలు కొన్ని పత్రికలలో పడినవని, అందుకనే తాము మరి కొంత గడువు కోరినామనీ సోవియెట్ ప్రతినిధి ముఘ్యార్ మాలిక్ అన్నాడు.

"తమ ప్రచారంకోసమే రష్యా వీటో చెయ్యక తీరని పరిస్థితి ఆంగ్లో-అమెరికన్ వర్గాలు తెచ్చిపెట్టినవి. మేము గడువుకోరడంలో అక్రమమేమీ లేదని లంక ప్రతినిధులకు తెలుసునని కూడా ముఘ్యార్ మాలిక్ అన్నాడు.

"బహు దురదృష్టం"

ఈ చర్యను గురించి లంక హైకమిషనర్ సర్ ఆలివర్ గూంటిలేక్ రాయిటర్ విలేఖరితో ప్రసంగిస్తూ, లంక దరఖాస్తును మిగిలిన 11 రాజ్యాలతో కలిపి కాకుండా ప్రత్యేకంగా పరిశీలింపజేయలేకపోయినపక్షంలో లంకకు ముప్పు తప్పదన్నాడు.

లంక స్లావ్ రాజ్యాల కూటమిలోగాని, ఆంగ్లో అమెరికన్ రాజ్యాల కూటమిలోగాని చేరక, ప్రపంచాభ్యున్నతికి తనకు తోచిన సేవనే చెయ్యగోరుతున్నదన్నాడు.

సోవియెట్ ప్రతినిధులతో తాను సాగించిన చర్చలు తృప్తికరంగా వున్నవనీ, ముఘ్యార్ విషిన్ స్కీ సందేహాలను తాను నివృత్తిచేసినట్లే నమ్ముతున్నాననీ ఆయన అన్నాడు.

యూగోస్లావ్, చెక్ ప్రతినిధులనుకూడా కలుసుకొంటున్నాననికూడా సర్ ఆలివర్ గూంటిలేక్ అన్నాడు.

పాలస్తీనా: నెగెవ్ లో యుద్ధ విరమణ పర్యవేక్షణకు ఇజ్రాయల్ సమ్మతి

జెరూసలెంలో శాంతి స్థాపనకు యూదు, అరబ్ ప్రతినిధుల ముఖాముఖీ చర్చలు

టెలవీవ్, నవంబర్ 29—

దక్షిణ పాలస్తీనాలోని నెగెవ్ రంగంలో యుద్ధవిరమణ పర్యవేక్షణవిషయమై మిత్రరాజ్యసమితి చేసిన ప్రతిపాదనల కన్నింటికి ఇజ్రాయల్ ప్రభుత్వం సమ్మతించినదని నేడు ఇక్కడ ఒక యూదుసైనిక ప్రతినిధి అన్నాడు.

జెరూసలెంలో యుద్ధ చర్యలను పూర్తిగా విరమించడం విషయమై యూదు-అరబ్ ప్రతినిధుల ముఖాముఖీ చర్చలు నిన్న ప్రారంభమైనవని హైఫానుంచి ఒక మిత్రరాజ్యసమితి ప్రతినిధి తెలుపుతున్నాడు.

జెరూసలెంలో ఉభయపక్షాలమధ్య సాగుతున్న సంభాషణలు ఆశాజనకంగావున్నవనీ, ఇవి త్వరలోనే ఒక ఒడంబడికగా రూపొందగలవనీ కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

నెగెవ్ రంగంలో ఇటీవల జరిగిన సంఘర్షణల ఫలితంగా ఫాలుజా దగ్గర తమ ప్రధాన సైన్యం నుంచి వేరైపోయిన ఈజిప్షియన్ సైనికులకు సైనిక సరఫరాలుగాక, ఇతర సరఫరాల కాన్వాయిలు తమ శ్రేణులగుండా వెళ్ళడానికి అనుమతిస్తామనీ, అయితే ఆ ఫాలుజా నుంచి వెళ్ళిపోవడానికి మాత్రం అంగీకరించబోమనీ కూడా ఇజ్రాయల్ ప్రభుత్వ ప్రతినిధి అన్నాడు.

ట్రాన్స్ జోర్డాన్ రాజధానీ నగరం అమ్మన్ నుంచి వచ్చిన వార్తలనుబట్టి గత 24 గంటలలోను జెరూసలెంలోని అన్ని రంగాలలోను యూదు సైనికులు ముట్టడులు ప్రారంభించారని ఆ ముట్టడులను అరబ్ లు చెదరగొట్టారని తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి దరఖాస్తు

పారిస్, నవంబర్ 29—

ఇజ్రాయల్ ప్రభుత్వం నేడు మిత్రరాజ్యసమితి సభ్యత్వాన్నికోరుతూ అధికారపూర్వకంగా దరఖాస్తు పంపింది.

సమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వీలీకి ఇజ్రాయల్ ప్రభుత్వం ఒక లేఖ వ్రాస్తూ, తమ దరఖాస్తును భద్రతాసంఘానికి పంపమని కోరింది

ఆంగ్లో-అమెరికన్ విభేదాలు

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ తన విశ్రాంతి ముగించుకొని తిరిగిరాగానే, పాలస్తీనా విషయంలో బ్రిటన్, అమెరికాలమధ్య ఏర్పడిన విభేదాలను గురించి యోచిస్తాడని "సండే డిస్పాచ్" పత్రిక వ్రాస్తున్నది.

ఇజ్రాయల్ ప్రభుత్వం ఒకవేళ రష్యా కూటమిలో చేరేపక్షాన తూర్పు సముద్రాలకు కీలకద్వార మనదగిన నెగెవ్ యూదీయులకు లేకుండా చెయ్యడంవల్ల ప్రమాదం వుండబోదని బ్రిటన్ భావించగా, యూదీయులుకోరిన సహాయమీయడం వల్లనే రష్యాపట్ల అభిమానంగలవారికి వ్యతిరేకంగా యూదు మితవాదులను కూడగట్టుకొనవచ్చునని అమెరికా తలపోస్తున్నదని కూడా ఈ పత్రిక రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

లంకలో భారతీయుల పౌరత్వ సమస్య

ప్రభుత్వం కొత్త ప్రతిబంధకాలను కల్పించిందని మిస్టర్ అజీజ్ విమర్శ

కొలంబో, నవంబర్ 28—

లంకపౌరులపేర్ల పట్టికలో నమోదుచేయించడం మున్నగు చర్యలద్వారా లంకలోని భారతీయ పౌరులకు లంక పౌరులతో సమాన ప్రతిపత్తిని కలిగించగలనని హామీ నివ్వడానికి లంక ప్రధాని మిస్టర్ సేనానాయకే నిరాకరించడంవల్ల లంకలోని భారతీయుల పౌరసత్వాలు తక్కువ తరగతికి చెందినవైపోతున్నవని లంక భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మిస్టర్ ఎ. అజీజ్ ఇండియా లంక ప్రభుత్వాలమధ్య లంకలోని భారతీయుల పౌరసత్వపు బిల్లుపై జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలపై వ్యాఖ్యానిస్తూ నేడు ప్రకటించాడు.

ఈ బిల్లును గురించి కూలంకషంగా చర్చించి ఒక సమగ్రమైన ప్రకటనను చేసేనిమిత్తం లంక భారతీయ కాంగ్రెస్ కార్యవర్గం త్వరలోనే సమావేశమౌతున్నది.

మిస్టర్ అజీజ్ 1940లో ఢిల్లీలో జరిగిన సంప్రతింపులలోగాని, 1941 లో కొలంబోలో జరిగిన సంప్రతింపులలోగాని లంకప్రభుత్వం పేర్కొనక ఒక కొత్త షరతును ఇప్పుడు పేర్కొంటున్నదని స్పష్టం గావిస్తూ ఇలా అన్నాడు:

"లంక ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా వర్తిందగల అర్హత" వుండాలని లంక ప్రభుత్వం ఇప్పుడు పేర్కొంటున్నది. లంకలో స్థిరనివాసాల నేర్పరచుకొని వుంటున్న భారతీయుల నందరను లంక పౌరులుగానే పరిగణించాలి, దీనికి సంబంధించిన షరతులను అమలుపరచడానికి సంబంధించిన కార్యక్రమం ఆచరణ సులభంగా వుండాలని, ఇట్టి భారతీయులకు సంక్రమింపజేసే పౌరత్వం సంపూర్ణమైనదిగా వుండాలని, ఈ మూడు అంశాలను ప్రాతిపదికగా చేసుకొని సంప్రతింపులు జరిగాయి.

"ఇప్పుడీ మూడు ముఖ్యాంశాలను కూడా లంకప్రభుత్వం త్రోసిపుచ్చింది. అది ప్రస్తుతం విధిస్తున్న షరతులప్రకారం ఇప్పటి భారతీయులకు లంక పౌరత్వం సిద్ధించడం కలలోని వార్త. లంకలో భారతీయులు స్థిరనివాసం ఏర్పరచుకొని వుంటున్న కాలపరిమితి వివాహితులకు అవివాహితులకు మధ్య విచక్షణ జీవనోపాధికి వుండవలసిన ఆస్తిపాస్తుల పరిమితి మున్నగు విషయాలను సంబంధించి ప్రభుత్వం విధిస్తున్న షరతులు భారతీయులకు లంకలో పౌరత్వం సిద్ధించడానికి పూర్తిగా ప్రతిబంధకములై నిలుస్తున్నవి."

అమెరికన్ పాదిరీ పాస్ పోర్టు రద్దు

"ప్రపంచ సౌభ్రాతృత్వప్రచార" పర్యటనానికి అంతరాయం

పోర్ట్ సెడ్, నవంబర్ 28—

అట్లాంటా (జార్జియా) నివాసి రెవరెండ్ ఆస్టిన్ బి. జోన్స్ తాను ప్రారంభించిన "ప్రపంచ సౌభ్రాతృత్వ ప్రచార పర్యటనాన్ని" అమెరికా విదేశాంగ కార్యాలయం నిషేధించిందని నేడిక్కడ తెలియజేశాడు.

ప్రపంచ పర్యటనకై తనకు, తనభార్యకు కలిపియిచ్చిన పాస్ పోర్ట్ ను అమెరికా ప్రభుత్వం కారణం తెల్పకుండానే ఉపసంహరించుకొన్నదని, ఈ విషయం తాను న్యూయార్క్ లోని అమెరికన్ పౌరస్వాతంత్ర్య సంఘానికి తెలియజేశాననికూడా ఆయన చెప్పాడు.

రివరెండ్ జోన్స్ గత సంవత్సరం నవంబర్ లో అమెరికానుంచి బయలుదేరి దక్షిణ అమెరికాలోని ఆరు దేశాలలోను, ఫ్రాన్సు, బ్రిటన్, హాలెండ్, స్విట్జర్లెండ్, లగ్జెంబర్గ్, ఇటలీలలోను పర్యటనంచేసి ఈజిప్ట్ చేరాడు.

ప్రపంచ దేశాలలోని పరిస్థితులను పరిశీలించి "ప్రపంచ సౌభ్రాతృత్వం"పై ఒక గ్రంథం రచించదల్చుకున్నానని రివరెండ్ జోన్స్ విశదంచేశాడు.

'మేము ఆయుధాలను విసర్జించబోము'

షిన్వెల్ ప్రకటన

లివర్పూల్, నవంబర్ 28—

బ్రిటిష్ యుద్ధమంత్రి మిస్టర్ ఇమ్మాన్యుయల్ షిన్వెల్ నిన్నరాత్రి ఇక్కడజరిగిన ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు:

"మన రక్షణ సన్నాహాలు విపులంగావుండాలి. మనదేశంలోని కమ్యూనిస్టులను తృప్తిపరచడం కోసం ఆయుధ విసర్జన చెయ్యబోము."

"బ్రిటిష్ ప్రభుత్వంలోని ఏ మంత్రికూడా రష్యాతో యుద్ధం చెయ్యగోరడంలేదు. అలాగే రష్యాకూడా మనతో యుద్ధం అభిలషించడంలేదని నిరూపించే నిదర్శనలు అనేకం వున్నాయి."

సమావేశంలో కొందరు షిన్వెల్ యుద్ధప్రేరేపకుడు, అనీ "మలయానుంచి మన సైనికులను తిరిగి రప్పించండి"అని నినాదాలుచేస్తూ ఉపన్యాసానికి అభ్యంతరాలు కల్పించారు.

రిపబ్లిక్ గా ఐర్లెండు ప్రకటన

డీవెలరా వ్యాఖ్య

ఇస్ట్రానేగల్, నవంబర్ 29—

త్వరలోనే ఐర్లెండ్ ను రిపబ్లిక్ గా ప్రకటించడాన్ని గురించి ప్రధాని మిస్టర్ ఈమన్ డీవెలరా నిన్నరాత్రి వ్యాఖ్యానిస్తూ, ఇందులో కొత్త ఏమీలేదని, 1937 లో ఐర్లెండ్ నూతన రాజ్యాంగ విధానం అమలుజరుపబడినప్పుడే ఐర్లెండ్ రిపబ్లిక్ అయిందని అన్నాడు.

"సైన్యానికి అండగా నిలవండి"

తూర్పు పాకిస్థాన్ లో ప్రధాని లియాకత్ ప్రచారం

కోమిల్లా, నవంబర్ 28—

"పాకిస్థాన్ లోని ప్రతిపౌరుడు ప్రభుత్వానికి అండగానిలబడాలి. పాకిస్థాన్ సైన్యాలకు అండగా 24 గంటలూ పనిచేస్తే మీ మాతృభూమి సురక్షితంగా వుంటుంది. మీ స్వాతంత్ర్యానికి ఎవరూ విచ్ఛిత్తి కలగజేయలేరు" అని పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ మొన్నను ఇక్కడ జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పాడు.

సరిహద్దు సంఘర్షణలను గురించి ప్రస్తావిస్తూ పరస్పర సుహృద్భావంతో ఇలాంటి సంఘర్షణలు లేకుండా చూసుకోవలసివున్నదని అంటూ తూర్పు పాకిస్థాన్ వాస్తవ్యులు, తమ పొరుగునవున్న త్రిపుర సంస్థానంతో ఐకమత్యంగా వుండవలసిందని విజ్ఞప్తిచేశాడు.

మైనారిటీల సమస్యనుగురించి మాట్లాడుతూ మైనారిటీవర్గాలు ప్రభుత్వంతో సహకరించి, పూర్తి భక్తి ప్రపత్తులతో వ్యవహరించాలని, వారి ప్రాణ, ధనాలకు ఏవిధంగా భంగం కలగకుండా ప్రభుత్వం సర్వరక్షణలు కలిగిస్తుందనికూడా చెప్పాడు.

బొంబాయిలో కొన్ని ప్రాంతాలలో బ్లాకౌట్

విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి చెడిన ఫలితంగా

బొంబాయి, నవంబర్ 27—

బొంబాయినగరంలో ఇటీవల తుపానుమూలంగా విద్యుచ్ఛక్తి సరఫరా విధానానికి గట్టిదెబ్బ తగిలిన సందర్భంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి ఇంకా చక్కబడలేదు. అందువలన ప్రస్తుతం పరిమితంగా ఉత్పత్తి కౌతున్న విద్యుచ్ఛక్తి నగరంలో వివిధ ప్రాంతాలకు సర్దుబాటుచేసే ఉద్దేశంతో రోజూ నగరంలో కొన్ని ప్రాంతాలలో బ్లాకౌట్ జరపడానికి అధికారులు నిశ్చయించుకున్నారు. ఈ పద్ధతి ఫలితంగా నిన్న బొంబాయి గవర్నమెంట్ హౌస్ కు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడలేదు. కాని, మిలిటరీ అధికారులు డీసెల్ జెనరేటర్లు సరఫరా చేయగా గవర్నమెంట్ హౌస్ లో కొన్ని విద్యుద్దీపాలను వెలిగించడానికి సాధ్యపడినది.

అరేబియా సముద్రం కోస్తా ప్రాంతాలకు హెచ్చరిక

నవంబర్ 17 వ తేదీ లగాయతు 22 వ తేదీ వరకు తుపాను పరిస్థితిని గురించి అరేబియా సముద్రం కోస్తాలో గల రేవుపట్టణాలకు, విమాన ప్రయాణాలకు వాతావరణ శాఖాధికారులు తెలియజేస్తూనే వున్నారట.

ఎ. ఐ. ఆర్. విజయవాడ కేంద్రం

ఆంధ్రుల స్వంత రేడియో స్టేషన్

ప్రారంభం 1-12-48 ని

ఈ స్టేషను కార్యక్రమాన్ని

G.E.C.

సెట్టులో వినండి

"కాంపాక్ట్" మోడల్ — 6



బి. సి. 4637 వెల రు. 385

ఇతర మోడల్సుకూడా లభిస్తాయి

మీ స్థానిక డీలర్ను అడగండి:

1. ది రేడియో అండ్ ఎలెక్ట్రిక్ సప్లయిస్, విశాఖపట్టణం.
2. మెసర్స్ యునైటెడ్ రేడియో సర్వీసెస్, ఫోర్టు గేట్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.
3. మెసర్స్ యునైటెడ్ రేడియో సర్వీసెస్, (భీమవరం బ్రాంచి), భీమవరం.
4. టెక్నిక్ కంబైన్, గవర్నర్ పేట, బెజవాడ.
5. టెక్నిక్ కంబైన్, అరండేలుపేట, గుంటూరు.
6. కృష్ణా అండ్ కో., ట్రంక్ రోడ్డు, నెల్లూరు.
7. రేడియో హాస్పిటల్, ఇంజనీర్స్ అండ్ డీలర్స్, కడప.
8. హెచ్. ఎస్. అండ్ సన్స్, బెంగుళూరురోడ్డు, బళ్లారి.

లేక, సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

ది వైర్ లెస్ సేల్స్ అండ్ సర్వీస్ కో, పి. బి. నెం. 354, మద్రాసు 2.

(బ్రాంచి: చెర్రీ రోడ్, సేలమ్)

జేమ్స్

కార్ల్ టన్ లిమిటెడ్

సిగరెట్లు, పొగాకుల ధరలు

దిగుమతి సుంకాల హెచ్చింపు కారణంగా ఈ క్రిందిరీతిగా మార్చబడినవి:

సిగరెట్లు:—

కార్ల్టన్స్ స్పెషల్ (మాగ్నమ్స్, స్టాండర్డ్ అండ్ గోల్డ్ టిప్డ్)	.... 50 ధర	రు 3 9 0
కార్ల్టన్స్ స్ట్రెయిట్ వర్జీనియా	.... 50 ధర	.. 2 6 0
.. ..	.... 10 ధర	.. 0 7 6
ఫెల్సియా	.... 50 ధర	.. 2 3 0
..	.... 10 ధర	.. 0 7 0
ఓమీగా	.... 50 ధర	.. 1 9 0
..	.... 10 ధర	.. 0 5 0
డీ లక్స్ టెనార్	.... 50 ధర	.. 1 9 0
..	.... 10 ధర	.. 0 5 0
రెడ్ సీల్ (ప్లెయిన్ లేక కార్క్ టిప్డ్)	.... 50 ధర	.. 1 4 0
.. ..	.... 10 ధర	.. 0 4 0
విక్టోరియన్	.... 10 ధర	.. 0 4 0
నంబర్ టెన్ వర్జీనియా	.... 50 ధర	.. 0 15 0
..	.... 10 ధర	.. 0 3 0

పొగాకులు:—

కార్ల్టన్ మిక్స్చర్	.... 2 ఔన్సుల టిన్ను	.. 2 6 0
కార్ల్టన్ కోర్స్ కట్	.... 2 ఔన్సుల టిన్ను	.. 2 13 0

అమలులో ఉన్నచోట్ల స్థానికపుపన్ను అదనము

సంఘ సంక్షేమం స్త్రీల బాధ్యత

మద్రాసు మహిళలకు భావనగర్ మహారాణి హితవు

మద్రాస్, నవంబర్ 27—

అఖిల భారత మహిళామహాసభ మద్రాసు శాఖ సమావేశం నేటి ఉదయం భావనగర్ మహారాణి అధ్యక్షతను "రాజాజీహాల్"లో జరిగింది.

ప్రార్థనా నంతరం డాక్టర్ శ్రీమతి ముత్తులక్ష్మి రెడ్డి, మహారాణికి, సభ్యురాండ్రకు స్వాగత మొసగినారు. శ్రీమతి సావిత్రిరాజన్ వార్షిక నివేదికను చదివినారు.

భావనగర్ మహారాణి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: ఇండియాకు స్వాతంత్ర్యం లభించిన మీదట, మహిళలు వారి విధులను ఎంతో బాధ్యతతో నిర్వహించవలసివస్తున్నది. సంఘ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనడానికై మహిళా వలంటీర్లు ముందుకువచ్చి ప్రస్తుతం సంఘసంక్షేమం ఒనగూర్చడానికి వున్న సంస్థలు సామర్థ్యంతో పనిచేయడానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తున్నాను."

తరవాత సభ్యురాండ్రు గాంధీజీ మరణం సందర్భంలో ఒక సంతాప తీర్మానాన్ని చేస్తూ, గాంధీ మహాత్ముని సత్య, అహింసా సిద్ధాంతాలపట్ల తమ దృఢ విశ్వాసాన్ని ప్రకటించారు. గాంధీ మహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని మహిళలు చిత్తశుద్ధితో అమలు జరపాలని కూడా సభాతీర్మానం సూచిస్తున్నది. జనాబ్ జిన్నా, మిస్టర్ హార్నిమన్ శ్రీ కె. ఎఫ్. నారిమన్‌ల మరణం సందర్భంలో కూడా సభవారు సానుభూతి తీర్మానం చేశారు. హైదరాబాదు సమస్యను జయప్రదంగా పరిష్కరించినందుకు ఇండియా ప్రభుత్వాన్ని అభినందిస్తూ సభవారు మరొక తీర్మానం చేశారు.

ప్రభుత్వోద్యోగుల విషయంలో స్త్రీలకు పురుషులకు సమానావకాశాలివ్వాలని కేంద్రప్రభుత్వం ప్రకటించినందుకు హర్షిస్తూ, ప్రభుత్వం స్థానిక సంస్థలు ఈ విధానాన్ని అమలు జరపాలనికోరుతు బేగం అమీరుద్దీన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ్యురాండ్రు ఆమోదించారు, అంతటితో సభ్యురాండ్రు ఫలహారాలకై సభ చాలించారు.

ఆంధ్ర మహిళాసభ సమావేశం

అఖిలభారత మహిళా మహాసభ ఆంధ్రశాఖ 19వ సమావేశం డిశంబరు నాలుగు, అయిదు తేదీలలో కాకినాడలో జరుగుతుందని శ్రీమతి వి. పద్మనాభమ్మగారు వ్రాస్తున్నారు.

శ్రీమతి కొండా పార్వతీదేవిగారు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి ఊర్మిళ మెహతా సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు.

జయపూరు కాంగ్రెసుకు దక్షిణాది ప్రేక్షకులు

మద్రాసు, నవంబర్ 29—

జయపూర్ కాంగ్రెస్ మహాసభకు తమిళనాడు, కేరళ ప్రతినిధులలోసహా దాదాపు 980 మంది ప్రేక్షకులు స్పెషల్ రైలులో బయలుదేరు తున్నారని తెలుస్తున్నది. ఈ రైలులోనే ప్రధాని శ్రీ రామస్వామిరెడ్డియార్, శ్రీ కామరాజనాడార్, తిరువాన్కూరు ప్రధాని శ్రీ నారాయణపిళ్లేకూడా వెళతారట.

జయపూర్‌లో "దక్షిణాపథం" (ఆంధ్రనగరి) ప్రత్యేకంగా ఏర్పాటు చేయడానికికూడా ఆలోచన జరుగుతున్నది.

ఆంధ్రరాష్ట్రం: ఏ రాజధానికి తీసిపోదని సర్ రామమూర్తి ఉద్ఘాటన

"కాంగ్రెసు రాష్ట్రాలు ప్రాతిపదికగా పరిహద్దుల నిర్ణయం జరగరాదా?"

చెన్నపురి ప్రత్యేక రాష్ట్రం కాకతప్పదని వివరణ

మచిలీపట్టణం, నవంబర్ 28—

"ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని సత్వరమే ఏర్పరచవలసి వున్నదనడానికి అనేక ఆధారాలున్నవి. అయినా, భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణంవల్ల ఇండియా ప్రజలు ఒకరినొకరు సంబంధం లేకుండా చీలిపోగలరనే మిషతో కొందరు భాషా ప్రయుక్తరాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వున్నారు. ప్రజలు పరస్పరం విడిపోవడానికి అవలంబించే రెండు విధానాలకు మధ్యవున్న తేడాలను సరిగా అర్థం చేసుకోలేక పోవడమే ఈ వాదానికి ఆధారమని నేను భావిస్తున్నాను" అంటూ సర్ కొంతి వెంకటరామమూర్తిగారు నేడు ఇక్కడ 'వైజ్ఞానికుల గోష్ఠి' సంస్థవారి యాజమాన్యాన జరుగుతున్న ఆంధ్రరాష్ట్ర వారోత్సవాలను ప్రారంభిస్తూ ఉపన్యసించారు.

సర్ కొంతి వెంకటరామమూర్తిగారు ఇంకా ఇలా అన్నారు:

"కేవలం విడిపోవాలనే పట్టుదలతో జరిగేవని అనర్థదాయకమైనది. విభజనకు అంగీకరించడం వల్ల, అంతకన్నా ఎక్కువ ప్రమాదకరమైన దానిని వదలించుకోగలిగినవాడు అదే మంచిదని. దీనికి పాకిస్తాన్ మంచి ఉదాహరణ. ఒక్క సంగతి. "ఇతరులతో కలిసిమెలిసి వుండడానికి వీలుగా జరిగే విభజన సిద్ధాంతం సర్వే సర్వత్రా ఆమోదించబడినది. ఇంతకీ ఈ ప్రపంచమంతా సంయోగ వియోగాల నిరంతర ప్రవాహమేకదా!"

సర్ కొంతి వెంకటరామమూర్తిగారు ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధకాలంలో నేను మద్రాసు గవర్నర్ సలహాదారుగా వున్నప్పుడు మద్రాసురాష్ట్రం ఒకే పరిపాలనక్రింద వుండడానికి వీలులేనంతగా పెద్దదైపోయిందని అనుకుంటూ వుండేవాడిని. యుద్ధానికి పూర్వం మద్రాసురాష్ట్రం ఆదాయం 17 కోట్ల రూపాయలు. కాని, యుద్ధం ముగిసేనాటికి రాష్ట్రం ఆదాయం 40 కోట్ల రూపాయలు. మద్రాసురాష్ట్రం జనాభా బొంబాయి రాష్ట్రం జనాభాకు రెండురెట్లు. చెన్నరాష్ట్రం ఉత్తర, దక్షిణాలుగా వెయ్యిమైళ్ళ పర్యంతం వ్యాపించివున్నది. అలాగే వెడల్పు కూడ తగినంత వున్నది.

యుద్ధకాలంలో పరిపాలనావ్యవస్థ ఎంతో విస్తృతి చెందింది. ఆ రోజులలో ఒక జిల్లాలో వున్న స్త్రీ పురుషులు, వృద్ధులందరికి రేషనింగ్ లెక్కల ప్రకారం తిండిచూపించవలసిన బాధ్యత అంతా ఆయా జిల్లా కలెక్టరుకు అప్పగించబడింది. కాని.విశాఖజిల్లా వంటి పెద్దజిల్లాలో ఈ బాధ్యతసంతను ఒకే కలెక్టర్ సక్రమంగా, సమర్థంగా నిర్వహించజాలడు. అందుకనే ఈ జిల్లాను పరిపాలనాసౌకర్యము కొరకు రెండు జిల్లాలుగా విభజించాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. ఆసమయంలో ఏవో కొన్ని జిల్లాలనే కాక, యావత్తు చెన్నరాష్ట్రాన్ని నానాటికి పెరుగుతున్న పరిపాలనా బాధ్యతలను సమర్థంగా నిర్వహించడం కోసం రెండుగా విభజించడం మంచిదని నేను ప్రభుత్వానికి సూచించాను. పాత పరిపాలనా వ్యవస్థ శిథిలమైపోతున్నను, నూతన వ్యవస్థ ఏర్పడుతున్న యీగసంధి మాత్రమే అప్పటి పరిస్థితి అని నేను సూచించాను. యుద్ధం జరుగుతున్నప్పుడు, ఆ తరువాత ఆర్థిక,సాంఘికాభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలు ఎక్కువైపోవడంతో ఆయా ప్రభుత్వ శాఖల అధిపతులు, ఇతర ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి అవకాశం లేకపోయింది.

ఒకే వ్యవసాయశాఖ డైరెక్టర్, ఒకే సర్జన్ జనరల్, ఒకే చీఫ్ ఇంజనీరు, ఎంత సాటివాడైనా, నిర్వహించజాలనంత హెచ్చుగా పని పెరిగిపోయింది. అందువల్ల పరిపాలనా సౌకర్యంకోసం రాష్ట్రాన్ని రెండుగా విభజించడానికి ప్రభుత్వం అంగీకరించింది.

చెన్నరాష్ట్రాన్ని ఉత్తర, దక్షిణాలుగా రెండు భాగాలు చేసి ప్రతిభాగానికి ఒక్కొక్క పరిపాలనా శాఖను ఏర్పరచవలసిందని నేను ఒక ప్రణాళికను సూచించాను.

ఈ ప్రణాళికనంతా అమలు జరపడానికి ఒక ప్రత్యేకోద్యోగిని నియమించడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది కాని. అప్పట్లో అందుకు తగు సమర్థుడు దొరకపోవడంచేత ఇది అమలు జరగలేదు. ఇంతలో 93 వ సెక్షన్ పరిపాలన అంతమైపోయింది. ఈ సూచన మూలపడింది.

భాషాప్రయుక్తరాష్ట్ర విభజనకు తగు సన్నాహాలు జరుగుతున్న ఈ సమయంలో యుద్ధకాలపు అవసరాలకు తగినట్లుగా సూచించబడిన ఈ ప్రణాళిక అంత సముచితముగ వుండజాలదు. చరిత్రాత్మకమైన అనేక సంఘటనలవల్ల ఇండియాలో రాష్ట్రాలు, బ్రిటిష్‌వారిచే ఒకదారి, తెన్ను లేకుండా ఏర్పరచబడినవి. ఇండియాలో వైవిధ్యంలో ఏకత్వ మున్నది.

జాతీయత్వ విభిన్నత ప్రకాశించాలంటే, ఏకత్వాన్ని ఆధారం చేసుకున్న వైవిధ్యానికి దారి నంత అవకాశం వుండాలి. అందుకు భాష, జాతి, నైసర్గిక హేతువులను, బ్రిటిష్ పరిపాలనానాటి దేశచరిత్రనుకాక అంతకు పూర్వపు చరిత్ర ప్రమాణాలనుకూడా పరిశీలించి, ఇండియాను పునర్విభజించాలి. ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచడం నాకు సమ్మతమే. మద్రాసు నగరంలో ప్రస్తుతానికి అనేక లక్షలమంది తమిళులు, తెలుగువారు వున్నారు. ఈ నగరాన్ని ఆంధ్ర రాష్ట్రంలో కాని, తమిళ రాష్ట్రంలో గాని చేర్చిన ఉభయులలో ఎవ్వరో ఒకరికి మనస్తాపం తప్పదు. అందువల్ల జనాభా మార్పుకూడా జరగడం అవసరముకావచ్చు. వివిధ భాషలకు చెందిన అనేకలక్షలమంది ప్రజలు నివసిస్తున్న మద్రాసువంటి నగరాన్ని ఏ వర్గంవారికి ప్రాధాన్యత వుండకుండా, కేంద్రప్రభుత్వం చీఫ్ కమిషనర్ విశిష్టాధిక పరిపాలనలో వుండడంమంచిది.

తమిళ, ఆంధ్రరాష్ట్రముల రెండింటికీ నూతన రాజధానీ నగరములు నిర్మింపబడువరకు మద్రాసు నగరంలో, ఆయా సరిహద్దులలోనే ఈ రెండు ప్రభుత్వాల ప్రధాన కార్యాలయాలను వుంచుకోవచ్చును.

ఇక ప్రత్యేకాంధ్రరాష్ట్రం సరిహద్దులకు సంబంధించినంతవరకు పశ్చిమ, దక్షిణ సరిహద్దులను గురించి తగాదా ఏమీలేదు. ఆంధ్ర, కర్నాటక కాంగ్రెసు సంఘాల సరిహద్దులనుబట్టి పశ్చిమాన మన రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించవచ్చును. అలాగే ఆంధ్ర, తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసు సంఘాల విభజననుబట్టి దక్షిణపు సరిహద్దును నిర్ణయించవచ్చును.

ఇక మద్రాసు నగరానికి సంబంధించినంత వరకు అక్కడ రెండు రాష్ట్ర కాంగ్రెసు సంఘములున్నవి. అందువల్ల మద్రాసును రెండురాష్ట్రాల మధ్య పంచడంకాని, లేక ఇద్దరికీలేకుండా చెయ్యడంకాని సమంజసంకాగలదు. అన్నింటికన్నా ఉత్తర సరిహద్దును నిర్ణయించడమే ఒక క్లిష్ట సమస్య. ఒరిస్సా రాష్ట్రాన్ని ఏర్పాటుచేటప్పుడు జయపూర్ జమీందారీలోనుంచి, గంజాం జిల్లాలోనుంచి కొన్ని భాగాలను తీసి హడావుడిగా, అనాలోచితంగా ఆ రాష్ట్రంలో చేర్చారు. ఒరిస్సా రాష్ట్రానికి తగినంత భూభాగం వుండడం కోసమే ఈ ప్రాంతాలు ఇలా చేర్చబడినవనే వాదాన్ని ఇప్పుడు తిరిగి పరిశీలించవలసి వున్నది. ఒరిస్సా రాష్ట్రంలో ఇప్పుడుకూడా సంస్థానాలనుచేర్చడం వల్ల, చెన్నరాష్ట్రంలో ఉత్తర ప్రాంతాలన్నింటిని నిస్సంకోచంగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రంలో చేర్చవచ్చును.

ఒరిస్సాలోచేరిన గంజాంజిల్లా, విశాఖపట్టణం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఒరిస్సా ప్రభుత్వం తగు శ్రద్ధవహించడంలేదు. ఈ ప్రాంతాలో రహదారులన్నీ ఒరిస్సా రాష్ట్రంలో కంటె, విశాఖపట్టణం జిల్లాకే ఎక్కువ సన్నిహితంగా వుండడమే ఇందుకు కారణం. విశేషించి ఈ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికోసం ఖర్చుపెట్టడానికి ఒరిస్సా ప్రభుత్వం వద్ద చాలినంత డబ్బులేదు. గత పదిసంవత్సరాలలో మద్రాసు ప్రభుత్వం, అరకులోయలో మలేరియా వ్యాధిని అరికట్టడంకోసం కొంత కృషిచేసింది. ఈ కృషి కొంతవరకు సఫలమైందనే చెప్పవచ్చు."

ఆంధ్రరాష్ట్రం ఆర్థికాభివృద్ధిని గురించి ప్రస్తావించి, ప్రత్యేకాంధ్ర రాష్ట్రానికి యుద్ధాత్పూర్వం యావత్తు చెన్నరాష్ట్రానికి వచ్చేఆదాయంకన్నా ఎక్కువగానే వుండగలదని సర్ రామమూర్తిగారు అన్నారు.

ఆర్థికాభివృద్ధికి ప్రత్యేకఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరగడం ఎంతో అవసరమని నొక్కివక్కాణిస్తూ, సర్ రామమూర్తిగారు ఇలా అన్నారు:

"కృష్ణా, గోదావరి, తుంగభద్రా, పెన్నార్ నదుల లోయలుగల ప్రాంతమే ఆంధ్రదేశమని నిర్వచనము ననుసరించి, కోస్తాజిల్లాలు, రాయలసీమజిల్లాలు మాత్రమేకాక,నిర్వచించినయెడల, ఆ హైదరాబాదు సంస్థానంలోని తెలంగాణకూడా ఆంధ్ర రాష్ట్రంలో చేరగలదు. ఈ ప్రాంతంలో నైసర్గికంగావున్న నదీసంపదను అభివృద్ధిచేసి దేశాభివృద్ధికి వినియోగించడంకోసం ఒక కేంద్ర ప్రభుత్వం వుండడం అవసరం.

ఆంధ్రదేశంలో ఇంతవరకు అలక్ష్యం చెయ్యబడిన ప్రాంతాలను ఆర్థికంగా అభివృద్ధి చెయ్యాలంటే ఆంధ్రప్రాంతము లన్నింటిని ఒకచోట చేర్చి, ఒకేప్రభుత్వం పాలనలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రంగా ఏర్పరచడం ఎంతో అవసరమని భావిస్తున్నాను.

ఇక సాంస్కృతికమైన అభివృద్ధికి సంబంధించినంతవరకు ఆంధ్రులకు ఉత్సాహమున్నది; ఉద్రేకమున్నది. ఈ రెండింటిని అదుపుచేసి, నిర్మాణాత్మకమైన కార్యక్రమాల పంక్తికు ఆంధ్రుల దృష్టిని కృషిని మళ్లించాలి. లలిత కళలయందు, సాంఘిక సేవయందు ఆంధ్రులు ఇతరులకు మార్గదర్శకులై కొత్త వెలుగులు చూపగలరు. ఆంధ్రులందరు ఏకప్రభుత్వ పాలనలో ఉండక పోతే, ఆంధ్రులకు సామాజికంగా ఉన్నతి చేకూరదు. అందుకు ఆంధ్రరాష్ట్రం ఎంతో అవసరం.

యావద్భారత దేశంలోని ఇతర రాష్ట్రాలతో, ఇతర దేశాలతో సంబంధబాంధవ్యాలను పెట్టుకోవడంకోసం హిందీ, ఇంగ్లీషు భాషలు ఎంతో అవసరమైనా, రాష్ట్రంలో వ్యవహారాలన్నీ మాత్రం తెలుగుభాషలోనే జరగవలసి వున్నది. మాతృభాషలో సర్వ వ్యవహారాలు జరుగుతూ వుండడంవల్లనే ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా. ఆంధ్రులకు అభ్యున్నతి చేకూరగలదు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిననాడే మాతృభాష వర్ధిల్లగలదు.

ఇండియాలో వివిధ రాష్ట్రాల ఆదాయాలను, జనసంఖ్యలను పరిశీలించగా ప్రత్యేక రాష్ట్రానికి 200 లక్షల జనాభా వుండడం సముచిత మనిపించింది. ఇప్పుడు కొన్ని రాష్ట్రాలలో ఒక కోటి మంది ప్రజలు మాత్రమే వున్నారు.

దాదాపు అయిదుకోట్లమంది ప్రజలు నివసిస్తున్నందున మద్రాసు రాష్ట్రంలో పరిపాలన జరగడం చాలా కష్టంగావున్నది. ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడితే జనసంఖ్య కనీసం 200 లక్షల వరకు వుండగలదు. హైదరాబాదు సమస్య శాశ్వతంగా పరిష్కృతమై తెలంగాణానుకూడా ఆంధ్ర రాష్ట్రానికి చేర్చిననాడు ఆంధ్రరాష్ట్రం జనాభా 280 లక్షలు కాగలదు. ప్రస్తుతంలో మద్రాసు రాష్ట్రానికి తెలంగాణాను చేరిస్తే చెన్నరాష్ట్రం మరింత పెద్దదై పరిశీలన మరింత కష్టతరంకాగలదు. తమిళనాడు జనాభా 250 లక్షలు కాగలదు కేరళ, కర్నాటక రాష్ట్రాలుకూడా తగినంత జనసంఖ్యతో వర్ధిల్లగలవు.

రాష్ట్రం ఆదాయానికి సంబంధించినంతవరకు పది లక్షల జనాభాకు కోటి రూపాయల ఆదాయం రావడం సముచితం. ప్రకృతంలో చెన్నరాష్ట్రం ఆదాయంపలెనే ఆంధ్రరాష్ట్రం ఆదాయంకూడా వుండగలదు. మద్యనిషేధంవల్ల ఇందులో కొంత తగ్గినా అమ్మకాలపన్నుద్వారా ఆ లోటును భర్తీ చేసుకోవచ్చు.

ఆంధ్రదేశంలో ఆహారధాన్యాలు అధికంగా పండుతున్నవి. అలాగే కావలసినంత ప్రత్తి పండుతున్నది. అందువల్ల ఆహారధాన్యాల అవసరానికో, ప్రత్తికో, విదేశాలనుంచి దిగుమతికి ఎక్కువ ధనాన్ని వ్యయం చెయ్యనక్కరలేదు. ఆదాయానికి సంబంధించినంతవరకు ఆంధ్రరాష్ట్రం మిగతా ఏ ఇతర రాష్ట్రాలకు తీసిపోదు.

కమ్యూనిస్టు పార్టీపట్ల ప్రభుత్వ వైఖరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవట

లక్నో, నవంబర్ 28—

కమ్యూనిస్టు పార్టీపట్ల అనుసరించవలసిన విధానం గురించి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

యు. పి. ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేఖరితో మాట్లాడుతూ సమయానికి తగు చర్యతీసికోవడంవల్లపార్టీ కార్యకలాపాలన్నీ విచ్ఛిన్నమైపోయినవనీ, గోరఖ్‌పూర్ లోను, తక్కిన జిల్లాలలోను కమ్యూనిస్టులు రేకెత్తించిన వ్యవసాయక కల్లోలాన్ని అణచివేసినప్పటినుంచీ శాసనోల్లంఘనం జరిగినట్టు వార్త లెక్కడా రాలేదనీ తెలిపారు.

పోలీసు వుద్యోగులు అప్పుడప్పుడు పంపుతూ వుండే నివేదికలలో, కమ్యూనిస్టు కార్యకలాపాలనుగురించి వుదాహరించబడడం లేదనీ, కమ్యూనిస్టు పార్టీని నిషేధించారో, అక్కరలేదో నిర్ణయించుకొనే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకే వదిలి వెయ్యవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి తాము సూచించామనీకూడా ఆయన అన్నాడు.

కమ్యూనిస్టు పార్టీని యు. పి. లో నిషేధించే అవకాశాలు లేనట్టుకూడా ఆయన సూచించాడు.

చెదురువాటుగా జరుగుతున్న ఆర్. ఎస్. ఎస్. సభ్యుల అరెస్టులనుగురించి ప్రస్తావిస్తూ, ఏదో ఒక విధానం ప్రకారం వీరిని అరెస్టు చెయ్యడం జరగలేదనీ, అభ్యంతరకరమైన కార్యకలాపాలలో పాల్గొంటున్నారని వార్తలు చేరడంచేతనే వారు అరెస్టు చెయ్యబడ్డారనీ ఆయన ఉద్ఘాటించాడు.

అస్సాం రాష్ట్రంలో 1949 ఫిబ్రవరి 1 వ తేదీ నుంచి నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం అమలుజరపబడుతుందని గౌహతి వార్త.

"బాపూజీ నగర్"

కొవ్వూరులో రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారిచే శంకుస్థాపన మహోత్సవం

కొవ్వూరు, నవంబర్ 28—

పశ్చిమ గోదావరిజిల్లా కొవ్వూరు గ్రామంలో, స్థానిక సహకారగృహ నిర్మాణసంఘంవారిచే నిర్మించబడ్డ "బాపూజీ నగర్"కు శంకుస్థాపన మహోత్సవం చెయ్యడంనిమిత్తం మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేటి ఉదయం మెయిల్‌లో వచ్చారు. రైల్వేస్టేషన్‌వద్ద శ్రీయుతులు తల్లాప్రగడ వెంకటపలపతిరావు (సహకారగృహనిర్మాణ సంఘాధ్యక్షులు), కోడూరి కృష్ణారావు, దంతులూరి నారాయణరాజు, అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఎ.) అల్లూరి బాపినీడు, వడ్లపట్ల గంగరాజు, ముల్పూరి రంగయ్య, సరసింహదేవర సత్యనారాయణ, పాలకోడేటి గురుమూర్తి, పి. విశ్వనాథఅయ్యర్ (పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్) టి. యస్. వెంకటరత్నం, (పోలీసు డిప్యూటీ సూపరెంటెండెంటు), పి.సుబ్బయ్యచౌదరి (కొవ్వూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్), మాగంటి బాపినీడు (ఎం. ఎల్. ఎ.), గరవను నాయకులు, ఇతర ఆఫీసర్లు, కాంగ్రెసు ప్రచారకులు మంత్రికి స్వాగతమిచ్చారు. ఆ రైలులోనే శ్రీకాకుళం వెడుతూన్న మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారికి కూడా, కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో స్వాగతమివ్వబడింది.

కొవ్వూరు తాలూకా ఆఫీసులో శ్రీ కళా వెంకట్రావుగారు జిల్లా అధికారుల పరిపాలనకు సంబంధించిన విషయాలకు గురించి ఒకగంట సేపు చర్చించారు.

"రాజకీయ బాధితులకు భూములిచ్చే అధికారం ఆయా జిల్లాకలెక్టర్లదా? లేక సలహాసంఘాలదా?" అని "ఆంధ్రప్రభ" విలేఖరి మంత్రిని అడుగగా ఆయన ఈవిధంగా తెలియజేశారు.

"ప్రతి రాజకీయబాధితుడు ఆయా జిల్లాల కలెక్టర్లను కలుసుకోలేడు. కాబట్టి సలహా సంఘాలను నియమించాము. ఈ సలహా సంఘాలు కలెక్టర్లకు ఏ భూమిని ఏ రాజకీయ బాధితునికి యివ్వవచ్చునో, సలహాయిస్తుంది. కలెక్టర్లకు, సలహా సంఘ సభ్యులకు, భూములు యివ్వడంలో అభిప్రాయభేదాలువస్తే, ప్రభుత్వానికి కలెక్టర్ తెలియజేస్తాడు. ఎవరికి ఏ భూమిని యివ్వవలసింది ప్రభుత్వం నిర్ణయించేసి కలెక్టరుకు ఉత్తరువును జారీచేస్తుంది. ప్రభుత్వం ఉత్తరువును అనుసరించి కలెక్టర్ భూములను మంజూరు చేస్తాడు. తుది నిర్ణయం ప్రభుత్వానిదే."

అడవులను నరికించి ఆ భూములను రాజకీయ బాధితుల కిప్పించవలసిందని తాను జిల్లాకలెక్టర్లతో చెప్పినట్టు తెలియజేశారు.

తర్వాత మంత్రి రహదారి బంగాళాలో ప్రముఖ కాంగ్రెసు ప్రచారకులను, అధికారులను కలుసుకొని సుమారు రెండుగంటలసేపు వివిధ విషయాలను గురించి చర్చించారు.

సహకార సంఘసమావేశం "కాంపు"లో జిల్లా కలెక్టర్ శ్రీ పి. విశ్వనాథఅయ్యర్ అధ్యక్షతను జరిగింది.

కొవ్వూరు సహకార గృహనిర్మాణ సంఘాధ్యక్షులు శ్రీ తల్లాప్రగడ వెంకటపలపతిరావుగారు సంఘం చేసిన కృషినితెలియజేస్తూ యిలాఅన్నారు: "తిండి, బట్ట తరువాత ఎక్కువ ప్రాముఖ్యమైన అవసరం వసతి సౌకర్యమే. పౌరుల ఆరోగ్యం చాలావరకు వారు నివసించే ప్రదేశాలనుబట్టి, నిర్మించుకునే యిండ్లతీరునుబట్టి ఉంటుంది.

ఇప్పుడు పల్లెప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. అందుకు పట్టణాలలో జీవన సౌకర్యాలు ఎక్కువగా ఉండడం ఒక కారణం. పట్టణాలలో జనాభా పెరిగిపోవడంచేత యిండ్లు చాలడం లేదు, అందువల్ల ఆరోగ్యం చెడిపోతున్నది. ఇండ్లఅద్దెలు విపరీతంగా పెరిగిపోతున్నవి. ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు.

"ఈ పరిస్థితులలో ప్రజాప్రభుత్వం గృహనిర్మాణ సమస్యను సహకార పద్ధతులమీద పరిష్కరించడం సంతోషదాయకం. ఈ పద్ధతిని అనుసరించి ఈ గ్రామంలో "బాపూజీనగర్"ను నిర్మించ బోతున్నాము.

"ఈ కార్యక్రమానికి సభ్యులు యిచ్చిన వాటాధనంకంటె నాలుగురెట్లు ప్రభుత్వం అప్పు యిచ్చింది. ఈ సంఘంద్వారా ఇండ్లు కట్టించుకొన్నవారు ప్రభుత్వం యిచ్చిన అప్పును 20 సంవత్సరాలలో అనగా 240 వాయిదాలలో తీర్చవచ్చును. గృహనిర్మాణానికి కావలసిన వస్తువులు యినుము, తుక్కు,సిమెంటు మున్నగువాటిని ప్రభుత్వం కంట్రోల్ ధరలకు సప్లయి చేస్తుంది. కొంత ఇదివరకే చేసింది.

"బాపూజీ నగర్" వైశాల్యం 37½ యకరాలు. పార్కు, పాఠశాల, రోడ్లు మొదలగునవిపోను మిగిలిన 27½ యకరాలలో ఏ తరగతి యిండ్లు 6, బి. తరగతి యిండ్లు 38, సి. తరగతి యిండ్లు 93, డి. తరగతి యిండ్లు 18 నిర్మింప బడుతవి. వీటి విలువ వరసగా 15, 10, 5, 3 వేల రూపాయలు. వీటి విస్తీర్ణం వరుసగా 1,500, 1,000, 600, 300 చదరపు గజాలు.

"ప్రభుత్వం 6 వేల రూపాయల విలువగల యిండ్లనే నిర్మించడానికి మొదట ఒప్పుకున్నప్పటికీ, ఈ సంఘం పేదలకుకూడా ఉపయోగపడడం నిమిత్తం 3 వేల రూపాయల విలువగల యిండ్లను నిర్మించడం మంచిదని తరువాత నిర్ణయింపబడింది.

"నిర్మాణానికి "నగర్" అంతటిని ఒకే కంట్రాక్టరుకు అప్పగించడమా, లేక అనేక మంది కంట్రాక్టర్లకు యివ్వడమా అనే విషయం యింకా నిర్ణయింపబడలేదు.

"మన రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారిని ఈ "బాపూజీనగర్"కు శంకుస్థాపన చెయ్యవలసిందని సంఘంతరఫున, డైరెక్టర్ల తరఫున నేను కోరుతున్నాను."

పిమ్మట శ్రీ కళా వెంకట్రావుగారు శంకుస్థాపన మహోత్సవం చేశారు.

ఈ సందర్భంలో ఆయన ఈ విధంగా తెలియజేశారు:

"మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినరోజున వెలిగిన ఆశాజ్యోతి ఈనాడు పూరిగుడిసెలలోను, దేశం మారుమూలలలోను కనబడుతున్నదా? లేదు. కారణం? ప్రజాప్రభుత్వాలు నెలకొన్నా, 8 ఔన్సుల రేషన్ తప్పలేదు. కట్టబట్టలేదు; తిన తిండిలేదు. ఈ కష్టాలు ఏవిధంగా గట్టెక్కుతవి? గాంధీజీ సూచించిన కార్యక్రమాన్ని నిర్వహించి, రామరాజ్యం నెలకొల్పిననాడే మనకు అన్ని విధాలా ముక్తి.

"రామరాజ్యం ఏ విధంగా స్థాపనకాగలదనది తెలియక అనేకమంది తికమకలు పడుతున్నారు. ప్రభుత్వాలను పడగొట్టడానికి, ప్రజలను తప్పుత్రోవకీడ్వడానికి అనేక "ఇజమ్‌లు" బయలుదేరినవి. కాని, ఒక్క ఇజమ్‌లోనే నాకు నమ్మకం. అది "గాంధీజమ్". రామరాజ్యాన్ని స్థాపించడం నిమిత్తమే గాంధీ వారసుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, భారతదేశం ఉక్కుమనిషి అయిన సర్దార్ పటేల్ అంతగా పాటుపడుతున్నారు.

"యంత్రాలకు నేను ప్రత్యేకంగా వ్యతిరేకిని గాను, కాని, మన జనాభాలో సుమారు మూడవ వంతుగావున్న రష్యా వంటదేశ ప్రజానీకము తయారుచేసే యంత్రసామగ్రి ఉత్పత్తిచేసింది. కాని, మనదేశంలో ప్రజలు ఎక్కువ, యంత్రసామగ్రి తక్కువ. అందుచే మనం కుటీర పరిశ్రమలను అభివృద్ధి పరచడమే శ్రేయస్కరం.

"వికేంద్రీకరణ సూత్రాన్ని అన్ని దేశాలవారు ఆమోదించారు. మనకుకూడా వికేంద్రీకరణ విధానమే శరణ్యం.

ఇప్పుడు "ఇన్‌ఫ్లేషన్" దేశం ప్రమాదాన్ని కూడా ఎదుర్కోవలసి వున్నది. మన దేశంలో 1938 లో 219 కోట్ల రూపాయలు చెలామణిలో ఉన్నవి. ఇప్పుడు 1282 కోట్ల రూపాయలు చెలామణిలో ఉన్నవి. అంటే రూపాయి విలువ 6 వంతులు తగ్గింది. రూపాయలు ఎక్కువైనవి. లాభం తక్కువైనదన్నమాట. ఈ ఇన్‌ఫ్లేషన్ తగ్గాలంటే మనం ఉత్పత్తి అధికం చెయ్యవలసి వున్నది.

"ఇప్పుడు మిల్లులు పూర్తిగా పనిచేస్తున్నవని. బట్ట ఉత్పత్తి ఎక్కువైనదని అంటున్నారు. అంటే ఒక్కొక్కరికి 12 గజాల గుడ్డ లభిస్తుందన్నమాట. 45 వేల మిలియన్ల గుడ్డ ఉత్పత్తి అవుతున్నది. మిల్లులను నిర్వహించాలంటే యంత్రాలు కావాలి. కదుర్లు కావాలి. ఒక్కొక్క కదురుకు 3 వేల రూపాయలు కాని, ఒక రాట్నం 3 రూపాయలు. దీనినిబట్టి ఏది మంచిదో మీరే ఆలోచించండి.

"మన మద్రాస్ ప్రభుత్వ ఆదాయం 40 కోట్లు, ఖర్చులుపోను సుమారు 18 కోట్లు మిగులుతుంది. దీనిని ఎంతమందికి, ఎన్ని పనులకు, ఎన్నిసంస్థలకు అప్పు యివ్వగలమో మీరే ఆలోచించండి. మీరు మీ శక్తిమీద ఆధారపడడం నేర్చుకోవాలి.

"ఇతరదేశాలనుంచి అప్పు తీసుకోవాలంటే ఆ సొమ్ముతో మనం నెలకొల్పబోయే సంస్థలవల్ల వచ్చే లాభాలలో మాకు ఎంత వాటాయిస్తారని వారు అడుగుతున్నారు.

"ఈ సంస్థవారు సహకార పద్ధతులమీద ఈ "బాపూజీనగర్" నిర్మిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఇందుకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా సహాయం చెయ్యగలదు.

"నాకు సన్మానపత్రాలు సమర్పించిన కొవ్వూరు తాలూకా కాంగ్రెస్ ప్రచారకులకు, పోలవరం డైట్ కాంగ్రెసు సంస్థవారికి, కొవ్వూరు హిందూ బాలికా పాఠశాలలవారికి కృతజ్ఞతలు."

శ్రీ గిరిశం రామారావుగారి అభివందనాలతో సభ ముగిసింది.

పురప్రముఖులు, కాంగ్రెస్ ప్రచారకులు సుమారు 300 మంది సభలో పాల్గొన్నారు.

వయోజనులకు వోటింగు హక్కులు

ప్రజాస్వామిక లక్ష్య సిద్ధికి అత్యవసరమని శ్రీ మవలంకర్ ఉద్ఘాటన

సూరత్, నవంబర్ 27—

శ్రీ జి. వి. మవలంకర్ (యూనియన్ పార్లమెంటు అధ్యక్షుడు) ఇక్కడ ఆయనకు జరిగిన సన్మాన సభా సందర్భంలో ఉపన్యసిస్తూ వయోజనులకు వోటింగు హక్కులు వుండా లన్న వాదాన్ని బలపరిచారు. ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు:

"మనకు ప్రజాస్వామిక విధానానికే విజయం నిశ్చయం కాబట్టి ప్రజాస్వామిక ఆశయసాధనకు వోటింగు హక్కు ఒక సాధనం.

"వోటింగు హక్కులు ఏ విధంగా వున్నప్పటికీ, మనలో విద్యాధికు లనుకునేవారు కూడా వోటింగు హక్కును బుద్ధికౌశల్యంతో వినియోగించినప్పుడు, మన సాంఘిక వ్యవస్థ సంపూర్ణంగా మార్పు చెంది నప్పుడు తప్ప, మన ప్రభుత్వాలు అభివృద్ధిచెందజాలవు. వయోజనులకు వోటింగు హక్కులు ప్రసాదించినప్పుడు వారిని ప్రజాస్వామిక విధానాన్ని అమలు జరిపే పద్ధతులలో తరిఫీదుచేయడానికి అవకాశం కలుగుతుంది. ఆవిధంగా ప్రజాస్వామిక విధాన లక్ష్యం సిద్ధిస్తుంది.

భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్య విషయంలో రాష్ట్రాల పరిహద్దులను భాషా ప్రాతిపదికపై నిర్ణయిస్తున్నట్లు అధికారులు విస్పష్టంగా ప్రకటించాలి. భాషా ప్రయుక్త రాష్ట్రాలను గురించి రాజ్యాంగ విధానంలో మునాయిదాలోకూడా పేర్కొనాలి. ఈ భాషా ప్రయుక్తరాష్ట్ర నిర్మాణ సమస్యను వాయిదావేస్తే స్పర్థలు పెరగడం, అభ్యున్నతికి అంతరాయాలు ఏర్పడడం సంభవిస్తుంది. రాష్ట్రీయ భాషలలో పాఠశాలలలోని విద్యార్థులకు విద్యాబోధన విషయమై నిశ్చయించు కుంటున్నప్పుడు, భాషా ప్రయుక్తరాష్ట్ర సమస్యను గురించికూడా సాధ్యమైనంత త్వరలో నిర్ణయించుకోడం అత్యవసరం. ఆటుపైన ప్రశాంత వాతావరణంలో సరిహద్దుల సమస్యను గురించి, ఆర్థిక విధానాలను గురించి సమాలోచించుకోవచ్చు.

జాతీయభాష

మన జాతీయభాష అనేది విదేశభాష కాదు; ఒక రాష్ట్రీయభాషా కాదు. ఇది మన దేశంలో హెచ్చుమంది ప్రజలు అర్థం చేసుకోగల భాష. ఇకలిపి విషయంలో చర్చ అనవసరం. ఉరుదూ, దేవనాగరి లిపులను రెండింటిని నేర్చుకుంటే, అది ఉభయవర్గాలను, సమైక్యపరచడానికికూడా తోడ్పడుతుంది."

విపణి వీథి

సవరను రేటు

మద్రాసు, నవంబర్ 29—

	అమ్మకం పన్ను	రు. అ. పై.
సవరం దిల్లరధర		75-10-0
పాలా బంగారం		118- 8-0
మూసా బంగారం		111-12-0
వెండి వందతులాలు		175- 0-0
వెండి తులం		1-12-0

కొబ్బరినూనె

(80 పౌన్లు) గల డబ్బి 1 కి	35-8-0	35- 8-0

ఆముదం

500 పౌన్లు) బాడవ		380- 8-0

వేరుశెనగ గింజలు

(661 పౌనులు) పెపిన్ సరకు కొత్తది బజారు ధర	150-0-0	151- 0-0
వేరుశెనగనూనె బజారు ధర (గ్యారంటీ)	312-0-0	316- 0-0

1948 సర్వధారినామ సంవత్సర కార్తికమాస బహుళ అమావాశ్య మంగళవారం నవంబర్ 30-వ తేదీ

అమావాశ్య రాత్రి 11-38 గంటలవరకు

అనూరాధ నక్షత్రం రాత్రి 2-3 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 6-48 నుంచి 8-20 గంటలవరకు

విజయవాడ రేడియో

బుధవారం, డిశెంబర్ 1

357-1 మీటర్లలో (840 కి. సై) సాయంత్రం 5-30 ఉపక్రమణిక, 5-31 భారత ఉపప్రధాని మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ సందేశం 5-40 మద్రాసు ప్రధాని శ్రీ ఓమందూరు పెదరామస్వామి రెడ్డియార్ ప్రసంగం, 5-50 మద్రాసు గవర్నర్ సందేశం, 5-58 జనగణమన, 6-0 ఇంగ్లీషులో వార్తలు, 6-10 స్థానిక వార్తలు. 6-20 అంజలి, శ్రీమతి అంగులూరి సూర్యకుమారి. 6-30 శ్రీ దాలిపర్తి పిచ్చహరి నాగస్వరం, 7-0 శ్రీ చిత్తూరు నాగయ్య "ఆంధ్రప్రశస్తి", 7-15 తెలుగులో వార్తలు,7-30 ఆంధ్రదేశ జానపదగీతాలు, సమర్పణ: డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు, గాయకులు: కమలాచంద్రబాబు, వింజమూరి సీతాదేవి, వింజమూరి అనసూయాదేవి, ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎం. ఎస్. రామారావు. 7-45 జాతీయ ఐక్యత ప్రసంగం: డాక్టర్ పట్టాభి, 8-0 శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు ఫిడేలు, శ్రీ కోలంక వెంకటరాజు మృదంగం, 8-30 శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యపంతులు గానం, శ్రీ పరిఠే సుబ్బారావు ఫిడేలు, శ్రీ కె. హనుమంతరావు మృదంగం, 9-0 ఇంగ్లీషులో వార్తలు, 9-15 ఫిడేలు, త్రయం-జానపద గీతాలు-నిర్వహణ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు. 9-30 "ఆంధ్ర శ్రీ" యుగయుగముల ఆంధ్ర వైభవమును చిత్రించు చారిత్రక రూపకము. రచన: శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, పాత్రధారులు: ఎన్. వరలక్ష్మి, కమలాచంద్రబాబు, కొమ్మూరి పద్మావతీదేవి, సి. హెచ్. నారాయణరావు, మంటపాల వెంకటేశ్వరరావు. 10-0 కవి సమ్మేళనం, తెలుగుతల్లికి పుష్పాంజలి. ఆంధ్ర కవీశ్వరుల సమావేశం, విశ్వనాథ సత్యనారాయణ, కాటూరి వెంకటేశ్వరరావు, నాయని సుబ్బారావు. వేదుల సత్యనారాయణశాస్త్రి. దేవులపల్లి కృష్ణశాస్త్రి. తుమ్మలపల్లి సీతారామమూర్తి చౌదరి. పుట్టపర్తి నారాయణాచార్యులు. జి. జాషువా శ్రీ. శ్రీ. 11-0 ముగింపు.

మద్రాసు రేడియో

బుధవారం, డిసెంబర్ 1

211 మీటర్లలో ఉదయం 7-30 సి. వి. యజ్ఞనారాయణ్ (వీణ); 8-30 కె. ఆర్. నాగభూషణం రామచంద్రన్ (గాత్రపాట). మధ్యాహ్నం 2-15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం, సాయంత్రం 5-30 దాలిపర్తి పిచ్చిహరి (నాగస్వరం). 6-20 అంజలి: టి. సూర్యకుమారి, 7-15 కుర్షీద్ (రికార్డులు), 8 గంటలకు ద్వారం వెంకటస్వామినాయుడు (ఫిడేలు). 9-40 ఇద్దరిచే వీణా వాయిద్యం.

41.32 మీటర్లలో ఉదయం 7-10 తెలుగులో వార్తలు.

31.28 మీటర్లలో మధ్యాహ్నం 2-5 తెలుగులో వార్తలు.

60.98 మీటర్లలో సాయంత్రం 6.30 దాలిపర్తి పిచ్చిహరి నాగస్వరం, 7-15 తెలుగులో వార్తలు. 7-30 ఆంధ్ర జానపద గేయాలు. 9-30 ఆంధ్రశ్రీ రచన: మల్లంపల్లి సోమశేఖరశర్మ.

జయపూర్‌లో సింధుశరణార్థుల యిక్కట్లు

న్యూ ఢిల్లీ, నవంబర్ 28—

జయపూర్‌లోని సింధు శరణార్థుల ప్రతినిధులు సింధు శరణార్థుల సహాయసంఘం కార్యదర్శి శ్రీ హెచ్. ఎల్. మను సుఖాని నాయకత్వంకింద ఇండియా ప్రభుత్వం శరణార్థుల సముద్ధరణ శాఖా మంత్రి శ్రీ మోహన్‌లాల్ శాక్సేనాను కలుసుకొని, జయపూర్‌లోని సింధుశరణార్థుల కష్టనష్టాలను గురించి ఒక నివేదికను అందజేశారు.

గత జూలై నెలలో ఢిల్లీలో జరిగిన ప్రధానుల సమావేశంలో చేసిన నిర్ణయం ప్రకారం, జయపూర్ సంస్థానం లక్షమంది శరణార్థులకు ఆసరా ఇవ్వడానికి అంగీకరించింది. ఇప్పటికి ఆ సంస్థానంలో 70 000 మంది శరణార్థులున్నారు. వీరిలో 20,000 మందికి వసతులు వున్నవి. మిగిలినవారు ఆ సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో ఆసరాలేకుండా వున్నారు. ప్రజలు కాని ప్రభుత్వం గాని తమకు సహాయం చేయడంలేదని వారు చెబుతున్నారు. తన శక్తికొలది సహాయం చేయగలనని శాక్సేనా వారికి హామీ ఇచ్చాడని తెలుస్తున్నది.

భద్రాచలంతాలూకాలో మంత్రి శ్రీ భక్తవత్సలంగారి పర్యటన

రామపాదసాగర్ ప్రాజెక్టువల్ల నష్టపడేవారికి పరిహారం లభించగలదని-అభయం

భద్రాచలం, నవంబర్ 28.—

మద్రాసు ప్రభుత్వం పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి శ్రీ యం. భక్తవత్సలంగారు 21 వ తేదీన కూనవరం మీదుగా భద్రాచలానికి వచ్చారు. శ్రీయుతులు దువ్వూరు రామలింగారెడ్డి, ఎన్. గోవిందరాజ అయ్యంగార్ (రామపాద సాగర ప్రాజెక్టు ఇంజనీర్), శ్రీ కె. వి. ఏకాంబరం (సూపరింటెండింగ్ ఇంజనీర్), డాక్టర్ కె. ఎల్. రావు (డిజైన్సు ఇంజనీర్), ఆర్. శివసుబ్రహ్మణ్యం (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), వి. కె. రామస్వామి మొదలియార్ మంత్రితో కూడా ఉన్నారు. వీరందరు శ్రీ రామపాదసాగర ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో ముంపువల్ల నష్టంకలిగేవారిని, వారి భూములను స్వయంగా చూడడం నిమిత్తం వచ్చారు.

కూనవరంలో

పోలవరంలో ప్రాజెక్టు నిర్మాణం జరిగే స్థలాన్ని చూచి లాంచిమీద కూనవరం 21 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వచ్చారు. తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కోటగిరి కొండలరావు, భద్రాచలం పట్టణ కాంగ్రెసు అధ్యక్ష, కార్యదర్శులు, కూనవరం ప్రజలు, తాలూకా ఆఫీసర్లు మంత్రికి సుస్వాగతమిచ్చారు. తర్వాత ఏర్పాటుచెయ్యబడ్డ బహిరంగసభకు మంత్రి శ్రీ భక్తవత్సలంగారే అధ్యక్షత వహించారు. మంత్రికి పెక్కు మెమోరాండంలు సమర్పించబడి వాటి వాటికి మంత్రి ఒకటొకటి సమాధానమిచ్చారు. కూనవరంనుంచి ప్రత్యేక కార్లమీద మంత్రి పరివారంగా భద్రాచలానికి సాయంత్రం 6 గంటలకు చేరారు. దారిలో కూడా కొన్ని ముంపుస్థలాలను పరిశీలించారు.

భద్రాచలం పౌరులు, అధికారులు మంత్రికి సుస్వాగత మిచ్చారు. ఆయనకు అచ్చటి స్థలములలో పరిచయం చెయ్యబడింది. తదనంతరం బోర్డు హైస్కూలు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైనికవందన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

22 వ తేదీ ఉదయం 8 గంటలకు ఆయన మంత్రి పర్ణశాలగ్రామం వెళ్ళి అచ్చట శ్రీ రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సందర్భంలో ముంపువల్ల నష్టమయ్యే భూములు, గుడి వగైరా చూచి, అచ్చట బహిరంగ సభలో పాల్గొన్నారు. అనేకులు ఆయనకు సమర్పించిన మెమొరాండములు తీసుకున్నారు. వాటికి సమాధానం చెబుతూ "రామపాదసాగర్ ప్రాజెక్టు" వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.

దుమ్ముగూడెంలో

పర్ణశాలనుండి తిరిగివస్తూ మంత్రి దుమ్ముగూడెం గ్రామంలో ఆనకట్ట వగైరాలు చూచి ముంపువల్ల నష్టంచెందే ప్రజలు ఏర్పాటుచేసిన మహాసభకు అధ్యక్షత వహించి, వారు ఇచ్చిన మెమొరాండంను, వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. మెమొరాండంకు సమాధానమిస్తూ ముంపువల్ల భూములు కోల్పోయినవారికి తిరిగి ముంపుక్రింద భూములు ఇవ్వబడుతవనీ, ఇండ్లకు నష్టపరిహార మివ్వబడుతుందనీ ఆయన తెలియజేశారు. ప్రాజెక్టువల్ల కలుగగల లాభాలను వివరించారు. దుమ్ముగూడెం రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ఇచ్చిన మెమొరాండంకు సమాధానంగా ఏజన్సీ రైతులకు వ్యవసాయానికి సౌకర్యాలు కలుగజేసే విషయమై ఆలోచిస్తానన్నారు. అక్కడనుంచి మంత్రి పరివారంగా భద్రాచలానికి వచ్చారు.

సాయంత్రం 4 గంటలకు మంత్రి ఇంజనీర్లతో కలిసి భద్రాచలపట్టణాన్ని పరిశీలించి ముంపువల్ల పట్టణానికిగాని, దేవాలయానికిగాని ఎట్టివిధమైన దెబ్బతగలకుండా సుమారు 2 మైళ్ళ పొడవున గోడకట్టడానికి నిర్ణయించారు. పిమ్మట భద్రాచలం పౌరులు ఏర్పాటుచేసిన తేనీటివిందులో పాల్గొన్నారు.

తరువాత భద్రాచలరాముని ఆలయంలో ప్రవేశించి ముంపుప్రదేశాలను, వాటి నీటిఎత్తును పరిశీలించారు. ఆలయంలో ఏర్పాటుచేయబడ్డ బహిరంగ సభకు ఆయన అధ్యక్షతవహించారు. తాలూకా కాంగ్రెస్ తరపున శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారు, విద్యార్థుల తరపున శ్రీ డి. ఎల్. నారాయణరావుగారు మెమొరాండములు సమర్పించారు. శ్రీ భక్తవత్సలంగారు తమ ఉపన్యాసంలో ఈవిధంగా తెలియజేశారు.

"గాంధీజీ రామనామ పునరుద్ధరణతోనే తనువు చాలించారు. స్వరాజ్యాన్ని సాధించడానికి ఆయనకు కూడా శ్రీరామనామస్మరణ సహాయపడింది. స్వరాజ్యాన్ని సంరక్షించుకోడం, రామరాజ్యాన్ని స్థాపించుకోడం మన లక్ష్యం. రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల మీకు ఎట్టి ఇబ్బంది కలుగదు. ఇప్పుడే మన ఇంజనీర్లు భద్రాచల పట్టణంచుట్టూ రెండుమైళ్ళ గోడ కట్టగలరు. వారు మీ ఇటికలకు నష్టం కలగకుండా చూస్తారు. ముంపులవల్ల భూములను కోల్పోయే రైతులకు తగినంతగా నష్టపరిహార మివ్వబడుతుంది. తిరిగి వారికి భూములు ఇవ్వబడుతవి. రామపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల దేశమంతటికీ గొప్ప ప్రయోజనం కలుగగలదు."

పిదప శ్రీ దువ్వూరి రామలింగారెడ్డిగారు మాట్లాడుతూ రామపాదసాగర్ ప్రాజెక్టువల్ల కలిగే ఉపయోగాలను వివరించారు.

మంత్రి పరివారంగా నేటి ఉదయం లాంచి మీద పోలవరం మీదుగా చెన్నపురికి వెళ్ళారు.

ఈనెల 27, 28 తేదీలలో జరుగుతుందని లోగడ పత్రికలలో ప్రకటించబడ్డ 6 వ దక్షిణ భారత వయోజన విద్యా మహాసభ ఆంధ్రదేశ వయోజన విద్యా గౌరవ డైరెక్టర్ శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి ఉత్తరువు ప్రకారం జనవరి 15, 16 తేదీలలో జరపడానికి నిర్ణయించబడినదని శ్రీ బండి నాగేశ్వరరావుగారు తెలియజేస్తున్నారు.

పొగాకు రైతులకు ప్రభుత్వ సహాయం

రాజమండ్రి సభలో తీర్మానం

రాజమండ్రి, నవంబర్ 28.—

గోదావరి పొగాకు ఉత్పత్తిదారుల మహాసభ 26 వ తేదీన నాళంవారి సత్రంలో శ్రీ మూర్తి వరదన్నగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ బులుసు గంగారాయుడుగారు సభను ప్రారంభిస్తూ ఈ విధంగా అన్నారు:

"భారత దేశంలో పొగాకు భాగ్యవంతులకే భోగవస్తువు. పేదవారి ఉల్లాసానికి కూడా అది ఉపయోగపడుతున్నది. బెంగాల్, బొంబాయి, పంజాబు, మద్రాసు, సి. పి. స్వదేశ సంస్థానాలలో మొత్తం 12 లక్షల ఎకరాలలో పొగాకు పండింపబడుతున్నది. ఒక్క చెన్నరాష్ట్రానిలో మాత్రం 4 లక్షల యకరాలలో పొగాకు పండించబడుతున్నది.

"అమెరికాలో 16000 లక్షల పౌనుల పొగాకు ఉత్పత్తి అవుతున్నది అందులో 8000 లక్షల పౌనులు విదేశాలకు ఎగుమతి అవుతున్నది. మన దేశంలో ఉత్పత్తి 14000 లక్షల పౌనులు. కాని, 400 లక్షల పౌనుల పొగాకు మాత్రమే విదేశాలకు ఎగుమతి అవుతున్నది. కాబట్టి, పొగాకు ఉత్పత్తిదారుని అభివృద్ధికొరకు, విదేశాలకు ఎగుమతి చెయ్యడం నిమిత్తం ప్రభుత్వం శాస్త్రపద్ధతులమీద పరిశోధనచేయించి, ప్రచారంచేస్తూ సహాయపడాలి. ఈ పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వంవారు గుంటూరు, రాజమండ్రి, దిండిగల్లులలో నిర్మించిన పొగాకు పరిశోధనాలయాలకు రైతులు మిక్కిలి కృతజ్ఞులు.

"యుద్ధకాలంలో కేంద్రప్రభుత్వం పొగాకుపై వేసినపన్నులవల్ల రైతులకు కొన్ని ఇబ్బందులు కలిగినవి. వాటిని ప్రభుత్వంవారికి తెలిపి పన్నుల వసూలు పద్ధతులను మార్చుకోడం ఈ సంఘ ముఖ్యకర్తవ్యం."

1948-49 సీజనులో తూర్పుగోదావరి జిల్లా వర్జీనియా పొగాకుఉత్పత్తిదార్లకు 15,000 బస్తాల రాశనబొగ్గు ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయవలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానంచేశారు.

నిరంతరపాటితో కృషిచేసి ఈ సంఘాన్ని పటిష్ఠం చేయడానికి మూర్తి వరదన్న, బులుసు గంగారాయుడు, పెరిచెర్ల వెంకట కొండయ్య, మద్దింశెట్టి వెంకటనరసింహం, చిట్టూరి వెంకట దుర్గాప్రసాదరావుగార్లతో ఒక సంఘం ఎన్నుకోబడింది.

రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ బులుసు గంగారాయుడుగారిని ఈ సంఘ కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

గోదావరిజిల్లాలో ఇట్టి సంఘాన్ని స్థాపించడం పొగాకు ఉత్పత్తిదారుల క్షేమానికి ఎంతేని అవసరమని చెబుతూ, మార్కెటింగుకమిటీని సాధ్యమైనంత త్వరలో నియమించవలసిందిగా శ్రీ మూర్తి వరదన్నగారు సూచించారు.

శ్రీ పెరుకొంత వెంకట రామానుజులుగారి ధన్యవాదంతో సభ ముగిసింది.

ప్రజాహిత సంస్థలకు అనకాపల్లి వర్తకుల విరాళాలు

అనకాపల్లి, నవంబర్ 26.—

అనకాపల్లి వర్తక సంఘం 5 వ వార్షిక సమావేశం 24 వ తేదీని జరిగింది. సంఘస్థాపకులు కీర్తిశేషులైన శ్రీ కోడుకొండ లింగమూర్తిగారి చిత్రపటం సంఘం నూతన అధ్యక్షులు శ్రీ ఉప్పల పెదవెంకట్రామయ్యగారిచే ఆవిష్కరించబడింది.

తరువాత సంఘ కార్యదర్శి శ్రీ ఎం. అన్నాపంతంగారు చేసిన సూచననను సరించి ఈ సంవత్సరం అర్పులకింద 38 వేల రూపాయలు మంజూరు చెయ్యబడినవి.

గాంధీ హరిజన హాస్టల్ నిర్మాణానికి 10 వేల రూపాయలు, మునిసిపల్ హైస్కూలు యొక్క మరి కొన్ని భవనాలను నిర్మించడం నిమిత్తం 10 వేల రూపాయలు, పాలిటెక్నికల్ సంస్థకు 10 వేల రూపాయలు, మార్కెట్టు వద్ద గాంధీశిలావిగ్రహాన్ని, శ్రీ కోడుకొండ లింగమూర్తిగారి శిలావిగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి 5 వేల రూపాయలు, మునిసిపల్ డిస్పెన్సరీలో రోగుల వసతి సదుపాయాలకు ఒక వార్డును కట్టించడంనిమిత్తం 4 వేల రూపాయలు, మార్కెట్టులో గంట స్తంభాన్ని ఏర్పాటుచెయ్యడానికి 6 వేల రూపాయలు మొత్తం 45 వేల రూపాయలు మంజూరు చెయ్యబడినవి.

వర్తకులలో కలిగిన మనస్పర్థలను తొలగొట్టి పరస్పర స్నేహ, సుహృద్భావాలు పెంపొందింపజెయ్యడంనిమిత్తం వారంరోజులనుంచి నిరశన వ్రతం పూనివున్న సంఘకోశాధికారి శ్రీ కోడుకొండ బుచ్చిరాజుగారు తన వ్రతాన్ని విరమించిన సందర్భంలో విందు చెయ్యబడింది. ఆయన తన నిర్యాహారమైన సంకల్పరసం స్వీకరించారు.

గుంటూరుజిల్లా రాజకీయ బాధితులకు భూములు

సలహా సంఘ సమావేశం

(మన విలేఖరి)

నిడుబ్రోలు, నవంబర్ 25.—

గుంటూరుజిల్లా రాజకీయ బాధితులకు భూములు ఇవ్వడం సందర్భంలో నియమించబడ్డ సలహాసంఘ సభ్యులు 22, 23, 24 తేదీలలో ఇచ్చట డిప్యూటీ తహశీల్దార్ ఆఫీసులో శ్రీ దావరి సూర్యనారాయణగారి అధ్యక్షతను రహస్య సమావేశం జరిపారు. బాపట్ల తాలూకా తహశీల్దార్ శ్రీ కె. కోటేశ్వరరావుగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

కమిటీవారు తమ అంతిమసిఫార్సులను త్వరలో పంపుతారని తెలుస్తున్నది.

చెన్నరాష్ట్ర అనధికార సహకారసంఘ ఉద్యోగుల మహాసభ కర్నూలులో జనవరి 9, 10 తేదీలలో జరుగుతుంది. ప్రతినిధి రుసుము 3 రూపాయలనీ, ప్రతినిధులకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు చెయ్యబడుతవనీ కార్యదర్శి శ్రీ ఎస్. కృష్ణయ్యగారు తెలియజేస్తున్నారు.

ఆంధ్రరాష్ట్రవార్తలు

కోనాడ

21 వ తేదీ సాయంకాలం శ్రీ సరస్వతీ పఠన మందిరంలో శ్రీ సింహాద్రి సూర్యనారాయణాచార్య గారి అధిపత్యాన గ్రామ పునరుద్ధరణ సంఘం స్థాపించబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు సుమారు 600 మంది ప్రజలు హాజరైనారు. జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎస్. బాలయ్య శాస్త్రిగారు, రూరల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ రామమోహనరావుగారుకూడా సభలో పాల్గొన్నారు. డెవలప్‌మెంటు ఆఫీసర్ సభను ప్రారంభిస్తూ గ్రామ పునరుద్ధరణ సంఘ స్థాపన ఆవశ్యకతను గురించి ప్రసంగించారు. కోనాడ గ్రామస్తులు ఇదివరలో కొనసాగించిన గ్రామాభివృద్ధి ప్రణాళికలను ప్రశంసించారు. అనంతరం సరస్వతీ పఠనమందిరంలో రేడియోను శ్రీ బాలయ్య శాస్త్రిగారు ప్రారంభోత్సవం చేశారు. తరువాత దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు: శ్రీ సింహాద్రి సూర్యనారాయణాచార్య, ఉపాధ్యక్షులు: శ్రీ సోమయాజుల వెంకటనరసింహం, కార్యదర్శి: శ్రీ దాడిశెట్టి వెంకటరమణయ్య దొర.

రాజమండ్రి

ఇక్కడ జెండా వంజా యువజన కాంగ్రెస్ సేవాదళశిక్షణ శిబిరాన్ని శ్రీయుతులు వి. రామచంద్రరావు, యస్. కృష్ణగార్లు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో 30 మంది శిక్షణ పొందుతున్నారు.

వినుకొండ

22 వ తేదీ పగలు 1 గంటకు వినుకొండ తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కూచిపూడి దినకోటయ్యగారి అధ్యక్షతను తాలూకా ధర్మకారకుల సమావేశం జరిగింది. గుంటూరుజిల్లా ధర్మకారక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కనుమూరి ఆనందరావు, ధర్మ పరిశ్రమ రక్షణను గూర్చి చెప్పారు. తాలూకా శాఖకు ధర్మకారక సంఘానికి మిస్టర్ వి. బ్రహ్మం అధ్యక్షులుగాను, మిస్టర్ వి. దినమోషే ఉపాధ్యక్షులుగాను, మిస్టర్ వి. పీటర్ ప్రధాన కార్యదర్శిగాను, మిస్టర్ సురవి యూనాక్ సహాయకార్యదర్శిగాను, శ్రీ కంచుపాటి కోటయ్య కోశాధికారిగాను, వి. ఏలీషా, డి. దాస్, గారు, యం. మోసెస్, గాలి పిచ్చయ్య, మూచ్చల పిచ్చయ్య, జి. పరదేశి, వంగల మోషేముండగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

కాళహస్తి

ఊరందూరు గ్రామసాతకాల కట్ మూర్తి క్యాంపు 20 వ తేదీన శ్రీయుతులు యం. కోదండపాణి, డి. శివయ్యగార్ల అధ్వర్యాన జరుపబడింది. శ్రీయుతులు యం. రంగస్వామి అసిస్టెంటు హెల్తు కమీషనర్‌గారు, శ్రీ వి. పి. నారాయణ రెడ్డి (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్)గారు ఇందులో పాల్గొన్నారు శ్రీ బొజ్జల సుబ్బారెడ్డిగారు సంఘం ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

డాక్టర్ పట్టాభి: ఆంధ్రజాతి భక్తి ప్రేమలు

తణుకులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం బాలసరస్వతీ శ్రీ సమాజంలో పట్టణ కాంగ్రెస్ అధ్వర్యాన శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మగారి అధ్యక్షతను వైభవంగా జరిగింది. శ్రీ సమాజం విద్యార్థినులు జెండా వందనం చేశారు. శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితులలో డాక్టర్ పట్టాభి నూతన వత్సరంలో కాంగ్రెస్ రథాన్ని నడిపి దేశ సౌభాగ్యానికి తోడ్పడగలరన్నారు. డాక్టర్ అయ్యగారి వీరేశ్వరరావుగారు మాట్లాడుతూ, ఆంధ్రదేశంలో యింతవరకు ఆవరించియున్న అంధకారం పటాపంచలై, ఆశాజ్యోతి వెలుగుతున్నదనీ, అగ్రనాయకులైన పట్టాభి, ప్రకాశం, రంగాగారు ముగ్గురూ ఏకమై ఆంధ్రరాష్ట్రసిద్ధికై తోడ్పడడం మన అదృష్టమనీ అన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ కార్యదర్శి కోడూరి రామరాయవర్మ, కె. రంగనాధాచారి, చెల్లపిళ్ళ రామచంద్రశర్మ, సామర్తి రమణమూర్తిగార్లుకూడా మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ తరఫున వీరేశ్వరరావుగారి అభినందనలతో సభ ముగిసింది. స్థానిక బోర్డు హైస్కూలులో విద్యార్థి కాంగ్రెస్‌వారు, హైస్కూలు ఉపాధ్యాయులు శ్రీ దూరి కనకభూషణంగారి అధ్యక్షతను పట్టాభిగారి జన్మదినోత్సవం జరిపారు.

విజయవాడలో

రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి 69 వ జన్మదినోత్సవం ఇచ్చట వైభవంగా జరిగింది. ఎనిమిది డివిజనల్ కాంగ్రెస్ కమిటీలు, కేంద్ర కాంగ్రెస్ కమిటీలు సభలు జరిపి పట్టాభిగారికి ఇకోదికంగా దేశసేవచేయడానికి ఆయురారోగ్యాలు ప్రసాదించవలసిందని భగవంతుని ప్రార్థించారు. విజయవాడ పట్టణ శిబిర కేంద్ర కాంగ్రెసు వర్కర్ల సంఘం యాజమాన్యాన గాంధీజీ మునిసిపల్ హైస్కూల్లో వైస్‌ఛైర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ కాకాని వెంకటరత్నంగారు, శ్రీ పేట బాపయ్యగారు, శ్రీ అక్కినేని భాస్కరరావుగారు, శ్రీ అన్నవరపు సుబ్బారావుగారు, శ్రీ సిరిపురపు కోటేశ్వరరావుగారు డాక్టర్ పట్టాభి గుణగణములుగూర్చి ప్రసంగించారు. అంతకుముందు సిటీ కన్వేయన్సువారి యాజమాన్యాన పెద్ద ఊరేగింపు జరిగింది. పట్టాభి జన్మదినోత్సవ కమిటీ అధ్వర్యాన మరొక ఊరేగింపు జరిగింది తరువాత నామరంగం హాలులో పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ బసవరాజు రంగరాయుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు, శ్రీ బోడిన గణపతిరావుగారు ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ యిమటూరి కోటేశ్వరరావుగారు వివిధప్రముఖుల వద్దనుంచి వచ్చిన సందేశాలు చదివారు.

రాజమండ్రిలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం బహు వైభవంగా జరుపబడింది. పట్టాభి చిత్రపటం బ్యాండు మేళాలతో పురవీధులగుండా వూరేగించబడింది సాయంకాలం పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కె. యల్. నరసింహారావుగారి అధ్యక్షతను పెద్ద సభ జరిగింది. శ్రీ పట్టాభి సీతారామయ్యగారిని గూర్చి, శ్రీయుతులు అవని శంకరరావు, పాలంకి రావయ్య, అంకరాజు శంకరరావు, సుసర్ల బ్రహ్మదేవశాస్త్రి, మద్దూరి శివరామకృష్ణయ్య, ముఖ్యాని సోమసుందరం, దువ్వూరి సుబ్బమ్మగార్లు ఉపన్యసించారు. అధ్యక్షులు తన తుదిపలుకులలో డాక్టర్ పట్టాభిగారి శిలావిగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి కృషిచేస్తున్నామని తెలియజేశారు.

శ్రీరంగపురంలో

డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా శ్రీరంగపురం గ్రామవిద్యార్థి కాంగ్రెస్ కమిటీవారిచే శ్రీమాన్ తిరుమల గుడిమెళ్ళ వరదాచార్యులవారి అధ్వర్యాన జరుపబడింది. అరుణకలశ ఎద్దులబండిమీద శ్రీ పట్టాభి సీతారామయ్యగారి చిత్రపటం అనేక మంగళవాద్యాలతో ఊరేగించబడింది. తరువాత సభాకోత్సవం జరిగింది. శ్రీయుతులు ఎం. వి. ఎల్. ఎన్. అప్పారావు, పి. వి. జె. రామానుజాచార్యులు, పి. జగన్నాధాచార్యులు, కె. వెంకటప్పయ్య, ఎస్. టి. వెంకటాచార్యులుగార్లు పట్టాభిగారిని గురించి ఉపన్యసించారు.

ఉయ్యూరులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో ఆయన చిత్రపటం మేళతాళాలతో వూరేగించబడింది. ప్రముఖ కాంగ్రెస్ ప్రచారకులు శ్రీయుతులు గుర్రాల వెంకట్రావు, దొర సుబ్బయ్యగార్లు, పురప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు. తరువాత జరిగిన సభకు శ్రీ దొర సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు సభలో పలువురు డాక్టర్ గారి జీవితవిశేషాన్నిగురించి ఆయన కార్యదీక్షను గురించి ప్రసంగించారు. ఆయనకు భగవంతుడు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ సభను ముగించారు.

బాపట్లలో

డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవం 24 వ తేదీ సాయంకాలం పురమందిరంలో జరుపబడింది. బహిరంగసభకు శ్రీ వెంకటసూరి సుబ్బారావు పంతులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ మాధవపెద్ది కాళిదాసుగారు, పట్టాభి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు, శ్రీయుతులు మునిపల్లె రామారావు, వి. టి. రామానుజస్వామి, పిల్లుట్ల హనుమంతరావుగార్లు పట్టాభిగారి జీవిత విశేషాలను గూర్చి ముచ్చటించారు. పట్టాభిగారికి దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవానుని ప్రార్థించారు.

• •

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం బాపట్ల పట్టణ కాంగ్రెసువారు కూడా జరుపుకొన్నారు. పంచాయతీబోర్డు హాల్లో బహిరంగసభ జరిగింది. శ్రీ వేదాంతం వాసుదేవరావుగారు సభకు అధ్యక్షం వహించారు రాత్రి వార్డులో బుర్రకథ చెప్పబడింది.

• •

సరస్వతీ మెమోరియల్ గరల్సు హైస్కూలులో జరిగినసభకు శ్రీమతి శనివరపు వరలక్ష్మమ్మగారు సభకు అధ్యక్షత వహించారు.

ఏలూరులో

నూతనరాష్ట్రపతి, డాక్టర్ పట్టాభిసీతారామయ్య పంతులుగారి 69 వ జన్మదినోత్సవం ఏలూరులో పశ్చిమ గోదావరిజిల్లా, తాలూకా, పట్టణ, కాంగ్రెస్ సంఘాల యాజమాన్యాన జయప్రదంగా జరిగింది. సాయంకాలం శ్రీ పట్టాభిగారి చిత్రపటం మేళతాళాలతో ఊరేగించబడింది. మునిసిపల్ ఆఫీసు ఆవరణలో శ్రీ భోగూరి పేర్రాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు రాయసం గంగయ్య, సోమం చిలింగయ్య, డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావు, దుద్దిరాజు రాజభూషణరావు, కావుమంచి రామమూర్తి, కొప్పు సత్యనారాయణ, శ్రీమతి, చుండూరి రత్నమ్మగార్లు పట్టాభిగారి దేశసేవను గూర్చి ఉపన్యసించారు. ఉదయం 9 గంటలకు పవర ముస్లింపేటలో శ్రీ వీరమాచనేని వెంకటనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభలు జరిగాయి. ఆంధ్రప్రాంత ప్రోగ్రెసివ్ యూనియన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ హనీఫ్ డాక్టర్‌గారి జీవితాన్ని గురించి ఉపన్యసించారు. కేరళ బిస్కట్లు కంపెనీవారిచే ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ముస్లిం ఫ్రీ సభలో పట్టాభిగారిని గురించి హిందీలో శ్రీమతి వీరమాచనేని కుటుంబమ్మగారు ఉపన్యసించారు.

తెనాలిలో

డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం 24 తేదీన గాంధీ పార్కులో శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. సభలో వక్తలు పూర్వప్రముఖులు డాక్టరుగారి దేశసేవనుగూర్చి ప్రసంగించారు. శ్రీ గుడిపల్లి వెంకటప్పయ్యశాస్త్రిగారి అభినందనాలతో సభ ముగిసింది. గుంటూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకి భవనంలో డాక్టర్ పట్టాభిగారి జన్మదినోత్సవ సందర్భంలో రాత్రియంతా విద్యుద్దీపాలు వెలిగించబడింది. డాక్టర్‌గారి ఆయురారోగ్యాభివృద్ధికై ప్రార్థనలు జరుపబడినవి. తల హారాలు పంచిపెట్టబడినవి.

అంగలూరులో

గ్రామ పంచాయితీ బోర్డువారి అధ్వర్యాన 24 వ తేదీని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి జన్మదినోత్సవం జయప్రదముగా జరిగింది సాయంత్రం 3 గంటలకుండి 60 జతల ఎద్దులతో ప్రత్యేకంగా అలంకరింపబడిన బండిమీద డాక్టర్ పట్టాభిగారి త్రివర్ణ చిత్రమును వుంచి వైభవోపేతంగా పెద్ద ఊరేగింపు జరిగింది. అనంతరం పిల్లలకు ఫలహారములు పంచిపెట్టబడినవి.

రాజోలులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం రాజోలులో నేడు వైభవంగా జరుపబడింది. "ప్రోగ్రెసివ్ యూనియన్" వారి యాజమాన్యాన 'రామనిలయం' భవనంలో తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ టి. యస్. ప్రకాశరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. జిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ సుబ్బనారాయణరావుగారిచే పటాల ప్రతిష్ఠ జరుపబడింది శ్రీ మల్లాప్రగడ సత్యనారాయణమూర్తిగారు, పట్టాభిగారి జీవిత చరిత్రను వివరించారు. రాజోలు హైస్కూలు ఆవరణలో శ్రీ శ్రీరామ వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. సభాకార్యక్రమం జరిగినతరువాత డాక్టర్‌గారికి ఆయురారోగ్యాలు కలుగజేయుమని భగవానుని ప్రార్థించారు.

తాడేపల్లిగూడెంలో

24 వ తేదీ సాయంకాలం డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన శ్రీ నరం యోగానంద రావుగారి అధ్యక్షతను జయప్రదంగా జరుపబడింది. అధ్యక్షులు శ్రీ పట్టాభిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. పురప్రముఖులు పలువురు పట్టాభిగారిని గురించి మాట్లాడారు. ఇచ్చటి "సత్యహిత సమితి" మహాగ్రంథాలయ యాజమాన్యాన శ్రీమతి దామెర్ల లక్ష్మీనరసమ్మగారి అధ్యక్షతను జరిగినసభలో సుమారు 50 మంది మహిళలు పాల్గొని, పట్టాభిగారి జన్మదినోత్సవం జరిపారు.

చిలకలూరిపేటలో

గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 24 వ తేదీని చిలకలూరిపేటలో శ్రీ చాగంటి కృష్ణబ్రహ్మంగారి అధ్యక్షతను సమావేశమై డాక్టర్ పట్టాభిగారి ఆయన 69వ జన్మదినోత్సవ సందర్భంలో అభినందిస్తూ తీర్మానించారు. వారు పట్టాభిగారికి తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

రేపల్లెలో

జైపూర్ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో పెద్ద ఊరేగింపు బైలుదేరి అంకమ్మచెట్టువద్దకు చేరింది. ఊరేగింపులో యువజన కాంగ్రెస్, దేశీయకాంగ్రెస్, విద్యార్థికాంగ్రెస్ పురప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పట్టణకాంగ్రెస్ అధ్వర్యాన జరిగింది. తరువాత పెద్ద బహిరంగసభ జరుపబడింది. శ్రీ నాగళ్ళ శివరామకృష్ణయ్య, (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు)గారు సభకు అధ్యక్షత వహించారు శ్రీ కొండూరు సీతారామయ్య, (గుంటూరు జిల్లా పత్రికా రచయితల సంఘ ఉపాధ్యక్షులు) గారు డాక్టర్‌గారి సర్వతోముఖ విజ్ఞానాన్నిగురించి ఆయన మేధాశక్తిని గురించి కార్యదీక్షను గురించి ప్రసంగించారు. ఆయన సంస్థానప్రజలకు చేసిన సేవను ప్రశంసించారు. శ్రీయుతులు యార్లగడ్డ శేషయ్య, కొడవటి నిర్వణాధం (దేశీయకాంగ్రెస్), యస్. శ్రీనివాసదీక్షితులుగార్లు కూడా మాట్లాడారు. శ్రీ పులిగడ్డ దళపతిరావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పొన్నూరులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభిగారి 69 వ జన్మదినోత్సవం రాత్రి తాలూకా యువజన కాంగ్రెస్‌వారి అధ్వర్యాన వైభవంగా జరిగింది. ఉదయం హైస్కూలు ఆవరణలో విద్యార్థులు పట్టాభిగారి చిత్రపటానికి వందనం చేశారు. తరువాత ప్రభాత భేరి జరిగింది. ప్రత్యేకించి బాలికలకు నూలువడకుపోటీ ఏర్పాటు చెయ్యబడింది. అనేక వందల మంది ఈ పోటీలో పాల్గొన్నారు. మధ్యాహ్నం పట్టాభిగారి పటం బ్యాండు వాద్యంతో వూరేగించబడింది. తరువాత హైస్కూలు ఆవరణలో బహిరంగసభ జరిగింది. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. జగన్నాథరావుగారు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. పట్టాభిగారిని ప్రశంసిస్తూ "శతాయుష్మాన్ భవ" అని ఆశీర్వదించారు రాత్రి పట్టణ విద్యార్థి కాంగ్రెస్‌వారు బుర్రకథ చెప్పారు.

పుల్లంపేటలో

నూతన రాష్ట్రపతి డాక్టర్ శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి 69 వ జన్మదినోత్సవం 24 వ తేదీన ఈ గ్రామంలో విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యాన వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు కడప జిల్లా విద్యార్థికాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. పి. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. శేషారెడ్డి, సి. నాగమునెయ్య, ఎం. సుబ్రహ్మణ్యం, వి. శ్రీరాములురెడ్డి గార్లు మున్నగువారు పట్టాభిగారి ప్రతిభను, కార్యదీక్షను ప్రశంసించారు. ఆయన చిరకాలవాంఛితమైన ఆంధ్రరాష్ట్రం సత్వరమే నిర్మించబడగలదన్న ఆశను ప్రకటించారు. సభానంతరం నూతన రాష్ట్రపతి "చిరంజీవిగా వర్ధిల్లాలి" అని భగవంతుని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం వహించారు.

సాలూరులో

నూతన రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవ సందర్భంలో 24 వ తేదీ సాయంత్రం గాంధీ పార్కులో శ్రీ కె. వెంకటనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పట్టాభిగారిని గురించి పలువురు ప్రసంగించిన తర్వాత అభినందిస్తూ తీర్మానంచేశారు.

చిత్తపూరులో

తిరుపతితాలూకా చిత్తపూరు గ్రామంలో 24 వ తేదీన నూతన రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి 69 వ జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. గ్రామస్థులు పలువురు సభకు హాజరైనారు. శ్రీ కోటగిరి ఆర్యారావుగారు సభకు అధ్యక్షత వహించారు. పట్టాభి సీతారామయ్యగారి జీవిత విశేషాలను గురించి ఆయన విజ్ఞానాన్ని గురించి ప్రసంగించారు. ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించవలసిందిగా భగవంతుని ప్రార్థించారు. తరువాత బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టబడింది.

బుడమేరు, కొల్లేరు స్కీములు

వెంటనే ప్రారంభించవలసిందిగా ప్రభుత్వానికి గుడివాడ సబ్-డివిజన్ రైతుల విజ్ఞప్తి

బందరు, నవంబర్ 24.—

గుడివాడ సి. క్లాసు డి. సబ్‌డివిజన్ రైతు మహాసభ 21 వ తేదీని గుడివాడ బోర్డు హైస్కూలు ఆవరణలో అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ కె. రామకోటిగారి అధ్యక్షతను జరిగింది. వివిధప్రాంతాలనుంచి రైతులు ఈమహాసభకు హాజరైనారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మాగంటి అంకినీడుగారు, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కానూరి దినవెంకటనారాయణగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ సామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు కైకలూరు గుడివాడ తాలూకా రైతు కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు పరిమి వెంకటసిద్ధయ్య, కొడాలి బసవయ్యగార్లు సభలో పాల్గొన్నారు.

పంట, ముంపునీటి ఇబ్బందులను తెలియజేస్తూ పెక్కుమంది దరఖాస్తులు సమర్పించారు. ప్రసంగాలు, చర్చలు జరిగినమీదట మహాసభలో దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి:

బుడమేరు, కొల్లేరు స్కీములను వెంటనే ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ఈ జిల్లాలో మురుగును తొలగించడం నిమిత్తం, పాత మురుగు కాలవలను అభివృద్ధిచెయ్యడానికి కొత్త కాలవలను నిర్మించడానికి వెంటనే చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

చిన్న కాలవల త్రవ్వకములను ఆయా ప్రాంతం రైతులకుమాత్రమే కాంట్రాక్టు ఇవ్వవలసిందనీ, ఈ విషయమై జిల్లా రైతు కాంగ్రెస్ సంఘం సిఫార్సులను మన్నించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

"ఏలూరులో డిసెంబర్ 4, 5 తేదీలలో జరగవలసిన భారతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ ప్రథమ మహాసభ వాయిదాపడ్డందువల్ల భవిష్యత్కార్యక్రమం, మహాసభ జరపవలసిన తేదీలు, నిధులసేకరణ ముఖ్యవిషయాలను గురించి నిర్ణయాలు చెయ్యడం నిమిత్తం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ కార్యవర్గసమావేశం డిసెంబర్ 5 వ తేదీ ఉదయం 9 గంటలకు విజయవాడ ఆంధ్రరత్న భవనంలో జరుగుతుంది"అని శ్రీ గోరు అప్పన్న గారు తెలియజేస్తున్నారు.

కడప జిల్లా భాషారాష్ట్ర సమితి

కార్యవర్గం ఎన్నిక

రాజంపేట, నవంబర్ 25.—

"భాషారాష్ట్ర సమితి" ఆంధ్ర శాఖవారి ఆదేశానుసారం 25 వ తేదీ సాయంత్రం 8 గంటలకు రాజంపేట కామిశెట్టి వరదయ్యశెట్టిగారి ధర్మ సత్రంలో జరిగిన సభలో కడప జిల్లా భాషారాష్ట్ర సమితి స్థాపించబడింది. శ్రీ కోవూరి వీరభద్రరావుగారు సభకు అధ్యక్షత వహించారు. దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నుకోబడింది:

శ్రీ కోవూరి వీరభద్రరావుగారు అధ్యక్షులు. శ్రీ దానినేని బుడ్డయ్య నాయుడుగారు ప్రధాన కార్యదర్శి. శ్రీయుతులు నాగా కృష్ణమూర్తి, పొట్టా శేషయ్య (పుల్లంపేట), చిట్టా మునిగయ్య గార్లు సంయుక్త కార్యదర్శులు. శ్రీ అక్కరాజు సుబ్బరామయ్య ఆఫీసు కార్యదర్శి. శ్రీ కూనవరాజు శ్రీనివాసరావుగారు ప్రచారకులు. శ్రీయుతులు వి. చిదానందం, డి. రామకృష్ణారెడ్డి, వి. వీరబ్రహ్మం, జి. నాగిరెడ్డి, కె. రంగారెడ్డి, బూసాలం ఎల్లారాయుడు, వి. హనుమంత నాయుడు, పాలపర్తి చెంగల్‌రావు, పెద్ద ఓబయ్య, బి. యం. శేషయ్య, వి. వెంకట్రాజు, వై. రామరాజు, దుగ్గిన ముతలనాయుడుగార్లు, శ్రీమతులు కె. రాజుసుబ్బమ్మ, పి. వనజకుమారమ్మ గార్లు కార్యవర్గ సభ్యులు.

రాజంపేటలో కామిశెట్టి వరదయ్యశెట్టిగారి ధర్మ సత్రంలో కార్యవర్గ సమావేశం జరపడానికి సభలో తీర్మానించబడింది.

అధ్యక్షులు శ్రీ కోవూరి వీరభద్రరావుగారు దిగువ కార్యక్రమం ప్రకారం జిల్లాలో పర్యటన చెయ్యడానికి నిర్ణయించబడింది:— నవంబర్ 28 వ తేదీ సిద్దవటం తాలూకా యల్లంపేట, 29 వ తేదీ మాదవరం, 30 వ తేదీ కడప, డిసెంబర్ 1 వ తేదీ వేంపల్లె సాయంత్రం పులివెందల, డిసెంబర్ 2 వ తేదీ ఉదయం యర్రగుంట్ల, మధ్యాహ్నం ప్రొద్దుటూరు, 3 వ తేదీ బద్వేలు, 4 వ తేదీ కమలాపురం మీదుగా రాజంపేటకు చేరతారు.

డిసెంబర్ 4 వ తేదీ సాయంత్రం శ్రీ అంబటి రామస్వామిశెట్టి పార్కులో జరిగే బహిరంగ సభకు హాజరవుతారు.

రాజమండ్రి, నవంబర్ 26.—

రాజమండ్రిలో శ్రీ యం. వెంకటకృష్ణగారు గత సంవత్సరం 'ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంటు"ను జయప్రదంగా నిర్వహించారు. అనేకమంది యువకులకు ఈ ఆటయందు అభిరుచి కలిగింది. ఈ సంవత్సరం ఈ టోర్నమెంటును జనవరిలో యింకా అట్టహాసంగా జరపడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నవి.

కాశ్మీర్ సమస్యపై బాద్షాఖాన్ అభిప్రాయం

మేజర్-జనరల్ షానవాజ్‌ఖాన్ వివరణ

పాట్నా, నవంబర్ 28—

ఆజాద్‌హింద్‌ఫౌజ్‌లో పనిచేసిన మేజర్-జనరల్ షానవాజ్‌ఖాన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి జరుపుతూ, కాశ్మీర్ సమస్యపై ఖాన్‌అబ్దుల్ గఫర్‌ఖాన్ ఎట్టి అభిప్రాయం కలిగివున్నాడో వివరించారు.

ఆయన ఇలా అన్నారు:

"1948 మార్చినెలలో ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ సరిహద్దు ప్రాంతాలలోని ప్రతి గ్రామంలోను పర్యటన ప్రారంభించారు. కాశ్మీర్‌లో "జెహాద్" (ధర్మయుద్ధం) జరుగుతున్నదనీ, పాకిస్థాన్‌లో ఇస్లాం ధర్మసూత్రాలప్రకారం పరిపాలన జరుగుతుంతనీ కొందరు చెప్పే వదంతులు నిజం కావని ఆయన ప్రజానీకాన్ని హెచ్చరించారు. అయితే, పాకిస్థాన్‌కు ఆయన ఎంతమాత్రం శత్రువుకారు. నిజానికి, పాకిస్థాన్ సంఘటనను గురించి, రక్షణను గురించి ఏదేవదే ప్రసంగాలుచేస్తూ, చేతలలో మాత్రం పాకిస్థాన్ వినాశానికే తోడ్పడేటట్లు ప్రవర్తిస్తున్న దాని నాయకులకంటె బాద్షాఖాన్ ఎక్కువ విశ్వసపాత్రుడైన పౌరుడు.

"ఇండియా పాకిస్థాన్‌ల మధ్య సంఘర్షణ సంభవించడం ఉభయదేశాలకు నష్టదాయకమేననీ, పాకిస్థాన్‌ను సంఘటితంచేసి, దానికి రక్షణ కల్పించాలంటే ఇండియాతో చెలిమిచేసుకొని, రెండు డొమినియన్‌ల సమష్టి రక్షణకు, స్వేచ్ఛా వ్యాపారాదులకు యేర్పాట్లు చేసుకోవడం మైనారిటీలకు పూర్తిగా స్వాతంత్ర్య మివ్వడం తప్ప మార్గాంతరము లేదని ఆయన నిశ్చితాభిప్రాయం.

"పాకిస్థాన్‌నుంచి తరలిపోయిన మైనారిటీ వర్గాలవారు తిరిగి వ్యవస్థలాలకు చేరుకోవాలనికూడా ఆయన అభిప్రాయం."

తాను పాకిస్థాన్ వెళ్ళిన సందర్భంలో కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు, కాశ్మీర్ రంగంలో తాను పాకిస్థాన్ తరఫున పోరుసల్పినట్లు కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తలు సత్యవిదూరమని మేజర్-జనరల్ షానవాజ్ వక్కాణించారు.

కాశ్మీర్‌రంగంలో ఇండియన్ సాయుధదళాలు జరుపుతున్న పోరాట క్రమం గురించి తన అభిప్రాయం తెలుపనిరాకరించినా, సమాధానమివ్వక తప్పదని పత్రికా ప్రతినిధులు బలవంతం చెయ్యగా కాశ్మీర్‌లో ఇండియన్ సాయుధ దళాలను యెదుర్కొంటున్న ప్రతిబంధకాల దృష్ట్యా చూస్తే వారింతవరకు సాధించిన విజయాలు సంతృప్తికరంగానే వున్నవని మేజర్-జనరల్ షానవాజ్‌ఖాన్ ఉద్ఘాటించారు. ఇండియాలో శాంతి, సామరస్యాల పరిరక్షణకు తోడ్పడవలసిందని ఆయన పత్రికలకు విజ్ఞప్తి చేశారు.

పూంచి ముస్లింల తిరుగుబాటు

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వంమీద విముఖత్వం

పూంచి, నవంబర్ 28—

కాశ్మీర్ ముస్లింలు, ఆజాద్ "ముజాహిద్స్"తో సంబంధాలు తెగతెంపులు చేసుకొని వేలకు వేలుగా ఇండియా శిబిరాలకు వస్తున్నారని ఇండియా సైనిక పరిశీలకుడు వ్రాస్తున్నారు.

రామ్‌పూర్ ఖోత్ర, జానా మండీల మధ్య ప్రాంతంలో వున్న 3,000 మంది ముస్లింలు ఆజాద్ ఉద్యమ అనుయాయులకు వ్యతిరేకులై, గుంపులుగా మనవశం చేరుతున్నారనీ, తాము శాంతంగా నివసించదలచినట్లు ఇంకా అనేకవేల మంది తమ ప్రతినిధులద్వారా ఇండియా సైనికాధికారులకు తెలియజేస్తున్నారు.

ఈ ప్రాంతంలోని ముస్లిములలో కొందరికి పఠానులు, పాకిస్థాన్‌వాదులు, స్థానిక మతవాదులు మతవిద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని, ఆజాద్ శిబిరాలలో చేరవలసిందని తుపాకులతో బెదిరిస్తున్నారని, మన వశంలో చేరుతున్నవారు తెలియజేస్తున్నారు.

పురోగమిస్తున్న మనసైన్యాల రాయల్ విమానాలు ముందుగా అనేక కరపత్రాలను ఈ ప్రాంతాలలో జిమ్ముతున్నాయి. దీని ఫలితంగా కలవరంగా వున్నవారు ఎటు మొగ్గడానికి మనసక్కరించని వారంతా మన పక్షంలో చేరడానికి సిద్ధం అవుతున్నారు.

మనపక్షంలో చేరుతున్న ముస్లిం గ్రామీణులందరికీ తిరిగి వారి వ్యవస్థలాలలో స్థావరాలు ఏర్పాటుచేసి శాంతంగా అన్ని సౌకర్యాలు చేస్తున్నాం అనికూడా ఆయన వ్రాస్తున్నారు.

ఆడ జూరర్లు

మద్రాసు, నవంబర్ 29—

ఈసారి మద్రాసు హైకోర్టులో క్రిమినల్ సెషన్స్ ప్రారంభమైనప్పుడు తొలిసారిగా ఆడ జూరర్లు హాజరు కాగలరు. మద్రాసు స్టేట్ ఈ సందర్భంలో చేసిన వినతి ననుసరించి దాదాపు 50 మంది స్త్రీలు జూరర్లుగా పనిచేయడానికి సమ్మతించారు.

తూర్పు బెంగాల్‌నుంచి హిందువుల వలస

న్యూఢిల్లీ సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం

న్యూఢిల్లీ, నవంబర్ 28—

తూర్పు పాకిస్థాన్‌నుంచి హిందువుల వలస సమస్యను గురించి డిసెంబర్ 6 వ తేదీని న్యూఢిల్లీలో జరిగే ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో ముఖ్యంగా చర్చించబడుతుందని తెలుస్తున్నది. ఇప్పటివరకు అర్థ రక్షణ సమస్య విషయంలో వ్యవహరిస్తున్న శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ ఈ సమావేశంలో పాల్గొనే ఇండియా ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

ఈ సమస్యను గురించి మిస్టర్ లియాకత్ అలీఖాన్ (పాకిస్థాన్ ప్రధాని) డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముకర్జీ (ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక శాఖా మంత్రి), డాక్టర్ బి. సి. రాయ్ (పశ్చిమ బెంగాల్ ప్రధాని) కలకత్తాలో రేపు పూర్వ సమాలోచన సాగించనున్నారు.

ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులు ఈ సమస్యనుగురించి చర్చించుకుని, దానిని సంతృప్తికరంగా పరిష్కరించుకోగల ఘట్టం దాటిపోయిందని, రానున్న సమావేశంలో జరిగే నిర్ణయాలను అమలుపరచడానికి గటియత్నం అవసరమై వుంటుందని, తూర్పు పాకిస్థాన్‌కు చెందిన ఒక ప్రముఖ అనధికారోద్యోగి తెలిపినారు.

పథరియా కొండలు గురించిన వివాదం

గౌహతి, నవంబర్ 29—

పథరియా కొండల విషయంలో ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాలమధ్య బయలుదేరిన వివాద సమస్యను గురించి ఢిల్లీలో డిసెంబర్ 6 వ తేదీని జరిగే సమావేశంలో ఉభయప్రభుత్వాల ప్రతినిధులు చర్చించనున్నారని నమ్మకంగా తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో రాష్ట్రీయ దురభిమానం

మిస్టర్ లియాకత్ ఖండన

ఢాకా, నవంబర్ 27—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ తూర్పు పాకిస్థాన్‌లోని జిల్లాలలో ఏడు రోజులపాటు పర్యటన చేసినపిమ్మట నేడే ఢాకాకు తిరిగి వచ్చారు. ఇక్కడజరిగిన విద్యార్థుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, తూర్పుపాకిస్థాన్‌లో రాష్ట్రీయ సంకుచితత్వాలు పెరిగిపోతున్నవని వక్కాణించారు. జనాభా ప్రాతిపదికపై ప్రభుత్వోద్యోగులను కేటాయించాలనీ, తూర్పు బెంగాల్‌లో ఆదినుంచీ మహమ్మదీయులకే యూనివర్సిటీ, సెకండరీ విద్యాభివృద్ధికి దోహదం చేశారనీ, వారందరు పశ్చిమ బెంగాల్‌కు వలసపోవడంచేత, విద్యాభివృద్ధి కుంటుపడుతున్నదనీ, విద్యార్థులు ప్రధానికి సమర్పించిన స్వాగతపత్రంలో తెలియజేశారు.

మిస్టర్ లియాకత్ అలీ ఇలా అన్నారు:

"పాకిస్థాన్ సంస్థాపనకై పోరు సల్పినంత కాలం, జనాభా ప్రాతిపదికపై ప్రభుత్వోద్యోగాలను కేటాయించే విధానాన్ని మనం ప్రతిఘటించాము. పాకిస్థాన్ నెలకొన్నతర్వాత, తిరిగి అవిధానమే కావాలని మనం కాంక్షిస్తామా? రాష్ట్రీయ సంకుచితత్వాలు పెరిగిపోతే పాకిస్థాన్ నశించిపోక తప్పదు.

"నష్టపరిహారంలేకుండా జమీందారీలను రద్దుచెయ్యాలని కోరుతున్నారు. అది సరైన పద్ధతి కాదు. ఇలాచేస్తే పాకిస్థాన్ ప్రజలపట్ల ప్రపంచానికి విశ్వాసం లోపిస్తుంది."

20 వేలకు మించిన ఖర్చు అనుచితం

తన వేతనం గురించి రాజాజీ సూచన?

న్యూఢిల్లీ, నవంబర్ 28—

ఇండియా గవర్నర్—జనరల్ శ్రీ సి. రాజగోపాలాచారిగారు తమ వేతనం, ఇతర ఖర్చుల నిమిత్తం ఇండియా ప్రభుత్వం నెలకు రూ. 20,000 కు మించి వ్యయపరచడం తమకెంతమాత్రం సమ్మతంకాదని కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గానికి తెలియజేశారట. ఈ విషయాన్ని గురించి కేంద్ర మంత్రివర్గం సమాలోచిస్తున్నదనీ. ఇంకా నిర్ణయించలేదని సర్దార్ వల్లభాయ్ పటేల్ దీన్నిగురించి ఆదివిన్న కాంగ్రెస్ ప్రచారకుల సమావేశంలో ప్రకటించనట్లు తెలుస్తున్నది.

రాజకోట, నవంబర్ 27—

సౌరాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలనుబట్టి సౌరాష్ట్ర రాజ్యాంగ పరిషత్తులో కాంగ్రెస్ ప్రతినిధులు 31 మంది, స్వతంత్ర అభ్యర్థులు నలుగురు వున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా సంస్థానాధిపతులులేదా వారి కుమారులు ఎన్నిక అయిరి.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం: విశ్వాసరాహిత్య తీర్మాన ప్రతిపాదనకు యత్నం

(మన విలేఖరి)

సికిందరాబాద్, నవంబర్ 28—

నిజాం స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని అఖిల హైదరాబాద్ సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించడానికి కార్యవర్గసభ్యుడు శ్రీ హరిశ్చంద్ర హెడా, రామచార్ గారలు నోటీసు యిచ్చారు.

నిజాం స్టేట్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నెల 30 వ తేదీన ప్రారంభం కాగలదన్న విషయం "ఆంధ్ర పత్రిక" పాఠకులకు విదితమే.

శ్రీ హరిశ్చంద్రహెడా ప్రతిపాదించ దలచిన తీర్మానం పాఠమిది:

"కాంగ్రెసు లక్ష్యాలకు అనుగుణంగా ప్రజాస్వామిక సూత్రాలపై స్టేట్ కాంగ్రెసును ప్రస్తుత కార్యవర్గం నడిపించగలదన్న ఆశ లేనేలేదు.

నిజాం స్టేట్ కాంగ్రెసు ప్రథమ మహాసభ ప్రజాస్వాతంత్ర్య సమరాన్ని గురించి చేసిన తీర్మానాన్ని అమలుజరపడంలో తనకు గల బాధ్యతను కార్యవర్గం పూర్తిగా నెరవేర్చలేదని కూడా ఈ తీర్మానంలో ఆరోపణ చేయబడింది.

ప్రజాస్వాతంత్ర్య సమరంలో పాల్గొననందుకుగాను కొందరు కాంగ్రెసు సభ్యులపై క్రమశిక్షణ చర్యతీసుకోవాలని కార్యవర్గం చేసిన తీర్మానాన్ని గురించి విశ్వాసరాహిత్య తీర్మానంలో ఇలా ఆరోపించబడింది:—

"సత్యాగ్రహసమరంలో పాల్గొని కాంగ్రెసు సభ్యులందరికీ మార్గదర్శకులు కావడానికిమారుగా కార్యవర్గ సభ్యులు, కార్యాచరణసంఘ సభ్యులు కూడా సంస్థానాన్ని విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లారు. అందుచేత ప్రజలకు నాయకత్వం వహించగలవారు కరువైనారు. అంతేగాక సంస్థాన సరిహద్దు ప్రాంతాలలో హింసాత్మక చర్యలను కార్యవర్గసభ్యులు సాగించారు. ఇందుమూలంగా అంతులేని ప్రాణనష్టం, ధననష్టంకూడా సంభవించింది."

శ్రీ హరిశ్చంద్రహెడా ప్రతిపాదించదలచిన తీర్మానాన్ని పోలిన మరొక విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించగలనని రాయచూర్ జిల్లా ప్రతినిధి శ్రీ రామాచార్‌కూడా నోటీసు యిచ్చారు.

ఈ రెండు తీర్మానాలు సక్రమంగా లేవన్న కారణంపై అధ్యక్షుడు త్రోసిపుచ్చడమో, లేక అత్యధిక సంఖ్యాకులచే త్రోసిపుచ్చబడ్డమో జరగగలదని కాంగ్రెసు వర్గాలవారు అంటున్నారు. ఈ తీర్మానాలను సమర్థించగలరని ఆశించడానికి అవకాశమున్నవారు ఇటీవల కాంగ్రెసునుంచి బహిష్కరించబడిన 80 మంది ప్రతినిధులుమాత్రమే వారు మహాసభకు ఆహ్వానించబడలేదు. మిగతా 270 మంది ప్రతినిధులలోను మెజారిటీ కాంగ్రెసు కార్యవర్గ విధానాన్నే సమర్థించగలరని తెలుస్తున్నది.

ప్రజాసమరంలో హింసాత్మక కార్యక్రమం

కాంగ్రెసునుంచి బహిష్కరించబడిన సభ్యుడు శ్రీ కాశీనాథరావు వైద్యా ఒక ప్రకటన చేస్తూ కార్యాచరణ సంఘం నిర్వహించిన హింసాత్మక కార్యక్రమాన్ని కార్యవర్గం ఆమోదించడం కాంగ్రెసు నియమావళికి విరుద్ధం కాదా అని ప్రశ్నిస్తున్నారు.

ఈ ప్రకటనలో శ్రీ కాశీనాథరావు వైద్యా ఇంకా యిలా పేర్కొన్నారు:—

"కాంగ్రెసు లక్ష్యసాధనకు వినియోగించబడే సాధనాలు అహింసా విధానానికి, న్యాయశాస్త్రానికి విరుద్ధంగా వుండరాదని స్టేట్ కాంగ్రెసు నియమావళిలో స్పష్టంగా పేర్కొనబడింది. కాని, 1947 ఆగస్టునుంచి 1948 ఆగస్టువరకు జరిగిన ప్రజాసమరాన్ని గురించి కార్యాచరణ సంఘం తయారుచేసిన నివేదికలో స్టేట్ కాంగ్రెసు వలంటీరులు 500 కస్టమ్స్ నాకాలను విధ్వంసం చేసినట్లు, ఈ సంవత్సరం ఫిబ్రవరి 26 వ తేదీ రాత్రి 80 ప్రాంతాలలో రహదార్లను, రైల్వే మార్గాలను విచ్ఛిత్తిచేసినట్లు పేర్కొనబడింది."

సర్వసభ్య సమావేశంలో "తుపాన్" చెలరేగగలదా?

నిజాం స్టేట్‌కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో "తుపాన్" చెలరేగగల సూచనలు కానవస్తున్నవి.

గాంధిమహాత్మునికి, ప్రజాసమరంలో నేలకొరిగిన వీరులకు జోహారులర్పించడం, సకాలంలో పోలీసు చర్య తీసుకున్నందుకు ఇండియన్ యూనియన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు సమర్పించడం మొదలగు సాధారణ తీర్మానాలు ఎజెండాలో ముందున్నవి.

నిజాం సంస్థానం భవిష్యద్రూపాన్ని గురించి కూడా ఈ సభలో చర్చ జరుగుతుంది.

కార్యవర్గం ప్రతిపాదించే తీర్మానాలేగాక ప్రతినిధులుకూడా చాలా తీర్మానాలను ప్రతిపాదించడానికి నోటీసు ఇచ్చారు.

పోలీసు చర్యకు ప్రారంభంకాకపూర్వము, పోలీసు చర్యల అనంతరముకూడా కాంగ్రెసు వలంటీరులు హింసాత్మక చర్యలకు ఒడిగట్టినట్లుగా వస్తున్న ఫిర్యాదులను విచారించేందుకై ఒక ఉపసంఘాన్ని నియమించాలని ఒక తీర్మానం; పరివర్తనం చెందిన ప్రస్తుత పరిస్థితుల ప్రకారం సోషలిస్టులపట్ల, కమ్యూనిస్టులపట్ల స్టేట్ కాంగ్రెస్ వైఖరిని వివరించుతూ నియమావళిని సవరించడానికి అనేక తీర్మానాలు; సంఘ విద్రోహ శక్తులను కాంగ్రెస్ నుంచి బహిష్కరించడానికి ప్రతిపాదించబడిన తీర్మానాలుకూడా ఈ సర్వసభ్య సమావేశంలో చర్చించబడవచ్చు.

హైదరాబాద్ భావి

హైదరాబాద్ సంస్థానం భవిష్యత్తును నిర్ణయించేందుకై స్టేట్ కాంగ్రెస్ మహాసభను జరపటం సముంజసమనికొందరు కోరుతున్నారు.

నేడిక్కడ స్టేట్ కాంగ్రెస్ కార్యవర్గం సమావేశమై అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశ అజెండాన్ని వివరిస్తూ, అందులో ప్రతిపాదించడానికి ఒక తీర్మానం ముసాయిదాను తయారుచేసింది.

ఆ ముసాయిదా పాఠమిది:—

"ఇండియా పూర్తిగా సంఘటితమై, మతంతో సంబంధంలేని సర్వస్వతంత్ర రిపబ్లిక్‌గా ఇండియా అభివృద్ధి పొందడం హైదరాబాద్ సంస్థానం పూర్తిగా ఇండియాలో లీనమై, ఏ విధమైన దోపిడికి అవకాశం లేకుండా సమానావకాశాలు, రాజకీయ, సాంఘిక, ఆర్థిక విషయాలలో ప్రజలందరికీ సమానహక్కులు, మైనారిటీలకు పూర్తి సంరక్షణ ప్రాతిపదికలుగా శాంతియుతమైన, న్యాయశాస్త్రసమ్మతమైన మార్గాలద్వారా ప్రజాస్వామ్యం నెలకొల్పబడ్డమే స్టేట్ కాంగ్రెసు లక్ష్యం."

బేరారు యువరాజు

లండన్ ప్రయాణ సన్నాహం

హైదరాబాద్, నవంబర్ 27—

నిజాం నవాబు పెద్ద కుమారుడు బేరార్ యువరాజు త్వరలో లండన్ వెళ్ళదలచినట్లు తెలుస్తున్నది. తన పిల్లలకు ఇంగ్లండులో విద్యాభ్యాసానికి తగు వసతులు ఏర్పాటు చేయడానికే ఆయన లండన్ వెళ్ళాలని అనుకుంటున్నట్లు కూడా తెలుస్తున్నది.

గత వేసంగిలోనే ఆయన ఇంగ్లండ్ వెళ్ళాలని నిశ్చయించుకోగా, రజాకార్లు ప్రయాణం పడనిచ్చారు కారని ఆయన సన్నిహితులు అంటున్నారు. (యు. పి. ఎ.)

అఖిలభారత యువజన కాంగ్రెస్ సమావేశం

జయపూర్‌లో జరపడానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 28—

శ్రీ రాజ్‌నారాయణ్, (అఖిలభారత కాంగ్రెస్ యువజన మహాసభ సంయుక్త కార్యదర్శి) ఈ క్రింది ప్రకటనచేశారు:

నిర్మాణ కార్యక్రమాన్ని అమలుజరిపే ఉద్దేశంతోను, యువకులలో జాతీయతను క్రమశిక్షణను పెంపొందించే ఉద్దేశంతోను కాంగ్రెస్ యువజనులందరినీ ఒక సంస్థగా ఏర్పరచడానికి యత్నం జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రచారకులుగా పనిచేస్తున్న పలువురు యువకులు వారి భవిష్యత్కార్యక్రమాన్ని భావివిధానాలను నిర్ణయించుకోడానికి, ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరివున్నారు. వారికృషిని మన దేశనాయకులు హర్షించి, వారిని ఆశీర్వదించివున్నారు. అందువలన జయపూర్‌లో కాంగ్రెస్ మహాసభ జరగడానికి ముందురోజున ఈ యువజన మహాసభ అక్కడ జరుగుతుంది.

ఢిల్లీలో ఒక సంఘం ఏర్పడింది. దీనికి మీరట్‌నివాసి శ్రీ ఆర్. ఎస్. విద్యార్థిగారు కార్యదర్శి. ఆయన యువజన కాంగ్రెస్ మహాసభ సందర్భంలో అవసరమైన ఏర్పాటు చేయడానికి, సమ్మాన సంఘాన్ని నియమించడానికి జయపూర్‌కు వెళ్లారు.

యు. పి. విద్యార్థి కాంగ్రెస్ సమావేశం వాయిదా

లక్నో, నవంబర్ 28—

డాక్టర్ బి. వి. కేస్కర్ (యు. పి. కాంగ్రెస్ విద్యార్థి ఉపసంఘ సమావేశకర్త) ఈ క్రింది ప్రకటన చేశారు: "యు. పి. విద్యార్థి కాంగ్రెస్ సమావేశాన్ని డిసెంబర్ 4, 5 తేదీలలో జరపడానికి మొదట నిర్ణయించబడినది. కాని, విద్యార్థి ఉద్యమాన్నిగురించి ఈసారి జయపూర్ సమావేశంలో కాంగ్రెస్ బహుశా నిర్ణయించవచ్చు. కనుక, ఈవిషయంలో అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ నిర్దిష్టంగా సలహా యిచ్చేవరకు విద్యార్థి ఉద్యమాన్నిగురించి విద్యార్థులు విపులంగా చర్చించుకుని నిర్ణయించుకోడం సముచితంకాదు, కాబట్టి, డిసెంబర్ కడపటివారంవరకు ఈ సమావేశాన్ని వాయిదా వేయడానికి నిశ్చయించుకున్నాము."

కలకత్తాలో ఇండియా గవర్నర్-జనరల్

పశ్చిమ బెంగాలులో మూడు రోజులు పర్యటన

కలకత్తా, నవంబర్ 28—

మూడు రోజులపాటు పశ్చిమ బెంగాలులో పర్యటనచేయడానికిగాను ఇండియా గవర్నర్-జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారు నేటి మధ్యాహ్నం విమానంమీద ఇక్కడకు వచ్చారు.

పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కట్జూ ప్రధాని డాక్టర్ బి. సి. రాయ్, ఇతర మంత్రులు, బీహార్-ఒరిస్సా పరియా సైన్యాధిపతి, ఇతర ఉన్నతోద్యోగులు, అనధికారులు విమానాశ్రయం దగ్గర గవర్నర్ జనరల్‌కు స్వాగతం చెప్పారు. మునుపుగా వున్నప్పటికీ అనేకమంది ప్రజలు రోడ్లవెంట నిలుచుండి, గవర్నమెంటు భవనానికి కారులో వెళుతున్న రాజాజీకి స్వాగతంచెప్పారు.

తరువాత డాక్టర్ పి. సి. ఘోష్ ప్రభుత్వ భవనానికి వెళ్లి రాజాజీని కలుసుకున్నారు. సాయంకాలం బెంగాలు జాతీయ వాణిజ్య మండలివారు గవర్నర్-జనరల్ గౌరవార్థం చేసిన విందులో పశ్చిమ బెంగాల్ గవర్నరు, విదేశ ప్రతినిధులు, ఉన్నతోద్యోగులు, పురప్రముఖులు అనేకమంది పాల్గొన్నారు.

18 వ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ శ్రీమతి కొండా పార్వతీదేవిగారి అధ్యక్షతను కాకినాడలో డిసెంబర్ 4, 5 తేదీలలో జరుగుతుంది. శ్రీమతి హంసా మెహతా సభను ప్రారంభిస్తారు.

రాణీపేటలో అగ్ని ప్రమాదం

(మన విలేఖరి)

రాణీపేట, నవంబరు 28—

రాణీపేటలోవున్న పారీకంపెనీవారి కర్మాగారంలో సాయంత్రం నాలుగుగంటల ఇరవై నిముషాలకు హఠాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ తంతివార్త పంపించే సమయానికి (సాయంత్రం 6—30 గంటలకు) ఇంకా మంటలు ప్రజ్వరిల్లుతూనే వున్నవి.

వెల్లూరునుంచి ఫైరు ఇంజన్లు వచ్చి మంటలను ఆర్పడానికి పూనుకున్నవి. ఇంతకీ ఈ అగ్నిప్రమాదానికి కారణం ఏమిటో తెలియలేదు.

ఈఫ్యాక్టరీ చుట్టుప్రక్కల ప్రాంతా లన్నింటిని పోలీసులు కాపలా కాస్తున్నారు. పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అవసరమైతే, తమ ఇండ్లను ఖాళీచేసి వెయ్యడానికి సంసిద్ధులౌతున్నారు.

రాణీపేటలో పారీకంపెనీ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం సంభవించినదన్న సమాచారం చేరగానే మద్రాసునుంచి రెండు ఫైర్ ఇంజన్లు వెంటనే అగ్నిప్రమాదం జరిగిన తావుకు పంపబడినవి. మంటలను ఆర్పడానికి జరుగుతున్న ప్రయత్నాలను పరిశీలించడానికి ఫైర్ సర్వీసెస్ డైరెక్టరు, ఏఫ్ రీజియనల్ ఆఫీసరు, ఇద్దరు స్టేషను ఆఫీసర్లు, ఒక సబ్ ఆఫీసర్‌కూడా రాణీపేటకు వచ్చారు.

అలీఘర్ యూనివర్సిటీ

వైస్-ఛాన్సలర్‌గా డాక్టర్ జకీర్ హుస్సేన్ ఎన్నిక

అలీఘర్, నవంబర్ 28—

జమియామిలియా ప్రిన్సిపాల్ డాక్టర్ జకీర్ హుస్సేన్ అలీఘర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలరుగా ఎన్నుకోబడ్డారు.

గౌహతిలో భూకంపం

గౌహతి, నవంబర్ 28—

గౌహతిలో నేడు వేకువజామున 3.15 గంటలకు భూమి రెండుపర్యాయాలు కంపించింది. ఒకొక్కసారి కొన్ని సెకండ్లకాలం మాత్రమే భూమి కంపించింది.

కలకత్తాలో

కలకత్తాకు 490 మైళ్ళ దూరంలో భూమి కంపించినట్లు నేడు వేకువజామున 3.15 గంటలకు అలీపూర్‌లోని సీస్మోగ్రాఫ్ యంత్రం సూచించింది.

16 వ శ్రీ రామకోటి మహోత్సవాలు డిసెంబర్ 18 వ తేదీనుంచి 22 వ తేదీవరకు గుంటూరులోని శ్రీ రామనామ క్షేత్రంలో జరుపబడుతవి. ఈ సందర్భంలో ఉపన్యాసాలు, హరికథలు, భజనలు, పురాణపఠనం ఏర్పాటు చెయ్యబడుతవి.

చేనేత పారిశ్రామికుల ఆకటి మరణాలు

ప్రభుత్వానికి రాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హెచ్చరిక

విజయవాడ, నవంబర్ 25—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు దిగువ ప్రకటన చేస్తున్నారు.

"గుంటూరుజిల్లా పేరాలగ్రామంలో ముగ్గురు చేనేత పారిశ్రామికులు ఆకలి మంటలకు ఆహుతి అయినట్లు మాకు చేరినవార్తనుచూచి నిర్ఘాంతపోయాము. గత నాలుగైదు మాసాలుగా చేనేత పనివారలకు ఒక్క గుంటూరు జిల్లాలోనేగాక రాష్ట్రంలో మరెక్కడా దారితంతగా నూలు సప్లయి జరగని కారణంచేత దాదాపుగా అన్ని చేనేత కుటుంబాలు జీవనోపాధిలేక కడగండ్లు పడుతున్నవి. మగ్గానికి పనిపోయిన నూలుకూడా సప్లయి కాని కేంద్రాలు అనేకం ఉన్నవి. వీటిలో పేరాల ఒకటి.

"నూలుకు ధరలను ఎక్కువ చెయ్యడముంటే, చేనేత పరిశ్రమపైన, చేనేత పారిశ్రామికుల కడుపుపైన దెబ్బకొట్టినట్లే కాగలదు. పేరాలలో ప్రారంభమైన చేనేత పనివారల ఆకలి మరణాలు రాష్ట్రమంతటా వ్యాపించ గలవనీ, నేలాది చేనేతకుటుంబాల దుర్మరణవార్తలు వినవలసి వస్తుందనీ భయం కలుగుతున్నది.

"పేరాలలో, పరిసరాలలోని వాస్తవిక పరిస్థితులను తెలుసుకొన్నవారెవ్వరూ గోలికోటయ్యగారి కుటుంబీకుల దుర్మరణానికి, నూలుకొరత కారణం కాదని అనజాలరు. ఇటువంటి దుర్ఘటనలు మరెక్కడా జరగకుండా చేనేత కాంగ్రెస్ సూచించినవిధంగా నూలుపై విధించిన కంట్రోలును రద్దుచేసి చేనేత వస్త్రముల విషయంలో స్వేచ్ఛావ్యాపారాన్ని ప్రవేశపెట్టడం అవసరం లేదా, సహకారసంఘాల ద్వారా చేనేత వస్త్రాల విక్రయం, సరఫరాలను ఏర్పాటుచెయ్యాలి. ప్రైవేటు వ్యాపారస్థులకు ఈ విషయంలో ప్రమేయం కలిగించేట్లయితే, నూలు ధరలు, బట్ట ధరలు విపరీతంగా పెరిగిపోవడమేగాక, నూలు సరిగా లభించక, లభించినా అత్యధిక ధరలకు లభించి, సరి అయిన కూలిగిట్టక వేలాది చేనేత పారిశ్రామికులు జీవనోపాధిలేక దుస్సరితమైన ఆకటి చావులకు గురికావలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాను."

మద్రాసు అసెంబ్లీ బై-ఎలక్షన్

రామ్‌నాడ్, నవంబర్ 28—

రామ్‌నాడ్ గ్రామనియోజకవర్గ (నాన్‌ముస్లిం)నికి జరిగిన బై-ఎలక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. షణ్ముగసుందరం పోటీలేకుండా ఎన్నుకోబడ్డారు. శ్రీ సుందరం మధురలో అడ్వొకేట్‌గా వున్నారు.

ప్రొద్దుటూరు చేనేత సహకార సంఘం

నూలు బ్లాక్‌మార్కెటింగ్ జరిపినందుకు మేనేజర్ వగైరాల అరెస్టు

(మన విలేఖరి)

ప్రొద్దుటూరు, నవంబర్ 28—

ప్రొద్దుటూరు చేనేత పారిశ్రామికుల సహకార సంఘానికి చెందిన నూలు రహస్యంగా బ్లాక్ మార్కెటుకు చేరవేస్తున్నట్టున్న సంగతి తెలిసి కడప డిస్ట్రిక్ట్ ఆఫీసర్ సంఘం మేనేజర్ పైన, అమ్మకపువానిపైన 409 వ సెక్షన్ ఐ. పి. సి. క్రింద ప్రొద్దుటూరు టవున్ పోలీసువారికి ఫిర్యాదు చెయ్యగా, వారు వెంటనే దర్యాప్తు జరిపి, అమ్మకం చేసేవాని యింట్లోనుంచి, బ్రోకర్ యింట్లోనుంచి కొన్ని నూలుకట్టలను స్వాధీనం చేసుకున్నారు. నూలుకొనడం నిమిత్తం హైదరాబాద్‌నుంచి యిప్పటికే వచ్చిన వర్తకులు ఒక హోటలులో పెట్టిన నూలుకట్టలుకూడా స్వాధీనం చేసుకోబడినవి. ఇంతవరకు పోలీసువారు 3,000 రూపాయల ఖరీదుచేసే నూలును వశపరచుకొని, సంఘం మేనేజరును, అమ్మకం చేసిన వానిని నిర్బంధంలో వుంచారు.

నూలు సంవత్సరం సక్రమంగా జరగడంలేదని నేతపనివారిలో అసంతృప్తి కలుగుతున్నది.

కొవ్వూరు తాలూకా రైతు కాంగ్రెసు కమిటీ

నిడదవోలు, నవంబర్ 24—

పశ్చిమ గోదావరిజిల్లా రైతు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోమూరి రామరాయ వర్మగారు క్రింది సభ్యులతో తాలూకా రైతు కాంగ్రెస్ కమిటీని ఏర్పాటుచేశారు. అధ్యక్షులు: శ్రీ కోనూరు పుల్లయ్యగారు, కార్యదర్శి: శ్రీ కందుల వెంకటరావుగారు, మరి 9 మంది కార్యవర్గ సభ్యులు.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ వార్షికోత్సవం వాయిదా

పిప్పర, నవంబర్ 26—

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు ఈవిధంగా తెలియజేస్తున్నారు.

"కారణాంతరాలవల్ల ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెస్ వార్షికోత్సవాలు 1949 జనవరికి వాయిదా వెయ్యబడినవి. తేదీలు తరువాత తెలియజేయ్యబడతవి. ప్రతినిధుల పేర్లపట్టికను పంపవలసిన గడువు జనవరి 10 వ తేదీ వరకు పొడిగించబడింది."

డిసెంబర్ 4 వ తేదీని జరగనున్న బందరు గవర్నమెంటు హైస్కూలు సంస్థాపక దినోత్సవానికి స్కూలు పూర్వ విద్యార్థులు, అభిమానులు రావలసిందిగా హెడ్‌మాస్టర్ శ్రీ డి. అప్పారావుగారు ఆహ్వానిస్తున్నారు.



మలేరియా నివారణకు 'PALUDRINE' TRADE MARK

"పాలుడ్రిన్" దివ్యౌషధం

100 బిళ్లలు రు. 3/-
(స్థానిక పన్నులుకాక)
ప్రభుత్వశాఖలకు, ఆసుపత్రులకు, పెద్ద పరిశ్రమదారులకు ప్రత్యేక ధరలు.

"పాలుడ్రిన్" మూడు రోజులకు ఒక మాత్ర, లేక వారానికి మూడు మాత్రలు పుచ్చుకుంటే చాలు. మలేరియాను కనుమేర దూరంలోకి రానివ్వదు. తరువాత కూడా ఎట్టి అనారోగ్య లక్షణాలు ఉండని అతి సూక్ష్మ చికిత్స.

ఇది మలేరియా జ్వరం వచ్చేకాలం— ఈ రోజునుంచే మీ కుటుంబంలో అందరికి "పాలుడ్రిన్" వాడండి. ఇక మీ ఆరోగ్య సౌఖ్యాలకు మలేరియావల్ల ఎట్టి ప్రమాదం కలగబోదు.

మలేరియా నివారణకు "పాలుడ్రిన్" సేవించండి

ICI ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కలకత్తా, బొంబాయి, మద్రాసు, న్యూఢిల్లీ, కాన్పూర్, కొచ్చిన్

PH 13

కాపు సేవ (KAPU SEVA)

సచిత్ర మాస పత్రిక

నూతనమైన రచనలతోను, ఆహ్లాదకరమైన కథలతోను, వ్యంగ్యచిత్రాలతోను, తత్వమైన వ్యాఖ్యలతోను కాపుసేవ తొలిసంచిక మీకు ఆనందాన్నిస్తుంది.
తెలగ-(బలిజ) వారికి కావలసిన భోగట్టా కాపుసేవలో చదువండి.

విడిప్రతి 0—6—0 సాలుచందా 5—0—0

ప్రకటనరేట్లకు, యితర వివరాలకు

శెట్టిపల్లి వెంకటస్వామి నాయుడు — నేతాజీ ప్రెస్ — తెనాలి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, "CLUB HOUSE," Mount Road, Madras.